ఈనాడు అల్లూరి సీతారామరాజు

ఆదివారం 13 జులై 2025

అందమా.. ఇది కాదా నీ లీల!

అందాల తార, సినీ నటి శ్రీలీల విశాఖలో శనివారం సందడి చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు జగదాంబకూడలికి వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా యువత సందడి అంబరాన్నంటింది. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

మన్యానికి మేఘాలయ మహిళా రైతుల రాక

పాడేరు, న్యూస్‌టుడే: ప్రకృతి సాగు పరిశీలనలో భాగంగా మేఘాలయ రాష్ట్రానికి చెందిన 30 మంది రైతులు మన్యంలో పర్యటిస్తున్నారు. పాడేరు మండలం వనుగుపల్లి బిర్శిశాల, గుర్రంపనుకు, హుకుంపేట మండలంలోని తీగలవలస పంచాయతీ ఒలిబిడ్డ గ్రామాలను శనివారం వారు సందర్శించారు. ఇక్కడి ఆదివాసీ గిరిజనుల జీవన విధానంపై అధ్యయనం చేశారు. రైతులు ప్రకృతి విధానంలో సాగుచేస్తున్న వరి పంటను, ఏటీఎం మోడల్ క్షేత్రాలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, తక్కువ ఖర్చుతో సాగు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సాధికార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న మేఘాలయ రైతులు

చుట్టుముడుతున్న వరద

విలీన మండలాల్లో రహదారులు జలమయం

కన్నాయిగూడెం-చింతరేవుపల్లి రహదారిపైకి చేరిన నీరు

వరరామచంద్రాపురం, కూనవరం, ఎటపాక, న్యూస్‌టుడే: మూడు రోజులుగా గోదావరికి వరద పోటెత్తుండటంతో విలీన మండలాల్లోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరరామచంద్రపురం మండలంలోని మూడు ప్రధాన రహదారులపైకి శనివారం వరద నీరు చేరింది. ఇప్పూరు - పోచవరం మార్గంలో అధికారులు మర పడవను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం తర్వాత చింతరేవుపల్లి - కన్నాయిగూడెం, తుష్టివారిగూడెం - చింతరేవుపల్లి మధ్యలో నీరొచ్చింది. మోకాలి లోతు వరకు రాకపోకలకు ఇబ్బంది లేదని, అంతకంటే వరద పెరిగితే పడవ ఏర్పాటు చేస్తామని చిన్నమట్టపల్లి సర్పంచి రామారావు చెప్పారు.

★ కూనవరం, కోండ్రాజుపేట, శబరికొత్తగూడెం, శ్రీరాంపురం గ్రామాల ప్రజలు వరద భయంతో సామగ్రిని మెరక ప్రాంతాలకు తరలిస్తున్నారు. చినార్కూరు, పైదిగూడెం అటవీ మార్గాల్లో తాత్కాలిక పాకలు వేసుకుంటున్నారు. వరద నీటి మట్టం 33 అడుగులు దాటడంతో కోండ్రాజుపేట రహదారిపైకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం పెరిగితే నందిగామ, మురుమూరు, వీరాయిగూడెం గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.

★ చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ చింతరేవుపల్లి రహదారులను పరిశీలించి పోలీసు సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేఖపల్లిలోని పునరావాస కేంద్రాలు, జీసీసీ గోదాం, అన్నవరం వాగును సందర్శించారు. రేఖపల్లి వైద్యశాల, పెద్దమట్టపల్లి వైద్య ఉప కేంద్రంలో మందుల నిల్వలను తనిఖీ చేశారు. ఉప కేంద్రానికి ఫ్రిజ్ సమకూరుస్తానన్నారు. కూనవరం మండలంలో వైద్యశాలలను, తాత్కాలిక పునరావాస కేంద్రాలను పీఓ పరిశీలించారు. కోతులగుట్ట ఆసుపత్రికి అదనంగా ముగ్గురు వైద్యులను పంపుతామన్నారు. కూటూరు, కోతులగుట్ట గిరిజన సహకార సంస్థ, వెలుగు గోదాముల్లో నిత్యావసర సరకులు సిద్ధంగా ఉంచాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో సౌరదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పైదిగూడెం, బోదునూరు, చినార్కూరు అటవీ మార్గాల్లో బాధితులు వేసుకుంటున్న పాకలను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ పుల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా, వెలుగు, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41.4 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. ఎటపాక, గుండాల, నెల్లిపాక, సీతాపురం, గౌరిదేవిపేట, తోటపల్లి, నందిగామ, మురుమూరు గ్రామాల వద్ద రహదారులకు ఇరువైపులా వరద నీరు చేరింది.

గన్నవరం ప్రధాన రహదారి పక్కన పొలాల్లో చేరిన వరద

బియ్యం మోసుకుని వస్తున్న గిరిజనులు

ప్రతినెలా ప'రేషన్'

20 కి.మీ. వెళ్తేనే బియ్యం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లో రేషన్ సరకులు తీసుకోవడానికి గిరిజనులకు అవస్థలు తప్పడం లేదు. అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ దాయర్తి గ్రామంలో 110 పీవీటీజీ కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరంతా సుమారు 8 కిలోమీటర్ల కాలినడకన అడవి దారిలో వెళ్లి.. 12 కిలోమీటర్ల దూరంలో ఆటోలో ప్రయాణించి సరకులు తెచ్చుకుంటున్నారు. ఒక వ్యక్తికి రానూపోను సుమారు రూ.400 వరకు ఖర్చు అవుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి లేక ఇబ్బందులు.. బల్లగరువు గ్రామం నుంచి దాయర్తి వరకు 2018లో రూ.1.60 కోట్లతో గ్రావెల్ రోడ్డు మంజూరు చేశారు. తర్వాత గిరిజన సంక్షేమశాఖ ఎడ్యుకేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఈఐ) నిధులు రూ.31 లక్షలతో రోడ్డును విస్తరించారు. ఈ రోడ్డు ప్రస్తుతం పాడై కనీసం ద్విచక్రవాహనాలు వెళ్లేందుకు వీలు పడటం లేదు. తాజాగా అడవి తల్లి బాటలో భాగంగా బల్లగరువు నుంచి ఓజంగి వరకు రోడ్డు మంజూరైనా పనులు జరగలేదు. దీంతో గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని గిరిజనులు సీదరి సోమన్న, ఆనందరావు, వంతల సత్యారావు తదితరులు కోరుతున్నారు.

వేరుసెనగ రైతు వేదన

హుకుంపేట: హుకుంపేట వారపు సంతలో విక్రయానికి వచ్చిన వేరుసెనగ బస్తాలకు ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. గత వారంతో పోలిస్తే ఈ వారం 50 కేజీల బస్తా ధర ఏకంగా రూ. 500 వరకు తగ్గడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం ఒక బస్తా రూ.1200 నుంచి రూ.1300 వరకు ధర పలికింది. ఈ వారం రూ.700 నుంచి రూ.800కు అమ్ముడుపోయింది. పంట ఎక్కువగా రావడంతో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. గత ఏడాది వీటికి అధిక ధరలు రావడంతో రైతులు అధికంగా సాగు చేశారు. దీంతో ఈ ఏడాది నష్టాలు వస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేపు ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు 14న విశాఖ రానున్నారు. ఉదయం 11 గంటలకు ఏయూకు చేరుకుని.. రిజర్వేషన్ల అమలు, ఉద్యోగాల కల్పన తీరుపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు జీసీసీ కార్యాలయానికి వెళ్లి, గిరిజనుల సంక్షేమ చర్యలపై ఆరా తీస్తారు.

20న మోదకొండమ్మ శాకంబరి ఉత్సవం

పాడేరు, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని ఈనెల 20న శాకంబరిగా అలంకరించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

మన్యం మామిడి.. మైదాన ప్రాంతానికి

హుకుంపేట, న్యూస్‌టుడే: మన్యం నుంచి మైదాన ప్రాంతాలకు అధికంగా మామిడికాయలు రవాణా అవుతున్నాయి. ఇక్కడ పండించిన కాయలకు మంచి గిరాకీ ఉంటుంది. అధిక ధరలు చెల్లించి వ్యాపారులు వీటిని కొనుగోలు చేస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో సీజన్ ముగిశాక మన్యంలో ప్రారంభమవుతుంది. ఈ ఏడాది కొండ ప్రాంతాల్లో మామిడి చెట్లకు అతి తక్కువగా కాయలు రావటం, వచ్చినవి మంచి పరిమాణంలో ఉండటంతో అధిక ధర పలుకుతున్నాయి. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి అక్కడ తోటలు కొనుగోలు చేసి వాటికి పురుగులు పట్టకుండా, రంగు వచ్చేందుకు రసాయన మందులు కొట్టి అవి పక్వానికి వచ్చాక తీసుకెళ్తున్నారు. హుకుంపేట మండలంలోని సంపంగిపుట్టు, కొంతిలి కాలనీ, సూకూరుతోపాటు పలు గ్రామాల నుంచి మైదాన ప్రాంతాలకు మామిడి కాయలు తరలించేందుకు వ్యాపారులు సిద్ధం చేస్తున్నారు. మంచి పరిమాణంలో ఉన్న కాయలు మైదాన వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా.. మిగిలిన చిన్న కాయలు, పండ్లు మండల కేంద్రానికి గిరిరైతులు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఒక బుట్ట మామిడి పండ్లు రూ.300 నుంచి రూ.400 వరకు ధర పలుకుతోంది. వీటితోపాటు పనసపండ్లనూ అధికంగా కొనుగోలు చేసి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు.

హుకుంపేట నుంచి తరలిస్తున్న మామిడి లోడు

రైల్వే అభివృద్ధి పనులపై సమీక్ష

విశాఖపట్నం: రాష్ట్రంలో రైల్వేపరంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖలో వాల్తేర్ రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో అధికారులతో సమావేశమై, పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. నూతన ప్రాజెక్టుల్లో పురోగతి, రైలు మార్గాల్లో వంతెనల నిర్మాణం, అమృత్ స్టేషన్ల పరిస్థితి, కొత్తలైన్ల ఏర్పాటు... తదితర అంశాలపై ఆరా తీశారు.

ప్రాథమిక వైద్యం.. అతివలకు అవకాశం

✦ ఆశా కార్యకర్తల నియామకానికి నోటిఫికేషన్ ✦ జిల్లాలో 124 ఖాళీలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సొంతూరులో ఉంటూ రోగులకు సేవ చేసేందుకు వైద్యారోగ్య శాఖ మంచి అవకాశం కల్పిస్తోంది. ఆశా కార్యకర్తల నియామకానికి చర్యలు తీసుకుంది. జిల్లాలో 124 పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్యం అందించేందుకు వీరిని నియమిస్తోంది. స్థానికంగా ఉంటూ ఎవరికైనా అనారోగ్యం చేస్తే ప్రాథమిక వైద్యం అందించి.. ఆసుపత్రికి సమాచారం ఇచ్చి.. వైద్యులు, సిబ్బందిని అప్రమత్తం చేయడం వీరి ప్రాథమిక విధి. గర్భిణులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరీక్షిస్తూ కాన్పునకు ఆసుపత్రికి తరలిస్తూ సేవలందించాల్సి ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల్లో ఆశా కార్యకర్తల సేవలే వైద్యారోగ్యశాఖకు కీలకంగా మారాయి.

నెలరోజుల్లో.. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో 124 ఆశా కార్యకర్తల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేసేందుకు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి జులై 10న నోటిఫికేషన్ జారీ చేశారు. నెలలో నియామకాల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈమేరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వారీగా ఖాళీల వివరాలను www.allurisitharamaraju.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఆ ఖాళీల ఆధారంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

అర్హులు, దరఖాస్తు చేయు విధానం.. నోటిఫికేషన్‌లో ఇచ్చిన ఖాళీల ఆధారంగా నియామకాలు జరుగుతాయి. ఈ ఖాళీలు ఉన్న సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యుల నుంచి దరఖాస్తు తీసుకోవాల్సి ఉంటుంది. దీన్ని పూర్తి చేసి నిర్ణీత గడువు లోపు వైద్యులకు అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తులు నేరుగా జిల్లా కార్యాలయంలో, కలెక్టర్, ఐటీడీఏ కార్యాలయాల్లో స్వీకరించమని అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు.

అర్హతలివీ: స్థానిక మహిళ అయి ఉండాలి. ● వివాహిత, వితంతు, భర్త నుంచి విడిపోయిన మహిళలకు ప్రాధాన్యం ● వయోపరిమితి 25 నుంచి 45 సంవత్సరాలు ● 10 తరగతి ఉత్తీర్ణత విద్యార్హత ● దరఖాస్తు గడువు ఈనెల 18 ● గ్రామ స్థాయి సమావేశం నిర్వహించేది 19 నుంచి 24 వరకు ● తుది జాబితా ఈనెల 31 విడుదల చేస్తారు.

ఆసుపత్రిలో గర్భిణితో ఆశా కార్యకర్తలు (పాత చిత్రం)

నిబంధనలకు అనుగుణంగానే: ఆశా కార్యకర్తల నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేశాం. అందులో పొందుపరిచిన నియమ నిబంధనల ఆధారంగానే నియామకలు చేపడతాం. నిర్ణీత సమయానికి నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం.
- విశ్వేశ్వరనాయుడు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

108 వాహనంలో ప్రసవం

శిశువును కుటుంబ సభ్యులకు అందజేస్తున్న సిబ్బంది

రంపచోడవరం, న్యూస్‌టుడే: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రి నుంచి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవమైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నెలలు నిండటంతో గర్భిణి మల్లేశ్వరి శుక్రవారం సాయంత్రం ప్రాంతీయ ఆసుపత్రిలో చేరారు. నొప్పులు ప్రారంభమైన ప్రసవం కాకపోవడంతో వైద్యాధికారిణి మోమీనా రాజమహేంద్రవరం జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కుటుంబ సభ్యులు అర్ధరాత్రి దాటాక 108 వాహనంలో రాజమహేంద్రవరం తీసుకెళ్తుండగా దారిలో నొప్పులు అధికమయ్యాయి. వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సాయంతో ప్రసవం చేశారు. అనంతరం శిశువును కుటుంబసభ్యులకు అందజేశారు. అక్కడి నుంచి తల్లీబిడ్డను రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

న్యాయ సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్

రంపచోడవరం, న్యూస్‌టుడే: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16 వరకు మధ్యవర్తిత్వంతో కేసుల రాజీ వల్ల ఉపయోగాలపై అవగాహన సదస్సులు జరగనున్నాయి. న్యాయ సంబంధ సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 15100కు ఫోన్ చేయవచ్చని న్యాయసేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు పేర్కొన్నారు. ఈ సదస్సులకు సంబంధించి ముద్రించిన గోడపత్రికలను శనివారం స్థానిక యూనియన్, ఎస్‌బీఐ, ఐటీడీఏ, దేవీపట్నం పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేశారు. వాలంటీర్లు శేఖర్, నాగేశ్వరరావు, రామన్నదొర, వరప్రసాద్, కానిస్టేబుళ్లు ధర్మరాజు, వెంకటేశ్వర్లు, ప్రభావతి పాల్గొన్నారు.

(c) eenadu

ముంపులో ఆలయం

గండిపోశమ్మ అమ్మవారి ఆలయం గోపురం వద్దకు చేరిన నీరు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు నీరు చేరింది. పోలవరం ఎగువ కాఫర్ డ్యాం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను గండిపోశమ్మ ఆలయం వద్ద నిర్వాహకులు ఒడ్డుకు చేర్చారు. సీతపల్లి వాగు పొంగడంతో దామనపల్లి, వెలగపల్లి, మద్దిరాతిగూడెం పరిసర ప్రాంతాల నుంచి ఇందుకూరుపేట వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. పోశమ్మగండి నుంచి పి.గొందూరు, నాగలపల్లి, డి.రావిలంక, దండంగి వరకు రహదారిపై నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రణాళికాయుతంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రాజమహేంద్రవరం ఓఎన్‌జీసీ ఈడీ సంతాను దాస్ విద్యార్థులకు సూచించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంటు, బోర్‌వెల్, షెడ్, కుళాయిలను సీజీఎం, మానవ వనరుల విభాగం హెడ్ రామారావు, జీఎం కె.సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. సర్పంచి రమణి, ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, పీఎంసీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, రూనా మజుందర్, సంయుక్తదాస్, ఎంఈవో-2 సూరయ్యరెడ్డి, కిరణ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్వోప్లాంట్ ప్రారంభిస్తున్న ఓఎన్‌జీసీ అధికారులు

తెదేపా మండల కమిటీ ఎన్నిక రసాభాస

కొయ్యూరు, న్యూస్‌టుడే: సింగవరంలోని జిల్లా పరిషత్ అతిథిగృహ ఆవరణలో శనివారం జరిగిన మండల తెదేపా ఎన్నిక రసాభాసగా మారింది. తెదేపా మండల అధ్యక్షుడి పదవికి మాజీ మండల అధ్యక్షుడు జి.సత్యనారాయణ, కాకూరు చంద్రరావు, సుమర్ల సాంబశివరావులు పోటీపడ్డారు. దీనిపై నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్, జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్, మండల పరిశీలకుడు బాబూరావుతో కలిసి సమాలోచనలు చేశారు. ఆ తర్వాత బరిలో నిలిచిన వారితో మాట్లాడారు. తాను పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు. అధ్యక్షుడిగా సాంబశివరావు, కార్యదర్శిగా చంద్రరావులను ఏకగ్రీవంగా ఎన్నుకుందామని జీసీసీ మాజీ ఛైర్మన్ ప్రకటిస్తున్న సమయంలో ఎన్నిక జరపాలంటూ కొందరు నినదించారు. ఇటీవల పార్టీలోకి వచ్చిన వారి వల్ల వివాదం ముదిరిందనే వాదనలు వినిపించాయి. ఈ క్రమంలో పోలీసు బందోబస్తు మధ్య రహస్య ఓటింగ్ నిర్వహించారు. ఆరు దొంగ ఓట్లు పడ్డాయన్న కారణంగా నూతన కమిటీని ప్రకటించడం లేదని నాగజగదీశ్ తెలిపారు. నూతన కమిటీని వెంటనే ప్రకటించాలంటూ ఆయన వాహనాన్ని కొందరు కొద్దిసేపు అడ్డుకున్నారు. పార్టీ అధిష్ఠానానికి ఈ విషయాన్ని తెలిపి, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు. కొయ్యూరు సీఐ వెంకటరమణ, ఎస్సైలు కిశోర్‌వర్మ, శంకరరావులు ఆయన్ను బయటకు తీసుకొచ్చి పంపించేశారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి బయటకు వచ్చే సమయంలో ఆమెకు వ్యతిరేకంగా కొందరు నినాదాలు చేశారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ.. తనకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నిక జరిగిన తర్వాత ఫలితాలను ఎందుకు ప్రకటించలేదని జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, మరికొంత మంది తెదేపా నేతలు ప్రశ్నించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

రేగే దుమ్ము... ప్రమాదమే నమ్మ!!

కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకూ రహదారి విస్తరణ పనులు జరుగు తున్నాయి. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో పలు చోట్ల హెచ్చరిక సూచికలు లేవు. దీంతో పలు ప్రాంతాలు రాత్రి వేళ ప్రమాదాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరో వైపు... రేగుతున్న దుమ్ముతో వాహనచోదకుల కష్టాలు అన్నీఇన్నీ కాదు. దుమ్ము రేగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

రంగురాళ్ల క్వారీలపై నిఘా!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

నర్సీపట్నం అటవీ రేంజ్‌లోని కరక రక్షిత అటవీ ప్రాంతంలో విలువైన వైడూర్యాలు లభించే కొండపై అటవీ అధికారులు నిఘా పెంచారు. ఇక్కడ గుట్టుగా తవ్వకాలు సాగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఆయన ఆదేశాలతో రేంజ్ అధికారులు తాజాగా కొండపై బొగ్గుల క్వారీ, కల్లుచెట్ల క్వారీ ప్రాంతాలను పరిశీలించారు.

★ ఈ ఏడాది జనవరిలో గనుల శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సత్యమూర్తి సర్వే పేరుతో ఆరుగురితో క్వారీపైకి వెళ్లడం తెలిసిందే. అనుమతి లేకుండా రక్షిత అటవీ ప్రాంతంలోకి ప్రవేశించడంతో అటవీ అధికారులు అప్పట్లో ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకే ఆ ప్రాంతానికి వెళ్లినట్లు సత్యమూర్తి అప్పట్లో వివరణ ఇచ్చారు. కొద్దిరోజుల కిందట గ్రామీణ సీఐ రేవతమ్మ కరక పరిసర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సభాపతి అయ్యన్నపాత్రుడు సైతం తవ్వకాలకు వెళ్లే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఇటీవల బాధ్యతలు చేపట్టిన రేంజ్ అధికారికి మౌఖికంగా ఆదేశాలిచ్చారు.

★ కరకలో దొరికే రంగురాళ్లు ప్రపంచంలోనే అత్యంత విలువైన వైడూర్యాలని హైదరాబాదులోని ప్రైవేట్ వజ్రాల అధ్యయన సంస్థ గతంలో వెల్లడించింది. 1993-2005 మధ్య వేలాది మంది తవ్వకాలు జరిపేవారు. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఒడిశా, హరియాణా తదితర రాష్ట్రాల నుంచి వజ్రాల వ్యాపారులు వచ్చి కొనుగోళ్లు చేసేవారు. 2005లో క్వారీ కూలి ఇద్దరు మరణించడం, అనేకమంది గాయపడటంతో అప్పటి ఉమ్మడి విశాఖ కలెక్టర్ ప్రవీణ్‌ప్రకాశ్ క్వారీని బండరాళ్లతో మూయించేశారు. అప్పటి నుంచి అటవీశాఖ బేస్ క్యాంప్ కొనసాగుతోంది. పలు గ్రామాలకు విస్తరించిన ఈ కొండపై గతంలో జీపు ట్రాక్ ఉండేది. నిర్వహణ లేకపోవడంతో ఇప్పుడు ద్విచక్ర వాహనమైనా వెళ్లలేని పరిస్థితి. కొండ చుట్టూ జీపు ట్రాక్ పునరుద్ధరించడంతోపాటు వాచ్‌టవర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

కరక కొండపై పాత క్వారీ ప్రదేశం పరిశీలిస్తున్న అటవీ సెక్షన్ అధికారి రామాంజయ

ముందుకు సాగని లీజు ప్రయత్నాలు

కరక కొండ 2540.61 హెక్టార్ల పరిధిలో విస్తరించి ఉంది. 2007లో ఖనిజాభివృద్ధి సంస్థ ఉపగ్రహ సర్వే చేయించినప్పుడు 1193, 1194 కంపార్టుమెంట్లలో 9.03 హెక్టార్లలో రంగురాళ్ల లభ్యత ఎక్కువగా ఉందని వెల్లడైంది. అప్పట్లోనే హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ ఈ ప్రాంతంలో 1349 హెక్టార్లను లీజుకు ఇవ్వాలని దరఖాస్తు చేసింది. అటవీ భూమిని లీజుకు ఇవ్వాలంటే ఈ విస్తీర్ణాన్ని అటవీశాఖ పరిధి నుంచి తప్పించాలి. ఇందుకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ శాఖ భూమిని కేటాయించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో లీజు దరఖాస్తు మరుగున పడింది. కరకతో పాటు సాలికమల్లవరం, ఆరిలోవ అటవీ ప్రాంతాల్లోనూ గతంలో రంగురాళ్ల తవ్వకాలు జరిగాయి. కరకలో తవ్వకాలు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేసి సాలికమల్లవరం, ఆరిలోవ క్వారీల్లో గుట్టుగా తవ్వకాలు చేసేందుకు ఆస్కారం ఉండటంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.

★ డీఎఫ్ఓ శామ్యూల్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ. తవ్వకాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. నిఘా మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు చెప్పారు. అతిక్రమించి ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా!

నేడు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు(ఆదివారం, జులై 13న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఉక్కు రక్షణకు ప్రత్యేక భద్రతా దళం

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం వ్యయ నియంత్రణలో భాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్థానే కర్మాగార భద్రతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక భద్రతా దళ సిబ్బంది 167 మంది రానున్నట్లు సమాచారం. ఇటీవల ఆ విభాగం కమాండెంట్ ఉక్కు అధికారులతో సమావేశమై పలు విషయాలు చర్చించి సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో ప్రత్యేక భద్రతా దళం ఉక్కునగరం చేరుకోవడం ఖాయమైంది. అయితే వీరు కేవలం కర్మాగారం వెలుపల మాత్రమే విధులు నిర్వహించనున్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది పూర్తిగా కర్మాగారంలోనే పనిచేయనున్నారు. ఎంతోకాలంగా ఉక్కునగరంలో సేవలందిస్తున్న హోంగార్డులు గతంలో 255 మంది ఉండేవారు. ఆ సంఖ్య ప్రస్తుతం 245కు చేరింది. ఇటీవలి కాలంలో ఉక్కు భద్రతకు నియమించిన సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించడంతో హోంగార్డుల్లో సుమారు 70 మందిని కర్మాగారం భద్రతా విధులకు కేటాయించారు. మరో 70 మందిని బయటి విధులకు కేటాయిస్తున్నారు. మిగతావారు ఉక్కునగరంలోని 12 సెక్టార్లలో మూడు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉంటుంది. ఇటీవల సెక్టారు-6లో ఒకేరోజు నాలుగుచోట్ల దొంగలు పడి బంగారం, నగదు, వెండి వస్తువులు దొంగిలించిన సంఘటనతో ఉక్కునగరం భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆ లోటు తీర్చే విధంగా ప్రత్యేక భద్రతా సిబ్బంది వస్తే ఉక్కునగర వాసులకు ఊరట లభించనుంది.

మరిడమ్మను దర్శించుకున్న ఐటీడీఏ పీవో

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి దేవాలయం ఏసీ విజయలక్ష్మి, వేదపండితులు నాగదేవర వేంకట శాస్త్రి, ఇంద్రగంటి ప్రసాదశర్మ వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయం ఆసాదులు నాని, విజయ్ పూజలు జరిపారు. అనంతరం తీర్థప్రసాదాలను అందించారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

నేడు మంత్రి పర్యటన

గంగవరం, న్యూస్‌టుడే: గ్రామీణ పేదరిక నిర్మూలన, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గంగవరం మండలంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే శిరీషాదేవి కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. నెల్లిపూడి, రామవరం, బయ్యనపల్లి పంచాయతీల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల ఆరో తేదీ నుంచి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. నిత్యహోమం, చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ, వసంతోత్సవం, ఉత్సవ మూర్తులకు అభిషేకం చక్రస్నానం. పూర్ణాహుతి హోమం నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు: అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలంతో పాటు, ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి మండలం అమలాపురంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఆమెకు కూటమి నేతలు పెదపూడి శంకరరావు, ఎరిపల్లి అప్పలరాజు, ఎస్.గోవిందరావు, గంటా నరసింగరావు స్వాగతం పలికారు. గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. వీధుల్లో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించడంతోపాటు జరుగుతున్న అభివృద్ధిని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తమ వీధుల్లో రోడ్లు, కాలువల సమస్యలను వివరించారు. వీటిని పరిశీలించిన మంత్రి ఆక్రమణలున్నాయని, కాలువ స్థలంలో కట్టిన వైకాపా జెండా దిమ్మను తొలగించాలని కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ముఖాముఖిలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలేవీ లేవని, ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశామో చెప్పడానికే వచ్చామన్నారు. వైకాపా పాలనలో రూ. వెయ్యి పింఛన్ పెంచడానికి అయిదేళ్లు తీసుకుంటే, కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.నాలుగు వేలకు పెంచారని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తున్నారని, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందన్నారు. పారిశ్రామికంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఇతరుల మాయమాటల్లో పడి మోసపోవద్దన్నారు. భూములిచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తున్నామని, అర్హులు మిగిలుంటే వారికీ న్యాయం చేస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర మిషన్ అమలుకు సహకరించాలని కోరారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొప్పిశెట్టి వెంకటేష్, దేవర సత్యనారాయణ, నూకరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న మంత్రి అనిత

బాలికకు తప్పిన ముప్పు: మంత్రి సమావేశం ముగిసిన తర్వాత అంతా వెళ్లిపోతున్న సమయంలో ఓ ఫ్యాన్ నుంచి విద్యుత్తు ప్రసరించి బాలికకు షాక్ కొట్టింది. దీంతో అప్రమత్తమైన స్థానికులు సరఫరా ఆపేశారు. బాలికకు ఎలాంటి ముప్పు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2520. Contact: 9959763131.

FINANCIAL SERVICES

లోన్ మేళా! BHARAT BANK 9390115508, 9390115509

+91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

PENDURTHI

TO LET

WANTED

GENERAL

WANTED Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact : 9490564901

JOBS

9866252220

9246531404/ 9818220222/ 9490939581.

7997674466/ 6300250907.

9633467567.

TOURS AND TRAVELS

93993 36779.

యువతా.. అందుకో సువర్ణావకాశం!

ఏయూ సారథ్యం.. 'ఏఐ'లో నైపుణ్యం

రాష్ట్ర ప్రభుత్వం, ఎన్విడియా మధ్య ఒప్పందం

ఈనాడు, విశాఖపట్నం: రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం పెరుగుతోంది. విద్యా సంస్థలు, పరిశ్రమలూ కొత్త నైపుణ్యాలు నేర్చుకున్న వారినే ఎంపిక చేసుకుంటున్నాయి.

లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా 100 మంది ఆచార్యులు, 10 వేల మంది విద్యార్థులకు ఏఐ నైపుణ్య శిక్షణ అందిస్తారు. శిక్షణలో భాగంగా 500 ఏఐ ఆధారిత అంకుర సంస్థల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. విద్యార్థులకు శిక్షణ పూర్తయ్యాక, తర్వాతి దశలో అంకుర సంస్థలు పెట్టాలనే ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఆలోచన కార్యరూపంలోకి వచ్చేలా ఎన్విడియా ప్రతినిధులు మార్గనిర్దేశం చేస్తారు.



★ కృత్రిమ మేధ (ఏఐ) విస్తృతమవుతున్న నేపథ్యంలో కొన్నిరకాల ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. ఇదే సమయంలో నైపుణ్యాలు నేర్చుకుంటే.. ఆయా రంగాల్లో కీలక స్థానాలు అధిరోహించే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ఏఐ కంప్యూటింగ్ సంస్థ ఎన్విడియాతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం.. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది.

పాఠ్య ప్రణాళిక సిద్ధం: ప్రోగ్రాంలో భాగంగా పాఠ్య ప్రణాళిక, శిక్షణ, పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఔట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పాఠ్యప్రణాళిక సిద్ధం చేశారు. అందులో ప్రాథమిక, అడ్వాన్స్, జనరేటివ్ ఏఐ తదితర అయిదు దశలున్నాయి. దాదాపుగా ఆన్‌లైన్‌లో.. అప్పుడప్పుడు ఏయూలో ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించే అవకాశముంది. శిక్షణకు అవసరమైన సాఫ్ట్‌వేర్, వాటిని వినియోగించడానికి అవసరమైన సేవలను ఎన్విడియా సంస్థ అందిస్తుంది.

పూర్తయితే ధ్రువపత్రం: తొలుత ఆచార్యులకు 'ఎన్విడియా సర్టిఫికెట్ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు'పై శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఎంపికకు అర్హత నిర్ణయించాక, ప్రకటన జారీ చేయనున్నారు. ఆసక్తి ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారిలో 100 మందిని ఎంపిక చేస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత వారు ఏఐ బోధనకు అర్హులనే ధ్రువపత్రం అందజేస్తారు. శిక్షణ తీసుకోవడంతోపాటు 10 వేల మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వర్సిటీల్లోని రీసెర్చి స్కాలర్లను ట్యుటోరియల్ అసిస్టెంట్లుగా నియమించనున్నారు.

ఏయూపై కీలక బాధ్యత..

ఏఐ శిక్షణకు నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేయడం ద్వారా ఏయూకు కీలక బాధ్యత అప్పగించారు. గతంలో చదువు పూర్తయ్యాక నైపుణ్య కోర్సులు నేర్చుకునేవారు. ప్రస్తుతం 'చదువుతున్న సమయంలోనే నైపుణ్యం' అనే ఉద్దేశం అందరిలో ఉంది. మేనేజ్‌మెంట్, టెక్నికల్, ఏఐ.. ఇలా నైపుణ్యమేదైనా పాఠ్య ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు బోధించాలి. ఏఐ శిక్షణతో ఆచార్యులు, విద్యార్థులకు అనేక ప్రయోజనాలున్నాయి. శిక్షణకు అవసరమైన ఖర్చులు ఎన్విడియా సంస్థ భరిస్తుంది. ఏయూలో తరగతులు నిర్వహిస్తే.. గదులు, ల్యాబ్‌లు కేటాయిస్తాం. త్వరలో మార్గదర్శకాలు విడుదలవుతాయి.

–ఆచార్య జీపీ రాజశేఖర్, వీసీ, ఏయూ

నేడు మెగా వైద్యశిబిరం

రంపచోడవరం, న్యూస్‌టుడే: సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం జరగనుంది. విజయవాడకు చెందిన న్యూరాలజిస్ట్ గోపాలం శివనారాయణతోపాటు పలువురు వైద్యులు శిబిరంలో రోగులను పరీక్షిస్తారని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద మహరాజ్ చెప్పారు. వేమగిరికి చెందిన పరమహంస యోగానంద నేత్రాలయం వైద్యులు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు ఇస్తారన్నారు. శస్త్రచికిత్స చేయాల్సి వస్తే వేమగిరిలోని ఆసుపత్రికి తీసుకువెళ్తారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వట్టిగెడ్డ శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ఎస్సై నరసింహమూర్తి కథనం ప్రకారం.. దాకరాయి నుంచి సురేష్, అచ్చిబాబు, లోవరాజు ద్విచక్ర వాహనంపై వట్టిగెడ్డకు కూలి పనికి వస్తున్నారు. పాడేరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎర్రంపాడు కూడలి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. గాయపడిన వారిని రాజవొమ్మంగి పీహెచ్‌సీకి, అక్కడి నుంచి నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పోలీస్ నియామక పరీక్షలో సత్తా

రోహిణి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పోలీస్ నియామక పరీక్ష ఫలితాల్లో కె.కోటపాడు మండలం పిండ్రంగికి చెందిన జాగరపు రోహిణి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది. 200 మార్కులకుగాను 151 మార్కులు సాధించింది. ఈమె తండ్రి జాగరపు సన్నిబాబు మృతిచెందగా.. తల్లి నారాయణమ్మ పక్షవాతంతో మంచాన పడి ఉంది. అన్నయ్య సత్యనారాయణ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడి సహకారంతో మంచి ర్యాంకు సాధించినట్లు రోహిణి తెలిపింది. ఈమెను సర్పంచి జాగరపు రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు నెక్కల గోపీ అభినందించారు.

పశువులపాక దగ్ధం

రోలుగుంట, న్యూస్‌టుడే: రత్నంపేట శివారు గంగవరం సమీపంలో పశువులపాక దగ్ధమైంది. రైతు నాగులాపల్లి గణేష్‌కు చెందిన పశువుల పాకతోపాటు గడ్డివాములు కాలిపోయాయి. సుమారు రూ.లక్షకుపైగా ఆస్తినష్టం వాటిల్లిందని అంచనా.

ఆదివాసీ ఉద్యోగ సమాఖ్య కార్యవర్గ ఎన్నిక

నూతన కమిటీతో నేతలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఆదివాసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందని అఖిల భారత ఆదివాసీ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక యూటీఎఫ్ భవనంలో శనివారం సంఘ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కంగల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోంబాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా కనకదుర్గ, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీవరప్రసాద్, కార్యదర్శిగా సురేష్ కుమార్, నిర్వాహకులుగా బాపిరాజుదొర, శేషారావు, సహాయ కోశాధికారిగా పండుదొర, సంయుక్త కార్యదర్శిగా వెంకటరమణ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దారయ్య, ఆర్గనైజర్ సింహాచలం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు, శేఖర్, నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, మంగాయమ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

హైడ్రోప్రాజెక్టులు రద్దుచేసేవరకూ ఉద్యమం

అదానీ చిత్రపటాలు దహనం చేస్తూ విల్లంబులతో గిరిజనుల నిరసన

అనంతగిరి, న్యూస్‌టుడే: పెదకోట పంచాయతీ పరిధిలోని చింతలపూడి, రేగులపాలెం తదితర ప్రాంతాల్లో హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు వ్యతిరేకంగా శనివారం గిరిజనులు ఆందోళన చేశారు. అదానీ చిత్రపటాలను దగ్ధం చేసి.. విల్లంబులు చేతపట్టి నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టులు రద్దుచేసేవరకూ ఆందోళన చేపడతామన్నారు. ప్రాజెక్టు వద్దని గిరిజనులు వ్యతిరేకిస్తుంటే.. 800 నుంచి 1800 మెగావాట్లకు పెంచుతూ అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి.. ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులు పాల్గొన్నారు.

పాడేరు ఘాటీలో నిలిచిన ట్రాఫిక్

నిలిచిపోయిన వాహనాలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఘాట్‌రోడ్లో కొమ్మాలమ్మ పనుకు, డైమండ్ పార్కు మలుపుల వద్ద శనివారం భారీ వాహనాలు ఘాటీ ఎక్కలేక రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. అత్యవసర వాహనాలు సైతం ట్రాఫిక్‌లో ఉండిపోయాయి. పాడేరు ఘాటీలో తరచూ ఈ సమస్య నెలకొంటోందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు.

ఉద్యాన సాగుకు ఊతం

మొక్కలు నాటిస్తున్న అధికారులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రైతుల భూముల్లో ఉద్యాన, పండ్ల మొక్కల పెంపకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీర్ఘకాలిక పంటలతో గిరిజనులు ఆదాయం పెంచుకునేలా గతేడాది కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ పథకం, ఉద్యానశాఖల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించింది. ఆయా శాఖల అధికారులు గిరిజన రైతుల భూములను గుర్తించారు. వీటిలో పెంచేందుకు నీడనిచ్చే సిల్వర్‌ఓక్‌తో పాటు కొబ్బరి, జామ, మామిడి, సపోట, జీడిమామిడి మొక్కలు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే సిల్వర్‌ఓక్, కొబ్బరి మొక్కలు నాటే ప్రక్రియ మొదలుపెట్టారు. డుంబ్రిగుడ మండలవ్యాప్తంగా ఉపాధి హామీలో 838 మంది గిరిజన రైతులను గుర్తించి 838 ఎకరాల్లో ఈ మొక్కలు నాటుతున్నారు. ఉద్యాన శాఖ ద్వారా 2100 మంది రైతులను గుర్తించారు. తోటల్లో సిల్వర్‌ఓక్‌తోపాటు అంతర పంటగా కాఫీ సాగుకు అధికారులు సన్నద్ధం చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమంతో గిరి రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

ఆగస్టులోపు పూర్తి

రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటలు, కాఫీ సాగుకు ఊతమిస్తోంది. గిరిజన రైతుల భూములను గుర్తించి ఇప్పటికే సిల్వర్ ఓక్, కొబ్బరి, జామతోపాటు మిగిలిన రకాల మొక్కలు పంపిణీ చేశాం. గుంతలు తీసి, మొక్కలు నాటే పనులను ఉపాధి కూలీలే చేస్తారు. ఆగస్టునాటికి ఈ పనులు పూర్తిచేస్తాం. రెండేళ్ల పాటు సంరక్షణ, నీరందించడం తదితర పనులకు ఉపాధిహామీలో వేతనం చెల్లిస్తాం. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులను భాగస్వాములను చేస్తున్నాం.
– సంగంనాయుడు, ఏపీవో ఉపాధిహామీ పథకం

కుంటలు నిండుగా.. పంటలకు దన్నుగా!

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నిర్మించిన నీటి కుంటలు వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి. పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు జలసంరక్షణకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. అరకులోయ, పాడేరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద వీటిని నిర్మించారు. ముంచంగిపుట్టు మండలంలోని 23 పంచాయతీల్లో 483 నీటికుంటల నిర్మాణం చేపట్టారు. వనబసింగి, కొత్తూరు ప్రాంతాల్లో రైతులు కుంటల్లో నీటితో కూరగాయల సాగు చేపడుతున్నారు. కించాయిపుట్టు, మాకవరం, దోడిపుట్టు, కిలగాడ, జర్జుల ప్రాంతాల్లో నీటికుంటల్లో చేరిన నీటితో భూగర్భజలాలు పెరుగుతాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డుంబ్రిగుడ మండలంలో కుంటలు నిండుగా నీటితో కనిపిస్తున్నాయి.
– ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

గుంటసీమ రోడ్డులో..

సామాజిక తనిఖీ ప్రజావేదిక 21న

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పనులపై ఈ నెల 21న సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో మణికుమారి చెప్పారు. మండలంలో చేపట్టిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ప్రత్యేక బృందాలు ఈ నెల ఒకటి నుంచి 20 వరకు పర్యటిస్తాయన్నారు. వారు గుర్తించిన అంశాలపై ప్రజావేదికలో చర్చించడం జరుగుతుందన్నారు.

జాబ్‌మేళా 15న

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పాడేరులో ఈనెల 15న జాబ్‌మేళా నిర్వహించనున్నామని జాబ్స్ కోఆర్డినేటర్ బొజ్జన్న శనివారం తెలిపారు. సీడాప్, డీడీవై, జీకేవై ఆధ్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హత, కుల, రేషన్, ఉపాధిహామీ ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 90144 12898 నంబరులో సంప్రదించాలని కోరారు.

అ వీ ఇ వీ

ఆ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో నెలకొల్పిన పాలిటెక్నిక్ కళాశాల రద్దు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, స్థానిక సర్పంచి దురియ పుష్పలత కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించి ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. ఈ కళాశాలను రద్దు చేస్తే నిరుపేద విద్యార్థులు ఎలా చదువుకోగలరని ప్రశ్నించారు.

చేతిపంపుల ఏర్పాటు

కూనవరం, న్యూస్‌టుడే: వరదల సమయంలో పునరావాస కేంద్రాల వద్ద తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు పోలవరం కాలనీ, పోలిపాకలో రెండు చేతిపంపులు ఏర్పాటు చేశారు. ఈ పనులను పంచాయతీ పాలకవర్గ సభ్యులు శనివారం ప్రారంభించారు. కార్యదర్శి, ఇంజినీరింగ్ సహాయకుడు, వార్డు సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించక కూలీల ఇబ్బందులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు వేతన బకాయిలు చెల్లించకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. శనివారం లోతుగెడ్డ పంచాయతీ తురుతుంపాడు గ్రామ గిరిజనులతో నిరసన తెలిపారు. మండలంలోని ఉపాధి కూలీలకు రూ. కోటికి పైగా చెల్లించాలని పేర్కొన్నారు. రాంబాబు, రాజేంద్ర, సన్యాసిరావు, సూరిబాబు, నాగేంద్ర పాల్గొన్నారు.

గిరిజన సంఘం నాయకుల నిరసన

ఏడుగురు జూదరుల అరెస్టు

హుకుంపేట, న్యూస్‌టుడే: మఠం పంచాయతీ గన్నేరుపుట్టు సమీపంలో జూదమాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సూర్యనారాయణ శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4230 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఆటలతో పిల్లల్లో ఉత్సాహం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఆటలు ఆడటం వల్ల పిల్లలు ఉత్సాహంగా ఉంటారని బిషప్ చంద్రపాల్ అన్నారు. పవర్ ఆఫ్ ఫెయిత్ క్రిస్టియన్ సంస్థ పెద్దమట్టపల్లిలో చిన్నారులకు శనివారం ఆట వస్తువులు పంపిణీ చేసింది. గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్నాథస్వామి పండగ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విజయరామరాజుపేటలో జగన్నాథస్వామి పండగ శనివారం ఘనంగా జరిగింది. ఏటా ఆషాఢ మాసంలో పూరి జగన్నాథుని రథయాత్ర తర్వాత వచ్చే రెండో శనివారం ఇక్కడ పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి ఇంటి నుంచి భక్తులు మట్టి కుండలతో ఊరేగింపుగా గ్రామ శివారులోని బావి నుంచి నీటిని తీసుకువెళ్లారు. మహిళలందరూ నీటి కుండలను తలపై పెట్టుకుని నృత్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు.

వేగ నిరోధకాలు.. కనిపించక ప్రమాదాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల్లో వాహనాల వేగాన్ని నిరోధించేందుకు ఏర్పాటు చేసే స్పీడ్ బ్రేకర్లు పలుచోట్ల ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దగ్గరకు వచ్చే వరకు ఇవి కనిపించక వాహన చోదకులు అదుపుతప్పి కిందపడిపోతున్నారు. దూరం నుంచే స్పష్టం కనిపించేలా తెలుపు, నలుపు రంగు గీతలతో వేగ నిరోధకాలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. చాలా చోట్ల రంగు లేకుండా తారుతో ఏర్పాటు చేసి వదిలేస్తున్నారు. మారేడుమిల్లి - బోదులూరు రహదారిలో కొత్తకాలనీ వద్ద వేగనిరోధకాలు ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు స్పందించి వేగనిరోధకాలు కనిపించేలా రంగు వేయించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

కొత్తకాలనీ వద్ద ఇలా..

తుప్పలతో తిప్పలు

మాటుమామిడి వంతెన వద్ద..

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలో మారేడుమిల్లికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో మాటుమామిడి వంతెన ఉంది. వంతెనకు ఇరువైపులా తుప్పలు భారీగా పెరిగిపోయాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. వర్షాకాలం తరుణం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మారేడుమిల్లి పర్యాటక ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఈ వంతెనపై నిల్చుని, ఫొటోలు తీసుకుంటుండటం కూడా ప్రమాదకరంగా మారుతోంది. వేగంగా వచ్చే కార్లు దగ్గరకు వచ్చే వరకు దీనిపై ఉన్న వారు కనిపించక పోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తుప్పలు తొలగించి, ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.

గోదాం చేరాలంటే బాధలే

అమలగుడలోని గోదాం వద్ద చిత్తడిగా రహదారి

అరకులోయ, న్యూస్‌టుడే: పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోదాంకు రహదారి నిర్మించకుండా వదిలేయడంతో అవస్థలు తప్పడం లేదు. అరకులోయ మండలంలోని అమలగుడ గ్రామంలో సుమారు రూ. 40 లక్షలు వెచ్చించి బియ్యం నిల్వ చేసేందుకు భారీ గోదాం నిర్మించారు. ఇక్కడికి నిత్యం భారీ లారీలు బియ్యం నిల్వలు తీసుకొస్తుంటాయి. రహదారి లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత వర్షాలు కురుస్తుండటంతో ఆ మార్గం చిత్తడిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారంతా కోరుతున్నారు.

దారంతా బురద.. సాగేదెలా నడక?

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం సినిమా హాలు వీధి నుంచి ఎస్టీ కాలనీకి వెళ్లే రహదారి బురదమయంగా మారింది. కాలు వేస్తే కూరుకుపోతుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డును వేయాలంటూ పలుమార్లు ఐటీడీఏ, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు.

సినిమా హాలు వీధి నుంచి ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డు ఇలా...

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రంపచోడవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంలో భాగంగా శనివారం నడింవీధిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. రోడ్లు నిర్మాణంతోపాటు సీతపల్లి వాగుపై వంతెన నిర్మించాలని స్థానికులు కోరారు. నాయకులు అడబాల బాపిరాజు, బూత్ ఇన్‌ఛార్జి గూడెం బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ

నడింవీధిలో కరపత్రాలు పంచుతున్న తెదేపా నాయకులు

కండ్రుం గ్రామ కమిటీతో నేతలు

ఏకగ్రీవంగా గ్రామ కమిటీ ఎన్నిక

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెదేపా మండల పరిశీలకులు రాంబాబు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యాన కండ్రుంలో తెదేపా గ్రామ కమిటీల ఎన్నిక శనివారం జరిగింది. ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. గ్రామస్థాయిలో తెదేపా బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు స్వామి, ఆనంద్, పొత్తి, చినగెన్ను, చంటి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపోత్సవం

దీపారాధనలో పోలిపిల్లమ్మ

మాడుగుల, న్యూస్‌టుడే: స్థానిక నవరవీధిలో కొలువైన పోలిపిల్లమ్మ ఆలయంలో శనివారం సాయంత్రం ఆలయ ధర్మకర్త నల్లబిడ్డి నాగరాజు ఆధ్వర్యంలో మహిళలు దీపోత్సవం చేశారు. మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు పంచారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కేశవస్వామి ఆలయంలో జగన్నాథస్వామి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భక్తులకు అన్నప్రసాద వితరణ జరగనుందని ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

వారాలుగా నీటి వృథా

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ జడ్పీకాలనీ ప్రధాన తాగునీటి పైపులైనులో లీకేజీతో వారాల తరబడి తాగునీరు వృథాగా పోతోంది. అతిథిగృహం ప్రధాన గేటు సమీపంలో రహదారి పక్కన కుళాయి నీటి సరఫరా వ్యవస్థను నియంత్రించే వాల్వ్ వద్ద లీకయ్యింది. ఉదయం, సాయంత్రం నీటి సరఫరా జరిగే సమయంలో గంటల తరబడి నీరు వృథా అవుతోంది. వారాల తరబడి ఈ పరిస్థితి ఉన్నా.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఒక వైపు నీటి వృథా, మరోవైపు రహదారి పాడవుతుంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకు మోక్షం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే శిరీషాదేవి చొరవతో రాజుపేట గ్రామస్థులకు వరదల సమయంలో అత్యవసరమైన మార్గానికి మోక్షం లభించింది. రాజుపేట శివారు నుంచి రేఖపల్లి ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లే ఈ దారి మరమ్మతుకు గురైంది. రేఖపల్లి పునరావాస కేంద్రానికి వరదనీటిలో ఇబ్బందులు పడుతూ రాజుపేట ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఎమ్మెల్యే పర్యటనలో స్థానికులు సమస్యను ప్రస్తావించగా.. మరమ్మతుకు చర్యలు చేపట్టామని తెలుగు యువత నాయకులు నరేశ్ పేర్కొన్నారు.

గ్రావెల్ పోస్తున్న ట్రాక్టర్

వరద తగ్గేవరకు దర్శనాలకు రావొద్దు

తనిఖీ కేంద్రం వద్ద సిబ్బంది

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టే వరకు భక్తులెవ్వరూ దర్శనాలకు రావొద్దని ఎస్సై షరీఫ్ సూచించారు. ఆలయం సమీపంలోని అంగుళూరు జలవిద్యుత్తు కేంద్రం వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులతో గస్తీ ఏర్పాటు చేశామన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

దేవీపట్నం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంపై స్థానికులకు అవగాహన కల్పించి కరపత్రాలు ఆవిష్కరించినట్లు రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ పేర్కొన్నారు. పెదభీంపల్లి పునరావాస కాలనీ-1లోని పోలీసుస్టేషన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు నాగేశ్వరరావు, రామన్నదొర, వరప్రసాద్‌దొర పాల్గొన్నారు.

ఆటో, ట్రాలీ ఢీ.. ముగ్గురికి గాయాలు

ప్రమాదానికి గురైన వాహనాలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సింగర్భ పంచాయతీ రచ్చపల్లిలో మలుపు వద్ద శనివారం ఆటో, ట్రాలీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గాయాలపాలయ్యారు. నుర్మతి పంచాయతీ మద్దివీధి గ్రామానికి చెందిన కుటుంబం చింతపల్లి మండలంలో ఓ ఆలయానికి వెళ్లి తిరిగొస్తుండగా.. ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో గొల్లోరి కృష్ణారావు, భానుమతి దంపతులు, వారి కుమారుడు వినయ్‌కుమార్ గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను అంబులెన్సులో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ఎటపాక, న్యూస్‌టుడే: నెల్లిపాక శివారులో శనివారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గొమ్ముకొత్తగూడెంకు చెందిన కారు నెల్లిపాక నుంచి వస్తూ రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. కారు ముందు భాగం ధ్వంసం కాగా, నడుపుతున్న వ్యక్తి ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న విద్యుత్తు ఏఈ సూరిబాబు అక్కడకు చేరుకుని స్తంభాన్ని పరిశీలించారు. స్తంభం కొద్దిగా దెబ్బతిందని, విద్యుత్తు సరఫరాకు ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు.

నెల్లిపాకలో స్తంభాన్ని ఢీకొన్న కారు

విరిగిన విద్యుత్తు స్తంభం

కిందపడిన ట్రాన్స్‌ఫార్మర్

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ఢీకొనడంతో విద్యుత్తు స్తంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వీఆర్‌పురం పెట్టవీధిలో చోటుచేసుకుంది. రాత్రి సమయం కావడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్తు అధికారులు శనివారం కొత్త స్తంభం ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు.

ప్రకృతి విపత్తుల్లో అప్రమత్తం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రమాద నివారణ చర్యలపై అవగాహన పెంచుకుంటే అత్యవసర సమయాల్లో బాధితులను రక్షించవచ్చని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృంద అధికారి రిషికుమార్, తహసీల్దారు సరస్వతి సూచించారు. ధర్మతాళ్లగూడెం, వడ్డిగూడెం గ్రామాల్లో శనివారం ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులు అవగాహన కల్పించారు. సర్పంచి నర్సమ్మ, జడ్పీటీసీ సభ్యులు రంగారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సీహెచ్‌డబ్ల్యూలను ఆశా కార్యకర్తలుగా మార్చాలి

అనంతగిరి, న్యూస్‌టుడే: మండలంలో పనిచేస్తున్న సామాజిక ఆరోగ్య కార్యకర్త(సీహెచ్‌డబ్ల్యూ)లను ఆశా కార్యకర్తలుగా నియమించాలని జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు డిమాండ్ చేశారు. శనివారం సీహెచ్‌డబ్ల్యూలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో మంత్రి సంధ్యారాణి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా.. సీహెచ్‌డబ్ల్యూలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈనెల 10వ తేదీన ఆరోగ్యశాఖ విడుదల చేసిన ఆశా కార్యకర్తల నోటిఫికేషన్‌లోనైనా వీరికి న్యాయం చేయాల్సిందన్నారు. మండలంలో సుమారు 60 మంది సీహెచ్‌డబ్ల్యూలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

సీహెచ్‌డబ్ల్యూలతో మాట్లాడుతున్న గంగరాజు

క్షేత్ర సహాయకుడిపై ఫిర్యాదు

అడ్డతీగల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు చిరంజీవిబాబు వేతనాలు చెల్లించకుండా శ్రామికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ గొంటివానిపాలెం సర్పంచి ఏగులమ్మతో కలిసి పలువురు ఏపీడీ రాంబాబుకు శనివారం ఫిర్యాదు చేశారు. మాలయపాకలు ఊర చెరువులో 2023లో వారం రోజులపాటు పనిచేసిన శ్రామికులకు వేతనాలను ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ నుంచి సోకులగూడెం వెళ్లే రహదారి గోతులు పండి రాళ్లు తేలాయి. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – డి.వెంకన్న, పెదగెద్దాడ, ✔: రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. ఆమోదం రాగానే పనులు ప్రారంభిస్తాం. – శ్రీనివాస విశ్వనాథ్, ఎంపీడీవో

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి నుంచి బడదనాంపల్లి వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. – శివప్రసాద్, రాజవొమ్మంగి, ✔: రహదారి మరమ్మతుకు చర్యలు చేపడతాం. – యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - రంపచోడవరం రహదారిలో సున్నంపాడు వద్ద రహదారి కోతకు గురైంది. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – చెదల శంభుదొర, సున్నంపాడు, ✔: రహదారిని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపతాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కించుమండలో జల్‌జీవన్ పనులు పూర్తయినా తాగునీరు అందడం లేదు. కుళాయిలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. – రామునాయుడు, స్థానికుడు, ✔: గుత్తేదారుడికి బిల్లులు చెల్లించక పనులు మధ్యలో నిలిచిపోయాయి. నిధులు మంజూరైతే ఇంటింటికీ తాగునీరు అందిస్తాం. – విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి

గంగవరం, న్యూస్‌టుడే: పాతగంగవరంలో వీధి కుళాయిల నుంచి రక్షిత మంచినీరు సక్రమంగా రావడంలేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ అధికారులు స్పందించి తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి. – రాణి, పాతగంగవరం. ✔: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి నీటిసరఫరా సక్రమంగా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తాను. – వై. లక్ష్మణరావు, ఎంపీడీఓ, గంగవరం.

మహాసభలతో సీపీఐ బలోపేతం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల మహాసభలు నిర్వహించుకోవడం ద్వారా భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసుకోవచ్చని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. శనివారం స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో సీపీఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో 23వ మండల మహాసభ నిర్వహించారు. పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శిగా పేట్ల పోతురాజు, సహాయ కార్యదర్శులుగా ఎర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, చిన్నారావులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా షేక్ రహిమాన్, గంజారి రమణ, కుజ్జన్న, బాలన్న, రాంబాబు, కామేశ్వరరావులను సభ్యులుగా నియమించారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కార్యదర్శి పేట్ల పోతురాజు పిలుపునిచ్చారు.

చింతపల్లిలో సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు, కార్యకర్తలు

పోడు రైతులకు పట్టాలివ్వండి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసు

మోతుగూడెం, న్యూస్‌టుడే: పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా ఇన్‌ఛార్జి లోకనాథం డిమాండు చేశారు. వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయిలో శనివారం పర్యటించారు. గిరిజనులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్థులు డేవిడ్, మగాల్దాన్, లైకన్, ముక్తా తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. నాయకులు కిరణ్, వెంకట్, రాంబాబు, రమణ, న్యాయవాది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి అవార్డు ప్రదానం

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పీవీఎం నాగజ్యోతి గురువందనం అవార్డు అందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఈ నెల 12న హైదరాబాద్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేసింది.

నిందితులను శిక్షించాలని ఆందోళన

కూనవరం, ఎటపాక, న్యూస్‌టుడే: కోతులగుట్టలో కుమురం భీమ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భీమ్ విగ్రహం వద్ద శనివారం వారంతా నిరసన తెలిపారు. న్యాయవాది రవితేజ మాట్లాడుతూ.. ఈ ఘటనపై నిరసన తెలిపేందుకు అనుమతి కోరగా పోలీసులు నిరాకరించడం సరికాదన్నారు. అనిల్, ముత్తయ్య, రాజ్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు. విగ్రహ ధ్వంసాన్ని ఎటపాకలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు ఖండించారు.

చింతూరు, న్యూస్‌టుడే: కొమురం భీమ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. చింతూరులో శనివారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.

కుమురం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీల నిరసన

(c) eenadu

కుదిరితే కప్పు అరకు కాఫీ

అరకు కాఫీ పొడి

జిల్లాలో 8 చోట్ల దుకాణాల ఏర్పాటు

అరకు కాఫీ జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తోంది. నగరాలు, పట్టణాల్లో 8 దుకాణాలను ఏర్పాటు చేయించే బాధ్యతను ప్రభుత్వం మెప్మా అధికారులకు అప్పగించింది. గుంటూరులో 3, మంగళగిరి-తాడేపల్లిలో 2, తెనాలిలో 2, పొన్నూరులో ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు పొదుపు సంఘాల్లోని మహిళలను ఎంపిక చేశారు. ముఖ్యమైన ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. ఇందు కోసం స్థలాలను పరిశీలించి ఎంపిక చేశారు. దుకాణాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు బ్యాంకు ద్వారా రూ. 2 లక్షల రుణం మంజూరు చేయిస్తామని అధికారులు చెప్పారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అరకు కాఫీ తయారు చేసే విధానంపై వారికి శిక్షణ ఇవ్వనున్నారు. త్వరలోనే దుకాణాలు ఏర్పాటు చేస్తామని మెప్మా విభాగం జీవనోపాధుల కల్పనాధికారి రవికాంత్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

గంజాయి రహిత తెనాలికి చర్యలు తీసుకోండి

పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలో గంజాయి అనే మాట వినిపించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఒక వారం రోజుల పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇదే ప్రధాన అంశంగా దృష్టి పెట్టాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. తెనాలిలోని తన కార్యాలయంలో శనివారం ఆయన పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జూదం, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని, తనిఖీలు నిరంతర ప్రక్రియగా సాగాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని, సాధారణ ప్రజలకూ న్యాయం జరగడమే ముఖ్యమైన అంశమన్నారు. తన రాకపోకల సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ నిలుపొద్దని, అనవసర హడావుడి వద్దని సూచించారు. ట్రాఫిక్‌తో పాటు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ బి.జనార్దనరావుతో పాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వానొచ్చేనంటే.. ముంపొస్తది!

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

■ జీఎంసీలోని డ్రెయిన్లలో మొక్కుబడిగా పూడికతీత

నిధులు అందుబాటులో ఉన్నాయి.. ముందస్తు కేటాయింపులు చేశారు..

అయినా అనుకున్న సమయానికి మురుగు కాలువల్లో పూడిక తీత పనులు పూర్తి చేయలేని పరిస్థితి.

ఫలితం జనానికి యాతన తప్పని దురవస్థ.

కాస్త వర్షం కురిస్తే చాలు గుంటూరు నగరంలో మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుంటుంది. కారణం.. ప్రధాన మురుగు కాలువలు ఆక్రమణలకు గురికావడం, సకాలంలో పూడికలు తీయకపోవడం. నగరంలోని నడిబొడ్డున ఉన్న బ్రాడీపేట, అరండల్‌పేట నుంచి శివారున ఉన్న గుజ్జనగుండ్ల, ఎస్‌వీఎన్‌కాలనీ వరకు ఇదే పరిస్థితి.

ఏటా ఏం చేశారంటే...

వర్షాకాలంలో ముంపు నుంచి గట్టెక్కడానికి ఏటా జీఎంసీ అధికారులు మాన్‌సూన్ యాక్షన్‌ప్లాన్ పేరుతో రూ. 50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు కేటాయించి వ్యర్థాలు తీయించేవారు. అదీ ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో మాత్రమే. వర్షం కురవగానే మురుగంతా రోడ్లపైకి చేరేది. పీకలవాగుతోపాటు అమరావతి, పొన్నూరు, విజయవాడ, నందివెలుగు మార్గాల్లో ఉన్న ప్రధాన కాలువల్లో కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. పూడికలు తీసినట్లు రికార్డుల్లో నమోదు చేయడమే తప్ప.. క్షేత్రస్థాయిలో మాత్రం మొక్కుబడి తంతుగానే ఉండేది.

ఎల్‌ఆర్ కాలనీ ప్రధాన డ్రెయిన్‌లో పూడిక తీయక ఇలా..

బుడమేరు వరదతో అప్రమత్తం

గతేడాది ఆగస్టులో బుడమేరు పొంగి విజయవాడ నగరాన్ని ముంచెత్తిన విషయం తెలిసిందే. అప్రమత్తమైన జీఎంసీ అధికారులు వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. రూ. 4.43 కోట్లతో 67 పూడికతీత పనులను మార్చిలో టెండర్లు పిలిచారు. ఇప్పటికీ అవి పూర్తి కాలేదు. టెండర్లు పిలవడంలో జాప్యం, గుత్తేదారుల నిర్లక్ష్యం.. కారణంగా చాలాచోట్ల పూడిక తీయలేదు. జీఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టడంతో మేజర్ డ్రెయిన్లలో 85%, మీడియం డ్రెయిన్లలో 90% పూడిక తీత పూర్తయినట్టు అధికారులు లెక్కలు చెబుతున్నారు. యంత్రాలతో వేగంగా చేస్తున్నారని, మనుషులతో చేయిస్తున్న చోట జాప్యం జరుగుతోందంటున్నారు.

మొక్కుబడి తంతుగానే...

తొందరగా పనులు పూర్తి చేయాలన్న అధికారుల ఒత్తిడి కారణంగా గుత్తేదారులు మొక్కుబడిగా ముగించేస్తుండడం గమనార్హం. అంతర్గత డ్రెయిన్లలో చాలాచోట్ల పైపైనే పూడిక తొలగించారు. మరికొన్నిచోట్ల ఓవైపు పనులు చేస్తుంటే మరోవైపు పూడిక చేరుతోంది. వర్షాలు కురిస్తే పనులు ఎలా చేశారో గుర్తించే అవకాశం ఉండదని గుర్తించిన కొందరు గుత్తేదారులు హడావుడిగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పనుల తీరుపై దృష్టి పెట్టి.. మొక్కుబడిగా చేసిన చోట మళ్లీ పూడిక తీయిస్తేనే ముంపు సమస్య తప్పుతుంది.

కౌలు రైతుకు గుర్తింపు దక్కేనా..!

న్యూస్‌టుడే - కలెక్టరేట్

- సీసీఆర్సీ పత్రాల మంజూరులో తీవ్ర జాప్యం
- ప్రభుత్వ లబ్ధికి కౌలుకార్డు తప్పనిసరి

కౌలు రైతులకు పండించిన పంటను ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నా.. విపత్తుల వల్ల నష్టపోతే సాయం పొందాలన్నా.. ప్రభుత్వ లబ్ధి అందాలన్నా సీసీఆర్సీ (కౌలుకార్డు) తప్పనిసరి. వీటి మంజూరు ప్రక్రియ క్షేత్ర స్థాయిలో అధికారుల సమన్వయలోపం, భూ యజమానుల అంగీకారం వంటి కారణాలతో నామమాత్రంగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. కౌలు గుర్తింపుకార్డులు వస్తే పంట సాగుకు అవసరమైన పెట్టుబడి కోసం రుణం పొందేందుకు ఇదే సరైన సమయం. రైతులకు అవగాహన లేకపోవడం, రెండు శాఖలు సమన్వయంతో ప్రక్రియ జరగాల్సి ఉండడంతో అనుకున్న స్థాయిలో సీసీఆర్సీ మంజూరు ప్రక్రియ సాగడం లేదు.

12 వేల మందికి జారీ

జిల్లాలోని 18 మండలాల పరిధిలో ఇప్పటి వరకు 12 వేల మందికి కౌలు రైతు గుర్తింపు పత్రాలు అందించారు. ఇందులో కొన్ని పునరుద్ధరించినవీ ఉన్నాయి. కౌలుదారులకు పంట సాగు చేస్తున్నట్లుగా సీసీఆర్సీ పత్రం ఉండడం వల్ల ప్రభుత్వ లబ్ధి అందే అవకాశముంది. తద్వారా సాగు సమయంలో పెట్టుబడికి ప్రైవేటు వ్యక్తుల వద్దకు అప్పులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు రైతులకు అందిస్తున్నాయి. ఈ లబ్ధి కౌలు రైతులకు చేరాలంటే సీసీఆర్సీ పత్రాలే ఆధారం. ఖరీఫ్‌కు ముందుగానే రైతులకు, భూ యజమానులకు అవగాహన సదస్సులు నిర్వహించి కార్డుల మంజూరు ప్రక్రియను ఇప్పటికే వేగవంతం చేయాల్సి ఉన్నా అలా చేయలేదు. క్షేత్ర స్థాయిలో సీసీఆర్సీ మంజూరు ప్రక్రియలో కీలకమైన రెవెన్యూ సిబ్బంది అందుబాటులోకి రాకపోవడంతో పత్రాల మంజూరులో మరింత జాప్యం చోటుచేసుకుంటోంది. ఇప్పటికైనా ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సమీక్షల్లోనూ రైతులకు సీసీ ఆర్సీ పత్రాల మంజూరుపై దృష్టి పెట్టాలని పలువురు ప్రజాప్రతినిధులు ప్రస్తావించడం గమనార్హం.

నియోజక వర్గం	సీసీఆర్‌సీ కార్డుల లక్ష్యం	ఇప్పటివరకు జారీ చేసింది	గతేడాది మంజూరైనవి
ప్రత్తిపాడు	12200	2595	10018
మంగళగిరి	7500	1484	6175
పొన్నూరు	10800	4132	9358
తాడికొండ	8800	2704	7049
తెనాలి	7100	1629	6372
మొత్తం	46400	12544	38972

17న ఏఎన్‌యూ ఐసెట్

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ ఫైనాన్స్ పథకం కింద ఎంబీఏ జనరల్, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ హెచ్‌ఆర్‌ఎం, ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్, టూరిజం, ట్రావెల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 17న పరీక్ష నిర్వహించనున్నట్లు అడ్మిషన్ల విభాగం సంచాలకుడు డాక్టర్ బ్రహ్మాజీ తెలిపారు. పీజీ కోర్సుల ప్రవేశాల పరీక్ష ఈ నెల 19, ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 23న పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఐసెట్‌కు 120 మంది, ఇంజినీరింగ్ కోర్సులకు 200 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో సీటు సాధించిన వారికి ప్రభుత్వం నుంచి బోధనా రుసుం పథకం వర్తించదని బ్రహ్మాజీ చెప్పారు.

ట్రాఫిక్ నరకం నుంచి విముక్తి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గుంటూరు నగరాన్ని ట్రాఫిక్ నరకం నుంచి బయటకు తెచ్చేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ట్రాఫిక్ ఇబ్బందులపై 'ఈనాడు' శనివారం 'నగరమా.. నరకమా..!?' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన ఎస్పీ సతీష్‌కుమార్ తక్షణ చర్యలకు ఆదేశాలిచ్చారు. ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద రోడ్లపై కార్లు,ఆటోలు పార్కింగ్ చేయకుండా చూడాలని ఎస్సై రవీంద్రను ఆదేశించారు. ఆర్కేటీ కూడలి, హిమని కూడలిలో రోడ్లపై అడ్డదిడ్డంగా ఉన్న చిరువ్యాపారుల బండ్లు, వాహనాల పార్కింగ్ కారణంగా సమస్య తీవ్రంగా ఉన్నట్టు గుర్తించారు. ఇక్కడి ఆక్రమణలను తొలగించాలని ఎస్సై మధుమోహన్‌ను ఆదేశించారు. శంకర్‌విలాస్ పైవంతెన నిర్మాణ పనులు జరుగుతున్నందున వాహనాలను మళ్లించాలని ఎస్సై సాంబశివరావునాయక్‌కు బాధ్యతలు అప్పగించారు. పట్టాభిపురం వద్ద డ్రైనేజీ, పైపులైను పనుల కారణంగా సమస్యగా ఉందని జీఎంసీతో మాట్లాడి అవి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై శ్రీహరికి చెప్పారు.

శంకర్‌విలాస్ వంతెన వద్ద ట్రాఫిక్ నియంత్రణలో సిబ్బంది

చుట్టుగుంట ప్రాంతంలో డివైడర్ పనుల వల్ల వ్యాపారులు వాహనాలను రహదారిపై అడ్డంగా నిలుపుతున్నారు. దీనివల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉందని, రోడ్డుపై వాహనాల్లేకుండా చూడాలని ఎస్సై నరేంద్రకుమార్‌ను ఆదేశించారు. డీఎస్పీ ఆదేశాలతో గంటల వ్యవధిలో పోలీసులు రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ప్రధాన కూడళ్లలో రద్దీ సమయాల్లో ఎస్సైలతో పాటు అదనపు సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. లాలాపేట రోడ్డుపై పార్కింగ్ చేయకూడదని హెచ్చరిక బోర్డులు పెట్టించారు. రోడ్లపై అడ్డంగా ఉంచిన వాహనాలను టోయింగ్ వాహనం ద్వారా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. రహదారులపై నిలిపి ఉంచిన తోపుడు బండ్లను వెనక్కి జరిపించారు.

ఆర్టీసీ బస్టాండ్ వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న డీఎస్పీ రమేష్

గుంటూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి-ధర్మవరం-చర్లపల్లి మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో ప్రతి ఆదివారం ఈ రైలు(07003) చర్లపల్లిలో 19.55 గంటలకు బయలుదేరి నడికుడి 22.48, సత్తెనపల్లి 23.48, గుంటూరు 00.45, తెనాలి 01.45, బాపట్ల 02.33, తిరుపతి 09.20, ధర్మవరం సోమవారం 15.00 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో జులై, ఆగస్టు నెలల్లో ప్రతి సోమవారం ఈ రైలు(07004) ధర్మవరంలో 16.30 గంటలకు ప్రారంభమై తిరుపతి 20.55, బాపట్ల 02.28, తెనాలి 03.28, గుంటూరు 04.25, సత్తెనపల్లి 05.43, నడికుడి 06.13, చర్లపల్లి మంగళవారం 11.00 గంటలకు వస్తుంది.

బస్సుల సామర్థ్యంపై అధికారుల అప్రమత్తం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. గుంటూరు-1, 2 డిపోలతోపాటు మంగళగిరి, పొన్నూరు, తెనాలి డిపోల్లోని బస్సుల్ని పూర్తిస్థాయిలో కండిషన్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మెకానిక్‌లను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. 12 లక్షల నుంచి 15 లక్షల కిలోమీటర్ల మధ్యలో తిరిగిన ఎక్స్‌ప్రెస్ బస్సుల్ని పల్లెవెలుగు బస్సులుగా మార్చనున్నారు. ఇవి దాదాపు వందకుపైగా ఉంటాయని అంచనా. పక్క జిల్లాల్లో 12 లక్షల నుంచి 15 లక్షల కిలోమీటర్లు తిరిగిన ఎక్స్‌ప్రెస్ బస్సుల్ని కూడా ఇక్కడికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గుంటూరు నుంచి హైకోర్టు, రాష్ట్ర సచివాలయానికి బస్సుల సంఖ్య పెంచాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రోజూ 40 బస్సులు తిరుగుతున్నాయి. అదనంగా 50 బస్సులు నడపాలన్నది అధికారుల ఆలోచన.

WANTED
❖ Ele. ENGINEERS [B.TECH/DEEE]
❖ WELDER [ITI]
In our Mini [2x2MW] Hydel Power Plants at Karumanchi [v], Savalyapuram [md], Palnadu[Dt]
Email: sjpcl.site@gmail.com
AGM - Cell: 8919939200.
Note: Exp.May be Preferred & Needs only Male. Apply with in 5 days
SHREE JAYALAKSHMI POWER CORP LIMITED (SJPCL)

23 సంవత్సరాల నుండి నడువుతున్న ఒక ప్రముఖ కాలేజీకి
మెస్ వర్కర్స్ కావలెను
మెస్ ఇన్‌ఛార్జ్ (Night Time)-30,000/-
టిఫిన్ మాస్టర్ - 30,000/-
కర్రీస్ మాస్టర్ - 30,000/-



కేవలం శాఖాహార వంటలు మాత్రమే!
పనిచేయవలసిన ప్రదేశం: గుంటూరు
మగవారు మాత్రమే కావలెను
>> నెల ముందు నోటీసు పీరియడ్ ఇచ్చి మానేసే సదుపాయం కలదు
>> నాన్ లోకల్ నుంచి వచ్చిన వారిలో పనిచేయు వ్యక్తికి మాత్రమే భోజన వసతి కల్పించబడును.
PAWAN ADS
MASTER MINDS CA · CMA · CS · MEC · CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
87906 59728

వేధించారా.. వేటాడేస్తుంది!

న్యూస్‌టుడే - నెహ్రూనగర్ (గుంటూరు)

- మహిళలు, యువతుల రక్షణకు డ్రోన్ వ్యవస్థ
- విద్యాసంస్థల వద్ద ప్రత్యేక నిఘా

అమ్మాయిలు కనిపిస్తే చాలు వేధించే ఆకతాయిలు ఇకపై కటకటాలు లెక్కించాల్సిందే.

కళాశాలలు.. రద్దీ ప్రాంతాలు.. వ్యాపార సముదాయాలు.. ఇలా ప్రతిచోటా వారిని నిఘా కళ్లు వెంటాడుతూనే ఉంటాయి.

ఎస్పీ సతీష్‌కుమార్ నిర్ణయం మేరకు డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. ఎవరైనా మహిళలు, యువతుల జోలికెళ్లినట్టు తెలిస్తే సమీపంలోని పోలీసు సిబ్బంది ఆగమేఘాలపై వచ్చి వారి భరతం పడతారు. ప్రధానంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల వద్ద విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక్కడ డ్రోన్ కెమెరాలతో నిరంతర కాపలాకు శనివారం శ్రీకారం చుట్టారు.

ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో విద్యాసంస్థలతోపాటు బస్టాండ్, పార్కులు, వ్యాపార సముదాయాల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. సీఐలు నారాయణస్వామి, కృష్ణయ్య, ఎస్సైలు తరంగిణి, శిరీష పలకలూరురోడ్డులోని విజ్ఞాన్ కళాశాల, ఎస్ఆర్, నారాయణ కళాశాలలతోపాటు గుజ్జనగుండ్ల సెంటర్ జేకేసీ రోడ్డులో డ్రోన్ కెమెరాలను ఎగరేశారు. ఆకతాయిలు, ఈవ్‌టీజింగ్ చేసేవారు, అనుమానాస్పద వ్యక్తుల గురించి నిశితంగా పరిశీలించారు. కళాశాలల సమీపంలో, వెనక ప్రాంతాల్లో మద్యం తాగుతున్నవారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మహిళా శక్తి బృందాలను కూడా ఆయా ప్రాంతాల్లో నియమించారు. ఒకరిద్దరు పోలీసు దుస్తుల్లో. . మరికొంతమంది సాధారణ వ్యక్తుల మాదిరిగా విద్యార్థినులతో ఉంటూ.. అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి పెట్టారు.

డ్రోన్ కెమెరాతో మందుబాబులను గుర్తించిన పోలీసులు

మహిళల భద్రతపై దృష్టి పెట్టాం - ఎస్పీ సతీష్‌కుమార్

మహిళల రక్షణ, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నాం. అందుకోసమే విద్యాసంస్థల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాం. పలు కళాశాలల వద్ద మూడు కెమెరాలతో కాపలా ఉంచాం. మిగిలిన విద్యాసంస్థల వద్ద కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తాం. ఈవ్‌టీజింగ్, ర్యాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్, తాగుబోతుల ఆగడాలు, ర్యాగింగ్ నిరోధంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.

జోరుమీదున్న మొక్కజొన్న

ఈనాడు - అమరావతి

పెరిగిన ధర

బహిరంగ మార్కెట్లో మొక్కజొన్న ధర క్రమంగా పెరుగుతోంది. గిరాకీకి తగ్గట్టుగా సరఫరా లేకపోవడం... కొనుగోలుదారులు ఆసక్తి చూపుతుండడంతో మార్కెట్ పరిస్థితి ఆశాజనకంగా ఉంది. తెలంగాణతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్లో వేసిన పంట వర్షాభావం కారణంగా దెబ్బతినడం, దిగుబడులు ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అటు రైతులు మంచి ధర కోసం వేచి చూసే ధోరణిలో ఉన్నారు. నెల రోజుల కిందట క్వింటాలు ధర రూ. 2,250 ఉండగా.. 15 రోజుల నుంచి పెరుగుదల కనిపిస్తోంది. ప్రస్తుతం రూ. 2,500 పలుకుతోంది. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే ధర రూ. 2,600 మార్కును దాటొచ్చని మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామం పంటను నిల్వ చేసిన రైతులకు కలిసొచ్చింది. గతేడాది ఇదే సమయంలో క్వింటా ధర రూ. 2,750 పలికింది.

గిట్టుబాటయ్యేదాకా...

సాధారణంగా పంట చేతికొచ్చిన వెంటనే మొక్కజొన్న రైతులు విక్రయించేస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో డెల్టా, సాగర్ కాలువల కింద ఏప్రిల్‌లో పంట చేతికొస్తుంది. ఆ నెలాఖరు నుంచి విక్రయాలు మొదలై మే నెల నాటికి చాలావరకు పూర్తవుతాయి. కొంతమంది మాత్రమే నిల్వ చేస్తారు. ఈ ఏడాది 30 నుంచి 35 శాతం మంది రైతులు మాత్రమే పంటను విక్రయించారు. మిగిలినవారు మంచి ధర కోసం వేచి చూస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో వ్యాపారులు ఆశించిన మేర సరకు లభ్యత లేదు. ఉమ్మడి జిల్లాలో కొంతమంది పెద్ద రైతులతోటి కర్షకుల నుంచి పంట కొనుగోలు చేసి నిల్వ చేస్తుంటారు.

పెరుగుతున్న వినియోగం

మొక్కజొన్న గింజలను ప్రధానంగా ఆహారంలో భాగంగా వినియోగిస్తారు. పిండి ద్వారా అనేక ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. ఉప ఉత్పత్తుల తయారీ కూడా పెరిగింది. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పిండికి డిమాండ్ ఉంది. కోళ్ల దాణా తయారీలో బియ్యం, నూకలు, తవుడు, సోయాబీన్‌తోపాటు మొక్కజొన్న కూడా వాడుతున్నారు. ఇథనాల్, మద్యం తయారీలోనూ వినియోగం పెరిగింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి డిమాండ్ ఉండడంతో జిల్లా నుంచి వ్యాపారులు అక్కడికి రవాణా చేస్తున్నారు.

నడిరోడ్డుపై ఈతకొలను!

ఇక్కడేదో భారీ వర్షం కురిసిందనుకునేరు. మండుతున్న ఎండల్లో రహదారులను ఈతకొలనులుగా మార్చిన ఘనత గుంటూరు నగరపాలక సంస్థదే. నగరంలోని నెహ్రూనగర్ ప్రధాన రహదారిపై మంచినీటి పైపుల లీకేజీల కారణంగా నిత్యం ఇదే పరిస్థితి. ఏడాది క్రితం రోడ్డు మధ్యలో పెద్ద గుంతలు తవ్వి కొత్త పైపులైను పనులు చేశారు. ఆనాటి నుంచి పదుల సంఖ్యలో తాగునీటిపైపుల లీకేజీల కారణంగా నీరు ఇలా రోడ్లపై ప్రవహిస్తోంది. ఇది ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నా.. యంత్రాంగం తనకేమీ పట్టనట్టు వదిలేసింది.

- ఈనాడు గుంటూరు

శుభాభినందనలు
రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లాండ్ (R.C.S.), లండన్ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో RCS ప్రెసిడెంట్ మిస్టర్ టిమ్ మిచెల్ చేతుల మీదుగా FRCS మరియు ISTP ఫెలోషిప్‌ను అందుకున్న ప్రముఖ న్యూరో సర్జన్
డా. హేమంత్ ఉప్పుటూరి గారికి
MBBS (Gold Medalist), MS General Surgery,
MCh. Neuro Surgery (CMC Vellore),
FRCS Neuro Surgery (England),
Fellowship in Neuro Oncology (Liverpool, UK),
Fellowship in Complex Spine Surgery (RCS England),
Fellowship in Endoscopic Spine Surgery (Herne, Germany)
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
- మేనేజ్‌మెంట్ & స్టాఫ్
అమృత హాస్పిటల్స్ | NeuroCure™ Centre for Advanced Brain and Spine Care | ANJIO CARE HEART & VASCULAR INSTITUTE | SKIN PERFECT
ఓల్డ్‌క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు-522001. ✆ 90321 51161
NAVAYUGA ADS

స్వచ్ఛతకు కేంద్ర పురస్కారం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ (గుంటూరు)

పరిశుభ్రత నగరాల జాబితాలో గుర్తింపు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరపాలక సంస్థ మెరుగైన పనితీరు కనబరిచింది. ఈ ఏడాది 3 నుంచి 10 లక్షల జనాభా ఉన్న నగరాల్లో స్వచ్ఛభారత్ సూపర్ లీగ్ - స్వచ్ఛలీగ్ సిటీస్ విభాగంలో పురస్కారానికి ఎంపికైంది. ఈ నెల 17న దిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్వచ్ఛ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. పారిశుద్ధ్యం... ప్రజారోగ్య వ్యవస్థల మెరుగుకు క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో 2023లో జాతీయస్థాయిలో 108వ స్థానం దక్కగా.. గతేడాది 17వ స్థానానికి ఎగబాకింది. చెత్త లేని నగరంగా తీర్చిదిద్దేందుకు, బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా మార్చేందుకు జీఎంసీ పరిధిలో విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు క్షేత్రస్థాయిలో దిద్దుబాటు చర్యలు తీసుకోవడంతో పరిస్థితి మెరుగుపడింది.

రహదారిని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

★ గతంలో ఉన్న 23 పారిశుద్ధ్య డివిజన్లను మార్చి పరిపాలన, పర్యవేక్షణ సౌలభ్యం కోసం 57 డివిజన్లుగా చేశారు. అవసరమైన సిబ్బంది, పనిముట్లు, వాహనాలను అందించారు.

★ ఉదయం తెల్లారేసరికి ప్రధాన, అంతర్గత రహదారులు, వీధులను శుభ్రం చేయించడంతోపాటు మధ్యాహ్నం వేళల్లో సైడు కాలువల్లో పూడికలు తీయించేందుకు గ్యాంగ్‌వర్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

★ ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త సేకరణ వందశాతం జరిగేలా చర్యలు తీసుకున్నారు. నాలుగు చోట్ల గార్బేజి ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

★ వందరోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు ద్వారా ఫలితాలు సాధించారు.

ప్రజారోగ్యం.. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇచ్చాం

- కోవెలమూడి రవీంద్ర, మేయర్

మేయర్‌గా బాధ్యతలు స్వీకరించాక ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పని చేస్తున్నాం. కొన్నివర్గాల నుంచి విమర్శలు వస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి డివిజన్లవారీగా పచ్చదనం వృద్ధికి, పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేస్తున్నాం.

సూక్ష్మస్థాయిలో పరిశీలన చేశాం

- కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రతీ డివిజన్లో సూక్ష్మస్థాయిలో పరిశీలన చేశాం. స్వచ్ఛత సాధనకు ప్రజా భాగస్వామ్యం కీలకం కాబట్టి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. వీధులను చెత్తరహితంగా మార్చాం. డంపర్‌బిన్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ప్రజాప్రతినిధుల సహకారంతో పారిశుద్ధ్య వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తాం.

(c) eenadu

ఎన్‌సీసీ క్యాడెట్ల సామగ్రి, నిధుల స్వాహా!

ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

వెనిగండ్ల (పెదకాకాని), న్యూస్‌టుడే

వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్ల దుస్తులు, షూస్, బెల్టులు, టోపీలు వంటి 13 రకాల సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన నగదును పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు స్వాహా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ తీసుకుంటున్నారు. సీనియర్ క్యాడెట్ దుస్తుల కోసం రూ.4400, జూనియర్‌కి రూ.3800 చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. ఒక బ్యాచ్‌లోని క్యాడెట్లు వాడిన దుస్తులు మరో బ్యాచ్‌కి ఇచ్చి 50 మంది క్యాడెట్ల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిన సుమారు రూ.2 లక్షలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియకుండా పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయుడు తీసుకున్నారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా అతడు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఆ సమయంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు చెందిన దుస్తులు, షూస్, టోపీలు వంటి 13 రకాలు సామగ్రిని గోతాల్లో కట్టకట్టుకొని ఆటోలో పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడికి సైతం చెప్పలేదు.

ఇలా తెలిసింది.. వెనిగండ్ల పాఠశాల నూతన వ్యాయామ ఉపాధ్యాయుడిగా గోపీ ఇటీవల విధుల్లో చేరారు. 'ఎ' ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ఎన్‌సీసీ దుస్తులు అందుబాటులో ఉంచుకోవాలని క్యాడెట్లకు చెప్పగా వారు తమ వద్ద లేవని, పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు తీసుకెళ్లారని చెప్పారు. కచ్చితంగా దుస్తులు ఉండాలని లేకుంటే ధ్రువపత్రాలు ఇవ్వరని ప్రస్తుత పీఈటీ తెలిపారు. ఈ విషయాన్ని క్యాడెట్లు వారి తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో వారు ఈ నెల 11న అతను పనిచేస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి పూర్వ పీఈటీని నిలదీశారు. తొలుత సామగ్రి అంతా నాదేనని బుకాయించాడు. పిల్లల ఖాతాల్లో జమైన ఎన్‌సీసీ నగదు ఎందుకు తీసుకున్నారని గట్టిగా ప్రశ్నించగా త్వరలో అన్నీ ఇచ్చేస్తానని చెప్పారు. స్కౌట్స్ అండ్ గైడ్‌లో చేరిన 16 మంది పిల్లల వద్ద రూ.500 చొప్పున వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా పాఠశాలలోని ఎన్‌సీసీ క్యాడెట్ల నగదు, సామగ్రిని పూర్వపు పీఈటీ తీసుకున్నారని వారి తల్లిదండ్రులు నాకు చెప్పారు. దీనిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదు. ఎవరైనా చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా.

-తిరుపతిరావు, ప్రధానోపాధ్యాయుడు వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల

సొమ్మంతా... ఎక్కడికి తరలింది?!

- అద్విక కుంభకోణంలో బ్యాంకు ఖాతాల పరిశీలన
- కీలక వ్యక్తుల ఆస్తుల చిట్టా తీస్తున్న పోలీసులు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-పటమట

అధిక వడ్డీ ఆశచూపి అద్విక ట్రేడింగ్ పేరుతో రూ.కోట్లలో వసూలు చేసిన సొమ్ము ఎక్కడికి తరలిపోయిందనే కోణంలో పోలీసులు దృష్టి సారించారు. ఇప్పటికే సంస్థతోపాటు ఏజెంట్ల బ్యాంకు ఖాతాలు, వారి లాకర్లను కూడా ఫ్రీజ్ చేశారు. ఖాతాల్లోని ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వచ్చింది ఎంత? బదిలీ అయింది ఎంత? అనే లెక్కలు తీస్తున్నారు. పలువురు ఏజెంట్లకు దక్కాల్సిన దాని కంటే పెద్ద మొత్తంలో కమీషన్ పంచేసినట్లు గుర్తించారు. ఇలాంటి వారిని పిలిపించి అధికంగా తీసుకున్న మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సొమ్మును బాధితులకు ఇప్పించనున్నట్లు తెలిసింది. బాధితులకు న్యాయం చేసేలా అడుగులు వేస్తున్నారు. డిపాజిటర్ల నుంచి రూ.328 కోట్లు వరకు వసూలు చేసినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు. ఇందులో రూ.210 కోట్లు డిపాజిటర్లకు చెల్లించినట్లు తేలింది.

ఖజానా బ్యాంకులో చిక్కుకుపోయిన సొమ్ము దుబాయ్‌లోని ఖజానా బ్యాంకులో ట్రేడింగ్ పేరిట ఖాతాలు తెరిచాడు.. . ఆదిత్య. ప్రారంభంలో రూ.45 కోట్లు పెట్టుబడి పెట్టాడు. రూ. 20 కోట్ల మేర నష్టం వచ్చిందని విచారణలో పోలీసులకు చెప్పాడు. మిగిలిన సొమ్ము బ్యాంకులో చిక్కుకుపోయింది. ఈ బ్యాంకు ఆరోమా బ్యాంకుగా మారింది. ఖాతాలను రెన్యువల్ చేయకపోవడంతో.. అవి నిర్ధకంగా మారాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడి బ్యాంకుకు లేఖలు రాశారు. ఖాతాలను క్రియాశీలకంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మల్టీ బ్యాంకులో రూ.25 కోట్లు పెట్టుబడికి రూ.20 కోట్ల వరకు లాభం వచ్చింది.

ఆస్తుల గుర్తింపునకు చర్యలు

అద్విక కుంభకోణంలో నిందితులు, ఏజెంట్ల ఆస్తులను జప్తు చేసేందుకు పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి లేఖలు రాశారు. ఆదిత్య, అతని భార్య, సంస్థలో కీలక పాత్ర పోషించిన సలహాదారులు, ఉద్యోగులు, ఏజెంట్లు.. దాదాపు 30 మందిని గుర్తించారు. వీరి పేర్లతో కూడిన జాబితాను రిజిస్ట్రేషన్ల శాఖకు పంపించారు. ఈ పేర్లతో ఎక్కడైనా ఆస్తులు ఉంటే గుర్తించి వివరాలు అందజేయాలని, అవి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. త్వరలో వీరి ఆస్తుల జాబితా పోలీసులకు చేరనుంది.

ఉద్యోగాలకు ఎంపికైన వారితో సుధేష్ఠసేన్, పక్కన రమేష్‌కుమార్, షాహబాజ్ హనూర్ తదితరులు

అంకితభావంతో పనిచేయండి

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్తగా ఆలోచిస్తూ ప్రజలకు సేవ చేయాలని మండల రైల్వే అధికారి సుధేష్ఠసేన్ సూచించారు. రైల్ మహల్‌లో శనివారం జరిగిన రోజ్‌గార్ మేళాలో సుధేష్ఠసేన్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. తెలివితేటలు, ప్రతిభ ఆధారంగా ఎంపికైన మీరంతా వికసిత్ భారత్‌కు కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, నిజాయతీతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనే సంకల్పంతో ప్రధాని మోదీ ఈ రోజ్‌గార్ మేళాలను ఏర్పాటు చేశారన్నారు. దీనిద్వారా యువత ఎదగడానికి, దేశ సేవ చేయడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపికైన 40 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ఏడీఆర్ఎం రమేష్‌కుమార్, సీనియర్ డీపీవో షాహబాజ్ హనూర్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

'రైతు నేస్తం' పురస్కారాలు-25కు దరఖాస్తుల ఆహ్వానం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: రెండు తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కుటుంబ మాసపత్రిక 'రైతునేస్తం పురస్కారాలు-2025' పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రైతునేస్తం మాస పత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబరులో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతోపాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ https://rythunestham.in/awards నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దానికి పరిశోధన వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్టు 31లోగా ఎడిటర్, రైతునేస్తం 6-2-959 దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004కు (లేదా) రైతు నేస్తం ఫౌండేషన్, డోర్ నంబర్: 8-198, కొర్నెపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా- 522 017 చిరునామాకు (లేదా) editor@rythunestham.in కు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 97053 83666(ఆంధ్రా), 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

హరిత అమరావతే లక్ష్యం



మొక్కల పెంపకంలో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఏడీసీ ఛైర్‌పర్సన్ డి.లక్ష్మీపార్థసారథి

తుళ్లూరు: అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్మికులు పనిచేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి. లక్ష్మీపార్థసారథి సూచించారు. సచివాలయం సమీపంలోని ఏపీ సీఆర్డీఏ నర్సరీలో అమరావతి గ్రీన్ ప్రాజెక్టులో భాగంగా రాజధాని 29 గ్రామాల నుంచి ఎంపిక చేసిన మహిళలకు 21 రోజులుగా మొక్కల పెంపకంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం మొదటి బ్యాచ్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిని పచ్చదనంతో తీర్చిదిద్దటానికి సుమారు మూడు లక్షల మొక్కలు అవసరం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా వినూత్న జాతుల వృక్షాలు, మొక్కలను అమరావతి నగరంలో పెంచేలా ప్రతి గార్డెనర్ కృషి చేయాలని కోరారు. అర్బన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కె.వి శ్రీనివాసులు, సీఆర్డీఏ హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ ఎం. హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టండి.. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గుత్తేదారు సంస్థలు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఏడీసీ ఛైర్‌పర్సన్ డి. లక్ష్మీపార్థసారథి ఆదేశాలు జారీ చేశారు. శనివారం రాజధానిలో ఆర్‌వీఆర్ సంస్థ చేపడుతున్న ఎన్-14, ఈ-8, ఈ-6, ఎన్-7, 10, 11 రహదారుల నిర్మాణ పనులను, భద్రతా చర్యలను ఆమె పరిశీలించారు. ప్రపంచ బ్యాంకు నిబంధనలను పాటిస్తూ కార్మికులకు మెరుగైన ఆహార, వసతి సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్లతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏడీసీ ముఖ్య ఇంజినీర్ ఆర్.గోపాలకృష్ణారెడ్డి, ఎస్ఈలు నరసింహమూర్తి, నరసింహారావు, వి.శ్రీనివాసరావు, ఈఈలు బసవేశ్వరరావు, రమేష్, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు ఏడు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. ప్రత్తిపాడు మండలంలో 20.2, పొన్నూరు 19.4, కాకుమాను 18.6, పెదనందిపాడు 16.4, వట్టిచెరుకూరు 5, తుళ్లూరు 1.8, చేబ్రోలు 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఏఎన్ఎంలకు బదిలీల ఉత్తర్వులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పనిచేస్తున్న వారికి బదిలీల ఉత్తర్వులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి జారీచేశారు. అయినప్పటికీ ఇప్పటికీ కొందరు మార్పులు, చేర్పుల కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సోమవారం అందరూ వారికి కేటాయించిన సచివాలయాల్లో చేరాల్సి ఉంది.

ఆర్థిక సంఘం నిధుల విడుదలకు వినతి

కలెక్టరేట్(గుంటూరు): రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్‌ప్రతాప్‌కు వినతిపత్రం అందించినట్లు అఖిలభారత పంచాయతీ పరిషత్తు(దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1121 కోట్లు రాష్ట్రానికి పంపినా, రాష్ట్ర ఆర్థికశాఖ ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలిపారు. దీంతో పంచాయతీలు, స్థానిక సంస్థలు నిధులు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలు, పంచాయతీలలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలకు ఆహ్వానం

గుంటూరు సాంస్కృతికం: ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలు-2025కు రచయిత్రుల నుంచి కథా సంపుటాలను పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తెలిపారు. 2021-24 సంవత్సరాల మధ్య ఉభయ తెలుగు రాష్ట్రాలు, రాష్ట్రేతరులు, ఇతర దేశాల్లో స్థిరపడిన రచయిత్రులు తమ ముద్రిత సంపుటాలను పోటీకి పంపవచ్చన్నారు. మొదటి బహుమతి రూ.పది వేలు, ద్వితీయ బహుమతి రూ.5000 ఉంటుందన్నారు. తమ కథా సంపుటాలు 4 ప్రతులను డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 202 శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ, 2వ లైను, రామయ్యనగర్, ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా, ఫోన్ నెంబర్ 9849799711కు పంపాలని కోరారు. రచయిత్రులు తమ రచనలను ఆగస్టు 9వ తేదీ లోగా పంపించాలి. నవంబర్ 7న గుంటూరులో జరిగే ఆచార్య రంగా జయంతి వేడుకల సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం, సన్మానం ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9849497739 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

అక్రమ కంటైనర్ తొలగింపు

'ఈనాడు' చిత్ర కథనానికి స్పందన

జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రాంగణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన కంటైనర్‌ను తొలగించి తరలిస్తున్న దృశ్యమిది. 'అక్రమ కంటైనర్ .. నిబంధనలు బేఖాతర్' శీర్షికన ఈ నెల 10న 'ఈనాడు' ప్రచురించిన చిత్ర కథనానికి కలెక్టర్ నాగలక్ష్మి స్పందించారు. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను తొలగించాలని ఆదేశించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. - ఈనాడు గుంటూరు

ఉపాధ్యాయులకు ప్రయోజనాలు అందిస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. వేదికపై హైమారావు, శ్రీనివాసరాజు, డాక్టర్ రామకృష్ణ, అశోక్‌బాబు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం గవర్నర్‌పేటలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు. ఆలపాటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎంతో మానసికంగా వేధించిందని, వారి ఆర్థిక సౌలభ్యాలను చాలా తగ్గించిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రయోజనాలు వస్తాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు మాట్లాడుతూ.. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నిర్మాణాత్మకంగా అన్ని జిల్లాల్లో శాఖలు ఏర్పాటు చేసి.. ఒక బలమైన సంఘంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా 100 శాతం పూర్తి చేశామని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ.. మినిమం టైం స్కేల్, ఉపాధ్యాయులు వారి సొంత మండలాల్లో పనిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. పీఆర్సీ కమిటీ వేయాలని సూచించారు. విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేసి, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు.. విద్యా, ఆర్థిక, సామాజిక అంశాలపై పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. కార్యక్రమంలో 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కార్మెల్ మాత ఉత్సవాలు



ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం కార్మెల్ మాత ఉత్సవాలకు ఏర్పాటు ముమ్మరంగా సాగుతున్నాయి. ఏటా జులై 14, 15, 16 తేదీల్లో మూడు రోజులు పాటు సాగే ఈ ఉత్సవాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇప్పటికే ప్రత్యేక ప్రార్థనలు కొనసాగుతున్నాయి. భక్తులు మెట్ల మార్గం ద్వారా కొండపైకి వెళ్లి మాతను దర్శించుకుని..కొబ్బరి కాయలు, కొవ్వొత్తులు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. బాలయేసు కథెడ్రల్ దేవాలయం విచారణ గురువు ఫాతిమా మర్రెడ్డి ఆధ్వర్యంలో 15వ తేదీ సాయంత్రం దివ్యసత్ప్రసాద ప్రదక్షిణ, అఖండ జపమాల, 16న దివ్యబలిపూజ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య హాజరుకానున్నారు.

వాకథాన్ ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్

ప్రోస్టేట్ సమస్యలపై అవగాహన అవసరం

మంగళగిరి, న్యూస్‌టుడే: విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనైటో యూరినరీ సర్జరీ ఆధ్వర్యాన ప్రోస్టేట్ సమస్యలపై అవగాహన కల్పిస్తూ శనివారం ఉదయం మంగళగిరి ఎయిమ్స్ నుంచి 2.5 కిలోమీటర్లు వాకథాన్ నిర్వహించారు. 36వ సదరన్ యూరాలజిస్టుల అసోసియేషన్ వార్షిక సదస్సు మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద ఉన్న సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 11వ తేదీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంగళగిరి ఎయిమ్స్ నుంచి సీకే కన్వెన్షన్ వరకు యూరాలజిస్టులు శనివారం వాకథాన్ నిర్వహించారు. వైద్యులు ప్రశాంత్‌కుమార్ కాసరనేని, అజయ్‌కుమార్, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చెంగల్‌రాయన్, అమర్‌నాథ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పులిచింతలకు నీటి విడుదల

రెంటచింతల: ఎగువనున్న శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి భారీగా నీరు చేరుతోంది. దీంతో సత్రశాల టెయిల్‌పాండ్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు కృష్ణా జలాలు విడుదల చేసినట్లు ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. డ్యాం క్రస్టుగేట్లు రెండు మీటర్లు ఎత్తారు. తద్వారా 11,320 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ఛానల్ నుంచి 8,757 క్యూసెక్కులు విడుదల చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

sbi.06830@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

[illegible]

రిజర్వు ధర: రూ.2,23,00,000/- ధరావత్తు: రూ.22,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

ఇ-వేలం తేదీ: 08-08-2025 సమయం ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ప్రతి 5 ని.ల అపరిమిత పొడిగింపుతో

ధరావత్తు, కెవైసి & ప్రూఫ్స్ సమర్పించుటకు చివరి తేదీ : 07-08-2025 సా. 4 గం.ల లోపు

[illegible]

స్థలం : గుంటూరు, తేది : 09-07-2025

లైబ్రరీ సైన్స్ అధ్యాపకులకు ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నతులు కల్పించాలి

మాట్లాడుతున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాదరావు

నగరంపాలెం, న్యూస్‌టుడే: లైబ్రరీ సైన్స్ అధ్యాపకులకు ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నతులు కల్పించాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాదరావు కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాదరావు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో 26 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.తాతారావు, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.రమేష్‌బాబు, ఎం.వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాటలతో మోసగించి.. నగదుతో ఉడాయించి..

కృష్ణలంక, న్యూస్‌టుడే: కార్లు తాకట్టు పెట్టి నగదు తీసుకుని మోసానికి పాల్పడ్డ ఘటనలో కృష్ణలంక పోలీసులకు చిక్కిన యశ్వంత్.. మరి కొంతమందిని మోసగించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు తేలింది. నెల్లూరు జిల్లా ఉలవపాడుకు చెందిన యశ్వంత్, అతడి తమ్ముడు దీపక్, తండ్రి శ్రీనివాసరావు.. వివిధ మోసపూరిత విధానాలతో హైదరాబాద్, విజయవాడ, రేపల్లె, హనుమాన్‌జంక్షన్, తాడేపల్లి, మంగళగిరి తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు వసూలుకు పాల్పడ్డారు. వారిని మీడియాకు చెందిన వ్యక్తిగా చెప్పుకునే దేవ్ నడిపిస్తున్నట్లు తెలుస్తుండగా.. అతడితో సుమారు 90కి పైగా యూపీఐ లావాదేవీలు జరిపి సుమారు రూ.31,93,500 చెల్లించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కొందరు బాధితులు శనివారం కృష్ణలంక పీఎస్‌కు రాగా.. వారిని తమ పరిధిల్లోని స్టేషన్లకు పంపించారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 88/-. * 12-7-25న 100 గుడ్లధర రూ.525గా గమనించగలరు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పద్మావతి (పాతచిత్రం)

పట్టాభిపురం: అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లికి చెందిన తన్నెబోయిన పద్మావతి (50) భర్త బ్రహ్మం ఏడు సంవత్సరాల కిందట మృతి చెందారు. ఆమె కుమార్తెను ఇబ్రహీంపట్నంకు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. ప్రస్తుతం ఆమె ఒక్కరే సత్తెనపల్లిలో నివాసం ఉంటున్నారు. రియల్‌ఎస్టేట్ మధ్యవర్తిగా పనిచేస్తున్నారు. ఆమె బంధువులు గుంటూరు బ్రాడీపేటలో నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం సత్తెనపల్లి నుంచి వచ్చిన ఆమె పెదపలకలూరులో ఆటో దిగి మయూరి టిఫిన్ సెంటర్ వద్ద గారెలు పార్సిల్ కట్టించుకున్నారు. అప్పటివరకు సీసీ ఫుటేజ్ ఉంది. గుర్తుతెలియని మహిళ మృతదేహం పలకలూరురోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాల వసతిగృహం సమీపంలో పడి ఉందని సమాచారం రావడంతో నల్లపాడు సీఐ వంశీధర్‌తో పాటు క్లూస్‌టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించింది. మహిళ నోటి నుంచి రక్తం కారుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీఆర్వో సుధీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు మొదట గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత పోలీసుల దర్యాప్తులో ఆమె సత్తెనపల్లికి చెందిన పద్మావతిగా తేలింది. లభించిన వివరాల మేరకు బ్రాడీపేటలో ఉంటున్న ఆమె బంధువులకు సమాచారం ఇచ్చారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ మధ్యవర్తిగా చేస్తున్న క్రమంలో ఎవరితోనైనా విభేదాలు వచ్చి హత్య చేసి ఉంటారేమోనని పోలీసులు భావిస్తున్నారు. ఆ దిశగా కూడా కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ వంశీధర్ తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

ప్రమాదకరంగా ఇసుక నిల్వలు

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు-పెదనందిపాడు ప్రధాన మార్గంలోని ఉప్పరపాలెం రహదారి మధ్యలో స్థానికులు ఇసుక నిల్వ చేశారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది కసుకర్రు-సీతారామపురం మధ్య రహదారిపై గులక రాళ్లు నిల్వ చేయడంతో అవి కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకుడు జారిపడి మృతి చెందాడు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

పెదకాకాని: వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పెదకాకాని ఎస్సై మిరాజ్ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తక్కెళ్లపాడు చెందిన పోతూరి సోమయ్య (70) మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. గత మే 18న గ్రామంలో చౌడమ్మతల్లి జ్యోతుల మహోత్సవానికి వెళ్లి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేదు. భార్య శివనాగేంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.(క్వింటా)



అత్యధికం: 2200
అత్యల్పం: 1400
సగటు: 1800

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

పొన్నూరు, న్యూస్‌టుడే: ? పొన్నూరు 19వ వార్డులో రహదారుల మధ్య అనుసంధానం చేయలేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- ఎన్.డేవిడ్** ✔ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- జంగం అపర్ణ, సహాయ ఇంజినీరు**

? పొన్నూరు నేతాజీనగర్‌లో మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి. దుర్వాసన వస్తోంది. **- పి.బాలాజీ, నేతాజీనగర్**

✔ వ్యర్థాలను తొలగిస్తాం. **- శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖ అధికారి**

? తెనాలి చెంచుపేటలోని విద్యుత్తు కార్యాలయంలో బిల్లులు చెల్లించే కేంద్రం ఒకటే తెరిచి ఉంటుంది. మిగిలినవి మూసి ఉంటున్నాయి. బిల్లులు కట్టడానికి వచ్చిన వారు గంటల కొద్ది వేచి చూడాల్సి వస్తుంది. **- సుబ్రహ్మణ్యం, చెంచుపేట**

✔ అవసరాన్ని బట్టి కేంద్రాలను పెంచుతాం. సమస్యను పరిష్కరిస్తాం. **- వి.వి.చిరంజీవి, విద్యుత్తు విభాగ ఈఈ**

స్పందనకు వందనం

- పొన్నూరు పట్టణ పరిధిలోని వడ్డిముక్కల రోడ్డులో పేరుకుపోయిన చెత్తపై అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికుల చేత తొలగించారు. **- పొన్నూరు, న్యూస్‌టుడే**
- తెనాలి తాలూకా ఉన్నత పాఠశాల రోడ్డులో కొత్తగా ఆక్రమణలు వెలిశాయని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణ ప్రణాళికా విభాగ సిబ్బంది వాటిని తొలగించారు.
- తెనాలి పట్టణ నాజరుపేటలో తాగునీరు సరిగ్గా రావడం లేదని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది క్షేత్ర పర్యటన ద్వారా సాంకేతిక సమస్యను గుర్తించి సరిచేశారు, సమస్య పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

'అక్రమ తవ్వకాలకు పాల్పడితే సహించం'

కొల్లిపర, న్యూస్‌టుడే: డంపింగ్ యార్డుల్లో ఇసుక తరలింపులపై నిరంతర నిఘా ఉంచాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కొల్లిపర కృష్ణానది పరివాహక ప్రాంతంలోని డంపింగ్ యార్డును శనివారం పరిశీలించారు. గృహ నిర్మాణాలకు ఎగుమతి చేస్తున్న ఇసుక వివరాలను, రికార్డులను పరిశీలించారు. వసూలు చేస్తున్న సొమ్ము వివరాలను లారీ యజమానుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. పొంతనలేని ఇసుక నిల్వల వివరాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సంబంధిత సిబ్బంది పర్యవేక్షణపై అసహనం వ్యక్తం చేశారు. తొలుత రికార్డులను స్వాధీనం చేసుకున్నప్పటికీ అనంతరం సంబంధిత సిబ్బందికి రికార్డులు అందజేశారు. అక్రమ ఇసుక తవ్వకాలకు, తరలింపులకు పాల్పడి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తే సహించబోమని పేర్కొన్నారు. డీఎస్పీ జనార్దనరావు, సీఐ రమేష్, ఎస్సై కోటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శతాబ్ది ఉత్సవాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి టౌన్ చర్చి శతాబ్ది ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఆరాధనలకు హాజరయ్యారు. ప్రేమ విందు నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

ఉండొద్దంటే.. ఉంటున్నారు..!

శిథిలావస్థలో పోలీసు సిబ్బంది నివాస సముదాయాలు

పొన్నూరు, న్యూస్‌టుడే

పోలీసు వసతి గృహాలు

నేరాల అదుపు.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసే పోలీసు సిబ్బంది నివాస గృహాలను 15 ఏళ్ల కిందట పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సుమారు 60 కుటుంబాలు ఉండేలా అన్ని వసతులతో నిర్మించారు. అప్పటి నుంచి సరైన నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. భవనాల శ్లాబులకు పగుళ్లు ఏర్పడ్డాయి. ఇక్కడ నివాసం ఉండేందుకు కొందరు సిబ్బంది భయపడి ఖాళీ చేశారు. చివరకు పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వసతి గృహాలను పరిశీలించమని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించగా.. వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాదకరంగా ఉన్నాయని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. అనంతరం వసతి గృహాల్లో ఉండే సిబ్బందిని హెచ్చరించి ఖాళీ చేయించి నివాస యోగ్యం కాదని హెచ్చరిక ప్రకటన రాయించారు. ఆయా భవనాల్లో పొన్నూరు అర్బన్, గ్రామీణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఉండటం లేదు. ఇక్కడి నుంచి బదిలీపై మరో స్టేషన్‌కు వెళ్లిన వారు ఉంటున్నారు. కొన్ని భవనాలు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం స్పందించి నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని పోలీసు సిబ్బంది కోరుతున్నారు. దీనిపై పొన్నూరు అర్బన్ సీఐ ఎల్.వీరానాయక్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కొద్ది కాలం కిందట తాను బాధ్యతలు తీసుకున్నానని, వసతి గృహంలో నివాసం ఉంటున్న వారి విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

తాడికొండ కళాశాలలోని కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆచార్య వెంకటేశ్వర్లు

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షలను సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా డిగ్రీ కళాశాల, ఏఎన్‌యు సమీపంలోని ప్రబల కళాశాలలోని కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 114 కేంద్రాల్లో సెమిస్టర్, వార్షిక, సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా చూచిరాతకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చే నెల ఏడు వరకు పరీక్షలు జరుగుతాయని సంచాలకుడు చెప్పారు.

వీవీఐటీయూలో 'ప్రహ్లాద భక్తి విజయం'



పుస్తకావిష్కరణ చేస్తున్న వాసిరెడ్డి విద్యాసాగర్, సింహ కౌటిల్య చౌదరి, కోగంటి రఘుకృష్ణ, నేతి విశ్వేశ్వరరావు

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)లో శనివారం కర్ణాటక సంగీత రత్న త్యాగయ్య రచించిన 'ప్రహ్లాద భక్తి విజయం' పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు సింహ కౌటిల్య చౌదరి, డెలైటు ఇండియా ఎగ్జిక్యూటివ్ మేనేజరు కోగంటి రఘుకృష్ణ, శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు హాజరయ్యారు. వీవీఐటీయూ, విశ్వసాహిత్య అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీసాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రహ్లాద భక్తి విజయం విశేషంగా ఆకట్టుకుంది.

వినికిడి సమస్యలపై అవగాహన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆడియోలజిస్ట్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినికిడి సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పలువురి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి నారాయణరావు, కాపూరి నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

అతిథి, సభ్యులకు సత్కారం

సంక్షేమ పథకాల అమల్లో నిర్లక్ష్యం వహించొద్దు

మంత్రి మనోహర్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రజలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమల్లో నిర్లక్ష్యం వహించొద్దని మంత్రి మనోహర్ అధికారులను ఆదేశించారు. శనివారం బాలాజీరావుపేట, మారీసుపేట పర్యటనకు వచ్చిన ఆయన్ను ప్రజలు కలిసి సమస్యలు వివరించారు. [illegible] చెల్లించాలని డిమాండ్ నోటీసు ఇచ్చారని పట్టణ బాలాజీరావుపేట మహిళ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్రమం తప్పకుండా శుభ్రం చేయని పక్కా కాలువలను ఆయనకు చూపారు. మారీసుపేట ఎన్‌సీఆర్ఎం హైస్కూల్ వెనుక పక్క వ్యర్థాలతో నిండి ముందుకు కదలని మురుగు కాలువ, పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టులను ఆయనకు చూపించి బాగు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఓ భవనం ముంగిట 20 నుంచి 30 అడుగుల దూరం అప్రోచ్ నిర్మించిన పక్కా కాలువను ఎలా శుభ్రం చేస్తారని పట్టణ ప్రణాళిక, శానిటేషన్ అధికారులను ప్రశ్నించారు. బదులివ్వకుండా నేల చూపులు చూశారు. [illegible] వారిని గుర్తించి ఇప్పించాల్సిన మీరు ఎందుకు నిర్లక్ష్యం [illegible] అధికారులను ఆయన ప్రశ్నించారు. ఇలాంటి విషయాలు మరోసారి తన దృష్టికి రావొద్దని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పారిశుద్ధ్య కార్మికుల హాజరు తీసుకొనే సమయంలో 60 మందిని చూపాలని ఆయన మున్సిపల్ అధికారులను సూచించారు. కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతిరావు, ఎంహెచ్‌వో మొవ్వా ఏసుబాబు, ఎంఈ పి.శ్రీకాంత్, డీఈఈ శ్రీనివాసులు, ఏఈలు సునీల్‌కుమార్, సూరిబాబు పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం జరగనీయం

పొన్నూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెదేపా గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మాచవరం గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా పాలనలో మాచవరం గ్రామంలోని ప్రధాన రహదారి గోతులమయంగా మారిందని, నిధులు మంజూరు చేయమని స్థానికులు కోరినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.25 లక్షలతో మరమ్మతులు చేయించినట్లు వెల్లడించారు. నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, చలంశెట్టి సీతారామయ్య, ఉమామహేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

మాచవరంలో కర పత్రాలు అందజేస్తున్న నాయకులు

అదుపు తప్పితే అంతే సంగతులు!

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరులోని ముబారక్‌నగర్, షాదీఖానా రోడ్డు, అబ్దుల్ కలాం మార్గం, జీబీసీ రహదారిలోని ప్రధాన మురుగు కాలువలపై స్థానికులు చెక్క వంతెనలు, బండలు ఏర్పాటు చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు కాలువలు నిండుగా ప్రవహించే సమయంలో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదు. గత వైకాపా పాలనలో సుమారు రూ.2 కోట్లతో సిమెంటు మురుగు నీటి కాలువల నిర్మాణం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఎక్కడా రక్షణ చర్యలు చేపట్టలేదు. దీనిపై పురపాలక సంఘం డీఈ పి.వెంకయ్య 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రభుత్వం ఏమైనా నిధులు మంజూరు చేస్తే ప్రమాదకరంగా ఉన్న మురుగు నీటి కాలువలపై ప్రజలు రాకపోకలు సాగించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

భయపెడుతున్న మురుగు నీటి కాలువలు

ముబారక్‌నగర్‌లో ఇలా..

పట్టణం: పొన్నూరు.
వార్డులు: 31
కుటుంబాలు: 19,075
జనాభా: 61,500
సిమెంటు మురుగు కాలువల పొడవు: 110 కిలోమీటర్లు

అడ్వకేట్ కమిషన్ సభ్యుడి పరిశీలన

డొంక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కృష్ణసాయి, అధికారులు, రైతులు, కళాశాల యాజమాన్యం

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు-నారాకోడూరు గ్రామాల మధ్య ఉన్న పోరంబోకు డొంకలోకి సెయింట్ మేరిస్ ఇంజినీరింగ్ కళాశాల మహిళా వసతి గృహం మురుగు విడుదల చేస్తున్న విషయమై కొద్ది రోజులుగా రైతులు, కళాశాల యాజమాన్యం మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కళాశాల యాజమాన్యం మురుగు పోయే మార్గం చూపాలని హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై కోర్టు అడ్వకేట్ కమిషన్‌ను నియమించింది. ఈ మేరకు శనివారం కమిషన్ సభ్యుడు కృష్ణసాయి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నివేదికను కోర్టుకు సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఎంపీడీవో ఊహారాణి, తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఈవోపీఆర్డీ రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు, రైతులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని.. రానున్న రోజుల్లో మరింత ప్రగతి దిశగా రాష్ట్రం పరిగెడుతోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం తెనాలి పట్టణ 8, 9 వార్డులు, మండలంలోని అంగలకుదురు గ్రామంలో పర్యటించారు. ఏడాది కాలంలో జరిగిన సంక్షేమం, రాష్ట్ర ప్రగతి అంశాలను ప్రజలకు తెలియచేశారు. స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

న్యాయం చేయాలని మంత్రిని కోరుతున్న వృద్ధురాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల స్థలాల పట్టాలపై సీఎం రంగుల బొమ్మలేసుకుని.. ప్రభుత్వ లేఔట్లలోని స్థలాలు చూపకపోవడం దురదృష్టకరమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయన శనివారం గుంటూరు జిల్లా తెనాలి బాలాజీరావుపేట, మారీసుపేటలో పర్యటించారు. ఓ వృద్ధురాలైన లబ్ధిదారు ఆయన్ను కలిసి ఇళ్ల స్థలాలు చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు కొంత సమయం ఇవ్వాలని ఇళ్ల స్థలాల భూముల కొనుగోలు, లబ్ధిదారుల ఎంపికలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరిపిస్తున్నట్లు ఆయన ఆమెకు వివరించారు. తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. పట్టణ బాలాజీరావుపేటలోని మున్సిపల్ ఖాళీ స్థలాలు అన్యాక్రాంతమైతున్నట్లు తెలిసి మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాటిని క్రీడా స్థలాలు, వార్డు సచివాలయాల శాశ్వత భవనాలకు వినియోగించాలని ఆయన అధికారులకు సూచించారు. వానాకాలంలోగా పట్టణంలోని పెద్ద కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని, ఇక పక్కా కాలువలపై దృష్టి సారించనున్నట్లు ఆయన వివరించారు. పట్టణ పారిశుద్ధ్యంలో కొన్ని లోపాలు గుర్తించినట్టు ఆయన స్పష్టం చేశారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడితో ఎస్సై ఆనంద్, సిబ్బంది

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తమిళనాడుకు చెందిన 35 సంవత్సరాల గోపి కూలి పనుల నిమిత్తం తమ గ్రామస్థులైన మరి కొందరితో కలిసి 2022లో తెనాలి అంగలకుదురులో ఉన్నాడు. ఆ సమయంలో మతిస్థిమితం సరిగ్గా లేని 21 సంవత్సరాల దివ్యాంగురాలిపై అత్యాచారం చేయగా గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు గుంటూరు న్యాయస్థానంలో విచారణ కొనసాగుతూ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో తనకు శిక్ష ఖరారు అవుతుందన్న భయంతో అతను వాయిదాలకు హాజరుకాకుండా నాలుగు నెలల క్రితం పరారయ్యాడు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం అతడి అరెస్టుకు వారెంట్ జారీ చేసింది. నిందితుడు తమిళనాడులో ఉన్నాడని గుర్తించి పోలీసులు అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకుని శనివారం గుంటూరు న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్సై ఆనంద్ వివరించారు. తమ స్టేషన్ నుంచి ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్సై వెంకటరమణ, కానిస్టేబుల్ సుబ్బారెడ్డి తమిళనాడు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని, వారికి ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేసినట్లు వివరించారు.

CHANGE OF NAME

I, **BOMMISETTI SUJATHA** (Old name) W/o **VENKATESWARA RAO**, R/o. D.No: 1-157, Near Saibaba Temple, Sangamjagarlamudi, Tenali Mandal, Guntur District, A.P. I have changed my name as **KESARLA VENKATA SUJATHA** (New Name) W/o **VENKATESWARA RAO**, Hereafter my name is known as **KESARLA VENKATA SUJATHA** (New Name) W/o **VENKATESWARA RAO**.

In The Court of the 2nd Addl. Civil Judge (Junior Division) Tenali
E.P. 18/2024 in O.S. 544/2023

Between:
Yarru Krishna Kumari ...DHR
Vs
Tullimilli Gopi ...JDR

ఈ పై నంబరు E.P.లో ఇస్తిహరు జారీ కాబడిన జప్తు ఖాయమైన షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ది. 02.08.2025 నకు వేలం వాయిదా అయి ఉన్నది. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

షెడ్యూల్ :

Item No.1:
Guntur District, Kollipara Sub District, Kollipara Mandal, Dantaluru Gram Panchayat Area, Dantaluru Village, D.No. 57/2 out of Ac 2.12 Cents, and Extent of Ac. 0.47 Cents, equivalent to 0.190 hectors of wet land, within the following boundaries: **East:** Irrigation Canal; **South:** Tullimilli Siva Venkateswara Rao's land: **West:** Tullimilli Sambaiah's land; **North:** Tullimilli Punyavathi Land.
D.H.R. Value: Rs. 6,00,000-00

Item No.2:
Guntur District, Kollipara Sub District, Kollipara Mandal, Dantaluru Gram Panchayat Area, Danthaluru Village, D.No. 56, Out of Ac. 2.50 Cents an extent of Ac 0.03 cents and D.No. 57/1 out of Ac. 2.36 Cents an extent of Ac. 0.45 1/4 Cents intotal Ac 0.48 1/4 Cents equivalent to 0.195 hectors of Wet land, within the following boundaries: **East:** Irrigation Canal: **South:** Marri Chittemma, Koteswaramma's land; **West:** Kota Ramachandra Murthy, Kota Subrahmanyam's land, Kota Anjaneyulu land; **North:** Tullimilli Nagaraju's land.
D.H.R. Value: Rs. 6,00,000-00
Item No. 1&2 D.H.R. Value: (6,00,000 + 6,00,000) = Rs. 12,00,000/-
వేలం తేది: 02.08.2025
Further Hearing Date: 08.08.2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు
చందు వెంకటేశ్వరరావు, DHR తరపు న్యాయవాది
Tenali, Ph: 94408 52446

విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు

మాట్లాడుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు పుస్తక భాండాగారాల నుంచి సరికొత్త రూపాన్ని సంతరించుకుని విజ్ఞాన కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని పలువురు ప్రముఖులు సూచించారు. శనివారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస వేదిక ఆధ్వర్యంలో మేధోమథనం పేరున నగరంలోని పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులతో సమావేశం జరిగింది. సమావేశానికి అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్రసాహిత్య పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఏ జాతి ప్రగతి అయినా విజ్ఞానం మీదనే ఆధారపడి ఉంటుందని, అందుకే విజ్ఞాన నిధులు వంటి గ్రంథాలయాలను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఒక్కరికే గ్రంథాలయ వ్యవస్థ మీద మంచి అవగాహన ఉందని, ఆయన ఒక్కరే గ్రంథాలయాలకు తగిన న్యాయం చెయ్యగలరని పేర్కొన్నారు. విప్లవ రచయితల సంఘం పూర్వ అధ్యక్షుడు సీఎస్సార్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రాధాన్యతలు మారిపోతున్న తరుణంలో వేదిక నిర్వాహకులు కూడా కొత్త విధానాలతో గ్రంథాలయ పునర్వికాస ఉద్యమాన్ని నడపాలన్నారు. డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ పెదనందిపాడులో 1910లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటికీ నిత్య పౌరసేవలందిస్తోందన్నారు. గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని ప్రభుత్వాలు భావించడం సబబు కాదన్నారు. కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ మన పొరుగున ఉన్న తమిళ, కన్నడ రాష్ట్రాల్లో గ్రంథాలయాల పరిస్థితికి, మన రాష్ట్రంలోని పరిస్థితికి ఎంతో తేడా ఉందన్నారు. తమిళం నుంచి ఇతర భాషల్లోకి, ఇతర భాషల నుంచి తమిళంలోకి అనువాదమయ్యే పుస్తకాల ఖర్చు అంతా అక్కడి ప్రభుత్వాలే భరిస్తున్నాయన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ గ్రంథాలయాల పునర్వికాసానికి పలు ఆలోచనలు పంచుకున్నారు. మనసు ఫౌండేషన్ పక్షాన పారా అశోక్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఇప్పటికి రెండు కోట్ల యాభై లక్షల పేజీలను డిజిటలైజ్ చేసిందని, డిజిటల్ రూపంలో పుస్తకాలకు ఆదరణ పెరుగుతున్న మాట నిజమన్నారు. కాంగ్రెస్ నాయకుడు కొరివి వినయకుమార్, వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్, వేదిక సమన్వయకర్త లక్ష్మయ్య, అనువాదకుడు కందిమళ్ల శివప్రసాద్, కథారచయిత కాట్రగడ్డ దయానంద్, నానా తదితరులు ప్రసంగించారు.

వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ఆందోళనకు దిగిన దళిత సంఘాల ప్రతినిధులు

కొల్లిపర, న్యూస్‌టుడే: వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నేపథ్యంలో దళిత సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు శనివారం రాత్రి కొల్లిపర పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. తూములూరు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (34) కోళ్లఫారంలో పని చేస్తున్నారు. ఆయన అదే గ్రామానికి చెందిన శివారెడ్డి వద్ద గతంలో రూ. 50 వేలు అప్పుగా తీసుకుని అసలు చెల్లించాడు. వడ్డీ బకాయి చెల్లించలేదు. దీంతో శివారెడ్డి, దుర్గాప్రసాద్ ఎక్కడ కనిపిస్తే అక్కడ అతన్ని దుర్భాషలాడుతూ వేధింపులకు గురి చేయడంతో మనస్తాపం చెంది.. ఈ నెల 10న పురుగులు మందు తాగినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళగిరిలోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం దుర్గాప్రసాద్ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు తాము అందించిన ఫిర్యాదుపై కొల్లిపర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం చేస్తున్నారని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత ఆందోళన విరమించారు.

గంజాయి పట్టివేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పోలీసులు శనివారం కిలోకు పైగా గంజాయి కలిగి ఉన్న కొందరిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

పొన్నూరు: నిడుబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి గుర్తు తెలియని యువకుడు(25) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వివరాలు తెలియ రాలేదు. సంఘటన స్థలానికి తెనాలి రైల్వే పోలీసులు వచ్చి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పొన్నూరు, న్యూస్‌టుడే: నిడుబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెనాలి రైల్వే ఎస్సై వెంకటాద్రి తెలిపారు. మృతుడి వయసు 45 సంవత్సరాలు ఉంటుందని చెప్పారు.

ద్విచక్ర వాహనం దగ్ధం: కేసు నమోదు

చేబ్రోలు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన ఘటన నారాకోడూరులో జరిగింది. ఎస్సై వెంకట కృష్ణ కథనం ప్రకారం.. పొదిలి మల్లికార్జునరావు అనే వ్యక్తి గుంటూరులోని ఓ కార్ల కంపెనీలో మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటి ముందు వాహనం ఉంచి లోపలకు వెళ్లాడు. కొద్దిసేపటికి మంటలు రావడంతో ఇంటి బయటకు వచ్చి చూడగా ద్విచక్ర వాహనం దగ్ధమవుతోంది. వెంటనే స్పందించి మంటలను అదుపు చేశాడు. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న మరో వాహనం పాక్షికంగా దెబ్బతింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వైభవం.. భూవరాహ స్వామి కల్యాణం

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో భూవరాహ స్వామి జన్మనక్షత్రం పురస్కరించుకుని శనివారం స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి అనుగ్రహభాషణం చేశారు. జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అలంకరణలో స్వామివారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: • ప్రత్తిపాడులో మహబూబ్‌నగర్ కాలనీ రోడ్డు వద్ద చెత్తా, వ్యర్థాలను కుప్పలుగా పడేస్తున్నారు. సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 7న ప్రచురితమైన కథనానికి పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి షేక్. ఖాజా స్పందించారు. చెత్తా, వ్యర్థాలను తొలగింపజేశారు. • వంగిపురంలోని ఎస్సీ కాలనీలో కాల్వల పూడిక తీయడం లేదు. మురుగు పారుదల లేక నీరు నిలిచి దోమల బెడద నెలకొందని స్థానికులు 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 7న ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాసరావు స్పందించి కాల్వల పూడిక తీయించారు.

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి నవులూరు రైల్వేగేటుకు వెళ్లే మార్గంలో మురుగు కాలువ పొంగి మురుగు రహదారిపైకి పొంగిన సమస్యపై 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన కథనానికి నగరపాలక అధికారులు స్పందించి కాలువలో మురుగును మోటారు ద్వారా తొలగించి రహదారిపైకి మురుగు రాకుండా చర్యలు తీసుకున్నారు.

మంగళగిరి, న్యూస్‌టుడే: ? మంగళగిరి కాళీ మాత ఆలయం వద్ద రహదారిపై ఏర్పాటు చేసిన ఫైబర్ స్పీడ్ బ్రేకర్లు దెబ్బతిన్నాయి. దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. - రామకృష్ణ, మంగళగిరి ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి నూతన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తాం.

? తాడేపల్లి పరిధిలోని డోలాస్ నగర్ వద్ద ఉన్న ప్రభునగర్‌లో మురుగుకాలువ పక్కనే తాగునీటి పైపులైన్ వాల్‌పిట్‌లో మురుగు చేరుతుంది. శుభ్రం చేయించండి. - ఏసుబాబు, డోలాస్‌నగర్ ✔ ఇంజినీరింగ్ సిబ్బందిని పంపి పరిశీలించి మురుగు లేకుండా చూస్తాం. -అలీంబాషా, నగరపాలక సంస్థ

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ? ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. ఈ సమయంలో అప్పాపురం వాహినిలో సాగునీరు కొరత వేధిస్తోంది. వెంటనే నీటిని విడుదల చేయాలి - కొత్తపల్లి శివరామకృష్ణ, వట్టిచెరుకూరు ✔ రెండు, మూడు రోజుల్లో సాగునీటిని అప్పాపురం వాహినికి విడుదల చేస్తాం. సమస్యను పరిష్కరిస్తాం. -వెంకటరమణ, సహాయ ఇంజినీరు

? వింజనంపాడుకు వెళ్లే ర.భ రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెడల్పు పెంచాలి. - వెంకటేశ్వర్లు ✔ రహదారిని పరిశీలించి వెడల్పు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటాం. - అబ్బాస్ కెనడీ, ఏఈ, ర.భ శాఖ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ? ప్రత్తిపాడులో రెడ్ల రామాలయం వీధిలో లైట్లు సక్రమంగా వెలగడం లేదు. కొంత సేపు వెలిగి, మరి కొంత సేపు ఆరిపోతున్నాయి. చీకటిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - శ్రీనివాసరావు, ప్రత్తిపాడు. ✔ పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయిస్తాం. - షేక్. ఖాజా, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి

? నడింపాలెం గ్రామ పంచాయతీ బోయకాలనీ వద్ద మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నాయి. రాకపోకలు సాగించలేకున్నాం. - స్థానికులు ✔ పారిశుద్ధ్య కార్మికులతో కాల్వల పూడిక తీయిస్తాం. రోడ్డుపైకి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటాం. - జీవీఎస్ఎన్ మూర్తి, గ్రామ కార్యదర్శి, నడింపాలెం

నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం దొండపాడు గ్రామంలో బాలల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ పిల్లలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు, నాగమణి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులును శనివారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెటింగ్ యార్డు డైరెక్టర్‌గా నియమితులైన బి. ఉపేంద్రరావు (పాలపర్రు), అబ్బినేనిగుంటపాలెం పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా నియమించిన పార్వతిలు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్యను కూడా వారు కలిసి సత్కారం చేశారు.

విద్యా సామగ్రి అందజేత

దుగ్గిరాల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ నాయకుడు తాడిబోయిన వెంకటేశ్వరరావు యాదవ్(చిన్న) వర్ధంతిని దుగ్గిరాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల(నార్త్)లో విద్యార్థులకు విద్యా సామగ్రి, కుర్చీలు, 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులు పంపిణీ చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు భద్రత ఏదీ..?

ఏడాదిగా అందని రక్షణ సామగ్రి

మేడికొండూరు, తుళ్లూరు, తాడికొండ, న్యూస్‌టుడే

పారిశుద్ధ్య కార్మికులకు పని చేసే సమయంలో వ్యక్తిగత భద్రత లేకుండా పోతుంది. ప్రతి రోజూ వీధులు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వంటి పనుల్లో కీలక పాత్ర పోషిస్తారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల్లో ఎరువు తయారు చేసే పని చేస్తుంటారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్నారు. ఇంతటి అవశ్యకత కలిగిన కార్మికులు పని చేసేటప్పుడు కనీస సౌకర్యాలు కొరవడుతున్నాయి. వారికి వ్యక్తిగతంగా అందాల్సిన రక్షణ సామగ్రి బూట్లు, సబ్బులు, మాస్కులు, కొబ్బరి నూనె, ఏకరూపు దుస్తులు వంటివి సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకునే వారే లేకపోవడంతో మిన్నకుండిపోతున్నారు. మేడికొండూరు డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... కొన్ని గ్రామాల్లో ఏకరూపు దుస్తులు అందించామని, మిగిలిన చోట్ల కూడా పూర్తిస్థాయిలో రక్షణ సామగ్రి అందజేయాలని సూచించామన్నారు. త్వరలోనే పంపిణీ చేస్తామని చెప్పారు.

వివరాలిలా..		
మండలం	గ్రామ పంచాయతీలు	కార్మికులు
మేడికొండూరు	14	90
ఫిరంగిపురం	17	86
తాడికొండ	15	56

మేడికొండూరు: మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న కార్మికులు

రాజధానిలోనూ ఇంతే..: తుళ్లూరు మండలంలో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో 110 మంది, సీఆర్డీఏ ఆధ్వర్యంలో 170 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. పెదపరిమి, శాఖమూరు మినహా మిగతా పంచాయతీల కార్మికులకు రక్షణ సామగ్రి ఇవ్వలేదు. సీఆర్డీఏ కాంట్రాక్టర్ రక్షణ పరికరాలు అందించకుండా ఇబ్బందులు పెడుతున్నాడు. వైకాపా ప్రభుత్వం కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా, రక్షణ పరికరాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టింది. కూటమి ప్రభుత్వమైనా తమ గోడు వినాలని కార్మికులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సీఆర్డీఏ వెంటనే పరిష్కరించాలి. సకాలంలో జీతాలు చెల్లించి, రక్షణ పరికరాలు అందించాలి.

- ఎం.రవి, పారిశుద్ధ్య కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు, తుళ్లూరు.

పాతవే వాడుకుంటున్నాం..

సుమారు ఏడాదిగా ఈ వస్తువులు సమకూరడం లేదు. మురుగు తీసేటప్పుడు గాజు సీసాలు నుంచి రక్షణగా బూట్లు ఉపయోగపడతాయి. చేతులు శుభ్రం చేసుకునేందుకు సబ్బులు ఉపయోగిస్తాం. చెత్త సేకరణ సమయంలో మూతికి మాస్కులు పెట్టుకుంటాం. ఏకరూపు దుస్తులు పాడైపోవడంతో పాతవి వాడుకుంటున్నాం.

- కోటేశ్వరరావు, కార్మికుడు, మేడికొండూరు

కాలువలో మురుగు కలవకుండా చూడండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: కుంచనపల్లి ఆంధ్ర రత్న ఎత్తిపోతల పథకం పంట కాలువలో మురుగు కలవకుండా చూడాలని రైతు సంఘం కోరింది. తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శనివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పంట పొలాల్లో ఉన్న మురుగు కాలువల్లో పూడిక తీయాలని, గతంలో జరిగిన భూసర్వేలో పొరపాట్లను సరిచేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో రూ.20 వేలు జమచేయాలని, తాడేపల్లి పరిధిలో రైతుబజారు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా కాజ పెద వెంకటేశ్వరరావు, కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు ఎన్నికయ్యారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొన్నెం శివశంకరరావు, మండల సంఘం కార్యదర్శి కాజ వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పల్లెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచరూ..

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచాలని, గత వైకాపా ప్రభుత్వం నిలిపివేసిన పింఛన్లను పునరుద్ధరించాలని తుళ్లూరు మండలంలో కార్మికులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల గౌరవ అధ్యక్షుడు ఎం.రవి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో జీవనం భారంగా మారిందన్నారు.

14న సీపీఐ మహాసభ

మంగళగిరి, న్యూస్‌టుడే: పేదల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ ముందు ఉంటుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. ఆత్మకూరులో మండల మహాసభ ఈ నెల 14న నిర్వహిస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై ఆయన మండల పార్టీ నాయకులతో కలసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

ప్రత్తిపాడు: సుపరిపాలన కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బూర్ల, నాయకులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు చెప్పారు. గ్రామీణ గుంటూరు మండలం జొన్నలగడ్డ, గొర్లవారిపాలెం, తోకవారిపాలెం, మల్లవరం, దాసుపాలెం, చినపలకలూరు, తురకపాలెం గ్రామాల్లో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను స్థానికులకు అందించారు. స్థానికులను ప్రభుత్వ పనితీరుపై ఆరా తీయగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తోందని చెప్పారు.

దుగ్గిరాల, ఫిరంగిపురం గ్రామీణం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దుగ్గిరాలలో తెదేపా నాయకులు గూడూరు వెంకట్రావ్, గద్దె వాసు, వల్లూరు నరసింహారావు ఆధ్వర్యంలో, ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరులో తెదేపా మండలాధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు, రామిరెడ్డి, డేగల సీతారామయ్య, ముత్తయ్య తదితరులు, ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామంలో తెదేపా మండల అధ్యక్షుడు శివరామ ప్రసాద్, డీసీ ఛైర్మన్ అయినంపూడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కొర్రపాటి మధుసూదనరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డక్కుమళ్ల భాగ్యారావు ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

ఫిరంగిపురం: 113 తాళ్లూరులో...

కోయవారిపాలెంలో..

హమ్మయ్య.. బస్ వచ్చింది

ఈనాడు కథనానికి స్పందన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం బస్సుల రాకపోకలు, ప్రయాణికులతో కళకళలాడుతోంది. ఆవరణ పల్లంగా ఉండడంతో పక్కనే ఉన్న కాల్వలో నీరు, వర్షపు నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తోంది. నీరు బయటకు వెళ్లిపోయినా లోపలికి బస్సులను డ్రైవర్లు తీసుకెళ్లడం లేదని 'ఆర్టీసీ అవస్థల ప్రాంగణం' శీర్షికన జూన్ 24న ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ గుంటూరు డిపో- 1 మేనేజరు రామకృష్ణారావు స్పందించారు. ప్రాంగణాన్ని పరిశీలించి ప్రతి బస్సు లోపలికి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

ఫార్మా రంగంలో అపార అవకాశాలు

అవార్డులు అందుకున్న విద్యార్థులతో అతిథులు, అధ్యాపకులు

తాడికొండ, న్యూస్‌టుడే: ఫార్మా రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని, వీటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అతిథులు పేర్కొన్నారు. స్థానిక లాం చలపతి ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ హరగోపాల్ రెడ్డి, గౌరవ అతిథిగా శ్రావణి ఆసుపత్రి వైద్యుడు పోసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో బీ-ఫార్మసీ విభాగం నుంచి ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉమామహేశ్వరి, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట వాగ్దేవిలకు కళాశాల ఛైర్మన్ వై. వి ఆంజనేయులు బంగారు పతకాలు అందజేశారు. అదే విధంగా బీ-ఫార్మసీ విభాగంలో వేళాంగిణి రాణికి, ఫార్మ్ డి విభాగంలో స్ఫూర్తిశ్రీలకు ఉత్తమ రీసెర్చ్ అవార్డులు, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట భువనేశ్వర్, గాయత్రిలకు ప్రొఫెసర్ సాంబమూర్తి ఇన్నోవేషన్ పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేషధారణ మార్చి... సిమ్ కొంటూ చిక్కి...

శ్రీకాళహస్తిలో దొరికిన కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

గుణదల(పటమట), న్యూస్‌టుడే: కేర్ టేకర్‌గా చేరి ఇంటి యజమానిని హతమార్చినట్లు అనుమానిస్తున్న మహిళను, సహకరించిన ఆమె భర్తను మాచవరం పోలీసులు శ్రీకాళహస్తిలో శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకొని, వేషధారణ మార్చుకొని తిరిగినా.. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు వారిని పట్టుకున్నారు. ఘటన జరిగిన తరువాత 4 బృందాలు హైదరాబాద్, సిద్ధిపేట, ఖమ్మం, చెన్నై తదితర ప్రాంతాల్లో గాలించి చివరికి శ్రీకాళహస్తిలో పట్టుకున్నారు.

దొరికినట్టే దొరికి తప్పించుకొని..

గురువారం అర్ధరాత్రి విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని మృతుడు రామారావు నివాసం నుంచి పరారైన గంగ నులకపేట వెళ్లి అక్కడ నుంచి విజయవాడ బస్టాండ్ చేరుకుని భర్తతో కలిసి తిరుపతి బస్సు ఎక్కింది. తిరుపతి నుంచి చెన్నై వెళ్లారు. చెన్నైలో ఓ హోటల్‌లో దిగారు. అక్కడ వైఫై ద్వారా తమకు పరిచయస్థులకు ఫోన్ చేశారు. అప్పటికే వారి ఫోన్లపై నిఘా ఉన్నందున ఆచూకీ కనిపెట్టి వారు ఉంటున్న హోటల్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులు చేరుకోగా.. వారు ఉదయం 10 గంటలకే హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోయారు.

ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని..

పోలీసులు చెన్నై రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. గతంలో ఉపేంద్ర శ్రీకాళహస్తిలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో సిమ్ కొన్నాడు. అక్కడికి వెళ్లి ఉంటారని దుకాణ నిర్వాహకులను పోలీసులు సంప్రదించగా... రాలేదని తెలిపారు. వస్తే సమాచారం ఇవ్వాలని... వారి వివరాలు, వేషధారణ గురించి చెప్పారు. వారు చెన్నై నుంచి శ్రీకాళహస్తి శనివారం చేరుకుని కొత్త సిమ్ కొనుగోలుకు దుకాణానికి వెళ్లగా.. పోలీసులకు సమాచారం వచ్చింది. స్థానిక పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి విజయవాడ తీసుకొస్తున్నారు. నిందితులు తమను ఎవరూ గుర్తుపట్టకుండా హెయిల్ స్టెయిల్ మార్చి, మాస్కులు ధరించి కళ్లజోళ్లు పెట్టుకుని తిరిగారు. అనూష అసలు పేరు పల్లపు మంగ. సొంతూరు ఖమ్మం. హైదరాబాద్‌కు చెందిన మొదటి భర్తతో ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడితో పాటు పిల్లలను వదిలేసి సిద్ధిపేటకు చెందిన వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుంది. తరువాత ఖమ్మంకు చెందిన ఉపేంద్రతో మూడో వివాహమైంది.


చెన్నైలోని ఓ హోటల్‌లో గంగ, ఉపేంద్ర

సొంత ఖర్చులతో పిచ్చి మొక్కల తొలగింపు

బేతపూడి (మంగళగిరి): బేతపూడి, నిడమర్రు మధ్య రహదారి వెంట ఇరువైపులా దట్టంగా పిచ్చిమొక్కలు పెరిగి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో బేతపూడి గ్రామ తెదేపా అధ్యక్షుడు గైరబోయిన శ్రీనివాసరావు తన సొంత నగదును వెచ్చించి జేసీబీ ద్వారా రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను శనివారం తొలగించే చర్యలు చేపట్టారు. మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యారావు, తెదేపా గ్రామ కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి దుర్గారావు, తోట శ్రీనివాసరావు, సుబ్బయ్య, సాంబశివరావు, గణేష్, శంకర్ పాల్గొన్నారు.

రహదారిపై తిష్ఠ.. నిర్లక్ష్యానికి పరాకాష్ట

ప్రమాదాలకు కారణమవుతున్న గేదెలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

★ ప్రత్తిపాడు మండలం కొండేపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ ఈనెల 3న రాత్రి పూట ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రత్తిపాడు- గుంటూరు రోడ్డుపై బొర్రవారిపాలెం చప్టా వద్ద గేదె ఒక్కసారిగా అడ్డువచ్చింది. గేదెను తప్పించబోయి రోడ్డుపై పడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ 4వ తేదీన మృతి చెందాడు.

★ కోయవారిపాలెం సమీపంలో గత జూన్ 21న ప్రత్తిపాడు- గుంటూరు రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని మూడు గేదెలు మృతి చెందాయి. పాలు తీసిన తర్వాత సాయంత్రం పూట తన పొలంలో విడిచి పెడతానని పాడి రైతు చెబుతున్నాడు. ఒక్కో గేదె రూ.లక్షన్నర వరకు ఉంటుందని కుటుంబ పోషణకు అవే ఆధారం అని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు మండలాల్లో పాడి రైతులు తమ గేదెలను రాత్రిపూట పొలాల్లో విడిచి పెడుతున్నారు. వాటిలో కొన్ని నిత్యం రద్దీగా ఉండే గుంటూరు- పర్చూరు రోడ్డు వెంట మేత మేస్తూ ఉంటున్నాయి. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి పరుగులు పెడుతుండడంతో ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. చీకటిలో గేదెలు కనిపించకపోవడంతో భారీ వాహనాలు వాటిని ఢీకొడుతున్నాయి. దీంతో తీవ్ర గాయాలపాలై గేదెలు మృత్యువాత పడుతున్నాయి. పాడి రైతులు తీవ్రంగా నష్టపోవడంతోపాటు జీవనాధారం కోల్పోతున్నారు. ఇప్పటికైనా పశువులను యథేచ్ఛగా రోడ్లపై విడిచిపెట్టకుండా యజమానులకు అవగాహన కల్పించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యపై డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె. శివపార్వతి తెలిపారు.

కోయవారిపాలెం సమీపంలో గుంటూరు రోడ్డుపై మృతి చెందిన గేదెలు (పాతచిత్రం)

'ఎన్నికల హామీల అమల్లో విఫలం'

తాడికొండ, న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారని జిల్లా వైకాపా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు. తాడికొండ గ్రామంలోని సాయిబాబా కల్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు అధ్యక్షతన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వైకాపా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 14న గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న నిరసన కార్యక్రమానికి పొగాకు రైతులు తరలి రావాలని రైతు సంఘ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పెదనందిపాడు మండలం అబ్బినేని గుంటపాలెంలో శనివారం ఆయన రైతు సంఘ సభ్యులతో కలిసి పొగాకు నిల్వలు, గ్రేడింగ్‌ను పరిశీలించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటశివరావు, నాయకులు రాజేంద్ర, శేషగిరిరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మారిన జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని డాక్టర్ సరళా ఖాదర్ సూచించారు. కొర్నెపాడు రైతునేస్తం ఫౌండేషన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో గుండె పోటు మరణాలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. ఆహారంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులబారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. రోజూ చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, మిల్లెట్స్ పండించడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిత్యం ప్రచారం చేస్తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ సరళాఖాదర్, వేదికపై ఛైర్మన్ యడ్లపల్లి

పాఠశాల అభివృద్ధికి కలసికట్టుగా కృషి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులంతా కలసికట్టుగా కృషి చేయాలని ఇమ్మాక్యులాటా ఎన్ఏ ఫౌండేషన్ అధ్యక్షుడు కరణం రాజా (అమెరికా) అన్నారు. పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం (అప్న జడ్పీ వెల్ఫేర్ అసోసియేషన్) సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న పాఠశాల ప్రధాన భవనాన్ని పునర్నిర్మించి పరిరక్షించాలని, ఇందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. తన తాత కరణం చిన్నయ్య ఈ పాఠశాల ఏర్పాటుకు విశేష కృషి చేశారని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతానన్నారు. తొలుత ఆయన్ను పూర్వ విద్యార్థి సంఘం ఘనంగా సత్కరించింది. ఆ సంఘ అధ్యక్షుడు డాక్టర్ సీకే రామయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. పూర్వ విద్యార్థులు పారిశ్రామికవేత్త డి. శేషగిరిరావు, విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు ఆర్. శివరామకృష్ణయ్య, ఆ సంఘ కార్యదర్శి జి. అప్పారావు, సభ్యులు కొల్లా సీతారామయ్య, బి. నాగేశ్వరరావు, జి. మోహనరావు, జవహర్‌రాణి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కరణం రాజాను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థి సంఘం నాయకులు

కావలెను

అనుభవజ్ఞులైన కలెక్షన్ మరియు సేల్స్ చూసుకోవటానికి ఎగ్జిక్యూటివ్స్ (M), టూవీలర్ మెకానిక్ హెల్పర్ కావలెను.

సంప్రదించవలసిన టైమింగ్స్ : 10.30 AM to 5.00 PM సంప్రదించండి.

A.S.Y.ఫైనాన్సియర్స్

గౌతమ్ బుద్ధా రోడ్, మంగళగిరి

Ph: 96669 83377, 88856 62788



(c) eenadu

గుంటూరు పశ్చిమ

వెంకటకృష్ణారెడ్డికి సత్కారం

బ్రాడీపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన భాజపా సీనియర్ నాయకుడు తియ్యగూర వెంకటకృష్ణారెడ్డిని మరిన్ని పదవులు వరించాలని భాజపా పబ్లిసిటీ అండ్ లిటరేచర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పాలపాటి రవికుమార్ కోరారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని కార్యాలయంలో వెంకటకృష్ణారెడ్డిని సత్కరించారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర వరలు



కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 30, వంగ 28, బెండ 23, పచ్చిమిర్చి 64, కాకర 43, బీర 38, క్యాబేజి 23, క్యారెట్ 44, దొండ 28, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 38, దోస 19, సొర 19, పొట్లకాయ 22, అరటికాయ 7, చామదుంప 28, మునగ 10, బీట్‌రూట్ 37, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికం 94, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 55, వెల్లుల్లి 110. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
97042 53525, 80085 74897

? రైలుపేట ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఆయా వీధుల్లో తిరగాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. చెత్త, వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరించాలి. - స్థానికుడు రైలుపేట

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - మల్లికార్జునరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

● నగరంపాలెం జెండా చెట్టుబజార్ వీధుల్లోని కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడిందంటూ సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి కాల్వల్లో పేరుకుపోయిన పూడిక తొలగించారు. - న్యూస్‌టుడే, నగరంపాలెం

స్పందనకు వందనం



పుస్తకావిష్కరణలో వాసిరెడ్డి విద్యాసాగర్, సింహ కొటిల్య చౌదరి, కోగంటి రఘుకృష్ణ, నేతి విశ్వేశ్వరరావు

వీవీఐటీయూలో 'ప్రహ్లాద భక్తి విజయం'

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)లో శనివారం కర్ణాటక సంగీత రత్న త్యాగరాయ రచించిన 'ప్రహ్లాద భక్తి విజయం' పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు సింహ కొటిల్య చౌదరి, [illegible] ఇండియా ఎడ్యుకేషనల్ మేనేజర్ కోగంటి రఘుకృష్ణ, శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు నేతి విశ్వేశ్వరరావు హాజరయ్యారు. వీవీఐటీయూ, విశ్వసాహిత్య అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రహ్లాద భక్తి విజయం విశేషంగా ఆకట్టుకుంది.

2,750 కిలోల చౌక బియ్యం పట్టివేత

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అక్రమంగా రవాణా అవుతున్న చౌకబియ్యాన్ని కొత్తపేట పోలీసులు పట్టుకున్నారు. సీఐ వీరయ్య ఆదేశాలతో ఎస్సై హనుమంతరావు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తనిఖీలు చేశారు. బుచ్చయ్యతోట ఒకటో వీధిలో ఆటోలో చౌకబియ్యం ఉన్నట్టు గుర్తించారు. డ్రైవర్ రాంబాబును అదుపులోకి తీసుకుని విచారించగా.. రామకృష్ణ అనే వ్యక్తి బాడుగకు రమ్మని పిలిచి ఆటోలో బియ్యం బస్తాలు లోడ్ చేసి బస్టాండ్ దగ్గరకు తీసుకురమ్మన్నాడని చెప్పాడు. అంతకు మించి తనకేమీ తెలియదన్నాడు. 55 బస్తాల్లో 2,750 కిలోల బియ్యం జప్తు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్య చెప్పారు.

ఉపకారం.. ప్రతిభకు సహకారం

సేవా కార్యక్రమాల నిర్వహణలో సన్ ముద్ర

గత ఏడాది ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

రాజేంద్రనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: మనసుంటే మార్గం ఉంటుందని నిరూపిస్తున్నారు నేటి యువత. ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన మిత్రులు యశ్వంత్, పవన్‌కుమార్, మల్లికార్జునరావు సామాజిక సేవ కోసం గుంటూరులో స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్(సన్) అనే స్వచ్ఛంద సంస్థను 2013లో ప్రారంభించారు. 2015 నుంచి విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన 70 మంది విద్యార్థులు సేవలు అందిస్తున్నారు. ఈనెల 13న విద్యార్థులకు మరోసారి ఉపకార వేతనాలు అందిస్తున్న నేపథ్యంలో కథనం.

పేద విద్యార్థులకు వెన్నంటి..

12 సంవత్సరాలుగా పేద పిల్లలకు సన్ సహాయం చేస్తోంది. ఇందులో 1వ తరగతి నుంచి డిగ్రీ చదివే విద్యార్థులు వరకు ఉన్నారు. ఈ ఏడాది 100 మంది విద్యార్థులకు రూ.5 లక్షల విలువైన ఉపకారవేతనాలు ఇస్తున్నారు. రూ.5 వేల నుంచి రూ.30 వేల వరకు ఇస్తున్నారు. ఇందులో దివ్యాంగులు, సింగిల్ పేరెంట్ పిల్లలు, పేదవారు ఉన్నారు. ఈ కార్యక్రమాల నిధికి వాలంటీర్లు రోజుకు రూ.1 చొప్పున, గతంలో వాలంటీర్లుగా పనిచేసి ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారు నెలకు రూ.500 చొప్పున ఇస్తున్నారు. ఉపకార వేతనాలు కూడా వాలంటీర్లుగా పనిచేసి దేశ, విదేశాల్లో వివిధ బహుళజాతి సంస్థల్లో పనిచేస్తున్నవారు, వారి స్నేహితులు అందించడం గమనార్హం.

తొమ్మిదేళ్లు తోడ్పడ్డారు: పరిటాల స్పందన

2015లో నాకు పదో తరగతిలో 10 జీపీఏ వచ్చింది. ఐఐఐటీ నూజివీడులో సీటు వచ్చింది. అక్కడకు వెళ్లడానికి కూడా డబ్బులు లేకపోవడంతో సన్ నిర్వాహకులు నాకు కావాల్సిన వస్తువులు కొనిచ్చి నూజివీడు తీసుకెళ్లారు. అప్పటి నుంచి గత ఏడాది వరకు సహాయం అందించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఐఐటీలో పీహెచ్‌డీ మూడో సంవత్సరం చేస్తున్నాను. ఇప్పుడు రూ.38 వేల ఉపకార వేతనం ప్రభుత్వం నుంచి వస్తోంది. ఇంకొకరికి సహాయం అందుతుందనే ఆలోచనతో సన్ నుంచి వచ్చే ఉపకారవేతనం వదులుకున్నాను. గత ఏడాది నుంచి నాకు వచ్చే ఉపకార వేతనంలో రూ.500 ఇవ్వడం నా బాధ్యతగా భావించాను.

సాయం మర్చిపోలేనిది: అమూల్య

పుచ్చలపల్లి సుందరయ్యనగర్‌లోని ఎంవీ కోటేశ్వరరావు మెమోరియల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాను. తల్లిదండ్రులు ఇద్దరూ కొవిడ్‌తో మరణించడంతో బాబాయి, పిన్ని వద్ద ఉండి చదువుతున్నాను. రెండేళ్ల నుంచి పాఠశాల, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, ఇతర దుస్తులతో సహా ఏడాదికి రూ.18 వేలు సన్ అందజేస్తోంది. ఈ సంవత్సరం రూ.20 వేలకు పెంచారు. సన్ చేస్తున్న సహాయం ఎప్పటికీ మరచిపోలేనిది.

ఎస్పీ సతీష్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రాలు స్వీకరించిన సీఐ వంశీధర్, పోలీసులు

నేరపరిశోధన బృందానికి రివార్డులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరపరిశోధనలో ప్రతిభ చాటిన నల్లపాడు పోలీసులకు శనివారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా రివార్డులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఇటీవల జరిగిన బైక్ స్నాచింగ్, ద్విచక్రవాహనాల దొంగతనాలు, హత్య, ఇతర కేసులను ఛేదించి నిందితులను త్వరగా అరెస్టు చేశారు. సీఐ వంశీధర్‌తోపాటు నేరపరిశోధన బృందంలోని ఎస్సై నారాయణరెడ్డి, హెచ్‌సీ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మస్తాన్, భిక్షునాయక్, సాంబశివరావు, వెంకటేశ్వర్లకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ భానోదయ పాల్గొన్నారు.

ఏడాదిలో ఎంతో ప్రగతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. నియోజకవర్గంలోని 20, 21 డివిజన్లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. నల్లచెరువు, యతిరాజనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధితో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. కొన్ని ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ ఆగడాలు సాగుతున్నాయన్నారు. పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పెట్రోలింగ్ పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుంచి నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులు అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, షేక్ ఇషాన్, చిన మస్తాన్‌వలి, కె.శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, మహమ్మద్ రఫీ, రజ్వానీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

విలీన గ్రామాల్లో కనీస వసతుల కల్పన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే విలీన గ్రామాల్లో కనీస వసతుల కల్పన విషయంలో ముందడుగు వేశామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని చినపలకలూరు, తురకపాలెం, గోర్లవారిపాలెం, జొన్నలగడ్డ, దాసుపాలెం, మల్లవరం, తోకవారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఎన్నికల్లో 80 శాతం పైగా హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేస్తున్నామన్నారు. నాయకులు ఇమ్మడి లీలా మల్లేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, బురదగుంట వెంకట్రావు, నల్లపనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రం అందజేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు

మాట్లాడుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గ్రంథాలయాలు పుస్తక భాండాగారాల నుంచి సరికొత్త రూపాన్ని సంతరించుకుని విజ్ఞాన కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని పలువురు ప్రముఖులు సూచించారు. శనివారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస వేదిక ఆధ్వర్యంలో మేధోమథనం పేరున నగరంలోని పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులతో సమావేశం జరిగింది. సమావేశానికి అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్రసాహిత్య పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఏ జాతి ప్రగతి అయినా విజ్ఞానం మీదనే ఆధారపడి ఉంటుందని, అందుకే విజ్ఞాన నిధులు వంటి గ్రంథాలయాలను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఒక్కరికే గ్రంథాలయాల వ్యవస్థ మీద మంచి అవగాహన ఉందని, ఆయన ఒక్కరే గ్రంథాలయాలకు తగిన న్యాయం చెయ్యగలరని పేర్కొన్నారు. విప్లవ రచయితల సంఘం పూర్వ అధ్యక్షుడు సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రాధాన్యతలు మారిపోతున్న తరుణంలో వేదిక నిర్వాహకులు కూడా కొత్త విధానాలతో గ్రంథాలయ పునర్వికాస ఉద్యమాన్ని నడపాలన్నారు. డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ పెదనందిపాడులో 1910లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటికీ నిత్య పౌరసేవలందిస్తోందన్నారు. గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని ప్రభుత్వాలు భావించడం సబబు కాదన్నారు. కవి శ్రీనివాస్ మాట్లాడుతూ మన పొరుగున ఉన్న తమిళ, కర్ణాటక రాష్ట్రాల్లో గ్రంథాలయ పరిస్థితి, మన రాష్ట్రంలోని పరిస్థితి ఎంతో తేడా ఉందన్నారు. తమిళం నుంచి ఇతర భాషల్లోకి, ఇతర భాషల నుంచి తమిళంలోకి అనువాదమయ్యే పుస్తకాల ఖర్చు అంతా అక్కడి ప్రభుత్వాలే భరిస్తున్నాయన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ గ్రంథాలయాల పునర్వికాసానికి పలు ఆలోచనలు పంచుకున్నారు. మనసు ఫౌండేషన్ [illegible] మాట్లాడుతూ ఫౌండేషన్ ఇప్పటికే [illegible] పేజీలను డిజిటలైజ్ చేసిందని, డిజిటల్ రూపంలో పుస్తకాలకు ఆదరణ పెరుగుతున్న మాట నిజమన్నారు. కాంగ్రెస్ నాయకుడు కొరివి వినయకుమార్, వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్, వేదిక సమన్వయకర్త లక్ష్మయ్య, అనువాదకుడు కందిమళ్ల శివప్రసాద్, కథారచయిత కాట్రగడ్డ దయానంద్, నానా తదితరులు ప్రసంగించారు.

శౌచాలయాలు శోచనీయం

సంక్షేమ భవన్‌లో ఉద్యోగులకు ఇబ్బందులు

మరుగుదొడ్డికి తాళం వేసి..

ఇలా ఉంటే వినియోగించేది ఎలా..

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని సంక్షేమభవన్‌లో ఉద్యోగులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో దశాబ్ద కాలం కిందట నిర్మించిన మరుగుదొడ్లతోపాటు మూత్ర విసర్జనకు ఏర్పాటు చేసిన పింగాణీ నిర్మాణాలు నిర్వహణ లేకపోవడంతో పాడయ్యాయి. శౌచాలయ గదులు దుమ్ము, ధూళి పట్టాయి. మరుగుదొడ్ల ప్లేట్లు మట్టితో పూరుకుపోయాయి. ఉద్యోగినులకు చెందిన మరుగుదొడ్డికి ఏకంగా తాళం వేశారు. దాంతో కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి. పురుష ఉద్యోగులు సంక్షేమ భవన్‌కు వచ్చే రోడ్డు పక్కన జిల్లాపరిషత్తు కార్యాలయ ప్రహరీ వద్ద బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నారు. ఉద్యోగినుల పరిస్థితి చెప్పనలవి కాదు. జిల్లా బీసీ, గిరిజన సంక్షేమశాఖల కార్యాలయాల ఉద్యోగులకు శౌచాలయాలు లేవు. ఒకటీ, రెండుకు వెళ్లాల్సి వస్తే ఉగ్గపట్టుకోవాల్సిన దుస్థితి. సంక్షేమ భవన్‌కు వివిధ పనుల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల నుంచి సందర్శకులు రోజూ వందల సంఖ్యలో వస్తుంటారు. వారు కూడా తమ కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్ర, మల విసర్జన చేయకూడదని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నా.. సంక్షేమ భవన్‌లో మాత్రం శౌచాలయం నిరుపయోగంగా మారినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఆయా శాఖల అధికారులు ఇప్పటికైనా ఉద్యోగులతో పాటు సందర్శకులను దృష్టిలో పెట్టుకుని శౌచాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఏఎస్ మురళికి పురస్కార ప్రదానం

పురస్కారం అందుకున్న ఏఎస్ మురళితో నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదిక మీద శనివారం రాత్రి పురస్కార ప్రదాన సభ జరిగింది. గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో వింజమూరి వరదరాజ అయ్యంగార్ జయంతి సంగీత వేడుకలు జరిగాయి. తొలుత కార్యక్రమాలను వింజమూరి సంధ్య, త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.గిరిజాశంకర్, కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్, ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సభకు డాక్టర్ ఎమ్.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చెన్నై నుంచి వచ్చిన ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసుడు ఏఎస్. మురళికి డాక్టర్ వింజమూరి వరద రాజ అయ్యంగార్ స్మారక పురస్కారాన్నిచ్చి సత్కరించారు. సభానంతరం ఏఎస్ మురళి శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది. కచేరీకి వయోలిన్‌పై మందా శ్రీరమ్య, మృదంగంపై పీఎస్.ఫల్గుణ్ వాద్య సహకారం అందించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎమ్‌వై శేషురాణి, మాధవపెద్ది మీనాక్షి, పాటిబండ లలితాదేవి, ఏవీ మంగాదేవి, విజయలక్ష్మి కళాకారులను అతిథులను సత్కరించారు.

చిరంజీవిని సన్మానిస్తున్న సంఘ నాయకులు

'డ్రైవర్లను రివర్షన్ చేసి అటెండర్లుగా మార్చడం తగదు'

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వాణిజ్య పన్నుల శాఖలో డ్రైవర్లను రివర్షన్ చేసి అటెండర్లుగా మార్చడం తీవ్ర అన్యాయమని ఏపీ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ సమీపంలోని సంఘ కార్యాలయంలో శనివారం సంఘ రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ అటెండర్లుగా రివర్షన్ చేసిన వారిని తిరిగి డ్రైవర్లుగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు వై.నాగేశ్వరరావు పదవీకాలం పూర్తయినా నిబంధనలకు విరుద్ధంగా ఇంకా కొనసాగుతున్నందున అతనిని జిల్లా అధ్యక్ష స్థానం నుంచి తొలగించడంతోపాటు సంఘ సభ్యత్వాన్ని కూడా రద్దు చేస్తూ సర్వ సభ్య సమావేశంలో తీర్మానించినట్లు వెల్లడించారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.చిరంజీవిని ఈ సందర్భంగా సన్మానించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు డి.ఎస్.కొండయ్య, కోశాధికారి వి.పాపారావు, నాయకులు నాగరాజు, అబ్దుల్ హమీద్, ప్రసన్నాంజనేయకుమార్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

అత్యవసర వైద్యసేవల విభాగం వద్ద..

నగరంపాలెం, న్యూస్‌టుడే: నిత్యం వందలాది మంది రోగులు, వారి సహాయకులు వచ్చే జీజీహెచ్ అత్యవసర వైద్య సేవల విభాగం వద్ద ఓ మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉంది. అది తుప్పుపట్టి, నిర్మాణం పగిలిపోయి గుంతలా మారడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని రోగులతోపాటు సహాయకులు, ఆసుపత్రి సిబ్బంది భయపడుతున్నారు. అంబులెన్స్‌లు కూడా అక్కడే తిరుగుతుండడంతో మ్యాన్‌హోల్ చువ్వలు టైర్లకు గుచ్చుకుంటాయేమోనని డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రి అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

జూనియర్ అధ్యాపకుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు విద్య: ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల అసోసియేషన్ ఎన్నికలు శనివారం లూర్థు పాఠశాలలో జరిగాయి. అధ్యక్షులుగా బి.రవికుమార్ (పెనుమాక), ఉపాధ్యక్షులుగా డి.శివనాగరాజు (పెనుమాక), కార్యదర్శిగా ఎం.రమేష్ (చేబ్రోలు), సహకార్యదర్శి బి.జయషీలా (గుంటూరు), కోశాధికారిగా షేక్ రహీం (పెనుమాక), రాష్ట్ర కౌన్సిలర్‌గా వి.అనురాధదేవి (గుంటూరు) ఎన్నికయ్యారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న బాలకృష్ణ

ఎస్వీఎన్ కాలనీ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని ఏపీ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎ.ఎస్.వి.బాలకృష్ణ అన్నారు. జేకేసీ కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ చరవాణి, అంతర్జాలం ద్వారా జరుగుతున్న మోసాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నమ్మకం, అత్యాశ వలన మోసాలు జరుగుతున్నాయని, సైబర్ క్రైం జరిగిన గంటలోగా 1930కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, ఐక్యూఏసీ సమన్వయకర్త టి.బాలనరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో అపార అవకాశాలు

అవార్డులు అందుకున్న విద్యార్థులతో అతిథులు, అధ్యాపకులు

తాడికొండ, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని, వీటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అతిథులు పేర్కొన్నారు. స్థానిక లాం చలపతి ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ హరగోపాల్ రెడ్డి, గౌరవ అతిథిగా శ్రావణి ఆసుపత్రి వైద్యుడు పోసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో బీ-ఫార్మసీ విభాగం నుంచి ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉమామహేశ్వరరి, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట వాగ్దేవిలకు కళాశాల ఛైర్మన్ వై.వి ఆంజనేయులు బంగారు పతకాలు అందజేశారు. అదే విధంగా బీ-ఫార్మసీ విభాగంలో వేళాంగిణి రాణికి, ఫార్మ్ డి విభాగంలో స్ఫూర్తిశ్రీలకు ఉత్తమ రీసెర్చ్ అవార్డులు, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట భువనేశ్వర్, గాయత్రిలకు ప్రొఫెసర్ సాంబమూర్తి ఇన్నోవేషన్ పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు చేయూత చెక్కులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసుశాఖలో పనిచేస్తూ మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు శనివారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా చెక్కులను అందించారు. చేయూత పథకం ద్వారా ఏఆర్ ఎస్సై చిలక రత్నం, ఏఎస్సై ఎల్. అనంతలక్ష్మి, ఏఆర్ హెచ్‌సీ జి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చెక్కును ఇచ్చారు. ఆయా పోలీసు కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేష్, పోలీసు అధికారుల సంఘం కోశాధికారి హుస్సేన్, కార్యదర్శి లక్ష్మణ్, సభ్యులు కరీముల్లా, నాగరాణి పాల్గొన్నారు.

కిమ్స్ శిఖర ఆసుపత్రిలో ఏఐ సేవలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు కిమ్స్ శిఖర ఆసుపత్రిలో అత్యాధునిక కార్డియో కేర్ వైద్యసేవలకు కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కచ్చితమైన చికిత్స అందించగలుగుతున్నామని సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాగశ్రీ హరిత తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఏఐతో గుండె జబ్బులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యసేవలు అందించగలుగుతున్నామన్నారు. గుండె రక్తనాళాల లోపలి మార్గం ఎంత శాతం మూసుకుపోయిందో కచ్చితంగా తెలుసుకోవచ్చన్నారు. స్టెంట్ అవసరమా? లేదా? అన్నది ఏఐ లైవ్ ఇమేజింగ్ ప్రక్రియ మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం కార్డియాలజీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు అందుబాటులోకి తెచ్చిందన్నారు.

15న చలో విజయవాడ

నెహ్రూనగర్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం నగర కార్యదర్శి మాల్యాద్రి కోరారు. శనివారం చుట్టుగుంటలోని కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ములుగు శ్రీనివాస్, కాంతారావు, వెంకటేశ్వరరావు, రవి, లోక్నాథ్‌బాబు, గోపీనాథ్

పూర్ణ యోగ సాధనపై అవగాహన శిబిరం

ఏటి అగ్రహారం, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ప్రాంగణంలోని శ్రీఅరబిందో సొసైటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాధన శిబిరం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సొసైటీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఛైర్మన్ ములుగు శ్రీనివాస్ పాల్గొన్నారు. సొసైటీ తెలంగాణ వైస్ ఛైర్మన్ వరిగొండ కాంతారావు అధ్యక్షత వహించారు. ములుగు శ్రీనివాస్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో పూర్ణ యోగం సాధనపై అవగాహన కల్పించారు. అనంతరం వరిగొండ కాంతారావు రచించిన 'భారతదేశంలో సాంస్కృతిక పునర్జీవనం' పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు గంట రామకృష్ణ, ఎన్.ఎస్.రవి, పళ్లా వెంకటేశ్వరరావు, లోక్నాథ్ బాబు, యర్రంశెట్టి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాల్సిందే..

నూతన రహదారిని పరిశీలిస్తున్న కమిషనర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డ్రెయిన్‌ల నిర్మాణాలు జరుగుతున్న చోట్ల పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుని ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం చుట్టుగుంట కూడలి, పీకలవాగు, చౌడవరం, జూనం చుండూరు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చుట్టుగుంట వద్ద మేజర్ డ్రెయిన్ కీలకమని, మాస్టర్ ప్లాను మేరకు ఆక్రమణలు తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనంచుండూరులో హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాచ్‌మెన్ రూం, దహనవాటిక నిర్మాణ అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నందున పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పర్యటనలో డీఈఈ వెంకటరమణ, ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ★ మిర్చియార్డు వద్ద అన్నక్యాంటీన్‌ను పరిశీలించి ప్రతి రోజు నిర్దేశిత సమయంలోనే ఆహారం అందించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆహారం కోసం వస్తున్న వారికి అనుగుణంగా అక్షయ పాత్ర సిబ్బందికి ఇండెంట్ పెట్టాలని సూచించారు.

మొక్కల సంరక్షణకు చర్యలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్థానిక నగరంపాలెం ఈద్గా వద్ద రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేశారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

జూనియర్ అధ్యాపకుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల అసోసియేషన్ (జీజేఏ) ఎన్నికలు శనివారం లూర్దు పాఠశాల ఆవరణలో జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులుగా బి.రవి కుమార్ (పెనుమాక), ఉపాధ్యక్షులుగా డి.శివనాగరాజు (పెనుమాక), కార్యదర్శిగా ఎం.రమేష్ (వేజెండ్ల), సహకార్యదర్శి బి.జయశీల (గుంటూరు), కోశాధికారి షేక్ రహీం (పెనుమాక), రాష్ట్ర కౌన్సిలర్‌గా వి.అనురాధదేవి (గుంటూరు) ఎన్నికయ్యారని తెలిపారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాటా 34, వంగ 28, బెండ 29, పచ్చిమిర్చి 57, కాకర 38, క్యారెట్ 46, క్యాబేజీ 23, బీర 24, దొండ 40, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 42, దోస 20, పొట్ల 23, చామదుంప 28, మునగ 10, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 38, కీర 48, క్యాప్సికం 73, అల్లం 58, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
94406 38515, 80085 73097

★ షాప్ ఎంప్లాయిస్ కాలనీ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు రాజేష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించారు.

★ తారకరామనగర్ రెండోలైన్ ప్రైడ్ కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు శేఖర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

స్పందనకు వందనం

రైల్వేస్టేషన్ ప్రాంతంలో... నిఘా కన్ను వేయాల్సిందే

☛ ఈ నెల 1న ఐప్పూరు ప్రాంతానికి చెందిన అత్త, అల్లుడు రైలులో గుంటూరు వచ్చారు. రైల్వేస్టేషన్ ముందు ఆటో కోసం వేచి ఉండగా.. వారి తీరుపై అనుమానం వచ్చి ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేసి 8.760 కిలోల గంజాయిని పట్టుకున్నారు.

☛ కొన్ని రోజుల కిందట రైల్వేస్టేషన్ సమీపంలో ఆటోలో వస్తున్న యువకుడిని బెదిరించి డబ్బు, సెల్‌ఫోన్ తీసుకెళ్లిపోయారు.

☛ కొన్నాళ్ల కిందట రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తుల మధ్య మత్తులో పరస్పరం ఆయుధాలతో దాడి చేసుకున్న ఘటన కలకలం రేపింది.

న్యూస్‌టుడే - గుంటూరు నేరవార్తలు

నిత్యం వేలాదిమంది గుంటూరు రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. దీనికి ఎదురుగా గుంటూరు సర్వజనాసుపత్రి ఉంది. గుంటూరుతోపాటు చుట్టుపక్కల పలు జిల్లాల నుంచి వేలాదిమంది రోగులు ఇక్కడికి వస్తుంటారు. ఇంతటి కీలకమైన ప్రాంతంలో పోలీసు భద్రత నామమాత్రంగా ఉంది. గంజాయిని బ్యాగ్‌లో తరలిస్తున్నా.. సంబంధిత పోలీసులు గుర్తించలేకపోవడం, పైగా నిందితులు రైల్వేస్టేషన్ ఎదుటే వేచి ఉన్నా కనిపెట్టలేకపోవడం గమనార్హం. ఆ రోజు ఎక్సైజ్ పోలీసులు రాకపోయి ఉంటే గంజాయి సురక్షితంగా బయటకెళ్లిపోయేది. కొంతకాలంగా రైళ్లలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం వస్తోంది. ఇటీవల విజయవాడ, తెనాలిలో గంజాయి రవాణాను పట్టుకున్నారు. వీటిని ఈగల్ విభాగ పోలీసులు తనిఖీల ద్వారా గుర్తించారు. జిల్లా కేంద్రమైన గుంటూరులోని స్థానిక పోలీసులు, జీఆర్పీ, రైల్వే పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు అనుమానితులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. కొన్ని నెలల క్రితం జీజీహెచ్ నుంచి శిశువుల అపహరణకు యత్నించిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఇక్కడ ఆటోలను రోడ్డుకు అడ్డదిడ్డంగా పెట్టి రోగుల బంధువులు, వాహనచోదకులతో గొడవకు దిగుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గతంలో ఓసారి బ్లేడ్ బ్యాచ్ హల్‌చల్ చేయడంతో ప్రయాణికులు భయాందోళన చెందారు. గంజాయి రవాణా, దోపిడీలు, దొంగతనాలు, శిశువుల అపహరణలు, బ్లేడ్‌బ్యాచ్ ఆగడాల నేపథ్యంలో గట్టి నిఘా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గంజాయితో పట్టుబడిన నిందితులు (పాత చిత్రం)

అభివృద్ధి పనుల పరిశీలన

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని డిప్యూటీ మేయర్ షేక్ సజీల అన్నారు. 7వ డివిజన్ మాయబజారులో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు అధ్వానంగా ఉన్న రోడ్లకు మోక్షం కలిగించామన్నారు. డివిజన్‌లో రూ. 50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రెయిన్లు, సి.సి.రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో షేక్ షౌకత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్ని పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ షేక్ సజీల

కిమ్స్ శిఖర ఆసుపత్రిలో ఏఐ సేవలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు కిమ్స్ శిఖర ఆసుపత్రిలో అత్యాధునిక కార్డియాక్ కేర్ వైద్యసేవలకు కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కచ్చితమైన చికిత్స అందించగలుగుతున్నామని సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాగశ్రీహరిత తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఏఐతో గుండె జబ్బులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యసేవలు అందించగలుగుతున్నామన్నారు. గుండె రక్తనాళాల లోపలి మార్గం ఎంత శాతం మూసుకుపోయిందో కచ్చితంగా తెలుసుకోవచ్చన్నారు. స్టెంట్ అవసరమా? లేదా? అన్నది ఏఐ లైవ్ ఇమేజింగ్ ప్రక్రియ మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం కార్డియాలజీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు అందుబాటులోకి తెచ్చిందన్నారు.

కూటమి రాకతో రాష్ట్రంలో ప్రగతి పరుగులు

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు నగరంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. ఆయిదో డివిజన్‌లోని రామిరెడ్డితోటలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాదిలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేసి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ ప్రాంతంలో అడుగు పెట్టాలంటే రాజకీయ నేతలు వెనకడుగు వేసేవారని, చినుకు పడితే రోడ్లన్నీ తటాకాలను తలపించేవని, ఇప్పుడా పరిస్థితి లేదని స్థానికులు చెప్పారు. రహదారులన్నీ బాగుపడ్డాయని వివరించారు. గుంటూరు నగరంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా పరుగులు తీస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, తెదేపా నాయకులు మద్దిరాల మ్యాని, కొనకళ్ల సత్యం, చిలకా వెంకటేశ్వర్లు, కోట పిచ్చిరెడ్డి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన రూ. 2 లక్షల చెక్కుల్ని ముగ్గురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ అందజేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

వీవీఐటీయూలో 'ప్రహ్లాద భక్తి విజయం'

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)లో శనివారం కర్ణాటక సంగీత రత్న త్యాగరాయ రచించిన 'ప్రహ్లాద భక్తి విజయం' పుస్తకావిష్కరణ మహోత్సవం జరిగింది. వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు సింహ కొట్టిల్లె చౌదరి, డెలాయిట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మేనేజరు కొంగంటి రఘుకృష్ణ, శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు హాజరయ్యారు. వీవీఐటీయూ, విశ్వసాహిత్య అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రహ్లాద భక్తి విజయం విశేషంగా ఆకట్టుకుంది.


పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వాసిరెడ్డి విద్యాసాగర్, సింహ కొట్టిల్లె చౌదరి, కొంగంటి రఘుకృష్ణ తదితరులు

ఆక్రమణలు తొలగించాల్సిందే..

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డ్రెయిన్ల నిర్మాణాలు జరుగుతున్న చోట్ల పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుని ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం చుట్టుగుంట కూడలి, పీకలవాగు, చౌడవరం, జూనంచుండూరు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చుట్టుగుంట వద్ద మేజర్ డ్రెయిన్ కీలకమని, మాస్టర్ ప్లాన్ మేరకు ఆక్రమణలు తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనంచుండూరులో హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాచ్‌మెన్ రూం, దహనవాటిక నిర్మాణ అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నందున పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పర్యటనలో డీఈఈ వెంకటరమణ, ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

★ మిర్చియార్డు వద్ద అన్నక్యాంటీన్‌ను పరిశీలించి ప్రతి రోజు నిర్దేశిత సమయంలోనే ఆహారం అందించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆహారం కోసం వస్తున్న వారికి అనుగుణంగా అక్షయ పాత్ర సిబ్బందికి ఇండెంట్ పెట్టాలని సూచించారు.

నూతన రహదారి పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

పోలీసు కుటుంబాలకు చేయూత చెక్కులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసుశాఖలో పని చేస్తూ మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు శనివారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా చెక్కులను అందించారు. చేయూత పథకం ద్వారా ఏఆర్ ఎస్సై చిలక రత్నం, ఏఎస్సై ఎల్. అనంతలక్ష్మి, ఏఆర్ హెచ్‌సీ జి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చెక్కును ఇచ్చారు. ఆయా పోలీసు కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ సురేష్, పోలీసు అధికారుల సంఘం కోశాధికారి హుస్సేన్, కార్యదర్శి లక్ష్మణ్, సభ్యులు కోటి, ముల్లా, నాగరాజ పాల్గొన్నారు.

ఎస్పీ చేతుల మీదుగా చెక్కులు స్వీకరిస్తున్న పోలీసుల కుటుంబ సభ్యులు

ఫార్మసీ రంగంలో అపార అవకాశాలు

తాడికొండ, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని, వీటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అతిథులు పేర్కొన్నారు. స్థానిక లాం చలపతి ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ హరగోపాల్ రెడ్డి, గౌరవ అతిథిగా శ్రావణి ఆసుపత్రి వైద్యుడు పోసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో బీ-ఫార్మసీ విభాగం నుంచి ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉమామహేశ్వరి, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట వాగ్దేవిలకు కళాశాల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు బంగారు పతకాలు అందజేశారు. అదే విధంగా బీ-ఫార్మసీ విభాగంలో వేలంగిణి రాజేశ్, ఫార్మ్ డి విభాగంలో స్నూర్తిశ్రీలకు ఉత్తమ రీసెర్చ్ అవార్డులు, ఫార్మ్-డి విభాగం నుంచి వెంకట భువనేశ్వర్, గాయత్రిలకు ప్రొఫెసర్ సాంబమూర్తి ఇన్నోవేషన్ పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులతో అతిథులు, అధ్యాపకులు

ప్రమాదకరంగా గుంత

కొత్తపేట వస్త్ర దుకాణాల వీధిలో కల్వర్టుపై గుంత పాడైపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఇటుగా ఆలయాలు, వస్త్ర, వ్యాపార సముదాయాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్రవాహనాలు వెళ్లేటప్పుడు ఆ గుంతల్లో పడిపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో పాదచారులు అందులో పడిపోయి గాయాలపాలవుతున్నారు. నెలల తరబడి ఇదే పరిస్థితి.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

ఇక్కడ పాడైపోయింది.. అక్కడ పడిపోయింది..

పైకప్పు దెబ్బతిని కర్రలు బయటపడిన బస్ షెల్టర్

ఉల్ఫుహాలు వద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ షెల్టర్ పాడైపోయింది. గుంటూరు నుంచి అమరావతి వైపు వెళ్లే అనేక గ్రామాలకు చెందినవారు ఆర్టీసీ బస్సుల కోసం ఇక్కడ వేచి ఉంటారు. సంవత్సరాల కిందట కర్రలు, చెక్కలతో పందిరిలా ఏర్పాటు చేసి పైన ప్లాస్టిక్ పట్టా కప్పారు. కాలక్రమేణా పైకప్పు ఊడిపోయింది. కింద బండరాళ్లు పగిలిపోయాయి. నీడ లేక ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్ కూడలి రైతుబజార్ సమీపంలో ఇనుప బస్ షెల్టర్‌ను వృథాగా రోడ్డు పక్కన పడేశారు. ఉల్ఫుహాలు వద్ద కొత్తది ఏర్పాటు చేసే వరకు ఇనుప బస్ షెల్టర్‌ను ఇక్కడ నిలబెడితే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుంది. - న్యూస్‌టుడే, నెహ్రూనగర్

రైతుబజార్ సమీపంలో ఇలా..

2,750 కిలోల చౌక బియ్యం పట్టివేత

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అక్రమంగా రవాణా అవుతున్న చౌకబియ్యాన్ని కొత్తపేట పోలీసులు పట్టుకున్నారు. సీఐ వీరయ్య ఆదేశాలతో ఎస్సై హనుమంతరావు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తనిఖీలు చేశారు. బుచ్చయ్యతోట ఒకటో వీధిలో ఆటోలో చౌకబియ్యం ఉన్నట్టు గుర్తించారు. డ్రైవర్ రాంబాబును అదుపులోకి తీసుకుని విచారించగా.. రామకృష్ణ అనే వ్యక్తి బాడుగకు రమ్మని పిలిచి ఆటోలో బియ్యం బస్తాలు లోడ్ చేసి బస్టాండ్ దగ్గరకు తీసుకురమ్మన్నాడని చెప్పాడు. అంతకు మించి తనకేమీ తెలియదన్నాడు. 55 బస్తాల్లో 2,750 కిలోల బియ్యం జప్తు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్య చెప్పారు.

15న చలో విజయవాడ

మాట్లాడుతున్న మాల్యాద్రి, పక్కన మహిళా నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం నగర కార్యదర్శి మాల్యాద్రి కోరారు. శనివారం చుట్టుగుంట వద్ద పారిశుద్ధ్య కార్మికుల కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. నాయకులు శివమ్మ, మస్తానమ్మ, కరీమూన్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి..

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విభాగంలో ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని.. కార్మికుల ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 15న చలో విజయవాడ నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. శనివారం చుట్టుగుంట శానిటరీ కార్యాలయంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. శాశ్వత కార్మికులకు పీఆర్‌సీ, సరెండర్ లీవ్, ఇంక్రిమెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. దశల వారీగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాల్లో కార్మికులు ఐక్యంగా పాల్గొంటేనే విజయవంతమవుతామని చెప్పారు.

ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదగ ప్రశంసాపత్రాలు స్వీకరించిన సీఐ వంశీధర్, పోలీసులు

నేరపరిశోధన బృందానికి రివార్డులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నేర పరిశోధనలో ప్రతిభ చాటిన నల్లపాడు పోలీసులకు శనివారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా రివార్డులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్, ద్విచక్రవాహనాల దొంగతనాలు, హత్య, ఇతర కేసులను ఛేదించి నిందితులను త్వరగా అరెస్టు చేశారు. సీఐ వంశీధర్‌తోపాటు నేరపరిశోధన బృందంలోని ఎస్సై నారాయణరెడ్డి, హెచ్‌సీ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మస్తాన్, భిక్షునాయక్, సాంబశివరావు, వెంకటేశ్వర్లకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ భానోదయ పాల్గొన్నారు.

అమెరికా దన్నుతోనే పాలస్తీనాపై అమానుష దాడి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అమెరికా వెన్నుదన్నుతో పాలస్తీనాపై 20 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండలో సుమారు 60 వేల మంది పౌరులు మరణించారని వారిలో సగం మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. శనివారం బ్రాడీపేటలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఆధ్వర్యంలో పశ్చిమాసియా పరిణామాలు-భారత్‌పై ప్రభావం అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యవక్తగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ యుద్ధం వల్ల ప్రపంచ చమురు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అమెరికా తన రక్షణ రంగం ప్రయోజనాల కోసం యుద్ధాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. పాలస్తీనాపై అమానుష దాడిని వెంటనే నిలిపేయాలని, భారత్ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించాలని సదస్సులో వక్తలు ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ భావన్నారాయణ, ఆచార్యులు ఎస్. వేణుగోపాలరావు, అంజిరెడ్డి, వైద్యులు రాజమోహనరావు, వీవీకే సురేష్, తాండవకృష్ణ, విశ్రాంత ఇంజినీర్ వెంకట్రావు నాయకులు నాగేశ్వరరావు, హరి, సదాశివరావు, సలీం, నళినీకాంత్, చిష్టి, శ్రీనివాస్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మణరావు, పక్కన భావన్నారాయణ, సురేష్

శని, ఆదివారాలు సెలవులు ఇవ్వండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు రోజుల్లో కళాశాలలు నిర్వహిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సమీర్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రెండో శనివారం, ఆదివారాలు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వాలని లేకపోతే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు సుబాని, రాకేష్, నాయకులు ప్రవీణ్, ఆరిఫ్, ఇర్ఫాన్, సుజిత్, భాను, అభి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కాంగ్రెస్‌లో చేరిక

పట్నంబజారు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ అన్నారు. శనివారం షేక్ ఉస్మాన్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. విజయ్‌కుమార్ వారికి పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ రహదారులు పూర్తయితే ప్రయాణం సులువే

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉపకరించే ప్రధాన రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉంది. మహాత్మగాంధీ ఇన్నర్ రింగురోడ్డు మొదటి, రెండో దశ పనులు ఏళ్ల క్రితమే పూర్తయినా మూడో దశ పనులు మాత్రం 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక ఆగిపోయాయి. మరోవైపు ఆటోనగర్ టయోటా షోరూం పక్కగా జాతీయ రహదారి వరకు ఉన్న రహదారిని గడచిన ఐదేళ్లుగా పట్టించుకోక పోవడంతో అధ్వాన్నంగా మారింది. ఈ రహదారిలో చెత్త, వ్యర్థాలు పడేసి డంపింగ్‌యార్డులా వినియోగిస్తున్నారు. గతంలో దీన్ని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేశారు. వైకాపా హయాంలో పనుల నాణ్యత ఏ స్థాయిలో ఉండేదో తెలిసిందే కదా. ఈ రహదారి కూడా రెండేళ్ల తిరగకుండానే శిథిలావస్థకు చేరింది. దీంతో జనం పెద్దగా ఈ మార్గంలో ప్రయాణించడం లేదు. ఈ రెండు రహదార్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా పేరేచర్ల నుంచి నేరుగా ఇన్నర్ రింగురోడ్డు మీదుగా జాతీయ రహదారిని చేరుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది.

అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రహదారుల ప్రాధాన్యం గుర్తించి వేగంగా పూర్తి చేయాల్సి ఉంది. ఇన్నర్ రింగురోడ్డు మొదటి దశ 4.7 కిలోమీటర్లు, రెండో దశ 2 కిలోమీటర్లు, మూడో దశ 4.25 కిలోమీటర్ల మేర ఉంటుంది. మొదటి దశ రహదారి ప్రారంభమైన రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగానే ఆటోనగర్ పక్కగా ఉన్న రహదారి 1.5 కిలోమీటర్లు జాతీయ రహదారి వరకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడో దశ పనులు ప్రారంభించారు. స్వర్ణభారతినగర్ వద్ద అక్రమంగా ఉన్న నిర్మాణాలన్నింటినీ తొలగించారు. నెలరోజులుగా అక్కడ పనులు జరుగుతున్నాయి. మార్కింగ్ ప్రకారం రహదారిని 80 అడుగుల మేర క్వారీ డస్ట్, చిప్స్‌తో లేయర్లు వేసి గతంలో రహదారి ఆగిన ప్రదేశంలో కొత్త రోడ్డును కలిపారు. పనులు వేగవంతమైతే మరో నాలుగు నెలల్లో శిల్పారామం నుంచి పలకలూరు వరకు రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ఆటోనగర్ పక్కగా ఎన్. హెచ్. వరకు ఉన్న రోడ్డును కూడా అభివృద్ధి చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ రహదార్ల నిర్మాణాలు జరిగితే నరసరావుపేట, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా నుంచి వచ్చే వాహనాలు నేరుగా గుంటూరులోకి రాకుండానే ఇన్నర్‌రింగు రోడ్డు మీదుగా జాతీయ రహదారి వైపు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. నగరంలో రద్దీ రహదార్లలో ట్రాఫిక్ కొంత మేర తగ్గిపోతుంది.

ఇన్నర్ రింగురోడ్డు మూడో దశలో ఆక్రమణలు తొలగించి వేసిన రోడ్డు

ఆటోనగర్ నుంచి ఎన్.హెచ్. కలిపే రహదారి

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని ఏపీ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎ.ఎస్.వి. బాలకృష్ణ అన్నారు. జేకేసీ కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ చరవాణి, అంతర్జాలం ద్వారా జరుగుతున్న మోసాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నమ్మకం, అత్యాశ వలన మోసాలు జరుగుతున్నాయని, సైబర్ క్రైం జరిగిన గంటలోగా 1930కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సాంబశివరావు, ఐక్యూఏసీ సమన్వయకర్త టి. బాలనరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ చర్యలు

నగరంపాలెం: నగరపాలక సంస్థ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్థానిక నగరంపాలెం ఈద్గా వద్ద రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేశారు.

శ్రద్ధాంజలి
కీ॥ శే॥ శ్రీ బొంతు వెంకటరెడ్డి గారు
ది. 04-07-2025 శుక్రవారం స్వర్గస్తులైనారు.
మీరు మా నుండి భౌతికంగా దూరమైన మీ జ్ఞాపకాలు మమ్మువీడలేదు
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా భగవంతున్ని ప్రార్థిస్తున్నాము
పెద్దకార్యం : ది.16-07-2025 బుధవారం
ధరణీ త్రిపుర అపార్ట్‌మెంట్, దంటు వారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ.
Lunch: అమృత ఫంక్షన్‌హాల్, సూకాలమ్మగుడి వీధి, కాకినాడ-1
సెల్ : 9849495369, 9949804772
డా॥ సత్తి అనురాధ (కుమార్తె) డా॥ వెంకటరెడ్డి (అల్లుడు)
బొమ్మిరెడ్డి ఉషాకాంత (కుమార్తె), సురేంద్రనాథ్‌రెడ్డి (అల్లుడు)
గంగుల రమాదేవి (కుమార్తె) పాండురంగారెడ్డి (అల్లుడు)
పుల్రెడ్డి ఉమాబాల (కుమార్తె) మధుసూధన్‌రెడ్డి (అల్లుడు)
మనుమలు, మనుమరాండ్రు

కీ॥ శే॥ శ్రీ బొంతు వెంకటరెడ్డి గారు
B.Sc., B.Ed.
జననం : 26-08-1942 మరణం : 04-07-2025

(c) eenadu

AGRI BUSINESS

వరిప్రదర్శన క్షేత్రము. ఆసక్తి గల రైతులకు ఇప్పుడు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులును తట్టుకో గలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నంద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568.

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET - 2026, అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Laxmi Home tution LKG-10th Class (CBSE/ ICSE/ STATE) IIT - JEE / NEET / Inter All subjects. 83280 97237.

గుంటూరు నగరపాలెం 10th & Intermediate చదువుతున్న విద్యార్థులకు Mathematics & Spoken English Classes చెప్పబడును. సంప్ర. 63003 16272.

ఇంటర్ (XI, XII). బోటనీ, జువాలజీ I.P.E ; EAPCET, NEET కి లాంగ్ టర్మ్ హోమ్ ట్యూషన్. చెప్పబడును. 95025 47748.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్ల మేళా!
10 లక్షల నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY ద్వారా 2.67 లక్షలు
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

FOOD

CATERING SERVICES

అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును. నెలవారి క్యారియర్లు, ఇళ్ళకి తెచ్చు పెయింగ్ గెస్ట్‌లకు సౌకర్యము కలదు. బ్రహ్మణ, వైశ్యులకు మాత్రమే. ✆ 96524 50286, తెనాలి.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు: మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును
❖ సల్ఫర్ (Sulphur) (ఫైన్ పౌడర్ గంధకం)
❖ సల్ఫ్యూరిక్ ఆసిడ్ (కమర్షియల్, బ్యాటరీ గ్రేడ్)
❖ సోడాయాష్ (లైట్, డేన్స్ గ్రేడ్)
❖ నైట్రిక్ ఆసిడ్ (72%, 98%)
❖ కాస్టిక్ సోడా (Flakes)
❖ రాక్ ఫాస్ఫేట్ మినరల్ (ఇంపోర్టెడ్) మరియు ఇతర కెమికల్స్ రిటైల్ / హోల్‌సేల్ కొరకు సంప్రదించండి.
✆ 9985369054, 9246664403
srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్: వృద్ధులకు, పేషెంట్‌లకు (మంచాన ఉన్న వారికి) అన్ని రకముల సేవలు 24 గం॥లు చేయడానికి కేర్ టేకర్స్, నర్సులను పంపబడును. ✆ 99856 48484, 95813 49494.

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధులు/Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 7997653999.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

GENERAL

గుంటూరు నగరంలోని IIIrd ఫేస్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్డు దగ్గరలో పుష్కలమైన మంచినీటిని గుంటూరు నగరవాసులకు అందిస్తున్న అతి మెరకైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్ అపార్ట్‌మెంట్లకు, విల్లాస్ కొరకు శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ చంద్రమౌళీనగర్ 7/2 N.T.R స్టేడియం దగ్గర, గుంటూరు. ✆ 98490 38672, 81869 46260.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.)) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

Guntur brodipet 2/18 narayanadri appts, first floor E/F Flat for sale with two wheeler parking. Contact: 91776 49668.

గుంటూరు, బ్రాడీపేట 2/12 వ లైన్, సుమతేజ రెసిడెన్సి, 1st ఫ్లోర్, F:206, 1B/R, 440 Sft, తూర్పు ఫేసింగ్ 25 చ॥గ॥ గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. 82476 99959.

BRUNDAVAN GARDENS

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్ 6 వ లైను, జయప్రద అపార్ట్‌మెంట్ 3BHK ఫ్లాట్ నెం: 3B, 2755 Sft 2 కార్ల పార్కింగ్ అమ్మకమునకు కలదు. ✆ 94909 13242, 98495 10021.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, విజయటాకీస్ వెనుక, కన్యక టవర్స్ నందు 4వ ఫ్లోర్‌లోని వెస్ట్ ఫేసింగ్ గల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ (1250 Sq.Ft.) అమ్మబడును. సెల్: 98856 11116.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ 1, Barista ప్రక్కన రోడ్ రెడీ టు ఆక్యుపై న్యూ delux 2bhk, 1250 sft తూర్పు/ఉత్తరం ఫ్లాట్ Rs.3999/ sft అమ్మకం. 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్ 2, లోటస్ అపార్ట్మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, ఫ్లాట్ 3000 Sq. Ft. ఫ్లాట్ అమ్మకం కలదు. Sft: 5600/-. ఫుల్ ఫినిష్డ్ రెడీటు ఆక్యుపై. 94402 60714.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేస్-1, కనకదుర్గగుడి దగ్గర, మైత్రీగ్రాండ్ అపార్ట్మెంట్, 3BHK, 1925 SFT, ఈస్ట్ & వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, రెడీ టు ఆక్యూపై, SFT కేవలం Rs 4,699/- ప్లాట్స్ అమ్మకానికి కలవు. 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE
గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ నందు
4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
రెడీ టు ఆక్యుపై
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
✆ 81211 42332

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

Guntur Gated Community 500sft 1 Bed room, E/F full cupboard, 10 yrs old, Clear Title by owner, No Mediaters. No Need to Invest single Rupee Tenants present getting rental price 18.75L. whatsap only ✆ 9885124292.

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

EENADU Classifieds

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్‌లో ఆంధ్ర ముస్లిం కాలేజ్ ప్రక్కన 1425 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ (Finished) అమ్మకం & 10,200 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. ✆ 89854 09775.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైను, teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్స్‌కు, అడ్వాన్స్ బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 98485 87654.

సిద్ధార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్ & సెంట్రల్ ఏసి అమ్మబడును. Opp K.L.P. స్కూల్, ఫోన్ : 99089 25555.

గుంటూరు, నవభారత్‌నగర్ 4 వ లైను, ఆనంద నిలయం అపార్ట్‌మెంట్ నందు F.No: 502, N/F, 2BHK - 870 Sft (47 చ॥గ॥ అన్‌డివైడ్ షేర్) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు Ph: 98491 43390.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల, అమరావతి రోడ్డు 400 మీ॥ సాయి సౌధ అపార్ట్‌మెంట్ రోడ్డు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త ఇండిపెండెంట్ హౌస్ 2 BHK, 2 కార్ల పార్కింగ్ 215 చ॥గ॥ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్. 98495 10021.

ARUNDELPETA

D.No: 31-16-1392, 16/2 అరండల్‌పేట, గుంటూరు. 5 రోడ్డుల జంక్షన్, ఉత్తరం ఫేసింగ్ 123 చ॥గ॥ (60'X18.3), 40-45 వేలు అద్దె వచ్చు ఇళ్లు అమ్మబడును. 98661 21632.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం 14వ లైను, 28 X 57 కొ॥, 177 చ॥గ॥, ఇండివిడ్యువల్ హౌస్, G+2, అమ్మకానికి కలదు. నెలకి 30,000 అద్దె వచ్చును. నో మీడియేటర్స్. 94933 48629.

గుంటూరు, AT అగ్రహారం 8వ లైన్, శ్రీరామ్ నగర్ రోడ్, Opp కుమార్ హోటల్, 109 చ॥గ॥, G+1 ఇండివిడ్యువల్ హౌస్, వెస్ట్ ఫేస్, గల ఇల్లు అమ్మకానికి కలదు. 80745 88709, 77805 56765.

GORANTLA

2BHK-వెస్ట్ ఫేసింగ్ 1215 SFT, ఇండిపెండెంట్ హౌస్, టెకుతోట, NextZen స్కూల్ వెనుక విజయదుర్గాకాలనీ, గోరంట్ల, గుంటూరులో అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర॥ Ph : 70934 30947.

గుంటూరు, గోరంట్ల, Opp RCM చర్చి మెయిన్ రోడ్, 115 చ॥గ॥ (1800 Sft), G+1 పడమర ఫేస్ గల బిల్డింగ్ అమ్మబడును. నెలకి 40,000/- అద్దెలు వచ్చును. 90592 63561.

KOTHAPETA

గుంటూరు వారి తోట 1వ లైన్‌లో (గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్) గల ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించగలరు. సెల్: 9160946500.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు బాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర టీచర్స్ కాలనీలో 150 చ॥గ॥, 3 ఫ్లోర్స్, 30X45 కొ॥, నార్త్ ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ న్యూహౌస్ అమ్మబడును. ప్రైస్: 1.55 Cr. 62815 32106, 80742 05471.

PALAKALURU ROAD

పెద్ద పలకలూరులో నివాసయోగ్య మైనటువంటి మూడు గదుల ఇల్లు 146 గజాల్లో పడమర ఫేసింగ్ అమ్మబడును. 45 లక్షలు. 80964 97497, 91336 83888.

PATTABHIPURAM

ఇల్లు అమ్మకానికి: 240 చ॥గ॥ నిర్మించిన ఇండిపెండెంట్ హౌస్ దక్షిణ ముఖం, D.No: 2-12-176, అంజిరెడ్డి సందు, షాదీఖానా ఎదురు సందు, స్తంభాలగరువు, గుంటూరు - 6. వివరములకు Ph: 98495 03860/98662 47870.

TENALI

తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లో 350 గ॥లో తూర్పు ఫేస్ 3 అంతస్తుల బిల్డింగ్, సాలిపేటలో 68 గ॥లోని 2 అంతస్తుల బిల్డింగ్, మార్గ్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్-2 అమ్మబడును. ✆: 94927 09987.

తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్‌ప్లాంట్ రోడ్‌లో 147గ॥లో ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకానికి కలదు. ఉత్తరం ఫేస్ ✆ 91333 91224.

తెనాలి, మారీస్‌పేట, శివాలయం దగ్గర, పడమర ఫేసింగ్ 69 చ॥గ॥లో నిర్మించిన G+3 ఇండిపెండెంట్ బిల్డింగ్ (15,000/- అద్దె వచ్చును) అమ్మకమునకు కలదు. Ph: 83285 28633 & 96523 45236.

GENERAL

గుంటూరు, చౌడవరం, RVR ఇంజినీరింగ్ కాలేజి ఎదురు, లలితపీఠం దగ్గర G+1 బిల్డింగ్ (ఒక్కొక్క ఫ్లోర్ 1000 చదరపు అడుగులు) అమ్మబడును. సెల్. 99484 42168.

65గజాల స్థలములో 3 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. నిడుబ్రోలు, విద్యానగర్ 1వ లైను డోర్‌నెం: 4-12-8. 93901 59780.

గుంటూరు: కొత్తపేట కుర్లర్ హాస్పిటల్ రోడ్‌లో లీల కార్తికేయ హాస్పిటల్ ఎదురుగా 180 చ॥గ॥లలో ఓల్డ్ హౌస్ సేల్‌కి కలదు. ఫోన్: 92811 82204.

రిజిస్ట్రేషన్ ఇళ్ళులు గుంటూరు IRR అగ్రవరపాడులో 115 గ॥ఫు ఫేస్ 33 అ॥రోడ్ G+1 బిల్డింగ్ 75L, 6 సం॥ పాతది సంగడిగుంట LR కాలనీ 6వ లై 101 గ॥ దు॥ఫే 54 లక్షలు 80197 45977.

గుంటూరులోని శ్రీనివాసరావుతోట 11 లైన్ 60 అ॥రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద 56 చ॥గ॥ల ఆర్.సి.డాబాలో (పాతది) 28 చ॥గ॥ (సగం) అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 99080 54955.

గుంటూరు కొరిటిపాడు సెంటర్లో పార్కు వెనుక 100 గజాలలో రెండు అంతస్తుల ఇండిపెండెంట్ బిల్డింగ్, తూర్పు ఫేసింగ్ అమ్మకానికి కలదు. Cont: 90001 49558.

LAND FOR SALE

BAPATLA

వెదర్‌పల్లి గ్రామంలో 8 ఎకరాలు భూమి తారురోడ్డుకి ఆనుకొని అమ్మకమునకు సిద్ధంగా ఉన్నది. Contact: 9966306185.

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ల మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

మెగా ★ అవకాడో ★పామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో పామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ధి పొందండి. Ph: 9390060136.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఫామ్ హౌస్‌తో ఎ 16.47 సెంట్లు భూమి తూర్పు తారురోడ్డు, ఉత్తరం మెటల్ రోడ్డు 3 మంచినీటి బోర్లు, 2 చెరువులు, పొలం చుట్టూ ప్రహరీతో, కరెంటుతో రావినూతల గ్రామంలో అమ్మకం. 94901 22145.

33.50 ఎకరముల పామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540.

PLOT FOR SALE

TADEPALLI

Near Undavalli X Roads Polakam padu: W/F, 466 Sq. Yards Plot Sale. 30 Feet CC Road. Muggu Road, Approved Layout. Close to Main Road ✆ 90103 54062.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర. Ph: 9391032238.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు గురవయ్య పత్తిమిల్లు దగ్గర (కొలతలు 60x64) 432 చ||గ|| పడమర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం 99497 21457, 90594 66285.

REPALLE

5/10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x48) తూర్పు ఫేసింగ్ 18 అ॥ రోడ్డు రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుండి పెనుమూడి వెళ్ళే రోడ్డు. 9505885993/ 9393107955.

TENALI

తెనాలి సిద్ధార్థ కాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్‌వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెంరోడ్ పెమ్మసాని పెట్రోల్‌బంక్ ఎదురు ASN మహిళా ఇంజినీరింగ్ కాలేజికి వెళ్ళే దారిలో 220గ|| (33x58") తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలం (గ||13500/-) అమ్మకం. ✆ 83416 66937.

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

గుంటూరు సంగడిగుంట దాసాంజనేయ స్వామి గుడి ఎదురు రోడ్డులో 100 గ॥ స్థలం అమ్ముటకు కలదు. Ph: 96426 96996, 98490 12697.

గుంటూరు మునిసిపల్ పరిధిలో తక్షణమే నిర్మాణానికి అనుకూలముగా ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం ధరలు (6,500, 11,500, 9,000). లోను సౌకర్యం కలదు. ✆ 85559 22234.

గుంటూరు భాగ్యనగర్ '6' వ లైన్, మెయిన్ రోడ్డు ప్రక్కన పడమటి దిక్కున 288 గజాలు (40x64.6) రెండు స్థలాలు అమ్మకమునకు కలదు. 94926 92131.

చీరాల మండలం పేరాల బాలాజీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని విలువైన 4 1/2 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 80082 24578.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్‌స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామములో గల 562 చ||గ||ల ఖాళీ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలరూ|| బ్రోకర్‌లు లేరు. వివరములకు సంప్ర|| 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

GMC లిమిట్స్ పొత్తూరు NH-16కి 1కి.మీ మరియు ORRకు 500 మీటర్స్ దగ్గర్లో 373 గజాల పడమర పేస్ ఇళ్ల స్థలం అమ్మకానికి కలదు. గజం రూ.15000/- మాత్రమే బ్యాంకు లోన్ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ చ॥గ॥ 13 వేలకే Hyd హైవేలో RRR దగ్గర నార్కెట్‌పల్లి వద్ద గేటెడ్ కమ్యూనిటీ. DTCP & RERA అప్రూవ్డ్. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సెక్యూరిటీ లాంటి ఫెసిలిటీస్ ఎమినిటీస్. బ్యాంక్ లోన్ సౌకర్యం. 9248123419.

గుంటూరు, గోరంట్ల, ఆదిత్రి ఎల్లోరాకి ముందు 200 గజాలు 5 ప్లాట్స్ సేల్, మార్కెట్ రేటు కంటే 10వేలు తక్కువ. Cont:- 95021 68948.

బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలంలో, చెరుకుపల్లి ఊరిలో (గుళ్లపల్లి) ఐలాండ్ సెంటర్‌లో 424 చ|| గజములు లేదా 8.76 సెంట్ల స్థలం అమ్మకమునకు కలదు. Contact No: 99599 49848.

పెద్దకాకాని గ్రామం, గుంటూరు. S.No. 450 లో 2420 చదరపు గజాలు స్థలం అమ్మకమునకు కలదు. Cont.: త్రిపూర్ సింగ్. Cell: 9866676286.

బందరు రోడ్డు, ఆకునూరులో 25 ఎ|| ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ & వినుకొండ బొల్లపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్ 20, 25, 60, 100 సెంట్లు అమ్మకం. ✆ 97012 84449.

గుంటూరులోని మిర్చియార్డు దగ్గర సుబ్బారెడ్డినగర్ వద్ద వెంకటేశ్వర కోల్డ్ స్టోరేజి వెనుక, తూ॥న 74 చ॥గ॥ ప॥న 82 చ॥గ॥ల 2 ప్లాట్స్ అమ్మకమునకు కలవు. చ॥గ॥ 13 వేలు ✆ 99080 54955.

చీరాలలో బస్‌స్టాండ్/ రైల్వేస్టేషన్/ కూరగాయల మార్కెట్/ హాస్పిటల్స్‌కు దగ్గరలో 6 సెంట్ల ఖాళీ స్థలం ఇళ్ళు/ గోడౌన్స్/ ఆఫీసు కొరకు అమ్మకం. ✆ 98489 11566.

గుంటూరు నవభారత్‌నగర్ 3వ లైను డా/.KKR గౌతమ్ స్కూల్ దగ్గర్లో ప 30 అ/మరియు ఉ15 అ/వెడల్పు గల రోడ్ల ఫేసింగ్‌లతో 269.5 చ//గ// స్థలం అమ్మకానికి కలదు. సంప్ర. 70111 43080.

అమరావతి టౌన్‌షిప్‌లో 200 గజాల నివాస ప్లాట్ మంగళగిరి, నిడమర్రునందు క్రికెట్ స్టేడియంకు సమీపంలో, హైదరాబాద్ బైపాస్ రోడ్‌కు సులభమైన రాకపోకలు, క్లియర్ టైటిల్, ఇన్వెస్ట్‌మెంట్‌కి లేదా వెంటనే నిర్మాణానికి అనువుగా ఉన్నది అమ్మకం. ✆ 83286 96606.

150 గజాల పడమర ఫేసింగ్ స్థలం అమ్మబడును, మెయిన్ రోడ్డు, నారాకోడూరు ఎంట్రన్స్, వెడల్పు 32 పొడవు 48. గజం రేటు 15500, ఫోన్ నెంబరు : 85200 17450.

తెనాలి - గుంటూరు రోడ్‌లోని సంగం జాగర్లమూడి ఊరిలో రోడ్డు ప్రక్కన 227 గ|| తూర్పు ఫేస్ ఇళ్ళ స్థలం అమ్మబడును. గ|| - 18 వేలు. నో బ్రోకర్స్. ✆ 99633 86290.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space sale in Good Location and Land Mark at Pattabhipuram, Guntur. Very Suitable for Clinics for Dental, Optical, Diagnostics and Hospital. Contact: 89789 94812. Only direct parties.

గుంటూరు, ఏటుకూరు హైవేకి 200 మీ॥ దూరంలో, బొంతపాడు X క్రాస్ రోడ్ దగ్గర, కమ్మ శేషయ్య గ్రౌండ్ వేళ్ళు రోడ్, విష్ణు ప్రియా కాంప్లెక్స్ ఎదురు, తూర్పు - ఉత్తరం కార్నర్ బిట్‌లో గల 2,400 చ॥గ॥ స్థలంలో 1000 అ" జిన్నింగ్ మిల్ గోడౌన్, 50 HP పవర్‌తో అమ్మబడును. 98485 69855.

గుంటూరుసిటి, నాజ్‌సెంటర్ పల్లవి థియేటర్ దగ్గర 1450 గ॥ స్థలం + బిల్డింగ్ మరియు గుంటూరువారితోట 7వ లైను (మాయాబజార్) దగ్గరలో 870 గ॥ తూర్పు, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ మొత్తంగా గాని లేదా 3 భాగాలుగాని అమ్మబడును. ఈ 2 స్థలాలు హాస్పటల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్స్‌కు ఉపయోగపడును. ✆ 98490 38672 ; 81869 46260.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, చాపరాలవారి వీధి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ప్రక్కన 106 చ॥గ॥ షాపు అమ్మబడును. నో బ్రోకర్స్ Ph: 96521 88329 & 93976 03076.

LEASE/ RENT

GENERAL

తెనాలి సుల్తానాబాద్‌లో గల చక్రపాణి దాల్‌మిల్ మంచి కండిషన్‌లో ఉన్నది లీజుకు ఇవ్వబడును. దేవాన్ సాటెక్స్ కలదు. ✆ 94402 58574.

PROPERTY FOR SALE

GENERAL

మంగళగిరి బైపాస్ దగ్గరలో 2 లక్షల అద్దె వచ్చే బిల్డింగ్, అమరావతిలోని ఎర్రబాలెంలో 30 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ మరియు విజయవాడ తాడిగడప డొంక రోడ్డు నందు 50 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 74163 28077, 63058 63797.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE
హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ
(అశ్విని థియేటర్ సెంటర్)
అద్దెకు ఇవ్వబడును.
రెంట్ అనుకూలంగా ఉండును.
అమ్మకానికి ఇవ్వబడును.
రేటు అనుకూలంగా ఉండును.
హాస్పిటల్‌కు ఇవ్వబడును.
31 రూమ్స్ మరియు సువిశాలమైన హాల్.
కాంటాక్ట్: 9440820434 & 9492768117

TO LET

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్సిటీ ఎదురు, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No.6-11-39, Ist floor back side Office / Residence అద్దెకు కలదు. Ph.No.93983 26564, 73828 92714.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, మెయిన్‌రోడ్డు, పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1500SFT గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు / ఆఫీసులకు / కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-2 ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌స్టేషన్ ఎదురు, (శ్రీ కన్వెన్షన్ దగ్గర) ఒక్కొక్కఫ్లోర్ 1500 చ||అ|| 5 ఫ్లోర్స్ బిల్డింగ్, ఆఫీస్, బ్యాంక్స్, గెస్ట్ రూమ్స్ అద్దెకు కలదు. 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ 6వ లైన్‌లో 3200 (1800+1400) చ॥అ॥ల 2వ అంతస్తు కమర్షియల్ యూజెస్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph: 96426 96996, 98490 12697.

గుంటూరు, అమరావతిరోడ్ మెయిన్‌రోడ్, హోసన్నా చర్చి ఎదురుగా, BPCL పెట్రోల్ బంక్ ప్రక్కన "షాపు" అద్దెకు ఇవ్వబడును. నో బ్రోకర్స్ వివరములకు Ph: 91337 20722.

గుంటూరు, కొత్తపేట, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఎదురు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు నందు 7750 S.Ft బిల్డింగ్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును.

బిల్డింగ్ మొత్తంగా గాని (లేదా) 1 & 2 ఫ్లోర్ గాని అద్దెకు ఇవ్వబడును.
✆ 98487 22330

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో G+3 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1825 చ||అ|| సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా / విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ మెట్రో షాపింగ్‌మాల్ ఎదురు పద్మజా పెట్రోల్ బంక్ ప్రక్కరోడ్డులో 2500 చ||అ||ల 20 అ||ల ఎత్తు గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అరండల్‌పేట 13/1వ లైన్, 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1912 SFT, పార్కింగ్ సౌకర్యముతో బ్యాంక్స్, ఆఫీస్, షాపులకు అద్దెకు ఇవ్వబడును. 92462 23998.

తెనాలి గూడౌన్ ఐతానగర్ SBI ప్రక్క ఈదర రామయ్య వీధిలో రోడ్‌ఫేస్ 2000చ||అ|| షెడ్, గూడౌన్, టైల్స్ ఫర్నీచర్, క్యాటరింగ్, డెకరేషన్స్‌కు అద్దెకు ✆ 97047 30699.

లాడ్జి / హాస్టల్స్‌కు అద్దెకు ; అరండల్‌పేట 5/3 పార్కు వెనుక శ్రీ సాయి హాస్పిటల్స్ ఎదురు, పాత శ్రీనివాస లాడ్జి 1 & 2 ఫ్లోర్లు - 11 రూములు అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94907 23929.

గుంటూరు RTC కాలనీ ప్రక్కన అయ్యప్పనగర్ కాలనీలో అయ్యప్ప గుడి ప్రక్కన 450 గజాల కమర్షియల్ స్థలం రేకుల షెడ్డుతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94407 05034.

గుంటూరు, SVN కాలనీ, చివర 800 చ॥గ॥, ఖాళీ స్థలం వ్యాపార అవసరాల నిమిత్తం కొరకు అద్దెకు ఇవ్వబడును. నోబ్రోకర్స్. 98480 41793, 73861 17413.

నాయుడుపేట, 4వ లైన్ పాత మార్కెట్, కొరిటెపాడు, గుంటూరు నందు షాప్ అద్దెకు ఇవ్వబడును (దక్షిణం ఫేసింగ్) 94905 73314.

గుంటూరు, అరండల్‌పేట 4/1, చాయ్ కార్నర్ ఎదురు స్వర్ణలోక్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు అన్నిరకాల వ్యాపారములకు అనుకూలమైన షాపు అద్దెకు కలదు. ✆ 90520 76467, 84659 01139.

గుంటూరు అరండల్‌పేట 4 లైన్ మెయిన్ రోడ్డు తూర్పు ఫేసింగ్ 700 Sft ఫస్ట్ ఫ్లోర్ షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ 90599 99222.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్: 9492768117 & 9399924929

WANTED

WANTED
4000 Sq.Ft. Godown For Rent Purpose in Guntur
✆ 77992 02075

JOBS

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86889 18789.

Wanted Site Supervisor's B.Tech BE & Diploma Civil at Work in Old City Hyderabad. 9347564019/ 9985007199.

Wanted Construction site supervisor having relevant experience to work at CHI-RALA area. Send resume to Whats app 80195 35334.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+ Accomodation. Qual: Any Degree. 92487 46004.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Auto nagar, Guntur. Work timings from 9 AM to 6.30 PM. : 83310 29045.

చీరాలలో 157 సం|| విశ్వాసం కలిగిన కంపెనీతో కొత్త బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్లు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, VRS, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ Loan/ MF/ Tax Cons ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వారు. Age: 30-65 సం||. ✆ 93916 41248, 89851 17531.

గుంటూరు, ఐటీసీ రోడ్లో, ఫీనిక్స్ మాల్ ఫుడ్ కోర్ట్ నందు పనిచేయుటకు ఫిమేల్ మేనేజర్ మరియు హౌస్ కీపింగ్ మేల్ సూపర్వైజర్ కావలెను. వయసు: 20-35 సం. అర్హత: డిగ్రీ 98855 55734.

చీరాల రేపల్లెలో ఫుట్‌వేర్ కంపెనీ నందు సేల్స్ మేనేజరుగా పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ అర్హత గల అభ్యర్థులు సంప్రదించండి. అనుభవం కలవారికి ప్రాధాన్యం. ✆ 76600 69051.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220.

గుంటూరులోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ, Age: 21-45 సం||, జీతం: 12 వేలు + ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2 వీలర్ తప్పనిసరి. జీతం: 11,000. టైమింగ్స్: 9:30 AM - 8:30 PM లేడీస్ స్టాఫ్ జీతం: 9500 టైమింగ్స్: 9:30 AM - 7:30 PM. అర్హత: 10th కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ : 99120 25295.

వరలక్ష్మి ఓల్డ్‌ఏజ్ హోమ్ SVN కాలనీ, గుంటూరు వృద్ధులకు మంచి వాతావరణం, రుచికరమైన భోజనం కలదు. & మా సంస్థలో పనిచేయుటకు వర్కర్స్ (M&F) / భార్యభర్తలు అయినా కావలెను. Ph: 96664 45772.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. ✆ 79892 81127.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: చెరుకుపల్లి: 9618209171, గుంటూరు: 7993856159, బాపట్ల: 9121215168.

గుంటూరు అరండల్‌పేట మెయిన్ రోడ్‌లోని విశ్వనాథ్ ఫోటో స్టూడియో నందు పనిచేయుటకు ఫోటోషాప్, ఆపరేటర్లు, హెల్పర్లు కావలెను. Cont:- 80194 14262.

మా సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ లేడీస్ కావలెను. 10th పాస్/ ఫెయిల్ to PG, ఫోన్ : 73307 11162, 73864 85962.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో సత్తెనపల్లి & గుంటూరు సిటీ పరిధిలో పనిచేయుటకు యువతి యువకులు మరియు టీమ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. ✆ 98665 61116.

అకౌంటెంట్ కావలెను. బికాం, 5 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్ రిటర్న్స్‌కు ప్రిపేర్ చేయకలిగి, GST రిటన్స్ వేయగలిగిన వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

అకౌంటెంట్, ఫీల్డ్ సూపర్‌వైజర్, అడ్మిన్, టెలికాలర్ కావలెను. జీతం: 15 వేల - 20 వేలు. ఫోన్: 9899080443.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

కంప్యూటర్ బిల్లింగ్ చేయుటకు ఆపరేటర్ కావలెను. గుంటూరులోని ప్రముఖ క్లాత్ షోరూమ్ నందు పనిచేయుటకు గుంటూరు సిటీ లోకల్ వారు కావలెను. జీతం: రూ.12,000/-. సంప్ర: 98494 14145.

ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయీస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్ ఆడిటర్స్, గృహిణులు కావలెను. వ: 25 To 65 Yrs. Q: 10th+. Ph: 95539 97445.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవం కలిగి ఉదయం 4 గం॥లకు లేచే కిచెన్ సూపర్‌వైజర్ కావలెను, మరియు రెస్టారెంట్ సూపర్‌వైజర్, కెప్టెన్, స్టాల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ✆ 63050 54647.

గుంటూరు నగరంలోని ఎముకలు మరియు వెన్నముక సమస్యల నందు నిష్ణాతులైన డాక్టర్ గారిచే నడుపబడుతున్న హాస్పిటల్ నందు పనిచేయుటకు PRO (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) కావలెను. 50 ఏళ్ళలోపు మగవారు సంప్రదించగలరు. ✆ 90306 66686.

మంగళపాలెం NH-16 పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం 12,000/- నుండి 14,000/- వరకు, 8 గం॥ డ్యూటి. సంప్రదించగలరు. Cell: 98854 14786, 98854 97786.

గుంటూరు బ్రాడీపేట 6/19 ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ నందు రాత్రి, పగలు పనిచేయుటకు భార్య భర్తలు (వాచ్మెన్) వెంటనే కావలెను. 0863-2233291, 70136 42760.

Bank లో లోన్ పెట్టుకున్న కస్టమర్స్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకొని కంప్యూటర్లో ఎంటర్ చేసి పంపుటకు గుంటూరులో Inter/Degree వారు ఆఫీస్ స్టాఫ్‌గా కావలెను. 98485 08755.

Wanted a billing person with experience in Tally and Excel to work at Guntur & Vijayawada. ✆ 83099 30103.

గుంటూరులో పనిచేయుటకు Sales person, Delivery Boys కావలెను. రైతన్న మిల్క్‌డైరీ 95502 35554.

Guntur ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. 96186 41644.

గుంటూరులో వర్క్ చేయుటకు 1-3 సంవత్సరాల అనుభవం కలిగిన జూనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ - కం - శాంపిల్ కలెక్షన్ బాయ్ కావలెను. అర్హత: MLT: 93901 55589.

మానసిక ఎదుగుదల లేని ఇద్దరు పిల్లలకు (10 సం॥లు) సర్వీస్ చేయుటకు "ఆయా" కావలెను. వివరాలకు సంప్రదించండి. Ph: 99492 84105.

Civil Road Contractor Works నందు కనీసం 2 సం॥ల అనుభవం గల ఫీల్డ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 90599 99222.

FACULTY/ TEACHERS

Wanted Principal to run the school work at Nellore (Dt), Salary: 45K to 50K. Need 5 Y Experience in School ✆ 94925 23407.

DRIVERS

డ్రైవర్స్ కావలెను (Day మరియు Night షిఫ్ట్) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయు స్థలం: గుంటూరు. సంప్రదించండి. 92487 22282.

ENGINEERING

పల్నాడు జిల్లా తాళ్లపల్లె గ్రామం మాచర్ల దగ్గరలో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. Exp 3 సం॥ జీతం: 35000/- Contact: 8688010673.

SECURITY GUARDS

ఒక ప్రముఖ గోడౌన్‌కు ఏటుకూరు రోడ్డులో పుల్లడి గుంట నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను 8HR డ్యూటీ, 26 రోజులకి 13100/- జీతం ఇవ్వబడును. ESI, PF కలవు. Cell: 9494399449.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఈనాడు
అమరావతి
కృష్ణా
ఆదివారం జులై 13, 2025

భక్తుల సంతృప్తి స్థాయి పెరగాలి

దుర్గగుడిలో వసతుల నిర్వహణపై 37.7 శాతం అసంతృప్తి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రెండో అతిపెద్ద దేవాలయం అయిన దుర్గగుడిలో భక్తులకు కల్పించే మౌలిక వసతులపై కేవలం 63.7 శాతం మందే సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. 37.7 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక రావడంతో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు, భక్తులు వేచి ఉండే ప్రదేశాలు, రవాణా సౌకర్యాలపై ఆలయంలో ఉన్న అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు. దేవాదాయశాఖ కమిషనర్ సూచన మేరకు శనివారం ఆలయ ఈవో కె.శీనానాయక్ ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తదుపరి సమావేశం నిర్వహించే లోగా కచ్చితంగా మార్పు రావాలని, భక్తుల సంతృప్తి స్థాయి పెరగాలని ఆదేశాలిచ్చారు. లేకపోతే సంబంధిత విభాగాలు చూసేవారికి శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆలయంలోని సహాయ కమిషనర్ సీహెచ్ రంగారావు, ఆలయంలోని ఏఈవోలు బి.వెంకటరెడ్డి, ఎం.తిరుమలేశ్వరరావు, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్ బాబు, ఎంఎస్ఎల్ శ్రీనివాస్, డా.కె.గంగాధర్‌లతో పాటు ఆలయ పర్యవేక్షకులు వై.హేమదుర్గాంబ, పి.భాగ్యజ్యోతిలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులను సహాయకులుగా కేటాయించారు. వీరంతా ఆలయ పరిధిలోని మహామండపం ఒకటి నుంచి ఆరు అంతస్తుల్లోని వివిధ విభాగాలు, చిన్నరాజగోపురం, లిఫ్టు, కనకదుర్గానగర్, దుర్గాఘాట్ తదితర ప్రాంతాల్లోని మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, కౌంటర్లన్నింటినీ పర్యవేక్షించాలని సూచనలు జారీ చేశారు.

12,335 క్యూసెక్కుల సాగునీరు విడుదల

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శనివారం 12,335 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,328, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,007 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 1,755, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,452 క్యూసెక్కుల చొప్పున అందించారు.

Notifications Released
SBI PO } 541 VACANCIES Last Date : 14-7-25
IBPS-XV
PROBATIONARY OFFICERS 5208 VACANCIES Last Date: 21-7-2025
SPECIALIST OFFICERS 1007 VACANCIES Last Date: 21-7-2025
EXAMS : PRELIMS in AUG-2025, MAINS in OCT/NOV-2025
Batches on } 14-7-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

పేట్రేగుతున్న.. పేర్ని..!

* రెచ్చగొట్టడమే మాజీ మంత్రి నాని నైజం
* కూటమి నేతలను కించపరిచేలా వ్యాఖ్యలు

ఈనాడు, అమరావతి

అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు, అక్రమాలతో చెలరేగిపోయిన వైకాపా నేత పేర్ని నాని.. ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారు. కూటమి కీలక నేతలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం.. అక్రమాలపై విచారణ చేసే పోలీసులపై బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. తాము అధికారంలోకి వస్తే.. రప్పా రప్పా అనీ... చీకట్లో పనికానిచ్చేయాలని వైకాపా కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ లాంటి వ్యవహారాల్లో అడ్డంగా దొరికిన నానిపై ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లోతుగా విచారణ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నాని వరుసగా వైకాపా కార్యకర్తలతో ఒక్కో నియోజకవర్గంలో సమావేశాలు పెట్టడం.. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. రెచ్చగొట్టడం పనిగా పెట్టుకున్నారు. తాజాగా ఆయన... అధికారంలోకి రాగానే చీకట్లో శత్రువులను వేసేయాలని చేసిన వ్యాఖ్యలపై బందరులో రాబర్ట్సన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది.

అధికారులకు తరచూ బెదిరింపులు.. రేషన్ బియ్యం అక్రమ సరఫరా కేసులో నా భార్యను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి విచారిస్తాడా.. అని కొద్దిరోజుల కిందట పేర్ని నాని ఒంటికాలిపై లేచారు. 'ఆ సీఐ గాడు' అని పరుష పదజాలంతో సంబోధిస్తూ బెదిరింపులకు దిగారు. తాము అధికారంలోకి వచ్చాక.. వాతకు పది వాతలు ఆ సీఐకి పెడతామని బెదిరించారు. రేషన్ బియ్యం అక్రమాలకు సంబంధించిన కేసులో గోదాము యజమానిగా ఉన్న పేర్ని నాని భార్యను పోలీసులు విచారించడమే తప్పన్నట్లు ఇటీవల వారిని బెదిరించారు. ★ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కొద్దిరోజుల కిందట తీవ్రమైన పదజాలంతో పేర్ని బెదిరించారు. వైకాపా నేత వంశీని ఆసుపత్రికి తీసుకొచ్చిన సమయంలో పేర్ని వచ్చి నానా రభసా చేశారు. వంశీని ఇన్‌పేషెంట్‌గా చేర్చమంటే అంగీకరించలేదనే కారణంతో.. నేరుగా మత్తు వైద్యుడైన సూపరింటెండెంట్‌పై బెదిరింపులకు దిగారు. 'ఈ మత్తోడు ఎంత మందికి చెంచాగిరి చేసి, ఏమేం చేసి ఇక్కడున్నాడో? చంద్రబాబు, లోకేశ్‌కు చెంచాగిరీ చేస్తున్నాడు. దగుల్బాజీ పనులు చేయబట్టే ఉన్నాడు. ఈ మత్తోడు ఇంతకింతా అనుభవించే రోజు వచ్చి తీరుతుందని' దారుణంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
TECHNICIANS 6238 VACANCIES
LAST DATE: 28-7-25
NOTIFICATIONS SOON : NTPC/JE/GROUP-D/RPF/PARAMEDICAL
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల చొప్పున 4 నెలల కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం } 7-8-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ప్రజాప్రతినిధులను కించపరుస్తూ... నకిలీ పట్టాల పంపిణీకి సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తన దగ్గరికి అరెస్టు చేయడానికి వచ్చే ధైర్యం ఎవడికుంది? ఎవడొస్తాడు? వాళ్లు శునకానందం పొందడం తప్ప ఏమీ చేయలేరని... ప్రజాప్రతినిధులు, అధికారులను రెచ్చగొట్టేలా ఇటీవల మాట్లాడారు. తనను అరెస్టు చేస్తే కొల్లు రవీంద్ర కళ్లలో ఆనందం కనిపిస్తుందంట.. అతను ఎంత శాడిస్టో అర్థమవుతోందని.. కించపరిచారు. 'కొల్లు రవీంద్రా.. నువ్వు ఎన్ని ఆబోతు రంకెలేసినా.. నీకు జడిసేదే లేదు. కేసు పెట్టి.. ఎన్నాళ్లు లోపల ఉంచుతావ్, నెల.. ఐదారు నెల్లా..?, మరోసారి చెబుతున్నా.. ఏయ్ కొల్లు రవీంద్రా.. పేర్ని నాని వెయిటింగ్ ఇక్కడ.' అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ★ తాజాగా పామర్రు సమావేశంలో మంత్రి లోకేశ్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ.. పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశారు. ★ మరో మంత్రి అచ్చెన్నాయుడిని కించపరిచేలా పేర్ని నాని తాజాగా పరోక్ష వ్యాఖ్యలు చేశారు. 'తాము అధికారంలో ఉండగా మాజీ మంత్రి ఒకడిని అరెస్టు చేసి తీసుకొస్తే, వాడికి ఏముందో తెలియదు. కానీ.. పైల్స్‌కు ఆపరేషన్ జరిగింది, ప్రాణాలు పోతున్నాయని చంద్రబాబు నుంచి అందరూ లబలబలాడిపోయారు.' అని పేర్ని ఎగతాళి చేశారు.

ఉపాధ్యాయులకు ప్రయోజనాలు అందిస్తాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజా పేర్కొన్నారు. శనివారం గవర్నర్‌పేటలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాస రాజు అధ్యక్షత వహించారు. ఆలపాటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎంతో మానసికంగా వేధించిందని, వారి ఆర్థిక సౌలభ్యాలను చాలా తగ్గించిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రయోజనాలు వస్తాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు మాట్లాడుతూ.. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నిర్మాణాత్మకంగా అన్ని జిల్లాల్లో శాఖలు ఏర్పాటు చేసి.. ఒక బలమైన సంఘంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా 100 శాతం పూర్తి చేశామని వివరించారు.

Notifications Released
SSC CHSL } 3131 VACANCIES Last Date : 18-7-25
SSC MTS Last Date : 24-7-25
and All other Competitive Exams
Batches on } 17-7-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఇంజినీరింగ్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్‌కు 574 మంది హాజరు

కరెన్సీనగర్: ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో శనివారం ప్రారంభమైంది. ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో ఒకటి - 60,000 ర్యాంకుల వారికి ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలవగా.. 574 మంది వచ్చారు. ఎన్‌సీసీ విభాగంలో 464, క్రీడా విభాగంలో 110 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయసారథి తెలిపారు. ఆదివారం ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో మెరిట్ ఆర్డరు 60,001 - 1,00,000 ర్యాంకులు, ఆర్మీ విభాగంలో ఒకటి - 50,000 ర్యాంకుల అభ్యర్థులు రావాల్సి ఉంటుంది. అభ్యర్థులంతా తమ ప్రత్యేక కేటగిరీ ఒరిజినల్ ధ్రువపత్రాలతో రావాలన్నారు.

చిన్నారిని చిదిమేసిన కారు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కారు రూపంలో వచ్చిన మృత్యువు కబళించిన ఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. పాఠశాలకు సెలవు కావడంతో ఆడుకుంటానని బయటకు వచ్చి సైకిల్ తొక్కుతున్న సమయంలో ఓ కారు అదుపు తప్పి బీభత్సం సృష్టించింది. బాలుడితో పాటు ఓ ఆటో, ద్విచక్ర వాహనం, ఇంటి గేటును ఢీకొంది. కంకిపాడుకు చెందిన పడాల నాగిరెడ్డి అంకమ్మ గుడి సమీపంలో నివసిస్తుంటాడు. అతడికి ఇద్దరు కుమారులు. చిన్నవాడైన మోక్షిత్ (7) రెండో తరగతి చదువుతున్నాడు. శనివారం సెలవు కావడంతో ఇంటిముందు సైకిల్ తొక్కుతున్నాడు. ఆ సమయంలో కోడూరు మండలంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసే శ్రీనివాసరావు.. కంకిపాడులో ఉండే అతడి బంధువు ఇంటికి కారులో వస్తున్నాడు. నాగిరెడ్డి ఇంటి వద్ద ఉన్న మలుపులో వాహనాన్ని అదుపు చేయలేక పక్కనున్న ఆటో, మోటారుసైకిల్‌తో పాటు సైకిల్ తొక్కుతున్న మోక్షిత్‌ను ఢీకొట్టాడు. అనంతరం కారు ఇంటి గేటుకు తగిలి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో మోక్షిత్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు సమీపంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కారును స్వాధీనం చేసుకున్నారు.

మోక్షిత్ (పాతచిత్రం)

బండి.. బాగుండాలండి..

* సాంకేతికతతో వాహన ఫిట్‌నెస్ నిర్ధారణ
* నున్నలో అధునాతన పరీక్షా కేంద్రం...

ఈనాడు, అమరావతి

"వాహనాల ఫిట్‌నెస్‌ను ఎంవీఐ పరీక్షించి ధ్రువీకరించే పద్ధతికి కాలం చెల్లింది. లోటుపాట్లు, అవినీతికి తావులేకుండా.. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక యంత్రాలతో పరీక్షించే విధానం అమల్లోకి వచ్చింది. ఈమేరకు విజయవాడ శివారులో నున్న వద్ద ఏటీఎస్ (ఆటోమేటిక్ ఫిట్‌నెస్ స్టేషన్) ఏర్పాటైంది. పీపీపీ విధానంలోని ఈ కేంద్రంలో సాంకేతికత ఆధారంగా ఇంజిన్లు, బ్రేకులు, సహా వాహన పనితీరు క్షుణ్నంగా పరీక్షిస్తారు. వాహనం పూర్తి కండిషన్‌లో ఉందని యంత్రాలు నిర్ధారిస్తేనే ఫిట్‌నెస్ పత్రం వస్తుంది."

ప్రస్తుతం వాణిజ్య వాహనాలకే

పరీక్షలన్నీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో సాగుతున్నాయి. వాహనాన్ని అన్ని కోణాల్లో ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తారు. ఈ డేటా ఐదేళ్లు భద్రపరుస్తారు. ఏదైనా ఫిర్యాదు వస్తే రవాణా శాఖ అధికారులు డేటాను పరిశీలిస్తారు. ఫిట్‌నెస్ జారీలో లోపాలు తేలితే ఏటీఎస్ నిర్వాహకుడిపై చర్యలు తప్పవు. వెరసి పారదర్శకంగా పరీక్షించి ధ్రువపత్రాలు ఇస్తున్నారు. ప్రస్తుతానికి వాణిజ్య వాహనాలకే పరిమితం చేశారు.

వాహన్ వెబ్‌సైట్‌కు అనుసంధానం... వాహన పరీక్షల వివరాలను వెంటనే వాహన్ వెబ్‌సైట్ సర్వర్ లోకి పంపుతుంది. ఫిట్‌నెస్ పత్రం జారీ చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, విలువలతో పోల్చుతుంది. సరిగా ఉంటే పరీక్షలో పాస్ చేస్తుంది. విలువల్లో తేడా ఉంటే వెంటనే ఫెయిల్ చేస్తుంది. తిరిగి మరమ్మతులు చేసుకుని, ఎలాంటి లోపాలు లేకుండా బండిని మరోసారి తీసుకురావాలని సూచిస్తుంది. అన్ని విషయాల్లో వాహనం ఫిట్‌గా ఉంటే 22 నిమిషాల్లోనే పరీక్ష పాసై ధ్రువపత్రాన్ని తీసుకోవచ్చు.

9 పరీక్షలు

వాహనదారు ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి. నిపుణులు వాహనాన్ని పరిశీలించి సవ్యంగా ఉంటే కంప్యూటర్ పరీక్షలకు పంపుతారు.

1 పొల్యూషన్ కాలుష్యం గుర్తించేలా టెస్ట్ నిర్వహిస్తారు.

2 స్లిప్ టెస్ట్ టైర్ల అమరికను నిర్ధారిస్తారు. షాక్ అబ్జర్వర్లు పటిష్ఠంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తారు.

3 బ్రేక్ తనిఖీ సాంకేతిక పరికరాలతో బ్రేక్ తనిఖీ చేపడతారు. ముందు, వెనుక టైర్ల బ్రేకులు సహా హ్యాండ్ బ్రేక్ పనితీరు నిర్ధారిస్తారు.

4 జాయింట్ ప్లే టైరును 45 డిగ్రీల కోణంలో లిఫ్టుల సాయంతో జరిపి ముందు, వెనుక టైర్ల అమరిక తీరును నిర్ధారిస్తారు.

హారన్ టెస్టులో..

5 హారన్ శబ్దం హారన్ వెలువరించే ధ్వని డెసిబుల్స్‌ను లెక్కిస్తారు. అధిక శబ్దం వచ్చినా.. పరీక్ష ఫెయిలే.

6 వేగం నిర్ధారణ వాహనం నిర్దేశిత వేగాన్ని సకాలంలో అందుకుంటుందా లేదా చూస్తారు. ఒకేసారి వేగం పెరగడం, హఠాత్తుగా తగ్గిపోవడమూ గుర్తిస్తారు. సరకు రవాణా వాహనం గంటకు 80 కిమీ వేగం మించకూడదు. పనితీరును కంప్యూటర్లు నిర్ధారించి ధ్రువీకరిస్తాయి.

7 అండర్ పిట్ ఇంజిన్ సహా గేర్ బాక్స్, ఇతర యంత్రాలు పనితీరును గుర్తిస్తారు.

8 స్టీరింగ్ అమరికను పరీక్షిస్తారు

9 హెడ్ లైట్లు నాణ్యత, పనితీరు పరీక్షిస్తారు.

ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు

మచిలీపట్నం కార్పొరేషన్: న్యాయస్థానాల్లో పోస్టుల భర్తీలో భాగంగా ఎవరైనా, కోర్టు సిబ్బంది అయినా సరే అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జడ్జి గుత్తాల గోపి ఒక ప్రకటనలో హెచ్చరించారు. హైకోర్టు, జిల్లా కోర్టుల్లో ఉద్యోగాలు మెరిట్ ప్రాతిపదికన, నిర్ధేశించిన నిబంధనలకు అనుగుణంగా భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరూ దళారుల మాట నమ్మవద్దని ఆయన సూచించారు. ఎవరైనా పోస్టులు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురి చేసిన వెంటనే తెలియజేయాలని కోరారు.

వ్యవస్థీకృత నేరాలపై కఠినంగా వ్యవహరించండి

పెనమలూరు, న్యూస్‌టుడే: వ్యవస్థీకృత నేరాల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్ అన్నారు. తాడిగడప వందడుగుల రహదారిలోని అన్నే వారి కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన కృష్ణా జిల్లా పోలీస్ అర్ధ సంవత్సర సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరు నెలల కాలంలో జరిగిన నేరాలు, పరిశోధనలు, కేసుల నమోదు తదితర అంశాలపై ఎస్పీ గంగాధరరావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ నేరాల సంఖ్య గతం కంటే తగ్గిందన్నారు. సైబర్ నేరాల దర్యాప్తు, గంజాయి కేసుల్లో ప్రాపర్టీని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడుతున్న వారిలో విద్యాధికులు, విశ్రాంత ఉద్యోగులు, అధికారులే ఎక్కువగా ఉంటున్నారని, వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మహిళలపై దాడులు, గంజాయి కేసులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేసుల నమోదు, సాక్ష్యాల సేకరణ, న్యాయస్థానంలో ఛార్జిషీట్ల దాఖలు తదితర అంశాలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయ, ఫోరెన్సిక్ నిపుణులతో డీఐజీ, ఎస్పీలు సమీక్షించారు. సమావేశంలో డీఎస్పీలు, సీఐలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



డీఐజీ అశోక్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్పీ గంగాధరరావు, డీఎస్పీ చలసాని శ్రీనివాస్

AMRITA SAI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS
NBA NATIONAL BOARD of ACCREDITATION TIER-1 Accreditation CSE, ECE, EEE
NAAC ACCREDITED



415+ PLACEMENTS in AY 2024-25
మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు
Hostel Building
ASIST Unique Features • Cambridge English Empower Program • Coursera Online Program • Online Learning Portal (LMS)
COURSES OFFERED
B.Tech
CSE - Computer Science & Engineering
CSD - Data Science
CBA - Big Data Analytics
CSM - Artificial Intelligence & ML
AID - Artificial Intelligence & Data Science
CIC - IoT & Cyber Security
ECE • EEE • MECH • CIVIL
Polytechnic (CSE, ECE, EEE, MECH)
MBA
MBA-Health Care & Hospital Management
MCA
M.Tech (CSE, ECE, EEE, CIV)
Counselling Code: ASIP
Toll Free : 1800 1212 369
Phone : 94907 97539, 08678-277777
Paritala, Kanchikacherla (Md), Vijayawada, NTR Dist. www.amritasai.org.in

Best Industry Connect Autonomous Institute
NRI Institute of Technology (Vijayawada)
EAPCET COUNSELING CODE NRIA
EXCELLENCE IN PLACEMENTS
92% Placements record
25 Lakhs Highest Package
35 MoU's & COE's with Top MNC's
506+ Companies Visited
UG PROGRAMMES
B.Tech Courses:
1) Computer Science and Engineering (CSE)
2) Computer Science and Engineering (AI & ML) (CSM)
3) Computer Science and Engineering - (Data Science) (CSD)
4) Artificial Intelligence & Machine Learning (AIM)
5) Information Technology (IT)
6) Electronics and Communication Engineering (ECE)
7) Electrical and Electronics Engineering (EEE)
8) Mechanical Engineering (ME)
9) Civil Engineering (CE)
PG Courses:
MBA (Master of Business Administration)
M. Tech Courses:
1) Computer Science and Engineering (CSE)
2) VLSI & Embedded Systems (ECE)
3) Electric Vehicle Technology (EEE)
4) Structural Engineering (Civil)
5) Thermal Engineering (Mechanical)
TOP 10 PLACEMENTS
1 CATALOG 25 LPA
2 galaxE solutions 23.5 Lakhs*
3 PLINTRON 21.5 Lakhs*
4 Futurense 12.5 LPA
5 CISCO 11.3 LPA
6 tcs digital 7.6 LPA
7 Infosys 7.5 LPA
8 ninjacart 7 LPA
9 virtusa 6.5 LPA
10 Capsitech 6 LPA
MOU's & Center of Excellence(COE) With Top MNC's
NRIIT: EXCELLENCE IN EDUCATION, INFRASTRUCTURE, AND INNOVATION!!

PREMIUM RECRUITERS
CONTACT: 70132 93572, 93918 78787, 94411 74444
Pothavarappadu, Nunna Rd, Agiripalli, Vijayawada, Andhra Pradesh 521212 www.nriit.edu.in

ఆహ్లాదకరమైన వాతావరణం... ఆనందకరమైన జీవితం...
BOOKINGS OPEN
KLR INFRA
SRESHTA GRAND VELINUTALA GANNAVARAM
APCRDA
APCRDA TLP NO. 1168/0183/LP/UNGTR/2025

వెలినుతల, గన్నవరం
120 అ౹౹ల మెయిన్‌రోడ్ ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ ప్రాజెక్ట్
Location Highlights:
Ready to Construction
120 Feet Main Road Facing Project
ORR in 2 Minutes (Beside ORR)
10 Min. to HCL, Kesarapalli, Medha IT Hub, Gannavaram Bus Stand
Vijayawada International Airport, Pinnamaneni Medical College
Project Highlights:
40 Ft. Main & 30 Ft. Internal BT Roads
100% Vastu • Approved CRDA Layout
Water Tank • Security Arch
Walking Track • Childrens Play Area
Avenue Plantation • Tap Connection
Electricity • Under Ground Drainage
Cricket Net • Shuttle Court
Plot Size Starting from 140 Sq.Yds to 300 Sq.Yds
80% Bank Loan Facility
K.L.R INFRA
VIJAYAWADA- 520010, ANDHRA PRADESH.
9141 2121 23, 63010 91578

(c) eenadu

ప్రకృతి సాగు విధానాలతో పోషకాహారం

సాగుని పరిశీలిస్తున్న అమెరికా ప్రతినిధి బృందం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రకృతి సాగు విధానాలతో సహజ సిద్ధమైన పోషకాహారం లభిస్తుందని అమెరికాకు చెందిన జాన్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయం పరిధిలోని బ్లూమ్‌బర్గ్ పబ్లిక్ హెల్త్ స్కూల్ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం బాపులపాడు మండలం చిరివాడ, కానుమోలు, బొమ్ములూరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయాన్ని బృందం ప్రతినిధులు రాజీవ్.ఎన్.రిమాల్, రోహిణి గంజా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో పండించిన వివిధ ఉత్పత్తుల నాణ్యత, పోషకాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. చిరివాడలో ఏటీఎం నమూనా, పీఎండీఎస్ కాంపాక్ట్ బ్లాక్‌ని, బొమ్ములూరులోని అయిదంచెల నమూనా, కానుమోలులో అనూరాధ అనే మహిళ నిర్వహిస్తున్న 365 రోజుల పెరటి తోట, జడ్పీ ఉన్నత పాఠశాలలో పోషక వాటికను సందర్శించారు. డీపీఎం పార్థసారథి, సీనియర్ కన్సల్టెంట్ లక్ష్మీదుర్గ, ఏడీపీఎం నాగమల్లేశ్వరి, పోషకాహార బృంద నాయకుడు ముఖేష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో సాఫ్ట్ స్కిల్స్ అత్యవసరం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: నేటి యుగంలో కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ ప్రముఖ పాత్ర వహిస్తాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ అన్నారు. కేఆర్‌యూ ఆంగ్ల శాఖ విభాగం సహ ఆచార్యుడు డా.ఎం.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం- 6లో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను వీసీ ప్రారంభించి మాట్లాడారు. కోటేశ్వరరావును అభినందించారు. స్టార్ విద్యాసంస్థల అధినేత శ్రీరామ్ చేయూతతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కోటేశ్వరరావు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కృష్ణా విశ్వవిద్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

అపోహ తొలగింది.. ఆయుష్ పెరిగింది!

విస్తరిస్తున్న ప్రాచీన వైద్య విధానం

కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

కోలవెన్ను: ప్రభుత్వ ఆయుర్వేద, పంచకర్మ ఆసుపత్రి

ఆయుర్వేదం, యూనాని, హోమియోపతి వంటి ప్రాచీన వైద్య విధానాలపై 'నాటు వైద్యం, వేడి చేస్తుంది, దీర్ఘకాలం పడుతుంది' వంటి అపోహలు క్రమంగా తగ్గుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 'ఆయుష్' పేరుతో అమలు చేస్తున్న ప్రణాళిక మంచి ఫలితాలనిస్తోంది.

నాలుగు రెట్లు పెరిగిన ఓపీ: గతంలో ఆయుర్వేద ఆసుపత్రిలో రోజు వారీ ఓపీ సరాసరిన 10 కాగా ప్రస్తుతం నాలుగు రెట్లు పెరిగింది. పంచకర్మ వంటి శాస్త్రీయ ప్రక్రియలు, యోగా శిక్షకుల నియామకం, సరిపడా ఔషధ నిల్వ ఉండటం పేద, మధ్య తరగతి వర్గాలపై 'ప్రైవేటు' భారం చాలా వరకు తగ్గింది. అవగాహన, ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులు, అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షల నిర్వహణ మంచి ఫలితాలనిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 70 శాతం ఆసుపత్రులకు సొంత భవనాలున్నాయి. మరమ్మతులకు గురైన వాటిని బాగుచేసి వసతులు కల్పించాల్సి ఉంది. సిబ్బంది కొరతను నివారించడం ద్వారా 'ఆయుష్' లక్ష్యం నెరవేరుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆయుర్వేద ఆసుపత్రులు: 35	రోజువారీ ఓపీ
పంచకర్మ: 60 హోమియో: 25	
యునాని: 50 యోగా-నేచురోపతి: 40	
యోగా శిక్షకుల సంఖ్య: 34	
సిబ్బంది: 90 శాతం ఆసుపత్రుల్లో ముగ్గురికి ఒకరే అందుబాటులో ఉన్నారు.	

ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులు: పిట్టలంక, మత్రిపాలెం, మచిలీపట్నం, నిడుమోలు, డోకిపర్రు, కాజా, లంకపల్లి, పెనమకూరు, కానూరు, గూడవల్లి, కోలవెన్ను, అకునూరు, రొయ్యూరు, కానుమోలు, తేలప్రోలు, పెనమలూరు, ఆచంట లక్ష్మీపతి టీచింగ్ ఆసుపత్రి (విజయవాడ). వీటిలో కోలవెన్ను, కానుమోలు, తేలప్రోలు ఆసుపత్రుల్లో 'పంచకర్మ' వైద్యం అందుబాటులో ఉంది.

హోమియో: గుడ్లవల్లేరు, యార్లగడ్డ, సాలెంపాలెం, లక్ష్మీపురం, గుడివాడ(టీచింగ్ ఆసుపత్రి), మచిలీపట్నం (జిల్లా ఆసుపత్రి)

యునాని: మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి

యోగా, నేచురోపతి: పెదావుటపల్లి (పీహెచ్‌సీ)

మంచి పరిణామం

ఆయుష్ కార్యాచరణ మంచి ఫలితానిస్తోంది. నాటు వైద్యం, వేడి చేస్తుంది.. వంటి అపోహలు తొలగడం ఆహ్వానించదగ్గ పరిణామం. పాత భవనాల బాగుజేత, సిబ్బంది కొరత నివారిస్తే మరింత మందికి వైద్య సేవలు అందుతాయి. –డాక్టర్ మల్లికార్జునరావు, వైద్యాధికారి, కోలవెన్ను

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/నాయుడు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ధ్వంసమైన గోడ వద్ద చిన్నచిన్న రాళ్లు అడ్డుపెట్టి..

కొండరాళ్లు దొర్లుకుంటూ రోడ్డుపైకి వస్తున్నాయిలా

జారుతున్న బండలు అదురుతున్న గుండెలు

ఇటీవల కురిసిన వర్షాలకు కొండపల్లి ఖిల్లా ఘాట్ రోడ్డులో కొండ రాళ్లు విరిగి పడుతున్నాయి. పడిన రాళ్లు ఘాట్ రక్షణ గోడలను ఢీకొనడంతో అక్కడక్కడా అవి ధ్వంసమైపోయాయి. ఖిల్లా కొండపైకి వెళ్లే వాహనచోదకులు వేగంగా కొండను ఎక్కే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. రెండు చోట్ల ధ్వంసమైన చోట రాళ్లు అడ్డుపెట్టినా చోదకులకు కనిపించడంలేదు. మరోచోట దెబ్బతిన్న గోడలను అలాగే వదిలేశారు. రాళ్లు దొర్లుకుంటూ రోడ్డుపైకి వస్తుండడంతో కొండపైకి వెళ్లే చోదకులు, సందర్శకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. **-ఈనాడు, అమరావతి**

మోపిదేవి ఆలయంపై 72 శాతం మంది సంతృప్తి

మోపిదేవి, న్యూస్‌టుడే

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

కూటమి ప్రభుత్వం కొత్త పంథాలో పాలన సాగిస్తోంది. తాజాగా రాష్ట్రంలోని ఆర్‌జేసీ, డిప్యూటీ కమిషనర్ హోదాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, దర్శనం, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించి నాలుగు అంశాలపై ఐవీఆర్, టెలీకాలింగ్ ద్వారా అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టింది. భక్తులు ఆయా దేవాలయాల దర్శించినప్పుడు వారికి కలిగిన అసౌకర్యాలపై అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. దీని ద్వారా భక్తులకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఇస్తున్న ప్రాధాన్యం పెరిగింది. దేవాలయాలపై ఈ విధమైన ఫోకస్ పెట్టడాన్ని, అందులో భక్తుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇంతకుముందెన్నడూ ఈ విధంగా గత ప్రభుత్వాలు చేయలేదని, దీనివల్ల మంచి మార్పులకు నాందిగా మారుతుందంటున్నారు.

ఐవీఆర్, టెలీకాలింగ్‌పై భక్తులు వెలుబుచ్చిన అభిప్రాయాల పట్టిక

స్వామి దర్శనం సంతృప్తికరంగా జరిగిందా	75 శాతం బాగుంది
మౌలిక వసతులు ఎలా ఉన్నాయి	70.5 శాతం బాగుంది
పారిశుద్ధ్యం ఎలా ఉంది	69 శాతం బాగుంది
ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా	74 శాతం బాగుంది

ఈ నాలుగు అంశాలను క్రోడీకరిస్తే సరాసరి 72 శాతం సానుకూలత వ్యక్తమయ్యిందని దేవాదాయ శాఖ కమిషనర్ నివేదిక ఆధారంగా ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ప్రస్తావించారు. మోపిదేవి దేవస్థానం రాష్ట్రంలో డీసీ దేవాలయాల జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు వెల్లడించారు. ఇంకా మెరుగుపర్చుకోవాల్సిందిగా సూచించారు. తదనుగుణంగా సంతృప్తి శాతం పెరిగేలా తగిన కార్యాచరణ ప్రణాళికపై శాఖాపరమైన సమీక్షించారు.

భక్తులకు చేరువవుతాం

ఐవీఆర్, టెలీకాలింగ్(ఇంటరాక్టివ్/వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ద్వారా అభిప్రాయ సేకరణను భక్తులు స్వాగతిస్తున్నారు. దేవాలయానికి వచ్చే భక్తులే ఆస్తిగా భావిస్తాం. భక్తుల అభిప్రాయాలను స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నాం. ప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త కొత్త విధానాల అమలు కార్యరూపంలోకి తెస్తాం.
- డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు

'లోకేశ్ పేరెత్తే అర్హత పేర్ని నానికి లేదు'

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పేరు ఎత్తే కనీస అర్హత పేర్ని నానికి లేదని తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దొంగ బియ్యం కేసులో తన భార్యను అడ్డు పెట్టుకొని జైలుకి వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతూ ఇతరులపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా రప్పా, రప్పా అంటూ నరికేసినా వారికి ఇంకా సిగ్గు రాలేదని అన్నారు. ఇలాంటి భాష మాట్లాడినందుకే జగన్ ముఠాను ప్రజలు ఛీత్కరించారని, అయినా వారిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్టంపరిచి, పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా శాంతి భద్రతల సమస్యలు సృష్టించాలని వైకాపా నేతలు కుట్ర పన్నారని అన్నారు. ఎంత రెచ్చగొట్టినా పోలీసులు తమను అరెస్టు చేసి కేసులు పెట్టడం లేదన్న మనోవేదన వైకాపా అగ్రనేతల్లో కనబడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కూటమి ప్రభుత్వానికి సహకరించడమే కాకుండా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిరుద్యోగులకు మోగా డీఎస్సీ ప్రకటన, భారీగా పరిశ్రమలు రావడం, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం లాంటి పథకాలను చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని కె.శ్రీనివాసరావు విమర్శించారు. నానీ, అంబటి రాంబాబు లాంటి వారి మాటలకు తెదేపా కార్యకర్తలెవరూ భయపడరని మంత్రి నారా లోకేశ్ పేరెత్తితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న కె.శ్రీనివాసరావు, నాయకులు

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

విజయవాడ : ఎంతో ఉజ్వల భవిష్యత్తు, దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యే యువత మత్తు పదార్థాలకు బానిసగా మారొద్దని, అనుకున్న లక్ష్యాల సాధనకు శ్రమించాలని ఈగల్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ అన్నారు. విజయవాడ పాలిక్లినిక్‌రోడ్డులోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో 'మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువతలో వచ్చే దుష్ఫలితాలు' అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా శ్రద్ధగా చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. అడ్మిన్ డీసీపీ సరిత మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రమశిక్షణ, సేవా భావం కలిగి సమాజానికి విద్యార్థి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమం సమన్వయకర్త జి.రమణ తదితరులు పాల్గొన్నారు. ☛ సిద్ధార్థ ఫార్మసీ, నలంద విద్యానికేతన్ సమీపంలోని పాన్ దుకాణాలను రవికృష్ణ, సరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయాలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నాలుగు దుకాణాల యజమానులకు జరిమానా విధించారు. మళ్లీ విక్రయిస్తే దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మూలపాడులోని ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ సీనియర్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో రెండో రోజైన శనివారం బౌలర్లు నిప్పులు చెరిగారు. పశ్చిమ గోదావరి జట్టు 139 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది. సీపీ మైదానంలో పశ్చిమ గోదావరి, కృష్ణా జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో కృష్ణా జట్టు 153 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించి 65.5 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. ఎ.బ్రహ్మతేజ (69) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు బి.మునీష్‌వర్మ (5/38), జై కిషన్ (4/38) మెరిశారు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 79 ఓవర్లలో అయిదు వికెట్లను కోల్పోయి 310 పరుగులతో కొనసాగుతోంది. జీఎస్ స్వామినాయుడు (94), కె.రేవంత్ నాగ్ (50) క్రీజ్‌లో ఉన్నారు. ★ డీవీఆర్ మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్‌లో గుంటూరు జట్టు 275 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించి 106.5 ఓవర్లలో 468 పరుగులకు ఆలౌటైంది. ఎస్‌కే రషీద్ (175 రిటైర్డ్), ఎస్‌కేఎండీ తౌఫిక్ (114) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ పాశం నవీన్ (4/122) మెరిశాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 41 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి 217 పరుగులతో కొనసాగుతోంది. ఎం.లేఖాజ్‌రెడ్డి (91) క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్ పి.ఆదిత్యరెడ్డి (3/50) మెరిశాడు.

బి.మునీష్ వర్మ

జై కిషన్

జీకే స్వామినాయుడు

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. విజయవాడ కొత్తపేటకు చెందిన గుదే హరీష్ కుమార్ తాళాల వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 15 చోరీ కేసులు నమోదు కాగా జైలు శిక్ష కూడా అనుభవించినట్లు తెలిపారు. అతను ఈ ఏడాది జులై 1న స్థానిక 26వ వార్డులోని ఓ ఇంటి తాళాలు పగలుకొట్టి చోరీకి పాల్పడినట్లు వివరించారు..దర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. హరీష్ కుమార్ నుంచి రెండు కాసుల బంగారు ఆభరణాలు, రూ.1.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సైలు పి.నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

పెడన, న్యూస్‌టుడే : మండలంలోని ఒక గ్రామంలో బాలిక(11)పై అత్యాచారయత్నానికి పాల్పడిన ఇరువురు యువకులపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బాలిక స్నేహితురాలి ఇంటికి వెళ్లి తిరిగొస్తుండగా ఈ నెల 10న పరసా ఫణితో పాటు మరో గుర్తు తెలియని యువకుడు అడ్డగించి సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లారు. బాలిక చీకటి పడినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం మొదలెట్టగా ఆచూకీ లభించింది. బాలికను ప్రశ్నించడంతో విషయం బయట పడింది. అప్పటికే ఇరువురు యువకులు పరారైనట్లు గుర్తించిన బంధువులు స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేసిన ఎస్సై సత్యనారాయణ నిందితులపై పోక్సో తదితర చట్టం కింద శనివారం కేసు నమోదు చేశారు. నిందితుడు ఫణి గతంలోనూ బాలికను వేధించినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మాటలతో మోసగించి.. నగదుతో ఉడాయించి..

కృష్ణలంక, న్యూస్‌టుడే

యశ్వంత్ తమ్ముడు దీపక్ (పాత చిత్రం)

కార్లు తాకట్టు పెట్టి నగదు తీసుకుని మోసానికి పాల్పడ్డ ఘటనలో కృష్ణలంక పోలీసులకు చిక్కిన యశ్వంత్.. మరికొంతమందిని మోసగించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు తేలింది. నెల్లూరు జిల్లా ఉలవపాడుకు చెందిన యశ్వంత్, అతడి తమ్ముడు దీపక్, తండ్రి శ్రీనివాసరావు.. వివిధ మోసపూరిత విధానాలతో హైదరాబాద్, విజయవాడ, రేపల్లె, హనుమాన్‌జంక్షన్, తాడేపల్లి, మంగళగిరి తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు వసూలుకు పాల్పడ్డారు. వారిని మీడియాకు చెందిన వ్యక్తిగా చెప్పుకునే దేవ్ నడిపిస్తున్నట్లు తెలుస్తుండగా.. అతడితో సుమారు 90కి పైగా యూపీఐ లావాదేవీలు జరిపి సుమారు రూ.31,93,500 చెల్లించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కొందరు బాధితులు శనివారం కృష్ణలంక పీఎస్‌కు రాగా.. వారిని తమ పరిధిల్లోని స్టేషన్లకు పంపించారు.

రూ.30 లక్షలతో పరారీ

దీపక్, యశ్వంత్‌ల తండ్రి శ్రీనివాసరావు 2019లో హనుమాన్‌జంక్షన్‌లో ఆన్‌లైన్ స్టోర్ ప్రారంభించాడు. మార్కెట్ కంటే తక్కువకు వస్తువులు ఇస్తారన్న ఆశతో 2022లో వారి వద్దకు వెళ్లాను. దీపక్‌నా దగ్గర రూ.30 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు ఇవ్వలేదు. **- ముప్పాళ్ల తిలక్, హనుమాన్‌జంక్షన్**

చాలామంది మోసపోయారు

2022లో సరకుల నిమిత్తం వారి వద్దకు వెళ్లాను. దీపక్‌కు రూ.6 లక్షలిచ్చాను. తిరిగి ఇవ్వకపోవడంతో అతని తండ్రి శ్రీనివాసరావును అడిగితే తనకు సంబంధం లేదన్నాడు. తరువాత ఊరు విడిచి వెళ్లిపోయారు. నాలా సుమారు 10 మంది మోసపోయారు. **- రమేష్, హనుమాన్‌జంక్షన్**

ఒకరికి తెలియకుండా ఒకరు..

పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లిస్తే తక్కువకు సరకు వస్తుందని నమ్మించారు. నమ్మి రూ.3.50 లక్షలు ఇచ్చాను. రూ.50 వేల సరకులు ఇచ్చారు. డబ్బుల గురించి అడిగితే ఇవాళ.. రేపు అని తిప్పారు. ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద డబ్బులు తీసుకున్నారు. **- కొత్త శ్రీనివాసరావు, హనుమాన్‌జంక్షన్**

రూ.30 లక్షలు తీసుకున్నారు

నేను కార్లను అద్దెకు ఇస్తుంటాను. అన్నదమ్ములిద్దరూ కారు అద్దెకు తీసుకుని మరునాడు వచ్చి అద్దె చెల్లించారు. అలా వారితో పరిచయం పెరిగింది. ఇద్దరు రూ.30 లక్షలు నా వద్ద తీసుకున్నారు. దొంగతాళాలతో నా కార్లను తీసుకెళ్లిపోయారు. వారిపై పటమట పీఎస్‌లో ఫిర్యాదు చేశాను. డబ్బులివ్వమని గట్టిగా మందలిస్తే యశ్వంత్ నా ఇంటికి వచ్చి నాపై చేయిచేసుకున్నాడు. **- రవళి, న్యూఆర్టీసీ కాలనీ, విజయవాడ**

బంగారంతో పారిపోయాడు



రవళి ద్వారా నాకు యశ్వంత్ పరిచయం అయ్యాడు. గత జనవరిలో నా దగ్గరికొచ్చి బంగారం తాకట్టులో ఉందని స్లిప్ చూపించాడు. బతిమలాడితే రూ.3 లక్షలు చెల్లించి బంగారాన్ని విడిపించాను. తరువాత నాకు తెలియకుండా బంగారంతో పరారయ్యాడు. **-వి.శివరామకృష్ణ, న్యూఆర్టీసీ కాలనీ, విజయవాడ**

'నాతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతా'

కృష్ణలంక, న్యూస్‌టుడే: తనతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతానంటూ యువకుడిని వివాహిత బెదిరించిన ఘటన కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కృష్ణలంక ప్రాంతానికి చెందిన సుమారు 40 ఏళ్ల వివాహితకు భర్త, సంతానం ఉన్నారు. అదే ప్రాంతానికి చెందిన యువకులతో ఆమెకు పరిచయం ఉంది. వారితో చనువుగా ఉంటూ పార్టీల్లో పాల్గొంటుంది. కనకదుర్గ నగర్‌కు చెందిన 28 ఏళ్ల యువకుడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే వాడు. ఇటీవల అతడు కృష్ణలంక ప్రాంతానికి చెందిన స్నేహితులతో కలిసి పార్టీలో పాల్గొన్నాడు. అదే పార్టీకి వివాహిత హాజరై యువకుడిని పరిచయం చేసుకుంది. ఎక్కడ ఉంటున్నావని అడిగింది. తాను కనకదుర్గ నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నట్లు చెప్పాడు. అనంతరం వివాహిత అతడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంది. అప్పటి నుంచి యువకుడికి ఫోన్లు చేస్తూ.. మాట్లాడుతోంది. కొన్ని ఇబ్బంది కలిగించే సందేశాలను పంపిస్తూ ఉండేది. ఆమె ఫోన్లు, సందేశాలతో విసిగిపోయిన యువకుడు.. ఆమె కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం మానేశాడు. దాంతో ఆమె తనతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతానని బెదిరించింది. ఆందోళన చెందిన యువకుడు శనివారం కృష్ణలంక పోలీసులను ఆశ్రయించి విషయాన్ని వివరించాడు. ఇద్దరినీ స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇద్దరూ పరస్పరం ఫోన్లు చేసుకున్నా.. సందేశాలు పంపించుకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపించారు.

యువరైతును బలిగొన్న రుణాలు

నాగినేని అనీల్ (పాత చిత్రం)

పెదపారుపూడి, న్యూస్‌టుడే: అప్పుల బాధ తట్టుకోలేక యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం మోపర్రులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగినేని అనీల్(31) గత ఐదారేళ్ల నుంచి గ్రామంలో 3 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. 2024-25లో వచ్చిన తుపానుకు వరి పంట పూర్తిగా మునిగి పోయింది. దీంతో పెట్టిన ఖర్చులు రాక అప్పుల పాలయ్యాడు. రబీలో మినుము పంట సాగు చేయగా మట్టి ఎక్కువగా ఉండడంతో పండిన పంట అమ్ముకోలేకపోయాడు. సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు చేయడంతో వారి వేధింపులు భరించలేక మూడు రోజుల కిందట పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే అనీల్‌ను కుటుంబ సభ్యులు గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ఆరోగ్యం విషమించింది. దీంతో అక్కడ నుంచి గన్నవరంలో పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలిస్తుండగా అనీల్ శనివారం మార్గమధ్యలో మృతి చెందాడు. అనీల్ తండ్రి చనిపోగా తల్లి లక్ష్మి, వివాహమైన సోదరి ఉన్నారు. మృతుడు తల్లి దగ్గర ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. పెదపారుపూడి పోలీసులను వివరణ కోరగా.. అవుట్‌లెట్ పోలీసుల నుంచి వివరాలు ఇంకా అందలేదని, అందిన తరువాత కేసు నమోదు చేస్తామని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రకాశం పంతులు విగ్రహం కూడలి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని ఓ మహిళ (50) మృతి చెందినట్లు సత్యనారాయణపురం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సాయంత్రం 4 గంటల సమయంలో బస్‌స్టేషన్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళుతున్న ఆర్టీసీ బస్సు.. ప్రకాశం పంతులు కూడలిలో మలుపు తిరుగుతూ ఒక మహిళను ఢీ కొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు సత్యనారాయణపురం స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

కూటమి శ్రేణులపై హారిక ఫిర్యాదు

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి శ్రేణులు తన కారును ధ్వంసం చేసి... దూషించారని ఆరోపిస్తూ శనివారం రాత్రి జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక గుడివాడ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ, గుడివాడ నియోజకవర్గ వైకాపా సమావేశానికి వస్తుంటే మార్గమధ్యలో తన కారు అడ్డుకుని పలువురు దూషించారన్నారు. తీరా వెనక్కి వెళ్లిపోతుండగా కారును ధ్వంసం చేసి అవమానించారన్నారు. ఉప్పాల రాము మాట్లాడుతూ, ఈ ఘటనపై హోం మంత్రి అనితకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న హారిక, రాము

కవ్వింపు చర్యలకు పాల్పడడం వల్లే..: తెలుగు మహిళలు

హారికను పోలీసులు వెనుదిరిగి వెళ్లిపోవాలని సూచించారనీ... కానీ ఆమె వెళ్లినట్టు వెళ్లి.. మళ్లీ వేరొక రోడ్డులో వచ్చి కవ్వించారని తెలుగు మహిళలు యార్లగడ్డ సుధారాణి, కొల్లి రమ్య, మదాల సునీత, సిరిపురపు తులసీరాణి ఆరోపించారు. పైగా పోలీసులు శాంతి భద్రతలకు సహకరించాలని కోరుతుంటే వాళ్లు ఏం చేస్తారో చేసుకోమనండని తమను దుర్భాషలాడితే గుర్తుతెలియని వ్యక్తులు ఆగ్రహంతో కారు అద్దాలు ధ్వంసం చేశారన్నారు. పైగా హారికే రెచ్చగొట్టి తమపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

రప్పారప్పాపై.. పేర్ని నాని యూటర్న్

'మా వాళ్లనే నేను మందలించాను. రప్పారప్పా అనే సినిమా డైలాగులు మాట్లాడొద్దని చెప్పాను. అంతే కానీ.. ఎవరినీ నరకమని చెప్పలేదు. సైకోలా తప్పుడు ఆలోచనలతో ఏమీ అనలేదు. నాలుగు రోజుల కిందట అన్న మాటలను.. కావాలనే ఇప్పుడు బయటకు తీసి నామీద కేసులు కట్టించాలని చూస్తున్నారు.' అని పేర్ని నాని పామర్రులో చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో శనివారం యూటర్న్ తీసుకుని.. కాళ్లబేరానికి రావడం గమనార్హం.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

(c) eenadu

పేదరిక నిర్మూలన కోసమే పీ-4

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పీ-4 కార్యక్రమం చేపట్టారని తెదేపా మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు పేర్కొన్నారు. శనివారం మోదుమూడిలో తెదేపా శ్రేణులతో కలిసి ఆయన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం చేపట్టారు. మోదుమూడి సొసైటీ సంఘం అధ్యక్షుడు బచ్చు రఘునాథ్, నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

20న ఆలూరి బైరాగి, శారద జయంతి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 20న తెనాలిలో సాహిత్య అకాడమీ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్లమూడి గోపాల కృష్ణయ్య, వెంకట లక్ష్మయ్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆలూరి బైరాగి, శారద జయంతి సభను నిర్వహిస్తున్నట్లు విజయవాడ దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆచార్యుడు పేరిశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు వల్లూరు శివప్రసాద్ స్వాగతోపన్యాసం, ఆలూరి బైరాగి జీవితం రచనలపై పాపినేని శివశంకర్ కీలకోపన్యాసం, శారద జీవితం, రచనలపై పెనుగొండ లక్ష్మీనారాయణ ఉపన్యాసం చేస్తారని ఆయన తెలిపారు. తెలుగు రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని వివరించారు.

ఉచిత శిక్షణతో పాటు రుణ సదుపాయం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మచిలీపట్నంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ సర్వశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 45 ఏళ్ల మధ్య గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. శిక్షణ అనంతరం ప్రభుత్వాలు అందించనున్న పాటు స్వయం ఉపాధి పొందేందుకు యూనియన్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం: 93907 74782లో సంప్రదించవచ్చన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

◆ నగరంలోని మూడు స్తంభాల కూడలి నుంచి చల్లపల్లి వెళ్లే బైపాస్ రోడ్డులో గుంతలు పడ్డాయని వాహనదారులు 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు వాటిని పూడ్చివేసి సమస్య పరిష్కరించారు.

◆ బందరులోని సర్కారుతోట రామాలయానికి వెళ్లే రహదారి పక్కనున్న చెత్త తొలగించడం లేదని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

? పెడన బోడ దిక్కుల్లో రహదారులపై మురుగుతో ఇబ్బందులు పడుతున్నాం. - వెంకటేశ్వరరావు, స్థానికుడు

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. - నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? మడకలో పశువుల కేంద్రం నిర్మాణం చేపట్టిన అంగన్‌వాడీ భవనం నేటికీ పూర్తి కాలేదు. - నాగరాజు

✔ కారణాలను తెలుసుకొని సమస్యను పరిష్కరిస్తాం. - దర్శయ్య, పీఆర్ ఏఈ - న్యూస్‌టుడే, పెడన

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఎత్తిపోతల.. ఉత్తపోతల..!

సాగునీటికి అవస్థలు పడుతున్న రైతులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

కాలువల ద్వారా వచ్చే నీరంతా వృథా అవుతుందంటే ఆయా ప్రాంతాల్లోని డ్రెయిన్లను చూస్తే తెలుస్తోంది. నాట్లు వేసేటప్పుడు అన్ని డ్రెయిన్లు గట్లకు సమాంతరంగా ప్రవహిస్తూ వందల క్యూసెక్కుల నీటిని సముద్రంలో కలిపేస్తున్నాయి. కొన్నేళ్లుగా శివారు ప్రాంతాల రైతులు వీటిల్లోని నీటినే సాగుకు వినియోగిస్తున్నారు. అలా సాగునీటి సమస్య పరిష్కరించేందుకు తెదేపా హయాంలో నిర్మించిన కానూరు ఎత్తిపోతల పథకం పనులు చివరి దశలో ఉండగా ప్రభుత్వం మారింది.

✦✦ పట్టించుకున్న వారే లేరు

బందరు, పెడన, గూడూరు మండలాల్లో విస్తరించిన లజ్జబండ మేజర్ డ్రెయిన్ కింద వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. దీంతో ఆయా ప్రాంతాల రైతులు సాగునీటికి అవస్థలు పడుతున్నారు. వీరందరూ లజ్జబండ డ్రెయిన్‌లో నీటిని మోటార్లతో తోడుకొని పంటలకు అందిస్తున్నారు. ఎప్పటి నుంచో సమస్య ఉండడంతో తెదేపా హయాంలో కొల్లు రవీంద్ర, దివంగత కాగిత వెంకట్రావుతో కలిసి సమీక్షించి దీనిపై ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే అన్నదాతలకు ఉపయుక్తంగా ఉంటుందని భావించారు. అలా 2018 జులైలో కానూరు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. అవి చివరి దశకు చేరినప్పుడు వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు ఆగాయి. వాటిని పూర్తి చేయాలని పలువురికి మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలే లేవు. పథకం అక్కరకు రాక పోగా చేపట్టిన పనులు కూడా పాడవుతున్నాయి.

✦✦ ఎదురు చూపులతోనే సరి

ప్రస్తుతం ఖరీఫ్ సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాలువలకు నీరు విడుదల చేసినా శివారు ప్రాంతాల రైతులు పొలాన్ని తడపడానికి మోటార్లతో కుస్తీ పడాల్సి వస్తోంది. అదే కానూరు ఎత్తిపోతల పథకం వినియోగంలో ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదని అన్నదాతలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని త్వరితగతిన దాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

పాడవుతున్న పరికరాలు

వినియోగంలోకి తీసుకొస్తాం

రైతుల కష్టాలు చూసి తెదేపా హయాంలో దీన్ని ప్రారంభించాం. ఇటీవల ఈ పథకాన్ని పరిశీలించి మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ఆదేశాలతో క్షేత్ర స్థాయిలో ఇంకా ఏం పనులు చేయాలి, ఎంత నిధులు అవసరం ఉందో అధికారులు అంచనాలు వేస్తున్నారు. త్వరలోనే పథకాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి నీరు అందించేలా కృషి చేస్తున్నాం. **- గోపు సత్యనారాయణ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు**

ధరవరలు

టమాట 33, వంగ 28, బెండ 20, పచ్చిమిర్చి 65, కాకర 42, క్యాబేజీ 22, క్యారెట్ 44, దొండ 29, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 36, దోస 20, సొర 10/8, అరటికాయ 8/7, చిక్కుళ్లు 44, బీర 32, చామదుంప 30, మునగ 07/08, కంద 60, బీట్‌రూట్ 30, కీరదోస 50, బీన్స్ 90, క్యాప్సికం 85, అలసందలు 38 చిలకడదుంప 36, కొత్తిమీర 17/8, పుదీనా 15/5 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బబి చక్రవర్తి 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : ఓ భామ అయ్యోరామ
మినీ రేవతి : కుబేర
సిరికృష్ణ : సూపర్ మ్యాన్
సిరిసెంటర్ : డి 100
- మచిలీపట్నం(గొడుగుపేట)

డిప్యూటీ కమిషనర్‌కు వెండి వస్తువులు ఇస్తున్న నితిన్ కుమార్ కుటుంబం

వెండి వస్తువుల బహూకరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన తాటా నితిన్‌కుమార్ కుటుంబ సభ్యులు మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రూ.2.25 లక్షల విలువైన 2.3 కిలోల వెండితో తయారు చేసిన 11 బిస్కెట్లు, సగం బిస్కెట్ 1, చిన్నముక్కలు 3, చిన్న గుండు 1 శనివారం ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు అందజేశారు. ఆలయ కార్యాలయంలో నాలుగు రకాల వస్తువులను అందించగా స్వామి చెంతన ఉంచి పూజలు చేశారు. భక్తులకు స్వామిదర్శనం, వేదపండితులు ఆశీర్వచనం, చిత్రపటం ఇచ్చి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందించారు. పర్యవేక్షకుడు బొప్పన సత్యనారాయణ, ఆలయ వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, వెంకటేశ్వరరావు, కిషోర్ పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బందులు పరిష్కరిస్తాం

పెడన, గూడూరు, న్యూస్‌టుడే: పెడనలో ప్రధానంగా మారిన సాగునీటి సమస్యపై ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శనివారం ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సాగునీటిని పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. రామరాజుపాలెం బ్రాంచి కాలువలో నీటి ప్రవాహాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై పామర్రు మండలం బల్లిపర్రు లాకుల వద్ద పరిశీలించి సమీక్షించారు. కాలువలో కనీసం 400 క్యూసెక్కుల ప్రవాహం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

బంటుమిల్లి: మల్లవరంగూడెంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. ఇంటింటా వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచి దూసనపూడి అవతారం, తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు పాల్గొన్నారు.

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: తెదేపా శిష్టకరణ సాధికారిత రాష్ట్ర ఛైర్మన్, ఏపీ శిష్టకరణం సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అక్కుమహంతి రాజా తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

బల్లిపర్రు లాకుల వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. సువాసినులు అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. కన్యకా పరమేశ్వరి, పార్వతీ అమ్మవార్లను శాకంబరిగా అలంకరించగా పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మోటమర్రి బాబాప్రసాద్, మామిడి మురళీకృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా శనివారం విశేష పూజలు చేశారు. హోమాది కార్యక్రమాలు జరిపారు.

బంటుమిల్లిలో హోమం చేస్తూ..

శాకంబరి అలంకారంలో పార్వతీ దేవి

సబ్ జైలులో వసతుల పరిశీలన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గన్నవరం సబ్ జైలును ఆ సంస్థ జిల్లా ఛైర్మన్, జడ్జి జి.గోపి, ఇతర అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలకు అందే సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జడ్జి అరుణశ్రీ, సంస్థ జిల్లా కార్యదర్శి కేవీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జడ్జి జి.గోపి, ఇతర అధికారులు

పింఛన్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ చట్టం వల్ల రిటైర్డ్ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సవరణ చట్టం అమలైతే రాబోయే రోజుల్లో పీఆర్సీ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రస్తుత పెన్షనర్లకు వర్తించవన్నారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సీహెచ్. ఆశీర్వాదం, కోశాధికారి ఎ.శంకరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.రాఘవరావు, కార్యదర్శులు ఎల్.వెంకటేశ్వరరావు, బి.కె.దుర్గారావు, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజేంద్ర ప్రసాద్ తదితరులు

రైతులకు విస్తృత సేవలు అందించండి

చిన్నాపురం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : చిన్నాపురం పీఏసీఎస్ నూతన పాలకవర్గం రైతులకు విస్తృతమైన సేవలు అందించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. చిన్నాపురం పీఏసీఎస్ ఛైర్మన్‌గా పినిశెట్టి నిరంజనరావు, డైరెక్టర్లుగా కాగిత వెంకటేశ్వరరావు, కంచర్ల వెంకటేశ్వరరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నూతన పాలక వర్గాన్ని పలువురు తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని, తెదేపా నాయకుడు కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచి కాగిత గోపాలరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నూతన పాలక వర్గ సభ్యులతో తెదేపా నాయకులు

కల్వర్టులు కట్టారు.. పైపులను వదిలేశారు

పట్టణంలో ఇటీవల మూడు చోట్ల రూ.2.50 లక్షలతో డ్రెయిన్ కల్వర్టులను నిర్మించారు. ఆయా నిర్మాణం పూర్తయి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు వ్యర్థాలను తొలగించక పోవడంతో ఆ రోడ్లపై రాకపోకలు సాగించే ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. దీని నిర్మాణానికి ముందు డ్రెయిన్లలో ఉన్న సిమెంటు పైపులను అలాగే వదిలేశారు. ఫలితంగా ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. దీనిపై మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు స్పందిస్తూ..వ్యర్థాలను తొలగించాలని గుత్తేదారును ఆదేశిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పెడన

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం.. అధ్వానం

బందరులోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పలుచోట్ల ఛిద్రమై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వర్షం పడితే ఆ ప్రాంతంలో నీరు రోజుల తరబడి నిల్వ ఉంటుంది. బస్సుల రాకపోకలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ నుంచి బయలుదేరే అన్ని బస్సులు వెళ్లే ప్రాంతంలో ఏర్పడిన గుంతలు క్రమేపీ అగాధంలా మారుతున్నాయి. అధికారులు స్పందించి వాటిని పూడ్చించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సౌకర్యాలు లేక.. నివాసం ఉండలేక..

కమలాపురం ఇరిగేషన్ లాకుల పక్కగా నిర్మించిన సిబ్బంది నివాసాలు(క్వార్టర్లు) నిరుపయోగంగా మారాయి. 2014-15లో డెల్టా ఆధునికీకరణలో వీటిని నిర్మించారు. అయితే ఇప్పటి వరకు విద్యుత్తు సర్వీసులు, మరుగుదొడ్లు లేక సిబ్బంది ఇక్కడ నివాసం ఉండేందుకు ముందుకు రావడం లేదు. దీంతో లాక్ సూపరింటెండెంట్ 25 కి.మీల దూరంలో ఉన్న మచిలీపట్నంలో, లస్కర్లు ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. దీనిపై కమలాపురం డీసీ ఛైర్మన్ నల్లమోతు చంద్రమోహన్ స్పందిస్తూ..సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడతాం. - న్యూస్‌టుడే, పెడన

పర్యావరణ హితం.. సంరక్షణతోనే సాధ్యం

నేడు 62 వేల మొక్కలు పంపిణీ

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రకృతి సమతుల్యంగా ఉంటేనే జీవి మనుగడ సాధ్యమని నమ్మే మచిలీపట్నానికి చెందిన చిన్నాపురం డాక్టర్‌గా పేరొందిన రాళ్లపల్లి లక్ష్మణస్వామి తన వంతుగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత మూడేళ్లుగా మొక్కలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది పంపిణీలో భాగంగా ఆదివారం 62 వేల మొక్కలను పంపిణీ చేయనున్నారు. వీటిలో 10 వేలను కృష్ణా విశ్వవిద్యాలయానికి అందిస్తుండగా నగరంలోని 52 వేల కుటుంబాలకు ప్రతి ఇంటికి ఓ మొక్క అందించేలా సహాయ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నారు. కడియం నుంచి తీసుకొచ్చిన వాటిని హిందూ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఉంచారు.

లారీ నుంచి మొక్కలు దిగుమతి చేస్తున్న కార్మికులు

మొక్కలను సంరక్షించాలి .. : మొక్కలు నాటుతున్నారు కానీ సంరక్షించక పోవడంతోనే నేటి వాతావరణ మార్పులకు కారణం. నాటినవన్నీ ఎదిగితే నగరం అంతా పచ్చదనం సంతరించుకుంటుంది. కాలుష్య సమస్య కూడా తీరుతోంది. మొక్కలు నాటి సంరక్షించి పెంచితే అవి పెరిగి మన భవిష్యత్తు తరాలకు ఫలాలను ఇస్తాయి. అందేకే నా వంతు ప్రయత్నం చేస్తున్నాను.
– రాళ్లపల్లి లక్ష్మణస్వామి

వ్యక్తి ఆత్మహత్యను నిలువరించిన పోలీసులు

కంకిపాడు గ్రామీణం: కంకిపాడుకు చెందిన ఓ వ్యక్తి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడికి ఉపాధి కల్పించే తాపీమేస్త్రికి చరవాణిలో సమాచారం ఇవ్వడంతో సదరు వ్యక్తి 112 కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన కంకిపాడు పోలీసులు ఆత్మహత్య చేసుకోవాలనుకున్న వ్యక్తిని గుర్తించి.. అతడి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. కంకిపాడుకు చెందిన అబ్దుల్ షబ్బీర్(36) అనే వ్యక్తి కుటుంబ సభ్యులు తన మాట వినట్లేదనే బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడికి ఉపాధి కల్పించే తాపీమేస్త్రికి శనివారం సాయంత్రం తెలిపాడు. అతడు వెంటనే విజయవాడలోని కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పగా.. వారు కంకిపాడు పోలీసులకు తెలియజేశారు. అప్రమత్తమైన ఎస్సై సందీప్, అదనపు ఎస్సై తాతాచార్యులు. . షబ్బీర్ ఫోన్ లొకేషన్‌ను గుర్తించి.. ఆ ప్రాంతానికి ఏఎస్సై అనిల్, హోంగార్డు రాంబాబులను పంపారు. అప్పటికే షబ్బీర్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. లొకేషన్ శివారు ప్రాంతానికి వెళ్లి గాలించగా అక్కడ షబ్బీర్ బాధపడుతూ కనిపించాడు. అతడికి నచ్చజెప్పి స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ చేసి, షబ్బీర్‌ను అప్పగించారు. సకాలంలో స్పందించి వ్యక్తిని కాపాడిన ఏఎస్సై అనిల్, హోంగార్డు రాంబాబులను సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, సిబ్బంది, స్థానికులు అభినందించారు.

ఉద్యోగ విరమణ సత్కారం

నాగాయలంక: మండలంలోని సంగమేశ్వరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సబ్బినేని బాబూ భవానీవరప్రసాద్‌కు మండల యూటీఎఫ్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాగాయలంక టీటీడీ కల్యాణ మండపంలో శనివారం అభినందన సభ జరిగింది. బాబూభవానీ వరప్రసాద్, సుజాత దంపతులను సత్కరించారు.

సాగునీరు అందించి పొలాలు కాపాడాలని వినతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వం వెంటనే స్పందించి బంటుమిల్లి ప్రధాన కాలువకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించి వెద జల్లిన వరి పొలాలను కాపాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయన సమావేశం నిర్వహించారు. గత 20 రోజులుగా బంటుమిల్లి కాలువ పరిధిలోని వ్యవసాయ భూములకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సరైన ధర లేక మినుములు అత్యధిక శాతం రైతుల వద్దే ఉన్నాయని, ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయాలన్నారు. మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్‌ఘోష్, సుజ్ఞానం జనార్దనరావు, యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు, పక్కన నాయకులు

యువతకు ఉపాధి కల్పించేలా కృషి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : యువతకు ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 16న బందర్‌లోని ఆంధ్ర జాతీయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ఉద్యోగ మేళాపై నగరంలోని ఆయా డివిజన్లలో కూటమి నాయకులు ప్రచారం చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మేళాలో అనేక సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. యువత అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకుడు ఫణి కుమార్

పోలీసుల రక్షణ కోరిన వధూవరులు

పెడన, న్యూస్‌టుడే : ప్రేమించి పెళ్లి చేసుకున్న ఒక ప్రేమ జంట తమకు కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ స్థానిక పోలీసులను ఆశ్రయించారు. పెడన ఒకటో వార్డుకు చెందిన షేక్ బాజీ నరసరావుపేట సమీపంలోని ఓ గ్రామానికి చెందిన యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. శుభకార్యాల్లో డెకరేషన్ చేసే వృత్తిలో ఉన్న ఈ ఇద్దరికి ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే మతాలు వేరుకావడంతో ఆమె కుటుంబ సభ్యులు ఈ వివాహాన్ని నిరాకరించారు. దీంతో ముస్లిం సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకుని పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. పెళ్లి కుమారుడి తండ్రి స్టేషన్‌కు వచ్చి దంపతుల్ని ఇంటికి తీసుకెళ్లారు.

సోదరుడి మామపై తమ్ముడు దాడి

పెడన, న్యూస్‌టుడే : సోదరుడి మామపై తమ్ముడు కత్తితో దాడికి పాల్పడిన సంఘటన స్థానిక 6వ వార్డు గుణ్ణాల్లపల్లిలో శుక్రవారం రాత్రి జరిగింది. పెడనకు చెందిన బెజవాడ జగదీశ్, కోడూరి అనూష గతంలో ప్రేమించి పెళ్లి చేసుకొని రామవరప్పాడులో నివాసం ఉంటున్నారు. అయితే ఈ ఇరువురి మధ్య కలహాల నేపథ్యంలో మామ కోడూరి వెంకటేశ్వరరావు(పండు) అల్లుడు జగదీశ్‌ల మధ్య ఫోన్‌లో వాదోపవాదాలు జరిగాయి. పెడన ఎన్టీఆర్ పార్కు సమీపంలో ఉండే జగదీశ్ సోదరుడు(16))కు ఈ సమాచారం అందింది. దీనిపై ఆగ్రహం చెందిన ఆ బాలుడు పండు ఇంటికి వెళ్లి ప్రశ్నించడంతో మాటామాటా పెరిగింది. క్షణికావేశంలో తన వద్ద ఉన్న చాకుతో పండుపై దాడి చేశాడు. క్షతగాత్రుడ్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : మచిలీపట్నం లేడి యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సుకు సంబంధించి షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. షార్ట్ హ్యాండ్ హయ్యర్, టైప్ రైటింగ్ హయ్యర్‌తో పాటు ఏదైనా పీజీ అర్హత కలిగిన వారు దీనికి అర్హులన్నారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

'స్వచ్ఛ సుందర చల్లపల్లి' అభివృద్ధికి పాటుపడతా..

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి అహర్నిశలు శ్రమిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు అభినందనీయులని, గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తూనే ఉంటానని డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్ తండ్రి, వ్యాయామోపాధ్యాయుడు దాసరి రామ్మోహనరావు అన్నారు. శనివారం రామ్మోహనరావు పుట్టిన రోజు సందర్భంగా 'స్వచ్ఛ సుందర చల్లపల్లి అభివృద్ధికి' రూ.లక్ష విరాళం మన కోసం.. మనం ట్రస్టుకు డాక్టర్ ప్రసాద్ ద్వారా అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

హరితవనం.. నూతన జీవనం

న్యూస్‌టుడే, పెడన

పెడన మండలంలోని నందమూరు నర్సరీ కొత్త కళ సంతరించుకుంటోంది. గతంలో ఆదరణ లేక మూతపడిన దీన్ని కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ నిధులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తోంది. దీంతో సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మచిలీపట్నం, గుడివాడ డివిజన్లలోని మండలాలకు ఈ నర్సరీ నుంచి మొక్కల సరఫరా తిరిగి ప్రారంభమైంది.

లక్షల్లో మొక్కలు

నర్సరీలో సువర్ణ గన్నేరు, ఉసిరి, దానిమ్మ, పచ్చ తురాయి, ఎర్ర తురాయి తదితర 15 రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. నిత్యం పది మంది కూలీలు ఇందులో పని చేస్తున్నారు. మొక్కలకు నీరు పోయడం, పెంచడం లాంటి నిత్య ప్రక్రియలను వారికి అప్పగించారు. ఫలితంగా తక్కువ సమయంలో లక్షలాది మొక్కలు పంపిణీకి సిద్ధమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి నందమూరు నర్సరీ నుంచి 40 వేల వివిధ రకాల మొక్కలను విద్యా సంస్థలకు సరఫరా చేశారు. ఇంకా దాదాపు మూడు లక్షల వరకు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.

కేంద్ర బృందం సందర్శన

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఇటీవల నందమూరు నర్సరీని సందర్శించారు. ఉపాధి హామీ నిధులతో దీన్ని సమర్థంగా నిర్వహిస్తున్నారని కితాబిచ్చారు. రైతుల పొలాల్లో పండ్ల మొక్కలు పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి దీని నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు మొక్కలను సరఫరా చేశారు. కడియం నుంచి ఇక్కడికి కొబ్బరి, జామ తదితర ఫల సంపద మొక్కలను రప్పించారు.

నర్సరీలో మొక్కల పెంపకంలో ఉపాధి కూలీలు

ఎంపీడీవో లేఖతో ఇస్తాం

జిల్లాలో ఎక్కడి నుంచి వచ్చినా మొక్కలు అందజేస్తాం. అయితే సంబంధిత మండల ఎంపీడీవో ధ్రువీకరించాల్సి ఉంటోంది. కొద్ది రోజుల్లో మరి కొన్ని మొక్కలను అందుబాటులోకి తీసుకొస్తాం. నందమూరు నర్సరీ పరిధిలోని గ్రామాలను హరిత వనాలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
- ఎస్‌వీకే కుమార్, అటవీ శాఖ రేంజి అధికారి, మచిలీపట్నం

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our MACHILIPATNAM BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr. M.SRINIVAS, for further details. Mobile No: 99894-88685, Land Line: 08672 - 225725

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

పారిశుద్ధ్య సమస్యలపై స్పందించాలి: కమిషనర్

పోరంకి (కానూరు), న్యూస్‌టుడే: ప్రజలు తెలిపే పారిశుద్ధ్య సమస్యలపై సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరించాలని తాడిగడప పురపాలక సంఘ కమిషనర్ షేక్ నజీర్ అన్నారు. శనివారం పోరంకి బీజేఆర్‌నగర్‌తో పాటు పలుప్రాంతాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్, శానిటరీ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

హనుమాన్‌జంక్షన్: తేలప్రోలు శంకర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కోడూరుపాడులో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైస్ ఎంపీపీ చందు రమాదేవి తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్సీఎం సంస్థ భవనంలో శిబిరం ప్రారంభమవుతుందన్నారు. గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

✦ కామయ్యతోపు సెంటర్లో బందరురోడ్డుపై కొన్ని రోజులుగా చెత్తతీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. ✦ యనమలకుదురు ఇందిరానగర్‌లో దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు. –న్యూస్‌టుడే, యనమలకుదురు(కానూరు)

స్టేషన్లలో సంతకాలు పెట్టిన వంశీ

హనుమాన్ జంక్షన్ పోలీస్‌స్టేషన్‌లో సంతకం చేస్తున్న వంశీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో అరెస్టై, బెయిల్‌పై విడుదలైన వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, న్యాయస్థానాల షరతుల మేరకు వరుసగా రెండో శనివారం వివిధ పోలీస్‌స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోల ముందు హాజరయ్యారు. ముందుగా వీరవల్లి, హనుమాన్‌జంక్షన్ స్టేషన్లకు వచ్చిన ఆయన రికార్డుల్లో సంతకాలు చేశారు. అనంతరం గన్నవరం, పటమట పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు. పలువురు నాయకులు ఆయన వెంట వచ్చారు. వంశీ సంతకాలు చేసేందుకు వచ్చిన ప్రతిసారి వైకాపా కార్యకర్తలు, అభిమానులు పోలీస్‌స్టేషన్లకు వస్తున్న నేపథ్యంలో ఈ దఫా అప్రమత్తమైన పోలీసులు.. వారిని గేటు బయటే నిలువరించారు. గత కొన్ని రోజులుగా విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వంశీ, సంతకాల ప్రక్రియ అనంతరం ఆసుపత్రికి వెళ్లిపోయారు.

అంగన్‌వాడీల సమస్యలపై వినతి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కోరుతూ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్‌కు కంకిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సిబ్బంది శనివారం వినతి పత్రం అందజేశారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. పలు యాప్‌లతో సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విన్నవించారు.

ల్యాప్‌టాప్‌ల చోరీ

నెల్లూరు(నేర విభాగం): చిల్లర కింద వేసి డ్రైవరు దృష్టి మరలించి.. ల్యాప్‌టాప్‌లున్న బ్యాగును అపహరించుకెళ్లారు.. ఈ ఘటన నగరంలోని నెల్లూరు నగరం చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. విజయవాడ తాడిగడపకు చెందిన శ్రావణ్ ఓ టెక్నికల్ కంపెనీలో టీమ్ లీడర్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 10న ఆయన తన కంపెనీ ట్రైనర్లతో కలిసి నెల్లూరు ఆర్టీసీ బస్టాండు సమీపంలోని సోనోవిజన్ షోరూమ్‌కు వచ్చారు. శ్రావణ్, ట్రైనర్లు షోరూమ్‌లోకి వెళ్లగా డ్రైవరు కారు వద్ద ఉన్నారు. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కారు వద్దకు వచ్చి చిల్లర నగదును కింద పడేశారు. నగదు మీదేనా అంటూ కారు డ్రైవరును మాటల్లో దించారు. మరో వ్యక్తి కారులోని రెండు ల్యాప్‌టాప్‌లు ఉన్న బ్యాగును తీసుకెళ్లాడు. బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

హనుమాన్‌జంక్షన్: మద్యం మత్తులో ఓ యువకుడు శనివారం బాపులపాడులో వీరంగం సృష్టించాడు. పూటుగా తాగి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ యువకుడు తొలుత మూలకొట్టు కూడలి వద్ద ఓ సైకిల్‌ను, ఆ తర్వాత పశువైద్యశాల వద్ద ఓ కారుని ఢీకొట్టాడు. ఈ ఘటనలో రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. సంఘటన జరిగిన సమయంలో సదరు యువకుడి బండిలోంచి మద్యం సీసా కింద పడటం గమనార్హం. అతడ్ని శేరీనరసన్నపాలెంకు చెందిన వ్యక్తిగా గుర్తించిన స్థానికులు, నిలువరించి పోలీసులకు అప్పగించారు.

తాడిగడప.. ఏదీ సొంత గడప?

నాలుగేళ్లు దాటినా పురపాలక సంఘానికి సమకూరని భవనం

కానూరు, తాడిగడప, యనమలకుదురు, పోరంకి, న్యూస్‌టుడే

తాడిగడప పురపాలిక సంఘం ఏర్పాటై 55 నెలలు గడుస్తోంది. ఇంత వరకు పూర్తిస్థాయిలో భవనం అందుబాటులోకి రాకపోవడం లోటుగా కనిపిస్తోంది. తొలినాళ్లలో 70 మంది సిబ్బంది ఉండగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో 150 మంది ఉన్నారు. వీరందరికీ ఇప్పుడు ఉన్న పోరంకిలోని పంచాయతీ కార్యాలయ భవనం సరిపోవడం లేదు. అంతేకాకుండా వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారితో గదులు కిటకిటలాడుతున్నాయి. రానున్న రోజుల్లో పురపాలికకు ఎన్నికలు జరిగితే పాలకవర్గం ఏర్పాటవుతుంది. అప్పుడు వారికీ ఓ భవనం కావాలి. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా సొంత భవనం సమకూర్చాల్సి ఉంది.

అయిదుగురు కమిషనర్లు మారినా

2021 జనవరిలో పురపాలిక ఏర్పాటైన సమయంలో మొదట కమిషనర్‌గా వెంకటలక్ష్మి, అనంతరం ప్రకాశరావు, వెంకటేశ్వరరావు, భవానీ ప్రసాద్, ప్రస్తుతం షేక్ నజీర్ ఉన్నారు. ప్రకాశరావు కమిషనర్‌గా ఉన్న సమయంలో పురపాలక సంఘానికి సొంత భవన నిర్మాణానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ కార్యరూపం దాల్చలేదు. అనంతరం వెంకటేశ్వరరావు సమయంలో కూడా ప్రయత్నించినా ఫలితం లేదు. భవానీ ప్రసాద్ ఉన్న సమయంలో అద్దె భవనం కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. ప్రస్తుతం షేక్ నజీర్ కమిషనర్‌గా రెండు వారాల క్రితం బాధ్యతలు స్వీకరించారు. ఆయన హయాంలో నైనా సొంత భవనం సాకారం కావాలని పురపాలిక సిబ్బంది ఎదురు చూస్తున్నారు.

వివరాలు ఇలా..
జనాభా: 2 లక్షలు
వార్డులు: 38
సర్కిల్స్: 4

స్థలం నిమిత్తం దేవాదాయ శాఖను సంప్రదించాం

తాడిగడప పురపాలక సంఘ కార్యాలయానికి సొంత భవనం నిర్మించడానికి రెండు ఎకరాలు కావాలి. ఇందుకోసం స్థానికంగా దేవాదాయ శాఖ పరిధిలోని భూములు ఇవ్వాలని కోరాం. వారు స్థలం ఇచ్చి, అనుమతులు వస్తే సొంత భవనం నిర్మాణంపై ముందుకెళతాం. **-షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం**

రహదారుల నాణ్యత తేల్చండి

కలవపాముల(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన సీసీ రహదార్ల నాణ్యతను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివ నాగమల్లికార్జునరావు, భాజపా మండల అధ్యక్షురాలు పి.జ్యోత్స్న కేంద్ర బృందాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రభాస్‌శర్మ పర్యవేక్షణలో కేంద్ర బృందం శనివారం ఉయ్యూరు మండలం కలవపాములలో పర్యటించింది. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు వారికి కలిశారు. 2014-2025 వరకు రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో నిర్మించిన సీసీ రహదారులు నాణ్యత లేమి కారణంగా పగుళ్లిచ్చాయని తెలిపారు. సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభాస్‌శర్మతో మాట్లాడుతున్న జ్యోత్స్న, మల్లికార్జునరావు

లక్ష్మీనారాయణను అభినందిస్తున్న రైతులు, నాయకులు

రైతులకు మెరుగైన సేవలందిస్తాం

హనుమాన్‌జంక్షన్: సహకార సంఘం ద్వారా సన్న, చిన్న కారు రైతులకు మెరుగైన సేవలందిస్తామని కొయ్యూరు సహకార సంఘం ఛైర్మన్ కొల్లి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను ఖరారు చేసిన నేపథ్యంలో శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా పలగాని సుబ్బారావు, శిలారపు మరియమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ, పాల సంఘం అధ్యక్షుడు తూమాటి రామకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, తూమాటి సాంబశివరావు, చిన్నాల లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు.

కంకిపాడు గ్రామీణం: మండలంలోని ఉప్పులూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియమితుడైన పడవల మధుసూదనరావును శనివారం పెనమలూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ అధ్యక్షుడు అన్నే ధనయ్య, తెదేపా గ్రామ అధ్యక్షుడు చలసాని రాధాకృష్ణమూర్తి, బొడ్డు నాగమల్లేశ్వరరావు తదితర నాయకులు అభినందించారు.

'అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన'

కేసరపల్లిలో స్థానికులతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పక్కన నాయకులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో బాధ్యతతో రాష్ట్రం, సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం కంకిపాడు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించామన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మొక్కలను నాటాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని.. వాటిని నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అనంతరం పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు.

కంకిపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పక్కన ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల, వైవీబీ

కేసరపల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నానని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. స్థానికుల పలు సమస్యలను ఆయన దృష్టికి తేగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక 11వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని)లు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.

కానూరు, న్యూస్‌టుడే: కానూరు సనత్‌నగర్‌లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురు నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా క్లస్టర్-3 ఇన్‌ఛార్జి అనంతనేని ఆజాద్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కానూరు సనత్‌నగర్‌లో కరపత్రాలు పంచుతున్న నాయకులు



శాకంబరి అలంకారంలో వాసవీ అమ్మవారు

యనమలకుదురులో సారె తీసుకెళుతున్న మహిళలు

అమ్మవార్లకు ఆషాఢ సారె

హనుమాన్‌జంక్షన్: ఆషాఢ మాసం సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గ్రామ దేవతలకు మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. హనుమాన్‌జంక్షన్‌లో కొలువై ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరిమాతను శాకంబరిగా అలంకరించారు.

యనమలకుదురు(కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురు బీసీ రామాలయం ప్రాంతానికి చెందిన మహిళలు లాకుల సెంటర్‌లోని కనకదుర్గమ్మకు శనివారం ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.

సబ్ జైలులో వసతుల పరిశీలన

జైలు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జడ్జి జి.గోపి, ఇతర అధికారులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గన్నవరం సబ్ జైలును ఆ సంస్థ జిల్లా ఛైర్మన్, జడ్జి జి.గోపి, ఇతర అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలకు అందే సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జడ్జి అరుణశ్రీ, సంస్థ జిల్లా కార్యదర్శి కేవీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న ఈశ్వరరావు, రాజా, శరత్‌బాబు

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : లారీ యజమానులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నాగుమోతు రాజా, కార్యదర్శి రావి శరత్‌బాబు శనివారం నగరంలోని కార్యాలయంలో ఉన్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిశారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఐసీడీఎస్‌లో అక్రమాలకు అడ్డుకట్ట!

పోషణ ట్రాకర్ యాప్‌తో పారదర్శకంగా సరకుల పంపిణీ

స్వయంగా దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పద్మావతి

న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పోషకాహారం పంపిణీ పారదర్శకంగా జరిగేలా రూపొందించిన పోషణ ట్రాకర్ యాప్‌తో ఐసీడీఎస్‌లో అక్రమాలకు అడ్డుకట్ట పడింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలను రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు పోషకాహారం, సరకులు అందిస్తున్నాయి. వాటిని పకడ్బందీగా అర్హులకు అందేలా జులై ఒకటి నుంచి పోషణ ట్రాకర్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా కేంద్రాలకు వచ్చి సరకులు తీసుకుంటున్న వారి ఫొటో గుర్తించడం సహా లబ్ధిదారుల ఫోన్లకు ఓటీపీతో పాటు సందేశం కూడా వస్తుంది. ఈ యాప్‌లో స్వయంగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ వివరాలు ఏఎన్ఎం ద్వారా ఐసీడీఎస్‌కు చేరతాయి. తద్వారా కూడా పౌష్టికాహారం అందుకునే వెసులుబాటు ఉంది.

మండలం	కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	6 ఏళ్లలోపు చిన్నారులు
గన్నవరం	81	404	305	4744
ఉంగుటూరు	67	204	168	2488
బాపులపాడు	82	336	279	3783

నిరుపయోగంగా చరవాణులు

యాప్‌ల వినియోగానికి ప్రభుత్వం గతంలో అందించిన ఫోన్లు ఉపయోగపడటం లేదు. బాలసంజీవని నమోదు నిమిత్తం గతంలో ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు ఓ టూజీ ఫోన్ ఇచ్చారు. తాజాగా అందుబాటులోకి వచ్చిన 5జీ టెక్నాలజీతో ఆ ఫోన్లు ఎందుకు పనికిరాకుండా పోయాయి. ఫలితంగా వ్యక్తిగత చరవాణులనే ఐసీడీఎస్ సిబ్బంది వినియోగిస్తున్నారు. ఈకేవైసీ చేయించుకోని లబ్ధిదారులకు సరకులు అందించడం కూడా ప్రాజెక్టు అధికారులకు ఒకింత ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం టేక్‌హోం రేషన్ బాలింతలకు బాలామృతం, 25 గుడ్లు, రెండున్నర లీటర్ల పాలు రెండు విడతలుగా అందజేస్తున్నారు. గర్భిణులకు కేజీ అటుకులు, చిక్కీలు, కర్జూరం, బెల్లం పావుకిలో, మూడు కిలోల బియ్యం, కిలో కంది పప్పు, అరలీటరు నూనె, రెండు కిలోల చోడిపిండిని ప్రభుత్వం అందిస్తోంది.

పోషణ ట్రాకర్ యాప్‌లో ఫొటో తీస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఎంతో ఉపయుక్తం

పోషణ ట్రాకర్ యాప్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు తావులేకుండా ఫొటో తీసి లబ్ధిదారుడికే నేరుగా పౌష్టికాహారం పంపిణీ జరుగుతోంది. వ్యక్తిగత చరవాణులను వినియోగించడం కొంతమంది సిబ్బంది ఇబ్బందిగా ఉందంటున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **-జి.మంగమ్మ, సీడీపీవో, గన్నవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్**

వ్యక్తి ఆత్మహత్యను నిలువరించిన పోలీసులు

షబ్బీర్‌ను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఏఎస్సై అనిల్, హోంగార్డు రాంబాబు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడుకు చెందిన ఓ వ్యక్తి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడికి ఉపాధి కల్పించే తాపీ మేస్త్రికి చరవాణిలో సమాచారం ఇవ్వడంతో సదరు వ్యక్తి 112 కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన కంకిపాడు పోలీసులు ఆత్మహత్య చేసుకోవాలనుకున్న వ్యక్తిని గుర్తించి.. అతడి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. కంకిపాడుకు చెందిన అబ్దుల్ షబ్బీర్(36) అనే వ్యక్తి కుటుంబ సభ్యులు తన మాట వినట్లేదనే బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడికి ఉపాధి కల్పించే తాపీమేస్త్రికి శనివారం సాయంత్రం తెలిపాడు. అతడు వెంటనే విజయవాడలోని కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పగా. వారు కంకిపాడు పోలీసులకు తెలియజేశారు. అప్రమత్తమైన ఎస్సై సందీప్, అదనపు ఎస్సై తాతాచార్యులు.. షబ్బీర్ ఫోన్ లొకేషన్‌ను గుర్తించి.. ఆ ప్రాంతానికి ఏఎస్సై అనిల్, హోంగార్డు రాంబాబులను పంపారు. అప్పటికే షబ్బీర్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. లొకేషన్ శివారు ప్రాంతానికి వెళ్లి గాలించగా అక్కడ షబ్బీర్ బాధపడుతూ కనిపించాడు. అతడికి నచ్చజెప్పి స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ చేసి, షబ్బీర్‌ను అప్పగించారు. సకాలంలో స్పందించి వ్యక్తిని కాపాడిన ఏఎస్సై అనిల్, హోంగార్డు రాంబాబులను సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, సిబ్బంది, స్థానికులు అభినందించారు.

నోటీసు

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ

A.S.NO. 30 OF 2024

Between:

చుట్టుకుదూరు అంజయ్య ...అప్పీలుదారు

And

చేకూరి వెంకట రమణ మరియు ఇతరులు ...ప్రతివాదులు

చేకూరి సత్యవతి, భర్త: లేటు వెంకటేశ్వరరావు, వయసు: 45 సం॥లు, అడ్రస్: వెంకటాపురం, హామ్లెట్ ఆఫ్ పాతపాడు, విజయవాడ రూరల్ మండల్, కృష్ణా జిల్లా.

పామర్తి విజయ, భర్త: వెంకటరావు, వయసు: 35 సం॥లు, అడ్రస్: వెంకటాపురం, హామ్లెట్ ఆఫ్ పాతపాడు, విజయవాడ రూరల్ మండల్, కృష్ణా జిల్లా. ... 2, 3వ ప్రతివాదులు

మీరు పై అప్పీల్ దావాలో 2 మరియు 3వ ప్రతివాదులు అయి ఉన్నారు. పై అప్పీల్ దావా మీ హాజరు కొరకై 31.07.2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. ది. 31.07.2025న మీరు స్వయముగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేని యెడల పై అప్పీల్ దావా మీ పరోక్షములో తీర్మానం చేయబడును.

వాయిదా తేది: 31-07-2025

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సుంకర రాజేంద్ర ప్రసాద్, న్యాయవాది, విజయవాడ.

విజయవాడ, 12.07.2025

ఉన్నాయంతే.. వెలగవంతే..!



జక్కంపూడి వై-జంక్షన్ నుంచి పైపుల్‌రోడ్డు, అంబాపురం పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై వారం రోజులుగా రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగడం లేదు. వాహనాలు అధిక వేగంతో వస్తుండటంతో అవి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిమ్మ చీకట్ల నడుమ ప్రయాణం నరకంగా ఉంటోందని, పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నున్న (అంబాపురం)**

గండ్లు పూడ్చండి సారూ..!

గన్నవరం మండలం కేసరపల్లి శివారులోని బుడమేరు కాలువకు పడిన గండ్లను పూడ్చాలని రైతులు కోరుతున్నారు. గతేడాది బుడమేరు వరదల కారణంగా గూడవల్లి, కేసరపల్లి, వేల్పూరు మధ్య పదుల సంఖ్యలో గండ్లు పడ్డాయి. ఏడాది పూర్తయినా పూడ్చడంలో జల వనరుల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగు, వర్షాలు పడుతున్న నేపథ్యంలో సత్వరమే గండ్లు పూడ్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు

మచిలీపట్నం(గొడుగుపేట): మచిలీపట్నం లేడీయాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సుకు సంబంధించి షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. షార్ట్ హ్యాండ్ హయ్యర్, టైప్ రైటింగ్ హయ్యర్‌తో పాటు ఏదైనా పీజీ అర్హత కలిగిన వారు దీనికి అర్హులన్నారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616



గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

వేకనూరు: ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

చల్లపల్లి: లక్ష్మీపురం భావనారుషి స్వామి ఆలయంలో ..

అమ్మవార్లకు ఆషాఢ సారె

నాగాయలంక నగరేశ్వర స్వామి ఆలయంలో..

టేకుపల్లిలో ...

రామేశ్వరస్వామికి అలంకరణ

వేకనూరు(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వేకనూరు సంతాన వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న అలివేలు మంగమ్మ, పద్మావతీదేవి అమ్మవార్లకు గ్రామ సర్పంచి తుంగల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్థులు శనివారం ఆషాడ సారె సమర్పించారు. 11 రకాల మిఠాయిలు, పసుపు, కుంకుమ, అరటి పండ్లు, చీరలు, జాకెట్ ముక్కలు, పానకం కావిళ్లను మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. ప్రధానార్చకుడు దీవి కృష్ణమాచార్యులు అమ్మవార్లకు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గ్రామానికి చెందిన వెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

లక్ష్మీపురం(చల్లపల్లి), న్యూస్‌టుడే: మండలం లక్ష్మీపురం పంచాయతీ శివరామదుర్గాపురంలో పద్మశాలిపేట భక్తులు శ్రీ పద్మావతీ సమేత భావనారుషి స్వామివారి ఆలయంలో భద్రావతి అమ్మవారికి, కోదండరామాలయంలో సీతమ్మకు సారె సమర్పించారు. తిరందాసు సత్యనారాయణ, ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

టేకుపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: టేకుపల్లిలో శ్రీకంచి కామకోటి పీఠస్థ శ్రీబాలపార్వతీ సమేత రామేశ్వరస్వామికి ఆషాఢ సారె సమర్పించి శాకంబరిగా అలంకరించారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలోని వాసవి, పార్వతి అమ్మవార్లకు ఆర్యవైశ్య సంఘం, వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. అర్చకుడు కొల్లిపొర సుబ్బారావు బ్రహ్మత్వంలో చిట్టా శివనాగేశ్వరరావు, రాజేశ్వరీ దంపతులు లక్ష మల్లెలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య ప్రముఖులు చిట్టా సాంబశివరావు, నాగేశ్వరరావు, వీర అన్నపూర్ణయ్య, శేఖర్, రాజేష్ తదితరులు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో లలితా సహస్ర పారాయణం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో శనివారం గాంధీనగర్‌కు చెందిన లలితా భక్త బృందం వారిచే లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కొత్త రేషన్ కార్డులపై చిగురించిన ఆశలు

అవనిగడ్డ నియోజకవర్గంలో ఐదు వేలకు పైగా దరఖాస్తులు

అవనిగడ్డ గ్రామీణం, మోపిదేవి, న్యూస్‌టుడే

కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రకటన వెలువడిందే తడవుగా ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తులు వచ్చాయి. మూడేళ్లుగా కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి ఈ ప్రకటన ఉత్సాహాన్నిచ్చింది. అవనిగడ్డ నియోజకవర్గంలో అన్ని గ్రామ సచివాలయాలు దరఖాస్తుదారులతో కిటకిటలాడాయి. ముందుగా వివాహం జరిగినట్టు తగు ఆధారాలు సమర్పించాలని నిబంధన పెట్టారు. వారం రోజుల్లో ఈ నిబంధనలను తొలగించి దరఖాస్తు ప్రక్రియను పారదర్శకం చేశారు. మార్పులు, చేర్పులతో పాటు కొత్త కార్డులకు ప్రజల నుంచి 5181 వేల దరఖాస్తులు వచ్చాయి. వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం అర్హులు ఎంతమంది ఉన్నారో నిర్ధారిస్తారు. ప్రస్తుతం చల్లపల్లి మండలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కొత్త రేషన్ కార్డులు ఆగస్టులో ఇస్తామన్న పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తాజా ప్రకటనతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి.

మోపిదేవి: దరఖాస్తు అందజేస్తున్న మహిళ

మండలాల వారీగా దరఖాస్తులు

అవనిగడ్డ 655, మోపిదేవి 967, కోడూరు 1029, ఘంటసాల 648, చల్లపల్లి 1193, నాగాయలంక నుంచి 689 దరఖాస్తులు వచ్చాయి. చల్లపల్లి మండలంలో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగా 446 తిరస్కరించినట్లు తహసీల్దార్ వనజాక్షి తెలిపారు. మిగిలిన అయిదు మండలాల్లో పరిశీలన జరుగుతోందని పూర్తి కావాల్సి ఉంది.

కార్డు వస్తే పథకాలు పొందవచ్చు

– లక్ష్మణరావు, మోపిదేవి



కొత్త రేషన్ కార్డు వస్తే కుటుంబానికి భరోసా ఉంటుంది. ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలం, సొంత ఇల్లు పొందవచ్చు. పిల్లలకు విద్యాపరంగా ప్రభుత్వ రాయితీలకు, ఇతర పథకాలకు అర్హత వచ్చినట్టే. ఇప్పటి వరకు నా పేరు నాన్న రేషన్ కార్డులో ఉంది. ప్రస్తుతం ఆ కార్డులో నా పేరు తొలగించి, కొత్తగా దరఖాస్తు చేశా.

ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్తు దీపం ఏర్పాటు

దేవరపల్లి(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రజావేదికలో గ్రామస్థుడు తమ వీధిలో విద్యుత్తు దీపం అమర్చాలని అడుగుతున్నా అధికారులు వేయడం లేదని ఎమ్మెల్యే కుమార్‌రాజకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్తు అధికారులు విద్యుత్తు శాఖ, పంచాయతీ సిబ్బంది కలిసి శనివారం దేవరపల్లిలో స్తంభానికి తీగలు లాగితే.. పంచాయతీ సిబ్బంది దీపం బిగించారు. 48 గంటల్లో సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థుడు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

సాగునీరు ఎప్పుడొస్తుందో?

నాగాయతిప్ప(మోపిదేవి), న్యూస్‌టుడే: 12వ నంబరు పంట కాల్వకు సాగునీరు ఎప్పుడొస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. వర్షాలు లేక, సాగునీరు రాక నారుమడులు ఎండిపోతున్నాయి. వెదసాగు ఎండిపోతోంది. కోసూరు పాలెం దగ్గర పడిన గండిని శుక్రవారం సాయంత్రం పూడ్చి వేశారు. ఆ నీటి విడుదలలో జలవనరుల శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

12వ నంబరు కాల్వలో చుక్క నీరు లేక ఇలా..



ఎండిపోతున్న వెదసాగు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పమిడిముక్కల, న్యూస్‌టుడే : మండలంలోని పమిడిముక్కల సబ్ స్టేషన్‌లో లైన్ మరమ్మతుల కారణంగా ఆది, సోమవారం రెండు రోజులు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జి.గోవిందరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కపిలేశ్వరపురం, హనుమంతపురం, ముళ్లపూడి, ఐనంపూడి, వెల్పూరు, వీరంకి, అమీనాపురం, వీరంకిలాకు, పమిడిముక్కల, పైడికొండలపాలెం, ఆగినిపర్రు, మామిళ్లపల్లి, మేడూరు, ముదిరాజ్‌పాలెం గ్రామాలకు విద్యుత్తుకు అంతరాయం కల్గుతుందని తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వెండి వస్తువుల బహూకరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన తాళం నితిన్‌కుమార్ కుటుంబ సభ్యులు మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రూ.2.25 లక్షల విలువైన 2.3 కిలోల వెండితో తయారు చేసిన 11 బిస్కెట్లు, సగం బిస్కెట్ 1, చిన్నముక్కలు 3, చిన్న గుండు 1 శనివారం ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందజేశారు. ఆలయ కార్యాలయంలో నాలుగు రకాల వస్తువులను అందించగా స్వామి చెంతన ఉంచి పూజలు చేశారు. భక్తులకు స్వామిదర్శనం, వేదపండితులు ఆశీర్వచనం, చిత్రపటం ఇచ్చి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందించారు. పర్యవేక్షకుడు బొప్పన సత్యనారాయణ, ఆలయ వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, వెంకటేశ్వరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెండి వస్తువులు కానుకగా అందిస్తున్న నితిన్‌కుమార్ కుటుంబం

గుర్రపు డెక్క తొలగించరూ..

మండలంలోని వేకనూరు ఆయకట్టు ప్రాంతంలో కొత్త అలుగు డ్రెయిన్‌లో గుర్రపు డెక్క పేరుకుపోయింది. దీని పరిధిలో వంద ఎకరాలు ఆయకట్టు ఉంది. ఈ కాలువ నుంచి సాగు, వ్యవసాయ క్షేత్రాల్లో వర్షపు నీరు బయటకు వెళుతుందని ఆయకట్టు రైతులు తెలిపారు. రెండేళ్లగా ఉపాధి పనుల్లో గుర్రపు డెక్క తొలగించి గట్టు వెంట వేయడంతో వర్షాలకు తిరిగి యథాస్థితికి చేరి డ్రెయిన్‌లో చేరి నీటి పారుదలకు అడ్డంకిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పూడిక పనులు చేయించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, వేకనూరు(అవనిగడ్డ గ్రామీణం)

బ్లీచింగ్ కట్టల వద్దే విద్యార్థుల భోజనాలు

పొట్టిదిబ్బలంక(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని దేవరపల్లి శివారు పొట్టిదిబ్బలంక పాఠశాల ఆవరణలో పంచాయతీ సిబ్బంది వరదలు వచ్చిన సమయంలో బ్లీచింగ్ కట్టలు వేశారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని, బ్లీచింగ్ కట్టలు తొలగించాలని ఎన్నిసార్లు పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పటించుకోవడం లేదని ఉపాధ్యాయిని మైథాలి తెలిపారు. విద్యార్థులు బ్లీచింగ్ కట్టల వద్దే కూర్చుని భోజనం చేయాల్సి వస్తోందని, ఒక్కోసారి గాలికి బ్లీచింగ్ పౌడర్ భోజనం ప్లేట్లలో పడుతోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో ఉన్న బ్లీచింగ్ కట్టలు తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

మచిలీపట్నం(గొడుగుపేట), : మచిలీపట్నంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ స్వర్ణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 45 ఏళ్ల మధ్య గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందించడంతో పాటు స్వయం ఉపాధి పొందేందుకు యూనియన్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 93907 74782లో సంప్రదించ వచ్చన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవా భవన్‌లో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ ప్రతినిధి మూల్పూరి సుధాకర్ వెల్లడించారు. గుడివాడ వైద్యసిబ్బంది రోగులను పరీక్షించి దాతల వితరణతో ఉచితంగా మందులు అందజేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలీసు స్టేషన్‌కు కొడాలి నాని

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ తెదేపా కార్యాలయం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై పెట్రోలు ప్యాకెట్లతో దాడి చేసిన కేసులో గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానికి షరతులతో కూడిన ముందస్తు బెయిలు మంజూరైన నేపథ్యంలో శనివారం ఆయన గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు వచ్చి సంతకం పెట్టి వెళ్లారు. ఇదిలా ఉండగా గుడివాడ వచ్చిన కొడాలి నాని.. కేకన్వెన్షన్‌లో జరిగే వైకాపా నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరు కాకుండా హైదరాబాద్ వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది.

దైవ దర్శనానికెళ్తూ ప్రమాదం

బాదంపూడి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం బాదంపూడి దత్తక్షేత్రం సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కాజాకు చెందిన ఏ.సాంబశివరావు, ఎం.రేవంత్ గంగాధర్‌రావు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. మార్గం మధ్యలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న రక్షణ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయపడ్డారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

‘హామీల అమలులో మోసం’

గుడివాడ, న్యూస్‌టుడే: ఎన్నికల్లో తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్-6 హామీలు అమలు చేయడంలో పూర్తిగా ప్రజలను మోసం చేశారని వైకాపా మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జె.రామనాథం పేర్కొన్నారు. మండలంలోని లింగవరం కె.కన్వెన్షన్‌లో ‘బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ’ నినాదంతో శనివారం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టు బాటు ధర ఇవ్వలేదని, వాలంటీర్లను తొలగించి ప్రజల ఇంటి వద్దకు వచ్చే సేవలు నిలుపు చేశారని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అన్నారు. పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషన్, జిల్లా ఎస్సీ సెల్ మట్టా జాన్ విక్టర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం(అబూ), పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ ఎంపీపీ పెయ్యాల ఆదాం, నారాయణరెడ్డి, అడబాల అప్పారావు, అద్దేపల్లి పురుషోత్తం, కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి పంచాయతీ పరిధి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌నగర్(వికలాంగుల కాలనీ)లో ఆరుగురు జూదరులను శనివారం అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.3,400 నగదు, ఆరు వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వీర వెంకట సత్యనారాయణ తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

కొండలమ్మగుడి ఛైర్మన్ పదవికి కాగిత పేరు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలో ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థాన పాలకవర్గ కూర్పు, ప్రధానంగా ఛైర్మన్ పదవికి అర్హుల ఎంపిక తెదేపాలో దుమారం రేపుతోంది. ప్రధానంగా గౌడ సామాజిక వర్గంలో ఈ విషయమై తీవ్ర చర్చ సాగుతోంది.. గురువారం జరిగిన అసమ్మతిసెగతో శనివారం మండల గౌడ సంఘ సమావేశం, ఛైర్మన్ పదవికి సామాజికవర్గం నుంచి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో కొండలమ్మతల్లి దేవస్థానం పాలకవర్గం ఎంపిక కీలకమైంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు పాలకవర్గం ఏర్పాటు చేయలేదు. కారణం ఛైర్మన్ ఎంపికే అడ్డంకిగా మారింది. ఈసారి ఛైర్మన్ పదవిని గౌడ సంఘీయులకు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ఏడాదిగా ఆశావహుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. గతేడాది దసరా నవరాత్రుల్లో ఉత్సవ కమిటీని వేసినా అది ఉత్తర్వుకు నోచలేదు. కానీ ఆ కమిటీల్లో పలువురు తాము ఛైర్మన్ అంటే.. తామే ఛైర్మన్ అంటూ హడావుడి చేశారు. వీరి దెబ్బకు ఆలయ సిబ్బంది హడలిపోయారు. దీంతో ఛైర్మన్ గిరి ఎవరికిస్తే ఎవరెరు అలుగుతారో, అసంతృప్తి వస్తుందోనని ఎమ్మెల్యే కార్యాలయం దీని ఏర్పాటుకు వెనకడుగు వేస్తోంది. కొద్ది రోజుల కిందట చింతలగుంటకు చెందిన ఒక వ్యక్తి తనకు ఛైర్మన్ పదవి ఇవ్వడానికి ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నట్లు ప్రచారం చేయడం, దానికి ఎమ్మెల్యే వెనుక తిరిగే మరో వ్యక్తి నిజమేనంటూ వంత పాడడంతో సామాజిక మాధ్యమాలు, పార్టీ గ్రూపుల్లో ఆ వ్యక్తి హోరెత్తించాడు. ఆయన మనుషులు శుభాకాంక్షలు పెట్టడం చేశారు. గురువారం ఎమ్మెల్యే రాము ఆషాఢ సారె సమర్పించేందుకు ఆలయానికి రాగా అక్కడ ఆ వ్యక్తి ఫ్లెక్సీలతో కప్పేశాడు. ఈ సందర్భంగా వేమవరం, వడ్లమన్నాడు ఇతర గ్రామాల గౌడ సంఘ పెద్దలు, సీనియర్ తెదేపా నేతలు ఛైర్మన్ ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గౌడ సామాజిక వ్యక్తికి ఇవ్వాలనుకున్నప్పుడు సంఘంలోని అన్ని గ్రామాల నాయకులను సంప్రదించి నిర్ణయించాలని తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే రాము.. అందరూ కలసి ఒక వ్యక్తిని ఎన్నుకుని తనకు శనివారం సాయంత్రంలోపు చెప్పాలని సూచించారు. అదేరోజు రాత్రి వేమవరం కొండలమ్మ ఆలయం వద్ద ఉన్న ఒక ప్రైవేటు వసతి గృహంలో మండలంలో పలు గ్రామాలకు చెందిన గౌడ సామాజికవర్గం నాయకులు హాజరయ్యారు. ఎంపీపీగా పనిచేసిన పురిటిపాడుకు చెందిన కాగిత కృష్ణారావుకు ఈ పదవి ఇవ్వాలని నిర్ణయించారు. ఆ సమావేశానికి ఆయన రాకపోవడంతో ఆయనను ఫోన్‌లో సంప్రదించగా అందుకు ఆయన అంగీకారం తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాముకు ఫోన్‌లో చెప్పగా అందర్నీ ఆదివారం పార్టీ కార్యాలయానికి రావాలని సూచించారు.

పింఛన్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పెన్షన్ సవరణ చట్టం వల్ల రిటైర్డ్ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సవరణ చట్టం అమలైతే రాబోయే రోజుల్లో పీఆర్సీ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రస్తుత పెన్షనర్లకు వర్తించవన్నారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సీహెచ్.ఆశీర్వాదం, కోశాధికారి ఎ.శంకరరావు, ఉపాధ్యక్షుడు ఎస్.రాఘవరావు, కార్యదర్శులు ఎల్.వెంకటేశ్వరరావు, బి.కె.దుర్గారావు, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

బాబూ భవానీ వరప్రసాద్, సుజాత దంపతులను సన్మానించిన యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని సంగమేశ్వరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సబ్బినేని బాబూ భవానీవరప్రసాద్‌కు మండల యూటీఎఫ్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాగాయలంక టీటీడీ కల్యాణ మండపంలో శనివారం అభినందన సభ జరిగింది. బాబూభవానీ వరప్రసాద్, సుజాత దంపతులను సత్కరించారు. సభకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బీజీ గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. బాబూ భవానీవరప్రసాద్ సేవలను మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరి ప్రసాద్ తదితరులు కొనియాడారు. యూటీఎఫ్ నాయకులు ఉమామహేశ్వరరావు, షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, జె.ఎనిన్‌బాబు, మండల విద్యాధికారులు రామదాసు, రామరావు, శంకరనాథ్ తదితరులు ప్రసంగించారు. ఆరు మండలాలల నుంచి ఉపాధ్యాయులు, అభిమానులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ సుందర చల్లపల్లి’ అభివృద్ధికి పాటుపడతా..

వైద్యులు డీఆర్‌కే ప్రసాద్, పద్మావతిలకు చెక్కు అందస్తున్న రామ్మోహనరావు

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి అహర్నిశలు శ్రమిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు అభినందనీయులని, గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తూనే ఉంటానని డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్ తండ్రి, వ్యాయామోపాధ్యాయుడు దాసరి రామ్మోహనరావు అన్నారు. శనివారం రామ్మోహనరావు పుట్టిన రోజు పురస్కరించుకుని ‘స్వచ్ఛ సుందర చల్లపల్లి అభివృద్ధికి’ రూ.లక్ష విరాళం మనకోసం.. మనం ట్రస్ట్‌కు డాక్టర్ ప్రసాద్ ద్వారా అందజేశారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి ఈ పదేళ్లు రూ.26లక్షలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమ సారథులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతిలు పాల్గొన్నారు.

‘పేర్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు సిగ్గుచేటు’

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మాజీ మంత్రి పేర్నినాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని వైకాపా నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసి, అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు తీరుమార్చుకోకపోతే ప్రజల్లో ఉన్న విలువ కూడా పోతోందని అన్నారు.

సీఐ యువకుమార్‌కు ఫిర్యాదు అందజేస్తున్న కె.శ్రీనివాసరావు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

అవనిగడ్డ(నాగాయలంక): పామర్రు, అవనిగడ్డలలో వైకాపా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) మాటలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయంటూ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.శ్రీనివాసరావు.. తెదేపా నాయకులతో కలసి అవనిగడ్డ సీఐ జి.యువకుమార్, ఎస్సై జి.శ్రీనివాసరావుకు శనివారం ఫిర్యాదు చేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

గుడివాడ: చౌటపల్లిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాము, రావిలు

గుడ్లవల్లేరు: చినగొన్నూరులో కరపత్రాలు అందజేస్తున్న పుష్పావతి

మోదుమూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రధాన, అంతర్గత రహదారులు అభివృద్ధి చేస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 19, 20, 23, 24 వార్డుల్లో, మండలంలోని చౌటపల్లిలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, దింట్యాల రాంబాబు, కంచర్ల సుధాకర్, అట్లూరి రమణ ప్రసాద్, వెలగలేటి వెంకటేశ్వరరావు, అట్లూరి సుధాకర్, నూర్ మహ్మద్, జానీ భాషా, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పీ-4 కార్యక్రమం చేపట్టారని మండల తెదేపా అధ్యక్షుడు యాసం చిట్టిబాబు చెప్పారు. శనివారం మోదుమూడిలో తెదేపా శ్రేణులతో కలసి ఆయన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమం చేపట్టారు. మోదుమూడి సాగునీటి సంఘం అధ్యక్షుడు బచ్చు రఘునాథ్, నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

చినగొన్నూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతి పేర్కొన్నారు. మండలంలోని చినగొన్నూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నీటి సంఘాధ్యక్షులు శాయన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

‘ఆ స్థలం జలవనరుల శాఖదే’

పరిశీలిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండలంలో పుల్లేరు కాలువ పక్కన పంట బోదెను ఆక్రమించి సాగు కోసం దుక్కి దున్నిన స్థలం జలవనరుల శాఖదేనని రెవెన్యూ అధికారులు తేల్చి చెప్పారు. కొద్దిరోజుల కిందట కూరాడ లాకు దిగువకు చెందిన తెదేపా వ్యక్తి ఈ స్థలాన్ని ఆక్రమించి సాగు కోసం దుక్కి దున్నడం చేయడంతో మామిడికోళ్ల తెదేపా నేత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ స్థలం ఎవరిదనే దానిపై వీఆర్వో కోటప్రోలు ప్రకాశ్, గ్రామ సర్వేయర్ ఆకాశ్, వీఆర్ఏ ఆదర్శ్‌లు ఇరిగేషన్ అధికారులతో కలిసి సర్వే చేశారు. సర్వే నంబరు 365లో ప్రభుత్వ భూమిగా గుర్తించారు. దీనిపై ఈ స్థలంలోకి అడుగు పెట్టవద్దని ఇరిగేషన్ అధికారులు తెదేపా నాయకుడికి చెప్పగా గతేడాది తాను ఇక్కడ సాగు చేశానని పేర్కొనడం గమనార్హం.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

TATA 10 Tyre Tippers 2021 Model, Signa 2825, BS6- 4 Nos Good Condition For Sale ✆ 99496 60655

Sale: Nissan Sunny XL Diesel 2013 Model, Silver Colour, Fancy No, Prestine Condition (Owner). ✆ 80088 34949.

Ritz-2011- Diesel Single hand driving for Doctor. Full running condition for sale. ✆ 98485 27675.

Isuzu D Max 2022 Model, for sale, 2 seater, Single hand, Less driven, full condition. ✆ 99626 64599.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted CFA, SS, Stockists for Sri Krishna Foods (Chennai). Basmati Rice, Edible Oils. Ph: 6303870995, 9063621535.

BUSINESS OFFER

A well Established Printing & Packaging Company with Strong Market Presence and a proven Track record is looking for Working Capital Partners. Attractive return on investment guaranteed. wcinvestor2526@gmail.com ✆ 98666 46895, 89782 95678.

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

FOR SALE

రెస్టారెంట్ అమ్మకం
VJA భవానీపురం, స్వాతి రోడ్ రన్నింగ్ కండిషన్‌లో గ్రౌండ్ వెజ్, 1st నాన్‌వెజ్ 2nd & 3rd ఫ్లోర్స్‌లో బాంక్వెట్ హాల్స్‌తో
✆ 98484 46926

క్రషర్ ప్లాంట్ అమ్మబడును
మంచి రన్నింగ్‌లో ఉన్న పుజలోన 250 TPH 4 స్టేజి స్టోన్ క్రషర్, 47 ఎకరాలు క్వారీ మరియు టిప్పర్లు-8, వాటర్ ట్యాంకర్-1, డీజిల్ ట్యాంకర్-1, JCB 225 పొక్లెన్-1, రైల్వే మెటల్ సప్లై కాంట్రాక్ట్ కలదు. మొత్తం అమ్మబడును.
స్థలం: గంగలపూడి గ్రామం, శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లా.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
S.V.సత్యనారాయణరెడ్డి 94412 09789
N.నాగచంద్రారెడ్డి 98496 56664

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 certified Co. House hold Goods Shifting any time any where ✆ 97043 64389, 92900 87673.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BIRTHDAY GREETINGS

BUILDING CONSTRUCTION

Srinidhi Constructions we are constructing Residential houses, Villas and Apartments as per Vasthu and quality. Pls. Contact Mob. No. 93462 20613.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ S.Ft. రేట్లుకు మీ ఆలోచనకు తగ్గట్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA. ✆ 95531 31548.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

101% వాటర్ ప్రూఫింగ్ సీనియర్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్, బాత్ రూమ్ (పగలకొట్టకుండా) 30 సం॥ అనుభవం. Hyd, వైజాగ్: 80967 22999/ విజయవాడ, గుంటూరు: ✆ 99124 71999. www.water-proofing.in

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880.

For all Medical/ Health Care Professionals Courses Admissions 2025-26 in AP Medical Colleges. Ph.No: ✆ 94412 50210/ 98851 90516.

ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్. భవ్య అకాడమీ (Since: 2001). ✆ 97053 35678.

TUITIONS

Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate ✆ 99634 96844.

Weekend Home Tuitions (Online & Offline) LKG to PG, NEET, IIT, JEE, EAMCET. Home Tuition కావాలన్నా (చెప్పాలన్నా) ✆ 63043 88766.

COACHING CENTRES

సువర్ణ అవకాశం. కామర్స్ కోచింగ్, Jr. Inter, Sr. Inter, CA Foundation, Real Estate, Spoken English, Spoken Hindi. ✆ 87907 25242.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 days. 100% Guarantee for all Ages. Free Demo. Cont ✆ 98495 42456.

HOME TUITIONS

Laxmi Home tution LKG-10th Class (CBSE/ICSE/STATE) IIT - JEE / NEET / Inter (All subjects) 70751 23677.

Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. ✆ 90109 99177.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B. Tech. CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

JOB TRAINING

Data Analytics లో ట్రైనింగ్ ఇచ్చి Job లోకి తీసుకొనబడును. Qua: Graduate. ✆ 9542401263.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

EENADU Classifieds

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

Priyanka Pest ★25 Yrs. Exp. 5 Yrs. Warranty. Smell Less Bayer Chemicals (Pest & Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★25 Yrs. Exp., 5 Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును
❖ సల్ఫర్ (Sulphur) (ఫైన్ పౌడర్ గంధకం)
❖ సల్ఫ్యూరిక్ ఆసిడ్ (కమర్షియల్, బ్యాటరీ గ్రేడ్)
❖ సోడాయాష్ (లైట్, డేన్స్ గ్రేడ్)
❖ నైట్రిక్ ఆసిడ్ (72%, 98%)
❖ కాస్టిక్ సోడా (Flakes)
❖ రాక్ ఫాస్ఫేట్ మినరల్ (ఇంపోర్టెడ్) మరియు ఇతర కెమికల్స్ రిటైల్ / హోల్‌సేల్ కొరకు సంప్రదించండి.
✆ 9985369054 9246664403
srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

Rs.300/- Per plate, A/c Function Hall for Marriages, Receptions, Engagement, Birthday Celebrations with capacity of 50 to 600 Nos. Hotel Kosala, Eluru Road, Governorpet, Vijayawada. Contact: 88855 32877, 88855 32655.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు

సంకురాత్రి తులసిమోధవరావు
పై ఫోటోలోని వ్యక్తి సంకురాత్రి తులసి మాధవరావు ఇంటినుండి తప్పిపోయినారు. ...
✆ 96763 98772 63035 10070

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్ సర్వీస్: మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్. ఇంటి/ వంటపని చేయుటకు అనుభవం గల ఆయాలు, అటెండర్స్ నర్సులు 24 గం॥ మీ ఇంటికి పంపగలము. ✆ 99895 58736, 83176 01335.

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్: వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్న వారికి) అన్ని రకముల సేవలు 24 గం॥లు చేయడానికి కేర్ టేకర్స్, నర్సులను పంపబడును. ✆ 99856 48484, 95813 49494.

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE

వెల్లటూరు నుండి కుంటముక్కల వెళ్లే మెయిన్ రోడ్డు మీద తారు రోడ్డు ఆనుకొని ఉత్తరం ఫేసు 2.70 సెంట్లు (90 సెంట్లు గాని) గోడౌన్‌కు, పరిశ్రమలకు, ఫామ్ హౌస్‌లకు అనుకూలమైనటువంటిది అమ్మబడును. ✆ 93925 61459.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు ఆఫర్ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ఎస్టేట్, 73823 96677.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

NTR సర్కిల్ రవి స్వీట్స్ పక్కన 233 చ॥గ॥లు ఖాళీ స్థలం, Medplus ప్రక్క భాగయ్య బజార్‌లో గల 228 గ॥ పాత బిల్డింగ్ మరియు 300 గ॥ పాత బిల్డింగ్ అమ్మకం కలవు. 63000 65270.

FLAT FOR SALE

KANURU

VJA, కానూరు, మురళీనగర్‌లో 3 BHK ఫ్లాట్ (1340 Sft) కబోర్డ్స్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ధర: 40 లక్షలు మాత్రమే. ✆ 94906 57789.

2400 Sft, 3 BHK Dulexe Flats for Sale with all facilities near Ratnadeep Super Market, Kanuru, ✆ 89196 79256, 99898 55219.

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్ కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

2&3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft నుండి 2114 Sft వరకు. అన్ని సౌకర్యాలతో కలవు. గౌరీశంకరనగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

కానూరు కెనడీ స్కూల్ అతిదగ్గరలో 3 BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥లలో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

TADIGADAPA

VJA తాడిగడప మునిసిపాలిటీ కానూరు నందు 2 BHK 1150 Sft. కారు పార్కింగ్‌తో రెడీటూ ఆక్యుపై. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ✆ 81435 55360, 98850 50576.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

కరెన్సీనగర్ 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్ - వెస్ట్ 2 రోడ్లతో గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్నది. ✆ 98485 98331.

RAMAVARAPPADU

రామవరప్పాడు యాదవుల బజార్ లక్ష్మీ నిలయం అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 BHK ఫ్లాట్ 27 లక్షలకే అమ్మకమునకు కలదు. సంప్ర: 83746 57677.

2 BHK 1060 Sft. తూర్పు ఫేస్ ఫ్లాట్ GF-2, లిఫ్ట్, కార్ పార్కింగ్, 40 అడుగుల రోడ్డు, AP CRDA లేఅవుట్ అప్రూవల్ వెంచర్ హనుమాన్‌నగర్, రామవరప్పాడు అమ్మకం. ✆ 94917 54576.

GANNAVARAM

2 & 3 Premium BHK Ready to Occupy Flats for Sale at Vijaya Meadows, Gannavaram Very near to HCL. ✆ 94945 30066.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేథా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

SATYANARAYANAPURAM

2BHK Flat in SN Puram, VJA For Sale, 24yrs old, Around 1350Sq.feet including Free Space. No car Parking. Ph: 8179800259

GENERAL

Newly 3B/R Flat 1786 SFT, North Face , Sree Chaitris Land Mark , UDS 79.6 Sq.yards, Full Furnished Beside, Siddhartha Eng College Flyover, Kanuru. ✆ 99497 45000.

భవానీపురం టెలిఫోన్ కాలనీ, బ్రహ్మానంద వీధి, M.S.N. Sunrise-2. న్యూ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ E/F, 3BHK ఫ్లాట్ 1753 S.Ft.తో పుల్లీ ఫర్నిష్డ్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

LAND OWNER'S SHARE
2 BHK, 3 BHK, Deluxe Flats
Ready to Occupy
Poranki to Nidamanuru Main Road East Facing Apartment
✆ 98481 45800 76708 81144

3BHK ఫ్లాట్స్ అమ్మకం. 3rd & 5th ఫ్లోర్స్ కలవు. ప్లింత్ : 1350 S.Ft., మొత్తం : 1795 S.Ft., ప్లాట్ నెం: 147, Trendset Meadows, మధురానగర్, VJA. ✆ 89777 88889, 89777 77797.

గుడివాడ- టీచర్స్ కాలనీలోని వినాయక హోమ్స్ అపార్టుమెంటులోగల 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Contact: 77299 58988.

2 BHK, 1400 Sft. ఇండివిడ్యువల్ ఫ్లోరు, తూర్పు ఫేస్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట. ✆ 88825 79999.

విజయవాడ Old 5 రూట్ మెట్రోపాలిటన్ హోటల్ రోడ్‌లో, M.S.N. Sunshine అను నూతన అపార్ట్‌మెంట్‌లో E/F, N/F, 3BHK లగ్జరీ ఫ్లాట్స్ 1684 S.Ft.,తో పుల్లీ ఫర్నిష్డ్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

బందరురోడ్డుకి Walkable Distance కానూరు సిద్ధార్థ కాలేజి బ్రిడ్జి ప్రక్కన East Face 3BHK, 2BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 95778 99899.

2BHK 1200 Sft, Multiple Flats E/F, 100% Vastu, Ready to Occupy At Muralinagar and Singh Nagar. Ph: 7801040404

3BHK FLATS BELOW 40 Lakhs
❖ Bandar Road Facing
❖ Newly Constructed
❖ 1525 Sq.Ft. (Incl. Car Parking) East Facing
❖ Ready to Occupy.
Few Flats Only@Kankipadu
77997 12211

New 3 BHK East Face, 1800 Sq.Ft., 2nd & 3rd Floors with full wood work ready to occupy in Marvel Heights, 2 flats/ floor, Mahanadu road, VJA. ✆ 94405 28023.

గృహప్రవేశమునకు సిద్ధంగా 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్‌లో నేషనల్ హైవేకి 100 మీ॥ దూరంలో ఎకరం స్థలం 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్‌నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45111.

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

పోరంకి to నిడమానూరు రోడ్డులో North/ East కార్నర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. (Plinth 1300 S.Ft.). ✆ 91691 75959, 90102 46655.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీసాయి హైట్స్ నందు 4th ఫ్లోర్, టాప్ ఫ్లోర్ W/F ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ టోటల్ ఫ్లింత్ 1,431 S.Ft. గృహప్రవేశానికి సిద్ధంగా కలదు. ✆ 98492 42413.

విజయవాడ, సీతారామపురం, ఏలూరు రోడ్డు Icon Public School ప్రక్కన సాయి కార్తిక్ హైట్స్ నందు Flat 104, 3 BHK కారు పార్కింగ్‌తో అమ్మబడును. Contact: 94411 95221.

పటమటలంకలో 4 బెడ్‌రూమ్ ఫుల్లీఫర్నిష్డ్ అపార్ట్‌మెంట్ సేల్ (బెడ్స్, సోఫా, డైనింగ్ టేబుల్, ఎయిర్‌కండీషన్, రిఫ్రిజిరేటర్, డిష్‌వాష్, వాషింగ్ మెషిన్, హీటర్). కాంటాక్ట్: 7095345999.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft ఫార్చ్యూన్ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

2 B/R ఫ్లాట్ నెం: 202, 2వ ఫ్లోర్, కప్‌బోర్డ్స్, కారు పార్కింగ్‌లతో పోరంకి రామవ ఎస్టేట్స్ , ప్రకృతి విహార్, నీలగిరి బ్లాక్ నందు అమ్మకమునకు కలదు. ✆ 98493 29322.

విజయవాడ, ముత్యాలంపాడు, రామాలయం ప్రక్కన 1200 S.Ft. గల N/F, 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 88978 73999, 99892 55500.

CMR రెసిడెన్సీ, LIC కాలనీలో 3BHK, 2000 Sft, ఈస్ట్ ఫేసింగ్ అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి. 7732003355.

విజయవాడ మొగల్రాజపురం రఘురామ స్ట్రీట్ శ్రీ సాయి అపార్ట్‌మెంట్ 2nd Floor పడమర ఫేస్ ఫ్లాట్ నెం: F7 అమ్మబడును. No Brokers. ✆ : 70131 99856, 98666 82037.

FLATS for SALE (2 Car Parking)
4BHK 3150 Sft, floor wise 5 Flats in Bharathi Nagar
4BHK 2850 Sft, 10 Flats in Kanuru
✆ 9989855219

మొఘల్‌రాజపురం, సిద్ధార్థ స్కూల్ వద్ద 2 & 3B/R, లలితా జ్యూయలరీ వద్ద 3 & 4 B/R, పటమట వద్ద 2 & 3 & 4 B/R, లయోలా కాలేజ్ వద్ద 3 B/R అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 92999 99714

గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రక్కన శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన భాను ఎంపైర్ నందు 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మబడును. వెంకట్: ✆ 98481 47485.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor), Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital, VJA.
PH.9848120049

రాజధాని అమరావతికి దగ్గరగా తాడేపల్లిలో NH-16 ప్రక్కన క్యాపిటల్ జయభేరి బ్రాండ్ న్యూ అపార్ట్‌మెంట్స్‌లో E-బ్లాక్, 7th ఫ్లోర్‌లో (705) 3735 Sft. విస్తీర్ణం గల 4 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Ph: 98481 27300.

గొల్లపూడి అట్కిన్సన్ స్కూలు వద్ద 2 BHK కారు పార్కింగ్‌తో తక్కువ ధరకే & అజిత్‌సింగ్‌నగర్ పెట్రోలు బంక్ ప్రక్కన కొత్తగా నిర్మించిన 3 BHK తక్కువ ధరకే అమ్మకం. ✆ 95223 45678.

2BHK ఫ్లాట్ 1145 S.Ft., 2nd ఫ్లోర్ తూర్పు ఫేస్ చలసాని టౌన్‌షిప్ నందు నున్న పవర్ గ్రిడ్ దగ్గర అమ్మకం. 5 Years Old రేటు: 30లక్షలు ✆ 96000 00808.

విజయవాడ పడమట D-మార్ట్ దగ్గర పుట్ట రోడ్డులో శ్రీనివాస ఎవెన్యూ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో W/F 2BHK ఫ్లాట్ అమ్మకం. Ph: 6302942347

VJA సింగ్‌నగర్ ఇందిరానాయక్ నగర్‌నందు వానపాలవారివీధిలో అమ్మన్న నిలయం New 2 BHK ఫ్లాట్స్ (1190 S.Ft) Ready to Occupy. ✆ 91777 47788.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

2350 S.Ft. గల న్యూ 3 BHK లగ్జరీ ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ★ ప్రియ పిల్లల హాస్పిటల్ దగ్గర, పటమట, VJA. ✆ 97017 98726, 93931 88388.

2&3 BHK డీలక్స్ ఫ్లాట్స్. పోరంకిలో 2 BHK @ 36L & 3 BHK @ 55L గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్ ఓపెన్ ప్లాట్స్ M.P.Developers, ✆ 89856 50007.

కంకిపాడు వాణినగర్ దగ్గరలో 2006 కన్‌స్ట్రక్షన్స్ 2వ ఫ్లోర్ 3 BHK 1607 Sft ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో 30 లక్షలకే అమ్మకము. ✆ 99553 53335.

HOUSE FOR SALE

KANURU

కానూరు మురళీనగర్‌లో 135 చ॥గ॥లలో వెస్ట్ ఫేస్ G+1 ఇండివిడ్యువల్ హౌస్ మరియు యనమలకుదురు డొంక రోడ్డులో ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 88010 60777.

విజయవాడ కానూరు కెనడీ స్కూల్ ప్రక్కన SBI కాలనీ నందు తూర్పుఫేస్ 150 చ॥గ॥లలో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉంది. ✆ 99498 68286, 85558 65222.

TADIGADAPA

150 చ॥గ॥ల్లో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు. ★ కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

RAMAVARAPPADU

విజయవాడ, రామవరప్పాడు, SLV GREEN MEDOWS, No.136, Luxurious Villa (G+2), 220 చ॥గ॥, 3443 Sft, ఈస్ట్ ఫేసింగ్ విల్లా అమ్మకానికి కలదు. 92915 82934.

విజయవాడ ప్రసాదంపాడు కొమ్మారాము స్ట్రీట్‌లో పడమర ఫేసింగ్‌తో 195చ॥గ॥ల్లో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: ✆ 93984 81243.

GENERAL

విజయవాడ మధురానగర్ పుట్టగుడి రోడ్డు నందు 156 గజాల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రదించవలసిన నెంబర్. ✆ 99082 50143.

కృష్ణలంక, బాలాజీ నగర్, పాత ఆంజనేయ స్వామి గుడి రోడ్, హైవేకి ప్రక్కన షాప్ కమ్ హౌస్ (G+1), 48 గ॥లో ఈస్ట్ ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94415 45769.

Poranki House 5000 sft 2F W/F 40ft road, 20ft road, near Priya pickles factory. Rs 2.3cr (neg). Ph: 9440229588.

HOUSE FOR SALE
కస్టమర్ దేవుళ్ళకు మనవి:
రామవరప్పాడు రైల్వేస్టేషన్ దగ్గర తక్కువ రేటుతో ఇల్లు అమ్మబడును.
✆ 98496 84 555

కానూరు మహదేవపురం కాలనీలో 138 గ॥ స్థలం, ఈస్ట్ ఫేస్, నిడమానూరులో 268 గ॥ స్థలంలో ఇల్లు సౌత్‌బజారు వుడా అప్రూవ్డ్ స్థలం అమ్మకం. ✆ 85005 46386.

గన్నవరం Airport ప్రక్కన, HCL ఎదురు, Highway కి దగ్గర G+1, Duplex & Triplex బిల్డింగ్స్
Rent 40000 వచ్చును.
✆ 87121 47334

మచిలీపట్టణం- ఇంగ్లీష్ పాలెంలో ఇండిపెండెంట్ House అమ్మకానికి కలదు. కావలసిన వారు ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు. నో మీడియేటర్స్, డైరెక్ట్ కస్టమర్స్ ఓన్లీ ✆ 9346741252.

200 గజాల బిల్డింగ్ ఈడుపుగల్లు, G+2 కానూరు & ప్లాట్లు గోశాల 180 గ., కానూరు 360, 650 గ., పోరంకి 1500 గ., భవానీపురం 700 గ., కొన్సీనగర్ 700 గ. సేల్కు ✆ 83329 96699.

ఇల్లు అమ్మకము
VJA అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్, పోస్ట్‌మ్యాన్ రామచంద్రరావు వీధిలో ఉత్తరం పడమర కార్నర్ 150 చ॥గ॥ G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీస్
✆ 90306 53848

ఆకివీడు గుమ్ములూరు రోడ్‌లో గల 582 చదరపు గజాలు తూర్పు ముఖం గల G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. 9347930406.

విజయవాడ మధురానగర్ పప్పులమిల్లు ఎదురుగా ఉత్తరం రోడ్డు నందు 21x60 కొలతలు గల140 గజాల రేకుల షెడ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98661 21779.

విజయవాడ సింగ్‌నగర్, ఇందిరానాయక్‌నగర్ కాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కన, 50,000 అద్దెలతో 90 గ॥ లలో G+2 బిల్డింగ్ అమ్మకం
✆ 94405 24814 79817 50355

VJA విద్యాధరపురం, గుప్తా సెంటర్ బస్టాప్ ప్రక్కన, 3 అంతస్థుల బిల్డింగు డాక్యుమెంటు 146 చ॥గ॥లు, కట్టుబడి 108 గ॥లు, 66 వేలు అద్దెలు వచ్చును. రిజి. కా..వా॥. సంప్ర: 98498 31931.

విజయవాడ సింగ్‌నగర్ వాంబే కాలనీలో దక్షిణం ఫేస్ 42గజాల ఇండిపెండెంట్ హౌస్‌లు 2 Nos 25లక్షలకే అమ్మబడును. ✆ 95421 98665.

LAND FOR SALE

GENERAL

3 Acres of Land for Sale Situated at Kotturu, Mudunuru, Krishna, AP. Contact No: ✆ 75877 24186.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

విజయవాడ, నున్న వెస్ట్ బైపాస్‌కి 0.5 Km లో, కొత్త వెంచర్స్ ప్రక్కన, లేఅవుట్స్‌కు అనువైన 1 ఎకరం పొలం అమ్మబడును. ✆ 97012 46600.

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

మెగా ★అవకాడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

19 Cents land for sale @ Enikappadu. Near Railway Gate. East & Road facing. Contact Suresh: 9246553522

5 Acres Land for Sale. 5 KM from capital Amaravathi, Beside Nimra Medical College, Zupudi, Ibrahimpatnam, VJA. ✆ 82470 94663.

పొలం అమ్మకము
కృష్ణాజిల్లా, పామర్రు మండలం పెదముద్దాలి గ్రామము నందు NH 165 మరియు NH 65దగ్గర్లో, అరబిందోస్కూల్ ఎదురురోడ్డులో 5 ఎకరాల మాగాణి పొలం అమ్మకము
9494648998

గుండిమెడ దగ్గర 3 ఎకరములు & పరిసర ప్రాంతాలలో పొలములు మరియు జగ్గయ్యపేట దగ్గర 17 ఎకరములు, లయోలా కాలేజ్ దగ్గర 267 గ॥లలో ఇల్లు అమ్మకమునకు కలవు. ✆ 98496 33982.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

గన్నవరం నేషనల్ హైవే ఫేసింగ్ కమర్షియల్ స్థలం 10, 20 & 50 సెంట్స్ కలవు.
Showrooms, Hospitals & Commercial Complex కి ఉపయోగమైనవి.
✆ 81437 97981

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ధి పొందండి. Ph: 9390060136.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం, నూజివీడు IIIT ఎదురుగా 6000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 98480 12081, 90002 65599.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, కాసారం గ్రామంలో, శివాలయం పక్కన, 10 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. Ph: 8143772799

నందిగామ ప్రక్కన హైవేకు దగ్గరలో పెనుగంచిప్రోలు వెళ్ళు రోడ్డులో శనగపాడు నందు తారు రోడ్డు ఫేసింగ్ 60సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకము. ✆ 99495 25924.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

PLOT FOR SALE

PENAMALURU

విజయవాడ బందరురోడ్డు పెనమలూరులో CRDA లే అవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 80962 27889.

TADEPALLI

Near Undavalli X Roads Polakampadu: W/F, 466 Sq. Yards Plot Sale. 30 Feet CC Road. Muggu Road, Approved Layout. Close to Main Road ✆ 90103 54062.

GOLLAPUDI

గొల్లపూడి A1 సెంటర్‌కు దగ్గరగా శ్రీ జగన్నాథ మందిర్ రోడ్, కరకట్ట దిగువ 166.66 గజాలు (30x50) E/F రిజిస్టర్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. గజం: 20,000/- ✆ 8919522403.

గొల్లపూడి శ్రీకర 200 గ॥, లక్ష్మీ 400 గ॥, SP-2లో 300 గ॥, సాయిపురం 200 గ॥, రవిక్షేత్రం 200 గ॥, సాయిబాల 200 గ॥, సాయిశంకర్ 200 గ॥. ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన ✆ 99080 75269.

GENERAL

అమరావతి రాజధాని, VJA-HYD హైవే, ఇబ్రహీంపట్నం, మూలపాడు ఐకానిక్ బ్రిడ్జికి 1 KM దగ్గర 50 ఎకరాల మెగా గేటెడ్ వెంచర్లో ప్లాట్లు, ఇళ్ళ కొరకు సంప్ర ✆ 98855 78555.

417 చ॥గ॥ స్థలం అమ్మకం. (40x94) నాగార్జుననగర్, యలమంచిలి హైట్స్ ప్రక్కన, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, ఉత్తరం ఫేస్ లేఅవుట్ స్థలం 417 గ॥ అమ్మకం. ✆ 92466 45899.

వణుకూరు RK వెంచర్‌లో తూర్పుఫేస్ 194 గజాలు రేటు 25 లక్షలు, నెప్పల్లిలో 250 గజాలు పడమర ఫేస్ అమ్మకము రేటు: 30 లక్షలు. ✆ 98857 54999, 73824 22777.

విజయవాడ బందరు రోడ్డు పెనమలూరు మరియు గంగూరు CRDA లేఅవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 95500 06637.

ప్రసాదంపాడు BMPS రోడ్డులో తూర్పు ఫేస్ 30 సెంట్లు & గొల్లపూడి సాయిపురం కాలనీ దగ్గర 2200 చ.గ.ల ప్లాట్లు అమ్మకం. సంప్ర. ✆ 93921 35911, 88866 44999.

కానూరు షామ్రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర 360 చ॥గ॥లు మరియు ఆయుష్ హాస్పిటల్ 100 అ॥ రోడ్డు ఫేసింగ్‌తో 700 చ॥గ॥ కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 93966 16555.

బందరురోడ్డు NH65 ప్రక్కన కంకిపాడు దగ్గర దావులూరు టోల్ ప్లాజా ప్రక్కన మీనాక్షి గార్డెన్స్ వెంచర్‌లో 272 చ॥గ॥ ప్లాట్లు అమ్మకము. ✆ 99669 44492.

కానూరు, పోరంకి, గంగూరు, ఈడుపుగల్లు, కంకిపాడు ఏరియాలో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సంప్ర) ఖచ్చితమైన ధర ఇప్పించగలము. మీ RK Ph: 94942 87778/ 73824 22777.

హరివిల్లు వారి ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ High రిటర్న్స్ ప్లాట్స్ @ పెనమలూరు, ఆకునూరు, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో చ॥గ॥ 11 వేల నుండి 23,500/- మాత్రమే. డైరెక్ట్ కంపెనీ సేల్. ✆ 78937 66996.

Plot for Sale. 289 sq.yards. West facing. Near Etkinson high school, near iron yard, Bhavanipuram. Contact: Murthy garu, 8096652350. No Brokers.

విజయవాడ ఉడాకాలనీ To అంబాపురం జన్మభూమి రోడ్డు, వెస్ట్ బైపాస్‌కు దగ్గరగా, తూర్పుఫేస్, 127 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 85009 23432.

గన్నవరం CRDA Plots
ఇళ్ళ దగ్గర 84, 120, 150, 250 మరియు 1000 గజాల వరకు గజం 10,000 నుండి స్థలము అమ్మకం
✆ 81255 99940

గ్రేటర్ విజయవాడ న్యూ RR పేట, పురుగుల ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా డెవలప్ ఏరియాలో, అప్రూవ్ లేఅవుట్‌తో 216 చ॥గ॥ (61x32) ఇంటి స్థలం (ప్లాటు) అమ్మకమునకు కలదు. ✆ 93939 90333.

గుంటూరుజిల్లా కాజా టోలుగేటు దగ్గరలో హైవే రోడ్డుకి 2వబిట్టు 300 చ॥గజాలు (41x65) గల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98662 30276, 99896 47681.

బందరు రోడ్డు ఫేసింగ్ ఉత్తరం వైపు కంకిపాడు దగ్గరలో 388 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. ✆ 98483 43355.

VJA, బందరు రోడ్డు, తాడిగడప CRDA LP No: 29/2025 గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 97054 33765, 95502 12110.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

పెద్దకాకాని గ్రామం, గుంటూరు. S.No. 450 లో 2420 చదరపు గజాలు స్థలం అమ్మకమునకు కలదు. Cont.: త్రిపూర్ సింగ్. Cell: 9866676286.

బందరు రోడ్డు, ఆకునూరులో 25 ఎ॥ ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ & వినుకొండ బొల్లపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్ 20, 25, 60, 100 సెంట్లు అమ్మకం. ✆ 97012 84449.

విజయవాడ సింగ్‌నగర్ తోటావారివీధి 10వ రోడ్ ఈస్ట్‌ఫేస్ విత్ కాంపౌండ్ వాల్ & గేట్స్‌తో 324 చ॥గ॥ల ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 94416 38762, 94418 28762.

గన్నవరం కేసరపల్లి HCL సాఫ్ట్‌వేర్ కంపెనీ వెనుక M.G బ్రదర్ ఉడా లేఅవుట్ ఎంట్రన్స్‌లో వెస్ట్ ఫేసింగ్ 200 గ॥ల స్థలం అమ్మకం. రియల్ ఎస్టేట్ మీడియేటర్ Y. శ్రీనివాస్. ✆ 80998 36999.

VJA, అమరావతి రాజధాని, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్ దగ్గర DTCP & CRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 1,975/- నుండి 6,900/-. సంప్ర: 93985 76997.

DV మేనర్ దగ్గర 500 చ॥ గ॥, సూర్యారావుపేట 300, 500, 700 గ॥/ నోవాటెల్ దగ్గర, NH-5 పై 800, 1500 & 2000 గ॥/ ఆటోనగర్ 100 అడుగుల రోడ్డులో 1300 గ॥/ కామినేని రోడ్డులో 400, 900,1800, 3000 గ॥/ ఇన్నర్ రింగ్ రోడ్డు పై 600, 800 గ॥ & 1500 గ॥/ తాడేపల్లిలో 1650, 3000 గ॥ ✆ 93921 01599

అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్, కమర్షియల్ కాంప్లెక్స్ కళ్యాణ మండపములకు అనువైన 1210 గజముల తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు, ఉండవల్లి మెయిన్ రోడ్డు ప్రక్కన అమ్మకానికి కలదు. ✆ 92478 64544.

ఏలూరు విజయవాడ హైవే బొమ్ములూరులో హైవేకి 100 మీ. దూరంలో 15 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో కమర్షియల్ / నివాసమునకు అనువైన 54 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96032 38805.

అమరావతి టౌన్‌షిప్‌లో 200 గజాల నివాస ప్లాట్ మంగళగిరి, నిడమర్రునందు క్రికెట్ స్టేడియంకు సమీపంలో, హైదరాబాద్ బైపాస్ రోడ్‌కు సులభమైన రాపోకలు, క్లియర్ టైటిల్, ఇన్వెస్ట్‌మెంట్‌కి లేదా వెంటనే నిర్మాణానికి అనువుగా ఉన్నది అమ్మకం. ✆ 83286 96606.

విజయవాడ పోరంకి నారాయణపురం కాలనీ ఆనుకుని NTR గార్డెన్స్ (జనచైతన్య సాయి విజయ)లో 291 గజాలు తూర్పు దక్షిణం కార్నర్ ప్లాటు CRDA అప్రూవల్‌తో ఇల్లు కట్టుకోవడానికి అనువైనది అమ్మకం. ✆ 91334 62222.

కానూరు, మురళీనగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో ప్లాట్స్, ఇండివిడ్యువల్ హౌస్‌లు, గ్రూప్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్స్ కలవు. 100, 200, 300 గజాల ప్లాట్స్ కొరకు సంప్ర: D.మల్లాద్రి. ✆ 97048 50311.

MORE CLASSIFIEDS ON PAGES 11

బెంగళూరు టు బెజవాడ..

మాదకద్రవ్యాల ముఠా గుట్టురట్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న మెత్

విజయవాడ (మధురానగర్), న్యూస్‌టుడే: బెంగళూరు నుంచి విజయవాడకు మెథాంఫేటమిన్ (మెత్) అనే మాదకద్రవ్యాన్ని తీసుకువచ్చిన ముగ్గురు యువకులను అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి 5.2 గ్రాముల సరకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇక్కడి నందమూరినగర్ తోట వంతెన వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అంబాపురానికి చెందిన శివకుమార్ కౌశిక్ (21), హైదరాబాద్‌కు చెందిన దేశబోయిన ఆకాష్ (23), కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన గొర శ్రీరామ వెంకట మణికంఠ (24)లను అదుపులోకి తీసుకుని విచారించడంతో ఇది వెలుగుచూసింది.

ఇంజినీరింగ్ చదివి..

ఆకాష్, వెంకట మణికంఠలు 2023-24లో ఇంజినీరింగ్ చదివారు. ఆకాష్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మణికంఠ కొన్ని సబ్జెక్ట్‌ల్లో ఫెయిల్ అవ్వడంతో.. విజయవాడలో ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో అతడు అప్పుడప్పుడు బెంగళూరు వెళ్తూ వచ్చాడని పోలీసులు గుర్తించారు. అక్కడ పబ్‌లో పరిచయమైన వ్యక్తి నుంచి మెత్ తెచ్చి విజయవాడలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలా 5.2 గ్రాముల మెత్ తీసుకొచ్చాడు. ఇందులో అర గ్రాము ఆకాష్ కొనుగోలు చేశాడు. వీరిద్దరికీ పరిచయమున్న కౌశిక్ కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డాడు. వీరంతా కలిసి ఇతరులకు మెత్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు దాడులు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి సరకు స్వాధీనం చేసుకున్నారు.

బెంగళూరు ముఠాపై ఆరా

మణికంఠ బెంగళూరు నుంచి మెత్ తెచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. ఎక్కడి నుంచి తీసుకువచ్చాడో వివరాలు సేకరిస్తున్నారు. అతడి చరవాణిలో కీలకమైన సమాచారం దొరికింది. దీని ప్రకారం బెంగళూరు కేంద్రంగా ఒక పెద్ద ముఠానే మాదకద్రవ్యాల దందా కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. ఆ ముఠా గురించి ఆరా తీశారు. బెంగళూరులో పబ్‌లు కేంద్రంగా పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల విక్రయం సాగుతుంటుంది. అక్కడి ముఠాతో మణికంఠకు ఏమైనా సంబంధం ఉందా? అనే దానిపై విచారణ చేపట్టారు. ఇప్పటికే గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసులు.. తాజాగా మాదకద్రవ్యాల ముఠాల గుట్టు రట్టు చేస్తున్నారు.

సొమ్మంతా... ఎక్కడికి తరలింది?!

- అద్విక కుంభకోణంలో బ్యాంకు ఖాతాల పరిశీలన
- కీలక వ్యక్తుల ఆస్తుల చిట్టా తీస్తున్న పోలీసులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: అధిక వడ్డీ ఆశచూపి అద్విక ట్రేడింగ్ పేరుతో కోట్లలో వసూలు చేసిన సొమ్ము ఎక్కడికి తరలిపోయిందనే కోణంలో పోలీసులు దృష్టి సారించారు. ఇప్పటికే సంస్థతోపాటు ఏజెంట్ల బ్యాంకు ఖాతాలు, వారి లాకర్లను కూడా ఫ్రీజ్ చేశారు. ఖాతాల్లోని ప్రతి లావాదేవీని క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. వచ్చింది ఎంత? బదిలీ అయింది ఎంత? అనే లెక్కలు తీస్తున్నారు. పలువురు ఏజెంట్లకు దక్కాల్సిన దానికంటే పెద్ద మొత్తంలో కమీషన్ పంచేసినట్లు గుర్తించారు. ఆ మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సొమ్మును బాధితులకు ఇప్పించనున్నట్లు తెలిసింది. బాధితులకు న్యాయం చేసేలా అడుగులు వేస్తున్నారు. డిపాజిటర్ల నుంచి రూ.328 కోట్లు వరకు వసూలు చేసినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు. ఇందులో రూ.210 కోట్లు డిపాజిటర్లకు చెల్లించినట్లు తేలింది.

ఖజానా బ్యాంకులో చిక్కుకుపోయిన సొమ్ము

దుబాయ్‌లోని ఖజానా బ్యాంకులో ట్రేడింగ్ పేరిట ఖాతాలు తెరిచారు.. ఆదిత్య ప్రారంభంలో రూ.45 కోట్లు పెట్టుబడి పెట్టాడు. రూ.20 కోట్ల మేర నష్టం వచ్చిందని విచారణలో పోలీసులకు చెప్పాడు. మిగిలిన సొమ్ము బ్యాంకులో చిక్కుకుపోయింది. ఈ బ్యాంకు ఆర్‌బీఐ అనుమతి లేనిది కావడంతో ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేయలేకపోయారు.. అవి నిరర్థకంగా మారాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడి బ్యాంకు లేఖలు రాశారు. ఖాతాలను క్రియాశీలకంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో బ్యాంకులో రూ.25 కోట్లు పెట్టుబడి పెట్టగా రూ.20 కోట్ల వరకు నష్టం వచ్చింది.

ఆస్తుల గుర్తింపునకు చర్యలు..

అద్విక కుంభకోణంలో నిందితులు, ఏజెంట్ల ఆస్తులను జప్తు చేసేందుకు పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి లేఖలు రాశారు. ఆదిత్య, అతని భార్య, సంస్థలో కీలక పాత్ర పోషించిన సలహాదారులు, ఉద్యోగులు, ఏజెంట్లు.. దాదాపు 30 మందిని గుర్తించారు. వీరి పేర్లతో కూడిన జాబితాను రిజిస్ట్రేషన్ల శాఖకు పంపించారు. ఈ పేర్లతో ఎక్కడైనా ఆస్తులు ఉంటే గుర్తించి వివరాలు అందజేయాలని, వాటి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. త్వరలో వీరి ఆస్తుల జాబితా పోలీసులకు చేరనుంది.

అంబేడ్కర్ గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీ

14న వీరపనేనిగూడెంలో తక్షణ ప్రవేశాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో చేరడానికి ప్రవేశ పరీక్ష రాసి, ఇంకా సీట్లు రాని విద్యార్థులకు మరో అవకాశం కల్పించారు. ఈ నెల 14వ తేదీ సోమవారం కృష్ణా జిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు సమన్వయ అధికారి ఎ.మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. చల్లపల్లి, వీరపనేనిగూడెం (గన్నవరం), బల్లిపర్రు (పెడన), మోటూరు (గుడివాడ గ్రామీణ మండలం)లలోని బాలికల గురుకుల పాఠశాలలు, రుద్రవరం (మచిలీపట్నం), పామర్రులోని బాలుర పాఠశాలల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

విద్వేషాలు రెచ్చగొట్టే వారిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు

భవానీపురం: ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలను విడదీసే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును ఏపీ భాజపా అధ్యక్షుడు మాధవ్ హైదరాబాద్‌లో శనివారం కలిశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. తాను ఒక జాతీయ వాదినని.. తెలుగు రాష్ట్రాల్లో భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో చురుగ్గా పనిచేశానని వెల్లడించారు. తెలంగాణ సంస్కృతిపై తనకు ఉన్న ప్రేమ, గౌరవం ఎనలేనిదన్నారు. రామచంద్రరావుకు భారతీయ సాంస్కృతిక వైభవానికి సంబంధించిన చిత్రాన్ని ఆయన బహూకరించారు.

వేషధారణ మార్చి... సిమ్ కొంటూ చిక్కి...

శ్రీకాళహస్తిలో దొరికిన కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

గుణదల(పటమట), న్యూస్‌టుడే: కేర్ టేకర్‌గా చేరి ఇంటి యజమానిని హతమార్చినట్లు అనుమానిస్తున్న మహిళను, సహకరించిన ఆమె భర్తను మాచవరం పోలీసులు శ్రీకాళహస్తిలో శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకొని, వేషధారణ మార్చుకొని తిరిగినా.. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు వారిని పట్టుకున్నారు. ఘటన జరిగిన తరువాత 4 బృందాలు హైదరాబాద్, సిద్దిపేట, ఖమ్మం, చెన్నై తదితర ప్రాంతాల్లో గాలించి చివరికి శ్రీకాళహస్తిలో పట్టుకున్నారు.

దొరికినట్టే దొరికి తప్పించుకొని..

గురువారం అర్ధరాత్రి విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని మృతురాలు రామాదేవి నివాసం నుంచి పరారైన గంగ నులకపేట వెళ్లి అక్కడ నుంచి విజయవాడ బస్టాండ్ చేరుకుని భర్తతో కలిసి తిరుపతి బస్సు ఎక్కింది. తిరుపతి నుంచి చెన్నై వెళ్లారు. చెన్నైలో ఓ హోటల్‌లో దిగారు. అక్కడ వైఫై ద్వారా తమకు పరిచయస్థులకు ఫోన్

చెన్నై హోటల్‌లో కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

చేశారు. అప్పటికే వారి ఫోన్లపై నిఘా ఉన్నందున ఆచూకీ కనిపెట్టి వారు ఉంటున్న హోటల్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులు చేరుకోగా... వారు ఉదయం 10 గంటలకే హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోయారు.

ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని..

పోలీసులు చెన్నై రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. గతంలో ఉపేంద్ర శ్రీకాళహస్తిలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో సిమ్ కొన్నాడు. అక్కడికి వెళ్లి ఉంటారని దుకాణ నిర్వాహకులను పోలీసులు సంప్రదించగా... రాలేదని తెలిపారు. వస్తే సమాచారం ఇవ్వాలని... వారి వివరాలు, వేషధారణ గురించి చెప్పారు. వారు చెన్నై నుంచి శ్రీకాళహస్తి శనివారం చేరుకుని కొత్త సిమ్ కొనుగోలుకు దుకాణానికి వెళ్లారు. పోలీసులకు సమాచారం వచ్చింది. స్థానిక పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి విజయవాడ తీసుకొస్తున్నారు.

☛ పోలీసులు తమ కోసం గాలిస్తున్నారనే విషయాన్ని న్యూస్ ఛానల్ ద్వారా తెలుసుకున్నారు. తమ ఫొటోలు బయటకు రావడంతో గుర్తుపట్టకుండా హెయిల్ స్టైల్ మార్చి, మాస్కులు ధరించి కళ్లజోళ్లు పెట్టుకుని తిరిగారు. అనూష అసలు పేరు పల్లపు మంగ. సొంతూరు ఖమ్మం. హైదరాబాద్‌కు చెందిన మొదటి భర్తతో ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడితో పాటు పిల్లలను వదిలేసి సిద్దిపేటకు చెందిన వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుంది. తరువాత ఖమ్మంకు చెందిన ఉపేంద్రతో మూడో వివాహం చేసుకుంది. ఆమె ఆచూకీ కోసం హైదరాబాద్, సిద్దిపేట, ఖమ్మం వెళ్లి వివరాలు సేకరించారు.

రైతునేస్తం పురస్కారాలు-25కు దరఖాస్తుల ఆహ్వానం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: రెండు తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కుటుంబ మాసపత్రిక 'రైతునేస్తం పురస్కారాలు-2025' పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రైతునేస్తం మాస పత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబర్‌లో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతోపాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ https//rythunestham.in/awards నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దానికి పరిశోధన వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్ట్ 31 లోగా ఎడిటర్, రైతునేస్తం 6-2-959 దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్సు, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004కు (లేదా) రైతునేస్తం ఫౌండేషన్, డోర్ నంబర్: 8-198, కొర్నెపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా- 522 017 చిరునామాకు (లేదా) editor@rythunestham.in కు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 97053 83666(ఆంధ్రా), 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

ఆక్రమించి.. పొలంలో కలిపేసుకుని!

రూ.1.50 కోట్ల విలువైన ప్రభుత్వ డొంక భూమి కబ్జా

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే

డొంక రహదారిని పొలంలో కలిపి దున్నిన రైతు

ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ పంచాయతీ పరిధిలో రూ.1.50 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. డొంకను ఆక్రమించి.. ఓ రైతు తన పొలంలో కలిపేసుకున్నాడు. ఉయ్యూరు-కాటూరు రోడ్డులో కాకానినగర్ సమీపంలో ఉన్న వడ్డిచెరువు డొంక దారిని రైతులు తమ పంట ఉత్పత్తుల రవాణా, రాకపోకలకు వినియోగిస్తున్నారు. అందులో సుమారు 30 సెంట్లను ఓ రైతు ఆక్రమించి పక్కనే ఉన్న తన పొలంలో కలిపేసుకొని సాగు చేస్తున్నాడు. దీంతో దారి కుంచించుకుపోయి.. రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. దీనిపై తహసీల్దార్‌కు ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తాయి. రెవెన్యూ అధికారులు సర్వే చేసి గ్రామపంచాయతీ భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. దీనిపై తహసీల్దార్ సురేశ్‌కుమార్ స్పందిస్తూ.. 30 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు తేలిందన్నారు. డొంకరోడ్డులోనే తహసీల్దార్ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్ ఉన్నాయి. దీంతో అటుగా రద్దీ పెరిగింది. అలాంటిది.. దారిని సగానికి కోసేసి.. పొలంలో కలిపేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

EENADU e Classifieds

PLOT FOR SALE

GENERAL

అమరావతి రాజధానిలో 1000 గ॥ల ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

వన్‌టౌన్ మెయిన్ బజారు, నటరాజ్ ఎలక్ట్రికల్స్ ప్రక్క సందు, ఉప్పులూరి వారి వీధిలో, 4వ ఇల్లు, ఉత్తరం ఫేస్ 410 చ॥గ॥లలో 200 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకం. ✆ 99639 82586.

తెనాలి - గుంటూరు రోడ్‌లోని సంగం జాగర్లమూడి ఊరిలో రోడ్డు ప్రక్కన 227 గ॥ తూర్పు ఫేస్ ఇళ్ళ స్థలం అమ్మబడును. గ॥ - 18 వేలు. నో బ్రోకర్స్. ✆ 99633 86290.

1+1 బంపర్ ఆఫర్! 50 గజాలు కొంటే 50 గ॥లు ఉచితం. 50 గజాలు కేవలం 3 లక్షల 99 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 91609 47999, 98666 47033.

తుమ్మలపాలెంలో, గుంటుపల్లికి & High wayకి దగ్గరలో 326 చ॥గ॥ల॥ తూర్పు ఫేసింగ్ Layout Plot అమ్మకం. లారీ ఓనర్స్ సొసైటీ స్థలంకు తూర్పు వైపు లేఔట్. డైరెక్ట్ ఓనర్ 9am to 8pm. ✆ 89784 58577.

NH 65 హైవే ప్రక్కన నందిగామ ఇళ్ళ మధ్యలో వాణిజ్యానికి అనువైన 40 సెంట్లు భూమి అమ్మకానికి కలదు. Cont ✆ 98490 39058, 93940 92532.

అశోక్‌నగర్‌లో 144 గ॥ స్థలం అమ్మకం మరియు ఈడుపుగల్లులో 800 చ॥అ॥ Unfinished 2 B/R Flats -2 మరియు 1400 S.Ft. Finished Flat అమ్మకం. ✆ 80743 81992.

కంచికచర్లలో ఊరిని ఆనుకొని హైవే ఫేస్ 12 సెంట్లు మరియు డొంక రోడ్ ఫేసింగ్ 3 ఎకరాలు అమ్మకం. ✆ 93984 92692.

PROPERTY FOR SALE

VJA, బందరు రోడ్డుకి దగ్గరలో లబ్బీపేట నందు మంచి రన్నింగ్‌లో ఉన్న హోటల్ అమ్మకమునకు కలదు. సంవత్సరమునకు 30 లక్షలు అద్దె వస్తుంది. ధనసాయి రియల్ ఎస్టేట్. ✆ 94401 73696.

మంగళగిరి బైపాస్ దగ్గరలో 2 లక్షల అద్దె వచ్చే బిల్డింగ్, అమరావతిలోని ఎర్రబాలెంలో 30 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ మరియు విజయవాడ తాడిగడప డొంక రోడ్డు నందు 50 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 74163 28077, 63058 63797.

LEASE/ SALE

VJA, పటమట, NTR సర్కిల్ కృష్ణవేణి స్కూల్ రోడ్డులో, బందరు రోడ్డుకి 2వ బిట్ 120 గ॥ ఖాళీ స్థలం అమ్మకం లేదా లీజుకు కలదు. ✆ 78933 10948.

13,000/- అద్దెవచ్చు 500 S.Ft. న్యూ RTC కాలనీ, బందరు రోడ్డులో షాపు అమ్మకం/ గొల్లపూడిలో 4000 S.Ft. కమర్షియల్ షాపు అద్దెకు కలదు. ✆ 90144 47273.

COMMERCIAL SPACE FOR SALE

గూడవల్లిలో నెలకు 5 లక్షలు అద్దెలు వచ్చు రన్నింగ్ కాలేజీ బిల్డింగ్ అమ్మకం. ✆ 93946 26067, 94903 53541.

Vijayawada, Near Vijaya Talkies: Commercial C+G+2 Building in 300 Sq. Yards. Monthly Rental income 2.50 Laks. ✆ 94949 59855 /92472 34119.

గుంటూరుసిటి, నాజ్‌సెంటర్ పల్లవి థియేటర్ దగ్గర 1450 గ॥ స్థలం + బిల్డింగ్ మరియు గుంటూరువారితోట 7వ లైను (మాయాబజార్) దగ్గరలో 870 గ॥ తూర్పు, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ మొత్తంగాగాని లేదా 3 భాగాలుగాని అమ్మబడును. ఈ 2 స్థలాలు హాస్పటల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్స్‌కు ఉపయోగపడును. ✆ 98490 38672 ; 81869 46260.

TO LET

Kesarapalli 3 BHK Flats 2,600 S.Ft. Furnished, All Facilities, Gated Community Sai Krishna Town Ship, Buddavaram Rd. ✆ 094251 55225.

1900 Sft. Anne Towers posh flat 3 BHK 1st Floor, Near Sentini Hospital with 1 Car parking rent. 27,000/- ✆ 88978 25678.

2 B/R ఫ్లాట్ అద్దెకు. Sangham అపార్ట్‌మెంట్స్‌లో తూర్పు ఫేస్ Flat No. A5, 2 B/R ఫ్లాట్ (ఆదర్శ్ రోడ్, కళానికేతన్ వెనుక) కారు పార్కింగ్ వసతితో అద్దెకు కలదు. ✆ 78937 38999, 89789 45999.

Three Bhk 1650 Sft House Second Floor Car Parking Near ZPH school Ramavarappadu Vijayawada. Ph: 9440988881.

Flat for rent Two BHK B S S Residency Flat No: 501 1146 sft; including car parking; Opp Zion High School Near Gunadala E S I; Very near to Eluru Road; Vijayawada - 4 Contact: 98481 83677

Flat for rent 2 BK E/F, 2/B3 Rajasri Residency Brundavan colony Labbipet VJA. Ph: 94406 71930

New 3BHK DP Independent House for Rent (2000 S.Ft.) 2nd fl, Close to Eluru Rd. for Govt./ Corporate Officials. ✆ 94410 72460.

GF, Office Space 1100 S.Ft. Sita Apartments, Hotel Khandhari/ Murali Fortune Road, VJA. 2 BHK Flat with Wardrobes in Poranki - Nidamanuru Road. ✆ 87625 89777, 95503 93377.

To-Let: 3 BHK Apartment for rent at 4th floor, NVKR Towers, Opp. Siddhartha Academy, Mogalrajapuram, VJA. No Car parking. Contact ✆ 99481 02799.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

కామయ్యతోపు సెంటర్, చర్చి ఎదురు రోడ్డు, చలసాని నగర్, 4th లైన్, తారా కృష్ణ రెసిడెన్సీ, 5th ఫ్లోర్, 2 B/R ఫ్లాట్, కబోర్డ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ విత్ ఫర్నీచర్‌తో అద్దెకు కలదు. ✆ 73860 96534.

కానూరు తులసి నగర్ రోడ్ నెంబర్ 1లో 3BHK, 1st ఫ్లోర్ ఎటాచ్డ్ బాత్రూమ్ సెమీ ఫర్నీచర్డ్ కార్ పార్కింగ్ ఫెసిలిటీస్‌తో అద్దెకు కలదు. Ph: 97319 66447.

విజయవాడ జయప్రకాష్ నగర్- 54-19-51 మొదటి అంతస్తు. కార్ పార్కింగ్- ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కలదు. సంప్రదించవలసిన ఫోను నెం. 98850 52277.

Tolet 3BHK Flat, మారుతినగర్, మేయర్ వెంకటేశ్వరరావు వీధి JKS ఎస్టేట్స్‌లో 3BHK డీలక్స్ ఫ్లాట్, 4th ఫ్లోర్, 1820 S.ft, Flat No:401, కారు పార్కింగ్ తో అద్దెకు. ✆94925 88909.

విజయవాడ టిక్కిల్ రోడ్డు అంబటి సిల్క్స్ సందులో ప్రశాంతి 1st ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. శాకాహారులకు మాత్రమే. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 0866-2472863.

కృష్ణలంక ఓల్డ్ పోస్టాఫీస్ రోడ్ 2వ ఫ్లోర్‌నందు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీకి మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 92464 18092.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony Beside Nirmala Convent, Plot No:1 Ground Floor 600 Sq.Ft. Semi Furnished Commercial Space for Rent. ✆ 70368 82222.

Small Office 500 Sq. Ft. fully furnished ready to occupy. Plug and play. All facilities near Govt. Hospital NH-facing VJA. ✆ 99599 42178.

4500 S.Ft. posh Commercial Independent ground, 1st Floor behind Funtimes. with/ without furnish, 4 car parks. Rent: 50,000/-. ✆ 88978 25678.

విజయవాడ ఏలూరు రోడ్డు, సీతారామపురం సిగ్నల్ దగ్గర, మెయిన్ రోడ్డులో 2550 SFT గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్, ఆఫీసులకు / హస్పిటల్స్ / కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును సం॥ 99630 18466, 81798 90891

విజయవాడ జమ్మిచెట్టు సెంటర్ మొగల్రాజపురం పెట్రోల్ బంక్ ప్రక్కన గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్స్ 2500 Sft (ఒక్కొక్క ఫ్లోర్) అద్దెకు ఇవ్వబడును. ✆ 98851 03855, 92466 61529.

1150 Sft. పిరమిడ్ హౌస్‌లో 1st ఫ్లోర్ ఆఫీసులకు లేదా వ్యాపారానికి అనువైనది అద్దెకు ఇవ్వబడును. ఏలూరు రోడ్డు, Opp యూనియన్ బ్యాంకు, మాచవరం, VJA. ✆ 98481 70801.

గవర్నరుపేట కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు శ్రీ కాశేశ్వరి కాంప్లెక్స్, గ్రౌండ్ & 1st ఫ్లోర్ ఆఫీసులకు, షాపులకు, గోడౌన్‌లకు అద్దెకు కలదు. ✆ 98480 76799.

3 bedroom flat for office Benz circle kalanagar opp: Trust hospital kohinoor apartments 20k pm negotiable. Ph: 93930 27262

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH ఐన్ స్టేషన్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555

విజయవాడ, భవానీపురంలో 10,000 S.Ft. G+2 కమర్షియల్ బిల్డింగ్ C&F గోడౌన్, సంస్థలు, డిస్ట్రిబ్యూటర్స్‌కు విడిగా / మొత్తంగా అద్దెకు కలదు.
ఫోన్ : 98661 23491
Whatsap: 81252 60540

VJA- సిద్ధార్థనగర్ 4th లైన్‌లో Door No. 60-7-10 గల ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్ 1800 S.Ft., Ist ఫ్లోర్ 1800 S.Ft. ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89851 55249.

NTR హెల్త్ యూనివర్శిటీ సర్వీస్ రోడ్డు ఫేస్, 284 చ॥గ॥లో 800 S.Ft., & కరెన్సీనగర్‌లో సర్వీస్ రోడ్డు ఫేస్ 800 S.Ft., షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ 99486 44644.

బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఎదురు జమ్మిచెట్టు సెంటర్‌లో 700 S.Ft. గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ 1200 S.Ft. మొత్తంగా/ ఫ్లోర్ వైజ్ అద్దెకు కలదు. ✆ 99664 53453.

VJA కబేళా సెంటర్ మరియు చిట్టినగర్ Opp సాయిరాం థియేటర్ 100 Ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ స్పేస్ each 2,200 Sft అద్దెకు కలవు. ✆ 98481 11550 / 81799 49919.

VJA, లబ్బీపేట, TVR లైన్, గ్రౌండ్, 1st, 2nd ఫ్లోర్లు (10,000 S.Ft.) హాస్పిటల్స్, బ్యాంకులు, కాలేజీలు, హాస్టల్స్, ఆఫీసులకు అద్దెకు/ లీజుకు కలదు. లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 77027 99355, 94410 04393.

VJA, ఆటోనగర్, సాల్వెంట్ రోడ్, (స్టాలిన్ కార్పొరేట్ ఎదురు) విఘ్నేశ్వర రైస్‌మిల్‌లో 15,000 చ॥అ॥ గోడౌన్ అద్దెకు/ లీజుకు. Contact: 63008 83188/ 98662 36863.

విజయవాడ పటమట సెంటర్ మీసేవా దగ్గర తూర్పు ఫేస్ 300 Sft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 94406 09454, 89859 09454.

WANTED

GODOWN REQUIRED 3000 s.ft. Ground Floor for godown in and around Mogalrajpuram, Maruthi Nagar, Chuttugunta, Machavaram, Gunadala. Please contact 9108283273

JOBS

Golden Globe Overseas Vijayawada. Requires Front Office Executive (F)-1, Tele Callers (F)-1, Office Boy. ✆ 83091 71032, 99890 87524.

విజయవాడ పటమట ఫన్‌టైమ్స్ క్లబ్ రోడ్డులోని Corn Club రెస్టారెంట్ నందు పనిచేయుటకు బిల్లింగ్ ఆపరేటర్ మరియు చెఫ్ (2 Pm to 10 Pm) కావలెను. ✆ 91001 92046.

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (M/F) కావలెను. EXP: 3-5 Yrs. Resume పంపవలసిన Mail ID: ucpl.careers@gmail.com

HOMOEO క్లినిక్ స్టాఫ్ కావలెను. (Ladies - Bel 35 Yrs, Q: 10th P/F, 9am to 2pm. Sal: 9K and 5 pm to 9.30pm Sal: 9K). Cure Homoeo Clinic, Ayush Hospital Main Rd., ✆ 98660 06080.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 98662 52220

అర్జంట్ రిక్రూట్‌మెంట్ : ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు గృహిణులు, రిటైర్డ్ & VRS ఉద్యోగులు, బిజినెస్ పీపుల్స్ మాత్రమే. పార్ట్ టైం/ ఫుల్ టైం మాత్రమే కావలెను. Qly: 10th ✆ 75691 71738.

మచిలీపట్నం, గుడివాడ, విజయవాడలో కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. వీక్లీ పేమెంట్స్. ✆ 97035 51122, 94929 40505.

ప్రముఖ శ్రీడోర్స్ కంపెనీనందు డోర్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన యువకులు కావలెను. H.O. Vijayawada, ✆ 95423 86899.

మార్కెటింగ్ ఏజెంట్స్‌కి శుభవార్త, విజయవాడలోని ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన రియల్ ఎస్టేట్ కంపెనీ వారి 200 ఆ॥ బందరు రోడ్డులో CRDA లేఅవుట్ ప్లాట్లు సేల్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ✆ 99665 19909.

Wanted Male Marketing Staff, course incharges and admin works incharges qualification any degree, age limit: 25 to 45 years. salary: 12000/- to 25,000/- working location: Master Minds College. Vijywada. Contact: 89781 80832.

Work from Home/ Office (M/F) Qlf: Inter/ Degree, Salary: Rs. 15K to 20K, Work based on FMCG Shopping, Experience not required. ✆ 9494604315.

We are looking for qualified or Semi qualified Chartered Accountants to work at Guntur. Con: 88864 11177, 93814 12492.

Wanted Primary Teachers to Teach Mathematics, EVS, English N High School, Physics, Hindi, Social. SRKV ✆ 94907 42908.

Wanted Marketing Executive (Any Degree) & Electricians (Inter / ITI / Diploma) for Home Automation Office @ VJA 0-5 Yrs. Exp. ✆ 96182 53599.

Wanted Female Teachers for primary Science, Maths, IInd Class Mother Teacher & Higher English and 2 Ayas. Viswavani School, Patamata, VJA. ✆ 90300 07495 / 96.

Wanted a billing person with experience in Tally and Excel to work at Guntur & Vijayawada. ✆ 83099 30103.

Wanted Lady Assistant for Homeo Clinic, Governorpet, Vijayawada, Qul: Inter (EM) & above. Age: Below 26Yrs. Full day & Half day. ✆ 98664 78313.

Wanted Male Office Assistant For Reputed Company at Vijayawada. 10th/ Inter/ Degree with 1 Yr. Computer Experience. Ph: 76590 13180.

Wanted Male/ Female Assistant to Support Production Supervisor Engaged in Manufacturing Lubricants & Grease. Qul: Any Graduation. Preference Will be Given Chemistry Graduate. ✆ 98856 59330, 98856 88624.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Wanted Lady Receptionist (B.Tech/ Diploma) and Marketing Staff For Coaching Centre. Contact: 98481 28173, 91828 31180.

Wanted Freshers/ Experienced Teachers to teach Telugu for classes 1st - 7th. Contact ✆ 87122 71444.

Need Supervisor for Car wash service centre. Qualification: Intermediate, Address: Vijayawada, ✆ 94928 60108.

Service Advisers (M/F), Workshop Supervisor, Helpers. Min. Experience, For Anvita Honda, Two wheeler Show Room @ One Town ✆ 81429 41414.

Wanted Marketing Executives for a reputed organization in Vijayawada.Qul: Inter, Degree, 2 wheeler is a must. Sal: 20K + T.A. ✆ 98487 70000.

లేడీ టెలీకాలర్స్ - 10 No.s & మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కావలెను. Q: 10th / ఇంటర్. Sal - 11K to 20K. + ఇన్సెంటివ్స్ UP to 50K (PM). ✆ 99669 88544.

సత్యనారాయణపురంలోని ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ ఇంగ్లీష్ వ్రాయ గలిగిన, అనుభవం 1 సం: 12గం డ్యూటీ, ESI + PF కలదు. Ph: 9030951399.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

విజయవాడ, గవర్నరుపేట, రామమందిరం వీధిలోగల ఆటోస్పేర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు (హెల్పింగ్ బాయ్స్) కావలెను. Q:10th Min, వ: 18-30లోపు. టైమ్ : ఉ॥ 9.30 రా: 9గం॥ వరకు. ఆదివారం శెలవు. సంప్ర. ✆ 94403 43289, 80081 23141.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విజయవాడ. 9618209171, 8341371036, 9121215168.

గొల్లపూడి పంటకాలువ రోడ్డులోని నాలుగు అంతస్థుల బిల్డింగ్‌లో పనిచేయుటకు Watchman మరియు పనిమనుషులు కావలెను. Cell: 87903 03852.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం॥ 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

విశాఖపట్నంలో ఇంటి పద్దనే ఉండి ముగ్గురికి వంటపని చేయుటకు ఆడమనిషి కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 9010115999.

పటమట, NTR సర్కిల్ దగ్గర, APSRTC లాజిస్టిక్స్ నందు పని చేయుటకు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98851 18714

SV Express ఇంటర్నేషనల్ కొరియర్ సంస్థలో పనిచేయుటకు పికప్ & ప్యాకింగ్ చేయుటలో అనుభవం ఉన్న బాయ్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ, శాలరీ: 15K, గురునానక్ కాలనీ రోడ్డు, VJA. ✆ 99596 46139.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం.లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 93921 33234.

ఉయ్యూరు దగ్గర ఆకునూరు సైటులో పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. సంప్ర ✆ 96766 53069.

ప్రముఖ ఆయుర్వేదిక షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్; హెల్పర్స్ కావలెను. Qlf: 10th to డిగ్రీ. Age: below 22 years only Ladies. ✆ 73866 78714.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయుటకు మినిమం ఒక సంవత్సరం అకౌంట్స్ టాలీ నందు అనుభవం ఉన్న వారు - 1, ఆఫీస్ అసిస్టెంట్‌గా ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు - 1 కావలెను. మీ పూర్తి వివరములతో మీ యొక్క రెజ్యూమ్ ఈ whatsapp 99891 82777 నెంబర్కు పంపగలరు. వర్క్‌లొకేషన్: Nunna, Vja.

హాస్టల్‌లో వార్డెన్‌గా పనిచేయుటకు 45 సం॥ వయస్సు కలిగిన మహిళ కావలెను. హాస్టల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు ఫ్యామిలీ కావలెను. విజయవాడలో సంప్ర ✆ 99893 17732.

Officeలో పనిచేయుటకు Int/Deg చదివి Computer experience (Tally/ Excell) కలిగిన Female Staff కావలెను. (Timings: 10 AM - 8 PM) Ph: 98481 20201 (Age: 23 - 30 Yrs).

E-Office @ your office మధురానగర్, విజయవాడలో వర్క్ ఫ్రం హోం పద్ధతిన పనిచేయుటకు 10/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువత కావలెను. మంచి జీతం. ✆ 99662 98111.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి కంప్యూటర్ ఆపరేటర్ (Female) మరియు సివిల్ ఫీల్డ్‌లో అనుభవం కలిగి బయట ఆఫీసులకు (Gents) కావలెను. ✆ 79893 44244.

విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్లో పనిచేయుటకు అకౌంటెంట్ (EXP TALLY), ఫార్మసిస్ట్, మెయింటినెన్స్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 89785 54040

విజయవాడ, కృష్ణలంకలోని ప్రముఖ కార్పొరేట్ లా మరియు ఆడిట్ సంస్థ నందు పనిచేయుటకు Freshers - B.Com, M.B.A లేదా డిగ్రీ, ఇంటర్ పాస్/ ఫెయిల్ క్వాలిఫికేషన్ కలిగిన Female అభ్యర్థులు కావలెను. జులై 13-14 తేదీలలో ఉదయం 10:00 గం. నుండి సా. 5:00 గం.ల మధ్య సంప్రదించగలరు. ఫోన్: 93468 28771.

విజయవాడలో ఉ॥ 6 గం॥ నుండి రాత్రి 7 గం॥ వరకు 3 వ్యక్తులకు ఇంటిపని, వంటపని చేయుటకు కొద్దిగా చదువుకున్న వంటమనిషి కావలెను. ✆ 99598 58624.

విజయవాడలోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అకౌంటెంట్, సివిల్ ఇంజనీర్స్, ఇంగ్లీష్ / హిందీ / సిస్టమ్ వర్క్ తెలిసిన అసిస్టెంట్ & కారు డ్రైవర్ కావలెను. ✆ 94941 12848.

A.R. Fashions. పటమట హైస్కూల్ రోడ్డు బస్టాప్ ఎదురుగా లేడీస్ గార్మెంట్స్ కుట్టుటకు (పీస్ వర్క్) టైలర్స్ కావలెను. సంప్ర: 82470 51325.

ఆఫీస్‌బాయ్ పోస్టుకు - 10వ తరగతి పాసైన జంట్స్ కావలెను. ఆసక్తి గలవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడలో సంప్రదించండి ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ - శని) సా॥ 5గం.లకు.

VJA కానూరులో గ్లాస్ & రబ్బర్ ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు-2 కావలెను. జీతం: 16K to 20K వరకు. డ్యూటీ సమయం: ఉ॥ 8 గం॥ నుండి సా॥ 8 గం॥ వరకు. ✆ 98481 62965.

Anu Photographic ఫొటోషాప్ & వీడియో ఎడిటింగ్ & ఫొటోగ్రఫీ & డ్రోన్ కెమెరా, వీడియోలో ఉచిత శిక్షణ, ఉపాధి. యువతీయువకులకు గొప్ప అవకాశం. ఏలూరు రోడ్, VJA. ✆ 92464 16882.

విజయవాడలోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు 2 సంవత్సరములు అనుభవం కలిగి తెలుగు, ఇంగ్లీష్ భాషలు, కంప్యూటర్ అనుభవం గల లేడీ ఆపరేటర్ కావలెను. ✆ 94403 20435.

విజయ గౌతమీ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) విజయవాడ, గాంధీనగర్ ఆఫీసునందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.

ప్రముఖ న్యూట్రీషియన్ కంపెనీ నందు పనిచేయుటకు ఆరోగ్యం గురించి విపులంగా వివరించ కలిగిన మంచి వాక్‌చాతుర్యం గల సమర్థవంతమైన మహిళలు, రిటైర్డ్ అయిన వారు, యువతీ యువకులు 20 మంది కావలెను. ✆ 99664 55889.

Wanted ఫీమేల్ రిసెప్షనిస్ట్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, PRO/ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: చిన్ని డయాగ్నొస్టిక్స్, పటమట, విజయవాడ. ✆ 98483 05991.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయిస్ కావలెను. Age: 30-70 సం॥. జీతం: 12,000 To 30,000 + ఎలివెన్సస్ + ట్రిప్స్ ✆ 83309 54361.

MARKETING/ SALES

ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి ఏరియాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు గొల్లపూడి మహేంద్రనగర్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్ కావలెను. శ్రీనిధి మార్కెటింగ్. ✆ 98481 05498.

ఐటిఐ చదివిన/ మార్కెటింగ్ తెలిసిన అనుభవం కలిగిన యువకులు కావలెను. ఫోన్: 8121370729

FACULTY/ TEACHERS

Wanted: Maths Teacher From 6th to 10th Class. Attend With Original Certificates From 8.30 A.M to 4.00 P.M Kommareddy (E.M) High School, Bantumilli, Krishna Dist. Cell: 98480 63355.

ACCOUNTING

Wanted CA Articles and Semi B.Com/ M.Com/ MBA. 3-5 Yrs. Exp. for CA Firm at Vijayawada ✆ 9642724010, 9948016020.

Required Junior Accountant For Maintenance Of Inventory Management & Accounts in Tally. He/She must Know Ms Excel. Contact: 8121276087/ 9908843045.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

(c) eenadu

సూపర్ స్వచ్ఛత లీగ్‌కు విజయవాడ ఎంపిక

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా ఈ ఏడాది ప్రవేశపెట్టిన 'సూపర్ స్వచ్ఛత లీగ్'కు విజయవాడ నగర పాలక సంస్థ ఎంపికైంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అనుసరించే నూతన పద్ధతుల ఆధారంగా పలుమార్లు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన నగరాలు, పట్టణాలను ఈ ఏడాది నుంచి 'సూపర్ స్వచ్ఛత లీగ్' పరిధిలోకి తెచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2024 సంవత్సరానికి గాను పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన నగరాల్లో విజయవాడ చేరింది. లీగ్‌లో చేర్చేందుకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. వాటికి మార్కులు కేటాయించారు. విజయవాడ 85 శాతం మార్కులతో ఎంపికైంది. ✱ 2024లో బుడమేరు వరద కారణంగా నగరంలో 32 డివిజన్లు ముంపునకు గురైంది. ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. చెత్తాచెదారం, మట్టి, మురుగు తిష్ఠ వేసింది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. దాదాపు 8 వేల మంది కార్మికులు, వందల సంఖ్యలో వాహనాలు తెప్పించి, పేరుకుపోయిన 20 వేలకుపైగా టన్నుల వ్యర్థాలను తొలగించి తరలించేలా చర్యలు తీసుకుంది. కొద్ది రోజుల్లోనే పరిస్థితిని సాధారణ స్థితిలోకి తీసుకురావడంతో పాటు మరింత నగరాన్ని శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం, నగరపాలక సంస్థలు తీసుకున్న చర్యలే ప్రస్తుతం 'సూపర్ స్వచ్ఛత లీగ్'కు ఎంపికయ్యేందుకు కారణమైంది. ఈనెల 17న న్యూదిల్లీలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవార్డు అందుకుంటారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. 'స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా మొదటిసారి ప్రవేశపెట్టిన సూపర్ స్వచ్ఛతా లీగ్ కింద నగరం ఎంపిక కావడం గర్వంగా ఉంది. నయా ముంబయి, సూరత్ నగరాల జాబితాలో విజయవాడ చేరింది. ఈ పురస్కారం నగరానిదే కాదు రాష్ట్రానిది.' అని అన్నారు. పురస్కారానికి నగరపాలక సంస్థ ఎంపిక కావడం సంతోషంగా ఉంది. అందుకు పారిశుద్ధ్య కార్మికులే ప్రధాన కారణం' అని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు.

SWACHH SURVEKSHAN
REDUCE, REUSE, RECYCLE 2024

12,335 క్యూసెక్కుల సాగునీరు విడుదల

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శనివారం 12,335 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,328, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,007 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 1,755, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,452 క్యూసెక్కుల చొప్పున అందించారు.

Notifications Released
SSC CHSL } 3131 VACANCIES Last Date : 18-7-25
SSC MTS Last Date : 24-7-25
and All other Competitive Exams
Batches on } 17-7-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఇంజినీరింగ్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్‌కు 574 మంది హాజరు

కరెన్సీనగర్: ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో శనివారం ప్రారంభమైంది. ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో ఒకటి - 60,000 ర్యాంకుల వారికి ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలవగా.. 574 మంది వచ్చారు. ఎన్‌సీసీ విభాగంలో 464, క్రీడా విభాగంలో 110 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయసారథి తెలిపారు. ఆదివారం ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో మెరిట్ ఆర్డరు 60,001 - 1,00,000 ర్యాంకులు, ఆర్మీ విభాగంలో ఒకటి - 50,000 ర్యాంకుల అభ్యర్థులు రావాల్సి ఉంటుంది. అభ్యర్థులంతా తమ ప్రత్యేక కేటగిరీ ఒరిజినల్ ధ్రువపత్రాలతో రావాలన్నారు.

బండి.. బాగుండాలండి..

★ సాంకేతికతతో వాహన ఫిట్‌నెస్ నిర్ధారణ
★ నున్నలో అధునాతన పరీక్షా కేంద్రం...

ఈనాడు, అమరావతి

"వాహనాల ఫిట్‌నెస్‌ను ఎంవీఐ పరీక్షించి ధ్రువీకరించే పద్ధతికి కాలం చెల్లింది. లోటుపాట్లు, అవినీతికి తావు లేకుండా.. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక యంత్రాలతో పరీక్షించే విధానం అమల్లోకి వచ్చింది. ఈమేరకు విజయవాడ శివారులో నున్న వద్ద ఏటీఎస్ (ఆటోమేటిక్ ఫిట్‌నెస్ స్టేషన్) ఏర్పాటైంది. పీపీపీ విధానంలోని ఈ కేంద్రంలో సాంకేతికత ఆధారంగా ఇంజిన్లు, బ్రేకులు, సహా వాహన పనితీరు క్షుణ్నంగా పరీక్షిస్తారు. వాహనం పూర్తి కండిషన్‌లో ఉందని యంత్రాలు నిర్ధారిస్తేనే ఫిట్‌నెస్ పత్రం వస్తుంది."

ప్రస్తుతం వాణిజ్య వాహనాలకే

పరీక్షలన్నీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో సాగుతున్నాయి. వాహనాన్ని అన్ని కోణాల్లో ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తారు. ఈ డేటా ఐదేళ్లు భద్రపరుస్తారు. ఏదైనా ఫిర్యాదు వస్తే రవాణా శాఖ అధికారులు డేటాను పరిశీలిస్తారు. ఫిట్‌నెస్ జారీలో లోపాలు తేలితే ఏటీఎస్ నిర్వాహకుడిపై చర్యలు తప్పవు. వెరసి పారదర్శకంగా పరీక్షించి ధ్రువపత్రాలు ఇస్తున్నారు. ప్రస్తుతానికి వాణిజ్య వాహనాలకే పరిమితం చేశారు.

వాహన్ వెబ్‌సైట్‌కు అనుసంధానం... వాహన పరీక్షల వివరాలను వెంటనే వాహన్ వెబ్‌సైట్ సర్వర్ లోకి పంపుతుంది. ఫిట్‌నెస్ పత్రం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, విలువలతో పోల్చుతుంది. సరిగా ఉంటే పరీక్షలో పాస్ చేస్తుంది. విలువల్లో తేడా ఉంటే వెంటనే ఫెయిల్ చేస్తుంది. తిరిగి మరమ్మతులు చేసుకుని, ఎలాంటి లోపాలు లేకుండా బండిని మరోసారి తీసుకురావాలని సూచిస్తుంది. అన్ని విషయాల్లో వాహనం ఫిట్‌గా ఉంటే 22 నిమిషాల్లోనే పరీక్ష పాసై ధ్రువపత్రాన్ని తీసుకోవచ్చు.

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
TECHNICIANS 6238 VACANCIES
LAST DATE:28-7-25
NOTIFICATIONS SOON : NTPC/JE/GROUP-D/RPF/PARAMEDICAL
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల చొప్పున 4 నెలల కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం } 7-8-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

9 పరీక్షలు

వాహనదారు ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి. నిపుణులు వాహనాన్ని పరిశీలించి సవ్యంగా ఉంటే కంప్యూటర్ పరీక్షలకు పంపుతారు.

1 పొల్యూషన్ కాలుష్యం గుర్తించేలా టెస్ట్ నిర్వహిస్తారు.

2 స్లిప్ టెస్ట్ టైర్ల అమరికను నిర్ధారిస్తారు. షాక్ అబ్జర్వర్లు పటిష్ఠంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తారు.

3 బ్రేక్ తనిఖీ సాంకేతిక పరికరాలతో బ్రేక్ తనిఖీ చేపడతారు. ముందు, వెనుక టైర్ల బ్రేకులు సహా హ్యాండ్ బ్రేక్ పనితీరు నిర్ధారిస్తారు.

4 జాయింట్ ప్లే టైరును 45 డిగ్రీల కోణంలో లిఫ్టుల సాయంతో జరిపి ముందు, వెనుక టైర్ల అమరిక తీరును నిర్ధారిస్తారు.

హారన్ టెస్టులో..

5 హారన్ శబ్దం హారన్ వెలువరించే ధ్వని డెసిబుల్స్‌ను లెక్కిస్తారు. అధిక శబ్దం వచ్చినా.. పరీక్ష ఫెయిలే.

6 వేగం నిర్ధారణ వాహనం నిర్దేశిత వేగాన్ని సకాలంలో అందుకుంటుందా లేదా చూస్తారు. ఒకేసారి వేగం పెరగడం, హఠాత్తుగా తగ్గిపోవడమూ గుర్తిస్తారు. సరకు రవాణా వాహనం గంటకు 80 కిమీ వేగం మించకూడదు. పనితీరును కంప్యూటర్లు నిర్ధారించి ధ్రువీకరిస్తాయి.

7 అండర్ పిట్ ఇంజిన్ సహా గేర్ బాక్స్, ఇతర యంత్రాలు పనితీరును గుర్తిస్తారు.

8 స్టీరింగ్ అమరికను పరీక్షిస్తారు

9 హెడ్ లైట్లు నాణ్యత, పనితీరు పరీక్షిస్తారు.

Notifications Released
SBI PO } 541 VACANCIES Last Date : 14-7-25
IBPS-XV
PROBATIONARY OFFICERS 5208 VACANCIES Last Date : 21-7-2025
SPECIALIST OFFICERS 1007 VACANCIES Last Date : 21-7-2025
EXAMS : PRELIMS in AUG-2025, MAINS in OCT, NOV-2025
Batches on } 14-7-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

భక్తుల సంతృప్తి స్థాయి పెరగాలి

దుర్గగుడిలో వసతుల నిర్వహణపై 37.7 శాతం అసంతృప్తి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రెండో అతిపెద్ద దేవాలయం అయిన దుర్గగుడిలో భక్తులకు కల్పించే మౌలిక వసతులపై కేవలం 63.7 శాతం మందే సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. 37.7 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక రావడంతో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు, భక్తులు వేచి ఉండే ప్రదేశాలు, రవాణా సౌకర్యాలపై ఆలయంలో ఉన్న అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు. దేవాదాయ శాఖ కమిషనర్ సూచన మేరకు శనివారం ఆలయ ఈవో కె.శీనానాయక్ ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తదుపరి సమావేశం నిర్వహించే లోగా కచ్చితంగా మార్పు రావాలని, భక్తుల సంతృప్తి స్థాయి పెరగాలని ఆదేశాలిచ్చారు. లేకపోతే సంబంధిత విభాగాలు చూసేవారికి శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆలయంలోని సహాయ కమిషనర్ సీహెచ్ రంగారావు, ఆలయంలోని ఏఈవోలు బి.వెంకటరెడ్డి, ఎం.తిరుమలేశ్వరరావు, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్‌బాబు, ఎంఎస్ఎల్ శ్రీనివాస్, డా.కె.గంగాధర్‌లతో పాటు ఆలయ పర్యవేక్షకులు వై.హేమదుర్గాంబ, పి.భాగ్యజ్యోతిలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులను సహాయకులుగా కేటాయించారు. వీరంతా ఆలయ పరిధిలోని మహామండపం ఒకటి నుంచి ఆరు అంతస్తుల్లోని వివిధ విభాగాలు, చిన్నరాజగోపురం, లిఫ్టు, కనకదుర్గానగర్, దుర్గాఘాట్ తదితర ప్రాంతాల్లోని మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, కౌంటర్లన్నింటినీ పర్యవేక్షించాలని సూచనలు జారీ చేశారు.

పేట్రేగుతున్న.. పేర్ని

★ రెచ్చగొట్టడమే మాజీ మంత్రి నాని నైజం
★ కూటమి నేతలను కించపరిచేలా వ్యాఖ్యలు

ఈనాడు, అమరావతి: అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు, అక్రమాలతో చెలరేగిపోయిన వైకాపా నేత పేర్ని నాని.. ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారు. కూటమి కీలక నేతలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం.. అక్రమాలపై విచారణ చేసే పోలీసులపై బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. తాము అధికారంలోకి వస్తే.. రప్పా రప్పా అనీ... చీకట్లో పనికానిచ్చేయాలని వైకాపా కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ లాంటి వ్యవహారాల్లో అడ్డంగా దొరికిన నానిపై ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లోతుగా విచారణ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నాని వరుసగా వైకాపా కార్యకర్తలతో ఒక్కో నియోజకవర్గంలో సమావేశాలు పెట్టడం.. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. రెచ్చగొట్టడం.. ఇదే పనిగా పెట్టుకున్నారు. తాజాగా ఆయన... అధికారంలోకి రాగానే చీకట్లో శత్రువులను వేసేయాలని చేసిన వ్యాఖ్యలపై బందరులో రాబర్ట్‌సన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది.

అధికారులకు తరచూ బెదిరింపులు.. రేషన్ బియ్యం అక్రమ సరఫరా కేసులో నా భార్యను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి విచారిస్తాడా.. అని కొద్దిరోజుల కిందట పేర్ని నాని ఒంటికాలిపై లేచారు. 'ఆ సీఐ గాడు' అని పరుష పదజాలంతో సంబోధిస్తూ బెదిరింపులకు దిగారు. తాము అధికారంలోకి వచ్చాక.. వాతకు పది వాతలు ఆ సీఐకి పెడతామని బెదిరించారు. రేషన్ బియ్యం అక్రమాలకు సంబంధించిన కేసులో గోదాము యజమానిగా ఉన్న పేర్ని నాని భార్యను పోలీసులు విచారించడమే తప్పన్నట్లు ఇటీవల వారిని బెదిరించారు.

★ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కూడా కొద్దిరోజుల కిందట తీవ్రమైన పదజాలంతో పేర్ని నాని బెదిరించారు. వైకాపా నేత వల్లభనేని వంశీని ఆసుపత్రికి తీసుకొచ్చిన సమయంలో పేర్ని నాని వచ్చి నానా రభసా చేశారు. వంశీని ఇన్‌పేషెంట్‌గా చేర్చమంటే అంగీకరించలేదనే కారణంతో.. నేరుగా మత్తు వైద్యుడైన సూపరింటెండెంట్‌పై బెదిరింపులకు దిగారు. 'ఈ మత్తోడు ఎంత మందికి చెంచాగిరి చేసి, ఏమేం చేసి ఇక్కడున్నాడో? చంద్రబాబు, లోకేశ్‌కు చెంచాగిరీ చేస్తున్నాడు. దగుల్బాజీ పనులు చేయబట్టే ఉన్నాడు. ఈ మత్తోడు ఇంతకింతా అనుభవించే రోజు వచ్చి తీరుతుందని' దారుణంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.

ప్రజాప్రతినిధులను కించపరుస్తూ.. నకిలీ పట్టాల పంపిణీకి సంబంధించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకుండా తన దగ్గరికి అరెస్టు చేయడానికి వచ్చే ధైర్యం ఎవడికుంది? ఎవడొస్తాడు? వాళ్లు శునకానందం పొందడం తప్ప ఏమీ చేయలేరని.. . ప్రజాప్రతినిధులు, అధికారులను రెచ్చగొట్టేలా ఇటీవల మాట్లాడారు. తనను అరెస్టు చేస్తే కొల్లు రవీంద్ర కళ్లలో ఆనందం కనిపిస్తుందంట.. అతను ఎంత శాడిస్టో అర్థమవుతోందని.. కించపరిచారు. 'కొల్లు రవీంద్రా.. నువ్వు ఎన్ని ఆబోతు రంకెలేసినా.. నీకు జడిసేదే లేదు. కేసు పెట్టి.. ఎన్నాళ్లు లోపల ఉంచుతావ్, నెల.. ఐదారు నెల్లా..?, మరోసారి చెబుతున్నా.. ఏయ్ కొల్లు రవీంద్రా.. పేర్ని నాని వెయిటింగ్ ఇక్కడ.' అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ★ తాజాగా పామర్రు సమావేశంలో మంత్రి లోకేశ్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ.. పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశారు.

★ మరో మంత్రి అచ్చెన్నాయుడిని సైతం కించపరిచేలా పేర్ని నాని తాజాగా పరోక్ష వ్యాఖ్యలు చేశారు. 'తాము అధికారంలో ఉండగా మాజీ మంత్రి ఒకడిని అరెస్టు చేసి తీసుకొస్తే, వాడికి ఏముందో తెలియదు. కానీ.. పైల్స్‌కు ఆపరేషన్ జరిగింది, ప్రాణాలు పోతున్నాయని చంద్రబాబు నుంచి అందరూ లబలబలాడిపోయారు.' అని పేర్ని ఎగతాళి చేశారు.

AMRITA SAI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS
NBA NATIONAL BOARD of ACCREDITATION TIER-1 Accreditation CSE, ECE, EEE
AMRITA SAI NAAC ACCREDITED

415+ PLACEMENTS in AY 2024-25
మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు
Hostel Building
ASIST Unique Features ✦ Cambridge English Empower Program ✦ Coursera Online Program ✦ Online Learning Portal (LMS)
COURSES OFFERED
B.Tech
CSE - Computer Science & Engineering
CSD - Data Science
CBA - Big Data Analytics
CSM - Artificial Intelligence & ML
AID - Artificial Intelligence & Data Science
CIC - IoT & Cyber Security
ECE ✦ EEE ✦ MECH ✦ CIVIL
Polytechnic (CSE, ECE, EEE, MECH)
MBA
MBA-Health Care & Hospital Management
MCA
M.Tech (CSE, ECE, EEE, CIV)
Counselling Code: ASIP
Toll Free : 1800 1212 369
Phone : 94907 97539 08678-277777
Paritala, Kanchikacherla (Md), Vijayawada, NTR Dist. www.amritasai.org.in

ఆహ్లాదకరమైన వాతావరణం...
ఆనందకరమైన జీవితం...
BOOKINGS OPEN
KLR INFRA
SRESHTA GRAND VELINUTALA GANNAVARAM
APCRDA
APCRDA TLP NO. 1168/0183/LP/UNGTR/2025
వెలినుతల, గన్నవరం
120 అడుగుల మెయిన్‌రోడ్ ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ ప్రాజెక్ట్

Location Highlights:
Ready to Construction
120 Feet Main Road Facing Project
ORR in 2 Minutes (Beside ORR)
10 Min. to HCL, Kesarapalli, Medha IT Hub, Gannavaram Bus Stand Vijayawada International Airport, Pinnamaneni Medical College
Project Highlights:
40 Ft. Main & 30 Ft. Internal BT Roads
100% Vastu ✦ Approved CRDA Layout
Water Tank ✦ Security Arch
Wallking Track ✦ Childrens Play Area
Avenue Plantation ✦ Tap Connection
Electricity ✦ Under Ground Drainage
Cricket Net ✦ Shuttle Court
Plot Size Starting from 140 Sq.Yds to 300 Sq.Yds
80% Bank Loan Facility
K.L.R INFRA
VIJAYAWADA- 520010, ANDHRA PRADESH.
9141 2121 23, 63010 91578

Best Industry Connect Autonomous Institute
NRI Institute of Technology (Vijayawada)
EAPCET COUNSELING CODE NRIA
EXCELLENCE IN PLACEMENTS
92% Placements record
25 Lakhs Highest Package
35 MoU's & COE's with Top MNC's
506+ Companies Visited
UG PROGRAMMES
B.Tech Courses:
1) Computer Science and Engineering (CSE)
2) Computer Science and Engineering (AI & ML) (CSM)
3) Computer Science and Engineering - (Data Science) (CSD)
4) Artificial Intelligence & Machine Learning (AIM)
5) Information Technology (IT)
6) Electronics and Communication Engineering (ECE)
7) Electrical and Electronics Engineering (EEE)
8) Mechanical Engineering (ME)
9) Civil Engineering (CE)
PG Courses:
MBA (Master of Business Administration)
M. Tech Courses:
1) Computer Science and Engineering (CSE)
2) VLSI & Embedded Systems (ECE)
3) Electric Vehicle Technology (EEE)
4) Structural Engineering (Civil)
5) Thermal Engineering (Mechanical)
TOP 10 PLACEMENTS
1 CATALOG 25 LPA
2 galax solutions 23.5 Lakhs*
3 PLINTRON 21.5 Lakhs*
4 Futurense 12.5 LPA
5 CISCO 11.3 LPA
6 tcs digital 7.6 LPA
7 Infosys 7.5 LPA
8 ninjacart 7 LPA
9 virtusa 6.5 LPA
10 Capsitech 6 LPA
MOU's & Center of Excellence(COE) With Top MNC's
NRIIT: EXCELLENCE IN EDUCATION, INFRASTRUCTURE, AND INNOVATION!!

PREMIUM RECRUITERS
CONTACT: 70132 93572, 93918 78787, 94411 74444
Pothavarappadu, Nunna Rd, Agiripalli, Vijayawada, Andhra Pradesh 521212 www.nriit.edu.in

Highest intake in POLYTECHNIC in A.P. and ALL SEATS FILLED UP

Sri. M. Venkateswara Rao Founder

Srinivasa Babu Muthavarapu Chairman
Counselling Code : MVRS
Annual Intake : 2250
MVR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY AUTONOMOUS
Ph: 98480 56570, 8464887777
Courses Offered : B.Tech, M.Tech, MBA, MCA, Polytechnic
ముత్తవరపు వెంకటేశ్వరరావు కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ & టెక్నాలజి

(c) eenadu

డిపార్చర్ బ్లాక్‌వైపు ఇలా కుర్చీలు అడ్డుపెట్టి..

మరుగుదొడ్ల నుంచి సైతం వాడిన నీరు లీకవుతూ ఇలా..

నలుగురు నడిచే బాట.. ముక్కు మూసుకోవాల్సిందేనట

46 ప్లాట్‌ఫాంలతో ఆసియాలోనే రెండో అతి పెద్దది విజయవాడ పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్టాండ్. నిత్యం లక్షల్లో ప్రయాణికులు రాకపో కలు సాగిస్తుంటారు. బస్సుల ద్వారా ఇక్కడకు చేరుకునే ప్రయాణికులకు ఆగమనము.. వెళ్లేవారికి నిర్గమనము అని రెండు బ్లాక్‌లు ఉన్నాయి. ఈ రెండిటిలో రాకపోకలు సాగించే ప్రయాణికులు బస్సుల మధ్య నుంచి ప్రమాదకరంగా వెళ్లకుండా వీటిని అనుసంధానిస్తూ భూగర్భ మార్గం ఏర్పా టుచేశారు. అయితే ఈ దారిలోకి పైన ఉన్న మూత్రశాలల నుంచి లీకవుతున్న నీరు చేరడంతో దీనిని మూసివేసి సుమారు నెలరోజులు కావ స్తోంది. అయినా కూడా దీనిని పరిష్కరించ డంలో అధికారుల అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఆర్టీసీ ఛైర్మన్, ఎండీ మొదలు అందరు ఉన్నతా ధికారులు కొలువుదీరిన పీఎన్‌బీఎస్ బస్టాండ్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. **-ఈనాడు, అమరావతి**

కట్లేరులో మునిగి రైతు దుర్మరణం

శ్రీనివాసరావు (పాతచిత్రం)

అమ్మిరెడ్డిగూడెం(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పులిచర్ల శ్రీనివాసరావు(54) అనే రైతు శనివారం సాయంత్రం కట్లేరు నీటిలో మునిగి దుర్మరణం చెందాడు. తెదేపా నాయకులు టి. నాగేశ్వరరావు, సీహెచ్. బసవయ్య తెలిపిన వివరాల మేరకు.. శ్రీనివాసరావుకు కట్లేరు అవతల మాగాణి భూమి ఉంది. నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన వరినారుకు మందు చల్లేందుకు గాలి ట్యూబ్ సాయంతో కట్లేరులో నీటిని దాటి పొలానికి చేరాడు. తిరుగు ప్రయాణంలో గంగదేవిపాడు డ్యామ్ సమీపంలో కట్లేరులో దిగి తిరిగి ఇంటికి వచ్చే ప్రయత్నంలో నీటి మధ్యలో ట్యూబ్ జారిపోయి మునిగిపోయి గల్లంతయ్యాడు. సమాచారం తెలియగానే గ్రామస్థులు కట్లేరు వద్దకు చేరుకుని గాలించి అతడి మృతదేహాన్ని నీటిలో నుంచి బయటకు తీసి ఇంటికి తీసుకువచ్చారు. భార్య అంజమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు. పలువురు తెదేపా నాయకులు శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/నాయుడు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు కాపు/నాయుడు/తెలగ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/నాయుడు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (13 జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. **ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.** ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

జిల్లా జైలు సందర్శన

దుస్తులు పరిశీలిస్తున్న న్యాయమూర్తులు గోపి, సత్యానంద్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ జిల్లా జైలును శనివారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ గోపి, సెకండ్ ఎడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి, విజయవాడ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ ఎ.సత్యానంద్ తదితరులు సందర్శించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. ఖైదీలు నిర్వహిస్తున్న కుట్టు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య, నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి రిషిక్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో 28.6 మి.మీ. వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గయ్యపేట 28.6 మి.మీ., రెడ్డిగూడెం 22.4, మైలవరం 16.4, గంపలగూడెం 12, వత్సవాయి 10.8, పెనుగంచిప్రోలు 7.8, కంచికచర్ల 6.4, ఇబ్రహీంపట్నం, ఎ.కొండూరు 6.2, విస్సన్నపేట 5, వీరులపాడు, జి.కొండూరు 4, చందర్లపాడు 2.4, నందిగామలో 0.4 మిల్లీ మీటర్ల మేర వర్షం పడింది. సగటు వర్షపాతం 6.63 మి.మీ.గా ఉంది.

మాటలతో మోసగించి.. నగదుతో ఉడాయించి..

యశ్వంత్ తమ్ముడు దీపక్ (పాత చిత్రం)

కృష్ణలంక, న్యూస్‌టుడే

కార్లు తాకట్టు పెట్టి నగదు తీసుకుని మోసానికి పాల్పడ్డ ఘటనలో కృష్ణలంక పోలీసులకు చిక్కిన యశ్వంత్.. మరికొంతమందిని మోసగించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు తేలింది. నెల్లూరు జిల్లా ఉలవపాడుకు చెందిన యశ్వంత్, అతడి తమ్ముడు దీపక్, తండ్రి శ్రీనివాసరావు.. వివిధ మోసపూరిత విధానాలతో హైదరాబాద్, విజయవాడ, రేపల్లె, హనుమాన్‌జంక్షన్, తాడేపల్లి, మంగళగిరి తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు వసూలుకు పాల్పడ్డారు. వారిని మీడియాకు చెందిన వ్యక్తిగా చెప్పుకునే దేవ్ నడిపిస్తున్నట్లు తెలుస్తుండగా.. అతడితో సుమారు 90కి పైగా యూపీఐ లావాదేవీలు జరిపి సుమారు రూ.31,93,500 చెల్లించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కొందరు బాధితులు శనివారం కృష్ణలంక పీఎస్‌కు రాగా.. వారిని తమ పరిధిలోని స్టేషన్లకు పంపించారు.

రూ.30 లక్షలతో పరారీ

దీపక్, యశ్వంత్‌ల తండ్రి శ్రీనివాసరావు 2019లో హనుమాన్‌జంక్షన్‌లో ఆన్‌లైన్ స్టోర్ ప్రారంభించాడు. మార్కెట్ కంటే తక్కువకు వస్తువులు ఇస్తారన్న ఆశతో 2022లో వారి వద్దకు వెళ్లాను. దీపక్ నా దగ్గర రూ.30 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు ఇవ్వలేదు. **- ముప్పాళ్ల తిలక్, హనుమాన్‌జంక్షన్**

చాలామంది మోసపోయారు

2022లో సరకుల నిమిత్తం వారి వద్దకు వెళ్లాను. దీపక్‌కు రూ.6 లక్షలిచ్చాను. తిరిగి ఇవ్వక పోవడంతో అతని తండ్రి శ్రీనివాసరావును అడిగితే తనకు సంబంధం లేదన్నాడు. తరువాత ఊరు విడిచి వెళ్లిపోయారు. నాలా సుమారు 10 మంది మోసపోయారు. **- రమేష్, హనుమాన్‌జంక్షన్**

ఒకరికి తెలియకుండా ఒకరు..

పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లిస్తే తక్కువకు సరకు వస్తుందని నమ్మించారు. నమ్మి రూ.3.50 లక్షలు ఇచ్చాను. రూ.50 వేల సరకులు ఇచ్చారు. డబ్బుల గురించి అడిగితే ఇవాళ.. రేపు అని తిప్పారు. ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద డబ్బులు తీసుకున్నారు. **- కొత్త శ్రీనివాసరావు, హనుమాన్‌జంక్షన్**

రూ.30 లక్షలు తీసుకున్నారు

నేను కార్లను అద్దెకు ఇస్తుంటాను. అన్నదమ్ములిద్దరూ కారు అద్దెకు తీసుకుని మరునాడు వచ్చి అద్దె చెల్లించారు. అలా వారితో పరిచయం పెరిగింది. ఇద్దరు రూ.30 లక్షలు నా వద్ద తీసుకున్నారు. దొంగతాళాలతో నా కార్లను తీసుకెళ్లిపోయారు. వారిపై పటమట పీఎస్‌లో ఫిర్యాదు చేశాను. డబ్బులివ్వమని గట్టిగా మందలిస్తే యశ్వంత్ నా ఇంటికి వచ్చి నాపై చేయిచేసుకున్నాడు. **- రవళి, న్యూఆర్టీసీ కాలనీ, విజయవాడ**

బంగారంతో పారిపోయాడు



రవళి ద్వారా నాకు యశ్వంత్ పరిచయం అయ్యాడు. గత జనవరిలో నా దగ్గరికొచ్చి బంగారం తాకట్టులో ఉందని స్లిప్ చూపించాడు. బతిమలాడితే రూ.3 లక్షలు చెల్లించి బంగారాన్ని విడిపించాను. తరువాత నాకు తెలియకుండా బంగారంతో పరారయ్యాడు. **-వి.శివరామకృష్ణ, న్యూఆర్టీసీ కాలనీ, విజయవాడ**

రాజధాని భూ సమీకరణపై విమర్శలు అర్థరహితం

మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు

మాట్లాడుతున్న వసంత నాగేశ్వరరావు

ఐతవరం (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: రాజధాని కోసం తాజాగా చేపట్టిన భూ సమీకరణపై విమర్శలు అర్థరహితమని మాజీ హోం మంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు వసంత నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరంలోని తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధానికి వేల ఎకరాలు ఎందుకని ఓ సీనియర్ నాయకుడు అడుగుతున్నారని, విజన్-2047 లక్ష్యంతో రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి భూమి అవసరమని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావును ఉద్దేశించి పరోక్షంగా అన్నారు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 35 వేల ఎకరాలు సమీకరించాలని నిర్ణయించారని, రాజధాని ప్రాంతంలో విమానాశ్రయం, విశ్వవిద్యాలయాలు, క్రీడా వసతులు, ఐటీ తదితర పరిశ్రమలు ఏర్పాటు చేస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు హైదరాబాద్‌లో వేల ఎకరాల భూములు అందుబాటులో ఉండడం వల్లే ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు పరిశ్రమలు, సంస్థలు, విద్యాలయాలు తీసుకురావడం సాధ్యమైందని తెలిపారు. ఐదేళ్లుగా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు నిర్మించాలని అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని, జగన్ వైఖరి వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా పోయాయని ఆరోపించారు. వైకాపా అయిదేళ్ల పాలనలో జగన్ ప్రజల వద్దకు వెళ్లకుండా చరిత్రలో నిలిచారని, ప్రస్తుతం ఎక్కడికెళ్లినా అరాచకం సృష్టిస్తున్నారని విమర్శించారు. వైకాపాకు చెందిన మాజీ ఎంపీ అనుచరులు రాజధాని ప్రాంతంలో ఇనుము, కంకర, తూములు దోచుకున్నారని ఆరోపించారు.

'నాతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతా'

కృష్ణలంక, న్యూస్‌టుడే: తనతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతానంటూ యువకుడిని వివాహిత బెదిరించిన ఘటన కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కృష్ణలంక ప్రాంతానికి చెందిన సుమారు 40 ఏళ్ల వివాహితకు భర్త, సంతానం ఉన్నారు. అదే ప్రాంతానికి చెందిన యువకులతో ఆమెకు పరిచయం ఉంది. వారితో చనువుగా ఉంటూ పార్టీల్లో పాల్గొంటుంది. కనకదుర్గ నగర్‌కు చెందిన 28 ఏళ్ల యువకుడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసేవాడు. ఇటీవల అతడు కృష్ణలంక ప్రాంతానికి చెందిన స్నేహితులతో కలిసి పార్టీలో పాల్గొన్నాడు. అదే పార్టీకి వివాహిత హాజరై యువకుడిని పరిచయం చేసుకుంది. ఎక్కడ ఉంటున్నావని అడిగింది. తాను కనకదుర్గ నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నట్లు చెప్పాడు. అనంతరం వివాహిత అతడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంది. అప్పటి నుంచి యువకుడికి ఫోన్లు చేస్తూ.. మాట్లాడుతోంది. కొన్ని ఇబ్బంది కలిగించే సందేశాలను పంపిస్తూ ఉండేది. ఆమె ఫోన్లు, సందేశాలతో విసిగిపోయిన యువకుడు.. ఆమె కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం మానేశాడు. దాంతో ఆమె తనతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతానని బెదిరించింది. ఆందోళన చెందిన యువకుడు శనివారం కృష్ణలంక పోలీసులను ఆశ్రయించి విషయాన్ని వివరించాడు. ఇద్దరినీ స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇద్దరూ పరస్పరం ఫోన్లు చేసుకున్నా.. సందేశాలు పంపించుకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రకాశం పంతులు విగ్రహం కూడలి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని ఓ మహిళ (50) మృతి చెందినట్లు సత్యనారాయణపురం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సాయంత్రం 4 గంటల సమయంలో బస్ స్టేషన్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళుతున్న ఆర్టీసీ బస్సు.. ప్రకాశం పంతులు కూడలిలో మలుపు తిరుగుతూ ఒక మహిళను ఢీ కొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు సత్యనారాయణపురం స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

ధ్వంసమైన గోడ వద్ద చిన్నచిన్న రాళ్లు అడ్డుపెట్టి..

కొండరాళ్లు దొర్లుకుంటూ రోడ్డుపైకి వస్తున్నాయిలా

జారుతున్న బండలు అదురుతున్న గుండెలు

ఇటీవల కురిసిన వర్షాలకు కొండపల్లి ఖిల్లా ఘాట్ రోడ్డులో కొండ రాళ్లు విరిగి పడుతున్నాయి. పడిన రాళ్లు ఘాట్ రక్షణ గోడలను ఢీకొనడంతో అక్కడక్కడా అవి ధ్వంసమైపోయాయి. ఖిల్లా కొండపైకి వెళ్లే వాహనచోదకులు వేగంగా కొండను ఎక్కే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. రెండు చోట్ల ధ్వంసమైన చోట రాళ్లు అడ్డుపెట్టినా చోదకులకు కనిపించడంలేదు. మరోచోట దెబ్బతిన్న గోడలను అలాగే వదిలేశారు. రాళ్లు దొర్లుకుంటూ రోడ్డుపైకి వస్తుండడంతో కొండపైకి వెళ్లే చోదకులు, సందర్శకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. **-ఈనాడు, అమరావతి**

ఉపాధ్యాయులకు ప్రయోజనాలు అందిస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్. వేదికపై హైమారావు, శ్రీనివాసరాజు, డాక్టర్ రామకృష్ణ, అశోక్‌బాబు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం గవర్నర్‌పేటలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు. ఆలపాటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎంతో మానసికంగా వేధించిందని, వారి ఆర్థిక సౌలభ్యాలను చాలా తగ్గించిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రయోజనాలు వస్తాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు మాట్లాడుతూ.. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నిర్మాణాత్మకంగా అన్ని జిల్లాల్లో శాఖలు ఏర్పాటు చేసి.. ఒక బలమైన సంఘంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా 100 శాతం పూర్తి చేశామని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ.. మినిమం టైం స్కేల్, ఉపాధ్యాయులు వారి సొంత మండలాల్లో పనిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. పీఆర్సీ కమిటీ వేయాలని సూచించారు. విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేసి, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు.. విద్యా, ఆర్థిక, సామాజిక అంశాలపై పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. కార్యక్రమంలో 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ఈగల్ డైరెక్టర్ రవికృష్ణకు బుద్ధుని ప్రతిమ అందిస్తున్న ప్రిన్సిపల్ సునీత, చిత్రంలో డీసీపీ సరిత, రమణ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎంతో ఉజ్వల భవిష్యత్తు, దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యే యువత మత్తు పదార్థాలకు బానిసగా మారొద్దని, అనుకున్న లక్ష్యాల సాధనకు శ్రమించాలని ఈగల్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ అన్నారు. విజయవాడ పాలిక్లినిక్‌రోడ్డులోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో 'మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువతలో వచ్చే దుష్ఫలితాలు' అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా శ్రద్ధగా చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. అడ్మిన్ డీసీపీ సరిత మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రమశిక్షణ, సేవా భావం కలిగి సమాజానికి విద్యార్థి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమ సమన్వయకర్త జి.రమణ తదితరులు పాల్గొన్నారు. ☛ సిద్ధార్థ ఫార్మసీ, నలంద విద్యానికేతన్ సమీపంలోని పాన్ దుకాణాలను రవికృష్ణ, సరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయాలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నాలుగు దుకాణాల యజమానులకు జరిమానా విధించారు. మళ్లీ విక్రయిస్తే దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ధర వరలు

వంకాయలు-28, టమాటా-32, బెండ-22, పచ్చిమిర్చి-65, కాకర-42, బీర-32/40, క్యాబేజి-22, క్యారెట్-32/44, దొండ-28, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-36, దోస-20, సొర-12/15, పొట్ల-20/25, అరటికాయ-8/7, చామదుంప-32, అల్లం-60, మునగ-7/8, ఆకు కూరలు (కట్ట)-3, బీట్ రూట్-30, కీరదోస-50, బీన్స్-90/105, క్యాప్సికమ్-85, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-7/15, పుదీనా-5/15, ముల్లంగి-10, (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

కుక్క తెచ్చిన వివాదం

నడి రోడ్డుపై రెండు వర్గాల కొట్లాట
ఓ వర్గంలో వైకాపా నేత, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు

ఘర్షణ పడుతున్న ఇరు వర్గాలు

పటమట, న్యూస్‌టుడే: తన మనవరాలిని కళాశాల బస్సు ఎక్కించేందుకు తాత వెళ్తుండగా.. ఓ యువకుడు జాగింగ్‌కు తీసుకువచ్చిన కుక్క వారి మీదకు వెళ్లడంతో వివాదం చోటుచేసుకున్న ఘటన విజయవాడలోని రామలింగేశ్వరనగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఈ నెల 11వ తేదీ ఉదయం రామారావు తన మనవరాలిని కళాశాల బస్సు ఎక్కించడానికి తీసుకెళ్తున్నారు. ఆ సమయంలో వారి ఇంటి సమీపంలో నివసించే అభి అనే యువకుడు జాగింగ్ కోసం తీసుకువచ్చిన కుక్క యువతి మీదకు వచ్చింది. దాంతో వారి మధ్య వివాదం చెలరేగింది. అప్పటికే వారి మధ్య పాత గొడవలు ఉండడంతో ఇరువర్గాలకు చెందిన సుమారు 20 మంది అక్కడికి చేరుకుని నడి రోడ్డుపై పరస్పరం చేతులతో దాడి చేసుకున్నారు. తన కుమార్తెను ఏడిపించి, తన తండ్రిపై దాడి చేశారని శ్రీనివాసరావు.. తనపై అకారణంగా దాడి చేశారని అభి పటమట పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు పటమట సీఐ పవన్ కిషోర్ తెలిపారు. ఒక వర్గం వైపు వైకాపా నేత, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, మరోపక్క జనసేన సానుభూతిపరులు ఉన్నారు.

ఇన్నింగ్ ఆధిక్యంతో కృష్ణా జట్టు విజయం

ఎం.ధావిన్ (4/24)

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళగిరి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జట్టు.. పశ్చిమ గోదావరి జట్టుపై ఇన్నింగ్ ఆధిక్యం కనబరిచి ఏడు పాయింట్లు తన ఖాతాలో జమ చేసుకుంది. పశ్చిమ గోదావరి జట్టు 67 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజైన శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించి 50.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్లు వై.లలిత్ (3/18), జి.గౌతమ్ (3/40) మెరిశారు. ఫాలోఆన్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు 59.1 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్ ఎం.ధావిన్ (4/24) మెరిశాడు. కృష్ణా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 540 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దాంతో కృష్ణా జట్టు 235 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది.

☛ పేరేచర్లలో జరిగిన మరో మ్యాచ్‌లో గుంటూరు జట్టు 288 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో శనివారం తొలి ఇన్నింగ్ బ్యాటింగ్ కొనసాగించి 115.3 ఓవర్లలో 406 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ డి.గణేష్ (5/108) మెరిశాడు. రెండో ఇన్నింగ్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. జట్టులో టి.శశాంత్ (71) రాణించాడు. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్‌లో 474 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్ ఆధిక్యం సాధించడంతో మూడు పాయింట్లు, గుంటూరు జట్టు ఒక పాయింటు తమ ఖాతాల్లో జమ చేసుకున్నాయి.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

నిప్పులు చెరిగిన బౌలర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మూలపాడులోని ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ సీనియర్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో రెండో రోజైన శనివారం బౌలర్లు నిప్పులు చెరిగారు. పశ్చిమ గోదావరి జట్టు 139 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది. సీపీ మైదానంలో పశ్చిమ గోదావరి, కృష్ణా జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో కృష్ణా

బి.మునీష్ వర్మ

జై కిషన్

జీకే స్వామినాయుడు

జట్టు 153 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించి 65.5 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. ఎ.బ్రహ్మతేజ (69) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు బి.మునీష్‌వర్మ (5/38), జై కిషన్ (4/38) మెరిశారు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 79 ఓవర్లలో అయిదు వికెట్లను కోల్పోయి 310 పరుగులతో కొనసాగుతోంది. జీఎస్ స్వామినాయుడు (94), కె.రేవంత్ నాగ్ (50) క్రీజ్‌లో ఉన్నారు. ★ డీవీఆర్ మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్‌లో గుంటూరు జట్టు 275 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించి 106.5 ఓవర్లలో 468 పరుగులకు ఆలౌటైంది. ఎస్‌కే రషీద్ (175 రిటైర్డ్), ఎస్‌కేఎండీ తౌఫిక్ (114) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ పాశం నవీన్ (4/122) మెరిశాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 41 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి 217 పరుగులతో కొనసాగుతోంది. ఎం.లేఖాజ్‌రెడ్డి (91) క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్ పి.ఆదిత్యరెడ్డి (3/50) మెరిశాడు.

ప్రొస్టేట్ సమస్యలపై అవగాహన అవసరం

వాకథాన్‌ను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్, ప్రొఫెసర్ అమర్‌నాథ్‌సింగ్, చెంగల్‌రాయన్

మంగళగిరి, న్యూస్‌టుడే: విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనైటో యూరినరీ సర్జరీ ఆధ్వర్యాన ప్రొస్టేట్ సమస్యలపై అవగాహన కల్పిస్తూ శనివారం ఉదయం మంగళగిరి ఎయిమ్స్ నుంచి 2.5 కిలోమీటర్లు వాకథాన్ నిర్వహించారు. 36వ సదరన్ యూరాలజిస్టుల అసోసియేషన్ వార్షిక సదస్సు మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద ఉన్న సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 11వ తేదీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంగళగిరి ఎయిమ్స్ నుంచి సీకే కన్వెన్షన్ వరకు యూరాలజిస్టులు శనివారం వాకథాన్ నిర్వహించారు. వైద్యులు ప్రశాంత్‌కుమార్ కాసరనేని, అజయ్‌కుమార్, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చెంగల్‌రాయన్, అమర్‌నాథ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ బి.ఆది ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. విజయవాడ కొత్తపేటకు చెందిన గుదే హరీష్ కుమార్ తాళాల వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 15 చోరీ కేసులు నమోదు కాగా జైలు శిక్ష కూడా అనుభవించినట్లు తెలిపారు. అతను ఈ ఏడాది జులై 1న స్థానిక 26వ వార్డులోని ఓ ఇంటి తాళాలు పగలుకొట్టి చోరీకి పాల్పడినట్లు వివరించారు.. దర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. హరీష్ కుమార్ నుంచి రెండు కాసుల బంగారు ఆభరణాలు, రూ.1.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సైలు పి.నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? గొల్లపూడి శ్రీనివాసనగర్ ప్రాంతంలో కొన్ని రహదారుల్లో గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. -భరత్, గొల్లపూడి ✔ పరిశీలించి రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడతాం. -స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి
? గొల్లపూడి రామరాజ్యనగర్ ప్రాంతంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. చెత్త, వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోతున్నాయి. -భార్గవ్, కోయపేట ✔ సిబ్బందిని పంపి డ్రెయినేజీ వ్యవస్థ మెరుగు పరిచేలా చర్యలు చేపడతాం. -కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, గొల్లపూడి
? వర్షమొస్తే ఎస్వీఎస్ నగర్ ప్రాంతంలో నీరంతా రోడ్డుపై నిలుస్తోంది. మురుగు కాలువల్లో పూడిక తీయాలి - శ్రీనివాసరావు, మైలవరం ✔ కార్మికులతో కాలువల్లో పూడిక తీయిస్తాం - ఎండీ రఫీ, కార్యదర్శి; ? దేవునిచెరువు ప్రధాన రహదారిపై నీరు నిలిచి ఇబ్బందిగా ఉంటోంది. - నాగరాజు, మైలవరం; ✔ రహదారిపై నిలిచే నీటిని పక్కన మురుగు కాలువలకు మరలేలా చర్యలు తీసుకుంటాం - రఫీ, కార్యదర్శి - న్యూస్‌టుడే, మైలవరం

స్పందనకు వందనం

✤ పట్టణంలోని 8వ వార్డు డ్రెయినేజీలో పిచ్చి మొక్కలు పెరిగాయని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును పురపాలిక కమిషనర్ మనోజ దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి పురపాలిక కార్మికులతో శుభ్రం చేయించారు.
✤ 10వ వార్డులో సుందరయ్య కాలనీలోని డ్రెయినేజీలో పూడిక ఉందని స్థానికులు ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్‌కు వివరించగా స్పందించి కార్మికులతో పూడిక మట్టిని తొలగింపజేశారు. ✤ 13వ వార్డు పరిధిలోని కాలువల్లో పూడిక మట్టి పేరుకుపోయిందని తెలుపగా శానిటరీ అధికారి స్పందించారు. పురపాలిక కార్మికులతో పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, తిరువూరు

సహకార సంఘాల కమిటీ ఎంపిక

వెంకటనారాయణ

సత్యనారాయణ

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని రెండు సహకార సంఘాలకు త్రీమెన్ కమిటీ సభ్యులు, ఛైర్‌పర్సన్ ఎంపిక చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మైలవరం సంఘానికి ఛైర్‌పర్సన్‌గా కరెడ్ల వెంకటనారాయణ, అనంతవరానికి చెందిన భూక్యా కుమారి, మైలవరానికి చెందిన ఒరుగు వెంకటేశ్వరరావు సభ్యులుగా ఎంపిక చేశారు. మండలంలోని మొర్సుమిల్లి సంఘానికి ఛైర్ పర్సన్‌గా కిలారి సత్యనారాయణ, సభ్యులుగా నీలపాల వెంకటేశ్వరరావు, సగ్గుర్తి శ్యామ్‌బాబులను ప్రకటించారు. ఆయా కమిటీలకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా న్యాయమూర్తికి స్వాగతం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: సాధారణ తనిఖీల్లో భాగంగా జగ్గయ్యపేట వచ్చిన జిల్లా న్యాయమూర్తి జి.గోపికి శనివారం స్థానిక న్యాయమూర్తులు, బార్ ప్రతినిధులు, జగ్గయ్యపేట, నందిగామ కోర్టుల సిబ్బంది స్వాగతం పలికారు. కోర్టుల పనితీరు, న్యాయవాదులు, కక్షిదారుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు జైళ్ల పనితీరు కూడా పరిశీలించేందుకు ఈ తనిఖీ జరిగినట్లు బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు తెలిపారు. జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ

తిరువూరు, న్యూస్‌టుడే: పాత తిరువూరు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటాచలస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా శనివారం రాత్రి సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. అర్చకులు డీవీ కృష్ణమాచార్యులు ఉత్సవమూర్తులకు విశేష పూజలు చేయగా భక్తులతో కలిసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఊంజల్ సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఉభయదేవేరుల సమేత వెంకటాచలస్వామి ఊంజల్ సేవలో భక్తులు

చౌకగా కొనేసి.. చాటుగా అమ్మేసి

టన్నుల్లో తరలిపోతున్న రేషన్ బియ్యం

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డిపోల ద్వారా సరఫరా చేస్తున్న చౌక బియ్యం పంపిణీ క్షేత్రస్థాయిలో అపహాస్యం అవుతుంది. ప్రతినెలా మొదటి వారంలో వందల టన్నుల బియ్యం వివిధ మార్గాల ద్వారా రైస్ మిల్లులకు చేరుకుంటున్నాయి. గత ప్రభుత్వంలో ఎండీఎం వాహనదారులు అత్యధిక మంది చౌక బియ్యం అమ్మే పనుల్లో సిద్ధహస్తులు కాగా ఇప్పుడు కొత్తగా వీరి జాబితాల్లోకి కొందరు డిపో యజమానులు చేరారు. అనేక చోట్ల ఇరువురు కలిసిపోయి వందల టన్నుల బియ్యాన్ని తరలించేస్తున్నారు.

గ్రామాల్లో ఇళ్లకు వెళ్లి..

ఇదిలా ఉంటే మరి కొందరు వీరికి పోటీగా నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎలక్ట్రికల్ కాటాలతో రాత్రుళ్లు బియ్యం సేకరిస్తున్నారు. ఈ నెల 7న ఇబ్రహీంపట్నంలో ఈ విధంగా తరలిస్తున్న వారిని రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేసి వారి వద్ద ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 9న కొండపల్లి నుంచి తెల్లవారుజామున రెండు లారీలు, కొన్ని ఆటోల్లో బియ్యాన్ని తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ సిబ్బంది వెంబడించినా వారికి ఆచూకీ లభించలేదు. పురపాలికతో పాటు గ్రామీణ మండలంలో 49 డిపోలకు గానూ ఎండీఎం వాహనదారులతో అత్యధిక మంది కలిసి వ్యాపారం చేస్తున్నారు. ఇక పోతే విడిగా లబ్ధిదారుల వద్ద 150 మంది కేజీల లెక్కన బియ్యం కొనుగోలు చేస్తూ నిల్వలను ఉంచుతున్నారని రెవెన్యూ అధికార్ల అంచనా.

వీటినే పాలిష్ చేసి

డిపో ద్వారా తెచ్చుకొన్న బియ్యాన్ని లబ్ధిదారుడు రూ.12కి అమ్ముతున్నాడు. మేము డబ్బులు ఇచ్చే వాటిని సేకరిస్తున్నాం. వివిధ మార్గాల ద్వారా సేకరించిన బియ్యాన్ని కేజీకి రూ.10 అదనం చేసు కొని మరో చోట విక్రయిస్తున్నాం. కొందరు రైస్ మిల్లర్లు వాటినే పాలిష్ చేసి 25 కేజీల బియ్యం కట్టను రూ.1150 నుంచి రూ.1,200లకు వినియోగదార్లకు అమ్ముతున్నారని ఓ వ్యాపారి చెప్పడం గమనార్హం.

పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఓ ఇంటి వద్ద ఎలక్ట్రికల్ కాటాతో సేకరిస్తున్నారిలా.

• రెండు నెలల్లో నాలుగు కేసులు: రామకృష్ణ, పీడీఎస్ డీటీ

చౌక బియ్యం అక్రమంగా తరలిస్తున్నా.. అక్రమంగా నిల్వలు కలిగి ఉన్నా కేసులు నమోదు చేస్తున్నాం. గత నెలలో ఈ విధంగా మూడు కేసులు, ఈ నెలలో ఒక కేసు నమోదైంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి కోసం ప్రభుత్వ వ్యయప్రయాసలకోర్చి బియ్యం సరఫరా చేస్తోంది. దీనిని అవకాశవాదులు కొనుగోలు చేసి సొమ్ము చేసుకొంటున్నారు. డిపో యజమానులు ఎవరైనా ఇటువంటి వ్యవహారాలకు పాల్పడితే చర్యలు తప్పవు.

అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న జంతుశాస్త్రం విభాగం అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.నరసింహారావు తెలిపారు. ఎంఎస్సీ జంతుశాస్త్రంలో 50శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఈ నెల 17వ తేదీలోపు తమ దరఖాస్తులను కళాశాలలో అందజేయాలన్నారు. 18న ముఖాముఖి నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తారన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని వినగడప సమీప పెట్రోల్ బంక్ వద్ద రెండు రోజుల కిందట బైకును ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడేనికి చెందిన మొండ్రు శంకరరావు(33) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భార్య మీన ఫిర్యాదు మేరకు వినగడపకు చెందిన ట్రాక్టర్ యజమాని బత్తుల నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు గంపలగూడెం పోలీసులు తెలిపారు. శనివారం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

భవానీపురం: యువత క్రీడలపై దృష్టి సారించాలని, శరీరకంగా దృఢంగా ఉండాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. విజయవాడ తోలుబొమ్మలాట ధాత్కర్ ఆధ్వర్యంలో భవానీపురంలోని బబ్బూరి మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ.. యువత ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. శనివారం కర్నూలు జిల్లా కోదారు, పల్నాడు జట్టు మధ్య జరిగిన ఫైనల్లో కోదారు జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన కోదారు జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పల్నాడు జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. మాజీ కార్పొరేటర్ ఖాదర్, నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి దాతలు శనివారం విరాళాలు అందించారు. విజయవాడకు చెందిన పిల్లుట్ల నరసింహారావు, సత్యవతి దంపతులు రూ.12వేలు, ఇబ్రహీంపట్నంకు చెందిన పిడికిటి సమిత రూ.10 వేలు, పెద్దమోదుగపల్లికి చెందిన తిక్కినేని నరేంద్రకుమార్, ప్రణవి దంపతులు రూ.10 వేల విరాళం అందించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

కనీస వేతనం ఇవ్వకపోతే సమ్మె తప్పదు

తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళన

కొండపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు కనీస వేతనం చెల్లించకపోతే సమ్మె తప్పదని సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. సమ్మె విషయమై ఇంజినీరింగ్ కార్మికులు శనివారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్న డిమాండ్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయకుండా కార్మికులకు కొర్రీలు పెట్టడం అన్యాయమన్నారు. కార్మికుల సమ్మె విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాసు, శ్రీను, సుబ్బారావు, జోజి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే: పురపాలిక ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేశారు. అర్ధరాత్రి నుంచి సమ్మెలో పాల్గొనేందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన నిర్వహించేందుకు కార్యాలయం వద్ద టెంట్ ఏర్పాటు చేశారు. సీఐటీయూ నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, పురపాలిక ఉద్యోగులు వాసు, రఫీ, మోహన్‌రావు, కిషోర్, మస్తాన్, పావని, సలీం తదితరులు పాల్గొన్నారు.

15న ముఠా కార్మికుల మండల మహాసభ

కరపత్రాలు పంపిణీలో సంఘం నాయకులు

తిరువూరు, న్యూస్‌టుడే: హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ 4వ మండల మహాసభ ఈ నెల 15న పట్టణంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. మహాసభ ఆహ్వాన కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు. ముఠా కార్మికుల హక్కులు, సంక్షేమంపై మహాసభలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో తీర్మానాలు చేస్తారన్నారు. నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎస్.వీరభద్రం, ఎ.రవి, ఎం.బాబు, ఎం.ఇశ్రాయేలు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కొండపర్వ(విస్సన్నపేట), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నిత్యం పేదల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొండపర్వలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని ఏడాది ప్రభుత్వ పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన విజయాల కరపత్రాలను పంపిణీ చేశారు.

సుపరిపాలన కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

మోటార్‌కు మరమ్మతులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ శివారు గ్రామాలైన గోపాలపురం, వెంపటిగూడెం గ్రామాలకు రక్షితనీటి సరఫరా చేసే బోరులోని మోటార్ రెండు రోజుల కిందట పాడైపోవడంతో శనివారం మరమ్మతులు చేసి బిగించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు తెలిపారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

భయంగా ఉంది సారూ..!

మండలంలోని వెంకటాపురం గ్రామంలో రెవెన్యూ కార్యాలయం పక్కనే ఉన్న మురుగుకాలువలో దట్టంగా గడ్డి పెరిగిపోయి అధ్వానంగా తయారై దోమలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలానుగుణ రోగాల బారిన పడతామేమోనని, రాత్రుళ్లు అటుగా వెళ్లాలంటే భయంగా ఉందని స్థానికుడైన జీ.ప్రకాష్‌తో పాటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శుభ్రం చేయించాలని అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావుకు తెలుపగా తక్షణమే సిబ్బందిని పంపి పారిశుద్ధ్య చర్యలు చేపిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, జి.కొండూరు

వెంకటాపురంలో కాలువలో దట్టంగా పెరిగిన గడ్డి

• గుంతలమయం.. అవస్థలు తప్పని వైనం

మచిలీపట్నం - కల్లూరు (ఎంఎస్‌కే) ఆర్ అండ్‌బీ రహదారి రెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల వద్ద గుంతలమయంగా తయారై వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నారు. మద్దులపర్వ, కూనపరాజుపర్వ స్టేజీల మధ్యలో మరీ దారుణంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ద్విచక్ర వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి రాకపోకలు సజావుగా జరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

పడిపోతుంది.. పట్టించుకోండి

కొండపల్లి శివారు జగనన్న కాలనీ నుంచి ఈలప్రోలు మీదుగా పైడూరుపాడుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ఓ పక్కకు ఒరిగిపోయాయి. పొలాల గట్లపై ఇవి ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వాటికి ఏర్పాటు చేసిన తీగలు అక్కడి చెరువులో పడిపోయేలా ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్తు సరఫరా లేకపోయినా వాటిని పునరుద్ధరించి పక్కగా స్తంభాలను నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కొండపల్లి

పూడ్చక...ఆపద ఆగక

జాతీయ రహదారి-30 నుంచి ఆత్కూరు వైపు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా తయారైంది. గతంలో ఈ మార్గం కింద నుంచి కృష్ణా వాటర్ పైపులైన్ వేసేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గుంత తవ్వి తూములు ఏర్పాటు చేశారు. అనంతరం తాత్కాలికంగా పూడ్చి వదిలి వేయడంతో అది కాస్త భారీ వాహనాల తాకిడితో భారీ గుంతగా మారింది. రాత్రి సమయంలో వీధి లైట్లు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంత పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, జి.కొండూరు

ఆత్కూరు క్రాస్‌రోడ్డు సమీపంలో ఏర్పడిన గొయ్యి

నాగ కనకదుర్గమ్మకు ఆషాఢ సారె

కొణిజెర్ల(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని కొణిజెర్ల బీసీ కాలనీలోని నాగకనకదుర్గ అమ్మవారికి భక్తులు ఆషాఢ సారె సమర్పించారు. అర్చకులు పి.లక్ష్మీనారాయణాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు, ఆభరణాలు, పుష్పాలతో అలంకరించారు. తదుపరి మహిళలు పసుపు, కుంకుమ, పూలు, ఫలాలు, గాజులు, చీర, జాకెట్లు, పిండి వంటలతో సారె అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ముత్యాలమ్మకు... విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని సత్తుపల్లి రోడ్డులో వేంచేసియున్న గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి శనివారం గ్రామానికి చెందిన 200 మంది మహిళలు పసుపు, కుంకుమ, చీరలు, జాకెట్లు, పూలు, ఫలాలు, గాజులు, పిండివంటలను ప్రదర్శనగా తీసుకెళ్లి సారె సమర్పించారు. మూలవిరాట్‌ను విశేషంగా అలంకరించగా భక్తులు దర్శించుకున్నారు. గుడి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శ్రీనివాసా.. పాహిమాం

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్టలోని గజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో మూలవిరాట్‌ను శనివారం ప్రధానార్చకులు శ్యామ్‌సుందరశ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో శోభాయమానంగా అలంకరించారు. వివిధ గ్రామాల భక్తులు దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. కమిటీ అధ్యక్షుడు వెంకట్రావు, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అభిషేకాలు.. అర్చనలు

తిరువూరు, న్యూస్‌టుడే: పాత తిరువూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటాచలస్వామి ఆలయంలో శనివారం అర్చకులు డి.వేణుగోపాలకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం దేవతామూర్తుల మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అన్నప్రసాదం ఏర్పాటు చేసింది.

పూజలందుకున్న వెంకటాచలుడు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అన్నేరావుపేట గ్రామంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని ఆలయ పూజారి రాంచద్ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'రేషన్ బియ్యం ఇవ్వాలి'

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం ఇంతవరకు ఇవ్వలేదని షేర్‌మహమ్మద్‌పేట క్రాస్ రోడ్డులోని కార్డుదారులు వాపోతున్నారు. ఇక్కడ సుమారు 200 మంది కార్డుదారులు ఉన్నారు. గతంలో రేషన్ డీలర్ వచ్చి బియ్యం ఇచ్చేవారని, ఇప్పుడు ఇంతవరకు ఇవ్వలేదని ఆప్రాంత వాసులు తెలిపారు. బియ్యం ఇక్కడ ఇవ్వకపోవడంతో షేర్‌మహమ్మద్‌పేట వెళ్లి తెచ్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని వారు తెలిపారు. దీనిపై తహసీల్దార్ మనోహర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా శనివారం నుంచి లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందిస్తున్నామన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో పరిధిలోని ఓ వెంచర్‌లో నలుగురు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ ఎం.ఉదయ్‌భాస్కర్ సమక్షంలో వారిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై కేవీజీవీ సత్యనారాయణ తెలిపారు. 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయసున్న సదరు యువకులు గంజాయి వినియోగిస్తూ, ఇతరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పట్టణంలోని సుందరయ్య కాలనీకి చెందిన మొగిలిపువ్వు ఆనంద్‌కుమార్, గుంజ వెంకటేశ్వరరావు, భగత్‌సింగ్ కాలనీకి చెందిన గంధసిరి ఉపేంద్ర, రామన్నపాలేనికి చెందిన కంభంపాటి సింహాద్రిని అరెస్టు చేసి వారి నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం మేరకు పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి తిరువూరు న్యాయస్థానంలో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారని, నలుగురిని నూజివీడు ఉపకారాగారానికి తరలిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నిందితులతో తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, ఎస్సై సత్యనారాయణ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కాగిత సంచులనే వాడండి

కొండపల్లి, న్యూస్‌టుడే: కాగిత సంచులను వాడి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని పురపాలిక పారిశుద్ధ్య అధికారులు సూచించారు. అంతర్జాతీయ పేపర్ బ్యాగ్ డేను కొండపల్లి పురపాలికలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్‌ను విడనాడాలని అవగాహన కల్పించారు.

ఆకాకర కాయలు వచ్చేశాయ్

వర్షాకాలంలో ప్రజలు ఇష్టంగా ఆరగించే ఆకాకర కాయలు వచ్చేశాయ్. గత నాలుగు రోజుల నుంచి నియోజకవర్గంలో వీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. విపణిలో ప్రస్తుతం ఈ కాయల ధర కిలో రూ.280 పలుకుతుండడంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. గతేడాది ఇదే సీజన్‌లో కిలో రూ.200 వరకు అమ్మగా. .జులై మొదటి వారంలో కిలో రూ.350 వరకు విక్రయించారు. ఏటా జులై నుంచి సెప్టెంబరు వరకు విపణిలో ఆకాకర కాయలు అందుబాటులో ఉంటాయి. తీగజాతికి చెందిన వీటికి డిమాండ్ ఉండగా ప్రస్తుతం వీటి సాగు అంతంతమాత్రంగానే ఉంది. దీంతో విజయవాడ తదితర ప్రాంతాల్లోని మార్కెట్ల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. నెలాఖరుకు వీటి ధర తగ్గుతుందని చెబుతున్నారు. -న్యూస్‌టుడే, గంపలగూడెం

జూన్‌లో పూత.. జులైలో కాయ

పునాస మామిడి విపణిలో అందుబాటులోకి వచ్చింది. వారం రోజుల నుంచి నియోజకవర్గంలోని కూరగాయల విక్రయ దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వీటి ధర కిలో ధర రూ.80 వరకు ఉంది. ప్రత్యేక కాలంలో లభించే ఈ మామిడిని వినియోగదారులు ఇష్టంగా కొనుగోలు చేస్తారు. సాధారణ మామిడి ఉత్పత్తులు పూర్తయిన రెండు నెలలకు పునాస మామిడి మార్కెట్‌కు చేరుతుంది. జూన్‌లో పూత, జులైలో కాయ దిగుబడి లభిస్తుంది. సెప్టెంబరు వరకు మార్కెట్లలో అందుబాటులో ఉంటుంది. అరుదైన కాలంలో లభించే కాయలు కావడంతో మామిడి ప్రియులకు కొనుగోలు చేయక తప్పడం లేదు. -న్యూస్‌టుడే, గంపలగూడెం

ప్రకటన

మా క్లయింటు ఖమ్మం జిల్లా, మణుగూరు వాస్తవ్యులు, డా॥సాతులూరి ప్రమోద్ కుమార్ గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా - మా క్లయింటు N.T.R. జిల్లా, మైలవరం మండలం, మొర్సుమిల్లి గ్రామ కాపురస్థులైన సగ్గుర్తి గోపయ్య గారి కుమారుడు సగ్గుర్తి పుల్లయ్య అనే పెద్ద పుల్లయ్య గారి వద్ద దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకుని, రిజిస్ట్రేషన్ కొరకు ఏర్పాట్లు చేసుకునియున్నారు.కావున సదరు ఆస్తిపై ఎవరైననూ ఎట్టి క్రయ విక్రయ తనఖా వగైరా చర్యలు జరిపిన యెడల, అట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవనియూ,మా క్లయింటును బైండు చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయడమైనది.సదరు కొనుగోలుపై ఎవరికి ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్ననూ,నేటి మొదలు15 రోజులలోగా ఈ దిగువ తెలిపిన అడ్రసు నందు తెలియజేయగలరనియూ, గడువు దాటిన పిదప వచ్చు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు చెల్లనేరవనియూ, మా క్లయింటును బైండ్ చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు :N.T.R. జిల్లా, మైలవరం మండలం, మొర్సుమిల్లి గ్రామం నందలి R.S.No.314/1B దాఖలా య.1-11ట్ల వ్యవసాయ భూమికి హద్దులు - తూర్పు:సగ్గుర్తి రత్నం గారి భూమి, దక్షిణం: కొత్తా రామకృష్ణ గారి భూమి, పడమర: వాగు, ఉత్తరం : పుల్లూరు - జమలాపురం రోడ్డు.
ఇట్లు,
రావి రామమోహన్ రావు, గుమ్మడి అనిత, తూమాటి బాలమురళీకృష్ణ, అడ్వకేట్స్
ఫస్ట్ ఫ్లోర్, శ్రీ సాయిదత్త టవర్స్, శేషాద్రిశాస్త్రి స్ట్రీట్,
గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 98481 23311

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

❖ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి రోడ్డులో తాగునీటి లీకేజీతో నీరంతా వృథాగా పోతోం దని స్థానిక నివాసి బాబూ రావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త పైపులు వేయించారు.

❖ నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి సుబ్బారావు ఏఈ దీక్షితులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

❖ 11వ డివిజన్ పటమట రామినేని వారి వీధి 11-45/83 విద్యుత్ స్తంభానికున్న దీపం కొంత కాలంగా వెలగడం లేదని స్థానిక నివాసి వై.రమేష్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగం

స్పందనకు వందనం

వైద్యులు కావాలని లేఖ

విజయవాడ వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై అత్యవసర సమయాల్లో భక్తులకు సేవలు అందించే ఉచిత వైద్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉంది. దేవస్థానం రాజగోపురం ముందు ఉన్న వైద్య కేంద్రంలో ప్రస్తుతం ఒక ఆర్‌ఎంపీ, ఇద్దరు ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. షిఫ్టుల ప్రకారం అర్హతగల వైద్యులను నియమించేందుకు దేవస్థానం అధికారులు జిల్లా వైద్యాధికారులకు లేఖ రాసినట్లు సమాచారం. ప్రస్తుతం సిబ్బంది కొరతతో ఆలయంలో వైద్య సేవలు అందడం లేదు. ముగ్గురు వైద్యులు, తగినంత నర్సింగ్ సిబ్బందిని కేటాయించాలని.. అత్యవసర సేవల నిమిత్తం కేటాయించాలని ఆలయ అధికారులను భక్తులు కోరుతున్నారు.

చిన్న సమస్యలని వదిలేస్తే.. అవస్థే

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

చిన్న సమస్యలే అని వదిలేస్తున్నారు. వాటి వల్ల స్థానికులు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎనిమిదో డివిజన్ గాయత్రి నగర్‌లో గృహాలు, అపార్టుమెంట్లు, వ్యాపార, విద్యాసంస్థలు నెలకొన్నాయి. ఇక్కడ పది వేల మందికి పైగా ప్రజలు నివాసం ఉంటారు. శ్రీచైతన్య పాఠశాల సమీపంలోని అంతర్గత రహదారి రెండు వైపులా దెబ్బతింది. రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. వర్షం కురిసినపుడు నీరు నిలిచిపోతోందని స్థానికులు వాపోతున్నారు. మరోవైపు చెత్త కుండీలు ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. రహదారిని అభివృద్ధి చేసి, వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

★ కడియాల వెంకయ్య వీధిలో ఏర్పాటు చేసిన వేగ నిరోధకాలు దెబ్బతిన్నాయి. ఫలితంగా ద్విచక్ర వాహనదారులు వేగంగా వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు తిరుగుతుంటారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

దెబ్బతిన్న వేగ నిరోధకం

★ అంతర్గత రహదార్ల పక్కన వ్యర్థాలు, చెట్ల కొమ్మలు దర్శనమిస్తున్నాయి. వాటిని తొలగించాలి. తాగునీటి పైపులైన్ల మరమ్మతుల కోసం తవ్విన గోతులు పూడ్చకుండా జాప్యం చేస్తున్నారు. పనులు పూర్తి చేయగానే పూడ్చాలని కోరుతున్నారు. ★ తరచూ మ్యాన్‌హోల్స్ పొంగి రహదార్లపైన మురుగు ప్రవహిస్తోంది. అపరిశుభ్రంగా మారి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని, దుర్వాసన వెలువడుతోందని వాపోతున్నారు. ప్రధాన, అంతర్గత కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని అంటున్నారు.

★ పాత అయిదో నంబరు రూట్‌లో కొంత మేర కచ్చా డ్రెయిన్లు ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా.. పొంగి రహదారిపై నుంచి మురుగు, నీరు ప్రవహిస్తోంది. రాకపోకలు కొనసాగించే ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కాలువలను అభివృద్ధి చేయాలని అధికారులను కోరుతున్నారు.

రాకపోకలకు అసౌకర్యంగా రహదారి

ఆర్థోలో అత్యాధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఆర్థోలో అత్యాధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి ఎ.శ్రీనివాస్ వైద్య విద్యార్థులకు వివరించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆర్థో విభాగంలో శనివారం 'సా బోన్ ప్రాక్సిమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్లకు' సంబంధించిన అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీరావు హాజరై.. విద్యార్థులకు సూచనలు చేశారు. శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతోందన్నారు. 25 మంది వైద్య విద్యార్థులు హాజరై వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

రుణాలపై అవగాహన కల్పించాలనేదే లక్ష్యం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విజయవాడ ఎంజీరోడ్డులోని శేషసాయి కల్యాణ వేదికలో ఆదివారం రొటా ఫైనెక్స్‌పో-2025 నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షుడు వి.చంద్రశేఖర్, కార్యదర్శి పి.వసంత్‌కుమార్, ఛైర్మన్ పెనుగొండ సతీష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్‌లు, గృహ రుణాలు, బీమా, బంగారు, ఎంఎస్ఎంఈ తదితర సంస్థల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ప్రజలు అడిగే సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 7 గంటల వరకు జరిగే ఈ ఎక్స్‌పోలో ప్రవేశం ఉచితం అని తెలిపారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రజల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ అన్నారు. క్రీస్తురాజపురం ఆర్‌సీఎం చర్చి ప్రాంతంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 63 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.71,03,983 చెక్కులను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్‌మీరా, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమ్మిశెట్టి వాసులతో కలిసి శనివారం ఎమ్మెల్యే అందజేశారు. గద్దె మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి నుంచి లబ్ధిదారులకు సాయం అందుతుందని ప్రజలకు తెలియజెప్పడానికే బహిరంగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో వైద్యానికి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఖర్చు చేస్తుంటారని, సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే అధిక భాగం ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. నాగుల్‌మీరా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గద్దె ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. వాసు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించి, అభివృద్ధి చేస్తోందని అన్నారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి కాంతిశ్రీ, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, నాయకులు నందిపాటి దేవానంద్, చెన్నుపాటి గాంధీ, వెలగపూడి శంకర్ బాబు, పేరేపి ఈశ్వర్, కాకాని తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్, నాగుల్‌మీరా తదితరులు

ప్రతిభ గల క్రీడాకారులకు అండగా ట్రస్ట్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రతిభగల క్రీడాకారులకు అండగా నిలబడడమే ట్రస్ట్ లక్ష్యమని నాదెళ్ల బసవ పూర్ణయ్య ట్రస్ట్ ట్రస్టీ నాదెళ్ల బ్రహ్మాజీరావు పేర్కొన్నారు. స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని వాలీబాల్ క్రీడా ప్రాంగణంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ గల క్రీడాకారులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేయడంతో పాటు థాయ్‌లాండ్‌లో ఈ నెల 19వ తేదీ వరకు జరిగే ఏషియన్ అండర్-16 వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న అత్తాడ చరణ్‌కు ఖర్చుల నిమిత్తం రూ.15వేలు, జాతీయ అథ్లెట్లు నిషా షో, హుస్సేన్, భవానీలకు రూ.10వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడల్లో రాణిస్తున్న ఎంతో మంది క్రీడాకారులు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కనుమరుగవుతున్నారని, అటువంటి వారు నిరుత్సాహపడకుండా ట్రస్ట్‌ను సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాదెళ్ల శ్రీనివాసరావు, సాంబశివరావు, గుమ్మడి దేవేంద్ర రాజా, మాగంటి శ్రీనివాసరావు, జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి దోనేపూడి దయాకరరావు, సంయుక్త కార్యదర్శి అరెకపూడి రామనాథం చౌదరి, పలువురు శిక్షకులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్‌లో రాణిస్తున్న 75 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

క్రీడాకారులతో నాదెళ్ల బసవపూర్ణయ్య ట్రస్టీ బ్రహ్మాజీరావు తదితరులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : లారీ యజమానులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నాగుమోతు రాజా, కార్యదర్శి రావి శరత్‌బాబు శనివారం నగరంలోని కార్యాలయంలో ఉన్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిశారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న ఈశ్వరరావు, రాజా, శరత్‌బాబు

సులువుగా వాహనాలు వెళ్లేలా చర్యలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గుణదల దంత వైద్య కళాశాల రోడ్డు నుంచి హరిజనవాడ మీదుగా లయోల కళాశాలకు వెళ్లే రోడ్డు మలుపులో సులువుగా వాహనాలు రాకపోకలు సాగించడానికి సీసీ ప్రహరీ, తాగునీటి పైపుల మార్పిడి పనులు చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో జంక్షన్ వద్ద తరచూ వాహనాలు నిలిచిపోతున్నాయి. లయోల, క్రీస్తురాజపురం నుంచి ఎదురుగా వచ్చే వాహనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మహానాడు జంక్షన్ నుంచి వచ్చే వాహనాలకు ఫ్రీ లెఫ్ట్‌లో అడ్డుగా ఉన్న తాగునీటి పైపులు, పుల్లేటి కట్ట డ్రెయిన్ అడ్డంకులు తొలగిస్తున్నారు. పుల్లేటికట్ట డ్రెయిన్‌పై జనుప వచ్చాలు వేయాల్సి ఉంది.

'వృద్ధుల ప్రాణాలకు రక్షణేదీ?'

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: హత్యకు గురైన విశ్రాంత ఉద్యోగి బొద్దులూరి వెంకట రామారావుకు జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధి బృందం శనివారం నివాళులర్పించింది. ఎన్టీఆర్ కాలనీలోని మృతుని గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని సంఘం జిల్లా కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు పోలీసు అధికారులను కోరారు. ఇటీవల తరచూ ఈ తరహా నేరాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, వృద్ధుల ప్రాణాలకు రక్షణ కరవైందని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వి.బాబు, డి.రాంబాబు, పొట్లూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులున్నారు.

రామారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్ సంఘం సభ్యులు

పాత్రికేయులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

గాంధీనగర్: నిద్రాహారాలు మాని ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. విప్ ఉమా ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఎన్నో ఆసుపత్రులు ఉన్నప్పటికీ.. బసవతారకం ఆసుపత్రికి ఒక ప్రత్యేకత ఉందని చెప్పారు. ఆదాయ ఆర్జనతో కాకుండా సేవాభావంతో సేవలందించడం అభినందనీయమని అన్నారు. వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఈ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శిబిరంలో మెమోగ్రామ్, గర్భాశయ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేశారు.

వ్యర్థాలు తీయరు.. మురుగు పారదు

గురునానక్ కాలనీ రోడ్డు డాన్‌బాస్కో స్కూల్ పక్క వీధిలో డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయింది. మురుగు ముందుకు సాగడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలో పూడిక తీయించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

రోడ్లపైనే వాహనాలు.. రాకపోకలకు ఇబ్బందులు

నాలుగో డివిజన్ సెంటినీ హాస్పిటల్ రోడ్డులో యథేచ్ఛగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. తమ ఇళ్లు, అపార్టుమెంట్ల ఎదుట వాహనాలు నిలిపి వెళ్లిపోతున్నారని, రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరుతున్నారు. ట్రాఫిక్ సీఐ రామారావు మాట్లాడుతూ.. రాకపోకలకు ఇబ్బంది కలిగించే వాహనాలను తరలిస్తామని, జరిమానా విధిస్తామని తెలిపారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

విద్యుత్తు దీపానికి అడ్డుగా చెట్ల కొమ్మలు

పటమట పాత పోస్టాఫీస్ రోడ్డులో విద్యుత్తు దీపానికి చెట్ల కొమ్మలు అడ్డుగా వచ్చి వీధిలైట్లు అలముకుంటున్నాయి. రాత్రి ఆటోలు పార్కింగ్ చేసి అసాంఘిక కార్యకలాపాలకు కొందరు పాల్పడుతున్నారు. విద్యుత్తు అధికారులు చెట్ల కొమ్మలు మాత్రమే కొట్టించాలని కోరుతున్నారు. పోలీసులు రాత్రి నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

సోనీ నూతన మోడల్స్ ఆవిష్కరణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: జపనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజమైన సోనీ కంపెనీ నుంచి నూతన మోడల్స్ విపణిలో అందుబాటులోకి వచ్చాయి. అందులో బ్రావియా 5 టీవీ, బ్రావియా సిస్టమ్ 6 హోమ్ థియేటర్, బ్రావియా బార్ 6 సౌండ్‌బార్ మోడల్స్‌ను సోనోవిజన్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర మూర్తి, సోనీ ఇండియా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ అయ్యప్పన్, డిప్యూటీ మేనేజర్ భాస్కర్ విజయాటాకీస్ సోనోవిజన్ షోరూమ్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపార, పరిశ్రమల రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇన్‌స్పైర్ మార్కెటింగ్ సర్వీసెస్ అధినేత కొడాలి కవిత అన్నారు. అంతర్జాతీయ మాలాలా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత అనే అంశంపై సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్‌క్లబ్ విజయవాడ దివాస్ అధ్యక్షురాలు సత్య బోరా మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.కుమార్, మహిళా సాధికారత విభాగం సభ్యులు బి.కిరణ్మయి, జాతీయ సేవా పథకం సమన్వయకర్త కె.సరళ, టి.నాగరాణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

కవితతో ప్రిన్సిపల్ కుమార్, కిరణ్మయి, నాగరాణి

అన్నప్రసాద పథకానికి విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. విజయవాడలోని రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన డి.శ్రీనివాస అరవింద్ వర్మ, ప్రియాంక దంపతులు రూ.1,01,116 విరాళాలను నగదు రూపంలో సమర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఊడుతున్న పెచ్చులు.. నిలిచిపోతున్న నీరు

ఇదీ పటమట పోలీస్ స్టేషన్ దుస్థితి

పటమట, న్యూస్‌టుడే

దశాబ్దాల కిందట నిర్మించిన భవనం కావడం, సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే పటమట పోలీస్ స్టేషన్ జలమయం అవుతోంది. రోజుల తరబడి వర్షం నీరు బయటకు వెళ్లడం లేదు. నీటిలోనే సిబ్బంది పని చేయాల్సి వస్తోంది. పటమట పోలీస్ స్టేషన్ 1984లో నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకుంది. తరచూ శ్లాబ్ పెచ్చులు ఊడి పడుతోంది. చుట్టుపక్కల భవనాల కంటే స్టేషన్ పల్లంగా ఉండడంతో వర్షం వస్తే నీట మునుగుతోంది. స్టేషన్ పరిధిలో సుమారు 2.5 లక్షల మంది ఉన్నారు.

స్టేషన్‌లోపలికి వచ్చిన వర్షం నీరు

☛ దాదాపు 400 గజాల స్థలం ఉంటే.. 200 గజాల్లో రెండు అంతస్తుల భవనం ఉంది. కింద అంతస్తులో 5 గదులు, పైఅంతస్తులో 5 గదులు నిర్మించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్, నలుగురు ఎస్సైలు, ఒక క్రైమ్ ఎస్సైతో పాటు 80 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. శ్లాబ్ పెచ్చులు ఊడి పడడంతో పాటు వర్షం నీరు నిల్వ ఉంటున్న నేపథ్యంలో మూడేళ్ల కిందట ఇంజినీరింగ్ అధికారులను పిలిపించారు. జాకీల సహాయంతో భవనాన్ని పైకి లేపే అవకాశాన్ని పరిశీలించారు. కొన్ని పరీక్షలు చేశారు. భవనం లైఫ్ అయిపోయినట్లు అధికారులు చెప్పారు. మరమ్మతులకు కూడా వీలు పడదని తెలిపారు.

డ్రెయినేజీ వ్యవస్థ లేదు: భవనానికి డ్రెయినేజీ వ్యవస్థ లేదు. స్టేషన్ భవనం ప్రస్తుతం ఉన్న రోడ్డు కంటే మూడు నుంచి నాలుగు అడుగుల పల్లంలో ఉంది. రోడ్డుపై నీరు కూడా స్టేషన్‌లోకి వస్తోంది. దాంతో స్టేషన్ ప్రాంగణంలో మట్టి పోసి రెండు అడుగుల ఎత్తు పెంచారు. దాంతో స్టేషన్ పల్లంగా మారింది. ఫలితంగా వాన పడితే స్టేషన్ లోపల నీరు వెళ్లి నిలిచిపోతోంది. ఆ నీరు వెళ్లే మార్గం లేక బకెట్లతో ఎత్తి పోస్తున్నారు. స్టేషన్ రోడ్డుకు కూడా డ్రెయినేజీ వ్యవస్థ లేదు. స్టేషన్ గుమ్మం కూడా దిగువకు ఉంది.

☛ వర్షం నీరు రెండు, మూడు రోజులు గదుల్లో ఉండిపోతున్నాయి. అందులోనే సిబ్బంది పని చేస్తున్నారు. ఫలితంగా కాళ్లకు మంటలు, దురదలు వస్తున్నాయి. చెదలు పట్టి గుమ్మాల తలుపులు ధ్వంసమయ్యాయి. రికార్డులకు చెదలు పడుతున్నాయి. నేరాల్లో దొరికిన ప్రాపర్టీ పాడైపోతోంది. ఎలుకల గురించి చెప్పనవసరం లేదు. విష పురుగులు కూడా వస్తున్నాయని సిబ్బంది వాపోతున్నారు. నూతన భవనం నిర్మించాలని కోరుతున్నారు.

5 అడుగుల ఎత్తులో ప్రధాన గుమ్మం

రూ.19 లక్షలతో రక్షణ గోడ నిర్మాణం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎనిమిదో డివిజన్ గాయత్రినగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువ రక్షణ గోడ కొంత మేర కూలిపోయింది. రహదారి కొంత కోతకు గురైంది. రాత్రి ఏ మాత్రం పక్కకు వెళ్లినా ప్రమాదమేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్యపై పలు పర్యాయాలు 'ఈనాడు' కథనాలు ప్రచురించింది. నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. రూ. 19 లక్షల నిధులు కేటాయించారు. రక్షణ గోడ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇదే డివిజన్‌లో బెంజి సర్కిల్ సర్వీస్ రోడ్డులో మైనేని కూడలి వద్ద కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేశారు. దీని వల్ల మురుగు, ముంపు సమస్య తలెత్తుతోంది. దుర్వాసన వెలువడుతోంది. ఈ సమస్యపై పలు పర్యాయాలు 'ఈనాడు' కథనాలు ప్రచురించింది. ఆ పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. వాటిని జాతీయ రహదారి విభాగం అధికారులు చేయాలి. వారు పట్టించుకోకుండా జాప్యం చేస్తున్నారు. 'ఈనాడు' కథనాలతో... అధికారులు చొరవ చూపి నిర్మాణ పనులు ప్రారంభించడంపై స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

స్పందనకు వందనం

కొనసాగుతున్న నిర్మాణ పనులు

సారె సమర్పణకు పోటెత్తిన భక్తులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు ఆషాఢ సారెను సమర్పించేందుకు శనివారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. దీంతో అంతరాలయ దర్శనాన్ని ఆలయ ఈవో కె.శీనానాయక్ నిలిపివేయించారు. రద్దీ అధికంగా ఉండడంతో సామాన్య భక్తులు అమ్మవారిని త్వరితగతిన దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర భవానీ దీక్షా సేవా పీఠం అధ్యక్షుడు పులపా మల్లేశ్వరరావు గురుభవానీ ఆధ్వర్యంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. పాతబస్తీ 1వ పట్టణ పోలీసు స్టేషన్, వినాయక ఆలయం మార్గం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. వారందరికీ మహామండపం 6వ అంతస్తులో సారె సమర్పణ బృందాలు ఆశీర్వచనం అందజేసి ఉచిత ప్రసాదాన్ని అందజేశాయి.

ఇంద్రకీలాద్రి ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయిలా..

'సమన్వయంతో ముందుకు సాగాలి'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆషాఢ సారె సమర్పణ, రానున్న రోజుల్లో శ్రావణమాసం కార్యక్రమాలతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆలయ ఈవో కె.శీనానాయక్ అన్నారు. ఆలయంలోని తన ఛాంబర్‌లో శనివారం పశ్చిమ మండలం ఏసీపీ దుర్గారావు, మరో ఏసీపీ రామకృష్ణలతో పాటు ఆలయ సిబ్బంది, వైదిక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు కొన్ని గంటల్లోనే నగరానికి చేరుకుని కుమ్మరిపాలెం సెంటర్ నుంచి దేవస్థానానికి చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని, వారంతా ఇబ్బంది పడుతున్నారని.. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని పోలీసులను కోరారు. టోల్‌గేట్ మార్పు చేసే అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. తదుపరి సమావేశాల్లో నిర్ణయం తీసుకుందామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు, కనకదుర్గా నగర్, దుర్గాఘాట్‌లలో సమాచార కేంద్రాలు, భక్తుల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణ, కొండ దిగువనే పలు సౌకర్యాల కల్పనపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు, సహాయ కమిషనర్ రంగరావు, ఆలయ ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

సురక్ష కమిటీలతో సమన్వయం

పటమట, న్యూస్‌టుడే: ప్రతి పోలీస్ స్టేషన్‌లో పోలీసులు, ప్రజల మధ్య మెరుగైన సమన్వయం కోసం సురక్ష కమిటీలు పని చేస్తున్నాయని సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్ అన్నారు. శనివారం ఆటోనగర్‌లోని ఓ హోటల్‌లో సెంట్రల్ డివిజన్‌లోని పటమట, మాచవరం, గుణదల పోలీస్ స్టేషన్ల సురక్ష కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..సీపీ రాజశేఖర్‌బాబు సూచనలతో పోలీసింగ్‌లో ప్రజలను భాగస్వాములను చేస్తూ సాంకేతికత ఉపయోగించడం ద్వారా నేరాలను అదుపు చేస్తున్నామన్నారు. సురక్ష కమిటీల సభ్యుల నుంచి పలు సూచనలు తీసుకున్నారు. సీఐలు వల్లభనేని పవన్ కిషోర్, సీహెచ్.ప్రకాష్, వాసిరెడ్డి శ్రీను, ఎస్సైలు, సురక్ష కమిటీ సభ్యులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసీపీ దామోదర్, చిత్రంలో సీఐలు పవన్ కిషోర్, ప్రకాష్, శ్రీను

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

వ్యాధులపై అప్రమత్తత అవసరం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొణకంచి ఆయుర్వేద వైద్యురాలు కె.వాణి సూచించారు. శనివారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించారు. తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, దోమల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

'రేషన్ బియ్యం వెంటనే ఇవ్వాలి'

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం ఇంతవరకు ఇవ్వలేదని షేర్‌మహ్మద్‌పేట క్రాస్ రోడ్డులోని కార్డుదారులు వాపోతున్నారు. ఇక్కడ సుమారు 200 మంది కార్డుదారులు ఉన్నారు. గతంలో రేషన్ డీలర్ వచ్చి బియ్యం ఇచ్చేవారని, ఇప్పుడు ఇంతవరకు ఇవ్వలేదని ఆ ప్రాంత వాసులు తెలిపారు. బియ్యం ఇక్కడ ఇవ్వకపోవడంతో షేర్‌మహ్మద్‌పేట వెళ్లి తెచ్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని వారు తెలిపారు. దీనిపై తహసీల్దార్ మనోహర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా శనివారం నుంచి లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందిస్తున్నామన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్రం, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఫిమేల్) ఒకేషనల్, ఎంఎల్‌టీ ఒకేషనల్ విభాగాల్లో అతిథి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అహ్మద్ శనివారం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోపు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 17న డెమో ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 98858 41277 నంబరులో సంప్రదించాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

గని ఆత్కూరు(కంచికచర్ల), న్యూస్‌టుడే : వైకాపా పాలనలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టాలెక్కిందని తెదేపా నాయకులు అన్నారు. గని ఆత్కూరులో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సర్పంచి షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు వెంపరాల వెంకటేశ్వరరావు, డీసీ మాజీ ఛైర్మన్ దొండపాటి భాస్కరరావు, మూరకొండ ఏడుకొండలు, ఉప్పెర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి దాతలు శనివారం విరాళాలు అందించారు. విజయవాడకు చెందిన పిల్లుట్ల నరసింహారావు, సత్యవతి దంపతులు రూ.12వేలు, ఇబ్రహీంపట్నంకు చెందిన పిడికిటి సమిత రూ.10 వేలు, పెద్దమోదుగుపల్లికి చెందిన తిక్కినేని నరేంద్రకుమార్, ప్రణవి దంపతులు రూ.10 వేల విరాళం అందించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేటి నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

నందిగామ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న నందిగామ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ఆదివారం నుంచి సమ్మెకు సిద్ధమయ్యారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాసు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించట్లేదని విమర్శించారు. అందుకే సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. కార్మికులకు నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, కార్మికుల సంఘ కార్యదర్శి సైదా, పరిమి రవి, శ్రావణ్‌కుమార్, దారెల్లి అశోక్, కండెల శ్రీను, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సకల వసతులు సమకూరేలా..!

తిరుపతమ్మ దేవస్థానంలో త్వరలో పట్టాలెక్కనున్న పనులు

తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆలయ అధికారులు కార్యాచరణ చేపట్టారు. సుమారు రూ.4 కోట్లతో అన్నదాన కేంద్రం, లడ్డూపోటు, కార్యాలయ భవనం, ఆలయంలో ఫ్లోరింగ్, ప్రహరీ నిర్మాణాలు చేపట్టనున్నారు. రెండు రోజులు కిందట ఆలయానికి వచ్చిన దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీరు శేఖర్‌బాబు అందుకు సంబంధించిన స్థల పరిశీలన చేశారు.

గత పదేళ్లుగా తిరుపతమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పదేళ్ల కిందట ఏడాదికి 25 లక్షల మంది భక్తులు వస్తుండగా ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు కావడంతో ఆలయంలో సేవలు పెరిగాయి. అందుకు అనుగుణంగా భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సి వస్తోంది.

అన్నదాన కేంద్రం, లడ్డూపోటుకు ప్రత్యేక నిర్మాణాలు

ప్రస్తుతం అన్నదానం, లడ్డూ పోటు ఆలయంలోని బేడామండపంలో ఉన్నాయి. గతంలో రోజుకు 50 మందికి మాత్రమే అన్నదానం చేసేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య 250 మందికి పెంచారు. ఆలయంలో ఏ ఉత్సవాలు జరిగినా, భక్తులు అధికంగా వచ్చినా ప్రస్తుతం ఉన్న కేంద్రం సరిపోవడం లేదు. గత వారమే దానిని ఆలయం బయట ఉన్న తాత్కాలిక షెడ్‌లోకి మార్చారు. అదికూడా ఇరుకుగా ఉంది. దీంతో కనీసం 500 మంది ఒకేసారి భోజనాలు చేసేలా అన్నదాన కేంద్రాన్ని నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. లడ్డూపోటు కూడా బేడామండపంలోనే ఉంది. ఇక్కడ రోజుకు 10 వేల లడ్డూలు, పులిహార ప్యాకెట్లు తయారు చేస్తుంటారు. ఇరుకైన ప్రదేశంలో తయారీ, ఆర బెట్టడం, నిల్వ చేసుకునేందుకు స్థలం లేక ఇబ్బంది పడాల్సివస్తోంది.

★ కొన్నేళ్ల కిందట భక్తుల వసతి కోసం నిర్మించిన సత్రాల్లోని **పైఅంతస్తును** ప్రస్తుతం ఈవో, వివిధ విభాగాల కార్యాలయంగా వినియోగిస్తున్నారు. ఈ భవనం శిథిలమైంది. ఎప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. దీంతో కొత్త కార్యాలయాన్ని నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు.

★ ప్రధాన ఆలయం చుట్టూ 2008లో బేడామండపం నిర్మించారు. ఆలయం, బేడా మండపం మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని రాతితో ఫ్లోరింగ్ చేసేందుకు గతంలో పలు మార్లు ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు. ఈసారి ప్రతిపాదనలు చేశారు.

ప్రాధాన్య క్రమంలో పనులు

- కిశోర్‌కుమార్, ఈవో

పెరుగుతున్న భక్తుల భక్తుల రద్దీకి అనుగుణంగా వసతులు ఉండాలి. అందుకే సుమారు రూ.4 కోట్ల పనులకు ప్రతిపాదించాం. కమిషనర్ అనుమతితో నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్య క్రమంలో పనులు చేపడతాం.

న్యాయమూర్తి గోపిని సన్మానిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

సమస్యల పరిష్కారానికి హామీ

నందిగామ: కృష్ణా జిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ గోపిని నందిగామ కోర్టులో శనివారం స్థానిక సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.సత్యలక్ష్మీప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ రియాజ్, న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. అనంతరం కోర్టు ఆవరణలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, సహాయ కార్యదర్శి ఉప్పులూరి డేవిడ్‌రాజ్, న్యాయవాదులు షేక్ ఆజాద్, యర్రంరెడ్డి బాబూరావు, బొందలపాటి రామకృష్ణ, మన్నెం నారాయణరావు, ఈశ్వరప్రగడ రంగారావు, కన్నెకంటి జీవరత్నం పాల్గొన్నారు. ☛ నందిగామ ఉప కారాగారాన్ని జిల్లా న్యాయాధికారి గోపి, స్థానిక జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.కృష్ణయ్య, స్థానిక సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి. సత్యలక్ష్మీప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ రియాజ్‌లతో కలిసి తనిఖీ చేశారు.

జగ్గయ్యపేట: సాధారణ తనిఖీల్లో భాగంగా జగ్గయ్యపేట వచ్చిన జిల్లా న్యాయమూర్తి జి.గోపీకి శనివారం స్థానిక న్యాయమూర్తులు, బార్ ప్రతినిధులు, జగ్గయ్యపేట, నందిగామ కోర్టుల సిబ్బంది స్వాగతం పలికారు. కోర్టుల పనితీరు, న్యాయవాదులు, కక్షిదారుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు జైళ్ల పనితీరు కూడా పరిశీలించేందుకు ఈ తనిఖీ జరిగినట్లు బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు తెలిపారు. జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నాయకులు

వత్సవాయి, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పేదలు, మధ్య తరగతి వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని వేములనర్వ గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది పాలన ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండల తెదేపా అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, డీసీ ఛైర్మన్ చిట్టూరి సుభాష్, వీరయ్య పాల్గొన్నారు. ☛ పెనుగంచిప్రోలులో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చుంచు రమేష్, జిల్లేపల్లి సుధీర్‌బాబు, నల్లపనేని కొండ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని బూదవాడ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్రం ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలుకు కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కట్టా వెంకటనరసింహారావు, గుగులోతు లక్ష్మీబాలాజీ, గడ్డం హుస్సేన్, శీలం లక్ష్మయ్య, పొట్టపొంగు బాబూరావు, వేల్పుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు అన్నివర్గాల ప్రజల నుంచి పూర్తి సంఘీభావం లభిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. శనివారం స్థానిక 5వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, నాయకులు పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ విధానాలు, పథకాలు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల మంచి స్పందన లభిస్తోందన్నారు.

WANTED

నందిగామ - జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో ARKA SOLAR POWER రూఫ్ టాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్ ఇవ్వబడును. అర్హత: మినిమం డిగ్రీ

Cont: 63035 21185

జగ్గయ్యపేటలో సీపీఐ జిల్లా మహాసభలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా మహాసభలను ఈసారి జగ్గయ్యపేటలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని కర్షక, కార్మిక వర్గాలు స్వాగతించాలని జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కోరారు. స్థానిక డిపో సెంటర్‌లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 1, 2 తేదీల్లో జరిగే సభల్లో తొలిరోజు పిల్లలమర్రి భవన్ నుంచి బలుసుపాడు రోడ్డులోని కార్మిక భవనం వరకూ భారీ ప్రదర్శన, బహిరంగసభ, రెండోరోజు ప్రతినిధుల సభ జరుగుతాయని వివరించారు. నాయకులు బి.రాయప్ప, ఎ.శివాజీ, జె.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, ఎం.రమేష్, బి.నాగులు తదితరులు పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి

కంచికచర్ల: గొట్టుముక్కల శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు, పోలీసులు కలిసి శనివారం దాడులు నిర్వహించారు. 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. 22 ద్విచక్ర వాహనాలు, రూ.22,180 నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దాడులు నిర్వహించిన సమయంలో అధికారుల నుంచి తప్పించుకునేందుకు నిందితులు ప్రయత్నించే క్రమంలో ఒకరు స్పృహ తప్పి పడిపోయాడు. అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు. దొరికిన వారంతా వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారు కావడం గమనార్హం.

అసాంఘిక శక్తులపై నిరంతర దృష్టి అవసరం

డీసీపీ మహేశ్వరరాజుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏసీపీ తిలక్, సీఐలు

నందిగామ, న్యూస్‌టుడే: గంజాయితో పాటు మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని డీసీపీ మహేశ్వరరాజు తెలిపారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శనివారం నందిగామ డివిజన్ స్థాయి క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. డివిజన్‌లోని పోలీసు స్టేషన్ల పరిధిలో కేసుల వివరాలను సీఐలు, ఎస్సైలతో మాట్లాడి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈగల్, టాస్క్‌ఫోర్సు టీమ్‌లు గంజాయి, మాదక ద్రవ్యాలపైన, అసాంఘిక కార్యక్రమాలపైన నిరంతరం దృష్టి సారించాలని తెలిపారు. డ్రోన్ల పర్యవేక్షణతో అసాంఘిక కార్యక్రమాలను అరికట్టవచ్చునని చెప్పారు. విద్యాసంస్థలు వద్ద శక్తి బృందం పోలీసులు తరచూ పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థినులకు భరోసా కల్పించాలని, ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చేవారితో మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని కోరారు. నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల, పెనుగంచిప్రోలులో ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలన్నారు. సీఐలు వైవీవీఎల్ నాయుడు, చవాన్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

ముగిసిన శాకంబరి ఉత్సవాలు

అంబారుపేట సత్యమ్మతల్లికి కుంకుమార్చన చేస్తున్న అర్చకుడు

అంబారుపేట(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: అంబారుపేట సత్యమ్మతల్లి దేవాలయంలో మూడు రోజులుగా నిర్వహించిన శాకంబరి ఉత్సవాలు ముగిశాయి. శనివారం అమ్మవారిని నూతన వస్త్రాలతో అలంకరణ చేసి అర్చకుడు వెంకటసుబ్బారావు కుంకుమార్చన చేశారు. అమ్మవారికి అలంకరణ చేసిన కూరగాయలతో కదంబ ప్రసాదాన్ని తయారు చేసి 3 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. మహిళలు కోలాటం ప్రదర్శించారు. మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నదానం ప్రారంభించారు. దేవాలయ ఇన్‌ఛార్జి ఈవో పవన్‌కల్యాణ్, నాయకులు మంచాల మాధవ్, చుండు వాసు, సాయి, గోరంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

★ పాతకంచలలో పలనాటి వీర్లఅంకమ్మ, లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవాల్లో రెండో రోజు మహిళలు పుట్టబోనాల వేడుక నిర్వహించారు. మహిళలు పవిత్ర జలాలను బిందెలతో పుట్టవద్దకు తీసుకువెళ్లి జలాభిషేకం చేశారు. గ్రామంలో జలబిందెలను ఊరేగించి వీర్లఅంకమ్మతల్లికి జలాభిషేకం చేశారు. బియ్యపుకోల వేడుక నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి అంకగుడారి, గ్రామ బోనాలు సమర్పిస్తారు. నిర్వాహకులు రామిరెడ్డి సుబ్బారావు, శ్రీనివాసరావు, వీరరాఘవయ్య, కొండ, సీతయ్య, వీరబాబు పాల్గొన్నారు.

తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ

ఆలయంలో సారె అందజేస్తున్న భక్తులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భక్తులు శనివారం తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. ఊరి చివరి నుంచి తిరుపతమ్మ ఆలయం వరకు సారెతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆలయంలో ఈవో కిశోర్‌కుమార్ సారె అందుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ ప్రతినిధులు చిన్నం మార్కండేశ్వరరావు, అయోధ్య, నవనీత, వెంకటలక్ష్మి, ఆలయ పాలకవర్గ సభ్యుడు బెజవాడ శ్రీనివాసరావు, భాజపా నాయకురాలు కల్లూరి శ్రీవాణి, కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి'

సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకుడు కల్యాణ్ తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట కల్యాణ్ కోరారు. స్థానిక 11, 12 వార్డుల్లో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో స్మార్టు మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని కోరుతూ ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో విద్యుత్తు ఛార్జీలు పెంచమని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. దానికి భిన్నంగా ఇప్పుడు పెంచి వసూలు చేస్తున్నారని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం అదానీ సంస్థ వద్ద ముడుపులు తీసుకుని అధిక రేట్లకు సోలార్ విద్యుత్తు సరఫరా చేసేలా సెకీ సంస్థతో ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలో వినియోగదారులపై భారం పడుతోందని అన్నారు. వెంటనే కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కటారపు గోపాల్, కర్రి వెంకటేశ్వరరావు, గోపీనాయక్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కుమారుడు కనిపించడం లేదని తల్లి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద మహబూబ్ సుభానీ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. బ్యాగులు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లిన సుభానీ తిరిగి రాలేదు. అప్పటి నుంచి చుట్టుపక్కల, బంధువులను విచారించిన ఆచూకీ లభించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభగల క్రీడాకారులకు అండగా ట్రస్ట్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రతిభగల క్రీడాకారులకు అండగా నిలబడటమే ట్రస్ట్ లక్ష్యమని నాదెళ్ల బసవ పూర్ణయ్య ట్రస్ట్ ట్రస్టీ నాదెళ్ల బ్రహ్మాజీరావు పేర్కొన్నారు. స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని వాలీబాల్ క్రీడా ప్రాంగణంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభగల క్రీడాకారులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేయడంతో పాటు థాయిలాండ్‌లో ఈ నెల 19న జరిగే ఆసియన్ అండర్-16 వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అత్తర్ల వరలక్ష్మి ఖర్చుల నిమిత్తం రూ.15వేలు, జాతీయ అథ్లెట్లు నిషా సో, హన్సిక్, భవానీలకు రూ.10వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణిస్తున్న ఎంతో మంది క్రీడాకారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ముందుకు సాగలేకపోతున్నారని, అటువంటి వారు నిరుత్సాహపడకుండా ట్రస్ట్ సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ సభ్యులు నాదెళ్ల శ్రీనివాసరావు, సాంబశివరావు, గుమ్మడి దేవేంద్ర రాజా, మాగంటి శ్రీనివాసరావు, జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి దోనేపూడి దయాకరరావు, సంయుక్త కార్యదర్శి ఆరేపూడి రామానంద చౌదరి, పలువురు శిక్షకులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్‌లో రాణిస్తున్న 75 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

ఎల్ఓసీ పత్రం అందజేత

భవానీపురం: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు వైద్యానికి ఎల్ఓసీ పత్రాన్ని భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ శనివారం అందజేశారు. గర్భాశయ సమస్యతో బాధపడుతున్న భవానీపురానికి చెందిన ఓ మహిళకు రూ.4లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాన్ని భవానీపురంలోని పశ్చిమ శాసనసభ్యుని కార్యాలయంలో అందించారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

❖ చిట్టినగర్-నైజాంగేటు ప్రాంతాల్లో రాత్రుల్లో మందుబాబులు గలాటా పడుతున్నారని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు 2వ పట్టణ పోలీసులు స్పందించారు. ఆకతాయిలను పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

❖ బ్రాహ్మణవీధి సామారంగం చౌకీ ప్రాంతంలో రాత్రుల్లో వాహనచోరులు అధికమయ్యాయని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు 1వ పట్టణ పోలీసులు స్పందించారు. పలువురు అనుమానితులను పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

❖ భవానీపురం ఐరన్‌యార్డులో కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు.

❖ టేనర్‌పేట అడ్డరోడ్డులో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి.. వాటిని పట్టారు.

❖ భవానీపురం శివాలయం వీధిలో రంగుమారిన మంచినీటి సరఫరా అవుతోందని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మంచినీటి విభాగం అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

? పాల ఫ్యాక్టరీ ఎస్ఏఎస్ కళాశాల వెనుక భాగంలో రంగుమారిన మంచినీటి సరఫరా అవుతోంది. - **ధనలక్ష్మి, స్థానికురాలు**

✔ పైపులైన్ల లీకేజీ ఉందేమో పరిశీలిస్తాం. - **రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ**

? సాయిరామ్ థియేటర్ వద్ద ఉన్న పేరల్స్ అపార్టుమెంట్ పక్క కాలువలో పూడిక పేరుకుపోయింది. - **అప్పారావు, స్థానికుడు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **ఆనంద్‌కృపాల్, స్థానిక శానిటరీ అధికారి**

? ప్రైజర్‌పేట సీసీఏ చర్చి వద్ద రాత్రిళ్లు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. - **పాల్, స్థానికుడు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి**

? పూర్ణానందంపేట నాదార్ వీధి ఆలయం పక్క కాలువలో పూడిక పేరుకుపోయింది. - **దీపక్, స్థానికుడు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **ఆదినారాయణ, శానిటరీ అధికారి**

? కేదారేశ్వరపేట ప్రభాస్ కళాశాల వెనుక వీధిలో పక్క కాలువలో రోడ్డుపై మురుగు పొంగిపొర్లుతోంది. - **మౌనిక, స్థానికురాలు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **ప్రతాప్‌కుమార్, స్థానిక శానిటరీ అధికారి** - **విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే**

సమస్యలు పరిష్కరించాలి

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : లారీ యజమానులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నాగుమోతు రాజా, కార్యదర్శి రావి శరత్‌బాబు శనివారం నగరంలోని కార్యాలయంలో ఉన్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిశారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మాచవరం: ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ ఎస్.కృష్ణకాంత్ తెలిపారు. వృక్షశాస్త్రం (1), ఆర్థికశాస్త్రం (ఉర్దూ మీడియం, 1), తెలుగు (2), రసాయన శాస్త్రం (2), కామర్స్ (1), భౌతిక శాస్త్రం (1) పోస్టులు ఉన్నాయని చెప్పారు. సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. అన్ని విద్యార్హత పత్రాలు, పాన్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో జతపరచిన మూడు సెట్ల దరఖాస్తులను ఈ నెల 16వ తేదీలోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 18న డెమో, ఇంటర్వ్యూ ఉంటుంది. నెలకు రూ.27వేలు గౌరవ వేతనం అందజేస్తామని ఆయన తెలిపారు.

ముందే మేలుకో.. వాహనం కాపాడుకో..

'జీపీఎస్' ట్రాకింగ్‌తో వాహనాలు భద్రం

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఆధునిక సాంకేతికతపై పోలీసులు శాఖ దృష్టి సారిస్తోంది. వాహనాల దొంగతనాలను అరికట్టేందుకు నూతన పరిపాటికి శ్రీకారం చుట్టింది. ఇకనుంచి ఎక్కడ పార్కింగ్ చేసినా నిశ్చింతగా ఉండవచ్చు. ఒకవేళ దొంగతనానికి గురైన సులువుగా గుర్తించొచ్చు. అందుకోసం 'జీపీఎస్' ట్రాక్ పరికరాన్ని వాహనానికి అమర్చుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.

కొండ దిగువన పార్కింగ్..

పోలీసుస్టేషన్లు: వన్‌టౌన్, కొత్తపేట, భవానీపురం
వాహనాల సమూహం: 50 వేలకు పైగా

నష్టం జరగక ముందే...

విజయవాడ నగరంలో సుమారుగా రెండు లక్షలకు పైగా జనాభా జనాభా కొండలపైనే నివసిస్తున్నారు. వారిలో కనీసం లక్షకు పైగా జనాభా వారి ద్విచక్ర వాహనాలను కొండ దిగువ భాగంలో పార్కింగ్ చేసి వెళ్తారు. విధులు, పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చి వాహనాలను పార్కింగ్ చేస్తారు. మళ్లీ మరుసటి ఉదయం వచ్చే సరికి ఎన్నో వాహనాలు దొంగతనానికి గురైన సంఘటనలు ఉన్నాయి. కొండ దిగువ భాగంలో ఉన్న వారు కూడా.. తమ వాహనాలను ఇంటి ముందు పార్కింగ్ చేసినా చోరీకి గురవుతున్నాయి. నష్టం జరిగిన తర్వాత బాధ పడడం కంటే ముందుగానే పోలీసులు ఇచ్చే సూచన మేరకు కేవలం రూ.2 వేలు వెచ్చించి జీపీఎస్ పరికరాన్ని వాహనానికి అమర్చుకుంటే అందోళన చెందాల్సిన అవసరం ఉండదు. వాహనదారులందరూ ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పోలీసులు చెబుతున్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో...

కొండ ప్రాంతాలు: భీమనవారిపేట, లంబాడీపేట, చిట్టినగర్, ప్రైజర్‌పేట, టైలర్‌పేట, గొల్లపాలెంగట్టు, పోర్‌మెన్‌బంగ్లా, ఆంజనేయవాగు, టేనర్‌పేట, వించిపేట, గాంధీకొండ, కొత్తపేట, మల్లికార్జునపేట, కబేళా, రామరాజ్యనగర్, విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్, కుమ్మరిపాలెం సెంటర్, తదితర ప్రాంతాలు.

అవగాహన కల్పిస్తున్నాం

ద్విచక్ర వాహనాలు చోరీకి గురికాకుండా జీపీఎస్ పరికరాన్ని అమర్చుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. దాని ప్రయోజనాన్ని వివరించి చైతన్యవంతం చేస్తున్నాం. జీపీఎస్ ద్వారా దిగిన వాహనం చోరీకి గురైనా.. వెంటనే పట్టుకోవచ్చు. వాహన ఎక్కడ తిరుగుతుందో లొకేషన్ దగ్గర వాటిలో చూపిస్తోంది.

- చిన కొండలరావు, సీఐ కొత్తపేట పోలీసుస్టేషన్

ఆర్టీసీ స్థలం అన్యాక్రాంతం

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: పండిట్ నెహ్రూ బస్టేషన్‌లోని అవుట్ లెట్ గేట్ వెనుక వైపు ప్రీ పెయిడ్ ఆటో బూత్ ఎదురుగా ఆర్టీసీ స్థలంలో ఆలయం నిర్మించేందుకు కొందరు వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడ దాదాపు 40 అడుగుల మేర చదును చేసి ఒక అడుగు వరకు ఫ్లోరింగ్ నిర్మాణం చేపట్టారు. త్వరలో ఇక్కడ స్లాబు వేసి శాశ్వత నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

గుడి నిర్మాణానికి ఏర్పాట్లు..

దీనిపై బస్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు వివరణ కోరగా.. గతంలో ఇక్కడ ఉన్న చెట్టుకు పొట్టు ఉండేదని, తర్వాత విగ్రహం ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఇక్కడ శాశ్వత నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. దీని వలన కార్గో కార్యాలయంలోనికి వచ్చే ప్రయాణికులకు, సిటీ బస్టాప్‌కు రాకపోకలు సాగించే వారికి, ఆర్టీసీ హౌసింగ్ వచ్చే అధికారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

ఆలోచనలు ఆచరణలో పెడితే విజయం

చిట్టినగర్: ప్రపంచాన్ని మార్చే శక్తి యువతలో ఉందని.. వారి ఆలోచనలను ఆచరణలో పెడితే విజయాలు సాధ్యం అవుతాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రాంజీ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే, ప్లేస్‌మెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యను మించిన శక్తి ప్రపంచంలో మరోటి లేదన్నారు. యువత సాంకేతికత, భావవ్యక్తీకరణ, సృజనాత్మకతను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వారి ఆలోచనలు, కార్యాచరణలు దేశ దిశనే మార్చగలవని అన్నారు. అధునాతన సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి మాత్రమే చదువుకు పరిపూర్ణత్వం తీసుకు వస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయిలో 17 కోర్సుల్లో 579 పట్టాలు, ప్లేస్‌మెంట్‌లో 389 మంది డిగ్రీ విద్యార్థులకు, 124 మంది పీజీ విద్యార్థులకు పట్టాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్య, లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాళ్లు ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణా వర్సిటీ ఉపకులపతి రాంజీ

సారె సమర్పణకు పోటెత్తిన భక్తులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు ఆషాఢ సారెను సమర్పించేందుకు శనివారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. దీంతో అంతరాలయ దర్శనాన్ని ఆలయ ఈవో కె.శీనానాయక్ నిలిపివేయించారు. రద్దీ అధికంగా ఉండడంతో సామాన్య భక్తులు అమ్మవారిని త్వరితగతిన దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర భవానీ దీక్షాసేవా పీఠం అధ్యక్షుడు పులపా మల్లేశ్వరరావు గురుభవానీ ఆధ్వర్యంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. పాతబస్తీ 1వ పట్టణ పోలీసు స్టేషన్, వినాయక ఆలయం మార్గం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. వారందరికీ మహామండపం 6వ అంతస్తులో సారె సమర్పణ బృందాలు ఆశీర్వచనం అందజేసి ఉచిత ప్రసాదాన్ని అందజేశాయి.

ఇంద్రకీలాద్రి ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయిలా..

జాతరలా ఊరేగింపు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పించేందుకు భక్తులు నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. గొల్లపాలెంగట్టు క్వారీ ప్రాంతానికి చెందిన డీజే దుర్గారావు ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టుచీర, పసుపు, కుంకుమ, పండ్లు, పూలు, గాజులు, మిఠాయిలు సారెగా తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై దుర్గమ్మ విగ్రహాన్ని సాక్షాత్కరించారు. వివిధ రకాల డప్పులు, డీజే మ్యూజిక్, బాణ సంచాలతో సాగిన ఊరేగింపులో అమ్మవారి వేషధారణలో రాక్షస సంహారం రూపకం భక్తుల్ని విశేషంగా ఆకట్టుకుంది. అమ్మ సన్నిధికి చేరుకుని సారె సమర్పించారు.

సారె ఊరేగింపుగా తీసుకొస్తూ..

కనులవిందుగా నృత్య ప్రదర్శన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలను ప్రోత్సహించే ఆదిపరాశక్తి దుర్గమ్మ అని భక్తులు కొనియాడారు. జగన్మాతకు నృత్య కళార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ కళావేదికపై రాజమండ్రికి చెందిన శ్రీలలిత కళాప్రియ నృత్య నికేతన్ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నృత్య కళార్చన నిర్వహించారు. నాట్యాచారిణి కె.నవ్య ఆధ్వర్యంలో విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలు ఆలపించారు. 20 మంది లయబద్ధంగా నృత్యం ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం నృత్య కళా బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదాలను, చిత్రపటాలను ఆలయ అధికారులు అందజేశారు.

యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

భవానీపురం, న్యూస్‌టుడే: యువత క్రీడలపై దృష్టి సారించాలని, శారీరకంగా దృఢంగా ఉండాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. విజయవాడ తోలుబొమ్మలాట ధాత్కర్ ఆధ్వర్యంలో భవానీపురంలోని బబ్బూరి మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. యువత ఆటలు ఆడడం వలన ఆరోగ్యంగా ఉండడంతో పాటు.. మానసికంగా దృఢంగా ఉండవచ్చని తెలిపారు. చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ నైపుణ్యం సాధించాలని పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా కోడూరు, పల్నాడు జట్లకు మధ్య జరిగిన ఫైనల్స్‌లో కోడూరు జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన కోడూరు జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పల్నాడు జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. మాజీ కార్పొరేటర్ ఖాదర్, నాయకులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న సుబ్బారావు

'సమన్వయంతో ముందుకు సాగాలి'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆషాఢ సారె సమర్పణ, రానున్న రోజుల్లో శ్రావణమాసం కార్యక్రమాలతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆలయ ఈవో కె.శీనానాయక్ అన్నారు. ఆలయంలోని తన ఛాంబర్‌లో శనివారం పశ్చిమ మండలం ఏసీపీ దుర్గారావు, మరో ఏసీపీ రామకృష్ణలతో పాటు ఆలయ సిబ్బంది, వైదిక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు కొన్ని గంటల్లోనే నగరానికి చేరుకుని కుమ్మరిపాలెం సెంటర్ నుంచి దేవస్థానానికి చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని, వారంతా ఇబ్బంది పడుతున్నారని.. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని పోలీసులను కోరారు. టోల్‌గేట్ మార్పు చేసే అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. తదుపరి సమావేశాల్లో నిర్ణయం తీసుకుందామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు, కనకదుర్గా నగర్, దుర్గాఘాట్‌లలో సమాచార కేంద్రాలు, భక్తుల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణ, కొండ దిగువనే పలు సౌకర్యాల కల్పనపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు, సహాయ కమిషనర్ రంగరావు, ఆలయ ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు, ఆలయ అధికారులతో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

వైద్యులు కావాలని లేఖ

విజయవాడ వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై అత్యవసర సమయాల్లో భక్తులకు సేవలు అందించే ఉచిత వైద్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉంది. దేవస్థానం రాజగోపురం ముందు ఉన్న వైద్య కేంద్రంలో ప్రస్తుతం ఒక ఆర్ఎంపీ, ఇద్దరు ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు. షిఫ్టుల ప్రకారం అర్హతగల వైద్యులను నియమించేందుకు దేవస్థానం అధికారులు జిల్లా వైద్యాధికారులకు లేఖ రాసినట్లు సమాచారం. ప్రస్తుతం సిబ్బంది కొరతతో ఆలయంలో వైద్య సేవలు అందడం లేదు. ముగ్గురు వైద్యులు, తగినంత నర్సింగ్ సిబ్బందిని కేటాయించాలని.. అత్యవసర సేవల నిమిత్తం కేటాయించాలని ఆలయ అధికారులను భక్తులు కోరుతున్నారు.

న్యూజనరేషన్ ఆర్గనైజేషన్‌కు అవార్డు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీలోని న్యూజనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థకు స్వామి వివేకానంద ఆదర్శ రత్నసమాన్ అవార్డును. వర్టి వెల్నెస్ ఫౌండేషన్ అనే సామాజిక సేవా సంస్థ ప్రకటించిందని ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సాయి వినయ్‌కుమార్ శనివారం తెలిపారు. 16 సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గానూ అవార్డును వచ్చిందని.. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఈ వార్డు స్ఫూర్తిగా ఉంటోందన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్‌లోని పిల్లలు, సభ్యులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

ఆనందోత్సవంలో సాయి వినయ్‌కుమార్, సంస్థ సభ్యులు, చిన్నారులు

'రెండో ఘాట్‌రోడ్డుకు తితిదే సహకారం కోరాం'

తిరుమల, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మ ఆలయం రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి తితిదే సహకారం కోరినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావుతో చర్చల అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గంలో ఓ దాత రెండెకరాల భూమిని తితిదేకు విరాళంగా ఇచ్చారని, సదరు భూమిని లీజుపై కేటాయిస్తే మల్టీలెవల్ కార్ పార్కింగ్, డార్మెటరీలు, రెండో ఘాట్‌రోడ్డు నిర్మించే అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో 599 మంది వేదపండితులు నిరుద్యోగులుగా ఉండగా ప్రభుత్వం వీరికి నెలకు రూ.3,000 భృతి చెల్లింపును ప్రారంభించిందని, తితిదే సైతం ఇందులో భాగం కావడం, సమన్వయంపై చర్చించాలని తితిదే ఛైర్మన్‌కు సూచించామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు తితిదే నుంచి దేవాదాయ శాఖకు కామన్ గుడ్ ఫండ్ కింద రూ.40 కోట్లు చెల్లించాలని నిర్ణయించారని, తితిదే ఆదాయం నుంచి తొమ్మిది శాతం తీసుకోవాలా లేక సంవత్సరానికి కొంత మొత్తం తీసుకోవాలా అనే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. ✦ శ్రీవాణి ట్రస్టు ఆలయాల నిర్మాణానికి రూ.147 కోట్లు విడుదల చేయాల్సి ఉందని, దీనిపై చర్చించగా గతంలో విడుదల చేసిన రూ.107 కోట్లకు యూసీలు రాలేదని, ఆలయాలకు మరో రూ.11 కోట్లు నిధులు రావాల్సి ఉందని, వీటన్నిటికీ యూసీలు సమర్పించగానే విడుదల చేస్తామని తితిదే అధికారులు స్పష్టం చేశారన్నారు. శ్రీవాణి ద్వారా గతంలో గిరిజ, మత్స్యకార, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఆలయాలకు గతంలో రూ.10 లక్షలు ఇచ్చేవారని ప్రస్తుతం నిర్మాణ వ్యయం పెరిగిన నేపథ్యంలో రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున కేటాయించేలా ప్రతిపాదనలు చేయనున్నట్లు తెలిపారు. ✦ తితిదేలో అన్యమత ఉద్యోగులు ఉన్నది వాస్తవమని, వారిని ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను గుర్తించి అందులోకి పంపే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. హథీరాంజీ మఠం ఆస్తుల పరిరక్షణకు చట్టబద్ధమైన వ్యవస్థను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రస్తుతానికి హథీరాంజీ మఠానికి శాశ్వత ఫిట్‌పర్సన్ లేరని, త్వరలోనే నియమించి ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలి

భవానీపురం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు భారాలను మోపొద్దని సీపీఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో భవానీపురం హెచ్‌బీకాలనీలోని సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న సెకీ ఒప్పందాలను రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను నిలిపివేస్తామని ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల రద్దు, స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని నిలిపివేయకపోతే ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. వినియోగదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను విద్యుత్తు శాఖ అధికారులకు సమర్పించారు. నాయకులు నారాయణ, సుబ్బారెడ్డి, మస్తాన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పాత్రికేయులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : నిద్రాహారాలు మాని ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. విప్ ఉమా ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఎన్నో ఆసుపత్రులు ఉన్నప్పటికీ.. బసవతారకం ఆసుపత్రికి ఒక ప్రత్యేకత ఉందని చెప్పారు. ఆదాయ ఆర్జనతో కాకుండా సేవాభావంతో ఉచిత సేవలు అందించడం అభినందనీయం అన్నారు. వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఈ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శిబిరంలో మెమోగ్రాఫ్ గర్భాశయ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, ఎస్.కె.బాబు, చందు జనార్దన్, చావా రవి, దారం వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, దాసరి నాగరాజు, జర్నలిస్టులు.. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సినిమాలు

❖ **వర్జిన్ బాయ్స్:** స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), పీవీపీ మాల్(బందరు రోడ్డు), సాయిరామ్(వన్‌టౌన్) ❖ **దీర్ఘాయుష్మాన్‌భవ:** పీవీఆర్ మాల్(బందరురోడ్డు) ❖ **తమ్ముడు:** శైలజ, జీ-3(రాజ్-యువరాజ్), మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్ట్రీన్స్, రవీంద్ర సినిమాస్ (పాయకాపురం), రామ్ సినిమాస్ (గుణదల), సాయిరామ్, సౌమ్య (వన్‌టౌన్), స్వాతి (భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్ (బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్ (పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ❖ **కన్నప్ప:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), సాయిరామ్, స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ❖ **మార్గన్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), సాయిరామ్, స్వాతి(భవానీపురం), లైలామాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ❖ **కుబేరా:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్ట్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన విద్యాధరపురం కబేళా సెంటర్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలిలా ఉన్నాయి.. కృష్ణలంక రెహమాన్‌వీధిలో మహ్మద్ అబ్దుల్లా కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతని సోదరుడైన ఆసీమ్‌ఖాన్(28) ద్విచక్రవాహనంపై శనివారం మధ్యాహ్నం వెళ్తుండగా విద్యాధరపురం కబేళా సెంటర్ వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న మహ్మద్ అబ్దుల్లా సంఘటనా స్థలానికి వెళ్లి ఆసీమ్‌ఖాన్‌ను విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. అక్కడ చికిత్స పొందుతూ ఆసీమ్‌ఖాన్ సాయంత్రం మృతి చెందాడు. భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మురుగు కాలువకు మరమ్మతులు చేయండి

చిట్టినగర్, న్యూస్‌టుడే: భీమనవారిపేట నాగమ్మసత్రం ఎదురు వీధిలో కాలువ దెబ్బతింది. కొండపై నుంచి వచ్చే మురుగు, చెత్త అక్కడ పేరుకుపోతోంది. దుర్వాసనతో పాటు దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కాలువకు మరమ్మతులు చేసే వరకు పారిశుద్ధ్య కార్మికులు రెండు పూటలా కాలువలో వ్యర్థాలను తొలగించి, పరిశుభ్రం చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

ధ్వంసమైన కాలువ

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

భూగర్భ డ్రైనేజీ శుభ్రం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: న్యూరాజరాజేశ్వరి పేట సాయిబాబా ఆలయ సమీపంలోని యూజీడీ పొంగుతోందని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా యూజీడీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించారు. తమ సిబ్బందితో మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

? ప్రధాన ఏలూరు రోడ్డు సీతారాంపురం సిగ్నల్ కూడలి వద్ద చెత్త పేరుకుపోయింది. ప్రధాన రహదారిలోనే పరిస్థితి ఇలా ఉంటే.. అంతర్గత రోడ్లలో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అధికారులు స్పందించి వెంటనే చెత్త తొలగించాలి. **- సామాజిక వేత్త, విజయవాడ**
✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- సీహెచ్ బాబూశ్రీనివాస్, ఏఎంహెచ్‌వో, వీఎంసీ - సీతారాంపురం, న్యూస్‌టుడే**

? మధురానగర్ మెయిన్ రోడ్డులో గత వారం రోజులుగా డ్రైనేజీ ఓపెన్‌గా ఉంది. ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు దుర్వాసన వస్తోంది. **- ఎ.మోహన రావు, స్థానికుడు**
✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు నాయక్, ఏఈ, వీఎంసీ**

? ప్రకాష్ నగర్ యూనియన్ బ్యాంకు వద్ద మంచినీటి పైపు లైను లీకవుతోంది. నీళ్లు వృథాగా పోవడమే కాకుండా రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. **- ఎ.మోహనరెడ్డి, స్థానికుడు**
✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- వి.మాధవ్, ఏఈ, వీఎంసీ**

? అజిత్‌సింగ్‌నగర్ షీఎస్‌టీ కాలనీ 110 బ్లాక్ వద్ద కొందరు చెత్త పడవేస్తున్నారు. చెత్తను వేయకుండా చర్యలు తీసుకోగలరు. **- ప్రభాత్, స్థానికుడు**
✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- సీహెచ్.బాబూ శ్రీనివాస్, ఏఎంహెచ్‌వో, వీఎంసీ**

? సూర్యారావుపేట పీసీపాలెం వీధిలో గత మూడు నెలలుగా మున్సిపల్ వాటర్ రావడం లేదు. కార్పొరేషన్ వారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. **- జూపూడి బసవేశ్వరరావు, స్థానికుడు**
✔ నూతన పైప్‌లైన్ వేశాం. దానికి కనెక్షన్ ఇవ్వకపోవాల్సి ఉంది. **- దుర్గాభవాని, ఏఈ, వీఎంసీ**
- న్యూస్‌టుడే, సీతారాంపురం

వినికిడి పరికరాల అందజేత

పాయకాపురం, న్యూస్‌టుడే: పాతరాజీవ్‌నగర్‌లోని ఇద్దరు మహిళలకు వినికిడి సమస్య ఉందని, వారికి పరికరాలు కావాలని స్థానిక తెదేపా నేతలు విజ్ఞప్తి చేశారు. వారు.. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన.. శనివారం ఆ ఇద్దరి మహిళలకు రూ.పదివేలు విలువ చేసే చెవి వినికిడి పరికరాలను అక్కడ వెళ్లి అందజేశారు. లబ్ధిపొందిన వారు.. ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బల్లా వైకుంఠం, కె.శ్రీనివాసరావు, పెద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సోనీ నూతన మోడల్స్ ఆవిష్కరణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: జపనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజమైన సోనీ కంపెనీ నుంచి నూతన మోడల్స్ విపణిలో అందుబాటులోకి వచ్చాయి. అందులో బ్రావియా 5 టీవీ, బ్రావియా సిస్టమ్ 6 హోమ్ థియేటర్, బ్రావియా బార్ 6 సౌండ్‌బార్ మోడల్స్‌ను సోనోవిజన్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ మూర్తి, సోనీ ఇండియా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ అయ్యప్పన్, డిప్యూటీ మేనేజర్ భాస్కర్ విజయవాడ టాకీస్ సోనో విజన్ షోరూమ్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుసంధాన పనుల్లో తాత్సారం

డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ప్రారంభం ఎప్పుడో?

మధురానగర్, న్యూస్‌టుడే

దేవీనగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పనులు.. ఒక అడుగు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అనే చందంగా తయారయ్యాయి. సమీపంలోని నాలుగు కాలనీల ప్రజలకు ఉపయోగపడే ఈ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణం పూర్తయి ఏడాది కావొస్తోంది. కానీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చేశారు. కానీ మురుగునీటి పంపింగ్‌కు అవసరమైన అనుసంధాన పనులు జరగలేదు. రూ.10 కోట్లు ఖర్చు చేసినా.. ఉపయోగం లేకుండా పోయింది.

నిర్మాణం పూర్తయిన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్

రైల్వేశాఖ అనుమతి ఇచ్చినా..

దేవీనగర్‌లోని డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌ను అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీలో ఉన్న డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌కు అనుసంధానం చేయాల్సి ఉంది. ఇక్కడి నుంచి మురుగు నీటిని వాంబేకాలనీలోని పంపింగ్ స్టేషన్‌కు తరలించి, అక్కడ శుద్ధి చేస్తారు. వ్యర్థాలను వడపోసి మిగిలిన నీటిని పక్కనే ఉన్న గడ్డి భూములకు వదులుతారు. అనుసంధానం చేయాలంటే మధ్యలో విశాఖపట్నం రైల్వే ట్రాక్ ఉంది. దీని కింద నుంచి పైపులైను వేయాలి. దీనికి రైల్వేశాఖ అనుమతులు కూడా ఇచ్చేసింది. గుత్తేదారు ఎంపిక పూర్తయినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. నగరపాలక సంస్థలో పూర్తి స్థాయి ఈఈ లేక ఇన్‌ఛార్జులతో నడిపిస్తోంది. పనుల పర్యవేక్షణ లేక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి.

కాలనీ పేరు	జనాభా (సుమారు)
గద్దె వెంకటరామయ్యనగర్	2000
దావు బుచ్చయ్యకాలనీ	1500
వినాయక్‌నగర్	2000
దేవీనగర్	1500

బుడమేరులోకి వదిలేస్తూ...

రెండు పంపింగ్ స్టేషన్ల మధ్య అనుసంధానం జరగకపోవడంతో పైపులైన్లలో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. దీంతో ఒక చోట మోటారు పెట్టి బుడమేరులోకి వదులుతున్నారు. డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పక్కనే ఎవరికీ కనిపించకుండా పైపులైను వేసి.. మురుగునీటిని బుడమేరులోకి పంపించే ఏర్పాట్లు చేశారు. భూగర్భ డ్రైనేజీ మురుగును శుద్ధి చేయకుండా బుడమేరులో వదిలితే.. పరిసర ప్రాంతాలు దుర్వాసనతో నిండిపోతాయి. ఇప్పటికే కాలుష్య కాసారంగా మారిన బుడమేరు మరిన్ని సమస్యలు తెచ్చి పెడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుసంధాన పనులు జరగకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోందని.. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి.. డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మోటారుతో మురుగునీటిని ఎత్తిపోస్తూ..

నాలుగు కాలనీలకు ఉపయోగం

డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌తో ప్రధానంగా నాలుగు కాలనీలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. వీటి పరిధిలో ఇటీవల జనాభా కూడా పెరిగారు. వీరిందరికీ ఇదే కీలకంగా మారింది.

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సమీపంలోని ప్రజాప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో ఈ సంస్థ ద్వారా సుమారు 1200 మందికి బ్యాగులు అందజేశారని కొనియాడారు. వారి బంగారు భవిష్యత్తుకు ఎన్జీవోల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజా ప్రగతి సంస్థ, సహకరించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. మాజీ కార్పొరేటర్ పిరియ జగదంబ, ప్రజా ప్రగతి ట్రస్టు ఛైర్మన్ శ్రీనివాసులు, సౌజన్య, గౌరీ, 63, 62 డివిజన్ల క్లస్టర్ ఇన్‌ఛార్జి బత్తుల కొండ, 58వ డివిజన్ అధ్యక్షులు కూర్మాపు దుర్గారావు, ఇన్‌ఛార్జి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

రుణాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విజయవాడ ఎంజీరోడ్డులోని శేషసాయి కల్యాణ వేదికలో ఆదివారం రొటా ఫైన్ ఎక్స్‌పో-2025 నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షుడు వి. చంద్రశేఖర్, కార్యదర్శి పి.వసంత్‌కుమార్, ఛైర్మన్ పెనుగొండ సతీష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్‌లు, గృహ రుణాలు, బీమా, బంగారు, ఎంఎఎస్ ఎంఈ తదితర సంస్థల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ప్రజలు అడిగే సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 7 గంటల వరకు జరిగే ఈ ఎక్స్‌పోలో ప్రవేశం ఉచితం అని తెలిపారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు వైద్యానికి ఎల్‌ఓసీ పత్రాన్ని భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం శనివారం అందజేశారు. గర్భాశయ సమస్యతో బాధపడుతున్న భవానీపురం ఏకలవ్యనగర్‌కు చెందిన కుమారికి రూ.4లక్షల విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని పశ్చిమ శాసనసభ్యుడి కార్యాలయంలో అందించారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బాల బాలికల్లో ప్రతిభ గుర్తించి, ప్రోత్సహించాలని నాట్యాచార్యుడు ఉమామహేశ్వర పాత్రుడు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులకు వెంకటేశ్వర, శివనంది, స్వర్ణ నంది పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయ నృత్య కళలను పరిరక్షించుకోవాలని కోరారు. సంగీత విద్వాంసుడు కుమార సూర్యనారాయణకు కళారత్న పురస్కారం ప్రదానం చేశారు. నాట్యాచార్యుడు ఘంటసాల పవన్‌కుమార్, మాగలూరి త్రినాధాచారి, కుమార్, పెదప్రోలు భావన తదితరులు పాల్గొన్నారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న ప్రోటోకాల్ పర్యవేక్షకుడు విక్రమ్

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. సీతమ్మధారకు చెందిన బి.నాగేశ్వరరావు రూ.1,00,116, విజయవాడలోని రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన డి.శ్రీనివాస అరవింద్ వర్మ, ప్రియాంక దంపతులు రూ.1,01,116 విరాళాలను నగదు రూపంలో సమర్పించారు. అధికారులు దాతల కుటుంబాలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

వృద్ధుడికి సంక్షేమ పథకాల కరపత్రం ఇస్తున్న విప్ ఉమామహేశ్వరరావు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

మధురానగర్, సూర్యారావు పేట, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి, అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం గుణదల 1వ డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం చేపట్టారు. ఆదర్శనగర్‌కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి అందిస్తున్నామని తెలిపారు. గుణదల పైవంతెనపై మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి కేంద్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చించామని చెప్పారు. రైల్వే అధికారుల సహకారంతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆడబిడ్డ పథకం ద్వారా త్వరలో ప్రతి మహిళకు ఏడాదికి రూ.18వేలు అందిస్తామని తెలిపారు. దేవతోటి నాగరాజు, కొమ్మినేని సురేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

సూర్యారావుపేటలో... సూర్యారావుపేటలో తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పాలనతో కరపత్రాలను అందించారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం ప్రజలకు అందిస్తున్నామని.. ఎక్కడకు వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారని వివరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతాయన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమా నేతృత్వంలో అభివృద్ధి శరవేగంగా పరుగులు తీస్తోందన్నారు.

సూర్యారావుపేటలో బాలస్వామి..

తప్పని ట్రాఫిక్ వెతలు

అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్‌లో కొందరు వాహనదారులు అపసవ్య దిశలో ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది పట్టించుకోవడం లేదని, రాంగ్‌రూట్‌లో వస్తున్న వారిని నియంత్రించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

నమ్మండి.. ఇక్కడ స్తంభం ఉంది..!

స్థానిక 60వ డివిజన్ వాంబే కాలనీ 'ఎ' బ్లాక్ సమీప రహదారిలో విద్యుత్తు స్తంభానికి చెట్ల కొమ్మలు అలముకున్నాయి. వీధి దీపం వెలుగులకు కొమ్మలు అడ్డం కావడంతో చీకటి పడితే రహదారి అంధకారంగా మారుతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి కొమ్మలను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

కూలేందుకు సిద్ధం..!

స్థానిక 25వ డివిజన్ సీతారాంపురం మల్లెల శ్రీరామ్మూర్తి వీధిలో డోర్ నం: 30-15-34 వద్ద గల బీఎస్‌ఎన్‌ఎల్ టెలిఫోన్ స్తంభం ప్రమాదకరంగా మారింది. స్తంభం కింది భాగంలో తుప్పు పట్టి పాడైపోయింది. పడిపోయే పరిస్థితిలో ఉన్న స్తంభాన్ని ప్రమాదాలు జరగక ముందే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, సీతారాంపురం

మురుగు నీటితో ఇబ్బందులు

సత్యనారాయణపురం, ముదిగొండ వారి వీధిలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు ప్రవహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో హోటల్ ఉండడంతో దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాంధీనగర్**

ఆర్థోలో అత్యాధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఆర్థోలో అత్యాధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి ఎ.శ్రీనివాస్ వైద్య విద్యార్థులకు వివరించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆర్థో విభాగంలో శనివారం 'సా బోన్ ప్రాక్సీమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్లకు' సంబంధించిన అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏవీ రావు హాజరై.. విద్యార్థులకు సూచనలు చేశారు.

పేదలకు అన్నదానం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : కళ్ళే లలిత ట్రస్టు ఆధ్వర్యంలో లలిత జ్ఞాపకార్థంగా గత 45 నెలలుగా ప్రతి నెలా 12వ తేదీన అన్నదానం చేస్తున్నారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్‌లో ట్రస్టు అధ్యక్షుడు నాగేశ్వరరావు ఈ కార్యక్రమం నిర్వహించారు. లలిత ఆత్మకు శాంతి కలగాలనే ఉద్దేశంతో పేదలకు అన్నదానం చేస్తున్నామని ఆయన వివరించారు. డైరెక్టర్లు సీతా మహాలక్ష్మి, జయదుర్గ, మేఘవాణి, ముప్పూరి హరీష్, ఎం.అశ్విన్, జి.ధ్రువన్ పాల్గొన్నారు.

వడ్డిస్తున్న నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కుమారుడు కనిపించడం లేదని తల్లి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద మహబూబ్ సుభానీ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. బ్యాగులు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లిన సుభానీ తిరిగి రాలేదు. అప్పటి నుంచి చుట్టుపక్కల, బంధువులను విచారించిన ఆచూకీ లభించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాత్రికేయులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : నిద్రాహారాలు మాని ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. విప్ ఉమా ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఎన్నో ఆసుపత్రులు ఉన్నప్పటికీ.. బసవతారకం ఆసుపత్రికి ఒక ప్రత్యేకత ఉందని చెప్పారు. ఆదాయ ఆర్జనతో కాకుండా సేవాభావంతో ఉచిత సేవలు అందించడం అభినందనీయం అన్నారు. వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఈ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శిబిరంలో మెమోగ్రాఫ్ గర్భాశయ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, ఎస్.కె.బాబు, చందు జనార్దన్, చావా రవి, దారం వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, దాసరి నాగరాజు, జర్నలిస్టులు.. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ ఎస్.కృష్ణకాంత్ తెలిపారు. వృక్షశాస్త్రం (1), ఆర్థికశాస్త్రం (ఉర్దూ మీడియం, 1), తెలుగు (2), రసాయన శాస్త్రం (2), కామర్స్ (1), భౌతిక శాస్త్రం (1) పోస్టులు ఉన్నాయని చెప్పారు. సంబంధిత సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. అన్ని విద్యార్హత నకళ్లు, పాన్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో జతపరిచిన మూడు సెట్ల దరఖాస్తులను ఈ నెల 16వ తేదీలోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 18న డెమో, ఇంటర్వ్యూ ఉంటుంది. నెలకు రూ.27వేలు గౌరవ వేతనం అందజేస్తామని ఆయన తెలిపారు.

రాధానగర్ జూనియర్ కళాశాలలో..

పాయకాపురం, న్యూస్‌టుడే : పాయకాపురం రాధానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుడి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జె.సంధ్యా మాధూరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సంస్కృతం పోస్టు ఖాళీగా ఉందని చెప్పారు. అందులో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి 50శాతం మార్కులుపైన సాధించిన వారందరూ అర్హులని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థుల ఈ నెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తులు కళాశాల కార్యాలయంలో అందజేయాలని కోరారు. 16వ తేదీ సాయంత్రం ధ్రువీకరణ పత్రాల పరిశీలన, ఇంటర్వ్యూలు ఉంటాయని వివరించారు.

సారె తీసుకువెళుతున్న రాయల్ క్లబ్ నారీ శక్తి సభ్యులు

దుర్గమ్మకు సారె సమర్పణ

మధురానగర్, న్యూస్‌టుడే : ఆషాఢమాసం సందర్భంగా నగరానికి చెందిన రాయల్ క్లబ్ నారీ శక్తి ఆధ్వర్యంలో శనివారం కనకదుర్గమ్మకు సారె సమర్పించారు. అధ్యక్షురాలు ఏపుగంటి లక్ష్మీ అపర్ణ ఆధ్వర్యంలో 60 మంది మహిళలు శ్రీనగర్‌కాలనీ నుంచి అమ్మవారి విగ్రహం, సారె తీసుకుని ఊరేగింపుగా బయలుదేరారు. దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఆషాఢ మాస సారె సమర్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కెంబూరి భవానీ, దాసరి సుజాత, గౌరిశెట్టి భవానీ, బాకీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు కావాలని లేఖ

విజయవాడ వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై అత్యవసర సమయాల్లో భక్తులకు సేవలు అందించే ఉచిత వైద్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉంది. దేవస్థానం రాజగోపురం ముందు ఉన్న వైద్య కేంద్రంలో ప్రస్తుతం ఒక ఆర్ఎంపీ, ఇద్దరు ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు. షిఫ్టుల ప్రకారం అర్హతగల వైద్యులను నియమించేందుకు దేవస్థానం అధికారులు జిల్లా వైద్యాధికారులకు లేఖ రాసినట్లు సమాచారం.

మారినట్టే మారి..!

పెరుగుతున్న శిరస్త్రాణం కేసులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

విజయవాడ నగరంలో శిరస్త్రాణం లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న వారి సంఖ్య నెమ్మదిగా పెరుగుతోంది. ఒకప్పుడు అది లేకుండా ద్విచక్ర వాహనంపై రోడ్డు మీదకు వచ్చేందుకు వాహన చోదకులు జంకేవారు. దీంతో శిరస్త్రాణం ధరించిన వారితో రహదారులు కనిపించేవి. వినియోగం పెరగడంపై న్యాయస్థానాలు సైతం సంతృప్తి వ్యక్తం చేశాయి. పోలీసులకు కితాబు ఇచ్చాయి. తాజాగా ఉన్న గణాంకాలను పరిశీలిస్తే.. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకు నమోదైన కేసులను పరిశీలిస్తే జూన్‌లో ఎక్కువగా నమోదయ్యాయి. తాజాగా జులై నెలలో కేసుల సంఖ్య తగ్గుతోంది.

2025లో నమోదైన కేసులు

నెల	సంఖ్య
మార్చి	1,517
ఏప్రిల్	2,194
మే	6,615
జూన్	10,972
జులై	2,726

(10 వరకు)

ఉన్నా పెట్టుకోని వారు కోకొల్లలు

శిరస్త్రాణంపై వాహన చోదకుల్లో అవగాహన పెరిగింది. కానీ పోలీసుల తనిఖీలు గతంలో వలే ఉద్ధృతంగా లేకపోవటంతో పెట్టుకోవటం లేదు. కొంత మంది ద్విచక్ర వాహనానికి తగిలిస్తున్నారు. పోలీసుల తనిఖీలను గమనించి అప్పటికప్పుడు ఆపి తలకు పెట్టుకుని వెళుతున్నారు. ఒక్కోసారి పెట్టుకోకుండానే దొరికిపోతున్నారు. వీరికి పోలీసు అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చి.. ధరించేలా ప్రోత్సహిస్తున్నారు.

చోదకుడికి అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రామారావు

కుటుంబం గురించి ఆలోచిస్తే..

ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లాలి. ఇంట్లో తన కోసం ఎదురు చూసే ఒక కుటుంబం ఉందని ప్రతి వాహన చోదకుడు గుర్తుంచుకోవాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. తన మీద ఆధారపడి భార్య, పిల్లలు ఇంటి వద్ద ఉన్నారని.. తల్లిదండ్రులకు తనొక్కడే ఆధారమని బిడ్డలు గుర్తుంచుకుంటే.. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటిస్తారంటున్నారు పోలీసులు. ప్రమాదం జరిగిన తర్వాత బాధ పడే కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. అందుకే పోలీసు తనిఖీల్లో పట్టుబడితే వారికి కౌన్సెలింగ్ చేస్తున్నామని చెబుతున్నారు. జరిమానాలు విధిస్తే మారతారని అనుకోమని.. వారిలోనే మార్పు రావాలని పేర్కొంటున్నారు. తనిఖీలు చేస్తుంటేనే పెట్టుకుంటామనంటే సరికాదంటున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో చెక్

పోలీసు అధికారులు తనిఖీలు చేసి శిరస్త్రాణం లేని వారిపై కేసులు నమోదు చేస్తుంటారు. అయితే వారికి వీఐపీ బందోబస్తులుంటాయి. ఈ క్రమంలో తనిఖీలు చేయలేకపోవచ్చు. తనిఖీలు లేవని హెల్మెట్ ధరించకపోతే ప్రమాదాలు కొని తెచ్చుకున్నట్లే అని అంటున్నారు. ఈ క్రమంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో.. జరిమానాలు విధించాలని పలువురు సూచిస్తున్నారు. నగరంలో అన్ని కూడళ్లలో సీసీ కెమెరాలున్నాయి. శిరస్త్రాణం లేని వాహన చోదకులను గుర్తించి.. ఆటోమెటిగ్గా చలానా పంపే వెసులుబాటు ఉంది. దీన్ని నగర వ్యాప్తంగా అమలు చేసి.. ఉల్లంఘన నమోదైన సెకన్ల వ్యవధిలోనే చరవాణికి కేసు నమోదు చేసినట్లు సందేశం పంపితే.. చాలా మందిలో మార్పు వస్తుందని పోలీసు అధికారులు అంటున్నారు. తద్వారా ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరిస్తారు. ప్రమాదాల బారిన పడకుండా ఉంటారు. ఆ దిశగా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రకటన

నా క్లయింటు అయిన ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పటమట, అచ్చమ్మ బజారు, డోర నెం. 58-1-4రు కాపురస్తులు యినుగురి (లేటు) నారాయణ గారి కుమారుడు యినుగురి చిన్న నారాయణ గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటు ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కుందావారి కండ్రిక, సుభాష్ చంద్రబోస్ నగర్, ప్లాటు నెం.550రు కాపురస్తురాలు బొడ్డు వెంకట అప్పల బదరీనారాయణ గారి భార్య బొడ్డు లావణ్య గారి వలన వారి తాలూకు క్రింది షెడ్యూలాస్తిని క్రయమును పొంది, కొంత సొమ్మును అడ్వాన్సుగా చెల్లించి, ఒక విక్రయ ఇరారు అగ్రిమెంటును వ్రాయించుకొనియున్నారు. సదరాస్తిని బొడ్డు లావణ్య గారు మొహ్మద్ ఖాన్ గారి భార్య పఠాన్ సోనియ ఖాతుం అలియాస్ మొహ్మద్ సోనియ గారి నుండి విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం. 8132/2024రుగా రిజిష్టరు కాబడిన దస్తావేజు ద్వారా వారికి సంక్రమించియున్నది. బొడ్డు లావణ్య గారికి విక్రయించిన మొహ్మద్ సోనియ గారి పేరు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వారిచే రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నందు పఠాన్ సోనియ ఖాతుంగా వుండియున్నది. కావున సదరాస్తిని నా క్లయింటు క్రయమును పొందుటకు ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు వున్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ రిజిష్టరు పోస్టు ద్వారా యీ తేదీ లగాయతు 15 రోజులలోగా తెలుపగలరు. గడువు దాటిన తదుపరి వచ్చిన క్లయిములు నా క్లయింటును గానీ, షెడ్యూలాస్తిని గానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, నున్న సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, కుందా వారి కండ్రిక, ఎస్.యస్.సి. బోస్ నగర్లో గల ఆస్తికి కుందా వారి కండ్రిక గ్రామ ఆర్.యస్.నెం. 65/1ఎ రు, ప్లాటు నెం. 1361రు, అసెస్మెంట్ నెం. 1073080164రు, సమీప డోరు నెం. 78-28-35ఎ ర్లు దాఖలా చ.గ. 40-0లు స్థలము, సదరు స్థలములోని ఆర్.సి.సి. డాబా కట్టడములకు **హద్దులు: తూర్పు :** ప్లాటు నెం. 1384రు, **దక్షిణం :** ప్లాటు నెం. 1360రు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం. 1362రు. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 40-0లు లేక చ.మీ. 33.44లు స్థలము, సదరు స్థలములోని ఆర్.సి.సి. డాబా కట్టడములు, వగైరా యావత్తు వసరులతో సహా గల ఆస్తి.

పల్లెర్ల నరసారెడ్డి, అడ్వకేట్, B.com, LLB
Plot No: 973, New Rajiv Nagar, Payakapuram, Vijayawada-15.
Cell No: 97037 22999, 93925 92999

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

TATA 10 Tyre Tippers 2021 Model, Signa 2825, BS6- 4 Nos Good Condition For Sale ✆ 99496 60655

Sale: Nissan Sunny XL Diesel 2013 Model, Silver Colour, Fancy No, Prestine Condition (Owner). ✆ 80088 34949.

Ritz-2011- Diesel Single hand driving for Doctor. Full running condition for sale. ✆ 98485 27675.

Isuzu D Max 2022 Model, for sale, 2 seater, Single hand, Less driven, full condition. ✆ 99626 64599.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted CFA, SS, Stockists for Sri Krishna Foods (Chennai). Basmati Rice, Edible Oils. Ph: 6303870995, 9063621535.

BUSINESS OFFER

A well Established Printing & Packaging Company with Strong Market Presence and a proven Track record is looking for Working Capital Partners. Attractive return on investment guaranteed. wcinvestor2526@gmail.com ✆ 98666 46895, 89782 95678.

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

FOR SALE

రెస్టారెంట్ అమ్మకం
VJA భవానీపురం, స్వాతి రోడ్ రన్నింగ్ కండిషన్‌లో గ్రౌండ్ వెజ్, 1st నాన్‌వెజ్ 2nd & 3rd ఫ్లోర్స్‌లో బాంక్వెట్ హాల్స్‌తో
✆ 98484 46926

క్రషర్ ప్లాంట్ అమ్మబడును
మంచి రన్నింగ్‌లో ఉన్న పుజలోన 250 TPH 4 స్టేజి స్టోన్ క్రషర్, 47 ఎకరాలు క్వారీ మరియు టిప్పర్లు-8, వాటర్ ట్యాంకర్-1, డీజిల్ ట్యాంకర్-1, JCB 225 పోక్లెన్-1, రైల్వే మెటల్ సప్లై కాంట్రాక్ట్ కలదు. మొత్తం అమ్మబడును.
స్థలం: గంగలపూడి గ్రామం, శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లా.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
S.V.సత్యనారాయణరెడ్డి 94412 09789
N.నాగచంద్రారెడ్డి 98496 56664

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 certified Co. House hold Goods Shifting any time any where ✆ 97043 64389, 92900 87673.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేస్తున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బులు వసూలుచేసే ప్రకటనకర్తలను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BIRTHDAY GREETINGS

BUILDING CONSTRUCTION

Srinidhi Constructions we are constructing Residential houses, Villas and Apartments as per Vasthu and quality. Pls. Contact Mob. No. 93462 20613.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ S.Ft. రేట్లకు మీ ఆలోచనకు తగ్గట్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA. ✆ 95531 31548.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

101% వాటర్ ప్రూఫింగ్ సీనియర్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్, బాత్ రూమ్ (పగలకొట్టకుండా) 30 సం॥ అనుభవం. Hyd, వైజాగ్: 80967 22999/ విజయవాడ, గుంటూరు: ✆ 99124 71999. www.water-proofing.in

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880.

For all Medical/ Health Care Professionals Courses Admissions 2025-26 in AP Medical Colleges. Ph.No: ✆ 94412 50210/ 98851 90516.

ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్. భవ్య అకాడమి (Since: 2001). ✆ 97053 35678.

TUITIONS

Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate ✆ 99634 96844.

Weekend Home Tuitions (Online & Offline) LKG to PG, NEET, IIT, JEE, EAMCET. Home Tuition కావాలన్నా (చెప్పాలన్నా) ✆ 63043 88766.

COACHING CENTRES

సువర్ణ అవకాశం. కామర్స్ కోచింగ్, Jr. Inter, Sr. Inter, CA Foundation, Real Estate, Spoken English, Spoken Hindi. ✆ 87907 25242.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 days. 100% Guarantee for all Ages. Free Demo. Cont ✆ 98495 42456.

HOME TUITIONS

Laxmi Home tution LKG-10th Class (CBSE/ICSE/STATE) IIT - JEE / NEET / Inter (All subjects) 70751 23677.

Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. ✆ 90109 99177.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B. Tech. CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

JOB TRAINING

Data Analytics లో ట్రైనింగ్ ఇచ్చి Job లోకి తీసుకొనబడును. Qua: Graduate. ✆ 9542401263.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్టగేజ్ లోన్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

Priyanka Pest ★25 Yrs. Exp. 5 Yrs. Warranty. Smell Less Bayer Chemicals (Pest & Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★25 Yrs. Exp., 5 Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును
❖ సల్ఫర్ (Sulphur) (ఫైన్ పౌడర్ గంధకం)
❖ సల్ఫ్యూరిక్ ఆసిడ్ (కమర్షియల్, బ్యాటరీ గ్రేడ్)
❖ సోడాయాష్ (లైట్, డేన్స్ గ్రేడ్)
❖ నైట్రిక్ ఆసిడ్ (72%, 98%)
❖ కాస్టిక్ సోడా (Flakes)
❖ రాక్ ఫాస్ఫేట్ మినరల్ (ఇంపోర్టెడ్)
మరియు ఇతర కెమికల్స్ రిటైల్ / హోల్‌సేల్ కొరకు సంప్రదించండి.
✆ 9985369054 9246664403
srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

Rs.300/- Per plate, A/c Function Hall for Marriages, Receptions, Engagement, Birthday Celebrations with capacity of 50 to 600 Nos. Hotel Kosala, Eluru Road, Governorpet, Vijayawada. Contact: 88855 32877, 88855 32655.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు

సంకురాత్రి తులసీమాధవరావు
పెదపాలపర్రు గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
పై ఫోటోలోని వ్యక్తి సంకురాత్రి తులసీ మాధవరావు ఇంటినుండి తప్పిపోయినారు. వయస్సు-58 సం॥లు, రంగు నలుపు, నేసుకున్న బట్టల రంగు పూల పచ్చరంగు బంగీ, తెలుపు రంగు సన్నగీతల చొక్కా ధరించినారు. ఆచూకీ తెలిపినవారికి తగిన పారితోషికం ఇవ్వగలం.
✆ 96763 98772 63035 10070

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్ సర్వీస్: మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్. ఇంటి/ వంటపని చేయుటకు అనుభవం గల ఆయాలు, అటెండర్స్, నర్సులు 24 గం॥ మీ ఇంటికి పంపగలము. ✆ 99895 58736, 83176 01335.

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్: వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్న వారికి) అన్ని రకముల సేవలు 24 గం॥లు చేయడానికి కేర్ టేకర్స్, నర్సులను పంపబడును. ✆ 99856 48484, 95813 49494.

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

REAL ESTATE

వెల్లటూరు నుండి కుంటముక్కల వెళ్లే మెయిన్ రోడ్డు మీద తారు రోడ్డు ఆనుకొని ఉత్తరం ఫేసు 2.70 సెంట్లు (90 సెంట్లు గాని) గోడౌన్‌కు, పరిశ్రమలకు, ఫామ్ హౌస్‌లకు అనుకూలమైనటువంటిది అమ్మబడును. ✆ 93925 61459.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

NTR సర్కిల్ రవి స్వీట్స్ పక్కన 233 చ॥గజాలు ఖాళీ స్థలం, Medplus ప్రక్క భాగ్యయ్య బజార్‌లో గల 228 గ॥ పాత బిల్డింగ్ మరియు 300 గ॥ పాత బిల్డింగ్ అమ్మకం కలవు. 63000 65270.

FLAT FOR SALE

KANURU

VJA, కానూరు, మురళీనగర్‌లో 3 BHK ఫ్లాట్ (1340 Sft) కబోర్డ్స్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ధర: 40 లక్షలు మాత్రమే. ✆ 94906 57789.

2400 Sft, 3 BHK Dulexe Flats for Sale with all facilities near Ratnadeep Super Market, Kanuru, ✆ 89196 79256, 99898 55219.

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్ కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

2&3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft నుండి 2114 Sft వరకు. అన్ని సౌకర్యాలతో కలవు. గౌరీశంకర్‌నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

కానూరు కెనడీ స్కూల్ అతిదగ్గరలో 3 BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥లలో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

TADIGADAPA

VJA తాడిగడప మునిసిపాలిటీ కానూరు నందు 2 BHK 1150 Sft. కారు పార్కింగ్‌తో రెడీటూ ఆక్యుపై. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ✆ 81435 55360, 98850 50576.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

కరెన్సీనగర్ 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్ - వెస్ట్ 2 రోడ్లతో గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్నది. ✆ 98485 98331.

RAMAVARAPPADU

రామవరప్పాడు యాదవుల బజార్ లక్ష్మీ నిలయం అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 BHK ఫ్లాట్ 27 లక్షలకే అమ్మకమునకు కలదు. సంప్ర: 83746 57677.

2 BHK 1060 Sft. తూర్పు ఫేస్ ఫ్లాట్ GF-2, లిఫ్ట్, కార్ పార్కింగ్, 40 అడుగుల రోడ్డు, AP CRDA లేఅవుట్ అప్రూవల్ వెంచర్ హనుమాన్‌నగర్, రామవరప్పాడు అమ్మకం. ✆ 94917 54576.

GANNAVARAM

2 & 3 Premium BHK Ready to Occupy Flats for Sale at Vijaya Meadows, Gannavaram Very near to HCL. ✆ 94945 30066.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NH కి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

SATYANARAYANAPURAM

2BHK Flat in SN Puram, VJA For Sale, 24yrs old, Around 1350Sq.feet including Free Space. No car Parking. Ph: 8179800259

GENERAL

Newly 3B/R Flat 1786 SFT, North Face , Sree Chaitris Land Mark , UDS 79.6 Sq.yards, Full Furnished Beside, Siddhartha Eng College Flyover, Kanuru. ✆ 99497 45000.

భవానీపురం టెలిఫోన్ కాలనీ, బ్రహ్మానంద వీధి, M.S.N. Sunrise-2. న్యూ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ E/F, 3BHK ఫ్లాట్ 1753 S.Ft.తో ఫుల్లీ ఫర్నిష్డ్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

LAND OWNER'S SHARE
2 BHK, 3 BHK, Deluxe Flats
Ready to Occupy
Poranki to Nidamanuru Main Road East Facing Apartment
✆ 98481 45800 76708 81144

3BHK ఫ్లాట్స్ అమ్మకం. 3rd & 5th ఫ్లోర్స్ కలవు. ప్లింత్ : 1350 S.Ft., మొత్తం : 1795 S.Ft., ఫ్లాట్ నెం: 147, Trendset Meadows, మధురానగర్, VJA. ✆ 89777 88889, 89777 77797.

గుడివాడ- టీచర్స్ కాలనీలోని వినాయక హోమ్స్ అపార్టుమెంటులోగల 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Contact: 77299 58988.

2 BHK, 1400 Sft. ఇండివిడ్యువల్ ఫ్లోరు, తూర్పు ఫేస్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట. ✆ 88825 79999.

విజయవాడ Old 5 రూట్ మెట్రోపాలిటన్ హోటల్ రోడ్‌లో, M.S.N. Sunshine అను నూతన అపార్ట్‌మెంట్‌లో E/F, N/F, 3BHK లగ్జరీ ఫ్లాట్స్ 1684 S.Ft.తో ఫుల్లీ ఫర్నిష్డ్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

బందరురోడ్డుకి Walkable Distance కానూరు సిద్ధార్థ కాలేజి బ్రిడ్జి ప్రక్కన East Face 3BHK, 2BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 95778 99899.

2BHK 1200 Sft, Multiple Flats E/F, 100% Vastu, Ready to Occupy At Muralinagar and Singh Nagar. Ph: 7801040404

3BHK FLATS BELOW 40 Lakhs
❖ Bandar Road Facing
❖ Newly Constructed
❖ 1525 Sq.Ft. (Incl. Car Parking) East Facing
❖ Ready to Occupy.
Few Flats Only@Kankipadu
77997 12211

New 3 BHK East Face, 1800 Sq.Ft., 2nd & 3rd Floors with full wood work ready to occupy in Marvel Heights, 2 flats/ floor, Mahanadu road, VJA. ✆ 94405 28023.

గృహప్రవేశమునకు సిద్ధంగా 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్‌లో నేషనల్ హైవేకి 100 మీ॥ దూరంలో ఎకరం స్థలం 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్‌నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45111.

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

పోరంకి to నిడమానూరు రోడ్డులో North/ East కార్నర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. (Plinth 1300 S.Ft.). ✆ 91691 75959, 90102 46655.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీసాయి హైట్స్ నందు 4th ఫ్లోర్, టాప్ ఫ్లోర్ W/F ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ టోటల్ ప్లింత్ 1,431 S.Ft. గృహప్రవేశానికి సిద్ధంగా కలదు. ✆ 98492 42413.

విజయవాడ, సీతారామపురం, ఏలూరు రోడ్డు Icon Public School ప్రక్కన సాయి కార్తీక్ హైట్స్ నందు Flat 104, 3 BHK కారు పార్కింగ్‌తో అమ్మబడును. Contact: 94411 95221.

పటమటలంకలో 4 బెడ్‌రూమ్ ఫుల్లీఫర్నిష్డ్ అపార్ట్‌మెంట్ సేల్ (బెడ్స్, సోఫా, డైనింగ్ టేబుల్, ఎయిర్‌కండీషన్, రిఫ్రిజిరేటర్, డిష్‌వాష్, వాషింగ్ మెషిన్, హీటర్). కాంటాక్ట్: 7095345999.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft ఫార్చ్యూన్ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

2 B/R ఫ్లాట్ నెం: 202, 2వ ఫ్లోర్, కప్‌బోర్డ్స్, కారు పార్కింగ్‌లతో పోరంకి రామవ ఎస్టేట్స్ , ప్రకృతి విహార్, నీలగిరి బ్లాక్ నందు అమ్మకమునకు కలదు. ✆ 98493 29322.

విజయవాడ, ముత్యాలంపాడు, రామాలయం ప్రక్కన 1200 S.Ft. గల N/F, 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 88978 73999, 99892 55500.

CMR రెసిడెన్సీ, LIC కాలనీలో 3BHK, 2000 Sft, ఈస్ట్ ఫేసింగ్ అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి. 7732003355.

విజయవాడ మొగల్‌రాజ్‌పురం రఘురామ స్ట్రీట్ శ్రీ సాయి అపార్ట్‌మెంట్ 2nd Floor పడమర ఫేస్ ఫ్లాట్ నెం: F7 అమ్మబడును. No Brokers. ✆ : 70131 99856, 98666 82037.

FLATS for SALE
(2 Car Parking)
4BHK 3150Sft, floor wise 5 Flats in Bharathi Nagar
4BHK 2850Sft, 10 Flats in Kanuru
✆ 9989855219

మొఘల్‌రాజపురం, సిద్ధార్థ స్కూల్ వద్ద 2 & 3B/R, లలితా జ్యూయలరీ వద్ద 3 & 4 B/R, పటమట వద్ద 2 & 3 & 4 B/R, లయోలా కాలేజ్ వద్ద 3 B/R అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 92999 99714

గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రక్కన శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన భాను ఎంపైర్ నందు 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మబడును. వెంకట్: ✆ 98481 47485.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor),
Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital, VJA.
PH.9848120049

రాజధాని అమరావతికి దగ్గరగా తాడేపల్లిలో NH-16 ప్రక్కన క్యాపిటల్ జయభేరి బ్రాండ్ న్యూ అపార్ట్‌మెంట్స్‌లో E-బ్లాక్, 7th ఫ్లోర్‌లో (705) 3735 Sft. విస్తీర్ణం గల 4 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Ph: 98481 27300.

గొల్లపూడి అట్కిన్సన్ స్కూలు వద్ద 2 BHK కారు పార్కింగ్‌తో తక్కువ ధరకే & అజిత్‌సింగ్‌నగర్ పెట్రోలు బంక్ ప్రక్కన కొత్తగా నిర్మించిన 3 BHK తక్కువ ధరకే అమ్మకం. ✆ 95223 45678.

2BHK ఫ్లాట్ 1145 S.Ft., 2nd ఫ్లోర్ తూర్పు ఫేస్ చలసాని టౌన్‌షిప్ నందు నున్న పవర్ గ్రిడ్ దగ్గర అమ్మకం. 5 Years Old రేటు: 30లక్షలు ✆ 96000 00808.

విజయవాడ పడమట D-మార్ట్ దగ్గర పుట్ట రోడ్డులో శ్రీనివాస ఎవెన్యూ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో W/F 2BHK ఫ్లాట్ అమ్మకం. Ph: 6302942347

VJA సింగ్‌నగర్ ఇందిరానాయక్ నగర్‌నందు వానపాలవారివీధిలో అమ్మన్న నిలయం New 2 BHK ఫ్లాట్స్ (1190 S.Ft) Ready to Occupy. ✆ 91777 47788.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

2350 S.Ft. గల న్యూ 3 BHK లగ్జరీ ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ★ ప్రియ పిల్లల హాస్పిటల్ దగ్గర, పటమట, VJA. ✆ 97017 98726, 93931 88388.

2&3 BHK డీలక్స్ ఫ్లాట్స్. పోరంకిలో 2 BHK @ 36L & 3 BHK @ 55L గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ M.P.Developers, ✆ 89856 50007.

కంకిపాడు వాణినగర్ దగ్గరలో 2006 కన్‌స్ట్రక్షన్స్ 2వ ఫ్లోర్ 3 BHK 1607 Sft ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో 30 లక్షలకే అమ్మకము. ✆ 99553 53335.

HOUSE FOR SALE

KANURU

కానూరు మురళీనగర్‌లో 135 చ॥గ॥లలో వెస్ట్ ఫేస్ G+1 ఇండివిడ్యువల్ హౌసెస్ మరియు యనమలకుదురు డొంక రోడ్డులో ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 88010 60777.

విజయవాడ కానూరు కెనడీ స్కూల్ ప్రక్కన SBI కాలనీ నందు తూర్పుఫేస్ 150 చ॥గ॥లలో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉంది. ✆ 99498 68286, 85558 65222.

TADIGADAPA

150 చ॥గ॥ల్లో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు. ★ కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

RAMAVARAPPADU

విజయవాడ, రామవరప్పాడు, SLV GREEN MEDOWS, No.136, Luxurious Villa (G+2), 220 చ॥గ॥, 3443 Sft, ఈస్ట్ ఫేసింగ్ విల్లా అమ్మకానికి కలదు. 92915 82934.

విజయవాడ ప్రసాదంపాడు కొమ్మా రాము స్ట్రీట్‌లో పడమర ఫేసింగ్‌తో 195చ॥గ॥ల్లో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: ✆ 93984 81243.

GENERAL

విజయవాడ మధురానగర్ పుట్టగుడి రోడ్డు నందు 156 గజాల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రదించవలసిన నెంబర్. ✆ 99082 50143.

కృష్ణలంక, బాలాజీ నగర్, పాత ఆంజనేయ స్వామి గుడి రోడ్, హైవేకి ప్రక్కన షాప్ కమ్ హౌస్ (G+1), 48 గ॥లో ఈస్ట్ ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94415 45769.

Poranki House 5000 sft 2F W/F 40ft road, 20ft road, near Priya pickles factory. Rs 2.3cr (neg). Ph: 9440229588.

HOUSE FOR SALE
కస్టమర్ దేవుళ్ళకు మనవి:
రామవరప్పాడు రైల్వేస్టేషన్ దగ్గర తక్కువ రేటుతో ఇల్లు అమ్మబడును.
✆ 98496 84 555

కానూరు మహదేవపురం కాలనీలో 138 గ॥ స్థలం, ఈస్ట్ ఫేస్, నిడమానూరులో 268 గ॥ స్థలంలో ఇల్లు సౌత్‌బజారు వుడా అప్రూవ్ స్థలం అమ్మకం. ✆ 85005 46386.

గన్నవరం Airport ప్రక్కన, HCL ఎదురు, Highway కి దగ్గర G+1, Duplex & Triplex బిల్డింగ్స్
Rent 40000 వచ్చును.
✆ 87121 47334

మచిలీపట్టణం- ఇంగ్లీష్ పాలెంలో ఇండిపెండెంట్ House అమ్మకానికి కలదు. కావలసిన వారు ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు. నో మీడియేటర్స్, డైరెక్ట్ కస్టమర్స్ ఓన్లీ ✆ 9346741252.

200 గజాల బిల్డింగ్ ఈడుపుగల్లు, G+2 కానూరు & ప్లాట్లు గోశాల 180 గ., కానూరు 360, 650 గ., పోరంకి 1500 గ., భవానీపురం 700 గ., కరెన్సీనగర్ 700 గ. సేల్కు ✆ 83329 96699.

ఇల్లు అమ్మకము
VJA అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్, పోస్ట్‌మ్యాన్ రామచంద్రరావు వీధిలో ఉత్తరం పడమర కార్నర్ 150 చ॥గ॥ G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీస్
✆ 90306 53848

ఆకివీడు గుమ్ములూరు రోడ్‌లో గల 582 చదరపు గజాలు తూర్పు ముఖం గల G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. 9347930406.

విజయవాడ మధురానగర్ పప్పులమిల్లు ఎదురుగా ఉత్తరం రోడ్డు నందు 21x60 కొలతలు గల140 గజాల రేకుల షెడ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98661 21779.

విజయవాడ సింగ్‌నగర్, ఇందిరానాయక్‌నగర్ కాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కన, 50,000 అద్దెలతో 90 గ॥ లలో G+2 బిల్డింగ్ అమ్మకం
✆ 94405 24814 79817 50355

VJA విద్యాధరపురం, గుప్తా సెంటర్ బస్టాప్ ప్రక్కన, 3 అంతస్తుల బిల్డింగు డాక్యుమెంటు 146 చ॥గ॥లు, కట్టుబడి 108 గ॥లు, 66 వేలు అద్దెలు వచ్చును. రిజి. కా..వా॥. సంప్ర: 98498 31931.

విజయవాడ సింగ్‌నగర్ వాంబే కాలనీలో దక్షిణం ఫేస్ 42గజాల ఇండిపెండెంట్ హౌస్‌లు 2 Nos 25లక్షలకే అమ్మబడును. ✆ 95421 98665.

LAND FOR SALE

GENERAL

3 Acres of Land for Sale Situated at Kotturu, Mudunuru, Krishna, AP. Contact No: ✆ 75877 24186.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

విజయవాడ, నున్న వెస్ట్ బైపాస్‌కి 0.5 Km లో, కొత్త వెంచర్స్ ప్రక్కన, లేఅవుట్స్‌కు అనువైన 1 ఎకరం పొలం అమ్మబడును. ✆ 97012 46600.

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రెన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యం వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

మెగా ★అవకాడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

19 Cents land for sale @ Enikappadu. Near Railway Gate. East & Road facing. Contact Suresh: 9246553522

5 Acres Land for Sale. 5 KM from capital Amaravathi, Beside Nimra Medical College, Zupudi, Ibrahimpatnam, VJA. ✆ 82470 94663.

పొలం అమ్మకము
కృష్ణాజిల్లా, పామర్రు మండలం పెదమద్దాలి గ్రామము నందు NH 165 మరియు NH 65దగ్గరలో, అరబిందోస్కూల్ ఎదురురోడ్డులో 5 ఎకరాల మాగాణి పొలం అమ్మకము
9494648998

గుండిమెడ దగ్గర 3 ఎకరములు & పరిసర ప్రాంతాలలో పొలములు మరియు జగ్గయ్యపేట దగ్గర 17 ఎకరములు, లయోలా కాలేజ్ దగ్గర 267 గ॥లలో ఇల్లు అమ్మకమునకు కలవు. ✆ 98496 33982.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

గన్నవరం నేషనల్ హైవే ఫేసింగ్ కమర్షియల్ స్థలం 10, 20 & 50 సెంట్స్ కలవు. Showrooms, Hospitals & Commercial Complex కి ఉపయోగమైనవి.
✆ 81437 97981

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ది పొందండి. Ph: 9390060136.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం, నూజివీడు IIIT ఎదురుగా 6000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకముత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 98480 12081, 90002 65599.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, కాసారం గ్రామంలో, శివాలయం పక్కన, 10 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. Ph: 8143772799

నందిగామ ప్రక్కన హైవేకు దగ్గరలో పెనుగంచిప్రోలు వెళ్ళ రోడ్డులో శనగపాడు నందు తారు రోడ్డు ఫేసింగ్ 60సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకము. ✆ 99495 25924.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

PLOT FOR SALE

PENAMALURU

విజయవాడ బందరురోడ్డు పెనమలూరులో CRDA లే అవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 80962 27889.

TADEPALLI

Near Undavalli X Roads Polakampadu: W/F, 466 Sq. Yards Plot Sale. 30 Feet CC Road. Muggu Road, Approved Layout. Close to Main Road ✆ 90103 54062.

GOLLAPUDI

గొల్లపూడి A1 సెంటర్‌కు దగ్గరగా శ్రీ జగన్నాథ మందిర్ రోడ్, కరకట్ట దిగువ 166.66 గజాలు (30x50) E/F రిజిస్టర్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. గజం: 20,000/- ✆ 8919522403.

గొల్లపూడి శ్రీకర 200 గ॥, లక్ష్మీ 400 గ॥, SP-2లో 300 గ॥, సాయిపురం 200 గ॥, రవికిరణ్ 200 గ॥, సాయిబాల 200 గ॥, సాయిశంకర్ 200 గ॥. ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన ✆ 99080 75269.

GENERAL

అమరావతి రాజధాని, VJA-HYD హైవే, ఇబ్రహీంపట్నం, మూలపాడు ఐకానిక్ బ్రిడ్జికి 1 KM దగ్గర 50 ఎకరాల మెగా గేటెడ్ వెంచర్లో ప్లాట్లు, ఇళ్ళ కొరకు సంప్ర ✆ 98855 78555.

417 చ॥గ॥ స్థలం అమ్మకం. (40x94) నాగార్జుననగర్, యలమంచిలి హైట్స్ ప్రక్కన, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, ఉత్తరం ఫేస్ లేఅవుట్ స్థలం 417 గ॥ అమ్మకం. ✆ 92466 45899.

వణుకూరు RK వెంచర్‌లో తూర్పుఫేస్ 194 గజాలు రేటు 25 లక్షలు, నెప్పల్లిలో 250 గజాలు పడమర ఫేస్ అమ్మకము రేటు: 30 లక్షలు. ✆ 98857 54999, 73824 22777.

విజయవాడ బందరు రోడ్డు పెనమలూరు మరియు గంగూరు CRDA లేఅవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 95500 06637.

ప్రసాదంపాడు BMPS రోడ్డులో తూర్పు ఫేస్ 30 సెంట్లు & గొల్లపూడి సాయిపురం కాలనీ దగ్గర 2200 చ.గ.ల ప్లాట్లు అమ్మకం. సంప్ర. ✆ 93921 35911, 88866 44999.

కానూరు షాప్రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర 360 చ॥గ॥లు మరియు ఆయుష్ హాస్పిటల్ 100 అ॥ రోడ్డు ఫేసింగ్‌తో 700 చ॥గ॥ కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 93966 16555.

బందరురోడ్డు NH65 ప్రక్కన కంకిపాడు దగ్గర దావులూరు టోల్ ప్లాజా ప్రక్కన మీనాక్షి గార్డెన్స్ వెంచర్‌లో 272 చ॥గ॥ ప్లాట్లు అమ్మకము. ✆ 99669 44492.

కానూరు, పోరంకి, గంగూరు, ఈడుపుగల్లు, కంకిపాడు ఏరియాలో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సంప్ర) ఖచ్చితమైన ధర ఇప్పించగలము. మీ RK Ph: 94942 87778/ 73824 22777.

హరివిల్లు వారి ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ High రిటర్న్స్ ప్లాట్స్ @ పెనమలూరు, ఆకునూరు, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో చ॥గ॥ 11 వేల నుండి 23,500/- మాత్రమే. డైరెక్ట్ కంపెనీ సేల్. ✆ 78937 66996.

Plot for Sale. 289 sq.yards. West facing. Near Etkinson high school, near iron yard, Bhavanipuram. Contact: Murthy garu, 8096652350. No Brokers.

విజయవాడ ఉడాకాలనీ To అంబాపురం జన్మభూమి రోడ్డు, వెస్ట్ బైపాస్‌కు దగ్గరగా, తూర్పుఫేస్, 127 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 85009 23432.

గన్నవరం CRDA Plots ఇళ్ళ దగ్గర 84, 120, 150, 250 మరియు 1000 గజాల వరకు గజం 10,000 నుండి స్థలము అమ్మకం
✆ 81255 99940

గ్రేటర్ విజయవాడ న్యూ RR పేట, పురుగుల ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా డెవలప్డ్ ఏరియాలో, అప్రూవ్ లేఅవుట్‌తో 216 చ॥గ॥ (61x32) ఇంటి స్థలం (ప్లాటు) అమ్మకమునకు కలదు. ✆ 93939 90333.

గుంటూరుజిల్లా కాజా టోలుగేటు దగ్గరలో హైవే రోడ్డుకి 2వబిట్టు 300 చ॥గజాలు (41x65) గల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98662 30276, 99896 47681.

బందరు రోడ్డు ఫేసింగ్ ఉత్తరం వైపు కంకిపాడు దగ్గరలో 388 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. ✆ 98483 43355.

VJA, బందరు రోడ్డు, తాడిగడప CRDA LP No: 29/2025 గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 97054 33765, 95502 12110.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

పెద్దకాకాని గ్రామం, గుంటూరు. S.No. 450 లో 2420 చదరపు గజాలు స్థలం అమ్మకమునకు కలదు. Cont.: త్రిపూర్ సింగ్. Cell: 9866676286.

బందరు రోడ్డు, ఆకునూరులో 25 ఎ॥ ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ & వినుకొండ బొల్లపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్ 20, 25, 60, 100 సెంట్లు అమ్మకం. ✆ 97012 84449.

విజయవాడ సింగ్‌నగర్ తోటావారివీధి 10వ రోడ్ ఈస్ట్‌ఫేస్ విత్ కాంపౌండ్ వాల్ & గేట్స్‌తో 324 చ॥గ॥ల ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 94416 38762, 94418 28762.

గన్నవరం కేసరపల్లి HCL సాఫ్ట్‌వేర్ కంపెనీ వెనుక M.G బ్రదర్ ఉడా లేఅవుట్ ఎంట్రన్స్‌లో వెస్ట్ ఫేసింగ్ 200 గ॥లు స్థలం అమ్మకం. రియల్ ఎస్టేట్ మీడియేటర్ Y. శ్రీనివాస్. ✆ 80998 36999.

VJA, అమరావతి రాజధాని, కంచికచర్ల, ఔటర్ రింగ్‌రోడ్ దగ్గర DTCP & CRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 1,975/- నుండి 6,900/-. సంప్ర: 93985 76997.

DV మేనర్ దగ్గర 500 చ॥ గ॥, సూర్యారావుపేట 300, 500, 700 గ॥/ నోవాటెల్ దగ్గర, NH-5 పై 800, 1500 & 2000 గ॥/ ఆటోనగర్ 100 అడుగుల రోడ్డులో 1300 గ॥/ కామినేని రోడ్డులో 400, 900,1800, 3000 గ॥/ ఇన్నర్ రింగ్ రోడ్డు పై 600, 800 గ॥ & 1500 గ॥/ తాడేపల్లిలో 1650, 3000 గ॥ ✆ 93921 01599

అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్, కమర్షియల్ కాంప్లెక్స్ కళ్యాణ మండపములకు అనువైన 1210 గజముల తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు, ఉండవల్లి మెయిన్ రోడ్డు ప్రక్కన అమ్మకానికి కలదు. ✆ 92478 64544.

ఏలూరు విజయవాడ హైవే బొమ్ములూరులో హైవేకి 100 మీ. దూరంలో 15 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో కమర్షియల్ / నివాసమునకు అనువైన 54 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96032 38805.

అమరావతి టౌన్‌షిప్‌లో 200 గజాల నివాస ప్లాట్ మంగళగిరి, నిడమర్రునందు క్రికెట్ స్టేడియంకు సమీపంలో, హైదరాబాద్ బైపాస్ రోడ్‌కు సులభమైన రాకపోకలు, క్లియర్ టైటిల్, ఇన్వెస్ట్‌మెంట్‌కి లేదా వెంటనే నిర్మాణానికి అనువుగా ఉన్నది అమ్మకం. ✆ 83286 96606.

విజయవాడ పోరంకి నారాయణపురం కాలనీ ఆనుకుని NTR గార్డెన్స్ (జనచైతన్య సాయి విజయ)లో 291 గజాలు తూర్పు దక్షిణం కార్నర్ ప్లాటు CRDA అప్రూవల్‌తో ఇల్లు కట్టుకోవడానికి అనువైనది అమ్మకం. ✆ 91334 62222.

కానూరు, మురళీనగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో ప్లాట్స్, ఇండివిడ్యువల్ హౌస్‌లు, గ్రూప్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్స్ కలవు. 100, 200, 300 గజాల ప్లాట్స్ కొరకు సంప్ర: D.మాల్యాద్రి. ✆ 97048 50311.

MORE CLASSIFIEDS ON PAGES 11

బెంగళూరు టు బెజవాడ..

మాదకద్రవ్యాల ముఠా గుట్టురట్టు

విజయవాడ (మధురానగర్), న్యూస్‌టుడే

బెంగళూరు నుంచి విజయవాడకు మెథాంపేటమిన్ (మెత్) అనే మాదకద్రవ్యాన్ని తీసుకువచ్చిన ముగ్గురు యువకులను అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 5.2 గ్రాముల సరుకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇక్కడి నందమూరినగర్ తోట వంతెన వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అంబాపురానికి చెందిన శివకుమార్ కౌశిక్ (21), హైదరాబాద్‌కు చెందిన దేశబోయిన ఆకాష్ (23), కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన గోర శ్రీరామ వెంకట మణికంఠ (24)లను అదుపులోకి తీసుకుని విచారించడంతో ఇది వెలుగుచూసింది.

పోలీసులు స్వాధీనం చేసుకున్న మెత్

ఇంజినీరింగ్ చదివి..

ఆకాష్, వెంకట మణికంఠలు 2023-24లో ఇంజినీరింగ్ చదివారు. ఆకాష్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మణికంఠ కొన్ని సబ్జెక్ట్‌లో ఫెయిల్ అవ్వడంతో.. విజయవాడలో ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో అతడు అప్పుడప్పుడు బెంగళూరు వెళ్లేవాడని పోలీసులు గుర్తించారు. అక్కడ పబ్‌లో పరిచయమైన వ్యక్తి నుంచి మెత్ తెచ్చి విజయవాడలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలా 5.2 గ్రాముల మేర కొన్నారు. ఇందులో అర గ్రాము ఆకాష్ కొనుగోలు చేశాడు. వీరిద్దరికి పరిచయమున్న కౌశిక్ కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డాడు. వీరంతా కలిసి ఇతరులకు మెత్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు దాడులు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి సరుకు స్వాధీనం చేసుకున్నారు.

బెంగళూరు ముఠాపై ఆరా

మణికంఠ బెంగళూరు నుంచి మెత్ తెచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. ఎక్కడి నుంచి తీసుకువచ్చాడో వివరాలు సేకరిస్తున్నారు. అతడి చరవాణిలో కీలకమైన సమాచారం దొరికింది. దీని ప్రకారం బెంగళూరు కేంద్రంగా ఒక పెద్ద ముఠానే మాదకద్రవ్యాల దందా కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. ఆ ముఠా గురించి ఆరా తీశారు. బెంగళూరులో పబ్‌ల కేంద్రంగా పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల విక్రయం సాగుతుంటుంది. అక్కడి ముఠాతో మణికంఠకు ఏమైనా సంబంధం ఉందా? అనే దానిపై విచారణ చేపట్టారు. ఇప్పటికే గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసులు.. తాజాగా మాదకద్రవ్యాల ముఠాల గుట్టు రట్టు చేస్తున్నారు.

వేషధారణ మార్చి... సిమ్ కొంటూ చిక్కి...

శ్రీకాళహస్తిలో దొరికిన కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

గుణదల(పటమట), న్యూస్‌టుడే: కేర్ టేకర్‌గా చేరి ఇంటి యజమానిని హతమార్చినట్లు అనుమానిస్తున్న మహిళను, సహకరించిన ఆమె భర్తను మాచవరం పోలీసులు శ్రీకాళహస్తిలో శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుని, వేషధారణ మార్చుకొని తిరిగినా.. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు వారిని పట్టుకున్నారు. ఘటన జరిగిన తరువాత 4 బృందాలు హైదరాబాద్, సిద్ది పేట, ఖమ్మం, చెన్నై తదితర ప్రాంతాల్లో గాలించి చివరికి శ్రీకాళహస్తిలో పట్టుకున్నారు.

దొరికినట్టే దొరికి తప్పించుకొని..

గురువారం అర్ధరాత్రి విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని మృతుడు రామారావు నివాసం నుంచి పరారైన గంగ సులుకపేట వెళ్లి అక్కడ నుంచి విజయవాడ బస్టాండ్ చేరుకుని భర్తతో కలిసి తిరుపతి బస్సు ఎక్కింది. తిరుపతి నుంచి చెన్నై వెళ్లారు. చెన్నైలో ఓ హోటల్‌లో దిగారు. అక్కడ వైఫై ద్వారా తమకు పరిచయస్థులకు ఫోన్ చేశారు. అప్పటికే వారి ఫోన్లపై నిఘా ఉన్నందున ఆచూకీ కనిపెట్టి వారు ఉంటున్న హోటల్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులు చేరుకోగా.. వారు అంతకు 10 గంటలకే హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోయారు.

చెన్నై హోటల్‌లో కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని..

పోలీసులు చెన్నై రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. గతంలో ఉపేంద్ర శ్రీకాళహస్తిలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో సిమ్ కొన్నాడు. అక్కడికి వెళ్లి ఉంటారని దుకాణ నిర్వాహకులను పోలీసులు సంప్రదించగా... రాలేదని తెలిపారు. వస్తే సమాచారం ఇవ్వాలని... వారి వివరాలు, వేషధారణ గురించి చెప్పారు. వారు చెన్నై నుంచి శ్రీకాళహస్తి శనివారం చేరుకుని కొత్త సిమ్ కొనుగోలుకు దుకాణానికి వెళ్లగా... పోలీసులకు సమాచారం వచ్చింది. స్థానిక పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి విజయవాడ తీసుకొస్తున్నారు.

☛ పోలీసులు తమ కోసం గాలిస్తున్నారనే విషయాన్ని న్యూస్ ఛానళ్ల ద్వారా తెలుసుకున్నారు. తమ ఫొటోలు బయటకు రావడంతో గుర్తుపట్టకుండా హెయిల్ స్టైల్ మార్చి, మాస్కులు ధరించి కళ్లజోళ్లు పెట్టుకుని తిరిగారు. అనూష అసలు పేరు పల్లపు మంగ. సొంతూరు ఖమ్మం. హైదరాబాద్‌కు చెందిన మొదటి భర్తతో ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడితో పాటు పిల్లలను వదిలేసి సిద్ధిపేటకు చెందిన వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుంది. తరువాత ఖమ్మంకు చెందిన ఉపేంద్రతో మూడో వివాహమైంది. ఆమె ఆచూకీ కోసం హైదరాబాద్, సిద్ధిపేట, ఖమ్మం వెళ్లి వివరాలు సేకరించారు.

సొమ్మంతా... ఎక్కడికి తరలింది?!

- అద్విక కుంభకోణంలో బ్యాంకు ఖాతాల పరిశీలన
- కీలక వ్యక్తుల ఆస్తుల చిట్టా తీస్తున్న పోలీసులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట

అధిక వడ్డీ ఆశచూపి అద్విక ట్రేడింగ్ పేరుతో రూ.కోట్లలో వసూలు చేసిన సొమ్ము ఎక్కడికి తరలిపోయిందనే కోణంలో పోలీసులు దృష్టి సారించారు. ఇప్పటికే సంస్థతోపాటు ఏజెంట్ల బ్యాంకు ఖాతాలు, వారి లాకర్లను కూడా ఫ్రీజ్ చేశారు. ఖాతాల్లోని ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వచ్చింది ఎంత? బదిలీ అయింది ఎంత? అనే లెక్కలు తీస్తున్నారు. పలువురు ఏజెంట్లకు దక్కాల్సిన దాని కంటే పెద్ద మొత్తంలో కమీషన్ పంచేసినట్లు గుర్తించారు. ఇలాంటి వారిని పిలిపించి అధికంగా తీసుకున్న మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సొమ్మును బాధితులకు ఇప్పించనున్నట్లు తెలిసింది. బాధితులకు న్యాయం చేసేలా అడుగులు వేస్తున్నారు. డిపాజిటర్ల నుంచి రూ.328 కోట్ల వరకు వసూలు చేసినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు. ఇందులో రూ.210 కోట్లు డిపాజిటర్లకు చెల్లించినట్లు తేలింది.

ఖబానా బ్యాంకులో చిక్కుకుపోయిన సొమ్ము

దుబాయ్‌లోని ఖబానా బ్యాంకులో ట్రేడింగ్ పేరిట ఖాతాలు తెరిచాడు... ఆదిత్య. ప్రారంభంలో రూ.45 కోట్లు పెట్టుబడి పెట్టాడు. రూ. 20 కోట్ల మేర నష్టం వచ్చిందని విచారణలో పోలీసులకు చెప్పాడు. మిగిలిన సొమ్ము బ్యాంకులో చిక్కుకుపోయింది. ఈ బ్యాంకు ఆరోమా బ్యాంకుగా మారింది. ఖాతాలను రెన్యువల్ చేయకపోవడంతో.. అవి నిరర్థకంగా మారాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడి బ్యాంకుకు లేఖలు రాశారు. ఖాతాలను క్రియాశీలకంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మల్టీ బ్యాంకులో రూ.25 కోట్లు పెట్టుబడికి రూ.20 కోట్ల వరకు లాభం వచ్చింది.

ఆస్తుల గుర్తింపునకు చర్యలు...

అద్విక కుంభకోణంలో నిందితులు, ఏజెంట్ల ఆస్తులను జప్తు చేసేందుకు పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి లేఖలు రాశారు. ఆదిత్య, అతని భార్య, సంస్థలో కీలక పాత్ర పోషించిన సలహాదారులు, ఉద్యోగులు, ఏజెంట్లు.. దాదాపు 30 మందిని గుర్తించారు. వీరి పేర్లతో కూడిన జాబితాను రిజిస్ట్రేషన్ల శాఖకు పంపించారు. ఈ పేర్లతో ఎక్కడైనా ఆస్తులు ఉంటే గుర్తించి వివరాలు అందజేయాలని, అవి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. త్వరలో వీరి ఆస్తుల జాబితా పోలీసులకు చేరనుంది.

అంబేడ్కర్ గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీ

14న వీరపనేనిగూడెంలో తక్షణ ప్రవేశాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో చేరడానికి ప్రవేశ పరీక్ష రాసి, ఇంకా సీట్లు రాని విద్యార్థులకు మరో అవకాశం కల్పించారు. ఈ నెల 14వ తేదీ సోమవారం కృష్ణా జిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు సమన్వయ అధికారి ఎ.మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. చల్లపల్లి, వీరపనేనిగూడెం (గన్నవరం), బల్లిపర్రు (పెడన), మోటూరు (గుడివాడ గ్రామీణ మండలం)లలోని బాలికల గురుకుల పాఠశాలలు, రుద్రవరం (మచిలీపట్నం), పామర్రులోని బాలుర పాఠశాలల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

విద్వేషాలు రెచ్చగొట్టే వారిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు

భవానీపురం: ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును ఏపీ భాజపా అధ్యక్షుడు మాధవ్ హైదరాబాద్‌లో శనివారం కలిశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. తాను ఒక జాతీయ వాదినని.. తెలుగు రాష్ట్రాల్లో భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో చురుగ్గా పనిచేశానని వెల్లడించారు. తెలంగాణ సంస్కృతిపై తనకు ఉన్న ప్రేమ, గౌరవం ఎనలేనిదన్నారు. రామచంద్రరావుకు భారతీయ సాంస్కృతిక వైభవానికి సంబంధించిన చిత్రాన్ని ఆయన బహూకరించారు.

రైతునేస్తం పురస్కారాలు-25కు దరఖాస్తుల ఆహ్వానం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: రెండు తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కుటుంబ మాసపత్రిక 'రైతునేస్తం పురస్కారాలు-2025' పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రైతునేస్తం మాస పత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబర్‌లో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతోపాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ https//rythunestham.in/awards నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దానికి పరిశోధన వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్ట్ 31 లోగా ఎడిటర్, రైతునేస్తం 6-2-959 దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్సు, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004కు (లేదా) రైతు నేస్తం ఫౌండేషన్, డోర్ నంబర్: 8-198, కొర్నెపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా- 522 017 చిరునామాకు (లేదా) editor@rythunestham.in కు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 97053 83666(ఆంధ్రా), 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

ఆక్రమించి.. పొలంలో కలిపేసుకుని!

రూ.1.50 కోట్ల విలువైన ప్రభుత్వ డొంక భూమి కబ్జా

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే

ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 1.50 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. డొంకను ఆక్రమించి.. ఓ రైతు తన పొలంలో కలిపేసుకున్నాడు. ఉయ్యూరు-కాటూరు రోడ్డులో కాకానినగర్ సమీపంలో ఉన్న వడ్డిచెరువు డొంక దారిని రైతులు తమ పంట ఉత్పత్తుల రవాణా, రాకపోకలకు వినియోగిస్తున్నారు. అందులో సుమారు 30 సెంట్లను ఓ రైతు ఆక్రమించి పక్కనే ఉన్న తన పొలంలో కలిపేసుకొని సాగు చేస్తున్నాడు. దీంతో దారి కుంచించుకుపోయి.. రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. దీనిపై తహసీల్దార్‌కు ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తాయి. రెవెన్యూ అధికారులు సర్వే చేసి గ్రామపంచాయతీ భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. దీనిపై తహసీల్దార్ సురేశ్‌కుమార్ స్పందిస్తూ.. 30 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు తేలిందన్నారు. డొంకరోడ్డులోనే తహసీల్దార్ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్ ఉన్నాయి. దీంతో అటుగా రద్దీ పెరిగింది. అలాంటిది.. దారిని సగానికి కోసేసి.. పొలంలో కలిపేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

డొంక రహదారిని పొలంలో కలిపి దున్నిన రైతు

EENADU Classifieds

PLOT FOR SALE

GENERAL

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

వన్‌టౌన్ మెయిన్ బజారు, నటరాజ్ ఎలక్ట్రికల్స్ ప్రక్క సందు, ఉప్పులూరి వారి వీధిలో, 4వ ఇల్లు, ఉత్తరం ఫేస్ 410 చ॥గ॥లలో 200 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకం. ✆ 99639 82586.

తెనాలి - గుంటూరు రోడ్‌లోని సంగం జాగర్లమూడి ఊరిలో రోడ్డు ప్రక్కన 227 గ॥ తూర్పు ఫేస్ ఇళ్ళ స్థలం అమ్మబడును. గ॥ - 18 వేలు. నో బ్రోకర్స్. ✆ 99633 86290.

1+1 బంపర్ ఆఫర్! 50 గజాలు కొంటే 50 గ॥లు ఉచితం. 50 గజాలు కేవలం 3 లక్షల 99 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 91609 47999, 98666 47033.

తుమ్మలపాలెంలో, గుంటుపల్లికి & High wayకి దగ్గరలో 326 చ॥గ॥ల॥ తూర్పు ఫేసింగ్ Layout Plot అమ్మకం. లారీ ఓనర్స్ సొసైటీ స్థలంకు తూర్పు వైపు లేఔట్. డైరెక్ట్ ఓనర్ 9am to 8pm. ✆ 89784 58577.

NH 65 హైవే ప్రక్కన నందిగామ ఇళ్ళ మధ్యలో వాణిజ్యానికి అనువైన 40 సెంట్లు భూమి అమ్మకానికి కలదు. Cont ✆ 98490 39058, 93940 92532.

అశోక్‌నగర్‌లో 144 గ॥ స్థలం అమ్మకం మరియు ఈడుపుగల్లులో 800 చ॥అ॥ Unfinished 2 B/R Flats -2 మరియు 1400 S.Ft. Finished Flat అమ్మకం. ✆ 80743 81992.

కంచికచర్లలో ఊరిని ఆనుకొని హైవే ఫేస్ 12 సెంట్లు మరియు డొంక రోడ్ ఫేసింగ్ 3 ఎకరాలు అమ్మకం. ✆ 93984 92692.

PROPERTY FOR SALE

VJA, **బందరు** రోడ్డుకి దగ్గరలో లబ్బీపేట నందు మంచి రన్నింగ్‌లో ఉన్న హోటల్ అమ్మకమునకు కలదు. సంవత్సరమునకు 30 లక్షలు అద్దె వస్తుంది. ధనసాయి రియల్ ఎస్టేట్. ✆ 94401 73696.

మంగళగిరి బైపాస్ దగ్గరలో 2 లక్షల అద్దె వచ్చే బిల్డింగ్, అమరావతిలోని ఎర్రబాలెంలో 30 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ మరియు విజయవాడ తాడిగడప డొంక రోడ్డు నందు 50 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 74163 28077, 63058 63797.

LEASE/ SALE

VJA, **పటమట,** NTR సర్కిల్ కృష్ణవేణి స్కూల్ రోడ్డులో, బందరు రోడ్డుకి 2వ బిట్ 120 గ॥ ఖాళీ స్థలం అమ్మకం లేదా లీజుకు కలదు. ✆ 78933 10948.

13,000/- అద్దెవచ్చు 500 S.Ft. న్యూ RTC కాలనీ, బందరు రోడ్డులో షాపు అమ్మకం/ గొల్లపూడిలో 4000 S.Ft. కమర్షియల్ షాపు అద్దెకు కలదు. ✆ 90144 47273.

COMMERCIAL SPACE FOR SALE

గూడవల్లిలో నెలకు 5 లక్షలు అద్దెలు వచ్చు రన్నింగ్ కాలేజీ బిల్డింగ్ అమ్మకం. ✆ 93946 26067, 94903 53541.

Vijayawada, Near Vijaya Talkies: Commercial C+G+2 Building in 300 Sq. Yards. Monthly Rental income 2.50 Laks. ✆ 94949 59855 /92472 34119.

గుంటూరుసిటి, నాజ్‌సెంటర్ పల్లవి థియేటర్ దగ్గర 1450 గ॥ స్థలం + బిల్డింగ్ మరియు గుంటూరువారితోట 7వ లైను (మాయాబజార్) దగ్గరలో 870 గ॥ తూర్పు, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ మొత్తంగా గాని లేదా 3 భాగాలుగాని అమ్మబడును. ఈ 2 స్థలాలు హాస్పిటల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్స్‌కు ఉపయోగపడును. ✆ 98490 38672 ; 81869 46260.

TO LET

Kesarapalli 3 BHK Flats 2,600 S.Ft. Furnished. All Facilities, Gated Community Sai Krishna Town Ship, Buddavaram Rd. ✆ 094251 55225.

1900 Sft. Anne Towers posh flat 3 BHK 1st Floor, Near Sentini Hospital with 1 Car parking rent. 27,000/- ✆ 88978 25678.

2 B/R ఫ్లాట్ అద్దెకు. Sangham అపార్ట్‌మెంట్స్‌లో తూర్పు ఫేస్ Flat No. A5, 2 B/R ఫ్లాట్ (ఆదర్శ్ రోడ్, కళానికేతన్ వెనుక) కారు పార్కింగ్ వసతితో అద్దెకు కలదు. ✆ 78937 38999, 89789 45999.

Three Bhk 1650 Sft House Second Floor Car Parking Near ZPH school Ramavarappadu Vijayawada. Ph: 9440988881.

Flat for rent Two BHK B S S Residency Flat No: 501 1146 sft; including car parking; Opp Zion High School Near Gunadala E S I; Very near to Eluru Road; Vijayawada - 4 Contact: 98481 83677

Flat for rent 2 BK E/F, 2/B3 Rajasri Residency Brundavan colony Labbipet VJA. Ph: 94406 71930

New 3BHK DP Independent House for Rent (2000 S.Ft.) 2nd fl, Close to Eluru Rd. for Govt./ Corporate Officials. ✆ 94410 72460.

GF, Office Space 1100 S.Ft. Sita Apartments, Hotel Khandhari/ Murali Fortune Road, VJA. 2 BHK Flat with Wardrobes in Poranki - Nidamanuru Road. ✆ 87625 89777, 95503 93377.

To-Let: 3 BHK Apartment for rent at 4th floor, NVKR Towers, Opp. Siddhartha Academy, Mogalrajapuram, VJA. No Car parking. Contact ✆ 99481 02799.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

కామయ్యతోపు సెంటర్, చర్చి ఎదురు రోడ్డు, చలసాని నగర్, 4th లైన్, తారా కృష్ణ రెసిడెన్సీ, 5th ఫ్లోర్, 2 B/R ఫ్లాట్, కబోర్డ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ విత్ ఫర్నిచర్‌తో అద్దెకు కలదు. ✆ 73860 96534.

కానూరు తులసి నగర్ రోడ్ నెంబర్ 1లో 3BHK, 1st ఫ్లోర్ ఎటాచ్డ్ బాత్రూమ్ సెమీ ఫర్నిచర్డ్ కార్ పార్కింగ్ ఫెసిలిటీస్‌తో అద్దెకు కలదు. Ph: 97319 66447.

విజయవాడ జయప్రకాష్ నగర్- 54-19-51 మొదటి అంతస్తు. కార్ పార్కింగ్- ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కలదు. సంప్రదించవలసిన ఫోను నెం. 98850 52277.

Tolet 3BHK Flat, మారుతినగర్, మేయర్ వెంకటేశ్వరరావు వీధి JKS ఎస్టేట్స్‌లో 3BHK డీలక్స్ ఫ్లాట్, 4th ఫ్లోర్, 1820 S.ft, Flat No:401, కారు పార్కింగ్ తో అద్దెకు. ✆ 94925 88909.

విజయవాడ టిక్కిల్ రోడ్డు అంబటి సిల్క్స్ సందులో ప్రశాంతి 1st ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. శాకాహారులకు మాత్రమే. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 0866-2472863.

కృష్ణలంక ఓల్డ్ పోస్టాఫీస్ రోడ్ 2వ ఫ్లోర్‌నందు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీకి మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 92464 18092.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony Beside Nirmala Convent, Plot No:1 Ground Floor 600 Sq.Ft. Semi Furnished Commercial Space for Rent. ✆ 70368 82222.

Small Office 500 Sq. Ft. fully furnished ready to occupy. Plug and play. All facilities near Govt. Hospital NH facing VJA. ✆ 99599 42178.

4500 S.Ft. posh Commercial Independent ground, 1st Floor behind Funtimes. with/ without furnish, 4 car parks. Rent: 50,000/-. ✆ 88978 25678.

విజయవాడ ఏలూరు రోడ్డు, సీతారామపురం సిగ్నల్ దగ్గర, మెయిన్ రోడ్డులో 2550 SFT గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్, ఆఫీసులకు / హాస్పిటల్స్ / కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును సం॥ 99630 18466, 81798 90891

విజయవాడ జమ్మిచెట్టు సెంటర్ మొగల్రాజపురం పెట్రోల్ బంక్ ప్రక్కన గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్స్ 2500 Sft (ఒక్కొక్క ఫ్లోర్) అద్దెకు ఇవ్వబడును. ✆ 98851 03855, 92466 61529.

1150 Sft. పిరమిడ్ హౌస్‌లో 1st ఫ్లోర్ ఆఫీసులకు లేదా వ్యాపారానికి అనువైనది అద్దెకు ఇవ్వబడును. ఏలూరు రోడ్డు, Opp యూనియన్ బ్యాంకు, మాచవరం, VJA. ✆ 98481 70801.

గవర్నరుపేట కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు శ్రీ కాశేశ్వరి కాంప్లెక్స్, గ్రౌండ్ & 1st ఫ్లోర్ ఆఫీసులకు, షాపులకు, గోడౌన్‌లకు అద్దెకు కలదు. ✆ 98480 76799.

3 bedroom flat for office Benz circle kalanagar opp: Trust hospital kohinoor apartments 20k pm negotiable. Ph: 93930 27262

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 65555.

విజయవాడ, భవానీపురంలో 10,000 S.Ft. G+2 కమర్షియల్ బిల్డింగ్ C&F గోడౌన్, సంస్థలు, డిస్ట్రిబ్యూటర్స్‌కు విడిగా / మొత్తంగా అద్దెకు కలదు.
ఫోన్ : 98661 23491
Whatsap: 81252 60540

VJA- సిద్ధార్థనగర్ 4th లైన్‌లో Door No. 60-7-10 గల ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్ 1800 S.Ft., Ist ఫ్లోర్ 1800 S.Ft. ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89851 55249.

NTR హెల్త్ యూనివర్సిటీ సర్వీస్ రోడ్డు ఫేస్, 284 చ॥గ॥లో 800 S.Ft., & కరెన్సీనగర్‌లో సర్వీస్ రోడ్డు ఫేస్ 800 S.Ft., షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ 99486 44644.

బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఎదురు జమ్మిచెట్టు సెంటర్‌లో 700 S.Ft. గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ 1200 S.Ft. మొత్తంగా/ ఫ్లోర్ వైజ్ అద్దెకు కలదు. ✆ 99664 53453.

VJA కరెన్సీ సెంటర్ మరియు చిట్టినగర్ Opp సాయిరాం థియేటర్ 100 Ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ స్పేస్ each 2,200 Sft అద్దెకు కలవు. ✆ 98481 11550 / 81799 49919.

VJA, లబ్బీపేట, TVR లైన్, గ్రౌండ్, 1st, 2nd ఫ్లోర్లు (10,000 S.Ft.) హాస్పిటల్స్, బ్యాంకులు, కాలేజీలు, హాస్టల్స్, ఆఫీసులకు అద్దెకు/ లీజుకు కలదు. లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 77027 99355, 94410 04393.

VJA, ఆటోనగర్, సాల్వెంట్ రోడ్, (స్టాలిన్ కార్పొరేట్ ఎదురు) విఘ్నేశ్వర రైస్‌మిల్‌లో 15,000 చ॥అ॥ గోడౌన్ అద్దెకు/ లీజుకు. Contact: 63008 83188/ 98662 36863.

విజయవాడ పటమట సెంటర్ మీసేవా దగ్గర తూర్పు ఫేస్ 300 Sft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 94406 09454, 89859 09454.

WANTED

GODOWN REQUIRED 3000 s.ft. Ground Floor for godown in and around Mogalrajpuram, Maruthi Nagar, Chuttugunta, Machavaram, Gunadala. Please contact 9108283273

JOBS

Golden Globe Overseas Vijayawada. Requires Front Office Executive (F)-1, Tele Callers (F)-1, Office Boy. ✆ 83091 71032, 99890 87524.

విజయవాడ పటమట పన్‌టైమ్స్ క్లబ్ రోడ్డులోని Corn Club రెస్టారెంట్ నందు పనిచేయుటకు బిల్లింగ్ ఆపరేటర్ మరియు చెఫ్ (2 Pm to 10 Pm) కావలెను. ✆ 91001 92046.

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (M/F) కావలెను. EXP: 3-5 Yrs. Resume పంపవలసిన Mail ID: ucpl.careers@gmail.com

HOMOEO క్లినిక్ స్టాఫ్ కావలెను. (Ladies - Bel 35 Yrs, Q: 10th P/F, 9am to 2pm. Sal: 9K and 5 pm to 9.30pm Sal: 9K). Cure Homoeo Clinic, Ayush Hospital Main Rd., ✆ 98660 06080.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 98662 52220

అర్జంట్ రిక్వైర్‌మెంట్ : ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు గృహిణులు, రిటైర్డ్ & VRS ఉద్యోగులు, బిజినెస్ పీపుల్స్ మాత్రమే. పార్ట్ టైం/ ఫుల్ టైం మాత్రమే కావలెను. Qly: 10th ✆ 75691 71738.

మచిలీపట్నం, గుడివాడ, విజయవాడలో కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. వీక్లీ పేమెంట్స్. ✆ 97035 51122, 94929 40505.

ప్రముఖ శ్రీడోర్స్ కంపెనీనందు డోర్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన యువకులు కావలెను. H.O. Vijayawada, ✆ 95423 86899.

మార్కెటింగ్ ఏజెంట్స్‌కి శుభవార్త. విజయవాడలోని ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన రియల్ ఎస్టేట్ కంపెనీ వారి 200 ఎ॥ బందరు రోడ్డులో CRDA లేఅవుట్ ప్లాట్లు సేల్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ✆ 99665 19909.

Wanted Male Marketing Staff, course incharges and admin works incharges qualification any degree, age limit: 25 to 45 years. salary: 12000/- to 25,000/- working location: Master Minds College. Vijywada. Contact: 89781 80832.

Work from Home/ Office (M/F) Qlf: Inter/ Degree, Salary: Rs. 15K to 20K, Work based on FMCG Shopping, Experience not required. ✆ 9494604315.

We are looking for qualified or Semi qualified Chartered Accountants to work at Guntur. Con: 88864 11177, 93814 12492.

Wanted Primary Teachers to Teach Mathematics, EVS, English N High School, Physics, Hindi, Social. SRKV ✆ 94907 42908.

Wanted Marketing Executive (Any Degree) & Electricians (Inter / ITI / Diploma) for Home Automation Office @ VJA 0-5 Yrs. Exp. ✆ 96182 53599.

Wanted Female Teachers for primary Science, Maths, IInd Class Mother Teacher & Higher English and 2 Ayas. Viswavani School, Patamata, VJA. ✆ 90300 07495 / 96.

Wanted a billing person with experience in Tally and Excel to work at Guntur & Vijayawada. ✆ 83099 30103.

Wanted Lady Assistant for Homeo Clinic, Governorpet, Vijayawada, Qul: Inter (EM) & above. Age: Below 26Yrs. Full day & Half day. ✆ 98664 78313.

Wanted Male Office Assistant For Reputed Company at Vijayawada. 10th/ Inter/ Degree with 1 Yr. Computer Experience. Ph: 76590 13180.

Wanted Male/ Female Assistant to Support Production Supervisor Engaged in Manufacturing Lubricants & Grease. Qul: Any Graduation. Preference Will be Given Chemistry Graduate. ✆ 98856 59330, 98856 88624.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Wanted Lady Receptionist (B.Tech/ Diploma) and Marketing Staff For Coaching Centre. Contact: 98481 28173, 91828 31180.

Wanted Freshers/ Experienced Teachers to teach Telugu for classes 1st - 7th. Contact ✆ 87122 71444.

Need Supervisor for Car wash service centre. Qualification: Intermediate, Address: Vijayawada, ✆ 94928 60108.

Service Advisers (M/F), Workshop Supervisor, Helpers. Min. Experience, For Anvita Honda, Two wheeler Show Room @ One Town ✆ 81429 41414.

Wanted Marketing Executives for a reputed organization in Vijayawada.Qul: Inter, Degree, 2 wheeler is a must. Sal: 20K + T.A. ✆ 98487 70000.

లేడీ టెలీకాలర్స్ - 10 No.s & మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కావలెను. Q: 10th / ఇంటర్. Sal - 11K to 20K. + ఇన్సెంటివ్స్ UP to 50K (PM). ✆ 99669 88544.

సత్యనారాయణపురంలోని ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ ఇంగ్లీష్ వ్రాయ గలిగిన, అనుభవం 1 సం: 12గం డ్యూటీ, ESI + PF కలదు. Ph: 9030951399.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

విజయవాడ, గవర్నరుపేట, రామమందిరం వీధిలోగల ఆటోస్పేర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు (హెల్పింగ్ బాయ్స్) కావలెను. Q:10th Min. వ: 18-30లోపు. టైమ్ : ఉ॥ 9.30 రా: 9గం॥ వరకు. ఆదివారం శెలవు. సంప్ర. ✆ 94403 43289, 80081 23141.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విజయవాడ. 9618209171, 8341371036, 9121215168.

గొల్లపూడి పంటకాలువ రోడ్డులోని నాలుగు అంతస్థుల బిల్డింగ్‌లో పనిచేయుటకు Watchman మరియు పనిమనుషులు కావలెను. Cell: 87903 03852.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, షైన్ హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

విశాఖపట్నంలో ఇంటి పద్దనే ఉండి ముగ్గురికి వంటపని చేయుటకు ఆడమనిషి కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 9010115999.

పటమట, NTR సర్కిల్ దగ్గర, APSRTC లాజిస్టిక్స్ నందు పని చేయుటకు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ (M) & హెల్పర్ కావలెను. ✆ 98851 18714

SV Express ఇంటర్నేషనల్ కొరియర్ సంస్థలో పనిచేయుటకు పికప్ & ప్యాకింగ్ చేయుటలో అనుభవం ఉన్న బాయ్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ, శాలరీ: 15K, గురునానక్ కాలనీ రోడ్డు, VJA. ✆ 99596 46139.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం.లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 93921 33234.

ఉయ్యూరు దగ్గర ఆకునూరు సైటులో పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. సంప్ర ✆ 96766 53069.

ప్రముఖ ఆయుర్వేదిక షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్; హెల్పర్స్ కావలెను. Qlf: 10th to డిగ్రీ. Age: below 22 years only Ladies. ✆ 73866 78714.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయుటకు మినిమం ఒక సంవత్సరం అకౌంట్స్ టాలీ నందు అనుభవం ఉన్న వారు - 1, ఆఫీస్ అసిస్టెంట్‌గా ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు - 1 కావలెను. మీ పూర్తి వివరములతో మీ యొక్క రెజ్యూమ్ ఈ whatsapp 99891 82777 నెంబర్కు పంపగలరు. వర్క్‌లొకేషన్: Nunna, Vja.

హాస్టల్‌లో వార్డెన్‌గా పనిచేయుటకు 45 సం॥ వయస్సు కలిగిన మహిళ కావలెను. హాస్టల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు ఫ్యామిలీ కావలెను. విజయవాడలో సంప్ర ✆ 99893 17732.

Officeలో పనిచేయుటకు Int/Deg చదివి Computer experience (Tally/ Excell) కలిగిన Female Staff కావలెను. (Timings: 10 AM - 8 PM) Ph: 98481 20201 (Age: 23 - 30 Yrs).

E-Office @ your office మధురానగర్, విజయవాడలో వర్క్ ఫ్రం హోం పద్ధతిన పనిచేయుటకు 10/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువత కావలెను. మంచి జీతం. ✆ 99662 98111.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి కంప్యూటర్ ఆపరేటర్ (Female) మరియు సివిల్ ఫీల్డ్‌లో అనుభవం కలిగి బయట ఆఫీసులకు (Gents) కావలెను. ✆ 79893 44244.

విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్లో పనిచేయుటకు అకౌంటెంట్ (EXP TALLY), ఫార్మసిస్ట్, మెయింటెనెన్స్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 89785 54040

విజయవాడ, కృష్ణలంకలోని ప్రముఖ కార్పొరేట్ లా మరియు ఆడిట్ సంస్థ నందు పనిచేయుటకు Freshers - B.Com, M.B.A లేదా డిగ్రీ, ఇంటర్ పాస్/ ఫెయిల్ క్వాలిఫికేషన్ కలిగిన Female అభ్యర్థులు కావలెను. జులై 13-14 తేదీలలో ఉదయం 10:00 గం. నుండి సా. 5:00 గం.ల మధ్య సంప్రదించగలరు. ఫోన్: 93468 28771.

విజయవాడలో ఉ॥ 6 గం॥ నుండి రాత్రి 7 గం॥ వరకు 3 వ్యక్తులకు ఇంటిపని, వంటపని చేయుటకు కొద్దిగా చదువుకున్న వంటమనిషి కావలెను. ✆ 99598 58624.

విజయవాడలోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అకౌంటెంట్, సివిల్ ఇంజనీర్స్, ఇంగ్లీష్ / హిందీ / సిస్టమ్ వర్క్ తెలిసిన అసిస్టెంట్ & కారు డ్రైవర్ కావలెను. ✆ 94941 12848.

A.R. Fashions. పటమట హైస్కూల్ రోడ్డు బస్టాప్ ఎదురుగా లేడీస్ గార్మెంట్స్ కుట్టుటకు (పీస్ వర్క్) టైలర్స్ కావలెను. సంప్ర: 82470 51325.

ఆఫీస్‌బాయ్ పోస్టుకు - 10వ తరగతి పాసైన జంట్స్ కావలెను. ఆసక్తి గలవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడలో సంప్రదించండి ✆ 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ - శని) సా॥ 5గం.లకు.

VJA కానూరులో గ్లాస్ & రబ్బర్ ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్‌లు-2 కావలెను. జీతం: 16K to 20K వరకు. డ్యూటీ సమయం: ఉ॥ 8 గం॥ నుండి సా॥ 8 గం॥ వరకు. ✆ 98481 62965.

Anu Photographic ఫొటోషాప్ & వీడియో ఎడిటింగ్ & ఫొటోగ్రఫీ & డ్రోన్ కెమెరా, వీడియోలో ఉచిత శిక్షణ, ఉపాధి. యువతీయువకులకు గొప్ప అవకాశం. ఏలూరు రోడ్, VJA. ✆ 92464 16882.

విజయవాడలోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు 2 సంవత్సరములు అనుభవం కలిగి తెలుగు, ఇంగ్లీష్ భాషలు, కంప్యూటర్ అనుభవం గల లేడీ ఆపరేటర్ కావలెను. ✆ 94403 20435.

విజయ గౌతమీ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) విజయవాడ, గాంధీనగర్ ఆఫీసునందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.

ప్రముఖ న్యూట్రీషియన్ కంపెనీ నందు పనిచేయుటకు ఆరోగ్యం గురించి విపులంగా వివరించ కలిగిన మంచి వాక్చాతుర్యం గల సమర్థవంతమైన మహిళలు, రిటైర్డ్ అయిన వారు, యువతీ యువకులు 20 మంది కావలెను. ✆ 99664 55889.

Wanted ఫీమేల్ రిసెప్షనిస్ట్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, PRO/ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: చిన్ని డయాగ్నొస్టిక్స్, పటమట, విజయవాడ. ✆ 98483 05991.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయిస్ కావలెను. Age: 30-70 సం॥. జీతం: 12,000 To 30,000 + ఎలివెన్సెస్ + ట్రిప్స్ ✆ 83309 54361.

MARKETING/ SALES

ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి ఏరియాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు గొల్లపూడి మహేంద్రనగర్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్ కావలెను. శ్రీనిధి మార్కెటింగ్. ✆ 98481 05498.

ఐటిఐ చదివిన/ మార్కెటింగ్ తెలిసిన అనుభవం కలిగిన యువకులు కావలెను. ఫోన్: 8121370729

FACULTY/ TEACHERS

Wanted: Maths Teacher From 6th to 10th Class. Attend With Original Certificates From 8.30 A.M to 4.00 P.M Kommareddy (E.M) High School, Bantumilli, Krishna Dist. Cell: 98480 63355.

ACCOUNTING

Wanted CA Articles and Semi B.Com/ M.Com/ MBA. 3-5 Yrs. Exp. for CA Firm at Vijayawada ✆ 9642724010, 9948016020.

Required Junior Accountant For Maintenance Of Inventory Management & Accounts in Tally. He/She must Know Ms Excel. Contact: 8121276087/ 9908843045.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

(c) eenadu

ముగిసిన పవిత్రోత్సవాలు

ఉత్సవ మూర్తులకు చక్రస్నానం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల ఆరో తేదీ నుంచి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. నిత్యహోమం. చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ, వసంతోత్సవం, ఉత్సవ మూర్తులకు అభిషేకం చక్రస్నానం. పూర్ణాహుతి హోమం నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.

వంతెన... ఇంతేనా?

అనకాపల్లి - సబ్బవరం మార్గంలో రూ. 13.17 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులతో కొన్నేళ్ల క్రితం పైవంతెన నిర్మించారు. అనకాపల్లి నుంచి కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు, జాతీయ రహదారిపైకి వెళ్లాలంటే ఈ వంతెన మీదుగానే వెళ్లాలి. ఇది నిర్వహణ లేక పూర్తిగా పాడైంది. వంతెనకున్న రక్షణ గోడలు విరిగిపోయాయి. కొన్ని చోట్ల అసలు కమ్మీలు, కాలిబాట కనిపించనంతగా తుప్పలు పెరిగిపోయాయి. ప్రతిరోజూ జిల్లా అధికారులు తిరిగే రోడ్డే అయినా దీనిని పట్టించుకోవడం లేదు.
– ఈనాడు, అనకాపల్లి

కాలిబాట కనిపించనంతగా తుప్పలు

రంగురాళ్ల క్వారీలపై నిఘా!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

నర్సీపట్నం అటవీ రేంజ్‌లోని కరక రక్షిత అటవీ ప్రాంతంలో విలువైన వైడూర్యాలు లభించే కొండపై అటవీ అధికారులు నిఘా పెంచారు. ఇక్కడ గుట్టుగా తవ్వకాలు సాగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఆయన ఆదేశాలతో రేంజ్ అధికారులు తాజాగా కొండపై బొగ్గుల క్వారీ, కల్లుచెట్ల క్వారీ ప్రాంతాలను పరిశీలించారు.

★ ఈ ఏడాది జనవరిలో గనుల శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సత్యమూర్తి సర్వే పేరుతో ఆరుగురితో క్వారీపైకి వెళ్లడం తెలిసిందే. అనుమతి లేకుండా రక్షిత అటవీ ప్రాంతంలోకి ప్రవేశించడంతో అటవీ అధికారులు అప్పట్లో ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకే ఆ ప్రాంతానికి వెళ్లినట్లు సత్యమూర్తి అప్పట్లో వివరణ ఇచ్చారు. కొద్దిరోజుల కిందట గ్రామీణ సీఐ రేవతమ్మ కరక పరిసర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సభాపతి అయ్యన్నపాత్రుడు సైతం తవ్వకాలకు వెళ్లే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఇటీవల బాధ్యతలు చేపట్టిన రేంజ్ అధికారికి మౌఖికంగా ఆదేశాలిచ్చారు.

★ కరకలో దొరికే రంగురాళ్లు ప్రపంచంలోనే అత్యంత విలువైన వైడూర్యాలని హైదరాబాద్‌లోని ప్రైవేట్ వజ్రాల అధ్యయన సంస్థ గతంలో వెల్లడించింది. 1993-2005 మధ్య వేలాది మంది తవ్వకాలు జరిపేవారు. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఒడిశా, హరియాణా తదితర రాష్ట్రాల నుంచి వజ్రాల వ్యాపారులు వచ్చి కొనుగోళ్లు చేసేవారు. 2005లో క్వారీ కూలి ఇద్దరు మరణించడం, అనేకమంది గాయపడటంతో అప్పటి ఉమ్మడి విశాఖ కలెక్టర్ ప్రవీణ్‌ప్రకాశ్ క్వారీని బండరాళ్లతో మూయించేశారు. అప్పటి నుంచి అటవీశాఖ బేస్ క్యాంప్ కొనసాగుతోంది. పలు గ్రామాలకు విస్తరించిన ఈ కొండపై గతంలో జీపు ట్రాక్ ఉండేది. నిర్వహణ లేకపోవడంతో ఇప్పుడు ద్విచక్ర వాహనమైనా వెళ్లలేని పరిస్థితి. కొండ చుట్టూ జీపు ట్రాక్ పునరుద్ధరించడంతోపాటు వాచ్‌టవర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

కరక కొండపై పాత క్వారీ ప్రదేశం పరిశీలిస్తున్న అటవీ సెక్షన్ అధికారి రామాంజయ

ముందుకు సాగని లీజు ప్రయత్నాలు

కరక కొండ 2540.61 హెక్టార్ల పరిధిలో విస్తరించి ఉంది. 2007లో ఖనిజాభివృద్ధి సంస్థ ఉపగ్రహ సర్వే చేయించినప్పుడు 1193, 1194 కంపార్టుమెంట్లలో 9.03 హెక్టార్లలో రంగురాళ్ల లభ్యత ఎక్కువగా ఉందని వెల్లడైంది. అప్పట్లోనే హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ ఈ ప్రాంతంలో 1349 హెక్టార్లను లీజుకు ఇవ్వాలని దరఖాస్తు చేసింది. అటవీ భూమిని లీజుకు ఇవ్వాలంటే ఈ విస్తీర్ణాన్ని అటవీశాఖ పరిధి నుంచి తప్పించాలి. ఇందుకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ శాఖ భూమిని కేటాయించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో లీజు దరఖాస్తు మరుగున పడింది. కరకతోపాటు సాలికమల్లవరం, ఆరిలోవ అటవీ ప్రాంతాల్లోనూ గతంలో రంగురాళ్ల తవ్వకాలు జరిగాయి. కరకలో తవ్వకాలు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేసి సాలికమల్లవరం, ఆరిలోవ క్వారీల్లో గుట్టుగా తవ్వకాలు చేసేందుకు ఆస్కారం ఉండటంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.

★ డీఎఫ్‌ఓ శామ్యూల్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. తవ్వకాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. నిఘా మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు చెప్పారు. అతిక్రమించి ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అందమా.. ఇది కాదా నీ లీల!

అందాల తార, సినీ నటి శ్రీలీల విశాఖలో శనివారం సందడి చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరంలోని జగదాంబకూడలికి వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదికపైనుంచి సెల్ఫీ తీసుకున్న సమయంలో యువత సందడి అంబరాన్నంటింది. వారికి అభివాదం చేస్తున్న శ్రీలీలను చిత్రంలో చూడొచ్చు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఉక్కు రక్షణకు ప్రత్యేక భద్రతా దళం

విశాఖపట్నం: విశాఖ ఉక్కు కర్మాగారం వద్ద నియంత్రణలో భాగంగా సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది స్థానే కర్మాగార భద్రతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక భద్రతా దళ సిబ్బంది 167 మంది రానున్నట్లు సమాచారం. ఇటీవల ఆ విభాగం కమాండెంట్ ఉక్కు అధికారులతో సమావేశమై పలు విషయాలను చర్చించి సంస్థపై వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ప్రత్యేక భద్రతా దళం ఉక్కునగరం చేరుకోవడం ఖాయమైంది. అయితే వీరు కేవలం కర్మాగారం వెలుపల మాత్రమే విధులు నిర్వహించనున్నారు. సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పూర్తిగా కర్మాగారంలోనే పనిచేయనున్నారు. ప్రత్యేక భద్రతా సిబ్బంది వస్తే ఉక్కునగర వాసులకు ఊరట లభించనుంది.

Chicago Pneumatic Authorized distributor
WANTED IMMEDIATELY
128 Years Old Industrial Air Compressors Company M/s CHICAGO PNEUMATIC COMPRESSORS Looking for the below Staff for their Visakhapatnam Distributor Network.
❖SERVICE ENGINEERS / TECHNICIANS
Having an experience in Compressor repaires as well as engine repaires can be considered Qual: Diploma/ ITI
Freshers can also apply
❖SALES ENGINEERS:
1 or 2 Years Industrial product sales exposure must.
LANKELAPALEM, VISAKHAPATNAM
9440230330, 9154948081
Mail: pneumaticcontrols.ind@gmail.com

దిగుమతులే దిక్కు.. ధరల షాకు

అనకాపల్లి/గ్రామీణం, న్యూస్‌టుడే: వారం రోజులుగా మార్కెట్‌లో అన్ని రకాల కూరగాయల ధరలు కొండెక్కాయి. పేదలే కాదు.. మధ్య తరగతి ప్రజలు సైతం ధరలు చూసి అవాక్కవుతున్నారు. అనకాపల్లి హోల్‌సేల్ మార్కెట్‌కు పలు ప్రాంతాల నుంచి టమాటా, క్యారెట్, బీట్‌రూట్, పచ్చిమిర్చి దిగుమతి అవుతాయి. గత నెలలో అందుబాటులోనే ఉన్న ధరలు ఈనెల మొదటి నుంచి పెరగడం ప్రారంభమైంది. వర్షాల కారణంగా పంట స్థానికంగా దెబ్బతినడం, దిగుబడులు పెరగడమే ధరల మంటలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. అనకాపల్లి మార్కెట్‌కు సమీపంలోని సీతానగరం, వెంకుపాలెం, తగరంపూడి, మెట్టపాలెం, సబ్బవరం, మునగపాక, ఎర్రవరం తదితర ప్రాంతాల నుంచి కూరగాయలు, ఆకుకూరలు వస్తాయి. ప్రస్తుతం ఇక్కడి నుంచి సరకు చాలా తక్కువ వస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం నుంచి వచ్చే సరకు సైతం తగ్గిపోయింది. దీంతో అన్ని రకాల కూరగాయలు దూరప్రాంతాల నుంచి తెప్పిస్తున్నారు. జిల్లాలో టమాటా పంట పూర్తయింది. ఈ కారణంగా మదనపల్లి, పలమనేరు నుంచి జిల్లా మార్కెట్‌కు సరకు తెప్పిస్తున్నారు. క్యారెట్, బీట్‌రూట్ ఇండోర్ నుంచి.. పచ్చిమిర్చి బరంపురం నుంచి వస్తోంది. కూరగాయల ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ఇంటి బడ్జెట్ అదుపు తప్పుతోందని అనకాపల్లికి చెందిన చిరుద్యోగి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో కూరగాయలకు రూ. 1,200 నుంచి రూ.1,400 ఖర్చు చేయగా.. ఇప్పుడు రూ. 1,800 వరకు అయ్యేలా ఉందని ఆందోళన చెందుతున్నారు. రైతు బజారు లేకపోవడంతో ధరలపై నియంత్రణ కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి అనకాపల్లిలో రైతు బజారు ఏర్పాటు చేయాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు.

మార్కెట్‌లో కూరగాయల ధరలు (కేజీ రూ.లలో)

కూరగాయలు	గత నెల	ప్రస్తుతం
టమాటా	20	40
దొండ	25	40
బెండ	30	60
వంకాయలు	20	40
బీర	30	50
మిర్చి	60	90
క్యారెట్	40	55
బీట్‌రూట్	25	40

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు: అనిత

అమలాపురంలో సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న మంత్రి అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలంతోపాటు, ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి మండలం అమలాపురంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఆమెకు కూటమి నేతలు పెదపూడి శంకరరావు, ఎరిపల్లి అప్పలరాజు, ఎస్.గోవిందరావు, గంటా నరసింగరావు స్వాగతం పలికారు. గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత వీధుల్లో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించడంతోపాటు జరుగుతున్న అభివృద్ధిని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తమ వీధుల్లో రోడ్లు, కాలువల సమస్యలను వివరించారు. వీటిని పరిశీలించిన మంత్రి ఆక్రమణలున్నాయని, కాలువ స్థలంలో కట్టిన వైకాపా జెండా దిమ్మను తొలగించాలని కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ముఖాముఖిలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలేవీ లేవని, ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశామో చెప్పడానికే వచ్చామన్నారు. వైకాపా పాలనలో రూ. వెయ్యి పింఛన్ పెంచడానికి అయిదేళ్లు తీసుకుంటే, కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.నాలుగు వేలకు పెంచారని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తున్నారని, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందన్నారు. పారిశ్రామికంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఇతరుల మాయమాటల్లో పడి మోసపోవద్దన్నారు. భూములిచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తున్నామని, అర్హులు మిగిలుంటే వారికీ న్యాయం చేస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర మిషన్ అమలుకు సహకరించాలని కోరారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొప్పిశెట్టి వెంకటేష్, దేవర సత్యనారాయణ, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, ఎరిపల్లి సత్తిబాబు, గోసల శ్రీకాంత్, వైబోయిన రమణ, మేరుగు నాగేశ్వరరావు, జోగులు తదితరులు పాల్గొన్నారు.

బాలికకు తప్పిన ముప్పు: మంత్రి సమావేశం ముగిసిన తర్వాత అంతా వెళ్లిపోతున్న సమయంలో ఓ ఫ్యాన్ నుంచి విద్యుత్తు ప్రసరించి బాలికకు షాక్ కొట్టింది. దీంతో అప్రమత్తమైన స్థానికులు సరఫరా ఆపేశారు. కాగా బాలికకు ఎలాంటి ముప్పు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఆనందంగా ప్రయాణం.. అంతులేని విషాదం

లారీ ఢీకొని నాలుగేళ్ల చిన్నారి మృతి

రాంబిల్లి, న్యూస్‌టుడే: బండిపై కూర్చుని.. ముద్దుముద్దు మాటలు చెబుతున్న నాలుగేళ్ల కుమారుడి మాటలు ఆలకిస్తూ సాగుతున్న వారి ప్రయాణం విషాదంగా ముగిసింది. లారీ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు ఆ దంపతుల కలల పంటను బలి తీసుకుంది. రాంబిల్లి మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదానికి సంబంధించి సీఐ సీహెచ్.నరసింగరావు తెలిపిన వివరాలివీ. నేవీ పునరావాస కాలనీకి చెందిన గుడాల జీవన్‌కుమార్, భార్య కాశీరత్నం, కుమారుడు చార్విక్(4)తో కలిసి శుక్రవారం తునిలోని అత్తవారి ఇంటికి బయల్దేరాడు. వెంకటాపురం కూడలి వచ్చేసరికి అచ్యుతాపురం వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాశీరత్నం, చార్విక్‌ను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి.. అక్కడ నుంచి విశాఖపట్నం కింగ్‌జార్జి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చార్విక్ మృతి చెందాడు. కాశీరత్నం రెండు కాళ్లు నలిగిపోయాయి. జీవన్‌కుమార్ మాత్రం స్వల్పగాయాలతో బయటపడ్డారు. శనివారం ఈయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అలల తాకిడిలో అరుదైన వేట

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అరుదుగా లభించే టేకు చేపలు పూడిమడక మత్స్యకారులకు చిక్కాయి. వేటకు వెళ్లిన మత్స్యకారులు మందులు తయారీలో ఉపయోగించే టేకు చేపలతో తిరిగి రావడంతో ఊరంతా ఉత్సాహంగా మారింది. వింత ఆకృతిలో కనిపించే టేకు చేపలను తీరంలో చూడడానికి స్థానికులు ఆసక్తి చూపించారు. కేజీ టేకు చేపలను రూ. 500 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేశారు. సాధారణంగా టేకు చేపలు ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లోనే ఎక్కువగా చిక్కుతాయని, ఇప్పుడు పూడిమడకలోనూ దొరుకుతున్నాయని మత్స్యకారులు ఆనందంగా తెలిపారు.

టేకు చేపలను మోసుకొస్తున్న మత్స్యకారులు

పోలీస్ నియామక పరీక్షలో సత్తా

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పోలీస్ నియామక పరీక్ష ఫలితాల్లో కె.కోటపాడు మండలం పిండ్రంగికి చెందిన **జాగరపు రోహిణి** రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది. 200 మార్కులకుగాను 151 మార్కులు సాధించింది. ఈమె తండ్రి జాగరపు సన్నిబాబు మృతిచెందగా.. తల్లి నారాయణమ్మ పక్షవాతంతో మంచాన పడి ఉంది. అన్నయ్య సత్యనారాయణ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతడి సహకారంతో మంచి మార్కులు సాధించినట్లు రోహిణి తెలిపింది. ఈమెను సర్పంచి జాగరపు రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు నెక్కల గోపీ అభినందించారు.

అతిపెద్ద ఫర్నిచర్, ఇంటీరియర్ & కన్స్యూమర్ ఎక్స్‌పో
పూర్తిగా ఏసీ
Limited Stocks Hurry Don't Miss
iicf INDIA INTERNATIONAL CONSUMER FAIR www.iicfexhibitions.in
Hospitality Partners: MIDWAY Elegant Hotel Your comfort is our pride
విశాఖపట్టణం వైజాగ్ కన్వెన్షన్స్ పి.ఎం.పాలెం మధురవాడ
13, 14 జులై 2025 సమయం 11 am to 9.00 pm
LAST DAY TOMORROW
UPTO 70% OFF ON CONSUMER PRODUCTS
DRY FRUITS FROM AFGHANISTAN
INTERNATIONAL STALLS
FANTASTIC OFFERS ON ALL CONSUMER PRODUCTS & AUTOMOBILES
100's OF TOP BRANDS
1000'S OF PRODUCTS
HUGE DISPLAY OF FURNITURE
BIGGEST DISPLAY OF 4 WHEELER & 2 WHEELER
MORE THAN 50000 CONSUMER PRODUCTS
HUGE PARKING AREA
Call: +9456000804
Offers
IFB Dhamaka offer flat 30% off*
Godrej's interior upto 35% off*
Godrej lockers upto 10% off*
Buy Usha sewing machine and get upto 30% off* + Gift*
Upto 50% off at KoKo furniture*
Upto 50% off @ Designo furniture*
Upto 69% off @ interior place furniture*
Buy Massage chair and get 40% flat off*
Flat 30% off at Supreme furniture*
ఎక్స్‌పో APPLIANCES, IT., FURNITURE, FURNISHING & INTERIORS, DRESS MATERIALS, HOME TEXTILES, HEALTH & BEAUTY, HANDICRAFTS, AYURVEDIC MEDICINE, AUTOMOBILES, FOOT WEARS, BEDSHEET BEDCOVER, ARTIFICIAL JEWELLERY, KIDS BOOK & TOYS, FOOD COURT & MANY MORE......
TOP NATIONAL & MULTINATIONAL BRANDS @ iicf
*T&C apply
Entry by Ticket Rs. 30
Bring this paper ad and get FREE entry for 1 person
WORLD CLASS FAMILY SHOPPING EXPERIENCE

MVGR COLLEGE OF ENGG (A)
810 Job Offers 90% PLACEMENTS FOR B.TECH
77 Companies IT-37, CORE-40
5.2 Lakhs AVG. PACKAGE
SVK Sathvik CSE 25 LPA CATALOG
Sk Azeem Pasha CSE 25 LPA CATALOG
Pyla Sowmya IT 20 LPA Pennant Tech
SVS Sathish CSE 20 LPA Pennant Tech
62 All India Ranks GATE - 2025
10 < 1000 AIR GATE - 2025
21 < 3000 AIR GATE - 2025
N T Manikantha AIR XE 60
A Rakesh AIR EC 73
D Navin AIR IN 272
M Vinodh AIR XE 280
Industry-Focused Trainings
- GOOGLE Developer Group
- Amazon Web Services (AWS) Academy
- CISCO Networking Academy
- SALESFORCE J2E
- SERVICE NOW
- Society for Automotive Engineers (SAE) Club
- EDUSKILLS Academy
- SWETCHA AP Learning Center - MVGR
- Central Tool Room & Training Centre (CTTC)
Programs offered - Course Code
- Computer Science & Engineering - CSE
- CSE (AI & ML) - CSM
- CSE (Data Science) - CSD
- CSE (IoT, Cyber-security & BCT) - CIC
- Computer Science & IT - CIT
- Information Technology - INF
- Electronics & Communication Engineering - ECE
- Electrical & Electronics Engineering - EEE
- Mechanical Engineering - MECH
- Chemical Engineering - CHEM
- Civil Engineering - CIVIL
- M.TECH (Structural Engg) & MBA
MVGR COLLEGE OF ENGG (A)
Vijayaram nagar Campus
Chintalavalasa, VZM, AP
EAPCET CODE MVRG
Separate Hostels for Boys & Girls, Transport facilities
8639457769 / 9502092248 / 9440018657

Think Big... Think AVANTHI.. Cherishing 33 Glorious Years
AMAZING CAMPUS PLACEMENTS FOR 2025
50 - Campus Drives 1200 - Selections
Highest Package : 12 LPA
AUTONOMOUS*
3 Decades of Dedicated Service
14 Institutions of Excellence
20000 Students 1200 Committed Faculty
2000 Non Teaching Staff
2,00,000 Well Settled Alumni all over the Globe
Courses Offered
Diploma | B.Tech | M.Tech
MBA | MCA | B.Sc. | B.Com
B.Pharm Pharm.D | M.Pharm
Merit Awards for 2025-26 Batch Students
EAPCET Rankers:
Ranks 0 – 10,000 : Merit Scholarship of Rs. 50,000/- every year
Ranks 10,001 – 20,000 : Merit Scholarship of Rs. 20,000/- every year
Ranks 20,001 – 30,000 : Merit Scholarship of Rs. 10,000/- every year
AVANTHI GROUP OF COLLEGES
(DEGREE, ENGINEERING & PHARMACY)
VISAKHAPATNAM & VIZIANAGARAM www.avanthi.edu.in
Mobile: 9949666990, 9949716016, 9704755549, 9701023789, 9885498549
Our Institutions :
Makavarapalem* Anakapalle Dist. AVEN
Garividi Vizianagaram ASTC
Tagarapuvalasa* Vizianagaram AVEV
PHARMACY Tagarapuvalasa Vizianagaram AVNP
Basavapalem Vizianagaram ARTB
POLYTECHNIC Kavulavada Vizianagaram APCB
DEGREE COLLEGE Tagarapuvalas 180

(c) eenadu

పాల దిగుబడి తగ్గకుండా ఉచితంగా వ్యాక్సిన్లు!

◆ జిల్లాకు 97,500 డోసుల కేటాయింపు ◆ 'న్యూస్‌టుడే'కి జేడీ రామ్మోనరావు వెల్లడి

బి.రామ్మోహనరావు, పశుసంవర్ధకశాఖ జేడీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే : పాలిచ్చే తెల్ల పశువులు థైలిరియా బారిన పడకుండా ఉచితంగా వ్యాక్సిన్లు వేయనున్నామని పశు సంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు బి. రామ్మోహనరావు తెలిపారు. ఒక్కో డోస్ విలువ రూ.850 అన్నారు. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా ఇస్తున్నట్లు వివరించారు. 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పశువులు ఈ వ్యాధి బారిన పడకుండా, పాల దిగుబడి తగ్గకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్లు దోహద పడతాయన్నారు. జిల్లాలో 1.80లక్షల తెల్ల పశువులు ఉండగా, ప్రస్తుతం 97,500 డోస్‌లు కేటాయించినట్లు తెలిపారు. రూ.1350 విలువైన పశువుల లింగ నిర్ధారణ వీర్యం రూ.150కే ఇస్తున్నామన్నారు. జిల్లాకు 13,500 డోస్‌లు కేటాయించారని తెలిపారు. వీటిని వేయించడం వల్ల 93% వరకు కచ్చితంగా ఆడపిల్ల పడుతుందని వివరించారు. రూ.1110 విలువైన పశువుల దాణా యాభై శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాకు 409 మెట్రిక్ టన్నులు మంజూరు కాగా ఇప్పటి వరకు 250 మెట్రిక్ టన్నులు దాణా సరఫరా చేశామని తెలిపారు. ఈనెల 14 వరకు పశుగ్రాస వారోత్సవాలు జరుగుతాయన్నారు. రూ.460 విలువైన కాకిజొన్న విత్తనాలను 75శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామని వివరించారు. జిల్లాలో పాడి పశువుల సంఖ్య కొంత శాతం తగ్గినా పాల ఉత్పత్తి మాత్రం పెరిగిందన్నారు. జిల్లాలో 54 పశువుల ఆసుపత్రుల మరమ్మతులకు ప్రతిపాదన పంపగా 28 భవనాల మరమ్మతు, కొత్తవి నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలొచ్చాయని తెలిపారు.

అధ్యాపకుడి పోస్టు భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

మాడుగుల, న్యూస్‌టుడే: మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అతిథి అధ్యాపకుడి పోస్టు భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఎమ్మెస్సీలో 55 శాతం మార్కులు కలిగి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఈనెల 14న మధ్యాహ్నం 3 గంటలలోపు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

20మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆటోపై కేసు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి సమీపంలోని కొత్తూరు జాతీయ రహదారి వద్ద 20 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆటోపై కేసు నమోదుచేసినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. కేసు నమోదుచేసి ఆటోడ్రైవర్‌ను కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు.

యువతా.. అందుకో సువర్ణావకాశం!

ఈనాడు, విశాఖపట్నం: రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం పెరుగుతోంది. విద్యా సంస్థలు, పరిశ్రమలూ కొత్త నైపుణ్యాలు నేర్చుకున్నవారినే ఎంపిక చేసుకుంటున్నాయి.

ఏయూ సారథ్యం.. 'ఏఐ'లో నైపుణ్యం

రాష్ట్ర ప్రభుత్వం, ఎన్విడియా మధ్య ఒప్పందం



లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా 100 మంది ఆచార్యులు, 10 వేల మంది విద్యార్థులకు ఏఐ నైపుణ్య శిక్షణ అందించడం. శిక్షణలో భాగంగా 500 ఏఐ ఆధారిత అంకుర సంస్థల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. విద్యార్థులకు శిక్షణ పూర్తయ్యాక, తర్వాతి దశలో అంకుర సంస్థలు పెట్టాలనే ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఆలోచన కార్యరూపంలోకి వచ్చేలా ఎన్విడియా ప్రతినిధులు మార్గనిర్దేశం చేస్తారు.

★ కృత్రిమ మేధ (ఏఐ) విస్తృతమవుతున్న నేపథ్యంలో కొన్నిరకాల ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. ఇదే సమయంలో నైపుణ్యాలు నేర్చుకుంటే.. ఆయా రంగాల్లో కీలక స్థానాలు అధిరోహించే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ఏఐ కంప్యూటింగ్ సంస్థ ఎన్విడియాతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం.. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది.

పాఠ్య ప్రణాళిక సిద్ధం: ప్రోగ్రాంలో భాగంగా పాఠ్య ప్రణాళిక, శిక్షణ, పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఔట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పాఠ్యప్రణాళిక సిద్ధం చేశారు. అందులో ప్రాథమిక, అడ్వాన్స్, జనరేటివ్ ఏఐ తదితర అయిదు దశలున్నాయి. దాదాపుగా ఆన్‌లైన్, అప్పుడప్పుడు ఏయూలో ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించే అవకాశముంది. శిక్షణకు అవసరమైన సాఫ్ట్‌వేర్, వాటిని వినియోగించడానికి అవసరమైన సేవలను ఎన్విడియా సంస్థ అందిస్తుంది.

పూర్తయితే ధ్రువపత్రం: తొలుత ఆచార్యులకు 'ఎన్విడియా సర్టిఫికెట్ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు'పై శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఎంపికకు అర్హత నిర్ణయించాక, ప్రకటన జారీ చేయనున్నారు. ఆసక్తి ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారిలో 100 మందిని ఎంపిక చేస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత వారు ఏఐ బోధనకు అర్హులనే ధ్రువపత్రం అందజేస్తారు. శిక్షణ తీసుకోవడంతోపాటు 10 వేల మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వర్సిటీల్లోని రీసెర్చి స్కాలర్లను ట్యుటోరియల్ అసిస్టెంట్లుగా నియమించనున్నారు.

ఏయూపై కీలక బాధ్యత..



ఏఐ శిక్షణకు నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేయడం ద్వారా ఏయూకు కీలక బాధ్యత అప్పగించారు. గతంలో చదువు పూర్తయ్యాక నైపుణ్య కోర్సులు నేర్చుకునేవారు. ప్రస్తుతం 'చదువుతున్న సమయంలోనే నైపుణ్యం' అనే ఉద్దేశం అందరిలో ఉంది. మేనేజ్‌మెంట్, టెక్నికల్, ఏఐ.. ఇలా నైపుణ్యమేదైనా పాఠ్య ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు బోధించాలి. ఏఐ శిక్షణతో ఆచార్యులు, విద్యార్థులకు అనేక ప్రయోజనాలున్నాయి. శిక్షణకు అవసరమైన ఖర్చులు ఎన్విడియా సంస్థ భరిస్తుంది. ఏయూలో తరగతులు నిర్వహిస్తే.. గదులు, ల్యాబ్‌లు కేటాయిస్తాం. త్వరలో మార్గదర్శకాలు విడుదలవుతాయి. – ఆచార్య జీపీ రాజశేఖర్, వీసీ, ఏయూ

త్వరలో వెబ్‌పేజ్: వర్సిటీ తరపున ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముగ్గురు సభ్యులతో బృందాన్ని ఏర్పాటుచేశారు. వారంతా ఎన్విడియా సంస్థతో సమన్వయం చేసుకుని త్వరలో వెబ్‌పేజ్ రూపొందిస్తారు. ఈ ప్రక్రియను వర్సిటీ నుంచి పర్యవేక్షిస్తారు. రాబోయే రెండేళ్లలో ఇది పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

తపాలా కార్యాలయంలో లావాదేవీల బంద్

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది ఉప తపాలా కార్యాలయంలో పోస్టుమాస్టర్ రాకపోవడంతో రెండు రోజులుగా ఆర్థికపరమైన లావాదేవీలు నిలిచిపోయాయి. సబ్‌పోస్టు మాస్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావు స్థానికంగా అందుబాటులో లేరు. శుక్రవారం నుంచి విధులకు హాజరు కావడం లేదు. నగదు లావాదేవీల లెక్కల్లో తేడాలున్నట్లు సమాచారం. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే అప్రమత్తమయ్యారు. అనకాపల్లి నుంచి మరో సబ్ పోస్టుమాస్టర్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. నర్సీపట్నం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ శనివారం తపాలా కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రికార్డులను తనిఖీ చేసి నగదు లావాదేవీలను పరిశీలించారు. పోస్టుమాస్టర్ విధులకు రాకపోవడంపై సంప్రదించగా.. వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చాడని పేర్కొన్నారు. ఖాతాదారుల సొమ్ము భద్రంగానే ఉందని చెప్పారు.

యర్రవరంలో పట్టపగలే గ్రావెల్ తవ్వకాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం మండలం యర్రవరంలో పట్టపగలే గ్రావెల్ అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. కాలనీలో ఇంటి పునాదుల నింపడం పేరుతో అధికారపార్టీ నాయకులే దగ్గరుండి ఈ వ్యాపారం చేయడంతో అధికారులు సైతం స్పందించడం లేదు. అచ్యుతాపురం మండలం ఉప్పవరంలో నిర్మిస్తున్న ఇంటి పునాదులు పూడ్చేందుకు అంటూ యర్రవరం కొండ నుంచి శనివారం గ్రావెల్ తవ్వకాలకు పాల్పడ్డారు. ఒక పొక్లెయిన్, ఆరు ట్రాక్టర్లను పెట్టి గ్రావెల్‌ను తరలించుకుపోయారు. రెవెన్యూ, పోలీసు, గనులశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఇక్కడి నుంచి తీసుకెళ్లిన కంకరతో ప్రైవేటు స్థలాలను చదును చేశారు. తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఉప్పవరం, యర్రవరానికి చెందిన నాయకులకు వరంగా మారింది.

యర్రవరంలో గ్రావెల్ తవ్వుతూ ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్న పొక్లెయిన్

కాకినాడ పోర్టులో చెక్‌పోస్టుల పరిశీలన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ పోర్టు నుంచి పేదల బియ్యం విదేశాలకు అక్రమ రవాణా కాకుండా అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్‌పోస్టులను శనివారం విశాఖ నుంచి వచ్చిన పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించారు. విశాఖ పోర్టులో చెక్‌పోస్టుల ఏర్పాటుకోసం అధ్యయనం చేసేందుకు ఆ జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కరరావు, ముగ్గురు సహాయ సరఫరా అధికారుల బృందం ఇక్కడికి వచ్చింది. గతేడాది జూన్ 27, 28వ తేదీల్లో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లోని గోడౌన్లలో పెద్దఎత్తున పేదల బియ్యం నిల్వలు గుర్తించి, 13 మంది యజమానులపై కేసులు నమోదు చేయించారు. ఇక్కడి నుంచి పేదల బియ్యం అక్రమ రవాణా కాకుండా కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్, బొంబాయి కాటా, శక్తి కాటా ప్రాంతాల్లో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో అధికారులు, సిబ్బందిని నియమించి పహారా కాస్తున్నారు. ఒక్కో చెక్‌పోస్టు వద్ద ఒక డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లతో తనిఖీలు చేస్తున్నారు. చెక్‌పోస్టులను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, ఇక్కడి అధికారులను అడిగి నిర్వహణ తీరును విశాఖ అధికారులు తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా పౌరసరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు, సహాయ సరఫరా అధికారిణి తుమ్మటి ప్రసన్నలక్ష్మి వారికి పలు అంశాలు వివరించారు. ఉపతహసీల్దార్లు విజయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాకినాడ పోర్టులో చెక్‌పోస్టు వద్ద జిల్లా యంత్రాంగం నుంచి వివరాలు సేకరిస్తున్న విశాఖ జిల్లా అధికారులు

వాహనాల పరుగు.. అక్కడే మురుగు

అనకాపల్లి మండలం కొండకొప్పాక గ్రామం వద్ద చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై మురుగు నిల్వ ఉండిపోతోంది. గ్రామంలో నుంచి వచ్చే మురుగు నీరు కాలువలో కలిపే మార్గంలో పూడిక పేరుకుపోయి మురుగు మొత్తం వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తోంది. భారీ వాహనాల పక్క నుంచి వెళ్తున్న ద్విచక్రవాహనదారులపై మురుగు చిందుతోంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

ఘనంగా 'హోటల్ డాల్ఫిన్' వార్షికోత్సవం

ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు

డాల్ఫిన్ హోటల్స్ ఎండీ సీహెచ్.విజయేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ విపిన్ సింఘాల్, కన్సల్టెంట్ పి.కె.రామయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విశాఖ డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ.టి.రామకృష్ణ దంపతులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖలోని సూర్యాబాగ్ సమీప 'హోటల్ డాల్ఫిన్' 45వ వార్షికోత్సవాన్ని శనివారం హోటల్లోని సెనేట్ బాంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డాల్ఫిన్ హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. విజయేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ విపిన్ సింఘాల్, కన్సల్టెంట్ పి.కె. రామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హోటల్లో వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు చూపిన వారికి అచీవ్‌మెంట్ అవార్డులు, పదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి 8 గ్రాముల బంగారు నాణెం, 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు రూ.50 వేల నగదు, జ్ఞాపికతోపాటు జీవిత భాగస్వామికి వస్త్రాలు, ఇతర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ.టి.రామకృష్ణ, ఇతర హెచ్‌ఓడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్.. నిల్వల పట్టివేత

గొట్టివాడ మామిడి తోటలో ఇసుక పోగును చూస్తున్న అధికారులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: వరాహనదిలో గొట్టివాడ వద్ద ఇసుకను తవ్వి ట్రాక్టర్‌పై అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు ఎస్సై రమేష్ సిబ్బందితో వెళ్లి, అక్రమంగా తరలిపోతున్న ఇసుక ట్రాక్టర్‌ను శనివారం అర్ధరాత్రి పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అక్రమార్కులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ★ ఇసుక అక్రమంగా తవ్వి ఎడ్ల బళ్లపై తీసుకెళ్లి, మామిడి తోటల్లో పోగులు వేసి, ఎగుమతి చేస్తున్నారనే ఆరోపణలపై, గొట్టివాడ, పందూరు, కైలాసపట్నం వరాహ నదులను మైనింగ్ ఏడీ శివాజీ, తహసీల్దార్ తిరుమలబాబు, ఎస్సై రమేష్ పరిశీలించారు. ఇసుక నిలవచేసే ప్రదేశాలను పరిశీలించారు. గొట్టివాడ మామిడి తోటలో రెండు ట్రాక్టర్ల ఇసుక నిల్వలున్నట్లు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఎడ్లబళ్లు, ట్రాక్టర్లు వరాహనదిలోకి దిగకుండా, పొక్లెయిన్‌తో కందకాలు తవ్వించారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపితే, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరితోపాటు ఆర్ఐ మణికంఠ, వీఆర్వోలు పాల్గొన్నారు.

శాంతి ఆశ్రమం భూవివాదంలో ముగ్గురు మహిళల అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ శాంతి ఆశ్రమం స్థల వివాదంలో ముగ్గురు మహిళలను ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న శాంతి ఆశ్రమానికి విలువైన భూమి ఉంది. దీనిపై రెండు వర్గాల నడుమ కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. కోర్టు శాంతి ఆశ్రమానికి ఆయా భూములు చెందుతాయని తీర్పుఇచ్చినా అక్రమార్కులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో ఒక వర్గం పోలీసులను ఆశ్రయించింది. వైకాపా నాయకుడు జీవీ రామచంద్రరావు అక్రమార్కుల నుంచి డబ్బులు తీసుకొని రౌడీషీటర్లను రంగంలోకి దింపాడు. వారు ఆశ్రమ నిర్వాహకులను బెదిరించడంతోపాటు విధ్వంసానికి పాల్పడ్డారు. దీనిపై ఇప్పటికే వైకాపా నాయకుడి సహా 25 మందిపైగా హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సిద్దూ భార్య మాధురి, సోదరి శ్రీదేవి, బంధువు మధురలను శనివారం అరెస్టు చేసినట్లు సీఐ మురళీ తెలిపారు. వీరు మరో వర్గంపై రాళ్లు రువ్వారన్నారు. ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

గుడ్ మార్నింగ్ చెబుతూ... సమస్యలు తెలుసుకుంటూ

ఆవసోమవరంలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: 'గుడ్ మార్నింగ్..' పేరుతో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ద్విచక్ర వాహనంపై ఉదయం ఆరు గంటలకే ఏదో ఒక గ్రామానికి వెళ్లి అక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ఆవసోమవరం, మడుతూరు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు. ఆవసోమవరంలో మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. సానికాలవ నుంచి మడుతూరు రోడ్డును అభివృద్ధి చేస్తే సెజ్‌కు వాహనాలకు రాకపోకలు సులభంగా వెళ్తాయని స్థానికులు చెప్పడంతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఐదేళ్లలో అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్లు సుందరపు తెలిపారు. కూటమి నాయకులు రమణ, నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా నేత బొత్సకు మతి భ్రమించింది'

విశాఖపట్నం, న్యూస్‌టుడే : వైకాపా నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు మతిభ్రమించిందని, ఆయన మానసిక వైద్యశాలలో ఉండాలని ఏపీ లెజిస్లేచర్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ విమర్శించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్షలో రవికుమార్ మాట్లాడుతూ.. వైకాపా పాలనలో జరిగిన 'నాడు-నేడు' పనుల దోపిడీని త్వరలోనే నిరూపిస్తామన్నారు. అప్పట్లో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అధికారులతో మాట్లాడుతూ.. కొన్ని సంస్థలు ఆడిట్ నివేదికలను, వార్షిక నివేదికలను అసెంబ్లీకి సమర్పించడం లేదన్నారు. కమిటీ సభ్యులు ఈశ్వరరావు, కుమార్‌రాజా, ఆనందరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా!

నేడు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు(ఆదివారం, జులై 13న)** ఉదయం *9 నుంచి సాయంత్రం 5:30* గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

గో ఆధారిత ఉత్పత్తులకు ప్రోత్సాహం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గో ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని క్షేత్ర గోసేవ సంయోజక్ ఆకుతోట రామారావు తెలిపారు. పట్టణంలోని స్పెసెస్ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యాన గో ఆధారిత ఉత్పత్తులపై రెండు రోజుల వర్క్‌షాపునకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గోవు మన సంస్కృతిలో పవిత్రమైనదన్నారు. జీవనశైలికి పునాదిగా నిలిచిందని వివరించారు. ఉత్పత్తుల వినియోగంతో ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. గో సంస్కృతిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలిపారు. అనంతరం 20 రకాల ఉత్పత్తుల తయారీ, వ్యవసాయంలో పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఆంధ్రా ప్రాంత గో సేవ సంయోజక్ రాంజీ, కృషి వడ్డి, ఓలేటి నారాయణ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తుల తయారీలో శిక్షణ

ఆదాయ వనరులుగా సంపద కేంద్రాలు

జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

మంగవరంలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పంచాయతీలకు ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నారాయణమూర్తి తెలిపారు. మంగవరంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. తడి-పొడి చెత్త విధానం అమలు చేస్తున్నారా? చెత్త తరలింపు ప్రతి రోజు జరుగుతుందా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. రక్షిత తాగునీటి సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సేంద్రియ ఎరువుల తయారీకి సిబ్బంది చేస్తున్న తీరుపై పలు సూచనలు చేశారు. ఎరువుల తయారీ ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని పంచాయతీల్లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ ద్వారా ఆర్థికంగా పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నారు. తాగునీటి ట్యాంకులు శుభ్రం చేసి నీరు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు వర్మ, కొండరావు, వై. సత్యనారాయణ, కొండబాబు, రామగోవింద్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీల ఆశచూపి టోకరా

రూ.10 కోట్లకు పైగా మోసం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అధిక వడ్డీ ఇస్తానని ఆశచూపి రూ. 10 కోట్లకు పైగా అప్పుచేసి ఓ వ్యక్తి ఉడాయించాడు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన పి.వెంకటేశ్వరరావు సుమారు 25 ఏళ్లుగా వడ్డీ వ్యాపారంతోపాటు కాకినాడ జిల్లా తునిలో బంగారం దుకాణం నిర్వహిస్తున్నారు. మొదట్లో కొంతమేర నగదు గ్రామస్థులకు, తెలిసిన వారికి వడ్డీకి ఇచ్చేవారు. ఆ తరవాత ఆయనే అధికవడ్డీ ఇస్తానని ఆశచూపి పలువురి వద్ద డబ్బులు తీసుకున్నాడు. ఇలా తెలిసిన ప్రతి ఒకరి వద్ద నగదు తీసుకుని గ్రామంలోనే కుటుంబంతో నివాసం ఉండేవారు. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఇంటికి తాళం వేసి పది రోజులుగా ఆచూకీ లేకుండా పోయాడు. బంగారం దుకాణం మూసివేసి ఉండటంతో పాటు సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో బాధితులు ఒక్కసారిగా ఆందోళన చెందుతున్నారు. పింఛన్లు తీసుకుని పోగుచేసిన నగదు, పిల్లల పెళ్లికి దాచుకున్న నగదు అధిక వడ్డీ ఇస్తానంటే ఇచ్చామని మహిళలు చెబుతున్నారు. దీంతోపాటు నెలవారీ స్కీమ్‌లతో బంగారం నగలు అందిస్తామని కొంతమంది నుంచి నగదు తీసుకున్నట్లు చెబుతున్నారు. బాధితులంతా శనివారం గ్రామంలో సమావేశమై జరిగిన మోసాన్ని వివరించారు. సుమారు 200 మంది వరకు మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన మోసంపై పోలీసులకు, హోంమంత్రి అనితకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అప్పు కాగితాలు చూపి ఆందోళన చేస్తున్న బాధితులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

THE EENADU WAY CLASSIFIEDS

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఈనాడు క్లాసిఫైడ్స్

జన్మదిన శుభాకాంక్షలు

జయంతి, వర్ధంతి

లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

అంత్యక్రియలు,

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

'కొండ'ను మింగే వ్యూహం

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, పెందుర్తి

సర్వే చేసింది ఈ కొండ శివారు భూములనే

విశాఖ నగర పరిధిలో విలువైన భూములపై కొందరి కన్ను పడింది. వాటికి హక్కు పత్రాలు సృష్టించి తర్వాత ఇతరులకు అప్పగించే కుతంత్రాలు పన్నుతున్నారు. 20 ఏళ్లు పైబడిన భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నుంచి త్వరలో ఆదేశాలు రానున్న నేపథ్యంలో పట్టా భూములపై పంజా విసురుతున్నారు. ఈ క్రమంలో కొండలు, గుట్టలను సైతం వదలడం లేదు. అడ్డుకోవాల్సిన యంత్రాంగం దర్జాగా వారికే అండగా నిలవడం గమనార్హం. అలా.. పెందుర్తి మండలం చింతగట్ల గ్రామంలో రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని హస్తగతం చేసుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందనే విమర్శలొస్తున్నాయి.

వారితోనే దరఖాస్తు: చింతగట్ల గ్రామ శివారున సర్వే నంబరు 81-2లో 36 ఎకరాల కొండ పోరంబోకు భూములున్నాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ భూముల్లో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల కోసం అక్కడ 29 ఎకరాలు తీసుకున్నారు. అదంతా ప్రభుత్వ స్థలంగా నిర్ణయించి ఎవరికీ పరిహారమూ ఇవ్వలేదు. అందులో ఏడు ఎకరాలు మిగిలినట్లు గుర్తించిన కొందరు వాటికి పత్రాలు సృష్టించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇద్దరు వ్యక్తులను తెరమీదికి తెచ్చారు. ఒకరి పేరున అయిదెకరాలు, మరొకరి పేరుతో రెండెకరాలు వారికి చెందినట్లు పత్రాలు తయారు చేయించి, వారినే అనుభవదారులుగా చూపించి యత్నాలు ఆరంభించారు.

▪ ఆ భూముల విలువ రూ.25 కోట్లు

▪ సర్వే చేసి ప్రైవేటు భూమిగా నివేదిక?!

హడావిడిగా చేయించేసి : హక్కుదారులుగా చూపించే క్రమంలో మొదట వారితోనే సర్వే కోసం దరఖాస్తు చేయించారు. దీంతో వెంటనే సిబ్బందికి క్షేత్రస్థాయికి వెళ్లి వారు చూపించిన స్థలానికి హద్దులు నిర్ణయించి నివేదిక ఇచ్చేశారు. ఇదంతా వారికి అనుకూలంగా ఉన్న ఓ ఉద్యోగితో చేయించుకున్నట్లు సమాచారం. దాని ఆధారంగా పట్టాలు తయారు చేయాల్సి ఉండగా అక్కడే కథ అడ్డం తిరిగినట్లయింది. ఎటువంటి ఆధారాలు లేకుండా ఎలా చేస్తున్నారనే విషయం బయటకు పొక్కడంతో ఆ ప్రక్రియ అక్కడితో నిలిచిపోయింది. అనుభవదారులుగా చూపించిన వ్యక్తులు ఎటువంటి పత్రాలు చూపించకపోయినా ప్రభుత్వ స్థలానికి సర్వే జరిపి హద్దులు నిర్ణయించడం చర్చ నీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించి ప్రైవేటుదిగా నివేదిక ఎలా ఇచ్చారో ఇప్పటివరకు ఉన్నతాధికారులు కూడా సమగ్రంగా పరిశీలించకపోవడం గమనార్హం. దీనిపై సంబంధిత అధికారులను సంప్రదించగా సర్వే నివేదిక పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

రావికమతం, న్యూస్‌టుడే: రోలుగుంట మండలం కంచుగుమ్మల కూడలి వద్ద నెల 7వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. టి. అర్జాపురానికి చెందిన ఆరి వెంకటేష్ (28) ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం నుంచి టి. అర్జాపురం వస్తుండగా అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. ఆమె ప్రస్తుతం ఎనిమిదో నెల గర్భిణి. వెంకటేష్ సరుగుడు వ్యాపారి వద్ద సహాయకుడిగా పనిచేస్తున్నాడు. యువకుడి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

శారదానదిలో మునిగి ఒకరు..

రాంబిల్లి: శారదా నదిలో కొత్తూరుకు చెందిన పాసిల సూరిబాబు (43) మునిగి మృతి చెందాడు. సీఐ నరసింగరావు కథనం ప్రకారం.. సూరిబాబు శనివారం ఉదయం నది గట్టుకు వెళ్లి కాలు జారి నీటిలో పడ్డాడు. సమీపంలో ఉన్న గ్రామస్థులు గమనించి బయటకు తీశారు. అప్పటికే సూరిబాబు మృతి చెందాడు. మృతుడు అచ్యుతాపురంలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య సుధ, పదేళ్లలోపు వయస్సున్న కుమార్తె గుణశ్రీ, కుమారుడు గణహరి ఉన్నారు. భార్య సుధ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **సూపర్‌మేన్,** రామచంద్ర: **3బీహెచ్‌కే** శ్రీసత్య: **డి100,** సత్యనారాయణ స్క్రీన్-1: **కన్నప్ప** స్క్రీన్-2: **జురాసిక్ వరల్డ్,** వెంకటేశ్వర: **వర్జిన్ బాయ్స్** పరిస్థాయి: **ఓ భామ అయ్యో రామ** షిర్డిసాయి: **తమ్ముడు,** అచ్యుతాపురం: స్క్రీన్-1: **ఓ భామ అయ్యో రామ, సూపర్‌మేన్,** స్క్రీన్-2: **3బీహెచ్‌కే, వర్జిన్ బాయ్స్**

శర వేగంగా భూ రీ సర్వే పనులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాకలో భూ రీసర్వే పనులు శర వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో దాదాపు 982 ఎకరాల భూమికి రీ సర్వేచేసి రైతులందరికీ పట్టాలివ్వడానికి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం భూమలకు సంబంధించిన సర్వే నెంబర్లు, రైతుల పేర్లను ఆన్‌లైన్లో రెవెన్యూ అధికారులు నమోదు చేస్తున్నారు. పాములవాక, పి.కొత్తపల్లి రెవెన్యూ గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తి చేశామని, త్వరలో కైలాసపట్నం రెవెన్యూలో చేయడానికి చర్యలు తీసుకున్నామని తహసీల్దార్ తిరుమలబాబు చెప్పారు.

ఉపాధి జాతర..

చందనాడ, ఉపమాక ప్రాంతాల్లో ఉపాధి కూలీల సందడి

నక్కపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇంకా మొదలు కాకపోవడంతో పలు గ్రామాల్లో ఉపాధి పనుల్లోకి కూలీలు భారీగా వస్తున్నారు. చెరువుల పూడికతీతలు, మొక్కల పెంపకం తదితర పనులతో సందడి నెలకొంటోంది. ఉపమాక, చందనాడ తదితర గ్రామాల్లో శనివారం ఇలా పనుల్లో భారీ ఎత్తున కూలీల జాతర కనిపించింది.

మురుగు.. శుభ్రత కనుమరుగు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో ఇళ్ల మధ్య మురుగు చేరుతోంది. నీరు పోయేందుకు డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పెదిరెడ్డినగర్, ధనిశెట్టినగర్, చెక్కానగర్, సాయి ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు మురుగుతో తటాకాలుగా మారుతున్నాయి. చుట్టుపక్కల ఇళ్లలో వాడిన నీరు, వర్షపు నీరు ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి అధికంగా ఉంటోంది. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అదనపు భవనం.. అసంపూర్తి నిర్మాణం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేగుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండో విడత నాడు నేడు ద్వారా చేపట్టిన అదనపు భవన నిర్మాణం నేటికి పూర్తికాలేదు. రెండేళ్ల క్రితం అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. నిధుల కొరత వల్ల ముగింపు దశ పనులు అర్ధాంతరంగా మారాయి. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా భవన వసతి లేనందున ఆరుబయట, చెట్లనీడన తరగతులు నిర్వహిస్తున్నారు. గదుల నిర్మాణ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

రైతులు డీలా

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ సాయం పొందాలనే ఆశతో ఆధార్ సంఖ్యను పట్టాదారు పాసుపుస్తకంతో అనుసంధానం చేసుకోవడానికి సచివాలయాలకు వెళ్తున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఈనెల 13లోగా సమస్యలను సరిచేసుకోవాలని ప్రభుత్వం అవకాశం కల్పించింది. అచ్యుతాపురం మండలంలో 22 సచివాలయాలు ఉండగా పూడిమడకలో తప్ప మరెక్కడ వేలిముద్రలు వేసే పరికరాలు పనిచేయకపోవడంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు. సుఖీభవ వెబ్‌సైట్‌లో చాలా మంది అర్హత కలిగిన రైతులు పేర్లు కనిపించడంలేదు. పట్టాదారు పాసుపుస్తకంతో ఆధార్ సంఖ్య అనుసంధానం కాకపోవడంతో వెబ్‌సైట్‌లో రైతులు పేర్లు కనిపించడం లేదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేస్తే 24 గంటల్లోనే సమస్య పరిష్కరిస్తామని తరువాత వెబ్‌సైట్‌లోని అర్హుల జాబితాలో పేర్లు కనిపిస్తాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో పరికరాలను వినియోగించని కారణంగా రైతులకు ఇబ్బందిగా మారింది. మరో వారంరోజులు గడువు పెంచాలని రైతులు కోరుతున్నారు.

పనిచేయని కంప్యూటర్ పరికరాలు

అతిథిగృహానికి కొత్తరూపు ఎప్పుడో..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం శిథిలస్థితికి చేరుకుని నిరుపయోగంగా మారింది. జిల్లా కేంద్రం కావడంతో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల రాక అనకాపల్లికి ఎక్కువగా ఉంటుంది. వీరికి ఆతిథ్యం ఇవ్వడానికి భవనాలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో వసతులు కల్పించడానికి గత తెదేపా హయంలో రూ. రెండు కోట్లు మంజూరు చేశారు. పనుల్లో జాప్యం జరిగింది.. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా దీనికోసం పట్టించుకోలేదు. కూటమి హయాంలోనైనా అతిథిగృహానికి కొత్తరూపు తీసుకువస్తారని ఎదురుచూస్తున్నారు.

అ వీ ఇ వీ

నేడు మంత్రి అనిత పర్యటన

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని మయ్యపట్నంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం పర్యటించనున్నారు. ఉదయం ఏడు గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొంటారని తెదేపా నాయకులు తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఆర్డీఎస్ఎస్ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నామని ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. మండలంలోని దళ్లిపేట పరిశ్రమ, పాల్వెర్లు, అంకపాలెం, పెదరామభద్రపురం, చినరామభద్రపురం, ఈదటం, కందిపూడి, పాల్మన్‌పేట, కొట్టాయిపేట, రాజయ్యపేట గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనకాపల్లి పట్టణం,.న్యూస్‌టుడే: అనకాపల్లిలోని రఘురాం కాలనీ, సత్తెమ్మతల్లి ఆర్చి, కొప్పాక, శంకరం వంతెన మార్గం, డైట్ కళాశాల ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రాజశేఖర్ తెలిపారు.

పలు గ్రామాల్లో రేపు

నక్కపల్లి: మండలంలోని గొడిచెర్ల, ఉద్దండపురం, జి.జానకీయమ్మ పేట, చినరామభద్రపురం, చేరి కొత్తూరు, వేంపాడు కొత్తూరు, గుల్లిపాడు రైల్వే స్టేషన్‌లైన్ పరిధిలో సోమవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ రాజశేఖర్ తెలిపారు.

సమస్య పరిష్కరించాలని వినతి

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వైకాపా పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక రైల్వేస్టేషన్‌లో రైల్వే ఉన్నత అధికారులను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. జానకిరామరాజు మాట్లాడుతూ అండర్ బ్రిడ్జికి ఇరువైపులా రైల్వే అధికారులు ఏర్పాటుచేసిన భారీ గడ్డర్‌లు కూలిపోయే స్థితిలో ఉన్నాయన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గోరపూడి శివారు అప్పన్నపాలెం కాలనీలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరంలో 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్లోరియా ఇమ్మానియేల్ చర్చి ఆవరణలో నిత్యానందం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అచ్యుతాపురానికి చెందిన మోరీ ఇ హోమియో ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించారు. చర్చి పాస్టర్లు ఎం.సుధీర్‌కుమార్, గొర్లె అప్పారావు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు లాలం సునీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాడిరైతులకు అండగా సేవలు

కశింకోట: పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ సేవలు అందిస్తుందని సీఓఓ సాంబమూర్తి అన్నారు. కశింకోటలో హెరిటేజ్ పాల ఉత్పత్తి కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. డెయిరీ పాడిరైతులకు ఎక్కువ ధరచెల్లిస్తుందన్నారు. జోనల్, రీజనల్, ఏరియా మేనేజర్లు దివాకర్, తులసీనాయుడు, మనోహర్, మేనేజరు కూండ్రపు శేషు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో అభివృద్ధి పనులు

మునగపాక: ఉపాధిహామీ పథకంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని తెదేపా నాయకులు ఆడారి జనార్దనరావు అన్నారు. మూలపేటలో శనివారం ఈ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఏపీఓ శివ, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

కుళాయి.. పట్టించుకోండోయ్!

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గుడివాడ శివారు కొత్తపోలవరం ఎన్టీఆర్ కాలనీలో కుళాయిలకు మూతలు లేక తాగునీరు వృథాగా పోతోంది. కాలనీలో ఎక్కడికక్కడే కుళాయిలకు మూతలు లేకపోవడంతో తాగునీటిని అరికట్టడానికి స్థానికులే పుల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ పైపులైను రంధ్రం పడటంతో రోడ్డుపైనే తాగునీరు ప్రవహిస్తోంది. పంచాయతీ సిబ్బందికి తెలియజేసినా మూతలు త్వరలో ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని కాలనీ వాసులు పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తొలగించండి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పైప్‌లైన్ లీకేజీల వల్ల తాగునీటి సరఫరాలో ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జీవీఎంసీ తాగునీటి విభాగం అధికారులను కోరారు. వార్డులోని గాంధీనగరం, అంజయ్యకాలనీలో శనివారం సాయంత్రం ఆమె పర్యటించారు. వార్డుల్లో డ్రైనేజీ, లైటింగ్ సదుపాయాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల అధ్యక్షులకు సత్కారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: నూతనంగా ఎంపికైన పీఏసీఎస్‌లకు పేటలో శనివారం రాత్రి సన్మానం చేశారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పేట పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజబాబు, శ్రీరాంపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చిక్కాల శ్రీనివాసరావు సహా డైరెక్టర్లకు సత్కారం చేశారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, బి.కాశీవిశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు, సీహెచ్.రాంబాబు, ఎం.నారాయణరావు, జి.రాజబాబు, జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం చేస్తున్న నాయకులు

అన్ని వర్గాల్లో ప్రభుత్వానికి ఆదరణ

బీమా చెక్కును మాజీ ఎంపీ చలపతిరావు

కొత్తూరు (అనకాపల్లి), అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం వల్ల ఏర్పడిన ఇబ్బందులన్నీ తొలగించి, సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకుంటున్నారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ అన్నారు. సుందరయ్యపేట పంచాయతీ మొండిపాలెంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. తెలుగు యువత నాయకుడు పీలా శ్రీకాంత్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. మునగపాకకు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త మాడా కన్నారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. బీమా పథకంలో మృతుని భార్యకు రూ. ఐదు లక్షల చెక్కును ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో శుక్రవారం రాత్రి అందజేశారు. బూడిద అరుణకు రూ. 40 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కర్రి సాయికృష్ణ, ఆడారి మంజు, భీమరశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. మునగపాక మండలం నరేంద్రపురంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పర్యటించి ప్రభుత్వ సంక్షేమపథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, గవర కార్పొరేషన్ డైరెక్టరు భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎలమంచిలి మండలం తురంగలపాలెంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయ్‌బాబు, మండల తెదేపా అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు ఇంటింటికి తిరిగారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న పీలా, కోట్ని

అనకాపల్లి: కూటమి ప్రభుత్వం ఒక పక్క సంక్షేమం పథకాలు అమలు చేస్తూనే.. మరో పక్క అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తోందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పిల్లా వారివీధిలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఏడాది కాలంలోని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. వార్డు ఇన్‌ఛార్జి నీలిబాబు అధ్యక్షత వహించారు.

అచ్యుతాపురం: కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన వచ్చిందని ఏపీ రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. ఎం.జగన్నాథపురంలో ఐ టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పతివాడ చిన్నయ్య నాయుడు నాయకత్వంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, భీమరశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల కుండీల నిర్వహణ ఇలాగేనా?

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మూగజీవుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిర్మించిన సిమెంట్ కుండీలు నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. వేసవి సీజన్‌తోపాటు నిత్యం నీటితో నింపాల్సిన కుండీల్లో చుక్కనీరు కనిపించని పరిస్థితి గ్రామాల్లో నెలకొంది. దీంతో మూగజీవాలు నీటి కోసం ఆలాడుతున్నాయి. నీటిని నింపేందుకు కూలీలను ఎక్కడా నియమించలేదు.

దర్పణం

తుప్పలతో తిప్పలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొప్పాక నుంచి కేటీవీపాలెం వెళ్లే రహదారి మలుపు వద్ద భారీగా తుప్పలు పెరిగి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.. ఇటీవల మలుపు వద్ద వాహనాలు తప్పించే క్రమంలో వాహనదారులు ప్రమాదాలు బారిన పడి ఆసుపత్రి పాలయ్యారు. ఈ రహదారిలో 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.

గొలుసు దుకాణాలకు వ్యతిరేకంగా గీతకార్మికుల పోరాటం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: 'కలెక్టర్ గారికి చెప్పుకొందాం రండి..' అంటూ గొలుసు దుకాణాలకు వ్యతిరేకంగా పోరాటానికి గీతకార్మికులు సిద్ధమవుతున్నారు. కలెక్టరేట్ వద్ద ఈనెల 14న జరిగే ఆందోళన కార్యక్రమానికి గీత కార్మికులు భారీగా తరలిరావాలని ఆ సంఘం అధ్యక్షులు గండిబోయిన అప్పారావు శనివారం పిలుపునిచ్చారు. చోడపల్లిలో గీతకార్మికుల సమావేశం జరిగింది. 24 గంటలు మద్యాన్ని అందుబాటులో ఉంచుతూ యానాం, గోవాల నుంచి అక్రమ మద్యాన్ని తీసుకొచ్చి విక్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం వల్ల గీతకార్మికులు ఉపాధిని కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. గీతకార్మికులను తెలంగాణ, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నట్లు ఏపీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వేలంపాటలు నిర్వహించి మరీ గొలుసు దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని అప్పారావు మండిపడ్డారు.

మెగా జాబ్ మేళా 15న

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. సారిపల్లిపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నాలుగు మండలాల నాయకులతో కలిసి మాట్లాడారు. పదో తరగతి నుంచి పీజీ వరకు 18 నుంచి 35 ఏళ్లలోపు వయసున్న వారంతా అర్హులేనన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం తొమ్మిది గంటలకు కార్యక్రమం మొదలవుతుందన్నారు. సమావేశంలో నాలుగు మండలాల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించలపు పద్దు, యాళ్ల వరహాలు, పెట్ల లింగం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించరూ..

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో కార్మికులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు, పాత బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వైఎన్ భద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి యేసుదాసు తదితరులు కోరారు. ఈ మేరకు మేజర్ పంచాయతీ కొత్తూరు కార్యదర్శి సుబాష్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీల్లో మూడు నెలల వేతనాల బకాయిలు కార్మికులకు చెల్లించలేదన్నారు.

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలంలో పలుచోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు ఘాడ నిద్రను విడటం లేదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆరోపించారు. అనకాపల్లి మండలం కొండుపాలెం గ్రామంలో ఖరీదైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు అవసరం అయితే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. మండల కార్యదర్శి వియ్యపు రాజు, జిల్లా సమితి సభ్యులు బాబ్జీ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోప్రాజెక్టులతో గిరిజనులకు నష్టం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి, అనంతగిరి మండలాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టులకు ప్రభుత్వం అనుమతులివ్వడంపై గిరిజనం భగ్గుమంటోంది. దేవరాపల్లి సమీపంలోని రేగులపాలెంలో గత వారం రోజుల నుంచి వంటావార్పుతో గిరిజనులు నిరసన తెలుపుతున్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న శనివారం మాట్లాడుతూ.. ఆదివాసీల జీవనోపాధితో పాటు నీటివనరులకు విఘాతం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలన్నారు. అదానీకి ఆదాయం తప్ప, ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం ఉండదన్నారు. అదానీ చిత్రపటాలను దహనం చేసి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక ఎదుగుదల

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో శనివారం మెప్మా రిసోర్స్‌పర్సన్‌లకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధికి రిసోర్స్ పర్సన్‌లు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి మహిళకు అందించాలన్నారు. డిజి లక్ష్మీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సూర్యఘర్ పథకంలో మహిళలు చేరాలన్నారు. ప్రతీ మహిళలకు బీమా పాలసీపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబులు అందించారు. జోనల్ కమిషనర్ చక్రవర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ట్యాబ్ అందిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పక్కన జోనల్ కమిషనర్ చక్రవర్తి

బీసీల సమస్యలు పరిష్కరించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 17న నిర్వహించనున్న ఆత్మీయ బీసీ సంక్షేమ సంఘ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు మొల్లి సన్నిబాబు కోరారు. అనకాపల్లిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘ సభ్యులతో కలిసి మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సన్నిబాబు మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కుల గణన, ఓటు బ్యాంకు ప్రకారం బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లాడ అప్పలరాజు, బోయిన భానుమూర్తి, కోననాగేశ్వరరావు, రంధిగణపతి, బంగారు అప్పారావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘ సభ్యులు

తులసీవనమాల.. గోవిందా!

కశింకోట, న్యూస్‌టుడే: ఆషాడమాసం మూడో శనివారం పురస్కరించుకుని కశింకోట వేంకటేశ్వర ధ్యాన మందిరంలో స్వామి వారికి విశేషపూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి అర్చకులు రేజేటి శ్రీరామచరణాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, తోమాల అర్చన, విశేష అభిషేకాలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం అధ్యాత్మిక కార్యక్రమాలు, రాత్రికి ప్రత్యేక హారతి సమర్పించారు. భక్తులు తులసీవనమాల... గోవిందా.. అంటూ గోవింద నామాలు పఠించారు.

కశింకోటలో వేంకటేశుడు

టీడీఆర్ బాండ్లను ఐక్యంగా వ్యతిరేకించాలి

మునగపాక, న్యూస్‌టుడే: రహదారి విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితులు టీడీఆర్ బాండ్లు తీసుకోకుండా ఐక్యంగా వ్యతిరేకించాలని సీపీఎం విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు వర్ల గంగారాం పిలుపునిచ్చారు. అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డులో భూములు కోల్పోతున్న వారికి టీడీఆర్ బాండ్లు వద్దు.. నగదు చెల్లించాలనే డిమాండ్‌తో ఆ పార్టీ ఆధ్వర్యంలో మునగపాకలో చేపట్టిన 24 గంటల నిరాహారదీక్షను శనివారం గంగారాం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది దళారీలు తమ పబ్బం గడుపుకోవడానికి బాండ్లను తెరపైకి తీసుకొస్తున్నారన్నారు. ఆర్ శంకరరావు ఆర్. రాము, కర్రి అప్పారావు, కాండ్రేగుల సదాశివారావు, కొండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేస్తున్న సీపీఎం నేత గంగారాం

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రాణిగారి పూలతోట నుంచి నూకాంబిక కోవెలకు వెళ్లే మార్గంలో మురుగు కాలువ నిర్మాణం సరిగా లేక రహదారిపై నీరు ప్రవహిస్తోంది. సమస్యను పరిష్కరించగలరు. - సురేష్‌కుమార్, అనకాపల్లి, ✓: కాలువ నిర్మించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - గోపాలకృష్ణ, జీవీఎంసీ డీఈ, అనకాపల్లి.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలోని మంగవరం వెళ్లే రోడ్డులో సంపద తయారీ కేంద్రం పక్కన చెత్తను తగుల బెడుతున్నారు. దట్టమైన పొగలు వస్తున్నాయి. - ఎ.కుమార్, స్థానికుడు, ✓: రోడ్డు పక్కన చెత్త తగులబెట్టకుండా చర్యలు తీసుకుంటాం. - ఎం.లవరాజు, పంచాయతీ కార్యదర్శి, పేట

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిలో మురుగుకాలువల్లో పూడికలు తీస్తున్నారు. తీసిన మురుగును రహదారిపైనే వేస్తున్నారు. దీనివల్ల ఇబ్బందిగా ఉంది. - ఎం.రాంబాబు, అనకాపల్లి, ✓: పూడికను వెంటనే తొలగిస్తాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ విగ్రహం ముందు ఉన్న స్థలం వద్ద చెత్తను వేస్తున్నారు. ఖాళీ స్థలాన్ని పార్కింగ్‌గా వినియోగిస్తున్నారు. - సమ్మింగి లక్ష్మణ్, పూడిమడక, ✓: చెత్తను వేయకుండా, వాహనాలను నిలుపకుండా చర్యలు తీసుకుంటాం. - శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి, అచ్యుతాపురం

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై పోరాటం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే 200 యూనిట్ల రాయితీ లేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనిని దళితులంతా ఐక్యం అడ్డుకుంటామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. పెదగుమ్మలూరులో శనివారం దళితులతో కలిసి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అందరూ అడ్డుకోవాలని కోరారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్మార్ట్ విద్యుత్తు మీటర్ల కారణంగా అధిక విద్యుత్తు బిల్లులు వస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు ఆరోపించారు. రాజయ్యపేటలో దుకాణదారుడు పి.శ్రీనివాస్‌కు మూడు నెలలకు రూ. సుమారు రూ. 63,996 బిల్లు వచ్చిందని పేర్కొంటూ వీరంతా గ్రామంలో శనివారం నిరసన తెలిపారు. ఆందోళనలో ఎం.రాజేశ్, మహేశ్‌బాబు, కె.కాశీరావు, బైరాగిరాజు, బాపూజీ, జాన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యపేటలో సీపీఎం నాయకుల నిరసన

నిరుపేద కుటుంబానికి ఉపాధి కూలీల బాసట

నక్కపల్లి, న్యూస్‌టుడే: చందనాడలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన ఓ నిరుపేద కుటుంబానికి ఉపాధి కూలీలు బాసటగా నిలిచారు. గ్రామానికి చెందిన దార నూకరాజు రెండు నెలల క్రితం కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి చక్రాల కుర్చీకి పరిమితమయ్యాడు. ఇతడి కుటుంబ పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో ఉపాధి కూలీలంతా తమవంతు సాయం అందించడానికి నిర్ణయించారు. అంతా కలిసి రూ.15 వేలు సేకరించారు. దీంతోపాటు 50 కేజీల బియ్యం అందించారు. వీటన్నింటినీ శనివారం ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో తళ్ల శైలజ, పుణ్యమంతుల సత్తిబాబు, ఎం.నానాజీ, వై.రమణ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి నగదు అందిస్తున్న ఉపాధి కూలీలు

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

మీ పొలంలో గాని Plotsలో గాని Fencing వేయబడును మరియు అన్ని రకాల మొక్కలు 3 Years గ్యారెంటీతో వేయబడును. సంప్ర: 80743 23184.

AUTO

Brand New Bolero Pickup Vehicle 2.0 Ton Cap is available for Long Lease with / without driver. Interested parties Please Contact Ph: 7729049172, 9063098857.

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

Audi A4 35TDI 2015 Diesel Sedan Model, White 1,30,000 KM Run for Sale. Contact: 8919943668

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

We provide Digital Media Marketing, Website, App Design, Youtube, Social Media Promotions, Ads Making @ 8949/- only. Cont: 8977636483, 9063943550.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

ఏజెంట్స్ కావలెను. గరుడ పార్శిల్ సర్వీసునందు బుకింగ్ & డెలివరి చేయుటకు మద్దిలపాలెం, మధురవాడ, తగరపువలస ప్రాంతాలలో ఏజెంట్స్ కావలెను. ✆ 9491716777, 9908973138.

BUSINESS OFFER

A well Established Printing & Packaging Company with Strong Market Presence and a proven Track record is looking for Working Capital Partners. Attractive return on investment guaranteed. wcinvestor2526@gmail.com ✆ 9866646895, 8978295678.

Want to start a reputed take away restaurant with variety cuisine. Low investment. Ph: 9330941217

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

మీరు బిజినెస్ చేయాలి అనుకుంటున్నారా బిజినెస్ ఐడియా వర్కింగ్, స్లీపింగ్ పార్టనర్ సబ్సిడీ పర్మిషన్ కోసం కాల్ Synergy Space. Ph: 9866441750

FOR SALE

Wholesale & Retail Pharmacy Shop for Sale at Allipuram. Monthly Shop Rent 20K, 8978272360 & Retail Pharmacy Shop for Sale at MVP Colony Monthly Shop Rent 20K. ✆ 9177932360.

SALE - FABRIC STORE
Fabric store in SIRIPURAM
Stock clearance in bulk
Avail Big Discount
Contact Nos.
Vijay Kumar: 9848192468
Indira: 9246622544

WEBSITES

Bulk SMS, Bulk WhatsApp, Voice Call, Web Design, Data సర్వీసెస్ కొరకు సంప్రదించండి: 81254 26006

BUILDING CONSTRUCTION

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

కన్‌స్ట్రక్షన్‌లో 30 సం॥లు అనుభవం గల సివిల్ ఇంజనీర్‌చే క్వాలిటీ మెటీరియల్‌తో, పక్కా వాస్తు, బ్యాంకులోన్స్, ప్లాన్ అప్రూవల్‌తో మీకు నచ్చిన విధంగా ఇళ్లు మరియు ఏ రకమైన బిల్డింగ్ అయినా నిర్మించి ఇవ్వబడును. సూర్య దేవ్ కన్‌స్ట్రక్షన్స్. 9989831259.

Sahithya Constructions (R) An ISO Certified Company ఇండివిడ్యువల్ హౌసెస్, విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్ కాంట్రాక్టులు చేయబడును. ✆ 9346843006.

ఇళ్లు ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

విశాఖ/ VZM పరిధిలో మీ స్థలంలో విల్లా/ ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. మహాదేవ్ కన్‌స్ట్రక్షన్స్. Cont : 9440191106.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

BOREWELLS

బోరు వేయిస్తున్నారా! మాచే నీటి లభ్యత PQWT పరీక్షలు చేసుకొని ఖర్చులు తగ్గించుకోండి. A.S. Rao Water Diviners ✆ 8106103627, 0891-2942568.

BEAUTY & PERSONAL CARE

Sunitha's Aroma therapy Clinics Ladies & Gents with 2500 verities, Narvas, Bones Fitness. Contact: 9618866692.

EDUCATION

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class X (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

COACHING CENTRES

నవోదయ సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ కోచింగ్
ఆగస్టు నుండి 4 నెలల కోచింగ్
రూరల్, అర్బన్ మండలాల విద్యార్థులకు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
ఈ సం॥ము ఎన్నికైన 11 సీట్లుతో మొత్తం 312 నవోదయ సీట్లు సాధించిన సంస్థ
ప్రతిభ HO: పెందుర్తి BO: గాజువాక విశాఖపట్నం
9393121315, 9490605610

JOB TRAINING

SAP Data Migration/ Azure Cloud Real Time Training Graduation Career at IT/ Interview Preparation. ✆ 7569675154.

SAP Data Migration Real Time Job Oriented Training, Elg: Any Degree & Career Gap Sal: 30K Above. Ph: 7013538233

Learn & Earn Completed B.Com and Looking for career in Accounting. Send your resume: naresh.vakada@gmail.com Mob: 8143638303.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు హౌస్ లోన్ సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

Loans: Home Loans, Personal Loans, Business Loans, Doorstep Service, No hidden charges, Only Bank Official Charges. KS Kalyan. Ph: 8143661478.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పర్సనల్ లోన్స్ చేయబడును. సంప్రదించండి: 78912 13456.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

SHARES

షేర్‌మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించేవారు బేసిక్స్, ఫండమెంటల్ & టెక్నికల్ ఎనాలిసిస్ నేర్చుకొని లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్, డైలీ ట్రేడింగ్ ట్రైనింగ్‌కై సంప్ర॥ 9381224061.

FOOD

కళింగ రెస్టారెంట్ వెజ్ మీల్స్ పార్సిల్ రెడీ 9 AM రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్ దగ్గర, విశాఖపట్నం. సంప్రదించండి: 9491698286.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
custom furniture, the ultimate luxury
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
84532 89999 / 90527 51666

HEALTH & CARE

మత్తు వ్యసనాలు నిద్రలేమి
అతి ఆలోచనలు
డిప్రెషన్ SEX కుటుంబ
సమస్యలకు పరిష్కారం
MIND POWER
జగదాంబ జం॥ లేపాక్షి పక్కన
888 55555 13

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

INDUSTRY

పరవాడ APIIC లో 1 ఎకరం స్థలంలో 20,000 Sft. షెడ్‌తో అద్దెకి ఇవ్వబడును. గొడౌన్ & ఇండస్ట్రీస్‌కి అనుకూలం. 9848294957, 9581686558.

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమో కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బేబీ కేర్, ఫిజియోథెరపి, A/C, Non A/C రూమ్స్, నర్సింహా రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

డాక్టర్స్, నర్సింగ్, ఆయాలు, వార్డ్ బాయ్స్, హెల్పర్స్, కుకింగ్, బేబీ కేర్ ఇంటి వద్దకు సేవకులను పంపించబడును. మనస్విని హోమ్ కేర్, రామాటాకీస్ వెజ్ మార్కెట్. ఫోన్: 8746000633

REAL ESTATE

GENERAL

15 Acre Venture Nr. Bhogapuram NH. with VUDA 200, 300 & 150 Sqyds North East Facing Club House, All Amenities, Pre Launch Offer ✆ 9701467683.

Buy/ Sell, 2& 3 BHK Flats New/ Re-Sale Available in Greater Visakha Limits, Shine Consultant, Vizag. Cont: 7382140023.

MVP/EAST Point 300 sy Sagar Nagar/ Kommadi/ Kapuluppada 300-1000 SY Bhogapuram 15 Acrs ★ ★3 BHK Seaview - 95530 32796.

విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 9848169429, 9989798372.

విశాఖపట్నం ఇండివిడ్యువల్ హౌసెస్, వుడా అప్రూవల్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్స్ షాప్స్, అమ్మాలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా Ph: 6303258833.

TDR
BUYING/SELLING
(TDR Specialist)
93939 91299
93910 02982

FLAT FOR SALE

ANANDAPURAM

Luxury Flats for Sale 2BHK at Anandapuram 1100 Sft. North & South Facing Very near to Highway. ✆ 9848798168, 7036775891.

AKKAYYAPALEM

NGGOS Colony 1435, N, Lalitangr 1550, E, Nr. Dalraj 950, N, MVP 2000, E, Setamdara 950, N & 1600 Sft. E/F. ✆ 7674909589, 9618418049.

New 3BHK Flats Ready to move @ Akkayyapalem. 1600 Sq.Ft. N/E Face, Each Flr. 1 Flat, Wood Work, No GST. Ph: 8332825878, 9989024538.

3BHK, 2500 Sft, 1st Floor South Facing, Ready to Occupy, Narasimha Nagar, near Rythu Bazar & NH5, Price 9000/- Sft. Ph: 9885624100, 8333824100.

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992

AUTONAGAR

2BHK(1015sft) E/F, 1st Floor+ CarParking (75sft), Spot Registration 23Lakhs, Ready to Occupy. Ph: 7815831483/ 9000946984

ANAKAPALLI

2 BHK 1000 Sft S/F Flat for sale. Opp. FCI Godown at Anakapalli. Cont: 7382689140.

3BHK Deluxe Road Facing Flat with Car Parking, Lift, Generator @ Ring Road. Near Railway Station, Anakapalle. Work in Progress. 9885657999.

1335 Sft. Commercial Space with Car Parking @ Ring Road, Near Railway Station, Anakapalle. 9885657999.

ATCHYUTAPURAM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1065sft and 1150 to 1485 sft
ABHIRAM
Iconic Towers, ATCHUTAPURAM
Gated Community
99597 39663

2 bedroom 1000sft flat for sale at Achutapuram 100mts from Double Road. Price 34 Lac contact: 9333333435 beside petrol bunk

BEACH ROAD

A 5520 sft fully furnished luxurious 4 B/R duplex flat with sea view, 4 & 5 floors, Total A/C (incl. Wash Rooms), Home theater, office, servant room, 3 cars parking at Kirlampudi Layout. Con: 9849688299.

2 Un used Flats for Sale. 3BHK, 2340 Sft. each, on 7th & 8th Floor, direct Seaview & 2 Car parkings @ Mythri Atlantis Apt. behind Grand Bay Hotel, Beach Road. ✆ 8977919923, 8977919920.

***Road Side** Balcony N/F 1750 Sft 9 Years Old flat sale @ Pandurangapuram * 1750 Sft 18years old @ Pedawaltair * 1450 Sft 10 years Old @ Siripuram. HMR Consultancy. ✆ 9948299900.

FLATS FOR SALE

2000 Sft 3 BHK at BEACH ROAD, Nr. VUDA PARK
Cont: 80081 53335

Kirlampudi Layout, 3 BHK 1420 Sft, 3rd Floor, South Facing, 100 Sft Car Parking, Furnished, 46 Square Yards UDS Share, 15 Years Old. ✆ 7207808080.

3 BHK Commercial Flat @ vijay lab rd, 1500sft 3 yrs old Nr collector office Jn, Genuine Buyers. call: 9492623355

FLAT FOR SALE
In Beach Road "Pragati Sun n Sea"
2 BHK, 1050 Sq.Ft.
East Facing Separate Puja Room, Modular Kitchen, Exhaust Chimney, Full False Ceiling, Car Parking.
9908833865
9494183487

DWARAKANAGAR

3 BHK, 1400 Sft, 4 Years Old, West, UDS - 45 Sq.Yds. & Car Park, 1st Floor Madhuranagar, Near Pollock School. Ph: 9652236857, 9030036857.

3BHK 1215 Sft East Facing with Car Parking 80 Sft, Near Sitammapeta Jn., Genuine Buyers. Ph: 8125699066

FLAT FOR SALE
1220 Sq.Ft., 2 BHK, East Facing, 5th Floor Flat at Dharmasadan Apartment, Old Jail Road, Visakhapatnam
7702089036

GAJUWAKA

Urgent Flat for Sale Gajuwaka under Construction 1400 Sft, 10th Floor. Cost: 65 Lak. ✆ 9000000202.

JAGADAMBA

2BHK Flats for Sale, 830Sft E/F & Lift, 2Wheeler Parking, (2 Flats only) AVN College Road, Vizag. Ph: 6302861736, 7997001188

3 BHK Flat, 1250 Sft, 3rd Floor, Flat No: 6, Sri Lakshmi Residency at Official Colony, Maharanipeta, VSP. Cont: 9866777506.

3 BHK Flat, 1350 Sft, 3rd Flr. with 2 Car Parkings, Flat No: 401, Surya Gandham Apartments at Official Colony, Maharanipeta, VSP. Cont: 9866777506.

FLATS FOR SALE
New 2 BHK
N/F, S/F, 870 sft.
100% Vasthu, Car Parking, Lift, 24 hrs. Water, Near ZILLAPARISHAD, Bharati Hospital, Vizag. Contact:
98494 27319
98480 27042

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN
2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
7893036969

2 BHK East Facing, 3 BHK West Facing Flat at Kommadhi Teachers Layout. ✆ 9866546660, 7985983359.

3 BHK Flat at Housing Board Apartments, Kommadhi Junction. Lift, Car Parking Marble Cupboards. 50 Lacks Only. ✆ 9866883434.

KURMANNAPALEM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1320sft & 1445sft
ABHIRAM
TOUCHSTONE TOWERS, KURMANNAPALEM
Gated Community
CONTACT
99597 39663

1208 SFT, 2BHK Flat. East & North face, Group House, Fully furnished Resale @45L. Road no.7, Tirumala nagar, Vadlapudi. ✆ 9283677782

3 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S,W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

Ready to occupy New 3BHK 1450 Sft. N/F Putty & Fall Ceiling done 2nd Floor @ Opp. Radio Stn., Nr. to NH Kurmannapalem. 9848067463.

KAPULUPPADA

Commercial Flat Sale. Boyapalem 2BHK 1035 Sft. N/F 3rd Flr. UDS- 45 Sq.Yds. Present Rent 9,300/- from NRI College. ✆ 8008707374.

MADHURAWADA

Rera approved 2 BHK 1080 Sft South Facing VUDA Flats near P.M. Palem Last Bus Stop. ✆ 9949174550.

2 BHK Flats for Sale @ PM Palem, SBI Colony, 1056 Sft., North Facing, Bank Loan Facility Available. Call: 8688755854.

NEW FLATS FOR SALE
Mithilapuri VUDA Colony ICICI Bank Opp. Road, MADHURAWADA.
2&3 BHK 1100 Sft. to 1515 Sft.
East / North / South Facings.
NO GST. READY TO OCCUPY
9966045522
9493838983

FLAT FOR SALE
3BHK 2000 Sft Flats
Ready to Occupy, Very Nr. to Highway Road @ MPR Residency, Srivalli Naagar Madhurawada Behind GVMC Zonal Office (Cost 75Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

Flats for sale. Opp. Chandu Central Madhurawada 1140 Sft East Facing + 1065 Sft West Facing. ✆ 9948051578, 9290691231.

Ready to Occupy 2, 3BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem, Nr. 1st Bus Stop. No GST. 8106696666.

2BHK 1530 Sft. South Facing in MVV Highway Homes Madhurawada Vizag. Gym, Pool, Community Hall. Nr. to NH-5. Attractive Price. Great Investment Opportunity. Buyers only. ✆ 9121878999, 9848037435.

Ready to Occupy 3BHK premium flats East & West 1375, 1435 & 1690 Sft One Flat per size available SBI Colony, P.m. palem. Madhurawada. ✆ 9866595659.

2 BHK 1189 Sft 2 Balconies, W/F 3rd Floor 8 Yrs Old, Lift, Car Parking 100% Vasthu, D-Mart Backside Madhurawada, VSP. Ph: 9000260500.

3BHK NF 1800 Sft, each floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 Sqyds. ✆ 7989172885, 9949912525.

3BHK 1200 Sft. E/F F.No.201 Unicode Estates Bakkannapalem. Car Park/ Cupboards, Direct Parties. 7799903233, 9849829259.

65 Laks 1510 Sft East Facing Flat 3rd Flr, 5 Yrs Old, SFC backside walkable to Highway, PM Palem Cricket Stadium Opp. 9059837191.

2 Bhk East Facing Flat For Sale in Madhurawada. 1220 sft with ceiling. Branded Fittings. ✆ 9963339933, 7013359733

FLATS FOR SALE
975 sft -Two bedroom flat - West facing
1300 sft - Three bedroom flat - North facing
Ready to occupy, No GST
Madhuvan Apartments, Bakkanapalem, Madhurawada, Visakhapatnam
Contact : 9493955455

FLATS FOR SALE
Ready to Occupy
3 BHK, 2 BHK
East & West Facing Flats
at P.M. PALEM.
is FOR SALE
9505079288
9866247391
VAIBHAV BUILDERS & CONTRACTORS

మధురవాడ 'D' మార్ట్ వెనుక న్యూ 2, 3 BHK ఫ్లాట్స్ - 1080, 1325 Sft. లలో N/S ఫేసింగ్‌లో లిఫ్ట్, కార్ పార్కింగ్, Ist & IInd ఫ్లోర్స్. ✆ 9160425991 - పల్ల v డెవలపర్స్.

MVP COLONY

MVP Sector-2 3BHK N/F Flat & Single Floor Commercial Shop Sale. RTC Complex, Opp. Sangavi Jewellers. ✆ 6281349556, 7659831898.

3 BHK N/F 2000 Sft with Interiors 5th Floor, 1 Year Old, Near Satyasai School, MVP Colony. ✆ 9705623456.

1950sft 3BHK Luxury Flat @Sec-12 MVP Colony N/F 100% Vastu, 1Flat Per Floor, Last Flat Available on 3rd Flr, Under Construction, Spl Offer Free Modular Kitchen Hurry!. Ph: 9440115466

940 Sft. 2BHK, 3 Balconies, E/F, UDS 30 Sq.yds, Lift, 24 Hrs Water, CCTV, Nr. Ushodaya Jn., Sector-11, MVP. Ph: 9618675726.

3 BHK 1480 Sft. & 3 BHK 1295 Sft Flat for sale MVP Colony, Sector-1. Ready to occupy. Contact: 9888859333.

Visalakshinagar, 1220 Sft, 3BHK Flat for sale. 2nd Floor, N/F, with wide paking. 11 years old, price 6,500 per Sft. negotiable. Ph: 9703177119.

FLATS FOR SALE
1950 Sft 3 BHK East facing ready for occupy Sector-12, Near Ushodaya Jn., MVP Colony
PH : 77992 45679

3 BHK FEW FLATS FOR SALE

1800 Sq.Ft/ 1815 Sq.Ft
N/F & S/F
at LAWSONS BAY COLONY
Opp. Kamat, Vizag.
95050 54890

FLAT FOR SALE
3 BHK FLAT, Area- 2000 sft.
@ 6500 per Sft, 3rd Floor
Const. Year-2011, MVP Colony, Sector-10, Visakhapatnam
98481 40729

New 3 BHK Premium Flats for sale 1750 Sft. East Facing Ready to occupy. Lawsonsbay Colony. Ph: 9848119567, 9037899999.

For Sale North Facing 1150 Sft. Second Floor Double Bed Room Car Parking, MVP Colony. Contact: 9885511469, 8790770081.

2BHK Flat Sale, 1020 SFt, 50 UDS, Car Parking, MVP Sec-1, Sita Mansion Apartment. ✆ 8919783928, 9441751044 (No Brokers).

2BHK East Facing 1000 Sft. Fully Furnished 3 Years Old. 60 Feet Road Sector-5, MVP. Cost 86 Lakhs. Ph.: 7036209907.

850sft, East, West Face Nr. Krishna Temple Sivajipalem 1100sft, South, North Face, Indiranagar, Old Dairy Farm. Ph: 7075570888, 9848556264

MADDILAPALEM

FLATS FOR SALE
3BHK 2100 Sft East facing Luxury Flats, UDS 60 Sq.yds at SIVAJIPALEM Near HIGH WAY
FEW FLATS LEFT HURRY UP !!
9363337777
9966228087

New 3BHK Luxury Living 1300 sft South Facing Flats @ Sft 6800/- for Sale Nr. Krishna College, Maddilapalem. ✆ 7702892529.

Maddilapalem, 70Sq,. Yds New Individual 4 Floors Building. N/F 1.2 Cr. Negotiable. Each floor Single Flat. Flat Wise 32 Lakhs. 2 Wheeler parking. ✆ 8374672789, 7386022917.

1 BHK, వెస్ట్ ఫేసింగ్, 2nd ఫ్లోర్, 6 కొలయిల జంక్షన్, శివాజీపాలెం, 7 yrs ఓల్డ్, @ 16 లక్షలు Ph : 8328305699.

MURALINAGAR

2BHK 975 Sft. for Sale. S/F Car Parking. Sri Varalakshmi Enclave-1, Madhavadhara, Opp. New Ram Sai Hotel. ✆ 6304798296.

2BHK, 975 SFt. Flat Sale, S/F, Fully Furnished, Lansum Green Appt. Road, Prasanti Towers, Madhavadara. 41 Lacs. ✆ 7842613317.

1601 Sft 3 BHK Flat at P.R. Gardens NGGOS Colony Ready to Occupy with Lift Car Parking Generator Fully furnished ✆ 9492708989.

MARRIPALEM

2 BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community). Ph: 9177787779, 7995530458

3BHK ఫ్లాట్ 1700 sft, E/F 2nd floor గ్రూపు హౌస్, పూర్తిగా ఫర్నీచర్‌తో ఉన్న లిఫ్ట్, కార్ పార్క్, సౌకర్యం గలది 80 లక్షలు, పంజాబ్ హోటల్... మర్రిపాలెం దగ్గర అమ్మకమునకు కలదు. Cont: 9440714182.

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

NE Facing 3 BHK, 1375 Sft UDS: 68.75 Yds Renovated 10 Y. Furnished Flt.- 115, Vasavi Paradise, NAD Jn. Cont: 9848196251, 9032361435.

2 BHK Furnished Flat 1030 Sft. (U/D 57 Sq.yds) N/F, Lift, Car Parking, @ NAD Busstop for sale , Contact : 9966588307, 9492343124.

New 2BHK flat, East facing, 950sft, car parking, Near Bhagatsing nagar, kothapalem, Goplapatnam. At reasonable price. Ph: 9396292426

FLAT FOR SALE
3 BHK, 2000 sft, N/F, spacious luxury flat with Pooja, Store rooms & 2 Car parks in 3rd floor, VIMAN NAGAR, Near VIZAG AIRPORT
South and west is open area for huge ventilation all sides
9866143485

PENDURTHI

FLAT FOR SALE
2 BHK 1250 Sft, N/F, Car & Bike Parking, 3 Floors Each Floor 1 Flat
Pulaganipalem, Pendurty
UDS 48 Sq. Yds.
6281684439

చిన్నముషిడివాడ శారదాపీఠం దగ్గరలో, BRTS రోడ్డుకి 1 Km న్యూ గ్రూప్‌హౌస్ నందు N/F 2 BHK (900+80), కార్ పార్కింగ్‌తో ఈచ్ ఫ్లాట్ 32 లక్షలకు 2 ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 70755 53377.

RLY. NEW COLONY

980 Sft. West Facing 2BHK Lift, Carparking, Kailasapuram 560 Sft. East Facing, Allipuram 1BHK East Facing Thatichetlapalem ✆ 9121538353.

1430 Sft 3 BHK East Facing Flats for Sale at TSN Colony Near Srikanya Theatre Visakhapatnam Cont : 9100758261.

SIRIPURAM

2 BHK, 870 Sft, UD - 35 Sq.Yds, 2nd Floor, 20 Years Old, Strong Built, More Spacious, No Lift, Car Park, CBI Down Chinawaltair. 9652236857, 9030036857.

SEETHAMMADHARA

2200 Sft 3 BHK Old Flat for Sale in Good Condition at Posh Locality Only Buyers Contact : 9347997276.

FLATS FOR SALE
3 BHK Flats, 2720 & 2790 sft
ABHIRAM ANAND
SEETHAMMADHARA
VISAKHAPATNAM
CONTACT
99597 39663

FLATS FOR SALE

1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 70930 52225

FLATS FOR SALE

1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 91007 58261

B.S. Layout, @39 Lakhs1BHK 600 sft, W/F 4th (top floor) Lift Car Parking 30 yrs old, with cupboards, UDS 39 syd's sale. ✆ 9866615404.

2BHK Old Flat for sale at Seethammadhara Vizag, North Facing, 3rd Floor, 49 Sqyds U.D.S. Cont: 8019066116, 9849766116.

FLAT FOR SALE
Well maintained Spacious 2BHK 1300 Sft, 3rd floor, Close to Kshatriya Kalyana Mandapam, SEETHAMMADHARA
9866222252
9901082252

SUJATHANAGAR

2 BHK Dream Home Sapthagiri Nagar, Chinamushidiwada (Beside Maseed) East Facing 1090 Sq. Ft. Spacious, well-lit, and perfect for families ✆ Call now: 8886702221.

FLATS FOR SALE
2 BHK & 3 BHK
975 Sft & 1450 Sft
W / N Facing
@ Sujatha Nagar
80 Feet Road
Cash on: 35/ 40 Lakhs
on Loan: 40 / 45 Lakhs
Brick work completed
6281684439

3 BHK 1500 Sft + 80 Sft Car Parking, E/W/F Flats VUDA Approved RERA Registered. LIC Colony, Sujathanagar. ✆ 9989077663, 9441935055.

2BHK, 3BHK Flats for Sale with Car Parking Nr. Mahathi School Jn., Purushothapuram. Work in Progress with Bank Loan Avail. ✆ 9052222246.

2BHK 1000 Sft. E/F, W/F, N/E/F 6 Flats in Sri Vishnu & Kamadenu Apartments, Nr. Jogulamba Bus Stop at Prasanthinagar. 9000200008.

New 2BHK Luxury Living 1100 sft West & East Facing Flats @ sft 3,000/- for sale Chinamushidiwada Nr. Jogulamba Bus Stop. ✆ 7702892529.

SIMHACHALAM

గోశాల పద్మావతినగర్ పార్క్ ప్రక్కన 3BHK 1800 Sft. కామన్‌తో E/F లగ్జరీ ఫ్లాట్స్ కలవు. రేటు 85L. రెడీ టు ఆక్యుపే. ✆ 8331925515.

SHEELANAGAR

Sheelanagar, Pawan Residency B-block 4F, East face, 2Bed, 2Bath, 980sft Next to Kim's icon hospital. Vizag. ✆ 9971845081

TAGARAPUVALASA

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

Continued on Page No's 16 & 17

FLATS FOR SALE
READY TO MOVE NO GST
DELUXE 2 BHK 1125 SFT., 3 BHK 1500 & 1750 SFT.
Nr. EDUCATIONAL INSTITUTES & IT HUB | with QUALITY CONSTRUCTIONS
GYM, WALKING TRACK, SWIMMING POOL, GUEST ROOMS & FUNCTION HALLS
NEAR KOMMADI JN., HIGHWAY FACING, PARADESIPALEM, OPP. AUDI CAR SERVICE CENTRE
FEW FLATS AVAILABLE
SRI VARAAHA BUILDERS
✆ 76590 17599, 98489 48292

Comfort & Luxury living
DELUX FLATS FOR SALE
ALL 3 BHK, 1700 SFT
@VENKOJIPALEM VISAKHAPATNAM
* 10.5' feet hight slabs
* Individual walls
* 100% Vaastu and ventilation
* 150mtrs to high way
* North and East facing
RERA APPROVED
SVR MAJESTIC
✆ 9849369670, 9959971100

VMRDA
APPROVED PLOTS
AP RERA
LP No : 12/2025/1167/VMRDA/DPMS
For SALE
Vishnupuram PHASE 3
@ RAVADA
Close to BHOGAPURAM Airport, Visakhapatnam
Siri Infra
Bank Loan Facility ✦ Spot Registration
Ph: 98481 64666, 88973 47423

MVV
GREEN FIELD
LIVE THE PRIME LIFE
READY TO MOVE NO GST
Premium Gated Community

YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
JUST RS. 5999/- SFT ONLY
95179 91799

MVV&GV SUNRISE
NO GST
RERA Regd. No P03280031929
READY TO OCCUPY

Avail LAST FEW FLATS Hurry!
3 BHK FLATS 1595 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
98489 16600

MVV GV THE GRAND
75+ TOP TIER AMENITIES

MEGA LUXURIOUS GATED COMMUNITY OF ANDHRA & TELANGANA
Resort Style - Lifestyle - Status Symbol
24 months NO Pre EMI
BOOK WITH JUST ₹ 1,00,000/-
98489 16600 / 99486 61600
NEAR CRICKET STADIUM, MADHURAWADA,

(c) eenadu

EENADU Classifieds

FLAT FOR SALE

YENDADA

Commercial Spaces and Residential Flats Pre Launch Units available at Yendada and PM Palem. Ph : 9391742173

2BHK South East Facing 1075 Sft Flat No.402 Is For Sale At Mayfair Apartment Yendada @ ₹5,000 Per Sft. Ph: 8008552255

MK ONE @ YENDADA FLATS FOR SALE MK-ONE High-Rise 25 FLOORS APARTMENT Gated Communiity 2350, 2580, 3030, 3510 Sft Available 733 733 9997

FLATS FOR SALE

1750 Sft. New 3 BHK North Facing Flats For Sale Near Soma Restaurant Behind Petrol Bunk, Yendada,Visakhapatnam Contact: 70930 52225

2/3BHK E, Visalaxingr, 2/3BHK E,N,S, Yendada, MVP 2000 E, Akkaypalem 1500 E, Setamdara 2/3 BHK E/N. ✆ 8125469243/ 8688926789.

2BHK Flat, 1050 Sft, Flat No: 303, Ome Vigneswara Apartment, W/F @65 Lac. Fully furnished, Car Parking. Yendada Double Road. No Mediaters ✆9177351361, 8374015546.

3 BHK Flat for Sale in Group House (961 Sft.) LIG (C) Sagarnagar 2nd Floor, No Car Parking 50 Ft. Road Bore & M.Water. ✆ 7989678884.

Yendada 3 BHK, 3rd floor, 1535 sft South Facing Flat for sale, 80 Sft, Carparking Vivekananda Nagar, Fully Furnished, 52.89 Sq. yrds UDS, 5 years Old. ✆7207808080.

3 BHK 1650 Sft 3 Bath Rooms in Sriram Apts Visalakshinagar, Very Near to NH-16, 24 Hrs Water, Generator, Car Parking. No Brokers. 9441075304.

1600 Sft. 9 Yrs. Old 5th Flr. N/F. Fully Furnished UDS 59 Sq.Yds. (Bank Employees Community) 3BHK Flat at Yendada @ 85 Lakhs. 9246643439.

2BHK 1060 Sft. East Facing Flat for Sale. Ready to occupy at Yendada. (Near State Bank of India) Cont.: ✆ 8179256722.

Flat for Sale 1387 sft, 3BHK, East Facing, GF-2, With All Amenities, Carparking, @ Yendada.Ph: 9246646679, 9491626062

2 BHK Flat For Sale - Yendada Vizag 1010 Sq.Ft. & Car Parking 9 Years old MVV Builders - Gitam College Road. ✆ 98662 43026.

GENERAL

New Flats for Sale: Seetampeta Rajendranagar 1000 SFT. & Madhurawada-1400 SFt. with all amenities. ✆ 9462555999/ 9246618966.

*Daspalla Hills 1395 Sft, E/F, 12 Yr. @ 99L. * Rly New Colony 1150 Sft, 12yr. @ 78L. * Facor Layout 1590 Sft, E/F @ 1.2 Cr, Sale. ✆ 7075454890.

70 Lakhs 3 BHK Flat 1325 Sft, 5th Floor, West Facing, Car Parking, Lift, Pedda Waltair. Ph: 9849289146.

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

3BHK 1650 Sft, Sea view Flat No 504, MVV Esteem Fully Furnished Car Parking, Generator, Lift, 5th Flr Nr. Kotak School, Chinnawaltair. ✆ 9949645786.

Flats for sale/ Purchase Looking to Buy or Sell a Flat? We connect help you in Visakhapatnam & city with Verified Properties. Residential & Commercial Flats for more details call /WhatsApp: [9299909999]

FLATS FOR SALE 2 BHK DELUX FLATS FOR SALE Fully Furnished, @ 69,76,89 Lakhs Including GST, TDS and Registration at South Jail Road, Dabagardens, Vizag. ✆9885026216 9951545625

ఉడా కాలనీ, పెదగంట్యాడ, వినాయకనగర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ ఫ్లాట్ (GF-103), 2 BHK అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 87903 11770.

సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్ E/F 23వ ఫ్లోర్ 2480 Sft, అక్కయ్యపాలెం E/F 1270 Sft & మధురానగర్ W/F 1550 Sft ఫ్లాట్స్ అమ్మకం. Ct: 9603608999.

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft లు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపై. Con : 7032505552.

3BHK FLATS FOR SALE Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available. Cell: 98664 97908

HOUSE FOR SALE

GAJUWAKA

HOUSE FOR SALE @ GAJUWAKA Two stored (G: 30 yrs Old & FF: 15 yrs Old) 2 BHK North Face, residential building - 30 Ft. Road on Front and 12 Ft. Road on side, Build in 390 Sq.Yds (E: 84 Ft., S: 43 Ft., W: 75 Ft. & N: 47 Ft.) Near Sri Raghavendra School, Prime Location of Srinagar, Gajuwaka. 9348352555, 7659036336

315 చ॥గ॥ 4 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. E/W రోడ్డు, నెలకు అద్దె 50,000/- వస్తుంది. కన్యశ్రీకన్య థియేటర్ లైన్‌లో మలబార్ జ్యూయలర్ షాపు రోడ్, గాజువాక మెయిన్ రోడ్‌కి కుడివైపున 10 వ బిల్డింగ్, గాంధీనగర్. Cont.: 9704012866, 7760232232.

KURMANNAPALEM

Vuda Plot 267 Sqyd S/F 40 ft rd 3 store building (cellar+G+2) Each 2200 sft with common area rental income: 40k Neg. No Mediators. ✆ 9030173369.

Rajivnagar 96 Sq.Yds. MIG VUDA Site 58 Lakhs. Kurmannapalem & VUDA House for Sale. 200 Sq.Yd. 1.50 Cr. ✆ 9848496317, 7801056074.

444 Sq.Yds. PLOT CUM DUPLEX HOUSE FOR SALE KURMANNAPALEM VUDA PH-2, HIG-24 Owner seeks offer from interested parties. 1700 Sq.ft. Fruit Garden, Semi Furnished. OFFER LESS THAN Rs. 65,000/- PER SQ.YD. Plus Negotiated value of construction (Less Depreciation) need not contact. ✆ 9949473560

MADHURAWADA

200 Sqyd New House for Sale at Revenue Layout Madhurawada G/F 1 BHK & Car Park 1st & 2nd Floor Duplex with 4 BHK Trrace with Home Theatre or Bar Perfect for Large Families Investors, Seeking a Luxurious Life style. @ 3.45 Crs. 9014673789.

148 Sq.Yards Commercial Building, with 20k rent, Opp to Durga Theatre, on NH. PM Palem, Visakhapatnam. Call: 9246308601, 9971113267

Houses Sale in 78 Sq. Yards, 110 Sq. Yards, 233 Sq. Yards & Plot Sale 267 Sq. Yards PM Palem, Vizag ✆ 80740 05775.

PENDURTHI

Pendurthi 2BHK Individual House for Sale in 150 Square Yards West Facing. Contact: 8555014293, 8179422353.

Sale of proposed individual 3 BHK House in 167 Sq.Yds. Near Jogulamba Bus Stand. Chinamushidiwada & 2 BHK Flats sale. ✆ 9246671972.

చినముషిడివాడ శారదాపీఠం దగ్గర 60 అడుగుల రోడ్డు, 40 అడుగుల రోడ్డు చేర్చి 120 గజాలు డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. సౌత్‌ఈస్ట్ కార్నర్ కమర్షియల్‌గా ఉపయోగపడును. Ph: 7799093030.

పెందుర్తి దగ్గరలో మెయిన్ రోడ్‌కి 500 Mts. దూరంలో 150 చ॥గ॥లలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో సెల్లార్ + బిల్డింగ్ (డీలక్స్) అమ్మబడును. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి- పోలీస్‌స్టేషన్ డౌన్ E/F 133 చ॥గ॥ క్రొత్త ఇల్లులు సెల్లార్+ 2BHK & సాయిపురం (JCH) లేఅవుట్‌లో E/F 200, N/F 150 గ॥ స్థలంలు అమ్మకం. 9885357879, 9985449346.

Pendurthi జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ House) N/F, 140 Sq.Yds + 60 Sq.Yds Garden, కార్ పార్కింగ్, 30 Ft CC రోడ్, NH-16 Road దగ్గరలో. Ph : 9949347651, 8096589747.

RAMATALKIES

200 Syd's House @ New Resapuvanipalem # 9-13-96, Opp. Swaranabarti Indor Stdium. C.C. Rd, 2nd Flr Building. ✆ 8121271313, 9491348575.

SEETHAMMADHARA

SEETHAMMADHARA OLD HOUSE FOR SALE IN PRIME AREAS
- 300 sq. Yds N/F
- 300 sq. Yds E/F
- 300 sq. Yds N/W
- 267 sq. Yds W/F
- 340 sq.Yds S/w

Contact Genuine buyers only ✆8309950167

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

Papayyarajupalem Opp. Sujathanagar LIC Colony Indvl Dlx House (Vuda) 2BHK, 170 Sq.yd W/F Putty, Full Furnished. ✆ 9177743699, 8985650140.

SIMHACHALAM

New 3BHK Duplex House W/F. Ready to Occupy Rate @ 98,50,000/- at 1KM from Simhachalam towards Koneru. 9550234666; 8019141014.

సింహాచలం శ్రీనివాసనగర్ బంగారు తల్లి వృద్ధాశ్రమం OPP గణేష్ కాలనీ రోడ్డుకి Second Line లెఫ్ట్‌లో W/F 200 గజాలు (33x55) 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. Ph: 8464070403.

SHEELANAGAR

90 Sq.Yards Independent House Ready to occupy. Cellar Parking and 2BHK at Dockyard Colony, Nr. Sheelanagar. ✆ 9515972527.

GENERAL

Beautiful Duplex Villa at Pedawaltair near Visakha Eye Hospital Vizag. Constructed in 197 Sqyds 3000 Square feet North Facing to park. Ph: 8341401049.

COMMERCIAL PROPERTY FOR SALE IN PRIME LOCATION, VISAKHAPATNAM CITY Site Extent of 893.1/3 Sq. Yds with Commercial Building having G+3 Floors Total 24,000 Sft. at Dwarakanagar, Near RTC Complex, Visakhapatnam Contact: RATNAM PROPERTIES MANAGEMENT ✆ 77807 37339

Sale of Bldg. area of 3075 Sft. on Plot 438.00 Sq.Yds. near Saraswati Theatre, Srikakulam. Mobile: 9908418262, 9703844905, 9701890866.

267 Sq.Yrds + 2 Storied old house, perfect for a new construction/venture. ✆ 8548923958

69 లక్షలకే 100చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్ 2B/R గ్రౌండ్ ఫ్లోర్ 1B/R ఫస్ట్ ఫ్లోర్ VEPAGUNTA BRTS కి 400 MTRS బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు 7995145324 9348738659

ఆరిలోవ 76 గ॥ 2 ఫ్లోర్స్ N/E కార్నర్ బిల్డింగ్ 19000/- అద్దెతో & పెందుర్తి SR పురంలో 4 సెంట్లు అమ్మకమునకు కలవు. ✆ 9959219292.

కేవలం 55 లక్షలకే 2BHK, G+1 ఇండివిడ్యువల్ ఇల్లు రెడీ టు ఆక్యుపై 60ft రోడ్డు 80% బ్యాంకులోను N/F పెందుర్తి దరి, పులగానిపాలెంలో అమ్మకం ✆ 6303964379.

LAND FOR SALE

ATCHYUTAPURAM

అచ్యుతాపురం దగ్గర యర్రవరంలో 3 ఎకరాలు రోడ్డు సౌకర్యం గల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 9849700523, 8500115858.

BHOGAPURAM

Land for Sale: 1.5 Acres (NH-16) Highway Adjacent along Vizag- Srikakulam Rd. @ Nathavalasa Jn., Nr. Bhogapuram. Ph: 9959964304.

3800 Sqyds @ Annavaram @ Bheemili DTCP Approved, 17 Plots 500 mts to Beach Corridor 3km to Airport, 0.5km to Proposed Star Hotels & Resorts - Taj, Oberoi & GMR per sqyd. 12500/- ✆ 9440189147

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, గంట్యాం విలేజ్ ఆనుకొని 40/20సెంట్లు భూమి అమ్మకానికి కలదు. 1.9 Lakh సెంటు. ✆ 8790012309, 9908664019

KOMMADI

2100 sq.y, two roads corner site for sale at Kommadi, opposite Chaitanya engg college main gate. contact: 9246991686 , 7093703844 agents excuse.

MVP COLONY

283 Sqyd. Vacant Land VUDA/ GVMC Apprd. Nr. Ramrajpark, Pedawaltair for Outright Sale. Genuine Parties, No Brokers. ✆ 9490090123.

GENERAL

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

Approx 1. Acre Land for Development/Sale at Yellapuvanipalem. 1KM From N.A.D. (Vizag) Airport. Cont: 9390943883.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

విజయనగరం జిల్లాలో 2 ఎకరాలు 80 లక్షలు మాత్రమే గుర్ల మండలంలో మామిడి తోట టేకు చెట్లతో ఉన్న E/F మెట్ట భూమి అమ్మకం. ✆ 9949461598

అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, గొల్లలపాలెం గ్రామం పరిధిలో, సబ్బవరం నుండి దువ్వాడ పోవు రోడ్డును ఆనుకొని ఎస్ నెంబర్ 9లో 40 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ఫోన్ నెంబరు ✆ 70758 21180 83741 62040

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర॥. 9063890162, 8106234196.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

వాకపల్లి, దేవరాపల్లి దరి తారు రోడ్డును ఆనుకొని 4 ఎ॥ వ్యవసాయ భూమి మరియు 1.56 హెక్టార్లు క్వారీ అన్ని అనుమతులతో పరిసర ప్రాంతాల వారితో ఎటువంటి ఇబ్బందులు లేని క్వారీ అమ్మబడును. ✆ 9703596669.

మధురవాడ స్టేడియం ఎదురుగా 400 చ॥గ॥ల భూమి మరియు పూసపాటిరేగ NH:16కి ఆనుకొని 30 ఎకరాల కొబ్బరి తోట అమ్మకంనకు కలదు. Cont : 9985843846.

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

అమ్మకానికి 2 ఎకరములు ఇళ్ల స్థలం, మామిడి తోటతో విజయ నగరం (D), కొత్తవలస (M) కు 5 కి.మీ. అప్పన పాలెం (V), 500 Mtrs NH - 516Bలో ఉన్నది. Cont: 89856 52909, 98497 09017.

VZM టౌన్ చెల్లూరు వద్ద 200 Ft న్యూ బైపాస్ రోడ్డుకు 300 mt. దూరంలో 3 ఎకరాల మామిడి తోట లే-అవుట్ అభివృద్ధికి అద్భుతమైన అవకాశం. Cont : 7799551096.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

167 Sq.Yds VUDA approved Plot North Facing 3 KM from Anandapuram jn.6 lines Highway. Best price. ✆ 9989152123, 9866381767.

VMRDA Plots @ R. Tallavalasa Anandapuram and Tagarapuvalasa Highway Facing Bhogapuram Plots with Bank Loan. 9494794937.

Anandapuram, Register office back side: 417 Sq. Yards (Size 50x85) VUDA Approved Plot for Sale. Just 900 Meters from High-way. ✆ 89858 88658.

ఆనందపురం గొట్టిపల్లిలో స్వాతి ప్రమోటర్స్ వారి లక్ష్మీ క్షీరజ టౌన్‌షిప్‌లో 200 చ.గ. E/F, ప్లాటు No.54/A అమ్మకానికి కలదు. ఫోన్: 9182754451

సింహాచలం & మధురవాడకి దగ్గరలో రోడ్డు కనెక్టివిటీ, బ్యూటిఫుల్ ఏరియా దబ్బంద VUDA ప్లాట్స్ 130 నుంచి 1000 గజాల వరకు రీజనబుల్ ప్రైస్‌లో ప్లాట్స్ కలవు. ✆ 7013672307.

AUTONAGAR

733 Sq.Yds. (15Mx40M) Industrial Site for Sale in APIIC- IALA (Autonagar), Gajuwaka. Contact: 9348661899.

ANAKAPALLI

Buy 200 Sq.Yards Plot and get 2BHK House Free at Anakapalli, Kasimkota. VMRDA & RERA NH Facing. Ph.: 9381023201.

BHEEMILI

Excellent VUDA Approved 334 Sqyds N/F Ready to Construct Plot Near Bank Colony Bheemili is for Sale Contact : 9949566909.

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

డైరెక్ట్ ఓనర్, 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ ప్లాట్ నెం. 11. ఖాళీస్థలం అమ్మకం ASR వుడా లేఅవుట్, భీమిలి దగ్గర రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

భీమిలి బీచ్‌రోడ్డు INS కళింగ వద్ద సాగరిక లేఅవుట్‌లో 288 గ॥ N/F సవరవిల్లి హైవే వద్ద 50 సెంట్లు / 45 సెంట్లు / 1 ఎకరం అమ్మకంనకు కలవు. ✆ 8688380054.

BHOGAPURAM

VMRDA Plots at Bhogapuram - 500 Mtrs. to Highway - Ready to Construct, with all amenities are for Sale. Ph: 9394143777.

Plots Near Bhogapuram Airport N/E Facing Plots 226 Sq.Yrds. adjacent to 60 Ft. Highway approach Road. Offer Price on Spot Bookings @ 11,999/- Per Sq.Yd. ✆ 9848117979.

Commercial akkivaram jn. 100ft. NH-16. 390 Sq.yd. Surya Layout @ 20k & Savaravilli NH-16 CMR Gold Field Beside VUDA S/W 240 Sq.yds @ 15k. ✆ 8919219619, 8688062174.

Excellent ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ 15 లక్షలకే భోగాపురం జం॥ నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డుని ఆనుకొని ఇంటిస్థలం సొంతం చేసుకొండి. లోన్ సదుపాయం కలదు. ✆ 9866339227.

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో నేషనల్ హైవేకు ఆనుకొని 1 ఎకరం 20 సెంట్లు హైవే ఫేసింగ్‌తో ఉన్న స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph.: 9440255187, 9121454874.

Rs.14999/- per Sq.Yard భోగాపురం హైవే ఫేసింగ్ లేఔట్‌లో 202 చ॥గ॥ అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్, నో బ్రోకర్స్. ఫోన్: 9603434344

వైజాగ్ శ్రీకాకుళం హైవే దగ్గర్లో 200 ఎకరాల VMRDA టౌన్‌షిప్‌లో ఎంట్రన్స్ ప్లాట్స్ 311 + 311 = 622 చ॥గ॥ (హీరో శ్రీకాంత్ గారి ప్లాట్స్) గ॥ 9000/-లకే బ్యాంక్ లోన్ సౌకర్యం, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 95021 91141.

GAJUWAKA

100 Sq.Yds, North Facing plot. 52000 per sq.yard. Negotiable. Pavanputra nagar, Sriharipuram. Contact: 9283677782.

వైజాగ్- గాజువాక స్టీల్ ప్లాంట్ రోడ్, బాబా గుడి ఎదురు రోడ్, K.L. రావునగర్, ఉడా లేఅవుట్ (ప్లాట్ నెం. 54) 284 గ॥ (64x40) లు స్థలం అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

గాజువాక అగనంపూడినందు పెట్రోల్‌బంకు వెనకాల ఉన్న 1354 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9848104628, 9951362878.

గాజువాక పెదగంట్యాడ దగ్గర విల్లాలకు, అపార్ట్‌మెంట్‌లకు ఉపయోగపడే ఇళ్ల స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 9848197197, 9948897197

KOTHAVALASA

Kothavalasa to VZM Road Highway Facing 222 Sq.Yards W/F VUDA Plot Fully Developed. Per Sq.Yard 18,000/- ✆ 8019506485/ 9848704272.

Kothavalasa Gtd. Community 70 Acres VMRDA Plots & Villas. Swimming Pool, Club House 60 & 40 Ft. Rds. Per Sq.Yd. 6800/- 75% Bank Loan. 8499911449.

Vuda approved Plot for urgent sale 167 Sq.Yards, Near to Gold star Jn. In NSR Amravati Phase -II. Contact: 9032318197.

119 చ॥గ॥లు కేవలం 5 లక్షలు మాత్రమే. కొత్తవలస- L.కోట, తలారి వద్ద & 167 చ॥గ॥ 15 లక్షలు కొత్తవలస-సంతపేట వద్ద రెండు లేఅవుట్లు స్పాట్ & తక్కువ EMI ద్వారా సం॥ 7075582555.

కొత్తవలస 155 గజాలు VMRDA అప్రూవ్, కార్నర్ బిట్టు 35x40, E/F, Rs.15K, Near 516B హైవే & సబ్బవరం- రాయిపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే. ✆ 9398879250.

KURMANNAPALEM

Plot for Sale 300 Sq.Yards LRS Bit North Facing, Krishnanagar Road No 2 Kurmannapalem. 9290691231, 9948051578.

275 Sq.yd. N/E Corner Bit 30 Ft. Roads behind Cygnet Ramachandra, Kurmannapalem & 200 Sqy. E/F @ Dakamarri, Opp. Raghu Clg. ✆ 9676105783.

520 Sq.Yds Sanivada Aganampudi N/F 30 Ft. Road, E/W 55 Yds, N/S 85 Yds Power Connection, No Brokers. Ph: 9985752110.

కూర్మన్నపాలెం ఉడా కాలనీలో 292 S/Fతో కలదు. గ్రూప్ హౌస్‌కి బాగుంటుంది. Spot రిజిస్ట్రేషన్ వారికి తగ్గించి ఇవ్వబడును. ✆ 8977282848, 9848496317.

దువ్వాడ రైల్వేస్టేషన్‌కు 1KM మంగళపాలెం శ్రీవాసవినగర్ లేఅవుట్‌లో 300 గ॥లు N/F 300 గ॥లు S/F 30 Ft. రోడ్స్ అమ్మకంనకు కలవు. 8985436818.

KAPULUPPADA

1452 Sq Yds 80 feet road compound wall with shed site for sale. Nr. upcoming Cognizant Technology Software company at Kapuluppada ✆ 9959705699, 9666929203.

Kapuluppada Nr. 6 Lines Beach Close to IT SEZ 700, 1100 Sq.Yds., S.Yd. Rs. 15K. Nidigattu Harbour City Layout, Beside 500 & 534 S.Yds., S.Yd. Rs. 14K. ✆ 8822909999.

231 Sq.Yds south Facing Corner Plot for sale at Kapuluppada Vuda Layout. @ ₹25,000 Per Sq.Yard. Ph: 8008552255

Kapuluppada site for sale East facing 245 sy in Vuda layout with Vuda sale clearance 8008229977/9000328999.

Kapuluppada VUDA Layout Plots 167, 267, 375, 600, 1700 Sqyds for sale. ✆ 9966311167.

Plot for Sale VUDA bit East facing 267 Sq.Yds NH5 ki 200 meters boyapalem Junction opp Pydha College. ✆ 8790151919.

LANKELAPALEM

194 Sq.yds East Facing in RK Sivani Nagar -II Lankalapalem @ 9000/- per Sq.yard Contact : 9849893297.

MADHURAWADA

VUDA Approved North Facing 267 Sqyds at Madhurawada, Ayodynagar. ✆ 9985003759, 7989123906.

Vuda Plot (Purchased in open Auction) 574 Sq.yards at Ozone Layout, Madhurawada is for Sale. NRI Preferable ✆ 7799692016.

167 Sqyd Prime Location A/U Teachers Layout Kommadi. 400 Sqyd N/E Corner Plot Gayatri Layout Ozone Valley. ✆ 9849575015.

800 Sq N/F VUDA RTC Colony Main Road 267 Sq S/F 233 Sq. W/F Hiway Facing Commercial Opp : Vizag Convention : Ph: 9014858245.

267 Syd's North Facing VUDA Approved Plot @ Boyapalem. 233 Syds House in P.M. Palem & 300 Syds Nr. By. Stadium for sale. ✆ 9985227459.

Plot for sale: 267 yds plot, 85 yds House in PM Palem, 111 yds House in Vuda Colony. Ph: 7799556337

167 sq yard, North, VUDA plot, near PM palem SBI bank, urgent sale. Rs.65000/-sqyrd , owner ph: 9347493409.

55000/- per Sq.Yd. 366 Sq.Yds E/S Corner VUDA Plot for sale in Lakeview Layout, Midhilapuri Colony. Cont: 9059837191.

Maduravada, Near MK Iconic, 200 Sq. Yards (Size: 30x60) VUDA Commercial Plot sale. 100% Clear Title. ✆ 89858 88658.

మధురవాడ ఉజ్వల హాస్పిటల్ నుండి 1 KM రేవళ్లపాలెంలోగల పంచాయతీ లేఅవుట్‌లో 20 Ft. రోడ్, ఈస్ట్ ఫేసింగ్‌లో 317 గజాలు ఇంటి స్థలం అమ్మకం. 9000668952, 8247319017.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

MURALINAGAR

267 Sq. Yards 60x40 West Facing Muralinagar, Near Ramalayam. Very Near to 48A Bus Route. Direct Parties only. Cont.: 8978814362.

N A D

New 2 BHK 1080 Sft E/W Facing Classic Meodows (Stilt+G+4) Flats all amenities, Darnagar, Kothapalem, Gopalapatnam. ✆ 9848194252.

PENDURTHI

పెందుర్తి ఆదిత్యనగర్‌లో 388 చ॥గ॥ ఉడా అప్రూవ్డ్ స్థలము VUDA App అమ్మకంనకు సంప్రదించండి: 9652936908.

వైజాగ్- పెందుర్తి జం॥కి 2 KM, అక్కిరెడ్డిపాలెం జం॥లో GPR లే అవుట్, వుడా LP బిట్, N/F, 33 Ft రోడ్, 30x50, 167 చ॥గ॥ స్థలం, గ॥ 18,500/- అమ్మకం. నో మీడియేటర్స్. ✆ 8074870322.

Site for sale. పెందుర్తి దరి దేశపాత్రునిపాలెం సాయి భారతి - 200 (E/F) VUDA, 2 BHK (N/F) మధురవాడ (Furnished) 8555881570, 9912102520.

జనచైతన్య పినగాడి ఫేజ్ - 8 లే-అవుట్‌లో (220గ॥ + 220గ॥) మొ॥ 440 గ॥ నార్త్ 100 రోడ్ & రాంపురం ఫేజ్ - 4 లే- అవుట్‌లో 200 గ॥ (ఈస్ట్ ఫేసింగ్) అమ్మబడును. ✆ 9154799799.

RUSHIKONDA

SITE FOR SALE Rushikonda Tarakarama VUDA (VMRDA) Layout, Opposite ADITYA Apartments. 167 Sq. Yds. West Facing Plot in futuristic Township for Sale. ✆95057 18598

SABBAVARAM

38 సెంట్లు భూమి, సైటుకు ఇరువైపుల రోడ్డు, కమర్షియల్ బిట్, పేపర్ ఫ్యాక్టరీ ఎదురుగా ఎల్లుపి గ్రామము, సబ్బవరం మండలం, వైజాగ్. Cont: 81424 60777, 79899 79643

SEETHAMMADHARA

SEETHAMMADHARA 552 Sq.Yards, E/F, 40 Feet Road site for Sale. Near BALAYYASASTRY LAYOUT Main Road. Contact Only Buyers ✆9347997276

SUJATHANAGAR

200 Sq.Yards East Facing VUDA Approved Plot at Sujathanagar. ✆ 8500469591.

112 Sq. Yard, West & South Facing Corner Bit, B.Patta Plot for Sale at Cheemalapalli, Vepagunta, VSP. ✆ 77948 26155.

SIMHACHALAM

VUDA Plot 269 (39x62) Sq.Yards W/F, 50 Ft Road, Nr. Vasudeva Function Hall, 50 Mts to BRTS Rd., Nearby Reg. Office & Simhachalam Bus Stand. Ph: 9966633166.

421 Sq.Yd (68' width X 55' depth) West facing (30' road) Residential site near Indane Varaha Gas Agency, NSTL layout, Prahladapuram suitable for apartments & houses is available for sale. LRC available. Pl contact: 8301877150

472 Sq.Yds. N-E Corner Commercial/Residential Site 6" borewell in VUDA Gandigundam Layout of Godaavari Township, East-abutting Adivivaram - Gandigundam, 200 Feet Road, North-40 Feet Road, Rate : Rs. 30,000/Square Yard. Phone: 9949028871, 7780277343

214 గజాలు (38.5x50) సౌత్ ఈస్ట్ కార్నర్ బిట్ సింహాచలం దరి SRపురం దగ్గర జనచైతన్య పంచాయతీ లేఔట్ ప్లాట్, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 9494043456

సింహాచలంకి 6KM దూరంలో 100 చ॥గ॥ వుడా లేఅవుట్‌లో ఇంటి స్థలము అమ్మకమునకు కలదు. చ॥గ॥ 14,500 మాత్రమే. సెల్: 8759199999.

SHEELANAGAR

Urgent Sale VUDA Approved Plot @ STBL Township LN Gardens 143 Sq.Yds. East Facing. Nr. Vignan Institutes. ✆ 9182299459.

Each 200x3 Bits W/F Sites at Dockyard Colony, Near Sheelanagar, Nearer to VSEZ. 100 Feet Road for Sale Cost Per Sq.Yd. 16,000/- ✆ 9515972527.

167 Sqyds W/F at Dockyard Colony Nr. Sheelanagar best suitable site for House Construction for Sale Cost per Sqyard 20,000/-. ✆ 9515972527.

TAGARAPUVALASA

1156 Sq.Yds with Compound Wall, Near National Highway Gollalapalem, Thagarapuvalasa. For Location Map Please Contact: 8179889014.

770 Sq.Y, N/E, VUDA Approved, 400 & 3865 Sq.Y Surrounded by Residential Area Nr Tagarapuvalsa & NH16. Mob: 9848426532.

270 Sq.Yds. (45x55) East Facing 33 Ft. Rd., VUDA LP No. at NRI Medical College Backside @ Tallavalasa. Per Sq.Yd. 16K. 9440644579, 9848112187.

Urgent sale, Spot Regn 220 sq. yds North facing RKS Green Valley, Revidi, Padmanabham, main Road ✆ 9848678573.

YELAMANCHILI

PLOT URGENT SALE 325 Sq.Yds SITE (Size: 45x65) for Sale. 2 Roads East / North Corner Bit, Near YELAMANCHILI VUDA LAYOUT WITH RERA APPROVAL WHATS APP CALL ONLY ✆7093284329

YENDADA

375 Sqyds Plot for Sale Plot No : 50. at Sagar Nagar. Gudlavanipalem Panchayat from Beach Road Hardly 200 Meters. ✆ 7799770510.

Yendada 410 sq.yd Plot with roads on north and south nearer to highway. Brokers excuse. Contact : 9246624843

VZM ROAD

167 Sqyds. VUDA approved, backside of Raghu Engg. College, Opp Fortune Hills Layout, Dakamarry ✆ 8522814321.

Ashadam Offer 1/2 KG Silver, VMRDA Approved (80% Bank Loan), Opp. Raghu Engg. College, 1 KM from Highway, Only 5 Plots available. Cont: 9347353716.

282 Sqyds E/F Nr Garipeta in Kothavalasa Nr Pydithalli Ammavari Temple LP. No. 1/2015. ✆ 9848316730, 9704714519.

GENERAL

Plot for sale. 724 Sq.Yards. Near Sachiwalayam Peddamushidiwada. Contact: 9290691231, 9948051578.

VUDA Approved Layout Entrance Plot - 671, 294 Sqy, Corner Roads N 60/ W 30, SVL Nagar, Yerukunaidu Palem, Lankelapalem to Sabbavaram Road. ✆ 9441517323.

Boyapalem, Development basis VUDA approved Site 424 Sqy 30 Feet Road (No Brokers Please) ✆ 9849666274.

267 Sq.yds, 4 Nos North Facing 40 feet Road VUDA Approved Near Vignan College Duvada @ 15000/- Contact : 7702599980, 9849893297.

267 Sqyards North East Corner 45x60 Kanapaka Ayyennapeta kranthinagar 1km From Collector Office VZM. ✆ 9989932507.

Vuda Approved 400 Sqyds size (60/60) Commercial Plot Pinagaadi Jn., NGGOS Layout for sqyd 15,000/-. ✆ 9493177788.

Highway Facing. 214 Sqyards, Kancharapalem, Visakhapatnam, Rate 130000 Sq.yard. Cont: 9948722669, 9963699721.

PLOTS FOR SALE 213, 222, 267 Sq.Yds VMRDA / RERA Approved E / W Facing Plots for Sale @ SUN CITY SABBAVARAM ✆ 741 666 0466 741 666 0477

PLOT FOR SALE 1000 sq yards Approximately North Facing Main Road ANAKAPALLI Ph: 9494986692

శొంఠ్యాం నీళ్లకుండీలు జంక్షన్ 6 లైన్స్ రోడ్డు ప్రక్కన 2500 గజాలు కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9440080017.

విజయ నగరంలో 18 Months EMI సదుపాయంతో VUDA & RERA approved లేఔట్‌లో ఇంటి స్థలం మీ సొంతం చేసుకోండి. Per sq. Yard Rs. 9,500/- మాత్రమే. 99638 79014.

LUXURY TOWN SHIP LP No. 48/2022 VMRDA పోలిపల్లి హైవే ఫేస్ Nr. తగరపువలస గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ (200 S.y - 40 L, 167 S.y - 33:40 L) 90% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు & Golden waves LP No. 46/2021 VMRDA Per Sqyd 12,500/- (Negotiable) Nr. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ 70% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు & ఆనందపురం (నీళ్ల కుండీలు జం॥) కామవరం (పూసపాటిరేగ) ఉడా ప్లాట్లు 9617796999

వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఇండ్ల స్థలములు, ఇండ్లు, పొలములు, అమ్మాలన్నా / కొనాలన్న సం॥ శ్రీ శ్రీనివాస రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, VZM. Cell 9949039539, 9440316862.

సులభ వాయిదాలలో సబ్బవరం దగ్గర ఇండ్ల స్థలాలు 60 చ॥గ॥ నుండి 200 చ॥గ॥ వరకు అమ్మకానికి కలవు. ✆ 8465960148.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్టాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శొంఠ్యాం హైవేని ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

తగరపువలస, భోగాపురం & పెందుర్తిలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్లో ఇళ్ళ స్థలాలు బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9393232313.

పినగాడి, గుల్లేపల్లి దగ్గర & సబ్బవరంలో 60 చ॥గ॥ ఇంటి స్థలాలు 4 లక్షల 20 వేలకే & 4 లక్షల 50 వేలకే కలవు. Ph: 8179735533.

పెందుర్తి ప్రశాంతినగర్‌లో సాయిదివ్య ఉడా లేఅవుట్‌లో N/F 157 గ॥ - 2 బిట్లు, సాయివాహినిలో 200 గ॥ ఉడా బిట్లు N/F, S/F అమ్మకానికి కలవు. Ct: 9392994998.

విశాలాక్షినగర్-167 Sqyd N/F సాగర్‌నగర్ 240 చ॥గ॥ S/F కమర్షియల్ PM పాలెం 300 చ॥గ॥ N/E కార్నర్ బోయపాలెం - 1500 చ॥గ॥ N/F భీమిలి 2000, 8000 చ॥గ॥ ✆ 9247897294.

వైజాగ్ సిటీలో స్వాధీనతకు Reg. చేయు Flat/ Indp. హౌస్/ షాప్ గాని కావలెను. * గంభీరం RTO ట్రాక్స్ దగ్గర్లో ఉడా 267 చ॥గ॥ ప్లాటు అమ్మకం గలదు. నో మీడియేటర్స్. ✆ 7780570156.

240 చ॥గ॥ E/F (27x79) సైట్ డెవలప్‌మెంట్/ ఔట్‌రేటుకు అమ్మబడును. దయాళ్‌నగర్, Opp: పోలీస్ క్వార్టర్స్ చైతన్య స్కూల్ ప్రక్కన, బి.సి.రోడ్ పెదగంట్యాడ ✆ 9985804408.

అర్జెంట్ సేల్ విజయనగరం చెల్లూరి జం॥ రాయపూర్ హైవే KVR శక్తిదర్ VUDA N/F 360 గ॥ 40 అ॥ రోడ్డు గ॥ 13,000/- క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం. డైరెక్ట్ ఓనర్ 9059293999.

తగరపువలస నేషనల్ హైవే నగరంపాలెంలో 135 చ॥గ॥ S/F VMRDA LRS అప్రూవ్ స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర॥ ✆ 9160222299.

అచ్యుతాపురం దగ్గరలో 880 గజాల స్థలం అమ్మకమునకు కలదు మరియు మీ Plotsకి గాని పొలంకి గాని Fencing వేయబడును మరియు మొక్కలు వేయబడును. ✆ 80743 23184.

దువ్వాడ రైల్వేస్టేషన్ దగ్గర మంగళపాలెం గ్రామం వద్ద ప్లాట్ నెం. 38 & 39 ఒక్కొక్కటి 302 చ. గజాలు. మొత్తం 604 చ.గజాలు స్థలము అమ్మబడును. Cont: 9381654523.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Function hall for sale, 5 Floors, 300 sq.yards, East facing, Vuda colony double road, Gajuwaka. 6 slabs each 1980sft. Ph: 9346884949.

Few Commercial Floors for Sale. New and Old Rental Properties available at Siripuram, Sampath Vinayaka Temple Road, and VIP Road. Contact: 9505376996.

Old House 300sq.yds, S/F, Commercial Construction Possible, 40ft road @anakapalli, Near. Ramachandra Theatre. Ph: 6300784653

డైమండ్ పార్క్‌నందు South Facing Commercial Building అమ్మకంనకు కలదు. ప్రతినెల 1,35,000 అద్దె వచ్చును. ✆ 8897283810, 8328633815.

LEASE

GENERAL

Tolet/ Long Lease Commercial Space 4000 Sft. for Office/ Bank/ coaching Center. Entire 2nd Floor, Dabagardens Rd. Prakasaraopeta. 9000581678, 8096244442.

OFFICE SPACE AVAILABLE FOR LONG LEASE CARPET AREA: 4,000 Sft. (2 OUT OF 3 FLOORS) FULLY EQUIPPED WITH:
- Plug-and-play setup
- Furniture and fixtures
- Central air conditioning
- 100 KVA backup generator

Located in the heart of the city at VIP ROAD, CBM COMPOUND, VISAKHAPATNAM. This space is ideal for corporate or IT offices. Mr. SUMAN K. ✆9550179868 Mr. SEKHAR ✆9949392920

Commercial Space 2000 to 12000 Sft available for Lease on ADB Road near Rajanagaram ideal for Banks, Offices & Restaurants Ph: 8121985946

LEASE/ RENT

GENERAL

500Sft W/F Gr Fr 40ft Rd Dabagardens SBI Clny CMR Bkside For Clinics/ Godown/ Cldkitchen 15kpm. Ph: 9441901707

Rent/Lease @MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

1200 Sft. Ground Floor & 1350 Sft. Ground Floor & 1500 Sft. 1st & 2nd Floors Office purpose & 7500 Sft. Ground Floor at Autonagar 'B' Block. Suitable for Godown, Manufacturing all Industry purpose for Lease/ Rent. Contact: 9704012866, 7760232232.

2.5 Acres Land for Lease/ Rent at Pulaparthi Highway Anakapalli Dist. Contact Sundari 9866865498.

Lease/Rent 5Floors Individual Building, Each Floor 1100 sft, All Amenitis, Lift, Carpark, 24 hrs Water, Suitable for Hostels/Schools/Colleges/Air BNB Call centrs @Yendada ✆ 9246646679, 8074187607

WANTED

GENERAL

Wanted Site for Development with City Limits upto 1000 Sq.Yds. also undertake constructions in your own site as per you plan Raghavendra Builders. ✆ 9848119567, 9037899999.

Wanted Immediately Site/ Building for Corporate College, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or RTC Complex area. Ph: 9395111133.

Wanted TDR Direct Owners who are willing to sell TDR bond pls Contact Ph: 6305078841

PROPERTY FOR SALE

GENERAL

5 Cents House Site For Sale with Clear Title in Narsipatnam. ✆ 8328354553

LEASE/ SALE

GENERAL

SALE/ LONG LEASE 382 Sq.yds with three floors Building, East facing - 7000 sft, Beach View, Sagara Durga Hospital Back Side. Contact : 9493955455 8985403479

LAND REQUIRED

GENERAL

Required land for Purchase, only in prime locations. Beach Road, Siripuram, Seethamadara, MVP colony. ✆ 8978763496

TO LET

BEACH ROAD

A 3BHK Flat in Beach Road, Vizag is available for Rent @Rs 30,000/P.M. for Bank / Company Executive's Residence Call: - 94402 24034 / 96422 10077 / 98484 98096

Semi Furnished, Renovated 3BHK Flat for rent, 2235 Sft, 4th Flr with 2 Car Parking at Nalla Geetanjali Apartment, Kirlampudi Layout, VSP. Cont: Ratnam Properties Management. Cont: 7780737339, 9346308183.

BHEEMILI

2BR 10 flats TOLET group housing / coaching center / Office / Hostel etc., at Bhimili Anandavanam road point ✆ 9493026234 / 9515725367.

CHODAVARAM

చోడవరం నాడువీధి Bank of India ఆవరణలో 1250 SFt. కలిగిన బిల్డింగ్ ఆఫీసులకు, బ్యాంకులకు, వాణిజ్య అవసరాలకు అద్దెకు ఇవ్వబడును. Cont: 9849525224.

MADHURAWADA

Indp Building 3 floors 7500 Sft Total (or) Floor wise semifurnished for Hostels, Govt Office/ Multy @ PM Palem Cricket Stadm. ✆ 9989992051.

3BHK 2030 Sft Semi Furnish Flat 2nd Flr, Nysa Homes Opp. India Bulls Apts, Midhilapuri Madhurawada. ✆ 8790655762.

TOLET 3 BHK East facing Flat with Cupboards, Car Parking, Lift at 1st line, Taraka Rama Nagar, walkable Distance to NH, Opp Stadium, PM Palem. 9000180617

MVP COLONY

2 B/R 2nd Floor full. E/F Office/ Residential 1900 Sft at Sec-1 MVP Colony Opp. Blue Dart Courier. ✆ 9848198433, 9398442293.

RAMNAGAR

3BHK 1600Sft Rent 30K Furnished AC Geyser Chimney etc @Vishnu Vbvm Appt, Rednam Gdns, Ramnagar. Ph: 8099742031

RUSHIKONDA

4BHK House Near VUDA RowVillas @Pedda Rushikonda. For Families, Exclusive Company Guest House. Ph: 9441032890.

SEETHAMMADHARA

4B/R North Facing 2400 Sft. Hill View Layout Near Children Park, Seethammadhara for Rent. 8520019439, 9440043836.

Continued on Page No 17

అగ్నిపెట్టెలోంచి తీసిన చీరను పరిశీలిస్తున్న హీరోయిన్ శ్రీలీల, స్వాతి షాపింగ్ మాల్ యాజమాన్యం

జ్యోతి వెలిగిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, తదితరులు

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖపట్నం జగదాంబ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి షాపింగ్ మాల్‌లో అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు ఉన్నాయని సినీ హీరోయిన్ శ్రీలీల అన్నారు. శనివారం షాపింగ్ మాల్ ప్రారంభానికి ఆమె హాజరై మాట్లాడారు. అగ్నిపెట్టెలో అమర్చిన చీర ఆకర్షణీయంగా ఉందన్నారు. అనంతరం షాపింగ్ మాల్ బయట అభిమానులను పలకరించి, నృత్యాలతో సందడి చేసి సెల్ఫీ తీసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జ్యోతి వెలిగించారు. షాపింగ్ మాల్ అధినేత రమణ బాబు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుంచి వస్త్రవ్యాపార రంగంలో ఉంటూ వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించామన్నారు. ఉప మేయర్ దల్లి గోవిందరాజు, నగర భాజపా అధ్యక్షుడు పరశురామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సాల్గ్రామపురంలోని సౌరమాన ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 16వ రోజ్‌గార్ మేళాలో వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలను పొందిన 52 మందికి నియామక పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా యువతను ప్రోత్సహిస్తూ యువశక్తిని ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. ప్రధాని మోదీ హయాంలో ఇప్పటివరకు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. దేశవ్యాప్తంగా శనివారం ఒక్కరోజే 51 వేల మందికి నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం యువతకు కేవలం ఉద్యోగాలు కల్పించడమే కాకుండా విజయవంతమైన నైపుణ్య అభివృద్ధి, స్టార్టప్ సహాయ వ్యవస్థలు, గ్లోబల్ కెపాసిటీ కేంద్రాలు, పరిశోధన, ఆవిష్కరణలకు సాంకేతిక ఆవిష్కరణలు చేసే ఉద్యోగ సృష్టికర్తలుగా మారడానికి అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో కుంటుపడిన పారిశ్రామిక ప్రగతి మళ్లీ పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. విశాఖకు ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీలు వస్తున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉత్తరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా, వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థినికి నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, డీఆర్ఎం లలిత్ బోహ్రా

అధికారులది ఎంత 'కారు'ణ్యమో!!

విశాఖ మహానగరంలో కొన్ని చోట్ల తారు రోడ్ల నిర్మాణ పనులు చేయాలంటే అంత తేలికైన విషయం కాదు. కొందరు ఇక్కడ నిత్యం రోడ్లపైనే కార్లు వదిలి వెళ్లిపోతున్నారు. కొందరైతే రోజుల తరబడి వాటిని అలాగే ఉంచేస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారిపై పనులు చేస్తున్న గుత్తేదారుకు ఇలాంటి ప్రాంతాల్లో కష్టాలు తప్పడం లేదు. ముందుగా కార్లను ఆ చోటు నుంచి పక్కకు జరిపి... ఆ తరువాతే పనులు చేయాల్సి వస్తోంది. శనివారం సాయంత్రం మద్దిలపాలెం సమీపంలో అలా చేసిన చిత్రాలివి. రోడ్లపై కార్లను ఇష్టారాజ్యంగా వదిలేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

– ఈనాడు, విశాఖపట్నం

రోడ్డుపై ఉన్న కారును పక్కకు నెడుతూ..

కారు తీసిన తరువాత తారు రోడ్డు పనులు చేస్తూ..

లఖ్‌నవూ జాతీయ సదస్సుకు 'కోన'

డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

గాజువాక, న్యూస్‌టుడే : ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి సంస్థ (నాబార్డ్) ఆధ్వర్యంలో జరగనున్న ప్రత్యేక సదస్సు, సమీక్ష సమావేశాలకు విశాఖ ఉమ్మడి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావుకు ఆహ్వానం అందింది. ఏపీలో రైతాంగంతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక యువకులు, మహిళల అభ్యున్నతికి ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా మరిన్ని నిధులు రాబట్టడానికి ఇది దోహదపడుతుందన్నారు.

కార్పొరేషన్, న్యూస్‌టుడే

మహా విశాఖ నగర పాలక సంస్థలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న సర్వేయర్లు ఇస్తున్న నివేదికలతో జీవీఎంసీకి చెందిన పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు ఇచ్చే వారికి అనుకూలంగా నివేదికలు సిద్ధమవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

జీవీఎంసీలో ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి, ఎస్టేట్ అధికారి నియంత్రణలో పని చేయాల్సిన సర్వేయర్లు, కేవలం పైఅధికారులు పట్టించుకోకపోవడంతో, ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. ఎలాంటి నివేదిక ఇవ్వాలన్నా ఓ రేటు నిర్ణయించి, వసూలు చేస్తున్నారు. నగరంలో భూముల ధరలు అధికంగా ఉండటంతో పాటు, వివాదాలు ఎక్కువగానే ఉంటున్నాయి.

'సర్వే' మాయాజాలం..!

ఇష్టానుసారంగా నివేదికలు ఇస్తున్న సర్వేయర్లు

ప్రైవేటుపరమవుతున్న జీవీఎంసీ ఆస్తులు

ఇదే అదునుగా కొందరు సర్వేయర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే శాఖ నుంచి జీవీఎంసీకి వస్తున్న సర్వేయర్లే ప్రభుత్వ ఆస్తుల్ని శాసిస్తున్నారు.

గతంలో ఒకరిపై కేసు..!: గతంలో జీవీఎంసీ కమిషనర్‌గా పని చేసిన హరినారాయణన్ ఓ సర్వేయర్‌పై పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు పెట్టించారు. ప్రభుత్వ పార్కు స్థలం ఆక్రమించి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి వీలుగా నివేదిక ఇచ్చిన సర్వేయర్‌పై అప్పటి కలెక్టర్ ఆదేశాలతో కేసు నమోదైంది. ప్రస్తుతం అదే సర్వేయర్ జోన్-8 పరిధిలో స్థానిక కూటమి ప్రజాప్రతినిధి అండతో విధులు నిర్వహిస్తున్నారు.

పథక రచన ఇలా..!: నగరంలో జీవీఎంసీకి సంబంధించి 1365 పార్కు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. వాటిని చేజిక్కించుకునేందుకు ఆక్రమణదారులు ఏళ్ల తరబడి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ముందుగా రికార్డుల్లో తమ పేర్లు నమోదు చేయించుకోవడంతో పాటు, ఆయా స్థలాలను ప్రైవేటు స్థలాలుగా గుర్తించడంలో సర్వేయర్లను ఒప్పిస్తున్నారు. ఆ నివేదికల ఆధారంగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఆ కేసుల్లో సకాలంలో జీవీఎంసీ అధికారులు కౌంటర్ వేయకపోవడంతో, ప్రభుత్వ స్థలాలు దశల వారీగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

ఇదీ పరిస్థితి..! ★ జీవీఎంసీ 20వ వార్డు పరిధి టౌన్ సర్వే నెంబరు 124లో 1397 చదరపు గజాలు, 2263.68 చదరపు గజాల విస్తీర్ణంలో లెండవరం, ఛావడి అనే రెండు పార్కు స్థలాలు ఉన్నాయి. 2002లో ఓ వ్యక్తి ఆ పార్కు స్థలాన్ని కాజేసేలా న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, జీవీఎంసీ అడ్డుకుంది. ఇపుడు అదే పార్కు స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా నిర్ధారిస్తూ.. ప్రస్తుత జోన్-3 సర్వేయర్ తిరుపతిరావు నివేదిక ఇచ్చారు. కూటమికి చెందిన ఓ ప్రజాప్రతినిధి అండతో మళ్లీ పార్కు స్థలాలను కబ్జేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ★ బీచ్ కళాశాల సమీప రాజేంద్రనగర్ పార్కు, సైతం ప్రైవేటు స్థలం అంటూ అదే సర్వేయర్ నివేదిక సమర్పించగా, ఇంకో వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ★ జీవీఎంసీ ఆస్తులపై సర్వేయర్లు ఇచ్చే నివేదికే ఆధారంగా కాకుండా, ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి, కమిషనర్ అనుమతితో జారీ చేసే నివేదికలను ప్రామాణికంగా తీసుకుంటేనే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉంటుందని, ఆ మేరకు నిబంధనలు మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆనందరాజు సేవలు చిరస్మరణీయం

గురుద్వారా, న్యూస్‌టుడే: క్షత్రియ పెద్దలు, ప్రముఖ పారిశ్రామికవేత్త వేగేశ్న ఆనందరాజు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సీతమ్మధార క్షత్రియ కల్యాణ మండపంలో శనివారం ఉదయం ఆనందరాజు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగేశ్న ఫౌండేషన్ ద్వారా తిరుమలతో పాటు అనేక దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో జలప్రసాదాన్ని అందజేశారన్నారు. క్షత్రియ సమితిలో కూడా మొదటి ఐదేళ్లు ప్రతి విద్యార్థికి తన సొంత నిధులతో ఉపకార వేతనాలు అందించి సమితికి వెన్నుదన్నుగా ఉండేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు దాట్ల తిరుపతిరాజు, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు, ఛైర్మన్ జీఎస్ఎన్ రాజు, ఎస్‌వీవీఎస్ఎస్ రామచంద్రరాజు, ఎంఆర్కే రాజు, ఎంఎస్ఎన్ రాజు, కేకేరాజు, కె.మురళీకృష్ణరాజు, కార్యదర్శి ఆర్‌వీ గణపతిరాజు, కోశాధికారి జి.మనోహర్, ఉపాధ్యక్షులు ఎస్ఎస్ఎన్ రాజు, సంయుక్త కార్యదర్శి వి.జానకిరామరాజు, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, మాజీ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమితి అధ్యక్షుడు తిరుపతిరాజు, సభలో పాల్గొన్న క్షత్రియ సమితి సభ్యులు

మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

అల్లిపురం, న్యూస్‌టుడే : ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మానవహక్కులు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం వీసీ డి.సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. శనివారం డాబాగార్డెన్స్ సమీప అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల కౌన్సిల్ సంస్థ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కౌన్సిల్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... గత కొన్నేళ్ల నుంచి పేద, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం న్యాయ పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డి.సింహాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణులు భాగ్యలక్ష్మి, అర్చన, కౌన్సిల్ సభ్యులు ఎంఎస్.నాయుడు, ఎస్‌వీ.రమణ, మల్లేశ్వరరావు, లక్ష్మి, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ సూర్యప్రకాశరావు

పాడేరులో ఇగ్నో కేంద్రం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) అధ్యయన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్రం సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు అన్నారు. దీనిపై పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబుతో చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఆ కేంద్రంలో డిప్లమో, పీజీ కోర్సులు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుద్యోగులు, యువత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇగ్నో ఉపసంచాలకులు ఇ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ చిట్టిబ్బాయికి ఒప్పందపత్రాలు అందజేస్తున్న డాక్టర్ గోనిపాటి ధర్మారావు

మీకు తెలుసా?

విద్యుత్తు ప్రమాదాలకు పరిహారం

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుదాఘాతాలు ఏర్పడి ప్రమాదవశాత్తు మనుషులు, మూగజీవాలు ప్రాణాలు కోల్పోతుంటాయి. దీంతో బాధిత కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఏపీఈపీడీసీఎల్ పరిహారం చెల్లిస్తుంది. దీనిపై చాలా వరకు అవగాహన లేకపోవడంతో పరిహారం పొందే అవకాశాన్ని చేజార్చుకుంటున్నారు. మనిషి మరణిస్తే బాధితుల సంబంధించిన పత్రాలు, మూగజీవాలైతే యజమాని వివరాలతో సకాలంలో విద్యుత్తు శాఖ ఏఈకి దరఖాస్తు అందజేసి పరిహారం పొందవచ్చు. మనుషులకు రూ.5 లక్షల వరకు, పశువులకు రూ.40 వేలు, గొర్రె, మేకలకు రూ.7 వేలు చొప్పున పరిహారం అందిస్తారు.

ఆధారాలు సక్రమంగా ఉండాలి: విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందించే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. దరఖాస్తు చేసుకున్న వారు అన్నింటికీ ఆధార పత్రాలు సక్రమంగా జతచేసి ఏఈకి అందించాలి. అవి పరిశీలించి బ్యాంకు ఖాతాలో పరిహారం జమ చేయడం జరుగుతుంది. 2024-25 సంవత్సరంలో 256 మంది మరణించగా 83 మందికి రూ.4 కోట్లకు పైగా 93 పశువులు మృత్యువాత పడగా రూ.50 లక్షలకు పైగా పరిహారం అందజేశాం. – టి.వి.సూర్యప్రకాశ్, ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్

EENADU eClassifieds

TO LET

YENDADA

3 B/R Flat.301+amenities @ GRK Empire, Opp. BVK School Gate, Visalakshinagar, Visakhapatnam. ✆ 9177063605, 7013951086

GENERAL

Lalitanagaram, Full ventilated, spacious Independent, 1st floor, 3BHK dining, sitout, all amenities, car park, open terrace, available on rent. Ph: 9177782782

For Rent. 2BHK at Seethammadhara in Amrutha Nilayam, Car Parking for Bank Officers/ Co. Exe./ Public Sector. 9849994403.

COMMERCIAL

AKKAYYAPALEM

Dondaparthy- Main Road Facing- 800 S.Ft. Space, beside Rajahmundry Cloth Shop- Sri Kanya Road, Vizag-16. Ph: 9908638169

AUTONAGAR

Commercial Space17000 sft East Facing, Separate Water, Current, with a Separate Transformer, VDF Flooring, 3 Shutters Bays for a Loading/Unloading7000 sft Parking@Gajuwaka, Autonagar vizag. ✆ 9100480158

BEACH ROAD

బిజినెస్ చేసేవాళ్ళ కోసం కార్పొరేట్ స్థాయిలో కో-వర్కింగ్ స్పేస్ బిజినెస్ కేబిన్‌లు అందుబాటులో ఉన్నాయి, Synergy Space Opp. నోవాటెల్ హోటల్. Ph: 9866441750

MADHURAWADA

1800 Sft Ground floor perfect for Play School or Offices Prime location. Nr. S.F.S. School, Midhilapuri VUDA Colony, Madhurawada. Ph : 8886182266.

MADDILAPALEM

3BHK 2nd Floor Commercial Flat for Rent. Suitable for Offices / any Commercial Purpose at Maddilapalem Highway, Between Jayabheri & CMR Central. ✆ 8500340656.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st flr. S.S. Towers, Srikanya Rd., Sharing/ Independent for IT Offices. Ph.: 9177747003, 9490184140.

SEETHAMMADHARA

Office Space to Rent 2500 Sft at Gurudwara, Near Highway. Contact: 9502142808, 6300889585.

Commercial Office Space 2200 Sft for Rent, Seethammadhara, BS Layout, Behind 4th Town P.S. Vizag. ✆ 9963324242, 9848199077.

YENDADA

Commercial Property for Rent Ground Floor with 1700 Sft. Carpet area at Yendada (Near SBI) Cont.: ✆ 8179256722.

New Construction Commercial Space for Rent (990 sq.ft.) at Yendada, Gitam College Road, Contact: 7680031120

GENERAL

1540 Sft Space For Rent/ Lease Bank/ Office/ Godown Darapalem Opp: Bangaramma Temple, Visakhapatnam. ✆ 8978352979, 9398142642.

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475

Comrl. Space (Bank/ Office) GD Flr. 1078 Sft. # 36-46-19, above Hamsa Honda, Opp. Muthoot Fin, BRTS Road, Kancharapalem, Vizag. ✆ 9848053626, 9848283626.

TO-LET
To-Let (20"x90") Ground floor, South Face, Main Road side in Srikakulam Town. For Ready to Occupation for Offices, Banks, Restaurants, Cloth Showrooms, etc.,
Contact : 9494589889

WANTED

GENERAL

Require commercial property on lease with 15 to 50 rooms in Vizag for lodge business. call: 7064140007

REQUIRED
3000 to 4000 Sq. Ft. BARESHELL PROPERTY FOR LEASE WITH POWER BACKUP TO AN IT COMPANY AT MADHURAWADA & YANDADA ONLY.
✆ 7989697898

WANTED
Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact : 9490564901

SECOND SALE

Sell & Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty & Co., Nehru Bazar, Dwk. ✆ 0891-2798616, 2563759.

JOBS

Wanted Marketing Manager, 5 Year Experience in MS (ERW), Iron Coil Pipes, Best Pay & High Incentives Cont : 9666341234.

Wanted (1) Accounts Manager (M/F), having knowledge in Tally. (2) Executive Manager (M/F). People Mailed before need not apply. Email Resume: info@premcoals.in

Wanted Civil Engineers (M) 10 Yrs. Exp. Accountant 5-7 Yrs. Exp. with Tally & MS-Office. Language must & should & Supervisor (any Degree) Interview Today 10AM to 5PM. Chandrakala Infrastructures @ Isukathota Jn. ✆ 9440190574.

Teak Farm Supervisor for 100 Acres Land in Narsipatnam. Hindi speaking essential. Best salary & Perks. Contact: 8099999007.

Wanted Lady Teachers Subj: Computers, Social, Maths, Science Contact: M.S.M (E.M) School. Ph: 6305617721, 9391588015

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Wanted Full Time Accountant with Min. Exp. of 3-5 years, Skills Requried Tally, Inventory Audit, Data Entry, Tax Accounts & MS Excel must. Location: 26-23-18, Chaitanya Nagar, NH-5 Road, Gajuwaka, VSP-530026. Send Resumes: dharmana.gmsales@gmail.com . Ph: +919885049399.

@** @ ISO Co. Needs for Vizag Branch 1. Office Manager (Rtd./ Gulf Return) 2. Admn. Manager: 5 Yrs. Exp. Good Package. Ph: 9848551846.

Required DRA Certified Executive, Team Leader, Telecaller & Backend for Bank Recovery in Visakhapatnam. Attractive Salary. Ph: 9885556922.

Wanted Marketing Executives to Market Lubricant Oil and Bolero Driver for delivery office location at Kommadi. Contact: 8008034365.

Wanted Lady Tutor for special child at Maddilapalem area to Teach 1st Std. Maths, English & Telugu. Ct: 8106103627.

Required Technicians for IFB Service. Fixed Salary + Incentive + Petrol 2 Wheeler Must Freshers also apply. ✆ 9908737571.

Wanted BE/ Diploma Civil Engineers and Non Technical Site Supervisors 5 Years Experienced in Roads and Culverts. Work site Nakkapalli. Con.: 9866498989, 9849913457.

B.Sc & M.Sc Chemistry (with 2yrs Exp) from H2AUTO HOCL Solution India Pvt. Ltd., Pendurthi & Visakha Enviro Labs. Marikavalasa, VSP. Ph: 8184909984, 7207589783.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Job Opportunity a well Reputed Organisation is Looking for Managers, (M/F) Preferably Rtd/ VRS/ Working Employees, House Wives, above 30yrs. Income 45K-90K Cont: 9347777899/ 9030030411.

Wanted Chief Managers M/F for a Reputed Company with any Degree & Retired Persons also Apply. Interview: 13, 14th July. 9059451827

Young & Dynamic Persons Required to work for Resolution Agency. Age between 25-35 yrs must have a 2 wheeler. ✆ 9949901281

Wantd staff nurse for Soham ent laser center at AkaiPalm hyway, preferbly Ot traind & stayng nr Akaiplm ✆ 9849665477

Wanted Lecturer in Computer Science (Part Time/ Full Time) Sree Kasyap Degree College, Day & Night Hospital Road, Ramatalkies Jn., VSP-16 ✆ 7799855111.

Wanted III to V Class Maths, English & Telugu Teachers. Sal: Rs. 10,000/- Cont: Mother Public School, Sabbavaram, Near Pendurthi, VSP. ✆ 7659903395.

WANTED
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs.
Qlf: 10th / Inter / Any Degree (only for Married Female's)
Salary : 30k to 50k.
Free Training will be provided with Monthly Stipend with Govt. Certification.
Job Location: Cadlabs, R&B Jn, Nr NAD Kotha Road.
to Schedule Interviews Call: 93925 83011 / 73824 64473

ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం. శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర‌ ✆ 7842125628.

ప్రముఖ పేరు పొందిన కంపెనీలో పనిచేయుటకు Rtd, Housewives, Telecallers. M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్రదించండి : Lakshmi - 7330799416.

హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి స్కూల్ బస్సు నడపడంలో అనుభవం కలిగినటువంటి డ్రైవర్లు మరియు లేడీ హెల్పర్లు పనిచేయుటకు కావలెను. 35-45 సం॥ వయస్సు కలవారు అడ్రస్ ప్రూఫ్‌తో ఉన్నవారు బయోడేటాతో సంప్రదించగలరు. బాలాజీ స్కూల్, ద్వారకానగర్, విశాఖపట్నం. ✆ 9492928557.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ప్రముఖ ఎలక్ట్రికల్/ హోమ్ అప్లయన్స్ షాపులో పనిచేయుటకు టెక్నీషియన్స్, మెకానిక్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9247267699.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

సుజాతనగర్ అగనంపూడిలో రెడీగా ఉన్న అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్‌ను సేల్ చేయుటకు అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలి కాలర్ (F) కావలెను. ఫోన్ : 7780459699

డ్రైవర్స్- హెవీ వెహికల్/ బ్యాడ్జ్ కలవారు మారికవలసలో కోళ్ల ఫారం నుండి కోళ్ళు వ్యానులో (407) రాత్రి సమయంలో నడిపే డ్రైవర్స్ కావలెను. ✆ 9440611329, 9951853379.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

తిరుపతిలో పనిచేయుటకు 1 సం॥ అనుభవంగల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ కావలెను. Qual: B.Sc, M.Lt & D.M.Lt. S.V.S. బ్లడ్ బ్యాంక్, ఎల్.రామచంద్రనాయుడు ✆ 90309 67624, 92469 99571.

శ్రీకాకుళం టౌన్ ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల ఈ క్రింది సిబ్బంది కావలెను. * కిచెన్ సూపర్‌వైజర్ * కెప్టెన్ * వాలెట్ పార్కింగ్ డ్రైవర్ * ఆంధ్రాస్టైల్ - సౌత్ ఇండియన్ కుక్ సంప్ర॥ ✆ 9398783987, 9885462966.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర॥ విశాఖపట్నం. 8341371036.

మధురవాడ మిథిలాపురి ఉడాకాలనీలో సిమెంట్ షాప్‌లో పనిచేయుటకు డ్రైవర్స్ / మార్కెట్ సూపర్‌వైజర్స్ & షాపు సూపర్‌వైజర్స్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యం. ✆ 9505884884.

ప్రముఖ రియల్ ఎస్టేట్ గ్రూప్‌లో పనిచేయుటకు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్స్-4, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-6, గృహిణులు మరియు రిటైర్డ్ పర్సన్స్ కావలెను. ✆ 9885758219.

డ్రైవర్ కావలెను. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 5 సంవత్సరముల అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. Ph: 8142993317.

* Visakha Industry Security & Rama Associates సంస్థల యందు (హౌస్ కీపింగ్/ సెక్యూరిటీ) మార్కెటింగ్ చేయుటకు మంచి అనుభవం గల మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9948885487, 9248111689.

విశాఖ సిటీ, మధురవాడ, గాజువాకలలో పాన్‌షాప్‌లకు పాన్‌మసాలా/ మౌత్‌ఫ్రెష్‌నర్ కొరకు సేల్స్‌మెన్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి. సంప్రదించండి: 9515724111, 9949164909.

హరేకృష్ణ మూవ్‌మెంట్ విశాఖపట్నం వారి యాత్రలను నిర్వహించుటకు MS Office, Video Editing, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కల్గిన 40 సం॥ లోపు యువకుడు కావలెను. జీతం : 25 K ctc. సంప్ర : 80962 11108.

కేవలం 5 లక్షల రూపాయలు క్యాష్ మరియు 4 లక్షల రూపాయలు బ్యాంకు లోన్‌తో 9 లక్షలు ల్యాండ్ పై పెట్టుబడి పెట్టడం ద్వారా 30 సంవత్సరాలపాటు అధిక ఆదాయం పొందే అద్భుత అవకాశం. మీ రిటైర్మెంట్ లేదా మీ పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పుడే ప్లాన్ చేసుకోండి. సేఫ్ అండ్ సెక్యూర్డ్ ఇన్వెస్ట్మెంట్. వివరాలకు : 731 731 9268. జెన్యూన్ & వెల్ ఎస్టాబ్లిష్డ్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ మిత్రులకు ఇదే మా ఆహ్వానం.

జిల్లాపరిషత్ ఏరియాలో లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ కావలెను. ✆ 9494630444, 8766969846.

లేడీ వార్డెన్, లేడీ డ్రైవర్, వంటపని, ఇంటిపని, తడిగుడ్డ, హౌస్ కీపింగ్, లేడీ నైట్ వాచ్‌మెన్‌గా చేయడానికి ఆడవారు కావలెను. సీతమ్మధార. ✆ 7842672506.

వైజాగ్ సిరిపురం VIP రోడ్డులో వంటపని చేయుటకు పనిమనిషి కావలెను & చెన్నైలో ఇంట్లోఉండి చిన్న పిల్లలని ఇద్దర్ని చూసుకోవడానికి ఆయా కావలెను. ✆ 9866628675.

NAD జం॥ దగ్గర R&B దరి టైలరింగ్ షాపులో పనిచేయుటకు లేడీస్ వర్క్ తెలిసిన జెంట్స్ టైలర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 7207159478.

30వేలు ఫిక్సెడ్ స్కూటర్ ఇన్సెంటివ్స్ పదిలక్షల లైఫ్ ఇన్సూరెన్స్‌తో టెలికాలర్స్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌గా పా/పు చేసే స్త్రీ/పు నర్సీపట్నం, వైజాగ్‌లో కావలెను. ✆ 7995978849.

వైజాగ్- HPCLలో పనిచేయుటకు A/C టెక్నీషియన్స్ కావలెను. ITIలో R&AC చేసినవారు మరియు వర్క్ experience కలవారికి ప్రాధాన్యత ✆ 9440434292/ 9440498849.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, పై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

పొందూరు ఖాదీ బండార్ RTC కాంప్లెక్స్ జంక్షన్, ద్వారకానగర్, విశాఖపట్నంలో పనిచేయుటకు అనుభవం ఉన్న గుమస్తాలు కావలెను. Ph : 7675000510, 7901456963.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ జీతం 15k-20k. 93909 16550, 93819 92408, 75697 56990.

Wanted Marketing PROs For a Reputed Apple International Dental Hospital in Our Vizag Branch. Contact: 99516 62195, 81791 42424.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్, డిప్లొమా, B.Tech, మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24 K Age : 21 to 25 లోపు రూం ఫ్రీ. ✆ 8179805919.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

AH & CO లీగల్ ఫర్మ్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న వారు బార్ అసోసియేషన్ గుర్తింపు కలిగిన అడ్వకేట్స్ కావలెను. అడ్రస్ : KS Enclave, 5th ఫ్లోర్, BS లేఅవుట్, సీతమ్మధార, ఆసక్తిగలవారు మీ బయోడేటాను వాట్సాప్ చేయండి. ఫోన్: 9246646679

FACULTY/ TEACHERS

Wanted Exp. Lady Teachers for LKG, UKG & 6th - 9th English, Social & Computers. Cont : Success 'n' Success School, Rly. New Colony, Ph : 9492641179.

Wanted English Tutor from 3PM to 7PM at Maddilapalem. Salary: 10,000/- Per Month. Contact: 7013520136.

Required Teacher 4th - 7th, Science (Part / Full Time) Salary upto 16K. Mother EM School, Townkotha Road. ✆ 7396382603, 9063628999.

Wanted Exp. & Qulfd. Teachers. Higher & Primary - Hindi, English, Social & 1stnd. Mother Teacher. Salary Negotiable, Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

Daffodils School Madhavadra (NAD) Wanted Teachers for Kinder Garten, Primary, Higher Hindi ✆ 9553300078, 8096262345.

SIP abacus© success assured FOR AGES 6 TO 12
REQUIRES
PART TIME TEACHERS (F)
1. Should have passionate for teaching.
2. With good communications skills
3. Ready to work on weekends.
4. Minimum Degree qualification.
MVP Colony, VIZAG
79976 42982
90142 82305

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు Day JL's (8.30AM-6PM) Sal- 8 వేలు Evening JL's (6.30PM-9.30PM) Sal- 4 వేలు, Qul: B.Sc/ B.Tech. Ph: 9059035255 / 7660001061.

DRIVERS

WANTED
Experienced CAR DRIVERS
from PM Palem, Arilova, Sagar Nagar, Dairy farm, Yendada or Madhurwada Areas... only. Call:
S.KUMAR, Vizag.
✆ 96186 33700

వ్యాపార అనుభవం ఉన్న మూడు చక్రాల ఆటో లైసెన్స్ కలిగిన 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు కావలెను. నెంబర్: 9991578888

ACCOUNTING

Learn Accountant Job works (GST, TDS, TCS, ESI, EPF, ITR, Tally Prime, Accounts Finalisation, MsExcel) Institute For Accountants. ✆ 9292959527

Exp Accountant, knows of Taly prime, GST, TDS, send resume hr@ggtgroup.in. ✆ 9239799999

Wanted Accountants for CA Firms and Client Firms. Wanted Part Time Mktg. Exe. for Accountant Placements on Commission base. ✆ 9133036645.

MEDICAL

Wanted Marketing Managers Maximum 5 Years Experienced in Health Care Sector SR Hospital Opp: Raithu Bazar, Gopalapatnam, VSP. ✆ 8297952222.

N.A.D. Jn.,దగ్గర మెడికల్ హోల్‌సేల్స్‌లో లైన్‌మేన్స్, డెలివరీ బాయ్స్ అనుభవం గలవారు మరియు మెడికల్ షాపు దగ్గర డాక్టర్ క్లినిక్ & ల్యాబ్‌లో పనిచేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont : 9618574849, 6300429836.

SECURITY GUARDS

Male సెక్యూరిటీ గార్డులు కావలెను : గాజువాక & వైజాగ్ సిటీలో పనిచేయుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 6301773955.

TOURS AND TRAVELS

తమిళనాడు, కాశీ+ నేపాల్, వైష్ణవ దివ్యదేశములు, నవద్వారకలు+ 4 జ్యోతిర్లింగాలు, కేరళ+ శబరి, కామఖ్యా+ గంగాసాగర్ కర్ణాటక, శ్రీలంక. సాయిచరణ్ ట్రావెల్స్ ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకన్య **ఆడి1:** సూపర్ మ్యాన్, మిరపకాయ, వర్జిన్ బాయ్స్, ది 100, ఓ భామ అయ్యో రామ, **ఆడి2:** కుమారి 21 ఎఫ్, కుబేర, మార్గన్, **ఆడి3:** సూపర్ మ్యాన్, **ఆడి4:** జురాసిక్ వరల్డ్, ఎఫ్1 ది మూవీ, **బంగార్రాజు:** వర్జిన్ బాయ్స్, **రాజు:** 3బిహెచ్‌కె, **చోడవరం: శ్రీసాయిలక్ష్మి:** సూపర్ మేన్, **సాయిలక్ష్మి:** వర్కింగ్ బాయ్స్, **పూర్ణ:** 3బిహెచ్‌కె.

తలకిందులుగా చదవాలా!

నర్సీపట్నంలో అయ్యన్నపాలెం కూడలి నుంచి గొలుగొండ మండలం కరక వెళ్లే రహదారిలో కసిమి గ్రామం తెలిపే బోర్డును తలకిందులుగా ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి బోర్డును సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నర్సీపట్నం గ్రామీణం

ఘనంగా దీపోత్సవం

మాడుగుల, న్యూస్‌టుడే: స్థానిక నవరవీధిలో కొలువైన పోలిపిల్లమ్మ ఆలయంలో శనివారం సాయంత్రం ఆలయ ధర్మకర్త నల్లబిల్లి నాగరాజు ఆధ్వర్యంలో మహిళలు దీపోత్సవం చేశారు. మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు పంచారు.

దీపారాధనలో పోలిపిల్లమ్మ

కేశవాలయంలో అన్నప్రసాద వితరణ నేడు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కేశవస్వామి ఆలయంలో జగన్నాథస్వామి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భక్తులకు అన్నప్రసాద వితరణ జరగనుందని ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

క్వారీ పనుల అడ్డగింత

మాకవరపాలెం, న్యూస్‌టుడే: నల్లరాయి క్వారీ కారణంగా పంటపొలాలు దెబ్బతింటున్నాయంటూ జి.కోడూరుకు చెందిన రైతులు శనివారం పనులను అడ్డుకున్నారు. జి.కోడూరు రెవెన్యూ పరిధిలోని నల్లరాయి క్వారీలో పనులు ప్రారంభించేందుకు గుత్తేదారు వాహనాలతో వచ్చారు. పనులు చేపట్టేందుకు వీల్లేదని, బ్లాస్టింగ్ సమయంలో జీడి, మామిడి చెట్లపై రాళ్లు పడి కొమ్మలు విరిగిపోతున్నాయని రైతులు ఆందోళనకు దిగి వాహనాలను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, ఎస్సై దామోదరనాయుడు సిబ్బందితో అక్కడకు చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. నాలుగేళ్లుగా క్వారీ వల్ల తోటలు దెబ్బతిని నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, కుదరకపోతే స్టేషన్‌కు రావాలని సీఐ సూచించారు. క్వారీ అనుమతులు రద్దు చేయాలని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అత్తుమూరి అప్పారావు డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడుతున్న సీఐ రేవతమ్మ

ఉచిత సేవలు.. అభివృద్ధికి నిధులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు చక్కగా అందుతున్నాయి. రోగులకు సంతృప్తికర సేవలతోపాటు ఆసుపత్రుల అభివృద్ధికి నిధుల మంజూరుకు దోహదపడుతున్నాయి. జిల్లాలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు (ఆరోగ్యశ్రీ) చొరవ ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.

ఆరోగ్య మిత్ర కౌంటర్

» జిల్లా వ్యాప్తంగా 60 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో ప్రైవేటు 4, పీహెచ్‌సీలు 45, సీహెచ్‌సీలు 6, నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి ఉన్నాయి. వీటిలో ఆరోగ్య మిత్ర వ్యవస్థతో సేవలందిస్తున్నారు.

» ఆరోగ్యశ్రీ కార్డులు 5,04,902 మందికి ఉన్నాయి. గత ఏడాది 17,144 మంది రూ.33.55 కోట్ల విలువైన వైద్య సేవలు ఉచితంగా పొందారు. ఏప్రిల్, మే నెలల్లో 2,884 మందికి వైద్యం అందించినందుకు ప్రభుత్వం రూ.5.39 కోట్లు భరించింది. ఈ మొత్తం సంబంధిత ఆసుపత్రుల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు.

కార్డు లేకున్నా సేవలు

కార్డుల్లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోని సమీపంలోని నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లి అక్కడి ఆరోగ్య మిత్రను సంప్రదిస్తే సరిపోతుంది. రోగి అర్హతను నిర్ధారించుకొని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అనుమతి వచ్చేలా ఆరోగ్య మిత్ర సహకరిస్తారు. జిల్లాలో కార్డుల్లేని వారు ఇప్పటివరకు 179 మంది వైద్య సేవలు పొందారు.

ఫిర్యాదుల్లేవు

ఆరోగ్యశ్రీ పథకంలో రోగుల నుంచి ఫిర్యాదులు లేకపోవడమే సేవలకు కొలమానం. ఉన్నతాధికారులు ప్రతి వారం సమీక్షిస్తున్నారు. ఎక్కడ తేడా ఉన్నా వెంటనే ఆరా తీస్తారు. రోగులు ఎక్కడా పైసా చెల్లించాల్సిన పని లేదు. ఇప్పటివరకు ఏ ఇబ్బంది రాకుండా అందరి సహకారంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. – **డాక్టర్ రంజిత్, సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు**

రెండు నెలల్లో అంచనాలు రూపొందించండి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభాపతి అయ్యన్నపాత్రుడు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ఈఈ ఎ.రామస్వామి, డీఈఈ జయరామ్‌తో శనివారం సమావేశమయ్యారు. వచ్చే ఏడాది వేసవిని దృష్టిలో ఉంచుకుని రెండు నెలల్లో అంచనాలు రూపొందించాలన్నారు. తాండవ జలాశయం, ఏలేరు కాలువల నుంచి నియోజకవర్గంలోని 186 గ్రామాలకు నీటి సరఫరా కోసం ప్రతిపాదించిన తాగునీటి ప్రాజెక్టుకు రూ.244 కోట్లు విడుదల చేయించేలా కృషి చేస్తానని చెప్పారు. కృష్ణదేవిపేటలోని అల్లూరి సీతారామరాజు స్మారక ఉద్యానానికి తాగునీటి సరఫరా చేసేందుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయన్నారు. నాలుగు మండలాలకు చెందిన ఏఈఈలు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న సభాపతి అయ్యన్న

అ·వీ·ఇ·వీ

సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జిల నియామకం

నాతవరం: మండలంలోని మూడు సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ డీసీసీబీ ఉత్తర్వులు జారీ చేసింది. నాతవరం పీఏసీఎస్‌కు అపిరెడ్డి మహాలక్ష్మి అలియాస్ మాణిక్యం, పి.కొత్తగూడెం పీఏఎస్‌కు అంకంరెడ్డి నానిబాబు, శృంగవరం పీఏసీఎస్‌కు శింగంపల్లి సన్యాశిదేముడు పర్సన్ ఇన్‌ఛార్జిలుగా నియమితులయ్యారు.

కాలనీ దారి మూసేయడంపై ఫిర్యాదు

నాతవరం, న్యూస్‌టుడే: మన్యపురట్లలో జగనన్న కాలనీలోకి లబ్ధిదారులు వెళ్లకుండా దారి మూసేస్తూ తరచూ ఇబ్బందులకు గురిచేయడంపై తహసీల్దారు వేణుగోపాల్‌కు బాధితులు శనివారం ఫిర్యాదు చేశారు. ఉల్లపర్తి చిలుకు, బత్తిన సత్తిబాబు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. స్పందించిన తహసీల్దారు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.

చిత్ర కళాకారుడికి నివాళి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చిత్ర కళాకారుడు ఎం.సత్యనారాయణశర్మ మృతి కళారంగానికి తీరనిలోటని చిత్ర కళానిలయం వ్యవస్థాపకుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో సత్యనారాయణ శర్మ ఈ నెల 10న మరణించారు. స్థానిక ప్రేమసమాజంలో ఆర్ట్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సంస్మరణ సభ ఏర్పాటైంది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కొండలరావు, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పశువులపాక దగ్ధం

రోలుగుంట, న్యూస్‌టుడే: రత్నంపేట శివారు గంగవరం సమీపంలో పశువులపాక దగ్ధమైంది. రైతు నాగులాపల్లి గణేష్‌కు చెందిన పశువుల పాకతోపాటు గడ్డివాములు కాలిపోయాయి. సుమారు రూ.లక్షకుపైగా ఆస్తినష్టం వాటిల్లిందని అంచనా.

కోతులు, కుక్కలతో ఇక్కట్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ మినీస్టేడియం ఆవరణలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువైంది. ఈ స్టేడియంకు ఉదయం వేళ బాక్సింగ్ శిక్షణకు పిల్లలు, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ ఆడేందుకు యువకులు వస్తుంటారు. అనేకమంది వేకువ నడక కోసం ఈ స్టేడియంను వినియోగిస్తున్నారు. తరచూ కోతులు, అప్పుడప్పుడు కొండముచ్చులు తిరుగుతున్నాయి. కుక్కలైతే గుంపులుగా తిరుగుతుంటాయి. వీటి బెడద లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శరవేగంగా భూముల రీసర్వే

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాకలో భూ రీ సర్వే పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ గ్రామంలో దాదాపు 982 ఎకరాల భూమికి రెవెన్యూ అధికారులు రీ సర్వే చేశారు. సర్వే జరిగిన భూముల రైతులందరికీ పట్టాలివ్వడానికి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం భూమలకు సంబంధించిన సర్వే నంబర్లు, సరిహద్దులు, రైతుల పేర్లను ఆన్‌లైన్లో రెవెన్యూ అధికారులు నమోదు చేస్తున్నారు. పాములవాక, పి.కొత్తపల్లి రెవెన్యూ గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తి చేశామని, త్వరలో కైలాసపట్నం రెవెన్యూలో చేయడానికి చర్యలు తీసుకున్నామని తహసీల్దార్ తిరుమలబాబు చెప్పారు.

నరకానికి నకళ్లు!

రావికమతం, న్యూస్‌టుడే

గ్రామీణ రహదారులు నరకానికి నకళ్లుగా మారాయి. దారి పొడవునా గోతులతో చినుకు పడితే చిత్తడిగా మారి అడుగు తీసి వేయలేనంత దారుణంగా తయారయ్యాయి. తారు రోడ్లు కోతకు గురై అంచులు దెబ్బతిన్నాయి. తారు, కంకర లేచి పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల పరిధిలో 30కి పైగా ఎర్రవాయి ప్రాంత గ్రామాల ప్రజలు ఆర్ఈసీ రోడ్డులోనే రాకపోకలు సాగిస్తారు. ఈ మార్గంలో గుడివాడ కూడలి నుంచి గొంప మెట్ట వరకు రోడ్డు అంచులు కోతకు గురయ్యాయి. గుడ్డిప నుంచి తట్టబంద, తోటకూరపాలెం వరకు గోతులతో దారంతా అధ్వానంగా ఉంది. ఆర్ఈసీ రోడ్డును అభివృద్ధి చేస్తామని పాలకులు చెప్పడమేగానీ నిధుల మంజూరుపై దృష్టిసారించడం లేదు.

గుడ్డిప - తట్టబంద మధ్య ఆర్ఈసీ రోడ్డు ఇలా..

✦ ఆరు గిరిజన గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే చినపాచిల - టి.అర్జాపురం రింగ్ రోడ్డు రాళ్లు తేలింది. తారు వేసి అభివృద్ధి చేయకుండా మధ్యలో వదిలేశారు. రావికమతం నుంచి మట్టవానిపాలెం మీదుగా బుచ్చెయ్యపేటకు వెళ్లే పీడబ్ల్యూడీ రోడ్డు గోతులతో దారుణంగా ఉంది. రావికమతం నుంచి నాగన్నదొరపాలెం రోడ్డులో మట్టి, గ్రావెల్ వేసి తారు వేయకుండా వదిలేశారు. దీంతో ఈ రోడ్డు వర్షం పడితే మడుగులా మారుతోంది.

కొత్తకోట - జెడ్.కొత్తపట్నం ప్రత్యామ్నాయ రోడ్డు

✦ పి.పొన్నవోలు - కుముందానిపేట రోడ్డు, జెడ్.కొత్తపట్నం గాలివారి ఇళ్ల నుంచి కొత్తకోట వరకు ప్రత్యామ్నాయ రోడ్డు, గొంప కూడలి నుంచి సీతయ్యపేట రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రానికి, తక్షణ వైద్య సేవలకు ఆసుపత్రికి వెళ్లేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

చురుగ్గా గోతుల పూడ్చివేత

రావికమతం, న్యూస్‌టుడే: భీమునిపట్నం - నర్సీపట్నం (బీఎన్) మార్గంలో మేడివాడ - గర్నికం గ్రామాల మధ్య గోతుల పూడ్చివేత పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇటీవల వారం రోజుల వ్యవధిలో మినీ వ్యాన్లు, ఆటోలు, ట్రాక్టర్లు రహదారి గోతుల్లో ఆగిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన విషయం తెలిసిందే. అధికారులు స్పందించి ఈ నెల 7న గోతుల పూడ్చివేతకు శ్రీకారం చుట్టారు. ఐదు రోజులుగా గోతుల్లో గ్రావెల్ వేసి డోజర్‌తో చదును చేస్తున్నారు. వారం రోజుల్లో పనులు పూర్తవుతాయని ఆర్ అండ్‌బీ వి.మాడుగుల సెక్షన్ జేఈ సాయిశ్రీనివాస్ చెప్పారు.

గ్రావెల్‌ను చదును చేస్తున్న రోలరు

ఘనంగా జగన్నాథస్వామి పండగ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విజయరామరాజుపేటలో జగన్నాథస్వామి పండగ శనివారం ఘనంగా జరిగింది. ఏటా ఆషాఢ మాసంలో పూరి జగన్నాథుని రథయాత్ర తర్వాత వచ్చే రెండో శనివారం ఇక్కడ పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి ఇంటి నుంచి భక్తులు మట్టి కుండలతో ఊరేగింపుగా గ్రామ శివారులోని బావి నుంచి నీటిని తీసుకొచ్చారు. డప్పు వాయిద్యాల నడుమ మహిళలందరూ నీటి కుండలను తలపై పెట్టుకుని నృత్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు. జగన్నాథునికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో శనివారం జగన్నాథస్వామి పండగను గ్రామస్థులు వైభవంగా జరుపుకొన్నారు. ప్రతి ఇంట్లో జగన్నాథుని ప్రతిమలను ఏర్పాటుచేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మట్టికుండలతో నీటిని తీసుకువెళ్తున్న భక్తులు

ఐదు నెలలుగా తాగునీటి ఎద్దడి

మాకవరపాలెం, న్యూస్‌టుడే

ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి తాగునీరందక 13 గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లచ్చన్నపాలెం వద్దనున్న నదిలో రూ.7.2 కోట్లతో నిర్మించిన తాగునీటి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. పైపులైన్లు దెబ్బతినడంతో బూరుగుపాలెం, తూటిపాల, చామంతిపురం, పాయసపురం తదితర గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఒప్పంద కార్మికులు 11 మంది ఉండగా, రాజకీయ కారణాలతో నలుగుర్ని విధుల నుంచి తొలగించారు. మిగతా ఏడుగురితో రోజూ 13 గ్రామాలకు నీటిని సరఫరా చేయడం, పైపులైన్లు పాడైన చోట మరమ్మతు చేయించడం కష్టంగా మారింది.

నిరుపయోగంగా కుళాయి

✦ సుజల స్రవంతి పథకంలో ఇంటింటి కుళాయిల ఏర్పాటు ప్రజలకు నీటి కష్టాలను మరింత పెంచింది. మాకవరపాలెం, బీసీ, ఎస్సీ కాలనీలతోపాటు కొత్తవీధి ప్రజలకు నీరందించేందుకు గతంలో నిర్మించిన 1.2 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి పథకం నుంచి ప్రస్తుతం 750 కుళాయిలకు నీటిని సరఫరా చేయాల్సి వస్తోంది.

✦ లచ్చన్నపాలెం తాగునీటి ప్రాజెక్టు నుంచి మాకవరపాలెం గ్రామానికి నీరందించాల్సి ఉండగా రోజు మార్చి రోజు కుళాయిలకు అరకొరగా సరఫరా చేస్తున్నారు. సరిపడా నీరందక స్థానికులు ఆటోలు, వ్యవసాయ బోరు నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు.

✦ పూర్తిస్థాయిలో నీరందాలంటే మరో తాగునీటి పథకం అవసరమని సర్పంచి శిరీష పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారంపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

శిథిలాలకు చిరునామాలు

ప్రజలకు తాగునీరందించే మినీ ట్యాంకులు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. గుండుబాడు శివారు బలిజిపాలెం, గుర్రాలపాలెం, రోలుగుంట ఎస్సీ కాలనీ, బుచ్చింపేట, జె.నాయుడుపాలెం, బి.బి.పట్నం గ్రామాల్లోని మినీ ట్యాంకులు దెబ్బతిని నిరుపయోగంగా ఉన్నాయి. సమస్యను ఎంపీడీఓ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా.. గతంలోని పాత స్థానంలో జల్ జీవన్ మిషన్‌లో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, రోలుగుంట

రోలుగుంటలో శిథిలమైన ట్యాంకు

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నక్కపల్లి: నక్కపల్లిలో మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. సారిపల్లిపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నాలుగు మండలాల నాయకులతో కలిసి మాట్లాడారు. పదో తరగతి నుంచి పీజీ వరకు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసున్న వారంతా అర్హులన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం తొమ్మిది గంటలకు కార్యక్రమం మొదలవుతుందన్నారు. సమావేశంలో నాలుగు మండలాల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్దం, చించలపు పద్దు, యాళ్ల వరహాలు, పెట్ల లింగంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూచీలా.. ప్రమాద హేతువులా?

కశింకోట - బంగారుమెట్ట (కె.బి.) రోడ్డులో కల్వర్టు దెబ్బతిని ప్రమాదం పొంచి ఉంది. బంగారుమెట్ట కూడలికి సమీపంలో కల్వర్టు మధ్యలో రంధ్రం పడి గొయ్యి ఏర్పడింది. వాహనచోదకులు దగ్గరకు వచ్చే వరకు గొయ్యి కనిపించడం లేదు. వేగంగా వస్తూ పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు స్పందించి అటుగా ఎవరూ వెళ్లకుండా ప్రమాద సూచీగా గోతిలో కర్రను ఉంచారు. లింగభూపాలపురఅగ్రహారం పాఠశాల వద్ద బీఎన్ రోడ్డుపై ఇనుప పైపు పైకి తేలి ప్రమాదకరంగా ఉంది. తాగునీటి సరఫరా కోసం రోడ్డు కింది నుంచి ఈ పైపును ఏర్పాటు చేశారు. ఇది మధ్యలోకి విరిగి ఒక పక్క పైకి లేచింది. రోడ్డుకు అడ్డుగా ఉండటం వల్ల రాకపోకలు సాగించే క్రమంలో పైపు తగిలి పలువురు గాయపడుతున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, బుచ్చెయ్యపేట

బీఎన్ రోడ్డులో పైకి తేలి ఉన్న గొట్టం

కె.బి.రోడ్డులో కల్వర్టుకు రంధ్రం పడిన చోట ప్రమాద సూచీగా ఉంచిన కర్ర

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఐక్యంగా అడ్డుకుంటాం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే 200 యూనిట్ల రాయితీ లేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, దీనిని ఎస్సీలంతా ఐక్యంగా అడ్డుకుంటామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. పెదగుమ్ములూరులో శనివారం ఎస్సీలతో కలిసి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అందరూ అడ్డుకోవాలని కోరారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్మార్టు విద్యుత్తు మీటర్ల కారణంగా అధిక విద్యుత్తు బిల్లులు వస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు ఆరోపించారు. రాజయ్యపేటలో దుకాణదారుడు పి.శ్రీనివాస్‌కు మూడు నెలలకు రూ. సుమారు రూ. 63,996 బిల్లు వచ్చిందని పేర్కొంటూ వీరంతా గ్రామంలో శనివారం నిరసన తెలిపారు. ఆందోళనలో ఎం.రాజేశ్, మహేశ్ బాబు, కె.కాశీరావు, భైరాగిరాజు, బాపూజీ, జాన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోప్రాజెక్టులతో గిరిజనులకు నష్టం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి, అనంతగిరి మండలాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టులకు ప్రభుత్వం అనుమతులివ్వడంపై గిరిజనం భగ్గుమంటోంది. దేవరాపల్లి సమీపంలోని రేగులపాలెంలో గత వారం రోజుల నుంచి వంటావార్పుతో గిరిజనులు నిరసన తెలుపుతున్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న శనివారం మాట్లాడుతూ.. ఆదివాసీల జీవనోపాధితో పాటు నీటివనరులకు విఘాతం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలన్నారు. వీటి వల్ల అదానీకి ఆదాయం తప్ప, ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం ఉండదన్నారు. అదానీ చిత్రపటాలను దహనం చేసి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

విల్లులు ఎక్కుపెట్టి గిరిజనుల నిరసన

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

చోడవరంలో ప్రచారం చేస్తున్న మల్లునాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు రూపాదేవి, కార్యకర్తలు

చోడవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం శివాలయం వీధి, కోటవీధి, గండికాలనీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎర్రంశెట్టి చిన్న, ఎంపీటీసీ సభ్యురాలు రూపాదేవి, వార్డు సభ్యురాలు దివ్య, నాయకులు నాగేష్, నాయుడు, చిన్న పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: బ్యాంకు కాలనీలో వీధి దీపం నాలుగు రోజులుగా వెలగడం లేదు. – **శ్రీనివాసరావు, బ్యాంకు కాలనీ,** ✔: సిబ్బందిని పంపి కొత్త దీపం ఏర్పాటు చేయిస్తాం. – **ఎం.రవి, మున్సిపల్ ఏఈ**

రోలుగుంట, న్యూస్‌టుడే: కంచుగుమ్మల బస్‌షెల్టర్ వద్ద తాగునీటి బోరు చాలా రోజులుగా పనిచేయడం లేదు. – **రామారావు, కంచుగుమ్మల**

✔: సమస్య మాదృష్టికి వచ్చింది. త్వరలోనే మరమ్మతు చేయిస్తాం. – **బండారు శ్రీనివాసరావు, సర్పంచి**

చోడవరం, న్యూస్‌టుడే: యడ్ల వీధి ఎర్ర కోనేరు చెత్తా చెదారంతో నిండింది. చేపలు చనిపోయి దుర్వాసన వస్తోంది. – **నెహ్రూబాబు, చోడవరం,** ✔: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. – **శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

గొలుగొండ, న్యూస్‌టుడే: చీడిగుమ్మలలో వీధి కాలువల్లో మురుగు నిల్వలు పేరుకుపోవడంతో దోమల వ్యాప్తితో ఇబ్బంది పడుతున్నాం. – **అప్పలనాయుడు, స్థానికుడు**

✔: సమస్య సచివాలయం దృష్టికి వచ్చింది. కాలువలో మురుగు నిల్వ ఉండకుండా పూడిక తీయిస్తాం. – **చినబ్బాయి, సర్పంచి**

నాతవరం, న్యూస్‌టుడే: బాలికల వసతి గృహం చుట్టూ తుప్పలు అధికంగా ఉన్నాయి. వాటిలోంచి పాములు వసతి గృహంలోకి వస్తున్నాయి. – **రమ్య, విద్యార్థిని,** ✔: గతంలో పనిచేసిన వార్డెన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మరోసారి మండల ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువెళ్తా. – **సునీత, మేట్రిన్**

ఎండుతున్న నారుమళ్లు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వర్షాలు ముఖం చాటేశాయి. వారం రోజులుగా చినుక జాడ లేదు. ఎండలు మండుతున్నాయి. నీటి ఎద్దడితో వరి నారుమళ్లు ఎండిపోతున్నాయి. వారం రోజుల కిందట వరకు వర్షాలు కురవడంతో రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకుని విత్తనాలు చల్లారు. పొలాల్లో పదును ఎక్కువగా ఉండటంతో దుక్కులు దున్నేందుకు అదును గా లేక గొప్పులు తవ్వి విత్తనాలు జల్లారు. అప్పట్నుంచి వర్షాలు కురవలేదు. కొన్నిచోట్ల విత్తనాలు సరిగా మొలకెత్తలేదు. మరికొన్ని చోట్ల మొలక దశలోనే వరినార్లు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నారుమడులను కాపాడుకోవడానికి మోటార్లు, ఆయిల్ ఇంజిన్లతో నీటిని తోడుతున్నారు. బంగారుమెట్ట, లోపూడి, ఎల్.సింగవరం, దిబ్బిడి, నీలకంఠాపురం తదితర గ్రామాల్లో రైతులు నారుమళ్లను కాపాడుకోవడంలో నిమగ్నమయ్యారు. ఆయిల్ ఇంజిన్లు, నీటిపైపులకు డిమాండ్ ఏర్పడింది. రాత్రి సమయాల్లోనూ రైతులు పొలాల్లోనే ఉండిపోతే నారుమడులకు నీటితడులు అందిస్తున్నారు.

బంగారుమెట్టలో వరినారుమడిని తడుపుతున్న రైతు

ఆసుపత్రి మార్గంలో గండం..!

చీడికాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మార్గంలో కల్వర్టుపై సిమెంటు పలకతో సహా రోడ్డు ధ్వంసమై కూలిపోయింది. రామాలయం రోడ్డు నుంచి ఆసుపత్రికి వస్తున్న రోగులు ఇబ్బంది పడుతున్నారు. వాహనచోదకులు ఏమాత్రం పక్కకు వెళ్లినా.. ప్రమాదం తప్పదని భయాందోళన చెందుతున్నారు. మరోవైపు కల్వర్టు కూలిపోవడంతో మురుగునీరు నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని రోగులు, స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చీడికాడ

చీడికాడ పీహెచ్‌సీ రోడ్డులో కూలిపోయిన కల్వర్టు, సిమెంటు రోడ్డు

ఉపాధ్యాయినికి అవార్డు ప్రదానం

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న వీవీఎం నాగజ్యోతి గురువందనం అవార్డు అందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఈ నెల 12న హైదరాబాద్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేసింది.

CHANGE OF NAME
I, **RUTTALA SOMESWARA RAO** S/o BENNAYYANAIDU previously called **RUTHALA SOMESWARA RAO** resident of Door No: 6-25-52, kapuveedhi, Narsipatnam, Anakapalli, Andhra Pradesh - 531116. Now changed my name from **RUTHALA SOMESWARA RAO** (Old name) to **RUTTALA SOMESWARA RAO** (New name) henceforth I will be called as **RUTTALA SOMESWARA RAO** for all purposes

(c) eenadu

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)**
స్క్రీన్-2 - **ఓ భామ.. అయ్యో రామ**

అభయ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై వెలసిన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

పెందుర్తి

నీటి శుద్ధి ప్లాంటు పరిశీలన

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 87వ వార్డు సిద్ధార్థనగర్‌లోని నీటి శుద్ధి ప్లాంటును జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఎస్ఈ కేవీఎన్ రవి శనివారం పరిశీలించారు. 86, 87వ వార్డులకు మంచినీటి సరఫరా చేస్తున్న ప్లాంటు ప్రజల అవసరాలను తీర్చలేకపోతోంది. బహుళ అంతస్తు భవనాలు, నివాసిత ప్రాంతాలు పెరగడంతో నీటి సామర్థ్యం సరిపోవడం లేదని కార్పొరేటర్ ఎస్ఈకి వివరించారు. అందరికి సరిపడేలా నీరు అందించాలంటే మరో 12 ఎంఎల్‌డీ ప్లాంటు నిర్మాణం అవసరముందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.శ్రీనివాసప్రసాద్, డిప్యూటీ ఈఈ బీడీ శ్రీనివాస్, ఏఈ కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండల పరిషత్తు కూడలి, బొంకులదిబ్బ, గండివారివీధిలోని వేగనిరోధకాలకు రంగులు లేవు. దగ్గరికి వచ్చే వరకు వేగనిరోధకాలు కనిపించక పోవడంతో వాహనచోదకులు అదుపు తప్పి పడిపోతున్నారు. **–నాయుడు, పరవాడ**

సమాధానం: మీ ప్రాంతంలోని వేగనిరోధకాలకు రంగులు వేయిస్తాం. **– ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ,**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం సమీప పురుషోత్తపురం కాలనీకి వెళ్లే రహదారిలో భూగర్భ డ్రైనేజీ సంపు వద్ద పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. **– కృష్ణారావు, పురుషోత్తపురం కాలనీ,** ✔: సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. **– హేమవతి, జెడీ, జోన్–8,**

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం కేజీబీవీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కుళ్లి దుర్వాసన వస్తోంది. ఈగలు, దోమలు ముసురుతున్నాయి. **– జి.అప్పలనాయుడు, గొర్లెవానిపాలెం,** ✔: పరిశీలించి వ్యర్థాలను తరలించే ఏర్పాటు చేస్తాం. **– చైతన్య, ఈఓపీఆర్‌డీ, సబ్బవరం,**

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం గొట్టివాడ కాలనీలో వ్యర్థాలను రోడ్డుమీద పారబోస్తున్నారు. వీటిని కుక్కలు చిందరవందర చేస్తున్నాయి. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **– వై.అప్పలనాయుడు, గొట్టివాడ కాలనీ**

✔: చెత్తను సంపద తయారీ కేంద్రాలకు పంపించే ఏర్పాటు చేస్తాం. **- సాలపు మీన, సర్పంచి**

సంక్షేమానికి ప్రాధాన్యమివ్వండి.. అభివృద్ధికి నిధులివ్వండి..

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో నిర్వహించిన 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన వేపగుంట, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోండి.. ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లో రోడ్డు అభివృద్ధి చేయాలి.. టిడ్కో ఇళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి అంటూ పలువురు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును కోరారు. నియోజకవర్గంలోని సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు చెప్పుకునేందుకు నిర్వహించిన 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన లభించింది.

ప్రజల సమస్యలు ఫోన్‌లో వింటున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చిత్రంలో కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు

ఈనాడు మిత్రుడు

ప్రశ్న: నాకు చీమలాపల్లిలో టిడ్కో గృహం మంజూరైంది. తెదేపా హయాంలో రూ.50 వేలు చెల్లించాను. వైకాపా హయాంలో ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటివరకు మాకు ఇల్లు రాలేదు. మా అమ్మపేరున ఇల్లు మంజూరైంది. మానాన్న దివ్యాంగుడు. ఇల్లు ఇప్పించాలి. **– రమాదేవి, శ్రీసాయిమాధవనగర్, 93వ వార్డు, శ్రీకాంత్, వేపగుంట**

ఎమ్మెల్యే: చాలామందికి ఈ సమస్య ఉంది. టిడ్కో ఛైర్మన్ రెండు రోజుల్లో నగరానికి వస్తున్నారు. ఆయనతో చర్చించి పరిష్కరిస్తాం.

ప్ర: మేము 10 నెలలుగా కరెంటు సరిగా వాడలేదు. అయినా 300 యూనిట్లు కంటే ఎక్కువగా కరెంటు వాడుతున్నామని చెప్పి తల్లికి వందనం పథకం నిలిపివేశారు. మా పిల్లలు ప్రయివేటు స్కూల్లో చదువుతున్నారు. తల్లికి వందనం ఎందుకు నిలిపేశారో తెలియడంలేదు. ఎవరిని అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదు. **– ఉమ, చింతలగ్రహారం, చిట్టిభవాని, సబ్బవరం.**

ఎమ్మెల్యే: తల్లికివందనం రెండో జాబితా విడుదల చేశారు. వాటిలో ఒకసారి పరిశీలించండి. అందులో మీ పిల్లల పేర్లు లేకుంటే నా కార్యాలయానికి వచ్చి తెలియజేయండి. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

ప్ర: వీరానగర్‌లో కొళాయిలు ఏర్పాటు చేశారు. మంచినీటి సరఫరా మాత్రం జరగడం లేదు. దీంతో స్థానిక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. **– ఎ.సూరిబాబు, వీరానగర్**

ఎమ్మెల్యే: వెంటనే మంచినీరు అందించేలా ఏర్పాట్లు చేయిస్తాం.

ప్ర: వేపగుంట గ్రీన్‌ట్రీస్ అపార్ట్‌మెంట్ వద్ద సరైన డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నాం. అపార్ట్‌మెంట్ సెల్లార్ కంటే బీఆర్టీఎస్ రహదారి ఎత్తు ఎక్కువగా ఉండటంతో మట్టి అంతా సెల్లార్‌లోకి వస్తోంది. రహదారి నిర్మించి సమస్య పరిష్కరించండి. పెందుర్తి అయ్యప్ప స్వామి ఆలయం వెనుక గొర్రెల ఫారం నిర్వహిస్తున్నారు. తీవ్ర దుర్వాసన రావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. **– స్వరూప, గ్రీన్‌ట్రీస్ అపార్ట్‌మెంట్, వేపగుంట, శ్రీనివాసరావు, ప్రగతినగర్ పెందుర్తి.**

ఎమ్మెల్యే: వెంటనే జీవీఎంసీ అధికారులు వచ్చి పరిశీలన చేయమని ఆదేశిస్తాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారు.

ప్ర: నా ఇంట్లో సామగ్రిని కొందరు బలవంతంగా బయట పడేశారు. కొన్ని పట్టుకుపోయారు. దీనిపై పెందుర్తి పోలీసుస్టేషనులో ఫిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకోలేదు. 88వ వార్డు కోటనరవలో నా స్థలానికి తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మేశారు. ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. **– కాకి సత్యనారాయణ, అప్పన్నపాలెం, ఓ బాధితుడు, కోటనరవ**

ఎమ్మెల్యే: పెందుర్తి సీఐకి వెంటనే చెబుతాను. మరోమారు ఫిర్యాదు చేయండి. పరిష్కారం అవకుంటే నాకు తెలియజేయండి.

ప్ర: జీవీఎంసీ 94వ వార్డు శానాతివానిపాలెం శివారులో విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొంటోంది. స్తంభాలు ఏర్పాటు చేయాలి. **– సింహాచలం, భార్గవి, శానాతివానిపాలెం**

ఎమ్మెల్యే: స్తంభాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశిస్తా. వారం పదిరోజుల్లో స్తంభాలు వేస్తారు.

ప్ర: చింతలగ్రహారం ప్రాథమిక పాఠశాలకు తగినన్ని తరగతి గదులు లేవు. బెంచీలు లేవు. తగు చర్యలు తీసుకోవాలి. **– వెంకటలక్ష్మి, చింతలగ్రహారం**

ఎమ్మెల్యే: విద్యాశాఖ అధికారితో చర్చించి వెంటనే తగు ఏర్పాట్లు చేయిస్తా.

ప్ర: చినముషిడివాడ చాణక్యనగర్‌లో ఇంటింటి కొళాయి ద్వారా వచ్చే నీరు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. **– రమణకుమార్, చినముషిడివాడ**

ఎమ్మెల్యే: మంచినీటి విభాగం అధికారులను పంపించి శుభ్రమైన నీటిని అందించేలా చర్యలు తీసుకుంటా.

ప్ర: జోన్-8 పరిధి అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి. ఎవరు ఫిర్యాదు చేసినా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. నాయుడుతోట భగత్‌సింగ్‌నగర్ సెక్టార్-9లో రహదారులను ఆక్రమించి ప్రతీఒక్కరూ కారుషెడ్లు నిర్మిస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **– శ్రీనివాస్, సాయిదుర్గానగర్, 93వ వార్డు, వరప్రసాదు, నాయుడుతోట.**

ఎమ్మెల్యే: అక్రమ నిర్మాణాల విషయమై చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాను. ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా వెంటనే తగు చర్యలు తీసుకోమని చెప్పా. నిబంధనలకు విరుద్ధంగా షెడ్లు ఉంటే వాటిని తొలగించమని ఆదేశిస్తా.

గోడలు బీటలు వారి.. స్లాబ్ పెచ్చులూడి..!

దర్పణం

దెబ్బతిన్న వెంకటపతిపాలెం సామాజిక భవనం

పరవాడ, న్యూస్‌టుడే: నాయుడుపాలెం పంచాయతీ పరిధి వెంకటపతిపాలెంలో సామాజిక భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. దీన్ని ప్రజల సమావేశాలు తదితర అవసరాల నిమిత్తం 20ఏళ్ల కిందట నిర్మించారు. ప్రస్తుతం భవనం గోడలు బీటలు వారాయి. పిల్లర్లు దెబ్బతిని ఇనుపచువ్వలు బయటికి దర్శనమిస్తున్నాయి. స్లాబు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. సెలవు రోజుల్లో పిల్లలు ఇక్కడ ఆటలు ఆడుతుండటంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలు, పండగల సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తోందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అప్పన్న కొండపై భక్తుల రద్దీ

సింహాచలం: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో పాటు రెండో శనివారం నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాకతో కేశఖండనశాల, దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల విక్రయశాలలు రద్దీగా మారాయి. ఈవో త్రినాథరావు ఆధ్వర్యంలో భక్తులకు సదుపాయాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

సంక్షిప్త సమాచారం

15 వరకు ప్రవేశాల గడువు

పెందుర్తి, న్యూస్‌టుడే : పాలిసెట్-2025లో ఉత్తీర్ణులై కౌన్సెలింగ్‌లో సీటు పొందిన అభ్యర్థులు కళాశాలల్లో చేరడానికి ఈనెల 15 వరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ గడువు పెంచిందని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఆదివారం అధ్యాపకులు అందుబాటులో ఉంటారని, విద్యార్థులు ధ్రువపత్రాలు తీసుకొచ్చి, ప్రవేశాలు పొందాలన్నారు.

వార్డు అభివృద్ధికి నిధుల మంజూరు

పెందుర్తి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 95వ వార్డు పరిధిలో 14 అభివృద్ధి పనులకు సంబంధించి రూ.5.57 కోట్లు మంజూరు చేసిన మేయర్ పీలా శ్రీనివాసరావుకు వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన పెందుర్తిలో మేయర్‌ను కలిసి సత్కరించారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

నూతన నియామకం

రాజేంద్ర ప్రసాద్

పెందుర్తి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 96వ వార్డు తెదేపా అధ్యక్షుడిగా పెంటకోట రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వార్డు పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. రాజేంద్రప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డెక్కుతున్న మురుగు

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే : జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీప టీచర్స్ లేఅవుట్ ఒకటో వీధిలో మురుగు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని నివాసితులు వాపోతున్నారు. స్థానిక ఎస్‌కేఎంఎల్ రెసిడెన్సీ సమీపంలో కాలువల నిర్మాణం లేక పోవడంతో వాడుక నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. తీవ్ర దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

కుక్కలు.. పిక్కలు పీకుతున్నాయ్..!

పెందుర్తి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ పరిసర వీధుల్లో కుక్కల బెడద ఎక్కువైందని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారుల్లో గుంపుగా సంచరిస్తున్న కుక్కలు పలువురిపై దాడులు చేస్తున్నాయి. ఇటీవల స్థానిక ఏ-జోన్‌లో ఓ బాలుడి వెంటపడిన తీవ్రంగా గాయపరిచాయి. రాత్రివేళ గట్టిగా అరుస్తున్నాయని, దీంతో నిద్రకు భంగం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నా... జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి కుక్కల్ని పట్టించి, దూర ప్రాంతాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

సుజాతనగర్ ప్రధాన రహదారిలో..

'స్మార్ట్ మీటర్లతో ఇబ్బందులు తప్పవు'

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తప్పవని, ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్ పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా శనివారం 97వ వార్డు సుజాతనగర్ సమీప కార్మికనగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్రం ఆదేశాలతో నాటి వైకాపా ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకురావడంతోనే గత ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం మీటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతోందని, ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో జోన్ నాయకులు బి.వెంకట్రావు, బి.రమణి, కె.అప్పలనాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికనగర్‌లో సీపీఎం నాయకులు, కార్యకర్తల పాదయాత్ర

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండలం పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేశామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం అమలు [illegible]న్నారు. ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, తెదేపా నాయకులు కర్రి వెంకటరమణ, చింతకాయల ముత్యాలు, పియ్యల చిన్నా, నరిరెడ్డి చిన్నారావు, ఐందల కొండలరావు, ఒమ్మి వెంకటరావు, కోటాని వెంకటరమణ, బండారు వెంకటరమణ, నాగేశ్వరరావు, రాజునాయుడు, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జీ, తెదేపా నాయకులు, కార్యకర్తలు

గ్రామాలను ముంచెత్తిన ఎన్టీపీసీ 'బూడిద'

యాష్‌పాండు నుంచి విస్తరిస్తున్న బూడిద

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ యాష్ పాండ్ నుంచి శనివారం పై యాష్ (బూడిద) ఎగిరి పరిసర గ్రామాల్లోకి చేరింది. పిట్టవానిపాలెంలో సుమారు వెయ్యి ఎకరాల్లో యాష్ పాండ్ విస్తరించి ఉంది. ఎన్టీపీసీలో విద్యుత్తు తయారీలో భాగంగా మిగిలిన బూడిద.. నీటితో కలిసి పైపులైన్ల ద్వారా యాష్ పాండ్‌లో చేరుతుంది. అక్కడ పొడిగా మారిన తర్వాత లారీల్లో జాతీయరహదారులు, వంతెనల నిర్మాణానికి, ఇటుకలు, సిమెంట్ కంపెనీలకు తరలిస్తున్నారు. అయితే వారం రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతోపాటు గాలులు వీస్తుండటంతో యాష్ పాండ్‌లోని బూడిద ఎగిరి సమీపంలోని పిట్టవానిపాలెం, దేవాడ, మరడదనసరిపేట తదితర గ్రామాల్లోకి చేరుతోంది. కొద్ది రోజులుగా తక్కువ మొత్తంలో బూడిద ఎగిరేదని... శనివారం పెద్దమొత్తంలో ఎగిరి విస్తరించడంతో ఇళ్ల పరిసరాలు, సామగ్రి, ద్విచక్రవాహనాలపై బూడిద చేరుతోందని స్థానికులు వాపోతున్నారు. పంటలు, పచ్చని చెట్లు దెబ్బతింటుండటంతోపాటు అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోతున్నారు. యాష్ పాండ్‌లో బూడిద ఎగరకుండా పటిష్ట చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

పిట్టవానిపాలెంలోని ఓ ఇంటి గచ్చుపై చేరిన బూడిద

సైబర్ నేరాలపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పరవాడ డీఎస్పీ వి.విష్ణుస్వరూప్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతలపై విద్యార్థులు, డ్రైవర్లు, ముఠా కార్మికులకు అవగాహన కల్పించేందుకు సబ్బవరం శ్రీ సీతారామ కల్యాణ మండపంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సంభవించే దుష్ప్రభావాలను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై, కల్తీమద్యం, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. సీఐ ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు... రాష్ట్రానికి గర్వకారణం

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదు కార్పొరేషన్లకు స్వచ్ఛసర్వేక్షణ్ కేటగిరీల్లో జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ పేర్కొన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డ్‌లో జిగ్మా సంస్థ నిర్వహిస్తున్న బయోమైనింగ్ విధానంలో వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చే ప్రక్రియను కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో పెద్దఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా విశాఖ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో మినిస్టీరియల్ అవార్డు రావడం అభినందనీయమన్నారు.

కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో బయోమైనింగ్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కమిషనర్ కేతన్‌గార్గ్

రాష్ట్ర స్థాయిలో రాజమహేంద్రవరం కైవసం చేసుకుందన్నారు. సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతికి అవార్డులు వచ్చాయన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణకు 95 ఎలక్ట్రికల్ వాహనాలను విశాఖ నగరపాలక సంస్థకు త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు.

★ రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తొలగించే ప్రక్రియ చేపట్టామన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో 2 లక్షల మెట్రిక్ టన్నులను పునర్వినియోగం చేసేందుకు జిగ్మా సంస్థకు అప్పగించగా 80.9 శాతం పూర్తయిందన్నారు. డంపింగ్‌యార్డులు లేని రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. జిందాల్ సంస్థ సైతం చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియను 15 నుంచి 20 మెగావాట్లు పెంచేందుకు సిద్ధమైందన్నారు. జాతీయస్థాయిలో అవార్డు లభించడం ఆనందదాయకమని కమిషనర్ కేతన్‌గార్గ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్‌కుమార్, జెడ్సీ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి అప్పగింత

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పరిసరాల్లో సంచరిస్తున్న ఆనాథ వృద్ధురాలిని శనివారం పోలీసులు వృద్ధాశ్రమానికి అప్పగించారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ వివరాల ప్రకారం... ఎస్.శకుంతల (61) అనే వృద్ధురాలు బంధువులెవరూ లేక ఒంటరిగా రోడ్లపై తిరుగుతున్నారని తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన ఆర్.సునీత పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పోలీసులు వృద్ధురాలిని పెందుర్తి లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు దొడ్డి ప్రకాశరావు పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

విశాఖపట్నం మహిళకు తీవ్రగాయాలు

గాయపడిన అపర్ణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన జి.నాగఅపర్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె మరికొంత మందితో కలసి శనివారం ఉదయం రాజమహేంద్రవరంలో రైలు దిగి ఆటోలో వాడపల్లి వెళ్తుండగా లొల్ల లాకుల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జవగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాగఅపర్ణకు ఎడమ చేతి నాలుగు వేళ్లు తెగిపడ్డాయి. 108 వాహనం ఈఎంటీ ఎన్.రవిశేఖర్, పైలట్ కె.కిశోర్‌బాబు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రిమినల్ కేసు నమోదుకు సిఫారసు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి సర్వేనెం1లో సుమారు 6 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్న ఆక్రమణదారుడిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సబ్బవరం పోలీసులకు స్థానిక తహసీల్దారు బి.చిన్నికృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ సర్వే నెంబరులో 30 సెంట్ల స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు ఆక్రమించి పునాదులు నిర్మిస్తుంటే తమ సిబ్బంది తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ కడుతున్న పునాదులను తొలగించేందుకు వెళ్లిన వీఆర్వో ఈశ్వరారావు, ఆర్ఐ వీరయ్య అడ్డగించారని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారన్న వీఆర్వో, ఆర్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదుకు సిఫారసు చేశామని తహసీల్దారు చిన్నికృష్ణ తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఎరుకునాయుడుపాలెం గ్రామానికి చెందిన తెదేపా క్రియాశీలక సభ్యుడు రాపర్తి త్రినాథ్ ఇటీవల మృతి చెందారు. ఈమేరకు పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ సీనియర్ నేత భర్నికాన సాయినాథరావు, మండల తెదేపా అధ్యక్షుడు ముత్యాలునాయుడు ఆ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అతని కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ. 10 వేల నగదు అందించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ బీబీవీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్థల విషయమై వివాదం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలో ఓ స్థలంలో జరుగుతున్న పనులు ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీశాయి. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను దువ్వాడ పోలీసుస్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కూర్మన్నపాలెం సర్వే నెం. 123/1లో 1.45 ఎకరాల భూమిని కడిమిశెట్టి గున్నయ్యతోపాటు మరో ఇద్దరు సోదరులు 1981లో కొత్తపల్లి పరమేష్ నుంచి కొనుగోలు చేశారు. అప్పటి నుంచి కడిమిశెట్టి సోదరుల స్వాధీనంలోనే భూమి ఉంది. ఖాళీగా ఉన్న స్థలాన్ని ఇటీవల ఓ బిల్డర్‌కు అభివృద్ధికి అప్పగించారు. సదరు బిల్డరు భూమిని చదును చేస్తుండగా.. ఈ స్థలం మాకు చెందిందటూ భీముని సన్యాసి కుటుంబ సభ్యులు శనివారం అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. భీముని సన్యాసి 1968లో కొత్తపల్లి పరమేష్‌కు ఆ భూమిని విక్రయించారు. అయితే అప్పట్లో ఆ డాక్యుమెంట్లపై తాము సంతకాలు చేయలేదని, కావున ఆ భూమి తమకే చెందుతుందని భీముని సన్యాసి కుటుంబ సభ్యులు పోలీసుల వద్ద తమ వాదన వినిపించారు. పోలీసులు డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నారు. అప్పటి వరకు పనులు ఆపాలని కోరారు. దీనిపై సీఐ మల్లేశ్వరరావు వివరణ కోరగా.. గున్నయ్యశెట్టికి సంబంధించి లింకు డాక్యుమెంట్లు ఉన్నాయని.. వివాదం పీఎల్‌సీఎఫ్‌కు నివేదించి వారి సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కూర్మన్నపాలెంలో లాడ్జిపై దాడి

వ్యభిచారం చేస్తున్న ఆరుగురి అరెస్టు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలోని ఓ లాడ్జిలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారం మేరకు దువ్వాడ పోలీసులు శుక్రవారం రాత్రి దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న నేహా లాడ్జిలో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలోని రూం నెం.205లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఓ మహిళతోపాటు పక్క గదిలో ఉన్న మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. నిర్వాహకుడు దుర్గాప్రసాద్‌తో పాటు లాడ్జి ఉద్యోగి బి.సాయిని అరెస్టు చేశారు. మహిళను హోంకు తరలించామన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

నేడు హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం

అక్కిరెడ్డిపాలెం (బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: బీహెచ్‌పీవీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రత్యేక సమావేశం ఆదివారం భెల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఉపాధ్యక్షులు ఎ.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యక్షుని నివేదిక, ఫేజ్-3 గృహ నిర్మాణ అంచనా వ్యయం, వాయిదాల చెల్లింపు తదితర సమాచారం సభ్యులకు తెలియపరచడం, సభ్యుల అనుమతి డిక్లరేషన్ తీసుకోవడం, మరిన్ని అవసరమైన విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. సభ్యులందరూ తప్పక పాల్గొనాలని కోరారు. ఫేజ్-3 ఇళ్ల నిర్మాణంపై చర్చ జరుగుతున్నందున సభ్యుల్లో ఆసక్తి పెరిగింది. వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

చెరువు ఆక్రమణకు యత్నం

భవన నిర్మాణ వ్యర్థాలతో చెరువును పూడ్చుతున్న దృశ్యం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: జీవీఎంసీ 88వ వార్డు సత్తివానిపాలెం దరి లక్ష్మీసాగర చెరువు ఆక్రమణకు గురవుతోంది. గతకొద్ది రోజులుగా ఆక్రమణదారులు భవన నిర్మాణ వ్యర్థాలు, మట్టిని తెచ్చి చెరువును పూడ్చుకుంటూ వస్తున్నారు. చెరువును కాపాడాలని పలుమార్లు అధికారులు, పాలకులను విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు. సచివాలయ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని చెబుతున్నారన్నారు. దీని వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉంటుందని అందుకే అధికారులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చెరువులో సగ భాగం పూడ్చేశారన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు తగుచర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దస్తావేజు లేఖరుల ఆత్మీయ సమావేశం

సబ్బవరం, న్యూస్‌టుడే: జిల్లా దస్తావేజు లేఖరుల ఆత్మీయ సమావేశం శనివారం సబ్బవరం మండలం గొట్టివాడలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉప కార్యదర్శి శేఖరమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న ఆన్‌లైన్ డిజిటల్ రిజిస్ట్రేషన్ల కోసం నూతన ముసాయిదాను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించిందన్నారు. ఈ ముసాయిదా మీద జూన్ 25లోగా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరిందన్నారు. భారత్‌లో గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ఈ విధానం అంతగా ఉపయోగపడదన్నారు. ఎందుకంటే భారత దేశంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని నిరక్షరాస్యులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను పూర్తిగా విశ్వసించారన్నారు. దీని ప్రభావం రాష్ట్రంలో లక్షమందికి పైగా ఉన్న దస్తావేజు లేఖరుల కుటుంబాలపై పడుతుందన్నారు. అందువల్ల ఆన్‌లైన్ డిజిటల్ రిజిస్ట్రేషన్ల పద్ధతిని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.జి.చిదంబరస్వామి, రమేశ్, మురళీకృష్ణ, వాసు, పాలవెల్లి జేఎస్ఆర్ మూర్తి, జిల్లాలోని దస్తావేజు లేఖరులు హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దస్తావేజు లేఖరుల సంఘం రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీనివాసరావు

(c) eenadu

కష్టపడి చదివితే అనేక రంగాల్లో రాణించొచ్చు

హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే: నాడు విద్యార్థులు కష్టపడి చదివినా కొన్ని రంగాల్లో మాత్రమే రాణించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం చదువులో ప్రతిభ చాటితే అనేక రంగాల్లో రాణించే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల పూర్వ విద్యార్థి రామకృష్ణారావు అన్నారు. పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల ఎక్స్‌లెన్స్ పాఠశాలలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణలో పాల్గొని పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదల పట్ల పీవీ నరసింహారావుకు ఉన్న ప్రేమతో వారికి నాణ్యమైన విద్యను అందించాలని గురుకుల

మాట్లాడుతున్న తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు

పాఠశాలలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువులో రాణించాలన్నారు.

పెద్దల కృషితోనే నేడు ఫలాలు: నాడు పెద్దలు చేసిన కృషి ఫలితంగానే నేడు ఆ ఫలాలు అనుభవిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, పీవీ నరసింహారావు కుమార్తె సురభివాణిదేవి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరాజులు అన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడారు. అనంతరం పూర్వవిద్యార్థులు అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. సమావేశంలో డీఈఓ కిష్టప్ప, ఆర్డీవో ఆనంద్‌కుమార్, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెరుగుసురేశ్, మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపల్ మత్స్యరాజ్, సంఘం ప్రతినిధులు సాల్మాన్‌రాజ్, పూర్వ విద్యార్థులు ఐఆర్ఎస్ మురళీధర్, ఆంజనేయులు, నయముల్లా, దేవానంద్ కౌసల్య, అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రా సరిహద్దుకు తుంగభద్ర జలాలు

బొమ్మనహాళ్ : తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి విడుదల చేసిన నీరు శనివారం రాత్రి 9 గంటలకు 104-500వ కిలోమీటరు వద్ద ఆంధ్రా సరిహద్దులోని బొమ్మనహాళ్‌కు చేరాయి. కాలువకు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో హెచ్చెల్సీ అధికారులు ఆంధ్రా వాటా నీటి విడుదలకు ఇండెంట్ ఇవ్వలేదు. తుంగభద్ర ప్రధాన కాలువకు 137వ కిలో మీటరు వద్ద యూటీ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఎగువన ఆంధ్రా సరిహద్దులోని గేట్లను దింపి నీటిని సరిహద్దులోనే నిలిపినట్లు ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. మరో మూడు రోజుల్లో మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉంది.

పీఆర్సీ కమిటీని నియమించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీ కమిటీ నియమించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో శనివారం యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జరిగింది.

మొదటి గంట కీలకం!

- వెంటనే ఫిర్యాదు చేస్తే సొమ్ము రికవరీకి అవకాశం
- సైబర్ నేరాల్లో 'గోల్డెన్ అవర్'పై పోలీసుల ప్రచారం

● అనంతపురం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఉద్యోగ వేటలో ఉన్నాడు. సామాజిక మాధ్యమంలో పరిచయమైన ఓ వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అందుకుగాను రూ.2.5 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పాడు. సదరు యువకుడు అతను అడిగిన మొత్తాన్ని ఖాతాలో జమ చేశాడు. తర్వాత స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు నగదు బదిలీ చేసిన ఖాతా వివరాలు తీసుకుని దాన్ని హోల్డ్ చేశారు. విచారణ తర్వాత యువకుడికి సొమ్ము తిరిగి వచ్చేలా చేశారు.

● పెద్దవడుగూరుకు చెందిన రైతు ఆన్‌లైన్‌లో ట్రాక్టర్ టిల్లర్, రోటావేటర్ కోసం వెతుకుతూ కొన్ని లింకులపై క్లిక్ చేశాడు. సైబర్ నేరగాళ్లు అతని ఖాతాలోని రూ.2 లక్షలు కాజేశారు. బాధిత రైతు వెంటనే 1,930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా సైబర్ పోలీసులు ఆ ఖాతాను స్తంభింపజేసి డబ్బు వెనక్కి రప్పించారు.

ఈనాడు, అనంతపురం: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటే మళ్లీ రాబట్టుకోవడం చాలా కష్టం. బాధితుల ఖాతాల నుంచి కాజేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే డ్రా చేయడం.. లేదా ఇతర ఖాతాలకు మళ్లిస్తుండటంతో రికవరీ శాతం నామమాత్రంగానే ఉంటోంది. అయితే సైబర్ నేరానికి గురైన మొదటి గంటలోపు ఫిర్యాదు చేస్తే సొమ్ము తిరిగి పొందడానికి, నేరగాళ్లను గుర్తించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. దీనిపై 'గోల్డెన్ అవర్' పేరుతో ప్రచారం కల్పిస్తున్నారు. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల కొందరు బాధితులు సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల వారు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టారు. అనంతపురం జిల్లాలో జూన్‌లో 236 ఫిర్యాదులు అందగా అందులో రూ.33 లక్షలు రికవరీ చేసి బాధితులకు అందించారు.

ఆలస్యమైతే ఆశలు వదులుకోవాల్సిందే

సైబర్ నేరగాళ్లు బాధితుల ఖాతాల నుంచి దోచేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే వేర్వేరు ప్రాంతాల్లోని వందల ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. కొన్ని గంటల్లోనే అక్కడి నుంచి వేరే ఖాతాల్లోకి పంపి ఏటీఎంల ద్వారా డ్రా చేసుకుంటారు. లేదంటే క్రిప్టో కరెన్సీగా మార్చుకుంటారు. నిందితులు డబ్బు మళ్లించిన ఖాతాలు ఇతర రాష్ట్రాల్లో ఉండటంతో వాటిని గుర్తించి రికవరీ చేయడం కష్టం. నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే డబ్బులు బదిలీ అయిన ఖాతాలను స్తంభింపజేస్తారు. ఒకవేళ అప్పటికే ఆ ఖాతా నుంచి ఇతర ఖాతాలకు మళ్లించి ఉంటే బ్యాంకు అధికారుల సాయంతో వాటిని హోల్డ్‌లో పెడతారు. అప్పటికీ అందులో డబ్బులు ఉంటే వంద శాతం రికవరీ చేస్తారు. కేసు నమోదు చేసి న్యాయస్థానం ద్వారా సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోని డబ్బులను తిరిగి బాధితులకు ఇప్పిస్తారు. ఫిర్యాదు ఆలస్యమయ్యే కొద్దీ ఖాతాల సంఖ్య పెరుగుతూ పోతుంది. అప్పటికే డబ్బులు డ్రా చేసి ఉంటే మాత్రం రికవరీ దాదాపు సాధ్యం కాకపోవచ్చు.

ఎలా ఫిర్యాదు చేయాలి?

- సైబర్ నేరాల కట్టడికి కేంద్రం ఇండియన్ సైబర్‌క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇందులో దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థలను భాగస్వాముల్ని చేసింది.
- సైబర్ నేరాల బాధితులు ఫిర్యాదు చేసేందుకు 1930 టోల్‌ఫ్రీ నంబరు కేటాయించారు. దీంతోపాటు సైబర్ క్రైం వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు.
- బాధితుడి బ్యాంకు ఖాతా నంబరు, సైబర్ నేరస్థుడు వాడిన ఫోన్ నంబర్ లేదా బ్యాంకు ఖాతా నంబరు, యూపీఐ ఐడీ వంటి వివరాలు అందించాల్సి ఉంటుంది.
- టోల్‌ఫ్రీ నంబరు లేదా వెబ్‌సైట్‌కు వచ్చిన వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌కు పంపిస్తారు.

రేపు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఈనెల 14న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టరేట్‌లో నిర్వహించనున్నామని కలెక్టరు వినోద్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యే వారు వారి వివరాలతో పాటు సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకొని రావాలని సూచించారు. అర్జీదారులు దాఖలు చేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబరుకు కాల్ చేయవచ్చని అన్నారు.

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN (AUTONOMOUS)
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE RAVW

G. PULLAIAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY (AUTONOMOUS)
GPCET
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE PCEK

BEST IN CAMPUS PLACEMENTS
1100+ Students Placed (2023-24 & 2024-25)
HIGHEST PACKAGES 27 LPA Walmart Global Tech 25 LPA CATALOG
AVERAGE PACKAGE 6.5 LPA

COURSES OFFERED
RAVW
UG : CSE | CAI | ECE
PG: M.Tech - CSE
PCEK
UG: CSE | CAI | ECE | EEE | CIV | MEC
PG: MBA, M.Tech : CSE | DECS | EPS

RANKINGS / ACCOLADES
India Today 4th Rank Top Colleges Nationwide
Competition Success Review 8th Rank Top Colleges of Excellence Nationwide
The Week 74th Rank Top Phase Engineering Colleges (South Zone)
NPTEL 'AA' Rating Best Performer
Careers 360 AAA+ Rating Among India's Best Engineering Colleges

CERTIFICATIONS AT A GLANCE
Yearly 400+ Certifications in Linguaskill from Cambridge
Yearly 400+ Certifications in wipro
Yearly 95% Certifications in NPTEL

INDUSTRY / ACADEMIA PARTNERS
CISCO, Skill AP, aws academy, talent sprint, redis, epam, virtusa, movate, blueprism, Microchip Academic Program, wipro 3D
CAMPUS TRAINING COLLABORATION
PrepInsta, GeeksforGeeks, CODETANTRA
Internships Opportunities: ADP, ValueLabs, Walmart Global Tech, BSNL, EduSkills, INTERNSHALA
Safe & Secure Hostel Facility Available for Women Students
For Admissions +91 8639756876 / 8639756663 / 8639756669
www.recw.ac.in / www.gpcet.ac.in

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI SUPER DELUX CHICORY
Call : 98660 12915

నేటి నుంచి సమ్మెలోకి ఇంజినీరింగ్ కార్మికులు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఆ సంఘం నేతలు ప్రకటించారు. శనివారం నగరంలో సమ్మె విజయవంతం చేయాలంటూ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నగర అధ్యక్షుడు వెంకటనారాయణ మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసనలు చేస్తున్నా చలనం లేదన్నారు. సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, సంజీవ రాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబుళపతి, మురళి పాల్గొన్నారు.

డీలర్లు కావలెను

భారతదేశంలోని ప్రముఖ FMCG కంపెనీలలో ఒకటి, అనేక ప్రముఖ బ్రాండ్‌లను కలిగి ఉన్న రూ.50,000 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీకి తాడిపత్రి & చిత్తూరులో వ్యాపారం కోసం డీలర్లు కావలెను.
అర్హత: ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపార ప్రొఫైల్ మరియు పెట్టుబడి సామర్థ్యంపై వివరాలు మరియు సహాయక పత్రాలు అవసరం.
గమనిక: కంపెనీ లేదా దాని అధికారిక ప్రతినిధులు దరఖాస్తుదారుల నుండి ఎటువంటి డబ్బు బదిలీలు, చెల్లింపులు లేదా భద్రతా డిపాజిట్లను తీసుకోరు.
సంప్రదించండి: సెల్: 9010307888
Email: deepshivareddy@gmail.com

అలరించిన సంగీత కచేరి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ జోన్-1 అమెరికాకు చెందిన సత్యసాయి భక్తులు నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. మూడు రోజుల పర్తియాత్రలో భాగంగా రెండో రోజు శనివారం మందిరానికి చేరుకున్న భక్తులు సాయంత్రం వేద పఠనానంతరం 'ప్రేమామృతధార' పేరుతో నిర్వహించిన భక్తిగీతాల సంగీత కచేరి అలరించింది. మంగళహారతి అనంతరం భక్తులు సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి

కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు

గుంతకల్లు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చేరుతున్న వారు తమ విధుల్లో అంకితభావంతో పని చేయాలని కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ సూచించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు రోజ్‌గార్ మేళా కింద శనివారం ఆయన నియామక పత్రాలు అందజేశారు. గుంతకల్లు రైల్వే అధికారుల రిక్రియేషన్ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రసంగించారు. అనంతరం శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో గుంతకల్లు డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, డీపీఓ కోఆర్డినేషన్ ప్రసాద్, భాజపా నాయకులు రాజేశ్, సందిరెడ్డి శ్రీనివాసులు, అంకాల్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, లలిత్‌కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందుకున్న వారితో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా

అన్ని రైళ్లకు నీళ్లేవీ?

సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మాణంలో జాప్యం

అసంపూర్తిగా ఎస్ఎస్ ట్యాంకు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే జంక్షన్‌తో పాటు కాలనీ, డివిజనల్ ఆసుపత్రికి తాగునీటిని అందించడానికి అధికారులు చేపట్టిన రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూడేళ్ల కిందట టెండర్లు ఖరారు చేసి పనులను గుత్తేదారులకు అప్పగించారు. తుంగభద్ర, కృష్ణా జలాల ఆధారంగా ట్యాంకును నిర్మిస్తున్నారు. ఇందుకు రూ.4 కోట్లు వ్యయం చేస్తున్నారు. రైతుల నుంచి సేకరించిన 39 ఎకరాల విస్తీర్ణంలో ట్యాంకు నిర్మాణం జరుగుతోంది. పంపింగ్ గదుల నిర్మాణానికి పునాదుల తవ్వకం పనులు ఇప్పుడు చేపట్టారు.

● గుంతకల్లు పట్టణానికి దాదాపు 5 కి.మీ. దూరంలో ఎస్ఎస్ ట్యాంకు నిర్మిస్తున్నారు. ఇక్కడి నుంచి రైల్వే జంక్షన్ వరకు పైప్‌లైన్ నిర్మాణం, అంతర్ నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఇంకా టెండర్లు ఖరారు కాలేదు. ప్రస్తుతం జంక్షన్‌లో అవసరమైన నీరు లభ్యం కాక జంక్షన్ గుండా వెళ్లే అన్ని రైళ్లకు నీటిని అందించడం లేదు. ఫలితంగా కొన్ని రైళ్లు నీరు లేకుండా ప్రయాణిస్తుంటే.. నీటి కోసం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ట్యాంకు నిర్మాణానికి రైతుల నుంచి సేకరించిన భూములకు అధికారులు తక్కువ పరిహారాన్ని అందించడానికి ముందుకు రాగా.. రైతులు తిరస్కరిస్తున్నారు. పట్టణానికి సమీపంలో తమ భూములు ఉన్నాయని, అందుకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత రైల్వే అధికారులను వివరణ కోరగా.. ట్యాంకును వినియోగంలోకి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పంపింగ్ గదులతో పాటు ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైల్వే జంక్షన్‌కు అవసరమైన నీటిని అందిస్తామని తెలిపారు.

వైకుంఠ సమారాధన

కీ॥ శే॥ వేలూరు కమ్మ కొండయ్య గారు
తాడిపత్రి

జననం: 01-07-1957
మరణం: 06-07-2025

నిరాడంబరతే ఆలంబనగా చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ... మా ఇంటి దీపమై వెలిగి... మీరు పంచిన ప్రేమామృత స్మృతులు నిరంతరం మా హృదయాలలో కదలాడుతూనే ఉంటాయి. మా జీవితంలోని ప్రతి క్షణం మీకే అంకితం.. ఆదర్శమూర్తి కీర్తిశేషులు **శ్రీ వేలూరు రామాంజినేయులు గారు** మా నుండి ఆకస్మికంగా దూరమైననూ మీ మధురస్మృతులు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

కీ॥ శే॥ శ్రీ వేలూరు రామాంజనేయులు గారు
కమ్మవారి వీధి, తాడిపత్రి

భార్య: వేలూరు రమాదేవి

కుమారుడు - కోడలు
డా॥ వేలూరు మురళీకృష్ణ, USA అడుసుమిల్లి భవాని, USA
మనుమరాలు: వేలూరు జయిని, మనుమడు: వేలూరు ఆరుష్ చెరన్

కుమార్తె - అల్లుడు
ధర్మవరపు ధనలక్ష్మి ధర్మవరపు మురళి
మనుమరాలు: ధర్మవరపు ఈషా చౌదరి, మనుమడు: ధర్మవరపు చేతన్ రవీంద్ర

మరియు వేలూరు కుటుంబ సభ్యులు, కమ్మవారి వీధి, తాడిపత్రి, సెల్: 9966006002

వైకుంఠ సమారాధన: రేపు 14-07-2025 సోమవారం ఉ॥ 11.30 గంటలకు మా తోట (కమ్మ కొండయ్య తోట) చుక్కలూరు రోడ్డు, తాడిపత్రి నందు జరుగును.
గమనిక: సమాచారం తెలియని వారు ఇదే సమాచారంగా భావించగలరు.

(c) eenadu

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4. 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. 6301859174

ఏదైనా మంచి వ్యాపారం రన్నింగ్ ఉండి అనివార్య కారణాల వలన ఇవ్వవలసిన వారు సంప్రదించండి. సెల్: 8639416964.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

Career Guidance by a Non-Profit Organization! Are you in your final year of B.Tech (CSE), MCA, or B.Sc (Computer Science)? Let's bridge the gap between what you've studied and what the IT industry expects! We offer expert Career Guidance, advice on skill development, help to ace the interviews, guidance on internships and job opportunities. Fill your details here. https://forms.gle/xxysLgu8qwWEsrv19

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. అనంతపురం నందు గల గర్ల్స్ కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. G.మురళి Cell: 9030661651, ATP.

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కానీ స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపి)కి గవర్నమెంట్ సీట్స్‌కు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్టగేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు హౌస్ లోన్ సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. -91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Change of Name: Before my Marriage my Name is Yeddula Jalaja after my Marriage my Surname was Changed to Chinnakotla Jalaja. I declare that both names are same and mine.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

Your Powerful 5 Lines Classified Ad will cost you Rs.395/- Extra 5% GST

REAL ESTATE

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

గుంతకల్లు లోని ట్రావెలర్స్ బంగ్లా వద్ద తూర్పు వాకిలి 21x27 Feets (567 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఇల్లు అమ్మబడును. Cell : 8309812169.

PLOT FOR SALE

ఏటీపీ To చెన్నై రోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ఫైవ్ బిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 94402 85259.

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక, LP No: 149/90, ప్లాటు నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 94402 85259.

ATP నుండి తాడిపత్రి - NH 544D South, North Corner 3, 4 AHUDA approval Layout 66x106= 16 Cents Main Road Plots అమ్మకానికి కలవు. సెల్: 6303444456/ 9866782918.

TO LET

Rent for ATP Town, Venkateswara Nagar, 1st Cross Behind MPDO Office (Rural), Door No: 23-2-28, 2 BHK, Car Parking, Lift & Near All Govt Dept's. Contact No: 94409 84328.

COMMERCIAL

టౌన్ 80 feet మెయిన్ రోడ్ సంగమేష్ నగర్, పెయింట్/ వెల్డింగ్/ ఎలక్ట్రికల్/ గోడౌన్/ షాప్, 33 x 50 అడుగుల ఖాళీ స్థలం బాడుగకు కలదు. సంప్రదించండి: 9884443095

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. 9866252220

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు సివిల్ ఇంజినీర్స్, అర్హత: డిప్లమో/ డిగ్రీ, సూపర్‌వైజర్స్, అర్హత: ITI (సివిల్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ. ఇంటర్వ్యూ: 12, 13 జులై. సంప్ర॥ కదిరి: 7093501055, అనంతపురం: 8341371036, శ్రీసత్యసాయి: 9121215168.

AIRTEL Xstream Fiber పెనుకొండ టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 16,500 + ఇన్సెంటివ్స్. Qly: ఇంటర్/ డిగ్రీ. 2 వీలర్ & లైసెన్స్ ఉండవలెను. ఉమామహేష్ : 9000029003

Bhagya Lakshmi Agencies Ceat Tyres కంపెనీ గోడౌన్‌లో పనిచేయడానికి హెల్పర్లు మరియు డ్రైవర్ కావాలి. సంప్రదించండి: 9390088099.

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. 8639467567.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

అనంతపురం లోకల్‌లో మా కంపెనీ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ బాయ్ మరియు పెట్రోల్ బంకు పంపు బాయ్స్ కావలెను. గమనిక ఎటువంటి ఫీజు ఉండదు. సెల్: 8885532257.

ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఎక్స్‌పీరియన్స్ నర్సు, ICU Technician అర్జెంటుగా కావలెను. సంప్ర: 9888499941

లేడీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్ మరియు బాయ్స్ హాస్టల్‌లో బాయ్స్ వార్డెన్ కావలెను. వంట మనిషి కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 9885184900

Wanted the following Staff to work in Junior & Degree College, Hindupur & Gorantla. Botony, Zoology, Maths, Bio Technology, Microbiology, Biochemistry, Male & Female Wardens. Interested Candidates send Biodata Whatsapp. Contact: 8019278756

FACULTY/ TEACHERS

అనంతపురంలోని రఘు సైనిక్ స్కూల్‌లో Computer Operator, ఇంగ్లీష్ హై స్కూల్ టీచర్ కావలెను. ధర్మవరంలో ట్యూషన్ నడుపుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ టీచర్స్ కావలెను. Cell: 94919 86783.

Wanted Teacher: To Teach Computer Faculty & Fluency in English Language for Academic Side. Well will Pay-Attractive Payment Cont: 79810 51091.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రేడ్-3 ఏఎన్ఎంల కౌన్సెలింగ్ రద్దు!

నేడు నూతనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: గత నెల 30న ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సచివాలయాల్లో పనిచేస్తున్న 803 మంది గ్రేడ్-3 ఏఎన్ఎంలకు జూమ్ పద్ధతిద్వారా నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సదరు ఏఎన్ఎంలకు ఆదివారం నూతనంగా జూమ్ పద్ధతి ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రేడ్-3 ఏఎన్ఎంలందరూ తమ పీహెచ్‌సీల నుంచి బదిలీల కౌన్సెలింగ్‌లో పాల్గొనాలని సమాచారం ఇచ్చారు. గతంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో రిడిప్లాయిమెంట్ కింద పనిచేస్తున్న ఏంపీహెచ్‌ఏ మహిళా స్థానాలను, అలాగే ఇటీవల పదోన్నతి పొంది రెగ్యులర్ అయిన ఏఎన్ఎంల స్థానాలను ఖాళీలు చూపకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. తాజాగా కలెక్టర్ 340కి పైగా ఖాళీలను చూపి మిగిలిన పోస్టులకు కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి. దేవి తెలిపారు.

వైద్యులకు రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరి

వివరాలను రిజిస్టర్ చేసుకున్న సీనియర్ వైద్యుడికి ధ్రువపత్రం ఇస్తున్న ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ఎంబీబీఎస్ పూర్తైన వైద్యులందరూ ఐదేళ్లకోసారి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లోని ఇండియన్ మెడికల్ రిజిస్టర్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అలాగే రిజిస్టర్ చేసుకుని ఐదేళ్లు పూర్తైన వారు రెన్యువల్‌ను తప్పనిసరిగా చేసుకోవాలని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు తెలిపారు. ఆయన శనివారం అనంతపురంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో రెండు రోజులపాటు వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతపురం వైద్యకళాశాలలో ఈ నెల 12, 13 తేదీల్లో జూనియర్, సీనియర్ వైద్యులందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఇందుకోసం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ సోనియా, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం సౌకర్యాలు కల్పించారని తెలిపారు.

3 రోజులు చేసే పని... 6 గంటల్లో పూర్తి!

గుత్తేదారులు, అధికారులను అభినందిస్తున్న సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్ తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: హంద్రీనీవా విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం ఉరవకొండ మండలం కౌకుంట్ల వద్ద సింగిల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(ఎస్ఎల్ఆర్‌బీ) శ్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ 110 క్యూబిక్ మీటర్లు మేర మూడు రోజులు చేయాల్సిన శ్లాబ్ పనులను 'భూమ్ ప్రజర్ పంపు'తో కేవలం 6 గంటల్లో పూర్తిచేయడం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న హంద్రీనీవా సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్ అక్కడికి చేరుకుని అధికారులు, సిబ్బంది, గుత్తేదారులను అభినందించారు. హంద్రీనీవా ఈఈ శ్రీనివాస నాయక్, డీఈఈ రమణ, ఏఈ సుదర్శన్, నాణ్యత విభాగం ఈఈ రమేష్, ఏఈఈ మూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్ద మనసు!

రూ.35 లక్షల విలువైన బల్లలు అందజేత

పాఠశాలకు ఎమ్మెల్యే అందజేసిన బల్లలు

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు ఉన్నత పాఠశాలకు హెచ్.ఎం. ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల వినతి మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బల్లలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కొన్నేళ్లుగా పదోతరగతి పరీక్షల సమయంలో సమీపంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ నుంచి బల్లలు తెప్పించి.. పరీక్షల య్యాక మరలా ఇచ్చేస్తున్న సమస్యను ఉపాధ్యాయులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆయన తన మిత్రుడి సాయంతో రూ.35 లక్షలు ఖర్చు చేసి ఈనె 10న నిర్వహించిన 'ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశం'లో 175 బల్లలు పాఠశాలకు సమకూర్చారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ఎమ్మెల్యే ఇప్పటికే 350 బల్లలు వితరణ చేశారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం



బాలాజీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొర్రపాడు గ్రామ శివారులో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బాలాజీ (25) దుర్మరణం పాలయ్యాడు. బుక్కరాయసముద్రం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి పట్టణానికి చెందిన చలపతి కుమారుడు బాలాజీ బెంగళూరులో టెక్ మహీంద్ర సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తున్నాడు. శని, ఆదివారాలు సెలవు కావడంతో బెంగళూరు నుంచి ద్విచక్రవాహనంలో తాడిపత్రికి బయలుదేరాడు. కొర్రపాడు గ్రామ శివారుకు రాగానే వాహనం అదుపుతప్పి డివైడర్ మధ్య ఉన్న చెట్లను బలంగా ఢీకొన్నాడు. ప్రమాద తీవ్రతకు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సీఐ పుల్లయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

సర్వేశ్ మంజు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓబుళాపురం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు వసకోట సర్వేశ్(35), వసకోట మంజు(32)లు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఇలా.. ఓబుళాపురానికి చెందిన అన్నదమ్ములు వసకోట సర్వేశ్, మంజు శనివారం ద్విచక్రవాహనంపై కూలీ పనులకు బళ్ళారికి వెళ్తుండగా అలకుంది వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ వీరిని ఢీకొంది. దీంతో సర్వేష్ అక్కడికక్కడే మృతిచెందారు. మంజుకు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. సర్వేశ్‌కు భార్య, కొడుకు, ముగ్గురు కూతుళ్లు కాగా, మంజుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ ఘటనపై కర్ణాటక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం పరామర్శించారు.

బాలికతో 59 ఏళ్ల వ్యక్తి అనుచిత ప్రవర్తన

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలికలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఆగడం లేదు. ఏదో ఒకచోట పిల్లలపై వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. అలాంటి ఘటన రెండు రోజుల క్రితం అనంతపురంలో చోటు చేసుకుంది. 59 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి, 13 ఏళ్ల చిన్నారిపై అనుచితంగా ప్రవర్తించాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేశారు. నగరంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చింది. కాఫీ చేయడానికి వంటగదిలోకి వెళ్లగా గ్యాస్ లీకైన వాసన వచ్చింది. భయపడిన బాలిక వంటగది నుంచి బయటకు వచ్చి ఇంటి పక్కన ఉన్న ఆనందరెడ్డిని పిలిచి, పైపును సరిచేయాలని కోరింది. అక్కడికి వెళ్లిన నిందితుడు బాలిక శరీరంపై పలుచోట్ల తడిమి అసభ్యంగా ప్రవర్తించాడు. ఎవరితోనూ చెప్పవద్దని బెదిరించాడు. కూలి పనులకు వెళ్లిన తల్లిదండ్రులు ఇంటికి రాగానే బాలిక జరిగిన విషయం ఏడుస్తూ చెప్పింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేశారు.

కళాశాల ఛైర్మన్: డా॥ పల్లె కృష్ణకిశోర్ గారు

రాయలసీమలో ఇంజనీరింగ్ విద్యకు నూతన దిక్సూచి

PVKK INSTITUTE OF TECHNOLOGY, ANANTAPUR

(NAAC 'A' గ్రేడ్, NBA అక్రిడేటెడ్, అటానమస్ (10 Years) EAPCET/ ECET/ ICET CODE: PVKK & PVKKOC)

AICTE, Otabu, ISTE, NBA, NPTEL, ISO 9001:2015

పీవీకేకే ఐటీ కళాశాల ప్రాంగణం

ఇంజినీరింగ్ వంటి సాంకేతిక విద్యను అందించే కళాశాలలలో ఉన్న మౌళిక వసతులు, ఆధునాతన ల్యాబులు మరియు లైబ్రరీ, అత్యాధునిక బోధనా పద్ధతులు లాంటి సకల సౌకర్యాలను మరియు ప్లేస్‌మెంట్స్‌ను పరిగణలోకి తీసుకొని ప్రతిష్టాత్మకమైన అక్రిడిటేషన్ సంస్థలు, న్యాక్ మరియు ఎన్‌బిఏ సంస్థలచే 'ఏ' గ్రేడ్ పొంది ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తూ పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తనకంటూ రాయలసీమలోనే ఒక అరుదైన గుర్తింపుని సంపాదించుకుంది. ఈ మహత్తర విజయానికి ప్రధాన కారణం కళాశాలలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, అపార అనుభవం కలిగిన అధ్యాపకులు, పరిశోధనలకు ప్రాధాన్యతనిచ్చే వాతావరణం మరియు ముఖ్యంగా కళాశాల అందించిన అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమశ్రేణి ఉత్తీర్ణత సాధించి అనేక ప్రఖ్యాత ఎం ఎన్ సి సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించిన మన పీవీకేకే విద్యార్థినీ విద్యార్థుల కృషి, నిబద్ధత.

మీ భవిష్యత్తుకు బలమైన పునాది PVKKITలో!

ఇంజనీరింగ్ విద్య కేవలం ఒక డిగ్రీ కాదు, అది మీ భవిష్యత్ జీవితానికి ఒక బలమైన మలుపు అటువంటి కీలకమైన విద్యను అత్యున్నత ప్రమాణాలతో అందించే లక్ష్యంతో స్థాపించబడిన పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం. నేడు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారి కలలను నిజం చేస్తోంది. రాయలసీమ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్యారంగంలో నూతన మార్గదర్శిగా, అభివృద్ధికి ప్రతీకగా PVKKIT నిలుస్తోంది.

విద్యా ప్రమాణాల్లో విశిష్టత: నాణ్యత, నైపుణ్యం, పరిశోధన

PVKKIT విద్యా విధానం కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాదు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, వారిలో నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని మరియు పరిశోధనా ఉత్సాహాన్ని పెంపొందించేలా దీన్ని రూపొందించారు.

నిష్ణాతులైన అధ్యాపకులు:

డాక్టరేట్ హోదా కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ప్రతి విద్యార్థికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, ప్రాజెక్టు ఆధారిత బోధన విధానంలో ముందంజలో ఉన్నారు. ఇది విద్యార్థులు అచరణాత్మక జ్ఞానాన్ని పొందేందుకు దోహదపడుతుంది.

పరిశ్రమలతో అనుసంధానం:

విద్యా ప్రమాణాల్లో సరైన మార్గదర్శకత్వం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం మరియు సమగ్ర వికాసం అనే మూడు దశల్లో PVKKIT సమబలంగా పయనిస్తుంది.

విశాలమైన కళాశాల తరగతి గదులు

అత్యాధునిక ల్యాబ్ మరియు లైబ్రరీ

బాస్కెట్ బాల్ పోటీల్లో PVKK కళాశాల క్రీడాకారులు

అత్యద్భుత ప్లేస్‌మెంట్లు మా విద్యార్థుల గర్వకారణం!

PVKKIT విద్యార్థుల అద్భుతమైన ప్లేస్‌మెంట్ రికార్డు కళాశాలకు గర్వకారణం. 2024 సంవత్సరంలో గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులలో 459 మంది ప్రముఖ MNCలలో (Multi-National Companies) ఎంపిక కావడం PVKKIT విద్యా నాణ్యతకు నిదర్శనం.

దిగ్గజ కంపెనీలలో ఉద్యోగావకాశాలు:

TCS, Wipro, Infosys, IBM, HCL, Capgemini, Aparna Constructions, JSW, Sharp Electronics లాంటి ప్రపంచ స్థాయి కంపెనీలలో మా విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందారు.

ప్రత్యేక శిక్షణలు: మొదటి సంవత్సరం నుంచే అందించబడుతున్న సాఫ్ట్ స్కిల్స్, అనలిటికల్ థింకింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థుల ప్రొఫైల్‌ను పరిశ్రమ అవసరాలకు తగినట్లు తీదిద్దుతున్నారు. ఈ ప్రత్యేక శిక్షణలే వారి విజయ రహస్యాలు.

పరిశోధన, ఇంక్యుబేషన్, స్టార్టప్ మద్దతు: ఆవిష్కరణలకు అంకురార్పణ

PVKKIT కేవలం ఇంజనీరింగ్ విద్యను అందించడమే కాకుండా, విద్యార్థులలో ఆవిష్కరణ స్ఫూర్తిని ప్రోత్సహిస్తోంది.

- ATAL ఇంక్యుబేషన్ సెంటర్: AICTE అనుమతితో ఏర్పాటు చేసిన ATAL ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను వ్యాపారంగా అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశాలు పొందుతున్నారు.
- ఎంటర్‌ప్రెన్యూర్ క్లబ్స్ & మిని ప్రాజెక్ట్ సెల్స్: కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్ క్లబ్స్ మరియు మినీ ప్రాజెక్ట్ సెల్స్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు చిగురించేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు.
- పేటెంట్ & ట్రేడ్‌మార్క్ గైడెన్స్: విద్యార్థుల ఆవిష్కరణలకు పేటెంట్ & ట్రేడ్‌మార్క్ గైడెన్స్ అందిస్తూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని మార్గనిర్దేశం చేస్తున్నారు.

అత్యాధునిక క్యాంపస్ విశేషాలు

ఒక విద్యార్థికి కావలసిన సంపూర్ణ విద్యా వాతావరణాన్ని PVKKIT అందిస్తుంది.

- అత్యాధునిక ల్యాబ్‌లు: ఆధునిక పరికరాలతో కూడిన ల్యాబ్‌లు, విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తాయి.
- డిజిటల్ క్లాస్‌రూమ్‌లు: ఇంటరాక్టివ్ లెర్నింగ్ కోసం డిజిటల్ తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి.
- డిజిటల్ లైబ్రరీ: లక్షలాది పుస్తకాలతో కూడిన విశాలమైన డిజిటల్ లైబ్రరీ, విద్యార్థుల విజ్ఞాన దాహాన్ని తీరుస్తుంది.
- ఇంటర్నెట్ - ఆధారిత టెక్నాలజీ శిక్షణలు: నిరంతరం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటర్నెట్ - ఆధారిత శిక్షణలు అందిస్తారు.

అందిస్తున్న కోర్సులు (B.Tech)

Main Campus
- CSE - 180 సీట్లు
- ECE - 120 సీట్లు
- CIVIL - 60 సీట్లు
- EEE - 60 సీట్లు
- MECHANICAL - 60 సీట్లు

Off Campus (PVKKOC):
- CSE - 180 సీట్లు
- CSG - 60 సీట్లు
- ECE - 60 సీట్లు
- CSM (AIML) - 60 సీట్లు
- BCA - 60 సీట్లు
- MBA - 180 సీట్లు
- MCA - 180 సీట్లు

★ ఈ ఏడాది AP EAPCETలో మొదటి ఆప్షన్‌గా PVKK & PVKKOC ఎంచుకోండి!
★ కలలు కన్న ప్రతిభకు గమ్యమవుతున్న మార్గం - పీవీకేకే ఇన్‌స్టిట్యూట్!

ఆడ్మిషన్ల కోసం సంప్రదించండి:
Website: https://www.pvkkit.ac.in
Phone: 9550616861, 8886630031
Location: NH-44, Sanapa Road, Rudrampeta, Anantapur, Andhra Pradesh.

ADVERTISEMENT

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

సమ్మె వీడి.. విధుల్లోకి కార్మికులు

మోటార్లు ఆన్ చేస్తున్న కార్మికులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు ఎట్టకేలకు 97 రోజులుగా చేస్తున్న సమ్మెను వీడి విధుల్లో చేరారు. శనివారం కళ్యాణదుర్గం నీటి పథకం పంప్ హౌస్ వద్ద మోటార్లు ఆన్ చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. గుత్తేదారు శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో జిల్లా అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని చరవాణి ద్వారా హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కుంగిన వంతెనకు మరమ్మతులు

ఉరవకొండ: విడపనకల్లు మండలం పీకలగురికి వెళ్లే ప్రధాన రహదారిలో కొన్నాళ్ల కిందట కురిసిన భారీ వర్షాలకు వంకపై ఉన్న వంతెన కుంగి, మధ్యలో పెద్ద రంధ్రం ఏర్పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సుమారు నెల రోజులుగా వాహనదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు మరమ్మతులు చేయాలని సర్పంచి పద్మావతికి సూచించారు. దీంతో శనివారం ఆమెతో తెదేపా నాయకులతో కలిసిన పొక్లెయిన్, ట్రాక్టర్లతో సాయంతో కంగిన వంతెనకు మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు శ్రీనివాసరావు, వన్నూరుస్వామి, శివ, మాజీ సర్పంచి యోగీశ్వర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ ఇందిరానగర్ బీసీ వసతిగృహం వద్ద నీరు నిలుస్తుండటంతో రాకపోకలకు కష్టంగా మారింది. నీరు మురుగు కేలా చూడండి. -మనోహర్, ఉరవకొండ

సమాధానం: పరిశీలించి, నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకుంటాం. -గౌస్‌సాహెబ్, పంచాయతీ కార్యదర్శి, ఉరవకొండ

- న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: రాళ్లనంతపురంలో తాగునీరు వదలకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే గ్రామస్థుల దాహార్తిని తీర్చాలి. - రాము, స్థానికుడు.

సమస్య: రాళ్లపల్లిలో ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. - గ్రామస్థుడు గంగప్ప.

సమాధానం: రెండు గ్రామాల్లోని సమస్యలు పరిశీలించి, ఉన్నతాధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటాం. - అశ్వర్థరెడ్డి, కార్యదర్శి, రాళ్లనంతపురం

- న్యూస్‌టుడే కంబదూరు

రైతుల మల్లగుల్లాలు!

మిరప సాగుపై అనాసక్తి.. కందివైపే మొగ్గు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ వ్యవసాయ డివిజన్‌లో అత్యధిక మంది రైతులు కంది సాగుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. మూడేళ్ల కిందటి వరకు వేరుసెనగ, మిరప పంటలు ఎక్కువగా సాగుచేసే వారు. ఈ పంట సేద్యానికి పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గడంతోపాటు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు క్రమంగా సాగును తగ్గిస్తూ వస్తున్నారు. దీనికితోడు కంది సాగు ఆశాజనకంగా ఉండటంతో పాటు ఉత్పత్తులకు మంచి ధర వస్తుండటంతో ఎక్కువ మంది రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు.

పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువ

గతేడాది నాలుగు మండలాల్లో

ఉరవకొండ మండలం మోపిడి వద్ద సాగైన కంది

93117 ఎకరాల్లో కంది సాగైంది. అదే ఈసారి 4 లక్షల ఎకరాలకు పెరగనుందని వ్యవసాయ అధికారుల అంచనా వేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటికే ప్రైవేటు దుకాణాల్లో ఎక్కువ మొత్తంలో కంది విత్తనాల అమ్మకాలు జరిగాయి. కేవలం ఈ డివిజన్‌లోనే ఇప్పటికే సుమారు రూ.3 కోట్ల విలువైన కంది విత్తనాలు విక్రయించినట్లు సమాచారం. మరికొందరు రైతులు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా విత్తనాన్ని కొనుగోలు చేశారు. ప్రతిపేట హెచ్చెల్సీ, జీబీసీ, హంద్రీనీవా ప్రధాన కాలువల ఆయకట్టులో మిరప సాగు చేసే రైతు సైతం కంది సేద్యానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనితోపాటు మొక్కజొన్న కూడా 20 వేల ఎకరాల్లో సాగయ్యే వీలుంది. ఈ రెండు పంటలకు పెట్టుబడి తక్కువ.. దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి.

ప్రధాన కాలువల ఆయకట్టులో..

ఉరవకొండ నియోజకవర్గంలోని హెచ్చెల్సీ, జీబీసీ, హంద్రీనీవా ప్రధాన కాలువ కింద 50 వేల ఎకరాల్లో మిరప సాగయ్యేది. కొన్నేళ్లుగా ఇతర పంటలతో పోల్చితే మిరప దిగుబడులు తగ్గిపోయాయి. దీనికితోడు ఉత్పత్తులకు ధరలు గణనీయంగా తగ్గడంతో రైతులు నష్టపోయారు. రెండేళ్లుగా మిరప నిల్వలు శీతల గోదాముల్లో మగ్గుతున్నాయి. ఈ పరిణామాలతో గతంలో పది ఎకరాల్లో మిరప సాగు చేసే రైతులు ఒకటి రెండు ఎకరాలకే పరిమితమవుతున్నారు.

వైకాపాకు ప్రజలే గుణపాఠం చెబుతారు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం: వైకాపా అరాచక, దగాకోరు రాజకీయాలతో ఏటీకొట్టు దోచుకున్న వైకాపా నాయకుల దైర్యం ఉంటే ప్రజల్లోకి రావాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం 5వ వార్డులో తెదేపా జిల్లా మైనార్టీ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ చరిత్ర, దోపిడీపై ప్రజలు నిలదీస్తే ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు అందుతుండటే ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. తెదేపా నాయకులు హనుమంతు, వెంకటేశులు, జిలానీబాషా, పురుషోత్తం, కరెన్న, ఇనాయత్, పూజారి శివ, షబ్బీర్, కృష్ణమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మురడిలో వెలసిన శ్రీఆంజనేయ స్వామిని విప్ దర్శించుకుని పూజలు చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయనకు గ్రామపెద్దలు, అర్చకులు మంగళ స్వాగతించారు. మురడి క్లస్టర్ ఇన్‌ఛార్జి, ఎంపీటీసీ గంగధర, మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ రాము పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట సింగిల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, ఎంపీపీ స్వామి, త్రిసభ్య కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులును సన్మానించారు. మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లికార్జున, మాజీ సర్పంచి గోవిందరెడ్డి, శ్రీధరఘట్ట మల్లికార్జున పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ పాలకవర్గం ఎంపిక

లక్ష్మీనారాయణ

వేదమూర్తి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ లయన్స్ క్లబ్‌కు 2025-26 సంవత్సరానికి సంబంధించి నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేసినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా వేదమూర్తి, కోశాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్ ఎంపికయ్యారు. వీరి పదవీకాలం ఏడాదిపాటు ఉంటుంది. పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

కుటీర పరిశ్రమలతో ఉపాధి కల్పిస్తాం: అమిలినేని

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: డివిజన్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం కొండాపురం, ముద్దినాయనపల్లి, వర్లి, తూర్పుకోడిపల్లి, కాపర్లపల్లి, పి.టి.ఆర్.పల్లి, వెంకటంపల్లి గ్రామాల్లో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీఐఐసీ భూముల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయించి మహిళలకు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. స్థానిక శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వెంకటంపల్లికి చెందిన విద్యార్థిని ధరణి బీఎస్సీ నర్సింగ్‌లో చేరేందుకు ఎమ్మెల్యే రూ.25 వేలు సాయం అందించారు.

నాగలి పట్టిన ఎమ్మెల్యే: తిమ్మసముద్రం పొలాల్లో రైతులు వేరుసెనగ సాగు చేస్తుండగా ఎమ్మెల్యే వారితో కలిసి కొద్దిసేపు పనులు చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, రామాంజినప్ప, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి నాగలి పట్టిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: కొలగానహళ్లి సర్పంచి మామ అనంతరాజుపై మైలాపురంలో ఇటీవల జరిగిన దాడి కేసులో చింతకుంట విజయకుమార్ అలియాస్ విజయకుమార్ రెడ్డిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను రాయదుర్గం కోర్టులో హాజరుపర్చగా.. జడ్జి రిమాండ్ విధించినట్లు ఎస్సై నబీరసూల్ తెలిపారు. ఇరువర్గాల వారు దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

కులం పేరుతో దూషించాడని ఫిర్యాదు

సెట్టూరు, న్యూస్‌టుడే: సెట్టూరు మండలం బచ్చేహళ్లికి చెందిన చిన్నమారెప్ప తనను కులం పేరుతో దూషించాడని బోయ భీమలింగప్ప శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. విచారించి కేసు నమోదు చేస్తామని ఆయన వివరించారు.

గోవుల అక్రమ రవాణాను అరికట్టండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పరిసరాల్లో గోవుల అక్రమ రవాణాపై పోలీసులు దృష్టి సారించి నిందితులపై కేసులు నమోదు చేయాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, గోరక్షక దళం కన్వీనర్ ప్రశాంత్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం వారు మాట్లాడారు. గోవుల అక్రమ రవాణాకు స్థానికంగా కొందరు సహాయ, సహకారాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ కోశాధికారి మల్లికార్జున, పేర్మి శ్రీనివాసులు, సనాతన హిందూ సేవా సమితి అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి వెంకటేశులు, అంజన్‌కుమార్, ఆర్టిస్ట్ నాగరాజు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ పరికరాలు తాకితే షాక్!

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బోరంపల్లిలోని పలు ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు షాక్ కొడుతున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గంగవరంలో కొత్త విద్యుత్తు లైన్ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో 11 కేవీ తీగలు సింగిల్ ఫేస్‌తోపాటు కలిసి ఉండడంతోనే ఈ సమస్య నెలకొందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఇళ్లల్లో ఏ ఎలక్ట్రికల్ పరికరాన్ని తాకినా.. చరవాణికి ఛార్జింగ్ పెట్టినా షాక్ తగులుతుందని వాపోయారు. స్విచ్ ఆఫ్ చేసినా బల్బులు, ఫ్యాన్లు అలాగే ఉంటున్నాయన్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ గ్రామీణ ఏఈ రాము 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని, గ్రామానికి వెళ్లి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వెంగమనాయుడు ఆశయాలు కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పేదల కోసం ఉద్యమాలు చేసిన కామ్రేడ్ వెంగమనాయుడు ఆశయాలు కొనసాగిద్దామని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కార్యాలయంలో వెంగమనాయుడు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఓంకార్, నాగరాజునాయక్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు హనుమంతు, జయరాములు, గోపాల్, రామకృష్ణ, ఈరన్న పాల్గొన్నారు.

విశ్రాంత హెచ్‌ఎంకు నివాళి

కుందుర్పి, న్యూస్‌టుడే: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, సీపీఐ సీనియర్ నాయకుడు నాగరాజ శ్రాస్త్రి(86) అనారోగ్యంతో శుక్రవారం బెంగళూరులో మృతిచెందారు. శనివారం కుందుర్పిలోని నివాసంలో ఆయన మృతదేహానికి శిష్యులు, గ్రామస్థులు నివాళి అర్పించారు. పలు ఉద్యోగ సంఘాల నాయకులు, సీపీఐ నాయకులు సంతాపం ప్రకటించారు.

ఏఎన్‌ఎంకు అవార్డుతో ప్రశంసలు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వెంకటంపల్లి ఏఎన్ఎం పద్మజ్యోతి స్థానికంగా ప్రజలకు ప్రతిరోజు అందుబాటులో ఉండి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించినందుకు జిల్లా అధికారులు గుర్తించారు. 'ప్రపంచ జనాభా దినోత్సవం' సందర్భంగా అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక వైద్యులు తేజస్వి, సర్దార్ వలి, లక్ష్మీదేవి, గురుప్రసాద్, నాగశంకర్, సుశీలమ్మ, సత్యనారాయణ తదితరులు ఏఎన్‌ఎంను అభినందించారు.

అంతటా గుంతలు.. ప్రయాణమెలా?

కంబదూరు మండల కొత్తపల్లి, జెక్కిరెడ్డిపల్లి, ఓబుగాని పల్లి గ్రామాలకు వెళ్లే దారిలో గుంతలతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ద్విచక్రవాహనాలు వెళ్లాలన్నా కష్టంగా మారింది. కొన్నేళ్ల నుంచి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయలేదు. దీనికి తోడు ములుపుల వద్ద కంపచెట్లు ఏపుగా పెరగడంతో అటువైపు నుంచి వచ్చే వాహనాలు కనపడక ఎన్నోసార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి దారికి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంబదూరు.

గుంతలేర్పడిన కొత్తపల్లి రోడ్డు ఇదే

కుళాయి ఏర్పాటు చేయండి

రాయదుర్గం పట్టణంలోని ఆత్కూరు వీధి నుంచి కొండకు వెళ్లే దారిలో కడి వైపున ఉన్న నీటి ట్యాంకుకు కుళాయిలు లేవు. దీంతో ట్యాంకు నిండిన తర్వాత నీరు వృథా అవుతోంది. దీంతో ట్యాంకు నిండిన కొద్ది సేపటికే ఖాళీ అవుతోంది. ట్యాంకుకు కుళాయిలు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. పట్టించుకునే వారే కరవయ్యారు. ఈ విషయమై ఫిట్టర్ జగన్నాథ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ట్యాంకుకు కొత్త కుళాయిలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

చెత్త దిబ్బ తొలగించరూ..!

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా, రూరల్ సర్కిల్ కార్యాలయం వెనుక ఖాళీ మద్యం సీసాలు, చెత్తచెదారం వేస్తుండటం తో మినీ డంపింగ్ యార్డుగా మారింది. ఇక్కడే వివిధ కేసుల్లో పోలీసులు పట్టుకున్న పెద్ద వాహనాలు కూడా నిలిపారు. చిన్నపాటి మంటలు చెలరేగినా పెను ప్రమాదం జరుగుతుంది. ఈ విషయంపై మున్సిపల్ పారిశుద్ధ్య అధికారి ఆలీఖాన్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిశీలించి చెత్తను తొలగిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద చెత్తదిబ్బ

స్నానాల గదిలో స్పృహ తప్పిన బాలికలు!

ఉరవకొండ, న్యూస్‌టుడే: స్నానానికి వెళ్లిన ముగ్గురు బాలికలు స్పృహ తప్పిన ఘటన ఉరవకొండలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు ద్వారా తెలిసిన వివరాలిలా.. పట్టణంలోని రంగావీధిలో నివాసం ఉంటున్న శివశంకర్ ఇంట్లో పదేళ్లలోపు ఉన్న ముగ్గురు కుమార్తెలు శ్రవంతి, లలిత, వారి అన్న కూతురు శిల్ప శనివారం ఉదయం స్నానం చేయడానికి స్నానపు గదిలోకి వెళ్లారు. వేడి నీటి కోసం గీజర్ వేసుకున్నారు. స్నానాల గదికి వెంటిలేటర్ లేకపోవడంతో సరైన వెలుతురు, గాలి లోనికి రాలేదు. ఈ క్రమంలో గీజర్ నుంచి వచ్చిన వేడి నీటినుంచి వచ్చిన పొగకు పిల్లలు స్పృహ కోల్పోయారు. స్నానానికి వెళ్లిన వారు ఎంతకూ రావడం లేదని గుర్తించిన కుటుంబ సభ్యులు తలుపులు ధ్వంసం చేసి, వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి నీటి ఆవిరి పీల్చుకోవడంతో స్పృహ కోల్పోయారని, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు తెలిపారు.

నియంత్రిక ధ్వంసం.. రాగి తీగ చోరీ

కణేకల్లు, న్యూస్‌టుడే: గనిగెరగేటు సమీపంలో పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి 50 కేజీల రాగి తీగను చోరీ చేశారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కణేకల్లు క్రాసింగ్- బళ్లారి ప్రధాన దారి పక్కనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జేఎల్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ రాగి తీగ విలువ రూ.60 వేల వరకు ఉంటుందని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

గోపుర కలశ స్థాపం..

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: కుడ్లూరు పంచాయతీ పరిధిలో దొడ్డల కాలంలో నిర్మించిన ఈశ్వర దేవాలయ గోపుర కలశ స్థాపాన్ని గుర్తు తెలియని దుండగులు నాలుగు రోజుల కిందట చోరీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవరు దుర్మరణం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: శనివారం తెల్లవారు జామున డి.హీరేహాళ్ మండల సమీపం జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి రోడ్డు పక్కన మట్టి దిబ్బలను ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. ఇద్దరికి గాయపడ్డారు. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి కథనం ప్రకారం.. కర్ణాటకలోని బీజాపూర్ జిల్లా తాళ్లపుడికి చెందిన అనిల్(29) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. శుక్రవారం రాత్రి మేనల్లుడు శ్రావణ్‌కుమార్, స్నేహితుడు నింగప్పతో కలిసి కారులో బెంగళూరుకు బయలుదేరాడు. కారు రోడ్డుపై వెళ్తుండగా శనివారం తెల్లవారుజామున అదుపు తప్పి బోల్తాపడింది. అనిల్‌కు తీవ్ర గాయాలవడంతో స్థానికులు బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కారులోని ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అనిల్

క్రైం కార్నర్

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

కణేకల్లు: తుంబిగనూరులో అప్పుల బాధతో పురుగుమందు తాగిన రైతు రామకృష్ణ(44) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామకృష్ణ తమకున్న ఒక ఎకరాతోపాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఆయన భార్య ఎల్లమ్మ నాలుగేళ్ల కిందట అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం, వ్యవసాయం కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. భార్య లేదనే బాధతోపాటు, పంటలు సక్రమంగా పండక మనస్తాపానికి గురైన రామకృష్ణ శుక్రవారం ఇంట్లో పురుగుమందు తాగాడు. తల్లిదండ్రులు ఇతడి మృతితో మానసిక వైద్యం ఉన్న పిల్లలిద్దరు విలపించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రామకృష్ణ

కొడుకులు ప్రయోజకులు కాలేదని...

ఉరవకొండ: కొడుకులు ప్రయోజకులు కాలేదని ఓ వృద్ధ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నెహ్రూనగర్‌కు చెందిన హజరతయ్య(55) సిమెంటు రింగులు తయారు చేయించి విక్రయిస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతడికి ముగ్గురు కొడుకులు, కూతురు. వారిలో ఒక కొడుకు, కూతురుకు వివాహలయ్యాయి. హజరత య్యకు కొన్నాళ్లుగా ఆరోగ్యం సరిగా లేకపోగా, కొడుకులు ప్రయోజకులు కాలేదని తరచూగా మనస్తాపానికి గురయ్యేవాడు. శనివారం ఇంట్లోని ఓ గదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులుకు సమాచారం ఇచ్చారు.



హజరతయ్య

సాగుతున్న మహారథ యాత్ర

వ్రతం ఆచరిస్తున్న భక్తులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విడపనకల్లు(ఉరవకొండ): విడపనకల్లు మండలం గడేకల్లులో వెలసిన శ్రీ సాయంకాల వేములవాడ భీమలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన మట్ట పూజలున్నాయి. అనంతపురం, కర్నూలు, బళ్లారి జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన భక్త జనం స్వామి సమక్షంలో దర్శించుకునేందుకు వచ్చి రథం లాగారు.

భక్తిశ్రద్ధలతో ఏడు శనివారాల వ్రతం

కళ్యాణదుర్గం: మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతం నిర్వహించినట్లు అర్చకులు శ్రీనాథ్‌స్వామి తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామికి ...

రాయదుర్గం గ్రామీణం: మల్లాపురం సమీపంలోని కొండల్లో వెలసిన జ్వాలా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఆలయ గౌరవ అధ్యక్షులు రామమూర్తిస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు తిప్పేస్వామి, ధర్మన్న, నరసింహులు, సత్యనారాయణ, కమలాక్షుడు పాల్గొన్నారు.

నేమకల్లు ఆంజనేయుడికి ..

బొమ్మనహాళ్: నేమకల్లుఆంజనేయుడికి అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్ పూజలు చేసినట్లు ఈవో నరసింహారెడ్డి తెలిపారు.

'పీఏబీఆర్ కాలువ' షెట్టర్ పనులు పూర్తయ్యేనా?

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం మోపిడి వద్ద హెచ్చెల్సీకి గట్టు మీద ఇటీవల ప్రధాన షెట్టర్‌తో పాటు వంతెన, ఎంపీఆర్ కాలువపై గేట్ల నిర్మాణ పనులను జిల్లా అధికారులు రూ.4 కోట్లతో ప్రారంభించారు. ప్రస్తుతం లింకు కాలువ షెట్టర్, వంతెన పనులు పునాది స్థాయిలోనే ఉన్నాయి. తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదలైన మరో కొన్ని రోజుల్లో ఇక్కడికి నీరు చేరుకునే అవకాశం ఉంది. అప్పటికీ ఈ పనులు పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఎంపీఆర్ వైపు వెళ్లే గేట్ల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయి. హెచ్చెల్సీలో నీరు ఇక్కడికి చేరే లోగా ఈ రెండు పనులు నిలిచిపోనున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ అవకాశం ఉన్న మేరకు పనులు పూర్తిచేయాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు.



పునాది స్థాయిలోనే పనులు

డ్రోన్ శిక్షణతో ఉపాధి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా డ్రోన్ సాంకేతిక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు శనివారం వర్లిలో నిర్వహించిన క్షేత్రస్థాయి కార్యక్రమంలో ద్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి వికాస ఎన్నిక

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన విద్యార్థి వికాస సమాఖ్య సమావేశంలో 'నియోజకవర్గ విద్యార్థి వికాస'ను ఎన్నుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు. అధ్యక్షుడిగా సాయిశ్రీరామ్, ఉపాధ్యక్షులుగా భీమేశ్, పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా హిరణ్య, కార్యదర్శిగా భాస్కర్, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా కుమారస్వామి ఎన్నుకున్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం



కర పత్రాలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

రాయదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే ఉప సంహరించుకోవాలని కోరుతూ శనివారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, ఆ పార్టీ సభ్యులు శనివారం వినాయక కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు మధు, తిమ్మరాజు, ఓబులేషు, బాబు, సూరి, మారెన్న, మల్లికార్జున, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉరవకొండ: నివాస గృహాల్లో కొత్తగా స్మార్ట్ మీటర్లను బిగిస్తే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, ప్రతినిధి వెంకటేశ్ ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరారు. ప్రీపెయిడ్ విధానం ద్వారా విద్యుత్తు వినియోగదారులపై తీవ్ర భారం మోపనున్నారన్నారు. వేర్వేరుగా చార్జీలు ఉంటాయన్నారు.

పథకాలతోనే సర్వతోముఖాభివృద్ధి

రాయదుర్గం గ్రామీణం: ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు, యువనేత కాలవ భరత్ పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లిలో మండల కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ హను మంతు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాయదుర్గం మార్కెట్ యార్డు డైరెక్టర్ హనుమంతు, పార్టీ నాయకులు బొజ్జప్ప, సోమశేఖర్, రామస్వామి, తిమ్మారెడ్డి, వీరేశ్ స్వామి పాల్గొన్నారు.



గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

సామగ్రిని ఆలయ అధికారులకు అందజేస్తున్న దాతలు

నెట్టికంటి ఆలయానికి ఫ్యాన్లు, బల్బుల వితరణ

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి కర్నూలు నగరానికి చెందిన పల్లె జ్యోత్స్న, నరేంద్రనాథ్‌రెడ్డి దంపతులు ఆరు ఫ్యాన్లు, నాలుగు 200 వాట్ల ఎల్‌ఈడీ బల్బులను వితరణ చేశారు. శనివారం వాటిని ఆలయ ఏఈఓ వెంకటేశ్వరుడికి అందజేశారు. అర్చకులు దాతల పేరిట ప్రత్యేక అర్చన చేసి, తీర్థప్రసాదాలు అందించారు.

‘రైల్వే పాఠశాలను జాగ్రత్తగా కాపాడుకోండి’

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వే ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలను మూసేయడానికి రైల్వే బోర్డు నిర్ణయం తీసుకున్నప్పుడు తాను గుంతకల్లు డీఆర్‌ఎంగా ఉండి పాఠశాలను కాపాడానని రైల్వే బోర్డు మెంబర్ ట్రాక్షన్ విజయ్ ప్రతాప్ సింగ్ తెలిపారు. గుంతకల్లు డివిజన్ పర్యటనలో భాగంగా ఆయన శనివారం రైల్వే ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆయన్ని సత్కరించారు. పాఠశాలలో 300 నుంచి 650కి విద్యార్థుల సంఖ్య పెరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. పాఠశాలకు ఆయన రూ.25 వేలు నగదు సాయం ప్రకటించారు. తరవాత ఆయన రైల్వే స్టేషన్‌తో పాటు విద్యుత్తు లోకోషెడ్డును తనిఖీ చేశారు. రైల్వే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: గుంతకల్లులో రోటరీ స్కూల్‌కు వెళ్లే దారిలో ఉలిగమ్మ దేవాలయం దగ్గర చెత్తతో అపరిశుభ్రంగా ఉంటోంది. పశువులు చేరి చిందరవందర చేస్తున్నాయి. - **శంకర్**
సమాధానం: చెత్తను శుభ్రం చేయిస్తాం.
- **చంద్రశేఖర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్**
– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: శింగనమల మండలం తరిమెల గ్రామ పంట పొలాల్లోకి వెళ్లే పలు రోడ్లు ముళ్లపొదలతో మూసుకుపోయాయి.
- **సూర్యప్రతాప్‌రెడ్డి**
సమాధానం: పొలాల రోడ్లను ఉపాధి పథకంలో మరమ్మతు చేసేందుకు ప్రతిపాదనలు చేశాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.
సమస్య: శింగనమల మండలం ఉల్లికల్లుకు వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - **నాగభూషణ**
సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
(పై రెండు సమస్యలకు శింగనమల ఎంపీడీవో భాస్కర్ సమాధానాలు ఇచ్చారు.)
– న్యూస్‌టుడే, శింగనమల

భవనాలకు బీటలు.. పెచ్చులూడుతున్న పైకప్పులు

మరమ్మతులకు నోచుకోని క్వార్టర్లు

బీటలు బారిన కార్యాలయ భవనం

పెచ్చులూడిన పైకప్పు

గుంతకల్లు, న్యూస్‌టుడే: దెబ్బతిన్న కార్యాలయాల భవనాల్లో అధికారులు, సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహిస్తుండగా.. శిథిలావస్థకు చేరిన క్వార్టర్లలో సిబ్బంది ఉండేందుకు వీలు లేక అవి వృథాగా మారాయి. హెచ్చెల్సీ సర్కిల్ గుంతకల్లు డివిజన్ కార్యాలయం పరిస్థితి ఇది. ఇక్కడ ప్రభుత్వం 1972 సంవత్సరంలో కార్యాలయ భవనాలతో పాటు సిబ్బంది నివాసం ఉండడానికి క్వార్టర్లను నిర్మించింది. వాటిని నిర్మించినప్పటి నుంచి మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో గదులు అధ్వానంగా మారాయి. డివిజన్ కార్యాలయం ఆవరణలోనే 15 వరకు క్వార్టర్లను నిర్మించారు. మొత్తం 50 మంది వరకు సిబ్బంది ఉన్నారు.

కూలిపోయే స్థితిలో గదులు

డివిజన్ కార్యాలయాన్ని షెడ్డులో నిర్వహిస్తున్నారు. వర్షం వచ్చిన సమయంలో రికార్డులను భద్రపరచుకోవడం సిబ్బందికి కష్టంగా మారింది. ఇక రెండు సబ్‌డివిజనల్ కార్యాలయాలకు చెందిన గదుల పైకప్పులు పెచ్చులూడి పడుతుండగా.. గోడలు బీటలు వారుతున్నాయి. గదులు ఎప్పుడు కూలుతాయోనని సిబ్బంది భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడున్న 15 క్వార్టర్లు పాడైపోయాయి. ఇందులో అధికారులు జాతీయ నిర్మాణాల సంస్థకు ఇవ్వడంతో వాటిలో 5 క్వార్టర్లు మరమ్మతులు చేసుకొని నిరుద్యోగులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. మిగిలిన పది క్వార్టర్లకు మరమ్మతులు చేయకపోవడంతో సిబ్బంది వీటిలో చాలా కాలం నుంచి నివాసం ఉండలేకపోతున్నారు. ఇక కార్యాలయానికి చెందిన అతిథి గృహానికి కూడా మరమ్మతులు చేయక పోవడంతో మూతపడింది. దెబ్బతిన్న కార్యాలయాలు, క్వార్టర్ల మరమ్మతుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిబ్బంది కోరుతున్నారు.

నిధుల మంజూరుకు నివేదించాం - వెంకటరమణ, కార్యనిర్వాహక ఇంజినీరు, గుంతకల్లు డివిజన్

గుంతకల్లు డివిజన్‌లోని గుత్తి ఉప కాలువ, ఆలూరు ఉప కాలువతో పాటు గుంతకల్లు బ్రాంచి కాలువకు మరమ్మతులు చేయాల్సి ఉంది. వీటితోపాటు కార్యాలయం భవనాలు, సిబ్బంది క్వార్టర్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించాం. మొత్తం రూ.130 కోట్లు అవసరముంది. కార్యాచరణ ప్రణాళికలోనే గదుల మరమ్మతు అంశాన్ని చేర్చాం. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతాం.

కుళ్లాయిస్వామికి ప్రత్యేక ప్రార్థనలు

కొలువుదీరిన కుళ్లాయిస్వామి

గుత్తి (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పూలకుంటలో కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు గ్రామ పెద్దలు, భక్తులు నిర్వహించారు. గ్రామ సర్పంచి నగరూరు సుమలత, రాజశేఖర్, గ్రామస్థులు కుళ్లాయి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చక్కెర చదివింపులు చేశారు. వారం రోజుల పాటు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే ఆదివారం పెద్ద సరిగెత్తు ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దసరిగెత్తు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ప్యాక్షన్ గ్రామం దిమ్మగుడిలో మొహర్రంను పురస్కరించుకుని శనివారం పెద్దసరిగెత్తు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని పీర్లకు చక్కెర చదివింపులు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

గార్లదిన్నె గ్రామీణం: మండల పరిధిలోని కమలాపురం, రామదాసుపేట, గుడ్డాలపల్లి గ్రామాల్లోనూ పెద్ద సరిగెత్తు నిర్వహించి పీర్లను ఊరేగించారు. ఆదివారం జలధికి తరలివెళ్లనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

శింగనమల: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మొహర్రం సందడి నెలకొంది. భక్తులు ఆయా మకానాల వద్ద పీర్లకు మొక్కులు తీర్చుకొన్నారు.

పోరాట యోధుడు వెంగమనాయుడు

యాడికి, న్యూస్‌టుడే: పేదల సమస్యలు తీరే వరకు పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ వెంగమనాయుడని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక నారాయణస్వామి కాలనీలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాడిపత్రి: పేదల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు వెంగమనాయుడని సీపీఐ నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు చిరంజీవి, శ్రీరాములు, నాగేంద్ర పాల్గొన్నారు.

ఆర్థిక వ్యాలిడేషన్ బిల్లు రద్దు చేయాలి

గుత్తి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వ్యాలిడేషన్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడాన్ని రద్దు చేయాలని గుత్తి పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అబూబకర్ డిమాండ్ చేశారు. శనివారం గుత్తిలోని పెన్షనర్ల భవన్‌లో గుత్తి, పెద్దవడుగూరు మండలాలకు చెందిన పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లతో సహా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. నాయకులు స్వర్ణాంబ, కుళ్లాయప్ప, రామమోహన్ పాల్గొన్నారు.

పల్లకీ సేవకుడు తాత్కాలికంగా విధుల నుంచి తొలగింపు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: భక్తుల ఫిర్యాదుతో కసాపురం ఆలయంలో పల్లకీ సేవకుడు రామాంజనేయులును తాత్కాలికంగా విధుల నుంచి తొలగించినట్లు ఆలయ ఈఓ కె.వాణి శనివారం తెలిపారు. నిత్యాన్నదాన భవనం వద్ద విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన భక్తుల నుంచి విరాళం నగదు ఇవ్వగా రశీదు ఇవ్వలేదని కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. విచారణ నిమిత్తం ఉద్యోగిని పక్కన పెట్టినట్లు ఆలయ ఈఓ తెలిపారు.

తెదేపా మండల కన్వీనర్ పదవికి పోటీ

నార్పల, న్యూస్‌టుడే: నార్పల తెదేపా మండల కన్వీనర్ పదవికి తీవ్ర పోటీ నెలకొంది. శనివారం బి.పప్పూరులో ఎన్నికల పరిశీలకుడు వెంకటేశ్ మండల కన్వీనర్ పదవికి దరఖాస్తులు ఆహ్వానించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 20 మంది ఆశావాహులు దరఖాస్తులు ఇచ్చారు. ఎంపిక విషయంలో పార్టీ శ్రేణులు ఏకతాటిపైకి రాకపోవడంతో అధిష్ఠానానికి పంపి సమర్థవంతమైన నాయకుడిని ఎంపిక చేస్తామని తెలిపారు. నాయకులు వెంకట నరసానాయుడు, ఆంజనేయులు, రంగారెడ్డి, ప్రతాప్‌చౌదరి, బాబు, ఎర్రి నాగప్ప, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

భూములు కాపాడాలంటూ మంత్రికి రైతుల వినతి

గుంతకల్లు: మంత్రికి సమస్య విన్నవిస్తున్న రైతులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే బైపాస్‌లైన్ పేరుతో తమ భూములు తీసుకుంటే వలసలు వెళ్లాల్సి వస్తుందని రైతులు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఎదుట వాపోయారు. మంత్రి శనివారం గుంతకల్లుకు వచ్చిన సందర్భంగా తెదేపా నాయకుడు కోడెల చంద్రశేఖర్, రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే గుంతకల్లు శివారులో బైపాస్‌లైన్ పనులను చేపట్టి రైతుల భూములను తీసుకున్నారు. ఇప్పుడు నక్కనదొడ్డి - బంటనహాల్ స్టేషన్ల మధ్య నక్కనదొడ్డి, తిమ్మాపురం, గుంతకల్లు, దోనిముక్కల తదితర గ్రామాల మీదుగా బైపాస్‌లైన్ నిర్మించడానికి రైల్వే అధికారులు సర్వే చేపట్టి పొలాల్లో హద్దులు ఏర్పాటు చేస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకోండి

కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పరిశ్రమలు లేని కారణంగా యువత ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, జేవీవీ నాయకులు గంగాధర్, డాక్టర్ ప్రభాకర్, చంద్రశేఖర్, లింగమూర్తి మంత్రికి తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు.

తాడిపత్రి: తాడిపత్రి మీదుగా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని భాజపా నాయకులు రామాంజనేయులు, గంగాధర్ కోరారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మకు వినతిపత్రం అందజేశారు.

గుంతకల్లు గ్రామీణం: కేంద్ర భారీ పరిశ్రమల సహాయ శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ శనివారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయన పేరిట ప్రత్యేక అర్చన చేసి స్వామి వారి శేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈఓ కె.వాణి, ఏఈఓ వెంకటేశ్వరుడు, అర్చకులు పాల్గొన్నారు.

కష్టపడే వారికే పదవులు

గుంతకల్లు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే వారికే పదవులు వరిస్తాయని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ అన్నారు. గుంతకల్లు పట్టణంలోని తిలక్‌నగర్‌లో ఉన్న నామాలసెట్ కల్యాణ మండపంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ సమన్వయంతో ముందుకు సాగుతోందన్నారు.

మందులు ఇవ్వలేదని వాగ్వాదం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రోగికి మందులు ఇవ్వకుండా మోసం చేశారని వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం రామాపురానికి చెందిన కబీర్ కడుపు నొప్పితో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా వైద్యులు మందులు రాసిచ్చారు. వాటిని రోగి బంధువులు కొనుగోలు చేసి సిబ్బందికి అందజేశారు. ఆ మందులు గుట్టుచప్పుడు కాకుండా తిరిగి ఔషధ దుకాణంలో విక్రయిస్తుండగా కబీర్ బంధువులు పట్టుకున్నారు. ఆపదలో ఆసుపత్రికి వస్తే రోగికి ఇవ్వాల్సిన మందులు మళ్లీ దుకాణంలో విక్రయించడంపై వైద్య సిబ్బందిని నిలదీశారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు.

18న మెగా క్రికెట్ టోర్నీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని జంతలూరులో ఈనెల 18 నుంచి దాతల సహకారంతో జిల్లా స్థాయి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మొదటి బహుమతి రూ.1.5 లక్షలు, ద్వితీయ రూ.75 వేలు అందిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 16లోపు 99630 12846 నంబరును సంప్రదించాలన్నారు.

రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. ఏఎఫ్‌ఈకో కంపెనీ వారు ప్రణాళికలో భాగంగా రైతులకు స్ప్రేయర్లు, విత్తన, కలుపుతీసే యంత్రాలు పంపిణీ చేశారు. రైతులు వ్యవసాయ యంత్రాలతో పంటలు సాగుచేస్తే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేసే అవకాశం ఉందన్నారు. శాస్త్రవేత్తలు సుధారాణి, శశికళ, మాధవి, చందన, రైతులు పాల్గొన్నారు.

మలుపులో జాగ్రత్త

పామిడమ్మ వీధి నుంచి ప్రధాన రహదారికి వెళ్లే మలుపు వద్ద మురుగు కాలువపై పైకప్పు లేదు. దీంతో మలుపు వద్దకు రాగానే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు కాలువలో పడే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువపై పైకప్పు నిర్మించాలని వారు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పామిడి

నిరుపయోగంగా నీటి ట్యాంకు

పామిడి పట్టణంలోని పామిడమ్మ గుడి సమీపంలోని ఎస్సీ కాలనీలో నీటి ట్యాంకు కొన్ని నెలలుగా నిరుపయోగంగా దర్శనమిస్తోంది. కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకుకు అనుసంధానం చేసిన మోటార్ పనిచేయలేదని మరమ్మతులకు తీసుకెళ్లిన పంచాయతీ సిబ్బంది ఇప్పటికీ అమర్చలేదని స్థానికులు వాపోయారు. దీంతో ట్యాంకు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ట్యాంక్‌ను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పామిడి

కోతకు గురై.. ఆరేళ్లు

గొల్లలదొడ్డి నుంచి వైటీ చెరువుకు వెళ్లే రోడ్డు శిథిలమై కంకర తేలి అధ్వానంగా ఉంది. వంతెన పూర్తిగా శిథిలమైంది. వర్షాకాలంలో వంతెనపై వెళ్లాలంటేనే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. వరద ఉద్ధృతి ఎక్కువైతే రాకపోకలు స్తంభించిపోతాయి. అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

స్తంభించిన మురుగు

బేతాపల్లిలో మురుగుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ఎయిడెడ్ పాఠశాల వద్ద రోడ్డుపై మురుగు పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదు. అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బేతాపల్లి(గుత్తి గ్రామీణం)

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రతాప్‌సింగ్

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం రైల్వే బోర్డు అదనపు సభ్యుడు ప్రతాప్‌సింగ్ ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వెబ్‌టెక్ సొల్యూషన్స్ సంస్థ అరకోటి ఖర్చు చేసి 70 కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేసింది. ఈ ల్యాబ్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రతాప్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థను అభినందించారు. కంప్యూటర్లను చక్కగా వినియోగించుకుని విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంతకల్లు డీఆర్‌ఎం చంద్రశేఖరగుప్తా, స్థానిక సీనియర్ డీఎంఈ ప్రమోద్, వెబ్‌టెక్ సంస్థ ప్రతినిధి రజనీశ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యుడు విజయభాస్కర్, హెచ్.ఎం.సుంకన్న పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా జిల్లా ఇన్‌ఛార్జి అధికారి విష్ణు తెలిపారు. మండలంలోని కల్లూరులో శనివారం పర్యటించారు. శుక్రవారం డెంగీతో మృతిచెందిన చాందిని (23) ఇంటికి వెళ్లి, ఆమె భర్తతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జ్వరాలపై సర్వే, రక్త పరీక్షలు చేశారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేయకుండా చూడాలని, వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలని సూచించారు. వైద్యురాలు మంజుల, సీహెచ్‌వో లోకనాథ్ పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు.. అన్నదాతల ఆందోళన

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: అరకొర వర్షాలకు సాగుచేసిన పంటలు ప్రస్తుతం ఎండుముఖం పట్టాయి. మండలంలోని క్రిష్టిపాడులో రైతు దస్తగిరయ్య రెండున్నర ఎకరాలను కౌలుకు చేయగా, జాకీర్‌హుస్సేన్ రెండెకరాల్లో కొర్రపంట సాగు చేశారు. వరుణుడు కరుణించక పోవడంతో ఎండిపోయే స్థితికి వచ్చింది. ప్రస్తుతం మోస్తరు వర్షం కురిసినా పంటలు కుదుట పడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముప్పాలగుత్తి, బుర్నాకుంట గ్రామాల్లో కూడా పంటలు ఎండుముఖం పట్టడంతో రైతులకు నష్టాలను తెచ్చిపెట్టనున్నాయి.

బెట్టింగ్ యాప్‌ల జోలికెళ్లొద్దు: ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: యువత బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లరాదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచించారు. శనివారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది యువత బెట్టింగ్ మాఫీయా ఉచ్చులో పడుతున్నారన్నారు. బెట్టింగ్ జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల నుంచి బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడరాదని హితవు పలికారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు డ్రైవర్ల దుర్మరణం

విజయభాస్కర్‌రెడ్డి

యాడికి, న్యూస్‌టుడే: గుత్తి, యాడికి మండలాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు డ్రైవర్లు మృతిచెందారు. కడప జిల్లా సింహాద్రిపురం మండలం బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన విజయభాస్కర్‌రెడ్డి (43) లారీ డ్రైవరుగా పని చేసేవాడు. నంద్యాల జిల్లా ప్యాపిలి సమీపంలోని ఓ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లారీకి వారం రోజుల కిందట డ్రైవర్‌గా వెళ్లాడు. శుక్రవారం రాత్రి డ్యూటీ దిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. మార్గమధ్యలో యాడికి మండలంలోని చందన వద్ద మలుపును గమనించక అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లోని రాళ్లపై పడి మృతిచెందాడు. శనివారం ఉదయం అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ ఈరన్న ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అతని భార్య అమరావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుత్తి: మండలంలోని కరిడికొండ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతిచెందాడు. హైదరాబాదుకు చెందిన మునీర్ (45) ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సుకు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బెంగళూరుకు వెళ్తుండగా మార్గమధ్యలో కరిడికొండ వద్ద బస్సు టైర్ పంక్చర్ అయ్యింది. టైరు మారుస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడ్డాడు. ప్రయాణికులు అతన్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

లక్ష్మీనారాయణ

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు, రైల్వే గుత్తేదారు లక్ష్మీనారాయణ (75) అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు శనివారం గుంతకల్లుకు తీసుకొచ్చారు. రైల్వే గుత్తేదారుగా ఆయన మంచిపేరు సంపాదించుకున్నారు. ఆయన మృతికి పట్టణ తెదేపా నాయకుడు ఆనంద్ సంతాపం తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

జూదరుల అరెస్టు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని కమలాపురం సమీపంలో జూద స్థావరంపై శనివారం దాడిచేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై గౌస్‌బాషా తెలిపారు. సమాచారం రావడంతో సిబ్బందితో దాడిచేసి వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.28,500 నగదుతో పాటు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పత్తి రైతుకు కష్టకాలం

వాన జాడలేక మొక్కలు ఎండుముఖం

పత్తి పంటను తొలగిస్తున్న రైతులు

యాడికి, న్యూస్‌టుడే: వానల్లేక రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. పంటకు నీరు పెట్టే మార్గం లేక వేసిన పంటను తొలగించాల్సిన దుస్థితి తలెత్తిందని వాపోతున్నారు. ఓ రైతు దిక్కుతోచక పంటను ట్రాక్టరుతో దున్నేస్తున్నాడు. కనుచూపు మేరకు వర్షం జాడ కానరాకపోవడంతో బరువెక్కిన గుండెతో పంటను తొలగించాడు. ఇప్పటికే ఎకరాకు దున్ను, విత్తనం, కలుపు తదితరాలకు రూ.12 నుంచి రూ.16 వేల వరకు ఖర్చు పెట్టారు. ఇప్పుడా పెట్టుబడి నష్టపోవాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఉంటే మరింత నష్టం వాటిల్లుతుందని ఈ పంటను తొలగించి ఇతర పైరు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా అందించి పత్తికి పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

ఐదువేల ఎకరాల్లో సాగు..

మండలంలోని వివిధ గ్రామాల్లో దాదాపు ఐదు వేల ఎకరాలకు పైగా పత్తి విత్తారు. అధిక శాతం నిట్టూరు, కొత్తపల్లి, చిక్కేపల్లి, కమలపాడు, గుడిపాడు గ్రామాల్లో పంట వేశారు. గత నెలలో వర్షం కురవడంతో రైతుల మోములో చిరునవ్వు కనిపించింది. వెంటనే పత్తి విత్తుకున్నారు. విత్తనం మొలకెత్తాక వర్షం జాడలేకుండా పోయింది. నెల దాటినా చినుకు లేకపోవడంతో మొక్క ఎదుగుదల నశించిపోయింది. మండల వ్యాప్తంగా జూన్ నుంచి ఇప్పటిదాక సాధారణ వర్షపాతం సైతం నమోదుకాలేదని వ్యవసాయ సిబ్బంది తెలిపారు.

నెలాఖరు వరకు ఆగాలి..

- వెంకటరాముడు, సహాయ వ్యవసాయ సంచాలకులు, గుత్తి

రైతులు పత్తి పంటను తొలగించాల్సిన అవసరం లేదు. ఇంకా వర్షాలు వచ్చే అవకాశాలున్నాయి. మొక్క పూర్తి ఎదుగుదల లేకుంటే పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 పిచికారీ చేస్తే మంచిది. తర్వాత కూడా వర్షాలు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉలవలు, జొన్నలు, రాగులు ప్రభుత్వం అందించే అవకాశాలు సూచనలు కనిపిస్తున్నాయి.

మెడికల్ సీటు ఇప్పిస్తానని మోసం..

యాడికి, న్యూస్‌టుడే: ఫిలిప్పీన్స్‌లో మెడికల్ సీటు ఇప్పిస్తానని ఓ విద్యార్థిని మోసం చేసిన ఇద్దరు నిందితులపై యాడికి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. ఫిలిప్పీన్స్ దేశంలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని విజయనగరానికి చెందిన న్యూ వే ఎడ్యుకేషన్ సంస్థ యజమానులు సరితి రామారావు, సరితి గణేశ్ యాడికికి చెందిన యజ్దానిబాష (బాబా) కూతురు వి.ఆరిఫాతో మూడేళ్ల కిందట రూ.6.7లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందుకుగాను రూ.3.30 లక్షలు ఇప్పించుకున్నారు. విద్యా సంవత్సరం దాటినా అడ్మిషన్ చేయించలేదు. బాబా పలుమార్లు వారిని సంప్రదించినా ఫలితం లేకపోయింది. ఒత్తిడి చేయగా ఇతర విద్యార్థినికి చెందిన అడ్మిషన్ నంబరుతో ఆరిఫాకు ఫిలిప్పీన్స్‌లో సీటు ఇచ్చినట్లు నమ్మించారు. దీనిపై బాబా ఆరా తీయగా ఎటువంటి అడ్మిషన్ జరగలేదని, నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చారని తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు సొమ్ము వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేయగా సదరు సంస్థ నిర్వాహకులు రూ.లక్ష తిరిగి ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదుతో సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మూడేళ్ల నుంచి పోలీసుల చుట్టూ తిరగగా ఇప్పుడు కేసు నమోదు చేశారని బాధితుడు వాపోయారు.

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమని అందుకు అనుగుణంగా పథకాలను రూపొందిస్తున్నారని రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం గ్రామీణం పాపంపేట, విద్యారణ్యనగర్‌లో సుపరిపాలనతో తొలి అడుగు-ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంచారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి చల్లా జయకృష్ణ, నాయకులు గోవిందరాజులు, రామాంజనేయులు, శ్రీరాములు, మహమ్మద్ ఫిరోజ్, చిరంజీవి, తిరుపాల్, హరి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్తు తీగలను కమ్మేసి.. ప్రమాదాలు రాజేసి

నగరంలోని పట్టు పరిశ్రమశాఖ కార్యాలయం నుంచి బుడ్డప్పనగర్‌కు వెళ్లే దారిలో విద్యుత్తు తీగలను చెట్టు కొమ్మలు, తీగలు కమ్మేశాయి. నిత్యం వందల సంఖ్యలో పాదచారులు, వాహనదారులు, వ్యవసాయశాఖ కార్యాలయ ఉద్యోగులు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. గాలి వీచిన సమయంలో నిప్పురవ్వలు వస్తున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు. - **న్యూస్‌టుడే, కమలానగర్**

రహదారుల నిర్వహణేదీ?

● తోపుడు బండ్ల వ్యాపారులకు ఆవాసంగా హైవే

ఆజాద్‌నగర్, న్యూస్‌టుడే: రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రధాన రహదారులు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. నగరం మీదుగా వెళ్లే జాతీయ రహదారిని ప్రారంభించిన రెండేళ్లలోనే కాలిబాటలు అధ్వాన స్థితికి చేరాయి. ముఖ్యంగా నడిమివంక ప్రాంతంలో పీటీసీ ఎదురుగా ఉన్న రహదారికి కాలిబాటలు ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడలేదు. స్థానికంగా చిన్నపాటి వ్యాపారులు కాలిబాటల ప్రాంతంలో తోపుడుబండ్లు, ఆటోలు నిలిపివేశారు. కూరగాయలను విక్రయించే వ్యాపారులు వాటి వ్యర్థాలు, ప్లాస్టిక్, చెత్తచెదారం అక్కడే పారబోస్తున్నారు. తొలగించక కాలిబాటలు వ్యర్థాలతో నిండిపోయింది. కొందరు అక్కడే మూత్ర విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతం దుర్వాసన వెదజల్లుతోంది. ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలుపుతున్నారు. పలుచోట్ల కాలిబాటలు నిర్మాణం ధ్వంసమయ్యాయి. అవన్నీ వ్యాపారులకు ఆవాసంగా మారాయి. మున్సిపల్ అధికారులు, పోలీసులు అటు వైపు చూడటం లేదు. పీటీసీ ముందుభాగంలో సైతం పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

జాతీయ రహదారి పక్కన పార్కింగ్ చేసిన ఆటో, తోపుడు బండ్లు

చెత్తాచెదారంతో అధ్వానంగా..

నగరంలో కిలేడీలు

✦ వన్‌గ్రామ్ దుకాణంలో చోరీ చేసిన ముగ్గురు మహిళలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో మహిళా దొంగలు రెండు రోజుల క్రితం హల్‌చల్ చేశారు. వన్‌గ్రామ్ బంగారు నగల దుకాణంలోకి చొరబడి నగలను ఎత్తుకెళ్లారు. నగరంలోని కమలానగర్‌లో ఇమిటేషన్ జువెలరీ షాపులోకి కస్టమర్ల మాదిరిగా ముగ్గురు మహిళలు వెళ్లారు. నగల గురించి ఆరా తీస్తూ మాటల్లోకి దింపారు. ఈ క్రమంలో ఓ మహిళ దుకాణంలోని వన్‌గ్రామ్ గోల్డ్‌తో తయారు చేసిన రూ.50 వేలు విలువ చేసే నగలున్న పెట్టెను చోరీ చేసి దుస్తుల్లో దాచుకున్నారు. దుకాణదారులు గమనించే లోపే అక్కడి నుంచి ఉడాయించారు. చోరీకి వచ్చిన వారిలో ఓ మహిళ చంటిబిడ్డతో ఉంది. చోరీ వ్యవహారమంతా దుకాణంలో అమర్చిన సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైంది. నగలు కనిపించకపోవడంతో దుకాణదారులు మహిళల కోసం బస్టాండు, రైల్వే స్టేషన్లలో గాలించారు. ఆచూకీ లభించలేదు.

అక్టోబరు 13 నుంచి 15 వరకు ఐద్వా రాష్ట్ర మహాసభలు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 16వ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగరంలో అక్టోబరు 13 నుంచి 15 వరకు జరుగనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి సావిత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, జిల్లా కవులు, మేధావులు హాజరవుతారని తెలిపారు.

కూలేది ఖాయం..

నారాయణపురం గ్రామంలో కూలడానికి సిద్ధంగా పురాతనమైన ఇల్లు ఉంది. ఇల్లు పూర్తిగా శిథిలపై కప్పు కూలింది. గోడపై పెద్ద చెట్టు మొలచి ఉన్నది. వర్షం కురిస్తే ఏ సమయంలోనైనా ఇల్లు కూలే ఆస్కారం ఉంది. ఈ లోగా కూల్చేస్తే ఎలాంటి ప్రమాదం జరగకుండా అరికట్టవచ్చు. - **ఈనాడు అనంతపురం**

మొదలైన చిన్నపీర్ల సందడి

అనంత సాంస్కృతికం: నగరంలోని పలు ప్రాంతాల్లో చిన్నపీర్ల సందడి మొదలైంది. ప్రతిష్ఠాత్మకంగా భావిస్తూ పలు ప్రాంతాల్లో భారీసెట్టింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. తారకరామాపురం కాలనీ, బసవేశ్వర నగర్‌లో మహబూబ్ సుబహాని అల్లావలి అంగార్‌వలి డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కేఎన్ నాగరాజు ఆధ్వర్యంలో రాజకోట రూపంలో 45 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పుతో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి ఆకట్టుకుంటున్నారు.

తారకారామాపురంలో ఆకట్టుకుంటున్న సెట్టింగ్

అద్దెకు/లీజుకు వాణిజ్య స్థలం లభ్యం
ఆఫీస్ / కేఫ్ / రెస్టారెంట్ / స్టడీ హాల్ / ఇతర వ్యాపారాలకు అనువుగా
30×40 అడుగుల పరిమాణంలో ఉన్న ఓపెన్ కమర్షియల్ ప్లాట్, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎల్ఐజి బస్టాప్ సమీపంలో, అనంతపురం - 515001 వద్ద తక్షణ అద్దె/ లీజుకు అందుబాటులో ఉంది.
వివరాలకోసం సంప్రదించండి:
74115 43078, 96522 30269

Charvee **Walk - in**
➡ Charvee Software Training Institute
➡ **Position:** Business Development Associate
➡ **Qualification:** MBA/MCA/B.Tech. Passed out 2021-2025
➡ **Salary: 15,000/- to 25,000/- +** Incentives
➡ **Venue:** 2nd Floor, Sai Nagar, Main Road, above Punjab National Bank, Anantapur, Andhra Pradesh- 515001.
➡ **Timings:** From 14-7-25 (Monday) to 18-7-25 (Friday) 2.00 pm to 6.00 pm.
➡ **Contact us: 6305260492 7671038151**
➡ Attend the Interview with hard copy of resume

కల్లు దుకాణంలో ఆకస్మిక తనిఖీ

అనంత నేరవార్తలు: ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆధ్వర్యంలో నగరంలోని రాయల్‌నగర్‌లో నిర్వహిస్తున్న కల్లు దుకాణంపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డిపోలో కల్లును అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించారు.

కారు డ్రైవింగ్, ఫొటోగ్రఫీ, వీడియో చిత్రీకరణలో ఉచిత శిక్షణ

తపోవనం : కారు డ్రైవింగ్, వీడియో చిత్రీకరణ, ఫొటోగ్రఫీలో ఉచిత శిక్షణ గ్రామీణ నిరుద్యోగ యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ఆయా కోర్సుల్లో నెలరోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతులు ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభం కానున్నట్లు ఆమె వివరించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన గ్రామీణ నిరుద్యోగులై ఉండి 19 నుంచి 45 ఏళ్లలోపు వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్, రేషన్‌కార్డులు కూడా జతచేయాలని ఆమె సూచించారు. వివరాలకు 96188-76060 చరవాణి నంబరును సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన వారికి ఉచితంగా వసతి, భోజనం, శిక్షణ అందిస్తామన్నారు.

3న బహుజన ప్రజాప్రతినిధుల సన్మానం

రుద్రంపేట, న్యూస్‌టుడే: రిజర్వేషన్ పరిరక్షణ సమితి, ఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 3న జిల్లా కేంద్రంలో నిర్వహించే బహుజన ప్రజాప్రతినిధుల సన్మాన సభ గోడ ప్రతులను శనివారం కుల, ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోతుల నాగరాజు మాట్లాడుతూ పార్లమెంట్‌లో కులాల వారీగా జనాభా లెక్కింపుకు నిర్ణయాన్ని స్వాగతించారు.

15న ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

రుద్రంపేట: ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈనెల 15న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్నగౌడ్, జయరామప్ప తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో బాటు ప్రవేశపెట్టిన సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఆ భావం నుంచి బయటకు రావాలి

అశోక్‌నగర్: ఆడపిల్లలు అనే భావం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు బయటకు రావాలని బీసీ సంక్షేమ సాధికారత అధికారి కుష్బూ కోరారు. శనివారం అనంతపురంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం ఇదే వసతి గృహంలో చదివిన 50 మందికి 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం అభినందనీయమని తెలిపారు.

ప్రొజెక్టర్ బుక్ చేస్తే.. వాటర్ గన్ వచ్చింది

కమలానగర్: ఆన్‌లైన్‌లో ఒక్కోసారి మనం బుక్ చేసిన వస్తువుకు బదులు మరో వస్తువు పార్శిల్ ద్వారా వస్తున్న సంఘటనలు వింటున్నాం. అనంతపురంలోను అలాంటి ఘటన చోటుచేసుకుంది. రుద్రంపేట పరిధి పంతుల కాలనీకి చెందిన లక్ష్మానాయక్ అమెజాన్.ఇన్ లో రూ.31 వేలు ఖర్చుతో ప్రొజెక్టర్‌ను బుక్ చేశానని, ఈ నెల 10న పార్శిల్‌లో వచ్చిన బాక్సులో ప్రొజెక్టర్ కాకుండా కార్ వాష్ ప్లాంట్స్ క్లీనింగ్ గన్ వచ్చిందని తెలిపాడు.

ఐదేళ్లలో వైకాపా చేసింది శూన్యం

● అనంత వెంకట్రామిరెడ్డి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో రహదారులకు తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఏడాదిలో రూ.118 కోట్లతో అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేశాం. మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి కళ్లకు కనిపించడం లేదా అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం నగరం 21వ డివిజన్ మున్నానగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. రుద్రంపేట రహదారంతా మోకాలి లోతు గుంతలు పడి వాహనాలు తిరగలేని పరిస్థితి. ఈ దారిలో వందకు పైగా ప్రమాదాలు జరిగాయి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెంకట్రామిరెడ్డి పట్టించుకున్నారని మండిపడ్డారు. రాంనగర్ 80 అడుగు రహదారికి కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఏడాదిలో రహదారులన్నీ వేశాం. 2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.350 కోట్లు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం మంజూరు చేయగా, తానే నిధులు తెచ్చి పనులు చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, జిల్లా అధికారి ప్రతినిధి సరిపూటిరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నానగర్‌లో వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా **జొన్నలగడ్డ శాంతి D/o జొన్నలగడ్డ వెంకటయ్య** అను ఆమెకు షెడ్యూల్ దాఖలా స్థలము ప్రభుత్వం ద్వారా డీ పట్టా పొంది సదరు స్థలములో ఇల్లు కట్టుకొని అదే ఇంటిలో కాపురం చేయుచు తేదీ **15-12-2024**వ తేదీన పరమపదించారు. ఆమెకు భర్త, పిల్లలు ఎవరూ లేరు. [illegible] ఉన్నటువంటి మూడు సెంట్ల స్థలము అందులో ఉన్నటువంటి రెండు ఇల్లు.

Nature	Sy.No.	Extent.	Plot No.
GD.	117	0.03	51

చెక్కుబంది: తూర్పు: ప్లాట్ నెంబర్ : 116, **పడమర:** రస్తా, **ఉత్తరం:** రస్తా, **దక్షిణం:** ప్లాట్ నెంబర్: 116.

జి.రాంగోపాల్, Advocate, అనంతపురము

పేదల పక్షపాతి వెంగమనాయుడు: సీపీఐ

ఆజాద్‌నగర్: భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వారిలో కామ్రేడ్ వెంగమనాయుడు ముందువరుసలో ఉంటారని, ఆయన పేదల పక్షపాతి అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కొనియాడారు. సీపీఐ మాజీ అనంతపురం జిల్లా కార్యదర్శి, విప్లవ నాయకుడు వెంగమనాయుడి 28వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. యాడికి మండలం చీమలవాగుపల్లిలో రైతు కుటుంబంలో జన్మించిన వెంగమనాయుడు.. చిన్ననాటి నుంచే విప్లవ భావాలు ఒంటబట్టించుకున్నారన్నారు.

ఆర్ఎఫ్ రోడ్డు వేంకటేశ్వరాలయం వ్రతం నిర్వహణలో మహిళలు

వర్ణశోభితం.. గోవిందుడి వైభవం

అనంత సాంస్కృతికం: ఆషాఢమాసం పురస్కరించుకుని పలు ఆలయాల్లో శనివారం ఏడు శనివారాల వ్రతం నేత్రపర్వంగా జరిగింది. హౌసింగ్‌బోర్డు, ఆర్ఎఫ్ రోడ్డు, రాంనగర్‌లలోని లక్ష్మీవేంకటేశ్వరాలయాలు, వేణుగోపాల్‌నగర్ శిర్డీ సాయిబాబా ఆలయాల్లో వ్రతం భక్తి శ్రద్ధలతో జరిగింది.

హౌసింగ్ బోర్డు వేంకటేశ్వరాలయంలో..

వివాహిత అదృశ్యం

అనంత నేరవార్తలు: అనంతపురం నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని మదర్ థెరిసా కాలనీకి చెందిన వివాహిత అదృశ్యమైంది. ఆమె ఈ నెల 7న సాయంత్రం భర్తతో డబ్బుల విషయంలో గొడవపడ్డారు. మనస్తాపానికి గురైన మహిళ అదేరోజు ఇంటి నుంచి వెళ్లిపోయి, తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. భర్త పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశాడు.

కళల్లో రాణించాలంటే ఏకాగ్రత ముఖ్యం

అనంత సాంస్కృతికం: కళల్లో రాణించాలంటే ఏకాగ్రత ముఖ్యమని, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించి పిల్లలను ప్రోత్సహించాలని సనాతన భారతీయ నృత్య విభాగ్ సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు, హైదరాబాద్ వాసి డా. పోతిని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీనృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో టి.టి.డి కల్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగిన 'రంగప్రవేశం' కార్యక్రమానికి హాజరయ్యారు. 73 ఏళ్ల వయసులో సంధ్యామూర్తి కళాకారిణిగా వ్యవహరిస్తూ 4 తరాల వారికి నృత్యగురువుగా కొనసాగిస్తుండటం గర్వించదగ్గ విషయమన్నారు.

భరతనాట్య నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పీజీ విద్యార్థి ప్రసన్నకు ప్రథమ బహుమతి

అనంతపురం (వైద్యం): ఈనెల 5, 6 లలో మంగళగిరిలోని ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త అనాటమి వైద్యుల కాన్ఫరెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాలలో అనాటమీ పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న డాక్టర్ ప్రసన్న పాల్గొని పోస్టర్ ప్రజంటేషన్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించాడు. ప్రసన్నను శనివారం వైద్యకళశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్‌సోనియా, అనాటమి విభాగం హెచ్‌వోడీ డాక్టర్ ఉమామహేశ్వరరావుతోపాటు వైద్యులు సన్మానించి అభినందించారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన పెరగాలి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకునే పద్ధతిపై ప్రజల్లో అవగాహన పెరగాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి, న్యాయమూర్తి ఎన్.రాజశేఖర్ అన్నారు. కోర్టు ఆవరణలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 16 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మంచి మార్గమన్నారు. వీటిపై అవగాహన పెంచడానికి న్యాయ విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు కృషి చేయాలన్నారు.

ఆర్డీటీ సేవలు-సామాజిక ఆవశ్యకతపై నేడు సదస్సు

అనంతపురం విద్య: ఆర్డీటీ సేవలు- సామాజిక ఆవశ్యకత అనే అంశంపై ఈ నెల 13న చర్చా సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రచయిత డాక్టర్ శాంతి నారాయణ తెలిపారు. ఆదిమూర్తినగర్‌లోని ఉపాధ్యాయ భవన్‌లో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ఆరంభమవుతుందన్నారు. ఆర్డీటీ సంస్థ అందిస్తున్న వివిధ సేవల్లో ఒక్కో అంశంపై ఒక్కో వక్త ప్రసంగిస్తారన్నారు. అనంతరం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మేధావులు, సాహిత్యవేత్తలు, కళాకారులు ఆర్డీటీ అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం : ఎంపీ

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : జిల్లాలోని యువతకు నైపుణ్యం పెంపుతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్య లక్ష్యమని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిలోని ఆర్.కన్వెన్షన్ హాలులో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు. ముందుగా ఎంపీతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ.. విద్య, వైద్యం, క్రీడల ద్వారా యువతను ప్రోత్సహిస్తున్నామన్నారు. 25 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు వచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచే కాకుండా చిత్తూరు, కర్నూలు జిల్లాల నుంచి నిరుద్యోగ యువత 2 వేలు పైచిలుకు రాగా, వారిలో 1600 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. తొలిసారిగా 200 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడోస్థానంలో ఉందన్నారు. సంస్థ నిర్వాహకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీ తనయుడు జీవీ వీక్షిత్, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ, పక్కన కలెక్టర్ వినోద్‌కుమార్, తదితరులు

(c) eenadu

రథోత్సవంలో సౌమ్యనాథస్వామికి చేతులెత్తి నమస్కరిస్తున్న భక్తులు

రథం కదిలి.. భక్తజనం మురిసి

ఉత్సవంలో కోలాటం ప్రదర్శిస్తున్న భక్తులు

నందలూరు, న్యూస్‌టుడే: సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. తొలుత పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను కొలువు దీర్చారు. అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గోవింద నామస్మరణ మధ్య రథం ముందుకు కదిలింది. రథాన్ని లాగేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు పోటీ పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

● **రాజంపేట గ్రామీణ:** రాజంపేట మండలం తాళ్లపాకలో వార్షిక బ్రహ్మోత్సవాలను తితిదే అధికారులు శనివారం కనులపండువగా నిర్వహించారు. తొలుత శ్రీదేవి భూదేవి సమేతుడైన చెన్నకేశవస్వామిని రథంపై కొలువుదీర్చి గ్రామంలో ఉత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమాలు అలరించాయి.

అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్నిర్మాణంపై సమీక్ష

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: భారీ వరదలతో 2021 నవంబరు 19న రాజంపేట మండలం ఆకేపాడు సమీపంలోని అన్నమయ్య సాగు నీటి ప్రాజెక్ట్ కట్ట తెగిపోయింది. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వ హయాంలో పలు దఫాలుగా ప్రాజెక్ట్ పునర్నిర్మాణానికి సంబంధించి అధికారులు కాగితాల్లో కసరత్తు చేసినప్పటికీ ఎలాంటి కదలిక లేకపోయింది. కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు ఐదుగురితో కూడిన నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. సదరు కమిటీతో కడపలోని జల వనరుల శాఖ సీఈ రామచంద్రమూర్తి కార్యాలయంలో జిల్లా అధికారులు శనివారం సమీక్షించారు. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం, పైనుంచి వచ్చే వరద ప్రవాహమెంత, ప్రాజెక్టు నిర్మాణ తీరు, గేట్ల అమరిక, ఆయకట్టు, తెగిన విధానం తదితర అంశాలపై సమీక్షించారు. అదే స్థానంలో ప్రాజెక్టు నిర్మించాలా? మట్టి కట్టతోనా? కాంక్రీట్‌తోనా? గతంలో ఎన్ని గేట్లుండేవి.. ఇప్పుడు ఎన్ని ఏర్పాటు చేయాలి అనే విషయాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. నిర్మాణంలో భాగంగా జిల్లా అధికారులతో కలిసి కమిటీ బృందం అన్నమయ్య ప్రాజెక్ట్ ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించనుంది.

అన్నమయ్య జలాశయం మట్టికట్ట తెగిన ప్రాంతం (పాతచిత్రం)

అక్కడ ఛత్రమే శివుని చిత్తం

విశేషాల సమాహారంగా సిగిరి

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు మండలం తూముకుంట పంచాయతీలో వంద ఎకరాల విస్తీర్ణంలో సిగిరి వనం విస్తరించి ఉంటుంది. సుమారు 800 చెట్ల వనంలో వీర మల్లేశ్వర స్వామి కొలువుదీరినట్లు భక్తులు నమ్ముతుంటారు. స్వామికి ప్రతి రూపంగా పెద్ద గొడుగును ఏర్పాటు చేసి పూజలు చేస్తుంటారు. విశేషమేమంటే విరిగి కింద పడిన ఈ చెట్ల కొమ్మలను కూడా వంటచెరకుగా గ్రామస్థులు ఉపయోగించరు. అవి భూమిలో కలిసిపోవాల్సిందే. వనంలోని ప్రతి చెట్టును పవిత్రంగా భావించడమే అందుకు కారణం. వనంలోని చిన్న గుడిలో వీరమల్లేశ్వర స్వామికి సోమవారం పూజలు చేస్తుంటారు. ఏటా శివరాత్రి ఉత్సవాలను మాత్రం ఘనంగా నిర్వహిస్తుంటారు. సిగిరి వనం సమీపంలో ఎగువమూల పల్లెలో పెద్దగొడుగుకు గుడి నిర్మించారు. సిగిరివనం సమీపంలోని గుడ్డంకొండలో మగవాళ్లు మాత్రమే పూజలు చేస్తారు. కొండపై ఉన్న నీటి కోనలో వీరభద్రుడికి పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయని గ్రామస్థుల నమ్మకం. అందుకోసం కలిసికట్టుగా ఏటా కొండ పైకి వెళ్లే సంప్రదాయాన్ని పాటిస్తారు. సిగిరివనం ప్రాంతాన్ని పర్యాటకులు కూడా పెద్ద సంఖ్యలో సందర్శిస్తుంటారు.

పెద్ద గొడుగే ప్రత్యేక ఆకర్షణ

సిగిరి వనంలో ఉత్సవాలను కూడా ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఉత్సవాల సమయంలో భక్తులు పాదరక్షలు ధరించరు. ఎంత దూరమైనా కాలి నడకన వెళ్తుంటారు. ఉత్సవాల్లో పెద్ద గొడుగు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. గొడుగు సాగే దారిలో ముందుగా శుభ్రం చేస్తూ ఇంటింటా పూజలు చేస్తారు.

తూముకుంట సమీపంలో సిగిరి వనం

బతుకు దారి చూపిన సూర్యుడు

● మూడు మండలాల వాసుల్లో సౌర వెలుగులు
● మరో వంద మెగావాట్లతో పడిన ముందడుగు

గాలివీడు మండలం తూముకుంటలో నెలకొల్పిన సౌర విద్యుత్తు ప్లాంట్

గాలివీడు, న్యూస్‌టుడే: వాణిజ్య కేంద్రమైన గాలివీడులో సౌర విద్యుత్తు ప్లాంట్‌తో ఉపాధి అవకాలు పెరిగాయి. గత తెలుగుదేశం పాలనలో గాలివీడు మండలంలో వెలిగల్లు, తూముకుంట గ్రామాల పరిధిలో 400 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్ నెలకొల్పారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సీఎం చంద్రబాబు నాయుడు గ్రామీణులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మరో అడుగు ముందుకు వేశారు. అప్పట్లో సౌర ప్లాంట్‌కు తీసుకున్న భూమికి మరో 120 ఎకరాలు సేకరించి అదనంగా 100 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమయ్యారు.

● **స్థానికులకూ అవకాశాలు:** ప్లాంట్ విస్తరణలో భాగంగా భూసేకరణ పూర్తయింది. అభివృద్ధి పనులు ముమ్మరం చేశారు. మొత్తంగా గాలివీడు మండలంలో 500 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఏర్పడనుంది. సౌర ప్లాంట్‌లో సాంకేతిక ఉద్యోగులతో పాటు, అసంఘటిత కార్మికుల అవసరం ఏర్పడింది. నియామకాలకు స్థానికులకే ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో యువత, గ్రామస్థులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

● **చదువుల బాట పట్టిన యువకులు:** సౌర ప్లాంట్ పరిశ్రమ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు విస్తృతమయ్యాయి. ముఖ్యంగా సాంకేతిక నిపుణుల అవసరం ఏర్పడింది. అందుకు సదరు విద్య తప్పక అవసరం అవుతోంది. దీంతో చాలా మంది విద్యార్థులు ఉపాధి పొందేందుకు అనుకూలమైన కోర్సులు అభ్యసించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకోసం వెలిగల్లు, తూముకుంటతో పాటు సమీప మండలాల యువత పట్టణాలకు వెళ్తుండటం విశేషం.

చర్లపల్లి నుంచి ధర్మవరానికి ప్రత్యేక రైలు

పీలేరు, ములకలచెరువు, న్యూస్‌టుడే: చర్లపల్లి నుంచి ధర్మవరానికి ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం నుంచి ఈ రైలు రాకపోకలు సాగించనుంది. ఈ రైలు చర్లపల్లి నుంచి నల్గొండ, మిరియాలగూడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, శ్రీకాళహస్తి, రేణుగుంట, తిరుపతి, పాకాల, పీలేరు, కలికిరి, మదనపల్లె, కదిరి మీదుగా ధర్మవరం వరకు నడుస్తుంది. ఈ నెల 13, 20, 27, ఆగస్టు 3, 10, 17, 24 తేదీల్లో చర్లపల్లి నుంచి ధర్మవరం వరకు, అలాగే ఈ నెల 14, 21, 28, ఆగస్టు 4, 11, 18, 25 తేదీల్లో ధర్మవరం నుంచి చర్లపల్లికి నడుస్తుంది.

కోర్టు కానిస్టేబుళ్ల విధుల్లో నిజాయతీ కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) వెంకటాద్రి

రాయచోటి, న్యూస్‌టుడే: వృత్తిలో నైపుణ్యం సాధించడం పోలీసులకు ఎంతో కీలకమని జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి అన్నారు. జిల్లాలో కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులతో రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆయన సమావేశమయ్యారు. కోర్టులో ప్రదర్శించే నిబద్ధత, నిజాయతీ, వృత్తి నైపుణ్యం చాలా ముఖ్యమన్నారు. కేసుల విచారణకు అవసరమైన పత్రాలను సమర్పించడం నుంచి సాక్షులను కోర్టుకు హాజరు పరచడం వరకు చేసే ప్రతి పనిలో కచ్చితత్వం, సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. సాక్షులకు భద్రత కల్పించడం, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం పోలీసుల విధి అని గుర్తు చేశారు. సమావేశంలో డీసీఆర్‌బీ సీఐ తులసీరాం, జిల్లా లీగల్ లైజన్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ ఎ.ఆదినారాయణరెడ్డి, ఎస్సై రవికుమార్, కోర్టు విధులకు హాజరయ్యే కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మూఢత్వంపై పోరాటం.. ప్రజా చైతన్యమే లక్ష్యం

గాజు పెంకులపై నడుస్తున్న ఓ చిన్నారి

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు, విజ్ఞానాన్ని పంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తోన్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు. జవివే రాష్ట్ర మహాసభలు కడప నగరంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా తెదేపా జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యుడు భూపేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలోని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించడం సాహసోపేతమన్నారు. జవివే వ్యవస్థాపకుడు బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేయడం, అన్ని రంగాల్లో సంతులిత అభివృద్ధిని సాధించేలా ఉత్సాహపరచడంలో సంఘం తనవంతు పాత్ర పోషిస్తోందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పద్మజ, కడప నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర మాట్లాడుతూ.. భావి భారత పౌరుల సమగ్ర వికాసానికి జవివే అవిరళ కృషి సాగిస్తుండటం అభినందనీయం అన్నారు. అనంతరం మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా 'గాజు పెంకులపై నడక' కార్యక్రమం చేపట్టారు. పలువురు విద్యార్థులు కాళ్లకు ఎలాంటి గాయాలు కాకుండా శాస్త్రీయంగా గాజు పెంకులపై నడిచి ఆశ్చర్యపరిచారు. మహాసభలో జన చైతన్య సంఘం నాయకులు బ్రహ్మయ్య, జవివే రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ కుమార్, నాయకులు గోపాల్‌నాయక్, విశ్వనాథ, కృష్ణాజీ, శ్రీనివాసులు, సనావుల్లా, మహమ్మద్‌మియా, స్వరాజ్యలక్ష్మి, వెంకటరామిరెడ్డి బసవన్న, చలపతి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిప్పిలి.. తీర్చనుంది దాహార్తి

● నిర్లక్ష్యం చేసిన గత వైకాపా పాలకులు ● కూటమి రాకతో పనులు పునఃప్రారంభం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె విద్య, వ్యాపార కూడలి. ఇక్కడ పురపాలక సంఘం పరిధిలో 1.80 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం వీరందరికీ సరిపడా తాగునీరు అందడం లేదు. 35 వార్డుల్లో మొత్తం 203 బోరుబావులుండగా 120 పనిచేస్తున్నాయి. బెంగళూరు రోడ్డు వేంపల్లె వాటర్ వర్క్స్‌లో ఏడింటిలో మూడు బోరు బావుల నుంచే అరకొరగా నీరు వస్తోంది. బాహుదా నదిలో నిర్మించిన సహజ నీటి శుద్ధి కేంద్రం(ఫిల్టర్) ఎండిపోయింది. చిప్పిలి వద్ద నిర్మించిన వేసవి జలాశయంలో నీటి నిల్వలు లేకపోవడంతో పట్టణ వాసుల గొంతులు ఎండుతున్నాయి. గడ్డు పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు తలపెట్టిన పనుల పూర్తికి వైకాపా ప్రభుత్వ పాలకులకు చేతులు రాలేదు. మిగిలి ఉన్న కొద్దిపాటి పనులు చేపట్టేందుకూ మనసొప్పలేదు. ఫలితంగా హంద్రీ-నీవా కాలువకు అనుసంధానంగా చేపట్టిన రెండు వేసవి జలాశయాల నిర్మాణం అసంపూర్తిగా వెక్కిరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు పునఃప్రారంభమయ్యాయి. ఈ విషయమై ఆ శాఖ ఎస్ఈ విఠల్ ప్రసాద్ మాట్లాడుతూ.. పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.


చిప్పిలి వద్ద నిర్మించిన వేసవి జలాశయం(పాత చిత్రం)

- ప్రాజెక్టు పేరు: చిప్పిలి, గుంటివారిపల్లె వేసవి జలాశయాలు
- మంజూరైన సంవత్సరం: 2009
- నిర్మాణ వ్యయం: రూ.478 కోట్లు
- పనుల ప్రారంభం: 2004
- పూర్తిచేయాల్సిన గడువు: 3 సంవత్సరాలు
- పనుల పూర్తి: 85 శాతం
- పూర్తికి అవసరమైన నిధులు: రూ.50 కోట్లు
- నిర్మాణంతో ప్రయోజనం: 1.80 లక్షల మందికి తాగునీరు

బేబీ కిట్.. రక్షణ కల్పించేట్టు!

కలికిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల్లో జన్మించిన చిన్నారులకు రక్షణ కల్పించేందుంకు ఎన్టీఆర్ బేబీ కిట్లు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. అధికారంలో ఉన్నంత కాలం అమలైంది. అనంతరం గద్దెనెక్కిన వైకాపా.. పథకం పేరు మార్చి మొక్కుబడిగా అమలు చేసింది. 2021 నుంచి పూర్తిగా నిలిపేసింది. దీంతో పేదల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- జిల్లా ఆసుపత్రులు: 02
- ఏరియా ఆసుపత్రులు: 01 ● సీహెచ్‌సీలు: 10
- పీహెచ్‌సీలు: 25 ● ఆసుపత్రుల్లో ఏటా ప్రసవాలు: సుమారు 10 వేలు
- బహిరంగ మార్కెట్‌లో బేబీ కిట్ ఖరీదు: రూ.1,500- రూ.2 వేలు

● **మొత్తం 11 రకాల వస్తువులు:** ఎన్టీఆర్ బేబీ కిట్‌లో మొత్తం 11 రకాల వస్తువులు ఉంటాయి. చిన్నారి తల్లితో పాటు శిశువు నిద్రపోయేందుకు బెడ్, దోమతెర, తల్లులు చేతులు శుభ్రం చేసుకొనే ద్రావణం, సబ్బు, పౌడర్, న్యాప్‌కిన్, రెండు తువ్వాళ్లు, చిన్న బొమ్మ ఉంటాయి. ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు పెంచాలనే ఉద్దేశంతో ఈ కిట్ల పంపిణీకి పాలకులు నిర్ణయించారు. ప్రభుత్వం అందించే బేబీ కిట్లతో పేదలపై చాలా వరకు భారం తగ్గనుంది. ఈ విషయమై కలికిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. చాలా మంది ప్రసవం తర్వాత కిట్లు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేక శిశువులను తీసుకుని అలాగే ఇళ్లకు వెళ్లిపోతున్నారని చెప్పారు. తద్వారా నవజాత శిశువులు వివిధ రకాల రుగ్మతల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.

కౌలు కాడికి ఆర్థిక దన్ను

● రైతులకు పథకాలు, రాయితీల వర్తింపు
● ధ్రువపత్రాలు పొందనిది 24.8 శాతం మంది

పీలేరు, కలకడ, న్యూస్‌టుడే: అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. అదే సమయంలో కౌలు రైతులకూ లబ్ధి చేకూరుస్తోంది. ప్రయోజనం పొందేందుకు కొన్ని పత్రాలు తప్పనిసరిగా అవసరం అవుతాయి. అప్పుడే లబ్ధి పక్కదారి పట్టకుండా.. అర్హులకు అన్యాయం వాటిల్లకుండా ఉంటుంది. జిల్లాలో మొత్తం ఆరు వేల మంది వరకు కౌలు రైతులున్నట్లు అంచనా. వీరిలో ఇప్పటి వరకు 4,095 మంది పత్రాలు అందుకోగా.. మరో 24.8 శాతం మంది దూరంగా ఉండిపోయారు. మిగిలిన వారూ పత్రాలు పొందితే లబ్ధికి అర్హులవుతారు. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం...

● **ఇలా అందిస్తారు:** ● భూమి యజమాని నుంచి కౌలుకు తీసుకున్నట్లు ధ్రువపత్రం పొందాలి. ● కౌలు భూమిని వ్యవసాయ క్షేత్రాధికారి, గ్రామ రెవెన్యూ అధికారి పరిశీలించి కౌలు రైతు పేరుతో సిఫారసు చేయాల్సి ఉంటుంది. ● సిఫారసు పత్రాన్ని రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరిశీలించి దస్త్రం తహసీల్దార్‌కు ఇస్తారు. ● అనంతరం భూమి సర్వే నంబరు, విస్తీర్ణం వంటి వివరాలతో సదరు రైతు పేరుతో కౌలు రైతు ధ్రువపత్రం మంజూరవుతుంది. ● ఈ పత్రాలను సచివాలయాల్లో తహసీల్దార్ డిజిటల్ సంతకంతో వ్యవసాయ సహాయకులు అందిస్తారు.

● **ఇదీ ఒనగూరే ప్రయోజనం:** కౌలు రైతు ధ్రువపత్రాలు పొందిన రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలకు అర్హులవుతారు. ప్రధానంగా గుర్తింపు కార్డు పొందుతారు. బ్యాంకుల్లో పంట రుణాలు పొందడంతో పాటు అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై విత్తనాలు, ఎరువులు పొందేందుకు కౌలు రైతు ధ్రువపత్రమే ప్రామాణికం అవుతుంది.

● **కొన్ని మండలాలే ముందు:** గుర్తింపు కార్డును పొందడంలో జిల్లాలోని కొన్ని మండలాల కౌలు రైతులు ముందున్నారు. మరికొన్నింటిలో వెనుకబడ్డారు. పెద్ద తిప్పసముద్రం(243), నిమ్మనపల్లె(130), కంభంవారిపల్లె(191) మండలాల్లో వంద శాతం అందుకున్నారు. పీలేరు 182 మందికి గాను 179 మంది, వాల్మీకిపురం 215కు 208, కలకడ 275కు 229 మంది పొందారు. నందలూరు మండలంలో 186 మందికి గాను 58 శాతం, లక్కిరెడ్డిపల్లె 206కు 55, ఓబులవారిపల్లె 186కు 54, చిట్వేల్ 223కు 47 శాతం మంది కౌలు రైతు ధ్రువపత్రాలు పొందలేదు. ఈ విషయమై పీలేరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు వైవీ.రమణారావు మాట్లాడుతూ.. కొన్ని ప్రాంతాల్లో భూమి యజమానులు దూరప్రాంతాల్లో ఉన్నందున కౌలు రైతు ధ్రువపత్రం ఇచ్చేందుకు ఆలస్యం అవుతోందన్నారు. వంద శాతం కౌలు రైతులు ధ్రువపత్రాలు పొందేందుకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.
Civil Engineering
Electrical and Electronics Engg.
Mechanical Engineering
Electronics and Communication Engg.
Computer Science & Engineering
Artificial Intelligence & Data Science
CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma
Electrical and Electronics Engg.
Electronics and Communication Engg.
Computer Engineering
M-Tech.
MCA
MBA
For Admissions Contact :
9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

SRINIVASA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Affiliated to JNTUA, Anantapuramu & Approved by AICTE, New Delhi
AUTONOMOUS
SITS STRIVE FOR EXCELLENCE
NAAC A
Courses Offered
B.TECH
CIVIL ENGINEERING (CE)
ELECTRICAL AND ELECTRONICS ENGINEERING (EEE)
ELECTRONICS AND COMMUNICATION ENGINEERING (ECE)
COMPUTER SCIENCE & ENGINEERING (CSE)
ARTIFICIAL INTELLIGENCE & MACHINE LEARNING (AI&ML)
ARTIFICIAL INTELLIGENCE & DATA SCIENCE (CSE - AIDS)
DIPLOMA - CME, ECE, EEE
M.Tech - CSE, VLSI SD, EPS
MCA
COUNSELLING CODE
SRTS
Transportation From: Duvvuru, Vanipenta, Mydukur, G.V.Satram, Kamalapuram, Vontimitta, Kadapa Town.
For admissions Contact Cell: 9299992810, 8074000640.
B.SRINIVASULU, Chairman.
Hyderabad - Chennai by-pass Road, Near Devuni Kadapa Arch, Ukkayapalli, Kadapa - 516002.

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN (AUTONOMOUS) KURNOOL - ANDHRA PRADESH
G. PULLAIAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY (AUTONOMOUS) KURNOOL - ANDHRA PRADESH
BEST IN CAMPUS PLACEMENTS
1100+ Students Placed (2023-24 & 2024-25)
HIGHEST PACKAGES 27 LPA 25 LPA
AVERAGE PACKAGE 6.5 LPA
COURSES OFFERED
RAVW
UG : CSE | CAI | ECE
PG: M.Tech - CSE
PCEK
UG: CSE | CAI | ECE | EEE | CIV | MEC
PG: MBA, M.Tech : CSE | DECS | EPS
RANKINGS / ACCOLADES
CERTIFICATIONS AT A GLANCE
INDUSTRY / ACADEMIA PARTNERS
CAMPUS TRAINING COLLABORATION
Safe & Secure Hostel Facility Available for Women Students
For Admissions +91 8639756876 / 8639756663 / 8639756669
www.rcew.ac.in / www.gpcet.ac.in

(c) eenadu

గురువులు సమ సమాజ రూపకర్తలు

రాయచోటి, న్యూస్‌టుడే: గురువులు సమ సమాజ రూపకర్తలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాయచోటిలో 'గురువుకు వందనం' కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. గురువులను గుర్తించి వారిని గౌరవించడమే సమాజాభివృద్ధికి దారి తీసే మార్గమని డీఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ, జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యక్షుడు రామాంజనేయ ప్రసాద్, కార్యదర్శి మధుమతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, రాజేశ్వరీ, రమణారెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న ఉపాధ్యాయులతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. రాయచోటిలోని స్థానిక ఎన్జీవో హోంలో శనివారం పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామ్మోహన్, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్ నాయక్, గౌరవాధ్యక్షుడిగా సిగ్బతుల్లా, ప్రధాన కార్యదర్శులుగా నరసింహులు, రజనీష్‌రెడ్డి, కోశాధికారిగా సంజీవరెడ్డి, లీగల్ సెల్ కార్యదర్శిగా మల్లికార్జునరెడ్డి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా పవన్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా శేషగిరి, వెంకటరమణ, గౌరవ ఉపాధ్యక్షులుగా శ్రీహరి, శ్రీధర్, విశ్వనాథ్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుబ్రహ్మణ్యం తదితర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల బృంద చిత్రం

సమస్యలు విన్నాం... పరిష్కారం చూపుతాం

ఈనాడు తోడుగా ఫోన్‌-ఇన్‌లో జిల్లా పంచాయతీ అధికారిణి

జిల్లాలోని పలు పంచాయతీల్లోని వివిధ సమస్యలను 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌-ఇన్‌లో జిల్లా పంచాయతీ అధికారిణి ఎ.రాధమ్మ దృష్టికి మరికొన్ని సమస్యలను తీసుకెళ్లారు. డీపీవో సావధానంగా విని సమస్యలను నమోదు చేసుకుని సమాధానాలిచ్చారు. ఆ వివరాలివీ..
- న్యూస్‌టుడే, రాయచోటి

సమస్యలను నమోదు చేసుకుంటున్న డీపీవో రాధమ్మ

?: రాజంపేట మండలం కొత్తపల్లె గ్రామ కార్యదర్శి బాగా పని చేస్తున్నారు. ఉదయమే విధులకు హాజరై గ్రామస్థులతో కలిసి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నారు. ఆయన్ను బదిలీ చేయరాదు. **- అక్కి రామ్మోహన్, కొత్తపల్లె**

✓: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం. నిబంధనల మేరకు బదిలీలు చేయాల్సి ఉంటుంది. అక్కడికి కొత్తగా వచ్చే వారు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారు.

?: సుండుపల్లి మండలం ముడుంపాడు పంచాయతీ కందులవారిపల్లెలో సీసీ రోడ్డు నుంచి పంట పొలాలకు దారి లేదు. పంచాయతీ నిధులతో రోడ్డు ఏర్పాటు చేయాలి. **- చందన, కందులవారిపల్లె**

✓: రహదారి నిర్మాణం ఆర్థిక భారంతో కూడిన పని. రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటాం.

?: మొలకలచెరువు పంచాయతీ కాలువపల్లె వద్ద పాపాఘ్ని నదిలో కల్వర్టు దెబ్బతింది. కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. **- రామకృష్ణ, మొలకలచెరువు**

✓: పంచాయతీరాజ్ ఎస్‌ఈ దృష్టికి తీసుకెళ్లి కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

?: వీరబల్లి మండలం పెద్దివీడు పంచాయతీ రూకావాండ్లపల్లెకు వంగిమళ్ల రోడ్డు నుంచి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలి. **- వెంకట్రామిరెడ్డి, రూకావాండ్లపల్లె**

✓: పంచాయతీరాజ్ అధికారులతో చర్చించి ఉపాధి కింద రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం.

ఏటిగడ్డరాచపల్లిలో కాలువ పూడిపోవడంతో మురుగు పారే మార్గం లేక మురుగు

?: పీలేరు మండలం బూర్లపల్లె చెరువు కట్ట మరమ్మతులకు రూ.17.17 లక్షలు నిధులొచ్చాయి. పనులు చేసేందుకు అధికారులు అనుమతించడం లేదు. **- ఈశ్వరయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు**

సుండుపల్లి మండలం దేవాండ్లపల్లెలో మరమ్మతులకు నోచుకోని బోరు

✓: ఈ సమస్య పంచాయతీరాజ్‌కు సంబంధించినది. ఎస్‌ఈ గారి దృష్టికి తీసుకెళ్తాం.

?: వీరబల్లి మండలం సానిపాయి పంచాయతీకి సిబ్బంది వేళకు రావడం లేదు. **- రామమోహన్, సానిపాయి**

✓: సచివాలయ సిబ్బంది బదిలీలు జరిగాయి. ఇక్కడికి రావాల్సిన వారు రిలీవ్ కావడంలో ఆలస్యమైంది. సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా ఆదేశిస్తాం.

?: కేవీ పల్లె మండలం సచివాలయం-1లో రెండు నెలల కిందట కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేశాను. అక్కడి డిజిటల్ అసిస్టెంట్ సక్రమంగా నమోదు చేయకపోవడంతో పత్రాలు రాలేదు. సిబ్బంది సరైన అవగాహన లేకపోవడంతో ఇలాంటి సమస్య ఎదురవుతున్నాయి. **- నూర్ మహమ్మద్, బాలిరెడ్డిగారిపల్లె**

✓: అవగాహన లేని సిబ్బందిని గుర్తించి మరోసారి శిక్షణ ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో చేరుకోండి

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : స్వచ్ఛంద సంస్థలు వారికిచ్చిన లక్ష్యాలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని దిశ క్లస్టర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ భాస్కర్ అన్నారు. మదనపల్లెలోని ప్రభుత్వాసుపత్రి ఏఆర్‌టీ, సుఖ వ్యాధుల విభాగాలతో పాటు జనచేతన, ఆర్‌ఆర్‌ఎస్ స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. స్వచ్ఛంద సంస్థలకు సంబంధించి కేటాయించిన ప్రాంతాల్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే గత మూడు నెలలుగా స్వచ్ఛంద సంస్థలు చేసిన సర్వేపై ఆరా తీశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సుఖవ్యాధుల విభాగం కౌన్సెలర్ పుల్లయ్యనాయుడు, జనచేతన ప్రాజెక్టు మేనేజర్లు ఓబులేష్, వెంకటేష్, ఆర్‌ఆర్‌ఎస్ ప్రాజెక్టు మేనేజర్ పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.

16న గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

కడప విద్య, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని 24 అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతుల ప్రవేశానికి ప్రవేశ పరీక్ష రాసి సీట్లు లభించని విద్యార్థులు ఈ నెల 16న కడప నగరంలోని చిన్నచౌక్ గురుకుల పాఠశాలలో జరగనున్న కౌన్సెలింగ్‌కు హాజరై సీట్లు పొందొచ్చని గురుకులాల సమన్వయకర్త ఉదయశ్రీ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా ప్రవేశాలు పొందాలనుకునే వారూ కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చని తెలిపారు.

17వ వర్ధంతి

మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకున్న మీ మరణం మాకు తీరని లోటు. మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. దైవ సన్నిధికి చేరిన మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాము.

భార్య: నేటిపల్లె నారాయణమ్మ

కీ.శే. నేటిపల్లె సుబ్బరాయుడు, రిటైర్డ్ Asst. ప్రైవేట్ officer, కడప

జననం: 1-6-1949 మరణం: 13-7-2008

రెండు నెలల్లో పెళ్లి... అంతలోనే మృత్యుఒడికి

● రోడ్డు ప్రమాదంలో బావామరదలి దుర్మరణం

సాయికృష్ణ అనిత
(పాత చిత్రాలు)

రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: వారిద్దరూ వరుసకు బావమరదళ్లు.. చిన్నప్పటి నుంచి కలిసే పెరిగారు.. ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమ.. దీంతో ఇరు కుటుంబాల వారు వారికి వివాహం చేయాలని నిర్ణయించారు. మరో రెండు నెలల్లో ఏడడుగులు నడిచి ఒక్కటి కావాలని కలలు కన్నారు. అంతలోనే వారిని చూసి విధికి కన్ను కుట్టిందేమో రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు వారిని కబలించింది. ఈ హృదయ విషాదకర ఘటన రైల్వేకోడూరు మండల పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓబులవారిపల్లెకు చెందిన వనమాల సాయికృష్ణ (25), అనిత(21)లు బావామరదళ్లు. ఇటీవల వీరికి నిశ్చితార్థం అయింది. మరో రెండు నెలల్లో పెళ్లి కావాల్సి ఉంది. ఈ క్రమంలో సాయికృష్ణ రైల్వేకోడూరులోని ఓ కార్పొరేట్ సంస్థకు చెందిన శాఖలో ఇటీవల ఉద్యోగం రావడంతో శనివారం విధులకు వెళ్లారు. అనంతరం మరదలిని వెంట బెట్టుకుని తిరుపతిలోని బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంలో వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా రాత్రి తొమ్మిది గంటల సమయంలో బాలపల్లె సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాద ధాటికి మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదరుగా పడిపోయాయి. ఘటనా స్థలాన్ని ఎస్.ఐ. లక్ష్మీప్రసాద్‌రెడ్డి పరిశీలించి కేసు నమోదు చేశారు.

దోపిడీ ఘటనలో ఒకరి అరెస్టు

హిందూపురం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం మిట్టమీదపల్లి వెంకటాద్రి లేఅవుట్‌లో ఓ ఇంట్లో జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో ఒకరిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.18 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, కారు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం పోలీసులు విలేకరులతో కేసు వివరాలు వెల్లడించారు. దొంగతనాలు చేస్తూ చిక్కబళ్లాపురం జైలులో ఉన్న అన్నమయ్య జిల్లా తిప్పసముద్రం గ్రామానికి చెందిన షేక్‌ఖాజాపీరాకు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నిందితులతో పరిచయం ఏర్పడింది. వీరు జైలు నుంచి విడుదలైన తర్వాత ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో జూన్ 26వ తేదీ రాత్రి నిత్యానందరెడ్డి ఇంట్లోకి పథకం ప్రకారం వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్నారు. వారిని కొట్టకుండా తుపాకులతో బెదిరించి గదిలో బంధించారు. తర్వాత తాము పోరపాటుగా ఇక్కడికి వచ్చామని, ఎవ్వరినో హత మార్చడానికి వచ్చినట్లు చెప్పి అక్కడి నుంచి ఉడాయించారు. ఈ కోణంలో పోలీసులు విచారించినా ఆధారాలు లభించక పోవటంతో సాంకేతిక పరిజ్ఞానంతో వీరు దోపిడీకే వచ్చారని గుర్తించారు. షేక్‌ఖాజాపీరాను అరెస్ట్ చేయగా మిగిలిన నలుగురి కోసం గాలిస్తున్నారు. నిందితుడిపై స్థానికంగా, కర్ణాటక రాష్ట్రంలో తొమ్మిది కేసులున్నాయి.

అత్తపై కోడలి దాడి

● చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నల్లమ్మ
(పాత చిత్రం)

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : అత్తను ఓ కోడలు హత్య చేసిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. పెద్దమండ్యం మండలంలోని దిగువపల్లెకు నల్లమ్మ(79)కు నలుగురు కుమారులు. ఒక్కో కుమారుడి వద్ద ఒక నెల ఉంటూ జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో చిన్నకుమారుడు చంద్రశేఖర్ నాయుడు ఇంటికి తల్లి ఈ నెల 1న వెళ్లారు. ఈ క్రమంలో మూడు రోజుల కిందట చంద్రశేఖర్‌నాయుడు భార్య భాగ్యమ్మ తన అత్త నల్లమ్మను ఇంట్లో నుంచి వెళ్లగొట్టడానికి పథకం వేసింది. ఇందులో భాగంగా ఆమె తన కుమారుడు నాగేంద్రతో కలిసి నల్లమ్మ తలపై రాయితో కొట్టారు. తీవ్రగాయాలైన ఆమెను తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి వృద్ధురాలు మృతి చెందిందని పోలీసులు తెలిపారు. అనంతరం వృద్ధురాలి సమీప బంధువు రాజశేఖర్ నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ మహేంద్ర, జీవన్ గంగాధర్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

● రూ.10.75 లక్షల విలువైన బంగారు నగలు, నగదు స్వాధీనం

రాయచోటి, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన దొంగ వివరాలను జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి రాయచోటి గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాజంపేట మార్గంలోని ఓదివీడు క్రాస్ వద్ద అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న రంగనాథం కిరణ్ (29) అనే వ్యక్తిని అరెస్టు చేసి జిల్లా క్రైం పోలీసులు విచారించారన్నారు. జిల్లాలోని వీరబల్లి, చిట్వేలి, రైల్వేకోడూరులలోని ఆరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడని తేలిందని వివరించారు. రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు నెల్లూరు, విశాఖపట్నం, ఎన్టీఆర్, కృష్ణా, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, ప్రకాశం, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో కిరణ్‌పై 54 చోరీ కేసులు నమోదయ్యాయన్నారు. దొంగ నుంచి రూ.10.75 లక్షల విలువైన బంగారు నగలు, రూ.75 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కిరణ్ స్వస్థలం తమిళనాడు రాష్ట్రం కాగా తిరుపతి జిల్లాలోని గూడూరు గాంధీనగర్‌లోని ఓ బేకరీలో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడని ఆయన వివరించారు. అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసిన రాయచోటి గ్రామీణ, క్రైం పోలీసు అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణమోహన్, ఎస్సైలు నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పక్కన డీఎస్పీ కృష్ణమోహన్

హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మించాలని ఆందోళన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని జనుపవారిపల్లె వద్ద హంద్రీనీవా కాలువపై వంతెన నిర్మించకుండా లైనింగ్ పనులు చేస్తుండటంపై రైతులు శనివారం నిరసన తెలిపారు. వంతెన పనులు పూర్తి చేసిన తర్వాతే పనులను కొనసాగించాలని డిమాండు చేస్తూ కాలువలో రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వంతెన లేకపోవడంతో పొలాలకు, వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంటు లైనింగ్ పనులు పూర్తయితే పొలాల వద్దకు వెళ్లేందుకు టి.సదుం క్రాస్ లేదా పీటీఎం మండలంలోని గ్రామాల మీదుగా మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉంటుందన్నారు. దీంతో అదనంగా 4 కి.మీ. వెళ్లాల్సి ఉంటుందన్నారు. వంతెనను నిర్మించాలని గతంలో అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో నిరసనకు దిగామని వివరించారు.

కాలువలో నిరసన తెలుపుతున్న రైతులు

EENADU Classifieds

AGRI BUSINESS

వరిప్రదర్శన క్షేత్రము. ఆసక్తి గల రైతులకు ఇంప్రూవుడు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులును తట్టుకోగలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నంద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4.5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N. Reddy, 99082 59555.

BUILDING CONSTRUCTION

కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, బద్వేల్ ప్రాంతాలలో ప్రముఖ కార్పోరేట్ స్కూల్‌కు భవనములు కట్టించి బాడుగకు ఇవ్వటానికి ఆసక్తి కలవారు సంప్ర: 9849916905.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు వరకు లోన్ సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజి & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజి, గైనకాలజి, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటి హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ ★ జ్యోతిష్యం ★ వాస్తు ★ హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. ★ అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్దులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

ఇల్లు అమ్మకానికి- కలసపాడు H.No: 3-136-1, ఆర్యవైశ్య అమ్మవారిశాల వీధి 5.62 సెంట్లు (98X25), 2450 చ.అ. G+1 ఇంటి అమ్మకం, గ్రౌండ్ ఫ్లోర్: 2BHK (1200 చ.అ.), ఫస్ట్ ఫ్లోర్: 1BHK (650 చ.అ), 3 ఏళ్ల పాతది, ఫుల్ పర్నిష్డ్ రెడీ టు మూవ్ ఆన్ కి సిద్ధంగా ఉంది. ధర: రూ.1.20 కోట్లు (చర్చించవచ్చు) సంప్రదించండి: రమేష్ - 8247067863.

PLOT FOR SALE

మెడికల్ కాలేజికి పోయే దారిలో మామిళ్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 4.32 సెంట్లు అమ్మకానికి కలదు. Cont: 94403 62988.

TO LET

COMMERCIAL

2400 sft open plot available, Suitable for godown, Tirupati - Bangalore bypass, Tirupati. Ph: 9676156826.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Site Supervisor's B.Tech BE & Diploma Civil at Work in Old City Hyderabad. 9347564019/ 9985007199.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

హాస్టల్ వార్డెన్ కావలెను (లేడీ) ఆచార్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, D.అగ్రహారం, B. మఠం (మం). Cell: 8341847444, 90522 08001.

ప్రముఖ SML షోరూం నందు పని చేయుటకు సీనియర్ మెకానిక్స్, సీనియర్ ఎలక్ట్రీషియన్ కావలెను. Cont: 7075183999, 7075184999

పల్లా హాస్పిటల్, 7 రోడ్స్ సర్కిల్ నందు పని చేయుటకు C-ARM టెక్నీషియన్స్ కావలెను Contact: 98490 40153.

Haier Customer Care Service Center-Kadapa. రిసెప్షన్ & డేటా ఎంట్రీ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Any Degree : Salary Rs. 8,000 To 12,000. D No : 21-570/2 Palem Papaiah Street Kadapa Dist. Cell: 9703451789, Dileep, ASM.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కర్నూలు, తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, పై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు అప్లికేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

ప్రతిమ జ్యువెలర్స్ నందు పని చేయుటకు లేడీస్ & జెంట్స్ కావలెను. B.K.M. వీధి, కడప. Cell : 99630 94475.

కడప జిల్లాలోని ప్రముఖ కార్పొరేట్ స్కూల్ లో పని చేయుటకు ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్స్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జస్ కావలెను. సెల్: 9849916905.

FACULTY/ TEACHERS

Wanted Teachers Spoken English-1, Receptionist-1, Kadapa Contact No:91549 44970, 91549 44955.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి పెట్టీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: [illegible] ... గిండి, చెన్నై-600032, [illegible] ... వెబ్‌సైట్: www.shriramfinance.in.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు, గ్యారెంటీదారుల పేర్లు మరియు చిరునామా:
1) టి.శివకుమార్, తండ్రి వెంకటరమణ, డి.నెం. 8-148/2, సత్యపురం, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
2) ఎస్.శశికుమారి, భర్త టి.శివకుమార్, డి.నెం. 8-148/2, సత్యపురం, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
3) టి.వెంకటరమణ, తండ్రి వెంకట్రాముడు, డి.నెం.7-145-2, (గ్రానైట్ కాంపౌండ్), కలికిరి, చిత్తూరు జిల్లా - 517234

ఎన్‌పిఏ తేది: 07.10.2023 డిమాండ్ నోటీసు తేది: 24.06.2025
లోన్ అకౌంట్ నెం: PILERTF2301300004
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ.59,22,671/-

స్థిరాస్తి వివరములు

[illegible]

స్థలం: పీలేరు
తేది: 12.07.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

తట్టివారిచెరువు వంక సర్వే

స్పందనకు వందనం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని తట్టివారిచెరువు వంకను శనివారం అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. తట్టివారిచెరువుకు సంబంధించి వంకలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఈ నెల 8న 'ఈనాడు'లో 'ఆక్రమణలు...చర్యలకు వంకలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జలవనరులశాఖ, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. వంకలకు సంబంధించి రెవెన్యూ దస్త్రాలను పరిశీలించి సర్వే చేపట్టారు. త్వరలో చెరువును సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేస్తామని, ఆక్రమణలు ఉంటే గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జలవనరులశాఖ ఏఈ రాజేంద్రబాబు, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

మదనపల్లె విద్య: క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని సీటీఎం 2 పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కులప్ప అన్నారు. శనివారం మదనపల్లె మండలం సీటీఎం గ్రామంలో ఎఫ్ఈసీసీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మైఫోర్స్ స్పోర్ట్స్ డైరెక్టర్ హరిబాబు, వినయ్‌కుమార్, ఈశ్వర్, సోమశేఖర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, MADANAPALLE
O.E.P 49/2016 / O.S. 193/2009
Between : P.Chenchamma @ Chandrakala & Others - వాది
Vs
P.Sudarshan - ప్రతివాది
వేలం నోటీసు
పై తెలిపిన O.E.P. 49/2016 పై పిటీషనర్/వాది దాఖలు చేసి పి.సుదర్శన్, తండ్రి రెడ్డెప్పరెడ్డి వద్ద నుండి రావలసిన పైకము క్రింద తెలిపిన షెడ్యూల్డ్ ఆస్తిని బహిరంగ వేలం తేదీ: 04.08.2025 ఉదయం 10.30 గం॥లకు నిర్ణయించడమైనది. క్రింద షెడ్యూలులో నిర్ణయింపబడిన ప్రకారం పద్ధులుగా వేలము వేయబడును.
షెడ్యూలు
EARST while Chittoor, now Annamayya District, Madanapalli Mandal, Basinikonda Revenue Village, Sircar Dry S.No. 84 paiki approved Plot No. 117 measuring 60x40 comprising 2400 Square feet vacant site East : Road, West : Plot No. 108, North : Plot No. 118, South : Plot No. 116.
EC No. 424062 963/01-01-1995 To 04-04-2024 వరకు E.C. దాఖలు చేయడమైనది. సదరు EC ప్రకారం ఎలాంటి Encumbrance లు కాలేదు. కాన కోర్టు వారు సదరు షెడ్యూలు ఆస్తిని Free of Encumbrance గా యాలం వేయ ప్రార్థన. పైన తెలిపిన సంగతులన్నియు నిజమని స్వయంగా నా యెదుట ధ్రువపరచడమైనది.
Advocate for DHR
DHR Value : Rs. 1,00,000/- Amins Value : Rs. 30,00,000/-
Sri G.M.REDDY, M.Com., LL.B.,
Sri S.ANWARUDDIN, M.A., LL.B.,
Advocates, Madanapalle, Cell : 7989612061.

పూడిన కాలువలు... పారని మురుగు

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : కాలువలు పూడిపోవడంతో మురుగు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా మారాయి. ఈ దుస్థితి పీలేరు మండల పరిధిలో నెలకొంది.

● పీలేరు మండలం గూడరేవు పల్లె కస్పాలో 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. 1300 మంది జనాభా ఉంది. ఈ గ్రామం పీలేరు పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్నా మౌలిక వసతుల్లేక గ్రామస్థులు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధిలోని మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువలు పూడిపోవడంతో మురుగు పారడం లేదు. ఫలితంగా కాలువ గట్ల వెంట పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరిగి దోమలు, విషసర్పాలకు నిలయంగా మారింది. వీధి దీపాలకు నియంత్రణ లేక నిరంతర వెలుగులతో, కొన్ని వీధుల్లో అవి మరమ్మతులకు గురయ్యాయి. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నా, కనీస వసతులు లేవని ప్రజలు వాపోతున్నారు. వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకుండా వదిలేయడంతో రోగాల బారినపడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

గూడరేవుపల్లెలో మురుగు కాలువ దుస్థితి

● ఎస్సీ కాలనీలో కొన్ని వీధులకు ఇప్పటికీ మురుగు కాలువలు లేవు. ఫలితంగా ఇళ్ల నుంచి వచ్చే మురుగు వీధుల్లోకి వదిలేస్తుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అరుంధతి వాడలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ ఓ వీధికి మురుగు వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సర్పంచి దండు జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో పరిశీలించి మురుగు వ్యవస్థలో పూడికలు తీయించి, పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న నూర్‌బాషా దూదేకుల సంఘం నాయకులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: నూర్‌బాషా దూదేకుల సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగడాల సిద్దయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు పీలేరులో శనివారం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల సంక్షేమ నిధిని ఏర్పాటుతో పాటు ప్రత్యేక బ్యాంకును స్థాపించాలన్నారు. జనాభా ప్రకారం రాజకీయ, ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రెడ్డిబాషా, విశ్రాంత వైద్యాధికారి రాజాసాహేబ్, సుంకేసుల ఖాదర్‌బాషా, వేంపల్లె అబ్దుల్ ఖాదర్, పశుపులేటి రహమత్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీలేరులో సుపరిపాలనపై ప్రచారం నిర్వహిస్తున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల్లో భాగంగా వచ్చే నెలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు పట్టణం ఆర్టీసీ నల్లగుట్ట, చిత్తూరు మార్గంలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, రమాదేవి, చంద్రలేఖ, జిలాని, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలికిరి : సీఎం చంద్రబాబు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్ తెలిపారు. కలికిరి మండలం మేడికుర్తి పంచాయతీ మజ్జిగవాండ్లపల్లె, కూకటిగొల్లపల్లెలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్‌రెడ్డి, జనార్దన్‌గౌడ్, పూర్ణచంద్ర, శ్రీధర్, ప్రహ్లాద, గంగరాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలికిరి శ్రీ యల్లమ్మ జాతర శుభాకాంక్షలు

కలికిరి శ్రీ యల్లమ్మ జాతరకు విచ్చేయు అశేష భక్తులకు, ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ... అందరికీ కలికిరి శ్రీ యల్లమ్మ జాతర శుభాకాంక్షలు.
PRAGATI WEDDING COLLECTION
EXCLUSIVE FANCY SAREES & ALL TEXTILES GOODS
6/477, ANR Colony, T.B.Road, Kalikiri, Cell : 7672029168

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: తరిగొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పట్టువస్త్రాలు, ప్రత్యేక ఆభరణాలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

శనీశ్వరునికి మహా తైలాభిషేకం



వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణ వాడ ప్రాంతంలోని శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం వేదపండితులు మహా తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయప్రధాన అర్చకులు సాళిగ్రామ శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేయించారు.

కలికిరి ఎల్లమ్మ తిరునాల ప్రారంభం

ప్రత్యేక అలంకరణలో ఎల్లమ్మ

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ ధర్మకర్త అశోక్‌కుమార్‌రెడ్డి దంపతులు

కలికిరి: కలికిరి గ్రామదేవత ఎల్లమ్మ అమ్మవారి జాతర ఘనంగా ప్రారంభమైంది. శనివారం రాత్రి ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, నగలు సమర్పించారు. అనంతరం అమ్మవారి హరికథలు, భక్తుల జాగరణతో జాతర ప్రారంభమైంది. జాతరలో ఎలాంటి ఘటనలు జరగకుండా డీఎస్పీ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, పది మంది ఎస్సైలు, 200 మంది సిబ్బందితో పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. చాందిని బండ్లు ఏర్పాటు చేసే భక్తులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. భక్తులకు కలికిరి, సోమల, సదుం, కలకడ, వాల్మీకిపురం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. అలాగే కలికిరిలో జాతర సందడి నెలకొంది.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు గ్రామీణ, కలికిరి, న్యూస్‌టుడే : పీలేరు జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధారాణి శనివారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 18వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 20న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ● కలికిరి జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సోమశేఖర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వెల్లడించారు.

బాలికల రక్షణపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఈశ్వరయ్య

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: విద్య, ఉద్యోగ జీవితంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని గుర్రంకొండ రిటైర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ఇలా ఈశ్వరయ్య పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ అభయ సేవా సంస్థ సహకారంతో బాలికలు రక్షణపై కురబలకోట కేజీబీవీలో అవగాహన సదస్సు నిర్వహించారు.

కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

స్పందనకు వందనం

కాలువపై ఏర్పాటు చేసిన కర్రల దారి (పాత చిత్రం)

కొనసాగుతున్న కాలువ పనులు

పీలేరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చొరవతో పీలేరు ఆర్టీసీ బస్టాండు ఎదుట దుకాణాల ముందు ప్రయాణానికి అనువుగా కాలువ నిర్మాణానికి మోక్షం కలిగింది. బస్టాండు ఎదుట దుకాణాల పక్కన ఉన్న మురుగు కాలువ దెబ్బతినడంతో తొలగించారు. నూతన నిర్మాణానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో కాలువపై వ్యాపారులు సొంత నిధులతో కర్రలతో దారి ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమస్యపై ఏప్రిల్ 18న 'కర్రల దారి.. కాలు జారితే హరీ' అన్న శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీంతో నెల కిందట కాలువ పనులు ప్రారంభించారు. పనులు జరుగుతున్న సమయంలోనే వర్షం కురవడంతో కాలువలో వర్షపునీరు ప్రవహించి సిమెంటు ఫ్లోరింగ్ మొత్తం కొట్టుకుపోయింది. దీంతో మళ్లీ పనులు చేయడానికి నిధులు చాలవని గుత్తేదారు ఆసక్తి చూపలేదు. దీంతో వ్యాపారులు సమస్యను ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన కాలువ పని త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. దీంతో కొద్ది రోజులుగా పనులు జరుగుతున్నాయి.

కలికిరి శ్రీ యల్లమ్మ తిరుణాల మహోత్సవ ఆహ్వానం

జులై 12.07.2025 శనివారం నుండి 15.07.2025 మంగళవారం వరకు
కలికిరి శ్రీ యల్లమ్మ తిరుణాల
అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడును.
ఈ కార్యక్రమములో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.
విశేషముగా నిర్మితమైన రథము (తేరు) నందు అమ్మవారి ఊరేగింపు ఆదివారం ఉదయం మరియు సోమవారం రాత్రి నిర్వహించబడును.
కార్యక్రమ వివరములు
12.07.2025 శనివారం సా॥ జాగరణ అమ్మవారి కథా కాలక్షేపం
13.07.2025 ఆదివారం ఉ॥ అమ్మవారి ఊరేగింపు సిద్ధిపట్టాలు, మా బోనాలు, రాత్రి చాందిని బండ్లు
14.07.2025 సోమవారం ఉ॥ సర్వదర్శనం, రా॥ లంకాదహనం, పుష్పపల్లకి
15.07.2025 మంగళవారం ఉ॥ పొంగళ్లోత్సవం, కళిపాటు
ధర్మకర్త : రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి, సెల్ : 9490006697
సర్పంచులు : కీ॥శే॥ రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి, శ్రీ రెడ్డివారి వెంకటరెడ్డి
నిర్వాహకులు : ఆర్. మధుసూధన్‌రెడ్డి, ఆర్. యోగేష్‌రెడ్డి, ఆర్.సురేంద్రరెడ్డి, ఆర్. వరుణ్

బుద్ధుడి విగ్రహం ధ్వంసంపై దర్యాప్తు వేగవంతం

మదనపల్లె నేరవార్తలు: మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని నల్లగుట్టలో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం ధ్వంసం ఘటనలో కేసు విచారణ వేగవంతం చేసినట్లు మదనపల్లె రూరల్ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు... ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో జులై 2న పీఠాధిపతి నారాయణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి.. విగ్రహం ధ్వంసమైన ప్రాంతంలో సెల్ టవర్ ద్వారా వచ్చిన నెంబర్ల ఆధారంగా పరిశీలిస్తున్నామని వివరించారు. వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారు ఎవరైనా తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. దీనిపై కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నిరసనలు తెలిపే వారు పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. నిందితులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిందితులను శిక్షించాలని డిమాండ్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : గౌతమబుద్ధుని విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్యని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ప్రజాసంఘాలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా చాలా సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎర్రచందనం స్మగ్లింగ్, గంజాయి వ్యాపారం సాగుతున్నాయని విమర్శించారు. బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్ ప్రసాద్‌బాబు, రాజేంద్రనాయుడు, రమణ, ఈశ్వరయ్య, మోహన, నూర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కంభం ప్రభాకర్‌రెడ్డికి ఘన నివాళి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : తెదేపా సీనియర్ నాయకుడు కంభం ప్రభాకర్ రెడ్డి అందించిన సేవలు ఎనలేనివని మాజీ సీఎం, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వాల్మీకిపురం మండలంలోని గండబోయనపల్లె పంచాయతీ కంభంవారిపల్లెలో శనివారం నిర్వహించిన ప్రభాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో మాజీ సీఎంతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుమునుపు ప్రభాకర్‌రెడ్డి మృతదేహానికి మాజీ సీఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డిని పరామర్శించారు. సామాజిక సేవతో పాటు తమ కష్టనష్టాల్లో సైతం మా కుటుంబం వెంట నడిచారని గుర్తుచేసుకున్నారు. అంత్యక్రియలలో ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, తెదేపా నాయకులు, వివిధ పార్టీల నేతలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

ఆక్రమణలు తొలగించాలని హెచ్చరిక

ఆక్రమణదారులతో మాట్లాడుతున్న తహసీల్దారు కిశోర్‌కుమార్, అధికారులు

మదనపల్లె గ్రామీణ : రహదారి ఆక్రమించుకున్న స్థలంలోని షెడ్లను స్వచ్ఛందంగా తొలగించాలని లేని పక్షంలో క్రిమినల్ కేసులు తీసుకుంటామని తహసీల్దారు కిశోర్‌కుమార్ హెచ్చరించారు. రోడ్డు, భవనాలశాఖ రహదారులు ఆక్రమణకు గురై ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఈ నెల 5న 'ఈనాడు'లో 'ఖాళీ జాగా.. వేసేయ్ పాగా' శీర్షికన కథనం ప్రచురితమైంది. రెవెన్యూ అధికారులు స్పందించి శనివారం మండలంలోని తట్టివారిపల్లె పంచాయతీలోని తిరుపతి రహదారిపై ఆక్రమణలను పంచాయతీ, రెవెన్యూ, రోడ్డుభవనాలశాఖ అధికారులు బృందంగా ఏర్పడి సర్వే చేశారు. పురపాలక బోర్డు నుంచి దేవతానగర్ వరకు దాదాపు 10 నిర్మాణాలు, రేకుల షెడ్లు రోడ్డు స్థలంలో ఉన్నట్లు గుర్తించారు. వీటిని స్వచ్ఛందంగా మూడు రోజుల్లోగా తొలగించాలని ఆదేశించారు. లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వర్క్ఇన్‌స్పెక్టర్ రెడ్డెప్పరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మహిళపై దాడి... పోలీసుల విచారణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మహిళపై కొందరు దాడిచేసి గాయపరిచిన ఘటన మదనపల్లె మండలంలో శనివారం జరిగింది. బి.కొత్తకోటకు చెందిన యువతి తన బంధువులున్న మదనపల్లె మండలం గంగన్నగారిపల్లెకు వచ్చి అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించింది. ఆరు నెలల కిందట వీరిద్దరూ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు ఇద్దరిని పట్టుకుని ఎవరి ఇళ్లకు వారిని తీసుకెళ్లి పోయారు. రెండు రోజుల కిందట వీరిద్దరూ మళ్లీ వెళ్లిపోవడంతో యువతి బంధువులు శనివారం యువకుడి తల్లిదండ్రులపై దాడి చేశారు. ఈ ఘటనలో యువకుడి తల్లి నాగరత్నమ్మకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

వ్యవసాయ కేబుల్ వైర్లు చోరీ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తవళం పంచాయతీ ఎగువ పల్లెకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ల కేబుల్‌వైర్లు చోరీ చేశారు. శుక్రవారం రాత్రి 14 మంది రైతులకు చెందిన రూ. 1.20 లక్షల విలువైన విద్యుత్తు తీగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారిస్తున్నారు.

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరులో ఈ నెల 6న అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యమైందని ఎస్ఐ లోకేశ్ శనివారం తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టామని ఎట్టకేలకు బాలిక తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి నుంచి పీలేరుకు తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పజెప్పామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబసభ్యులకు సాయం అందిస్తున్న మానవత సంస్థ సభ్యులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల కిడ్నీ సమస్యతో మృతి చెందిన జయంత్‌బాబు కుటుంబానికి శనివారం మానవత సంస్థ సభ్యులు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి మానవతా సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, జ్ఞానాంబిక కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, మానవత సంస్థ డైరెక్టర్లు నారాయణరెడ్డి, రెడ్డెప్పనాయుడు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

చింతపర్తి(వాల్మీకిపురం), న్యూస్‌టుడే : వసతిగృహ విద్యార్థులు ప్రతి ఒకరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారిణి సాయిశ్రీ అన్నారు. మండల పరిధిలోని చింతపర్తి బాలుర వసతిగృహంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరాలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి, సీహెచ్‌వో అరుణ పాల్గొన్నారు.

విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యురాలు సాయిశ్రీ

విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : కృష్ణచైతన్య ఫార్మసీ, నర్సింగ్ కళాశాల విద్యార్థులను కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని కళాశాల కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. 23 ఏళ్లుగా ఫార్మసీ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఎక్కడా ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుతం తామంటే గిట్టని వారు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ.. సబ్‌కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తమ వద్దనే భద్రంగా ఉన్నాయని స్పష్టం చేశారు. తమకు ధ్రువపత్రాలు కావాలని విద్యార్థులు లేఖ ఇస్తే వారికి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల పింఛను పెంచండి

మదనపల్లె అర్బన్: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు పింఛను పెంచాలని ఆ సంక్షేమ సంఘం కార్యదర్శి కేఆర్ మూర్తి విన్నవించారు. 2014-2019లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.వెయ్యి పింఛను ఇస్తున్నారని, ఈ మొత్తం కుటుంబ పోషణకు సరిపోదన్నారు.

ముఖ్య బహిరంగ ప్రకటన
మా కక్షిదారు ఆయిన మదనపల్లి టౌన్, Door No. 15-5-16-8, రాటకొండ రెడ్డెప్పనాయుడు కాలనీలో కాపురముండు కీ॥శే॥ రాటకొండ వెంకటరెడ్డి గారి కుమారుడు డాక్టరు R.V.రాంకుమార్ గారి తరపున ఇచ్చు బహిరంగ ప్రకటన.
క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా సర్వే నెంబరు నందు గల విస్తీర్ణము మరియు ఇతర స్థిరాస్తులు అనగా భూములు మా కక్షికర్త పూర్వీకుల నుండి సంక్రమించినవి. 15-04-1957 తేదీన మా కక్షికర్త తండ్రి రాటకొండ వెంకటరెడ్డి మరియు అతని సోదరులు రిజిస్టరు భాగపరిష్కార పత్రము ద్వారా భాగములు పంచుకొన్నారు. సదరు భాగపరిష్కార పత్రము ద్వారా మా కక్షికర్త తండ్రి గారికి (C) షెడ్యూలు దాఖలు ఆస్తులు ఇవ్వడమైనది. (D) షెడ్యూలు దాఖలా ఆస్తులు రాటకొండ వెంకటరెడ్డి గారి అన్నదమ్ములు అందరికీ సమిష్టిగా ఉంచుకోవడము జరిగినది. మా కక్షికర్త తండ్రి వెంకటరెడ్డి గారు 17-01-1994న గతించినారు. వెంకటరెడ్డి గారికి మా కక్షికర్త మరియు ఇతని సోదరులైన దివంగత రాటకొండ విజయకుమార్ గారు మరియు రాటకొండ క్రిష్ణకుమార్ గారు వారసులు. వెంకటరెడ్డి గారికి సంబంధ పడిన అన్ని ఆస్తులు అతని కుమారులకు సంక్రమించినవి. మా కక్షికర్తకు 1/3 భాగము హక్కు, క్రిష్ణకుమార్ అతని ఇరువురు కుమార్తెలకు 1/3 భాగము హక్కు, దివంగత విజయకుమార్ గారికి 1/3 భాగము హక్కు గలదు. విజయకుమార్ గారి మరణానంతరము అతని 1/3 భాగము అతని భార్య ఇరువురు పిల్లలకు సంక్రమించినది. క్రిష్ణకుమార్ గారి వ్యక్తిగత బలహీనతను ఆసరాగా తీసుకొని 27-11-2015 తేదీన వంటికొండ చిన్నప్ప గారి కుమారులు వంటికొండ రెడ్డెప్పనాయుడు మరియు వంటికొండ చలపతినాయుడు 29-02-2016వ తేదీ వంటికొండ రెడ్డెప్పనాయుడు క్రింద తెలిపిన సర్వే నెంబరుకు విక్రయ పత్రము పొందినారు. షెడ్యూలు దాఖలా ఆస్తులు మా కక్షికర్త మరియు అతని సోదరులకు జాయింటు హక్కు అనుభవములో ఉంటున్నవి. వంటికొండ రెడ్డెప్పనాయుడు మరియు వంటికొండ చలపతినాయుడు అనువారి పేరున పొందిన విక్రయ పత్రములందు చూపిన ఆస్తిని పరాదీనము చేయుటకు ప్రయత్నించుచున్నారని రూఢీగా తెలియుచున్నది. కావున వంటికొండ రెడ్డెప్పనాయుడు, అతని సోదరుడు వంటికొండ చలపతినాయుడు గార్ల నుండి ఎలాంటి లావాదేవీలు పత్రములు గాని పొందిన అవి ఎంత మాత్రము చెల్లవని యావన్మందికీ హెచ్చరించడమైనది.
షెడ్యూలు
అన్నమయ్య జిల్లా, మదనపల్లి సబ్-జిల్లా, మదనపల్లి రెవెన్యూ మండలం, మదనపల్లి రెవెన్యూ గ్రామం 1) S.No. 331-3, విస్తీర్ణము Ac. 4-35, 2) S.No. 341, విస్తీర్ణము Ac. 4-43, 3) S.No. 325, విస్తీర్ణము Ac. 1-29, 4) S.No. 327, విస్తీర్ణము Ac. 1-17, 5) S.No. 330, విస్తీర్ణము Ac. 0-21.
Y.సాంబశివారెడ్డి, B.A., B.L.,
అడ్వకేట్, P&T Colony, మదనపల్లి - 517325.

(c) eenadu

తాళ్లపాక అభివృద్ధి పనులపై ఆరా

తాళ్లపాక చెరువు వద్ద ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న తితిదే ఇంజినీరింగ్ అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తాళ్లపాకలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ తాళ్లపాక గ్రామస్థులు జేఈవో శ్యామలరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. దీంతో ఈవో ఆదేశాలతో జేఈవో వీరబ్రహ్మం ఇప్పటికే రాజంపేట, తాళ్లపాక గ్రామాన్ని పరిశీలించి గ్రామస్థులతో అభివృద్ధి పనులపై చర్చించారు. ఇందులో భాగంగా శనివారం తితిదే ఇంజినీరింగ్ అధికారులు శనివారం తాళ్లపాక చెరువు రోడ్డు, శ్రీవారి ఆలయ నిర్మాణ పనులకు కొలతలు సేకరించారు. తితిదే ఇంజినీరింగ్ ఎస్‌ఈ మనోహర్, ఇరిగేషన్ ఎస్‌ఈ వెంట్రామయ్య, ఏఈ నాయక్ పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

తిరుమలకు తరలిన భజన బృందం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనేందుకు పట్టణంలోని రాంనగర్‌కు చెందిన కోలాటం ఆడే మహిళలకు ఆహ్వానం అందినట్లు కార్యక్రమ నిర్వాహకులు అదనపు కోట నరసింహులు, మోహనమ్మ దంపతులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తితిదే ఆహ్వానం మేరకు చంద్రమ్మ, కవిత, కుముద, రమ్య, లక్ష్మి, మౌనిక, వేదా, గంగరాజు తదితరులను తిరుమలకు పంపించినట్లు వారు చెప్పారు.

తిరుమలకు పయనమైన రాంనగర్‌కు చెందిన కళాకారులు

పారదర్శకంగా ఆర్థిక లావాదేవీలు

వీరబల్లి, న్యూస్‌టుడే: సంఘాల్లో ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండాలని వెలుగు ఏపీఎం ఖాదర్‌వలీ అన్నారు. సోమవరం గ్రామం వడ్డెపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన గ్రామసమాఖ్యల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో రూ.35 లక్షల లావాదేవీలు జరగడంతో రూ.63 వేలు సమాఖ్యకు ఆదాయం వచ్చిందన్నారు. అనంతరం వార్షిక నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రెడ్డెమ్మ, కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా రాధికలు ఎంపికయ్యారు.

కూటమి ప్రభుత్వంతో సంక్షేమం

రాజంపేట గ్రామీణ: కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెదేపా మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు తెలిపారు. మండల పరిధిలోని పోలిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, పెంచలయ్య, పరుశురాం, సుధీర్, నవీన్, హరి పాల్గొన్నారు.

ఆవు పొడిచి మహిళ మృతి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గద్దగుండ్లరాచపల్లెలో ఓ మహిళను ఆవు పొడవడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. . గ్రామానికి చెందిన సుజాతమ్మ (45) ఆవులు మేపుకొంటూ వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం పొలానికి ఆవులను తోలుకెళ్లారు. మందలోని ఓ ఆవు పరిగెడుతుండగా ఆమె దాన్ని నిలువరించేందుకు యత్నించగా ఆమెను పొట్ట భాగంలో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ..

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలో రెడ్డిపల్లె సమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సోమశిల శ్రీనివాసులు (50) మృతి చెందారని ఎస్సై మహేష్‌నాయుడు తెలిపారు. చెన్నూరుకు చెందిన శ్రీనివాసులు జీవనోపాధి కోసం చిన్నఓరంపాడుకు వచ్చి కూలి పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో రెడ్డిపల్లె చెరువు కట్ట వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా కడప నుంచి తిరుమలకు వెళ్లే కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108లో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

రామాపురం, న్యూస్‌టుడే: రామాపురం మండల పరిధిలోని సుద్దమళ్ల పంచాయతీ యర్రంరెడ్డిగారిపల్లె వద్ద విద్యుత్తు లైన్‌కు మరమ్మతులు చేస్తుండగా ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాబిన్‌బంద్ర (24) అనే యువకుడు విద్యుత్తు కూలి పనులు చేసేందుకు రామాపురం మండలానికి వచ్చారు. ఈ క్రమంలో శనివారం నీలకంఠ్రావుపేట-లక్కిరెడ్డిపల్లె పరిధిలోని విద్యుత్తు లైన్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్తు సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వివాహిత అనుమానాస్పద స్థితిలో..

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న బాల దస్తగిరి కుమార్తె నజ్మా (24) అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. నజ్మాను రెండేళ్ల కిందట రాజంపేటకు చెందిన జానీబాషాకు ఇచ్చి పెళ్లి చేశారు. గత మూడు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆమెను కొద్దిరోజుల కిందట తన తండ్రి ఇంటికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందించారు. గురువారం తల్లి బేల్దారి పనికి పోగా నజ్మా వాంతులు చేసుకుంటూ అపస్మారకస్థితికి గురవడంతో కుటుంబ సభ్యులు గుర్తించి 108 వాహనంలో కడపలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి బాలదస్తగిరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

రీ సర్వే చేశారు... మరిన్ని ఇబ్బందులు తెచ్చారు

- ✦ భూములు ఆన్‌లైన్ కాక అందని ప్రభుత్వ పథకాలు
- ✦ గత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు తప్పని తిప్పలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కర్షకులను రీ సర్వే కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. రీసర్వే, భూముల కొలతలు, సరిహద్దులు వంటి వాటిని రీసర్వే పేరుతో గత వైకాపా ప్రభుత్వం నానా ఇబ్బందుల పాలు చేసింది. వారు చేసిన తప్పులను సవరించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రీసర్వే చేసిన గ్రామాల్లో మళ్లీ సర్వే చేసేందుకు సమాయత్తం అవుతోంది. వారం రోజుల్లోనే అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఇదీ పరిస్థితి!

రాజంపేట మండలం సీతారామాపురంలో మూడేళ్ల కిందట గ్రామంలోని భూములను రీ సర్వే చేశారు. రీసర్వే వచ్చిన సమస్యలను పరిష్కరించకుండా వదిలేయడంతో గ్రామంలో 62 మంది రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో 302 మంది రైతులకు చెందిన 1300 ఎకరాలు సర్వే చేశారు.

✶ గ్రామంలో రీసర్వే చేసే సమయంలో చాలా మందికి రైతులకు భూముల సరిహద్దు వివాదాలు తలెత్తడంతో మధ్యలోనే వదిలేశారు. దీని వల్ల బాధితులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు రాకపోవడంతో చాలా అవస్థలు పడుతున్నారు.

✶ గ్రామంలో సర్వే చేసే సమయంలో ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా సర్వే చేశారు. వైకాపా ప్రభుత్వం నచ్చిన వారికి నచ్చిన విధంగా సర్వే చేశారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

✶ ఎన్డీయే అధికారంలో వచ్చిన తర్వాత రీసర్వే వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించడాని కేవలం రూ.50 చెల్లించి దరఖాస్తు చేసుకుంటే చాలు వారం రోజుల్లోనే సమస్య పరిష్కరించి భూ హక్కు పత్రం కల్పించడంతోపాటు ఆన్‌లైన్ కూడా చేస్తున్నామని సర్వేయర్లు చెబుతున్నారు.

సీతారామాపురంలో అధికారులకు అర్జీలు అందిస్తున్న ప్రజలు

దక్కని సర్కారు లబ్ధి

అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ప్రభుత్వ పింఛన్లు, వ్యవసాయానికి అందించే డ్రిప్ పరికరాలు తీసుకోవడానికి. .. ప్రభుత్వం అందించే ఎరువులు, పురుగు మందులు, బ్యాంకుల ద్వారా అందించే రుణాలు, ఇలా ప్రభుత్వ పథకాలు ఏఒక్కటి కూడా రాక రెవెన్యూ అధికారుల చుట్టూ రైతులు కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

ఫిర్యాదు చేసినా సమస్య తీరలేదు

నా పేరు జగదీష్. మా గ్రామం కుప్పవారిపల్లి. నాకు ఐదు ఎకరాల భూమి ఉంటే 20 ఎకరాలు నా పేరిట ఉన్నట్లు నమోదైంది. దీంతో కేవలం అయిదు ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్ చేయాలని తహసీల్దారు, సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా నాకు న్యాయం జరగలేదు. భూమి ఎక్కువగా ఉన్నట్లు చూపడంతో మా కుటుంబానికి ప్రభుత్వ పథకాలు రావడం లేదు.

- జగదీష్, రైతు కుప్పవారిపల్లి, రాజంపేట మండలం

భూమే లేకుండా చేశారు

నా పేరు సుబ్రహ్మణ్యం. రీ సర్వే చేయకముందు నాకు ఎకరా భూమి ఉంది. ప్రభుత్వం పాసు పుస్తకం సైతం ఇచ్చింది. ఈ క్రమంలో రీసర్వే చేసిన అధికారులు నా భూమి అటవీ శాఖ పరిధిలో ఉందని ఆన్‌లైన్‌లో తీసేశారు. ఈ విషయంపై రెండు సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా. అధికారులు చేసిన పొరపాటుతో నాకు భూమే లేకుండా పోయింది. కనీసం డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా అవకాశం లేకుండా చేశారు.

- సుబ్రహ్మణ్యం, కుప్పవారిపల్లి, రాజంపేట మండలం

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి

రాయచోటి, న్యూస్‌టుడే: ఖైదీలు సబ్ జైలులో సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి పేర్కొన్నారు. స్థానిక సబ్ జైలు ఆవరణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం, గుట్కా వంటివి తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. జీవితాలు నాశనం కావడమే కాకుండా కుటుంబాల ఛిన్నాభిన్నమవుతాయన్నారు. వాటి జోలికి ఎవరు వెళ్లకూడదన్నారు. సబ్ జైలులో ఉండే ఖైదీల జీవన శైలిలో మార్పు రావాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండి నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అబ్కారీ అధికారి మధుసూదన్‌రావు, సహాయ అధికారి జోగేంద్ర, డీఈవో సుబ్రహ్మణ్యం, సీఐ గురుప్రసాద్, ఎస్సై హుస్సేన్‌బాషా, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

మాట్లాడుతున్న ఆర్టీసీ ఇన్‌ఛార్జి డీఎం మహేశ్వర్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని రాయచోటి డిపో ఇన్‌ఛార్జి డీఎం మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బస్టాండు ఆవరణంలోని తన కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రహదారి సౌకర్యాలు కలిగిన మార్గాలలో ఆర్టీసీ బస్సులు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దూర ప్రాంత ప్రయాణాలు సాగించే వారికి ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లను బస్టాండు ఆవరణలోనే ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది ప్రయాణికులతో గౌరవప్రదంగా మాట్లాడుతూ సంస్థ ఆదాయం రాబడికి కృషి చేయాలన్నారు. డిపో పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చునన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన ప్రయాణికులను కోరారు.

కష్టపడే వారిని గుర్తించాలని విన్నపం

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్‌తో తెదేపా నేతలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తెదేపా కోసం కష్టపడిన వారిని గుర్తించి పదవులివ్వాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్‌కు విజ్ఞప్తి చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు తెలిపారు. రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్‌లతో విజయవాడలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన్ను కలిసినట్లు ఆయన చెప్పారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కష్టపడిన వారికి కాకుండా కూటమి అధికారంలోకి వచ్చాక వాళ్ల స్వార్థం కోసం పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారని వాపోయారు. ప్రతి కమిటీని పారదర్శకంగా నిర్వహించాలని కోరినట్లు చెప్పారు.

వీధి మధ్యలో స్తంభం.. ఇబ్బందుల్లో జనం

గాలివీడులోని రాయచోటి రోడ్డు పావనీ కూడలి మలుపు వీధిలో విద్యుత్తు స్తంభాన్ని తొలగించడంలో జాప్యం చేస్తున్నారు. వీధిలో ఆటోలు రావడానికి స్తంభం అడ్డుగా ఉంది. దీంతో రవాణాకు ఆటంకం ఏర్పడుతోంది. ఇప్పటికైనా రాకపోకలకు ఇబ్బంది కలగకుండా సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

తిలకిస్తున్న భక్తులు


వేదికపై కొలువైన శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు పంచాయతీ పెద్దూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారిని అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు...

గజ వాహనంపై స్వామి వారు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లపాక గ్రామం వద్ద తితిదే ఆధ్వర్యంలో శ్రీచెన్నకేశవ, సిద్ధేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్థానిక అన్నమయ్య ధ్యాన మందిరం వద్ద శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మండపంలో శివకేశవులకు కల్యాణం నిర్వహించారు. అనంతరం పండితులు, కళాకారులు నడుమ గ్రామోత్సవాన్ని చేపట్టారు. విచ్చేసిన భక్తులకు తితిదే అధికారులు అన్నప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం ఒంటిమిట్ట హరిత హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకేసుల బాషా శనివారం 'న్యూస్‌టుడే'కి తెలిపారు. సదస్సులో తమ వర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కీలక నాయకులతో చర్చించి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

బాలిక అదృశ్యం

రైల్వేకోడూరు: పట్టణంలోని ఓ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక మూడు రోజులుగా కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు ఎస్.ఐ.లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. దీంతో శనివారం కేసు నమోదు చేశామని ఆయన వివరించారు

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లి-సానిపాయి మార్గంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో బోడెప్పగారిపల్లెకు చెందిన మల్లయ్యనాయుడు, శిరీషలు గాయపడ్డారు. స్థానికులు వారిని రాయచోటి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

నయనానందకరం... కోదండ రాముడి అభిషేకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య స్వామివారి అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. రాములోరి సన్నిధిలో శనివారం సుప్రభాత సమయాన జగదభి రాముడికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో కొలువైన సీతారామ లక్ష్మణమూర్తులను పవిత్ర జలాలు, సుగంధ ద్రవ్యాలు, చందనం లేపనంతో అర్చకుడు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో అభిషేకించారు. స్నపన తిరుమంజనం ఆద్యంతం నయనానందకరంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకూ యాతనే!

శ్మశాన వాటికకు స్థలం కరవు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : పేదోడి జీవితం బతికినా కష్టమే.. చచ్చినా కష్టమే. మనిషి జీవిత కాలం ఎలాగోలా బతికినా దహన సంస్కారాలకు మాత్రం యాతన తప్పడం లేదు. ఓబులవారిపల్లె మండలంలో 22 పంచాయతీలో 147 గ్రామాలున్నాయి. వీటిలో 97,856 మంది జనాభా ఉన్నారు. మేజర్ పంచాయతీలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఆరడుగుల స్థలం కోసం అవస్థలు తప్పడం లేదు. హిందూ శ్మశాన వాటిక లేకపోవడంతో చెరువు లోతట్టు ప్రాంతం, కాలువ గట్లు, రోడ్ల పక్కన ఎక్కడబడితే అక్కడ అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

■ ఓబులవారిపల్లె పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా కొంత మంది కుంట పోరంబోకు స్థలంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. వర్షాకాలం వస్తే అక్కడ సమాధులన్నీ నీళ్లలో మునిగిపోతున్నాయి. రెండు దశాబ్దాలుగా సమస్య ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

■ శ్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో చాలా గ్రామాల్లో అంత్యక్రియలు చెరువు లోతట్టు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని కుంటలో వందలాది సమాధులతో నిండిపోయింది. ఆ సమాధులపైనే కొత్తగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఉన్న కొద్దిపాటి స్థలంలో కంపచెట్లు తొలగించి స్థలాన్ని శుభ్రం చేస్తే అంత్యక్రియలు చేసేందుకు కాస్త అనుకూలంగా ఉంటుంది.

రోడ్డు పక్కన ముళ్లకంప చెట్ల మధ్య ఏర్పాటు చేసుకున్న సమాధులు

భూమి కేటాయిస్తాం

ఓబులవారిపల్లె పంచాయతీలో శ్మశాన వాటికకు స్థలం లేదని ఫిర్యాదు అందిన వెంటనే భూమిని కేటాయిస్తాం. మండలంలో శ్మశాన వాటికకు స్థలం లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయా గ్రామాలకు అనుకూలంగా శ్మశాన వాటిక కేటాయిస్తాం. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాలకు శ్మశాన వాటికలున్నాయి. లేని గ్రామాలకు కూడా భూమిని కేటాయిస్తాం.

- యామిని, తహసీల్దారు, ఓబులవారిపల్లె

పాలెగాళ్ల వంశీయుల వారసత్వ హక్కులు గుర్తించాలి

సుండుపల్లి, న్యూస్‌టుడే: కాకతీయ పాలకుల కాలం నుంచి కొనసాగిన పాలెగాళ్ల వ్యవస్థలో భాగమైన తమకు పాలనా సంస్కరణల్లో భాగంగా కల్పించిన వారసత్వ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పునరుద్ధరించాలని ఏపీ పాలేగాళ్ల వారసుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెనుకొండ కేశవులు నాయుడు కోరారు. మండలంలోని యర్రమనేనిపాలెంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. కాకతీయుల కాలంలో పరిపాలనా సౌలభ్యం కోసం పాలేగాళ్ల వ్యవస్థ ఏర్పాటయిందన్నారు. చెరువులు తవ్వించడం, ఆలయాలు నిర్మించడం, అడవులు నరికించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం వంటి ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు ఈ వ్యవస్థ ద్వారా జరిగాయన్నారు. పాలేగాళ్లు నిర్మించిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అనంతరం తవ్వా ఓబుల్‌రెడ్డి గీసిన చిత్రాలతో కూడిన ముఖచిత్రాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొర్లకుంట జానకి రఘు, జి.చంద్రనాయుడు, పార్థసారథినాయుడు, డి.రామచంద్రప్పనాయుడు, సి.ప్రతాపనాయుడు, రాజగోపాలనాయుడు, వెంకటరమణ, కె.రెడ్డెప్ప, పి.రాజ పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర నాయకుడు కేశవులు, చారిత్రక పరిశోధకులు ఓబుల్‌రెడ్డి తదితరులు

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్థులు

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

రామాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని మండలాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని రాష్ట్ర రవాణా, క్రీడల, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాచపల్లె పంచాయతీలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏమాత్రం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి బోర్లు, పైపులైన్, సిమెంటు రోడ్డు పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కడా సిమెంటు రోడ్లు వేసిన దాఖలాలు కనిపించలేదన్నారు. కూటమి ప్రభుత్వం గుర్తించి గ్రామంలో సిమెంట్ రోడ్డుతో పాటూ మౌలిక వసతులు లేవో గుర్తించి అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు. అనంతరం గ్రామస్థులు మంత్రిని గజమాలతో సత్కరించారు. మదన్‌మోహన్, స్వామి, శివారెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, గంగిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకొండల్లో అటవీ శాఖ అధికారుల కూంబింగ్

అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

సిద్దవటం, న్యూస్‌టుడే : కడప రేంజి పరిధిలోని పాలకొండల్లో శనివారం అటవీ శాఖ అధికారులు కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజి అధికారి ప్రసాద్ మాట్లాడుతూ.. సిద్దవటం మండలం భాకరాపేట బీటు పాలకొండల్లోని అనుమానాస్పద ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. సమస్యాత్మక ప్రదేశాలపై ఆరా తీశామన్నారు. రేంజి పరిధిలోని భాకరాపేట, మిట్టపల్లె, మాధవరం, నేకనాపురం, మూలపల్లె, మాచుపల్లె గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా కన్పిస్తే వారి సమాచారాన్ని తమకు తెలపాలని కోరారు. సెక్షన్ అధికారి శ్రీనివాసులు, సిబ్బంది కిషోర్, ఇందిర, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: బోయనపల్లి అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మలాలా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కళాశాలలో వ్యక్తిత్వ పోటీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపల్ నారాయణ, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డిలు బహుమతులు అందజేశారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి పాలన మోసాలమయం

క్యూఆర్ కోడ్ పత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: కూటమి పాలన మోసాలమయంగా మారిందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి, గాలివీడులో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదిలోనే వ్యతిరేకత వచ్చిందని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైకాపాను బలోపేతం చేస్తామని జడ్పీ మాజీ ఛైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. అనంతరం క్యూఆర్‌కోడ్ పత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజుర్‌రెహమాన్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నందలూరు,న్యూస్‌టుడే: రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవావలని ఉమ్మడి కడప జిల్లా బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ నాగేశ్వరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14, 15వ తేదీల్లోపు దరఖాస్తు చేసుకునే పిల్లలు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు తప్పనిసరిగా తీసు కెళ్లాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం ఈనెల 16న ప్రవేశ పరీక్షను నిర్వహించి మిగులు సీట్లను భర్తీ చేస్తామన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK MOHAMMED GOUS SHAIK ABDUL MUNAF** (Old Name), S/o Shaik Mohammed Gous, R/o 44/156, Bose Nagar, Rayachoty, Annamayya Dist. I changed my name to SHAIK ABDUL MUNAF. Henceforth, I will be known as **SHAIK ABDUL MUNAF** (New Name).

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

(c) eenadu

ఈనాడు
బాపట్ల
ఆదివారం జులై 13, 2025 7

అభివృద్ధి పనులు నీటిపాలు

సాగునీటి కాలువల అభివృద్ధి పనులు మన్నికగా జరగడం లేదు. రేపల్లె మండలం చినఅరవపల్లి శివారు కూచినపూడి కాలువ పనులు అందుకు తార్కాణం. కాలువ కట్ట కోతకు గురై బలహీనంగా మారింది. దాన్ని పటిష్ఠం చేసేందుకు ఇసుక బస్తాలు వేసి కర్రలతో గోడలా ఏర్పాటు చేసి ఇసుక బస్తాలు వేశారు. ఇటీవల కాలువకు కొద్దిపాటి నీరు రావడంతో ఇటు బస్తాలు, అటు అడ్డుగా వేసిన కర్రలు నీటిలోకి జారిపోయాయి. అధికారులు కాలువ పనులు మన్నికగా జరిగేలా దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ రేపల్లె డీఈ దీనదయాళ్ మాట్లాడుతూ వెంటనే పరిశీలించి పనులు నాణ్యతగా జరిగేలా చూస్తామన్నారు. - న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

చిన అరవపల్లి వద్ద కుంగిన పంటకాలువ కట్ట

గుంటూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి-ధర్మవరం-చర్లపల్లి మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో ప్రతి ఆదివారం ఈ రైలు(07003) చర్లపల్లిలో 19.55 గంటలకు బయలుదేరి నడికుడి 22.48, సత్తెనపల్లి 23.48, గుంటూరు 00.45, తెనాలి 01.45, బాపట్ల 02.33, తిరుపతి 09.20, ధర్మవరం సోమవారం 15.00 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో జులై, ఆగస్టు నెలల్లో ప్రతి సోమవారం ఈ రైలు(07004) ధర్మవరంలో 16.30 గంటలకు ప్రారంభమై తిరుపతి 20.55, బాపట్ల 02.28, తెనాలి 03.28, గుంటూరు 04.25, సత్తెనపల్లి 05.43, నడికుడి 06.13, చర్లపల్లి మంగళవారం 11.00 గంటలకు వస్తుంది.

కొత్తగా 12 పొగాకు కొనుగోలు కేంద్రాలు

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల: జిల్లాలో కొత్తగా 12 పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. పొగాకు కొనుగోళ్లపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి అధికారులతో శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఆరు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ నెల 14న చినగంజాం, మార్టూరు, అడుసుమల్లి, 16న సంతమాగులూరు, తిమ్మసముద్రంలో కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో మరో ఏడు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మొత్తం 18 కేంద్రాలు అందుబాటులోకి వస్తే రైతుల నుంచి రోజూ 600 టన్నుల పొగాకు కొనుగోలు చేస్తారన్నారు. ప్రైవేటు వ్యాపారులు, కొనుగోలుదారులతో ఈ నెల 16న కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్ ఆడిట్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతుల నుంచి ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీఏవో రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు.. కళ్లకు గంతలు

నిధులు మంజూరు చేసినా పనుల్లో జాప్యం

న్యూస్‌టుడే, బాపట్ల

పిట్టలవానిపాలెం- నిజాంపట్నం రోడ్డు దుస్థితి

వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రహదారులు తీవ్ర నిర్లక్ష్యం చేసింది. తీర ప్రాంతంలో రోడ్లు దెబ్బతిని దారుణంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.92 కోట్లు ఖర్చు చేసి 120 కి.మీ. మేర రోడ్లపై గుంతలు పూడ్చింది. కొన్ని రహదారుల గుంతలు పూడ్చలేని దారుణ స్థితిలో ఉన్నాయి. పంచోలు-పిట్టలవానిపాలెం- నిజాంపట్నం, రేపల్లె- నిజాంపట్నం రోడ్లపై భారీ గోతులు పడ్డాయి. కొత్తగా తారువేసి నిర్మిస్తేనే బాగుపడతాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషితో ఏప్రిల్ 8న రెండు రహదారుల అభివృద్ధికి రూ.9.75 కోట్లు మంజూరయ్యాయి. మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి గోతుల్లో నీరు నిలిచి తటాకాలను తలపిస్తున్నాయి. రాకపోకలు సాగించడానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రివేళ ఎత్తైన గోతుల్లో పడిపోతామేమోనని భయపడుతున్నారు. వాహనాలు దెబ్బతిని మరమ్మతులకు రూ.వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. నిజాంపట్నం నుంచి రొయ్యలు, చేపల ఉత్పత్తులు తరలించే వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. తక్షణమే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి తారు వేయడం ద్వారా గోతుల సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యపై ఆర్‌అండ్‌బి ఈఈ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జోరుమీదున్న మొక్కజొన్న

ఈనాడు, బాపట్ల

బహిరంగ మార్కెట్లో మొక్కజొన్న ధర క్రమంగా పెరుగుతోంది. గిరాకీకి తగ్గట్టుగా సరఫరా లేకపోవడం... కొనుగోలుదారులు ఆసక్తి చూపుతుండడంతో మార్కెట్ పరిస్థితి ఆశాజనకంగా ఉంది. తెలంగాణతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్లో వేసిన పంట వర్షాభావం కారణంగా దెబ్బతినడం, దిగుబడులు ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అటు రైతులు మంచి ధర కోసం వేచి చూసే ధోరణిలో ఉన్నారు. నెల రోజుల కిందట క్వింటాలు ధర రూ. 2,250 ఉండగా.. 15 రోజుల నుంచి పెరుగుదల కనిపిస్తోంది. ప్రస్తుతం రూ. 2,500 పలుకుతోంది. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే ధర రూ.2,600 మార్కును దాటొచ్చని మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామం పంటను నిల్వ చేసిన రైతులకు కలిసొచ్చింది. గతేడాది ఇదే సమయంలో క్వింటా ధర రూ.2,750 పలికింది.

గిట్టుబాటయ్యేదాకా... సాధారణంగా పంట చేతికొచ్చిన వెంటనే మొక్కజొన్న రైతులు విక్రయించేస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో డెల్టా, సాగర్ కాలువల కింద ఏప్రిల్‌లో పంట చేతికొస్తుంది. ఆ నెలాఖరు నుంచి విక్రయాలు మొదలై మే నెల నాటికి చాలావరకు పూర్తవుతాయి. కొంత మంది మాత్రమే నిల్వ చేస్తారు. ఈ ఏడాది 30 నుంచి 35 శాతం మంది రైతులు మాత్రమే పంటను విక్రయించారు. మిగిలినవారు మంచి ధర కోసం వేచి చూస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో వ్యాపారులు ఆశించిన మేర సరకు లభ్యత లేదు. ఉమ్మడి జిల్లాలో కొంతమంది పెద్ద రైతులు తోటి కర్షకుల నుంచి పంట కొనుగోలు చేసి నిల్వ చేస్తుంటారు.

పెరుగుతున్న వినియోగం: మొక్కజొన్న గింజలను ప్రధానంగా ఆహారంలో భాగంగా వినియోగిస్తారు. పిండి ద్వారా అనేక ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. ఉప ఉత్పత్తుల తయారీ కూడా పెరిగింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పిండికి డిమాండ్ ఉంది. కోళ్ల దాణా తయారీలో బియ్యం, నూకలు, తవుడు, సోయా బీన్‌తోపాటు మొక్కజొన్న కూడా వాడుతున్నారు. ఇథనాల్, మద్యం తయారీలోనూ వినియోగం పెరిగింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి డిమాండ్ ఉండడంతో జిల్లా నుంచి వ్యాపారులు అక్కడికి రవాణా చేస్తున్నారు.

జిల్లాలో 8 చోట్ల అరకు కాఫీ దుకాణాల ఏర్పాటు

పొన్నూరు, న్యూస్‌టుడే: అరకు కాఫీ జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తోంది. నగరాలు, పట్టణాల్లో 8 దుకాణాలను ఏర్పాటు చేయించే బాధ్యతను ప్రభుత్వం మెప్మా అధికారులకు అప్పగించింది. గుంటూరులో 3, మంగళగిరి-తాడేపల్లిలో 2, తెనాలిలో 2, పొన్నూరులో ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు పొదుపు సంఘాల్లోని మహిళలను ఎంపిక చేశారు. ముఖ్యమైన ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. ఇందుకోసం స్థలాలను పరిశీలించి ఎంపిక చేశారు. దుకాణాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు బ్యాంకు ద్వారా రూ. 2 లక్షల రుణం మంజూరు చేయిస్తామని అధికారులు చెప్పారు. వీటి ద్వారా మహిళలక ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అరకు కాఫీ తయారు చేసే విధానంపై వారికి శిక్షణ ఇవ్వనున్నారు. త్వరలోనే దుకాణాలు ఏర్పాటు చేస్తామని మెప్మా విభాగం జీవనోపాధుల కల్పనాధికారి రవికాంత్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

అంకితభావంతో పనిచేయండి

ఉద్యోగాలకు ఎంపికైన వారితో సుధేష్ణసేన్, పక్కన రమేష్‌కుమార్, షాహబాజ్ హనూర్ తదితరులు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్తగా ఆలోచిస్తూ ప్రజలకు సేవ చేయాలని మండల రైల్వే అధికారి సుధేష్ణ సేన్ సూచించారు. రైల్ మహల్‌లో శనివారం జరిగిన రోజ్‌గార్ మేళాలో సుధేష్ణ సేన్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తగిన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. తెలివితేటలు, ప్రతిభ ఆధారంగా ఎంపికైన మీరంతా వికసిత్ భారత్‌కు కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, నిజాయతీతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనే సంకల్పంతో ప్రధాని మోదీ ఈ రోజ్‌గార్ మేళాలను ఏర్పాటు చేశారన్నారు. దీనిద్వారా యువత ఎదగడానికి, దేశ సేవ చేయడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపికైన 40 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ఏడీఆర్‌ఎం రమేష్‌కుమార్, సీనియర్ డీపీవో షాహబాజ్ హనూర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పెరిగిన సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 548.60 అడుగులకు పెరిగింది. ఇది 204.0870 టీఎంసీలకు సమానం. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 20,294, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1100 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నీటి మట్టం 882.70 అడుగుల వద్ద కొనసాగుతోంది. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 1,37,635 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,72,234 క్యూసెక్కుల నీరు వస్తోంది. కర్ణాటక, మహారాష్ట్రల్లో ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా దిగువ బేసిన్లోని జలాశయాలైన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగభద్ర, శ్రీశైలం జలాశయాలు గరిష్ఠ స్థాయికి చేరాయి. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. ఇదే వరద కొనసాగితే మరో వారం రోజుల్లో సాగర్ జలాశయం గరిష్ఠ స్థాయికి చేరువయ్యే అవకాశం ఉంది.

ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలకు ఆహ్వానం

గుంటూరు: ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలు-2025కు రచయిత్రుల నుంచి కథా సంపుటాలను పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తెలిపారు. 2021-24 సంవత్సరాల మధ్య ఉభయ తెలుగు రాష్ట్రాలు, రాష్ట్రేతరులు, ఇతర దేశాల్లో స్థిరపడిన రచయిత్రులు తమ ముద్రిత సంపుటాలను పోటీకి పంపవచ్చన్నారు. మొదటి బహుమతి రూ. పది వేలు, ద్వితీయ బహుమతి రూ.5000 ఉంటుందన్నారు. తమ కథా సంపుటాలు 4 ప్రతులను డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 202 శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ, 2వ లైను, రామయ్యనగర్, ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా, ఫోన్ నెంబర్ 9849799711కు పంపాలని కోరారు. రచయిత్రులు తమ రచనలను ఆగస్టు 9వ తేదీ లోగా పంపించాలి. నవంబర్ 7న గుంటూరులో జరిగే ఆచార్య రంగా జయంతి సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం, సన్మానం ఉంటుందన్నారు. వివరాలకు 98494 97739.

WANTED
❖ Ele. ENGINEERS [B.TECH/DEEE]
❖ WELDER [ITI]
In our Mini [2x2MW] Hydel Power Plants at Karumanchi [v], Savalyapuram [md], Palnadu[Dt]
Email: sjpcl.site@gmail.com
AGM - Cell: 8919939200.
Note: Exp.May be Preferred & Needs only Male. Apply with in 5 days
SHREE JAYALAKSHMI POWER CORP LIMITED (SJPCL)

23 సంవత్సరాల నుండి నడుపుతున్న ఒక ప్రముఖ కాలేజీకి
మెస్ వర్కర్స్ కావలెను
మెస్ ఇన్‌ఛార్జ్ (Night Time)-30,000/-
టిఫిన్ మాస్టర్ - 30,000/-
కర్రీస్ మాస్టర్ - 30,000/-
కేవలం శాఖాహార వంటలు మాత్రమే!
పనిచేయవలసిన ప్రదేశం: గుంటూరు
మగవారు మాత్రమే కావలెను
>> నెల ముందు నోటీసు పీరియడ్ ఇచ్చి మానేసే సదుపాయం కలదు
>> నాన్ లోకల్ నుంచి వచ్చిన వారిలో పనిచేయు వ్యక్తికి మాత్రమే భోజన వసతి కల్పించబడును.
MASTER MINDS CA • CMA • CS • MEC • CEC
87906 59728
PAVAN ADS

శుభాభినందనలు

రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లాండ్ (R.C.S.), లండన్ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో RCS ప్రెసిడెంట్ మిస్టర్ టిమ్ మిచెల్ చేతుల మీదుగా FRCS మరియు ISTP ఫెలోషిప్‌ను అందుకున్న ప్రముఖ న్యూరో సర్జన్
డా. హేమంత్ ఉప్పుటూరి గారికి
MBBS (Gold Medalist), MS General Surgery,
MCh. Neuro Surgery (CMC Vellore),
FRCS Neuro Surgery (England),
Fellowship in Neuro Oncology (Liverpool, UK),
Fellowship in Complex Spine Surgery (RCS England),
Fellowship in Endoscopic Spine Surgery (Herne, Germany)
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
- మేనేజ్‌మెంట్ & స్టాఫ్
అమృత హాస్పిటల్స్ | NeuroCure™ Centre for Advanced Brain and Spine Care | ANJIO CARE Heart & Vascular Institute | SKIN PERFECT Skin, Hair & Laser Clinic
ఓల్డ్‌క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు-522001. ✆ 90321 51161
NAVAYUGA ADS

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి
SRI HARSHINI COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE, PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
Counselling Code SHEC
B.Tech :
✦ CSE (Computer Science & Engineering)
✦ CSE (Artificial intelligence)
✦ CSE (Artificial Intelligence & Data Science)
✦ CSE (Artificial intelligence & Machine learning)
✦ ECE (Electronics & Communication Engineering)
✦ IT (Information Technology)
MBA MCA
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్ ONGOLE
B.SC : ✦ Artificial Intelligence ✦ Data Science ✦ Quantum Technology ✦ Computer Science ✦ Biotechnology ✦ Microbiology ✦ Aquaculture ✦ Chemistry
B.C.A, I B.C.A (DATA SCIENCE) B.B.A I B.Com (Computers)
M.SC : ✦ Computers ✦ Chemistry ✦ Physics ✦ Mathematics
A/C & NON AC HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS
Gorantla Ravi Kumar, Chairman
Smt. Gorantla Kavitha, Secretary & Correspondent
KALYANI ADS
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446

St. ANN'S COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
NBA | AUTONOMOUS | NAAC "A" GRADE
COLLEGE OF PHARMACY (Approved by PCI)
25 Years Academic Excellence
Engineering Counseling Code :: ANSN
Pharmacy Counseling Code :: ANNP
UG COURSES OFFERED
CIVIL
EEE
ME
ECE
CSE
CSE- AI & ML
CSE- IoT
CSE- Data Science
CSE- Cyber Security
B.Pharmacy
PG COURSES OFFERED
CSE
CSE-AI & ML
ES
PS
TE
TRE
MBA
MCA
M.Pharmacy - PC, PA
POLYTECHNIC
DECE
DEEE
DCE
DME
DCME
55 Faculty members are Ph.D holders and 174 have P.G. Degree out of which 30 are pursuing Ph.D.
State-of-art Computer Laboratories with high - end 1500 terminals
Amenities like Central Stores, Gym, Mineral Water Plants etc.
AICTE PRAGATI SCHOLARSHIPS
PLACEMENTS
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTUK, Kakinada
Recognised by UGC u/s 2(f) &12(B)
100% UG eligible branches are accredited by NBA
Accredited by NAAC with "A" Grade (1st, 2nd & 3rd Cycle)
Accredited by Institution of Engineers (I)
Awarded "A" Grade by A.P State Govt.
Center for ISRO-CIGS
SIEMENS Center of Excellence for TSDI.
Sk Farjana receiving JNTUK Gold Medal from Sri Syed Abdul Nazeer, Honourable Governor, A.P and Prof. CSRK Prasad, Honourable Vice Chancellor, JNTUK
JNTUK Approved Research Centers in EEE, Civil, Mechanical, ECE and CSE
SIEMENS CENTER
COMPUTER LAB
BOYS HOSTEL
GIRLS HOSTEL
Sk. Khajavali, student of MBA has won Gold Medal in Commonwealth games-2024 held at South Africa
CONTACT US:
9848051026
9848370999
9000021179
9848510999
Tel No : 08594 247500
e-mail : sacetchirala@gmail.com
url: www.sacet.ac.in
By-Pass Road, Vetapalem, Chirala - 523187, Bapatla District. Andhra Pradesh.

(c) eenadu

తాటి బొత్తలే.. స్తంభాలు

నగరం- కారంకివారిపాలెం రహదారిలో విద్యుత్తు స్తంభాలు లేక గృహ వినియోగదారులు తాటి బొత్తలు ఏర్పాటు చేసుకున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా స్తంభాలు ఏర్పాటు చేయడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ పక్కన పాతడంతో అవి తేమకు నాని విరిగిపోయే దశకు చేరుకున్నాయని, వాటి స్థానంలో స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నగరం

సమకూరిన ఎక్స్‌రే పరికరాలు

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఎక్స్‌రే విభాగానికి నూతన పరికరాలు సమకూరాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పరికరాలు ఇచ్చి ఎక్స్‌రేను డెవలప్ చేసే(సీఆర్ఎం) యంత్రాన్ని అందించలేదు. దీంతో రోడ్డు ప్రమాదాల సమయంలో, ఏదైనా గాయాలైనప్పుడు ఎముకలు విరిగితే ఎక్స్‌రే సదుపాయం లేక చీరాల, చిలకలూరిపేట ప్రాంతీయ వైద్యశాలలకు రోగులను తరలించేవారు. బాధితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మే 12న 'ఈనాడు'లో 'పరికరాలు సరే... ఉపయోగం ఏమిటి?' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆ సమయంలోనే కలెక్టర్ వెంకట మురళి నివేదికలు తెప్పించుకున్నారు. దీంతో 15 రోజుల క్రితమే ఈ ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో ఎక్స్‌రే పరికరాలు అందించారు. వీటిని ఆయా స్థానాల్లో ఉంచి టెక్నీషియన్లు అమర్చుతున్నారు. వైద్యశాల ఎక్స్‌రే విభాగ సిబ్బందికి శిక్షణిచ్చి వారంరోజుల్లో పూర్తిస్థాయిలో ఈ విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి నేరెళ్ల మోజెస్‌కుమార్ తెలిపారు.

ఎక్స్‌రే యూనిట్‌కు చేరిన యంత్రాలు

ఈనాడు కథనాలకు స్పందన

మధ్యాహ్న భోజనానికి తొలగిన ఇబ్బంది

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడులోని యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాంకేతిక లోపంతో మధ్యాహ్న భోజన పథకం అందడంలేదు. ఈ విషయంపై గత నెల 29న 'ఈనాడు'లో 'సాంకేతిక లోపం.. అందని మధ్యాహ్న భోజనం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖాధికారులు స్పందించారు. దీనికితోడు తమ వంతుగా పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు సమస్యను జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా సమాచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అక్కడి అధికారులు వెంటనే డైస్ కోడ్ అధికార వెబ్‌సైట్‌లో ఈ పాఠశాల వివరాలు సరిచేయాలని కోరుతూ నివేదికలను కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖకు పంపారు. అక్కడి అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరును నమోదు చేస్తూ ఈ నెల 9న మార్పులు చేశారు. దీంతో పూర్తిస్థాయిలో ఈ బడిలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందనుంది. వెంటనే స్పందించిన అధికారులకు పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సంఘం నిధుల విడుదలకు వినతి

కలెక్టరేట్(గుంటూరు): రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్‌ప్రతాప్‌కు వినతిపత్రం అందించినట్లు అఖిలభారత పంచాయతీ పరిషత్తు(దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది డిసెంబరులో కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1121 కోట్లు రాష్ట్రానికి పంపినా, రాష్ట్ర ఆర్థికశాఖ ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలిపారు. దీంతో పంచాయతీలు, స్థానిక సంస్థలు నిధులు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలు, పంచాయతీలలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాయితీ అందుకుందాం.. సాగు చేద్దాం

ఉద్యాన రైతులకు బాసటగా ప్రభుత్వం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: అన్నదాతలను ఉద్యాన పంటల సాగు వైపు ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం రాయితీలు అందిస్తోంది. పంట సాగు చేసిన ప్రతి రైతుకు రాయితీ అందించేందుకు సిద్ధంగా ఉంది. జిల్లాలో ఉద్యాన పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు.

జిల్లాలో 3454 హెక్టార్లలో పండ్ల తోటలు, కూరగాయలు 2262 హెక్టార్లలో, పూల తోటలు 167 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. వీటికి సర్కారు చేయూత అందిస్తోంది. నీటి వసతి ఉన్న రైతు గరిష్ఠంగా రెండు హెక్టార్ల వరకు ప్రయోజనం పొందవచ్చు. కర్షకుడికి 40 శాతం వరకు రాయితీ అందిస్తున్నారు. మొక్క ఖరీదు, సేంద్రియ, రసాయన ఎరువులు, సస్య రక్షణకు రాయితీ కల్పిస్తున్నారు. కర్షకులు ఉద్యాన శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల్లోని సహాయకులను సంప్రదిస్తే దీనికి సంబంధించిన వివరాలు తెలియజేస్తారు.

కూరగాయలు, పూల సాగుకు ఊతం: రైతులు తమ పొలాల్లో కూరగాయలు సాగు చేస్తే వాటికి రాయితీ అందిస్తున్నారు. హెక్టారుకు రూ. 24 వేలు అందించనున్నారు. పూలతోటలకు రూ. 20 వేలు చొప్పున రాయితీ మంజూరు చేస్తారు.

పంట కుంటలకు ప్రోత్సాహం: రైతులు సంఘంగా ఏర్పడి పంట కుంటలు ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక్కోదానికి రూ. 18 లక్షలు అందిస్తారు. వంద మీటర్ల పొడవు, వెడల్పుతో మూడు మీటర్ల లోతు తవ్వుకోవాలి. వ్యక్తిగత పంట కుంటకు రూ. 75 వేలు ఇస్తున్నారు.

హెక్టారుకు రెండేళ్ల కాలంలో అందించే రాయితీ

పంట	హెక్టారుకు నాటాల్సిన మొక్కలు	మొదటి ఏడాది	రెండో సంవత్సరం
		(రాయితీ రూ. వేలల్లో)	
బొప్పాయి	3086	18	12
చీనీ, నిమ్మ	278	30	20
దానిమ్మ	667	30	20
మామిడి	178	30	20
అరటి	3,086	42	28
జామ	1,111	48	32

ప్రాసంగులపాడు సమీపంలో సాగు చేస్తున్న బొప్పాయి తోట

దరఖాస్తు ఇస్తే చాలు

దీప్తి, ఉద్యాన శాఖ అధికారి, అద్దంకి

పండ్ల, కూరగాయలు, పూల తోటల సాగుకు ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తోంది. రైతులు దరఖాస్తు అందిస్తే మొక్క నాటిన రోజు నంచి పంట చేతికి వచ్చే వరకు వివిధ రాయితీలు కల్పిస్తున్నాం. కర్షకులు ముందుకొస్తే అవగాహన కల్పిస్తాం. రాయితీతో పాటు పంట నష్టపరిహారం, బీమా అందిస్తున్నాం. సద్వినియోగం చేసుకోవాలి.

అద్దె భవనాలే దిక్కాయే!

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి అతి సమీపంలో చీరాల పట్టణం ఉండగా ఇక్కడ ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు నేటికి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిల్లో మౌలిక వసతులు సక్రమంగా లేకపోయినా ఏళ్ల నుంచి వీటిల్లోనే ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రధానంగా పట్టణ నడిబొడ్డున వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ఉంది. దీనివల్ల ప్రభుత్వానికి రూ.లక్షల్లో ఆదాయం వస్తోంది. అయినా నేటికి దీనికి సొంత కార్యాలయం లేదు. దాదాపు పది మందిపైగా ఇక్కడ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇక ఐసీడీఎస్ అధికారి కార్యాలయం కొత్తపేటలోని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం చీరాల-వేటపాలెం బైపాస్‌రోడ్డు వెంట కొత్తపేటలో ఉంది. దాదాపు 23 ఏళ్ల క్రితం దీన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. ఆనాడు దీని చుట్టూ ఖాళీగా ఉండేది. ఇప్పుడు గృహాలు ఏర్పడటంతో లైసెన్సు కోసం వచ్చే వారి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు సరైన వసతి లేని పరిస్థితి. దీని నిర్మాణానికి కొన్నాళ్ల క్రితం వీఆర్ఎస్ అండ్ వైబీఆర్ కళాశాల సమీపంలో రెండెకరాల స్థలం కేటాయించారని ఉన్నతాధికారులు చెబుతున్నా నేటికి దాని స్థానం చేయలేదు. ఎక్సైజ్‌శాఖ కార్యాలయం కొత్తపేటలో ఓ ప్రైవేటు భవనంలో ఉంది. జిల్లా ఏర్పడిన తరువాత చీరాలకు ఆర్టీఓ కార్యాలయం వచ్చింది. పర్చూరులో ఉండే డిప్యూటీ డీఈఓను చీరాలకు మార్పు చేశారు. ఇప్పటికి ఇక్కడ కార్యాలయం లేకపోవడం గమనార్హం. ఇకనైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటికి సొంత కార్యాలయాల నిర్మాణానికి దృష్టిసారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

చీరాల ఎంవీఐ కార్యాలయం

పొలం చేరేదెలా.. పంట వేసేదెలా?

జాతీయ రహదారి వద్ద మూసుకుపోయిన రోడ్డు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారితో దారులు మూసుకుపోయి రైతులు పొలాలకు చేరుకోలేని దుస్థితి నెలకొంది. వాడరేవు- పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారిని పేరాల పొలాల మీదుగా కారంచేడు, పర్చూరు, మార్టూరు జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా పలు చోట్ల రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వినియోగించే పలు మార్గాలు మూసుకుపోయాయి. ముఖ్యంగా వంతెనలు నిర్మించిన చోట్ల ఇరువైపులా అప్రోచ్ రహదారులు నిర్మించకుండా వదిలేయడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఇరువైపులా గుంతలు తవ్వి పక్కన మట్టి కుప్పలు పోయడంతో అవి పొలాలకు చేరడానికి వినియోగించే రహదారులకు అడ్డమై రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో చేలకు ఎరువులు తరలించడానికి కర్షకులు ఇబ్బందులు పడుతున్నారు. చీరాల మండలం పేరాల ఒకటో నంబర్ డ్రెయిన్‌కు ఇరువైపులా ఈ సమస్య ఉంది. అలాగే మిగిలిన చోట్ల ఇదే పరిస్థితి. అధికారులు తక్షణం స్పందించి రైతులు వినియోగించే దారులకు అడ్డంకులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

మీకోసం అర్జీలు ఆన్‌లైన్‌లో పంపొచ్చు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి అర్జీలను ఇకపై ఆన్‌లైన్‌లో కూడా అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే నేరుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో తమ సమస్యలు తెలపవచ్చు. అలాగే పరిష్కారం అంశంలో ఎప్పటికప్పుడు అర్జీ పరిస్థితిని తెలుసుకునే వెసులుబాటును ఉన్నతాధికారులు కల్పించారు. ఇందు కోసం ప్రభుత్వం Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. అర్జీలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి పరిష్కారం పొందవచ్చని అధికారులు సూచించారు. అంతే కాకుండా అర్జీదారులు సమస్యలపై దరఖాస్తు పరిస్థితి, పరిష్కారం తదితర సమాచారం కోసం తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1100ను కేటాయించింది. నంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి అర్జీ గురించి తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

నకిలీ విత్తనాల సరఫరా.. నిందితుడి అరెస్టు

చింతలమానెపల్లి, న్యూస్‌టుడే: నకిలీ పత్తి విత్తనాల సరఫరాలో ప్రధాన నిందితుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోరంట్ల సురేష్‌బాబుపై కుమురంభీం జిల్లా పోలీసులు పీడీ యాక్టు నమోదు చేశారు. కౌటాల సీఐ ముత్యం రమేష్, ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం భీమవరం గ్రామానికి చెందిన సురేష్‌బాబుపై జిల్లాలోని చింతలమానెపల్లి, సిర్పూర్(టి), బెజ్జూరు, ఆసిఫాబాద్ మండలాల్లో 2018-2025 వరకు పలు కేసులు నమోదయ్యాయి. మళ్లీ అనతికాలంలోనే నకిలీ విత్తనాలను సరఫరా చేస్తూ, అమాయకపు రైతులకు అంటగట్టారు. అతనిపై చింతలమానెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏప్రిల్ 4వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నెల 3న రవీంద్రనగర్-1 గ్రామ శివారులో అతన్ని అరెస్టు చేసి, ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచనల మేరకు పీడీ యాక్టు అమలు చేసి శనివారం హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

మార్టూరు, న్యూస్‌టుడే: కొందరి దాడిలో తీవ్రంగా గాయపడిన స్థానిక జనార్దన కాలనీకి చెందిన పి. పోలయ్య(35) గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ ఎం. శేషగిరిరావు శనివారం తెలిపారు. ఈనెల 10న చోటుచేసుకున్న వివాదంలో పోలయ్యపై అతని బాబాయ్ శ్రీను, మరో ఇద్దరితో కలిసి దాడి చేశారని చెప్పారు. గాయాలపాలైన పోలయ్య చిలకలూరిపేటలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యసదుపాయం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం అందిందని, వైద్యశాల నుంచి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో పరీక్షల అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు సీఐ వివరించారు.

పోక్సో కేసు నమోదు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థినిపై అత్యాచారం చేసిన యువకుడిపై ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి పోక్సో నమోదైంది. స్టేషన్ రైటర్ కె. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు... స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. అదే గ్రామానికి చెందిన యువకుడు బీటెక్ చదువుతున్నాడు. ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక పెద్దల ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అదనపు కట్నం వేధింపులపై..

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భర్త, అత్త వేధిస్తున్నారని బాధితురాలు ఒకటో పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం... పట్టణంలోని విజిలీపేటకు చెందిన కుంభా మౌనికకు పర్చూరు మండలం దేవరపల్లికి చెందిన గోపితో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప. నిత్యం ఈమెను భర్తతో పాటు అత్త అదనపు కట్నం కోసం మానసికంగా వేధిస్తుండటంతో విసిగిపోయినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

పెరిగిన ఉప్పు ధరలు

న్యూస్‌టుడే, చినగంజాం

ఉప్పు ధరలు అమాంతం పెరిగాయి. నెల వ్యవధిలో క్వింటాకు రూ. 100 పెరిగింది. కానీ చినగంజాంలో ఉప్పు నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయి. ఉప్పు వేసవి పంట. ఈ ఏడాది ఏప్రిల్‌లో అడపాదడపా వర్షాలు కురిసి దిగుబడి తగ్గింది. మే నెల తొలి పక్షంలో రెండు విడతలుగా కురిసిన వర్షానికి ఉప్పు మడులు నీటిలో ఉండిపోయాయి. ఎండలు కాస్తున్నాయి కొంతయినా ఉప్పు తీసుకుందామని మడులు సిద్ధం చేసిన రైతులకు జూన్‌లో కురిసిన వర్షం పూర్తిగా నిరాశపరిచింది. ఉప్పు కొఠారుల్లో సాగు దాదాపు ఆగింది. మూడు నాలుగు రోజుల పాటు ఎండలు తీవ్రంగా కాస్తే ఎకరం, అర ఎకరం నుంచి సుమారు ఆరేడు క్వింటాళ్ల నల్లటి ఉప్పు తీసి అమ్ముకుంటున్నారు. వేసవిలో ఎకరానికి సుమారు 30 క్వింటాళ్లకు పైగా తెల్ల ఉప్పు తీసేవారు. ప్రస్తుతం తెల్ల ఉప్పు క్వింటా ధర రూ. 500 నుంచి రూ. 550 ఉంది. నల్లటి ఉప్పు రూ. 400 నుంచి రూ. 450 వరకు ఉంది. గత నెలలో క్వింటా ధర ఇప్పటికన్నా రూ. 100 తక్కువ. దిగుబడులు రాకుండా ధర పెరిగినా ఉపయోగం ఉండదని రైతులు అంటున్నారు. వేసవిలో ఉప్పు నిల్వ చేసుకున్న వారు మాత్రం పెరిగిన ధరతో ఆనందంగా ఉన్నారు. తెల్ల ఉప్పు విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, ఏలూరు, తెలంగాణలోని వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండగా.. నల్లటి ఉప్పును ఉభయ గోదావరి జిల్లాలతో పాటు తీర ప్రాంతంలోని ఆక్వా పరిశ్రమకు పంపిస్తున్నట్లు రైతులు, వ్యాపారులు తెపారు.

ఉప్పును ప్యాకెట్లు కడుతున్న కూలీలు

విద్యా రంగం మరింత వృద్ధి చెందాలి

గంగవరం (ఇంకొల్లు): గ్రామీణ ప్రాంతాల్లో విద్యారంగం మరింత వృద్ధి చెందాలని వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వలేటి కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. 1956లో స్థాపితమైన బడిలో వేల మంది చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. ఇప్పటి వరకు చదివిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయిని సమత, పాఠశాల వ్యవస్థాపక కుటుంబీకులు వలేటి అంజయ్య, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు కమలేశ్వరరావు, రామసుబ్బారావు, కరి సుబ్బారావు, డాక్టర్ మంచాల రమేష్, శ్రీధర్, వై. సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న కృష్ణయ్య

చెరువులో యువ ఇంజినీర్ మృతదేహం లభ్యం

ఉమాగణేశ్

నవీపేట, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం కోస్లీలోని కాశీరెడ్డి చెరువులో ఓ ప్రైవేటు యువ సివిల్ ఇంజినీర్ మృతదేహం శనివారం లభ్యమైనట్లు నవీపేట ఎస్సై వినయ్ తెలిపారు. ఎస్సై, గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా చీరాల మండలం వేటపాలెనికి చెందిన గుత్తి ఉమాగణేశ్ (30) ఓ ప్రైవేట్ ప్రాజెక్టులో కొంత కాలం నుంచి సివిల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. సదరు ప్రాజెక్టు నిర్వాహకులు బోధన్ నుంచి భైంసా వరకు 161 బీబీ జాతీయ రహదారి విస్తరణ చేపడుతున్నారు. ఉమాగణేశ్ బాసర క్యాంపులో ఉంటూ కోస్లీ కాశీరెడ్డి చెరువు నుంచి మొరం తరలింపు పనులు పర్యవేక్షిస్తున్నారు. విధుల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం చెరువు వద్దకు ద్విచక్ర వాహనంపై ఆయన ఒక్కరే వెళ్లారు. చెరువులో కొత్తగా నిర్మించిన కట్టపై నుంచి చేపట్టిన పనులు పరిశీలిస్తుండగా.. ప్రమాదవశాత్తు జారి నీటిలో పడి మునిగి చనిపోయి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఇతర కారణాలతో ఇంజినీర్ మృతి చెందాడా? అనే విషయంపై సైతం విచారణ చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనాస్థలిని పోలీసులు పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అతని కుటుంబీకులు ఇప్పటి వరకు రాలేదు. వారు వచ్చిన తర్వాత ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు వివరించారు. రోడ్డు పనుల నిమిత్తం మొరం పేరిట చెరువులో అడ్డగోలుగా లోతైన తవ్వకాలు చేపట్టారని స్థానికులు ఆరోపించారు. చెరువులో భారీ గుంతలు ఉన్నాయని, మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'రైతు నేస్తం' పురస్కారాలు- 25కు దరఖాస్తుల ఆహ్వానం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కుటుంబ మాసపత్రిక 'రైతునేస్తం పురస్కారాలు-2025' పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రైతునేస్తం మాస పత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబర్‌లో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతోపాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ https//rythunestham.in/awards నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దానికి పరిశోధన వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్టు 31లోగా ఎడిటర్, రైతునేస్తం 6-2-959 దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్సు, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004కు (లేదా) రైతు నేస్తం ఫౌండేషన్, డోర్ నంబర్: 8-198, కొర్నెపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా- 522017 చిరునామాకు (లేదా) editor@rythunestham.inకు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 97053 83666(ఆంధ్రా), 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

మాటలతో మోసగించి.. నగదుతో ఉడాయించి..

కృష్ణలంక, న్యూస్‌టుడే: కార్లు తాకట్టు పెట్టి నగదు తీసుకుని మోసానికి పాల్పడ్డ ఘటనలో కృష్ణలంక పోలీసులకు చిక్కిన యశ్వంత్.. మరికొంతమందిని మోసగించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు తేలింది. నెల్లూరు జిల్లా ఉలవపాడుకు చెందిన యశ్వంత్, అతడి తమ్ముడు దీపక్, తండ్రి శ్రీనివాసరావు.. వివిధ మోసపూరిత విధానాలతో హైదరాబాద్, విజయవాడ, రేపల్లె, హనుమాన్‌జంక్షన్, తాడేపల్లి, మంగళగిరి తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు వసూలుకు పాల్పడ్డారు. వారిని మీడియాకు చెందిన వ్యక్తిగా చెప్పుకునే దేవ్ నడిపిస్తున్నట్లు తెలుస్తుండగా.. అతడితో సుమారు 90కి పైగా యూపీఐ లావాదేవీలు జరిపి సుమారు రూ. 31,93,500 చెల్లించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

మాదకద్రవ్యాలు స్వాధీనం

కొరాపుట్(ఒడిశా), న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలను శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో అధికారులు కొరాపుట్ జిల్లా పాడువా రైల్వే స్టేషన్ వద్ద డి. పవన్ కల్యాణ్ నాయక్ అనే యువకుడిని తనిఖీ చేశారు. అతని బ్యాగులో కిలో మాదకద్రవ్యాలు(హ్యాస్ ఆయిల్) లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకొని అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలిసిందని అధికారులు తెలిపారు.

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
L65110TN1921PLC001908
తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
బాపట్ల శాఖ, ఇంటి నెం. 12-4-11(1), గుప్త ఎవెన్యూ, శ్రీ ఆంజనేయ స్వామి గుడి వీధి, బాపట్ల- 522101, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెం.9177766044, ఇమెయిల్ ఐడి: bapatla@tmbank.in

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేసిన స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు), గ్యారంటర్లుగా ఉన్న ఋణగ్రహీత/ తనఖాఋణగ్రస్తులు/ గ్యారంటర్లు: 1) మెసర్స్ అమృత కన్‌స్ట్రక్షన్స్, ప్రొప్రైటర్ శ్రీ పొలకం నరసింహారావు 2) శ్రీ పొలకం నరసింహారావు తండ్రి పేరు శ్రీ పులపు వెంకటరమణ మరియు 3) శ్రీ పొలకం వెంకటసుబ్బారావు తండ్రి పేరు పొలకం నరసింహారావులకు తెలిపేదేమంటే సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జిచేయబడిన మరియు తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, బాపట్ల శాఖ యొక్క అధీకృత అధికారిచే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, బాపట్ల శాఖకు 30.06.2025 నాటికి ఉన్న బకాయి రూ.23,16,576.15 (రూపాయలు ఇరవైమూడు లక్షల పదహారువేల ఐదువందల డెబ్బైఆరు మరియు పదిహేను పైసలు మాత్రమే) తదనంతర వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన 11.08.2025న విక్రయించబడును.

రిజర్వు ధర: రూ.29,88,800/- (రూపాయలు ఇరవైతొమ్మిదిలక్షల ఎనభైఎనిమిదివేల ఎనిమిదివందలు మాత్రమే) మరియు ధరావతు: రూ.2,98,800/- (రెండు లక్షల తొంభైఎనిమిది వేల ఎనిమిదివందలు రూపాయలు మాత్రమే).

ఇఎండి దాఖలు చేయు మరియు వేలం ప్రదేశం: తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, బాపట్ల శాఖ, నెం. 12-4-11(1), గుప్త ఎవెన్యూ, శ్రీఆంజనేయ స్వామి గుడి వీధి, బాపట్ల- 522101, (ఆంధ్రప్రదేశ్.)

వేలం విక్రయం తేది మరియు సమయం: 11.08.2025 మ.3.00గం.

అప్‌సెట్ ధర: రూ.29,88,800- (రూపాయలు ఇరవైతొమ్మిదిలక్షల ఎనభైఎనిమిదివేల ఎనిమిదివందలు మాత్రమే) ఆస్తి వివరం: విక్రయించబోవు స్థిరాస్తి వివరణ: ప్రకాశం జిల్లా-523135, చిన్నగంజాం పంచాయత్, సోపిరాల, ఒంగోలు నుంచి చీరాల పోవు రోడ్డు, శివాలయం వద్ద సర్వే నం.557/9, డోర్ నం.7-22 వద్ద, 459.80 చ.గజాల విస్తీర్ణం ఖాళీ స్థలంగా గల ఆస్తి, శ్రీ పొలకం వెంకట సుబ్బారావు తండ్రి పేరు శ్రీ పొలకం నరసింహారావు పేరిట గలది. హద్దులు: తూర్పు: రైల్వేలకు చెందిన భూమి. దక్షిణం: సెటిలర్‌కు చెందిన మిగిలిన భూమి. పడమర: ఆర్ అండ్ బి రోడ్. ఉత్తరం: సెటిలర్‌చేత సెటిల్ చేయబడిన పొలకం పద్మ హారికకు చెందిన భూమి.

గమనిక: SARFAESI చట్టం కింద గల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ రూల్ 8(6) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ఒక నోటీసును ఋణగ్రహీత మరియు గ్యారంటర్లకు, ఆస్తులను తిరిగి పొందడానికి 30 రోజుల సమయాన్ని కేటాయిస్తూ జారీ చేశారు కానీ వారు పూర్తి బకాయిని చెల్లించుటలో విఫలం అయినారు.
గమనిక: వెబ్‌సైట్ www.tmb.in లో విక్రయ ప్రకటన అప్‌లోడ్‌చేయబడింది/ప్రచురించబడింది. వేలం నియమ నిబంధనలకు మా వెబ్‌సైట్ www.tmb.in/ బాపట్ల బ్రాంచిని సందర్శించండి.

ప్రదేశం: బాపట్ల
తేదీ: 05-07-2025
అధీకృత అధికారి
తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, (బాపట్ల శాఖ కొరకు)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్‌యమ్ఇ బ్రాంచి గుంటూరు-06830, 3-28-1914, జి.సుదక్షిణాదేవి కాంప్లెక్స్, 3వ అంతస్తు, క్రోమ షోరూం పైన, బృందావన్ గార్డెన్స్, 3వలైను, మెయిన్ రోడ్డు, స్పెన్సర్స్ ఎదురు, గుంటూరు-522006, ఫోన్: 0863-2231313, ఇ-మెయిల్: sbi.06830@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.2,23,00,000/- | ధరావతు: రూ.22,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-
ఇ-వేలం తేదీ: 08-08-2025 సమయం: ఉ. 11.00 గం॥ నుండి మ. 2.00 గం॥ వరకు ప్రతి 5 ని॥ అపరిమిత పొడిగింపుతో
ధరావత్తు, కెవైసి & ప్రూఫ్స్ సమర్పించుటకు చివరి తేది : 07-08-2025 సా॥ 4 గం॥ల లోపు

[illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 09-07-2025

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 88/-. * 12-7-25న 100 గుడ్లధర రూ.525గా గమనించగలరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఉపాధ్యాయుడికి ప్రతిభా పురస్కారం

అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు మురళీమోహన్

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్తు పాఠశాల ఉపాధ్యాయుడు గుర్రం మురళీమోహన్ హైదరాబాద్‌లో మనం ఫౌండేషన్ వారు అందించిన భారతరత్న ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.చక్రవర్తి నుంచి అవార్డు అందుకున్నారు. విద్యారంగ అభివృద్ధికి, వరదలు వచ్చినప్పుడు చేసిన సేవలకుగాను అవార్డు వరించింది. పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు తెలిపారు.

దివ్యాంగుల్లో మనో ధైర్యం నింపాలి

చుండూరు, న్యూస్‌టుడే: దివ్యాంగుల్లో మనో ధైర్యం నింపి చైతన్యవంతులను చేయడం వల్ల సమాజంలో వారు ఉన్నతంగా ఎదుగుతారని ఎంఈవో సల్మాన్‌రాజు తెలిపారు. చుండూరు భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన ఉపకరణాలను పలువురు విద్యార్థులకు అందజేశారు. ఐఈఆర్‌పీలు ఎస్.శివకుమారి, ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వంతెన పనుల పరిశీలన

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : వెల్లటూరు ఛానల్‌పై నూతనంగా నిర్మిస్తున్న వంతెనను శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, తెదేపా సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, తెదేపా నాయకులు పరిశీలించారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభమయ్యాయని, వంతెనను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ నెలాఖరులో సాగునీరు విడుదల చేయాలని అన్నారు.

హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

నిజాంపట్నం, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని సీపీఎం రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ విమర్శించారు. బొర్రావారిపాలెంలో సీపీఎం శాఖ 13వ మహాసభ కార్యదర్శి బొర్రా నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ కార్మికులు సాధించుకున్న చట్టాలను కాల రాస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైనా ఆ ఊసే లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు, ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాలకు చేయూత అభినందనీయం

మార్టూరు, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో పాటు గ్రామస్థులు సహకరించటం అభినందనీయమని చిలకలూరిపేట అసిస్టెంట్ డైరెక్టర్ జె.రంగారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజుపాలెంలో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామనివాసి జాష్టి శ్రీనివాసులు సహాయంతో రూ. 18 లక్షల ఖర్చుతో బాగుచేసిన మంచినీటి చెరువును, వాటర్‌ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. జె.ఆంజనేయులు, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, సంస్థ సభ్యులు విష్ణుప్రియ, ఎ.శ్రీనివాసరావు, మూర్తి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? పురపాలక అధికారులు పట్టణంలోని మార్కెట్‌యార్డు ఎదురుగా ఎన్జీవో కాలనీలో వీధి దీపాలకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వకపోవడంతో రాత్రుళ్లు చీకటిగా ఉండి ఇబ్బంది పడుతున్నాం. - హరిబాబు, కాలనీవాసి

✔ ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి వెంటనే కరెంటు కనెక్షన్ ఇప్పించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - కృష్ణారెడ్డి, పురపాలక డీఈ - బాపట్ల, న్యూస్‌టుడే

కొత్త దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

చెరుకుపల్లి న్యూస్‌టుడే : చెరుకుపల్లి నాయీబ్రాహ్మణ కాలనీలో వీధి దీపాలు వెలగటం లేదని శనివారం 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వచ్చిన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి ఈపూరి విజయబాబు సిబ్బందిని పంపి వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించారు.

చెత్త తొలగించారు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం- బాపట్ల వెళ్లే జాతీయ రహదారిలో పాతనందాయపాలెం సమీపంలో చెత్తాచెదారం వేస్తున్నారు. దుర్వాసన వస్తుందని స్థానికులు సమాచారం మేరకు 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు' ఈనెల 12న అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఎంపీడీవో శ్రీనివాసరావు స్పందించి రహదారి పక్కన వేసిన చెత్తాచెదారం తొలగింపజేశారు.

పిట్టలవానిపాలెం: మండలంలోని మంతెనవారిపాలెం గ్రంథాలయం పక్కన చెత్త పెద్ద మొత్తంలో వేయటంతో స్థానికులు, పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక 'ఈనాడు' దృష్టికి తీసుకురాగా 7వ తేదీన ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి వసుంధరలక్ష్మీ సిబ్బందితో చెత్తాచెదారం తీయించారు.

పూడిక తీత

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : అద్దేపల్లి మసీదు సెంటరులో ప్రధాన మురుగు కాలువ పూడి దుర్వాసన వెదజల్లుతోందని శుక్రవారం మేమున్నాం.. మీకు తోడు శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి శనివారం అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి నాయక్ సిబ్బందితో పూడిక తీయించారు.

వస్తేనే వాడకం.. దాహార్తితో నరకం

గత వైకాపా ప్రభుత్వం పురపాలక సంఘ పరిధిలోని పీఎంఏవై గృహాలకు నగర్లలో పక్కా గృహాలు నిర్మించుకున్న పేదలకు మౌలిక వసతులు కల్పించలేదు. తాగునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టకపోవడంతో నీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా అరకొరగా మాత్రమే నీరు సరఫరా చేస్తున్నారు.

పేదల కాలనీల్లో ట్యాంకర్ల నీరే ఆధారం

బాపట్ల, న్యూస్‌టుడే

ట్యాంకర్ నుంచి డ్రమ్ముల్లో పడుతున్న నీరు

పట్టణ పరిధిలోని ప్యాడిసన్‌పేట, మూలపాలెం, జేకేనగర్‌లోని పేదల కాలనీల్లో రెండున్నర వేలకు పైగా గృహాలు నిర్మించారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణానికి కేవలం రూ.1.80 లక్షల సాయం మాత్రమే చేసినా పేదలు అప్పు చేసి ఒక్కో గృహానికి రూ.8 నుంచి 12 లక్షలు ఖర్చు చేసి ఇళ్ల నిర్మించుకున్నారు.

❖ లబ్ధిదారులు అప్పులు చేసి పక్కా గృహాలు నిర్మించినా కాలనీల్లో నివాసం ఉండలేని దుస్థితి నెలకొంది. తాగునీటి పైప్‌లైన్లు వేయకపోవటంతో రెండున్నర వేల ఇళ్లలో ఒక్కదానికి నీటి సౌకర్యం లేదు. ప్యాడిసన్‌పేట లేఅవుట్‌లో నీటి కోసం బోర్లు వేయించినా కలిక ఉప్పుగా ఉండి ఏ మాత్రం వినియోగానికి అనుకూలంగా లేదు. నీటి సమస్య వల్ల 300 మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నా నివసించడం లేదు. సొంతిల్లు ఉన్నా ఇంకా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు.

❖ నివసించే కొంత మంది తాగు నీటి క్యాన్లలో రెండు, మూడు కి.మీ. దూరం వెళ్లి వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి దాహార్తి తీర్చుకుంటున్నారు. ఇంట్లో రోజువారీ అవసరాలకు నీరు అవసరం అవుతోంది. పురపాలక ట్యాంకర్లు వారానికి ఒకసారి వస్తున్నాయి. ఇళ్ల ముందు డ్రమ్ములు ఏర్పాటు చేసుకుని ట్యాంకర్ నీటిని పట్టుకున్నా అవి నాలుగు రోజులే వస్తున్నాయి. మరో మార్గం లేక నీరు లేకుండా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

❖ మూడు కాలనీల పైప్‌లైన్లు వేసి కుళాయి కనెక్షన్ ఇచ్చి ప్రతి ఇంటికి రక్షిత నీరు సరఫరా చేసేలా పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి కాలనీకి రోజూ నీరు సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి పైప్‌లైన్ల ద్వారా నిరంతరం నీరు అందించేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అదనపు ట్యాంకర్లతో సరఫరా

అమృత్ 2.0 కింద పురపాలక సంఘానికి రూ.20.32 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. జిల్లాలో టెండర్లు పిలిచారు. మూడు కాలనీల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయటానికి చర్యలు తీసుకుంటాం. - కృష్ణారెడ్డి, పురపాలక డీఈ

సంక్షేమం.. ప్రగతికి సమప్రాధాన్యం

వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల: సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తూ సుపరిపాలన చేస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పీ-4 కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతోందన్నారు. నిరుపేద కుటుంబ జీవన ప్రమాణాలు పెంచటానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరందించటానికి రూ. 20.34 కోట్ల అమృత్ 2.0 నిధులతో కొత్త పైప్‌లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించటానికి టెండర్ పిలిచినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు బొంతు శివసాంబిరెడ్డి, తెదేపా పట్టణాధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నేతలు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భద్రత

సీఎం సహాయ నిధి ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు సీఎం చంద్రబాబు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో 25 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన రూ.14.15 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అభివృద్ధి దిశగా అడుగులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రగతి కూటమి పాలనతోనే సాధ్యమని తెదేపా సీనియర్ నాయకుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి అన్నారు. సుపరిపాలన తొలిఅడుగు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పార్టీ నాయకులు చెరుకుపల్లి ఎస్టీ కాలనీలో పర్యటించారు. కరపత్రాలు పంచారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, న్యూస్‌టుడే : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండలంలోని ప్యాపర్రు, బోడపాడు, కె.జి.పాలెం గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్యాపర్రులో రూ.20 లక్షలతో పూర్తి చేసిన సిమెంటు రోడ్డు, బోడపాడులో రూ.20 లక్షలతో పూర్తయిన సిమెంటు రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. వేమూరు మార్కెట్టు యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పగలే విద్యుత్తు వెలుగులు

మండలంలోని చందోలు పంచాయతీ పరిధిలోని కత్తివారిపాలెంలో పది రోజుల నుంచి నిరంతరంగా పగలురాత్రి వీధి దీపాలన్నీ వెలుగుతున్నాయి. విద్యుత్తు ఆదా చేయాలని చెప్పడమే తప్పా ఆచరించడం తమ వంతు కాదన్నట్లుగా గ్రామ సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. **-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

అల్లుకున్న నిర్లక్ష్యం

మండలంలోని ఖాజీపాలెం సచివాలయం ఎదురుగా సీసీ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రికకు పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ డేవిడ్‌రాజు మాట్లాడుతూ పరిశీలించి వెంటనే పిచ్చిమొక్కలు తొలగిస్తామన్నారు.

-న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం)

పట్టణంలో చిట్టడవి

పట్టణంలోని పటేల్‌నగర్ మొదటి లైన్ చివర్లో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, చెట్లు దట్టంగా పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. దోమలు, విష సర్పాలకు నిలయంగా మారాయి. నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. అపరిశుభ్ర పరిస్థితులు, దోమల సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ముళ్ల చెట్లను తొలగించి శుభ్రం చేయాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బాపట్ల**

ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం పూర్తయ్యేనా?

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో మూడు ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి. కొత్తగా మంజూరు చేసిన నాలుగో పట్టణ ఆరోగ్య కేంద్రానికి భవనం లేదు. తాత్కాలికంగా అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ప్యాడిసన్‌పేట లేఔట్ సమీపంలో ఐదు సెంట్ల భూమి కేటాయించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.42 లక్షలతో భవన నిర్మాణ పనులు చేపట్టారు. పిల్లర్ల దశలో పనులు నిలిచిపోయాయి. గుత్తేదారుడికి బిల్లులు చెల్లించకపోవటంతో మధ్యలో వదిలేసి వెళ్లిపోయారు.

పిల్లర్ల స్థాయిలో నిలిచిన భవనం

కూటమి ప్రభుత్వంలోనైనా ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు వ్యాస పురస్కారాల ప్రదానం

బాపట్ల, న్యూస్‌టుడే: హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో విజయలక్ష్మీపురం రోటరీ కల్యాణ మండపంలో ఉత్తమ ఉపాధ్యాయులకు వ్యాస, హిందూ మిత్ర పురస్కారాలు శివ స్వామి చేతుల మీదగా ఆదివారం పంపిణీ చేయనున్నట్లు సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ ఫణిశర్మ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ పురస్కారాలు అందుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధ్యాయులు బాపట్ల తరలివస్తున్నారని పేర్కొన్నారు.

పనులు నామమాత్రం.. ప్రవాహం అంతంతమాత్రం

న్యూస్‌టుడే, వేమూరు

కొల్లిపర ఛానల్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క

కొల్లిపర ఛానల్ ద్వారా కొల్లిపర నుంచి వేమూరు మండలం పెరవలి వరకు పదివేల ఎకరాలకు నీరందుతోంది. అయితే ఈ ఛానల్‌పై ఇటీవల సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో కలుపు మొక్కల తొలగింపు పనులు చేశారు. అయితే చేసిన పనులు తూతూమంత్రంగా చేయడంతో గుర్రపుడెక్క ఎగువ నుంచి కొట్టుకువచ్చి చంపాడు వంతెన వద్ద పట్టేసింది. దీంతో దిగువకు నీరందక వెదపద్ధతి ద్వారా విత్తిన పొలాలకు సాగునీరు అందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

ఇంకా బ్రాంచిలకు చేరని నీరు

ప్రస్తుతం కొల్లిపర ఛానల్‌లో సాగునీటికి గుర్రపుడెక్క అడ్డుపడడంతో వేమూరు-1, వేమూరు-2, చావలి చౌట్లా, శివంగులపాలెం తదితర బ్రాంచిలకు నీరు చేరలేదు. ఈ బ్రాంచిల పరిధిలోనే సుమారు 3వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం అందరూ వెద పద్ధతిలో వరి విత్తనాలు విత్తి నీటి కోసం ఎదురు చూస్తున్నారు. సమస్యపై సాగునీటి శాఖ ఏఈ రవిని వివరణ కోరగా వెంటనే పొక్లెయిన్ సాయంతో నీటి ప్రవాహానికి అడ్డుగా మారిన కలుపు జాతి మొక్కలు తొలగిస్తామని తెలిపారు.

కూలే వరకు పట్టించుకోరా ?

కొల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక లాకుల్లోని పడవల వంతెన, ఎన్టీఆర్ పార్కు ప్రహరీకి మధ్యనున్న రక్షణ గోడ నెర్రలిచ్చి, ఒరిగిపోయింది. ఏ క్షణంలో కూలుతుందోనని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలు వంటి పెద్ద వాహనాల సంగతి అటుంచి కార్లు, ఆటోలు లాంటి వాహనాలు ప్రవేశించినా ఎదురుగా వచ్చే ద్విచక్రవాహనాలు సైతం నిలిచి పోక తప్పని పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఈ విషయమై ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా వారిలో చలనం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం చోటు చేసుకోకముందే తగు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

సేవాభావం అభినందనీయం

బాపట్ల: ఎంఎస్ సాఫ్ట్‌వేర్ సంస్థను సేవాభావంతో నడుపుతూ పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వటం అభినందనీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎంఎస్ సాఫ్ట్‌వేర్ 25వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. రజతోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్షల మందికి కంప్యూటర్ శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించారన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కంప్యూటర్ విద్యను అందరికి అందుబాటులోకి తీసుకురావటానికి సంస్థ డైరెక్టర్ ఎం.శేషుకృష్ణ కృషి చేశారని చెప్పారు.

సమ్మెలోకి ఇంజినీరింగ్ కార్మికులు

బాపట్ల, న్యూస్‌టుడే: వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురపాలక ఇంజినీరింగ్ కార్మికులు శనివారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 17 రోజులు సమ్మె చేసిన సమయంలో కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పలు దఫాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా సానుకూల స్పందన రాలేదన్నారు. సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలకు మద్దతుగా నిలిచి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తాయని తెలిపారు.

రెండు రోజుల్లో సాగునీటి విడుదల పెంపు

చెరుకుపల్లి న్యూస్‌టుడే : నారుమళ్లకు సాగునీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు పలువురు రైతులు శనివారం గోవాడ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ మొఖమాటం రాధాకృష్ణమూర్తికి తమ సమస్యను తెలియజేశారు. జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో పూర్తి సామర్థ్యంలో కాలువలకు నీరు వదిలేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. కూచిపూడి నుంచి ఇంటూరు వరకు తూర్పు, పడమర కాలువల అంచుల్లో చెట్లు పెరిగి కొమ్మలు కాలువకు అడ్డుగా నిలిచాయని.. అందుకే నామమాత్రంగా నీరు వదిలిన కారణంగా సమస్య ఉత్పన్నమైందన్నారు. కాలువల శుభ్రం పూర్తి కావచ్చిందని శనివారం మరో 200 క్యూసెక్కులు అదనంగా వదిలామన్నారు. ఆదివారం 600 క్యూసెక్కులు వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

లీలా వేణుగోపాల శర్మకు సత్కారం

నగరం, న్యూస్‌టుడే: ధూళిపూడికి చెందిన జానపాటి లీలా వేణుగోపాల శర్మను సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమ శంకరరావు మాట్లాడుతూ హిందూ గ్రంథాలను అభ్యసించి ధర్మాలను ప్రపంచానికి చాటుతున్న వేణుగోపాల శర్మ ఇటీవల వైదిక జ్ఞాన నిధి గురు పురస్కారం అందుకున్నారన్నారు. హిందూ ధర్మాలు ఆచరిస్తూ వేల మందికి బోధిస్తున్న గురువును సత్కరించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

అడుగుకో గుంత.. ఏళ్లుగా చింత

కూరేటివారిపాలెం సమీపంలో రహదారి దుస్థితి

గ్రామాలను జాతీయ రహదారికి అనుసంధానం చేసే లింకు రోడ్లు అధ్వానంగా మారాయి. దశాబ్దాలుగా రహదారుల నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి రూపు కోల్పోతున్నాయి. జిల్లాకు జీవనాడి వంటి జాతీయ రహదారిపైకి తీర ప్రాంత వాసులు చేరుకోవడం దుర్భరంగా మారింది. చెరుకుపల్లి మండలం, ఆళ్లవారిపాలెం నుంచి రాజోలు ఆర్అండ్‌బీ రహదారిపై అడుగుకో గుంతతో ఏళ్లుగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రేపల్లె, ధూళిపూడి మార్గంలో వచ్చేవారికి ఆళ్లవారిపాలెం మీదుగా రాజోలు, పొన్నపల్లి, చెరుకుపల్లి చేరుకునేందుకు ఇది దగ్గర మార్గం. ఈ మార్గంలో దాదాపు 15 గ్రామాలు ఉన్నాయి. వీరు ఏ అవసరం వచ్చిన కనగాల, గూడవల్లి, పొన్నపల్లి వద్ద జాతీయ రహదారి మీదుగా ఇతర ప్రాంతాలకు, మండల కేంద్రం చెరుకుపల్లి చేరుకుంటారు. సుమారు 5కి.మీ ఈ మార్గంలో కూరేటిపాలెం, ఉప్పాలవారిపాలెం, రెడ్లపాలెం, రాజోలు పడమటిపాలెం నుంచి అనగానివారిపాలెం వరకు రహదారి అధ్వానంగా ఉంది. ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఈ రహదారికి కనీసం మరమ్మతులైనా నిర్వహించి రాకపోకలకు వీలుకల్పించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆళ్లవారిపాలెం (చెరుకుపల్లి గ్రామీణ)**

వైభవంగా అష్టోత్తర శత సువాసిని పూజ

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని వివేకానందకాలనీలో శనివారం చండీ హోమం వైభవంగా నిర్వహించారు. గురుమండలి ఆధ్వర్యంలో 108 మంది మహిళా భక్తులతో ఆదివారం అష్టోత్తర శత సువాసిని పూజలు ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హోమం చేస్తున్న గురువు శ్రీనివాసరావు, భక్తులు

వార్షిక ఉత్సవాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పాత బస్టాండ్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను తులసి మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

అలంకృత వెంకటేశ్వరస్వామి మూలవిరాట్

శిఖరేశ్వరునికి ప్రత్యేక పూజలు

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: నడింపల్లిలోని శిఖరేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నూతన జీవధ్వజ స్తంభం ప్రతిష్ఠ నిర్వహించి 41రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు, స్వామికి అభిషేకాలు నిర్వహించారు. దాతలు, భక్తులు, పాల్గొని పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నసంతర్పణ నిర్వహించారు.

శిఖరేశ్వరస్వామి

12 మద్యం సీసాలు స్వాధీనం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఈపూరుపాలెం పోతురాజు శిల వద్ద అక్రమంగా మద్యం నిల్వ చేసిన పి. రోజాను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పేరం నాగేశ్వరరావు తెలిపారు. ఆమె నుంచి 12 విస్కీ సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

చుండూరు, భట్టిప్రోలు, న్యూస్‌టుడే: చుండూరుకు చెందిన గొర్రెపాటి వెంకటరెడ్డి, భట్టిప్రోలు మండలం పెదలంకకు చెందిన వేములపల్లి ఫణి రత్న కిశోర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారు సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా వెంకటరెడ్డికి రూ. 1.69లక్షలు, ఫణిరత్న కిశోర్‌కు రూ. 5.84లక్షల సాయం మంజూరైంది. ఆ చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు గుంటూరులోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చేప చిక్కింది.. మోము మురిసింది

ఆశాజనకంగా మత్స్య వేట

న్యూస్‌టుడే, నిజాంపట్నం

మత్స్య సంపద రకాలు వేరు చేస్తున్న మహిళలు

వేట విరామం ముగిశాక చేపల వేటకు వెళుతున్న బోట్లకు మత్స్య సంపద ఆశాజనకంగానే దొరుకుతున్నాయని మత్స్యకారులు, బోట్ల యజమానులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. జిల్లాలో ఓడరేవు, నిజాంపట్నం ప్రాంతాల్లో కలిపి 230 వరకు పెద్ద బోట్లున్నాయి. మరో 800 పైన ఫైబరు బోట్లున్నాయి. పరిశ్రమ అనుకూలంగా ఉండడంతో ప్రస్తుతం రోజుకు పది టన్నుల వరకు మత్స్య సంపద వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి.

ప్రస్తుతం పడుతున్న రకాలివే

చేపల వేటకు వెళ్లిన బోట్లకు ప్రస్తుతం టైగర్ రొయ్యలు, పీతలు, వంజరం చేపలు, నల్లచుక్కలు, కండవాయి చేపలు, కానాగంత, ఎర్ర చేపలు, కలంద, నారన్ రొయ్యలు లాంటి రకాల చేపలు, రొయ్యలు వలకు చిక్కుతున్నాయి. ఈ రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. వీటిని ముంబయి, కేరళ, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. రోజుకి సగటున జిల్లా నుంచి పది టన్నుల వరకు ఎగుమతి చేస్తున్నట్లు మత్స్యశాఖ గణాంకాలు చెబుతున్నాయి.

ఎండు చేపలకు డిమాండ్

మార్కెట్‌లో ఎండు చేపల రకాలకు డిమాండ్ ఉంది. బోట్లలో పడిన చిన్న చిన్న చేపలు గూండా సరుకులను బోట్లలోనుంచి ట్రాక్టర్ల ద్వారా హార్బర్‌కు వచ్చే మార్గంలో రోడ్డు పక్కకు తరలించి చేపలు ఆరబెడుతున్నారు. ఎండు చేపలు, రొయ్యలు అయితే శుక్రవారం చందోలు సంతకు, ఆదివారం అయితే ఇసుకపల్లి సంతలకు తరలించి వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారు.



(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

వేటపాలెం, న్యూస్‌టుడే: కొత్త వ్యక్తులు మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ ఎండీ మొయిన్ అన్నారు. రామన్నపేట పంచాయతీ వినాయకపురంలో నిర్వహించిన పల్లెనిద్రలో ఆయన మాట్లాడారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని, అందరు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. చీరాల గ్రామీణ సీఐ ఎం.శేషగిరిరావు, ఎస్సై జనార్దన్, గ్రామ తెదేపా అధ్యక్షుడు ఉమ్మిటి శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

చినగంజాం, న్యూస్‌టుడే: ? పెదగంజాం పరిధి ఏటిమొగలోని వీధి దీపాలు నాలుగు రోజులుగా వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. - **శ్రీను, ఏటిమొగ**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తా. - **కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం**

సంతమాగులూరు, న్యూస్‌టుడే: ? పాత పంచాయతీ కార్యాలయం ప్రాంతంలో మూడు చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. అధికారులు స్పందించి వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి. - **స్థానికులు, వెల్లలచెరువు.**

✔ తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం.

- **పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, వెల్లలచెరువు**

తిరుపతికి ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి తిరుపతికి ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రారంభించినట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు. రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభమయ్యే ఈ సర్వీసు మరుసటి రోజు ఉదయం 4.30 గంటలకు తిరుపతి చేరుతుందన్నారు. తిరిగి తిరుపతిలో ఉదయం 8 గంటలకు బయల్దేరి సాయంత్రం 4.15 గంటలకు అద్దంకి చేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

దగ్గుబాడు(కారంచేడు), న్యూస్‌టుడే: గ్రామీణప్రాంతాల్లో శాంతిభద్రతలను మరింతగా పటిష్ఠం చేసేందుకు ప్రధాన కూడలి ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. శనివారం దగ్గుబాడులోని కూడలి ప్రాంతాల్లో దాతల సహకారంతో నూతనంగా చేపట్టిన సీసీ కెమెరా ఏర్పాట్ల పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో మొత్తం 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, వివాదాలు, ఘర్షణలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు వీటి ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.

సృజన సాహిత్య సమావేశం

అద్దంకి, న్యూస్‌టుడే: సృజన సాహిత్య సమావేశం ఆదివారం సాయంత్రం అద్దంకిలో నిర్వహించనున్నట్లు బాధ్యుడు గాడేపల్లి దివాకర్ దత్తు తెలిపారు. స్థానిక కాళికా సమేత కమఠేశ్వరాలయం వద్ద సాయంత్రం జరిగే కార్యక్రమంలో లాలిబి క్లబ్ ఆఫ్ శింగరకొండ పాత, కొత్త బాధ్యుల పరిచయ వేదిక జరుగుతుందన్నారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ముంతావారి కూడలిలో ఉన్న ఎన్ఎస్ అండ్ ఎస్‌జేఆర్ అడ్డెప్ప కల్యాణ మండపంలో ఆదివారం ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా, ఎస్ఐఆర్‌సీ ఒంగోలు బ్రాంచి, చీరాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదాయ పన్ను బిల్లు-2025, జీఎస్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా చీరాల ఇన్‌కంటాక్స్ అధికారి గ్రంధి మురళీకృష్ణ, జీఎస్టీ సహాయ కమిషనరు రాయవరపు శ్రీనివాసరావులు విచ్చేయనున్నట్లు చెప్పారు. వ్యాపారులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

మెగా వైద్య ఉచిత శిబిరం

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరులోని వైభవ్ హాస్పిటల్ ఆవరణలో ఆదివారం మెగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే సారథ్యంలోని గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల సౌజన్యంతో ఇది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు.

బల్లికురవ, న్యూస్‌టుడే: బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. నరసరావుపేటకు చెందిన తేజ నర్సింగ్ హోం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

సుబాబుల్ ధరహాసం

అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే

మూడేళ్ల క్రితం వరకు సుబాబుల్ కర్రను ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధపడ్డ రైతులు ఏడాది నుంచి మంచి ధర పలుకుతుండటంతో మీసం మెలేస్తున్నారు. ఇప్పటికే పెంచిన తోటల్ని తొలగిస్తూ పంట మార్పిడి విధానం అమలు చేస్తూ మరోసారి సాగుకు సిద్ధపడుతున్నారు. ప్రస్తుతం సుబాబుల్‌కు ప్రభుత్వం రూ.4,200 మద్దతు ధర ప్రకటించగా మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులు రూ.5,200 వరకు అమ్ముకునేందుకు అనుమతి ఇస్తున్నారు. జామాయిల్‌కు సర్కారు మద్దతు ధర రూ.4,400 ప్రకటించగా మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులు రూ.5 వేలకు విక్రయించుకునేందుకు అనుమతిస్తున్నారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో 2500 ఎకరాల్లో సుబాబుల్ సాగు చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం బాపట్ల జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాల్లోనే సుమారు 70 వేల ఎకరాల్లో సాగు ఉండేది. ఆరేళ్ల పాటు ఎలాంటి గిట్టుబాటు ధర లేకపోవటంతో గిరాకీ పూర్తిగా తగ్గింది. 2019కి పూర్వం తెదేపా ప్రభుత్వం రామాయపట్నంలో పేపరు మిల్లును ప్రకటించింది. అనంతర పరిణామాల్లో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈ కారణంగా సుబాబుల్‌కు గిట్టుబాటు ధర లేకుండా పోయింది. తిరిగి సిర్పూరు, కాగజ్‌నగర్‌లోని కాగిత పరిశ్రమకు సుబాబుల్ కర్ర అవసరం ఏర్పడిన నేపథ్యంలోనే తిరిగి ధర పుంజుకుంది. అద్దంకి నియోజకవర్గంలో 2265 ఎకరాలు, మార్టూరు ప్రాంతంలో మరో 235 ఎకరాల్లో సాగవుతోంది. అద్దంకి ఏఎంసీ కార్యాలయం నుంచి నిరంతరం సుబాబుల్ కర్ర లోడుకు అనుమతులు ఇస్తున్నారు.

ముప్పవరం సమీపంలో సుబాబుల్ తోట

పాత పంట తొలగింపు

సుబాబుల్‌కు మద్దతు ధర ఉండటంతో రైతులు పాత పంటను తొలగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్తగా సాగు చేపట్టారు. అద్దంకి, మార్టూరు ప్రాంతాల్లో కలిపి 2500 ఎకరాల్లో ఉంది. కర్ర అమ్ముకునే రైతులకు అనుమతి పత్రాలు రాస్తున్నాం. – **సూర్యప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, అద్దంకి**

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు

చీరాల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో అనేక పథకాలు అమలు చేస్తున్నామని, ఇవి అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయిలో కార్యకర్తలదేనని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియాలన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లటమే లక్ష్యంగా పెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయని, వీటిని తిప్పికొట్టాలని సూచించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం చేయటానికి కృషిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరిని గుర్తిస్తామని చెప్పారు. కొత్తవారు చేరిన పాతవారి ప్రాధాన్యం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కె. జనార్దన్, రమేష్, కొమ్మనబోయిన నాగేశ్వరరావు, పురుషోత్తం, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

శస్త్రచికిత్సలకు వీధి కుక్కల తరలింపు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కలను ఏబీసీ (యాంటీ బర్త్ కంట్రోల్) చికిత్సల కోసం పట్టుకుని వీటిని ప్రత్యేక వాహనంలో ఒంగోలు తరలిస్తున్నారు. ఇలా ఇప్పటి వరకు 95 కుక్కలను తరలించారు. అక్కడ వీటికి శస్త్రచికిత్స చేసి వారం రోజుల పాటు వాటిని పర్యవేక్షించనున్నారు. దీనికోసం ఒక్కొక్క దానికి మున్సిపాల్టీ నిధుల నుంచి రూ.1550 వ్యయం చేస్తున్నారు. ఈనెల 5న వీధి 'కుక్కలు వెంబడిస్తున్నాయ్' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం వెలువడింది. దీనికి స్పందించిన మున్సిపల్ అధికారులు కుక్కలకు సంతానోత్పత్తి లేకుండా చికిత్స చేయిస్తున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

కాలువలు శుభ్రం చేశారు

పర్చూరు, న్యూస్‌టుడే: సైడ్ కాలువల్లో మురుగునీరు పారుదల లేక ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై శనివారం 'ఈనాడు'లో 'పారిశుద్ధ్యం అస్తవ్యస్తం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో చెత్తాచెదారంతో పేరుకుపోయిన సైడ్ కాలువలను శుభ్రపరిచి, బ్లీచింగ్ చల్లారు. ఆ ప్రాంతంలో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించారు. దీంతో ప్రజలు తమ సమస్య తీరడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెరుగైన సేవలే రోటరీ లక్ష్యం

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా రోటరీ క్లబ్ పనిచేస్తోందని గవర్నర్ ఎస్.వి రాంప్రసాద్ తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షుడిగా మాదాల సాంబశివరావు, కార్యదర్శిగా చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా గోనుగుంట్ల రవికుమార్, నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. సహాయ గవర్నర్ ఆర్.అంకమ్మచౌదరి, ముఖ్యఅతిథి అన్నె రత్నప్రభాకర్ తదితరులు హాజరై మాట్లాడుతూ విద్య, వైద్యం, మహిళాభ్యున్నతే లక్ష్యంగా గ్రామాల్లో రోటరీ సేవలు విస్తృత పరుస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

రహదారిపై పంచాయతీ వ్యర్థాలు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజరు పంచాయతీలో వ్యర్థాలు రహదారిపై వేయడాన్ని గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. వ్యర్థాలను గ్రామంలోని చెత్తశుద్ధి కేంద్రానికి తరలించకుండా రహదారుల పక్కన వేస్తున్నారు. ఇటీవల పంచాయతీ వ్యర్థాలను వారంలో రెండు సార్లు ఎడ్లపాడు దగ్గర జిందాల్ కేంద్రానికి తరలించేలా ఆ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతం గ్రామంలోని వ్యర్థాలను పావులూరు రహదారిలోని ఆర్టీసీ డిపో స్థలంలో పోస్తున్నారు. మూడు రోజులుగా కాలువల్లో తీసిన మురుగు వ్యర్థాలను నాగుల చెరువు పడమరవైపు ఇడుపులపాడు డొంకలో పోస్తున్నారు. వర్షం కురిస్తే గ్రావెల్ రోడ్డు అంచున పోసిన మట్టి కరిగి, రోడ్డు బురదతో నిండిపోతుంది. వ్యర్థాలలో గాజుపెంకులు, ఇతర హానికర వస్తువులు ఉంటున్నాయి. వెంటనే వీటిని తొలగించాలని అవసరమైతే గ్రావెల్‌తో రహదారికి మరమ్మతులు చేయాలని ఆప్రాంత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు అంచున మురుగు కాలువల వ్యర్థాలు

యంత్రం మొరాయింపుతో నిలిచిన పనులు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండపాలెం సమీపంలోని అద్దంకి కొండ దిగువన చేపట్టిన బయో మైనింగ్ పనులు పది రోజులుగా నిలిచాయి. సుదీర్ఘకాలం నుంచి పురపాలకం చెత్తను శింగరకొండపాలెం సమీపంలోని అద్దంకి కొండ దిగువన డంపింగ్ చేస్తున్నారు. దీన్ని తొలగించేందుకు జూన్ 7న బయో మైనింగ్ పనులు చేపట్టిన సంగతి పాఠకులకు విదితమే. చెత్త నుంచి ప్లాస్టిక్, మట్టి, ఇతర వ్యర్థాలను వేరు చేసే భారీ యంత్రం అక్కడ పని చేస్తోంది. యంత్రంలో మరమ్మతు కారణంగా పది రోజుల నుంచి బయో మైనింగ్ పనులు నిలిచాయి. అక్టోబరు రెండో తేదీ నాటికి అద్దంకి కొండ దిగువన గల చెత్తను వేరు చేయాల్సి ఉంది. శనివారం మెకానిక్ వచ్చారని, బహుశా ఆదివారం నుంచి తిరిగి పనులు ప్రారంభించే అవకాశం ఉందని ఏఈ జి.లోకేష్ తెలిపారు.

బయో మైనింగ్ యంత్రం

19న పందిళ్లమ్మ అమ్మవారి శిడిమహోత్సవం

పందిళ్లపల్లి (వేటపాలెం), న్యూస్‌టుడే: దశాబ్దాల క్రితం పందిళ్లపల్లి శివారులో పందిళ్లమ్మ అమ్మవారు వెలిసినట్లు ప్రతీతి. ఆమె పేరునే గ్రామానికి పేరుపెట్టినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఆనాటి నుంచి ఏటా అమ్మవారి శిడిమహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ఏడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. 19న శిడిమహోత్సవాన్ని ఆలయం వద్ద జరపడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం, మంగళ, బుధ వారాలు గ్రామ దేవతలకు సద్ది నైవేద్యాలు సమర్పించనున్నారు. గురు, శుక్రవారాలు గ్రామంలో శిడిమానును కనక తప్పెట్లు, మంగళవాయిద్యాల నడుమ వేడుకగా ఊరేగించనున్నారు. శనివారం శిడిమహోత్సవం రోజున సాయంత్రం 5 గంటలకు పొడవాటి మానుకు చివర పెట్టెలో పోతు పిల్లను ఉంచి, మూడు సార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించే కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. మరుసటి రోజున ఆదివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో పొంగళ్లు సమర్పిస్తారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అమ్మవారి మూలవిరాట్

ఆలయ అభివృద్ధికి విరాళం

చీరాల, న్యూస్‌టుడే: విఠల్‌నగర్‌లోని రుక్మాబాయి సమేత పాండురంగ విఠల్ దేవస్థానం అభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయులు బూదరాజు శివప్రసాద్, శశికళ దంపతులు రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. శనివారం ఈ మొత్తాన్ని దేవస్థానం కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ అధ్యక్షుడు శంకరరావు, సీహెచ్ శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న శివప్రసాద్ దంపతులు

రాతి ముఖమండపానికి

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం రాతిముఖమండపం నిర్మాణానికి దాత బొల్లినేని ఆదినారాయణ దంపతులు రూ.1,00,116 విరాళం అందించారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం శంకరాపురం గ్రామానికి చెందిన దాత దంపతులు విరాళం అందించగా కార్యాలయ ప్రతినిధులు రసీదు అందజేశారు. దాత వెంట అద్దంకి తెదేపా నేతలు దామా హనుమంతరావు, అశోక్ ఉన్నారు.

విరాళం అందిస్తున్న దాత

ఆలేరు వాగు అభివృద్ధికి శ్రీకారం

మార్టూరు, కారంచేడు, న్యూస్‌టుడే: ఆలేరు వాగుకు మహర్దశ పట్టింది. వాగును అభివృద్ధి చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై వరదల సమయంలో ఈ వాగు కట్టలు తెగి, రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారు. అంతేగాకుండా మూడు మండలాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ వాగుకు గండ్లు పడి వ్యవసాయ సీజన్ ప్రారంభం కావటంతో రైతులు ఏం చేయాలో పాలుపోక సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. చినగంజాం మండలం సంతరావూరు నుంచి కారంచేడు మండలం కొడవలివారిపాలెం, జరుబులవారిపాలెం, నాయుడువారిపాలెం, దగ్గుబాడు మీదుగా ఇంకొల్లు మండలం పావులూరు వరకు ఇది విస్తరించి ఉంది. ఈ మండలాల పరిధిలోని వాగుకు సుమారు 30 ప్రాంతాల్లో గండ్లు పడినట్లు రైతులు ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు. స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో వాగును అభివృద్ధి చేయటంతో పాటు గండ్లు పడిన ప్రాంతాలను వెంటనే పూడ్చాలని ఆదేశాలు జారీ చేయటంతో శనివారం నుంచి పొక్లెయిన్లతో పనులు ప్రారంభమయ్యాయి. వాగులో మేటలు వేసిన చెత్తతో పాటు ఒండ్రు మట్టిని తొలగిస్తున్నారు. దీనివల్ల వాగులో వరద ముంపు తగ్గి ఎత్తిపోతల పథకాలకు సమృద్ధిగా నీరు అందుతుందని, ఎమ్మెల్యే ఏలూరికి ఆయా గ్రామాల రైతుల కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వాగులో పనిచేస్తున్న పొక్లెయిన్

నిర్మాణం పూర్తయిన భోజనశాల

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన విద్యార్థుల భోజనశాల తుది మెరుగులు దిద్దుకుంటోంది. రూ.25 లక్షల సోలార్ పవర్ కార్పొరేషన్ నిధులతో ఇది నిర్మించారు. 2009లో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అద్దంకి పర్యటన సందర్భంగా పాత భవనాన్ని తొలగించారు. నాటి సభలో గొట్టిపాటి రవికుమార్ ఇచ్చిన హామీ మేరకు తిరిగి భవన నిర్మాణానికి కృషి చేశారు. త్వరలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పర్యటనలో ఈ భవనాన్ని ప్రారంభించే అవకాశం ఉందని తెదేపా నేత, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి సాంబశివరావు(లహరి) తెలిపారు. ఇది వినియోగంలోకి వస్తే విద్యార్థులకు భోజనశాల సమస్య తీరనుంది.

ఇదీ భవనం

గ్రామీణ ప్రాంతాలకు చేయూత అభినందనీయం

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో పాటు గ్రామస్థులు సహకరించటం అభినందనీయమని చిలకలూరిపేట అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జె.రంగారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజుపాలెంలో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ నివాసి జాష్టి శ్రీనివాసులు సహాయంతో రూ.18 లక్షల ఖర్చుతో బాగు చేసిన మంచినీటి చెరువును, వాటర్‌ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. జె.ఆంజనేయులు, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, సంస్థ సభ్యులు విష్ణుప్రియ, ఎ.శ్రీనివాసరావు, మూర్తి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంట్ ప్రారంభంలో అసిస్ట్ సంస్థ సభ్యులు, గ్రామ నివాసి శ్రీనివాసులు

కోలలపూడిలో 100 మందికి కంటి పరీక్షలు

మార్టూరు, న్యూస్‌టుడే: మండల పరిధి కోలలపూడిలో మోరపాకుల వెంకటస్వామి, రమేష్‌చక్రవర్తి జ్ఞాపకార్థం శనివారం కారంచేడు ఎల్వీప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దీనిలో సుమారు 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్సలు అవసరమైన 40 మంది రోగులను కారంచేడులోని నేత వైద్యశాలకు రావాలని సూచించినట్లు గ్రామ సర్పంచి ఎం.సతీష్ కుమార్ తెలిపారు.

చందుకు పురస్కారం

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరులో అమ్మ ఆశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్నదానం, మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ పేదలకు సాయం చేస్తున్న ఆశ్రమం అధ్యక్షుడు గుంటుపల్లి చందు భారతసేవా రత్న జాతీయ అవార్డును అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవంలో ఈ పురస్కారాన్ని ఫౌండేషన్ అధినేత డాక్టర్ చక్రవర్తి అందజేశారని చందు శనివారం తెలిపారు.

శింగరకొండలో భక్తుల సందడి

శింగరకొండ(అద్దంకి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. ఉభయ దేవేరులకు ప్రీతిపాత్రమైన శనివారం కావటంతో ఉదయం అభిషేకం నుంచి సాయంత్రం ప్రదోషకాలార్చన వరకు భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలను మోసం చేయటం తగదు

కారంచేడు, న్యూస్‌టుడే: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయటం తగదని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి విమర్శించారు. శనివారం రాత్రి కారంచేడులోని శ్రీవెంకటేశ్వర సామాజిక భవనంలో 'బాబుష్యూరిటీ-మోసంగ్యారంటీ' మండలస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు వైకాపా నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.

యోగా తరగతులు సద్వినియోగం చేసుకోండి

పర్చూరు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ తరగతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ కోరారు. శనివారం సాయంత్రం బీవీఆర్ రోటరీ భవనంలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. 15 రోజులపాటు సాయంత్రం 5నుంచి 6గంటల వరకు తరగతులు జరుగుతాయని చెప్పారు. సభ్యులు ఎన్.శ్రీనివాసరావు, పి.సదానందరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

ఐదు వాహనాల చోరీపై కేసు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు బుల్లెట్ వాహనాలు అపహరణ జరగ్గా కేసులు నమోదయ్యాయి. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. కాకానిపాలేనికి చెందిన ఎం.ఆదిశేఖర్, చిలకలూరిపేటకు చెందిన షేక్ షాజహాన్, సీహెచ్.శివప్రసాద్, మైలా రమేష్, అద్దంకి వాసి కంది అంజిరెడ్డిలు వేర్వేరు ప్రదేశాల్లో ఉంచిన బుల్లెట్ ద్విచక్రవాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. వీటిపై బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

12 మద్యం సీసాలు స్వాధీనం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఈపూరుపాలెం పోతురాజు శిల వద్ద అక్రమంగా మద్యం నిల్వ చేసిన పి. రోజాను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పేరం నాగేశ్వరరావు తెలిపారు. ఆమె నుంచి 12 విస్కీ సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. దాడుల్లో ఎస్సై శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పోలూరు వయా వింజనంపాడు-తిమ్మరాజుపాలెం గ్రామాలను కలిపే రహదారుల నిర్మాణాలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో రూ.10.50 కోట్లు, చెన్నై-కోల్‌కతా 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి మార్టూరు మండలం బొల్లాపల్లి వరకు రూ.65 లక్షల నిధులు విడుదల కాగా శనివారం పనులు ప్రారంభించారు. వీటి నిర్మాణంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా మార్గం సులభతరం కానుంది.

చురుగ్గా సాగుతున్న పోలూరు-వింజనంపాడు-తిమ్మరాజుపాలెం పనులు

సూచనలు చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై శ్రీధర్‌బాబు

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

పర్చూరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎం.శ్రీధర్‌బాబు చెప్పారు. శనివారం చీరాల రోడ్డులో పర్చూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాల వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, విచక్షణ కోల్పోయి ప్రవరిస్తూ జీవితాన్ని కోల్పోవటంతో పాటు కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. యువత భవిష్యత్తుపై దృష్టి సారించి చెడుమార్గాలు వీడాలని సూచించారు. గంజాయి వద్దు-జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. పలువురు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి

అద్దంకి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు విద్యార్థిలోకం నడుం బిగించాలని ఐఈఈఆర్‌డీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బత్తుల కిరణ్‌చంద్ అన్నారు. పట్టణంలోని గోవిందాంబికా పరమేశ్వరి జూనియర్ కళాశాల వద్ద నాబార్డు 44వ స్థాపన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ప్రధానాచార్యులు ఎస్.వెంకట్రావు, సంచాలకులు ఎస్.రామాంజనేయులు, కరస్పాండెంట్ నాగార్జున పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న విద్యార్థులు

అంతరాష్ట్ర చోరుడి అరెస్టు

రాయచోటి: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన దొంగ వివరాలను జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి రాయచోటి గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో శనివారం వివరాలు వెల్లడించారు. రాజంపేట మార్గంలో అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న రంగనాథం కిరణ్ (29) అనే వ్యక్తిని అరెస్టు చేసి జిల్లా క్రైం పోలీసులు విచారించారన్నారు. జిల్లాలోని వీరబల్లి, చిట్వేలి, రైల్వేకోడూరులలోని ఆరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడని తేలిందన్నారు. రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు నెల్లూరు, విశాఖపట్నం, ఎన్టీఆర్, కృష్ణా, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, ప్రకాశం, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో కిరణ్‌పై 54 చోరీ కేసులు నమోదయ్యాయన్నారు. దొంగ నుంచి రూ.10.75 లక్షల విలువైన బంగారు నగలు, రూ.75 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కిరణ్ స్వస్థలం తమిళనాడు కాగా తిరుపతి జిల్లాలోని గూడూరు గాంధీనగర్‌లోని బేకరీలో పనిచేస్తున్నాడని చెప్పారు.

EENADU Classifieds

AGRI BUSINESS

వరిప్రదర్శన క్షేత్రము. ఆసక్తి గల రైతులకు ఇప్పుడు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులను తట్టుకో గలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నంద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568.

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET - 2026, అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Laxmi Home tution LKG-10th Class (CBSE/ ICSE/ STATE) IIT - JEE / NEET / Inter All subjects. 83280 97237.

గుంటూరు నగరపాలెం 10th & Intermediate చదువుతున్న విద్యార్థులకు Mathematics & Spoken English Classes చెప్పబడును. సంప్ర. 63003 16272.

ఇంటర్ (XI, XII). బోటనీ, జువాలజీ I.P.E ; EAPCET, NEET కి లాంగ్ టర్మ్ హోమ్ ట్యూషన్. చెప్పబడును. 95025 47748.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY ద్వారా 2.67 లక్షలు
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

FOOD

CATERING SERVICES

అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును. నెలవారి క్యారియర్లు, ఇళ్ళకి తెచ్చు పెయింగ్ గెస్ట్‌లకు సౌకర్యము కలదు. బ్రహ్మణ, వైశ్యులకు మాత్రమే. ✆ 96524 50286, తెనాలి.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరుః మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును
- సల్ఫర్ (Sulphur) (ఫైన్ పౌడర్ గంధకం)
- సల్ఫ్యూరిక్ ఆసిడ్ (కమర్షియల్, బ్యాటరీ గ్రేడ్)
- సోడాయాష్ (లైట్, డెన్స్ గ్రేడ్)
- నైట్రిక్ ఆసిడ్ (72%, 98%)
- కాస్టిక్ సోడా (Flakes)
- రాక్ ఫాస్ఫేట్ మినరల్ (ఇంపోర్టెడ్)

మరియు ఇతర కెమికల్స్ రిటైల్ / హోల్‌సేల్ కొరకు సంప్రదించండి.
✆ 9985369054
9246664403
srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్: వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్న వారికి) అన్ని రకముల సేవలు 24 గం॥లు చేయడానికి కేర్ టేకర్స్, నర్సులను పంపబడును. ✆ 99856 48484, 95813 49494.

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 7997653999.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

GENERAL

గుంటూరు నగరంలోని IIIrd ఫేస్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్డు దగ్గరలో పుష్కలమైన మంచినీటిని గుంటూరు నగరవాసులకు అందిస్తున్న అతి మెరకైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్ అపార్ట్‌మెంట్లకు, విల్లాస్ కొరకు శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ చంద్రమౌళీనగర్ 7/2 N.T.R స్టేడియం దగ్గర, గుంటూరు. ✆ 98490 38672, 81869 46260.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మారెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ఎస్టేట్, 73823 96677.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.)) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

Guntur brodipet 2/18 narayanadri appts, first floor E/F Flat for sale with two wheeler parking. Contact: 91776 49668.

గుంటూరు, బ్రాడీపేట 2/12 వ లైన్, సుమతేజ రెసిడెన్సి, 1st ఫ్లోర్, F:206, 1B/R, 440 Sft, తూర్పు ఫేసింగ్ 25 చ॥గ॥ గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. 82476 99959.

BRUNDAVAN GARDENS

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్ 6 వ లైను, జయప్రద అపార్ట్‌మెంట్ 3BHK ఫ్లాట్ నెం: 3B, 2755 Sft 2 కార్ల పార్కింగ్ అమ్మకమునకు కలదు. ✆ 94909 13242, 98495 10021.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, విజయటాకీస్ వెనుక, కన్యక టవర్స్ నందు 4వ ఫ్లోర్‌లోని వెస్ట్ ఫేసింగ్ గల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ (1250 Sq.Ft.) అమ్మబడును. సెల్: 98856 11116.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ 1, Barista ప్రక్కన రోడ్ రెడీ టు ఆక్యుపై న్యూ delux 2bhk, 1250 sft తూర్పు/ఉత్తరం ఫ్లాట్ Rs.3999/ sft అమ్మకం. 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్ 2, లోటస్ అపార్ట్మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, ఫ్లాట్ 3000 Sq. Ft. ఫ్లాట్ అమ్మకం కలదు. Sft: 5600/-. ఫుల్ ఫినిష్డ్ రెడీటు ఆక్యుపై. 94402 60714.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేస్-1, కనకదుర్గగుడి దగ్గర, మైత్రిగ్రాండ్ అపార్ట్మెంట్, 3BHK, 1925 SFT, ఈస్ట్ & వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, రెడీ టు ఆక్యూపై, SFT కేవలం Rs 4,699/- ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE
గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ నందు
4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
రెడీ టు ఆక్యుపై
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
✆ 81211 42332

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

Guntur Gated Community 500sft 1 Bed room, E/F full cupboard, 10 yrs old, Clear Title by owner, No Mediaters. No Need to Invest single Rupee Tenants present getting rental price 18.75L. what-sap only ✆ 9885124292.

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్‌లో ఆంధ్ర ముస్లిం కాలేజ్ ప్రక్కన 1425 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ (Finished) అమ్మకం & 10,200 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. ✆ 89854 09775.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైను, teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్స్‌కు, అడ్వాన్స్ బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 98485 87654.

సిద్ధార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్ & సెంట్రల్ ఏసి అమ్మబడును. Opp K.L.P. స్కూల్, ఫోన్ : 99089 25555.

గుంటూరు, నవభారత్‌నగర్ 4 వ లైను, ఆనంద నిలయం అపార్ట్‌మెంట్ నందు F.No: 502, N/F, 2BHK - 870 Sft (47 చ॥గ॥ అన్‌డివైడ్ షేర్) ఫ్లాట్ అమ్మమునకు కలదు. వివరాలకు Ph: 98491 43390.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల, అమరావతి రోడ్డు 400 మీ॥ సాయి సౌధా అపార్ట్‌మెంట్ రోడ్డు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త ఇండిపెండెంట్ హౌస్ 2 BHK, 2 కార్ల పార్కింగ్ 215 చ॥గ॥ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్. 98495 10021.

ARUNDELPETA

D.No: 31-16-1392, 16/2 అరండల్‌పేట, గుంటూరు. 5 రోడ్డుల జంక్షన్, ఉత్తరం ఫేసింగ్ 123 చ॥గ॥ (60'X18.3), 40-45 వేలు అద్దె వచ్చు ఇళ్లు అమ్మబడును. 98661 21632.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం 14వ లైను, 28 X 57 కొ॥, 177 చ॥గ॥, ఇండివిడ్యువల్ హౌస్, G+2, అమ్మకానికి కలదు. నెలకి 30,000 అద్దె వచ్చును. నో మీడియేటర్స్. 94933 48629.

గుంటూరు, AT అగ్రహారం 8వ లైన్, శ్రీరామ్ నగర్ రోడ్, Opp కుమార్ హోటల్, 109 చ॥గ॥, G+1 ఇండివిడ్యువల్ హౌస్, వెస్ట్ ఫేస్, గల ఇల్లు అమ్మకానికి కలదు. 80745 88709, 77805 56765.

GORANTLA

2BHK-వెస్ట్ ఫేసింగ్ 1215 SFT, ఇండిపెండెంట్ హౌసెస్, టికుతోట, NextZen స్కూల్ వెనుక విజయదుర్గాకాలనీ, గోరంట్ల, గుంటూరులో అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర|| Ph : 70934 30947.

గుంటూరు, గోరంట్ల, Opp RCM చర్చి మెయిన్ రోడ్, 115 చ॥గ॥ (1800 Sft), G+1 పడమర ఫేస్ గల బిల్డింగ్ అమ్మబడును. నెలకి 40,000/- అద్దెలు వచ్చును. 90592 63561.

KOTHAPETA

గుంటూరు వారి తోట 1వ లైన్‌లో (గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్) గల ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించగలరు. సెల్: 9160946500.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు భాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర టీచర్స్ కాలనీలో 150 చ॥గ॥, 3 ఫ్లోర్స్, 30X45 కొ॥, నార్త్ ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ న్యూహౌస్ అమ్మబడును. ప్రైస్: 1.55 Cr. 62815 32106, 80742 05471.

PALAKALURU ROAD

పెద్ద పలకలూరులో నివాసయోగ్య మైనటువంటి మూడు గదుల ఇల్లు 146 గజాల్లో పడమర ఫేసింగ్ అమ్మబడును. 45 లక్షలు. 80964 97497, 91336 83888.

PATTABHIPURAM

ఇల్లు అమ్మకానికి: 240 చ॥గ॥ నిర్మించిన ఇండిపెండెంట్ హౌస్ దక్షిణ ముఖం, D.No: 2-12-176, అంజిరెడ్డి సందు, షాదీఖానా ఎదురు సందు, స్తంభాలగరువు, గుంటూరు - 6. వివరములకు Ph: 98495 03860/98662 47870.

TENALI

తెనాలి చెంచుపేట అమరావతి ఫ్లాట్స్‌లో 350 గ॥లో తూర్పు ఫేస్ 3 అంతస్తుల బిల్డింగ్, సాలిపేటలో 68 గ॥లోని 2 అంతస్తుల బిల్డింగ్, మార్గ అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్-2 అమ్మబడును. ✆: 94927 09987.

తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్‌ప్లాంట్ రోడ్‌లో 147గ||లో ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకానికి కలదు. ఉత్తరం ఫేస్ ✆ 91333 91224.

తెనాలి, మారీస్‌పేట, శివాలయం దగ్గర, పడమర ఫేసింగ్ 69 చ॥గ॥లో నిర్మించిన G+3 ఇండిపెండెంట్ బిల్డింగ్ (15,000/- అద్దె వచ్చును) అమ్మకమునకు కలదు. Ph: 83285 28633 & 96523 45236.

GENERAL

గుంటూరు, చౌడవరం, RVR ఇంజినీరింగ్ కాలేజి ఎదురు, లలితపీఠం దగ్గర G+1 బిల్డింగ్ (ఒక్కొక ఫ్లోర్ 1000 చదరపు అడుగులు) అమ్మబడును. సెల్. 99484 42168.

65గజాల స్థలములో 3 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. నిడుబ్రోలు, విద్యానగర్ 1వ లైను డోర్‌నెం: 4-12-8. 93901 59780.

గుంటూరు: కొత్తపేట కుగ్లర్ హాస్పిటల్ రోడ్‌లో లీల కార్తికేయ హాస్పిటల్ ఎదురుగా 180 చ॥గ॥లలో ఓల్డ్ హౌస్ సేల్‌కి కలదు. ఫోన్: 92811 82204.

రిజిస్ట్రేషన్ ఇళ్ళులు గుంటూరు IRR అగ్రవరపాడులో 115 గజ॥ ఫేస్ 33 అ॥రోడ్ G+1 బిల్డింగ్ 75L, 6 సం॥ పాతది సంగడిగుంట LR కాలనీ 6వ లై 101 గ॥ డ॥పే 54 లక్షలు 80197 45977.

గుంటూరులోని శ్రీనివాసరావుతోట 11 లైన్ 60 అ॥రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద 56 చ॥గ॥ల ఆర్.సి.డాబాలో (పాతది) 28 చ॥గ॥ (సగం) అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 99080 54955.

గుంటూరు కొరిటిపాడు సెంటర్లో పార్కు వెనుక 100 గజాలలో రెండు అంతస్తుల ఇండిపెండెంట్ బిల్డింగ్, తూర్పు ఫేసింగ్ అమ్మకానికి కలదు. Cont: 90001 49558.

LAND FOR SALE

BAPATLA

వెదర్‌పల్లి గ్రామంలో 8 ఎకరాలు భూమి తారురోడ్డుకి ఆనుకొని అమ్మకమునకు సిద్ధంగా ఉన్నది. Contact: 9966306185.

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ళ మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

మెగా ★ అవకాడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km లోపు వినుకొండలో 1 + 2 బెనిఫిట్స్‌తో రిసార్ట్స్ డెవలప్‌మెంట్స్‌తో చ॥గ॥ 800/- & ఎకరం 38 లక్షలు లోపు కొని లబ్ది పొందండి. Ph: 9390060136.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఫామ్ హౌస్‌తో ఎ 16.47 సెంట్ల భూమి తూర్పు తారురోడ్డు, ఉత్తరం మెటల్ రోడ్డు 3 మంచినీటి బోర్లు, 2 చెరువులు, పొలం చుట్టూ ప్రహరీతో, కరెంటుతో రావినూతల గ్రామంలో అమ్మకం. 94901 22145.

33.50 ఎకరముల పామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540.

PLOT FOR SALE

TADEPALLI

Near Undavalli X Roads Polakam padu: W/F, 466 Sq. Yards Plot Sale. 30 Feet CC Road. Muggu Road, Approved Layout. Close to Main Road ✆ 90103 54062.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర. Ph: 9391032238.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు గురవయ్య పత్తిమిల్లు దగ్గర (కొలతలు 60x64) 432 చ||గ|| పడమర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం 99497 21457, 90594 66285.

REPALLE

5/10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x48) తూర్పు ఫేసింగ్ 18 అ॥ రోడ్డు రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుండి పెనుమూడి వెళ్ళే రోడ్డు. 9505885993/ 9393107955.

TENALI

తెనాలి సిద్ధార్థ కాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్‌వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెంరోడ్ పెమ్మసాని పెట్రోల్‌బంక్ ఎదురు ASN మహిళా ఇంజినీరింగ్ కాలేజికి వేళ్ళే దారిలో 220గ|| (33x58") తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలం (గ||13500/-) అమ్మకం. ✆ 83416 66937.

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

గుంటూరు సంగడిగుంట దాసాంజనేయ స్వామి గుడి ఎదురు రోడ్డులో 100 గ॥ స్థలం అమ్మటకు కలదు. Ph: 96426 96996, 98490 12697.

గుంటూరు మునిసిపల్ పరిధిలో తక్షణమే నిర్మాణానికి అనుకూలముగా ప్లాట్లు అమ్మకానికి కలవు. గజం ధరలు (6,500, 11,500, 9,000). లోను సౌకర్యం కలదు. ✆ 85559 22234.

గుంటూరు భాగ్యనగర్ '6' వ లైన్, మెయిన్ రోడ్డు ప్రక్కన పడమటి దిక్కున 288 గజాలు (40x64.6) రెండు స్థలాలు అమ్మకమునకు కలదు. 94926 92131.

చీరాల మండలం పేరాల బాలాజీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని విలువైన 4 1/2 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 80082 24578.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్‌స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామములో గల 562 చ||గ||ల ఖాళీ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలరూ|| బ్రోకర్లు లేరు. వివరములకు సంప్ర|| 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

GMC లిమిట్స్ పొత్తూరు NH-16కి 1కి.మీ మరియు ORRకు 500 మీటర్స్ దగ్గర్లో 373 గజాల పడమర పేస్ ఇళ్ళ స్థలం అమ్మకానికి కలదు. గజం రూ.15000/- మాత్రమే బ్యాంకు లోన్ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ చ॥గ॥ 13 వేలకే Hyd హైవేలో RRR దగ్గర నార్కెట్‌పల్లి వద్ద గేటెడ్ కమ్యూనిటీ. DTCP & RERA అప్రూవ్డ్. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సెక్యూరిటీ లాంటి హైక్లాస్ ఎమినిటీస్. బ్యాంక్ లోన్ సౌకర్యం. 9248123419.

గుంటూరు, గోరంట్ల, ఆదిత్రి ఎల్లోరాకి ముందు 200 గజాలు 5 ప్లాట్స్ సేల్, మార్కెట్ రేటు కంటే 10వేలు తక్కువ. Cont:- 95021 68948.

బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలంలో, చెరుకుపల్లి ఊరిలో (గుళ్లపల్లి) ఐలాండ్ సెంటర్‌లో 424 చ|| గజములు లేదా 8.76 సెంట్ల స్థలం అమ్మకమునకు కలదు. Contact No: 99599 49848.

పెద్దకాకాని గ్రామం, గుంటూరు. S.No. 450 లో 2420 చదరపు గజాలు స్థలం అమ్మకమునకు కలదు. Cont.: త్రిపూర్ సింగ్. Cell: 9866676286.

బందరు రోడ్డు ఆకునూరులో 25 ఎ|| ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ & వినుకొండ బొల్లపల్లి దగ్గర ఫామ్ ల్యాండ్ 20, 25, 60, 100 సెంట్లు అమ్మకం. ✆ 97012 84449.

గుంటూరులోని మిర్చియార్డు దగ్గర సుబ్బారెడ్డినగర్ వద్ద వెంకటేశ్వర కోల్డ్ స్టోరెజి వెనుక, తూ॥న 74 చ॥గ॥ ప॥న 82 చ॥గ॥ల 2 ప్లాట్స్ అమ్మకమునకు కలవు. చ॥గ॥ 13 వేలు ✆ 99080 54955.

చీరాలలో బస్‌స్టాండ్/ రైల్వే స్టేషన్/ కూరగాయల మార్కెట్/ హాస్పిటల్స్‌కు దగ్గరలో 6 సెంట్ల ఖాళీ స్థలం ఇళ్ళు/ గోడౌన్స్/ ఆఫీసు కొరకు అమ్మకం. ✆ 98489 11566.

గుంటూరు నవభారత్‌నగర్ 3వ లైను డా/.KKR గౌతమ్ స్కూల్ దగ్గర్లో ప 30 అ/మరియు ఉ15 అ/వెడల్పు గల రోడ్ల ఫేసింగ్‌లతో 269.5 చ//గ// స్థలం అమ్మకానికి కలదు. సంప్ర. 70111 43080.

అమరావతి టౌన్‌షిప్‌లో 200 గజాల నివాస ప్లాట్ మంగళగిరి, నిడమర్రునందు క్రికెట్ స్టేడియంకు సమీపంలో, హైదరాబాద్ బైపాస్ రోడ్‌కు సులభమైన రాకపోకలు, క్లియర్ టైటిల్, ఇన్వెస్ట్‌మెంట్‌కి లేదా వెంటనే నిర్మాణానికి అనువుగా ఉన్నది అమ్మకం. ✆ 83286 96606.

150 గజాలు పడమర ఫేసింగ్ స్థలం అమ్మబడును, మెయిన్ రోడ్డు, నారాకోడూరు ఎంట్రన్స్, వెడల్పు 32 పొడవు 48. గజం రేటు 15500, ఫోన్ నెంబరు : 85200 17450.

తెనాలి - గుంటూరు రోడ్‌లోని సంగం జాగర్లమూడి ఊరిలో రోడ్డు ప్రక్కన 227 గ|| తూర్పు ఫేస్ ఇళ్ళ స్థలం అమ్మబడును. గ|| - 18 వేలు. నో బ్రోకర్స్. ✆ 99633 86290.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space sale in Good Location and Land Mark at Pattabhipuram, Guntur. Very Suitable for Clinics for Dental, Optical, Diagnostics and Hospital. Contact: 89789 94812. Only direct parties.

గుంటూరు, ఏటుకూరు హైవేకి 200 మీ॥ దూరంలో, బొంతపాడు X క్రాస్ రోడ్ దగ్గర, కమ్మ శేషయ్య గ్రౌండ్ వెళ్ళు రోడ్, విష్ణు ప్రియా కాంప్లెక్స్ ఎదురు, తూర్పు - ఉత్తరం కార్నర్ బిట్‌లో గల 2,400 చ॥గ॥ స్థలంలో 1000 అ" జిన్నింగ్ మిల్ గోడౌన్, 50 HP పవర్‌తో అమ్మబడును. 98485 69855.

గుంటూరుసిటీ, నాజ్‌సెంటర్ పల్లవి థియేటర్ దగ్గర 1450 గ॥ స్థలం + బిల్డింగ్ మరియు గుంటూరువారితోట 7వ లైను (మాయాబజార్) దగ్గరలో 870 గ॥ తూర్పు, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ మొత్తంగా గాని లేదా 3 భాగాలుగాని అమ్మబడును. ఈ 2 స్థలాలు హాస్పటల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్స్‌కు ఉపయోగపడును. ✆ 98490 38672 ; 81869 46260.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, చాపరాలవారి వీధి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ప్రక్కన 106 చ॥గ॥ షాపు అమ్మబడును. నో బ్రోకర్స్ Ph: 96521 88329 & 93976 03076.

LEASE/ RENT

GENERAL

తెనాలి సుల్తానాబాద్‌లో గల చక్రపాణి దాల్‌మిల్ మంచి కండిషన్‌లో ఉన్నది లీజుకు ఇవ్వబడును. దేవాన్ సాటెక్స్ కలదు. ✆ 94402 58574.

PROPERTY FOR SALE

GENERAL

మంగళగిరి బైపాస్ దగ్గరలో 2 లక్షల అద్దె వచ్చే బిల్డింగ్, అమరావతిలోని ఎర్రబాలెంలో 30 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ మరియు విజయవాడ తాడిగడప డొంక రోడ్డు నందు 50 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 74163 28077, 63058 63797.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE
హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ
(అశ్విని థియేటర్ సెంటర్)
అద్దెకు ఇవ్వబడును.
రెంట్ అనుకూలంగా ఉండును.
అమ్మకానికి ఇవ్వబడును.
రేటు అనుకూలంగా ఉండును.
హాస్పిటల్‌కు ఇవ్వబడును.
31 రూమ్స్ మరియు సువిశాలమైన హాల్.
కాంటాక్ట్:
9440820434 & 9492768117

TO LET

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ లైను D.No.6-11-39, Ist floor back side Office / Residence అద్దెకు కలదు. Ph.No.93983 26564, 73828 92714.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, మెయిన్‌రోడ్డు, పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1500SFT గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు / ఆఫీసులకు / కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-2 ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌స్టేషన్ ఎదురు, (శ్రీ కన్వెన్షన్ దగ్గర) ఒక్కొక్కఫ్లోర్ 1500 చ||అ|| 5 ఫ్లోర్స్ బిల్డింగ్, ఆఫీస్, బ్యాంక్స్, గెస్ట్ రూమ్స్ అద్దెకు కలదు. 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ 6వ లైన్‌లో 3200 (1800+1400) చ॥అ॥ల 2వ అంతస్తు కమర్షియల్ యూజెస్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph: 96426 96996, 98490 12697.

గుంటూరు, అమరావతిరోడ్ మెయిన్‌రోడ్, హోసన్నా చర్చి ఎదురుగా, BPCL పెట్రోల్ బంక్ ప్రక్కన "షాపు" అద్దెకు ఇవ్వబడును. నో బ్రోకర్స్ వివరములకు Ph: 91337 20722.

గుంటూరు, కొత్తపేట, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఎదురు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు నందు 7750 S.Ft బిల్డింగ్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును.



✆ 98487 22330

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో G+3 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1825 చ||అ|| సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా / విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ మెట్రో షాపింగ్‌మాల్ ఎదురు పద్మజా పెట్రోల్ బంక్ ప్రక్కరోడ్డులో 2500 చ||అ||ల 20 అ||ల ఎత్తు గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అరండల్‌పేట 13/1వ లైన్, 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1912 SFT, పార్కింగ్ సౌకర్యముతో బ్యాంక్స్, ఆఫీస్, షాపులకు అద్దెకు ఇవ్వబడును. 92462 23998.

తెనాలి గూడౌన్ ఐతానగర్ SBI ప్రక్క ఈదర రామయ్య వీధిలో రోడ్‌ఫేస్ 2000చ||అ|| షెడ్, గూడౌన్, టైల్స్, ఫర్నీచర్, క్యాటరింగ్, డెకరేషన్స్‌కు అద్దెకు ✆ 97047 30699.

లాడ్జి / హాస్టల్స్‌కు అద్దెకు ; అరండల్‌పేట 5/3 పార్క్ వెనుక శ్రీ సాయి హాస్పిటల్స్ ఎదురు, పాత శ్రీనివాస లాడ్జి, 1 & 2 ఫ్లోర్లు - 11 రూములు అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94907 23929.

గుంటూరు RTC కాలనీ ప్రక్కన అయ్యప్పనగర్ కాలనీలో అయ్యప్ప గుడి ప్రక్కన 450 గజాల కమర్షియల్ స్థలం రేకుల షెడ్డుతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94407 05034.

గుంటూరు, SVN కాలనీ, చివర 800 చ॥గ॥, ఖాళీ స్థలం వ్యాపార అవసరాల నిమిత్తం కొరకు అద్దెకు ఇవ్వబడును. నోబ్రోకర్స్. 98480 41793, 73861 17413.

నాయుడుపేట, 4వ లైన్ పాత మార్కెట్, కొరిటెపాడు, గుంటూరు నందు షాప్ అద్దెకు ఇవ్వబడును (దక్షిణం ఫేసింగ్) 94905 73314.

గుంటూరు, అరండల్‌పేట 4/1, చాయ్ కార్నర్ ఎదురు స్వర్ణలోక్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు అన్నిరకాల వ్యాపారములకు అనుకూలమైన షాపు అద్దెకు కలదు. ✆ 90520 76467, 84659 01139.

గుంటూరు అరండల్‌పేట 4 లైన్ మెయిన్ రోడ్డు తూర్పు ఫేసింగ్ 700 Sft ఫస్ట్ ఫ్లోర్ షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ 90599 99222.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్:
9492768117 & 9399924929

WANTED

WANTED
4000 Sq.Ft. Godown For Rent Purpose in Guntur
✆ 77992 02075

JOBS

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86889 18789.

Wanted Site Supervisor's B.Tech BE & Diploma Civil at Work in Old City Hyderabad. 9347564019/ 9985007199.

Wanted Construction site supervisor having relevant experience to work at CHI-RALA area. Send resume to Whats app 80195 35334.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+ Accomodation. Qual: Any Degree. 92487 46004.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Auto nagar, Guntur. Work timings from 9 AM to 6.30 PM. : 83310 29045.

చీరాలలో 157 సం|| విశ్వాసం కలిగిన కంపెనీతో కొత్త బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్లు, ఫైనాన్షియల్ అడ్వైజర్లు, VRS, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ Loan/ MF/ Tax Cons ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వారు. Age: 30-65 సం||. ✆ 93916 41248, 89851 17531.

గుంటూరు, ఐటీసీ రోడ్లో, ఫీనిక్స్ మాల్ ఫుడ్ కోర్ట్ నందు పనిచేయుటకు ఫిమేల్ మేనేజర్ మరియు హౌస్ కీపింగ్ మేల్ సూపర్వైజర్ కావలెను. వయసుః 20-35 సం. అర్హతః డిగ్రీ 98855 55734.

చీరాల రేపల్లెలో పుట్‌వేర్ కంపెనీ నందు సేల్స్ మేనేజరుగా పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ అర్హత గల అభ్యర్థులు సంప్రదించండి. అనుభవం కలవారికి ప్రాధాన్యం. ✆ 76600 69051.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220.

గుంటూరులోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ, Age: 21-45 సం||, జీతం: 12 వేలు + ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2 వీలర్ తప్పనిసరి. జీతంః 11,000. టైమింగ్స్: 9:30 AM - 8:30 PM లేడిస్ స్టాఫ్ జీతంః 9500 టైమింగ్స్: 9:30 AM - 7:30 PM. అర్హతః 10th కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ : 99120 25295.

వరలక్ష్మి ఓల్డేజ్ హోమ్ SVN కాలనీ, గుంటూరు వృద్ధులకు మంచి వాతావరణం, రుచికరమైన భోజనం కలదు. & మా సంస్థలో పనిచేయుటకు వర్కర్స్ (M&F) / భార్యభర్తలు అయినా కావలెను. Ph: 96664 45772.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

గుంటూరులోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజనీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. ✆ 79892 81127.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హతః 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్రః చెరుకుపల్లిః 9618209171, గుంటూరుః 7993856159, బాపట్లః 9121215168.

గుంటూరు అరండల్‌పేట మెయిన్ రోడ్‌లోని విశ్వనాథ్ ఫోటో స్టూడియో నందు పనిచేయుటకు ఫోటోషాప్, ఆపరేటర్లు, హెల్పర్లు కావలెను. Cont:- 80194 14262.

మా సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ లేడీస్ కావలెను. 10th పాస్/ ఫెయిల్ to PG, ఫోన్ : 73307 11162, 73864 85962.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో సత్తెనపల్లి & గుంటూరు సిటీ పరిధిలో పనిచేయుటకు యువతి యువకులు మరియు టీమ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. ✆ 98665 61116.

అకౌంటెంట్ కావలెను. బికాం, 5 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్ రిటర్న్స్‌కు ప్రిపేర్ చేయకలిగి, GST రిటర్న్స్ వేయగలిగిన వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

అకౌంటెంట్, ఫీల్డ్ సూపర్‌వైజర్, అడ్మిన్, టెలికాలర్ కావలెను. జీతం: 15 వేల - 20 వేలు. ఫోన్: 9899080443.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతంః 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

కంప్యూటర్ బిల్లింగ్ చేయుటకు ఆపరేటర్ కావలెను. గుంటూరులోని ప్రముఖ క్లాత్ షోరూమ్ నందు పనిచేయుటకు గుంటూరు సిటీ లోకల్ వారు కావలెను. జీతంః రూ.12,000/-. సంప్ర॥ 98494 14145.

ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్ ఆడిటర్స్, గృహిణులు కావలెను. వ: 25 To 65 Yrs. Q: 10th+. Ph: 95539 97445.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవం కలిగి ఉదయం 4 గం॥లకు లేచే కిచెన్ సూపర్‌వైజర్ కావలెను, మరియు రెస్టారెంట్ సూపర్‌వైజర్, కెప్టెన్, స్టాల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ✆ 63050 54647.

గుంటూరు నగరంలోని ఎముకలు మరియు వెన్నుముక సమస్యల నందు నిష్ణాతులైన డాక్టర్ గారిచే నడుపబడుతున్న హాస్పిటల్ నందు పనిచేయుటకు PRO (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) కావలెను. 50 ఏళ్ళలోపు మగవారు సంప్రదించగలరు. ✆ 90306 66686.

మంగళపాలెం NH-16 పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం 12,000/- నుండి 14,000/- వరకు, 8 గం॥ డ్యూటి. సంప్రదించగలరు. Cell: 98854 14786, 98854 97786.

గుంటూరు బ్రాడీపేట 6/19 ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ నందు రాత్రి, పగలు పనిచేయుటకు భార్య భర్తలు (వాచ్మెన్) వెంటనే కావలెను. 0863-2233291, 70136 42760.

Bank లో లోన్ పెట్టుకున్న కస్టమర్స్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకొని కంప్యూటర్లో ఎంటర్ చేసి పంపుటకు గుంటూరులో Inter/Degree వారు ఆఫీస్ స్టాఫ్‌గా కావలెను. 98485 08755.

Wanted a billing person with experience in Tally and Excel to work at Guntur & Vijayawada. ✆ 83099 30103.

గుంటూరులో పనిచేయుటకు Sales person, Delivery Boys కావలెను. రైతన్న మిల్క్‌డైరీ 95502 35554.

Guntur ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. 96186 41644.

గుంటూరులో వర్క్ చేయుటకు 1-3 సంవత్సరాల అనుభవం కలిగిన జూనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ - కం - శాంపిల్ కలెక్షన్ బాయ్ కావలెను. అర్హతః MLT: 93901 55589.

మానసిక ఎదుగుదల లేని ఇద్దరు పిల్లలకు (10 సం॥లు) సర్వీస్ చేయుటకు "ఆయా" కావలెను. వివరాలకు సంప్రదించండి. Ph: 99492 84105.

Civil Road Contractor Works నందు కనీసం 2 సం॥ల అనుభవం గల ఫీల్డ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 90599 99222.

FACULTY/ TEACHERS

Wanted Principal to run the school work at Nellore (Dt), Salary: 45K to 50K. Need 5 Y Experience in School ✆ 94925 23407.

DRIVERS

డ్రైవర్స్ కావలెను (Day మరియు Night షిఫ్ట్) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయు స్థలంః గుంటూరు. సంప్రదించండి. 92487 22282.

ENGINEERING

పల్నాడు జిల్లా తాళ్లపల్లె గ్రామం మాచర్ల దగ్గరలో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. Exp 3 సం॥ జీతం: 35000/- Contact: 8688010673.

SECURITY GUARDS

ఒక ప్రముఖ గోడౌన్‌కు ఏటుకూరు రోడ్డులో పుల్లడి గుంట నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను 8HR డ్యూటీ, 26 రోజులకి 13100/- జీతం ఇవ్వబడును. ESI, PF కలవు. Cell: 9494399449.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ప్రసన్న వెంకన్నకు పుష్పయాగం

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయిగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి పుష్పయాగం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు రెండు టన్నుల పుష్పాలను అందించారు. సాయంత్రం స్వామి తిరుచ్చిపై విహరించి భక్తులను కటాక్షించారు.

అష్టలక్ష్మీ.. వైభవం

తితిదే సంగీత నృత్య కళాశాల విద్యార్థినులు తమ ప్రదర్శనతో అబ్బురపరిచారు. కచ్చపి ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రదర్శించిన అష్టలక్ష్మీ వైభవం నృత్య రూపకం ఆద్యంతం అలరించింది. కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల నేతృత్వంలో ఆకెళ్ల విభీషణశర్మ స్వరపరిచి దర్శకత్వం వహించారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

పిల్లలూ.. చేస్తారా ప్రయోగాలు..!

■ బాల శాస్త్రవేత్తలకు ఇన్‌స్పైర్ మనక్ ఆహ్వానం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శాస్త్రవేత్తలు ఏం చేస్తారు.. ఏం తెలుసుకుంటారు అని పిల్లల్లో ఓ ఆసక్తి ఉంటుంది. వారికి కొత్తగా ఏదైనా కనిపిస్తే చాలు దాని గురించి తెలుసుకోవాలని లోతుగా ఆలోచిస్తారు. అలాంటి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే 'ఇన్‌స్పైర్ మనక్' ఆహ్వానం పలుకుతోంది. ఇందుకు కేంద్ర సాంకేతిక జిజ్ఞాస మండలి, నేషనల్ ఇన్నోవేషన్ సంయుక్తంగా ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుంచి నూతన ప్రాజెక్టులపై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ప్రతి పాఠశాలకూ అవకాశం..

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి 'ఇన్‌స్పైర్ మనక్'లో పాల్గొనవచ్చు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాల వరకు ప్రాజెక్టులను నమోదు చేసుకునే వీలుంది.

దిల్లీలో జాతీయ స్థాయిలో ప్రదర్శించిన డ్రైనేజ్ క్లీనింగ్ పరికరం

ఇదో వరం..



భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలనుకునే చిన్నారులకు 'ఇన్‌స్పైర్ మనక్' ఓ వరం. సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపితే భవిష్యత్తు శాస్త్రవేత్త కలను సాకారం చేసుకోవచ్చు.

- భాను ప్రసాద్, జిల్లా సైన్సు విభాగ అధికారి

రాష్ట్రపతి భవన్ చూడొచ్చు.. జపాన్ వెళ్లొచ్చు..

తమ ప్రాజెక్టులతో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మెప్పించే విద్యార్థులకు రాష్ట్రపతి భవన్ సందర్శనతో పాటు జపాన్‌కు వెళ్లే అవకాశం కల్పిస్తారు. వారి ప్రాజెక్టులను మెరుగుపరచుకునేందుకు శాస్త్రసాంకేతిక శాఖ రూ.25 వేల వరకు నిధులు కేటాయిస్తుంది. ఇందుకు చేయా ల్సిందల్లా www. inspireawardsn dst.gov.inలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాల లాగిన్ ద్వారా సెప్టెంబర్ 15లోపు విద్యార్థుల తమ ప్రాజెక్టులను అప్‌లోడ్ చేయాలి.

ఆదివారం ప్రత్యేకం

పొడితో చిత్రలేఖనం.. ప్రతిభకు దర్పణం

ఖజురహో ఆలయం

సరస్వతీ దేవి



మనం తరచూ చూసే చిత్రాల్లో ఎక్కువగా కనిపించేవి పెయింటింగ్‌తో గీసిన చిత్రాలే... కానీ తితిదే శిల్ప కళాశాలలోని చిత్రలేఖన విభాగంలోని ఆచార్యులు డా.సాగర్ వినూత్నంగా డికాషన్ పొడితో డ్రాయింగ్ చార్టులపై చిత్రాలు గీస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఇటీవల సరస్వతీ దేవి, మధ్యప్రదేశ్‌లోని ఖజురహో చిత్రాలు గీసి సాగర్ తన చిత్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

- న్యూస్‌టుడే, తిరుపతి

● ప్లాస్టిక్ భూతం నివారణలో మేము సైతం..!

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్లు కొనడం, వాడటం మానేస్తాం సరే.. ఇప్పటికే పేరుకుపోయిన ప్లాస్టిక్ గుట్టల సంగతేంటని భావించిన కొందరు.. పర్యావరణ పరిరక్షణకు మేం సైతం అంటూ ప్రధాన కూడళ్లు, ఆలయాలు, ఆస్పత్రులు, పాఠశాలల వద్ద వ్యర్థాలను సేకరిస్తున్నారు. తిరుపతికి చెందిన రోటరీ క్లబ్ సభ్యులు 'రోటరీ క్లబ్ ఎకో-సేవియర్స్. ప్లాస్టిక్ ఫ్రీ తిరుపతి' పేరుతో ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోటరీ క్లబ్ మాజీ ఛైర్మన్ సభ్యుడు సోము రవికుమార్ ప్రేరణతో రాజంపేటకు చెందిన శివాజీ, విద్యార్థులు, యువత కలిసి ప్రతి శనివారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

కపిలతీర్థం వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ..

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల : ఎలాంటి టోకెన్లు లేకుండా శనివారం తిరుమల వెళ్లిన భక్తులకు 16 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,217 మంది దర్శించుకోగా రూ.3.84 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

◆ **కాణిపాకం:** శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. వారాంతపు సెలవుల నేపథ్యంలో ఆలయంలో ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగింది. దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. భక్తులకు వసతులను ఈవో పెంచల కిషోర్, ఏఈవో రవీంద్రబాబు పర్యవేక్షించారు.

WE'RE HIRING

WALK - IN INTERVIEW

On : 14.07.2025 (MONDAY)

We are looking highly committed, Motivated, dynamic and qualified teachers with good teaching skills. excellant communication skills and student handling skills are a must.

Teaching staff for All the subjects Nursery, Primary, Secondary and Senior Secondary

Qualification - Graduate with B.Ed or D.Ed having Minimum 3years Teaching experience.

Non Teaching staff :
Office staff : Any degree with computer knowledge.
Transport Manager : 5 to 8 years experiece.
Wardens : Boys and girls hostels with experience

Salary will not be constraint for right candidates. Interested candidates can come for a WALK-IN INTERVIEW
On : 14.07.2025 (Monday) From 10.00 AM to 4.00 PM

NYS NEW YORK SCHOOL (VIGNANASUDHA Group)
CBSE (Affiliation No. 130731) STATE BOARD
Muraganipalli CHITTOOR
CELL : 76759 29698, 94932 10966

చౌక దుకాణాల పునర్విభజన ఎప్పుడో?

వైకాపా సానుభూతిపరుల చేతుల్లోనే ఇంకా కొన్ని.. పక్కదారి పడుతున్న బియ్యం

జిల్లాలో బియ్యం కార్డులు : 5.34 లక్షలు
చౌక దుకాణాలు : 1379
పునర్విభజనతో కొత్తగా ఏర్పాటయ్యేవి: 48
తాత్కాలిక డీలర్లతో కొనసాగుతున్నవి: 430

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజాపంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు డీలర్లు చౌక బియ్యాన్ని దోచేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనకు నాందిపలికి పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 800 బియ్యం కార్డులున్న చౌక దుకాణాలను పునర్విభజించాలనుకుంది. దీంతో జిల్లాలో అదనంగా 48 చౌక దుకాణాలు అందుబాటులోకి వస్తాయి. అయితే ఈ ప్రక్రియను ప్రారంభించి పక్కన పెట్టేసింది. కొన్నేళ్లుగా కొన్ని దుకాణాలు తాత్కాలిక పద్ధతిలోనే కొనసాగుతుండగా శాశ్వత డీలర్ల భర్తీ ప్రక్రియ మధ్యలోనే నిలిపేశారు. తద్వారా కొన్ని చౌక దుకాణాలు వైకాపా సానుభూతిపరుల చేతుల్లోనే కొనసాగుతూ.. అవినీతి రాజ్యమేలుతూనే ఉంది.

జిల్లాలో సరకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడిన కొన్ని దుకాణాలపై 6ఏ కేసులు.. మరికొన్ని దుకాణాల డీలర్లను సస్పెండ్ చేశారు. ఈ స్థానాల్లో స్థానిక మహిళా స్వయంసహాయక సంఘాలకు తాత్కాలిక పద్ధతిలో డీలర్‌షిప్ అప్పగించారు. ఇలా 430 దుకాణాలు తాత్కాలిక పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. వీటిల్లో అధిక భాగం వైకాపా సానుభూతిపరుల ఆధీనంలోనే ఉన్నాయి. ఖాళీగా ఉన్న దుకాణాల భర్తీకి మూడు నెలల క్రితం అధికారులు దృష్టి సారించినా ప్రక్రియను మధ్యలోనే ఆపేశారు.

అక్రమాలకు కొదవ లేదు

జిల్లా పౌరసరఫరాల శాఖలో అధికారుల కొరతతో పర్యవేక్షణ పూర్తిగా లేదు. ఇదే అదనుగా కొందరు డీలర్లు అక్రమాలకు పాల్పడుతూ.. చౌక బియ్యాన్ని దోచేస్తున్నారు. ప్రధానంగా తాత్కాలిక డీలర్లే ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. చౌక బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆ శాఖ అధికారులు, డీలర్లు పేర్కొంటున్నారు. తమిళనాడు సరిహద్దు మండలాల్లో కొందరు డీలర్లు చౌక దుకాణాల నుంచే చౌక బియ్యాన్ని నేరుగా మిల్లర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే చౌక దుకాణాల పునర్విభజన, డీలర్ల ఖాళీలను భర్తీ చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి శంకరన్ తెలిపారు.

బోయకొండ చెంత.. సమస్యల చింత

■ పోటెత్తుతున్న కర్ణాటక భక్తులు ■ వేధిస్తున్న గదుల కొరత

బోయకొండ (చౌడేపల్లె), న్యూస్‌టుడే: ఆషాఢ మాసంలో బోయకొండ గంగమ్మ దర్శనాన్ని కర్ణాటక భక్తులు పవిత్రంగా భావిస్తారు. ఏటా అధిక సంఖ్యలో బోయకొండకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో రానున్న ఆది, మంగళ, బుధవారాలు ఎంతో కీలకం. అయితే భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవస్థానం గదులు లేకపోవడంతో ఇదే అదనుగా ప్రైవేటు వ్యక్తులు వారిని దోచుకుంటున్నారు.

బోయకొండ గంగమ్మ ఆలయం

మామిడి తోటల్లోని ఖాళీ ప్రదేశాలకూ రూ.2 వేల నుంచి రూ.3 వేలు, ఒక గది ధర రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. కట్టడి చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే కొండపైకి సామర్థ్యం లేని వాహనాలను అనుమతించడంతో రణబేరి గంగమ్మ ఆలయం సమీపంలో నిలిచిపోతున్నాయి. మరోవైపు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది.

చర్యలు తీసుకుంటాం..

ట్రాఫిక్ నియంత్రణకు సాధారణంగా ఉన్న సిబ్బంది కంటే అదనంగా కానిస్టేబుళ్లను కేటాయిస్తాం. ప్రధాన ప్రాంతాల్లో నిఘా ఉంచుతాం. రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

- రాంభూపాల్ సీఐ, చౌడేపల్లె

వసతులు కల్పిస్తాం

బోయకొండకు ఆదివారం సుమారు 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేశాం. అందుకు అనుగుణంగా వసతులు కల్పిస్తున్నాం. ప్రసాదాలు సైతం సిద్ధం చేశాం. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల సహకారం తీసుకుంటున్నాం.

- ఏకాంబరం, ఈవో, బోయకొండ

ఆన్‌లైన్ గేమ్స్‌తో అప్పుల పాలై ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ అప్పులు పాలైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుపతి తూర్పు ఎస్సై గిరిబాబు వివరాల మేరకు.. పులిచెర్ల మండలం గడ్డంవారిపల్లెకు చెందిన మురళి (33) మసాలా ప్యాకెట్ల మార్కెటింగ్ చేస్తుంటారు. 2021లో తిరుపతికి చెందిన గౌతమితో వివాహం కాగా ఆమె సచివాలయ ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరూ స్థానిక పెద్దకాపు లేఅవుట్‌లో కాపురం ఉంటున్నారు. మురళి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడేవారు. ఈక్రమంలో భారీగా అప్పుల పాలయ్యారు. ఇటీవల గౌతమి తల్లిదండ్రులు కొంత అప్పు తీర్చారు. అయినప్పటికీ మరో రూ.పది లక్షల అప్పు తీర్చమని భార్యను వేధించేవాడు. దీంతో ఆమె నాలుగురోజుల కిందట పుట్టింటికి వెళ్లగా మనస్తాపానికి గురైన మురళి శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. మృతుడి అన్న నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంప్రదించండి అపోలో వైద్య నిపుణులను కార్డియాలజి క్లినిక్ చిత్తూరులో

Apollo HOSPITALS

తేదీ: శనివారం, 19 జులై 2025 సమయం: ఉ. 8.30 గం. నుండి
తేదీ: ఆదివారం, 20 జులై 2025 సమయం: ఉ. 8.30 గం.- మ. 3.00 గం.లు

అపోలో క్లినిక్, నెం.17-III, సుందరయ్యార్ వీధి, చిత్తూరు- 517001.

డా. కె.ఎన్.రెడ్డి
M.D., D.M., FCCP, FICC
చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్

మీలో ఈ రుగ్మతలు/లక్షణాలు ఉన్నట్లయితే, మా వైద్య నిపుణులను సంప్రదించండి:
• ఛాతీలో నొప్పి • ఎక్కువసేపు కూర్చుని ఉండడం
• ఒత్తిడి • అధిక బిపి
• మధుమేహం • అధిక బరువు
• ఆయాసం • వంశపారంపర్యంగా గుండెపోటు
• అధిక కొలెస్ట్రాల్

అపాయింట్మెంట్ల కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915

రోబోతో ఖచ్చితత్వం సర్జన్ నైపుణ్యం
స్వల్ప నొప్పి మరియు శీఘ్రంగా కోలుకోవడం

రోబోతో చేయబడే శస్త్రచికిత్సలు
గుండె మరియు ఛాతికి, మోకీలు మార్పిడి/వెన్నెముకకు, పెద్దపేగు మరియు పురీషనాళానికి, తల మరియు మెడకు, మూత్రవ్యవస్థకు, ఊబకాయం తగ్గించుటకు, స్త్రీ జననేంద్రియాలకు, చిన్న పిల్లలకు, క్యాన్సర్‌కు

15000లకు పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు చేయబడినవి

మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

అసలేం జరిగింది?

చెన్నై పోలీసుల అదుపులో వినుత

ఈనాడు- తిరుపతి: శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు(22) దారుణ హత్యకు గురైన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనసేన పార్టీ కార్యకర్తగా ఉన్న ఆయన హత్యకు సొంత పార్టీ ఇన్‌ఛార్జి వినుత, చంద్రబాబు దంపతులే కారణమని చెన్నై పోలీస్ కమిషనర్ ప్రకటించడంతో అంతా ఉలిక్కి పడ్డారు. పదేళ్లుగా వారి ఇంట్లో సహాయకుడిగా, తర్వాత డ్రైవర్‌గా పనిచేసిన శ్రీనివాసులును చంపడానికి గల కారణాలు అంతుపట్టడం లేదు. పోలీసుల విచారణలో దంపతులు నోరు విప్పితేనే ఈ ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది. హత్యకు గురైన యువకుడు.. అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధికి లోపాయికారీగా సహకరించాడని స్థానికంగా చర్చ జరుగుతోంది. అంతేకాకుండా వినుత దంపతుల వ్యక్తిగత వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోవడమూ ఓ కారణమని వినిపిస్తోంది. ఈ క్రమంలోనే శ్రీనివాసులుకు తమకు ఎలాంటి సంబంధం లేదని జూన్ 22న వారు ప్రకటించారు. ఈ పరిణామం చోటుచేసుకున్న 15 రోజులకే అతను చెన్నైలో విగతజీవిగా కనిపించడం దిగ్భ్రాంతికి గురి చేసింది.

ప్రత్యర్థికి సహకారమా.. వ్యక్తిగత వ్యవహారాల్లో జోక్యమా
శ్రీనివాసులు హత్యోదంతంపై సర్వత్రా చర్చ

శ్రీనివాసులు అమ్మమ్మ రాజేశ్వరి

శ్రమించి.. బహిష్కరణకు గురై...

2019 ఎన్నికల్లో వినుత జనసేన నుంచి పోటీ చేసి 5,274 ఓట్లు సాధించారు. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ పార్టీ నాయకుల అరాచకాలపై పోరాడి జనసేన వీర మహిళగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఏర్పేడు మండలం చిందేపల్లి రైతులకు అండగా నిలబడి చేస్తున్న నిరసన కాస్త ఉద్రిక్తంగా మారిన ఘటనలో ఆమె భర్తను జైలుకు పంపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితోనూ వీరికి పొసగడంలేదనే చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. ఇటీవల విభేదాలు తారస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో శ్రీనివాసులు.. హత్యకు గురి కావడం సంచలనంగా మారింది. వెంటనే ఆమెను జనసేన నుంచి బహిష్కరించారు. హత్యకు పార్టీలతో సంబంధం లేదని, రాజకీయం చేయొద్దని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. శ్రీనివాసులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ప్రకటించారు.

రెండుసార్లు క్షేమ సమాచారం కనుక్కుని..

శ్రీనివాసులుది పేద కుటుంబం. అమ్మ, నాన్నలు లేకపోవడంతో అమ్మమ్మ రాజేశ్వరితో ఉంటున్నాడు. జూన్ 21 వరకు అడపాదడపా బొక్కసంపాళెంలోని ఇంటికి వెళ్లి వస్తున్నారు. జూన్ 21 నుంచి ఆమె వద్దకు రాలేదు. తనంతట తాను అజ్ఞాతంలోకి వెళ్లాడా..? ఎవరైనా తీసుకెళ్లారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మధ్యలో రెండు దఫాలు మాత్రం ఫోన్ చేసి అమ్మమ్మ క్షేమ సమాచారాలు అడిగారు. శుక్రవారం తనను చెన్నైకు తీసుకెళ్లి పోలీసులు మృతదేహాన్ని చూపించినట్లు ఆమె బోరున విలపించారు. మనమడిని కక్షపూరితంగానే అంతం చేశారంటూ కన్నీరుమున్నీరయ్యారు.

అపోలో నిపుణులను సంప్రదించండి
ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్ @ అరగొండ

Apollo HOSPITALS

తేది: మంగళవారం, 16 జులై 2025
సమయం ఉ.9.00 గం. నుంచి మ.2.00 గం. వరకు

అపోలో హాస్పిటల్స్, అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)

డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్

మీకు ఈ దిగువ లక్షణాలు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుని సంప్రదించండి:
• భుజంలో నొప్పి • రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
• వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి • లిగమెంట్ సమస్యలు
• ఆస్టియోఆర్థరైటిస్ • టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
• బిగుసుకుపోయిన & వంగని భుజం • మోకాలు & తుంటి మార్పిడులు
• స్పాండిలైటిస్

ఆర్థోస్కోపి, పూర్తి తుంటి మార్పిడి మరియు వెన్నెముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం అందుబాటులో ఉంది.

అపాయింట్‌మెంట్‌లకు కాల్‌చేయండి. 91006 81066 / 98854 15915

రోబోట్ ఖచ్చితత్వం సర్జన్ నైపుణ్యం
తక్కువ నొప్పి & త్వరితంగా కోలుకోవడానికి.

రోబోటిక్ సర్జరీలు చేయబడుతాయి.
కార్డియోథోరాసిక్, మోకాలి మార్పిడి /వెన్నెముక, కొలోరెక్టల్, తల & మెడ, యురాలజి, బేరియాట్రిక్, గైనకాలజి, పీడియాట్రిక్, ఆంకాలజి

15000+ రోబోటిక్ సర్జరీలు చేయబడినవి

మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

104FM Tirupati — 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఈ టాప్-20	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008555167, 9000180635

చరవాణుల స్వాధీనం.. అప్పగింత

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చోరీకి గురైన, జారవిడుచుకున్న చరవాణులను రికవరీ చేసి బాధితులకు అందించామని ఎస్పీ మణికంఠ తెలిపారు. చిత్తూరు పోలీసు అతిథి గృహంలో శనివారం బాధితులకు చరవాణులను అందజేశారు. ప్రస్తుతం 12వ దశలో రూ.50 లక్షలు విలువ చేసే 250 చరవాణులు స్వాధీనం చేసుకున్నామని, ఇప్పటి వరకు రూ.7.92 కోట్ల విలువ చేసే 3,791 చరవాణులను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించినట్లు వివరించారు. క్రైం సీఐ ఉమామహేష్, ఒకటో పట్టణ సీఐ మహేశ్వర్ పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రం

మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ, పక్కన పోలీసు అధికారులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులో ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయ్యిందని, ఈ కేంద్రం మహిళలకు ఎంతో అండగా ఉందని ఎస్పీ మణికంఠ తెలిపారు. చిత్తూరు పోలీసు అతిథి గృహంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది ప్రారంభించిన ఈ కేంద్రంలో 482 కుటుంబాల్లో తలెత్తిన సమస్యలు, విభేదాలను పరిష్కరించి భార్యాభర్తలను కలిపినట్లు చెప్పారు. పొరుగు రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చిన వారికి కూడా న్యాయం చేసినట్లు తెలిపారు. మున్ముందు కూడా ఇలాగే మంచి ఫలితాలు సాధించనున్నట్లు వివరించారు. కుటుంబాల్లో వివాదాలు తలెత్తినపుడు కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి కేసులో
ముగ్గురు వైకాపా కార్యకర్తల అరెస్టు

శివకుమార్ భార్యకు చెక్కు అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

బంగారుపాళ్యం, చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: బంగారుపాళ్యం మామిడికాయల మార్కెట్ యార్డులో రైతుల పరామర్శకు మాజీ సీఎం జగన్ ఈనెల 9వ తేదీన వచ్చిన సమయంలో ఫొటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై వైకాపా కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముగ్గురు నిందితులను శనివారం పలమనేరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ శ్రీనివాసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. తొలుత గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని ప్రాథమికంగా కేసు నమోదు చేశారు. తర్వాత పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో చిత్తూరు సమీపంలోని పోతంబట్టు బస్టాండ్ వద్ద వైకాపా కార్యకర్తలు చిత్తూరుకు చెందిన చక్రవర్తి అలియాస్ చక్రి, గంగాధరనెల్లూరు మండలం ముత్యంతూరుకు చెందిన వినోద్‌కుమార్, గంగాధరనెల్లూరు మండలం ఎస్‌ఆర్ కాలనీకి చెందిన మోహన్‌ను అరెస్టు చేశామని డీఎస్పీ తెలిపారు. వీరిపై ఎస్సీ, ఎస్టీ సెక్షన్‌తోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ● **మంత్రి పరామర్శ..** ఫొటోగ్రాఫర్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు **91547 72006 80080 02165** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పూర్తి వివరాలు తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సీహెచ్‌సీ వద్ద ఆధునికీకరణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి

సీహెచ్‌సీ ఆధునికీకరణపై తితిదే ఈవో పరిశీలన

తిరుమల, న్యూస్‌టుడే: సీహెచ్‌సీ ఆధునికీకరణకు చేపట్టిన ప్రణాళికలను తితిదే ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని పరిశీలించి భక్తుల వేచివుండే హాళ్లు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. తితిదే సీఈ సత్యనారాయణ, ఈఈ వేణుగోపాల్, డీఈ చంద్రశేఖర్, డిప్యూటీ ఈవోలు భాస్కర్, సోమన్నారాయణ, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ రాముడు, ఆరోగ్యాధికారి మధుసూదన్ పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

▸ జనవాహిని ముందు కదులుతున్న రథం

▸ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వాములు

తవణంపల్లె: టి.పుత్తూరు గ్రామంలోని శ్రీకోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కనులపండువగా రథోత్సవం నిర్వహించారు. సీతారామలక్ష్మణులకు ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం, తోమాలసేవ, 11 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహించారు. సాయంత్రం అశేష జనవాహిని మధ్య రథం కదిలింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వర్‌రెడ్డి, గ్రామపెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
లైవ్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

పెద్దిరెడ్డితోనే మామిడి ధర సమస్య

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి, పక్కన జిల్లా అధ్యక్షుడు భాస్కర్, నేతలు

పూతలపట్టు, న్యూస్‌టుడే: మామిడి ధర సమస్య జిల్లాకు చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోనే ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌ఛార్జి రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మామిడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశం ఉంటే.. వైకాపాకు చెందిన గుజ్జు పరిశ్రమలు జిల్లాలో చాలా ఉన్నాయి. ఆయా పరిశ్రమల ద్వారా మంచి ధర కల్పించవచ్చు కదా. వైకాపా, కూటమి పాలకులు చిత్తశుద్ధి లేకపోవడంతో రైతులకు ఈ పరిస్థితి ఏర్పడింది' అని అన్నారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రభాకర్, నాయకులు పూర్ణచంద్ర, పరదేశి, దొరస్వామి, చిన్నపల్లప్ప, కుమారరెడ్డి, అంబికా పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు వేతన కష్టాలు

చిత్తూరు విద్య, నిండ్ర, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలో స్థానచలనం పొందిన వారి వేతన కష్టాలు వెంటాడుతున్నాయి. పనిచేసిన కాలానికి పాత పాఠశాలల్లో, బదిలీ పొందిన తేదీ నుంచి కొత్త పాఠశాలల్లో వేతనాలు పొందాలి. అందుకు సంబంధించి ఎంఈవోలు ఉపాధ్యాయులు ఎంతమేరకు అందజేస్తే వాటి ఆధారంగా ఆరియర్ బిల్లులు పెట్టి నెల 6 నుంచి 10 లోగా పెట్టాలి. కొన్ని మండలాల్లో డ్రాయింగ్ అధికారి ఉన్న ఎంఈవో-1 సెలవులో ఉండటంతో సకాలంలో జీతాల బిల్లులు పెట్టలేని పరిస్థితి నెలకొంది.

● నిండ్ర ఎంఈవో-1 వ్యక్తిగత కారణాలతో గత నెల 25 నుంచి సెలవులో వెళ్లారు. ఆ సమయంలో మరో అధికారిని నియమించకపోవడంతో జీతాల సమస్య ఏర్పడింది. ఎంఈవోలు దీర్ఘకాలిక సెలవులో వెళ్లినప్పుడు సమీప మండలాలకు చెందిన ఎంఈవో-1కు అదనపు బాధ్యతలు అప్పగించాలి. లేనిపక్షంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పూర్తి అదనపు బాధ్యతలిస్తూ ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. ఈ దిశగా పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. బీఎన్‌కండ్రిగ మండలంలో ఎంఈవో ఉన్నా వేల సమస్యల కారణంగా బదిలీ ఉపాధ్యాయులకు జీతాల బిల్లు సిద్ధం చేయలేదని తెలిసింది.

● **ఆ ఉపాధ్యాయులకు ఎప్పుడో:** పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన వారికి నేటికీ ప్రమోషన్ ఆర్డర్ రాకపోవడంతో బిల్లులు పెట్టలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో బదిలీలు ఎప్పుడు పూర్తి అయ్యాయో, ఆరియర్ బిల్లులు నిలిపివేసి ఆ తర్వాత పెట్టాలని, ఆ నెలకు సంబంధించి గడువు 10వ తేదీతో ముగియడంతో ఆ జీతాలు అందుకునేందుకు గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లేపల్లెలో కరపత్రం అందజేస్తున్న మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, రవికుమార్, ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే థామస్

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం వారు జీడీనెల్లూరులో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే థామస్‌తో కలిసి అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నెల్లేపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా అధినేత జగన్ బంగారుపాళ్యంకు వచ్చి మామిడి పంటను రోడ్డున పడేసి నాశనం చేయడం సరికాదన్నారు. అనంతరం నెల్లేపల్లె పంచాయతీలో సీసీ మార్గాల ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, నేతలు క్రిష్ణమనాయుడు, శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్, దేవసుందరం, దేవరాజులనాయుడు, ఎంపీడీవో కృష్ణమహేశ్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పారిపోయేందుకు టెక్స్‌టైల్ పరిశ్రమ కార్మికుల యత్నం

నిండ్ర: ఎంఎస్‌వీఎంపురం వద్ద ఉన్న ఓ ప్రైవేటు టెక్స్‌టైల్ పరిశ్రమలో పనిచేస్తున్న ఝార్ఖండ్‌కు చెందిన నలుగురు మహిళా కార్మికులు శనివారం పరిశ్రమ ప్రహరీ దూకి వెళ్లిపోడానికి సమీప గ్రామాల మీదుగా పరుగులు తీశారు. పరిశ్రమ ప్రతినిధులు కొందరు వారిని వెంబడించగా ఎలకాటూరు వాసుల సాయంతో పోలీస్ స్టేషన్‌కు చేరారు. ఏజెంటు సహకారంతో ఝార్ఖండ్ నుంచి వచ్చామని, స్వగ్రామానికి పంపకపోవడంతో పారిపోయేందుకు యత్నించినట్లు నగరి రూరల్ సీఐ భాస్కర్‌కు తెలిపారు. వారిని తిరుపతి రైల్వేస్టేషన్‌కు తీసుకెళ్లి స్వగ్రామాలకు పంపే ఏర్పాట్లు చేయాలని పరిశ్రమ ప్రతినిధులకు చెప్పారు.

అత్త మందలించిందని కోడలు ఆత్మహత్య

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరులో శనివారం ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. సీఐ సురేంద్రనాయుడు కథనం మేరకు.. గేటుపుత్తూరులోని పిళ్లారిపట్టు వీధికి చెందిన డానియేల్‌కు తమిళనాడు రాష్ట్రం షోలింగర్‌కు చెందిన స్నేహ(22)తో 2023లో వివాహమైంది. వీరికి ఏడాది వయసు పాప ఉంది. డానియేల్‌కు ఇంటి వద్దే పిండిమిషన్ ఉంది. పిండిమిషన్ వద్ద దుమ్ముధూళి ఉందని, ఇలాగేనా పెట్టుకునేదని అత్త కోడలిని మందలించింది. పట్టణంలోకి వెళ్లిన భర్త టమాటాలు తీసుకుని అప్పుడే ఇంటికొచ్చాడు. టమాటాలు భార్యకిచ్చి లోపల పెట్టమనగా ఆమె వాటిని విసిరికొట్టింది. అత్త, కోడలు మధ్య ఏం జరిగిందో తెలియని డానియేల్ ఎందుకు విసిరేశావని అడిగాడు. దీంతో స్నేహ గదిలోకి వెళ్లి తలుపు వేసుకుని చీరతో ఉరేసుకుంది. కుటుంబసభ్యులు తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి కిందకు దించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి.. కొన ఊపిరితో ఉన్న స్నేహకు ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం రేణిగుంట సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES
BUSINESS OFFER
Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

FOR SALE
PIZZA SHOP For SALE: Shop No.5 EBSR Complex Near Annamayya Circle, Opp: Raithu Bazar R.C. Road, Tirupati. ✆ 94943 80201.

BUILDING CONSTRUCTION
TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES
పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY సబ్సిడీ ద్వారా 2.67 లక్షలు
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY
MACHINERY FOR SALE
For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES
ASTROLOGY
ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE
GENERAL
తిరుపతి-చంద్రగిరి రోడ్డులోపల మరియు ముఖ్యంగా తాటితోపు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనదలచినవారు సంప్రదించవలసిన నెంబర్: హరేక్రిష్ణ ✆ 92471 52500.

AP రాజధాని అమరావతిలో ప్లాట్లు మరియు పూలింగ్‌లో పోయిన పొలాలు పరిమి, వడ్లమాను, హరిచంద్రపురం, మోతడక, వైకుంఠపురం, 14 మైలు, అడ్డరోడ్డు, తాడికొండ పొలాలు ఇప్పించబడును. ఫోన్: 7013659494, 9390595866.

FLAT FOR SALE
BAIRAGIPATTEDA
New 3Bhk flat for sale 1450 sqft, pop, lift, car parking, cc camera, borewell .3rd floor Sai nagar panchayat Bairagipatteda sqft /5k ✆ 93981444907, 9704582198.

GENERAL
FLATS FOR SALE
READY TO OCCUPY
Near Hotel Guestline Annamaiah Marg,
1068 sft North 2 BHK ₹50 Lakhs
1680 sft East 3 BHK ₹75 Lakhs
with interior, GST, Car Parking, All amenities including
Bank Loan Available
62815 99722

New 3 BHK 1450 sft East/ West Flats SALE at Hathiramji Colony, Near Annamaiah Circle. ✆ 98852 75099.

Flat for sale: 301, 1066sft, Lpr residency, Muthayala reddy palli, near panchayati office, Tirupati. Ph: 9949298159

తిరుపతి - డీమార్ట్, మంగళం రోడ్, ఇండియన్ బ్యాంక్ దగ్గర 2BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్, ఇంటీరియల్+ కార్ పార్కింగ్, 4 సంగలు గల అపార్ట్‌మెంట్ (56 లక్షలు) అమ్మబడును. ✆ 81257 88788.

తిరుపతి, కపిలతీర్థం దగ్గర Pent House 1 BHK తూర్పుముఖం, 3 BHK పడమర ముఖం తిరుచానూరు రోడ్డులోని మాయబజార్ దగ్గర 2 BHK పడమర ముఖం Flats అమ్మబడును. ✆ 95028 53449.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE
GENERAL
తిరుపతి - తుమ్మలగుంటలో 17 అంకణముల (19 వెడల్పు x 32 పొడవు) చ:అ:ల ఉత్తర ద్వారం గల రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. ✆ 97056 88405, 91823 22151.

తిరుపతి, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీనివాసమంగాపురం నందు 45 అంగలు G+1 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. ✆ 98491 78263.

తిరుపతి, శ్రీనివాసపురం నందు G+3 ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి. PH: 95020 44377, 84999 70817.

LAND FOR SALE
GENERAL
LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

PLOT FOR SALE
GENERAL
TUDA APPROVED PLOTS: Near Taduku, Puttur, 30x40. Rs. 5 Lakhs Only. Contact: ✆ 98492 84874, 63004 55410.

Vacant Plot 32' x 62' For Sale at Gollavari Gunta III Street Contact: 7675099834 Venkatramudu

TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91', Near RTC Bus stand. Suitable for Commercial. Con: 94415 74455.

తిరువణ్ణామలై గిరివలం పాత్, (అరుణాచలం) ప్లాట్ అమ్మకానికి కలదు. Size 20x66 నార్త్ ఫేస్. వివరాలకు. Ph: ✆ 86670 79120.

తిరుచానూరు RK కళ్యాణమండపం వెనుక వైపు అకార్డ్ స్కూల్ దగ్గర తూర్పు ముఖం గల 30'x60'లతో ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 93936 01299.

తిరుపతి airport వెనుక కలనరీ, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువులో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రోవెల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

శ్రీనివాస మంగాపురం Near Approved Plot, East Facing, 30X60 Plot for Sale. PH: 93911 11866.

అరగొండ, అర్ధగిరి టెంపుల్ సమీపంలో (కాణిపాకం దేవాలయానికి కూడా దగ్గర), AJR ఎక్స్‌టెన్షన్, అరవింద్ రెడ్డి నగర్‌లో కన్వర్షన్ చేయబడిన 30X40 సైజు గల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 98450 45761.

తిరుపతి-తనపల్లి వద్ద షణ్ముఖ లే అవుట్‌లో ఇల్లు కట్టుకొనుటకు సిద్ధంగా వున్న తూర్పు ఫేసింగ్, తుడా ఫైనల్ అప్రూవల్ 52 అంగల ప్లాటు అమ్మబడును. ✆ 94938 16825, 94928 54996.

తిరుపతి, పేరూరు రోడ్, లిటిల్ లోటస్ స్కూల్ వెనుకవైపున, (తుడా అప్రూవ్డ్) గల పడమర ఫేసింగ్‌తో ఉన్న 25.3 అంకణాలు ప్లాట్ అమ్మబడును. Contact: 94402 13346.

రామాపురం Jain Temple వెనకాల, గాజులమండ్యం Yogananda College/ Narayana College కు దగ్గరగా, తుడా ఆమోదం పొందిన ప్లాట్‌లు అమ్మకమునకు కలవు. Contact: 91777 05608.

Plot for Sale తిరుపతి చెన్నై హైవేకి గాజులమండ్యం దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 50 అంకణములు హౌస్ ప్లాట్, బోర్ పాయింట్‌తో కలిపి అమ్మబడును. ✆ 0877-2278999, 92925 56660.

Plot for Sale తిరుపతి, ద్వారకానగర్, Opp S.V.అగ్రికల్చర్ కాలేజ్ వద్ద 40 అంకణములు (నార్త్ వెస్ట్ కార్నర్) & 120 అంకణములు నార్త్ ఫేస్ అమ్మబడును. సంప్ర॥ 89703 33399.

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో తిరుపతి రోడ్డుకి Tuda అప్రూవల్ లేఅవుట్‌లో Plots, 1 Sq.ft కమర్షియల్ Rs.1650, రెసిడెన్షియల్ Rs.1125. Contact: 99660 66111.

తిరుపతి CITY URBAN లొకేషన్ గల రేణిగుంట యోగానంద ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దాటగానే నారాయణ కాలేజీ ఎదురుగా, C రామాపురం, తనపల్లి, కమ్మపల్లి మరియు ఏర్పేడు, IIT & IISER లకు సమీపాన - KOBAKA వద్ద 3 STAR RESORTS తో TUDA అప్రూవల్స్ LAYOUTS నందు OPEN PLOTS అమ్మబడును. Contact : 95055 02346.

COMMERCIAL SPACE FOR SALE
GENERAL
3.50 Lakhs Getting per Month Rental on 15 Nos-2BHK Flats & 30 Bedrooms New Standalone Service / Homestay Apartment for Sale in Tirupati Town , Opp to Taj Hotel, Price : 7.5 Cr : ✆ 83286 57882 , 91820 74441, 94401 80840.

LEASE
GENERAL
నగరి రైల్వేస్టేషన్‌కు దగ్గరగా, నగరి తిరుత్తణి బైపాస్ రోడ్డును ఆనుకొని, రేణిగుంటకు 30 నిమిషాల దూరంలో, గిడ్డంగి, MFG, లాజిస్టిక్స్ & ఇండస్ట్రియల్ యూనిట్ల కోసం (తిరుపతి చెన్నైNH & చెన్నై బెంగళూరు)10.7 ఎకరాల భూమితో పాటు 2 లక్షల చ॥అడుగులతో కలిగిన గిడ్డంగి లేదా వేర్‌హౌస్‌తో కూడిన ప్రైమ్ ఇండస్ట్రియల్ ప్రాపర్టీ నగరిలో, మొత్తంగా గాని బిట్ల వారీగా గాని లీజుకు ఇవ్వబడును. ✆ 9346503399/9490966593

LEASE/ RENT
GENERAL
Aragonda (20 KM from Chittoor)-Factory premises spread over 3 acres with built-up sheds available for rent at Suitable for Manufacturing, Godown/ Warehouse. All amenities available, including bore well & Power. Call Owners. ✆ 98450 45761.

PROPERTY FOR SALE
GENERAL
Property for Sale in Bhavani Nagar, Tirupathi (on the Road Besides CS Cinemas), 25 Ankanalu (15x60). Phone: 9962518218

TO LET
TO-LET: 2BHK Large Portion, Ground Floor North Facing with Bore & Municipal Water available for Rent at 4-35/A, 12th Cross, Sri Krishna Nagar, M.R. Palle, TPT. ✆ 81791 14563.

GODOWN for Rent 1200 Sqft Shed and 1200 Sqft Open Space Canara Bank Lane, LS Nagar, Tirupati. Contact: ✆ 98866 55942.

శ్రీనివాసం మరియు RTC బస్టాండ్ దగ్గర్లో అన్ని వసతులతో ఆఫీస్ / రెసిడెన్సీ / కమర్షియల్‌గా ఉపయోగపడు 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 94409 43399

తిరుపతి, కపిలతీర్థం రోడ్డులో, NGO's Colonyలో అన్ని వసతులు కలిగిన 2BHK Apt. బాడుగకు ఇవ్వబడును. ✆ 93479 85673, 98499 82730.

తిరుపతి-గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో గరుడ సూపర్ మార్కెట్ వెనుక నార్త్ ఫేసింగ్ డబుల్ బెడ్ రూం హౌస్ అద్దెకు ఇవ్వబడును. 24 గం॥ వాటర్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 94938 16825, 94928 54996.

తిరుపతిలో వివాహా భోజనం హోటల్ దగ్గర చిన్న మరియు మంచి కుటుంబాలకు రూ. 8500/- లకే ఇల్లు బాడుగకు ఇవ్వబడును. Contact: 9177282549.

COMMERCIAL
2400 sft open plot available, Suitable for godown, Tirupati-Bangalore bypass, Tirupati. Ph: 9676156826.

JOBS
Wanted Ex.Service men at Danamaiah gari palle toll plaza - Y.Meenakshi. Toll plaza manager. Contact Number: 81300 06313, PIU Chittoor Contact Number: 08572-357715.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

WANTED: Teachers LKG to 10th Class all Subjects Fluency in English is must Spot Appointment's, RTS Olympiad and IIT Foundation Schools, Mangalam, Tirupati. ✆ 78931 13557, Salary Negotiable.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male Hostel Incharges and class room incharges qualification any degree age limit: 25 to 45 years. Salary: 13000/- to 20,000/- working location: Master Minds College, Tirupati. Contact: 92487 33375.

JP DENTAL HOSPITAL, 208, K K STREET, TIRUPATI. VACANCY FOR RECEPTIONIST. INTER / DEGREE. ✆ 78425 23356.

Wanted for primary Teachers (Subject: English, Science & Telugu), depends upon skills, attractive salary, Contact: 77318 09480.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking Passionate and Dedicated Teachers for High School (Maths, Physics, Social & P.E.T. Female) Cont: ✆ 79956 57405.

WANTED MARKETING Executives to Promote Olympiad Exams in Schools, Salary: 20K to 30K Qua: Degree + English Fluency. ✆ 94406 53530.

Sales Engrs for Industrial Lifting & Ware Housing Eqpts at Hyderabad With/ W/O. Experience ✆ 9440066721, Mail: sales@horizonhyd.com

WANTED GRADUATE Trained Teachers for primary Mathematics and EVS, Computer & PET Faculty also Sudhaha Little Citizen's High School, R.C. Road, Tirupati. ✆ 93925 13633.

Wanted Exp: Physical Science and Natural Science Teachers. Either Morning or Afternoon @ Tirupati ✆ 99850 52187.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

తిరుపతిలో పనిచేయుటకు 1 సం॥ అనుభవంగల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ కావలెను. Qual: B.Sc, M.Lt & D.M.Lt. S.V.S. బ్లడ్ బ్యాంక్, ఎల్.రామచంద్రనాయుడు ✆ 90309 67624, 92469 99571.

తిరుపతిలోని ప్రముఖ కళ్యాణ మండపం నందు పనిచేయుటకు 45 సం॥ల లోపు వయస్సు కలిగిన వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 93939 29311, 93999 29311.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లిలో పనిచేయుటకు M/F కావలెను. Part/ Full Time. Qual: Degree, MBA, MCA etc. Cell: 94403 51657.

తిరుపతి, చిత్తూరు మరియు కడప జిల్లాలో Medical Equipment సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ (M) కావలెను. జీతం: 20-25K + TA, DA. సంప్ర॥ 83286 75684.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతంః 50,000/-. ✆ 7997674465/ 6300250907.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

ఇంటి పనికి, వంట పనికి ఆడ మనిషి కావలెను. Call:92469 95658.

తిరుపతిలో ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కం టెలీకాలర్ మహిళలు కావలెను. వయస్సు 35 సం॥లు పైన వారు. మంచి జీతంతో పాటు ఇన్సెంటీవ్స్ కలదు. ✆ 82470 75857, 94943 92069.

WANTED PASS - NGO తిరుపతి, చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు. (1) Admin / Finance Executive (2) Field Coordinator (3) Counsellors (4) Documentation Expert (5) Doctor (6) ANMs. Qul: MA/ MSC/ MSW/ MBA/ MBBS/ MPHW. సంబంధిత అనుభవం, సేవాదృక్పథము కలిగి, గౌరవ వేతనముతో పనిచేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. Note: Salary is Negotiable. PASS - NGO, Secretary # 190, New Balaji colony, MR palli, Tirupati. PH: 0877 2240262, Cell: 98481 31901, Mail: passoffice@yahoo.com, website: www.passindia.org

తిరుపతిలోని ఒక లాడ్జిలో పనిచేయుటకు రూం బాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం + భోజనం + వసతి + ఇన్సెంటీవ్స్ ✆ 80195 18646, 90520 72006, 0877-2223333.

ఇంటిలో వంటచేసి పెట్టడానికి పనిమనిషి కావలెను. తిరుపతి, కొర్లగుంట Contact: 91005 77855.

DRIVERS
Wanted Experienced Car Driver, Salary 18,000/- + Accommodation at Tirupati. Contact: 99490 93939.

TOURS AND TRAVELS
దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
Dr. K.HARSHA
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, ఆలర్జీ & గైనకాలజీ

CARDIOLOGY
వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
0877-2258183, 9490109100

GYNAECOLOGY
ఇందిర హాస్పిటల్
0877-2222606
7337556382
☆ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ☆ అల్ట్రాసౌండ్ స్కానింగ్
☆ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

HAIR CARE
30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

CHEST PHYSICIAN
S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

NEURO
సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్
Dr. K. కీర్తన గారిచే
పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7
ఎమర్జెన్సీ కేసులు చూడబడును.
మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
సెల్: 63035 53359

PSYCHIATRIST
ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్: Dr. కవిత, Dr. భారతి పిల్లల మానసిక వైద్యనిపుణులచే బుద్ధిమాంద్యం, ఆటిజం, ADHO, Speech Delay మరియు పిల్లల అన్ని మానసిక రుగ్మతలకు థెరపీలు మరియు చికిత్స లభించును. అబ్బన్నకాలనీ, తిరుపతి. Ph: 0877-2220541, 90307 94247.

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

●చిత్తూరు ●పూతలపట్టు ●గంగాధరనెల్లూరు ●నగరి

ప్రజా ప్రభుత్వంలో సుపరిపాలన

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన చిత్తూరు పర్యటనకు వచ్చారు. ముందుగా ఇరువారం సమీపంలో జాతీయ రహదారి వద్ద ఓ హోటల్‌లో మంత్రికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌తో పాటు నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కాజూరులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, మేయర్ అముద, చల్లాబాబు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత పాల్గొన్నారు. ● **చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రం చిత్తూరుకు శనివారం విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర, ఇంజినీర్లు, అధికారులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

పేదల కష్టం తెలిసిన మహనీయుడు సీఎం

భానుప్రకాష్‌రెడ్డికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), ఐరాల, న్యూస్‌టుడే: పేదల కష్టం తెలిసిన మహనీయుడు సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. శనివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భానుప్రసాద్‌రెడ్డికి రూ.312790, జయమ్మకు రూ.37887, లోకనాథరెడ్డికి రూ.80334, సురేష్‌కుమార్‌కు రూ.26,000, గురుస్వామికి రూ.55234, జ్యోతిరావుకు రూ.200109, మహాలక్ష్మికి రూ.75000 చొప్పున చెక్కులు అందజేశారు. ● ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావును ఎమ్మెల్యే మురళీమోహన్ లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

నగరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలువురు బాధితులకు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. పుదుపేటకు చెందిన సీపీఐ పార్టీ కార్యదర్శి టి.కోదండయ్యకు రూ.1,85,813, నగరి పద్మావతి నగర్‌కు చెందిన జె.వి.సోముకు రూ.2,22,600, నగరి దళితవాడకు చెందిన జోష్నకు రూ.34,000, ఏకాంబరకుప్పంకు చెందిన ఎం.హరిప్రియకు రూ.50,393, కె.పి.సుబ్రమణికు రూ.30,227, కుమారి శేఖర్‌కు రూ.20,000, గేటు పుత్తూరుకు చెందిన మాయన్‌కు రూ.27,493, నిండ్ర మండలం పాదిరికి చెందిన పద్మకు రూ.6500 చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. ● **వడమాలపేట, న్యూస్‌టుడే:** బట్టీకండ్రిగకు చెందిన పలువురు వైకాపా నాయకులు శనివారం తిరుపతిలోని ఎమ్మెల్యే నివాసంలో తెదేపాలో చేరారు.

నిరుపయోగంగా పాల వెల్లువ భవనాలు

● రూ.లక్షల ప్రజాధనం వృథా

పెనుమూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆసరాగా ఉండాలన్న లక్ష్యంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. గత వైకాపా పాలనలో పలుచోట్ల సచివాలయాల సముదాయం వద్ద మహిళా పాల వెల్లువ భవనం పేరుతో రూ.లక్షలు వెచ్చించి భవనాల నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు వాటి గురించి పట్టించుకున్న నాథుడే కరవయ్యాడు. దీంతో రూ.లక్షల ప్రజాధనం వృథా అయిందనే మాటలు వినిపిస్తున్నాయి.

రామకృష్ణాపురం సచివాలయం వద్ద ఉపయోగంలో లేని భవనం

ఎక్కడెక్కడంటే..

పెనుమూరు మండలంలో రామకృష్ణాపురం, కలికిరి, గంగుపల్లె, చింతపెంట సచివాలయాల పరిధి, పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం పోలవరంలో వీటిని నిర్మించారు. ఒక్కో భవనానికి సుమారు రూ.17.34 నుంచి రూ.17.50 లక్షలు వరకు వ్యయం చేశారు. ఈ ప్రకారం దాదాపు రూ.87 లక్షల వరకు ఈ భవనాల నిర్మాణానికి వ్యయం చేశారు. పోలవరంలో మాత్రమే కేంద్రం పనిచేస్తోంది. పెనుమూరు మండలంలో భవనాలను నిర్మించినా వాటిల్లో యంత్రాలను అమర్చి భవనాలను ఉపయోగంలోకి తేవడాన్ని ఆనాటి పాలకులు విస్మరించారు. దీంతో ప్రజాధనం వృథా కావడం తప్ప ఉద్దేశం మాత్రం నెరవేరలేదు. వీటిని వినియోగంలోకి తీసుకువస్తే పాడి రైతులకు కొంతవరకు మంచి జరుగుతుంది. ఆ దిశగా అధికారులు, కూటమి నాయకులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్దేశం ఇదీ..

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పాల వెల్లువ పథకం పేరుతో మినీ బీఎంసీయూ భవనాలు నిర్మించారు. ఇక్కడకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పాడి రైతుల నుంచి పాలను సేకరించి చిల్లింగ్ చేసి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పాల డెయిరీకి పంపాలన్నది ఉద్దేశం. ఇందుకు ఈ భవనాల్లో అవసరమైన యంత్రాలను అమర్చి పాలను సేకరించాల్సి ఉంది. భవనాలను నిర్మించి సుమారు నాలుగేళ్లు అవుతోంది. భవన నిర్మాణ పనులు వైకాపా హయాంలోనే పూర్తయినా యంత్రాలను ఏర్పాటు చేయలేదు.

నేడు నేత్ర వైద్య శిబిరం

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ నగరిలో ఆదివారం ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించనున్నారు. నగరి జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి గౌరీశంకర్ తెలిపారు.

ధర్మాన్ని అనుసరించాలి

మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ ధర్మాన్ని అనుసరించాలని ప్రవచనకర్త రాధా మనోహర్ దాస్ అన్నారు. చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో శనివారం కేవలామృతంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్తు లైన్లపై పెట్రోలింగ్

ఇంజినీర్లు, అధికారులతో సమీక్షిస్తున్న ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్య

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: 'విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు రాకూడదు.. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు విద్యుత్తు లైన్లపై ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహించాల'ని ఏపీఎస్‌పీడీసీఎల్ డిస్కం డైరెక్టర్ గురవయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక విద్యుత్తు శాఖ ఎస్ఈ కార్యాలయంలో చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధిలోని ఇంజినీర్లు, అధికారులతో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసులను ప్రాధాన్యత క్రమంలో సత్వరమే జారీ చేసి.. అమర్చాలని ఆయన చెప్పారు. అనంతరం మిట్టూరు ఉప-కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర, ఈఈలు జగదీశ్వర రెడ్డి, అమరబాబు, డీఈఈలు, ఏఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

అంతర రోడ్లు లేక అవస్థలు

చిత్తూరు నగరంలోని ప్రశాంత్‌నగర్‌లో వీధుల మధ్య అంతర రోడ్లు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇక్కడ వసతుల్లో భాగంగా ప్రధాన రోడ్డు వేశారు. అయితే ప్రధాన రోడ్లను అనుసంధానం చేస్తూ వీధుల మధ్య రోడ్డు వేయకపోవటంతో పిచ్చిమొక్కలతో, మట్టికుప్పలతో నిండిపోయాయి. వర్షాకాలం వస్తే బురదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రోడ్లు వేస్తే కాలనీ మరింత సుందరంగా కనిపిస్తుంది. **- ఈనాడు, చిత్తూరు**

మరమ్మతులు చేపట్టరూ!

పుత్తూరు మున్సిపాలిటీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియం ముందు భాగంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న యువత, నడకకు వచ్చే ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కొంత సమయం వ్యాయామం చేసుకునేందుకు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే కొందరు ఆకతాయిలు వీటిలో కొన్నింటిని మరమ్మతుకు గురిచేశారు. వాటిని బాగు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో జిమ్ ఉన్నా పరికరాలు పనిచేయక అటు వైపు వెళ్లడం లేదు. జిమ్‌లో మరమ్మతులకు గురైన పరికరాలను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

తుప్పు పడుతున్నాయ్ సారూ?

తిరుమల శేషాచల అటవీ ప్రాంతం నుంచి స్మగ్లర్లు ఎర్రచందనం నరికి తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు దాడులు చేసి వాహనాలు, దుంగలు స్వాధీనం చేసుకుంటుంటారు. పట్టుకున్న వాహనాలను గతంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని అటవీ శాఖ నర్సరీలో పార్కు చేయించారు. గత ప్రభుత్వం హయాంలో తుడా నిధులతో అక్కడ మున్సిపల్ పార్కు ఏర్పాటు చేశారు. అక్కడున్న కొన్ని వాహనాలను అదే ప్రాంగణంలో ఉన్న విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో ఉంచారు. ఆ వాహనాలు పిచ్చి మొక్కల మధ్య తుప్పు పడుతున్నాయి. కనీసం వాటిని తుక్కు కింద వేలం వేసినా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

దళితులు ఐక్యంగా ముందుకు సాగాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: దళితులందరూ ఐక్యంగా ముందుకు సాగితేనే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చగలమని ఆయన ముని మనవడు యశ్వంత్ అంబేడ్కర్ పేర్కొన్నారు. పుత్తూరులోని కార్వేటినగరం రోడ్డులో శనివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ ప్రాంతానికి రావడం ఇదే ప్రథమం అని తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ సుబ్రమణ్యం, అంబేడ్కర్ ట్రస్టు భవన్ కార్యదర్శి అపరంజి, కోశాధికారి కుప్పయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **నగరి, న్యూస్‌టుడే:** నగరి అంబేడ్కర్ విగ్రహం జరిగిన ప్రత్యేక సమావేశంలో యశ్వంత్ అంబేడ్కర్ హాజరై మాట్లాడారు. తమిళనాడులో ప్రత్యేక కార్యక్రమానికి వెళ్తూ ఇక్కడ నాయకుల ఆహ్వానంతో వచ్చానన్నారు. డీపీఎఫ్ జాతీయ అధ్యక్షుడు తిరునావుక్కరసు, రాష్ట్ర అధ్యక్షుడు గజేంద్ర, ఆర్‌పీఐ పార్థసారధి, బీఎస్పీ నాయకుడు ధనుంజయులు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు: యశ్వంత్ అంబేడ్కర్‌ను సన్మానిస్తున్న దళిత సంఘ నాయకులు

ప్రమోద్‌కుమార్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

గణనాథుడి సేవలో గ్రామీణ బ్యాంకు ఛైర్మన్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూపరింటెండెంట్ వాసు, సీఎఫ్‌వో నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, బ్యాంకు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య కేంద్రం.. మందుబాబులకు నిలయం

చిత్తపార గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం మందుబాబులకు నిలయంగా మారింది. గ్రామం రాష్ట్ర సరిహద్దులో సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉండడంతో అక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని వసతులతో భవనాన్ని నిర్మించారు. చుట్టూ ప్రహరీని నిర్మించి గేటును కూడా ఏర్పాటు చేశారు. అయినా తాగుడుకు అలవాటు పడిన వారు గేటును పగులగొట్టి నిత్యం మద్యం సేవించి ఆ బాటిళ్లను భవనం చుట్టూ పగులగొట్టి పడేస్తున్నారు. వీటితో వైద్యం కోసం వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుడిపాల

డాక్టరేట్ ప్రదానం

పెనుమూరు, న్యూస్‌టుడే: విద్య, శిక్షణ విభాగంలో విశేష సేవలు అందించినందుకు జీడీనెల్లూరు జనసేన బాధ్యుడు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నా యుగంధర్ డాక్టరేట్ అందుకున్నారు. శనివారం దిల్లీ సమీపంలోని ఫరీదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఈ అవార్డును అందించింది.
● **చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి, సీనియర్ నాయకుడు మోహన్‌రాజ్ డాక్టరేట్ అందుకున్నారు. రాజకీయంగా, సామాజికంగా ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ భారత వర్చువల్ వర్సిటీ పీస్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు శనివారం బెంగళూరులో ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

పట్టా అందుకుంటున్న యుగంధర్

ప్రయాణికులతో మర్యాదగా మెలగండి

పూతలపట్టు, న్యూస్‌టుడే: ప్రయాణికులతో మర్యాదగా, మానవత్వంతో వ్యవహరించాలని సీఐ కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన శనివారం ఆటోడ్రైవర్లకు డ్రైవింగ్‌పై పలు సూచనలిచ్చారు.

గణిత అవధాని అరుణశివప్రసాద్‌కు సన్మానం

అరుణశివప్రసాద్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు, గణిత అవధాని అరుణశివప్రసాద్‌ను ఏపీ గణిత ఫోరమ్(ఏపీఎంఎఫ్) ఆధ్వర్యంలో సన్మానించారు. హ్యాండ్‌బుక్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం స్థానిక బృందావన పాఠశాలలో శనివారం జరిగింది. ఫోరమ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రయ్య, విజయం విద్యాసంస్థల ఆకడమిక్ డైరెక్టర్ శైలజమూర్తి, బృందావన పాఠశాల డైరెక్టర్ ప్రియతేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సర్కారు వైఫల్యాలను ఎండగడదాం'

వెదురుకుప్పం: కూటమి సర్కారు వైఫల్యాలను వైకాపా నేతలు ప్రజల్లో ఎండగట్టాలని మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పిలుపునిచ్చారు. శనివారం జీటీకండ్రిగ సమీపంలోని ఓ ప్రైవేటు స్థలంలో వైకాపా నేతలు బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ పేరిట కార్యక్రమం నిర్వహించారు.

మాజీ సర్పంచి సతీమణికి మృతి నివాళి

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుమలకుప్పం మాజీ సర్పంచి గాలి రామచంద్రనాయుడు సతీమణి జీఆర్ సుబ్బరత్నమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె మృతదేహానికి మాజీ ఎమ్మెల్సీ గాలి సరస్వతమ్మ, తెదేపా నేతలు నివాళి అర్పించారు.

చిచ్చర పిడుగులు

● రాష్ట్ర స్థాయి పోటీల్లో పిల్లల సత్తా

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సృజనాత్మక పోటీల్లో ఈ పిల్లలు చిచ్చర పిడుగుల్లా పేరు తెచ్చుకున్నారు. మెదడుకు పని చెబుతూ.. పతకాలు సాధిస్తూ ప్రత్యేకంగా నిలుస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సిప్ అబాకస్ శిక్షణ ద్వారా గణిత మేధ పోటీల్లో పతకాలు సాధించారు. ఇటీవల చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు గెలుపొందారు చిత్తూరుకు చెందిన బాలలు.

శివాని ప్రత్యేకత

శివాని ఎనిమిదో తరగతి విద్యార్థిని. కొంతకాలంగా అబాకస్, వేదగణితంలో సాధన చేస్తోంది. ఒక్కసారి విన్న విషయాన్ని చక్కగా గుర్తుంచుకుని.. తిరిగి అలానే గళగళా చెప్పేస్తోంది. గణిత మేధ పోటీల్లో 2 లెవల్స్‌లో సత్తాచాటి రజతాన్ని గెలిచింది. జాతీయ స్థాయిలోనూ పతకం సాధిస్తానని ధీమా వ్యక్తంచేస్తోంది.

శభాష్ సాకేత్‌రామ్

బాలుడి పేరు **వినయ్**. నాల్గో తరగతి చదువుతున్నాడు. విద్యలో చురుకు. సరళమైన సోపానాలతో కూడికలు, తీసివేత, గుణకారం, భాగహార సమస్యల్ని వేగంగా పరిష్కరించడంలో దోహదం చేసే వేద గణితం, అబాకస్‌లో గత రెండేళ్లుగా సాధన చేస్తున్నాడు. అలా సిప్ అబాకస్ లెవల్-2 గణిత పోటీల్లో ఐదు నిముషాల్లో వంద ప్రశ్నల్లో 90 సమస్యల్ని అవలీలగా పూర్తిచేసి జిల్లా స్థాయిలో విజేతగా, రాష్ట్ర స్థాయిలో కాంస్యాన్ని సాధించాడు.

భళా హద్విత

హద్విత ఎనిమిదో తరగతి విద్యార్థిని. క్విజ్, వక్తృత్వ పోటీల్లో ప్రావీణ్యం కనబరుస్తోంది. వివిధ సంస్థలు నిర్వహించిన పోటీల్లో పతకాలు సాధించింది. గణిత శిక్షణలో చేరిన హద్విత.. ఐదు నిముషాల్లో 90కిపైగా ప్రశ్నలకు పరిష్కారం చూపి రాష్ట్ర స్థాయిలో రజతాన్ని సాధించింది.

అభినవ్ ప్రతిభ

అభినవ్ కార్తీక్ నాల్గో తరగతి విద్యార్థి. క్రాఫ్ట్స్, చిత్రలేఖన పోటీలంటే ఆసక్తి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గణిత శిక్షణలో చేరిన రిషి.. చక్కని ప్రావీణ్యం సాధించాడు. పోటీల్లో భళా అనిపిస్తూ లెవల్-2లో రజతాన్ని గెలుచుకున్నాడు.

వరకట్న వేధింపులపై కేసు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతప్ప శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని డీఎంపురం గ్రామానికి చెందిన అశ్వినికి, పాకాల మండలం పెద్దగోర్పాడు పంచాయతీ శిఖరపల్లి హరిజనవాడకు చెందిన పవన్‌కు రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. కొంత కాలంగా పవన్, అతని కుటుంబ సభ్యులు మునిలక్ష్మి, భాగ్యం, నాగరాజు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు పాల్పడ్డారు. కట్నం తీసుకురాక పోవడంతో రెండు నెలల క్రితం ఆమెతో గొడవపడి ఇంటి నుంచి తరిమేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతుల అదృశ్యం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: ఇరువారానికి చెందిన యువతి(26) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య తెలిపారు. ఈ నెల 6వ తేదీన టైలర్ వద్దకు వెళ్లాలని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

● **శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే:** ఓ గ్రామానికి చెందిన యువతి(20) శుక్రవారం రాత్రి నుంచి కనిపించడం లేదని బాధిత కుటుంబీకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సమస్య: సత్యప్పనగర్‌లో మురుగు కాలువలో పూడిక తీయాలి. **-స్థానికులు**
సమాధానం: త్వరలో కాలువలో పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, నగరపాలక ఆరోగ్యాధికారి**
పాలసముద్రం, న్యూస్‌టుడే: సమస్య: రంగాపురం ఆది ఆంధ్రవాడలో చెత్తకుప్పలున్నాయి. **-గ్రామస్థుడు**
సమాధానం: తొలగిస్తాం. **-సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**
సమస్య: ఆదిఆంధ్రవాడలో రోడ్డు మిట్టపల్లంగా ఉంది. స్థానికులు కిందపడి లేచిపోతున్నారు. **-గ్రామస్థుడు**
సమాధానం: సిమెంట్ రోడ్డు వేయడానికి ప్రణాళిక పంపించాం. ప్రస్తుతం గ్రావెల్ తోలి గుంతలు పూడ్చుతాం. **-సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: వెంగళరాజుకుప్పం పంచాయతీ గుట్టమీద ఇండ్ల గ్రామంలో తాగునీటి పైపులైను విరిగిపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. **-గ్రామస్థులు**
సమాధానం: మరమ్మతు చేయిస్తాం. **-హరి, కార్యదర్శి**
నగరి, న్యూస్‌టుడే: సమస్య: వారపు సంతలో నీటి వసతి లేక వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. **-వేలాయుధం**
సమాధానం: నీటి వసతి కల్పిస్తాం. **-నవీన్, ఏఈ**
వెదురుకుప్పం, న్యూస్‌టుడే: సమస్య: టీకేఎంపురంలో వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-గోవర్ధన్**
సమాధానం: పరిశీలించి దీపాల మరమ్మతు చేయిస్తాం. **- నాగరాజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి**
పెనుమూరు, న్యూస్‌టుడే: సమస్య: సాయినగర్‌లో పైపు దెబ్బతిని నీరు లీకేజీ అవుతోంది. **-స్థానికులు**
సమాధానం: పరిష్కరిస్తాం. **-ప్రభుకిరణ్, కార్యదర్శి**
గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: సమస్య: జీడీనెల్లూరు-తూగుండ్రం మార్గంలో జైన్ గుజ్జు పరిశ్రమ వరకు వ్యర్థ మామిడి కాయలను రోడ్డు పక్కన పడేశారు. కుళ్లిపోయి దుర్వాసన రావడం, పారిశుద్ధ్యం లోపించడం, వాహనాలు అదుపుతప్పడం జరుగుతోంది. **-రవికుమార్, స్థానికుడు**
సమాధానం: తొలగిస్తాం. **-శివయ్య, కార్యదర్శి**
పూతలపట్టు, న్యూస్‌టుడే: సమస్య: పి.కొత్తకోట పరిసర గ్రామాల్లో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అవస్థలు పడుతున్నాం. **-స్థానికుడు**
సమాధానం: త్రీఫేస్‌లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే ప్రక్రియ జరుగుతోంది. దీంతో అప్పుడప్పుడు ఈ సమస్య వస్తోంది. త్వరలో పూర్తి స్థాయిలో పరిష్కారమవుతుంది. **- నరసింహులు, విద్యుత్ ఏఈఈ**
వడమాలపేట, న్యూస్‌టుడే: సమస్య: కదరిమంగళం గ్రామంలో వీధి దీపాలు ఆఫ్ చేయకపోవడంతో పగలూ వెలుగుతున్నాయి. **-స్థానికుడు, మురళి**
సమాధానం: పరిశీలించి వెంటనే స్విచ్‌లు ఏర్పాటు చేయిస్తాం. **-గోపి, పంచాయతీ కార్యదర్శి**

పారిశుద్ధ్య పనులు

పుత్తూరు, న్యూస్‌టుడే: కట్టకింద రామకృష్ణాపురంలో మురుగు తొలగించారు. ఈనాడులో వచ్చిన వార్తకు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక స్పందించి సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించారు. ● నారాయణవనం రోడ్డులో చెత్తను తొలగించారు.

స్పందనకు వందనం

చెత్త కుండీల ఏర్పాటు

పాలసముద్రం, న్యూస్‌టుడే: ఈనాడులో వచ్చిన వార్తకు ఎంపీడీవో సతీష్ స్పందించారు. గంగమాంబపురంలో చెత్తకుప్పల సమస్య పరిష్కారానికి చెత్తకుండీలు ఏర్పాటు చేయించారు.

వినాయకుడి ఆలయంలో చోరీ

నగరి, న్యూస్‌టుడే: నగరి భేరీవీధిలోని వినాయకుడి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీలో నగదు చోరీ చేసినట్లు సీఐ విక్రమ్ తెలిపారు. ఆలయంలో రెండు హుండీలు ఉండగా గురువారం గురుపౌర్ణమి రోజు ఒక హుండీలో నగదును ఆలయ నిర్వాహకులు లెక్కించి తీశారని, మరో చిన్న హుండీలో సుమారు రూ.8 వేల వరకు చోరీ జరిగి ఉండవచ్చన్నారు. సీసీ కెమెరాలు పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించామన్నారు.

డీలర్లు కావలెను
భారతదేశం లోని ప్రముఖ FMCG కంపెనీలలో ఒకటి, అనేక ప్రముఖ బ్రాండ్‌లను కలిగి ఉన్న రూ.50,000 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీకి తాడిపత్రి & చిత్తూరు రూరల్ లో వ్యాపారం కోసం డీలర్లు కావలెను.
అర్హత : ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపార ప్రొఫైల్ మరియు పెట్టుబడి సామర్థ్యం పై వివరాలు మరియు సహాయక పత్రాలు అవసరం
గమనిక : కంపెనీ లేదా దాని అధికారిక ప్రతినిధులు దరఖాస్తుదారుల నుండి ఎటువంటి డబ్బు బదిలీలు, చెల్లింపులు లేదా భద్రతా డిపాజిట్లను తీసుకోరు.
సంప్రదించండి : సెల్: 99855 70440
Email : venuprasad23@gmail.com

శుభస్వీకరణ

జననం: 01-07-1949
శ్రీ కె.బాలక్రిష్ణ శెట్టి గారు
మరణం: 29-06-2025
Ex. Army, Ex. TTD Vigilance Employee, Jamedar
మంచికి మారుపేరుగా నిలిచి, ప్రేమానురాగాలు పంచి, మా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మా తండ్రి గారైన శ్రీ కె.బాలక్రిష్ణ శెట్టి గారు 29-06-2025 వ తేది స్వర్గస్తులైనారు. తదుపరి
శుభస్వీకరణ: 13-07-2025 వ తేది ఆదివారం ఉ॥ 10.00 గం॥లకు మా స్వగృహం సంతపల్లి గ్రామం, తవణంపల్లి మండలం నందు జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో... కుటుంబసభ్యులు
13-07-2025వ తేది ఆదివారం సా॥ 6 గం॥లకు సంతపల్లి గ్రామం, తవణంపల్లి మండలంలోని మా ఇంటి వద్ద హరికథ కార్యక్రమము జరుగును.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

ప్రజలు అప్రమత్తంగా ఉండండి

రామకుప్పం, న్యూస్‌టుడే: అటవీ సరిహద్దు గ్రామాలైన రామాపురం తండా, నారాయణపురం తండా, కోటచేను, ననియాల తండా, జీడిమాకుల పల్లి గ్రామాల్లోని ప్రజలు రాత్రిళ్లు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్లకూడదని కుప్పం అటవీ శాఖ రేంజర్ జయశంకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏనుగుల గుంపు నారాయణపురం తండా గ్రామ సమీప అటవీ ప్రాంతంలోని చీకల గట్టులో ఉందన్నారు. ప్రజలు, వాహనదారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే పొలాల వద్ద ఏనుగులకు అందేంత ఎత్తులో విద్యుత్తు తీగలు అమర్చరాదని హెచ్చరించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

సదుం, న్యూస్‌టుడే: స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పల్లెవీధిలో చెత్తను రోడ్డుమీద పడేస్తున్నారు. అక్కడ కాంపాక్ట్ బిన్లు పాడవడంతో ఈ పరిస్థితి ఉంటోంది.
- గంటయ్య, పలమనేరు

సమాధానం: బిన్లు మరమ్మతు చేయించడానికి చర్యలు తీసుకుంటాం. వీధిలో చెత్త లేకుండా చేస్తాం.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

పుంగనూరు గ్రామీణ న్యూస్‌టుడే: సమస్య: భీమగానిపల్లి పంచాయతీ వెంకటాద్రి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలు పేరుకుపోయాయి. **- రమణ, వెంకటాద్రి కాలనీ**

సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.
- లీలామాధవి, ఎంపీడీవో

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

అబకలదొడ్డిలో ప్రజలతో మాట్లాడుతున్న గౌనివారి శ్రీనివాసులు

శాంతిపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అర్హులందరికీ సంక్షేమ లబ్ధి చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం అబకలదొడ్డి, నడింపల్లె, తుమ్మిశి, కడపల్లె, చిన్నారిదొడ్డి పంచాయతీల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు రామచంద్రనాయుడు, జీసీ గోవిందరాజులు, ఆంజనేయరెడ్డి, బీకే మంజునాథ్, చలపతి, మాజీ సర్పంచి వెంకటేష్ పాల్గొన్నారు.

నిధులు రాక.. నిరీక్షణ తప్పక..!

✦ పనులు పూర్తయిన అందని బిల్లులు
✦ గుత్తేదారులకు తిప్పలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పల్లె పండగలో భాగంగా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, ప్రహరీలు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు బిల్లుల కోసం ఆరు నెలలుగా ఎదురు చూస్తున్నారు. పల్లె పండుగలో భాగంగా రెండు విడతల్లో పనులు మంజూరు చేశారు. కూటమి నాయకులు, గుత్తేదారులు ఉత్సాహంగా పంచాయతీల్లో సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రతిపాదిత పనుల్లో 80 శాతం పూర్తికాగా.

నియోజకవర్గ వివరాలిలా..

మండలం	మంజూరు	పూర్తి	చెల్లింపు (రూ.కోట్ల)	పెండింగ్
పుంగనూరు	67	63	1.01	0.14
చౌడేపల్లె	64	63	1.40	0.21
సోమల	100	77	1.14	0.20
సదుం	100	67	1.66	0.12
పులిచెర్ల	192	158	1.40	0.08
రొంపిచెర్ల	100	93	1.47	0.10

పల్లె పండుగ కింద నిర్మించిన సిమెంట్ రోడ్డు

మిగిలిన పనులు బిల్లులు చెల్లిస్తే గాని నిర్మాణాలు చేపట్టలేమని గ్రామస్థాయి నేతలు పేర్కొంటున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయాల చుట్టూ గుత్తేదారులు తిరుగుతున్నారు.

త్వరలో చెల్లిస్తాం..

ఉపాధి పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన పనుల తాలూకు బిల్లులను త్వరలో చెల్లిస్తాం.. అసంపూర్తిగా ఉన్న పనులు త్వరలో పూర్తి చేసేలా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించాం.
- లీలామాధవి, ఎంపీడీవో, పుంగనూరు

వీధుల్లో పారిశుద్ధ్య పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని దొరణాలచెంగన్న వీధి, పలు కాలనీల్లో అధికారులు శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. అధికారులు ఆ మేరకు స్పందించారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పుంగనూరు గ్రామీణ: మద్రిమాకులపల్లిలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, అర్చనలు, మంగళ హారతులు ఇచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

హామీల అమలుతో రాష్ట్రంలో సుపరిపాలన

రామకుప్పం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి, రాష్ట్రంలో సుపరిపాలనను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి పేర్కొన్నారు. శనివారం పెద్దూరు బలపల్లి, వీర్నమల, రామకుప్పం, పంద్యాలమడుగు, కొల్లుపల్లి, మనేంద్రం తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు నరసింహులు, విశ్వనాథ్, కృష్ణానాయక్, చిన్నికృష్ణ, చలపతి, కామరాజనాయక్ పాల్గొన్నారు.

ధర్మాన్ని అనుసరించాలి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ ధర్మాన్ని అనుసరించాలని ప్రవచనకర్త రాధా మనోహర్ దాస్ అన్నారు. చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో శనివారం కేవలామృతంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.


మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్


స్థల పరిశీలనలో నాయకులు, అధికారులు

త్వరలో అన్న క్యాంటీన్ ఏర్పాటు

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్ భవన నిర్మాణాలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. భవన వసతికి అనువైన స్థలాలను స్థానిక నేతలతో కలిసి శనివారం పరిశీలించారు. స్థలాలు ఖరారైన వెంటనే మూడు చోట్ల నిర్మాణాలను చేపడతామని తెలిపారు. మున్సిపల్ ప్రజారోగ్య విభాగం అధికారి రాఘవేంద్ర, శాంతిపురం మండల తెదేపా అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నాయకులు గోపాల్, శ్యామల, మురుగేష్, చంగాచారి పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలు.. అరకొర సౌకర్యాలు

వనమలదిన్నె జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మాణ దశలో ఆగిపోయిన భవనం
✦ అసంపూర్తిగా తరగతి గదులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విద్యాలయంలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధి వనమలదిన్నె జడ్పీ ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలో 2016లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్(ఆర్ఎంఎస్ఏ) ద్వారా రూ.31 లక్షలతో ఆరు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. 2016లో రూ.6.50 లక్షలు మంజూరయ్యాయి. మోల్డింగ్ వరకు నిర్మాణం జరిగింది. మరో విడతలో వచ్చిన నిధులతో గ్రానైట్ వేశారు. ప్రస్తుతం భవనానికి తరగతి గదులు, విద్యుత్, బల్లలు, బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఆర్వో ప్లాంట్ మరమ్మతు..

పాఠశాలలో విద్యార్థులకు తాగునీరందించే ఆర్వో ప్లాంటు మరమ్మతుకు గురైంది. ప్లాంటు మరమ్మతులు చేసి విద్యార్థులకు శుద్ధి నీరు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్థలం ఆక్రమణకు గురవుతోంది..

పాఠశాలలో ప్రహరీ అసంపూర్తిగా ఉండటంతో పాఠశాల స్థలం ఆక్రమణకు గురవుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రహరీ, భోజనశాల, క్రీడా మైదానం మధ్య విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. అలాగే 1, 2, 3వ తరగతులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు.

ఉన్నతాధికారులకు వివరించాం

అసంపూర్తి నిర్మాణాల విషయాన్ని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు వివరించాం. త్వరలో పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపడతాం.
- నటరాజరెడ్డి, ఎంఈవో, పుంగనూరు

అధునాతన వాహనం.. శాంతిభద్రతలకు వినియోగం

పట్టణంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేయడానికి పోలీస్‌శాఖ పుంగనూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు అధునాతన ద్విచక్ర వాహనాన్ని సరఫరా చేసింది. పట్టణంలో అవాంఛనీయ ఘటనలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నివారించడానికి ఈ వాహనం దోహదపడుతోంది. ట్రాఫిక్ స్తంభించిన సమయాల్లో, ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో వేగంగా ఘటనా స్థలానికి చేరుకోవచ్చు. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

రోడ్డు దాటాలంటే నిత్య పరీక్షే

మదనపల్లె-కృష్ణగిరి జాతీయ రహదారిలో కమ్మనపల్లె ఆదర్శ పాఠశాల వద్ద వేగనిరోధకాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలో 6 నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న విద్యార్థులు నిత్యం బస్సులు, ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. రోడ్డు దాటి వెళ్లే క్రమంలో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వేగనిరోధకాలు ఏర్పాటు చేసి వాహనాలు ఆగి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

సూచికల్లేక.. తికమక

ఈ చిత్రంలో కన్పిస్తున్న కూడలి రాజుపల్లె గ్రామంలోనిది. ఇక్కడి నుంచి కర్ణాటక, తమిళనాడుకు వెళ్లవచ్చు. అయితే ఇక్కడ ఏ ప్రాంతానికి ఎటు వెళ్లాలో తెలిపే సూచికలు లేకపోవడంతో చోదకులు ఇబ్బంది పడుతున్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారు సూచికల్లేక వాహనాలు నిలిపి వెళ్లాల్సిన ప్రాంతాలను అడిగి తెలుసుకుని వెళ్తున్నారు. రహదారులు, భవనాలశాఖ అధికారులు ప్రాంతాల పేర్లు తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే తిప్పలు తొలగిపోతాయి. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ఇక్కడ పరిసరాలు అపరిశుభ్రం..!

పెద్దారికుంట పంచాయతీలోని విలేజ్ హెల్త్ క్లినిక్ భవన పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. వైకాపా పాలకులు భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. సుమారు రెండేళ్లుగా ఈ భవనంలో ప్రజలకు వైద్యసేవలు అందుతున్నాయి. అయితే ఇక్కడ పరిసరాలు మాత్రం అపరిశుభ్రంగా ఉంటున్నాయి. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు తెలిపే ఆరోగ్య సిబ్బంది వారు పనిచేసే కేంద్రం పరిసరాల శుభ్రత గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

మహిళల ఉపాధికి డిజి లక్ష్మి ఊతం

ప్రాంతం	✦	●
చిత్తూరు	73	23
నగరి	38	19
పుంగనూరు	35	20
కుప్పం	20	13
పలమనేరు	28	18

✦ఎంపికైనవారు
● ఐడీ పొందినవారు

సమావేశమైన మెప్మా సిబ్బంది

పుంగనూరు, న్యూస్‌టుడే: ఇంటికో మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. అందులో భాగంగానే నగరాలు, పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని విద్యావంతులైన మహిళల కోసం డిజి లక్ష్మి కార్యక్రమాన్ని రూపొందించింది. సంఘంలో మూడేళ్ల సర్వీసు ఉన్న.. డిగ్రీ ఉత్తీర్ణులైన మహిళలు స్వయం ఉపాధి పొందేలా కార్యాచరణ సిద్ధం చేసింది. అతివలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు డిజి లక్ష్మి ఆటమ్ కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా ప్రజలకు డిజిటల్ సేవలు అందించనున్నారు. జిల్లాలోని చిత్తూరు కార్పొరేషన్, నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు పురపాలికల్లో ఈ పథకాన్ని మహిళలకు చేరువ చేసింది. అర్హులైన, ఆసక్తి ఉన్న మహిళలను ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 194 మందిని గుర్తించి వారిలో 93 మందికి సీఎస్‌సీ ఐడీ నంబర్లు, ఇతర పరికరాలు కూడా అందించారు.

ఎంపికకు ప్రామాణికం

సంఘం ఏర్పాటు చేసుకుని మూడేళ్లు పొదుపు చేసి ఉండాలి. కంప్యూటర్ నైపుణ్యంతో పాటు డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. 21ఏళ్లు నిండి 45ఏళ్ల లోపు వయసు కలిగినవారు అర్హులు. మహిళలు నిర్వహించే ఈ కేంద్రాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు సేవలను డిజి లక్ష్మికి అనుసంధానం చేస్తారు.

సేవలు త్వరలో అందుబాటులో..

డిజి లక్ష్మి ద్వారా జిల్లాలో త్వరలో సేవలు అందుబాటులోకి వస్తాయి. బయోమెట్రిక్ డివైజర్లు, శిక్షణ ఇచ్చి ఇ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు చేయిస్తాం. త్వరితగతిన పూర్తి స్థాయిలో సేవలను అందించడానికి కృషి చేస్తాం.
- రవి, మెప్మా, పీడీ, చిత్తూరు

జాగా వేసేయ్ పాగా..!

✦ గంటావూరు నుంచి గడ్డూరు వరకు ఆక్రమణలు

గడ్డూరు వద్ద ఆక్రమణలు పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ఇళ్ల స్థలాలకు విలువ పెరగటంతో ఆక్రమణల పర్వం సాగుతోంది. కబ్జాదారులు కొందరు ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే చాలు అక్కడ ఆక్రమించే పనిలో నిమగ్నమయ్యారు. రెండు సెంట్ల ఇంటి స్థలం విలువ ప్రస్తుతం రూ.10 లక్షల వరకు పలుకుతోంది. ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ప్రాంతంలోనే వీరు కన్నేస్తున్నారు. పేదలు ఇళ్లు నిర్మించుకోగా మిగిలిన ఖాళీ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు.

పట్టణంలోని గంటావూరు కాలనీలో ఓ వైకాపా నాయకుడు లెక్కకు మించి ఇళ్ల స్థలాలను విక్రయించుకున్నట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. జగనన్న కాలనీ పేరిట గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పి స్థలాలు కూడా విక్రయించారు. దానిపై ప్రస్తుతం విచారణ కొనసాగుతుంటే ఇప్పుడు తాజాగా మున్సిపల్ పరిధిలోని గడ్డూరు కాలనీలో కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని గృహ నిర్మాణాలు చేపడుతున్నారు. వీరికి వైకాపా నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గుర్తించి చదును చేసి..

గతంలో తెదేపా ప్రభుత్వంలో గంటావూరు కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం సేకరించిన 25 ఎకరాల్లో రెండు వేల పట్టాలు పంపిణీ చేయగా అక్కడక్కడ గుట్టలు, మట్టి దిబ్బలు ఉన్న ప్రదేశాల్లో ఎవరికీ పట్టాలు ఇవ్వకుండా వదిలేశారు. అలాంటి వాటిని గుర్తించిన అక్రమార్కులు చదును చేసి గృహ నిర్మాణాలు చేపడుతున్నారు.

అడ్డుకున్న అధికారులు

అక్రమ నిర్మాణాలపై కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేయగా.. రెవెన్యూ సిబ్బంది పరిశీలించి నిర్మాణాలు అడ్డుకున్నారు. ఒకే చోట మూడు ప్లాట్లలో నిర్మాణాలను చేపట్టగా అధికారులు గుర్తించారు.

పట్టా ఓ చోట.. నిర్మాణం మరో చోట

పట్టా ఒకచోట ఉంటే నిర్మాణం మరో చోట చేపడుతున్నారు. మధ్యవర్తులు కొందరు సొమ్ములు తీసుకుని వీరిని ఏ మార్చి ఖాళీగా ఉన్న చోట నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహిస్తారు. అధికారులు వాటిని పరిశీలిస్తే అసలు విషయం వెలుగు చూస్తుంది. ప్రస్తుతం గంటావూరు కాలనీలో ఇదే తంతు జరుగుతోంది. పైగా కొన్నిచోట్ల నకిలీ పట్టాలు ఉన్నాయని సమాచారం. ఆక్రమిత స్థలాలను పరిశీలిస్తున్నామని, కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఇన్బనాథన్ తెలిపారు.

కాలువ కనుమరుగవుతోంది..!

పురపాలక పరిధిలోని వనమలదిన్నె ప్రధాన రహదారి పక్కలోని మురుగు కాలువ వ్యర్థాలు, మట్టితో పేరుకుపోయింది. కాలువకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరగడంతో మురుగు ముందుకు కదలడంలేదు. కాలువను శుభ్రం చేసి కాలువలో వ్యర్థాలు వేయకుండా స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- న్యూస్‌టుడే, పుంగనూరు

దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు: సంక్షేమ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల పులిచెర్ల, సదుం బాలుర గురుకుల పాఠశాల 2024-2025 విద్యా సంవత్సరానికి 5, 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి(ఇంగ్లీషు మీడియం) దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాళ్లు బి.సునీత, శ్రీనివాసులు రెడ్డి శనివారం తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 20న పులిచెర్ల బీసీ గురుకుల పాఠశాలలో ఉంటుందన్నారు. 18వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

పేదల కష్టం తెలిసిన మహనీయుడు సీఎం

భానుప్రకాష్‌రెడ్డికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), ఐరాల, న్యూస్‌టుడే: పేదల కష్టం తెలిసిన మహనీయుడు సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. శనివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భానుప్రసాద్‌రెడ్డికి రూ.312790, జయమ్మకు రూ.37887, లోకనాథరెడ్డికి రూ.80334, సురేష్‌కుమార్‌కు రూ.26,000, గురుస్వామికి రూ.55234, జ్యోతిరావుకు రూ.200109, మహాలక్ష్మికి రూ.75000 చొప్పున చెక్కులు అందజేశారు. ● ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావును ఎమ్మెల్యే మురళీమోహన్ లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

కబ్జాల చెరలో జలవనరులు..!

✦ తగ్గుముఖం పడుతున్న నీటి నిల్వలు

గుడుపల్లె, న్యూస్‌టుడే: వర్షపు నీటిని కాపాడాలని తెదేపా ప్రభుత్వం గతంలో నీరు-చెట్టు, నీరు-మీరు కార్యక్రమంలో భాగంలో పనులు చేపట్టి ఆక్రమణలు తొలగించేందుకు చెరువుల భూములకు కందకాలు తవ్వించింది. వైకాపా పాలనలో ఆ దిశగా చెరువులను రక్షించకపోవడంతో క్రమంగా చెరువులు మళ్లీ ఆక్రమణలకు గురయ్యాయి. గుడుపల్లె మండలం బిజ్జిగానిపల్లె ఆదర్శ పాఠశాల సమీపంలో ద్రవిడ వర్శిటీ రోడ్డు పక్కన ఉన్న మునేగొని కుంట చెరువును ఓ స్థిరాస్తి వ్యాపారి తన లేఅవుట్‌లో సుమారు రూ.కోటి విలువ చేసే 40 సెంట్లు కలుపుకొన్నారు.

బిజ్జిగానిపల్లె సమీపంలో కబ్జాకు గురైన చెరువును స్వాధీనం చేసుకుని కందకాలు తవ్విస్తున్న అధికారులు

నీటి నిల్వలు తగ్గుముఖం..

చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతో వర్షపు నీటి నిల్వల స్థాయి తగ్గిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని చెరువులను రక్షించాలని అన్నదాతలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

వాగులు, వంకలు, కుంటలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చూస్తాం.
- శ్రీనివాసరాజు, ఆర్డీవో, కుప్పం

గణనాథుడి సేవలో గ్రామీణ బ్యాంకు ఛైర్మన్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూపరింటెండెంట్ వాసు, సీఎఫ్‌వో నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, బ్యాంకు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రమోద్ కుమార్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

అరుణశివప్రసాద్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

గణిత అవధాని అరుణశివప్రసాద్‌కు సన్మానం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, గణిత అవధాని అరుణశివప్రసాద్‌ను ఏపీ గణిత ఫోరమ్(ఏపీఎంఎఫ్) ఆధ్వర్యంలో సన్మానించారు. హ్యాండ్‌బుక్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం స్థానిక బృందావన పాఠశాలలో శనివారం జరిగింది. ఫోరమ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రయ్య, విజయం విద్యాసంస్థల ఆకడమిక్ డైరెక్టర్ శైలజమూర్తి, బృందావన పాఠశాల డైరెక్టర్ ప్రియతేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

పుంగనూరు గ్రామీణ: వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు శనివారం తెలిపారు. నల్లగుట్లపల్లి తండాకు చెందిన స్వప్న కుమారిని కె.వి.పల్లి మండలం పెద్దతండాకు చెందిన బాలాజీ నాయక్ వివాహం చేసుకున్నారు. రూ.5 లక్షలు కట్నంగా తేవాలని తరచూ వేధిస్తున్నారని బాధితురాలు భర్త కుటుంబీకులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడి అదృశ్యం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని సుద్దగుండ్లపల్లెకు చెందిన విశ్వనాథ ఈ నెల 6న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో తండ్రి రామకృష్ణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చంద్రబాబు తెలిపారు.

(c) eenadu

భజగోవిందం.. జగదానందం

మాడ వీధుల్లో భక్తుల ప్రదక్షిణ

పుష్పాలంకరణలో స్వామివారు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: భక్తజన వరదా.. వందన స్వరూపా నమో స్తుతే స్మరణతో కోనసీమ తిరుమల వాడపల్లి పులకించింది. శ్రీమన్నారాయణుడు దివ్యాలంకార శోభితుడై భక్తులకు జగన్మోహనంగా దర్శనమిచ్చారు. శనివారం శ్రవణ నక్షత్రం కావడంతో వెంకన్న క్షేత్రం వేలాది మంది భక్తజనంతో అలరారింది. మాడ వీధుల్లో ఏడు ప్రదక్షిణాలు, స్వామివారి మూల విరాట్టు, ఆరుబయట విమాన వేంకటేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ 96 బస్సు సర్వీసులు నడిపింది. సుమారు 70 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. వివిధ రుసుముల ద్వారా రూ.74,02,860 ఆదాయం వచ్చింది. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలోనూ భక్తుల రద్దీ నెలకొంది.

బిల్లే షాక్ కొట్టింది..!

మామిడికుదురుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నన్నేషాహుస్సేన్ ఇంటికి ఈ నెల విద్యుత్తు బిల్లు రూ.15,14,993 రావడంతో కలవరపాటుకు గురయ్యారు. మొత్తం 1,54,525 యూనిట్లు వాడినట్లుగా బిల్లులో నమోదైంది. గత నెల బిల్లు రూ.1,333 వచ్చిందని ఆయన తెలిపారు. రీడింగ్ నమోదు చేయడానికి వచ్చిన వారు.. ఎక్కువ మొత్తం వచ్చిందని చెప్పి బిల్లు తీయలేదన్నారు. తాను సంబంధిత యాప్‌లో చూడగా పెద్ద మొత్తంలో బిల్లు రావడం విస్మయానికి గురిచేసిందన్నారు. ఈ విషయాన్ని నగరం విద్యుత్తు ఉప కేంద్రం ఏఈ వెంకటేశ్‌ను శనివారం వివరణ కోరగా, పరిశీలించి బిల్లును సరిచేస్తామన్నారు. మీటరు రీడింగ్ దాటడం వల్ల ఇలా జరిగి ఉంటుందని, దానిని వెంటనే మార్పిస్తామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

ఒంపులు తిరుగుతూ.. సాగరం చేరుతూ

వరదల సమయంలో గోదావరి ఒంపు తిరుగుతూ కోనసీమలో సాగర సంగమం చేస్తుంది. ధవళేశ్వరం బ్యారేజి నుంచి గౌతమి 63.40 కిలోమీటర్లు, వృద్ధగౌతమి 21.70, కోరింగ 15, వశిష్ఠ 90.60, వైనతేయ 28.30 కి.మీ. సాగి సముద్రంలో కలుస్తాయి. లంకగ్రామాలు, పచ్చని లంకభూముల మధ్య జోరుగా సాగరం వైపు ప్రవహిస్తుంటుంది. పి.గన్నవరం మండలం బూరుగులంక రేవు సమీపంలో శనివారం డ్రోన్‌తో తీసిన వశిష్ఠ గోదావరి పాయ దృశ్యమిది. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

లంకలను తాకుతున్న వరద

మామిడికుదురు, అయినవిల్లి, పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైనతేయ నదిలో వరద పరవళ్లు తొక్కుతోంది. శనివారం అప్పనపల్లి స్నాన ఘట్టం వద్ద అమృత లింగేశ్వరస్వామివారి ఆలయాన్ని చుట్టుముట్టింది. పాశర్లపూడి ఏటిగట్టు దిగువ కాజ్‌వే వద్ద వరద నీరు చేరడానికి ముందే అక్కడ ఎర్ర జెండాలు అమర్చారు. పాశర్లపూడి బాడవ రేవులోని స్నాన ఘట్టం, సమీపంలోని పడవ విహార కేంద్రం వద్ద వరద నీరు పోటెత్తుతోంది. గౌతమి గోదావరికి వరద ప్రవాహం మరింత పెరగడంతో నదీపాయలు పొంగి ప్రవహిస్తున్నాయి. ముక్తేశ్వరం తొగరపాయవద్ద వరద ఉద్ధృతంగా మారింది. అయినవిల్లి, అయినవిల్లిలంక గ్రామాల శ్మశానవాటికలు నీటమునిగాయి. లంకగ్రామాల్లోని పంటలు ముంపుబారిన పడుతున్నాయి. పి.గన్నవరం అక్విడక్టుల వద్ద వరద ఉద్ధృతిగా సాగుతోంది.

అయినవిల్లిలంక తొగరపాయ వద్ద వరద ఉద్ధృతి

పి.గన్నవరం కాటన్ అక్విడక్టు దిగువన వరద ఉరవడి

సర్వీసులు 9,243.. ఆదాయం రూ.1.61 కోట్లు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఆ శాఖ 50 శాతం రాయితీనిస్తూ చేసిన ప్రకటనకు వినియోగదారుల నుంచి స్పందన వచ్చింది. మార్చి 1 నుంచి జూన్ నెలాఖరు వరకు దరఖాస్తులు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో ముందుకొచ్చి ఇంట్లో పెరిగిన విద్యుత్తు వాడకానికి అనుగుణంగా అదనపు లోడు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించారు.

జిల్లాలో ఇలా..

జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం డివిజన్లు, వీటి పరిధిలో నాలుగు చొప్పున సబ్ డివిజన్లు ఉన్నాయి. 9,243 సర్వీసులకు సంబంధించి అదనపు లోడు క్రమబద్ధీకరణకు రూ.1.61 కోట్లు ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

క్రమబద్ధీకరణ సర్వీసులు, ఆదాయం(రూ.లక్షల్లో..)

డివిజన్	సర్వీసులు	డిపాజిట్ నగదు	సెక్యురిటీ నగదు
అమలాపురం	5,809	79	19
రామచంద్రపురం	3,434	51	12

పెరిగిన వినియోగం

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం ప్రస్తుతం గ్రామాల్లో కనీసం కిలోవాట్, పట్టణాల్లో రెండు కిలోవాట్ చొప్పున దరఖాస్తు చేయిస్తున్నారు. పదేళ్ల క్రితం గృహాల్లో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఆధారంగా 0.5 కిలోవాట్ లోడ్‌కు మాత్రమే రుసుము చెల్లించేవారు. కాలక్రమేణా వినియోగం పెరిగింది. ప్రతి ఇంట్లో ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాల వాడకం బాగా పెరగడంతో లోఓల్టేజీ సమస్య పెరిగింది. అవసరమైన చోట ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో జాప్యం కారణంగా సమస్య మరింత జటిలమైంది.

అదనపు లోడు క్రమబద్ధీకరణకు స్పందన

అల్లవరంలో నియంత్రికకు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

లెక్కింపు ఇలా..

ఇంట్లో విద్యుత్తు పరికరాల వినియోగం ఆధారంగా లోడు అంచనా వేసి దానిని కిలో వాట్లలో లెక్కిస్తారు. కిలోవాట్‌కు విద్యుత్తు శాఖకు సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్‌మెంట్ రుసుం రూ.2వేలు అదనంగా మరో రూ.50 చెల్లించాలి. అదనంగా కిలోవాట్‌కు చెల్లించాల్సిన రుసుం రూ.2,250. డెవలప్‌మెంట్ రుసుం రూ.2వేలులో 50 శాతం రాయితీ ఇచ్చి ఒక్కో కిలోవాట్‌కు రూ.1,250 చొప్పున వసూలు చేశారు. జిల్లాలో అదనపు లోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఎక్కువ మంది వినియోగించుకున్నారని విద్యుత్తు శాఖ ఎస్ఈ రాజేశ్వరి తెలిపారు.

ఆక్వా చెరువులతో సమస్య..

జిల్లాలో సుమారు 12వేల వరకు ఆక్వా సర్వీసులు ఉన్నాయి. వీరు సర్వీసు తీసుకునే సమయంలో తక్కువ కిలోవాట్ తీసుకుని, తర్వాత ఎక్కువ లోడ్ వినియోగిస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ట్రాన్స్‌కో అధికారుల బృందాలు తనిఖీలు నిర్వహించి అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. పునఃపరిశీలనకు కొందరు అర్జీలు పెట్టడం, మరి కొందరు రుసుము చెల్లింపుల్లో అలసత్వం వహించడంతో నియంత్రిక ఏర్పాటుకు నిధుల సమస్య వెంటాడుతోంది. ప్రస్తుతం ఖజానాకు నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తు అందించే దిశగా నియంత్రికల ఏర్పాటుకు అవకాశం కలగనుందని అధికారులు చెబుతున్నారు.

చోదకా.. చరవాణి ఆపాలిక

ఆదివారం ప్రత్యేకం

- రాజమహేంద్రవరం కోటిలింగాలపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి రామకృష్ణ భార్య, ఇద్దరు పిల్లలను ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని చరవాణిలో మాట్లాడుతూ వెళ్లారు. దేవీచౌక్ దాటుతుండగా వాహనాల గందరగోళం నడుమ అదుపు చేయలేక కిందపడిపోయారు. భార్య చేయి విరిగిపోగా చిన్నారులకు గాయాలయ్యాయి. వారం క్రితం ఈ ఘటన జరిగింది.
- కాకినాడకు చెందిన యువకుడు చరవాణి మాట్లాడుతూ బైక్‌పై పిఠాపురం వెళ్తుండగా నాగమల్లితోట కూడలి వద్ద ఎదురుగా వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

చరవాణి.. ఇప్పుడు అందరి చేతిలోనూ వజ్రాయుధం. ఉద్యోగ, వ్యాపార ఇతర అంశాలు, లావాదేవీలన్నీ దీనిలోనే చక్కబెట్టడం వరకు బాగానే ఉన్నా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడిపేటప్పుడు సైతం ఫోన్‌లో మాట్లాడుతున్నారు. తమతోపాటు ఎదుటివారినీ ప్రమాదంలోకి నెడుతున్నారు.

ప్రమాదాలతోపాటు పెరుగుతోన్న ఆరోగ్య సమస్యలు

కాకినాడలో ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

ఏకాగ్రత కోల్పోయి..

ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు పెద్దాపురం, సామర్లకోట, తుని, రామచంద్రపురం, అమలాపురంలో వాహనాల తాకిడి ఎక్కువ. రద్దీలో సైతం చరవాణి మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై వెళ్తున్నవారి సంఖ్య ఈ ప్రాంతాల్లో అధికంగా ఉన్నట్లు రవాణాశాఖ అధికారుల దృష్టికి వచ్చింది. చోదకులు ఏకాగ్రత కోల్పోయి ఎదురుగా వస్తున్నవారిని గుర్తించలేక ఢీకొడుతున్నారు. కుటుంబ సభ్యులతో వెళ్తున్నప్పుడు కూడా ఫోన్ సంభాషణ సాగిస్తుండటం ఆందోళనకరం.

రూ.10 వేల జరిమానా

చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపితే భారీ జరిమానా ఉంటుంది. తొలిసారి దొరికితే రూ.1500, రెండోసారి అదే వాహనంతో పట్టుబడితే రూ.10 వేల జరిమానా విధిస్తున్నామని రవాణా, పోలీసు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత సైతం ఎప్పుడు పట్టుబడినా ఇంతే మొత్తం కట్టాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలో గతయేడాది 2652 కేసులు నమోదుచేశారు. ఈ ఏడాది జూన్ వరకు 759 కేసులు నమోదుచేసి రూ.8.76 లక్షలు వసూలుచేశారు.

స్పాండిలోసిస్ సమస్యలు

సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో సర్వైకల్ స్పాండిలోసిస్(మెడ భాగంలోని వెన్నుపూసలలో వచ్చే సమస్య) వస్తుంది. నొప్పి తీవ్రతరమై ఏ పనీ చేయలేని స్థితికి వెళ్లిపోతారు. సాధారణంగా మానవ నైజం ప్రకారం ఎడమ వైపునకు మెడ వాల్చి ఫోన్ మాట్లాడతారు. అప్పుడు ఎడమవైపు నరాలపై తీవ్ర ఒత్తిడి పడి న్యూరో సంబంధిత ఇబ్బందులు ఎదురవుతాయి. ఎడమచేయి 80 శాతం, కుడి చేయి 20 శాతం తిమ్మిర్లు వచ్చి లాగడం వంటి ఇబ్బంది పెరుగుతోంది.

- డాక్టర్ చంద్రశేఖర్, హెచ్‌వోడీ.. ఎముకలు, కీళ్ల వైద్యవిభాగం, రాజమహేంద్రవరం జీజీహెచ్

జీవితం కంటే ముఖ్యంకాదు..

ఎంత ముఖ్యమైన ఫోన్‌కాల్ వచ్చినా మన జీవితం, కుటుంబం కంటే ఏదీ ముఖ్యం కాదు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు వస్తే రోడ్డుపక్కన ఆపి మాట్లాడటం లేదా గమ్యస్థానం వెళ్లాక చూసుకోవడం మేలు. అనేక విధాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మార్పు రావడం లేదు. పోలీసులను చూసి ఫోన్ జేబులో పెట్టుకోవడం.. దాటేశాక మళ్లీ తీసి మాట్లాడడం కనిపిస్తోంది. ఎవరికి వారు తమ కుటుంబాలను గుర్తుచేసుకుని మార్పు సాధించాలి.

- అబ్దుల్ నబీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, రాజమహేంద్రవరం

బోరుబావి నుంచి ఉబికిన గ్యాస్, నీరు

ఉబికి వస్తున్న నీరు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం మొండిపోరలో ఓ చెరువు వద్ద ఉన్న బోర్‌బావి నుంచి గ్యాస్‌తో పాటు నీరు ఎగసిపడటంతో స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు. ఆ ప్రాంతంలోని కాండ్రేకుల సత్యనారాయణ ఆక్వా చెరువు వద్ద సుమారు పదిహేనేళ్ల క్రితం ఓఎన్‌జీసీ ఆయిల్, గ్యాస్ నిల్వల గురించి తెలుసుకునేందుకు సిస్మిక్ సర్వే చేసింది. ఇందులో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన బోరు బావి నుంచి గతంలో రెండుసార్లు నీరు ఎగసి పడటంతో ఇసుక బస్తాలతో మూసివేశారు. తాజాగా శుక్రవారం శబ్దం చేస్తూ వాయువు వెలువడింది. శనివారం నాటికి నీరు ఉబికి వచ్చింది. ఆందోళనకు గురైన రైతు సత్యనారాయణ ఓఎన్‌జీసీ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. శనివారం సాయంత్రం బ్లోఅవుట్ కంట్రోల్ యూనిట్ సిబ్బంది పరిశీలించారు. నీటితో పాటు స్వల్పమోతాదులో గ్యాస్ వస్తున్నట్లు గుర్తించారు. మంటలు వ్యాపించే ప్రమాదం లేదని చెప్పారు. బోర్‌కు ప్లగ్ వేసి మూసివేస్తామని ఓఎన్‌జీసీ సిబ్బంది 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రాత్రి 8 గంటలకు ఆ పనులు ప్రారంభించారు. ఎస్సై అవినాష్ సిబ్బందితో వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.

బోరుబావి మూసేందుకు చేపడుతున్న పనులు

ఎరువుల కొరత రానీయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగులో ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు తెలిపారు. జిల్లాలో ఎరువుల నిల్వలకు సంబంధించి ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు 42,493 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా.. 37,789 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. 10,453 మెట్రిక్ టన్నులకు పైగా రైతులకు విక్రయించినట్లు చెప్పారు. ప్రైవేటు డీలర్లు, రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన వివరించారు. ఎక్కడైనా ఎరువులను ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎరువుల విక్రయాలకు సంబంధించి వివరాలు పక్కాగా ఉండేలా చూడాలని.. స్టాకు రిజిస్టర్ విధిగా నిర్వహించాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ఒత్తిడి, కాలుష్యంతో సంతానలేమి సమస్యలు

రాష్ట్ర స్థాయి సదస్సులో వైద్యులు

వేదికపై మాట్లాడుతున్న డీఎంఈ డా.నరసింహం.. హాజరైన వైద్యనిపుణులు

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసీవోజీ) 10వ రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్-2025 కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్ఎంసీ ఆడిటోరియంలో శనివారం కొనసాగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా డీఎంఈ డా.నరసింహం, గౌరవ అతిథులుగా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి ప్రసంగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1400 మంది గైనకాలజిస్టులు, మెడికల్ పీజీలు హాజరయ్యారు. మొదటి రోజు లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ శస్త్రచికిత్సల గురించి స్థానిక జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రముఖ వైద్యనిపుణులు వివరించారు. రెండో రోజు రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 15 మంది మాట్లాడుతూ మహిళలు, పురుషుల్లో సంతాన లేమి సమస్య ఈ రోజుల్లో ఎక్కువగా ఉందని, ఒత్తిడి, కాలుష్యం తదితరాలు అందుకు కారణమన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్లను నియంత్రించే పద్ధతులను తెలియజేశారు. మన రాష్ట్రంలో ఇలాంటి సదస్సు 2003లో జరిగిందని, మళ్లీ 22 ఏళ్ల తరవాత కాకినాడలో జరగడం గొప్ప విషయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డా.అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గీతశ్రీ, ఛైర్‌పర్సన్ డా.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కో ఛైర్‌పర్సన్‌లు డా.ఎ.సత్యవతి డా.రవికుమార్, కోశాధికారి డా.లక్ష్మీకిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సైంటిఫిక్ డా.ఉషశ్రీ, డా.కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంసీ విద్యార్థినులపై వేధింపుల కేసులో..

న్యాయమూర్తి ఎదుట నిందితుల హాజరు

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల పారా మెడికల్ విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన కేసుల్లో అందిన ఫిర్యాదుల మేరకు ఒకటో పట్టణ పోలీసులు జీజీహెచ్‌లో పనిచేసే నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లపై రెండు కేసులు, రెండో పట్టణ పోలీసులు ఒక కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. నిందితులు కల్యాణచక్రవర్తి, జిమ్మి రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌లను పోలీసులు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించారు. తదుపరి చర్యల నిమిత్తం శనివారం రాత్రి నలుగురినీ బాలాజీచెరువు వద్దనున్న జడ్జి క్వార్టర్స్‌కు తీసుకెళ్లి సంబంధిత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామని సీఐ నాగదుర్గారావు తెలిపారు. వీరిపై వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వేధింపులకు గురైన ఎంఎల్‌టీ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థిని చేసిన ఫిర్యాదుతో అదనంగా 9 ఆఫ్ రెడ్ విత్ ఎన్ పోక్సో యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

రెవెన్యూ అంశాలపై అప్రమత్తత అవసరం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రెవెన్యూ అంశాల పట్ల ఇకపై నెలవారీగా సమావేశాలు నిర్వహించి పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని డీఆర్వో రాజకుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ, అందరికీ ఇళ్లు, రెవెన్యూ శాఖపై వస్తున్న ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న వినతులకు పూర్తి స్థాయి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అధికారులు ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సుపరిపాలన అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మహావేడుక.. 4.19 లక్షల మంది కలయిక

ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడంలో జిల్లా ముందంజ

గోగన్నమఠం పాఠశాలలో తల్లులకు పూల వందనం చేస్తున్న విద్యార్థులు (పాత చిత్రం)

అన్ని పాఠశాలల్లోనూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఇటీవల పెద్దఎత్తున నిర్వహించిన మెగా సమావేశం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో భారీ సంఖ్యతో మెరిసింది. గిన్నిస్ రికార్డు కోసం అన్ని విభాగాల వారీగా పూర్తి స్థాయిలో వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపించారు. జిల్లాలో 22 మండలాల్లోని 2,033 ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్ కళాశాలల్లో సమావేశాలు నిర్వహించారు. ఇందులో 88,824 మంది తల్లులు, 58,261 మంది తండ్రులు, 1,641 మంది సంరక్షకులు వెరసి 1,48,726 మంది హాజరయ్యారు. 5,771 మంది ఉపాధ్యాయులతోపాటు 1,81,023 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 21,254 మంది ఎస్ఎంసీ సభ్యులు, 2,750 మంది పూర్వ విద్యార్థులు, 2,430 మంది దాతలు, 3,417 మంది నియోజకవర్గ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, 2,402 మంది వివిధ స్థాయి అధికారులు, 4,199 మంది ఇతర ఆహ్వానితులుసహా 47,486 మంది స్థానికులు మొత్తం 4,19,458 మంది మెగా సమావేశంలో పాల్గొన్నారు. మహావేడుకకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉందని సమగ్ర శిక్షా సీఎంవో బొరుసు సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో డీఈవో షేక్ సలీం బాషా, ఏపీసీ జి.మమ్మీ, ఆరోగ్య, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో ఇది సాకారమైంది. - న్యూస్‌టుడే, మామిడికుదురు

TECHNICIANS WANTED
Sri Lalitha Enterprises Industries Pvt Ltd., Peddapuram (LALITHA BRAND RICE) invites applications for the following posts for WORKSHOP & GARRAGE.
FITTERS, WELDERS, TINKERS, TURNERS, HELPERS
Interested candidates may please walk in for personal interview at the following address
SRI LALITHA ENTERPRISES INDUSTRIES PVT LTD.,
VALUTHIMMAPURAM ROAD, PEDDAPURAM

గుట్టు తెలుసుకుని.. గురువు ఇంటికే కన్నం

నిందితుడి అరెస్టు, రూ.50 లక్షల ఆభరణాల రికవరీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఓ శిష్యుడు పథకం ప్రకారం.. గురువు ఇంటికే కన్నం వేశాడు. అమలాపురంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్రంగి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దేవగుప్త వీరబ్రహ్మం రామచంద్రపురం రామదుర్గావీధిలో ప్రధాన ఉపాధ్యాయుడు దొంతంశెట్టి శ్రీనివాస్‌కు చెందిన ఇంట్లో అద్దెకు దిగాడు. అక్కడికి సమీపంలో శోభ ఆసుపత్రి వెనుక వైపు మరో ఇంట్లో శ్రీనివాస్ ఉంటున్నారు. వీరబ్రహ్మం చిన్నప్పుడు ఆయన వద్దనే చదవడంతో ఇంట్లో చిన్నచిన్న పనులు చేస్తూ ఎంతో నమ్మకంగా ఉండేవాడు. ఇంట్లో ఎక్కడ ఏ వస్తువులు ఉన్నాయో.. పూర్తిగా తెలుసుకున్నాడు. ఇటీవల శ్రీనివాస్ భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఈ నెల 3న ఆయన ఇంటికి తాళం వేసి విశాఖపట్నం వెళ్లారు. వెళ్లే ముందు వీరబ్రహ్మానికి చెప్పడంతో అతడు చోరీకి పథకం వేశాడు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు. చిత్రంలో రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, పోలీసులు

రహస్య అరను గుర్తించి..

ఈ నెల 7న ఇంటి ప్రధాన ద్వారం పగలగొట్టి ఉండటం చూసిన పనిమనిషి శ్రీనివాస్‌కు చెప్పింది. ఆయన వచ్చి పరిశీలించగా సుమారు రూ.50 లక్షలు విలువ చేసే 463 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. పట్టణ సీఐ వెంకటనారాయణ, సెంట్రల్ క్రైమ్ పోలీసులు రోజుల వ్యవధిలో కేసును ఛేదించారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా వీరబ్రహ్మం చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అతడు తలుపు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. కప్‌బోర్డు కింద రహస్య అరను ధ్వంసం చేసి అందులోని బంగారు ఆభరణాలు చోరీ చేశాడు. నిందితుడు నేరం అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు. అతడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసును ఛేదించిన రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్, సీఐ వెంకటనారాయణ, క్రైమ్ సీఐ ఎం.గజేంద్ర, ఎస్సై నాగేశ్వరరావు, ద్రాక్షరామ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్సై బాలకృష్ణ, హెచ్‌సీ వీరబాబు, కానిస్టేబుళ్లను అభినందించి బహుమతులు అందజేశారు.

ఇక బరువు సమస్య కాదు
సురక్షితమైన వెయిట్ లాస్ సర్జరీ ద్వారా ఊబకాయాన్ని దూరం చేసుకోండి
అధిక బరువు వలన గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, ఎముకల బలహీనత, నిద్రలేమి, క్యాన్సర్, సంతానలేమి & లివర్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువ
Dr. Nitin Rimmalapudi
Metabolic & Bariatric Surgeon
గోదావరి జిల్లాలో పూర్తి స్థాయి వెయిట్ లాస్ సర్జరీలు చేస్తున్న ఏకైక హాస్పిటల్
APEX HOSPITALS
METABOLIC & WEIGHT LOSS CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి Ph: 93922 92200

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

బంగారం, వెండి బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును (స్పాట్ క్యాష్). పట్టు చీరలు కూడా కొనబడును. ✆ 89190 21190.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

రాజమండ్రిలో మీకు నచ్చిన విధంగా మీ స్థలములో రెసిడెన్షియల్/కమర్షియల్ బిల్డింగ్స్ వాస్తు ప్రకారం ప్లాన్‌తో కట్టించి ఇవ్వబడును. పాత ఇళ్లు డిస్మ్యాంటిల్ చేసి రెన్నోవేషన్ చేయబడును. (ఇంజినీర్స్ పర్యవేక్షణలో) సంప్ర: 93469 71133.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY ద్వారా 2.87 లక్షలు వరకు సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేసుకోబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్లు/అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact: 9901344969 (Whatsapp).

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J. శ్రీనివాస్- 9966666659.

REAL ESTATE

GENERAL

ROYAL PALMS
Luxury Villas
AMALAPURAM



Simplex Villa
Starting from 65 Lakhs
10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ
89784 81095
73306 87487

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకి చేర్చి 323 చ||గ||లు, 800 చ||గ||ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కాకినాడ, పరిసర ప్రాంతాలలో DTCP & KUADA లేఔట్ ఇంటిస్థలాలు, న్యూ ఇండిపెండెంట్ హౌసెస్ East, West, South, North అమ్మబడును. Cell: 73965 03102.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft, East facing with Car Parking. Flat for Sale. Ph : 9848102255, 9441782185.

Kakinada, Gandhinagarలో 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

★★★**కాకినాడలో 150** గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 45 లక్షలకే ★GGH దగ్గరలో (KAUDA) గజము 11500 ★సామర్లకోటలో 12,900 ★అన్నవరం దగ్గర గజము 3,800/- (EMI) కలదు. ★97044 25384 ★

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్‌మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నీచర్/ With out ఫర్నీచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

KKD, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు ఐకేర్ ప్రక్కన, డో.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). Cont: 89853 22233, 93973 22233.

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

KAKINADA RURAL

గ్రూప్‌హౌస్ ఐదు ఫ్లాట్స్ మాత్రమే (Each 1000 sft) కాకినాడ, మాధవపట్నం 32 లక్షలు మాత్రమే. కార్ పార్కింగ్‌తో సంప్ర: ✆ 77025 79893, 99488 81553.

RAJAMAHENDRAVARAM CITY

3BHK Flat 1650 Sft. Only 48 L, E/N Face Ready to Occupy Main Road, Grandi vari Street, Rajahmundry Central City 1 BHK 16 L & 2 BHK 36 L also Available Rjy City Limits. Cal Ragas 93462 36485.

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాదాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యుపై ✆ 91111 77556, 94991 19499.

★★★**రాజమండ్రిలో 150** గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలకే (Ready to Move) ★ కొవ్వూరులో 12,900 ★ బొమ్మూరులో 15,999 ★దివాన్ చెరువులో 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

FLATS FOR SALE
రాజమండ్రి, A.V.A.రోడ్డు, వేంకటేశ్వర నగర్, మహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, Oxygen Towers పక్కన, SUKSHETRA PARK LANE అపార్ట్‌మెంట్‌లో E/F - 1640 SFT & N/F 2210 SFT అమ్మకం.
98497 25111
99597 17556

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

స్థలాలు మరియు కొత్త 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
కోరుకొండ to జంబూపట్నం రోడ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో 496 చ॥గ॥ల 2 Plots (స్థలాలు) మరియు RJY కోరుకొండ రోడ్‌లో రాజా థియేటర్ దగ్గర Shell Petrol Bunk పక్కన కొత్తగా నిర్మించిన East & West 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
Contact
93481 84218

RAJAMAHENDRAVARAM RURAL

Rjy-కొంతమూరు, Opp: SBI ఆఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

FLATS FOR SALE



2 BHK ఫ్లాట్స్, 1000 చ.అ. ఈస్ట్, వెస్ట్ ఫేస్‌లలో ఎటాచ్డ్ బాత్‌రూమ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. 100% వాస్తు, లోన్ సౌకర్యం కలదు.
శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి 500 మీ., శ్రీ చైతన్య ఉమెన్స్ కాలేజీకి 200 మీ. దూరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
D.No.104-3-109/1, చెన్నకేశవనగర్, మోరంపూడి, HP పెట్రోల్ బంక్ ప్రక్కన, హుకుంపేట పంచాయితీ, రాజమండ్రి.
సెల్: 93955 99499, 93955 57822

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

3 BHK East facing flat in 1st floor of Heritage Classic with car parking in St No 3, Jayasree Gardens, AV Apparao Road. Mob: 7013983818.

కొవ్వూరు, గౌతమీనగర్‌లో గోదావరి Viewతో నార్త్ ఫేసింగ్ 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 74168 03633, వెజిటేరియన్స్‌కు మాత్రమే.

2 BHK రీసేల్ Flat గేటెడ్ కమ్యూనిటీ, 24x7 సెక్యూరిటీ, సీసీ కెమెరా సర్వేలెన్స్, గుడి, పార్క్, క్లబ్‌హౌస్, వైడ్ రోడ్స్, గ్రీనరీ. చక్కని వాతావరణం, అతి తక్కువ ధరలో, GSL వెనుక Rjy. ✆ 91004 44555.

రాజమండ్రి వెంకటేశ్వరనగర్‌లో వాకర్స్ పార్క్ "Daffodil" అపార్ట్‌మెంట్‌నందు 2nd ఫ్లోర్ వెస్ట్ ఫేసింగ్ 1500 sft 3 B/R, ఫ్లాట్ నెం.301, వేలం ద్వారా అమ్మబడును. Cell: 97010 66300, 95051 64690.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

KAKINADA CITY

50 చ॥గజాలు, ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకంనకు కలదు. G+1 ఫ్లోర్, ఈస్ట్ ఫేసింగ్, పింకెవారివీధి, నాళంవారిదొడ్డి, కాకినాడ. ✆ 9290294694, 8008254820.

కాకినాడ, వి.యస్.లక్ష్మి కాలేజ్ ప్రక్క రోడ్‌లో 180 గజాల్లో G+2 బిల్డింగ్ (నెలకు 35,000/- అద్దె వస్తుంది.) అమ్మకమునకు కలదు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 93902 46166.

కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ వీధి సమీపంలో పెనుమూడి వారి వీధిలో, ఉత్తరం ఫేసింగ్ 174 చ॥గ॥ స్థలంలో ఇండివిడ్యువల్ హౌస్, గవర్నమెంట్ రేటుకే అమ్మకమునకు కలదు. Cont: 98497 14898.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గజాలు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకంనకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

Kkd (R), కొవ్వాడ సెంటర్ దగ్గర, 115 చ॥గ॥ N/F & 135 చ॥గ॥ E/F ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ॥గ॥ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

PITAPURAM

గొల్లప్రోలులో మాధురి విద్యాలయ స్కూల్ రోడ్డు, NH-216 దగ్గరలో 139 చ॥గజాల్లో డాబా, పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Cont: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

RJY, నారాయణపురం బూరుగుచెట్టు దగ్గరలో 250 చ॥గ॥ల 3 BHK (G+1) ఇండివిడ్యువల్ న్యూ బిల్డింగ్ (South Facing) అమ్మకమునకు కలదు. Ready to Occupy. ✆ 97005 44119.

112 చ॥గ॥లలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ॥గ॥ S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్య పేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ॥గ॥ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

ప్రశాంతమైన వాతావరణంలో డూప్లెక్స్ విల్లా అమ్మకం. 3BHK, 2Halls, ధర: 1 కోటి, ఫారెస్ట్ ఆఫీస్ ప్రక్కన, Opp: HB కాలనీ, రాజమండ్రి. ✆ 9494488294.

RJY, KLM దగ్గరలో E/F, 240 చ॥గ॥ గల 4 పోర్షన్‌ల ఇల్లు అమ్మకమునకు కలదు. Contact Cell: 99486 51432.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ॥గ॥ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్ రామస్వామిపేటలో E/F 183 చ॥గ॥ స్థలాలు 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్. సెల్: 98480 73190.

GENERAL

బిల్డింగ్ అమ్మకం

రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు.నో బ్రోకర్స్.
98498 02981

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ॥గ॥లో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్డ్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకావారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ॥గ॥) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

EENADU Classifieds

రాజమండ్రి-ఆనందనగర్ E/F, 110 గజాల డూప్లెక్స్ బిల్డింగ్ అమ్మకం. కొంతమూరు, కళ్యాణ్‌నగర్‌లో N/F 175 గజాల బిల్డింగ్ & పరిమినగర్‌లో S/F 150 గజాల బిల్డింగ్ అమ్మకం కలవు. ✆ 90144 68992.

రాజమండ్రి స్టేడియంరోడ్, కోటక్ మహేంద్ర బ్యాంక్ ఆనుకున్న వీధిలో రోడ్డుకు వెనుక భాగంలో 65 చ॥గ॥ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్ హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE

KAKINADA RURAL

కాకినాడ దగ్గర చొల్లంగిపేట, జి.వేమవరం పరిధిలో చినజీయర్‌స్వామి ఆశ్రమం వద్ద వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర భైరాజు ఫౌండేషన్ వీధిలో సిమెంట్ రోడ్ వేసిన నార్త్ ఫేసింగ్ 13 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. సంప్ర : 9949945588.

GENERAL

9 Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

LAND FOR SALE
155 cents
Coconut garden adjacent to the road available for sale / development in Amalapuram with clear title. Location is within 2 km from the center. Brokers r nt preferred. Interested parties cn contact on mobile no 9248080485 between 7 am to 9 am or 6 pm to 9 pm

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్లు తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

లాలా చెరువు, ఆఫీసర్స్ కాలనీ దగ్గర 300 చదరపు గజాల భూమి. ఫోన్ నంబర్ 8520041579.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఒక చిన్న వ్యవసాయ భూమి రూ.4,56,000/- తక్షణ రిజిస్ట్రేషన్ ద్వారా భూమి కొనుగోలు చేసి తరతరాల ఆదాయం పొందండి. వివరాల కొరకు ✆ 789 539 1234.

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామా, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

హంసవరం, రైల్వేస్టేషన్ దగ్గరలో 30 సెంట్లు ఫామ్‌ల్యాండ్ అమ్మకము మరియు కాకినాడ, APSP ఎదురుగా, తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆99121 30247.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధి)లో సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

కాకినాడ, రమణయ్యపేట BSNL ఆఫీసు దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ స్థలం 165 చ॥గ॥ అమ్మకం లేదా బిల్డింగ్ కట్టి ఇవ్వబడును. ✆ 70133 53851, 98485 16769.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కూడా అప్రూవ్ లేఅవుట్ తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి 150 నుండి 180 చ॥గ॥లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

పాత ఇల్లు, 314 చ॥గ॥ S/W, శ్రీరామనగర్, భానుగుడి, టౌన్ స్టేషన్ ఎదురుగా అమ్మకానికి. ✆ 76800 59009, 93902 29118.

KAKINADA RURAL

Residential Plot for sale 165 sq.yds - Brindavan gardens, Karapa, Kakinada. Contact: 9908026999

W/F 205 Sq.Yds 28' X 65' vacant plot on 33' road in Nagarjuna nagar (near Bank Colony) Valasapakala - Rs. 30K/S.y. Contact: 9705833318

Kakinada, Turangi Highway facing Layout Guda approved Plot for Sale. Walkable distance from mainroad. 5 min journey from Jagannaikpur Bridge. Plot size 160 sq yards, West facing. Cont: 888 555 3986.

Land Owner's Plots for Sale in a Kauda Layout, Chitrada, Kakinada. 2 plots will be sold with a huge discount. All facing plots available. ✆98482 77247.

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, రామేశ్వరం నుండి మాధవపట్నం వెళ్లే రోడ్ దుర్గమ్మ గుడి వెనుక 100 అ॥ల దూరంలో 133 చ॥గ॥లు E/F నాన్ లేఅవుట్ స్థలము అమ్మకమునకు కలదు. వివరములకు సెల్: 99591 77741.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ॥ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ॥ గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

కాకినాడలో పండూరు నందు జనచైతన్య హౌసింగ్ బోర్డులో సాయిశంకర్ DTP లేఅవుట్‌లో 260 ప్లాట్ నెంబర్ గల 194 చ॥గ॥ WF స్థలం అమ్మబడును. No బ్రోకర్లు. ✆ 98493 67285.

కాకినాడ, అచ్చంపేట జం॥, గోశాల దగ్గరలో LP No.75/94లో 565, 700 గ॥లు 19/96లో 335, 700 గ॥లు 22/2000లో 645 గ॥లు 53/2003లో 220, 220 గ॥లు అమ్మకము కలవు. ✆ 79894 63288.

PEDDAPURAM

పెద్దాపురం, సుధాకాలనీ ఓల్డ్ వల్లభ ఎస్టేట్స్ నందు 245 చ॥గ॥ E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 93981 03231, 89775 36464.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్స్‌తో రుడా అప్రూవ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి భాస్కర్‌నగర్, లాలాచెరువు నుండి ఎయిర్‌పోర్ట్ వెళ్లే రోడ్‌కు 100 మీ॥ దూరంలో 836 చ॥గ॥ల ఇంటిస్థలం (LRS అప్రూవ్) అమ్మకం. ✆ 89852 44886, 94914 45967.

రాజమండ్రి, మంగళవారపుపేట, గొల్లవీధి, రందివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి ఆనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

RJY, AVA రోడ్, బాబానగర్‌లో (28'.5"x28'.5") 90 చ॥గ॥ W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ॥గ॥ W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఔట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RJY, రూపానగర్ 1వ వీధి, శ్రీరాంపురం వెళ్లే రోడ్‌లో Plot No.106, E/F, 205 చ॥గ॥ స్థలం అమ్మకము. Contact Cell: 99486 51342.

రాజమండ్రి క్వారీ మార్కెట్, సిద్ధార్థనగర్‌నందు వెస్ట్ ఫేసింగ్ 150 చ॥గ॥ స్థలం అమ్మబడును. గజం: లక్ష. Ph: 87907 30928, 77021 62173.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో, హోటల్ షెల్టన్, బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ దగ్గర, పార్క్‌కి ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గ॥ రెండు రోడ్ల S/E సైట్ షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజ్, స్కూల్స్‌కి, ఫంక్షన్ హాల్ లేదా కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 88970 50728.

RJY, మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 30 మీ॥ దూరంలో మంగళవారపుపేట, గొల్లవీధిలో 260 చ॥గ॥ సౌత్ రోడ్ ఫేసింగ్, వెస్ట్ 10 Ft. రోడ్ కలదు. వివరములకు Cell: 91103 70540, 98486 67386.

Rjy, లాలాచెరువు దగ్గర గీతానగర్‌లో 500 చ॥గ॥ E/F స్థలం అమ్మబడును. మరియు మోరంపూడి, పిట్టలవాని చెరువు దగ్గర, 1400 చ॥గ॥ స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. Cell: 98851 77797.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి, రాజవోలు, టీచర్స్ కాలనీలో 300 చ.గ. E/F స్థలం అతి తక్కువ రేటుకే అమ్మకం. మనీ అర్జెంట్, మా అవసరం మీ అదృష్టం @ 79813 26663.

RJY Kolamuruలో రాయుడుపాకల వెళ్లే రోడ్డులో రోడ్డుకి దగ్గరలో శాంతినగర్ Layoutలో 150 చ॥గ॥ W/F 22.6x60 కొలతలు గల స్థలము అమ్మబడును. చ॥గ॥ 12,000 Rs. ✆ 90309 74317.

GENERAL

రాజమండ్రి కొంతమూరు - జంగాల కాలనీ దగ్గర గల DTCP చేసిన 2000 గజాల స్థలం అమ్మకానికి కలదు డెవలపర్స్‌కు కూడా అవకాశం కలదు. ఫోన్ 9866155238.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

స్థలం అమ్మకంనకు కలదు
ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ॥గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
Contact:
98482 62982

కాకినాడ వాకలపూడి సినిమాహాలు రోడ్డు, బ్యాంక్ కాలనీ సచివాలయం రోడ్డు నందు 488 గజాల LP No.143/85 స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. ✆ 98484 14700, 98665 14202.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ (30X75), పోలీస్ క్వార్టర్స్ వెనుక రాజమండ్రి. క్లియర్ టైటిల్. ఇమ్మిడియట్ రిజిస్ట్రేషన్. ✆ 9441144475

రాజమండ్రి-కొంతమూరు, అమ్మిరెడ్డినగర్, ZP హైస్కూల్‌కి దగ్గరలో ఉత్తరం, పడమర రోడ్డు గల 528 చ॥గ॥లో ఒక స్థలం & దక్షిణం రోడ్ గల 500 చ॥గ॥లో మరొక స్థలం అమ్మకం. ✆ 91823 43114, 99492 24957.

స్థలం అమ్మకం
తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే.
Cont: 91775 57754

దివాన్‌చెరువు, DBV రాజుగారి DTCP లే-అవుట్‌లో విల్లాలు ఎదురుగా హైవేకి దగ్గరగా 40 అడుగుల రోడ్‌కి చేర్చి 30x70=233 గజాల తూర్పు ఫేసింగ్ సైట్ అమ్మకం. ✆ 98482 02742.

5 సం॥లుగా ఎన్నో ప్రత్యేకతలతో విజయవంతంగా నడుస్తున్న ఏకైక శ్రీగంధం ప్రాజెక్ట్‌లో 100 గజాల ప్లాట్ కొనండి. మీ పెట్టుబడికి పదింతల రాబడి పొందండి. దేశంలోనే ఏకైక ఆర్గానిక్ ప్రాజెక్ట్, GSL వెనుక, Rjy. ✆ 91004 44555.

కొండయ్యపాలెం ఫ్లైఓవర్ జంక్షన్‌లో సుమారుగా 440 గ॥లు మరియు ఉప్పాడలో స్థలములు అమ్మకమునకు కలదు. Cont: P.A.స్వామి, ✆ 98481 07949, 99856 46888.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆ 94409 22063.

రాజమండ్రి దివాన్‌చెరువు, హైవేనుండి 4వ బిట్టు, బీజపురి లేఔట్ ముందు ఇళ్ల మధ్యలో తూర్పు స్థలం 250 గ॥ అమ్మకం. కొ: 50 45, cont: 9705004400

PLOT FOR SALE
రాజమండ్రి, వేమగిరి గ్రామంలో NH-16 కు 1 KM దూరంలో RUDA అప్రూవ్ KVR Hill View Residences లేఅవుట్‌లో East Facing 238.38 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు.
99639 99667

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 800 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు (1 లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99493 43008.

కమర్షియల్ సైట్ ఫర్ సేల్
కాకినాడ డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడునందు నేషనల్ హైవేకు ఆనుకొని 32 సెంట్లు హోటల్స్, మధ్యలో, కళ్యాణమండపములకు, హోటల్స్‌కు, షాపులకు అనువైన స్థలం అమ్మకమునకు కలదు.
8125696777

LEASE

GENERAL

Commercial Space 2000 to 12000 Sft available for Lease on ADB Road near Rajanagaram ideal for Banks, Offices & Restaurants Ph: 8121985946

రాజమండ్రి నుండి 60 కి.మీ. పరిధిలో తూర్పుగోదావరి జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం 25 సంవత్సరాల లీజుకు 45 ఎకరాల భూమి కావాలి. భూమి సమతలంగా ఉండాలి, ఉబ్బుతుబ్బులు లేకుండా ఉండాలి. లీజ్ షరతులు : ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 30,000/-, ప్రతి సంవత్సరం 3% పెరుగుదల. Call : ✆ 97036 01111, 98481 13073.

LEASE/ RENT

GENERAL

RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

కాకినాడ, సర్పవరం, ఇండస్ట్రియల్ ఏరియాలో 10,355 Sft. తూర్పు, పడమర 80 అ॥ రోడ్లు గల గొడౌన్ లీజుకు/ అద్దెకు కలదు. ✆ 98490 10546, 98491 51660.

తుని హైవేను ఆనుకొని APSRTC కాంప్లెక్స్ దగ్గర, తూర్పు ఫేసింగ్ (75x116 అ) 1000 చ॥గ॥ ఖాళీ స్థలం అద్దెకు/లీజుకు ఇవ్వబడును. Cont: 94915 51119, 94406 06672.

LEASE/ SALE

GENERAL

డెవలప్‌మెంట్/ సేల్: RJY, కోరుకొండ రోడ్ రాజా థియేటర్ దగ్గర P&T కాలనీలో 533 చ॥గ॥ E&W ఫేసింగ్ (120x40) స్థలం అమ్మకం/ డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సెల్: 70135 02081.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గరలో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగినులు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

ఖమ్మం బైరా రోడ్ Opp. Rohit TestTube Centre, G+3 Floors Hospitals, Clinics, Gold Shopsకు అనువైనది అద్దెకు కలదు. సంప్ర: 93993 28709, 98661 85050.

కాకినాడ, నియర్ డిమార్ట్, బిసైడ్ టెన్నిస్ కోర్ట్, సాయిసదన్ 403, 3 BHK విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్, W/F, అద్దెకు కలదు. ✆ 98487 05451, 99639 73495.

COMMERCIAL

TOLET
2200 sft.
Commercial Space
available in
1st & 2nd Floors
Nr. Bommuru Jn.,Rajahmundry
Call: 63040 00308

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

Dondaparthy- Main Road Facing-800 S.Ft. Space, beside Rajahmundry Cloth Shop- Sri Kanya Road, Vizag-16. Ph: 9908638169

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్‌బజార్ టౌన్‌హాల్ రోడ్‌లో Opp. శోభా హోటల్ షోరూం, 2 రోడ్స్ కార్నర్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపులు అద్దెకు కలవు. ✆ 91484 52699, 98483 76343.

TO-LET
కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) (గ్రౌండు ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు.
Cont: 88856 33989

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గొడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంకు, ఆఫీస్, కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

కాకినాడ, పల్లంరాజు నగర్, 3వ వీధి, మొదటి లెఫ్ట్‌లో 280 చ॥గ॥లలో N/F 2 BHK అటాచ్డ్ బాత్‌రూమ్స్ కప్‌బోర్డ్ కలది. ఆఫీసులకు, ఫ్యామిలీలకు అద్దెకు కలదు. ✆ 95507 49049.

రాజమండ్రి CTRI దగ్గర 1200 గజాలు ఖాళీ స్థలం గాని మీకు కావలసిన విధంగా కట్టించి కమర్షియల్‌గా అద్దెకు కలవు. ✆ 98481 81155.

LEASE / RENT
కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయి బాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ॥లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును.
Cell: 99899 22633

కాకినాడ, విద్యుత్‌నగర్, ఐడియల్ కాలేజ్ లైబ్రరీకి ఆనుకొని ఉన్న 215 చ॥గ॥ స్థలము అన్ని సౌకర్యములతో హోటల్ లేదా మెస్ నిర్వహించుకొనుటకు అద్దెకు కలదు. సెల్: 984 954 5924.

కాకినాడ, అచ్చంపేట జం॥, నియర్ MSN P.G. కాలేజ్, 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈచ్ ఫ్లోర్ 4 BHK, 5 కార్ పార్కింగ్స్ అద్దెకు కలదు. Cont: 98487 05451, 99639 73495.

కాకినాడ, సర్పవరం జంక్షన్ మెయిన్ రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంకులకు Etc. అద్దెకు కలదు. Cont: 99493 43008.

MLNC GODOWNS
ADB Road
Beside Cargil
Vadisileru Village,
Rangampet Mandal,
East Godavari Dist.
Area- 20,500 S.Ft.
16 Tyres లారీ గోడౌన్ లోపలికి వెళుతుంది.
Contact:
99518 83888
89394 63887
80560 73974

WANTED

రాజమండ్రి లో ఆఫీసు కొరకు స్పేస్ కావలెను
ప్రముఖ సంస్థ కొరకు రాజమండ్రి సిటీలో
1000 Sft - 2000 Sft
స్పేస్ కావలెను
91602 81224

APARTMENTS

Rjy, VLపురం, E/F 1 BHK ఫ్లాట్, 4th ఫ్లోర్ లిఫ్ట్ & కార్ పార్కింగ్, మున్సిపల్ వాటర్ గలది అద్దెకు ఇవ్వబడును. ✆ 88977 98417.

JOBS

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male counselors, cashier cum computer operators and administrative staff qualification any degree, age limit: 25 to 45 years. Salary upto: 20,000/- working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Crown Technology Software training & placement degree, B.tech any Sal: 30-60k. ✆ 9573884429.

WANTED
ఆఖరి అవకాశం
రాజమండ్రి సిటీ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Exam లేకుండా, నేరుగా ఇంటర్వ్యూతో ONROLE జాబ్. Qul: ఇంటర్ ఆపైన, జీతం: 25,000 + PF + HI + LI.
73964 43330

Receptionist Wanted at Rajahmundry. Degree with Computer Knowledge communication skills English @ 99854 85166 Kavala Consultancy.

Req. DTP Operator with Min. Knowledge in Telugu Typing. Con: DM Metals, Rjy. ✆ 85558 64225, 91543 47171.

WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+Accomodation. Qual: Any Degree. 63024 84206..

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

WANTED Female Tele callers for Business Loans DSA @ Kakinada. Contact Cell: 86398 73854.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

Vijayawada based IT Company hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 88858 58555.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

సేల్స్‌మెన్/ సేల్స్‌వుమెన్ కనీసం 1 సం॥ అనుభవం కల్గి, వయసు 40 సం॥ లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్ రోడ్ అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ 9848180136.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ సోలార్ సంస్థ నందు కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు ప్రమోటర్స్ కావలెను. Cell: 95608 58684, bandaruenergies@gmail.com

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- + డైలీ రూ.100/-. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

WANTED
Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling
Panel Boards, Packing Machine Drives and Transformers
SIVA SHAKTHI SOAP WORKS
Kakinada-Contact:
94408 05482, 94406 26012

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా, కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతి, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

ప్రముఖ మినీ ఇండస్ట్రీ నందు మంచి అనుభవంగల మార్కెటింగ్ స్టాఫ్ & ఫోటోషాప్, కోరల్డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. ✆ 62814 11170/ 92467 84150.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రికల్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం లభించును. LIC Building దగ్గర, మోరంపూడి. Ph: 800 888 4256.

ప్రముఖ సంస్థకు RJY బ్రాంచ్‌కి Age: 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు (Managers, Rtd. Govt. Teacher, Bank, Private Employ's), Marketing ఎగ్జిక్యూటివ్, గృహిణులు అర్హులు. (డిగ్రీ), (10K + Incentive, T&C Apply). ✆ 96663 69203, 93980 33529.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన MNC Life Insurance కంపెనీలో పనిచేయుటకు అడ్వైజర్స్ / లీడర్స్ కావలెను. పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్. నో టార్గెట్స్. ✆ 98488 70106, 93922 07498.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 99494 58888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

WANTED
We are Looking to Hire Qualified Professionals for the Following Positions with a Minimum of 2 years Experience.
1. Architect - B.Arch.,
2. Quantity Assessor - B. Tech(Civil)
3. Manager - MBA or MCA
Interested candidates may apply with their updated resumes at
anooassociates@gmail.com
SRI ANOO ASSOCIATES
Flat No.101, D.No.2-27-23, Srinagar, Kakinada

రాజమండ్రిలో ఇండస్ట్రియల్ అనుభవం గల సివిల్ సూపర్‌వైజర్ కావలెను. బిటెక్ లేదా డిప్లమో చేసి ఉండాలి. లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. ఫోన్ నెం. 94403 23925 (వాట్సప్ మెసేజ్ మాత్రమే).

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

రాజమండ్రి దానవాయిపేట, డా|| స్మైల్ & స్టార్ కిడ్స్ డెంటల్ క్లినిక్‌నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. జీతం: 7,500-8,500. Cont: 93333 34337.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఈ క్రింది బ్రాంచిల నందు పనిచేయుటకు రికవరీ/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ లేదా ఇంటర్ పాస్, 30 సం||లోపు పురుషులు కావలెను. బ్రాంచీలు: అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, రావులపాలెం, మల్కిపురం. కాంటాక్ట్: 99485 19436, 99891 00697.

రాజమండ్రి ప్రముఖ ఫోర్స్ మోటర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్ & హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 98854 38444.

రాజమండ్రిలో పాత బ్యాటరీల షాపులో పనిచేయుటకు Tata Ace మరియు గూడ్స్ ఆటో నడుపుటలో అనుభవము ఉన్న డ్రైవర్ కమ్ హెల్పర్ కావలెను. లైసెన్స్ ఉండవలెను. ✆ 98482 34455.

ద్వారకాతిరుమల మండలం తిరుమలాపురంలో కోళ్ళ ఫారమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. సంప్ర॥ 98481 18991.

కాకినాడ, భానుగుడి జంక్షన్ ప్రముఖ MNC 8 am to 12 pm పార్ట్ టైమ్ పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & టెలీకాలర్స్‌గా పనిచేయుటకు ఫిమేల్ కావలెను. జీతం: 4 నుండి 5 వేలు. Cont: 99 8815 77 88.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్ డిప్లొమా, B.Tech మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24K Age : 21 to 25 సం॥లోపు, రూం ఫ్రీ. ✆ 8179530249.

ఆఫీస్ అసిస్టెంట్ కావలెను (Female). కడియపులంకలో ప్రముఖ నర్సరీ ఆఫీస్‌లో పనిచేయుటకు డేటా ఎంట్రీ వచ్చిన మహిళా అభ్యర్థినులు కావలెను. Cell: 94403 40141.

మీరు ఇంటివద్దనే ఉంటూ, చదువుతో సంబంధం లేకుండా పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ జాబ్ చేసుకునే అవకాశం. నెలకి 20,000/- నుండి 30,000/- వరకు సంపాదించుకునే అవకాశం. ఫోన్ నెంబర్: 6302 992 009.

సురక్ష హోమియో హాస్పిటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు 10th/ Inter/ Degree చదివిన స్త్రీ అభ్యర్థి వెం|| సంప్రదించండి. ఆకర్షణీయమైన జీతం. భానుగుడి, కాకినాడ. ✆ 98485 67073.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 96662 42777.

ప్రముఖ డెంటల్ హాస్పిటల్ నందు కంప్యూటర్ అనుభవం కలిగిన Male & Female మరియు Staff Female కావలెను. సెల్: 95029 13468.

FACULTY/ TEACHERS

WANTED HINDI Teacher to teach 1 to 10th Classes. Sumanjali School, Kkd. ✆ 73967 10651, 90309 99898.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 90595 83195.

EENADU
for Advertisement
Contact:
8008597607

More Classifieds on Page No: 10

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

* 2025, మే 8న భారత్ ఏ దేశంతో కలిసి 'సెప' (CEPA – కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్) కోసం అధికారికంగా చర్చలను ప్రారంభించింది? (2025, ఏప్రిల్‌లో ఈ దేశ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత పర్యటన నేపథ్యంలో సెప కార్యరూపం దాల్చింది.)
జ: చిలీ
* అధికారిక గణాంకాల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు స్థాయిలో ఎంత మొత్తం మేర లాభాన్ని నమోదు చేశాయి? (2023–24 ఆర్థిక సంవత్సరం కంటే ఇది 26 శాతం అధికం. మొత్తం ఆదాయంలో 40 శాతం కంటే ఎక్కువ వాటాను ఎస్‌బీఐ నమోదు చేసింది.)
జ: రూ.1.78 లక్షల కోట్లు
* స్నో లెపర్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ ఇన్ ఇండియా (ఎస్‌పీఏఐ) తాజా గణాంకాల ప్రకారం దేశంలోనే అత్యధికంగా లద్దాఖ్‌లో మొత్తం ఎన్ని మంచు చిరుతలు ఉన్నాయి?
జ: 477 (దేశంలోని మొత్తం మంచు చిరుతల్లో ఇది 33 శాతం.)

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ

https://pratibha.eenadu.net • https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

గాలుల కదలికలకు మూలం!

జనరల్ స్టడీస్
ప్రపంచ భూగోళ శాస్త్రం

చుట్టూ ఆవరించి ఉన్న వాతావరణం బరువుతో భూమిపై ఒత్తిడి ఏర్పడుతుంది. అది ఉష్ణోగ్రత, ఎత్తు, నీటిఆవిరి తదితర కారకాలతో ప్రభావితమవుతుంది. దానినే 'వాతావరణ పీడనం' అంటారు. దీనివల్ల గాలి వీస్తుంది, గాలి తీవ్రత నిర్ణయమవుతుంది, అందరూ శ్వాస పీల్చగలుగుతున్నారు. భూమిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా వాతావరణం ఉండటంతో పీడనం కూడా రకరకాలుగా మారుతుంది. వాతావరణ స్థితిగతులను నిర్దేశించే ఈ కీలకాంశంపై పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. పీడనానికి సూత్రం కారణాలు, పీడన ప్రవణత, కొరియాలిస్ శక్తి ప్రభావాలతోపాటు పలు భూస్వరూపాలు, వాతావరణ పరిస్థితులు ఒకే తీరులో ఉండే వేర్వేరు ప్రాంతాలను సూచించే ఊహారేఖల గురించి తెలుసుకోవాలి.

వాతావరణ పీడనం

భూమి ఉపరితలంపై ఒక నిర్దిష్ట స్థానంపైన ఉన్న గాలి బరువునే 'వాతావరణ పీడనం' అంటారు. ఇది భూవాతావరణంపై గల నిలువైన గాలి స్తంభాన్ని సూచిస్తుంది. బారోమీటర్ ఉపయోగించి ఈ పీడనాన్ని కొలవచ్చు. అందుకే 'బారోమెట్రిక్ పీడనం' అని కూడా పిలుస్తారు. మిల్లీబార్లు లేదా కిలోపాస్కల్స్ ఈ పీడనాన్ని కొలిచే యూనిట్లు. వాతావరణ పీడనం వివిధ ఎత్తుల్లో మారుతుంటుంది. సముద్ర మట్టంలో పీడనం ఎక్కువగా ఉంటుంది. ఎత్తు పెరిగే కొద్దీ తగ్గుతుంది. గాలి అణువులు వాటి పైన ఉన్న గాలి బరువుతో పరిమితం చేయబడటం వల్ల సముద్ర మట్టంలో గాలి భారీగా ఉంటుంది. గాలి అణువులు భూమి ఉపరితలం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఎక్కువ స్థలం ద్వారా వేరు కావడంతో గాలి తేలికగా మారుతుంది. గాలి బరువు తగ్గిపోవడంతో పీడనం తగ్గుతుంది. సముద్రమట్టం వద్ద గాలి పీడనం దాదాపు 1,000 మిల్లీబార్లు (100 కిలోపాస్కల్స్) ఉంటుంది. అదే 29,032 అడుగుల (8.85 కి.మీ.) ఎత్తున్న ఎవరెస్ట్ శిఖరంపై దాదాపు 300 మిల్లీబార్లకు తగ్గుతుంది. 31 మైళ్ల (50 కి.మీ.) ఎత్తులో గాలి చాలా సన్నగా ఉండి, కేవలం ఒక మిల్లీబార్ (0.1 కిలోపాస్కల్) ఒత్తిడి కలిగిస్తుంది. వాతావరణ పీడనం 5,000 అడుగుల (1,500 మీ.) వద్ద తక్కువగా ఉంటుంది. సృష్టిలో ప్రతి వస్తువుకు కొంత బరువు ఉన్నట్లు.. భూవాతావరణానికి 56,000 కోట్ల టన్నుల బరువు ఉందని శాస్త్రవేత్తల అంచనా.

వాతావరణ పీడనానికి కారణాలు: భూ ఉపరితలంపైన ఉన్న వాతావరణ వాయువులపై గ్రహం గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఏర్పడుతుంది. గాలి వేగం, ఉష్ణోగ్రత-ప్రేరిత సాంద్రత వైవిధ్యాలు, కూర్పు, మార్పులు లాంటి స్థానిక కారకాల మాదిరిగానే గ్రహ భ్రమణం కూడా దీనిని ప్రభావితం చేస్తుంది. సూర్యుడి అసమాన వేడి భూమి వాతావరణ పీడనంలో వైవిధ్యాలను సృష్టిస్తుంది. అధిక పీడనం ఉన్న ప్రాంతాల నుంచి అల్పపీడనం ఉన్న ప్రాంతాలకు గాలి కదులుతున్నప్పుడు, ఈ పీడన వైవిధ్యాలు వాతావరణ కదలికను ప్రభావితం చేస్తాయి. ఫలితంగా గాలి వస్తుంది. వాతావరణ శాస్త్రవేత్తలు రాబోయే వాతావరణ మార్పులకు సూచికగా పీడనంలో మార్పులను పర్యవేక్షిస్తారు. పీడనం తగ్గడం అంటే సాధారణంగా చెడు వాతావరణం సమీపిస్తోందని అర్థం. పెరుగుతున్న పీడనం.. తరచుగా పరిశుభ్రమైన వాతావరణం రావడం లేదా కొనసాగడాన్ని సూచిస్తుంది.

గాలికి బరువు

* గాలికి బరువు ఉంటుందని మొదటగా నిరూపించిన శాస్త్రవేత్త గెలీలియో.
* సమాన పీడనం ఉన్న ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను 'ఐసోబార్స్' అంటారు.
* వాయువు పీడనాన్ని కొలిచే పరికరం 'మానోమీటర్'.
* వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరం - బారామితి/బారోమీటర్. దీనిని రూపొందించిన శాస్త్రవేత్త - ఎవాంజెలిస్టా టారిసెల్లి.
* బారామితిలో పాదరస మట్టం ఆకస్మాత్తుగా తగ్గడం తుపాను రాకను తెలియజేస్తుంది.
* బారామితిలో పాదరస మట్టం పెరగడం ప్రశాంత వాతావరణాన్ని సూచిస్తుంది.
* పీడనానికి ప్రమాణాలు - మి.మీ./సెం.మీ. లేదా మిల్లీ బార్/ పాస్కల్.
* సముద్ర మట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం 76 సెం.మీ. లేదా 760 మి.మీ. లేదా 1013.25 మిల్లీబార్లు.
* ప్రపంచంలో నమోదైన అత్యధిక పీడనం 1083.3 మిల్లీ బార్లు (సైబీరియాలోని అగాటా), అత్యల్ప పీడనం 870 మిల్లీ బార్లు (మిరియానా దీవుల్లోని టుఫ్ అని పిలిచే చక్రవాత కేంద్రం).

పీడనాన్ని ప్రభావితం చేసే అంశాలు

1) **ఉష్ణోగ్రత:** ఏదైనా భౌగోళిక ప్రాంతంలో వాయు ఘనపరిమాణం స్థిరంగా ఉన్నప్పుడు ఆ ప్రాంత వాతావరణ పీడనం.. ఉష్ణోగ్రతకు విలోమ సంబంధంలో ఉంటుంది (బాయిల్స్ నియమం). అంటే ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ వాతావరణ గాలి వేడెక్కి వ్యాకోచించడం వల్ల దాని సాంద్రత తగ్గి పైకి సంవహనం చెందుతుంది. దీనివల్ల ఆ ప్రాంతంలో వాతావరణ పీడనం తగ్గుతుంది. అదేవిధంగా ఉష్ణోగ్రత తగ్గేకొద్దీ వాతావరణంలోని గాలి చల్లగామారి సంకోచించడం వల్ల దాని సాంద్రత పెరిగి అది ఆ ప్రాంతంలో నిమజ్జనం చెంది అక్కడ పీడనం పెరుగుతుంది.

2) **భూభాగాల ఎత్తు:** ఏదైనా భౌగోళిక ప్రాంతంలో ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటే అక్కడి వాతావరణ పీడనం.. భూభాగం ఎత్తుకు విలోమసంబంధంలో ఉంటుంది (ఛార్లెస్ నియమం). అంటే సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. కారణం భూఉపరితలం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ భూవాతావరణం తేలికైన వాయువులతో ఏర్పడి ఉండటం. అంటే ఆక్సిజన్ సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ తగ్గుతుంది.

3) **వాతావరణంలోని నీటిఆవిరి:** పొడిగాలి బరువుతో పోలిస్తే తడిగాలి బరువు తక్కువ. పొడిగాలి ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో వాతావరణ పీడనం అధికంగా, తడిగాలి ఉన్న చోట పీడనం అల్పంగా ఉంటుంది.

ఈ మూడు వాతావరణ అంశాలన్నీ భౌగోళిక ప్రాంతాల్లో ఒకేవిధంగా లేకపోవడంతో భూమిపై కొన్ని ప్రదేశాల్లో అధిక పీడన ప్రాంతాలు, మరికొన్ని ప్రదేశాల్లో అల్పపీడన ప్రాంతాలు ఏర్పడి ఉన్నాయి. వీటినే 'పీడన మేఖలలు' అంటారు.

ప్రపంచ పీడన మేఖలలు

ఎ) **భూమధ్యరేఖ అల్పపీడన మేఖల:** భూమధ్య రేఖకు ఇరువైపుల్లో 0°-5° లేదా 10° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'భూమధ్యరేఖ అల్పపీడన మేఖల' అంటారు. దీనినే 'ప్రశాంత మండలం'/'డోల్డ్రమ్స్' అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో గాలి వేడెక్కి, వ్యాకోచం చెంది ఊర్ధ్వముఖంగా సంవహనం చెందడం వల్ల అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ మేఖలలో జరిగే అధిక సంవహన ప్రక్రియ వల్ల ప్రతిరోజూ సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడి తక్కువ సమయంలో అధిక పరిమాణంలో వర్షపాతం సంభవిస్తుంది.

బి) **ఉప అయనరేఖ అధిక పీడన మేఖల:** 25°-35°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'ఉప అయనరేఖ అధిక పీడన మేఖలలు' అంటారు. భూమధ్యరేఖ ప్రాంతంలో వేడెక్కి పైకి లేచిన గాలులు కొరియాలిస్ ప్రభావం వల్ల 26°-35°ల అక్షాంశాల మధ్య నిమజ్జనమవుతాయి. అందుకే ఈ ప్రాంతంలో అధిక పీడనం ఏర్పడుతుంది. నిమజ్జనం చెందే గాలులే వ్యాపార పవనాలకు మూలాధారం. ఉప అయన రేఖ అక్షాంశాలనే 'అశ్వ అక్షాంశాలు' అంటారు.



కొరియాలిస్ శక్తి ప్రభావం

భూమి ఉపరితలంపై కదిలే వస్తువులు భూభ్రమణంతో ప్రభావితమవుతాయి. దాంతో అవి స్వేచ్ఛగా సరళ మార్గంలో ప్రయాణించవు. అవి ఉత్తర అర్ధ గోళంలో కుడివైపునకు, దక్షిణ అర్ధ గోళంలో ఎడమవైపునకు కదులుతాయి. ఉపరితలం, వాహనం టైరు మధ్య ఘర్షణ లేకపోతే, ఉత్తర అర్ధగోళంలో గంటకు 95కి.మీ. వేగంతో ప్రయాణించే కారు మార్గం కుడి వైపునకు కదులుతుంది. ఈ ధోరణిని 'కొరియాలిస్ ఎఫెక్ట్' అంటారు. కొరియాలిస్ అనే శాస్త్రవేత్త దీన్ని కనుక్కున్నారు. అందుకే రాకెట్ ప్రయోగ ప్రదేశాలు ఎక్కువగా తూర్పు తీరం వెంట కనిపిస్తాయి.



సి) **ఉపధ్రువ అల్పపీడన మేఖల:** 45°- 65°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య భౌగోళిక ప్రాంతాలనే 'ఉపధ్రువ అల్పపీడన మేఖలలు' అంటారు. కారణం భూభ్రమణం వల్ల పుట్టే అపకేంద్ర బలాలు అంటే భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపునకు వెళ్లేకొద్దీ భూమి కోణీయ ద్రవ్యవేగం పెరగడం వల్ల గాలులు ఉన్నత అక్షాంశాల నుంచి కోణీయ వేగం తక్కువగా ఉన్న భూమధ్యరేఖ వైపు పయనించి ఉపధ్రువ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడుతుంది.

డి) **ధ్రువ అధిక పీడన మేఖల:** 75°-90°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే ధ్రువ అధికపీడన మేఖలలు అంటారు.

* ఈ ప్రాంతంలో సూర్యకిరణాలు ఏటవాలుగా ప్రసరించడం వల్ల అల్ప ఉష్ణోగ్రత కారణంగా అధికపీడనం ఏర్పడుతుంది. దీనిఫలితంగా ఈ ప్రాంతంలో గాలులు చల్లగామారి, బరువెక్కి నిమజ్జనం చెందుతాయి.
* భూమధ్యరేఖ అల్పపీడన మేఖల, ధ్రువ అధిక పీడన మేఖలలు ఉష్ణోగ్రతలో మార్పు వల్ల ఏర్పడుతుండగా; ఉప అయనరేఖ అధికపీడన మేఖల, ఉపధ్రువ అల్పపీడన మేఖలలు కొరియాలిస్ ప్రభావం వల్ల ఏర్పడుతున్నాయి.
* భూమిపై ఒకే వాతావరణ పీడనం ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహా రేఖలను 'సమభార రేఖలు' (ఐసోబార్స్) అని పిలుస్తారు. వీటిని గీసేటప్పుడు పీడనంలో కలిగే మార్పులను సముద్ర మట్టానికి సవరించి లెక్కించాల్సి ఉంటుంది.

పీడన ప్రవణత

ప్రమాణ క్షితిజ సమాంతరంలో పీడనంలో కలిగే మార్పు రేటును 'పీడన ప్రవణత' అంటారు. పీడన ప్రవణత రేఖ, సమభార రేఖలకు లంబంగా ఉంటుంది.



* పటంలో A నుంచి B వరకు పీడన ప్రవణత ఎక్కువగా, C నుంచి D వరకు తక్కువగా ఉంది.
* ఏ భౌగోళిక ప్రాంతంలో పీడన ప్రవణత రేటు అధికంగా ఉంటుందో ఆ ప్రాంతంలో పవనాల వేగం ఎక్కువగానూ; పీడన ప్రవణత రేటు తక్కువగా ఉన్నచోట పవనాల వేగం తక్కువగా ఉంటుంది.

రచయిత: సక్కరి జయకర్

EENADU Classifieds
JOBS
DRIVERS
కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హత తో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667
TOURS AND TRAVELS
దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర: జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది: 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504
నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధర తక్కువ.. గిరాకీ ఎక్కువ

యానాంలో మరో 12 పెట్రోల్ బంకులు

యానాం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే యానాంలో మద్యం, పెట్రోలు తక్కువ ధరలకు లభిస్తాయి. పెట్రోల్, డీజిల్ వినియోగం పెరుగుతుండటంతో యానాంలో మరో 12 బంకుల ఏర్పాటుకు ప్రభుత్వం ఇటీవల చర్యలు చేపట్టింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి మద్యం, డీజిల్, పెట్రోలు ద్వారా వచ్చే పన్నులే ప్రధాన ఆదాయ వనరు. ఆదాయం పెంచుకునేందుకు మార్గాల్ని అన్వేషిస్తున్న పుదుచ్చేరి ప్రభుత్వం కేంద్రం సహకారంతో పెట్రోలు బంకులను, మద్యం తయారీ, రిటైల్ దుకాణాల కేటాయింపులపై కొద్దికాలంగా దృష్టి పెట్టింది. తాజాగా 12 పెట్రోలు, డీజిల్ బంకుల ఏర్పాటుకు అర్హతల ప్రాతిపదికన నిర్వాహకుల్ని ఎంపిక చేసింది. దీనితో ఐవోసీఎల్ - 6, బీపీసీఎల్ -3, హెచ్‌పీసీఎల్- 2, జాతీయ రహదారిలో మరో కంపెనీ బంకు ఏర్పాటు కానున్నాయి.

ఇప్పటికే 15..

70వేల జనాభా ఉన్న యానాంలో ఇప్పటికే 15 పెట్రోలు బంకులు ఉన్నాయి. వివిధ కేటగిరీలకు చెందిన 18వేల వాహనాలు ఇక్కడున్నాయి. జాతీయ రహదారి మార్గంలో కోనసీమ, కాకినాడ నుంచి, రామచంద్రపురం వైపు నుంచి అసంఖ్యాకమైన వాహనాలతో పెట్రోల్, డీజిల్ కోసం యానాం వస్తున్నారు. ఇక్కడి బంకుల నుంచి పెట్రోల్, డీజిల్‌ను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కొందరు వ్యాపారం చేస్తున్నారు.

రూ.14 వరకు తేడా

యానాంలో లీటరు డీజిల్ ధర రూ. 86, పెట్రోలు రూ. 96. ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్- 97.81, పెట్రోలు- 110.05. వరుసగా రూ. 11, రూ. 14 వ్యత్యాసం ఉండటంతో ఇక్కడ కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. యానాం పురపాలక సంఘం పరిధిలోని జాతీయ రహదారి, ఏటిగట్టు మార్గాలలోనే బంకుల ఏర్పాటుకు ఆయా చమురు సంస్థలు దరఖాస్తులు కోరగా 80మంది దరఖాస్తు చేశారు. వీరిలో లాటరీ పద్ధతిలో 11 మందిని నిర్వాహకుల్ని ఎంపిక చేశారు. దరఖాస్తుదారులకు నిర్దేశించిన ప్రాంతాల్లో బంకుల ఏర్పాటు నిమిత్తం రెవెన్యూ, మున్సిపాలిటీ, టౌన్‌ప్లానింగ్, విద్యుత్, అగ్నిమాపకశాఖలు ఎన్‌వోసీలు ఇస్తే ఈ ఏడాదిలోగా కొత్త బంకులు మొదలవుతాయి. యానాంలో వాహనాల టైర్లలో గాలి నింపేందుకు బంకుల్లో సరైన ఏర్పాట్లు లేవు. ఎన్ని ఫిర్యాదులు చేసినా స్థానిక అధికారులు స్పందించని పరిస్థితి.

యానాంలో పెట్రోలు బంకులు

ఒరిగిన విద్యుత్తు స్తంభాలు

రామరాజులంక పెదతిప్ప గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఏటిగట్టుపై విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. గట్టిగా గాలి వీస్తే పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్తు ఏఈ బి.ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా, స్తంభాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, మలికిపురం

వరద వేళ.. గోదారిలో ప్రమాద ప్రయాణం

న్యూస్‌టుడే, పి.గన్నవరం : లంకగ్రామాల వారు వివిధ పనుల నిమిత్తం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు బయటి ప్రాంతాలకు వెళ్లాలంటే పడవలే శరణ్యం. సాయంత్రం 6 గంటల తరవాత రేవుల్లో ప్రయాణాలు నిలిపివేయాలని అధికారులు చెబుతున్నా ఆగడం లేదు. పనులు ముగించుకుని వచ్చేసరికి సాయంత్రం ఆరు దాటిపోతోంది. బస్సుల్లో రేవుల వద్దకు చేరుకునేసరికి చీకటి పడుతోంది. ప్రస్తుతం వరద ఉద్ధృతితో రాత్రివేళల్లో ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు చేరడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రేవులు తెలిసేలా రెండువైపులా కాంతిమంతమైన సోలార్ దీపాలు ఏర్పాటుచేయాలి. పడవలకు కూడా సోలార్ దీపాలు అమర్చితే రాత్రి సమయంలో ఇబ్బంది ఉండదు. రాత్రివేళ ఎవరైనా అనారోగ్యానికి గురయితే పడవల్లోనే రేవులు దాటించాల్సి ఉన్న పరిస్థితుల్లో విద్యుత్తు దీపాలు లేకపోవటంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని అనగార్లంక, పెదమల్లంక, మర్రిమూల, అయోధ్యలంక రేవుల్లో లైఫ్‌జాకెట్లు, వరద రక్షణ పరికరాలు ఉంచాలని కోరుతున్నారు. ఇంకా లైఫ్‌జాకెట్లు ఇవ్వలేదని మర్రిమూలరేవులో మరపడవ తిప్పుతున్న కె.ఆంజనేయులు తెలిపారు.

నడిగాడిరేవులో పడవ ఎక్కిన ప్రయాణికులు

అరుణాచలంలో 116 సార్లు గిరిప్రదక్షిణలు

విశ్రాంత అధికారి కేశవవర్మ ఘనత

యానాం, న్యూస్‌టుడే: తమిళనాడులోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం అరుణాచలంలో 116 గిరి ప్రదక్షిణాలు చేసి యానాంకు చెందిన కాకర్లపూడి కేశవవర్మ ఘనత సాధించారు. విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి అయిన ఆయన 2023 నుంచి ఇప్పటి వరకు 116 గిరి ప్రదక్షిణలు పూర్తి చేశారు. 2021లో కాకినాడ కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదవీ విరమణ చేసిన కేశవవర్మ మంచి చిత్రకారుడు, రంగస్థల కళాకారుడు. పదవీ విరమణ సమయంలో తన గురువు సలాది గంగరాజు బహుమతిగా ఇచ్చిన భగవద్గీత చదవడం ప్రారంభించి భక్తిమార్గం వైపు అడుగులు వేశారు. 2023 ఆరంభంలో అరుణాచలం మొదటిసారి వెళ్లి 14.5 కి.మీ.ల గిరి ప్రదక్షిణ చేశారు. తర్వాత వెళ్లిన ప్రతిసారీ రెండుమూడుసార్లు ప్రదక్షిణ చేయడం ఆయనకు అలవాటుగా మారిపోయింది. శనివారం నాటికి 116 ప్రదక్షిణలు పూర్తి చేశారు.

సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొందరు వార్డు, సచివాలయ మహిళా పోలీసులు కాకినాడలోని ఎస్పీ కార్యాలయానికి వచ్చి బదిలీల ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. సరిగా చేపట్టాలని కోరుతూ ఏఎస్పీ భాస్కరరావును కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో ఎవరికీ న్యాయం జరగలేదన్నారు. సీనియారిటీ జాబితాను ప్రదర్శించలేదని, కౌన్సెలింగ్ ఇప్పటివరకూ నిర్వహించలేదన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ఆప్షన్‌లను పరిగణనలోకి తీసుకోకుండా, దూరపు ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బదిలీల్లో ఎక్కడా స్పౌజ్ కేటగిరీ, సీనియారిటీ జాబితా, మెడికల్ గ్రౌండ్స్‌ను పట్టించుకోలేదన్నారు. కొందరికి సొంత మండలాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. సీనియారిటీ లిస్ట్ విడుదల చేసి, కచ్చితమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎస్పీకి వినతి ఇచ్చేందుకు వచ్చిన మహిళా పోలీసులు

బెంగళూరు నుంచి బెజవాడ

• మాదకద్రవ్యాల రవాణా ముఠా గుట్టురట్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న మెత్

విజయవాడ, న్యూస్‌టుడే: బెంగళూరు నుంచి విజయవాడకు మెథాంఫేటమిన్ (మెత్) అనే మాదకద్రవ్యాన్ని తీసుకువచ్చిన ముగ్గురు యువకులను అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి 5.2 గ్రాముల సరకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నందమూరి నగర్ తోటవారివీధి 9వ లైనులో అనుమానాస్పదంగా తిరుగుతున్న అంబాపురానికి చెందిన శివకుమార్ కౌశిక్ (21), హైదరాబాద్‌కు చెందిన దేశబోయిన ఆకాష్ (23), కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన గౌర శ్రీరాం వెంకటమణికంఠ (24)లను అదుపులోకి తీసుకుని విచారించడంతో ఇది వెలుగుచూసింది.

ఇంజినీరింగ్ చదివి..

ఆకాష్, వెంకట మణికంఠలు 2023-24లో ఇంజినీరింగ్ చదివారు. ఆకాష్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మణికంఠ కొన్ని సబ్జెక్ట్‌ల్లో ఫెయిల్ అవ్వడంతో విజయవాడలో ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. అప్పుడప్పుడు బెంగళూరు వెళ్లేవాడని పోలీసులు గుర్తించారు. అక్కడ పబ్‌లో పరిచయమైన వ్యక్తి నుంచి మెత్ తెచ్చి విజయవాడలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలా 5.2 గ్రాముల తీసుకొచ్చాడు. ఇందులో అర గ్రాము ఆకాశ్ కొనుగోలు చేశాడు. వీరిద్దరికీ పరిచయమున్న కౌశిక్ కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డాడు. వీరంతా కలిసి ఇతరులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. మణికంఠ బెంగళూరు నుంచి మెత్ తెచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. ఎక్కడి నుంచి తీసుకువచ్చాడో వివరాలు సేకరిస్తున్నారు. అతడి చరవాణిలో కీలకమైన సమాచారం దొరికింది. దీని ప్రకారం బెంగళూరు కేంద్రంగా పెద్ద ముఠానే దందా కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. అక్కడి ముఠాతో మణికంఠకు ఏమైనా సంబంధం ఉందా? అనే దానిపై విచారణ చేపట్టారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్‌చేసుకోవచ్చు. ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్నవారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

• మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చందన స్వరూపం.. వెంకన్న దర్శనం

అంబాజీపేటలోని భూసమేత వేంకటేశ్వర స్వామి వారిని శనివారం గంధంతో అలంకరించారు. స్థానిక భక్తుల సహకారంతో విగ్రహాన్ని అలంకరించినట్లు అర్చకుడు పాణింగపల్లి నర్సిబాబు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

స్వామివారి చిత్రపటం బహూకరణ

నిత్యాన్నదాన పథకానికి వితరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన ఉయ్యూరు వీరవెంకట సుబ్బారావు రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ పర్యవేక్షకుడు కర్రి శ్రీనివాసరాజుకు శనివారం అందించారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు.

ఆటో డ్రైవర్లు నేరస్థుల సమాచారం ఇవ్వాలి

యానాం, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాలకు పాల్పడే నేరస్థులు అనుమానం రాకుండా ఆటోల్లో ప్రయాణించే అవకాశం ఉందని, అలాంటి వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని యానాం ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు కోరారు. శనివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు, యజమానులతో వివిధ అంశాల గురించి మాట్లాడారు. ఎక్కువ మంది ప్రయాణికుల్ని తీసుకెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల రవాణా గురించి తప్పనిసరిగా తెలియజేయాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం విత్తనాలవారి కాలువగట్టు రోడ్డు దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది.
- శ్రీనివాస్, స్థానికుడు

సమస్య: కాలేజీరోడ్డులో చుట్టుపక్కల వారు చెత్త పడేస్తున్నారు. తొలగించేలా చర్యలు తీసుకోవాలి.
- రమేష్, వ్యాపారి

సమస్య: మున్సిపల్ సర్క్యులర్‌బజార్ ఎదురుగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటిని ఆవులు, ఆబోతులు తినేస్తున్నాయి. వాటిని తొలగించాలి.
- బుజ్జి, వ్యాపారి

పరిష్కారం: విత్తనాలవారి కాలువగట్టు రోడ్డు, కాలేజీరోడ్డులో చెత్త, వై జంక్షన్‌లో పిచ్చిమొక్కల సమస్యలు తెలుపగా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. సర్క్యులర్ బజార్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

స్పందనకు వందనం

ఆట వస్తువులు ఏవీ..?

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇదీ పరిస్థితి

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు వివరాలు	
అంగన్‌వాడీ కేంద్రాలు	235
0-6 నెలల పిల్లలు	1093
6 నెలలు-3 ఏళ్ల పిల్లలు	6011
3-6 ఏళ్ల పిల్లలు	497

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఆట పాటలతో చక్కగా సాగాల్సిన బాలబాలికల ఆసౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కేంద్రాలకు ఆట పరికరాలు సరఫరా చేయకపోవడంతో చిన్నారులు ఆటలాడుకునే పరిస్థితి లేక ఆటపాటలకు దూరమవుతున్నారు. గత ఏడాది కేంద్రాలకు అందించిన ఆట వస్తువులు చాలా వరకు పాడైపోవడంతో కేవలం పుస్తకాలతోనే విద్య బోధన జరుగుతోంది. ప్రథమ చికిత్స కిట్లు సైతం లేవు.

అమలాపురం మండలం ఈదరపల్లిలో పుస్తకాల్లోని బొమ్మలు చూస్తున్న చిన్నారులు

క్రీడలకు దూరమవుతున్న చిన్నారులు

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అమలాపురం గ్రామీణం, అమలాపురం పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలున్నాయి. వీటి పరిధిలో 235 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. గతేడాది అందించిన ఆట వస్తువుల్లో కొన్ని మాత్రమే ఉన్నాయి. ఈ కారణంగా కొందరు చిన్నారులు కేంద్రాలకు వచ్చేందుకు ఇష్టపడటం లేదనే వాదన ఉంది. 98 కేంద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. అలాంటి చోట్ల మైదానాలు లేకపోవడంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు.

గాయమైతే.. పరుగులే..

ఈ కేంద్రాల్లో చిన్నారులకు చిన్నపాటి గాయాలైనా సంబంధిత వెల్‌నెస్ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. గతంలో ప్రథమ చికిత్స కిట్లు అందించారు. వాటిలో మందులకు గడువు తీరడంతో వినియోగించని పరిస్థితి ఏర్పడింది. కొందరు చొరవ తీసుకుని వెల్‌నెస్ కేంద్రాల నుంచి ముందుగానే మందులు తీసుకొస్తున్నారు. మరికొందరు మాత్రం చిన్నారులకు గాయాలైనప్పుడు మాత్రమే స్పందిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. కొత్త విద్యా సంవత్సరంలో త్వరితగతిన వీటిని అందిస్తే చిన్నారులకు ఇబ్బందులు తప్పుతాయి.

ఈ ఏడాదికి ఇంకా రావాల్సి ఉంది

ఈ విద్యా సంవత్సరంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు, పుస్తకాలు, ఇండక్షన్ స్టవ్‌లు అందించాం. వీటితోపాటు ప్రాజెక్టు పరిధిలోని అమలాపురం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలకు 43 టీవీలు వచ్చాయి. వాటిని ఆయా కేంద్రాలకు అందించాం. ఆట వస్తువులు రావాల్సి ఉంది. ప్రథమ చికిత్స కిట్లలో గడువు మీరిన మందులుంటే వాడొద్దని చెప్పాం. త్వరలోనే ఆ కిట్లు వస్తాయి.
- వై.కనకదుర్గా రమాదేవి, సీడీపీవో, అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సురేష్‌బాబు

సమావేశాలతో విద్యాభివృద్ధికి బాటలు

కాట్రేనికోన: చెయ్యేరులోని శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో 2025-26 బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ శనివారం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశం తల్లిదండ్రులు, గురువుల మధ్య విద్యా సంబంధిత బంధాన్ని బలపరుస్తుందన్నారు. విద్యార్థి అభ్యాసం, ప్రవర్తన, ప్రగతి విషయాలు చర్చించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో భాగస్వాములవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తల్లిదండ్రులతో వివిధ అంశాలపై చర్చించారు. వాసుదేవరావు, బి.రత్నరాజు, రవికుమార్, వెంకట్, బాపిరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం కాటన్‌రోడ్డులో వృద్ధురాలు

ఈమె ఎవరో..?

అమలాపురం పట్టణం: అమలాపురం కాటన్‌రోడ్డులో కొద్ది రోజులుగా ఓ వృద్ధురాలు తిరుగుతున్నారు. ఆమె పేరు, ఊరు చెప్పడం లేదని స్థానికులు తెలిపారు. ఎవరైనా తీసుకువచ్చి వదిలేశారా.. లేకపోతే ఎక్కడి నుంచైనా తప్పిపోయి వచ్చారో.. తెలియడం లేదన్నారు.

14న మంత్రిగా జాన్‌కుమార్ ప్రమాణ స్వీకారం

యానాం: పుదుచ్చేరి మంత్రిగా ఎ.జాన్‌కుమార్ సోమవారం మధ్యాహ్నం రాజ్‌నివాస్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ చౌహాన్ శనివారం తెలిపారు. భాజపా తరఫున మంత్రిగా పనిచేసిన సాయి జె.శరవణన్ కుమార్, ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేలను అధిష్ఠానం రాజీనామా చేయించిన నేపథ్యంలో నలుగురు కొత్తవారికి ఆయా పదవుల్లో అవకాశం లభించింది. మంత్రిగా జాన్‌కుమార్ పేరు ఖరారు చేస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎన్.రంగసామి నివాసానికి వెళ్లి జాన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రంగసామి జాన్‌కుమార్‌ను సత్కరించారు.

జాన్‌కుమార్‌ను సత్కరిస్తున్న సీఎం రంగసామి

మరిడమ్మకు ఆషాఢం సారె సమర్పణ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: రాణేలంకలోని గ్రామదేవత మరిడమ్మ అమ్మవారికి సమరత సేవా సంస్థ పతినిధి మొల్లేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా విభాగం సభ్యులు శనివారం ఆషాఢం సారె సమర్పించారు. రాణేలంక బాడవలోని శ్రీరామాలయం నుంచి మహిళలు స్వయంభూగా వెలిసిన మరరిడమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆషాఢం సారెను అందించి.. పసుపు నీళ్లను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పొలిమేర దేవతైన సత్తెమ్మతల్లికి చలిమిడి, పానకం, వడపప్పు, పసుపు, కుంకుమలను సమర్పించారు. కార్యక్రమంలో బొంతు కనకారావు, శీలం లంకేశ్వరుడు, మొల్లేటి కనకదుర్గ, రాయుడు రాజేశ్వరి, దంగేటి నాగమణి, గుత్తుల శ్రీలక్ష్మి, యనమదల లక్ష్మీనారాయణమ్మ, బొక్కా నాగేశ్వరి, దంగేటి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాణేలంకలో మరిడమ్మ అమ్మవారికి బిందెలతో పసుపు నీళ్లను తీసుకెళ్తున్న మహిళలు

పొగ.. ప్రయాణికులకు సెగ

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో డంపింగ్ యార్డు వద్ద చెత్తకు నిప్పు పెట్టడంతో ముమ్మిడివరం- కొత్తలంక ఆర్అండ్‌బీ రహదారి, చుట్టుపక్కల ప్రాంతంలో పొగ వ్యాపించింది. డంపింగ్ యార్డులో చెత్తకు నిప్పు పెట్టకూడదనే నిబంధన ఉంది. పర్యావరణానికి హాని కలగకుండా చెత్తను రీసైక్లింగ్ చేయాల్సి ఉంది. దానికి విరుద్ధంగా నిప్పు పెట్టి పర్యావరణానికి సెగపెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

'నాడు-నేడు'.. ఇలా మిగిలింది చూడు..!

అమలాపురం మండలం కామనగరువు జడ్పీ ఉన్నత పాఠశాలకు గత ప్రభుత్వంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఆరు గదులు నిర్మించేందుకు రూ.66 లక్షలు మంజూరు చేసింది. ఇందులో కొంతమేర మాత్రమే నిధులు రావడంతో నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ప్రస్తుతం ఈ పాఠశాలలో శిథిల దశకు చేరిన గదులున్నాయి. వాటిలోనే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రధరరావును వివరణ కోరగా నిధులు పూర్తిస్థాయిలో మంజూరు కాకపోవడంతోనే నిర్మాణం నిలిచిపోయిందన్నారు. నిధులొస్తే పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.
– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

కాలువలో తొలగిన చెత్త

ఈనాడు కథనానికి స్పందన

అమలాపురం చిన్నవంతెన కింద మురుగుకాలువలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయిన వైనంపై 'ముక్కు మూసుకోవాల్సిందే' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ స్పందించి శనివారం సిబ్బందితో చెత్త తొలగింపజేశారు. ఏళ్లుగా మురుగు కాలువను అధికారులు పట్టించుకోలేదని, ఇప్పుడు స్పందించారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.
– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురం చిన్నవంతెన మురుగుకాలువలో చెత్తను తొలగించిన చిత్రం

కపిల ఆవుకు అరుదైన శస్త్రచికిత్స

ఉప్పలగుప్తం: చూడి కపిల ఆవుకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణం కాపాడారు. సరిపల్లికి చెందిన పాడి రైతు కంఠంశెట్టి వెంకటేశ్వరరావుకు చెందిన చూడి కపిల ఆవు కొద్ది రోజులుగా పడుకునేందుకు ఇబ్బంది పడేది. ఆయన చల్లపల్లి పశువైద్యాధికారి ఆకుల రమేష్‌కుమార్‌ను సంప్రదించారు. ఆవును పరిశీలించి కడుపులో కణతులు ఉన్నట్లు గుర్తించారు. శనివారం ఆవుకు శస్త్ర చికిత్స చేసి రెండు కేజీల కణితిని తొలగించారు. గ్రామస్థులు వైద్య బృందాన్ని అభినందించారు. పశు వైద్య సహాయకులు గొల్లకోటి గాంధీప్రదీప్, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'మోసగాళ్ల మాటలు నమ్మొద్దు'

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మీరు పన్ను కట్టలేదని.. ఆ డబ్బులు ఫోన్‌పే చేయాలని ఉద్యోగులు, సిబ్బంది ఎవరూ అడగరని అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పేరుచెప్పి ఓ వ్యక్తి డబ్బులు అడిగినట్లు తెలిసిందన్నారు. అలాంటి మోసగాళ్ల మాటలు నమ్మవద్దని ఆయన కోరారు. అలా ఎవరైనా డబ్బులు అడిగితే పురపాలక కార్యాలయానికి ఫిర్యాదు చేయాలన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని కొంకాపల్లి కురసాలవారివీధికి చెందిన అప్పాపంతుల నాగరత్నం(102) శనివారం మృతి చెందారు. ఆమెకు కుమారుడు సూర్యప్రకాష్(82), ముగ్గురు మనవళ్లు, ఒక మనవరాలు, ఎనిమిది మంది ముని మనవళ్లు ఉన్నారు.

అప్పాపంతుల నాగరత్నం

కారు డ్రైవర్ ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఓ కారు డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బోరబండ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అమలాపురానికి చెందిన వీరబాబు(26) ఉపాధి నిమిత్తం అయిదేళ్ల క్రితం నగరానికి వచ్చాడు. పెద్దమ్మనగర్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల అదే ప్రాంతానికి చెందిన ఓ యువతితో నిశ్చితార్థం జరిగింది. త్వరలో వివాహం చేసుకోవాల్సిన అతడు శుక్రవారం తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి బాబాయి ఎస్.సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార ముఠా అరెస్టు

అమలాపురం పట్టణం: అమలాపురం గొల్లగూడెం వీధిలో వ్యభిచార గృహం నడుపుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు శనివారం తెలిపారు. ఒక గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేశామన్నారు. అమలాపురం మండలం ఎ.వేమవరానికి చెందిన మల్లవరపు దుర్గారావు, విజయనగరం జిల్లాకు పెద్దింటి జయరాజు, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం, రాజమహేంద్రవరానికి చెందిన యువతులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎంపీ కృషి అభినందనీయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అల్లవరం మండలం ఓడలరేవులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు, భూసేకరణ నిధుల మంజూరుకు అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు కొనియాడారు. శనివారం అమలాపురంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో వైకాపా నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుడుపూడి మాట్లాడారు. దీనివల్ల జిల్లా వాసులకు, ఎస్సీ, బీసీ, అగ్రవర్ణ పేదలకు అందుబాటులోకి విద్య వస్తుందన్నారు. కోనసీమ ముద్దుబిడ్డ జీఎంసీ బాలయోగి వారసుడిగా హరీష్ చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. సమావేశంలో కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథ్, రూపేష్, ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు

ప్రజలే మా తొలి ప్రాధాన్యం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం, అభివృద్ధే మొదటి ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు తెలిపారు. అమలాపురం పట్టణంలోని 12, 15, 16, 17 వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రికలను అందించారు. జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, టి.నేతాజీ, జంగా అబ్బాయ్ వెంకన్న, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం అందిస్తున్న అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా నాయకులు

సంక్షేమమే కూటమి ధ్యేయం

ముమ్మిడివరం: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని.. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు అన్నారు. కొమానపల్లిలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పొద్దోకు నారాయణరావుతో కలిసి నరసింహారావు ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాలను అమలు చేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కుంచనపల్లి వెంకన్నబాబు, పి.కృష్ణవర్మ, కుంచనపల్లి నారాయణ, మారెళ్ల శ్రీనివాసరావు, మంగ శ్రీనివాసరావు, షేక్ సుభాన్, ఇళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పూడిలో కరపత్రమిస్తున్న నాయకులు

అభివృద్ధికి అండగా ఉండాలి

కాట్రేనికోన: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలంతా అండగా ఉండాలని తెదేపా మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు పేర్కొన్నారు. ఉప్పూడి, కాట్రేనికోన, చెయ్యేరు, పల్లంకుర్రు, గెద్దనపల్లి తదితరచోట్ల శుక్రవారం స్థానిక నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. చెల్లి సురేష్, పీఎస్ఎన్ రాజు, బండారు ఏసు, జంగా శ్రీను, గిడ్డి చంటి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీవాసవీ కన్యకపరమేశ్వరి జిల్లా ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంఘ అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు తెలిపారు. అమలాపురంలోని వాసవీ వేడుక మందిరంలో శనివారం ఆర్యవైశ్య సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ వైద్య కమిటీ ఛైర్మన్ పచ్చిపులుసు కృష్ణారావు మాట్లాడుతూ గుండె, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రో, స్కిన్, గైనిక్, డెంటల్, ఈఎన్‌టీ, వెరికోస్ వీన్స్, జనరల్ వైద్య నిపుణులు వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తారని చెప్పారు. ఈ వైద్యశిబిరాన్ని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సంఘ ప్రతినిధులు కోరారు. సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు వరదా సూరిబాబు, నంబూరి సత్యనారయణమూర్తి, సింగంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

ప్రథమ వర్ధంతి

జననం 15-07-1939
మరణం: 04-08-2024

కీ॥శే॥ పరమట సహదేవుడు గారు
MEO, Rtd. APHB కాలనీ, అమలాపురం

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు మాకు పంచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నతవ్యక్తి కీ॥శే॥ పరమట సహదేవుడు గారి మాకు దూరమై సంవత్సరకాలం గడిచిననూ, వారి జ్ఞాపకాలు, మధురస్మృతులు మా మదిలో పదిలం మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: పరమట సత్యవతి

కుమార్తెలు:
పి.విజయశ్రీ, M.Sc., B.Ed.
ఎన్.భారతి, M.Sc., M.A, B.Ed.
జి.మానస (శైలజ), BA, BLISc
వై.నిర్మల, M.Sc., B.Ed., MLISc (Librarian, Hyd)
ఎన్.దీప్తి, M.A, B.Ed.,

అల్లుళ్లు:
పి.సత్యనారాయణ, Chief Manager (L.I.C.)
ఎన్.వి.ఆర్.మూర్తి, AEO (Commercial Tax Dpt.)
జి.ఉదయ్‌కుమార్, Chief Marine Engineer
వై.అశోక్‌బాబు, Accounts Asst. (SC Railways)
ఎన్.రవీంద్రనాథ్, Section Officer (A.P. Secretariat)

మనుమలు : ఎన్.పృథ్వీరాజ్, (Grade-A Officer, IOCL, Delhi) ఎన్.మేఘన, B.Tech, MBA, (IIFT, New Delhi) అనిరుధ్, B.Tech., అర్విన్, సాకేత్, సిరిజ, మాన్వికరాయ్, సాత్వికరాయ్

సంవత్సరీకము: ది.13-07-2025 ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి LIG-20, APHB కాలనీ, అమలాపురంలో మా స్వగృహమునందు జరుపబడును.

తీరనున్న ముంపు సమస్య

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రులోని గొల్లగరువులో ఏటిగట్టు వద్ద అవుట్‌పాల్ స్లూయిజ్ నిర్మాణంతో పరిసర ప్రాంతాల చేలల్లోని ముంపునీటి సమస్య, వరద ప్రమాదం తీరనుంది. వృద్ధగౌతమి గోదావరి ఏటిగట్టు పరిధి గొల్లగరువులో పాటిరేవు వద్ద మొక్కలతిప్ప డ్రెయిన్‌కు సంబంధించిన అవుట్‌పాల్ స్లూయిస్ ఉండేది. ఏడెనిమిదేళ్ల క్రితం అవుట్‌పాల్ స్లూయిస్ పాడై గోడలు కూలిపోవడంతో ఇక్కడ గోదావరికి, డ్రెయిన్‌కి మధ్య ఏటిగట్టు కోతకు గురైంది. వెడల్పు తగ్గడంతో ఇరువైపులా సరుగుడు కర్రల ఆధారంతో ఇసుక బస్తాలను అడ్డుకట్టగా వేసేవారు. వరదల వేళ ఇక్కడ మరింత ప్రమాదకరంగా ఉండేది. వరదల సమయంలో స్థానిక గ్రామాల ప్రజలు ఏటా భయపడేవారు. ఇక్కడ అవుట్‌పాల్ స్లూయిస్ లేకపోవడంతో వేల ఎకరాల్లో వరి పంట ముంపునకు గురయ్యేది. చేలల్లో నీరు సక్రమంగా దిగేది కాదు. ఏటా అన్నదాతలు నష్టపోయేవారు. అయిదేళ్ల అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం దీనిపై కనీసం దృష్టి పెట్టలేదు. గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. రూ.49.50 లక్షల నిధులతో ఇటీవల ఇక్కడ అవుట్‌పాల్ స్లూయిస్ నిర్మించి ఏటిగట్టునూ బలపరిచారు.

గతంలో ప్రమాదకరంగా ఏటిగట్టు

నిర్మించిన అవుట్‌పాల్ స్లూయిస్

(c) eenadu

మండపేట

● మండపేట ● రామచంద్రపురం

రహదారి భద్రత నియమాలు పాటించాలి

ద్వారపూడి: ఆటోచోదకులు రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని మండపేట గ్రామీణ సీఐ పీతల దొరరాజు అన్నారు. మండపేట మండలం ద్వారపూడి గ్రామంలో శనివారం ఆటోచోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ డీఎస్పీ పి.ప్రదీప్తి హాజరై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ఏకరూప దుస్తులు ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ మాట్లాడుతూ మత్తుపదార్థాలు బానిసలై కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామీణ ఎస్సై వి.కిషోర్, పోలీస్ సిబ్బంది, ఆటో చోదకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ట్రాన్స్‌కో క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అడబాల

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చెముడులంకకు చెందిన అడబాల శ్రీరామకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తర్వులు ఇచ్చింది. రామకృష్ణ ప్రస్తుతం కడియం మండలం దుళ్ల లైన్‌మేన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున రాష్ట్ర జట్టుకు ఎంపికై అనేక బహుమతులు గెల్చుకున్నారు. కెప్టెన్‌గా ఎంపికైన రామకృష్ణను మండలానికి చెందిన పలువురు నాయకులు అభినందించారు.

శాకంబరిగా దండి గంగమ్మ

పండ్లతో గంగమ్మ

ద్రాక్షారామలో..

రామచంద్రపురం, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణ చప్పిడివారి సావరంలో దండి గంగమ్మకు ఏటా ఆషాఢ మాసంలో వినూత్న రీతిలో అలంకరణ చేస్తారు. ఈ ఏడాది దండిగంగమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్, గొల్లపల్లి కృష్ణ సోదరులు, ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారిని శనివారం అన్ని రకాల పండ్లతో అలంకరించారు. రాత్రి అమ్మవారి గరగను ఎత్తి జాతర మహోత్సవాన్ని ప్రారంభించారు. ● ద్రాక్షారామ బెస్తవీధిలో కొలువై ఉన్న గొల్లమారెమ్మ అమ్మవారిని ఆషాఢమాసం సందర్భంగా శాకాంబరిగా అలకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నదాతా సుఖీభవ జాబితాలో పేరు లేదా..?

● ఆందోళన వద్దు.. పరిష్కారం ఉంది

మీ కోసం

రాయవరం, మండపేట, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. అలాంటి పరిస్థితుల్లో వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే మూడు విడతల నగదుకు తోడుగా మరో రూ.14 వేలు కలిపి రూ.20 వేలను అన్నదాతా సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 68,594 రైతుల ఖాతాలకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా పరిశీలించిన అనంతరం ఆమోదించిన 67,244 మందికి సాయం అందనుంది. తుది జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ఇప్పటికే అందుబాటులో ఉంచారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో కొందరి రైతుల పేర్లు కన్పించడం లేదు. జాబితాలో పేరు లేనివారు కారణం తెలుసుకుని సంబంధిత పత్రాలను అందిస్తే వ్యవసాయ శాఖ సిబ్బంది సరిచేస్తున్నారు. వాట్సప్ ద్వారా తనిఖీ చేసుకునే అవకాశమూ ఉంది.

చెల్లూరులో రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో సరిచూస్తున్న వ్యవసాయాధికారులు

శనివారం నాటికి అర్హుల జాబితా ఇలా..

మండలం	మొత్తం రైతులు	ఆమోదించినవి	తిరస్కరించినవి
మండపేట	12,644	11,629	1,015
కపిలేశ్వరపురం	14,280	14,194	86
రాయవరం	10,959	10,724	235
రామచంద్రపురం	16,116	16,108	8
కె.గంగవరం	14,595	14,589	6

ఇవిగో మార్గాలు..: గతంలో ఆదాయపు పన్ను చెల్లించి ఇప్పుడు చెల్లించని వారిని అనర్హులుగా చూపుతున్నారు. వీరు ఆడిటర్‌ను సంప్రదిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దాన్ని అందిస్తే సరిపోతుంది. ● కుటుంబంలో ఒకరికే పథకం వర్తిస్తుంది. కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉంటే గ్రామ వార్డు సచివాలయాల్లో కుటుంబసర్వేలో వేరు చేయించుకోవాలి. ● వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబరు తప్పుగా అనుసంధానం చేసి ఉంటే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి సరైన ఆధార్ నంబరును అనుసంధానం చేయించుకోవాలి. ● వెబ్‌ల్యాండ్‌లో ఆధార్‌తో జత కాలేదని గుర్తించినా, చనిపోయినవారి భూమి మ్యుటేషన్ జరగకపోయినా, వెబ్ ల్యాండ్‌కు సంబంధించి కారణాలేమైనా వీఆర్వో, తహసీల్దార్ ద్వారా మార్పు కోవాలి.

అర్హులందరికీ అందిస్తాం..

అర్హులందరికీ సాయం అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం మార్పు, చేర్పులకు అవకాశం ఇచ్చింది. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నాం. వ్యవసాయ శాఖ వెబ్‌ల్యాండ్ ఆధారంగా ఖరారు చేసిన రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ఆరు దశల్లో వడపోత పూర్తైంది. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

\- కొప్పిశెట్టి ప్రభాకర్, వ్యవసాయాధికారి, మండపేట

లైంగిక దాడికి పాల్పడిన కీచకులను శిక్షించాలి

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు సిద్దూ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు కీచకులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.సిద్ధూ, పీవైఎల్ రాష్ట్ర నాయకులు బి.భీమశంకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, విద్యార్థినులకు రక్షణ లేని పరిస్థితులు ఉన్నాయన్నారు. పాఠశాల నుంచి కళాశాల వరకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. దుర్మార్గపు చర్యలతో విద్యా వ్యవస్థ పరువు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

అంబాజీపేట వెంకన్నకు నాగబాబు పూజలు

నాగబాబును సత్కరిస్తున్న కూటమి నాయకులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని భూసమేత వేంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర కూటమి ఐటీ సలహాదారుడు పెన్మత్సరెడ్డి నాగబాబు శనివారం రాత్రి దర్శించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో మొక్కు చెల్లించుకునేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. తొలుత ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకుడు పాణింగపల్లి నర్సిబాబు, ఆలయ ఛైర్మన్ మేడిద శ్రీనివాసరావు స్వాగతం పలికారు. రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, అంబాజీపేట ఏఎంసీ ఉప ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ఆయనను సత్కరించారు.

కుర్మాపురంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, మాజీ ఎమ్మెల్సీ చౌదరి తదితరులు

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం: వేగుళ్ల

రాయవరం, మండపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం రాయవరం మండలంలోని చెల్లూరు, వెంటూరు, కుర్మాపురం, కర్రిపల్లి గ్రామాల్లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీ చౌదరితో కలిసి ఆయన ఇంటింటా పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వేగుళ్ల ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజల హక్కులను కాలరాశారన్నారు. జగన్ నియంతృత్వ ధోరణితో రాష్ట్రాభివృద్ధి అధోగతి పాలైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అబ్బు మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో సొమ్ములు జమవుతాయని, వచ్చే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్య కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తెదేపా నాయకులు సత్తి బాబు, మోరంపూడి రాజకుమార్, నూనె శ్రీదేవి, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను, మాజీ సర్పంచి రిమ్మలపూడి వేణుగోపాలదొర, గుణ్ణం పనసయ్య, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ● అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే వేగుళ్ల అన్నారు. మండపేట పట్టణంలోని 18వ వార్డులో ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు మచ్చా నాగు, మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశీవిశ్వనాథం, జొన్నపల్లి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువల అభివృద్ధిలో రైతులు సహకరించాలి

కాజులూరు, న్యూస్‌టుడే: పంట కాలువల అభివృద్ధిలో రైతులు సహకరించాలని సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు లకాని కృష్ణచైతన్య అన్నారు. సుమారు రూ.40 లక్షలతో అభివృద్ధి చేస్తున్న చేదువాడ, శీల, మంజేరు గ్రామాల పరిధిలో గల పంట కాలువలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణచేతన్య శీల గ్రామంలో మాట్లాడుతూ పంట కాలువల పరిధిలో రైతులు, కౌలు రైతులు ఎటువంటి ఆక్రమణలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. కొంత మంది కాలువల్లో పశుకళేబరాలు, అరటి చెట్లను వేయడంతో ఎక్కడికక్కడ నీటి ప్రవాహం ఆగిపోతుందన్నారు. దీంతో శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదన్నారు. నీటి ప్రవాహానికి అడ్డులేకుండా రైతులు చూసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు సత్తిబాబు, రవి, చోడిశెట్టి శ్రీను, పడాల పాండురంగ, గొర్రెల బాలరాజు, అల్లాడి నరసింహమూర్తి పాల్గొన్నారు.

వైద్యుడి నేత్ర దానం

శ్రీనివాసరావు (పాతచిత్రం)

ద్వారపూడి: మండపేట మండలం అర్తమూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు, 7వ వార్డు సభ్యుడు కాకర శ్రీనివాసరావు(54) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేయగా రాధాకృష్ణ ఐబ్యాంక్ అనపర్తి వారు కార్నియాలను శనివారం సేకరించారు. నేత్రదానం చేసిన వారి కుటుంబ సభ్యులను పలువురు అభినందినారు. జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల సుబ్బారెడ్డి, తాడి శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ సంతాపం తెలిపారు.

బాధ్యతలు చేపడుతున్న రామారావు, డేవిడ్‌రాజు, జన్నయ్య

సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

మండపేట, పామర్రు, అంగర, న్యూస్‌టుడే: సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులందరికి న్యాయం జరిగేందుకు తోడ్పాటు అందిస్తానని మండపేట వల్లూరి అప్పారావు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షుడు కుక్కల రామారావు తెలిపారు. శనివారం కార్యాలయంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, మాజీ కౌన్సిలర్ బెల్లపుకొండ దొరబాబు, జనసేన నాయకులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ● కె.గంగవరం మండలం వట్రుపూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా దూడల నరేష్, సభ్యులుగా దొడ్డిపట్ల సత్య సాయిరామ్, సుందరపల్లి మురళీకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. వీరిని గ్రామ పెద్దలు పెదకాపు, కొప్పిశెట్టి నారాయణమూర్తి(బుజ్జి) తదితరులు అభినందించారు. ● కపిలేశ్వరపురం మండలం కాలేరు వ్యవసాయ సహకార పరపతి సంఘానికి త్రిసభ్య కమిటీ పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అచ్యుతాపురంలో గల సంఘం కార్యాలయంలో ఛైర్మన్‌గా బొల్ల గోవిందరాజు, సభ్యులుగా దాసరి శ్రీను, కురుపూడి శ్రీను పదవీ బాధ్యతలు చేపట్టారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, చుండ్రు రామకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

వీధి దీపాలకు మరమ్మతులు

సమస్య: మండపేట మండలం ద్వారపూడి గ్రామ పంచాయతీ పరిధి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు రాత్రి సమయంలో వెలగడంలేదు. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కరించాలి.

\- సుబ్రహ్మణ్యం, ద్వారపూడి

పరిష్కారం: వీధి దీపాల సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణకు తెలియజేయగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

లైట్లు వెలిగాయి

స్పందనకు వందనం

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని చెల్లాయ్యమ్మపేటలో వీధిలైట్లు వెలగకపోవడంతో నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'మేమున్నాం. మీకు తోడుగా' ద్వారా సర్పంచి చంద్రమళ్ల రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. పంచాయతీ సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నీటిని సరఫరా చేయండి

సమస్య: రామచంద్రపురం పట్టణ 5వ వార్డు వైఎస్సార్ నగర్‌లో తాగునీరు అందించే మోటారు చోరీకి గురవ్వడంతో ఇబ్బందులు పడుతున్నాం.

\- పలివెల సత్యనారాయణ, స్థానికులు

సమాధానం: కొత్త మోటారుకు ప్రతిపాదనలు పంపాం. వచ్చిన వెంటనే మోటారు వేసి మంచినీటి సరఫరా అందిస్తాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

\- సునీల్, మున్సిపల్ ఏఈ, రామచంద్రపురం

\- న్యూస్‌టుడే, రామచంద్రపురం

కపిల ఆవుకు అరుదైన శస్త్రచికిత్స

ఉప్పలగుప్తం: చూడి కపిల ఆవుకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణం కాపాడారు. సరిపల్లికి చెందిన పాడి రైతు కంఠంశెట్టి వెంకటేశ్వరరావుకు చెందిన చూడి కపిల ఆవు కొద్ది రోజులుగా పడుకునేందుకు ఇబ్బంది పడేది. ఆయన చల్లపల్లి పశువైద్యాధికారి ఆకుల రమేష్‌కుమార్‌ను సంప్రదించారు. ఆవును పరిశీలించి కడుపులో కణతులు ఉన్నట్లు గుర్తించారు. శనివారం ఆవుకు శస్త్ర చికిత్స చేసి రెండు కేజీల కణితిని తొలగించారు. గ్రామస్థులు వైద్య బృందాన్ని అభినందించారు. పశు వైద్య సహాయకులు గొల్లకోటి గాంధీప్రదీప్, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటబోదెకు అడ్డుగా గొట్టాలు

తాపేశ్వరం రోడ్డులోని లాకుల నుంచి అర్తమూరు కాలువలో సిమెంటు తూరల గుండా ప్రవహించే సాగునీటికి పెద్ద కేబుల్ గొట్టాలు అడ్డుగా మారాయి. దీనివల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని రైతులు చెబుతున్నారు. ప్రవాహ వేగం తగ్గి శివారు పొలాలకు నీరందడంలేదని వాపోతున్నారు. ఈ అంశాన్ని నీటి పారుదల శాఖ జేఈఈ అజీజ్ దృష్టికి తీసుకువెళ్లగా గొట్టాలు తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

\- న్యూస్‌టుడే, మండపేట

మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తి

యర్రపోతవరంలో పశుగ్రాస క్షేత్రంలో అధికారులు

పామర్రు, న్యూస్‌టుడే: పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పెరగాలంటే మైలైన, నాణ్యమైన పశుగ్రాసాన్ని అందించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సహాయ అధికారి ఒ.రామకృష్ణ అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా కె.గంగవరం మండలం ఎర్రపోతవరంలో శనివారం జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. పశుగ్రాస పెంపకం క్షేత్రాలకు రైతులను తీసుకెళ్లి అవగాహన కల్పించారు. సాగు, ఎంపిక, పాల ఉత్పత్తి, పశువుల పోషణ అంశాలపై పాడి రైతులకు వివరించారు. నాణ్యమైన గ్రాసం కావాలంటే 50 శాతం పూతదశలో పంటల్ని కోయాలన్నారు. చీడపీడల నివారణకు పిచికారీ చేసే రసాయన మందులను కోతకు 15-20 రోజుల ముందు మాత్రమే చేయాలన్నారు. బాజ్రా నేపియర్ హైబ్రిడ్ మొదటి కోత 70 రోజులకు, తదుపరి కోతను 45 రోజులకు తీసుకుని పశువులకు పచ్చిమేతగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి కృష్ణార్జున, వీఎల్వో కాశీ విశ్వేశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో కుక్కలు

కుక్కలు పిక్కలు లాగేస్తున్నాయ్..!

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ రోడ్డుచూసినా కుక్కలే. రామచంద్రపురం పట్టణంలో 28 వార్డుల్లో జనవరిలో 49, ఫిబ్రవరిలో 52, మార్చిలో 43, ఏప్రిల్‌లో 51, మేలో 62, జూన్‌లో 78 మంది కుక్కకాటుకు గురైయ్యారు. ఈ ఆరు నెలల్లో గ్రామీణ ప్రాంతాల్లో మరో 301 మందిని కుక్కలు కరిచాయి.

మండపేటలో 572 మందిని..

మండపేట నియోజకవర్గంలో 572 మందిని కుక్కలు కరిచినట్లు ఆసుపత్రి లెక్కలు చెబుతున్నాయి. పురపాలికల్లో కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయించాలని కోరుతున్నా.. ఎక్కడా జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత మండపేట, రామచంద్రపురం పురపాలక అధికారులు స్పందించి కుక్కలను సంఖ్యను అరికట్టాలని, ఆయా పంచాయితీల అధికారులు కుక్కల నివారణపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ప్రవీణ్ మాట్లాడుతూ కుక్కకాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా కుక్కల నివారణా చర్యలు చేపడుతున్నామని సమాధానమిచ్చారు.

చీటీల పేరుతో రూ.1.24 కోట్లకు కుచ్చుటోపి

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలో చీటీల పేరుతో ఒక వ్యక్తి సుమారు రూ.1.24 కోట్ల వరకు ప్రజలకు కుచ్చుటోపి పెట్టిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు విక్రయించే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా చీటీల పాట నిర్వహిస్తున్నాడు. అతను గత నెల రోజులుగా అందుబాటులో లేకపోవడం, ఎలక్ట్రానిక్స్ దుకాణం తెరవకపోవడంతో చీటి పాటలు కట్టిన వారికి అనుమానం వచ్చింది. ఈ క్రమంలో చీటీ పాటలు కట్టిన వారికి ఐపీ పెట్టినట్లు నోటీసులు అందాయి. దీంతో తాము మోసపోయినట్లు గ్రహించి పట్టణంలోని కొంత మంది పెద్దలను ఆశ్రయించారు. బాధితులు సుమారు 65 మందికి పైగా ఉన్నట్లు తెలుస్తోంది. జరిగిన సంఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

తేనెటీగల పెంపకం పరిశ్రమలకు ప్రోత్సాహం

సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ శశాంక

అంబాజీపేట, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకం పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు, సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ రత్నకిషోర్ అన్నారు. అంబాజీపేటలోని సంస్థ కార్యాలయంలో సీఈవో అడ్డాల గోపాలకృష్ణ అధ్యక్షతన రెండో రోజు శనివారం నిర్వహించిన తేనెటీగల పెంపకంపై అన్నదాతలకు శిక్షణ ఇచ్చారు. సంస్థ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు మాట్లాడుతూ తేనెటీగల పెంపకంపై రైతులకు నేదునూరులోని కృషీవల సంస్థ కార్యాయలం వద్ద ఏడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షకుడు నటరాజ్, సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టరు సునీల్, గుబ్బల విక్రమ్ రైతులకు అవగాహన కల్పించారు. రైతు సంఘం ప్రతినిధులు ముత్యాల జమ్మీలు, దంగేటి గిరిధర్, నిట్టాల సాయిరాం, ముత్యాల సత్తిబాబు, అడబాల రాజమోహన్, పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో దాహం కేకలు

● రక్షిత నీటికి ప్రజల అవస్థలు

ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న నివాసితులు

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక గొల్లపుంత రోడ్డులోని టిడ్కో గృహాల్లో రక్షిత తాగునీటికి కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నా రక్షిత నీటికి నోచుకోక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. మున్సిపాలిటీ ట్యాంకులతో సరఫరా చేస్తున్నప్పటికీ అవి సరిపడక తాగునీటికి కటకటలాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

80 బ్లాకుల్లో తప్పని ఇబ్బంది..

గొల్లపుంత రోడ్డులో ఫేజ్-1లో టిడ్కో గృహాలు జీప్లస్-3 విధానంలో 127 బ్లాకులు నిర్మించారు. ఒక్కో బ్లాకులో 32 పోర్షన్ల చొప్పున 4,064 పోర్షన్లు నిర్మించారు. ఇప్పటి వరకు 3,300 మందికి రిజిస్ట్రేషన్లు చేసి వారికి గృహాలు స్వాధీనం చేశారు. అయితే వీరిలో 2,100 మంది లబ్ధిదారులు మాత్రమే తమ ఇళ్లలో నివాసం ఉంటున్నారు. రిజిస్ట్రేషన్ చేయని మిగిలిన 764 మందిలో కొంత మంది చనిపోగా, సిబిల్ స్కోర్ వంటి సమస్యలతో కొన్ని గృహాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ ఉంటున్న వారిలో రోజువారీ కూలి పనులకు వెళ్లేవారు, చిరుద్యోగులు ఉంటున్నారు. మున్సిపాలిటీ నుంచి ట్యాంకులతో తాగునీరు వీరు పనులకు వెళ్లకముందే వస్తే ఫర్వాలేదు. తరువాత వస్తే మరుసటి రోజువరకు ఇబ్బందులు తప్పటంలేదని వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో సరఫరా చేసినా ఆ సమయాల్లో ఇళ్లలో ఉన్నవారికే నీరు అందుతుంది. లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో మూడవ అంతస్తుల్లో ఉండేవారు నీరు పైకి తెచ్చుకోలేక పోతున్నారు. బ్లాకుల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులకు మాత్రమే నీరు సరఫరా చేస్తున్నారు. ఈ నీరు తాగేందుకు పనికి రాకపోవడంతో మున్సిపాలిటీ ట్యాంకుల నీరే గతి.

సాంకేతిక అనుమతి పొందాలి..

ప్రతి ఇంటికి నేరుగా కొళాయి నీరు వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీంతో మోటారు నుంచి ఓవర్‌హెడ్ ట్యాంకులోకి నీరు వదిలే సమయంలో నేరుగా ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విధానం తొమ్మిది బ్లాకుల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశాం. మిగిలిన 71 బ్లాకులకు రూ.36 లక్షలతో ఏర్పాటు చేసేందుకు సాంకేతిక అనుమతి కోసం పంపించాం. అనుమతి వచ్చిన వెంటనే పనులు చేపడతాము.

\- కె.శ్రీనివాస్, డీఈఈ, మున్సిపాలిటీ, మండపేట

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు

ద్వారపూడి, న్యూస్‌టుడే: గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామచంద్రపురం శిక్షణ డీఎస్పీ పి.ప్రదీప్తి అన్నారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా అరికట్టడంలో భాగంగా శుక్రవారం రాత్రి ద్వారపూడి రైల్వే స్టేషన్ వద్ద తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించామని శనివారం రూరల్ సీఐ పి.దొరరాజు, ఎస్సై వి.కిషోర్ తెలిపారు. ఏపీని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తనిఖీలు చేపడతున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. జీఆర్పీ, ఈగల్ టీం పాల్గొన్నాయన్నారు.

కీటకజనిత వ్యాధులపై అవగాహన

రాజోలు, న్యూస్‌టుడే: వర్షాలకు కీటక జనిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రతి ఆరోగ్య కార్యకర్త ఇంటింటికీ తిరిగి దోమల లార్వాను గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టాలని సబ్ యూనిట్ అధికారి వై.ఆదినారాయణ అన్నారు. రాజోలులో శనివారం తాటిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య పర్యవేక్షకుడు ఎం.శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి



కీ॥శే॥ గంపల సోమసుందరం గారు
Rtd. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్
హోమియో వైద్యులు
జననం: 06-11-1941 మరణం: 03-07-2025
ద్రాక్షారామ

మంచితనానికి మారుపేరుగా, అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీరు భౌతికంగా మాకు దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ పదిలం. మీ మరణము మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, అశ్రునయనాలతో..

కుమార్తె: విజయ అల్లుడు: వెంకటేష్
మనుమలు: వైష్ణవి, సాన్వి, విశ్వనాథ్
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.14-07-2025 సోమవారం ద్రాక్షారామ గ్రామంలో మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఆకట్టుకున్న చిత్రం



మలికిపురం: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మలికిపురం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు నల్లి సంగీత్ గీసిన చిత్రం ఆకట్టుకుంటోంది. పెరిగిపోతున్న జనాభాతో భూమికి ఉన్న ముప్పుపై గీచిన చిత్రాన్ని స్థానిక సునయన ఆర్ట్స్ గ్యాలరీలో శనివారం ఆవిష్కరించారు.

రక్తదాతల సేవలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే

ఆసుపత్రి సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న దేవ వరప్రసాద్

రాజోలు, న్యూస్‌టుడే: రక్తదాతల సేవలు ప్రశంసనీయమని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని కోళ్ల బాబి ఆధ్వర్యంలో రాజోలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పలువురు అభిమానులు రక్తదానం చేశారు. దాతలను ఆయన అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేశారు. ఆవరణలో మొక్కలు నాటారు. అభిమానుల మధ్య కేకు కోసి పంచారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దిరిశాల బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, నాయకులు పినిశెట్టి బుజ్జి, కాట్నా రాజు, నామన షణ్ముఖ్, ఉలిశెట్టి అన్నపూర్ణ, ఉలిశెట్టి లక్ష్మణ్, దారపురెడ్డి బాబ్జీ, రావూరి నాగు, సూపరింటెండెంట్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె

మామిడికుదురులో సారెతో మహిళలు

మడికిలో ఆలయానికి వస్తున్న భక్తులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లిలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా మహిళలు శనివారం పలు తినుబండారాలు, వివిధ రకాల పండ్లతో సారె సమర్పించారు. తొలుత మంగళవాయిద్యాల నడుమ పవిత్ర వైనతేయ నదీ తీరం వరకు వెళ్లి జలాలను కలశాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. భక్తిశ్రద్ధలతో చలిమిడి పానకాలను సమర్పించారు. ప్రధాన మండపంలో సామూహికంగా పూజలు చేశారు. ఆలయ కమిటీ, సమరసత సేవా సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ఆలమూరు: మడికి గ్రామదేవత పోలేరమ్మ శనివారం శాకంబరిగా దర్శనమిచ్చారు. పర్వతనేని పద్మావతి, కర్రి గంగరాజు సౌజన్యంతో 1,500 కిలోల వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. గ్రామంలో మహిళలు స్థానిక బాలగణపతి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, సుగంధద్రవ్యాలు, గాజులు, పుష్పాలు, చీరలు, చలిమిడి నైవేద్యాలు, మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఈవో ప్రసాద్

నిత్యాన్నదానానికి విరాళం

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన తోట యుగ నాగశ్రీనివాస్ దంపతులు రూ. 1,01,116 విరాళాన్ని ఈవో ప్రసాద్‌కు శనివారం అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసి అభినందించారు.

ర్యాలి (ఆత్రేయపురం): ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కొడుకుల నరసింహారావుశర్మ, శశిరేఖ దంపతులు రూ. 50 వేలు విరాళం అందించారు. వీరికి ఈవో బివి రమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించి అభినందించారు.

పుష్ప శోభితం.. మనోహర రూపం

బాలబాలాజీస్వామి

సిద్ధివినాయకుడు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయం చుట్టూ భక్తులు శనివారం ఏడువారాల ప్రదక్షిణలు చేశారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. పలువురు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాస్, అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టులకు పుష్పాలు, తులసి దళాలతో విశేషాలంకరణ చేశారు.

అయినవిల్లి: సిద్ధివినాయకస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేశారు. వివిధ పూజా రుసుముల ద్వారా రూ. 2,91,720 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

మందేశ్వరునికి తైలాభిషేకాలు

సజ్జనార్ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

కొత్తపేట: మందపల్లిలో శ్రీమందేశ్వరస్వామికి శనివారం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరు సజ్జనార్ సతీసమేతంగా తైలాభిషేకాలు నిర్వహించారు, వారికి ఆలయ సిబ్బంది ఆశీర్వచనం చేసి దుశ్శాలువాతో సన్మానించారు. తైలాభిషేకాల ద్వారా రూ. 1,73,820, అన్న ప్రసాదం విరాళాలు రూ. 41,203 మొత్తం రూ. 2,15,023 వచ్చినట్లు ఈవో సురేష్‌బాబు తెలిపారు.

(c) eenadu

చందన స్వరూపం.. వెంకన్న దర్శనం

అంబాజీపేటలోని భూసమేత వేంకటేశ్వర స్వామి వారిని శనివారం గంధంతో అలంకరించారు. స్థానిక భక్తుల సహకారంతో విగ్రహాన్ని అలంకరించినట్లు అర్చకుడు పాణింగపల్లి నర్సిబాబు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

ఒరిగిన విద్యుత్తు స్తంభాలు

రామరాజులంక పెదతిప్ప గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఏటిగట్టుపై విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. గట్టిగా గాలి వీస్తే పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్తు ఏఈ బి.ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా, స్తంభాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, మలికిపురం

వరద వేళ.. గోదారిలో ప్రమాద ప్రయాణం

న్యూస్‌టుడే, పి.గన్నవరం: లంకగ్రామాల వారు వివిధ పనుల నిమిత్తం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు బయటి ప్రాంతాలకు వెళ్లాలంటే పడవలే శరణ్యం. సాయంత్రం 6 గంటల తరవాత రేవుల్లో ప్రయాణాలను నిలిపివేయాలని అధికారులు చెబుతున్నా ఆగడం లేదు. పనులు ముగించుకుని వచ్చేసరికి సాయంత్రం అవుతోంది. బస్సుల్లో రేవు వద్దకు చేరుకునేసరికి చీకటి పడుతోంది. ప్రస్తుతం వరద ఉద్ధృతి రాత్రివేళల్లో ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు చేరడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేవులు తెలిసేలా రెండువైపులా కాంతిమంతమైన సోలార్ దీపాలు ఏర్పాటుచేయాలి. పడవలకు కూడా సోలార్ దీపాలు అమర్చితే రాత్రి సమయంలో ఇబ్బంది ఉండదు. రాత్రివేళ అనారోగ్యానికి గురయితే పడవల్లోనే రేవులు దాటించాల్సి ఉన్న పరిస్థితుల్లో విద్యుత్తు దీపాలు లేకపోవటంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని అనగార్లంక, పెదమల్లంక, మర్రిమూల, అయోధ్యలంక రేవుల్లో లైఫ్‌జాకెట్లు, వరద రక్షణ పరికరాలు ఉంచాలని కోరుతున్నారు. ఇంకా లైఫ్‌జాకెట్లు ఇవ్వలేదని మర్రిమూలరేవులో మరపడవ తిప్పుతున్న కె.ఆంజనేయులు తెలిపారు.

నడిగాడిరేవులో పడవ ఎక్కిన ప్రయాణికులు

నదీపాయల్లో గోదావరి ఉద్ధృతి

లైఫ్‌జాకెట్లు ధరించి పడవల్లో ప్రజల రాకపోకలు

బూరుగులంకరేవులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

పి.గన్నవరం, మామిడికుదురు, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి నదీపాయల్లో శనివారం వరద ప్రవాహం పెరిగింది. ఫలితంగా లోతట్టు లంకగ్రామాల్లోకి నీరు చేరింది. పి.గన్నవరం మండలం బూరుగులంక, ఊడిమూడిలంక, జెల్లంపూడిలంకలోను, శివాయలంకరేవుల వద్ద మొత్తం ఆరు మరపడవలు ఏర్పాటు చేశామని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ చెప్పారు. ఆయా లంకగ్రామాలకు శనివారం అదనంగా వరద రక్షణ సామగ్రి అందించారు. బూరుగులంక, అరిగెలవారిపేట, ఊడిమూడిలంక, జి.పెదపూడి లంకగ్రామాలతోపాటు జిల్లాకు సరిహద్దులో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పెదమల్లంక, ఆనగార్లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అయోధ్యలంక, మర్రిమూల గ్రామాల ప్రజలు నిత్యం వశిష్ఠ గోదావరి నదిలో మరపడవల్లో రాకపోకలు సాగిస్తుంటారు. పి.గన్నవరం వద్ద కాటన్, డొక్కా సీతమ్మ అక్విడక్టుల మధ్య వైనతేయ గోదావరిలో వరద జోరుగా ప్రవహిస్తోంది.

వైనతేయ నదిలో పరవళ్లు

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు 8008621414 & 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు, రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ శశాంక

తేనెటీగల పెంపకం పరిశ్రమలకు ప్రోత్సాహం

అంబాజీపేట: తేనెటీగల పెంపకం పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు, సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ రత్న కిషోర్ అన్నారు. అంబాజీపేటలోని సంస్థ కార్యాలయంలో సీఈవో అడ్డాల గోపాలకృష్ణ అధ్యక్షతన రెండో రోజు శనివారం నిర్వహించిన తేనెటీగల పెంపకంపై అన్నదాతలకు శిక్షణ ఇచ్చారు. సంస్థ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు మాట్లాడుతూ తేనెటీగల పెంపకంపై రైతులకు నేదునూరులోని కృషీవల సంస్థ కార్యాయలం వద్ద ఏడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షకుడు నటరాజ్, సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టరు సునీల్, గుబ్బల విక్రమ్ రైతులకు అవగాహన కల్పించారు. రైతు సంఘం ప్రతినిధులు ముత్యాల జమ్మీలు, దంగేటి గిరిధర్, నిట్టాల సాయిరాం, ముత్యాల సత్తిబాబు, అడబాల రాజమోహన్, పాల్గొన్నారు.

వాడపల్లి క్షేత్రం.. ట్రాఫిక్ పద్మవ్యూహం

ప్రతి శనివారం తప్పని ఇక్కట్లు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వెంకన్న క్షేత్రానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో స్థానిక వజ్రకూడలి ట్రాఫిక్ సమస్య నెలకొంది. వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. కొంత మంది కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. లొల్ల కొత్తవంతెన వద్ద గోవింద నగర్ నుంచి వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అతి కష్టమ్మీద ట్రాఫిక్‌ను ఇతర మార్గాలకు మళ్లించారు. లొల్ల శెట్టిబలిజపాలెం పార్కింగ్ నుంచి వాహనాలు వచ్చే రహదారిలో ఆక్రమణలు తొలగించి విస్తరణ చేస్తేనే రాకపోకలకు అనువుగా ఉంటుంది. కొత్త పార్కింగ్ ఏర్పాటుకు దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. భక్తుల అస్వస్థతకు గురైనా, గాయపడినా ప్రాథమిక చికిత్స అందించేందుకు ఆలయం లోపల ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. వెలుపల మాడ వీధుల్లో ప్రదక్షిణలు చేసేవారు ఎవరైనా అస్వస్థతకు గురైతే.. లోపలికి వెళ్లి వైద్యసేవలు పొందాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఈవో చక్రధరరావు తెలిపారు. క్యూలైన్ల ఏర్పాటు, కొత్త పార్కింగ్ అభివృద్ధికి టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రధాన రహదారి విస్తరణ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

ఆలయం నుంచి కేశఖండన శాల వరకు క్యూలైన్

ఆలయం నుంచి కేశఖండన శాల వరకు క్యూలైన్

అంబాజీపేట వెంకన్నకు నాగబాబు పూజలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని భూసమేత వేంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర అటవీశాఖ ఐటీ సలహాదారుడు పెన్నమరెడ్డి నాగబాబు శనివారం రాత్రి దర్శించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో మొక్కు చెల్లించుకునేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. తొలుత ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకుడు పాణింగపల్లి నర్సిబాబు, ఆలయ ఛైర్మన్ మేడిద శ్రీనివాసరావు స్వాగతం పలికారు. రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, అంబాజీపేట ఏఎంసీ ఉప ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ఆయనను సత్కరించారు.

నాగబాబును సత్కరిస్తున్న కూటమి నాయకులు

90 శాతం నారుమడులు పూర్తి

అంబాజీపేట: మండలంలో ఇప్పటి వరకు 90 శాతం నారుమడులు పూర్తయ్యాయని వ్యవసాయాధికారి ధర్మప్రసాద్ తెలిపారు. వర్షాలు లేకపోయినా, కాలువలకు పుష్కలంగా సాగునీరు రావటంతోపాటు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు మోటార్లు, ఆయిల్ ఇంజిన్‌ల ద్వారా సాగునీరు అందుతోంది. మండల వ్యాప్తంగా 3,009 ఎకరాల్లో వరిపంట సాగు చేస్తున్నారు.

యువకుడి చికిత్సకు ఆర్థికసాయం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఉచ్చిలిలో అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లి అశోక్‌కు రూ.50 వేలు, దళితపేటలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మరో రూ.50 వేలు విరాళాన్ని గ్రామానికి చెందిన ముదునూరి వీరబాబురాజు శనివారం అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, పేరవరం నీటి సంఘం అధ్యక్షుడు జుజ్జవరపు శ్రీహరి, గ్రామ తెదేపా అధ్యక్షుడు ముదునూరి నరేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

అశ్రునివాళి

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి

శ్రీ సిద్దంశెట్టి సత్యనారాయణ & బ్రదర్స్ తండ్రిగారైన

శ్రీ సిద్దంశెట్టి గంగారావు గారి

మరణానికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

శ్రీ సిద్దంశెట్టి గంగారావు గారు

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త

ఏనుగుమహల్, మండపల్లి

కొత్తలంక బ్రహ్మేశ్వర శర్మ

కొత్తలంక శ్రీనివాస్ శర్మ, గ్రామ TDP అధ్యక్షులు

కొత్తలంక శివకృష్ణ మణికంఠ శర్మ, మండపల్లి

EENADU Classifieds

JOBS

DRIVERS

కావలెను

ఆదిత్య యూనివర్శిటీ

సూరంపాలెంలో పనిచేయుటకు

బస్సు డ్రైవర్లు

హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.

రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు

సూపర్‌వైజర్లు

ఏదైనా డిగ్రీ విద్యార్హత తతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు

మరిన్నివివరములకు సంప్రదించవలసిన నెంబర్లు

79976 86661, 80960 26667

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర: జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది: 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తొలగిన సాగునీటి అడ్డంకులు

తుప్పలతో లొల్ల హైలెవెల్ ఛానల్

లొల్ల హైలెవెల్ ఛానల్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, చెత్తాచెదారాన్ని శనివారం తొలగించడంతో సాగునీటి అడ్డంకులు తొలగాయి. రావులపాలెం వరకు ఉన్న ఈ పంట కాలువ ద్వారా సాగునీరు అందకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని మండల ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం సభ్యులకు విన్నవించడంతో చెత్తాచెదారం తొలగించి తీర్చిదిద్దారు. సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టు రైతులకు ఇబ్బందులు చాలా వరకు తీరినట్లే. రైతులు సార్వా పనులు ముమ్మరంగా చేపట్టారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

తవ్విన తరవాత ఇలా..

సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొందరు వార్డు, సచివాలయ మహిళా పోలీసులు కాకినాడలోని ఎస్పీ కార్యాలయానికి వచ్చి బదిలీల ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. సరిగా చేపట్టాలని కోరుతూ ఏఎస్పీ భాస్కరరావును కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో ఎవరికీ న్యాయం జరగలేదన్నారు. సీనియారిటీ జాబితాను ప్రదర్శించలేదని, కౌన్సెలింగ్ ఇప్పటివరకూ నిర్వహించలేదన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ఆప్షన్‌లను పరిగణనలోకి తీసుకోకుండా, దూరపు ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బదిలీల్లో ఎక్కడా స్పౌజ్ కేటగిరీ, సీనియారిటీ జాబితా, మెడికల్ గ్రౌండ్స్‌ను పట్టించుకోలేదన్నారు. కొందరికి సొంత మండలాల్లో పోస్టింగులు ఇచ్చారన్నారు. సీనియారిటీ లిస్ట్ విడుదల చేసి, కచ్చితమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

గంటిలో తాగునీటి కష్టాలు

నీటి కోసం వేచి చూస్తున్న మహిళ

గంటి గ్రామంలోని పెదపేట, చినపేట ప్రాంతాలకు కుళాయిల ద్వారా తాగునీరు సక్రమంగా అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న ధారతో నీరు వస్తుండటంతో బకెట్ నిండేందుకు చాలా సమయం వేచి ఉండాల్సి వస్తోందని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ల లీకేజీలు, మరమ్మతులు లేకపోవడం వంటి సమస్యలతో ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా, తాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్లకు చెక్‌వాల్వ్‌లు ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల వారికి నీరు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపేట

'హామీలు అమలుచేయకుండా మోసం'

పి.గన్నవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. చాకలిపాలెంలోని కల్యాణ మండపంలో బాబుష్యూరిటీ-మోసంగ్యారంటీ పేరుతో నియోజకవర్గ వైకాపా కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైకాపా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి		24,000
కురిడీ (వెయ్యింటికి):		
పాతకాయ:	గండేరా	27,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	26,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		19,000-22,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

విశాఖపట్నం మహిళకు తీవ్రగాయాలు

గాయపడిన అపర్ణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లిలో వేంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన జి.నాగఅపర్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె మరి కొంత మందితో కలిసి శనివారం ఉదయం రాజమహేంద్రవరంలో రైలు దిగి ఆటోలో వాడపల్లి వెళ్తుండగా లొల్ల లాకుల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జవగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాగఅపర్ణకు ఎడమ చేతి నాలుగు వేళ్లు తెగిపడ్డాయి. 108 వాహనం ఈఎంటీ ఎన్.రవిశేఖర్, పైలట్ కె.కిశోర్‌బాబు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరికి గాయాలు

అంబాజీపేట: కలప లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఇచ్పిన్ ఊడిపోవటంతో తొట్టె విడిపోయి బోల్తా పడటంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. అమలాపురం గ్రామీణ మండలం ఈదరపల్లి, అమలాపురం పరిసర ప్రాంతాల్లో మామిడి, చింత చెట్లను సేకరించుకుని ట్రాక్టర్‌పై వేసి అంబాజీపేట, జగ్గన్నతోట మీదుగా రావులపాలెం తీసుకువెళ్తుండగా.. స్థానిక పల్లమాంబ ఫంక్షన్‌హాల్ మలుపు వద్దకు వచ్చేసరికి ఇచ్పిన్ పాడైపోయింది. ట్రాక్టర్ ఇంజిన్, తొట్టె వేర్వేరుగా కొబ్బరితోటలో పడిపోయాయి. ట్రాక్టర్‌పై నలుగురు ప్రయాణిస్తుండగా కృపావరం, నాగిరెడ్డికి తీవ్రగాయాలుకాగా 108 అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గాజులగుంటకు చెందిన పిల్లి వెంకటరమణ(50) పనికి వెళ్తున్నానని చెప్పి గత నెల 24న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని భార్య దుర్గాలక్ష్మి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175



ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషి

శ్రీ సిద్దంశెట్టి వీరవెంకట సత్యనారాయణ & బ్రదర్స్ తండ్రిగారైన

శ్రీ సిద్దంశెట్టి గంగారావు గారి

మరణానికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

శ్రీ సిద్దంశెట్టి గంగారావు గారు

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఆలయ నిర్మాణకర్త

ఏనుగుమహల్, మండపల్లి

బండారు సత్యానందరావు

శాసనసభ్యులు, కొత్తపేట

చింతం విజయకృష్ణమోహన్‌రావు, Ex. సర్పంచ్: మండపల్లి, Ex. ఛైర్మన్: శ్రీ మందేశ్వర స్వామివారి దేవస్థానం

ధరణాల రామకృష్ణ, Ex. ZPTC, కొత్తపేట

బండారు సూర్యనారాయణమూర్తి, Ex. ఛైర్మన్: శ్రీ మందేశ్వర స్వామివారి దేవస్థానం, TNTUC అధ్యక్షులు, మండపల్లి (ఏనుగుమహల్)

గంధం చంద్రమౌళీశ్వరరావు & బ్రదర్స్, Ex. దేవస్థానం మెంబర్, మండపల్లి

సలాది వీరాస్వామి (బాబ్జి), అడ్వకేట్, Ex. దేవస్థానం ఛైర్మన్: శ్రీ మందేశ్వర స్వామివారి దేవస్థానం, మండపల్లి

మిద్దే ఆదినారాయణ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, కొత్తపేట

నక్కా వీరరాఘవులు, Ex. సర్పంచ్, మండపల్లి, Retd. టీచర్

కొల్లి వీరాస్వామి, Ex. సర్పంచ్, మండపల్లి

గంధం నారాయణమూర్తి, Ex. ఉపసర్పంచ్, మండపల్లి

కొవ్వేల నాగేశ్వరరావు, Ex. TDP గ్రామ పార్టీ అధ్యక్షులు, కొత్తపేట

చింతం శ్రీరామ్, జనసేన నాయకులు, మండపల్లి

సిద్దంశెట్టి దుర్గాప్రసాద్, 2వ వార్డు మెంబర్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు, మండపల్లి

కరుపోతు సత్యనారాయణ, Ex. MPTC, మండపల్లి

కాకర రాజారావు, అడ్వకేట్, మండపల్లి

అంగాడి సూర్యచంద్రరావు, మండపల్లి

సాదు నాగదేవి, విద్యాకమిటీ ఛైర్మన్ ZPH స్కూల్, మండపల్లి

బండారు సత్యం, విద్యాకమిటీ ఛైర్మన్ MPUP స్కూల్, మండపల్లి

సాదు మహాలక్ష్మి, అధ్యక్షురాలు: డ్వాక్రా గ్రూప్స్, మండపల్లి

నల్లా దొరబాబు, ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్

సాదు వెంకట్రాజు (రాజు), హైదరాబాద్

రాకుర్తి అనంతమాణిక్యం (పెద్దకాపు), Ex.దేవస్థానం ఛైర్మన్, మండపల్లి (ఏనుగుమహల్)

శ్రీమతి పిల్లి శాంతి, నెం.1 MPTC, ఏనుగుమహల్ (కొత్తపేట)

సలాది రమేష్, 18వ వార్డు మెంబర్ (జనసేన), కొత్తపేట (ఏనుగుమహల్)

దేవరపల్లి మాచర ప్రసాద్, 19వ వార్డు మెంబర్ (జనసేన), కొత్తపేట (ఏనుగుమహల్)

గవర బాబి (G.V.V.సత్యనారాయణ), జనసేన నాయకులు, ఏనుగుమహల్

గ్రంధి సూర్యనారాయణ & బ్రదర్స్, ఏనుగుమహల్

సిద్దంశెట్టి శంకర్, శ్రీ రామాలయం ఛైర్మన్, కర్రా భాస్కరరావు, జాహ్నవి బ్రిక్స్

రేలంగి ఆంజనేయులు, సిద్దంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగుమహల్, మండపల్లి

ముర్కొండ రాజు, ఏనుగుమహల్

వీరమళ్ళ లక్ష్మణస్వామి, ఏనుగుమహల్

ముర్కొండ శ్రీనివాస్, ఏనుగుమహల్

రావూరి నాగయ్య, మండపల్లి

చింతం కృష్ణగారి ఫాలోవర్స్, మండపల్లి

(c) eenadu

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రదేశ్ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చెముడులంకకు చెందిన అడబాల శ్రీరామకృష్ణ

రాష్ట్ర ట్రాన్స్‌కో క్రికెట్ జట్టు కెప్టెన్‌గా శ్రీరామకృష్ణ

ఎంపికయ్యారు. ఈ మేరకు ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తర్వులు ఇచ్చింది. రామకృష్ణ ప్రస్తుతం కడియం మండలం దుళ్ల లైన్‌మేన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున రాష్ట్ర జట్టుకు ఎంపికై అనేక బహుమతులు గెల్చుకున్నారు. కెప్టెన్‌గా ఎంపికైన రామకృష్ణను మండలానికి చెందిన పలువురు నాయకులు అభినందించారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎంపీ కృషి అభినందనీయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అల్లవరం మండలం ఓడలరేవులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు, భూసేకరణ నిధుల మంజూరుకు అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు కొనియాడారు. శనివారం అమలాపురంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో వైకాపా నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుడుపూడి మాట్లాడారు. దీనివల్ల జిల్లా వాసులకు, ఎస్సీ, బీసీ, అగ్రవర్ణ పేదలకు అందుబాటులోకి విద్య వస్తుందన్నారు. కోనసీమ ముద్దుబిడ్డ జీఎంసీ బాలయోగి వారసుడిగా హరీష్ చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. సమావేశంలో కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథ్, రూపేష్, ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయానికి వితరణ

మలికిపురం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి మోరికి చెందిన వీరా కృష్ణమూర్తి కుమారులు రెడ్డినాయుడు, వెంకటస్వామి శనివారం రూ.లక్ష విరాళం అందజేశారని ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండుబోగుల పెదకాపు తెలిపారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన ఉయ్యూరు వీరవెంకట సుబ్బారావు రూ.27వేలు వితరణగా అందజేశారు. ఆలయ పర్యవేక్షకుడు కఠారి శ్రీనువాసరాజుకు శనివారం అందించారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు.

మలికిపురంలో విరాళం అందజేస్తున్న దాత కుటుంబం

అధ్వానం.. అమ్మవారితోట మార్గం

అంబాజీపేట మండలంలో నందంపూడి కూడలి నుంచి అమ్మవారితోటకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రహదారి పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. కొద్దిపాటి వర్షానికి కూడా గుంతల్లో నీరు నిలిచిపోతోంది. వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కనీసం గుంతలైనా పూడ్చాలని పలువురు కోరుతున్నారు. దీనిపై మండల ఇంజినీరింగ్ అధికారి సీహెచ్.రవికుమార్‌ను వివరణ కోరగా, పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

అలరించిన నృత్య ప్రదర్శన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి ధర్మపథం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీరిని దేవస్థానం అధికారులు సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు.

బైక్‌పై విన్యాసం.. ప్రాణాలతో చెలగాటం

రాజోలు, న్యూస్‌టుడే: శివకోటి బైపాస్ రోడ్‌పై కొందరు యువకులు నిత్యం ద్విచక్ర వాహనాలతో వివిధ రకాల విన్యాసాలు చేస్తుండటంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. బైపాస్‌పై ప్రయాణమంటేనే వాహన చోదకులు హడలెత్తిపోతున్నారు. రాజోలు ఎస్సై రాజేష్‌కుమార్‌ను వివరణ కోరగా, నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశాలతో విద్యాభివృద్ధికి బాటలు

కాట్రేనికోన: చెయ్యేరులోని శ్రీనివాస స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో 2025-26 బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశం తల్లిదండ్రులు, గురువుల మధ్య విద్యా సంబంధిత బంధాన్ని బలపరుస్తుందన్నారు. విద్యార్థి అభ్యాసం, ప్రవర్తన, ప్రగతి విషయాలు చర్చించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో భాగస్వాములవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తల్లిదండ్రులతో వివిధ అంశాలపై చర్చించారు. వాసుదేవరావు, బి.రత్నరాజు, రవికుమార్, వెంకట్, బాపిరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

కీటకజనిత వ్యాధులపై అవగాహన

రాజోలు, న్యూస్‌టుడే: వర్షాలకు కీటక జనిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రతి ఆరోగ్య కార్యకర్త ఇంటింటికీ తిరిగి దోమల లార్వాను గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టాలని సబ్ యూనిట్ అధికారి వై.ఆదినారాయణ అన్నారు. రాజోలులో శనివారం తాటిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య పర్యవేక్షకుడు ఎం.శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందిన 55 మందికి సీఎం సహాయనిధి నుంచి రూ.40,27,237 మంజూరుకాగా, శనివారం రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

మలికిపురం: పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి చేయూతనిస్తోందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి 59 మందికి రూ.37 లక్షలు మంజూరుకాగా లబ్ధిదారులకు శనివారం విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చెక్కులు అందజేశారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్య ఎంపీటీసీ సభ్యులు జక్కంపూడి శ్రీదేవి వాణి, సర్పంచి చెల్లుబోయిన హెలీనా, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

సీఎండీ దృష్టికి విద్యుత్తు సమస్యలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ఇ.పృథ్వీతేజ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల శాసనసభ కమిటీ సభ్యుడు గిడ్డి సత్యనారాయణ తెలిపారు. విశాఖపట్నంలో ఈ నెల 11, 12న నిర్వహించిన ప్రభుత్వరంగ సంస్థల సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని విద్యుత్తు సమస్యలు, పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించామన్నారు. మానేపల్లి, పాశర్లపూడిలో రెండు విద్యుత్తు ఉపకేంద్రాల ఏర్పాటుతోపాటు, నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారం, ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభాలస్థానే కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారని ఎమ్మెల్యే చెప్పారు.

కాలువలో పైప్‌లైన్.. నీటి పారుదలకు అవరోధం

పంట కాలువలో తాగునీటి గొట్టం

మామిడికుదురు పంట కాలువ మధ్యలో తాగునీటి సరఫరా గొట్టం ఉండటంతో నీటి పారుదలకు అవరోధంగా మారడంతో నాలుగు గ్రామాలకు చెందిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చెత్త, ఇతర వ్యర్థాలు నిలిచిపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సాగునీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చక్కదిద్దాలని పలుసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత గ్రామీణ రక్షిత నీటి సరఫరా విభాగం ఏఈఈ జయశ్రీ దృష్టికి తీసుకువెళ్లగా, ఇక్కడి గ్రావిటీ పైపులైను ఎత్తు పెంచడంపై దృష్టి పెట్టామని, త్వరలో చర్యలు చేపడతామని చెప్పారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

ఎమ్మెల్యే బండారును కలిసిన నేతలు

కొత్తపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ, ఐటీ విభాగ సలహాదారుగా నియమితులైన పెన్నమరెడ్డి నాగబాబు, ఆలమూరు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన కొత్తపల్లి వెంకటలక్ష్మి శనివారం వేర్వేరుగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు.

విద్యార్థినులకు ప్రశంస

ఆలమూరు: హ్యూమనిటీస్, లిబరల్ ఆర్ట్స్ కోర్సులకు పేరుగాంచిన బెంగళూరు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసానికి చెముడులంక ఈశ్వర్ విద్యాలయ మహిళా కళాశాల నుంచి ఆకుల శ్రీవల్లి, సాధనాల నాగప్రవల్లిక ఎంపికయ్యారు. వీరిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.

క్షయపై అవగాహన

రాజోలు, న్యూస్‌టుడే: టి.బి. ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పొన్నమండలో సర్పంచి బేబీకుమారి ఆధ్వర్యంలో శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తాటిపాక వైద్యాధికారి ఫణికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు కడలి శ్రీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని లూటుకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద మామిడికుదురుకు చెందిన అంజు ఆసుపత్రి వారిచే శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ తేజ పలువురికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. స్థానిక సర్పంచి అడబాల తాతకాపు, కార్యదర్శి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తపేటలో...

కొత్తపేట: స్థానిక సందీప్ ఐ క్లినిక్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హాస్పటల్ వారు ఆదివారం కొత్తపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఐ క్లినిక్ నిర్వాహకులు బండారు పెదవెర్రియ్య తెలిపారు. బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు ప్రముఖ వైద్యుడు రాజేంద్రబాబు ఆరుమిల్లి ఉచితంగా చేస్తారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని తెలిపారు.

కపిల ఆవుకు అరుదైన శస్త్రచికిత్స

ఉప్పలగుప్తం: చూడి కపిల ఆవుకు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణం కాపాడారు. సరిపల్లికి చెందిన పాడి రైతు కంఠంశెట్టి వెంకటేశ్వరరావుకు చెందిన చూడి కపిల ఆవు కొద్ది రోజులుగా పడుకునేందుకు ఇబ్బంది పడేది. ఆయన చల్లపల్లి పశువైద్యాధికారి ఆకుల రమేష్‌కుమార్‌ను సంప్రదించారు. ఆవును పరిశీలించి కడుపులో కణతులు ఉన్నట్లు గుర్తించారు. శనివారం ఆవుకు శస్త్ర చికిత్స చేసి రెండు కేజీల కణితిని తొలగించారు. గ్రామస్థులు వైద్య బృందాన్ని అభినందించారు. పశు వైద్య సహాయకులు గొల్లకోటి గాంధీప్రదీప్, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'మోసగాళ్ల మాటలు నమ్మొద్దు'

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మీరు పన్ను కట్టలేదని.. ఆ డబ్బులు ఫోన్‌పే చేయాలని ఉద్యోగులు, సిబ్బంది ఎవరూ అడగరని అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పేరు చెప్పి ఓ వ్యక్తి డబ్బులు అడిగినట్లు తెలిసిందన్నారు. అలాంటి మోసగాళ్ల మాటలు నమ్మొద్దని ఆయన కోరారు. అలా ఎవరైనా డబ్బులు అడిగితే పురపాలక కార్యాలయానికి ఫిర్యాదు చేయాలన్నారు.

వ్యభిచార ముఠా అరెస్టు

అమలాపురం పట్టణం: అమలాపురం గొల్లగూడెం వీధిలో వ్యభిచార గృహం నడుపుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు శనివారం తెలిపారు. ఒక గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేశామన్నారు. అమలాపురం మండలం ఎ.వేమవరానికి చెందిన మల్లవరపు దుర్గారావు, విజయనగరం జిల్లాకు పెద్దింటి జయరాజు, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం, రాజమహేంద్రవరానికి చెందిన యువతులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

జన్మదిన శుభాకాంక్షలు
రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
దొడ్డా జైరామ్ - జనసేన పార్టీ మామిడికుదురు మండల పెద్దగ్రామాల అధ్యక్షులు
అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు - సర్పంచ్, గోగన్నమఠం
బొలిశెట్టి జగదీష్‌కుమార్
పెసింగి కనకరాజు
గొల్లమందల చిట్టిబాబు

జన్మదిన శుభాకాంక్షలు
రాజోలు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దేవ వరప్రసాద్ గారు MLA, రాజోలు
తహసీల్దారు మరియు మండల మేజిస్ట్రేట్ మరియు కార్యాలయ సిబ్బంది
VROలు మరియు VRAలు
మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్, సఖినేటిపల్లి

జన్మదినోత్సవ శుభాకాంక్షలు
రాజోలు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి ఇవే మా హృదయపూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ దేవ వరప్రసాద్ గారు MLA, రాజోలు
రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ - రాజోలు సబ్ డివిజన్
J.సత్యనారాయణ D.E., రాజోలు
K.అయ్యప్ప నాయుడు A.E., రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు
వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు సిబ్బంది

జన్మదినోత్సవ శుభాకాంక్షలు
రాజోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మా ప్రియతమ శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి ఇవే నా హృదయపూర్వక జన్మదినోత్సవ శుభాకాంక్షలు.
గొల్లమందల చిట్టిబాబు - సర్పంచ్, సఖినేటిపల్లి
కుడుపూడి సూర్యనారాయణ

జన్మదిన శుభాకాంక్షలు
గెడ్డం సువర్ణరాజు (బాల) - అంతర్వేది నీలసంఘం ఉపాధ్యక్షులు, అంతర్వేదిపాలెం

జన్మదిన శుభాకాంక్షలు
నల్లి లక్ష్మణరావు - జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు, సఖినేటిపల్లి

జన్మదిన శుభాకాంక్షలు
మండల మహిళా సమాఖ్య, మలికిపురం మండలం
D.అజయ్, APM & స్టాఫ్
D.భవాని, ప్రెసిడెంట్
D.అశ్విని, సెక్రటరీ
K.దివ్య, ట్రెజరర్ మరియు గ్రామసంఘ ఓబీలు, VOAలు

పుట్టినరోజు శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, రాజోలు శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి పుట్టినరోజు శుభాకాంక్షలు.
గుత్తుల...

పుట్టినరోజు శుభాకాంక్షలు
DCCB, రాజోలు
PACS కేశనపల్లి
PACS గుడిమెళ్లంక
PACS చింతలపల్లి
PACS బి.సావరం
PACS రాజోలు

జన్మదిన శుభాకాంక్షలు
రహదారులు మరియు భవనముల శాఖ, రాజోలు
G.రవి, M.Tech., Dy. E.E. (R&B), రాజోలు
K.సురేష్, M.Tech., A.E.E., (R&B) రాజోలు & సఖినేటిపల్లి
K.రవీంద్ర, M.Tech., A.E.E., (R&B) మలికిపురం

జన్మదిన శుభాకాంక్షలు
RWS సబ్ డివిజన్ - రాజోలు
A.V.S.రాజన్ Dy. E.E.రాజోలు
P.V.S.N.రాజు A.E. రాజోలు
K.L.శిరీష A.E.E.,మలికిపురం, సఖినేటిపల్లి

పుట్టినరోజు శుభాకాంక్షలు
మా ప్రియతమ శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి ఇవే మా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు.
R.నాగార్జునరావు DEE, డ్రైనేజ్ సబ్ డివిజన్, రాజోలు
B.రమేష్‌బాబు AEE, ఇరిగేషన్ సెక్షన్ రాజోలు
V.ఆనంద్ కిరణ్ AEE, డ్రైనేజ్ సెక్షన్ 4 రాజోలు
B.రేష్మారాణి AEE, డ్రైనేజ్ సెక్షన్ 3 మలికిపురం

జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు, రాజోలు శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గార్కి పుట్టినరోజు శుభాకాంక్షలు.

జన్మదిన శుభాకాంక్షలు
రాజోలు మండల జనసేన పార్టీ

జన్మదిన శుభాకాంక్షలు
నామన వెంకట్ - జనసేన పార్టీ నాయకులు, సఖినేటిపల్లి
బుద్ధరౌతు మురళి - జనసేన పార్టీ నాయకులు, సఖినేటిపల్లి
ఏడిద రామ
బుద్ధరౌతు తాతాజీ

సమన్వయంతో కేసుల దర్యాప్తు వేగవంతం

డ్రోన్లను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, ఎస్పీ నరసింహకిషోర్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలని ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో అర్ధసంవత్సర సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ కెమెరాల ప్రత్యేక స్టాళ్లను తిలకించారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా పనితీరు ఎస్పీ వివరించారు. వివిధశాఖల అధికారులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఈ ఏడాది ఇప్పటి వరకు నమోదైన కేసులపై చర్చించి వచ్చే అర్ధసంవత్సర కార్యాచరణపై సూచనలు చేశారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఎస్పీలు మురళీకృష్ణ, సుబ్బరాజు, అర్జున్, చించిరెడ్డి, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తితిదే కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలకు ఖరారు కాని తేదీలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీలు తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, వివరాలు http:///admission.tirumala.org లో త్వరలో పొందుపరుస్తామని పేర్కొన్నారు.

ఈనాడు తూర్పుగోదావరి

ఆదివారం జులై 13, 2025

చోదకా.. చరవాణి అపాలిక

● రాజమహేంద్రవరం కోటిలింగాలపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి రామకృష్ణ భార్య, ఇద్దరు పిల్లలను ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని చరవాణిలో మాట్లాడుతూ వెళ్లారు. దేవీ చౌక్ దాటుతుండగా వాహనాల గందరగోళం నడుమ అదుపు చేయలేక కిందపడిపోయారు. భార్య చేయి విరిగిపోగా చిన్నారులకు గాయాలయ్యాయి. వారం క్రితం ఈ ఘటన జరిగింది.

● కాకినాడకు చెందిన యువకుడు చరవాణి మాట్లాడుతూ బైక్‌పై పిఠాపురం వెళ్తుండగా నాగమల్లితోట కూడలి వద్ద ఎదురుగా వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

ఆదివారం ప్రత్యేకం

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

చరవాణి.. ఇప్పుడు అందరి చేతిలోనూ వజ్రాయుధం. ఉద్యోగ, వ్యాపార ఇతర అంశాలు, లావాదేవీలన్నీ దీనిలోనే చక్కబెట్టడం వరకు బాగానే ఉన్నా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడిపేటప్పుడు సైతం ఫోన్‌లో మాట్లాడుతున్నారు. తమతోపాటు ఎదుటివారినీ ప్రమాదంలోకి నెడుతున్నారు.

ప్రమాదాలతోపాటు పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు

కాకినాడలో ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

ఏకాగ్రత కోల్పోయి..

ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు పెద్దాపురం, సామర్లకోట, తుని, రామచంద్రపురం, అమలాపురంలో వాహనాల తాకిడి ఎక్కువ. రద్దీలో సైతం చరవాణి మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై వెళ్తున్నవారి సంఖ్య ఈ ప్రాంతాల్లో అధికంగా ఉన్నట్లు రవాణాశాఖ అధికారుల దృష్టికి వచ్చింది. చోదకులు ఏకాగ్రత కోల్పోయి ఎదురుగా వస్తున్నవారిని గుర్తించలేక ఢీకొడుతున్నారు. కుటుంబ సభ్యులతో వెళ్తున్నప్పుడు కూడా ఫోన్ సంభాషణ సాగిస్తుండటం ఆందోళనకరం.

రూ.10 వేల జరిమానా

చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపితే భారీ జరిమానా ఉంటుంది. తొలిసారి దొరికితే రూ.1500, రెండోసారి అదే వాహనంతో పట్టుబడితే రూ.10 వేల జరిమానా విధిస్తున్నామని రవాణా, పోలీసు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత సైతం ఎప్పుడు పట్టుబడినా ఇంతే మొత్తం కట్టాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలో గతయేడాది 2652 కేసులు నమోదుచేశారు. ఈ ఏడాది జూన్ వరకు 759 కేసులు నమోదుచేసి రూ. 8.76 లక్షలు వసూలుచేశారు.

స్పాండిలోసిస్ సమస్యలు

సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో సర్వైకల్ స్పాండిలోసిస్(మెడ భాగంలోని వెన్నుపూసలలో వచ్చే సమస్య) వస్తుంది. నొప్పి తీవ్రతరమై ఏ పనీ చేయలేని స్థితికి వెళ్లిపోతారు. సాధారణంగా మానవ నైజం ప్రకారం ఎడమ వైపునకు మెడ వాల్చి ఫోన్ మాట్లాడతారు. అప్పుడు ఎడమవైపు నరాలపై తీవ్ర ఒత్తిడి పడి న్యూరో సంబంధిత ఇబ్బందులు ఎదురవుతాయి. ఎడమచేయి 80 శాతం, కుడి చేయి 20 శాతం తిమ్మిర్లు వచ్చి లాగడం వంటి ఇబ్బంది పెరుగుతోంది.

- డాక్టర్ చంద్రశేఖర్, హెచ్‌వోడీ.. ఎముకలు, కీళ్ల వైద్యవిభాగం, రాజమహేంద్రవరం జీజీహెచ్

జీవితం కంటే ముఖ్యంకాదు..

ఎంత ముఖ్యమైన ఫోన్‌కాల్ వచ్చినా మన జీవితం, కుటుంబం కంటే ఏదీ ముఖ్యం కాదు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు వస్తే రోడ్డుపక్కన ఆపి మాట్లాడటం లేదా గమ్యస్థానం వెళ్లాక చూసుకోవడం మేలు. అనేక విధాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మార్పు రావడం లేదు. పోలీసులను చూసి ఫోన్ జేబులో పెట్టుకోవడం.. దాటేశాక మళ్లీ తీసి మాట్లాడడం కనిపిస్తోంది. ఎవరికి వారు తమ కుటుంబాలను గుర్తుచేసుకుని మార్పు సాధించాలి.

- అబ్దుల్ నబీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, రాజమహేంద్రవరం

ప్రత్యేకత చాటిన చారిత్రక నగరం

మినిస్టీరియల్ అవార్డుకు ఎంపిక

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరానికి ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాల్లో రాజమహేంద్రవరం మినిస్టీరియల్ అవార్డును సాధించింది. స్వచ్ఛ భారత్ ర్యాంకులు ఇంకా ప్రకటించాల్సి ఉంది. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన నగరాలను ఎంపిక చేసి ముందస్తుగా ప్రత్యేక అవార్డులను కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో మినిస్టీరియల్ క్యాటగిరీలో రాజమహేంద్రవరం ఎంపికైంది. పారిశుద్ధ్యం, ఇంటింటా చెత్త సేకరణ, రీసైక్లింగ్ విధానం, చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని, కేంద్రం అవార్డులను ప్రకటిస్తుంది. కాగా ఈ నెల చివర్లో స్వచ్ఛత ర్యాంకులు కూడా రానున్నాయి. ముందుగా ప్రత్యేక అవార్డు రావడంతో ఉత్తమ ర్యాంకు సాధించడానికి ఆస్కారం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

పకడ్బందీగా చెత్త నిర్వహణ

నగరంలో రోడ్లపై చెత్త వేయడాన్ని నిషేధించారు. అర్బన్‌లో 96 సచివాలయాలు ఉండగా, సుమారు వంద పైగా చెత్త సేకరణ వాహనాలను వినియోగిస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా సర్కారు 80 వాహనాలను అందిస్తే, నగరపాలక సంస్థ సొంతంగా మరో 27 వాహనాలు కొనుగోలు చేసింది. తద్వారా ఇంటింటా చెత్త సేకరణ పూర్తిచేస్తున్నారు. రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, విజయవాడ తర్వాత ఆ స్థాయిలో ఇంటింటా చెత్త సేకరణ ఇక్కడ విజయవంతం కావడం విశేషం. రోడ్డుపై చెత్త వేసే 375 పాయింట్లను గుర్తించి సుందరీకరణ చేశారు. ఇది కేంద్ర స్థాయిలో రికార్డులో నమోదైంది. తడి- పొడి చెత్తను రీ-సైక్లింగ్ చేస్తున్నారు. ప్రతిరోజు చెత్త 160 మెట్రిక్ టన్నులు వస్తుంటే, 110 టన్నులు తడి చెత్త ఉంటుంది. దీని నుంచి సేంద్రియ ఎరువు తయారీ చేస్తున్నారు.

ఇంటింటా చెత్త సేకరణ వాహనం



మూడో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ...

పింక్ శౌచాలయాలతో గుర్తింపు

ఈ ఏడాది రాష్ట్రంలో తొలిసారిగా పింక్ టాయిలెట్లకు నగరం నాంది పలికింది. మహిళల ప్రత్యేక అవసరాలను వినియోగించుకునేలా వీటిని నిర్మించారు. పిల్లలకు పాలు ఇచ్చేందుకు, దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదులు ఏర్పాటుచేశారు. నగర జనాభా దృష్టిలో పెట్టుకుని జిల్లాలో మరుగుదొడ్లు 54 అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్పొరేషన్ నిధులు సుమారు రూ 10 కోట్లతో నిర్మించారు.

ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్, రీ యూస్, రీ సైకిల్) కేంద్రాలు ఏర్పాటు చేశారు. పాత వస్తువులు ఈ కేంద్రాల్లో ఇస్తే వాటిని తిరిగి బాగు చేసి పేదలకు పంపిణీ చేస్తారు. ఈ విధానం రాష్ట్రంలో పూర్తి స్థాయిలో విజయవంతంగా

విజయవంతంగా ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు

ఇక్కడ నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ రూ 15 లక్షల వరకూ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా అపరాధ రుసుం విధించి వసూలు చేశారు. 2020లో స్వచ్ఛత ర్యాంకు 51 , 2021లో 41, 2022లో 97, 2023లో 59 చొప్పున ర్యాంకులను నగరం సొంతం చేసుకుంది.

ఎట్టకేలకు సమ్మె విరమణ

విధులకు హాజరైన పేపరుమిల్లు కార్మికులు

వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఆంధ్రా పేపరుమిల్లు కార్మికుల సమస్య కొలిక్కివచ్చింది. మిల్లు యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులతో కలెక్టర్ ప్రశాంతి, మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే బలరామకృష్ణ సమక్షంలో నిర్వహించిన చర్చలు ఫలించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన ప్రతిపాదనలపై మరోసారి పేపరు మిల్లులోని 11 కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు చర్చించి శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు సమ్మె విరమించారు. అటు మిల్లు యాజమాన్యం కూడా లాకౌట్, 47 మంది కార్మికులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్న నిర్ణయాలను ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 'సి' షిఫ్టు నుంచి కార్మికులు విధులకు హాజరయ్యారు.

'సి' షిఫ్టు విధులకు శనివారం రాత్రి హాజరవుతున్న కార్మికులు

వేతన పెంపుపై ప్రత్యేక కమిటీ

వేతన ఒప్పందం, ఉద్యోగ విరమణ వయసు 58 నుంచి 60 ఏళ్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ వారం రోజులుగా కార్మికులు సమ్మె బాట పట్టారు. రెండుసార్లు కార్మిక శాఖ అధికారులు ఇటు మిల్లు యాజమాన్యం, అటు కార్మిక నాయకులతో చర్చలు నిర్వహించినా.. సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో సమ్మె కొనసాగిస్తే లాకౌట్ చేస్తామంటూ మిల్లు యాజమాన్యం హెచ్చరిక నోటీసు పెట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో కలెక్టర్, మంత్రి దుర్గేష్, రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ సమక్షంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో కొందరు కార్మిక సంఘాల నాయకులు, మిల్లు యాజమాన్య ప్రతినిధులతో చర్చించారు. వేతన పెంపు అంశం చర్చల్లో కొలిక్కి రాకపోవడంతో ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి తేల్చాలని కలెక్టర్ ప్రతిపాదన చేశారు. దీనిపై మంత్రి దుర్గేష్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కమిటీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమక్షంలో ఈ నెల 16న విజయవాడలో సమావేశమై చర్చించాలని నిర్ణయించారు.

బాలుడి కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువు పరిధిలో గుంతలో పడి మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కడమంచి శ్రీను కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం ప్రకటించినట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. కలెక్టర్, ఆర్డీవో కృష్ణనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బీవీ గిరి తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దీనిపై విచారణకు తహసీల్దారు జీఏఎల్ఎస్ దేవితో త్రిసభ్య కమిటీని నియమించారు. వారి నివేదిక మేరకు గ్రామంలోని ఓహెచ్‌ఎస్ఆర్ సమీపంలో వాల్వ్ మరమ్మతులకు గుంత తవ్వారు. ఆ వాల్వ్‌ను బాగు చేయడానికి రాజమహేంద్రవరానికి పంపారు. అంతలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గుంతల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రతా చర్యల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ● రాజానగరం ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ లక్ష్మి, ఏసీడీపీవో టి.కనకవల్లి, సూపర్‌వైజర్ వి.మేరీ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు. ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన శ్రీనును అంగన్‌వాడీ సహాయకురాలు సాయంత్రం ఇంటికి తీసుకెళ్లి తల్లికి అప్పగించారు. ఆపై శీతలపానీయం కొనుక్కునేందుకు బాలుడు బయటకు వెళ్లగా ప్రమాదం జరిగిందన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు తమ విచారణలో తేలిందన్నారు.

కాకినాడ ఆర్‌ఎంసీ విద్యార్థినులపై వేధింపుల కేసులో..

న్యాయమూర్తి ఎదుట నిందితుల హాజరు

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పారా మెడికల్ విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన కేసుల్లో అందిన ఫిర్యాదులతో ఒకటో పట్టణ పోలీసులు జీజీహెచ్‌లో పనిచేసే నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లపై రెండు కేసులు, రెండో పట్టణ పోలీసులు ఒక కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. నిందితులు కల్యాణచక్రవర్తి, జిమ్మి రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌లను అరెస్ట్‌చేసి విచారించారు. తదుపరి చర్యల నిమిత్తం శనివారం రాత్రి బాలాజీచెరువు వద్దనున్న జడ్జి క్వార్టర్స్‌కు తీసుకెళ్లి సంబంధిత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామని సీఐ నాగదుర్గారావు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. వేధింపులకు గురైన విద్యార్థిని ఫిర్యాదుతో అదనంగా 9 ఆఫ్ రెడ్‌విత్ ఎన్ పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఒకటో పట్టణ స్టేషన్‌లో కేసుకు సంబంధించి నిందితులకు బెయిల్ వచ్చినట్లు సమాచారం. అయితే రెండో పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులను సంప్రదించేందుకు ప్రయత్నించగా వారి నుంచి స్పందన లేదు.

జల కాలుష్యం.. శుద్ధితో పరిష్కారం

పిఠాపురం, నిడదవోలులో కొత్తగా ప్లాంట్లు

ఈనాడు, కాకినాడ: పట్టణ ప్రాంతాల్లో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవల కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ పథకం ద్వారా రూ. 82 కోట్లతో మురుగు శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. తాజాగా పిఠాపురంలో రెండు, నిడదవోలులో ఒక ప్లాంట్ నిర్మిస్తారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ. 21.45 కోట్లతో ప్లాంట్లు నిర్మిస్తారు. తద్వారా రోజూ 13 మిలియన్ లీటర్ల (ఎంఎల్‌డీ) మురుగునీటిని శుద్ధి చేయనున్నారు. ఈ మేరకు గుత్తేదారుల ఎంపికకు కసరత్తు మొదలైంది. నగరాలు, పట్టణాల్లో రోజూ లక్షల లీటర్ల మురుగు ఉత్పన్నమవుతోంది. ఇదంతా శుద్ధి కాకుండానే జలవనరుల్లో కలిసిపోతోంది. దీంతో నీటి కాలుష్యం జరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వైకాపా హయాంలో ఆర్థిక సంఘం నిధులతో మురుగు శుద్ధి చేయాలని భావించినా భారీ మొత్తంలో ఖర్చుచేయాల్సి ఉండడంతో వెనుకడుగు వేశారు. కూటమి సర్కారు వచ్చాక వాటిని పట్టాలెక్కించేందుకు చొరవ చూపింది. పిఠాపురంలో 4.2 ఎంఎల్‌డీ, 3 ఎంఎల్‌డీ చొప్పున రెండు చోట్ల.. నిడదవోలులో 5.8 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఒకచోట ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. ప్రభుత్వ భూములను ఇప్పటికే గుర్తించారు. వీటి నిర్మాణానికి ఎంపిక చేసిన గుత్తేదారులే పట్టణాల నుంచి మురుగునీటిని ప్లాంట్‌కు తరలించే మార్గంతో పాటు డిజైన్లు, రెండేళ్ల పాటు నిర్వహణ చూసుకోవాల్సి ఉంటుంది.

నిడదవోలులోని కొన్ని వార్డుల మురుగు అప్పారావు ఛానల్ నుంచి పంట కాలువలోకి చేరుతున్న తీరు

పంట కాల్వల్లో కలిసిపోతూ..

పిఠాపురం పురపాలక సంఘం పరిధిలో సుమారు 55 వేల మంది జనాభా ఉన్నారు. నివాస గృహాల నుంచి వెలువడే వ్యర్థ జలాలన్నీ కాలువల నుంచి ఏలేరు, పీబీసీ పంట కాలువల్లో కలిసిపోతున్నాయి. కొన్నిప్రాంతాల్లో మురుగు నిలిచి దుర్గంధం రావడంతో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో 50 వేల జనాభా ఉన్నారు. ఈ పట్టణంలోని వ్యర్థాలన్నీ మాలకూడు చెరువులో కలుస్తున్నాయి. ఎస్‌టీపీలు అందుబాటులోకి వస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

ఒత్తిడి, కాలుష్యంతో సంతానలేమి సమస్యలు

రాష్ట్ర స్థాయి సదస్సులో వైద్యులు

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసీవోజీ) 10వ రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్-2025 కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్ఎంసీ ఆడిటోరియంలో శనివారం కొనసాగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా డీఎంఈ డా.నరసింహం, గౌరవ అతిథులుగా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి ప్రసంగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1400 మంది గైనకాలజిస్టులు, మెడికల్ పీజీలు హాజరయ్యారు. మొదటి రోజు లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ శస్త్రచికిత్సల గురించి స్థానిక జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రముఖ వైద్యనిపుణులు వివరించారు. రెండో రోజు రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 15 మంది మాట్లాడుతూ మహిళలు, పురుషుల్లో సంతానలేమి సమస్య ఈ రోజుల్లో ఎక్కువగా ఉందని, ఒత్తిడి, కాలుష్యం తదితరాలు అందుకు కారణమన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్లను నియంత్రించే పద్ధతులను తెలియజేశారు. మన రాష్ట్రంలో ఇలాంటి సదస్సు 2003లో జరిగిందని, మళ్లీ 22 ఏళ్ల తరవాత కాకినాడలో జరగడం గొప్ప విషయమన్నారు.

TECHNICIANS WANTED

Sri Lalitha Enterprises Industries Pvt Ltd., Peddapuram (LALITHA BRAND RICE) invites applications for the following posts for WORKSHOP & GARRAGE.

FITTERS,WELDERS, TINKERS, TURNERS, HELPERS

Interested candidates may please walk in for personal interview at the following address

SRI LALITHA ENTERPRISES INDUSTRIES PVT LTD., VALUTHIMMAPURAM ROAD, PEDDAPURAM

గోపురాన్ని తాకిన గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు నీరు చేరింది. పోలవరం ఎగువ కాఫర్ డ్యాం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. పాపికొండల విహార యాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను గండిపోశమ్మ ఆలయం వద్ద నిర్వాహకులు ఒడ్డుకు చేర్చారు. సీతపల్లి వాగు పొంగడంతో దామనపల్లి, వెలగపల్లి, మద్దిరాతిగూడెం పరిసర ప్రాంతాల నుంచి ఇందుకూరు పేట వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. పోశమ్మగండి నుంచి పి.గొందూరు, నాగలపల్లి, డి.రావిలంక, దండంగి వరకు రహదారిపై నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టే వరకు భక్తులెవ్వరూ దర్శనాలకు రావొద్దని ఎస్సై షరీఫ్ సూచించారు. ● భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41.4 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేస్తామని అధికారులు వెల్లడించారు.

గండిపోశమ్మ అమ్మవారి ఆలయం గోపురం వద్దకు చేరిన గోదావరి (అంతర చిత్రంలో) వరద నీటిలో గోపురం

ఇక బరువు సమస్య కాదు

సురక్షితమైన వెయిట్ లాస్ సర్జరీ ద్వారా ఊబకాయాన్ని దూరం చేసుకోండి

అధిక బరువు వలన గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, ఎముకల బలహీనత, నిద్రలేమి, క్యాన్సర్, సంతానలేమి & లివర్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువ

Dr. Nitin Rimmalapudi
Metabolic & Bariatric Surgeon

గోదావరి జిల్లాల్లో పూర్తి స్థాయి వెయిట్ లాస్ సర్జరీలు చేస్తున్న ప్రత్యేక హాస్పిటల్

APEX HOSPITALS
METABOLIC & WEIGHT LOSS CENTRE

ప్రకాష్ నగర్, రాజమండ్రి Ph: 93922 92200

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

కళాశాల ఎంపికే కీలకం..!

నేటి నుంచి వెబ్ ఆధారిత ఐచ్ఛికాల నమోదు

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్ : ఈఏపీసెట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. దీనిలో భాగంగా నేటి నుంచి 18వరకు వెబ్ ఆధారిత ఐచ్ఛికాల నమోదు చేసుకోవచ్చు. 19న మార్పులు చేసుకునే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 15222 మంది అర్హత సాధించగా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన విద్యార్థులు 6011 దాకా ఉన్నారు. జిల్లాలో సుమారు ఆరు కళాశాలలుండగా వాటిలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (ప్రభుత్వం)ఒకటి. మిగిలినవి ప్రైవేటు యూనివర్సిటీ, కళాశాలలున్నాయి. వీటిలో కోర్ సబ్జెక్టులతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, అగ్రికల్చర్, కంప్యూటర్ సైన్సు ఆధారిత కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ 2550 వరకు సీట్లున్నాయి. కళాశాలను జాగ్రత్తగా ఎంచుకోవాలని, గతేడాది కళాశాలలో కేటగిరి వారీగా ఏ ర్యాంకు వారికి సీటు దక్కిందో చూసుకొని ఆప్షన్ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

ధ్రువపత్రాల పరిశీలన తేదీలు.. ర్యాంకుల వారీగా

13న ఎన్‌సీసీ, క్రీడలు 60,001 నుంచి లక్ష వరకు (ర్యాంకులు) ● 13 న మాజీ సైనికులు 1 నుంచి 50 వేల వరకు ● 14న ఎన్‌సీసీ క్రీడలు 100001 నుంచి 1,50,000 వరకు ● 14న మాజీ సైనికులు 50001 నుంచి లక్ష వరకు ● 15న ఎన్‌సీసీ, క్రీడలు 1,50,001 నుంచి చివరి ర్యాంకు వరకు ● 15న మాజీ సైనికులు 1,00,001 నుంచి 1,50,000 ● 16న మాజీ సైనికులు 1,50,001 నుంచి చివరి ర్యాంకు వరకు ● 16న దివ్యాంగులు 1 నుంచి చివరి ర్యాంకు వరకు ● 16న ఆంగ్లో ఇండియన్స్ 1 నుంచి చివరి ర్యాంకు వరకు ● 16న స్కౌట్స్ అండ్ గైడ్స్ 1 నుంచి చివరి ర్యాంకు వరకు ● దివ్యాంగ విభాగం అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు విజయవాడ పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లాల్సి ఉంటుంది.

సాంకేతిక సమస్యలు ఎదురైతే 80082 50472, 91540 72137 నంబర్లను సంప్రదించవచ్చు.

Medisafe EMERGENCY & MULTISPECIALITY

Welcomes

Dr. Alavalapati Naresh
DNB Ortho, Orthopaedic Surgeon
Joint Replacement Surgeon
Reg no : 57218

Dr. Vaddi Vidya Deepak
MD Internal Medicine
Consultant Physician and Diabetologist
Reg no : 75050

మా వైద్య సేవలు

Behind Gokavaram Bus Stand, Aryapuram Main Road, Aryapuram, RAJAMAHENDRAVARAM.

Cell: 73999 42222, 73999 82222

Available 24hrs. అన్నివేళలా అత్యవసర కేసులు చూడబడును.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959763131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

బంగారం, వెండి బ్యాంకులలో/ [illegible] ఫోన్: 89190 21190.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

రాజమండ్రిలో మీకు నచ్చిన విధంగా మీ స్థలములో రెసిడెన్షియల్/కమర్షియల్ బిల్డింగ్స్ వాస్తు ప్రకారం ప్లాన్‌తో కట్టించి ఇవ్వబడును. పాత ఇళ్ళు డిమ్యాండిల్ చేసి రెన్నోవేషన్ చేయబడును. (ఇంజినీర్స్ పర్యవేక్షణలో) సంప్ర: 93469 71133.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్ లోన్ మేళా! 10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును. PMAY ద్వారా 2.87 లక్షలు సబ్సిడి ఫ్రీ గా పొందండి. 9390115508, 9390115509 BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేసుకోబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్లు/ అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact: 9901344969 (Whatsapp).

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J. శ్రీనివాస్- 9966666659.

REAL ESTATE

GENERAL

ROYAL PALMS Luxury Villas AMALAPURAM

Simplex Villa Starting from 65 Lakhs
10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ
89784 81095 73306 87487

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకి చేర్చి 323 చ||గ||లు, 800 చ||గ||ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కాకినాడ, పరిసర ప్రాంతాలలో DTCP & KUADA లేఔట్ ఇంటిస్థలాలు, న్యూ ఇండిపెండెంట్ హౌసెస్ East, West, South, North అమ్మబడును. Cell: 73965 03102.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ ఓల్డేజీహోం (AP No. 1) VJA. [illegible] ✆ 95420 85588, 95423 05588.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft, East facing with Car Parking. Flat for Sale. Ph: 9848102255, 9441782185.

Kakinada, Gandhinagar 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

★★★కాకినాడలో 150 గజాలు ఇండిపెండెంట్ హౌస్ 45 లక్షలే ★GGH దగ్గరలో (KAUDA) గజం 11500 ★ [illegible] 12,900 ★ [illegible] (EMI) ★97044 25384 ★

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నీచర్/ With out ఫర్నీచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

KKD, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు ఐకేర్ ప్రక్కన, డో.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యూపై). Cont: 89853 22233, 93973 22233.

రెడీ టు ఆక్యూపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

KAKINADA RURAL

గ్రూప్‌హౌస్ ఐదు ఫ్లాట్స్ మాత్రమే (Each 1000 sft) కాకినాడ, మాధవపట్నం 32 లక్షలు మాత్రమే. కార్ పార్కింగ్‌తో సంప్ర: ✆ 77025 79893, 99488 81553.

RAJAMAHENDRAVARAM CITY

3BHK Flat 1650 Sft. Only 48 L, E/N Face Ready to Occupy Main Road, Grandi vari Street, Rajahmundry Central City 1 BHK 16 L & 2 BHK 36 L also Available Rjy City Limits. Cal Ragas 93462 36485.

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాడాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యూపై ✆ 91111 77556, 94991 19499.

★★★రాజమండ్రిలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలే (Ready to Move) ★ కొవ్వూరులో 12,900 ★ బొమ్మూరులో 15,999 ★దివాన్ చెరువులో 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

FLATS FOR SALE
రాజమండ్రి, A.V.A.రోడ్డు, వెంకటేశ్వర నగర్, మహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, Oxygen Towers పక్కన, SUKSHETRA PARK LANE అపార్ట్మెంట్‌లో E/F - 1640 SFT & N/F 2210 SFT అమ్మకం.
98497 25111 99597 17556

రాజమండ్రి మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

స్థలాలు మరియు కొత్త 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
కోరుకొండ to జంబూపట్నం రోడ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో 496 చ॥గ॥ల 2 Plots (స్థలాలు) మరియు RJY కోరుకొండ రోడ్‌లో రాజా థియేటర్ దగ్గర Shell Petrol Bunk పక్కన కొత్తగా నిర్మించిన East & West 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
Contact 93481 84218

RAJAMAHENDRAVARAM RURAL

Rjy-కొంతమూరు, Opp: SBI అఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

FLATS FOR SALE

2 BHK ఫ్లాట్స్, 1000 చ॥అ॥, ఈస్ట్, వెస్ట్ ఫేస్‌లలో ఎటాచ్ బాత్‌రూమ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. 100% వాస్తు, లోన్ సౌకర్యం కలదు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి 500 మీ॥, శ్రీ చైతన్య ఉమెన్స్ కాలేజికి 200 మీ॥ దూరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
D.No.104-3-109/1, చెన్నకేశవనగర్, మోరంపూడి, HP పెట్రోల్ బంక్ ప్రక్కన, హుకుంపేట పంచాయతీ, రాజమండ్రి. సెల్: 93955 99499, 93955 57822

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

3 BHK East facing flat in 1st floor of Heritage Classic with car parking in St No 3, Jayasree Gardens, AV Apparao Road. Mob: 7013983818.

కొవ్వూరు, గౌతమీనగర్‌లో గోదావరి Viewతో నార్త్ ఫేసింగ్ 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 74168 03633, వెజిటేరియన్స్‌కు మాత్రమే.

2 BHK రీసేల్ Flat గేటెడ్ కమ్యూనిటీ, 24x7 సెక్యూరిటీ, సీసీ కెమెరా సర్వేలైన్స్, గుడి, పార్క్, క్లబ్‌హౌస్, వైడ్ రోడ్స్, గ్రీనరీ. చక్కని వాతావరణం, అతి తక్కువ ధరలో, GSL వెనుక Rjy. ✆ 91004 44555.

రాజమండ్రి వెంకటేశ్వరనగర్‌లో వాకర్స్ పార్క్ "Daffodil" అపార్ట్మెంట్‌నందు 2nd ఫ్లోర్ వెస్ట్ ఫేసింగ్ 1500 sft 3 B/R, ఫ్లాట్ నెం.301, వేలం ద్వారా అమ్మబడును. Cell: 97010 66300, 95051 64690.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

KAKINADA CITY

50 చ॥గజాలు, ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకంనకు కలదు. G+1 ఫ్లోర్స్, ఈస్ట్ ఫేసింగ్, పింకెవారివీధి, నాళంవారిదొడ్డి, కాకినాడ. ✆ 9290294694, 8008254820.

కాకినాడ, వి.యస్.లక్ష్మి కాలేజ్ ప్రక్క రోడ్‌లో 180 గజాల్లో G+2 బిల్డింగ్ (నెలకు 35,000/- అద్దె వస్తుంది.) అమ్మకమునకు కలదు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 93902 46166.

కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ వీధి సమీపంలో పెనుమూడి వారి వీధిలో, ఉత్తరం ఫేసింగ్ 174 చ॥గ॥ స్థలంలో ఇండివిడ్యువల్ హౌస్, గవర్నమెంట్ రేటుకే అమ్మకమునకు కలదు. Cont: 98497 14898.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గ॥లు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకంనకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

Kkd (R), కొవ్వాడ సెంటర్ దగ్గర, 115 చ॥గ॥ N/F & 135 చ॥గ॥ E/F ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ॥గ॥ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

PITAPURAM

గొల్లప్రోలులో మాధురి విద్యాలయ స్కూల్ రోడ్డు, NH-216 దగ్గరలో 139 చ॥గజాల్లో డాబా, పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Cont: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

RJY, నారాయణపురం బూరుగుచెట్టు దగ్గరలో 250 చ॥గ॥ల 3 BHK (G+1) ఇండివిడ్యువల్ న్యూ బిల్డింగ్ (South Facing) అమ్మకమునకు కలదు. Ready to Occupy. ✆ 97005 44119.

112 చ॥గ॥లలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ॥గ॥ S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్య పేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి, గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ॥గ॥ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

ప్రశాంతమైన వాతావరణంలో డూప్లెక్స్ విల్లా అమ్మకం. 3BHK, 2Halls, ధర: 1 కోటి, ఫారెస్ట్ ఆఫీస్ ప్రక్కన, Opp: HB కాలనీ, రాజమండ్రి. ✆ 9494488294.

RJY, KLM దగ్గరలో E/F, 240 చ॥గ॥ గల 4 పోర్షన్ల ఇల్లు అమ్మకమునకు కలదు. Contact Cell: 99486 51432.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ॥గ॥ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్ రామస్వామిపేటలో E/F 183 చ॥గ॥ స్థలాలు 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్. సెల్: 98480 73190.

GENERAL

బిల్డింగ్ అమ్మకం

రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్.
98498 02981

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ॥గ॥లో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకవారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ॥గ॥) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

రాజమండ్రి-ఆనందనగర్ E/F, 110 గజాల డూప్లెక్స్ బిల్డింగ్ అమ్మకం. కొంతమూరు, కళ్యాణ్‌నగర్‌లో N/F 175 గజాల బిల్డింగ్ & పరిమినగర్‌లో S/F 150 గజాల బిల్డింగ్ అమ్మకం కలవు. ✆ 90144 68992.

రాజమండ్రి స్టేడియంరోడ్, కోటక్ మహేంద్ర బ్యాంక్ అనుకున్న వీధిలో రోడ్డుకు వెనుక భాగంలో 65 చ॥గ॥ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్ హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE

KAKINADA RURAL

కాకినాడ దగ్గర చొల్లంగిపేట, జి.వేమవరం పరిధిలో చినజీయర్‌స్వామి ఆశ్రమం వద్ద వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర భైరాజు ఫౌండేషన్ వీధిలో సిమెంట్ రోడ్ వేసిన నార్త్ ఫేసింగ్ 13 సెంట్లు భూమి అమ్మకంనకు కలదు. సంప్ర : 9949945588.

GENERAL

9 Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

LAND FOR SALE
155 cents
Coconut garden adjacent to the road available for sale / development in Amalapuram with clear title. Location is witin 2 km from the center. Brokers r nt preferred. Interested parties cn contact on mobile no 9248080485 between 7 am to 9 am or 6 pm to 9 pm

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు అనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్ల తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

లాలా చెరువు, ఆఫీసర్స్ కాలనీ దగ్గర 300 చదరపు గజాల భూమి. ఫోన్ నంబర్ 8520041579.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఒక చిన్న వ్యవసాయ భూమి రూ.4,56,000/- తక్షణ రిజిస్ట్రేషన్ ద్వారా భూమి కొనుగోలు చేసి తరతరాల ఆదాయం పొందండి. వివరాల కొరకు ✆ 789 539 1234.

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామా, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

హంసవరం, రైల్వేస్టేషన్ దగ్గరలో 30 సెంట్లు ఫామ్‌ల్యాండ్ అమ్మకము మరియు కాకినాడ, APSP ఎదురుగా, తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 99121 30247.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధి)లో సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

కాకినాడ, రమణయ్యపేట BSNL ఆఫీసు దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ స్థలం 165 చ॥గ॥ అమ్మకం లేదా బిల్డింగ్ కట్టి ఇవ్వబడును. ✆ 70133 53851, 98485 16769.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కూడా అప్రూవ్డ్ లేఅవుట్ తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి 150 నుండి 180 చ॥గ॥లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

పాత ఇల్లు, 314 చ॥గ॥ S/W, శ్రీరామనగర్, భానుగుడి, టౌన్ స్టేషన్ ఎదురుగా అమ్మకానికి. ✆ 76800 59009, 93902 29118.

KAKINADA RURAL

Residential Plot for sale 165 sq.yds - Brindavan gardens, Karapa, Kakinada. Contact: 9908026999

W/F 205 Sq.Yds 28' X 65' vacant plot on 33' road in Nagarjuna nagar (near Bank Colony) Valasapakala - Rs. 30K/S.y. Contact: 9705833318

Kakinada, Turangi Highway facing Layout Guda approved Plot for Sale. Walkable distance from mainroad. 5 min journey from Jagannaikpur Bridge. Plot size 160 sq yards, West facing. Cont: 888 555 3986.

Land Owner's Plots for Sale in a Kauda Layout, Chitrada, Kakinada. 2 plots will be sold with a huge discount. All facing plots available. ✆98482 77247.

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, రామేశ్వరం నుండి మాధవపట్నం వెళ్ళే రోడ్ దుర్గమ్మ గుడి వెనుక 100 అ॥ల దూరంలో 133 చ॥గ॥లు E/F నాన్ లేఅవుట్ స్థలము అమ్మకమునకు కలదు. వివరములకు సెల్: 99591 77741.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్డ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ॥ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ॥ గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

కాకినాడలో పండూరు నందు జనచైతన్య హౌసింగ్ బోర్డులో సాయిశంకర్ DTP లేఅవుట్‌లో 260 ప్లాట్ నెంబర్ గల 194 చ॥గ॥ WF స్థలం అమ్మబడును. No బ్రోకర్లు. ✆ 98493 67285.

కాకినాడ, అచ్చంపేట జం॥, గోసాల దగ్గరలో LP No.75/94లో 565, 700 గ॥లు 19/96లో 335, 700 గ॥లు 22/2000లో 645 గ॥లు 53/2003లో 220, 220 గ॥లు అమ్మకము కలవు. ✆ 79894 63288.

PEDDAPURAM

పెద్దాపురం, సుధాకాలనీ ఓల్డ్ వల్లభ ఎస్టేట్స్ నందు 245 చ॥గ॥ E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 93981 03231, 89775 36464.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్స్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి భాస్కర్‌నగర్, లాలాచెరువు నుండి ఎయిర్‌పోర్ట్ వెళ్లే రోడ్‌కు 100 మీ॥ దూరంలో 836 చ॥గ॥ల ఇంటిస్థలం (LRS అప్రూవ్డ్) అమ్మకం. ✆ 89852 44886, 94914 45967.

రాజమండ్రి, మంగళవారపుపేట, గొల్లవీధి, రందివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి, మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి ఆనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

RJY, AVA రోడ్, బాబానగర్‌లో (28'.5"x28'.5") 90 చ॥గ॥ W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ॥గ॥ W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఔట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RJY, రూపానగర్ 1వ వీధి, శ్రీరాంపురం వెళ్లే రోడ్‌లో Plot No.106, E/F, 205 చ॥గ॥ స్థలం అమ్మకము. Contact Cell: 99486 51342.

రాజమండ్రి క్వారీ మార్కెట్, సిద్ధార్థనగర్‌నందు వెస్ట్ ఫేసింగ్ 150 చ॥గ॥ స్థలం అమ్మబడును. గజం: లక్ష. Ph: 87907 30928, 77021 62173.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో, హోటల్ షెల్టన్, బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ దగ్గర, పార్క్‌కి ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గ॥ రెండు రోడ్ల S/E సైట్ షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజ్, స్కూల్స్‌కి, ఫంక్షన్ హాల్ లేదా కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 88970 50728.

RJY, మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 30 మీ॥ దూరంలో మంగళవారపుపేట, గొల్లవీధిలో 260 చ॥గ॥ సౌత్ రోడ్ ఫేసింగ్, వెస్ట్ 10 Ft. రోడ్ కలదు. వివరములకు Cell: 91103 70540, 98486 67386.

Rjy, లాలాచెరువు దగ్గర గీతానగర్‌లో 500 చ॥గ॥ E/F స్థలం అమ్మబడును. మరియు మోరంపూడి, పిట్టలవాని చెరువు దగ్గర, 1400 చ॥గ॥ స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. Cell: 98851 77797.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి, రాజవోలు, టీచర్స్ కాలనీలో 300 చ.గ. E/F స్థలం అతి తక్కువ రేటుకే అమ్మకం. మనీ అర్జెంట్, మా అవసరం మీ అదృష్టం @ 79813 26663.

RJY Kolamuruలో రాయుడుపాకల వెళ్ళే రోడ్డులో రోడ్డుకి దగ్గరలో శాంతినగర్ Layoutలో 150 చ॥గ॥ W/F 22.6x60 కొలతలు గల స్థలము అమ్మబడును. చ॥గ॥ 12,000 Rs. ✆ 90309 74317.

GENERAL

రాజమండ్రి కొంతమూరు - జంగాల కాలనీ దగ్గర గల DTCP చేసిన 2000 గజాల స్థలం అమ్మకానికి కలదు డెవలపర్స్‌కు కూడా అవకాశం కలదు. ఫోన్ 9866155238.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

స్థలం అమ్మకంనకు కలదు
ఎయిర్‌పోర్టు రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ॥గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
Contact: 98482 62982

కాకినాడ వాకలపూడి సినిమాహాలు రోడ్డు, బ్యాంక్ కాలనీ సచివాలయం రోడ్డు నందు 488 గజాల LP No.143/85 స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. ✆ 98484 14700, 98665 14202.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ (30X75), పోలీస్ క్వార్టర్స్ వెనుక రాజమండ్రి. క్లియర్ టైటిల్. ఇమ్మిడియట్ రిజిస్ట్రేషన్. ✆ 9441144475

రాజమండ్రి-కొంతమూరు, అమ్మిరెడ్డినగర్, ZP హైస్కూల్‌కి దగ్గరలో ఉత్తరం, పడమర రోడ్లు గల 528 చ॥గ॥లో ఒక స్థలం & దక్షిణం రోడ్ గల 500 చ॥గ॥ల్లో మరొక స్థలం అమ్మకం. ✆ 91823 43114, 99492 24957.

స్థలం అమ్మకం
తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే.
Cont: 91775 57754

దివాన్‌చెరువు, DBV రాజుగారి DTCP లే-అవుట్‌లో విల్లాలు ఎదురుగా హైవేకి దగ్గరగా 40 అడుగుల రోడ్‌కి చేర్చి 30x70=233 గజాల తూర్పు ఫేసింగ్ సైట్ అమ్మకం. ✆ 98482 02742.

5 సం॥లుగా ఎన్నో ప్రత్యేకతలతో విజయవంతంగా నడుస్తున్న ఏకైక శ్రీగంధం ప్రాజెక్ట్‌లో 100 గజాల ప్లాట్ కొనండి. మీ పెట్టుబడికి పదింతల రాబడి పొందండి. దేశంలోనే ఏకైక ఆర్గానిక్ ప్రాజెక్ట్, GSL వెనుక, Rjy. ✆ 91004 44555.

కొండయ్యపాలెం ఫ్లైఓవర్ జంక్షన్‌లో సుమారుగా 440 గ॥లు మరియు ఉప్పాడలో స్థలములు అమ్మకమునకు కలదు. Cont: P.A.స్వామి, ✆ 98481 07949, 99856 46888.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆ 94409 22063.

రాజమండ్రి దివాన్‌చెరువు, హైవేనుండి 4వ బిట్టు, బీజాపురి లేఔట్ ముందు ఇళ్ల మధ్యలో తూర్పు స్థలం 250 గ॥ అమ్మకం. కొ: 50 45, cont: 9705004400

PLOT FOR SALE
రాజమండ్రి, వేమగిరి గ్రామంలో NH-16 కు 1 KM దూరంలో RUDA అప్రూవ్ KVR Hill View Residences లేఅవుట్‌లో East Facing 238.38 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు.
99639 99667

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 800 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు (1 లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99493 43008.

కమర్షియల్ సైట్ ఫర్ సేల్
కాకినాడ డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడునందు నేషనల్ హైవేకు ఆనుకొని 32 సెంట్లు హోటల్స్ మధ్యలో, కళ్యాణమండపమునకు, హోటల్స్‌కు, షాపులకు అనువైన స్థలం అమ్మకమునకు కలదు.
8125696777

LEASE

GENERAL

Commercial Space 2000 to 12000 Sft available for Lease on ADB Road near Rajanagaram ideal for Banks, Offices & Restaurants Ph: 8121985946

రాజమండ్రి నుండి 60 కి.మీ. పరిధిలో తూర్పుగోదావరి జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం 25 సంవత్సరాల లీజుకు 45 ఎకరాల భూమి కావాలి. భూమి సమతలంగా ఉండాలి, ఉబ్బుతబ్బులు లేకుండా ఉండాలి. లీజ్ షరతులు : ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 30,000/-, ప్రతి సంవత్సరం 3% పెరుగుదల. Call : ✆ 97036 01111, 98481 13073.

LEASE/ RENT

GENERAL

RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

కాకినాడ, సర్పవరం, ఇండస్ట్రియల్ ఏరియాలో 10,355 Sft. తూర్పు, పడమర 80 అ॥ రోడ్లు గల గొడౌన్ లీజుకు/ అద్దెకు కలదు. ✆ 98490 10546, 98491 51660.

తుని హైవేను ఆనుకొని APSRTC కాంప్లెక్స్ దగ్గర, తూర్పు ఫేసింగ్ (75x116 అ) 1000 చ॥గ॥ ఖాళీ స్థలం అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. Cont: 94915 51119, 94406 06672.

LEASE/ SALE

GENERAL

డెవలప్‌మెంట్/ సేల్: RJY, కోరుకొండ రోడ్, రాజా థియేటర్ దగ్గర P&T కాలనీలో 533 చ॥గ॥ E&W ఫేసింగ్ (120x40) స్థలం అమ్మకం/ డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సెల్: 70135 02081.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గర్లో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగినులు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

ఖమ్మం వైరా రోడ్ Opp. Rohit TestTube Centre, G+3 Floors Hospitals, Clinics, Gold Shopsకు అనువైనది అద్దెకు కలదు. సంప్ర: 93993 28709, 98661 85050.

కాకినాడ, నియర్ డిమార్ట్, బిసైడ్ టెన్నిస్ కోర్ట్, సాయిసదన్ 403, 3 BHK విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్, W/F, అద్దెకు కలదు. ✆ 98487 05451, 99639 73495.

COMMERCIAL

TOLET
2200 sft. Commercial Space available in 1st & 2nd Floors
Nr. Bommuru Jn., Rajahmundry
Call: 63040 00308

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

Dondaparthy- Main Road Facing-800 S.Ft. Space, beside Rajahmundry Cloth Shop- Sri Kanya Road, Vizag-16. Ph: 9908638169

రాజమండ్రి మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్‌బజార్ టౌన్‌హాల్ రోడ్‌లో Opp. శోభా హోటల్ పోర్టం, 2 రోడ్స్ కార్నర్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపులు అద్దెకు కలవు. ✆ 91484 52699, 98483 76343.

TO-LET
కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) (గ్రౌండ్ ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు.
Cont: 88856 33989

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గొడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంకు, ఆఫీస్ కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

కాకినాడ, పల్లంరాజు నగర్, 3వ వీధి, మొదటి లెఫ్ట్‌లో 280 చ॥గ॥లలో N/F 2 BHK అటాచ్డ్ బాత్‌రూమ్స్ కబోర్డ్ కలది. ఆఫీసులకు, ఫ్యామిలీలకు అద్దెకు కలదు. ✆ 95507 49049.

రాజమండ్రి CTRI దగ్గర 1200 గజాలు ఖాళీ స్థలం గాని మీకు కావలసిన విధంగా కట్టించి కమర్షియల్‌గా అద్దెకు కలవు. ✆ 98481 81155.

LEASE / RENT
కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయి బాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ॥లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును.
Cell: 99899 22633

కాకినాడ, విద్యుత్‌నగర్, ఐడియల్ కాలేజ్ లైబ్రరీకి ఆనుకొని ఉన్న 215 చ॥గ॥ స్థలము అన్ని సౌకర్యములతో హోటల్ లేదా మెస్ నిర్వహించుకొనుటకు అద్దెకు కలదు. సెల్: 984 954 5924.

కాకినాడ, అచ్చంపేట జం॥, నియర్ MSN P.G. కాలేజ్, 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈచ్ ఫ్లోర్ 4 BHK, 5 కార్ పార్కింగ్స్ అద్దెకు కలదు. Cont: 98487 05451, 99639 73495.

కాకినాడ, సర్పవరం జంక్షన్ మెయిన్ రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంకులకు Etc. అద్దెకు కలదు. Cont: 99493 43008.

MLNC GODOWNS
ADB Road Beside Cargil Vadisileru Village, Rangampet Mandal, East Godavari Dist.
Area- 20,500 S.Ft.
16 Tyres లారీ గోడౌన్ లోపలికి వెళుతుంది.
Contact: 99518 83888 89394 63887 80560 73974

WANTED

రాజమండ్రి లో ఆఫీసు కొరకు స్పేస్ కావలెను
ప్రముఖ సంస్థ కొరకు రాజమండ్రి సిటీలో 1000 Sft - 2000 Sft స్పేస్ కావలెను
91602 81224

APARTMENTS

Rjy, VLపురం, E/F 1 BHK ఫ్లాట్, 4th ఫ్లోర్ లిఫ్ట్ & కార్ పార్కింగ్, మున్సిపల్ వాటర్ గలది అద్దెకు ఇవ్వబడును. ✆ 88977 98417.

JOBS

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male counselors, cashier cum computer operators and administrative staff qualification any degree, age limit: 25 to 45 years. Salary upto: 20,000/- working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Crown Technology Software training & placement degree, B.tech any Sal: 30-60k. ✆ 9573884429.

WANTED
ఆఖరి అవకాశం
రాజమండ్రి సిటీ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Exam లేకుండా, నేరుగా ఇంటర్వ్యూతో ONROLE జాబ్. Qul: ఇంటర్ ఆపైన, జీతం: 25,000 + PF + HI + LI.
73964 43330

Receptionist Wanted at Rajahmundry. Degree with Computer Knowledge communication skills English @ 99854 85166 Kavala Consultancy.

Req. DTP Operator with Min. Knowledge in Telugu Typing. Con: DM Metals, Rjy. ✆ 85558 64225, 91543 47171.

WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+Accomodation. Qual: Any Degree. 63024 84206..

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

WANTED Female Tele callers for Business Loans DSA @ Kakinada. Contact Cell: 86398 73854.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

Vijayawada based IT Company hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 88858 58555.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

సేల్సుమెన్/ సేల్సువుమెన్ కనీసం 1 సం॥ అనుభవం కల్గి, వయసు 40 సం॥ లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడి కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్ రోడ్ అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్ట్‌లు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ 9848180136.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ సోలార్ సంస్థ నందు కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు ప్రమోటర్స్ కావలెను. Cell: 95608 58684, bandaruenergies@gmail.com

రామకృష్ణ ఓల్డేజీహోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- + డైలీ రూ.100/-. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

WANTED
Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling Panel Boards, Packing Machine Drives and Transformers
SIVA SHAKTHI SOAP WORKS
Kakinada-Contact: 94408 05482, 94406 26012

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్‌లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా, కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతి, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

ప్రముఖ మినీ ఇండస్ట్రీ నందు మంచి అనుభవంగల మార్కెటింగ్ స్టాఫ్ & ఫోటోషాపీ, కోరల్డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. ✆ 62814 11170/ 92467 84150.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రికల్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం లభించును. LIC Building దగ్గర, మోరంపూడి. Ph: 800 888 4256.

ప్రముఖ సంస్థకు RJY బ్రాంచ్‌కి Age: 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు (Managers, Rtd. Govt. Teacher, Bank, Private Employ's), Marketing ఎగ్జిక్యూటివ్, గృహిణులు అర్హులు. (డిగ్రీ), (10K + Incentive, T&C Apply). ✆ 96663 69203, 93980 33529.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన MNC Life Insurance కంపెనీలో పనిచేయుటకు అడ్వైజర్స్ / లీడర్స్ కావలెను. పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్. నో టార్గెట్స్. ✆ 98488 70106, 93922 07498.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్‌వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 99494 58888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

WANTED
We are Looking to Hire Qualified Professionals for the Following Positions with a Minimum of 2 years Experience.
1. Architect - B.Arch.,
2. Quantity Assessor - B. Tech(Civil)
3. Manager - MBA or MCA
Interested candidates may apply with their updated resumes at anooassociates@gmail.com
SRI ANOO ASSOCIATES
Flat No.101, D.No.2-27-23, Srinagar, Kakinada

రాజమండ్రిలో ఇండస్ట్రియల్ అనుభవం గల సివిల్ సూపర్‌వైజర్ కావలెను. బిటెక్ లేదా డిప్లమో చేసి ఉండాలి. లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. ఫోన్ నెం. 94403 23925 (వాట్సాప్ మెసేజ్ మాత్రమే).

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

రాజమండ్రి, దానవాయిపేట, డా॥ స్మైల్ & స్టార్ కిడ్స్ డెంటల్ క్లినిక్‌నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. జీతం: 7,500-8,500. Cont: 93333 34337.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఈ క్రింది బ్రాంచిల నందు పనిచేయుటకు రికవరీ/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ లేదా ఇంటర్ పాస్, 30 సం॥లోపు పురుషులు కావలెను. బ్రాంచీలు: అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, రావులపాలెం, మల్కిపురం. కాంటాక్ట్: 99485 19436, 99891 00697.

రాజమండ్రి ప్రముఖ ఫోర్స్ మోటార్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్ & హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 98854 38444.

రాజమండ్రిలో పాత బ్యాటరీల షాపులో పనిచేయుటకు Tata Ace మరియు గూడ్స్ ఆటో నడుపుటలో అనుభవము ఉన్న డ్రైవర్ కమ్ హెల్పర్ కావలెను. లైసెన్స్ ఉండవలెను. ✆ 98482 34455.

ద్వారకాతిరుమల మండలం తిరుమలాపురంలో కోళ్ళ ఫారమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. సంప్ర॥ 98481 18991.

కాకినాడ, భానుగుడి జంక్షన్ ప్రముఖ MNC 8 am to 12 pm పార్ట్ టైమ్ పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & టెలికాలర్స్‌గా పనిచేయుటకు ఫిమేల్ కావలెను. జీతం: 4 నుండి 5 వేలు. Cont: 99 8815 77 88.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్ డిప్లొమా, B.Tech మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24K Age : 21 to 25 సం॥లోపు, రూం ఫ్రీ. ✆ 8179530249.

ఆఫీస్ అసిస్టెంట్ కావలెను (Female). కడియపులంకలో ప్రముఖ నర్సరీ ఆఫీస్‌లో పనిచేయుటకు డేటా ఎంట్రీ వచ్చిన మహిళా అభ్యర్థినులు కావలెను. Cell: 94403 40141.

మీరు ఇంటివద్దనే ఉంటూ, చదువుతో సంబంధం లేకుండా పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ జాబ్ చేసుకునే అవకాశం. నెలకి 20,000/- నుండి 30,000/- వరకు సంపాదించుకునే అవకాశం. ఫోన్ నెంబర్: 6302 992 009.

సురక్ష హోమియో హాస్పిటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు 10th/ Inter/ Degree చదివిన స్త్రీ అభ్యర్థి వె॥ సంప్రదించండి. ఆకర్షణీయమైన జీతం. భానుగుడి, కాకినాడ. ✆ 98485 67073.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 96662 42777.

ప్రముఖ డెంటల్ హాస్పిటల్ నందు కంప్యూటర్ అనుభవం కలిగిన Male & Female మరియు Staff Female కావలెను. సెల్: 95029 13468.

FACULTY/ TEACHERS

WANTED HINDI Teacher to teach 1 to 10th Classes. Sumanjali School, Kkd. ✆ 73967 10651, 90309 99898.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 90595 83195.

EENADU for Advertisement Contact: 8008597607

More Classifieds on Page No: 10

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్

కరెంట్ అఫైర్స్

- 2025, మే 8న భారత్ ఏ దేశంతో కలిసి సెపా (CEPA – కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కోసం అధికారికంగా చర్చలను ప్రారంభించింది? (2025, ఏప్రిల్‌లో ఈ దేశ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత పర్యటన నేపథ్యంలో సెపా కార్యరూపం దాల్చింది.) జ: చిలీ

మాదిరి ప్రశ్నలు

- అధికారిక గణాంకాల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు స్థాయిలో ఎంత మొత్తం మేర లాభాన్ని నమోదు చేశాయి? (2023–24 ఆర్థిక సంవత్సరం కంటే ఇది 26 శాతం అధికం. మొత్తం ఆదాయంలో 40 శాతం కంటే ఎక్కువ వాటాను ఎస్‌బీఐ నమోదు చేసింది.) జ: రూ.1.78 లక్షల కోట్లు
- స్నో లెపర్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ ఇన్ ఇండియా (ఎస్‌పీఏఐ) తాజా గణాంకాల ప్రకారం దేశంలోనే అత్యధికంగా లద్దాఖ్‌లో మొత్తం ఎన్ని మంచు చిరుతలు ఉన్నాయి? జ: 477 (దేశంలోని మొత్తం మంచు చిరుతల్లో ఇది 33 శాతం.)

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ

https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

వాతావరణ పీడనం

భూమి ఉపరితలంపై ఒక నిర్దిష్ట స్థానంపైన ఉన్న గాలి బరువునే 'వాతావరణ పీడనం' అంటారు. ఇది భూవాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. బారోమీటర్ ఉపయోగించి ఈ పీడనాన్ని కొలవవచ్చు. అందుకే 'బారోమెట్రిక్ పీడనం' అని కూడా పిలుస్తారు. మిల్లీబార్లు లేదా కిలోపాస్కల్స్ ఈ పీడనాన్ని కొలిచే యూనిట్లు. వాతావరణ పీడనం వివిధ ఎత్తుల్లో మారుతుంది. సముద్ర మట్టంలో పీడనం ఎక్కువగా ఉంటుంది. ఎత్తు పెరిగే కొద్దీ తగ్గుతుంది. గాలి అణువులు వాటి పైన ఉన్న గాలి బరువుతో కుదించుకుపోవడం వల్ల సముద్ర మట్టంలో గాలి భారీగా ఉంటుంది. గాలి అణువులు భూమి ఉపరితలం నుంచి దూరంగా వెళ్లేటప్పుడు ఎక్కువ స్థలం ద్వారా వేరు కావడంతో గాలి తేలికగా మారుతుంది. గాలి బరువు తగ్గినప్పుడు పీడనం తగ్గుతుంది. సముద్రమట్టం వద్ద గాలి పీడనం దాదాపు 1,000 మిల్లీబార్లు (100 కిలోపాస్కల్స్) ఉంటుంది. అదే 29,032 అడుగులు (8.85 కి.మీ.) ఎత్తున్న ఎవరెస్ట్ శిఖరంపై దాదాపు 300 మిల్లీబార్లకు తగ్గుతుంది. 31 మైళ్ల (50 కి.మీ.) ఎత్తులో గాలి చాలా సన్నగా ఉండి, కేవలం ఒక మిల్లీబార్ (0.1 కిలోపాస్కల్) ఒత్తిడి కలిగిస్తుంది. వాతావరణ పీడనం 5,000 అడుగుల (1,500 మీ.) వద్ద తక్కువగా ఉంటుంది. సృష్టిలో ప్రతి వస్తువుకు కొంత బరువు ఉన్నట్లు.. భూవాతావరణానికి 56,000 కోట్ల టన్నుల బరువు ఉందని శాస్త్రవేత్తల అంచనా.

గాలికీ బరువు

- గాలికి బరువు ఉంటుందని మొదటగా నిరూపించిన శాస్త్రవేత్త గెలీలియో.
- సమాన పీడనం ఉన్న ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను 'ఐసోబార్స్' అంటారు.
- వాయువు పీడనాన్ని కొలిచే పరికరం 'మానోమీటర్'.
- వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరం - భారమితి/బారోమీటర్. దీనిని రూపొందించిన శాస్త్రవేత్త- ఎవాంజిలెస్టా టారిసెల్లి.
- భారమితిలో పాదరస మట్టం అకస్మాత్తుగా తగ్గడం తుపాను రాకను తెలియజేస్తుంది.
- భారమితిలో పాదరస మట్టం పెరగడం ప్రశాంత వాతావరణాన్ని సూచిస్తుంది.
- పీడనానికి ప్రమాణాలు- మి.మీ./సెం.మీ. లేదా మిల్లీ బార్/ పాస్కల్.
- సముద్ర మట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం 76 సెం.మీ. లేదా 760 మి.మీ. లేదా 1013.25 మిల్లీబార్లు.
- ప్రపంచంలో నమోదైన అత్యధిక పీడనం 1083.3 మిల్లీ బార్లు (సైబీరియాలోని అగాటా), అత్యల్ప పీడనం 870 మిల్లీ బార్లు (మిరియానా దీవుల్లోని టుఫ్ అని పిలిచే చక్రవాత కేంద్రం).

గాలుల కదలికలకు మూలం!

చుట్టూ ఆవరించి ఉన్న వాతావరణం బరువుతో భూమిపై ఒత్తిడి ఏర్పడుతుంది. అది ఉష్ణోగ్రత, ఎత్తు, నీటిఆవిరి తదితర కారకాలతో ప్రభావితమవుతుంది. దానినే 'వాతావరణ పీడనం' అంటారు. దీనివల్ల గాలి వీస్తుంది, గాలి తీవ్రత నిర్ణయమవుతుంది, అందరూ శ్వాస పీల్చగలుగుతున్నారు. భూమిపై ఒక్కోప్రాంతంలో ఒక్కో విధంగా వాతావరణం ఉండటంతో పీడనం కూడా రకరకాలుగా మారుతుంది. వాతావరణ స్థితిగతులను నిర్దేశించే ఈ కీలకాంశాలపై పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. పీడనానికి స్థూల కారణాలు, పీడన ప్రవణత, కొరియాలిస్ శక్తి ప్రభావాలతోపాటు పలు భూస్వరూపాలు, వాతావరణ పరిస్థితులు ఒకే తీరులో ఉండే వేర్వేరు ప్రాంతాలను సూచించే ఊహారేఖల గురించి తెలుసుకోవాలి.

జనరల్ స్టడీస్
ప్రపంచ భూగోళ శాస్త్రం

బారోమీటర్

వాతావరణ పీడనానికి కారణాలు: ఇది ఉపరితలంపైన ఉన్న వాతావరణ వాయువులపై గ్రహం గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఏర్పడుతుంది. గాలి వేగం, ఉష్ణోగ్రత-ప్రేరిత సాంద్రత వైవిధ్యాలు, కూర్పు, మార్పులు లాంటి స్థానిక కారకాల మాదిరిగానే గ్రహ భ్రమణం కూడా దీనిని ప్రభావితం చేస్తుంది. సూర్యుడి అసమాన వేడి భూమి వాతావరణ పీడనంలో వైవిధ్యాలను సృష్టిస్తుంది. అధిక పీడనం ఉన్న ప్రాంతాల నుంచి అల్పపీడనం ఉన్న ప్రాంతాలకు గాలి కదులుతున్నప్పుడు, ఈ పీడన వైవిధ్యాలు వాతావరణ కదలికను ప్రభావితం చేస్తాయి. ఫలితంగా గాలి వస్తుంది. వాతావరణ శాస్త్రవేత్తలు రాబోయే వాతావరణ మార్పులకు సూచికగా పీడనంలో మార్పులను పర్యవేక్షిస్తారు. పీడనం తగ్గడం అంటే సాధారణంగా చెడు వాతావరణం సమీపిస్తోందని అర్థం. పెరుగుతున్న పీడనం.. తరచుగా పరిశుభ్రమైన వాతావరణం రావడం లేదా కొనసాగడాన్ని సూచిస్తుంది.

పీడనాన్ని ప్రభావితం చేసే అంశాలు

1) ఉష్ణోగ్రత: ఏదైనా భౌగోళిక ప్రాంతంలో వాయు ఘనపరిమాణం స్థిరంగా ఉన్నప్పుడు ఆ ప్రాంత వాతావరణ పీడనం.. ఉష్ణోగ్రతకు విలోమ సంబంధంలో ఉంటుంది (బాయిల్స్ నియమం). అంటే ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ వాతావరణ గాలి వేడెక్కి వ్యాకోచించడం వల్ల దాని సాంద్రత తగ్గి పైకి సంవహనం చెందుతుంది. దీనివల్ల ఆ ప్రాంతంలో వాతావరణ పీడనం తగ్గుతుంది. అదేవిధంగా ఉష్ణోగ్రత తగ్గేకొద్దీ వాతావరణంలోని గాలి చల్లగామారి సంకోచించడం వల్ల దాని సాంద్రత పెరిగి అది ఆ ప్రాంతంలో నిమజ్జనం చెంది అక్కడ పీడనం పెరుగుతుంది.

2) భూభాగాల ఎత్తు: ఏదైనా భౌగోళిక ప్రాంతంలో ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటే అక్కడి వాతావరణ పీడనం.. భూభాగం ఎత్తుకు విలోమసంబంధంలో ఉంటుంది (ఛార్లెస్ నియమం). అంటే సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. కారణం భూఉపరితలం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ భూవాతావరణం తేలికైన వాయువులతో ఏర్పడి ఉండటం. అంటే ఆక్సిజన్ సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ తగ్గుతుంది.

3) వాతావరణంలోని నీటిఆవిరి: పొడిగాలి బరువుతో పోలిస్తే తడిగాలి బరువు తక్కువ. పొడిగాలి ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో వాతావరణ పీడనం అధికంగా, తడిగాలి ఉన్న చోట పీడనం అల్పంగా ఉంటుంది.

ఈ మూడు వాతావరణ అంశాలన్నీ భౌగోళిక ప్రాంతాల్లో ఒకేవిధంగా లేకపోవడంతో భూమిపై కొన్ని ప్రదేశాల్లో అధిక పీడన ప్రాంతాలు, మరికొన్ని ప్రదేశాల్లో అల్పపీడన ప్రాంతాలు ఏర్పడి ఉన్నాయి. వీటినే 'పీడన మేఖలలు' అంటారు.

ప్రపంచ పీడన మేఖలలు

ఎ) భూమధ్యరేఖ అల్పపీడన మేఖల: భూమధ్య రేఖకు ఇరువైపుల్లో 0°-5° లేదా 10° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'భూమధ్యరేఖ అల్పపీడన మేఖల' అంటారు. దీనినే 'ప్రశాంత మండలం'/'డోల్డ్రమ్స్' అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో గాలి వేడెక్కి, వ్యాకోచం చెంది ఊర్ధ్వముఖంగా సంవహనం చెందడం వల్ల అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ మేఖలలో జరిగే అధిక సంవహన ప్రక్రియ వల్ల ప్రతిరోజూ సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడి తక్కువ సమయంలో అధిక పరిమాణంలో వర్షపాతం సంభవిస్తుంది.

బి) ఉప అయనరేఖ అధిక పీడన మేఖల: 25°-35°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'ఉప అయనరేఖ అధిక పీడన మేఖలలు' అంటారు. భూమధ్యరేఖ ప్రాంతంలో వేడెక్కి పైకి లేచిన గాలులు కొరియాలిస్ ప్రభావం వల్ల 26°-35°ల అక్షాంశాల మధ్య నిమజ్జనమవుతాయి. అందుకే ఈ ప్రాంతంలో అధిక పీడనం ఏర్పడుతుంది. నిమజ్జనం చెందే గాలులే వ్యాపార పవనాలకు మూలాధారం. ఉప అయన రేఖ అక్షాంశాలనే 'అశ్వ అక్షాంశాలు' అంటారు.



కొరియాలిస్ శక్తి ప్రభావం

భూమి ఉపరితలంపై కదిలే వస్తువులు భూభ్రమణంతో ప్రభావితమవుతాయి. దాంతో అవి స్వేచ్ఛగా సరళ మార్గంలో ప్రయాణించవు. అవి ఉత్తర అర్ధ గోళంలో కుడివైపునకు, దక్షిణ అర్ధ గోళంలో ఎడమవైపునకు కదులుతాయి. ఉపరితలం, వాహనం టైరు మధ్య ఘర్షణ లేకపోతే, ఉత్తర అర్ధగోళంలో గంటకు 95కి.మీ. వేగంతో ప్రయాణించే కారు మార్గం కుడివైపునకు కదులుతుంది. ఈ ధోరణిని 'కొరియాలిస్ ఎఫెక్ట్' అంటారు. కొరియాలిస్ అనే శాస్త్రవేత్త దీన్ని కనుక్కున్నారు. అందుకే రాకెట్ ప్రయోగ ప్రదేశాలు ఎక్కువగా తూర్పు తీరం వెంట కనిపిస్తాయి.



సి) ఉపధ్రువ అల్పపీడన మేఖల: 45°- 65°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య భౌగోళిక ప్రాంతాలనే 'ఉపధ్రువ అల్పపీడన మేఖలలు' అంటారు. కారణం భూభ్రమణం వల్ల పుట్టే అపకేంద్ర బలాలు అంటే భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపునకు వెళ్లేకొద్దీ భూమి కోణీయ ద్రవ్యవేగం పెరగడం వల్ల గాలులు ఉన్నత అక్షాంశాల నుంచి కోణీయ వేగం తక్కువగా ఉన్న భూమధ్యరేఖ వైపు పయనించి ఉపధ్రువ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడుతుంది.

డి) ధ్రువ అధిక పీడన మేఖల: 75°-90°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే ధ్రువ అధికపీడన మేఖలలు అంటారు.

- ఈ ప్రాంతంలో సూర్యకిరణాలు ఏటవాలుగా ప్రసరించడం వల్ల అల్ప ఉష్ణోగ్రత కారణంగా అధికపీడనం ఏర్పడుతుంది. దీనిఫలితంగా ఈ ప్రాంతంలో గాలులు చల్లగామారి, బరువెక్కి నిమజ్జనం చెందుతాయి.
- భూమధ్యరేఖ అల్పపీడన మేఖల, ధ్రువ అధిక పీడన మేఖలలు ఉష్ణోగ్రతలో మార్పు వల్ల ఏర్పడుతుండగా; ఉప అయనరేఖ అధికపీడన మేఖల, ఉపధ్రువ అల్పపీడన మేఖలలు కొరియాలిస్ ప్రభావం వల్ల ఏర్పడుతున్నాయి.
- భూమిపై ఒకే వాతావరణ పీడనం ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహా రేఖలను 'సమభార రేఖలు' (ఐసోబార్స్) అని పిలుస్తారు. వీటిని గీసేటప్పుడు పీడనంలో కలిగే మార్పులను సముద్ర మట్టానికి సవరించి లెక్కించాల్సి ఉంటుంది.

పీడన ప్రవణత

ప్రమాణ క్షితిజ సమాంతరంలో పీడనంలో కలిగే మార్పు రేటును 'పీడన ప్రవణత' అంటారు. పీడన ప్రవణత రేఖ, సమభార రేఖలకు లంబంగా ఉంటుంది.



- పటంలో A నుంచి B వరకు పీడన ప్రవణత ఎక్కువగా, C నుంచి D వరకు తక్కువగా ఉంది.
- ఏ భౌగోళిక ప్రాంతంలో పీడన ప్రవణత రేటు అధికంగా ఉంటుందో ఆ ప్రాంతంలో పవనాల వేగం ఎక్కువగానూ; పీడన ప్రవణత రేటు తక్కువగా ఉన్నచోట పవనాల వేగం తక్కువగా ఉంటుంది.

రచయిత: సక్కరి జయకర్

EENADU Classifieds
JOBS
DRIVERS
కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667
TOURS AND TRAVELS
దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర: జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయపూర్ 23-9-25, తేది: 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504
నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

స్వచ్ఛ జలం అందే దారేది..?

● పాఠశాలల్లో మూలకు చేరిన యంత్రాలు

2019-2020 విద్యా సంవత్సరంలో దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ పాఠశాలలో నాడు-నేడు మొదటి విడతలో రూ.1.50 లక్షల వ్యయంతో శుద్ధినీటి యంత్రాన్ని అప్పటి ప్రభుత్వం అందజేసింది. ప్రారంభంలో రెండు నెలలు మాత్రమే పనిచేసి తరువాత మూలకు చేరింది. దీంతో పాఠశాలలో ఉన్న 450 విద్యార్థులు స్వచ్ఛమైన నీరు లేక అవస్థలు పడుతున్నారు.

దేవరపల్లి, గోపాలపురం, న్యూస్‌టుడే: పాఠశాలలకు గతంలో అందించిన శుద్ధినీటి యంత్రాలు మూలకు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో 987 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 92,283 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటికి గతంలో నాడు-నేడు కింద 330 శుద్ధినీటి యంత్రాలు అందజేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 157 యంత్రాలు మాత్రమే విద్యార్థులు ఉపయోగిస్తుంటే 25 యంత్రాలు మరమ్మతులకు గురైయ్యాయని, 148 యంత్రాలు ప్రారంభోత్సవానికి నోచుకోలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

దుద్దుకూరు జడ్పీ పాఠశాలలో నిరుపయోగంగా శుద్ధినీటి యంత్రం

నియోజకవర్గం	పాఠశాలలు	విద్యార్థులు	యంత్రాలు	వినియోగంలో ఉన్నవి
రాజమహేంద్రవరం	83	12629	17	15
" గ్రామీణం	110	9978	34	11
రాజానగరం	173	14361	70	36
అనపర్తి	131	10274	45	28
కొవ్వూరు	125	11113	46	20
నిడదవోలు	157	11080	46	37
గోపాలపురం	155	14236	38	10

వర్షాల నేపథ్యంలో..

ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పాఠశాలల్లో స్వచ్ఛనీరు దొరకక పిల్లలు బోర్లు, ఇతర కొళాయిల నీరు తాగుతున్నారు. దీంతో జలుబు, దగ్గు, జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. శుద్ధినీటి యంత్రాలు బాగు చేసే నిపుణుల లేక నిరుపయోగంగా మారుతున్నాయి.

అందుబాటులోకి తీసుకువస్తాం:

మరమ్మతులకు గురైన యంత్రాలపై పంపిణీ చేసిన సంస్థలకు సమాచారం ఇచ్చి బాగు చేయిస్తున్నాం. ప్రారంభోత్సవానికి నోచుకోని వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకు వస్తాం. ప్రతి విద్యార్థికి శుద్ధినీటిని అందించే విధంగా అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్నాం. - కె.వాసుదేవరావు, డీఈవో, రాజమహేంద్రవరం

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్‌చేసుకోవచ్చు. ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్నవారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు 8008621414 & 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

గోదారి పరవళ్లు

గోష్పద క్షేత్ర స్నానఘట్టాల వరకు చేరిన నీరు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయం నుంచి వరద స్వల్పంగా పెరుగుతోంది. కొవ్వూరులోని గోష్పద క్షేత్రం ప్రధాన రేవులో నందీశ్వరుని విగ్రహం వరకు వరద నీరు చేరింది. అలాగే రోడ్ కం రైలు వంతెన, గామన్ వంతెన, విజ్జేశ్వరం ఆనకట్ట వద్ద ప్రవాహం పెరిగి గోదారి పొంగుతోంది. ఆదివారం సాయంత్రానికి మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఏపీ ట్రాన్స్‌కో క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రామకృష్ణ

ధవళేశ్వరం,(కడియం)న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కం క్రికెట్ జట్టు కెప్టెన్‌గా కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన లైన్‌మెన్ అడబాల శ్రీరామకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రామకృష్ణ లైన్‌మెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే క్రికెట్‌లో ప్రత్యేక ప్రతిభ చూపిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున రాష్ట్ర జట్టుకు ఎంపికై పలు బహుమతులు అందుకున్నారు.

అధిక లోడు లారీపై కేసు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న లారీని టాస్క్‌ఫోర్స్ అధికారుల బృందం పట్టుకుంది. పట్టణ పరిధిలోని ఎరినమ్మ రేవు నుంచి వచ్చిన లారీని టాస్క్‌ఫోర్స్ ఎస్సై ఆంజనేయులు శనివారం తనిఖీ చేసి ఇసుక అధికంగా ఉందని గుర్తించారు. అనంతరం పట్టణ పోలీసుస్టేషన్‌కు లోడు లారీని తరలించారు.

అత్తపై అల్లుడి దాడి: చికిత్స పొందుతూ మృతి

కామవరపుకోట, న్యూస్‌టుడే: అల్లుడు చేసిన దాడిలో గాయపడిన అత్త చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం ఆడమిల్లికి చెందిన కణసాని రామారావు, గోవిందమ్మ దంపతుల కుమార్తె వరలక్ష్మికి నల్లజర్ల మండలం దూబచర్లకు చెందిన మంచి రవీంద్రబాబుతో సుమారు ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. అప్పటి నుంచి భర్త తాగొచ్చి వరలక్ష్మిని కొడుతూ ఉండేవాడు. అది భరించలేక వరలక్ష్మి ఇద్దరు పిల్లలతో రెండేళ్ల కిందట పుట్టింటికి(ఆడమిల్లి) వచ్చి ఉంటుంది. శనివారం రవీంద్రబాబు ఆడమిల్లి వచ్చి మద్యం తాగేందుకు డబ్బులు ఇమ్మని అడగడంతో భార్య లేవని చెప్పింది. దీంతో రవీంద్రబాబు ఆమెను కొట్టడం ప్రారంభించాడు. అది గమనించిన అత్త గోవిందమ్మ అడ్డుకోవడంతో ఆమెపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. ఇందులో గాయపడిన తల్లీకుమార్తెలను తొలుత ఏలూరు.. అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గోవిందమ్మ(55) మృతి చెందారు. వరలక్ష్మి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిందితుడు రవీంద్రబాబును అదుపులోకి తీసుకుని చింతలపూడి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని తడికలపూడి ఎస్సై చెన్నారావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అరుణాచలంలో 116 సార్లు గిరిప్రదక్షిణలు

విశ్రాంత అధికారి కేశవవర్మ ఘనత

యానాం, న్యూస్‌టుడే: తమిళనాడులోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం అరుణాచలంలో 116 గిరి ప్రదక్షిణాలు చేసి యానాంకు చెందిన కాకర్లపూడి కేశవవర్మ ఘనత సాధించారు. విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి అయిన ఆయన 2023 నుంచి ఇప్పటి వరకు 116 గిరి ప్రదక్షిణలు పూర్తి చేశారు. 2021లో కాకినాడ కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పదవీ విరమణ చేసిన కేశవవర్మ మంచి చిత్రకారుడు, రంగస్థల కళాకారుడు. పదవీ విరమణ సమయంలో తన గురువు సలాది గంగరాజు బహుమతిగా ఇచ్చిన భగవద్గీత చదవడం ప్రారంభించి భక్తిమార్గం వైపు అడుగులు వేశారు. 2023 ఆరంభంలో అరుణాచలం మొదటిసారి వెళ్లి 14.5 కి.మీ.ల గిరి ప్రదక్షిణ చేశారు. తర్వాత వెళ్లిన ప్రతిసారీ రెండుమూడుసార్లు ప్రదక్షిణ చేయడం ఆయనకు అలవాటుగా మారిపోయింది. శనివారం నాటికి 116 ప్రదక్షిణలు పూర్తి చేశారు.

తెగిన పేగుబంధం.. మూడు నెలల్లో తల్లీకుమారుల మరణం

బిక్కవోలు, న్యూస్‌టుడే: కుమారుడి ఆరోగ్యంపై బెంగతో ఆ తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఆమె దూరమవ్వడంతో మనోవేదనకు గురై కొంతకాలానికి కుమారుడు సైతం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దయనీయ ఘటన బిక్కవోలు మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రంగాపురానికి చెందిన కానాటి వెంకటేశులు (30)కు వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద కుమారుడు ఒకటో తరగతి, రెండో కుమారుడు అంగన్‌వాడీకి వెళ్తున్నారు. కొంతకాలంగా వెంకేశులు అనారోగ్యంతో మానసిక వేదనకు గురవుతున్నారు. అది చూసి ఆయన తల్లి అచ్చియమ్మ (55) తల్లడిల్లారు. తాను లేకపోతే కుమారుడి ఆరోగ్యం బాగు పడుతుందేమోనని భావించారు. మూడు నెలల క్రితం పామాయిల్ తోటకు వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనను తట్టుకోలేక వెంకటేశులు మరింత వేదనకు గురయ్యారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆమెపై బెంగతో గురువారం కలుపు మందు తాగేశాడు.

అమ్మ దగ్గరకు వెళ్లిపోతున్నా..

వాంతులు చేసుకుంటుండగా భార్య గమనించి ఏమైందని ప్రశ్నించారు. అమ్మకు దగ్గరకు వెళ్లిపోతున్నానని చెప్పడంతో అప్రమత్తమై స్థానికుల సాయంతో అనపర్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనిపై కేసు నమోదు చేశారు.

గతంలో తండ్రి, పెద్ద కుమారుడు..

అయిదేళ్ల క్రితం వెంకటేశులు తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందారు. అంతకు కొన్నేళ్ల ముందు వెంకటేశులు సోదరుడు విద్యుదాఘాతంతో మృత్యువాతపడ్డాడు. ఇప్పుడు తల్లి, చిన్న కుమారుడి మృతితో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. భర్త దూరమవ్వడంతో ఇద్దరి పిల్లల్ని ఎలా పెంచాలి దేవుడా అని ఆమె విలపిస్తున్నారు. బంధువులు, గ్రామస్థులు కన్నీటిపర్యంతమయ్యారు.

సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాలి

మసీదు సెంటర్ (కాకినాడ): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొందరు వార్డు, సచివాలయ మహిళా పోలీసులు కాకినాడలోని ఎస్పీ కార్యాలయానికి వచ్చి బదిలీల ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ. సరిగా చేపట్టాలని కోరుతూ ఏఎస్పీ భాస్కరరావును కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో ఎవరికీ న్యాయం జరగలేదన్నారు. సీనియారిటీ జాబితాను ప్రదర్శించలేదని, కౌన్సెలింగ్ ఇప్పటివరకూ నిర్వహించలేదన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ఆప్షన్‌లను పరిగణనలోకి తీసుకోకుండా, దూరపు ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బదిలీల్లో ఎక్కడా స్పౌజ్ కేటగిరీ, సీనియారిటీ జాబితా, మెడికల్ గ్రౌండ్స్‌ను పట్టించుకోలేదన్నారు. కొందరికి సొంత మండలాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. సీనియారిటీ లిస్ట్ విడుదల చేసి, కచ్చితమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎస్పీకి వినతి ఇచ్చేందుకు వచ్చిన మహిళా పోలీసులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హ్యాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల గడువు పెంపు

శ్యామలా సెంటర్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 17 వరకు పొడిగించినట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి వాసుదేవ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)



దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట 25, వంకాయలు నలుపు 40/గులాబీ 48/తెలుపు 48/దొమ్మేరు 50, బెండ 28, బీర పందిరి 36/32, దొండ 30, క్యారెట్ 30, బీట్‌రూట్ 32, గోరు చిక్కుళ్లు 40, దోస 15, ఆనబకాయ 20/22, చిక్కుళ్లు 52, పచ్చి మిర్చి 64, బంగాళదుంపలు-22, ఉల్లిపాయలు 22

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥10 - మ॥ 1 - మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
83282 39927, [illegible],
91541 18215, 91541 18216, 91548 46721

సమస్య: స్థానిక నారాయణపురం చింతచెట్టు వీధిలో నాలుగు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో అంధకారంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది.
- విజయభాస్కరరావు, స్థానికుడు

సమస్య: స్థానిక లక్ష్మీవారపుపేట ఆర్యవైశ్య కల్యాణమండపం రోడ్డులో పది రోజులుగా వీధిదీపం వెలగడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి వీధిదీపానికి మరమ్మతులు చేయించాలి.
- కొవ్వాడ సుబ్బారావు, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
- విమల, ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్ఎంసీ

సమస్య: రామచంద్రరావుపేట వినాయకుడి గుడి వెనుక ఉన్న డ్రెయిన్లను శుభ్రం చేయడం లేదు. దీంతో డ్రెయిన్ పూడికతో నిండిపోయి మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది.
వరప్రసాద్‌యాదవ్, స్థానికుడు

సమస్య: స్థానిక వై. జంక్షన్ వద్ద ఉన్న ప్రధాన రహదారి వెంబడి ఉన్న డ్రెయిన్లు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సూర్యారావు

సమాధానం: డ్రెయిన్లు శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటాం.
- వినూత్న, ఎంహెచ్‌వో, ఆర్ఎంసీ

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మరమ్మతుల అనంతరం

స్పందనకు వందనం

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: నగరంలోని డీలక్స్ సెంటరు వద్ద శిక్షణ కళాశాల వెనుక రోడ్డులో మ్యాన్‌హోల్ మూత లేకుండా ఉంది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత సిబ్బంది స్పందించి, సమస్య పరిష్కరించారు.

ఆగనున్న దాహం కేకలు..!

✦ ప్రత్యేక ప్రణాళికతో చురుగ్గా పనులు

నగరపాలక సంస్థ తాగునీటి విభాగం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 ద్వారా ఈ ఏడాది విడుదలైన నిధులు వెచ్చించి పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే రూ 91.14 కోట్ల నిధులు విడుదల చేశారు. వాస్తవానికి కరోనాకు ముందు అమృత్ పేరుతో పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు కేంద్రం నిధులు విడుదల చేసింది. ఆ తర్వాత కరోనా నేపథ్యంలో నిధులకు బ్రేక్ పడింది. ఈ సారి అమృత్ 2.0 పేరుతో పనులు చేపడుతున్నారు. కేవలం తాగునీటి అవసరాలు తీర్చేందుకు అనుకూలంగా వీటిని వెచ్చిస్తున్నారు. నగరంలో నీటి ఇబ్బందులు పెరుగుతూనే ఉన్నాయి. గోదావరి పక్కనే ఉన్నా.. పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేయలేని పరిస్థితి ఉంది. ఇక వేసవి వస్తే నీటి కొరత తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక నిధుల ద్వారా నీటి సరఫరా పెంచేందుకు అవకాశం ఉంటుంది.

20 ఎంఎల్‌డీ ప్లాంట్ నిర్మాణం

గోదావరి తీరం వద్ద మరో 20 ఎంఎల్‌డీ ప్లాంటు నిర్మాణం చేపడతారు. ప్రస్తుతం నగరంలో రోజుకు 65 ఎంఎల్‌డీ నీటిని పంపింగ్ చేస్తున్నారు. పుష్కరఘాట్, కోటిలింగాల రేవు, ధవళేశ్వరం రోడ్డులో శుద్ధీకరణ ప్లాంట్‌లు ఉన్నాయి. ఇన్‌టెక్ పాయింటు ద్వారా గోదావరిలో నీటిని సేకరించి, తిరిగి శుద్ధీకరించి సరఫరా చేస్తారు. ఈ నిధులతో అదనంగా మరో 20 ఎంఎల్‌డీ నీటి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ఏర్పాటు చేస్తారు. రోజు వారీ 85 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. 2030 జనాభా అవసరాలు దృష్టిలో పెట్టుకొని నగరంలో ప్రతి రోజూ 110 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేయాలని గతంలో ప్రణాళిక రూపొందించారు. దీని రూ 200 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందించారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో రోజుకు రెండు పూటలా, కొన్ని ప్రాంతాల్లో ఒక పూట మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే సరఫరాను పెంచేందుకు అవకాశం ఉంటుంది. ఇటీవల నగరపాలక సంస్థలో లాలాచెరువు గ్రామ పంచాయతీని విలీనం చేశారు. దీంతో ఇక్కడ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నగరపాలక సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ నిధులతో ఇక్కడ మున్సిపల్ నీటిని అందించనున్నారు. ఈ ప్రాంతంలో తాగునీటిని నిల్వ చేసే మూడు రిజర్వాయర్లు నిర్మించనున్నారు. అక్కడ నుంచి పైపులైన్ల ద్వారా మున్సిపల్ తాగునీటిని అందిస్తారు. కొత్తగా మున్సిపల్ పైపులైన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. పుష్కరాల నాటికి ఈ పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

బేడ జంగాల పోరాటానికి అండగా ఉంటాం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాష్ట్రంలోని బేడ (బుడగ) జంగాలకు ఎస్సీలకు ఉన్న హక్కులు అన్నీ వర్తించే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ బేడ బుడ్గ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం వెంకటాద్రి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళన సత్కార సభ నిర్వహించారు. పోరాట సమితి వ్యవస్థాపకుడు సిరిగిరి మన్యం అధ్యక్షత వహించిన సభలో జవహర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం బేడ జంగాలు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామన్నారు. పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలమర్తి మధు, జిల్లా అధ్యక్షుడు వీర్లపల్లి ఏసు, వివిధ జిల్లాల నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్‌ను సత్కరిస్తున్న బేడ జంగం ప్రతినిధులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వెంకటేశ్వర జనరల్ మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, శ్యామలానగర్, గాంధీపురం, పాత సోమాలమ్మగుడి రోడ్డు, రెహ్మత్‌నగర్, బొల్లినేని ఆసుపత్రి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

15 నుంచి మాస్టర్స్ క్రికెట్ పోటీలు

గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: మాస్టర్స్ క్రికెట్ కప్ పోటీలు ఈ నెల 15 నుంచి రాజమహేంద్రవరం ఎస్సీ గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. పోటీలకు సంబంధించిన గోడపత్రాన్ని శనివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసు దాటిన వారు ఉత్సాహంగా ఉండేందుకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు మాదాల మూర్తి, మిథున్‌వర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొమ్ములు దత్తు, కాశెట్టి సత్యసాయిరాం, జైకిషన్, కందికొండ రమేష్, తగరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సమగ్ర ప్రగతి: ఆదిరెడ్డి

టి.నగర్: రాజమహేంద్రవరం నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 9వ డివిజన్‌లో రహదారుల నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుష్కరాల పేరుతో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా రోడ్లు, కాలువల వెడల్పుతోపాటు మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. గత పాలనలో ప్రజావసరాలను గుర్తించలేదన్నారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

వేతన బకాయిలు విడుదల చేయండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఏడాదిన్నరకు పైగా వేతనాలు చెల్లించకుండా ఉంటే తాము ఎలా బతకాలంటూ సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని సత్యసాయి తాగునీటి సరఫరా విభాగం కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. 19 నెలల వేతన బకాయిలు చెల్లించాలంటూ అయిదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. శనివారం స్థానిక లాలాచెరువు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన శిబిరాన్ని సీఐటీయూ నాయకులు సందర్శించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తున్నా ఇటు అధికారులు గాని అటు సంబంధిత గుత్తేదారుడు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. 52 మంది కార్మికులకు 19 నెలలుగా వేతనాలు ఇవ్వకపోగా 26 నెలలుగా ఈఎస్ఐ, పీఎఫ్ జమ చేయని గుత్తేదారుడిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో ఆర్‌డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ స్కీమ్స్ రాష్ట్ర యూనియన్ సభ్యులు రాయుడు శ్రీను, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పూర్ణమరాజు తదితరులు ఉన్నారు.

సమ్మె చేస్తున్న సత్యసాయి తాగునీటి సరఫరా విభాగం కార్మికులు

మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణారావు

శాస్త్రీయ పరిశోధనలకు ప్రోత్సాహం

దేవీచౌక్, న్యూస్‌టుడే: శాస్త్రీయ పరిశోధనలకు ప్రోత్సాహం అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆర్గానిక్ సింథసిస్‌పై విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రామకృష్ణారావు అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రసాయనశాస్త్ర విభాగం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అధ్యాపకులు డాక్టర్ టి.నరసింహమూర్తి, డాక్టర్ బి.మల్లికార్జున, డాక్టర్ పి.మురళీకృష్ణ, డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ ఈఎస్‌ఆర్ శర్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దీపం పథకంపై వినియోగదారుల అపోహలు తొలగించాలి

టి.నగర్, న్యూస్‌టుడే: దీపం పథకంలోని గ్యాస్ రాయితీ విషయంలో వినియోగదారుల అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆయన కార్యాలయంలో శనివారం గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రజల వద్దకు వెళితే గ్యాస్ రాయితీపై అనేక మంది ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. అర్హత ఉన్న వారికి రాయితీ సొమ్ము తప్పకుండా ఖాతాలు పడుతుందన్నారు. కొంత మందికి రెండు మూడు బ్యాంకు ఖాతాలు ఉండటం వల్ల ఎక్కడ జమ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై వారికి స్పష్టత ఇవ్వాలన్నారు. గ్యాస్ రాయితీ సొమ్ము జమ అయ్యిందో లేదో వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 ద్వారా తెలుసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయండి

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వైద్యఆరోగ్య శాఖలో వందల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తక్షణం వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం రాజమహేంద్రవరం ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్ద ఏపీజీఈఏ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్‌వర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా వైద్యఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఏపీజీఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ దశాబ్దాల నాటి నుంచి స్టాఫ్ ప్యాటర్న్ మారలేదన్నారు. గత మూడున్నరేళ్లుగా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది కొరత కారణంగా వైద్య సేవలు సక్రమంగా అందించలేని పరిస్థితి ఉందన్నారు. కేవలం కొంత మంది కాంట్రాక్టు నర్సులు మాత్రమే ఉన్నారన్నారు. పగటిపూటే నాలుగు వార్డులకు ఇద్దరు జూనియర్ నర్సులు విధులు నిర్వహిస్తుండటంతో వారిపై పనిఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.

సేవే శ్వాసగా..!

స్ఫూర్తిదాయకంగా వాసవీ క్లబ్ పయనం

సదనం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : సమాజ హితం కోసం అనేక సంస్థలు పాటు పడుతున్నాయి. సేవలకు ప్రతిరూపంగా నిలుస్తున్న క్లబ్‌లు రాజమహేంద్రవరం నగరంలో ముందు వరుసలో నిలుస్తున్నాయి. వాసవీ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గోదావరి తీరంలోని పలు పాఠశాలలు, వృద్ధాశ్రమాలు తదితర సంస్థల్లో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

రామకృష్ణ మిషన్‌లో ఆడిటోరియం నిర్మాణం, గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ఆధునికీకరణ, వివిధ పార్కుల్లో ప్రజలకు ఉపయుక్తంగా ఉండేందుకు బెంచీల ఏర్పాటు, జాతీయ నాయకుల విగ్రహాలు నెలకొల్పడం తదితర సేవలు నిర్వహిస్తున్నారు.

ఏం చేస్తున్నారంటే

ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య గోకులంలో స్తంభం నిర్మాణం, పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో 100రోజులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రియదర్శిని చెవిటి, మూగ పాఠశాలతో పాటు సదనం పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందజేశారు. భారతీయ సనాతన పండుగలు, కళలు తదితర అంశాలపై నేటితరానికి అవగాహన కల్పిస్తున్నారు. రంగోలీ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు.

శాటిలైట్ సిటీలోని అంధ, వికలాంగుల అనాథాశ్రమంలో నిత్యావసర వస్తువులు అందిస్తున్న క్లబ్ సభ్యులు

రజతోత్సవం సందర్భంగా విస్తృత సేవలందిస్తాం

జులై 19న వాసవీ క్లబ్ 25 వసంతాల వేడుకను పురస్కరించుకుని మురమండ గ్రామంలో హైస్కూల్ పిల్లలకు మరుగుదొడ్లు నిర్మిస్తున్నాం. 10బెంచీలు ఇస్తున్నాం. సదనం పాఠశాల వసతి గృహానికి వాషింగ్ మెషీన్ బహూకరిస్తాం. శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమానికి వెజిటబుల్ కటింగ్ యంత్రం అందిస్తాం. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై తరగతులు నిర్వహించి స్ఫూర్తి నింపుతున్నాం. క్లబ్ సభ్యులందరి సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవలందించాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

– శైలజ శిఘాకొల్లి, అధ్యక్షురాలు, వాసవీ క్లబ్ రాజమహేంద్రవరం

డ్రోన్లతో పర్యవేక్షించి లంకల్లో దాడులు

నిందితులతో ఎక్సైజ్ అధికారులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: డ్రోన్లతో పర్యవేక్షించి గోదావరి లంకల్లో దాడులు చేసి రెండు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. గోంగూర లంక, షూటింగ్ లంక, బ్రిడ్జి లంకల్లో రెండు కేసులకు సంబంధించి అయిదుగురిని అరెస్టు చేసి 3,400 లీటర్ల బెల్లపుఊట, 160 లీటర్ల సారా, ఒక పడవ, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బండారు దుర్గాప్రసాద్, వనం వెంకటేశ్ (తాడితోట), గొంగోతు బంగారు (వెంకటనగరం), అయినవిల్లి స్వామిసాగర్ (ద్వారపూడి), తెలగంశెట్టి శ్రీనివాసరావు (కోటిలింగాలలను) అరెస్టు చేసినట్లు వివరించారు. ప్రధాన నిందితులైన బి.దేవుడు, కె.వెంకన్నబాబు పరారీలో ఉన్నారని తెలిపారు.

అడుగడుగునా సమస్యలే

శ్యామలాసెంటర్: ఒకటో డివిజన్‌లో సమస్యలు పేరుకుపోతున్నాయి. దీని పరిధిలో బత్తిన నగర్, స్పిన్నింగ్‌మిల్లు, సైకిల్‌కాలనీ, పుట్టా నగర్, లక్ష్మీనగర్, వాంబే గృహాలు, నారాయణపురం తదితర ప్రాంతాలున్నాయి. ఇక్కడ ఎక్కువగా అపార్ట్‌మెంట్ సంస్కృతి ఉంది. అయితే డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక వసతులు లేక స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఉద్యానవనం కళావిహీనంగా మారింది. పుట్టానగర్, లక్ష్మీనగర్ పరిధిలో సుమారు 45 వరకు అపార్ట్‌మెంట్‌లు న్నాయి. 12 వేల మంది జనాభా ఉన్నారు. ఉదయం, సాయంత్రం నడకకు ట్రాక్ లేక ఇబ్బంది పడుతున్నామని రమేష్‌బాబు వాపోయారు..ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ సమస్యలు తీర్చాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ... త్వరలోనే పార్కును ఆధునికీకరిస్తామన్నారు.

పార్కులో దెబ్బతిన్న ట్రాక్

పుట్టానగర్‌లోని ఉద్యానవనం ఇలా..

ఒరిగిన విద్యుత్తు స్తంభం

టి.నగర్, న్యూస్‌టుడే: స్థానిక వీఎల్‌పురం నుంచి గాదాలమ్మ నగర్‌కు వెళ్లే రహదారిలో జంక్షన్ వద్ద విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. జాతీయ రహదారి కావడంతో నిత్యం వచ్చీ వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. భారీ వాహనాలు రాత్రి సమయంలో స్తంభాన్ని ఢీ కొట్టడంతో పూర్తిగా దెబ్బతింది. స్తంభాన్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఎల్ఐసీ కొత్త పాలసీ బ్రోచర్ ఆవిష్కరణ

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఎల్ఐసీలో నవజీవన్ శ్రీ పేరుతో రెండు కొత్త పాలసీలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాజమహేంద్రవరం గ్రామీణ శాఖ మేనేజర్ రఘు తెలిపారు. శనివారం శాఖా కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి పాలసీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాలసీ 6, 8, 10, 12 సంవత్సరాల ప్రీమియంతో లభిస్తుందన్నారు. పాలసీదారులకు అధిక వడ్డీ లభిస్తుందన్నారు,. పాలసీ తీసుకునేందుకు కనీసం 30, గరిష్ఠంగా 60 ఏళ్ల వయస్సు నిర్ణయించారన్నారు. పాలసీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ఫోన్‌లో పరిచయమైన వ్యక్తి ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోలను బయటపెట్టి పరువు తీస్తానని బెదిరించడంతో ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని కోటిలింగాలపేటకు చెందిన కొప్పిశెట్టి సురేఖ (35) భర్త సుధాకర్ రెండేళ్ల కిందట మృతి చెందారు. ఇద్దరు పిల్లలతో కలిసి ఆమె ఉంటున్నారు. నగరానికి చెందిన కడియాల సత్తిబాబు అనే వ్యక్తి ఆమెకు ఫోన్‌లో పరిచయం అయ్యారు. తనను పెళ్లి చేసుకోకపోతే ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోలను బయట పెడతానని బెదిరించాడు. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 9న రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితురాలను స్థానికులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలి తల్లి అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు మూడోపట్టణ ఎస్సై అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ గౌతమి విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు, శ్రీగౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవికుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జేఎన్‌రోడ్డులో ప్రతిభ పురస్కార్-2025 పేరిట శ్రీగౌతమి విద్యాసంస్థల యాజమాన్యం కార్యక్రమం నిర్వహించింది. దీనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు హాజరయ్యారు. చదువు కోసం ఎక్కువ సమయం కేటాయించాలని.. పోటీ పరీక్షలకు ముందుగానే సిద్ధమవ్వాలన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ రవికుమార్ విద్యా సంస్థల్లో ఇప్పటి వరకు 150 పైన ఐఐటీ, 250పైన ఎన్ఐటీ, 400 పైన మెడికో, 50 ఐఐఎం సాధించారన్నారు. గౌతమి పూర్వవిద్యార్థులైన ఎస్ఎస్‌సీ-2023 ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, పాలీసెట్, ఏపీఆర్జేసీలో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ముఖ్య అతిథి చేతులమీదుగా అందజేశారు. శ్రీగౌతమి వ్యవస్థాపకుడు అడుసుమిల్లి బాలాజీ జ్ఞాపకార్థం పురస్కారాన్ని ఐఐటీ టాపర్‌గా నిలిచిన ఎండీ యూసఫ్‌కు రూ. 10 వేలు చెక్కు, ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర మల్లికార్జున్, పాఠశాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థికి ధ్రువపత్రం అందిస్తున్న నాగనరసింహారావు, శ్రీగౌతమి ప్రతినిధులు

తవ్వారు.. వదిలేశారు..

కనక దుర్గమ్మ ఆలయం వద్ద...

వి.ఎల్.పురం: భూగర్భ పైపులైను మరమ్మతులకు తవ్విన గొయ్యిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రమాదకరంగా మారింది. పనులు పూర్తి చేయకుండా గొయ్యిని గత పదిరోజులుగా అలాగే వదిలేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని కోటిలింగాలపేటలో కనక దుర్గమ్మ ఆలయం వద్ద తాగునీటి భూగర్భ పైపులైను మరమ్మతులకు సంబంధింత విభాగం సిబ్బంది నాలుగు అడుగుల లోతు మేర గొయ్యి తవ్వినట్లు స్థానికులు చెబుతున్నారు. తీసిన మట్టి రోడ్డుపై అడ్డుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

వి.ఎల్.పురం: విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల అసోసియేషన్ నగర కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పెన్షనర్ల అసోయేషన్ భవనం వద్ద నిర్వహించిన సమావేశంలో నగర అధ్యక్షుడు కె.కె.సంజీవరావు మాట్లాడారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకు 15న కలెక్టరేట్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తరలిరావాలని కోరారు.

డంపింగ్ యార్డు కాదు.. మార్కెట్‌యార్డు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కోరుకొండరోడ్డులోని మార్కెట్‌యార్డు డంపింగ్ యార్డును తలపిస్తోంది. చెత్తా చెదారం పేరుకుపోయి అధ్వానంగా మారింది. మార్కెట్‌యార్డులోని రైతుబజారుకు సమీపంలో రోడ్డుపై స్థానిక వ్యాపారులు ఇష్టానుసారంగా చెత్తా చెదారం వేస్తున్నా పట్టించుకోవడం లేదు. దీంతో రైతుబజారుకు వచ్చేవారికి ఇబ్బందిగా మారింది. ఆవులు, పందులు సైతం యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఒకవైపు పరిసరాల పరిశుభ్రత కోసం విద్యా సంస్థలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ఇక్కడ మాత్రం అటువంటిదేమీ కనిపించడం లేదు. వెంటనే మార్కెట్‌యార్డులోని చెత్తను తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

భార్యతో విభేదాలు.. భర్త ఆత్మహత్య

రాజానగరం: భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొంతమూరులో శనివారం జరిగింది. గొర్ల గోవిందరావు(44) డెంటల్ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు తాళ్లూరుకు చెందిన విజయతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు నెలకొన్నాయి. భార్య విజయ.. కుమార్తెను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయారు. దీంతో మనస్తాపానికి గురైన గోవిందరావు కొంతమూరులోని తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

NEET-700 | IIT | NIT | INTER 986/1000 | 10th 594/600
AIIMS | M,Mu,K,D,, | W,T,S,C,,
CBSE, ICSE, INTER Tuitions For NEET, IIT
NEET, IIT (Main & Adv) LONG TERM Coaching
NEET, IIT Foundation for 6th to 10th Students
Dr. RLK VENKATESWARLU Ph.D (IITD) Ph.D (CSE)
Dr. RLK INSTITUTE RAJAHMUNDRY
8919433211 / 9490741799

I.C.M.A.I
(I.C.W.A.I.)
Admission Notification
ADMISSIONS OPEN
For Foundation, Inter & Final Courses
DECEMBER 2025 EXAMS
Admission Last Date : 31st July, 2025
Office Timings : 10 AM to 7:30 PM
Godavari Chapter (I.C.W.A.I. Office)
46-7-16, Near Danavaipeta Park,
RAJAHMUNDRY - 3.
Ph : 2441901, Cell : 94416 38314

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం
• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

15 నుంచి మాస్టర్స్ క్రికెట్ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: మాస్టర్స్ క్రికెట్ కప్ పోటీలు ఈ నెల 15 నుంచి రాజమహేంద్రవరం ఎస్కేవీటీ గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. పోటీలకు సంబంధించిన గోడపత్రాన్ని శనివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసు దాటిన వారు ఉత్సాహంగా ఉండేందుకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు మాదాల మూర్తి, మిథున్‌సర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొమ్ముల దత్తు, కాలెపు సత్యసాయిరాం, జైకిషన్, కందుకొండ రమేష్, తగరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కడియపులంకలో కర్ణాటక మంత్రి పూజలు

ధవళేశ్వరం(కడియం), న్యూస్‌టుడే: కడియపులంకలో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కర్ణాటక రాష్ట్ర మైనింగ్, జియాలజీ శాఖ మంత్రి మల్లికార్జున్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మార్గాని సత్యనారాయణ ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనను పూలమాలలు, శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. సర్పంచ్ కాటన్ నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్ప, మల్లు పోలరాజు, బోరుసు సుబ్రహ్మణ్యం, పంతం గణపతి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది హాజరు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

పీహెచ్‌సీల్లో ప్రసవాలు పెరగాలి

కోరుకొండ: మండలంలోని కోరుకొండ, దోసకాయలపల్లి గ్రామాల్లోని పీహెచ్‌సీలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌వో) కె.వెంకటేశ్వరరావు శనివారం తనిఖీ చేశారు. దోసకాయలపల్లి పీహెచ్‌సీలో సిబ్బంది హాజరు, వివిధ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై ఆరా తీశారు. ప్రగతిపై సమీక్షించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించాలన్నారు. కోరుకొండ పీహెచ్‌సీలో రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. రోజూ 150 మందికి ఓపీలో వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ ఆరోగ్య కార్యక్రమాలను నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. వైద్యాధికారులు జ్ఞానచంద్, ఎం.తరణి, బొరే రాజు, బి.రాజు, టీవీ నాగప్రసాద్, కుమారి, రాజేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ అమలులో వైఫల్యం'

బిక్కవోలు: హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం శనివారం బిక్కవోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాము అధికారంలో ఉండగా రైతులకు బీమా మొత్తం ప్రభుత్వం చెల్లించేదని, ఇప్పుడు రైతుల వాటా చెల్లించమంటున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచామని చెబుతున్నారని, అందులో ఆ మొత్తం పెంచారు కానీ, లబ్ధిదారుల సంఖ్య పెంచలేదని విమర్శించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల గడువు పెంపు

శ్యామలాసెంటర్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 17 వరకు పొడిగించినట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పుష్కర కళ.. వెలవెల

కోరుకొండ, న్యూస్‌టుడే: మరో రెండేళ్లలో గోదావరి పుష్కరాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. గోదావరికి ఆనుకుని పుష్కరాలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా చేసిన అభివృద్ధి పనుల్లో భాగంగా రాజమహేంద్రవరం- కోరుకొండ సంబంధిత విమానాశ్రయం ప్రధాన రహదారికి పెద్దపీట వేశారు. ఈ పనులు జరిగి పదేళ్లు పూర్తయ్యింది. మళ్లీ పుష్కరాలు రానున్న నేపథ్యంలో ఈ రహదారిపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అప్పట్లో సుందరంగా..

2015 పుష్కరాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం విమానాశ్రయం ప్రధాన రహదారిని బూరుగుపూడి నుంచి కొంతమూరు వరకు సుమారు 15 కిలోమీటర్లు సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. రెండు వైపులా రెండేసి అడుగుల వెడల్పు మేరకు రహదారికి ఆనుకుని కాలిబాట నిర్మించారు. దానికి ఆనుకుని వివిధ రకాలైన సుమారు 80 వేల మొక్కలతో పచ్చదనాన్ని తీర్చిదిద్దారు. రెండు వరుసల ప్రధాన రహదారి మధ్యలో విభాగిని ఏర్పాటు చేసి, మొక్కలు వేశారు. అప్పట్లోనే సుమారు రూ.కోటితో పనులు చేపట్టారు.

విమానాశ్రయం ప్రధాన రహదారి దుస్థితి

కాలిబాటలో తుప్పలు

తీర్చిదిద్దాల్సిన సమయం..

గతంలో మాదిరిగా ఈ రహదారిని సిద్ధం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం పలుచోట్ల రహదారిలో ఇరువైపులా కాలిబాట అధ్వానంగా మారింది. అందులో పిచ్చి మొక్కలు పెరిగాయి. బూరుగుపూడి నుంచి విమానాశ్రయం వరకు విభాగినిలో తుప్పలు పెరిగాయి. గతంలో వేసిన మొక్కలు కొన్ని చెట్లుగా మారాయి. మరికొన్ని పూర్తిగా ఎండిపోయాయి. ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు వేయడం, కాలిబాటను మరమ్మతులు చేపట్టడం, మరికొన్ని చెట్లు, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడంపై దృష్టి సారించాలి.

తుప్పలు తొలగించేందుకు చర్యలు..

కోరుకొండ మండలం ఆయా గ్రామాల పరిధిలోని విమానాశ్రయం ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త, మొక్కలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. కాలిబాటలో ఉన్న చెత్తను తొలగిస్తాం. పుష్కరాల నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారి పనులు కూడా చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం.

- కె.అశోక్ కుమార్, ఎంపీడీవో, కోరుకొండ

నల్లగొండ, రాపాక గ్రామాల మధ్య పంట

అక్కడ సాగు.. ఓ సాహసమే..

పొలాల్లోకి వెళ్లాలంటే ఈ దోనెలోనే ప్రయాణం

వారు సాగు చేయాలంటే కాలువలో దోనెలో ప్రయాణించాల్సిందే. సీతానగరం మండలం రాపాక, నల్లగొండ గ్రామాల మధ్య సుమారు 1,500 ఎకరాల పంటపొలాలు ఉన్నాయి. అక్కడ ఖరీఫ్‌లో వరి, మొక్కజొన్న, అపరాలు ఇతరత్రా పంటలు పండిస్తారు. ఎగువ ప్రాంతాల్లో కురిసే వర్షాల ముంపు నీరు బురదకాలువ ద్వారా గోదావరిలో కలవాలి. కొన్నేళ్లుగా బురదకాలువలో పూడికతీత పనులు చేయట్లేదు. పల్లపు ప్రాంతాల్లో ముంపునీరు నిలిచి కొండ గోదావరిగా మారి రైతులకు శాపమైంది. దీంతో సుమారు 500 ఎకరాలు ముంపులోకి చేరి పనికిరాకుండా మారుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే 30 అడుగుల లోతున్న బురద కాలువలో రెండు కిలోమీటర్లు దోనెలో వెళ్లాల్సిందే. ఎరువులు, పురుగుమందులు ఇతరత్రా సామగ్రి తరలించాలన్నా అంతే. దోనె లేకపోతే చేలల్లోకి వెళ్లే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం ఖరీఫ్‌లో వేసిన విత్తనాలు వరి మొలకలతో ఉందని రైతు చెరుకూరి మనోజ్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బురదకాలువ ముంపుతో గోదావరి నదిలో కలిసేలా పంపింగ్ స్కీం ఏర్పాటు చేస్తేనే ముంపు నివారణకు అవకాశముందంటున్నారు. కాగా తొర్రిగెడ్డ లిఫ్ట్ పంపింగ్ పనులు పూర్తిచేస్తేనే ముంపు ఇబ్బందులు తప్పుతాయని పలువురు రైతులు కోరుతున్నారు. మాదల్లె క్రితం రూ.99 కోట్లతో లిఫ్ట్ పంపింగ్ స్కీమ్ పథకానికి టెండర్లు పూర్తిచేసినా పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయని జలవనరులశాఖ పర్యవేక్షక అధికారి ఎస్.శివరామకృష్ణ తెలిపారు. - న్యూస్‌టుడే, సీతానగరం

నియోజకవర్గంలో రూ.452 కోట్లతో అభివృద్ధి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నియోజకవర్గంలో రూ.452.49కోట్లతో అభివృద్ధి, రూ.314.02కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి మండలం పొలమూరులో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలతో అనేక సమస్యలు ఎదురయ్యాయని, వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. పొలమూరు గ్రామంలో రూ.8.86 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు.

పొలమూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్‌రెడ్డి

ఆళ్ల గోవింద ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎలుబండి సత్తిరాజు, నాయకులు పోతుల వెంకట్రాజు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు, అడబాల వెంకట్రావు, నల్లమిల్లి అమ్మిరాజు పాల్గొన్నారు.

నేడు బిక్కవోలులో 'సుపరిపాలన'

బిక్కవోలు: బిక్కవోలులో ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు యువ నాయకులు మనోజ్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం..

రంగంపేట: ఎస్.టి.రాజాపురంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి

వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: గోదావరికి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. సీతానగరం మండలం ములకల్లంక గ్రామంలో వరద ఉద్ధృతిని శనివారం ఆయన పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి పడవపై బొబ్బిల్లంక నుంచి ములకల్లంక వెళ్లారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడి, వారి యోగ, క్షేమాలు తెలుసుకున్నారు. గోదావరి ఉద్ధృతి పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఆ మేరకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులతో పాటు ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

ములకల్లంక గ్రామానికి పడవలో వెళ్లి, వరద ఉద్ధృతి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను చిత్రాలతో ఫోన్ చేయండి: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947
ఉ. 10 - మ. 1

మురుగుతో ఇక్కట్లు..

కడియం: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలోని కొంతమూరులో పలుచోట్ల డ్రైనేజీ అధ్వానంగా ఉన్నాయి. సరైన నిర్వహణ లేక ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతోంది. వర్షం పడితే మురుగు రోడ్డు పైకి వస్తోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

జారిపోతున్న వాహనాలు..

కడియం: వేమగిరిపుంత రోడ్డు, కాకర్ల, మల్లయ్యపేటలో ఇసుక లారీలు ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఆయా వాహనాల్లోంచి ఇసుక రోడ్డుపై పడి ద్విచక్రవాహనదారులు జారిపోతున్నారు. విపరీతమైన దుమ్ము వస్తోంది. రాత్రిపూట సమస్య తీవ్రంగా ఉంది. వీటికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

చల్లనితల్లి.. కల్పవల్లి



ఆషాఢమాసం సందర్భంగా దివాన్‌చెరువులోని కనకదుర్గా అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. ఆలయం పక్కన ఉన్న నందీశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, ఆంజనేయస్వామి, ప్రసన్న వినాయకుడి విగ్రహాలను సైతం కూరగాయలతో అలంకరించారు. – న్యూస్‌టుడే, రాజానగరం

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.1,01,116 విరాళాన్ని శనివారం అందజేశారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరు గ్రామానికి చెందిన ఎన్. నూకరాజు, సూరమ్మలు ఈ విరాళాన్ని ఈవో సుబ్బారావుకు చెక్కు రూపంలో అందజేశారు. ఏటా ఆగస్టు 1న అన్నదానం చేయాలని కోరారు. – న్యూస్‌టుడే, అన్నవరం

ఓం నమో నారాయణాయ

పెదపూడి మండలం జి.మామిడాడ శివారు సూర్యనారాయణపురంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.
– న్యూస్‌టుడే, పెదపూడి

ఆసుపత్రి భవనం.. ఆగిన నిర్మాణం

హుకుంపేటలోని హెల్త్‌క్లినిక్-3 నిర్మాణం ఏళ్ల తరబడి అసంపూర్తిగానే ఉంది. గత పాలనలో దీని నిర్మాణం మొదలుపెట్టారు. నిధుల కొరతతో నిలిచిపోయింది. భవనం చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగాయి. పక్కనే ఉన్న వాటర్ ట్యాంకు నుంచి నీరు చేరడంతో బురదగా మారింది. సిబ్బంది ఎవరైనా అక్కడకు వెళ్లాలంటే కష్టమే. అద్దె భవనంలో అరకొర సౌకర్యాలతో సిబ్బంది నెట్టుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యపై మండల వైద్యాధికారి సుధాకర్‌ను సంప్రదించగా ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. నిధుల లభ్యతను బట్టి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

రఘుదేవపురంలో భారీ చోరీ

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని రఘుదేవపురం రవీంద్ర కాలనీలో భారీ చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. సురవరపు మణికంఠ తన తల్లి ఈశ్వరితో కలిసి ఇక్కడ నివాసం ఉంటున్నారు. మణికంఠ గత నెల 28న నిడదవోలులోని తన సోదరి ఇంటికి తల్లిని తీసుకెళ్లారు. తిరిగి ఈనెల 6న వచ్చి, మరుసటి రోజు మళ్లీ సోదరి ఇంటికి వెళ్లారు. శనివారం తిరిగి ఇంటికొచ్చారు. ప్రధాన ద్వారం పగలగొట్టి ఉండటం, గదిలో బీరువాలోని వస్తువులు బయటకు చెల్లాచెదురుగా ఉన్నట్లు గుర్తించారు. బీరువాలో 4 కాసుల బంగారం, 80 తులాల వెండి, రూ.1.50 లక్షల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. వారు చెప్పిన ప్రకారం పలుచోట్ల దాచిన మరికొంత నగదు కూడా చోరీకి గురైనట్లు గుర్తించారు. రాత్రి క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు సేకరించారు. ఎస్సై డి.రామ్‌కుమార్, హెచ్‌సీ శ్రీను తదితర పోలీసు సిబ్బంది, క్లూస్ టీం పాల్గొన్నారు.

ఇంట్లో చెల్లాచెదురుగా పడేసిన వస్తువులు

భార్యతో విభేదాలు.. భర్త ఆత్మహత్య

రాజానగరం, న్యూస్‌టుడే: భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొంతమూరులో శనివారం జరిగింది. ఎస్సై ప్రియకుమార్ తెలిపిన సమాచారం మేరకు.. గొర్ల గోవిందరావు(44) డెంటల్ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు 15 ఏళ్ల క్రితం తాళ్లూరుకు చెందిన విజయతో వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భార్య విజయ.. కుమార్తెను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయారు. మనస్తాపానికి గురైన గోవిందరావు కొంతమూరులోని తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.



సజ్జనార్‌కు మొక్క అందజేస్తున్న ఆంజనేయులు

నర్సరీలను తిలకించిన సజ్జనార్

ధవళేశ్వరం(కడియం), న్యూస్‌టుడే: తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కుటుంబంతో కలిసి శనివారం సత్యదేవా నర్సరీని సందర్శించారు. నర్సరీ నిర్వాహకుడు పుల్లా ఆంజనేయులు ఆయనకు మొక్క అందించి స్వాగతం పలికారు. నర్సరీలో వివిధ రకాల పండ్లమొక్కలు, పూల మొక్కలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఆయన మాట్లాడుతూ తనకు ఆర్గానిక్ పండ్ల తోటలు అంటే ఇష్టమని తెలిపారు.

శ్రీ గౌతమి విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు, శ్రీగౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవికుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జేఎన్‌రోడ్డులో ప్రతిభ పురస్కార్-2025 పేరిట శ్రీగౌతమి విద్యా సంస్థల యాజమాన్యం కార్యక్రమం నిర్వహించింది. దీనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఆర్డీ హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆర్డీ మాట్లాడుతూ చదువు కోసం సమయం ఎక్కువ కేటాయించాలని.. పోటీ పరీక్షలకు ముందుగానే సిద్ధమవ్వాలన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ రవికుమార్ విద్యా సంస్థల్లో ఇప్పటి వరకు 150 పైన ఐఐటీ, 250పైన ఎన్ఐటీ, 400పైన మెడికో, 50 ఐఐఎం సాధించారన్నారు. గౌతమి పూర్వ విద్యార్థులైన ఎస్ఎస్‌సీ-2023 ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, పాలీసెట్, ఏపీ ఆర్జేసీలో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ముఖ్య అతిథి చేతులమీదుగా అందజేశారు. శ్రీగౌతమి వ్యవస్థాపకుడు అడుసుమిల్లి బాలాజీ జ్ఞాపకార్థం పురస్కారాన్ని ఐఐటీ టాపర్‌గా నిలిచిన ఎండీ యూసఫ్‌కు రూ.10 వేలు చెక్కు, ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర మల్లికార్జున్, పాఠశాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థికి ధ్రువపత్రం అందిస్తున్న ఆర్డీ నాగనరసింహారావు, శ్రీగౌతమి ప్రతినిధులు

సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

రాజానగరం, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్, ఎపిక్ స్పోర్ట్స్ ఫుట్‌బాల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాలుర ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ అధ్యక్షుడు మండవిల్లి వెంకన్నబాబు పావురాలను ఎగురవేసి పోటీలు ప్రారంభించారు. రెండురోజుల పాటు పోటీలు జరుగుతాయన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఇస్తారన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు 10న మధ్యప్రదేశ్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఛాప్టర్ అధ్యక్షుడు తీగల రాజా మాట్లాడుతూ పోటీల్లో తొమ్మిది జిల్లాలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ సంయుక్త కార్యదర్శి నవీన్, కోశాధికారి షేక్ దావూద్ ఇబ్రహీం, స్పోర్ట్స్ డైరెక్టర్ కార్తీక్, ఎపిక్ స్పోర్ట్స్ ఫుట్‌బాల్ అకాడమీ ప్రతినిధులు ప్రభుకుమార్, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రతినిధులు

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం దుప్పలపూడిలో విద్యార్థినులకు శనివారం సైకిళ్లను పంపిణీ చేశారు. వైకాపా నేత వల్లభశెట్టి రామసతీష్, గ్రామ ఉప సర్పంచి శివపద్మిణి సౌజన్యంతో వీటిని సమకూర్చారు. మాజీ మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు సత్తి సూర్యనారాయణరెడ్డి, జక్కంపూడి రాజా చేతులమీదుగా అందించారు. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత మహిళ కొమ్ము బుజ్జిని పరామర్శించారు. అండగా ఉంటామన్నారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఏడాదిన్నరకు పైగా వేతనాలు చెల్లించకుండా ఉంటే తాము ఎలా బతకాలంటూ సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని సత్యసాయి తాగునీటి సరఫరా విభాగం కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. 19 నెలల వేతన బకాయిలు చెల్లించాలంటూ అయిదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. శనివారం స్థానిక లాలాచెరువు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన శిబిరాన్ని సీఐటీయూ నాయకులు సందర్శించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తున్నా ఇటు అధికారులు గాని అటు సంబంధిత గుత్తేదారుడు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. 52 మంది కార్మికులకు 19 నెలలుగా వేతనాలు ఇవ్వకపోగా 26 నెలలుగా ఈఎస్ఐ, పీఎఫ్ జమ చేయని గుత్తేదారుడిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో ఆర్‌డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ స్కీమ్స్ రాష్ట్ర యూనియన్ సభ్యులు రాయుడు శ్రీను, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పూర్ణమరాజు తదితరులు ఉన్నారు.

NEET-700 | IIT | NIT | INTER 986/1000 | 10th 594/600
AIIMS | M,Mu,K,D,. | W,T,S,C,.
CBSE, ICSE, INTER Tuitions For NEET, IIT
NEET, IIT (Main & Adv) LONG TERM Coaching
NEET, IIT Foundation for 6th to 10th Students
Dr. RLK VENKATESWARLU Ph.D (IITD) Ph.D (CSE)
Dr. RLK INSTITUTE RAJAHMUNDRY
8919433211 / 9490741799

I.C.M.A.I (I.C.W.A.I.)
Admission Notification
ADMISSIONS OPEN
For Foundation, Inter & Final Courses
DECEMBER 2025 EXAMS
Admission Last Date : 31st July, 2025
Office Timings : 10 AM to 7:30 PM
Godavari Chapter (I.C.W.A.I. Office)
46-7-16, Near Danavaipeta Park,
RAJAHMUNDRY - 3.
Ph : 2441901, Cell : 94416 38314

గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉండేశ్వరపురం

బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, ఉండేశ్వరపురం గ్రామ, పంచాయతీకి సంబంధించిన సుద్ద చెరువు మరియు నల్ల చెరువు యందు చేపలు వేసి పెంచుకునే హక్కును ది 01-07-2025 నుండి 30-06-2028 వరకూ అనగా 3 సంవత్సరములకు (1435, 1436 మరియు 1437 ఫసలీలకు) ది 21-07-2025వ తేది సోమవారం ఉదయం 11-00 గంటలకు ఉండేశ్వరపురం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గారి అధ్యక్షతన బహిరంగ వేలంపాట జరుపబడును. వేలంపాటలో పాల్గొనువారు ఈ క్రింది తెలిపిన డిపాజిట్ సొమ్ము చెల్లించవలెను. మరియు పాట రోజున రూ. 2,00,000/-లకు సాల్వెన్సీ సర్టిఫికేట్ గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి వారికి సమర్పించవలెను. ఇతర షరతులకు గ్రామ సచివాలయ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించవలెను.

వ. నెం	చెరువు పేరు	కాల పరిమితి	కనిష్ట ధర	డిపాజిట్ కట్టవలసిన సొమ్ము రూ.లలో
1.	సుద్ద చెరువు	01-07-2025 నుండి 30-06-2028 వరకూ	10,00,000	2,00,000
2.	నల్ల చెరువు	01-07-2025 నుండి 30-06-2028 వరకూ	5,54,000	1,10,000

గమనిక : హెచ్చుపాటదారుడు అయిన పాటదారుడు 48 గంటల్లో ఇండియన్ స్టాంప్ యాక్ట్ ప్రకారం అగ్రిమెంట్ వ్రాసి రిజిస్టర్ చేసి ఇవ్వవలెను. లేనిచో పాట రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించబడును. డిపాజిట్ క్రింద కట్టిన సొమ్ము వాపసు ఇవ్వబడదు.

మొహమ్మద్ రజాక్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ఉండేశ్వరపురం, సీతానగరం మండలం
మాకాల ఈశ్వరరావు, సర్పంచ్, గ్రామ పంచాయతీ ఉండేశ్వరపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఈనెల 14న (సోమవారం) 33/11 కేవీ దొమ్మేరు సబ్‌స్టేషను పరిధిలోని దొమ్మేరు, దొమ్మేరు సావరం, కాపవరం ఫీడర్లకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ నారాయణ అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తామన్నారు. దొమ్మేరు, దొమ్మేరుసావరం, కాపవరం, పెనకనమెట్ట ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉంటుందన్నారు.

కళాకృతి.. యోగానుభూతి

కొవ్వూరు పట్టణం: జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చిత్రీకరించిన కళాకృతులు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. పురపాలక కార్యాలయం ఎదురుగా ప్రహరీ, రైల్వే బైపాస్ శివారు కాటన్ విగ్రహం వద్ద చెత్త వేస్తున్న స్థలం చుట్టూ గోడ పొడవునా పలు రకాల యోగాసనాల ఆకృతులు ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్ర రహదారిలో ప్రయాణించేవారు మ్యూరల్ కళాకృతులను తిలకిస్తూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకుంటున్నారు. అలాగే గతంలో మెరకవీధి రక్షిత నీటి పథకం చుట్టూ గోడలపై నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి రమణీయతను సూచించే చిత్రాలు వేయించారు.

నిరుపేదల ఆరోగ్యంపై శ్రద్ధ

సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: నిరుపేదల ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పట్టణంలోని ఎనిమిది మందికి మంజూరైన రూ.5.52 లక్షల విలువైన చెక్కులను శనివారం ఆయన లబ్ధిదారులకు అందించారు. వారి ఇళ్లకు వెళ్లి చెక్కులు ఇచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, సూరపనేని సురేష్, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే..

తిరుగుడుమెట్ట నుంచి ఎమ్మెల్యే తిరిగి వెళ్తున్న క్రమంలో అదే మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి గాయపడిన తుమ్మశెట్టి హేమంత్, గోతం రాజులను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయించారు. వారికి సత్వరమే చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ఉపాధి కూలీల వేతన బకాయిలు చెల్లించాలి

శ్రామికులతో మాట్లాడుతున్న రాంబాబు

నిడదవోలు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు కోరారు. నిడదవోలు మండలం సింగవరంలో శనివారం ఉపాధి శ్రామికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ రెండు, మూడు నెలలు పనిచేసినా పూర్తి స్థాయిలో వేతనాలు ఇవ్వడం లేదని, ఇచ్చినా రూ.1000, రూ.1500లు ఇస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కూలీలకు పని దినాలు పెంచి కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. పని ప్రాంతంలో ఎవరైనా కూలీలు మృతి చెందితే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలిపారు.

దుర్గాదేవికి ఆషాఢం సారె

తాడిపర్రులో దుర్గాదేవి సారె తీసుకువెళ్తున్న భక్తులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం పురస్కరించుకుని తాడిపర్రులో మహిళా భక్తుల ఆధ్వర్యంలో ఆదర్శ నగర్‌లో కొలువైన కనకదుర్గమ్మకి ఆషాఢం సారె శనివారం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, లలిత సహస్ర నామ పారాయణం చేశారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రమాదకరంగా.. చిన్నారుల బడులు!

కృష్ణంపాలెంలో చెరువును ఆనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

దేవరపల్లి, న్యూస్‌టుడే: తల్లి ఒడి నుంచి బుడిబుడి అడుగులు వేస్తూ వెళ్లే మొదటి పాఠశాల అంగన్‌వాడీ కేంద్రం. చెరువులు, వాగులు, వంకలు, గొయ్యిలు, నుయ్యిలు, కాలువలు, రహదారులను ఆనుకుని అంగన్‌వాడీ కేంద్రాలు ఉండటంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో 1,556 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆరు నెలలు నుంచి మూడు సంవత్సరాల చిన్నారులు-44,615, 3నుంచి6 ఏళ్ల పిల్లలు- 38,784 మంది చదువుతున్నారు.

ఇటీవల దారుణం

ఇటీవల దివాన్ చెరువు పరిధి రేగుల చెరువులోని జంగాలకాలనీకి చెందిన దుర్గారావు, మణమ్మ కుమారుడు శ్రీను(4) అంగన్‌వాడీ కేంద్రం నుంచి వచ్చి ఇంటి పరిసర ప్రాంతంలో ఆడుకుంటుంటే సమీపంలోని మంచినీటి పైపులైను మరమ్మతుల కోసం పంచాయతీ సిబ్బంది తవ్విన గోతిలో పడి మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లోని చెరువులు, గుంతలు, నుయ్యిలు, కాలువలు నిండుకుండల్లా కనపడుతున్నాయి.

రక్షణ గోడ అవసరం

కృష్ణంపాలెంలోని కోడ్-87లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి రోజూ 9 మంది చిన్నారులు వస్తుంటారు. దీన్ని ఆనుకుని రజకుల చెరువు ఉంది. వర్షాకాలంలో అంగన్‌వాడీ కేంద్రం లోపలకు నీరు వస్తోంది. ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి రక్షణ గోడ నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ● త్యాజంపూడిలోని కోడ్-85లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆనుకుని అతిపెద్ద రామ చెరువు ఉంది. ఇక్కడికి 10 మంది చిన్నారులు, 8 మంది గర్భిణులు, ఇద్దరు బాలింతలు వస్తుంటారు. రక్షణ గోడ నిర్మాణం అవసరమని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

ప్రతిపాదనలు పంపాం

వర్షాకాలం నేపథ్యంలో సిబ్బందికి పలు సూచనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నాము. చిన్నారులు అంగన్‌వాడీకి వచ్చినప్పటి నుంచి ఇంటికి వెళ్లే వరకు కార్యకర్త, ఆయా బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాదకరంగా ఉన్న అంగన్‌వాడీలను గుర్తించి రక్షణ గోడ నిర్మాణాల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపాం. గ్రామాల్లో ఉన్న లోతైన గుంతలను పంచాయతీ వారు పూడ్చాలి.

-సీహెచ్.లక్ష్మీ, ఐసీడీఎస్ పీడీ, రాజమహేంద్రవరం

ఆర్డీవోతో మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం నాయకులు

ఖాళీలను త్వరితగతిన భర్తీచేయాలని వినతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఖాళీ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని నాలుగో తరగతి ఉద్యోగుల (క్లాస్-4) సంఘం అధ్యక్షుడు చిలకల వెంకటరమణ కోరారు. ఆర్డీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా నిర్ణీత సమయానికి ఏకరూప దుస్తులు అందించాలని, ప్రతి మండలంలో ఇద్దరు అటెండర్లు, ఒక నైట్ వాచ్‌మెన్ ఉండాలని, చాలాచోట్ల ఈ పోస్టులు ఖాళీగా ఉండటంతో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సమావేశంలో తీర్మానించిన అంశాలను ఆర్డీవో రాణి సుస్మిత దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులు ఎండీ తాజుద్దీన్, ఎం.సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జవహర్‌కు వినతి

జవహర్‌ను సన్మానిస్తున్న సఫాయి కర్మచారీస్ ఆందోళన్ ప్రతినిధులు

కొవ్వూరు పట్టణం: ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్‌జవహర్‌ను సఫాయి కర్మచారీస్ ఆందోళన్ (నేషనల్) సంఘం ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొవ్వూరులోని ఆయన నివాసంలో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ సత్కరించారు. సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు రావిశెట్టి రామచంద్రరావు, బొచ్చ అప్పారావు, ఉపాధ్యక్షుడు భార్గవి మంగపతి, సభ్యులు శ్రీనివాస్, యర్రంశెట్టి అప్పారావు, బొబ్బిలి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి కూరగాయలతో అలంకరణ

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలి మండలం అన్నవరప్పాడులో కూరగాయల అలంకరణలో ఉన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకోడానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉచిత అన్నదాన ట్రస్టు ద్వారా ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కొంతమంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు.

దేవరపల్లి: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు-సుజాత, పిన్నమని ప్రసాద్-సత్యనాగిని దంపతులు స్వామివారికి అలంకరణ చేయించి, భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేశారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

భీమోలులో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. మండలంలోని భీమోలు, చిట్యాల, చెరుకుమిల్లి, వెంకటాయపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు దాకవరపు అప్పారావు, పెనుగొండ శ్రీనివాసరావు, పడమటి దుర్గారావు, దర్శి కోటి మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న శేషారావు

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, నిడదవోలు, నల్లజర్ల: కొవ్వూరు పట్టణంలోని 5వ వార్డులో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు దాయన రామకృష్ణ, నేతలు సూరపనేని చిన్ని, మద్దుల సత్యనారాయణ, సూరపనేని సురేష్, కాకర్ల దొర బాబు, కొప్పాక జవహర్, పెనుమాక జయ రాజు, బర్ల శ్రీను, బొబ్బిలి పేర్రాజు పాల్గొన్నారు. ● తిరుగుడుమెట్టలో ఎమ్మెల్యే ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందించారు. ● నిడదవోలు పట్టణంలోని 28వ వార్డులో, తాడిమళ్లలో నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, వెలగన సూర్యారావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ పాల్గొన్నారు. ● ఆవపాడులో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు అచ్యుత వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, జోగినీడి వెంకట్రావు, కండెల్లి నాగరాజు, పారేపల్లి పెదరామాచార్యులు, దొండపాటి శరత్, సింగం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కల్వర్టు పనులు ప్రారంభం

మండల కేంద్రమైన గోపాలపురం నక్కిళ్ళమ్మ చెరువు వద్ద కల్వర్టు చాలా ప్రమాదకరంగా ఉండగా గతంలో ఈనాడులో వచ్చిన కథనానికి అప్పట్లో మద్దిపాటి వెంకటరాజు స్పందించారు. ఆ సమయంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎక్కడెక్కడ కల్వర్టులు ఉన్నాయని ఆరా తీశారు. దీంతో ప్రజలకు ఇబ్బంది కలిగే చోట్ల నూతన వాటిని నిర్మించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల నిధులు మంజూరు కావడంతో చెరువు వద్ద ఉన్న పాత కల్వర్టును శనివారం తొలగించారు. నూతన కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు పంచాయతీ రాజ్ అధికారులు తెలిపారు. -న్యూస్‌టుడే, గోపాలపురం

రోడ్డుపై ఇనుప చువ్వలు.. ప్రమాదం కాదా!

నల్లజర్ల నుంచి ప్రకాశరావుపాలేనికి వెళ్లే బీటీ రహదారి మలుపులో నల్ల, ఎర్ర చెరువు వంతెనపై ఇనుప చువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. అక్కడ సిమెంటు ఊడిపోయి క్రమేపీ ఇనుప చువ్వలు బయటపడ్డాయి. దీనివల్ల అటుగా వెళ్లే వాహనాల టైర్లకు ఇనుప చువ్వలు గుచ్చుకుని పంక్చర్ అవుతున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ వెంకటరమణను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, నల్లజర్ల

రూ.లక్షలు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు

చెత్తసంపద కేంద్రం కోసం రూ.లక్షలు వెచ్చించి నిర్మించారు. కాని దాని లక్ష్యాలు నెరవేరకుండానే వృథాగా వదిలేశారు. మండల కేంద్రమైన పెరవలిలో చెత్తసంపద కేంద్రం తుప్పలతో నిండిపోయింది. దీనిని శుభ్రం చేస్తే కొంత వరకైనా ఆ లక్ష్యాల వైపు వెళ్లడానికి అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కనీసం వీటి చుట్టూ ఉన్న తుప్పలైనా తొలగించి దీనిని వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ విస్తరణాధికారి వెంకటరమణను దృష్టికి తీసుకువెళ్లగా మొక్కలను తొలగించే చర్యలు చేపడతానన్నారు. -న్యూస్‌టుడే, పెరవలి

పేరులేక తికమక.. గుంతలతో అవస్థ

తాళ్లపూడి నుంచి వేగేశ్వరపురం వెళ్లే ర.భ.శాఖ రహదారిలోని పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. ఆదమరిచి ముందుకెళితే ప్రమాదాల బారిన పడాల్సిందే. భారీ వాహనం ముందు వెళితే దుమ్ము రేగి వెనుక వచ్చే వారి కళ్లలోకి ఏమీ కనిపించడం లేదు. దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాన కాలువ సమీపంలో బోర్డుపై ఊరి పేరు చెరిగిపోయింది. కొత్తవారు అటుగా వస్తే తికమక పడాల్సిందే. ఈ విషయాలను ఈఈ వీరన్న దృష్టికి తీసుకెళ్లగా బోర్డుపై గ్రామం పేరు రాయిస్తామని, రహదారి గుంతల విషయం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. -న్యూస్‌టుడే, తాళ్లపూడి

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
ఉ 10 - మ 1 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

విద్యుత్తు స్తంభం పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

తాళ్లపూడి: మలకపల్లి నుంచి పెద్దేవం రహదారి పక్కన రావూరుపాడు కూడలిలో విద్యుత్తు స్తంభం, పరిసరాలను విద్యుత్తు శాఖ సిబ్బంది శుభ్రం చేశారు. ఈనెల 11న 'ఈనాడు'లో 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికన ప్రచురించిన చిత్ర కథనానికి విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాస్ స్పందించారు. పెరిగిన తుప్పలను తొలగింపజేశారు.

ఉరేసుకుని కాపలాదారు ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉరేసుకుని కాపలాదారు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. దేవరపల్లి మండలం పల్లంట్లకు చెందిన శ్రీనివాస్(32) భార్య, కుమారుడితో కలిసి ఏలూరులో ఉంటున్నారు. స్థానిక శాంతినగర్ మూడో రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌కు కాపలాదారుగా పని చేస్తున్నారు. శనివారం తన గదిలో పంకాకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కాసేపటి తర్వాత గమనించిన భార్య పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మూడో పట్టణ పోలీసులు మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ కోటేశ్వరరావు తెలిపారు.

రైతుపై దాడిచేసిన ఇద్దరిపై కేసు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పొలం సరిహద్దు రైతులు తనపై దాడిచేసి గాయపర్చారని ఓ రైతు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. తోగుమ్మికి చెందిన సుంకవల్లి కృష్ణారావుకు గ్రామంలో అయిదెకరాల పొలం ఉంది. ఆ పొలాన్ని కౌలుకిచ్చి అప్పుడప్పుడు చూసేందుకు వెళుతుంటారు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు పొలానికి వెళ్లేసరికి సరిహద్దులోని పొలాల రైతులు ఉప్పులూరి ప్రసాద్, ఉప్పులూరి రమేష్ తూరలు ఏర్పాటుచేసే పనిలో ఉన్నారు. వాటిని పక్కగా వేయాలని చెప్పగా వారిద్దరూ కృష్ణారావును గాయపర్చారని పోలీసులు తెలిపారు. స్థానికులు బాధితుడిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చేర్పించారు. కృష్ణారావు ఫిర్యాదుపై హెడ్ కానిస్టేబుల్ భగవాన్‌దాసు కేసు నమోదు చేశారు.

నిడదవోలులో నిరాహారదీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల నిరాహారదీక్ష

నిడదవోలు: విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ఏర్పాటును నిలుపుదల చేయాలని నిడదవోలులో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నిరాహారదీక్ష చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త మేడవరపు భద్రం దొర మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ప్రజలపై పెనుభారం పడుతుందని, తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. ఈ దీక్షకు ఐఎఫ్‌టీయూ నాయకులు సంఘీభావం ప్రకటించగా జిల్లా సహాయకార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ శిబిరం వద్దకు వెళ్లి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు చిన్నం మురళీకృష్ణ, అరిగెల అరుణకుమారి, అగర్వాల్ హీరాలాల్, భావన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాను అడ్డుకునేదెవరు..?

పెరవలి, న్యూస్‌టుడే: వర్షాకాలంలో కొంత మంది వ్యాపారస్తులు అక్రమంగా ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి ఊర్లో ఇసుక కొండలుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే ఇవి అక్రమంగా అమ్మకాలు సాగిస్తుండడం గమనార్హం. ప్రభుత్వం ఇసుక కొరత లేకుండా ఉండడానికి ఏర్పాటుచేసిన యార్డులకు ఇసుకను పంపించి నిల్వ చేస్తుంది. గోదావరి వరదల కారణంగా జిల్లా వ్యాప్తంగా 33 ఇసుక నిల్వ పాయింట్లను ఏర్పాటు చేసి, సరైన ధర నిర్ణయించి ఇసుక సరఫరా చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది అక్రమంగా ఇసుకను నిల్వచేసి అధిక ధరలకు విక్రయించడంతో వినియోగదారులు నష్టపోతున్నారు. కొందరు వేసిన గుట్టలకు వివిధ రకాల కట్టడాలకి ఉపయోగపడుతుందని పేర్లు పెట్టి గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో నిడదవోలు మండలం పురుషోత్తపల్లి, మునిపల్లి, పెరవలి మండలంలో తీపర్రు, కాకరపర్రు, తదితర ప్రాంతాల్లో ఈ ఇసుక యార్డులను ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు.

పెరవలి మండలం తీపర్రులో ఇసుక స్టాక్ పాయింట్

అక్రమంగా రవాణా చేస్తున లారీ పట్టివేత

స్వాధీనం చేసుకున్న ఇసుక లారీతో ఏఎస్సై గంగాధరరావు

నిడదవోలు: ఏ విధమైన బిల్లులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న లారీని శనివారం పట్టుకున్నట్లు కొవ్వూరు డివిజన్ టాస్క్‌ఫోర్స్ ఏఎస్సై జీఆర్‌కే గంగాధరరావు తెలిపారు. వివరాల ప్రకారం... కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక ర్యాంపు నుంచి బిల్లులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్ద పట్టుకుని సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

వేబిల్లులు లేని అమ్మకాలు..

పెరవలి మండలం తీపర్రు ఇసుక ర్యాంపులో 6 టన్నుల ఇసుక లారీకి వేబిల్లు కావాలంటే లోడుకు రూ.6000, బిల్లు అవసరం లేకుంటే రూ.5500 చెల్లించి విక్రయాలు సాగిస్తున్నట్లు వాహనదారులు తెలిపారు. బిల్లు కావాలని అడిగినా ఇవ్వడంలేదని సంబంధిత అధికారులు పట్టుకుంటే భారీగా నష్టపోతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఇసుక ర్యాంపులను పాడుకున్నవారు ఇతరుల చేతిలో పెట్టడం వల్లనే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విషయమై గనుల శాఖ ఏడీ ఫణిభూషణ్ రెడ్డిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి,
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా తల్లి గారైన
శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారి మరణానికి చింతిస్తూ,
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారు
W/o వీర్రాజు (లేటు)
మలకపల్లి, తాళ్ళపూడి మండలం

కుమారులు: మద్దిపాటి ప్రకాశరావు, మద్దిపాటి సూర్య ప్రభాకరరావు, మద్దిపాటి రామారావు
కోడళ్లు: సుబ్బాయమ్మ, భారతి, సత్యసాయి కుమారి

మనుమలు: మద్దిపాటి శ్రీనివాస చౌదరి - మాధురి, తిమ్మినీడి రాజ్యలక్ష్మి - వీర్రాజు, దేవినేని అరుణ - లవరామ్, పరుచూరి విరాజిత - రమోజ్, మద్దిపాటి రాధాకృష్ణ - బాల రుక్మిణిలక్ష్మి, మద్దిపాటి ప్రశాంత్ బాబు - లక్ష్మీదీపిక, మద్దిపాటి గౌతమ్‌కుమార్ - భార్గవి
మునిమనుమలు: శివవైష్ణవి, చైతన్య దేవాన్ష్, సాత్విక్, మనస్విని, వియాన్, నెయాన్, సింధూర, లకిత్ సమన్యు, హన్విక, మోక్షిత్ సత్యరామ్.

పెద్దకార్యం: ది.16-7-2025 బుధవారం, తాళ్ళపూడి మండలం, మలకపల్లి గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. Cell : 94936 36999

(c) eenadu

నాణ్యతా ప్రమాణాలతో తీర్పులు
హైకోర్టు న్యాయమూర్తి

మాట్లాడుతున్న జస్టిస్ సురేశ్‌రెడ్డి, హాజరైన న్యాయమూర్తులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో కేసుల తీర్పులు వెలువరించాలని హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ సురేశ్ రెడ్డి అన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో ఉమ్మడి జిల్లాల న్యాయమూర్తులతో శనివారం ఆయన జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేసుల తీర్పులు వేగంగా ఇవ్వాలన్నారు. అదే సమయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సివిల్, విచారణలోని ఖైదీల కేసుల్లో వేగంగా తీర్పులు వెలువరించాలన్నారు. తద్వారా బాధితులకు సత్వరం న్యాయం చేకూరి, నిందితులకు శిక్షలు పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందుకు న్యాయ వ్యవస్థలోని అన్ని వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో అపరిష్కృత కేసుల వివరాలు, భవన సముదాయాల పరిస్థితులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి జస్టిస్ సురేశ్‌రెడ్డికి వివరించారు.

ఆనందరూపా.. ఆద్యంతరహితా

క్యూకాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చినవేంకన్న ఆలయంలో శనివారం రద్దీ నెలకొంది. రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామిని దర్శించి తరలించారు. శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు, కేశఖండనశాల కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. దివ్యాంగులు, వృద్ధులను ప్రత్యేక క్యూల ద్వారా దర్శనానికి అనుమతించారు.

నేర్చుకో బుజ్జీ!
ఆడుతూ పాడుతూ
- అంగన్‌వాడీల్లో కొత్త విధానంలో అభ్యసన
- 'నవ చేతన- ఆధార్ శిల' పుస్తకాలు సరఫరా

ఏలూరు ఆర్ఆర్‌పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే: బాల్యానికి భరోసానివ్వడానికి కూటమి ప్రభుత్వం నడుంబిగించింది. మానసికంగా, శారీరకంగా బాలలు ఆరోగ్యంగా ఎదిగేలా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. 'నవ చేతన, ఆధార్ శిల' పుస్తకాలు(హ్యాండ్‌బుక్స్) రూపొందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసింది. వీటిలోని అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలు అమలు చేయడంతో పాటు తల్లిదండ్రులకు వివరించాల్సి ఉంటుంది.

అంశాలవారీగా వివరిస్తూ.. పసి బిడ్డల పెంపకంలో తల్లి, కుటుంబ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వారితో ప్రవర్తించే విధానం.. చిట్టి బుర్రలకు అర్థయ్యేలా కబుర్లు, కథలు చెప్పడం తదితరాలను చిత్రాలతో సహా 'నవ చేతన' పుస్తకంలో పొందుపరిచారు. చిన్నారికి 36 నెలలు(మూడేళ్లు) వచ్చే వరకు ఏం చేస్తే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకరంగా పెరుగుతారో వివరించారు. ఏ నెలలో ఏయే అంశాలు నేర్పాలో వివరించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బోధన

చిన్నారుల మెదడు అభివృద్ధి, సమగ్ర ఎదుగుదలలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకం. 85 శాతం మెదడు అభివృద్ధి ఆరేళ్ల ముందు పూర్తవుతుంది. ఈ సమయంలో సరైన సంరక్షణ, ప్రేరణ, అనుభవాత్మక కృత్యాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, ఆసక్తి, శ్రద్ధ పెంపొందించనున్నారు. తల్లిదండ్రులకు మార్గదర్శకంగా నిలుస్తూ పిల్లల సరైన ఆహారం, విద్యా అవసరాలను తీర్చడంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు.

బాల్యారంభ దశ అన్నివిధాలుగా ఎదిగేందుకు పుస్తకాలు దోహదపడతాయి. ఇప్పటికే ఆయా పుస్తకాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణనిచ్చాం' అని ఐసీడీఎస్ ప్రాజెక్టు భీమడోలు సీడీపీవో రాజశేఖర్ తెలిపారు.

జిల్లా సమాచారమిలా..
- ఐసీడీఎస్ ప్రాజెక్టులు: 10
- అంగన్‌వాడీ కేంద్రాలు: 2,225
- మూడేళ్లలోపు చిన్నారులు: 48,598
- 3-6 ఏళ్లలోపు చిన్నారులు: 23,778

కంటి నిండా నిద్రోయి ఎన్నాళ్లయిందో!
ఆధునిక జీవనశైలితో వెంటాడుతున్న రుగ్మత

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: కంటి నిండా కునుకు తీసి ఎన్నాళ్లయిందో.. చాలామంది నోట వినిపిస్తున్న మాట ఇది. ఉరుకుల పరుగుల జీవితంలో పిల్లల నుంచి పెద్దల వరకు నిద్రలేమితో బాధపడుతున్నారు. కొందరు పని ఒత్తిడితో.. మరికొందరు గ్యాడ్జెట్ల వినియోగంలో మునిగితేలుతూ నిద్రను పట్టించుకోవడం లేదు. 'ఇది క్రమం తప్పితే శరీరం అదుపు తప్పుతుంది. ఇంద్రియాలు నియంత్రణ కోల్పోతాయి. ఇది అత్యంత ప్రమాదకరమని, అధికశాతం రహదారి ప్రమాదాలకు ఇది కూడా కారణమని' వైద్యులు చెబుతున్నారు.

● పిల్లల చదువు, ఆదాయం గురించి ఆలోచిస్తుంటే నిరాశగా ఉండేది.. దాన్ని పోగొట్టుకునేందుకు సామాజిక మాధ్యమాలు అలవాటు కావడంతో రాత్రిపూట నిద్ర పట్టేది కాదు. తీవ్ర తలనొప్పితో బాధపడుతూ, పనిపై శ్రద్ధ పెట్టలేకపోవడంతో ఆస్పత్రిలో తరచు చికిత్స పొందాల్సి వచ్చిందని ఏలూరుకు చెందిన సూర్యనారాయణరాజు తెలిపారు.

● భీమవరానికి చెందిన భార్గవ్ రాత్రి పూట నిద్ర పట్టడం లేదని, ఏకాకిగా చేద్దామని స్మార్ట్‌ఫోన్‌కు చేరాడు. ఉద్యోగం మానేసినా రాత్రివేళ ఎంతకీ నిద్ర పట్టకపోవడంతో మానసిక ఒత్తిడికి గురై కనీసం తల్లిదండ్రులను సైతం గుర్తించలేకపోనంత పరిస్థితికి చేరాడు. వైద్యుల సూచనలు లేకుండా నిద్ర మాత్రలు వాడటమే దీనికి కారణమని తెలిసింది.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జనరల్ ఫిజిషియన్ల వద్ద రోజుకు సగటున వెయ్యి మంది అవుట్ పేషెంట్లు వస్తుంటే అందులో పదిశాతం నిద్రలేమితో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఇది శారీరక, మానసిక సమస్యలకు దారి తీస్తోందని హెచ్చరిస్తున్నారు. ఇరగవరానికి చెందిన ఓ యువకుడికి తరచూ నీరసం వస్తుందని ఆసుపత్రికి వెళ్లగా, నిస్సత్తువతోనే ఏ పనీ చేయలేకపోతున్నావని నిద్రలేకపోవడమే దీనికి కారణమని వైద్యులు చెప్పారు.

వయసుతో సంబంధం లేకుండా గ్యాడ్జెట్ల వినియోగంతో చాలామంది నిద్రపోవడం లేదని, ప్రతి పది నిమిషాలకోసారి ఫోన్ చూడటం, నోటిఫికేషన్లు చదవడంతో నిద్రకు దూరమవుతున్నారని భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవీకల్యాణి తెలిపారు. మారుతున్న జీవనశైలితో వ్యాయామానికి చాలామంది సమయం కేటాయించడం లేదు. మద్యం, పొగ తాగడం, కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడంతో నిద్రకు దూరమవుతున్నారని, ఫలితంగా బంధాలు దెబ్బతింటున్నాయని, యువత ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని టీపీపీఎం, ఎన్‌సీడీ సర్వే జిల్లా అధికారిణి ధనలక్ష్మి అన్నారు.

● రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం అలవాటు కావాలి. ఏదైనా కారణంతో ఆలస్యంగా నిదురించినా మర్నాడు ఒకే సమయానికి లేవాలి. దీంతో మెదడులో ఉత్పత్తయ్యే మెలటోనిన్ సమతుల్య స్థాయిలో ఉంటుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, వేళకు ఆహారం, యోగా, ధ్యానం మంచిది. - **సాయిబాలాజీ, మానసిక వైద్య నిపుణులు, తణుకు జిల్లా ఆసుపత్రి**

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టించినా, పక్క జిల్లాలు, పక్క రాష్ట్రాలకు తరలించినా, అధిక ధరలకు విక్రయించినా లైసెన్సులు రద్దు చేసి.. కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా వ్యవసాయాధికారులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి, డీఏవో హబీబ్‌బాషా హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ వ్యవసాయాధికారులతో సమీక్షించి మాట్లాడారు. జిల్లాలో సాగుకు సరిపడా ఎరువుల నిల్వలున్నాయని, ఎవరూ అధైర్య పడొద్దన్నారు. జిల్లాకు చేరిన ఎరువుల్లో 50 శాతం సొసైటీల ద్వారా, మిగతావి ప్రైవేటు డీలర్ల ద్వారా విక్రయిస్తామన్నారు.

నిలకడ లేక.. నిమ్మళంగా బతకలేక!
- భారీగా పడిపోయిన ధరలు
- లబోదిబోమంటున్న రైతులు

లక్ష్మీపురం మార్కెట్ యార్డులో గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

పెదవేగి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా నిమ్మ రైతులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కాపు చేతికొచ్చే సమయానికి తెగుళ్లు.. వేసవిలో కురిసిన అకాల వర్షాలు.. నిలకడలేని ధరలతో కంటిమీద కునుకు కరవైంది. ఆరుగాలం శ్రమించినా నష్టాలే మిగులుతున్నాయి. పెదవేగి, ద్వారకాతిరుమల, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, దెందులూరు, ముసునూరు తదితర మండలాల్లో సుమారు 7,520 ఎకరాల్లో నిమ్మ సాగవుతోంది. వర్షాలు కురవడం, వాతావరణ మార్పుల కారణంగా ఇతర రాష్ట్రాల్లో ధరలు భారీగా తగ్గిపోయాయి.

రూ.40 నుంచి రూ.10కి.. గత వారం కిలో నిమ్మకాయలు రూ.40 పలకగా.. ఈ వారంలో ఒక్కసారిగా రూ.10కి పడిపోయింది. కనీసం కోత కూలి, ఎగుమతి ఖర్చులు కూడా రావడం లేదు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి తోటలు కౌలుకు తీసుకున్న కర్షకులు భారీగా నష్టపోయారు. వర్షాలకు కాయలు తెగుళ్ల బారిన పడి గుల్లబారి మచ్చలు ఏర్పడ్డాయి. ఫలితంగా నాణ్యత కాస్త తగ్గింది.

నిలిచిన ఎగుమతులు.. ఏలూరు, పెదవేగి, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, కామవరపుకోట తదితర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు రోజూ నిమ్మకాయలు ఎగుమతి అవుతుంటాయి. ప్రస్తుతం ధరల్లేక, కమీషన్ గిట్టుబాటు కాకపోవడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. గతంలో మాదిరి మార్కెట్ కమిటీల ద్వారా నిమ్మకాయలు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని, ఎగుమతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

● ఫోర్జరీ సంతకాలతో నిధుల మళ్లింపు
8 లో
● స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

సదుపాయాలున్నాయా.. సంతృప్తి చెందారా?!
- ప్రయాణ ప్రాంగణాలపై అభిప్రాయ సేకరణ
- క్యూఆర్ కోడ్‌తో తెలిపే అవకాశం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్ స్టేషన్లలో సదుపాయాలు ఎలా ఉన్నాయి.. ఇక్కడ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయం తెలపండంటూ ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల బస్టాండ్లలో గోడపత్రాలు ఏర్పాటు చేశారు. వాటి పైనున్న క్యూఆర్ కోడ్‌ను ఫోన్‌లో స్కాన్ చేసి ప్రయాణికులకు అందుతున్న సేవలు, వసతుల్లేమిని తెలియజేసే అవకాశాన్ని ఆర్టీసీ యాజమాన్యం ఇటీవల అందుబాటులోకి తెచ్చింది.

ఏలూరు కొత్త బస్టాండ్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తున్న ప్రయాణికుడు

1. ప్రశ్న: ఈ బస్టాండ్‌పై మీ అనుభవం తెలపండి? — 35 బాగుంది, 65 బాగోలేదు
2. ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్వహణ ఎలా ఉంది. — 45, 55
3. బస్టాండ్ పరిశుభ్రత, కుర్చీలు, నిరీక్షణ ప్రదేశం, నిర్వహణతో సంతృప్తి చెందారా? — అవును 40, లేదు 60
4. బస్సు షెడ్యూల్, రూట్‌ల సమాచారం స్పష్టంగా ప్రదర్శిస్తున్నారా? — 43, 57
5. తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా? — 35 ఉంది, 65 లేదు

సమస్యల పరిష్కారానికి.. ప్రయాణ ప్రాంగణాల్లోని పరిశుభ్రత, తాగునీరు, కుర్చీలు, మూత్రశాలలు, బస్సుల సమాచార వ్యవస్థలపై సమస్యలను క్యూఆర్ కోడ్ ద్వారా ఆర్టీసీ అధికారులకు తెలియజేస్తే.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే పని లేకుండా క్యూఆర్ కోడ్‌తో నేరుగా ఏపీ సర్వే సైట్‌లో ఫిర్యాదు నమోదవుతోంది.

విధానమిదీ.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాత ఏపీజీవోవీసర్వే.కామ్ లింక్ తెరుచుకుంటుంది. ఆర్టీసీ బస్టాండ్‌పై సర్వే అంటూ అయిదు అంశాలకు సంబంధించిన ప్రశ్నలు కనిపిస్తాయి. వాటికి అవును.. కాదు.. బాగుంది.. బాగాలేదన్న సమాధానాలుంటాయి. వీటిని పూరిస్తే చాలు. నేరుగా ఏపీ సర్వే సైట్‌కు వెళ్తుంది. ఈ సర్వేలో ఇప్పటి వరకు ప్రధాన బస్టాండ్లలో ప్రయాణికుల సంతృప్తి స్థాయి అంతంతమాత్రంగానే ఉంది. ఏ అంశాలపై ఎక్కువ మంది ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారో.. వాటిపై దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు డీపీటీవో షేక్ షబ్నం తెలిపారు.

నేటితో ముగియనున్న 'అన్నదాత సుఖీభవ' గడువు

ఏలూరు ఆర్ఆర్ పేట, ఉంగుటూరు, న్యూస్‌టుడే: రైతన్నకు ఖరీఫ్‌లో పంటల సాగుకు పెట్టుబడి సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వెబ్‌ల్యాండ్ ఆధారంగా ఇప్పటికే మండల స్థాయిలో లబ్ధిదారుల వివరాలు సేకరించింది. ఆర్ఎస్‌కేల్లో అర్హుల జాబితా ప్రదర్శించింది. అర్హతలుండి, జాబితాలో పేరు లేని రైతులకు మరోమారు అవకాశం కల్పించింది. ఈ నెల 13లోపు సంబంధిత పత్రాలతో ఆర్ఎస్‌కేల్లో అర్జీ సమర్పించాలని ఆదేశించింది. ఈ గడువు ఆదివారంతో ముగియనుంది.

అర్హులు 40,868 మంది : ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో 1,14,521 ఖాతాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదయ్యాయి. 40,868 మందిని అర్హులుగా గుర్తించారు. ఇంకా 75 మంది మాత్రమే ఈకేవైసీ ధ్రువీకరించుకోవాల్సి ఉంది. అర్హత ఉండి జాబితాలో పేరులేని 240 మంది రైతులు ఆర్ఎస్‌కేల్లో అర్జీలు అందజేశారు. పెదవేగి మండలంలో అత్యధికంగా 9,643, ఏలూరు నగరంలో అత్యల్పంగా 1,043 మంది అన్నదాత సుఖీభవకు అర్హత సాధించారు.

వల ఖర్చులూ రాక విలవిల
- రొయ్యపై వైరస్ దాడి
- తెల్ల మచ్చల వ్యాధితో ఖాళీ అవుతున్న చెరువులు

●మండవల్లికి చెందిన ఓ రైతుకు చెందిన 30 ఎకరాలలోని 5 రొయ్యల చెరువులు నాలుగు రోజుల్లో వైరస్‌తో ఖాళీగా మారిపోయి. రూ.28 లక్షల మేర నష్టపోయాడు. మూడు రోజుల వ్యవధిలో ఒక్క ఒక్క మండవల్లి మండలంలోనే 3 వేల ఎకరాల్లో వైరస్ దాడితో మృత్యువాతపడ్డాయి.

● గణపవరానికి చెందిన ఎస్వీ బాలాజీకి చెందిన 8.5 ఎకరాల్లో రొయ్యల చెరువుకు వైరస్ సోకడంతో రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లింది. వారం రోజులుగా రోజుకు 500 ఎకరాల్లో వైరస్ దాడితో చెరువులు పట్టుబడి చేస్తున్నారంటేనే వైరస్ ఉద్ధృతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

వైరస్ సోకిన రొయ్యలు

మండవల్లి, కలిదిండి, గణపవరం న్యూస్‌టుడే: చల్లని వాతావరణం రొయ్యల చెరువు రైతులకు శాపంగా మారాయి. తెల్లమచ్చల వ్యాధి రొయ్యల రైతుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. వరుసగా వర్షాలు పడుతుండటంతో చెరువుల్లో బాక్టీరియా లోడ్ పెరిగిపోవడంతో వైరస్ ఉద్ధృతికి కారణమవుతోంది. రాత్రికి రాత్రే ఎన్నో చెరువుల్లోని రొయ్యలు కనీసం పట్టుబడి చేసేందుకు వీలులేకుండా మృత్యువాత పడి రైతులకు కన్నీళ్లను మిగిల్చాయి.

ఉమ్మడి జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలసాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా ఆకివీడు, నిడమర్రు, ఉండి, గణపవరం, ఏలూరు రూరల్, కైకలూరు, కృష్ణా జిల్లాలోని గుడివాడ, నందివాడ ప్రాంతాలలో తెల్లమచ్చ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోంది.

నష్టం ఇలా.. ప్రస్తుతం చెరువులో పిల్ల వేసిన 20 నుంచి 45 రోజుల వ్యవధిలోని 70 శాతం చెరువులు వైరస్ ధాటికి ఖాళీగా మారాయి. కేజీ 300 నుంచి 600 వరకు రొయ్యలు వచ్చే సైజులోనే చనిపోతున్నాయి. ఈ సైజులకు మార్కెట్‌లో కేజీ రూ.30 నుంచి రూ.60 మాత్రమే ధర పలుకుతుంది. మొదటి నెలలో ఒక్కో ఎకరాకు రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుండగా వైరస్ సోకితే కనీసం వల ఖర్చులు(ఎకరాకు రూ.20వేలు) వచ్చే పరిస్థితి లేదు.

జాగ్రత్తలు తప్పనిసరి.. నాణ్యమైన రొయ్య పిల్ల ఎంపికతో పాటు పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి. ఒకసారి వ్యాధిసోకిన చెరువులను పూర్తిగా సురక్షితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తప్పక మత్స్యశాఖ సలహాలు, సూచనలు పాటించాలి.
-**రాజ్‌కుమార్, ఏడీ మత్స్యశాఖ, కైకలూరు**

హమ్మయ్య..! అనుకోలేం..

కుక్కునూరు, న్యూస్‌టుడే: మూడు రోజులుగా పెరుగుతూ తీరప్రాంత గ్రామాలను ఆందోళనకు గురిచేసిన వరద శనివారం ఉదయం 11 గంటల తర్వాత నుంచి నిలకడగా ఉంది. భద్రాచలం వద్ద 41.30 అడుగులకు చేరిన తర్వాత నిలిచిపోయింది. ఇంతటితో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకొనే పరిస్థితి లేదు. గట్టిగా మూడు రోజులు భారీ వర్షాలు కురిస్తే, వరద పోటెత్తే ప్రమాదం ఉంది. జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు తీరప్రాంతం జాగ్రత్తగా ఉండాల్సిందే. గతంలో ఆగస్టు నెల వచ్చిందంటే వణుకు పుట్టేది. కానీ ఇప్పుడు జులై నుంచే వరదల కాలం ప్రారంభమవుతోంది. గోదావరికి 1986 ఆగస్టు 16న వచ్చిన 75.6 అడుగుల వరద అతి పెద్దదిగా రికార్డులకెక్కింది. అప్పటి నుంచి ఆగస్టు అంటే వణుకు పుట్టేది. 2022 జులై 16న 71.3 అడుగులతో రెండో అతి పెద్ద వరద ముంచెత్తడంతో జులై నెల కూడా భయం కలిగిస్తోంది. ఈ ఏడాది కూడా జులై రెండో వారంలోనే వరదలు చోటుచేసుకున్నాయి. పెద్దగా వర్షాలు కురవక ముందే ఈ ఏడాది వరద పోటెత్తింది. మహారాష్ట్రలో భారీవర్షాలు కురవడంతో ప్రాణహిత పొంగి గోదావరికి వరద చేరుకుంది.

కన్నాయిగుట్ట-వేలేరుపాడు మధ్య పంట పొలాల్లో వరద నీరు



ఇప్పుడైతే శాంతించింది.. అనుకోకుండా వచ్చిన వరద పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే శాంతించింది. ముందు జాగ్రత్తగా కొన్ని గ్రామాలను తరలించాల్సి వచ్చిందే తప్ప, ఎటువంటి నష్టమూ జరగలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మాత్రం ఈ మూడు నెలలు ఇబ్బందులు తప్పవనే భయంతో గ్రామాలు ఖాళీ చేసి, పునరావాస కేంద్రాల్లో ఉండేందుకే ఇష్టపడుతున్నారు. ఇప్పటికే వేలేరుపాడు, కుక్కునూరు మండలంలోని కొన్ని గ్రామాలు ఇలా తరలిపోతున్నాయి.

స్వల్పంగా తగ్గుతోన్న వరద

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరిలో వరద స్వల్పంగా తగ్గుతోంది. శనివారం ఉదయం 11 గంటల వరకు పెరుగుతూ 41.30 అడుగులకు చేరిన వరద ఆ తర్వాత నిలకడగా ఉంది. సాయంత్రం 5 గంటల వరకు అదే స్థాయిలో ఉండి సాయంత్రం 6 గంటలకు 41.20 అడుగులకు తగ్గింది. మధ్యాహ్నం నుంచే వరద ప్రమాదం తప్పిందని భావిస్తున్న తీరప్రాంత వాసులకు వరద స్వల్పంగా తగ్గడం పెద్ద ఉపశమనాన్ని కలిగించింది.

ఆగిరిపల్లికి మంచి రోజులు
పోలీస్ అకాడమీ, ఓఆర్ఆర్‌లతో మారనున్న రూపురేఖలు

పోలీస్ అకాడమీకి కేటాయించిన స్థలం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అమరావతికి సమీపంలోని ఆగిరిపల్లి మండల రూపురేఖలను మార్చేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఆగిరిపల్లి మండలంలో పోలీస్ అకాడమీ, బయోగ్యాస్ ప్లాంట్, ఓఆర్ఆర్ వంటి కీలక ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. దాంతో ఆ ప్రాంత స్వరూపం మారనుంది. ప్రజలు, రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. నూజివీడు నియోజకవర్గానికి పరిశ్రమలు సాధించి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి, అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్న నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతోంది.

ఏపీ పోలీస్ అకాడమీ..నూగొండపల్లి, పిన్నమరెడ్డిపల్లి గ్రామాల పరిధిలో 94.49 ఎకరాల్లో అత్యాధునిక సాంకేతిక హంగులు, అన్ని వసతులతో దేశంలోనే మోడల్ పోలీస్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఇటీవల డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆ ప్రాంతాన్ని పరిశీలించి తెలిపారు. ఆగస్టులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అప్పాకు శంకుస్థాపన చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఓఆర్ఆర్... బొద్దనపల్లి, జి.కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి, సగ్గూరు, కృష్ణవరం, సూరవరం గ్రామాల మీదుగా సుమారు 20 కి.మీ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెళ్లనుంది. త్వరలో భూ సేకరణ నోటిఫికేషన్‌కు యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో రహదారుల్లో, పొలాల్లో మార్కింగ్ చేశారు.

తవ్వుకో.. తరలించుకో..
మొద్దు నిద్రలో అధికారులు.. చెరువుల్లో అక్రమార్కులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు లేకుండా చెరువులను కొల్లగొడుతున్నారు. కళ్లముందే అక్రమంగా గ్రావెల్‌ను తవ్వుకుపోతున్నా.. అడ్డుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా మొద్దునిద్ర వీడటం లేదు. గుణ్ణంపల్లి పంచాయతీ శివారు తక్కెళ్లపాడులో లక్ష్మీపురం చెరువులో పది రోజులుగా అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.

లక్ష్మీపురం చెరువులో గ్రావెల్ అక్రమ తవ్వకాలు.

అంతా తానై.. గ్రావెల్‌ను గణపవరం, భీమడోలు, నారాయణపురం, భీమవరం తదితర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ట్రిప్పు గ్రావెల్ దూరాన్ని బట్టి రూ.5వేలు నుంచి రూ.10వేలు వరకు అమ్ముకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో జలవనరుల ఏఈ దగ్గరుండి మరీ రాత్రి పగలు తేడా లేకుండా వ్యాపారం జరిపిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోజుకు 100 నుంచి 200 ట్రిప్పులకు పైగా గ్రావెల్‌ను బయటకు అమ్ముకుంటున్నారు. రోజూ రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది.

టిప్పర్‌తో గ్రావెల్ తరలింపు

అనుమతులు ఉన్నాయంటూ..
ఈ విషయంపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో గ్రామ రెవెన్యూ అధికారులు అక్కడకు వెళ్తే అనుమతులు ఉన్నాయని మీకు ఆర్డర్ కాపీ వాట్సాప్‌కు పెడతానని జలవనరుల శాఖ ఏఈ సతీశ్ చెప్పడంతో వారు తిరిగి వచ్చేశారు. ఇప్పటి వరకు తనకు ఆర్డర్ కాపీ పెట్టలేదని వీఆర్వో సత్యనారాయణ తెలిపారు. ఇప్పటి వరకు చెరువుకు అనుమతులు ఇచ్చినట్లు తమ దగ్గర సమాచారం లేదని ఇన్‌ఛార్జి తహసీల్దారు దుర్గా మహాలక్ష్మి తెలిపారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఈఈ దేవప్రకాశ్ మాట్లాడుతూ.. 50 రోజుల కిందట నాలుగు రోజులు మట్టి తవ్వడానికి అనుమతులు ఇచ్చామని, ప్రస్తుతం అనుమతులు ఇవ్వలేదన్నారు. అసలు గ్రావెల్ తవ్వడానికి అనుమతులు ఇవ్వమని పేర్కొన్నారు. జలవనరుల ఏఈ మాత్రం చెరువును అభివృద్ధి చేయడానికి, గ్రావెల్‌ను బయటకు అమ్ముకోవడానికి అనుమతులు ఉన్నాయని చెప్పడం గమనార్హం.

కోకో బోర్డు ఏర్పాటుకు డిమాండ్

వంగూరు(పెదవేగి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కోకో బోర్డు ఏర్పాటు చేసి విదేశీ గింజల దిగుమతులు నిలుపుదల చేయాలని ఏపీ కోకో రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వంగూరులో సంఘం ఆధ్వర్యాన కోకో రైతులతో శనివారం సమావేశమై మాట్లాడారు. రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేలా ఫార్ములా రూపొందించి అమలు చేయాలన్నారు. ఇప్పుడున్న 75 వేల ఎకరాలకు అదనంగా మరో లక్ష ఎకరాల్లో కోకో సాగును ప్రోత్సహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికే రైతులు గింజలు ఎక్కడ అమ్ముకోవాలో తెలియక కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణం పెంచితే, కర్షకులను నట్టేట ముంచేసినట్లేనని విమర్శించారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా గింజల కొనుగోలుకు ప్రభుత్వాలు సహకరించాలని ఆయన కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు బొల్లు రామకృష్ణ, గుదిబండ వీరారెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న రైతులు, నాయకులు

పునరావాస కాలనీల్లో మౌలిక సౌకర్యాలు

దాచారం కాలనీలో బాధితుల తాగునీటి అవసరాల కోసం బోరు వేస్తూ..

కుక్కునూరు, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. గ్రామాన్ని, సొంత ఇంటిని వదిలి వస్తున్న వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కుక్కునూరు మండలం దాచారం ఆర్అండ్ఆర్ కాలనీలోకి దాదాపు 240 కుటుంబాలను తరలించారు. అక్కడ తాగునీటి వసతి సరిగా లేకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేశారు. బాధితులకు ప్రభుత్వమే ఆహారం వండి వడ్డిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా వంట వాళ్లను నియమించి, అక్కడే నాణ్యమైన భోజనం తయారు చేసి పెడుతున్నారు. గ్రామాల నుంచి పునరావాస కేంద్రాలకు చేరుకునేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. బాధితులకు సేవలందించేందుకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించారు. కుక్కునూరు మండలానికి జడ్పీ సీఈవో శ్రీహరి, వేలేరుపాడుకు డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో వెంకటరమణలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. వారితో పాటు స్థానిక అధికారులు సహాయక పనుల్లో నిమగ్నమయ్యారు. గోదావరి వరద తగ్గినా, బాధితులు కొన్ని రోజులు పాటు ఇక్కడే ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే రెండు నెలలు వరదల కాలం అయినందున, గ్రామాలకు వెళ్లి, మళ్లీ వచ్చే పనిలేకుండా సెప్టెంబరు వరకూ పునరావాస కేంద్రాల్లోనే నివాసం ఉండేలా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

వరదలపై అప్రమత్తత అవసరం: కలెక్టర్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వరద ఉద్ధృతిని కలెక్టరేట్ నుంచి శనివారం అధికారులను అడిగి ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వరద సహాయక చర్యలు పర్యవేక్షణకు నియమించిన మండల ప్రత్యేకాధికారులు ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

(c) eenadu

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సభ్యులు

స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటన

కైకలూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం శనివారం కైకలూరు, భుజబలపట్నం గ్రామాల్లో పర్యటించింది. పారిశుద్ధ్య చర్యలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను సభ్యులు పరిశీలించారు. ఆరోగ్య ఉపకేంద్రాలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి చరవాణుల్లో చిత్రాలు తీసుకున్నారు. పరిసరాల శుభ్రత, డ్రెయినేజీల నిర్వహణ, గ్రామాల స్వచ్ఛతకు అవలంబిస్తున్న చర్యలపై ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఈ అంశాలను కేంద్రప్రభుత్వానికి నివేదిస్తామని కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త ఎన్.సందీప్, పర్యవేక్షకుడు పి.సత్తిబాబు, బృంద సభ్యులు బి.సునీల్, కె.శివకుమారి, శ్రీనివాస్ తెలిపారు.

ఉపాధి శ్రామికులపై వివక్ష తగదు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉపాధి శ్రామికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపడం తగదని వ్య.కా.సం. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ విమర్శించారు. నగరంలో ఉపాధిహామీ శ్రామికులు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన శనివారం నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఉపాధి శ్రామికులకు వేతన బకాయిలు విడుదల చేయాలన్నారు.

రహదారి ప్రమాదంలో కూలీ మృతి

న్యాయం చేయాలంటూ గ్రామస్థుల ధర్నా

స్తంభించిన ట్రాఫిక్ ★ గంగరాజు (పాత చిత్రం)

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి రహదారి ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి సుమారు 4 గంటల పాటు ట్రాఫిక్ స్తంభింపచేసిన ఘటన శనివారం ఆగిరిపల్లి మండలంలో చోటు చేసుకుంది. నెక్కలం గొల్లగూడెనికి చెందిన పటాపంచల గంగరాజు(35) శుక్రవారం ద్విచక్రవాహనంపై పనిమీద సింహాద్రి అప్పారావుపేట వెళ్లి తిరిగి నెక్కలం గొల్లగూడెం వస్తున్నారు. నెక్కలం అడ్డ రోడ్డు కూడలి సమీపంలో విజయవాడ నుంచి ఆగిరిపల్లి వైపు వెళుతున్న కోడిగుడ్ల వ్యాను గంగరాజు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. గంగరాజు వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగడం లేదని భావించిన గ్రామస్థులు శనివారం నూజివీడు-విజయవాడ ప్రధాన రహదారిలో నెక్కలం గొల్లగూడెం వద్ద ధర్నాకు దిగారు. సుమారు నాలుగు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు ఆ ప్రాంతానికి చేరుకుని నాయకులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి: ఫ్యాప్టో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలోని నగరపాలకోన్నత పాఠశాలలో ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఇటీవల బదిలీలపై కొత్త పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు ఇవ్వాలన్నారు. నూతన పీఆర్సీ కమిషన్ నియమించాలని, మూడు విడతల డీఏ బకాయిలు చెల్లించాలని కోరారు. సీపీఎస్, జీపీఎస్‌లు రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నాయకులు జి.మోహన్, టి.రామారావు, ఆర్.రవికుమార్, ఎం.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

పోలీసుల అదుపులో నిందితుడు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. విజయవాడ కొత్తపేటకు చెందిన గుదే హరీష్ కుమార్ తాళాల వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 15 చోరీ కేసులు నమోదు కాగా జైలు శిక్ష కూడా అనుభవించినట్లు తెలిపారు. అతను ఈ ఏడాది జులై 1న స్థానిక 26వ వార్డులోని ఓ ఇంటి తాళాలు పగలుకొట్టి చోరీకి పాల్పడినట్లు వివరించారు..దర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. హరీష్ కుమార్ నుంచి రెండు కాసుల బంగారు ఆభరణాలు, రూ.1.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సైలు పి.నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకుని కాపలాదారు ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉరేసుకుని కాపలాదారు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం పల్లంట్లకు చెందిన శ్రీనివాస్(32) భార్య, కుమారుడితో కలిసి ఏలూరులో ఉంటున్నారు. స్థానిక శాంతినగర్ మూడో రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌కు కాపలాదారుగా పని చేస్తున్నారు. శనివారం తన గదిలో పంకాకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కాసేపటి తర్వాత గమనించిన భార్య పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మూడో పట్టణ పోలీసులు మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ కోటేశ్వరరావు తెలిపారు.

పురుగుల మందు తాగి మరొకరు...

పెదవేగి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన న్యాయంపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కె.రామకృష్ణ కథనం మేరకు.. గ్రామానికి చెందిన దేవరపల్లి రమేశ్‌కు పెదపాడు మండలం కలపర్రుకు చెందిన సుశీలతో 23 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు. మూడేళ్లుగా భార్యాభర్తల మధ్య విభేదాలున్నాయి. దాంతో సుశీల కుమార్తెలను తీసుకొని కలపర్రు వెళ్లిపోయి అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. 20 రోజుల కిందట తండ్రిపై కుమార్తెలు పెదవేగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన్ను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి మందలించడంతోపాటు కుమార్తెలతో కలిసి కలపర్రు పంపారు. కళాశాల రుసుం చెల్లించాలని పెద్ద కుమార్తె శుక్రవారం తండ్రిని కోరింది. న్యాయంపల్లి వెళ్లి అప్పు తీసుకొస్తానని ఆయన చెప్పి వెళ్లారు. అక్కడ పురుగుల మందు తాగాడు. దీన్ని గమనించిన సోదరుడు శ్రీను బాధితుడిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం రమేశ్ మృతి చెందాడు.

చదువు పూర్తయి అందొస్తాడనుకుంటే..


నక్కా సాయి (పాత చిత్రం)

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఆఖరి సంవత్సరం చదువు పూర్తయి మంచి ఉద్యోగం వస్తే తాము పడిన కష్టాలన్నీ తీరుతాయని ఆ తల్లిదండ్రులు ఎన్నో కలలు కన్నారు. వారి కలలను విధి మృత్యురూపంలో కబళించి పుత్రశోకాన్ని మిగిల్చింది. పెద్దాపురం పోలీసుల వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం గున్నంపల్లి పంచాయతీ కప్పలగుంట గ్రామానికి చెందిన నక్కా సాయి (21), అతని స్నేహితుడు జోన్స్‌మార్ట్ వీరిద్దరూ రాజమహేంద్రవరం జేఎన్ఎం రోడ్డులోని సాయి ఫిజియోథెరపీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం కాకినాడ వెళ్లి తిరిగి అర్ధరాత్రి ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరానికి బయలుదేరారు. పెద్దాపురం ఏడీబీ రహదారిలో రుచి ఆయిల్‌పామ్ కంపెనీకి చెందిన వ్యాన్ లోపలి నుంచి బయటకు వస్తుండగా అతివేగంగా వాహనాన్ని నడుపుతూ వ్యాన్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నక్కా సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వెనుక కూర్చున్న జోన్స్ మార్ట్ తలకు బలమైన గాయం కావడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇద్దరూ శిరస్త్రాణం ధరించినా.. అతివేగంగా ప్రయాణించటంతో ప్రమాదంలో అవి ఊడి కింద పడ్డాయన్నారు.

ఎక్కడికెళ్లినా చెప్పేవాడు..: సాయి తండ్రి శివప్రసాద్ గ్రామంలోనే వ్యవసాయం చేస్తారు. తల్లి నాగలక్ష్మి గృహిణి. వీరికి ఏకైక కుమారుడు సాయి. తమ కుమారుడు ఎప్పుడు, ఎక్కడికి వెళ్లినా ఫోన్ చేసి చెప్పేవాడని.. శుక్రవారం బయటకు వెళ్తున్నట్లు ఫోన్ చేయలేదని తల్లిదండ్రులు వాపోయారు.

అత్తపై అల్లుడి దాడి

చికిత్స పొందుతూ మృతి

కామవరపుకోట, న్యూస్‌టుడే: అల్లుడు చేసిన దాడిలో గాయపడిన అత్త చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. ఆడమిల్లికి చెందిన కణసాని రామారావు, గోవిందమ్మ దంపతుల కుమార్తె వరలక్ష్మికి తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్లకు చెందిన మంచి రవీంద్రబాబుతో సుమారు ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. అప్పటి నుంచి భర్త తాగొచ్చి కొడుతూ ఉండేవాడు. అది భరించలేక వరలక్ష్మి ఇద్దరు పిల్లలతో రెండేళ్ల కిందట పుట్టింటికి(ఆడమిల్లి) వచ్చి ఉంటుంది. శనివారం రవీంద్రబాబు ఆడమిల్లి వచ్చి మద్యం తాగేందుకు డబ్బులు ఇమ్మని అడిగడంతో భార్య లేవని చెప్పింది. దీంతో రవీంద్రబాబు ఆమెను కొట్టడం ప్రారంభించాడు. అది గమనించిన అత్త గోవిందమ్మ అడ్డు వెళ్లడంతో ఆమెపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. ఇందులో గాయపడిన తల్లీకుమార్తెలను తొలుత ఏలూరు.. అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గోవిందమ్మ(55) మృతి చెందారు. వరలక్ష్మి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తడికలపూడి ఎస్సై చెన్నారావు నిందితుడు రవీంద్రబాబును అదుపులోకి తీసుకుని చింతలపూడి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నేడు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ చర్యలకు నిరసనగా.. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 13న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ వ్య.కా.సం. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. 2020 విద్యుత్తు సంస్కరణ బిల్లులో భాగంగా వ్యవసాయ మోటార్లు, వర్తక వాణిజ్య సంస్థలకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించిందన్నారు. గృహ వినియోగదారులకూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే పేదలపై గుదిబండ వేసినట్లేనని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో నిధుల మళ్లింపు
సీహెచ్‌సీ ఉద్యోగిపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫోర్జరీ సంతకాలతో నిధులు ఓ ఉద్యోగి సొంతానికి వినియోగించుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జలధని వెంకటసత్యనారాయణపై సూపరింటెండెంట్ పూనెం రాంబాబుదొర శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. 2022-24 మధ్యలో అప్పటి సూపరింటెండెంట్ సంతకాలు ఫోర్జరీ చేసి ప్రతి నెలా ఉద్యోగుల జీతాల నుంచి పీఎఫ్, బీమా ఇతర ఖాతాలకు చెల్లించాల్సిన మొత్తం చెల్లించకుండా సొంత ఖాతాకు సుమారు రూ.18 లక్షలు బదిలీ చేసినట్లు సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కల్తీ కల్లు తయారు చేస్తే లైసెన్సు రద్దు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కల్తీ కల్లు తయారు చేసినా, విక్రయించినా లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా ఆబ్కారీ అధికారి ఎ.ఆవులయ్య హెచ్చరించారు. తెలంగాణలో కొందరు కల్తీ కల్లు తాగి మృతి చెందిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ఎక్కడా కల్తీ కల్లు తయారీ, విక్రయాలు జరగకుండా చూడాలని ఆదేశించడంతో... అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ల పరిధిలో కల్లుగీత కో-ఆపరేటివ్ సంఘాల అధ్యక్షులు, కల్లు దుకాణాల నిర్వాహకులతో శనివారం ఆబ్కారీ సీఐలు సమావేశమయ్యారు. కల్లు తయారీలో వివిధ రకాల పౌడర్లు, మత్తు బిళ్లలు, కృత్రిమ రసాయనాలు కలపొద్దని ఆదేశించారు. స్వచ్ఛమైన కల్లే విక్రయించాలని స్పష్టం చేశారు.

ముసునూరులో 29.4 మి.మీ. వర్షపాతం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం 8.30 నుంచి శనివారం ఉదయం 8.30 గంటల మధ్య 4.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందని సీపీవో వాసుదేవరావు తెలిపారు. ముసునూరులో అత్యధికంగా 29.4, కామవరపుకోట, మండవల్లి మండలాల్లో అత్యల్పంగా 1.4 మి.మీ. చొప్పున వర్షం కురిసింది. ఆగిరిపల్లి 25.2, ఏలూరు నగరం 8.6, ముదినేపల్లి 8.4, పెదపాడు 7.4, ఏలూరు గ్రామీణం 6.4, కైకలూరు 6.2, దెందులూరు 5.6, కలిదిండి 4.6, చాట్రాయి 4.4, పెదవేగి 4.4, లింగపాలెం 3.8, నూజివీడు 3.6, నిడమర్రు 2.0, భీమడోలు 1.6 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

2021 Model Mahindra Thar Maroon Colour, 60,000 KM, For Sale. ✆ 98482 42831.

2002 మోడల్ రాజమండ్రి డాక్టరు గారి ALTO A/C మంచి రన్నింగ్ కండిషన్‌తో ఉన్న కారు అమ్మకం. ✆ 98492 12683, 0883-2426164.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డీలర్స్ కావలెను: మినరల్ వాటర్ సప్లై చేయుటకు తాడేపల్లిగూడెం - తణుకు ఏరియాలకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Cont: సూర్య మినరల్ వాటర్, ఏలూరు, Cell: 90009 12588.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజనీరింగ్, వాస్తు మరియు ఇంజనీరింగ్ నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. సెల్: 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. 9901344969 (Whatsapp).

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం, 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్ తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును
❖ సల్ఫర్ (Sulphur) (ఫైన్ పౌడర్ గంధకం)
❖ సల్ఫ్యూరిక్ ఆసిడ్ (కమర్షియల్, బ్యాటరీ గ్రేడ్)
❖ సోడాయాష్ (లైట్, డెన్స్ గ్రేడ్)
❖ నైట్రిక్ ఆసిడ్ (72%, 98%)
❖ కాస్టిక్ సోడా (Flakes)
❖ రాక్ ఫాస్ఫేట్ మినరల్ (ఇంపోర్టెడ్) మరియు ఇతర కెమికల్స్ రిటైల్ / హోల్‌సేల్ కొరకు సంప్రదించండి.
✆ 9985369054, 9246664403
srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు
సంకురాత్రి తులసిమాధవరావు
పెదపాలపర్రు గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
పై ఫోటోలోని వ్యక్తి సంకురాత్రి తులసి మాధవరావు ఇంటినుండి తప్పిపోయినారు. వయస్సు-69 సం॥లు, రంగు నలుపు, వేసుకున్న బట్టల రంగు పూల పచ్చరంగు లుంగీ, తెలుపు రంగు సన్నగీతల చొక్కా ధరించినారు. ఆచూకీ తెలిపినవారికి తగిన పారితోషికం ఇవ్వగలం.
✆ 96763 98772, 63035 10070

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

RRR కన్‌స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించంగలరు. 90323 52113.

FLAT FOR SALE

ఏలూరు- N.R. పేట, చైతన్య కాలేజీకు ఎదురుగా సాయి వాసుదేవ అపార్ట్‌మెంట్‌లో 3BHK ఫ్లాట్ 1350 sft. కార్ పార్కింగ్ గలది అమ్మకము. సెల్: 94902 89999.

ఏలూరు- RR పేట ఎలైట్ క్యాసిల్ అపార్ట్‌మెంట్‌లోని 4th ఫ్లోర్‌లో 3BHK ఫ్లాట్ అమ్మబడును. Contact: 94405 96051, 98858 12369.

ఏలూరు- సత్రంపాడు పంచాయతీ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 100% పర్ఫెక్ట్ తూర్పు ఫేస్ 3 BHK ఫ్లాట్ 1575 sft గలది @ 42 లక్షలు. ✆ 98485 22266.

2 BHK 1100 Sft W/F పెదఅమారం సర్రాజు అపార్ట్‌మెంట్స్ భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ రోడ్, కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. Ct: 9849686770, 9299204202.

ఏలూరు ఆశ్రం హాస్పటల్ దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో మహీ మేన్షన్‌లో 2BHK, 1300SFT నిర్మాణములో ఉన్న అపార్ట్‌మెంట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 94401 88188, 95539 66666.

ఏలూరులో అశోక్‌నగర్ నందు S/F 2 BHK 950 Sft., శనివారపుపేట నందు S/F 2 BHK 900 Sft., తంగెళ్ళమూడి నందు E/F 2 BHK 1070 Sft., E/F 2 BHK 762 Sft., W/F 1 BHK 632 Sft., W/F 1 BHK 632 Sft. ✆ 960 382 9460, 94921 45353, 98480 81149.

నర్సాపురం Y.N. కాలేజ్ స్ట్రీట్ గిరిజ ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. E3, 3BHK, 1500 sft. విత్ ఫుల్ కబోర్డ్ వర్క్స్ అన్ని వసతులతో దక్షిణ ముఖంతో ఫ్లాట్ అమ్మకం. సెల్: 92474 99134.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

ఏలూరు అశోక్‌నగర్ బ్రిడ్జ్ ఎదురుగా HDFC BANK పక్కన 73 గజాలు 2 అంతస్తుల కమర్షియల్ షాప్, ఇల్లు అమ్మకానికి కలదు. సత్రంపాడు నెహ్రూకాలనీలో 1100 గజాలు మొత్తం కానీ విడిగా కానీ కలదు. వివరాలకు ఓనర్: ✆ 77386 74312.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించుచున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్ వెస్ట్ ఫేసింగ్ అమ్మకం. ✆ 95535 11126.

వట్లూరు హౌసింగ్ బోర్డ్ కాలనీలో న్యూ MIG 4, 240 గజముల ఉత్తర ఫేస్ ఉన్న ఇల్లు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 98719 90081 - LIG II 17 లో 110 గజముల అన్ని వసతులతో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 94901 74040.

ఆకివీడు గుమ్ములూరు రోడ్‌లో గల 582 చదరపు గజాలు తూర్పు ముఖం గల G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. 9347930406.

బిల్డింగ్ అమ్మకం : నరసాపురం JSR Shop ధాన్యం బజారు 298 చ॥గ॥ 2 Stair బిల్డింగ్ ఈస్ట్ ఫేసింగ్ వెస్ట్ రోడ్ అమ్మకం. సంప్ర॥ ✆ 97018 41889.

LAND FOR SALE

5 acres converted land sale in Sanivarapupeta Sriramnagar road no.8 with houses & villas around @ 3.5 crores acre. Contact: 7995967246

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కంపెనీస్, గోడౌన్స్ ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

మెగా ★అవకాడో★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

ఏలూరు కార్పొరేషన్ పరిధిలో శివనగర్‌లో SMR శ్రీనిలయం పక్కన 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ✆ 90598 41369, 94933 17174.

కొయ్యలగూడెం మం॥ రాజవరం గ్రామం రోడ్‌కు చేర్చి, పరిశ్రమలకు, కోళ్ళ ఫారమ్‌లకు అనువైన ఎ॥ 4.70 సెం॥ భూమి అమ్మకం (మరియు) ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో నిమ్మతోట, మామిడితోట ఎ॥ 11.50 సెం॥ అమ్మకము. Cont: 80743 23063, 82477 90926.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఒక చిన్న వ్యవసాయ భూమి రూ.4,56,000/- తక్షణ రిజిస్ట్రేషన్ ద్వారా భూమి కొనుగోలు చేసి తరతరాల ఆదాయం పొందండి. వివరాల కొరకు ✆ 789 539 1234.

ఏలూరు- అమ్మపాలెం బైపాస్ హైవే ప్రక్కన HP బంక్ ఎదురుగా తూర్పు ఫేస్ 50 సెంట్లు (1/2 ఎకరము) అమ్మకమునకు కలదు. ✆ 94404 49943.

ఉంగుటూరు మండలం, నాచుగుంట గ్రామంలో 216 జాతీయ రహదారికి 1 కి.మీ. దూరంలో రెండు బోరు బావులతో కూడిన 9 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తముగా గాని, బిట్లుగా గాని అమ్మకానికి కలదు. ✆ 98480 43143.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామ, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

PLOT FOR SALE

ఏలూరు- BD కాలనీ వాణీనగర్ 5th రోడ్‌లో గ్రూవ్‌హౌస్ ప్రక్కన 690 గ॥లు (69x90) స్థలం తూర్పు, నార్త్ రోడ్స్ గలది అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

రాజమండ్రి కాంతమూరు - జంగాల కాలనీ దగ్గర గల DTCP చేసిన 2000 గజాల స్థలం అమ్మకానికి కలదు డెవలపర్స్‌కు కూడా అవకాశం కలదు. ఫోన్ 9866155238.

ఏలూరు- శనివారపుపేట నుండి సత్రంపాడు వెళ్ళు మెయిన్‌రోడ్ ఆనుకొని 250 గ॥, 250 గ॥లు తూర్పు ఫేస్ గల స్థలాలు అమ్మకమునకు కలవు. ✆ 96664 84736.

ద్వారకాతిరుమల సత్తిగూడెం రోడ్‌లో యాదవ కళ్యాణ మండపం దగ్గరలో 217 గ॥లు (35x56) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98852 02326.

ఏలూరు- వట్లూరు ఎల్లారెడ్డి వెంచర్ LP 6/97లో ప్లాట్ నెం. 349 (36x55) 220 గ॥లు, వెంకటాపురం ఏలూరు బ్లాక్ II LP 83/86 ప్లాట్ నెం. 17, 257 గ॥లు, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 540 గ॥లు, పంపుల చెరువుకి వెనుక ఉత్తరం 167 గ॥లు అమ్మకము. ✆ 94404 02257.

తాడేపల్లిగూడెం దగ్గర పెదతాడేపల్లిలో తూర్పు, పడమర ఫేసింగ్‌లు కలిగిన 320 చ॥గ॥, రామన్నగూడెంలో 411 చ॥గ॥ స్థలములు అమ్మకం. సంప్ర: 79939 16039, 79974 00450.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రక్కన నరసాపురంలో మిషన్ హై స్కూల్ రోడ్డు, NTR కాలనీ జంక్షన్‌లో 174 చ॥గ॥లు క్లియర్ టైటిల్‌తో అమ్మకం. ✆ 8008263113.

ఏలూరు జిల్లా వట్లూరు దగ్గర ఉన్నఇంద్రప్రస్థ డెవలపర్స్‌ను ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 336 చ॥గ॥లు (55'x55') S/E ఫేసింగ్ కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు. ✆ 89782 70611, 86868 78822.

వీరవాసరం ఊరిలో పాలకొల్లు- పామర్రు రోడ్డునకు చేర్చి కక్కు- ముక్క రెస్టారెంట్‌కు ఎదురుగా ఉన్న ప్రాపర్టీలోని లోపలి 24 అడుగుల రోడ్డునకు చేర్చి 225 చ॥గ॥ కొలతగల తూర్పు ఫేసింగ్ స్థలములు అమ్మకమునకు గలవు. Phone: 94933 04801, 92474 25936.

గన్నవరం కేసరపల్లి HCL సాఫ్ట్‌వేర్ కంపెనీ వెనుక M.G బ్రదర్ ఉడా లేఅవుట్ ఎంట్రన్స్‌లో వెస్ట్ ఫేసింగ్ 200 గ॥లు స్థలం అమ్మకం. రియల్ ఎస్టేట్ మీడియేటర్ Y. శ్రీనివాస్. ✆ 80998 36999.

ఏలూరు, శనివారపుపేట నుండి సత్రంపాడు పోవు తారు రోడ్డు ప్రక్కన వాసవి లే అవుట్లో తూర్పు దిక్కుగల 600 గజాలు స్థలం అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించండి. ✆ 99485 16777.

పాలకొల్లు శాంతినగర్ 31 వ వార్డులో వెస్ట్ ఫేసింగ్ 243 గ॥లు, జిన్నూరులో వెస్ట్ ఫేసింగ్ 384 గ॥లు కొప్పర్తి శ్రీనివాస్ గారి ఇంటి ప్రక్కన అమ్మకమునకు కలవు. (సీరియస్ పార్టీ కావలెను) సెల్: 99087 64889.

ఏలూరు విజయవాడ హైవే బొమ్ములూరులో హైవేకి 100 మీ. దూరంలో 15 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో కమర్షియల్ / నివాసమునకు అనువైన 54 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96032 38805.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ.గ., 500 చ.గ. స్థలాలు అమ్మబడును. వివరాలకు 92472 27391 సంప్రదించండి.

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరు- సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 2 వ రోడ్‌లో 40 అ॥ రోడ్డు, 2 రోడ్స్ ఫేస్ గలది, 1350 గ॥ స్థలం గోడౌన్స్, వ్యాపార సంస్థలకు అనువైనవి అమ్మకం. ✆ 98481 91172.

SHOP FOR SALE

అత్తిలి టు భీమవరం రోడ్‌లో పాలూరు మెయిన్ రోడ్డుకు చేర్చి 0.60 సెంట్లు స్థలంలో గల 8 షాపులు, రెండు షెడ్లు (150x38) విడిగా గాని ఏకమొత్తంగా గాని అమ్మబడును. ✆ 93811 44138.

TO LET

COMMERCIAL TO-LET
ఏలూరు శంకర మఠం తోటస్ కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్ 2500 sft, 2nd ఫ్లోర్ 2500 sft, గ్రౌండ్ ఫ్లోర్ 1500 sft ఆఫీసులకు/ వ్యాపారములకు అద్దెకు ఇవ్వబడును.
Cont: 94412 15252

ఏలూరు కర్రల వంతెన వద్ద 1000 చ॥అ॥ షాపు, పవర్‌పేట బులుసు వారి వీధిలో తూర్పు, ఉత్తర రోడ్లు గల గోకుల్ భవన్‌లో కమర్షియల్ 1200 చ॥అ॥ 1st ఫ్లోర్ 3BHK రెసిడెన్సీ అద్దెకు కలవు. ✆ 98485 37295.

అద్దెకు ఇవ్వబడును. భీమవరం టు ఉండి రోడ్డులోని కరిశేటి వారి మిల్లు ఎదురుగా 1) ఆఫీసు రూమ్ - 420 అడుగులు, 2) పెద్ద గోడౌను - 1650 అడుగులు, 3) చిన్న గోడౌను - 500 అడుగులు మొత్తంగా ఇవ్వబడును. Contact: 70363 02222, 96428 06505.

MLNC GODOWNS
ADB Road Beside Cargil Vadisileru Village, Rangampet Mandal, East Godavari Dist.
Area- 20,500 S.Ft.
16 Tyres లారీ గోడౌన్ లోపలికి వెళుతుంది.
Contact: 99518 83888, 89394 63887, 80560 73974

SECOND SALE

ఆధునిక పద్ధతిలో అత్యున్నతమైన ఎలక్ట్రికల్ ఐస్ క్రషింగ్ మిషన్స్, బిల్డింగ్ మిషన్స్, ఫ్రీజర్స్ అమ్మకమునకు కలవు. Contact Cell: 92474 99134.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+Accomodation. Qual: Any Degree. 63024 84206..

Lady Graduate Teacher with E.M. background to teach English for High School. Required Study hours Teacher also. Brilliant's E.M. School, Eastern Street, Eluru-1. ✆ 94407 11899.

Vijayawada based IT Company hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 88858 58555.

ఏలూరులో GSR ఇంటర్‌నెట్ కాల్ సెంటర్‌లో వర్క్ చేయుటకు టెలికాలర్స్ లేడీ స్టాఫ్ కావలెను. సంప్రదించండి. సెల్: 90000 00085.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ఏలూరు జ్ఞాపిక TVS షోరూం నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. టెలికాలర్స్ -2, సేల్స్ ఎగ్జిక్యూటివ్ -8, సర్వీస్ అడ్వైజర్ -2, ఫ్లోర్ ఇన్‌ఛార్జి -2, టెక్నీషియన్స్ -4. ఇంటర్వ్యూ తేది. 15-7-2025. ప్రదేశం : జ్ఞాపిక TVS, సత్రంపాడు. ✆ 70957 06262, 70957 09292.

మార్కెటింగ్ మిత్రులకు ఆహ్వానం
అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ORR),1600 ఎకరాల అతిపెద్ద మల్లవల్లి ఇండస్ట్రీయల్స్ సమీపంలో అతి తక్కువ ధరకే ఇస్తున్న అద్భుతమైన "ఫామ్ ల్యాండ్ ప్రాజెక్ట్" నందు మార్కెటింగ్ చేయుటకు మిత్రులకు ఆహ్వానం. అనుభవం ఉన్నా లేకున్నా సంప్రదించగలరు. ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును.
SRI BRUNDA GREEN ESTATES PVT. LTD. Benz Circle, Sainagar, Vijayawada.
Contact: Ghrao 9553783239

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

మిడిల్ స్కూల్ ఇంగ్లీష్ (3rd to 7th క్లాస్), PET లు, బ్లాక్ ఇంచార్జ్‌లు, టీచర్లు కావలెను. శ్రీ స్కూల్, శ్రీరామ్ నగర్ 10 వ రోడ్, ఏలూరు. సెల్: 94412 34626, 08812- 244084.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబికేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

భీమవరం YAMAHA షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ ✆ 97010 51199, 83677 91999.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, వై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపిస్ట్ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

భీమవరం- జె.పి.రోడ్‌లో (రాము స్వీట్స్ ఎదురు సందు) గల వినాయక హాస్పిటల్స్‌కు NICU & ICU నర్సులు మరియు B.Com/M.Com తో అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ మార్కెటింగ్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్ కావలెను. అర్హత కలిగిన వారు నేరుగా బయోడేటాతో హాస్పటల్ రిసెప్షన్ నందు ఏ రోజైనా ఉ॥ 11.30 గం॥లకు సంప్రదించగలరు. లేదా vinayaka-hospital.bvrm@gmail.com కు మీ బయోడేటా మెయిల్ చేయగలరు.

ద్వారకాతిరుమల మండలం తిరుమలాపురంలో కోళ్ళ ఫారమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. సంప్ర: 98481 18991.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్ డిప్లొమా, B.Tech మెకానికల్, EEE, ECE, బి.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24K Age : 21 to 25 సం॥లోపు, రూం ఫ్రీ. ✆ 8179530249.

సోషల్ టీచర్స్ కావలెను. 6th నుండి 10th వరకు బోధించుటకు పోస్టులు -2. సంప్ర॥ 99512 80721, 79892 04309. గీతాంజలి హైస్కూల్, పోతవరం, నల్లజర్ల మండలం, E.G.Dt.

AP Fiber Net 190, కేబుల్ TV+ Internet+ టెలిఫోన్ 350/-. ఏలూరు టెక్నిషియన్స్, హెల్పర్లు, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. M/F, P/F సంప్ర॥. ✆ 95026 31858.

ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 9666242777

FACULTY/ TEACHERS

Wanted: Maths Teacher From 6th to 10th Class. Attend With Original Certificates From 8.30 A.M to 4.00 P.M Kommareddy (E.M) High School, Bantumilli, Krishna Dist. Cell: 98480 63355.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.90 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ఆలయానికి దాతల విరాళం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి దాతలు ముందుకొచ్చారు. స్వామి, అమ్మవార్లకు నిత్య దీప, ధూప, నైవేద్యాలకు అంతరాయం కలగకుండా తెదేపా డివిజన్ ఇన్‌ఛార్జి త్రివిక్రమ్ వెంకట రాజేశ్, శ్రీదేవి దంపతులు రూ.50 వేలు విరాళమిచ్చారు. వారికి అర్చకులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దాతలను కమిటీ సభ్యులు, అర్చకులు సత్కరించారు.

మేధావుల చరిత్ర తెలుసుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రాచీన భారత దేశ చరిత్రలో మాలయోధులు, మేధావుల గొప్పదనం తెలుసుకోవాలని దళిత సాహిత్య పరిశోధక గ్రంథ రచయిత, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత అధికారి బొగిగల రామారావు అన్నారు. స్థానిక ఆశోక్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో భారతదేశ చరిత్రలో మాల యోధుల విశిష్టత, మాల మేధావుల పాత్రపై శనివారం కార్యశాల నిర్వహించారు. నేతల రమేశ్ అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ.. చారిత్రక ఆధారాలు, పురాతన గ్రంథాల్లోని పలు అంశాలను వివరించారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఏలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ మామిళ్లపల్లి జయప్రకాశ్, డిప్యూటీ మాజీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, నాయకులు ప్రసాద్, సంతోష్‌కుమార్, నాగేంద్రకుమార్, ఆనందశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

పోటీలో విజేత.. ఆర్థిక చేయూత!

- ఎన్‌ఎంఎంఎస్‌లో పెదనిండ్రకొలను ఘనత
- రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం కైవసం

నిడమర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు.. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు.. పేద విద్యార్థులకు భరోసానిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా జాతీయ ప్రతిభా ఉపకార పరీక్ష(ఎన్‌ఎంఎంఎస్‌) నిర్వహిస్తోంది. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏటా రూ.12 వేల చొప్పున మొత్తం రూ.48 వేలు అందిస్తుంది. ఈ పరీక్షలో నిడమర్రు మండలం పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఏటా పిల్లలు ఉపకార వేతనాలకు అర్హత సాధిస్తున్నారు. ఈ ఏడాది ఏకంగా తొమ్మిది మంది ఎంపికై, రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచారు.

ఉపాధ్యాయినిని సన్మానించిన విద్యార్థులు

ఉపాధ్యాయిని చొరవతో.. ఏటా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్‌ పరీక్ష నిర్వహిస్తారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ఉపకార వేతనం అందుతుంది. పెదనిండ్రకొలను విద్యార్థులకు గణిత ఉపాధ్యాయిని ఏవీ సుబ్బలక్ష్మి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. తాజాగా 13 మందికి శిక్షణ నివ్వగా.. ఏకంగా 9 మంది అర్హత సాధించడం విశేషం. గత ఆయిదేళ్లలో 21 మంది ఉపకార వేతనాలు సొంతం చేసుకున్నారు. ఇటీవల విద్యార్థులు తమ ఎంపికకు కారణమైన ఉపాధ్యాయిని సుబ్బలక్ష్మిని సత్కరించడం విశేషం.

పేద పిల్లల చదువుకు అండగా నిలవాలని.. 'ప్రభుత్వ బడుల్లో పేద పిల్లలు ఎక్కువగా చదువుతుంటారు. వారికి అండగా నిలవాలన్నా ఉద్దేశంతోనే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా. ఎన్‌ఎంఎంఎస్ ద్వారా అందే ఉపకార వేతనాలు పేద విద్యార్థుల విద్యకు అండగా ఉంటాయి. వారి తల్లిదండ్రులకు భరోసానిచ్చినట్లు అవుతుంది. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని.. చదువులో మరింత రాణించాలి' అని ఉపాధ్యాయిని సుబ్బలక్ష్మి తెలిపారు.

కొల్లేటిరాయుడు!

- ప్రసిద్ధిగాంచిన బాల వేంకటేశ్వరాలయం
- పదేళ్లుగా అన్నసమారాధన

ఆదివారం ప్రత్యేకం

నిడమర్రు, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరాలయం కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచింది.. నిడమర్రు బాల వేంకటేశ్వరస్వామి ఆలయం కొల్లేటి తిరుమలగా ఖ్యాతి గడించింది. స్వయంభూగా వెలసిన స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తిరుమల వెళ్లలేని వారు ద్వారకాతిరుమల వెంకన్నను దర్శించుకుంటున్న చందాన.. ద్వారకాతిరుమల వెళ్లలేని భక్తులు నిడమర్రు బాల వెంకన్న ఆలయానికి తరలివస్తున్నారు.

ఆయిదెకరాల విస్తీర్ణంలో.. స్వామివారి ఆలయం ఆయిదెకరాల విస్తీర్ణంలో.. నాలుగు రోడ్ల మధ్యలో ఉంది. స్వామివారికి ఎలాంటి స్థిరాస్తులు లేకపోయినా.. భక్తుల సహకారంతో నిత్య పూజలు చేస్తున్నారు. ద్వారకాతిరుమలలో తరహాలో ప్రతి ఉత్సవం చేపడుతున్నారు. స్వామివారి ఊరేగింపునకు భక్తుల సహకారంతో పలు వాహనాలు సిద్ధమయ్యాయి. 2015లో గ్రామానికి చెందిన ఎ.ఎం.రాజేశ్వరి 10 ప్రతి శనివారం మందితో ప్రారంభించిన అన్న సమారాధన.. ప్రస్తుతం 4 వేలకు చేరింది.

నిడమర్రులో ఆలయం

అలంకరణలో స్వామివారు

కాలినడకన వచ్చి.. వాడపల్లి తరహాలో కొల్లేరు ప్రాంత భక్తులు కాలినడకన ఏడు వారాలొచ్చి.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకుంటుంటారు. నిడమర్రు మండలంలో వివాహాలు జరుగుతున్న ఏకైక ఆలయమిదే. భక్తుల సహకారంతో రూ.20 లక్షలతో ఆలయాభివృద్ధి పనులు చేపట్టారు. అమ్మవారికి బంగారు సూత్రాలు, వెండి కిరీటాలు తయారు చేయించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆలయ ధర్మకర్త నాయుడు దొరబాబు తెలిపారు.

నగర నారి.. నవ్య దారి!

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో ఉరుకులు, పరుగులతో జీవిస్తున్నారు మహిళలు. వేళకు సరైన ఆహారం తినకపోవడం, కంటి నిండా నిద్రపోకపోవడం, మానసిక ఒత్తిడి తదితర కారణాలతో అనారోగ్యాల బారిన పడుతున్నారు. దీన్నుంచి గట్టెక్కేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం తదితరాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రధానంగా మహిళలు ఇంటి పనులు, ఉద్యోగ రీత్యా వ్యాయామాలు చేసేందుకు వీలుండటం లేదు. కొవిడ్ విపత్తు తర్వాత కొందరు మహిళలు తీరిక వేళల్లో విధిగా వ్యాయామ శాలలకు వెళ్తున్నారు.

అతివలకు ప్రత్యేకంగా.. ఏలూరు నగరంలోని పత్తేబాద, ఆర్‌ఆర్ పేట, ఎన్‌ఆర్‌పేట, పవర్‌పేట ప్రాంతాల్లో సుమారు 20కి పైగా వ్యాయామశాలలున్నాయి. అందులో మహిళలకు ప్రత్యేకంగా ఆరు ఏర్పాటు చేశారు. ఆయా వ్యాయామశాలలకు మంచి స్పందన వస్తోంది. రోజూ 750 నుంచి 800 మంది సాధన చేస్తున్నారు. కొందరు గృహిణులు, మహిళలు రోజూ నగరంలోని కొన్ని వ్యాయామం చేస్తున్నారు. దీనితోడు జుంబా నృత్యానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల కాలంలో వ్యాయామశాలలకు వచ్చే అతివల సంఖ్య పెరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు.

సాధన చేస్తున్న మహిళలు

నా పేరు దేవి. ఏలూరులో నివసిస్తున్నా. ఉపాధ్యాయినిగా పని చేస్తున్నా. వృత్తిరీత్యా కుటుంబ రంగా అనేక ఒత్తిళ్లకు లోనవుతున్నా. గ్యాస్ట్రిక్ సమస్య, మోకాళ్లు, మెడ నొప్పులతో చాన్నాళ్లు బాధ పడ్డా. ఈ సమస్యల నుంచి బయట పడాలంటే వ్యాయామం చేయాలని వైద్యులు సూచించారు. మహిళల వ్యాయామ శాలలో చేరాక, అనారోగ్య సమస్యల నుంచి బయట పడ్డా.

నా పేరు రజియా సుల్తానా. ఏలూరులో ఉంటున్నా. రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేస్తున్నా. తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతోంది. శరీరకంగా దృఢంగా ఉండటం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంటపాటు వ్యాయామం చేయాలి.

వైద్య శిబిరానికి స్పందన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక రామకోటి ప్రాంగణంలో లయన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు బీవీఎం నగేశ్, వైద్య బృందం పాల్గొని సుమారు 112 మందికి పరీక్షలు చేశారు.

CHANGE OF NAME

I, Chintalapati Murthyraju, S/o. Satti Raju, resident of D.No.6-76, Chinnanindrakolanu Village, Nidamarru Mandalam, Eluru District, Andhra Pradesh -534406. Bearing My Passport No.N2776835. Due to mistake, In my Passport, my name is noted as "Chintalapati Murty Raju" instead of "Chintalapati Murthy Raju".

పాస్‌పోర్టు పోయినది

జాస్తి శ్రీలత, W/o. బాలవెంకటేశ్వరరావు, ఇం.నెం. 501, శివ ఎన్‌క్లేవ్, B బ్లాక్, శాంతినగర్, ఏలూరు. నా పాస్‌పోర్ట్ నెం. F8291891 మా ఇంటి నుంచి TTD కల్యాణ మండపం వెళ్లు మార్గమధ్యంలో పోయినది. కనుక దొరికిన వారు పై అడ్రస్‌లో అందజేయగలరు.

జాస్తి శ్రీలత
సెల్: 94901 11022

పాస్‌పోర్టు పోయినది

జాస్తి బాలవెంకటేశ్వరావు, S/o. సుందర కేశవరావు, ఇం.నెం. 501, శివ ఎన్‌క్లేవ్, B బ్లాక్, శాంతినగర్, ఏలూరు. నా పాస్‌పోర్ట్ నెం. F8291876 మా ఇంటి నుంచి TTD కల్యాణ మండపం వెళ్లు మార్గమధ్యంలో పోయినది. కనుక దొరికిన వారు పై అడ్రస్‌లో అందజేయగలరు.

జాస్తి బాలవెంకటేశ్వరావు
సెల్: 98663 33456

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? ఒకటో పట్టణం అగ్రహారంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చిన్నపాటి వర్షానికే మురుగు, వాననీరు ఏకమై రోడ్డుపైకి చేరుతోంది రాకపోకలకు పాదచారులు, చోదకులు ఇబ్బంది పడుతున్నారు. - మణికంఠ

✔ కాలువలో పూడిక తీయిస్తాం. రోడ్డుపైకి మురుగునీరు రాకుండా చర్యలు చేపడతాం. - చంద్రయ్య, అదనపు కమిషనర్

? తంగెళ్లమూడి లక్ష్మీనగర్‌లో దోమలు బెడద ఎక్కువగా ఉంటోంది. రాత్రివేళ ప్రశాంతంగా నిద్రించలేకున్నాం. - రాజు

✔ కాలనీలో దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా స్థానికులకు అవగాహన కల్పిస్తున్నాం. - గోవిందరావు, మలేరియా సహాయాధికారి

? ఎన్టీఆర్ కాలనీ కాలువ గట్టు రోడ్డులో వీధి దీపం వెలగడం లేదు. రాత్రిళ్లు అవస్థలు పడుతున్నాం. - వెంకటరావు

✔ సమస్య నా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - సాంబశివరావు, విద్యుత్తు ఏఈ

పెదపాడు, న్యూస్‌టుడే: ? వట్లూరు పంచాయతీలోని పలు కాలనీల్లో పందులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో.. ఎక్కడ వ్యాధులు ప్రబలుతాయోనని ఆందోళనగా ఉంది. - నరేశ్, స్థానికుడు

✔ కాలనీల్లో పందులు సంచరించకుండా చర్యలు తీసుకుంటాం. పెంపకందారులకు నోటీసులు జారీ చేస్తాం.

- మేకా శ్రీనివాస్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, వట్లూరు

ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం: బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు నియోజకవర్గ ప్రజల హృదయాల్లో తన సోదరుడు బడేటి బుజ్జి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పవరుపేటలోని విడిది కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి చంటి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం 22 మందికి రూ.14.94 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇద్దరికి తోపుడు బండ్లు, నలుగురికి చక్రాల కుర్చీలు, ఇద్దరికి కుట్టు యంత్రాలు, ఇద్దరికి వినికిడి పరికరాలు, ఒకరికి వైద్యం నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. ఓ విద్యార్థినికి ల్యాప్‌టాప్, 250 మంది బాలబాలికలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు వెంకటరత్నం, శివప్రసాద్, పార్థసారథి, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

బుజ్జి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చంటి

మత్తు పదార్థాల జోలికెళ్లొద్దు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సీఐ ధనరాజ్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ సమీప ఎస్టీ కళాశాల బాలుర వసతి గృహంలో శనివారం సంరక్షణ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వ్యసనాలకు బానిస కాకుండా మంచి విషయాలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వసతి గృహాధికారి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షిద్దాం: సీఐ

వీరమ్మకుంట(పెదపాడు), న్యూస్‌టుడే: శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసులతోపాటు ప్రజలు భాగస్వాములు కావాలని పెదవేగి సీఐ సీహెచ్ రాజశేఖర్ అన్నారు. వీరమ్మకుంటలో శనివారం రాత్రి ఎస్సై శారదాసతీశ్‌తో కలిసి పల్లె నిద్ర చేశారు. తొలుత గ్రామస్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రజలు, పోలీసులు స్నేహితుల్లా ఉండాలన్నారు. నేరాల అదుపులో ప్రజల పాత్ర ముఖ్యమన్నారు. ప్రజా సహకారంతోనే గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం తదితరాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, మాదక ద్రవ్యాల నివారణకు టోల్‌ఫ్రీ నంబర్ 1972, సైబర్ నేరాలపై 1930కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

గ్రామస్థులతో రాజశేఖర్, ఎస్సై శారదాసతీశ్

శాకంబరీదేవిగా వాసవీమాత

ఏపూరు(పెదపాడు), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా ఏపూరులోని వాసవీ మాత శనివారం శాకంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, అష్టోత్తర శతకలశాలు, కుంకుమార్చనలు చేశారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించారు. ఆర్య వైశ్య సంఘం మహిళా విభాగం భక్తులు అమ్మవారి సారె తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

కట్లమ్మకు.. గణపవరం: మొయ్యేరులోని కట్లమ్మను శనివారం శాకంబరీగా అలంకరించారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని సుందరంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సారె సమర్పించి కట్లమ్మను దర్శించుకున్నారు.

వాయుపుత్రుడికి పూజలు.. ఏలూరు గ్రామీణ: దొండపాడులోని శ్రీనం దత్తనాథ క్షేత్రం ప్రాంగణంలోని కార్యసిద్ధి ఆంజనేయస్వామికి శనివారం ప్రత్యేకాభిషేకాలు, తమలపాకులతో అర్చనలు, పూజలు చేసి సుందరంగా అలంకరించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

దారి బాగుంది.. ప్రయాణం సాగనంది!

భీమడోలు తహసీల్దారు కార్యాలయం, జూనియర్ కళాశాల, సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గాన్ని సిమెంటు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం దారికిరువైపులా ముళ్ల చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. వాటిని తొలగించకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఎదురొచ్చే వాహనాలకు దారిచ్చే క్రమంలో ముళ్లు తగిలి గాయపడుతున్నారు. రోడ్డుకిరువైపులా పెరిగిన ముళ్ల చెట్లను తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి తనూజ తెలిపారు. - న్యూస్‌టుడే, భీమడోలు

అలంకారంగా.. ఆకతాయిల అడ్డాగా!

గణపవరం మండలం జల్లికాకినాడలో నాలుగేళ్ల కిందట ప్రారంభించిన ఆర్‌ఎస్‌కే నిర్మాణ పనులు పిల్లర్ల దశలో ఆగిపోయాయి. ప్రస్తుతం ఆకతాయిల అడ్డాగా మారింది. కొందరు రాత్రింబవళ్లు అక్కడే మద్యం తాగుతున్నారు. దీని ఎదురున్న రోడ్డుపై ఉండి, గణపవరం మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఆకతాయిల కారణంగా మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఆర్‌ఎస్‌కే అసంపూర్తి నిర్మాణ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించామని పీఆర్ ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు.

- న్యూస్‌టుడే, జల్లికాకినాడ(గణపవరం)

బురద నీరు.. రోగాల జోరు

గణపవరం మండలం కేశవరంలో మంచినీటి చెరువులో జలమట్టం పడిపోతోంది. గ్రామంలోని ఏకైక మంచినీటి చెరువు కావడంతో.. స్థానికులు తాగేందుకు, వాడేందుకు దీన్ని వినియోగిస్తున్నారు. చెరువు నీటిని శుద్ధి చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నా, రంగుమారిన నీరే సరఫరా అవుతోందని మహిళలు వాపోతున్నారు. కాలువల్లో బురద వస్తుండటంతో.. దాన్నే చెరువుకు నింపుతున్నామని సర్పంచి ఎం.కామేశ్వరి తెలిపారు. బురద నీరు కావడంతో ఫిల్టర్ బెడ్డులు అంతంతమాత్రంగా పని చేస్తున్నాయని, రూ.29 లక్షలతో మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కేశవరం(గణపవరం)

ప్రమాదంలో యువకుడి దుర్మరణం

గణపవరం, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన ఆగి ఉన్న సెప్టిక్ ట్యాంకు లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన మొయ్యేరులో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. చిలకంపాడుకు చెందిన గాలి సత్యనారాయణ(35) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై అత్తిలి నుంచి పిప్పర వైపు వస్తుండగా.. మొయ్యేరు వద్ద వాహనం అదుపు తప్పి లారీని ఢీకొంది. ఈ ఘటనలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద స్థలిని ఎస్సై నారాయణ పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలవరం కాలువలో పడి.. దెందులూరు, న్యూస్‌టుడే: పోలవరం కాలువలో ప్రమాదవశాత్తు కాలు జారి పడి యువకుడు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. మేదినరావుపాలేనికి చెందిన గారపాటి నాగేంద్ర(33) ఈ నెల 10న పోలవరం కాలువ వైపు బహిర్భూమికి వెళ్లారు. అక్కడ కాలుజారి కాలువలో పడిపోయారు. శనివారం నాగ్రేంద మృతదేహం కాలువలో తేలియాడుతుండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలికి చేరుకొని బయటకు తీయించారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కలపర్రు(పెదపాడు): లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కట్టా శారదాసతీశ్ కథనం మేరకు.. కలపర్రు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు. లారీలో 20 సంచుల్లో పది క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా గుర్తించారు. పల్నాడు జిల్లా యడ్లపాడుకు చెందిన డ్రైవర్ బాలినేని తేజను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. గుంటూరులో పలువురి నుంచి కిలో రూ.14 చొప్పున బియ్యం కొనుగోలు చేసి.. కాకినాడలోని రైసు మిల్లులకు అధిక ధరకు విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు. లారీని స్వాధీనం చేసుకొని బియ్యాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులకు అప్పగించారు. శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అయిదు లారీలు.. ఉంగుటూరు: బిల్లుల్లేకుండా గ్రావెల్ రవాణా చేస్తున్న అయిదు లారీలను శనివారం స్వాధీనం చేసుకున్నామని ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. ద్వారకాతిరుమల మండలం తక్కెళ్లపాడు నుంచి గణపవరం వైపు లారీలు వెళ్తున్నాయి. మార్గం మధ్యలోని చేబ్రోలు వద్ద వీఆర్వోలు లారీలు ఆపి తనిఖీ చేశారు. గ్రావెల్ రవాణా బిల్లులు లేకపోవడంతో.. వాటిని స్వాధీనం చేసుకుని చేబ్రోలు పోలీసులకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

నేర వార్తలు

యువతికి వన్‌స్టాప్ కేంద్రంలో ఆశ్రయం.. ఏలూరు నేరవార్తలు: కుటుంబ సభ్యులపై అలిగి ఇంట్లో నుంచి బయటకొచ్చేసిన యువతిని శక్తి బృందం పోలీసులు గుర్తించి వన్‌స్టాప్ కేంద్రంలో చేర్పించారు. వారి కథనం మేరకు.. భీమవరానికి చెందిన ఓ యువతి ఇంట్లో అలిగి శనివారం బయటకు వచ్చేశారు. కుటుంబ సభ్యులు అక్కడి పోలీసులను ఆశ్రయించారు. వారు అన్ని స్టేషన్లను అప్రమత్తం చేశారు. ఏలూరు మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు ఆదేశానుసారం శక్తి బృందం పోలీసులు కొత్త బస్టాండ్‌లో ఉన్న యువతిని కనిపెట్టి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాత్రికి వన్‌స్టాప్ కేంద్రంలో ఆశ్రయం కల్పించారు.

లారీని ఢీకొన్న బస్సు.. దెందులూరు: లారీని బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. విశాఖపట్నం నుంచి చెన్నైకి ప్రైవేటు ట్రావెల్ బస్సు వెళ్తోంది. మార్గం మధ్యలోని దెందులూరు పోలీసుస్టేషన్ పరిధి తిరుమల డెయిరీ వద్ద లారీని ఢీకొంది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని జాతీయ రహదారి భద్రతా సిబ్బంది ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

దైవ దర్శనానికెళ్తూ.. బాదంపూడి(ఉంగుటూరు): బాదంపూడి దత్తక్షేత్రం సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కాజాకు చెందిన ఏ.సాంబశివరావు, ఎం.రేవంత్ గంగాధర్‌రావు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. మార్గం మధ్యలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న రక్షణ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

పూలమాలల తొలగింపుపై కేసు.. పెదవేగి: 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుక్రవారం వంగూరు పంచాయతీ లక్ష్మీపురంలో పర్యటించారు. అక్కడ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆయన వెళ్లిపోయాక, గుర్తుతెలియని వ్యక్తులు పూలమాలలు తొలగించారు. సమాచారం అందుకున్న చింతమనేని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వంగూరు పంచాయతీ కార్యదర్శి బసవరాజు సాయిపవన్‌హర్షను ఆదేశించారు. ఆయన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జురాసిక్ వరల్డ్ రీబర్త్
బాలాజీ	ఓ భామ అయ్యో రామ
సత్యనారాయణ స్క్రీన్ 1	సూపర్‌మ్యాన్
సత్యనారాయణ స్క్రీన్ 2	మార్గన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	వర్జిన్ బాయ్స్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది 100
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కన్నప్ప
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తమ్ముడు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

బస్సులు రాక.. అవస్థలు తీరక

బస్టాండులో ప్రైవేట్ వాహనాల నిలుపుదల

ప్రయాణ ప్రాంగణంలో నిలిచిన వాహనాలు

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు ఆర్టీసీ బస్టాండ్.. ప్రైవేట్ వాహనాలతో నిండిపోతోంది. మండలంలోని సుమారు 15 గ్రామాల నుంచి రోజూ ప్రజలు పెదపాడు వస్తుంటారు. వారు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఇక్కడే నిరీక్షిస్తుంటారు. బస్సులు లోపలికి రాకపోవడంతో.. రహదారిపైనే గంటల తరబడి నిల్చోవాల్సి వస్తోంది. బస్టాండులో ప్రైవేటు వాహనాలు, ఆటోలను ఇష్టానుసారంగా నిలిపివేస్తుండటంతో సమస్య నెలకొంటోంది.

వివిధ కార్యక్రమాలకూ.. దీనికితోడు బస్టాండు ఆవరణను ప్రైవేటు కార్యక్రమాల వేదికగా వినియోగించుకుంటున్నారు. కొందరు నూతన ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఉంచి, వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారు. ఇక్కడి దుకాణాలను ఆర్టీసీ అధికారులు అద్దెకిచ్చారు. లీజు వసూలులో ఉన్నంత శ్రద్ధ మౌలిక వసతుల కల్పనలో చూపడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మరుగుదొడ్లు లేకపోవడంతో ఒకటికి, రెంటికి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రైవేటు వాహనాలు నిలపకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఏలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వాణి తెలిపారు.

ఘనంగా గురుపూజోత్సవం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదని, భారతీయ సంస్కృతిలో ఆయన్ను పూజించడం భాగమని రాష్ట్రీయ స్వయం సేవక్(ఆర్‌ఎస్‌ఎస్) జిల్లా ప్రచారక్ విశ్వనాథ్ అన్నారు. నారాయణపురం శ్రీనివాస రైతు భవనంలో శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు రమేశ్, వీర రాఘవులు, సత్యనారాయణ, దుర్గారావు, శోభారాణి, రోహిత్, సతీశ్ పాల్గొన్నారు.

(c) eenadu

పోలవరం

• పోలవరం • చింతలపూడి

హనుమకు పంచామృతాభిషేకాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం కావడంతో స్వామికి పంచామృతాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ. 2,36,100 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

పారిజాతగిరికి భక్తుల వెల్లువ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవారి క్షేత్రానికి శనివారం భక్తులు వెల్లువెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాలినడక భక్తులు వివిధ ప్రాంతాల నుంచి కొండపైకి విచ్చేస్తున్నారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. పూజా టికెట్లు, ప్రసాదాల విక్రయాలు, విరాళాల ద్వారా ఆలయానికి రూ. 92 వేల ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ? స్థానిక సీఎస్ఐ చర్చి వెనుక ప్రాంతంలో రెండు రోజులుగా తాగునీరు రావడం లేదు. - యశోద సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం
✔ నీటి సరఫరా పునరుద్ధరిస్తాం. - కేవీ రమణ, కమిషనర్
? పట్టణంలో బయనేరు నుంచి ఎన్టీఆర్‌నగర్ వరకు బైపాస్‌కు ఇరువైపులా చెత్తాచెదారం వేయడంతో డంపింగ్ యార్డులా మారింది. - శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం
✔ చెత్త తొలగించి శుభ్రం చేయిస్తాం. - కేవీ రమణ, కమిషనర్
చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? సీతానగరం ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఆకతాయిలు అల్లర్లు సృష్టిస్తున్నారు. ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. - సుధీర్, స్థానికుడు
✔ చర్యలు తీసుకుంటాం. - ఎస్సై, సతీశ్‌కుమార్
బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ? బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయం పక్కన అంతర్గత వీధి రహదారి చిన్నపాటి వర్షానికి కూడా బురదమయంగా ఉంది. దాటి వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంటుంది. - స్థానికులు
✔ చర్యలు తీసుకుంటాం. - దేవప్రియుడు, కార్యదర్శి

ముసురు లేకుండానే.. ముంపు భయం!

★ 16 గ్రామాలకు నిలిచిన రాకపోకలు ★ ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలింపు

వేలేరుపాడు, వేలేరుపాడు గ్రామీణ, కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు వరద భయం వీడలేదు. మూడు రోజులుగా క్రమేపీ పెరుగుతున్న గోదావరి వరద శనివారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం వద్ద 41.30 అడుగులకు చేరుకుంది. ఇప్పటికే ఎద్దువాగు వంతెన నీట మునిగి అవతలనున్న 16 గిరిజన గ్రామాలకు రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోగా, వేలాది కుటుంబాల వారు బాహ్య ప్రపంచానికి దూరంగా కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పొలాల్లోకి నీరు

రుద్రంకోట, రేపాకగొమ్ము, కన్నాయిగుట్ట, తిరుమలాపురం గ్రామాల సమీపంలోని పొలాల్లోకి నీరు చేరింది. రుద్రంకోట-వేలేరుపాడు, కన్నాయిగుట్ట-వేలేరుపాడు మధ్యనున్న పెద వాగు, మేళ్లవాగు వంతెనల కింద భారీగా నీరు నిలిచింది. వరద మరింత పెరిగితే ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. దీంతో రుద్రంకోట, రేపాకగొమ్ము ప్రజలు ముందుగానే ఇళ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు. పలువురు సమీపంలోని గుట్టపై తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గోదావరి పరివాహకంలోని లోతట్టు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు మునిగిపోయే అవకాశం ఉండటంతో కొయిదా, కట్కూరు పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాలకు జనరేటర్లు తరలించారు.

పడవపై ప్రయాణాలు కొనసాగిస్తున్న గిరిజనులు

కుక్కునూరు -దాచారం నడుమ పంట పొలాల్లో వరద

సహాయక చర్యల్లో అధికారులు

కుక్కునూరు మండలం గొమ్ముగూడెం, లచ్చిగూడెం వాసులను దాచారం ఆర్అండ్ఆర్ కాలనీకి, వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము గ్రామస్థులను జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి ఆర్అండ్ఆర్ కాలనీకి తరలించే ప్రక్రియ చేపట్టారు. వేలేరుపాడు మండలంలోని శివకాశీపురం, భూదేవిపేట గ్రామాల్లో పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. భోజన వసతి, తాగునీటి సౌకర్యం కల్పించారు. వరదలు, వర్షాలతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో, పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని గ్రామాలకు తరలించారు. కుక్కునూరు మండలంలో జడ్పీ సీఈవో శ్రీహరి, వేలేరుపాడు మండలంలో ఆర్డీవో వెంకటరమణ, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

కలిదిండిలో ప్రయాణికులతో మాట్లాడుతున్న షబ్నం

ప్రతి బస్టాండులో మౌలిక వసతులు

జిల్లా ప్రజా రవాణా అధికారి షబ్నం

కలిదిండి, న్యూస్‌టుడే: ప్రతి బస్టాండులోనూ ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అందుబాటులో ఉంచుతామని జిల్లా ప్రజా రవాణా అధికారి షబ్నం తెలిపారు. కలిదిండి, కైకలూరు, ముదినేపల్లి బస్టాండ్లను డిపో మేనేజర్ వాణి, పీఆర్వో నరసింహారావుతో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతిపై ఆరా తీశారు. మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించారు. ముదినేపల్లి బస్టాండులో ఈ సమస్య ఉందని గుర్తించామన్నారు. వెంటనే దీనిని పరిష్కరిస్తామని వివరించారు.

నిర్వాసితులతో మాట్లాడుతున్న రమణ

పునరావాస కాలనీలకు తరలాలి: ఆర్డీవో

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరికి వరద పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కాలనీలకు వెళ్లాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ కోరారు. శనివారం రేపాకగొమ్ము గ్రామస్థులతో ఆమె మాట్లాడారు. నిర్వాసితులు మాట్లాడుతూ.. కాలనీలకు సామాన్లు తరలించేందుకు అయ్యే ఖర్చులు ఇప్పించాలని కోరారు. పునరావాస కాలనీల్లో సరైన వసతులు లేవని గోడు వెళ్లబుచ్చారు. అనంతరం గోదావరి వరదల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరద సమస్యల నివారణపై ప్రత్యేక అధికార బృందాన్ని ఏర్పాటు చేశారు.

మత్తు పదార్థాల జోలికెళ్లొద్దు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సీఐ ధనరాజ్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ సమీప ఎస్టీ కళాశాల బాలుర వసతి గృహంలో శనివారం సంరక్షణ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వ్యసనాలకు బానిస కాకుండా మంచి విషయాలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

సమస్యలుంటే నేరుగా తెలియజేయండి: ఎమ్మెల్యే

చింతలపూడి, న్యూస్‌టుడే: వారంలో అయిదు రోజులు చింతలపూడి క్యాంప్ కార్యాలయంలోనే అందుబాటులో ఉంటానని ప్రజలు వారి సమస్యలు నేరుగా తెలియజేయవచ్చని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రజల నుంచి ఆయా సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

మహిళతో మాట్లాడుతున్న రోషన్‌కుమార్

● చింతలపూడి మండలం ముక్కంపాడుకు చెందిన తెదేపా నాయకుడు మానేపల్లి రాజారావు కుమారుడు విజయవాడలోని మణిపాల్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని, ప్రభుత్వం నుంచి సహాయం కావాలన్నా అందిస్తామన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించాలని తెదేపా మండలాధ్యక్షుడు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మొగపర్తి సోంబాబు కోరారు. బూసరాజుపల్లిలో తెదేపా క్యాంపు కార్యాలయంలో శనివారం నాయకులతో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 6, 7 క్లస్టర్లలో సుమారు ఏడు వేల గృహాలను సందర్శించి పథకాలను వివరించినట్లు పేర్కొన్నారు. తెలుసుకున్న సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యంత్రప్రగడ శ్రీనివాసరావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి గడ్డే అబ్బులు, గిరిజన సహకార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మడకం కన్నపరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోంబాబు

పేదల ఇళ్లకు పట్టాలివ్వాలని వినతి

టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: పేదల ఇళ్లకు పట్టాలివ్వాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.రవి మంత్రి నిమ్మల రామానాయుడిని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టి.నరసాపురం ఎర్రచెరువు కాలనీలో వంద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారికి ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేసింది. వీరిలో చాలామందికి ఇంటి పట్టాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కొంతమందికి తాత్కాలిక సర్వే చేసిన సరైన పత్రాలు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నిమ్మలకు సమస్య వివరిస్తున్న రవి

ఏలూరు రోడ్డు సత్వర నిర్మాణానికి విజ్ఞప్తి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం- ఏలూరు రోడ్డు సాధ్యమైనంత తొందరగా నిర్మాణం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌ను స్థానిక నాయకులు కోరారు. చింతలపూడిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యేను కలిశారు. జంగారెడ్డిగూడెం నుంచి తడికలపూడి వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని, సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సత్వరమే రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్, సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ, నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మహంకాళి రాంబాబు తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3.50లక్షల నిధులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంజూరు చేయించారు. ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెనికి చెందిన పెచ్చేటి వీరాంజనేయులు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడ క్యాపిటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. అతనికి అంత ఆర్థిక స్తోమత లేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే రూ. 3.50లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత పత్రాలను బాధితుడికి, ఆసుపత్రి సిబ్బందికి నాయకుల ద్వారా అందజేశారు.

పత్రాన్ని ఇస్తున్న తెదేపా నేత గౌరీశ్వరరావు

లక్కవరం.. చెత్త కలవరం!

జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారి వెంబడి డ్రెయిన్లలో మురుగు పారడం లేదని స్థానికులు వాపోతున్నారు. పూడిక తీయడంలో జాప్యం జరుగుతుందని చెబుతున్నారు. చెత్త కుప్పలు తొలగించడం లేదని, ఫలితంగా అటుగా వెళ్లాలంటే దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం గ్రామీణ

విద్యుత్తు సమస్యా.. పట్టించుకోరు

రాఘవాపురం విద్యుత్తు ఉపకేంద్రం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతులకు సంబంధించిన పరివర్తకాల్లోని రాగి తీగలను దుండగులు చోరీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సదరు రైతులు ఫిర్యాదు కూడా చేశారు. కానీ ఇప్పటివరకు రైతులకు పరివర్తకాలను విద్యుత్తు శాఖ అందజేయలేదు. సదరు రైతులు విద్యుత్తు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా.. పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. దీనికి తోడు అనధికార విద్యుత్తు కోతలతో రాఘవాపురం వాసులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. సమస్యలకు సంబంధించి ఏ పని కావాలన్నా సిబ్బంది కనీసం ఫోన్ లిఫ్ట్ చేయరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్థానిక ప్రజలు ఉపకేంద్రాన్ని ముట్టడించిన సందర్భాలు అనేకం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. - న్యూస్‌టుడే, చింతలపూడి

కట్టింది మొన్ననే.. కూలేది రేపోమాపో

నాసిరకంగా కల్వర్టు నిర్మాణం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం వద్ద ఎర్రకాలువ జలాశయం ఎడమ కాలువ నుంచి లక్కవరం వైపు పొలాలకు వెళ్లేందుకు నిర్మించిన కల్వర్టు (పైప్ యూపీ) పనులు నాసిరకంగా ఉన్నాయి. సుమారు నెల రోజుల కిందట రూ. 4.60 లక్షల వ్యయంతో నిర్మించిన కల్వర్టు లీకై నీరు వృథాగా పోతోంది. కల్వర్టు పనుల్లో నాణ్యత లోపం ప్రస్ఫుటమవుతోందని రైతులు పెదవి విరుస్తున్నారు.

కల్వర్టు నిర్మించక ముందు తూరలు ఏర్పాటు చేసి కాలువకు అనుసంధానించారు. ఫలితంగా

గతంలోనే మెరుగు

రైతులు ఇబ్బందులు పడేవారు. అయితే గత వరదల సమయంలో కాలువ ఉద్ధృతికి తూరలు పగిలి వందెకరాలకు పైగా ముంచెత్తేది. దీనికి శాశ్వత పరిష్కారానికి కల్వర్టు నిర్మించాలని రైతులు జలవనరుల అధికారులకు పలుమార్లు విన్నవించడంతో కార్యరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల్లో నీరు దిగువకు వెళ్లేలా కల్వర్టు అడుగు భాగంలో తూరలు ఏర్పాటు చేసి పైభాగాన పంట పొలాలకు నీరు వెళ్లేలా కల్వర్టు నిర్మించారు.

రక్షణ గోడల నుంచి లీకవుతున్న నీరు

అడుగున గొయ్యి పడి

కల్వర్టు గోడల నుంచి నీరు అధికంగా లీకవుతుండటంతో పాటు.. దాని అడుగున గొయ్యి పడి అధికమొత్తంలో నీరు పక్కనే గల పంట బోదెలో కలుస్తోంది. రక్షణ గోడలు సైతం బలహీనంగా ఉన్నాయని.. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. 'కల్వర్టును పరిశీలించి చర్యలు తీసుకుంటాం.' అని జలవనరుల శాఖ డీఈ సునీత తెలిపారు.

కొయ్యలగూడెం: బాధ్యతలు స్వీకరించిన సభ్యులు

నూతన కార్యవర్గం నియామకం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం శనివారం బాధ్యతలను స్వీకరించింది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎం.సత్యనారాయణ, కార్యదర్శిగా కె.రామచంద్రరావు, అసిస్టెంట్ గవర్నర్‌గా అయిలూరి విశ్వనాథ శర్మలతో రోటరీ జిల్లా గవర్నర్ కల్యాణచక్రవర్తి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాజీ అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం, ఎస్‌ఏ బాషా, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం శనివారం కొలువుదీరింది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పెనుమర్తి సురేశ్, ప్రవల్లిక ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలు వద్ద శనివారం రాత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. గవర్నర్ కల్యాణ చక్రవర్తి నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్వాసిత కాలనీ అభివృద్ధికి కమిటీ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి పునరావాస కాలనీ అభివృద్ధి కమిటీని ఆయా గ్రామ నిర్వాసితులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గిల్లాబత్తిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మిరియాల పుల్లారావు, కార్యదర్శి చింతపల్లి వీరబ్రహ్మం, ఉపకార్యదర్శి వి.సత్యనారాయణ, కోశాధికారి కొమ్మనేని మోహన్‌రావు ఎంపికయ్యారు. కాలనీకి వచ్చిన పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన నిర్వాసితులు ఏడాదికొకసారి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం ఎంపికైన కమిటీ ఏడాది పాటు సేవలందిస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు.

బెల్లం, సారా స్వాధీనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం పంతంగులగూడెంలో సారా తయారీ కేంద్రాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శనివారం తెలిపారు. దాడుల్లో దారావతు శిరీష అనే మహిళను అరెస్టు చేసి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 50 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశామన్నారు. ఆ మహిళకు బెల్లం సరఫరా చేసిన హాసవతు లక్ష్మి అనే మహిళను అరెస్టు చేసి ఆమె నుంచి 5 కేజీల బెల్లం, 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. చింతలపూడి కొత్త బస్టాండ్‌లో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో కల్లు దుకాణాలను తనిఖీ చేసి నాలుగు చోట్ల నమూనాలను సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

లారీని ఢీకొన్న బస్సు.. దెందులూరు: లారీని బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. విశాఖపట్నం నుంచి చెన్నైకి ప్రైవేటు ట్రావెల్ బస్సు వెళ్తోంది. మార్గం మధ్యలోని దెందులూరు పోలీసుస్టేషన్ పరిధి తిరుమల డెయిరీ వద్ద లారీని ఢీకొంది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని జాతీయ రహదారి భద్రతా సిబ్బంది ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

అవే గోడలు.. అదనపు హంగులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 112 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన జంగారెడ్డిగూడెం అటవీ రేంజి కార్యాలయం నేడు ఆధునిక రూపంతో నిత్య నూతనంగా తయారైంది. 1913లో కట్టిన ఈ కార్యాలయ భవనం పాడై శిథిల స్థితికి చేరింది. ఈ కార్యాలయాన్ని ఆంగ్లేయుల కాలంలో కట్టారు. కలపతో చేసిన పైకప్పు, రాతి గోడలతో దీని నిర్మాణం జరిగింది. చాలా ఏళ్లుగా పైకప్పు పూర్తిగా పాడై వర్షం కురవడంతో పాటు కలప కూడా పుచ్చడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడేవారు. అయినప్పటికీ పాత భవనాన్ని వదులుకోలేక అప్పట్లో అధికారులు పైకప్పును బరకాలతో కప్పి కాపాడుతూ వచ్చారు. ఈ వారసత్వ సంపదను కాపాడాలన్న సంకల్పంతో అటవీ రేంజి అధికారి వి.దుర్గాప్రసాద్‌బాబు చేసిన కృషి నెరవేరింది. కట్టడం పైకప్పు తొలగించి చిన్న చిన్న మార్పులు చేశారు. ఇందుకు సుమారు రూ.7లక్షల వరకు వ్యయం చేశారు. ఆధునికత కలబోసి మరమ్మతులు చేసి సుందరంగా తీర్చి దిద్దిన పురాతన భవనాన్ని ఇటీవల డీఎఫ్‌వో శుభం ప్రారంభించారు.

వ్యాధులు ప్రబలకుండా చూడాలి: డీఎంహెచ్‌వో

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ముంపు గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో జాన్ అమృతం వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం రేపాకగొమ్ములో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటికి ఫ్లోరిన్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా జ్వరాల సర్వే చేపట్టి నివేది అందించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్, మండల వైద్యాధికారి గణేశ్ పాల్గొన్నారు.

మందులు పరిశీలిస్తున్న జాన్ అమృతం

తాగునీరు సరఫరా చేయాలని ఆందోళన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రెడ్డిగణపవరం పంచాయతీ వీరభద్రపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో స్థానికులు శనివారం ఆందోళన చేశారు. మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ.. పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలన్నారు.

ఖాళీ బిందెలతో స్థానికుల నిరసన

మేధావుల చరిత్ర తెలుసుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రాచీన భారత దేశ చరిత్రలో మాల యోధులు, మేధావుల గొప్పదనం తెలుసుకోవాలని దళిత సాహిత్య పరిశోధక గ్రంథ రచయిత, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత అధికారి బొనిగల రామారావు అన్నారు. స్థానిక అశోక్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో భారత దేశ చరిత్రలో మాల యోధుల విశిష్టత, మాల మేధావుల పాత్రపై శనివారం కార్యశాల నిర్వహించారు. నేతల రమేశ్ అధ్యక్షత వహించారు.

మురుగు మయం.. వ్యాధుల భయం!

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మేడేపల్లి పంచాయతీ గొల్లగూడెం గిరిజనులు మురుగు సమస్యతో సతమతమవుతున్నారు. గ్రామంలోని వాడుక నీరు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలిచి మురుగు ఏర్పడుతోంది. ఫలితంగా తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందడంతో వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూరలు ఏర్పాటు చేసి మురుగునీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. 'మురుగు నీరు వెళ్లేందుకు తూరలు వేయిస్తాం' అని పంచాయతీ కార్యదర్శి పద్మజ తెలిపారు.

అడుగుకో గొయ్యి.. చూసి అడుగెయ్యి

మన్యం గ్రామాలకు ముఖద్వారంగా పేరుగాంచిన జంగారెడ్డిగూడెం నుంచి బుట్టాయగూడెం మార్గాన బూసరాజుపల్లి వరకు రహదారి దుస్థితి వాహన చోదకుల సహనానికి పరీక్షగా మారింది. అడుగడుగునా గోతులతో నిండి రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గోతుల్లో వర్షపు నీరు నిలిచి అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం ఈ రహదారి అభివృద్ధిని తీవ్ర నిర్లక్ష్యం చేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారి పునర్నిర్మాణం, అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కింద రెండు విభాగాలుగా రూ. 4.50 కోట్ల అంచనాలతో మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో మూడు నెలల కిందట పనులు చేపట్టారు. బూసరాజుపల్లి శివారు కొత్తసింగన్నపల్లి కాలనీ సమీపం నుంచి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు 5.8 కిలోమీటర్ల మేర తారు రోడ్డును నిర్మించాల్సి ఉంది. దెబ్బతిన్న పాత తారురోడ్డును తొలగించి, చదును చేసి మెటల్ పరిచే పనులు చేశారు. మిగిలిన పనులు దాదాపు నెలన్నర నుంచి అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాలు ఆటంకంగా మారాయని చెబుతున్నారు. పనులు చేసిన ప్రదేశాలు గోతులతో నిండి వర్షం కురిసినప్పుడు నీరు నిలుస్తోంది. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనచోదకులు కోరుతున్నారు. అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉందని, వాతావరణం అనుకూలించగానే పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని పంచాయతీరాజ్ మండల ఇన్‌ఛార్జి ఏఈ సత్యప్రకాశ్ తెలిపారు. - న్యూస్‌టుడే, బుట్టాయగూడెం

జన్మదిన శుభాకాంక్షలు
ఉమ్మడి ప.గో.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్
శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ గార్కి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

K.R.S.కృష్ణప్రసాద్ M.P.D.O జంగారెడ్డిగూడెం
K.కిరణ్‌కుమార్ M.P.D.O కొయ్యలగూడెం
Ch.శ్రీనివాసబాబు M.P.D.O పోలవరం
M.శ్రీహరి M.P.D.O వేలేరుపాడు
P.S.N.నరసింహారావు M.P.D.O కుక్కునూరు

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

శాకంబరిదేవిగా గంగానమ్మ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెదపాలపర్రు గ్రామ దేవత గంగానమ్మ అమ్మవారు శనివారం శాకంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు భుజంగ వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో అమ్మవారిని పలు రకాల కాయగూరలు, పుష్పాలతో అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సత్య సాయి భక్త బృందం ఆధ్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు.

రూ.10 లక్షల సాయం అందజేత

అత్యవసర వైద్యానికి ఎల్‌వోసీ అందిస్తున్న మంత్రి పార్థసారథి

చాట్రాయి, న్యూస్‌టుడే: అత్యవసర వైద్యానికి సహాయం కావాలని బొంత బ్రహ్మాజీ మంత్రి కొలుసు పార్థసారథిని కోరారు. హైదరాబాద్‌లో అత్యవసర చికిత్సలో ఉన్నారని తెలియడంతో వెంటనే పూర్తి వివరాలు తీసుకున్నారు. చికిత్సకు అవసరమైన రూ. 10 లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు మంత్రి శనివారం అందించారు. పేదలకు అత్యవసర వైద్యం డబ్బు లేని కారణంగా దూరం కాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పార్థసారథి తెలియజేశారు.

లోక కల్యాణార్థం కోటిదత్త హోమాలు

మండవల్లి, న్యూస్‌టుడే: గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో లోక కల్యాణార్థం లోకమాత దత్తక్షేత్రంలో రెండు రోజుల పాటు కోటిదత్త హోమాలను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి గురజాడ ఉదయ్‌శంకర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల చోటు చేసుకున్న యుద్ధ పరిణామాల నుంచి శాంతి నెలకొల్పేందుకే ఈ హోమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మరీ ముఖ్యంగా మనదేశంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సచ్చిదానంద స్వామి సంకల్పించారని తెలిపారు. అందుకే పెద్దఎత్తున వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సంపూర్ణ భగవద్గీత పారాయణం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో శనివారం సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించారు. భగవద్గీత శిక్షకురాలు మాడుగుల రమ్య మాట్లాడుతూ లోక కల్యాణం కోసం కోటి సంపూర్ణ భగవద్గీత మహా యజ్ఞం తలపెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నూజివీడు, మైలవరం, విజయవాడ, భీమవరం, సత్తుపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. 700 శ్లోకాలను చిన్నారులు కంఠస్థం చేసి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాలని కోరారు. శ్రీ గణపతి సచ్చిదానంద జన్మదినోత్సవం రోజున ఈ కార్యక్రమం ప్రారంభించామని కోటి సంపూర్ణ భగవద్గీత మహా యజ్ఞం విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

హనుమకు పంచామృతాభిషేకాలు

జంగారెడ్డి గూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామికి పంచామృతాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు.

ఆందోళన వద్దు.. అవకాశముంది

'అన్నదాత సుఖీభవ' నమోదుకు నేడే ఆఖరి రోజు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో పంటలు సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. నూజివీడు నియోజకవర్గంలో 45,620 మంది రైతులు ఉండగా, 26,852 మందికి సాయం అందనుంది. తుది జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ఉంచారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పలువురు రైతుల పేర్లు జాబితాలో కన్పించ లేదు. ఇటువంటి వారికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. జాబితాలో పేరు లేని వారు కారణం తెలుసుకుని సంబంధిత పత్రాలను అందిస్తే వ్యవసాయశాఖ సిబ్బంది వాటిని సరి చేస్తారు. వాట్సప్ ద్వారా తనిఖీ చేసుకునే అవకాశం కల్పించారు.

మండలం	రైతులు	అర్హులు	ఈకేవైసీ పెండింగ్	ఫిర్యాదులు
ఆగిరిపల్లి	12,500	1024	61	21
ముసునూరు	10,150	8313	27	69
నూజివీడు	13,120	9135	15	18
చాట్రాయి	9,850	8380	8	14
మొత్తం	45,620	26,852	111	122

కుటుంబంలో ఒకరికే మాత్రమే.. కుటుంబంలో ఒకరికే పథకం వర్తిస్తుంది. ఒకే కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉంటే వార్డు సచివాలయంలో కుటుంబ సర్వేలో వేరు చేయించుకోవాలి. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబరు తప్పుగా అనుసంధానం చేసి ఉంటే సంబంధిత రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి ఆధార్‌ను అనుసంధానం చేయించాలి. వెబ్‌ల్యాండ్‌లో ఆధార్, ఫోన్ నంబరు ఒక కాలేదని గుర్తించినా చనిపోయిన వారి భూమి మ్యుటేషన్ జరగకపోయినా, వెబ్‌ల్యాండ్ సంబంధించి కారణాలేమైనా ఉంటే తహసీల్దారుతో మాట్లాడి మార్చుకోవాలి. భూమి ఎక్కువగా ఉండి రికార్డుల్లో పది సెంట్ల కంటే తక్కువ ఉన్నా అనుమతించమని చెబుతున్నారు.

గతంలో ఆదాయ పన్ను చెల్లించినా.. ఆదాయపు పన్ను గతంలో చెల్లించి.. ఇప్పుడు ఆదాయం లేకపోయిన వారు అనర్హులుగానే ఉంటారు. వీరు ఆడిటర్‌ను సంప్రదించి ధ్రువపత్రం పొంది దీనిని వ్యవసాయశాఖ సిబ్బందికి అందిస్తే సరిపోతుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ఆరు దశల్లో వడపోత పూర్తయింది. ఏదైనా ఇబ్బంది తలెత్తితే వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కరిస్తారు. ఆయా మండలాల ఏవోలను సంప్రదించవచ్చు. **- ఎ.చాముండేశ్వరి, ఇన్‌ఛార్జి ఏడీఏ, నూజివీడు.**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	కైకలూరు	:73060 88555
ముసునూరు	:93983 81268	కలిదిండి	:90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? మండలంలోని రామవరం నుంచి దొడ్డిపట్ల వచ్చే ప్రధాన మార్గంలో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- కుమార్, రామవరం**

✔ సమస్య పరిష్కరిస్తాం. **- జీవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

స్పందనకు వందనం

వీధి దీపాల ఏర్పాటు..

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు రెండో వార్డులో పంచాయతీ వీధి దీపాలు వెలగక స్థానికులు అవస్థలు పడుతున్నారు. గ్రామస్థులు 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను తెలిపారు. ఈ నెల 10న కథన రూపంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ ఈవో వై.ప్రసాద్ స్పందించారు. వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులకు వీడిన గ్రహణం



ఈనాడు కథనానికి స్పందన

చాట్రాయి, న్యూస్‌టుడే: విస్సన్నపేట-వెలగలపల్లి(వీవీ రోడ్డు) రహదారిలో మంకొల్లు-పోలవరం నడుమ ఉన్న రహదారి మరమ్మతులకు ఎట్టకేలకు గ్రహణం వీడింది. రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినా పనులు చేయని తీరుపై మే 17న 'నిధులొచ్చినా... మరమ్మతులకు గ్రహణం' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో వర్షాకాలం వస్తే గోతుల్లో నీటితో వాహనాలు దిగబడి రోజుల తరబడి నిలిచిన ఘటనలున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నరసాపురం నుంచి మంకొల్లులో తమ్మిలేరు లాకుల వరకు సింగిల్ రోడ్డుగా ఉంది. గత వైకాపా పాలనలో నిర్వహణ నిధులు పైసా కూడా విదల్చక అధికారులు సైతం తాత్కాలిక పనులకు వెనుకాడారు. కూటమి పాలన వచ్చాక రూ.20 లక్షలు మంజూరు చేయగా ఇటీవలే పనులు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా వీవీ రోడ్డును త్వరలోనే విస్తరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ. 18 కోట్ల నిధులు ఇటీవలే మంజూరయ్యాయి. సాంకేతిక అనుమతులు త్వరలో రానున్నాయని ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు

కైకలూరు: కరపత్రం అందిస్తున్న మాల్యాద్రి, నాయకులు

కైకలూరు, ముదినేపల్లి, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో గడప దాటాలంటే భయపడిన సామాన్య ప్రజలు కూటమి పాలనలో స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు వీజేఎస్ మాల్యాద్రి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కైకలూరులోని పలు కాలనీల్లో తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను వివరించారు. బూత్ కన్వీనర్ వీరాబత్తిన సుధ, మాజీ సర్పంచి తెంటు నాగేశ్వరరావు, అద్దెపల్లి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో.. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు దావు నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని ఈడేపల్లిలో ఇంటింటికి వెళ్లి కూటమి పాలనపై అభిప్రాయాలను సేకరించారు. బండారు రంగరాజు, వెంకటఅప్పయ్య, నాగశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తోందని తెదేపా గ్రామ అధ్యక్షుడు కాటేపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ముసునూరు మండలం చెక్కపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

కలిదిండిలో ప్రయాణికులతో మాట్లాడుతున్న షబ్నం

ప్రతి బస్టాండులో మౌలిక వసతులు

జిల్లా ప్రజా రవాణా అధికారి షబ్నం

కలిదిండి, న్యూస్‌టుడే: ప్రతి బస్టాండులోనూ ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అందుబాటులో ఉంచుతామని జిల్లా ప్రజా రవాణా అధికారి షబ్నం తెలిపారు. కలిదిండి, కైకలూరు, ముదినేపల్లి బస్టాండ్లను డిపో మేనేజర్ వాణి, పీఆర్వో నరసింహారావుతో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతిపై ఆరా తీశారు. మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించారు. ముదినేపల్లి బస్టాండులో ఈ సమస్య ఉందని గుర్తించామన్నారు. వెంటనే దీనిని పరిష్కరిస్తామని వివరించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రత, మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ప్రజా రవాణాశాఖాధికారిణి ఎస్‌కె షబ్నం అన్నారు. ముదినేపల్లి ఆర్టీసీ బస్టాండును శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండులో మరుగుదొడ్లు ట్యాంకులు నిండిపోయి దుర్వాసన వస్తున్నాయని మాజీ సర్పంచి భూపతి రవీంద్ర తెలుపగా వెంటనే ట్యాంకులను శుభ్రపరిచి మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు. బస్టాండులో నీటి కుళాయి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజరు వాణికి సూచించారు.

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

సత్కరిస్తున్న కూటమి నేతలు, గ్రామస్థులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెదపాలపర్రు వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా బొప్పన నాగవెంకట నరసింహారావు, సభ్యులుగా అడుసుమిల్లి సుకుమార్, పల్లపోతు వెంకట నాగ వరప్రసాద్‌లు బాధ్యతలు చేపట్టారు. మండల తెదేపా అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, సర్పంచి గంటా రాజేశ్, వల్లభనేని శివాజీ తదితరులు నూతన కమిటీని సత్కరించి అభినందనలు తెలియజేశారు.

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మండవ ఫౌండేషన్, నూజివీడు సీడ్స్ గ్రూప్, పీ4 సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. గుండె, ఎముకలు, నరాలు, నేత్ర, దంత, స్త్రీ సమస్యలు, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించి ఉచిత సలహాలు, సూచనలు అందజేస్తారు. రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, కంటి, దంత పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పంటల బీమా పథకం ఖరీఫ్ 2025ను ప్రభుత్వం అమలు చేస్తోందని నూజివీడు ఇన్‌ఛార్జి ఏడీఏ ఎ.చాముండేశ్వరి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకం ఐసీఐసీఐ లాంబార్డ్ కంపెనీ వారిచే అమలవుతోందన్నారు. కౌలు రైతులు సహా అందరూ వినియోగించుకోవాలన్నారు. పీఎంఎఫ్‌బీవైలో వరి పంటను గ్రామ యూనిట్‌గా, మినుమును జిల్లా యూనిట్‌గా , రీస్ట్రక్చర్డ్ వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీం(ఆర్ డబ్ల్యూబీసీఐఎస్) పథకం కింద పత్తి, నిమ్మ పంటలను బీమా చేయించుకోవాలని కోరారు. వరికి ఎకరాకు రైతు రూ.850, పత్తికి రూ.1900, నిమ్మకు రూ.2,500 ఆగస్టు 15లోపు, మినుముకు జులై 31లోపు చెల్లించాలన్నారు. వివరాలకు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

స్వచ్ఛందంగా మరమ్మతులు

కైకలూరు, న్యూస్‌టుడే: వింజరం గ్రామపంచాయతీ పరిధిలోని శాలీలపేట గ్రామస్థులు ఆదర్శంగా నిలిచారు. వింజరం నుంచి తమ గ్రామానికి చేరుకునే రోడ్డు కొన్నేళ్లుగా అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా దట్టమైన పిచ్చి మొక్కలతో భయంకరంగా మారడంతో రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. సమస్య పరిష్కరించే వరకు ఇబ్బందులు తప్పవని భావించిన గ్రామస్థులు ఐక్యతతో ముందుకు కదిలారు. గ్రామం నుంచి స్వచ్ఛందంగా రూ. 30 వేలు సేకరించి పొక్లెయిన్ సాయంతో పిచ్చి మొక్కలను తొలగించారు. గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు నిర్వహించారు. గ్రామ పెద్దలకు, మహిళలు, యువత తోడై సమస్యను పరిష్కరించుకోవడంతో వీరి స్ఫూర్తిని పలువురు అభినందించారు.

పంట కాలువలో తూడు తొలగింపు

మూలలంక, భాస్కరరావుపేట(కలిదిండి), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పంట కాలువలు వ్యర్థాలతో పూడుకుపోయాయని, కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నీటి సంఘాల ఆధ్వర్యంలో వాటిని బాగు చేయిస్తున్నట్లు డీసీ ఛైర్మన్ ముద్దం భోగేశ్వరరావు తెలిపారు. భాస్కరరావుపేట - మూలలంక పరిధిలోని పంట కాలువలో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనులు శనివారం ప్రారంభించారు. పూడిక వల్ల నీటి సరఫరాలో వేగం మందగించిందన్నారు. దీనివల్ల శివారు గ్రామాల మంచినీటి చెరువులు నింపుకోవడానికి కష్టంగా ఉందని చెప్పారు. పూడిక తీతతో తాగునీటితో పాటు సాగు నీరు సమృద్ధిగా అందుతుందని వివరించారు. నీటి సంఘం అధ్యక్షుడు పెన్మత్స సూర్యనారాయణరాజు, రైతులు పాల్గొన్నారు.

చాట్రాయి, న్యూస్‌టుడే: తమ్మిలేరు జలాశయం కుడి కాలువకు నీరు విడుదల చేసినా తూడు పెరగడంతో ప్రవహించడం లేదు. రైతులు తమ ఇబ్బందులను నీటి సంఘ అధ్యక్షుడు యర్రా రమేశ్, తెదేపా నాయకుడు మరిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకు వచ్చారు. వారు సొంత నిధులతో కూలీలను ఏర్పాటు చేసి శనివారం కిలో మీటరు మేరకు తూడు తొలగించారు. దీంతో నీరు పొలాలకు చేరేందుకు అనువుగా మారింది. పోలవరం, చాట్రాయి, మర్లపాలెం గ్రామాల పరిధిలో సుమారు 3 వేల ఎకరాలకు తమ్మిలేరు నీరు చేరేందుకు అవకాశమేర్పడింది. నాయకులు యర్రా ప్రసాద్, బిలిగుది జయరాజు తదితరులు పనులను పర్యవేక్షణ చేశారు.

దాడి ఘటనపై కేసు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై ముదినేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పెదగొన్నూరుకు చెందిన బత్తుల వెంకటరామారావు ఈ నెల 6న సాయంత్రం గ్రామంలోని తన వ్యవసాయ పొలంలోకి పశువులు రాకుండా కాపలాగా ఉన్నారు. ఈ క్రమంలో శ్రవణం రామకృష్ణ, సతీశ్ అనే వ్యక్తులు పొలం వద్దకు వచ్చి సరిహద్దు విషయంలో గొడవ పెట్టుకుని రామారావుపై కర్రలతో దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేర్చగా శనివారం రామారావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

రహదారికి కోత.. చోదకులకు వాత

కలిదిండి - కైకలూరు మార్గంలో ఇలా..

కలిదిండి, న్యూస్‌టుడే : రూ.కోట్లు వెచ్చించి కొత్త రోడ్లు వేస్తున్నారు. కానీ వాటి సంరక్షణ పట్టించుకోవడం లేదు. ఫలితంగా రహదారులు తొందరగా పాడైపోతున్నాయి. కలిదిండి - ఆరుతెగలపాడు మార్గంలోని తారు రోడ్డుకు రెండు పక్కలా మార్జిన్లలో రబ్బీస్ వేయలేదు. దీంతో వర్షాలకు గుంతలు పడిపోతున్నాయి. వాటిలో వాన నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో క్రమంగా రహదారి కోతకు గురవుతుంది. దీనికితోడు ఓ భారీ వాహనం.. ఇంకో వాహనాన్ని దాటుకుని వెళ్లే ప్రయత్నంలో రోడ్డు మార్జిన్ దిగాల్సి వస్తోంది. కొన్నిసార్లు ప్రమాదాలు జరిగి వాహన చోదకులు గాయాలపాలవుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ డీఈ అనిల్‌కుమార్ స్పందిస్తూ.. సమస్య ఉన్న చోట్ల రోడ్ల మార్జిన్లలో నిర్మాణ వ్యర్థాలు పోసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వ్యర్థాలు రోడ్డు చెంత.. పశువులతో తంటా

ఆర్టీసీ బస్టాండు వద్ద చెత్తను తినేందుకు రహదారిపై తిష్ఠవేసి ఇలా..

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రధాన రోడ్డుపై చెత్త వ్యర్థాలు తినేందుకు వస్తున్న పశువులతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. కైకలూరు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ప్రధాన రోడ్డు మార్గంపై అనేక మంది చెత్త, వ్యర్థాలను డంప్ చేస్తున్నారు. దీనికి తోడు ఉదయం గృహాల నుంచి సేకరించిన చెత్తంతా పారిశుద్ధ్య కార్మికులు ఇదే ప్రదేశంలో కుప్పగా వేసి.. అనంతరం చెత్త ట్రాక్టర్లలో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. కొన్నేళ్లుగా ఇదే తంతు కొనసాగుతుండటంతో పదుల సంఖ్యలో పశువులు వ్యర్థాలను తినేందుకు ఇక్కడ తిష్ఠ వేస్తున్నాయి. ఉదయం సమయంలో వీటి సంఖ్య అధికంగా ఉండటంతో పాదచారులు, వాహనదారులు, విద్యార్థులు ఇటుగా వెళ్లేందుకు తంటాలు పడుతున్నారు.

రాకపోకలకు ఇక్కట్లు కొన్ని పశువులు రోడ్డుపై బైఠాయించడంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. పశువుల మధ్య వైరం వచ్చిన సమయంలో వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పలు శాఖల కార్యాలయాలు ఇదే మార్గంలో ఉండటంతో ఇటుగా వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక చుట్టు పక్కల దుకాణదారులు, నివాసితులకు ఇది మరో డంపింగ్ యార్డుగా మారింది. వేలాది మందితో రద్దీగా ఉండే ప్రదేశంలో నిత్యం దుర్గంధం వెదజల్లడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా చెత్త ఇక్కడ డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ ఈవో వై.ప్రసాద్‌ను సంప్రదించగా.. ఉదయం సమయంలో పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్త వ్యర్థాలు మరో ప్రదేశంలో వేసి డంపింగ్ యార్డుకు తరలించేలా చూస్తామని తెలిపారు. రహదారుల వెంబడి చెత్త వేస్తే అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.

కల్లులో కల్తీ ఉంటే సొసైటీ రద్దు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కల్తీ కల్లు విక్రయిస్తే ఆ సొసైటీ గుర్తింపును రద్దు చేస్తామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మస్తానయ్య తెలిపారు. శనివారం నూజివీడు ఎక్సైజ్ కార్యాలయంలో కల్లు గీత కార్మిక సొసైటీలతో సమావేశం నిర్వహించారు. కల్లులో ఎటువంటి మత్తు పదార్థాలను కలప కూడదని స్పష్టం చేశారు. సొసైటీలో కార్డుల అవసరం ఉంటే తనకు తెలపాలని కోరారు. కల్లు నమూనాలు తీసి కాకినాడ కెమికల్ ఆఫీస్‌కు పంపుతామని పేర్కొన్నారు. ఏవైనా తేడాలుంటే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

తొమ్మిది మేకల మృతితో కలకలం

మందులు వేస్తున్న పశువైద్య సిబ్బంది

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అంతుచిక్కని వింత వ్యాధితో 9 మేకలు మృతి చెందిన వార్త ఆగిరిపల్లి మండలంలో శనివారం కలకలం సృష్టించింది. వడ్లమాను గ్రామానికి చెందిన పాడి రైతు సాధం స్వామి మేకల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. ఆయనకు 30 మేకలు ఉన్నాయి. గురువారం నుంచి శనివారం మధ్యలో 9 మేకలు మృతి చెందాయి. దాంతో కలవరం చెందిన స్వామి పశువైద్య సిబ్బందికి తెలపడంతో వారు వెళ్లి పరిశీలించినా మేకల మృతికి కారణం తెలియరాలేదు. ఎంపీటీసీ సభ్యుడు రానిమేకల సత్యనారాయణ, సర్పంచి జల సూత్రం లక్ష్మీకుమారి, వంశీకృష్ణలకు తన సమస్యను తెలిపాడు. వారు పశు వైద్యాధికారి సీహెచ్ హనుమంతరావుతో మాట్లాడారు. ఆయన పశుసంవర్ధక శాఖ ఏడీ కె.నరసింహారావుతో కలిసి ఆ మేకలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీసీపీ(కాప్రైన్ ప్లూరో న్యూమోనియా) వ్యాధి లక్షణాలు గుర్తించామని, ఇది మేకల్లో వచ్చే తీవ్రమైన శ్వాసకోస వ్యాధి అని తెలిపారు. వ్యాధి నిర్ధారణ కోసం నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపామని, మిగిలిన వాటికి చికిత్సను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, చికిత్స అందిస్తున్నామని స్పష్టం చేశారు.

మైదానంలా 'తమ్మిలేరు' జలాశయం

చాట్రాయి, న్యూస్‌టుడే: తమ్మిలేరు జలాశయంలో నీరు జాడ లేక పచ్చని గడ్డితో మైదానంలా మారింది. ఖరీఫ్ సీజన్‌లో నీటితో కళకళలాడేది. ఎండల తీవ్రతతో ఉన్న కొద్దిపాటి నీరు ఆవిరైంది. చిన్నపాటి వర్షాలతో జలాశయంలో భూమిపై పచ్చని గడ్డి మొలక రావడంతో మూగ జీవాల ఆహారానికి అనువైన ప్రదేశంగా మారింది. సమీపంలోనే మిగిలిన నీరు అందుబాటులో ఉండటంతో కాపరులు ఇక్కడ జీవాలను వదిలి వెళ్లి సాయంత్రానికి వచ్చి వాటిని తీసుకువెళ్తున్నారు.

జ్వరాల వ్యాప్తికి దోమలే కారణం

చాట్రాయి, న్యూస్‌టుడే: జ్వరాలు వ్యాప్తికి దోమలే కారణమని, వీటి నిర్మూలనతోనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని వైద్య ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్ సోమశేఖర్ తెలిపారు. కొత్తగూడెం గ్రామంలో శనివారం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సిబ్బంది ఇంటింటా పర్యటిస్తూ నీరు నిల్వ చేయకుండా చూడాలని కోరారు. ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	**తమ్ముడు**
సత్యనారాయణ మినీ	**ఓ భామ అయ్యో రామ**
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	**సూపర్ మ్యాన్**
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	**ది 100**
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	**కన్నప్ప**
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	**తమ్ముడు**
కైకలూరు: విజయలక్ష్మి జీ3	**తమ్ముడు**
మాగంటి సినిమాస్	**మార్గన్**
శ్రీవెంకటరమణ సినిమాస్	**జురాసిక్ వరల్డ్ రీబర్త్**
ముదినేపల్లి: పూర్ణిమ	**తమ్ముడు**

వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వృద్ధురాలి అంత్యక్రియలకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి, వైద్యుడు అంబుల మనోజ్ ఆర్థిక చేయూతనిచ్చారు. ముదినేపల్లికి చెందిన సేలం సంజీవమ్మ(80) అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. సంజీవమ్మ దహన సంస్కారాలకు రూ.5 వేలు ఆమె కుటుంబ సభ్యులకు అందించారు.

భూమి ఆరోగ్యానికి రైతే వైద్యుడు

● అధిక ఎరువులు ముప్పే ● నేలల్లో సేంద్రియ కర్బనాన్ని పెంచాలి

మండవల్లి, న్యూస్‌టుడే: రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే.. భూమి ఆరోగ్యంగా.. పైర్లు చక్కగా ఎదగాలంటే సాగు భూమి సారవంతంగా ఉండాలి. రైతులు పలు కారణాలతో పంట భూముల్లో మోతాదుకు మించి రసాయన ఎరువులు వేస్తున్నారు. సంప్రదాయ ఎరువులైన పశువుల పెంట, వానపాముల ఎరువును చాలా తక్కువగా వాడుతున్నారు. దీంతో పంట భూములు క్రమంగా చౌడుబారి పోతున్నాయి. రెండేళ్ల క్రితం మండవల్లి మండలం లింగాల గ్రామంలో అధిక మోతాదులో ఎరువులను వినియోగించడం వల్ల వరి పొలం పాలుపోసుకుండా నిరుపయోగంగా మారింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రెండు సార్లు పరిశీలించి మోతాదుకు మించి ఎరువులు వాడటమే కారణమని తేల్చారు.

30 వేల ఎకరాలో వరి సాగు.. నియోజకవర్గంల్లో 30 వేల ఎకరాల వరకు వరిసాగు సాగవుతోంది. చాలావరకు భూముల్లో సూక్ష్మ ధాతువుల లోపం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీనివల్ల పంటలు దిగుబడిలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. వ్యవసాయాధికారులు నేలల్లో సేంద్రియ విధానంలో కర్బనాన్ని పెంచాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

మితిమీరి వాడకం .. భాస్వరం, నత్రజని, పొటాష్ తదితర ఎరువులను మోతాదుకు మించి వాడుతున్నారు. భాస్వరం, పొటాష్ ఎరువులు మొక్కల అవసరాలకు మించి ఉంటే భూమి క్రమంగా చౌడుబారిపోతుంది. భూమిలోని సహజ సూక్ష్మ పోషకాలను వేరు వ్యవస్థ మొక్కలకు అందించలేదు.

సారం పెంచాలి.. పశువులు, వానపాముల ఎరువుల వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు. సేంద్రియ సాగుపై రైతుల్లో అవగాహన పెంచుతున్నాం. ప్రతి రైతుకు భూసార పరీక్ష కార్డుతో పాటు వాడాల్సిన సేంద్రియ ఎరువుల వివరాలను ఇస్తున్నాం. **- వెంకటమణి, వ్యవసాయ శాఖ ఏడీ, మండవల్లి**

మేధావుల చరిత్ర తెలుసుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రాచీన భారత దేశ చరిత్రలో మాలయోధులు, మేధావుల గొప్పదనం తెలుసుకోవాలని దళిత సాహిత్య పరిశోధక గ్రంథ రచయిత, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత అధికారి బొనిగల రామారావు అన్నారు. స్థానిక అశోక్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో భారతదేశ చరిత్రలో మాల యోధుల విశిష్టత, మాల మేధావుల పాత్రపై శనివారం కార్యశాల నిర్వహించారు. నేతల రమేశ్ అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ. . చారిత్రక ఆధారాలు, పురాతన గ్రంథాల్లోని పలు అంశాలను వివరించారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఐకాస ఛైర్మన్ చాగంటి సంజీవ్, మాజీ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, నాయకులు ప్రసాద్, సంతోశ్‌కుమార్, నాగేంద్రకుమార్, ఆనందశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

పొదుపుగా గొంతు తడుపుకోవాల్సిందే!

పెదలంకలో తాగునీటికి ఇక్కట్లు

మరమ్మతులకు నోచుకోని ఫిల్టరు బెడ్లు

పెదలంక(కలిదిండి), న్యూస్‌టుడే : ఉప్పుటేరుకు ఆనుకుని ఉన్న పెదలంకను తాగునీటి సమస్య పట్టి పీడిస్తోంది. దీని పరిష్కారానికి గతంలో చేసిన ప్రయత్నాలు సఫలం కాకపోవడంతో ఇక్కట్లు తీరడం లేదు. ఇక్కడి ప్రజలు శుద్ధ జలం తాగాలంటే చాలా అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

విస్తీర్ణం సరిపోక.. పెదలంకలో పెదపుట్లపూడి, పల్లెపాలెం, ఎస్సీ కాలనీ, అప్పారావుపేట ఉప గ్రామాలు ఉన్నాయి. సుమారు 8వేల మంది జనాభా ఉన్నారు. వీరందరికీ కలిపి కేవలం ఐదు ఎకరాల విస్తీర్ణంలో మంచినీటి చెరువు ఉంది. పెదలంక ప్రధాన గ్రామంలో ఒకటి, పెదపుట్లపూడిలో ఒకటి, మిగిలిన ఉప గ్రామాలకు కలిపి మరో ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయి. ఫిల్టర్ బెడ్‌లు మరమ్మతులకు గురయ్యాయి. చెరువు విస్తీర్ణం తక్కువగా ఉండటంతో రోజు విడిచి రోజు తాగు నీరు విడుదల చేస్తున్నారు. దీంతో పొదుపుగా గొంతు తడుపుకోవాల్సి వస్తోంది.

విరాళాలతో భూమి సేకరణ

జనాభాకు తగినంత మేర మంచినీటి చెరువు విస్తీర్ణం లేకపోవడం వల్ల ఎద్దడి సమస్య ఎదుర్కొంటున్నాం. దీనిని ప్రత్యామ్నాయంగా గ్రామస్థులంతా విరాళాలు సేకరించి 9 ఎకరాల భూమి కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాం. స్థల సేకరణ పనిలో ఉన్నాం. **- ముద్దం భోగేశ్వరరావు, డీసీ ఛైర్మన్**

(c) eenadu

మానసిక ఒత్తిడి.. కాలుష్యంతో సంతానలేమి

రాష్ట్ర స్థాయి సదస్సులో వైద్య నిపుణులు

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ(ఏపీసీవోజీ) 10వ రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్-2025 కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్ఎంసీ ఆడిటోరియంలో శనివారం కొనసాగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా డీఎంఈ డా.నరసింహం, గౌరవ అతిథులుగా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి ప్రసంగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1400 మంది గైనకాలజిస్టులు, మెడికల్ పీజీలు హాజరయ్యారు. మొదటి రోజు లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ శస్త్రచికిత్సల గురించి స్థానిక జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రముఖ వైద్యనిపుణులు వివరించారు. రెండో రోజు రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 15 మంది మాట్లాడుతూ మహిళలు, పురుషుల్లో సంతాన లేమి సమస్య ఈ రోజుల్లో ఎక్కువగా ఉందని, ఒత్తిడి, కాలుష్యం తదితరాలు అందుకు కారణమన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్లను నియంత్రించే పద్ధతులను తెలియజేశారు. మన రాష్ట్రంలో ఇలాంటి సదస్సు 2003లో జరిగిందని, మళ్లీ 22 ఏళ్ల తరవాత కాకినాడలో జరగడం గొప్ప విషయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డా.అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గీతశ్రీ, ఛైర్‌పర్సన్ డా.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కో ఛైర్‌పర్సన్‌లు డా.ఎ.సత్యవతి డా.రవికుమార్, కోశాధికారి డా.లక్ష్మీకిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సైంటిఫిక్ డా.ఉషశ్రీ, డా.కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న డీఎంఈ డా.నరసింహం

సదస్సుకు హాజరైన వైద్యనిపుణులు

రేపు కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు రాలేనివారు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు దాఖలు చేయవచ్చని సూచించారు. వీటిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని, వీటి స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించారని, 1100 కాల్‌సెంటర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

త్వరలో ఉప్పాడలో కేంద్ర బృందం పర్యటన

ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఉప్పాడ చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసి వారి జీవనోపాధిని పెంచేందుకు చేస్తున్న కృషికి త్వరలో మంచి ఫలితాలు వస్తాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కాకినాడ కార్యాలయంలో ఎంపీ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ కొత్తపల్లి మండలం, ఉప్పాడ తదితర గ్రామాల్లో చేనేతరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను ఆదుకునేందుకు జాతీయ చేనేత అభివృద్ధి మండలి నిధులు సుమారు రూ.15 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయగా, కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్‌ను వ్యక్తిగతంగా నిధుల కోసం గత కొన్ని నెలలుగా అభ్యర్థిస్తున్నా. త్వరలో చెల్లిస్తా కేంద్రం పరిశీలిస్తున్న వీవర్స్ సర్వీస్ సెంటర్ జోనల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సాంకేతిక కమిటీ ఉప్పాడలో పర్యటించి నివేదిక సేకరించి నివేదిక అందించిన తర్వాత కేంద్రప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కమిటీ ఉప్పాడలో పర్యటిస్తుందని, నివేదిక ఆధారంగా కేంద్రప్రభుత్వం రూ.12 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు మంజూరు చేస్తాయని ఎంపీ తెలిపారు.

బినామీల దారుణాలు..!

సహకారశాఖలో దస్త్రాల కంప్యూటరీకరణతో వెలుగులోకి

ఈనాడు, కాకినాడ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్‌లు) బినామీల మోసాలు రూ.వందల కోట్లు దాటేశాయి. రికార్డుల్లో రైతుల పేరున రుణాలు ఇచ్చినట్లు రాయడం.. ఆ సొమ్మును సహకార సంఘాల పాలకులు, సిబ్బంది మింగేయడం వంటివి వెలుగు చూస్తున్నాయి. కిర్లంపూడి, గండేపల్లి సంఘాల్లో బినామీల అక్రమాలు వెలుగు చూసిన విషయం తెలిసిందే. మిగతా సంఘాల్లోనూ ఈ తరహా అవకతవకలు జరిగినా రికార్డుల దిద్దుబాట్లతో గుట్టు బయటపడనీయలేదు. సంఘాల్లో దస్త్రాలన్నింటినీ కంప్యూటరీకరణ చేసిన తర్వాత తాజాగా మరికొన్ని చోట్ల స్వాహా పర్వాన్ని గుర్తించారు. యు.కొత్తపల్లి మండలం ఇసుకపల్లి సంఘంపై విచారణ మొదలు పెట్టారు. ఇప్పుడు ఏలేశ్వరం సంఘంలో అక్రమాలను తేల్చేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇవన్నీ తేలితే గత వైకాపా ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న వ్యవహారాలు బయటపడే అవకాశముందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ఆప్కాబ్ నుంచి రుణాలను తెచ్చి వాటిని పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందిస్తుంటుంది. వాటిలో స్వల్ప, దీర్ఘకాలిక రుణాలుంటాయి. ఆయా సంఘాలు తిరిగి వసూలు చేసి డీసీసీబీకి జమ చేస్తుండాలి. సహకారశాఖ పూర్తిగా నేతల పెత్తనంలో ఉండడంతో కొందరు సొమ్ము దారిమళ్లించిన ఉదంతాలు ఉన్నాయి. కిర్లంపూడి, గండేపల్లిలో రూ.126 కోట్లు ఇలానే పక్కదారి పట్టించారు. బినామీ రుణాలతో సంఘాలను ముంచేయడంతో వాటికి అప్పులిచ్చిన డీసీసీబీ ఇప్పుడు రూ.350 కోట్లకు పైగా నష్టాలను మూటగట్టుకుంది. ఇందుకు బాధ్యులైనవారిని గుర్తించినా వారి నుంచి రికవరీలు జరగడంలేదు.

ఏలేశ్వరం సహకార సంఘ కార్యాలయం

ఏలేశ్వరంపై విచారణకు తొలగిన అడ్డంకి..

ఏలేశ్వరం సహకార సంఘంపై 51 విచారణకు అడ్డంకి తొలగిపోయింది. ఇదివరకు జారీ చేసిన స్టే ఉత్తర్వులను సహకారశాఖ కమిషనర్ ఇటీవల రద్దుచేశారు. దీంతో బినామీ రుణాల వ్యవహారాన్ని వెలికితీయడానికి సహకారశాఖ సన్నద్ధమవుతోంది. పీఏసీఎస్‌ల రికార్డులు కంప్యూటరీకరణ చేసినప్పుడు చాలావరకు రుణాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఓ రైతుకు రూ.10 వేల రుణం చేతిలో పెడితే రికార్డుల్లో రూ.లక్ష రాసుకున్నారు. మిగతా రూ.90 వేలు పక్కదారి పట్టించారు. వందల సంఖ్యలో ఇలా రైతుల పేరున బినామీ రుణాలు వాడుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. కొంత మంది రైతులు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘంపై విచారణకు నిర్ణయించారు. అలా చేస్తే రైతులు ఇబ్బందులు పడతారని కొందరు ప్రజాప్రతినిధులు ఓ నేత ప్రోద్బలంతో స్టే తీసుకువచ్చి ఇన్నాళ్లు అడుగు ముందుకుపడనీయకుండా చేశారు. ఇప్పటికే డీసీసీబీ రూ.వందల కోట్ల నష్టాల్లో ఉందని.. చాలావరకు లెక్కలు తేలడంలేదని.. ఈ సంఘం విచారణ జరిపితే కొంత స్పష్టత వస్తుందని ఉన్నతాధికారులు వివరించడంతో ఎట్టకేలకు స్టే తొలగించారు. జిల్లా సహకార అధికారితో త్వరలోనే విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

శ్రావణమాసంలో 5 వేల గృహ ప్రవేశాలు

సమీక్షలోత పీడీ సత్యనారాయణ, హాజరైన ఇంజినీర్లు, లేబర్ ఏజెన్సీల ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో వచ్చే శ్రావణ మాసంలో 5 వేల గృహ ప్రవేశాలు చేసేందుకు నిర్మాణాలు సిద్ధం చేయాలని హౌసింగ్ పీడీ సత్యనారాయణ ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఆయన ఇంజినీర్లు, లేబర్ ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. శ్రావణ మాసంలో లక్షల గృహ ప్రవేశాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని, దీనికి అనుగుణంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పీఎంఏవై-1 కింద మంజూరైన 11 వేల ఇళ్లకుగాను 6,225 గృహ నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఈ నెల 24 నాటికి వివిధ దశల్లో ఉన్న 1,795 ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. స్లాబ్ దశలో ఉన్న 925 ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. కాకినాడ, జగ్గంపేట డివిజన్ల పరిధిలో అసిస్టెంట్ ఇంజినీర్ల వారీగా లక్ష్యాలు నిర్దేశించామని, వీటిని పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆప్షన్-3 కింద గృహ నిర్మాణాలు చేపట్టిన లేబర్ ఏజెన్సీలు నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు సాయం కింద ఒక్కో ఇంటికి రూ.50 వేలు, రూ.75 వేల చొప్పున జిల్లాలో 2,725 మందికి రూ.5.91 కోట్లు జమ చేసిందన్నారు. అదనపు సాయంతో లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాస్, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.300 కోట్లతో రైల్వే పై వంతెనలకు ప్రతిపాదనలు

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.300 కోట్లతో సామర్లకోట, జి.మేడపాడులో రైల్వే పై వంతెనలు పి.బి.దేవంలో అండర్‌పాస్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పూర్తయినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోటలో ఎమ్మెల్యేను శనివారం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ సుందర్ సేన్, జూనియర్ ఇంజినీర్ షాజహన్ కలిసి వంతెన నిర్మాణ ప్రతిపాదనలు వివరించారు. వాటిని అంగీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ప్రధానిమోదీ బుల్లెట్ ట్రైన్లు ప్రవేశపెడుతున్నారని, వాటి రాకపోకలకు రైల్వే గేట్లు ఉండటానికి అవకాశం లేదన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట, పెద్దాపురం హద్దులో, జి.మేడపాడులో 3 ప్రధాన రైల్వే గేట్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం స్థానిక బళ్లమార్కెట్ నుంచి 5 తూముల వరకు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామన్నారు. జి.మేడపాడులో గ్రామ శివారు నుంచి, పి.బి.దేవంలో వంతెన నిర్మాణానికి అవకాశం లేక పోవటంతో అండర్‌పాస్ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సామర్లకోటలో రూ.36 కోట్లు, పెద్దాపురంలో రూ.36 కోట్లతో పాత తాగునీటి పైపులైన్ల మార్పు నూతన పైపులైన్ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఏడాది కాలంలో అనేక గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు, 10 ట్యాంకులు కట్టించామని చెప్పారు. అనంతరం స్థానిక నీలమ్మ చెరువు గట్టు వద్ద నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కౌన్సిలర్ బలుసు వాసు, అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, యర్రంశెట్టి చిన్ని, జగదీష్ మోహన్ పాల్గొన్నారు.

రైల్వే అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పంపా జలాశయం గేట్ల పరిస్థితిపై ఆరా

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా జలాశయం గేట్ల ప్రస్తుత పరిస్థితిపై జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆరా తీశారు. జలాశయానికి కొత్త గేట్లు అమర్చడానికి ప్రభుత్వం రూ.3.36 కోట్లు కేటాయించింది. ఖరీఫ్ ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని భావించినా అధికారులు తాత్సారం చేశారు. టెండర్ల ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. గేట్లు మరమ్మతులు భావించినా నీటినిల్వలు పెరగడంతో ఆ పనులు జరగలేదు. దీంతో గేట్ల పరిస్థితి ప్రమాదకరంగా తయారైంది. నీటి నిల్వలు పెరిగి ప్రవాహం ఎక్కువైతే 4వ నంబరు గేటు మరింత ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోతుంది. ఈనెల 7న 'ఈనాడు'లో 'పంపా జలాశయానికి గేట్ల బెంగ' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై వివరణ ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను కలెక్టర్ కోరారు. దీనిపై ఈఈ శేషగిరి రావు టెండర్లు ఖరారైన పలు కారణాలతో పనులు ప్రారంభం కాలేదని వివరణ ఇచ్చారు. గేట్లు మరమ్మతులు చేయాలని పనులు ప్రారంభించినా నీటినిల్వలు పెరగడంతో చేపట్టలేకపోయామన్నారు. నీటి నిల్వలు తగ్గిన తర్వాత పనులు చేయాలని భావించినా ఖరీఫ్‌కు తగినంత నీరు అందదని రైతులు అభ్యంతరం తెలిపారన్నారు. ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు.

పంపా జలాశయానికి గేట్ల బెంగ
ఈ నెల 7న ప్రచురితమైన కథనం

ఈనాడు కథనానికి స్పందన

చోదకా.. చరవాణి ఆపాలిక

ఆదివారం ప్రత్యేకం

■ రాజమహేంద్రవరం కోటిలింగాల పేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి రాముర్తి భార్య, ఇద్దరు పిల్లలను ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని చరవాణిలో మాట్లాడుతూ వెళ్తున్నారు. దేవీచౌక్ దాటుతుండగా వాహనాల గందరగోళం నడుమ అదుపు తప్పి కిందపడిపోయారు. భార్య చేయి విరిగిపోగా చిన్నారులకు గాయాలయ్యాయి. వారం క్రితం ఈ ఘటన జరిగింది.

■ కాకినాడకు చెందిన యువకుడు చరవాణి మాట్లాడుతూ బైక్‌పై పిఠాపురం వెళ్తుండగా నాగమల్లితోట కూడలి వద్ద ఎదురుగా వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

చరవాణి.. ఇప్పుడు అందరి చేతిలోనే వజ్రాయుధం. ఉద్యోగ, వ్యాపార ఇతర అంశాలు, ఎంటర్‌టైన్‌మెంట్ దీనిలోనే చక్కబెట్టడం వరకు బాగానే ఉన్నా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడిపేటప్పుడు సైతం ఫోన్‌లో మాట్లాడుతున్నారు. తమతోపాటు ఎదుటివారినీ ప్రమాదంలోకి నెడుతున్నారు.

ప్రమాదాలతోపాటు పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు

కాకినాడలో ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

ఏకాగ్రత కోల్పోయి..

ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు పెద్దాపురం, సామర్లకోట, తుని, రామచంద్రపురం, అమలాపురం రోడ్లలో వాహనాల తాకిడి ఎక్కువ. రద్దీలో సైతం చరవాణి మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై వెళ్తున్నవారి సంఖ్య ఈ ప్రాంతాల్లో అధికంగా ఉన్నట్లు రవాణాశాఖ అధికారుల దృష్టికి వచ్చింది. చోదకులు ఏకాగ్రత కోల్పోయి ఎదురుగా వస్తున్నవారిని గుర్తించలేక ఢీకొడుతున్నారు. కుటుంబ సభ్యులతో వెళ్తున్నప్పుడు కూడా ఫోన్ సంభాషణ సాగిస్తుండటం ఆందోళనకరం.

రూ.10 వేల జరిమానా

చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపితే భారీ జరిమానా ఉంటుంది. తొలిసారి దొరికితే రూ.1500, రెండోసారి అదే వాహనంతో పట్టుబడితే రూ.10 వేల జరిమానా విధిస్తున్నామని రవాణా, పోలీసు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత సైతం ఎప్పుడు పట్టుబడినా ఇంతే మొత్తం కట్టాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలో గతయేడాది 2652 కేసులు నమోదుచేశారు. ఈ ఏడాది జూన్ వరకు 759 కేసులు నమోదుచేసి రూ.8.76 లక్షలు వసూలుచేశారు.

స్పాండిలోసిస్ సమస్యలు

సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో సర్వైకల్ స్పాండిలోసిస్(మెడ భాగంలోని వెన్నుపూసలలో వచ్చే సమస్య) వస్తుంది. నొప్పి తీవ్రతరమై ఏ పనీ చేయలేని స్థితికి వెళ్లిపోతారు. సాధారణంగా మానవ నైజం ప్రకారం ఎడమ వైపునకు మెడ వాల్చి ఫోన్ మాట్లాడతారు. అప్పుడు ఎడమవైపు నరాలపై తీవ్ర ఒత్తిడి పడి న్యూరో సంబంధిత ఇబ్బందులు ఎదురవుతాయి. ఎడమచేయి 80 శాతం, కుడిచేయి 20 శాతం తిమ్మిర్లు వచ్చి లాగడం వంటి ఇబ్బంది పెరుగుతోంది.

- డాక్టర్ చంద్రశేఖర్, హెచ్‌వోడీ.. ఎముకలు, కీళ్ల వైద్యవిభాగం, రాజమహేంద్రవరం జీజీహెచ్

జీవితం కంటే ముఖ్యంకాదు..

ఎంత ముఖ్యమైన ఫోన్‌కాల్ వచ్చినా మన జీవితం, కుటుంబం కంటే ఏదీ ముఖ్యం కాదు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు వస్తే రోడ్డుపక్కన ఆపి మాట్లాడటం లేదా గమ్యస్థానం వెళ్లాక చూసుకోవడం మేలు. అనేక విధాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మార్పు రావడం లేదు. పోలీసులను చూసి ఫోన్ జేబులో పెట్టుకోవడం.. దాటేశాక మళ్లీ తీసి మాట్లాడడం కనిపిస్తోంది. ఎవరికి వారు తమ కుటుంబాలను గుర్తుచేసుకుని మార్పు సాధించాలి.

- అబ్దుల్ నబీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, రాజమహేంద్రవరం

కాకినాడ ఆర్ఎంసీ విద్యార్థినులపై వేధింపుల కేసులో..

న్యాయమూర్తి ఎదుట నిందితుల హాజరు

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పారా మెడికల్ విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన కేసుల్లో అందిన ఫిర్యాదులతో ఒకటో పట్టణ పోలీసులు జీజీహెచ్‌లో పనిచేసే నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లపై రెండు కేసులు, రెండో పట్టణ పోలీసులు ఒక కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. నిందితులు కల్యాణచక్రవర్తి, జిమ్మి రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌లను అరెస్ట్‌చేసి విచారించారు. తదుపరి చర్యల నిమిత్తం శనివారం రాత్రి బాలాజీచెరువు వద్దనున్న జడ్జి క్వార్టర్స్‌కు తీసుకెళ్లి సంబంధిత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామని సీఐ నాగుదుర్గారావు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. వేధింపులకు గురైన విద్యార్థిని ఫిర్యాదుతో అదనంగా 9 ఆఫ్ రెడ్‌విత్ ఎన్ పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఒకటో పట్టణ స్టేషన్‌లో కేసుకు సంబంధించి నిందితులకు బెయిల్ వచ్చినట్లు సమాచారం. అయితే రెండో పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులను సంప్రదించేందుకు ప్రయత్నించగా వారి నుంచి స్పందన లేదు.

23న బాలాత్రిపురసుందరికి శాకంబరి అలంకరణ

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 23న బాలాత్రిపురసుందరి అమ్మవారికి శాకంబరి అలంకరణ నిర్వహిస్తామని ఈవో నీలకంఠం తెలిపారు. మాసశివరాత్రి సందర్భంగా ఏటా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అలంకరణ చేస్తున్నామన్నారు. స్థానిక నూకాలమ్మ ఆలయం నుంచి బాలాత్రిసుర సుందరి అమ్మవారికి చీర-సారె సమర్పించడం, లక్ష పసుపుకొమ్ములతో పూజ ఉంటుందన్నారు. అలంకరణకు భక్తులు ముందుగా కాయగూరలు, పండ్లు భీమేశ్వరస్వామి ఆలయానికి అందజేయాలని.. చీర- సారె, గాజులు, మిఠాయిలు నూకాలమ్మ ఆలయానికి తీసుకురావాలని ప్రతినిధులు కోరారు.

జల కాలుష్యం.. శుద్ధితో పరిష్కారం

పిఠాపురం, నిడదవోలులో కొత్తగా ప్లాంట్లు

ఈనాడు, కాకినాడ: పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవల కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ పథకం ద్వారా రూ.82 కోట్లతో మురుగు శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. తాజాగా పిఠాపురంలో రెండు, నిడదవోలులో ఒక ప్లాంట్ నిర్మిస్తారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.21.45 కోట్లతో ప్లాంట్లు నిర్మిస్తారు. తద్వారా రోజూ 13 మిలియన్ లీటర్ల (ఎంఎల్‌డీ) మురుగునీటిని శుద్ధి చేయనున్నారు. ఈ మేరకు గుత్తేదారుల ఎంపికకు కసరత్తు మొదలైంది.

నగరాలు, పట్టణాల్లో రోజూ లక్షల లీటర్ల మురుగు ఉత్పన్నమవుతోంది. ఇదంతా శుద్ధి కాకుండానే జలవనరుల్లో కలిసిపోతోంది. దీంతో నీటి కాలుష్యం జరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వైకాపా హయంలో ఆర్థిక సంఘం నిధులతో మురుగు శుద్ధి చేయాలని భావించినా భారీ మొత్తంలో ఖర్చుచేయాల్సి ఉండడంతో వెనుకడుగు వేశారు. కూటమి సర్కారు వచ్చాక వాటిని పట్టాలెక్కించేందుకు చొరవ చూపింది. పిఠాపురంలో 4.2 ఎంఎల్‌డీ, 3 ఎంఎల్‌డీ చొప్పున రెండు చోట్ల.. నిడదవోలులో 5.8 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఒక చోట ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. ప్రభుత్వ భూములను ఇప్పటికే గుర్తించారు. వీటి నిర్మాణానికి ఎంపికచేసిన గుత్తేదారులే పట్టణాల నుంచి మురుగునీటిని ప్లాంట్‌కు తరలించే మార్గంతో పాటు డిజైన్లు, రెండేళ్ల పాటు నిర్వహణ చూసుకోవాల్సి ఉంటుంది.

పంట కాలువల్లో కలిసిపోతూ..

పిఠాపురం పురపాలక సంఘం పరిధిలో సుమారు 55 వేల మంది జనాభా ఉన్నారు. నివాస గృహాల నుంచి వెలువడే వ్యర్థ జలాలన్నీ కాలువల నుంచి ఏలేరు, పీబీసీ పంట కాలువల్లో కలిసిపోతున్నాయి. కొన్నిప్రాంతాల్లో మురుగు నిలిచి దుర్గంధం రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో 50 వేల జనాభా ఉన్నారు. ఈ పట్టణంలోని వ్యర్థాలన్నీ మాలకూడు చెరువులో కలుస్తున్నాయి. కొన్ని వార్డుల నుంచి ఆర్వేపాడు చానల్ ద్వారా పశ్చిమ డెల్టా పంట కాలువల్లోకి కలవడంతో ఆ జలాలన్నీ కలుషితమవుతున్నాయి. ఎస్టీపీలు అందుబాటులోకి వస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

ఎరువులొచ్చాయ్.. రైతన్నా..!

- అదనంగా జిల్లాకు 11,825 టన్నుల కేటాయింపు
- కాకినాడ రేవుకు చేరిన 7,045 టన్నుల డీఏపీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ సీజన్ పనులు ఊపందుకున్నాయి. డెల్టా ప్రాంతాలైన పెదపూడి, కాజులూరు, కరప, సామర్లకోట, తాళ్లరేవు మండలాలు, మెట్ట ప్రాంతంలోని గండేపల్లి మండలంలో ఇప్పటికే 10 వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. కొన్ని మండలాల్లో 80 వేల ఎకరాల్లో నాట్లు వేసేందుకు సరిపడా నారుమడులు సిద్ధం చేశారు. రానున్న పది రోజుల్లో పెద్ద ఎత్తున నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గోదావరికి వరద పోటెత్తిన నేపథ్యంలో పీబీసీ, సుబ్బారెడ్డిసాగర్, పుష్కర కాలువల ద్వారా అవసరమైన సాగునీరు లభ్యమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఏలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసినా, తగినంత అందుబాటులో లేక నారుమడులకు ఇబ్బంది ఉన్నా. . నీటి కొరత తీరే అవకాశం ఉంది. రానున్న పది రోజుల వ్యవధిలో వరి నాట్లు మరింత ఊపందుకుంటాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల నుంచి సెప్టెంబరు వరకు ఎరువుల అవసరం ఎక్కువగా ఉండనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 3 లక్షల టన్నుల ఎరువులు సిద్ధం చేసింది. కాకినాడ జిల్లాకు ఇప్పటికే ఇక్కడ అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలకు అదనంగా మరో 11,825 టన్నులు కేటాయించింది. ఇప్పటికే 7,045 టన్నుల డీఏపీతో వెసల్ కాకినాడ సముద్ర రేవుకు చేరింది. వీలైనంత త్వరగా 11,825 టన్నుల ఎరువులతోపాటు 7,045 టన్నుల డీఏపీ అందుబాటులోకి రానుంది. జిల్లాలో ఏప్రిల్ నాటికి మార్క్‌ఫెడ్ వద్ద 19,375 టన్నుల యూరియా, డీఏపీ, ఎంవోపీ, కాంప్లెక్స్, ఎస్ఎస్‌పీ ఎరువుల నిల్వలు ఉండగా, 16,836 టన్నులు జిల్లాకు వచ్చింది. 36,211 టన్నుల ఎరువులకుగాను ఇప్పటికి 10,672 టన్నులు రైతులకు విక్రయించారు. ప్రస్తుతం 25,539 టన్నులు అందుబాటులో ఉంది. తాజాగా జిల్లాకు కేటాయించిన 11,825 టన్నులతో కలిపి మొత్తం 37,364 టన్నుల ఎరువులు అందుబాటులోకి రానున్నాయి. దీనికి అదనంగా 7,045 టన్నుల డీఏపీ కాకినాడ రేవు నుంచి సరఫరా చేయనున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారుల సమన్వయంతో వీటిని అవసరమైనచోట రైతులకు అందుబాటులో ఉంచేలా కార్యాచరణ అమలు చేస్తారు.

మార్క్‌ఫెడ్ గోదాములో నిల్వలు

జిల్లాకు అదనపు కేటాయింపులు ఇలా..

ఎరువు	టన్నులు
యూరియా	5,330
డీఏపీ	2,700
ఎంవోపీ	590
కాంప్లెక్స్	2,117
ఎస్ఎస్‌పీ	1,088

మరిన్ని రైతుసేవా కేంద్రాలకు సరఫరా

వ్యవసాయశాఖ ఎక్స్‌అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడిత రాజశేఖర్, డైరెక్టర్ డిల్లీరావు శనివారం అమరావతి నుంచి కలెక్టర్ షాన్‌మోహన్, జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, మార్క్‌ఫెడ్ డీఎం మంజులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాగు పరిస్థితిపై ఆరా తీశారు. ఎరువుల అవసరతను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో తగినంత మేర నిల్వలు అందుబాటులోకి తెచ్చామని, కాకినాడ జిల్లాకు అదనపు కేటాయింపులు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని పీఏసీఎస్‌లతోపాటు అన్ని రైతుసేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) లోనూ ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా అధికారులు కోరారు. కొన్ని ఆర్ఎస్‌కేలకు కేటాయింపులు చేశారని, జిల్లాలోని అన్నింటికీ ఇవ్వాలని కోరారు. ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

TECHNICIANS WANTED
Sri Lalitha Enterprises Industries Pvt Ltd.,
Peddapuram (LALITHA BRAND RICE) invites applications for the following posts for WORKSHOP & GARRAGE.
FITTERS,WELDERS, TINKERS, TURNERS, HELPERS
Interested candidates may please walk in for personal interview at the following address
SRI LALITHA ENTERPRISES INDUSTRIES PVT LTD.,
VALUTHIMMAPURAM ROAD, PEDDAPURAM

ఇక బరువు సమస్య కాదు
సురక్షితమైన వెయిట్ లాస్ సర్జరీ ద్వారా ఊబకాయాన్ని దూరం చేసుకోండి
అధిక బరువు వలన గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, ఎముకల బలహీనత, నిద్రలేమి, క్యాన్సర్, సంతానలేమి & లివర్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువ

Dr. Nitin Rimmalapudi
Metabolic & Bariatric Surgeon
గోదావరి జిల్లాల్లో పూర్తి స్థాయి వెయిట్ లాస్ సర్జరీలు చేస్తున్న ఏకైక హాస్పిటల్
APEX HOSPITALS
METABOLIC & WEIGHT LOSS CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి Ph: 93922 92200

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

బంగారం, వెండి బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును (స్పాట్ క్యాష్). పట్టు చీరలు కూడా కొనబడును. ✆ 89190 21190.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

రాజమండ్రిలో మీకు నచ్చిన విధంగా మీ స్థలములో రెసిడెన్షియల్/ కమర్షియల్ బిల్డింగ్స్ వాస్తు ప్రకారం ప్లాన్‌తో కట్టించి ఇవ్వబడును. పాత ఇళ్లు డిస్మ్యాంటిల్ చేసి రెన్నోవేషన్ చేయబడును. (ఇంజినీర్స్ పర్యవేక్షణలో) సంప్ర: 93469 71133.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY 2.67 లక్షలు సబ్సిడి శ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేసుకోబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్లు/అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact: 9901344969 (Whatsapp).

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 94928 13554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J. శ్రీనివాస్- 9966666659.

REAL ESTATE

GENERAL

ROYAL PALMS
Luxury Villas AMALAPURAM

Simplex Villa Starting from 65 Lakhs
10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ
89784 81095
73306 87487

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకి చేర్చి 323 చ||గ||లు, 800 చ||గ||ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కాకినాడ, పరిసర ప్రాంతాలలో DTCP & KUADA లేఔట్ ఇంటిస్థలాలు, న్యూ ఇండిపెండెంట్ హౌసెస్ East, West, South, North అమ్మబడును. Cell: 73965 03102.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft, East facing with Car Parking. Flat for Sale. Ph : 9848102255, 9441782185.

Kakinada, Gandhinagarలో 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

★★★కాకినాడలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 45 లక్షలకే ★GGH దగ్గరలో (KAUDA) గజము 11500 ★సామర్లకోటలో 12,900 ★అన్నవరం దగ్గర గజము 3,800/- (EMI) కలదు. ★97044 25384 ★

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్‌మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నీచర్/ With out ఫర్నీచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

KKD, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు బికేర్ ప్రక్కన, డో.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). Cont: 89853 22233, 93973 22233.

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

KAKINADA RURAL

గ్రూప్‌హౌస్ ఐదు ఫ్లాట్స్ మాత్రమే (Each 1000 sft) కాకినాడ, మాధవపట్నం 32 లక్షలు మాత్రమే. కార్ పార్కింగ్‌తో సంప్ర: ✆ 77025 79893, 99488 81553.

RAJAMAHENDRAVARAM CITY

3BHK Flat 1650 Sft. Only 48 L, E/N Face Ready to Occupy Main Road, Grandi vari Street, Rajahmundry Central City 1 BHK 16 L & 2 BHK 36 L also Available Rjy City Limits. Cal Ragas 93462 36485.

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాదాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యుపై ✆ 91111 77556, 94991 19499.

★★★రాజమండ్రిలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలకే (Ready to Move) ★ కొవ్వూరులో 12,900 ★ బొమ్మూరులో 15,999 ★దివాన్ చెరువులో 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

FLATS FOR SALE
రాజమండ్రి, A.V.A.రోడ్డు, వెంకటేశ్వర నగర్, మహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, Oxygen Towers పక్కన, SUKSHETRA PARK LANE అపార్ట్‌మెంట్‌లో E/F - 1640 SFT & N/F 2210 SFT అమ్మకం.
98497 25111
99597 17556

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

స్థలాలు మరియు కొత్త 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
కోరుకొండ to జంబూపట్నం రోడ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో 496 చ||గ||ల 2 Plots (స్థలాలు) మరియు RJY కోరుకొండ రోడ్‌లో రాజా థియేటర్ దగ్గర Shell Petrol Bunk పక్కన కొత్తగా నిర్మించిన East & West 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
Contact
93481 84218

RAJAMAHENDRAVARAM RURAL

Rjy-కొంతమూరు, Opp: SBI ఆఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

FLATS FOR SALE

2 BHK ఫ్లాట్స్, 1000 చ.అ. ఈస్ట్, వెస్ట్ ఫేస్‌లలో ఎటాచ్ బాత్‌రూమ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. 100% వాస్తు, లోన్ సౌకర్యం కలదు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి 500 మీ., శ్రీ చైతన్య ఉమెన్స్ కాలేజీకి 200 మీ. దూరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
D.No.104-3-109/1, చెన్నకేశవనగర్, మోరంపూడి, HP పెట్రోల్ బంక్ ప్రక్కన, హుకుంపేట పంచాయతీ, రాజమండ్రి.
సెల్: 93955 99499, 93955 57822

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

3 BHK East facing flat in 1st floor of Heritage Classic with car parking in St No 3, Jayasree Gardens, AV Apparao Road. Mob: 7013983818.

కొవ్వూరు, గౌతమీనగర్‌లో గోదావరి Viewతో నార్త్ ఫేసింగ్ 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 74168 03633, వెజిటేరియన్స్‌కు మాత్రమే.

2 BHK రీసేల్ Flat గేటెడ్ కమ్యూనిటీ, 24x7 సెక్యూరిటీ, సీసీ కెమెరా సర్వేలైన్స్, గుడి, పార్క్, క్లబ్‌హౌస్, వైడ్ రోడ్స్, గ్రీనరీ, చక్కని వాతావరణం, అతి తక్కువ ధరలో, GSL వెనుక Rjy. ✆ 91004 44555.

రాజమండ్రి వెంకటేశ్వరనగర్‌లో వాకర్స్ పార్క్ "Daffodil" అపార్ట్‌మెంట్‌నందు 2nd ఫ్లోర్ వెస్ట్ ఫేసింగ్ 1500 sft 3 B/R, ఫ్లాట్ నెం.301, వేలం ద్వారా అమ్మబడును. Cell: 97010 66300, 95051 64690.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

KAKINADA CITY

50 చ||గజాలు, ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకంనకు కలదు. G+1 ఫ్లోర్, ఈస్ట్ ఫేసింగ్, పింకెవారివీధి, నాళంవారిదొడ్డి, కాకినాడ. ✆ 9290294694, 8008254820.

కాకినాడ, వి.యస్.లక్ష్మి కాలేజ్ ప్రక్క రోడ్‌లో 180 గజాల్లో G+2 బిల్డింగ్ (నెలకు 35,000/- అద్దె వస్తుంది.) అమ్మకమునకు కలదు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 93902 46166.

కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ వీధి సమీపంలో పెనుమూడి వారి వీధిలో, ఉత్తరం ఫేసింగ్ 174 చ||గ|| స్థలంలో ఇండివిడ్యువల్ హౌస్, గవర్నమెంట్ రేటుకే అమ్మకమునకు కలదు. Cont: 98497 14898.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గజాలు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకంనకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

Kkd (R), కొవ్వాడ సెంటర్ దగ్గర, 115 చ||గ|| N/F & 135 చ||గ|| E/F ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ||గ||ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

PITAPURAM

గొల్లప్రోలులో మాధురి విద్యాలయ స్కూల్ రోడ్డు, NH-216 దగ్గరలో 139 చ||గజాల్లో డాబా, పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Cont: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

RJY, నారాయణపురం బూరుగుచెట్టు దగ్గరలో 250 చ||గ||ల 3 BHK (G+1) ఇండివిడ్యువల్ న్యూ బిల్డింగ్ (South Facing) అమ్మకమునకు కలదు. Ready to Occupy. ✆ 97005 44119.

112 చ||గ||లలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ||గ|| S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్య పేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ||గ||ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

ప్రశాంతమైన వాతావరణంలో డూప్లెక్స్ విల్లా అమ్మకం. 3BHK, 2Halls, ధర: 1 కోటి, ఫారెస్ట్ ఆఫీస్ ప్రక్కన, Opp: HB కాలనీ, రాజమండ్రి. ✆ 9494488294.

RJY, KLM దగ్గరలో E/F, 240 చ||గ|| గల 4 పోర్షన్ల ఇల్లు అమ్మకమునకు కలదు. Contact Cell: 99486 51432.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ||గ||ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్ రామస్వామిపేటలో E/F 183 చ||గ|| స్థలాలు 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్. సెల్: 98480 73190.

GENERAL

బిల్డింగ్ అమ్మకం

రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగ్గరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు.నో బ్రోకర్స్.
98498 02981

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ||గ||లో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్డ్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకావారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ||గ||) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

రాజమండ్రి-ఆనందనగర్ E/F, 110 గజాల డూప్లెక్స్ బిల్డింగ్ అమ్మకం. కొంతమూరు, కళ్యాణ్‌నగర్‌లో N/F 175 గజాల బిల్డింగ్ & పరిమినగర్‌లో S/F 150 గజాల బిల్డింగ్ అమ్మకం కలవు. ✆ 90144 68992.

రాజమండ్రి స్టేడియంరోడ్, కోటక్ మహేంద్ర బ్యాంక్ అనుకున్న వీధిలో రోడ్డుకు వెనుక భాగంలో 65 చ||గ||ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్ హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ||లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE

KAKINADA RURAL

కాకినాడ దగ్గర చొల్లంగిపేట, జి.వేమవరం పరిధిలో చినజీయర్‌స్వామి ఆశ్రమం వద్ద వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర భైర్రాజు ఫౌండేషన్ వీధిలో సిమెంట్ రోడ్ వేసిన నార్త్ ఫేసింగ్ 13 సెంట్లు భూమి అమ్మకంనకు కలదు. సంప్ర : 9949945588.

GENERAL

9 Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

LAND FOR SALE
155 cents
Coconut garden adjacent to the road available for sale / development in Amalapuram with clear title. Location is within 2 km from the center. Brokers r nt preferred. Interested parties cn contact on mobile no 9248080485 between 7 am to 9 am or 6 pm to 9 pm

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ|| గ|| విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామర్రు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామర్రుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్ల తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

లాలా చెరువు, ఆఫీసర్స్ కాలనీ దగ్గర 300 చదరపు గజాల భూమి. ఫోన్ నంబర్ 8520041579.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ||గ|| స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ఒక చిన్న వ్యవసాయ భూమి రూ.4,56,000/- తక్షణ రిజిస్ట్రేషన్ ద్వారా భూమి కొనుగోలు చేసి తరతరాల ఆదాయం పొందండి. వివరాల కొరకు ✆ 789 539 1234.

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

33.50 ఎకరముల ఫామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామా, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

హంసవరం, రైల్వేస్టేషన్ దగ్గరలో 30 సెంట్లు ఫామ్‌ల్యాండ్ అమ్మకము మరియు కాకినాడ, APSP ఎదురుగా, తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 99121 30247.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధి)లో సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ||గ|| స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

కాకినాడ, రమణయ్యపేట BSNL ఆఫీసు దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ స్థలం 165 చ||గ|| అమ్మకం లేదా బిల్డింగ్ కట్టి ఇవ్వబడును. ✆ 70133 53851, 98485 16769.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కూడా అప్రూవ్డ్ లేఅవుట్ తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి 150 నుండి 180 చ||గ||లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

పాత ఇల్లు, 314 చ||గ|| S/W, శ్రీరామనగర్, భానుగుడి, టౌన్ స్టేషన్ ఎదురుగా అమ్మకానికి. ✆ 76800 59009, 93902 29118.

KAKINADA RURAL

Residential Plot for sale 165 sq.yds - Brindavan gardens, Karapa, Kakinada. Contact: 9908026999

W/F 205 Sq.Yds 28' X 65' vacant plot on 33' road in Nagarjuna nagar (near Bank Colony) Valasapakala - Rs. 30K/S.y. Contact: 9705833318

Kakinada, Turangi Highway facing Layout Guda approved Plot for Sale. Walkable distance from mainroad. 5 min journey from Jagannaikpur Bridge. Plot size 160 sq yards, West facing. Cont: 888 555 3986.

Land Owner's Plots for Sale in a Kauda Layout, Chitrada, Kakinada. 2 plots will be sold with a huge discount. All facing plots available. ✆98482 77247.

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ||గ|| ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, రామేశ్వరం నుండి మాధవపట్నం వెళ్లే రోడ్ దుర్గమ్మ గుడి వెనుక 100 అ||ల దూరంలో 133 చ||గ||లు E/F నాన్ లేఅవుట్ స్థలము అమ్మకమునకు కలదు. వివరములకు సెల్: 99591 77741.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్డ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ||ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ|| గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

కాకినాడలో పండూరు నందు జనచైతన్య హౌసింగ్ బోర్డులో సాయిశంకర్ DTP లేఅవుట్‌లో 260 ప్లాట్ నెంబర్ గల 194 చ||గ|| WF స్థలం అమ్మబడును. No బ్రోకర్లు. ✆ 98493 67285.

కాకినాడ, అచ్చంపేట జం||, గోశాల దగ్గరలో LP No.75/94లో 565, 700 గ||లు 19/96లో 335, 700 గ||లు 22/2000లో 645 గ||లు 53/2003లో 220, 220 గ||లు అమ్మకము కలవు. ✆ 79894 63288.

PEDDAPURAM

పెద్దాపురం, సుధాకాలనీ ఓల్డ్ వల్లభ ఎస్టేట్స్ నందు 245 చ||గ|| E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 93981 03231, 89775 36464.

PITAPURAM

పిఠాపురం బైపాస్‌రోడ్‌ని ఆనుకొని తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో స్థలములు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 89844 25999, 99495 51457.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్స్‌తో రుడా అప్రూవ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి భాస్కర్‌నగర్, లాలాచెరువు నుండి ఎయిర్‌పోర్ట్ వెళ్లే రోడ్‌కు 100 మీ|| దూరంలో 836 చ||గ||ల ఇంటిస్థలం (LRS అప్రూవ్) అమ్మకం. ✆ 89852 44886, 94914 45967.

రాజమండ్రి, మంగళవారపుపేట, గొల్లవీధి, రందివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ||గ||ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి, మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి ఆనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

RJY, AVA రోడ్, బాజానగర్‌లో (28'.5"x28'.5") 90 చ||గ|| W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ||గ|| W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఔట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RJY, రూపానగర్ 1వ వీధి, శ్రీరాంపురం వెళ్లే రోడ్‌లో Plot No.106, E/F, 205 చ||గ|| స్థలం అమ్మకము. Contact Cell: 99486 51342.

రాజమండ్రి క్వారీ మార్కెట్, సిద్ధార్థనగర్‌నందు వెస్ట్ ఫేసింగ్ 150 చ||గ|| స్థలం అమ్మబడును. గజం: లక్ష. Ph: 87907 30928, 77021 62173.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో, హోటల్ షెల్టన్, బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ దగ్గర, పార్క్‌కి ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గ|| రెండు రోడ్ల S/E సైట్ షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజ్, స్కూల్స్, ఫంక్షన్ హాల్ లేదా కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 88970 50728.

RJY, మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 30 మీ|| దూరంలో మంగళవారపుపేట, గొల్లవీధిలో 260 చ||గ|| సౌత్ రోడ్ ఫేసింగ్, వెస్ట్ 10 Ft. రోడ్ కలదు. వివరములకు Cell: 91103 70540, 98486 67386.

Rjy, లాలాచెరువు దగ్గర గీతానగర్‌లో 500 చ||గ|| E/F స్థలం అమ్మబడును. మరియు మోరంపూడి, పిట్టలవాని చెరువు దగ్గర, 1400 చ||గ|| స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. Cell: 98851 77797.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ||గ||ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ||గ|| RUDA అప్రూవ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి, రాజవోలు, టీచర్స్ కాలనీలో 300 చ.గ. E/F స్థలం అతి తక్కువ రేటుకే అమ్మకం. మనీ అర్జెంట్, మా అవసరం మీ అదృష్టం @ 79813 26663.

RJY Kolamuruలో రాయుడుపాకల వెళ్లే రోడ్డులో రోడ్డుకి దగ్గరలో శాంతినగర్ Layoutలో 150 చ||గ|| W/F 22.6x60 కొలతలు గల స్థలము అమ్మబడును. చ||గ|| 12,000 Rs. ✆ 90309 74317.

GENERAL

రాజమండ్రి కొంతమూరు - జంగాల కాలనీ దగ్గర గల DTCP చేసిన 2000 గజాల స్థలం అమ్మకానికి కలదు డెవలపర్స్‌కు కూడా అవకాశం కలదు. ఫోన్ 9866155238.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

స్థలం అమ్మకంనకు కలదు
ఎయిర్‌పోర్టు రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ||గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
Contact:
98482 62982

కాకినాడ వాకలపూడి సినిమాహాలు రోడ్డు, బ్యాంక్ కాలనీ సచివాలయం రోడ్డు నందు 488 గజాల LP No.143/85 స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. ✆ 98484 14700, 98665 14202.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ (30X75), పోలీస్ క్వార్టర్స్ వెనుక రాజమండ్రి. క్లియర్ టైటిల్. ఇమ్మిడియట్ రిజిస్ట్రేషన్. ✆ 9441144475

రాజమండ్రి-కొంతమూరు, అమ్మిరెడ్డినగర్, ZP హైస్కూల్‌కి దగ్గరలో ఉత్తరం, పడమర రోడ్డు గల 528 చ||గ||లో ఒక స్థలం & దక్షిణం రోడ్ గల 500 చ||గ||లో మరొక స్థలం అమ్మకం. ✆ 91823 43114, 99492 24957.

స్థలం అమ్మకం
తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ||గ|| ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే.
Cont: 91775 57754

దివాన్‌చెరువు, DBV రాజుగారి DTCP లే-అవుట్‌లో విల్లాలు ఎదురుగా హైవేకి దగ్గరగా 40 అడుగుల రోడ్‌కి చేర్చి 30x70=233 గజాల తూర్పు ఫేసింగ్ సైట్ అమ్మకం. ✆ 98482 02742.

5 సం||లుగా ఎన్నో ప్రత్యేకతలతో విజయవంతంగా నడుస్తున్న ఏకైక శ్రీగంధం ప్రాజెక్ట్‌లో 100 గజాల ప్లాట్ కొనండి. మీ పెట్టుబడికి పదింతల రాబడి పొందండి. దేశంలోనే ఏకైక ఆర్గానిక్ ప్రాజెక్ట్, GSL వెనుక, Rjy. ✆ 91004 44555.

కొండయ్యపాలెం ఫ్లైఓవర్ జంక్షన్‌లో సుమారుగా 440 గ||లు మరియు ఉప్పాడలో స్థలములు అమ్మకమునకు కలదు. Cont: P.A.స్వామి, ✆ 98481 07949, 99856 46888.

గోకవరం LIC ఆఫీసు ఎదురుగా వున్న టీచర్స్ కాలనీలోని రవీంద్రనాథ్ గారి ఇంటి వెనుక గల 251 గజాల స్థలము అమ్మబడును. ✆ 94409 22063.

రాజమండ్రి దివాన్‌చెరువు, హైవేనుండి 4వ బిట్టు, బీజపురి లేఔట్ ముందు ఇళ్ల మధ్యలో తూర్పు స్థలం 250 గ|| అమ్మకం. కొ: 50 45, cont: 9705004400

PLOT FOR SALE
రాజమండ్రి, వేమగిరి గ్రామంలో NH-16 కు 1 KM దూరంలో RUDA అప్రూవ్ KVR Hill View Residences లేఅవుట్‌లో East Facing 238.38 చ||గ||ల స్థలం అమ్మకమునకు కలదు.
99639 99667

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడ 30 సెంట్లు (1457 చ||గ||)లో 800 చ||అ|| మొత్తం లేదా విడిగా (4x365 చ||గ||లు) నెలకు (1 లక్ష) పైగా అద్దెలు వచ్చే గోడౌన్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99493 43008.

కమర్షియల్ సైట్ ఫర్ సేల్
కాకినాడ డిస్ట్రిక్ట్ ప్రత్తిపాడునందు నేషనల్ హైవేకు ఆనుకొని 32 సెంట్లు హోటల్స్ మధ్యలో, కళ్యాణమండపమునకు, హోటల్స్‌కు, షాపులకు అనువైన స్థలం అమ్మకమునకు కలదు.
8125696777

LEASE

GENERAL

Commercial Space 2000 to 12000 Sft available for Lease on ADB Road near Rajanagaram ideal for Banks, Offices & Restaurants Ph: 8121985946

రాజమండ్రి నుండి 60 కి.మీ. పరిధిలో తూర్పుగోదావరి జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం 25 సంవత్సరాల లీజ్‌కు 45 ఎకరాల భూమి కావాలి. భూమి సమతలంగా ఉండాలి, ఉబ్బుతబ్బులు లేకుండా ఉండాలి. లీజ్ షరతులు : ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 30,000/-, ప్రతి సంవత్సరం 3% పెరుగుదల. Call : ✆ 97036 01111, 98481 13073.

LEASE/ RENT

GENERAL

RENT/ LEASE. 2000 Sq.Feet Office Purpose Residential area, Venkateswara Nagar, Bommuru. ✆ 98668 12612, 92932 20200.

కాకినాడ, సర్పవరం, ఇండస్ట్రియల్ ఏరియాలో 10,355 Sft. తూర్పు, పడమర 80 అ|| రోడ్లు గల గొడౌన్ లీజుకు/ అద్దెకు కలదు. ✆ 98490 10546, 98491 51660.

తుని హైవేను ఆనుకొని APSRTC కాంప్లెక్స్ దగ్గర, తూర్పు ఫేసింగ్ (75x116 అ) 1000 చ||గ|| ఖాళీ స్థలం అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. Cont: 94915 51119, 94406 06672.

LEASE/ SALE

GENERAL

డెవలప్‌మెంట్/ సేల్: RJY, కోరుకొండ రోడ్, రాజా థియేటర్ దగ్గర P&T కాలనీలో 533 చ||గ|| E&W ఫేసింగ్ (120x40) స్థలం అమ్మకం/ డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సెల్: 70135 02081.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గరలో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగులు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

ఖమ్మం వైరా రోడ్ Opp. Rohit TestTube Centre, G+3 Floors Hospitals, Clinics, Gold Shopsకు అనువైనది అద్దెకు కలదు. సంప్ర: 93993 28709, 98661 85050.

కాకినాడ, నియర్ డిమార్ట్, బిసైడ్ టెన్నిస్ కోర్ట్, సాయిసదన్ 403, 3 BHK విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్, W/F, అద్దెకు కలదు. ✆ 98487 05451, 99639 73495.

COMMERCIAL

TOLET
2200 sft.
Commercial Space
available in 1st & 2nd Floors
Nr. Bommuru Jn.,Rajahmundry
Call: **63040 00308**

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

Dondaparthy- Main Road Facing-800 S.Ft. Space, beside Rajahmundry Cloth Shop- Sri Kanya Road, Vizag-16. Ph: 9908638169

రాజమండ్రి మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్‌బజార్ టౌన్‌హాల్ రోడ్‌లో Opp. శోభా హోటల్ పోర్షం, 2 రోడ్స్ కార్నర్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపులు అద్దెకు కలవు. ✆ 91484 52699, 98483 76343.

TO-LET
కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) (గ్రౌండు ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు.
Cont: 88856 33989

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గోడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంకు, ఆఫీస్, కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

కాకినాడ, పల్లంరాజు నగర్, 3వ వీధి, మొదటి లెఫ్ట్‌లో 280 చ||గ||లలో N/F 2 BHK అటాచ్ బాత్‌రూమ్స్ కప్‌బోర్డ్ కలది. ఆఫీసులకు, ఫ్యామిలీలకు అద్దెకు కలదు. ✆ 95507 49049.

రాజమండ్రి CTRI దగ్గర 1200 గజాలు ఖాళీ స్థలం గాని మీకు కావలసిన విధంగా కట్టించి కమర్షియల్‌గా అద్దెకు కలవు. ✆ 98481 81155.

LEASE / RENT
కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయి బాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ||లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును.
Cell: 99899 22633

కాకినాడ, విద్యుత్‌నగర్, ఐడియల్ కాలేజ్ లైబ్రరీకి ఆనుకొని ఉన్న 215 చ||గ|| స్థలము అన్ని సౌకర్యములతో హోటల్ లేదా మెస్ నిర్వహించుకొనుటకు అద్దెకు కలదు. సెల్: 984 954 5924.

కాకినాడ, అచ్చంపేట జం||, నియర్ MSN P.G. కాలేజ్, 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈచ్ ఫ్లోర్ 4 BHK, 5 కార్ పార్కింగ్స్ అద్దెకు కలదు. Cont: 98487 05451, 99639 73495.

కాకినాడ, సర్పవరం జంక్షన్ మెయిన్ రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంకులకు Etc. అద్దెకు కలదు. Cont: 99493 43008.

MLNC GODOWNS
ADB Road Beside Cargil Vadisileru Village, Rangampet Mandal, East Godawari Dist.
Area- **20,500 S.Ft.**
16 Tyres లారీ గోడౌన్ లోపలికి వెళుతుంది.
Contact:
99518 83888
89394 63887
80560 73974

WANTED

రాజమండ్రి లో ఆఫీసు కొరకు స్పేస్ కావలెను
ప్రముఖ సంస్థ కొరకు రాజమండ్రి సిటీలో
1000 Sft - 2000 Sft
స్పేస్ కావలెను
91602 81224

APARTMENTS

Rjy, VLపురం, E/F 1 BHK ఫ్లాట్, 4th ఫ్లోర్ లిఫ్ట్ & కార్ పార్కింగ్, మున్సిపల్ వాటర్ గలది అద్దెకు ఇవ్వబడును. ✆ 88977 98417.

JOBS

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male counselors, cashier cum computer operators and administrative staff qualification any degree, age limit: 25 to 45 years. Salary upto: 20,000/- working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Crown Technology Software training & placement degree, B.tech any Sal: 30-60k. ✆ 9573884429.

WANTED
ఆఖరి అవకాశం
రాజమండ్రి సిటీ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/ నియామకాలు Exam లేకుండా, నేరుగా ఇంటర్వ్యూతో ONROLE జాబ్. Qul: ఇంటర్ ఆపైన, జీతం: 25,000 + PF + HI + LI.
73964 43330

Receptionist Wanted at Rajahmundry. Degree with Computer Knowledge communication skills English @ 99854 85166 Kavala Consultancy.

Req. DTP Operator with Min. Knowledge in Telugu Typing. Con: DM Metals, Rjy. ✆ 85558 64225, 91543 47171.

WANTED: (1) Accounts Managers-2, (2) HR Managers-2 (Hotels), At Mannanuru, Nagar Karnool Dist, Telangana. ✆ 94907 22345.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+Accomodation. Qual: Any Degree. 63024 84206..

We Require Executives with Inter/ Diploma/ Any Degree Freshers/ Experienced at Kakinada. Cont: 82477 69521.

WANTED Female Tele callers for Business Loans DSA @ Kakinada. Contact Cell: 86398 73854.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

Vijayawada based IT Company hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 88858 58555.

రాజమండ్రిలో పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి సెల్: 99633 18578.

సేల్స్‌మెన్/ సేల్స్‌వుమెన్ కనీసం 1 సం|| అనుభవం కల్గి, వయసు 40 సం|| లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు ఆయాలు, లేడి కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్ రోడ్ అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర|| 9848180136.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ సోలార్ సంస్థ నందు కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు ప్రమోటర్స్ కావలెను. Cell: 95608 58684, bandaruenergies@gmail.com

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- + డైలీ రూ.100/-. శ్రీదేవి హోండా, అథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

WANTED
Diploma/Engineering in Electrical and Electronics candidates min. 3 Yrs. Exp. in handling
Panel Boards, Packing Machine Drives and Transformers
SIVA SHAKTHI SOAP WORKS
Kakinada-Contact:
94408 05482, 94406 26012

రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: రాజమండ్రి. 8341371036, 9121215168.

Dr.BRA కోనసీమ జిల్లా, కొత్తపేట, మారుతి సెంటర్ వద్ద గల ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్, డీజిల్ కొట్టుటకు యువతి, యువకులు కావలెను. ఆసక్తిగలవారు దుర్గా ఫైనాన్స్ కార్పొరేషన్, కొత్తపేట నందు సంప్ర: 90323 25441, 98485 44289.

ప్రముఖ మినీ ఇండస్ట్రీ నందు మంచి అనుభవంగల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాపీ, కొరల్డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. ✆ 62814 11170/ 92467 84150.

రాజమండ్రి టూ-వీలర్ ఎలక్ట్రికల్ షోరూం (ఏథర్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం లభించును. LIC Building దగ్గర, మోరంపూడి. Ph: 800 888 4256.

ప్రముఖ సంస్థకు RJY బ్రాంచ్‌కి Age: 40 సం||లు పైబడి వర్క్ చేయుటకు (Managers, Rtd. Govt. Teacher, Bank, Private Employ's), Marketing ఎగ్జిక్యూటివ్, గృహిణులు అర్హులు. (డిగ్రీ), (10K + Incentive, T&C Apply). ✆ 96663 69203, 93980 33529.

మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మెయిన్‌రోడ్, కాకినాడ, ✆ 94909 98888.

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన MNC Life Insurance కంపెనీలో పనిచేయుటకు అడ్వైజర్స్ / లీడర్స్ కావలెను. పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్. నో టార్గెట్స్. ✆ 98488 70106, 93922 07498.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర|| 99494 58888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్ మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

WANTED
We are Looking to Hire Qualified Professionals for the Following Positions with a Minimum of 2 years Experience.
1. Architect - B.Arch.,
2. Quantity Assessor - B. Tech(Civil)
3. Manager - MBA or MCA
Interested candidates may apply with their updated resumes at
anooassociates@gmail.com
SRI ANOO ASSOCIATES
Flat No.101, D.No.2-27-23, Srinagar, Kakinada

రాజమండ్రిలో ఇండస్ట్రియల్ అనుభవం గల సివిల్ సూపర్‌వైజర్ కావలెను. బిటెక్ లేదా డిప్లమో చేసి ఉండాలి. లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. ఫోన్ నెం. 94403 23925 (వాట్సప్ మెసేజ్ మాత్రమే).

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు అక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం|| అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్స్‌తో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

రాజమండ్రి దానవాయిపేట, డా|| స్మైల్ & స్టార్ కిడ్స్ డెంటల్ క్లినిక్‌నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. జీతం: 7,500-8,500. Cont: 93333 34337.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఈ క్రింది బ్రాంచిల నందు పనిచేయుటకు రికవరీ/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ లేదా ఇంటర్ పాస్, 30 సం||లోపు పురుషులు కావలెను. బ్రాంచీలు: అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, రావులపాలెం, మల్కిపురం. కాంటాక్ట్: 99485 19436, 99891 00697.

రాజమండ్రి ప్రముఖ ఫోర్స్ మోటర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్ & హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 98854 38444.

రాజమండ్రిలో పాత బ్యాటరీల షాపులో పనిచేయుటకు Tata Ace మరియు గూడ్స్ ఆటో నడుపుటలో అనుభవము ఉన్న డ్రైవర్ కమ్ హెల్పర్ కావలెను. లైసెన్స్ ఉండవలెను. ✆ 98482 34455.

ద్వారకాతిరుమల మండలం తిరుమలాపురంలో కోళ్ళ ఫారమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. సంప్ర: 98481 18991.

కాకినాడ, భానుగుడి జంక్షన్ ప్రముఖ MNC 8 am to 12 pm పార్ట్ టైమ్ పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & టెలీకాలర్స్‌గా పనిచేయుటకు ఫిమేల్ కావలెను. జీతం: 4 నుండి 5 వేలు. Cont: 99 8815 77 88.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్ డిప్లొమా, B.Tech మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24K Age : 21 to 25 సం||లోపు, రూం ఫ్రీ. ✆ 8179530249.

ఆఫీస్ అసిస్టెంట్ కావలెను (Female). కడియపులంకలో ప్రముఖ నర్సరీ ఆఫీస్‌లో పనిచేయుటకు డేటా ఎంట్రీ వచ్చిన మహిళా అభ్యర్థినులు కావలెను. Cell: 94403 40141.

మీరు ఇంటివద్దనే ఉంటూ, చదువుతో సంబంధం లేకుండా పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ జాబ్ చేసుకునే అవకాశం. నెలకి 20,000/- నుండి 30,000/- వరకు సంపాదించుకునే అవకాశం. ఫోన్ నెంబర్: 6302 992 009.

సురక్ష హోమియో హాస్పిటల్‌నందు రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు 10th/ Inter/ Degree చదివిన స్త్రీ అభ్యర్థి వె|| సంప్రదించండి. ఆకర్షణీయమైన జీతం. భానుగుడి, కాకినాడ. ✆ 98485 67073.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 96662 42777.

ప్రముఖ డెంటల్ హాస్పిటల్ నందు కంప్యూటర్ అనుభవం కలిగిన Male & Female మరియు Staff Female కావలెను. సెల్: 95029 13468.

FACULTY/ TEACHERS

WANTED HINDI Teacher to teach 1 to 10th Classes. Sumanjali School, Kkd. ✆ 73967 10651, 90309 99898.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 90595 83195.

EENADU for Advertisement Contact: 8008597607

More Classifieds on Page No: 10

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్

కరెంట్ అఫైర్స్

▸ 2025, మే 8న భారత్ ఏ దేశంతో కలిసి సెపా (CEPA – కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కోసం అధికారికంగా చర్చలను ప్రారంభించింది? (2025, ఏప్రిల్‌లో ఈ దేశ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత పర్యటన నేపథ్యంలో సెపా కార్యరూపం దాల్చింది.) జ: చిలీ

మాదిరి ప్రశ్నలు

▸ అధికారిక గణాంకాల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు స్థాయిలో ఎంత మొత్తం మేర లాభాన్ని నమోదు చేశాయి? (2023–24 ఆర్థిక సంవత్సరం కంటే ఇది 26 శాతం అధికం. మొత్తం ఆదాయంలో 40 శాతం కంటే ఎక్కువ వాటాను ఎస్‌బీఐ నమోదు చేసింది.) జ: రూ.1.78 లక్షల కోట్లు

▸ స్నో లెపర్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ ఇన్ ఇండియా (ఎస్‌పీఏఐ) తాజా గణాంకాల ప్రకారం దేశంలోనే అత్యధికంగా లద్దాఖ్‌లో మొత్తం ఎన్ని మంచు చిరుతలు ఉన్నాయి?
జ: 477 (దేశంలోని మొత్తం మంచు చిరుతల్లో ఇది 33 శాతం.)

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

గాలుల కదలికలకు మూలం!

జనరల్ స్టడీస్ — ప్రపంచ భూగోళ శాస్త్రం

చుట్టూ ఆవరించి ఉన్న వాతావరణం బరువుతో భూమిపై ఒత్తిడి ఏర్పడుతుంది. అది ఉష్ణోగ్రత, ఎత్తు, నీటిఆవిరి తదితర కారకాలతో ప్రభావితమవుతుంది. దానినే 'వాతావరణ పీడనం' అంటారు. దీనివల్ల గాలి వీస్తుంది, గాలి తీవ్రత నిర్ణయమవుతుంది, అందరూ శ్వాస పీల్చగలుగుతున్నారు. భూమిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా వాతావరణం ఉండటంతో పీడనం కూడా రకరకాలుగా మారుతుంది. వాతావరణ స్థితిగతులను నిర్దేశించే ఈ కీలకాంశాలపై పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. పీడనానికి స్థూల కారణాలు, పీడన ప్రవణత, కొరియాలిస్ శక్తి ప్రభావాలతోపాటు పలు భూస్వరూపాలు, వాతావరణ పరిస్థితులు ఒకే తీరులో ఉండే వేర్వేరు ప్రాంతాలను సూచించే ఊహారేఖల గురించి తెలుసుకోవాలి.

బారోమీటర్

వాతావరణ పీడనం

భూమి ఉపరితలంపై ఒక నిర్దిష్ట స్థానంపైన ఉన్న గాలి బరువునే 'వాతావరణ పీడనం' అంటారు. ఇది భూవాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. బారోమీటర్ ఉపయోగించి ఈ పీడనాన్ని కొలవవచ్చు. అందుకే 'బారోమెట్రిక్ పీడనం' అని కూడా పిలుస్తారు. మిల్లీబార్లు లేదా కిలోపాస్కల్స్ ఈ పీడనాన్ని కొలిచే యూనిట్లు. వాతావరణ పీడనం వివిధ ఎత్తుల్లో మారుతుంది. సముద్ర మట్టంలో పీడనం ఎక్కువగా ఉంటుంది. ఎత్తు పెరిగే కొద్దీ తగ్గుతుంది. గాలి అణువులు వాటిపైన ఉన్న గాలి బరువుతో కుదించుకుపోవడం వల్ల సముద్ర మట్టంలో గాలి భారీగా ఉంటుంది. గాలి అణువులు భూమి ఉపరితలం నుంచి దూరంగా వెళ్లేటప్పుడు ఎక్కువ స్థలం ద్వారా వేరు కావడంతో గాలి తేలికగా మారుతుంది. గాలి బరువు తగ్గినప్పుడు పీడనం తగ్గుతుంది. సముద్రమట్టం వద్ద గాలి పీడనం దాదాపు 1,000 మిల్లీబార్లు (100 కిలోపాస్కల్స్) ఉంటుంది. అదే 29,032 అడుగులు (8.85 కి.మీ.) ఎత్తున్న ఎవరెస్ట్ శిఖరంపై దాదాపు 300 మిల్లీబార్లకు తగ్గుతుంది. 31 మైళ్ల (50 కి.మీ.) ఎత్తులో గాలి చాలా సన్నగా ఉండి, కేవలం ఒక మిల్లీబార్ (0.1 కిలోపాస్కల్) ఒత్తిడి కలిగిస్తుంది. వాతావరణ పీడనం 5,000 అడుగుల (1,500 మీ.) వద్ద తక్కువగా ఉంటుంది. సృష్టిలో ప్రతి వస్తువుకు కొంత బరువు ఉన్నట్లు.. భూవాతావరణానికి 56,000 కోట్ల టన్నుల బరువు ఉందని శాస్త్రవేత్తల అంచనా.

గాలికీ బరువు

- గాలికి బరువు ఉంటుందని మొదటగా నిరూపించిన శాస్త్రవేత్త గెలీలియో.
- సమాన పీడనం ఉన్న ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను 'ఐసోబార్స్' అంటారు.
- వాయువు పీడనాన్ని కొలిచే పరికరం 'మానోమీటర్'.
- వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరం - భారమితి/బారోమీటర్. దీనిని రూపొందించిన శాస్త్రవేత్త- ఎవాంజిలెస్టా టారిసెల్లి.
- భారమితిలో పాదరస మట్టం అకస్మాత్తుగా తగ్గడం తుపాను రాకను తెలియజేస్తుంది.
- భారమితిలో పాదరస మట్టం పెరగడం ప్రశాంత వాతావరణాన్ని సూచిస్తుంది.
- పీడనానికి ప్రమాణాలు- మి.మీ./సెం.మీ. లేదా మిల్లీ బార్/ పాస్కల్.
- సముద్ర మట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం 76 సెం.మీ. లేదా 760 మి.మీ. లేదా 1013.25 మిల్లీబార్లు.
- ప్రపంచంలో నమోదైన అత్యధిక పీడనం 1083.3 మిల్లీ బార్లు (సైబీరియాలోని అగాటా), అత్యల్ప పీడనం 870 మిల్లీ బార్లు (మిరియానా దీవుల్లోని టుఫ్ అని పిలిచే చక్రవాత కేంద్రం).

వాతావరణ పీడనానికి కారణాలు: ఇది ఉపరితలంపైన ఉన్న వాతావరణ వాయువులపై గ్రహం గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఏర్పడుతుంది. గాలి వేగం, ఉష్ణోగ్రత-ప్రేరిత సాంద్రత వైవిధ్యాలు, కూర్పు, మార్పులు లాంటి స్థానిక కారకాల మాదిరిగానే గ్రహ భ్రమణం కూడా దీనిని ప్రభావితం చేస్తుంది. సూర్యుడి అసమాన వేడి భూమి వాతావరణ పీడనంలో వైవిధ్యాలను సృష్టిస్తుంది. అధిక పీడనం ఉన్న ప్రాంతాల నుంచి అల్పపీడనం ఉన్న ప్రాంతాలకు గాలి కదులుతున్నప్పుడు, ఈ పీడన వైవిధ్యాలు వాతావరణ కదలికను ప్రభావితం చేస్తాయి. ఫలితంగా గాలి వస్తుంది. వాతావరణ శాస్త్రవేత్తలు రాబోయే వాతావరణ మార్పులకు సూచికగా పీడనంలో మార్పులను పర్యవేక్షిస్తారు. పీడనం తగ్గడం అంటే సాధారణంగా చెడు వాతావరణం సమీపిస్తోందని అర్థం. పెరుగుతున్న పీడనం.. తరచుగా పరిశుభ్రమైన వాతావరణం రావడం లేదా కొనసాగడాన్ని సూచిస్తుంది.

పీడనాన్ని ప్రభావితం చేసే అంశాలు

1) **ఉష్ణోగ్రత:** ఏదైనా భౌగోళిక ప్రాంతంలో వాయు ఘనపరిమాణం స్థిరంగా ఉన్నప్పుడు ఆ ప్రాంత వాతావరణ పీడనం.. ఉష్ణోగ్రతకు విలోమ సంబంధంలో ఉంటుంది (బాయిల్స్ నియమం). అంటే ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ వాతావరణ గాలి వేడెక్కి వ్యాకోచించడం వల్ల దాని సాంద్రత తగ్గి పైకి సంవహనం చెందుతుంది. దీనివల్ల ఆ ప్రాంతంలో వాతావరణ పీడనం తగ్గుతుంది. అదేవిధంగా ఉష్ణోగ్రత తగ్గేకొద్దీ వాతావరణంలోని గాలి చల్లగామారి సంకోచించడం వల్ల దాని సాంద్రత పెరిగి అది ఆ ప్రాంతంలో నిమజ్జనం చెంది అక్కడ పీడనం పెరుగుతుంది.

2) **భూభాగాల ఎత్తు:** ఏదైనా భౌగోళిక ప్రాంతంలో ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటే అక్కడి వాతావరణ పీడనం.. భూభాగం ఎత్తుకు విలోమసంబంధంలో ఉంటుంది (ఛార్లెస్ నియమం). అంటే సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. కారణం భూఉపరితలం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ భూవాతావరణం తేలికైన వాయువులతో ఏర్పడి ఉండటం. అంటే ఆక్సిజన్ సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ తగ్గుతుంది.

3) **వాతావరణంలోని నీటిఆవిరి:** పొడిగాలి బరువుతో పోలిస్తే తడిగాలి బరువు తక్కువ. పొడిగాలి ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో వాతావరణ పీడనం అధికంగా, తడిగాలి ఉన్న చోట పీడనం అల్పంగా ఉంటుంది.

ఈ మూడు వాతావరణ అంశాలన్నీ భౌగోళిక ప్రాంతాల్లో ఒకేవిధంగా లేకపోవడంతో భూమిపై కొన్ని ప్రదేశాల్లో అధిక పీడన ప్రాంతాలు, మరికొన్ని ప్రదేశాల్లో అల్పపీడన ప్రాంతాలు ఏర్పడి ఉన్నాయి. వీటినే 'పీడన మేఖలలు' అంటారు.

ప్రపంచ పీడన మేఖలలు



ఎ) **భూమధ్యరేఖ అల్పపీడన మేఖల:** భూమధ్య రేఖకు ఇరువైపుల్లో 0°-5° లేదా 10° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'భూమధ్యరేఖ అల్పపీడన మేఖల' అంటారు. దీనినే 'ప్రశాంత మండలం'/'డోల్డ్రమ్స్' అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో గాలి వేడెక్కి, వ్యాకోచం చెంది ఊర్ధ్వముఖంగా సంవహనం చెందడం వల్ల అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ మేఖలలో జరిగే అధిక సంవహన ప్రక్రియ వల్ల ప్రతిరోజూ సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడి తక్కువ సమయంలో అధిక పరిమాణంలో వర్షపాతం సంభవిస్తుంది.

బి) **ఉప అయనరేఖ అధిక పీడన మేఖల:** 25°-35°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'ఉప అయనరేఖ అధిక పీడన మేఖలలు' అంటారు. భూమధ్యరేఖ ప్రాంతంలో వేడెక్కి పైకి లేచిన గాలులు కొరియాలిస్ ప్రభావం వల్ల 26°-35°ల అక్షాంశాల మధ్య నిమజ్జనమవుతాయి. అందుకే ఈ ప్రాంతంలో అధిక పీడనం ఏర్పడుతుంది. నిమజ్జనం చెందే గాలులే వ్యాపార పవనాలకు మూలాధారం. ఉప అయన రేఖ అక్షాంశాలనే 'అశ్వ అక్షాంశాలు' అంటారు.

కొరియాలిస్ శక్తి ప్రభావం



భూమి ఉపరితలంపై కదిలే వస్తువులు భూభ్రమణంతో ప్రభావితమవుతాయి. దాంతో అవి స్వేచ్ఛగా సరళ మార్గంలో ప్రయాణించవు. అవి ఉత్తర అర్ధ గోళంలో కుడివైపునకు, దక్షిణ అర్ధ గోళంలో ఎడమవైపునకు కదులుతాయి. ఉపరితలం, వాహనం టైరు మధ్య ఘర్షణ లేకపోతే, ఉత్తర అర్ధగోళంలో గంటకు 95కి.మీ. వేగంతో ప్రయాణించే కారు మార్గం కుడి వైపునకు కదులుతుంది. ఈ ధోరణిని 'కొరియాలిస్ ఎఫెక్ట్' అంటారు. కొరియాలిస్ అనే శాస్త్రవేత్త దీన్ని కనుక్కున్నారు. అందుకే రాకెట్ ప్రయోగ ప్రదేశాలు ఎక్కువగా తూర్పు తీరం వెంట కనిపిస్తాయి.

సి) **ఉపధ్రువ అల్పపీడన మేఖల:** 45°- 65°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య భౌగోళిక ప్రాంతాలనే 'ఉపధ్రువ అల్పపీడన మేఖలలు' అంటారు. కారణం భూభ్రమణం వల్ల పుట్టే అపకేంద్ర బలాలు అంటే భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపునకు వెళ్లేకొద్దీ భూమి కోణీయ ద్రవ్యవేగం పెరగడం వల్ల గాలులు ఉన్నత అక్షాంశాల నుంచి కోణీయ వేగం తక్కువగా ఉన్న భూమధ్యరేఖ వైపు పయనించి ఉపధ్రువ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడుతుంది.

డి) **ధ్రువ అధిక పీడన మేఖల:** 75°-90°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే ధ్రువ అధికపీడన మేఖలలు అంటారు.

- ఈ ప్రాంతంలో సూర్యకిరణాలు ఏటవాలుగా ప్రసరించడం వల్ల అల్ప ఉష్ణోగ్రత కారణంగా అధికపీడనం ఏర్పడుతుంది. దీనిఫలితంగా ఈ ప్రాంతంలో గాలులు చల్లగామారి, బరువెక్కి నిమజ్జనం చెందుతాయి.
- భూమధ్యరేఖ అల్పపీడన మేఖల, ధ్రువ అధిక పీడన మేఖలలు ఉష్ణోగ్రతలో మార్పు వల్ల ఏర్పడుతుండగా; ఉప అయనరేఖ అధికపీడన మేఖల, ఉపధ్రువ అల్పపీడన మేఖలలు కొరియాలిస్ ప్రభావం వల్ల ఏర్పడుతున్నాయి.
- భూమిపై ఒకే వాతావరణ పీడనం ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహా రేఖలను 'సమభార రేఖలు' (ఐసోబార్స్) అని పిలుస్తారు. వీటిని గీసేటప్పుడు పీడనంలో కలిగే మార్పులను సముద్ర మట్టానికి సవరించి లెక్కించాల్సి ఉంటుంది.

పీడన ప్రవణత

ప్రమాణ క్షితిజ సమాంతరంలో పీడనంలో కలిగే మార్పు రేటును 'పీడన ప్రవణత' అంటారు. పీడన ప్రవణత రేఖ, సమభార రేఖలకు లంబంగా ఉంటుంది.



- పటంలో A నుంచి B వరకు పీడన ప్రవణత ఎక్కువగా, C నుంచి D వరకు తక్కువగా ఉంది.
- ఏ భౌగోళిక ప్రాంతంలో పీడన ప్రవణత రేటు అధికంగా ఉంటుందో ఆ ప్రాంతంలో పవనాల వేగం ఎక్కువగానూ; పీడన ప్రవణత రేటు తక్కువగా ఉన్నచోట పవనాల వేగం తక్కువగా ఉంటుంది.

రచయిత: సక్కరి జయకర్

EENADU Classifieds
JOBS
DRIVERS
కావలెను
ఆదిత్య యూనివర్సిటీ
బస్సు డ్రైవర్లు
సూపర్‌వైజర్లు
79976 86661, 80960 26667
TOURS AND TRAVELS
[illegible] ఐ 10 వాహనం ... © 94913 40504
నెక్ సూచించిన కోఠిబజార్ [illegible] 4-90 [illegible] 08851-226908
గమనిక
[illegible]

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్‌చేసుకోవచ్చు. ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్నవారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు **8008621414** & **8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

కాకినాడ పోర్టులో చెక్‌పోస్టుల పరిశీలన

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ పోర్టు నుంచి పేదల బియ్యం విదేశాలకు అక్రమ రవాణా కాకుండా అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్‌పోస్టులను శనివారం విశాఖ పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించారు. విశాఖ పోర్టులో చెక్‌పోస్టుల ఏర్పాటుకోసం అధ్యయనం చేసేందుకు అక్కడి పౌరసరఫరాల అధికారి భాస్కరరావు, ముగ్గురు సహాయ అధికారులు వచ్చారు. గతేడాది జూన్ 27, 28 తేదీల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లోని గోదాముల్లో పెద్దసంఖ్యలో పేదల బియ్యం నిల్వలు గుర్తించి, 13 మంది యజమానులపై కేసులు నమోదు చేయించారు. ఇక్కడి నుంచి పేదల బియ్యం అక్రమ రవాణా కాకుండా కాకినాడ సీపోర్టు లిమిటెడ్, బొంబాయి కాటా, శక్తి కాటా ప్రాంతాల్లో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో అధికారులు, సిబ్బందిని నియమించి పహారా కాస్తున్నారు. ఒక్కో చెక్‌పోస్టు వద్ద ఒక డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లతో తనిఖీలు చేస్తున్నారు. వీటిని ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలు విశాఖ అధికారులు తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా పౌరసరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు, సహాయ అధికారిణి తుమ్మలి ప్రసన్నలక్ష్మి వారికి పలు అంశాలు వివరించారు.

ప్రేమ, పెళ్లి పేరుతో యువకుడి మోసం

● అతనిపై చర్యలు తీసుకోవాలని జనసేన కార్యాలయంలో వినతి

కొత్తపల్లి: ఏడాదిగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన ఓ యువకుడు ఆపై పరారయ్యాడు. బాధితురాలు కోమాలోకి వెళ్లేందుకు కారకుడయ్యాడు. అతడిపై చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబం పిఠాపురం జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకుంది. మండలానికి చెందిన యువతిని అమీనాబాద్ గ్రామానికి చెందిన కోడా అంజి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె గర్భం దాల్చగా గత నెల 25న మాత్రలు మింగించాడు. తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన ఆమెను కుటుంబ సభ్యులు కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా బాధితురాలు కోమాలోకి వెళ్లిపోయారు. మూడు రోజుల చికిత్స అనంతరం ఆమె తేరుకుని జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కొత్తపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల పెద్దల సమక్షంలో రాజీ చేసుకుంటామని స్టేషన్‌లో తెలిపి వివాహం జరిపించేందుకు నిర్ణయించారు. యువతి కుటుంబ సభ్యులు కట్నం నగదు రూ.4 లక్షలు సిద్ధం చేసుకుని పెళ్లి జరిపించాలని కోరడంతో అంజి నిరాకరించి పరారయ్యాడు. బాధిత కుటుంబ సభ్యులు శనివారం పిఠాపురంలోని జనసేన కార్యాలయానికి వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని పార్టీ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌కు తెలియజేశారు. న్యాయం చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కార్యశాల.. నేర్చుకున్నారు చాలా

● గైనకాలజిస్టులకు నిపుణుల సూచనలు వరం

న్యూస్‌టుడే, మసీదుసెంటర్ (కాకినాడ)

కాకినాడ నగరంలో రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ (ఏపీసీవోజీ) 10వ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్-2025 కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ సర్జరీలపై జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రముఖ వైద్యనిపుణులు డా.సంకేత్ పిశాత్, డా.వినీత్‌మిశ్రా, డా.రామకృష్ణ హనుమాన్ కలిసి వైద్యులకు అవగాహన కల్పించారు. రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహించారు. స్త్రీ ప్రసూతి గర్భకోశ వ్యాధుల్లో అత్యాధునిక అభివృద్ధి, మెలకువలు వంటివాటిపై అవగాహన కల్పిస్తున్నారు. పలువురు వైద్యులు తమ అభిప్రాయాలు 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

సదస్సులో ఎంతో ఉపయోగకరం

లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీలో అధునాతన పద్ధతులు, మెలకువలు నిపుణులు బోధించారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన గైనిక్ వైద్యులకు ఇది ఎంతో ఉపయోగకరం. గర్భసంచిలో గడ్డలు, సమస్యల కారణంగా పిల్లలు పుట్టకపోవడం, పీసీవోడీ, మహిళల్లో తుమ్మినా, దగ్గినా యూరిన్ రావడం వంటివాటిపై అత్యాధునిక చికిత్స గురించి వివరించారు. సంతాన లేమి సమస్య, నివారణ, క్యాన్సర్లు వంటివాటిపై కొత్త పద్ధతుల్లో చెప్పారు. ఈ కాలంలో ఇలాంటివి నేర్చుకోవడం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు దోహదం చేస్తుంది. **- డా.లావణ్యకుమారి, జీజీహెచ్ సూపరింటెండెంట్**

ప్రత్యక్ష ప్రసారం ద్వారా..



మొదటి రోజు లైవ్ వర్క్‌షాప్ జరిగింది. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నిపుణులు శస్త్రచికిత్సలు చేయగా, ఆ దృశ్యాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా సదస్సుకు వచ్చిన గైనకాలజిస్టులకు వివరించారు. శస్త్రచికిత్సల్లో ఏమైనా సందేహాలుంటే తిరిగి అడిగితే సర్జరీలు చేసిన వైద్యనిపుణులు నివృత్తి చేశారు. ముంబయి, అహ్మదాబాద్, చీరాల నుంచి వైద్యనిపుణులు హాజరై అవగాహన కల్పించారు. స్త్రీప్రసూతి గర్భకోశ వ్యాధుల్లో అత్యాధునిక డెవలప్‌మెంట్లు వంటివాటిపై దేశవ్యాప్తంగా 25 మంది గైనకాలజీ వైద్యనిపుణులు హాజరై అవగాహన కల్పించారు. **- డా.సత్యనారాయణ, సదస్సు ఛైర్‌పర్సన్**

నైపుణ్యం పెంపొందించుకోవచ్చు..

గర్భిణుల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులను ఎలా ఎదుర్కొని చికిత్స అందించాలో నిపుణులు వివరించారు. మహిళల్లో పిల్లలు పుట్టకపోవడం వంటి సమస్యలకు ఎలాంటి చికిత్స అందించాలి, గర్భం దాల్చిన తరువాత అబార్షన్ అవకుండా ఎలా చూడాలనే అంశాలపై కొత్త చికిత్సావిధానాలు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో గైనిక్ విభాగంలో వస్తున్న నూతన పోకడలు, సాంకేతికత, అత్యాధునిక పరికరాలు, వైద్యావిధానం వంటివాటిని నేర్చుకునేందుకు వీలు కలిగింది. **- డా.అనురాగమయి, నగర గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు**

చిన్నారులకు బహుమతులు అందించిన అధికారులు

లోవలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన

తుని గ్రామీణం: తలుపులమ్మ లోవ దేవస్థానంలో ఆషాఢమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కాకినాడ సూర్య నిత్యనికేతన్‌కు చెందిన 80 మంది శాస్త్రీయ నృత్య కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు దేవస్థానం అధికారులు బహుమతులు ప్రదానం చేశారు. ఆదిత్య శేషారెడ్డి కుటుంబసభ్యులు అమ్మవారికి సారె సమర్పించారు.

నేడు శాకంబరిగా.. మూడో ఆదివారం 80 టన్నుల కూరగాయలతో అమ్మవారిని శాకంబరిగా అలంకరించనున్నారు. ప్రధానాలయం, నమూనా ఆలయం, బాలాలయాల్లో శాకంబరిగా దర్శనం ఉంటుందని ఈవో తెలిపారు.

సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాలి

ఎస్పీకి వినతి ఇచ్చేందుకు వచ్చిన మహిళా పోలీసులు

మసీదు సెంటర్ (కాకినాడ): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొందరు వార్డు, సచివాలయ మహిళా పోలీసులు కాకినాడలోని ఎస్పీ కార్యాలయానికి వచ్చి బదిలీల ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. సరిగా చేపట్టాలని కోరుతూ ఏఎస్పీ భాస్కరరావును కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో ఎవరికీ న్యాయం జరగలేదన్నారు. సీనియారిటీ జాబితాను ప్రదర్శించలేదని, కౌన్సెలింగ్ ఇప్పటివరకూ నిర్వహించలేదన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ఆప్షన్‌లను పరిగణనలోకి తీసుకోకుండా, దూరపు ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బదిలీల్లో ఎక్కడా స్పౌజ్ కేటగిరీ, సీనియారిటీ జాబితా, మెడికల్ గ్రౌండ్స్‌ను పట్టించుకోలేదన్నారు. కొందరికి సొంత మండలాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. సీనియారిటీ లిస్ట్ విడుదల చేసి, కచ్చితమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మద్యానికి డబ్బులివ్వలేదని.. అమ్మమ్మను చంపేసిన మనవడు

దీనమ్మ (పాతచిత్రం)

నిందితుడు జాన్

తొండంగి, న్యూస్‌టుడే: అమ్మమ్మను మనవడే హతమార్చిన ఘటన శనివారం నర్సిపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బెనుగు దీనమ్మ (75)కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె సత్యవతి ఉప్పాడ మండలం అమీనాబాదు. చిన్న కుమార్తె పద్మ తొండంగి మండలం నర్సిపేటలో ఉంటుంటారు. దీనమ్మ వీరిద్దరి వద్ద 15 రోజుల చొప్పున ఉంటోంది. ప్రస్తుతం చిన్న కుమార్తె ఇంటిలో ఉంటున్నారు. పద్మ కుమారుడు జాన్‌కు వివాహమైంది. కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసైన అతన్ని భార్య వదిలి కుమార్తెతో వేరుగా ఉంటోంది. మద్యం తాగేందుకు డబ్బులివ్వాలని తల్లి, అమ్మమ్మతో రోజూ గొడవ పడే జాన్ శనివారం కూడా అమ్మమ్మను డబ్బు అడగగా ఆమె లేవని చెప్పింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతను ఆమె గొంతు నులిమి చంపేశాడు. తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్సై జగన్మోహనరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తుని ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వద్ద పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
[illegible]
REDEMPTION NOTICE body text [illegible]
తేది: 07.07.2025, ప్రదేశం:కాకినాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కాకినాడ

నరసింహమూర్తి రచన విడుదలలో గనారా తదితరులు

జీవనరేఖలు గ్రంథావిష్కరణ

గాంధీనగర్: సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఇంద్రగంటి నరసింహమూర్తి రచించిన జీవనరేఖలు కథాసంపుటిని శనివారం సాయంత్రం కాకినాడ గాంధీభవన్‌లో ఆవిష్కరించారు. జోస్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనారా గ్రంథావిష్కరణ చేశారు. పి.పద్మజావాణి, కుమారి ఇందిర మాట్లాడారు. జానకిరామ్‌చౌదరి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- సూపర్‌మ్యాన్, జురాసిక్ వరల్డ్ రీ బర్త్, ఓ భామా అయ్యో రామ, కుబేర, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఓ భామా అయ్యో రామ, మార్గాన్, ది 100, లక్ష్మి- సూపర్‌మ్యాన్, సత్యగౌరి- వర్జిన్ బాయ్స్, తిరుమల- తమ్ముడు, సీఅండ్‌సీ 1- సూపర్‌మ్యాన్, సీఅండ్‌సీ 2- కుబేర, శ్రీప్రియ- జురాసిక్ వరల్డ్ రీ బర్త్(ఉ, సా), 3 బీహెచ్‌కే(మ, రా), పద్మప్రియ- సూపర్‌మ్యాన్, సూర్య1(వాకలపూడి)- తమ్ముడు, సూర్య 2- సూపర్‌మ్యాన్.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ నగరం : 80085 74157
సాంబమూర్తినగర్ : 91548 46719, మసీదుసెంటర్ : 91541 18210
గాంధీనగర్ : 80085 74159, బాలాజీచెరువు : 80085 74154

కాలువలు, దారులు శుభ్రం చేయక యాతన

సమస్య: ప్రతాప్‌నగర్ ట్రెజరీకాలనీలో పారిశుద్ధ్య కార్మికులు కాలువలు, రోడ్లను తరచూ శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్వాసనతోపాటు సాయంత్రం దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం.
– లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉద్యోగి, ప్రతాప్‌నగర్

సమాధానం: ఆయా ప్రాంతాలకు సిబ్బందిని పంపించి తప్పక చర్యలు తీసుకుంటాం. – డా.పృథ్వీచరణ్, నగరపాలిక ఎంహెచ్‌వో

మురుగు నీటి పారుదల వ్యవస్థ లేక అవస్థలు

సమస్య: సాంబమూర్తినగర్, లక్ష్మీనారాయణ, భాస్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో ఇబ్బందిపడుతున్నాం. మురుగు నీరు రోడ్లపై పారుతోంది. – సలీం, న్యాయవాది, వెంకట్‌నగర్

సమాధానం: వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నాం. డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తాం. – సుదర్శన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఆపని గుణం.. అదనపు బలం

– న్యూస్‌టుడే, గాంధీనగర్

సెలవులు ముగిసి బాలలంతా పాఠశాలకు వెళుతున్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో వివిధ అంశాల్లో శిక్షణ పొంది, ఇప్పుడు పాఠ్య పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. పాఠాల సందడిలో నెల క్రితం తాము ఇష్టంగా నేర్చుకున్న అంశాలను పక్కన పెడుతున్నారు. అలా కాకుండా చదువుతో పాటు విజ్ఞానం, వినోదాలు పెంచే అంశాలకూ సమయం కేటాయిస్తే భవిష్యత్తులో పాఠ్యేతర అంశాల పోటీల్లో సత్తా చాటవచ్చు. అదనపు అర్హతలు దక్కించుకోవచ్చు. జనరల్ నాలెడ్జ్, స్పోకెన్ ఇంగ్లిష్ తదితరాల్లో ప్రావీణ్యం సాధిస్తే.. చదువు అనంతరం కొలువుకు ముఖాముఖిలను సులువుగా ఎదుర్కోవచ్చు. ఆ జిజ్ఞాసకు ఇప్పట్నుంచే ఆదివారాలు లాంటి సెలవు రోజులను వేదిక చేసుకోవచ్చు.

కథల కాలం: పిల్లల్ని కేవలం చదివే యంత్రాలుగా కాకుండా విజ్ఞానపు గనులుగా మార్చాలనేది విద్యారంగ నిపుణులు చెబుతున్న మాట. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల్లో ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం-ఆదివారం కథల కాలం(సండే స్టోరీ టైం) పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వేసవి విజ్ఞాన శిబిరాల్లో ఒక్కో గ్రంథాలయానికి 50 నుంచి 100 మంది వరకు విద్యార్థులు వచ్చేవారు. శిబిరాల్లో స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, ఒరిగామి, జనరల్ నాలెడ్జి, సంగీతం, పాటలు పాడటం, క్విజ్, కథలు చెప్పడం, వినడం, రాయడం వంటి అంశాల్లో శిక్షణ పొందారు. వాటన్నింటినీ సెలవు రోజుల్లో కొనసాగించేలా చేయడం ప్రస్తుతం తల్లిదండ్రులు చేయగలగాలి. అప్పుడే ప్రయోజనం ఉంటుందని నిపుణులంటున్నారు. పైగా అలా చేయడం వల్ల సెల్‌ఫోన్, టీవీలకు అతుక్కుపోకుండానూ కాపాడుకోవచ్చని చెబుతున్నారు. వేసవి శిబిరాల్లో పరిచయమైన స్నేహితులతో అదే గ్రంథాలయాలకు వెళ్లి కొత్త విషయాలు నేర్చుకోవచ్చు.

ఆదివారం ప్రత్యేకం

కథల కాలంలో చిన్నారుల సందడి

సెలవుల సద్వినియోగం..

కేవలం వేసవి సెలవుల్లో విజ్ఞాన శిబిరాలు నిర్వహించడమే కాకుండా, ఇతర సెలవు రోజుల్లోనూ విద్యార్థులను గ్రంథాలయాలకు రప్పించి, వివిధ అంశాల్లో ప్రోత్సహిస్తున్నాం. చదవడం మాకిష్టం, ఆదివారం కథల కాలం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం 20-25 మంది మాత్రమే వస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి పాఠ్యేతర అంశాల్లో రాణించేలా చేయాలి.
– కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ, ఉప గ్రంథాలయాధికారి(ఇన్‌ఛార్జి), కాకినాడ

ఎస్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న సాయిశ్రీనివాస్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కాకినాడ నగరం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత ఎన్నికలప్పుడు ఇచ్చిన ఆర్థిక సంబంధ హామీలు నెరవేర్చాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక రామారావుపేట ఎస్టీయూ భవన్‌లో శనివారం రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. ఇదే కొనసాగితే ఉద్యమానికి వెనుకాడబోమన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కోరారు. 2024, 2025 జులై నాటికి నాలుగు డీఏ బకాయిలు విడుదల చేయాలన్నారు. 2021లో ఓపీఎస్ వారికి పీఎఫ్ చెల్లించారని, సీపీఎస్ వారికి చెల్లించలేదని గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణం పీఆర్సీ ప్రకటించాలని కోరారు. గత పాలకుల మాదిరిగా తమకు అన్యాయం చేయవద్దని ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, ఇంజినీరింగ్, మెడికల్ సీట్లలో కొన్నింటిని ప్రభుత్వ బడుల్లో చదివినవారికి కేటాయించాలని తీర్మానించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెర్ల శ్రీనివాస్, కె.కాశీవిశ్వనాథ్, రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, శివప్రసాద్, రాజు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మాట్లాడుతున్న సిద్ధూ, ప్రజాసంఘాల నాయకులు

గాంధీనగర్: రంగరాయ మెడికల్ కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించిన నలుగురు కీచకులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం జగన్నాథపురంలో విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధూ, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు భీమశంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల నుంచి కళాశాల వరకు విద్యార్థినుల రక్షణ లేని పరిస్థితుల్లో జీవిస్తున్నారన్నారు. లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైద్య కళాశాల బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో కల్యాణ్‌చక్రవర్తి, జిమ్మీరాజు, గోపాలకృష్ణ, సత్యనారాయణలు 50 మంది విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు.

కూటమితోనే మెరుగైన పాలన సాధ్యం

కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం: ప్రజలకు మెరుగైన పరిపాలన అందించటం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక ఏడో డివిజన్ రేచర్లపేటలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు హామీలు అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. పింఛన్ల పెంపు, మత్స్యకారులకు వేట భృతి రెట్టింపు, ఉచితంగా ఇంటింటికీ మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రజల ఆదరణ చూసి వైకాపా బురద రాజకీయాలకు పాల్పడుతోందని కొండబాబు మండిపడ్డారు. కార్యక్రమంలో అంబటి చిన్న, బొచ్చా దాసు, కొల్లు కుమారి, కోల ఎల్లారావు, బత్తుల ఉమాదేవి, సామంతుల నాగేంద్రప్రసాద్, దోమన్నబ్రహ్మ రాజు, పొట్నూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాగితపు సంచులు వాడదాం

గాంధీనగర్: సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లకు బదులు, కాగితపు సంచులు వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యత నెరవేర్చవచ్చని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ నాయుడు అన్నారు. శనివారం సాంబమూర్తినగర్‌లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ కాగితపు సంచి(పేపర్ బ్యాగ్) దినోత్సవం నిర్వహించారు. పేపర్ బ్యాగ్‌లను అయోధ్యనగర్‌లోని దుకాణాల్లో పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ కరుణ, సెక్రటరీ సుగుణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగత్రీనాథ్, సురేఖదేవి, శ్రీనివాసరావు, నవ్య పాల్గొన్నారు.

అలముకుంది.. అంధకారం

కాకినాడ గొడారిగుంట, రాజ్యలక్ష్మినగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తు దీపం వెలగకపోవడంతో చీకట్లు అలముకున్నాయి. కొన్నిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఖాళీ స్థలం.. చెత్తమయం

ఆకర్షణీయ నగరం కాకినాడలో అనేక ప్రాంతాల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. గాంధీనగర్ రెడ్‌క్రాస్ వీధి నాగమల్లిచెట్టు దగ్గరలోని మున్సిపల్ కార్పొరేషన్ ఖాళీ స్థలంలో చెత్త వేయడంతో కుప్పలా మారింది. దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొలగించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గాంధీనగర్

కాలువ తీరు.. ఎన్నడు మారు

కాకినాడ గాంధీనగర్ ప్రధాన రహదారి పక్కన కాలువలో వ్యర్థాలు, ఎండిన ఆకులు పడి అధ్వానంగా కనిపిస్తున్నాయి. దాంతో మురుగు పారేందుకు వీలులేకుండా ఉంది. దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

స్లాబురాయి.. ఎందుకు వేయరోయ్

కాకినాడ ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఫుట్‌పాత్ కాలువపై స్లాబు రాయి లేక ప్రమాదకరంగా ఉంది. కొన్ని నెలలుగా ఇలాగే ఉంది. నిత్యం రద్దీగా ఉండే దారి కావడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

ఆరోగ్యంపై ఉపాధ్యాయులు శ్రద్ధపెట్టాలి

శిబిరాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

కాకినాడ నగరం: ఆరోగ్యంపై ఉపాధ్యాయులు శ్రద్ధపెట్టాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి(డీవైఈవో) వెంకటేశ్వరరావు అన్నారు. యూటీఎఫ్ హోమ్‌లో శనివారం ట్రస్ట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అర్బన్ ఎంఈవోలు చెవ్వూరి రవి, కేవీవీ సత్యనారాయణలతో కలిసి డీవైఈవో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. టి.రవిచక్రవర్తి, జి.ప్రభాకవర్మ, రవిశ్రీనివాస్, ఇమ్మాన్యుయేల్, వజ్రపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త ఎత్తించారు..

మసీదుసెంటర్: కాకినాడ పెద్దిరెడ్డివారివీధిలోని నగర పాలకసంస్థ పార్కు పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా కనిపిస్తోంది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, దుర్వాసన వస్తోందని సందర్శకులు వాపోతున్నారు. దీనిపై ఈ నెల 8న 'ఈనాడు' సంచికలో ఉద్యానం.. పక్కన అధ్వానం శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

స్లాబురాయి వేశారు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ భాస్కర్‌నగర్ ప్రధాన రహదారి పక్కన ఫుట్‌పాత్ కాలువపై స్లాబురాయి లేక ప్రమాదకరంగా మారింది. కొంతకాలంగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఈ నెల 7న 'ఈనాడు' సంచికలో కాలువపై స్లాబురాయి ఏది..? శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

ఈనాడు కథనాలకు స్పందన

ఇనుప చట్రం ఏర్పాటు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలో రహదారుల్లోని మ్యాన్‌హోళ్లపై ఇనుప చట్రాలు లేక ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల పాక్షికంగా దెబ్బతిని వాటిపై రంధ్రాలు పడి అధ్వానంగా మారాయి. దాంతో ఆయా రహదారులపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఈ నెల 5న చూసుకోకుంటే.. చుక్కలే.. శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి నగరపాలక అధికారులు స్పందించారు. గొడారిగుంట నాలుగురోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఇనుప చట్రం ఏర్పాటు చేయించారు.

చెట్ల కొమ్మలు తొలగించారు..

సాంబమూర్తినగర్: గొడారిగుంట మూడో వార్డు సచివాలయం-1 వద్ద చెత్తాచెదారంతోపాటు చెట్ల కొమ్మలు పడి ఉన్నాయి. చాలా రోజుల నుంచి ఇలాగే వదిలేశారు. దీనిపై ఈ నెల 11న 'సచివాలయం వద్ద ఏదీ శుభ్రత..!' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సచివాలయ సిబ్బంది స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తాచెదారం, చెట్ల కొమ్మలు తొలగించి శుభ్రం చేయించారు.

కళాశాలకు డ్యూయల్ డెస్క్‌ల వితరణ

సాంబమూర్తినగర్: లెనోరా దంత వైద్య కళాశాల, కేఎల్‌ఆర్ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ నాగమణి జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా కళాశాలకు శనివారం 10 డ్యూయల్ డెస్క్‌లు అందించారు. డా.కె.లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి నాగమణి వీటిని విద్యార్థినుల సౌకర్యార్థం ఇచ్చారు. ప్రిన్సిపల్ అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.సువర్చల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వసంతలక్ష్మి, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

హెల్మెట్ వాడదాం.. స్ఫూర్తిగా నిలుద్దాం

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల ప్రకారం ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ సారథ్యంలో టీవీఎస్ షోరూమ్ సభ్యులతోపాటు పోలీసులు హెల్మెట్ వాడకంపై అవగాహనకు ద్విచక్ర వాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ర్యాలీ టీవీఎస్ షోరూమ్ ఏపీఎస్పీ నుంచి ప్రారంభమై సర్పవరం కూడలి, భానుగుడి, జిలానీ సెంటర్ మీదుగా జగన్నాథపురం వరకు సాగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్-1, 2 సీఐలు రమేష్, రామారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నంబరు ప్లేట్లనే వాడాలన్నారు.

స్మార్ట్ విద్యుత్తు మీటర్లు వద్దని చెప్పండి

ప్రజలకు సీపీఎం నాయకుల పిలుపు

కచేరిపేటలో కరపత్రాలు పంచుతున్న సీపీఎం నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తమ ఇళ్లకు అదానీ ప్రీపెయిడ్ విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే వద్దని చెప్పాలని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం ప్రారంభించారు. శనివారం సాయంత్రం 37వ డివిజన్ సుందరయ్యభవన్, కచేరిపేట పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేషబాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణల చట్టం చేసిందన్నారు. దానికి వైకాపా, తెదేపాలు అనుకూలంగా ఓటు వేశాయన్నారు. ఫలితంగా అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ప్రతీ ఇంటికి ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. గత ప్రభుత్వంలో స్మార్ట్‌మీటర్లు బద్దలు కొట్టాలన్న తెదేపా నాయకులు, నేడు వాటిని బిగించడానికి కూటమి ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం దారుణమన్నారు. సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు సెల్‌ఫోన్‌లా ముందుగా రీఛార్జి చేసుకోవాలన్నారు. ఇప్పటికే విద్యుత్తు ఛార్జీల భారం భరించలేకున్నామంటూ స్థానికులు సీపీఎం నాయకుల వద్ద వాపోయారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కె.నాగజ్యోతి, మలక వెంకటరమణ, చంద్రమళ్ల పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాణి తదితరులు పాల్గొన్నారు.

పంతం సేవలు చిరస్మరణీయం

నివాళి అర్పిస్తున్న నేతలు

కాకినాడ కలెక్టరేట్: మాజీ మంత్రి పంతం పద్మనాభం సేవలు చిరస్మరణీయమని పలువురు నేతలు కొనియాడారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కల్పన కూడలిలోని కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జనసేన నాయకుడు ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎందరికో రాజకీయ గురువుగా నిలిచిన పద్మనాభం సేవా గుణంలోనూ ఆస్తులను ధారపోశారన్నారు. రాజకీయాల్లో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి స్ఫూర్తి చాటారన్నారు. నాటక పరిషత్తును స్థాపించి ఎందరో కళాకారులకు జీవనోపాధి కల్పించిన మహా వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బుర్రా పద్మనాభం, పెద్దాడ సుబ్బారాయుడు, ఉంగరాల వెంకటేశ్వరరావు, యాళ్ల రామకృష్ణ, జానకిరామచౌదరి, కుక్కల పోతురాజు, తుమ్మపల్లి వాసు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్నేహభావానికి క్రీడలు దోహదం

మాట్లాడుతున్న ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్

మసీదుసెంటర్, సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో స్నేహభావం, బృందానుబంధాలను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్ అన్నారు. శనివారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల 67వ వార్షిక క్రీడా దినోత్సవం రుధిరాను కళాశాల మైదానంలో ఉత్సాహంగా ప్రారంభించారు. ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. డా.ముఖర్జీ విద్యార్థులు క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలన్నారు. రెండు వారాలపాటు కొనసాగనున్న ఈ క్రీడల పోటీలు వివిధ బ్యాచ్‌ల మధ్య ఉత్సాహంగా జరగనున్నాయి. ఆగస్టు 9న జరిగే ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.శశి, క్రీడల కమిటీ ఉపాధ్యక్షుడు డా.ముఖర్జీ, సాంస్కృతిక కమిటీ ఉపాధ్యక్షురాలు డా.శైలజ, ఎనాటమీ ప్రొఫెసర్ డా.సుధాకర్‌బాబు, లేడీస్ హాస్టల్ వార్డెన్ డా.లలిత, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

స్థలం అప్పగించాలని వినతి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జగన్నాథపురం ప్రాంతంలో క్రైస్తవులకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించి అప్పగించాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కోరింది. ఈ మేరకు ఆ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు శనివారం ఎమ్మెల్యే వనమాడి కొండబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ జగన్నాథపురంలోని క్రైస్తవ శ్మశాన వాటిక సమాధులతో నిండిపోయిందన్నారు. అక్కడ తవ్వుతుంటే ఎముకలు బయటకు వస్తున్నాయన్నారు. కొండబాబు సానుకూలంగా స్పందించారన్నారు. పాస్టర్లు మోజెస్‌కుమార్, జాన్ ప్రసాద్, సంఘమిత్ర, యోహాను, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల ఉపాధి కాపాడాలి

మాట్లాడుతున్న సత్తిబాబు

గాంధీనగర్: ర్యాపిడో యాప్ వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని, ప్రభుత్వమే ఒక యాప్ ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల ఉపాధిని కాపాడాలని వక్తలు డిమాండ్ చేశారు. శనివారం కచేరిపేట సుందరయ్యభవన్‌లో నగరంలోని ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ట్రాన్స్‌పోర్ట్ రంగ జిల్లా కన్వీనర్ కె.సత్తిబాబు, సీఐటీయూ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కోకన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. ర్యాపిడో యాప్ వల్ల నగరంలో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, వారికి వచ్చే ఆదాయం మరింత తగ్గిపోతుందన్నారు. ఈ యాప్‌ను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను తీసుకొచ్చి ఆ యాప్ ద్వారా ఆటో రంగ కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మోటారు వాహన సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాకినాడ అచ్చంపేట ఏరియాలో ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ చెకింగ్ అనేది రవాణారంగ కార్మికులను ఇబ్బందులకు గురిచేసేలా ఉందని, దీనిని అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సతీష్, వేణుబాబు, నాగు, విజయ, పండు, బాలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లోని క్యాన్సర్ వార్డులోని రోగులకు హెల్పింగ్ హార్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందికట్ల సరోజిని జ్ఞాపకార్థం, రామకృష్ణ సహకారంతో శనివారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు ఒక టీవీ అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలు పెదపాటి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలమేనా..!?

కాకినాడలో 37.1 డిగ్రీల సెల్సియస్‌ల ఉష్ణోగ్రత

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కాకినాడ నగరంలో ఎండలు హడలెత్తిస్తున్నాయి. వారం రోజులుగా ఎండ తీవ్రత ఇబ్బందిగా మారుతోంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్ర ఉక్కబోతతో ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికితోడు వేడి గాలులు వీయడంతో మధ్యాహ్న సమయంలో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఏప్రిల్, మే వేసవి నెలలైనా అడపాదడపా వర్షాలు కురవడంతో వాతావరణం కాస్తంత చల్లగా మారింది. జూన్‌లో వరుసగా నాలుగు రోజులపాటు వర్షాలు కురిశాయి. అప్పటి నుంచి అడపాదడపా చిన్నపాటి చినుకులే తప్ప పెద్ద వర్షం జాడ లేదు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగాయి. నగరంలో నాలుగైదు రోజులుగా 35.5, 36.5 36.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండగా శనివారం 37.1 డిగ్రీలకు పెరిగింది. ఉదయం 6.30 గంటలకే ఎండ తీవ్రత పెరుగుతూ వస్తోంది. సాయంత్రం 6 గంటలైనా తీవ్రత తగ్గడం లేదు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు, రహదారులపై జనసంచారం తగ్గింది. గొడారిగుంట, సాంబమూర్తినగర్, వెంకట్‌నగర్, ఆర్టీవో కార్యాలయ కూడలి, జయేంద్రనగర్, సిద్ధార్థనగర్, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలైనా జనసంచారం లేక రహదారులు నిర్మానుష్యంగా మారాయి.

సాయంత్రం 4 గంటల ప్రాంతంలో నిర్మానుష్యంగా అయోధ్యనగర్ రహదారి

ఏటీఎం నుంచి నగదు కాజేసిన వ్యక్తిపై కేసు

మసీదు సెంటర్ (కాకినాడ): ఓ మహిళ ఏటీఎం నుంచి నగదు కాజేసిన గుర్తుతెలియని వ్యక్తిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం. . కాకినాడ గోళీలపేటకు చెందిన పిల్లా శ్రీనివాసమ్మ అనే మహిళ భర్త వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌లో కాంపౌండర్‌గా పనిచేసి చనిపోయారు. ఆమెకు భర్తకు సంబంధించిన పింఛను వస్తోంది. నాలుగు నెలల క్రితం శ్రీనివాసమ్మకు గుండె శస్త్రచికిత్స జరిగింది. గత నెల 14న చెకప్ చేయించుకోవడానికి ఆసుపత్రికి వెళ్లింది. పక్కనే ఉన్న ఏటీఎంలో కార్డుతో ప్రయత్నించగా డబ్బులు రాలేదు. వెనుకనే ఉన్న వ్యక్తి నేను డబ్బులు తీస్తానంటూ చెప్పి పిన్ అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆమె కార్డు తీసుకుని వేరే కార్డును ఆమె చేతిలో పెట్టాడు. అనంతరం ఆమె కార్డుతో సుమారు రూ.50 వేలు తీసుకున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

మాట్లాడుతున్న సీఐ సూర్యఅప్పారావు

ఆటోచోదకులూ.. వేగం వద్దు..!

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మితిమీరిన వేగం, అనుమతికి మించిన ప్రయాణికులతో ఆటోలు నడపవద్దని సీఐ బి.సూర్యఅప్పారావు స్పష్టం చేశారు. ప్రత్తిపాడులో ఆటోచోదకులు, యూనియన్ నాయకులు, పలు సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రహదారి భద్రతలో ఆటోచోదకులదే ప్రధాన బాధ్యత అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఎస్సై లక్ష్మీకాంతం స్పష్టం చేశారు.

సత్యదేవుని దర్శించుకున్న జీఎస్టీ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యనారాయణ స్వామిని జీఎస్టీ (విశాఖపట్నం) ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ హరేరామ్ శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఈవో సుబ్బారావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామి ప్రసాదాన్ని ఈవో అందజేశారు.

జీఎస్టీ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌కు సత్యదేవుని ప్రసాదం అందిస్తున్న ఈవో

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

మురుగు తొలగించారు

సమస్య: మండలంలోని కత్తిపూడి శివారు కొండవారిపేట కాలువల్లో మురుగు తొలగక ఇబ్బందులు పడుతున్నాం. **- శ్రీను, స్థానికుడు.**

సమాధానం: సమస్య తెలిసిన వెంటనే సిబ్బందితో వెంటనే తొలగించాం. **- మధుశేఖర్, పంచాయతీ కార్యదర్శి, కత్తిపూడి.**

– న్యూస్‌టుడే, శంఖవరం.

అన్ని వర్గాలకు మేలు

తునిలో కరపత్రాలు పంచుతున్న తెదేపా నాయకులు

తుని, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అనేక పథకాల ద్వారా మేలు చేస్తోందని నాయకులు అన్నారు. పట్టణంలోని 1వ వార్డు రెల్లిపేట ప్రాంతంలో తెదేపా పట్టణాధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ 'సూపర్ సిక్స్' పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కలిగించారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మళ్ల గణేష్, వారాధి జ్యోతి, బంగారు నాగేశ్వరరావు, జి.శ్రీను, కె.మంగ తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు..?

అరకొర వసతుల మధ్య అంగన్‌వాడీ కేంద్రాల్లో పాట్లు

శంఖవరం, రౌతులపూడి, న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అన్న నానుడికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ విధానం బాసటగా నిలుస్తుంది. బాల్యదశ నుంచే పౌష్టికాహార లోపం తలెత్తకుండా పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయి. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో బిక్కుబిక్కుమంటూ నెట్టుకురావాల్సి వస్తుంది. చాలీచాలని వేతనాలతో, అరకొక వసతులతో అద్దె భవనాల్లో నిర్వహణ భారంగా ఉందని సిబ్బంది వాపోతున్నారు. శంఖవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని రౌతులపూడి, శంఖవరం మండలాల్లో 116 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 49 ప్రభుత్వ భవనాలు, 8 ఉచిత వసతుల్లో నిర్వహిస్తుండగా మిగిలిన 59 కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అరకొర వసతులతో అద్దె భవనాల్లో ఈ కేంద్రాల్లో నిర్వహణ ఇబ్బందిగా ఉంటోంది. గత ప్రభుత్వం నాడు-నేడులో కొన్ని భవనాలు కేటాయించినప్పటికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో అవి అసంపూర్తిగా మిగిలాయి. దీంతో చిన్నారుల్లో సృజనను పెంపొందించేలా బోధన సాధ్యం కావడం లేదు. కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేస్తే బోధన సృజనాత్మకంగా చిన్నారులకు బోధన అందజేయొచ్చు.

కత్తిపూడిలో..

ఏ.మల్లవరంలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

శంఖవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి

మండలం	శంఖవరం	రౌతులపూడి
మొత్తం కేంద్రాలు	57	59
ప్రభుత్వ భవనాలు	17	32
అద్దె భవనాలు	36	23
ఉచితవసతి	04	04
అరెళ్లలోపుచిన్నారులు	3278	2960
గర్భిణులు	316	267
బాలింతలు	327	264

ఉన్నతాధికారులకు నివేదించాం

అద్దె భవనాలకు ప్రభుత్వం తరఫున రూ.2వేలు చెల్లిస్తున్నాం. గతంలో నిర్మాణం చేపట్టినవి నిధులు జాప్యంతో కొన్ని నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వమే అవసరాలను గుర్తించాలని ఆదేశించింది. దానికానుగుణంగానే ప్రాజెక్టు పరిధిలోని రెండు మండలాల అవసరాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాం.

- వెంకటలక్ష్మి, సీడీపీవో, శంఖవరం

ఘనంగా సత్యదేవుని తిరుచ్చి సేవ

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుని తిరుచ్చి సేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చిపై ఆశీనులను చేసి తూర్పురాజగోపురం వద్దకు తెచ్చారు. అర్చకులు పూజలు చేశారు. వేదమంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాలతో ఆలయ ప్రాకారం చుట్టూ మూడుసార్లు ఊరేగించారు. ఈవో సుబ్బారావు దంపతులు, భక్తులు స్వామి సేవలో పాల్గొన్నారు.

తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.1,01,116 విరాళాన్ని శనివారం అందజేశారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరు గ్రామానికి చెందిన ఎన్. నూకరాజు, సూరమ్మలు ఈ విరాళాన్ని ఈవో సుబ్బారావుకు చెక్కు రూపంలో అందజేశారు. ఏటా ఆగస్టు 1న అన్నదానం చేయాలని కోరారు.

స్వామివారికి వెండిపళ్లెం సమర్పణ

అన్నవరం సత్యనారాయణ స్వామికి ఓ దాత వెండి పళ్లెం శనివారం అందించారు. హైదరాబాద్‌కు చెందిన కె.రఘుమోహన్ గుప్తా, శ్రీలేఖలు సుమారు 830 గ్రాముల వెండితో రూ.92 వేలు విలువైన వెండి ప్లేటును తయారు చేయించి స్వామి సేవకు వినియోగించాలని కోరుతూ ఈవో సుబ్బారావుకు అందజేశారు. దాతను ఈవో అభినందించి స్వామి వారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

గో ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

తుని, న్యూస్‌టుడే: శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ స్ప్రెసెస్ డిగ్రీ కళాశాలలో గోఆధారిత ఉత్పత్తులపై రెండు రోజుల కార్యశాల శనివారం ప్రారంభమైంది. శిక్షకులు క్షేత్రగో సేవ సంయోజక్ ఆకుతోట రామారావు మాట్లాడుతూ. . గోఆధారిత ఉత్పత్తులతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో రాంజీ, కృషివడ్డీ, ఓలేటి నారాయణ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రాల్లో అర్హుల జాబితాలు

గండేపల్లి, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ అర్హుల జాబితాను ప్రతీ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు గండేపల్లి వ్యవసాయ అధికారి శ్రీరామ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు మన మిత్ర వాట్సప్ నంబరుతో 95523 00009 పంపితే వివరాలు వస్తాయన్నారు. అర్హుల పేర్లు జాబితాలో లేకపోతే రైతు సేవాకేంద్రాల్లో అర్జీతో పాటుగా, సంబంధిత పత్రాలు సమర్పించాలన్నారు.

పారిశుద్ధ్యం నిర్వహణపై ఎస్ఎస్‌జీ పరిశీలన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కాట్రావులపల్లిలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, డ్రైనేజీల నిర్వహణను స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ(ఎస్ఎస్‌జీ) బృందం పరిశీలన చేశారు. ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి ప్రశాంత్‌బాబు మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తడిపొడి చెత్త సేకరణ, చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ పరిశీలించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం ద్వారా నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్‌వాడీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పీహెచ్‌సీలో ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యసేవలు, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి వై.గణేష్‌బాబు, బృంద సభ్యులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లి పీహెచ్‌సీలో వసతులపై ఆరా తీస్తున్న ఎస్ఎస్‌జీ అధికారులు

ఉచిత నేత్ర వైద్య శిబిరం

రౌతులపూడి: రాజవరంలో హైమా నేత్రాలయం, ఉపాధ్యాయుడు లాలం వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కంటి సంరక్షణకు చేపట్టాల్సిన సూచనలు చేశారు.

సమస్యల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం: నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కాట్రావులపల్లిలో తెదేపా గ్రామ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ఎమ్మెల్యే నెహ్రూ మహిళలతో మాట్లాడారు. ఏడాది పాలనలో ప్రభుత్వం పనితీరుపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భద్రం, అప్పలరాజు, కొత్త కొండబాబు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, కాకరపల్లి కామేష్, బిక్కిన బాబి తదితరులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెహ్రూ

సుపరిపాలనతో ప్రజల్లో సంతోషం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ప్రజలు సంతోషిస్తున్నారని, పథకాలన్నీ పారదర్శకంగా అమలవుతున్నాయనే సంతృప్తి వారిలో ఉందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఏలేశ్వరంలోని ఒకటో వార్డులో కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, అలమండ చలమయ్య, మూది నారాయణ స్వామి, రాయుడు చిన్న, పెద్ద సంఖ్యలో తెదేపా శ్రేణులతో కలిసి శనివారం పర్యటించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిపై ఆరా తీస్తూ, సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికీ కరపత్రాలు పంచారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

ఏలేశ్వరంలో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

గృహ వివరాలు నమోదు చేసుకోవచ్చు

గండేపల్లి: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రతి గృహానికి సంబంధించిన వివరాలు క్యూఆర్ కోడ్‌తో నమోదు చేసుకోవచ్చని డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్‌ను యర్రంపాలెంలో శనివారం నిర్వహించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

స్వాగతం పలుకుతున్న నాయకులు

తుని చేరిన పవిత్ర కలశయాత్ర

తుని, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ శాఖ ద్వారా చేపట్టిన రెజంగ్లా పవిత్ర కలశ యాత్ర శనివారం తుని చేరింది. సైన్యంలో యాదవ రెజిమెంట్ (అహిర్ రెజిమెంట్) పునరుద్ధరించాలని, ఇతర పలు విజ్ఞప్తులతో చేపట్టిన ఈ యాత్రను స్థానిక నాయకులు పలువురు స్వాగతించారు. బిహార్‌లో ఏప్రిల్ 13న ఈ యాత్ర ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. దేశవ్యాప్తంగా లక్ష కి.మీ. ఈ కలశయాత్ర చేపడుతున్నామన్నారు. మహాసభ నాయకులు మహేశ్వరి, మల్లేశ్వరి, కుండల పెదబాబు, చందక గురుమూర్తి, చొప్పా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి సహాయం

శంఖవరం: నెల్లిపూడి గ్రామానికి చెందిన మేరీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. జనసేన నాయకుడు తలపంటి అప్పారావు(బుజ్జి) ఆ కుటుంబానికి శనివారం 50 కిలోల బియ్యం, నిత్యావసరాలు, రూ.5 వేలు నగదు అందించారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం

తుని, న్యూస్‌టుడే: ఏపీడబ్ల్యూజెఎఫ్ తుని నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా బోడపాటి సతీష్‌కుమార్, అధ్యక్షుడిగా వాసా ధర్మరాజు, ఉపాధ్యక్షుడిగా పడాల ప్రసాద్, కార్యదర్శిగా లంక సత్తిబాబు, తదితరులను ఎన్నుకున్నారు.

విద్యుత్తు స్తంభం నుంచి మంటలు

జగ్గంపేట: స్థానిక నెహ్రూకాలనీలో నాలుగో వీధిలో ఓ విద్యుత్తుస్తంభం నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో ఆ వీధివాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఎవరి పనుల్లోకి వారు వెళ్లి తిరిగి వచ్చి భోజనం చేసి పడుకునేసరికి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. ఇదే సమస్య గతంలో రావడంతో అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

దారి దోపిడీ.. ఇద్దరి అరెస్టు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిని కత్తితో భయపెట్టి, సొమ్ము దోపిడీ చేసిన ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై మణికుమార్ తెలిపారు. శనివారం పిఠాపురం పట్టణ పోలీసుస్టేషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం.. శంఖవరానికి చెందిన వాతాడ దిలీప్ ఈనెల 5న పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో శంఖవరం వెళ్లేందుకు ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మాయ మాటలు చెప్పి తమ వాహనం ఎక్కించుకున్నారు. పిఠాపురం వైజంక్షన్ నుంచి గొల్లప్రోలు వెళ్లే మార్గంలో చీకట్లో వాహనం ఆపి, తనను తుప్పల్లోకి తోసేశారు. కత్తి చూపించి అతని నుంచి రూ.29,400 బలవంతంగా లాక్కుని పరారయ్యారు. బాధితుడు పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఆ మేరకు దర్యాప్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాలను పరిశీలించి శుక్రవారం పిఠాపురం వైజంక్షన్ వద్ద కొత్తపేటకు చెందిన ఏ.శ్రీనివాసు, జార్జీగారి వీధికి చెందిన బి.నరేష్‌ను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వారి నుంచి రూ.16వేలు, ద్విచక్ర వాహనం, చాకు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మూగజీవాలను తరలించే పద్ధతి ఇలాగేనా..?

ఎన్‌హెచ్‌పై తరలివెళ్లే అక్రమ రవాణాల్లో పశు రవాణా ఒకటి. చిన్న, పెద్ద వాహనాల్లో మూగజీవాలను కుక్కి జాతీయ రహదారి మీదుగా తరలిస్తున్నా సంబంధిత శాఖ అధికారులకు పట్టకపోవడం గమనార్హం. జగ్గంపేట, గండేపల్లి ఎన్‌హెచ్ మీదుగా ఈ పశువులు వాహనాల్లో రోజూ తరలివెళ్తున్నాయి. వీటిని తరలించేవారు వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి తరలిస్తున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

ప్రమాదాలను నిలువరించరూ..!

జగ్గంపేట గ్రామీణ మండలం రామవరం పెట్రోలుబంకు సమీపంలో ఎన్‌హెచ్‌పై ద్విచక్ర వాహనదారులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. రోడ్డు దాటేందుకు డివైడర్లు, మార్గాలు లేకున్నా పలువురు రోడ్డుదాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఎన్‌హెచ్ అధికారులు ఆయా ప్రదేశాల్లో గ్రిల్స్ ఏర్పాటు చేసినా వాటిని పక్కకు తొలగించి వెళుతున్నారు. అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలి. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

అదనపు కట్నం కోసం వేధింపులు

తుని పట్టణం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం తనను భర్త, ఆయన బంధువులు వేధిస్తున్నారని ఓ వివాహిత ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై టివి రత్నం తెలిపారు. పట్టణంలోని పాతబజారు ప్రాంతానికి చెందిన వివాహిత సంతోషికి రాజాజీతో 2020లో వివాహం కాగా, తర్వాత నుంచి తనను వేధిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో భర్త, అతని ఇద్దరు చెల్లెలు, బావపై కేసు నమోదు చేశామన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపినవారికి జరిమానా

తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 26 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని సీఐ ఎం.గీతారామకృష్ణ తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.2.60 లక్షలు అపరాధ రుసుము న్యాయమూర్తి విధించారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేస్తున్నామని, నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

కులదూషణ కేసు నమోదు

తుని, న్యూస్‌టుడే: తన కుమార్తెను కొందరు దుర్భాషలాడి, దాడిచేశారని వీరవరపుపేటకు చెందిన మేరీ ఫిర్యాదు చేశారని ఎస్సై జె.విజయబాబు తెలిపారు. స్థానికంగా నివాసం ఉంటున్న నాగేశ్వరి, పైడిరాజులపై బాధితురాలు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజులకొత్తూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై కృష్ణామాచారి తెలిపారు. రాజులకొత్తూరు గ్రామానికి చెందిన వేగిరాజు సూర్యనారాయణరాజు(32) గ్రామ సమీపంలోని నిర్మిస్తున్న పెట్రోల్‌బంకులో పని చేస్తున్నాడని శనివారం సాయంత్రం విధులు పూర్తిచేసుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డుపక్కన హోటల్ వద్ద ఆగి ఉండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఐ.టి.ఐ - జగ్గంపేట
గోకవరం రోడ్, సెల్: 92474 30301
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్లందు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కొద్ది సీట్లు మాత్రమే కలవు

స్వయం ఉపాధితో వనితలు

ఉత్సాహంగా కొనసాగుతున్న కుట్టు శిక్షణ

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

గృహంలో వివిధ బాధ్యతల అనంతరం మహిళలకు ఉన్న ఖాళీ సమయాన్ని ఆదాయ మార్గంగా మలుచుకునేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటికే కుట్టు శిక్షణలో అనుభవం ఉన్నవారు ఆధునిక ఫ్యాషన్లకు అనుగుణంగా మెలకువలు నేర్చుకుంటున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా నిలువవచ్చనే భరోసా లభించిందని శిక్షణ పొందుతున్న మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలు

ఆధునిక హంగులతో తయారీ

మండల పరిషత్తు కార్యాలయంలో మొదటి విడతగా గత 50 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది మహిళలు రెగ్యులర్‌గా హాజరవుతున్నారు. 90 రోజుల పాటు సాగే ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళలకు బ్లౌజులు, చిన్నారులకు గాగ్రచోళీలు, షర్టు, ఫ్యాంట్స్ ఆధునిక ట్రెండ్స్‌కు తగ్గట్లుగా శిక్షణ ఇస్తున్నట్లు శిబిరం నిర్వాహకురాలు వేణు తెలిపారు. త్వరలోనే రెండు బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు.

'ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం'

కిర్లంపూడి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యారని వైకాపా ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటరు బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా కార్యకర్తల సమావేశం గిరిబాబు అధ్యక్షతన మాజీమంత్రి, వైకాపా నేత ముద్రగడ పద్మనాభరెడ్డి నివాస ఆవరణలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రజలు సాగునీటికి అవస్థలు పడుతుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణు, తోట నరసింహం మాట్లాడారు. సమావేశంలో జిల్లా పరిశీలకుడు దాట్ల సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యేలు వంగా గీత, జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ అంగులూరి శివకుమారి, దవులూరి దొరబాబు, రాష్ట్రయువజన విభాగం నాయకుడు తోట రామ్‌జీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

అధిక వడ్డీలు ఆశచూపి టోకరా

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అధిక వడ్డీ ఇస్తానని ఆశచూపి రూ.10 కోట్లకు పైగా అప్పుచేసి ఓ వ్యక్తి ఉడాయించాడు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన పి.వెంకటేశ్వరరావు సుమారు 25 ఏళ్లుగా వడ్డీ వ్యాపారంతోపాటు కాకినాడ జిల్లా తునిలో బంగారం దుకాణం నిర్వహిస్తున్నారు. మొదట్లో కొంతమేర నగదు గ్రామస్థులకు, తెలిసిన వారికి వడ్డీకి ఇచ్చేవారు. ఆ తరవాత అధిక వడ్డీ ఇస్తానని ఆశచూపి ప్రతి ఒకరి వద్ద నగదు తీసుకుని గ్రామంలోనే కుటుంబంతో నివాసం ఉండేవారు. పది రోజులుగా ఇంటికి, దుకాణానికి తాళం వేసి ఉంది. సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ ఉండడంతో 200 మంది వరకు బాధితులు గొల్లుమంటున్నారు. పోలీసులకు, హోంమంత్రి అనితకు ఫిర్యాదు చేస్తామన్నారు.

WANTED

1997లో స్థాపించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాలలో 334 బ్రాంచ్‌లతో విస్తరించియున్న ప్రముఖ AKR ఎక్స్‌ప్రెస్ పార్శిల్ సర్వీస్ సంస్థకు రాష్ట్రంలో త్వరలో ప్రారంభమయ్యే ఈ దిగువ తెలిపిన సెంటర్లకు

ఏజెంట్లు, సేల్స్ ఆఫీసర్స్, డ్రైవర్లు మరియు కాంట్రాక్టు వెహికల్స్ కావలెను

ఏజెంట్లు: ★ తుని ★ రాజమండ్రి ★ కాకినాడ ★ తాడేపల్లిగూడెం ★ ఏలూరు

సేల్స్ ఆఫీసర్స్ (మార్కెటింగ్): మార్కెటింగ్ రంగంలో 2 సం॥ల అనుభవం

కాంట్రాక్ట్ వాహనాలు (కంటైనర్ బాడీ): మోడల్స్ : TATA 407, 709, 909 & Eicher 1050, 1095

డ్రైవర్లు: హెవీ వెహికల్స్, అనుభవం కలిగిన వారు

Apply to .. AKR EXPRESS (P) LTD.,
సైట్ నెం: 21/21, నున్న మ్యాంగో మార్కెట్ కాంపౌండ్, విజయవాడ - నూజివీడు రోడ్, నున్న (విజయవాడ), కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 520007.
e-mail: marketing@akrexpress.com ✆ 94433 00819 web: www.akrexpress.com

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వెండి కవచాన్ని అందిస్తున్న సూర్యనారాయణమూర్తి

వెండి కవచం బహూకరణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు గ్రామ దేవత ముత్యాలమ్మతల్లికి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి జొన్నలగడ్డ సూర్యనారాయణమూర్తి రూ.2.60 లక్షల విలువైన రెండున్నర కేజీల వెండి కవచం బహూకరించారు. శనివారం ఆలయ పూజారి రత్నా కామేశ్వరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దాతను సత్కరించారు.

చినజగ్గంపేటలో ఆక్రమణలు గుర్తించిన అధికారులు

గొల్లప్రోలు: చినజగ్గంపేటలోని చెరువులు, సామాజిక స్థలాల్లో శనివారం రెవెన్యూ, సర్వే అధికారులు పర్యటించి ఆక్రమణలను ప్రాథమికంగా గుర్తించి జాబితాలు రూపొందించారు. స్థానిక వెంకట్రాజు చెరువులో ఆరు ఎకరాలు, బూరవాని చెరువులో మూడున్నర ఎకరాలు, ఇళ్లస్థలాలకు కేటాయించిన స్థలం రెండు ఎకరాలు, సామాజిక స్థలం సుమారు 8 సెంట్లు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. బూరవాని చెరువులో ఇంతవరకూ ఆరుగురు ఆక్రమణదారులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి తహసీల్దారు గోపాలకృష్ణ తెలిపారు. ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వో, గ్రామ సర్వేయరు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198 పిఠాపురం: 80085 65544

సమస్య: స్థానిక రామారావుపేటలో రహదారిని పిచ్చి మొక్కలు ఆక్రమించుకున్నాయి. చర్యలు తీసుకోవాలి. - ప్రసాద్, పెద్దాపురం

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు.

సమస్య: పిఠాపురంలోని స్వామివారి పేటలో కాలువల్లో పూడికలు తొలగించి, వ్యర్థాలు అక్కడే వదిలేశారు. - శ్రీను, సానికుడు

పరిష్కారం: సమస్యను పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌తో చెప్పగా కార్మికులతో పూడికలు తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం, పిఠాపురం

వాకాడలో తాగునీటికి కటకట

కరప, న్యూస్‌టుడే: కరపమండలం వాకాడ గ్రామస్థులు తాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోజుల నుంచి అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారని వాపోతున్నారు. గ్రామంలో తాగునీరు అందించేందుకు వేములవాడ శివారు గ్రామం సిరిగ పల్లిలంకలో బోరు వేయించారు. దీంతో అక్కడి నుంచి గ్రామంలో 60వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచినీటి ట్యాంకుకు నీరు అందిస్తారు. ట్యాంకు నుంచి వీధి కుళాయిలకు సరఫరా చేస్తుంటారు.

✦ **పట్టించుకోని అధికారులు, నాయకులు**

అలాగే వేళంగిలోని సీపీడబ్ల్యూ పథకం నుంచి గ్రామానికి తాగునీరు సరఫరా చేస్తున్నారు. గ్రామానికి వచ్చే పైప్‌లైన్ మరమ్మతులకు గురి కావడంతో సరఫరా నిలిచిపోయింది. ఇక్కడ నివసిస్తున్న వారందరూ వ్యవసాయ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నవారే. తాగునీటిని బయట కొనుక్కోలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, నాయకులు స్పందించాలని కోరుతున్నారు. సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా వేళంగిలోని సీపీడబ్ల్యూ పథకం నుంచి గ్రామానికి తాగునీరు అందజేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు.

వీధికొళాయి వద్ద తాగునీటి కోసం ఖాళీ డబ్బాలు, బకెట్లు

సాల్ట్ కమిషన్ సిబ్బంది తీరుపై రైతుల ఆవేదన

కరప: కరప మండలం గురజనాపల్లిలోని సాల్ట్ భూముల మధ్యలో ఉన్న సాగునీటి డ్రెయిన్‌లో పూడిక తీత పనులు చేపట్టవద్దంటూ ఆ శాఖ సిబ్బంది అడ్డుకోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో రైతులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకుగాను ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రత్యేక దృష్టి సారించి మండల పరిధిలోని అన్ని సాగునీటి డ్రెయిన్లలో పూడిక తీత పనులు చేపడుతున్నారు. ఇందులోభాగంగా గురజనాపల్లి నుంచి ఉప్పలంక వెళ్లే సాగునీటి డ్రెయిన్‌లో పూడికతీత పనులను చేపడుతుండగా సాల్ట్ కమిషన్ సిబ్బంది శనివారం అక్కడికి వచ్చి తమ భూముల్లో ఉన్న కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడానికి వీల్లేదని అడ్డుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కొత్తపల్లి, తాళ్లరేవు, కరప, సామర్లకోట, పిఠాపురం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. శనివారం మూలపేటలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సత్యానందరెడ్డి, మేరుగు సూరిబాబు, కంబాల వెంకటరమణ పాల్గొన్నారు. ✦ తాళ్లరేవు మండలం నీలపల్లిలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు వస్కా రెడ్డి, తెదేపా క్లస్టర్ సమన్వయకర్త మోపూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు దంగేటి సూరిబాబు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ✦ కరపమండలం నడకుదురులో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాకినాడ గ్రామీణ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. మట్టా ప్రకాష్‌గౌడ్, కొల్లాబత్తుల అప్పారావు, దేవు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ✦ సామర్లకోట పట్టణంలో తెదేపా పట్టణ గౌరవాధ్యక్షుడు అడబాల కుమారస్వామి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, తెదేపా నాయకులు కంటే జగదీశ్‌మోహన్, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, నూనె రామారావు ప్రచారం నిర్వహించారు. ✦ పిఠాపురంలోని 11వార్డులో తెదేపా నేతలు కొండేపూడి సూర్య ప్రకాష్, పొన్నాడ గంగాభవానీ కరపత్రాలు పంచిపెట్టారు.

మూలపేటలో మహిళలకు కరపత్రాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

వైభవంగా గోవిందనామ నగర సంకీర్తన

గొల్లప్రోలు: గొల్లప్రోలులో గోవిందనామ నగర సంకీర్తన కార్యక్రమాన్ని శనివారం తెల్లవారుజామున దర్శిపూడి వీరరాఘవులు నిర్వహించారు. స్థానిక పాత ఆంధ్రాబ్యాంకు వీధి నుంచి ప్రారంభమైన నగర సంకీర్తన ప్రధాన రహదారి, వీధుల గుండా వెంకటేశ్వరస్వామి ఆలయం వరకూ కొనసాగించారు.

నేటి నుంచి నవగ్రహ యాగం పూజలు

సామర్లకోట: సామర్లకోటలోని అయిదు తూముల వద్ద వేంచేసియున్న అన్నపూర్ణ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13 నుంచి 23 వరకు శ్రీరుద్ర సహిత నవగ్రహ యాగం పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. 13న గ్రామోత్సవం, విఘ్నేశ్వరపూజ, అంకురార్పనం, నవగ్రహ శాంతి, మంటపారాధనలు, అగ్నిప్రతిష్టాపన హోమాలు నిర్వహిస్తామన్నారు.

కోరమాండల్ లేడీస్ క్లబ్ వితరణ

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట అడబాల కాంప్లెక్సులో శనివారం కోరమాండల్ లేడీస్ క్లబ్ ప్రతినిధులు సుమారు 80 మంది ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరకులు అందించారు. క్లబ్ అధ్యక్షురాలు వెంకటదుర్గావతి, ప్రతినిధులు మల్లీశ్వరి, కవిత, మానస, పద్మ, దీపిక, మాధవీలత, రత్నం, లక్ష్మీసృజన, మోహిని పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం

I.A. 503/2023 O.S. 361/2022

బిట్వీన్

అద్దేపల్లి రామసుబ్బారావు వగైరాలు ... పిటీషనర్స్

మధ్య

బీముని వెంకటరమణ వగైరాలు ... రెస్పాండెంట్స్

R30: పంతం నాగలక్ష్మి, D/o. శ్రీనివాసు, వయస్సు 35, లలితా కాంప్లెక్స్, మెయిన్ బజార్, RTC కాంప్లెక్స్ రోడ్, పిఠాపురం.

R31: పంతం సూర్యప్రకాష్, S/o. శ్రీనివాసు, 33 సం॥, లలితా కాంప్లెక్స్, మెయిన్ బజార్, RTC కాంప్లెక్స్ రోడ్, పిఠాపురం.

పై నెంబరు గల పిటీషన్‌లో మీరు 30వ, 31వ రెస్పాండెంట్లుగా ఉన్నారు. పిటీషనర్ మీకు ఎన్నిమార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను అమలుకాని కారణంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ప్రకటన ద్వారా మీకు పిటీషన్ నోటీసులు పంపు విధముగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా 24-7-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమందు పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 24-7-2025

సం/- **మద్దా శ్రీనుబాబు,** అడ్వకేట్

తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591

కాలువను పరిశీలిస్తున్న ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఊటా నానిబాబు

శివారు ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు

పిఠాపురం, న్యూస్‌టుడే: ఏలేరు పరిధిలోని శివారు ఆయకట్టు వరకు పుష్కలంగా సాగునీరు అందిస్తామని ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఊటా నానిబాబు అన్నారు. శనివారం పిఠాపురం, కిర్లంపూడి మండలాల పరిధిలో పంట కాలువలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి నుంచి పిఠాపురం ప్రాంతానికి నీరు వచ్చే కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి, పూర్తిగా పూడికతో ఉందన్నారు. ఓఅండ్ఎమ్ నిధులు విడుదల చేసినా పనులు ఎందుకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా ఆయన కాలువల్లో నీటి పారుదలకు అడ్డుగా ఉన్న దుంగలు పలుచోట్ల తొలగించారు. ఎస్.తిమ్మాపురం రెగ్యులేటర్ దగ్గర 21 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఉన్నప్పటికీ పిఠాపురంలోని కాలువలో 100 క్యూసెక్కుల నీరు కూడా రావడం లేదన్నారు. కలెక్టర్ షాన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. నీటి సంఘాల అధ్యక్షులు కారపురెడ్డి కృష్ణ, శ్రీరామమూర్తి, జలవనరుల శాఖ ఐజీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పంచాయతీలకు అదనపు ఆదాయం

కరప: తడి, పొడి చెత్త సేకరణ చేపట్టి వర్మీకంపోస్టు తయారు చేసి విక్రయించడం ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు సూచించారు. గొడ్డటిపాలెంలో తడి, పొడి చెత్త సేకరణ పట్ల సిబ్బందికి సూచనలు చేశారు.

సీపీఐ సభలు విజయవంతం చేయాలి

పిఠాపురం: సామర్లకోటలో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు అన్నారు. శనివారం పిఠాపురంలోని పలువార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పిఠాపురంలో ఏలేరు ఆయకట్టు సాగునీరు అందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెంటనే స్పందించాలన్నారు. బోడకొండ, సాకా రామకృష్ణ, కేశవరపు అప్పలరాజు, భవానీ, రమణ, అర్జునరావు పాల్గొన్నారు.

డెంగీ, మలేరియా ప్రబలకుండా అవగాహన

గొల్లప్రోలు: డెంగీ, మలేరియా ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. చినజగ్గంపేటలో శనివారం ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నిర్మూలనపై వివరించారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఓఆర్ఎస్ ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్‌బాషా, హెచ్‌వి రజనీబీ, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

సామర్లకోట: కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల విద్యార్థినిపై లైంగిక వేధింపునకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె వరలక్ష్మి, సీఐటీయూ నాయకురాలు టి.నాగమణి డిమాండ్ చేశారు. శనివారం సామర్లకోట అమ్మణ్ణమ్మ గృహకల్ప సముదాయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా నాయకులు టి.సూర్యకళ, సీహెచ్ రాజులమ్మ, ఐ.దుర్గ, సభ్యులు పాల్గొన్నారు.

14 నుంచి మహిళా ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు శిక్షణ

సామర్లకోట: సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో ఈనెల 14 నుంచి మహిళా ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు నాయకత్వంపై శిక్షణ నిర్వహించనున్నామని ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం మాట్లాడుతూ మార్పు ద్వారా విజేతలు కార్యక్రమం ద్వారా బృందాల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా ప్రజాప్రతినిధులకు నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, విధులు - బాధ్యతలు, భావవ్యక్తీకరణ వంటి అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈటీసీలో శిక్షణ, వసతి ఏర్పాటు చేశామన్నారు.

మాజీ మంత్రి పద్మనాభంకు నివాళి

పెద్దాపురం: పెద్దాపురం మాజీ ఎమ్మెల్యే, మాజీ దేవాదాయధర్మాదాయ శాఖ మంత్రి పంతం పద్మనాభం వర్ధంతి శనివారం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గవరసాన రాజశేఖర్, జోకా నానాజీ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల శ్రమదానం

తాళ్లరేవు: తాళ్లరేవు రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ పితాని త్రినాథరావు ఆధ్వర్యంలో శనివారం వీఆర్‌ఏలు శ్రమదానం చేశారు. కూరగాయలు, ఆకు కూరలు, వివిధ రకాల పూల మొక్కలను నాటారు. ప్రాంగణంలోని మట్టిని మొక్కల చుట్టూ వేశారు. ప్రాంగణమంతా అందంగా మారింది. డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

మురుగుకాలువ పూడిక తీత

సర్పవరం జంక్షన్ కాకినాడ గ్రామీణం చీడిగ గ్రామంలో ప్రధాన మురుగుకాలువ వ్యర్థాలతో గత కొన్ని సంవత్సరాలుగా నిండిపోవడంతో కాలనీల్లో మురుగునీరు బయటకు పోయే మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి గోవిందరాజుకు పూడిక తీయించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది యంత్రాలతో పూడిక తీయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పిఠాపురం: పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం పిఠాపురంలో కాణిదెల వెంకట్రావు, అంజనాదేవి జనసేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కరణం సూరిబాబు పారిశుద్ధ్య కార్మికులకు సమకూర్చిన కిట్లను మర్రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. రైన్ కోటు, గొడుగులు, టోపీలు, చేతులకు గ్లౌజులు, మెడికేటెడ్ సబ్బులు, చీరలు అందజేశామన్నారు.

కాలువల అభివృద్ధికి సహకరించాలి

కాజులూరు: పంట కాలువల అభివృద్ధిలో రైతులు సహకరించాలని సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు లకాని కృష్ణచైతన్య అన్నారు. సుమారు రూ.40 లక్షలతో అభివృద్ధి చేస్తున్న చేదువాడ, శీల, మంజేరు గ్రామాల పరిధిలో గల పంట కాలువలను శనివారం పరిశీలించారు. అన్యం శ్రీరామచంద్రమూర్తి, సత్తిబాబు, రవి పాల్గొన్నారు.



(c) eenadu

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్

కరెంట్ అఫైర్స్

▶ 2025, మే 8న భారత్ ఏ దేశంతో కలిసి సెపా (CEPA – కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కోసం అధికారికంగా చర్చలను ప్రారంభించింది? (2025, ఏప్రిల్‌లో ఈ దేశ అధ్యక్షుడు గాబ్రియేల్

మాదిరి ప్రశ్నలు

బోరిక్ ఫాంట్ భారత పర్యటన నేపథ్యంలో సెపా కార్యరూపం దాల్చింది.) జ: చిలీ

▶ అధికారిక గణాంకాల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు స్థాయిలో ఎంత మొత్తం మేర లాభాన్ని నమోదు చేశాయి? (2023–24 ఆర్థిక సంవత్సరం కంటే ఇది 26 శాతం అధికం. మొత్తం ఆదాయంలో 40 శాతం కంటే ఎక్కువ వాటాను ఎస్‌బీఐ నమోదు చేసింది.) జ: రూ.1.78 లక్షల కోట్లు

▶ స్నో లెపర్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ ఇన్ ఇండియా (ఎస్‌పీఏఐ) తాజా గణాంకాల ప్రకారం దేశంలోనే అత్యధికంగా లద్దాఖ్‌లో మొత్తం ఎన్ని మంచు చిరుతలు ఉన్నాయి?
జ: 477 (దేశంలోని మొత్తం మంచు చిరుతల్లో ఇది 33 శాతం.)

మరింత సమాచారం

https://pratibha.eenadu.net • https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

గాలుల కదలికలకు మూలం!

జనరల్ స్టడీస్
ప్రపంచ భూగోళ శాస్త్రం

చుట్టూ ఆవరించి ఉన్న వాతావరణంలో ఎన్నో మార్పులు ఏర్పడుతుంటాయి. భూమిపై గాలి ఏర్పడుతుంది. అది ఉష్ణోగ్రత, ఎత్తు, పీడనం తదితర కారకాలతో ప్రభావితమవుతుంది. దానినే 'వాతావరణ పీడనం' అంటారు. దీనివల్ల గాలి వీస్తుంది, గాలి తీవ్రత నిర్ణయమవుతుంది, అందరూ శ్వాస పీల్చగలుగుతున్నారు. భూమిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా వాతావరణం ఉండటంతో పీడనం కూడా రకరకాలుగా మారుతుంది. వాతావరణ స్థితిగతులను నిర్దేశించే ఈ కీలకాంశాలపై పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. పీడనానికి స్థూల కారణాలు, పీడన ప్రవణత, కొరియాలిస్ శక్తి ప్రభావాలతోపాటు పలు భూస్వరూపాలు, వాతావరణ పరిస్థితులు ఒకే తీరులో ఉండే వేర్వేరు ప్రాంతాలను సూచించే ఊహారేఖల గురించి తెలుసుకోవాలి.


బారో మీటర్

వాతావరణ పీడనం

భూమి ఉపరితలంపై ఒక నిర్దిష్ట స్థానంపైన ఉన్న గాలి బరువునే 'వాతావరణ పీడనం' అంటారు. ఇది భూవాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. బారోమీటర్ ఉపయోగించి ఈ పీడనాన్ని కొలవచ్చు. అందుకే 'బారోమెట్రిక్ పీడనం' అని కూడా పిలుస్తారు. మిల్లీబార్లు లేదా కిలోపాస్కల్స్ ఈ పీడనాన్ని కొలిచే యూనిట్లు. వాతావరణ పీడనం వివిధ ఎత్తుల్లో మారుతుంది. సముద్ర మట్టంలో పీడనం ఎక్కువగా ఉంటుంది. ఎత్తు పెరిగే కొద్దీ తగ్గుతుంది. గాలి అణువులు వాటిపైన ఉన్న గాలి బరువుతో కుదించుకుపోవడం వల్ల సముద్ర మట్టంలో గాలి బరువు ఉంటుంది. గాలి అణువులు భూమి ఉపరితలం నుంచి దూరంగా వెళ్లేటప్పుడు ఎక్కువ స్థలం ద్వారా వేరు కావడంతో గాలి తేలికగా మారుతుంది. గాలి బరువు తగ్గినప్పుడు పీడనం తగ్గుతుంది. సముద్రమట్టం వద్ద గాలి పీడనం దాదాపు 1,000 మిల్లీబార్లు (100 కిలోపాస్కల్స్) ఉంటుంది. అదే 29,032 అడుగుల (8.85 కి.మీ.) ఎత్తున్న ఎవరెస్ట్ శిఖరంపై దాదాపు 300 మిల్లీబార్లకు తగ్గుతుంది. 31 మైళ్ల (50 కి.మీ.) ఎత్తులో గాలి చాలా సన్నగా ఉండి, కేవలం ఒక మిల్లీబార్ (0.1 కిలోపాస్కల్) ఒత్తిడి కలిగిస్తుంది. వాతావరణ పీడనం 5,000 అడుగుల (1,500 మీ.) వద్ద తక్కువగా ఉంటుంది. సృష్టిలో ప్రతి వస్తువుకు కొంత బరువు ఉన్నట్లు.. భూవాతావరణానికి 56,000 కోట్ల టన్నుల బరువు ఉందని శాస్త్రవేత్తల అంచనా.

వాతావరణ పీడనానికి కారణాలు: ఇది ఉపరితలంపైన ఉన్న వాతావరణ వాయువులపై గ్రహం గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఏర్పడుతుంది. గాలి వేగం, ఉష్ణోగ్రత-ప్రేరిత సాంద్రత వైవిధ్యాలు, కూర్పు, మార్పులు లాంటి స్థానిక కారకాల మాదిరిగానే గ్రహ భ్రమణం కూడా దీనిని ప్రభావితం చేస్తుంది. సూర్యుడి అసమాన వేడి భూమి వాతావరణ పీడనంలో వైవిధ్యాలను సృష్టిస్తుంది. అధిక పీడనం ఉన్న ప్రాంతాల నుంచి అల్పపీడనం ఉన్న ప్రాంతాలకు గాలి కదులుతున్నప్పుడు, ఈ పీడన వైవిధ్యాలు వాతావరణ కదలికను ప్రభావితం చేస్తాయి. ఫలితంగా గాలి వస్తుంది. వాతావరణ పీడనంలో మార్పులను వాతావరణ శాస్త్రవేత్తలు రాబోయే వాతావరణ మార్పులకు సూచికగా పీడనంలో మార్పులను పర్యవేక్షిస్తారు. పీడనం తగ్గడం అంటే సాధారణంగా చెడు వాతావరణం సమీపిస్తోందని అర్థం. పెరుగుతున్న పీడనం.. తరచుగా పరిశుభ్రమైన వాతావరణం రావడం లేదా కొనసాగడాన్ని సూచిస్తుంది.

పీడనాన్ని ప్రభావితం చేసే అంశాలు

1) ఉష్ణోగ్రత: ఏదైనా భౌగోళిక ప్రాంతంలో వాయు పునఃపరిమాణం స్థిరంగా ఉన్నప్పుడు ఆ ప్రాంత వాతావరణ పీడనం.. ఉష్ణోగ్రతకు విలోమ సంబంధంలో ఉంటుంది (బాయిల్ నియమం). అంటే ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ వాతావరణ గాలి వేడెక్కి వ్యాకోచించడం వల్ల దాని సాంద్రత తగ్గి పైకి సంవహనం చెందుతుంది. దీనివల్ల ఆ ప్రాంతంలో వాతావరణ పీడనం తగ్గుతుంది. అదేవిధంగా ఉష్ణోగ్రత తగ్గేకొద్దీ వాతావరణంలోని గాలి చల్లగామారి సంకోచించడం వల్ల దాని సాంద్రత పెరిగి అది ఆ ప్రాంతంలో నిమజ్జనం చెంది అక్కడ పీడనం పెరుగుతుంది.

2) భూభాగాల ఎత్తు: ఏదైనా భౌగోళిక ప్రాంతంలో ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటే అక్కడి వాతావరణ పీడనం.. భూభాగం ఎత్తుకు విలోమానుపాతంలో ఉంటుంది (ఛార్లెస్ నియమం). అంటే సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. కారణం భూఉపరితలం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ భూవాతావరణం తేలికైన వాయువు లతో ఏర్పడి ఉంటుంది. అంటే ఆక్సిజన్ సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్లేకొద్దీ తగ్గుతుంది.

3) వాతావరణంలోని నీటిఆవిరి: పొడిగాలి బరువుతో పోలిస్తే తడిగాలి బరువు తక్కువ. పొడిగాలి ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో వాతావరణ పీడనం అధికంగా, తడిగాలి ఉన్న చోట పీడనం అల్పంగా ఉంటుంది.

ఈ మూడు వాతావరణ అంశాలన్నీ భౌగోళిక ప్రాంతాల్లో ఒకేవిధంగా లేకపోవడంతో భూమిపై కొన్ని ప్రదేశాల్లో అధిక పీడన ప్రాంతాలు, మరికొన్ని ప్రదేశాల్లో అల్పపీడన ప్రాంతాలు ఏర్పడి ఉన్నాయి. వీటినే 'పీడన మేఖలలు' అంటారు.

గాలికి బరువు

* గాలికి బరువు ఉంటుందని మొదటగా నిరూపించిన శాస్త్రవేత్త గెలీలియో.
* సమాన పీడనం ఉన్న ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను 'ఐసోబార్స్' అంటారు.
* వాయువు పీడనాన్ని కొలిచే పరికరం 'మానోమీటర్'.
* వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరం - భారమితి/బారోమీటర్. దీని రూపొందించిన శాస్త్రవేత్త - ఎవాంజెలిస్టా టారిసెల్లి.
* భారమితిలో పాదరస మట్టం ఆకస్మాత్తుగా తగ్గడం తుపాను రాకను తెలియజేస్తుంది.
* భారమితిలో పాదరస మట్టం పెరగడం ప్రశాంత వాతావరణాన్ని సూచిస్తుంది.
* పీడనానికి ప్రమాణాలు- మి.మీ./సెం.మీ. లేదా మిల్లీ బార్/ పాస్కల్.
* సముద్ర మట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం 76 సెం.మీ. లేదా 760 మి.మీ. లేదా 1013.25 మిల్లీబార్లు.
* ప్రపంచంలో నమోదైన అత్యధిక పీడనం 1083.3 మిల్లీ బార్లు (సైబీరియాలోని అగాటా), అత్యల్ప పీడనం 870 మిల్లీ బార్లు (మిరియానా దీవుల్లోని టుఫ్ అని పిలిచే చక్రవాత కేంద్రం).

ప్రపంచ పీడన మేఖలలు

ఎ) భూమధ్యరేఖ అల్పపీడన మేఖల: భూమధ్యరేఖకు ఇరువైపులా 0°-5° లేదా 10° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'భూమధ్యరేఖ అల్పపీడన మేఖల' అంటారు. దీనినే 'ప్రశాంత మండలం'/'డోల్డ్రమ్స్' అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో గాలి వేడెక్కి, వ్యాకోచం చెంది ఊర్ధ్వముఖంగా సంవహనం చెందడం వల్ల అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ మేఖలలో జరిగే అధిక సంవహన ప్రక్రియ వల్ల ప్రతిరోజు సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడి తక్కువ సమయంలో అధిక వర్షపాతం సంభవిస్తుంది.

బి) ఉప అయనరేఖ అధిక పీడన మేఖల: 25°-35°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే 'ఉప అయనరేఖ అధిక పీడన మేఖలలు' అంటారు. భూమధ్యరేఖా ప్రాంతంలో వేడెక్కి పైకి లేచిన గాలులు కొరియాలిస్ ప్రభావం వల్ల 26°-35°ల అక్షాంశాల మధ్య నిమజ్జనమవుతాయి. అందుకే ఈ ప్రాంతంలో అధిక పీడనం ఏర్పడుతుంది. నిమజ్జనం చెందే గాలులే వ్యాపార పవనాలకు మూలాధారం. ఉప అయన రేఖ అక్షాంశాలనే 'అశ్వ అక్షాంశాలు' అంటారు.



కొరియాలిస్ శక్తి ప్రభావం

భూమి ఉపరితలంపై కదిలే వస్తువులు భూభ్రమణంతో ప్రభావితమవుతాయి. దాంతో అవి స్వేచ్ఛగా సరళ మార్గంలో ప్రయాణించవు. అవి ఉత్తర అర్ధ గోళంలో కుడివైపునకు, దక్షిణ అర్ధ గోళంలో ఎడమవైపునకు కదులుతాయి. ఉపరితలం, వాహనం టైరు మధ్య ఘర్షణ లేకపోతే, ఉత్తర అర్ధగోళంలో గంటకు 95కి.మీ. వేగంతో ప్రయాణించే కారు మార్గం కుడి వైపునకు కదులుతుంది. ఈ ధోరణిని 'కొరియాలిస్ ఎఫెక్ట్' అంటారు. కొరియాలిస్ అనే శాస్త్రవేత్త దీన్ని కనుక్కున్నారు. అందుకే రాకెట్ ప్రయోగ ప్రదేశాలు ఎక్కువగా తూర్పు తీరం వెంట కనిపిస్తాయి.



సి) ఉపధ్రువ అల్పపీడన మేఖల: 45°- 65°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య భౌగోళిక ప్రాంతాలనే 'ఉపధ్రువ అల్పపీడన మేఖలలు' అంటారు. కారణం భూభ్రమణం వల్ల పుట్టే అపకేంద్ర బలాలు అంటే భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపునకు వెళ్లేకొద్దీ భూమి కోణీయ ద్రవ్యవేగం పెరగడం వల్ల గాలులు ఉన్నత అక్షాంశాల నుంచి కోణీయ వేగం తక్కువగా ఉన్న భూమధ్యరేఖ వైపు పయనించి ఉపధ్రువ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడుతుంది.

డి) ధ్రువ అధిక పీడన మేఖల: 75°-90°ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న భౌగోళిక ప్రాంతాలనే ధ్రువ అధికపీడన మేఖలలు అంటారు.

* ఈ ప్రాంతంలో సూర్యకిరణాలు ఏటవాలుగా ప్రసరించడం వల్ల అల్ప ఉష్ణోగ్రత కారణంగా అధికపీడనం ఏర్పడుతుంది. దీనిఫలితంగా ఈ ప్రాంతంలో గాలులు చల్లగామారి, బరువెక్కి నిమజ్జనం చెందుతాయి.
* భూమధ్యరేఖ అల్పపీడన మేఖల, ధ్రువ అధిక పీడన మేఖలలు ఉష్ణోగ్రతలో మార్పు వల్ల ఏర్పడుతుండగా; ఉప అయనరేఖ అధికపీడన మేఖల, ఉపధ్రువ అల్పపీడన మేఖలలు కొరియాలిస్ ప్రభావం వల్ల ఏర్పడుతున్నాయి.
* భూమిపై ఒకే వాతావరణ పీడనం ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహా రేఖలను 'సమభార రేఖలు' (ఐసోబార్స్) అని పిలుస్తారు. వీటిని గీసేటప్పుడు పీడనంలో కలిగే మార్పులను సముద్ర మట్టానికి సవరించి లెక్కించాల్సి ఉంటుంది.

పీడన ప్రవణత

ప్రమాణ క్షితిజ సమాంతరంలో పీడనంలో కలిగే మార్పు రేటును 'పీడన ప్రవణత' అంటారు. పీడన ప్రవణత రేఖ, సమభార రేఖలకు లంబంగా ఉంటుంది.



* పటంలో A నుంచి B వరకు పీడన ప్రవణత ఎక్కువగా, C నుంచి D వరకు తక్కువగా ఉంది.
* ఏ భౌగోళిక ప్రాంతంలో పీడన ప్రవణత రేటు అధికంగా ఉంటుందో ఆ ప్రాంతంలో పవనాల వేగం ఎక్కువగానూ; పీడన ప్రవణత రేటు తక్కువగా ఉన్నచోట పవనాల వేగం తక్కువగా ఉంటుంది.

రచయిత:
సక్కరి జయకర్

EENADU Classifieds
JOBS
DRIVERS

కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రామచంద్రపురం, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

TOURS AND TRAVELS
దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర: జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది: 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు నేడు (13 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్‌చేసుకోవచ్చు. ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్నవారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414** & **8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

కార్యశాల.. నేర్చుకున్నారు చాలా

● గైనకాలజిస్ట్‌లకు నిపుణుల సూచనలు వరం

న్యూస్‌టుడే, మసీదుసెంటర్ (కాకినాడ)

కాకినాడ నగరంలో రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ (ఏపీసీఓజీ) 10వ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్-2025 కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీ, మూత్రాశయ సర్జరీలపై జీజీహెచ్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రముఖ వైద్యనిపుణులు డా.సంకేత్ పిశాత్, డా.వినీత్‌మిశ్రా, డా.రామకృష్ణ హనుమాన్ కలిసి వైద్యులకు అవగాహన కల్పించారు. రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు నిర్వహించారు. స్త్రీ ప్రసూతి గర్భకోశ వ్యాధుల్లో అత్యాధునిక అభివృద్ధి, మెలకువలు వంటివాటిపై అవగాహన కల్పిస్తున్నారు. పలువురు వైద్యులు తమ అభిప్రాయాలు 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

సదస్సులో ఎంతో ఉపయోగకరం

లాప్రోస్కోపీ, హిస్టిరోస్కోపీలో అధునాతన పద్ధతులు, మెలకువలు నిపుణులు బోధించారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన గైనిక్ వైద్యులకు ఇది ఎంతో ఉపయోగకరం. గర్భసంచిలో గడ్డలు, సమస్యల కారణంగా పిల్లలు పుట్టకపోవడం, పీసీవోడీ, మహిళల్లో తుమ్మినా, దగ్గినా యూరిన్ రావడం వంటివాటిపై అత్యాధునిక చికిత్స గురించి వివరించారు. సంతాన లేమి సమస్య, నివారణ, క్యాన్సర్లు వంటివాటిపై కొత్త పద్ధతుల్లో చెప్పారు. ఈ కాలంలో ఇలాంటివి నేర్చుకోవడం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు దోహదం చేస్తుంది. **- డా.లావణ్యకుమారి, జీజీహెచ్ సూపరింటెండెంట్**

ప్రత్యక్ష ప్రసారం ద్వారా..

మొదటి రోజు లైవ్ వర్క్‌షాప్ జరిగింది. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నిపుణులు శస్త్రచికిత్సలు చేయగా, ఆ దృశ్యాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా సదస్సుకు వచ్చిన గైనకాలజిస్ట్‌లకు వివరించారు. శస్త్రచికిత్సల్లో ఏమైనా సందేహాలుంటే తిరిగి అడిగితే సర్జరీలు చేసిన వైద్యనిపుణులు నివృత్తి చేశారు. ముంబయి, అహ్మదాబాద్, చీరాల నుంచి వైద్యనిపుణులు హాజరై అవగాహన కల్పించారు. స్త్రీప్రసూతి గర్భకోశ వ్యాధుల్లో అత్యాధునిక డెవలప్‌మెంట్లు వంటివాటిపై దేశవ్యాప్తంగా 25 మంది గైనకాలజీ వైద్యనిపుణులు హాజరై అవగాహన కల్పించారు. **- డా.సత్యనారాయణ, సదస్సు ఛైర్‌పర్సన్**

నైపుణ్యం పెంపొందించుకోవచ్చు..

గర్భిణుల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులను ఎలా ఎదుర్కొని చికిత్స అందించాలో నిపుణులు వివరించారు. మహిళల్లో పిల్లలు పుట్టకపోవడం వంటి సమస్యలకు ఎలాంటి చికిత్స అందించాలి, గర్భం దాల్చిన తరువాత అబార్షన్ అవకుండా ఎలా చూడాలనే అంశాలపై కొత్త చికిత్సావిధానాలు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో గైనిక్ విభాగంలో వస్తున్న నూతన పోకడలు, సాంకేతికత, అత్యాధునిక పరికరాలు, వైద్యావిధానం వంటివాటిని నేర్చుకునేందుకు వీలు కలిగింది. **- డా.అనురాగమయి, నగర గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు**

చదువు పూర్తయి వస్తాడనుకుంటే..

ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

నక్కా సాయి (పాత చిత్రం)

పెద్దాపురం: ఆఖరి సంవత్సరం చదువు పూర్తయి మంచి ఉద్యోగం వస్తే కష్టాలన్నీ తీరుతాయని ఆ తల్లిదండ్రులు ఎన్నో కలలు కన్నారు. విధి మృత్యురూపంలో కబళించి పుత్రశోకాన్ని మిగిల్చింది. ద్వారకాతిరుమల మండలం కప్పలగుంట గ్రామానికి చెందిన నక్కా సాయి (21), అతని స్నేహితుడు జోన్స్‌మార్ట్ వీరిద్దరూ రాజమహేంద్రవరం జేఎన్ఎం రోడ్డులోని సాయి ఫిజియోథెరపీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం కాకినాడ వెళ్లి తిరిగి అర్ధరాత్రి ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరానికి బయలుదేరారు. పెద్దాపురం ఏడీబీ రహదారిలో ఓ ఆయిల్‌పామ్ కంపెనీకి చెందిన వ్యాన్ లోపలి నుంచి బయటకు వస్తుండగా ఢీకొట్టారు. నక్కా సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న జోన్స్ మార్ట్ తలకు బలమైన గాయం కావడంతో పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తెలిపారు.

ప్రేమ, పెళ్లి పేరుతో యువకుడి మోసం

● అతనిపై చర్యలు తీసుకోవాలని జనసేన కార్యాలయంలో వినతి

కొత్తపల్లి: ఏడాదిగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన ఓ యువకుడు ఆపై పరారయ్యాడు. బాధితురాలు కోమాలోకి వెళ్లేందుకు కారకుడయ్యాడు. అతడిపై చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబం పిఠాపురం జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకుంది. మండలానికి చెందిన యువతిని అమినాబాద్ గ్రామానికి చెందిన కోడా అంజి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె గర్భం దాల్చగా గత నెల 25న మాత్రలు మింగించాడు. తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన ఆమెను కుటుంబ సభ్యులు కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా బాధితురాలు కోమాలోకి వెళ్లిపోయారు. మూడు రోజుల చికిత్స అనంతరం ఆమె తేరుకుని జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కొత్తపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల పెద్దల సమక్షంలో రాజీ చేసుకుంటామని స్టేషన్‌లో తెలిపి వివాహం జరిపించేందుకు నిర్ణయించారు. యువతి కుటుంబ సభ్యులు కట్నం నగదు రూ.4 లక్షలు సిద్ధం చేసుకుని పెళ్లి జరిపించాలని కోరడంతో అంజి నిరాకరించి పరారయ్యాడు. బాధిత కుటుంబ సభ్యులు శనివారం పిఠాపురంలోని జనసేన కార్యాలయానికి వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని పార్టీ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌కు తెలియజేశారు. న్యాయం చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కోతులను బెదిరించడానికి వెళ్లి..

✦ డాబా పైనుంచి ప్రమాదవశాత్తు పడి వృద్ధుడి మృతి

కొత్తపల్లి: డాబాపై ఉన్న ఓ వృద్ధుడిపై కోతి దాడి చేయడంతో ప్రమాదవశాత్తు కింద పడి గాయాలపాలై మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం నాగులాపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతపల్లి రామలింగారెడ్డి(72) శుక్రవారం సాయంత్రం ఇంటి డాబాపై కోతుల సమూహం చేరడంతో వాటిని బెదిరించడానికి పైకి వెళ్లారు. ఆ సమయంలో ఓ కోతి అతనిపై దూకడంతో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని చికిత్స కోసం కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై పోలీసులను సంప్రదించగా ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

దారి దోపిడీ.. ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్

పిఠాపురం: ఓ వ్యక్తిని కత్తితో భయపెట్టి, సొమ్ము దోపిడీ చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై మణికుమార్ తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. శంఖవరానికి చెందిన వాతాడ దిలీప్ ఈనెల 5న పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో శంఖవరం వెళ్లేందుకు ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మాయ మాటలు చెప్పి తమ వాహనం ఎక్కించుకున్నారు. పిఠాపురం బైజంక్షన్ నుంచి గొల్లప్రోలు వెళ్లే మార్గంలో చీకట్లో వాహనం ఆపి, తనను తుప్పల్లోకి తోసేశారు. కత్తి చూపించి అతని నుంచి రూ.29,400 బలవంతంగా లాక్కుని పరారయ్యారు. బాధితుడు పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఆ మేరకు దర్యాప్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాలను పరిశీలించి శుక్రవారం పిఠాపురం బైజంక్షన్ వద్ద కొత్తపేటకు చెందిన ఏ.శ్రీనివాసు, జార్జీగారి వీధికి చెందిన బి.నరేష్‌ను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వారి నుంచి రూ.16వేలు, ద్విచక్ర వాహనం, చాకు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యానికి డబ్బులివ్వలేదని.. అమ్మమ్మను చంపేసిన మనవడు


దీనమ్మ (పాతచిత్రం)


నిందితుడు జాన్

తొండంగి, న్యూస్‌టుడే: అమ్మమ్మను మనవడే హతమార్చిన ఘటన శనివారం నర్సిపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బెనుగు దీనమ్మ (75)కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె సత్యవతి ఉప్పాడ మండలం అమీనాబాదు. చిన్న కుమార్తె పద్మ తొండంగి మండలం నర్సిపేటలో ఉంటుంటారు. దీనమ్మ వీరిద్దరి వద్ద 15 రోజుల చొప్పున ఉంటోంది. ప్రస్తుతం చిన్న కుమార్తె ఇంటిలో ఉంటున్నారు. పద్మ కుమారుడు జాన్‌కు వివాహమైంది. కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసైన అతన్ని భార్య వదిలి కుమార్తెతో వేరుగా ఉంటోంది. మద్యం తాగేందుకు డబ్బులివ్వాలని తల్లి, అమ్మమ్మతో రోజూ గొడవ పడే జాన్ శనివారం కూడా అమ్మమ్మను డబ్బు అడగగా ఆమె లేవని చెప్పింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతను ఆమె గొంతు నులిమి చంపేశాడు. తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్సై జగన్మోహనరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తుని ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వద్ద పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		24,000
పాతకాయ:	గండేరా	27,000
	గటగట	25,000
కొత్తకాయ:	గండేరా	26,000
	గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ		19,000-22,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీమతి అన్యం సూర్య కుమారి, భర్త : సూర్యనారాయణ, డి నెం.30-1-20, రంగయ్య నాయుడు వీధి, శ్రీనివాస కాన్వెంట్ దగ్గర, సూర్యనారాయణపురం, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. (ఋణగ్రహీత)
2. శ్రీ అన్యం గణేష్ కుమార్, తండ్రి : ఎ. సూర్యనారాయణ, డి నెం.30-1-20, రంగయ్య నాయుడు వీధి, శ్రీనివాస కాన్వెంట్ దగ్గర, సూర్యనారాయణపురం, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. (ఋణగ్రహీత)
3. శ్రీ అన్యం శ్రీనివాసరావు, తండ్రి : ఎ. సూర్యనారాయణ లేటు, డి నెం.6-4-64, మునసబు వీధి, సూర్యారావు పేట, సాయిబాబా గుడి దగ్గర, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. (ఋణగ్రహీత).
4. శ్రీమతి కొయ్య అరుణ జ్యోతి అల్లుమూరి, భర్త : కె. శ్రీనివాస రెడ్డి లేటు, డి నెం.26-6-10, కొయ్యవారి వీధి, సంత చెరువు, సినిమా రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. (హామీదారు)
5. శ్రీమతి కాసిలింక సీతా రామ లక్ష్మి, భర్త: రాంబాబు, డి నెం.6-4-64/4, మున్సిఫ్ వీధి, సూర్యారావు పేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001. (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/లు: 1. శ్రీమతి అన్యం సూర్య కుమారి, భర్త : సూర్యనారాయణ, 2. శ్రీ అన్యం గణేష్ కుమార్, తండ్రి : శ్రీ సూర్యనారాయణ, 3. శ్రీ అన్యం శ్రీనివాసరావు, తండ్రి : ఎ. సూర్యనారాయణ లేటు మరియు హామీదారు/లు: 1. శ్రీమతి కొయ్య అరుణ జ్యోతి అల్లుమూరి, భర్త : కె. శ్రీనివాస రెడ్డి లేటు, 2. శ్రీమతి కాసిలింక సీతా రామ లక్ష్మి, భర్త : రాంబాబు వారిని బకాయి రూ.22,96,325.89/- (అక్షరాల ఇరవై రెండు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ డెయిరీ ఫామ్ సెంటర్ బ్రాంచ్ తరుపున కెనరా బ్యాంక్ అధీకృత అధికారి 04.10.2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ యొక్క అధీకృత అధికారి తేది.27.12.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత సాక్షి (తెలుగు) & న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 01.01.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 04.10.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.22,96,325.89/- (అక్షరాల ఇరవై రెండు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.

(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 07.07.2025, ప్రదేశం:కాకినాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు అహిల్యా బాయిా పురస్కారాలను ప్రదానం చేసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ప్రగతి సాధన ఆమెకే సాధ్యం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అనేకానేక జాతీయ పరీక్షల్లో యువతులు సాధిస్తున్న ఫలితాలు అద్భుతమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శ్లాఘించారు. బెంగళూరు రవీంద్రకళాక్షేత్రలో కర్ణాటక రాష్ట్ర అహిల్యాబాయిా హోల్కర్ మహిళా సంఘం శనివారం ఏర్పాటు చేసిన అహిల్యాబాయిా జయంతి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మహిళా సంక్షేమానికి ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆమె పేరిట వెలసిన సంఘం చేస్తున్న కృషిని గుర్తించి, త్వరలో కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయిస్తామని హామీనిచ్చారు. చదువుకు దూరంగా ఉన్న మహిళలు, శూద్రులకు అక్షర భిక్షపెట్టి, సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు మార్గం చూపిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు అందరూ రుణపడి ఉండాలన్నారు. మహిళలు, పీడితులకు సమాన హక్కు కల్పిస్తూ రాజ్యాంగంలో చూపిన బాటలను ఉటంకించారు. అక్షరం ఎంతో శక్తివంతమైందన్నారు. హక్కుల సాధనకు చదువు ఊతమిస్తుందని వివరించారు. అంబేడ్కర్ తరహాలోనే అహిల్యా బాయిా ఎంతో శ్రమటోడ్చి, విద్యాభివృద్ధికి పాటుపడినట్లు గుర్తుచేశారు. కులాంతర వివాహాలనూ ప్రోత్సహించారని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి భైరతి సురేష్, గ్యారంటీ పథకాల అమలు సమితి రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.ఎం.రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు అహిల్యా బాయిా పురస్కారాలను అందించి సత్కరించారు.

నాగరాజ్.. అవినీతి పడగ

కారాగారంలో కూడబలుక్కుని దోపిడీ

డాక్టర్ నాగరాజ్

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో ఖైదీలకు చరవాణులు సరఫరా చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మానసిక వ్యాధుల చికిత్స నిపుణుడు డాక్టర్ నాగరాజ్ రూ.70 లక్షలు సంపాదించాడని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు గుర్తించారు. నాగరాజ్, అతని వ్యక్తిగత సహాయకురాలు పల్లవి, ఏఎస్సై చాంద్ పాషా కుమారుని బ్యాంకు ఖాతాలకు నగదు తరలి వెళ్లిందని అధికారులు తెలిపారు. బహుమతుల రూపంలోనూ, ఖరీదైన వస్తువులు స్వీకరించాడని తెలుసుకున్నారు. కారాగారంలో ఉంటున్న వారికి సిమ్ కార్డులు, చరవాణులను ఇవ్వడంతో పాటు, తన వద్ద చికిత్స చేయించుకునే ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు నిందితుడు ప్రతి నిమిషానికి కొంత నగదు చెల్లించే ఒప్పందంపై ఫోను ఇచ్చేవాడు. ఖైదీల కుటుంబ సభ్యుల నుంచి తన ఖాతాలకు నగదు వేయించుకునేవాడని గుర్తించారు. గత 14 ఏళ్లుగా నాగరాజ్ ఇదే విధంగా కారాగార సిబ్బంది కళ్లుగప్పి ఖైదీలు ఫోన్ చేసుకునేందుకు సహకరించేవాడు. తన ఔషధాల పెట్టెలో ఫోన్లు, సిమ్‌కార్డులు తీసుకువెళ్లేవాడు. వైద్యుడు కావడం, సోదాల సమయంలో ఏఎస్సై చాంద్‌పాషా మద్దతు ఉండడంతో కారాగారంలోకి తేలికగా వెళ్లేవాడని ప్రాథమిక విచారణలో జాతీయ దర్యాప్తు దళం అధికారులు గుర్తించారు.

విషవాయువు ప్రభావం.. ఇద్దరి విషాదాంతం

మంగళూరు, న్యూస్‌టుడే : మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పీఎల్) కేంద్రంలోని చమురు రవాణా విభాగంలో ట్యాంక్ నుంచి లీకైన విషవాయువు పీల్చి ప్రయాగ్‌రాజ్‌కు చెందిన దీప్ చంద్ర (33), కేరళకు చెందిన బిజిల్ ప్రసాద్ (33) అనే ఉద్యోగులు మరణించారు. వారిని రక్షించే ప్రయత్నంలో వినాయక్ మైగెరి అనే ఆపరేటర్ అస్వస్థతకు గురికాగా, చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. ట్యాంక్ వద్ద లోపం ఉన్నట్లు గుర్తించిన దీప్ చంద్ర, బిజిల్ ప్రసాద్ ప్లాట్‌ఫాం ఎక్కి.. మళ్లీ వెనక్కు రాలేదు. వారిద్దరు అక్కడే స్పృహ కోల్పోయినట్లు గుర్తించి, రక్షించేందుకు వినాయక్ మైగెరి పైకి ఎక్కి, అతనూ పడిపోయాడని ఎంఆర్‌పీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వివరాలు వెల్లడించారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామని సంస్థ ఉన్నతాధికారి డాక్టర్ రుడాల్ఫ్ విజె నొర్హన్నా చెప్పారు.

'రుణ' సతాయింపులతో పసికందు విక్రయం

కార్వార, న్యూస్‌టుడే : తమకు రుణం ఇచ్చిన వారి వేధింపులు తప్పించుకునేందుకు తన 20 రోజుల వయసున్న బాబును వాసీం చందు పటేల్, మాహిన్ దంపతులు రూ.3 లక్షలకు విక్రయించడం కలకలం రేపింది. దాండేలి దేశ్‌పాండే నగరకు చెందిన దంపతులు ఆ బిడ్డను విక్రయించినట్లు అంగన్‌వాడీ కార్యకర్త రేష్మ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. చందు పటేల్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా విక్రయం విషయం నోరు విప్పాడు. బాబును కొనుగోలు చేసిన బెళగావి ఆనగోళకు చెందిన నూర్ మహ్మద్ అబ్దుల్ మజీద్ (47), శంషన్ జకీర (42)ను అరెస్టు చేసిన దాండేలి పోలీసులు.. వారి నుంచి బిడ్డను స్వాధీనపరచుకుని స్వాధారానికి అందించారు. దాండేలి రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మాయగాళ్లపై డేగకన్ను

ఇంజినీరింగ్ కళాశాలల్లో సక్రమంగా సీట్ల కేటాయింపు

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక పరీక్ష ప్రాధికార (కేఈఏ) నిర్వహించే ఇంజినీరింగ్ విద్య ప్రవేశాల కేటాయింపు కౌన్సెలింగ్‌లో అక్రమార్కులు ప్రతి సంవత్సరం మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నారు. కేఈఏ, కళాశాలలే కాదు విద్యార్థికి సైతం తెలియకుండా వారి వివరాలను నమోదు చేసి సీట్లను నల్ల బజారులో విక్రయిస్తున్నారు. ఈ అక్రమాల కారణంగా ఎంతో విలువైన ప్రభుత్వ కోటా సీట్లు వృథా కావటమే కాదు. ఎన్ని విడతల కౌన్సెలింగ్ నిర్వహించాలో తెలియక సర్కారు తికమక పడుతోంది. వెబ్‌సైట్‌లో చూస్తే అన్ని సీట్లు భర్తీ చేసినట్లు కనిపించినా కౌన్సెలింగ్ పూర్తయ్యాక కళాశాలల్లో చేరిన విద్యార్థులు వేల సంఖ్యలో ఉండటంతో అసలు విషయం బయటపడింది. కేఈఏ రంగ ప్రవేశం చేయటంతో అక్రమాలు సాగకుండా కళాశాల యాజమాన్యానికి చెమటలు పట్టాయి. మరోవైపు ఈడీ సైతం దాడులు చేపట్టడంతో ఇంజినీరింగ్ సీట్లు విక్రయించే నల్లబజారు రంగు బయటపడింది.

అదొక విషవలయం..

సాధారణంగా కేఈఏ నిర్దిష్ట వ్యవధిలో ఇంజినీరింగ్, డిప్లొమా, వ్యవసాయ, వైద్య కోర్సుల సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తుంటుంది. ప్రతి విడత ఆప్షన్ ఎంట్రీ ద్వారా కళాశాలను ఎంపిక చేసిన విద్యార్థి ఫీజు చెల్లించకున్నా సీటు బ్లాక్ చేయగానే ప్రవేశ పత్రం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. వీటిని డౌన్‌లోడ్ చేసుకుని తర్వాత కళాశాలకు వెళ్లి ఫీజు చెల్లించి కోర్సులో చేరుతారు. సరిగ్గా ఈ విధానమే సీటు బ్లాకింగ్ ముఠాకు వరంగా మారింది. ఓ విద్యార్థికి సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి ప్రైవేటు కళాశాలలో ప్రభుత్వ కోటా సీటును బ్లాక్ చేయిస్తారు. ఈ సమయంలో విద్యార్థికి సంబంధించిన మొబైల్ కాకుండా మరో నంబరుతో కేఈఏ వెబ్‌సైట్‌లో లాగిన్ అవుతారు. ఆ తర్వాత ఆ విద్యార్థి మరో కళాశాలలో నిజమైన ఫోను నంబరుతో లాగిన్ అయి సీటు పొందుతాడు. తన పేరుతో సీటు బ్లాక్ చేసిన విషయం ఆ విద్యార్థికి కూడా తెలియకపోవటం కూడా విస్తుపోయే సంగతి. చివరి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఆ ప్రభుత్వ సీటును మేనేజ్‌మెంట్ స్థాయి ఫీజుతో విక్రయిస్తారు. ఇలా 2023లో 45, 2024లో 54 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు కేఈఏ విచారణలో తేలింది.

ఈసారి కౌన్సెలింగ్‌పై కేఈఏ డేగ చూపులు

ప్రవేశాలకు వేళాయె..

- ఇంజినీరింగ్ సీట్లు : 1,35,969
- ప్రభుత్వ కోటా : 64,047
- కళాశాలలు : 217
- అర్హులైన విద్యార్థులు : 2,75,677
- గతేడాది ప్రవేశపత్రాలు పొందినా చేరని వారు : 54

ఈడీ దాడితో దడ

ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బెంగళూరులోని బీఎంఎస్, ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, న్యూహారిజాన్ కాలేజ్‌ల ఆవరణలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా రూ.1.7 కోట్ల నగదు, 50కిపైగా మొబైళ్లు, 30 ల్యాప్‌టాప్‌లు, 20 హార్డ్‌డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరంతా విద్యార్థుల ఐపీ చిరునామాలను మార్చి కళాశాలల్లో సీట్లను విక్రయించినట్లు విచారణలో తేలింది. ఈ కళాశాలల యాజమాన్యం కొన్ని ప్రైవేటు ఏజెన్సీలతో చేపట్టిన బ్యాంకు లావాదేవీలు, ఆ ఖాతాలను స్తంభింపజేశారు.

నిబంధనల కొరడా..

సీటు బ్లాకింగ్‌ను సమూలంగా నియంత్రించేందుకు కేఈఏ నిబంధనలను కట్టుదిట్టం చేసింది. ఇకపై ఆప్షన్ ఎంట్రీలో సీటు ఎంపిక చేసుకున్న విద్యార్థికి ఫీజు కట్టిన తర్వాతనే నిర్ధారణ పత్రాన్ని ఇస్తారు. ఇది ప్రవేశ పత్రంగా పరిగణించకుండా కేవలం ఫీజు తాలూకా రసీదుగానే నమోదు చేస్తారు. ఈ పత్రంతో కళాశాలకు వెళ్లి ప్రవేశ పత్రం పొందిన తర్వాతనే వెబ్‌సైట్‌లో ఆ సీటును తొలగిస్తారు. అంత వరకు ఈ సీటును ఏ కళాశాల కూడా బ్లాక్ చేయకుండా చూస్తారు. కళాశాలకు వెళ్లిన విద్యార్థి ఐపీ చిరునామాను ఓటీపీ ద్వారా నిర్ధారించుకుని అతని ముఖచిత్రాన్ని డిజిటల్ రూపంలో కళాశాల నమోదు చేసుకుంటుంది. ఈ ఫేషియల్ వ్యవస్థను ప్రస్తుతం ఇంజినీరింగ్ కోర్సుల కోసం అమలు చేస్తుండగా త్వరలో డిప్లొమా, పీజీ కోర్సులతో పాటు నియామక పరీక్షలకు కూడా వినియోగిస్తారు. ఇంజినీరింగ్ సీటు పొందిన విద్యార్థి నీట్‌లోనూ సీటు పొందితే ఆ వివరాలను జాతీయ పరీక్ష సంస్థ(ఎన్‌టీఏ) ద్వారా సేకరిస్తారు.

ఓ చోట సీటొస్తే.. మరోచోట వదులుకోవాల్సిందే

సమీక్ష తర్వాతే నిర్ణయం

ఏఐసీటీఈ, వీటీయూలు అనుమతి ఇచ్చినా సీట్ల పెంపు కోసం చేసిన కళాశాలల ప్రతిపాదనలను పునఃసమీక్ష చేపడతాం. సీట్ల బ్లాకింగ్ కేసు నమోదైన కళాశాలలు ఈ ఏడాది 1500కుపైగా సీఎస్, ఏఐ సీట్లు పెంచాలని ప్రతిపాదన చేశాయి. వీటికి ఎన్‌ఓసీ ఈ ఏడాది నిషేధించాలని నిర్ణయించాం. కేఈఏ కౌన్సెలింగ్‌లో ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్)తో పాటు ఓటీపీ విధానాన్ని అమలు చేయటం ద్వారా సీటు బ్లాకింగ్‌ను అడ్డుకుంటాం.

- డాక్టర్ ఎం.సి.సుధాకర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

రైతుబిడ్డల భూపోరాటం

ముఖ్యమంత్రితో చర్చిస్తున్న రైతు ప్రతినిధులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : దేవనహళ్లి తాలూకా చెన్నరాయపట్టణ వద్ద హైటెక్ డిఫెన్స్ ఏరోస్పేస్ పార్కు నిర్మాణానికి సారవంతమైన భూములను స్వాధీనపరుచుకోవద్దని రైతు సంఘాల ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగారు. ఏడాదికిపైగా వారు దేవనహళ్లి తాలూకాలోనే ఉద్యమాలు కొనసాగించారు. వారి పోరాటం ప్రస్తుతం బెంగళూరుకు మారింది. భూసేకరణ అనివార్యమైతే.. మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం, భూములు ఇచ్చిన కుటుంబాల్లోని యువతకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఆందోళనకు నేతృత్వం వహించిన నేతలు శ్రీనివాస్, ప్రకాశ్ దొడ్డేగౌడ, రంగణ్ణ, జగదీశ్, భరత్, దేవరాజ్ తదితరులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి ఇదే విషయంపై చర్చించారు. సారవంతమైన భూములకు బదులుగా.. పంటలు పండని భూములను తీసుకోవాలని రైతులు విన్నవించారు. ఇక్కడ పరిశ్రమలను ఏర్పాటు చేస్తే నీటి కోసం 1600 అడుగుల లోతున బోర్లు వేయించవలసి ఉంటుందని సీఎంకు వివరించారు. తప్పనిసరిగా స్వాధీనపరుచుకోవలసి వస్తే మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

ధర్నాలో తమ కుటుంబ సభ్యులతో రైతులు

అసంఘటిత కార్మికులకు వెన్నుదన్ను

ఆటోలో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతను అందించే దిశగా కార్మిక విధానాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె తెలిపారు. బీప్యాక్, సీజీఐ సహకారంతో శనివారం బెంగళూరులో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో హిజ్రాలు, మహిళలకు ఆటోలను వితరణ చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి కల్పించుకునేందుకు అనుగుణంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని వివరించారు. బ్రిటిష్ పాలకుల సమయంలో రూపొందించిన కార్మిక చట్టాలను నేటి అవసరాలకు అనుగుణంగా సవరించవలసిన అవసరం ఉందన్నారు. ఆ చట్టాల సవరణతో రైతులు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక, సామాజిక భద్రత లభిస్తుందని తెలిపారు. సమీపంలోని ఓ విద్యాలయాన్ని ఆమె ఇదే సందర్భంగా సందర్శించి, విద్యార్థుల యోగక్షేమాలు విచారించారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శోభా

శునక రాజానికి సింహాసనమే!

బెంగళూరు వీధుల్లో శునకాలకు నిరంతరం ఆహారదానం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశంలోని వీధి శునకాలన్నీ ఉద్యాననగరిలో వచ్చి వాలే రోజులు ఎంతో దూరంలో లేవంటూ కాసింత ఘాటుగానే నెటిజనులు స్పందించడం ప్రారంభించారు. బెంగళూరు పాలికె అధికారులు వీధికుక్కలకు ఏకంగా కోడిమాంసపు భోజనం (చికెన్ రైస్) సరఫరా చేయాలని నిర్ణయించడాన్ని జంతు ప్రేమికులు స్వాగతిస్తున్నా.. ఇతరులు మాత్రం ఇదేమి చోద్యమంటూ పెదవి విరుస్తున్నారు. పౌష్టికాహారం అందక బాలలు, మహిళలు ఓవైపు అగచాట్ల పాలవుతుంటే.. ఈ శునకరాజాల వైభవమేంటనే వాదనలూ లేకపోలేదు. పాలికె పరిధిలోని విద్యాలయాల్లో ఒక్కో విద్యార్థి ఆహార అవసరాలకు రోజుకు రూ.12.95 కేటాయిస్తుండగా.. ఈ భైరవాలకు అంతకు రెట్టింపు వెచ్చించే రోజులు సమీపించాయి. ఇప్పటికే వీటి బారిన పడి అనేక మంది ఆస్పత్రుల పాలయ్యారు. ఆ దాడులు నియంత్రించేందుకే ఆహార సరఫరాకు ఉపక్రమిస్తున్నామని పాలికె ప్రత్యేక కమిషనర్ సురళ్కల్ వికాస్ కిశోర్ వెల్లడించారు. కోడిమాంసంతో కూడిన 370 గ్రాముల ఆహారం నిత్యం అందించడానికి అనువైన ఏర్పాట్ల కోసం టెండర్ల ప్రక్రియ చేపట్టారు. ఈ పథకానికి ఏటా రూ.2.88 కోట్లు వ్యయం చేస్తారు. ఒక్కోదానికి రోజుకు రూ.22.80 ఖర్చు చేస్తారు. గత ఏప్రిల్‌లోనే దాతల సాయంతో ఆహారం అందించే పథకాన్ని అమలులోకి తెచ్చారు. నగరంలో ఎంపిక చేసిన 350 ప్రాంతాల్లో గిన్నెలు అమర్చి, మూడు పూటలా ఆహారాన్ని అందిస్తున్నారు.

- పాలికె పరిధిలో 22 పాఠశాలలున్నాయి. వాటిల్లో 12 వేల మంది బాలలు చదువుతున్నారు. ప్రతి విద్యార్థికీ భోజన పథకం కింద నిత్యం రూ.12.95 పైసలు ఖర్చు చేస్తున్నారు. వీధి శునకాలతో పోల్చుకుంటే ఇదెక్కడ కేటాయింపని పౌరసంస్థల సభ్యులు నిలదీస్తున్నారు.

ఒక్కసారి మీదికి వచ్చాయంటే.. వాటి రౌద్రరూపం భరించలేం

- నగరంలో అధికారికంగానే 2.70 లక్షల వీధి కుక్కలున్నాయి. అనధికారికంగా 3.40 లక్షలకు పైగా ఉన్నట్లు మరో లెక్క. ఏటా 25 వేల శునకాలకు సంతాన రహిత శస్త్రచికిత్సలను పాలికె పశు సంవర్ధక విభాగం అధికారులు చేయిస్తున్నారు. ఇదొక పెద్ద ఖర్చుతో కూడిన పనిగానూ మారింది.
- శునకాలపై ఇంత ప్రేమ చూపుతున్నా అవేమీ మిన్నకుండటం లేదు. ఏటా నగరంలో 50 వేల మంది వీధి కుక్కల కాటుకు గురవుతున్నారు. వాటి కాట్లకు గురైన వారు రేబిస్ వ్యాధి బారిన పడకుండా అప్రమత్తం కావడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డీజీహళ్లి, కేజీహళ్లి, తిలక్‌నగర, కామాక్షిపాళ్య, విజయనగర, చంద్రాల అవుట్, ఆట్టూరు, సుధామనగర, సుల్తాన్‌పాళ్య, హెబ్బాళ్ తదితర ప్రాంతాల్లో చీకటిపడితే ప్రజలు సంచరించలేని పరిస్థితి కారణం.. ఈ భైరవాలే. వాహనాలపై వెళ్లే సమయంలో ఎటు నుంచి వచ్చి దాడిచేస్తాయో చెప్పలేని పరిస్థితి. రేబిస్ వ్యాధి నియంత్రణ, వాటికి సంతాన రహిత శస్త్రచికిత్సల కోసం ఏటా పాలికె రూ.22 కోట్లు అదనంగా వ్యయం చేస్తోంది.

అపరిచితులు కనిపిస్తే.. అంతే సంగతులు

కుమార్తెను చంపిన తండ్రికి జీవిత ఖైదు

కార్వార, న్యూస్‌టుడే : హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్న తన కుమార్తె నయన (11)తో 2019లో క్రిమిసంహారక ఔషధాన్ని బలవంతంగా తాగించి హత్య చేసిన నాగరాజ్ నారాయణ పూజారి అనే వ్యక్తికి శిరసి ఒకటో అదనపు జిల్లా, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు జీవిత ఖైదు శిక్షను, రూ.17 వేల జరిమానా విధించింది. యల్లాపుర తాలూకా హెమ్మాడి గ్రామానికి చెందిన నిందితుడు తన కుమార్తెకు వైద్యం చేయించలేక కోపంతో భార్య, ఇద్దరు పిల్లలను శారీరకంగా మానసికంగా వేధించేవాడు. నయన చనిపోతే తనకు ఆర్థిక సమస్యలు ఉండవని 2019 జనవరి 9న క్రిమిసంహారక ఔషధాన్ని తాగించాడని నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేశారు.

లైంగిక దౌర్జన్యం కేసులో..: (మండ్య) : శ్రీరంగపట్టణ తాలూకా బెళగోళ గ్రామంలో మూడున్నరేళ్ల వయసున్న బాలికపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన శివణ్ణ (59) అనే వ్యక్తికి జీవిత ఖైదు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ మండ్య రెండో ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం శనివారం ఆదేశించింది. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికకు 2023 డిసెంబరు 11న మాయమాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకువెళ్లి లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో కేఆర్ఎస్ ఠాణాలో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష జరిమానా విధిస్తూ న్యాయమూర్తి దిలీప్ కుమార్ తీర్పు ఇచ్చారు.

అత్తను కడతేర్చిన అల్లుడు

కార్వార: మద్యం తాగి రావద్దని, పని చేసుకుని కుటుంబాన్ని నిర్వహించాలని చెప్పిన కమలా నారాయణమ్మ నాయక (70)ను హత్య చేసి పరారైన అల్లుడు బసవరాజ ముట్టప్ప నాయక (42)ను శిరసి గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఒక్కలకొప్పకు చెందిన నిందితుడు పనులకు వెళ్లకుండా, కూలిపనులకు వెళ్లి భార్య గీత తీసుకువచ్చిన నగదుతో మద్యం తాగేవాడు. ఇదే విషయమై అత్తతో పలుసార్లు గొడవపడ్డాడు. గత గురువారం ఆమెపై దాడి చేసి హత్య చేసి పరారయ్యాడు. గీత ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశారు.

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO
80 FEET HOUSING BOARD
COLONY ROAD,
Nr. CARSHED JUNCTION,
POTHINAMALLAYYAPALEM,
VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

వైద్యుడి మాదకద్రవ్యాల వ్యాపారం

మంగళూరు, న్యూస్‌టుడే : స్థానికంగా విక్రయించేందుకు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న బీదర్‌కు చెందిన వైద్యుడు డాక్టర్ ప్రజ్వల్ పీణ్యాస్‌ను మంగళూరు సీసీబీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బెంగళూరులో ఉంటున్న ప్రజ్వల్.. మంగళూరు, చుట్టుపక్కల ప్రాంతాలకు వివిధ రకాల మాదక ద్రవ్యాలను సరఫరా చేయిస్తున్నట్లు గుర్తించారు. పలువురు వైద్య విద్యార్థులు, యువత, కార్మికులు అతను సరఫరా చేసే డ్రగ్స్‌కు బానిసలయ్యారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రల నుంచి ఈ మాదక ద్రవ్యాలను తెప్పించేవాడని సమాచారం. డ్రగ్స్ విక్రయిస్తున్న ఆరుగురిని మొదట అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మరో ఇద్దరిని కటకటాల వెనక్కినెట్టారు. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా డాక్టర్ ప్రజ్వల్‌ను అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలను రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

ధర్నాలో పాల్గొన్న కర్ణాటక రాష్ట్ర సమితి ప్రతినిధులు

ఆన్‌లైన్ జూదంతో యువత వీధిపాలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఆన్‌లైన్ జూదంపై నిషేధాన్ని విధించాలని కర్ణాటక రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. బెట్టింగ్, జూదానికి సంబంధించిన యాప్‌లకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నటులు, క్రీడాకారులపై కేసులు పెట్టి కఠిన శిక్ష విధించాలని సమితి ఉపాధ్యక్షుడు మంజునాథ్ డిమాండ్ చేశారు. గ్రామీణ యువకులు, నిరుద్యోగులు అప్పు చేసి మరీ బెట్టింగ్ యాప్‌లలో మదుపు చేసి సమస్యల ఊబిలో చిక్కుకుంటున్నారని తెలిపారు. అప్పు తీర్చలేక యువత బలవన్మరణానికి పాల్పడుతున్నారని గుర్తుచేశారు. బెట్టింగ్ యాప్‌లపై నిషేధాన్ని విధించాలని కోరుతూ నినాదాలు రాసిన అట్టముక్కలను ఆందోళనకారులు ప్రదర్శించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

బాలికపై లైంగిక దౌర్జన్యం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తోటదగుడ్డదహళ్లి గ్రామంలోని ఒక తోటలో బాలిక (16)పై అత్యాచారానికి పాల్పడిన దీపు (28) అనే ఆటో డ్రైవరును మాదనాయకహళ్లి రాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నగదు ఇస్తానని ఆశపెట్టి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టి పోక్సో చట్టం కింద నిందితుడ్ని అరెస్టు చేశారు.

ఆమె స్నానం చేస్తుంటే.. రహస్యంగా చిత్రీకరిస్తూ..

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిన్నారి కుమార్తెతో పాటు ఆ తల్లి ఉల్లాసంగా స్నానం చేస్తున్న దృశ్యాలను కిటికీ సందుల్లో నుంచి చరవాణితో రికార్డు చేస్తున్న చెన్నసంద్ర నివాసి మొయినుద్దీన్ (24) అనే వ్యక్తిని కాడుగోడి రాణా పోలీసులు అరెస్టు చేశారు. బాధితుల ఇంటికి సమీపంలోనే నిందితుడు ఉండేవాడు. కెమెరాతో రికార్డు చేస్తున్న విషయాన్ని బాలిక గుర్తించి తల్లికి చెప్పడంతో ఆమె కేకలు వేసింది. అక్కడి నుంచి పరారవుతున్న నిందితుడ్ని గుర్తించి భర్తకు చెప్పడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడ్ని గాలించి అరెస్టు చేశారు. నిందితుడు వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్ అని పోలీసులు తెలిపారు.

హంపీ హొయలు.. తుంగభద్ర లయలు

వారాంతపు సెలవుల్లో పర్యాటకుల తాకిడి

జలాశయం నుంచి విద్యుద్దీప తరగలు

హేమకూట కొండ వద్ద ఆహ్లాదం


హంపీ పరిసరాల విహంగ వీక్షణం

హొసపేటె, న్యూస్‌టుడే: ఓవైపు పిల్లతెమ్మెరతో కూడిన ఆహ్లాద వాతావరణం.. మరోవైపు పచ్చదనంతో కళకళలాడే పరిసరాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. వారాంతపు సెలవుల్లో పర్యాటక నగరి హంపీ హొయలు, కర్ణాటకాంధ్ర జీవనాడి తుంగభద్ర లయలను చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. హంపీ శిల్ప సౌందర్యాన్ని తిలకించడానికి వచ్చే పొరుగు రాష్ట్రాల పర్యాటకులు విజయనగర వీధుల్లో కలియదిరిగి తుంగభద్ర బాట పడుతున్నారు. జలాశయంలోని తొమ్మిది గేట్ల గుండా నదిలోకి పారే నీటి తరగలు విద్యుద్దీప కాంతుల్లో సుందర దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు హంపీకి వెళ్లే మార్గాలు, తుంగభద్ర పరిసరాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సందర్శకులు హంపీలోని స్మారకాల అందాలను వీక్షించి, ఆనకట్ట పరిసర ప్రాంతాల్లో సేదతీరి ఆనందిస్తున్నారు. మాతంగ, హేమకూట కొండలు ఎక్కి ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. తుంగభద్ర పరిసరాల్లో ఎక్కడ చూసినా జలసవ్వడే వినిపిస్తోంది. ఒకపక్క గేట్ల నుంచి జలం లయబద్ధంగా నదిలోకి దూకుతోంది. మరో పక్క మూడు ప్రధాన కాలువలకు నీటిని విడుదల చేయడంతో ఆ ప్రవాహ లయలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. అక్వేరియం, జింకల ఉద్యానవనం, బోటులో విహారాలు చిన్నిపిల్లలతో కేరింతలు కొట్టిస్తున్నాయి.

తుంగభద్ర చెంత పర్యాటకుల సందడి

హంపీలోని ఏకశిలా రథం వద్ద పర్యాటకుల ఆనందం

ఆనకట్ట ముంగిట ఆకట్టుకునే కారంజీ

శస్త్రచికిత్స చేసిన ఎమ్మెల్యే

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కుణిగల్ ఎమ్మెల్యే డాక్టర్ రంగనాథ్ తన నియోజకవర్గంలోని ఓటరుకు స్వయంగా శస్త్రచికిత్స నిర్వహించారు. అమృతూరు సమీపంలోని దొడ్డకల్లహళ్లి గ్రామానికి చెందిన పరమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి భుజం విరగ్గొట్టుకున్నారు. శ్రీమంతుడు కాపోవడంతో అతన్ని చికిత్స కోసం శివాజీనగరలోని బౌరింగ్ ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చి బాధితుణ్ని పరామర్శించడంతో పాటు స్వయంగా ముందు నిలబడి శస్త్రచికిత్సను చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

ముగిసిన తిప్పణ్ణ అంత్యక్రియలు

చిత్రదుర్గం: గాలిలో తూటాలు పేల్చి తిప్పణ్ణకు గౌరవవందనం సమర్పించిన పోలీసులు, చిత్రంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు

బళ్లారి: తిప్పణ్ణ పార్థివశరీరానికి నివాళులర్పించిన కేంద్ర రైల్వే మంత్రి సోమన్న, మంత్రి ఈశ్వర్ ఖండ్రె, మాజీ మంత్రి శ్రీరాములు తదితరులు

ప్రభుత్వ లాంఛనాలతో గౌరవం

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: రాష్ట్ర విధానపరిషత్ మాజీ సభాపతి ఎన్. తిప్పణ్ణ(97) అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలు, వీరశైవ లింగాయత్ సామాజిక వర్గం సంస్కృతి, సంప్రదాయాలతో తురువనూరు గ్రామంలో శనివారం ముగిశాయి. పోలీసులు గాలిలోకి తూటాలు పేల్చి తిప్పణ్ణకు గౌరవం సమర్పించారు. ఆయన భౌతికకాయానికి జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్, రాష్ట్ర విధానపరిషత్ సభాపతి బసవరాజ్ హొరహట్టి, చెళ్లకెర ఎమ్మెల్యే టి.రఘుమూర్తి, చిత్రదుర్గం ఎమ్మెల్యే వీరేంద్ర, మాజీ ఐపీఎస్ అధికారి శంకర బిదరి, సిరిగెర తరళబాలు మఠాధిపతి డా.శివమూర్తి శివాచార్య స్వామి, జిల్లా పాలనాధికారి వెంకటేశ్ తదితరులు పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. అంతకు ముందు తిప్పణ్ణ పార్థివ శరీరాన్ని బళ్లారి నుండి తురువనూరుకు వాహనంలో తీసుకొచ్చారు. గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

బళ్లారిలో పలువురు ప్రముఖుల నివాళి

బళ్లారి: మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత, వీవీ సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్.తిప్పణ్ణ మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన శుక్రవారం వేకువజామున బళ్లారి నగరంలోని తన నివాసంలో కన్నుమూశారు. సమాచారం అందుకున్న కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమణ్ణ, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రె, మాజీ మంత్రి శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్, కాంగ్రెస్ నేత శ్రీనివాసరెడ్డి, వీరశైవ లింగాయత్ సముదాయ ప్రముఖులు తిప్పణ్ణ పార్థిక శరీరంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తిప్పణ్ణ కుటుంబ సభ్యులను విశ్రాంత జిల్లా పాలనాధికారి శివకుమార్, ప్రముఖ వైద్యుడు, ఎంపీ డా.మంజునాథ తదితరులు ఓదార్చారు.

రైల్వే పనుల్లో సాగదీత ఉండదు

సింధనూరు-బెంగళూరు మధ్య అదనపు రైలును ప్రారంభిస్తున్న మంత్రి సోమణ్ణ తదితరులు

సింధనూరు, న్యూస్‌టుడే: భారతీయ రైల్వే అభివృద్ధి పనుల్లో ఇకపై సాగదీత ఉండదని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమణ్ణ అన్నారు. ఆయన ఆదివారం సింధనూరు రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఒక్కో రైలు మార్గం పూర్తికావాలంటే ఏళ్ల తరబడి పట్టేదన్నారు. ఫలితంగా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోతుందని, దీన్ని తప్పించేందుకు పనుల్లో వేగం పెంచుతున్నట్లు చెప్పారు. ఇకపై ఏ కొత్త పథకమైనా 24 నెలల్లో పూర్తి కావలసిందేనన్నారు. తొలుత మంత్రి సింధనూరు-బెంగళూరు మధ్య అదనపు రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటి వరకు ఈ రైలు బెంగళూరు మెజిస్టిక్ నుంచి హుబ్బళ్లి వరకే సంచరించేది. ఇప్పుడు సింధనూరు వరకు పొడిగించారు. ఎమ్మెల్యే బాదర్లి సింధనూరు నుంచి బెంగళూరు వెళ్లే రెండు రైళ్లలో ఒకదాన్ని గుంతకల్లు మీదుగా సంచరించేలా చూడాలని విన్నవించారు. సింధనూరు స్టేషన్‌లో సరకులు భద్రపర్చుకునే గదులను సమకూర్చమని ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లీ కోరారు. నగరసభ అధ్యక్షురాలు మంజుళ రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేసి, సింధనూరు స్టేసన్‌లో ఇంత వరకు రిజర్వేషన్ కౌంటర్ లేదని, వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ రాజశేఖర్, మాజీ ప్రజాప్రతినిధులు కె.విరుపాక్షప్ప, నాడగౌడ, కె.కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

భాజపాలో అంతా ప్రశాంతం: జోషి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నికల ద్వారానే ఎన్నుకుంటామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు విజయేంద్రను అధిష్ఠానం కొనసాగిస్తుందా లేదా ఎన్నిక ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకుంటుందా అనేది త్వరలో తేలుతుందన్నారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలూ లేవని స్పష్టం చేశారు.

రైతుపై ఎలుగుబంటి దాడి

రక్తగాయాలతో రైతు నాగప్ప

గంగావతి, న్యూస్‌టుడే: ఎలుగుబంటు దాడిలో రైతు గాయపడిన సంఘటన కొప్పళ జిల్లా కుకనూరు తాలూకా ర్యావణికి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. నాగప్ప బెంచళ్లి అనే రైతు తన పొలంలో పనిచేసుకుంటుండగా హఠాత్తుగా భల్లూకం దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన బాధితుడు అరుపులకు పక్క పొలాల్లో పనిచేస్తున్న అన్నదాతలు అక్కడికి చేరుకొని ఎలుగు బంటిని తరిమివేశారు. అనంతరం బాధితుడిని చికిత్స నిమిత్తం మంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజులుగా ఈ ప్రాంతంలో మూడు ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు గ్రామస్థులు వాపోయారు. వెంటనే అటవీ శాఖ అధికారులు స్పందించి వాటిని బంధించాలని కోరారు.

సిగరహళ్లిలో బోనులో పడిన చిరుత

హాసన, న్యూస్‌టుడే : హొళెనరసీపుర తాలూకా సిగరహళ్లి గ్రామస్థులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఐదేళ్ల వయసున్న చిరుత బోనులో పడింది. గత రెండు వారాల్లో ఇది ఆరు మేకలు, గొర్రెల్ని చంపింది. అర్జునేగౌడ అనే రైతు పొలంలో మేక పిల్లను ఎరగా వేసి ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడింది. శిగరనహళ్లి, హరదహళ్లి బెట్ట, దొడ్డబెట్ట, సాతేనహళ్లి బెట్ట చుట్టుపక్కల పదిహేను వరకు చిరుత పిల్లలు ఉన్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

చిరు వ్యాపారులకు తాఖీదులతో కలకలం

బెంగళూరు (జేపీనగర) : చిరు వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ నుంచి వరుసగా తాఖీదులు అందుతున్నాయి. గతంలో నగదు చెల్లింపులకు మాత్రమే పరిమితమైన చిన్న దుకాణాలు, హోటళ్లు, వీధి పక్కన తోపుడు బళ్లపై వ్యాపారాన్ని చేసేవారు ఇప్పుడు డిజిటల్ విధానాల్లో నగదు స్వీకరిస్తున్నారు. నగరంలో స్కానర్లు పెట్టుకుని వ్యాపారం చేసేవారు ఏటా రూ.40 లక్షల వరకు వ్యాపారం చేస్తున్నారని గుర్తించారు. ఆ నగదు మొత్తం బ్యాంకు ఖాతాల్లోకి వస్తుండడంతో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కొందరు వ్యాపారులకు నోటీసులు పంపించగా, మరికొందరికి ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు జారీ అయ్యాయి.

విద్యార్థులను ఆహ్వానించిన బ్రిటిష్ కౌన్సిల్

బెంగళూరు (మారతహళ్లి) : బ్రిటన్‌లో విద్యాభ్యాసం చేసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు వర్చ్యువల్ విధానంలో ముఖాముఖి అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నామని భారత్‌లోని బ్రిటిష్ కౌన్సిల్ ప్రకటించింది. విద్యాభ్యాసానికి ఉన్న అవకాశాలు, కల్చరల్ ఎక్స్చేంజ్ బృందాలతో కలిసి వెళ్లేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితరాలు తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కౌన్సిల్ ప్రతినిధులు కోరారు.

బళ్లారికి మరిన్ని రైల్వే వసతులు

కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమణ్ణ

మాట్లాడుతున్న కేంద్ర రైల్వే మంత్రి సోమన్న, చిత్రంలో మాజీ మంత్రి శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లాకు అవసరమైన వసతులను కేంద్ర రైల్వే శాఖ కల్పిస్తుందని ఆ శాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ తెలిపారు. శుక్రవారం రాత్రి బళ్లారి రైల్వేస్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిలిచిపోయిన చిక్కజాజూర్ -బళ్లారి రైల్వే డబ్లింగ్ పనులు చేపట్టడానికి తమ ప్రభుత్వం రూ.3,300 కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే రూ.30వేల కోట్లకుపైగా నిధులతో 11 పనులు చేపట్టామని, ఇందులో బళ్లారి జిల్లాకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. బళ్లారి-కొట్టూరు మార్గంపై సర్వే జరిగిందన్నారు. బళ్లారి నగరం సుధాక్రాస్ వద్ద రైల్వే పైవంతెన పనులు జరుగుతుండటంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే ఈ సమస్య తీరుతుందన్నారు. బళ్లారికి 40కి.మీ. పరిధిలో అవసరమైన రైల్వే పై, కింది వంతెనల సమాచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు. 17న అమృత్ భారత్ రైల్వేస్టేషన్ ప్రాజెక్టుపై సమావేశం ఉంటుందన్నారు.

సీఎం మనసులో మాట బయటపడింది..

ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌కు తగినంత ఎమ్మెల్యేల మద్దతు లేదని సీఎం సిద్ధరామయ్య అనడం హాస్యాస్పదమని, ఆయన మనసులో మాట బయటపడిందని కేంద్ర రైల్వే మంత్రి సోమణ్ణ అన్నారు. తానే ఐదేళ్ల సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య ఎలా ప్రకటిస్తారని, అది వారి పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. సీఎం కుర్చీలాటతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. గ్యారంటీలనూ సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. తొలుత బెంగళూరు నుంచి బళ్లారి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సోమణ్ణకు మాజీ మంత్రి శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, భాజపా సీనియర్ నాయకులు రామాలింగప్ప, విరూపాక్షగౌడ, రైల్వే క్రియా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరస్వామి, హుబ్బళ్లి రైల్వే విభాగం అభివృద్ధి సమితి సభ్యులు గోపాలకృష్ణ, సొంత గిరిధర్ తదితరులు ఘన స్వాగతం పలికారు.

రైల్వే వంతెనల నిర్మాణానికి వినతి

హొసపేటె: హొసపేట పట్టణ పరిధి చిత్తవాడ్గీ, టీబీ డ్యాం, నం.88 ముద్లాపుర ప్రాంతాల్లో రైల్వే పైవంతెనల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజయనగర రైల్వే వినియోగదారుల సలహా సమితి సభ్యుడు కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణను కోరారు. శనివారం కేంద్ర మంత్రి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే శంకర్‌గౌడ నివాసానికి వచ్చిన సందర్భంగా సమితి సభ్యులు ఆయనను కలిసి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఉత్తర కర్ణాటక నుంచి మంత్రాలయం వెళ్లే భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆగిపోయిన బెళగావి-మణగూరు రైలును మళ్లీ ప్రారంభించాలని కోరారు.

కార్మికులకు ఇళ్ల వద్దే చికిత్స

సంచార చికిత్స వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోవిందప్ప తదితరులు

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్మిక శాఖలో పేర్లు నమోదు చేసుకున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఇళ్ల వద్దనే చికిత్స అందించడానికి కొత్త సంచార వాహనాల ఆసుపత్రులు అనుకూలంగా ఉంటాయని హొసదుర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల కార్పొరేషన్ అధ్యక్షుడు బీజీ గోవిందప్ప అన్నారు. ఆయన శనివారం హొసదుర్గంలో కార్మిక శాఖకు చెందిన కొత్త సంచార చికిత్స వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వాహనం గ్రామీణ ప్రాంతాల్లో సంచరించి జబ్బు పడిన కార్మికులు, వారి కుటుంబ సభ్యులను గుర్తిస్తుందన్నారు. అనంతరం అందులోని వైద్య సిబ్బంది ఉచిత చికిత్స అందజేసి మందులు ఇస్తారని తెలిపారు. తాలూకాలోని కార్మికులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకునేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదన్న మనస్తాపంతో శశికుమార్(25) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం హరపనహళ్లి తాలూకా ఉద్దట్టి దొడ్డ తండాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శశికుమార్ అదే గ్రామంలోని ఓ యువతిని ప్రేమించాడు. పెళ్లికి యువతి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఆమెను మరచిపొమ్మని బెదిరించారు. ఈ నేపథ్యంలో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన హరపనహళ్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దృష్టిలోపమున్నా.. తిన్నగా ప్రయాణం

దృష్టిలోప దివ్యాంగులతో కలిసి బస్సు వద్ద రామలింగారెడ్డి

కండెక్టర్‌కు తమ పరికరాన్ని చూపిస్తున్న యువతులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : దృష్టిలోప సమస్యలు ఎదుర్కొంటున్న వారు బీఎంటీసీ బస్సుల్ని సురక్షితంగా ఎక్కేందుకు, దిగేందుకు కాంటినెంటల్ సంస్థ 'ఆన్ బోర్డ్' పేరిట ప్రత్యేక పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఐఐటీ- ఢిల్లీ, రైస్డ్ లైన్స్ ఫౌండేషన్‌తో కలిసి అభివృద్ధి పరచిన సాంకేతికతను పాతిక బస్సుల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చామని రవాణా మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. దీనికి వచ్చే స్పందన ఆధారంగా వంద బస్సులు, అనంతరం 500 బస్సుల్లో ఈ సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. కేంద్ర ఐటీ శాఖ సహకారంతో ఐఐటీ-ఢిల్లీలో ఈ సాంకేతికతను అభివృద్ధి చేశామని కాంటినెంటల్ అధ్యక్షుడు ప్రశాంత్ దొరెస్వామి తెలిపారు. దృష్టిలోప దివ్యాంగులు చిప్ ఉన్న కార్డును బస్సు తలుపు వద్దకు తీసుకెళితే సురక్షితంగా వెళ్లేందుకు, కిందకు దిగేందుకు మార్గదర్శనం చేస్తుందని వివరించారు. బీఎంటీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.రామచంద్రన్, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహా దొంగల ముఠా ఆటకట్టు

విజయపుర, న్యూస్‌టుడే : కెనరాబ్యాంకులో భారీ చోరీ కేసుకు సంబంధించి మనగోళి ఠాణా పోలీసులు 15 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.16 కోట్ల నగదు, 39 కిలోల బంగారు ముద్దలతో కలిపి రూ.39.26 కోట్ల సొత్తును జప్తు చేసుకున్నారు. హుబ్బళ్లికి చెందిన విజయకుమార్, చంద్రశేఖర్, సునీల్, బాలరాజ మణికమ్, గుండు జోసెఫ్, చందన్‌రాజ్, ఇజాజ్, పీటర్, సునైరాజ్, బాబూరావు, మహ్మద్ ఆసిఫ్, అనిల్, అబు, సోలోమ్ వెస్లీ, మరియదాసు అనే వ్యక్తులను నిందితులుగా గుర్తించారు. మే 23 నుంచి 25వ తేదీ మధ్య రాత్రుళ్లు కెనరాబ్యాంకు కిటికీ ఊచలు కత్తిరించి లోపలకు ప్రవేశించిన నిందితులు సేఫ్ లాకర్ గ్రిల్‌ను కత్తిరించి, నగదు, బంగారు ఆభరణాలను దొంగిలించుకు వెళ్లారు. నగలను కరగబెట్టి, ముద్దలుగా, అచ్చులుగా చేయించుకున్నారు. దొంగిలించిన బంగారంలో సుమారు 20 కిలోలను ఇతరులకు విక్రయించారని ప్రాథమిక విచారణలో గుర్తించారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్టు చేస్తే ఆ మొత్తాన్ని కూడా జప్తు చేసుకుంటామని పోలీసులు విశ్వాసం వ్యక్తం చేశారు. నిందితులను అరెస్టు చేసేందుకు వంద మంది సిబ్బందితో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేసిన విషయాన్ని జిల్లా ఎస్పీ లక్ష్మణ నింబరగి గుర్తుచేశారు. బంగారం, ఆభరణాలతో పాటు ఐదు కార్లు, ఒక లారీ, నకిలీ తాళాలు, 2 గ్యాస్ సిలిండర్లు, నాలుగు వాకీ టాకీలు, పిస్తోలు తరహాలో ఉన్న సిగరెట్ లైటర్ తదితరాలను జప్తు చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4.5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షల నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు
సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

AP రాజధాని అమరావతిలో ప్లాట్లు మరియు పూలింగ్‌లో పోయిన పొలాలు పరిమి, పద్దమూను, హరిచంద్రపురం, మోతడక, వైకుంఠపురం, 14 మైలు, అడ్డరోడ్డు, తాడికొండ పొలాలు ఇప్పించబడును. ఫోన్: 7013659494, 9390595866.

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

PLOT FOR SALE

TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91', Near RTC Bus stand, Suitable for Commercial. Con: 94415 74455.

JOBS

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. 9866252220

కేవలం 5 లక్షల రూపాయలు క్యాష్ మరియు 4 లక్షల రూపాయలు బ్యాంకు లోన్‌తో 9 లక్షలు ల్యాండ్ పై పెట్టుబడి పెట్టడం ద్వారా 30 సంవత్సరాలపాటు అధిక ఆదాయం పొందే అద్భుత అవకాశం. మీ రిటైర్మెంట్ లేదా మీ పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పుడే ప్లాన్ చేసుకోండి. సేఫ్ అండ్ సెక్యూర్డ్ ఇన్వెస్ట్మెంట్. వివరాలకు : 731 731 9258. జెన్యూన్ & వెల్ ఎస్టాబ్లిష్డ్ కంపెనీలో పనిచేయుటకు, మార్కెటింగ్ మిత్రులకు ఇదే మా ఆహ్వానం.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచీకపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం 50,000/-. 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. 8639467567.

అగ్రికల్చర్ మోటర్‌ల అడ్రస్‌ల కలెక్షన్స్‌కు బైక్ ఉన్న బాయ్స్ కావలెను. నో కాల్స్. Only వాట్సప్. మీ పేరు, జిల్లా పేరు పంపండి. రోజుకు 900/- రూ॥. Cell: 7075945321.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

రోగులకు మెరుగైన సేవలే లక్ష్యం

ఆరోగ్య శాఖలో పనిచేసే వైద్యులు, సిబ్బంది ఎక్కడున్నా రోగులకు మెరుగైన సేవలందిస్తే వారికి గుర్తింపు లభిస్తుందని కరూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అనిల్‌కుమార్ అన్నారు. సిరుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఎన్.ఎస్.శ్వేత, అరుణ, ఉదయకుమార్, మల్లికార్జున స్వామి, నేత్ర, వరలక్ష్మి తదితరులను గ్రామస్థులు సన్మానించి వీడ్కోలు పలికారు. -న్యూస్‌టుడే, సిరుగుప్ప

ఎవరి నెత్తిన పాలుపోస్తారో!

● రాబకొవి అధ్యక్ష స్థానానికి తీవ్రపోటీ ● కైవసానికి కొప్పళ డైరెక్టర్ల ప్రయత్నం

బళ్లారి, న్యూస్‌టుడే: రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకొవి) అధ్యక్ష స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. ఈసారి మాజీ అధ్యక్షులకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకూడదని కొప్పళ, రాయచూరు జిల్లాల డైరెక్టర్లతో పాటు బళ్లారి జిల్లా ప్రజాప్రతినిధులు తెరవెనుక గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. 30 ఏళ్ల రాబకొవి ప్రస్థానంతో కొప్పళ జిల్లాకు మూడేళ్లు మాత్రమే అవకాశం దక్కింది. ఈసారి ఎన్నికైన డైరెక్టర్లలో నామినేటెడ్ కలుపుకొని కొప్పళ జిల్లా నుంచి ఐదుగురు ఉన్నారు. ఈ నేపథ్యంలో నూటికి నూరుశాతం కొప్పళ జిల్లాకే అధ్యక్ష పదవి దక్కేలా చేయాలని చూస్తున్నారు. కొప్పళ జిల్లాకు రాయచూరు జిల్లా నుంచి గెలిచిన నలుగురు డైరెక్టర్లు మద్దతు ఇస్తామని భరోసా ఇచ్చారు.

18 మందికి ఓటు హక్కు: రాబకొవి నుంచి మొత్తం 12 మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. వీరిలో ఉమ్మడి బళ్లారి జిల్లా నుంచి ఎల్.బి.పి.భీమానాయక్, హెచ్.మురళసిద్ధప్ప, ఐగోళ చిదానంద, రత్నమ్మ ఉన్నారు. కొప్పళ జిల్లా నుంచి కృష్ణారెడ్డి గలబి, మంజునాథ, ఎన్.సత్యనారాయణ, కమలవ్వ, రాయచూరు నుంచి ప్రవీణకుమార, అమరగుండప్ప, భీమనగౌడ, ఎన్.సీతారామలక్ష్మి గెలపొందారు. నామినేటెడ్ డైరెక్టర్ హంపయ్య కొప్పళ జిల్లావాసే కావడంతో రాయచూరు, కొప్పళ జిల్లాల నుంచి తొమ్మిదిమంది డైరెక్టర్లు ఉన్నారు. వీరితో పాటు రాబకొవి ఎండీ, కేఎంఎఫ్ నిర్దేశకుడు, ఎన్‌డీడీబీ అధికారి, పశుసంవర్ధక శాఖ సంచాలకుడు, సహకార శాఖ అధికారితో కలిపి మొత్తం 18 మందికి ఓటు హక్కు ఉంటుంది. ఐదుగురు అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగించుకుంటారు. కాకపోతే అధికారులూ మాజీ అధ్యక్షులపై అసంతృప్తితో ఉన్నారని, కొప్పళకే అవకాశం ఇవ్వాలని లోలోపల మద్దతు ఇస్తున్నట్లు తెలిసింది.

లాభాల నుంచి నష్టాల్లోకి...: రాష్ట్రవ్యాప్తంగా 14 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్యలుండగా, వాటిలో రాబకొవి లాభాల బాటలో ఉండేది. గత ఐదేళ్లుగా తీసుకున్న నిర్ణయాలు, కాలదన్నిన నిబంధనలు, అనుయాయుల నియామకం తదితరాలతో రాబకొవి నష్టాలబాట పట్టింది. దీని ప్రధాన కారణం మాజీ అధ్యక్షులేనని మాజీ డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. ఈసారి పాడి ఉత్పత్తిదారుల కష్టాలు తెలిసిన డైరెక్టర్‌కు అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తేనే రాబకొవికి భవిష్యత్తు ఉంటుందని కొప్పళ, రాయచూరు డైరెక్టర్లుతో పాటు బళ్లారి నగర, గ్రామీణ శాసనసభ్యులు ఓ నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. మరోవైపు బళ్లారికి కేటాయించిన మెగా డెయిరీని విజయనగర జిల్లాకు తీసుకెళ్లాలని చూశారు. మరోసారి ఇలాంటిది జరగకుండా ఉండాలంటే ఈసారి కొప్పళ జిల్లాకే అధ్యక్ష పదవి దక్కేలా చూడాలని మెజార్టీ డైరెక్టర్లు భావిస్తున్నారు.

రాబకొవి ప్రధాన కార్యాలయం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మాన్వి, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎపీఎం మాజీ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణీ మాన్వికర్ పేర్కొన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీస్మారక డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి సహకారం లేనిదే మనిషి మనుగడ కష్టసాధ్యమన్నారు. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలంటే అది మొక్కలతోనే సాధ్యమన్నారు. భావితరాలకు శుద్ధవాయువును అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు ఎం.నాగరాజ్, కోశాధికారి రామరాజు ఇతర సభ్యులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖులు ఆర్. మత్తురాజశెట్టి, శివమూర్తి, రాంబాబు, ఈరణ్ణ, డాక్టర్ బసవరాజ్, డాక్టర్ అశ్వనికుమార్, రమ్యవేదవల్లి, సురేష్, బి.రామచంద్రశెట్టి, వెంకటేశ్, హొనేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కనాటి నీరు పోస్తున్న రోహిణీ, తదితరులు

పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకం

మాన్వి, న్యూస్‌టుడే : విద్యార్థులకు ఉపాధ్యాయుల మార్గదర్శనం ఎంత అవసరమో పిల్లల వ్యక్తిత్వాన్ని రూపొందించేందుకు తల్లుల పాత్ర అంతే కీలకమని కల్మల విద్యా సంస్థ పరిపాలనాధికారి సంగయ్యస్వామి పేర్కొన్నారు. శనివారం పంపా విరూపాక్షేశ్వర ప్రాథమిక పాఠశాల కల్మలలో నిర్వహించిన తల్లుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలు క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ప్రభయ్యస్వామి, కేమ్యానాయక్, కమల, గణేశ్, కావేరి, రూప, గీత, సరస్వతి, శ్వేత, షబాన, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంగయ్యస్వామి

విజయనగర గడ్డ కళాకారుల అడ్డా

హొసపేటె, న్యూస్‌టుడే: మహారాజులు, అష్టదిగ్గజాలు నడయాడిన విజయనగర గడ్డపై కళాకారులకు కొదవ లేదని కాంగ్రెస్ నాయకుడు, కళాకారుడు ఎల్.సిద్ధనగౌడ అన్నారు. ఆన ఫౌండేషన్, కన్నడ, సాంస్కృతిక శాఖ కలిసి కొండనాయకనహళ్లిలో శనివారం ఏర్పాటు చేసిన గురుపౌర్ణిమ సంగీతోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజయనగర రాజులు కళలు, కళాకారులను ఆదరించేవారని గుర్తుచేశారు. ఈ జిల్లాలో చాలామంది గొప్ప కళాకారులు ఉన్నారు. వారిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తాను యువకుడిగా ఉన్నప్పుడు అనేక నాటకాలు వేశానని, నేడు ఆ ప్రదర్శనలు కనుమరుగవటం ఆవేదన కలిగిస్తోందన్నారు. ఏటా సర్కారు నిర్వహించే హంపీ ఉత్సవాల్లో నాటకాల ప్రదర్శనలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సిద్ధనగౌడ అన్నారు. కార్యక్రమంలో హిందుస్తాని గాయకుడు మల్లికార్జున తురువనూరు, పాఠశాల అధ్యక్షుడు మహేశ్, ట్రస్టు అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గానం చేస్తున్న గాయకులు

'సిద్ధాంత శిఖామణి' ప్రపంచ ధర్మగ్రంథం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిద్ధాంత శిఖామణి ప్రపంచవాసులకు ఉపయోగపడే ధర్మగ్రంథమని శ్రీశైల పీఠాధిపతి డా.చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య స్వామి అన్నారు. ఆయన పట్టణంలోని శ్రీశైల శివశక్తి సాంస్కృతిక భవనంలో సిద్ధాంత శిఖామణి ఆధ్యాత్మిక ప్రవచనను ఇతర స్వాములతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ గ్రంథం వీరశైవుల పవిత్ర గ్రంథంగా గుర్తించినా, ఏ ఒక్క సమాజం, సముదాయానికో పరిమితం కాదన్నారు. ప్రపంచంలోని అన్ని ధర్మాలు, అన్ని వర్గాలకు ఉపయోగపడేలా శివయోగి శివాచార్యులు ఈ గ్రంథాన్ని రాశారన్నారు. రేణుకాదేవి, అగస్త్య మహర్షి మధ్య జరిగే సంవాదంలో ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన ధర్మం, కర్మం, మోక్షం సందేశాలతో నిండి ఉంటుందని, దాన్ని అందించే గ్రంథాన్ని చదవడం, వినడం ద్వారా పుణ్యం ప్రాపిస్తుందన్నారు. కార్యక్రమంలో రౌడకుంది సంస్థాన మఠం శివయోగి శివాచార్యస్వామి, బెంగళూరు శివగంగా క్షేత్రం డా.మలయ శాంతముని శివాచార్యస్వామి, గురు బసవమఠం బసవభూషణ స్వామి, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శివాచార్య స్వామి తదితరులు

చక్కెర కార్మికుల వేతనాలు పెంచండి

కంప్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని చక్కెర కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని కర్ణాటక చక్కెర కర్మాగార కార్మికుల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అరవి బసవన గౌడ డిమాండ్ చేశారు. కంప్లి చక్కెర కర్మాగారం సమీపంలోని ముక్తినాథేశ్వర కల్యాణ మంటపంలో శనివారం జరిగిన కార్మిక సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల వేతన సవరణ ఒప్పందం 2022 మార్చి 31తో ముగిసిందన్నారు. ప్రభుత్వం కర్మాగారాల యాజమాన్యం, కార్మికులతో త్రిపక్ష సమావేశం నిర్వహించి వేతన సవరణ ప్రక్రియ చేయాల్సి ఉందన్నారు. దీనిపై ఫిబ్రవరి 20న బెంగళూరు వికాస సౌధలో సమావేశం ఏర్పాటు చేస్తే, కర్మాగార యాజమాన్యం రాకపోవడంతో వాయిదా వేశారన్నారు. రాష్ట్రంలోని వివిధ చక్కెర కర్మాగారాల్లో దాదాపు 75 వేలమంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. వెంటనే త్రిపక్ష సమావేశం ఏర్పాటుచేసి 30శాతం మేర వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య కార్యాధ్యక్షుడు జి.ఎస్.చక్రపాణి, నాయకులు బెళగావి విజయయాదవ్, ప్రకాశ్ కబ్బూరు, అర్జున్, శరణ బసవ, బెళగావి, బాగల్‌కోటె, మైసూరు, బీదర్, కలబురగి జిల్లాల సహకార, ప్రైవేటు చక్కెర కర్మాగారాల కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అరవి బసవన గౌడ

ఇద్దరు నిందితుల అరెస్టు

సిరివార, (మాన్వి), న్యూస్‌టుడే: తాలూకాలోని హరవి గ్రామంలో ఈ నెల 3న అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన సంఘటనకు సంబంధించిన ఇద్దరు నిందితులను సిరివార పోలీసులు అరెస్టు చేశారు. గుడిదిన్ని గ్రామానికి చెందిన వీరేశ్, గంగాధర్ అనే యువకులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు సీఐ శశికాంత్ తెలిపారు. నిందితులను గుర్తించి త్వరగా అరెస్టు చేసినందుకు దళిత సంఘాల సంచాలకులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

16న శ్రీరామనగర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

శ్రీరామనగర, న్యూస్‌టుడే: శ్రీరామనగర్‌లోని ఏకేఆర్‌డీ పీయూ కళాశాలలో 16న ఉచిత ఆరోగ్య శిబిరం జరగనుంది. ఆరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే శిబిరంలో గుండె, నేత్ర, కీళ్లు, రొమ్ము క్యాన్సర్, నరాలకు సంబంధించిన వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా ఇస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. బెంగళూరు, విజయనగర లయన్స్ క్లబ్, గంగావతి లయన్స్ క్లబ్, భారత వైద్యకీయ సంఘం, బెంగళూరు వైదేహి ఆసుపత్రి, హైదరాబాద్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గంగావతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించనున్నాయి.

ఈఎస్ఐసీ ఆసుపత్రి ప్రారంభించరా?

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లాలో 100 పడకల ఈఎస్ఐసీ ఆసుపత్రిని నిర్మించాలని బళ్లారి ఈఎస్ఐసీ ఆసుపతి సమితి సభ్యులు బెంగళూరు మల్లేశ్వరంలోని కార్యాలయంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి శోభా కరంద్లాజెకి వినతిపత్రం అందజేశారు. బళ్లారి, విజయనగర జిల్లాలో అత్యధిక మంది కార్మికులు ఉన్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని గతంలోనే ఈఎస్ఐసీ ఆసుపత్రి కోసం ఐదెకరాల స్థలం కేటాయించారని సభ్యులు గుర్తుచేశారు. తక్షణమే పనులు ప్రారంభించాలని కార్మిక నేత తిప్పేస్వామి ఆమెకు విన్నవించారు.

కేంద్ర మంత్రి శోభా కరంద్లాజెకు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం సభ్యుడు

మంగళముఖి సేవలు అభినందనీయం

కంప్లి తాలూకా సుగ్గేనహళ్లి గ్రామానికి చెందిన మంగళముఖి రాజమ్మ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సభ్యుడు మోహన్‌కుమార్ దానప్ప కొనియాడారు. సుగ్గేనహళ్లిలో శనివారం రాజమ్మను ఆయన సత్కరించి మాట్లాడారు. భిక్షాటనతో వచ్చిన సొమ్ములో కొంత వెచ్చించి సుగ్గేనహళ్లి, శారదా నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో 150 మంది విద్యార్థులకు దుస్తులు కొనుగోలు చేసి ఇచ్చారన్నారు. తాను విద్యనభ్యసించకపోయినా విద్యార్థులు బాగా చదవాలని మంగళముఖి అనడం ప్రశంసనీయమన్నారు. -న్యూస్‌టుడే, కంప్లి

జాతీయ లోక్‌అదాలత్‌కు భారీ స్పందన

బళ్లారి, న్యూస్‌టుడే: జాతీయ, రాష్ట్ర, జిల్లా లోక్‌అదాలత్ కలిసి నిర్వహించిన రాష్ట్రీయ లోక్ అదాలత్‌కు భారీ స్పందన వచ్చింది. బళ్లారి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి.శాంతి అధ్యక్షతన ఉమ్మడి బళ్లారి జిల్లావ్యాప్తంగా శనివారం ఉదయం 31 న్యాయస్థానాల్లో లోక్‌అదాలత్ ప్రారంభమైంది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న చెక్‌బౌన్స్, బ్యాంకు, మోటార్ వాహనాల చట్టం, సివిల్ కేసులు, వరకట్న వేధింపులు, కుటుంబ సమస్యలు తదితరాలను క్షకిదారులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నారు. ఉమ్మడి బళ్లారి జిల్లాలో మొత్తం 69,354 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిలో 19,784 కేసులు లోక్‌అదాలత్‌కు రాగా 11,931 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించినట్లు జస్టిస్ కేజీ శాంతి తెలిపారు. ఈ నెల 11 నుంచి అక్టోబరు 7 వరకు రాజీ మార్గంలో కేసులు పరిష్కరిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైకోర్టులో ఉన్న జిల్లాకు చెందిన కేసులనూ రాజీ పద్ధతిలో ముగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి రాజేశ్ ఎన్.హొసమని, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి ఎదుట రాజీ పడుతున్న కక్షిదారులు

దేవలాపుర పాఠశాలలో ఎన్నికలు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా దేవలాపుర ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థి ప్రతినిధుల ఎన్నిక జరిగింది. ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, నందకిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన కలిగించేందుకు ఈ ఎన్నిక నిర్వహించినట్లు చెప్పారు. పింక్ బూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు దాదాపు 600 మంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు. ఒక్కో తరగతి నుంచి బాలుర, బాలికల ప్రతినిధులను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. గెలిచిన వారికి ప్రధానమంత్రితో పాటు వివిధ శాఖలను కేటాయిస్తామని తెలిపారు. తొలుత విద్యార్థులతో ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

ఓటు వేస్తున్న విద్యార్థిని

గాడిద పాల కేసు: నిందితులపై అభియోగపత్రం

హొసపేటె, న్యూస్‌టుడే: జెన్నీ మిల్క్ కంపెనీ పేరిట గాడిదలు, వాటి పాల విక్రయంలో వంచనకు పాల్పడిన కేసుకు సంబంధించి సీఐడీ అధికారులు ఏడుగురు నిందితులపై న్యాయస్థానంలో శనివారం అభియోగపత్రం సమర్పించారు. కంపెనీ ఎండీ నూతలపాటి మురళి, మేనేజర్ ఉమాశంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ సయ్యద్ మహ్మద్‌గౌస్, హర్షవర్ధన రాజు, గుర్రం యోగానందరెడ్డి, మరో ఇద్దరు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఏడాది క్రితం హొసపేటెలో జరిగిన ఈ వంచన కేసులో సుమారు 350మంది రైతులు మోసపోయినట్లు పట్టణ ఠాణాలో కేసు నమోదైంది. వంచన మొత్తం రూ.10 కోట్లు దాటినందుకు దర్యాప్తును సీఐడీ అధికారులకు అప్పగించారు. ఆరు నెలలుగా సీఐడీ డీఎస్పీ అస్లాంపాషా నేతృత్వంలో దర్యాప్తు జరిపిన పోలీసులు అభియోగపత్రం సమర్పించారు. కాగా ఈ కేసులోని నిందితులు ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు.

ఆరోగ్య రక్ష బీమా పత్రాల వితరణ

కంప్లి, న్యూస్‌టుడే: శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు సభ్యులు కంప్లి కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు ఆరోగ్య రక్ష బీమా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. యోజన జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష, తాలూకా నిర్దేశకుడు రాఘవేంద్ర, జనజాగృతి సమితి సభ్యులు హేమయ్య స్వామి, డాక్టర్ వెంకటేశ్ బరమక్కనవర్, కృషి అధికారి సంజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి యువతే పెద్ద ఆస్తి

బళ్లారి, న్యూస్‌టుడే: దేశానికి యువశక్తి అవసరం చాలా ఉందని, నేటి పోటీ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు యువత పెంపొందించుకోవాలని భారత కుటుంబ నియంత్రణ సంఘం, బళ్లారి శాఖ అధ్యక్షుడు తాడిపత్రి గోవింద విఠల్ అన్నారు. నగరంలోని నంది పదవీ పూర్వ కళాశాలతో సంఘం కలిసి ఏర్పాటు చేసిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లింగ సమానత్వం, స్థిరమైన జీవనం, జనాభా నియంత్రణతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎఫ్‌పీఏఐ బళ్లారి శాఖ మేనేజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ యువత సంఖ్య ముఖ్యం కాదని, వారి ఆలోచనలు దేశాభివృద్ధికి అవసరమన్నారు. అనంతరం వివిధ పోటీలు గెలుపొందిన విజేతలు గాయత్రి, తనీష్, సంతోష్‌బాబుకు ప్రధానాచార్యులు అనిత, బసవరాజు తదితరులు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అనిత, విజయలక్ష్మి తదితరులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

12-07-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.13	1605.28
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	46,579	21,643
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	36,026	205
నీటి నిల్వ (టి.ఎం.సి)	76.912	29.161

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఆకట్టుకున్న బయలాట ప్రదర్శన

బళ్లారి-విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, కన్నడ సాంస్కృతి శాఖ కలిసి బళ్లారి వీఎస్కేయూలో నిర్వహించిన యువ సౌరభ సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా బళ్లారి తాలూకా సిరిగేరి గ్రామానికి చెందిన ఎన్.మణికంఠ బృందం నిర్వహించిన బయలాట (భార్గవ రామ) అందరినీ ఆకట్టుకుంది. -న్యూస్‌టుడే, బళ్లారి

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని మహిళలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు ముందస్తు టీకా వేసే కార్యక్రమాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లాధ్యక్షురాలు జయశ్రీ వెల్లడించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. టీకా వేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కోసం లేఖ రాశామని తెలిపారు. 2025-26వ ఏడాది ఇన్నర్‌వీల్ ఆధ్వర్యంలో ఇదే పెద్ద కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. విపణిలో టీకా ధర అధికంగా ఉందని, ఈ నేపథ్యంలో పేదలు, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు టీకా వేయించుకోవడం సాధ్యం కావడం లేదన్నారు. పాఠశాలల్లో శౌచాలయాల నిర్మాణం, ప్లాస్టిక్ నియంత్రణకు తమ క్లబ్ పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. 16న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు బాధ్యతలు స్వీకరించిన వెంటనే పథకాలను అందుబాటులోకి తెస్తామన్నారు. క్లబ్ ప్రముఖులు మేఘన, రజిని మానె, నైమిషా, ఆరతి రాజాపూర్, రేఖాప్రకాశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లాధ్యక్షురాలు జయశ్రీ

గోడ కూలి మహిళ మృతి

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని కాతరకి గ్రామంలో గోడ కూలి తాయమ్మ (38) మృతి చెందగా బాలిక సుమిత్రకు గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటి గోడ కూలి తాయమ్మపై పడింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది. వీరితో బాటు నిద్రిస్తున్న మరో చిన్నారి ప్రమాదం నుంచి బయటపడింది. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ బాధిత కుటుంబాన్ని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించారు. బాలికకు మెరుగైన చికిత్స అందించాలని ఆయన వైద్యాధికారి శరణప్పకు సూచించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రిలో బాలికను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కోర్టు ఆదేశాల ప్రకారం సాయం చేయండి

బళ్లారి, న్యూస్‌టుడే: న్యాయస్థానం ఆదేశాల ప్రకారం స్వాధీనం చేసుకున్న భూమికి ధర ఇవ్వాలని కుడతిని భూపోరాట సమితి సభ్యులు, రైతులు దావణగెరెలోని కేఐడీబీ అధికారి అహమ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీమిట్టల్ సంస్థ స్వాధీనం చేసుకున్న భూమికి న్యాయస్థానం చెప్పిన ప్రకారం ధర ఇవ్వాలని కుడతిని హరగిడోణి, వేణివీరాపురం, జానెకుంటె, సిద్దమ్మన హళ్లి గ్రామాలకు చెందిన కర్షకులు 445 దరఖాస్తులు సమర్పించారు. అన్నదాతలు వ్యవసాయ భూమి కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులు ఉపాధిలేక వీధిపాలయ్యారని సభ్యులు వాపోయారు .నిబంధనల ప్రకారం ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీని అటకెక్కించారని బాధపడ్డారు. నష్టపోయిన రైతులకు ఇంటికి నెలకు రూ.25వేలు పరిహారం చొప్పున 14 ఏళ్లది ఇవ్వాలని డిమాండు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సభ్యులు జంగ్లిసాబ్, బాయప్ప, రాజప్ప, జగదీశ్ ఆచారి, శంక్రప్ప, పల్లేద రవితేజ, తిమ్మప్ప, మల్లికార్జునగౌడ తదితరులున్నారు.

కేఐడీబీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న భూపోరాట సమితి సభ్యులు

విద్యార్థులకు మొక్కల వితరణ

బళ్లారి, న్యూస్‌టుడే: ధ్రువ ఆసరె ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బళ్లారి తాలూకా చెళ్లగుర్కి గ్రామంలోని ఎర్రిస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవసాపకులు ఎం.జి.కనక, విజయ్, మారుతి, ఉమార్, కిరణ్‌కుమార్, నాగరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

బాలికపై లైంగిక దౌర్జన్యం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తోటదగుడ్డదహళ్లి గ్రామంలోని ఒక తోటలో బాలిక (16)పై అత్యాచారానికి పాల్పడిన దీపు (28) అనే ఆటో డ్రైవరును మాదనాయకహళ్లి ఠాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నగదు ఇస్తానని ఆశపెట్టి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టి పోక్సో చట్టం కింద నిందితుడ్ని అరెస్టు చేశారు.

ఆమె స్నానం చేస్తుంటే.. రహస్యంగా చిత్రీకరిస్తూ..

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిన్నారి కుమార్తెతో పాటు ఆ తల్లి ఉల్లాసంగా స్నానం చేస్తున్న దృశ్యాలను కిటికీ సందుల్లో నుంచి చరవాణితో రికార్డు చేస్తున్న చెన్నసంద్ర నివాసి మొయినుద్దీన్ (24) అనే వ్యక్తిని కాడుగోడి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బాధితుల ఇంటికి సమీపంలోనే నిందితుడు ఉండేవాడు. కెమెరాతో రికార్డు చేస్తున్న విషయాన్ని బాలిక గుర్తించి తల్లికి చెప్పడంతో ఆమె కేకలు వేసింది. అక్కడి నుంచి పరారవుతున్న నిందితుడ్ని గుర్తించి భర్తకు చెప్పడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడ్ని గాలించి అరెస్టు చేశారు. నిందితుడు వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్ అని పోలీసులు తెలిపారు.

హంపీ హొయలు.. తుంగభద్ర లయలు

వారాంతపు సెలవుల్లో పర్యాటకుల తాకిడి

హంపీ పరిసరాల విహంగ వీక్షణం

జలాశయం నుంచి విద్యుద్దీప తరగలు

హొసపేటె, న్యూస్‌టుడే: ఓవైపు పిల్లతెమ్మెరతో కూడిన ఆహ్లాద వాతావరణం.. మరోవైపు పచ్చదనంతో కళకళలాడే పరిసరాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. వారాంతపు సెలవుల్లో పర్యాటక నగరి హంపీ హొయలు, కర్ణాటకాంధ్ర జీవనాడి తుంగభద్ర లయలను చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. హంపీ శిల్ప సౌందర్యాన్ని తిలకించడానికి వచ్చే పొరుగు రాష్ట్రాల పర్యాటకులు విజయనగర వీధుల్లో కలియదిరిగి తుంగభద్ర బాట పడుతున్నారు. జలాశయంలోని తొమ్మిది గేట్ల గుండా నదిలోకి పారే నీటి తరగలు విద్యుద్దీప కాంతుల్లో సుందర దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు హంపీకి వెళ్లే మార్గాలు, తుంగభద్ర పరిసరాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సందర్శకులు హంపీలోని స్మారకాల అందాలను వీక్షించి, ఆనకట్ట పరిసర ప్రాంతాల్లో సేదతీరి ఆనందిస్తున్నారు. మాతంగ, హేమకూట కొండలు ఎక్కి ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. తుంగభద్ర పరిసరాల్లో ఎక్కడ చూసినా జలసవ్వడే వినిపిస్తోంది. ఒక పక్క గేట్ల నుంచి జలం లయబద్ధంగా నదిలోకి దూకుతోంది. మరోపక్క మూడు ప్రధాన కాలువలకు నీటిని విడుదల చేయడంతో ఆ ప్రవాహ లయలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. అక్వేరియం, జింకల ఉద్యానవనం, బోటులో విహారాలు చిన్నిపిల్లలతో కేరింతలు కొట్టిస్తున్నాయి.

హేమకూట కొండ వద్ద ఆహ్లాదం

తుంగభద్ర చెంత పర్యాటకుల సందడి

అలరించే హంపీలోని ఏకశిలా రథం వద్ద పర్యాటకులు

కోకా చట్టం కింద ఇద్దరికి కటకటాలు

మంగళూరు, న్యూస్‌టుడే : విదేశాల్లో ఉద్యోగం చేసేందుకు వీసా ఇప్పిస్తానని నిరుద్యోగులను వంచిస్తున్న ఆరోపణలపై ముంబయికి చెందిన దిల్షాద్ అబ్దుల్ సత్తార్ ఖాన్ (45), సాహుకారి కిశోర్ కుమార్ (34) అనే వ్యక్తులను మంగళూరు సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. తమ ఏజెన్సీ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తామని మంగళూరులో 300కుపైగా నిరుద్యోగుల నుంచి నగదు తీసుకున్నారని ప్రాథమిక విచారణలో గుర్తించారు. నిందితుల నుంచి పలు దస్త్రాలు, హార్డ్‌డిస్కులు జప్తు చేసుకున్నారు. వారిపై కోకా చట్టం కింద కేసులు నమోదు చేశామని నగర పోలీసు కమిషనర్ సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు.

సిద్దికి విచారణకు ఏర్పాట్లు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మల్లేశ్వరంలోని భాజపా ప్రధాన కార్యాలయం వద్ద ఒకటిన్నర దశాబ్దం కిందట పేలుడుకు కారణమైన ఉగ్రవాది అబూబకర్ సిద్దికిని ఏటీఎస్ సిబ్బంది ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ ధ్రువీకరించారు. ఎలక్ట్రానిక్ బాంబులను తయారు చేయడంలో సిద్ధహస్తుడైన నిందితుడ్ని బాడీ వారెంటుపై బెంగళూరుకు సోమవారం తీసుకువస్తామన్నారు. మూడు దశాబ్దాలుగా పోలీసులకు దొరక్కుండా ఆయా రాష్ట్రాల్లో నిందితుడు ఉగ్రవాదులకు బాంబులు తయారు చేసి ఇస్తున్నాడని ఇప్పటికే ప్రాథమిక విచారణలో ఏటీఎస్ సిబ్బంది గుర్తించారని తెలిపారు.

న్యాయవాదినంటూ వంచన

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : తనకు సిద్ధరామయ్య, డీకే శివకుమార్, ఎంబీ పాటిల్ అత్యంత ఆప్తులు అని నమ్మిస్తూ కిట్టీ పార్టీకి వచ్చే శ్రీమంతులైన మహిళల నుంచి నగదు వంచనలకు పాల్పడుతూ దొరికిపోయిన సవిత అనే గృహిణి కేసులో యోగానంద అనే వ్యక్తిని కేపీ అగ్రహార ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. సవితను అరెస్టు చేసేందుకు పోలీసులు వచ్చిన సమయంలో తాను న్యాయవాదినని నమ్మించేందుకు ప్రయత్నించి, వారిని అడ్డుకున్నాడు. సవితను అరెస్టు చేసి విచారణ చేసిన సమయంలో యోగానంద్ న్యాయవాది కాదని గుర్తించి అరెస్టు చేశారు.

ఆపదలో తోడు, నీడ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : పోలీసులు- పౌరుల మధ్య సంబంధ బాంధవ్యాలను మరింత మెరుగుపరిచేందుకు కేఎస్‌పీ సేఫ్ కనెక్ట్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఈ యాప్ ద్వారా రియల్ టైమ్‌లో పోలీసులతో మాట్లాడేందుకు, వీడియో కాల్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అపాయంలో చిక్కుకున్న యువతులు, మహిళలు తమ లైవ్ లోకేషన్‌ను స్థానిక ఠాణాకు, కమాండ్ సెంటర్‌కు పంపించేందుకు అవకాశం ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

పోలీసులకు 'పంచాయితీ'లేల?

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పోలీసులు తమ ఠాణాల పరిధి కేసుల విచారణ, దర్యాప్తు మాత్రమే చేయాలని, ఇతర పనుల జోలికి వెళ్లరాదని బెంగళూరు కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ ఆదేశించారు. ఆడుగోడి సీఏఆర్ మైదానంలో సిబ్బంది కవాతు నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించి ఆయన మాట్లాడారు. ఇతర శాఖల పనులు, భూవివాదాల పరిష్కరణ, న్యాయ పంచాయితీలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రుళ్లు గస్తీ, క్రమం తప్పకుండా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ కొనసాగించాలని సూచించారు. ఏ ఉద్దేశంతో ఉద్యోగంలో చేరారో.. అదే విధులను నిర్వహించాలని సూచించారు. నగరంలోని ఠాణాల్లో పని చేస్తున్న వారు తమను మరో ఠాణాకు బదిలీ చేయాలని అర్జీలు పట్టుకుని రావద్దని హితవు పలికారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నగరంలో పని చేస్తుంటే, ఇక్కడే ఉంటున్న వారికి మరో ఠాణాకు బదిలీ ఎందుకని ప్రశ్నించారు. పోలీసులకు క్రమశిక్షణ ముఖ్యమని, పదవీ విరమణ వరకు దాన్ని కొనసాగించాలని సూచించారు. విధినిర్వహణలో పడి కుటుంబం, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పోలీసులకు కావలసిన సదుపాయాలను ప్రభుత్వం ఇప్పటికే కల్పించిందని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

సీమంత్ కుమార్ సింగ్

నవరంగ స్వచ్ఛ విహంగాలు

'స్వచ్ఛ' సేవలకు విద్యార్థులు ముందడుగు వేశారు. రంగుల హంగుల పూలు పూయించి కుడ్య రాజ్యాలను మెరిపించే పనిలో నిమగ్నమయ్యారు. కొన్ని కార్పొరేట్ సంస్థల సహకారంతో చిత్రలేఖనంపై ఆసక్తి ఉన్న కళారంగ విద్యార్థులు రాజధాని నగర గోడలకు రంగుల హంగులు దిద్దే పనిలో నిమగ్నమయ్యారు. బెంగళూరు సెంట్రల్‌లో విస్తరించిన వైమానిక, సైనిక విభాగాల కార్యాలయాలను తొలిదశలో ఎంచుకుని వాటి గోడలకు ఎన్నెన్నో చిత్రాలను రంగులతో తాపడం చేయడం ప్రారంభించారు. కబ్బన్‌రోడ్డు మానిక్‌షా పరేడ్ మైదానం చుట్టూ ఉన్న ప్రహరీపై యుద్ధవిమానాలు, సైనికుల కార్యాచరణ, హెచ్‌ఏఎల్ తయారీ హెలికాప్టర్ల బొమ్మలను గీచారు. చిత్రాలు గీయడంలో ఆసక్తి ఉన్న తాము కొద్ది నెలలుగా ఆయా ప్రాంతాల్లో బొమ్మలు గీస్తున్నామని విద్యార్థి బృందానికి నేతృత్వం వహించిన సతీశ్ 'న్యూస్‌టుడే'కి వివరించారు. గోడలపై బొమ్మలు గీయడం ద్వారా స్వచ్ఛతను కాపాడేందుకు, వీధుల సౌందర్యాన్ని పెంచేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. **-న్యూస్‌టుడే, శివాజీనగర**

సైనికుల చిత్రాన్ని గీస్తున్న విద్యార్థులు

హెచ్‌ఏఎల్ తయారీ హెలికాప్టర్ బొమ్మకు రంగులు వేస్తున్న విద్యార్థినులు



యుద్ధ విమానం, యోధుల చిత్రాన్ని గీస్తున్న విద్యార్థి

కృష్ణరావుకు బెదిరింపులు

మంగళూరు, న్యూస్‌టుడే : తనతో కలిసి చదువుకున్న యువతి (21)ని గర్భవతి చేసి, ఒక బిడ్డ పుట్టేందుకు కారకుడైన పుత్తూరుకు చెందిన హిందూ సంఘాల ప్రముఖుడు కృష్ణ జె.రావు (21)కు కుఖ్యాత నిందితుడు కలి యోగేశ్ నుంచి ప్రాణహాని బెదిరింపులు వచ్చాయి. స్థానిక ఛానెల్‌కు ఫోన్ చేసిన ఆ వ్యక్తి కృష్ణరావు కారాగారంలోనే ఉండాలని, బయటకు వచ్చిన అనంతరం ఆ యువతిని వివాహం చేసుకోకపోతే తుపాకీతో కాల్చి హత్య చేస్తానని నిందితుడు బెదిరించాడు. ఛానెల్‌కు వచ్చిన కాల్ ఆధారంగా పుత్తూరు ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు హౌస్ లోన్ సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

AP రాజధాని అమరావతిలో ప్లాట్లు మరియు పూలింగ్‌లో పోయిన పొలాలు పరిమి, వడ్లమాను, హరిచంద్రపురం, మోతడక, వైకుంఠపురం, 14 మైలు, అడ్డరోడ్డు, తాడికొండ పొలాలు ఇప్పించబడును. ఫోన్: 7013659494, 9390595866.

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

PLOT FOR SALE

TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91'. Near RTC Bus stand. Suitable for Commercial. Con: 94415 74455.

JOBS

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. 9866252220

కేవలం 5 లక్షల రూపాయలు క్యాష్ మరియు 4 లక్షల రూపాయలు బ్యాంకు లోన్‌తో 9 లక్షలు ల్యాండ్ పై పెట్టుబడి పెట్టడం ద్వారా 30 సంవత్సరాలపాటు అధిక ఆదాయం పొందే అద్భుత అవకాశం. మీ రిటైర్మెంట్ లేదా మీ పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పుడే ప్లాన్ చేసుకోండి. సేఫ్ అండ్ సెక్యూర్డ్ ఇన్వెస్ట్మెంట్. వివరాలకు : 731 731 9258. జెన్యూన్ & వెల్ ఎస్టాబ్లిష్డ్ కంపెనీలో పనిచేయుటకు, మార్కెటింగ్ మిత్రులకు ఇదే మా ఆహ్వానం.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, వై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. 8639467567.

అగ్రికల్చర్ మోటర్‌ల అడ్రస్‌ల కలెక్షన్స్‌కు బైక్ ఉన్న బాయ్స్ కావలెను. నో కాల్స్. Only వాట్సప్. మీ పేరు, జిల్లా పేరు పంపండి. రోజుకు 900/- రూ॥. Cell: 7075945321.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దృష్టిలోపమున్నా.. తిన్నగా ప్రయాణం

దృష్టిలోప దివ్యాంగులతో కలిసి బస్సు వద్ద రామలింగారెడ్డి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : దృష్టిలోప సమస్యలు ఎదుర్కొంటున్న వారు బీఎంటీసీ బస్సుల్ని సురక్షితంగా ఎక్కేందుకు, దిగేందుకు కాంటినెంటల్ సంస్థ 'ఆన్ బోర్డ్' పేరిట ప్రత్యేక పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఐఐటీ- దిల్లీ, రైస్డ్ లైన్స్ ఫౌండేషన్‌తో కలిసి అభివృద్ధి పరచిన సాంకేతికతను పాతిక బస్సుల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చామని రవాణా మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. దీనికి వచ్చే స్పందన ఆధారంగా వంద బస్సులు, అనంతరం 500 బస్సుల్లో ఈ సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. కేంద్ర ఐటీ శాఖ సహకారంతో ఐఐటీ-దిల్లీలో ఈ సాంకేతికతను అభివృద్ధి చేశామని కాంటినెంటల్ అధ్యక్షుడు ప్రశాంత్ దొరెస్వామి తెలిపారు. దృష్టిలోప దివ్యాంగులు చిప్ ఉన్న కార్డును బస్సు తలుపు వద్దకు తీసుకువెళితే సురక్షితంగా వెళ్లేందుకు, కిందకు దిగేందుకు మార్గదర్శనం చేస్తుందని వివరించారు. బీఎంటీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.రామచంద్రన్, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కండెక్టర్‌కు తమ పరికరాన్ని చూపిస్తున్న యువతులు

మహా దొంగల ముఠా అరెస్టు

విజయపుర, న్యూస్‌టుడే : కెనరాబ్యాంకులో భారీ చోరీ కేసుకు సంబంధించి మనగోళి ఠాణా పోలీసులు 15 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.16 కోట్ల నగదు, 39 కిలోల బంగారు ముద్దలతో కలిపి రూ.39.26 కోట్ల సొత్తును జప్తు చేసుకున్నారు. హుబ్బళ్లికి చెందిన విజయ కుమార్, చంద్రశేఖర్, సునీల్, బాలరాజ మణికమ్, గుండు జోసెఫ్, చందన్‌రాజ్, ఇజాజ్, పీటర్, సుసైరాజ్, బాబూరావు, మహ్మద్ ఆసిఫ్, అనిల్, అబు, సోలోమ్ వెస్లీ, మరియదాసు అనే వ్యక్తులను నిందితులుగా గుర్తించారు. మే 23 నుంచి 25వ తేదీ మధ్య రాత్రుళ్లు కెనరాబ్యాంకు కిటికీ ఊచలు కత్తిరించి లోపలకు ప్రవేశించిన నిందితులు సేఫ్ లాకర్ గ్రిల్‌ను కత్తిరించి, నగదు, బంగారు ఆభరణాలను దొంగిలించుకువెళ్లారు. నగలను కరగబెట్టి, ముద్దలుగా, అచ్చులుగా చేయించుకున్నారు. దొంగిలించిన బంగారంలో సుమారు 20 కిలోలను ఇతరులకు విక్రయించారని ప్రాథమిక విచారణలో గుర్తించారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్టు చేస్తే ఆ మొత్తాన్ని కూడా జప్తు చేసుకుంటామని పోలీసులు విశ్వాసం వ్యక్తం చేశారు. నిందితులను అరెస్టు చేసేందుకు వంద మంది సిబ్బందితో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేసిన విషయాన్ని జిల్లా ఎస్పీ లక్ష్మణ నింబరగి గుర్తుచేశారు. బంగారం, ఆభరణాలతో పాటు ఐదు కార్లు, ఒక లారీ, నకిలీ తాళాలు, 2 గ్యాస్ సిలిండర్లు, నాలుగు వాకీ టాకీలు, పిస్తోలు తరహాలో ఉన్న సిగరెట్ లైటర్ తదితరాలను జప్తు చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

శస్త్రచికిత్స చేసిన ఎమ్మెల్యే

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కుణిగల్ ఎమ్మెల్యే డాక్టర్ రంగనాథ్ తన నియోజకవర్గంలోని ఓటరుకు స్వయంగా శస్త్రచికిత్స నిర్వహించారు. అమృతూరు సమీపంలోని దొడ్డకల్లహళ్లి గ్రామానికి చెందిన పరమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి భుజం విరగ్గొట్టుకున్నారు. శ్రీమంతుడు కాకపోవడంతో అతన్ని చికిత్స కోసం శివాజీనగరలోని బౌరింగ్ ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చి బాధితుడ్ని పరామర్శించడంతో పాటు స్వయంగా ముందు నిలబడి శస్త్రచికిత్సను చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

సిగరహళ్లిలో బోనులో పడిన చిరుత

హాసన, న్యూస్‌టుడే : హొళెనరసీపుర తాలూకా సిగరహళ్లి గ్రామస్థులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఐదేళ్ల వయసున్న చిరుత బోనులో పడింది. గత రెండు వారాల్లో ఇది ఆరు మేకలు, గొర్రెల్ని చంపింది. అర్జునేగౌడ అనే రైతు పొలంలో మేక పిల్లను ఎరగా వేసి ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడింది. శిగరనహళ్లి, హరదహళ్లి బెట్ట, దొడ్డబెట్ట, సాతేనహళ్లి బెట్ట చుట్టుపక్కల పదిహేను వరకు చిరుత పిల్లలు ఉన్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

చిరు వ్యాపారులకు తాఖీదులతో కలకలం

బెంగళూరు (జేపీనగర) : చిరు వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ నుంచి వరుసగా తాఖీదులు అందుతున్నాయి. గతంలో నగదు చెల్లింపులకు మాత్రమే పరిమితమైన చిన్న దుకాణాలు, హోటళ్లు, వీధి పక్కన తోపుడు బళ్లపై వ్యాపారాన్ని చేసే వారు ఇప్పుడు డిజిటల్ విధానాల్లో నగదు స్వీకరిస్తున్నారు. నగరంలో స్కానర్లు పెట్టుకుని వ్యాపారం చేసేవారు ఏటా రూ.40 లక్షల వరకు వ్యాపారం చేస్తున్నారని గుర్తించారు. ఆ నగదు మొత్తం బ్యాంకు ఖాతాల్లోకి వస్తుండడంతో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కొందరు వ్యాపారులకు నోటీసులు పంపించగా, మరికొందరికి ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు జారీ అయ్యాయి.

భాజపాలో అంతా ప్రశాంతం: జోషి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నికల ద్వారానే ఎన్నుకుంటామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు విజయేంద్రను అధిష్ఠానం కొనసాగిస్తుందా లేదా ఎన్నిక ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకుంటుందా అనేది త్వరలో తేలుతుందన్నారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలూ లేవని స్పష్టం చేశారు.

విద్యార్థులను ఆహ్వానించిన బ్రిటిష్ కౌన్సిల్

బెంగళూరు (మారతహళ్లి) : బ్రిటన్‌లో విద్యాభ్యాసం చేసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు వర్చువల్ విధానంలో ముఖాముఖి అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నామని భారత్‌లోని బ్రిటిష్ కౌన్సిల్ ప్రకటించింది. విద్యాభ్యాసానికి ఉన్న అవకాశాలు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ బృందాలతో కలిసి వెళ్లేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితరాలు తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కౌన్సిల్ ప్రతినిధులు కోరారు.

విశ్రాంత సైనికులకు జేజేలు

గ్రామస్థులు, విశ్రాంత సైనికులతో అధికారులు

బెళగావి, న్యూస్‌టుడే : కార్గిల్ విజయ్ దివస్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా రక్షణ శాఖలో సీనియరు అధికారి తిలక సీఎల్ నేతృత్వంలోని అధికారులు బెళగావి జిల్లాలోని పలువురు విశ్రాంత సైనికులను కలిసి సంఘీభావం ప్రకటించారు. నాటి యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాల్లోని వీరనారి, వీరమాతలకు స్మరణికలు అందజేశారు. నేసర్గి గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి శ్రమిస్తామని విశ్రాంత సైనికులు భరోసా ఇచ్చారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	85
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	65
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఈశ్వరప్పకు ఊరట

శివమొగ్గ, న్యూస్‌టుడే : ఆదాయం కన్నా ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కేఎస్ ఈశ్వరప్ప, ఆయన కుమారుడు కాంతేశ్, కోడలు శాలినిపై లోకాయుక్త పోలీసులు నమోదు చేసుకున్న కేసు విచారణపై ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈశ్వరప్ప, ఆయన కుటుంబ సభ్యులపై 2012లో లోకాయుక్త దాడి చేయడం ప్రస్తావనార్హం.

'అమెరికాలో సూర్య చేసిన పనేంటి?'

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : పాకిస్థాన్ అకృత్యాలను అడ్డుకునేందుకు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను ఆయా దేశాల ప్రతినిధులకు వివరించేందుకు పంపించిన బృందంతో వెళ్లిన ఎంపీ తేజస్వి సూర్య అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను భేటీ అయ్యేందుకు విఫలయత్నం చేశారని మంత్రి ప్రియాంక్ ఖర్గే ఎద్దేవా చేశారు. దౌత్య నిబంధనలు ఉల్లంఘించి, అబద్ధాలు చెప్పి ట్రంపును కలిసేందుకు ప్రయత్నించి దేశ పరువు ప్రతిష్ఠలను ఆయన తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. వాస్తవ ఘటనలను ప్రజల ముందు ఉంచాలంటూ తేజస్వి సూర్యకు ప్రియాంక్ సవాలు విసిరారు.

అంతరంగ శుద్ధితో జ్ఞానసాధన

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : జ్ఞాన సాధన పథంలో అంతరంగ శుద్ధికి చాతుర్మాసం సకాలమని హరిహరపుర ఆది శంకరాచార్య శారదా లక్ష్మీ నృసింహ పీఠాధిపతి స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. జయనగర రెండో బ్లాకులోని శ్రీ కోదండరామ ఆలయంలో 25వ చాతుర్మాస వ్రతాన్ని ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మనిషి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, అంతరంగ శుద్ధితో పరోపకార సేవలను విస్తృతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మనసు శుద్ధి అయితే మానవ సంబంధాలు మెరుగవుతాయని, ఆరోగ్యం కూడా బాగుంటుందని, అధ్యయనం చేసే పనిలో చక్కని ఫలితాలు వస్తాయని వివరించారు. చాతుర్మాస సేవా సమితి సంచాలకుడు నాగరాజ శెట్టు, స్వామీజీ వ్యక్తిగత కార్యదర్శి పి.రఘునాథ శాస్త్రి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హారతి ఇస్తున్న స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి

(c) eenadu

సీఎం పదవిపై చర్చ అనవసరం

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీ లేదని..అందువల్ల ఆపదవి గురించి పదేపదే మాట్లాడటం మంచిది కాదని మాజీ ఎంపీ డీకే సురేశ్ తెలిపారు. శనివారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదే పదే ముఖ్యమంత్రి స్థానంగురించి చర్చ ఎందుకు జరుగుతుందో తెలియడంలేదన్నారు. ఆ పదవి కోసం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఎప్పుడూ ఆత్రం పడటం లేదన్నారు. నాయకత్వం మార్పు గురించి మాట్లాడకూడదని పార్టీ అధిష్ఠానం ఆదేశించినందున తాను దాని గురించి ఎలాంటి వ్యాఖ్యానాలు చేయబోనన్నారు. డీకే శివకుమార్‌కు పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

డాక్టరేట్ అందుకున్న స్వాతి

గవర్నర్ నుంచి డాక్టరేట్ స్వీకరిస్తున్న స్వాతి

పావగడ: పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి, నాగయ్య దంపతుల కుమార్తె స్వాతికి తుమకూరు విశ్వవిద్యాలయం 18వ స్నాతకోత్సవంలో గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం ఆచార్యుడు నాగభూషణ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు స్వాతి వివరించారు. తల్లిదండ్రులు విద్యావంతులు కానప్పటికీ ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించాలనే పట్టుదలతో చదివినట్లు వివరించారు. ఈమెను తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు అభినందనలు తెలిపారు.

హో సూ రు క బు ర్లు

డీఎంకే కార్యదర్శిగా రామమూర్తి నియామకం

సీనియర్ నాయకులతో రామమూర్తి

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు యూనియన్ సౌత్ డి.ఎం.కె. పార్టీ కార్యదర్శిగా తొరపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన ఎస్. రామమూర్తిని నియమించారు. ఇతని పరిధిలో తొరపల్లి అగ్రహారం, ఒన్నల్వాడి, అచ్చెట్టిపల్లి, కొత్తగొండపల్లి, పూనపల్లి, నాగొండపల్లి, గోపనపల్లి, ఎస్.ముదుగానపల్లి, ముగళూరు, మాదినాయకనపల్లి గ్రామ పంచాయతీలు ఉంటాయి. రామమూర్తి 10 గ్రామ పంచాయతీల్లోని డి.ఎం.కె. ప్రముఖులు, నాయకులను కలిశారు. పూనపల్లి గ్రామానికి చెందిన సీనియర్‌నాయకుడు, తమిళనాడు సిరామిక్ కార్మిక సంఘం అధ్యక్షుడు మంజునాథప్పను కలిసి ఆశీస్సులు పొందారు. రామమూర్తి తల్లి శాంతమ్మ తొరపల్లి అగ్రహారం గ్రామ పంచాయతీ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, పరిశ్రమల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

పాదచారి మార్గాల ఆక్రమణల తొలగింపు

బీఈఎంఎల్ కాంప్లెక్స్ వద్ద ఆక్రమణల తొలగింపు

తోపుడు బండి తొలగిస్తున్న పాలికె సిబ్బంది

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: నగర దక్షిణ విభాగం, ఆర్ఆర్‌నగర ప్రాంతాల్లో ఏకకాలంలో పాలికె అధికారులు పాదచారి మార్గాల ఆక్రమణలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. ఆర్ఆర్‌నగర విభాగం బీఈఎంఎల్ కాంప్లెక్స్ నుంచి బీఎంటీసీ బస్సు డిపో వరకు కెంగేరి ప్రధాన రహదారి నుంచి ముద్దినపాళ్య ప్రధానరహదారి వరకు జేసీబీ యంత్రాలను ఉపయోగించి ఆక్రమణలను తొలగించారు. పాదచారి మార్గాన్ని ఆక్రమించి నిర్మించిన గోడలు, షెడ్లు, మెట్లు, పెట్టెను తొలగించి ప్రజలు సంచరించేందుకు అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. బంకులు ఇతర వస్తువులను ట్రాక్టర్లలో పాలికె కార్యాలయాలకు తరలించారు. బీటీఎం లేఅవుట్, చిక్కపేట తదితర ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించారు. నేషనల్ కళాశాల వద్ద ఉపరితల వంతెన కింద, కదిరినహళ్లి, బసవనగుడి, మల్లికార్జునస్వామి దేవస్థానం వీధి, మారేనహళ్లి, బిన్నికార్మిక లేఅవుట్, యారబ్‌నగర పాదచారి మార్గాల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగించి శుభ్రపరిచారు. ప్రతి నెల మొదటి, నాలుగో శనివారాలు, నాలుగో శుక్రవారాలు పాదచారి మార్గాలు ఆక్రమణలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తొలగింపు విషయంపై ముందుగా ప్రకటిస్తామని అనంతరం తొలగింపు ప్రక్రియ సాగిస్తామన్నారు.

విడిపోవాలని ప్రయత్నించి.. ఒక్కటైన దంపతులు

న్యాయమూర్తుల సమక్షంలో దండలు మార్చుకున్న దంపతులు

పావగడ: వందలాది మంది బంధువులు, పెద్దల సమక్షంలో సంతోషంతో పెళ్లి చేసుకొని ఒక్కటైన దంపతులు కాలక్రమేణా ఒకరిపై ఒకరికి విభేదాలు ఏర్పడి విడిపోవాలని ప్రయత్నించి లోక్ అదాలత్‌ను సంప్రదించారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదుల సమక్షంలో ఒకరికొకరు అర్థం చేసుకొని పూలహారాలు మార్చుకొని మళ్లీ ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.మాదేశ్ మాట్లాడుతూ విడిపోవాలని ఆలోచించే దంపతులు ఒకసారి ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలను కూర్చొని సామరస్యంగా మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. విభేదాలతో తమ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సి.ఎన్.మునిరత్నమ్మ 1034 కేసులను పరిష్కరించారు. ప్రభుత్వ న్యాయవాది సన్నీరప్ప, సీనియర్ ప్రధాన న్యాయమూర్తి పరమేశ్వర, చన్నవీరప్ప, జి.ఎస్.వెంకటేశ్, మహంతేశ్, శ్రీనివాస రెడ్డి, విజయ్‌కుమార్, జగన్నాథ్, రంగనాథ్, మంగళ,ఐశ్వర్య, ఉమేష్, యశ్వంత్, కృష్ణమూర్తి కోర్టు సిబ్బంది జావిద్ అహమ్మద్ పత్తేపూర్, రేవణసిద్దయ్య, తదితరులు హాజరయ్యారు.

కేంద్రమంత్రిని కలిసిన మాజీ ఎంపీ నరసింహన్

రాజ్‌నాథ్‌సింగ్‌కు శుభాకాంక్షలు చెపుతున్న నరసింహన్, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణగిరి మాజీ ఎంపీ, సీనియర్ భాజపా నాయకుడు సి.నరసింహన్ దిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తమిళనాడులో భాజపా స్థితిగతులపై ఇరువురు నేతలు చర్చించారు. పార్టీని బలోపేతం చేయాలని, నాయకులు, కార్యకర్తలను చైతన్యం చేయాలని రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభం

పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధి మాకండపల్లిలోని హిల్స్ హోటల్ హాల్లో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో 14వ పుస్తక ప్రదర్శనను కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. ప్రజలు, విద్యార్థులు పుస్తకాలను చదివేందుకు అలవాటుపడాలని కోరారు. కలెక్టర్, అధికారులు పుస్తకాలను స్టాళ్లను, పుస్తకాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఔత్సాహకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పుస్తక ప్రదర్శన ఈనెల 22 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. 10 స్టాళ్లలో కోటి పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మునిరాజు, పుస్తక ప్రదర్శన అధ్యక్షుడు బాలచందర్, సమన్వయకర్త సేతురామన్, నీలకంఠన్, శివకుమార్, తహసీల్దార్ గుణశివ, బాలకృష్ణన్, విజయబాస్కర్, చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 1082 కేసుల పరిష్కారం

సీనియర్ న్యాయమూర్తి గోడ జగదీశ్ రుద్రే, తదితరులు

ముళబాగిలు, న్యూస్‌టుడే : స్థానిక కోర్టులో శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో 1082 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ న్యాయవాది గోడ జగదీశ్ రుద్రే, సివిల్ న్యాయమూర్తి జి.హరీశ్, అదనపు న్యాయమూర్తి డి.రోహిణి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

ముళబాగిలు, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, దౌర్జన్యాలపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోలారు జిల్లాధికారి ఎంఆర్ రవి ఆదేశించారు. శనివారం కోలారు జిల్లాధికారి కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ దాడుల నియంత్రణ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సంబంధిత శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలన్నారు. వివిధ స్థాయిల్లో జరిగే సమితి సమావేశంలో ఆయా ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ సముదాయ ప్రముఖులు, సమితి సభ్యులను ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని జిల్లాధికారి సూచించారు.

20న ముళబాగిలులో ఉద్యోగ మేళా

ముళబాగిలు : ఈనెల 20న స్థానిక పూల్‌చంద్ కల్యాణ మంటపంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు ఆదినారాయణ తెలిపారు. శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీయూసీ, డిప్లొమా, బీఈ, సీఏ విద్యనభ్యసించిన అభ్యర్థులు మేళాకు హాజరుకావచ్చన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు, ఇప్పటికే చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో కోలారు ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్, ఎమ్మెల్సీ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు దొంగల అరెస్టు

ముళబాగిలు : గొర్రెలను దొంగతనం చేసిన నలుగురు నిందితులను కేజీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. బంగారుపేట నివాసి హారీఫ్, అస్సోంకు చెందిన హఫీజ్ అహ్మద్, అబ్దుల్ ఖరీం, త్రిపుర రాష్ట్రానికి చెందిన ఆసిందాస్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి 20 గొర్రెలు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రముఖులు

అంకితభావంతో విద్యాభ్యాసం సాగాలి

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : విద్యార్థి జీవితం ఒక తపస్సు లాంటిదని, పట్టుదల, అంకితభావంతో విద్యాభ్యాసం సాగించాలని బసవనగుడి ఎమ్మెల్యే రవిసుబ్రహ్మణ్య పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం శ్రీకృష్ణా విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులు జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జలజ విద్యార్థులకు ప్రమాణ పత్రాలను ప్రదానం చేసి ప్రసంగించారు. జ్ఞానం, విలువను గుర్తెరిగి ఉజ్వల జీవితాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షత వహించిన సంస్థ ఛైర్మన్ డాక్టర్ రుక్మాంగద నాయుడు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేసి మాట్లాడారు. డిగ్రీతోనే ఆగిపోకుండా ఉన్నత విద్య వైపు దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆచార్య మనోహర్, ఆచార్య సుబ్రహ్మణ్య నాయుడు, విద్యాసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : గౌరీబిదనూరు రోడ్డు డి క్రాస్ వద్ద శనివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో అంజినప్ప (68) అనే వృద్ధుడు మరణించాడు. రోడ్డు దాటుతున్న అతనిని గూడ్సు ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. దొడ్డబళ్లాపుర గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇద్దరు యువకులకు కత్తిపోట్లు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఒక యువతిని ప్రేమిస్తున్న విషయంలో జరిగిన గొడవలో చేతన్, సుదీప్ అనే యువకులపై నలుగురు దుండగులు కత్తులతో పొడిచి హత్యకు యత్నించి పరారయ్యారు. సుదీప్‌తో తన ప్రేమను తెంచుకుని చేతన్‌తో ఆమె సన్నిహితంగా ఉంటోంది. ఆ యువతి తన నుంచి రూ.2 వేలు తీసుకుందని, దాన్ని వెనక్కు ఇప్పించాలని కోరేందుకు చేతన్ వద్దకు సుదీప్ వచ్చాడు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన కొందరు ఆగంతకులు చేతన్‌పై దాడికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న సుదీప్ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ఇద్దరినీ పొడిచి పరారయ్యారు. బాధితులను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం నెలమంగల ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు.

నవ వివాహితకు వేధింపులు

మైసూరు, న్యూస్‌టుడే : కేఆర్ పేట ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న నవ్యకు రెండు నెలల క్రితమే బిళికెరుకు చెందిన నగల వ్యాపారి అభిషేక్‌తో వివాహమైంది. లాంఛనాల రూపంలో రూ.80 లక్షల విలువైన ఆభరణాలు, నగదు తీసుకుని ఇప్పుడు తన కుమార్తెను వేధిస్తున్నారని మహదేవ అనే వ్యక్తి సరస్వతిపురం ఠాణాలో ఫిర్యాదు చేశారు. కుమార్తెకు బలవంతంగా గర్భస్రావం చేయించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె భర్త, అత్తమామలతో పాటు బలవంతంగా అబార్షన్ చేసిన వైద్యురాలు లతపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు కొట్టారని ఫిర్యాదు

బెళగావి, న్యూస్‌టుడే : సవదత్తి రేణుకా యల్లమ్మను దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన తనను పోలీసులు కొట్టారని శ్రీరామ సేన జిల్లా అధ్యక్షుడు అప్పణ్ణ ఆరోపించారు. దేవాలయం ఆవరణలో తన కుమారునికి అన్నం తినిపిస్తుంటే హోంగార్డు వచ్చి బయటకు వెళ్లమని చెప్పారని, బయటకు వచ్చిన అనంతరం పోలీసులు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టారని సవదత్తి ఠాణాలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మాంసం కోసం గోవుల హత్య

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : మూడిగెరె తాలూకా బాళూరు హోబళి నిడువాళె గ్రామంలోని కాఫీ తోటలో పని చేస్తున్న ఆరుగురు అసోం కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మాంసం కోసం ఆవును హత్య చేసిన వీరు వ్యర్థాలను తోటలోనే గుంత తీసి పూడ్చి పెట్టారని గుర్తించారు. ఆవు యజమాని ఫిర్యాదుతో పోలీసులు వీరిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

నలుగురిపై దాడి

మైసూరు, న్యూస్‌టుడే : పోక్సో కేసులో రాజీ సంధానానికి అంగీకరించలేదని కుముద, విశాలాక్షి, రేణుకమ్మ, రాజణ్ణ అనేవారిపై కొందరు ఆగంతకులు వచ్చి దాడి చేసి పరారయ్యారు. రామానుజ రహదారిలో వెళుతున్న ఆటోను కారులో వచ్చి అడ్డగించిన నిందితులు వేటకత్తులతో దాడి చేసి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ఒక పోక్సో కేసులో సాక్ష్యులుగా ఉన్న తాము రాజీ సంధానానికి అంగీకరించకపోవడంతోనే దాడి చేసినట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేశారు.

దుకాణానికి నిప్పు

మంగళూరు, న్యూస్‌టుడే : నిత్యావసరాలను కొనుగోలు చేసుకుని పెట్టిన అప్పు రూ.38 వేలు అయిందని, తిరిగి చెల్లించాలని కోరడమే సదకతుల్లా అనే చిరు వ్యాపారి తప్పయింది. తననే బాకీ కట్టమని అడుగుతాడా అని ఉమేశ్ అనే వ్యక్తి బెళ్లంగడి సమీపంలోని గురువాయనకెరెలోని సదకతుల్లా దుకాణానికి నిప్పు పెట్టి పరారయ్యాడు. వేకువజామునే నిప్పు పెట్టి పరారవుతున్న వీడియో అక్కడి సీసీ కెమెరాలో నమోదైంది. బాధితుని ఫిర్యాదు మేరకు బెళ్తంగడి ఠాణా పోలీసులు నిందితుని కోసం గాలింపు చేపట్టారు.

ఠాణాకు పిలిచి హితవచనాలు

బెళగావి, న్యూస్‌టుడే : హాస్యనటుడు సంజు బసవయ్య భార్య ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు ఒక విద్యార్థి (19) అశ్లీల సందేశాలు, వీడియోలు పంపించాడు. పోలీసుల సాయంతో విజయనగరకు చెందిన ఆ విద్యార్థిని పోలీసు ఠాణాకు పిలిపించిన నటుడు అతన్ని మందలించారు. మరోసారి ఇలా చేసి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికి పంపించాడు. యువకుని భవిష్యత్తు పాడు కాకూడదని కేసు పెట్టలేదని ఆయన తెలిపారు.

పది వాహనాల జప్తు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను గుర్తించేందుకు బెంగళూరు ఉత్తర విభాగం ట్రాఫిక్ పోలీసులు నాకాబందీ నిర్వహించారు. రవాణాశాఖ సిబ్బందితో కలిసి 771 వాహనాల డ్రైవర్లకు ఆల్కోమీటర్‌తో పరీక్షలు చేశారు. పది మందిపై కేసులు నమోదు చేసి వాహనాలు జప్తు చేసుకున్నారు.

జరిమానాల వసూలు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పశ్చిమ విభాగంలో ట్రాఫిక్ ఠాణాల పరిధిలో మోటారు వాహన చట్టాలు ఉల్లంఘించిన 1436 మందిపై కేసులు నమోదు చేసి రూ.7 లక్షల జరిమానాలు వసూలు చేశారు. నోపార్కింగ్ ఉన్న చోట వాహనాలు నిలపడం, వన్‌వేలో ప్రయాణం, సిగ్నల్ జంపంత్ తదితర నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు వసూలు చేశామని డీసీపీ అనితా తెలిపారు.

'చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి'

సంస్మరణ సమావేశంలో మాట్లాడుతున్న వీరబసవస్వామీజీ

తుమకూరు, న్యూస్‌టుడే : ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తులు, ఐశ్వర్యం ఉన్న వారు ధనవంతులు కాదని, సంపూర్ణ ఆరోగ్యవంతులు నిజమైన అదృష్టవంతులని బెళావి కారద మఠం వీరబసవ స్వామీజీ అభిప్రాయపడ్డారు. శనివారం తుమకూరు శివారు హెబ్బాక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భాజపా యువనాయకుడు నీలకంఠస్వామి సంస్మరణ, వైద్య శిబిరాన్ని స్వామీజీ ప్రారంభించి మాట్లాడారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ..నిర్మలమైన జీవనమార్గం ఎందుకోవాలన్నారు. నీలకంఠస్వామి చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని, ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిద్ధగంగా ఆసుపత్రి వైద్యుడు శరత్‌కుమార్ మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం, అధిక నూనె పదార్థాలు, అతిగా చెక్కెర వాడడం ఆనారోగ్య సమస్యలకు కారణాలన్నారు. వైద్య శిబిరంలో సిద్ధగంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి.. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతిగణేష్, సిద్ధగంగా ఆసుపత్రి డైరెక్టర్ ఎస్.పరమేశ్, గ్రామపంచాయతీ సభ్యుల ఒక్కూట ప్రతినిధులు, భాజపా జిల్లా అధ్యక్షుడు హెబ్బాక రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాను దర్శించుకున్న శివకుమార్

సాయిబాబా విగ్రహానికి సమస్కరిస్తున్న ఉష, శివకుమార్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో ముఖ్యమంత్రి స్థానం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు దక్కదని సిద్ధరామయ్య వర్గానికి చెందిన నేతలు పరోక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని స్థానం నుంచి కూడా ఆయనను తప్పిస్తారని ప్రచారం మొదలైంది. 'నా ప్రయత్నాలు విఫలం అయి ఉండవచ్చు. కానీ నా ప్రార్థనలు ఫలించాయి' అని మైసూరు చాముండి బెట్టపై వ్యాఖ్యలు చేసిన డీకే వరుసగా ఆలయాలను చుట్టి వస్తున్నారు. భార్యతో కలిసి మహారాష్ట్రకు వెళ్లిన ఆయన ముంబయిలో సిద్ధి వినాయకుని ఆలయానికి శనివారం ఉదయం వెళ్లారు. సాయంత్రం శిర్డీలో సాయిబాబా దర్శనం చేసుకున్నారు.

మాట్లాడుతున్న డీసీపీ సైదులు, పోలీస్ అధికారులు

ప్రజాసమస్యల పరిష్కారానికే జనస్పందన

బెంగళూరు (జాలహళ్లి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి జనస్పందన నిర్వహిస్తున్నట్లు బెంగళూరు ఉత్తర విభాగం డీసీపీ సైదులు అడావత్ తెలిపారు. ఇక్కడ యశ్వంపుర విభాగం యశ్వంతపుయేసీపీ మేరీశైలజా నేతృత్వంలో ఏర్పాటు చేసిన జనస్పందనలో ఆయన మాట్లాడారు. ప్రతి పోలీస్ ఠాణా పరిధిలో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని సంచార పోలీసులు పరిశీలించి పరిష్కారం చూపుతారన్నారు. కార్యక్రమంలో ఏసీపీ కవిత, గంగమ్మగుడి ఇన్‌స్పెక్టర్ రఘుప్రసాద్, జాలహళ్లి ఇన్‌స్పెక్టర్ సిద్దేగౌడ, సంచార ఠాణా ఇన్‌స్పెక్టర్ శేఖర్, ఎస్సైలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

తెలుగు ప్రార్థనా మందిరం వార్షికోత్సవం

బెంగళూరు (మత్తికెరె): అక్కియ్యప్పగార్డెన్ మోహన్‌కుమార్ నగరలోని బెతేల్ తెలుగు ప్రార్థనా మందిరం 25వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. 45 ఏళ్లుగా సేవలందించిన రెవరెండ్ ఎం.బెంజమేన్, శాంతమ్మ దంపతులను తెలుగు సంఘాల ప్రముఖులు సత్కరించారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారులు భక్తిగీతాలు అలరించాయి. కార్యక్రమంలో రెవరెండ్ ప్రేమానందం, రెవరెండ్ ఎం.బి.మోసస్, మున్నంగి దావీద్, రెవరెండ్ ఎ.జి.జయానందం, తెలుగు సంఘాల నాయకులు కుమార్, అశోక్, మేరిగ్రేస్, సేతుమతి, సభ్యులు పాల్గొన్నారు.

బెంజమన్ దంపతులను సత్కరిస్తున్న తెలుగు సంఘాల ప్రముఖులు

కేఆర్‌పురంలో జమీందార్

రెస్టారెంట్ ప్రతినిధులతో ఎమ్మెల్యే బైరతి బసవరాజ్, ఆంటోనీస్వామి

బెంగళూరు (కృష్ణరాజపురం): కన్నడిగులకు తెలుగు వంటకాల సంప్రదాయ రుచిని అందిస్తున్న జమీందార్ రెస్టారెంట్..తంబుచెట్టిపాళ్యలో తన నాల్గో శాఖను ప్రారంభించింది. ఎమ్మెల్యే బైరతి బసవరాజ్, మాజీ కార్పొరేటర్ ఆంటోనీస్వామిలు ఈ శాఖను ప్రారంభించారు. కర్ణాటక, కర్ణాటక శైలి ఆహార పదార్థాలను ఒకే చోట అందిస్తున్నామని రెస్టారెంట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఆయా శాఖల డైరెక్టర్లు హరిణి, హరిహర ప్రసాద్‌రెడ్డి తెలిపారు. త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తమ శాఖలను ప్రారంభిస్తామని ప్రకటించారు.

చిత్రకళా పరిషత్తులో వస్తు ప్రదర్శన ప్రారంభం

అలంకార ఉత్పత్తుల వద్ద సింధు, దీక్ష

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చిత్రకళా పరిషత్తు ఆవరణలో ఏర్పాటు చేసిన బెంగళూరు ఉత్సవ్ గ్రాండ్ ఫ్లియా మార్కెట్‌ను నటి సింధూ లోకనాథ్, స్పిరిటెడ్ క్రియేటర్ దీక్ష సంయుక్తంగా ప్రారంభించారు. ఈ నెల 27 వరకు కొనసాగే ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అవకాశం కల్పించారు. దళారులు లేకపోవడంతో వినియోగదారులు తక్కువ ధరలోనే వివిధ ఉత్పత్తుల కొనుగోలుకు అవకాశం లభించింది. బనారస్, చందేరి పట్టుచీరలు, అలంకరణ ఉత్పత్తులు, పీఠోపకరణాలు చిత్రలేఖనాలు, పటచిత్ర, తంజావూరు చిత్రాలు వేర్వేరు స్టాళ్లలో విక్రయానికి ఉంచారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

తిరుమలకు సైకిల్ యాత్ర

యాత్రకు బయలుదేరిన భక్తులు

రాయచూరు, న్యూస్‌టుడే : తిరుమల వెంకన్న దర్శనం కోసం స్థానిక గంజ్ ప్రాంతంలో నివసించే భక్తులు శనివారం తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో పూజలు చేసి సైకిళ్లపై పయనమయ్యారు. మార్గమధ్యంలోని దేవాలయాల్లో పూజలు చేసుకుంటూ ఏడు కొండల వాడి సన్నిధికి చేరుకొనున్నారు. 11 ఏళ్లుగా ఆషాఢ మాసంలో యాత్ర చేస్తున్నామని భక్తుడు రాజశేఖర్ తెలిపారు. దారి మధ్యలోని సరస్వతీ నిలయాలు, గుడిలు, చర్చిలు, మసీదుల ఆవరణల్లో మొక్కలు నాటుతారు.

అసంఘటిత కార్మికులకు వెన్నుదన్ను

విద్యార్థినులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతను అందించే దిశగా కార్మిక విధానాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె తెలిపారు. బీప్యాక్, సీజీఐ సహకారంతో శనివారం బెంగళూరులో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో హిజ్రాలు, మహిళలకు ఆటోలను వితరణ చేసి మాట్లాడారు. సమీపంలోని ఓ విద్యాలయాన్ని ఆమె ఇదే సందర్భంగా సందర్శించి, విద్యార్థుల యోగక్షేమాలు విచారించారు.

మాయగాళ్లపై డేగకన్ను

ఇంజినీరింగ్ కళాశాలల్లో సక్రమంగా సీట్ల కేటాయింపు

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక పరీక్ష ప్రాధికార (కేఈఏ) నిర్వహించే ఇంజినీరింగ్ విద్య ప్రవేశాల కౌన్సెలింగ్‌ను అక్రమార్కులు ప్రతి సంవత్సరం మాయాజాలంగా మారుస్తున్నారు. కేఈఏ, కళాశాలలకే కాదు విద్యార్థికి సైతం తెలియకుండా వారి వివరాలను నమోదు చేసి సీట్లను నల్లబజారులో విక్రయిస్తున్నారు. ఈ అక్రమాల కారణంగా ఎంతో విలువైన ప్రభుత్వ కోటా సీట్లు వృథా కావటమే కాదు.. ఎన్నో విడతల కౌన్సెలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. వెబ్‌సైట్‌లో చూస్తే అన్ని సీట్లు భర్తీ చేసినట్లు కనిపించి వెళ్లి ఫీజు చెల్లించి కోర్సులో చేరుతారు. సరిగ్గా ఈ విధానమే సీట్ల బ్లాకింగ్ మురాకు వరంగా మారింది. ఓ విద్యార్థికి సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి ప్రైవేటు కళాశాలల్లోని ప్రభుత్వ కోటా సీటును బ్లాక్ చేస్తారు. ఈ సమయంలో విద్యార్థికి సంబంధించిన మొబైల్ కాకుండా మరేదో నంబరుతో కేఈఏ వెబ్‌సైట్‌లో లాగిన్ అవుతారు. ఆ తర్వాత ఆ విద్యార్థికి మరేదైనా కళాశాలలో నిజమైన పోను నంబరుతో లాగిన్ అయి సీటు పొందుతారు. తన పేరుతో సీటు బ్లాక్ చేసిన విషయం ఆ విద్యార్థికి కూడా తెలియకపోవటం కూడా విస్మయానికి గురిచేస్తోంది. చివరి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఆ ప్రభుత్వ సీటును మేనేజ్‌మెంట్ స్థాయి ఫీజుతో విక్రయిస్తారు. ఇలా 2023లో 45, 2024లో 54 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు కేఈఏ విచారణలో తేలింది. 2024లో తొలి విడత కౌన్సెలింగ్‌లో 14,500, రెండో విడతలో 5,500 మంది విద్యార్థులు తమ సీట్లను అమోదించటమో, తిరస్కరించటమో చేయకపోవటంతో ఆసీట్లు మిగులుగా చూపించాల్సి వచ్చింది.

ఈసారి కౌన్సెలింగ్‌పై కేఈఏ డేగ చూపులు

చినా కౌన్సెలింగ్ పూర్తయినా కళాశాలల్లో చేరని విద్యార్థులు వేల సంఖ్యలో ఉండటంతో అసలు విషయం బయటపడింది. కేఈఏ రెండు ప్రవేశం చేయటంతో అక్రమాలు పాల్పడిన కళాశాలల యాజమాన్యానికి చెమటలు పట్టాయి. మరోవైపు ఈడీ సైతం దాడులు చేపట్టడంతో ఇంజినీరింగ్ సీట్లు విక్రయించే నల్లబజారు రంగు బయటపడింది.

అదోక విషవలయం..

సాధారణంగా కేఈఏ నిర్ణీత వ్యవధిలో ఇంజినీరింగ్, డిప్లొమో, వ్యవసాయ, ఔషధ కోర్సుల సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తుంటుంది. ప్రతి విడత ఆప్షన్ ఎంట్రీ ద్వారా కళాశాలను ఎంపిక చేసిన విద్యార్థి ఫీజు చెల్లించకున్నా సీటు బ్లాక్ చేయగానే ప్రవేశపత్రం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. వీటిని డౌన్‌లోడ్ చేసుకుని తర్వాత కళాశాలకు

ప్రవేశాలకు వేళాయె..	
ఇంజినీరింగ్ సీట్లు	1,35,969
ప్రభుత్వ కోటా	64,047
కళాశాలలు	217
అర్హులైన విద్యార్థులు	2,75,677
గతేడాది ప్రవేశపత్రాలు పొందినా చేరని వారు	54

నిబంధనల కొరడా..

సీటు బ్లాకింగ్‌ను సమూలంగా నియంత్రించేందుకు కేఈఏ నిబంధనలను కట్టుదిట్టం చేసింది. ఇకపై ఆప్షన్ ఎంట్రీలో సీటు ఎంపిక చేసుకున్న విద్యార్థి ఫీజు కట్టిన తర్వాతే నిర్ధారణ పత్రాన్ని ఇస్తారు. ఇది ప్రవేశ పత్రంగా పరిగణించకుండా కేవలం ఫీజు తాలూకా రసీదుగానే నమోదు చేస్తారు. ఈ పత్రంతో కళాశాలకు వెళ్లి ప్రవేశపత్రం పొందిన తర్వాతనే వెబ్‌సైట్‌లో ఆ సీటును తొలగిస్తారు. అంత వరకు ఆ సీటును ఏ కళాశాల కూడా బ్లాక్ చేయకుండా చూస్తారు. కళాశాలకు వెళ్లిన విద్యార్థిని ఐపీ చిరునామాను ఓటీపీ ద్వారా నిర్ధరించుకుని అతని ముఖ చిత్రాన్ని డిజిటల్ రూపంలో కళాశాల నమోదు చేసుకుంటుంది. ఆ 'ఫేషియల్' వ్యవస్థను ప్రస్తుతం ఇంజినీరింగ్ కోర్సుల కోసం అమలు చేస్తుండగా త్వరలో డిప్లొమో, పీజీ కోర్సులతో పాటు నియామక పరీక్షలకు కూడా వినియోగిస్తారు. ఇంజినీరింగ్ సీటు పొందిన విద్యార్థి నీట్‌లోనూ సీటు పొందితే ఆ వివరాలను జాతీయ పరీక్ష సంస్థ(ఎన్‌టీఏ) ద్వారా సేకరిస్తారు.

ఈడీ దాడితో దడ

ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బెంగళూరులోని బీఎంఎస్, ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, న్యూహొరైజన్ కాలేజీ ఆవరణలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా రూ.1.7 కోట్ల నగదు, 50కిపైగా మొబైళ్లు, 30 ల్యాప్‌టాప్‌లు, 20 హార్డ్‌డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరంతా విద్యార్థుల ఐపీ చిరునామాలను మార్చి కళాశాలల్లో సీట్లను విక్రయించినట్లు విచారణలో తేలింది. ఈ కళాశాలల యాజమాన్యం కొన్ని ప్రైవేటు ఏజెన్సీలతో చేపట్టిన బ్యాంకు లావాదేవీలు, ఆ ఖాతాలను స్తంభింపజేశారు. వీరిపై ఐపీసీ, బీఎన్‌ఎస్‌ఎస్ కేసులు నమోదు చేశారు. ఈడీ అధికారులు కేఈఏ ఇచ్చిన ఫిర్యాదు, నమోదు చేసిన కేసుల ఆధారంగా విచారణ చేపట్టారు.

సమీక్ష తర్వాతే నిర్ణయం

ఏఐసీటీఈ, వీటీయూలు అనుమతి ఇచ్చినా సీట్ల పెంపు కోసం చేసిన కళాశాలల ప్రతిపాదనలను పునఃసమీక్ష చేపడతాం. సీట్ల బ్లాకింగ్ కేసు నమోదైన కళాశాలలు ఈ ఏడాది 1500కుపైగా సీఎస్, ఏఐ సీట్లు పెంచాలని ప్రతిపాదన చేశాయి. వీటికి ఎన్‌ఓసీ ఈ ఏడాది నిషేధించాలని నిర్ణయించాం. కేఈఏ కౌన్సెలింగ్‌లో ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్)తో పాటు ఓటీపీ విధానాన్ని అమలు చేయటం ద్వారా సీటు బ్లాకింగ్‌ను అడ్డుకుంటాం.

-డాక్టర్ ఎం.సి.సుధాకర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి

మోదీ హయాంలో విప్లవాత్మక మార్పులు

సమావేశంలో మాట్లాడుతున్న సందీప్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రధాని మోదీ పాలనలో దేశంలో చక్కని అభివృద్ధి జరిగిందని, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ రెట్టింపైందని భాజపా యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ రవి పేర్కొన్నారు. ఎన్‌డీఏ హయంలో 11 ఏళ్లలో జరిగిన ప్రగతిపై కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సందీప్ మాట్లాడుతూ మోదీ సాహసోపేత నిర్ణయాల వల్ల అనేక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ప్రపంచంలో నాల్గో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని, పేదరికం తగ్గుముఖం పట్టిందని, 80 కోట్ల మందికి ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని, సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతోందని వివరించారు. మోదీపై ప్రజల్లో నమ్మకం ఉన్నందున మూడోసారి ప్రధానిగా ఆశీర్వదించారన్నారు. ప్రగతిని ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు వినాయక్‌రావ్, ఉపాధ్యక్షుడు బంక రాకేశ్, ప్రతినిధులు రవిగౌడ, సిద్ధరామ, చంద్రునాయక్, రాజశేఖర్ ఉప్పేట్, రవి అల్దాల్, అజయకుమార్, చంద్రశేఖర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల ధరల పెంపు తగదు

నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలను తగ్గించాలంటూ 'జిల్లా యువ జన కాంగ్రెస్ సమితి' శనివారం అంబేడ్కర్ కూడలి వద్ద ఆందోళన చేపట్టింది. జిల్లా అధ్యక్షుడు మరిస్వామి గట్టు బిచ్చొలి, రాష్ట్ర కార్యదర్శి ఫైసల్ ఖాన్, రాయచూరు విభాగం అధ్యక్షుడు మహ్మద్ శైబాద్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మరిస్వామి మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి, గిట్టుబాటు ధరలు లేక ఏటా నష్టపోతున్న అన్నదాతలను ఆదుకోవాల్సిన కేంద్రం ధరల మోత మోగించడం అన్యాయమని అక్రోశించారు. కిసాన్ సమ్మాన్ పేరిట రైతులకు సాయం చేస్తున్నామని గొప్పగా ప్రకటించుకుంటూ, మరో వైపు పెంచడం ద్వారా కర్షకులపై గుదిబండ మోపుతోందని ధ్వజమొత్తారు. ధరలను తగ్గించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

జోరు తగ్గిన కృష్ణవేణి

రాయచూరు, న్యూస్‌టుడే : ఎగువ భాగంలో వర్షాలు తగ్గినందున కృష్ణమ్మలో ప్రవాహం సన్నగిల్లింది. శనివారం సాయంత్రానికి ఆలమట్టి ఇన్‌ఫ్లో 89,861 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 42,500 క్యూసెక్కులు ఉంది. జలాశయం నీటి మట్టం 90.598 టీఎంసీలుగా నమోదైంది. నారాయణపురలోకి 50 వేల క్యూసెక్కులు నీరు వస్తుంటే, దిగువకు 22,320 క్యూసెక్కులను విడుస్తున్నారు. ఆనకట్టలో 27.133 టీఎంసీల నీటి లభ్యత ఉంది. రెండు జలాశయాల్లో క్రితం రోజుతో పోలిస్తే నీటి మట్టం స్వల్పంగా పెరిగింది.

నారాయణస్వామీ.. తప్పుడు వ్యాఖ్యలొద్దు

విలేకరులతో మాట్లాడుతున్న వసంత్‌కుమార్

రాయచూరు, న్యూస్‌టుడే : భాజపా సీనియర్ నేతలను మెప్పించేందుకు ఎమ్మెల్సీ చలవాది నారాయణస్వామి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆయన కుటుంబ సభ్యులపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కేపీసీసీ కార్యాధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎ.వసంత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖర్గే కుటుంబం అక్రమాలను బహిర్గతం చేస్తానని ఇటీవల నారాయణస్వామి అన్నారని, ఏమైనా ఆధారాలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖర్గే అండతో రాజకీయంగా ఎదిగిన స్వామి ఆయన పైనే తప్పుడు విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. లోపాలు, సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలే తప్పా, ఖర్గేను లక్ష్యంగా పెట్టుకుని అసంబద్ధంగా వ్యాఖ్యానించడం మానుకోవాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు బసవరాజ పాటిల్ ఇటగి, ఆర్‌డీఏ అధ్యక్షుడు రాజశేఖర్, అధికార ప్రతినిధి రజాక్ ఉస్తాద్ పాల్గొన్నారు.

దృష్టిలోపమున్నా.. తిన్నగా ప్రయాణం

దృష్టిలోప దివ్యాంగులతో కలిసి బస్సు వద్ద రామలింగారెడ్డి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : దృష్టిలోప సమస్యలు ఎదుర్కొంటున్న వారు బీఎంటీసీ బస్సుల్ని సురక్షితంగా ఎక్కేందుకు, దిగేందుకు కాంటినెంటల్ సంస్థ 'ఆన్ బోర్డ్' పేరిట ప్రత్యేక పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఐఐటీ- దిల్లీ, రైస్ట్ లైన్స్ ఫౌండేషన్‌తో కలిసి అభివృద్ధి పరచిన సాంకేతికతను పాతిక బస్సుల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చామని రవాణా మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. దీనికి వచ్చే స్పందన ఆధారంగా వంద బస్సులు, అనంతరం 500 బస్సుల్లో ఈ సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. కేంద్ర ఐటీ శాఖ సహకారంతో ఐఐటీ-దిల్లీలో ఈ సాంకేతికతను అభివృద్ధి చేశామని కాంటినెంటల్ అధ్యక్షుడు ప్రశాంత్ దొరెస్వామి తెలిపారు. బీఎంటీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.రామచంద్రన్, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కుమార్తెను చంపిన తండ్రికి జీవిత ఖైదు

కార్వార, న్యూస్‌టుడే : హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్న తన కుమార్తె నయన (11)కు 2019లో క్రిమిసంహారక ఔషధాన్ని బలవంతంగా తాగించి హత్య చేసిన నాగరాజ్ నారాయణ పూజారి అనే వ్యక్తికి శిరసి ఒకటో అదనపు జిల్లా, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు జీవిత ఖైదు శిక్షను, రూ.17 వేల జరిమానా విధించింది. యల్లాపుర తాలూకా హెమ్మాడి గ్రామానికి చెందిన నిందితుడు తన కుమార్తెకు వైద్యం చేయించలేక కోపంతో భార్య, ఇద్దరు పిల్లలను శారీరకంగా మానసికంగా వేధించేవాడు. నయన చనిపోతే తనకు ఆర్థిక సమస్యలు ఉండవని 2019 జనవరి 9న క్రిమిసంహారక ఔషధాన్ని తాగించాడు. అతని భార్య ఫిర్యాదుతో యల్లాపుర ఠాణా పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో శిక్ష జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

లైంగిక దౌర్జన్యం కేసులో..

మండ్య, న్యూస్‌టుడే : శ్రీరంగపట్టణ తాలూకా బెళగోళ గ్రామంలో మూడున్నరేళ్ల వయసున్న బాలికపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన శివణ్ణ (59) అనే వ్యక్తికి జీవిత ఖైదు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ మండ్య రెండో ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం శనివారం ఆదేశించింది. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికకు 2023 డిసెంబరు 11న మాయమాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకువెళ్లి లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో కేఆర్‌ఎస్ ఠాణాలో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష జరిమానా విధిస్తూ న్యాయమూర్తి దిలీప్ కుమార్ తీర్పు ఇచ్చారు.

అత్తను కడతేర్చిన అల్లుడు

కార్వార, న్యూస్‌టుడే : మద్యం తాగి రావద్దని, పని చేసుకుని కుటుంబాన్ని నిర్వహించాలని చెప్పిన కమలా నారాయణమ్మ నాయక (70)ను హత్య చేసి పరారైన అల్లుడు బసవరాజ ముట్టప్ప నాయక (42)ను శిరసి గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఒక్కలకొప్పకు చెందిన నిందితుడు పనులకు వెళ్లకుండా భార్య గీత కూలికివెళ్లి తీసుకువచ్చిన నగదుతో మద్యం తాగేవాడు. ఇదే విషయమై అత్తతో పలుసార్లు గొడవపడ్డాడు. గత గురువారం ఆమెపై దాడి చేసి హత్య చేసి పరారయ్యాడు. గీత ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశారు.

ఆన్‌లైన్ జూదంతో యువత వీధిపాలు

ధర్నాలో పాల్గొన్న కర్ణాటక రాష్ట్ర సమితి ప్రతినిధులు

బెంగళూరు (గాంధీనగర): ఆన్‌లైన్ జూదంపై నిషేధాన్ని విధించాలని కర్ణాటక రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. బెట్టింగ్ యాప్‌లకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నటులు, క్రీడాకారులపై కేసులు పెట్టి శిక్ష విధించాలని సమితి ఉపాధ్యక్షుడు మంజునాథ్ డిమాండ్ చేశారు. గ్రామీణ యువకులు, నిరుద్యోగులు అప్పు చేసి మరీ బెట్టింగ్ యాప్‌లలో మదుపు చేసి సమస్యల ఊబిలో చిక్కుకుంటున్నారని తెలిపారు. అప్పు తీర్చలేక యువత బలవన్మరణానికి పాల్పడుతున్నారని గుర్తు చేశారు. కోరుతూ నినాదాలు రాసిన అట్టముక్కలను ఆందోళనకారులు ప్రదర్శించారు.

నవరంగ 'స్వచ్ఛ' విహంగాలు

హెచ్‌ఏఎల్ తయారీ హెలికాప్టర్ బొమ్మకు రంగులు వేస్తున్న విద్యార్థినిలు

'స్వచ్ఛ' సేవలకు విద్యార్థులు ముందడుగు వేశారు. రంగుల హంగుల పూలు పూయించి కుడ్య రాజ్యాలను మెరిపించే పనిలో నిమగ్నమయ్యారు. కొన్ని కార్పొరేట్ సంస్థల సహకారంతో చిత్రలేఖనంపై ఆసక్తి ఉన్న కళారంగ విద్యార్థులు రాజధాని నగర గోడలకు రంగుల హంగులు దిద్దే పనిలో నిమగ్నమయ్యారు. బెంగళూరు సెంట్రల్‌లో విస్తరించిన వైమానిక, సైనిక విభాగాల కార్యాలయాలను తొలిదశలో ఎంచుకుని వాటి గోడలకు ఎన్నెన్నో చిత్రాలను రంగులతో తాపడం చేయడం ప్రారంభించారు. కబ్బన్‌రోడ్డు మానిక్‌షా పరేడ్ మైదానం చుట్టూ ఉన్న ప్రహరీపై యుద్ధవిమానాలు, సైనికుల కార్యాచరణ, హెచ్‌ఏఎల్ తయారీ హెలికాప్టర్ల బొమ్మలను గీచారు. చిత్రాలు గీయడంలో ఆసక్తి ఉన్న తాము కొద్ది నెలలుగా ఆయా ప్రాంతాల్లో బొమ్మలు గీస్తున్నామని విద్యార్థి బృందానికి నేతృత్వం వహించిన సతీశ్ 'న్యూస్‌టుడే'కి వివరించారు. గోడలపై బొమ్మలు గీయడం ద్వారా స్వచ్ఛతను కాపాడేందుకు, వీధుల సౌందర్యాన్ని పెంచేందుకు అవకాశం ఉంటుందన ఆయన పేర్కొన్నారు.

-న్యూస్‌టుడే, శివాజీనగర

సంకవ్వ వచనాలను చదవాలి

మాట్లాడుతున్న శివలీల

రాయచూరు : సంకవ్వ రాసిన ఆధ్యాత్మిక వచనాలను చదవాలని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం కన్నడ అధ్యయన విభాగం అతిథి అధ్యాపకురాలు డాక్టర్ శివలీల విద్యార్థులకు సూచించారు. విశ్వవిద్యాలయం సభాభవన్‌లో శుక్రవారం సాయంత్రం పీజీ ఆంగ్లం చివరి ఏడాది విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. భారతీయ వచన సాహిత్యం ఉన్నతికి సంకవ్వ చేసిన కృషిపై ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు. శివలీల మాట్లాడుతూ బసవణ్ణ అన్ని వర్గాల్లోని 36 మందికి పైగా మహిళా శరణలు వచనాలు రాసేలా ప్రోత్సహించారని, వీరిలో సంకవ్వ ఒక్కరని తెలిపారు. బసవణ్ణ బోధనలకు ఆమె ప్రభావితమై తాను చేస్తున్న వృత్తిని వదులి రచనల వైపు మొగ్గు చూపారన్నారు. ఆంగ్ల విభాగం ముఖ్యురాలు ఆచార్య పార్వతి మాట్లాడుతూ 12వ శతాబ్దంలో బసవేశ్వరుడి అనుభవ మంటపంలో కుల, లింగ భేదాలకు అతీతంగా సాహిత్యం వైపు ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించారని వివరించారు. కళా విభాగం డీన్ డాక్టర్ లత, అతిథి అధ్యాపకుడు అనిల్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ మహ్మద్ పాల్గొన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

సిరివార, (మాన్వి) : తాలూకాలోని హరవి గ్రామంలో ఈ నెల 3న అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన సంఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను సిరివార పోలీసులు అరెస్టు చేశారు. గణదిన్ని గ్రామానికి చెందిన వీరేశ్, గంగాధర్ అనే యువకులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు సీఐ శశికాంత్ తెలిపారు. నిందితులను గుర్తించి త్వరగా అరెస్టు చేసినందుకు దళిత సంఘాల సంచాలకులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్కనాటి నీరు పోస్తున్న రోహిణీ, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఐఎంఏ మాజీ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాన్వికర్ పేర్కొన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీస్మారక డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి సహకారం లేనిదే మనిషి మనుగడ కష్టసాధ్యమన్నారు. ప్రకృతి సమతల్యాన్ని కాపాడాలంటే అది మొక్కలతోనే సాధ్యమన్నారు. భావితరాలకు శుద్ధవాయువును అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు ఎం.నాగరాజ్, కోశాధికారి రామరాజు ఇతర సభ్యులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ప్రముఖులు ఆర్.ముత్తురాజ్‌శెట్టి, రామలింగప్ప, శివమూర్తి, రాంబాబు, ఈరణ్ణ, డాక్టర్ బసవరాజ్, డాక్టర్ అశ్వనికుమార్, రమ్యవీరవల్లి, సురేష్, బి.రాఘవేంద్రశెట్టి, వెంకటేశ్, మౌనేశ్ తదితరులు పాల్గొన్నారు.

దినకరరావ్‌కు కర్ణాటక భూషణ్ ప్రశస్తి


పురస్కారాన్ని స్వీకరిస్తున్న దినకరరావ్

రాయచూరు, న్యూస్‌టుడే : కలబురగి నగరానికి చెందిన వైద్యుడు, హిందూ మహాసభ సీనియర్ ఉపాధ్యక్షుడు దినకరరావ్ నారాయణరావ్ కులకర్ణి కర్ణాటక భూషణ పురస్కారాన్ని స్వీకరించారు. బెంగళూరు రవీంద్రా కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో లోకాయుక్త విశ్రాంత న్యాయమూర్తి సంతోష హెగ్డే, రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకుడు చంద్రు ప్రశస్తిని ప్రదానం చేశారు. కర్ణాటక మీడియా క్లబ్ అధ్యక్షుడు దయానంద్, గౌరవాధ్యక్షుడు ఎస్.రామస్వామి, ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

నర్సింగ్ హోం యజమాని..గుండెపోటుతో మృతి

రామనగర, న్యూస్‌టుడే : కనకపురలో గణేశ్ నర్సింగ్‌హోం, గణేశ్ మెడికల్స్‌ను నిర్వహిస్తున్న మంజునాథ (50) గుండెపోటుతో శనివారం ఉదయం మరణించారు. నడకకు వెళ్లిన ఆయన దారి మధ్యలో స్పృహతప్పి పడిపోయారు. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికే ఆయన మరణించాడు. గుండెపోటుతోనే మంజునాథ్ మరణించారని వైద్యులు ధ్రువీకరించారు.

బోనులో పడిన చిరుత

హాసన, న్యూస్‌టుడే : హొళెనరసీపుర తాలూకా సిగరహళ్లి గ్రామస్థులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఐదేళ్ల వయసున్న చిరుత బోనులో పడింది. గత రెండు వారాల్లో ఇది ఆరు మేకలు, గొర్రెల్ని చంపింది. అర్దురేగౌడ అనే రైతు పొలంలో మేక పిల్లను ఎరగా వేసి ఏర్పాటు చేసిన బోనులో చిరుత పడింది. శిగరనహళ్లి, హరదహళ్లి బెట్ట, దొడ్డబెట్ట, సాతేనహళ్లి బెట్ట చుట్టుపక్కల పదిహేను వరకు చిరుత పిల్లలు ఉన్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. వాటిని గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంగయ్యస్వామి

మాన్వి, న్యూస్‌టుడే : విద్యార్థులకు ఉపాధ్యాయుల మార్గదర్శనం ఎంత అవసరమో పిల్లల వ్యక్తిత్వాన్ని రూపొందించేందుకు తల్లుల పాత్ర అంతే కీలకమని కల్మఠ విద్యా సంస్థ పరిపాలనాధికారి సంగయ్యస్వామి పేర్కొన్నారు. శనివారం పంపా విరూపాక్షేశ్వర ప్రాథమికోత్తన్న పాఠశాల కల్మఠలో నిర్వహించిన తల్లుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలు క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ప్రభయ్యస్వామి, కేమ్యానాయక్, కమతర్, గణేష్, కావేరి, రూప, గీతా, సరస్వతి, శ్వేతా, షభాన, రవి తదితరులు పాల్గొన్నారు.

గోడ కూలి మహిళ మృతి

ఆసుపత్రిలో బాలికను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని కాతరకి గ్రామంలో గోడ కూలి తాయమ్మ (38) మృతి చెందగా బాలిక సుమిత్రకు గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటి గోడ కూలి తాయమ్మపై పడింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది. వీరితో బాటు నిద్రిస్తున్న మరో చిన్నారి ప్రమాదం నుంచి బయట పడింది. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ బాధిత కుటుంబాన్ని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించారు. బాలికకు మెరుగైన చికిత్స అందించాలని ఆయన వైద్యాధికారి శరణప్పకు సూచించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు.

తుంగభద్ర నదిలో ముగ్గురు యువకుల గల్లంతు

మరొకరిని రక్షించిన స్థానికులు

ప్రమాదానికి ముందు శ్రీమఠం ఎదుట ఫోటో తీసుకున్న స్నేహితులు(వృత్తంలో గల్లంతైన యువకులు)

మంత్రాలయం, న్యూస్‌టుడే: మరి కొన్ని గంటల్లో సొంతూరికి బయలుదేరనున్న ఆ స్నేహితుల ఆశలు తుంగభద్ర నదిలో కలిసిపోయాయి. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన ఏడుగురు స్నేహితుల్లో ముగ్గురు యువకులు నదిలో గల్లంతు కాగా మరొకరిని స్థానికులు ఒడ్డుకు చేర్చిన ఘటన శనివారం సాయంత్రం జరిగింది. కర్ణాటక రాష్ట్రం హసన జిల్లా జావగల్లుకు చెందిన డిగ్రీ చదువుతున్న సచిన్(20), ప్రమోద్(20), సంగరాయపురానికి చెందిన అజిత్(19) అనే యువకులు స్నేహితులతో కలిసి శుక్రవారం తెల్లవారుజామున రైల్లో మంత్రాలయం చేరుకున్నారు. మఠం ముందు స్నేహితులంతా కలసి సరదాగా సెల్ఫీ చిత్రాలు కూడా తీసుకున్నారు. శనివారం రాత్రి 11 గంటలకు రైలు ఉండగా, సాయంత్రం నాలుగు గంటలకు గది ఖాళీ చేసి తుంగభద్ర నదీ తీరానికి చేరుకున్నారు. నదిలో సరదాగా చిత్రాలు తీసుకొని స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు సచిన్ కాలు జారీ నదిలో పడిపోయాడు. స్నేహితుడిని రక్షించడానికి ప్రమోద్, అజిత్‌లు చేయి అందించడానికి ప్రయత్నించగా నీటి ఉద్ధృతికి ముగ్గురు కొట్టుకుపోయారు. వారిని రక్షించడానికి రఘునాథ్ అనే యువకుడు ప్రయత్నించగా.. అతడు కూడా నదిలో కొట్టుకుపోతుండగా స్థానికులు రక్షించారు. కానీ సచిన్, ప్రమోద్, అజిత్‌లు కళ్లముందే కొట్టుకుపోవడంతో స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంటనే అక్కడ ఉన్న యువకులు, నదిలో గాలించినా ఫలితం లేకపోయింది. ఎస్సై శివాంజల్ నలుగురు యువకులకు ధైర్యం చెప్పి స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

(c) eenadu

రాళ్లు దాటితేనే ఊరికి

ఆస్పరి నుంచి ఐనకల్లు, యాటకల్లు మీదుగా కైరుప్పలకు వెళ్లే దారి రాళ్లమయంగా మారింది. 14 కి.మీ.మేర ఉన్న రహదారి అడుగడుగునా గుంతలు పడ్డాయి. మార్గమధ్యంలోని వంతెనలు దెబ్బతిని ప్రయాణికులను వణికిస్తున్నాయి. –న్యూస్‌టుడే, ఆస్పరి

చెత్తకుంట

హాలహర్వి మండలం చింతకుంట మంచినీటి పథకం నుంచి 13 గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తారు. ఫిల్టరు బెడ్లను శుభ్రం చేయలేదు.. నీటిలో పాచి పేరుకుపోయింది.. చెట్ల కొమ్మలు, చెత్త చెదారం నిండిపోయింది. ఈ నీరు తాగితే రోగాలు ఖాయం అనేలా ఇక్కడి పరిస్థితి ఉంది. ఈ ఏడాదికి ఇసుకను మార్చలేదు.. ఫిల్టరు బెడ్లను బాగు చేయలేదు.. నీటిని శుద్ధి చేయకుండానే గ్రామాలకు సరఫరా చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, హాలహర్వి

కొండారెడ్డి బురుజు వద్ద తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తెలుగుభాషా పరిరక్షణ సమితి ప్రతినిధులు

తెలుగు భాషాభివృద్ధికి ఎన్టీఆర్ విశేష కృషి

తెలుగుభాష పరిరక్షణ రాష్ట్రస్థాయి సదస్సులో వక్తలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : తెలుగు భాషాభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విశేష కృషి చేశారని వక్తలు కొనియాడారు. కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తెలుగుభాషా పరిరక్షణ సదస్సు శనివారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సాహితీవేత్తలు, భాషాభిమానులు, రచయితలు, కవులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. తొలుత కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి ప్రతినిధులు పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా టీజీవీ కళాక్షేత్రానికి చేరుకున్నారు. విశ్రాంత కలెక్టరు ముక్తేశ్వరరావు, సదస్సు అధ్యక్షుడు చంద్రశేఖర్ కల్కూర, ఉపాధ్యక్షుడు జేఎస్ఆర్‌కే శర్మ, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కార్యదర్శి డా.పార్వతి తదితరులు జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సదస్సులో వివిధ జిల్లాలకు చెందిన సాహితీవేత్తలు మాట్లాడారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఉద్యమాలపై చర్చించారు. రెండోరోజు ఆదివారం ఈ అంశాలపై తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు.

సిరిలోలకని ప్రాధాన్యం

- తినేవారు పెరుగుతున్నా లభించని ఉత్పత్తులు

ఆదివారం ప్రత్యేకం

★ బనగానపల్లె మండలం జిల్లెల్లకు చెందిన రామసుబ్బారెడ్డి చిరు ధాన్యాల శుద్ధి కేంద్రం నెలకొల్పారు.. ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి శుద్ధి చేసి ఏటా 1,500 టన్నుల వరకు విక్రయిస్తున్నారు.

★ సోమశేఖర్, మోహన్ ఇద్దరు కలిసి కొర్రలు, అండుకొర్రలు వంటి పంటల విత్తనాలు రైతులకు ఉచితంగా ఇచ్చి సాగు చేయిస్తున్నారు. ఉత్పత్తులను వారే కొనుగోలు చేసి శుద్ధి చేసి అమ్ముతున్నారు. నగర శివారులో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ సంస్థలకు విక్రయిస్తూ గుర్తింపు పొందారు.

★ ఒకప్పుడు నిరుపేదల ఆకలి తీర్చిన చిరు, తృణధాన్యాలకు ప్రాధాన్యం పెరిగింది.. తినేవారి సంఖ్య ఎక్కువైంది. ప్రస్తుతం హోటళ్లు మెనూలో చేర్చుతున్నాయి.. ప్రత్యేకంగా అల్పాహారశాలలు వెలుస్తున్నాయి. విభిన్న రుచులు అందిస్తున్నారు.. చిరు ధాన్యాలను పోషకాహారంగా ప్రజలు ఆదరిస్తుండడంతో వాటికి గిరాకీ పెరుగుతోంది. తినేవారు ఉన్నా.. పండించే వారు కరవయ్యారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా.. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఫలితంగా చిరు ధాన్యాల పంటల సాగు విస్తీర్ణం పెరగడం లేదు.

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే

పండిస్తోంది మూడు రకాలే

▸▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి 9.50 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. 7.31 లక్షల మంది రైతులు ఉన్నారు.

▸▸ ఉమ్మడి జిల్లాలో కొర్రలు, జొన్నలు, సజ్జలు పండిస్తున్నారు. గతేడాది ఖరీఫ్‌లో 12,988 హెక్టార్లు సాధారణ సాగు కాగా 23,624 హెక్టార్లలో ఈ మూడు పంటలు సాగయ్యాయి. ఇందులో కొర్ర అత్యధికంగా 12,301 హెక్టార్లలో సాగైంది. సజ్జ 10,898, జొన్న 425 హెక్టార్లలో పండించారు. ఈ ఏడాది సాధారణ సాగు 13,361 హెక్టార్లు కాగా.. ఇప్పటి వరకు 5,079 హెక్టార్లలో సాగయ్యాయి.

ఉట్టికెక్కిన ఉచిత విత్తనాలు

▸▸ ఖరీఫ్‌లో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా చిరు సంచుల రూపంలో విత్తనాల మినీకిట్లు పంపిణీ చేస్తున్నాయి. ఒక్కో చిరు సంచిలో 4 కిలోల విత్తనాలు ఉంటాయి. ఉమ్మడి జిల్లాకు 20 క్వింటాళ్ల చొప్పున 500 మినీ కిట్ల రాగులు, పది క్వింటాళ్ల ఎస్ఐఏ-3159 రకం కొర్ర విత్తనాలు (250 మినీకిట్లు), 140 క్వింటాళ్ల సీఎస్‌వీ-41 రకం జొన్నల (3,500 మినీకిట్లు)ను జూన్ 20వ తేదీలోగా రైతులకు అందించాల్సి ఉంది. ఇప్పటి వరకు 7.40 క్వింటాళ్లు ఇచ్చారు. సజ్జలు, అండుకొర్రలు, ఆరికలు, సామలు, ఊదల కేటాయింపులే లేకపోవడంతో గమనార్హం.

కృష్ణగిరి మండలం తాపలకొత్తూరులో రాజశేఖర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి ముగ్గురు సోదరులు కలిసి 25 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో చిరుధాన్యాలు సాగు చేస్తున్నారు. ఏటా 120 క్వింటాళ్ల వరకు విక్రయిస్తున్నారు.

కనిపించిన చిత్త‘శుద్ధి’

▸▸ ఆహార శుద్ధి పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై ప్రచారం కొరవడింది. పీఎంఎఫ్ఎంఈ (ప్రధానమంత్రి ఫార్మలేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజస్ స్కీం), ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సహకారంతో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు యంత్రాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తారు.

▸▸ పరిశ్రమల ఏర్పాటుకు 35 శాతం రాయితీ ఇస్తోంది. వ్యాపారాభివృద్ధికి అవసరమైన అధునాతన పరికరాల కొనుగోలుకు, వర్క్‌షెడ్ల నిర్మాణాలకయ్యే వ్యయంలో పది శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సదుపాయం కల్పిస్తుంది

ఇలా చేస్తే రైతుకు లాభాలు

▸▸ ప్రస్తుతం మార్కెట్లో క్వింటాల్ కొర్రలు రూ.2,600-రూ.2,900 పలుకుతోంది. క్వింటాల్ కొర్రలు మర పట్టిస్తే 65-70 కిలోల కొర్ర బియ్యం చేతికొస్తాయి. రైతులు మర ఆడించి మార్కెట్లో విక్రయిస్తే లాభాలు పొందడానికి వీలుంది.

▸▸ రైతులు నేరుగా వ్యాపారులకు విక్రయిస్తుండటంతో పెద్దగా గిట్టుబాటు కావడం లేదు... మరోవైపు వినియోగదారులు రెట్టింపు ధరకు కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో రైతులు మంచి ధర పొందొచ్చు.

▸▸ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఎమ్మిగనూరు మండలం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో యంత్రాలు అందుబాటులో ఉంచారు. కొర్రలు, ఊదలు, అరికెలు, సామలు, అండుకొర్రలు, కందులు తీసుకెళ్తే నామమాత్రపు ధరకే మర పట్టించి ఇస్తారు.

ప్రతి గ్రామంలో సహకార సంఘం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం లేదా డెయిరీ, మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని జీవో జారీ చేశారు. ప్రాథమిక సహకార సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) కంప్యూటరీకరణ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల తరహాలో ఏరోజు లావాదేవీలను ఆరోజే పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక సహకార సంఘాల్లో మ్యాన్యువల్ రికార్డులను సీజ్ చేసి భద్రపరచాలని జీవో 600ను జారీ చేశారు.

KIA కావలెను

M.G. Brothers Pvt. Ltd.,

(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

- సేల్స్ మేనేజర్ • టీమ్ లీడర్
- క్యాషియర్ • సేల్స్ కన్సల్టెంట్స్
- టెలీ కాలర్స్ • అడ్మిన్ • CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం).

ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.

సంప్రదించండి: 9.30 AM to 6.30 PM

8333929186

రూ. 1,974 కోట్లతో ఆలయాభివృద్ధికి ప్రణాళికలు

- శ్రీశైలం డ్యాం వద్ద ఎలివేటెడ్ కారిడార్
- నవరాత్రి ఉత్సవాలకు ప్రధాని వచ్చే అవకాశం
- ‘ఈనాడు’తో ఈవో ఎం.శ్రీనివాసరావు

ఈనాడు, కర్నూలు : శ్రీశైల మల్లన్న క్షేత్రాన్ని రూ.1,974 కోట్లతో అభివృద్ధికి చేసేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నాం.. రాష్ట్రంలో తిరుపతి తర్వాత అతి పెద్ద దేవాలయంగా గుర్తింపు పొందిన శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. బృహత్తర ప్రణాళిక అమలుకు రూ.1,974 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నాం. నవరాత్రి ఉత్సవాలకు ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలానికి వచ్చే అవకాశముంది. ప్రధాన రాక నేపథ్యంలో శ్రీశైలాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఎం శ్రీనివాసరావు

ఉచిత స్పర్శ దర్శనానికి స్పందన

ప్రతి శివభక్తుడు స్పర్శ దర్శనం కావాలని కోరుకుంటారు. వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా ఉచిత స్పర్శ దర్శనం టోకెన్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నాం. శ్రీశైలం ఆలయం లోపల, బయట మొత్తం 594 నిఘా కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే వెంటనే వాటిని పట్టుకునేలా వివిధ ప్రాంతాల్లో వ్యూహాత్మక చర్యలు చేపట్టాం.

నిత్యం పది వేల మందికి అన్నదానం

▸▸ శ్రీశైలంలో ప్రస్తుతం రోజుకు 750 మందికి మాత్రమే అన్నదానం జరుగుతోంది. అన్నదాన భవనం చిన్నదిగా ఉంది. రానున్న రోజుల్లో రోజుకు పది వేల మందికి అన్నదానం చేసేలా మరో రెండు భవనాలు నిర్మిస్తాం.

▸▸ నాణ్యమైన భోజనం, అల్పాహారం అందుబాటులోకి వచ్చేలా ప్రముఖ హోటళ్లను శ్రీశైలంలో ఏర్పాటు చేయించాలని భావిస్తున్నాం. బయట భోజనం చేయాలనుకునేవారికి ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

వసతికి ఇబ్బంది లేకుండా

▸▸ ఆలయానికొచ్చే భక్తులు వసతికి ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేలా ప్రైవేటు హోటళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. ‘వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ హోటల్స్’ సంస్థ రెండెకరాల విస్తీర్ణంలో 200 గదులు అందుబాటులోకి వచ్చేలా నిర్మాణం చేపట్టనుంది.

▸▸ రెండెకరాల స్థలం కేటాయిస్తే భారీ హోటల్ నిర్మాణానికి ‘ఫైదిక్ గ్రూప్ ఆఫ్ హోటల్స్’ సంస్థ ముందుకొచ్చింది. ఆ సంస్థతోనూ త్వరలో ఒప్పందం చేసుకుంటాం.

▸▸ రూ.500కే అన్నిరకాల వసతులు ఉండే గదులను అందుబాటులోకి తీసుకొస్తాం.

అధునాతన క్యూకాంప్లెక్స్

▸▸ శ్రీశైలం వచ్చే భక్తులు జలాశయాన్ని చూసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత మార్గంలో సుమారు 15 కి.మీ.ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆ అవసరం లేకుండా కేవలం రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల లోపు దూరం ఉండేలా ఒక ‘ఎలివేటెడ్ కారిడార్’ను శ్రీశైలం నుంచి డ్యాం దగ్గరకు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది అందుబాటులోకి వస్తే భక్తులు, పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతంగా ఉంటుంది.

▸▸ గంగాధర మండపం నుంచి నంది సర్కిల్ వరకు ‘టెంపుల్ కారిడార్’ను అభివృద్ధి చేస్తాం. ఈ మార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అనుకూలంగా ఉండేలా అధునాతన క్యూకాంప్లెక్స్ నిర్మించనున్నాం.

యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందొద్దు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి పేర్కొన్నారు. జిల్లాలో 8,330 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. డీఏపీకి బదులు ఇతర కాంప్లెక్సు ఎరువులను వినియోగించుకోవాలి. సహకార సంఘాలు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు, రైతు సేవా కేంద్రాలతోపాటు ప్రైవేటు డీలర్ల వద్ద తమకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులను అంతర్గత తనిఖీ బృందాలుగా నియమిస్తాం. నిల్వలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తాం.. రైతులు ఆందోళన చెందాల్సినవసరం లేదన్నారు. డీలర్లు ఎవరైనా యూరియా, ఇతర ఎరువులను ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎరువుల డీలర్లు ఎప్పటికప్పుడు ఈ.పోస్‌లో రైతుల నుంచి వేలిముద్రలు సేకరించి ఎరువులను విక్రయించాలన్నారు. యూరియాకు ఇతర ఎరువులను లింక్ పెట్టినా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు.

రోజూ ఆరు ప్రాంతాల్లో పోలీసు పల్లెనిద్ర

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ఆరు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు. పోలీసు అధికారులు బస చేసే ప్రాంతాల్లో ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలు తెలుసుకుంటారని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

తుంగభద్రకు పెరిగిన వరద

హాలహర్వి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి 52,955 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. జలాశయంలో నీటిమట్టం 1625.32 అడుగులకు చేరుకొంది. 77.54 టీఎంసీలు నిల్వ ఉంది.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నాము. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జూలై 13న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు. ★ ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు 91543 66099 & 80080 02165

భవితకు భరోసా.. ఉపాధికి ఊతం

◆ విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జి కోర్సు శిక్షణ

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేకించి ఉచితంగా బ్రిడ్జి కోర్సులను ప్రవేశ పెట్టి ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో శిక్షణ తరగతుల నిర్వహణ చేపట్టింది. ఇంటర్ పాసైన విద్యార్థులకు డిగ్రీ కోర్సులు, కళాశాలల ఎంపిక.. డిగ్రీ పాసైన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లిష్, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు

ఆంగ్ల భాషపై పట్టు పెరిగింది

- అరుణ్‌కుమార్, విద్యార్థి

ప్రస్తుత సమాజంలో ఏ చిన్నపాటి ఉద్యోగం సాధించాలన్నా ఆంగ్ల భాషపై పట్టు తప్పనిసరి. నేటికీ చాలా మంది విద్యార్థులకు పదో తరగతి వరకు మాత్రమే ఆంగ్ల భాషపై పట్టు ఉంటుండగా తర్వాత ఉండడం లేదు. ఇంటర్ తర్వాత ఏ కోర్సులు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందో బ్రిడ్జి కోర్సులో అవగాహన కల్పించడంతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఇంటర్‌లో కంప్యూటర్‌పై పరిజ్ఞానం ఉండేది కాదు, ప్రస్తుత శిక్షణలో కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తూ అవగాహనను పెంచుకుంటున్నాను. ఇలాంటి కోర్సు నాలాంటి ఎంతో మందికి ఉపయోగపడుతుంది.

కొలువు సాధనకు ఉపయోగం - సుమలత, విద్యార్థి

స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించే శిక్షణలో భాగంగా బ్రిడ్జి కోర్సు తరగతులకు హాజరవుతున్నాను. ఇప్పటికే కంప్యూటర్‌పై పూర్తి అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పట్టు సాధించాను. ఉద్యోగం సాధించేందుకు ఏ పరీక్షలు రాయాలి, సన్నద్ధతపై అవగాహన కల్పిస్తున్నారు ఇక్కడి అధ్యాపకులు. విద్యా, నైపుణ్యాలు సైతం చాలా వరకు మెరుగుపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు బ్రిడ్జి కోర్సుల నిర్వహణ వరంలాంటిది.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- డా. ఇంద్రాణి, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యర్రగుంట్ల

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న బ్రిడ్జి కోర్సు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటోంది. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, పోటీ పరీక్షలకు సన్నద్ధత తదితర అంశాలపై కళాశాల అధ్యాపకులు అవగాహన కల్పిస్తున్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. శిక్షణా తరగతులను ఇంటర్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాహనాలతో రద్దీగా లింగాలగట్టు ప్రాంతం

లింగాలగట్టులో ట్రాఫిక్ జామ్

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం మండలంలోని లింగాలగట్టు ప్రాంతంలో శనివారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శని, ఆదివారాలు వరుస సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచేకాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు, సందర్శకులు శ్రీశైలానికి తరలివస్తున్నారు. శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్ గేట్లు తెరవడంతో జనం క్యూ కట్టారు. శ్రీశైలం-హైదరాబాద్ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. ఆనకట్ట సమీపంలో సందర్శకులు సందడి చేస్తున్నారు. లింగాలగట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు జరుగుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రెండో పట్టణ సీఐ చంద్రబాబు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. లింగాలగట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేపట్టిన పలువురికి మత్స్యశాఖ అధికారులు సుమారు రూ.41 వేలు జరిమానా విధించారు. చేపల వేట చేయకూడదని మత్స్యకారులను హెచ్చరించారు.

ఆనకట్ట వద్ద జనం సందడి

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

■ సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ■ పత్తికొండలో ఘనంగా మహాసభలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా, లేకపోయినా భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా మరో వందేళ్ల పాటు రెపరెపలాడుతూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. పత్తికొండలో శనివారం నిర్వహించిన సీపీఐ నియోజకవర్గ 14వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూస్వాములు, దౌర్జన్యకారులు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి నిరుపేదలకు భూమి, ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే దక్కిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందన్న ఆయన... ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమరావతి, పోలవరం, బనకచర్ల అంశాలను పట్టుకొని వేలాడుతోందని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ... దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్నికల హామీలను నెరవేర్చటంలో ఎన్డీయే ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కర్నూలు జిల్లాలోని అన్ని చెరువులకు హంద్రీనీవా నీటిని మళ్లించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎర్రజెండాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో నాయకులు రాజాసాహెబ్, శేఖర్, లెనిన్‌బాబు, నబీరసూల్, రామాంజనేయులు, మద్దిలేటిశెట్టి, కృష్ణయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పని ఒత్తిడి తగ్గించాలి

పాల్గొన్న ప్రతినిధులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : బ్యాంకు ఉద్యోగులపై పనిఒత్తిడి తగ్గించాలని ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) ఛైర్మన్ కె.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పీవీ కృష్ణారావు కోరారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం కర్నూలు జిల్లా క్లస్టర్ బ్రాంచీల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకులను ప్రైవేటీకరించకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్నారు. దేశ వ్యాప్తంగా ఆయా బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ కోశాధికారి శ్రీనివాసమూర్తి, సంయుక్త కార్యదర్శి రామకృష్ణ, కర్నూలు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు నాగరాజు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో ఏడు శనివారాల వ్రత పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక పార్కురోడ్‌లోని గోశాల కేంద్రంలో 'ఏడు శనివారాల వ్రతపూజలు' శనివారం జరిగాయి. మహిళలు భక్తి శ్రద్ధలతో వ్రతమాచరించి, మొక్కులు తీర్చుకున్నారు. గాయత్రీ గోశాల గౌరవ అధ్యక్షుడు టి.ఎస్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందచేశారు. ప్రతి శనివారం ఈ పూజలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల వారు 2026 డిసెంబరు 31 వరకు పాస్‌పోర్టు చెల్లుబాటయ్యే విధంగా చూసుకోవాలన్నారు. యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఈ కేంద్రం నుంచి హజ్‌యాత్రకు వెళ్లే ప్రతిఒక్కరికి కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.

'పదవికి రాజీనామా చేసినా తెదేపాలో కొనసాగుతా'

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మన్ కె.మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి గుంప్రమాన్‌దిన్నె ఎంపీటీసీ సభ్యురాలు తులశమ్మ పదవులకు రాజీనామా ఇవ్వడం చర్చనీయాంశమైంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రాదేశిక ఎన్నికల్లో వైకాపా ఏకపక్షంగా ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించగా గుంప్రమాన్‌దిన్నెలో మాత్రం మోహన్‌రెడ్డి తన సతీమణిని స్వతంత్ర అభ్యర్థినిగా బరిలో దిగి విజయం సాధించారు. మొదటి నుంచి భూమా కుటుంబానికి మద్దతుగా ఉంటూ వస్తున్నారు. క్రియాశీలకంగా పార్టీలో ఉన్న ఈయన అకస్మాత్తుగా పదవులకు రాజీనామా చేయడం సంచలనంగా మారింది. అంతేకాక తెదేపాను వీడి వైకాపాలో చేరబోతున్నారని సామాజిక మాధ్యమాల్లో వార్తలు హల్‌చల్ చేశాయి. వాటిపై మోహన్‌రెడ్డి ఖండించడమే కాక తాను పదవులకు రాజీనామా చేసినా తెదేపాతోనే ఉంటానని శనివారం పేర్కొన్నారు. 'ప్రాణం ఉన్నంత వరకు భూమా నాగిరెడ్డి అనుచరుడిగానే ఉంటానని, భూమా వారసులతోనే నా పయనం ఉంటుందని' మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పదవులకు రాజీనామా చేయడం తమ వ్యక్తిగత విషయన్నారు. స్థానిక కారణాలే పదవుల రాజీనామాకు ప్రేరేపితం చేశాయన్నారు. భూమా అఖిలప్రియ రాజకీయంగా ఏ అడుగులు తీసుకుంటే ఆ బాటలోనే తాను నడుస్తానన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై కేసు నమోదు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు డోన్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయి వైకాపా కార్యకర్తల సమావేశంలో ఓబుల్‌రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఉండి ఒక పార్టీ కార్యకర్తల సమావేశంలో విద్వేషాలు రెచ్చగొట్టి, బెదిరించే ధోరణిలో మాట్లాడినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మాట్లాడేటప్పుడు ముందూవెనుకా చూసుకోవాలని చెప్పారు. బాధ్యతాయుతంగా ఉన్న పదవిలో ఉండి ఇలా మాట్లాడటం సమాజాన్ని తప్పుదోవ పట్టించినట్లు అవుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తండ్రి మాజీ ఎమ్మెల్యే స్థాయిలో ఉండి కుమారుడు ఇలా మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

తుంగభద్ర నదిలో ముగ్గురు యువకుల గల్లంతు

☛ మరొకరిని రక్షించిన స్థానికులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మరికొన్ని గంటల్లో సొంతూరికి బయలుదేరనున్న ఆ స్నేహితుల ఆశలు తుంగభద్ర నదిలో కలిసిపోయాయి. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన ఏడుగురు స్నేహితుల్లో ముగ్గురు యువకులు నదిలో గల్లంతు కాగా మరొకరిని స్థానికులు ఒడ్డుకు చేర్చిన ఘటన శనివారం సాయంత్రం జరిగింది. కర్ణాటక రాష్ట్రం హసన జిల్లా జావగల్లుకు చెందిన డిగ్రీ చదువుతున్న సచిన్(20), ప్రమోద్(20), సంగరాయపురానికి చెందిన అజిత్(19) అనే యువకులు స్నేహితులతో కలసి శుక్రవారం తెల్లవారుజామున రైల్లో మంత్రాలయం చేరుకున్నారు. ఉదయం తుంగభద్ర నదిలో స్నానం చేసి గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. మఠం ముందు స్నేహితులంతా కలసి సరదాగా సెల్ఫీ చిత్రాలు కూడా తీసుకున్నారు. శనివారం రాత్రి 11 గంటలకు రైలు ఉండగా, సాయంత్రం నాలుగు గంటలకు గది ఖాళీ చేసి తుంగభద్ర నదీ తీరానికి చేరుకున్నారు. నదిలో సరదాగా చిత్రాలు తీసుకొని స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు సచిన్ కాలు జారీ నదిలో పడిపోయాడు. స్నేహితుడిని రక్షించడానికి ప్రమోద్, అజిత్‌లు చేయి అందించడానికి ప్రయత్నించగా నీటి ఉద్ధృతికి ముగ్గురు కొట్టుకుపోయారు. వారిని రక్షించడానికి రఘునాథ్ అనే యువకుడు ప్రయత్నించగా.. అతడు కూడా నదిలో కొట్టుకుపోతుండగా స్థానికులు రక్షించారు. కానీ సచిన్, ప్రమోద్, అజిత్‌లు కళ్ల ముందే కొట్టుకుపోవడంతో స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వెంటనే అక్కడ ఉన్న యువకులు, నదిలో గాలించినా ఫలితం లేకపోయింది. ఎస్సై శివాంజల్ నలుగురు యువకులకు ధైర్యం చెప్పి స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

ప్రమాదానికి ముందు శ్రీమఠం ఎదుట ఫొటో తీసుకున్న స్నేహితులు(వృత్తంలో గల్లంతైన యువకులు)

అప్పు తీర్చలేక రైతు ఆత్మహత్య

బనగానపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన రైతు సంజీవరెడ్డి(52) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల సంజీవరెడ్డి ఆరెకరాలను కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేశాడు. ఇందుకు రూ.10లక్షల దాకా అప్పు చేశాడు. పంట దిగుబడి సరిగా రాకపోవడంతో అప్పు తీర్చలేకపోయాడు. మనోవ్యథకు గురై రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగి బలవన్మరణం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పసుపుల గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారెడ్డి వెంచర్లో నివాసముంటున్న శేషేంద్రనాథ్ (48) కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని పశు సంవర్ధక శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఆయన రూ.48 లక్షలు అప్పుచేశారు. దానికి ఈఎంఐలు కట్టలేక జీవితంపై విరక్తి చెందారు. శుక్రవారం సాయంత్రం ఇంటి సమీపంలో పురుగుల మందు తాగారు. అనంతరం ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు తాలూకా పోలీసులు శనివారం తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని రైల్వేపోలీసుస్టేషన్ పరిధిలో ఇస్వీ-కుప్పగల్లు రైల్వేస్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై గోపాల్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామ నిర్వహించి శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెంది ఉంటాడని పేర్కొన్నారు.

అతిగా మద్యం తాగి..



గుంజా రాంబాబు మృతదేహం

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధి వందవాగిలి గ్రామ సమీపంలో తుంగభద్ర దిగువ కాల్వ ఆధునీకరణ పనుల్లో కూలీగా పనిచేస్తున్న ఓ వ్యక్తి మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీరామ్‌నాయక్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామానికి చెందిన రాంబాబు(55) ఎల్లెల్సీ పనుల్లో కూలీగా పనిచేస్తున్నారు. ఈ నెల 11వ తేదీన అతిగా మద్యం తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తోటి కూలీలు చికిత్స నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానమున్నారు. మృతుడి మేనల్లుడు వైరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

నీటికుంటలో మృతదేహం

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామశివారు పంట పొలాల్లో ఉన్న నీటి కుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. శనివారం ఉదయం వారు పోలీసులకు సమాచారమివ్వడంతో వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి వయస్సు సుమారు వయస్సు 30 నుంచి 35 ఏళ్లు ఉంటుందని, అతని కుడి చేతిపై అమ్మ అని కన్నడ అక్షరాలతో పచ్చబొట్టు, ఇంగ్లిష్‌లో డీకే అని ఉందని పోలీసులు తెలిపారు. మృతుడు బూడిదరంగు చొక్కా, ఎరుపు రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4. 5 Tonnes Passing. Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

BUSINESS SERVICES

మా వద్ద అన్ని రకముల స్కూల్ డ్రస్సులు లభించును. స్వాతి శిల్క్ హౌస్, నెహ్రూ రోడ్డు, A.K.మార్కెట్ ఎదురుగా, KNL. సంప్ర॥ 98498 46562, 81218 62725.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్ లోన్స్ మేళా! 10 లక్షల నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును PMAY 2.67 లక్షలు సబ్సిడీ ఫ్రీ గా పొందండి 9390115508, 9390115509 BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

FLAT FOR SALE

Flats for Sale, Venkatadri Archade 3BHK Luxury Flats, Venkataramana Colony, Kurnool, Sri Balaji Builders. ✆ 90322 36086.

3BHK FLATS FOR SALE Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available. Cell: 98664 97908

HOUSE FOR SALE

House for Sale G+2, West Face, Seshadri Nagar -3, Hero Show Room Line, Near Nandyal Checkpost, Kurnool. ✆ 92904 53533.

North-East Corner Newly Constructed Triplex Villa 3000 Sft. 5BHK House for Sale, Near Nandyal Checkpost. Cont: 94402 82771, 97037 41054.

House (G+1+pent-house) 30 40 size in mother land C block for sale in kurnool. contact: 7675935252

LAND FOR SALE

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ దగ్గర సర్వే నెం. 134/1A2లో 1.5 ఎ॥ & 25/2C1A 0.5850 ఆర ఎకరం భూమి అమ్మకం. ✆ 93462 03117, 94411 12854.

PLOT FOR SALE

కర్నూలు Venus కాలనీ (VR కాలనీ) Plot No: 19 సౌత్ ఫేస్, 2.75 సెంట్స్ & పెద్దపాడులో 3 ప్లాట్స్ - Each ప్లాట్ 30X40 సైజు అమ్మబడును. సంప్ర: 96114 55699.

శిల్పా సింగపూర్ టౌన్ షిప్ లో 6.25 (East) సెంట్లు అమ్మకమునకు కలవు. (Direct Owner). Contact: 94406 11976.

కర్నూలు నందికొట్కూరు రోడ్డులో OMEGA హాస్పిటల్ వెనుక 20X60 సైజులో West Face ప్లాటు అమ్మబడును. ✆ 81797 90699, 99859 99731.

జగన్నాథగట్టు దగ్గర TV9 ఆనుకొని 30X40 ఉత్తరం ఫేస్ 3 ప్లాట్లు, విద్యానగర్ మెయిన్ రోడ్ లో 30X40 ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 94402 26395.

కల్లూరు ఉద్యోగనగర్ 20X60 సైజు గల ప్లాట్ అమ్మకమునకు కలదు. సర్వే నెం.543, తూర్పు ముఖం, 60 అడుగుల గల వెడల్పు రోడ్డు కలదు. ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 89855 50562.

SHOP FOR SALE

Sale of Shop No: 8, in Second Floor, Sasikanth Plaza, Commercial Complex, in Birla Compound & Beside Kurnool - Anantapur Road, Big Shop Size 22'-6"X 10'-0" North Facing . Contact: 96768 44847.

TO LET

TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

COMMERCIAL

CAD Varma Complex, Bellary Road, KNL. Shops for Rent (W 72ft X L 57ft= 4100 Sft) For Rent B/F Banks, Showroom, Office etc., Cont: 93938 66399, 94404 57679.

WARE HOUSE SPACE FOR RENT

15,000 Sq.Ft. of Ware House Space available for rent in Kanala Village, Nandyal. The Property is located 8KM from the Noonepalli Goods shed and Offers execellent road Access. ✆ 95822 43528 98497 81413

JOBS

DOCTORS Requirement in Sai Ram Endocrynology & Diagnostic Centre, NR Peta, KNL. Opp: 7th Line, Vijaya Diagnostic. Cont: 86884 88271.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male Academinc Principals qualification any degree. Age limit: 30 to 45 years. Salary upto: 30,000/- working location: Master Minds College, Kurnool. Contact: 92487 33342.

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

Wanted ITI- Fitters/ Electricians with 5 to 6yrs of Maintenance Exp. in Pharma units or other Industry. Work Location Pebbair- Wanaparthy Dist. Ph: 7675073868

WANTED B.Sc. Nursing, B.Sc. Micro Biology/ Bio Chemistry Faculty Cont: Vijaya Vocational Jr.College, Dhone. ✆ 89192 43858, 94938 47895.

WANTED EM Teachers for Nursery to UKG, I to V English & VII to X PS. Sree Adhithya School, Kallur. Cell: 94901 30596.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, పీజీ, Exp: రెండు సంవత్సరాల ఫైనాన్స్ & ఇన్సూరెన్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, కర్నూలు. ✆ 99856 52221.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: 7658973498, 9121215168.

కర్నూలు నగరంలోని ప్రముఖ కాలేజీ నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత: డిగ్రీ/ బి.టెక్. ✆ : 98858 88313.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్‌వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం॥ 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

కర్నూలు నగరంలోని ప్రముఖ ఉమెన్స్ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ రెసిడెన్షియల్ వార్డెన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి, భోజన సదుపాయం కల్పించబడును. ✆ 94922 21234.

ట్యాలీ ఇన్వెంటరీ ఆపరేటర్ ఎక్స్‌పీరియన్స్ గల పురుషుడు కావలెను. సంప్ర॥ మణి టైర్స్, సంపత్ నగర్, కర్నూలు. ✆ 94901 30514, 94901 97465.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే. ప్రకటనలపై 5% GST వర్తించును. వివరాలకు: 99899 97628

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రెడియంట్ డెంటల్ క్లినిక్ అన్ని దంత సమస్యలకు ఉత్తమ చికిత్స ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ కలదు. NR.పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

DIABETES

డా॥ P.రాధారాణి, M.D., D.M. సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్, షుగర్ & థైరాయిడ్ హార్మోన్ సంబంధమైన సమస్యలు చూడబడును. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ & డయాబెటిక్ సెంటర్, N.R.పేట, కర్నూలు. ✆ 72076 86073.

ఎండోక్రైనాలజిస్ట్ డా॥ వి.శ్రీదివ్య రెడ్డి, MD, DM., షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్ కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద్, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM- 9 PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥ జి.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

డా॥ కె.చంద్రమౌళి రెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

•ఆదోని •ఆలూరు •పత్తికొండ

క్రీడలతోనే ఆరోగ్యం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే : ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యాన్ని సంపాదించుకున్న వారవుతారని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. ఆదోని మున్సిపల్ మైదానంలో సౌత్ ఇండియా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు మంచి సౌకర్యం అందిస్తామన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.

ఈ నెల 17న ఉద్యోగ మేళా

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణంలో ఈ నెల 17వ తేదీన సాయి డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్ల లోపు ఉన్న అర్హులని తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రచార గోడపత్రికలను శనివారం విడుదల చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని 3వ వార్డు సదాశివపేటలో మసీదు ముందు ఉన్న చేతి పంపు పని చేయడం లేదు. **- శ్రీదేవి, ఆదోని**

✔: పురపాలక సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. **- కృష్ణ, కమిషనరు, ఆదోని పురపాలక సంఘం**

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: ముక్కెల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ అసంపూర్తిగా ఉంది. **- రమణ ముక్కెల్ల**

✔: మండలంలో ప్రహరీలు అసంపూర్తిగా ఉన్న పాఠశాలల వివరాలు తెప్పించుకొని నిధులు కోసం ఎస్ఎస్ఏ అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేయిస్తాం.

- రమా వెంకటేశ్వర్లు, ఎంఈఓ, తుగ్గలి

మద్దికెర, న్యూస్‌టుడే: ?: రంగమ్మ కుంటకు వెళ్లే రహదారిపై గుంత పడి నీరు నిలుస్తోంది. **- గోపాల్, స్థానికుడు**

✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

- సునీల్, ఏఈ, రహదారులు భవనాల శాఖ, మద్దికెర

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ?: మండలం తుంబళబీడులో కొన్ని వీధుల్లో కాల్వలు లేక మురుగు నీరంతా రోడ్లపైనే నిలుస్తోంది. దీంతో అపరిశుభ్రత నెలకొంటోంది. **- లక్ష్మన్న, గ్రామస్థుడు**

✔: ప్రస్తుతం పంచాయతీల్లో నిధులు లేవు. నిధులు వచ్చిన వెంటనే కాల్వల నిర్మాణం చేపడుతాం.

- నిఖిల్, పంచాయతీ కార్యదర్శి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని పెద్ద బజారులో మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రోడ్లపై మురుగు ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పెద్దబజారులో కాలువ పూడుకుపోయిన మట్టిని తొలగించాలి.

- పెద్దబజారు కాలనీ ప్రజలు, చందోలి

✔: గతంలో వేసిన సీసీ రహదారి దెబ్బతిని మట్టి పేరుకుపోవటంతో మురుగునీరు నిల్వ ఉంటోంది. మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- జి.సరోజమ్మ, గ్రామ సర్పంచి, చందోలి

నీటి సమస్య పరిష్కారానికి ఆదేశం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మేజర్ పంచాయతీ పరిధిలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ ఆదేశించారు. గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. 3, 4, 10 వార్డులలోని ప్రజలతో మాట్లాడారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీపీవో భాస్కర్

చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. అనంతరం బ్రహ్మగుండం మార్గంలోని నీటి సరఫరా పథకాలను తనిఖీ చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వాటి ద్వారా తయారీ అవుతున్న సేంద్రియ ఎరువుల విక్రయాలపై పంచాయతీ ఈవో లక్ష్మీనాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఈవోఆర్డీ రవి కిషోర్ తదితరులు ఉన్నారు.

ఆటలు అంతంత మాత్రమే..

◆ క్రీడా శిక్షకుడు లేక నిరుపయోగంగా ఇండోర్ స్టేడియం
◆ వైకాపా పాలనలో నిరాదరణకు గురైన క్రీడలు


బాస్కెట్‌బాల్ కోర్టు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల యువతకు శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఆలూరులో ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేసింది. మొదట్లో అక్కడ కోచ్ (క్రీడా శిక్షకుడి)ను నియమించి క్రీడాకారులకు మెలకువలు నేర్పించారు. అయితే వైకాపా ఐదేళ్ల పాలనలో క్రీడాకారులకు ఆదరణ లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఇక్కడ కోచ్ కూడా లేడు. కూటమి ప్రభుత్వంలోనైనా శిక్షకుడిని నియమించాలని కోరుతున్నారు.

ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో 2009 ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మేరకు రూ. 3 కోట్లతో ఇండోర్ స్టేడియంను నిర్మించి ప్రారంభించారు. ఇక్కడ షటిల్‌వుడ్ కోర్టు, జిమ్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ కోసం ప్రత్యేకంగా ఓ గది, ఏవైనా క్రీడలు జరిగితే క్రీడాకారులు విశ్రాంతి తీసుకునేందుకు గదులను నిర్మించారు. షటిల్‌వుడ్ కోర్టు, జిమ్ కోసం ప్రత్యేకంగా రూ.5 లక్షలు వెచ్చించారు. అయితే గత కొన్నేళ్లుగా ఎలాంటి శిక్షకుడు లేకపోవడంతో అవన్నీ నిరుపయోగంగా మారాయి. కేవలం స్థానికంగా ఉండే కొంత మంది ఉద్యోగులు, యువకులు షటిల్‌వుడ్ కోర్టులో రోజూ సాధన చేస్తున్నారు. శిక్షకుడిని నియమిస్తే మంచి క్రీడాకారులను తయారుచేయవచ్చు.

పరికరాలు దెబ్బతిని నిరుపయోగంగా ఉన్న జిమ్

రెగ్యులర్ కోచ్‌ను నియమించాలి

- రవిబాబు, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, ఆలూరు

ఇండోర్ స్టేడియంలో రెగ్యులర్ కోచ్ లేకపోవడంతో స్టేడియం నిరుపయోగంగా ఉంది. కోచ్ లేకపోవడంతో నేర్చుకోవడానికి విద్యార్థులు, యువకులు ముందుకు రావడంలేదు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి ఉంటేనే క్రీడల్లో రాణించే అవకాశం ఉంది. ప్రభుతం రూ.కోట్లు ఖర్చుపెట్టి భవనాలను నిర్మించినా రెగ్యులర్ కోచ్ లేకపోవడంతో క్రీడాకారులు వినియోగించుకోలేకపోతున్నారు.

ఎఫ్‌సీ లైసెన్సింగ్ విధానాన్ని కొనసాగించాలి

పత్తికొండ గ్రామీణం: జిల్లాలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో ఎఫ్‌సీ లైసెన్సింగ్ విధానాన్ని కొనసాగించాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ కోరారు. పత్తికొండలో శనివారం ఏర్పాటు చేసిన యూనియన్ మహాసభలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఆర్టీఏ కార్యాలయంలోనే నిర్వహించాలన్నారు. పత్తికొండలోనూ ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యూనియన్ మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మోహన్, శేఖర్‌లను ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ప్రభాకర్

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

కరపత్రాలను పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడు

హొళగుంద, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ రాయలసీమ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు సూచించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం హొళగుందలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో టీడీపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తిప్పయ్య, నాయకులు శేషగిరి, గోవింద గౌడ్, దుర్గయ్య, పంపాపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవనకొండ: కూటమి పాలనతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెదేపా ఆలూరు బాధ్యుడు వీరభద్రగౌడు అన్నారు. మండలంలోని మాచాపురం, ఈదులదేవరబండ, కరివేముల గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. నాయకులు సుబాన్, రంగన్న, వీరేశ్, సిద్ద, మస్తాన్, చాంద్, రుద్ర, గోవిందు, నాగేశ్వరరావు, రాముడు, షబ్బీర్ పాల్గొన్నారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఆలూరు నియోజకవర్గ బాధ్యుడు వీరభద్రగౌడ్ అన్నారు. మండలంలో తంగరడోణ, బిణిగేరి, చిగిలి గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల తెదేపా కార్యదర్శి శేషాద్రినాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ముత్యాలరెడ్డి, మాజీ ఆలూరు మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు సాలీసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నాగరాజు, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, సుబ్బారెడ్డి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ దర్శనం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, కురవ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, శ్రీకాంత్‌రెడ్డి, వాల్మీకి తిమ్మప్ప, దిబ్బనకల్లు సర్పంచి లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

అవార్డును ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

ఎన్టీఆర్ స్మారక అవార్డు ప్రదానం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగు భాష, సాంప్రదాయం అభివృద్ధి కోసం దత్తాత్రేయశర్మ చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక, కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ నందమూరి తారక రామారావు స్మారక పురస్కారాన్ని అందించారు. హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టరు పోలోజు రాజకుమారాచార్యులు, రాష్ట్ర అధ్యక్షుడు మండలి లక్ష్మణ్‌బాబు ఆయనకు అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

ప్రమాదకరంగా.. విద్యుత్తు నియంత్రిక

మండల పరిధిలోని కోతిరాళ్ల ప్రాథమిక పాఠశాల ఆవరణం విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. పాఠశాల ఆవరణంలో నియంత్రిక ఉండటంతో విద్యార్థులు విరామ సమయంలో ఆటలాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నియంత్రికను తొలగించి పాఠశాల బయట ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పత్తికొండ విద్యుత్తు శాఖ ఏఈ మహేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నియంత్రికను పరిశీలించి మరో చోట ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

తాగునీటికి తప్పని తిప్పలు

హొళగుంద బీసీ కాలనీ వాసులకు వర్షాకాలంలో కూడా తాగునీటి కష్టాలు తప్పడం లేదు. కడ్లమాగి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి వారం రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. గత పదమూడు రోజులుగా కొళాయిలకు నీరు విడుదల చేయలేదు. దాంతో మండల కేంద్రం తహసీల్దార్ వెనుక ఉన్న ఫిల్టర్ బెడ్, జీహెచ్ ఎస్ఆర్ నిల్వట్యాంకు నుంచి తాడుతో నీటిని తోడుకుని తీసుకుని వెళ్తున్నామని కాలనీవాసులు తెలిపారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌నీలాతో ప్రస్తావించగా ఎస్ఎస్ ట్యాంకు వద్ద పైపు లీకేజి ఉండడంతో నీటిని సరఫరా చేయలేదన్నారు. పైపుకు మరమ్మతులు చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, హొళగుంద

తరగతులు 5.. విద్యార్థులు 11 మంది

ఆ పాఠశాలలో ఒకటి నుంచి 5 తరగతులు ఉన్నాయి. ఐదు తరగతుల్లో 16 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఆ పాఠశాల మండలంలోని శంకరబండ గ్రామ పంచాయతీ పరిధిలోని మజార గ్రామమైన చొక్కనహళ్లిలోని ప్రాథమిక పాఠశాల ఇది. ఇటీవల బదిలీల్లో భాగంగా ఒక ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లాడు. పాఠశాలకు నిత్యం 10 నుంచి 15 మంది విద్యార్థులు వస్తునట్లు తెలిపారు. ఐదవ తరగతిలో ఒకరు, నాలుగోతరగతిలో ముగ్గురు, మూడో తరగతిలో ముగ్గురు, రెండో తరగతిలో ఆరుగురు, ఒకటో తరగతిలో ఎవరు చేరలేదు. ప్రభుత్వం మాత్రం రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నా... గ్రామీణ పాఠశాల పరిస్థితి మెరుగు పడటం లేదు.

– న్యూస్‌టుడే, ఆస్పరి

దారంతా మురుగు.. పడేదెలా అడుగు

మండలంలోని ములుగుందం గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రహదారుల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు చేరి వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులు, కాల్వలు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆస్పరి

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవచ్చని న్యాయవాదులు సి.ఆనంద్, బి.నెట్టేకంటయ్య, లోకేశ్‌కుమార్, వీరేశ్, రామాంజనేయులు పేర్కొన్నారు. మధ్యవర్తిత్వ వారోత్సవాల్లో భాగంగా ఆదోని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ సుధా ఆదేశాల మేరకు శనివారం ఆదోని కోర్టులో అవగాహన సదస్సు నిర్వహించారు. కేసులు త్వరితగతిన పరిష్కారానికి మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

బంగారు ఆభరణాల చోరీ

చిన్నహుల్తి(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: బీరువాను పగలగొట్టి దుండగులు బంగారాన్ని అపహరించిన ఘటన మండలంలోని చిన్నహుల్తిలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన రాజశేఖర్, సువర్ణ దంపతులు శనివారం పొలం పనులకు వెళ్లారు. ఆ సమయంలో దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బిరువాలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. పొలం నుంచి ఇంటికొచ్చిన అనంతరం వారు బీరువా తెరిచి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న సీఐ జయన్న ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపడతామని చెప్పారు.

ఘటనపై ఆరా తీస్తున్న సీఐ జయన్న

మద్దికెరలో అన్ని రైళ్లను నిలపాలని వినతి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని మద్దికెర రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని రైళ్లను నిలిపాలని భాజపా అనుబంధ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, సీనియర్ నాయకుడు న్యాయవాది చంద్రశేఖర్ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. గుంతకల్లు రైల్వే డీఆర్ఎం క్లబ్‌లో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రిని కలిసి రైళ్ల నిలుపుదలపై వినతి పత్రం అందజేశారు. గతంలో మద్దికెరలో 14 రైళ్లు నిలిచేవని... కోవిడ్ సమయంలో పలు రైళ్లు రద్దు కాగా, ప్రస్తుతం కేవలం 6 రైళ్లు మాత్రమే ఆగుతున్నాయన్నారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆస్పరి, న్యూస్‌టుడే : స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు జేఆర్‌జే కల్యాణ మండపంలో అప్పటి ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు మాధవస్వామి, ఉపాధ్యాయులు మాబుసుభాని, వెంటరమణ, రమణ, మాణిక్యమ్మ, శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. విద్య బోధించిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు ఎప్పటికి రుణపడి ఉంటామని విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.కోట్లు ఖర్చు చేశారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

◆ నిధుల లేమితో నిలిచిపోయిన గ్రామ సచివాలయాలు

తుగ్గలి మండలం చెన్నపల్లిలో అసంపూర్తిగా.సచివాలయ భవనం

పత్తికొండ గ్రామీణం, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి, న్యూస్‌టుడే : వైకాపా హయాంలో అవసరం లేకున్నా రూ. కోట్లు వెచ్చించి గ్రామ సచివాలయాలు నిర్మించారు. ఒక్కో భవనానికి రూ. 35-40 లక్షలు ఖర్చు చేశారు. వాటిలో కొన్ని పూర్తి కాకపోయినా ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యేలు హడావుడిగా ప్రారంభించారు. ఆ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన పక్కన పెట్టి అప్పటికప్పుడు రంగులు వేసి ప్రారంభానికి సిద్ధం చేశారు. అందులో కొన్ని ఇప్పటికీ పూర్తికాలేదు. పూర్తయిన భవనాల్లో తక్షణమే సేవలు అందేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

పత్తికొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గ్రామ సచివాలయ భవనాలు కొన్ని పూర్తయి ప్రారంభించినా సౌకర్యాల కొరతతో తలుపులు తెరుచుకోవటంలేదు. మండల పరిధిలోని పుచ్చకాయలమడ, కోతిరాళ్లలో, చందోలిలోని సచివాలయ నిర్మాణాలు, మద్దికెర మండలంలోని హంప, తుగ్గలి మండలంలోని చెన్నంపల్లి, కృష్ణగిరి మండలంలో కంబాలపాడు, చిట్యాల, కటారుకొండ, లక్కసాగరం, వెల్దుర్తిలో 3వ సచివాలయం, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లోని సచివాలయాలు 60-90 శాతం పూర్తయ్యాయి. కానీ మౌలిక సదుపాయాలు లేక నిరుపయోగంగా మారాయి. ఆయా గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో వాటిని ప్రభుత్వానికి అప్పగించలేదు. ఆ భవనాలు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవటం లేదు. కొన్ని గ్రామాల శివారు ప్రాంతాల్లో ఉన్నాయి. సచివాలయానికి వెళ్లేదారుల్లో ముళ్లకంపలు పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. దాంతో ఆ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాలు

మండలం	మంజూరైనవి	పూర్తయినవి	పూర్తికానివి
పత్తికొండ	18	15	3
తుగ్గలి	18	16	2
మద్దికెర	9	8	1
కృష్ణగిరి	14	10	4
వెల్దుర్తి	17	11	5

మిగతా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం

-వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఏఈ, పత్తికొండ.

ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. కోతిరాళ్ల గ్రామ సచివాలయం పనులు నూరు శాతం పూర్తయినా గుత్తేదారులకు బిల్లులు అందకపోవటంతో వాటిని ప్రారంభించలేకపోయాం. మిగతా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కేంద్ర ఉక్కు కర్మాగార శాఖ మంత్రి శ్రీనివాసవర్మను భాజపా మండల నాయకులు శాంతి, చిన్నబాబు, మద్దమ్మ, ఆనంద్‌బాబులు శనివారం కలిశారు. అమకతాడు టోల్ ప్లాజా సమీపంలో ఆయనను కలిసి శివాజి ప్రతిమను అందించారు.

పత్తికొండ గ్రామీణం: భాజపా కర్నూలు నగర యువ నాయకుడు మధుగౌడ్‌పై దాడికి బాధ్యుడైన కానిస్టేబుల్ రఫిక్‌పై చర్యలు తీసుకోవాలని పార్టీ నియోజకవర్గ కో-కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు, మండల కన్వీనర్ నరేశ్ డిమాండ్ చేశారు.

వెల్దుర్తి: సీపీఐ మండల కార్యదర్శిగా కృష్ణ మూడోసారి ఎంపికయ్యారు. పత్తికొండలో జరిగిన మహాసభలో జిల్లా కమిటీ నాయకులు ఆయన్ను ఎంపిక చేశారు.

మద్దికెర: సీపీఐ మండల కార్యదర్శిగా అగ్రహారం గ్రామానికి చెందిన నాగరాజు రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పత్తికొండలో శనివారం జరిగిన మహాసభల్లో ఆయన్ను ఎన్నుకున్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఐకేపీ వెలుగు కార్యాలయంపై జాతీయ జెండా చిరిగి ఉండటంపై విమర్శలొస్తున్నాయి. ఆరు నెలలుగా రంగు మారి చిరిగి ఉన్నా అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆలూరు: ఆలూరు విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు బసవన్న గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా శంభులింగయ్యస్వామి, ఉపాధ్యక్షులుగా పురుషోత్తమ్, నాగేష్ తదితరులను ఎన్నుకున్నారు.

ఆదోని నేరవార్తలు: మండలంలోని నాగనాథనహళ్లి గ్రామ సమీపంలో జూద శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి 8 మంది జూదరులను శనివారం రాత్రి అరెస్టు చేశారు. వారి నుంచి రూ.16 వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇస్వీ ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు.

GENERAL NOTICE

My Client Mr.Padegal Murlidhar Son of Late Padegal Girappa Setty, Resident of House No.21/134/10, S.K.D.Colony, 1st Road, Adoni-518301, Kurnool District, A.P. has lost the Original Document bearing Number 2526/1997 dated 17.09.1997 and Document bearing Number 1477/1990 dated 24.04.1990 pertaining to a factory situated on Adoni-Sirguppa Road, Adoni, Kurnool District, A.P. on 10.05.2025. A Police complaint has been preferred and the Inspector of Police No 1 Town Police Station, Adoni is pleased to issue a Certificate about not tracing the same.

My Client States that he has not mortgaged, he has not created third-party rights over the said documents as such of those persons who ever traces the same, may return the same to my client or to me.

Sd/- A.MD.LATEEF AHMED
Advocate, Adoni
Cell: 98856 54050.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

పార్టీ పెద్దల దృష్టికి నియోజకవర్గ సమస్యలు

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులును సత్కరిస్తున్న మంత్రాలయం నాయకులు

మంత్రాలయం, కౌతాళం, న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గ సమస్యలను తెదేపా నాయకులు పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడిని శనివారం వారి నివాసంలో కలిశారు. నాలుగు మండలాల తెదేపా నాయకులు అయిన చెన్నబసప్ప దణి, కొట్రేశ్ గౌడు, భరద్వాజ్ శెట్టి, మాధవరం అమర్నాథ్ రెడ్డి, నాడిగినేని మహాదేవ, సల్మాన్ రాజు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని వారు తెలియజేసినట్లు నేతలు తెలిపారు.

అందుబాటులో అదనపు యూరియా

కోడుమూరు గ్రామీణం: యూరియా, ఎరువులు అవసరానికి మించి నిల్వలున్నట్లు మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ తెలిపారు. పట్టణంలోని డీసీఎంఎస్‌కు 40టన్నులు, ఆర్ఎస్‌కే 13 టన్నులు శనివారం చేరాయన్నారు. అనుగొండ, ముడుమలగుర్తికి 300 సంచుల చొప్పున చేరిందన్నారు. కోడుమూరు, ప్యాలకుర్తికి అదనంగా 300 బస్తాలు అందుబాటులో ఉందన్నారు. కాంప్లెక్స్ ఎరువులు సైతం ఉన్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం: 80085 73794
కోసిగి: 9550434095

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పుందుకూర కట్ట దగ్గర మాధవస్వామి ఆలయం ఎదుట మురుగు కాలువ నాలుగు అడుగుల వరకు పూడిక పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. **- వీరేష్, కోడుమూరు.**

✔: పారిశుద్ధ్య కార్మికులతో మురుగు తీయిస్తాం. **- వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి.**

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: సంగాల గ్రామ పునరావాస కాలనీలో నిరుపయోగంగా ఉన్న రక్షిత మంచినీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా చేసి వినియోగంలోకి తీసుకురండి. **- హరి, సంగాల**

✔: నీటి సరఫరా చేసి వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తాం. **- గోనెనాయక్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్**

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పడఖానా వీధి, సింగన గేరి కాలనీల్లో మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయింది. శుభ్రం చేయాలి. **- వీరేష్, స్థానికుడు**

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. **-రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

?:ఎస్సీ కాలనీ, తూర్పు బీసీ కాలనీల్లో ఉన్న చెత్త డబ్బాల్లో వేసిన చెత్తను తీసుకెళ్లాలి. **-మద్దిలేటి, స్థానికుడు**

✔:పలు కాలనీల్లో ఉన్న చెత్త డబ్బాల్లోని చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటాం. **- రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ముడుమాల-కొత్తకోట రహదారి ఈర్లదిన్నె గ్రామం వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. కనీసం సూచిక బోర్డులు లేకపోవడంతో కొత్తగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. **-సోమన్న, ఈర్లదిన్నె.**

✔:ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సూచిక బోర్డు ఏర్పాటు చేయిస్తాం. **- రాణెమ్మ, ఎంపీడీవో.**

గూడూరు, న్యూస్‌టుడే: ?:ఒకటో వార్డులో వరద కాలువ అంచులకు కంప చెట్లు పెరిగాయి. దోమలు ఎక్కువగా ఉన్నాయి. ఆరుబయట నిలువలేకపోతున్నాం. **- చంద్రన్న, గూడూరు.**

✔: శానిటరీ పర్యవేక్షకులకు సూచించి సమస్యను పరిష్కరిస్తాం. **- రమేష్‌బాబు, కమిషనర్.**

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ?:పట్టణంలోని న్యూ ఇందిరానగర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర కుళాయి పైపులైన్ పగిలిపోయి రెండు నెలలైంది. నీరు వృథాగా ప్రవహిస్తూ రహదారి చిత్తడిగా మారింది. **-నాగరాజు, కాలనీవాసి**

✔: పరిశీలించి పైపులైన్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- శరత్‌చంద్ర, ఏఈ**

?: జంతువుల వ్యర్థాలు, ఇతర వాటిని ఇళ్ల దగ్గర పారేస్తున్నారు. దీంతో కుక్కలు గుంపులుగా చేరి ఇబ్బంది కలిగిస్తున్నాయి. దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. **-రమేశ్, పెద్దకమేలా ప్రాంతం**

✔: వ్యర్థాలను వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పేదల పాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు

బురాన్‌దొడ్డిలో కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బి.దస్తగిరి

బురాన్‌దొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: పేదల పాలిట పెన్నిధిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిచారని కోడుమూరు ఎమ్మెల్యే బి.దస్తగిరి అన్నారు. మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామంలో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వీధుల్లో సీసీ రహదారులు నిర్మించాలని కోరగా.. తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సి.బెళగల్ చెరువులో ఎప్పుడూ నీరు ఉండేలా.. శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీటీసీ సభ్యుడు వీరన్నగౌడు ఎమ్మెల్యే బి.దస్తగిరిని కోరారు. సాగు నీరు మళ్లించి చెరువు నింపితే 250 మత్స్య కార్మికుల కుటుంబాలు చేపల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతారని తెలిపారు. చుట్టుపక్కల 10 గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి ఖరీఫ్, రబీ పంటలకు పుష్కలంగా నీరందుతుందని చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. జలవనరుల శాఖ ఎస్ఈతో చరవాణిలో మాట్లాడి.. చెరువుకు పులకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు మళ్లించాలని కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనరు బి.చంద్రశేఖర్, మండల నాయకులు వీరన్నగౌడు రామ్మోహన్‌రెడ్డి, ధనుంజయ, అమర్, భీమన్న, వెంకటేశ్వర్లు, సర్పంచి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదకరంగా మారి

◆ విస్తరణ చేపట్టక తీవ్ర ఇబ్బందులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఆ దారిపై రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ దశబ్దాలుగా విస్తరణకు నోచుకోవడం లేదు. ప్రధాన రహదారిపై కొత్త, పాత బస్టాండ్లు ఉండటంతో మరీ ఇరుకుగా మారింది. పలుమార్లు విస్తరణకు ప్రతిపాదనలు పంపించినా ప్రయోజనం లేకుండా పోయింది. పట్టణంలో విస్తరణ పనులు చేపడతామంటూ గత ప్రభుత్వం హామీ ఇచ్చి వదిలేసింది. కుడా ఆధ్వర్యంలో కనీసం గూడూరు కూడలి నుంచి వై కూడలి వరకు విస్తరణ చేస్తామంటూ కొలతలు వేసి ఊదరగొట్టారు. పనులు చేపట్టకపోవడంతో పట్టణంలోని కర్నూలు, బళ్లారి ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది.

యమపాశంలా 3 కిలోమీటర్లు

నియోజకవర్గమైన కోడుమూరు పట్టణంలోని ప్రధాన రహదారి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక పోవడంతో వాహనచోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. పట్టణ కేంద్రానికి నిత్యం కృష్ణగిరి, గోనెగండ్ల, దేవనకొండ మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు అవసరాల కోసం వస్తుంటారు. పట్టణ జనాభా దాదాపు 40 వేలు ఉంటుంది. ప్రధాన రహదారి విస్తరించకపోవటంతో జనం, వాహన చోదకులు అనేక అవస్థలు పడుతున్నారు. ఆర్అండ్‌బీ ప్రధాన దారిని ఆక్రమించుకుంటూ నిర్మాణాలు చేపట్టారు. దాంతో పాదచారులు తారు రహదారిపైనే నడక సాగిస్తున్నారు. పాత, కొత్త బస్టాండ్ మీదుగా దాదాపు 300 బస్సు సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రహదారి దాటుతున్నారు. కర్నూలు, బళ్లారి ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలతో పాటు ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, హైదరాబాద్‌కు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మొండికట్టలవాగు వంతెన నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు, వై కూడలి నుంచి వర్క్కారు కొత్త ఎస్సీ కాలనీ వరకు అనేక ప్రమాదాలు జరగటంతో పలువురు ప్రాణాలు పోగొట్టుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫుట్‌పాత్ వేసి పట్టణంలో నాలుగు వరుసలుగా రహదారిని విస్తరించాలని కుడా ఆధ్వర్యంలో సర్వే చేసి ఏ మాత్రం పట్టించుకోలేదు.

ప్రధాన రహదారిపై పాత బస్టాండ్‌లో ప్రమాదకరంగా వెళ్తున్న వాహనాలు

కళ్లముందే ప్రమాదాలు చూస్తున్నాం

వెంకటేశ్వర్లు, కోడుమూరు

పట్టణంలోని కర్నూలు, బళ్లారి ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకల సమయంలో కళ్ల ముందే ప్రమాదాలు చూస్తున్నాం. ఇరుకుగా ఉండటంతో దారి దాటేందుకు ఇబ్బందులు పడుతున్నాం. దుకాణంలో పని చేస్తుండటంతో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నాం. ఏళ్లుగా కొలతలు తీసుకోవడమే తప్ప విస్తరణ పనులు చేయటం లేదు.

మంజూరు కాగానే అభివృద్ధి చేస్తాం

రవిచంద్ర, డీఈఈ, ఆర్అండ్‌బీ

పట్టణంలో దాదాపు కిలోమీటరు మేర విస్తరణ చేపట్టేందుకు రూ.3కోట్లతో ప్రతిపాదనలు పంపితే వెనక్కివచ్చాయి. ఇటీవలే ప్రధాన రహదారికి సంబంధించి ఎన్‌హెచ్ వారు కర్నూలు నుంచి ఆలూరు వరకు నాలుగు వరుసల విస్తరణకు ప్రతిపాదనలు పంపారు. మంజూరైన వెంటనే పనులు మొదలవుతాయి. దాంతో పట్టణంలోని ప్రధాన రహదారిని అభివృద్ధి చేస్తాం.

మృత్తికా బృందావనానికి పాద పూజ చేస్తున్న అర్చకుడు శ్రీకాంత్ ఆచార్

మృత్తికా బృందావనానికి పాదపూజ

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠంలో శనివారం మృత్తికా బృందావనానికి పాదపూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్న అనంతరం పాదపూజలో పాల్గొన్నారు. అర్చకుడు శ్రీకాంత్ ఆచార్ పాదపూజ అనంతరం భక్తులను ఆశీర్వదించారు. బెంగళూరుకు చెందిన కౌశల్ కావలే అనే భక్తుడు శ్రీమఠం అన్నదాన సేవకు రూ.2 లక్షలు విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు తెలిపారు.

కొల్హాపూర్ ఆలయంలో పీఠాధిపతి

మహాలక్ష్మీ ఆలయంలో పీఠాధిపతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మహారాష్ట్రలోని శ్రీక్షేత్రం కొల్హాపూర్ మహాలక్ష్మీ ఆలయం చేరుకున్నారు. పీఠాధిపతికి అర్చకులు, భక్తులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం కొల్హాపూర్‌లో శ్రీరామ, సీత, లక్ష్మణ, మృత్తికా బృందావనం పునఃప్రతిష్ఠాపన చేశారు.

తిమ్మపురం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఆధ్యాత్మికం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణం శివారులోని తిమ్మపురం చెరువు దగ్గర వెలసిన ఆంజనేయస్వామికి పట్టణ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా తొలి ఏకాదశి పురస్కరించుకుని తొలి శనివారం రోజున ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. గూడూరు పట్టణం, తిమ్మపురం చెరువు కింద సాగు చేసే రైతులందరూ వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని స్వామికి నైవేద్యం సమర్పించారు. సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల నుంచి ఎద్దుల బండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

ఎద్దుల బండ్లపై ఊరేగింపుగా వెళ్తున్న రైతులు

కోన వెంకటేశ్వర స్వామికి అభిషేకం

కృష్ణదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పూజారి హితుడు ఎర్రప్ప ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అభిషేకంతో పాటు తమలపాకులు, పూలతో అలంకరించారు. కోడుమూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భక్తులు కొండపైకి చేరుకొని స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయం కమిటి సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు వినతి పత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కారుణ్య నియామకాలు చేపట్టాలి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పని చేస్తూ 13మంది పారిశుద్ధ్య కార్మికులు మరణించారని, కారుణ్య నియామకాలు చేపట్టి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను పత్తికొండలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లప్ప తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రామకృష్ణ స్పందించి జిల్లా కలెక్టరుతో మాట్లాడారన్నారు. కొత్తగా చేర్చుకునే కార్మికుల్లో.. ఈ 13 మందిని తీసుకుంటామని కలెక్టర్ చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో రంగన్న, రాజు, భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

'స్మార్టు విద్యుత్తు మీటర్లతో బిల్లు మోత'

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్మార్టు మీటర్ల బిగింపుతో బిల్లుల భారం పెరిగి గుదిబండగా మారుతోందని, వీటిని ప్రజలు అడ్డుకోవాలని సీపీఎం కార్యదర్శి గోవిందు, పట్టణ నాయకుడు రాముడు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో స్మార్టు మీటర్లపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే కార్యాలయాలు, దుకాణాలు, వ్యాపార సంస్థలకు గుట్టుగా స్మార్టు మీటర్లు బిగించారని అన్నారు. మోసపూరిత మాటలు చెప్పి బెదిరించి ఇళ్లకు స్మార్టు మీటర్లు ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని, దీన్ని ప్రజలు అడ్డుకోవాలన్నారు. రీఛార్జి అయిపోయిన వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందన్నారు. ఎన్నికల ముందు విద్యుత్తు ఛార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం స్మార్టు మీటర్లతో ఛార్జీలు పెంచేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. నాయకులు కృష్ణ, అబ్దుల్లా, లక్ష్మన్న, పరమేశ్, చంద్రుడు,బాషా, లక్ష్మన్న, కాళప్ప పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూస్తాం

నందవరం, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని తెదేపా నాయకులు గాజుల గోపాల్, కాశీంవలి, మాధవరావు దేశాయ్, ముగతి ఈరన్న గౌడ్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన నందవరం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులకు రాయితీపై యూరియా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మండలంలోని ప్రతి రైతుకు మూడు బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు చెప్పారు. నందవరం సహకార సంఘంలో యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా కేంద్రం నుంచి తెప్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ-పోస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సీఈవో సుదర్శన్, సిబ్బంది వీరేష్, ప్రతాప్, వేణుగోపాల్, చిన్నరాముడు, నారాయణరెడ్డి, భార్గవ్ యాదవ్, ఎల్లప్ప, వీరేష్, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

నందవరంలో రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న తెదేపా సీనియర్ నాయకులు

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

గోనెగండ్ల,న్యూస్‌టుడే: గోనెగండ్లలోని ప్రభుత్వ వైద్యశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదోని దాతల సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టరు ఆర్కే హేమంత్‌కుమార్ ఈ కార్యక్రమం చేపట్టారు. కంటి వైద్య పరీక్షల కోసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో రోగులు వచ్చారు. డాక్టరు హేమంత్‌కుమార్ వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 46 మంది రోగులను కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వీరందరికీ ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్కే కంటి వైద్యశాలలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, కార్యదర్శి సుధాకరరావు, నటరాజరెడ్డి, మాచాని నాగరాజు,బీరప్ప, కేశవరెడ్డి, మాచాని వెంకటేష్‌రాజు, రవి, శంకర్, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

పూడిక తరలింపు

స్పందనకు వందనం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో గత రెండు రోజుల నుంచి మురుగు కాల్వల్లో తీసిన పూడికను ట్రాక్టర్ల ద్వారా కూలీలు ఊరి బయటకు తరలించారు. ఇటీవల 'ఈనాడు' పత్రికలో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో ప్రచురించిన కథనానికి గ్రామ సర్పంచి ఇస్మాయిల్ స్పందించారు. కూలీల ద్వారా గ్రామంలోని మురుగు కాల్వల్లో నిండిన పూడిక తొలగించారు. గ్రామస్థులు సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు.

సమాన హక్కులు కల్పించాలి

కౌతాళం, న్యూస్‌టుడే: నాయిబ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్‌ను శనివారం కర్నూలులో కౌతాళం మండల నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కలసి సత్కరించారు. వారు మాట్లాడుతూ రుణ సదుపాయాలు, దేవస్థానంలో, రాజకీయంలో సమాన హక్కులు కావాలని కోరారు. డైరెక్టర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిందని, దేవస్థానాల్లో పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను, త్వరలో ఆదరణ పథకం-3 ద్వారా పనిముట్లు, రాయితీ సౌకర్యం కల్పిస్తుందన్నారు. శివరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించారు.. మరమ్మతులు మరిచారు

మండలంలోని బురాన్‌దొడ్డి నుంచి బ్యాతోళి వరకు బీటీ రహదారి కంకరతేలి గోతులతో అధ్వానంగా తయారైంది. ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సి.బెళగల్ నుంచి బురాన్‌దొడ్డి గ్రామం వరకు ఏళ్ల క్రితం బీటీ రోడ్డును నిర్మిచారు. ఈ మార్గం మరమ్మతులకు నోచుకోక వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలైన సందర్భాలున్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని సి.బెళగల్, బురాన్‌దొడ్డి, కృష్ణదొడ్డి, బ్యాతోళి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, బురాన్‌దొడ్డి (సి.బెళగల్)**

ఇళ్ల మధ్యలో నియంత్రిక

పట్టణంలోని లక్ష్మీపేటలో రహదారి పక్కన ఇళ్ల మధ్య విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేశారు. దీని చుట్టూ రక్షణ గోడ కూడా లేదు. నియంత్రిక దిమ్మె కిందికి ఉండటం, తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. పాదచారులు ఏమరుపాటుగా వెళ్తూ తీగలు తాకితే ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. నియంత్రికను మార్చాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

దారి పక్కన పొంచి ఉన్న ప్రమాదం

పట్టణంలోని చిన్న బోయ గేరికి వెళ్లే రహదారిలో రోడ్డు పక్కనే పెద్ద రాళ్లు, చెత్తాచెదారం వేయడంతో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం నుంచి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

ఆరుబయట వంట.. ఇబ్బందులేనంట..

మండలంలోని ఇనగండ్ల ఉన్నత, ప్రాథమిక పాఠశాల భవనాల్లో వంట గది లేకపోవడంతో ఆరుబయట రహదారి పక్కనే కట్టెల పొయ్యిపై వంటలు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. పొగతో పాఠశాల గోడలు మసిబారి పోతున్నాయి. గత వైకాపా ప్రభుత్వం నాడు నేడు కింద గ్రామానికి కిలోమీటరు దూరంలో పాఠశాల స్థలాన్ని ఎంపిక చేసింది. 6 భవనాల నిర్మాణాలు కేవలం పునాదులకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం తాత్కాలిక పాఠశాల ఆవరణలో ఆరుబయట వంట ఏజెన్సీలు ఇబ్బందికర పరిస్థితుల్లో భోజనం తయారు చేస్తున్నారు. త్వరగా నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, ఇనగండ్ల (సి.బెళగల్)**

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోటేకల్ వద్ద దయాల్బాగ్ రాధాస్వామి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హోమియో వైద్యుడు భాస్కర్‌రెడ్డి 364 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. శిబిరానికి ఆదోని డివిజన్‌లోని పలు గ్రామాల నుంచి వచ్చారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో రహదారి అధ్వానంగా ఉందని, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లాలని మండల భాజపా నాయకులు ఎంపీడీవో రాణెమ్మకు శనివారం వినతి పత్రం అందించారు. కోడుమూరు నియోజకవర్గ కోకన్వీనరు వేల్పుల గోపాల్, మండల మాజీ అధ్యక్షుడు చిన్నదేవన్న, ఉపాధ్యక్షుడు రత్నం, ప్రధానకార్యదర్శి మద్దిలేటి పాల్గొన్నారు.

కల్లుకుంట(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో సోమ, మంగళవారాల్లో నిర్వహించే కొడి పీర్ల పండగ రోజున ఎవరైనా గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఏఎస్ఐ శివరాములు హెచ్చరించారు. గ్రామ పెద్దలను శనివారం పోలీస్‌స్టేషన్‌కు రప్పించి సూచనలు చేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీగోరంట్ల మాధవస్వామి క్షేత్రంలో ఆగమ శాస్త్రోక్తంగా పూజలు చేశారు. స్వామిని పట్టువస్త్రాలతో, పూల మాలలతో అలంకరించి హారతులు పట్టారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కష్టాలను తొలగించే దైవం శ్రీగిడ్డాంజనేయస్వామిని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. స్వామికి అభిషేకాలు, పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు రైతులు పంటల బీమా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత శనివారం తెలిపారు. బీమా చేసుకునేందుకు ఈనెల 15వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. పత్తి పంట ఎకరాకు రూ.2000, వేరుసెనగ రూ. 560, వరి రూ.80, ఎండుమిరప రూ. 360, ఉల్లి రూ.90 ప్రకారం చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

సి.బెళగల్ ,న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండల నాయకుడు భీమన్న అన్నారు. సి.బెళగల్‌లో శనివారం ఎస్సీ కాలనీలో ఇంటింటా పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదన్న ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణంలోని ఈ నెల 17వ తేదీన సాయి డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న అర్హులని తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రచార గోడపత్రికలను శనివారం విడుదల చేశారు.

అన్నదాతల అర్హుల జాబితా సిద్ధం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రైతుల సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. అర్హులైన వారందరికీ పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. పథకంలో అర్హులుగా ఉన్నామా..? లేదా అనేది రైతుసేవా కేంద్రం వద్ద ఆధార్ నంబరు సాయంతో వివరాలు తెలుసుకునేందుకు వెసులుబాటు కల్పించింది.

గతంలో కంటే.. ఎక్కువ మందికి..

గత ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పథకం ద్వారా రూ.13500 పెట్టుబడి సాయం అందించారు. వాటిలో పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు అందించగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ.7500 ఇచ్చేది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20 వేల సాయాన్ని పెంచింది. గత ప్రభుత్వం కన్నా పెట్టుబడి సాయం పెంచడంతో చిన్న సన్నకారు రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పథకానికి అర్హత సాధించని రైతులు ఆయా గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులకు అర్జీలు అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా భూములు కొనుగోలు చేసుకున్న రైతుల వివరాలు నమోదై ఉండేవి కావు. 2019 వెబ్‌ల్యాండ్ ప్రకారమే గతంలో రైతులకు పెట్టుబడి సాయం అందించారు. దీంతో వేలాది మంది రైతులు ఇబ్బందులు పడేవారు.

మండలం	మొత్తం రైతులు	అర్హులు
ఎమ్మిగనూరు	22,151	12,918
గోనెగండ్ల	19,870	11,999
నందవరం	21565	12,224

● ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాల్లో 37,141 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా ఎంపికయ్యారు. వీరందరికీ మొదటి విడతగా రూ.7వేలు జమ చేయనుంది. అర్హులైన వారు ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేశారు. ఇప్పటి వరకు సొంత భూములు కలిగి వెబ్‌ల్యాండ్ ప్రకారమే అన్నదాత సుఖీభవ పథకం ఇస్తున్నారు. కౌలు కార్డులు కలిగిన వారికి ఈ పథకం వర్తింపజేయాలన్న ప్రతిపాదనను పరిశీలించి కేంద్రానికి నివేదికలు ఇచ్చింది. కేంద్రం ఆమోదం వచ్చిన వెంటనే వారికి కూడా ఈ పథకాన్ని పెంచనున్నారు.

కల్లాల్లో పని చేసుకొంటున్న అన్నదాతలు (పాతచిత్రం)

లబ్ధిదారుల ఖాతాల్లో జమ

- మహ్మద్‌ఖాద్రి, ఏడీఏ, ఎమ్మిగనూరు

అన్నదాత సుఖీభవ పథకం కింద గ్రామాల వారీగా అర్హుల జాబితాలను సిద్ధం చేశాం. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా మొదటి విడత కింద పెట్టుబడి సాయం జమ అవుతుంది. రైతులు ఆధార్ కార్డుతో రైతుసేవా కేంద్రానికి వెళ్తే అర్హత వివరాలు తెలుసుకోవచ్చు. అర్హత సాధించని రైతుల అర్జీలను స్వీకరిస్తున్నాం. ఇవన్నీ పూర్తి చేస్తే లబ్ధిదారులు పెరుగుతారు.

భవన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు ఖాజా పాషా అన్నారు. శనివారం పెద్దపార్యలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు పనికి తగ్గ వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో సంక్షేమ బోర్డుకు రూ.కోట్ల నిధులు కేటాయించినా.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వినియోగించకుండా ఇతర కార్యక్రమాలకు మళ్లించారని విమర్శించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల కమిటీ కన్వీనర్‌గా మహమ్మద్‌హుసేన్, కోకన్వీనర్‌గా విజయ్‌కుమార్‌ను 11మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, రాముడు, ఖాజా హుసేన్, ఇస్మాయిల్, నాగరాజు, ఖాదర్ వలి, ఈరన్న, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఖాజా పాషా

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మధ్యంతర భృతి ప్రకటించాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఎన్వీ కృష్ణారెడ్డి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్వీ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ, డీఏ బకాయిలను చెల్లించాలన్నారు. పదోన్నతి బదిలీల్లో భాగంగా నూతన పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం అవుతాయని ఆబ్కారీశాఖ పర్యవేక్షణాధికారి సుధీర్‌బాబు పేర్కొన్నారు. మద్య నిషేధ, ఆబ్కారీశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ధర్మపేటలో మద్యపానం, మత్తు పదార్థాల వ్యసన విముక్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐలు రాజేంద్రప్రసాద్, చంద్రహాస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ?: రాజీవ్‌నగర్, వాసవీనగర్‌లలోని మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. **- కిరణ్, స్థానికుడు**

?: ముజఫర్‌నగర్‌లో దోమల బెడద ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. **- మహేశ్, స్థానికుడు**

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణ చర్యలు చేపడతాం. **- నగరపాలక అధికారులు**

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సత్వరం పరిష్కరించుకునే అవకాశం ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం వారోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం

మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమంలో న్యాయవాదులు

స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, మధ్యవర్తులు రాయపాటి శ్రీనివాసులు, ప్రసాద్‌లు మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించారు. సమావేశంలో న్యాయవాది ప్రేమ్‌కుమార్, శిక్షణ న్యాయవాదులు బాలాజీ, సుమలత, వినోద్‌కుమార్, పారా లీగల్ వాలంటీరు మధుసూదన్ పాల్గొన్నారు.

‘ఆరోపణలు అవాస్తవం’

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు పేర్కొన్నారు. సి.క్యాంపులోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాలకవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి మక్బుల్, సహాయ కార్యదర్శి ఇబ్రహీం, ఉపాధ్యక్షులు వెంకోబ, గౌస్, దాదాబాషా పాల్గొన్నారు.

ప్రమాదాలకు దగ్గరిదారి.. ప్రాణాలు హరీ

• సంతోష్‌నగర్‌లో తరచూ పాదచారుల మృత్యువాత
• అండర్‌పాస్ నిర్మించాలని ప్రజల విన్నపం

నగర పరిధిలోని సంతోష్‌నగర్ వద్ద 44వ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు దాటే క్రమంలో పాదచారులు ప్రాణాలు కోల్పోతున్నారు. జాతీయ రహదారికి ఒకవైపు సంతోష్‌నగర్, విజయలక్ష్మీనగర్, గీతాముఖర్జీనగర్ ఇతర కాలనీలు ఉండగా.. మరోవైపు బాలాజీనగర్, స్టాంటన్‌పురం ఇతర కాలనీలు ఉన్నాయి. వీటి పరిధిలో 60 వేల మందికిపైగా ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అత్యధికులు కార్మికులు, పేదలు కావడంతో ఉపాధి నిమిత్తం నిత్యం హైవే దాటి నగరంలోకి వచ్చి వెళ్తుంటారు. రోజూ వేలాది మంది పాదచారులు ఇక్కడ రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చే వాహనాలు ఢీకొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఏటా పదిమందికిపైగా మృతి చెందుతుండగా.. వందలాది మంది గాయపడుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

సంతోష్‌నగర్ కూడలిలో జాతీయ రహదారి దాటుతున్న వ్యక్తి

రోడ్డు దాటే మార్గం చూపండి

• గతంలో సంతోష్‌నగర్, బాలాజీ నగర్ కాలనీలకు మధ్య హైవేలో కూడలి ఉండేది. వాహనచోదకులు, పాదచారులు ఆ కూడలి మీదుగా హైవే దాటేవారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరిగేవి. దీంతో అధికారులు కూడలిని మూసివేశారు.

• కూడలి మూసివేశాక సంతోష్‌నగర్ వాసులు బాలాజీ నగర్ వైపు వెళ్లాలన్నా.. అటువైపు వారు ఇటువైపు రావాలన్నా ఈద్గా వద్ద నిర్మించిన ఉపరితల వంతెన కింద ఉన్న మార్గం ద్వారా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. పాదచారులు అంతదూరం వెళ్లలేక గతంలో కూడలి ఉన్న ప్రాంతంలోనే రోడ్డు దాటుతున్నారు.

• సంతోష్‌నగర్ కూడలి వద్ద పాదచారుల కోసం అండర్‌పాస్ నిర్మించాల్సిన అవశ్యకత ఉంది. దీంతో పాదచారులు సురక్షితంగా హైవే దాటుతారని, ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని సంతోష్‌నగర్, బాలాజీ నగర్ వాసులు కోరుతున్నారు.

నిత్యం భయం భయం

• బాలాజీనగర్ సమీప కొండారెడ్డినగర్‌కు చెందిన నాగరాజు సంతోష్‌నగర్‌వైపు ఉండే ఓ వాహన షోరూంలో రాత్రి కాపలాదారుడిగా పనిచేసేవారు. మూడు రోజుల కిందట రాత్రి సమయంలో భోజనం కోసం హైవే దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృత్యువాతపడ్డారు.

• సంతోష్‌నగర్ వెనుక ఉన్న గీతాముఖర్జీనగర్‌కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ ఇటీవల లోకాయుక్త కార్యాలయం ఎదుట హైవే దాటుతుండగా గుర్తు తెలియని ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయారు.

• గుజరీ దుకాణంలో పనిచేసే మొహ్మద్ బాషా సంతోష్‌నగర్ కూడలిలో హైవే దాటుతుండగా కారు ఢీకొనడంతో మృతి చెందారు.

• గీతాముఖర్జీనగర్‌కు చెందిన స్థిరాస్తి ఏజెంట్ వహీద్ బాలాజీనగర్ వైపు ఉన్న మసీదులో ప్రార్థన పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లేందుకు హైవే దాటుతుండగా కారు ఢీకొట్టడంతో మృత్యుఒడికి చేరారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు

రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం కృషి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని 42వ వార్డు ఇన్‌ఛార్జి తమ్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్‌తో కలిసి సోమిశెట్టి ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, సత్రం రామకృష్ణుడు, వలీ, సురేఖ, విజయ భారతి, షేక్ హనిమున్ని తదితరులు పాల్గొన్నారు.

మన్ను వేశారు.. మిన్నకున్నారు

నగరంలోని మద్దూరు నగర్‌లో చేపట్టిన సీసీ రహదారి పనులు నెలన్నర తర్వాత ఓ కొలిక్కి వచ్చాయి. పనులు పూర్తయిన తరువాత రహదారి క్యూరింగ్ కోసం వేసిన మట్టిని తొలగించకుండా వదిలేశారు. మద్దూరు నగర్‌లోని బాలుర సముదాయం వద్ద ఆ మట్టి కుప్పలుగా పోగైంది. అది బురదగా మారి పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే మట్టిపై వాహనదారులు జారి పడుతున్నారని దుకాణదారులు ఆందోళన చెందుతున్నారు. మట్టిని తొలగించి ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నగరం

మురుగులో గొట్టాలు.. తాగేదెలా నీళ్లు

నగరంలోని చిదంబరావువీధిలోని యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న కాలనీలో మురుగు కాలువల్లోనే తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడిపోయి మురుగు నిల్వ ఉంటోంది. నీటి పైపులు మురుగునీటిలో మునిగిపోయాయి. దీనివల్ల మంచినీరు కలుషితం అవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మురుగు నిల్వతో దోమలబెడద విపరీతమై దుర్వాసన వ్యాపిస్తోందని వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

గౌలిగేరి.. స్వచ్ఛత మరచిరి

నగరంలోని పూల బజార్ సమీపంలో ఉన్న పాత గౌలిగేరిలో ప్రధాన రహదారిపైనే చెత్త వ్యర్థాలు పడేస్తున్నారు. ఇక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరిక బోర్డు రాసినా సరే స్థానికులు సంచులతో తెచ్చి వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది రోజులు తరబడి దానిని తొలగించకపోవడంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోందని స్థానిక దుకాణదారులు వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించి బ్లీచింగ్ పొడి చల్లించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

రహదారి ఛిద్రం.. వాహనదారీ భద్రం

బళ్లారి చౌరస్తా సమీపంలో రహదారి ఛిద్రమైంది. హైదరాబాద్ నుంచి బళ్లారి చౌరస్తా మీదుగా కొత్త బస్టాండుకు వెళ్లే మార్గంలో మలుపు వద్ద రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే దారిలో భారీ గుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు త్వరగా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

మత్తులో వాహనాలు నడిపిన వారిపై కేసులు

వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ మన్సూరుద్దీన్, పోలీసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నగర శివారులోని ఉల్లాల రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రాత్రి 9 గంటల వరకు తనిఖీలు చేసి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ఏడుగురు చోదకులపై కేసులు నమోదు చేశారు. వాహనాలను సీజ్ చేశారు. ఉదయం నుంచి నగరంలో వేర్వేరు కూడళ్లలో సోదాలు నిర్వహించి సరైన పత్రాలు లేని 150 వాహనదారులకు జరిమానా విధించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించిన 650 మందికి జరిమానా విధించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణం శివారులోని తిమ్మపురం చెరువు దగ్గర వెలసిన ఆంజనేయస్వామికి పట్టణ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా తొలి ఏకాదశిని పురస్కరించుకొని తొలి శనివారం రోజున ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. గూడూరు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఈనెల 17న విజయవాడలో మాదిగల విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ ఆవరణలో శనివారం విజయోత్సవ సభకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సూరిబాబు, రాజు, దేవీపుత్ర, రెడ్డిపోగు రాజశేఖర్, విహార్, రామదాస్, మద్దిలేటి తదితర నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. అయిదో శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత పంపుహౌస్, వాహనాల మరమ్మతుల షెడ్డు, గార్గేయపురం డంపింగ్‌యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు.

అధికారులకు సూచనలిస్తున్న నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ

వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్యాధికారి డా. కె.విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కమిషనర్‌కు సన్మానం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న పి.రవీంద్రబాబుకు నగరపాలక అధికారులు శనివారం వీడ్కోలు పలికారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శనివారం ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మేయర్ బీవై రామయ్య, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ, అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ఆయా విభాగా అధికారులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి సైన్స్ తోడ్పాటు

మాట్లాడుతున్న విశ్రాంత ప్రొఫెసర్ దేవరాజుమహారాజు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : సమాజ అభివృద్ధికి సైన్సు ఎంతో తోడ్పడుతుందని విజ్ఞాన చింతన పరిశోధకులు, విశ్రాంత ప్రొఫెసర్ దేవరాజుమహారాజు పేర్కొన్నారు. నగరంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధి ధనుంజయ ఆధ్వర్యంలో విద్యా రంగం-వైజ్ఞానిక దృక్పథం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేశ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ఉర్దూ యూనివర్సిటీ డీన్ అక్బరీకాని, నరసింహ, ప్రసాద్‌రెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాగితం సంచుల వినియోగానికి ప్రాధాన్యం

మహిళా రైతుకు పేపర్ బ్యాగులు అందజేస్తున్న విద్యార్థి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ సంచుల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎ.క్యాంపు మాంటిస్సోరి ఎన్‌సీసీ విద్యార్థులు కోరారు. ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం సందర్భంగా రైతు బజార్‌లోని రైతులకు శనివారం వారు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రైతుబజార్ అధికారి కల్యాణి, పాఠశాల ఎన్‌సీసీ అధికారులు భక్తూర్ బాబా, యామిని తదితరులు పాల్గొన్నారు.

యువశక్తితోనే సమాజంలో మార్పు సాధ్యం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : సమాజంలో మార్పు తేవడంలో యువశక్తి పాత్ర కీలకమని ప్రముఖ వైద్యుడు శంకరశర్మ పేర్కొన్నారు. నగరంలో శనివారం జరిగిన డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యుడు శంకరశర్మ

డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ.. నిరుద్యోగులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని లక్ష్యమని చెప్పిన కూటమి ప్రభుత్వం 3 లక్షల ఉద్యోగాలను ఊడగొట్టిందని విమర్శించారు. నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేశ్, వీరేశ్, హుసేన్‌బాషా, దాసు, సురేశ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కాల్వబుగ్గ ఆలయంలో చోరీ

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వరాలయంలో శనివారం తెల్లవారుజామున హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలు చోరీకి గురైనట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. దొంగలు ఆలయంలోకి చొరబడి ఐదు హుండీలను పగలకొట్టి రూ.30 వేలు నగదును అపహరించారని వెల్లడించారు. ఈవో మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

తైక్వాండోలో తడాఖా

• రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న చిన్నారులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : ఉన్నత చదువులు.. ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు బాటలు వేస్తాయని గుర్తించిన విద్యార్థులు తమకు ఇష్టమైన ఆటలు నేర్చుకుంటున్నారు. ప్రత్యేకంగా శిక్షణ పొందుతూ పట్టుదలతో సాధన చేస్తూ.. విజయ పథంలో దూసుకెళ్తున్నారు. కర్నూలుకు చెందిన కమలేశ్వర్, జ్ఞానేశ్వర్ తైక్వాండోలో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించి కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ కేంద్రంలో ప్రవేశం పొందారు. జాతీయస్థాయి పోటీలే లక్ష్యంగా నిత్యం సాధన చేస్తున్నారు.

బరిలో దిగితే బంగారమే..

నగరంలోని బంగారుపేటకు చెందిన మహేశ్వరి, కౌలుట్లయ్య దంపతుల కుమారుడు బి.కమలేశ్వర్. ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. 2022లో కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ తైక్వాండో పోటీల్లో క్యాడెట్ 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడు. • 2024 ఆగస్టులో నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 పోటీల్లో 48 కిలోల విభాగంలో స్వర్ణం గెలుపొందాడు. • 2025 మే 26న కర్నూలు నగరంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకున్నాడు. • 2023 అక్టోబరులో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించాడు. 2025 జూన్ 9 నుంచి 11వ తేదీ వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం అందుకున్నాడు.

పోటీపడితే పతకమే..

నగరంలోని ముజఫర్‌నగర్‌కు చెందిన చంద్రకళ, ప్రభాకర్ దంపతుల కుమారుడు జ్ఞానేశ్వర్. ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాడు. 2022 కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ సబ్‌జూనియర్ తైక్వాండో పోటీల్లో 44 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడు. • 2024 ఆగస్టులో నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ సబ్‌జూనియర్ జిల్లాస్థాయి అండర్-14 పోటీల్లో స్వర్ణం అందుకున్నాడు. • 2025 మే 26న కర్నూలు నగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో 45 కిలోల విభాగంలో బంగారు పతకం గెలుపొందాడు. • 2023 అక్టోబరులో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. • 2025 జూన్ 9 నుంచి 11వ తేదీ వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం అందుకున్నాడు.

పైపులకు చిల్లులు.. ప్రజలకు చిక్కులు

• మరమ్మతులు పట్టని అధికారులు

పరిశీలన

నెలల తరబడి ‘నడక’యాతన

కల్లూరు అర్బన్ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలో నాలుగైదు నెలలుగా తాగునీటి పైపులైన్లు లీకవుతున్నాయి. నిత్యం పెద్దఎత్తున నీరు ప్రధాన రహదారిపై పారుతూ పిల్లకాలువను తలపిస్తోంది. ఈ కాలనీలో రెండు రోజులకోసారి అరకొరగా నీరు సరఫరా చేస్తున్నారు. లీకేజీల కారణంగా ఆ నీరు కూడా చాలావరకు వృథా అవుతోంది. అవసరాలకు సరిపడా నీరు అందడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక, సచివాలయ సిబ్బంది నిత్యం ఇదే రహదారిలో రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పలుచోట్ల తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడ్డాయి. నిత్యం రహదారులపై నీరు వృథాగా పోతోంది. కొన్నిచోట్ల మురుగు కాల్వల్లోనే పైపులు ఉన్నాయి. వాటికి రంధ్రాలు పడటం వల్ల మురుగు నీరు పైపుల్లోకి చేరి తాగునీరు కలుషితం అవుతోంది. లీకేజీల వల్ల పెద్దఎత్తున తాగునీరు వృథా అవుతోంది. దీనివల్ల చివరి ప్రాంతాలకు నీరు సరిగా అందడం లేదు. మరోవైపు రహదారులు, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా మరమ్మతులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

పక్షం రోజులు గడిచినా పట్టించుకోరు

కలెక్టరేట్ ఎదుట మహాత్మాగాంధీ విగ్రహం పక్కన గత 15 రోజులుగా పైపులైన్ లీకవుతోంది. తాగునీరు వృథాగా పోతోంది. నగరపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా మరమ్మతులు చేయించడం లేదని స్థానికులు, కలెక్టరేట్ ఉద్యోగులు చెబుతున్నారు.

తాగునీరు మురుగు కాలువలోకి..

ఎ.క్యాంపు మాంటిస్సోరి పాఠశాల సమీపంలోని బుధవారపేట పట్టణ ఆరోగ్య కేంద్ర దగ్గర పది రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. పైపులైన్ లీకేజీతో నిత్యం వేలాది లీటర్ల నీరు వృథా అవుతోంది. నీటి వృథాను అరికట్టడంలో నగరపాలక వాటర్ వర్క్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. లీకవుతున్న నీరంతా పట్టణ ఆరోగ్య కేంద్రం ముందు మురుగు కాలువలోకి వెళ్తోంది. ఇప్పటికైనా తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు లక్ష్మీదేవి, ఆటో డ్రైవర్ మహ్మద్ హుస్సేన్ విన్నవించారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ శనివారం ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు, కోడుమూరు వార్డుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎ.గోకులపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఎ.గోకులపాడులో ఎస్సీకాలనీకి చెందిన 30 మంది అర్హులకు శనివారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అర్హులకు పట్టాలు అందించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : అబ్బాస్ నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 13న నిర్వహించే మూడో నగర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం నగర కార్యదర్శి ఆర్.నరసింహులు పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు కోరారు. శనివారం స్థానిక పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కన్వీనర్‌గా మహమ్మద్‌హుస్సేన్, కో-కన్వీనర్‌గా విజయ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : స్మార్ట్ మీటర్లు బిగించరాదని కోరుతూ ఈనెల 14న కర్నూలు విద్యుత్తు భవన్ ముందు నిర్వహించనున్న ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సీపీఎం పాతనగరం కార్యదర్శి రాజశేఖర్, అబ్దుల్‌దేశాయ్ పిలుపునిచ్చారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం వేరుశనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ. 6,600 పలికాయి. ఆముదాలు రూ. 6,069, కందులు రూ. 6,357, కందులు వడకలు రూ. 2,722, ఉల్లి రూ. 1,320, కొర్రలు రూ. 2,300తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

(c) eenadu

ఈనాడు
నంద్యాల
ఆదివారం జులై 13, 2025

● ప్రతి శివభక్తుడు స్పర్శ దర్శనం కావాలని కోరుకుంటారు. వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా ఉచిత స్పర్శ దర్శనం టోకెన్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నాం.

ఉచిత స్పర్శ దర్శనానికి స్పందన

శ్రీశైలం ఆలయం లోపల, బయట మొత్తం 594 నిఘా కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే వెంటనే వాటిని పట్టుకునేలా వివిధ ప్రాంతాల్లో వ్యూహాత్మక చర్యలు చేపట్టాం.

నిత్యం పది వేల మందికి అన్నదానం

● శ్రీశైలంలో ప్రస్తుతం రోజుకు 750 మందికి మాత్రమే అన్నదానం జరుగుతోంది. అన్నదాన భవనం చిన్నదిగా ఉంది. రానున్న రోజుల్లో రోజుకు పది వేల మందికి అన్నదానం చేసేలా మరో రెండు భవనాలు నిర్మిస్తాం. ● నాణ్యమైన భోజనం, అల్పాహారం అందుబాటులోకి వచ్చేలా ప్రముఖ హోటళ్లను శ్రీశైలంలో ఏర్పాటు చేయించాలని భావిస్తున్నాం. బయట భోజనం చేయాలనుకునేవారికి ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

రూ.1,974 కోట్లతో ఆలయాభివృద్ధికి ప్రణాళికలు

▸ శ్రీశైలం డ్యాం వద్ద ఎలివేటెడ్ కారిడార్

▸ నవరాత్రి ఉత్సవాలకు ప్రధాని వచ్చే అవకాశం

ముఖాముఖి

ఈనాడు, నంద్యాల : శ్రీశైల మల్లన్న క్షేత్రాన్ని రూ.1,974 కోట్లతో అభివృద్ధికి చేసేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నాం.. రాష్ట్రంలో తిరుపతి తర్వాత అతి పెద్ద దేవాలయంగా గుర్తింపు పొందిన శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. ఇటీవల స్వామి దర్శనానికొచ్చిన సీఎం పలు సూచనలు ఇచ్చారు. బృహత్తర ప్రణాళిక అమలుకు రూ.1,974 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నాం. 2014 మాస్టర్‌ప్లాన్‌లోని ప్రతిపాదనలు కొన్ని పెండింగులో ఉన్నాయి. వీటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.. రానున్న 50 ఏళ్ల వరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం. నవరాత్రి ఉత్సవాలకు ప్రధాని

ఈవో ఎం.శ్రీనివాసరావు

నరేంద్రమోదీ శ్రీశైలానికి వచ్చే అవకాశముంది. ప్రధాన రాక నేపథ్యంలో శ్రీశైలాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

వసతికి ఇబ్బంది లేకుండా

● ఆలయానికొచ్చే భక్తులు వసతికి ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేలా ప్రైవేటు హోటళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. 'వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ హోటల్స్' సంస్థ రెండెకరాల విస్తీర్ణంలో 200 గదులు అందుబాటులోకి వచ్చేలా నిర్మాణం చేపట్టనుంది.

● రెండెకరాల స్థలం కేటాయిస్తే భారీ హోటల్ నిర్మాణానికి 'వైదిక్ గ్రూప్ ఆఫ్ హోటల్స్' సంస్థ ముందుకొచ్చింది. ఆ సంస్థతోనూ త్వరలో ఒప్పందం చేసుకుంటాం.

● రూ.500కే అన్నిరకాల వసతులు ఉండే గదులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం.

వీటిపై దృష్టి

● ఆలయ విస్తీర్ణానికి సంబంధించిన అంశంపై వివాదం పెండింగులో ఉంది. ఆలయ పరిధిలోకి 4,433 ఎకరాలను తీసుకొస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవకాశం కలుగుతుంది. మంత్రుల కమిటీ సైతం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనుంది. ● శ్రీశైలానికి వచ్చేవారిలో కొందరే ఉపాలయాలను దర్శించుకుంటున్నారు. హఠకేశ్వరం, శిఖరం, మల్లమ్మ కోనేరు, పంచమఠాలు, అక్కమహాదేవి గుహలను తీర్చిదిద్ది భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా చూస్తాం.

శాటిలైట్ టౌన్‌షిప్‌గా సున్నిపెంట

సున్నిపెంట గ్రామాన్ని శాటిలైట్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తిరుపతి ఎలా అభివృద్ధి చెందిందో.. శ్రీశైలం దిగువన ఉన్న సున్నిపెంట సైతం అలానే అభివృద్ధి చెందుతుంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో అక్కడికి రాకపోకలు సులభతరంగా మారతాయి.

అధునాతన క్యూకాంప్లెక్స్

● శ్రీశైలం వచ్చే భక్తులు జలాశయాన్ని చూసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత మార్గంలో సుమారు 15 కి.మీ.ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆ అవసరం లేకుండా కేవలం రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల లోపు దూరం ఉండేలా ఒక 'ఎలివేటెడ్ కారిడార్'ను శ్రీశైలం నుంచి డ్యాం దగ్గరకు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది అందుబాటులోకి వస్తే భక్తులు, పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతంగా ఉంటుంది. ● గంగాధర మండపం నుంచి నంది సర్కిల్ వరకు 'టెంపుల్ కారిడార్'ను అభివృద్ధి చేస్తాం. ఈ మార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.

ఉద్యోగులు.. సిబ్బందికి గృహాలు

● శ్రీశైలంలో సుమారు 3,500 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వీరికి సున్నిపెంటలో నూతన గృహాలు కేటాయించనుంది. అనంతరం శ్రీశైలాన్ని పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ● ఉద్యోగుల కోసం రూ.42 కోట్లతో గృహాలు నిర్మిస్తున్నాం. సెప్టెంబరుకు నిర్మాణాలు పూర్తవుతాయి. 297 మంది ఉద్యోగులకు వీటిని కేటాయిస్తాం.

మద్దిలేటయ్య సన్నిధి.. భక్తులు పెన్నిధి

ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. స్వామి అభిషేకాలు, కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించి పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. - న్యూస్‌టుడే, ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల)

ప్రతి ఎకరాకు సాగు నీరు

☛ జలాలు వృథా చేయొద్దు ☛ ఐఏబీ సమావేశంలో మంత్రులు

తెలుగుగంగ, కేసీ కాలువ, ఎస్సార్బీసీ నుంచి శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సాగు నీరు విడుదల చేయనున్నట్లు జిల్లా సాగునీటి సలహామండలి ప్రకటించింది. ఐఏబీ ఛైర్‌పర్సన్, కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనంలో శనివారం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి, భూమా అఖిలప్రియ, జయసూర్య తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగు నీరు అందించాలని నిర్ణయించారు. నీరు వృథా చేయకుండా వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకుని పంటలు సాగు చేయాలని సమావేశం విన్నవించింది. సీజనల్ పంటలపై దృష్టి సారించడంతో పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తున్నట్లు స్పష్టం చేసింది.
- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

సమావేశంలో పాల్గొన్న మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూఖ్, జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, జయసూర్య, కలెక్టర్ రాజకుమారి

తీర్మానాలివి

■ గోరుకల్లు రిజర్వాయర్ కట్టలు తెగుతున్న క్రమంలో శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలి. ■ బనకచర్ల-పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రిని కలిసి నిర్మాణ ఆవశ్యకతను తెలియజేయాలి. ■ వెలుగోడు రిజర్వాయర్ నుంచి పూర్తి స్థాయిలో నీటి విడుదల చేయడంతోపాటు డిసెంబరు నాటికి 12 టీఎంసీలు నిల్వ ఉంచాలి.

20 రోజులు ముందుగానే

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 20 రోజులు ముందుగానే సాగు నీటిని ప్రభుత్వం విడుదల చేస్తోందని ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చెప్పారు. మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు నీరు అందించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈఈ నిర్లక్ష్యం

■ కేసీ కాలువకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరితే ఈఈ ప్రతాప్ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని రైతు సంఘం నేత బాలీశ్వరరెడ్డి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి మంత్రి బీసీ మాట్లాడుతూ రైతులను సమాధానపరచాలని.. సమస్యను వివరించాలని అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యేలు ఏమన్నారంటే..

■ సాగు నీరు అందక గతేడాది రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని.. ఈసారి ప్రతి ఎకరాకు నీరు అందించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. ఆళ్లగడ్డలో కేసీ కాలువ ప్రాంతంలో శిల్పా వెంచర్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

■ శ్రీశైలం ప్రాజెక్టులకు భూములిచ్చింది.. నందికొట్కూరు ప్రాంత రైతులేనని ఎమ్మెల్యే జయసూర్య తెలిపారు. తమ ప్రాంతంలో ఇంకా కొన్ని చోట్ల సాగునీరు అందడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

■ గోరుకల్లు రిజర్వాయర్‌లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి నీటిని నిల్వ చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు.

చూపు తిప్పొద్దు.. వాగులో పడొద్దు

బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ సమీపంలోని దుప్పట్ల వాగుపై దశాబ్దాల కిందట వంతెన నిర్మించారు. రెండేళ్ల కిందట కురిసిన వర్షాలకు వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు కొట్టుకుపోయాయి. ఫలితంగా ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాత్రివేళల్లో వీధి దీపాలు లేకపోవడం.. వాగులో పడిపోయే ప్రమాదముండటంతో చివరికి 340సీ జాతీయ రహదారి పనులకు వినియోగించే దిమ్మెలను తీసుకొచ్చి ఒకపక్క రక్షణగా ఏర్పాటుచేశారు. ఈ వంతెనపై ప్రతిరోజూ వేలాది ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళుతుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రక్షణ గోడలు నిర్మించేలా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

సిరిలోలకని ప్రాధాన్యం

ఆదివారం ప్రత్యేకం

▸ తినేవారు పెరుగుతున్నా లభించని ఉత్పత్తులు

▸ పండించేది మూడు రకాలే

★ బనగానపల్లె మండలం జిల్లెళ్లకు చెందిన రామసుబ్బారెడ్డి చిరు ధాన్యాల శుద్ధి కేంద్రం నెలకొల్పారు. ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి శుద్ధి చేసి ఏటా 1,500 టన్నుల వరకు విక్రయిస్తున్నారు.

★ సోమశేఖర్, మోహన్ ఇద్దరు కలిసి కొర్రలు, అండుకొర్రలు వంటి పంటల విత్తనాలు రైతులకు ఉచితంగా ఇచ్చి సాగు చేయిస్తున్నారు. ఉత్పత్తులను వారే కొనుగోలు చేసి శుద్ధి చేసి అమ్ముతున్నారు. నగర శివారులో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ సంస్థలకు విక్రయిస్తూ గుర్తింపు పొందారు.

★ ఒకప్పుడు నిరుపేదల ఆకలి తీర్చిన చిరు ధాన్యాలకు ప్రాధాన్యం పెరిగింది. తినేవారి సంఖ్య ఎక్కువైంది. ప్రస్తుతం హోటళ్లు మెనూలో చేర్చుతున్నాయి. ప్రత్యేకంగా అల్పాహారాలను వెలుస్తున్నాయి. విభిన్న రుచులు అందిస్తున్నారు. చిరు ధాన్యాలు పోషకాహారంగా ప్రజలు ఆదరిస్తుండడంతో వాటికి గిరాకీ పెరుగుతోంది. తినేవారు ఉన్నా.. పండించే వారు కరవయ్యారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా.. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఫలితంగా చిరు ధాన్యాల పంటల సాగు విస్తీర్ణం పెరగడం లేదు.

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 లక్షల హెక్టార్లలో సాగు భూమి ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి 9.50 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. 7.91 లక్షల మంది రైతులు ఉన్నారు.

▸ ఉమ్మడి జిల్లాలో కొర్రలు, జొన్నలు, సజ్జలు పండిస్తున్నారు. గతేడాది ఖరీఫ్‌లో 12,988 హెక్టార్లు సాధారణ సాగు కాగా 23,624 హెక్టార్లలో ఈ మూడు పంటలు సాగయ్యాయి. ఇందులో కొర్ర అత్యధికంగా 12,301 హెక్టార్లలో సాగైంది. సజ్జ 10,898, జొన్న 425 హెక్టార్లలో పండించారు. ఈ ఏడాది సాధారణ సాగు 13,361 హెక్టార్లు కాగా.. ఇప్పటి వరకు 5,079 హెక్టార్లలో సాగయ్యాయి.

ఒటికొక్కటి ఉచిత విత్తనాలు

▸ ఖరీఫ్‌లో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా చిరు సంచుల రూపంలో విత్తనాలు మినీకిట్లు పంపిణీ చేస్తున్నాయి. ఒక్కో చిరు సంచిలో 4 కిలోల విత్తనాలు ఉంటాయి. ఉమ్మడి జిల్లాకు 20 క్వింటాళ్ల చొప్పున 500 మినీ కిట్ల రాగులు, పది క్వింటాళ్ల ఎస్ఐఏ-3159 రకం కొర్ర విత్తనాలు (250 మినీకిట్లు), 140 క్వింటాళ్ల సీఎస్‌వీ-41 రకం జొన్నల (3,500 మినీకిట్లు)ను జూన్ 20వ తేదీలోగా రైతులకు అందించాల్సి ఉంది. ఇప్పటి వరకు 7.40 క్వింటాళ్లు ఇచ్చారు. సజ్జలు, అండుకొర్రలు, అరికెలు, సామలు, ఊదల కేటాయింపులే లేకపోవడం గమనార్హం.

కృష్ణగిరి మండలం తాపలకొత్తూరులో రాజశేఖర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి ముగ్గురు సోదరులు కలిసి 25 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో చిరుధాన్యాలు సాగు చేస్తున్నారు. ఏటా 120 క్వింటాళ్ల వరకు విక్రయిస్తున్నారు.

▸ ఆహార శుద్ధి పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై ప్రచారం కొరవడింది. పీఎంఎఫ్ఎంఈ (ప్రధానమంత్రి ఫార్మలేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం), ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సహకారంతో

కనిపించని చిత్తశుద్ధి

రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు యంత్రాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తారు. ▸ పరిశ్రమల ఏర్పాటుకు 35 శాతం రాయితీ ఇస్తోంది. వ్యాపారాభివృద్ధికి అవసరమైన అధునాతన పరికరాల కొనుగోలుకు, వర్క్‌షెడ్ల నిర్మాణాలకయ్యే వ్యయంలో పది శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సదుపాయం కల్పిస్తుంది

ఇలా చేస్తే రైతుకు లాభాలు

▸ ప్రస్తుతం మార్కెట్లో క్వింటాల్ కొర్రలు రూ.2,600-రూ.2,900 పలుకుతోంది. క్వింటాల్ కొర్రలు మర పట్టిస్తే 65-70 కిలోల కొర్ర బియ్యం చేతికొస్తాయి. రైతులు మర ఆడించి మార్కెట్లో విక్రయిస్తే లాభాలు పొందడానికి వీలుంది.

▸ రైతులు నేరుగా వ్యాపారులకు విక్రయిస్తుండటంతో పెద్దగా గిట్టుబాటు కావడం లేదు... మరోవైపు వినియోగదారులు రెట్టింపు ధరకు కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో రైతులు మంచి ధర పొందొచ్చు.

▸ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఎమ్మిగనూరు మండలం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో యంత్రాలు అందుబాటులో ఉంచారు. కొర్రలు, ఊదలు, అరికెలు, సామలు, అండుకొర్రలు, కందులు తీసుకెళ్తే నామమాత్రపు ధరకే మర పట్టించి ఇస్తారు.

దిగువన పుట్టీల వరుస..

ఎప్పుడెప్పుడు శ్రీశైలం జలాశయం గేట్లు మూతపడుతాయా.. చేపల వేట సాగిద్దామా అన్నట్లు.. శ్రీశైలం జలాశయం దిగువ భాగాన మత్స్యకారులు పుట్టీలతో సిద్ధంగా ఉన్నారు. మూడు రోజుల కిందటి వరకు నాలుగు గేట్లు ఎత్తి నీరు విడుదల చేయగా.. పైనుంచి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం ఒక గేటు ద్వారా మాత్రమే నీరు వదులుతున్నారు. దీనిని మూసేసిన వెంటనే వేట సాగించేందుకు పలువురు మకాం వేశారు. జులై, ఆగస్టులో చేపల వేట నిషేధమని.. చేపల వేట చేయకూడదని మత్స్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నా మత్స్యకారులు అవేమీ పట్టించుకోవడం లేదు.
- న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

తెలుగు భాషాభివృద్ధికి ఎన్టీఆర్ విశేష కృషి

● రాష్ట్రస్థాయి సదస్సులో వక్తలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : తెలుగు భాషాభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విశేష కృషి చేశారని వక్తలు కొనియాడారు. కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తెలుగుభాషా పరిరక్షణ సదస్సు శనివారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సాహితీవేత్తలు, భాషాభిమానులు, రచయితలు, కవులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. తొలుత కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి ప్రతినిధులు పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా టీజీవీ కళాక్షేత్రానికి చేరుకున్నారు. విశ్రాంత కలెక్టరు ముక్తేశ్వరరావు, సదస్సు అధ్యక్షుడు చంద్రశేఖర్ కల్కూర, ఉపాధ్యక్షుడు జేఎస్ ఆర్‌కే శర్మ, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కార్యదర్శి డా.పార్వతి తదితరులు జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సదస్సులో వివిధ జిల్లాలకు చెందిన సాహితీవేత్తలు మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకునేందుకు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఉద్యమాలపై చర్చించారు.

KIA కావలెను
M.G. Brothers Pvt. Ltd.,
(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
● సేల్స్ మేనేజర్ ● టీమ్ లీడర్
● క్యాషియర్ ● సేల్స్ కన్సల్టెంట్స్
● టెలీ కాలర్స్ ● అడ్మిన్ ● CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం).
ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.
సంప్రదించండి: 9.30 AM to 6.30 PM
8333929186

రైలెక్కాలంటే చీకటి దాటాలి

కోవెలకుంట్లలోని రైల్వే స్టేషన్‌కు రాత్రి వేళ వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ఇక్కడ రోజుకు ఆరుసార్లు రైళ్ల రాకపోకలు సాగుతుంటాయి. రోజుకు వంద మంది ప్రయాణిస్తుంటారు. రాత్రివేళ నంద్యాల-ఎర్రగుంట్ల డెమూ, గుంటూరు-తిరుపతికి వెళ్లే గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్ ఉంది. దారిలో, ప్రాంగణంలో వీధిదీపాలు లేకపోవడం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది చరవాణి లైట్లు వేసుకొని వెళ్లాల్సి వస్తోంది. స్టేషన్ పట్టణానికి దూరంగా పొలాల్లో ఉండటం, వీధి దీపాలు లేకపోవడంతో స్టేషన్ పరిసరాలు భయాన్ని కలిగిస్తున్నాయి. అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

చెరువుకు చేవ

- హంద్రీ నీరు తరలించేలా ప్రణాళిక

డోన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని కరవు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు 68 చెరువులు నింపే కార్యక్రమాన్ని గతంలోనే తెదేపా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వైకాపా పాలనలో నత్తనడకగా సాగిన పనులు, ఎన్నికల ముందు హడావుడిగా చెరువులు నింపే పనులు ప్రారంభించినా పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతేడాది డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లోని చాలా చెరువులను హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా నింపారు. ఖరీఫ్‌కు హంద్రీకాల్వ విస్తరణ పనులు జరుగుతుంటడం, 3500 క్యూసెక్కులకు పైగా నీటిని కాల్వ ద్వారా తరలించే నేపథ్యంలో డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లోని చెరువులు, కుంటలను పటిష్ఠపరచాల్సి ఉంది.

డోన్ మండలం తుమ్మలకుంట చెరువు కింద 1700.23 ఎకరాల ఆయకట్టు ఉంది. గతేడాది హంద్రీనీవా నీటితో నింపారు. గతంలో మరమ్మతులు చేపట్టినా ప్రస్తుతం పలుచోట్ల కట్ట కుంగిపోయి, ముళ్లపొదలు పెరిగాయి. మరమ్మతులకు రూ.161 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

రూ.35.11 కోట్లతో ప్రతిపాదనలు

డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని 40 చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హంద్రీనీవా కాల్వ ద్వారా డోన్ నియోజకవర్గంలో మొత్తం 36 చెరువులు, కుంటలను నింపనున్నారు. డోన్ మండలంలో తొమ్మిది, ప్యాపిలి మండలంలో 30, బేతంచెర్ల మండలంలో 1.. ఇలా మొత్తం 40 చెరువుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రూ.35.11 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

చెట్టుకోబొమ్మ.. ఆకట్టుకొనేనమ్మ

నంద్యాల శ్రీనివాసనగర్‌లోని పురపాలక పార్కును గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారింది. ఫలితంగా పట్టణవాసులు ఇందులో అడుగుపెట్టాలంటే భయపడేవారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉద్యానవనాల సుందరీకరణలో భాగంగా తెలుగు తల్లి ఉద్యానవనం పేరుతో అభివృద్ధి చేసింది. లోపల పచ్చదనం ఆకట్టుకుంటోంది. చెట్లకు రంగులు వేసి ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. జనం కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటుచేశారు. ఫలితంగా ప్రతిరోజూ వందలాది మంది ఉద్యాన వనానికి వస్తున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN (AUTONOMOUS) KURNOOL - ANDHRA PRADESH EAPCET CODE RAVW
GPCET G. PULLAIAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY (AUTONOMOUS) KURNOOL - ANDHRA PRADESH EAPCET CODE PCEK
BEST IN CAMPUS PLACEMENTS
1100+ Students Placed (2023-24 & 2024-25)
HIGHEST PACKAGES 27 LPA 25 LPA
AVERAGE PACKAGE 6.5 LPA
COURSES OFFERED
RAVW UG : CSE | CAI | ECE PG: M.Tech - CSE
PCEK UG: CSE | CAI | ECE | EEE | CIV | MEC PG: MBA, M.Tech : CSE | DECS | EPS
RANKINGS / ACCOLADES
CERTIFICATIONS AT A GLANCE
INDUSTRY / ACADEMIA PARTNERS
CAMPUS TRAINING COLLABORATION
Safe & Secure Hostel Facility Available for Women Students
For Admissions +91 8639756876 / 8639756663 / 8639756669
www.recw.ac.in / www.gpcet.ac.in

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్‌కు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు. ★ ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు 91543 66099 & 80080 02165

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

■ సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ■ పత్తికొండలో ఘనంగా పార్టీ మహాసభలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా, లేకపోయినా భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా మరో వందేళ్లు పాటు నిరంతర పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. పత్తికొండలో శనివారం నిర్వహించిన సీపీఐ నియోజకవర్గ 14వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూస్వాములు, దొర్లప్రత్యా

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

రులు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి నిరుపేదలకు భూమి, ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే దక్కిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమరావతి, పోలవరం, బనకచర్ల అంశాలను పట్టుకొని వేలాడుతోందని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ... దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్నికల హామీలను నెరవేర్చటంలో ఎన్డీయే ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కర్నూలు జిల్లాలోని అన్ని చెరువులను హంద్రీనీవా నీటితో నింపాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి నాలుగు స్తంభాల కూడలి వరకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు జానపద, విప్లవ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో నాయకులు రాజాసాహెబ్, శేఖర్, లెనిన్‌బాబు, నబీరసూల్, రామాంజనేయులు, మద్దిలేటిశెట్టి, కృష్ణయ్య, కారుమంచి, గురుదాసు, కారన్న, సుల్తాన్, పెద్ద ఈరన్న, తిమ్మయ్య, వెంకటరాముడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న బస్సు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: యర్రగుంట్ల గ్రామ శివారులో కడప- కర్నూలు 40వ జాతీయ రహదారిపై శనివారం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 50 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. నంద్యాలకు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లోని దర్గాలకు యాత్రికులతో వెళ్లింది. తిరుగు ప్రయాణంలో యర్రగుంట్ల వద్ద అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో స్తంభం విరిగి ప్రధాన విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. బస్సు అక్కడే ఉంటే పెను ప్రమాదం జరిగేది. బస్సు పొలాల్లోకి దూసుకెళ్లడంతో ప్రమాదం తప్పింది. ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ట్రావెల్స్ నిర్వాహకులు యాత్రికులను వేరే బస్సులో తరలించారు.

పొలంలోకి దూసుకుపోయిన బస్సు

భవితకు భరోసా.. ఉపాధికి ఊతం

విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జి కోర్సు శిక్షణ

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేకించి ఉచితంగా బ్రిడ్జి కోర్సులను ప్రవేశపెట్టి ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో శిక్షణ తరగతుల నిర్వహణ చేపట్టింది. ఇంటర్ పాసైన విద్యార్థులకు డిగ్రీ కోర్సులు, కళాశాలల ఎంపిక.. డిగ్రీ పాసైన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లిష్, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు

ఆంగ్ల భాషపై పట్టు పెరిగింది

- అరుణ్‌కుమార్, విద్యార్థి

ప్రస్తుత సమాజంలో ఏ చిన్నపాటి ఉద్యోగం సాధించాలన్నా ఆంగ్ల భాషపై పట్టు తప్పనిసరి. నేటికీ చాలా మంది విద్యార్థులకు పదో తరగతి వరకు మాత్రమే ఆంగ్ల భాషపై పట్టు ఉంటుందని తర్వాత ఉండడం లేదు. ఇంటర్ తర్వాత ఏ కోర్సులు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందో బ్రిడ్జి కోర్సులో అవగాహన కల్పించడంతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఇంటర్‌లో కంప్యూటర్‌పై పరిజ్ఞానం ఉండేది కాదు, ప్రస్తుత శిక్షణలో కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తూ అవగాహనను పెంచుకుంటున్నాను. ఇలాంటి కోర్సు నాలాంటి ఎంతో మందికి ఉపయోగపడుతుంది.

కొలువు సాధనకు ఉపయోగం - సుమలత, విద్యార్థి

స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించే శిక్షణలో భాగంగా బ్రిడ్జి కోర్సు తరగతులకు హాజరవుతున్నాను. ఇప్పటికే కంప్యూటర్‌పై పూర్తి అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పట్టు సాధించాను. ఉద్యోగం సాధించేందుకు ఏ పరీక్షలు రాయాలి, సన్నద్ధతపై అవగాహన కల్పిస్తున్నారు ఇక్కడి అధ్యాపకులు. విద్యా నైపుణ్యాలు సైతం చాలా వరకు మెరుగుపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు బ్రిడ్జి కోర్సుల నిర్వహణ వరంలాంటిది.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- డా. ఇంద్రాణి, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యర్రగుంట్ల

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న బ్రిడ్జి కోర్సు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటోంది. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, పోటీ పరీక్షలకు సన్నద్ధత తదితర అంశాలపై కళాశాల అధ్యాపకులు అవగాహన కల్పిస్తున్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. శిక్షణా తరగతులను ఇంటర్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాహనాలతో రద్దీగా లింగాలగట్టు ప్రాంతం

లింగాలగట్టులో ట్రాఫిక్ జామ్

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం మండలంలోని లింగాలగట్టు ప్రాంతంలో శనివారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శని, ఆదివారాలు వరుస సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచేకాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు, సందర్శకులు శ్రీశైలానికి తరలివస్తున్నారు. శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్ గేట్లు తెరవడంతో జనం క్యూ కట్టారు. శ్రీశైలం-హైదరాబాద్ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. ఆనకట్ట సమీపంలో సందర్శకులు సందడి చేస్తున్నారు. లింగాలగట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు జరుగుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రెండో పట్టణ సీఐ చంద్రబాబు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. లింగాలగట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేపట్టిన పలువురికి మత్స్యశాఖ అధికారులు సుమారు రూ.41 వేలు జరిమానా విధించారు. చేపల వేట చేయకూడదని మత్స్యకారులను హెచ్చరించారు.

ఆనకట్ట వద్ద జనం సందడి

హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల వారు 2026 డిసెంబరు 31 వరకు పాస్‌పోర్టు చెల్లుబాటయ్యే విధంగా చూసుకోవాలన్నారు. యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఈ కేంద్రం నుంచి హజ్‌యాత్రకు వెళ్లే ప్రతిఒక్కరికి కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.

'పదవికి రాజీనామా చేసినా తెదేపాలో కొనసాగుతా'

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మన్ కె.మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి గుంప్రమాన్‌దిన్నె ఎంపీటీసీ సభ్యురాలు తులశమ్మ పదవులకు రాజీనామా ఇవ్వడం చర్చనీయాంశమైంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రాదేశిక ఎన్నికల్లో వైకాపా ఏకపక్షంగా ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించగా గుంప్రమాన్‌దిన్నెలో మాత్రం మోహన్‌రెడ్డి తన సతీమణిని స్వతంత్ర అభ్యర్థినిగా బరిలో దిగి విజయం సాధించారు. మొదటి నుంచి భూమా కుటుంబానికి మద్దతుగా ఉంటూ వస్తున్నారు. క్రియాశీలకంగా పార్టీలో ఉన్న ఈయన అకస్మాత్తుగా పదవులకు రాజీనామా చేయడం సంచలనంగా మారింది. అంతేకాక తెదేపాను వీడి వైకాపాలో చేరబోతున్నారని సామాజిక మాధ్యమాల్లో వార్తలు హల్‌చల్ చేశాయి. వాటిపై మోహన్‌రెడ్డి ఖండించడమే కాక తాను పదవులకు రాజీనామా చేసినా తెదేపాతోనే ఉంటానని శనివారం పేర్కొన్నారు. 'ప్రాణం ఉన్నంత వరకు భూమా నాగిరెడ్డి అనుచరుడిగానే ఉంటానని, భూమా వారసులతోనే నా పయనం ఉంటుందని' మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పదవులకు రాజీనామా చేయడం తమ వ్యక్తిగత విషయన్నారు. స్థానిక కారణాలే పదవుల రాజీనామాకు ప్రేరేపితం చేశాయన్నారు. భూమా అఖిలప్రియ రాజకీయంగా ఏ అడుగులు తీసుకుంటే ఆ బాటలోనే తాను నడుస్తానన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై కేసు నమోదు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు డోన్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయి వైకాపా కార్యకర్తల సమావేశంలో ఓబుల్‌రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్టు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఉండి ఒక పార్టీ కార్యకర్తల సమావేశంలో విద్వేషాలు రెచ్చగొట్టి, బెదిరించే ధోరణిలో మాట్లాడినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మాట్లాడేటప్పుడు ముందూవెనుకా చూసుకోవాలని చెప్పారు. బాధ్యతాయుతంగా ఉన్న పదవిలో ఉండి ఇలా మాట్లాడటం సమాజాన్ని తప్పుదోవ పట్టించినట్లు అవుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తండ్రి మాజీ ఎమ్మెల్యే స్థాయిలో ఉండి కుమారుడు ఇలా మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

తుంగభద్ర నదిలో ముగ్గురు యువకుల గల్లంతు

☛ మరొకరిని రక్షించిన స్థానికులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మరికొన్ని గంటల్లో సొంతూరికి బయలుదేరనున్న ఆ స్నేహితుల ఆశలు తుంగభద్ర నదిలో కలిసిపోయాయి. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన ఏడుగురు స్నేహితుల్లో ముగ్గురు యువకులు నదిలో గల్లంతు కాగా మరొకరిని స్థానికులు ఒడ్డుకు చేర్చిన ఘటన శనివారం సాయంత్రం జరిగింది. కర్ణాటక రాష్ట్రం హసన జిల్లా జావగల్లుకు చెందిన డిగ్రీ చదువుతున్న సచిన్(20), ప్రమోద్(20), సంగరాయపురానికి చెందిన అజిత్(19) అనే యువకులు స్నేహితులతో కలసి శుక్రవారం తెల్లవారుజామున రైల్లో మంత్రాలయం చేరుకున్నారు. ఉదయం తుంగభద్ర నదిలో స్నానం చేసి గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. మఠం ముందు స్నేహితులంతా కలసి సరదాగా సెల్ఫీ చిత్రాలు కూడా తీసుకున్నారు. శనివారం రాత్రి 11 గంటలకు రైలు ఉండగా, సాయంత్రం నాలుగు గంటలకు గది ఖాళీ చేసి తుంగభద్ర నదీ తీరానికి చేరుకున్నారు. నదిలో సరదాగా చిత్రాలు తీసుకొని స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు సచిన్ కాలు జారీ నదిలో పడిపోయాడు. స్నేహితుడిని రక్షించడానికి ప్రమోద్, అజిత్‌లు చేయి అందించడానికి ప్రయత్నించగా నీటి ఉద్ధృతికి ముగ్గురు కొట్టుకుపోయారు. వారిని రక్షించడానికి రఘునాథ్ అనే యువకుడు ప్రయత్నించగా.. అతడు కూడా నదిలో కొట్టుకుపోతుండగా స్థానికులు రక్షించారు. కానీ సచిన్, ప్రమోద్, అజిత్‌లు కళ్ల ముందే కొట్టుకుపోవడంతో స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వెంటనే అక్కడ ఉన్న యువకులు, నదిలో గాలించినా ఫలితం లేకపోయింది. ఎస్సై శివాంజల్ నలుగురు యువకులకు ధైర్యం చెప్పి స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

ప్రమాదానికి ముందు శ్రీమఠం ఎదుట ఫొటో తీసుకున్న స్నేహితులు(వృత్తంలో గల్లంతైన యువకులు)

అప్పు తీర్చలేక రైతు ఆత్మహత్య

బనగానపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన రైతు సంజీవరెడ్డి(52) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల సంజీవరెడ్డి ఆరెకరాలను కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేశాడు. ఇందుకు రూ.10లక్షల దాకా అప్పు చేశాడు. పంట దిగుబడి సరిగా రాకపోవడంతో అప్పు తీర్చలేకపోయాడు. మనోవ్యథకు గురై రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగి బలవన్మరణం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పసుపుల గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారెడ్డి వెంచర్లో నివాసముంటున్న శేషేంద్రనాథ్ (48) కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని పశు సంవర్ధక శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఆయన రూ.48 లక్షలు అప్పుచేశారు. దానికి ఈఎంఐలు కట్టలేక జీవితంపై విరక్తి చెందారు. శుక్రవారం సాయంత్రం ఇంటి సమీపంలో పురుగుల మందు తాగారు. అనంతరం ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు తాలూకా పోలీసులు శనివారం తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని రైల్వేపోలీసు స్టేషన్ పరిధిలో ఇస్వీ-కుప్పగల్లు రైల్వేస్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై గోపాల్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెంది ఉంటాడని పేర్కొన్నారు.

అతిగా మద్యం తాగి..

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధి వందవాగిలి గ్రామ సమీపంలో తుంగభద్ర దిగువ కాల్వ ఆధునీకరణ పనుల్లో కూలీగా పనిచేస్తున్న ఓ వ్యక్తి మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీరామ్‌నాయక్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామానికి చెందిన రాంబాబు(55) ఎల్లెల్సీ పనుల్లో కూలీగా పనిచేస్తున్నారు. ఈ నెల 11వ తేదీన అతిగా మద్యం తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తోటి కూలీలు చికిత్స నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానమున్నారు. మృతుడి మేనల్లుడు మైరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

గుంజా రాంబాబు మృతదేహం

నీటికుంటలో మృతదేహం

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామశివారు పంట పొలాల్లో ఉన్న నీటి కుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. శనివారం ఉదయం వారు పోలీసులకు సమాచారమివ్వడంతో వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి వయస్సు సుమారు వయస్సు 30 నుంచి 35 ఏళ్లు ఉంటుందని, అతని కుడి చేతిపై అమ్మ అని కన్నడ అక్షరాలతో పచ్చబొట్టు, ఇంగ్లిష్‌లో డీకే అని ఉందని పోలీసులు తెలిపారు. మృతుడు బూడిదరంగు చొక్కా, ఎరుపు రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

BUSINESS SERVICES

మా వద్ద అన్ని రకముల స్కూల్ డ్రస్సులు లభించును. స్వాతి శిల్క్ హౌస్, నెహ్రూ రోడ్డు, A.K.మార్కెట్ ఎదురుగా, KNL. సంప్ర॥ 98498 46562, 81218 62725.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్ లోన్స్ మేళా! 10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును PMAY పథకం ద్వారా 2.67 లక్షలు వరకు సబ్సిడీ ఫ్రీ గా పొందండి 9390115508, 9390115509 BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

FLAT FOR SALE

Flats for Sale, Venkatadri Archade 3BHK Luxury Flats, Venkataramana Colony, Kurnool, Sri Balaji Builders. ✆ 90322 36086.

3BHK FLATS FOR SALE Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available. Cell: 98664 97908

HOUSE FOR SALE

House for Sale G+2, West Face, Seshadri Nagar -3, Hero Show Room Line, Near Nandyal Checkpost, Kurnool. ✆ 92904 53533.

North-East Corner Newly Constructed Triplex Villa 3000 Sft. 5BHK House for Sale, Near Nandyal Checkpost. Cont: 94402 82771, 97037 41054.

House (G+1+pent-house) 30 40 size in mother land C block for sale in kurnool. contact: 7675935252

LAND FOR SALE

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ దగ్గర సర్వే నెం. 134/1A2లో 1.5 ఎ॥ & 25/2C1A 0.5850 అర ఎకరం భూమి అమ్మకం. ✆ 93462 03117, 94411 12854.

PLOT FOR SALE

కర్నూలు Venus కాలనీ (VR కాలనీ) Plot No: 19 సౌత్ ఫేస్, 2.75 సెంట్స్ & పెద్దపాడులో 3 ప్లాట్స్ - Each ప్లాట్ 30X40 సైజు అమ్మబడును. సంప్ర: 96114 55699.

శిల్పా సింగపూర్ టౌన్ షిప్ లో 6.25 (East) సెంట్లు అమ్మకమునకు కలవు. (Direct Owner). Contact: 94406 11976.

కర్నూలు నందికొట్కూరు రోడ్డులో OMEGA హాస్పిటల్ వెనుక 20X60 సైజులో West Face ప్లాటు అమ్మబడును. ✆ 81797 90699, 99859 99731.

జగన్నాథగట్టు దగ్గర TV9 ఆనుకొని 30X40 ఉత్తరం ఫేస్ 3 ప్లాట్లు, విద్యానగర్ మెయిన్ రోడ్ లో 30X40 ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 94402 26395.

కల్లూరు ఉద్యోగనగర్ 20X60 సైజు గల ప్లాట్ అమ్మకమునకు కలదు. సర్వే నెం.543, తూర్పు ముఖం, 60 అడుగుల గల వెడల్పు రోడ్డు కలదు. ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 89855 50562.

SHOP FOR SALE

Sale of Shop No: 8, in Second Floor, Sasikanth Plaza, Commercial Complex, in Birla Compound & Beside Kurnool - Anantapur Road, Big Shop Size 22'-6"X 10'-0" North Facing . Contact: 96768 44847.

TO LET

TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

COMMERCIAL

CAD Varma Complex, Bellary Road, KNL. Shops for Rent (W 72ft X L 57ft= 4100 Sft) For Rent B/F Banks, Showroom, Office etc., Cont: 93938 66399, 94404 57679.

WARE HOUSE SPACE FOR RENT

15,000 Sq.Ft. of Ware House Space available for rent in Kanala Village, Nandyal. The Property is located 8KM from the Noonepalli Goods shed and Offers excellent road Access. ✆ 95822 43528 98497 81413

JOBS

DOCTORS Requirement in Sai Ram Endocrynology & Diagnostic Centre, NR Peta, KNL. Opp: 7th Line, Vijaya Diagnostic. Cont: 86884 88271.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male Academinc Principals qualification any degree. Age limit: 30 to 45 years. Salary upto: 30,000/- working location: Master Minds College, Kurnool. Contact: 92487 33342.

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

Wanted ITI- Fitters/ Electricians with 5 to 6yrs of Maintenance Exp. in Pharma units or other Industry. Work Location Pebbair- Wanaparthy Dist. Ph: 7675073868

WANTED B.Sc. Nursing, B.Sc. Micro Biology/ Bio Chemistry Faculty Cont: Vijaya Vocational Jr.College, Dhone. ✆ 89192 43858, 94938 47895.

WANTED EM Teachers for Nursery to UKG, I to V English & VII to X PS. Sree Adithya School, Kallur. Cell: 94901 30596.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ ఇన్స్యూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. అర్హతః డిగ్రీ, పీజీ, Exp: రెండు సంవత్సరాల ఫైనాన్స్ & ఇన్స్యూరెన్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. కర్నూలు. ✆ 99856 52221.

ప్రముఖ సోలార్ సంస్థయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర: 7658973498, 9121215168.

కర్నూలు నగరంలోని ప్రముఖ కాలేజ్ నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హతః డిగ్రీ/ బి.టెక్. ✆ : 98858 88313.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచీకత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్‌వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతంః 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

కర్నూలు నగరంలోని ప్రముఖ ఉమెన్స్ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ రెసిడెన్షియల్ వార్డెన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి, భోజన సదుపాయం కల్పించబడును. ✆ 94922 21234.

ట్యాలి ఇన్‌వెంటరీ ఆపరేటర్ ఎక్స్పీరియన్స్ గల పురుషుడు కావలెను. సంప్రః మణి టైర్స్, సంపత్ నగర్, కర్నూలు. ✆ 94901 30514, 94901 97465.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రెడియంట్ డెంటల్ క్లినిక్ అన్ని దంత సమస్యలకు ఉత్తమ చికిత్స ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ కలదు. NR.,పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

DIABETES

డా॥ P.రాధారాణి, M.D., D.M. సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్, షుగర్ & థైరాయిడ్ హార్మోన్ సంబంధమైన సమస్యలు చూడబడును. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ & డయాబెటిక్ సెంటర్, N.R.పేట, కర్నూలు. ✆ 72076 86073.

ఎండోక్రైనాలజిస్ట్ డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD, DM., షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM- 9 PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥ జి.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

డా॥ కె.చంద్రమౌళి రెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీయన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే. ప్రకటనలపై 5% GST వర్తించును. వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

కరపత్రం అందజేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కార్మికుల సమ్మెకు సహకరించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: తమ సమస్యల పరిష్కారానికిగాను పురపాలక ఇంజినీరింగ్ కార్మికులు శనివారం రాత్రి నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని, నంద్యాల ప్రజలు సహకరించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, మహమ్మద్ గౌస్ కోరారు. పట్టణంలోని పురపాలక కార్యాలయం వద్ద పురపాలక ఇంజినీరింగ్ కార్మికులు, సీఐటీయూ నాయకులు శనివారం సమావేశమయ్యారు. నాయకులు రామాంజనేయులు, రంగనాథ్ పాల్గొన్నారు.

కొండచిలువ పట్టివేత

మహానంది, న్యూస్‌టుడే : మహానంది మండల పరిధిలోని శ్రీనగరం గ్రామంలో మల్లి అనే వ్యక్తి ఇంటి పరిసరాల్లో శనివారం కొండచిలువను గుర్తించారు. వెంటనే సమాచారం అందుకున్న అల్లినగరం గ్రామానికి చెందిన చంద్రమోహన్ అనే వ్యక్తి భారీ కొండచిలువను పట్టుకుని నల్లమల అడవిలో వదిలేశారు. సమస్య తీరడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

పాణ్యం గ్రామీణం : ?: పాణ్యం వద్ద జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో బస్టాండ్ తొలగించారు. దీని స్థానంలో చిన్న షెడ్డు నిర్మించి చేతులు దులిపేసుకున్నారు. బస్సులు సక్రమంగా ఆగకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. **- గోపి, స్థానికుడు**

✔: ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని జనం విన్నవిస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ప్రయాణికులకు అవసరమైన వసతులు కల్పిస్తామని చెప్పారు. ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో**

నంద్యాల పురపాలకం: ?: పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో కుక్కల బెడద అధికమైంది. **- మురళి**

?: పట్టణంలోని బైటిపేటలో దోమల బెడద ఎక్కువగా ఉంది. నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. **- ప్రసాద్**

?: తెలుగుపేటలో కాలువలు శుభ్రం చేయడం లేదు. భరింపరాని దుర్వాసన వస్తోంది. **- మధు**

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించి ఇబ్బందులు తొలగిస్తాం. **- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆత్మకూరు పట్టణం: ?: కోర్టుకు వెళ్లే మార్గంలో మలుపు వద్ద వీధి దీపం వెలగటం లేదు. రాత్రి వేళల్లో చీకటిగా ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. **- ఖాజా**

✔: కార్మికులను పంపి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ**

?: పట్టణంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. **- సుబ్బయ్య**

✔: వ్యర్థాలు తొలగించేలా తగిన చర్యలు తీసుకుంటాం. **- జీవన్ కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు**

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒక్క అవకాశం పేరుతో గత పాలకులు రాష్ట్రాన్ని నాశనం చేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొగర్చేడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి వెళ్లి ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, వివిధ కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో వస్తుందని వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిరెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, జనార్దన్‌రెడ్డి, జయరామిరెడ్డి, లాయర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కరిగి.. కుండీలే మిగిలి

☛ అటకెక్కిన సుందరీకరణ పనులు

☛ రూ.కోట్ల ప్రజాధనం వృథా

తాలూకా పోలీసుస్టేషన్ వద్ద ఖాళీ కుండీలు

ఈనాడు డిజిటల్, నంద్యాల, నంద్యాల రైతునగరం, పురపాలక, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో మూడేళ్ల కిందట నుంచి సుందరీకరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పెద్దఎత్తున నిధులు ఖర్చు చేశారు. పనుల్లో నాణ్యత కొరవడడంతోపాటు నిర్వహణ అటకెక్కింది. ఫలితంగా ప్రజాధనం వృథా అయింది.

రూ.1.30 కోట్లు వెచ్చించినా..

పట్టణ పరిధిలో సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటినా వాటి సంరక్షణను గాలికొదిలేశారు. గతంలో రూ.లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటగా చాలా ప్రాంతాల్లో ఎండిపోయి ఖాళీ కుండీలు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం రహదారుల వెంబడి పచ్చదనం కరవైంది. ఎన్జీవో కాలనీ, శ్రీనివాస సెంటర్ నుంచి సాయిబాబా నగర్ వరకు పాదబాటలపై మొక్కల కుండీలు ఏర్పాటు చేశారు. చాలా ప్రాంతాల్లో ఇవి ఎండిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో కుండీలు పగిలిపోయాయి. నీళ్లు పోయకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలున్నాయి.

● గత ప్రభుత్వ హయాంలో 2022లో మొక్కలు నాటేందుకు సుమారు రూ.1.30 కోట్ల వరకు కేటాయించారు. మొక్కలను తూతూమంత్రంగా నాటి చేతులు దులిపేసుకున్నారు. నిధులంతా పక్కదారి పట్టాయన్న ఆరోపణలున్నాయి.

అధ్వానంగా ఉద్యానవనాలు

● పట్టణంలో దాదాపు 12 ఉద్యానవనాలు ఉన్నాయి. వాటి నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. పార్కుల్లో పచ్చదనం కరవైంది. పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారాయి. ఆట వస్తువులు దెబ్బతిని మూలకు చేరాయి. ప్రజలకు ఆహ్లాదం కరవైంది. ఫలితంగా చాలామంది ఉద్యానవనాలకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.

● పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. పలు ప్రాంతాల్లో చెత్తాచెదారాలు పెద్దఎత్తున పేరుకుపోయాయి. అయినా పురపాలక అధికారులు దృష్టి సారించడం లేదు. ఫుట్‌పాత్‌ల వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో జనం నడవలేకపోతున్నారు. వ్యర్థాలను సకాలంలో తొలగించాల్సి ఉన్నా ఆ పరిస్థితి కానరావడం లేదు.

త్వరలోనే పనులు చేపడుతాం - గుర్రప్ప యాదవ్, మున్సిపల్ ఇంజినీరు

గతంలో 'కుడా' ఆధ్వర్యంలో మొక్కల కుండీలు ఏర్పాటు చేశారు. పట్టణంలో పశువుల సంచారం కారణంగా మొక్కలను కాపాడలేకపోయాం. ప్రస్తుతం పురపాలక సంఘం నిధులు రూ.10 లక్షలతో త్వరలోనే మొక్కలు నాటనున్నాం. నూనెపల్లి వంతెన, బొమ్మలసత్రం వంటి ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేపట్టనున్నాం. జనానికి ఆహ్లాద వాతావరణం కలిగించేలా చర్యలు తీసుకుంటాం.

సచివాలయ భవనం.. సేవలకు గ్రహణం

మండల పరిధిలోని కొత్త ముచ్చుమర్రి గ్రామంలో రెండేళ్ల కిందట సచివాలయ భవనం నిర్మించారు. పనులు పూర్తైనా ప్రారంభించకుండా తాళం వేసి నిరుపయోగంగా వదిలేశారు. సచివాలయ సిబ్బంది ప్రస్తుతం పాత పంచాయతీ భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. అందులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతోనే కొత్త భవనం ప్రారంభించలేదని తెలుస్తోంది. – న్యూస్‌టుడే, పగిడ్యాల

దారి తప్పితే కాలువలోకే

మండలంలోని భీమవరం గ్రామంలో రహదారి పక్కనే పెద్ద కాలువ ఉంది. నంద్యాల నుంచి భీమవరం మీదుగా ఎర్రగుంట్ల వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ డ్రెయిన్లు లేకపోవడంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు. ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాలు ఏమాత్రం అదుపు తప్పితే కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది. – న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం

పాచి పట్టి.. దుర్గంధంతో నిండి

నంద్యాల బొమ్మల సత్రంలో ఎస్టీ వసతిగృహ వంటశాల బయట కుళాయిల వద్ద ఫ్లోరింగ్ పాచి పట్టి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. విద్యార్థులు అన్నం తిన్న తర్వాత పళ్లేలు ఇక్కడే శుభ్రం చేసుకుంటారు. కుళాయిల వద్ద భరించరాని దుర్వాసన వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పనులు బాటన పడ్డాయ్

మండలంలోని నారాయణపురం, చిన్నదేవళాపురం గ్రామాల పరిధిలో తెలుగుగంగ ప్రధాన కాలువ నాలుగో బ్లాకు ఆయకట్టు రహదారికి మోక్షం లభించింది. ఈ రహదారి గుంతలమయంగా ఉండటంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారు. దీనిని గుర్తించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలమేరకు తెలుగు గంగ అధికారులు నాలుగో బ్లాకు పంట కాలువలలో పూడికతీత పనులు చేపట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, నారాయణపురం (బండి ఆత్మకూరు)

దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

శ్రీగిరిపై భక్తజనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైలం మహాక్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శని, ఆదివారాలు సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఫలితంగా వీధులన్నీ కిటకిటలాడాయి. గదులు సైతం నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

దుకాణాలు ఖాళీ చేయాలంటూ హెచ్చరిస్తున్న అధికారులు

అటవీ స్థలంలో దుకాణాలు తొలగించాలి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం కాలనీలో అటవీ స్థలంలో ఉన్న దుకాణాలు తొలగించాలని అటవీ డీఆర్వో హైమావతి హెచ్చరించారు. ఆమెతో పాటు పలువురు సిబ్బంది శనివారం ఆయా దుకాణాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని భూమిలో శాశ్వత కట్టడాలు చేపట్టడం అభ్యంతరకరమన్నారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు మాట్లాడుతూ పదేళ్లకుపైగా తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నామని విన్నవించారు. వర్షాలు పడుతుండటంతో రేకులు వేసుకున్నామని చెప్పారు. దీనికి అధికారులు ఒప్పుకోకపోగా కొన్నింటిని తొలగించేందుకు ప్రయత్నించారు. బాధితులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, కేసీ కాలువ నంద్యాల ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి వద్దకెళ్లి సమస్యను వివరించారు.

రహదారిపై మురుగు తొలగింపు

స్పందనకు వందనం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో గుడ్ షెపర్డ్ పాఠశాల ప్రాంతంలో కాలువ పొంగి నిత్యం రహదారిపై మురుగు నిలిచేది. ఈ మార్గంలో జనంతోపాటు విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడేవారు. దీనిపై ఈనెల 11న 'రహదారిపై మురుగు.. వేసేదెలా అడుగు' శీర్షికన 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. వెంటనే స్పందించిన అధికారులు కాలువను శుభ్రం చేయించి రహదారిపై మురుగు నిలవకుండా చర్యలు చేపట్టారు.

సరైన వేతనం అందుకోండి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో కూలీలకు సరైన వేతనం వచ్చేలా పనులు చేయించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ సూచించారు. సుగాలిమెట్ట సమీపంలోని కొత్త చెరువులో పూడికతీత పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులు సమయపాలన పాటించి కొలతల ప్రకారం పనులు చేసి రోజుకు

పనులను పరిశీలిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ సూర్యనారాయణ

రూ.307 వేతనం తీసుకోవాలని సూచించారు. నీటి వసతి ఉన్న రైతులు పండ్ల తోటలు పెంచుకునేందుకుగాను 100 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేషన్న, సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

వెలుగోడు, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైనా నూతన పింఛన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చకు తాము ఎప్పుడైనా సిద్ధమని చెప్పారు.

● నంద్యాల పట్టణంలోని వైకాపా కార్యాలయంలో బండిఆత్మకూరు, మహానంది మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే శిల్పా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, వైకాపా జిల్లా మహిళా విభాగం నాయకురాలు సుజాతమ్మ, ఎంపీపీ లాలం రమేష్, చిన్న సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కొలిమిగుంట్ల మండలం కల్వటాల గ్రామంలో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకుగాను భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. భూములిచ్చిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కలప అక్రమ రవాణాకు రంగం సిద్ధం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది, శిరివెళ్ల మండలాల పరిధిలోని చలమ రేంజిలో ఎర్రచందనం, సండ్ర తదితరాలను అక్రమంగా రవాణా

రవాణాకు సిద్ధం చేసిన దుంగలు

చేసేందుకు సిద్ధం చేసినట్లు అటవీ శాఖ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అటవీ రేంజి పరిధితోపాటు కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది ముమ్మరంగా గాలింపు చేస్తున్నట్లు తెలుస్తోంది. వస్తువులను స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఈ దుంగలను అడవిలోని ప్రధాన రహదారికి సమీపంలో ఉంచినట్లు సమాచారం. అక్రమార్కులకు కొందరు సిబ్బంది సహకారం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు స్పందించి నిత్యం నిఘా ఉంచి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహానందీశునికి న్యాయమూర్తి పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానందీశ్వర సహిత కామేశ్వరీదేవి అమ్మవార్లను ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ భాస్కర్ దంపతులు శనివారం దర్శించుకుని విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వారికి ప్రొటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు. దర్శనానంతరం అలంకార మండపంలో వేద పండితులు రవిశంకర అవధాని న్యాయమూర్తి భాస్కర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

వచ్చిన నూతన వాహనాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వాహనాలు వస్తుండడంతో క్షేత్ర పరిధిలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు రెండు ద్విచక్ర వాహనాలు కేటాయించినట్లు సీఐ జి.ప్రసాదరావు శనివారం తెలిపారు. ఈ వాహనాలను గస్తీ నిర్వహణకు వినియోగించనున్నట్లు సీఐ చెప్పారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

యాళ్లూరు (గోస్పాడు), న్యూస్‌టుడే: యాళ్లూరులో దస్తగిరిమౌలాలి స్వామి ఊరేగింపు కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే పీర్లకు చదివింపులు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం జరిపారు.

గ్రామంలో పీరు ఊరేగింపు

కామేశ్వరీదేవి అమ్మవారికి పుట్టింటి సారె

సారెను ఈవో, వేద పండితులకు అప్పగిస్తున్న మహిళలు

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో వెలసిన కామేశ్వరీదేవి అమ్మవారికి ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంతోపాటు మహానంది దేవస్థానం కాలనీ, పార్వతీపురం కాలనీకి చెందిన మహిళలు పుట్టింటి సారె, సౌభాగ్య ద్రవ్యాలు సమర్పించారు. మహిళలు సారెతో ఆలయానికి చేరుకోగా ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, ప్రొటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, వేద పండితులు శాంతారామ్‌భట్, రవిశంకర అవధాని, హనుమంతరాయశర్మ, అర్చకులు రాజమాణిక్యశర్మలు సాదర స్వాగతం పలికారు. గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు పూజలు చేశారు. అనంతరం వేదమంత్రాల నడుమ అమ్మవారికి పట్టుచీరలు, పసుపు కుంకుమ, గోరింటాకు, గాజులు తదితరాలు అందజేశారు.

ఆధ్యాత్మికం

జగజ్జననికి ప్రత్యేక పూజలు

అమ్మవారికి సారె తీసుకొస్తున్న మహిళలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం.. ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న జగజ్జనని అమ్మవారికి శనివారం భక్తులు సారె సమర్పించారు. కొత్తపల్లె, నంద్యాల తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పుర వీధుల మీదుగా సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

రైల్వే అభివృద్ధి పనుల పరిశీలన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు వెంకటరంగయ్య శనివారం పరిశీలించారు. రైల్వేస్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్‌తో కలిసి డబ్లింగ్ పనులు, తాగునీరు, లిఫ్ట్ తదితర పనులను తనిఖీ చేశారు. నంద్యాల-తిరుపతి రైలుకు కోయిలకుంట్లలో స్టాపింగ్, గాజులపల్లి రైల్వేస్టేషన్ పేరు మార్పు తదితర వాటిపై చర్చించారు. నంద్యాల రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వెంకటరంగయ్యను సన్మానిస్తున్న రైల్వేస్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్

అన్నదాతల ఆత్మహత్యలు అరికట్టాలి

మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : రైతుల ఆత్మహత్యలు అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో వారు శనివారం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెరిగిపోయాయని.. దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించకపోవడంతో అప్పులు తీర్చలేక చివరికి ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి నెలకొంటోందని చెప్పారు. అన్ని ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉన్నా సకాలంలో కాల్వలకు నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పొగాకు రైతులకు ఆదుకోవాలని కోరారు.

గాలిమరల ఏర్పాటుకు అడుగులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పిన్నాపురం గ్రామంలో విద్యుదుత్పత్తికి సంబంధించి మరో అడుగు పడనుంది. ఇప్పటికే గ్రీన్‌కో సంస్థ జల విద్యుత్, సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి ఏర్పాట్లు చేసుకోగా విండ్ పవర్ కోసం గాలిమరల ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. 3 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి సంబంధించి రూ.10 కోట్లతో ఒక్కో గాలిమరను నిర్మించనున్నారు.

పంటలు ఎండి.. ముఖాలు వాడి

☛ ఎస్సార్బీసీకి విడుదలవని నీరు

☛ అన్నదాతల్లో ఆందోళన

దెబ్బతింటున్న మొక్కజొన్న

పాణ్యం, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : ఎగువన కురిసిన వర్షాలతో ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. జలాశయాలు నిండటంతో దిగువకు నీటిని వదులుతున్నారు. కొన్ని పంట కాలువలకు మాత్రం నీరందడం లేదు. ముఖ్యంగా ఎస్సార్బీసీకి సాగు నీరు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంటలు దెబ్బతింటుండటంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. నీరు విడుదల చేయనున్నట్లు అధికారులు చెబుతుండటంతో వారు ఆశగా ఎదురుచూస్తున్నారు.

గాలేరు నగరి, ఎస్సార్బీసీ కింద నంద్యాల, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాల పరిధిలో 1.75 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కాలువల కింద చాలామంది పత్తి, మొక్కజొన్న సాగు చేశారు. పంటలు వేసి 20 రోజులు దాటినా సరైన వర్షాలు పడలేదు. దీంతో పంటలు క్రమంగా ఎండుతున్నాయి. మరోవైపు జలాశయాలు నీటితో కళకళలాడుతుండటంతో వరి సాగుకు పలువురు సమాయత్తమవుతున్నారు. నారుమళ్లు వేసేందుకు సిద్ధమయ్యారు. కాలువలకు నీరు విడుదలకాకపోవడంతో సాగుకు సమస్యలు ఎదురవుతున్నాయి. పోతిరెడ్డిపాడు నుంచి ఈనెల 6న బనకచర్లకు నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి తెలుగుగంగ, కేసీ కాలువకు వదిలారు. కానీ ఎస్సార్బీసీ ప్రధాన కాల్వకు మాత్రం నీటిని విడుదల చేయలేదు.

పనులతో ఆటంకం

గోరుకల్లు జలాశయంలో మట్టికట్టకు ఉన్న రాతి పరుపు జారిపోయింది. ఈ నేపథ్యంలో మరమ్మతు పనులు చేస్తున్నారు. వారం రోజులుగా పనులు జరుగుతున్నాయి. ఎస్సార్బీసీ నుంచి నీరు జలాశయంలోకి వస్తే పనులకు ఆటంకం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. కాగా గోరుకల్లు జలాశయం అధికారులు నీటిని విడుదల చేయాలని చెప్పలేదని.. వారు కోరితే వదులుతామని బనకచర్ల అధికారులు పేర్కొంటున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలేవీ?

ఎస్సార్బీసీ కాలువకు ప్రత్యామ్నాయంగా నీటిని విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసే అవకాశముందని, కనీసం 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అన్నదాతలు కోరారు. పనులకు ఆటంకం కలగకుండా గోరుకల్లు జలాశయంలోకి నీటిని విడుదల చేసి అదే పరిమాణంలో పంట కాలువలకు నీటిని వదలాలని రైతులు విన్నవిస్తున్నారు.

పంట దెబ్బతింటోంది

- రమేష్, రైతు కొండజూటూరు

నేను ఐదెకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. విత్తనాలు నాటినప్పటి నుంచి వర్షాలు పడలేదు. పంట క్రమంగా ఎండుతోంది. కాల్వకు నీళ్లు విడుదల చేయలేదు. వెంటనే ఎస్సార్బీసీకి నీటిని విడుదల చేసి ఆదుకోవాలి.

జీవనోపాధులు పెంచడమే లక్ష్యం

రైతులకు జిప్సం అందజేస్తున్న నాబార్డు అధికారులు

గడివేముల, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రజల జీవనోపాధులు పెంచడమే నాబార్డు లక్ష్యమని నాబార్డు డీడీఎం కార్తిక్ అన్నారు. గని గ్రామంలో నాబార్డు వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించడం, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం, పండ్ల తోటల పెంపకం, జీవనోపాధులు పెంచేందుకు రుణాలివ్వడమే నాబార్డు లక్ష్యమన్నారు. గని గ్రామంలో జేఎస్‌డబ్ల్యూ సహకారంతో నీటి కుంటల తవ్వడం, రాతి కట్టడాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు జిప్సం పంపిణీ చేశారు. మహిళలకు రుణాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ మేనేజర్ శివలీల, నవయూత్ అసోసియేషన్ సీఈవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణం డీఏ ప్రకటించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారులకు తక్షణమే డీఏ ప్రకటించాలని ఆర్జేయూపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. షరీఫ్ శనివారం డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటినా ఇంతవరకు ఒక్క డీఏ కూడా చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ కమిషన్‌ను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని శిరివెళ్ల సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. గ్రామంలో రామాలయ ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళలకు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేపడితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై చిన్నపీరయ్య యాదవ్, కానిస్టేబుళ్లు శ్రీను, నాగేష్, శ్యామల ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ హనుమంతనాయక్ అన్నారు. పాండురంగస్వామి ఆలయం సర్కిల్‌లో రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల, సంజామల ఎస్సైలు మల్లికార్జునరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

రహదారి సమస్యకు పరిష్కారం

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణ శివారులోని అవుకుమెట్ట కాలనీ దారిలో వర్షం నీరు, మురుగు నిల్వతో రాకపోకలకు ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారు. సమస్య 'అడుగు తడబడితే మురుగులోకే..' శీర్షికన ఈనాడులో ఈనెల 12న చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై శనివారం పంచాయతీ సిబ్బంది స్పందించి వీధిలో రహదారిపై మట్టితో చదును చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ?: అహోబిలం గ్రామంలో ప్రధాన రహదారిపై పైపులైన్ లీకేజీతో నిత్యం నీరు పారుతోంది. **- మహేష్, అహోబిలం.**

✔: లీకేజీని అరికట్టి సమస్య పరిష్కరిస్తాం. **- పంచాయతీ కార్యదర్శి, సుదర్శన్‌రెడ్డి.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: యర్రగుంట్ల జాతీయ రహదారి సర్వీస్ డ్రైనేజీలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. **- జాకీర్‌బాషా.**

✔: పిచ్చిమొక్కలు తొలగింపు విషయాన్ని హైవే నిర్వహణ ఏజెన్సీ దృష్టికి తీసుకువెళతాం. **- అశ్విన్‌కుమార్, ఈవో.**

బేతంచెర్ల,న్యూస్‌టుడే: ?: బేతంచెర్ల పట్టణంలో బైపాస్ రోడ్డు పక్కన ఉన్న పెద్ద కాల్వలపై ముళ్ల పొదలు పెరిగి పోయాయి. **- రమేష్, బేతంచెర్ల.**

✔: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **-హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్.**

?: బేతంచెర్ల పట్టణంలోని సిద్ధప్ప దేవాలయం పరిసర ప్రాంతంలో అపరిశుభ్రత నెలకొంది. **- బేతంచెర్ల పట్టణ ప్రజలు.**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్, కమిషనర్.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: అప్పలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేయాలి. **-మద్దిలేటి, గ్రామస్థుడు.**

✔: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, బనగానపల్లి.**

అవుకు, న్యూస్‌టుడే: ?: చనుగొండ్ల సమీపంలోని చర్చి వద్ద కాల్వలో మురుగు నిలిచి ప్రమాదకరంగా మారింది. **- నారాయణరెడ్డి, చనుగొండ్ల.**

✔: మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, అవుకు.**

ఆత్మస్థైర్యానికి కరాటే ఉపయుక్తం


కరాటే విద్యార్థులతో జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ

బనగానపల్లి, న్యూస్‌టుడే: కరాటే సాధనతో ఆత్మస్థైర్యం పెరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. శనివారం ఇండోర్ స్టేడియంలో కరాటే, యోగాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం వస్తుందన్నారు. పిల్లలు చరవాణులకు బానిస కాకుండా యోగా, కరాటే, ఇతర క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ మునిస్వామి, కరాటే మాస్టర్ ఫయాజ్, న్యాయవాదులు విక్రమ్, రఫి పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధికి నాబార్డు చేయూత

కలుచట్ల (ప్యాపిలి), న్యూస్‌టుడే: దేశంలో వ్యవసాయరంగం అభివృద్ధికి నాబార్డు వెన్నెముకగా నిలుస్తోందని కలుచట్ల రామ్మూర్తి, వాటర్‌షెడ్ ట్రెజరర్ రవి పేర్కొన్నారు. వాటర్‌షెడ్ కమిటీ, సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నాబార్డు వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం మండలంలోని కలుచట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాబార్డు సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఆర్థిక సాయాన్ని అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి విశేషకృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాకేష్‌వర్మ, సుబ్రహ్మణ్యం, ఈశ్వర్ పాల్గొన్నారు.

రక్షిత పథకం.. నిర్వహణ శూన్యం

పరిశీలన

వానలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రజలకు రక్షిత మంచినీరు అందించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. ట్యాంకులు నిర్దేశిత రోజుల్లో శుభ్రం చేయడం లేదు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో తాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదు. నీరు కలుషితం కాకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామం పీహెచ్‌సీ సమీపంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు ప్రమాదకరంగా మారింది. ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత అలముకుంది. పైకి ఎక్కేందుకు మెట్లు సరిగా లేవు. చాగలమర్రి మండల వ్యాప్తంగా 34 ఓహెచ్‌ఎస్ ట్యాంకు ఉన్నాయి. ట్యాంకులను ప్రతి 15రోజులకొకసారి శుభ్రం చేయాలి. అయితే గ్రామాల్లో అది సక్రమంగా జరగడం లేదు. ట్యాంకుల చుట్టూ అపరిశుభ్రత, ట్యాంకులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ట్యాంకులు ఎక్కేందుకే ప్రమాదంగా ఉండటంతో చాలా వరకు శుభ్రం చేసేందుకు సిబ్బంది సాహసించడం లేదు. నేలంపాడు గ్రామంలో ఓహెచ్ఎస్ ట్యాంకు మరమ్మతులకు గురవ్వడంతో సరఫరా జరగడం లేదు. పెద్దవంగలి ఎస్సీ కాలనీలో ఓహెచ్‌ఎస్ ట్యాంకు మరమ్మతుల కారణంగా నీరు సరఫరా కావడం లేదు.

వృథాగా నీరు.. కనిపించని తీరు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలం బాచేపల్లెతండాలోని నీటి ట్యాంకు ఇది. 17 ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంకు కావడంతో శిథిలదశకు చేరుకుంది. ట్యాంకు నుంచి నీరు లీకేజీ అవుతోంది. దీని ద్వారా గ్రామంలోని 120 ఇళ్లకు ట్యాంకు నీరు సరఫరా అవుతున్నాయి. ట్యాంకు శిథిలం కావడంతో శుభ్రం చేయడానికి సిబ్బంది సాహసించడం లేదు. బత్తలూరు గ్రామంలో ట్యాంకు శిథిలమై పెచ్చులూడి పడుతున్నాయి. పాతకందుకూరు ట్యాంకుపై భాగంలో పగుళ్లు వచ్చి కడ్డీలు బయటపడటంతో వినియోగించడం లేదు. బోర్ల నుంచి నేరుగా కుళాయిలకు నీరు సరఫరా చేస్తున్నారు. గూబగుండంలో 10వేల లీటర్ల సామర్థ్యమున్న నీటి ట్యాంకు దెబ్బతింది. అహోబిలంలోని ఇందిరమ్మ కాలనీలో ట్యాంకు పైభాగంలో చీలిక ఏర్పడింది. రుద్రవరం మండలంలో 12 ట్యాంకులు ఉండగా మందలూరులో ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దొర్నిపాడు మండలంలో బుర్రారెడ్డిపల్లె, కొండాపురం, దొర్నిపాడులో ట్యాంకులు దెబ్బతిన్నాయి. దొర్నిపాడులో ఎంపీపీ పాఠశాల వద్ద ఉన్న ట్యాంకు పెచ్చు లూడుతోందని స్థానికులు చెబుతున్నారు.

బుద్ధుడి బోధనలు అనుసరణీయం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ బుద్ధిడి బోధనలతో హేతుబద్ధమైన జీవన సంస్కృతి నిర్మించుకోవాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు అన్నారు. కోవెలకుంట్లలోని ఇందిరమ్మ కాలనీ దగ్గర జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లె ఓబయ్య ఆధ్వర్యంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరంజీవి, కార్యదర్శి రామలింగం, రాష్ట్ర కార్యదర్శి ఫణి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు నాగమహేష్ తదితరులు పాల్గొన్నారు.

డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

నిధుల్లేక నిలిచిన నిర్మాణం

ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. నాడు- నేడు కింద సచివాలయ భవన నిర్మాణానికి 2020లో రూ.40 లక్షల నిధులు కేటాయించారు. భవన నిర్మాణానికి అధికారులు రూ.20 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఐదేళ్లయినా సచివాలయ భవన నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, హరివరం(ఉయ్యాలవాడ)

స్వచ్ఛ సంకల్పం ఇదేనా?

డోన్ మండలంలోని దొరపల్లి గ్రామంలో రహదారిపైనే చెత్తను పారబోస్తున్నారు. డోన్ నుంచి గ్రామంలోకి వెళ్లాలంటే ప్రధాన రహదారి పక్కనే ఇలా చెత్త కుప్పలుగా పోసి, రహదారికి అడ్డంగా వేశారు. గ్రామ సచివాలయానికి కనుచూపు దూరంలో ఉన్న దీన్ని పట్టించుకునే నాథుడు లేడని గ్రామస్థులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరారు.

– న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

నడక దారిలో గుంత.. ప్రమాద చింత

ఆళ్లగడ్డ పురపాలిక శివారులో పడకండ్ల వంతెనపై బాటసారులు నడిచేందుకు దారి ఉంది. సిమెంట్ పలకలతో ఉన్న ఈ దారిలో బలహీనమై రంధ్రాలు పడి ప్రమాదకరంగా మారాయి. నిత్యం ఈ వంతెనపై ఉదయం నడక సాగించే ప్రజలు పొరపాటున ఈ గుంతలో అడుగు పెడితే ప్రమాదం జరగడం ఖాయం. సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట్ల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ, జడ్పీ పాఠశాలలు రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీ పెంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించేందుకు పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు దుకాణాల్లో విక్రయించకుండా యజమానులకు అవగాహన కల్పించాలన్నారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల జిల్లాలో నిన్న ఒక్కరోజే అప్పుల భారంతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరం అన్నారు.

సంక్షిప్త సమాచారం

డోన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాశ్‌రెడ్డితో ఆర్యవైశ్యుల ముఖాముఖి చర్చ కార్యక్రమం ఉంటుందని ఆ సంఘం నాయకులు తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అవసరం అని ప్రార్థన సమయం నిర్వాహకుడు జాన ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ ఆర్థిక సాయంతో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోగులు, గర్భిణులకు రొట్టెలు, పప్పు, గుడ్లు, అరటిపండ్లు అందజేశారు.

యు.కొత్తపల్లె(డోన్), న్యూస్‌టుడే: యు.కొత్తపల్లె గ్రామంలో ముస్లిం శ్మశానవాటికలో నీటి సమస్య ఉండటంతో గ్రామస్థులు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన శ్మశానవాటికలో బోరు వేయించినట్లు గ్రామ నాయకులు శ్రీనివాసులు, మిన్నెల్లా తదితరులు తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం, కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కొలిమిగుండ్ల మండలంలోని మదనంతపురం గ్రామంలో రైతు ప్రసాద్‌కు చెందిన అరటి తోటను బర్రెల గుంపు ధ్వంసం చేశాయి. దాదాపుగా 2.5 ఎకరాల్లో సాగు చేసిన అరటి తోట నాశనమైందని బాధితుడు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.

ఆధ్యాత్మికం

పావన నృసింహ ఆలయంలో పూజలు

హోమం చేస్తున్న భక్తులు

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో పావన నృసింహస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆలయంలో స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజులు కావడంతో సంప్రదాయబద్ధంగా విశేష ఆరాధనలు చేశారు. స్వామి మూలవిగ్రహానికి అభిషేకం చేసి ఆలయ ఆవరణలో హోమ గుండం ఏర్పాటు చేసి హోమం జరిపారు. స్వామి విగ్రహదాతలకు ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

కల్యాణంలో పాల్గొన్న ఉభయదారులు, భక్తులు

మూడురాళ్లపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. శ్రవణ నక్షత్రం సందర్భంగా స్థానిక ఆలయంలో ఆనంద్‌కుమార్ రెడ్డి, లోహితాక్ష, ఆదిత్యరెడ్డి తదితరులు ఉభయదారులుగా కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని కల్యాణం తిలకించారు. అనంతరం ఆలయ ఆవరణలో పల్లకి ఉత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల్లో భక్తుల సందడి

ఆళ్లగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎగువ,దిగువ ఆలయాలతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలోని పావన నృసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఎగువ అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని సినీ గాయకుడు విజయ్‌ప్రకాష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

పచ్చర్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలోని సర్వనరసింహస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా అర్చకులు రంగనాయకులు, పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివార్లకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం వాసాపురం వెంకటేశ్వర ఆలయంలో శనివారం వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితుడు గోపీశర్మ వచ్చిన భక్తులతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అల్పాహారం అందజేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి అనంతపురానికి చెందిన షణ్ముఖరెడ్డి, శ్వేత దంపతులు రూ.25వేల విరాళాన్ని ఆలయ అర్చకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

బనగానపల్లి, న్యూస్‌టుడే: నందవరం చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవాలకు మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఆలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పీవీ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి శనివారం బనగానపల్లిలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 24వ తేదీ అమ్మవారి జయంతి నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రదీప్‌స్వామి, లక్ష్మీరెడ్డి, తులసిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ రాజారెడ్డికి ఆహ్వాన పత్రిక ఇస్తున్న పీవీ కుమార్‌రెడ్డి తదితరులు

ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

కొమ్మెమర్రి (ప్యాపిలి), న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి మండలంలోని కొమ్మెమర్రి, కొలుపల్లె, బూరుగల, సీతమ్మతండా గ్రామాల్లో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణయాదవ్, ఆర్ఈ నాగరాజు, కొమ్మెమర్రి వెంకట్రాముడు, రంగస్వామి, శివారెడ్డి, నాగిరెడ్డి, హేమంత్, విష్ణు పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రన్నతోనే సాధ్యం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్రికె ఫణిరాజ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీకి చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు, పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రంజిత్, టీఈ రాఘవేంద్ర గౌడ్, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని గ్రామ తెదేపా నాయకులు జయరామిరెడ్డి, శీలం లక్ష్మీప్రసాదు పేర్కొన్నారు. యర్రగుంట్ల గ్రామంలో శనివారం జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు'

పథకాలను వివరిస్తూ కరపత్రాన్ని అందజేస్తున్న తెదేపా నాయకులు

కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ కాలనీల్లోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు, పనితీరు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మద్దిలేటి, సుబ్బారెడ్డి, జమాల్‌బాషా, రాము, లింగమయ్య పాల్గొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జి విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో బైటిపేట, గౌరిపేట, కొత్తబస్టాండు, హనుమాన్ నగర్ తదితర కాలనీల్లో టైలర్ రాముడు, మాధవ్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేశ్వర ఆచారి, పుట్టపాశం, గౌతమ్ పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో రూ.16కోట్లతో అభివృద్ధి పనులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని గాయత్రినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు పథకాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సుపరిపాలన తెదేపాతోనే సాధ్యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు వరంగా ఇస్తామన్నారు. అనంతరం గాయత్రీ మాతాలయంలో పూజలు చేశారు.

గాయత్రి నగర్‌లో కాలనీవాసికి కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని ఆల్వకొండ గ్రామంలో దస్తగిరి, మౌలాలిస్వాముల పీర్లను గ్రామస్థులు అలంకరించి ఊరేగించారు. తమ ఇంటి ముందుకు వచ్చిన పీర్లకు ప్రజలు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

మాయలూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: మాయలూరులో శనివారం జియారత్ ముగిసింది. దస్తగిరి, మౌలాలిస్వాముల పీర్లను అలంకరించి ఫాతెహాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగించారు.

ముగ్గురిపై వేధింపుల కేసు నమోదు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ముగ్గురిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు శనివారం తెలిపారు. ఆసర్‌పేట కాలనీకి చెందిన నజిరిన్ అనే మహిళను ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఇద్రూస్‌వలితో రెండు నెలల కిందట వివాహమైంది. అత్త మౌలాబీ, మామ ఇద్రూస్‌బాషా, భర్త వలి అదనపు కట్నం తేవాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారంటూ బాధితురాలు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

స్మార్ట్ మీటర్లు.. ప్రజలకు ఉరితాళ్లు

ప్యాపిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజల మెడలకు ఉరితాళ్లు బిగించే ప్రయత్నం చేస్తోందని సీపీఎం నాయకులు చిన్న రహిమాన్, రామాంజినేయులు విమర్శించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో లక్ష్మణ్ అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డదిడ్డంగా పాలకవర్గాలు ప్రజలపై విద్యుత్ భారాలను మోపుతున్నాయన్నారు. కార్యక్రమంలో రంగస్వామి, శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

అక్రమంగా అమ్మేసి.. పంట దున్నేసి

అర్జీని చూపుతున్న రైతు అబ్దుల్ హుసేన్

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అనాదిగా అనుభవంలో ఉన్న రైతు పొలాన్ని కాజేసి అక్రమంగా ఇతరులకు అమ్మేశారు వైకాపా నాయకులు. సాగు చేసిన పంటను దున్నేసి దౌర్జన్యానికి దిగారు. ఓబులంపల్లె గ్రామానికి చెందిన అబ్దుల్ హుశేన్ 241 సర్వే నంబరులోని అర ఎకరా పొలాన్ని 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. ఈ పొలం తన తండ్రి హుశేన్ సాహెబ్ గ్రామానికి చెందిన గయిని సరస్వతి, వెంకటరమణయ్య నుంచి 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేశారు. కానీ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. దీన్ని అవకాశంగా తీసుకొని గ్రామానికి చెందిన వైకాపా నాయకులు అర ఎకరా పొలాన్ని గత వైకాపా ప్రభుత్వంలో పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఇటీవల ఆళ్లగడ్డకు చెందిన వ్యక్తికి ఆ పొలాన్ని విక్రయించారు. ఏళ్ల తరబడి నుంచి అనుభవంలో ఉన్న రైతు అబ్దుల్ హుశేన్ కంది విత్తనం వేసుకోగా శుక్రవారం వైకాపా నాయకులు దౌర్జన్యంగా దున్నేశారు. దీంతో సదరు రైతు ఆళ్లగడ్డ గ్రామీణం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పొలం సమస్యపై విచారణ చేపట్టాలని తహసీల్దారును కోరామని ఎస్సై వరప్రసాద్ తెలిపారు.

ఔషధాలు ఇవ్వలేదని వాగ్వాదం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: తాడిపత్రిలో శనివారం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రోగికి ఔషధాలు ఇవ్వకుండా మోసం చేశారని వాగ్వాదం చోటు చేసుకుంది. రామాపురానికి చెందిన కబీర్ కడుపునొప్పితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా వైద్యులు మందులు రాసిచ్చారు. వాటిని రోగి బంధువులు కొనుగోలు చేసి సిబ్బందికి అందజేశారు. ఆ మందులు తిరిగి ఔషధ దుకాణంలో విక్రయిస్తుండగా కబీర్ బంధువులు పట్టుకున్నారు. రోగికి ఇవ్వాల్సిన మందులు మళ్లీ దుకాణంలో విక్రయించడంపై వైద్య సిబ్బందిని నిలదీశారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

చాగలమర్రిలో దొంగల హల్‌చల్


సీసీ కెమెరాలో ఇనుప రాడ్డుతో కనిపిస్తున్న దొంగ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని మెయిన్ బజారులో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేశారు. బైసాని మురళి, ఆకుల ఇర్షాద్‌కు చెందిన దుకాణాల తలుపులను, సుంకు ఆనంద్, తొమ్మండ్రు గురుప్రసాదు, బింగుమళ్ల సుదర్శన్ ఇళ్ల తాళాలను పగులగొట్టారు. శబ్దాలు విన్న ఇంట్లోని వారు కేకలు వేయడంతో దొంగలు అక్కడి నుంచి పారిపోయారు. తాళాలు, వాకిళ్ల ధ్వంసం చేయడంతో వ్యాపారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నైపుణ్య శిక్షణ.. భవితకు రక్షణ

బ్యూటీషియన్ కోర్సుపై శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని

సంజామల, బనగానపల్లి, న్యూస్‌టుడే: పేదింటి బాలికలు విద్యకు దూరం కాకుండా అక్షరాస్యులను చేయటంతో పాటు భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేందుకు నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తోంది కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాలు. దీంతో విద్యార్థినులు చదువుతో పాటు స్వయం ఉపాధిలో శిక్షణ పొంది ఆత్మస్థైర్యంతో జీవితంలో రాణించేందుకు భరోసా పొందుతున్నారు. భవిష్యత్తులో తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్నారు.

వివిధ అంశాల్లో తర్ఫీదు

సంజామల కేజీబీవీలో ఆరోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 250 మంది దాకా విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఇద్దరు ప్రత్యేకంగా ఒకేషనల్ ఉపాధ్యాయినులను ప్రభుత్వం నియమించింది. బాలికలకు రోజువారీగా రెండు పీరియడ్లు కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు బ్యూటీ అండ్ వెల్‌నెస్‌లో, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు టైలరింగ్, కుట్లు, అల్లికల్లో తర్ఫీదు ఇస్తున్నారు. బ్యూటీ శిక్షణలో ఐబ్రోస్, ఫేస్‌వాష్, కేశాలంకరణ, మెహెందీ వేయడం నేర్పిస్తారు. శిక్షణ పొందిన బాలికలు పరీక్షలు రాసి ధ్రువపత్రాలు పొందుతున్నారు. తరగతులను బట్టి బాలికలు వివిధ అంశాల్లో నైపుణ్యాలు సాధిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం, పెరటి తోటలు, ఆర్గానిక్ ఫార్మింగ్‌పైనా శిక్షణ ఇస్తున్నారు.

అలంకరణపై పట్టు సాధించా

– మమత, పదో తరగతి

గతంలో కుట్లు, అల్లికల్లో అన్ని రకాలు నేర్చుకున్నా. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సులో మా టీచర్ వద్ద మెలకువలు నేర్చుకుంటున్నా. చదువుతో పాటు బ్యూటీషియన్‌లో భవిష్యత్తులో రాణిస్తాననే నమ్మకం ఏర్పడింది. సెలవుల్లో ఇంటికి వెళ్లినప్పుడు అలంకరణ సామగ్రి తయారు చేస్తున్నాను. ఈ శిక్షణ నాలో ఆత్మస్థైర్యాన్ని నింపాయి.

ఆసక్తితో నేర్చుకుంటున్నా

– కావేరి, ఇంటర్మీడియట్

అల్లికలు, కుట్లు శిక్షణ ఇవ్వటంతో అల్లికల్లో నైపుణ్యం సాధించాను. రకరకాల అలంకరణ వస్తువులను తయారు చేస్తున్నాను. భవిష్యత్తులో రాణించాలనే లక్ష్యంతో చదువుతో పాటు వివిధ నైపుణ్యాలను నేర్చుకుంటున్నాను. భవిష్యత్తులో ఉద్యోగం సాధించలేక పోయినా ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. మాలాంటి పేద బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం.

(c) eenadu

ఈనాడు
ఒడిశా
ఆదివారం జులై 13, 2025

పిడుగుపాటుతో ముగ్గురి మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా నీలగిరి సమితిలోని ఛత్రపూర్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం కాలువ వద్ద మరమ్మతు పనుల్లో పాల్గొన్న ఆయిదుగురు కార్మికులు భోజనం చేస్తున్న సమయంలో పిడుగు పడింది. ఘటనా స్థలంలో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు మృతి చెందారు. మరో మహిళ, పురుషుడు గాయాలతో బయటపడటంతో వారిని నీలగిరి ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. సాయంత్రానికి వీరు కోలుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

డెలాంగ్‌లో బర్డ్‌ఫ్లూ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లా పిపిలి సమితిలోని డెలాంగ్‌లో బర్డ్‌ఫ్లూ వ్యాపించింది. శుక్రవారం నాలుగు పౌల్ట్రీల్లోని కోళ్లు అకస్మాత్తుగా మృతి చెందాయి. దీనిపై యజమానులు పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియజేశారు. రక్తనమూనాల పరీక్షల తర్వాత 14 కోళ్ల పౌల్ట్రీల్లో కోళ్లలో బర్డ్‌ఫ్లూ లక్షణాలు కనిపించాయి. వైరస్ వ్యాపించకుండా శనివారం ఆయాచోట్ల 6,100 కోళ్లను పూడ్చిపెట్టి శానిటైజ్ చేశారు.

పెరుగుతున్న అతిసారం బాధితులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని దిగపహండి, పాత్రపుర, సన్నఖెముండి తదితర సమితుల్లో మెల్లమెల్లగా అతిసారం బాధితుల సంఖ్య పెరుగుతోంది. వ్యాధి బారిన పడి జిల్లాలోని వివిధ సబ్ డివిజనల్ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో 14 మంది చికిత్సలు పొందుతున్నారని జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌వో) కార్యాలయం అధికారులు శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో మరో 11 మంది చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

భువనేశ్వర్ చేరుకున్న నవీన్

తన నివాసంలో బిజద అధినేత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, బిజద అధినేత నవీన్ పట్నాయక్ శనివారం మధ్యాహ్నం భువనేశ్వర్ చేరుకున్నారు. విమానాశ్రయంలో పార్టీ నేతలు, అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. తర్వాత ఆయన నవీన్ నివాస్‌కు చేరుకున్నారు. గతనెల శస్త్రచికిత్స కోసం ముంబయి వెళ్లిన ఆయన కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఆరోగ్యవంతులై భువనేశ్వర్ చేరుకున్నారు.

కదిలిన బస్సులు

భువనేశ్వర్, రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: గత 4 రోజులుగా బంద్ చేస్తున్న ప్రైవేటు బస్సుల కార్మికులు ఆందోళన విరమించడంతో శనివారం బస్సులు తిరిగాయి. దీంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి అన్ని రూట్లలో బస్సుల రాకపోకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రాత్రి పూరీలో రాష్ట్ర ప్రైవేటు బస్సు ఆపరేటర్ల సమాఖ్యల ప్రతినిధులు సమావేశమై బస్సులు నడిపించాలని నిర్ణయించారు. మరోవైపు సమ్మెకు దిగిన డ్రైవర్ల సంఘంలో చీలికలొచ్చాయి. డిమాండ్లు ప్రభుత్వం ఆమోదించిన తర్వాత లిఖిత పూర్వక హామీ ఇవ్వాలన్న షరతు సరికాదని పేర్కొంటూ ఎక్కువమంది ఆందోళన విరమించారు. విధులకు హాజరవ్వాలని నిర్ణయించారు. దీంతో ఉదయం నుంచి బస్సులు, లారీలు కదిలాయి. పెట్రోలు బంకులకు నిలిపోయిన ఇంధనం సరఫరా పునఃప్రారంభమైంది. మంగళవారం నుంచి డ్రైవర్ల సంఘం సమ్మెకు దిగింది. మిగిలిన బస్సులు మాత్రమే ప్రధాన మార్గాల్లో రాకపోకలు సాగించాయి. ఇవి తక్కువ సంఖ్యలో ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

నిన్నటి వరకు నిలిచిన బస్సులు

ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయను
కేంద్ర మంత్రి జోయల్ ఓరం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తాను ఇక నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనబోనని, ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేయనని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జోయల్ ఓరం స్పష్టం చేశారు. శనివారం సంబల్‌పూర్‌లో జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను శాసనసభ, లోక్‌సభలకు ఎనిమిదిసార్లు ప్రాతినిధ్యం వహించానని, సమీప భవిష్యత్తులో జరగనున్న ఎన్నికల్లో యువతీ యువకులకు ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అదే సమయంలో తాను రాజకీయ సన్యాసం తీసుకునే ప్రసక్తే లేదని, భాజపా కోసం అంకితభావంతో సేవలందిస్తానన్నారు. రాజ్యసభ, గవర్నర్ పదవులకు అవకాశమిస్తే బాధ్యతగా విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఏనాడు అసంతృప్తికి గురి కాలేదని, భాజపా నాయకత్వం తనకు అన్నివిధాలా ఆదరించిందని తెలిపారు. సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జోయల్ ఇదివరకు దివంగత అటల్‌బిహారీ వాజ్‌పేయి మంత్రివర్గంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. 2024లో ఎన్నికైన ఆయనకు ప్రధాని నరేంద్రమోదీ మళ్లీ మంత్రివర్గంలో అదే శాఖ బాధ్యతలు అప్పగించారు.

రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో జోయల్ ఓరం

రాష్ట్రాభివృద్ధే ప్రధాని అభిమతం: ధర్మేంద్ర

యువతికి నియామకపత్రం అందజేస్తున్న కేంద్రమంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర హితం కోరుకుంటున్నారని, ఆయన ప్రోత్సాహంతో వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ముందంజ వేస్తున్నాయని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. శనివారం భువనేశ్వర్‌లో 16వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మేంద్ర 204 మంది యువతీ యువకులకు కేంద్రం ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాల్లో నియామకపత్రాలు (జాయినింగ్ ఆర్డర్లు) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి తథ్యమని, అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వికసిత్ ఒడిశా ధ్యేయం నెరవేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్నాథుని ఆభరణాలు వెంటనే లెక్కించాలి

లెనిన్ మహంతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని ఆభరణాల లెక్కింపు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, దీన్ని ఆలస్యం చేయొద్దని బిజద అధికార ప్రతినిధి లెనిన్ మహంతి డిమాండ్ చేశారు. శనివారం భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రత్నభాండాగారం మరమ్మతులు పురావస్తుశాఖ (ఏఎస్ఐ) పూర్తి చేసిన నేపథ్యంలో స్వామి సంపద తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో ఉండటం వల్ల భద్రతాపరంగా ఇబ్బందులు కలుగుతాయన్నారు. రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ)కు చెందిన ఇద్దరు అధికారుల పర్యవేక్షణలో లెక్కింపు చేయడానికి వీలుగా ఆలయ పాలనకు లేఖ రాశామని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారని, ఇది వెంటనే సాధ్యం కాదన్నారు. లెక్కింపునకు వారు అవసరం లేదని, జగన్నాథ ఆలయ చట్టం-1955 ప్రకారం నిపుణుల ఆధ్వర్యంలో చేపడితే సరిపోతుందన్నారు.

మోదీ, రాజ్‌నాథ్‌లను కలిసిన సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శనివారం ప్రధాని మోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌ను కలిశారు. శనివారం మధ్యాహ్నం దిల్లీలో ప్రధాని కార్యాలయంలో నరేంద్ర మోదీని కలిశారు. తమ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. వికసిత్ ఒడిశా ధ్యేయంగా చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శుక్రవారం రాత్రి దిల్లీలో రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆయన నివాసంలో కలిశారు. తీర భద్రత, బంగ్లాదేశ్ చొరబాటుదారుల ఏరివేత, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న గాలింపు గురించి తెలియపరిచారు. ఆయనకు విజన్ ఒడిశా పుస్తకం అందజేశారు.


ప్రధానికి జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి

నాటు పడవపై ప్రయాణం.. అరచేతిలో ప్రాణం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ సమితి చారంగుల్ పంచాయతీ పరిధిలో లెంజిగుడ నది ఘాట్ వద్ద వంతెనను నిర్మించాలని 6 గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో లెంజిగుడ, పొడగుడ, కల్లాడి, మలిలి గుడుమన్న గుడ, గుమల్‌గుడలు కెరంది నది మంపు గ్రామాలుగా గుర్తింపుపొందాయి. ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు మార్గంలో సునాబెడ, సిమిలిగుడలకు చేరుకోవాలంటే 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. అదే నదిపై వంతెన నిర్మాణమైతే కేవలం 5 కిలోమీటర్లు ప్రయాణిస్తే జంట పట్టణాలకు చేరుకోవచ్చు. నదిపై వంతెన నిర్మించాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా నదిలో నాటు పడవలపై ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు కూడా ఇలా పాఠశాలలకు వెళ్లి వస్తున్నారు. వేసవి కాలంలో ప్రజలే స్వయంగా కర్రలతో వంతెన నిర్మించుకుంటారు. నీళ్లు తక్కువగా ఉండటంతో రాకపోకలు సాఫీగా సాగుతుంటాయి. వర్షాకాలం రావడంతో మళ్లీ ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. గతంలో ప్రభుత్వం మోటార్ బోటు సమకూర్చినా ప్రస్తుతం అది మరమ్మతులకు గురై మూలకుచేరింది. వేరే గత్యంతరం లేక నాటు పడవలే దిక్కయ్యాయి. గేడిడి బాధిత గ్రామాల ప్రజలు నది ఒడ్డున నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దాంతో వెంటనే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించినా పనులు మాత్రం ఇంకా ప్రారంభించలేదు. తక్షణమే వంతెన నిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆ ప్రాంతాలు హెచ్చరించారు.

త్వరలోనే టెండర్ల ప్రక్రియ.. పొట్టంగి ఎమ్మెల్యే రామ్‌చంద్ర కడంను 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, ప్రభుత్వం ఆమోదం పొందిన వెంటనే నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు.

నిత్యం విద్యార్థులకు తప్పని అవస్థ

వేసవి కాలంలో గ్రామస్థులు నిర్మించుకున్న తాత్కాలిక వంతెన

గవర్నరుకు అవార్డు చూపించిన సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ శనివారం భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నరు కంభంపాటి హరిబాబును కలిసిన ఆయన దిల్లీలో అందుకున్న 'అగ్రికల్చర్ లీడర్‌షిప్ ఎక్సలెన్సీ-2025' అవార్డును చూపించారు. సింగ్‌దేవ్ వెంట రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద పాఢి కూడా ఉన్నారు. అవార్డు రావడంపై గవర్నరు హర్షం వ్యక్తం చేశారు.

హరిబాబుకు అవార్డు చూపుతున్న సింగ్‌దేవ్. పక్కన అరవింద పాఢి

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్ఎం కళాశాలకు చెందిన ఒక విద్యార్థిని శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో భువనేశ్వర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. కళాశాల ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన అధ్యాపకుడు సమీర్ సాహు తనకు వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె కళాశాల ప్రధాన ద్వారం వద్ద కొద్దిసేపు ధర్నా చేసింది. తర్వాత శరీరంపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. తోటి విద్యార్థిని ఆమెను కాపాడే ప్రయత్నంలో స్వల్పంగా గాయపడింది. ఈ ఘటన తర్వాత సహదేవ్ ఖుంటా ఠాణా పోలీసులు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకున్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

బ్రహ్మపురలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' వాహన ప్రదర్శన

ప్రదర్శనకు ఉంచిన వాహనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల్లో ప్రజల ముంగిట్లోకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్రం సహకారంతో హైదరాబాద్‌కు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' వాహనం శనివారం బ్రహ్మపురకు చేరుకుంది. నగర శివారున 16వ నెంబరు జాతీయ రహదారిపై ఓ పెట్రోలు బంకు ఆవరణలో ఈ వాహనాన్ని ఉంచారు. రోటరీ క్లబ్ ఆఫ్ బ్రహ్మపుర సెంట్రల్ ప్రతినిధులు ఆచార్య నారాయణ మిశ్ర, డాక్టర్ కిరణ్‌కుమార్ పాణిగ్రహి, ఎమ్మెకేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి రిజిస్ట్రార్ సంగ్రాం శేఖర్ పండా తదితరులు ఈ వాహనంలోని వైద్య సౌకర్యాలను పరిశీలించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ వాహనంలో ఓ వైద్యుడు, నర్సు, ఫార్మాసిస్టు, పాథాలజిస్ట్, ఈసీజీ సాంకేతిక నిపుణుడు తదితరులు ఉండేందుకు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. రెండు పడకలున్నాయని, ప్రజలకు వివిధ రోగ నిర్ధారణ పరీక్షలు, ఈసీజీ, ఎక్స్‌రే, దంత, నేత్ర పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు అమర్చారన్నారు. సంబంధిత సంస్థ ఒడిశాకు ఇటువంటి రెండు వాహనాలతో సేవలందించేందుకు ముందుకు వచ్చిందని, వీటిలో గంజాం జిల్లాకు ఒకటి ఇస్తారని చెప్పారు. వాహనాలు ఇంతకుముందు నాలుగు రాష్ట్రాల్లో సేవలందించాయని, ఆయాచోట్ల సంబంధిత జిల్లా యంత్రాంగాలు మానవ వనరులతోపాటు ఔషధాలు సమకూర్చాయని వారు తెలిపారు. ఈ వాహనం ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాల ఇళ్ల ముంగిట్లో వివిధ రకాల ఉచిత వైద్య సేవలు అందించేలా రోటరీ క్లబ్ ఆఫ్ బ్రహ్మపుర సెంట్రల్ జిల్లా యంత్రాంగంతో చర్చిస్తుందని ఆచార్య నారాయణ మిశ్ర చెప్పారు. ఎమ్మెకేసీజీ ఆధ్వర్యంలో ఈ వాహనం ద్వారా జిల్లా వాసులకు సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగంతో మాట్లాడుతామని ఎమ్మెకేసీజీ రిజిస్ట్రార్ సంగ్రాం పండా తెలిపారు.

'హాస్పిటల్ ఆన్ వీల్స్' వాహనంలో ఎక్స్‌రే ఇతరత్రా వైద్య సౌకర్యాలు

ప్రారంభించి వదిలేశారు
నిలిచిన బెడాబొంధొ చెరువు అభివృద్ధి పనులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని పలు అభివృద్ధి పనులపై నివేదికలు పూర్తయినా అవి కార్యరూపం దాల్చక సగంలోనే నిలిచిపోతున్నాయి. 26వ వార్డులో ఎన్నాళ్ల నుంచో నిర్లక్ష్యానికి గురైన అతిపెద్ద బెడాబొంధొ చెరువు అభివృద్ధి పనులను గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. ఇందుకోసం 2023లో అమొ పొఖొరి పథకం కింద రూ.29 కోట్ల వ్యయ అంచనాతో ఆ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ, సందర్శకుల ఆహ్లాదం కోసం వివిధ నిర్మాణం పనులు చేపట్టేందుకు సమగ్ర నివేదిక రూపొందించి ఆమేరకు బెంగళూరు నుంచి నమూనా తెప్పించిన సంగతి తెలిసిందే. మొదటివిడతగా మంజూరైన రూ.7.50 కోట్ల నిధులతో చెరువులో పూడికతీత, పరిశుభ్రత పనులు ప్రారంభించారు. ఇంతలో ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత చెరువు ఊసేలేదు. దీంతో ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. దీంతో అనుకున్న పనులు సకాలంలో జరగక సగంలోనే నిలిచిపోయాయి. బీఈఎంసీకి కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె ఇటీవల చెరువు పనులు ఎంతవరకు వచ్చాయన్న ఆరా తీసి స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం చెరువును శుభ్రపరిచి, ఆయా ప్రాంతాల ప్రజలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇందుకోసం వ్యయఅంచనా నివేదికను తయారు చేయాలని సంబంధిత కార్యనిర్వాహక ఇంజినీర్లకు చెప్పారు. దీంతోపాటు బెజ్జిపురం, నెళియాబొంధొ చెరువుల పనులను కూడా ఆయన పరిశీలించారు. ఆ వార్డు కార్పొరేటరు ధీరేస్ సాబత్ మాట్లాడుతూ ఏడాదిగా ఆయా పనులు ముందుకుసాగలేదని, నిధులు కూడా మంజూరు కాలేదని చెప్పారు. నగరంలో అతిపురాతన చెరువైన బెడాబొంధొను అభివృద్ధి చేయాలని, తొలుత అనుకున్న ప్రకారం చెరువు చుట్టూ పచ్చదనం, సుందరీకరణ పనులు, నడిచేందుకు వీలుగా పలకలతో ప్లాట్‌ఫాంలు నిర్మించాలని కమిషనర్‌ను కోరారు. చెరువు మళ్లీ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సాబత్ చెప్పారు.

పనులు పరిశీలించిన తరువాత సంబంధిత అధికారులతో చర్చిస్తున్న కమిషనర్ ప్రథమేష్ రాజేషిర్కె

సగంలో నిలిచిపోయిన బెడాబొంధొ చెరువు పనులు

14న సీఎం వినతులు స్వీకరించరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి సోమవారం (14న) వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనబోరని సీఎంవో అధికార వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. ముఖ్యమంత్రి ఇతర కార్యక్రమాల్లో తీరిక లేకుండా ఉండడంతో కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు.

ఉత్తమ వైద్యుడిగా సుమంత్‌కు పురస్కారం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సబ్ డివిజనల్ ఆసుపత్రిలో స్త్రీ, ప్రసూతి నిపుణుడు డా॥ సుమంత్ రౌల్‌కు ఉత్తమ వైద్యుడిగా పురస్కారం దక్కింది. భువనేశ్వర్‌లో రాష్ట్ర ఆరోగ్యశాఖ తరఫున జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, చెక్కు అందుకున్నారు. రాష్ట్రంలో 15 మంది వైద్యులకు ఈ సత్కారం లభించింది. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ.. గర్భిణులకు మెరుగైన వైద్యం అందించడం, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించడమే తన ధ్యేయమని తెలిపారు.

మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, చెక్కును అందుకుంటున్న డా॥ సుమంత్

కాంగ్రెస్ శ్రేణుల్లో 'జోష్'

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భయపడొద్దని, ఉద్యమించాలని, వారికి తాను అండగా ఉంటానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. జనం మన బలం, బలగం అన్నది విస్మరించొద్దని సూచించి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. భువనేశ్వర్‌లోని బహిరంగ సభలో పాల్గొన్న ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, కె.సి.వేణుగోపాల్ శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయానికొచ్చారు. పీసీసీ, సీఎల్పీ నాయకులు, జిల్లాల అధ్యక్షులతో మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో ఐక్యత కొరవడుతోందని, గ్రూపులు కడుతున్నారని, తరచూ హస్తినలో ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర నేతలపై ఫిర్యాదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇది పార్టీని బలహీనపరుస్తుందన్నారు. 25 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని, ఇదంతా ఆకలింపు చేసుకున్న హస్తిన పెద్దలు సార్వత్రిక ఎన్నికలకు చాలా సమయం ముందునుంచే ఒడిశాలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా కదలాలని సూచించినట్లు చెప్పారు.

సమయం ఉంది

తృతీయ స్థానంలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్‌ను మళ్లీ మొదటి మెట్టుపైకి తేవడానికి అంతా శ్రమించడం, 2027 ప్రారంభంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, 2029 సార్వత్రిక పోరుకు సన్నద్ధం కావాలని రాహుల్ సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలు ఉతికి ఆరేయాలని, ఉద్యమించాలని, తాను అండగా ఉంటానని శ్రేణులకు భరోసా ఇచ్చారు. 'మిత్రులారా.. సమయం ఉంది. ప్రజలకు చేరువకండి. ప్రధాన ప్రతిపక్షం బాధ్యత మీరే తీసుకోండి' అని అగ్రనేత దిశా నిర్దేశం చేశారు.

భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పెద్దలు మల్లికార్జున, రాహుల్, వేణుగోపాల్ తదితర నాయకులు

ఈసారి గురి తప్పకూడదు

ఎన్నికల సమయంలోనే రాష్ట్రానికొచ్చే ఏఐసీసీ పెద్దలు ఒడిశాపై అంతగా శ్రద్ధ చూపలేదు. ఇది పార్టీకి ప్రతికూలతగా మారింది. శ్రేణుల్లో నిరుత్సాహం ప్రబలింది. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిజద ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నా ఆ బాధ్యత సక్రమంగా నిర్వర్తించలేకపోతోంది. విపక్ష నేత నవీన్‌కు మాత్రమే ఆదరణ ఉంది. ఆయన శారీరక ఇబ్బందుల వల్ల ఇదివరకటి మాదిరిగా జనాల్లోకి వెళ్లలేకపోతున్నారు. ఈ పరిస్థితిలో రాష్ట్రంలో గాడి తప్పిన కాంగ్రెస్‌ను మళ్లీ దారికి తెచ్చి పూర్వ వైభవం సాధించడానికి ఇదే సరైన సమయమని దిల్లీ పెద్దలు నిర్ణయించారు. భక్తచరణ్ దాస్‌కు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన వారు భువనేశ్వర్ పర్యటనగా వచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఇకపై తరచూ రాష్ట్రానికి వస్తామని, ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు.

గ్రామాల బాట పడతాం

సమావేశానంతరం రాత్రి భక్తచరణ్ దాస్ భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... రాహుల్ పర్యటన రాష్ట్ర కాంగ్రెస్‌లో ఉత్సాహం నింపిందన్నారు. మల్లికార్జున ఎన్నో అంశాలపై మాట్లాడారని, ఇకపై నాయకులంతా గ్రామాలబాట పడతారన్నారు. కార్యకర్తల సమావేశాలు నిర్వహించి ప్రజలకు చేరువకావడం తమ ధ్యేయమన్నారు. అధికారంలో ఉన్న భాజపా, విపక్షంలో ఉన్న బిజదలను కాంగ్రెస్ దీటుగా ఎదుర్కొంటుందన్నారు.

రైల్వే ప్లాట్‌ఫాంపై రెండు మృతదేహాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర రైల్వే స్టేషన్ నాలుగో నెంబరు ప్లాట్‌ఫాం శివారున (ఖుర్దారోడ్ వైపు) కాలి పైవంతెన కింద శనివారం గుర్తు తెలియని ఓ పురుషుడు, మరో మహిళ మృతదేహాలు వెలుగు చూశాయి. స్టేషన్ అధికారుల సమాచారం మేరకు బ్రహ్మపుర జీఆర్పీ ఠాణా పోలీసులు రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకుని ఎమ్మెకేసీజీ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసుకుని, మృతుల వివరాలపై దర్యాప్తు చేపట్టారు.

కారు, ట్రక్కు ఢీ: నలుగురి మృతి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ సబ్ డివిజన్ బేల్దా ఆరో నెంబరు జాతీయ రహదారి రాణిసారియా ప్రాంతంలో శనివారం వేకువన జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. ఖరగ్‌పూర్ నుంచి ఒడిశా వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నలుగురికి స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కార్తీక్ చంద్ లహరి, అతను గుహ, విశ్వజిత్ మండల్, హిమాద్రి శేఖర్ పాత్ర, అందరూ 40 ఏళ్ల లోపువారే. మృతదేహాలను పరీక్షలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో నుజ్జయిన కారు

(c) eenadu

మంత్రి గణేష్ రాంసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశం

సిమిలిపాల్ అభివృద్ధికి రూ.10.48 కోట్లు

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే: సిమిలిపాల్ పులుల సంరక్షణ కేంద్రం (ఎస్టీఆర్) అభివృద్ధికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఎస్టీఆర్ మరియు పర్యావరణ, సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక కోసం రూ.10.48 కోట్లను ఆమోదించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధులను వినియోగించనున్నారు. అటవీశాఖ మంత్రి గణేష్‌రాంసింగ్ ఖుంటియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ.. స్థానికంగా ప్రతిభావంతులైన యువతకు నైపుణ్య శిక్షణ కల్పించడం ద్వారా ఆర్థిక భరోసా లభించనుందని మంత్రి ఖుంటియా ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యాలయం నిర్మాణానికి స్థలం సమకూర్చాలి

అనిల్ కుమార్‌తో సమావేశమైన ఎస్‌బీఆర్ సేవా సమితి ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సామాజిక, సేవా సంస్థ 'ఎస్‌బీఆర్ సేవా సమితి' ప్రతినిధులు శనివారం బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక గాంధీనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసిన ప్రతినిధులు సేవా సమితి కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సానుకూలంగా స్పందించి పలు సూచనలు చేశారని సేవా సమితి అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సేవా సమితి సంఘాధ్యక్షుడు వి.రవికుమార్ గుప్త, ఉపాధ్యక్షుడు ఎం.వరప్రసాద్, కోశాధికారి బి.సోమేశ్వరరావు (బాలా), మాజీ అధ్యక్షుడు ఎం.వెంకటరమణ తదితరులున్నారు.

మొక్కలు నాటి దత్తత తీసుకున్న ఎస్పీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలో పచ్చదనం పెంచేందుకు 'బ్రహ్మపుర సబుజ వాహిని' చేపట్టిన హరిత ఉద్యమంలో బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. పాల్గొన్నారు. శనివారం బ్రహ్మపుర శివారు సుకుంతలోని నీటి వనరు ఒడ్డున జరిగిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటి వాటిని దత్తత తీసుకున్నారు. కార్యక్రమంలో సబుజ వాహిని అధ్యక్షుడు శిబారం పాణిగ్రాహి, ఇతర ప్రతినిధులు, వివిధ సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

సబుజ వాహిని ప్రతినిధులతో ఎస్పీ శరవణ వివేక్

గుణుపురం మినీ స్టేడియం ఉన్నతీకరించాలి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం పట్టణంలో మినీ స్టేడియం ఉన్నతీకరణకు నిధులు విడుదల చేయాలని గుణుపురం భాజపా నాయకులు కోరారు. రెండు రోజుల కిందట గుణుపురం నుంచి ప్రతినిధి బృందం భువనేశ్వర్‌లో ఉన్నత విద్య, క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గుణుపురంలో మినీ స్టేడియం నిర్మాణం ప్రారంభించి రెండు దశాబ్దాలు గడచినా నేటికీ పూర్తి కాలేదు. నిధులు విడుదల చేసి, ఉన్నతీకరణ చేయాలని కోరారు. భాజపా నేషనల్ కౌన్సిల్ సభ్యులు వై.గణపతి ఇతరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

ఘనంగా స్వామివారి పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని కేదీసి వీధిలో ప్రసన్న వేంకటేశ్వర మందిరంలో ఆరుద్రయాణం సందర్భంగా శనివారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పురోహితుడు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. భక్తులు మందిరానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

మందిర నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం..

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని రాజా వీధిలో జగన్నాథ మందిర నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం రాత్రి పట్టణానికి చెందిన సునంద పాఢి రూ.2 లక్షల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దాత మాట్లాడుతూ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.

కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దాత

పట్టాలు తప్పిన గూడ్స్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ జిల్లా బీరమిత్రపూర్ వద్ద శనివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. 17 బోగీలు ట్రాక్ పైనుంచి పక్కకు ఒరిగిపోయాయి. టీఎస్ఎల్ కంపెనీకి సున్నపురాళ్లు లోడుతో బయలుదేరుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల రైళ్లు నడిచే మార్గం కాకపోవడంతో ఎలాంటి ఇబ్బంది కలగలేదు. అధికారులు చేరుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు.

ఎస్ఎల్ఎన్ఎం ఆసుపత్రి డీన్‌గా హరేకృష్ణ

జయపురం, కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ సహీద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి డీన్, అధ్యక్షుడిగా డాక్టర్ హరేకృష్ణ దొళాయి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బ్రహ్మపురం మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఉన్నతి పొందారు. వైద్య కళాశాల అభివృద్ధి, ఆరోగ్యకేంద్రంలో సమస్యల పరిష్కారం, ఆధునిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హరేకృష్ణ తెలిపారు.

హరేకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

బీఎంసీ ఆధ్వర్యంలో వన మహోత్సవం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ నగర పాలక సంస్థ (బీఎంసీ) ఆధ్వర్యంలో శనివారం వనమహోత్సవం నిర్వహించారు. మేయరు సులోచనా దాస్, కొందరు కార్పొరేటర్లు ఆయా వార్డుల్లో 'అమ్మ పేరిట మొక్క' కార్యక్రమంలో మొక్కలు నాటారు.

మొక్కనాటుతున్న మేయరు, కార్పొరేటర్లు

వ్యవసాయం సమస్యగా మారింది

మాట్లాడుతున్న సాయినాథ్. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: వ్యవసాయం సమాజంలో ఓ సమస్యగా మారిందని ప్రముఖ పాత్రికేయుడు, వ్యవసాయ నిపుణుడు పి.సాయినాథ్ అన్నారు. స్వాతంత్ర్య యోధుడు, వామపక్ష నాయకుడు, ఛత్రపురం మాజీ ఎమ్మెల్యే బిశ్వనాథ సాహు శత జయంత్యుత్సవాలు శనివారం స్థానిక హిల్‌పట్నాలోని సహీదు లక్ష్మణ్ నాయక్ సామాజిక భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో సాయినాథ్ పాల్గొని 'వ్యవసాయం-అసమానతలు' అనే అంశంపై మాట్లాడారు. వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గుతోందన్నారు. ఈ రంగంలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఇదో తీవ్ర సమస్యగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణవేత్త, శత జయంత్యుత్సవాల కమిటీ అధ్యక్షుడు ప్రఫుల్ల సామంత్రాయ్ అధ్యక్షతన జరిగిన ఇందులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఆశీష్ కానుంగో, సీపీఎం సీనియరు నాయకుడు ఒళి కిశోర్ పట్నాయక్ అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఎన్.నారాయణ రెడ్డి, భగవాన్ సాహు, ప్రకాష్ పాత్ర్, సుధీర్ పట్నాయక్, రబి రథ్, బిష్నేశ్వర సాహు పాల్గొని మాట్లాడారు.

గంజాయి, మాదకద్రవ్యాల స్వాధీనం: ముగ్గురి అరెస్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా పాడువా ప్రాంతం ఆంధ్రాకు రైలు, రోడ్డు మార్గాల నుంచి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న గంజాయి, మాదకద్రవ్యాలను శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. జిల్లా ఎక్సైజ్ అదనపు ఎస్పీ స్వగతిక మొహంతి అందించిన వివరాల ప్రకారం...జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఎక్సైజ్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి పలు ప్రాంతాల్లో దాడులు చేశారు. పాడువా రైల్వే స్టేషన్ వద్ద డి.పవన్ కల్యాణ్ ట్రావెల్ బ్యాగులో కిలో మాదకద్రవ్యాలు(హ్యాస్ ఆయిల్) స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నారు. దీని విలువ సుమారు 50 లక్షలకుపైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలిసిందని పోలీసులు చెప్పారు. పాడువా ప్రాంతంలో దామోదర్ మాఝి అనే వ్యక్తి బ్యాగులో 15 కిలోల గంజాయి దొరకడంతో ఆయనను అరెస్టు చేశారు. దమన్‌జోడీ సంత తోటలో దాడులు జరిపి శివశంకర్ దాస్ అనే యువకుడిని అరెస్టు చేసి 7.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిని కొరాపుట్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

REAL ESTATE

FLAT FOR SALE

2, 3 BHK, VZM జమ్ము నారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft లు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపై. Con : 7032505552.

PLOT FOR SALE

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

1 Lakh కట్టి 100 చ॥గ॥ (Red sandal) మిగిలినవి సులభ వాయిదా పద్ధతిలో (24 నెలలు) @ భోగాపురం Airport దగ్గరలో ✆ 6302297538.

JOBS

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

హైదరాబాద్‌లో పనిచేయుటకు వెల్డర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వివరములకు సంప్ర॥ ✆ 9391447899, 9440447899.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం॥ 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత

నవరంగపూర్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభానికి ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నవరంగపూర్ ఠాణా పరిధిలో బెహెరాగూడ గ్రామం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . బడకుసుమి గ్రామానికి చెందిన ఖగపతి పూజారి (47) పండాగూడ ప్రాంతానికి చెందిన రూపుబొత్ర శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై పండాగూడ గ్రామం నుంచి నవరంగపూర్ వైపుగా వెళ్తుండగా, వాహనం అదుపుతప్పి విద్యుత్తు స్తంభానికి ఢీకొట్టారు. ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఖగపతి మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు.

ఉరివేసుకొని మరొకరు..

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉమ్మర్‌కోట్ ఠాణా పరిధిలో బొకద పంచాయతీ జాడగూడ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ప్రీతమ్‌దాస్ పనక (30) శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి పరీక్షలు జరిపించి, కుటుంబీకులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

సంఘటనా స్థలంలో వాహనం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా కలిమెల సమితి ఎమ్‌వీ 90 గ్రామం వద్ద బొలెరో, స్కూటీ ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... శుక్రవారం ఆర్.డి. విభాగం జూనియర్ ఇంజినీర్ అస్మిత్ మరో ఇద్దరు బొలెరో వాహనంలో మోటు ప్రాంతం నుంచి వస్తున్న సమయంలో కలిమెల సమితి ఎమ్‌వీ 90 గ్రామ సమీపంలో స్కూటీని ఢీకొట్టారు. ఎమ్‌వీ 70 గ్రామానికి చెందిన విక్రమ్ పాత్ర్ (35), మనోరంజన్ దాస్(32), అతని కుమార్తె(7) కలిసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు ముగ్గురిని మల్కాన్‌గిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విక్రమ్ పాత్ర్ పరిస్థితి విషమంగా ఉండటంతో అతనిని విశాఖపట్నానికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలోనే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుగుల్‌లో ఏనుగు మృతి

కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అనుగుల్ అటవీ రేంజ్‌లో శనివారం ఓ ఆడ ఏనుగు మృతి చెందింది. అటవీ అధికారులు తెలిపిన వివరాల మేరకు రేంజ్ పరిధి సోహరాగొడ గ్రామ సమీపంలో ఏనుగు కళేబరం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించారు. అటవీ అధికారులు చేరుకుని ఏనుగు కళేబరంపై గాయాలున్న నేపథ్యంలో వేటగాళ్ల కారణంగా చనిపోయి ఉంటుందని అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం కారణాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఘటనాస్థలానికి అటవీ సిబ్బందితోపాటు వైద్య బృందం చేరుకున్నారు.

గంజాయి రవాణా: ఇద్దరి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా, అబ్కారీ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసి, గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జయపురం అబ్కారీ ఇన్‌స్పెక్టర్ శశికాంత్ దత్తా తెలిపిన వివరాల ప్రకారం.. శాఖ తరపున శనివారం పలుచోట్ల తనిఖీలు నిర్వహించగా, బొయిపరిగూడ సమితి హల్దికుండ్ పంచాయతీ భల్లూజోలార్ గ్రామానికి చెందిన ఉద్ధవ్ బిషోయి(19) జాతీయ రహదారిపైన లక్ష్మీ పండా చౌక్ వద్ద 15 కిలోల గంజాయితో అధికారులకు చిక్కాడు. కొట్టాడుకు వెళ్లేమార్గంలో భాజిగూడ రాణిగూడ గ్రామాల మధ్య ద్విచక్ర వాహనంపై గుప్తాశాంటా(25) 19 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా అధికారులు పట్టుకుని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.3.40 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గాయపడిన వ్యక్తికి వైద్యం. పక్కనే ఐఐసీ కమలాకాంత్

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం పట్టణం ఓవర్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరికి గాయాలయ్యాయి. అటుగా వస్తున్న గుణుపురం పోలీసు ఐఐసీ కమలాకాంత్ వసంతకుమార్ కుంహార్ చూసి ఇద్దరు గాయపడిన వారిని తన వాహనంలో ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్యం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. గుణుపురం అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఇద్దరు అభిషేక్ పాణి, అరుణ పాణిలు కూలి పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఓవర్ బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. చుట్టుపక్కల వారు 108 వాహనానికి సమాచారం అందించారు. అటుగా వస్తున్న ఐఐసీ కమలాకాంత్ కుంహార్ గాయపడిన వారిని చూసి వెంటనే ఇద్దరిని తన వాహనంలో ఎక్కించుకుని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. కేసు నమోదు చేశామని ఐఐసీ తెలిపారు.

చోరీ కేసులో నలుగురి అరెస్టు

పోలీసుల అదుపులో నిందితులు

జయపురం, న్యూస్‌టుడే: బ్యాటరీ షోరూమ్‌లో జరిగిన చోరీ కేసులో జయపురం పోలీసులు శనివారం నలుగురిని అరెస్టు చేశారు. నిందితులు డెప్పుగూడ ప్రాంతానికి చెందిన ఎస్.ధనుంజయ్, సురేంద్ర హరిజన్, కుందారిగూడకు చెందిన రింకు సమర్లియా, ఖాలసాహికి చెందిన భగవాన్ ముదులిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో ఎమ్‌జీరోడ్డులో ఉన్న బ్యాటరీ షోరూమ్‌లో జూన్ 29 రాత్రి నలుగురు దుండగులు చొరబడి క్యాష్‌కౌంటర్‌ను పగలగొట్టి రూ.4 లక్షలు నగదు, బంగారు, వెండి నాణేలను దొంగలించి పరారయ్యారు. యజమాని వంశీ మరుసటి రోజు షోరూమ్‌కి వచ్చి చూసేసరికి చోరీ జరిగినట్లు గుర్తించారు. పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితులను అరెస్టు చేసి, రూ.70 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

న్యాయస్థానానికి నిందితుల తరలింపు

రాయగడ గ్రామీణం, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ పట్టణంలో ఇటీవల జరిగిన పలు దొంగతనాల కేసులకు సంబంధించి నలుగురిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో జి.అజేయ్, సతీష్ కూమార, యమలసాయి, ఎమ్ మణికంట ఉన్నారు. నిందితుల నుంచి మూడు సెల్‌ఫోన్లు, కత్తి, బైక్‌ని స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం కోర్టుకు తరలించినట్లు ఐఐసీ ప్రశన్న కుమార్ తెలిపారు.

పోలీసుల అదుపులో వేటగాళ్లు

అటవీ అధికారుల అదుపులో నిందితులు, స్వాధీనం చేసుకున్న తుపాకులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సిమిలిపాల్‌లో వన్యప్రాణులను వేటాడుతున్న ఇద్దరు నిందితులను అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అటవీవర్గాల సమాచారం మేరకు సిమిలిపాల్‌లో అమర్చిన కెమెరాలకు చిక్కిన దృశ్యాల ఆధారంగా వీరిని అరెస్టు చేశారు. నిందితులు ఖుంటా పోలీస్‌స్టేషన్ పరిధి సొపంచువా గ్రామానికి చెందిన కార్తీక్ సింగ్ అలియాస్ రేబా (35), రామచంద్రటుడు అలియాస్ సిద్ధలుగా గుర్తించారు. సోదాలు సందర్భంగా వేటగాళ్ల నివాసాల్లో ఐదు నాటు తుపాకీలు, పలు పేలుడు సామగ్రి తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, పట్టుబడిన ఇద్దరినీ బరిపద న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు అటవీ అధికారులు తెలిపారు.

బంగారు ఆభరణాలు స్వాధీనం

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఇంట్లో చొరబడి చోరీ చేసిన కేసులో నవరంగపూర్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న పట్టణంలో సంఖరిసాహికి చెందిన ఎన్.సంతోష్ కుమార్ నాయుడు కుటుంబంతో కలిసి విశాఖపట్నానికి వెళ్లారు. అదే రోజు రాత్రి దుండగులు ఇంట్లో చొరబడి వెండి, బంగారు ఆభరణాలతో పాటు రూ.30 వేలు నగదు దోచుకున్నారు. 7వ తేదీన ఇంటికొచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి శనివారం ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులు కొసగుముడా సమితి కొడింగ ఠాణా పరిధిలో భల్లాగూడ గ్రామానికి చెందిన సుభాష్ బొత్ర (19) నవరంగపూర్‌కు చెందిన జగహరిజన్ (20)గా గుర్తించారు. నిందితుల వద్ద చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

విప్పపువ్వు నిల్వ కేసులో వ్యక్తి అరెస్టు



విప్పపువ్వుతో నిందితుడు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లాలో అక్రమంగా నాటుసారా తయారీకి సంబంధించి జిల్లా పాలనాధికారి ఫరుల్‌పట్వారి ఆదేశాలతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లాలోని కాశీపూర్ సమితి టికిరి పోలీసుస్టేషన్ గొరక్‌పూర్ గ్రామంలో ఇంట్లో సారా తయారీకి కావాల్సిన విప్ప పువ్వుని గోదాములో అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో పోలీసుల సహాయంతో గోదాంపై దాడి చేశారు. ఇంటి యజమాని బొంజనిధి సాహు(45)ని అరెస్టు చేశారు. నిల్వ ఉంచిన 351 క్వింటాళ్ల విప్పపువ్వు, 50 కిలోల యూరియా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారి సిధుర్ తెలిపారు.

డీహెచ్‌హెచ్‌లో తాగుబోతుల అరాచకం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న జిల్లా ప్రధాన ఆసుపత్రిలోకి శుక్రవారం రాత్రి నలుగురు తాగుబోతులు చొరబడి అరాచకం సృష్టించారు. మద్యం మత్తులో పిల్లల వార్డులోకి వెళ్లి, పిల్లలకు ఎక్కిస్తున్న సిలైన్ సూదులను తీసి, మహిళా సిబ్బందితో అసభ్యంగా వ్యవహరించారు. ఇందేంటని ప్రశ్నించిన ఉద్యోగి పితాబాస్ చలాన్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై సీడీఎమ్‌వో శనివారం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఐదుగురు విద్యార్థులకు అస్వస్థత

చికిత్స పొందుతున్న విద్యార్థులు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలో బలిమెల పట్టణం నవోదయ-2 పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వివరాలకు వస్తే శనివారం ఉదయం నవోదయ-2 పాఠశాలలో అయిదుగురు విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వెంటనే పాఠశాల సిబ్బంది వారిని బలిమెల ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొంత సమయానికి వాళ్ల పరిస్థితి కుదుటపడింది. దీనిపై పాఠశాల అధ్యక్షులు ఆర్. రాముని సంప్రదించగా ఏ కారణంతో ఇలా జరిగిందో దర్యాప్తు చేస్తానని చెప్పారు.

విజయవంతంగా రక్తదాన శిబిరం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ గోల్ బజార్ రవీంద్ర ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం కామ్రేడ్ ఇంద్రజిత్ గుప్తా ఖరగ్‌పూర్ వెల్ఫేర్ సొసైటీ రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించింది. ఇందులో 55 మంది రక్తదానం చేశారు. నిర్వాహకులు పలు పాఠశాలలకు చెందిన మేధావి విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

వోసీఏలో పొగలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని ఒడిశా క్రికెట్ అసోసియేషన్ (వోసీఏ) సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం పొగలు వ్యాపించాయి. రూఫ్ ప్రాంతంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల పొగలు వ్యాపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక జవానులు పరిస్థితిని నియంత్రణలోకి తెచ్చారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

ధాన్యం డబ్బులు ఇప్పించండి



రసీదును చూపిస్తున్న రైతు గయా బిషోయి

నవరంగపూర్, న్యూస్‌టుడే: మండీలో ధాన్యం విక్రయించి ఆరు నెలలు గడిచినా నేటికీ తనకు రావాల్సిన డబ్బులు రాలేదని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు. నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి, నువాకోట్ పంచాయతీ పితారిగూడ గ్రామానికి చెందిన గయాబిషోయి ఆరు నెలల కిందట ఖరీఫ్ మండీ కోసం జనవరి 16న టోకెన్ అందుకొని ఫిబ్రవరి 10న మైదల్‌పూర్ మండీలో 37.5 క్వింటాళ్ల ధాన్యం విక్రయించారు. ధాన్యం విలువ రూ.85,215, బోనస్ రూ.29,640 మొత్తం రూ.1,14,855 రావాల్సి ఉంది. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని వాపోతున్నాడు. తాను కుటుంబాన్ని ఎలా పోషించాలని, తన డబ్బులు ఇప్పించండి సారూ అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

155 మందికి ఉద్యోగ నియామకపత్రాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ సౌత్ సైడ్ సూపర్‌వైజర్ ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం ఖరగ్‌పూర్ డివిజన్ ఆధ్వర్యంలో రోజ్‌గార్ మేళా జరిగింది. ఇందులో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే హిరణ్మయి చటోపాధ్యాయ్ డీఆర్ఎం కె.ఆర్.చౌదరి హాజరై 155 మందికి ఉద్యోగ పత్రాలు అందజేశారు.

నియామకపత్రాలు అందజేస్తున్న హిరణ్మయి, చౌదరి

మూడు నల్లచారల పులులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సిమిలిపాల్ మరో మూడు నల్లచారల పులులకు స్వాగతం పలికింది. అటవీ అధికారులు దీనిని నిర్ధారిస్తూ టీ-20గా పిలవబడే తల్లి పులి పక్కన మూడు కూనలు సంచరిస్తున్నాయన్నారు. సిమిలిపాల్‌లో 32 పెద్దపులులు ఉన్నట్లు పేర్కొన్న అధికారులు, కూనల సంఖ్య తొమ్మిదిగా ఉన్నట్లు వెల్లడించారు. ఎనిమిది నెలల కిందట ఆరు కూనలు ఉండగా, తాజాగా కెమెరాకు మరో మూడు చిక్కాయన్నారు.

(c) eenadu

వేంకటేశ్వరునికి పూజలు

బలిజిపేటలోని వేంకటేశ్వరుడు, చిలకల పల్లిలోని వేణుగోపాలునికి శనివారం అర్చకులు వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకల అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించారు. పలు ప్రాంతాల భక్తులు దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే,బలిజిపేట

రూ.15.83 లక్షల పీడీఎస్ బియ్యం స్వాధీనం

పాచిపెంట, న్యూస్‌టుడే: ఒడిశాకు అక్రమంగా లారీలో తరలిస్తున్న 34,800 కిలోల పీడీఎస్ బియ్యాన్ని సరిహద్దులోని పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద విజిలెన్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.15,83,499 ఉంటుందని అంచనా వేశారు. విజిలెన్స్ సీఐ సింహాచలం, ఎస్సై రామారావు, పాచిపెంట రెవెన్యూ అధికారులు వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం [illegible] రైస్‌మిల్లు యజమాని గోవిందరావు తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యం ఒడిశాలోని నవరంగ్‌పూర్‌లో విక్రయానికి తరలిస్తున్నట్లు అందించిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి, సరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. మిల్లు యజమాని గోవిందరావు, లారీ డ్రైవర్ ఎం.వెంకటేశ్‌పై కేసులు నమోదు చేశామని చెప్పారు. బియ్యం సీఎస్‌డీటీ హేమలతకు అప్పగించామని అధికారులు చెప్పారు.

సరకు చూపుతున్న అధికారులు

ఎగువకాశాయివలసలో సమస్యలపై ఆరా

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కురుకుట్టి పంచాయతీ ఎగువకాశాయివలసను జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి, సాలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ హర్షవర్ధన్ శనివారం సందర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కె.శ్యామల అనారోగ్యానికి గురవగా డోలీలో సాలూరు ఆసుపత్రికి తరలించారు. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ స్పందించింది. దీంతో న్యాయమూర్తి హర్షవర్ధన్ రాళ్ల దారిలోనే గ్రామానికి వెళ్లి శ్యామల, గ్రామస్థులతో మాట్లాడారు. తాగునీరు, విద్య, వైద్యంపై ఆరా తీశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు నివేదిక పంపిస్తానని పేర్కొన్నారు.

రాళ్లదారిలో నడుస్తూ వెళుతున్న న్యాయమూర్తి హర్షవర్ధన్

జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నారా..? ఆ సమయంలో ఏమైనా ఇబ్బంది ఎదురైతే పరిస్థితి ఏంటని ఎప్పుడైనా ఆలోచించారా..? అలాంటి అత్యవసర సమయాల్లో ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి ఎస్‌వోఎస్(సేవ్ అవర్ సోల్స్) బాక్స్‌లు. ఇంతకీ ఇవి ఎక్కడ ఉంటాయి.. ఉపయోగాలేంటి..? ఎలా వినియోగించాలో తెలుసుకుందాం రండి..

మార్గంలో ఆపద.. మీట నొక్కుదాం పదా..!

ఈనాడు ఈటీవీ పరిశీలన

జాతీయ రహదారిపై అండగా ఎస్‌వోఎస్ బాక్స్‌లు

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

● పలాస-కాశీబుగ్గకు చెందిన అనిల్ ఏడు నెలల కిందట భార్య, పిల్లలతో కలిసి శ్రీకాకుళం నుంచి వస్తున్నారు. బెండిగేటు-మొగిలిపాడు మధ్యలో రాత్రి 11 గంటల సమయంలో పెట్రోల్ లేక ద్విచక్ర వాహనం ఆగిపోయింది. ఏం చేయాలో తోచలేదు. స్నేహితుడికి ఫోన్ చేస్తే ఎస్‌వోఎస్ సేవల గురించి చెప్పగా.. సమీపంలోని బాక్స్ వద్దకు వెళ్లి బటన్ నొక్కాడు. వెంటనే లక్ష్మీపురం టోల్ ప్లాజా కంట్రోల్ రూం సిబ్బంది మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. పది నిమిషాలకు ఇద్దరు వ్యక్తులు 2 లీటర్ల పెట్రోల్ తీసుకొచ్చి ఇచ్చి డబ్బులు తీసుకున్నారు. ఆయన కుటుంబంతో కలిసి ఇంటికి చేరుకున్నారు.

● ఇచ్ఛాపురానికి చెందిన కుమార్ ఇటీవల విశాఖపట్నం నుంచి కుటుంబంతో వస్తున్నారు. జాతీయ రహదారిపై నందిగాం సమీపంలోని కాపుతెంబూరు వద్దకు రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తి కారు రహదారిపై ఆగిపోయింది. ఆ పక్కనే ఉన్న ఎస్‌వోఎస్ బాక్స్ నుంచి కాల్ చేయగా.. హైవే సిబ్బంది వచ్చారు. వాహనాన్ని పక్కకు తీశారు. దగ్గర్లోని మెకానిక్‌ను పిలిపించి బాగు చేయించారు.

జిల్లాలో సుమారు 170 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారి ఉంది. ఈ మార్గంలో మూడు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ప్రతి రెండు కిలోమీటర్లకు రోడ్డుకు ఇరువైపులా ఎస్‌వోఎస్ బాక్స్‌లు ఏర్పాటు చేశారు. వీటినే ఎమర్జెన్సీ కాల్ బాక్స్(ఈసీబీ)లు అని కూడా పిలుస్తారు. ప్రయాణికులు, వాహనాలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ బాక్స్‌పై ఉన్న బటన్ నొక్కితే.. సమీప టోల్ ప్లాజాలోని కంట్రోల్ రూంకు సమాచారం వెళ్తుంది. ఆ బాక్స్ ద్వారా అక్కడి సిబ్బంది బాధితులతో మాట్లాడి సమస్య తెలుసుకుంటారు. సీసీ కెమెరాలను పరిశీలించి.. బాధితులు ఏ పరిస్థితిలో ఉన్నారో తెలుసుకుని.. ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది వెళ్లి సాయమందిస్తారు.

జాతీయ రహదారిపై పలాస సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్‌వోఎస్ బాక్స్

ప్రయోజనాలు ఇవీ..

ప్రమాదం జరిగినా, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినా, రహదారికి అడ్డంగా చెట్లు పడిపోయి ఉన్నా, నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగినా, ఆరోగ్య సమస్యలకు సాయం కావాలన్నా, వాహనాలు మరమ్మతులతో ఆగిపోయినా, ఇతర ఏమైనా ఇబ్బందులున్నా ఎస్‌వోఎస్ సేవలను వినియోగించుకోవచ్చు. ఇంధన లేక వాహనం ఆగిపోయినా డబ్బులు ఇస్తే తెచ్చి ఇస్తారు. ఒకవేళ ఎక్కడైనా ప్రమాదాలు జరిగి క్యాబిన్లలో డ్రైవర్లు ఇరుక్కుపోయినా, లారీలు అదుపుతప్పి పడిపోయినా స్థానికులు దీని ద్వారా సమాచారం తెలియజేయవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం..

ఎస్‌వోఎస్ అత్యవసర సేవలు రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. దీనిపై అందరికీ అవగాహన కల్పిస్తున్నాం. జాతీయ రహదారిపై ఎలాంటి ఆపదలో ఉన్నా బటన్ నొక్కితే తక్షణమే సాయం అందిస్తాం. అవసరమైనవారు సేవలను వినియోగించుకోవాలి. – ధనరాజ్, మేనేజర్, లక్ష్మీపురం టోల్‌ప్లాజా

ఉపాధ్యాయులకు సత్కారం

బలిజిపేట మండలంలోని మిర్తివలస పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎం.శేషగిరిరావు, ఎంటీఎస్ ఉపాధ్యాయిని జి.సుధారాణిని హెచ్ఎం పి.ధనుంజయరావు ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులపై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. సర్పంచి డి.భాస్కరరావు, మాజీ సర్పంచి రామారావు, జి.గంగయ్య, డీఈవీఓ, పలగర పాఠశాలల హెచ్ఎంలు చంద్రశేఖరరావు, ఎ.రాంబాబు, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట గ్రామీణం

రహస్యంగా పశు మాంసం రవాణా

కంచిలి, న్యూస్‌టుడే: కొన్నాళ్లుగా రహస్యంగా వాహనాల్లో తరలిస్తున్న పశువుల మాంసం రవాణా గుట్టు లగేజ్ వ్యాన్ బోల్తా సంఘటనతో బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా నుంచి కంచిలి జాతీయ రహదారి మీదుగా బంగాళదుంపల బస్తాల కింద సుమారు టన్ను బరువు ఉన్న పశువుల మాంసం తరలిస్తున్న లగేజ్ వ్యాన్ కంచిలి మండలం బూరగాం వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో బంగాళ దుంపల బస్తాలు చెల్లా చెదురుగా పడిపోయి వాహనం మధ్యలో ఉన్న మాంసం బయటపడింది. కంచిలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జాతీయ రహదారిపై పడి ఉన్న వాహనాన్ని భారీ యంత్రాల సాయంతో పక్కకు తప్పించారు. ఎస్సై పారినాయుడు సమక్షంలో కంచిలి పోలీస్ ఠాణాకు తరలించారు. కంచిలి పశువైద్యాధికారిణి డాక్టర్ శిరీష మాంసం నమూనాలను సేకరించి పరిశీలనకు హైదరాబాద్ పంపినట్లు పోలీసులు తెలిపారు. ఇది గోమాంసంగా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాహన చోదకుడి వివరాల మేరకు ఈ మాంసాన్ని ఒడిశా రాష్ట్రం పిపిలి నుంచి రాజమహేంద్రవరానికి తరలిస్తున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాన్ని క్రేన్ సహాయంతో తొలగిస్తున్న పోలీసులు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట తీరం మధ్య జెట్టీ నిర్మాణం ముందుకు సాగడం లేదు. జిల్లాలో సరైన ఉపాధి అవకాశాలు లేక పెద్దఎత్తున మత్స్యకారులు వలస బాట పడుతున్నారు. కూటమి ప్రభుత్వం జెట్టీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటే స్థానికంగానే జీవనం సాగించొచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కలగానే జెట్టీ..!

గంగపుత్రులకు తప్పని కష్టాలు

★ వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట ఉప్పుటేరు తీరం వద్ద సుమారు రూ.12 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (జెట్టీ) నిర్మాణానికి 2020లో శ్రీకారం చుట్టారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో భారీ నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో నిర్మాణం చేపట్టారు. మొదట దశ పనుల్లో భాగంగా తొలుత ఇసుక బస్తాలు చదును చేసి కంకర పరుపు పనులు పూర్తి చేశారు. ఆ తరువాత సిమెంటు పలకలు వేసి వదిలేశారు. కొన్ని నెలలు గడిచాక ప్రహరీ నిర్మించి ఉప్పుటేరును ఆనుకొని రాళ్ల పరుపు, గ్రావెల్‌తో భూ మట్టం ఎత్తు పనులు చేశారు. భవనాలు, ప్లాట్‌ఫాం, సముద్రం నుంచి పడవల రాకపోకలకు డీప్ వాటర్ ఏర్పాటు పనులు చేపట్టకుండా వదిలేశారు.

★ జిల్లాలోని 6 నియోజకవర్గాల పరిధిలో 193 కి.మీ. తీర ప్రాంతం ఉంది. 11 మండలాల్లో 104 గ్రామాలున్నాయి. సుమారు 4,200 ఇంజిన్ బోట్లు, నాటు తెప్పలు, పడవలపై సుమారు 15 వేల మంది చేపల వేట సాగిస్తున్నారు. పరోక్షంగా మరో లక్ష మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు.

రాళ్లు పరిచి అసంపూర్తిగా వదిలేశారిలా..

సులువుగా వేటకు అవకాశం

జిల్లాలో అత్యధికంగా చేపల వేట సాగిస్తున్న గ్రామాల్లో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట ఒకటి. ఇక్కడ సుమారు 90 మర బోట్లు, 150 వరకు నాటు తెప్పలున్నాయి. జెట్టీ, హార్బర్ వంటి సదుపాయాలు లేకపోవడంతో మత్స్యకారులు పడవల్ని ఒడ్డుకు చేర్చలేకపోతున్నారు. కెరటాల అవతలే లంగరు వేస్తున్నారు. అక్కడి నుంచి మరో నాటు తెప్ప ద్వారా తీరానికి చేరుకుంటున్నారు. వేట సాగని సమయంలో లేదా తుపాను హెచ్చరికల వేళ ఉప్పుటేరులో లంగరు వేసి భద్రపరుచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. జెట్టీ అందుబాటులోకి వస్తే రాత్రి, పగలు సులువుగా వేట సాగించే అవకాశం ఉంటుంది. వేట సామగ్రి భద్రపరుచుకోవచ్చు. చేపల రవాణాతో మంచి లాభాలు పొందొచ్చు. తుపాన్లు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించే సమయంలో ఇబ్బందులు పడకుండా జెట్టీ వద్దకు త్వరగా చేరుకోగలరు.

ప్రతిపాదనలు పంపాం..

జెట్టీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధుల కేటాయింపునకు ప్రతిపాదనలు పంపాం. కొన్ని బిల్లులు అపరిష్కృతంగా ఉన్నాయి. త్వరలో కాంక్రీట్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. – అనిల్‌కుమార్, ఏఈ, నీటి పారుదల శాఖ, పలాస డివిజన్

వీధికో దాదా.. రోజుకో దందా..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లాలో రౌడీలు రెచ్చిపోతున్నారు. బెదిరింపులు, పంచాయితీలతో చెలరేగిపోతున్నారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు ముసుగులో దందాలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు, వ్యక్తుల మధ్య వివాదాల్లో జోక్యం చేసుకుని వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ల వరకు తీసుకెళ్తున్నారు. పోలీసుల వద్ద చేరిన ఫిర్యాదుల్ని సైతం కొందరు అధికారుల సహకారంతో వారే పరిష్కరిస్తున్నారు. వాటాలకు ఆశపడి అక్రమార్కులకు అండగా నిలుస్తూ దౌర్జన్యం చేస్తున్నారు. వివాదాలను పక్కదారి పట్టిస్తున్నారు. ఇటీవల కాలంలో జిల్లావ్యాప్తంగా అనేక ఆర్థిక లావాదేవీల్లో వీరి పాత్ర ప్రముఖంగా కనిపిస్తోంది. వారు బెదిరిస్తున్న ఆడియోలు సైతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

★ శ్రీకాకుళం గ్రామీణ పోలీసుస్టేషన్ పరిధిలో ఇద్దరు స్థిరాస్తి వ్యాపారుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమై వివాదం తలెత్తింది. వారిలో ఓ వ్యక్తి ఇద్దరు మాజీ రౌడీ షీటర్లను ఆశ్రయించి రూ.20 లక్షలు ఇచ్చారు. వెంటనే వారిద్దరూ రంగ ప్రవేశం చేసి రాగోలులోని మరో వ్యాపారిని బెదిరించి రూ.కోటి విలువైన భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు.

★ పలాస పట్టణంలోని ఓ ఆర్మీ ఉద్యోగి ఐదేళ్ల కిందట ఇంటి స్థలం కొన్నారు. దాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించినా వదల్లేదు. ఆక్రమణదారుల మద్దతుగా ఓ రౌడీషీటర్ రంగ ప్రవేశం చేసి డబ్బులిస్తేనే సమస్య పరిష్కరిస్తానని చెప్పాడు. లేదంటే స్థలం వదులుకోవాలని బెదిరించడంతో చేసేదేమీ లేక రూ.5 లక్షలు సమర్పించుకున్నారు.

★ జిల్లా కేంద్రం సమీపంలోని ఓ వైద్య కళాశాలలో పనిచేస్తున్న ఇద్దరు ప్రేమించుకున్నారు. వేర్వేరు కులాలు కావడంతో యువతి పెళ్లికి నిరాకరించింది. వారి మధ్య వివాదాలు రావడంతో బాధితురాలు రౌడీషీటర్‌ను ఆశ్రయించింది. దీంతో అతను జోక్యం చేసుకుని యువకుడి తండ్రిని ఫోన్‌లో బెదిరించి రూ.1.50 లక్షలు తీసుకున్నాడు. అదే కుటుంబాన్ని పెద్దపాడుకు చెందిన మరో రౌడీ బెదిరించగా అతనికి రూ.20 వేలు ఇచ్చారు.

శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న పోలీసులు

జిల్లాలో పెరుగుతున్న రౌడీషీటర్ల ఆగడాలు

జిల్లాలో పోలీసు బాస్ ఎన్ని సంస్కరణలు తీసుకొస్తున్నా క్షేత్రస్థాయిలో ఆ శాఖ పనితీరు మెరుగుపడట్లేదు. రౌడీలు మరింత రెచ్చిపోతున్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కొందరు రాజకీయ నాయకులు, పోలీసుశాఖలోని అధికారులు వారితో సయోధ్యగా మెలగడమే ఇందుకు ప్రధాన కారణమని పలువురు మండిపడుతున్నారు. ముఖ్యంగా సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవద్దని ఎస్పీ ఎన్ని హెచ్చరికలు చేసినా నిత్యం ఫిర్యాదులు వస్తుండటం గమనార్హం.

జిల్లాలో మొత్తం రౌడీషీట్లు: 646 ఇంకా కొనసాగుతున్నవి: 113

తూతూమంత్రంగానే కౌన్సెలింగ్

జిల్లాలోని రౌడీషీటర్లపై నిఘా కొరవడింది. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశానుసారం వారానికోసారి వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ఇవ్వాలి. రౌడీలు ఎక్కడ ఉన్నారనే సమాచారం క్రమం తప్పకుండా తెలుసుకోవాలి. ఇవేమీ పూర్తిస్థాయిలో జరగట్లేదు. పలుచోట్ల ఆర్థిక వ్యవహారాలతో సంబంధమున్న రౌడీషీటర్లకు స్థానిక పోలీసులే అండగా నిలుస్తున్నారని సమాచారం. కొన్ని స్టేషన్‌లో కౌన్సెలింగ్‌కు పిలిపించి ఫొటోలు తీసి వదిలేస్తున్నారు.

నేరుగా ఫిర్యాదు చేయండి..

సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారిపై నిరంతర పర్యవేక్షణ ఉంచుతున్నాం. అలాంటి వారిపై ఫిర్యాదులొస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నాం. రౌడీషీటర్లపై ఎలాంటి ఫిర్యాదు వచ్చినా తక్షణమే స్పందిస్తాం. క్షేత్రస్థాయిలో పోలీసులతో ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా ఉన్నత స్థాయిలో ఫిర్యాదు చేయొచ్చు. – సీహెచ్ వివేకానంద, డీఎస్పీ, శ్రీకాకుళం

పారిశుద్ధ్యం..అధ్వానం

పలాస మండలం మామిడిపల్లిలో ట్యాంకు వీధి, మంకినమ్మ గుడికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. వ్యర్థాల సేకరణకు రెండు నెలలుగా హరిత రాయబారులు విధులకు హాజరు కాకపోవడంతో సమస్య తలెత్తింది. బ్రాహ్మణతర్లాలో ప్రధాన రహదారి పక్కన, రైతు సేవా కేంద్రం సమీపంలో, ఇందిరా కాలనీ వద్ద రోడ్డు పక్కన చెత్త పడేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వసంతకుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పాలకులకు పట్టలేదు..జనానికి తప్పలేదు

ఇచ్ఛాపురం పట్టణంలో రథం వీధి-గోర్జీ వీధి కూడలిలో కుళాయి గొట్టాలకు సంబంధించిన వాల్వ్ రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉంది. గుంతపై ఏర్పాటు చేసిన ఇనుప పలక భారీ వాహనాల రాకపోకలతో కుంగిపోయింది. ప్రమాదాల నివారణకు దీనిపై స్థానికులు పెద్ద రాళ్లు వేసి కర్రకు ఎర్రజెండా కట్టారు. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.
–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువలు లేక చిక్కులు

పలాస మండలం లొత్తూరు ప్రధాన వీధిలో కాలువలు లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడినప్పుడు మురుగు నీరు రోడ్డుపై పారుతోందని.. దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా త్వరలోనే కాలువలు నిర్మించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

అసంపూర్తిగా వదిలేశారు..

కవిటిలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి అప్పగిస్తే ఇబ్బందులుండవని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రవీణ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిధులు మంజూరు కాగానే పూర్తి చేస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రేకుల షెడ్డు ఏర్పాటు చేయరూ..

వజ్రపుకొత్తూరు మండలం పూండి వద్ద గేటును మూసి అండర్ పాసేజ్ ఏర్పాటు చేశారు. వర్షం పడినప్పుడు వరద నీరు దీని నుంచి వెళ్లకుండా ఉండటానికి పైన రేకుల షెడ్డు నిర్మించలేదు. రోడ్డు దెబ్బతింటుండటంతో ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ విషయమై స్టేషన్ మాస్టర్ కృష్ణారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వారధి శిథిలం.. ప్రాణాలెలా పదిలం?

బాహుదా కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెన

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిర్లక్ష్యంగా వ్యవహరించి బాహుదా వంతెనను కూల్చేశారు. ఆ తరువాత పునర్నిర్మాణం అన్నారు. రాళ్లు పోగేసి అనుసంధానం చేశారు. రూ.40 లక్షలు వెచ్చించినా చిన్న వాహనాలకే పరిమితమైంది. రూ.కోట్లతో కొత్త వంతెన పేరిట కాగితాలపై లెక్కలు చూపి టెండరు కాకుండానే వైకాపా ప్రభుత్వ పెద్దలు చీకట్లో శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. వంతెన నిర్మించకపోయినా ప్రత్యామ్నాయ రహదారిలో చిన్న వంతెనలు, శిథిల కల్వర్టుల బలోపేతానికి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టణ వాసుల్లో ఆందోళన

బాహుదా నది వంతెన భాగం కూలిపోయిన నేపథ్యంలో 2023 మే నుంచి బెల్లుపడ మీదుగా అన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గంలో బెల్లుపడ ఛానల్‌పై చిన్న వంతెన ఉంది. రైతుల అవసరాలకు సిమెంట్ గొట్టాల ఆధారంగా కల్వర్టు మాదిరిగా నిర్మించారు. ప్రత్యామ్నాయ మార్గంగా వినియోగిస్తుండటంతో పట్టణ వాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పొంచి ఉన్న ప్రమాదం

బరువైన వాహనాల రాకపోకలతో వంతెన పట్టు తప్పే ప్రమాదం పొంచి ఉంది. ఒడిశా నుంచి అక్కడికే వెళ్లే బస్సులు ఇదే మార్గంలో తిరుగుతున్నాయి. జాతీయ రహదారికి అనుసంధానంగా

రాకపోకలకు వాహనదారుల బెంబేలు

బెల్లుపడ ఇరుకు వీధుల మీదుగా ఉన్న దారిలో వాహనాల రాకపోకలు ఇబ్బందికరం.. ప్రమాదకరమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

❖ ఈ మార్గంలో పాఠశాలలు, వైద్యశాలలున్నాయి. భారీ వర్షాలు కురిస్తే చిన్న వంతెనకూ ముప్పు ఉంటుందని బెల్లుపడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాహుదా నదిపై తాత్కాలిక పనులతో పాటు చిన్న వారధినీ పటిష్ఠం చేయాలని కోరుతున్నారు. నదిపై కొత్త వంతెన నిర్మాణానికి రూ.23 కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. ఆయా పనులు త్వరగా చేపట్టి శిథిల వంతెనలను బలోపేతం చేయాలని.. రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

వంతెన కూలిన తరువాత ప్రత్యామ్నాయ రహదారిగా దీన్ని గుర్తించే సందర్భంలో అధికారులు, నాయకులు పరిశీలించారు. ప్రస్తుతానికి ఇబ్బంది లేకపోయినా దీర్ఘకాలానికి ఉపయోగపడదు. నీరు చేరితే ఎలా ఉంటుందనే విషయమై పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం. ప్రమాదాల నివారణకు హెచ్చరికలు, తెలుపు గీతలు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేశాం. పాత జాతీయ రహదారిపై వంతెనకు భారీ వాహనాల భారం లేదు. –రామినాయుడు, డీఈఈ, ఆర్‌అండ్‌బీ శాఖ

లక్కవరంలో వరుణయాగం

లక్కవరంలో శనివారం వరుణయాగంతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో లోకనాథీశ్వర ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు అర్చక ప్రతినిధుల ఆధ్వర్యంలో అర్చనలు, హోమాలు, అఖండ దీపారాధన, విరాటపర్వం పఠనంతోపాటు వరుణయాగం చేపట్టారు.
– న్యూస్‌టుడే, సోంపేట

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా కవిటి మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. కవిటి మండలం జగతి పంచాయతీలో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. పి.ప్రవీణ్, టి.హరినాథ్, పురుషోత్తం, బి.శరత్ బాబు, ఎం.రమేష్, శ్రీను, రాజు, మధుబాబు పాల్గొన్నారు. ● ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు పంచాయతీ డొంకూరులో మాజీ సర్పంచి దున్న లోకనాథం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. కూర్మారావు, కామేష్ రెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

వైభవంగా జగన్నాథ రథయాత్ర

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులో నరసరావుపేట ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర శని వారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేక రథంపై ఉంచి సీతారామస్వామి వారి దేవస్థానం నుంచి వరసిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయం వరకు రథయాత్ర చేపట్టారు. భక్తులు హారతులు ఇచ్చి జగన్నాథ, బలభద్ర, సుభద్రలను స్వాగతించారు. సీతారామస్వామి దేవస్థాన కల్యాణ మండపంలో 108 రకాల నైవేద్యాలతో మహారాజభోగ నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

అర్జీలు ఆన్‌లైన్‌లో పంపొచ్చు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి అర్జీలను ఇకపై ఆన్‌లైన్‌లోనూ అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే నేరుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో తమ సమస్యలను తెలపవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం Meekosam. ap.gov.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. అర్జీలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి పరిష్కారం పొందవచ్చని అధికారులు సూచించారు. అంతేకాకుండా దరఖాస్తు పరిస్థితి, పరిష్కారం తదితర సమాచారం తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1100ను కేటాయించారు. ఈ నంబరుకు ఫోన్ చేసి అర్జీ గురించి తెలుసుకోవచ్చని అధికారులు వివరించారు.

పాత బియ్యం.. పురుగులమయం!

సన్నబియ్యానికి పట్టే ప్రమాదం

నరసరావుపేట, న్యూస్‌టుడే

ప్రస్తుత విద్యా సంవత్సరం బడులు తెరిచినప్పటి నుంచి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. సన్నబియ్యం సరఫరాపై స్పష్టత లేక అంతకు ముందుగానే పాఠశాలలకు సరఫరా చేసిన పాత బియ్యంతో ఇప్పుడు సమస్య వచ్చి పడింది. ఆ నిల్వలు పురుగుల మయంగా మారడం.. అవి సన్నబియ్యానికి పడుతుండటంతో ఏం చేయాలని ఉపాధ్యాయులు తర్జనభర్జన పడుతున్నారు. ప్రభుత్వం ఆ నిల్వలపై స్పష్టత ఇవ్వకపోవడం సమస్యగా మారింది.

సత్తెనపల్లి జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాలలో పాత బియ్యం నిల్వలు

జిల్లాలో 1518 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, తొమ్మిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కలిపి 140 విద్యాలయాల్లో భోజన పథకం అమలవుతోంది. వీటికి మే నెలలో 630 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశారు. ఆ బియ్యం వాడటం ప్రారంభించక ముందే.. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలకు కలిపి 558 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం తరలించారు. ఈ కారణంగా పాత బియ్యాన్ని ఏం చేయాలో తెలియక పాఠశాలల్లో మూలన పడేశారు. సంక్షేమ పాఠశాలల్లో బిర్యాని, పులిహోర లాంటివి పాతబియ్యంతో వండాలని ఆ శాఖ అధికారులు చెప్పడంతో అలాగే వంటావార్పు చేస్తున్నారు. ❖ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రోజుకు 100, 200 గ్రాముల చొప్పున మధ్యాహ్న భోజనానికి బియ్యం అందిస్తున్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రోజుకు 500 గ్రాములు, కళాశాల విద్యార్థులకు 600 గ్రాములు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు 400, 600 గ్రాములు అందిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో సగటున నాలుగు నుంచి ఐదు క్వింటాళ్ల వరకు పాత బియ్యం నిల్వలున్నాయి.

నిల్వలపై ఆరా.. జిల్లాలో ఏ విద్యాలయంలో ఎంత మేరకు పాత బియ్యం నిల్వలు ఉన్నాయని పౌరసరఫరాల సంస్థ అధికారులు ఆరా తీస్తున్నారు. జేసీ పర్యవేక్షణలో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి పాఠశాలల వారీగా వివరాలు తెలుసుకుంటున్నారు. వివరాలు సేకరించి ప్రభుత్వ నిర్ణయం మేరకు వాటిని వినియోగిస్తామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కొత్తగా 12 పొగాకు కొనుగోలు కేంద్రాలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా 12 పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. పొగాకు కొనుగోళ్లపై ఎమ్మెల్యే సాంబశివరావుతో కలిసి ఆయన శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం ఆరు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ నెల 14న చినగంజాం, మార్టూరు, అడుసుమల్లి, 16న సంతమాగులూరు, తమ్మవరంలో కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వారం మరో ఏడు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మొత్తం 18 కేంద్రాలు అందుబాటులోకి వస్తే రైతుల నుంచి రోజూ 600 టన్నుల పొగాకు కొనుగోలు చేస్తారన్నారు. ప్రైవేటు వ్యాపారులు, కొనుగోలుదారులతో ఈ నెల 16న కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రైవేటు వ్యక్తులు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీఏవో రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
❖ Ele. ENGINEERS [B.TECH/DEEE]
❖ WELDER [ITI]
In our Mini [2x2MW] Hydel Power Plants at Karumanchi [v], Savalyapuram [md], Palnadu[Dt]
Email: sjpcl.site@gmail.com
AGM - Cell: 8919939200.
Note: Exp.May be Preferred & Needs only Male. Apply with in 5 days
SHREE JAYALAKSHMI POWER CORP LIMITED (SJPCL)

23 సంవత్సరాల నుండి నడుపుతున్న ఒక ప్రముఖ కాలేజీకి
మెస్ వర్కర్స్ కావలెను
మెస్ ఇన్‌ఛార్జ్ (Night Time)-30,000/-
టిఫిన్ మాస్టర్ - 30,000/-
కర్రీస్ మాస్టర్ - 30,000/-
కేవలం శాఖాహార వంటలు మాత్రమే!
పనిచేయవలసిన ప్రదేశం: గుంటూరు
మగవారు మాత్రమే కావలెను
>> నెల ముందు నోటీసు పీరియడ్ ఇచ్చి మానేసే సదుపాయం కలదు
>> నాన్ లోకల్ నుంచి వచ్చిన వారిలో పనిచేయు వ్యక్తికి మాత్రమే భోజన వసతి కల్పించబడును.
PAVAN ADS
MASTER MINDS CA • CMA • CS • MEC • CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE | HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
87906 59728

గృహ నిర్మాణం.. లక్ష్యానికి దూరం

60 శాతమే పూర్తి

వినుకొండ, న్యూస్‌టుడే

పేదల ఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతోంది. గత సంవత్సరం జూన్ 1 నుంచి ఈ ఏడాది మే 31 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ్, యూడీఏ, బీఎల్‌సీ కార్యక్రమాల కింద మంజూరైన 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి గృహ ప్రవేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నెరవేరలేదు. గడువు పెంచినా ఇప్పటి వరకు 60 శాతం నిర్మాణాలే పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటి నిర్మాణానికి మొదట్లో మంజూరైన రూ.1.80 లక్షలకు తోడు ఆప్షన్-1, 2లో ఇళ్లు కట్టుకుంటున్న ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనపు సాయం అందించేందుకు చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లాలో మూడు కేటగిరీల్లో 2,500 మంది లబ్ధిదారులు ఉంటే అందులో 1496 మందికి అదనపు సాయం మంజూరైనా పనుల్లో వేగం పుంజుకోలేదు. వినుకొండ వంటి చోట పట్టణ పేదలకు నిర్మించే కాలనీలలో నీటి సమస్యతో పాటు ఆప్షన్-3 కింద ఇళ్లు నిర్మిస్తున్న గుత్తేదారు ఏజెన్సీలు మందకొడిగా పనులు చేయడం ఆలస్యానికి కారణాలుగా చెబుతున్నారు. ప్రభుత్వం కోరుకున్నట్లు శ్రావణ మాసం నాటికి నిర్మాణాలు పూర్తయ్యేనా అన్న సందేహాలు నెలకొన్నాయి.

జిల్లాలో ఇళ్ల నిర్మాణ లక్ష్యం :	11,241
ఇప్పటివరకు పూర్తయినవి:	6,698
ఆప్షన్-3 కింద ఏజెన్సీలు నిర్మిస్తున్నవి:	5,649
ఆప్షన్-1,2లో సొంతగా కట్టుకుంటున్నవి:	5,592

జాలలపాలెం వద్ద నిర్మిస్తున్న ఇళ్లు

పూర్తి చేస్తాం.. జిల్లాలో జులై 23 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రెండు వేల ఇళ్లకు శ్లాబులు వేశారు. మిగిలిన వాటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గుత్తేదారు ఏజెన్సీలు అవసరమైన సామగ్రి సిద్ధం చేస్తున్నాయి. సొంతంగా కట్టుకునే లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాల పూర్తిపై దృష్టి పెట్టాలి. – బి.శివలింగం, గృహ నిర్మాణ సంస్థ ఈఈ, నరసరావుపేట

పేదల గుండెకు భరోసా

అందుబాటులో అత్యవసర ఇంజెక్షన్

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మనిషి శరీరంలో అత్యంత ప్రధానమైనది గుండె. ఇది రక్తాన్ని శుద్ధి చేసి శరీర భాగాలకు సరఫరా అయ్యేలా చూస్తుంది. ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలకు ఏదైనా సమస్య వస్తే చికిత్స పొందడానికి, కోలుకోవడానికి ఎంతో కొంత సమయం మన చేతిలో ఉంటుంది. కానీ గుండె పోటు.. రెప్పపాటులోనే మనిషిని నిట్టనిలువునా కూల్చేస్తుంది. ఆ సమయంలో తగిన చర్యలు తీసుకోకపోతే నిమిషాల్లో అంతా అయిపోతుంది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో గుండె పోటు బాధితులను కాపాడుకోవడానికి తక్షణమే ఒక ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే టెనెక్టెప్లేస్. దీని ఖరీదు రూ.40 వేలకు పైనే. నిరుపేదలు, ఆర్థిక ఇబ్బందులున్నవారు క్షణాల్లో అంత డబ్బు సమకూర్చుకోవడం సాధ్యం కాదు. ఇలాంటి వారి కోసమే ప్రభుత్వం చక్కని నిర్ణయం తీసుకుంది. పేద గుండెకు భరోసా ఇస్తూ రూ.40 వేలకు పైగా విలువ చేసే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్‌ను ఉచితంగా అందించేందుకు వీలుగా ప్రభుత్వ, ఏరియా వైద్యశాలల్లో అందుబాటులో ఉంచింది. తద్వారా ఎంతో మంది ప్రాణాలకు భరోసాగా నిలుస్తోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో గుండె పోటు వచ్చిన బాధితులను పట్టణాలకు తరలించడానికి సమయం పడుతుంది. ఇలాంటి వారికి కూడా ఇంజెక్షన్ అందేందుకు వీలుగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, పీహెచ్‌సీలలోనూ అందుబాటులో ఉంచారు.

చేతికి వేస్తున్న టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్

పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు 166 మందికి ఈ ఇంజక్షన్లు వేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 15 మందికి, నరసరావుపేట 36, సత్తెనపల్లి 44, మాచర్ల 41, గురజాల 11, వినుకొండ 15, పెదకూరపాడులో నలుగురికి ఈ ఇంజెక్షన్లు వేసి అందించి ప్రాణాలు నిలబెట్టారు.

నిపుణుల సలహా మేరకే.. 'హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో చిలకలూరిపేట ప్రాంతీయ ఆసుపత్రి వద్దకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. వెంటనే వైద్యులు ఈసీజీ తీసి గుండె వైద్య నిపుణుడికి పంపారు. ఆయన సలహాతో టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ వేశారు. అత్యవసర సమయంలో తగిన చికిత్స అందడంతో ప్రాణాలతో బయటపడ్డాను' అని పసుమర్రుకు చెందిన తన్నీరు శ్రీనివాసరావు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి.. 'గుండెపోటుకు గురై ఆసుపత్రికి వచ్చే వారికి అత్యవసరంగా తగిన చికిత్స అందిస్తే ప్రాణాలు నిలుస్తాయి. అందుకే ప్రభుత్వం రూ.40 వేలకు పైగా విలువ చేసే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్‌ను జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రిల్లో అందుబాటులో ఉంచింది. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని అత్యవసర సమయాల్లో వినియోగించుకోవాలి' అని చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు.

శుభాభినందనలు

రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లాండ్ (R.C.S.), లండన్ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో RCS ప్రెసిడెంట్ మిస్టర్ టిమ్ మిచెల్ చేతుల మీదుగా FRCS మరియు ISTP ఫెలోషిప్‌ను అందుకున్న ప్రముఖ న్యూరో సర్జన్
డా. హేమంత్ ఉప్పుటూరి గారికి
MBBS (Gold Medalist), MS General Surgery,
MCh. Neuro Surgery (CMC Vellore),
FRCS Neuro Surgery (England),
Fellowship in Neuro Oncology (Liverpool, UK),
Fellowship in Complex Spine Surgery (RCS England),
Fellowship in Endoscopic Spine Surgery (Herne, Germany)
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
- మేనేజ్‌మెంట్ & స్టాఫ్
అమృత హాస్పిటల్స్ | NeuroCure | ANJIO CARE | SKIN PERFECT
ఓల్డ్‌క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు-522001. ✆ 90321 51161

పెరిగిన సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 548.60 అడుగులకు పెరిగింది. ఇది 204.0870 టీఎంసీలకు సమానం. సాగర్ ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 20,294, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1100 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నీటిమట్టం 882.70 అడుగుల వద్ద కొనసాగుతోంది. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 1,37,635 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,72,234 క్యూసెక్కుల నీరు వస్తోంది. కర్ణాటక, మహారాష్ట్రల్లో ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా దిగువ బేసిన్లోని జలాశయాలైన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగభద్ర, శ్రీశైలం జలాశయాలు గరిష్ఠ స్థాయికి చేరాయి. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. ఇదే వరద కొనసాగితే వారం రోజుల్లో సాగర్ జలాశయం గరిష్ఠ స్థాయికి చేరువయ్యే అవకాశం ఉంది.

గుంటూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి-ధర్మవరం-చర్లపల్లి మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో ప్రతి ఆదివారం ఈ రైలు(07003) చర్లపల్లిలో 19.55 గంటలకు బయలుదేరి నడికుడి 22.48, సత్తెనపల్లి 23.48, గుంటూరు 00.45, తెనాలి 01.45, బాపట్ల 02.33, తిరుపతి 09.20, ధర్మవరం సోమవారం 15.00 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో జులై, ఆగస్టు నెలల్లో ప్రతి సోమవారం ఈ రైలు(07004) ధర్మవరంలో 16.30 గంటలకు ప్రారంభమై తిరుపతి 20.55, బాపట్ల 02.28, తెనాలి 03.28, గుంటూరు 04.25, సత్తెనపల్లి 05.43, నడికుడి 06.13, చర్లపల్లి మంగళవారం 11.00 గంటలకు వస్తుంది.

జోరుమీదున్న మొక్కజొన్న

ఈనాడు, బాపట్ల

బహిరంగ మార్కెట్లో మొక్కజొన్న ధర క్రమంగా పెరుగుతోంది. గిరాకీకి తగ్గట్టుగా సరఫరా లేకపోవడం... కొనుగోలుదారులు ఆసక్తి చూపుతుండటంతో మార్కెట్ పరిస్థితి ఆశాజనకంగా ఉంది. తెలంగాణతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్లో వేసిన పంట వర్షాభావం కారణంగా దెబ్బతినడంతో దిగుబడులు ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అటు రైతులు మంచి ధర కోసం వేచి చూసే ధోరణిలో ఉన్నారు. నెల రోజుల కిందట క్వింటాలు ధర రూ. 2,250 ఉండగా.. 15 రోజుల నుంచి పెరుగుదల కనిపిస్తోంది. ప్రస్తుతం రూ. 2,500 పలుకుతోంది. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే ధర రూ.2,600 మార్కును దాటొచ్చని మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామం పంటను నిల్వ చేసిన రైతులకు కలిసొచ్చింది. గతేడాది ఇదే సమయంలో క్వింటా ధర రూ.2,750 పలికింది.

గిట్టుబాటయ్యేదాకా.. సాధారణంగా పంట చేతికొచ్చిన వెంటనే మొక్కజొన్న రైతులు విక్రయిస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో డెల్టా, సాగర్ కాలువల కింద ఏప్రిల్‌లో పంట చేతికొస్తుంది. ఆ నెలాఖరు నుంచి విక్రయాలు మొదలై మే నెల నాటికి చాలావరకు పూర్తవుతాయి. కొంతమంది మాత్రమే నిల్వ చేస్తారు. ఈ ఏడాది 30 నుంచి 35 శాతం మంది రైతులు మాత్రమే పంటను విక్రయించారు. మిగిలినవారు మంచి ధర కోసం వేచి చూస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో వ్యాపారులు ఆశించిన మేర సరకు లభ్యత లేదు. ఉమ్మడి జిల్లాలో కొంతమంది పెద్ద రైతులు తోటి కర్షకుల నుంచి పంట కొనుగోలు చేసి నిల్వ చేస్తుంటారు.

పెరుగుతున్న వినియోగం.. మొక్కజొన్న గింజలను ఆహారంలో భాగంగా వినియోగిస్తారు. పిండితో అనేక ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఉప ఉత్పత్తుల తయారీ కూడా పెరిగింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పిండికి డిమాండ్ ఉంది. కోళ్ల దాణా తయారీలో బియ్యం, నూకలు, తవుడు, సోయాబీన్‌తోపాటు మొక్కజొన్న కూడా వాడుతున్నారు. ఇథనాల్, మద్యం తయారీలోనూ వినియోగం పెరిగింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి డిమాండ్ ఉండటంతో జిల్లా నుంచి వ్యాపారులు అక్కడికి రవాణా చేస్తున్నారు.

పంటల బీమా తప్పనిసరి

అడిగొప్పలలో పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏవో జగ్గారావు తదితరులు

దుర్గి, కారంపూడి, న్యూస్‌టుడే: రైతులు పంట బీమా తప్పనిసరిగా చేయించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు సూచించారు. శనివారం అడిగొప్పల, కారంపూడి గ్రామాల్లో పత్తి పంటను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి పంటను పచ్చదోమ ఆశించిందని, నివారణకు ఒక లీటరు నీటికి ఒక గ్రాము ఆసిటమిప్రిడ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. లోటు వర్షపాతంతో పత్తి పంట ఎండుముఖం పట్టిందన్నారు. మొక్కలు బెట్టను తట్టుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు జగదీశ్వరరెడ్డి, ఏవో అమీర్‌రెడ్డి, ఉద్యాన అధికారి సాంబశివ నాయక్, వ్యవసాయాధికారి నరసింహారావు పాల్గొన్నారు.

కేజీబీవీలు.. ప్రవేశాలు ఫుల్

అప్పటికి.. ఇప్పటికి ఎంతో తేడా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

బడి మానేసిన బాలికల్ని గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పేందుకు ఉద్దేశించిన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ) సీట్ల భర్తీకి గతంలో విద్యా శాఖాధికారులు, బోధకులు ఇంటింటికి వెళ్లాల్సి వచ్చేది. డ్రాపౌట్స్‌తో పాటు బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాలికలకు ప్రవేశాలు కల్పించేవారు. సీట్లు భర్తీ కాక జిల్లాకు చెందిన విద్యార్థినులతో పాటు పొరుగు జిల్లాల వారిని చేర్చుకునేవారు. అప్పటికి.. ఇప్పటికి పరిస్థితి ఎంతో మారింది. ఇప్పుడు కేజీబీవీల్లో సీట్లు స్థానికులకే దొరకట్లేదు. జిల్లాలో ఎక్కడ సీటు దొరికినా చాలు చేరిపోతామంటున్నారు. ఆరో తరగతిలో ప్రవేశం కల్పించాలని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో సిఫార్సులు చేయించుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా సీట్ల సంఖ్యను పెంచాలనే డిమాండు వస్తోంది.

స్వయం ఉపాధికి బాటలు.. జిల్లాలో 28 మండలాలు ఉంటే మహిళల అక్షరాస్యతపరంగా 24 వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 24 మండలాల్లో కేజీబీవీలు ఏర్పాటు చేశారు. వీటిలో ఆరు నుంచి పదో తరగతి వరకు ఉచిత వసతితో కూడిన విద్యా బోధన అమలు చేశారు. పదో తరగతి పూర్తయిన వెంటనే ఇంటర్ చదువుకునేలా తొలుత తొమ్మిది కేజీబీవీల్లో.. తరువాత అన్నింట్లో ఆచరణలోకి తెచ్చారు. ఆరో తరగతిలో చేరితే ఇంటర్ వరకు చదువుకు ఇబ్బంది ఉండదనే అభిప్రాయం బాలికల తల్లిదండ్రుల్లో ఉంది. చదువు పూర్తవక ముందే బాలికలకు ఏదో ఒక వృత్తివిద్య కోర్సు నేర్పిస్తూ స్వయం ఉపాధికి బాటలు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 16 కేజీబీవీల్లో నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.

వ్యక్తిత్వ వికాస కౌన్సిలర్‌తో సత్తెనపల్లి కేజీబీవీ విద్యార్థినులు

❖ జిల్లాలోని 24 కేజీబీవీల్లో ఆరో తరగతిలో 960 సీట్లుంటే అన్ని భర్తీ అయ్యాయి. ఆన్‌లైన్ ద్వారా సీట్ల భర్తీ ప్రక్రియ చేపట్టారు. ప్రవేశానికి అవకాశం వచ్చి ఎవరైనా చేరకుంటే.. ఒక్కో సీటుకు ఇద్దరు నుంచి ఐదుగురు వరకు పోటీ పడుతున్నారు. ఏడు తరగతి నుంచి తొమ్మిదో వరకు ఉన్న ఖాళీలనూ భర్తీ చేశారు.

ఇంటర్ సీట్ల భర్తీకి చర్యలు.. ఇంటర్ విద్యకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో బోధన అందిస్తున్నారు. ఒక్కో కేజీబీవీలో 40 మందికి మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. 960 సీట్లకు ఎంఈసీలో 20, బైపీసీలో 15, ఎంపీసీ 7, సీఈసీలో 28 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వాటి భర్తీకి విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ❖ కేజీబీవీల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునేందుకు బాలికలు ఉత్సాహంగా ముందుకొస్తున్నట్లు జీసీడీవో రేవతి తెలిపారు. విద్యార్థినులకు గుణాత్మక విద్యా బోధనతోపాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందజేస్తున్నామని వివరించారు.

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి

SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE, PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
B.Tech :
• CSE (Computer Science & Engineering)
• CSE (Artificial intelligence)
• CSE (Artificial Intelligence & Data Science)
• CSE (Artificial intelligence & Machine learning)
• ECE (Electronics & Communication Engineering)
• IT (Information Technology)
Counselling Code SHEC
MBA MCA
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా

శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్
ONGOLE
B.SC : Artificial Intelligence, Data Science, Quantum Technology, Computer Science, Biotechnology, Microbiology, Aquaculture, Chemistry
B.C.A | B.C.A (DATA SCIENCE) B.B.A | B.COM (Computers)
M.SC : Computers, Chemistry, Physics, Mathematics
A/C & NON AC HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS
Chairman | Secretary & Correspondent
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446

(c) eenadu

పులిచింతలకు నీటి విడుదల

విడుదలైన కృష్ణా జలాలు

రెంటచింతల, న్యూస్‌టుడే: ఎగువనున్న శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల నుంచి భారీగా నీరు చేరుతోంది. దీంతో సత్రశాల టెయిల్‌పాండ్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు కృష్ణా జలాలు విడుదల చేసినట్లు ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. డ్యాం క్రస్టుగేట్లు రెండు మీటర్లు ఎత్తారు. తద్వారా 11,320 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ఛానల్ నుంచి 8,757 క్యూసెక్కులు విడుదల చేశారు. ప్రస్తుతం టెయిల్‌పాండ్‌లో 75.50 మీటర్ల మేర నీరుంది.

జిల్లా సబ్ జూనియర్ ఈత జట్ల ఎంపిక


పోటీల్లో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఈత కొలనులో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సబ్ జూనియర్స్, జూనియర్స్ జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి, ఈత శిక్షకుడు జి.సురేష్ తెలిపారు. వివిధ విభాగాల్లో ఈత జట్ల ఎంపికకు 28 మంది హాజరయ్యారు. 13 మంది బాలురు, ముగ్గురు బాలికలను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. వీరు ఈనెల 19, 20 తేదీల్లో విశాఖపట్టణంలో నిర్వహించే రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కమిటీల ఎన్నిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐఆర్, డీఏ ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మిలటరీకాలనీలో సంఘం సభ్యులు సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సన్న బియ్యం ఇవ్వడం వల్ల ఎక్కువ మంది భోజనం చేస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించింది. ఇది గిన్నిస్‌బుక్ రికార్డు కావడం సంతోషదాయకమని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు వంగూరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వడితే రాజునాయక్, జిల్లా అధ్యక్షుడిగా కుంభ వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా వంగూరి అశోక్‌కుమార్, ఆర్థిక కార్యదర్శిగా రమావతు రక్కునాయక్‌లను ఎన్నుకొన్నారు.

అంతర్జాతీయ న్యాయ సెమినార్‌కు ఎంపిక

వేణుగోపాల్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నేపాల్‌లో ఈనెల 18 నుంచి 21 వరకు జరగనున్న 19వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ లాయర్స్ సెమినార్‌కు మన దేశ న్యాయవాదుల ప్రతినిధి బృందం ప్రతినిధిగా పట్టణానికి చెందిన న్యాయవాది నరిశేటి వేణుగోపాల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను న్యాయవాదులు, పురప్రముఖులు అభినందించారు.

సొంతింటి కల సాకారమయ్యేలా!

ఇళ్ల పట్టాల పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

పాకాలపాడులో లేఔట్

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తాజాగా ప్రారంభించింది. కొన్ని నెలల కిందటే రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల్ని అందజేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరిస్తోంది.

వైకాపా పాలనలో అస్తవ్యస్తం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో అందరికీ ఇళ్లు పథకం కింద 1,10,324 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించారు. 2,853.18 ఎకరాల్లో 859 లేఔట్లు వేసి పట్టణ ప్రాంత పేదలకు ఒక సెంటు, గ్రామాల్లోని వారిని సెంటున్నర చొప్పున పట్టాలు అందజేశారు. లేఔట్ల అభివృద్ధికి రూ.289.64 కోట్ల నిధుల్ని ఖర్చు చేశారు. సగానికి పైబడి లేఔట్లు నివాస యోగ్యంగా లేనిచోట ఇచ్చారు. దీంతో పేదల కల నెరవేరలేదు. సెంటు స్థలంలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా తక్కువగా ఉండటంతో చాలామంది ముందుకు రాలేదు. మరోవైపు కొందరికి పట్టాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించారు. ముప్పాళ్ల మండలం బొల్లవరం ఎస్సీ కాలనీకి చెందిన కొందరు తమకు ఇంటి పట్టాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని గత ప్రభుత్వంలోనే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఇప్పుడు అలాంటి కుటుంబాలకు ఇంటి పట్టాలు అందనున్నాయి.

ప్రక్రియ ఇలా..

జిల్లాలో గ్రామ సచివాలయాలు 416, వార్డు సచివాలయాలు 122 ఉన్నాయి. ప్రస్తుతం వీటి ద్వారా ఇళ్ల పట్టాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆధార్ కార్డు, బియ్యం కార్డు, ఒక ఫొటోతో నిర్దేశిత ఫారం పూర్తి చేయించి ఇస్తే, సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్ చేస్తున్నారు.

ఆరంచెల పరిశీలన

గతంలో ఇంటి పట్టాకు దరఖాస్తు చేసి, క్షేత్రస్థాయి విచారణకు వస్తేగాని అర్హత ఉందో లేదో తెలిసేది. కూటమి ప్రభుత్వం ఆరంచెల పరిశీలన ప్రక్రియను దరఖాస్తు దశలోనే పూర్తి చేస్తుంది. ఇంటి పట్టా కోసం సచివాలయానికి ఎవరైనా వెళ్తే తొలుత ఆధార్ పరిశీలన చేస్తున్నారు. ఆధార్ వివరాలు నమోదు చేయగానే అర్హతను నిర్ధారిస్తుంది. ఇప్పటికే ఎక్కడైనా ఇంటి పట్టా పొందినా, అధిక ఆదాయం, ఆదాయ పన్ను, నాలుగు చక్రాల వాహనాలు లాంటివి ఉన్నా అనర్హులుగా చెప్పేస్తుంది. దీంతో లబ్ధిదారుల వడబోత ఆదిలోనే పూర్తవుతుంది. అర్హులకే ఇంటి పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అర్హుల లెక్క తేలిన తర్వాత పట్టాల పంపిణీకి భూ సేకరణపై దృష్టి సారించనున్నారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకం

'పది'లో సత్తా చాటిన విద్యార్థినికి నగదు ఇస్తున్న నటుడు వెంకట కృష్ణారావు తదితరులు

రొంపిచర్ల: విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సైకాలజిస్టు ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మండలంలోని సంతగుడిపాడు జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు శనివారం అందజేశారు. పదో తరగతిలో పాఠశాల ప్రథమురాలిగా నిలిచిన సాధు సాహితికి రూ.15వేల నగదును సినీ నటుడు బొల్లు వెంకట కృష్ణారావు, ద్వితీయ స్థానం సాధించిన గంటా ప్రేమలక్ష్మి మురారికి డాక్టర్ బొట్లా భూదెయ్య రూ.12వేలు అందించారు. మూడో ర్యాంకు సాధించిన కీర్తనకు బండారుపల్లి నాగేశ్వరరావు రూ.5వేలు అందించారు. 6నుంచి 9వ తరగతి వరకు ప్రథములకు రూ.2,500 చొప్పున కోసూరు విజయలక్ష్మి, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.2వేలు చొప్పున బొట్లా భూదెయ్య నగదు బహుమతులు అందించి ప్రోత్సహించారు. పేద విద్యార్థులకు ఎనుముల ఇందిర రూ.10వేలు, డాక్టర్ కేవీ సుబ్బారావు ఆర్వో ప్లాంట్, స్పోకెన్ ఇంగ్లిష్ తరగతుల నిర్వహణకు రూ.14,500, మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు రూ.10వేలు చొప్పున అందజేశారు. న్యూరాలజిస్టు డాక్టర్ ఈదర శైలజ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కోసూరు నాగేశ్వరరావు, కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు, హెచ్.ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నీ తెలుసు.. నిబంధనలంటే అలుసు

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోతున్నా, క్షతగాత్రులవుతున్నా కొందరు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అధికారులు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తూ. . వాటిని అతిక్రమించే వారిపై జరిమానాలు విధిస్తున్నా పట్టించుకోవడం లేదు. వాహనాలపై పరిమితికి మించి ఎక్కి రాకపోకలు సాగిస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఓ ద్విచక్ర వాహనంపై చోదకుడు, ముగ్గురు యువతులు మొత్తం నలుగురు ప్రమాదకర రీతిలో ప్రయాణించడం చూసి పలువురు ముక్కున వేలేసుకున్నారు.

వసతిగృహంలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో మురికిపూడి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలో మిగిలిన సీట్ల భర్తీకి పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సంక్షేమాధికారి కె.రాజబాబు తెలిపారు. ఆరో తరగతిలో 10 సీట్లు, 7వ తరగతిలో 4, 8వ తరగతిలో 5, 9వ తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులు వచ్చిన వెంటనే సీటు ఇస్తామన్నారు. వివరాలకు 7416516599 నంబరులో సంప్రదించాలన్నారు.

'ఉపాధి' అక్రమాల లెక్క తేల్చారు

రూ. 1.35 కోట్లకు ఆధారాలు చూపాలని ఆదేశాలు

శావల్యాపురం, న్యూస్‌టుడే : మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులపై 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. తనిఖీల్లో భాగంగా 15 గ్రామ పంచాయతీల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉపాధి హామీ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడి క్షేత్ర స్థాయిలో లోపాలు చోటు చేసుకున్నాయని గుర్తించారు. ముఖ్యంగా హాజరు పట్టీకల్లో గ్రామంలో లేని వారిపేర్లు, ఒకే పనిని ఇద్దరు క్షేత్ర సహాయకులు రికార్డు చేయడం, కూలీల సంతకాలు లేకుండానే నగదు చెల్లింపు, విదేశాల్లో ఉండే వారికి మస్తర్లు, నీళ్లలో పని చేయించడం, పనికి సంబంధించిన ఫొటోలు ఆడిట్ సిబ్బందికి అందచేయకపోవడం, కొలతల్లో తేడా, ఒకే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు నిర్ణయించిన పనిదినాల కంటే ఎక్కువగా ఇవ్వడం, చేయని పనులకు మస్తర్లు వంటివి వెలుగు చూశాయి. ఇర్లపాడు మినహా అన్ని పంచాయతీల్లో రూ.3.21లక్షలు అవినీతి జరిగిందని, రూ.1.35 కోట్లకు రోజుల వ్యవధిలో ఆధారాలు చూపించాలని లేకపోతే రికవరీ తప్పదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండలంలో 8మంది క్షేత్ర సహాయకులకు రూ.38వేలు అపరాధ రుసుం విధించినట్లు డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు.

'రైతు నేస్తం' పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కుటుంబ మాసపత్రిక 'రైతునేస్తం పురస్కారాలు-2025' పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రైతు నేస్తం మాస పత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబర్‌లో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతోపాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ https//rythunestham.in/awards నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దానికి పరిశోధన వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్టు 31లోగా ఎడిటర్, రైతునేస్తం 6-2-959 దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్సు, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004కు (లేదా) రైతు నేస్తం ఫౌండేషన్, డోర్ నంబర్: 8-198, కొర్నెపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా- 522017 చిరునామాకు (లేదా) editor@rythunestham.inకు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 97053 83666(ఆంధ్రా), 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

5 కేసుల్లో నిందితుడికి రిమాండ్

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఐదు కేసుల్లో నిందితుడైన మల్లెల గోపి అలియాస్ డీజేని మాచర్ల పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి శ్రీనివాస కల్యాణ్ రిమాండ్ విధించారు. ఎస్సై సంధ్యారాణి వివరాల ప్రకారం.. 2020లో తెదేపా నాయకుడు బోండా ఉమపై దాడి కేసు, 2022లో మాచర్ల పట్టణంలో తెదేపా కార్యాలయంపై దాడి, దహనం కేసు, దుర్గి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హోమ్ గార్డుపై దాడి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌తో కలిసి తెలంగాణలో కిడ్నాప్, కిశోర్ అనుచరుడైన నాగరాజుపై దాడి వంటి కేసుల్లో మల్లెల గోపి నిందితుడు. అతడిని కొత్తపల్లి జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. జడ్జి రిమాండ్ విధించటంతో గురజాల సబ్ జైలుకు తరలించామని ఎస్సై వివరించారు.

సమ్మెకే మొగ్గు!

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని పలుమార్లు అధికారులు, మంత్రులకు విన్నవించినా.. స్పందన లేకపోవడంతో శనివారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) యూనియన్ నాయకులు తెలిపారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు ప్రదర్శన నిర్వహించి.. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అరవిందబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు సిలార్ మసూద్, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షుడు షేక్ చిన్న అల్లాభక్షు, సోమశేఖర్, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

26.6 మి.మీ. వర్షపాతం నమోదు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు పలుచోట్ల తేలికపాటి వర్షం కురిసింది. శనివారం 26.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా... పిడుగురాళ్లలో 1.6 మి.మీ., బొల్లాపల్లి 2.4, రొంపిచర్ల 3.2, నరసరావుపేట 7.2, నాదెండ్ల 8.4, చిలకలూరిపేట 1.4, యడ్లపాడు 2.4 మి.మీ. వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ తెలిపింది.

ఓగేరు వాగు వంతెనకు ముప్పు


వంతెన కింద బయటపడిన పిల్లర్లు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట-చీరాల మార్గంలో మండలంలోని పసుమర్రు వద్ద ఓగేరు వాగు వంతెన కింది భాగంలో కోతకు గురై నాలుగు, అయిదు బేస్‌మెంట్ పిల్లర్లు బయటపడ్డాయి. భారీ వర్షాలు కురిసి వరద ఉద్ధృతి పెరిగితే వంతెనకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్‌హెచ్-167ఎ ఏఈ నమాజ్ బాషా దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొన్న లారీ

ఒకరికి తీవ్ర గాయాలు

పొలాల్లోకి దూసుకెళ్లిన మినీలారీ

వినుకొండ రూరల్: లారీ ఢీకొని ఆగి ఉన్న మినీ లారీ పొలాల్లోకి దూసుకెళ్లగా దాని డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం గుంటూరు నుండి పంపుసెట్లు వేసుకుని మినీ లారీ కల్యాణదుర్గం వెళుతోంది. తెల్లవారుజామున 3 గంటల సమయంలో అందుగుల కొత్తపాలెం సమీపంలో డ్రైవర్ వాహనాన్ని ఆపి మూత్రవిసర్జనకు దిగాడు. అదే సమయంలో రాజమండ్రి నుంచి ఇడ్లీరవ్వ లోడుతో ప్రొద్దుటూరు వెళ్తున్న లారీ ఆగి ఉన్న మినీ లారీని వెనుక నుంచి ఢీకొంది. లారీ పక్కనే ఉన్న డ్రైవర్ వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మినీ లారీ పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదానికి కారణమైన లారీ ముందుభాగం ధ్వంసమైంది. బాధితుడిని 108 వాహనంలో వినుకొండ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

చోదకుడి నిద్ర మత్తుతో ప్రమాదం

యడ్లపాడు: జాతీయ రహదారి అంచన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఒంగోలు వైపు వెళుతున్న ఇసుక లోడు లారీని శనివారం తెల్లవారుజామున వంకాయలపాడు వద్ద జాతీయ రహదారి పక్కన ఆపి డ్రైవర్ నిద్రపోయాడు. అదే మార్గంలో వస్తున్న మరో ఇసుక లోడు లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణంగా అదుపు తప్పి ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. రెండు లారీలు దెబ్బతిన్నాయి. డ్రైవర్లకు ఎలాంటి గాయాలు కాలేదు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

పుట్టేవన్నీ పెయ్యదూడలే..

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయం తరువాత స్థానం పాడి రంగానిదే. ఆ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వం పాడి రైతుకు వరాలు ప్రకటిస్తోంది. జిల్లాలో పాడి పశువుల సంఖ్యను పెంచి అన్నదాతకు ఆదాయం పెరిగేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే అన్నీ పెయ్య దూడలు పుట్టేలా తక్కువ ధరకు మేలు జాతి వీర్యం పంపిణీ చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్ణయించారు.

48 వేల ఇంజెక్షన్లు లక్ష్యం

జిల్లాలో 5,33,118 లక్షల పాడి పశువులు ఉన్నాయి. సాధారణంగా 50శాతం మగ దూడలు జన్మిస్తాయి. మేలు జాతి వీర్యాన్ని వినియోగిస్తే 90శాతం పెయ్యదూడలు జన్మించే అవకాశం ఉంది. దీనిపై పశువైద్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 48వేలు ఇంజెక్షన్లు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాయితీ ధరతో..

స్వర్ణాంధ్ర-2047లో భాగంగా పెయ్యదూడల సంతతి పెంచి, అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పశువుల్లో ఒక సూదికే చూడు కట్టేవి, రెండు సూదులకు కట్టేవి ఇలా రెండు విధాలుగా ఉంటాయి. గతంలో ఒక సూది పూర్తి ధర రూ.1,350 ఉండగా అందులో రూ.850 రాయితీ ఇచ్చి మిగిలిన రూ.500 రైతుల ద్వారా వసూలు చేసి పశువులకు ఎద సూదులు వేసేవారు. ఒక సూదికైనా, రెండు సూదులకైనా ఇదే మొత్తాన్ని ఇప్పటి వరకు వసూలు చేశారు. ప్రస్తుతం అందుబాటులోకి తెస్తున్న వీర్యం ఒక్కో డోసు రూ.300 ఉండగా రైతులకు 50 శాతం రాయితీపై రూ.150 చొప్పున ప్రభుత్వం సరఫరా చేస్తుంది. వంద ఎద సూదులు వేస్తే సుమారు 90 శాతం పెయ్యదూడలు పుడతాయని అధికారులు అంటున్నారు.

❖ రూ.150కే మేలుజాతి వీర్యం

అవకాశాన్ని వినియోగించుకోవాలి

ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఎద సూది ధరలు ప్రభుత్వం తగ్గించింది. మేలు జాతి ఎద సూదులు వేయించి పెయ్య దూడల సంఖ్య పెంచేందుకు దోహదపడాలి. దీనిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. మేలు జాతి పెయ్య దూడలు జన్మిస్తే పాల దిగుబడి పెరుగుతుంది.

- డాక్టర్ రామారావు, పశుసంవర్ధక శాఖాధికారి, పల్నాడు జిల్లా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యమ్ఇ బ్రాంచి గుంటూరు-06830, 3-28-1914, జి.సుదక్షిణాదేవి కాంప్లెక్స్, 3వ అంతస్తు, క్రోమ షోరూం పైన, బృందావన్ గార్డెన్స్, 3వలైను, మెయిన్ రోడ్డు, స్పెన్సర్స్ ఎదురు, గుంటూరు-522006, ఫోన్: 0863-2231313, ఇ-మెయిల్: sbi.06830@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచ్ గుంటూరు, గుంటూరు జిల్లా వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి లాంఛనాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచ్ గుంటూరు, గుంటూరు జిల్లా వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము ది.24-10-2024 నాటికి రూ.3,02,18,726/- (అక్షరాల మూడు కోట్ల రెండు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ 25-10-2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఇ-వేలం ద్వారా ది.08-08-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ఋణగ్రహీతలు : 1. మెస్సర్స్ ఆర్.వి.ఎస్ జ్యువెల్లరీ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున మేనేజింగ్ డైరెక్టర్: శ్రీమతి పోతుల రేవతి, డోర్: 6-29-36/బి, వార్డు నెం.14, మెయిన్ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు-522007, 2. మేనేజింగ్ డైరెక్టర్: శ్రీమతి పోతుల రేవతి, భర్త: శ్రీ పి.హర్షవర్ధన్‌రెడ్డి, ఫ్లాట్ నెం.406, జూపిటర్ ఎన్‌క్లేవ్, హాయ్ ల్యాండ్ రోడ్డు దగ్గర, చినకాకాని గ్రామం-522503, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, 3. డైరెక్టర్: శ్రీమతి ముదునూరి సౌజన్య, భర్త: శ్రీ ప్రసాద్ రాజు, ఫ్లాట్ నెం.జి1, జిఎస్ఆర్ రెసిడెన్సీ, 6/1 చంద్రమౌళీనగర్, గుంటూరు,ఎ.పి.-522007, 4. డైరెక్టర్: శ్రీ పులిమి శ్రీనివాసరావు, తండ్రి: లేటు పి.లక్ష్మీనారాయణ, 20-30-118, ముత్యాలపేట, చీరాల-523315, బాపట్ల జిల్లా.

తనఖా వుంచబడిన స్థిరాస్తి వివరములు :

షెడ్యూలు-సి నందు చూపించబడిన తనఖావుంచబడిన ఆస్థి రిజిష్టర్డ్ పార్టిషన్ డీడ్ నెం.3022/2004 ప్రకారం శ్రీ పులిమి శ్రీనివాసరావు, తండ్రి: లేటు పి.లక్ష్మీనారాయణకు చెందినది.
ప్రకాశం జిల్లా, చీరాల సబ్ జిల్లా, చీరాల మునిసిపల్ ఏరియా పరిధిలో, పేరాల గ్రామము, వీరరాఘవ పేట దగ్గర, పొలిమేర రోడ్ ఏరియా, పాత మునిసిపల్ వార్డు నెం.3, కొత్త మునిసిపల్ వార్డు నెం.13, టి.యస్. వార్డు నెం.3, బ్లాక్ నెం.4, టి.యస్.నెం.133, పేరాల గ్రామము, సర్వే నెం.317/భాగం నందు ది.30-07-2004 నాటి రిజిష్టర్డ్ పార్టిషన్ డీడ్ నెం.3022/2004 ప్రకారం శ్రీ పులిమి శ్రీనివాసరావు, తండ్రి: లేటు పి.లక్ష్మీనారాయణకు చెందిన204 చ॥గ॥లు లేదా 169.32 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ డాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూరు: వెంకయ్యకు చెందిన ఆస్తి నుండి కొంత విస్తీర్ణము మరియు గడికోట సుబ్రహ్మణ్యంకు చెందిన ఆస్తి కొంత విస్తీర్ణము - 44.00 అ॥లు, దక్షిణం: పొలిమేర రోడ్డు -43.00 అ॥లు, పడమర: కంసాలవారి వీధి - 39.00 అ॥లు, ఉత్తరం: పేరినేని నాగమాంబకు చెందిన ఆస్తి - 45.20 అ॥లు.

రిజర్వు ధర: రూ.2,23,00,000/- ధరావత్తు: రూ.22,30,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఇ-వేలం తేది : 08-08-2025 సమయం : ఉ. 11.00 గం॥ల నుండి మ. 2.00 గం॥ వరకు ప్రతి 5 ని॥ అపరిమిత పొడిగింపుతో

ధరావత్తు, కెవైసి & ప్రూఫ్స్ సమర్పించుటకు చివరి తేది : 07-08-2025 సా॥ 4 గం॥ల లోపు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

ఇ-వేలం ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలో మాత్రమే వెబ్ పోర్టల్: https://baanknet.com నందు జరుగును మరియు టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు M/s. Baanknet ఇ-ఆక్షన్ పోర్టల్: https://baanknet.com బిడ్డర్లు రిజిస్ట్రేషన్‌ను చాలా ముందు చేసుకోవలెను ఎందుకనగా ఈ ప్రక్రియ కనీసం 2 లేదా 3 రోజులు పట్టవచ్చును.
ఆసక్తి గల బిడ్డర్లు ఏవైనా అనుమానాల నివృత్తి లేదా మరేదైనా వివరముల కొరకు బ్యాంక్ యొక్క అధీకృత అధికారి, యస్‌యమ్ఇ బ్రాంచ్ గుంటూరు, గుంటూరు వారి మొబైల్ నెం.9704993477/7799584476 నందు సంప్రదించగలరు.
ఈ అమ్మకం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1ఎ నిబంధనలను అనుసరిస్తుంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.sbi.co.in/ web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. జమచేయవలెను. ప్రీ బిడ్ ఇ.ఎం.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌తో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది.
ఇ-వేలం తేదిలోపు పూర్తి బకాయిలు చెల్లించుటలో విఫలమైతే పైన పేర్కొన్న తేదీన ఆస్థిని ఇ-వేలం ద్వారా విక్రయం గురించి ఋణగ్రహీత/ హామీదారులకు కూడ ఇది నోటీసు. అమ్మకం సర్ఫేసి చట్టం 2002లోని నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది.
ప్రదేశం : గుంటూరు, తేది : 09-07-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యంఇ బ్రాంచ్ గుంటూరు, గుంటూరు.

పడకేసిన ఆర్వో ప్లాంట్

ఉప్పలపాడు బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటి ఎద్దడి

సీసాల్లో నీళ్లు పట్టుకుంటున్న విద్యార్థినులు

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో ఉప్పలపాడు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా ఆర్వో ప్లాంట్ పడకేయడంతో తాగునీటి సమస్య తలెత్తింది. ఈనెల 10న తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా బయట నుంచి తాగునీరు కొనుగోలు చేశారు. ప్రస్తుతం గుండ్లకమ్మ నది నుంచి సరఫరా అవుతున్న నీటినే బాలికలు తాగుతున్నారు. నదిలో నీటి ప్రవాహం లేదు. బావిలోకి ఊట నీరు సరఫరా అవుతోంది. ఆ నీరు కలుషితం కావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. నీరు శుద్ధి కాకుండానే సరఫరా అవుతున్నందున ప్రమాదం పొంచి ఉంది. ఆ నీటినే వంటకు కూడా వినియోగిస్తున్నారు. శనివారం సెలవు కావడంతో ప్రిన్సిపల్, వార్డెన్‌గా వ్యవహరిస్తున్న వారు అందుబాటులో లేరు తాగడానికి బయట నుంచి నీరు రాకపోవడంతో గుండ్లకమ్మ నది నుంచి వస్తున్న నీటినే పైపు ద్వారా బాలికలు సీసాలకు నింపుకొన్నారు. అదేమని ప్రశ్నిస్తే తాగడానికి నీరు లేనందున పైపు నుంచి వస్తున్న నీటిని పట్టుకున్నామన్నారు. సమస్యను ప్రిన్సిపల్ రమణమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైంది. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. రాతపూర్వకంగా ఇస్తే సహకారం అందిస్తామన్నారు. బుడద్ద జలకేంద్రం నుంచి నీటిని తెప్పించి ఇస్తున్నాం. గుండ్లకమ్మ నీటిని వంటశాలలో మాత్రమే వాడుతున్నాం అన్నారు.

నిప్పంటించుకుని మహిళ ఆత్మహత్య

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ మహిళ పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మాచర్ల మండలం అనుపులో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే కొత్తపల్లి గ్రామానికి చెందిన దగ్గుల సుబ్బమ్మ (43)కు బ్రహ్మానందరెడ్డితో 20 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వారికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఏడాది కిందట భర్తకు పక్షవాతం రావడంతో చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం ఆమె తన పిల్లలను వెంటబెట్టుకుని అనుపు వెళ్లింది. అక్కడే నివాసం ఉంటోంది. అయితే భర్త మృతితో ఆమె మనస్తాపానికి గురైంది. ఈక్రమంలో ఆమె పెట్రోలు పోసుకుని, నిప్పంటించుకుంది. ఘటనా స్థలంలోనే కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్సై అశోక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం సత్తెనపల్లికి చెందిన తన్నెబోయిన పద్మావతి (50) భర్త బ్రహ్మం ఏడేళ్ల కిందట మృతి చెందారు. ఆమె కుమార్తెను ఇబ్రహీంపట్నంకు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. ప్రస్తుతం ఆమె ఒక్కరే సత్తెనపల్లిలో నివాసం ఉంటున్నారు. రియల్‌ఎస్టేట్ మధ్యవర్తిగా పనిచేస్తున్నారు. ఆమె బంధువులు గుంటూరు బ్రాడీపేటలో నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం సత్తెనపల్లి నుంచి వచ్చిన ఆమె పెదపలకలూరులో ఆటో దిగి మయూరి టిఫిన్ సెంటర్ వద్ద గారెలు పార్సిల్ కట్టించుకున్నారు. అప్పటివరకు సీసీ ఫుటేజ్ ఉంది. అనంతరం ఓ ప్రైవేటు కళాశాల వసతిగృహం సమీపంలో ఆమె మృతి చెందిన ఉన్నట్లు సమాచారం రావడంతో సీఐ వంశీధర్‌తోపాటు క్లూస్‌టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించింది. రియల్ ఎస్టేట్ మధ్యవర్తిగా చేస్తున్న క్రమంలో ఎవరితోనైనా విభేదాలు వచ్చి హత్య చేసి ఉంటారేమోనని పోలీసులు భావిస్తున్నారు. ఆ దిశగా కూడా కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ వంశీధర్ తెలిపారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు ఆదివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా టోన్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌ట్యాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ ఈ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

కళాశాలకు అప్పగించిన భూములపై విచారణ

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అప్పగించిన 5.10 ఎకరాల భూమి వివాదంపై నరసరావుపేట ఆర్డీవో మధులత విచారించారు. కళాశాల విస్తరణకు 1988 ఆగస్టు 16న అప్పటి తహసీల్దారు ఈ భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని సవాల్ చేస్తూ గుంటూరు జిల్లా పెదనందిపాడుకు చెందిన నర్రా బాలవెంకటసుబ్బమ్మ కృష్ణ, వినుకొండకు చెందిన షేక్ మీరావలి హైకోర్టులో అర్జీ దాఖలు చేయగా అప్పిలేట్ అథారిటీని సంప్రదించాలని న్యాయస్థానం సూచించింది. తహసీల్దార్ జారీ చేసిన స్వాధీన ఆదేశాలు రద్దు చేసి రెవెన్యూ జాబితా నుంచి ఈ భూములను తొలగించాలని అర్జీదారులు కోరడంతో ఆర్డీవో (అప్పిలేట్ అథారిటీ) విచారణ చేపట్టారు. అర్జీదారులతో పాటు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు హాజరుకాగా అవసరమైన దస్త్రాలు దాఖలు చేసేందుకు కళాశాల పరిరక్షణ కన్వీనర్ మహంకాళి సుబ్బారావు గడువు కోరడంతో ఆగస్టు 2కు విచారణ వాయిదా వేశారు.

వాసవి అమ్మవారికి ఆషాఢ సారె

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల శ్రీవాసవి కన్యకా పరమేశ్వరికి ఆర్యవైశ్యులు, గ్రామస్థులు శనివారం ఆషాఢసారె సమర్పించారు. స్థానిక చెరువుకట్ట సెంటర్ నుంచి అమ్మవారి ఆలయం వరకు మేళ తాళాలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మద్ది రామచంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.

రొంపిచర్లలో శాకంబరి అలంకరణలో వాసవిమాత

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? కొత్తపేట ఆర్‌ఓ లైన్‌లో విద్యుత్తు స్తంభం ఓ పక్కకు ఒరిగింది. నేలవాలక ముందే తగిన చర్యలు తీసుకోవాలి. - **శ్రీనివాసరావు**
✔ పరిశీలించి జాగ్రత్త చర్యలు తీసుకుంటాం. - **పిచ్చయ్య, ఏఈ, ఎలక్ట్రికల్, వినుకొండ**
? వైర్‌లెస్ స్టేషన్ రోడ్డులో డ్రైనేజీ కాలువలో నీళ్లు నిలిచి అపరిశుభ్రంగా ఉంది. - **సునీల్**
✔ సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం. - **ఇస్మాయిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వినుకొండ పురపాలక సంఘం** - న్యూస్‌టుడే, వినుకొండ

? పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ప్రత్తిపాటి బైపాస్ నుంచి పాత పశువుల సంత బజారు వైపు వెళ్లే మార్గంలో రోడ్డుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **గురుస్వామి**
✔ రహదారిపై గుంత పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **అల్లాఫ్, పురపాలక సంఘ ఏఈ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? మండలంలోని తల్లపాకలో సైడు కాల్వలు పూడి పోయి ప్రధాన రహదారిపైకి మురుగునీరు చేరుతోంది. దీంతో దుర్వాసన వెదజల్లడమే కాక అపరిశుభ్రంగా తయారైంది. - **సత్యనారాయణరావు, గ్రామస్థుడు**
✔ కాలువల్లో పూడిక తీయించి మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చూస్తాం. ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, నూజెండ్ల

ఒరిగిన స్తంభాలతో వణుకు

ముందుగా మేల్కొంటే తప్పేను పెనుముప్పు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), చిలకలూరిపేట గ్రామీణ, వేల్పూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే

నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. వర్షాకాలం కావడంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిస్తే ఒరిగిన స్తంభాలు నేలవాలే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే తీగలు తెగి, ఇన్సులేటర్లు పగిలితే రూ.లక్షల్లో విద్యుత్తు శాఖకు నష్టం వాటిల్లడం తథ్యం. అంతేకాక తీగలు తెగిన సమయంలో ఊహించని రీతిలో ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు పునరుద్ధరణకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. విద్యుత్తు అధికారులు స్పందించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

◆ నరసరావుపేట పట్టణం బాలయ్య నగర్ శివారున ఇళ్ల ముందే రెండు విద్యుత్తు స్తంభాలు ఒరిగి గాలి వీచినప్పుడు స్తంభాలు ఊగుతున్నాయని ఏ సమయంలో కిందపడి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాక పట్టణ శివారు ప్రాంతంలో చెరువు నుండి వల్లప్ప చెరువు వెళ్లే రహదారిలో స్తంభం ఒరిగింది.

◆ చిలకలూరిపేట మండలం ఈపూరిపాలెం నుంచి దండమూడి వెళ్లే మార్గంలో పలు విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. పొలాల మీదుగా ఈ స్తంభాలు నేలవాలితే రైతులకు కష్టాలు తప్పవు.

◆ శావల్యాపురం మండలం వేల్పూరులో వెల్లల చెరువు బ్రాంచి కెనాల్ వద్ద టీసీ కాలనీ వైపు కాలువ కట్ట వెంబడి ఏర్పాటు చేసిన ఐదు స్తంభాలు ఒరిగి, వాటికి అమర్చిన తీగలు వేలాడుతున్నాయి. పొలం పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వీటిని సరిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని నరసరావుపేట ఏఈఈ రవి సురేంద్ర, చిలకలూరిపేట డీఈ అశోక్‌కుమార్, శావల్యాపురం ఏఈ నటరాజ్ దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒరిగిన స్తంభాలు సరిచేస్తామన్నారు.

నరసరావుపేట: బాలయ్య నగర్‌లో చెట్ల కొమ్మల మీదుగా తీగలు

నరసరావుపేట: వల్లప్ప చెరువు వెళ్లే దారిలో..

చిలకలూరిపేట: దండమూడి మార్గంలో వరసగా పక్కకు వాలి..

శావల్యాపురం: వేలూర్పు కాలువ కట్ట వెంబడి..

సేవాభావంతో బాధ్యతలు నిర్వర్తించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఫార్మసీ పట్టా పొందిన విద్యార్థులు సేవాభావంతో వృత్తి బాధ్యతలు నిర్వర్తించాలని వక్తలు సూచించారు. ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ రోగులకు స్వస్థత చేకూర్చడంతో పాటు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాల్సిన బాధ్యత ఫార్మసిస్టులపై ఉంటుందన్నారు. దీనిని సక్రమంగా చేయడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అన్నారు. ఉన్నత విద్యకు అవకాశాలను వివరించారు. నూతన పరిశోధనలు, రసాయనాలు లేని ఔషధాల అభివృద్ధిలపై దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. కళాశాల ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాదరావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలోని మూడోవార్డులో శనివారం నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఎమ్మెల్యే అరవిందబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మురుగు కాలువల్లో మురుగు తొలగింపు పనులను పరిశీలించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇళ్ల ముందు మురుగు కాలువల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని లేదంటే వర్షపు నీరు పోయే దారిలేక మురుగునీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందన్నారు. వార్డు ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నూజెండ్ల మండల తెదేపా అధ్యక్షుడిగా రాధాకృష్ణ

నూజెండ్ల, న్యూస్‌టుడే: మండల తెదేపా అధ్యక్షుడిగా గంగినేని రాధాకృష్ణ(బాబు) ఎన్నికయ్యారు. అధ్యక్ష బరిలో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో ఎంపికకు సమయం పట్టిందని మండల నేతలు పేర్కొన్నారు. మెజార్టీ నేతలు ఆమోదం మేరకు బాబును అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు ప్రకటన చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, సొసైటీ అధ్యక్షుడిగా సేవలందించారని గుర్తుచేశారు. తెలుగు యువత అధ్యక్షుడిగా వంకాయలపాటి కృష్ణ ఆంజనేయులు, ఐటీడీపీ అధ్యక్షునిగా ముప్పరాజు నాగేశ్వరరావు ఎన్నికైనట్లు ప్రకటించారు.

సుబ్బరాయశ్రేష్ఠి జీవితం ఆదర్శప్రాయం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి నాగసరపు సుబ్బరాయశ్రేష్ఠి చేసిన సేవలు ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో శనివారం సుబ్బరాయశ్రేష్ఠి 68వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి నాగసరపు సుబ్బరాయ గుప్త, పూర్వవిద్యార్థులు నివాళులు అర్పించారు. కళాశాల ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.

రొంపిచర్ల చేరిన పాదయాత్ర

నరసరావుపేట వ్యవసాయం: వినుకొండ మండలం విఠంరాజుపల్లి నుంచి హిమాలయ గురూజీ, అతని శిష్యులు చేపట్టిన పాదయాత్ర శనివారం రొంపిచర్ల మండలంలోకి కొనసాగింది. శుక్రవారం రాత్రి రొంపిచర్ల చేరిన వారు స్థానిక శివాలయంలో బస చేశారు. హిమాలయ గురూజీ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెంపొందించడానికి 30 ఏళ్ల క్రితం హిమాలయాల నుంచి పాదయాత్రగా వచ్చామన్నారు. తిరిగి సుమారు 4,700 కి.మీ. ఏడు నెలల పాటు పాదయాత్రగా హిమాలయాలకు చేరుతున్నామన్నారు.

పేదలకు అన్నదానం

వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం కార్యాలయంలో పేదలకు శనివారం అన్నదానం నిర్వహించారు. సంఘ కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇప్పటి వరకు 88 రోజులు అన్నదానం చేశామని ఇందుకు సహకరిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండ్లూరి శేషగిరిరావు, విశ్రాంత ఉద్యోగులు నాగేంద్రుడు, సుందరరావు, సుబ్బయ్యశర్మ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే ప్రత్తిపాటి, తెదేపా నేతలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేసి అభివృద్ధి ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందించాలన్నది సీఎం చంద్రబాబు జీవితాశయమని, అలాంటి మహోన్నత నేతకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి యడ్లపాడు మండలంలో శనివారం పర్యటించారు. లింగారావుపాలెంలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, మురుగుకాల్వల నిర్మాణానికి శంకుస్థాపసన చేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. కోటలో రూ.8 లక్షలతో, చెంఘీజ్‌ఖాన్‌పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెదేపా నేతలు కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాసరెడ్డి, కందిమళ్ల రఘు రామారావు, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, హఫీజ్‌బేగ్, సిలార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల మన్ననలు పొందండి



రొంపిచర్ల: నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ, పార్టీ నేతలు

నరసరావుపేట వ్యవసాయం, నరసరావుపేట అర్బన్, ఈపూరు, న్యూస్‌టుడే: సహకార సొసైటీలకు ఎన్నికైన సభ్యులు రైతులకు ఉత్తమ సేవలందించి వారి మన్ననలు పొందాలని వినుకొండ, నరసరావుపేట ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, అరవింద బాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో 9 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాలకు అధికారికంగా నియామక పత్రాలు అందించి సత్కరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రైతులకు అమలు చేస్తున్న పథకాలను తెలియజేయాలన్నారు. ఈపూరు, అంగలూరు సహకార వ్యవసాయ పరపతి సంఘాలకు నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావును శనివారం వినుకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, డీసీ అధ్యక్షుడు గడిపూడి వేణుగోపాలరావు, ఈపూరు సొసైటీ డైరెక్టర్ అయినాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈపూరు: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెనతో సభ్యులు

అదుపు తప్పితే.. వాగులోకే

మునమాక-నరసరావుపేట మార్గంలో ఓగేరు వాగుపై వంతెన అంచు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎలాంటి రక్షణ గోడ లేకపోవటంతో వంతెనపై వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు అదుపు తప్పితే వాగులోకి పడే అవకాశం ఉంది. గతంలో ఓగేరు వాగు పొంగిన సమయంలో వంతెనపై ప్రయాణించే వాహనదారుడు వంతెన అంచును అంచనా వేయటంలో విఫలమై వాగులో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా వంతెనకు రక్షణ గోడ నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం**

తుప్పు పడుతున్నా పట్టదా?

గత వైకాపా ప్రభుత్వ పనితీరుకు ఈ వాహనాలే నిదర్శనం. గ్రామీణ పేదలకు ఇంటి వద్దకే వైద్యం అందించే లక్ష్యంతో 2014లో తెదేపా పాలనలో రూ.కోట్లు ఖర్చు చేసి సంచార వైద్య (104) వాహనాలను ఏర్పాటు చేసింది. వైద్యులు ఆ వాహనాల్లో గ్రామాలకు వెళ్లి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చేవారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం కొత్త వాహనాలు కొనుగోలు చేసి ఉన్న వాటిని పక్కనబెట్టింది. దీంతో వినుకొండకు చెందిన 3 వాహనాలు కొన్నేళ్లుగా మార్కెట్ యార్డ్‌లో చెత్తకుప్పల మధ్య వదిలేయడంతో అవి తుప్పుపడుతున్నాయి. ఈ విషయమై 104 జిల్లా బాధ్యుడు హనుమకుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆదేశాల మేరకు ముందుకెళ్తామన్నారు. **- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

కాలువలిలా.. మురుగు పారేదెలా?

పట్టణంలోని ఒకటో వార్డు రాములవారి వీధితో పాటు పలు వీధుల్లో మురుగు కాలువలు శుభ్రం చేయక గడ్డి మొలిచి పాములు సంచరిస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే చెత్త తీసుకెళ్లారని, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు పూడికతో నిండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని వాపోతున్నారు. అసలే వర్షాకాలం.. ఆపై వ్యాధులు ప్రబలే సమయం ఈ సమయంలో మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే మురుగు కాలువల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లిస్తామన్నారు. వీధి దీపాల విషయాన్ని సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

మద్యం విక్రేత అరెస్టు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం అందుగుల కొత్తపాలెంలో మద్యం అక్రమ విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో సిబ్బందితో వెళ్లి దాడులు చేశామన్నారు. గ్రామానికి చెందిన మందటి శ్రీనివాసరావు మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 12 సీసాలు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

చోరీకి యత్నించిన యువకుడి పట్టివేత

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని బోయపాలెంలో శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనం చోరీకి యత్నించిన యువకుడిని గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వారు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని రామాలయం వీధిలో అర్ధరాత్రి సమయంలో కుక్కలు పెద్దగా అరవటం గమనించిన స్థానికులు ఇళ్ల నుంచి బయటకు వచ్చి చూడగా.. ఓ యువకుడు ద్విచక్ర వాహనం దొంగిలించే ప్రయత్నంలో ఉన్నాడు. స్థానికులను చూసి పరారవుతున్న అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గతంలో ఇదే వీధిలో మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయని స్థానికులు చెబుతున్నారు.

పేద గర్భిణులకు సీమంతాలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: నిరుపేదలైన గర్భిణులకు పండరీపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమాన్ని శనివారం పండరీపురంలో నిర్వహించారు. డాక్టర్ లావు సుష్మ మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోటరీ గవర్నర్ ఎస్.వి.రాంప్రసాద్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షుడు బోనం వెంకటేశ్వరరావు, దోరడ్ల మనోజ్‌కుమార్, సభ్యులు ఆదిరెడ్డి, అలంగార్ మోహన్, బిట్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ సేవలు సద్వినియోగం చేసుకోండి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: సంగం డెయిరీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట బ్రాంచి మేనేజరు నరేష్ కోరారు. రొంపిచర్లలోని పడమటిపాలెం సంగం పాల కేంద్రంలో సభ్యుడైన జెట్టిబోయిన యోగయ్యకు చెందిన గేదె ఇటీవల మృతి చెందగా ప్రమాద బీమా కింద రూ.60వేలు నగదు అందించి మాట్లాడారు. బోనస్, ఉపకారవేతనాలు, రాయితీపై దాణా, గడ్డివిత్తనాలు అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంగం అధ్యక్షుడు గోపు ఆదెయ్య, సాగి రామారావు, జేవీ కోటయ్య, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో కీళ్లమార్పిడి వైద్యశిబిరం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణం: పేదల ఆరోగ్యం.. ఆనందమే ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆశయమని ఎమ్మెల్యే పుల్లారావు అన్నారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 36వ కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో తిరుపతి బర్డ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో కీళ్ల మార్పిడి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. గత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నవారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్(డీహెచ్‌వోఎస్) వారు అందుబాటులోకి తీసుకొచ్చిన 42 రకాల వైద్య పరీక్షలు చేసే అధునాతన వైద్య పరీక్షల యంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీహెచ్‌వోఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్‌కుమార్, శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు శ్రీనివాసరావు, సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ల జయమ్మ, శిబిర పర్యవేక్షకుడు కంచర్ల శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కోడెల ఆశయ సాధనకు కృషి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్న ఆశయంతో మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు జీవితాంతం కృషి చేశారని, వాటిని కొనసాగిస్తామని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాజాగారికోటలోని డాక్టర్ కోడెల వైద్యశాల ప్రాంగణంలో శిబిరాన్ని శివరాం ప్రారంభించారు. ముందుగా తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీరామారావు, మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైద్యులు ప్రియాంక, శివాని, సిమ్రాన్ 864 మందికి కంటి పరీక్షలు చేసి 432 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. గతంలో శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

కమలారామ్‌కు ఎన్టీఆర్ అవార్డు

వినుకొండ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక నియోజకవర్గ అధ్యక్షుడు కమలారామ్‌కు ఎన్టీఆర్ అవార్డుతో పాటు బంగారు పతకం, జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు. హైదరాబాద్‌లోని త్యాగరాయగాన సభలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు రాజకుమార్ ఆయనకు శాలువా కప్పి గౌరవించారు. రచయితగా, సామాజిక సేవకుడిగా గుర్తించి ఈ అవార్డు తనకు అందించిన సాహితీ వేదిక జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గంగాశ్రీకి సన్మానగ్రహీత కృతజ్ఞతలు తెలిపారు.



బడి రూపు మార్చారు

రూ.3 లక్షలు వెచ్చించిన పూర్వ విద్యార్థులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే

విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల వజ్రోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయుల నుంచి పిలుపు అందుకున్న 1990-91లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాల కళావిహీనంగా కనిపించడంతో పూర్వకళ తేవాలని భావించారు. పాత నిర్మాణం కావడంతో పైకప్పు పెచ్చులూడి, పగుళ్లు రావడాన్ని గమనించారు. వీటికి మరమ్మతులు చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. అనుకున్నదే తడవుగా పాఠశాలకు మరమ్మతులు చేయించారు. రంగులు వేయించి వేడుకలకు సిద్ధం చేశారు. ఇందుకు రూ.3 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ సింగ్, విశ్రాంత ఉపాధ్యాయుడు అంజనికుమార్ పేర్కొన్నారు.

నేడు వజ్రోత్సవం.. శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవం నిర్వహించనున్నారు. పాఠశాలను 1961లో సంస్కృత భాష విద్యార్థులకు నేర్పేందుకు వేదాంతం రామకృష్ణమాచార్యులు నెలకొల్పారు. వ్యవస్థాపకుడి శతజయంత్యుత్సవాలు కలిసి రావడంతో పట్టణంలోని శ్రీవేంకటేశ్వర కల్యాణమండపం వేదికగా వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పాఠశాలలో ఇప్పటి వరకు చదువుకున్న ప్రముఖులను భాగస్వాములను చేయనున్నారు. ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులు పాఠశాలకు మరమ్మతులు చేయించారు.

రంగులద్దిన శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ పాఠశాల

ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సత్కారం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మున్సిపాలిటీలో జరిగిన కుంభకోణానికి సంబంధించి సస్పెన్షన్‌కు గురై తిరిగి విధుల్లోకి చేరిన పలువురు ఉద్యోగులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును శనివారం కలిసి సత్కరించారు. కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, తదితరులు వారి వెంట ఉన్నారు.

బాలింతలకు పోషకాహార కిట్ల అందజేత

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 40 మంది బాలింతలకు పోషకాహార కిట్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావు, సభ్యులు అడుసుమల్లి మోహనరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం దుర్భరం

వినుకొండ: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

ఈపూరు: మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

వినుకొండ, ఈపూరు, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా సమాజంలో గౌరవం కోల్పోతారని వినుకొండ, ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐలు దేవర శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వర్లు అన్నారు. మాదకద్రవ్యాల వల్ల అనర్థాలపై ఆయా మండలాల్లో వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వినుకొండ కృష్ణవేణి జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఒక్కసారి ఈ కేసులో పట్టుబడితే జీవితంలో అన్నీ కోల్పోతారని హెచ్చరించారు. ప్రిన్సిపల్ ఎం.వి.ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ ఎన్.సుబ్బారావు పాల్గొన్నారు. ఈపూరు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. కల్తీకల్లు, గంజాయి, మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు వివరించారు.

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ


వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి తమ సమస్యలపై వినతులు అందించారు. ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. తెదేపా యువ నాయకుడు జూలకంటి అక్కిరెడ్డి, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

పీ-4లో అగ్రస్థానం సాధిద్దాం

గురజాల, రెంటచింతల, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బంగారు కుటుంబాలు (పీ-4) పథకం అమలులో గురజాల నియోజకవర్గం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కోరారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పార్టీ నేతలతో ఆయన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. పేదలను దత్తత తీసుకుని, ఆయా కుటుంబాల్లో పిల్లలను చదివించడం, ఆర్థికంగా ఆదుకోవడం వంటివి చేయాలని నేతలను కోరారు. ఎన్‌ఆర్‌ఐ, ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు, సేవాసంస్థ ప్రతినిధులు తదితరుల సమాచారం సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సాగర్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కాంతారావు పాల్గొన్నారు.

'విధ్వంసం సృష్టిస్తున్న వైకాపా నాయకులు'

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా నాయకులు ఇతరులపై బురదచల్లడం, విధ్వంసం సృష్టించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మండిపడ్డారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు ఇళ్లల్లో కూర్చొని ఏదో ఒక వీడియో విడుదల చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర తెదేపా వాళ్లు రోడ్డు ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారన్నారు. తాను వెంటనే తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లగా.. వైకాపా ప్రభుత్వంలోనే రోడ్డుపైకి వెళ్లడానికి జీవో ఇచ్చారని చెప్పారన్నారు. తెదేపా ప్రభుత్వం ఎలాంటి జీవో రాలేదని స్పష్టం చేశారు.

కూటమితోనే సుపరిపాలన

దుర్గి, న్యూస్‌టుడే: కూటమితోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతుందని యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం కూటమి పార్టీల నాయకులు అడిగొప్పల ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించారు. కరపత్రాలను ప్రజలకు అందజేశారు. నాయకులు జానకి రమణ, నరేష్, అంకారావు, బుజ్జి, దాసు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్థానిక 55వ పోలింగ్ బూత్ పరిధిలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కూటమి పాలనపై కరపత్రాలు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం, ఆంజనేయులు, కోటయ్య, అనుపమకళ, సొసైటీ ఛైర్మన్ కోటేశ్వరరావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని 13, 14వ వార్డుల్లో పట్టణ తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే యరపతినేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గ పరిశీలకులు కె.రాజశేఖరరెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సాంబశివరావు, 13,14వ వార్డుల ఇన్‌ఛార్జి మల్లేశ్వరరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: సత్తెనపల్లి సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుంటూరు కిమ్స్ శిఖర ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ముప్పాళ్లలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తెలిపారు. ఈ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూమి శిస్తు చెల్లించాలి

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని రైతులు భూమి శిస్తు చెల్లించాలని తహసీల్దారు నాగమల్లేశ్వరరావు కోరారు. దాదాపు రూ. 60 లక్షల వరకు వసూలు చేయాల్సి ఉందని, రైతులు సహకరించాలని సూచించారు.

వరదొస్తేనే.. స్పందిస్తారా?

కృష్ణానది కరకట్ట బలహీనం ★ దిగువ గ్రామ ప్రజల ఆందోళన

స్లూయిజ్ వద్ద అడ్డుగా వేసిన ఇసుక బస్తాలు (పాత చిత్రం)

అమరావతి, న్యూస్‌టుడే

కృష్ణానదికి వరద వచ్చిందంటే దిగువ గ్రామాల ప్రజలు వణికిపోతున్నారు. వైకుంఠపురం వద్ద కరకట్ట బలహీనంగా ఉంది. కట్ట దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. వరద ముప్పు సమయంలో హడావుడి చేస్తున్న అధికారులు ఆ తరువాత దాని ఊసే ఎత్తడం లేదు. మళ్లీ వరదలు వచ్చే సమయం ఆసన్నమైనా.. కరకట్ట బలోపేతానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో విచ్చలవిడిగా ఇసుక లారీలు కట్టపై రాకపోకలు సాగించడంతో దెబ్బతిని, కుంగిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక లారీలను నిలిపేసినా.. కట్ట బలోపేతంపై దృష్టి పెట్టలేదు.

తీవ్రత గుర్తించరేం: వైకుంఠపురం గ్రామానికి దక్షిణ, ఉత్తర దిక్కుల్లో కృష్ణానదికి కరకట్ట నిర్మించారు. గ్రామానికి పశ్చిమాన కొండ వరదకు అడ్డుగా ఉంది. గతేడాది వరదల సమయంలో సాగర్ నుంచి 10 లక్షల క్యూసెక్కులకుపైగా నీటిని కిందికి విడుదల చేయడంతో కరకట్ట అంచుల వరకు వచ్చింది. స్లూయిజ్ గోడలకు రంధ్రాలు పడి నీరు గ్రామంలోకి వచ్చింది. మరో అడుగు వరద పెరిగి ఉంటే కట్టకు గండిపడి భారీ ముప్పు వాటిల్లేది. అప్పట్లో గ్రామస్థులు కంటి మీద కునుకు లేకుండా కరకట్టకు మట్టి, ఇసుక బస్తాలు వేసి ముప్పును ఆపేందుకు తీవ్రంగా కృషి చేశారు. రాత్రి, పగలు కాపలా కాశారు. గండి పడితే వైకుంఠపురంతోపాటు రాజధాని పరిధిలోని పదుల సంఖ్యలో గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఈ తీవ్రతను అధికారులు గుర్తించడం లేదు. ఈ ఏడాది ఇప్పటికే ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు మొదలు కాలేదు. వర్షాలు కురిస్తే నదికి వరద పెరిగే అవకాశం ఉంది.

ఎత్తు పెంచితేనే.. ప్రస్తుతం కరకట్ట ఎత్తు ఆరు మీటర్లు మాత్రమే ఉంది. మరో మీటరు ఎత్తు పెంచితే ముప్పు తప్పుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామాల్లోని నీరు కృష్ణానదిలోకి వెళ్లే స్లూయిజ్ గోడలు కొత్తగా నిర్మించి, లాకులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. భారీ వాహనాలు రాకుండా గడ్డర్లు ఏర్పాటు చేస్తే కరకట్టకు రక్షణ ఉంటుంది.

మత్తు జోలికి వెళ్లొద్దు

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మత్తు వద్దు.. ఆరోగ్యం ముద్దు అని ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని కృష్ణవేణి కళాశాలలో శనివారం మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్ఫలితాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తుకు బానిసలైతే జీవితాలు చిత్తు అవుతాయన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. మత్తుకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఆదర్శ బస్టాండు నిర్మాణానికి అడుగులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నగరాల తరహాలో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో ఆదర్శ బస్టాండు నిర్మాణం చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా అన్న క్యాంటీన్‌కు ఆనుకుని వరుసగా ఉన్న వీధి వ్యాపారుల దుకాణాల్ని తొలగించారు. నిరాశ్రయులైన వీధి వ్యాపారులకు వావిలాల ఇండోర్ స్టేడియం వద్ద వ్యాపారాలు నిర్వహించే అవకాశం ఇవ్వనున్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

అమరావతి: మండలంలోని మల్లాదికి చెందిన తెదేపా కార్యకర్త పిచ్చయ్య కుమారుడు బుల్లా కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట తెదేపా నేతలు వెంకట్రామయ్య, వెంకయ్య, వెంకటేశ్వరరావు, సదాశివరావు, కోటేశ్వరరావు ఉన్నారు.

ప్రజలు కోరుకున్నట్లే పాలన

పొందుగలలో సుపరిపాలన కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

దాచేపల్లి, న్యూస్‌టుడే: ప్రజలు కోరుకున్న విధంగా రాష్ట్రంలో పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పొందుగల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సూపర్-6 పథకాలను అమలు చేశామన్నారు. అధికారం కోల్పోయినా వైకాపా నాయకులకు అహంకారం తగ్గలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య, తెదేపా మండల కన్వీనర్ బద్రి, శ్రీనివాసరావు, వినోద్‌రెడ్డి, రహీం, రామకోటయ్య, పుల్లయ్య, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతే దేశానికి వెన్నెముక

రైతు దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 17న దాచేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కిసాన్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కిసాన్ మేళా నిర్వహిస్తోందన్నారు. ఎంపీ లావుకృష్ణదేవరాయలు, కలెక్టర్ అరుణ్‌బాబు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

కారంపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి పేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం కారంపూడిలోని బీసీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. వడియరాజుల కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నెస్పీ కాలువ పక్కనున్న గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్, బాలవెంకటేశ్వర్లు, మస్తాన్‌జాని, శేషగిరిరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారంపూడిలోని బీసీ కాలనీలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ముప్పాళ్ల: అన్నివర్గాల ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కుందురువారిపాలెం గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: సుపరిపాలన, ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం పాటిబండ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. సమస్యలు తెలుసుకున్నారు. తెదేపా నాయకులు రమేష్, బ్రహ్మయ్య, రత్న, ఆంజనేయులు, గోపాలరావు, అప్పారావు, బాబు, బాలిరెడ్డి, యోహాను, జనసేన నేత బాలస్వామి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

పాటిబండ్లలో కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులు

కాలువ నిండా పిచ్చిమొక్కలే

మండలంలోని గొట్టిముక్కల మేజర్ కాలువలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు నిండిపోయాయి. వందల ఎకరాలకు సాగు నీరు అందించే కాలువ అధ్వానంగా ఉంది. సాగర్ జలాలు కాలువకు వచ్చేలోపు పిచ్చి మొక్కలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

వంతెన నిర్మించి... రోడ్డు మరిచి

భృగుబండ వద్ద ఎద్దు వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించి సుమారు నాలుగేళ్లు పూర్తయింది. వంతెనకు ఇరువైపులా తారు రోడ్డు వేయకుండా విడిచిపెట్టారు. గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎగుడు దిగుడుగా రోడ్డు ఉండటంతో కుదుపులకు లోనవుతూ ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. నిధులు మంజూరయ్యాయని, పనులు ప్రారంభించడమే తరువాయి అని అధికారులు చెబుతున్నారే తప్ప కార్యాచరణ లేదు. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ**

నారు పోశారు.. నీరు పోస్తున్నారు

మళ్లల్లోని మిరపకు నీటిని అందిస్తున్న రైతులు

మిర్చిపంట సాగుకు రైతులు సన్నద్ధం అయ్యారు. ఆ మేరకు మిరప నారు పోశారు. నారు పోసిన వాడు.. నీరు పోయకుండా ఉంటాడా అనే సామెత మాదిరిగా రోజూ రైతులు నారుకు నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నారు. **- న్యూస్‌టుడే, మాచవరం**

గుంత పూడ్చండయ్యా..

పట్టణంలోని ప్రధాన రోడ్డు నుంచి ఆర్టీసీ డిపోలోకి వెళ్లే దారిలో నెల రోజుల కిందట కల్వర్టుకు రంధ్రం ఏర్పడింది. బస్సులు రాత్రి పూట వెళ్లేటప్పుడు ప్రమాదానికి గురవుతున్నాయి. గుంతకు తప్పించే క్రమంలో దిమ్మెను ఢీకొంటున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు గోతిని పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పిడుగురాళ్ల**

ఆలయ కమిటీ ఛైర్మన్ నియామకానికి చర్యలు

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతల వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా కట్టెబోయిన సైదులు పేరును ప్రతిపాదిస్తూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దేవాదాయశాఖకు లేఖ అందజేసినట్లు తెదేపా నేత సుమంత్ రెడ్డి తెలిపారు. సైదులు ప్రస్తుతం సత్రశాల యాదవ సంఘం అన్నదాన సత్రం కమిటీ, మండల యాదవ సంఘం, గోశాల ట్రస్ట్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

20న సీపీఐ మహాసభ

బెల్లంకొండ, న్యూస్‌టుడే: ఈనెల 20న పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ 16వ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు కోరారు. శనివారం బెల్లంకొండలో ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటాలు సాగిస్తున్నామన్నారు. తమ పార్టీ వందేళ్ల వసంతాల సందర్భంగా అమరావతిలో మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

పలువురికి సత్కారం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తెదేపా మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలిగా ఎన్నికైన తోట అంబికాను ఆ పార్టీ నాయకులు శనివారం సత్కరించారు. తెదేపా పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, బగ్గి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జానీబాబులను సత్కరించారు. నాయకులు నరసింహారావు, రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, స్వామి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సామాజిక సేవ చేస్తున్న పట్టణంలోని శిర్డీ సాయిబాబా ఆలయ అధ్యక్షుడు చల్లా రత్తయ్య, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావులను లోక్ జనశక్తి పార్టీ(రామ్‌విలాస్) ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు సేవలు అందించండి

వేల్పూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: రైతులకు సేవలందించడంలో ముందుండాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వేల్పూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ రామారావుకు సూచించారు. శనివారం ఆయన రామారావును సత్కరించారు. సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కిలారి రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాన్యం భూములకు కౌలు చెల్లించాల్సిందే

సమావేశంలో సాగుదారులు

దుర్గి, న్యూస్‌టుడే: దేవాలయాలకు సంబంధించిన మాన్యం భూములు సాగు చేసుకుంటున్న రైతులు కౌలు చెల్లించాలని ఆలయాల కార్యనిర్వహణ అధికారులు పేర్కొన్నారు. శనివారం అడిగొప్పల, కారంపూడి, రెంటచింతల, పెదకొదమగుండ్ల గ్రామాలకు చెందిన పలు ఆలయాల భూములను ఆక్రమించుకుని, సాగు చేసుకుంటున్న రైతులతో అడిగొప్పలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిగిన చర్చల అనంతరం కౌలు చెల్లించేందుకు రైతులు ముందుకు వచ్చారు. దుర్గి గ్రూపు ఆలయాల అధికారి సైదయ్యతోపాటు ఈవోలు హనుమంతరావు, రామిరెడ్డి, శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

సుబ్బరాయశ్రేష్ఠి జీవితం ఆదర్శప్రాయం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి నాగసరపు సుబ్బరాయశ్రేష్ఠి చేసిన సేవలు ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోడియంలో శనివారం సుబ్బరాయశ్రేష్ఠి 68వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్తా, పురప్రముఖులు నివాళులు అర్పించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీల ఎన్నిక

నూతన సభ్యులను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పాస్టర్స్ ఫెలోషిప్ మాచర్ల నియోజకవర్గ, మండల కార్యవర్గాలను శనివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని ఏసు దీవించును ప్రార్థనా మందిరంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా అహరోను, పట్టణ అధ్యక్షుడిగా టైటాస్, గ్రామీణ అధ్యక్షుడిగా చినకోటయ్య, వెల్దుర్తి అధ్యక్షుడిగా గురవయ్య, కారంపూడి అధ్యక్షుడిగా కృపారావు, రెంటచింతల అధ్యక్షుడిగా ప్రభుదాసులను ఎన్నుకున్నారు. ఈనేపథ్యంలో నూతన కార్యవర్గ సభ్యులను సంఘ జిల్లా ప్రతినిధులు సత్కరించారు.

సేవాభావంతో బాధ్యతలు నిర్వర్తించాలి

నరసరావుపేట అర్బన్: ఫార్మసీ పట్టా పొందిన విద్యార్థులు సేవాభావంతో వృత్తి బాధ్యతలు నిర్వర్తించాలని వక్తలు సూచించారు. ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అతిథులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ రోగులకు స్వస్థత చేకూర్చడంతో ఔషధ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాల్సిన బాధ్యత ఫార్మాసిస్టులపై ఉంటుందన్నారు. దీనిని సక్రమంగా చేయడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని కాపాడినట్లే అన్నారు. ఉన్నత విద్యకు అవకాశాలను వివరించారు. నూతన పరిశోధనలు, రసాయనాలు లేని ఔషధాల ఆవిష్కరణలపై దృష్టిసారించాలని సూచించారు.

మురుగు ఆగదు.. దుర్వాసన తప్పదు

మండలంలోని మోర్జంపాడు ప్రధాన రహదారిలో మురుగు ఆగడం లేదు. ప్రధాన ప్రాథమిక పాఠశాల నుంచి బస్టాండు కూడలి వరకు సిమెంటు రోడ్డుపై మురుగు నీరు పరుగులు తీస్తోంది. దీంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. **- న్యూస్‌టుడే, మాచవరం**

'రాజధాని నిర్మాణానికి భూసేకరణ ఓ బూటకం'

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి భూసేకరణకు చేపట్టడం ఓ బూటకం అని జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం ఆయన క్రోసూరు వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నాయకులు గౌతంరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయారన్నారు.

ఇరువర్గాల ఘర్షణ: ఒకరికి గాయాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: 'మీరు చేసేది తప్పు, ఇది పద్ధతి కాదు అని చెప్పబోయిన వ్యక్తితో ఘర్షణకు దిగి, అనంతరం ఇరువురు దాడి చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. గొట్టిపాళ్ల గ్రామానికి చెందిన కర్ణ రమేష్ అనే యువకుడు ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. మహిళ తరఫున బంధువులు అతడి ఇంటి వద్దకు వెళ్లి జరిగిన విషయం వివరించే క్రమంలో జశ్వంత్ అనే వ్యక్తి రాయి రువ్వాడు. ఇది గమనించిన మహిళ బంధువులు జశ్వంత్‌ని పట్టుకుని దేహశుద్ధి చేశారు. శనివారం గ్రామంలోని పీర్ల చావిడి వద్ద జశ్వంత్ మేనమామ పోలకం రమేష్ ఉండగా.. గ్రామానికి చెందిన శివరాజు 'మీ వాడు చేసింది తప్పు, నువ్వయినా చెప్పొచ్చు కదా, ఆడపిల్ల ఎవరికైనా ఆడపిల్ల.. అలా చేసి ఉండకూడదని' అన్నాడు. దీంతో ఆగ్రహించిన రమేష్, శివరాజుని దుర్భాషలాడాడు. దీంతో ఇరువురి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పోలకం రమేష్ తలకు గాయమై నాలుగు కుట్లు పడ్డాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉచిత శిక్షణ.. ఆర్థిక రక్షణ

దాచేపల్లి, న్యూస్‌టుడే

శిక్షణ పొందుతున్న మహిళలు

కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ అవకాశాన్ని అతివలు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు. శిక్షణ పొందిన పలువురు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గృహిణులు, చదువు మధ్యలో ఆపేసిన యువతులు శిక్షణపై ఆసక్తి చూపుతున్నారు. 90 రోజుల తర్ఫీదు అనంతరం ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తోంది. దాచేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 50 మంది రెండు బ్యాచ్‌లుగా ఉదయం, సాయంత్రం శిక్షణ పొందుతున్నారు.

ఎంతో ఉపయోగకరం: నాగమల్లేశ్వరి

ఇన్నాళ్లు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కాలం గడిపేశాను. ప్రభుత్వం ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్ ఇస్తున్నట్లు తెలుసుకుని చేరాను. డ్రెస్‌లు, జాకెట్‌లు ఎలా కుట్టాలో నేర్చుకుంటున్నాను. కూటమి ప్రభుత్వం వచ్చాక నిరుపేద మహిళలకు పలు పథకాలు అమలు చేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఇంటి వద్దే ఉపాధి: దుర్గ

నా భర్త డిజైనర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మాకు ఇద్దరు పిల్లలు. భర్తకు వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కష్టమవుతోంది. కుటుంబానికి అండగా నిలవాలని భావించి కుట్టు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరవుతున్నా. శిక్షణ తర్వాత ఇంటి వద్దే ఉపాధి పొందవచ్చు.

కుటుంబానికి చేదోడు: కోటేశ్వరి



నా భర్త లారీ డ్రైవర్. మాకు ఇద్దరు పిల్లలు. ప్రస్తుత ధరలతో కుటుంబ పోషణ, పిల్లల చదువులకు రోజురోజుకూ భారంగా మారుతోంది. ఇక్కడ శిక్షణతో స్వయం ఉపాధి పొంది, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటాను. ఉచిత శిక్షణ అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

ఆశ్రమ పాఠశాలకు సరకుల అందజేత

సరకులతో విద్యార్థులు, సేవా సంస్థ బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా యెర్రుపాలెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన షేర్ ద విజన్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పరివర్తన ఆశ్రమ పాఠశాల నిర్వహణకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరకులు, సీలింగ్ పంకాలు, మిక్సీ, గీజర్, విద్యా సామగ్రిని శనివారం అందజేశారు. సామాజిక బాధ్యతతో సేవాసంస్థలు మెలగాలని సీఐ కిరణ్ అన్నారు. సంస్థ నిర్వాహకుడు నారాయణ, పోలీసు సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్నేహహస్తాలు ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు సాయం అందిస్తున్నట్లు ప్రతినిధి మామిళ్లపల్లి విజయలక్ష్మి అన్నారు. శనివారం ఆమె అచ్చంపేటలో ఉండవల్లికి చెందిన పేద విద్యార్థి నాగూర్‌బాజీకి రూ.28 వేలు చెక్కు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నారైలు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. స్నేహహస్తాలు సమన్వయకర్త కరిముల్లాబాబు మాట్లాడుతూ గత మూడేళ్లుగా నాగూర్‌బాజీ ఇంజినీరింగ్ విద్యకు సాయం చేస్తున్నామన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

వరిప్రభర్ల క్షేత్రము. అన్ని గం రైజుకు అధ్యాపకు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులును తట్టుకో గలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నుద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4.5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568.

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజ్ గోడలపై చెమ్మ, టెర్రస్ లీకేజ్‌లు, వాటర్ ట్యాంక్ లీక్ సంపు లీక్, వాల్ క్రాక్స్, ఎలివేషన్ లీకేజీలకు గ్యారంటీతో కెమికల్‌తో చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్రదించండి: 98662 22717, 98481 83887.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సులు, Inter, MLT, Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. ఫో: బి. రామకృష్ణ ✆ 98482 42880.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2026, ఆఫ్‌లైన్ ప్రాక్టికల్ విద్యార్థులకు. హాస్టల్ వసతి కలదు. క్లాసులు ప్రారంభం తేది: 17-07-25. శ్రీ చిన్న ఇన్‌స్టిట్యూట్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Laxmi Home tution LKG-10th Class (CBSE/ICSE/STATE) IIT-JEE/NEET/Inter All subjects. 83280 97237.

గుంటూరు నగరపాలెం 10th & Intermediate చదువుతున్న విద్యార్థులకు Mathematics & Spoken English Classes చెప్పబడును. సంప్ర. 63003 16272.

ఇంటర్ (XI, XII). బోటనీ, జువాలజీ I.P.E; EAPCET, NEET కి లాంగ్ టర్మ్ హోమ్ ట్యూషన్. చెప్పబడును. 95025 47748.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. శ్రీ చిన్న ఇన్‌స్టిట్యూట్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్టిగేజ్ లోన్ మేళా! ... BHARAT BANK 9390115509, 9390115509

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగా లేకున్నా ఆర్థికవ్యవస్థ ప్రత్యేక పథకాల ద్వారా ఏ గ్యారెంటీ లేకుండా & ఆదాయంతో నిమిత్తం లేకుండా పర్సనల్ లోన్స్. ✆ 7331161999.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ తీసుకుని సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీస్. ✆ +91 99669 10410.

FOOD

CATERING SERVICES

అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును. నెలవారీ కార్యక్రమాలకు భోజనాలు సరఫరా చేయబడును. ✆ 96524 50280.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా ... ✆ 99088 45511.

HOME NEEDS

MOSQUITO SCREENS

మేవర్‌మెష్, క్లాత్ దోమల తెరలు, UPVC విండోస్ డోర్స్, వాల్‌పేపర్, Anti Bird Nets, Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC ద్వారా, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

INDUSTRY

బల్క్ కెమికల్స్ అమ్మబడును ... ✆ 9985369054, 9246644403 srisulphur1@gmail.com

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * సంఖ్యాశాస్త్రం ... Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ సాయి హోమ్ వృద్ధులకు ... ✆ 99856 49494, 95813 42489.

మన్యశ్రీ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్లకు సేవలు, ... ✆ 95420 85588, 95423 05588.

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధులు/Patient సేవలకు ... ✆ 7997653999.

సాయి విజయలయ ఓల్డేజ్ హోమ్ VJA ... ✆ 99590 21122, 99590 31122.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

GENERAL

గుంటూరు నగరంలోని IIIrd పేజ్, ... ✆ 98490 38672, 81869 46660.

గుంటూరు సిటీ, ... A1 ఐఎస్‌డి రెసిడెన్సీ, 73823 96677.

AP రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, ... ఆఫీసు - Ph: 96035 30555.

FLAT FOR SALE

TADEPALLI

గుంటూరు జిల్లా, తాడేపల్లి ... ✆ 96524 50280.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

Guntur brodipet 2/18 narayanadri appts, first floor E/F Flat for sale with two wheeler parking. Contact: 91776 49668.

గుంటూరు, బ్రాడీపేట 2/12 వ లైన్, సుమతి రెసిడెన్సీ, 1st ఫ్లోర్, F:206, 1B/R, 440 Sft, ... 82476 99959.

BRUNDAVAN GARDENS

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్ 6 వ లైన్, ... 3BHK ... 94909 13242, 98495 10021.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, ... ✆ 98856 11116.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ... 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ... 94402 60714.

గుంటూరు, శ్యామలానగర్ ... 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, ... 4,607 చ.అ.లు 5 BHK ... ✆81211 42332

TENALI

తెనాలి ... 3BHK ... 8886209575, 9440924300.

GENERAL

Guntur Gated Community 500sft 1 Bed room, E/F full cupboard, 10 yrs old, Clear Title by owner, No Mediaters. No Need to invest single Rupee Tenants present getting rental price 18.75K. what-sap only ✆ 9885124292.

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors ✆82L - 8099664004.

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్‌లో ... ✆ 89854 09775.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైన్, teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ... ✆ 93939 37179, 98485 87654.

సిద్ధార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ... Opp K.L.P. స్కూల్. ఫోన్: 99599 25555.

గుంటూరు, నవభారత్‌నగర్ 4 వ లైను, ... F.No: 502, N/F, 2BHK - 870 Sft (47 ... ✆ 98491 43390.

3BHK FLATS FOR SALE Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available. Cell: 98664 97908

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, ... ✆ 98495 10021.

ARUNDELPETA

D.No: 31-16-1392, 16/2 అరండల్‌పేట, గుంటూరు. ... 98661 21632.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం 14వ లైను, ... ✆ 94945 40768.

గుంటూరు, AT అగ్రహారం ... 80745 88709, 77805 56765.

GORANTLA

2BHK ఇండిపెండెంట్ 1215 SFT, ... ✆ 85559 86137, 99498 29921.

గుంటూరు, గోరంట్ల, Opp RCM ... 90592 63561.

KOTHAPETA

గుంటూరు వారి తోట 1వ లైన్‌లో ... 9160946500.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్ ... 1.55 Cr. 62815 32106, 80742 05471.

PALAKALURU ROAD

పెద్ద పలకలూరులో ... 97497, 91336 83888.

PATTABHIPURAM

జిల్లా ఆస్పత్రికి 240 ... ✆ 99495 03860/98662 47870.

PLOT FOR SALE

TENALI

తెనాలి వెంకటేశ్వరపురం ... ✆: 94927 09987.

తెనాలి బోస్‌రోడ్ ... ✆ 91333 91224.

తెనాలి, మారీస్‌పేట, ... Ph: 83285 28633 & 96523 45236.

GENERAL

గుంటూరు, చౌడవరం, RVR ఇంజనీరింగ్ కాలేజీ ... ✆ 99484 42168.

65గజాల స్థలముతో 3 గదుల ... 4-12-8. 93901 59780.

గుంటూరు: కొత్తపేట మల్లిక్ హాస్పిటల్ ... ఫోన్: 92811 82204.

రిజిస్ట్రేషన్ జిల్లాలు గుంటూరు IRR ... 80197 45977.

గుంటూరులోని శ్రీనివాసరావుతోట 11 ... ✆ 99080 54955.

గుంటూరు కొరిటెపాడు ... ✆ 90001 49558.

LAND FOR SALE

BAPATLA

వెదుళ్లపల్లి గ్రామంలో 8 ఎకరాల ... Contact: 9966306185.

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం ... ✆: 94945 40768.

GENERAL

కుంచనపల్లి, గోరంట్ల, ... ✆ 85559 86137, 99498 29921.

అ ★ అవకాశ్ ★ ... ✆ 9133574455.

ఆరి తమ్మిన బుద్ధికొండ ... ✆ 9951123379/ 9100235956.

రాజధాని అమరావతికి 90 Km ... Ph: 9390060136.

వాతావరణ ప్లాట్స్ ... ✆ 90002 65599, 98480 12081.

పాకాల రోడ్ ... ✆ 94901 22145.

33.50 ఎకరముల ... ✆ 9666889540.

TADEPALLI

Near Undavalli X Roads Polakam padu: W/F, 466 Sq. Yards Plot Sale. 30 Feet CC Road. Muggu Road, Approved Layout. Close to Main Road ✆ 90103 54062.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ... Ph: 9391032238.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు ... ✆ 99497 21457, 90594 66285.

REPALLE

5/10 సెంట్లు స్థలం అమ్మబడును ... 9505885993/ 9393107955.

TENALI

తెనాలి సిద్ధార్థ ... ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెం ... ✆ 83416 66937.

తెనాలి ఐతానగర్ ... 96031 53226, 99633 32222.

GENERAL

గుంటూరు సంగడిగుంట ... ✆ 96426 96996, 98490 12697.

గుంటూరు మునిపల్లె పరిధిలో ... ✆ 85559 22234.

గుంటూరు బాక్సనగర్ '6' వ లైన్, ... 94926 92131.

పెదకాకాని మండలం ... ✆ 80082 24578.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి ... ✆ 7989318850.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు ... 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ ... 8317528192.

GMC లిమిట్స్ ... ✆ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ ... 9248123419.

గుంటూరు, గోరంట్ల, ... 95021 68948.

పల్నాడు జిల్లా ... Cell No: 99599 49848.

పెద్దకాకాని గ్రామం, ... S.No. 450 లో 2420 ... Cell: 9866676286.

బందర్ రోడ్డు ... ✆ 97012 84449.

గుంటూరులోని విద్యానగర్ ... ✆ 99080 54955.

చిలకలూరిపేట ... ✆ 98489 11566.

గుంటూరు నవభారత్‌నగర్ ... 70111 43080.

అమరావతి టౌన్‌షిప్‌లో 200 గజాల ... ✆ 83286 96606.

150 గజాలు ... ఫోన్ నెంబరు : 85200 17450.

తెనాలి - గుంటూరు రోడ్డుకు ... ✆ 99633 86290.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space sale in Good Location and Land Mark at Pattabhipuram, Guntur. Very Suitable for Clinics for Dental, Optical, Diagnostics and Hospital. Contact: 89789 94812. Only direct parties.

గుంటూరు, ఏటుకూరు ... 98485 69855.

గుంటూరుసిటీ, నాజ్‌సెంటర్ ... ✆ 98490 38672 ; 81869 46660.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, ... ✆ 96521 83329 & 93976 03076.

LEASE/ RENT

GENERAL

తెనాలి సుల్తానాబాద్ ... ✆ 94402 58574.

PROPERTY FOR SALE

GENERAL

మంగళగిరి బైపాస్ ... ✆ 74163 28077, 63058 63797.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ ... 31 రూమ్స్ ... కాంటాక్ట్: 9440820434 & 9492768117

TO LET

గుంటూరు- విజయవాడ హైవే, ... 83319 34548 & 79970 81125.

గుంటూరు, అరండల్‌పేట, 11/1వ ... D.No.6-11-39, 1st floor back side Office / Residence ... Ph.No.93983 26564, 73828 92714.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, ... Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ... ✆ 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ ... 3200 (1800+1400) ... Ph: 96426 96996, 98490 12697.

గుంటూరు, అమరావతిరోడ్ ... Ph: 91337 20722.

గుంటూరు, బ్రాడీపేట, ... 7750 S.Ft ... ✆ 98487 22330

తెనాలి కొత్తపేట SBI ... ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ ... ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అరండల్‌పేట 19/1వ ... 92462 23998.

తెనాలి గాంధీచౌక్ ... ✆ 97047 30699.

లాడ్జ్ / హోటల్స్‌కు అనుకూలము ... ✆ 94907 23929.

గుంటూరు RTC ... ✆ 94407 05034.

గుంటూరు, SVN కాలనీ, ... ✆ 98480 41793, 73861 17413.

నరసరావుపేట, 4వ లైన్ ... 94905 73314.

గుంటూరు, అరండల్‌పేట 4/1, ... ✆ 90520 76467, 84659 01139.

గుంటూరు అరండల్‌పేట 4 ... 700 Sft ... 90599 99222.

FOR RENT నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు. కాంటాక్ట్: 9492768117 & 9399924929

WANTED

WANTED 4000 Sq.Ft. Godown For Rent Purpose in Guntur ✆ 77992 02075

JOBS

Urgently required male candidates for collection job in Bajaj Finance guntur on - roles local candidates preferred. Ph: 86899 18789.

Wanted Site Supervisor's B.Tech BE & Diploma Civil at Work in Old City Hyderabad. 93476640 19/ 9985007199.

Wanted Construction site supervisor having relevant experience to work at CHIRALA area. Send resume to Whats app 80195 35334.

Wanted B-pharmacy or D-pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci Registration Mandatory. Contact - 63009 75241.

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+ Accomodation. Qual: Any Degree. 92487 46004.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Auto nagar, Guntur. Work timings from 9 AM to 6.30 PM. : 83310 29045.

చీరాలలో 157 ... ✆ 93916 41248, 89851 17531.

గుంటూరు, ఐటీ ... ✆ 98855 55734.

చీరాల రేపల్లెలో ... ✆ 76600 69051.

హైదరాబాద్ నగరంలో ... ✆ 9866252220.

గుంటూరులోని ప్రముఖ ... ✆ 93979 79111.

గుంటూరు లోకల్ ... ✆ 99120 25295.

వర్కుట ఓట్టిపల్లి ... Ph: 98664 45772.

Exp. నర్సులు/ ఆయాలు ... Rs. 20,000/- నుండి 25,000/- ... HYD లో Ph: 6302532832, 8019117633.

గుంటూరులోని ప్రముఖ ... ✆ 79892 81127.

ప్రముఖ సోలార్ ... Ph: 9618209171, 7993856159, 9121215168.

గుంటూరు అరండల్‌పేట ... Cont:- 80194 14262.

ఐటీ నంద్య ... 73307 11162, 73864 85962.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ... ✆ 98665 61116.

ఆడిట్ కార్యాలయంలో ... kamethamjob@gmail.com

ఆఫీస్‌బాయ్, ఫీల్డ్ సూపర్‌వైజర్, ... ఫోన్: 9899080443.

హైదరాబాద్ ... ✆ 9246531404/ 9618220222/ 9490939581.

... ఫోన్ నెం: 9949488888.

హైదరాబాద్ పేట్‌బషీర్, ... ✆ 7997674465/ 6300250907.

... ✆ 8639467567.

... ✆ 98494 14145.

ప్రముఖ MNC కంపెనీకి ... Q: 10th+. Ph: 95539 97445.

... ✆ 63050 54647.

గుంటూరు నగరంలోని ... ✆ 90306 66686.

మంగళగిరి NH-16 ... Cell: 98854 14786, 99854 97786.

గుంటూరు బ్రాడీపేట 6/19 ... 0863-2233291, 70136 42760.

Bank లో ... 98485 08755.

Wanted a billing person with experience in Tally and Excel to work at Guntur & Vijayawada. ✆ 83099 30103.

గుంటూరులో ... Sales person, Delivery Boys ... 95502 35554.

Guntur ప్రముఖ రియల్ ఎస్టేట్ ... 96186 41644.

గుంటూరులో వర్క్ ... అర్హత MLT: 93901 55589.

... Ph: 99492 84105.

Civil Road Contractor Works ... ✆ 90599 99222.

FACULTY/ TEACHERS

Wanted Principal to run the school work at Nellore (Dt), Salary: 45K to 50K. Need 5 Y Experience in School ✆ 94925 23407.

DRIVERS

డ్రైవర్స్ కావలెను (Day మరియు Night షిఫ్ట్) ... 92487 22282.

ENGINEERING

పల్నాడు జిల్లా ... Exp 3 ... రూ. 35000/- Contact: 8688010673.

SECURITY GUARDS

ఒక ప్రముఖ ... 8HR ... 13100/- ... ESI, PF ... Cell: 9494399449.

గమనిక ...

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం... ఈనాడు లో ప్రకటన ఇవ్వడం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

విద్యార్థులు ఉంటేనే ఉద్యోగాలు

మంత్రి బాల వీరాంజనేయస్వామి

పార్వతీపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉంటేనే సంక్షేమ వసతి గృహాల్లో ఉద్యోగాలుంటాయని, పిల్లలు లేకపోతే వాటి అవసరం ఏముందని సాంఘిక సంక్షేమ, గ్రామ సచివాలయ శాఖల మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. జిల్లా పర్యటనకు శనివారం వచ్చిన ఆయన పార్వతీపురంలో ఎమ్మెల్యే విజయచంద్రతో కలిసి 'సుపరిపాలనకు తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలోని వసతి గృహాలు, గురుకులాల్లో అన్ని సీట్లు భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో గతంలో మూడు స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సులు ఉండగా ఆ సంఖ్య పదికి పెంచామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివి ఈ ఏడాది 42 మంది వైద్య విద్య అభ్యసించేందుకు అర్హులయ్యారని, ఐఐటీ, ఎన్ఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందారన్నారు. వైద్య విద్యలో చేరే అవకాశం కోల్పోయిన వారికి సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల నుంచి 80 మందిని ఎంపిక చేసి ఉచితంగా దీర్ఘకాలిక శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే తదితరులు

ప్రమాణాల పెంపునకు కృషి..

మన్యంలో వసతి గృహాల మరమ్మతులకు రూ.3 కోట్లు మంజూరు చేశామన్నారు. వసతి గృహాల ఆవరణలు శుభ్రం చేయాలని, విద్యార్థులు క్రిమికీటకాల బారిన పడితే బాధ్యులను ఉపేక్షించమన్నారు. వసతి గృహాల్లో పిల్లల విద్యా ప్రమాణాల పెంపునకు ముగ్గురు చొప్పున బోధకులను నియమించే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి ఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికైన విద్యార్థుల కోసం యంత్రాంగం పరుపులు కొనుగోలు చేయగా మంత్రి చేతుల మీదుగా వాటిని అందించారు. సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థల సహకారంతో వసతి గృహాల్లో కల్పించిన సౌకర్యాలు బాగున్నాయని జిల్లా అధికారులను మంత్రి అభినందించారు.

త్వరలో బకాయిల చెల్లింపు

ఎస్సీ, ఎస్టీ వేధింపులకు గురైన వారికి ప్రభుత్వం అందించే పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరగా త్వరలో బకాయిలు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ తరఫున కలెక్టరేట్‌కు లిఫ్ట్ మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో సబ్‌కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో హేమలత, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

వైకాపాను ప్రజలు ఎప్పుడో నరికేశారు

అధికారంలోకి వస్తే రప్పా రప్పా ఆడిస్తామంటున్న వైకాపాను ప్రజలు ఎప్పుడో మానసికంగా నరికేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి బాగుందని, ఆ వాతావరణాన్ని పాడుచేసేందుకు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక మాజీ మంత్రి సైతం 'రప్పా రప్పా నరికేస్తాం.. చెప్పకుండా వేసేస్తాం' అంటున్నారని, అసలు మీరు సభ్యసమాజంలోనే ఉన్నారా? అన్ని ప్రశ్నించారు.

అతిథి బోధకుల ఖాళీలకు దరఖాస్తులు

పార్వతీపురం పట్టణం, సీతానగరం, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల్లో అతిథి(గెస్ట్ లెక్చరర్స్) బోధకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఐఈవో వై.నాగేశ్వరరావు, పలు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు తెలిపారు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోపు దరఖాస్తులు ఆయా కళాశాలల్లో సమర్పించాలన్నారు. 15న ఉదయం 11 గంటలకు పార్వతీపురం కళాశాల ఆడిటోరియంలో ముఖాముఖి నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఖాళీల వివరాలు.. : పాచిపెంట కళాశాలలో గణితం, భామిని- ఫిజిక్స్, సివిక్స్, వీరఘట్టం- జంతుశాస్త్రం, చినమేరంగి- సివిక్స్, పాలకొండ(బాలురు)- సీఈటీ(వృత్తివిద్య), పార్వతీపురం- ఫిషరీష్, సీతానగరం- ఓఏ (షార్టుహ్యాండ్).

వనం విరిసి.. మనసు మురిసి..

ఆదివారం ప్రత్యేకం

చుట్టూ పచ్చని మొక్కలు.. సూర్యోదయంతో పాటు వికసించే విరులు.. ఆరగింపునకు ఆహ్వానం పలికే ఫలాలు.. అబ్బురపరిచే కూరగాయలు.. హరితవనంలో అభిరుచులను ఆస్వాదిస్తున్నారు జిల్లావాసులు. మొక్కవోని దీక్షతో మిద్దె తోటల పెంపకం చేపడుతున్నారు. రసాయనాలకు దూరంగా ప్రకృతి సాగుకు ప్రణమిల్లుతున్నారు. పంట.. మా ఇంట.. అని ముచ్చటపడుతూ.. మురిసిపోతున్నారు.

సాగులో అవిశ్రాంతంగా

సాలూరు: పట్టణంలోని కోటవీధికి చెందిన **ఆదిత్య ప్రతాప్ భంజ్ దేవ్** విశ్రాంత జిల్లా న్యాయమూర్తి. ఉద్యోగ విరమణ తర్వాత పచ్చదనంపై ప్రేమ పెంచుకున్నారు. మేడపై, ఇంటి చుట్టూ మొక్కలు నాటారు. అల్‌మసాలా, డ్రాగన్ ఫ్రూట్, అరటి, కొబ్బరి, లిచి, స్వీట్ లెమన్, ఉసిరి తదితర 32 రకాల పండ్ల జాతులు, 12 రకాల పూలు, ఔషధ మొక్కలు వేశారు. నీటి కోసం సౌర పలకలు ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలాలను వృథాగా వదిలేయకుండా మొక్కలు పెంచాలని ఆయన సూచిస్తున్నారు.

అభిరుచి ఆస్వాదిస్తూ..

పాలకొండ, గ్రామీణం: పట్టణంలోని నక్కపేటకు చెందిన **నల్లాన ప్రేమాన్వితకు** మొక్కల పెంపకమంటే మక్కువ. ఇంటి డాబాపై డ్రాగన్ ఫ్రూట్, తెల్లనేరడి, అంజీర, మిరాకిల్ ఫ్రూట్, మల్బరీ, వాక్కాయ, నిమ్మగడ్డి, ఆల్‌స్పైసెస్, నల్లేరు తదితర అరుదైన జాతులను పెంచుతున్నారు. వీటితోపాటు మూడు రకాల బెండ, బీరకాయలు, ఇతర కూరగాయల సాగు చేపడుతున్నారు. ద్రాక్ష, స్టార్ ఫ్రూట్, రణపాల, కొండపిండాకు, తెల్లగన్నేరుతోపాటు మినీ కదంబం, సంపెంగి, పారిజాతం, అకేనియం, మధుకామిని తదితర రకాలకు చెందిన పూలమొక్కలను పెంచుతున్నారు. మిద్దెపై మొక్కల పెంపకానికి ప్రత్యేక నిర్మాణాలు చేపట్టారు. 'రసాయనాలతో పండించిన కూరగాయలు వంట సమయంలో అదో రకమైన వాసన వచ్చేది. తినలేకపోయేవాళ్లం. దీంతో భర్త రామ్మోహన్ సహకారంతో ఇంటి మేడపైనే కూరగాయల సాగు ప్రారంభించాం.' అని చెబుతున్నారు ప్రేమాన్విత.

సూచనలు.. సలహాలు అందిస్తూ..

సీతంపేట: సీతంపేటకు చెందిన **ఎం. విక్టోరియారాణి** పంచాయతీ కార్యదర్శి. భర్త మోహనరావు సహకారంతో ఇంట్లోనే పండ్లు, కూరగాయల మొక్కలు పెంచుతున్నారు. మేడపై ఎనిమిది డ్రాగన్ ఫ్రూట్, రెండు ప్యాషన్ ఫ్రూట్, 2 నిమ్మ, దానిమ్మ, రేగు మొక్కలతో పాటు వంకాయలు, బీర, మిరప తదితర మొక్కలు వేశారు. కూరగాయల వ్యర్థాలతో తయారైన ఎరువును వీటికి వినియోగిస్తున్నారు. మిద్దె తోటల పెంపకంపై బంధువులు, స్నేహితులకు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

మేడపైనే ద్రాక్ష..

డ్రాగన్ ఫ్రూట్

పార్వతీపురం పట్టణం, గ్రామీణం: పార్వతీపురం మండలం పులిగుమ్మి సర్పంచి **బేతా బాలాకుమారికి** చిన్ననాటి నుంచి మొక్కలంటే ఇష్టం. భర్త సహకారంతో ఇంటి మేడపై ద్రాక్ష, నల్లేరు, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు వేశారు. పెరట్లోని 20 సెంట్లలో బీర, చిక్కుడు, దొండలాంటి తీగ జాతులు, ఆకు కూరలు, అరటి, సపోట, జామ, నాలుగు రకాల నిమ్మజాతి, పూల మొక్కలు పెంచుతున్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించడం లేదని బాలాకుమారి చెబుతున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా గ్లైఫోసేట్ అమ్మేయ్!

న్యూస్‌టుడే, భామిని

నిషేధించినా ఆగని విక్రయాలు

కేంద్ర ప్రభుత్వం నిషేధించిన గ్లైఫోసేట్ ఎరువు విక్రయాలు పట్టణాలు, గ్రామాల్లో యథేచ్ఛగా సాగుతున్నాయి. బీటీ-3 రకం పత్తి, మొక్కజొన్న పండిస్తున్న రైతులు పంటలో కలుపు నివారణకు ఈ మందును ఎక్కువగా వినియోగిస్తారు. తనిఖీలు నామమాత్రంగా మారడంతో అధికారుల కన్నుగప్పి మరీ ఈ మందును ఒడిశా నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు.

జిల్లాలో సుమారు 6,200 ఎకరాల్లో పత్తి, 4,800 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. దిగుబడి అధికంగా వస్తుందని కొన్నేళ్లుగా పత్తిలో బీటీ-3 రకం ఎక్కువమంది వేశారు. ఈ రెండు పంటల్లో తెగుళ్లు, కలుపు మొక్కలు రైతులను ఇబ్బందులు పెడుతున్నాయి. దీంతో గ్లైఫోసేట్‌ను వినియోగిస్తున్నారు. దీనివల్ల భూములు నిస్సారమవడమే కాకుండా జీవ వైవిధ్యానికి నష్టం కలుగుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ మందును గతంలో నిషేధించింది. కొంతమంది వ్యాపారులు రైతులను మభ్యపెట్టి అమ్మేస్తున్నారు. గతంలో లీటరు రూ.400 ఉన్న దీన్ని నిషేధించిన తర్వాత రూ.600లకు పైనే విక్రయించేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

గ్లైఫోసేట్‌ను ఎరువుల దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో పట్టుబడితే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పంటలకు తగిన మోతాదులోనే పురుగు మందులు ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

– కె.రత్నకుమారి, ఏడీఏ, పాలకొండ

చిన్నారుల జీవితాల్లో చిరునవ్వులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

గిరిజన ప్రాంతానికి చెందిన ఈ శిశువు జిల్లా ఆసుపత్రిలో ఇటీవల జన్మించింది. వైద్యులు పరీక్షించగా పాదాలు వంకర్లు తిరిగినట్లు గుర్తించారు. సత్వర చికిత్స కేంద్రంలో చేర్చి పాదాలు సరిచేసి పంపారు.

పుట్టబోయే బిడ్డపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వారి భవిష్యత్తుపై కలలు కంటారు. కానీ గుండెలో రంధ్రాలు, గ్రహణం మొర్రి, పాదాలు వంకర తిరగడం, నేత్ర సమస్యలతో కొందరు శిశువులు జన్మిస్తుంటే చిన్న వయసులో బిడ్డకు ఈ కష్టమేంటని ఆందోళనకు గురవుతున్నారు. అలాంటి చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపేందుకు బాలల సత్వర చికిత్స కేంద్రం తనవంతు ప్రయత్నం చేస్తోంది.

పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రి సమీపంలో బాలల సత్వర చికిత్స కేంద్రం ఉంది. అప్పుడే పుట్టిన బిడ్డలకు సత్వర సేవలు అందించేందుకు నిపుణులు అందుబాటులో ఉన్నారు. ఇక్కడ 44 రకాల వైద్య చికిత్సలు అందిస్తారు. కౌన్సెలింగ్, వ్యాయామాలు, ఆటలు మొదలైనవి అందుబాటులో ఉన్నాయి.

కొండంత అండగా సత్వర చికిత్స కేంద్రం

పార్వతీపురంలోని చికిత్స కేంద్రం

★ న్యూరల్ ట్యూబ్ లోపాలు, జన్యుపరమైన రుగ్మత(డౌన్ సిండ్రోమ్), అంగుటి చీలిక, క్లబ్ ఫుట్ (వంకర పాదాలు), ఎనీమియా, విటమిన్-ఎ, డి లోపం, గుండె సంబంధ సమస్యలు, ఛైల్డ్ హుడ్ లెప్రసీ, బుద్ధిమాంద్యం, దంత, నేత్ర సమస్యలపై బాలలకు చికిత్సలు అందిస్తారు.

ప్రత్యేక వాహనం

జిల్లాలో ఏటా 10-12 వేల మధ్య ప్రసవాలు జరుగుతున్నాయి. పుట్టుకతో వివిధ రుగ్మతుల బారిన పడుతున్న చిన్నారులు వందల సంఖ్యలో ఉంటున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్లలోపు వారికి ఇక్కడ చికిత్సలు అందిస్తారు. జిల్లాలోని 15 మండలాల్లో ఉన్న పీహెచ్‌సీలు, ఆసుపత్రుల్లో ఎక్కడైనా బిడ్డలు సమస్యలతో పుడితే ఆర్బీఎస్కే కేంద్రానికి సమాచారం ఇవ్వొచ్చు. వెంటనే ప్రత్యేక వాహనంలో వారిని కేంద్రానికి తీసుకొస్తారు.

అందించిన చికిత్సలు..

రుగ్మత	2024	2025 (ఇప్పటివరకు)
గుండె	20	04
అంగుటి చీలిక	08	04
క్లబ్‌ఫుట్	14	08
వెన్నెముక	02	00
నేత్రాలు	05	02

నిత్య పర్యవేక్షణ..

బిడ్డ పుట్టిన వెంటనే ఆరోగ్య సమస్య ఉంటే పరీక్షించి స్థానికంగా చికిత్స అందిస్తాం. గుండెలో రంధ్రాలు, గ్రహణ మొర్రి, వెన్నెముక సమస్యలుంటే విశాఖకు రిఫర్ చేస్తాం. అక్కడ పిల్లలు కోలుకునే వరకు పర్యవేక్షిస్తారని ఆర్బీఎస్కే వైద్య నిపుణుడు భరత్‌చంద్ర పేర్కొన్నారు. బుద్ధిమాంద్యం పిల్లలకు కౌన్సెలర్లు, సిబ్బంది సేవలు అందిస్తారు.

ఎరువుకు అరువు యంత్రమే దిక్కు!

ఎరువుల పంపిణీకి రైతు సేవా కేంద్రాల సిబ్బంది పడుతున్న అవస్థలకు నిదర్శనమే ఈ చిత్రం. ఇక్కడ వ్యవసాయ సహాయకురాలి చేతిలో ఉన్నది ఈపోస్ యంత్రం. ఇది ఓ ఎరువుల దుకాణదారుడి నుంచి తీసుకొచ్చి సేవలు అందిస్తున్నారు. దీని విలువ రూ.25 వేల వరకు ఉంటుంది. దీనిలో సిబ్బంది ఆధార్‌తో లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేస్తే రైతు సేవా కేంద్రంలో ఉన్న ఎరువులు పంపిణీ చేయొచ్చు. ఇన్నాళ్లూ చరవాణి ద్వారా ఈ ప్రక్రియ జరిగేది. ఇటీవల డెస్క్‌టాప్ సాఫ్ట్‌వేర్ తీసుకురాగా అది పనిచేయడం లేదు. మరోవైపు రైతులు ఎక్కువగా రావడంతో చేసేది లేక ఇలా సరఫరా చేస్తున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. విషయాన్ని జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ వద్ద ప్రస్తావించగా.. డెస్క్‌టాప్‌లో తాత్కాలిక సమస్యలున్నాయని, పంపిణీ ఆగకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

రూ.15.83 లక్షల పీడీఎస్ బియ్యం స్వాధీనం

పాచిపెంట, న్యూస్‌టుడే: ఒడిశాకు అక్రమంగా లారీలో తరలిస్తున్న 34,800 కిలోల పీడీఎస్ బియ్యాన్ని సరిహద్దుల్లోని పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద విజిలెన్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.15,83,499 ఉంటుందని అంచనా వేశారు. విజిలెన్స్ సీఐ సింహాచలం, ఎస్సై రామారావు, పాచిపెంట రెవెన్యూ అధికారుల వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కుడుమలో రైస్‌మిల్లు యజమాని గోవిందరావు తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యం ఒడిశాలోని నవరంగపూర్‌లో విక్రయానికి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి, సరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. మిల్లు యజమాని గోవిందరావు, లారీ డ్రైవర్ ఎం.వెంకటేశ్‌పై కేసులు నమోదు చేశామని చెప్పారు. బియ్యం సీఎస్‌డీటీ హేమలతకు అప్పగించామన్నారు.

సరకు చూపుతున్న అధికారులు

గూడు కట్టిన వేదన!



గత ప్రభుత్వం పాలకొండలో పేదలకు అందించిన ఇళ్ల పరిస్థితి ఇది. పట్టణానికి దూరంగా లుంబూరు వద్ద నివాస స్థలాలు అందించారు. నీటి కొరత, దూరాభారం కావడంతో ఇక్కడ నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రాలేదు. నిర్మాణాలు చేపట్టకుంటే రద్దవుతాయని చెప్పడంతో ప్రారంభించిన కొందరు నిధులు చాలక మధ్యలో వదిలేశారు. 321 నిర్మాణాలు పూర్తవగా.. 800 వరకు అసంపూర్తిగా.. 598 పునాదుల్లో ఉండిపోయాయి. వాటి మధ్య పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఏఈ యు.సుధారాణి తెలిపారు.

– న్యూస్‌టుడే, పాలకొండ

DR.VYAGHRESWARUDU INSTITUTE OF PHYSICAL MEDICINE COLLEGE OF PHYSIOTHERAPY
డా॥ వ్యాగ్రేశ్వరుడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ
Now in New Campus at Gambeeram, Vizag
ADMISSION NOTIFICATION
for BACHELOR OF PHYSIOTHERAPY (BPT)
Management Quota for the ACADEMIC YEAR 2025-26
Eligibility : Inter Bi.PC/ Vocational with Bridge Course
Con: 9848485330, 9182088892
Managed by Prema Hospital
INVITING MEDIATORS

17 విద్యుత్తు మీటర్లు ఆమెవేనట.. పింఛను ఇవ్వరట!

విద్యుత్తు మీటర్ల వివరాలు చూపుతున్న గజలక్ష్మి

భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న 60 ఏళ్ల మహిళకు విద్యుత్తు శాఖ షాకిచ్చింది. పింఛను కోసం దరఖాస్తు చేసుకుంటే ఆమె పేరిట ఏకంగా 17 విద్యుత్తు మీటర్లు ఉన్నాయంటూ తిరస్కరించింది. బాధితురాలి వివరాల ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలోని 19వ వార్డు పరిధి కస్పావీధికి చెందిన దార గజలక్ష్మి భర్త సూర్యనారాయణ గతేడాది మరణించారు. కుమార్తెలకు వివాహం కావడంతో ఒంటరిగా ఉంటున్నారు. భర్త పింఛను అందితే ఆసరాగా ఉంటుందని స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా అనర్హురాలిగా తేల్చారు. ఆమె ఇంటితోపాటు మరో 16 విద్యుత్తు మీటర్లు గజలక్ష్మి ఆధార్‌తో లింకు కావడమే కారణమని చెప్పారు. దీంతో పాలకొండ ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ఆశ్రయించి, వాటిని తొలగించాలని కోరారు. పరిశీలించిన ఆ శాఖ అధికారులు 16 మంది ఆధార్ వివరాలు తమకు అందిస్తే సమస్య పరిష్కరిస్తామని చెప్పారంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ శ్యామ్ వద్ద ప్రస్తావించగా.. సరిదిద్ది, సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

గురుకులాల ఉన్నతికి చర్యలు

నెల్లిమర్ల, పూసపాటిరేగ, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యనారాయణ సూచించారు. నెల్లిమర్ల ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాల, పూసపాటిరేగ బీసీ వసతిగృహాల్లో శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంజేపీ గురుకుల పాఠశాలల అప్‌గ్రేడ్‌కు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సచివాలయం ఉద్యోగులు పాఠశాలలు, వసతిగృహాల్లో విధులు నిర్వర్తించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

అన్నదాతకు అండగా ప్రభుత్వం

సుఖీభవకు 1.19 లక్షల మంది అర్హుల గుర్తింపు

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు పంట పెట్టుబడిలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే అర్హుల జాబితాలు ఆర్ఎస్కేలకు పంపించారు. ఈ పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందించనున్నాయి.

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 1.40 లక్షల మంది వరకు రైతులు ఉన్నారు. ఇప్పటివరకు 1.19 లక్షల మంది అర్హులను గుర్తించారు. వీరితో పాటు వీలైనంత ఎక్కువ మందికి పథకం లబ్ధి చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈకేవైసీలో పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం కల్పించింది.

నేటితో గడువు పూర్తి..

జిల్లాలో అర్హుల జాబితాలను ఆయా ఆర్ఎస్కేల పరిధిలో ప్రదర్శించారు. అర్హులై జాబితాలో పేరు లేకపోతే ఆర్ఎస్కే సిబ్బందికి వినతితో పాటు ధ్రువపత్రాలు సమర్పించాలి. అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని గ్రీవెన్స్ మాడ్యూల్లోనూ ఫిర్యాదు చేయొచ్చు. ఈ గడువు నేటితో (ఆదివారం) ముగియనుంది. ఇప్పటికే 1200 ఫిర్యాదులు రాగా 200 మందిని అర్హులుగా నిర్ధారించారు. మరో 1000 పరిశీలనలో ఉన్నాయి.

ఏడు వేల మంది దూరం

ప్రభుత్వం అందించనున్న సాగు సాయం పొందేందుకు ఈకేవైసీ కీలకం. ఈ ప్రక్రియ పూర్తయితేనే నగదు జమ అవుతుంది. సొంత ఊళ్లో భూములున్నా కొందరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. అలాంటి వారు ఈకేవైసీ చేయించుకోలేదు. జిల్లా సమీపంలో 200 మంది వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. రాలేని పరిస్థితుల్లో మరో ఏడు వేల మంది వరకు ఉన్నట్లు అంచనా.

MVGR COLLEGE OF ENGG (A)
810 Job Offers 90% PLACEMENTS FOR B.TECH
77 Companies IT-37, CORE-40
5.2 Lakhs AVG. PACKAGE
SVK Sathvik CSE 25 LPA CATALOG
Sk Azeem Pasha CSE 25 LPA CATALOG
Pyla Sowmya IT 20 LPA Pennant Tech
SVS Sathish CSE 20 LPA Pennant Tech
62 All India Ranks GATE - 2025
10 < 1000 AIR GATE - 2025
21 < 3000 AIR GATE - 2025
N T Manikantha AIR XE 60
A Rakesh AIR EC 73
D Navin AIR IN 272
M Vinodh AIR XE 280
Industry-Focused Trainings
- GOOGLE Developer Group
- Amazon Web Services (AWS) Academy
- CISCO Networking Academy
- SALESFORCE J2E
- SERVICE NOW
- Society for Automotive Engineers (SAE) Club
- EDUSKILLS Academy
- SWETCHA AP Learning Center - MVGR
- Central Tool Room & Training Centre (CTTC)
Programs offered - Course Code
- Computer Science & Engineering - CSE
- CSE (AI & ML) - CSM
- CSE (Data Science) - CSD
- CSE (IoT, Cyber-security & BCT) - CIC
- Computer Science & IT - CIT
- Information Technology - INF
- Electronics & Communication Engineering - ECE
- Electrical & Electronics Engineering - EEE
- Mechanical Engineering - MECH
- Chemical Engineering - CHEM
- Civil Engineering - CIVIL
- M.TECH (Structural Engg) & MBA
MVGR COLLEGE OF ENGG (A)
Vijayaram nagar Campus
Chintalavalasa, VZM, AP
EAPCET CODE MVRG
Separate Hostels for Boys & Girls, Transport facilities
8639457769 / 9502092248 / 9440018657

(c) eenadu

విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో మెలగాలి

క్రమశిక్షణ విభాగంలో బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి నాయకులు అంకితభావం, క్రమశిక్షణతో అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరుకొండ సైనిక్ పాఠశాల ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి అన్నారు. శనివారం సైనిక్ స్కూల్లో 2025- 26 ఏడాదికి సంబంధించి విద్యార్థి నాయకుల నియామక వేడుక నిర్వహించారు. నియామకమైన విద్యార్థి నాయకులకు ర్యాంక్ బ్యాడ్జీలను ప్రదానం చేశారు. సహాయ ప్రిన్సిపల్ వింగ్ కమాండర్ కిరణ్ వారితో ప్రమాణం చేయించారు. పరిపాలనాధికారి స్క్వాడ్రన్ లీడర్ అతుల్ జాన్ థామస్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

‘మోసాలు బయటపడతాయనే అడ్డగింపు’

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ కంపెనీ మోసాలు, చేసిన అన్యాయాలు బయటపడతాయనే భూ నిర్వాసితులు నిరసన తెలపడానికి దరఖాస్తు చేస్తున్నా.. అనుమతి ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శనివారం బొడ్డవరలో విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితుల విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు, అధికారులు ఎవరూ స్పందించడం లేదన్నారు. రైతులకు న్యాయం చేయకుండా ఎంఎస్ఎంఈ పార్కు కోసం ఒప్పందం చేసుకోవడం అన్యాయమన్నారు. కలెక్టరు అవగాహన లేకుండా మాట్లాడడం దారుణమన్నారు. ఇక్కడ భూములు సేకరించిన నాలుగు పంచాయతీల రెవెన్యూ రికార్డులు నేటికీ తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో లేవన్నారు. దస్త్రాల తారుమారే ఇందుకు కారణమని ఆరోపించారు.

మెడికల్ సీటు ఇప్పిస్తానని మోసం..

యాడికి, న్యూస్‌టుడే: ఫిలిప్పీన్స్‌లో మెడికల్ సీటు ఇప్పిస్తానని ఓ విద్యార్థిని మోసం చేసిన ఇద్దరు నిందితులపై అనంతపురం జిల్లా యాడికి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. ఫిలిప్పీన్స్ దేశంలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని విజయనగరానికి చెందిన న్యూ వే ఎడ్యుకేషన్ సంస్థ యజమానులు సరితి రామారావు, సరితి గణేశ్ యాడికికి చెందిన యజ్దానిబాష (బాబా) కూతురు వి.ఆరిఫాతో మూడేళ్ల కిందట రూ.6.7 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందుకుగాను రూ.3.30 లక్షలు తీసుకున్నారు. విద్యా సంవత్సరం దాటినా అడ్మిషన్ చేయించలేదు. బాబా పలుమార్లు వారిని సంప్రదించినా ఫలితం లేకపోయింది. ఒత్తిడి చేయగా ఇతర విద్యార్థినికి చెందిన అడ్మిషన్ నంబరుతో ఆరిఫాకు ఫిలిప్పీన్స్‌లో సీటు ఇచ్చినట్లు నమ్మించారు. దీనిపై ఆరా తీయగా ఎటువంటి అడ్మిషన్ జరగలేదని, నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చారని తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు సొమ్ము వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేయగా.. సదరు సంస్థ నిర్వాహకులు రూ.లక్ష తిరిగి ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదుతో సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మూడేళ్ల నుంచి పోలీసుల చుట్టూ తిరగగా ఇప్పుడు కేసు నమోదు చేశారని బాధితుడు వాపోయారు.

SSC | CHSL | MTS
INTENSIVE BATCH
WITH GRAND TESTS
VIGNANSAGAR
1st Floor, SSS Towers, Srinivasa College rd, Balajinagar, VZM Cell: 9493063993

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

WANTED TEACHERS
SVS APSP E.M.High School, 5th Bn., APSP, Vizianagaram
Required trained and experienced candidates for the academic year-2025-26

S.No	Class	Required in subject	No. of teachers	Qualification
1	1st – 5th	Mathematics-01	01 No.	B.Sc/M.Sc, B.Ed
2	1st – 5th	Hindi-01	01 No.	B.A/M.A, B.Ed
3	1st – 5th	English-01	01 No.	B.A/M.A, B.Ed
4	06th to 10th	English-01	01 No.	B.A/M.A, B.Ed
5	06 to 10th	Physical Science-01	01 No.	B.Sc/M.Sc, B.Ed

Interested candidates may send their resumes by 19.07.2025
To svsemschool11@gmail.com
Commandant, 5th Bn., APSP, Vizianagaram
Contact: Ph No. 9440906345, 7382234573

అందని నీరు.. ఆగని కన్నీరు.!

నీరు లేక నారుమడులు ఎండుతున్నాయి. రైతులు కన్నీరు పెడుతున్నారు. జిల్లాలో అడపాదడపా వర్షాలు కురవడంతో సంతకవిటి మండలంలోని శ్రీహరిపురం, పేట, కృష్ణంవలస, కొండగూడెం, గరికిపాడు, తాలాడ, జీఎస్ పురం, సిరిపురం, ఎంకార్ అగ్రహారం తదితర గ్రామాల్లో నారుమడులు వేశారు. వారం రోజులుగా వర్షం జాడలేక ఎండుతున్నాయి. కాపాడుకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. కొంతమంది సుదూర ప్రాంతాల నుంచి పైపులు, ఇంజిన్ల సాయంతో నీరు పెట్టుకుంటున్నారు. రైతులు వరి నారుమడులకు తప్పనిసరిగా నీటి తడిని అందించి కాపాడుకోవాలని ఏవో యశ్వంత్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

కొండగూడెంలో నారుమడులకు నీరు అందించేందుకు పైపులు మోసుకెళ్తున్న రైతు

విద్యార్థులకు రూ.3 లక్షల విలువైన సైకిళ్లు

సాలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వదేశీ కుటుంబం యూనివర్సల్ సంస్థ అండగా నిలిచింది. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే 20 మందిని గుర్తించి రూ.3 లక్షల విలువైన సైకిళ్లను సమకూర్చింది. వీటిని మంత్రి సంధ్యారాణి శనివారం విద్యార్థులకు అందించారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి సంస్థల్లో ప్రవేశాలు పొందేవారికి ఉచితంగా విద్యా సహాయం అందిస్తామని సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, ప్రతాప్, ఈశ్వరరావు ప్రకటించారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సైకిళ్లు అందిస్తున్న మంత్రి సంధ్యారాణి

అందిపుచ్చుకుంటే ఉపాధి మార్గం

న్యూస్‌టుడే- గరివిడి

రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, పందులు వంటి జీవాల పెంపకానికి ఆర్థిక చేయూత ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు 50 శాతం రాయితీ కల్పిస్తున్నారు. 2021- 22లో ప్రారంభించిన ఈ పథకాన్ని పశుసంవర్ధక శాఖ అమలు చేస్తోంది. జిల్లాలో ఆశించిన స్థాయిలో పథకం సద్వినియోగం కావడం లేదు.

గొర్రెల పెంపకం కేంద్రంలో పొట్టేళ్లు

యూనిట్ గొర్రెలు- పొట్టేళ్లు	రాయితీ రూ.లక్షల్లో
500–25	50
400–20	40
300–15	30
200–10	20
100–05	10

జిల్లాలో మూడు యూనిట్లే..

ఈ పథకం కింద జిల్లాలో ఇంతవరకు ఒక యూనిట్ ఏర్పాటు కాగా.. మరో రెండు ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. డెంకాడ మండలం చినతాడివాడలో సీమ పందుల పెంపకం యూనిట్ ఇప్పటికే విజయవంతంగా నడుస్తోంది. వంగర మండలంలో మేకల పెంపకం, దత్తిరాజేరు మండల మానాపురంలో పశువుల దాణా తయారీ యూనిట్ల ఏర్పాటు చివరి దశలో ఉన్నాయి.

ఇదీ ప్రయోజనం..

లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. యూనిట్ విలువను బట్టి కనిష్ఠంగా రూ.10 లక్షలు, గరిష్ఠంగా రూ.50 లక్షలు వరకు రాయితీ ఉంటోంది. జిల్లాలో గొర్రెలు, మేకల పెంపకానికి అనువైన పరిస్థితులున్నాయి. పశుసంవర్ధకశాఖ అధికారుల లెక్కలు ప్రకారం ప్రస్తుతం జిల్లాలో గొర్రెలు 4,48,154, మేకలు 1,56,511, పందులు 5,404 పెంచుతున్నారు. ఇది ప్రధాన ఉపాధి రంగంగా ఉంది.

నిబంధనలు ఇవీ..

● లబ్ధిదారునికి కనీసం 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలి. ఇతరుల నుంచి లీజుకైనా తీసుకోవాలి. ● పశుపోషణలో తగిన అనుభవం ఉండాలి. ● యూనిట్ మంజూరుకు బ్యాంకు నుంచి అనుమతి తీసుకోవాలి.

దరఖాస్తులు ఇలా..

ఎన్ఎల్ఎం పథకం ద్వారా గొర్రెలు, మేకలు పెంపకం యూనిట్ మంజూరు కోసం www.nim.udyamimitra.in ద్వారా మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి దరఖాస్తు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. దరఖాస్తుదారు పాన్, ఆధార్, చిరునామా, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రుణం తీసుకునే బ్యాంకు స్టేట్‌మెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఆర్థికంగా ఎదగవచ్చు..

ఆసక్తి గల రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చు. ఐదు ఎకరాలు సొంత భూమి లేని వారు ఇతరుల నుంచి లీజుకు తీసుకోవచ్చు. ఔత్సాహికులు ముందుకు వచ్చి వినియోగించుకోవాలి.
– వైవీ రమణ, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి

శంబర ఈవోగా శ్రీనివాస్



విజయనగరం కంటోన్మెంట్: చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి గ్రూపు దేవాలయాల ఈవోగా పనిచేస్తున్న బి.శ్రీనివాస్‌కు గ్రేడ్-1 ఈవోగా ఉద్యోగోన్నతి లభించింది. మక్కువ మండలంలోని శంబర పోలమాంబ ఆలయానికి ఈవోగా బదిలీ అయ్యారు. 17న బాధ్యతలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

వ్యాధుల కాలం.. జాగ్రత్తలు అవసరం

సిబ్బందితో మాట్లాడుతున్న సమగ్రశిక్షా అధికారి

లక్కవరపుకోట: కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలల్లో ప్రత్యేక అధికారిణులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు కాలానుగుణ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సమగ్ర శిక్షా జిల్లా అధికారి ఎ.రామారావు అన్నారు. శనివారం ఎల్.కోట కేజీబీవీని సందర్శించారు. విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు, వ్యాధుల బారిన పడకుండా చేపడుతున్న చర్యలు తెలుసుకున్నారు.

చికిత్స పొందుతూ.. బాలుడి మృతి

ప్రణీత్‌కుమార్ (పాత చిత్రం)

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని కొత్తపేట సమీపంలోని గొంపవీధికి చెందిన ముగ్గురు యువకులు ఇటీవల సింహాచలంలో జరిగిన గిరి ప్రదక్షిణకు వెళ్లారు. గురువారం తిరిగి వస్తుండగా.. ధర్మపురి రోడ్డులో కుక్క అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. పక్కనున్న గోడను ఢీకొట్టారు. ఈ ఘటనలో చుక్క ప్రసాద్ (19), పిన్నింటి ప్రణీత్‌కుమార్ (17) తీవ్రంగా గాయపడ్డారు. కార్తీక్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. తీవ్రంగా గాయపడిన వారిని తొలుత ఓ ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి నుంచి మహారాజా సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రణీత్‌కుమార్ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖపట్నం తరలించారు. మృతుడి తండ్రి రమణ వంట పనిచేస్తుంటారు. తల్లి రాంపైడి ఇంటి బాధ్యతలు చూస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు కాగా.. ప్రణీత్‌కుమార్ పెద్దవాడు. చదువు మధ్యలోనే మానేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

● మరో నలుగురికి తీవ్ర గాయాలు

సుధీర్ (పాత చిత్రం)

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఒక్కగానొక్క కుమారుడు.. ఐటీఐలో చేరేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రయోజకుడై తమను బాగా చూసుకుంటాడని భావిస్తే.. లారీ రూపంలో మృత్యువు యువకుడి ప్రాణాలు బలిగొని తల్లిదండ్రుల ఆశలను చిదిమేసింది. ఆటోను వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో నలుగురు తీవ్ర గాయాల పాలైన ఘటన ఎస్.కోట మండలంలో నవోదయ విద్యాలయం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్.కోట ఎస్సై గంగరాజు, స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని లచ్చుందొరపాలేనికి చెందిన సుధీర్ (18).. శనివారం రాత్రి 7 గంటల సమయంలో స్నేహితుడు గొబ్బూరి నిఖిల్ (అంబాదాసుపాలెం) ఆటోలో ముషిడిపల్లికి చెందిన రాకోటి గణేష్, గొర్లె జగదీశ్‌లతో కలిసి తాటిపూడి వైపు వెళ్తున్నారు. 516బీ జాతీయ రహదారిపై నవోదయ పాఠశాల సమీపంలో.. ఎదురుగా వస్తున్న సెల్ టవర్ల మరమ్మతులు చేసే వ్యాన్ ఆటోను ఢీకొంది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన సుధీర్ అక్కడికక్కడే మృతి చెందగా.. నిఖిల్, గణేష్, జగదీశ్, వ్యాన్ చోదకుడు అంజికి తీవ్ర గాయాలయ్యాయి. అంజిది తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్. వీరందరినీ 108 వాహనంలో ఎస్.కోట ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న గణేష్‌తో పాటు కాలు విరిగిన నిఖిల్, అంజిని విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు.

తీవ్రంగా గాయపడ్డ గణేష్

తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు..

లచ్చుందొరపాలేనికి చెందిన కండిపల్లి దేముడు వ్యవసాయం చేస్తుండగా, భార్య చంద్రకళ మూలబొడ్డవర అంగన్‌వాడీ కార్యకర్త. వీరికి ఇద్దరు కుమార్తెలతో పాటు కుమారుడు సుధీర్ సంతానం. ఇంటర్ పూర్తి చేసిన సుధీర్ ఐటీఐలో చేరడానికి దరఖాస్తు చేసి ప్రవేశానికి ఎదురుచూస్తున్నాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. గాయపడిన వారిలో జగదీశ్ పదోతరగతి చదువుతుండగా.. గణేష్ విజయనగరం వసతిగృహంలో ఉంటూ ఐటీఐ కోర్సు అభ్యసిస్తున్నాడు.

పట్టాలు దాటుతూ పూజారి మృత్యువాత

గజపతినగరం, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని పూజారి మృతిచెందిన ఘటన గజపతినగరం మండలంలో చోటుచేసుకుంది. బొబ్బిలి జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. భూదేవిపేటకు చెందిన పూజారి గంధవరపు అప్పాలు (60) రెండు, మూడు రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. శనివారం ఉదయం మరుపల్లిలోని పీహెచ్‌సీకి వెళుతుండగా.. గజపతినగరం నుంచి బొబ్బిలి వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొని మృతిచెందారు. కోమటిపల్లి స్టేషను మాస్టరు అందించిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కానిస్టేబుల్ చెప్పారు.

మృతదేహం గుర్తింపు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: కోరుకొండ- జొన్నవలస సమీపంలో పట్టాల పక్కన సుమారు 30 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి మృతదేహాన్ని శనివారం రైల్వే పోలీసులు గుర్తించారు. సుమారు అయిదు అడుగులు ఉంటాడని, నీలం రంగు ప్యాంటు, బిస్కెట్ రంగు చొక్కా ఉందన్నారు. రైలు నుంచి జారి పడ్డాడా? ఏవైనా కారణాలు ఉన్నాయా? విచారణలో తేలాల్సి ఉందన్నారు. మృతుడి వివరాలు వివరాలు తెలిస్తే 94906 17089 నంబరును సంప్రదించాలని రైల్వే హెచ్‌సీ కృష్ణారావు పేర్కొన్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

We provide Digital Media Marketing, Website, App Design, Youtube, Social Media Promotions, Ads Making @ 8949/- only. Cont: 8977636483, 9063943550.

WANTED DEALERS/AGENTS

ఏజెంట్స్ కావలెను. గరుడ పార్శిల్ సర్వీసునందు బుకింగ్ & డెలివరీ చేయుటకు విజయనగరం, చీపురుపల్లి, రాజాం, శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేట, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలలో ఏజెంట్స్ కావలెను. ✆ 9491716777, 9908973138.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

BUILDING CONSTRUCTION

మీ స్థలంలో విల్లా / ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. Cont : మహదేవ్ కన్‌స్ట్రక్షన్స్, VZM. Ph : 9440191106.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

RHEUMATOLOGY

విశాఖ డాక్టర్స్ ప్లాజా
రుమటాలజి క్లినిక్
డా॥ మాదిడి సునీల్ కుమార్
M.D (AIIMS), D.M
Rheumatologist & Immunologist
6304421420, 9246667726

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu
FOR APPOINTMENT : 63054 71147

HOME NEEDS

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లమో కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

FLAT FOR SALE

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

2000 Sft, 114 Sq.yds, N/W Facing Duplex Flat for sale at Ayyakoneru Dakshin Gattu, Divangi peta, Vizianagaram. ✆ 9676237459.

3 BHK 1450 Sft Flat for sale. 4th floor newly construction Haimavathi Sadhan, Kamma Veedhi. VZM. Car Parking. Lift with all facilities. C : 9177400008.

South India shoping mall backside 3 BHK, 1325 Sft 4th floor new flat for sale. Car parking, Lift with all facilities. C : 9177400008.

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్. 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagarలో Group Houseలో Flat అమ్మకమునకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించవలసిన నెం.6281087150.

VZM జిల్లా సింగపూర్ సిటీలో, కామేశ్వరి ప్లాజానందు థర్డ్‌ఫ్లోర్, ఫ్లాట్ నెం.402, 1100 Sq.ft. సౌత్‌ఫేసింగ్‌లో ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Car పార్కింగ్‌తో ✆ 7013473619.

VZM జిల్లా రైల్వే స్టేషన్ ఎదురుగా గల వసంత విహార్‌లో V.V.ఆర్కేడ్ నందు, ఈస్ట్ ఫేసింగ్, 1100 Sq.ft. ఫస్ట్‌ఫ్లోర్, Flat No.201 అమ్మకమునకు కలదు. కార్ పార్కింగ్ కలదు. సం॥ 7013473619, 7993302878.

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft లు వరుసగా 25, 30 Lakhs N. S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్. 100% వాస్తు రెడీ టు ఆక్యుపై. Con : 7032505552.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

Sale of Bldg. of 3075.00 Sft. on site 438.00 Sq.Yds. Saibula Thota, Near Saraswati Theatre, Srikakulam Contact Mobile: 9908418262, 9703844905, 9701890866.

222 Sq.Y 2 BHK North-Facing House For Sale, VUDA Approved, At V T Agraharam Aruna Jute Mill, Vzm. ✆ 8897096792

ఇండివిడ్యువల్ ఇల్లు G+1 లో గ్రౌండ్ ఫ్లోర్ అమ్మకానికి కలదు. తహసీల్దార్ ఆఫీసు దగ్గర, బొడ్డుకవతి జంక్షన్, బింగి వీధి, విజయనగరం. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి 9866339227, 9666210415.

VZM టౌన్, రింగ్ రోడ్, పద్మావతి నగర్ నందు 133 గజాల ఈస్ట్ ఫేసింగ్ 3 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. రెసిడెన్షియల్/ రెంట్ ఇన్‌కంకి అనుకూలం. 100% వాస్తు రెడీటు ఆక్యుపై. ప్రైమ్ లొకేషన్ ✆ 7799551096.

LAND FOR SALE

విజయనగరం జిల్లాలో 2 ఎకరాలు 80 లక్షలు మాత్రమే గుర్ల మండలంలో మామిడి తోట టేకు చెట్లతో ఉన్న E/F మెట్ట భూమి అమ్మకం. ✆ 9949461598

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

Land for Sale: 1.5 Acres (NH-16) Highway Adjacent along Vizag- Srikakulam Rd. @ Nathavalasa Jn., Nr. Bhogapuram. Ph: 9959964304.

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు: 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం: 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర॥. 9063890162, 8106234196.

గుర్ల MRO ఆఫీస్ సమీపంలో 2 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. విజయనగరం నుండి 10 కి.మీ దగ్గరలో. ✆ 8790012309, 9908664019

PLOT FOR SALE

ఆఫర్.. ఆఫర్.. చెల్లూరు హైవేకి అతి దగ్గరలో VMRDA లే అవుట్ నందు Open Plot అమ్మకానికి కలవు. C.C. రోడ్లు ము॥ సదుపాయాలతో స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోను. ✆ 8142619849.

విజయ నగరంలో 18 Months EMI సదుపాయంతో VUDA & RERA approved లేఔట్‌లో ఇంటి స్థలం మీ సొంతం చేసుకోండి. Per sq. Yard Rs. 9,500/- మాత్రమే. 99638 79014.

800 Sq.Yds. (400+400) (E/S/W 33 Ft Roads) 300 Mts to Ramnarayan Temple & Bhasyam School, 1 KM to New Green Field Raipur Highway. Ph: 9966633166.

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554

400 Sq. Yds. (200+200) (E/N/S 33 ft. Roads) 100 mts. to Vizianagaram outer Highway, S.Appalanaidu Layout, Near Ramavaram Flyover Ph: 9644433336.

267 Sqyards North East Corner 45x60 Kanapaka Ayyennapeta kranthinagar 1km From Collector Office VZM. ✆ 9989932507.

East facing 200 Sq.Yds Plot No:56, Swathi Promoters pvt. ltd. Luck township opp 5th bettaliyan petrol bunk, Vizianagaram. Cont : 7382483534, 8074946279.

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విజయనగరం అడ్డెపల్లి వారి వీధిలో 840 గజాలు (53x142) స్థలం అమ్మకమునకు కలదు & 1250 Sft 1st floor శివాలయం వీధిలో ఆఫీసులకు అద్దెకు కలదు. సం: 9908304888.

పార్వతీపురం - బెలగాంలో 600 Sq. Yds Approved open Plot, East Facing ప్లాట్ ఇరువైపుల 40 ft. రోడ్లు, Opp. శ్రీజన్ గ్లోబల్ స్కూల్, పార్వతీపురం, స్టేట్ హైవేకి 100 మీ॥ దూరం మాత్రమే Ph: 9864435877.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ల శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

అర్జెంట్ సేల్ విజయనగరం చెల్లూరి జం॥ రాయపూర్ హైవే KVR శక్తిదర్ VUDA N/F 360 గ॥ 40 అ॥ రోడ్డు గ॥ 13,000/- క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం. డైరెక్ట్ ఓనర్ 9059293999.

బొబ్బిలి, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా ధాత్రి లే-అవుట్‌లో 30x65=217 గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9948171530, 7093138203.

TO LET

2BHK with Car Parking in between Sun School and Fort City School for rent. Mobile: 9441837846 or 7013056499.

COMMERCIAL

Siddartha Nagar Wheels Mart 1st Floor 1800 Sft IInd floor 800 Sft near GST Commercial Office (Opp) VZM Town. ✆ 9701129889.

To-Let for Shop / Office VZM టౌన్ రింగ్ రోడ్ సూర్య హాస్పిటల్ ఏరియా, పద్మావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర అన్ని సదుపాయాలతో 15x10 సైజు ఆఫీసులు, షాపుల నిమిత్తం అద్దెకు కలదు. ✆ 9347088819, 9959661693.

SECOND SALE

4 బోల్టు ఎక్స్‌పిల్లర్ స్టీల్ బాడి అట్లాస్ 12' పిండి మిల్లు తడి బియ్యం మిషన్ 7.5 HP (2 HP) మోటార్లు అమ్మకంకు కలవు. సం : 9490545169.

JOBS

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ టీం లీడర్స్ కావలెను. అర్హతలు 10th to Degree. జీతం : 21,000/- నుండి 45 వేలు వరకు. Contact : 9704107303, 8008574616.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Required ITI in Civil with 5 yrs + Experience in the field of Constructions. Call : 9959969354.

Wanted DSM cum Supervisor to Work in Petrol Bunk Narasannapeta, Srikakulam. Contact: 9000123600.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

శ్రీకాకుళం టౌన్ ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల ఈ క్రింది సిబ్బంది కావలెను. * కిచెన్ సూపర్‌వైజర్ * కెప్టెన్ * వాలెట్ పార్కింగ్ డ్రైవర్ * ఆంధ్రాస్టైల్ - సౌత్ ఇండియన్ కుక్ సంప్ర॥ ✆ 9398783987, 9885462966.

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్స్: 05, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్:05, టెలీకాలర్స్:05, ఆఫీస్ బాయ్:01, కారుడ్రైవరు:01, అకౌంటెంట్:01 కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు. మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్రదించండి: 9121215168.

★దత్తసాయి పీఠం, పిఠాపురం ★ ★ ఏజ్ 35 టు 50 సం॥ల మధ్య, హిందు క్యాంపులో ఉండి ప్రచార రథంతోపాటు సర్వ దేవతా యంత్రములు ఆర్డర్స్ బుకింగ్ చేయగల టాలెంటెడ్ మార్కెటింగ్ మెంబర్స్. ఫిక్స్‌డ్ సాలరీ 20,000/- + రూం, భోజనం, వాహనం, డైలీ ఇన్‌సెంటివ్. ✆ 96185 29687.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచీకత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి, తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

హేలాపురి ఫ్యామిలీ రెస్టారెంట్, RTC కాంప్లెక్స్ దరి, విజయనగరంలో పనిచేయుటకు వెయిటర్స్ (M/F) కావలెను. రూమ్ ఫ్రీ. Con : 8978898343.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్, డిప్లొమా, B.Tech, మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24 K Age : 21 to 25 లోపు రూం ఫ్రీ. ✆ 8179805919.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

వరంగల్, తెలంగాణలో మేకలు, గొర్రెల పెంపక కేంద్రం నందు పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వ్యవసాయంలో అనుభవం ఉండాలి. జీతం: 2 లక్షలు (సంవత్సరానికి), ఉచిత వసతి. 9666529264, 9133981987.

గుంటూరు లక్ష్మీపురం డ్రైవింగ్‌తో పాటు మా షాపు నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన 25 నుండి 35 సం॥ల వారు కావలెను. జీతం : 18 వేలు. ఫ్యామిలీ అయిన పర్వాలేదు. ✆ 90520 76467, 84659 01139.

WANTED
A Leading Woman & Child Hospital in Vizianagaram required working team
1) Anaesthetist (Part/Full Time)
2) Obstetrician and Gynecology (Part/Full Time)
3) O.T. Technician
4) X-ray Technician
5) Pharmacist
6) Receptionist Female (Age:35)
VENKATAPADMA HOSPITAL
3 Lamps Jn., Vizianagaram
Cell: 7702612346, 08922-227131,225777

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు పని చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9391446385.

DRIVERS

శ్రీలక్ష్మి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ పార్సిల్ వెహికల్స్‌కు వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు నందు పనిచేయుటకు హెవీలైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. ✆ 9248193946, 9248193942.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి

సీతానగరం, పార్వతీపురం పురపాలిక, పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డి.బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సీతానగరం మండలం నిడగల్లులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. జంఝావతి జలాశయం పూర్తికి చర్యలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే విజయచంద్రతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలు బిందెల నృత్యం, కోలాటం చేపట్టి స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యంనాయుడు, వేణుగోపాలనాయుడు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ● అంతకుముందు పార్వతీపురం పట్టణంలోని 1, 30 వార్డుల్లో మంత్రి, ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామ దేవత ఎర్రకంచెమ్మను దర్శించుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రిని ఎస్పీ మాధవరెడ్డి కలిసి జిల్లాలో శాంతి భద్రతల గురించి వివరించారు. ● సీతానగరం మండలంలోని జోగింపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంత్రి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. జిల్లా సమన్వయకర్త రూపవతి, ప్రిన్సిపల్ ఈశ్వరరావు, విద్యార్థులు ఉన్నారు.

యువతికి కరపత్రం అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

గోశాల ప్రారంభానికి ఆహ్వానం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వానప్రస్థానం, గోశాల ప్రారంభానికి రావాలని మంత్రి అచ్చెన్నాయుడును ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శనివారం ఆయనను ట్రస్టు అధ్యక్షుడు డి. ధనుంజయరావు, డి.పారినాయుడు తదితరులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆగస్టు 7వ తేదీన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మంత్రిని సత్కరించారు. ఆలయం అభివృద్ధికి సహకరించాలని శ్రీకాకుళం గురజాడ విద్యాసంస్థల అధినేత జీవీ స్వామినాయుడును కోరినట్లు సభ్యులు తెలియజేశారు.

గెలిపిస్తేనే బాగువలస అభివృద్ధి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే బాగువలస పంచాయతీ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా మంజూరు చేస్తానని, లేకపోతే మళ్లీ అడుగుపెట్టనని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. శనివారం బాగువలసలో పీఏసీఎస్‌లు అధ్యక్షులు, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. రూ.కోట్లలో నిధులు ఇస్తున్నా వైకాపా ప్రజాప్రతినిధులు ఉండటంతో పనులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయన్నారు. దీంతో గ్రామాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే కూటమి ప్రతినిధులు గెలవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మత్స్యశ్యామ్, యుగంధర్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి సంధ్యారాణి

సహాయనిధి చెక్కు అందజేత

పాలకొండ, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని అరబీఆర్‌పేటకు చెందిన ఎస్.గోవిందరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.85 వేలు మంజూరైంది. సంబంధిత చెక్కును శనివారం రాత్రి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జె.శ్రీధర్, టి.గణేశ్వరరావు, ఎం.పురుషోత్తం నాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న స్నేహితులు

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని వెంగాపురం గ్రామానికి చెందిన కెల్ల శంకరరావు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి శంకరరావుతో కలిసి 1992-93లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు అండగా నిలిచారు. రూ.53 వేలు సేకరించి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. టి.ఉమాశంకర్, తిరుపతి, అప్పలనాయుడు, వెంకటరమణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

పదునైన ఆట.. పతకాల వేట

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: వారంతా నిరుపేద గిరిజన విద్యార్థులు. క్రీడలపై ఉన్న ఆసక్తితో చదువుతోపాటు ఆటలపై దృష్టి సారించి సత్తా చాటుతున్నారు. గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన పలువురు గిరిజన విద్యార్థులు ఫెన్సింగ్ ఆటలో రాణిస్తున్నారు. శిక్షకుడు మాధవరావు తర్ఫీదు ఇవ్వడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో చక్కటి ప్రతిభ చూపుతూ ఆకట్టుకుంటున్నారు.

నాశిక్‌లో..దేశిక్

గుమ్మలక్ష్మీపురం మండలం జొల్లగూడకు చెందిన దేశిక్ కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. క్రీడలపై ఉన్న మక్కువతో ఫెన్సింగ్‌పై ప్రత్యేక దృష్టిసారించాడు. ఇప్పటికే విజయవాడ, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాశిక్‌లో నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకున్నాడు.

జాతీయ స్థాయిలో..

గుమ్మలక్ష్మీపురం మండలం కన్నయ్యగూడకు చెందిన తోయక నరేంద్ర నరసింహ భద్రగిరి ఏపీఆర్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలిచాడు. ప్రస్తుతం నాశిక్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడమే లక్ష్యమని చెబుతున్నాడు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

ఇచ్ఛాపురానికి చెందిన మండంగి శేఖర్‌కు క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించిన శిక్షకుడు తర్ఫీదు ఇవ్వడంతో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు సార్లు పాల్గొని పతకాలు సాధించాడు. ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లోనూ బహుమతి గెలిచాడు. ప్రోత్సహిస్తే..అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తానని చెబుతున్నాడు.

5 సార్లు బహుమతులు

కొరటిగూడకు చెందిన తోయక పరమేశ్ ఆటల్లో మేటిగా నిలుస్తున్నాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో 5 సార్లు పాల్గొని బహుమతులు సొంతం చేసుకున్నాడు. బిహార్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాడు. మరిన్ని విజయాలు సాధించి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలవడమే లక్ష్యమని చెబుతున్నాడు.

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో శనివారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో..రూపాయిల్లో..) **టమాటా:** 35, **వంకాయలు:** 46, **బెండ:** 36, **బీర:** 40, **చిక్కుడు:** 36, **పచ్చిమిర్చి:** 80, **కాకర:** 30, **క్యారెట్:** 40, **బీట్‌రూట్:** 40, **ఉల్లి:** 23, **బంగాళదుంపలు:** 22, **అల్లం:** 60, **వెల్లుల్లి:** 86, **క్యాప్సికమ్:** 85, **అరటి కాయ:** 5, **ఆనప కాయ:** 12. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

తెరపై ఈనాడు

పార్వతీపురం: శ్రీ వీరభద్ర సినిమా: కన్నప్ప, సూపర్‌మ్యాన్ ★ టీబీఆర్: ఓ భామ.. అయ్యోరామ, కుబేర ● పాలకొండ: రామకళామందిర్- 3 బీహెచ్‌కే ★ వెంకటగౌరి (స్క్రీన్1) - తమ్ముడు, (స్క్రీన్2) - ఓ భామ.. అయ్యోరామ ● సాలూరు: శ్రీరామ- తమ్ముడు, లక్ష్మి- కుబేర, శ్రీలక్ష్మి- కన్నప్ప – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పాలకొండ, సాలూరు

సీఆర్టీలకు ఉత్తర్వులు ఎప్పుడిస్తారు..?

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఒప్పంద ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ద్వారా నియామక ఉత్తర్వులు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ శనివారం డిమాండు చేశారు. సీఆర్టీల రెన్యూవల్ ఉత్తర్వులు వచ్చి కొన్ని రోజులు గడుస్తున్నా ఇంకా పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారన్నారు. ఆయా స్థానాల్లో ఇప్పటికే ఉపాధ్యాయులను బదిలీపై పంపించడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తుతున్నట్లు చెప్పారు.

ట్యాంకు పరిసరాలు అధ్వానం



వెలగాం ఆసుపత్రి రహదారిలో రక్షిత ట్యాంకు వద్ద లతలు పెరిగాయి. ఇవి ఐకెపీలో పైకి వెళ్తే తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. పరిసరాలు అధ్వానంగా మారి పాములు, విష కీటకాలు ఆవరణలో తిరుగుతున్నట్లు చెబుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు. డీఈఈ శ్రీనివాసరాజు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

శిథిల వంతెనతో భయాందోళన

పాచిపెంట మండలం పనుకువలస పంచాయతీలోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు వీలుగా సాలూరు మండలం జీగిరాం సమీపంలోని చెరుకుపల్లి గెడ్డపై 2002లో నిర్మించిన మినీ వంతెన శిథిలావస్థకు చేరింది. ఏటా వర్షాకాలంలో చెరుకుపల్లి గెడ్డ ప్రవాహంతో దెబ్బ తింటోంది. దీనిపై ఉన్న రక్షణ స్తంభాలు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. అనుసంధాన రోడ్లు గుంతలుగా మారాయి. విషయం ఇంజినీరింగ్ సహాయకుడు ఎం. మణికంఠ వద్ద ప్రస్తావించగా.. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

రూ.3 కోట్లున్నా.. జాడలేని పనులు

పార్వతీపురం నుంచి పులిగుమ్మి వెళ్లే మార్గం గుంతలుగా మారింది. చిన్నారాయుడుపేట నుంచి బందలుప్పి వరకు 5 కిలోమీటర్ల మేర బాగోలేక పోవడంతో ఆర్టీసీ సర్వీసులు ఆపేశారు. ఇటీవల వర్షాలకు మరింత పాడవడంతో 50 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3 కోట్లు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. దీనిపై పీఆర్ ప్రాజెక్టు డీఈఈ సంజీవరావు వద్ద ప్రస్తావించగా.. టెండర్లు పిలిచామని, త్వరలో పనులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

ఏడాదిగా గోడలకే పరిమితం

సీతానగరం మండలంలోని అంటిపేటలో నిర్మిస్తున్న సచివాలయం, రైతుసేవా, వెల్‌నెస్ కేంద్రాల భవనాలు గోడలకే పరిమితం అయ్యాయి. గ్రామ శివారు, శ్మశానవాటిక దగ్గరగా ఉండటంతో తొలుత స్థానికులు వ్యతిరేకించారు. దీంతో ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రైవేటు స్థలం కొనుగోలు చేసి మరీ మూడేళ్ల క్రితం పనులు ప్రారంభించి పునాదులు వేశారు. పిల్లర్లు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత అర్ధాంతరంగా ఆపేశారు. ప్రస్తుతం అద్దె ఇళ్లలో నుంచి సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని ఏఈ చంద్రమౌళి తెలిపారు. – న్యూస్‌టుడే, సీతానగరం

తాగునీటిలో పురుగులు

పాలకొండ పట్టణంలోని వడమ రక్షిత పథకం పరిధిలో ప్రజలు తాగునీరు తాగేందుకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా రక్షిత ద్వారా మురుగు నీరే సరఫరా కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. శనివారం సైతం కుళాయిల ద్వారా పూర్తిగా రంగుమారిన, దుర్వాసన, పురుగులతో కూడిన నీరు సరఫరా జరిగింది. దీనిపై కమిషనర్ రత్నరాజ్ వద్ద ప్రస్తావించగా.. సిబ్బందిని పంపించి సమస్య గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ

గిరిశిఖర గ్రామంలో న్యాయమూర్తి పర్యటన

రాళ్లదారిలో నడిచి వెళుతున్న న్యాయమూర్తి హర్షవర్ధన్

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువకాశా యివలసను సాలూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ హర్షవర్ధన్ శనివారం సందర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కె.శ్యామల అనారోగ్యానికి గురవగా డోలీలో సాలూరు ఆసుపత్రికి తరలించారు. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ స్పందించింది. దీంతో న్యాయమూర్తి హర్షవర్ధన్ రాళ్ల దారిలోనే గ్రామానికి వెళ్లి శ్యామల, గ్రామస్థులతో మాట్లాడారు. తాగునీరు, విద్య, వైద్యం తదితర అంశాలపై ఆరా తీశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు నివేదిక పంపిస్తానని పేర్కొన్నారు.

కషాయాలతో తెగుళ్ల నివారణ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కషాయాలు వినియోగిస్తే పంటలో వచ్చే పురుగులు, తెగుళ్లను నివారించవచ్చని రైన్ ఫారెస్టు అలియన్స్ కోఆర్డినేటర్ మణికుమార్ అన్నారు. శనివారం మండలంలోని కొండబారిడిలో రైతులతో బ్రహ్మాస్త్రం తయారు చేయించారు. మండల ఇన్‌ఛార్జి పి.నరేష్, రవి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలని నిరసన

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని నెలిపర్తి-2 లేఅవుట్‌లో బురద రోడ్డుపై నిల్చొని లబ్ధిదారులు శనివారం నిరసన తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లు, కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా ఇప్పటికీ పనులు చేయలేదన్నారు. కనీసం కూటమి ప్రభుత్వమైనా సౌకర్యాలు కల్పించాలని వారంతా కోరారు.

పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మొండెంఖల్లులో నిలిచిపోయిన గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల పనులు పునఃప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రంగారావు, అనిల్ కోరారు. శనివారం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నిద్ర పోయేందుకు గదులు సరిపోక తరగతుల్లోనే నిద్రపోతున్నట్లు చెప్పారు. ఇక్కడ 200 లకు పైగా సిమెంట్ బస్తాలు గడ్డ కట్టాయన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

చెరువు గట్టుపై మొక్కలు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజుగారి చెరువు పరిసరాలను శుభ్రం చేసి, పుర అధికారులు మొక్కలు నాటించారు. ఈ నెల 5న ఈనాడు ఫోన్‌ఇన్‌లో ఎరుకలవీధి ప్రజలు కలెక్టర్‌కు సమస్యను తెలియజేశారు. దీంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ చెరువు పరిసరాలను శుభ్రం చేయించారు.

రహదారిపై గుంతల పూడ్చివేత

కొమరాడ, న్యూస్‌టుడే: పార్వతీపురం- కూనేరు మార్గంలో గుంతల్లో కూరుకుపోయి వారం రోజులుగా వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. సోమినాయుడువలస, అర్తాం, చోళపదం సమీపంలో సమస్యలపై 'ఈనాడు'లో వరుస కథనాలు రావడంతో ర.భ.శాఖ అధికారులు స్పందించి పనులు చేపట్టారు.

ఆసుపత్రి ఆవరణ శుభ్రం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బాగువలస పీహెచ్‌సీ ఎదుట రహదారిని పంచాయతీ సిబ్బంది శుభ్రపరిచారు. 'ఆసుపత్రి ఎదుటే అపరిశుభ్రం' శీర్షికతో ఈనాడులో బుధవారం చిత్రవార్త ప్రచురితమవగా కార్యదర్శి జగన్మోహన్‌రావు స్పందించారు. సిబ్బందితో పరిసరాలు, వాడుక నీరు బయటకు వెళ్లే చోట శుభ్రం చేయించారు.

పూడిక తొలగింపు

పార్వతీపురం పురపాలక: ఈనెల 4న 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన ఫోన్‌ఇన్‌కు పట్టణ ప్రజలు సమస్యలు తెలిపారు. జగన్నాథపురంలో పూడిక తొలగించక పోవడంతో మురుగు రోడ్డుపై పారుతోందని పలువురు చెప్పడంతో పారిశుద్ధ్య అధికారి పకీర్‌రాజు స్పందించారు. పట్టణంలోని కాలువల్లో శుభ్రత పనులు చేయించారు.

పరిశుభ్రత పనులు

సీతానగరం: మరిపివలస ఎస్సీ కాలనీలో కాలువ పూడికతో నిండి దుర్వాసన వస్తోందని ఈనెల 2న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ఈవోపీఆర్డీ కుమారవర్మ, కార్యదర్శి మురళి స్పందించారు. కాలువలు, వీధులు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు. ● భామిని: మండలంలోని దిమ్మిడిజోల గ్రామంలో ఎట్టకేలకు పారిశుద్ధ్యం పనులను సర్పంచి వి.రజిని ఆధ్వర్యంలో చేపట్టారు. ఇటీవల ఈనాడులో 'పారిశుద్ధ్య పనులు చేపట్టరా' శీర్షికన ప్రచురితమైన వార్తపై స్పందించి చర్యలు చేపట్టారు. అన్ని వీధుల్లో మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నట్లు తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? కురుపాం మండలం ఒబ్బంగి నుంచి సాకీ, ఉదయపురం నుంచి కాకితాడ వెళ్లే దారులు అధ్వానంగా మారాయి. - **గణపతి, భూషణరావు**
★ పరిశీలించి రహదారుల మరమ్మతులు చేపడతాం. - **నాగేశ్వరరావు, పీఆర్ జేఈ**
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? సీతానగరం హోలీక్రాస్ పాఠశాల వెనుక ఉన్న విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. - **దేవదానం** ★ పరిశీలించి తీగలు సరి చేస్తాం.- **శశిభూషణరావు, ఏఈ**
– న్యూస్‌టుడే, సీతానగరం

? చినబొండపల్లి బీసీ కాలనీ మార్గంలో వాడుక నీరు నిలిచిపోయింది. పూడిక తొలగించి శుభ్రం చేయాలి. - **సింహాచలం** ★ పరిశీలించి చర్యలు చేపడతాం. – **పాపారావు, ఉప ఎంపీడీవో**
- **న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం**

? రామాకాలనీ ఎంఈవో కార్యాలయం పక్కన విద్యుత్తు నియంత్రిక, స్తంభాలకు లతలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. - **సంధ్య**
★ పరిశీలించి లతలు తొలగిస్తాం.- **నాగేశ్వరరావు, విద్యుత్తుశాఖ ఏఈ,** – సాలూరు

? వెంకటాపురం పంచాయతీ పరిధిలోని కాలువలు మురుగుతో నిండిపోయాయి. - **రామారావు** ★ పూడికతీత పనులు చేపడతాం. - **వెంకటలక్ష్మి, కార్యదర్శి - సీతానగరం**

? పాలకొండ గాసివీధి బోరు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. - **రాజేష్** ★ పరిసరాలను శుభ్రం చేయిస్తాం. - **రత్నరాజ్, పంచాయతీ కమిషనరు** – పాలకొండ గ్రామీణం

? రావుపల్లి నుంచి కొత్తూరు వెళ్లే రోడ్డు బురదగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **సత్యనారాయణ** ★ వర్షం తగ్గిన తర్వాత మట్టి వేసి సమస్య పరిష్కరిస్తాం. - **ఎల్.గోపాలరావు, ఈవోపీఆర్‌డీ**
– న్యూస్‌టుడే, గరుగుబిల్లి

? దేవరవీధిలో పాఠశాల భవనం పాడైంది. కూలకముందే తొలగించండి. - **రామకృష్ణ, విద్యార్థి తండ్రి** ★ అధికారుల అనుమతి తీసుకొని చర్యలు చేపడతాం. - **ప్రసాద్, పుర కమిషనర్** – న్యూస్‌టుడే, సాలూరు

అగ్నిమాపక కేంద్రానికి మోక్షం

శిథిలమైన పాత భవనం

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ అగ్నిమాపక కేంద్రం భవనానికి ఎట్టకేలకు మోక్షం కలగనుంది. పట్టణంలోని 6 మండలాలకు అత్యవసర సేవలు అందిస్తున్న కేంద్రం రెండు దశాబ్దాల కిందట శిథిలమైంది. గత ప్రభుత్వ పాలనలో రెండు సార్లు నిధులు మంజూరు చేసినా స్థల సమస్యతో అడుగులు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శిథిల కేంద్రాన్ని పరిశీలించారు. రూ.1.35 కోట్లు నిధులు మంజూరు చేయించారు. గారమ్మతల్లి ఆలయం పక్కన ఈనెల 17న కొత్త భవనం పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు అగ్నిమాపకశాఖాధికారి సర్వేశ్వరరావు తెలిపారు.

వైకాపా విస్తృత స్థాయి సమావేశం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని చినమేరంగిలో వైకాపా జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. వైకాపా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

నాగావళి తీరంలో కరిరాజుల గుంపు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఇన్నాళ్లు విజయనగరం ప్రాంతంలో సంచరించిన ఏనుగుల గుంపు తిరిగి గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాలకు చేరుకుంది. శనివారం జియ్యమ్మవలస సమీపంలోని నాగావళి నదీ తీరంలో గిజబ, బాసంగి సమీపంలో తిరుగుతూ కనిపించాయి. ఆయా ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా అటవీ శాఖ ట్రాకర్లు అప్రమత్తం చేస్తున్నారు.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేటలోని వేంకటేశ్వరుడు, చిలకలపల్లిలోని వేణుగోపాలునికి శనివారం అర్చకులు వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాల అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు.

చికిత్స పొందుతూ ఇంటిపెద్ద మృతి

కొమరాడ, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై నీలకంఠం వివరాల మేరకు.. గత నెల 23న కోటిపాంలోని బంధువుల ఇంటికి వెళ్లిన రేగిడి సత్యప్రసాద్ (53)ను బొలేరో ఢీకొంది. ఆయనను పార్వతీపురం ఆసుపత్రికి తరలించారు. 20 రోజుల పాటు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేశామన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

పార్వతీపురం పట్టణం, పురపాలిక, గరుగుబిల్లి, న్యూస్‌టుడే: చెట్టు పైనుంచి జారి పడటంతో యువకుడు గాయపడిన ఘటన గరుగుబిల్లి మండలంలో చోటు చేసుకుందని అవుట్ పోస్టు ఏఎస్సై ఎన్.భాస్కర రావు శనివారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. లఖనాపురం గ్రామానికి చెందిన సీహెచ్.వెంకటరమణకు తల్లిదండ్రులు లేరు. చెల్లికి వివాహం కావడంతో ఒంటరిగా ఉంటున్నాడు. కొబ్బరి చెట్టు పైనుంచి జారి పడటంతో గాయాలయ్యాయి. చెల్లి, బంధువులు గ్రామానికి చేరుకొని వెంకటరమణను ఆసుపత్రికి తరలించారు. ● యువకుల మధ్య జరిగిన ఘర్షణలో కొందరు దాడి చేయడంతో ఒకరికి గాయాలైనట్లు అవుట్ పోస్టు హెచ్‌సీ భాస్కరరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. పార్వతీపురం పట్టణంలోని ఇందిరాకాలనీకి చెందిన శ్రీధర్, మరికొంత మంది యువకుల మధ్య శుక్రవారం రాత్రి ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య దాడులు జరగడంతో ఒకరికి గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన అవుట్ పోస్టు పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలిజిపేట మండలంలోని మిర్తివలస పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి బదిలీపై వెళ్లిన ఎం.శేషగిరిరావు, ఎంటీఎస్ ఉపాధ్యాయిని జి.సుధారాణిని హెచ్ఎం పి.ధనుంజయరావు ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులపై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. సర్పంచి డి.భాస్కరరావు, మాజీ సర్పంచి రామారావు, జి.గంగయ్య, డీపీఈపీ, పలగర పాఠశాలల హెచ్ఎంలు చంద్రశేఖరరావు, ఎం.రాంబాబు, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.పకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు కార్యకలాపాలపై ఆరా

వివరాలు ఆరా తీస్తున్న అధికారులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం వెలుగు కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అధికారులు మోహన్‌రాజేష్, సాయిరాం శనివారం తనిఖీలు నిర్వహించారు. మండల, గ్రామ సంఘాలకు ఎంత మొత్తంలో రుణాలు అందించారు, తిరిగి చెల్లింపులు, సంబంధిత ఆధారాలు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించారు. దస్త్రాల్లో పొందుపర్చిన, ఇచ్చిన రుణాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం సతీష్, సిబ్బంది ఉన్నారు.

నాబార్డుతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి

మాట్లాడుతున్న సన్యాసిరావు

సీతంపేట, న్యూస్‌టుడే: నాబార్డు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ సన్యాసిరావు అన్నారు. చిన్నపొల్లలో నాబార్డు 44వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రైతు క్లబ్‌ల ద్వారా మహిళా శిక్షణ కార్యక్రమాలు, వాటర్‌షెడ్ ద్వారా సహజ వనరుల అభివృద్ధి, మాతోటలో భాగంగా 1000 ఎకరాల్లో 1030 మంది రైతులతో జీడి, ఉసిరి తోటలతో పాటు అంతరపంటల సాగు చేయిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌పీసీ సీఈవో ఎం.రవి, ఆర్ట్స్ సమన్వయకర్త బి.శంకరరావు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

సీతంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు చేరువ అవుతున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు ఎస్.తోటముఖలింగం, ఏపీ టీసీసీ సభ్యుడు మాలయ్య అన్నారు. చిన్నబగ్గలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎస్.టి.మిన్నారావు, సుదర్శనరావు పాల్గొన్నారు. ● పాలకొండ గ్రామీణం: ప్రతీ కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటారని తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామినాయుడు పేర్కొన్నారు. శనివారం గరుగుబిల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.

మాతృభాషా వాలంటీర్ల సమస్యలపై చర్చ

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన సంఘం కార్యాలయంలో శనివారం సవర మాతృ భాషా వాలంటీర్ల సమావేశమై వివిధ సమస్యలపై చర్చించారు. దీనిలో భాగంగా వేతనాలు, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. సంఘం నాయకులు ఎస్.డొంబు, ఆనందరావు, ఎల్లంగు తదితరులు పాల్గొన్నారు.

మందిరం నిర్మాణానికి రూ.50 వేలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జియ్యమ్మవలసలో నిర్మిస్తున్న సత్యసాయి ప్రశాంతి మందిరానికి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి రూ.50 వేలు విరాళం అందించారు. శనివారం నగదు రసీదును సత్యసాయి సేవాసమితి కన్వీనరు కె.నాగరాజు, సేవాదళ్ సభ్యులకు అందించారు. ❖ కురుపాం గ్రామీణం: కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు ఎమ్మెల్యే జగదీశ్వరి పేర్కొన్నారు. పి.లేవిడిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ కొండయ్య, ఏఎంసీ ఛైర్మన్ కళావతి, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం

ఆదివారం 13 జులై 2025 7

అడ్డేమైనాగానీ... రోడ్డేయడమే మా పని

ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ కాలనీ నాలుగో లైనులో సిమెంటు రహదారి నిర్మాణమవుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా రహదారి మధ్యలో ఉన్న విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, చేతి పంపులను తొలగించకుండానే రహదారి నిర్మిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ రహదారి మధ్యలో సుమారు 10కిపైగా విద్యుత్తు స్తంభాలుండడం గమనార్హం. మరోపక్క రహదారిని ఇరువైపులా ఉన్న ఇళ్ల కంటే బాగా ఎత్తులో నిర్మిస్తుండడంతో వర్షమొస్తే నీరంతా ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని, చాలా రోజులుగా పనులు జరుగుతున్నా అధికారులు పర్యవేక్షించడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. రహదారి మధ్యలో విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, చేతిపంపులుంటే రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఒంగోలు నగరపాలక సంస్థ ఇంజినీర్ యేసయ్య.మాట్లాడుతూ విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు తొలగించాలని విద్యుత్తుశాఖకు ప్రతిపాదనలు పంపామని చెబుతుండగా, మాకు ప్రతిపాదనలే రాలేదని విద్యుత్తుశాఖ డీఈఈ పాండురంగారావు చెబుతుండడం గమనార్హం. ప్రతిపాదనలొస్తే అంచనాలు రూపొందించి స్తంభాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు–కర్నూలు, ఈనాడు, ఒంగోలు

కనులపండువగా శ్రీగిరి ప్రదక్షిణ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో శనివారం నిర్వహించిన శ్రీగిరి ప్రదక్షిణ ఉత్సాహంగా సాగింది. ముందుగా గోపూజ నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో శ్రీవారిని కొలువుదీర్చి... మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా గిరి ప్రదక్షిణ చేపట్టారు. గోకులం కోలాట భజన మండలి సభ్యుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలకు తిరుమల నుంచి తెచ్చిన శ్రీవారి పుస్తక ప్రసాదం, కంకణం అందజేశారు. కార్యక్రమాలను శ్రీగిరి ప్రదక్షిణ కమిటీ ప్రతినిధులు జంధ్యం రాధారమణ గుప్తా, ఓలేటి కృష్ణారావు, రామానాయుడు, బ్రహ్మయ్య, శ్రీదేవి, లక్ష్మి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

గూడు శివారు... గుండె ఉసూరు!

- వైకాపా పాపాలు గృహ యోగానికి శాపాలు
- కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా అనాసక్తి

గత వైకాపా ప్రభుత్వం పేదలకు ఊరికి దూరంగా ప్రభుత్వ, ప్రైవేటు భూములు, వాగులు, వంకలు, శ్మశాన స్థలాలను సేకరించి ఇంటి పట్టాలిచ్చింది. తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు తదితర మౌలిక వసతుల ఏర్పాటులోనూ నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా ఇళ్లు మంజూరు చేసి అయిదేళ్లు కావస్తున్నా మూడో వంతు లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. గత ప్రభుత్వ పాపం పేదల గృహాలకు శాపంగా మారడంతో పక్కా గృహాల నిర్మాణపనులు ముందుకు సాగడంలేదు.

–న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

మార్కాపురం మండలం ఇడుపూరులో అసంపూర్తిగా గృహనిర్మాణాలు

అదనపు సాయం అందిస్తున్నా...

పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణంపై మరింత దృష్టిసారించింది. ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 కింద నూతనంగా కేటాయించనున్న ఇళ్ల నిర్మాణాల మంజూరుకు సర్వే చేయించింది. మరో పక్క గత ప్రభుత్వ హయాంలో వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రోత్సహిస్తోంది. ఇందుకు సకాలంలో బిల్లులు విడుదల చేస్తూ ఆసరాగా నిలుస్తోంది. ఒక్కో ఇంటికి గత ప్రభుత్వ హయాంలో రూ.1.80 లక్షల చొప్పున ఇవ్వగా, తాజాగా కూటమి ప్రభుత్వం అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు; ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అందిస్తోంది. చెంచులకు ప్రస్తుతం రూ.2.39 లక్షలు ఉండగా; మరో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. ఇళ్ల నిర్మాణ దశల ఆధారంగా నిధులు కూడా ఇప్పటికే లబ్ధిదారుల ఖాతాలకు జమయ్యాయి. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నా గత ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్లు నివాస యోగ్యం కాదన్న ఉద్దేశంతో అదనపు పెట్టుబడి పెట్టి ఇళ్లు కట్టుకునేందుకు లబ్ధిదారులు అనాసక్తి చూపుతున్నారు.

వచ్చేనెలలో గృహ ప్రవేశాలు...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే మూడుసార్లు సామూహిక గృహ ప్రవేశాలు వాయిదా పడ్డాయి. తాజాగా శ్రావణ మాసం పురస్కరించుకుని వచ్చే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రకటించింది. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల వారీగా లక్ష్యాలను కేటాయించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,839 పక్కా గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా; గతేడాది జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 4,793 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. మరో 1,149 గృహాలు చివరి దశలో ఉన్నాయి. మరో నెల రోజుల్లో వివిధ దశల్లో ఉన్న 2,897 గృహాలు పూర్తి కావడం గగనంగా మారింది. ఏడాది కాలంలో మార్కాపురంలో అత్యధికంగా 1,885, కొండపి నియోజకవర్గంలో 213 పక్కాగృహాలు పూర్తయ్యాయి. మండల స్థాయిలో ఎంపీడీవోలు, గృహనిర్మాణశాఖ ఏఈల మధ్య సమన్వయం లేకపోవడం; లబ్ధిదారులకు అవగాహన కల్పించకపోవడంతో గృహ నిర్మాణ పనుల్లో పురోగతి మందగించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నియోజకవర్గాల వారీగా కేటాయించిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు

నియోజకవర్గం	లక్ష్యం	పూర్తి
దర్శి	1,170	614
కనిగిరి	874	457
గిద్దలూరు	1,366	469
మార్కాపురం	1,950	1,885
యర్రగొండపాలెం	1,330	577
కొండపి	745	213
ఒంగోలు	627	291
సంతనూతలపాడు	777	287

గ్యాస్ నిక్షేపాలకు పరీక్షలు... అడ్డుకున్న కర్షకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెట్రోలు, గ్యాస్ నిక్షేపాల పేరుతో ఒంగోలు మండలం చెరువుకొమ్ము పాలెం, వెంగముక్కపాలెం, యరజర్ల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో డ్రిల్లింగ్ చేసేందుకు శనివారం కొందరు వ్యక్తులు వచ్చారు. అవసరమైన విస్తీర్ణంలో ముందుగా జెండాలు పాతి... డ్రిల్లింగ్ యంత్రాలు, ట్రాక్టర్లను తరలించారు. విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల రైతులు అక్కడకు చేరుకుని వారిని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే పరిశీలనకు వచ్చినట్లు వారు చెప్పగా... తమకు కనీస సమాచారం ఇవ్వకుండా తమ పంట భూముల్లో గుంతలు తీసి నష్టం వాటిల్లితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఏ అధికారులు అనుమతులు ఇచ్చారో చెప్పాలని పనులు అడ్డుకున్నారు. రైతులకు తెలియకుండా భూముల్లో ప్రవేశిస్తే అడ్డుకుంటామని యరజర్ల ఎంపీటీసీ సభ్యుడు, తెదేపా మండల అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు హెచ్చరించారు. విషయాన్ని ఆర్డీవో లక్ష్మీప్రసన్న దృష్టికి తీసుకువెళ్లగా, గ్యాస్, పెట్రోలు పరీక్షల పేరిట ఎవరికీ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు.

డ్రిల్లింగ్ చేసేందుకు వచ్చిన సిబ్బందిని ప్రశ్నిస్తున్న రైతులు

1,735 బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శనివారం 1,735 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,908 బేళ్లు రాగా 1,048, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,070 బేళ్లు రాగా 687 బేళ్లు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.150 చొప్పున పలికింది.

తక్షణ ప్రవేశాలకు ఖరారుకాని తేదీలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో తక్షణ ప్రవేశాలకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీలు తెలిపారు. ఈనెల 14, 15వ తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, వివరాలు http:///admission.tirumala.org లో త్వరలో పొందుపరుస్తామన్నారు.

కొత్త కార్డులు... కొంగొత్త ఆశలు!

బియ్యం కార్డు నిత్యావసర సరకులకే కాదు...ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమ పథకం అందాలన్నా తప్పనిసరి. లేకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు దూరం కావాల్సిందే. అంతటి ప్రాధాన్యం గల రేషన్ కార్డుల జారీతో పాటు మార్పులు, చేర్పులకు సంబంధించి వైకాపా ప్రభుత్వం దృష్టిసారించకపోవడంతో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇవ్వనున్న బియ్యం కార్డులకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల విభజన, మృతుల పేర్లు తొలగించడం, చిరునామా మార్పులు, కొత్త సభ్యుల చేర్పులకు మే 7వ తేదీ నుంచి అవకాశం కల్పించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రక్రియ ప్రారంభం కావడంతో గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటున్నారు.

–న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

- పేర్ల చేర్పులు, మార్పుల ప్రక్రియ షురూ

82,889 దరఖాస్తుల స్వీకరణ...

జిల్లాలోని 719 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల నిమిత్తం ఇప్పటివరకు 82,889 దరఖాస్తులొచ్చాయి. అందులో 52,179 అనుమతించగా; మరో 11,137 తిరస్కరించారు. మిగతావి పరిశీలనలో ఉన్నాయి. సచివాలయాల వారీగా స్వీకరిస్తున్న రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేశారు. కార్డు మంజూరు, విభజన సభ్యులను చేర్చేందుకు, మృతుల పేర్లు తొలగించడానికి, సరెండర్ చేసేందుకు 21 రోజుల వ్యవధిని నిర్ణయించారు. చిరునామా మార్పులు, పేర్లు సరిచేసుకునేందుకు ఏడు రోజుల వ్యవధి కేటాయించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులు ఇస్తున్న వారి వివరాలు ఆన్‌లైన్ నుంచి సిబ్బంది లాగిన్‌కు వచ్చిన వెంటనే ఈకేవైసీ పూర్తిచేస్తున్నారు. త్వరితగతిన కార్డులు మంజూరు చేసేందుకు మార్గం సుగమం కానుంది.

కొత్తపట్నం గ్రామ సచివాలయంలో దరఖాస్తుల స్వీకరణపై ఆరా తీస్తున్న డీఎస్వో పద్మశ్రీ

జిల్లాలో రేషన్ కార్డుల మంజూరుకు వచ్చిన దరఖాస్తులు

చిరునామా మార్పు	2,498
ఆధార్ నవీకరణ	1,105
సభ్యుల చేర్పులు	59,795
సభ్యుల తొలగింపు	1,481
కొత్త కార్డులు	9,483
కార్డు సరెండర్	41
కార్డు విభజన	8,157

నిరంతర ప్రక్రియ...

మనమిత్ర (వాట్సప్ గవర్నెన్స్)లోనూ రేషన్ కార్డులకు దరఖాస్తు సేవలందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ప్రకటించింది. వాట్సప్ నంబరు: 95523 00009లో బియ్యం కార్డు సరెండర్, చేర్పులు, తొలగింపులు, తప్పులు సరిచేయడం, నూతన కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త రేషన్‌కార్డులు, చేర్పులు, మార్పులకు చివరి తేదీ అనేది లేదు. దీంతో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. వివాహ ధ్రువీకరణపత్రం, పెళ్లి ఫొటో కూడా అవసరం లేదు. అర్హులైతే 21 రోజుల్లో రేషన్‌కార్డు మంజూరు చేయనున్నారు.

వాట్సప్ నుంచే ఆస్తిపన్ను చెల్లింపులు

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ, నగరపంచాయతీల్లో స్మార్ట్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తోంది. పంచాయతీల్లో వివిధ సేవలకు సంబంధించిన లింక్‌ను వాట్సప్ మనమిత్ర సేవలకు అనుసంధానిస్తోంది. తద్వారా ఇకపై గ్రామ, నగర పంచాయతీస్థాయిలో ఆస్తి పన్నులు, తాగునీటి కుళాయి కనెక్షన్ల రుసుములు, వివిధ రకాల వ్యాపార లైసెన్సుల ఫీజులు చెల్లించే అవకాశం కల్పిస్తోంది. తద్వారా సేవలు సులభ తరం కావడంతోపాటు పారదర్శకత కానున్నాయి. ప్రభుత్వానికి సైతం ఆదాయం పెరగనుంది. గత వారం రోజులుగా సచివాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు వారి చరవాణుల్లో సిబ్బంది మనమిత్ర యాప్‌ను ఇన్‌స్టాల్ చేయిస్తున్నారు. ఆస్తిపనులు, నీటి కుళాయి రుసుం ఎలా చెల్లించాలో అవగాహన కల్పిస్తున్నారు. సచివాలయాల సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశించడంతో కొంత మంది సిబ్బంది అదేపనిలో నిమగ్నమయ్యారు. గతంలో లక్ష్యాలు 70 నుంచి 80 శాతం వరకే చేరుకునేవారమని, ఈ విధానంలో 90 శాతానికి పైగా లక్ష్యాలను చేరుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు.

రక్షణకు ఆమడ దూరం!

మడ అడవులు సముద్ర తీర ప్రాంతాన్ని కోతకు గురికాకుండా కాపాడుతాయి. జిల్లాలోని టంగుటూరు, సింగరాయకొండ మండలాల పరిధిలోని ముసి, పాలేరు వాగులు కలిసే సముద్ర తీరంలో ఇవి విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం ఆక్వా సాగుతో వీటికి ముప్పు వాటిల్లింది. చెరువులకు అడ్డొస్తున్నాయని ఇష్టారీతిన కొందరు నరికేస్తున్నారు. తీరానికి రక్షణగా నిలిచే ఈ చెట్లు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల పూర్తిగా తొలగించారు. దీనిపై ఒంగోలు అటవీశాఖ అధికారి బి.నరసింహారావు మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.–న్యూస్‌టుడే, టంగుటూరు

సగిలేరు.. కాలుష్యంలో నీకు సరిలేరు!

ప్లాస్టిక్ వ్యర్థాలతో అధ్వానంగా కనిపిస్తోంది గిద్దలూరు పట్టణంలోని సగిలేరు కాలువ. ఆరు నెలల కిందట పురపాలక సంఘం అధికారులు గుత్తేదారుడితో పూడికతీత పనులు చేపట్టినా ప్రస్తుతం ఇలా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. కాలువలో వ్యర్థాలు వేయకుండా స్థానికులకు అధికారులు అవగాహన కల్పించాల్సి ఉండగా, స్థానికులు సైతం ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఔషధ దుకాణాల్లో మత్తు పదార్థాలు!

- విక్రయాలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ

న్యూస్‌టుడే, మార్కాపురం

జిల్లాలోని కొన్ని ఔషధ దుకాణాల్లో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు విక్రయాలు సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. వైద్యుల చీటీలు లేకుండా నిషేధిత, వాడకూడని మందులను అమ్ముతున్నారు. మార్కాపురంలోని ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం పరిధిలో పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి, కనిగిరి నియోజకవర్గాల్లో అనుమతులున్న ఔషధ దుకాణాలు 477 ఉండగా అనధికారికంగా మరో 500 వరకు ఉంటాయన్నది అంచనా. మార్కాపురం ప్రాంతంలో యువత ఎక్కువగా ఔషధ దుకాణాల్లో లభించే మత్తు మందులతోపాటు వైట్‌నర్ కొనుగోలు చేసి వాడుతున్నట్లు ఇటీవల పోలీసుల తనిఖీల్లో వెలుగుచూసింది. ఆరు నెలల కిందట కంభం పట్టణంలోని ఓ ఔషధ దుకాణంలో గంజాయి మాత్రలు విక్రయాలు జరుగుతున్నట్లు తెలుసుకున్న పోలీసు అధికారులు తనిఖీ చేసి దుకాణాన్ని సీజ్ చేశారు. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మారుమూల మండలాల్లోని అధిక శాతం ఔషధ దుకాణాల్లో మత్తు పదార్థాలు, గర్భవిచ్ఛిత్తి, వయాగ్రా మాత్రలను అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిఘా కొరవడింది.



మార్కాపురంలోని ఓ ఔషధ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఔషధ నియంత్రణ, విజిలెన్స్ అధికారులు

కఠిన చర్యలు తీసుకుంటాం

ఔషధ దుకాణదారులు నిషేధిత, మత్తు, ఇతర ప్రమాదకర మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. కొన్ని రకాల మందులను వైద్యుల సూచనల మేరకు మాత్రమే వినియోగించాలి. అటువంటివాటిని వైద్యులు ఇచ్చిన పత్రం ఉంటేనే విక్రయించాలని దుకాణదారులకు సూచించాం. అనుమతులు లేకుండా మందుల విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు.

– డాక్టర్ ఉషారాణి, ఔషధ నియంత్రణ అధికారిణి, మార్కాపురం

(c) eenadu

పథకాల వల.. అంగన్‌వాడీలకు ఎర

• కనిగిరిలో కార్యకర్తలకు ఆగంతకుల ఫోన్లు • వరుసగా వెలుగు చూస్తున్న ఘటనలతో ఆందోళన

తిరుపతి బాలాజీ పేరుతో అంగన్‌వాడీ కార్యకర్తకు ఫోన్ వచ్చింది ఈ నంబరు నుంచే

- 'నా పేరు ఉష. ఒంగోలు హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నా'నంటూ కనిగిరి పట్టణం గార్లపేట రోడ్డులోని ఓ అంగన్‌వాడీ కార్యకర్తకు ఫోన్ వచ్చింది. 'జననీ సురక్ష నగదు వేయాలి. మీ ఏరియాలోని గర్భిణులు, బాలింతల వివరాలు, వారి ఫోన్ నంబర్లు కావాల'ని అడిగింది. 'వారు అందంగా ఉంటారా, భార్యాభర్తలు కలిసే ఉంటారా..' అని ఆరా తీయడంతో అంగన్‌వాడీ కార్యకర్తకు అనుమానం వచ్చి నిలదీయడంతో ఫోన్ కట్ చేసి స్విచాఫ్ చేసింది.
- కనిగిరి మున్సిపాలిటీ చింతలపాలెం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, గడ్డమీదపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలకు సైతం ఇదే తరహాలో... తిరుపతి బాలాజీ అనే వ్యక్తి పేరిట ఫోన్లు వచ్చాయి. గర్భిణులు, బాలింతల వ్యక్తిగత వివరాలు అడగడంపై ఆయా కార్యకర్తలు ప్రశ్నించడంతో ఫోన్ కట్ చేశాడు.
- వెలిగండ్ల, పామూరు, సీఎస్ పురం, హనుమంతునిపాడు, పీసీపల్లి మండలాలకు చెందిన మరో పది మందికి పైగా అంగన్‌వాడీలకు సైతం ఇలానే ఫోన్‌లు వచ్చాయి. అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు... కొందరి వద్ద డబ్బులు డిమాండ్ చేశారు. నిలదీయడంతో ఫోన్ ఆపేశారు.

న్యూస్‌టుడే - కనిగిరి

ఈ ఫోన్ కాల్‌లన్నీ శనివారం ఒక్కరోజే రావడం గమనార్హం. గతంలోనూ ఇదే తరహా మోసాలకు ప్రయత్నించడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు అప్రమత్తమై ఎదురు ప్రశ్నించడంతో ఆగంతుకుల ఆటలు సాగలేదు. తరచూ ఇదే పరిస్థితి తలెత్తుతున్నందున పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి సారించి మోసగాళ్లకు ముకుతాడు వేయాల్సిన అవసరం ఉంది.

■ **ఇదే తొలిసారి కాదు... :** వారం రోజుల క్రితం కూడా... కార్మికశాఖ అధికారి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పేరిట కనిగిరిలోని కొందరు హోటల్ యజమానులు, దుకాణదారులకు ఫోన్ చేశారు. లైసెన్స్ లేదని, నిల్వ మాంసం, ఆహారం వినియోగిస్తున్నారని బెదిరించి రూ.2 లక్షల వరకు కాజేశారు. ఈ వ్యవహారంలో... అవతలి వ్యక్తి ఎవరన్నది తెలియకుండానే బాధితులు ఫోన్‌పే చేయడం గమనార్హం. తరువాత మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. అప్పటికే ఆగంతుకుడు ఫోన్ ఆపేశాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగళూరు అశోక్‌నగర్ స్టేషన్ ఎస్సై నంటూ వాట్సాప్ వీడియో కాల్ చేసి... మీ పేరిట కేసులు నమోదయ్యాయంటూ విశ్రాంత ఎంఈవో నుంచి ఏకంగా రూ.36 లక్షలు కాజేశాడు. అదే రీతిలో మార్చిలో ఓ ఉపాధ్యాయుడికి ఫోన్ చేసి... మీకు వివాహేతర సంబంధం ఉంది, అశ్లీల చిత్రాలు పోస్టు చేస్తున్నట్లు కేసు నమోదైందని బెదిరించి రూ.లక్ష లాగేశాడు. తాజాగా అంగన్‌వాడీల ఉదంతం చోటుచేసుకుంది.

అప్రమత్తతే ఆయుధం

జిల్లా వరకు కనిగిరిలోనే ఈ తరహా మోసాలు ఎక్కువగా వెలుగు చూస్తుండడం గమనార్హం. బాగా తెలిసిన వారే పక్కా సమాచారంతో మోసాలకు పాల్పడుతున్నారన్న అనుమానాలూ స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. ఏ నంబర్ల నుంచి ఫోన్ వచ్చిందన్న సమాచారంతో బాధితులు ఫిర్యాదు చేస్తున్నా... నిందితుల గుట్టు తెలియడం లేదు. రికవరీ సైతం ఉండడం లేదు. ఈ విషయమై సీఐ షేక్ ఖాజావలి మాట్లాడుతూ... అందిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సైతం అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు వ్యక్తిగత వివరాలు, ఓటీపీ వంటివి అడవన్న విషయం గమనించాలని సూచించారు.

తల్లిదండ్రుల్లేని ముగ్గురు విద్యార్థుల దత్తత

• యర్రగొండపాలెం

ఎంపీడీవో శ్రీనివాసులు ఆదర్శం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీ-4 కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం ఎంపీడీవో శ్రీనివాసులు... తల్లిదండ్రులు లేని ముగ్గురు విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఈ నెల 10న నిర్వహించిన మెగా 'పేరెంట్, టీచర్స్' సమావేశంలో... స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థులు పి.సురక్షిత, డి.సైదులు, ఆరో తరగతి విద్యార్థి పి.శివాజీ గురించి తెలుసుకున్నారు. తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి, పేదరికం కారణంగా వారు పడుతున్న అవస్థలు తెలుసుకుని దత్తత తీసుకున్నారు. వారి అవసరాలు, ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను పలువురు అభినందించారు. విద్యార్థిని సురక్షిత స్వగ్రామం పుల్లలచెరువు మండలం కొమరోలు కాగా... శివాజీది వై.పాలెం, సైదులుది దాచవరమదుగు గ్రామం.

దత్తత తీసుకున్న విద్యార్థులతో ఎంపీడీవో శ్రీనివాసులు

దారికి అడ్డం.. ప్రమాదాలు తథ్యం

నిత్యం రద్దీగా ఉండే పదహారో నంబరు జాతీయ రహదారిపై వాహనాల వేగం నియంత్రించేందుకు ఏర్పాటు చేస్తున్న బారికేడ్ల నిర్వహణ సరిగా లేదు. బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించిన మద్దిపాడు మండలంలోని కొష్టాలు కూడలి, గ్రోత్‌సెంటర్, వెల్లంపల్లి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసినవి దారికి అడ్డంగా పడి ఉన్నాయి. వల్లూరు వద్ద రోడ్డుపైనే ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డుదీ ఇదే పరిస్థితి. రాత్రి వేళ దగ్గరగా వచ్చే వరకు అవి కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - ఈనాడు, ఒంగోలు

కొష్టాలు కూడలిలో పరిస్థితి ఇది

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఒంగోలు నెక్ మండలంలో ... ధర (100 గుడ్లు) రూ. 515 ...

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 105, రిటైల్ లైవ్ - 127, చికెన్ విత్ స్కిన్ - 184, చికెన్ స్కిన్‌లెస్- 210

బండ లాగుతున్న కోడెలు

సత్తా చాటిన గిత్తలు

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బాదినేనిపల్లెలో నిర్వహిస్తున్న శ్రీ రెడ్డి కాశిం స్వామి పీర్ల ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగాయి. వివిధ ప్రాంతాలకు చెందిన ఎడ్ల యజమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన అత్తోటి శిరీష, శివకృష్ణ... కోడెలు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచాయి. కడప జిల్లా బాలాయపల్లెకు చెందిన షేక్ మహమున్న, విష్ణువర్ధన్ రెడ్డి ఎడ్ల జత... ద్వితీయ; నంద్యాల జిల్లా పెద్ద కొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి కోడెలు... తృతీయ స్థానం సాధించాయి. విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేల నగదు బహుమతులు అందజేశారు.

నిరసన తెలుపుతున్న ఇంజినీరింగ్ విభాగం కార్మికులు

వేతన పెంపు అమలుకు డిమాండు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఆదివారం నుంచి చేపడుతున్న సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ నగర కార్యదర్శి పి.మహేష్, కె.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కార్మికులు విధులు బహిష్కరించాలని నిర్ణయించారన్నారు. వేతనాల పెంపునకు గతంలో సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చినా ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేనందున సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.నరసింహం, విజయమ్మ, వెంకట్రావు, జానయ్య, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ

దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సౌత్ ఇండియా ఈపీఎఫ్ పెన్షనర్ల సంఘం సంయుక్త కార్యదర్శి ఎల్.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఒంగోలు హైదరీ క్లబ్ ఆవరణలో శనివారం నిర్వహించిన ఏపీ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, ఉద్యోగుల సంక్షేమ సంఘ సమావేశంలో మాట్లాడారు. 2010 పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు... ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జీవో 27 ప్రకారం ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సంఘం నాయకులు కె.ఈశ్వర్, పి.కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, ఫిరోజ్, ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: పిల్లలకు నాణ్యమైన విద్య అందజేస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయ లోకంపై ఉందని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రసాద్ తెలిపారు. చీమకుర్తిలో శనివారం నిర్వహించిన యూటీఎఫ్ విద్యా సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కొద్దిపాటి మార్పులతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందే తప్ప... మౌలిక మార్పులు తీసుకొచ్చే దిశగా చర్యలు లేవని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెరిగేందుకు తల్లికి వందనం ఉపయోగ పడలేదన్నారు. అన్ని రకాల యాప్‌లను ఒకే దాంట్లో చూపినందున ఉపాధ్యాయులపై బోధనేతర భారం తగ్గలేదన్నారు. 11వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీల కారణంగా జీతాల సమస్య తలెత్తకుండా వెంటనే పొజిషన్ ఐడీలు, క్యాడర్ స్ట్రెంత్ వివరాలు తెప్పించాలన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్‌హై, డి.వీరాంజనేయులు, గౌరవాధ్యక్షుడు ఎస్.రవి, సహాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, డాక్టర్ బి.జవహర్, ఎన్.వెంకటేశ్వరరావు, పి.బాలవెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, జీవీ శేషయ్య తదితరులు మాట్లాడారు. షేక్ అక్బర్ అధ్యక్షత వహించగా... సీనియర్ నాయకుడు షేక్ బాషు జెండా ఎగురవేశారు. చలువాది శ్రీనివాసరావు, పర్వతం వెంకటేశ్వర్లు, జి..వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరించారు.

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఒంగోలు - కర్నూలు రోడ్డులోని ఎర్రవాగు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపూడి మండలం శివరాయునిపేటకు చెందిన మొయిడి నెహేమియా (29) పని నిమిత్తం పొదిలి వచ్చారు. ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తుండగా... ఒంగోలు నుంచి మార్కాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఏఎస్సై సత్యనారాయణ అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బేల్దారీ మేస్త్రీగా పనిచేస్తున్న నెహేమియాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ అదుపు తప్పి మహిళా కూలీ మృతి

అంజమ్మ (పాత చిత్రం)

పామూరు, న్యూస్‌టుడే: ఇసుక ట్రాక్టర్ అదుతప్పిన ప్రమాదంలో ఓ మహిళా కూలి దుర్మరణం పాలయ్యారు. పామూరు మండలం తిరగలదిన్నెలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై కిషోర్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంభంపాడుకు చెందిన మేకల అంజమ్మ (49)... ట్రాక్టర్‌లో ఇసుక లోడ్ చేసే పనికి వెళ్లారు. ఆ క్రమంలోనే గోపాలపురానికి లోడు తీసుకువెళ్తున్న ట్రాక్టర్... తిరగలదిన్నె వద్ద 565 జాతీయ రహదారిపైకి వచ్చే క్రమంలో అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలోకి దూసుకుపోయింది. ఇంజిన్ వెనుకభాగంలో కూర్చున్న అంజమ్మ కిందపడిపోగా... వెనుక ట్రాలీ టైరు ఆమె మీదుగా వెళ్లడంతో ఘటనా స్థలంలో ప్రాణాలు కోల్పోయారు. ఆమె భర్త మాల్యాద్రి అనారోగ్యంతో కొన్నాళ్ల క్రితం మృతి చెందారు. అప్పటి నుంచి ఎవరి పైనా ఆధారపడకుండా కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. ఇలా మృత్యువాత పడడంతో స్థానికంగా విషాదం నెలకొంది. ఆమెకు ఓ కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ బేల్దారీ మేస్త్రి ... ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ బేల్దారీ మేస్త్రి మృతి చెందారు. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... దర్శి మండలం రాజంపల్లికి చెందిన ఎనమాల ఏసుబాబు (51)... బేల్దారు పనులు చేస్తూ తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో స్థిరపడ్డారు. భవన నిర్మాణాల గుత్తేదారుగానూ పనులు చేసేవారు. ఈ క్రమంలో కుటుంబ అవసరాల నిమిత్తం రూ.15 లక్షల వరకు అప్పులు చేశారు. అవి తీరే మార్గం కనిపించక మనస్తాపం చెంది ఈ నెల 9న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికులు గుర్తించి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా... చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన భార్య నర్సవ్వ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్
సర్వే నెంబర్ 299, హనుమంతునిపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము
ఫోన్: 91-40-23305193/94/95 / E-mail: info@midwest.in
మెస్సర్స్ మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్, 21.012 హెక్టార్లు విస్తీర్ణం, సర్వే నెంబర్ 299, హనుమంతునిపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము కంపెనీ వారు క్వార్ట్జ్ మైనింగ్ నిర్వహించుట కొరకు పర్యావరణ అనుమతులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావాల అంచనా సంస్థ (SEIAA), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి ద్వారా జారీ చేయబడినదని తెలియపరచడమైనది. ఆర్డర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ EC25B0108AP5332671N మరియు ఆర్డర్ నెం. SEIAA/AP/ MIN/EC/PR/05/2025/1500/265.20 & 265.14 తేది. 12.07.2025. ఈ ఆర్డర్ ప్రతిని పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి వెబ్ సైట్ www.parivesh.nic.in ద్వారా గాని, ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి వద్ద గాని పొందవచ్చును. ఇట్లు : సంస్థ యాజమాన్యం

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురాంతకం మండలం దువ్వలి గ్రామానికి చెందిన రమణారెడ్డి ఉద్యోగాన్వేషణలో భాగంగా హైదరాబాద్ వచ్చి ఎస్సార్‌నగర్‌లో ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న ఆయనకు వినయ్‌కుమార్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఆయన చైతన్యకుమార్ అనే వ్యక్తిని రమణారెడ్డికి పరిచయం చేశాడు. అతడు పెద్ద సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3.30 లక్షలు తీసుకున్నాడు. అనంతరం ఫోన్‌కు స్పందించకుండా తప్పించుకు తిరుగుతుండడంతో రమణారెడ్డికి అనుమానం వచ్చి... నేరుగా కలిసి నిలదీశారు. తీసుకున్న డబ్బు ఇవ్వకపోగా తిరిగి బెదిరించడంతో బాధితుడు ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రాయచోటి: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను అన్నమయ్య జిల్లా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి ఆ వివరాలు వెల్లడించారు. రాజంపేట మార్గంలోని ఓదివీడు క్రాస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న రంగనాథం కిరణ్ (29) అనే వ్యక్తిని పోలీసులు విచారించారు. వీరబల్లి, చిట్వేలి, రైల్వేకోడూరులలోని ఆరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు తేలింది. ప్రకాశంతో పాటు రాష్ట్రంలోని పది జిల్లాల్లో 54 చోరీ కేసులు నమోదైనట్లు గుర్తించారు. రూ.10.75 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.75 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన నిందితుడు...తిరుపతి జిల్లా గూడూరు గాంధీనగర్‌లోని ఓ బేకరీలో పని చేస్తూ అక్కడే నివాసముంటున్నట్లు ఏఎస్పీ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వరైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

EENADU Classifieds

AGRI BUSINESS

వరిప్రదర్శన క్షేత్రము. ఆసక్తి గల రైతులకు ఇంప్రూవుడు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులును తట్టుకోగలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నంద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

EDUCATION

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్. డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్ర॥ ప్రకాశం అకాడమీ, ఒంగోలు. 70936 21555.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షల నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY ద్వారా 2.67 లక్షలు సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 79976 53999

REAL ESTATE

గుంటూరు నగరంలోని IIIrd ఫేస్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్డు దగ్గరలో పుష్కలమైన మంచినీటిని గుంటూరు నగరవాసులకు అందిస్తున్న అతి మెరకైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్ అపార్ట్‌మెంట్లకు, విల్లాస్ కొరకు శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ చంద్రమౌళీనగర్ 7/2 N.T.R స్టేడియం దగ్గర, గుంటూరు. ✆ 98490 38672, 81869 46260.

FARM LANDS (ఎర్రచందనం, మహాగని మొక్కలు) గది కేవలం: 20,000/- మాత్రమే. ఒంగోలు బస్టాండు నుండి కేవలం 10 కిలోమీటర్లు మరియు NH-16కి 3కిలో మీటర్లు దూరం మాత్రమే. 21 గదులు, 31 గదులు Farm Land ప్లాట్లు కలవు. 89770 20021, 96590 20999.

RRR **కన్స్ట్రక్షన్** & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్. 73823 96677.

గుంటూరు సిటీలో జనచైతన్య ఉడా అప్రూవల్ ప్లాట్స్ & అదర్ ఉడా అప్రూవల్ ప్లాట్స్ గుంటూరు సిటీ లిమిట్స్‌లో అమ్ముదలసిన/ కొనదలసిన ప్లాట్స్ ✆: 99121 98906/ 85001 53383.

EENADU THE CLASSIFIEDS WAY
అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

AP **రాజధాని** అమరావతి ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, అనంతవరం కమర్షియల్ గజం 10,000/-, అమరావతిలో గజం 7000/- మంగళగిరిలో గజం 15000/- Ph: 96035 30555.

అతి తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్, ఇల్లు, అపార్ట్‌మెంట్స్ అన్ని సదుపాయాలతో (రోడ్లు, కరెంట్, వాటర్ ప్లాంటేషన్స్) వెంటనే సంప్రదించగలరు. 80950 87431.

FLAT FOR SALE

Guntur Gated Community 500sft 1 Bed room, E/F full cupboard, 10 yrs old, Clear Title by owner, No Mediaters. No Need to Invest single Rupee Tenants present getting rental price 18.75L. whatsap only ✆ 9885124292.

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

3BHK **డీలక్స్** ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. East & West ఫేసింగ్ ఒంగోలు, మంగమూరు మెయిన్‌రోడ్ ఆనుకొని అంజనేయస్వామి గుడి (మర్రిచెట్టు) ప్రక్కన. 93462 95333, 76748 50657.

ఒంగోలు నగరం నడిబొడ్డున భాగ్యనగర్, 2వ వీధిలో ఇందిర హోమ్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్ (Flat No: 302) అమ్మబడును. ✆ 90008 90966.

ఒంగోలు టౌన్ రాజీవ్‌నగర్ మెయిన్ రోడ్ వినాయక ట్విన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Contact: 96422 98995.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

మార్కాపురం సెంటర్లో పొందు రంగస్వామి గుడి వీధి, నెహ్రూ బజార్‌లో 90గజాల్లో 3 అంతస్తుల భవనం అమ్మబడును. సంప్ర ✆ 95423 84192, 83743 22624.

ఒంగోలు, నిర్మల్‌నగర్ నారాయణ పబ్లిక్ స్కూలు దగ్గర 31.5 గదులు ఉత్తర ముఖము, 49 అడుగులు పడమర వెడల్పు, 46 అడుగుల ఇల్లు అమ్మబడును. Ph: 99490 54556.

LAND FOR SALE

కంపెనీస్, గోడౌన్స్, ఇతర వ్యాపారములు చేయుటకు, పామూర్చు, చల్లపల్లి NH-216 రోడ్ నందు పామూర్చుకి 4 Km దూరములో తూర్పు ఫేస్ డ్రైన్ కాలువకు ఆనుకొని 7 ఎకరాలు ప్రైవేటు ల్యాండ్ అమ్మబడును. 11 KVA పవర్ లైన్ సౌకర్యము వున్నది. కావలసిన వారు Call చేయవచ్చు. ✆ 85559 86137, 99498 29921.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

ప్రకాశం జిల్లా, ముండ్లమూరు (మం) వేములగ్రామం, మాగాణి వ్యవసాయ భూమి (NSP) 61/2, 60/1-3.35ఎ ₹. 20ల/ఎ ఖాతా 2184 మరియు 145/3, EX 1.82, ₹ 15.5ల/ఎ అమ్మకం కలదు. 80081 23851.

PLOT FOR SALE

కనిగిరి ఉపాధ్యాయకాలనీ డిగ్రీ కాలేజ్ దగ్గర పామర్రు రోడ్‌లో దక్షిణం ఫేస్ 25 అంకణాలు 34x53 కొలతలుతో ప్లాట్ నెం: 30 అమ్మకం. ✆ 99893 39777.

ఒంగోలు అన్నవరప్పాడు గ్రామంలో FCI వెనుక ఎడమవైపున (33 గదులు) 265 చ॥గ॥ల స్థలం అమ్మకం. ✆ 80082 24578.

ఒంగోలు సౌత్ బైపాస్ ఫేస్ - ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన నేషనల్ హైవే ఆనుకొని పడమర ఫేసింగ్ ఓపెన్ ప్లాటు 70 గదులు 587 చ॥గ అమ్మబడును. ✆ 90306 13516.

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో మంగమూరురోడ్డు, హైదరాబాద్ స్కూల్ దగ్గరలో 59 1/2 గదుల స్థలం అమ్మబడును. గది కేవలం 30వేలు మాత్రమే. సంప్ర॥ సెల్: 94940 96261.

ఒంగోలు టౌన్ అన్నవరప్పాడు BC ఎంప్లాయిస్ కాలనీ ప్లాటు నెం : 99, పెళ్ళూరు ప్రగతి ప్లాట్ నెం : 9, 92, 103, 127 మరియు మాధవ నగర్ ప్లాట్ నెం : 104 అమ్మబడును. Cell No: 70361 00568.

ఒంగోలు నందు దారావారి తోటలో ట్రంకు రోడ్డుకు దగ్గరగా ఉత్తర, పడమర దిక్కున రోడ్డు గల 40 గదులు స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 98859 68647.

AGRICULTURE LANDS

ఒంగోలుకు దగ్గరలోని వల్లూరు గ్రామంలోగల 3 ఎకరముల అగ్రికల్చరల్ భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 8309252410.

TO LET

ఒంగోలు, కొండయ్య బంకులైన్, యూనివర్సల్ బ్యాగ్ షాపు ఎదురు 2nd ఫ్లోర్, డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. (లిఫ్ట్ సౌకర్యం కలదు.) బ్రాహ్మణులు/ వైశ్యులు. 91823 47505.

COMMERCIAL

దర్శి, కురిచేడురోడ్ చెట్టు క్రింద బడిఎదురుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ క్రింద గ్రౌండ్ ఫ్లోర్ 3500 S.F.T. హాస్పిటల్‌కి ఆఫీసులకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. ✆ 98489 85007.

JOBS

Wanted M/F Hostel Wardens & Maths JL's to work in Sri Medha College, Vijayawada. Age: 27-40. Pay upto 13K+Accomodation. Qual: Any Degree. 92487 46004.

క్యారెట్‌లేన్ జ్యువెలరీ స్టోర్ (తనిష్క్)లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : SE 15K to 18K+ ఇన్సెంటివ్స్. సంప్ర: సత్య గ్రూప్, ఒంగోలు. Cell: 92814 52802.

చీరాలలో 157 సం॥ విశ్వాసం కలిగిన కంపెనీతో కొత్త బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్లు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, VRS, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ Loan/ MF/ Tax Cons ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వారు. Age: 30-65 సం॥. ✆ 93916 41248, 89851 17531.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Exp. **నర్సులు/** ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

ఒంగోలు, మంగమ్మ కాలేజీ పక్కన క్యాన్సర్ హాస్పిటల్ ఎదురుగా గీత ఫిల్లింగ్ స్టేషన్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 14000+ రాత్రి భోజనం కలదు. సంప్ర: ✆ 84980 10783, 98487 58885.

ఒంగోలు ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు (18-35) సం॥లోపు. జీతం : 12,000. సెల్ : 90305 90855.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

మంగళపాలెం NH-16 పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం 12,000/- నుండి 14,000/- వరకు, 8 గం॥ డ్యూటీ. సంప్రదించగలరు. Cell: 98854 14786, 98854 97786.

ప్రముఖ ఆటోమొబైల్ టూవీలర్ రంగంలో అనుభవం కల్గిన సబ్ డీలర్లు మండలాల వారీగా కావలెను. (మద్దిపాడు, కురిచేడు, కుంట, బేస్తవారిపేట) సంప్ర॥ తిరుమల బజాజ్, ఒంగోలు. 95425 11999.

ఒంగోలు పట్టణంలోని ప్రముఖ లిమిటెడ్ ఫరమ్‌కు GST, TALLY, IncomeTax పనులలో అనుభవం కలిగిన అకౌంటెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆఫీసు కొరకు అనుభవం గల కారు డ్రైవర్స్ కావలెను. Cont: 70959 16669, 88972 77442.

WANTED JOB

Wanted Job: P. Rajesh. Age: 45. Qualification. B.Tech Civil Engineering. Cell No: 94931 85152, 90140 06648.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచేమ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

తాగునీటికి కటకట!

జేసీ అగ్రహారంలో మరమ్మతులకు గురైన మంచినీటి బోరు

వెల్లవారిపేట, న్యూస్‌టుడే : మండలంలోని జేసీ అగ్రహారంలో మంచినీటి బోరు మరమ్మతులకు గురికావడంతో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని స్థానిక జగనన్న కాలనీ సమీపంలో ఉన్న మంచినీటి బోరుకి సంబంధించిన మోటార్ గత 20 రోజుల కిందట మరమ్మతులకు గురికావడంతో పంచాయతీ అధికారులు దాన్ని బాగు చేయించే నిమిత్తం ఊడదీసి అలాగే వదిలేశారు. దీంతో గ్రామంలోని సుమారు 100 కుటుంబాల ప్రజలు గ్రామం నడిబొడ్డు వద్ద, గ్రామ సమీపంలోని జగనన్న కాలనీ తదితర ప్రాంతాల్లోని బోర్ల వద్దకు వెళ్లి సైకిళ్లు, ద్విచక్ర వాహనాలపై వెళ్లి ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కోసం నిత్యం పనులు మానుకుని దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఈ సమస్యపై అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా వారు నేటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదని వారు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన బోరును బాగు చేయించి తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.

ద్విచక్రవాహనంపై బిందెలతో నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

అన్న క్యాంటీన్ కోసం ఎదురుచూపులు

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతో పొదిలిలో అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అప్పటి తెదేపా పాలనలో పొదిలి పెద్దబస్టాండ్ కూడలిలో అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పునాదులు, పిల్లర్ల దశవరకు పనులు జరిగాయి. ఆ తరువాత రాష్ట్రంలో అధికారం మారడంతో ఆ నిర్మాణం మూలన పడింది. పొదిలిలో రోజువారీ కూలీలు, చిరు వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనులపై వచ్చేవారు సుమారు వెయ్యి మందికి పైగా ఉంటారు. పెద్ద బస్టాండ్ కూడలిలో అన్న క్యాంటీన్ ప్రారంభమైతే వీరందరికీ మేలు చేకూరే అవకాశం ఉంది. కొత్తగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.60 లక్షలతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశారు. నిధులు మంజూరు కాకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. భవన నిర్మాణం పూర్తయ్యేంత వరకు తాత్కాలిక భవనంలో నైనా క్యాంటీన్ మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పొదిలి పెద్దబస్టాండ్ కూడలిలో పిల్లర్ల దశలో నిలిచిపోయిన భవన నిర్మాణం

రాలని చినుకు.. రైతుకేదీ కునుకు

❖ ఎండుతున్న పంటలు

కంభం, న్యూస్‌టుడే : వరుణుడు ముఖం చాటేయడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మే నెలలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు నియోజకవర్గంలో పలు రకాల పైర్లు సాగు చేశారు. ఆరు మండలాల్లో ఎక్కువగా వేసవి పత్తి పంట సాగు చేశారు. సేద్యాలు, ఎరువులు, విత్తనాలు, కూలీలు, పురుగుమందులు తదితర ఖర్చులకు ఎకరానికి సుమారు రూ.50,000 వరకు ఖర్చు చేశారు. ప్రస్తుతం పంట గూడ, పూత దశలో ఉంది. ఈ పైరు రాచర్ల, కంభం, అర్ధవీడు, గిద్దలూరు, బేస్తవారపేట, కొమరోలు మండలాల్లో సుమారు 4 వేల ఎకరాల్లో సాగు చేశారు. దానితో పాటుగా నియోజకవర్గంలో ఆముదం, నువ్వులు, కొర్ర, చిక్కుడు, కూరగాయలు, మినుములు, టమాట, మొక్కజొన్న తదితర పంటలు సుమారు 20 వేల ఎకరాల్లో సాగులో ఉన్నాయి. వాటితో పాటుగా కొన్ని రకాల ఉద్యాన పంటలు సాగు చేశారు.

బెట్టకు వస్తున్న పత్తి పంట

రాచర్లలో..

రాచర్ల మండలం లోని జేపీ చెరువు, చిన్నగానిపల్లి, పోట్ల వీడు, ఆకవీడు తది తర గ్రామాల్లో సాగు చేసిన పత్తి పైరు బెట్టకు వచ్చింది. దాంతో గూడ, పూత రాలిపోతోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోయాయని ఆందోళన చెందుతున్నారు. కొన్ని బోర్లు ఎండిపోగా, మరికొన్నింటి నుంచి కొద్దిపాటిగా వస్తున్న జలంతో పొలం తడపటం కష్టంగా మారుతోందని చెబుతున్నారు. వర్షాలు కురవకపోతే తీవ్ర నష్టం వస్తుందని వాపోతున్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు వర్షం ఎంతో అవసరమని రాచర్ల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా తెలిపారు. పొలాలను సందర్శించి రైతులకు సూచనలు అందజేస్తున్నట్లు చెప్పారు.

వాన కోసం ఆశగా ఎదురు చూస్తున్నా..

నాలుగు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశా. వాటిల్లో రెండెకరాలు కౌలుకు తీసుకున్నా. ఇప్పటి వరకూ రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టా. బోర్ల నుంచి నీరు రావడం లేదు. పైరు బెట్టకు వచ్చి దెబ్బతింటోంది. వర్షాలు కురవకపోతే తీవ్రంగా నష్టపోతా. వాన కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నా. - పి.పోలిరెడ్డి, రైతు, జేపీ చెరువు, రాచర్ల

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి

పొదిలి, న్యూస్‌టుడే: స్థానిక ఆబ్కారీ సీఐ కార్యాలయాన్ని శనివారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం సందర్శించారు. స్టేషన్‌లోని దస్త్రాలను పరిశీలించి సర్కిల్ పరిధిలోని పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని అధికారులను సూచించారు. ఎమ్మార్పీ ధరలకన్నా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తలమళ్ల సచివాలయం ఆవరణలోని ప్రజలకు కేర్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పొదిలి సీఐ టి.అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న ఆయేషాబేగం

నినాదాలు చేస్తున్న ఇంజినీరింగ్ సిబ్బంది

డిమాండ్లను పరిష్కరించండి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం గిద్దలూరు పురపాలక ఇంజినీరింగ్ ఒప్పంద ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబరు 36 ప్రకారం వేతనాలు అందించాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, ఒప్పంద ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 62కు పెంచాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగయ్య, పుల్లయ్య, మౌలాలి, మస్తాన్ రెడ్డి, సీటు నాయకుడు ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

కవితల పోటీలకు ఆహ్వానం

ఒంగోలు అంజయ్యరోడ్డు: 'ఆత్మశక్తికి అసాధ్యమే లేదు' అనే అంశంపై వచన కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం.వి.ఎస్ శాస్త్రి ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చిన కవితల నుంచి ఒక కవులు తమ కవితలను జులై 31లోగా 9948409528 నంబరు పంపాలని నిర్వాహకులు కోరారు.

బిల్లు రద్దు చేయాలని డిమాండు

పొదిలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ బిల్లు 2025ను రద్దు చేయాలని పొదిలి తాలూకా పింఛనర్ల సంఘం అధ్యక్షులు ఎ.బాదుల్లా డిమాండ్ చేశారు. శనివారం పొదిలి పింఛనర్ల భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు వల్ల కొత్త పింఛన్లు, పాత పింఛన్ల మధ్య వ్యత్యాసం వస్తుందన్నారు. దీంతో పాత పింఛనర్లు నష్టపోతారన్నారు. బిల్లు రద్దుచేయాలని కోరుతూ ఆరు డిమాండ్లతో ఈనెల 15న ఒంగోలు కలెక్టరేట్ ముందు ధర్నా చేయనున్నట్లు చెప్పారు. ఈ ధర్నాకు జిల్లా వ్యాప్తంగా పింఛనర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు.

జలం... మాకు అమూల్యం!

పైపులైను లీకు వద్ద నీటిని తోడిపోసుకుంటున్న మహిళ చిత్రం పొదిలి ప్రకాశ్‌నగర్‌లోనిది. శనివారం ఉదయం తాగునీటిని సరఫరా చేశారు. మహిళలు కుళాయిల వద్ద బిందెలతో బారులుతీరారు. ప్రభుత్వ పాఠశాల వద్ద పైపులైను లీకైంది. నీరు వృథాగా పోకుండా స్థానికులు పైపు కింద గుంత తవ్వి ప్లాస్టిక్‌డబ్బా పెట్టుకొని అందులో పడిన నీటిని బుంగల్లో తోడి పోసుకుంటున్నారు. మా ప్రాంతానికి సాగర్ పదిరోజులకొకసారి వస్తుందని, ఎంతో విలువైన నీటిని వృథాపోకుండా ఇలా పట్టుకుంటున్నామని మహిళలు చెబుతున్నారు. అధికారులు మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పొదిలి

రహదారే మా అడ్డా

పట్టణంలో రోజు రోజుకు ఆవుల సంఖ్య పెరిగిపోతోంది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రధాన వీధులను అడ్డాగా చేసుకొని నిలబడటం, సేదదీరుతుండటంతో ఇబ్బందికరంగా మారుతోందని, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనచోదకులు, స్థానికులు వాపోతున్నారు. ఆవుల యజమానులకు నోటీసులు అందించామని, త్వరలో వాటిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నారాయణరావు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే,మార్కాపురం పట్టణం

గుంత... ప్రయాణ చింత

పట్టణంలోని పొదిలి-గిద్దలూరు మార్గంలో ఏఎంసీ చెక్ పోస్టు వద్ద రహదారి దెబ్బతింది. పెద్దగుంత పడి కంకర లేచింది. వర్షానికి నీరు గుంతలో నిలబడి మరింత లోతుగా మారింది. అటుగా వెళ్లే వాహనచోదకులు అప్రమత్తంగా వెళ్లక పోతే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. ఇటీవల అధికారులు గుంతల్లో డస్ట్ వేయించినా వర్షానికి అవి కొట్టుకుపోయి గుంతలు బయటపడుతున్నాయి. అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే,పొదిలి

పశువుల తొట్టి... పాచి పట్టి

చిన్నకంభం వీరభద్రస్వామి ఆలయం వెనుక వైపు, కంభం - గిద్దలూరు రోడ్డు పక్కన ఇటీవల నిర్మించిన పశువుల తొట్టి పాచి పట్టి అధ్వానంగా ఉంది. తొట్టెను శుభ్రం చేయకపోవడంతో నీరు పసుపు వర్ణంలోకి మారాయి. ఒక్కసారి కూడా శుభ్రం చేయకపోవడంతో పాచితో నిండి ఉంది. అధికారులు స్పందించి దాన్ని బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు. శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే,కంభం

సారా నిర్మూలనకు కృషి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మండలంలోని బొమ్మలాపురం, బోడేనాయక్ తాండ, చింతల, తుమ్మలబైలు, చిన్నారుట్ల గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తన సిబ్బందితో తనిఖీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కడపరాజుపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లి గ్రామంలో లీకేజి నీరు పారుతుండటంతో రహదారి బురదమయంగా మారుతోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.
– నారాయణ, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రహదారిపై నీరురాకుండా చర్యలు తీసుకుంటాం.
– వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో, రాచర్ల

?: మార్కాపురం పట్టణంలో కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయి. బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. వీటి నియంత్రణకు చర్యలు తీసుకోండి. –ఎన్.జయప్రకాశ్, పట్టణవాసి

✓: రెండు మూడు రోజుల్లో ఒంగోలు నుంచి కుక్కలు పట్టేందుకు ప్రత్యేక సిబ్బందిని రప్పిస్తున్నాం. వారు వాటిని పట్టి తీసుకెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తారు.
– డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

- రాచర్ల, మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

ముళ్ల చెట్లను తొలగించండి

కంభం, న్యూస్‌టుడే : వెలిగొండ ప్రాజెక్ట్ తూర్పు ప్రధాన కాలువలో ముళ్లచెట్లు పెరిగిపోయాయి. కాలువ చిట్టడవిని తలపిస్తోంది. తురిమెళ్ల సమీపంలో ఈ కాలువ అధ్వానంగా కనిపిస్తోంది. కాలువ గట్టుపై ఏపుగా పెరిగిన చెట్లతో గట్టు దెబ్బ తినే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ముళ్ల చెట్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

తురిమెళ్లలోని ప్రధాన కాలువలో పెరిగిన ముళ్ల చెట్లు

వైభవంగా నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణం

రాచర్ల, న్యూస్‌టుడే : మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి భక్తులు తరించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో నాగయ్య పర్యవేక్షించారు. కల్యాణోత్సవంలో గిద్దలూరు నియోజవకర్గ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉత్సవాన్ని తిలకించి పూజలు చేశారు.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

కంభం : శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక కాపవీధిలో కొలువైన వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వేదమంత్రోచ్చరణ నడుమ కల్యాణం నిర్వహించారు.

మార్కాపురం పట్టణం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం శాంతి కల్యాణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ఉత్సవ మూర్తులకు కల్యాణ క్రతువును నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఈవో జి.శ్రీనివాసరెడ్డి, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావేదికతో సమస్యలకు పరిష్కారం

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

యర్రగొండ పాలెం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ సమస్యలను తెలుసుకునేందుకు శనివారం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు ప్రజా వేదికను నిర్వహించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొందరు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ.. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తెదేపా నాయకులు తోటా మహేష్‌నాయుడు, వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణంలో దుస్తుల చోరీ

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు లోని ఓ వస్త్ర దుకాణంలోకి శుక్రవారం ఇద్దరు మహిళలు దుస్తులు కొనుగోలు కోసం వచ్చారు. దుకాణంలో పనిచేస్తున్న వారితో దుస్తులు చూపించాలని కోరారు. ఓ మహిళ దుస్తులు దొంగలించి తనతో పాటు తెచ్చుకున్న సంచిలో వేసుకుంది. శనివారం వస్త్ర దుకాణం యజమాని సీసీ కెమెరాలను పరిశీలించగా ఈ విషయం బయట పడింది. దుస్తులను దొంగలించిన మహిళలు తమ వెంట తెచ్చుకున్న బ్యాగ్‌లో వేసుకుంటున్న దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి.

భాజపా మండల అధ్యక్షురాలిగా మునికుమారి

మునికుమారిని అభినందిస్తున్న భాజపా నాయకులు

త్రిపురాంతకం, : త్రిపురాంతకం మండల భాజపా అధ్యక్షురాలిగా సముద్రాల మునికుమారి ఎన్నికయ్యారు. స్థానికంగా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు ఆమెను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఇన్‌ఛార్జి రవిశంకర్, ఉపాధ్యక్షుడు గ్రంథి సత్యనారాయణ, నాగేశ్వరరావు, కోండ్రు పిచ్చయ్య, ఎనుముల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

వార్డు ప్రజలకు కరపత్రాలను పంచుతున్న తెదేపా నాయకులు

పొదిలి, న్యూస్‌టుడే : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ డాక్టర్ ఇమామ్ సాహెబ్ శనివారం పొదిలి బూత్ నంబర్ 226 నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు పరుస్తోందని నాయకులు తెలియజేశారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈయన వెంట షేక్ మస్తాన్‌వలి, ఖాసింపీరా, ఖాసిం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు వార్డులో తెదేపా నాయకులు ఏడాది సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తారు రోడ్లకు మహర్దశ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న పలు ర.భ.శాఖ పరిధిలోని తారురోడ్లకు ప్రభుత్వం పునరుద్ధరణ కింద నిధులు మంజూరు చేసింది. ఏళ్లతరబడి మరమ్మతులకు నోచుకోని వై.పాలెం పుల్లలచెరువు రోడ్డుకు రూ.2.85కోట్లు, వై.పాలెం-గంజివారిపల్లె రూ.2.05కోట్లు, త్రిపురాంతకం-బాలా త్రిపురసుందరీ దేవి ఆలయం డబుల్‌రోడ్డు రూ.2కోట్లు, పుల్లలచెరువు మండలం చాపలమడుగు-దొనకొండ రోడ్డు రూ.1.2కోట్ల ఆర్ఐడీఎఫ్-ట్రాంచ్ నిధులు మంజూరు చేసినట్లు ఏఈ షబ్బీర్ తెలిపారు. గతంలో మంజూరైన వై.పాలెం-త్రిపురాంతకం డబుల్‌రోడ్డు పనులు ఆలస్యమవడంతో ప్రభుత్వం రద్దుచేసిందనీ, దీని రెన్యూవల్ కోసం రూ.9కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు పేర్కొన్నారు.

కొత్తరూపు దిద్దుకోనున్న వై.పాలెం-పుల్లలచెరువు రోడ్డు

'తప్పు చేసిన వారిని వదిలిపెట్టం'

మార్కాపురం, న్యూస్‌టుడే : తప్పు చేసిన వారిని వైకాపా అధికారంలోకి వస్తే వదిలిపెట్టేది లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే భూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలోని బి.కన్వెన్షన్ కల్యాణ మండపంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూచేపల్లి మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని, అక్రమ కేసులు, అక్రమాలను అన్నీ గమనిస్తున్నామని, మర్చిపోమని, దెబ్బకు దెబ్బ తీస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంకె వెంకటరెడ్డి, బండి లక్ష్మీదేవి, చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, షంషీర్ అలీబేగ్, వెన్నా హనుమారెడ్డి, కె.వి.రమణారెడ్డి, బండి కృష్ణారెడ్డి, పత్తి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శివారు.. సమస్యలతో బేజారు

❖ అభివృద్ధికి నోచుకోని కాలనీలు ❖ మౌలిక సదుపాయాలు కరవు

టైలర్స్ కాలనీలో అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారి

పొదిలి, న్యూస్‌టుడే:

పొదిలి నగర పంచాయతీ లోని శివారు కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి కుళాయిలు లేకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. నగర పంచాయతీగా రూపాంతరం చెందిన మాగోడు విని పరిష్కరించే వారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని శివారు కాలనీలైన పిచ్చిరెడ్డితోట, శ్రీపతినగర్, టైలర్స్‌కాలనీ, విరాట్‌నగర్, బీసీకాలనీ, ఇస్లాంపేట, రాజుపాలెం, బుచ్చన్నపాలెం, కొత్తపాలెం ప్రాంతాల్లోని ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. కొన్ని వీధుల్లో కాలువలు, రహదారులు లేక చిన్నపాటి వర్షం పడిన నడవలేని పరిస్థితి నెలకొంది. పిచ్చిరెడ్డికాలనీలో కాలనీలో మూడు వీధులు ఉండగా ఒక్క వీధిలోనే సిమెంట్ రోడ్డు వేశారు. మిగిలిన అంతర్గత రహదారులకు కాలువలు లేక వర్షమొస్తే నీరు ఇళ్లలోకి వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీకాలనీలోని అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. మురుగునీరు కాలువలు లేక ఇళ్ల మధ్యే మురుగు పేరుకుపోతోంది. దీంతో దోమలు పెరిగి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. తాగునీరు వారం, పదిరోజులకొకసారి వస్తున్నాయి. కొన్ని వీధుల్లో తాగునీటి పైపులైన్లు లేక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి శివారు ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

వార్డులు : 20. జనాభా : 38,000
శివారు కాలనీల్లోని జనాభా : 12,000 వార్డులు : 7.

పక్కా కాలువలు లేక మురుగు ఇలా..

జేసీ చొరవతో ఇసుక లారీకి విముక్తి

❖ ఇబ్బందులు పెడుతున్న వ్యాపారులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఇసుక వ్యాపారుల దెబ్బకు ఇళ్ల నిర్మాణదారులు, లారీ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. విశ్వనాథపురం లోని ఓ ఇంటి యజమాని నెల్లూరు జిల్లాలోని ఇసుక రీచ్ నుంచి అధికారికంగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని ఇసుక తెప్పించుకున్నారు. ఆయన తెప్పించుకున్న ఇసుకకు దింపుకునేందుకు స్థానిక ఇసుక వ్యాపారులు ఒప్పుకోలేదు. ఇసుక దింపాలంటే లారీ యజమాని టన్నుకు రూ.350 చొప్పున చెల్లించాలని హుకుం జారీ చేశారని లారీ యజమాని దినేష్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ముందుగా స్థానిక అధికారులకు ఈ విషయాన్ని విన్నవించినా స్పందన లేకపోవడంతో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం ఉదయం మార్కాపురం నుంచి భూగర్భ గనులు, ఖనిజాభివృద్ధి శాఖ టెక్నికల్ అసిస్టెంట్ బలరాజు పొదిలికి వచ్చారు. లారీ యజమాని దినేష్‌రెడ్డి వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలు, ఎక్కడ దింపుతున్నారన్న విషయాలను పరిశీలించారు. ఆయన చెప్పిన దానికి క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉండటంతో ఆయన సమక్షంలోనే ఇసుకను ఇంటి నిర్మాణం జరిగే చోట దించారు. ఈ విషయమై మార్కాపురం మైనింగ్ శాఖ ఏడీ విష్ణువర్ధరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా గృహాలు నిర్మించుకునేవారు నేరుగా ఇసుక రీచ్‌లో బుక్ చేసుకుని తెప్పించుకుంటే ఎవరూ అభ్యంతరం చెప్పకూడదన్నారు. ఇద్దరు, ముగ్గురు కలిసి తెప్పించుకున్నా వారందరి పేర్లను నమోదు చేయాలన్నారు. జేసీ సూచన మేరకు తమ టెక్నికల్ సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు.

లారీ నుంచి ఇసుకను దించుతున్న కూలీలు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మర్రిపూడిలో కరపత్రం అందిస్తున్న దామచర్ల సత్య

మర్రిపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం మర్రిపూడిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసిన తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్ నగదు వచ్చాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నరసారెడ్డి, నాయకులు వీరనారాయణ, యర్రమోతు శ్రీనువాసులు, హనుమారెడ్డి, శ్రీనువాసులు, ఏడుకొండలు, మోహన్‌రావు, బాలనరసయ్య పాల్గొన్నారు.

▸ కనిగిరి: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని తెదేపా నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ఇరపని సుబ్బారావు, పచ్చవశేఖర్, బాలబాబు పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేట, బీసీ కాలనీ, బొగ్గుల గొంది కాలనీ తదితర ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

▸ పామూరు, సి.ఎస్.పురం: పామూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు, సి.ఎస్.పురం మండల తెలుగుయువత నాయకుడు చెరుకుపల్లి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో పామూరు, సి.ఎస్.పురం మండలంలోని ఉప్పలపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, మహిళలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

▸ హనుమంతునిపాడు: మండలంలోని మోరావారిపల్లి, గాయంవారిపల్లి గ్రామాల్లో తెదేపా నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు మురహరి నరసయ్య, గాయం తిరుపతిరెడ్డి, కాశిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.280

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం 359 బేళ్లను తిరస్కరించినట్లు ఇన్‌ఛార్జి నిర్వహణాధికారి సత్య శ్రీనివాసరావు తెలిపారు. బోర్డు పరిధిలోని జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు 1,241 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 882 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.221.58 పలికిందన్నారు.

▸ టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శనివారం 173 బేళ్లు తిరస్కరించారు. జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు, పంగులూరిపాలేనికి చెందిన రైతులు 972 బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా..799 కొనుగోలు చేశారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.222 పలికినట్లు వేలం కేంద్ర నిర్వాహకుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

అన్నదాతలూ.. అర్హుల జాబితాలో మీ పేరుందా?

గ్రీవెన్స్‌కు నేటితో ముగియనున్న గడువు

న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం, కొండపి గ్రామీణం

రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పతకాన్ని అమలు చేస్తున్నాయి. ఒక్కో రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సాయం అందించనున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వాటా వేలు. ఈ ఏడాది ఈ పథకంలో తొలి విడతగా పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఒక్కో రైతు ఖాతాలో జమ చేయనున్నారు. ఇప్పటికే అర్హుల జాబితాలో పేర్లు రాని రైతులు శనివారం నాటికి నియోజకవర్గం మొత్తంగా 149 అర్జీలు అందించారు.

సచివాలయాలకు వెళ్లి చూసుకోవచ్చు..

కొండపి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల జాబితా ఇప్పటికే ఆయా సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచారు. 36,193 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. ఈ జాబితాను వ్యవసాయ శాఖ వెబ్‌ల్యాండ్ ఆధారంగా చేసుకొని రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వడబోత విధానంలో అర్హుల జాబితాను ఖరారు చేశారు. ఆరు మండలాల్లో 1,381 మంది రైతులు ఆదాయ పన్ను చెల్లింపు, శాశ్వతంగా వలస వెళ్లడం, భూమితో ఆధార్ అనుసంధానం లేకపోవడం, పన్ను చెల్లింపు పిల్లలతో తల్లిదండ్రులు హౌస్‌హోల్డ్ మ్యాప్‌లో ఉండడం వంటి వివిధ కారణాలతో అనర్హులుగా తేలారు. జాబితాలో పేర్లులేని రైతులు ఆందోళన చెందకుండా గ్రామ సచివాలయాల్లోని వ్యవసాయ సహాయకుల ద్వారా అర్జీ పెట్టుకునేందుకు ఈ నెల 13వ తేదీ వరకు అవకాశం ఉందని సింగరాయకొండ ఏడీఏ నిర్మలాకుమారి తెలిపారు.

టంగుటూరు మండలం జయవరంలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి యుగంధర్‌రెడ్డి, రైతులు

కొండపి నియోజకవర్గంలో లబ్ధిదారుల వివరాలు

మండలం	అర్హులు	పెండింగ్‌లో ఉన్నవారు
మర్రిపూడి	7,625	700
టంగుటూరు	5,500	500
సింగరాయకొండ	3,426	63
జరుగుమల్లి	5,731	39
కొండపి	6,471	20
పొన్నలూరు	7,440	59 మంది

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

బాధితుడి కుటుంబ సభ్యురాలికి చెక్కు అందిస్తున్న వెంకట్రావు

టంగుటూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుకు మంజూరైన రూ.2 లక్షల చెక్కును (ఎల్‌ఓసీ) తెదేపా నాయకుడు అందజేశారు. టంగుటూరుకు చెందిన జెల్లి శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో స్థానిక తెదేపా నాయకులు మంత్రి స్వామి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులకు మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కొమ్ము వెంకట్రావు శనివారం ఆసుపత్రికి వెళ్లి చెక్కు అందజేశారు.

బడి.. వసతులు కొరవడి!

కనిగిరి ఏడో వార్డులోని ప్రాథమిక పాఠశాల తరగతి గది దుస్థితి

కనిగిరిలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో అసంపూర్తిగా తరగతి గదులు

న్యూస్‌టుడే, కనిగిరి

కనిగిరి మండలంలోని పలు పాఠశాలల్లో కొత్త విద్యా సంవత్సరంలోనూ పాత సమస్యలే వెంటాడుతున్నాయి. వేసవి సెలవుల్లో పాఠశాలలు బాగు చేస్తారని ఆశించిన విద్యార్థులకు నిరాశే మిగిలింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన నాడు-నేడు పనులు అసంపూర్తిగా వదిలేశారు. చాలా చోట్ల విద్యార్థులు చాలీచాలని గదుల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఇరుకు గదుల్లో ఉన్న తరగతి గదుల్లోనే ఉపాధ్యాయులు బోధించాల్సి వస్తోంది.

నీటి సౌకర్యం లేక..

కనిగిరి పట్టణంతో పాటు మండలంలో మొత్తం 113 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు ఆదర్శ, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఉన్నాయి. వీటిలో మొత్తం 8,200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మొదటి విడత నాడు-నేడులో 35 పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించారు. రెండో విడతలో 31 పాఠశాలలను ఎంపిక చేశారు. రెండో విడత పనులు ఏ పాఠశాలలోనూ పూర్తి కాలేదు. దీంతో సమస్యలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా నీటి సమస్య వేధిస్తోంది. విద్యార్థులు తాగేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల పాఠశాలల పరిధిలోనే ఉన్నా పనిచేయడం లేదు. మరుగుదొడ్లు ఉన్నా నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. పలు పాఠశాలల్లో వంట గదులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కొన్ని చోట్ల గ్యాస్ భారం మోయలేక కట్టెలపొయ్యిపైనే వంట వార్పు చేస్తున్నారు. ప్రహరీలు సైతం చాలా బడులకు లేవు. ఈ సమస్యలపై ఎంఈవో నారాయణరెడ్డిని వివరణ కోరగా.. రెండో విడత నాడు-నేడు పనులు పూర్తయితే మండలంలో 31 పాఠశాలల్లో వసతులు సమకూరుతాయని తెలిపారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపించామని, త్వరలో పనులు చేపట్టి విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తామని చెప్పారు.

రహదారిపై గుంత పూడ్చివేత

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు-గుంటిగంగ రహదారిలో పారువేట బజారులో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదాలకు నెలవైంది. దాదాపు ఏడాదిగా ఇది ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. రోడ్డుపై ఉన్న ఈ గుంతతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తొలకరిలో వర్షం కురిసినా నీరు నిలిచిపోయి చిన్న కుంటను తలపించింది. నిత్యం వేలాదిమంది నుంచి అగ్రహారం వరకు వివిధ వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గం రద్దీగా ఉంటుంది. దీంతో పాటు విద్యార్థులు, రైతులు, ఇలాగే వెళ్తున్నారు. గుంతను పూడ్చాలని స్థానికులు అధికారులకు విన్నవించడంతోపాటు 'ఈనాడు'లోనూ ఈ సమస్యపై చిత్ర కథనం ప్రచురితమైంది. దీంతో పంచాయతీ అధికారులు స్పందించి గుంతను పూడ్పించారు.

కాలువల్లో చెత్త వేయొద్దు

లాడేసాహెబ్ వీధిలో కాలువను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్‌గఫార్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

కనిగిరి,: పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్‌అబ్దుల్ గఫార్ కోరారు. శనివారం పట్టణంలోని లాడేసాహెబ్ వీధి, బొడ్డుచావిడి సెంటర్, తీగల గొంది తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సైడు కాలువలు శిథిలావస్థకు చేరాయని, నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేయిస్తామన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా కుండీల్లో, బుట్టల్లో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయొద్దన్నారు. ప్రస్తుత వాతావరణం మారిందని సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త తొలగించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

భాజపా నాయకుల హర్షం

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే: దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన మాడపాకుల నారాయణమ్మను ఎంపిక చేయడంపై భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు శనివారం ఆమె ఇంటికి వెళ్లి శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ పదవి రావడంలో సహకారం అందించిన కూటమి ప్రభుత్వ నాయకులు, సీఎం, డిప్యూటీ సీఎం, భాజపా రాష్ట్ర నాయకులకు శ్రీనివాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు ఆమెను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: పీసీపల్లి మండలం తలకొండపాడు ఎస్సీ కాలనీలో కొంత మందికి మాత్రమే తాగునీటి కుళాయిలు ఉన్నాయి. మిగతా వారి గృహాలకు అందుబాటులో ఉండేలా పైపులైన్లు, కుళాయిలు ఏర్పాటు చేయాలి. – కాలనీవాసులు

✓: పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లతో చర్చించి పైపులైన్లు, కుళాయిలు ఏర్పాటు చేస్తాం. –తిరుపతమ్మ, సర్పంచి

?: కురిచేడు మండలం గంగదొనకొండలో తాగునీటి కోసం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో అధిక ఎత్తులో ఏర్పాటు చేసిన ట్యాంకు పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. ఎటువంటి ప్రమాదం జరగకుముందే ట్యాంకును తొలగించాలి. – సురేంద్రకుమార్, స్థానికుడు

✓: విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అనుమతులు రాగానే ట్యాంకును తొలగిస్తాం. – కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

?: దొనకొండలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు మట్టిరోడ్డు కావడంతో వానలు పడినప్పుడు నడిచేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాలు జారిపడుతున్నాయి. –సాయి, గ్రామస్థుడు

✓: ఉపాధి హామీ పథకంలో రూ.2 కోట్లు నిధులు సిమెంటు రోడ్లు వేసేందుకు కావాలనీ ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే ఈ రోడ్డు నిర్మిస్తాం. – వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ

?: మండలకేంద్రం హనుమంతునిపాడులోని ఎస్సీపాలెం, గ్రంథాలయం తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. మురుగు కాలువల్లో పూడికలు పేరుకుపోయాయి. – ఎస్.వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు

✓: సర్పంచికి సూచనలిచ్చి వీధి దీపాలు వెలిగించే ఏర్పాట్లు చేస్తాం. కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తాం. – ఎం.రంగసుబ్బారయుడు, ఎంపీడీవో

?: కొండపిలో పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో దోమలు ఎక్కువై రాత్రిపూట నిద్ర ఉండడం లేదు.–పవన్ స్థానికుడు

✓: పారిశుద్ధ్య కార్మికులతో చెత్త నిల్వలు లేకుండా తొలగిస్తాం. –రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, పీసీపల్లి, కురిచేడు, దొనకొండ, హనుమంతునిపాడు, కొండపి గ్రామీణం

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని పామూరు సీఐ ఎం.భీమానాయక్ ఆదేశించారు. సి.ఎస్.పురం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన తనిఖీచేశారు. ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఎస్సై ఎం.వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలు చేస్తున్న సీఐ భీమానాయక్

పరివర్తకం.. ఇలాగైతే ఇబ్బందికరం

తాళ్లూరు మండలం లక్కవరం శివారున నాగంబొట్లపాలెం, అయ్యలవారిపాలెం వైపు వెళ్లే రహదారి కూడలి వద్ద పొలాల్లో వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు పరివర్తకాన్ని దశాబ్దాల కాలం క్రితం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ పరివర్తకం చుట్టూ పిచ్చి మొక్కలు, కంప దట్టంగా పెరిగింది. రహదారి పైనుంచి ప్రత్యేకంగా గమనించి చూస్తేనే కనబడుతుంది. ఒక్కోసారి వర్షాలు పడిన సందర్భంలో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఈ విషయమై విద్యుత్తు ఏఈ ఎం.రామకృష్ణారెడ్డిని వివరణ కోరగా.. రెండు రోజుల్లో పరివర్తకం చుట్టూ పెరిగిన చిల్లకంపను తొలగింపజేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, తాళ్లూరు

కూలీలు.. ఏవీ జాగ్రత్తలు!

పామూరులో ఇటీవల మురుగు కాలువలపై ఉన్న ఆక్రమణలను పంచాయతీ అధికారులు తొలగించారు. పెద్ద కాలువల్లో ఉన్న మురుగును జేసీబీతో తీయించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. చిన్న కాలువల్లో మురుగు తొలగించేందుకు గుంటూరు నుంచి కూలీలను పిలిపించి మూడు రోజులుగా పనులు చేయిస్తున్నారు. పురుషులు, మహిళలు చేతులు, కాళ్లకు ప్లాస్టిక్ బూట్లు, మాస్కులు వేసుకోకుండానే మురుగు తొలగింపు పనులు చేస్తున్నారు. ఏళ్లతరబడి వ్యర్థాలు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తున్నా అలాగే పనులు చేశారు. అధికారులు కనీసం వారికి గ్లౌజ్‌లు, మాస్కులు ఇచ్చి ఉంటే బాగుండేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద మాట్లాడుతూ.. కూలీలకు గ్లౌజ్‌లు, మాస్కులు ఇస్తామని చెబితే అవి వేసుకుంటే తమకి పని చేసేందుకు వీలుగా ఉండదని వారు చెప్పినట్లు ఆమె తెలిపారు. –న్యూస్‌టుడే, పామూరు

చిల్లకంప.. తొలగేదెట్టా?

చిల్లచెట్లు రోడ్డుకు ఇరువైపుల దట్టంగా పెరగడంతో వాహన చోదకులు రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ముండ్లమూరు మండలంలోని సుంకరవారిపాలెం-నూజెళ్లపల్లి గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు ఇరువైపులా చిల్లచెట్లు ఆవరించాయి. చోదకులు, ప్రయాణికులు ఇలా వెళ్లాలంటే కొమ్మల ముళ్లు గీసుకుపోతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. చిల్లచెట్లు తొలగించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా. . ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే చెట్ల తొలగింపు పనులు చేపడతామని తెలిపారు. –న్యూస్‌టుడే, ముండ్లమూరు

సీపీఐ రాష్ట్ర మహాసభల విజయవంతానికి పిలుపు

సీపీఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

దర్శి(తాళ్లూరు): సీపీఐ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం పట్టణంలోని గుజ్జుల సరళాదేవి భవన్‌లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ.. మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 తేదీ వరకు ఒంగోలు నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల వేడుకల్లో భాగంగా మొదటిసారిగా జిల్లాలో మహా సభలు జరుగుతున్నాయన్నారు. వెయ్యి మంది కళాకారులతో వివిధ ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 23న శ్రమజీవుల శంఖారావం ప్రజాప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల విజయవంతం కావడానికి జిల్లాలోని ప్రజలు సహకరించాలని కోరారు. సీపీఐ పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.రామాంజియాదవ్, పెదఅంజనేయులు పాల్గొన్నారు.

సేవలకు పురస్కారం

భద్రయ్యను సన్మానిస్తున్న తెలుగు వెలుగు సాహితీ వేదిక ప్రతినిధులు

మర్రిపూడి, న్యూస్‌టుడే: సామాజిక సేవా రంగంలో చేసిన సేవలను అభినందిస్తూ మండలంలోని రావెళ్లవారిపాలెం గ్రామానికి చెందిన బొలినేని భద్రయ్య ఎన్టీఆర్ జాతీయ గౌరవ పురస్కారం అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక, జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ 2025 సంవత్సరానికి సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషికి ఈ అవార్డుకు ఎంపికచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ సభా వేదికపై తెలుగు వెలుగు సాహితీ వేదిక ఛైర్మన్ పి.రాజ్‌కుమార్ తదితరుల చేతుల మీదగా పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి వినతి

తాళ్లూరు, న్యూస్‌టుడే: జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలో శనివారం నిర్వహించిన సమావేశంలో షర్మిలను ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలోని కార్మికులతోపాటు కరేడు ప్రాంత రైతులకు సంబంధించిన సమస్యలపై ఆమెకు వివరించి లిఖిత పూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు.

నేడు దర్శిలో విద్యుత్తు సరఫరా నిలిపివేత

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే: దర్శి పట్టణంలోని 33 కేవీ దర్శి ఫీడర్ లైన్‌లో నిర్వహణ పనులతోపాటు, లైన్లకు అడ్డుగా ఉన్న కొమ్మలు నరికివేత వల్ల ఆదివారం పలు ప్రాంతాల్లో ఉదయం ఆరున్నర నుంచి పది గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ టి.అంకబాబు తెలిపారు. ఆ ఉపకేంద్రం పరిధిలో ఉండే పొదిలిరోడ్డు, కురిచేడు రోడ్డు, లంకోజనపల్లి రోడ్డు, బాలాజీ వెంచర్, హ్యాపీ హోమ్స్, టీచర్స్ కాలనీ, చౌటపాలెం రోడ్డులోని ప్రాంతాలకు సరఫరా నిలిపి వేస్తామన్నారు.

మానవతా... పేదలకు చేయూత

చెక్కులను అందజేస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

పామూరు, న్యూస్‌టుడే: చదువులో ప్రతిభ కలిగిన పేద విద్యార్థినులకు పామూరు మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. పీసీపల్లికి చెందిన పి.రమ్యకు ఇంజినీరింగ్ విద్య కొనసాగింపునకు సంస్థ తరఫున రూ.5 వేలు, దాతల సహకారంతో సేకరించిన రూ.14,250 మొత్తం రూ.19,250, పామూరుకు చెందిన నల్లబోతుల లక్ష్మీప్రణవికి సైకిల్‌ను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పామూరుకు చెందిన ఏల్చూరి సత్యనారాయణ, మోట్రావులపాడుకు చెందిన శ్రీరాం మధుసూదన్‌కు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున నగదు అందించారు. మానవత సంస్థ ఛైర్మన్ కె.రామిరెడ్డి, అధ్యక్షుడు ఎం.ముసలయ్య, కార్యదర్శి ఎన్.బాబురావు, కోశాధికారి టి.రమేష్, కన్వీనర్ వి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రుద్రసముద్రంలో మద్యం సీసాల పట్టివేత

దొనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని రుద్రసముద్రంలో 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు దర్శి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. చలమయ్య అనే వ్యక్తి దుకాణంలోకి వెళ్లి శనివారం తనిఖీలు చేయగా అనుమతులు లేకుండా అమ్ముతుండటంతో సీసాలతోపాటు అతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దారంతా మలుపులు.. కానరాని సూచికలు

పాటిమీదపాలెం సమీపంలో ప్రమాదకర మలుపు

న్యూస్‌టుడే, తాళ్లూరు

దర్శి నుంచి తాళ్లూరు మండలం తూర్పుగంగవరం మీదుగా చీమకుర్తికి ఉన్న ప్రధాన రహదారిని గత తెదేపా ప్రభుత్వంలో దాదాపు 35 కి.మీలకు పైగా రెండు వరుసల తారు రోడ్డుగా అభివృద్ధి చేయించారు. గుంటిగంగ, చీమకుర్తి, సమీపాన పెద్ద కాజ్‌వేలతోపాటు బొట్లపాలెంవద్ద రూ.ఆరు కోట్లపైగా నిధులతో వంతెన నిర్మాణాలు పూర్తి చేశారు. దీంతో ఆ మార్గంలో వాహనాల రద్దీ పెరిగింది. ప్రతి పావుగంటకు ఒకటి చొప్పున పొదిలి, ఒంగోలు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీసులను సైతం అందుబాటులోకి తెచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. కొన్ని చోట్ల మలుపుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

అజాగ్రత్తగా ఉంటే అంతే..!

చీమకుర్తి నుంచి పాటిమీదపాలెం వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర మలుపులమయమే. పది వరకు ప్రమాదకరంగా మలుపులు ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న సంఘటనలు ఉన్నాయి. పాటిమీదపాలెం నుంచి తూర్పుగంగవరం వరకు, బీకేపాలెం, బొట్లపాలెం, పోతకమూరు సమీపాన ఉన్న మలుపులతోప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు వీలుగా వేగనిరోధకాలు (స్పీడు బ్రేకర్లు), హెచ్చరిక బోర్డులుగాని ఏర్పాటు చేయక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలకు తావులేకుండా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ర.భ.శాఖ అధికారులను సంప్రదించగా త్వరలోనే ఆయా ప్రాంతాలను పరిశీలించి ప్రమాదాలకు తావులేకుండా తగు చర్యలు చేపడతామని తెలిపారు.

ఆలయం వద్ద వాహనాలు నిలిపితే చర్యలు

వాసవీమాత ఆలయం వద్ద ఉన్న వాహనాలు

పామూరు: పామూరులోని వాసవి కన్యాకాపరమేశ్వరి దేవస్థానం ముందు ఉన్న మదన వేణుగోపాలస్వామి కల్యాణ మండపం వద్ద, ప్రాంగణంలో ఎలాంటి వాహనాలు నిలుపురాదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం ఫ్లెక్సీని సైతం ఏర్పాటు చేశారు. పగలు, రాత్రి వేళల్లో కార్లు, ద్విచక్ర వాహనాలను అక్కడ నిలిపి ఉంచుతున్నట్లు ఈవో చెప్పారు. కల్యాణ మండపం చుట్టూ వాహనాలను నిలుపుదల చేయడం వల్ల కొందరు మూత్ర విసర్జన చేస్తున్నారన్నారు. ఇక్కడ తరచూ వాహనాలు నిలిపిఉంచే యాజమానులు ఈ నెల 20వ తేదీలోపు తీసివేయాలని, లేనిచో దేవాదాయ శాఖ వారు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

కూటమి పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం

మద్దిపాడు, న్యూస్‌టుడే: కూటమి పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయకుమార్ శనివారం అన్నారు. మండల పరిధిలోని వెల్లంపల్లి ఎస్సీ కాలనీలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎస్సీ కాలనీలో సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, జనసేన, బాజపా మండల పార్టీ అధ్యక్షులు బాల సుబ్రమణ్యం, రమణ తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీ అద్దేపల్లి భవానీ, సర్పంచి చిట్టిబోయిన అనిల్‌కుమార్, మాజీ సర్పంచి రాజు గైర్హాజరయ్యారు.

వెల్లంపల్లిలో కరపత్రం అందిస్తున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

◗ మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో పోలిప, బీమవరపు వారి అంకమ్మ తల్లికొలుపులకు బీఎన్ విజయకుమార్ శనివారం హాజరయ్యారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య రీత్యా వైద్య ఖర్చుల నిమిత్తం ఒంగోలు నియోజకవర్గంలోని 45 మంది లబ్ధిదారులకు రూ.77.33 లక్షల మేర మంజూరయ్యాయి. ఈ మేరకు లబ్ధిదారులకు స్థానిక గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు నిడమనూరి పావని తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే దామచర్ల, పార్టీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, తదితరులు

◗ **తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన:** ఒంగోలులోని 44, 45 డివిజన్లలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక కర్నూలురోడ్డు ఫ్లైఓవర్ నుంచి శ్రీరామ్ కాలనీ వరకు రూ.94 లక్షలతో నూతనంగా నిర్మించనున్న తాగునీటి పైపులైన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్ తదితరులు పాల్గొన్నారు.

'పేర్ని నానిపై సుమోటోగా కేసు నమోదు చేయాలి'

ఒంగోలు నగరం: వైకాపా నాయకుడు పేర్నినాని హింసను ప్రేరేపించే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని కొండపి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షుడైన నాని పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలు రప్పారప్పా నరుకుదామంటుంటే ఖండించాల్సిందిపోయి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అంటే పరోక్షంగా హత్యలను ప్రోత్సహించడమేనన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఒంగోలు నగర పరిధిలోని కొత్త కూరగాయల మార్కెట్, పార్వతమ్మ గుడి, వడ్డెపాలెం, భీమరాజు వారి వీధి, మంగమూరురోడ్డు, బండ్లమిట్ట, పీవీఆర్ ఉన్నత పాఠశాల, రంగరాయుడు చెరువు, సాయిబాబా గుడి, లాయర్‌పేట, వీఐపీ రోడ్డు, మంగమూరురోడ్డు, 60 అడుగుల రోడ్డు, అద్దంకి బస్టాండ్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండు రంగారావు తెలిపారు.

కవితల పోటీలకు ఆహ్వానం

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: 'ఆత్మశక్తికి ఆనవాళ్లేమీ లేదు' అనే అంశంపై వచన కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు ఆర్జర సాహితీ సమితి అధ్యక్షులు ఎం.ఎ.ఎస్ శాస్త్రి ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చిన కవితల నుంచి ఒక అత్యుత్తమ కవితను ఎంపిక చేసి నగదను అందజేస్తారన్నారు. కవులు తమ కవితలను జులై 31లోగా 9948409528 నంబరు పంపాలని నిర్వాహకులు కోరారు.

పేరుకే నగరం... సిటీ బస్సులు దూరం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం:

ఒంగోలు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం సిటీబస్సులు అందుబాటులో లేక ప్రజలు అధిక మొత్తాలు చెల్లిస్తూ ఆటోలపై ఆధారపడుతున్నారు. ప్రభుత్వం త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతోందని నేతలు ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిటీబస్సుల అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం

8 గ్రామాలు విలీనం.. జనాభా 3.20 లక్షలు

ఒంగోలు పురపాలక సంఘం నగరపాలక సంస్థ హోదా సంతరించుకొని 13 సంవత్సరాలైంది. అయినప్పటికీ దానికి తగిన సౌకర్యాలు సమకూరలేదు. పురపాలక సంఘంగా ఉండగా జనాభా 1.04 లక్షలు కాగా ఇప్పుడు 3.20 లక్షకు చేరింది. ఇళ్లు 48 వేల నుంచి 72 వేలకు పెరిగాయి. చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో 8 గ్రామాలు కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. వాహనాల రద్దీ పెరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి నిత్యం నగరానికి వేల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. సిటీ బస్సులు లేకపోవడంతో ఆటోలు మీద ఆధారపడాల్సి వస్తోంది. ఉదాహరణకు ఒంగోలు నుంచి గుడిమెళ్లపాడు, చెరువుకొమ్ముపాలెం, వెంగముక్కపాలెం, కొప్పోలు, అగ్రహారం గ్రామాలకు వెళ్లాలంటే ఆటోకు రూ.50 నుంచి రూ.100 చెల్లించాలి. సర్వీసు ఆటో అయితే రూ.30 డిమాండ్ చేస్తున్నారు. రాత్రిపూట ఆయా గ్రామాలకు ఆటోల్లో వెళ్లడం కష్టమవుతోంది.

రహదారులు ఇరుకు.. గత ప్రయోగం విఫలం

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒంగోలు మున్సిపాలిటీలో ప్రయోగాత్మకంగా సిటీ సర్వీసులు ప్రారంభించారు. రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్, పేర్నమిట్ట, వల్లూరు, వెంకట్రాజుపాలెం వరకు బస్సులు నడిపారు. రహదారులు ఇరుకుగా ఉండటంతో గమ్యస్థానానికి చేరడానికి ఎక్కువ సమయం తీసుకునేది. దీంతో ప్రయాణికులు ఆసక్తి చూపలేకపోయారు. గిట్టుబాటు కావడంలేదని నిలిపివేశారు. ఇప్పుడు రహదారుల విస్తరణ జరగటంతోపాటు, విలీన గ్రామాలకు రహదారులున్నాయి. సిటీ బస్సులు ప్రవేశపెడితే వినియోగదారుల ఆదరణ లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం రాత్రి 8 గంటల వరకు..

నగరానికి నిత్యం మద్దిపాడు, సంతనూతలపాడు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు మండలాల్లోని గ్రామాల నుంచి పనులకు వచ్చి రాత్రికి తిరిగి ఇళ్లకు వెళతారు. ప్రధాన రహదారుల్లో అడపాదడపా రాత్రి 8 గంటల వరకు బస్సులున్నాయి. మిగిలిన గ్రామాలకు ప్రయాణం కష్టమవుతోంది.

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, ఒంగోలు నగరం, బండ్లమిట్ట నివాసి అయిన **ఊతకోలు నాగమణి భర్త: వెంకట్రావు గారు** నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు అయిన **ఊతకోలు నాగమణి భర్త: వెంకట్రావు గారు** తన పేరున గల దిగువ షెడ్యూలు ఆస్థిని రెప్‌కో ఫైనాన్స్ నందు తనఖా వుంచినారు. దరిమిలా సదరు వివాదము గౌరవ డెట్స్ రికవరి ట్రిబునల్, విశాఖపట్నం వారి కోర్టులో **ఎస్.ఎ.నెం.159/2022** గా పెండింగులో వున్నది. సదరు కేసును మధ్యపరిచి దిగువ షెడ్యూలు ఆస్థిని అమ్మజూపుతున్నట్లు నా క్లయింటుకు తెలియవచ్చింది. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని నా క్లయింటు దఖలు పరిచిన దావా పెండింగులో ఉండగా ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపిన అట్టి లావాదేవీలు మా క్లయింటుకు గల హక్కును బద్ధపరచజాలవని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు నగరం, బండ్లమిట్ట ఏరియా, టౌను సర్వే నెం.43, డోరు నెం.20-1-16(13), వార్డు నెం.3, బ్లాకు నెం.4, చదరపు 8 గదుల 22 చ.అ. విస్తీర్ణమునకు స్థలము అందులోనకు హద్దులు. **తూర్పు:** పి.సంజీవరావు గారి ఇల్లు, **దక్షిణం:** పి.పుల్లయ్య గారి ఇల్లు, **పడమర:** పి.చిరంజీవి వగైరాల ఆస్థి, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు

ఈ హద్దులలోని 8 గదులు 22 చ.అ.ఆర్.సి.సి. బిల్డింగు మాత్రమే.

సం/- రామకృష్ణ ఎ.వి.,
అడ్వకేట్, ఒంగోలు
సెల్: 98486 24147

ఒంగోలు
12-7-2025

చివరి మజిలీ ఇక్కట్లకు సెలవు

మద్దిపాడు, న్యూస్‌టుడే: చివరి మజిలీ కార్యక్రమాల నిర్వహణకు ఎవరూ ఇబ్బంది పడకూడదని మరుభూమిలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వసతులను శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. మద్దిపాడు శ్మశాన వాటికలో కనీస వసతులు లేక కర్మకాండలకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమస్యలు ఎవరికీ రాకూడదని దాత చల్లా రమేష్ ముందుకొచ్చారు. తమ నాయనమ్మ, తాతయ్య చల్లా వెంకయ్య, అలివేలమ్మ, తల్లిదండ్రులు చల్లా నరసింహారావు, ప్రభావతిల జ్ఞాపకార్థం మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, బావ బాపట్ల యోహన్ సూచనలతో సుమారు రూ.8 లక్షలు ఖర్చుతో నీడ కోసం భవనాన్ని, నీటి సదుపాయానికి బోర్‌ను వేయించి సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వసతులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, మందపల్లి శ్రీనివాస్, గుండ్లాపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్, మార్నేని రాఘవ, ఏఎంసీ డైరెక్టర్ ముచ్చు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వసతులను ప్రారంభిస్తున్న దాత చల్లా రమేష్, తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు

మద్దిపాడు శివారులో పారిశుద్ధ్య చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు మండల కేంద్రంలో శనివారం డెంగీ కేసు నమోదైందనే అనుమానంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మద్దిపాడు పంచాయతీ పరిధి గ్రామ శివారు ప్రాంతంలో ఓ గర్భిణి వైద్య పరీక్షల నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఫలితాలలో డెంగీ పాజిటివ్‌గా గుర్తించారు. దీంతో అప్రమత్తమైన మద్దిపాడు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది ఆనంద్ మోహన్ ఆధ్వర్యంలో యాంటీ లార్వెల్ ఆపరేషన్ (ఎఎల్‌ఒ), దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నూరుల్లా, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సాంకేతిక లోపం వల్ల డెంగీగా నమోదైందని తెలిసిందని వాస్తవానికి అది నిర్ధారణ కాలేదని తెలిపారు.

తెదేపా ప్రగతిపై ప్రచారం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సుపరిపాలన తొలి అడుగుపై తెదేపా నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని ఎనికపాడు తెదేపా మండలాధ్యక్షులు మద్దినేని హరిబాబు, ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్‌లు ఇంటింటా తిరిగి ప్రచార పత్రాలను అందజేశారు.

ఘనంగా కుంకుమార్చనలు

ఒంగోలు గ్రామీణం: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగర పరిధిలోని చెన్నకేశవ, ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం పంచామృత అభిషేకం, కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వీర రాఘవులు దంపతులు చెన్నకేశవస్వామికి 110 గ్రాముల రజిత హృదయ లక్ష్ములు సమర్పించారు.

అర్చకునికి రజిత హృదయ లక్ష్ములు అందజేస్తున్న వీర రాఘవుల దంపతులు

శ్రీవారి ఆస్థాన కార్యక్రమం: ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం శ్రీగిరిలో శ్రీవారి ఆస్థాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీగిరి ఆలయ నిర్వాహకులు పర్యవేక్షించారు.

మహారాజశ్రీ ఫ్యామిలీ కం ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు నందు డి.ఓపి.నెం. 66/2024

ఈదర రత్నకుమారి – పిటీషనర్
వర్సెస్
కందిపాటి వినయ్‌కుమార్ – రెస్పాండెంట్

టు: కందిపాటి వినయ్‌కుమార్
S/o తిరుపతయ్య, వయస్సు: 30 సంIIలు
D.No:4-132, సత్యనారాయణపురం
3rd Lane (మూడవలైను), 60 అడుగుల రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు డి.ఓపి నందు పిటీషనర్ విడాకుల నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా కోర్టువారు పలుమార్లు ప్రతివాది అయిన మీకు నోటీసులు పంపినా మీరు అందుకోనందున పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు పంపమని ఆదేశించినారు. కనుకపైన తెలిపిన కేసులో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల 22.07.2025 వ తేదీన 10 గంటల 30 నిమిషాలకు స్వయంగాగానీ, మీ లాయర్ ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షములో పై కేసు విచారించి తీర్మానించెదరని తెలియజేయడ మైనది.

//గౌరవనీయులయిన కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు చింతపల్లి ప్రతాప్‌కుమార్
న్యాయవాది, ఒంగోలు
98491 29970

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కొత్తపట్నం, న్యూస్‌టుడే:

?: కొత్తపట్నంలో పాత చైతన్య స్కూల్ వీధిలో విద్యుత్తు దీపాలు నెల రోజుల నుంచి వెలగడం లేదు. రాత్రి పూట వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.
– **మణికంత, స్థానికుడు**

✓: ఎక్కడ అయితే విద్యుత్తు దీపాలు పని చేయడం లేదో వాటికి మరమ్మతులు చేయిస్తాం.– **సంపత్, పంచాయతీ కార్యదర్శి**

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:

?: రైలుపేట ఏడోలైన్ చర్చి పక్కన విద్యుత్తు తీగలకు తగులుతున్నాయని చెట్లు నరికారు. వాటిని అక్కడ నుంచి తొలగించలేదు. దీంతో ఇబ్బందిగా ఉంటోంది. – **ప్రేమ్‌రాజ్**

✓: రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.
– **ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్**

?: మంగమూరురోడ్డు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంటి ఎదుట వీధిదీపం సక్రమంగా వెలగటం లేదు. – **రామారావు, సుబ్బయ్య, స్థానికులు**

✓: సిబ్బందిని పంపించి లైట్లు మరమ్మతులు చేయిస్తాం. సమస్య పరిష్కరిస్తాం.
– **ఏసయ్య, మునిసిపల్ ఇంజినీర్**

రోగులకు వైద్య పరీక్షలు, మందుల సరఫరా

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం మోటుమాల పంచాయతీలో మెరైన్ పోలీసులు ఆధ్వర్యంలో రమేష్ నల్లూరి హాస్పిటల్ వారితో కలిసి ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. దాదాపు 177 మందికి పలు పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపినాథ్ తదితరులు మాట్లాడారు.

వైద్య శిబిరంలో మోటుమాలలో వైద్యులు, పోలీసులు

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం: చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలో ఈనెల 13 ఆదివారం బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో బూచేపల్లి కమలాకర్ రెడ్డి ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డిలు తెలిపారు. పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈశిబిరాన్ని చీమకుర్తి, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఆరోగ్య కేంద్రం.. ఆరంభానికి తాత్సారం

చీమకుర్తి, న్యూస్‌టుడే:

చీమకుర్తి ఎన్ఎస్‌పీ కాలనీలో అర్బన్ ఆరోగ్య కేంద్రం నూతన భవనం ద్వారాలు ఎప్పుడు తెరుచుకుంటాయని పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అసంపూర్తిగా మిగిలిన పనులు పూర్తి చేసేందుకు నిధుల కేటాయింపు చేసి నెలలు గడుస్తున్నా.. పనులు చేపట్టక పోవడంపై తీవ్ర విమర్శలొస్తున్నాయి. మూడేళ్ల కిందట చీమకుర్తికి అర్బన్ ఆరోగ్య కేంద్రం మంజూరు చేశారు. ఇందుకోసం రూ.80లక్షలు కేటాయించగా గుత్తేదారు చేసిన పనుల వరకు బిల్లులు తీసుకుని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు వదిలేసి వెళ్లారు. ఈనేపథ్యంలో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలతో అధికారులు స్పందించి రంగులు, విద్యుత్తు, ప్రహరీ నిర్మాణం కోసం మళ్లీ రూ.20లక్షలు కేటాయింపు చేశారు. ఈ పనులు చేపట్టేందుకు టెండరు ప్రక్రియ కూడా పూర్తి చేశారు. చేసేది లేక ఏళ్లుగా ప్రైవేటు భవనంలోనే ఆసుపత్రిని నిర్వహించాల్సి వస్తోంది. అధికారులు తగిన చర్యలు చేపట్టి మిగిలిన పనులు పూర్తిచేయిస్తే ఆ మేరకు పట్టణ వాసులకు మెరుగైన వసతులతో ఆసుపత్రి అందుబాటులోకి తెచ్చినట్లవుతుంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య స్పందిస్తూ రంగులు కూడా తెప్పించారని త్వరలోనే పనులు ప్రారంభింప చేస్తామన్నారు.

కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం వారి 97వ నెల కార్యక్రమం శనివారం స్థానిక సివియన్ రీడింగ్ రూమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులకు ఇళ్ల స్థలాలు, కళావేదిక గురించి, బస్సు, రైలు ఛార్జీల్లో రాయితీ కల్పించాలని సంఘం తరుపున మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, వాకా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దిమ్మె శిథిలం.. పొంచి ఉంది ప్రమాదం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: నాగులుప్పలపాడు ప్రైవేటు పాఠశాల సమీపంలో పరివర్తకం ఏర్పాటు చేసిన దిమ్మె పూర్తిగా దెబ్బతింది. సిమెంట్ దిమ్మె పగుళ్లు వచ్చి పరివర్తకం ఓ వైపు ఒరిగిపోయింది. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన ఉప్పుగుండూరులో గంగమ్మ హోటల్ కూడలిలో శనివారం చోటు చేసుకొంది. వివరాల ప్రకారం..బాపట్ల జిల్లా పెదగంజాం మండలం బుచ్చిగుంట గ్రామానికి చెందిన సీహెచ్ చిన్నబాబు మట్టిగుంట వైపు నుంచి స్వగ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. ఈ క్రమంలో ఉప్పుగుండూరులోని గంగమ్మ హోటల్ సెంటర్‌లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

కేకు కత్తిరిస్తున్న సూదునగుంట ఇందిరాప్రసాద్

ఘనంగా ఎల్వీ ప్రసాద్ వైద్యశాల వార్షికోత్సవం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఏపీ గురుకుల పాఠశాల్లోని ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం వైద్యశాల 12వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల స్థల దాత సూదునగుంట ఇందిరాప్రసాద్ కేకును కత్తిరించారు. కార్యక్రమంలో స్థల దాత సూదునగుంట అరుణ్‌బాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అనంతయ్య, కంటి వైద్యశాలకో ఆర్డినేటర్ సలాంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

ఒంగోలు నగరం: నగరంలోని శ్రీహర్షిణి డిగ్రీ, పీజీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకుడు ఎల్.రవి కాంతరెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు జె.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో పరిశోధనా గ్రంథాన్ని సమర్పించగా యూనివర్సిటీ వారు పీహెచ్‌డీ ప్రకటించారు. ఈ సందర్భంగా రవికాంత రెడ్డిని హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, కార్యదర్శి గోరంట్ల కవిత అభినందించారు.

హెచ్చరిక

మా క్లయింటు శ్రీ విజయలక్ష్మీ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లు, గుండ్లాపల్లి మరియు SVL రైస్ స్టోర్స్ ఒంగోలు మేనేజింగ్ పార్టనర్ శ్రీ బెజవాడ పూర్ణచంద్రరావుగారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది నోటీసు జారీ చేయడమైనది.

మా క్లయింటు వారు **SBI SARB విజయవాడ** వారితో లోన్ సెటిల్‌మెంట్ చేసుకొనుటకు OTS కుదిరిన దరిమిలా అందులో భాగంగా ఈ క్రింది ఆస్తులను అమ్మి OTS కు జమ చేసేందుకు కొనుగోలు దారులైన బాలినేని నాగేశ్వరరావు మరియు రామినేని సూరిబాబు మరియు పద్మలత గార్లతో ఈ క్రింది షెడ్యూలు ఆస్తులను అమ్మకపు ఒప్పందం చేసుకొనిన దరిమిలా కొనుగోలుదారులు అడ్వాన్స్ అమౌంటును **SBI SARB విజయవాడ అకౌంటు నెం. 41714470710**కు జమచేయగా ఆ యొక్క అమౌంటును **SBI SARB విజయవాడ** బ్యాంకు వారు స్వీకరించియున్నారు. సదరు లావాదేవికు సంబంధించి అగ్రిమెంటు ఒంగోలు జాయింటు సబ్ రిజిష్టరు వారి ఆఫీసులో **డాక్యుమెంట్ నెం. 26978/2024 తేది 04.04.2024**ది మరియు **డాక్యుమెంటు నెం. 27460/2024 తేది 04.04.2024** దిగా రిజిస్ట్రేషన్ చేసుకొనియున్నారు.

తదుపరి మిగిలిన అమ్మకపు బ్యాలెన్సు అమౌంటును జమ చేయుటకు బ్యాంకు వారికి లెటర్లు వ్రాసినను బ్యాంకు వారు మిన్నకుండినారు.

సదరు విషయముపై గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు **1. W.P. No. 13368/2024, 2. W.P. No. 17372/2024 3. W.P.No. 17377/2024** కేసులు మరియు DRT కోర్టు, విశాఖపట్నం నందు **S.A.No. 551/2024** మరియు **S.A.No. 334/2025** కేసులు పెండింగులో ఉన్నవి.

షెడ్యూలు: ఐటం 1: ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ రాజీవ్‌నగర్ - సర్వే నెం. 305లోని ప్లాటు నెం 15 మరియు ప్లాటు నెం. 17లో కొంత భాగం కలిపి 347.30 చ.గలో సేల్‌డీడ్ నెం: 7703/2007కు హద్దులు. **తూర్పు:** సీహెచ్. సుబ్బారావు, **దక్షిణం:** ఎన్.వెంకటేశ్వర్లు ప్లాట్ నెం: 17, **పడమర:** బజారు 30 అIIలు, **ఉత్తరం:** ప్లాటు నెం. 13.

ఐటం 2: ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ రాజీవ్‌నగర్ - సర్వే నెం. 306లోని ప్లాటు నెం 16 212 చ.గ.లకు సేల్‌డీడ్ నెం. 4738/2007కు హద్దులు **తూర్పు:** కె.విశ్వనాథన్‌గారి ప్లాట్ నెం. 17, **దక్షిణం:** వి.నారాయణరావు ప్లాట్ నెం: 18, **పడమర:** బజారు 30 అIIలు, **ఉత్తరం:** రోడ్డు 40 అIIలు.

ఐటం 3: ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ రాజీవ్‌నగర్ – సర్వే నెం. 305లోని ప్లాటు నెం 15 మరియు ప్లాటు నెం:17లో కొంత భాగం కలిగి 347.30 చ.గ.లో సేల్‌డీడ్ నెం: 7016/2007కు హద్దులు. **తూర్పు:** సీహెచ్. సుబ్బారావు, **దక్షిణం:** ఎన్.వెంకటేశ్వర్లు ప్లాట్ నెం. 17, **పడమర:** బజారు 30 అIIలు, **ఉత్తరం:** ప్లాటు నెం. 13.

ఐటం 4: ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ రాజీవ్‌నగర్ – సర్వే నెం. 289/1 ప్లాటు నెం3లో 416 చ.గ.లు సేల్‌డీడ్ నెం: 3724/2006కు హద్దులు. **తూర్పు:** డి.బుడ్డయ్యగారు, **దక్షిణం:** 100 అ.ల రోడ్డు, **పడమర:** 30 అIIలు రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం.4.

Sarfaesi చట్ట ప్రకారం సేల్‌నోటీసు నందు పై కేసులను, **encumbrance** ను ప్రజలకు తెలియపరచకుండా సేల్ నోటీసు ఇచ్చియున్నారు.

సదరు విషయములను ఇందుమూలంగా ప్రజలకు తెలియజేస్తూ భవిష్యత్తులలో జరగబోవు చట్టబద్ధమైన చర్యలను తెలియజేయడమైనది.

ఇట్లు సం/- **SHAIK SAMDANI,** M.B.A., LL.B., Advocate
Ongole. Mobile: 99591 43007

పాదయాత్రలో బౌద్ధ ధర్మంపై ప్రచారం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ట్రంకురోడ్డు, గానుగపాలెం, రంగారాయుడు చెరువు మీదుగా గాంధీ పార్కు వరకు కొనసాగింది. పాదయాత్రలో ప్రజలకు బౌద్ధ ధర్మ అవగాహన కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు వై.హరిబాబు మాట్లాడుతూ, బౌద్ధ ధర్మంలో శీలం, జ్ఞానం ప్రధానమన్నారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు చుండూరి రంగారావు, చావలి సుధాకరరావు, వై.మహేష్, కత్తి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలకు సౌర విద్యుత్తు కల్పించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద ఎస్సీ కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా సౌర విద్యుత్తు ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లగా ఎస్సీలకు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు పథకాన్ని కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. కెవీపీఎస్ నాయకులు బి.రఘురామ్, అట్లూరి రాఘవులు, వి.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

రుణం అందుకో.. భవిత మలుచుకో..

న్యూస్‌టుడే, మద్దిపాడు:

మహిళలకు స్త్రీ నిధి అండగా నిలవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గత నిబంధనలు తొలగించి సరళతరం చేసింది. స్వయం సహాయక సంఘాల పిల్లల చదువు నిమిత్తం స్త్రీనిధి ద్వారా విద్యా రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించింది. సంఘ సభ్యుల పిల్లల చదువుకు రూ.లక్ష వరకు రుణం అందించేందుకు కార్యాచరణ రూపొందించింది. దీనివల్ల ఆర్థిక సమస్యల నుంచి వారు ఉపశమనం పొందే వీలు కలుగుతోంది.

గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు..

ప్రతి సంఘానికి గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు. రుణం తీసుకున్న సభ్యురాలికి బీమా సౌకర్యం కల్పిస్తారు. సభ్యురాలు ప్రమాదవశాత్తూ మరణిస్తే రుణం మాఫీ అవుతుంది. గతంలో 12 శాతం ఉన్న వడ్డీ రేటును 6 శాతానికి తగ్గించారు. నిర్ణీత గడువులోపు రుణం చెల్లించేవారికి అదనపు రాయితీ సైతం వర్తింపజేస్తామని అధికారులు వివరిస్తున్నారు.

స్త్రీనిధి మంజూరుకు నిబంధనలు సరళతరం

విద్యా రుణంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం సుబ్బారావు

మండలం	సహాయక సంఘాలు	సభ్యులు
ఒంగోలు	695	6977
కొత్తపట్టణం	1481	14249
చీమకుర్తి	1253	12550
సంతనూతలపాడు	1263	12906
మద్దిపాడు	1377	13679
నాగులుప్పలపాడు	1784	18358

◗ ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాలలో మొత్తం ఆరు మండలాలున్నాయి. వీటిలోని సభ్యులు ఆర్థిక అవసరాలు తీరే విధంగా రుణం పొందడానికి అధికారులు మరింత చొరవ చూపాల్సి ఉంది.

◗ ప్రభుత్వం అందిస్తున్న విద్యా రుణం సదుపాయంపై స్వయం సహాయక సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం. వారి పిల్లల భవిష్యత్‌కు ఉపయోగపడేలా అవసరమైన సభ్యురాలికి రూ.లక్ష వరకు రుణం అందిస్తాం. పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటే ఎంతో మేలు.
– కాకుమాను సుబ్బారావు, ఏపీఎం, మద్దిపాడు.

(c) eenadu

తరువుకో సూక్తి... ఆసక్తి

నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో ప్రతి చెట్టుకు ఆరోగ్యంపై అవగాహన సూక్తుల ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. అక్కడకు వచ్చేవారు వాటిని స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. నడక, వ్యాయామం, యోగా చేస్తూ విరామ సమయంలో సూక్తులు చదివి అనంతరం ఆచరిస్తున్నారు. – ఈనాడు, నెల్లూరు

బిట్రగుంటలో సలసల

56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

బిట్రగుంటలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. రైల్వేస్టేషన్ యార్డులో రైలు పట్టాలపై శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం అయిదు గంటలు దాటినా వడగాలులు తగ్గకపోవడంతో స్థానికులే కాదు రైలు ప్రయాణికులు కూడా బెంబేలెత్తిపోతున్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో 53 డిగ్రీలు ఉండడంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. బోగోలు, విశ్వనాథరావుపేట ప్రధాన వీధులు సాయంత్రం వరకు నిర్మానుష్యంగా కనిపించాయి. – న్యూస్‌టుడే, బిట్రగుంట

మనం పీల్చేది రోగాలే!

నగర, పట్టణాల్లో పరిమితికి మించి ధూళి కణాలు

నెల్లూరు బ్యారేజీ సమీపంలో ఏర్పాటు చేసిన గాలి నాణ్యత కొలిచే పరికరం, వివరాలు చూపించే డిజిటల్ బోర్డు

ఈనాడు, నెల్లూరు: స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే

నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో వాయు కాలుష్యం పెరుగుతోంది. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు, పొగ, ధూళి కణాలు, చెత్తను కాల్చడం ఇందుకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. పీఎం 2.5, పీఎం 10తో పాటు నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటివి స్వచ్ఛమైన గాలిని విషతుల్యం చేస్తున్నాయి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవల నిర్వహించిన గాలి నాణ్యత సర్వేలో నెల్లూరు నగరంలో ఏక్యూఐ స్థాయి పలు ప్రాంతాల్లో 160-220 మధ్య నమోదవగా.. సూక్ష్మ, అతి సూక్ష్మ ధూళి కణాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే మూడింతలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

2016లో ప్రమాదకర నగరాల జాబితాలో...

నగరంలో 40 శాతం కాలుష్యం రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా నుంచే వస్తున్నట్లు వివిధ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. దీంతో పాటు పారిశ్రామికీకరణ, అశాస్త్రీయ పారిశుద్ధ్య నిర్వహణ తదితరాలతో 2016లో ప్రమాదకర నగరాల జాబితాలో చేరింది. నాలుగేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉన్నట్లు అధికారులు చెబుతున్నా.. వాస్తవాలను బయట పెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. 2013లో గాలిలో పీఎం 10 ధూళి కణాలు 62 ఉండగా- 2016లో 66కు పెరిగాయి. 2018 నుంచి కాస్త తగ్గుముఖం పట్టినట్లు అధికారులు చెబుతున్నా.. పరిస్థితి వేరుగా ఉంది.

ఏక్యూఐ	తీవ్రత	ఆరోగ్యంపై ప్రభావం
0–50	మంచిది	పెద్దగా ఇబ్బంది ఉండదు
51–100	సంతృప్తికరం	సున్నిత ఆరోగ్యం ఉన్నవారిపై
101–200	మధ్యస్థం	ఆస్తమా, గుండె జబ్బులున్న వారికి ఇబ్బంది
201–300	హీనం (పూర్)	ఊపిరి తీసుకోవడంలో అవస్థలు
301–400	అతిహీనం	శ్వాసకోశ సమస్యలు
401–500	ప్రమాదకరం	ఆరోగ్యవంతులపైన ప్రభావం.. జబ్బుల తీవ్రతను పెంచుతుంది.

ఇదీ పరిస్థితి

2025లో ఇప్పటి వరకు 193 రోజులు పూర్తి కాగా.. స్వచ్ఛమైన గాలి ఉన్న రోజు ఒక్కటీ లేదు. 133 రోజుల్లో మధ్యస్థం, 58 రోజులు హీనం, ఒక రోజు అనారోగ్యకరంగా ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అత్యధికంగా పీఎం 2.5 జనవరిలోనే నమోదైంది. వీటి కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నివారణకు ప్రత్యేక చర్యలు

గాలి కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. మొక్కలు పెంచడం, ప్రజలకు అవగాహన కల్పించడం వంటివి చేస్తున్నాం. వాహన ఇంధన వృథాతో కాలుష్యం పెరుగుతోంది. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రయోజనం ఉంటుంది. – అశోక్, ఈఈ కాలుష్య నియంత్రణ మండలి

ఓటర్లను ఆకర్షించేందుకు...

మద్యం పంపిణీ చేయమని చెప్పారా?

పోలీసు కస్టడీలో తొలిరోజు కాకాణికి 35 ప్రశ్నలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ప్రశ్న: అక్రమ మద్యం తరలించేందుకు ఉపయోగించిన మూడు కార్ల డ్రైవర్ల పేర్లేమిటి?
జవాబు: ఎన్ని కార్లు వాడారో? ఏ వాహనాలు వాడారో తెలియని నాకు.. డ్రైవర్ల విషయం ఎలా తెలుస్తుంది.

? ఓటర్లను ఆకర్షించేందుకు మద్యం పంపిణీ చేయమని మీరు ఎవరినైనా ఆదేశించారా?
✓ నేను ఆదేశించలేదు. నాకు ఆ అలవాటు లేదు. నాకు సంబంధం లేదు.

? ఎన్నికల సమయంలో మీ తరపున మద్యం పంపిణీని ఎవరు సమన్వయం చేశారు?
✓ నేను పంపిణీ చేయమని ఎవరికీ చెప్పలేదు. చెప్పను కూడా.. పంపిణీలోగానీ, మద్యం కొనుగోలులో గానీ నా పాత్ర ఎప్పుడూ ఉండదు.

- మద్యం అక్రమ నిల్వల కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు అడిగిన ప్రశ్నలు.. వాటికి ఆయన ఇచ్చిన సమాధానాలు ఇవి.

ఎన్నికల సమయంలో ముత్తుకూరు మండలం పంటపాలెంలో అక్రమంగా మద్యం నిల్వలు ఉంచారని మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇందుకూరుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆ కేసులో విచారించేందుకు కాకాణిని ఇందుకూరుపేట పోలీసులు కస్టడీకి కోరగా.. న్యాయస్థానం రెండు రోజులు అనుమతి ఇచ్చింది. అందులో భాగంగా శనివారం ఉదయం 11.40 గంటలకు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో విచారణ ప్రారంభమైంది. మొత్తం 35 ప్రశ్నలు అడిగారు. రాపూరు స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన వివరాలు సైతం అడిగారు. మద్యం నిల్వలు ఎలా ఉంచారు? దానికి కారణాలు? అందులో ఎవరెవరి పాత్ర ఉంది? నాడు పంటపాలెం వద్ద 4,232 మద్యం సీసాలు పట్టుబడినట్లు నమోదైన కేసులో అభిప్రాయాలపైనా ఆరా తీశారు. విచారణ మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగింది.

ఇంటి గుట్టు.. యాప్‌తో కనిపెట్టు!

అప్షన్-3లో నిర్మించిన ఇళ్లను మళ్లీ పరిశీలిస్తున్న సిబ్బంది

కలువాయి: మొబైల్ యాప్‌లో ఇంటి ఫొటోను నమోదు చేస్తున్న అధికారి

ఈనాడు, నెల్లూరు: 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' పేరిట వైకాపా ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ఆప్షన్-3 ద్వారా అందరికీ నాణ్యమైన ఇళ్లు కట్టిస్తామని మభ్యపెట్టింది. చివరకు ఆ పార్టీ నాయకులే గుత్తేదారుల అవతారమెత్తి.. యథేచ్ఛగా దోపిడీకి పాల్పడ్డారు. కొందరు నాణ్యతను గాలికి వదిలేస్తే.. మరికొందరు నిర్మాణాలే ప్రారంభించకుండా ఇనుము, సిమెంట్, నగదు మింగేశారు. కూటమి అధికారంలోకి రాగానే జగనన్న కాలనీల్లో జరిగిన మోసాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించగా.. అధికారులు రూ. కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైనట్లు గుర్తించారు. ప్రమేయం ఉన్నట్లు భావించిన అధికారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు వివరణ కోరారు. తాజాగా విచారణను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించగా.. గృహ నిర్మాణశాఖ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి చిత్రాలు తీసి. . అందులో నిక్షిప్తం చేసే ప్రక్రియను ప్రారంభించారు.

అక్రమాలు నిగ్గు తేలేనా?

జిల్లాలో 29,238 ఇళ్ల నిర్మాణ బాధ్యతను ఆప్షన్-3లో భాగంగా 180 మంది గుత్తేదారులకు అప్పగించారు. వారు గత ఏడాది జూన్ వరకు 5,954 పూర్తి చేయగా.. 1024 అసలు ప్రారంభించనే లేదు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. దీనికి కాంట్రాక్టర్లకు రూ. 340 కోట్ల విలువైన సామగ్రి, నగదు అందజేశారు. కాగా, కొందరు గుత్తేదారులు ఇళ్లను ప్రారంభించకుండానే.. సామగ్రి తీసుకున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆప్షన్-3లో నిర్మించినట్లు చెబుతున్న ప్రతి ఇంటిని పరిశీలించాలని నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల ప్రకారం.. క్షేత్రస్థాయిలోని పరిస్థితిని సరిపోల్చనున్నారు. దీంతో అక్రమార్కుల లెక్క తేలనుందన్న చర్చ జోరందుకుంది.

- దీనిపై గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్ వివరణ కోరగా.. గత ప్రభుత్వంలో ఆప్షన్-3 కింద నిర్మించిన ఇళ్లపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవమే. ప్రస్తుతం దీని కోసం ప్రత్యేక యాప్ రూపొందించారు. ఒక్కో ఇంటిని పరిశీలించి.. అందులో వివరాలు నమోదు చేస్తున్నాం అన్నారు.

ప్రజాప్రతినిధులు పట్టించుకుంటేనే?

గత ప్రభుత్వంలో.. వైకాపా నాయకులతో కలిసి పేదల సొమ్మును దిగమింగిన కొందరు.. ప్రస్తుతం కూటమి నాయకుల చెంత చేరారు. చోటాలకు డబ్బు ఎరచూపి.. అక్రమాలను కప్పిపుచ్చుతున్నారు. తప్పు చేసినట్లు తేలి విధుల నుంచి సస్పెండ్ అయిన అధికారులు.. మళ్లీ పోస్టింగ్‌లు తెచ్చుకోవడం వివాదాస్పదంగా మారుతోంది. ఓ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధి వద్దని చెప్పిన వివాదాస్పద అధికారిని.. మరో నియోజకవర్గంలో నాయకులు ప్రోత్సహిస్తుండటంపైనా.. వారికి వంత పాడుతుండటంపైనా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధులు దృష్టిపెడితేనే.. పేదలకు న్యాయం జరుగుతుందని లబ్ధిదారులు కోరుతున్నారు.

సంయుక్త ఎల్‌పీఎం సమస్యకు సత్వర పరిష్కారం

మాట్లాడుతున్న భూపరిపాలన ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: తహసీల్దార్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా.. గ్రామాల్లో పర్యటించినప్పుడే సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపగలుగుతారని భూపరిపాలన ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఆనంద్‌తో కలిసి ఆమె.. కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. విధుల విషయంలో బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ప్రధానంగా రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో జాయింట్ ఎల్‌పీఎంను త్వరగా విడగొట్టి.. వ్యక్తిగతంగా పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధిని అర్హులైన రైతులకు అందించేందుకు ఇదెంతో అవసరమన్నారు. నీటి తీరువా వసూళ్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. మండలాల వారీగా తహసీల్దార్లతో సమావేశాలు నిర్వహించి.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవోలకు సూచించారు. డీఆర్వో హుస్సేన్‌సాహెబ్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రెండోరోజు.. అదేజోరు

ఉత్సాహంగా రెవెన్యూ క్రీడలు

బాస్కెట్‌బాల్ పోటీలో ఉద్యోగులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నిత్యం పని ఒత్తిడితో ఉండే రెవెన్యూ ఉద్యోగులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రెండోరోజు శనివారం రెవెన్యూ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు తమ ప్రతిభను చూపారు. కలెక్టర్ ఆనంద్ తమ టీమ్ కలెక్టరేట్ క్రీడాకారులతో కలిసి షటిల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ పోటీల్లో పాల్గొని అద్భుత ఆటతీరును ప్రదర్శించారు. ఇండోర్, అవుట్‌డోర్ క్రీడల్లో కలెక్టరేట్, ఆత్మకూరు, నెల్లూరు, కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్ల ఉద్యోగులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో హుస్సేన్‌సాహెబ్, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు పావని, వంశీకృష్ణ, డీఎస్‌డీవో యతిరాజ్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షటిల్ ఆడుతున్న కలెక్టర్ ఆనంద్

పండు ఈగ.. ఫలితం లేక!

ఉలవపాడు ప్రాంతంలో నరికేసిన మామిడితోట

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పండు ఈగ (ఫ్రూట్ ఫ్లై).. ఉలవపాడు మామిడి ఖ్యాతిని, నాణ్యతను, ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. కాయ మెరిసిపోతూ చూపరులను ఆకట్టుకుంటున్నా.. లోపల కుళ్లిపోయి పురుగులు దర్శనమిస్తుండటంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దిగుబడులు సగానికి తగ్గగా.. ధరలు సైతం ఆశాజనకంగా లేక రైతులు నష్టపోతున్నారు. చివరకు తోటలను తొలగిస్తున్నారు. శాస్త్రవేత్తలు, అధికారులు చొరవ చూపి.. చక్కదిద్దకపోతే.. ఉలవపాడు మామిడి తోటలు గతం అనేలా పరిస్థితులు మారుతున్నాయి.

14 వేల ఎకరాల్లో...

కందుకూరు డివిజన్ పరిధిలోని ఉలవపాడు, గుడ్లూరు, కందుకూరు ప్రాంతాల్లో సుమారు 14వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నట్లు అంచనా. గతంలో ఎకరాకు 4 టన్నుల చొప్పున దిగుబడి వచ్చేది. గత మూడేళ్లుగా పండు ఈగ, టెంకె పురుగు, తేనె మంచు తెగుళ్ల ప్రభావం తోటలపై తీవ్రంగా ఉంది. దాంతో దిగుబడి సరాసరిన 2 టన్నులే వస్తోంది. గత ఏడాది వరకు ఇసుక నేలల్లోని తోటల్లో వచ్చే కాయల్లోనే పురుగు వచ్చేది. ఈ ఏడాది ఎర్ర, నల్లమట్టి నేలల్లోని తోటలకూ వ్యాపించింది. ఆ ప్రభావంతో ధరలు పడిపోయి.. పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే 500 ఎకరాల్లో తోటలు తొలగించగా.. ఇదే పరిస్థితి కొనసాగితే.. వేలాది ఎకరాల్లో కనుమరుగవుతాయని రైతులు అంటున్నారు.

పురుగుపై పరిశోధన చేయాలి

నాకున్న 5 ఎకరాల్లో.. ఇప్పటికే మూడింటిలో తోటలు తొలగించి సవకలు సాగు చేస్తున్నా. బంగిన పల్లికి పురుగు వస్తోందని ఇటీవల పునారస సాగు చేస్తున్నా అదే పరిస్థితి. దీనిపై శాస్త్రవేత్తలు, అధికారులు పరిశోధనలు చేయాలి. పురుగును నివారించకపోతే మరో పదేళ్ల తర్వాత ఉలవపాడు మామిడిని మ్యూజియంలో చూసుకోవాల్సి వస్తుంది.
– సీహెచ్ వెంకటసుబ్బారెడ్డి, చినిగేపాలెం

సమష్టి సస్యరక్షణతో...

వేడి, ఉక్కపోత వాతావరణం చల్లబడిన సమయంలో పండు ఈగ ఉద్ధృతి ఎక్కువగా ఉంటోంది. రైతులందరూ ఒకేసారి క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడం.. ట్రాప్‌ల వినియోగం చెట్లపై ప్రభావం తగ్గుతుంది. సస్యరక్షణ విషయంలో కౌలుదారులు, రైతుల మధ్య సమన్వయం అవసరం.
– బి.జ్యోతి, కందుకూరు ఉద్యానశాఖ అధికారి

బడి నిర్వహణకు నిధులు

జిల్లాకు రూ. 2.88 కోట్లు విడుదల

కలిగిరిలో ఏపీ ఆదర్శ పాఠశాల

న్యూస్‌టుడే, దుత్తలూరు

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ నిధులు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఆయా బడుల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా వాటిని కేటాయించారు. చిన్న చిన్న మరమ్మతులతో పాటు సుద్దముక్కలు, డస్టర్లు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. దీంతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల్లో హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలో 2,571 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. వీటిలో సుమారు 3.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. బడుల నిర్వహణకు ఏటా రూ. 5.56 కోట్లు విడుదల కావాల్సి ఉండగా.. అందులో 50 శాతం మేర.. రూ. 2.88 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలినవి తర్వాత ఇవ్వనున్నారు. 1 నుంచి 30 మంది వరకు విద్యార్థులు ఉంటే రూ. పది వేలు, 31-100 ఉంటే రూ.25 వేలు, 101-250 ఉంటే రూ. 50వేలు, 251-1000 ఉంటే రూ. 75వేలు, వేయి మందికి పైగా ఉన్న పాఠశాలలకు ఏడాదికి రూ. లక్షకుపైగా ప్రభుత్వం విడుదల చేస్తోంది.

గత ప్రభుత్వంలో సొంత నిధులే! వైకాపా ప్రభుత్వంలో నిర్వహణ నిధులు సకాలంలో విడుదల కాక ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఏడాది మొత్తంలో రెండు విడతలుగా 20 శాతం విడుదల చేసి.. చేతులు దులుపుకొన్నారు. దాంతో భారం ఆయా ప్రధానోపాధ్యాయులపై పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పాఠశాలల విద్యుత్తు బిల్లులను ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు విడుదల చేసింది.

పాఠశాలల ఖాతాల్లో జమ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పాఠశాలల నిర్వహణ నిధులు విడుదల చేసింది. ఏడాదికి రూ. 5.56 కోట్లు రావాల్సి ఉండగా.. మొదటి విడతగా రూ. 2.88 కోట్లు వచ్చాయి. అవి నేరుగా పాఠశాలల ఖాతాలకే జమవుతాయి. సద్వినియోగం చేసుకోవాలి. – వెంకటసుబ్బయ్య, ఏపీసీ, ఎస్ఎస్ఏ

(c) eenadu

అక్షరాల సాగు.. మెలకువలు బాగు

సేంద్రియ ఎరువులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

గుడ్లూరు, కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చినలాటరపి ఉద్యాన కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలు చేస్తూ.. రైతులకు సూచనలు ఇస్తున్నారు. వారిని లాభాల బాట పట్టించేలా సాగులో మెలకువలు తెలియజేస్తున్నారు. గుడ్లూరు మండలం చినలాటరపి వద్ద ఉద్యాన కళాశాలను 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం మంజూరుచేయగా.. ప్రస్తుతం కందుకూరు మండలం ఓగూరులో ఓ ప్రైవేటు కళాశాలలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. 200మందికిపైగా విద్యనభ్యసిస్తున్నారు.

సేంద్రియ విధానం ప్రోత్సహించేలా.. క్షేత్ర పర్యటనలో భాగంగా కళాశాల దత్తత గ్రామాలైన ఓగూరు, పలుకూరు, మహదేవపురం, బొంతావారిపాలెంతోపాటు కృషి విజ్ఞాన కేంద్రాలున్న ఇతర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సి ఉంటుంది. సుమారు ఆరునెలల పాటు అక్కడే ఉండి ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకుంటారు. రైతులతో మమేకమై పంటలకు చీడపీడలు ఆశించకుండా నివారణకు సూచనలిస్తారు. సేంద్రియ విధానాన్ని ప్రోత్సహిస్తారు. కషాయాల తయారీలో రైతులకు నైపుణ్యాలు పెరిగేలా చేస్తారు. మార్కెటింగ్ విధానాలు తెలియజేస్తారు. చిరుధాన్యాల ఉత్పత్తులు, కషాయాలను వివిధ రకాల ప్రదర్శనల్లో ఉంచుతారు.

లాభసాటిగా ఉండాలనే..

డా. విజయభాస్కర్, అసోసియేట్ డీన్

స్థానిక రైతులకు కళాశాల సహాయంగా ఉంటుంది. ఉద్యాన పంటల సాగులాభసాటిగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా బోధన ఉంటుంది. త్వరలో చినలాటరపిలో నూతన కళాశాల భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం

విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన

కె.త్రిసాయి, ప్రవల్లిక, తృతీయ సంవత్సరం

రెండు సార్లు క్షేత్ర పర్యటనలు చేశాం. మామిడి, బొప్పాయి సాగుదారులను కలిసి సూచనలిచ్చాం. రాగులు, సామలు పండించే విధానాన్ని తెలియజేశాం. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వచ్చే విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించాం.

మార్కెటింగ్ ఎలా చేయాలో సూచించాం

దివ్యశ్రీ, షాహిదా, మూడో సంవత్సరం

మహదేవపురం, బొంతావారిపాలెం, పలుకూరులో పండ్ల తోటలను పరిశీలించాం. రైతులు కేవలం పండించడం, అమ్మకం ద్వారానే లాభాలు రావాలని చూస్తున్నారు. అలా కాకుండా మార్కెటింగ్ ఎలా చేయాలో సూచనలు చేశాం.

వైభవంగా కోనలో కల్యాణం

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోనలో శనివారం పలు వేడుకలు నిర్వహించారు. అభిషేకంతో పాటు కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి తిరుచ్చి ఉత్సవంతో పాటు సహస్రదీపాలంకార సేవ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

అన్నింటికీ ఆధారం.. పట్టించుకోని అధికారం

జగదేవిపేట నుంచి డేవిస్ పేటను కలిపే లింకు రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులు పండించిన ఉత్పత్తులను బయట మార్కెట్‌కు తీసుకుపోలేక ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, ఇందుకూరుపేట, నెల్లూరు (పద్మావతి సెంటర్)

నృత్యంలో రాణించి.. ప్రదర్శనలతో మెప్పించి

న్యూస్‌టుడే, మనుబోలు

ప్రాచీన నృత్యకళలపై చిన్నారులు మక్కువ చూపుతున్నారు. నలుగురిలో ప్రత్యేకత చూపాలనే ఆలోచనతో ఆసక్తి ఉన్న వాటిల్లో ముందడుగు వేస్తున్నారు. కొందరు చిన్నారులు కూచిపూడి నృత్యం నేర్చుకుంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే తమ ప్రదర్శనలతో బహుమతులు, ప్రశంసలు అందుకున్నారు. శ్రీసిద్ధి విశ్వనాథ కూచిపూడి కళాక్షేత్రంలోని చిన్నారులు సంప్రదాయ నృత్యాలు నేర్చుకుంటున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నాట్య మయూరాలుగా రాణిస్తున్నారు. పాదం కదిపితే నెమలి నాట్యాన్ని తలపించేలా ఔరా అనిపిస్తున్నారు. నాట్యంపై ఆసక్తితో చిన్నతనం నుంచి సాధన చేస్తున్నారు. కళాక్షేత్రం ప్రిన్సిపల్ సుస్మిత శిక్షణలో కూచిపూడి నృత్యంలో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు.

నృత్యమంటే ఎంతో ఇష్టం..

చదువుతోపాటు కూచిపూడి నృత్యమంటే ఎంతో ఇష్టమని చెబుతోంది మూడో తరగతి చదువుతున్న **రావుల అన్విత.** కోదండరామపురానికి చెందిన అంకోజీరావు, అఖిల దంపతులు కుమార్తెను ప్రోత్సహిస్తున్నారు. ప్రముఖ దేవాలయాలు, వివిధ ఆధ్యాత్మిక సభల్లో చేసిన ప్రదర్శనలకు బహుమతులు సొంతం చేసుకుంది. భవిష్యత్తులో వైద్యురాలు అవుతానని చెబుతోంది.

కళాకారిణిగా రాణిస్తా..

నృత్యం బాగా నేర్చుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతానంటోంది... **మోపూరి విన్మయిశ్రీ.** మనుబోలుకు చెందిన బాల ఓబయ్య, పద్మజ దంపతులు చదువుతో పాటు కూచిపూడి నృత్యం నేర్చుకునేలా సహకరిస్తున్నారు. భవిష్యత్తులో బాగా చదివి ప్రజల మన్ననలు పొందాలి. సంప్రదాయ నృత్యాన్ని పేదలందరికీ ఉచితంగా నేర్పించాలని అనుకుంటున్నా. సాధన చేస్తూ వివిధ ప్రాంతాల్లో ప్రదర్శలను ఇచ్చి ప్రశంసలు అందుకుంది.

నేర్చుకుని నలుగురికి నేర్పిస్తా..

నాట్యం నేర్చుకొని... నలుగురికి నేర్పిస్తానంటోంది.. **శ్రీరోషిత.** కోదండరామపురానికి చెందిన పిడకల వెంకట నరసారెడ్డి, కీర్తన దంపతుల కుమార్తె.. ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. తండ్రి వ్యవసాయం, తల్లి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తోంది. నృత్యంపై మక్కువతో నిత్యం సాధన చేస్తోంది. గురువు నేర్పిస్తున్న మెలకువలను పాటిస్తూ ఉత్తమ ప్రదర్శనలతో రాణిస్తోంది.

రైలులో గంజాయి అక్రమ రవాణా

12 కేజీలు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రైలులో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. నెల్లూరు రైల్వే డీఎస్పీ జి.మురళీధర్.. రైల్వే సీఐ ఎ.సుధాకర్‌తో కలిసి తన కార్యాలయంలో నిందితుడి వివరాలను శనివారం వెల్లడించారు. 'ఆపరేషన్ ఈగల్-2లో భాగంగా గంజాయి అక్రమ రవాణాపై కావలి, నెల్లూరు, గూడూరు రైల్వేస్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం గూడూరు రైల్వేస్టేషన్‌లో టాటా నగర్ - ఎర్నాకుళం రైలు దిగి ప్లాట్‌ఫారంపై అనుమానాస్పదంగా ఉన్న తమిళనాడు తిరువూరుకు చెందిన హరిహరణ్‌ను అదుపులోకి తీసుకుని బ్యాగులో ఉన్న 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కొంతకాలంగా ఏవోబీ, ఒడిశా ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తమిళనాడులో అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. నిందితుడిని అరెస్టు చేశాం. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1.20 లక్షలు ఉంటుంది' అని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసేందుకు కృషి చేసిన సీఐతోపాటు ఎస్సైలు జి.మాలకొండయ్య, చెన్నకేశవ, ఎస్.హరికృష్ణ, సిబ్బంది రవి, వెంకటేశ్వర్లు, కిరణ్‌ను డీఎస్పీ అభినందించారు.

IN THE COURT OF 1ST SPECIAL MAGISTRATE COURT, VIJAYAWADA IN CC.NO. 145/2025

Between:
M/s. Aruna Finance Ltd.
Rep.by its Authorized Representative ....Complainant
And
Suresetty Kavitha
W/o. S.Mahesh, Door.No. 9-812, Railway Feeders Road, Opp. CPI Office, Santha Peta, Nellore-524001, A.P. ....Accused

NOTICE

The complainant failed above case against you since your cheques bearing number 091721 dated 4-4-2024 for rupees 7,36,400/- and 091723 dated 15-4-2024 for rupees 7,36,400/- were dishonoured and you are evading to take summons and therefore you are hear by as per court Order appear before above said court on 31-07-2025 at about 10.30 A.M in person or through your advocate, failing which appropriate steps may be taken by the said Hon'ble court against you.

(By order of the Hon'ble Court)
Date of Adjournment:31-07-2025

P.Mohan Ram Prasad
Advocate for Complainant
Vijayawada. Ph:9848410237

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి నారాయణ అన్నారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ ఇంజినీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నెల్లూరును సమస్యలు లేని నగరంగా మార్చాలని అందుకు అధికారులు తమవంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. నగరవాసులు పుర సేవ యాప్ ద్వారా అప్‌లోడ్ చేసిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూపాలని సూచించారు. కలుషిత నీరు వస్తున్నట్లు ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. మంచి నీటి పైపులైన్ల కోసం తవ్విన రోడ్ల మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏ సమస్య వచ్చినా రాకుండా చేసినప్పుడే అధికారులు బాగా పనిచేసినట్లు తెలిపారు. కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తెదేపా నాయకులు మేడిశెట్టి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ అనురాధ పాల్గొన్నారు.

కత్తులతో బెదిరించి.. ఫోన్‌పేతో నగదు బదిలీ

నెల్లూరు(నేర విభాగం): అయిదుగురు వ్యక్తులు కత్తులతో బెదిరించి.. ఫోన్ పే నుంచి నగదు బదిలీ చేయించుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వెంకటాచలం మండలం కాకుటూరుకు చెందిన ఎస్.నాగేంద్ర నెల్లూరు బీవీ నగర్‌లోని ఓ బేకరీలో సేల్స్‌మేన్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఆయన మిత్రుడు కిరణ్‌తో కలిసి పొదలకూరు రోడ్డులోని ఓ బేకరీకి బయల్దేరారు. తల్పగిరి కాలనీ వద్దకు రాగా.. అయిదుగురు వ్యక్తులు వాహనాన్ని అడ్డగించారు. నగదు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని కత్తులతో బెదిరించారు. ఓ వ్యక్తి కత్తితో పొడిచేందుకు యత్నించారు. బెదిరిపోయిన నాగేంద్ర.. తన వద్ద నగదు లేదని చెప్పారు. ఫోన్ పేలో ఉన్నాయని చెప్పి అందులో నుంచి రూ.5వేలను నిందితుల్లో ఒకరి ఫోన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. విషయం ఎవరికైనా చెబితే అంతు చూస్తామని చెప్పి వెళ్లిపోయారు. బాధితుడు శనివారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుల్లో ముగ్గురు విజయ్, సుధీర్, సిరాజ్ అని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు అన్నాడు.. డబ్బు గుంజాడు

రూ. 1.20 లక్షలకు టోకరా.. ఫోన్‌లోనే నడిచిన వ్యవహారం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: 'నేను ఏఎస్సై మాట్లాడుతున్నా.. అత్యవసరంగా నగదు అవసరం ఫోన్‌పే చేయండి కావాల్సి వస్తే ఆగాక డబ్బు పంపిస్తా' అంటూ ఓ వ్యక్తి ఇద్దరు యువకుల నుంచి నగదు దోచేసిన సంఘటన శుక్రవారం జరిగింది. బాధితుల వివరాల మేరకు.. మండలంలోని హసనాపురం గ్రామానికి చెందిన హజరత్తయ్య అనే వ్యక్తి ఏఎస్ పేట బస్టాండ్ వద్ద నెట్ సెంటర్ నడుపుతున్నారు. రవికి స్నేహితుడైన దినేష్‌కు శుక్రవారం ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఏఎస్సై ఆనందరావును మాట్లాడుతున్నాని మా కానిస్టేబుల్ కుమార్తెకు యాక్సిడెంట్ అయిందని ఆసుపత్రిలో ఉన్నారని రూ.80 వేలు డబ్బులు కావాలని అడిగాడు. ఎవరైనా తెలిసినవారుంటే కమీషను ఇస్తాను చూడని చెప్పాడు. దినేష్ తన స్నేహితులకు విషయం చెప్పాడు. ఆ తర్వాత హజరత్తయ్య నుంచి రూ.60 వేలు, రూ.1.20 లక్షలు ఫోన్ పే ద్వారా పంపారు. దినేష్‌కు ఫోన్ చేయగా నగదు పంపలేదని అడిగారు. నాకు ఎవరూ ఇవ్వలేదని అతను తెలపడంతో మోసపోయామని గుర్తించారు. ఆ మేరకు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

హజరత్తయ్య పంపిన నగదు వివరాలు

పీఎం జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా రేపు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా సోమవారం ఉదయం 10.30 గంటలకు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీధర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని ఐటీఐ కళాశాలలో వివిధ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిపిన ధర)	రూ. 9,414
సవర ధర:	రూ. 75,312
వెండి గ్రాము :	రూ. 118.60

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	119
లేయర్	112
బ్రాయిలర్స్	216
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

FOR SALE

అమ్మకము - గానుగ చెక్క, వేరుశనగ, పొద్దుతిరుగుడు మరియు నువ్వుల చెక్క, అలాగే పాత వస్తువులు, ఖాళీ అట్ట బాక్సులు, ప్లాస్టిక్ బాటిల్స్, ఆయిల్ డబ్బాలు, పాత అల్యూమినియం, ఇనుము అమ్మకానికి కలవు. Cont: నెల్లూరు Ph: 7997991863, 8019977269

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc.) BA, B.Com., B.Sc., BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com., MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

Times Academy. 1-10, XI, XII, Inter, B.Tech, NEET, EAMCET, Degree, Diploma (SAT, GRE, CAT Math) Spoken English Home Tuitions & Online ✆ 7658958595.

COACHING CENTRES

I to X, ఇంటర్, EAMCET, JEE Mains, IIT & NEET లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీచరణ్ IIT & NEET అకాడమి. సంప్ర : ✆ 99635 18004

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు సబ్సిడీ
సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK Housing Financial Services Pvt Ltd.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

FOOD

HOME DELIVERY

Morning Veg. Break Fast Home Delivery is Available. Contact: 94907 25636

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

Veera వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు, మంచానున్న వారికి, కోమ స్థితి, నాజల్ ఫీడింగ్, పక్షవాతంతో బాధపడుతున్న వారికి అన్ని విధములుగా సేవలందించగల ఆశ్రమం, రవీంద్రనగర్, నెల్లూరు ✆ 95424 45666

REAL ESTATE

నెల్లూరులోని అన్ని లేఅవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.బి.నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు & ముత్తుకూరు రోడ్లు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్ర|| ✆ 97048 87739, 94409 34689

RRR కన్‌స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

నెల్లూరుకు అతి దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కేవలం 6 లక్షల నుంచి 10 లక్షల వరకు కలవు. సంప్రదించండి. ✆ 99630 01803

FLAT FOR SALE

2BHK, 925 Sft., Varshitha Heights, first floor, flot no. 104, Near Satyamji layout, Beside sachivalayam, kakupalli, Nellore. ✆ 94929 47704, K Venkatarao.

నెల్లూరు సిటీ, పెద్దచెరుకూరులోని సిరి గార్డెన్స్‌లో జానకీరామ టవర్స్‌లోని సెకండ్ ఫ్లోర్‌లో డబుల్ బెడ్‌రూమ్ 950 చ.అ., కారు పార్కింగ్‌తో సహా ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98499 32309

నెల్లూరు దర్గామిట్ట సరస్వతి నగర్‌లో మినర్వాగ్రాండ్ హోటల్ దగ్గర 1760 Sq.ft 3 BHK Flat the Best ఇంటీరియర్స్, 1 కార్ పార్కింగ్, 5.7 ankanam UDS తో ready to occupy For Sale. కాంటాక్ట్: 8374375708

FLATS FOR SALE
నెల్లూరు, పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లోని సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మించిన Pride Avenue అపార్ట్‌మెంట్ Ready to Occupation 3 BHK, 2 BHK Flats Salesకు కలవు.
Ph: 94402 76429, 93982 29337

★పెద్ద చెరుకూరు (అల్లీపురం) సిరిగార్డెన్స్‌లోని గణేష్ సాగర్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK East & West ఫేస్ ఫ్లాట్స్ (1300 Sft) అమ్మబడును. మర్రి శీనయ్య. ✆ 97019 04999, 96184 84822

నెల్లూరు, మారుతి షోరూమ్ ఎదురుగా గల Old Spinning Mill Layout (Sardar Vallabhaipatel Nagar) లో తూర్పు Plot No. 134, అంకణములు 40 అమ్మకమునకు ✆ 79898 70805

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

2 Bedroom Individual House for Sale at APHB Colony, Nellore. Only direct owners preferred. ✆ 8056180909.

ఇల్లు అమ్మబడును
నెల్లూరు బాలాజీ నగర్ గీతాంజలి స్కూలు రోడ్డులో 47 అం॥ స్థలంలో 44 అం॥ కట్టుబడి గల 2 అంతస్తుల ఇల్లు అమ్మబడును.
80748 16969
99498 94102

నెల్లూరు లేక్యూ కాలనీ 13వ వీధి నందు 18 అంకణాలు & 30 అంకణాలు స్థలంలో పాత ఇల్లు (తూర్పు ఫేసింగ్)తో సహా అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 94402 36236, 70369 58958

అల్లూరు మండలం, బట్రకాగొల్లు బస్టాండ్ పక్కన 20 అంకణముల ఇల్లు + షాపు, డబుల్ బెడ్ రూమ్ గల ఇల్లు అమ్మబడును. కేశవ ప్రొవిజన్స్, అల్లూరు. సంప్ర|| ✆ 98494 15760

పొదలకూరు రోడ్, కావేరి నగర్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో G+1 హౌస్ అమ్మకానికి కలదు. ఓన్ కన్‌స్ట్రక్షన్. వివరాలకు : 77022 80542, 99499 20148.

నెల్లూరు, పడారుపల్లి మారుతి లేఅవుట్‌లో 22 అం||లో 25 అం|| కట్టుబడి గల డూప్లెక్స్ ఇండిపెండెంట్ ఇల్లు, 3 బెడ్‌రూంలు, వెస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్ అమ్మబడును. దర : 90 లక్షలు ✆ 94401 82350

LAND FOR SALE

Land for Sale: నాలుగు ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్, NH5 బైపాస్ పక్కన. Contact: 98490 48316, 92999 90603

LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

LAND FOR SALE
నెల్లూరు జిల్లా, రాపూరు మండలం సిద్దవరం గ్రామము నందు 4.5 ఎకరముల ల్యాండ్ అమ్మకమునకు కలదు
90008 69241
77803 25546

PLOT FOR SALE

TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91', Near RTC Bus stand. Suitable for Commercial. Con: 94415 74455.

కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో 40 అడుగులు రోడ్డులో తూర్పు ఫేసింగ్, 17 అం||ల (25'-6"x48'-0" కొలతలు) ఖాళీ స్థలము అమ్మబడును. దర : 27 లక్షలు. ✆ 92434 52406

వనంతోపు సెంటర్‌కు దగ్గరలోని స్నేహనగర్‌లో 27 అంకణాలు తూర్పు వాకిలి ప్లాట్ మరియు 22.5 అంకణాలు పడమర వాకిలి ప్లాట్ అమ్మకానికి కలదు. Contact: 96422 18382

అం॥ 30 వేల నుండి 4 లక్షల వరకు ద్వారకమయి, కాకుపల్లి, ఎన్టీఆర్ నగర్ హైవే, పద్మావతి, అల్లీపురంలలో ప్లాట్స్ బ్యాంకు లోనుతో అమ్మబడును. సంప్ర : 77020 23359

నెల్లూరు టౌన్‌కి దగ్గరగా అల్లీపురం, పెద్ద చెరుకూరు, 3వ మైలు, కొత్తకాలవ సెంటరు దగ్గర నుడా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్. ✆ 91214 59131, 76619 63007

బిట్రగుంట బోగోలు గ్రామ పంచాయతీ తెలుగు బాప్టిస్ట్ చర్చి దగ్గరలో 50 అంకణముల స్థలం అమ్మబడును. Contact: 94447 70950.

నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ దగ్గర అయోధ్యనగర్‌లో 33 1/3 అంకణముల ఈస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91779 12288

నెల్లూరు ఇస్కాన్ సిటీలో ప్లాట్లు: ఇస్కాన్ సిటీ సి-బ్లాక్ దగ్గర 25 కళాసంఘాల స్టూడియో సమీపంలో చిన్న ఇళ్ళు కట్టుకొనే వారికి 9 అంకణముల ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 98496 56679.

నెల్లూరు, బుజబుజనెల్లూరు, నేషనల్ హైవేకి దగ్గరగా పడమర వైపు 22 అంకణాల స్థలం (పడమర ఫేసింగ్) అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 94903 21321

మనుబోలులో ప్లాటు అమ్మబడును. ఫోన్ నెంబరు: 70934 79528

PLOTS FOR SALE
కమర్షియల్ ప్లాట్స్ : నెల్లూరు టౌన్ దగ్గరగా బొంబే హైవే, చెన్నై హైవే సమీపంలో నుడా & తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు.
✆ 93469 48665 93817 79202

TO LET

To-Let, Flat No 106, 2 BHK, 1 st Floor, Sahithi Avenue, Vedayapalem. Ph No 9440275482.

నెల్లూరు, శాంతినగర్, చర్చి వెనుక సందులో 2 బెడ్ రూమ్ ఇల్లు, 2nd ఫ్లోర్‌లో అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. అద్దె : 10,000 ✆ 94412 09841

Two Bedroom Flat Totally Renovated for Rent Flat No: 12, Raghava Apartment, Tekkemitta with Pooja, Attached Bath. Contact Sridhar. ✆ 97012 34748, 79835 10562

నెల్లూరు ఆచారి వీధి కలెక్టరేట్ ఎదురు లస్సీ షాప్ పక్క బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ నందు 3 బెడ్ రూమ్ ఇల్లు, ఆఫీసులకు గానీ / ఫ్యామిలీస్‌కి గానీ అద్దెకి ఇవ్వబడును. ✆ 94411 23366

మైపాడుగేట్ నవాబుపేట శ్రీరామ్‌నగర్ కాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ నందు 2 బెడ్‌రూమ్ హౌస్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 94407 40649

నెల్లూరు ట్రంక్‌రోడ్డు చందన బ్రదర్స్ ప్రక్కన N.R.Leafs అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్, అన్ని వసతులతో బాడుగకు ✆ 97047 79973, 94407 21288

FOR SALE / TOLET
Commercial Complex for SALE (18 Ankanams) at AZAD CENTRE CIRCLE, Chinna Bazar Road, Santhapet, Nellore
BROKERS EXCUSE GENUINE BUYERS ONLY
S.S. BASHA
90032 04695
90422 80671

COMMERCIAL

Commercial Showroom for rent 1st, 2nd & 3rd floors (4500 sft), Underground Parking, Lift Available, Opp: MGB Mall, Nellore. ✆ 98498 02947

TOLET @ మాగుంట లేఅవుట్
నెల్లూరు సిటీ మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో Ready to Occupy 3,4,5 అంతస్తులు 10,000 SFT (ఫర్నిచర్‌తో సహా) బాడుగకు కలదు. Schoolsకి అనుకూలం.
సంప్ర: ✆ 99497 22999

గోడౌన్ బాడుగకు
నెల్లూరు సిటీ కృష్ణపట్నం రోడ్డు హరనాథపురం ఆఖరున మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VRL గోడౌన్స్‌కు ఆనుకొని 15,000 SFT గోడౌన్స్‌కు బాడుగకు ఇవ్వబడును.
సంప్ర: ✆ 99497 22999

అయ్యప్పగుడి, రైల్వే బ్రిడ్జి దగ్గర్లో 33 అం|| ఖాళీ స్థలంలో ప్రహరీగోడ, 3 ఫేజ్ కరెంట్, నీటి వసతితో అన్ని సౌకర్యాలతో రేకుల ఇల్లు, గోడౌన్స్, స్టాక్ యార్డ్‌లకు అద్దెకు కలదు. ✆ 94409 43399

నెల్లూరు అయ్యప్పగుడి సెంటర్, ఆటోనగర్ రోడ్డులో BSNL ఎక్స్ఛేంజ్ ఆఫీసు ఎదురుగా, 66 అం|| స్థలంలో, 4300 Sft అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 63002 33491

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

BDS Doctor: Required BDS doctor to work in dental clinic at Nellore. Contact: 9701281917.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

కళాదీప్తి డాన్స్ స్కూల్ నందు ఫోటోషాపి & టైపు తెలిసిన అబ్బాయిలు కావలెను. ఉ|| 9.30 నుండి 1.30 & 4 నుండి 8 వరకు, జీతం : 15,000/-, ఆదివారం సెలవు. Cont: 94945 85585

నెల్లూరు, పొదలకూరు రోడ్డులోని శ్రీ లక్ష్మీ HP గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్, గోడౌన్ ఇన్‌ఛార్జి మరియు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర : 90877 66789

ఓపి / రిసెప్షన్‌కు లేడీ స్టాఫ్ కావలెను. Timing: 9 AM to 7-30 PM, కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. ✆ 94919 22489

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నెల్లూరులో పనిచేయుటకు అనుభవం కలిగిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ కంపల్సరీ, ఆకర్షణీయమైన జీతం. ✆ 95028 69730, 96000 39312

ఆత్మకూరులో రాబోయే ప్రతిష్ఠాత్మక వెంచర్, మదర్ ల్యాండ్ డెవలపర్స్ కంపెనీలో పని చేయుటకు స్టాఫ్ కావలెను. Note: ఆత్మకూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ఫ్రంట్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్స్ (2F), ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ (1M), అకౌంటెంట్ (M/F). ✆ 89850 01001

శుభలక్ష్మి పసుపు సంస్థకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -2, కలెక్షన్ బాయ్స్-3 కావలెను. పోతిరెడ్డిపాళెం. V ప్రభాకర్ ✆ 92478 88909

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ప్రసిద్ధిగాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

టెక్కేమిట్ట ప్రాంతంలో రోజు 2 గంటలు బాత్‌రూం క్లీనింగ్ చేసే దానికి 30 సం||లోపల ఉండే (జీతం Rs. 8000/-) లేడీస్ కావలెను. ✆ 93926 95940

పంజాబి డ్రస్సులు, చిన్నపిల్లల షర్ట్స్ యూనిఫామ్స్ కట్టింగ్ చేసి కుట్టుటకు లేడీస్ టైలర్స్ కావలెను. ✆ 93926 95940

నెల్లూరులోని ప్రముఖ విద్యా సంస్థకు చెందిన హాస్టల్లో పనిచేయుటకు.. 30 సంవత్సరాలు పైబడిన పురుష వార్డెన్లు కావలెను. Contact : 7887888456

డ్రైవర్ కావలెను: నెల్లూరు టౌన్ నందు ఇంటిలో మరియు హాస్పిటల్ నందు కార్ నడుపుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. వయస్సు: 25-40 లోపు. సంప్ర॥ 98496 56679.

State Bank అనుబంధ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కలవు. విద్యార్హత : Inter +, Age: 23+, శాలరీ : 12,000/- సంప్ర: ✆ 77023 20574

కిమ్స్ హాస్పిటల్, నెల్లూరు నందు చిన్నపిల్లల విభాగంలో పని చేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి : 9666777338, nlr.hr@kimshospitals.com

కావలిలో ఇద్దరికి ఉదయం 9 - 12 వరకు ఇంటిపని , వంట పని చేయడానికి 45 - 50 సంవత్సరాల ఆడమనిషి కావలెను. జీతం 10 వేలు. సంప్రదించండి. ఫోన్ : 6309710897

ఇన్సూరెన్స్ రంగంలో మార్కెటింగ్ ఫీల్డ్ వర్క్ చేయగల 20 సంవత్సరాల వయస్సు పైబడిన ఇంటర్, డిగ్రీ చదివి, ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు. మొబైల్ : 94410 92224

హోమ్‌కేర్ & పర్సనల్ కేర్ ప్రొడక్టును ఎగ్జిక్యూటివ్స్ / సేల్స్ టీమ్ ద్వారా మార్కెటింగ్ చేయించుటకు స్త్రీ / పురుషులు, టీమ్ లీడర్లు కావలెను. భవిష్యత్ గొప్పగా ఉండాలనే కోరుకునే వారు మాత్రమే ✆ 79930 48868

మా షోరూంలో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్, సేల్స్‌బాయ్స్ కావలెను. మంచి జీతము, ఆకర్షణీయ కమీషన్ ఇవ్వబడును. శ్రీ దక్షిణామూర్తి టెక్స్‌టైల్స్, మినీబైపాస్ రోడ్, నెల్లూరు. సంప్ర ✆ 94411 32023

కావలెను
గీతామయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు కావలెను. సంప్రదించండి.
✆ 94400 96138, 80195 05040

కావలెను
నెల్లూరు నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్ కీపింగ్ బాయ్స్ (పురుషులు) కావలెను. PF, Weekly Off కలదు.
మద్రాస్ బస్టాండ్ సెంటర్, NLR.
98483 70725

FACULTY/ TEACHERS

Wanted Female teachers to teach English (2nd to 8th), Science (BZC Graduate) from 3 class to 8. Sri Krishna Chaitanya High School, Santhapet, Nellore. ✆ 94405 49459

Wanted Teachers to Teach Hindi IX to X Class - 1, Computer Teacher VI to X - 1, Salary: Negotiable. Cont: Vivekanandha School, Buchi. ✆ 94401 22213.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మాట్లాడుతున్న ఉప్పు రమేష్

'వీడే మనవారసుడు' చిత్రబృందం సందడి

కందుకూరు పట్టణం: కందుకూరు పట్టణంలో వీడే మనవారసుడు చిత్రబృందం శనివారం సందడి చేసింది. కేవూరు గ్రామానికి చెందిన ఉప్పు రమేష్ హీరోగా నటించడంతోపాటు నిర్మాతగా, దర్శకుడిగా మారి చిత్రాన్ని తెరకెక్కించారు. రమేష్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ సినిమా విడుదల చేస్తున్నామన్నారు. డబ్బు సంపాదన కోసం కాకుండా సమాజానికి మంచి జరగాలన్న ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సినీనటుడు ఆనంద్ భారతి, శర్వాణిమోహన్, కిషోర్, వెంకటేష్, రజని, పట్టణ ఎస్సై శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి గ్రామోత్సవం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాచవరం ఆంజనేయస్వామి తిరునాళ్ల శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, నాగవల్లి దళ పూజ నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మామిడి రైతులు సంఘటితంగా ఉండాలి

ఉలవపాడు: మామిడి, సపోటా రైతులు సంఘాలుగా ఏర్పడి మార్కెటింగ్ చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి అన్నారు. వెలుగు 25వ వసంతోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రతి మహిళా సంఘసభ్యురాలు రసాయిన ఎరువులు వాడని కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఎం కృష్ణయ్య పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన: ఇంటూరి

ఉలవపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉలవపాడు ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. పారిశుద్ధ్యం సరిలేదని స్థానికులు తెలియజేయడంతో సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. సర్పంచి నాగలక్ష్మి, నాయకులు సుబ్బారావు, మాల్యాద్రి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు పట్టణం: ఓగూరుకు చెందిన షేక్ ఆర్షియాజ్ పదోతరగతి పరీక్షల్లో 577 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించడంతో దూదేకుల కమిటీ ఆర్థికసాయం చేసింది. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేతుల మీదుగా రూ.25వేలు నగదు అందజేశారు. ఎమ్మెల్యే సొంత నిధులు రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాగూర్‌బాబు, నరసింహారావు, ఖాదర్‌బాషా, మస్తాన్ పాల్గొన్నారు.

వెండి వస్తువుల బహూకరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: కందుకూరుకు చెందిన తాళం నితిన్‌కుమార్ కుటుంబ సభ్యులు మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రూ.2.25 లక్షల విలువైన 2.3 కిలోల వెండి బిస్కెట్లు 11, సగం బిస్కెట్ 1, చిన్నముక్కలు 3, చిన్న గుండు 1 శనివారం ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందజేశారు. ఆలయ కార్యాలయంలో నాలుగు రకాల వస్తువులను అందించారు. భక్తులకు స్వామిదర్శనం, వేదపండితులు ఆశీర్వచనం, చిత్రపటం ఇచ్చి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందించారు. పర్యవేక్షకుడు బొప్పన సత్యనారాయణ, ఆలయ వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, వెంకటేశ్వరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తపై సమరం.. సమస్యల పరిష్కారం

'న్యూస్‌టుడే' వాక్‌విత్ కమిషనర్

కావలి, న్యూస్‌టుడే

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తామని కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ స్పష్టంచేశారు. మెరుగైన చర్యలు తీసుకోవడంతో రాష్ట్రంలోని 77 పురపాలక సంఘాల్లో పట్టణం 12వ స్థానంలో నిలిచిందని తెలిపారు. శనివారం 'న్యూస్‌టుడే'తో కలసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ట్రంకురోడ్డు, కంపోస్టు యార్డు, పాతూరు, ఎస్సీ కాలనీ, అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించారు. అక్కడ విధుల్లో కార్మికులకు సూచనలు చేశారు. ఆయా విభాగాలకు చెందిన అధికారుల పర్యవేక్షణ పక్కాగా ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇళ్ల వద్దకు వచ్చే సిబ్బందికి మాత్రమే అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తామని వారికి తెలిపారు.

జ్యోతి భాగ్యం, అంబేడ్కర్ నగర్: మా ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. చాలా రోజులుగా అంధకారం నెలకొంది. రాత్రిళ్లు బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంది. లైన్ మార్పించాలి.

కమిషనర్: ఈ సమస్యను తప్పక పరిష్కరిస్తాం. లైన్ మార్పు అంశాన్ని పరిశీలిస్తాం. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం.

గొర్రా ధనమ్మ, 10వ వార్డు: మా పాంతంలో నీటి సరఫరా సరిగా ఉండడం లేదు. మోటారు పెట్టి పట్టుకున్నా అందడం లేదు. చాలా ఇబ్బంది పడుతున్నాం. పైపులైన్లు మార్చాల్సి ఉంది.

ఎస్సీ కాలనీలో సమస్యలపై ఆరా తీస్తున్న కమిషనర్

కమి: సరఫరా మెరుగుపరుస్తాం. మోటారు అమర్చకుండా నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

దావులూరు దేవకుమార్, ఎస్సీ కాలనీ, 12వ వార్డు: మా ప్రాంతంలో సిమెంటు రోడ్డు దెబ్బతిన్నాయి. గుంతలుగా ఉండడంతో రాత్రిళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. పాత రోడ్లు లోతట్టులో ఉన్నాయి. ఈ విషయమై గతంలో కూడా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

కమి : నిధుల వెసులుబాటును బట్టి ప్రాధాన్య తాక్రమంలో కొత్తవి నిర్మిస్తాం. ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు చేయిస్తాం.

పనుల పరిశీలన

ఎస్సీ కాలనీలో వరవ కాలువపై రూ.22 లక్షలతో నిర్మిస్తున్న వంతెన పనులు కమిషనర్ పరిశీలించారు. పదో వార్డు పరిధిలో ఇటీవల నీటి నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేశారు. మురుగునీటి కాలువల సమస్యలను పరిష్కరించే దిశగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్‌కు సూచనలు చేశారు. ఏఈ వినోద్‌కు కూడా పలు అంశాలపై సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్నులు, నీటి ఛార్జీలను సకాలంలో చెల్లించి పట్టణ పురోగతికి సహకరించాలని కోరారు.

పక్కాగా పారిశుద్ధ్యం పనులు

పారిశుద్ధ్యం పనులు పక్కాగా చేయిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పట్టణంలో 30 వేల ఇళ్ల నుంచి ఇంటింటా సిబ్బంది సేకరిస్తున్నార న్నారు. నిత్యం 62 టన్నుల వరకు పట్టణంలో చెత్త వస్తుందని, అందులో ఎరువుల తయారీకి తడి చెత్త 15 టన్నులు కంపోస్టు యార్డుకు తరలిస్తున్నామన్నారు. మిగిలినది తుమ్మల పెంట పంచాయతీలో మరో కంపోస్టు యార్డుకు పంపిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పొడి చెత్తను సిమెంట్ తయారీ, జిందాల్ కంపెనీలకు పంపించనున్నట్లు చెప్పారు.

కనీస వేతనాలివ్వాలి : సీఐటీయూ

కావలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతన చట్టం ప్రకారం జీతాలివ్వాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పాఠశాలల ఆయాల సంఘం తృతీయ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిభారానికి తగ్గట్టుగా జీతాల చెల్లింపులు ఉండాలని సూచించారు. ప్రస్తుతం రూ.6 వేలు మాత్రమే ఇవ్వడం దారుణమని వాపోయారు. సంఘ నాయకులు ఆదిలక్ష్మి, పద్మ, శుభ, శోభ తదితరులు పాల్గొన్నారు.

మాలకొండకు పోటెత్తిన భక్తులు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మాలకొండ లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి శనివారం పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ రూపాల్లో గుడికి రూ.12,45,009 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఉపకమిషనరు చంద్రశేఖర్ తెలిపారు.

ఎస్సైగా మాల్యాద్రి బాధ్యతల స్వీకరణ

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం ఎస్సైగా జె. మాల్యాద్రి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా పర్చూరు నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడే ఎస్సైగా పనిచేశారు.

మాలకొండలో భక్తురాలికి గాయాలు

వలేటివారిపాలెం : మాలకొండలో ప్రమాదవశాత్తు భక్తురాలిపైకి కారు ఎక్కిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల మేరకు కొండ కింద 12 రూముల గది ఆవరణలో పోలినేనిపాలేనికి చెందిన జ్యోతి నిద్రపోతున్నారు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి తన కారును తీస్తుండగా వెనుకవైపున ఉన్న ఆమెను గమనించకపోవడంతో కారు టైరు కాలు పైకి ఎక్కింది. గాయం కావడంతో బంధువులు కందుకూరుకు తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మదిరినాయుడు చెప్పారు.

పడమటిరొంపిదొడ్లలో అంధకారం



మండలంలోని పడమటి రొంపిదొడ్లలో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిళ్లు అంధకారంలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. రహదారుల వెంట చెట్లు పెరగడంతో విషపురుగుల బెడద అధికంగా ఉందని, గ్రామంలో వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- సీతారామపురం, న్యూస్‌టుడే**

అసంపూర్తి పనులు.. ప్రజలకు అవస్థలు

పట్టణంలోని కాలువల్లో పూడికతీత పనులు అసంపూర్తిగా చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండు వెనుక వైపు నుంచి గంగమిట్ట వైపు వెళ్లే కాలువలో సగం మేరకు పూడిక తీశారు. దీంతో గంగమిట్ట వద్ద మురుగునీరు నిలిచి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె.రామారావును వివరణ కోరగా పొక్లెయిన్ వెళ్లే అవకాశం లేని చోట పూడిక తీయలేదని వివరించారు. **- వింజమూరు, న్యూస్‌టుడే**

ఎట్టకేలకు ఓ పార్కు

ఈ చిత్రం పట్టణంలోని పుల్లారెడ్డినగర్‌లో ఇటీవల అభివృద్ధి చేసిన పార్కు. సుమారు రూ.20 లక్షలు కలెక్టర్ మంజూరు చేయడంతో రూపురేఖలు మారాయి. పట్టణంలో 30 వరకు ఉన్నాయి. అందులో వెంగళరావునగర్ అమృత్ పథకంలో పార్కు ఒకటి మాత్రమే ఇన్నాళ్లు ప్రజలకు అక్కరకొచ్చింది. ఇప్పుడు ఇది కూడా చేరింది. మిగిలిన వాటిని కూడా బాగుచేస్తామని పురపాలక కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. **- కావలి, న్యూస్‌టుడే**

కల్వర్టు శిథిలం.. రాకపోకలకు భయం

అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని గోగుల పల్లి రోడ్డులో ప్రభుత్వ లేఅవుట్‌లోకి పోయేందుకు ఏర్పాటుచేసిన కల్వర్టు మరమ్మతులకు గురైంది. శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇందులోకి వెళ్లేందుకు ఇదొక్కటే మార్గం. దీంతో భయపడుతూ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. కూలిపోక ముందే కొత్త దాన్ని నిర్మించాలని ఈప్రాంత వాసులు కోరుతున్నారు. **- అల్లూరు, న్యూస్‌టుడే**

ఆక్రమణలో వాగు.. చెరువుకు చేరని నీరు

మండలంలోని వెంగళాపురం సమీపంలోని గండి వాగు ఆక్రమణకు గురైంది. దీంతో వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు దిగువనున్న లింగసముద్రం చెరువుకు చేరడం కష్టంగా మారింది. చెరువుకు పూర్తి స్థాయిలో నీరు చేరడం లేదు. ఆయకట్టు పరిధిలో ఏటా పంటల సాగు నిలిచిపోతుంది. **- లింగసముద్రం, న్యూస్‌టుడే**

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: పెద్దపాడు నుంచి శిద్ధనకొండూరు వెళ్లే మార్గానికి రెండు వైపులా ముళ్ల చెట్లు కమ్ముకున్నాయి. వీటి కొమ్మలు తగులుతుండడంతో ప్రయాణికులు గాయపడుతున్నారు. **- సురేష్**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-రవీంద్ర, పీఆర్ ఏఈ - న్యూస్‌టుడే, కలిగిరి**

? పలుకూరు గ్రామంలోని అంకమ్మగుడి మలుపు దగ్గర సగం వెడల్పుతో సిమెంటు రోడ్డు వేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- శ్రీనివాసరావు, స్థానికుడు**

✓ ఉన్నతాధికారులకు తెలిపి నిర్మాణం చేపడతాం. **- మహబూబ్‌బాషా, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

? శింగమనేనిపల్లె ఎస్సీకాలనీలో పలు వీధి దీపాలు వెలగడం లేదు. **- కొండయ్య, స్థానికుడు**

✓ మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తా **- వెంకటనారాయణ, ఈవోఆర్డీ - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

? పట్టణంలోని ట్రంకురోడ్డులో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదయగిరి వంతెన కూడలి నుంచి జెండా చెట్టు వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. **- మబ్బు ఉమా ఈశ్వరయ్య, రామ్మూర్తిపేట**

✓ కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు వాహనాలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయకుండా.. ట్రాఫిక్ నియమావళి ప్రతిఒక్కరూ పాటిస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి. **- జమాల్‌వలి, ఎస్సై, కావలి ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ - న్యూస్‌టుడే, కావలి**

? గ్రామంలో రాజుపాలెం రోడ్డుపై దుమ్ము పేరుకుపోయింది. వాహనాలు వెళ్లే సమయంలో ఎగసిపడుతోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శ్రీనివాసులు, అల్లూరు**

✓ దుమ్ము లేవకుండా చర్యలు తీసుకుంటాం. **- ఉమామహేశ్వరరావు, కమిషనర్, నగర పంచాయతీ, అల్లూరు -న్యూస్‌టుడే, అల్లూరు**

వీఎస్ఎస్ ఛైర్మన్ ఎంపిక వాయిదా

ఛైర్మన్ ఎంపిక నిర్వహిస్తున్న అధికారులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని దుర్గంపల్లి ఎస్సీ కాలనీ వనసం రక్షణ సమితి (వీఎస్ఎస్) ఛైర్మన్ ఎంపిక కోరం లేక వాయిదా పడినట్లు డీఆర్వో మురళి, ఎఫ్ఎస్‌వో చిన్నవెంకటయ్య శనవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 119 మంది సభ్యులకు గాను 17 మంది మాత్రమే హాజరయ్యారన్నారు. కోరం లేని కారణంగా ఛైర్మన్ ఎంపిక వాయిదా వేశామన్నారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు బి.వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసన్న, ఫద్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాలువలు మాయం.. పారని మురుగు

- న్యూస్‌టుడే, కలిగిరి

గ్రామాల్లో మురుగుకాలువలు లేక పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవుతోంది. మండల కేంద్రమైన కలిగిరితో పాటు పలు గ్రామాల్లో కాలువల్లో పూడిక తీయడం లేదు. దీంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అందుకు నిదర్శనమే పరికోట పంచాయతీ. దీని పరిధిలోని ఆవాసాల్లో కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. ఎక్కడ చూసినా వ్యర్థాలతో నిండిపోయాయి. మొక్కలు పెరుగుతున్నాయి. ఒక్కోచోట సిమెంటు రోడ్డుకు ఇళ్లకు మధ్యన ఖాళీస్థలంలో ఇవి ఉన్నాయన్న విషయం కూడా తెలియడం లేదు. ఇళ్ల ముంగిట మురుగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయింది. దోమలు పెరగడంతో వీటి కాటుతో వ్యాధులకు గురవుతామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఈవోఆర్డీ మధును వివరణ కోరగా వెంటనే పంచాయతీ పాలకవర్గంతో మాట్లాడి కాలువల్లో పూడికతీత పనులు చేయిస్తామని వివరించారు.

కనిపించని కాలువ

ఇండోసోల్‌కు భూములివ్వం

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఇండోసోల్‌కు భూములివ్వమని కరేడు పంచాయతీలోని యానాదులు అన్నారు. యానాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య బృందం కరేడు పంచాయతీలోని పొల్లుకట్టసంఘం, రామకృష్ణ పురం, ఆకుతోట సంఘంలో పర్యటించింది. కాలనీ వాసులు మాట్లాడుతూ భూములు తీసుకుంటే ఎక్కడికి వెళ్లి బతకాలో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం భూసేకరణకు ప్రయత్నంచేస్తే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని పెంచలయ్య అన్నారు. ఆ సంఘం నెల్లూరు బాధ్యుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, కొమరగిరి మాల్యాద్రి దుర్గాప్రసాద్, మల్లి, ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పుష్కరిణిలో పడి మృతి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం కొండ దిగువన ఉన్న పుష్కరిణిలో శనివారం సాయంత్రం ఓ యువకుడు జారి పడి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. బోగోలు కుమ్మరవీధి ప్రాంతానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి వీరరాఘవులు చిన్న కుమారుడు పూర్ణచంద్రరావు ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. భోజనం చేసి చేయి శుభ్రం చేసుకోవడానికి పుష్కరిణి వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలు జారి అందులో పడిపోయారు. ఈత రాకపోవడంతో అతను మృత్యువాత పడ్డారని బిట్రగుంట పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధిక ధరలు.. అసౌకర్యాలు

శీతలపానీయాల దుకాణంలో కనిపించని ధరల పట్టిక

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి క్షేత్రంలో దుకాణదారులు నిలువుదోపిడీ చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. పూజా సామగ్రి నుంచి అల్పాహారం, తాగునీటి వరకు అధికంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే హెచ్చరికలతో సరిపెడుతున్నారనే తప్ప చర్యలు తీసుకోవడం లేదని అల్పాహారశాలల్లో ఇదే పరిస్థితి ఉందని వాపోతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

కొండ కింద రహదారిపై చిరువ్యాపారులు వస్తువులను విక్రయించడంతో భక్తులు రాకపోకలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. కొండపైన దుకాణ సముదాయంలోని అంగళ్లను దక్కించుకున్న వ్యాపారులు గదుల ముందు వస్తువులు పెడుతుండడంతో ఇబ్బంది ఉంటోంది. స్వామి దర్శనం అనంతరం వెళ్లే దారిలోని శివాలయం దగ్గర దిగుడు మెట్లు దారిలో వృద్ధులు నడవలేకపోతున్నారు. ఆ దారిని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

❖ ఆలయ ఉపకమిషనరు చంద్రశేఖర్ మాట్లాడుతూ దేవస్థానం నిర్దేశించిన ధరలకు అనుగుణంగానే వస్తువులను కొనుగోలు చేయాలి. అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదు. భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి దుకాణదారులను హెచ్చరిస్తున్నామన్నారు.

తినేదెలా: కొండయ్య, కర్నూలు

ఓ అల్పాహారశాలలో రెండు పూరీలను కొనుగోలు చేశా. వాటిలో వెంట్రుకలున్నాయి. ఇలా ఉంటే తినేదెలా అన్ని ప్రశ్నించడంతో దిక్కు ఉన్న చోట చెప్పుకో అని నిర్వాహకులు అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎక్కువ తీసుకుంటున్నారు

దుకాణదారులు చెప్పిన ధరలకు వస్తువులను కొనుగోలు చేయక తప్పడం లేదు. పదిరూపాయాల పాలప్యాకెట్ రూ.20కి, లీటరు వాటర్‌బాటిల్ రూ.20 కాగా రూ.25 తీసుకుంటున్నారు.

– లక్ష్మీనారాయణ, భక్తుడు, చీరాల

కరేడు రైతులకు అండగా ఉంటాం

ఉలవపాడు : రైతులను ఇబ్బందులు పెట్టే విధంగా భూసేకరణ ప్రక్రియ ఉండకూడదని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. శనివారం కరేడు పంచాయతీలోని గ్రామాల్లో పర్యటించారు. ఇండోసోల్ కంపెనీకి గతంలో చేవూరులో భూములు ఇచ్చారని మరలా కంపెనీని అక్కడ నుంచి ఇక్కడకు ఎందుకు తరలిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఉమ్మడి నెల్లూరు,ప్రకాశం జిల్లాలో ఖాళీగా ప్రభుత్వ భూములున్నాయని కంపెనీకి అక్కడ ఇవ్వాలన్నారు. రైతులను ఇబ్బంది పెడితే పోరాటం చేస్తామన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

కొండాపురం : కోడిపందేల స్థావరంపై కలిగిరి-కొండాపురం పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఎస్సై జె. మాల్యాద్రి తెలిపిన వివరాల మేరకు మండలంలోని సాయిపేట శివారు ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఈసమాచారంతో కలిగిరి ఎస్సై ఉమాశంకర్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. రూ. 39,050 నగదు, నాలుగు కోళ్లు, సుమారు 20 పైగా ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాల్యాద్రి తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

దగదర్తి : మండలంలోని ఉలవపాళ్ల దాబా వద్ద విద్యుత్తు స్తంభం విరిగి పడడంతో పెను ప్రమాదం తప్పింది. తీగలపై వెళుతున్న చెట్లు, కొమ్మలను సిబ్బంది తొలగిస్తుండగా జామాయిల్ చెట్టు తీగలపై పడింది. దీంతో విద్యుత్తు తీగలు కిందకు వాలిపోయాయి. ఈ సమయంలో అటు వైపు వెళుతున్న భారీ ట్రాలీకి అవి తగిలి స్తంభం పడిపోయింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. డిస్కం ఏఈ ఖాజా స్తంభాన్ని పునరుద్ధరించే పనులు చేపట్టారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

లింగసముద్రం, న్యూస్‌టుడే: యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం లింగసముద్రానికి చెందిన యువకుడు కుటుంబ కలహాలతో పురుగు మందు తాగారు. బంధువులు గమనించి చికిత్స నిమిత్తం కందుకూరుకు తరలించారు. ఈ సంఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

ఆక్రమణకు యత్నం.. జీప్‌ట్రాక్ ధ్వంసం

ధ్వంసం చేసిన జీప్‌ట్రాక్

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని దుండిగం సమీపంలో ఎల్ 14 కాలువ జీప్‌ట్రాక్‌ను కొందరు శనివారం ధ్వంసం చేశారు. ట్రాక్టర్లతో చదును చేసి పొలంలో కలుపుకోవాలని యత్నించారు. ఈ విషయమై రైతులు ఇరిగేషన్ ఏఈ మధుమోహన్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఆయన పోలీసులకు సమాచారమిచ్చి ఆక్రమణకు అడ్డుకట్ట వేశారు. ఉత్తర కాలువ నుంచి ఎల్ 14 లింకు కాలువ ద్వారా దుండిగం, మనుబోలుపాడు, రంగసముద్రం, సిద్ధారెడ్డిపాలెం, మారెళ్లపాడు తదితర గ్రామాలకు నీరందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. భూసేకరణ పూర్తి చేసి కాలువతో పాటు దానికి ఇరువైపులా కొంత స్థలాన్ని జీప్‌ట్రాక్‌కు కేటాయించి పనులు చేపట్టారు. ఈ క్రమంలో కొందరు దాన్ని ధ్వంసం చేసి పొలంలో కలిపేసుకొనేందుకు యత్నించారు. సకాలంలో అధికారులు స్పందించడంతో ఆక్రమణకు అడ్డుకట్ట పడింది.

లేఅవుట్లలో నిబంధనలకు నీళ్లు

రిజిస్ట్రేషన్ నిలుపుదలకు ఉత్తర్వులు

వింజమూరు, న్యూస్‌టుడే

గ్రామం పట్టణంగా మారింది. స్థలాలకు విలువ పెరిగింది. స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. దీంతో అనధికార లేఅవుట్లు కుప్పలుతెప్పలుగా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా వేసి విక్రయిస్తున్నారు. ఇవి కొన్నవారు ఇళ్లు నిర్మించుకోవడానికి నానాఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే వింజమూరు, నందిగుంట, లెక్కలవారిపాలెంలో 25 చోట్ల సుమారు 250 ఎకరాలకు పైగా నుడా అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మేశారు. వీటికి నుడా అనుమతులు తీసుకోవాలని అప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని పంచాయతీ, మండల పరిషత్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు తాజాగా లేఖలు వచ్చాయి.

చేయాల్సినవి ఇలా..

లేఅవుట్ వేసే వారు ప్రజావసరాల కోసం పదిశాతం స్థలం కేటాయించాలి. విద్యుత్తు, రహదారులు, మురుగుకాలువలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటుచేయాలి. డీటీసీపీ లేదా నుడా అనుమతి తీసుకోవాలి. ఇవేవీ లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయించి కోట్ల రూపాయలు ఆర్జించారు. దశాబ్ద కాలంలో శివారు ప్రాంతాల్లో భారీగా లేఅవుట్లు వేశారు. కావలి- ఉదయగిరి హైవే రోడ్డుకు ఇరువైపులా పుట్టగొడుగుల్లా వెలిశాయి. అసైన్‌మెంట్ భూములు, పోరంబోకు స్థలాలు కలిపి ప్లాట్లు వేసి విక్రయించారు. ఈ తంతు తెలిసినా అధికారులు మామూళ్లతో సరిపెట్టుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

కొనుగోలుదారుల ఇక్కట్లు

అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి విద్యుత్తు కనెక్షన్, బ్యాంకు రుణాలు మంజూరు కావు. ఈ ప్లాట్‌లో ఇల్లు నిర్మించుకోవాలన్నా పంచాయతీకి 14 శాతం పన్ను చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలి. కొనుగోలు చేసిన వారు మోసపోయామని లబోదిబోమంటున్నారు.

చట్ట ప్రకారం చర్యలు

అనుమతులు లేని లేఅవుట్లలో స్థలాల రిజిస్ట్రేషన్లు ఆపడంతోపాటు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలొచ్చాయి. వాటి యజమానులను గుర్తించి చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే సురేష్ కూడా వీటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

- కె.రామారావు, పంచాయతీ కార్యదర్శి

హత్యా స్థలంలో డీఎస్పీ విచారణ

హత్య జరిగిన ఫంక్షన్ హాల్‌లో పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీధర్

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో హత్య జరిగిన ప్రాంతాన్ని శనివారం కావలి డీఎస్పీ శ్రీధర్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణలో తలెత్తిన ఆస్తి, ఆర్థిక లావాదేవీలతోనే షేక్ మహమ్మద్ హమీద్‌ను ఉమ్మర్‌అలీ, హనీఫ్ మారణాయుధాలతో దాడిచేసి హత్య చేశారన్నారు. ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. పారిపోయిన నిందితుల కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. నిందితులను త్వరలో అదుపులోకి తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కలిగిరి సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

హమీద్ ఒంటిపై 16 గాయాలు

ఉదయగిరి : ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన లావాదేవీల వివాదంలో బంధువుల చేతిలో శుక్రవారం రాత్రి దారుణ హత్యకు గురైన షేక్ మహమ్మద్ హమీద్ ఒంటిపై 13 కత్తి పోట్లు, 3 ఇనుపరాడ్ దెబ్బలతో కలిపి 16 గాయాలున్నట్లు శనివారం వైద్యులు నిర్వహించిన పోస్టుమార్టంలో వెల్లడైనట్లు తెలిసింది. గాయాలను బట్టి మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేశారని తెలుస్తోంది. మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

జొన్నవాడలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

జొన్నవాడలో టీ తాగుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, న్యూస్‌టుడే: తల్లికి వందనంతో విద్యావెలుగులు నిండుతున్నాయని కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డి తెలిపారు. శనివారం జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అందని వారి ఇళ్లకు అధికారులు, నాయకులు వెళ్లి సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు. కామాక్షితాయి కృపవల్ల తాను ఎమ్మెల్యే అయ్యానని చెప్పారు. పెన్నానదిలోకి చెత్తవేయకుండా అధికారులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జొన్నవాడలో రూ. 40 లక్షలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. సర్పంచి పెంచలయ్య, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ● కొడవలూరు తహసీల్దారు కార్యాలయంలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజల కోసం 50 కుర్చీలను పాతవంగల్లు గ్రామ కోఆర్డినేటర్ నరేంద్రబాబు తహసీల్దారు స్ఫూర్తిరెడ్డికి అందించారు. ఎమ్మెల్యే ఆలోచనలతో సమకూర్చినట్లు పేర్కొన్నారు.

పరస్పర ఫిర్యాదులు.. మహిళల ఆందోళన

ఆత్మకూరు: పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు మహిళలు స్టేషన్ ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా.. పురపరిధిలోని వెంకట్రావుపల్లిలో తెదేపాకు చెందిన ఓ వర్గం ఇంటింటా ప్రచారం చేస్తున్న క్రమంలో మీరెందుకు ప్రచారం చేస్తున్నారని మరొక వర్గం ప్రశ్నించడంతో వివాదం రేగింది. దాంతో గ్రామానికి చెందిన ప్రమీల తనను కౌన్సిలర్ శివకోటరెడ్డి దుర్భాషలాడారని ఫిర్యాదు చేశారు. మరోవైపు ఇరగన వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి విజయ్ అనే వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మూడురోజులైనా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని శనివారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో మహిళలు బైఠాయించారు. విచారణ చేస్తున్నామని ఎస్సై జిలానీ తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో బైఠాయించిన మహిళలు, వెంకట్రావుపల్లి వాసులు

రైతు ఉత్పాదక సంఘాలతో బహుళ ప్రయోజనం

చేజర్ల, న్యూస్‌టుడే: పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సాగు ఖర్చులు తగ్గించుకోవటానికి ఎఫ్‌పీవోలు తోడ్పడుతాయని నాబార్డు డీడీఎం బాబు తెలిపారు. చేజర్ల మండలం నూతకివారికండ్రికలో శనివారం నిర్వహించిన నాబార్డు 44వ వార్షికోత్సవంలో రైతు ఉత్పాదక సంఘాల లక్ష్యాలను ఆయన వివరించారు. అమ్మకాలు, కొనుగోళ్లు అధిక మొత్తం చేసినప్పుడు రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. సాంకేతిక బదిలీ, యంత్రాల వినియోగం పెరుగుతుందన్నారు. ఎఫ్‌పీవో అధ్యక్షుడు ఆదిశేషారెడ్డి, సర్పంచి తేళ్లవజ్రమ్మ, సీఈవో జ్ఞానేంద్ర, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్తు లేక అవస్థలు

తోటపల్లిగూడూరు న్యూస్‌టుడే: కోడూరు సబ్‌స్టేషన్ పరిధిలోని నరుకూరు, చింతోపు, చిన్నచెరుకూరు, కోడూరు, పేడూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా లేక ఇబ్బందులు పడ్డారు. శనివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:45 వరకు సరఫరా తొలగించారు. విద్యుత్తు నియంత్రికలు, పాడైపోయిన స్తంభాల దగ్గర మరమ్మతులు చేశామని, వినియోగదారులు సహకరించాలని డిస్కం ఏఈ పెంచల ప్రసాద్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : మర్రిపాడు మండలంలోని నాగినేని గుంట పంచాయతీ యేనేపల్లిలో మురుగు నీరు వీధుల్లోనే ప్రవహిస్తుంది. – నరసయ్య, స్థానికుడు

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? మర్రిపాడు మండలం కంపసముద్రం పశువైద్యశాలకు శాశ్వత పశువైద్యాధికారి లేక వైద్యం అందడం లేదు. – రమేష్, స్థానికుడు

✓ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. – జయచంద్ర, ఏడీ, పశుసంవర్ధకశాఖ

? సంగం మండలం వెంగారెడ్డిపాళెం వద్ద దువ్వూరు బ్రాంచి కాలువపై రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. – నరేష్, స్థానికుడు

✓ పరిశీలించి గోడల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – వినయ్‌కుమార్, జలవనరుల శాఖ ఏఈ

? చేజర్ల మండలం నూతకివారికండ్రికలో కుక్కల బెడద అధికంగా ఉంది. పలువురిని గాయపరిచాయి. – గ్రామస్థులు

✓ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాం. – వజ్రమ్మ, సర్పంచి

? చేజర్ల మండలం బోడిపాడు- మైపాటివారికండ్రిక మార్గంలో కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. – గ్రామస్థులు

✓ అధికారులకు సమస్య వివరించి పరిష్కరిస్తాం. – హరీష్, ఏఈ పంచాయతీరాజ్

? పొదలకూరు మండల పరిధిలోని లింగంపల్లి దెబ్బతిన్న దర్గా రోడ్డును నిర్మించాలి. ఈ మార్గంలో ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ ప్రతిపాదనలు పంపాం.- నరసింహారావు, ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని నరసింహకండ్రిక గ్రామంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. – సురేంద్ర, స్థానికుడు

✓ శుభ్రం చేయిస్తాం.- నరసింహారావు, ఎంపీడీవో

? ఏఎస్‌పేట దర్గావీధిలో స్తంభాల ఎత్తు పెంచి తీగలు అనుసంధానం చేయాలి. – స్థానికులు

✓ తీగల డిమాండ్ ఉంది. రాగానే కనెక్షన్లు ఇస్తాం. – ఓంకార్, లైన్‌మెన్.

? రాపూరు మండలం తెగచెర్ల జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే దారి కంపచెట్లతో అధ్వానంగా ఉంది. – స్థానికులు

✓ సమస్య పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తాం. – భవాని, ఎంపీడీవో

? ఏఎస్‌పేట మండల పరిషత్తు, స్త్రీశక్తి పొదుపు కార్యాలయాలనికి వెళ్లే మార్గంలో గేటు లేకపోవడంతో లోపలికి ఆవులు, మేకలు వస్తున్నాయి. – హబీబున్నిసా, స్థానికులు

✓ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – ప్రసన్నకుమారి, ఎంపీడీవో

సిబ్బంది నిర్లక్ష్యం.. లబ్ధిదారులకు శాపం

● పొదలకూరు మూడో సచివాలయ పరిధిలో నివసిస్తున్న దంపతులు కూలీ పనిచేసుకొని జీవిస్తున్నారు. కుమార్తె వాసవి ఇంటర్ చదువుతోంది. వీరికి తల్లికి వందనం నగదు పడలేదు. సచివాలయానికి వెళితే మీ పేరుతో కారు ఉందని చెప్పారు. ఆర్‌సీ పరిశీలిస్తే వేరే వారి పేరు పొరపాటున నమోదైనట్లు గుర్తించారు. మరలా ధ్రువపత్రాలతో దరఖాస్తు చేశారు.

● రాంనగర్ పరిధిలో ఒక ఇంట్లో నివసిస్తున్న దంపతులకు ఇద్దరు సంతానం. మూడు, ఏడో తరగతి చదువుతున్నారు. తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరికి కూడా నగదు జమకాలేదు. సచివాలయంలో విచారించగా విద్యుత్తు బిల్లు 300 యూనిట్లకు పైగా వినియోగించారని సిబ్బంది చెప్పారు. పరిశీలిస్తే 293 యూనిట్లు మాత్రమే ఉంది. ఇలాంటి పొరపాట్లతో చాలా మందికి నగదు జమ కాలేదని అధికారులు చెబుతున్నారు.

పొదలకూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు

న్యూస్‌టుడే, పొదలకూరు, ఇందుకూరుపేట

గత వైకాపా పాలనలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఆధార్ అనుసంధానం, ఇళ్ల మ్యాపింగ్ ఇష్టారాజ్యంగా చేశారు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో చాలా మంది అర్హులున్నా వివిధ ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలో జడ్పీ ఉన్నత పాఠశాలలు 11, ప్రాథమికోన్నత పాఠశాలలు రెండు, ప్రాథమిక పాఠశాలలు 88, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఏడు వరకు ఉన్నాయి. వాటిలో 7299 మంది పిల్లలు ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. ఇటీవల తల్లికి వందనం పథకం తల్లుల ఖాతాల్లో జమచేసింది. 997 మందికి జమ కాలేదు. 30 గ్రామ పంచాయతీల్లో 23 సచివాలయాలున్నాయి. కొన్ని సచివాలయాల పరిధిలో జరిగిన తప్పిదాలతో నగదు జమకాలేదు. ● ఎంఈవో-1 రేణుక మాట్లాడుతూ... తల్లికి వందనం పథకం నగదు తల్లుల ఖాతాల్లో జమైందన్నారు. 76 మందికి అర్హత ఉన్నా రాలేదని, వివరాలు పంపాలని ఉన్నతాధికారులు కోరడంతో సరిచేసి పంపామన్నారు.

పొదలకూరు మండల పరిధిలో సచివాలయాల వారీగా వివరాలు

సచివాలయం	అర్హులు	అనర్హులు
మరుపూరు	398	51
తాటిపర్తి-1	334	52
పొదలకూరు-2	315	136
నేదురుపల్లి	248	61
పొదలకూరు-3	423	106
కనుపర్తి	380	27
పొదలకూరు-1	650	109
ఆర్.వై. పాళెం	205	10
బిరదవోలు	427	59

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.280

మర్రిపాడు, న్యూస్‌టుడే: డీసీపల్లి వేలం కేంద్రంలో శనివారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.280 పలికింది. కనిష్ఠంగా రూ.159కి అమ్ముడుపోయింది. రైతులు 789 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా.. 691 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 98 బేళ్లను తిరస్కరించారు.

పాఠశాలల్లో క్రీడా మైదానాలేవీ..!

న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటలపై ఆసక్తి ఉన్నా సాధన చేయలేని పరిస్థితులు ఉన్నాయి. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని ఎక్కువ పాఠశాలలకు మైదానాలు లేవు. కొన్ని చోట్ల ఉన్నా వాటిలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించడంతో కుంచించుకుపోయాయి. విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. తరగతి గదులకే పరిమితమవుతున్నారు. ● కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలంలో 12 ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో సగానికిపైగా బడుల్లో ఆట స్థలాలు లేవు. ప్రాథమిక పాఠశాలలు 52, ప్రాథమికోన్నత 4, ఉన్నత పాఠశాలలు ఎనిమిది వరకు ఉన్నాయి. వీటిలో ఉన్నత పాఠశాలల్లో నాలుగు చోట్ల మైదానాలు లేవు. ● ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణం గతంలో విశాలంగా ఉన్న క్రీడా మైదానాలు ఉన్నా నాడు-నేడు పనులతో భవనాలు నిర్మించారు. ఇప్పటి వరకు పనులు పూర్తికాకపోవడంతో అలగానిపాడు, రామతీర్థం పాఠశాలల్లో అవస్థలు పడుతున్నారు. వరిణి-దండిగుంట, చౌకచర్ల పాఠశాలల్లో ఆడుకునేందుకు స్థలం లేదు. పార్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో క్రీడా మైదానం ఉన్నా నిర్వహణ సరిగా లేదు. సరైన మైదానాలు ఉంటే విద్యార్థులు క్రీడల్లో రాణించడంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ● ఎంఈవో-2 వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవన్నారు. చౌకచర్లలో స్థలం ఇచ్చేందుకు దాతలు ముందుకొచ్చారని, క్రీడా మైదానాల స్థల సమస్య అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

మైదానంలేని ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల

వసతి గృహాల్లో శుభ్రత పాటించాలి

పొదలకూరు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో నివాసముండే బాలికలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పొదలకూరు వైద్యాధికారిణి డాక్టరు కిరణ్ రిషిత అన్నారు. శనివారం బీసీ సంక్షేమ వసతిగృహంలోని వంటశాల, నివాసముండే గదులు, స్నానపు గదులు పరిశీలించారు. స్టోర్ రూములో కొన్ని డబ్బాలపై మూతలు లేని వాటిని గుర్తించి పలు సూచనలు చేశారు. సీజన్‌లో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజనం పరిశీలిస్తున్న వైద్యురాలు కిరణ్ రిషిత

సంగం ఐటీఐకి వసతి శోభ

లగడపాటి వెంకట్రామానాయుడి కళాశాలగా పేరు మార్పు

సంగం, న్యూస్‌టుడే: విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తల్లి రామలక్ష్మమ్మ ఔదార్యంతో సంగం ఐటీఐ కళాశాలకు సొంతభవనాలు సమకూరాయి. తరుణవాయి పంచాయతీ అమరసనాయుడి కండ్రికలోని సుమారు రూ.ఆరుకోట్ల విలువైన 2.15 ఎకరాల స్థలాన్ని, అందులో రెండు బ్లాకుల్లో ఉన్న 64 గదులను కళాశాలకు అందజేశారు. దీంతో లగడపాటి వెంకట్రామానాయుడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో అధికారంలో ఉన్న ఆనం రామనారాయణరెడ్డి సంగంలో కళాశాల మంజూరు చేయించి స్థలాన్ని కేటాయించారు. నిర్మాణాలు జరగకపోవడంతో ఆత్మకూరులోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తూ వస్తున్నారు. గతేడాది మంత్రి ఆనం లగడపాటి రామలక్ష్మమ్మతో మాట్లాడి.. అనాథాశ్రమం కోసం నిర్మించి అసంపూర్ణంగా ఉన్న భవనాలను కళాశాలకు కేటాయించాలని కోరారు. దాంతో ఆమె ప్రభుత్వానికి స్వాధీనం చేశారు. భవనాల్లో వసతుల కోసం అందుబాటులో ఉన్న నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్ వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె. శశిధర్ జిల్లా అధికారులకు సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రధానాచార్యులు మురళి తెలిపారు.

అమరపనాయుడి కండ్రికలో భవనాలు

దారి ఛిద్రంగా మారి

మర్రిపాడు నుంచి పెగళ్లపాడు, బూదవాడ వెళ్లే రోడ్డు పలు చోట్ల గుంతలమయంగా మారింది. తారు లేచిపోయి రోడ్డంతా కంకర తేలింది. గతంలో మరమ్మతులు చేపట్టలేదు. అక్కడక్కడ చిన్న గుంతలు పడటంతో అవి కాస్త పెద్దగా మారి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాహనాలు అదుపు తప్పి కింద పడి గాయాల పాలవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు(ఆత్మకూరు గ్రామీణం)

నీరు పారేదెలా!

విడవలూరు మండలం ముదివర్తిలో పొద్దుపోదుపు కాలువలో గుర్రపుడెక్క ఏపుగా పెరిగి సాగునీటికి అడ్డంకిగా మారింది. కాలువ కింద సుమారు 500 ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. సాగునీరందక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువలో పూడిక తీయించాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

పేరు లేని కార్యాలయం?

పొదలకూరు-గూడూరు మార్గంలోని డేగపూడి గ్రామ రోడ్డు పాయింట్ వద్ద ఉన్న సచివాలయానికి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. గత ప్రభుత్వ పాలనలో భవనానికి పేరు తెలియజేస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కొన్ని రోజులకు అది లేకుండా పోయింది. ఆ మార్గంలో వెళ్లేవారికి ఇది ప్రైవేట్ భవనమా.. లేదా ప్రభుత్వం భవనమా..? అనేది తెలియడం లేదు. అధికారులు స్పందించి పేరు రాసేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కూలేదాకా పట్టించుకోరా

కోవూరు మండల పరిధిలోని నాగుల పుట్ట వద్ద విద్యుత్తు స్తంభం పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు, ఈ దారిలో వెళ్లాలన్నా భయంగా ఉందని వాహనదారులు చెబుతున్నారు. వర్షాల సమయంలో వీచే ఈదురు గాలులకు ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిస్కం అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు

ప్రమాదాల మలుపు

పొదలకూరు-గూడూరు మార్గంలోని తలుపూరు రోడ్డు వద్ద ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. నిత్యం సైదాపురం, గూడూరుకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపు వద్ద పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డును కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. రాత్రి సమయాల్లో మలుపును దాటే క్రమంలో వేగాన్ని నియంత్రించలేక అదుపు తప్పి బోల్తా కొడుతున్నారు. అధికారులు స్పందించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, సైదాపురం

నరుకూరు కూడలిలో వాహనదారుల పాట్లు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం నరుకూరు కూడలి వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. నెల్లూరుకు కూతవేటు దూరంలో ఉండటంతో ఎక్కువ మంది వివిధ పనుల నిమిత్తం ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే నరుకూరు కూడలి నుంచి వెళ్లాలి. శని, ఆదివారాల్లో కోడూరు సముద్ర తీరానికి ఎక్కువ మంది వస్తుంటారు. ట్రక్కు, లారీలు వేగంగా వెళుతుండటంతో పాదచారులు, ద్విచక్రవాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పెద్ద వాహనాలు ఇక్కడ మలుపులు తిప్పాలంటే ఇబ్బందికరంగా ఉంది. పోలీసును నియమించి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

కూడలిలో రద్దీతో నిలిచిన వాహనదారులు

వైభవంగా మహాలక్ష్మమ్మ గ్రామోత్సవం

మనుబోలు, తోటపల్లి గూడూరు, సంగం, అనంతసాగరం, న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాలెం గిరిజనకాలనీలో మహాలక్ష్మమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారి తిరునాళ్లలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● రాపూరులో గంగమ్మతల్లి కొలుపు వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ● సంగం మండలం మర్రిపాడులోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు అశ్వ వాహనంపై ఊరేగారు. ● అనంతసాగరంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం పవిత్ర ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ● సైదాపురం మండలంలోని కలిచేడు సమీపంలో వెలసిన కామాక్షిదేవిసమేత సిద్ధేశ్వరస్వామి పారువేట ఘనంగా నిర్వహించారు.



తోటపల్లిగూడూరు మాచర్లవారిపాలెంలో..

అనంతసాగరంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

ప్లాస్టిక్ వినియోగం.. ఆరోగ్యానికి హానికరం

కలువాయి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కలువాయిలో హైస్కూల్ ప్లస్ పాఠశాల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి పెంచలపుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం పేపర్ బ్యాగ్ డేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని వివరించారు.

యూరియా కొరత నివారించండి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత ఉందని నివారించాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గుర్నాధం అన్నారు. బుచ్చి సీపీఎం కార్యాలయంలో రైతులతో శనివారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండో పంటకు 3.5 లక్షల ఎకరాల్లో సాగు నీరు అందిస్తామని చెప్పిందన్నారు. దీంతో రైతులు ప్రస్తుతానికి 2 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారన్నారు. రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు పీఏసీఎస్‌లు, ప్రైవేట్ దుకాణాల్లో లేవన్నారు. అధికంగా చెల్లించి పలువురు కొనుగోలు చేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు అందించాలన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోన నిత్యాన్నదాన సత్ర నిర్వహణకు నెల్లూరుకు చెందిన జానకిరాం జ్ఞాపకార్థం ఆయన భార్య మాడల సూర్యవతి బంధువు రూ. 2,00,232 లక్షల విరాళాన్ని శనివారం ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



విరాళం అందుకుంటున్న ఆలయ అధికారి

In The Court of The IVth Addl. District Judge: Nellore
O.S.No. 89 / 2022

Somireddy Venkateswara Reddy - Plaintiff
Vs
1.Smt. Thalupuru Sarvamangala
2. Thalupuru Srinivasa Prabhu - Defendants

Notice to 2nd Defendant

Thalupuru Srinivasa Prabhu
S/o Siva Prasad,
R/o. D.No. B5-22, Sivalayam Street, Buchireddypalem Village and Mandal,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 29-7-2025న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

SM. సుబాని,
పి.వెంకటేశ్వర్లు,
అడ్వకేట్స్, నెల్లూరు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మనుబోలు, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరుసత్రం పవర్‌గ్రిడ్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో వృద్ధుడు(70) మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు.. రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వృద్ధుడిని గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై రాకేశ్ ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో యాచకుడిగా భావిస్తున్నారు. పంచనామా నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మనుబోలులో దొంగల హల్‌చల్

మనుబోలు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి స్థానిక పడమటి వీధిలోని రామాలయంలో హుండీని ఇద్దరు వ్యక్తులు పగులగొట్టేందుకు ప్రయత్నించారు. స్థానికులు చూసి కేకలు వేయడంతో వారితో తెచ్చుకున్న ద్విచక్రవాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. దళితవాడలో మోచర్ల మల్లికార్జున్‌కు చెందిన ద్విచక్రవాహనం చోరీకి గురికావడంతో ఇది ఆ దొంగల పనేనని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం

విడవలూరు, న్యూస్‌టుడే: వరిణి ఎస్టీ కాలనీలో అక్కులయ్య శనివారం తన పూరింట్లో వంట చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు మంటలు ఎగసిపడి ఇంటికి నిప్పంటుకుంది. పక్కనే శీనమ్మకు చెందిన పూరింటికి మంటలు వ్యాపించాయి. చుట్టుపక్కల వారు అతి కష్టం మీద మంటలార్పారు. అప్పటికే గృహాలు పూర్తిగా కాలిపోయాయి. కూలీ మేస్త్రి కావడంతో నగదు మొత్తం రూ.1.40 లక్షలు కాలిపోయాయని బాధితుడు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

అసంపూర్తి రోడ్లకు మోక్షమెన్నడో..!

న్యూస్‌టుడే, రాపూరు, కోవూరు

గత వైకాపా పాలనలో నాయకులు దోచుకున్నారే తప్ప గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై దృష్టి సారించ లేదు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని అప్పటి ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో అధికారులు స్పందించి నూతన రోడ్లు వేయాలని, అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

● జిల్లాలో మారుమూల మండలాలైన రాపూరు, సైదాపురం, కలువాయిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రాపూరు మండలం తూమాయి నుంచి రేగడపల్లికి వెళ్లే రోడ్డు మరింత దయనీయంగా ఉంది. సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న రహదారి పూర్తిగా రూపురేఖలు కోల్పోయింది. ● రాపూరు-నెల్లూరు ప్రధాన రహదారి నుంచి వీరాయపాళెం గ్రామం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. దట్టమైన అటవీ మార్గం మీదుగా గ్రామంలోకి వెళ్లాలి. అయిదేళ్ల క్రితం రోడ్డు పనులు ప్రారంభించారు. సగం వేసి అటవీ అనుమతులు లేవని అడ్డుకున్నారు. గ్రామం నుంచి నిత్యం రాపూరులో ఉన్న వివిధ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. ● రాపూరు నుంచి కోటూరుపాగు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. రెండున్న కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ఎక్కువ మంది మండల కేంద్రానికి వస్తుంటారు. ముఖ్యంగా కలినడకన రాపూరుకొచ్చి చదువుకోవాలంటే విద్యార్థులు చాలా కష్టాలు పడుతున్నారు. గతంలో పీఎంజీఎస్‌వై పథకంలో రోడ్డు పనులు చేపట్టారు. సగం దూరం సాగునీటి చెరువు కట్టపైనే రహదారి ఉంది. కట్టపై గుంతలమయంగా ఉండటంతో ఎప్పుడెలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి దెబ్బతిన్న రోడ్లకు బాగు చేయాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

కోటూరుపాడు వెళ్లే రోడ్డు దుస్థితి

కావలెను

ఆత్మకూరులో రాబోయే ప్రతిష్ఠాత్మక వెంచర్ కొరకు
Motherland Developers కంపెనీలో
పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ కావలెను.
Note: ఆత్మకూరు లోకల్ వారికి ప్రాధాన్యత.

ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ - (2 Females)
ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ - (1 Male), అకౌంటెంట్ - 1 (Male or Female)

Ph: 89850 01001

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

నేటి నుంచి సమ్మెబాట

నెల్లూరు (టౌన్) : నెల్లూరు నగరపాలకసంస్థతో పాటు కందుకూరు, కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం పట్టణాల్లోని ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సమ్మెబాట పట్టనున్నారు. ఆదివారం నుంచి విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్లనున్నట్లు అధికారులకు ఇప్పటికే నోటీసు అందించారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఇంజినీరింగ్ విభాగంలోని తాగునీటి సరఫరా, పార్కుల్లో పనిచేసే కార్మికులు, ఫిట్టర్లు, పంపు ఆపరేటర్లు, విద్యుద్దీపాలు తదితర విభాగాల కార్మికులు విధులను బహిష్కరించనున్నారు. సమ్మెతో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్యారేజీ కార్మికులకు సత్కారం

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: నెల్లూరు ఒకటో డిపో గ్యారేజీలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి జన్మదినం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యారేజీలో పనిచేస్తున్న 64 మంది కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు డిపో మేనేజర్ మురళీకృష్ణ, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన, దుశ్శాసన వధ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేట ద్రౌపదీదేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఉదయం చప్పర వాహనంపై శ్రీకృష్ణుడు, ధర్మరాజులస్వామి, ద్రౌపదీదేవి ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. మహాభారత యుద్ధంలోని దుర్యోధన, దుశ్శాసన వధ, యుద్ధ సన్నివేశ ఘట్టాలు నిర్వహించగా.. భక్తులు ఆసక్తిగా తిలకించారు. మహాభారత పురాణ కాలక్షేపాన్ని వినిపించారు. ఆలయ ఈవో జానకమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మూలాపేట నీలగిరి సంఘం మూడో వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. చెత్తను తీసుకెళ్లే పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదు. దుర్వాసన వస్తోంది. – జమీలా

? నగరంలోని రమేష్‌రెడ్డి నగర్ రావిచెట్టు సెంటర్ నుంచి రైతుబజార్‌కు వెళ్లే మార్గంలో కాలువల్లో పూడిక తీయించి.. దోమల నివారణ చర్యలు చేపట్టాలి. –శ్రీనివాసులు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. ప్రతిరోజూ చెత్తను తీసుకెళ్లేలా చర్యలు చేపడతాం. – డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

? చంద్రబాబునగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. – వెంకటయ్య

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని వేదాయపాలెం, గాంధీనగర్, శాంతినగర్ ప్రాంతాల్లో మంచినీటి పథకంలో భాగంగా ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయిల నుంచి నీరు వృథాగా పోతోంది. – సిరాజ్

✓ వృథాను అరికడతాం.– రామమోహన్‌రావు, ఎస్ఈ

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

పరికరాలు తిలకిస్తున్న విద్యార్థులు

సైన్స్ మ్యూజియం సందర్శన

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచి సైన్స్‌లో రాణించాలని సర్వశిక్షా అభియాన్ ఏఎంవో సుధీర్‌బాబు పేర్కొన్నారు. శనివారం నగరంలోని వేదాయపాళెంలో ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్ తన ఇంట్లో రూ.15 లక్షలతో తల్లి పేరుతో ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియంను చెన్నారాయునిపాళెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవుల్లో విద్యార్థులు సైన్స్ మ్యూజియం తిలకించేలా సైన్స్ ఉపాధ్యాయుడు అందుబాటులో ఉంచుతున్నారని తెలిపారు. విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని కోరారు. మ్యూజియం నిర్వాహకులు, సైన్స్ ఉపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ 23 రకాల వస్తువులు ఉంచామని, నాలుగువేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

అడిగేవారు లేరని.. రోడ్డే అడ్డా!

నిబంధనలు పాటించని ప్రైవేటు వాహనాలు

• నగరంలోని అయ్యప్పగుడి సెంటరు వద్ద మూడు రోజుల క్రితం ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేసింది. వెనక్కి వచ్చే సమయంలో కారుకు ఢీకొంది. ఈ ప్రాంతంలో అధికారికంగా పార్కింగ్ స్థలం లేదు. రోడ్డుపైనే వాహనాలు ఉంచుతూ ప్రయాణికులు, దుకాణదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు రోడ్లపైనే నిలుపుతున్నారు.

• నిబంధనల ప్రకారం నగరంలోకి భారీ వాహనాలకు ప్రవేశం లేదు. సమయపాలన లేకుండా వీధుల్లో తిరుగుతున్నాయి. ఇసుక టిప్పర్లు, సరకు లారీలు తదితరాలు ప్రవేశిస్తున్నాయి.

ఆగి ఉన్న కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

నగరంలో ఎక్కడ చూసినా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, బస్సులు రోడ్డుకు అడ్డంగా నిలుపుతున్నారు. ప్రశ్నించే వారు లేకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్య బాగా పెరిగింది. నిమిషాల వ్యవధిలో జరగాల్సిన ప్రయాణం గంటల కొద్దీ పడుతోంది. కారణం అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడమే. ఆటోవాలాలు రోడ్లు సొంతం అయినట్లు ఎక్కడ పడితే అక్కడ నిలుపుతూ ట్రాఫిక్‌కు ప్రధాన కారణమవుతున్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ ఇష్టారాజ్యం

ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నెల్లూరు నుంచి బెంగళూరు, హైదరాబాద్, వైజాగ్, విజయవాడ, చెన్నై తదితర ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేటు బస్సులు వెళ్తుంటాయి. గతంలో నగరంలో ఒక ప్రాంతంలో వీటిని పార్కింగ్ చేసి అక్కడ పాయింట్ ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం పోటీ ఎక్కువ కావడంతో నగర బస్సులు మాదిరిగా ఎక్కడ పడితే అక్కడ ఆపేస్తున్నారు. ముఖ్యంగా అయ్యప్పగుడి ప్రాంతంలో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఇక్కడ పాయింట్ పెట్టి అన్ని ప్రైవేటు బస్సులు ఆపాలని నిర్ణయించుకున్నారు. దాంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. వరుసగా పది బస్సులు వరకు నిలిపి ప్రయాణికుల కోసం ఎదురు చూస్తుంటారు. దీంతో జాతీయ రహదారి నుంచి నగరానికి వచ్చే వారంతా వీటితో అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆర్టీవో అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపకూడదు. నో పార్కింగ్ బోర్డులు ఉన్నా.. కొందరు పార్కింగ్ చేస్తున్నారు. అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నాం. అయ్యప్పగుడి వద్ద ప్రైవేటు ట్రావెల్స్ పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. – వెంకటరెడ్డి, ట్రాఫిక్ సీఐ

ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపండి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యల మీద ప్రజలు కార్యాలయాలకు వస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధి 36వ డివిజన్‌లో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. ఏ అధికారి పొరపాటు చేసినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి షంషుద్దీన్, కార్పొరేటర్ పిండి శాంతి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రఫీల్, జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పంట కాలువను పట్టించుకోరేం!

నెల్లూరు నగరం మూలాపేటలో పంట కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. రోజుల తరబడి నీరు నిలిచి ఉండటంతో పచ్చగా ఉండి దోమలకు నిలయంగా మారింది. మరో వైపు వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వస్తోంది. చుట్టుపక్కల ఇళ్లలో వారు చెత్తను అందులోనే వేస్తున్నారు. దోమలు వ్యాపించి వ్యాధుల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

గుంతల రోడ్లు.. వాహనదారుల ఇక్కట్లు

నెల్లూరు నగరంలోని శివారు ప్రాంత రోడ్లపై ప్రయాణమంటే హడలిపోతున్నారు. కిసాన్ నగర్ బైపాస్ రోడ్డు నుంచి కొడూరుపాడుకు వెళ్లే రోడ్డు అడుగడుగునా గుంతలు పడి వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు కనీసం తాత్కాలిక పనులు కూడా చేయలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారులు బాగుచేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

అవసరమున్నా.. బాగు చేయరా?

నెల్లూరు నగరం ఆర్టీవో కార్యాలయం సమీపంలోని సోమిరెడ్డి రాజగోపాల్ నగర్‌లో ఏర్పాటు చేసిన బోరు పని చేయడం లేదు. స్థానిక నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన ఈ బోరు కొంత కాలంగా మూలనపడింది. ఇక్కడ ఉన్న హిందువుల కర్మక్రతువుల భవనం ఎదుట దీన్ని ఏర్పాటు చేశారు. బోరు నుంచి నీరు రాకపోవడంతో కర్మక్రతువుల కోసం వచ్చే వారు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకువస్తే ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

పూడిక తీయక తప్పని అవస్థలు

నగరంలోని 35వ డివిజన్ లేక్‌వ్యూకాలనీ 15వ వీధి అడ్డరోడ్డు ప్రాంతంలో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. చాలాకాలంగా పూడిక తీయకపోవడంతో చెత్తాచెదారం పేర్కొని మురుగు ముందుకు కదలడం లేదు. రోడ్డుపైకి మురుగునీరు వస్తుండంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. దోమల వ్యాప్తి అధికంగా ఉండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల కాలువల నిర్మాణాలు లేవని వాటిని నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

రహదారి నిర్మించి.. వ్యర్థాలు మరిచి..

నెల్లూరు నగరం కూరగాయల మార్కెట్ వద్ద అద్దాల[illegible] ఉన్న రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేయించారు. గుంతలమయంగా ఉన్న రహదారిని బాగుచేయించారు. అయితే రహదారి నిర్మాణ సమయంలో తొలగించిన వ్యర్థాలను అక్కడే వదిలేశారు. కొన్ని రోజులుగా అలాగే ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

అనగుంట సమస్యలే నిండా

అనగుంట రహదారి వెంట మట్టి దిబ్బలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతమైన అనగుంటలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఆర్టీవో కార్యాలయం సమీపంలో అనగుంట, బ్యాంకుకాలనీ, పార్క్‌కాలనీలు ఉన్నాయి. ఇక్కడ దాదాపు 650 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ప్రధాన రహదారి వెంటే మట్టి దిబ్బలు పేరుకుపోయాయి. రోడ్డు పక్కనే వేసిన మట్టి దిబ్బలు రోజుల తరబడి తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతవాసులను డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. చాలా వీధులకు సిమెంట్ రోడ్లు వేసినా కాలువలు నిర్మించలేదు. కొన్ని కాలువల్లో మురుగునీరు ముందుకు కదలడంలేదు. మురుగు కారణంగా దుర్వాసనతోపాటు దోమల సమస్య తీవ్రంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. పోలేరమ్మ గుడి ఎదురుగా వీధిలో రోడ్డు దారుణంగా ఉంది. రోడ్డు పక్కనే చెరువు కాలువ పారుతోంది. కాలువకు ఎలాంటి రక్షణ గోడ లేదు. రోడ్డు పక్కనే నివాసాలు ఉండటంతో ప్రమాదకరంగా మారింది. కుళాయిల్లో నీరు సక్రమంగా రాకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్డు సరే కాలువలేవీ

వర్షం వస్తే ముంపే

వర్షాకాలం వస్తే అనగుంట సమీప కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ జీవించాల్సి వస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహం ఆర్టీవో కార్యాలయం వెనక ఉన్న పొదలపల్లి చెరువులో చేరుతుంది. అది నిండి కలుజు కాలువ ద్వారా అనగుంట సమీప ప్రాంతాలను ముంచెత్తుతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా కాలనీల్లో మోకాలిలోతు నీళ్లు చేరుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువును ఆధునికీకరించి, చుట్టూ బండ్ వేయాలన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు.

ల్యాప్‌టాప్‌ల దొంగతనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: చిల్లర కింద వేసి డ్రైవరు దృష్టి మరలించి.. ల్యాప్‌టాప్‌లున్న బ్యాగును అపహరించుకెళ్లారు.. ఈ ఘటన నగరంలోని నెల్లూరు నగరం చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. విజయవాడ తాడిగడపకు చెందిన శ్రావణ్ ఓ టెక్నికల్ కంపెనీలో టీమ్ లీడర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 10న ఆయన తన కంపెనీ ట్రైనర్లతో కలిసి నెల్లూరు ఆర్టీసీ బస్టాండు సమీపంలోని సోనోవిజన్ షోరూమ్‌కు వచ్చారు. శ్రావణ్, ట్రైనర్లు షోరూమ్‌లోకి వెళ్లగా డ్రైవరు కారు వద్ద ఉన్నారు. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కారు వద్దకు వచ్చి చిల్లర నగదును కింద పడేశారు. నగదు మీదేనా అంటూ కారు డ్రైవరును మాటల్లో దించారు. మరో వ్యక్తి కారులోని రెండు ల్యాప్‌టాప్‌లు ఉన్న బ్యాగును తీసుకెళ్లాడు. బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని నగర డీఎస్పీ, వేదాయపాళెం ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ డాక్యుమెంట్లు తయారీదారులు ఎక్కువయ్యారన్నారు. పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.దినేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, నాయకులు అవినాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ తగదు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని ఉద్యమ నాయకులు మిరియం శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఉలవపాడు మండలం కరేడులో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలంటూ ప్రజా, రైతు సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వం ఉద్యమాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయానికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో రైతుల భూములకు మేము హామీ అని ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు రైతుల భూములను లాక్కొని పరిశ్రమలకు అప్పగించే పనిలో ఉందని తెలిపారు. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళతామని, ప్రాణ త్యాగాలకైనా సిద్ధపడతామని అన్నారు. భూసేకరణ ఆపుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు పులిగండ్ల శ్రీరాములు, ఎం.పుల్లయ్య, సాగర్, దామా అంకయ్య, అజయ్‌కుమార్, శంకర్, కిషోర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లీపిల్లల అదృశ్యం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: తల్లీపిల్లలు అదృశ్యంపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరుగ్రామీణ మండలం వైఎస్సార్ నగర్‌కు చెందిన మునుస్వామి, శ్వేత దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్వేత ఇద్దరు పిల్లలతో కలిసి ఈ నెల 9న తెల్లవారు జామున ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు వారి కోసం వెతికినా ప్రయోజనం లేదు. శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తెరపై ఈనాడు

ఎం.I సినిమాస్. : స్క్రీన్. 1 సూపర్ మ్యాన్3డి తెలుగు, నాలుగు షోస్ **స్క్రీన్ ..2.** ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ **స్క్రీన్..3.** జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు రెండు షోస్, 100 తెలుగు రెండు షోస్ **స్పైస్.సినిమాస్ :** స్క్రీన్ 1. జురాసిక్ వరల్డ్ 3డి, మూడు షోస్, ఎఫ్.1, ఇంగ్లీషు ఒక షో **స్క్రీన్..2** మైబేబీ తెలుగు రెండు షోస్, కుబేర తెలుగు రెండు షోస్ **స్క్రీన్..3.** 100 తెలుగు రెండు షోస్, ఎఫ్.1, ఇంగ్లీషు రెండు షోస్ **స్క్రీన్.. 4** సూపర్‌మ్యాన్ 3డి, తెలుగు మూడు షోస్, సూపర్ మ్యాన్ 3డి, ఇంగ్లీషు ఒక షో **స్క్రీన్..5** ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్

రెయిన్ సినిమా : స్క్రీన్ 1.. సూపర్ మ్యాన్ 3డి తెలుగు, సూపర్ మ్యాన్ 3డి ఇంగ్లీషు **స్క్రీన్.. 2.** ఓ భామ అయ్యో రామ తెలుగు, జురాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు) **స్క్రీన్..3..** కుబేరా తెలుగు, ఓ భామ అయ్యో రామ తెలుగు, ఎఫ్1, ఇంగ్లీషు **స్క్రీన్..4..** 100 తెలుగు, వర్జిన్ బాయ్స్ తెలుగు, దీర్ఘాయుష్మాన్‌భవ, తెలుగు, బకాసుర రెస్టారెంట్, తెలుగు

కవులకు సత్కారం

కవులను సత్కరిస్తున్న జిల్లా రచయితల సంఘ సభ్యులు, కవులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని టౌన్ హాల్ రీడింగ్‌రూమ్‌లో శనివారం పెన్నా రచయితల సంఘం 16వ వార్షికోత్సవం జరిగింది. ఆ సంఘ అధ్యక్షురాలు సుభద్రాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు కవులు హాజరయ్యారు. పాయల మురళీకృష్ణ, మిరప మహేశ్‌ను సత్కరించి అవార్డులు అందజేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథులు డాక్టర్ పెళ్లకూరు జయప్రద, సోమిరెడ్డి, ప్రముఖ నవలా రచయిత నారాయణరావు మాట్లాడుతూ సింహపురిలో గొప్పకవులు ఉన్నారని కొనియాడారు. అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. కేంద్ర బాల సాహిత్య అవార్డుగ్రహీత శివకుమార్‌తోపాటు డాక్టర్ సుంకరగోపాల్, పెళ్లూరు సునీల్, టి.సులోచన, అవ్వారు శ్రీధర్‌బాబు పలువురు రచయితలు పాల్గొన్నారు.

వైకాపా నాయకులపై అక్రమ కేసులు : ఎమ్మెల్సీ

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి జరిగిన విషయమై జిల్లా పోలీసు యంత్రాంగానికి వైకాపా ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులో ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో ఆయన్ని కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వైకాపా నేతలపై అక్రమ కేసులు బనాయించడం, దాడులకు తెగబడటం, ఆస్తుల విధ్వంసానికి పాల్పడటం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు.

చంద్రబాబుతోనే పారిశ్రామికాభివృద్ధి

జెండావీధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ తదితరులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్, తెదేపా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. నగరంలోని జెండావీధిలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలివెళ్లిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, నన్నేసాహెబ్, ఇంతియాజ్, రబ్బాని, జాఫర్, నౌషాద్, ఖలీల్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదకరమే

మూడో మైలు మలుపులో రోడ్డుపై ఇసుక

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు-పొట్టేపాళెం రోడ్డుపై ప్రయాణమంటే ప్రజలు హడలిపోతున్నారు. ఇసుక రవాణా కారణంగా రోడ్డు అంచున, డివైడర్లకు ఇరువైపులా ఇసుక చేరింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళుతున్న ట్రాక్టర్లు, టిప్పర్ల నుంచి ఇసుక జారి రోడ్డుపై పడిపోతోంది. దానిని తొలగించకపోవడంతో ప్రమాదకరంగా మారింది.

కళ్లలో దుమ్ము

పొట్టేపాళెం, మూడోమైలు, కొండ్లపూడితోపాటు పొట్టేపాళెం-జొన్నవాడ రోడ్డుపై ఇసుక భారీగా చేరింది. దానిని తొలగించాలన్న ఆలోచన కూడా చేయలేదు. కార్లు, లారీలు, బస్సులు వెళ్లే సమయంలో ఇసుక రేగుతోంది. వెనుక నుంచి వెళ్లే ద్విచక్రవాహన చోదకుల కళ్లలో పడుతోంది. ద్విచక్రవాహనదారులు ఇసుకలో జారిపడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. రాత్రి పూట కన్పించక నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు, పాలకులు స్పందించి రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై గుంతలు.. ఖాళీ జాగాల్లో నీటి నిల్వలు

రోడ్డుపైనే నీటి సరఫరా ఇనుప పైపు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలో ఎంతో గుర్తింపు ఉన్న మాగుంట లేఅవుట్‌లో పలు సమస్యలు దర్శనమిస్తున్నాయి. రహదారులు పలుచోట్ల గుంతలమయం అయ్యాయి. రైల్వే వంతెన నుంచి మినీ బైపాస్‌రోడ్డు వరకు పలుచోట్ల ప్యాచ్ పనులు చేయాల్సి ఉన్నా.. కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన తారు రోడ్డుపై పలుచోట్ల గుంతలు ఉండగా.. వాహనాల రాకపోకలతో అవికాస్త పెద్దవి అవుతున్నాయి. ప్రధాన రహదారిలో కాలువల పరిస్థితి సరిగా లేదు. వీటిలో పూడిక తీసి నెలలు గడిచిందని స్థానికులు చెబుతున్నారు. పలు వీధులు దోమలమయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఖాళీ జాగాల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. వర్షాలు వస్తే ఇక్కడ నీరు నిలుస్తోంది. కొత్త భవనాలు నిర్మించే చోట రోడ్డుపైనే మెటీరియల్ ఉంచుతున్నారు. ఇక్కడ వివిధ విభాగాల పర్యవేక్షణ కరవైంది. మెయిన్ రోడ్డుపై ఏళ్ల తరబడి ఉన్న నీటి సరఫరా చేసే ఇనుప పైపులైను రోడ్డుపై ఉండి వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

❖ త్వరలో రోడ్డుపై ప్యాచ్ పనులు చేయిస్తామని నగరపాలక ఎస్ఈ రామమోహన్‌రావు తెలిపారు.

నిలిచిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు నమ్మకం కలిగిందని మంత్రి నారాయణ అన్నారు. నగరంలోని కటారిపాలెంలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం మాట్లాడుతూ వైకాపా పాలనలో నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కటారిపాలెంలో పేదల కోసం చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులు ఆపేశారని, ఆరునెలల్లో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, తాళ్లపాక అనురాధ, విజేతారెడ్డి, రేవతి, మహేంద్రారెడ్డి, కప్పిర శ్రీనివాసులు, సత్యనారాయణ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పిల్లలకు ఆర్థికసాయం

నెల్లూరు(టౌన్) : నెల్లూరు వనంతోపు సెంటరులోని జనహిత వాత్సల్య ఆశ్రమంలో తల్లిదండ్రులు లేని పిల్లల మధ్య శనివారం హెల్త్ అసిస్టెంట్ కుసుమకుమారి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన సామగ్రితో పాటు రూ.10వేల నగదును అందించారు. హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వేలము ప్రకటన

12-07-2025

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మూలాపేట, నెల్లూరు నందు పాత భవనములు తొలగించగా వచ్చిన కలప మరియు Scrapను వేలం వేయుటకు తేది: 17-07-2025న ఉదయం 11.00 గంటలకు పాఠశాల ఆవరణములో పాఠశాల విద్యా కమిటి ఛైర్మన్ వారి తీర్మానము మేరకు నిర్ణయించడమైనది. ఆసక్తి కలిగి వేలంలో పాల్గొనువారు తమ ఆధార్ కార్డ్‌తో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

ఇట్లు: సం/- పాఠశాల విద్యా కమిటి మరియు ప్రధానోపాధ్యాయులు

కష్టపడి చదివితే అనేక రంగాల్లో రాణించొచ్చు

మాట్లాడుతున్న తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు

హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే: నాడు విద్యార్థులు కష్టపడి చదివినా కొన్ని రంగాల్లో మాత్రమే రాణించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం విద్యార్థులు చదువులో ప్రతిభ చాటితే అనేక రంగాల్లో రాణించే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల పూర్వ విద్యార్థి రామకృష్ణారావు అన్నారు. పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల ఎక్సలెన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహరావు విగ్రహావిష్కరణలో పాల్గొని పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదల పట్ల పీవీ నరసింహారావుకు ఉన్న ప్రేమతో వారికి నాణ్యమైన విద్యను అందించాలని గురుకుల పాఠశాలలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తాము చదువుకొనే సమయంలో భవనాలు, మౌలిక సదుపాయాల కొరత ఉండేదని, ప్రస్తుతం అవసరమైన భవనాలు, సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు.

పెద్దల కృషితోనే నేడు ఫలాలు: నాడు పెద్దలు చేసిన కృషి ఫలితంగానే నేడు ఆ ఫలాలు అనుభవిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, పీవీ నరసింహారావు కుమార్తె సురభివాణిదేవి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరాజులు అన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడారు. బలహీన వర్గాల వారిపట్ల పీవీ నరసింహారావుకు ఎంతో అభిమానం ఉండేదన్నారు. అవకాశం ఉన్నప్పుడు మంచి పనులు చేస్తే తరతరాల వారు గుర్తుంచుకొంటారన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. సమావేశంలో డీఈఓ కిష్టప్ప, ఆర్డీవో ఆనంద్‌కుమార్, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెరుగుసురేశ్, మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపల్ మత్స్యరాజ్, సంఘం ప్రతినిధులు సాల్మాన్‌రాజ్, పూర్వ విద్యార్థులు ఐఆర్ఎస్ మురళీధర్, ఆంజనేయులు, నయముల్లా, దేవానంద్ కౌసల్య, అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వం స్పందించే వరకు నిరసన'

ధర్మవరం పట్టణం: పట్టణ పురపాలక ఇంజినీరింగ్ కార్మికులు శనివారం సమ్మె సైరన్ మోగించారు. పురపాలక శాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు చేపడుతున్న దీక్ష 17వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించకపోతే 12వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ముందుగానే పురపాలక శాఖాధికారులకు కార్మికులు సమాచారం ఇచ్చారు. కార్మికులు అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు. కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ అత్యవసర విభాగాలు నీటి సరఫరా, వీధి దీపాలు, పైపులైన్ మరమ్మతులు, చోదకులు, సహాయకుడు, డివైడర్స్ పనులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

మొదటి గంట కీలకం!

● వెంటనే ఫిర్యాదు చేస్తే సొమ్ము రికవరీకి అవకాశం
● సైబర్ నేరాల్లో 'గోల్డెన్ అవర్'పై పోలీసుల ప్రచారం

● అనంతపురం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఉద్యోగ వేటలో ఉన్నాడు. సామాజిక మాధ్యమంలో పరిచయమైన ఓ వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అందుకుగాను రూ.2.5 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పాడు. సదరు యువకుడు అతను అడిగిన మొత్తాన్ని ఖాతాలో జమ చేశాడు. తర్వాత స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు నగదు బదిలీ చేసిన ఖాతా వివరాలు తీసుకుని దాన్ని హోల్డ్ చేశారు. విచారణ తర్వాత యువకుడికి సొమ్ము తిరిగి వచ్చేలా చేశారు.

● పెద్దవడుగూరుకు చెందిన రైతు ఆన్‌లైన్‌లో ట్రాక్టర్ టిల్లర్, రోటావేటర్ కోసం వెతుకుతూ కొన్ని లింకులపై క్లిక్ చేశాడు. సైబర్ నేరగాళ్లు అతని ఖాతాలోని రూ.2 లక్షలు కాజేశారు. బాధిత రైతు వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా సైబర్ పోలీసులు ఆ ఖాతాను స్తంభింపజేసి డబ్బు వెనక్కి రప్పించారు.

ఈనాడు, అనంతపురం: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటే మళ్లీ రాబట్టుకోవడం చాలా కష్టం. బాధితుల ఖాతాల నుంచి కాజేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే డ్రా చేయడం.. లేదా ఇతర ఖాతాలకు మళ్లిస్తుండటంతో రికవరీ శాతం నామమాత్రంగానే ఉంటోంది. అయితే సైబర్ నేరానికి గురైన మొదటి గంటలోపు ఫిర్యాదు చేస్తే సొమ్ము తిరిగి పొందడానికి, నేరగాళ్లను గుర్తించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. దీనిపై 'గోల్డెన్ అవర్' పేరుతో ప్రచారం కల్పిస్తున్నారు. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల కొందరు బాధితులు సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల వారు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టారు. అనంతపురం జిల్లాలో జూన్‌లో 236 ఫిర్యాదులు అందగా అందులో రూ.33 లక్షలు రికవరీ చేసి బాధితులకు అందించారు.

ఆలస్యమైతే ఆశలు వదులుకోవాల్సిందే

సైబర్ నేరగాళ్లు బాధితుల ఖాతాల నుంచి దోచేసిన సొమ్మును నిమిషాల వ్యవధిలోనే వేర్వేరు ప్రాంతాల్లోని వందల ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. కొన్ని గంటల్లోనే అక్కడి నుంచి వేరే ఖాతాల్లోకి పంపి ఏటీఎంల ద్వారా డ్రా చేసుకుంటారు. లేదంటే క్రిప్టో కరెన్సీగా మార్చుకుంటారు. నిందితులు డబ్బు మళ్లించిన ఖాతాలు ఇతర రాష్ట్రాల్లో ఉండటంతో వాటిని గుర్తించి రికవరీ చేయడం కష్టం. నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే డబ్బులు బదిలీ అయిన ఖాతాలను స్తంభింపజేస్తారు. ఒకవేళ అప్పటికే ఆ ఖాతా నుంచి ఇతర ఖాతాలకు మళ్లించి ఉంటే బ్యాంకు అధికారుల సాయంతో వాటిని హోల్డ్‌లో పెడతారు. అప్పటికీ అందులో డబ్బులు ఉంటే వంద శాతం రికవరీ చేస్తారు. కేసు నమోదు చేసి న్యాయస్థానం ద్వారా సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోని డబ్బులను తిరిగి బాధితులకు ఇప్పిస్తారు. ఫిర్యాదు ఆలస్యమయ్యే కొద్దీ ఖాతాల సంఖ్య పెరుగుతూ పోతుంది. అప్పటికే డబ్బులు డ్రా చేసి ఉంటే మాత్రం రికవరీ దాదాపు సాధ్యం కాకపోవచ్చు.

ఎలా ఫిర్యాదు చేయాలి?

● సైబర్ నేరాల కట్టడికి కేంద్రం ఇండియన్ సైబర్‌క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇందులో దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థలను భాగస్వాముల్ని చేసింది.

● సైబర్ నేరాల బాధితులు ఫిర్యాదు చేసేందుకు 1930 టోల్‌ఫ్రీ నంబరు కేటాయించారు. దీంతోపాటు సైబర్ క్రైం వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు.

● బాధితుడి బ్యాంకు ఖాతా నంబరు, సైబర్ నేరస్థుడు వాడిన ఫోన్ నంబర్ లేదా బ్యాంకు ఖాతా నంబరు, యూపీఐ ఐడీ వంటి వివరాలు అందించాల్సి ఉంటుంది.

● టోల్‌ఫ్రీ నంబరు లేదా వెబ్‌సైట్‌కు వచ్చిన వివరాలను స్థానిక పోలీసుస్టేషన్‌కు పంపిస్తారు.

ఆంధ్రా సరిహద్దుకు తుంగభద్ర జలాలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి విడుదల చేసిన నీరు శనివారం రాత్రి 9 గంటలకు 104- 500వ కిలోమీటరు వద్ద ఆంధ్రా సరిహద్దులోని బొమ్మనహాళ్‌కు చేరాయి. కాలువకు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో హెచ్చెల్సీ అధికారులు ఆంధ్రా వాటా నీటి విడుదలకు ఇండెంట్ ఇవ్వలేదు. తుంగభద్ర ప్రధాన కాలువకు 137వ కిలో మీటరు వద్ద యూటీ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఎగువన ఆంధ్రా సరిహద్దులోని గేట్లను దింపి నీటిని సరిహద్దులోనే నిలిపినట్లు ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. మరో మూడు రోజుల్లో మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉంది.

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN (AUTONOMOUS)
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE RAVW
GPCET
G. PULLAIAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY (AUTONOMOUS)
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE PCEK
BEST IN CAMPUS PLACEMENTS
1100+ Students Placed (2023-24 & 2024-25)
HIGHEST PACKAGES 27 LPA Walmart Global Tech 25 LPA CATALOG
AVERAGE PACKAGE 6.5 LPA
COURSES OFFERED
RAVW
UG : CSE | CAI | ECE
PG: M.Tech - CSE
PCEK
UG: CSE | CAI | ECE | EEE | CIV | MEC
PG: MBA, M.Tech : CSE | DECS | EPS
RANKINGS / ACCOLADES
India Today 4th Rank Top Colleges Nationwide
Competition Success Review 8th Rank Top Colleges of Excellence Nationwide
The Week 74th Rank Top Phase Engineering Colleges (South Zone)
NPTEL 'AA' Rating Best Performer
Careers 360 AAA+ Rating Among India's Best Engineering Colleges
CERTIFICATIONS AT A GLANCE
Yearly 400+ Certifications in Linguaskill from Cambridge
Yearly 400+ Certifications in wipro
Yearly 95% Certifications in NPTEL
INDUSTRY / ACADEMIA PARTNERS
CAMPUS TRAINING COLLABORATION
Internships Opportunities
Safe & Secure Hostel Facility Available for Women Students
For Admissions +91 8639756876 / 8639756663 / 8639756669
www.recw.ac.in / www.gpcet.ac.in

అలరించిన సంగీత కచేరి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ జోన్-1 అమెరికాకు చెందిన సత్యసాయి భక్తులు నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. మూడు రోజుల పర్తియాత్రలో భాగంగా రెండో రోజు శనివారం మందిరానికి చేరుకున్న భక్తులు సాయంత్రం వేద పఠనానంతరం 'ప్రేమామృతధార' పేరుతో నిర్వహించిన భక్తిగీతాల సంగీత కచేరి అలరించింది. మంగళహారతి అనంతరం భక్తులు సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

డీలర్లు కావలెను
భారతదేశంలోని ప్రముఖ FMCG కంపెనీలలో ఒకటి, అనేక ప్రముఖ బ్రాండ్‌లను కలిగి ఉన్న రూ.50,000 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీకి తాడిపత్రి & చిత్తూరులో వ్యాపారం కోసం డీలర్లు కావలెను.
అర్హత: ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపార ప్రొఫైల్ మరియు పెట్టుబడి సామర్థ్యంపై వివరాలు మరియు సహాయక పత్రాలు అవసరం.
గమనిక: కంపెనీ లేదా దాని అధికారిక ప్రతినిధులు దరఖాస్తుదారుల నుండి ఎటువంటి డబ్బు బదిలీలు, చెల్లింపులు లేదా భద్రతా డిపాజిట్లను తీసుకోరు.
సంప్రదించండి: సెల్: 9010307888
Email: deepshivareddy@gmail.com

ఉగ్రవాదుల్లా పేట్రేగుతున్న వైకాపా నాయకులు : మంత్రి సవిత

మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా నాయకులు ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారని, ఆపార్టీ కార్యకర్తలు నరకండి, చంపండి అంటూ ప్రజలను ఉసిగొల్పుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో వైకాపా నాయకులు అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలుసుకోకుండా చట్టాన్ని అతిక్రమించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని విమర్శించారు. ఎన్డీఏ పాలనలో నాటి అక్రమాలు బయటపడుతున్నాయన్న భయంతో వెన్నులో వణుకు పుట్టిందన్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుంటే జైలుకు వెళ్లాల్సి వస్తోందన్న భయంతో వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం, అధికారులు, ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. రప్పారప్పా నరుకాతమని ఒకడు, చీకట్లో కనుసైగతో పనైపోవాలని మరొకడు అంటుంటే.. చివరకు జగన్‌మోహన్‌రెడ్డి రప్పారప్పా అంటే తప్పేముందని ప్రశ్నించడం ఏంటని నిలదీశారు. మాజీ మంత్రి పేర్నినాని కొత్తడ్రామా మొదలు పెట్టారు. వైకాపా పాలనలో దోచుకోవడం, దాచుకోవడంలో ఆపార్టీకి బ్రోకర్‌లా పనిచేసి పేదల కడుపు కొట్టి 7,580బస్తాల రేషన్‌బియ్యం దోచేశారని విమర్శించారు. మరో వైకాపా నాయకుడు మహిళా ఎమ్మెల్యేపై దుర్భాషలాడుతున్నారు. స్వార్థ రాజకీయాల కోసం వైకాపా కార్యకర్తలను పావుల్లా వాడుకుంటున్నారని, ఆ పార్టీ కార్యకర్తలు ఓసారి ఆలోచించాలని హితవు పలికారు. వైకాపా నాయకులు ఎంత రెచ్చగొట్టినా కూటమి నాయకులు, కార్యకర్తలు సంయమనంతో ఉంటారని, రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. ప్రజలు కూడా వారి మాటలను పట్టించుకోవడం లేదన్నారు.

ఖాళీ జాగా.. కనిపిస్తే పాగా

రహదారి స్థలాలను వదలని అక్రమార్కులు

మోతుకపల్లి సమీపంలో ఆర్అండ్‌బీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

హిందూపురం, న్యూస్‌టుడే: భూముల విలువ రోజురోజుకు పెరుగుతుండటంతో ఆక్రమణదారుల కన్ను రహదారుల స్థలాలపై పడింది. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, పురపాలక సంఘాలకు చెందిన ఖాళీ స్థలం కనబడితే అక్రమార్కులు రెక్కలు కట్టుకొని వాలిపోతున్నారు. దర్జాగా వాటిని కబ్జా చేస్తున్నారు. రూ.కోట్లు విలువ చేసే ఈ స్థలాల్లో దుకాణాలు, వ్యాపార సముదాయాలు నిర్మించాలన్నదే వీరి ఎత్తుగడ. మరికొంతమంది తమ ఇంటి సమీపంలో స్థలాలను ఆక్రమించుకొని మరుగుదొడ్లు, షెడ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఫలితంగా రహదారుల్లో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హిందూపురం పరిసర ప్రాంతాల్లో రహదారి స్థలాలను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే అధికారులు అప్రమత్తమై వాటిని తొలగించగా.. మరికొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలు అలాగే ఉండటం గమనార్హం.

ఆక్రమణలు మచ్చుకు కొన్ని..

● హిందూపురం సమీపంలోని పూలకుంట వద్ద ఓ ప్రైవేటు లేఅవుట్ వారు విలువైన ఆర్అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించుకొని హోర్డింగ్‌లు, పార్కింగ్‌కు అనువుగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లటంతో వాటిని తొలగించారు.

● గ్రామీణ మండలం దేవరపల్లిలో ఓ వ్యక్తి తన ఇంటి పక్కనే ఉన్న రహదారి స్థలాన్ని ఆక్రమించుకొని మరుగుదొడ్డి నిర్మించేందుకు ప్రయత్నించాడు. దీనిపై ఫిర్యాదు అందటంతో సంబంధిత అధికారులు వెంటనే అక్రమ కట్టడాన్ని తొలగించారు.

● పరిగిలోని పైడేటి రహదారి, బస్టాండ్ ప్రాంతం ఆక్రమణకు గురి కావడంతో ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

● చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్ట్ ప్రాంతంలో స్థానిక దుకాణదారులు రహదారి స్థలంలో సామగ్రి ఉంచుతున్నారు. దీంతో బస్టాండులో జనం నిలబడేందుకు స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ కొంతకాలం కిందట జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బస్టాండు ప్రాంతంలో ఎలాంటి సామగ్రి ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● హిందూపురం పట్టణ సమీపంలోని మోతుకపల్లి వద్ద మడకశిర- హిందూపురం ప్రధాన రహదారి సమీపంలో రూ.కోట్లు విలువ చేసే 13 సెంట్ల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు పథకం వేశారు. సంబంధిత అధికారులు అప్రమత్తమై ఆ స్థలాన్ని రక్షించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

● హిందూపురం పట్టణంలోని ముక్కడిపేట, శాంతినగర్, త్యాగరాజ్‌నగర్, ఆర్టీసీ కాలనీ తదితర చోట్ల రహదారులు ఆక్రమణకు గురయ్యాయి. వీటిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ మోహన్ వివరణ కోరగా విలువైన రహదారి స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

వైకుంఠ సమారాధన

కీ॥ శే॥ వేలూరు కమ్మ కొండయ్య గారు
తాడిపత్రి

జననం: 01-07-1957
మరణం: 06-07-2025
నిరాడంబరతే ఆలంబనగా చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ... మా ఇంటి దీపమై వెలిగి... మీరు పంచిన ప్రేమామృత స్మృతులు నిరంతరం మా హృదయాలలో కదలాడుతూనే ఉంటాయి. మా జీవితంలోని ప్రతి క్షణం మీకే అంకితం.. ఆదర్శమూర్తి కీర్తిశేషులు శ్రీ వేలూరు రామాంజినేయులు గారు మా నుండి ఆకస్మికంగా దూరమైననూ మీ మధురస్మృతులు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కీ॥ శే॥ శ్రీ వేలూరు రామాంజనేయులు గారు
కమ్మవారి వీధి, తాడిపత్రి
భార్య: వేలూరు రమాదేవి
కుమారుడు - కోడలు
డా॥ వేలూరు మురళీకృష్ణ, USA - అడుసుమిల్లి భవాని, USA
మనుమరాలు: వేలూరు జయిని, మనుమడు: వేలూరు ఆరుష్ చెరన్
కుమార్తె - అల్లుడు
ధర్మవరపు ధనలక్ష్మి - ధర్మవరపు మురళి
మనుమరాలు: ధర్మవరపు ఈషా చౌదరి, మనుమడు: ధర్మవరపు చేతన్ రవీంద్ర
మరియు వేలూరు కుటుంబ సభ్యులు, కమ్మవారి వీధి, తాడిపత్రి, సెల్: 9966006002
వైకుంఠ సమారాధన: రేపు 14-07-2025 సోమవారం ఉ॥ 11.30 గంటలకు మా తోట (కమ్మ కొండయ్య తోట) చుక్కలూరు రోడ్డు, తాడిపత్రి నందు జరుగును.
గమనిక: సమాచారం తెలియని వారు ఇదే సమాచారంగా భావించగలరు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. 6301859174

ఏదైనా మంచి వ్యాపారం రన్నింగ్ ఉండి అనివార్య కారణాల వలన ఇవ్వవలసిన వారు సంప్రదించండి. సెల్: 8639416964.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

Career Guidance by a Non-Profit Organization! Are you in your final year of B.Tech (CSE), MCA, or B.Sc (Computer Science)? Let's bridge the gap between what you've studied and what the IT industry expects! We offer expert Career Guidance, advice on skill development, help to ace the interviews, guidance on internships and job opportunities. Fill your details here. https://forms.gle/kxys_gu8qwWEsw19

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. అనంతపురం నందు గల గర్ల్స్ కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. G.మురళి Cell: 9030661651, ATP.

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కానీ స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపి)కి గవర్నమెంట్ సీట్స్‌కు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు హోమ్ లోన్ సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model 2019. Ph: 94401 72901.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Change of Name: Before my Marriage my Name is Yedcula Jalaja after my Marriage my Surname was Changed to Chinnakotla Jalaja. I declare that both names are same and mine.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No 1) VJA, వృద్ధులకు, పేషెంట్లు సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

Your Powerful 5 Lines Classified Ad will cost you Rs.395/- Extra 5% GST

REAL ESTATE

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

గుంతకల్లు లోని ట్రావెలర్స్ బంగ్లా వద్ద తూర్పు వాకిలి 21x27 Foots (567 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఇల్లు అమ్మబడును. Cell : 8309812169.

PLOT FOR SALE

ఏటీపీ To చెన్నై రోడ్, అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్లైవేట్ బిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 94402 85259.

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక, LP No: 149/90, ప్లాటు నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 94402 85259.

ATP నుండి తాడిపత్రి - NH 544D South, North Corner 3, 4 AHUDA approval Layout 66x106 16 Cents Main Road Plots అమ్మకానికి కలదు. సెల్: 6303444456/ 9866782918.

TO LET

Rent for ATP Town, Venkateswara Nagar, 1st Cross Behind MPDO Office (Rural), Door No: 28-2-28, 2 BHK, Car Parking, Lift & Near All Govt Depts.. Contact No: 94409 84328.

COMMERCIAL

టౌన్ 80 foot మెయిన్ రోడ్ సంగమేష్ నగర్, పెయింట్/ వెల్డింగ్/ ఎలక్ట్రికల్/ గోడౌన్/ షాప్, 33 x 60 అడుగుల ఖాళీ స్థలం బాడుగకు కలదు. సంప్రదించండి: 9884443095

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేరటేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. 9866252220

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు సివిల్ ఇంజినీర్స్. అర్హత: డిప్లమో/ డిగ్రీ, సూపర్‌వైజర్స్. అర్హత: ITI (సివిల్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ. ఇంటర్వ్యూ: 12, 13 జులై. సంప్ర॥ కదిరి: 7093501055, అనంతపురం: 8341371036, శ్రీసత్యసాయి: 9121215168.

AIRTEL Xstream Fiber పెనుకొండ టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 16,500 - ఇన్సెంటివ్స్. Qly: ఇంటర్/ డిగ్రీ. 2 వీలర్ & లైసెన్స్ ఉండవలెను. ఉమామహేష్ : 9000029003

Bhagya Lakshmi Agencies Ceat Tyres కంపెనీ గోడౌన్‌లో పనిచేయడానికి హెల్పర్లు మరియు డ్రైవర్ కావాలి. సంప్రదించండి: 9390088099.

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్ మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం 50,000/-. 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. 8639467567.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్డ్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

అనంతపురం లోకల్‌లో మా కంపెనీ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ బాయ్ మరియు పెట్రోల్ బంకు పంపు బాయ్స్ కావలెను. గమనిక ఎటువంటి ఫీజు ఉండదు. సెల్: 8885532257.

ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఎక్స్‌పీరియన్స్ నర్సు, ICU Technician అర్జెంటుగా కావలెను. సంప్ర: 9888499941

లేడీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్ మరియు బాయ్స్ హాస్టల్‌లో బాయ్స్ వార్డెన్ కావలెను. వంట మనిషి కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 9885184900

Wanted the following Staff to work in Junior & Degree College, Hindupur & Gorantla. Botony, Zoology, Maths, Bio Technology, Microbiology, Biochemistry, Male & Female Wardens. Interested Candidates send Biodata Whatsapp. Contact: 8019278756

FACULTY/ TEACHERS

అనంతపురంలోని రఘు సైనిక్ స్కూల్‌లో Computer Operator, ఇంగ్లీష్ హై స్కూల్ టీచర్ కావలెను. ధర్మవరంలో ట్యూషన్ నడుపుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ టీచర్స్ కావలెను. Cell: 94919 86783.

Wanted Teacher: To Teach Computer Faculty & Fluency in English Language for Academic Side. Well will Pay-Attractive Payment Cont: 79810 51091.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రేడ్-3 ఏఎన్ఎంల కౌన్సెలింగ్ రద్దు!

నేడు నూతనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: గత నెల 30న ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సచివాలయాల్లో పనిచేస్తున్న 803 మంది గ్రేడ్-3 ఏఎన్ఎంలకు జూమ్ పద్ధతిద్వారా నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సదరు ఏఎన్ఎంలకు ఆదివారం నూతనంగా జూమ్ పద్ధతి ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రేడ్-3 ఏఎన్ఎంలందరూ తమ పీహెచ్‌సీల నుంచి బదిలీల కౌన్సెలింగ్‌లో పాల్గొనాలని సమాచారం ఇచ్చారు. గతంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో రిడిప్లాయిమెంట్ కింద పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ మహిళా స్థానాలను, అలాగే ఇటీవల పదోన్నతి పొంది రెగ్యులర్ అయిన ఏఎన్ఎంల స్థానాలను ఖాళీలు చూపకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. తాజాగా కలెక్టర్ 340కి పైగా ఖాళీలను చూపి మిగిలిన పోస్టులకు కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి. దేవి తెలిపారు.

వైద్యులకు రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరి

వివరాలను రిజిస్టర్ చేసుకున్న సీనియర్ వైద్యుడికి ధ్రువపత్రం ఇస్తున్న ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ఎంబీబీఎస్ పూర్తైన వైద్యులందరూ ఐదేళ్లకోసారి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లోని ఇండియన్ మెడికల్ రిజిస్టర్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అలాగే రిజిస్టర్ చేసుకుని ఐదేళ్లు పూర్తైన వారు రెన్యువల్‌ను తప్పనిసరిగా చేసుకోవాలని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు తెలిపారు. ఆయన శనివారం అనంతపురంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో రెండు రోజులపాటు వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతపురం వైద్యకళాశాలలో ఈ నెల 12, 13 తేదీల్లో జూనియర్, సీనియర్ వైద్యులందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఇందుకోసం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ సోనియా, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం సౌకర్యాలు కల్పించారని తెలిపారు.

3 రోజులు చేసే పని... 6 గంటల్లో పూర్తి!

గుత్తేదారులు, అధికారులను అభినందిస్తున్న సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్ తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: హంద్రీనీవా విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం ఉరవకొండ మండలం కౌకుంట్ల వద్ద సింగిల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(ఎస్ఎల్ఆర్‌బీ) శ్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ 110 క్యూబిక్ మీటర్ల మేర మూడు రోజులు చేయాల్సిన శ్లాబ్ పనులను 'భూమ్ ప్రజర్ పంపు'తో కేవలం 6 గంటల్లో పూర్తిచేయడం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న హంద్రీనీవా సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్ అక్కడికి చేరుకుని అధికారులు, సిబ్బంది, గుత్తేదారులను అభినందించారు. హంద్రీనీవా ఈఈ శ్రీనివాస నాయక్, డీఈఈ రమణ, ఏఈ సుదర్శన్, నాణ్యత విభాగం ఈఈ రమేశ్, ఏఈఈ మూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్ద మనసు!

రూ.35 లక్షల విలువైన బల్లలు అందజేత

పాఠశాలకు ఎమ్మెల్యే అందజేసిన బల్లలు

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు ఉన్నత పాఠశాలకు హెచ్.ఎం. ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల వినతి మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బల్లలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కొన్నేళ్లుగా పదోతరగతి పరీక్షల సమయంలో సమీపంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ నుంచి బల్లలు తెప్పించి.. పరీక్షల య్యాక మరలా ఇచ్చేస్తున్న సమస్యను ఉపాధ్యాయులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆయన తన మిత్రుడి సాయంతో రూ.35 లక్షలు ఖర్చు చేసి ఈనె 10న నిర్వహించిన 'ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశం'లో 175 బల్లలు పాఠశాలకు సమకూర్చారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ఎమ్మెల్యే ఇప్పటికే 350 బల్లలు వితరణ చేశారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం



బాలాజీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొర్రపాడు గ్రామ శివారులో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బాలాజీ (25) దుర్మరణం పాలయ్యాడు. బుక్కరాయసముద్రం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి పట్టణానికి చెందిన చలపతి కుమారుడు బాలాజీ బెంగళూరులో టెక్ మహీంద్ర సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తున్నాడు. శని, ఆదివారాలు సెలవు కావడంతో బెంగళూరు నుంచి ద్విచక్రవాహనంలో తాడిపత్రికి బయలుదేరాడు. కొర్రపాడు గ్రామ శివారుకు రాగానే వాహనం అదుపుతప్పి డివైడర్ మధ్య ఉన్న చెట్లను బలంగా ఢీకొన్నాడు. ప్రమాద తీవ్రతకు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సీఐ పుల్లయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

డి.హీరేహాళ్: ఓబుళాపురం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు వసకోట సర్వేశ్(35), వసకోట మంజు(32) శనివారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా టిప్పర్ ఢీకొని దుర్మరణం చెందారు. కూలి పనులకు బళ్లారికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సర్వేశ్‌కు భార్య, కొడుకు, ముగ్గురు కూతుళ్లు కాగా, మంజుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కర్ణాటక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పరామర్శించారు.

కెనరా బ్యాంక్ Canara Bank ధర్మవరం-II బ్రాంచ్ (13802) డి.నెం.12/23, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత : కె. సురేష్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 16,51,909.84/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఒక వేల తొమ్మిది వందల తొమ్మిది రూపాయలు మరియు ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **02-05-2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **11.07.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.11-07-2025** నాటికి **రూ. 16,89,859.21/- (అక్షరాల పదహారు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

హిందూపూర్ ఆర్.డి మరియు ధర్మవరం ఎస్.ఆర్.డి ధర్మవరం మండలం, పోతుకుంట గ్రామ పంచాయితీ, కుసుతూరు గ్రామం, వార్డు నెం.7, డోర్ నెం.7-47 దగ్గర, గవర్నమెంట్ మెట్ట సర్వే నెం.362-3 వద్ద గల విస్తీర్ణం 96 చ॥గ॥లులోని ఆస్తి. **కొలతలు : తూర్పు-పడమర** : 24 అ॥లు లేదా 7-315 మీ॥లు, **దక్షిణం-ఉత్తరం** : 36 అ॥లు లేదా 10-972 మీ॥లు. భూమి యొక్క మొత్తం విస్తీర్ణం : 96 చ॥గ॥లు లేదా 2 సెంట్లు. రోడ్డు విస్తరణ తరువాత నికర ఏరియా : 82.81 చ॥గ॥లు లేదా 1.7 సెంట్లు. **హద్దులు: తూర్పు:** బుసిరెడ్డిగారి నారాయణరెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** సందు, **పడమర:** ఉప్పర నరసింహులు గారి ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు.

తేది : 11-07-2025
ప్రదేశం : ధర్మవరం

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రాయలసీమలో ఇంజనీరింగ్ విద్యకు నూతన దిక్సూచి

PVKK INSTITUTE OF TECHNOLOGY, ANANTAPUR

(NAAC 'A' గ్రేడ్, NBA అక్రిడేటెడ్, అటానమస్ (10 Years) EAPCET/ ECET/ ICET CODE: PVKK & PVKKOC)

కళాశాల ఛైర్మన్: డా॥ పల్లె కృష్ణకిశోర్ గారు

మీ భవిష్యతుకు బలమైన పునాది PVKKITలో!

ఇంజనీరింగ్ విద్య కేవలం ఒక డిగ్రీ కాదు, అది మీ భవిష్యత్ జీవితానికి ఒక బలమైన మలుపు అటువంటి కీలకమైన విద్యను అత్యున్నత ప్రమాణాలతో అందించే లక్ష్యంతో స్థాపించబడిన పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం. నేడు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారి కలలను నిజం చేస్తోంది. రాయలసీమ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్యారంగంలో నూతన మార్గదర్శిగా, అభివృద్ధికి ప్రతీకగా PVKKIT నిలుస్తోంది.

విద్యా ప్రమాణాల్లో విశిష్టత: నాణ్యత, నైపుణ్యం, పరిశోధన

PVKKIT విద్యా విధానం కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాదు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, వారిలో నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని, మరియు పరిశోధనా ఉత్సాహాన్ని పెంపొందించేలా దీన్ని రూపొందించారు.

నిష్ణాతులైన అధ్యాపకులు:

డాక్టరేట్ హోదా కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ప్రతి విద్యార్థికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, ప్రాజెక్టు ఆధారిత బోధన విధానంలో ముందంజలో ఉన్నారు. ఇది విద్యార్థులు అచరణాత్మక జ్ఞానాన్ని పొందేందుకు దోహదపడుతుంది.

పరిశ్రమలతో అనుసంధానం:

విద్యా ప్రమాణాల్లో సరైన మార్గదర్శకత్వం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం మరియు సమగ్ర వికాసం అనే మూడు దశల్లో PVKKIT సమబలంగా పయనిస్తుంది.

పీవీకేకే ఐటీ కళాశాల ప్రాంగణం

ఇంజనీరింగ్ వంటి సాంకేతిక విద్యను అందించే కళాశాలలలో ఉన్న మౌలిక వసతులు, ఆధునాతన ల్యాబులు మరియు లైబ్రరీ, అత్యాధునిక బోధనా పద్ధతులు లాంటి సకల సౌకర్యాలను మరియు ప్లేస్‌మెంట్స్‌ను పరిగణలోకి తీసుకొని ప్రతిష్టాత్మకమైన అక్రిడిటేషన్ సంస్థలు, న్యాక్ మరియు ఎన్‌బిఏ సంస్థలచే 'ఏ' గ్రేడ్ పొంది ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తూ పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తనకంటూ రాయలసీమలోనే ఒక అరుదైన గుర్తింపుని సంపాదించుకుంది. ఈ మహత్తర విజయానికి ప్రధాన కారణం కళాశాలలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, అపార అనుభవం కలిగిన అధ్యాపకులు, పరిశోధనలకు ప్రాధాన్యతనిచ్చే వాతావరణం మరియు ముఖ్యంగా కళాశాల అందించిన అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమశ్రేణి ఉత్తీర్ణత సాధించి అనేక ప్రఖ్యాత ఎం ఎన్ సి సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించిన మన పీవీకేకే విద్యార్థినీ విద్యార్థుల కృషి, నిబద్ధత.

విశాలమైన కళాశాల తరగతి గదులు

అత్యాధునిక ల్యాబ్ మరియు లైబ్రరీ

బాస్కెట్ బాల్ పోటీల్లో PVKK కళాశాల క్రీడాకారులు

అత్యద్భుత ప్లేస్‌మెంట్లు మా విద్యార్థుల గర్వకారణం!

PVKKIT విద్యార్థుల అద్భుతమైన ప్లేస్‌మెంట్ రికార్డు కళాశాలకు గర్వకారణం. 2024 సంవత్సరంలో గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులలో 459 మంది ప్రముఖ MNCలలో (Multi-National Companies) ఎంపిక కావడం PVKKIT విద్యా నాణ్యతకు నిదర్శనం.

దిగ్గజ కంపెనీలలో ఉద్యోగావకాశాలు:

TCS, Wipro, Infosys, IBM, HCL, Capgemini, Aparna Constructions, JSW, Sharp Electronics లాంటి ప్రపంచ స్థాయి కంపెనీలలో మా విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందారు.

ప్రత్యేక శిక్షణలు: మొదటి సంవత్సరం నుంచే అందించబడుతున్న సాఫ్ట్ స్కిల్స్, అనలిటికల్ థింకింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థుల ప్రొఫైల్‌ను పరిశ్రమ అవసరాలకు తగినట్లు తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రత్యేక శిక్షణలే వారి విజయ రహస్యాలు.



పరిశోధన, ఇంక్యుబేషన్, స్టార్టప్ మద్దతు: ఆవిష్కరణలకు అంకురార్పణ

PVKKIT కేవలం ఇంజనీరింగ్ విద్యను అందించడమే కాకుండా, విద్యార్థులలో ఆవిష్కరణ స్ఫూర్తిని ప్రోత్సహిస్తోంది.

- ATAL ఇంక్యుబేషన్ సెంటర్: AICTE అనుమతితో ఏర్పాటు చేసిన ATAL ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను వ్యాపారంగా అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశాలు పొందుతున్నారు.
- ఎంటర్‌ప్రెన్యూర్ క్లబ్స్ & మిని ప్రాజెక్ట్ సెల్స్: కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్ క్లబ్స్ మరియు మినీ ప్రాజెక్ట్ సెల్స్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు చిగురించేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు.
- పేటెంట్ & ట్రేడ్‌మార్క్ గైడెన్స్: విద్యార్థుల ఆవిష్కరణలకు పేటెంట్ & ట్రేడ్‌మార్క్ గైడెన్స్ అందిస్తూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని మార్గనిర్దేశం చేస్తున్నారు.

అత్యాధునిక క్యాంపస్ విశేషాలు

ఒక విద్యార్థికి కావలసిన సంపూర్ణ విద్యా వాతావరణాన్ని PVKKIT అందిస్తుంది.

- అత్యాధునిక ల్యాబ్‌లు: ఆధునిక పరికరాలతో కూడిన ల్యాబ్‌లు, విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తాయి.
- డిజిటల్ క్లాస్‌రూమ్‌లు: ఇంటరాక్టివ్ లెర్నింగ్ కోసం డిజిటల్ తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి.
- డిజిటల్ లైబ్రరీ: లక్షలాది పుస్తకాలతో కూడిన విశాలమైన డిజిటల్ లైబ్రరీ, విద్యార్థుల విజ్ఞాన దాహాన్ని తీరుస్తుంది.
- ఇంటర్నెట్ - ఆధారిత టెక్నాలజీ శిక్షణలు: నిరంతరం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటర్నెట్ - ఆధారిత శిక్షణలు అందిస్తారు.

అందిస్తున్న కోర్సులు (B.Tech)

Main Campus
- CSE - 180 సీట్లు
- ECE - 120 సీట్లు
- CIVIL - 60 సీట్లు
- EEE - 60 సీట్లు
- MECHANICAL - 60 సీట్లు

Off Campus (PVKKOC):
- CSE - 180 సీట్లు
- CSG - 60 సీట్లు
- ECE - 60 సీట్లు
- CSM (AIML) - 60 సీట్లు
- BCA - 60 సీట్లు
- MBA - 180 సీట్లు
- MCA - 180 సీట్లు

★ ఈ ఏడాది AP EAPCETలో మొదటి ఆప్షన్‌గా PVKK & PVKKOC ఎంచుకోండి!
★ కలలు కన్న ప్రతిభకు గమ్యమవుతున్న మార్గం - పీవీకేకే ఇన్‌స్టిట్యూట్!

అడ్మిషన్ల కోసం సంప్రదించండి:
Website: https://www.pvkkit.ac.in
Phone: 9550616861, 8886630031
Location: NH-44, Sanapa Road, Rudrampeta, Anantapur, Andhra Pradesh.

ADVERTISEMENT

(c) eenadu

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

బస్సు ఎక్కుతుండగా రూ.20వేలు అపహరణ

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన సుచిత్ర తన కుమారుడు రామశెట్టికి కంటి వైద్యం చేయించేందుకు శనివారం అనంతపురం వెళ్లేందుకు పెనుకొండ బస్టాండ్‌కు వచ్చింది. బస్సు ఎక్కుతున్న క్రమంలో గుర్తుతెలియని దుండగులు ఆమె చేతిసంచిలోని రూ.20వేలను అపహరించారు. టికెట్ తీసుకునేందుకు సంచిలో డబ్బును పరిశీలించగా కనిపించక పోవడంతో వెంటనే భర్త మురళీమోహన్‌కు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలికి చేరుకున్న భర్త మరో బస్సులో భార్య, కుమారుడిని వైద్యం కోసం పంపించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై నాగరాజు ఆర్టీసీ బస్టాండ్‌లో పరిశీలించి ఆరా తీశారు.

లేపాక్షి చిత్ర, శిల్పకళా సౌందర్యం అద్భుతం

లేపాక్షి, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని పురాతన చిత్ర, శిల్పకళా సౌందర్యం ఎంతో అద్భుతంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణీదేవి పేర్కొన్నారు. శనివారం ఆమె స్థానిక ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని పురాతన కట్టడాలు, ఏకశిలా నంది విగ్రహం తదితర ఆలయ ప్రాశస్త్యాన్ని పర్యాటక శాఖ గైడ్ వివరిస్తూ వివరించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చకులు, ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించి, జ్ఞాపికతో పాటు తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: రాగిమేకలపల్లి బీసీకాలనీలో ట్యాంకు చుట్టూ అపరిశుభ్రంగా ఉంది. -రాజేశ్
సమాధానం: పరిశీలించి శుభ్రతకు చర్యలు తీసుకొంటాం. -జ్యోతి, కార్యదర్శి, ఆర్‌లోచెర్ల.
సమస్య: రొద్దం పెన్నానది పరివాహక ప్రాంతం వద్ద ఉన్న శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన నీటి సరఫరా చేసే పైపులను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. -రాజప్ప
సమాధానం: పరిశీలించి చర్యలు చేపడతాం. -గోవిందప్ప, ఈవోపీఆర్డీ, రొద్దం
సమస్య: ఆదినరసింహ పల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. ఏర్పాటు చేయాలి. -మారన్న
సమాధానం: రెండు రోజుల్లో పరిశీలించి పాడైపోయిన దీపాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయిస్తాం. -బాలరాజు, పంచాయతీ కార్యదర్శి, రొళ్ల.
సమస్య: శివాలయాగ్ని నగర్‌లో విద్యుత్తు తీగలు కిందకు వచ్చి వేలాడుతూ ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. -రమేశ్
సమాధానం: చేతికందే ఎత్తులో ఉన్న తీగలను పైకి లాగించి ప్రమాదాలు జరక్కుండా చేస్తాం. -నిజాముద్దీన్, ఏఈ, రొళ్ల.
-న్యూస్‌టుడే, రొద్దం, రొళ్ల

సమస్య: రాళ్లపల్లి బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. -హనుమంతరాయప్ప
సమాధానం: వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేస్తాం. -లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి
సమస్య: మోరుబాగల్ ఐదిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. -చంద్రప్ప
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం. -తిప్పేస్వామి, సర్పంచి. -న్యూస్‌టుడే, గుడిబండ

సమస్యలు పరిష్కారం

స్పందనకు వందనం

గుడిబండ: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకుతోడుగా శీర్షికలో ప్రచురించగా సర్పంచులు, అధికారులు స్పందించారు. మండలంలోని ఎస్.రాయాపురం ఇందిరమ్మ కాలనీలో సర్పంచి రాధమ్మ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. హళ్లం గొల్లహట్టిలో దేవరహట్టి పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి తాగునీటి సమస్య పరిష్కరించారు. మందలపల్లి బీసీ కాలనీలో సర్పంచి అశ్వర్థ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. హిరేతుర్పి ఎస్సీ కాలనీలో కరికెర సర్పంచి గౌరమ్మ హరితరాయబారుల ద్వారా మురుగును శుభ్రపరిచారు. వీరజ్జనపల్లి ఇందిరమ్మ కాలనీలో మోరుబాగల్ సర్పంచి తిప్పేస్వామి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కల్లురొప్పం బీసీకాలనీలో రాళ్లపల్లి సర్పంచి లక్ష్మీనారాయణ తాగునీటి సమస్య పరిష్కరించారు. ఎస్ఆర్‌హట్టిలో గుడిబండ పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రకాశ్ వీధి దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపారు. మందలపల్లి ఎస్సీ కాలనీలో సర్పంచి అశ్వర్థ మురుగును తొలగింపజేశారు.

హిందూపురం గ్రామీణం: తూముకుంటలో తాగునీటి కుళాయిల వద్ద గ్రామకార్యదర్శి కెంచరాయప్ప స్పందించి శుభ్రం చేయించారు. సంతేబిదనూరు కాలువలను ఈవోఆర్డీ శివకుమార్ చొరవతీసుకొని సిబ్బందిచేత శుభ్రం చేయించారు.

రొద్దం : రొద్దంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కాలువ పగిలి రోడ్డుపైకి చేరిన మురుగును కార్మికులతో శుభ్రం చేయించారు. అలాగే 6వ తేదీన కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నీటి సరఫరా పైపులు పగిలిపోవడంతో వాటినీ పంచాయతీ కార్యదర్శి గోవిందప్ప సిబ్బంది చేత మరమ్మతులు చేయించి సమస్యలను పరిష్కరింపజేశారు.

ప్లాస్టిక్ భూతం.. నియంత్రణ శూన్యం

బస్టాండు ప్రాంతంలో కుప్పలుగా ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు

గోరంట్ల, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయి. అందులో ప్లాస్టిక్ నిషేధం ఒకటి. ఇందుకోసం ఎన్ని చర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు ఇవ్వ లేదన్న విమర్శలు గోరంట్లలో స్థానికుల నుంచి వినిపి

ప్రకటనలకే పరిమితమైన అధికారులు

స్తున్నాయి. మేజర్ పంచాయతీ జనాభా 30వేలు దాటింది. గోరంట్లకు వలసల పరంపర నిత్యం కొనసాగుతూనే ఉంది. అందుకు అనుగుణంగా దుకాణాలు, హోటళ్లు వెలుస్తున్నాయి. ఈ క్రమంలో ప్లాస్టిక్ వినియోగం కూడా రెట్టింపు స్థాయిలో పెరుగుతోంది. స్థానికంగా జరుగుతున్న ప్రతి సమావేశంలో ప్లాస్టిక్ కట్టడిపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కాని ఎక్కడ చూసినా కుప్పలు తెప్పలుగా కనిపిస్తూనే ఉన్నాయి.

దాడులు చేసి హెచ్చరించినా..

మూడు నెలల క్రితం గోరంట్లలో హోటళ్లు, దుకాణాలపై అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు పూర్తి నిషేధమని హెచ్చరికలు జారీ చేశారు. అమ్మినా, వాడినా జరిమానాలు విధిస్తామని ప్రకటించారు. దీంతో కేవలం కొంతవరకు మార్పు వచ్చిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం యథావిధిగా దుకాణాల్లో విక్రయాలు జరుగుతున్నా కట్టడి చర్యలు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాల వద్ద ఇష్టారాజ్యంగా వాడుతున్నారు. ప్లాస్టిక్ భూమిలో వందల సంవత్సరాలు అలాగే ఉండి పోతుందని, తద్వారా పర్యావరణ కలుషితమై భవిష్యత్తు తరాలు వారు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు.

మరోసారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

ప్లాస్టిక్ నిషేధించడానికి అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపడుతూనే ఉన్నాం. మూడునెలల క్రితం దాడులు చేశాం. ప్రస్తుతం టాస్క్ ద్వారా పట్టణంలో అవగాహన్ చేయిస్తున్నాం. మంగళవారం నుంచి ఎక్కడ విక్రయాలు జరిగినా రూ.2,500 జరిమానా విధిస్తామని ఆటో ద్వారా తెలియపరుస్తున్నాం. అధికారుల ఆదేశాల మేరకు అదనంగా చర్యలు తీసుకుంటాం.
-సంజయ్‌నాయక్, జూనియర్ సహాయకులు, గోరంట్ల మేజర్ పంచాయతీ

మురుగుతో దుర్గంధం.. దోమల భయం

ఇళ్ల మధ్య నిలిచిన మురుగు, పెరిగిన పిచ్చిమొక్కలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల్లో గృహాల మధ్య మురుగు ఎక్కడిక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దుర్వాసన, ఇటు దోమల బెడదతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఎదురు, ఆలయం వెనుకవైపు, మాగేచెరువు గ్రామానికి వెళ్లే రహదారి పక్కనే మురుగు నీరు కొంతకాలంగా ఆగిపోయాయి. ఇక్కడి కాలువలకు ఇరువైపులా పిచ్చిమొక్కలతో తీవ్ర అపరిశుభ్రంగా మారాయి. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బందికి చెప్పినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నట్లు సమస్యను తెలియజేశారు. కొన్నేళ్లుగా ఇదే దుస్థితి నెలకొందని, ఈ విషయాన్ని మాగేచెరువుకు వెళ్తున్న మంత్రి దృష్టికి తీసుకెళ్లామని మహిళలు తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ అక్కడి పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు చేపడతామని చెప్పారు.

హామీలన్నీ అమలు చేస్తున్నాం : ఎమ్మెల్యే రాజు

రొళ్ల, న్యూస్‌టుడే: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పేర్కొన్నారు. శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బస్టాండులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రొళ్లలోని దళితవాడ, హనుమంతనపల్లి, ఆర్.వడ్రహట్టి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. సామాజిక పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ నిర్వహణ, గ్రామాల్లో సీసీ రహదారులు తదితర వాటిని వివరించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి 20 మంది వైకాపా కార్యకర్తలు, నాయకులు తెదేపాలో చేరారు. కాలనీలో మురుగు తొలగించాలని కోరడంతో కార్యదర్శిని పిలిపించి వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మడకశిర మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, వక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప, కన్వీనర్ ఈరన్న, మాజీ కన్వీనర్ దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్తలను తెదేపాలోకి ఆహ్వానించి కండువాలు వేసిన ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు

జొలుకుంట అంజన్నకు దూది హారాలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని జొలుకుంటలో ఆంజనేయస్వామి ప్రతిమకు శనివారం దూదితో హారాలు చేసి అలంకరించారు. ప్రతి రోజూ ఆర్చకుడు వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించి, విశేష పూజలు నిర్వహిస్తారు. శనివారం ఇలా అలంకరించడంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఉచిత నేత్ర శిబిరానికి అనూహ్య స్పందన

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న ఎంజీఎం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ట్రినిటి సర్వీసెస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. బెంగళూరు శంకర్ ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్యులు ధనుష్, అంజలి, వారి సిబ్బంది 539మంది రోగులకు కంటి పరీక్షలు చేశారు. 210మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

పెనుకొండ, న్యూస్‌టుడే: ఇటీవల సోమందేపల్లి మండలంలో జరుగుతున్న వరుస ఘటనలకు సంబంధించి శనివారం వైకాపా మండల నాయకులను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించినట్లు సమాచారం. ఎక్కడైనా ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే చట్టం తనపని తాను చేసుకుపోతుందని హెచ్చరించినట్లు తెలిసింది.

సమస్యలు పరిష్కరించాలని ఎంజేపీ ఉపాధ్యాయుల వినతి

పెనుకొండ, న్యూస్‌టుడే: ఎంజేపీ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్స్ యూనియన్ (ఏపీబీసీడబ్ల్యూఆర్ఎస్‌టీయూ) కార్యదర్శి సి.భార్గవి శనివారం బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా రెండోశనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలు సెలవు దినంగా తీసుకుంటున్నారని, ఎంజేపీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవు ఇవ్వాలని కోరారు. పాఠశాలకు, కళాశాలకు విడిగా ఏపీటీలను నియమించాలని, ఒప్పంద ప్రిన్సిపాళ్లను నియమించకుండా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఇవ్వాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో రాంపురం ఎంజేపీ పాఠశాల ప్రిన్సిపల్ జమునాబాయి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రధాన రహదారిపై నిలిచిన వాహనాలు

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం బస్టాండు వద్ద శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పెనుకొండ వైపు నుంచి భారీ వాహనాలు రావడంతో ముందుకు కదలలేక, వెనక్కి వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. స్థానికులు ఎంత శ్రమించినా ట్రాఫిక్ చిక్కు వీడలేదు. ప్రధాన రహదారిపై అటూ ఇటూ వాహనాలు అడ్డకింగా మారడంతో పలు ద్విచక్రవాహన దారులు ఇబ్బందులు పడ్డారు. చివరికి పోలీసులు వచ్చి ఒకవైపు వాహనాలను వెనక్కి రప్పించి, బస్సును పంపించారు. నింబధనలు విధించినా ఆదే సమయంలో ఇరుకైన రహదారిలో భారీ వాహనాలు రావడంతో పోలీసుల ఆదేశాల పట్టించుకునేవారే లేరంటూ ఇతర వాహనదారులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

ఇరుక్కుపోయిన భారీ వాహనాలు

గురుకులాల్లో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

విద్యార్థినులకు పెట్టెలు, మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ ప్రసాద్, నాయకులు

గుడిబండ, న్యూస్‌టుడే: గురుకులాల్లో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనున్నట్లు గుడిబండ ఎంజేపీ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, తెదేపా నాయకులు పేర్కొన్నారు. శనివారం విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ కన్వీనర్ మద్దనకుంటప్ప, ఆసుపత్రి కమిటీ మాజీ ఛైర్మన్ శివకుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాడికి ప్రోత్సాహం.. రైతన్నకు ఆనందం

50 రాయితీతో దాణా

పాల దిగుబడి పెరిగేందుకు ప్రభుత్వం 50 శాతం రాయితీతో దాణా అందజేస్తోంది. బయట మార్కెట్‌లో బస్తా దాణా రూ.1500ల వరకు ఉంది. ఈ లెక్కన ఒక పాడి పశువుకు నెలకు రూ.5వేల దాణా అవసరం ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం అందజేసే దాణా పూర్తి ధర రూ.1,110లు ఉండగా 50 శాతం రాయితీ పోను రైతు వాట రూ.555లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. నాణ్యమైన దాణా సగం ధరకే అందిస్తుండడంతో రైతులకు ఎంతో ఊరట కలిగింది.

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో వ్యవసాయమే ప్రజలకు ప్రధాన జీవనాధారం. రెండు దశాబ్దాలుగా సరైన వర్షాలు లేక నష్టాలపాలైన రైతులు ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమ వైపు మొగ్గుచూపారు.

వైకాపా హయాంలో అందని వైనం

గత ఐదేళ్ల వైకాపా పాలనలో పాడి రైతులకు ఎలాంటి ప్రోత్సాహం లేక పాడి పోషణ కష్టతరంగా మారింది. దాణా, మందులు, గడ్డివిత్తనాలు తదితర ఎలాంటి సహకారం లేకపోవడంతో పాటు పాల ధరలు తీవ్రంగా పడిపోయాయి. పాడి పెంపకం భారంగా మారిన తరుణంలో చాలా మంది పశువులను అమ్ముకోవాల్సి వచ్చింది.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చొరవ

పాడి రైతుల కష్టాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రాయితీతో పాడి పశువుల సంరక్షణ కోసం గోకులం షెడ్లు, పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు, గడ్డి విత్తనాల పంపిణీ, నేపియర్ గడ్డి క్షేత్రాలు, దాణా వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడంతో రైతులకు పాడి పెంపకం ఎంతో సులభతరమైంది.

రాయితీ దాణా పంపిణీ బస్తాల్లో

మండలం	దాణా
మడకశిర	185
రొళ్ల	108
అగళి	110
అమరాపురం	146
గుడిబండ	100

దాణా పంపిణీ చేస్తున్న వెటర్నరీ ఏడీ అమర్, స్థానిక తెదేపా నాయకులు

రైతు అభివృద్ధికి ఆస్కారం

ప్రభుత్వం నేపియర్ గడ్డిక్షేత్రాల పెంపకం చేపట్టింది. దీంతో పాటు బోరుబావులున్న రైతులకు రాయితీతో గడ్డి విత్తనాలు అందజేస్తోంది. దాణా కూడా 50 శాతం రాయితీతో అందించడం జరిగింది. వీటిని సద్వినియోగం చేసుకుంటే పాడి రైతుల అభివృద్ధికి ఎంతో ఆస్కారముంది.
-అమర్, వెటర్నరీ ఏడీ, మడకశిర

రామేశ్వరానికి బస్సు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం నుంచి రామేశ్వరానికి ఆర్టీసీ యాత్రా బస్సును శనివారం డిపో మేనేజర్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఇక్కడి నుంచి బయలుదేరిన ఈ బస్సు కాణిపాకం, వేలూరు బంగారు దేవాలయం, అరుణాచలం, శ్రీరంగం, మధురై మీదుగా రామేశ్వరం చేరుకొంటుందన్నారు. రామేశ్వరం వెళ్లాలని భావించే భక్తులు 9440834715 నంబరుకు సంప్రదించాలన్నారు.

బంగారు దుకాణంలో కర్ణాటక పోలీసుల విచారణ

హిందూపురం : దొంగబంగారం కొనుగోలు చేశారని పట్టణం మెయిన్‌బజార్‌లో ఉన్న ఓ దుకాణం వద్దకు నిందితుడిని తీసుకెళ్లి కర్ణాటక పోలీసులు శనివారం రాత్రి విచారించారు. తాము ఎలాంటి దొంగ బంగారం కొనుగోలు చేయలేదని దుకాణం యజమాని తెలిపారు.

పశువుల దాహం తీరేదెలా?

ముతుకూరు గ్రామ సచివాలయం వద్ద పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలో మట్టి, గడ్డి పేరుకుపోయింది. పశువుల దాహార్తి ఎలా తీర్చాలని రైతులు వాపోతున్నారు. తొట్టెలో నిండిన మట్టి, గడ్డిని తొలగించి నీరు నింపాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అమరేశ్ మాట్లాడుతూ శుభ్రం చేయించి నీరు నింపుతామన్నారు.
-న్యూస్‌టుడే, గుడిబండ

యువకుడిని కాపాడిన పోలీసులు

రొద్దం, న్యూస్‌టుడే: కర్ణాటకలోని దొడ్డబళాపురంలో శనివారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన రొద్దం మండలం ఆర్. లోచెర్ల గ్రామానికి చెందిన మహేశ్‌ను స్థానిక ఎస్సై నరేంద్ర, మహిళా పోలీస్ కల్పన సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రాణాలను రక్షించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా.. ఆర్.లోచెర్ల గ్రామస్థుడు మహేశ్, దివ్యభారతి దంపతులు కొంతకాలంగా బెంగళూరులో ఉంటూ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం భార్యాభర్తలు చిన్న విషయానికి గొడవ పడ్డారు. మహేశ్ ఇంటినుంచి బయటకు వచ్చి, దొడ్డబళాపురం వద్ద రైలు పట్టాలపైకి చేరుకొన్నాడు. ఈ సమాచారాన్ని అతడి భార్య వెంటనే తమ గ్రామ సచివాలయ మహిళా పోలీస్ కల్పనకు చరవాణిలో చేరవేసింది. తక్షణమే స్పందించిన ఆమె మండలంలోని బీదానపల్లిలో డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేపట్టిన ఎస్సై నరేంద్రకు సమాచారం అందించారు. ఆయన వెంటనే కర్ణాటక పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహేశ్ చరవాణి నెట్‌వర్క్ ఆధారంగా అతనున్న ప్రాంతాన్ని 20 నిమిషాల్లోనే గుర్తించి, అతని ప్రాణాలను రక్షించారు అక్కడి పోలీసులు. ప్రస్తుతం మహేశ్ అక్కడి పోలీసులు అదుపులో సురక్షితంగా ఉండటంతో తల్లిదండ్రులు, అతని భార్య ఊపిరి పీల్చుకున్నారు.

కంపచెట్లు తొలగించండి

సి.రంగాపురం నుంచి ఆర్.అనంతపురం వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి విస్తరించాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సత్వరమే కంపచెట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచి చెన్నయ్య మాట్లాడుతూ త్వరలో తొలగించనున్నట్లు తెలిపారు. -న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

పెద్దచెరువులో అక్రమంగా మట్టి తరలింపు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పెద్దచెరువు నుంచి మట్టిని పెద్దఎత్తున అక్రమంగా తరలిస్తున్నారని ఆయకట్టు రైతులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మూడు రోజులుగా ఈతంతు సాగుతోందని, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా, అధికారులు అటువైపు చూడలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ మండల ఏఈ లక్ష్మీనారాయణను వివరణ కోరగా విషయం తమదృష్టికి వచ్చిందని, ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థిని శనివారం గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇంటిలో ఏర్పడిన స్వల్ప వివాదంతో మనస్తాపం చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసింది. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా చికిత్సలు అందించారు.

వృద్ధుడి అదృశ్యం

పెనుకొండ : మావటూరు గ్రామానికి చెందిన కె.కంబాలప్ప అనే వృద్ధుడు ఇంట్లో భార్యతో గొడవపడి ఈనెల 2వ తేదీ ఇంటి నుంచి వెళ్లిపోయాడని ఆయన కుమారుడు వెంకట్ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మార్చారు. ఈ ఘటనకు సంబంధించి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వెంకట్ పేర్కొన్నారు.

హిందూపురం దోపిడీ ఘటనలో ఒకరి అరెస్ట్

రూ.18 లక్షల బంగారం, వాహనాలు స్వాధీనం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ మండలం మిట్టమీదపల్లి వెంకటాద్రి లేఅవుట్‌లో ఉన్న నిత్యానందరెడ్డి ఇంట్లో దోపిడీ జరిగి సంచలనం రేకెత్తించిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.18 లక్షలు విలువచేసే 201.5 గ్రాముల బంగారు ఆభరణాలు, దోపిడీకి వినియోగించిన కారు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. శనివారం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేవీ మహేశ్, సీఐలు రాజగోపాల్‌నాయుడు, ఆంజనేయులు, అబ్దుల్‌కరీం, జనార్దన్‌లతో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటుపడి దొంగతనాలను వృత్తిగా చేసుకొని పలు కేసుల్లో అరెస్టయిన చిక్కబళ్లాపురం జైలులో ఉన్న అన్నమయ్య జిల్లా తిప్పసముద్రం గ్రామానికి చెందిన షేక్‌ఖాజాపీరాకు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నిందితులతో పరిచయం ఏర్పడింది. వీరు జైలు నుంచి విడుదలైన తర్వాత ఒక ముఠాగా ఏర్పడి దోపిడీ, దొంగతనాలకు పాల్పడి దోచుకొన్న సొమ్ము విక్రయించి జల్సాలు చేసే వారన్నారు.

కేసును పక్కదారిపట్టించే యత్నం

జూన్ 26వ తేదీ రాత్రి నిత్యానందరెడ్డి ఇంట్లోకి దోపిడీకి చొరబడిన వీరు పథకం ప్రకారం వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకొన్నారు. వారిని కొట్టకుండా తుపాకులతో బెదిరించి గదిలో బంధించారు. తర్వాత తాము పొరపాటుగా ఇక్కడికి వచ్చాం మీరు పంపిన లొకేషన్ కాదని ఎవ్వరినో హతమార్చడానికి వచ్చినట్లు మాట్లాడి అక్కడి నుంచి బంగారంతో ఉడాయించారు. ఈ విషయాన్ని నిందితులు పోలీసులకు చెప్పటంతో తొలుత పోలీసులు ఆ కోణంలో విచారణ చేసినా ఎలాంటి ఆధారాలు లభించక పోవటంతో క్లూస్‌టీం సాంకేతిక పరిజ్ఞానంతో అందించిన ఆధారాలతో వీరు దోపిడీకే వచ్చారని భావించారు. జిల్లా ఎస్పీ రత్న ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. మొత్తం ఐదుగురు ఈ సంఘటనకు పాల్పడగా షేక్‌ఖాజాపీరాను అరెస్ట్ చేసి మిగిలిన నలుగురు నిందితుల కోసం ప్రయత్నిస్తున్నారు. షేక్‌ఖాజాపీరా స్థానికంగా, కర్ణాటక రాష్ట్రంలో తొమ్మిది కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసును ఛేదించటంలో కీలక పాత్ర పోషించిన గ్రామీణ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ ఆంజనేయులు, చిలమత్తూరు ఎస్ఐ మునీర్ అహ్మద్, క్రైమ్ బృందాన్ని ఎస్పీ రత్న అభినందించి రివార్డు ప్రకటించినట్లు డీఎస్పీ వివరించారు.

నిందితుడు, స్వాధీనం చేసుకున్న సొత్తుతో డీఎస్పీ, సీఐలు, సిబ్బంది

పురుగుమందు తాగి మహిళ ఆత్మహత్య

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన మంగ్లీబాయి అలియాస్ మంగమ్మ(55) వ్యవసాయ పనుల విషయంలో భర్తతో గొడవపడి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. . అంజేనాయక్, మంగమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిపించారు. కుమారుడు లోకేశ్‌నాయక్ సచివాలయ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. దంపతులిద్దరూ గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి వ్యవసాయ పనుల విషయంలో దంపతులిద్దరూ గొడవ పడడంతో మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108వాహనంలో హిందూపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అనంతపురం తీసుకెళ్లాలని చెప్పారు. అనంతపురం తరలిస్తుండగా పెనుకొండ శివారులోకి రాగానే మృత్యువాత పడింది. మృతురాలి కుమారడు లోకేశ్‌నాయక్ ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో ఏడు శనివారాల వ్రతం

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనివాస నగర్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు దీపాలు వెలిగించి వ్రతంలో పాల్గొన్నారు. అర్చకుడు రాజేశ్ పూజా కార్యక్రమం నిర్వహించారు.

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

జానపద కళాకారిణికి సన్మానం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణానికి చెందిన జానపద కళాకారిణి, రచయిత్రి సోమిశెట్టి సరళను శనివారం గుంటూరులో పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జానపద కళాకారిణిగా రాణిస్తూ గిన్నిస్ బుక్‌లో నమోదు కావడం గర్వకారణమన్నారు. పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీఎస్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటరావు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

సోమిశెట్టి సరళను సత్కరిస్తున్న ప్రతినిధులు

ఆహారపు నియమాలతో ఆరోగ్యకర జీవనం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఒత్తిడిని అధిగమించాలంటే ప్రతిఒక్కరికీ శారీరక శ్రమ ముఖ్యమని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం తెలిపారు. శనివారం ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంటలో ఐదేళ్ల గుండెపోటుతో మృతిచెందిన వినయ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారపు నియమాలు, వ్యాయామం అవగాహన, రోజూ యోగా చేయాలని సూచించారు. గుండె జబ్బులపై రాష్ట్ర ప్రభుత్వం స్టెమీ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, దీని వల్ల ప్రాణాపాయాన్ని నివారించుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో చిన్నారెడ్డి, ప్రభుత్వ వైద్యులు పుష్పలత, సూపర్‌వైజర్ గంగాభవానీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి ఫైరోజా బేగం

జనరేటర్‌లో మంటలు.. తప్పిన ప్రమాదం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్‌యార్డు దగ్గర జనరేటర్ తలుపును వెల్డింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడటంతో భయాందోళన చెందిన డ్రైవర్ పరుగులు తీశాడు. ధర్మవరం ప్రధాన రహదారిలో శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ సమయంలో అటుగా వెళ్తున్న సీఐ మారుతీశంకర్ ప్రమాదాన్ని పసిగట్టి జనరేటర్‌ను మరో వాహనంతో సర్వీస్ సెంటర్ వద్దకు లాక్కెళ్లారు. సీఐ స్వయంగా సర్వీసింగ్ గన్‌తో నీటిని వెదజల్లి మంటలు అదుపుచేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. అనంతపురానికి చెందిన జనరేటర్‌ను హంద్రీనీవా పనుల్లో ఉపయోగిస్తున్నారు. మరమ్మతుల కోసం వర్క్‌షాపు దగ్గరకు వస్తే మంటల్లో కాలిపోయిందని నిర్వాహకులు వాపోయారు.

పరిహారంపై పీటముడి

● రైతులు, యంత్రాంగానికి కుదరని సయోధ్య ● ఆగిన బైపాస్ పనులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని బైపాస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం పీటముడిలాగా మారింది. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు ఆధారం కోల్పోయిన న్యాయమైన పరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రెవెన్యూ యంత్రాంగం పరిహారం పెంపు తమ చేతుల్లో లేదని చెబుతున్నారు. మే 26వ తేదీ నుంచి బైపాస్ నిర్మాణ పనులు నిలిపివేసి రైతులు ధర్నాలు కొనసాగిస్తున్నారు. తమకు న్యాయమైన పరిహారం ఇచ్చేవరకు పనులు జరగనివ్వమని వాపోతున్నారు. ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి, అక్కడి నుంచి కోడూరు వరకు 342వ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. ఇందులో భాగంగా ముదిగుబ్బలో 1.6 కి.మీ. బైపాస్ నిర్మాణానికి 20 మంది రైతుల నుంచి 16 ఎకరాల భూమిని సేకరించారు. దొరిగిల్లు పరిధిలోని భూములకు ఎకరానికి రూ.7.5 లక్షలు, గుంజేపల్లి పరిధిలో ఎకరానికి రూ.12 లక్షలు

కదిరి మార్గంలో నిర్మించిన పిల్లర్లు

పరిహారం ఇస్తామని అధికారులు చెప్తుండటంతో ఇందుకు రైతులు ససేమిరా అంటున్నారు. మార్కెట్‌లో ఎకరం భూమి రూ.కోటిపైనే ధర పలుకుతోందని.. ఎకరానికి రూ.1.20 కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

సమస్య కేంద్ర, రాష్ట్ర మంత్రుల దృష్టికి..

ఈ విషయాన్ని తహసీల్దారు నుంచి కలెక్టర్ వరకు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు అందించినా రెవెన్యూ యంత్రాంగం పరిహారం పెంపుపై స్పష్టత ఇవ్వడంలేదు. బైపాస్‌తో ముదిగుబ్బ శివారులో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దారి లేకుండా పోతోంది. కళాశాల ముందు భాగంలో 30 అడుగుల లోతు వరకు తవ్వి బైపాస్ నిర్మిస్తున్నారు. మరో కి.మీ. దూరం మట్టిరోడ్డుగా మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

రైతులకు న్యాయం చేస్తాం

- నారాయణస్వామి, తహసీల్దారు, ముదిగుబ్బ

బైపాస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నిబంధనల ప్రకారమే పరిహారం వస్తుంది. పరిహారం పెంపుపై ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం. రైతులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

నల్లచెరువు, న్యూస్‌టుడే: ?: నల్లచెరువులోని కస్తూర్బా పాఠశాల వెనుక వైపు వెళ్లే కాలువ అధ్వానంగా ఉండటంతో మురుగు నిల్వ ఉంటోంది. దీంతో దోమల బెడద అధికంగా ఉంది. - **కుళ్లాయి, బాబ్‌జాన్**

✔: మురుగు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

?: నల్లచెరువు నుంచి ఓరువాయి, ఇతర గ్రామాలకు వెళ్లే దారిలోని ఎస్సీ కాలనీ దగ్గర వృథా నీరు రోడ్డుపైకి వేయడంతో అపరిశుభ్రంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- గంగాధర, రామాంజనేయులు

✔: రోడ్డుపై వేయకుండా చర్యలు తీసుకుంటాం.

?: మండల కేంద్రంలోని తహసీల్దారు, మండల పరిషత్, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి వెళ్లే మట్టి రోడ్డు కోతకు గురైంది.
- వెంకటనారాయణ, రామాంజనేయులు

✔: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

(పై మూడు సమస్యలకు పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్ సమాధానాలు ఇచ్చారు.)

కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

కొత్తచెరువు: కేశాపురంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కదిరి: సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం పంచాయతీలో శనివారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటా కరపత్రాలు అందజేశారు. వెంటాపురం, కదిరి దేవరపల్లి గ్రామాల్లోనూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు. వెంకటాపురంలో తాగునీటి సమస్యను స్థానికులు తెలపగా, స్పందించిన ఎమ్మెల్యే మండల అధికారులను రప్పించి పరిష్కరించారు.

కదిరి: అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాయో? లేదో తెలుసుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారమే 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఉద్దేశమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం కదిరి మున్సిపాలిటీలోని 18వ వార్డులో ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా? అని తెలుసుకున్నారు. ప్రభుత్వం మంచి చేస్తుంటే, ప్రతిపక్ష నాయకులు ఉనికి కోసం అబద్ధాలకు తెరతీశారని విమర్శించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

తాడిమర్రి: కూటమి ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందాయని తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. శనివారం మండలంలోని శివంపల్లిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్, స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ పరిజ్ఞానంతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల వైకాపా విధ్వంస పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు వివరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రామ్మోహన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ అచ్చెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: శివంపల్లిలో పరిటాల శ్రీరామ్‌కు సమస్యను తెలుపుతున్న మహిళ

చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తెస్తాం

● పాదయాత్రలో మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, న్యూస్‌టుడే: చేనేత పరిశ్రమకు ధర్మవరంలో పూర్వ వైభవం తెస్తామని.. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మంత్రి పాదయాత్ర రెండో రోజు కొనసాగింది. శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గాంధీనగర్, ఇందిరానగర్, పీఆర్టీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పీఆర్టీ కాలనీలో చేనేత మగ్గం నేసే విధానాన్ని తెలుసుకొని, మగ్గం గుంతలో దిగి కొంతసేపు పట్టుచీరను నేశారు. ధోబీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటూ దుస్తులు ఇస్త్రీ చేశారు. మంత్రిని తెదేపా కార్యాలయంలోకి పరిటాల శ్రీరామ్, తెదేపా శ్రేణులు ఆహ్వానించారు. కూటమి పార్టీల శ్రేణులతో మంత్రి మాట్లాడారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరంలో చేనేత కార్మికులకు పని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. చేనేతలకు అవసరమైన వనరులు, రాయితీలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేశ్‌చౌదరి, తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు సతీశ్, భాజపా, జనసేన పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, మధుసూదన్‌రెడ్డి, నాయకులు

ఏపీ కోఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎంపిక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో పనిచేస్తున్న జిల్లా అధ్యక్షుడితో పాటు మరికొంతమంది అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గ సమావేశం పుట్టపర్తిలో జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా పీహెచ్ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా లీలావతమ్మ, ఉపాధ్యక్షుడిగా వెంకటరెడ్డి, సహాయక కార్యదర్శిగా నరేశ్‌కుమార్‌తో పాటు కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు రామచంద్రయ్య, రమేశ్‌బాబు, శ్రీకాంత్, నరేశ్‌కుమార్, చెన్నకేశవులు, అనిల్‌కుమార్, షాహిద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

రామగిరి, న్యూస్‌టుడే : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మహిళాశక్తి సొసైటీ ప్రధాన కార్యనిర్వహణాధికారిణి కాంచన తెలిపారు. శనివారం రామగిరి మండలం గంగంపల్లి తండాలో మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ఉచిత న్యాయసేవ సదస్సు నిర్వహించారు. సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

పాలపాటిదిన్నె ఆంజనేయుడికి విశేష పూజలు

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ప్రసిద్ధి చెందిన పాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి మూలవిరాట్‌కు తేనె, పాలతో అభిషేకించారు. సింధూరం, పసుపు, కుంకుమలతో అర్చనలు, తమలపాకులతో అంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ సిబ్బంది భక్తులకు అన్నదానం చేశారు.

'అబద్ధాలు చెప్పడంలో జగన్ డాక్టరేట్ పొందారు'

కదిరి, న్యూస్‌టుడే: ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాన్ని వైకాపా అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు మానుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హితవుపలికారు. శనివారం కదిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదంటూ ప్రజల్లోకి వెళ్తామన్న వైకాపా నాయకుల వ్యాఖ్యలను తప్పుబట్టారు. చేతనైతే గడప గడపకు వెళ్లాలని సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్‌లో భాగంగా పింఛను పెంపు, తల్లికి వందనం అందించిన ఘనత చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగన్‌కు అధికారంలో ఉన్నప్పుడు వారంలో సీపీఎస్ రద్దు, రూ.3 వేలకు పెంచుతామన్న పింఛనుకు ఐదేళ్లు, మద్యం నిషేధానికి బదులు లాభాలను పాతికేళ్లకు తాకట్టు పెట్టడం గుర్తులేదాని విమర్శించారు. అబద్ధాలు చెప్పడంలో జగన్ డాక్టరేట్ పొందినట్లు ఎద్దేవా చేశారు. ఆయనకు వత్తాసుగా పేర్ని నాని, అంబటి రాంబాబు రప్పా, రప్పా లాడించండి.. చీకట్లో సైగచేస్తే పని జరిగిపోవాలని మాట్లాడుతున్నట్లు ఆరోపించారు. 11 సీట్లకు పరిమితం చేసినా మార్పు కనిపించలేదని తెలిపారు.

హైఓల్టేజీతో కాలిపోయిన ఇన్వర్టర్లు, ఫ్రిజ్‌లు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఇళ్లలో శనివారం సాయంత్రం హై ఓల్టేజీతో ఇన్వర్టర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, బల్బులు కాలిపోయాయి. రమణప్ప ఇంట్లో ఇన్వర్టర్‌తో పాటు ఫ్యాన్లు, బల్బులు, టీ స్టాల్ శ్రీనివాసులు దుకాణంలో ఫ్రిజ్ కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పశువులు తరలిస్తున్న కంటైనర్ల అడ్డగింత

నల్లచెరువు, న్యూస్‌టుడే: పెద్దయల్లంపల్లి సమీపంలోని 42వ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న నాలుగు పశువుల కంటైనర్లు, లారీని గ్రామస్థులు శనివారం అడ్డుకున్నారు. పెద్దయల్లంపల్లి సమీపంలో పశువుల కంటైనర్లు ఆపి గుర్తుతెలియని వ్యక్తులు వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన గ్రామస్థులకు అనుమానం వచ్చింది. కంటైనర్లు ఆపి అందులో ఏముందని ప్రశ్నించగా.. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో అడ్డుకున్నారు. పశువులు తరలిస్తున్నట్లు గుర్తించి నిలదీశారు. రూటు మేన్‌టేన్స్ కోసం మండలంలోని ఉప్పార్లపల్లికి చెందిన షేక్ లతీఫ్ ప్రతి కంటైనర్‌కు రూ.15 నుంచి 20 వేలు వరకు చెలిస్తున్నామని వారు తెలిపారు. మూడు కంటైనర్లు ఆపి, నాలుగోది ఆపకుండా దూసుకెళ్లింది. యువకులు ద్విచక్ర వాహనాల్లో వెంబడించి సంజీవపల్లి సమీపంలో అడ్డుకున్నారు. దీనిపై ఎస్ఐ మగ్బూల్‌బాషాను వివరణ కోరగా.. ఈ ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యక్తిపై దాడి.. తీవ్ర గాయాలు

తనకల్లు, న్యూస్‌టుడే: మొహర్రం చూసేందుకు వెళ్లిన వ్యక్తిపై కర్రతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలోని టిసదుం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ గోపి తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని సున్నంపల్లివాండ్లపల్లికి చెందిన భాస్కర్, అతని మిత్రులు టిసదుంలో జరుగుతున్న మొహర్రం చూసేందుకు వెళ్లారు. బాధితుడు మూత్రవిసర్జనకు వెళ్తుండగా అక్కడ ఉన్న నల్లచెరువు మండలం దేవరింటిపల్లికి చెందిన ఇస్మాయిల్‌కు భుజం తగలడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇస్మాయిల్ అక్కడే ఉన్న కర్రతో దాడి చేయడంతో భాస్కర్ తలకు తీవ్రంగా గాయమైంది. కుటుంబ సభ్యులు అన్నమయ్య జిల్లా మదనపల్లికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు బెంగళూరు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం విషమంగా ఉంది. బాధితుడి తండ్రి పూజారి వెంకటచలపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని శిక్షణ డీఎస్పీ ఉదయ పావని, కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

ఆటో డ్రైవర్ ఫిర్యాదుపై కేసు నమోదు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీచర్స్‌కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ బాషాపై దాడి చేసిన వన్నూర్‌వలి, నరేశ్‌పై ధర్మవరం రెండో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఇంటిలో ఉన్న తనపై శుక్రవారం రాత్రి మద్యం తాగొచ్చి అసభ్యకరంగా తిడుతూ దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈనెల 8న మొహర్రం సందర్భంగా పీర్ల ఊరేగింపులో మద్యం తాగొచ్చి వాయిద్యకారులతో గొడవకు దిగడంతో తాను మందలించడంతో కక్ష పెంచుకొని తనపై దాడి చేశారని బాషా పోలీసులకు తెలిపాడు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు సీఐ రెడ్డప్ప తెలిపారు.

డిమాండ్ల పరిష్కారానికి 15న ధర్నా

కదిరి: ఈనెల 15న పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నా జయప్రదం చేయాలని పింఛనర్ల తాలూకా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శివారెడ్డి, ఆత్మారెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆదేశాల మేరకు ధర్నా చేస్తున్నామన్నారు. పెండింగ్‌లోని డీఏ విడుదల, 11వ పీఆర్సీలో నష్టపోయిన క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ, 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దసంఖ్యలో వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో సీపీఐ జిల్లా మహాసభలు ఈనెల 31, ఆగస్టు 1న జరుగుతున్నాయని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. శనివారం సీపీఐ నాయకులు ఇంటింటా మహాసభల కరపత్రాలు అందజేశారు. మహాసభలు విజయవంతం చేయాలని పట్టణ ప్రజలు విరాళంగా నగదు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలపై ప్రధానంగా చర్చించి, వాటిని ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చలపతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించే వరకు సమ్మె

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులు చేస్తున్న సమ్మె 4వ రోజుకు చేరుకుంది. శనివారం ముదిగుబ్బలోని దొరిగిల్లు రోడ్డులోని పంపుహౌస్ వద్ద నిరసన తెలిపారు. గత పది నెలలుగా బకాయిపడ్డ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

విద్యుత్తు తీగల అపహరణ

కదిరి పట్టణం: కదిరి మండలం వీరేపల్లిపేటలో రైతుల పొలాల్లో విద్యుత్తు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. గ్రామానికి చెందిన రైతులు రామాంజనేయులు, గంగిరెడ్డి పొలాల్లోని ఆరు విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన తీగలను కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు వాపోయారు. చోరీపై విద్యుత్తు అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు తెలిపారు.

మేజర్ పంచాయతీ.. అభివృద్ధికి ఆమడ దూరం

● తనకల్లులో సమస్యల తిష్ఠ

తనకల్లు, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ తనకల్లు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరుకు రోడ్లు, వీధి దీపాలు లేకపోవడంతో కాలనీల్లో చీకటి జీవనం సాగిస్తున్నారు. మురుగు రహదారిపై, నివాస గృహాల ముందు ప్రవహిస్తోంది. దీంతో దుర్వాసనతో పాటు దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 42 జాతీయ రహదారి విస్తరణ పనుల సమయంలో ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు. స్థానికులు కొందరు అడ్డుచెప్పడంతో ఆగిపోయింది. దీంతో మురుగు రోడ్డుపైనే వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇందిరానగర్, సాయినగర్, బూడిదగడ్డవీధి, బ్యాంకు కాలనీలో సైతం ఇదే పరిస్థితి. చిన్నపాటి వర్షం కురిసిన కాలనీలు మడుగును తలపిస్తూ ఇళ్లలోకి వర్షపునీరు చేరుతోందని స్థానికులు వాపోతున్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వీధిలో బండలు

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

- రామానాయక్, ఎంపీడీవో, తనకల్లు

ఇళ్లలోని మురుగు రోడ్లపైకి వేయకుండా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు కోసం రూ.6 వేలు ఇస్తాం. ఇంటి వద్ద స్థలం లేని వారికి కమ్యూనిటీ కంపోస్ట్ పిట్ కాలనీలో ఏర్పాటు చేసి వృథాను అందులోకి మళ్లిస్తారు. కాలువలు శుభ్రం చేయించి, సీసీ రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతాం.

★ ఇళ్ల నిర్మాణాలు రోడ్లపై చేపట్టడంతో కాలనీలు ఇరుకుగా మారాయి. కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారు ఇసుక, ఇటుకలు తదితర సామగ్రిని దూరంగా నిల్వ చేసుకుని అక్కడి నుంచి తెచ్చుకోవాల్సిన దుస్థితి. ఇందిరానగర్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. ఆ కాలనీ నేటికీ బండలతో దర్శనమిస్తోంది. పంచాయతీ ట్రాక్టరు సైతం వీధిలోకి వెళ్లే పరిస్థితి లేని కారణంగా ఎక్కడి చెత్త అక్కడే గుట్టలుగా పేరుకుపోతోంది.

★ తనకల్లులో జాతీయరహదారి పక్కనే ఉన్న ఆర్టీసీ బస్టాండు నిరుపయోగంగా మారింది. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు అంబేడ్కర్ కూడలిలో రోడ్డుపైనే ఆపుతున్నారు. జాతీయ రహదారి కావడంతో అనంతపురం, చెన్నై, తిరుపతి, చిత్తూరు వెళ్లే ఇతర భారీ వాహనాల చోదకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన గదులు శిథిలమవుతున్నాయి.

ప్రభుత్వభూమిలో జెండాలు నాటిన పేదలతో నాయకులు

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి: సీపీఎం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు లేని పేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని సైదాపురం రెవెన్యూ గ్రామంలోని సర్వేనంబరు 294 ప్రభుత్వ భూమిలో సీపీఎం నాయకులు, పేదలు జెండాలు నాటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. గత ఐదు నెలలుగా అమీన్‌నగర్‌కు చెందిన పేదలు సచివాలయం, తహసీల్దారు, ఆర్డీవో కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో శనివారం ప్రభుత్వ స్థలంలో జెండాలు నాటినట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి నరసింహులు తెలిపారు. అధికారులు స్పందించి 15 రోజుల్లో అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో అక్కడే గుడిసెలు ఏర్పాటు చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో సాంబశివ, బాబ్జాన్, రామ్మోహన్, నారాయణ, ముస్తాక్, రఫీ, నారాయణ, గాయత్రి పాల్గొన్నారు.

(c) eenadu

పెద్దలను ఒప్పించి.. పేదలకు పంచి..!

కేంద్రమంత్రి చొరవతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

ఏడాదిలో జిల్లాకు రూ.35 కోట్లకుపైగా సీఎస్ఆర్ నిధులు

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

పురిటి గెడ్డపై మమకారంతో జిల్లాను ప్రగతి పథాన నడిపించేందుకు తోడ్పాటునందిస్తున్నారు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతలో భాగంగా ఖర్చు చేయాల్సిన నిధులను తీసుకురావడంలో చొరవ చూపుతున్నారు. పౌర విమానయాన సంస్థ, కోల్ ఇండియా, కోకో కోలా, ఇండిగో, బోయింగ్ ఇండియా వంటి సంస్థల నుంచి ఏడాదిలోనే రూ.35 కోట్లకుపైగా సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయించారు. నిరుపేదలకు తోడుగా.. ఆపన్నులకు అండగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

దివ్యాంగులకు భరోసా..

జిల్లాలోని దివ్యాంగులకు భారత పౌర విమానయాన సంస్థ, హడ్కో సంస్థల సహకారంతో గత నెల 27న రూ.3.2 కోట్లు విలువైన పరికరాలను అందజేశారు. వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు, చేతులు, బ్యాటరీ వాహనాలు, సైకిళ్లు వంటివి మొత్తం 43 రకాల 1,283 పరికరాలను 802 మందికి అలింకో సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మరో రెండో దశల్లో మరికొంత మందికి ఇవ్వనున్నారు.

దివ్యాంగుడికి బ్యాటరీ వాహనం అందజేసి శిరస్త్రాణం పెడుతున్న కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

మత్స్యకార గ్రామాల్లో వెలుగులు..

మత్స్యకార గ్రామాల్లో గంగపుత్రులు వేటకు వెళ్లేందుకు రాత్రి వేళ ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టారు. కోకో కోలా సంస్థ ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో కుందువానిపేట, భేతాళపురం, కొత్తచెరువు గ్రామాల్లో సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. కోల్ ఇండియా సంస్థ నుంచి రూ.4 కోట్లకుపైగా అంచనాలతో మత్స్యసాగరమాల ప్రాజెక్టు కింద మొదటి దశలో 1,600 వీధి దీపాలు అమర్చనున్నారు.

మరికొన్ని ఇలా..

- ప్రభుత్వ సర్వజనాసుపత్రికి బోయింగ్ ఇండియా తరఫున రూ.50 లక్షలతో అత్యాధునిక యంత్రాలు అందజేశారు.
- కోకో కోలా సంస్థ రూ.13 లక్షలతో పది ప్రభుత్వ పాఠశాలలు, శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి రెండు ఆర్వో యంత్రాలను సమకూర్చింది.
- జిల్లాలోనే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు పౌర విమానయాన సంస్థ ఆధ్వర్యంలో రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.
- రూ.10 కోట్లతో జిల్లా కేంద్రం గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు.
- బోయింగ్ ఇండియా సహకారంతో టెక్కలి జవహర్ నవోదయ, జడ్పీ హెచ్‌ఎస్‌లో రూ.25 లక్షలతో స్టెమ్ ల్యాబ్స్ ప్రారంభించారు. రూ.50 లక్షలతో 2 ట్రామా కేర్ అంబులెన్స్‌లను పంపిణీ చేయనున్నారు.
- బర్డ్ గ్రూప్ సంస్థ తరఫున ఉమెన్ ఇన్ ఏవియేషన్ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ తీసుకున్న ఆరుగురు యువతులకు రూ.3 లక్షల ప్రోత్సాహకం అందించారు.
- ఐవోసీఎల్ సహకారంతో రూ.5 కోట్లకుపైగా విలువజేసే అత్యాధునిక పరికరాలను సర్వజనాసుపత్రికి పంపిణీ చేయనున్నారు.
- ఇండిగో సంస్థ రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులను శ్రీకూర్మం దేవాలయం, శ్వేత పుష్కరిణి అభివృద్ధికి కేటాయించారు.
- కోల్ ఇండియా సంస్థ తరఫున పాతపట్నం, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో రూ.3 కోట్లతో బ్యాడ్మింటన్ కోర్టులు నిర్మించనున్నారు.

కాలువలో జలం.. కళ్లలో ఆనందం..! నిన్నటి వరకు చుక్క నీరు లేకుండా వెలవెలబోయిన వంశధార కుడి ప్రధాన కాలువకు కొత్త కళ వచ్చింది. ఇటీవల గొట్టా బ్యారేజీ నుంచి అధికారులు సాగునీరు విడిచిపెట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం సరుబుజ్జిలి మండలం వద్ద కాలువలో సాగునీటి పరవళ్లను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఎరువులకు కొరత లేదు: కలెక్టర్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువులకు కొరత లేదని ప్రతి రైతు అవసరమైనంత తీసుకోవచ్చని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అన్నదాతలకు కావాల్సిన ఎరువులు ప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీలు, రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చన్నారు. ప్రస్తుతం ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద యూరియా 5,692, డీఏపీ 215 మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో రిటైల్, హోల్‌సేల్ పాయింట్ల వద్ద అందుబాటులో 29,382 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ఇతరుల ద్వారా జిల్లాలో యూరియా 10,583, డీఏపీ 6,402, పొటాష్ 922, కాంప్లెక్స్ ఎరువులు 384, సూపర్ ఫాస్ఫేట్ 842 మెట్రిక్ టన్నులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఎరువుల నిల్వలు, అవసరం కానున్న వాటి వివరాలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అంతర్గతంగా వివిధ బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నామన్నారు. వినియోగదారులకు గరిష్ఠ చిల్లర ధర కంటే మించి విక్రయాలు చేయకూడదని హెచ్చరించారు.

గురువు లేక పాఠశాల మూత

సరుబుజ్జిలి మండలంలోని నక్కలపేట ప్రాథమిక పాఠశాలలో చదువు నేర్పే గురువు లేకపోవడంతో బడి మూతపడింది. గతేడాది ఇక్కడ ముగ్గురు పిల్లలు ఉండేవారు. వీరికి ఒక ఉపాధ్యాయుడే పాఠాలు చెప్పేవారు. గత జూన్ 30న ఆయన ఉద్యోగ విరమణ చేయడంతో ఇక్కడ మరెవరినీ నియమించలేదు. పిల్లలు ప్రైవేటు బడుల్లో చేరడంతో అధికారులు తాళాలు వేశారు. ఈ విషయాన్ని ఎంఈవో డి.బాలరాజు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పాఠశాలలో కొత్తగా ఎవరినీ నియమించకపోవడంతో తాళం వేయాల్సి వచ్చిందని చెప్పారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

- ఇటీవల శ్రీకాకుళం నగరంలోని ఓ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గంజాయి తాగుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.
- ఆమదాలవలసకు చెందిన ఓ యువకుడు స్నేహితుల ద్వారా గంజాయికి అలవాటు పడ్డాడు. కళాశాలకు కూడా సరిగ్గా వెళ్లేవాడు కాదు. చివరికి ఆరోగ్యం దెబ్బతిని ఆసుపత్రి పాలయ్యాడు.
- నరసన్నపేటలో గత నెల అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని విచారించగా విద్యార్థులకు సరఫరా చేసేందుకు వాటిని తీసుకెళ్తున్నట్లు చెప్పారు.

మైకంలో యువత.. మారితేనే భవిత..!

మత్తుకు బానిసలవుతున్న కళాశాల విద్యార్థులు

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, న్యూస్‌టుడే, కాశీబుగ్గ

యువత మత్తు వలలో చిక్కుకుని విలవిలలాడుతోంది. ఎంతో మంది కళాశాల విద్యార్థులు సిగరెట్టు, మద్యంతో పాటు గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసలై బంగారు భవితను పాడు చేసుకుంటున్నారు. మత్తు లోకంలో తేలుతూ కన్నోళ్ల ఆశల్ని ఆవిరి చేస్తున్నారు. ఆర్థికంగా.. ఆరోగ్యపరంగానూ నలిగిపోతున్నారు. జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. గతేడాది కాలంలో గంజాయి తాగుతూ పట్టుబడిన వారిలో 42 మంది విద్యార్థులే ఉన్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఫోన్ చేస్తే ప్యాకెట్ వస్తుంది..

- జిల్లాకు చెందిన కొందరు ఒడిశా నుంచి కిలో రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు గంజాయిని కొనుగోలు చేసి తీసుకొస్తున్నారు.
- శ్రీకాకుళం, నరసన్నపేట, పలాస, టెక్కలి, ఆమదాలవలస వంటి ప్రాంతాల్లో దుకాణాలు, ఇళ్లలో నిల్వ చేస్తున్నారు.
- అక్కడ 50 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేస్తున్నారు.
- ఒక్కో ప్యాకెట్ రూ.300 నుంచి రూ.1000 వరకు అమ్ముతున్నారు.
- విద్యార్థి ఫోన్ చేసిన కొద్ది గంటల్లోనే కావాల్సినన్ని ప్యాకెట్లు కళాశాల వద్దకు తెచ్చి ఇస్తారు. వాటిని నిర్మానుష్య ప్రదేశాలు, వసతి గృహాల్లో తాగుతున్నారు.

ఆరోగ్యానికి తప్పదు ముప్పు..

జిల్లాలో ఇప్పటివరకు పట్టుబడిన విద్యార్థులను విశాఖపట్నంలోని మత్తు పదార్థాల విమోచన కేంద్రానికి పంపారు. శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలోని కేంద్రంలో సరైన సదుపాయాల్లేకపోవడంతో అక్కడికి పంపిస్తున్నారు. గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువగా మతిమరుపు, నరాలు, కండరాల బలహీనత, చేతులు వణకడం, పెదాలు పొడిబారిపోవడం, ఊపిరితిత్తులు, గొంతు, పేగు, మెదడు సంబంధిత వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారని స్పష్టం చేశారు.

విద్యార్థులకు విక్రయిస్తున్న గంజాయి ప్యాకెట్లు

జిల్లాలో వివరాలిలా..

సంవత్సరం	సీజ్ చేసిన గంజాయి (కిలోల్లో)	అరెస్టయిన వ్యక్తులు
2023	338.80	66
2024	1322.16	148

ప్రత్యేక బృందాలతో కట్టడి..

జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో 'సంకల్పం' కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేస్తున్నాం. కళాశాలల వద్ద నిఘా పెంచాం. ఎక్కడైనా గంజాయి తాగినా, అమ్మినా పోలీసులకు తెలియజేయండి. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. - కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ శ్రీకాకుళం

మాతృమూర్తి ఉదారత..!

- తల్లికి వందనం డబ్బులు తిరిగి ఇచ్చేసిన ఓ మహిళ

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగపట్నం - మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమకూరుస్తోంది. ఏకరూప దుస్తులు, బూట్లు ఇచ్చింది. మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు. అవి చాలు. ఈ డబ్బులు అవసరం లేదు. పాఠశాల అభివృద్ధికి వాటిని వినియోగించండి' అని ఈ నెల 10న పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుధీర్‌కు అందజేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.

- న్యూస్‌టుడే, గార

శ్రీకాకుళం నుంచి కొత్త రైళ్లకు ప్రతిపాదన

టెక్కలి, విశాఖపట్నం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి హైదరాబాద్, తిరుపతికి కొత్త రైళ్లు నడపాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రతిపాదించారు. విశాఖపట్నంలోని వాల్తేర్ డీఆర్‌ఎం కార్యాలయంలో శనివారం ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అమృత్ భారత్ పథకంలో భాగంగా చేపడుతున్న శ్రీకాకుళం రోడ్, నౌపడ రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులపై సూచనలు చేశారు. స్టేషన్లలో మౌలిక వసతుల అభివృద్ధి, తదితర అంశాలపై ఆరా తీశారు. జిల్లాలో మంజూరైన 18 రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. పాతపట్నంలో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని చెప్పారు. శ్రీకాకుళం రోడ్డు నుంచి పూండి వరకు స్టేషన్లలో ఆగని రైళ్ల నిలుపుదల సూచించారు. డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా, పరిపాలన అధికారి అంకుష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో మద్యం మీద రూ.3,600 కోట్లు దోపిడీ: అచ్చెన్న

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నప్పుడు సినిమా సెట్టింగులు వేసి ప్రదర్శనలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఇప్పుడు కూడా పరామర్శల పేరిట నాటకాలాడుతున్నారని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైకాపా ప్రైవేటు కంపెనీలా తయారైందన్నారు. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో శనివారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. 'వైకాపా ఐదేళ్ల పాలనలో మద్యం మీద రూ.3,600 కోట్లు దోపిడీ చేశారు. ప్రజల రక్తాన్ని తాగి, దోపిడీ చేసి, ఆ నగదుతో ఓట్లు కొనేందుకు ప్రయత్నించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకెళ్తోంది. త్వరలో 'అన్నదాత సుఖీభవ' పథకం నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. మూలపేట- భోగాపురం రహదారితో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయి. వైకాపా పదిశాతం మూలపేట పోర్టు పనులు పూర్తి చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 75 శాతం పూర్తిచేసింది. రెండు నెల్లలో పోర్టు నిర్మాణం పూర్తిచేస్తాం. రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం' అని అన్నారు. తెదేపా నాయకులు ఎల్.ఎల్.నాయుడు, వసంతరావు, అరుణ్‌కుమార్, రెడ్డి అప్పన్న పాల్గొన్నారు.

దండుగోపాలపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో కూటమి నేతలు

కనెక్షనే లేదు.. 74 సర్వీసులున్నాయట..!

హిరమండలం, న్యూస్‌టుడే: రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం వీరిది. వారు నివసిస్తున్న రేకుల షెడ్డుకు కనీసం విద్యుత్తు కనెక్షన్ కూడా లేదు. ఆధార్ సంఖ్య అనుసంధానంలో లోపం కారణంగా వీరి పేరిట 74 సర్వీసులున్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తోంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం లబ్ధి కోల్పోయింది నిమ్మక పెంటయ్య, ఈశ్వరి కుటుంబం. వీరి స్వస్థలం హిరమండలంలోని పెద్ద సంకిలి. వంశధార జలాశయం నిర్మాణం కారణంగా గ్రామం కనుమరుగవడంతో ప్రస్తుతం గులుమూరు పంచాయతీ జగన్నాథపురం సమీపంలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వీరి ముగ్గురు పిల్లలు హేమంత్, జస్మిత, ధార్మిక్ ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్నారు. వీరి పేరుతో పోలాకి మండలంలో 5, రణస్థలం 4, జి.సిగడాం 3, లావేరు 8, పొందూరు 34, ఎచ్చెర్లలో 20 విద్యుత్తు సర్వీసులున్నట్లు చూపిస్తోంది. పెంటయ్య సమస్యను హిరమండలం విద్యుత్తు ఉపకేంద్రంలో విన్నవించగా.. ఇన్‌ఛార్జి ఏఈఈ వెంకటేశ్వరరావు హిరమండలం పరిధిలో వీరి పేరుతో ఎలాంటి విద్యుత్తు సర్వీసు లేదని లేఖ అందజేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎం.గోవిందరావు ద్వారా విద్యుత్తుశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఈ నెల 10న విడుదలైన రెండో జాబితాలోనూ వీరికి సొమ్ము మంజూరు కాలేదు. అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్లగా పాతపట్నం డీఈఈ కార్యాలయం అధికారితో మాట్లాడానని, వారిని కలిస్తే సమస్య పరిష్కరిస్తారని చెప్పారు.

రేకుల షెడ్డులో నివసిస్తున్న పెంటయ్య కుటుంబం

అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరాకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గ జీడి పారిశ్రామికవాడలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.యజ్ఞేశ్వరరావు అన్నారు. ఈ సమస్యపై 'జీడి పరిశ్రమలకు విద్యుత్తుశాఖ షాక్' శీర్షికన ఈ నెల 10న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈఈ స్పందించారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం జీడి వ్యాపారులతో విద్యుత్తు అధికారులు సమావేశమయ్యారు. పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసేలా వారం రోజుల్లోనే చర్యలు తీసుకుంటున్నామని ఈఈ తెలిపారు. ఏడీఈ కృష్ణమూర్తి ఏఈ వివేకానంద, జీడి పారిశ్రామికవాడ అధ్యక్షుడు ఎం.రామేశ్వరరావు, కార్యదర్శి టి.శ్రీనివాసరావు, వ్యాపారులు పాల్గొన్నారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

80085 97609

- జలుమూరు మండలం కూన జమ్మన్నపేటకు చెందిన భార్యాభర్తలు కొవిడ్ సమయంలో మృతి చెందారు. వారి పిల్లల చదువుకు మిషన్ వాత్సల్య పథకం అండగా నిలిచింది. ప్రస్తుతం చిన్నాన్న సంరక్షణలో ఉంటున్న వారికి పీఎం కేర్ నుంచి రూ.20 లక్షలు అందించారు. ఏటా కేంద్ర ప్రభుత్వం రూ.20 వేలు ఉపకార వేతనం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధి నుంచి వస్తున్న వడ్డీ సైతం అందుకుంటున్నారు.
- బూర్జ మండలం లాబాం గ్రామానికి చెందిన ఓ బాలుడు రెండేళ్ల వ్యవధిలోనే తండ్రి, తల్లిని కోల్పోయాడు. అమ్మమ్మ, తాతయ్య సంరక్షణలో ఉంటూ ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మిషన్ వాత్సల్య పథకం లబ్ధి పొందుతూ ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తున్నాడు.

వాత్సల్యం చూపుతున్నారు..

న్యూస్‌టుడే, పాతబస్టాండ్

తల్లిదండ్రుల అనురాగానికి దూరమై.. వివిధ కారణాలతో అనాథలుగా మారిన చిన్నారులకు 'మిషన్ వాత్సల్య' పథకం అండగా నిలుస్తోంది. వారి చదువు, పోషణకు ఆసరాగా నిలవాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. వైకాపా హయాంలో అర్హుల ఎంపికల్లో జాప్యం కారణంగా అర్హులు ఏడాది లబ్ధిని కోల్పోయారు. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. మొదటి విడతగా ఆరు నెలలకు రూ.24 వేలు, రెండో విడతగా మరికొంత మంది అర్హులను చేర్చి అదనంగా రూ.6 వేల చొప్పున అందించారు.

అభాగ్యులను ఆదుకుంటూ..

జిల్లాలో కొవిడ్ కారణంగా పాక్షికంగా అనాథలైన 202 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. పీఎం కేర్ ద్వారా మరో ముగ్గురు, హెచ్ఐవీ సోకిన 141 కుటుంబాలు, అనాథలుగా ఉన్న 176 మంది, తల్లి లేదా తండ్రి లేని నిరుపేదలైన 255 కుటుంబాల చిన్నారులనూ ఆదుకుంటోంది. ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న ఏడుగురు, వీధి బాలలు, ఆర్థిక బలహీనులైన ఇద్దరికి ఆర్థిక చేయూత అందిస్తోంది. వీరికి నగదు సాయంతో పాటు ప్రభుత్వ విద్యాలయాలు, వసతి గృహాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.

త్వరలో మరో 349 మందికి..

తొలి విడతలో గుర్తించిన 437 మందికి 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఒక్కొక్కరికీ నెలకు రూ.4 వేల చొప్పున ఈ ఏడాది ఫిబ్రవరి 5న, అనంతరం మరో రూ.6 వేలను ఈ నెల 5న వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అనంతరం అర్హత ఉందని గుర్తించిన మరో 349 సంబంధించిన వివరాలను ఇటీవల జిల్లా కమిటీ ఆమోదించింది. 'అభాగ్యులైన 18 సంవత్సరాలలోపు బాలలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, కలెక్టర్ అనుమతితో మిగిలిన వారి ఖాతాల్లోనూ త్వరలో రూ.30 వేల చొప్పున జమ చేయనున్నట్లు ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ తెలిపారు.

జిల్లాలోని లబ్ధిదారుల సంఖ్య..

ప్రాజెక్టు	మొదటి విడత	రెండో విడత
ఆమదాలవలస	44	36
బూర్జ	19	35
ఎచ్చెర్ల	39	68
గార	34	76
ఇచ్ఛాపురం	25	6
కాశీబుగ్గ	16	3
కోటబొమ్మాళి	22	6
కొత్తూరు	10	6
మందస	11	6
నరసన్నపేట	20	12
పాతపట్నం	11	4
రణస్థలం	25	11
సారవకోట	20	7
సోంపేట	15	14
శ్రీకాకుళం	33	9
టెక్కలి	22	11
డీపీపీయూ	71	39

DR.VYAGHRESWARUDU INSTITUTE OF PHYSICAL MEDICINE COLLEGE OF PHYSIOTHERAPY
డా॥ వ్యాఘ్రేశ్వరుడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ
Now in New Campus at Gambeeram, Vizag
ADMISSION NOTIFICATION
for BACHELOR OF PHYSIOTHERAPY (BPT)
Management Quota for the ACADEMIC YEAR 2025-26
Eligibility : Inter Bi.PC/ Vocational with Bridge Course
Con: 9848485330, 9182088892
Managed by Prema Hospital
INVITING MEDIATORS

(c) eenadu

నీరెళ్లే దారి.. అస్తవ్యస్తంగా మారి..!



బూర్జ మండలంలోని సుమారు 2 వేల ఎకరాలకు సాగునీరందించే తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ ఎనిమిదో లింక్ ఛానల్‌లో నీరు లేక గడ్డి, పొదలు, పనికిరాని మొక్కలతో అధ్వానంగా తయారైంది. పాలకొండ మండలం వెలగవాడ నుంచి బూర్జ మండలంలోని పాలవలస వరకు 7 కి.మీ ఇది విస్తరించి ఉంది. అక్కడక్కడా కాలువలో ఉపాధి పనులు తప్ప 15 ఏళ్లుగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు రైతులు చెబుతున్నారు. దీనిపై నీటిపారుదలశాఖ డీఈఈ వై.గన్నిరాజుతో ప్రస్తావించగా ఆయకట్టు పొలాలకు సాగు నీరు అందించేలా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

ప్రకృతి వ్యవసాయం.. సాగుకు వరం..!

పొందూరు, జి.సిగడాం, న్యూస్‌టుడే: నేలసారం బాగుంటే సాగు ఆశాజనకంగా ఉండటంతోపాటు రైతన్నకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తోడ్పడుతుంది. ఇది గుర్తించిన కూటమి సర్కారు ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. మోతాదుకు మించి రసాయనాల వినియోగించడంతో భూమి నిర్జీవంగా మారుతోంది. దీంతో నేల పునరుజ్జీవానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో 340 క్లస్టర్లు ఏర్పాటుచేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు నాణ్యమైన పంట అందించడంతోపాటు అధిక దిగుబడులు వచ్చేలా చర్యలు చేపడుతున్నారు.

దవళపేటలో కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం (పాతచిత్రం)

నియోజకవర్గాల వారీగా లక్ష్యాలు

నియోజకవర్గం	రైతులు	సాగు (ఎకరాల్లో)
ఆమదాలవలస	7,033	10,483
పాతపట్నం	18,973	27,597
ఎచ్చెర్ల	19,711	23,621
శ్రీకాకుళం	5,340	6,555
టెక్కలి	5,126	6,874
నరసన్నపేట	5,950	7,476
పలాస	8,039	10,147
ఇచ్ఛాపురం	6,857	8,571

లక్ష ఎకరాల్లో సాగుకు చర్యలు

జిల్లాలో లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు రూపొందించింది. జిల్లాలో 30 మండలాలను క్లస్టర్లుగా విభజించి, ఒక్కో క్లస్టర్ నుంచి ఒక గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. గ్రామాల్లో ఆసక్తి చూపే 77 వేల మంది రైతులకు చెందిన భూముల్లో సాగు చేయనున్నారు. ఇప్పటికే జిల్లాలో 61 వేల ఎకరాలకు సంబంధించి ప్రకృతి వ్యవసాయానికి సన్నద్ధం చేస్తున్నారు. ఎంపిక చేసిన పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు.

68 కేంద్రాల్లో ఎరువుల తయారీ..

జీవామృతం లాంటి సేంద్రియ ఎరువుల తయారీకి కూటమి ప్రభుత్వం రూ.5 వేల చొప్పున రెండేళ్లపాటు రైతులకు అందిస్తోంది. ఎరువులు తయారు చేసుకోలేని వారి కోసం జిల్లా వ్యాప్తంగా 68 బయో రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు సహజ ఎరువులు రైతులకు విక్రయిస్తారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఈ కార్యక్రమానికి 60 శాతం నిధులు కేంద్రం ఇస్తుండగా, రాష్ట్రం మరో 40 శాతం నిధులు కేటాయించనుంది. ఎంపిక చేసిన ప్రతి బయో రిసోర్స్ కేంద్రానికి ప్రభుత్వం రూ.50వేలు ఇవ్వనున్నారు. 'ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులకు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నాం. ఈ పద్ధతి పాటిస్తే నాణ్యమైన పంటతోపాటు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంది.' అని శ్రీకాకుళం ప్రకృతి వ్యవసాయ డీపీఎం పూజారి సత్యనారాయణ తెలిపారు.

కానిస్టేబుల్ పరీక్షలో సత్తా

భవానీ

హరిపురం (మందస), న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన ఏపీ పోలీసు కానిస్టేబుల్ 2025 ఫలితాల్లో మందస మండలం పిడిమందసకు చెందిన వివాహిత ఎస్.భవానీ ప్రతిభ చాటారు. ఈమె మహిళా విభాగంలో 154 మార్కులు సాధించారు. తల్లిదండ్రులు భారతి, శ్యామలరావు రోజు కూలీ పనులు చేస్తూ ఈమెను ప్రభుత్వ బడులలో చదివించారు. అదే గ్రామంలోని గిరిబాబుతో ఏడాది కిందట వివాహమైంది. డీఎస్సీ కోసం భర్త, పోలీసు కానిస్టేబుల్ పరీక్ష కోసం ఈమె సిద్ధమై చదివేవారు. సత్తా చాటడంతో గ్రామస్థులు ఆమెను అభినందించారు.

భవనం.. భయం.. భయం..!

మందస మండలం తెలగగం గువాడలోని తుపాను రక్షిత భవనమిది. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీని పక్కన అంగన్‌వాడీ కేంద్రం ఉంది. చిన్నారులు దీని పక్క నుంచే కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని చిన్నారుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారు. భవనాన్ని తొలగించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరామని, మరోసారి గుర్తు చేస్తామని సర్పంచి పి.ధర్మారావు తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

వృద్ధురాలి బలవన్మరణం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురం గ్రామానికి చెందిన ఎస్.నారాయణమ్మ (72) నీటిలో చీమల మందు కలిపి తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఏడాది కాలంగా పక్షవాతంతో బాధపడుతున్న నారాయణమ్మ షేర్‌మహ్మద్‌పురంలో చిన్న కుమార్తె దుర్గ ఇంట్లో ఉంటున్నారు. ఈ నెల 10న ఉదయం ఇంట్లోనే స్పృహతప్పి పడిపోయారు. పక్కనే చీమల మందు నీటిలో కలిపిన పాత్ర కనిపించడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. ఆమె కుమారుడు లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై అప్పలరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	110	175	195

పురాతన విగ్రహాల ధ్వంసం

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం దాలెమ్మరాజువలసలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శివాలయంలో ఉన్న పురాతన శనీశ్వరుని విగ్రహాలను ధ్వంసం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా జరిగిన ఘటనపై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విగ్రహాల ధ్వంసంపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదనరావు తెలిపారు. దుండగులను తక్షణమే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బాలింతల మృతిపై సమగ్ర దర్యాప్తు

వైద్యురాలు శోభారాణి నుంచి వివరాలు సేకరిస్తున్న దర్యాప్తు బృంద సభ్యులు

సారవకోట, న్యూస్‌టుడే: బుడితి సామాజిక ఆసుపత్రిలో శస్త్రచికిత్స ద్వారా కాన్పు చేసుకున్న ఇద్దరు బాలింతల మృతిపై శనివారం విచారణ జరిగింది. ఈనెల 10న 'ఈనాడు'లో 'అయ్యో.. అమ్మా..!' శీర్షికతో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. టెక్కలి జిల్లా ఆసుపత్రికి చెందిన సివిల్ సర్జన్ జ్ఞానప్రసూనాంబ ఆధ్వర్యంలో బృంద సభ్యులు బుడితి వైద్యాధికారిణి శోభారాణితో పాటు, విధులు నిర్వహించే సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. మృతి చెందిన బాలింతలు పట్ట అరుణ, నార ధనలక్ష్మిలకు చెందిన కేస్ షీట్, ఇతర దస్త్రాలు పరిశీలించారు. వివరాలను డీసీహెచ్‌ఎస్ కల్యాణ్‌బాబుకు నివేదిస్తామన్నారు. విచారణ బృంద సభ్యులు ప్రతిభాచైతన్య, ప్రకాశ్‌వర్మ, శ్రీనుబాబు, కాళీచరణ్ పాల్గొన్నారు.

రెండు రోజుల్లో గుంతలు పూడ్చండి

గుంత పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి రహదారిలో గుంతలను రెండు రోజుల్లో పూడ్చాలని సంబంధిత అధికారులను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం కోసం దండుగోపాలపురం గ్రామానికి వెళ్తున్న ఆయన సంతబొమ్మాళి- కోటబొమ్మాళి రహదారిని శనివారం పరిశీలించారు. పోర్టు వాహనాలు తిరగడంతో రోడ్డు అధ్వానంగా తయారైందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో సీసీ రహదారిని నిర్మిస్తామని దండుగోపాలపురంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి ప్రకటించారు. సమస్యపై ఈనెల 11న ఈనాడులో 'దారంతా దారుణం' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

జీడి పరిశ్రమలను సందర్శించిన తమిళనాడు అధికారి

ఆర్డీవో వెంకటేశ్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న తమిళనాడు మారిటైం బోర్డు అండ్ పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ నరసింహన్ వెంకటేశ్

పలాస, న్యూస్‌టుడే: సిక్కోలు జిల్లాలో అభివృద్ధి ఎలా జరుగుతోందని, ఇక్కడి జీడికి ఉండే ప్రాముఖ్యత ఏంటని తమిళనాడు మారిటైం బోర్డు అండ్ పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ నరసింహన్ వెంకటేశ్ పలాస ఆర్డీవో జి.వెంకటేశ్ అడిగి తెలుసుకున్నారు. ఈయన శనివారం పలాస ప్రాంతంలో పర్యటించేందుకు రాగా ఆర్డీవో స్వాగతం పలికారు. కాశీబుగ్గ జీడి పారిశ్రామికవాడలో ఎస్ఎస్ఎస్ జీడి పరిశ్రమను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులతో మాట్లాడుతూ పలాస ప్రాంతంలో ఎన్ని జీడి పరిశ్రమలు నడుస్తున్నాయని, లాభాలు ఎలా ఉన్నాయని, కార్మికులకు చెల్లిస్తున్న వేతనాల పరిస్థితి, జీడి పిక్కలు దిగుమతి, ఎగుమతి రాయితీల గురించి తెలుసుకున్నారు. సిక్కోలులో సముద్ర తీరం ప్రాంతం, పుణ్యక్షేత్రాలు, అభివృద్ధి ఎలా చేపడుతున్నారు వంటి అంశాలపై అధ్యయనం చేయటానికి ఇక్కడికి వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా మందస వాసుదేవ ఆలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, జీడి పరిశ్రమల సంఘం అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు, టి.రవిశంకర్ గుప్తా పాల్గొన్నారు.

జిల్లాను క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాను క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శనివారం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. సిక్కోలు అంతర్జాతీయ క్రీడాకారుల జిల్లాగా గుర్తింపు సాధించిందన్నారు. జిల్లా కేంద్రంలో కోడి రామ్మూర్తి క్రీడా మైదానం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని.. అనుకోని కారణాలతో ఆలస్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల అభ్యున్నతికి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చేపడుతున్న కార్యాచరణను ఉపాధ్యక్షుడు కిల్లంశెట్టి సాగర్ వివరించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తామని అసోసియేషన్ సీఈవో సంపతిరావు సూరిబాబు తెలిపారు. కార్యక్రమంలో నగరంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రి ద్వారా అందించిన రూ.75 వేల ఉచిత వైద్య సేవలు, రూ.2 లక్షల ప్రమాద బీమాలకు సంబంధించిన 122 కార్డులను క్రీడాకారులకు ఎమ్మెల్యే అందించారు.

చివరిలో చేతులెత్తేశారు..!

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో వైకాపా హయాంలో నాడు- నేడు రెండో విడతలో అదనపు భవనం నిర్మాణం చేపట్టారు. రూ.92 లక్షల అంచనాతో పనులు ప్రారంభించారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో గుత్తేదారు చివరి దశలో వదిలేశారు. ఇక్కడ ప్రస్తుతం 320 మంది విద్యార్థులు చదువుతున్నారు. భవనాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మిగతా పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగన్న మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

పార్టీ మారను.. ఆ ఆలోచన ఉంటే అందరినీ తీసుకెళ్తా

అవసరమైతే ఎంపీగా పోటీ చేస్తా: ధర్మాన



'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో'ను గోడ ప్రతిని విడుదల చేస్తున్న వైకాపా నేతలు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: తాను ఏ పార్టీలోకి వెళ్లడం లేదని వెళ్లాల్సి వస్తే జిల్లాలో అందరినీ కలిపి తీసుకెళ్తానని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శనివారం ఆయన కార్యాలయ ఆవరణలో 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' పేరిట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 'నేను ఒక్కడిగా ఏ నిర్ణయం తీసుకోను. కొన్ని విధానాల్లో మాజీ సీఎం జగన్‌నే వ్యతిరేకించాను. గమ్యమే లేని జనసేనలోకి ఎందుకు వెళతాను' అని వ్యాఖ్యానించారు. తాను సమావేశాలు, పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనట్లేదని ఎవరూ పని చేయడం మానొద్దన్నారు. అవసరమైతే నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి అప్పగించి, పార్లమెంటుకు వెళ్తానని వెల్లడించారు. ప్రభుత్వాలను మార్చే సత్తా మహిళలకు మాత్రమే ఉందని, సామాజిక మాధ్యమాలను ఆయుధంగా మార్చుకుని కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. చంద్రబాబు వ్యూహంలో చిక్కుకుని పవన్‌కల్యాణ్ బందీగా మారారని, ఆయనపై పొగడ్తలు కురిపించి తమ పని తాము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా వివక్షకు గురవుతోందని, 50 ఏళ్లుగా వంశధార ప్రాజెక్టును పూర్తి చేసుకోలేక పోయామని, పోలవరం, అమరావతి తప్ప జిల్లా గురించి చంద్రబాబు పట్టించుకోవడం లేదని ప్రజలకు ఇవే అంశాలను తెలియజేయాలన్నారు. సమావేశంలో వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు కుంబా రవిబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు.

రహస్యంగా పశుమాంసం రవాణా

వాహనం బోల్తా పడటంతో బయటపడిన గుట్టు

బోల్తాపడిన సరకుల వ్యానును క్రేన్ సాయంతో పక్కకు తీస్తున్న పోలీసులు

కంచిలి, న్యూస్‌టుడే: కొన్నాళ్లుగా వాహనాల్లో తరలిస్తున్న పశు మాంసం రవాణా గుట్టు బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . ఒడిశా నుంచి కంచిలి జాతీయ రహదారి మీదుగా బంగాళదుంపల బస్తాల కింద సుమారు టన్ను బరువు పశు మాంసం తరలిస్తున్న సరకుల వ్యాను కంచిలి మండలం బూరగాం వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో బంగాళ దుంపల బస్తాలు చెల్లా చెదురుగా పడిపోయి వాహనం మధ్యలో ఉన్న మాంసం బయటపడింది. కంచిలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని జాతీయ రహదారిపై పడి ఉన్న వాహనాన్ని భారీ యంత్రాల సాయంతో పక్కకు తప్పించారు. స్థానిక ఎస్సై పారినాయుడు సమక్షంలో కంచిలి పోలీస్ ఠాణాకు తరలించారు. కంచిలి పశు వైద్యాధికారిణి డాక్టర్ శిరీష మాంసం నమూనాలను సేకరించి పరిశీలనకు హైదరాబాద్ పంపినట్లు పోలీసులు తెలిపారు. వాహన చోదకుడి వివరాల మేరకు ఈ మాంసాన్ని ఒడిశా రాష్ట్రం పూరీ జిల్లా పిపిలి నుంచి రాజమహేంద్రవరానికి తరలిస్తున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ఏజెంట్స్ కావలెను. గరుడ పార్శిల్ సర్వీసునందు బుకింగ్ & డెలివరీ చేయుటకు విజయనగరం, చీపురుపల్లి, రాజాం, శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేట, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలలో ఏజెంట్స్ కావలెను. ✆ 9491716777, 9908973138.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

FOR SALE

Good Running Water /Soda Plant @ NH-5 Rd., Subhadrapuram (Jn.) SKLM (Dt.) Is For Sale with 1700 SqYds Site with 65 HP Power, 25KM From Bhogapuram Airport 7-8 Lakhs Rental Income Per Year Assured, Interested. ✆ 9440535091.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్టిగేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు వరకు
సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HOME NEEDS

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

FLAT FOR SALE

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagarలో Group Houseలో Flat అమ్మకంనకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించవలసిన నెం.6281087150.

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

Sale of Bldg. of 3075.00 Sft. on site 438.00 Sq.Yds. Saibula Thota, Near Saraswati Theatre, Srikakulam Contact Mobile: 9908418262, 9703844905, 9701890866.

రేకుల షెడ్‌తో కూడిన స్థలం అమ్మకం

శ్రీకాకుళం జిల్లా
ఆముదాలవలస మండలం
లక్ష్మీనరసంపేట గ్రామంలో
595 చ॥గ॥ల స్థలంలో
(RCB మరియు ACB)
రేకుల షెడ్‌తో కూడిన
దాబా అమ్మకమునకు కలదు.
సెల్: 70933 22273

శ్రీకాకుళం టౌన్ నానుబాల వీధిలో నీలమ్మ గుడి దరి, సాధన క్లినిక్ ఎదురుగా 9x17 సైజుగల రెండు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకమునకు కలదు. రేటు కేవలం 9 లక్షలు. సంప్ర : 9441450818, 8333800818.

6.25 సెంట్స్‌లో ఇల్లు ప్రభాకర్‌నగర్ కాలనీ రిమ్స్ హాస్పిటల్ జంక్షన్ దగ్గర Rs 2.60 Cr ✆ 7675057434

LAND FOR SALE

విజయనగరం జిల్లాలో 2 ఎకరాలు 80 లక్షలు మాత్రమే గుర్ల మండలంలో మామిడి తోట టేకు చెట్లతో ఉన్న E/F మెట్ట భూమి అమ్మకం. ✆ 9949461598

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

Land for Sale: 1.5 Acres (NH-16) Highway Adjacent along Vizag- Srikakulam Rd. @ Nathavalasa Jn., Nr. Bhogapuram. Ph: 9959964304.

శ్రీకాకుళం పొన్నాడ గ్రామంలో నార్త్ ఫేసింగ్ గల 15 సెంట్లు జిరాయితీ భూమి, 30 అడుగుల రోడ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: 9398967515, 9989094040.

PLOT FOR SALE

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554

రణస్థలంకు అతి దగ్గరలో NH 16 ఆనుకొని VMRDA AP RERA అప్రూవల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 8466068384

శర వేగముగా అభివృద్ధి చెందుతున్న మన భోగాపురంలో VMRDA Approved Plot గజం కేవలం 13,999/-. స్పాట్ రిజిస్ట్రేషన్ మాత్రమే. 9346348999.

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

SHOP FOR SALE

శ్రీకాకుళం పాత బస్టాండ్ వద్ద మంచి రన్నింగ్‌లో ఉన్న లేడీస్ కార్నర్ షాప్ ఫుల్ స్టాక్, ఫుడ్ వర్క్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర : 6302782344.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం పెద్దపాడు రోడ్‌లో LG షోరూమ్ ప్రక్కన చాముండి గ్లాస్ & ప్లేవుడ్ మేడపైన 1st ఫ్లోర్‌లో 12x30 కొలతలు గల షాపు అద్దెకు ఇవ్వబడును. Ph: 9177910564, 9440343565.

TO-LET
To-Let (20"x90") Ground floor, South Face, Main Road side in Srikakulam Town. For Ready to Occupation for Offices, Banks, Restaurants, Cloth Showrooms, etc.,
Contact : 9494589889

JOBS

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ టీం లీడర్స్ కావలెను. అర్హతలు 10th to Degree. జీతం : 21,000/- నుండి 45 వేల వరకు. Contact : 9704107303, 8008574616.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Experienced building supervisor required in Srikakulam town. Salary upto 14,000. Call: 9177278078

Required ITI in Civil with 5 yrs + Experience in the field of Constructions. Call : 9959969354.

Wanted DSM cum Supervisor to Work in Petrol Bunk Narasannapeta, Srikakulam. Contact: 9000123600.

జియో పే నందు ఏజెంట్స్‌గా పనిచేయుటకు శ్రీకాకుళం జిల్లాలో అన్ని మండలాలకు సిబ్బంది కావలెను. మార్కెటింగ్ అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 8466958781.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

శ్రీకాకుళం ప్రముఖ రెస్టారెంట్‌కు అనుభవం ఉన్న క్రింది సిబ్బంది కావలెను. * కిచెన్ సూపర్‌వైజర్-1, కెప్టెన్ -01, * వెయిటర్స్-3, * వాలెట్ పార్కింగ్ డ్రైవర్-01, * ఆంధ్రాస్టైల్ - సౌత్ ఇండియన్ కుక్ -2, * లోకల్‌డెలివరీ బోయ్స్ -2, (జీతం-12,000 + అలవెన్స్ సొంత 2 వీలర్ తప్పనిసరి, శ్రీకాకుళం లోకల్ వారు) ✆ 9398783987, 9885462966.

హైదరాబాద్‌లో పనిచేయుటకు వెల్డర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వివరములకు సంప్ర॥ ✆ 9391447899, 9440447899.

★దత్తసాయి పీఠం, పిఠాపురం ★ ★ ఏజ్ 35 టు 50 సం॥లు మధ్య, హిందు క్యాంపులో ఉండి ప్రచార రథంతోపాటు సర్వ దేవతా యంత్రములు ఆర్డర్స్ బుకింగ్ చేయగల టాలెంటెడ్ మార్కెటింగ్ మెంబర్స్. ఫిక్స్‌డ్ సాలరీ 20,000/- ఫ్రీ రూం, భోజనం, వాహనం, డైలీ ఇన్‌సెంటివ్. ✆ 96185 29687.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్, ఎనలిటికల్, డిప్లొమా, B.Tech, మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24 K Age : 21 to 25 లోపు రూం ఫ్రీ. ✆ 8179805919.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

వరంగల్, తెలంగాణలో మేకలు, గొర్రెల పెంపక కేంద్రం నందు పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వ్యవసాయంలో అనుభవం ఉండాలి. జీతం॥ 2 లక్షలు (సంవత్సరానికి), ఉచిత వసతి. 9666529264, 9133981987.

గుంటూరు లక్ష్మీపురం డ్రైవింగ్‌తో పాటు షాపు నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన 25 నుండి 35 సం॥ల వారు కావలెను. జీతం : 18 వేలు. ఫ్యామిలీ అయిన పర్వాలేదు. ✆ 90520 76467, 84659 01139.

MARKETING/ SALES

Wanted Marketing Executives for a Pvt Ltd Company. Contact: 7337341057, 7702971926.

FACULTY/ TEACHERS

Brilliant School APHB Colony, Srikakulam (I-VII Classes) Wanted Maths Teacher. Local Candidates are preferable. Contact : 9866063044.

Wanted Maths Practice Teacher for Primary Classes. Also need one teaching assistant. Contact : Oxford School. ✆ 9154000013.

Wanted Teacher for Evening Study Hours. Contact : 9154000013.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

ఇలానే దాటాలా..?

ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు తోటవీధిలో కాలువ పనులు చేపట్టి తవ్వకాలు చేపట్టారు. వారం కిందట సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అలానే వదిలేశారు. దీంతో అటుగా వెళ్లేందుకు పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కె.రామారావు వద్ద ప్రస్తావించగా రెండు రోజుల్లో పనులు ప్రారంభించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఆదిదంపతులకు.. అరుణోదయ అలంకరణ

ఇచ్ఛాపురం పట్టణం బెల్లుపడ శివానందగిరిపై తూర్పుదిశగా ఆసీనులైన శివపార్వతులు పట్టణవ్యాప్తంగా, పరిసర గ్రామాల నుంచి కనువిందు చేస్తుంటారు. పచ్చని కొండపై శ్వేతవర్ణంలో శోభాయమానంగా కొలువైన ఈ మూర్తులను అరుణోదయ వేళ.. ప్రకృతి ఇలా రమణీయంగా ప్రణమిల్లినట్లు.. ఆహ్లాదకర దృశ్యం అందరినీ కనువిందు చేసింది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పోరాటాలకు సిద్ధం..

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలం రాంపురం, బిడిమి పరిసర గ్రామాల్లో కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు వ్యతిరేకంగా శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజాభిప్రాయానికి చోటివ్వకుండా బలవంతపు భూసేకరణను సహించేది లేదని, ఎంతటి పోరాటాలకైనా సిద్ధమని హెచ్చరించారు. విమానాశ్రయం పేరుతో పచ్చని ఉద్దానంలో విధ్వంసానికి ఎందుకు పాల్పడుతున్నారో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. వామపక్షాల నాయకులు డి.గోవిందరావు, వి.మాధవరావు, సీహెచ్.వేణుగోపాలరావు బాధిత గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేస్తున్న రైతులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, హరిపురం (మందస), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా కవిటి మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. కవిటి మండలం జగతి పంచాయతీలో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. పి.ప్రవీణ్, టి.హరినాథ్, పురుషోత్తం, బి.శరత్ బాబు, ఎం.రమేష్, శ్రీను, రాజు, మధుబాబు పాల్గొన్నారు. ❖ ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు పంచాయతీ డొంకూరులో మాజీ సర్పంచి దున్న లోకనాథం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. కూర్మారావు, కామేష్ రెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు. ❖ మందస మండలం నారాయణపురం, పెద్దకేసుపురం, చిన్నకేసుపురాల్లో తెదేపా శ్రేణులు ప్రచారం చేపట్టారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టరు బి.దుర్యోధనరావు, మాధవరావు, భాస్కరరావు, నవీన్, కర్రెయ్య, తులసయ్య పాల్గొన్నారు.

ఆసక్తి ఉన్నా ఆచార్యులు లేరు..

జూనియర్ కళాశాలల్లో క్రీడా శిక్షకుల కొరత

– న్యూస్‌టుడే, పలాస/క్రీడలు

ఆటలపై ఉన్న ఆసక్తితో ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ శిక్షకులు సాధనతో పలు పతకాలు సాధించిన విద్యార్థులు.. కళాశాలలకు వెళ్లాక గురువులు కరవై అవస్థలు పడుతున్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో 9 జూనియర్ కళాశాలలుంటే వాటిలో ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడా లేరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో సుమారు 3,000 మంది ఆటలకు దూరమవుతున్నారు. కొందరు పాఠశాల శిక్షకుల ఆధ్వర్యంలో సాధన చేస్తుంటూ క్రీడా పోటీలకు సన్నద్ధమవుతున్నారు.

❖ పొందర శ్రావణి పాత్ర్.. ప్రథమ ఇంటర్ హెచ్ఈసీ చదువుతోంది. టెన్నికాయిట్‌లో ప్రతిభాశాలి. ఈ అంశంలో ఎనిమిదో తరగతిలో తొలిసారి రాష్ట్ర పోటీల్లో అరంగేట్రం చేసి కాంస్య పతకం సొంతం చేసుకుంది. పదిలో వజ్రపుకొత్తూరు స్టేట్‌మీట్‌లో ఆడి నేరుగా జాతీయపోటీలకు అర్హత సాధించి జమ్మూకాశ్మీర్‌లో జరిగిన నేషనల్స్‌లో పాల్గొంది. అక్కడ తొలి ప్రయత్నంలోనే రజతాన్ని తన ఖాతాలో వేసుకుంది. జంగారెడ్డిగూడెం, చింతలపూడి, పాతకళాశాలలో శిక్షకులు లేకపోవడంతో హైస్కూలు వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు తవిటయ్య వద్ద మెలకువలు నేర్చుకుంటోంది.

❖ జెన్ని ప్రవీణ్‌కుమార్.. ద్వితీయ ఇంటర్ సీఈసీ చదువుతున్నాడు. ఖోఖోలో పటిమ ఉన్నోడు. ఇందులో తొమ్మిదో తరగతిలో తొలిసారి కుతుకులూరు (తూ.గో.) రాష్ట్ర పోటీల్లో పాల్గొని కాంస్యం గెలిచాడు. తర్వాత పలు రాష్ట్ర పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇంటర్‌కు వచ్చాక చెంతనున్న మైదానంలో శిక్షకుడు తిరుమల వద్ద మెలకువలు నేర్చుకొని ఇంటర్ ప్రథమ ఏడాదిలో పుత్తూరు (చిత్తూరు) స్టేట్‌మీట్‌లో ఆడి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. దిల్లీలో జరగనున్న నేషనల్స్‌లో ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని దక్కించుకున్నాడు.

❖ కురిగాపు గంగాధర్ ఆచారి. ప్రథమ ఇంటర్ హెచ్ఈసీ చదువుతున్నాడు. ఖోఖోలో మెలకువలు నేర్చుకున్నాడు. తొమ్మిదో తరగతిలో కాకినాడ, గుంటూరులో ప్రాతినిధ్యం వహించిన ఈ కుర్రాడు పదిలో చింతలపూడి స్టేట్‌మీట్‌లో పాల్గొని కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. ఇంటర్‌కు వచ్చాక సమీప మైదానంలో శిక్షకుడి వద్ద మెలకువలు నేర్చుకుంటూ పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

నియోజకవర్గాల్లో వివరాలు

నియోజకవర్గం	కళాశాలలు	విద్యార్థులు
ఇచ్ఛాపురం	6	2,000
పలాస	3	1,100

ప్రభుత్వానికి నివేదించాం..

జూనియర్ కళాశాలల నిర్వహణకు పూర్తిస్థాయి అధికారి సెలవులో ఉండటంతో ఇన్‌ఛార్జి అధికారిగా నాలుగు రోజుల క్రితమే విధుల్లో చేరా. కళాశాలల్లో పీడీలు లేని మాట వాస్తవమే. ప్రభుత్వానికి నివేదించాం. – దుర్గారావు, ఆర్ఐవో, శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం	: 9440437129
పలాస	: 8008574279
కవిటి గ్రామీణం	: 8309638875
పలాస గ్రామీణం	: 7386408926
కంచిలి గ్రామీణం	: 9704568738

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఇచ్ఛాపురం పురపాలక సంఘంలోని మూడో వార్డు పెద్దవీధిలో కాలువ నిర్మాణం సగం వరకే చేసి, ఆపేశారు. దీంతో వాడుక నీరు రోడ్డున ప్రవహిస్తోంది. – **వి.నారాయణ, ఇచ్ఛాపురం** ● నిధుల మేరకు కాలువల నిర్మాణానికి కౌన్సిల్ ప్రతిపాదిస్తే, వాటిని నిర్మించి మురుగు సమస్యకు పరిష్కారం చూపిస్తాం. – **ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: పలాస మండలం కేదారిపురంలోని ప్రధాన వీధిలో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. – **స్థానికులు, కేదారిపురం**
● కేదారిపురంలో కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – **ఆశ, పంచాయతీ కార్యదర్శి, కేదారిపురం**
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

అదుపు తప్పితే ఆసుపత్రికే..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో 18వ వార్డు పరిధిలో కాలువపై ఏర్పాటు చేసిన పలకకు రంధ్రం పడటంతో ప్రమాదకరంగా ఉంది. రాత్రివేళ రాకపోకలు చేస్తున్నప్పుడు పాదచారులు, వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువపై పలకలు మార్చేందుకు చర్యలు చేపడతామని ఏఈ కిరణ్‌ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

ప్రహరీ పూర్తి చేయరూ..

వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పశువులు, కుక్కలు లోపల రావడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు బకాయిలుండటంతో ఆలస్యమవుతున్నాయని, త్వరలో పనులు పూర్తి చేస్తామని సచివాలయ ఇంజినీరు సహాయకులు సూర్య తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఇక్కడో కాలువ ఉంది..

బలియాపుట్టుగ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కంచిలి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డుకు ఇరువైపులా ఉండే కాలువలు చెత్త, మట్టి పేరుకుపోయి మూతపడ్డాయి. మురుగునీరు నిల్వ ఉండి దోమలు, దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాంబాబును వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

మట్టి సరిపోలేదు..

ఇచ్ఛాపురం పట్టణం ఎల్లమ్మ గుడివీధి, పాత జాతీయ రహదారిని కలిపే మార్గంలో కాలువపై కల్వర్టు నిర్మించారు. అంతకు ముందు ఇక్కడ వేసిన పలకలు భారీ వాహనాల తాకిడికి విరిగిపోవడంతో కాలువను మట్టితో మూసేశారు. ఇప్పుడు ఆ ప్రాంతం ఎత్తుగా మారిపోవడంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదనలు పంపిస్తామని, నిధులు రాగానే పనులు చేపడతామని ర.భ.శాఖ ఏఈ విక్రాంత్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఎక్కడ వేచి ఉండాలో..!

వజ్రపుకొత్తూరు మండలం యూజీపురంలో 20 ఏళ్ల కిందట నిర్మించిన విశ్రాంతి భవనం శిథిలమైంది. ప్రయాణికులు ఎండలో వేచి ఉండటానికి అవస్థలు పడుతున్నారు. అమలపాడు కూడలి వద్ద, ఎస్‌జీపురం వద్ద విశ్రాంతి భవనాలు లేవు. ఈ విషయాన్ని ఎంపీడీవో రమేశ్‌నాయుడు వద్ద ప్రస్తావించగా విశ్రాంతి భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

పాత వంతెనలు.. వణికిస్తున్నాయి..

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని రహదారులపై పలు చోట్ల పురాతన వంతెనలే దర్శనమిస్తున్నాయి. ఇవి రాజుల కాలంలో నిర్మించినవి కావడంతో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. భారీ వాహనాలతోపాటు బస్సులు, లారీలు దాటేటప్పుడు ఊగుతూ ప్రయాణికులను వణికిస్తున్నాయి.

ఓ వైపు రెయిలింగు ఊడి..

❖ పలాస మండలంలో బెండి కూడలి వద్ద పాత జాతీయ రహదారిలో, మోదుగులపుట్టి సమీపంలోని గెడ్డపై ఉన్న పురాతన వంతెనలు దయనీయంగా మారాయి. వజ్రపుకొత్తూరు మండలంలో కాశీబుగ్గ నుంచి రిట్టపాడు వెళ్లే మార్గంలో గెడ్డపై పాత వంతెన ప్రమాదకరంగా ఉంది. ఇచ్ఛాపురం సమీపంలో పాత జాతీయ రహదారిలో బాహుదానదిపై పురాతన వంతెన గతేడాది వర్షాలకు కూలింది. దాన్ని తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యం కల్పించారు. మందస మండలంలో ఎక్కువ వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మందస-హరిపురం మధ్య రహదారిలో బాలిగెడ్డ, సునాముది గెడ్డలపై ఉన్నవి అధ్వానంగా ఉన్నాయి. వంతెనలపై ఇరువైపులా ఇనుప రాడ్లతో ఏర్పాటు చేసిన రెయిలింగు ఒక వైపు ఊడి పాడయ్యింది.

మందస మండలం బొందుకారి వద్ద ప్రమాద స్థితిలో వంతెన

❖ సోంపేట నుంచి మందస మీదుగా మెళియాపుట్టి రహదారిపై హంసారలి, బాలాజీపురం గ్రామాల సమీపంలో సునాముధి గెడ్డపై ఉన్న వంతెనలు శతాబ్దాల కిందట నిర్మించినవే. బాలాజీపురం వద్ద వంతెన పూర్తిగా పాడవడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు పలుమార్లు మరమ్మతులు చేపట్టినా ప్రమాదకరంగానే ఉంది. పాత జాతీయ రహదారి నుంచి దేవుపురం మీదుగా ఎంఎం రోడ్డు వరకున్న రహదారిపై దేవుపురం సమీపంలోని గెడ్డ ఏటా పొంగి ప్రవహించడంతో కల్వర్టు పాడైంది. చీపి, బుడంబొ రహదారిపై బొందుకారి వద్ద చీపి గెడ్డపై వంతెన ఒక వైపు గోడ విరిగిపడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. వైకాపా పాలనలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఈ వంతెన తొలగించి కొత్త వంతెన నిర్మిస్తామని హామీలిచ్చి మాటలకే పరిమితమయ్యారు.

ప్రతిపాదనలు పంపించాం..

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో రహదారులపై కొన్ని చోట్ల దశాబ్దాల కాలంలో నిర్మించిన వంతెనలే ఉన్నాయి. వాటి కాలపరిమితి పూర్తయి చాలా ఏళ్లు గడిచాయి. వాటి పునర్నిర్మాణం కోసం అంచనా విలువలతో కూడిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. నిధులు రాగానే పనులు చేపడతాం. – విక్రమ్, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల ఆర్‌అండ్‌బీ జేఈఈ.

పారిశుద్ధ్య కార్యక్రమాలు

కంచిలి, న్యూస్‌టుడే: కత్తివరం పంచాయతీలో శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యలపై ఈనెల 9న 'కత్తివరం.. పారిశుద్ధ్యం అస్తవ్యస్తం' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు, ఆరోగ్య సిబ్బంది స్పందించారు. ఈ మేరకు వీధుల్లో రోడ్లకు ఇరువైపులా చెత్త తొలగించడంతో పాటు దోమల నివారణ మందులు పిచికారీ చేయించారు. తాగునీటి వనరుల వద్ద బ్లీచింగ్ చల్లించారు.

స్పందనకు వందనం

నామినేటెడ్ పదవుల్లో జనసేనకు సముచిత స్థానం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ నియామక పదవుల్లో జనసేనకు సముచిత స్థానం కల్పించారని, అందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్, జనసేన పార్టీ ఇచ్ఛాపురం బాధ్యులు దాసరి రాజులకు ఆ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్ఛాపురం పట్టణం మీకే పేటలోని పార్టీ కార్యాలయంలో దాసరి రాజును వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉపాధ్యక్ష పదవిని దాసరి శేఖర్, సభ్యులుగా బద్దె రాజు, దుంగ హేమలతలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. పీఏసీఎస్ పాలక మండలిలో బాసి భారతి రెడ్డి, బొగిడియా భూదేవి, దొక్కరి మహాలక్ష్మిలకు సభ్యులుగా అవకాశం కల్పించారు.

దాసరి రాజును సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఇళ్ల సమీపంలో దహన సంస్కారాలు..!

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆఫ్‌షోర్ జలాశయం కారణంగా నిర్వాసితులైన నందిగాం మండలం చిన్న గురువూరు గ్రామస్థులకు పలాస మండలం రామకృష్ణాపురంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. కొంతమంది ఇళ్లు కట్టుకుని అక్కడ నివాసముంటున్నారు. వాళ్ల ఇళ్ల పక్కనే ఉన్న ఓ సేవా సంస్థ ఆధ్వర్యంలోని ఆశ్రమం నిర్వాహకుల నుంచి వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశ్రమంలో మరణించిన వాళ్లని తమ ఇళ్ల పక్కనే దహన పరుస్తున్నారని, ఆ పొగ పీల్చలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రదేశానికి కొంచెం దూరంలో కేటాయించిన శ్మశానాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. 'ఆశ్రమం వాళ్లని ఇక్కడ దహనపరుస్తున్నారేంటి అని అడిగితే తిరగపడుతున్నారు. శవాలు పూర్తిగా కాలకపోతే కుక్కలు శరీర భాగాలను ఇళ్ల వద్దకు తీసుకొచ్చి విడిచి పెడుతుండటంతో పిల్లలు భయపడుతున్నార'ని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మాకు ఎవరినీ ఇబ్బంది పెట్టాలని లేదు. గతంలో ఇక్కడి వాళ్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అధికారులొచ్చి ఆశ్రమం వెనుక ఉన్న 11 సెంట్ల భూమిని శ్మశానానికి వినియోగించుకోవచ్చని చెప్పారు. శనివారం కూడా ఓ వ్యక్తి మరణించగా తహసీల్దార్ అనుమతితోనే అంత్యక్రియలు చేశామ'ని సేవా సంస్థ నిర్వాహకుడు పేర్కొన్నారు. 'ఆ ప్రదేశంలో మృతదేహాలు దహనపర్చేందుకు శనివారం నా అనుమతి ఎవరూ తీసుకోలేదు. చుట్టు పక్కల ప్రజలందరి అంగీకారం ఉంటేనే ఆ స్థలాన్ని శ్మశానంగా వినియోగించుకోవచ్చని సేవా సంస్థ వాళ్లకి గతంలో చెప్పాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామ'ని పలాస తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి తెలిపారు.

నేడు అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవం

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దమురహరిపురం, చిన్నమురహరిపురం, హరిపురం గ్రామాల పరిధిలో నూతనంలో నిర్మించిన మరిడమ్మ, ఉజ్జుడమ్మ అమ్మవార్ల ఆలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పీఎంపురం సర్పంచి వసంతరావు, గ్రామ పెద్దల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనున్నట్లు కమిటీ తెలిపింది.

సిద్ధమైన మరిడమ్మ, ఉజ్జుడమ్మ అమ్మవార్ల ఆలయం

చెత్తశుద్ధి కనిపించడం లేదు..

గోవిందపురం పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. పూండి బస్టాండ్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద స్థానిక వ్యాపారులు చెత్తను రహదారుల పక్కన పారవేస్తున్నారు. వీటిని మూగ జీవులు పరిసరాల్లో జల్లుతున్నాయి. ఇక్కడ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శరత్‌చంద్ర వద్ద ప్రస్తావించగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై తీసుకుని పరిశుభ్రత చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

లక్కవరంలో వరుణయాగం

సోంపేట, న్యూస్‌టుడే: లక్కవరంలో శనివారం వరుణయాగంతోపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో లోకనాథీశ్వర ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు అర్చక ప్రతినిధుల ఆధ్వర్యంలో అర్చనలు, హోమాలు, అఖండ దీపారాధన, విరాటపర్వం పఠనంతోపాటు వరుణయాగం చేపట్టారు.

యాగం నిర్వహిస్తున్న అర్చకులు

వృద్ధుడికి గాయాలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజరు పంచాయతీ పరిధి ఆల్‌ఆంధ్ర రహదారి కూడలి వద్ద రహదారిపై ఉన్న కె.మోహనరావు అనే వృద్ధుడికి ద్విచక్ర వాహనం ఢీకొంది. శనివారం సాయంత్రం జరిగిన సంఘటనలో గాయపడిన మోహనరావును ముందు పాతపట్నం అనంతరం టెక్కలి అక్కడి నుంచి శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాదంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై ఏఎస్సై సింహాచలం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

హరిపురం.. సమస్యల నిలయం

న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మందస తరువాత మండలంలో రెండో పెద్ద గ్రామం హరిపురం. ఇక్కడ అపారిశుద్ధ్యం ప్రధాన సమస్యగా మారింది. వీధుల్లో కాలువల వ్యవస్థ సరిగా లేక మురుగు నీరు కదలడం లేదు. ప్రధాన వీధిలో కొన్ని కాలువలు పనికిరాని మొక్కలతో మూసుకుపోయాయి. కొన్ని వీధుల్లో కాలువలపై సిమెంటు పలకలు ధ్వంసం కావడంతో దుర్వాసన వ్యాపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన వీధిలో పనికిరాని మొక్కలతో మూసుకుపోయిన కాలువ

శుభ్రత కరవు

హరిపురం పంచాయతీ పరిధి 12 వార్డుల్లో 1,500 కుటుంబాలున్నాయి. 6వేలకు పైగా జనాభా ఉంది. ఎక్కువ శాతం వ్యాపారులు, ఉద్యోగులు, రైతులున్నారు. సామాజిక ఆసుపత్రికి వెళ్లే మార్గంలో రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. వర్షాలు పడుతుండటంతో కుళ్లిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. అల్లుళ్ల కాలనీకి వెళ్లే దారిలో కాలువపై సిమెంటు పలకలు విరిగిపోయాయి. వీధుల్లో తాగునీటి కుళాయిల వద్ద శుభ్రత పనులు చేపట్టకపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి.

చెత్త పేరుకుపోతోంది..

కొందరు దుకాణదారులు గ్రామ శివారులో రహదారి పక్కన చెత్త పడేస్తున్నారు. వాటిలో చేపలు, మాంసం వ్యర్థాలు కలిసి ఉండడంతో కుక్కలు చేరి ఆ ప్రదేశాన్ని అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. పెద్ద గ్రామంగా గుర్తించి అదనంగా నిధులు మంజూరు చేయాలి.
– జె.పురుషోత్తం, సర్పంచి

దండోరా వేయిస్తాం..

వీధులు, గ్రామ శివారులో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటాం. పనికిరాని మొక్కలు తొలగించి కాలువలు శుభ్రం చేయిస్తాం. పారిశుద్ధ్యం అమలులో ప్రజా భాగస్వామ్యానికి గ్రామంలో దండోరా వేయిస్తాం.
– ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, హరిపురం

కాలానుగుణ వ్యాధులపై అవగాహన

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం చిన్నకర్రివానిపాలెంలో వర్షాకాలం కావడంతో కాలానుగుణ వ్యాధులు రాకుండా కార్యదర్శి జి.చిన్నారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శనివారం వీధుల్లోని చెత్త, మురుగును సిబ్బందితో తొలగించారు. అనంతరం కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించారు.

జాగిలాలతో తనిఖీ.. మందస, న్యూస్‌టుడే: మందస మూడు రోడ్ల కూడలిలోని దుకాణాల్లో శనివారం పోలీసులు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల అక్రమ నిల్వలపై నిఘా పెంచిన నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

పిల్ల కాలువలకు మహర్దశ

వజ్రపుకొత్తూరు మండలంలోని బెండిగెడ్డలోకి నీరు చేరే పిల్ల కాలువలు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఏటా అధిక వర్షాల సమయంలో పిల్ల కాలువల మీదుగా వరద నీరు వ్యవసాయ పొలాల్లోకి ప్రవహించి ముంపునకు గురయ్యేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలువలపై దృష్టి సారించింది. బెండిగెడ్డలోకి ప్రవహించే పిల్ల కాలువల్లో పూడికతీత పనులు ఊపందుకున్నాయి. ఆదివారం బెండిగేటు వద్ద వీటి పనులు ముమ్మరంగా చేపట్టారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

శ్రద్ధాంజలి



మంచితనం, మంచి వ్యక్తిత్వం కలిగి, సమాజంలో మంచి గౌరవ ప్రతిష్టలు సంపాదించి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైననూ మీ మధురస్మృతులు మరువలేకున్నాం. దేవుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ తోట మోహనరావు గారు
శ్రీశ్రీశ్రీ కనకదుర్గా తాపీమేస్త్రీల సంఘం అధ్యక్షులు
శ్రీశయన కులసంఘం గౌరవాధ్యక్షులు
రేకులకోలనీ, సోంపేట
మరణం : 01-07-2025

భార్య : తోట జానకమ్మ

కుమారులు	కోడళ్లు
తోట తేజేశ్వరరావు	సరస్వతి
తోట ఢిల్లేశ్వరరావు	మేనక
తోట ధర్మరాజు	సంధ్య

కుమార్తెలు	అల్లుళ్లు
డొంకాన వెంకటలక్ష్మి	కోదండరావు
మండల లక్ష్మి	సోమేశ్వరరావు
ముంగి ధనలక్ష్మి	శ్రీనివాస్
బవిరెడ్డి జయలక్ష్మి	కృపాసాగర్
నగరపు గజలక్ష్మి	విజయ్‌కుమార్

మనుమలు, మనుమరాళ్లు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : తేది 13-7-2025 ఆదివారం మ. 12 గం॥ల నుండి సోంపేట రేకులకోలనీలో మా స్వగృహం నందు జరుగును. సెల్ : 9949230633

(c) eenadu

టెక్కలి
• టెక్కలి • నరసన్నపేట • పాతపట్నం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం పెద్దతామరాపల్లి రక్షిత మంచినీటి పథకం మోటారు మరమ్మతులకు గురైంది. 4 రోజుల నుంచి తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. - గ్రామస్థులు, పెద్దతామరాపల్లి

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి మోటారు బాగుచేయిస్తాం. తాగునీటి ఇబ్బందులు తీరుస్తాం. - కురేష్ బెహరా, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, నందిగాం - న్యూస్‌టుడే, నందిగాం

శ్రీముఖలింగేశ్వరుని సేవలో మారిటైమ్ బోర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరుని ఆలయాన్ని మారిటైమ్ బోర్డ్, పోర్ట్స్ తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ టి.ఎన్.వెంకటేశ్ శనివారం సందర్శించారు. దేవాదాయశాఖ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. పేరు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు జె.రామారావు, ఆర్ఐ కిరణ్ పాల్గొన్నారు.

టి.ఎన్.వెంకటేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దారు జె.రామారావు

ప్రభుత్వ పరిశీలనలో తొలగించిన పింఛన్లు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో లేనిపోని కారణాలతో తొలగించిన సుమారు 3.5 లక్షల పింఛన్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పలువురు వృద్ధులు, మహిళలు గత ప్రభుత్వం తొలగించిన పింఛన్ల గురించి మంత్రి వద్ద ఏకరువు పెట్టారు. టెక్కలికి చెందిన ఎమ్మెల్సీ పీవీ వీరి వెంట రావడం చర్చనీయాంశంగా మారింది. అనంతరం అచ్చెన్న పలాస, టెక్కలి ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణమూర్తిలతో సమావేశం నిర్వహించారు. పేదల గృహ నిర్మాణాలకు అవసరమైన స్థలాల కోసం ప్రభుత్వ భూముల గుర్తించాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన స్థలాల్లో ఎంతమంది ఇళ్ల నిర్మాణం సమగ్రంగా గుర్తించాలని సూచించారు. టెక్కలి, శ్రీకాకుళం (మహిళ) డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ జి.గోవిందమ్మ, కె.సూర్యప్రకాశరావు మంత్రిని కలిశారు.

నిమ్మాడలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో ఆర్డీవో కృష్ణమూర్తి

సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం అందజేత

పాతపట్నం, కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలం పొన్నుటూరు గ్రామానికి చెందిన బెహర శివ కడుపు నొప్పితో బాధపడుతున్నారు. ఇటీవల శస్త్రచికిత్స చేశారు. పేద కుటుంబం కావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని సంప్రదించగా.. రూ.59,995 నిధులు మంజూరయ్యాయి. శనివారం పాతపట్నం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. నాయకులు తూలుగు తిరుపతిరావు, పైల బాబ్జి, సైలాడ సతీష్ పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, కూటమి నాయకులు

ఎంతో కీలకం.. అయినా నిర్లక్ష్యం

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాలు

– న్యూస్‌టుడే, జలుమూరు, నరసన్నపేట, సారవకోట, పోలాకి, నరసన్నపేట గ్రామీణం

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సర్వసభ్య సమావేశాలు ఎంతగానో ఉపయోగ పడతాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టింపులేనితనం వెరసి గ్రామ, మండల స్థాయిలో ఇవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. వచ్చామా.. వెళ్లామా అన్నట్లుగా సభ్యులు వ్యవహరిస్తుండగా.. అధికారులు అసలు హాజరు కావడం లేదు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

★ నరసన్నపేటకు రోజుకు 8 లక్షల లీటర్ల తాగునీరందించే పంపుసెట్ దేవాది వద్ద ఉంది. దీనికి మూడు విద్యుత్తు మీటర్లు అమర్చారు. రూ.20 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలతో తమ పంచాయతీకి సంబంధం లేదని దేవాది సర్పంచి మంతిన రాము సభ దృష్టికి ఎన్నిసార్లు తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయింది.

★ జమ్ము పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీ నిర్మించారు. సుమారు 900 కుటుంబాలు ఇక్కడ ఉంటున్నాయి. శ్మశాన వాటిక లేక చివరి మజిలీకి అవస్థలు తప్పడం లేదు.

★ పోలాకి మండల కేంద్రంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం లేదు. గ్రామానికి బస్సులు రావడం లేదని సభ్యులు ప్రస్తావించిన ప్పటికీ పట్టించుకునే వారే లేకుండా పోయారు.

★ సారవకోటలో గతంలో రూ.కోటి నిధులతో కాలువల నిర్మాణం చేపట్టారు. మురుగును అంబేడ్కర్ కాలనీలోని మంచినీటి చెరువులోకి మళ్లిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నగిరికటకం ప్రధాన వీధిలో నిలిచిన మురుగు

★ జలుమూరు మండలం నగిరికటకం ప్రధాన వీధిలో మురుగు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. నేటికీ పనులు ప్రారంభం కాలేదు. కత్తిరివానిపేట ఎస్సీ కాలనీలో కాలువల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరైనా.. ఇక్కడా అదే పరిస్థితి నెలకొంది.

నరసన్నపేట నియోజకవర్గం వివరాలు

మండలం	పంచాయతీలు	గ్రామాలు	జనాభా
జలుమూరు	40	102	59,599
నరసన్నపేట	34	58	70,000
సారవకోట	35	121	60,400
పోలాకి	31	65	65,622

చర్యలు తీసుకుంటున్నాం

సర్వసభ్య సమావేశంలో సభ్యులు చర్చిస్తున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. నిధులు వినియోగంపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం. సమావేశాలకు హాజరు కాని అధికారుల వివరాలను జిల్లా స్థాయి అధికారులకు నివేదిస్తున్నాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

– కె.అప్పలనాయుడు, వెంకటేశ్వరప్రసాద్, మోహన్‌కుమార్, జి.వి.రవికుమార్, ఎంపీడీవోలు, నరసన్నపేట నియోజకవర్గం

దుడ్డు ప్రభాకర్‌ను విడుదల చేయాలి

టెక్కలి, న్యూస్‌టుడే: కేఎన్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్‌ను వెంటనే విడుదల చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి శ్రేణులు డిమాండు చేశాయి. టెక్కలిలోని గొడగలవీధిలో సంఘ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకరరావు ఆధ్వర్యంలో సభ్యులు నిరసన తెలిపారు. ఈనెల 19న ఒంగోలులో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య, డీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కోత ధర్మారావు, లక్కోజు కేశవరావు, రాము, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కేఎన్‌పీఎస్ శ్రేణులు

వివాదాస్పద వ్యాఖ్యలు తగదు

హిరమండలం: మాజీ మంత్రి పేర్ని నాని వైకాపా కార్యకర్తల సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదని జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, తెదేపా మండలాధ్యక్షుడు డి.ఢిల్లేశ్వరరావు అన్నారు. శనివారం హిరమండలంలో వారు మాట్లాడారు. అనంతరం సుభలయ ఆర్ ఆర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు.

నిర్మించారు.. నిర్లక్ష్యం చూపారు

పశువుల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. ఒక్కో దానికి రూ.30 వేలు ఉపాధి హామీ నిధులు కేటాయించారు. పోలాకి మండలంలో 17 గ్రామాల్లో తొట్టెలు నిర్మించారు. రెండు నెలలు అవుతున్నా.. ఇంతవరకు నీరు పెట్టలేదు. గొల్లలవలసలో పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. ఈ విషయమై ఏపీవో రమణ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

విద్యుత్తు స్తంభం తొలగించరూ

కొత్తూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో సీసీ రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. రాకపోకలు ఇబ్బంది పడుతున్నామని, వర్షం కురిస్తే ప్రమాదాలు జరిగే అవకాశముందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధింత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ సమస్యను ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా.. సిబ్బందికి తెలియజేసి, స్తంభాన్ని తొలగిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

పనిచేయదు.. యంత్రాంగానికి పట్టదు

నందిగాం మండలం బోరుభద్ర పంచాయతీ కామధేనువు గ్రామంలో హరిదాసుపురానికి వెళ్లే రహదారి పక్కన చేతి పంపు పనిచేయడం లేదు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. ఆరు నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని పలువురు వాపోతున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. బోరు బాగుచేసి ఇబ్బందులు తీరుస్తామని కార్యదర్శి మీనమ్మ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

దుర్వాసన, దోమల బెడద

సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల వీధిలో కాలువలు అధ్వానంగా మారడంతో మురుగునీరు నిల్వతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. దోమల బెడదతో పలువురు జ్వరాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు బాగు చేయించాలని కోరుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఈవోపీఆర్డీ ప్రభాకరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

పడకేసిన పారిశుద్ధ్యం..!

కోటబొమ్మాళిలోని స్టేట్ బ్యాంకు వెనక వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మురుగు కాలువల్లో పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో పాటు వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పాముల బెడదతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా అవస్థలు పెరుగుతున్నాయని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని డిప్యూటీ ఎంపీడీవో ఆనందరావు తెలిపారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

హస్తలాఘవంలో దిట్ట పట్టాభిరామ్

నరసన్నపేట, న్యూస్‌టుడే: మాయాజాలంతో ప్రజలను కట్టిపడేసిన పట్టాభిరామ్ హస్తలాఘవంలో దిట్ట అని రాష్ట్ర కళింగ సంక్షేమ కార్పొరేషన్ అధ్యక్షుడు రోణంకి కృష్ణంనాయుడు అన్నారు. నరసన్నపేటలోని ఓ ప్రైవేటు పాఠశాల ఆవరణలో జిల్లా మెజిషియన్ల సంఘం ఆధ్వర్యంలో ఆయన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా కృష్ణంనాయుడు మాట్లాడుతూ.. పట్టాభిరామ్ ప్రపంచంలోనే గొప్ప కళాకారుడని కొనియాడారు. శ్రీనివాస పండిట్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంపత్ నాగేశ్వరరావు, మెట్ట కరుణాకర్, ఉమామహేష్, కమలాకర్, పీఎస్ ప్రకాశ్, రామచంద్రరావు పాల్గొన్నారు.

పట్టాభిరామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా మెజిషియన్లు

34 టన్నుల బియ్యం స్వాధీనం

పాచిపెంట, కొత్తూరు, న్యూస్‌టుడే: ఒడిశాకు అక్రమంగా లారీలో తరలిస్తున్న 34,800 కిలోల పీడీఎస్ బియ్యాన్ని పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. దీని విలువ రూ.15,83,499 ఉంటుందని అంచనా వేశారు. విజిలెన్స్ సీఐ సింహాచలం, ఎస్సై రామారావు, పాచిపెంట రెవెన్యూ అధికారుల వివరాల మేరకు.. కొత్తూరు మండలం కుడుమలో ఉన్న రైస్‌మిల్లు యజమాని గోవిందరావు తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యం ఒడిశాలోని నవరంగ్‌పూర్‌లో విక్రయానికి తరలిస్తున్నట్లు ముందుగా సమాచారం వచ్చింది. దీనిలో భాగంగా వాహన తనిఖీలు చేపట్టి సరకు పట్టుకున్నాం. మిల్లు యజమాని గోవిందరావు, లారీ డ్రైవర్ ఎం.వెంకటేశ్‌పై కేసులు నమోదు చేశాం. బియ్యం సీఎస్‌డీటీ హేమలతకు అప్పగించామని అధికారులు చెప్పారు. ఈ మేరకు సదరు బియ్యం మిల్లులో విజిలెన్స్ సీఐ సింహాచలం, ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సీఎస్ డీటీ భీమారావు ఉన్నారు.

మోదీ పాలనలో సుపరిపాలన

పాతపట్నం, కొత్తూరు, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీతో సుపరిపాలన సాధ్యమని, 11 ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. పాతపట్నం మండలం సీతారంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం కొత్తూరు మండలంలోని మెట్టూరు, ఆకులతంపర, మెట్టూరు, కొత్తూరు గ్రామాల్లో తేజేశ్వరరావు పర్యటించారు. ఇటీవల మృతి చెందిన చక్రపాణి, రామారావు కుటుంబాలను పరామర్శించారు. భాజపా మండలాధ్యక్షుడు భాస్కరరావు, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి కిల్లి కుమారస్వామి ఉన్నారు.

సీతారాంపల్లిలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు తేజేశ్వరరావు, పార్టీ శ్రేణులు

ప్రజల కోసం నిరంతరం పనిచేస్తాం

నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. తమ్మయ్యపేట, లచ్చుమన్నపేట ప్రాంతాల్లో శనివారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం పారశెల్లిలో ప్రచారం నిర్వహించారు. ★ తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ అన్నారు. కొత్తూరు మండలంలోని వీరనారాయణపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కుద్దిగాం సర్పంచి నెల్లి అచ్యుతరావు, గండికోట త్రినాథరావు, కొప్పల రామకృష్ణ ఉన్నారు. ★ ఎల్ఎన్‌పేట మండలం ధనుకువాడ గ్రామంలో తెదేపా నాయకులు అంపిలి పోలినాయుడు, సర్పంచి చిన్నాల దాలెప్పలనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి తంగి అప్పన్న, రవి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

తమ్మయ్యపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

వీరనారాయణపురంలో కరపత్రాలు అందిసున్న కలమట వెంకట రమణ

చురుగ్గా వంతెన నిర్మాణ పనులు

తురకపేట- దబ్బపాడు గ్రామాల మధ్య కడపలగెడ్డ వంతెన పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రూ.75 లక్షల నిధులతో ర.భ.శాఖ నిర్మాణం చేపడుతోంది. మూడు దశాబ్దాల సమస్య ఎట్టకేలకు తీరుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వారధి పూర్తయితే ఎల్ఎన్‌పేట మండలంలోని 15 గ్రామాలతో పాటు జలుమూరు, సరుబుజ్జిలి మండల ప్రజలు రాకపోకలకు వీలు కలుగుతుంది. ఈనెలాఖరులోగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జేఈ గోపాలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

సంక్షిప్త సమాచారం

నేడు మంత్రి పర్యటన

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం నారాయణవలసలో పర్యటిస్తారని నిమ్మాడలోని మంత్రి కార్యాలయ వర్గాలు శనివారం తెలిపాయి. సాయంత్రం 3:30 గంటల నుంచి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తారని చెప్పాయి.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆల్ఆంధ్ర రహదారి కూడలి వద్ద కె.మోహనరావు అనే వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొంది. శనివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో గాయపడిన బాధితుడిని పాతపట్నం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి టెక్కలి తరలించారు. మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళంలోని ఆసుపత్రిలో చేర్చారు. ఏఎస్ఐ సింహాచలం కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని యువకునికి..

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో టెక్కలి మండలానికి చెందిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వీఆర్కేపురం వాసి అయిన బలగ సంతోష్‌కుమార్ స్నేహితుడు మెట్ట దుర్గాప్రసాద్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై విశాఖ బయలుదేరారు. పూసపాటిరేగ మండలంలోని కొప్పెర్ల వద్దకు వచ్చేసరికి వాహన టైరు పంక్చరు కావడంతో దుర్గాప్రసాద్‌ను అక్కడే ఉంచి సంతోష్ టైరును పట్టుకుని దుకాణం వద్దకు వెళ్లాడు. అదే మార్గంలో వస్తున్న ఓ బైకు అదుపుతప్పి దుర్గాప్రసాద్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని ఆఫ్‌షోర్ నిర్వాసితుల సమస్యలను శనివారం జనసేన నాయకులు తెలుసుకున్నారు. సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్, నియోజకవర్గ నాయకులు కొరికాన భవాని ఆదేశాల మేరకు జ్యోతిర్మయి, చంద్రమోహన్ గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దుక్క బాలరాజు, అంకడాల వేణుగోపాలరావు, టి.ప్రసాద్, సర్పంచి ఈశ్వరరావు, డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వంశధార ఈఈగా రవీంద్ర

హిరమండలం, న్యూస్‌టుడే: వంశధార కట్టడాల విభాగం ఈఈగా బి.రవీంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పార్వతీపురం నుంచి బదిలీపై వచ్చారు. సిబ్బంది స్వాగతం పలికారు.

అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలి

హిరమండలం, న్యూస్‌టుడే: ప్రజలు అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలని వైద్యాధికారి ఫరూర్ అన్నారు. శనివారం వైద్య సిబ్బంది కిట్టాలపాడు, ఇప్పగూడ గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ ఎ.వినీత పాల్గొన్నారు.

వైకాపా మహిళా అధ్యక్షురాలిగా నియామకం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మండల వైకాపా మహిళా అధ్యక్షురాలిగా పట్టుపురానికి చెందిన మెట్ట ఈశ్వరమ్మ నియమితులైనట్లు పార్టీ మండలాధ్యక్షుడు సంపతిరావు రాజు తెలిపారు. ఈమేరకు తనను నియమించిన పార్టీ అధిష్ఠానానికి ఈశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

మూగజీవి ఉసురు తీసిన నియంత్రిక

నందిగాం, న్యూస్‌టుడే: నౌగాం గ్రామం కొత్తవీధిలో పల్లి ముఖలింగానికి చెందిన ఆవు విద్యుదాఘాతంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధిత పాడిరైతుకు చెందిన పశువులశాలకు సమీపంలో విద్యుత్తు నియంత్రిక ఉంది. ఎటువంటి రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని, గతంలోనూ గ్రామస్థులు తెలిపారు. అధికారులు నుంచి ఎటువంటి స్పందన లేకపోయింది. రాత్రి వేళ నియంత్రికను మూగజీవి తాకడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ జేఈ నేతాజీ పేర్కొన్నారు.

మృతి చెందిన ఆవు

కనిపెడతాయి.. పని పడతాయి

టెక్కలి అంబేడ్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

★ టెక్కలి పట్టణంలోని రోటరీనగర్-1లో ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో కొన్ని నెలల కిందట చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు 12 తులాల బంగారంతో పాటు నగదు ఎత్తుకెళ్లారు. సమీపంలోని ఓ చర్చి, ఓ హోటల్ వెనక భాగంలో అమర్చిన సీసీ కెమెరాల ద్వారా నిందితుల ఆచూకీ చిక్కడంతో పోలీసులు త్వరితగతిన వారిని పట్టుకుని బంగారం, నగదు రికవరీ చేశారు.

★ టెక్కలిలో ఇటీవల ద్విచక్రవాహన దొంగల్ని పోలీసులు పట్టుకున్నారు. తొలుసూరుపల్లి రోడ్డులో ఉన్న నిఘా నేత్రాల్లో నిందితుల ఆచూకీ లభ్యం కావడంతో దర్యాప్తు ముమ్మరం చేసి ఏడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

★ టెక్కలిలో పట్టపగలే ఓ బంగారు దుకాణంలో ఓ యువకుడు చోరీకి పాల్పడ్డాడు. ఆభరణాలు చూపించమని అడిగి.. మూడు గొలుసులతో కారులో పరారయ్యాడు. ఈకేసులో సీసీ కెమెరాల ఆధారంగా ఇద్దరి నిందితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నేరాల నియంత్రణలో కీలకపాత్ర

శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ప్రజల కళ్లుగప్పి చోరీలు, నేరాలకు పాల్పడుతున్న దుండగులు నిఘానేత్రాలకు చిక్కుతున్నారు. రహదారి ప్రమాదాల దర్యాప్తులోనూ పోలీసులకు ఇవి సహకారిగా నిలుస్తున్నాయి. టెక్కలి పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు, ప్రార్థనా మందిరాల్లో ఇప్పటికే 60కి పైగా ఏర్పాటుచేశారు. ఇవికాక దుకాణాలు, హోటళ్లు, షాపింగ్‌మాల్స్ వెలుపల యజమానులు సొంతంగా పెట్టుకుంటున్నారు. నందిగాం మండలంలో 25, సంతబొమ్మాళిలో 141, కోటబొమ్మాళిలో అత్యధికంగా 300 వరకు ఉన్నాయి. దుండగులు డీవీఆర్‌లు ఎత్తుకెళ్లకుండా అందనంత ఎత్తులో అమర్చి ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు.

నిఘా వ్యవస్థ పటిష్ఠం

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నాం. ఉన్నవి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపడుతూ మరికొన్ని చోట్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. నేరాల నియంత్రణకు ప్రజలు సహకారం అందించాలి.

– విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, టెక్కలి అర్బన్, రూరల్ సీఐలు

పోలీసు సర్కిల్ పేరు : టెక్కలి పరిధిలోని పోలీస్‌స్టేషన్లు : 5 ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు: 500కు పైగా

ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్దాం

టెక్కలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిద్దామని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, నర్తు రామారావు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ పాల్గొన్నారు.

ప్రచార పత్రికను ఆవిష్కరిస్తున్న వైకాపా నేతలు

న్యాయవాది మృతికి సంతాపం

టెక్కలి, న్యూస్‌టుడే: సీనియర్ న్యాయవాది ఖజానా వెంకటరావు(75) శనివారం మృతి చెందారు. న్యాయవాదిగా ఆయన విశేష సేవలందించారని టెక్కలి పట్టణ వాసులు పేర్కొన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

(c) eenadu

శ్రీకాకుళం
●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

వైభవంగా పల్లకీ సేవ

ఆమదాలవలస మండలం వేణమ్మపేటలో సత్యసాయి భక్తులు శనివారం బాబాకు సుప్రభాత సేవ మంగళా నిర్వహించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బాబా చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తి గీతాలతో భజనలు చేశారు. కార్యక్రమంలో సేవాసమితి కన్వీనర్ సూర్యారావుతో పాటు భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: చింతాడ వారాంతపు సంతలో కనీస సౌకర్యాలు లేవు. - స్థానికులు సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, ఇన్‌ఛార్జి పుర కమిషనర్ ఆమదాలవలస

? వెంగళరావునగర్, రైల్వేరోడ్డు వీధిలోని మురుగు కాలువలో పూడిక నిండి పేరుకుపోయింది. - స్థానికులు
● కాలువల్లో పూడిక తొలగించే ఏర్పాటు చేస్తాం.
- జాన్సన్, ఇన్‌ఛార్జి పుర కమిషనర్, ఆమదాలవలస
- న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

రణస్థలం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం రాత్రి రణస్థలం మండలం కోష్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు లంక శ్యామ్, కార్యదర్శి కరుకోళ్ల, పిసిని జగన్నాథం, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధుడికి కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కలిశెట్టి

మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో నగర పరిధిలోని ప్రభుత్వ రాయితీతో అందిస్తున్న బోటు యంత్రాలను, ఉపకరణాలను మత్స్యకారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం నిరుపేద ప్రజలందరికీ పెన్షన్లు పెంచారన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలు చేరువ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు మత్స్యకారుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.రమణయ్య, తెదేపా నాయకులు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు. ● సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికారం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం 11, 12, 13, 14 వార్డులను ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు.

మత్స్యకారులకు ఉపకరణాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

పల్లెకు రాని వెలుగు

బస్సుల్లేక గ్రామీణ ప్రజల అవస్థలు ● ఆటోల్లో వేలాడుతూ రాకపోకలు

న్యూస్‌టుడే, లావేరు

ప్రజారవాణా వ్యవస్థ నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఆర్టీసీ సేవలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో కూడా బస్సులను నడపకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు పూర్తి స్థాయిలో రూటాలను ఉన్నప్పటికీ బస్సులను వెళ్లకపోవడంతో అవస్థలు చెందుతున్నారు. ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా జాతీయ రహదారి వరకు ఆటోల్లో వేచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో 124 గ్రామ పంచాయతీలు, 2.60 లక్షల మంది జనాభా ఉన్నారు. జాతీయ రహదారి 35 కి.మీ పొడవున ఉంది. ప్రస్తుతం నాలుగు మండలాల పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలకు ఎక్కడ ఆర్టీసీ సౌకర్యం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిందే. ఒక్కొక్క ఆటోలో 15 నుంచి 20 మంది ఎక్కించుకుని ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థులు జిల్లా కేంద్రంలోని ఉన్న కళాశాలలు, పాఠశాలలు, వివిధ పనులపై ఆటోల్లోనే రాకపోకలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు.

● లావేరు మండలంలో జాతీయ రహదారి బుడుమూరు కూడలి నుంచి లక్ష్మీపురం, రణస్థలం మండలంలోని పలు గ్రామాలకు రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ ఆటోల్లో రాకపోకలు సాగిస్తున్నారు. అదపాక కూడలి నుంచి గుర్రాలపాలెం, పాతకుంకాం, జి.సిగడాం, పొందూరు మండలాలు, అల్లినగరం కూడలి నుంచి పెద్దరావుపల్లి, మురపాక, లోపెంట, కుప్పిలి తదితర ప్రాంతాలకు గతంలో ఆర్టీసీ బస్సులు నడిచేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఎచ్చెర్ల మండలంలోని ఎచ్చెర్ల కూడలి నుంచి ఎస్ఎంపురం, కొంగరాం, ధర్మవరం, బుడగట్లపాలెం, కుప్పిలి మత్స్యకార గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడుతున్నారు.

లావేరు: ఆటోలో వేలాడుతూ వెళ్తున్న ప్రయాణికులు

రణస్థలం కూడలిలో బస్సులు లేక ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రజలు

ప్రతిపాదనలు పంపించాం...

జాతీయ రహదారి రణస్థలం కూడలి నుంచి లావేరు, జి.సిగడాం, పొందూరు మండలాలను కలుపుతూ రాజాం వరకు ఆర్టీసీ బస్సులను నడిపేందుకు ప్రతిపాదనలు పంపించాం. మరికొన్ని మార్గాల్లో బస్సుల అవసరం ఉందని గుర్తించాం. జిల్లాకు కొత్తగా ఎలక్ట్రికల్ బస్సులు వస్తే అవసరం మేరకు నడిపేందుకు చర్యలు తీసుకుంటాం. - హెచ్.అమరసింహుడు, డీఎం, ఆర్టీసీ డిపో-1, శ్రీకాకుళం

తారల ఆనందం

● కిన్నెర: ఓ భామా.. అయ్యో రామా. ● కిరణ్: జురాసిక్ వరల్డ్ రీబర్త్ ● కీర్తన: 3బీహెచ్‌కే ● మారుతి: ది 100 ● సూర్యమహల్: కన్నప్ప ● ఎస్వీసీ (రామలక్ష్మణ): కుబేర ● సన్‌మార్క్: తమ్ముడు ● సరస్వతి: సూపర్‌మ్యాన్ - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

డాక్యుమెంట్లు పోయినవి

[illegible] వయస్సు:74 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం: ఇం.నెం. 1-4-5/6, బలగ నగర్, శ్రీకాకుళం కార్పొరేషన్ & జిల్లా, ఆంధ్ర- 532 001. [illegible]

ఇట్లు ధర్మాన లక్ష్మీనారాయణ
ఇంటి నెం. 1-4-5/6, బలగ నగర్, శ్రీకాకుళం, సెల్: 9440806604

డాక్యుమెంట్లు పోయినవి

నేను, లక్ష్మీశిరీషా ధర్మాన, [illegible] వయస్సు: 43 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం: 12/3/10, మహదూరక్ కాలనీ, [illegible] శ్రీకాకుళం [illegible]

ఇట్లు ధర్మాన లక్ష్మి శిరీషా
12/3/10, మహదూరక్ కాలనీ, [illegible] శ్రీకాకుళం, సెల్: 9951[illegible]

దోమల నివారణ మందు పిచికారీ

శ్రీకాకుళం నగరంలోని ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఈ నెల 10న 'ఈనాడు'లో 'ఖాళీ స్థలాలు.. మురుగు నిలయాలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దానిపై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం సిబ్బంది నగరంలోని పలు చోట్ల ఖాళీ స్థలాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

స్పందనకు వందనం

వీధి దీపాలకు మరమ్మతులు

శ్రీకాకుళం నగరంలోని వన్ వే ట్రాఫిక్ రహదారిలో పలు చోట్ల కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీనిపై ఈ నెల 11న 'ఈనాడు'లో 'వెలగని వీధి దీపాలు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దానిపై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు స్పందించారు. ఆయన ఆదేశం మేరకు విద్యుత్తు విభాగం సిబ్బంది దీపాలకు మరమ్మతులు చేపట్టారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తవలస గ్రామ సమీపంలోని నాగావళి నది నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ శనివారం కొర్లకోట గ్రామ మలుపు వద్ద బోల్తాపడింది. అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కకు వాలింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నిరుపయోగంగా సంపద కేంద్రం

రణస్థలం మండలం మహంతిపాలెంలో చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంది. గ్రామానికి దూరంగా కొండపై కేంద్రాన్ని నిర్మించడంతో చెత్తను తీసుకురావడం లేదు. దీంతో గ్రామంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. షెడ్లు నిరుపయోగంగానే ఉన్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, రణస్థలం

సీసీ రహదారి నిర్మించరూ

జి.సిగడాం మండలం నాగులవలస గ్రామంలో సీసీ రహదారి నిర్మించాలని కోరుతున్నారు. వర్షాకాలంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంటున్నారు. సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా సీసీ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. - న్యూస్‌టుడే, జి.సిగడాం

సాగునీటికి దారి చూపండి

ఆమదాలవలస కృష్ణాపురం నుంచి వయోడెక్ట్ వరకూ వెళ్లే వంశధార కుడికాలువలో పేరుకుపోయిన పనికిరాని మొక్కలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ సీజన్‌కు ఇంకా నీరు విడుదల చేసే దిగువ ప్రాంతాలతో పాటు వయోడెక్ట్ వరకూ వెళ్లేందుకు కష్టతరం అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి మొక్కలు తొలగించేలా చర్యలు చేపడతామని ఏఈ సునీల్‌కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వెళ్లేదెలా.. ఉండేదెలా..?

శ్రీకాకుళం గ్రామీణ మండలం సానివాడలోని జగనన్న కాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. సరైన రోడ్డు సదుపాయం లేక ఇల్లు నిర్మించుకునేందుకు చాలా మంది లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. వర్షాలు కురిసినప్పుడు దారంతా బురదమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వి. రాజు మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపించాలమని, నిధులు మంజూరైన వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

మద్యం దుకాణాల వద్ద ధరల పట్టిక తప్పనిసరి

లావేరు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల వద్ద వివరాలు తెలిసేలా ధరలు పట్టికలు తప్పనిసరిగా ఉండాలని జేఆర్ పురం సర్కిల్ ఎక్సైజ్ సీఐ అనురాధ దేవి అన్నారు. శనివారం లావేరు మండలంలోని బుడుమూరు సంత కూడలి, మురపాకలో ఉన్న మద్యం దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఎంఆర్‌పీ ధరలకు మద్యం విక్రయించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల ఆవరణను పరిశుభ్రం ఉంచాలన్నారు.

బుడుమూరు సంతకూడలిలో మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ అనురాధ

అచ్చెన్నకు కృతజ్ఞతలు

లావేరు, న్యూస్‌టుడే: తెదేపా మండలాధ్యక్షుడిగా ఎన్నికైన ముప్పిడి సురేష్ శనివారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, ఎచ్చెర్ల మాజీ ఏఎంసీ ఛైర్మన్ తోటయ్యదొర, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అచ్చెన్నను సత్కరిస్తున్న సురేష్

జనసేన నాయకుల పరామర్శ

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్క సాయిబాబునాయుడిని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వక్సేన్, నాయకులు శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. భాజపా మండలాధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, వజ్జిపర్తి రఘురాం, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపతి అర్జునరావు, నాయకులు సాయిబాబును కలిశారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా నియామకం

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని అన్నంపేటకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు మజ్జి శ్రీరాములు నాయుడిని ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతగిరిపేటకు చెందిన కొండగొర్రి భారతి, చిన్నలంకాంకు చెందిన గుండ రమేష్, అప్పలపేటకు చెందిన దేవాడ ప్రభలను సభ్యులుగా నియమించారన్నారు.

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం తగదు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గొండు శంకర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మూకళ్ల శ్రీనివాసరావు మాట్లాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు పనిగట్టుకుని ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత సొమ్ముతో అనేక సేవా కార్యక్రమాలు, రెండేళ్ల పాటు అన్న క్యాంటీన్ నిర్వహించిన విషయం అందిరికీ తెలుసన్నారు. ఏడాది పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా నిర్వహించారన్నారు.

ముద్దాడలో వైద్య శిబిరం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ముద్దాడ గ్రామంలో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డెంగీ, విషజ్వరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బెండు రామారావు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా నాబార్డు ఆవిర్భావ దినోత్సవం

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దపేట ఆర్ట్స్‌సంస్థలో శనివారం నాబార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ డైరెక్టరు నూక సన్యాసిరావు నాబార్డు అందించిన సేవలను కొనియడారు. ఎఫ్‌పీవో కో-ఆర్డినేటర్ అనూప్, మన్యం సహజ సీఈవో శంకర్ పాల్గొన్నారు.

పూడిక తీత పనులు

గార (వత్సవలస), న్యూస్‌టుడే: వంశధార కుడికాలువ శివారు ఆయకట్టు వత్సవలస వద్ద శనివారం కాలువ పనులు ప్రారంభించారు. పూడిక తొలగిస్తే ఆయా ప్రాంతాల్లోని మూడు ప్రధాన చెరువులు నీటితో నిండి ఆయకట్టుకు సాగునీరు సౌకర్యం కలుగుతుంది. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక లావాదేవీలపై ఆడిట్

రణస్థలం, న్యూస్‌టుడే : గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలపై చార్టర్డ్ అకౌంటెంటు బి. రాజేష్‌బుగత బృందం శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఆడిట్ నిర్వహించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంఘాల్లో జరిగే లావాదేవీలు పూర్తిస్థాయి ఆన్‌లైన్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఆడిటరు తెలిపారు. ఏపీఎం మాధవీలత పాల్గొన్నారు.

17న నీలమ్మతల్లి ఆవేటి వారాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో పెద్ద బరాటంవీధిలో నీలమ్మతల్లి ఆలయంలో ఆవేటి వారాల పండగ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బరాటం సాయిరాజ్ తెలిపారు. ఈ నెల 17న నీలమ్మతల్లికి పసుపు, కుంకమలతో పూజలు, ముగ్రాటలతో చల్లదనోత్సవం చేస్తామని తెలిపారు.

ఆకట్టుకున్న హరికథా గానం

శ్రీకాకుళం సాంస్కృతికం , న్యూస్‌టుడే: నగరంలో బాపూజీకళామందిరంలో సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరికథా ఉత్సవాల్లో భాగంగా శనివారం తెనాలికి చెందిన సీహెచ్. శివపార్వతి హరికథా గానం నవరసభరితంగా జరిగింది. ఆమె ప్రమీలార్జునీయం కథాంశాన్ని గానం చేయగా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందించారు. దుంపల ఈశ్వరరావు, చలపరాయి వినోద్‌కుమార్‌లు వాయులీన, మృదంగ వాద్యాలతో మరింత రక్తి కట్టించారు. సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ, డా.నీరజాసుబ్రహ్మణ్యం దంపతులు, కొమ్మనాపల్లి సురేష్, శాస్త్రిలు శివపార్వతి భాగవతారిణిని శాలువా, పూలదండ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ నెల 14 వరకు వరకు హరికథా ఉత్సవాలు జరగుతాయని నిర్వాహకులు తెలిపారు.

బాపూజీ కళామందిరంలో శివపార్వతి భాగవతారిణి హరికథా గానం

ఆలయాలకు రక్షణ కల్పించండి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో హిందూ దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆలయాలకు రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు లోకనాథం ఆనందరావు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఎస్పీకి లేఖ రాశారు. జి.సిగడాం మండలం డీఆర్‌వలసలో ప్రాచీన ఆలయంలో నవగ్రహమండపాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. గత అయిదు నెలల కాలంలో ఆరు ఘటనలు జరిగాయన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రల్లో భాగమే ఈ దాడులని తెలిపారు.

సరుగుడు, నీలగిరి సాగుపై ఆసక్తి

● సాగునీటి వనరులు లేక ప్రత్యామ్నాయ పంటలపై రైతుల మొగ్గు

శిగిరికొత్తపల్లిలో సాగు చేస్తున్న సరుగుడు, నీలగిరి తోటలు

న్యూస్‌టుడే - రణస్థలం

నియోజకవర్గంలో సరుగుడు, నీలగిరి సాగు పెరుగుతోంది. క్రమ పద్ధతిలో సాగునీటి వనరులు లేక, ఉన్న వాటితో ప్రయోజనం లేకపోవడం, వర్షాధార భూములే అధికంగా ఉండడంతో మూడేళ్లుగా రైతులు సరుగుడు, నీలగిరి తోటలపై మొగ్గ చూపుతున్నారు. గత 15 సంవత్సరాలుగా మెట్ట, పల్లపు భూముల్లో మొక్కజొన్న పంట విరివిగా సాగు చేస్తున్నారు. వాటి దిగుబడులు తగ్గడం, కూలీలు అందుబాటులో లేకపోవడం, కూలీ, ఎరువుల ఖర్చులు పెరగడంతో వీటిపై దృష్టి పెట్టారు.

● సరుగుడు, నీలగిరి టన్ను ధర పెరగడంతో ఈ పంటల సాగుపై అన్నదాతలు దృష్టిసారిస్తున్నారు. మూడు, నాలుగేళ్లలో చేతికొచ్చేస్తుండటంతో సంరక్షిస్తే చాలు. అధిక విస్తీర్ణంలో భూములున్నవారు, దూర ప్రాంతాల్లో స్థిర పడినవారు ఇతర పంటలు సాగు చేయలేక ఈ సాగుపై ఆధారపడుతున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలో సాగు పరిస్థితి

సంవత్సరం	విస్తీర్ణం (ఎకరాల్లో)
2023-24	2,100
2024-25	4,280
2025-26	5,700

తక్కువ ఖర్చుతో లాభం..

సాధారణ పంటల కంటే సరుగుడు, నీలగిరి తోటల సాగుకు ఖర్చులు తగ్గడమే కాకుండా మూడేళ్లుగా మంచి ధర లభించడంతో ఈ పంటలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. ఒకే ఏడాది రైతులంతా సాగు చేస్తుండటంతో దీర్ఘ కాలంలో ధర తగ్గే అవకాశముంది. సాగు ఖర్చు తగ్గుతుందని, నిరంతర పర్యవేక్షణ అవసరం లేదనే ఈ పంటలపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.
- వి.శ్రీనివాసరావు, ఏడీఏ, రణస్థలం

భారీగా పోలీసుల మోహరింపు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటలో శుక్రవారం జరిగిన సత్తారు గోపీ హత్య ఘటనతో గ్రామంలో శనివారం పోలీసులు భారీగా మోహరించారు. పలు కూడళ్లతోపాటు బయట నవభారత్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, కొయిరాళ్ల కూడలి వద్ద పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తు విధించారు. గోపి మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. సత్తారు కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 12 మందిపై కేసు నమోదుచేసి జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం దర్యాప్తు చేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎస్సై వి.సందీప్‌కుమార్ తెలిపారు. విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గోపీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఫరీదుపేట వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు

బహిరంగ ప్రకటన

నా క్లయింటైన కిల్లంశెట్టి రమేష్, S/o (లేటు) నారాయణరావు. మండల వీధి, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు ఇచ్చిన భోగట్టాపై ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

నా క్లయింట్ కిల్లంశెట్టి రమేష్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తుల విషయమై తన సోదరులైన కిల్లంశెట్టి ఆనందరావు మరియు కిల్లంశెట్టి సురేష్‌లపై I.A.No. 57/2025, O.S.No:33/2025 (పార్టీసన్ దావా) మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, శ్రీకాకుళంలో పార్టీసన్ దావా వేసియున్నారు. ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది. కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ పై ఆసామీలు కిల్లంశెట్టి ఆనందరావు మరియు కిల్లంశెట్టి సురేష్‌లు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులను ఇతరులకు అమ్ముటకు ప్రయత్నించుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ ఆస్తుల విషయమై ఇతరులు ఎవరైనా ఎటువంటి క్రయ విక్రయములు, లావాదేవీలు పై ఆసామీలతో జరిపించినను అట్టి క్రయవిక్రయములు చెల్లనేరవు, నా క్లయింట్‌కు బంధింపజాలవు మరియు నా క్లయింట్ చట్టరీత్యా తీసుకోబోయే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

షెడ్యూల్ ఆస్థి వివరములు

Item No.1: House, called as "Siri Illu", an extent of 96.23700000000001 Sq. Yds., Situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Patha Srikakulam Ward, Kalinga Road, Peddabaratam Veedhi, towards Southern side, bearing Door No.12-5-54, S.C.No.427, Old Asst. No.3335 and New Asst. No. 1085003504.

Item No.2: House, called as "Siri Illu", an extent of 211.6 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Patha Srikakulam Ward, Kalinga Road, Peddabaratam Veedhi, towards Southern side, bearing Door No.12-5-54, S.C.No.427, Old Asst. No.3335 and New Asst. No. 1085003504

Item No.3: Vacant site and foundations, 237 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Kalinga Road, PeddabaratamVeedhi, towards Southern side, bearing Door No.12-5-54 and Old Asst. No.999.

Item No.4: Dwelling house and vacant site, an extent of 948.111 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Mandala Veedhi, bearing Door No.11-1-12, Municipal T.S.No.98.

Item No.5: Big shop, an extent of 80 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Palachettu Road (Nehru Road), towards Southern side, bearing Door No.8-6-2, S.C.No.428, Old Asst. No.1783 and New Asst. No. 1085003500

Item No.6: House, an extent of 231 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Chowk Ward, **Chinnabazaar Road,** towards Northern side, bearing Door No.8-12-20, Municipal T.S.No. 182/120, 318, S.C.No.636, Old Asst. No. 1947 and New Asst. No.5866.

Item No.7: Vacant site, an extent of 612.869 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Chowk Ward, AnanthapallivariVeedhi, towards Northern side of their house, bearing Door No.8-12-20, Municipal T.S.No.182/120, 318, Old Asst. No.730.

Item No.8: Shop purchased from Nandana Ranga Rao, an extent of 41.223 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Nehru Road (Palachettu Road), Chowk Bazaar, bearing old Door No. 8-6-56/13, New Door No.8-6-56/B, S.C.No.5064, Old Asst. No. 1909, New Asst. No. 1085003172.

Item No.9: Vacant land, called as "Kallam Madi", an extent of 115.5 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Srikakulam Town, Khazipeta Panchayat, Arasavilli Village, bearing Patta No.330, Old Survey No.27, New Survey No. 17/4, 5.

Item No.10: Wet lands stood in the name of 2nd defendant, bearing LPM Nos. 1060 and 408, Patta No.452, Survey Nos. 169/6 an extent of 0-54 cts. and 170/5 an extent of 0-78 cts., in total Ac. 1-32 cts. respectively, situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Bearing LPM Nos.452, 405, 491 and 408, Patta No.452, Survey Nos. 168/5 an extent of 0-06 cts., 65/14 an extent of 0-05 cts., 74/21 an extent of 0-07 cts., and 65/16 an extent of 0-10 cts., in total 0-28 cts, respectively, situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Item No.11: Wet lands stood in the name of 2nd defendant, bearing LPM No.139, Patta No.290, Survey Nos. 127/2 an extent of Ac.1-70 cts., and 128/1 an extent of 0-10 cts., respectively, situated at Srikakulam District, Srikakulam Mandal, Sanivada Village.

Item No.12 Wet lands stood in the name of plaintiff, bearing LPM No.408, Patta No.451, Survey Nos. 167/8 an extent of Ac.1-48 cts., situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Wet lands stood in the name of plaintiff, bearing LPM Nos. 1044, 1044 and 1379, Patta No.451, Survey Nos.65/11 an extent of 0-11 cts., 65/14 an extent of 0-06 cts., and 74/21 an extent of 0-06 cts., respectively, situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Item No.13: Wet lands stood in the name of plaintiff, bearing LPM No.1392, Patta No.289, Survey Nos. 127/2 an extent of Ac. 1-70 cts., and 128/1 an extent of 0-10 cts., respectively, situated at Srikakulam District, Srikakulam Mandal, Sanivada Village.

Item No.14: Wet lands stood in the name of 1st defendant, bearing LPM No.453, Survey Nos. 197/1 an extent of 0-26 cts., 197/4 an extent of 0-64 cts., 65/7 an extent of 0-17 cts., 203/4 an extent of 0-81 cts., 197/6 an extent of 0-32 cts. and 197/5 an extent of 0-93 cts., respectively, situated at Srikakulam District. Srikakulam Mandal, Voppangi Village.

Item No.15: "Aditya Towers", stood in the name of 1st defendant, consisting of three floors, bearing Survey No.17/4, 5, an extent of 464.55 Sq. Yds., situated at Srikakulam District, Srikakulam Mandal, Arasavilli Rural Village.

Item No.16: "Sailaja Towers", stood in the name of 2nd defendant, consisting of three floors, bearing Survey No.17/4, 5, an extent of 473.68600000000004 Sq. Yds. situated at Srikakulam District, Srikakulam Mandal, Khazipeta Village

Item No.17: Wet lands, LPM No.1275, Survey No. 198 an extent of 0-56 cts situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Wet lands, LPM No.28, Survey No.11-9 an extent of 0-79 cts., situated at Srikakulam District, Srikakulam Mandal, Voppangi Village.

Item No.18: Wet lands, LPM No.1606, Survey Nos.223-8p-2741, 223/8p-2709, 223/8p-2712, 219/4p-2702, 219/4p-2701, 219/4p-2703, 219-4p-847, 218/2p, 3p-2699 and 218/2p, 3p-2705, an extent of Ac.3.7600000000000002 cts., situated at Srikakulam District, Srikakulam Mandal, Vadada Village.

Item No.19: Wet lands, LPM No.1580, an extent of 0-42 cts., situated at Srikakulam District, Srikakulam Mandal, **Vadada** Village.

శ్రీకాకుళం, **రెడ్డి సంతోష్‌కుమార్, గంధం శివకృష్ణ,** అడ్వకేట్స్
తేది:12-7-2025 బలగ సత్యసాయిగర్, 1వలైన్, శ్రీకాకుళం. Cell: 8019140169, 8374475443

(c) eenadu

వైభవంగా శ్రీవేంకటేశ్వరునికి తిరుమంజనం

స్వామివారికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు ◆ అలంకరణలో శ్రీవారు

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై జార్జి టౌన్‌లోని శ్రీ వేంకటేశ్వర సుప్రభాత గోష్ఠి నిర్వహణలోని శ్రీ వేంకటేశ్వర స్వామి మందిరంలో ఈ నెల 2వ తేదీ నుంచి మొదలైన శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ 41వ వార్షికోత్సవాలు శనివారం నిర్వహించిన శత కలశ తిరుమంజనంతో వైభవంగా ముగిసింది. ముందుగా కలశ తీర్థాన్ని మందిరంలో ఊరేగించారు. అనంతరం వేదపండితులు శ్రీవారి మూలమూర్తికి తిరుమంజనం నిర్వహించారు. కార్యదర్శి జలమడుగు వెంకట రంగనాథం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సెంజి కోటకు యునెస్కో గుర్తింపుపై సీఎం హర్షం

చెన్నై, న్యూస్‌టుడే: సెంజి కోటను ప్రపంచ వారసత్వ చిహ్నంగా యునెస్కో ప్రకటించడంపై ముఖ్యమంత్రి స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో మరాఠ పాలకులు నిర్మించిన సెంజి కోటను ప్రపంచ వారసత్వ చిహ్నంగా యునెస్కో ప్రకటించడం హర్షణీయమన్నారు. చోళుల ఆలయాలు, మామల్లపురం, నీలగిరి మౌంటెన్ రైలు, పశ్చిమ కనుమలవంటివాటి వరుసలో రాష్ట్రం నుంచి గంభీరమైన సెంజి దుర్గాన్ని ఈ జాబితాలో ప్రస్తుతం చేర్చారని తెలిపారు. ఇది రాష్ట్రానికి, దాని సుస్థిర సంస్కృతి సంప్రదాయాలకు గర్వకారణమైన తరుణంగా మారిందన్నారు.

పుదువైలో ప్రభుత్వ ప్రయత్నాలకు
ఎల్జీ మోకాలడ్డు

తీవ్ర అసంతృప్తిలో ముఖ్యమంత్రి రంగసామి

పరిస్థితి చక్కదిద్దాలని భాజపాకు హెచ్చరిక

సీఎం రంగసామి

ఎల్జీ కైలాశ్‌నాథన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య చోటుచేసుకున్న రాజకీయ పరిస్థితులు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోనూ తెరపైకి వచ్చాయి. ప్రభుత్వ ప్రయత్నాలకు లెఫ్టినెంట్ గవర్నర్ మోకాలడ్డు వేస్తుండటంపై ముఖ్యమంత్రి రంగసామి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. మరో పది నెలల్లో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై తమ కూటమిలోని భాజపా నేతలకు హెచ్చరికలు చేశారు. పుదుచ్చేరిలో పథకాలు అమలు చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదాన్ని ప్రభుత్వం పొందాల్సి ఉంది. ప్రభుత్వ శాఖల అధికారులను ముఖ్యమంత్రి ప్రతిపాదించగలరు కానీ ప్రత్యక్షంగా నియమించలేరు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమిళిసై సౌందరరాజన్ తన గవర్నర్ పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానంలో ప్రధాని మోదీకి సన్నిహితుడైన ఐఏఎస్ అధికారి కైలాశ్‌నాథన్ నియమితులయ్యారు.

ఆజ్యం పోసిన 'లిక్కర్'

మొదట్లో లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య సుహృద్భావ పరిస్థితులే కనిపించాయి. పుదుచ్చేరిలో రేషన్ దుకాణాలు తెరిచి ఉచిత బియ్యం పంపిణీ కొనసాగించడానికి కేంద్రంతో ఎల్జీ మాట్లాడి అనుమతి ఇప్పించారు. పరిపాలనాపరమైన పలు విషయాల్లో రంగసామికి సూచనలు, సలహాలు అందించారు. ఈ నేపథ్యంలో పుదుచ్చేరిలో కొత్తగా లిక్కర్ పరిశ్రమకు అనుమతిచ్చే వ్యవహారం వారి మధ్య చిచ్చు పెట్టింది. పుదుచ్చేరిలో ఇప్పటికే ఐదు మద్యం పరిశ్రమలు ఉన్న నేపథ్యంలో ఆరోది ఏర్పాటుకు ఎల్జీ ఆమోదాన్ని రంగసామి ప్రభుత్వం కోరింది. మరో పరిశ్రమ ఏర్పడితే పర్యావరణం, జలాధారం దెబ్బతింటుందని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడంతో ఆ దస్త్రానికి ఎల్జీ ఆమోదం లభించలేదు. ఇది రంగసామికి మనస్తాపం కలిగించింది. మరోవైపు సర్వీసు పొడిగింపులో ఉన్న పుదుచ్చేరి ఆరోగ్యశాఖ సంచాలకులు రవిచంద్రన్ వయసు 62ఏళ్లు కావడంతో ఆయన్ను కొనసాగించలేమంటూ ఆ పదవికి ఉప సంచాలకులుగా ఉన్న ఓ మహిళా అధికారి పేరును ముఖ్యమంత్రి రంగసామి ఎల్జీకి ప్రతిపాదించారు. కైలాశ్‌నాథన్ ఆమోదించకపోగా సీనియారిటీ ప్రాతిపదికన ఇందిరాగాంధీ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిటెండెంట్ సెవ్వేల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంతో ఎల్జీ తీరుపై రంగసామి మరింత అసంతృప్తికి గురయ్యారు.

రంగంలోకి భాజపా ప్రతినిధి

రంగసామిని బుజ్జగించడానికి భాజపా వ్యవహారాల బాధ్యుడు నిర్మల్‌కుమార్ సురానా పుదువై చేరుకున్నారు. పార్టీ పుదుచ్చేరి అధ్యక్షుడు రామలింగం, ఎంపీ సెల్వ గణపతి, మంత్రి నమశ్శివాయం, ఎమ్మెల్యేలు కల్యాణసుందరం, వెంకటేశన్ తదితరులతో ఓ ప్రైవేటు హోటల్లో సమాలోచన నిర్వహించారు. తర్వాత గోరిమేడులోని ముఖ్యమంత్రి రంగసామి నివాసానికి వెళ్లారు. సుమారు 45 నిమిషాలు చర్చలు జరిపారు. ఎల్జీ తీరు కూటమి ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో గెలుపు గగనమవుతుందని రంగసామి వెల్లడించినట్లు తెలిసింది. మరో మూడు నెలల్లో పరిస్థితి చక్కదిద్దకుంటే తాను కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు సమాచారం. ఆ తర్వాత రాజ్‌నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్‌తోనూ నిర్మల్‌కుమార్ సురానా సమావేశమయ్యారు. ఈ చర్చలు తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి తీరు ఎలా ఉంటుందనేది రాజకీయ ఆసక్తి కలిగిస్తోంది.

కేంద్రంలోని అధికార భాజపాతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా పరిపాలనా వ్యవహారాల్లో తాను అనుకున్నది చేయలేకపోతున్నాననే అసంతృప్తి రంగసామిలో చోటుచేసుకుంది. పుదుచ్చేరికి రాష్ట్ర హోదా తదితర ఎన్నికల హామీలు కూడా నెరవేర్చలేని స్థితిలో ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. బడ్జెట్ ప్రతిపాదనకు కూడా కేంద్రం నుంచి అతికష్టం మీద అనుమతులు పొందే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో లెఫ్టినెంట్

అసంతృప్తి బట్టబయలు

గవర్నర్ తీరు ఆయన్ను మరింత అసంతృప్తి, అసహనానికి గురిచేసింది. దీంతో భాజపాకు చెందిన సభాపతి ఏంబలం సెల్వం, హోంశాఖ మంత్రి నమశ్శివాయాన్ని పిలిపించి తన అసంతృప్తి, ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికలకు మరో పది నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో కూటమి వ్యవహారంపై తాను కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు సమాచారం. ఎల్జీ పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. మంత్రివర్గంలోని తన పార్టీకి చెందిన సహచరులతో రెండు రోజులుగా సచివాలయానికి రాకుండా విధులు బహిష్కరించారు. దీంతో పుదుచ్చేరిలో పరిపాలన వ్యవహారాలు స్తంభించాయి. మరోవైపు తన పార్టీ ఎమ్మెల్యేలతో రంగసామి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం కూడా రాజకీయ ఉత్కంఠకు దారితీసింది.

'ఓరణియిల్ తమిళ్‌నాడు'లో ప్రజలు మమేకం

ముఖ్యమంత్రి స్టాలిన్ ◆ అన్నా అరివాలయంలో వార్‌రూమ్ ఏర్పాటు

వార్ రూమ్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న స్టాలిన్

చెన్నై: రాష్ట్ర నేల, భాష, గౌరవం కాపాడేందుకు ప్రారంభించిన 'ఓరణియిల్ తమిళ్‌నాడు'లో ప్రజలు మమేకం అవుతున్నారని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. 'ఓరణియిల్ తమిళ్‌నాడు' పేరిట ప్రారంభించిన డీఎంకేలో సభ్యత్వ నమోదు సన్నాహాలను పర్యవేక్షించడానికి పార్టీ ఐటీ విభాగం తరఫున అన్నా అరివాలయంలో వార్ రూమ్ ఏర్పాటు చేశారు. దానిని శనివారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించి డీఎంకేలో సభ్యత్వ నమోదు చర్యలను సమీక్షించారు. వెంట పార్టీ ఐటీ విభాగ కార్యదర్శి, మంత్రి టీఆర్‌బీ రాజా, సమాచార సంబంధాల విభాగ అధ్యక్షుడు టీకేఎస్ ఇళంగోవన్, సంయుక్త వ్యవస్థాపక కార్యదర్శి అన్బగం కలై, రాష్ట్ర గృహనిర్మాణ బోర్డు ఛైర్మన్ పూచ్చి ఎస్.మురుగన్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ హార్బర్ కాజా తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి తన 'ఎక్స్' పేజీలో.. అన్నాడీఎంకే, భాజపా వంటి ప్రతిపక్షాలు ఏర్పాటు చేసిన కూటమి రాష్ట్ర సమైక్యతను దెబ్బతీసి మళ్లీ శతాబ్ద కాలానికి వెనక్కు నెట్టే కుట్రతో ఏర్పడినట్లు ప్రజలు గ్రహించి 'ఓరణియిల్ తమిళ్‌నాడు'లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు 77,34,937 మంది (కొత్త సభ్యులు 49,11,090 మంది) చేరారని, అత్యధికంగా కరూర్ జిల్లా కార్యకర్తలు 41శాతం ఓటర్లను సభ్యులుగా చేర్పించి ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.

ఇకపై చివరి బెంచ్ ఉండదు

యూ ఆకారంలోకి మారుతున్న వైనం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇకపై రాష్ట్రంలోని పాఠశాలల్లో చివరి బెంచీ లేని విధంగా 'యూ' ఆకారంలో ఉండేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. సాధారణంగా తరగతి గదిలో ఉపాధ్యాయులకు నేరుగా వరుసగా బెంచీలు ఉంటాయి. ఎత్తుగా ఉన్నవారు చివరి బెంచీలో, ఎత్తు తక్కువగా ఉన్న విద్యార్థులు ముందు బెంచీలో కూర్చుంటారు. ఈ విధానాన్ని మార్చాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం తరగతి గదిలో విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన సరిగా గ్రహించలేని పరిస్థితి ఉందని అధ్యయనంలో తేలిందన్నారు. బోధనలో ఆటంకాలు కలగకుండా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల తరగతి గదుల్లో సీటింగ్‌ను 'యూ' ఆకారంలో ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో నేర్చుకోవడంపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.

లాకప్‌డెత్ బాధిత కుటుంబాలతో విజయ్ భేటీ

చెన్నై: లాకప్‌డెత్ ఘటనలకు నిరసనగా టీవీకే అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన ఎగ్మూర్‌లోని శివానంద రోడ్డులో ఆదివారం ఆందోళన జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో లాకప్‌డెత్ మృతుల కుటుంబ సభ్యులూ పాల్గొననున్నారు. వారిని పనైయూర్‌లోని పార్టీ కార్యాలయానికి శనివారం విజయ్ రప్పించారు. ఆ మేరకు చెంగల్పట్టు జిల్లాకు చెందిన గోకులశ్రీ, చెన్నై అయనావరానికి చెందిన విఘ్నేశ్, కొడుంగైయూర్‌కు చెందిన అప్పు అలియాస్ రాజశేఖర్, తిరువణ్ణామలై జిల్లాకు చెందిన తంగమణి, పుదుకోట్టై జిల్లాకు చెందిన చిన్నదురై, ధర్మపురి జిల్లాకు చెందిన సెంథిల్ కుటుంబ సభ్యులు టీవీకే ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. వారితో విజయ్ భేటీ అయ్యారు.

సామాజిక మాధ్యమ ఖాతాలు రికవరీ చేయండి: రామదాస్

సైదాపేట: తన సామాజిక మాధ్యమ ఖాతాలు రికవరీ చేయాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. రామదాస్, ఆయన కుమారుడు, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరూ వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. గురువారం రామదాస్ నేతృత్వంలో జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో అన్బుమణి పేరు వెనుక తన పేరు ఉపయోగించకూడదని, అవసరమైతే ఇనిషియల్ వాడుకోవచ్చన్నారు. ఇది పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు. తన అధికార ఎక్స్, ఫేస్‌బుక్ ఖతాలను అన్బుమణి మద్దతుదారులు స్వాధీనం చేసుకున్నారని, వాటి పాస్‌వర్డ్‌లు మార్చారని, తిరిగి పొందటానికి అవసరమైన సమాచారాన్ని వేరొకరికి ఇచ్చారని, రికవరీ చేసివ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తమిళనాడు మళయాళీ సంఘాల సమాఖ్య తరఫున చెన్నై వెస్ట్ ముగప్పేర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేరళ విద్యార్థులు సంప్రదాయ కళలను ప్రదర్శించారు. - ఆర్కేనగర్,న్యూస్‌టుడే

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష

మూడు నెలల్లో ఫలితాల విడుదల

పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న టీఎన్‌పీఎస్సీ ఛైర్మన్ ప్రభాకర్ ◆ చెన్నై ఎగ్మూర్ ప్రెసిడెన్సీ బాలికల మహోన్నత పాఠశాల వద్ద అభ్యర్థులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో పలు గ్రూప్-4 పోస్టుల భర్తీకి తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ శనివారం పరీక్ష నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా 4,992 కేంద్రాల్లో 14 లక్షలమంది అభ్యర్థులు రాశారు. చెన్నైలో ఏర్పాటు చేసిన 316 కేంద్రాలలో 94,845 మంది హాజరయ్యారు. సెల్‌ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. తమిళం, ఆంగ్లంలో ప్రశ్నలు చోటుచేసుకున్నాయి. ఎగ్మూర్ ప్రభుత్వ బాలికల మహోన్నత పాఠశాలలోని కేంద్రాన్ని టీఎన్‌పీఎస్సీ ఛైర్మన్ ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్, ఇన్‌స్పెక్టర్, ఫారెస్ట్‌గార్డ్, ఫారెస్ట్ కన్జర్వేటర్ తదితర పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జవాబు పత్రాలను రెండు వారాల్లోగా మూల్యాంకనం చేసి మూడు నెలల్లో ఫలితాలను ప్రకటిస్తామన్నారు. గ్రూప్-1 పరీక్షల ఫలితాలను నెలలో విడుదల చేస్తామన్నారు.

మొక్క నాటుతున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, గిరిరాజ్ సింగ్

పత్తి రైతులతో కేంద్ర మంత్రుల సమీక్ష

కోయంబత్తూర్, న్యూస్‌టుడే: పత్తి ఉత్పత్తి మెరుగుపరచడంపై వాటాదారులతో సెంట్రల్ కాటన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తరఫున కోయంబత్తూర్‌లోని శనివారం సమావేశం జరిగింది. ఇందులో కేంద్ర రైతు సంక్షేమం, వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్ హాజరయ్యారు. కేంద్ర మంత్రులు మొక్కలు నాటారు. పత్తిసాగుకు ఉపయోగించే పరికరాల పనితీరు పరిశీలించారు. డ్రోన్ ఉపయోగించి పురుగుల మందులు పిచికారీని కూడా గమనించారు. అనంతరం పత్తి రైతులు, ప్రభుత్వ అధికారులలతో చర్చించారు. శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. మన జీవితంలో ఆహారం, దుస్తులు రెండూ చాలా అవసరమన్నారు. వాటిని ఉత్పత్తి చేసేవారు రైతులేనని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా భారత్ పత్తి ఉత్పత్తిని తీసుకురావడానికి కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు.

టీవీకే జెండాలో ఏనుగు గుర్తు వ్యవహారం

మధ్యంతర పిటిషన్ వెనక్కి తీసుకుంటాం: బీఎస్పీ

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే జెండాలో ఏనుగు గుర్తు ఉపయోగించడానికి మధ్యంతర స్టే విధించాలని దాఖలు చేసిన పిటిషన్ ఉపసంహరించుకుంటామని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) తెలిపింది. టీవీకే జెండాలో ఏనుగు గుర్తు ఉపయోగించడానికి నిషేధం విధించాలని బీఎస్పీ ప్రధాన కార్యదర్శి పెరియార్ అన్బన్ చెన్నై మొదటి అసిస్టెంట్ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తుది ఉత్తర్వులు జారీచేసే వరకు ఏనుగు గుర్తు ఉపయోగించడానికి టీవీకేకి మధ్యంతర స్టే విధించాలని కోరారు. ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. ఇదివరకే వాదనలు పూర్తయిన నేపథ్యంలో తీర్పు వెలువరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. తమ తరఫు వాదనలు వినిపించేందుకు మధ్యంతర పిటిషన్‌పై తీర్పు వాయిదా వేయాలని బీఎస్పీ తరఫున తెలిపారు. న్యాయమూర్తి నిరాకరించడంతో తమ మధ్యంతర పిటిషన్ ఉపసంహరించుకుంటామని, ప్రధాన కేసు కొనసాగిస్తామని తెలిపారు. మధ్యంతర పిటిషన్ ఉప సంహరించుకోవడానికి సంబంధించిన ఉత్తర్వులను న్యాయమూర్తి వాయిదా వేశారు.

వేడుకగా రోజ్‌గార్ మేళా

వడపళని, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో 'రోజ్‌గార్ మేళా' పేరిట శనివారం వర్చువల్‌గా జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగాల్లో పలువురు నియామకపత్రాలందుకున్నారు. దక్షిణ రైల్వేలోని మదురై, కేరళలోని తిరువనంతపురం, పాలక్కాడులో జరిగిన కార్యక్రమానికి చెన్నైలోని ఐసీఎఫ్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించింది. ఐసీఎఫ్ డాక్టర్ అంబేడ్కర్ అరంగంలో జరిగిన కార్యక్రమానికి కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ హాజరయ్యారు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన 285 మంది ఉద్యోగులకుగాను 25 మందికి మంత్రి నియామకపత్రాలందజేశారు. వారిలో దక్షిణ రైల్వేలో 118మంది ఉన్నారు. ఐసీఎఫ్ జనరల్ మేనేజరు యు.సుబ్బారావు, అధికారులు, దక్షిణ రైల్వే, ఐసీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. మదురై రైల్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి డీఆర్ఎం శరద్ శ్రీవత్సవ, తిరువనంతపురంలో జరిగిన మేళాలో డీఆర్ఎం డాక్టర్ మనిష్ తప్లియాల్, పాలక్కాడులో అరుణ్‌కుమార్ చతుర్వేది పాల్గొని పత్రాలు అందించారు.

నియామక పత్రాలందుకున్న వారితో కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, చిత్రంలో యు.సుబ్బారావు తదితరులు

రాష్ట్రంలో కూటమి పాలన సాధ్యం కాదు: వైగో

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి పాలన సాధ్యం కాదని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో అన్నారు. ఆయన శనివారం తిరుచిలో విలేకరులతో మాట్లాడారు. కూటమి పాలన తనకు ఇష్టం లేదని, దానిని ప్రజలు కూడా అంగీకరించరని తెలిపారు. స్టాలిన్ మళ్లీ పాలనలోకి వస్తారన్నారు. డీఎంకేకు పూర్తి మెజారిటీ వస్తుందని, సంకీర్ణ ప్రభుత్వం గురించి మాట్లాడే అవకాశం లేదని చెప్పారు. డీఎంకే కూటమిలో అసంతృప్తి ఉందంటూ వచ్చే వార్తలు అవాస్తవమన్నారు.

కాంచీపురం-వందవాసి మార్గంలో
రాకపోకలకు అంతరాయం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం వందవాసి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఎదురైంది. ఇక్కడి చెవిలిమేడు ప్రాంతంలో పాలారు నదిపై వంతెన ఉంది. కంచి నుంచి వందవాసి, దిండివనం, విళుపురం, పుదుచ్చేరి సహా దక్షిణాది జిల్లాలకు వెళ్లడానికి ఈ వంతెన ప్రధానమార్గంగా ఉంటోంది. ఈ మార్గంలో వాహనాలు అధికబరువుతో కంకర, ఎం.శాండ్ రవాణా చేస్తుండటంతో వంతెన ఒకవైపు పూర్తిగా దెబ్బతింది. కొద్దినెలల కిందట రహదారుల శాఖ తరఫున మరమ్మతులు చేపట్టారు. మళ్లీ దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. శనివారం మధ్యాహ్నం కాంచీపురం నుంచి వందవాసి వైపు వెళుతున్న వాహనం ప్రమాదానికి గురి కావడంతో అటు వందవాసి వైపు దూసి వరకు, ఇటు చెవిలిమేడు వరకు ఇరువైపులా సుమారు 2 కి.మీ. మేర బస్సులు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు బారులుదీరాయి. వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. సమాచారం తెలిసిన కాంచీపురం పోలీసులు ఇరువైపులా వాహనాలను కొద్దికొద్దిగా వదులుతూ సుమారు 2 గంటలు శ్రమించి క్రమబద్ధీకరించారు.

వంతెనపై ఆగి ఉన్న వాహనాలు

గేట్‌కీపర్ నిర్లక్ష్యమే దుర్ఘటనకు కారణం

కడలూర్ రైల్వే ప్రమాదంపై దర్యాప్తులో నిర్ధారణ

గేట్‌కీపర్ పంకజ్ శర్మ

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ సమీపంలోని చెమ్మంగుప్పం రైల్వేగేట్ వద్ద విళుపురం నుంచి మైలాడుదురై వెళుతున్న ప్యాసింజర్ రైలు పాఠశాల వ్యాను ఢీకొనడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. గేట్‌కీపర్ పంకజ్‌శర్మను చిదంబరం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి 22 వరకు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై నిజనిర్ధారణ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. పంకజ్ శర్మ ఆలపాక్కం స్టేషన్‌మాస్టర్‌కు ప్రైవేట్ నెంబరు నుంచి ఫోన్ చేసి గేట్ మూయకుండానే మూసివేసినట్లు తప్పుడు సమాచారం ఇచ్చాడు. అనంతరం మళ్లీ ఫోన్ చేసి తాను రైల్వే గేట్ మూయలేదని అంగీకరించాడు. ఇది రైల్వే ఆటోమేటిక్ వాయిస్ రికార్డర్‌లో నమోదైంది. ప్రమాదానికి పంకజ్ శర్మ నిర్లక్ష్యమే కారణమని నిర్ధారించారు. ఘటన జరిగిన రోజున వ్యాన్ డ్రైవర్ గేట్ మూసివేస్తుండగా తెరవమని కోరినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొనడం గమనార్హం.

రాష్ట్రానికి తగ్గిన కేంద్ర విద్యుత్తు వాటా

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ ప్రాంతంలోని సెంట్రల్ సెక్టార్ జనరేటింగ్ స్టేషన్ల(సీజీఎస్‌లు)కు కేటాయించని విద్యుత్తు పూల్ నుంచి తమిళనాడు వాటాను మే నెలలో 31.6 శాతం నుంచి జులై-సెప్టెంబరుకు 27.5 శాతానికి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ(సీఈఏ) తగ్గించింది. అక్టోబరు-డిసెంబరు కాలానికి 20 శాతం వరకు తగ్గించనుంది. మే నుంచి మొత్తం మీద 11.6 శాతం మేర కోత పడుతోంది. కేంద్రం విధించిన కోత మూలంగా జులైలో రాష్ట్రానికి సీజీఎస్ నుంచి మొత్తం కేటాయింపు 6,522 ఎండబ్ల్యూ వరకు తగ్గింది. కోత ఫలితంగా 417.4 వరకు ఎండబ్ల్యూ కేటాయించని వాటా ఉంది. జూన్‌లో 6,669 ఎండబ్ల్యూ ఉండగా 529 ఎండబ్ల్యూ కేటాయించని విద్యుత్తు కూడా ఉంది. నికరంగా 147 ఎండబ్ల్యూ వరకు తగ్గగా, మే నెలలో రాష్ట్రానికి సీజీఎస్ నుంచి 6,867 ఎండబ్ల్యూ కేటాయించారు. దీంతో పాటు 726 ఎండబ్ల్యూ కేటాయించని వాటా కూడా ఉండగా, ఏప్రిల్‌లో 813 ఎండబ్ల్యూ కేటాయించని విద్యుత్తు కూడా ఉంది.

◆ దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విద్యుత్తు సరఫరా స్థితిని దృష్టిలో పెట్టుకుని జులై 2న సీఈఏ జారీ చేసిన ఉత్తర్వులో తిరిగి కేటాయింపులు జరిగాయి. మే, జూన్ నెలలతో పోల్చితే జులై మొదటి వారంలో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండు బాగా పెరిగిన నేపథ్యంలో సీజీఎస్ నుంచి కేటాయించని విద్యుత్తు వాటాల్లో తగ్గుదల కనిపించింది. ఆదివారం మినహా రాష్ట్రంలో మిగిలిన దినాల్లో రోజుకు 400 మిలియన్ యూనిట్లకు పైగా స్థిరమైన విద్యుత్తు వినియోగం జరుగుతోంది. గరిష్ఠంగా డిమాండు దాదాపు 19వేల మెగావాట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది తక్కువే.

◆ మార్చి 1 నుంచి మే 31 వరకు వేసవి విద్యుత్తు డిమాండును తీర్చడానికి సీజీఎస్ నుంచి రాష్ట్రానికి అదనంగా 430 ఎండబ్ల్యూ కేటాయించని వాటా ఉందని, తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎన్‌పీడీసీఎల్) సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. రాష్ట్రంలో పవన విద్యుత్తు సీజను ప్రారంభం కావడంతో అందుబాటులో ఉన్న వనరులతో రాష్ట్రం విద్యుత్తు డిమాండును తీర్చగలదని, దీంతో కేంద్రం కేటాయించని వాటాను సవరించిందని, ఆ తగ్గింపుతో రాష్ట్ర విద్యుత్తు సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగదని విద్యుత్తు అధికారి తెలిపారు.

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO
80 FEET HOUSING BOARD
COLONY ROAD,
Nr. CARSHED JUNCTION,
POTHINAMALLAYYAPALEM,
VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

(c) eenadu

తిరుమల డెయిరీ ట్రెజరీ మేనేజర్‌ది ఆత్మహత్యే

చెన్నై పోలీసు కమిషనర్ అరుణ్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుమల డెయిరీ ట్రెజరీ మేనేజరు నవీన్ మరణం ఆత్మహత్యగానే భావిస్తున్నట్లు, శాస్త్రీయ దర్యాప్తులోనూ అది బలవన్మరణంగానే తేలినట్లు గ్రేటర్ చెన్నై పోలీసు కమిషనరు అరుణ్ తెలిపారు. శనివారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. కొంతమంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకునేటప్పుడు తమని తాము కాపాడుకోకూడదని చేతులు కట్టేసుకుంటారని, ఇది పలుచోట్ల జరిగిందన్నారు. ఆయన్ను ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. సివిల్, నగదుకు సంబంధించిన కేసులు తన అనుమతి పొందే దర్యాప్తు చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ పాండ్యరాజ్ తన అనుమతితోనే సెలవు తీసుకున్నారని చెప్పారు. తన సూచనలు ఉల్లంఘించి రూ.40 కోట్ల మోసం కేసును పాండ్యరాజన్ దర్యాప్తు చేశారని, అందుకే శాఖాపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ్

ప్రసంగిస్తున్న పళనిసామి

వచ్చే ఎన్నికల్లో అన్నాడీఎంకేదే విజయం

సాంస్కృతిక కార్యక్రమం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ధీమా వ్యక్తం చేశారు. విళుపురం జిల్లా వానూర్ నియోజకవర్గ పరిధిలోని తిరుచ్చిట్రంబలం క్రాస్‌రోడ్డులో ప్రచారం నిర్వహించారు. పళనిసామి ప్రచార వాహనంపై నుంచి ప్రసంగిస్తూ అన్నాడీఎంకే డిమాండ్ చేసిన తర్వాత డీఎంకే ప్రభుత్వం వచ్చిన 28 నెలల తర్వాత డీఎంకే ప్రభుత్వం మహిళా హక్కు పథకం అమలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో స్టాలిన్ అమలు చేయలేని పలు హామీలు ఇచ్చారని, ఆ విషయంలో ఆయనకు నోబెల్ బహుమతి ఇవ్వొచ్చన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి ఎవరి సహకారం లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. సి.వి.షణ్ముగం, పార్టీ నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.

IN THE COURT OF SPECIAL JUDGE FOR TRIAL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES AT VISAKHAPATNAM
I.A.453, 454, 455/ 2023
IN
C.O.S. 16/2022
BETWEEN:
M/s. Andhra Enterprises represented by its Proprietor, 1) Vinod Kumar Surana, S/o. Prithwiraj Surana, Jain, Aged 51 years, Business, D.No. 6-1-8/2, Rangachari Street, T. Nagar, Rajahmundry, Proprietor, Vinod Kumar Surana (died) 2) Mr. Pavan Surana, S/o. Late Vinod Kumar Surana, aged about 35 years, residing at New No. 44, Old No. 72, Flat No. 1101, B Block, 11th Floor, Prince Galada Garden, EVK Sampath Road, Vepery, Chennai, Tamil Nadu - 600 007. 3) Mrs. Susila Surana, W/o. Late Vinod Kumar Surana, aged about 61 years, residing at 'Rest Do'. 4) Mr. Komal Surana, D/o. Late Vinod Kumar Surana, aged about 33 years, residing at 'Rest Do'.
...Plaintiffs/ Petitioners
AND
M/s. Chennai Marine Trading (P) Ltd, represented by its Director, Manesh Rajesh Mehera, S/o. P. Kushi Ram, Hindu, aged 45 years, D.No. 8-13, Sivan Koil Tank Street, Villivakkam, Chennai-600049, State of Tamil Nadu.
...Defendant/ Respondent
The above case is listed before the Hon'ble Court of Special Judge for Trial and Disposal of Commercial Disputes at Visakhapatnam on 25.07.2025 and as the sole Defendant, you are here by summoned to appear at 10:30 am on that day, i.e., on 25.07.2025. Otherwise, the Court shall decide the case against you.
By The Order of the Court
HYNDHAVI HANUMANTHU,
Advocate for Petitioners/ Plaintiffs
Suite No.200, Sri Vishnu Apartment, Daspalla Hills, Road No.1, Visakhapatnam - 530002.
Ph: 9790104941

విద్యుత్తు ఛార్జీల నుంచి ఊరట కల్పించండి

ప్రభుత్వానికి పీడబ్ల్యూడీ సంస్థల విన్నపం

– న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్తు ఛార్జీలు జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. దివ్యాంగుల సంక్షేమం (పర్సన్ విత్ డిజేబులిటీస్ - పీడబ్ల్యూడీ) కోసం ప్రత్యేకంగా నడుస్తున్న సంస్థలు ప్రభుత్వం పెంచిన అధిక విద్యుత్తు ఛార్జీల నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన తాజా టారిఫ్ సవరణలో దివ్యాంగుల సంక్షేమానికి కృషిచేస్తున్న సంస్థలకు యూనిట్‌కు 25 పైసలు, కిలోవాట్ (కేడబ్ల్యూ)కు రూ.6 వరకు పెరిగింది. రాష్ట్రంలో దివ్యాంగుల హక్కుల చట్టం కింద నమోదైన ఎన్జీఓలు 786 వరకున్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ గుర్తింపు కలిగి, ఖైదీల కోసం ఉచితంగా నడుస్తున్న ప్రాథమిక పాఠశాలలు 393 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ఆర్థిక పరిమితులున్నా ప్రభుత్వం సవరించిన టారిఫ్‌తో అధిక బిల్లులు చెల్లించాల్సి వస్తోంది.

టీఎన్‌డీఏఎఫ్‌సీటీ కార్యాలయం

సరిగాలేని వర్గీకరణ

ముగప్పేర్‌లో 70 మంది ఖైదీలకు మందుల కోసం నేత్రోదయ సంస్థ నెలకు రూ.25 వేలు ఖర్చు పెడుతోంది. ప్రతి యూనిట్‌కు కిలోవాట్‌కు నిర్ణయించిన నిర్ణీత ఛార్జీలు రూ.220 కాకుండా విద్యుత్తు కోసం రూ.8.8 చొప్పున లేదా అంతకన్నా ఎక్కువ ఖర్చు చేస్తోంది. ప్రభుత్వ సంస్థలతో పాటు దివ్యాంగులకు ఉచిత సేవలందించే సంస్థలను లోటెన్షన్ (ఎల్‌టీ) 2బీ కేటగిరీ కింద అన్యాయంగా వర్గీకరించారని నేత్రోదయకు చెందిన సి.గోవిందకృష్ణన్ పేర్కొన్నారు. రద్దీ సమయంలో వినియోగ ఛార్జీలు, పన్ను కింద రూ.5.28శాతం వరకు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

నెట్ మీటరింగ్ కేటగిరీ

ఈక్కాడుతాంగల్‌లోని రాష్ట్ర దివ్యాంగులకు 'టీఎన్ డిఫరెంట్లీ ఏబుల్డ్ ఫెడరేషన్ ఛారిటబుల్ ట్రస్ట్' (టీఎన్‌డీఏఎఫ్‌సీటీ) పేరుతో ఉచిత నివాస, సహాయ సహకారాలందిస్తున్న సీమా చంద్రన్ దీనిపై మాట్లాడుతూ.. డాబాలపై సౌర విద్యుత్తు వ్యవస్థ (రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్)తో విద్యుత్తు బిల్లులు తగ్గడానికి బదులుగా తమకు భారాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. నెట్ ఫీడ్ ఇన్‌ఛార్జీల కింద అందించే టారిఫ్‌తో నెట్‌వర్క్ ఛార్జీలు కూడా చెల్లిస్తున్నామని, అది నెట్ మీటరింగ్ కేటగిరీ కింద ఉంటే తమకు కొంత మేరకైనా ప్రయోజనం కలుగుతుందని వివరించారు.

పాఠశాలలకు మినహాయింపు ఉండాలి

ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు కొనసాగించి పీడబ్ల్యూడీ సంస్థలకు ఎలాంటి వెసులుబాటు కల్పించలేదు. దివ్యాంగుల సంస్థలకు తక్కువ సుంకాలు వసూలు చేయాలని గోవిందకృష్ణ గత ఏడాది తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్)కు లేఖ రాశారు. ప్రభుత్వ సంస్థల మాదిరిగానే వాటిపై కూడా వసూలు చేస్తున్నారని, వినియోగదారులను తిరిగి వర్గీకరించడం విధాన నిర్ణయమని పేర్కొంటూ ప్రభుత్వం నుంచి ఆయనకు సమాధానం అందింది. అయితే ఇప్పుడు అలాంటి సంస్థలకు మినహాయింపు కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు గోవిందకృష్ణ లేఖ రాశారు. ముందుగా దివ్యాంగుల కోసం నడుస్తున్న 18 పాఠశాలలకు మినహాయింపు కల్పించాలని ముఖ్యమంత్రికి లేఖలో విన్నవించారు.

కేరళలో నిఫా వైరస్ వ్యాప్తి

రాష్ట్ర సరిహద్దులో తనిఖీలు ముమ్మరం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పొరుగు రాష్ట్రమైన కేరళలో నిఫా వైరస్ వ్యాప్తి అధికంగా ఉన్న కారణంగా రాష్ట్ర సరిహద్దులో ఆరోగ్య శాఖ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. నీలగిరి జిల్లా గూడలూర్ సమీపంలోని కేరళ రాష్ట్రం మలప్పురం జిల్లాలో నిఫా వైరస్ వ్యాపిస్తోంది. దీంతో సరిహద్దు ప్రాంతమైన నీలగిరి జిల్లా గూడలూర్ సమీపంలోని నాడుగాణిలో కేరళ నుంచి వస్తున్న వాహనాల్లో వారిని, ప్రజలను క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు.

వాహనాల్లో వస్తున్న వారిని పరీక్షిస్తున్న దృశ్యం

అన్నదానం చేస్తున్న డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి తదితరులు

లక్ష మందికి 'శ్రీచైతన్య' అన్నదానం

వడపళని, న్యూస్‌టుడే: విద్యా రంగంలో గత 40 ఏళ్లుగా విశిష్ట సేవలందిస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులైన డాక్టర్ బీఎస్ రావు వర్ధంతిని పురస్కరించుకుని తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గతేడాది గురుపౌర్ణమిని పురస్కరించుకుని విద్యా సంస్థల అధ్యక్షురాలు డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి నేతృత్వంలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం 2025 జులై 10వ తేదీ వరకు జరిగింది. ప్రముఖ పర్వదినాలలో సుమారు లక్ష మందికి అన్నదానం చేసినట్లు విద్యా సంస్థల తరఫున శనివారం ఓ ప్రకటన విడుదలైంది.

కాలువలో దిగి ఆందోళన చేస్తున్న రైతులు

సాగుకు నీరు విడుదల చేయాలని రైతుల ఆందోళన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ జిల్లా ఉడుమలై సమీపంలోని అమరావతి ఆనకట్ట ద్వారా కొత్త ఆయకట్టు కింద 25వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆనకట్ట పరివాహక ప్రాంతాలలో గత కొన్ని వారాలుగా కురిసిన వర్షాలకు జలాశయానికి నీటిరాక పెరిగింది. ప్రధాన కాలువ ద్వారా 450 క్యూబిక్ అడుగుల మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తున్నారు. ఇంతలో జలవనరులశాఖ అధికారులు ఏడు రోజులుగా తారాపురం సహా వివిధ ప్రాంతాలకు నీరు ప్రవహించే కాలువల తూములను మూసివేసి ప్రధాన కాలువ ద్వారా మిగులు జలాలను విడుదల చేస్తున్నారు. దీంతో అధికారుల తీరును ఖండిస్తూ వంద మందికిపైగా రైతులు శనివారం సెంగడిపుదూర్ ప్రధాన కాలువలో దిగి ఆందోళన చేశారు.

సింగపూర్ విమానం ఇంజెన్‌లో సమస్య

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి సింగపూర్ వెళ్లాల్సిన సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానం శనివారం గంట ఆలస్యంగా బయలుదేరింది. సింగపూర్ నుంచి ఉదయం 9.08 గంటలకు చెన్నైకి చేరుకున్న విమానం 10.30 గంటలకు బయలుదేరడానికి సిద్ధమైంది. 217 మంది ప్రయాణికులతో విమానం రన్‌వేలో బయలుదేరింది. టేకాఫ్ చేసే సమయంలో పైలట్ ఒక ఇంజిన్‌లో సాంకేతిక సమస్యను గుర్తించి వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించారు. సమాచారం తెలుసుకున్న ఇంజినీర్ల బృందం ఇంజిన్‌లో సమస్యను పరిష్కరించారు. అనంతరం విమానం గంట ఆలస్యంగా 11.30కు బయలుదేరిందని అధికారులు పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో పేలవమైన ఫలితాలు

– న్యూస్‌టుడే, వడపళని

నాన్ అటానమస్‌లలోనే అధికం

ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరేందుకు ప్రస్తుతం కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని అన్నా వర్సిటీ పరిధిలో ఉన్న నాన్ అటానమస్ కళాశాలల్లో ఇటీవల జరిగిన సెమిస్టర్ పరీక్షల ఫలితాలు దయనీయంగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాంటి కోర్సుల్లో చేరే విద్యార్థులు సరైన కళాశాలలను ఎంపిక చేసుకోవడం లేదని విద్యా నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక విద్యా డైరెక్టరేట్ (డీఓటీఈ) పేర్కొన్న మేరకు 2024 డిసెంబరులో నిర్వహించిన సెమిస్టర్ పరీక్షల్లో 291 నాన్ అటానమస్ కళాశాలల్లో 40 మాత్రమే పది కన్నా ఎక్కువ శాతం ఫలితాలు చూపించాయి. తంజావూరు, తిరువళ్లూరులో అయితే ఉత్తీర్ణత శాతం అసలు లేదు. కళ్లకురిచ్చి కళాశాలల్లో నాలుగు సెమిస్టర్ పరీక్షలకుగాను 364 మంది విద్యార్థులు హాజరుకాగా మొత్తం ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా ధర్మపురిలో 426 మందికిగాను 420 మంది ఫెయిలయ్యారు. కన్నియాకుమరిలో 847 మంది పరీక్ష రాయగా 46 మంది ఉత్తీర్ణులయ్యారు. కాంచీపురంలో 96.53 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఈ మాదిరిగా 12 కళాశాలలు 80 నుంచి 89 శాతం ఉత్తీర్ణతను చూపిస్తున్నాయి.

సరైన మార్గదర్శకాలు లేకనే..

దీనిపై 'అసోసియేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్(ఏయూటీ)' వైస్ ఛైర్మన్ పి.తిరునావుక్కరసు మాట్లాడుతూ.. విద్యార్థులకు కోర్సులు, కళాశాలలు ఎంపిక చేసుకునేందుకు సరైన మార్గదర్శకాలు లేకపోవడం ఇందుకు కారణంగా పేర్కొన్నారు. పలు కళాశాలల్లో అర్హత కలిగిన ఆచార్యుల కొరత, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా మరో కారణమని తెలిపారు. మరో కళాశాలకు వెళ్లే వీలులేక, సరైన మార్గదర్శకాలు లేక అక్కడే చదువుతుండటంతో ఫలితాలు సరిగ్గా రావట్లేదని వివరించారు. సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రమేయంతో పేలవమైన పని తీరు కనబరచిన కళాశాలల గుర్తింపు రద్దు చేయలేమని అన్నా వర్సిటీ మాజీ ఆచార్యులు ఒకరన్నారు.

విద్యార్థినికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మునిరత్నం

విద్యార్థుల చదువుకు ఎమ్మెల్యే ఆర్థికసాయం

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్ సమీపం తగరకుప్పం గ్రామానికి చెందిన సంధ్య, మామండూర్ గ్రామానికి చెందిన కిశోర్, శోళింగర్‌కు చెందిన సరిగ, రక్ష, లక్ష్మీ, రాజేష్ కళాశాల విద్యార్థులు. వీరు తమ చదువుకు ఆర్థికసాయం అందించాలని శోళింగర్ ఎమ్మెల్యే మునిరత్నాన్ని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శనివారం తన కార్యాలయంలో ఆరుగురు విద్యార్థులకు తలా రూ.10వేల చొప్పున రూ.60వేలు అందజేశారు.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

FINANCIAL SERVICES
పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు హౌస్ లోన్ సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY
MACHINERY FOR SALE
For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

PLOT FOR SALE
GENERAL
TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91', Near RTC Bus stand. Suitable for Commercial. Con: 94415 74455.

JOBS
హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం॥ 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

శ్యామాప్రసాద్ ముఖర్జీ త్యాగం చిరస్మరణీయం: గవర్నర్

చెన్నై, న్యూస్‌టుడే: రాజకీయవేత్త డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ త్యాగం చిరస్మరణీయమని గవర్నర్ ఆర్.ఎన్.రవి తెలిపారు. దిల్లీలోని డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ రీసెర్చ్ ఫౌండేషన్ తరఫున ఆయన 125వ జయంతి ఉత్సవాలను గిండిలోని రాజ్‌భవన్ ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఆహూతులు పాల్గొన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి గవర్నర్ ఆర్.ఎన్.రవి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... దేశవిభజన సమయంలో భారత్‌తో పశ్చిమ బెంగాల్ ఉండేలా చేయడంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ కృషి కీలకమన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో జమ్ము-కశ్మీర్‌ను సమన్వయం చేసేందుకు ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. గత 11 ఏళ్లలో భారతదేశం చారిత్రాత్మక మార్పునకు గురైందని, 30కోట్లకుపైగా జనాభా దారిద్ర్యం నుంచి విముక్తి పొందిందని తెలిపారు. ప్రపంచ నాలుగో అతిపెద్ద ఆర్థికశక్తిగా దేశం రూపాంతరం చెందిందన్నారు.

ప్రసంగిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

రితన్య ఆత్మహత్య కేసు సీబీఐకు మార్చాలని తండ్రి వినతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రితన్య ఆత్మహత్య కేసుని సీబీఐకు మార్చాలని ఆమె తండ్రి అన్నాదురై కోయంబత్తూర్ ఐజీ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కేసులో దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరస్థులకు శిక్ష పడేలా చేయాలని తాను వినతి పత్రం అందించానని తెలిపారు. ఎంత త్వరగా చేయగలమో చేస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. పోస్ట్‌మార్టం నివేదిక, ఆడియో నివేదిక ఇంకా రాలేదన్నారు. కేసు దర్యాప్తు నెమ్మదిగా సాగుతోందన్నారు. దర్యాప్తు అధికారిపై తమకు అనుమానం ఉందన్నారు. కేసును సీబీఐకు అప్పగించాలని కోరామన్నారు.

నిండిన వీరాణం చెరువు

వేళచ్చేరి: కడలూర్ జిల్లా కాట్టుమన్నార్ కోవిల్ సమీప లాల్‌పేటలో ఉన్న వీరాణం చెరువు నుంచి చెన్నై నగరానికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దీంతోపాటు కడలూర్ జిల్లాలోని వేలాది ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. ఈ చెరువు పూర్తి సామర్థ్యం 47.50 అడుగులు కాగా వివిధ వనరుల నుంచి చెరువుకు 1337 క్యూబిక్ అడుగుల నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం చెరువు పూర్తిగా నిండటంతో చెన్నై తాగునీటి అవసరాలకు సెకనుకు 74 క్యూబిక్ అడుగుల నీటిని విడుదల చేశారు.

రాష్ట్రంలో విజయం సాధిస్తే కూటమి పాలనే: అమిత్‌షా

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడులో అన్నాడీఎంకే, భాజపా కూటమి విజయం సాధిస్తే కూటమి పాలనేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే, భాజపా కూటమి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పాలనపై రెండు పార్టీలు పరస్పర వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నాయి. కూటమి పాలన అని భాజపా, అందుకు అవకాశమే లేదని అన్నాడీఎంకే నేతలు చెబుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్తా పత్రికతో మాట్లాడిన అమిత్‌షా తమిళనాడులో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తే కూటమి పాలన ఉంటుందని తెలిపారు. కూటమిలోకి విజయ్ వచ్చే అవకాశం ఉందా అని విలేకరులు ప్రశ్నించగా అనేక పార్టీలను ఒకే కూటమిలో సమన్వయపరిచేందుకు యత్నిస్తున్నామని బదులిచ్చారు.

చెన్నైలో శుక్రవారం రాత్రి జరిగిన ఆహారశాఖ మంత్రి చక్రపాణి కుమార్తె దీప్తా-శివప్రదీప్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వెంట ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్‌బీ రాజా తన పుట్టినరోజు సందర్భంగా శనివారం తన సతీమణితో కలిసి ముఖ్యమంత్రి స్టాలిన్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం. – న్యూస్‌టుడే, చెన్నై

వైభవంగా గరుడ వాహన సేవ

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్‌లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జ్యేష్ఠ మాస గరుడసేవ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. తర్వాత బంగారు గరుడ వాహనంపై స్వామివారిని కొలువుదీర్చి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


గరుడ వాహనంపై భక్తోశిత పెరుమాళ్

కమనీయం.. పాండురంగస్వామి కల్యాణోత్సవం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి సమీపంలోని అగ్రహారం శివాజి నగర్‌లో కొలువుదీరిన రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి తిరుకల్యాణోత్సవం ఘనంగా జరిగింది. హోసూర్ కృష్ణమూర్తి భాగవతార్ భజన కార్యక్రమం ఏర్పాటైంది. అనంతరం అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం విట్టల్, రఘుమాయి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు చేశారు.

అలంకరణలో రుక్మిణీ సమేత పాండురంగస్వామి

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో సుందరకాండ పఠనం

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై షావుకారుపేటలోని మహామంత్ర భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ షోడశ నామ 92వ అఖండ సంకీర్తన సప్తాహం గురువారం నుంచి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం భక్తులు అనేకులు సుందరకాండ బృంద పఠనం చేశారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన కూరగాయల ఉత్సవం ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమంగా డాక్టర్ జె.శ్రీనిబాబు ఆలపించిన భక్తి గేయాలు అలరించాయి. మండలి అధ్యక్షులు వీరబొమ్మల జనార్దనరావు ఉత్సవ ఉభయదారులను, కళాకారులను సత్కరించారు. కార్యదర్శి కొత్తబాల నరసింహులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సుందరకాండ పఠనంలో భక్తులు

స్వామివారి ఎదుట పరచిన కూరగాయలు

వయో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరకులు

ఇప్పటివరకు 7.5 లక్షల మందికి లబ్ధి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 7.5 లక్షల మంది వయోవృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరకులు తీసుకెళ్లి అందజేశారు. 2.25 లక్షల గృహాలు మూసి ఉన్న కారణంగా అందజేయలేని పరిస్థితి నెలకొన్నట్లు సహకార, ఆహార వస్తువుల పంపిణీ శాఖాధికారులు తెలిపారు. రాష్ట్రంలో 34,814 రేషన్ దుకాణాల ద్వారా 2,26,68,771 రేషన్ కార్డులకు ఆహార వస్తువులు పంపిణీ చేస్తున్నారు. రేషన్ కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి సరకులు అందజేసే పథకాన్ని అమలుచేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు రాష్ట్ర అధికారులు వెళ్లి అక్కడ పథక అమలు తీరు పరిశీలించారు. అనంతరం రాష్ట్రంలో అమలుపరచడానికి సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలించింది. ఆ ప్రకారం 70ఏళ్లు దాటిన 15 లక్షల మంది రేషన్ కార్డుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయాలని నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా చెన్నై, తిరునెల్వేలి, శివగంగై, దిండిగల్లు, రాణిపేట, ఈరోడ్, ధర్మపురి, నాగపట్టిణం, నీలగిరి, కడలూర్ జిల్లాలలో తలా రెండు డివిజన్‌లను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి ఇంటి వద్దకే తీసుకెళ్లి అందజేశారు. మొత్తం 15 లక్షల మంది సీనియర్ సిటిజన్లుండగా 7.5 లక్షల మందికి పంపిణీ చేశారు. ప్రయోగాత్మక ప్రయత్నం పూర్తయిన నేపథ్యంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన తర్వాత లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఇంటి వద్దకే తీసుకెళ్లి అందజేయవచ్చని సహకార, ఆహార పంపిణీ శాఖాధికారులు తెలిపారు.

ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పుస్తక ప్రదర్శన ప్రారంభం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా యంత్రాంగం, తమిళనాడు అరివియల్ ఇయక్కం సంయుక్తంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ప్రదర్శన ఈనెల 22వ తేదీ వరకు ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు తిలకించవచ్చు. మొత్తం 110 స్టాళ్లలో లక్షకు పైగా శీర్షికలతో పుస్తకాలను కొలువుదీర్చారు.

ఏదో చెప్పబోయి బుక్ అయ్యాను: రజనీకాంత్

చెన్నై, న్యూస్‌టుడే: ఎంపీ వెంకటేశన్ రాసిన 'వేళ్పారి' పుస్తకం లక్ష ప్రతులు దాటి అమ్ముడుపోతున్న నేపథ్యంలో విజయోత్సవాన్ని చెన్నై నగరంలోని కలైవాణర్ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమంలో నటుడు రజనీకాంత్ మాట్లాడుతూ... ఏమి మాట్లాడాలి, మాట్లాడకూడదనే విషయాన్ని అనుభవం చెబుతోందన్నారు. కొన్ని రోజుల కిందట ఓల్డ్ స్టూడెంట్ గురించి మాట్లాడినప్పుడు హాలులోని అందరూ నవ్వడంతో తర్వాత కొనసాగించలేకపోయానని తెలిపారు. దీంతో అర్థాంతమైన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయని పేర్కొన్నారు. అలా ఏదో చెప్పబోయి బుక్ అయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమానికి నటులు శివకుమార్, కమల్‌హాసన్‌లను ఆహ్వానించి ఉండాల్సిందన్నారు. వారికి పుస్తక పరిజ్ఞానం ఎక్కువగా ఉందని తెలిపారు. 75ఏళ్ల వయసులో కూలింగ్ గ్లాస్ పెట్టుకుని స్లో మోషన్‌లో నడిచే తనను ఎందుకు పిలిచారంటూ ఛలోక్తులు విసిరారు. వేళ్పారి పుస్తకాన్ని పూర్తిగా చదవలేదని, అది సినిమాగా రూపొందుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ... తన తొలి కలల చిత్రంగా 'ఎందిరన్' (తెలుగు వెర్షన్ 'రోబో') ఉందన్నారు. ప్రస్తుతం 'వేళ్పారి' ఉందని, ఇది ప్రపంచం కీర్తించే తమిళ రచనగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది సరికొత్త సాంకేతికతను పరిచయం చేసే కథగా ఉందన్నారు.

సంబరాల్లో చిత్రబృందం

ఎక్స్‌రే కణ్ణళ్ చిత్రీకరణ పూర్తి

చెన్నై, న్యూస్‌టుడే: ఎం.ఎ.బాలా కథ రాసి, దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం 'ఎక్స్‌రే కణ్ణళ్'. ఇందులో ప్రధానపాత్రను యాషికా ఆనంద్ పోషించగా ఆమెకు జోడీగా వైద్యుడు రామ్ ప్రసాద్ నటించారు. మిస్టరీ థ్రిల్లర్ కథాంశంతో కూడిన ఈ సినిమా చిత్రీకరణ చెన్నై, దాని పరిసర ప్రాంతాల్లో చేపట్టారు. ఈ నేపథ్యంలో చిత్రీకరణ పనులు పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. సంబరాలు చేసుకున్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.

సూర్యను విమర్శించొద్దు

దర్శకుడు అనల్ అరసు

చెన్నై, న్యూస్‌టుడే: విజయ్ సేతుపతి కుమారుడు సూర్య కథానాయకుడిగా తమిళ చిత్రపరిశ్రమకు పరిచయమైన చిత్రం 'ఫీనిక్స్'. ఇటీవల చెన్నై నగరంలో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో చూయింగ్ గమ్ నములుతూ అభిమానులతో సూర్య మాట్లాడటంతో విమర్శలకు దారితీసింది. తొలి చిత్రంతోనే పోజు అవసరమా? అంటూ నెటిజన్లు విమర్శిస్తూ ట్రోల్ చేశారు. ఈ నేపథ్యంలో చిత్ర విజయోత్సవంలో దర్శకుడు అనల్ అరసు మాట్లాడుతూ... సూర్యను విమర్శించేవారు, ట్రోల్ చేసేవారు ఆయన జీవితంతో మాత్రమే ఆడుకోవడం లేదన్నారు. ఈ చిత్రం ద్వారా కొత్తగా సినీరంగ ప్రవేశం చేసిన అందరి జీవితాలతోనూ ఆడుకుంటున్నారని తెలిపారు. ఒక చిత్రంతో పలువురి జీవితాలు ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని గుర్తించి ప్రవర్తిస్తే మంచిదన్నారు. సూర్య వైపు చూస్తూ... 'తప్పు అని తెలిస్తే వెంటనే క్షమాపణ కోరండి, విమర్శకులను బంధువులుగా చూడండి, అప్పుడే పలు సమస్యలు పరిష్కారమవుతాయి' అని సూచించారు.

శ్రీవారి సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. వీరికి దాదాపు 16 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. క్యూలైన్‌లోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా అన్నప్రసాదం, పాలు, తాగునీరు నిరంతరాయంగా అందిస్తున్నారు. శుక్రవారం స్వామివారిని 70,217 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.84 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

శ్రీముఖలింగేశ్వరుని సేవలో మారిటైమ్ బోర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ

టి.ఎన్.వెంకటేశ్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న తహసీల్దారు జె.రామారావు

జలుమూరు, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయాన్ని మారిటైమ్ బోర్డ్, పోర్ట్స్ తమిళనాడు విభాగ ప్రిన్సిపల్ సెక్రెటరీ టి.ఎన్.వెంకటేశ్ శనివారం సందర్శించారు. దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. పేరు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు జె.రామారావు, ఆర్ఐ కిరణ్ పాల్గొన్నారు.

అరక్కోణం: రాణిపేటలోని కారై కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టరు చంద్రకళ ● పళ్లిపట్టు: సాయిశ్రీ మహోన్నత పాఠశాలలోని కేంద్రంలో పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

గ్రూప్-4 పరీక్షా కేంద్రాల్లో తనిఖీ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లాలోని ఏడు ప్రాంతాల్లో టీఎన్‌పీఎస్‌సీ తరఫున 85 గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాణిపేట పట్టణంలోని కారై ప్రాంతంలో ఉన్న ఆదిద్రావిడ సంక్షేమ ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో కేంద్రాన్ని జిల్లా కలెక్టరు చంద్రకళ శనివారం పరిశీలించారు. ● పళ్లిపట్టు: పళ్లిపట్టు తాలూకాలో 9 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 1794 మంది పరీక్ష రాశారు. 308 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఆర్‌కే పేట తాలూకాలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేయగా 1876 మంది హాజరయ్యారు. 258 మంది పరీక్షకు రాలేదు.

కాంచీపురం నారాయణగురు మెట్రిక్యులేషన్ పాఠశాలలో ఏర్పాటైన గ్రూప్-4 పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కలైసెల్వి, కాంచీపురం సబ్ కలెక్టర్ ఆశిక్ అలీ - కాంచీపురం, న్యూస్‌టుడే

అన్నాడీఎంకేది ప్రజాపాలన: ఈపీఎస్

మాట్లాడుతున్న పళనిసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకేది కుటుంబ పాలన కాదని, ప్రజాపాలన అని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. కడలూరు ఉత్తర జిల్లా పారిశ్రామికవేత్తల సంఘం, సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమలదారులు, రైతులు, వ్యాపారులతో సమావేశం శనివారం పుదుచ్చేరి పూర్వాసుప్పంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న ఎడప్పాడి పళనిసామి మాట్లాడుతూ.. తన పాలనలో కరువు, తుపానులు, కరోనా వంటి విపత్తులు వచ్చాయని గుర్తుచేశారు. అయినా ఆ సమయంలో అందుబాటులో ఉన్న నిధులతో తాము సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేశామన్నారు. డీఎంకే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురుకాలేదన్నారు. ఒకసారే వరదలు వచ్చాయన్నారు. అన్నాడీఎంకే హయాంలో కడలూరులో అధునాతన బస్టాండ్ నిర్మించడానికి స్థలం కేటాయించామన్నారు. అధికారం మారడంతో అది మధ్యలోనే ఆగిపోయిందన్నారు. అన్నాడీఎంకేది కుటుంబ పాలన కాదని, ప్రజాపాలనగా స్పష్టం చేశారు. తమ పాలనలో శాంతిభద్రతలు సరిగా ఉండేవన్నారు. 2026 ఎన్నికల్లో అన్ని సంఘాల వారు ఏకాభిప్రాయంతో తమకు అండగా నిలవాలని కోరారు.

డీఎంకే ఉప ప్రధానకార్యదర్శి, పార్టీ రాజ్యసభాపక్ష నేత తిరుచ్చి శివకు అన్నా అరివాలయంలో కేటాయించిన సీట్లో శనివారం ముఖ్యమంత్రి స్టాలిన్ శనివారం కూర్చోబెట్టారు. వెంట పార్టీ ప్రధానకార్యదర్శి, మంత్రి దురైమురుగన్, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి తదితరులు ఉన్నారు. - న్యూస్‌టుడే, చెన్నై

డీఎంకే విద్యావేత్తల విభాగ కార్యదర్శిగా నియమితులైన ఎంపీ తమిళచ్చి తంగపాండియన్ శనివారం పార్టీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అన్నా అరివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. - న్యూస్‌టుడే, చెన్నై

అమిత్‌షా వస్తున్నారంటే డీఎంకే నేతల భయం

నయినార్ నాగేంద్రన్

ప్యారిస్, న్యూస్‌టుడే: అమిత్ షా తమిళనాడు వస్తున్నారంటేనే డీఎంకే నేతలు భయపడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఎద్దేవా చేశారు. మదురై కార్పొరేషన్‌లో పన్నుల విధింపులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మదురై పుదూర్‌లో శనివారం భాజపా తరఫున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ నేతృత్వంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాగేంద్రన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకున్నప్పటి నుంచి ముఖ్యమంత్రికి ఓటమి భయం ఏర్పడిందన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్రానికి వస్తున్నారంటేనే డీఎంకే నేతలు భయపడుతున్నారని తెలిపారు.

ఆయన చెప్పేది వేదవాక్కు: ఎల్.మురుగన్

సైదాపేట, న్యూస్‌టుడే: అమిత్‌షా చెప్పేది వేదవాక్కు అని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ తెలిపారు. శనివారం ఆయన చెన్నైలో విలేకర్లతో మాట్లాడారు. అన్నాడీఎంకే- భాజపా కూటమి, ప్రభుత్వంపై అమిత్‌షా ఏది చెబితే అదే నిర్ణయమని, ఆయన తమ జాతీయ నేత అన్నారు. డీఎంకే కూటమి నుంచి తిరుమావళవన్, వైగో, కమ్యూనిస్టులు బయటకు వెళ్లే అవకాశం ఉందన్నారు.

మై ఫుడ్ మై హెల్త్ పుస్తకావిష్కరణ

వడపళని, న్యూస్‌టుడే: మానవుల్లో పెరిగిపోతున్న జీవనశైలి వ్యాధులను పోషకాహారం ద్వారా ఎదుర్కోవడానికి అపోలో హాస్పిటల్స్ శనివారం 'మై ఫుడ్ మై హెల్త్' పేరిట పుస్తకాన్ని విడుదల చేసింది. అపోలో హాస్పిటల్స్ గ్రూపులోని ప్రముఖ డైటీషియన్లు రాసిన పుస్తకానికి, హాస్పిటల్స్‌లోని 'ఇంద్రప్రస్థ' డైటెటిక్స్ కన్సల్టెంట్ అనితా జతాన డిజైన్ చేశారు. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరికీ ఉపయోగపడేలా పోషకాహార మార్గదర్శకత్వంతో అందరినీ సన్నద్ధం చేయడానికి పుస్తకం తయారు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుచరిత రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి కాపీని అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డికి అందేశారు. అనంతరం డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి ప్రసంగించారు. ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో 'మై ఫుడ్ మై హెల్త్' పుస్తకం ద్వారా మరో అడుగు ముందుకు వెళ్తున్నామన్నారు. పోషకాహారంపై అవాస్తవ ప్రచారం విస్తృతంగా ఉన్న ప్రస్తుత కాలంలో ఈ పుస్తకం ద్వారా అందరికీ మంచి ఫలితాలు కనిపిస్తాయని డైటెటిక్స్ కన్సల్టెంట్ అనితా జతన అన్నారు. అపోలోలో ఏళ్ల తరబడి అనుభవం కలిగిన డైటీషియన్లు, న్యూట్రిషియన్లు దాఫ్నీ డీకే, ప్రియాంక రొహత్గి, హరిత శ్యామ్, లేఖ శ్రీధరన్, బబిత జి.హజారికా, చంపా మజుందర్, వర్ష గోరే, సంధ్య సింగ్ ఎస్, సునితా సాహూ పుస్తకాన్ని రాశారు. ప్రతి వ్యక్తి జీవితాంతం ఆరోగ్యానికి తోడ్పడే సమాచారం, మంచి నిర్ణయాలను తీసుకోవడానికి పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని జతన పేర్కొన్నారు.

పుస్తకావిష్కరణలో సుచరిత రెడ్డి, అపోలో ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి తదితరులు

కొలనులో మునిగి ముగ్గురు బాలుర మృతి

మృతులు (పాతచిత్రాలు)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా తిరువెంగప్పుడయాన్ పట్టి గ్రామానికి చెందిన కనకరాజ్ కుమారుడు మాధవన్ (10), సెంథిల్ కుమారుడు బాలమురుగన్ (10), శ్రీధర్ కుమారుడు జశ్వంత్ (8) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5, 3వ తరగతులు చదువుతున్నారు. శుక్రవారం గ్రామస్థులు సమీపంలోని మరుదుకుడి గ్రామంలోని ఆలయ ఉత్సవాలకు వెళ్లారు. ఈ క్రమంలో మాధవన్, బాలమురుగన్, జశ్వంత్ కలిసి అదే ప్రాంతంలోని కొలనులో స్నానం చేయడానికి దిగి లోతులో మునిగిపోయారు. కాసేపటి తర్వాత పిల్లలు కనిపించలేదని గుర్తించిన వారి తల్లిదండ్రులు పలుచోట్ల వెతికారు. కొలను ఒడ్డున పిల్లల దుస్తులను చూసి దిగ్భ్రాంతి చెందారు. కొలనులో దిగి గాలించి ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై: ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ స్తంభం పైనుంచి పడి లైన్ ఇన్‌స్పెక్టరు...

ఆర్కేనగర్: తిరుచ్చి జిల్లా మణప్పారై సమీపంలోని కరుంగుళం ప్రాంతానికి చెందిన జేమ్స్ (50) పుత్తానత్తం ఎలక్ట్రికల్ సబ్ డివిజన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయన ఎప్పటిలాగానే శనివారం లైన్ సరిచూసేందుకు 36 అడుగుల ఎత్తున్న విద్యుత్ స్తంభం పైకెక్కారు. అదుపుతప్పి కింద పడటంతో తల పగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లైన మరుసటి రోజు వెళ్లిపోయిన యువతి

మనస్తాపంతో వరుడు ఆత్మహత్య

శివషణ్ముగం, దీప పెళ్లి ఫొటో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా పరమత్తివేలూర్ ప్రాంతానికి చెందిన శివషణ్ముగం(35) మొదటి భార్యకు విడాకులిచ్చి విరుదునగర్ జిల్లా ఆలంపట్టి మారియమ్మన్ కోవిల్ ప్రాంతానికి చెందిన దీపను ఈనెల 7వ తేదీ వివాహం చేసుకున్నాడు. పెళ్లికి వరుడి తరఫువారు మాత్రమే హాజరయ్యారు. వధువు తరఫున ఎవరూ రాలేదు. వివాహ సమయంలో శివషణ్ముగం సంబంధం కుదిర్చిన మధ్యవర్తికి రూ.లక్ష, ఎదురుకట్నంగా దీపకు రూ.లక్ష ఇచ్చాడు. ఇదిలా ఉండగా పెళ్లైన మరుసటి రోజు శివషణ్ముగం తన భార్యను తిడుమలై రాజాంపాలయంలోని తన అక్క ఇంటికి తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచి చూడగా దీప కనిపించలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. మధ్యవర్తి, ఆమె సెల్‌ఫోన్‌లు స్విచ్ఛాఫ్ వచ్చాయి. మోసపోయినట్లు గ్రహించిన శివషణ్ముగం 10వ తేదీ సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై నల్లూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దీప సహా ఆరుగురి కోసం గాలిస్తున్నారు.

నగల కోసం వృద్ధురాలి హత్య

కులంధై తెరసు (పాతచిత్రం)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి జిల్లా మణప్పారై సమీపం పెరియకులత్తుపట్టికి చెందిన మాణిక్యం భార్య కులంధై తెరసు (65). భర్త చనిపోవడంతో ఆమె ఒంటరిగా జీవిస్తోంది. వీరి ఇద్దరి పిల్లలకు వివాహాలై వేరే ప్రాంతాల్లో ఉంటున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి కులంధై తెరసు ఇంటి బయట నిద్రించింది. అర్ధరాత్రి అక్కడకు వచ్చిన దుండగులు ఆమె గొంతు కోసి హత్య చేసి చెవి కమ్మలు, ముక్కుపుడక, మెడలోని బంగారు గొలుసు దోచుకొని పారిపోయారు. ఉదయాన్నే రక్తపుమడుగులో ఉన్న వృద్ధురాలిని చూసిన స్థానికులు దిగ్భ్రాంతి చెందారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

భార్యపై తుపాకీ కాల్పులు జరిపిన భర్త

ముగ్గురికి గాయాలు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం సమీప వాక్కూర్‌కు చెందిన తెన్నరసు, అతని భార్య లావణ్యకు శనివారం ఉదయం గొడవ జరిగింది. ఆగ్రహించిన తెన్నరసు.. భార్య, చిన్నాన్న కుమారుడు కార్తిక్, తల్లి పచ్చయమ్మాళ్‌పై ఎయిర్ గన్‌తో కాల్పులు జరిపాడు. ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో ముడియంబాక్కం ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి ఆందోళనగా ఉంది. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక దర్యాప్తు జరిపారు. తెన్నరసు ఎయిర్ గన్‌ను ఆన్‌లైన్‌లో ఆర్డరు చేసి తెప్పించాడని, మద్యానికి బానిసైన అతను కుటుంబ సభ్యులతో గొడవపడి కాల్పులు జరిపినట్లు తెలిసింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శరవణన్ పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి తెన్నరసును అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మద్యం తాగించి బాలుడిపై దాడి

కోయంబత్తూర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ జిల్లా ఇచ్చిపట్టికి చెందిన దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. 15ఏళ్ల పెద్ద కుమారుడు సెంగంపాళ్యంలోని ప్రభుత్వ పాఠశాల వసతిగృహంలో ఉంటూ 9వ తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం బాలుడు పాఠశాలకు వెళ్లకుండా ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులను లిఫ్ట్ అడిగాడు. శ్యామలాపురంలో తనని దింపాలని చెప్పాడు. యువకులు కోయంబత్తూర్ సూలూర్ వద్ద ఉన్న మద్యం దుకాణానికి తీసుకెళ్లి మద్యం తాగాలని బలవంతం చేశారు. తాగిన తర్వాత దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన బాలుడిని అక్కడే వదిలేసి పారిపోయారు. గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి యువకుల కోసం గాలిస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న పుదుచ్చేరి లెక్చరర్

● రూ.9.69లక్షలు పోగొట్టుకొని ఆవేదన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పెరియకాలాపట్టులోని ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌ని ఫోన్‌లో సంప్రదించిన ఓ వ్యక్తి.. తాను దిల్లీ టెలికమ్యూనికేషన్స్ రెగ్యులేటరీ కమిషన్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. నీ పేరుపై చట్టవిరుద్ధంగా నగదు, సమాచార బదిలీ జరిగినట్లు గుర్తించామని తెలిపాడు. దీని గురించి విచారణ జరిపేందుకు దిల్లీ పోలీసులు నిన్ను సంప్రదిస్తారని చెప్పాడు. కాసేపటి తర్వాత దిల్లీ పోలీసునని మరో వ్యక్తి లెక్చరర్‌కు ఫోన్ చేసి నగదు మోసం కేసులో చిక్కుకున్నావని, అందుకు ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపాడు. కేసు నుంచి బయటపడాలంటే తమకు డబ్బులు పంపాలని సూచించాడు. నిజమని నమ్మిన లెక్చరర్ రూ.9.69లక్షలు అతని బ్యాంకు ఖాతాకు పంపారు. తర్వాత మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి పొట్లాలు

గంజాయి స్వాధీనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తమిళనాడుకు గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి 70.560 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ సమీపాన చెన్నై-కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారిపై కోటపోలూరు మలుపు వద్ద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. అప్పుడు అటుగా వచ్చిన ఓ కారును ఆపి సోదా చేశారు. అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కారులో ఉన్న చెన్నై మౌంట్ రోడ్డుకు చెందిన బిపిన్ నాథ్(38), పెరంబూరుకు చెందిన జె.రోహన్(36)ను అరెస్టు చేసి, వారి నుంచి రూ.14,11,200 విలువైన 70.560 కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిపై చెన్నై నగరంలో పలు కేసులు ఉన్నట్లు తెలిసింది.

రిపోర్టర్‌పై దాడి చేసిన ముగ్గురి అరెస్టు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కుళిత్తలై సమీపం పిళ్లైయార్‌తోపు ప్రాంతానికి చెందిన శివ(34) ఓ ప్రైవేట్ న్యూస్ ఛానెల్ రిపోర్టర్. ఈయన ఈ నెల 10వ తేదీ ద్విచక్ర వాహనంపై కుళిత్తలై బస్టాండ్‌కు వెళ్లారు. అక్కడి క్రాస్ వీధికి వెళ్లే క్రమంలో పెరియాండవర్ వీధికి చెందిన సత్తీశ్వరన్, శివ మధ్య గొడవ జరిగింది. అప్పుడు వెనుక ద్విచక్ర వాహనంపై వచ్చిన సత్తీశ్వరన్ స్నేహితులు కనకరాజ్(23), తమీమ్ అన్సారి(21).. శివపై దాడికి పాల్పడ్డారు. అంతేకాకుండా అతని వద్ద ఉన్న రూ.వెయ్యి లాక్కుని పారిపోయారు. తీవ్రంగా గాయడిన శివని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కుళిత్తలై పోలీసులు కేసు నమోదు చేసుకొని సత్తీశ్వరన్, కనకరాజ్, తమీమ్ అన్సారిని అరెస్టు చేసి శుక్రవారం సబ్ జైలుకి తరలించారు.

హత్యాయత్నం కేసులో మరొకరు...

అరెస్టయిన శరణ్‌నివాస్

ప్యారిస్: చెన్నై నుంగంబాక్కంలోని బార్‌లో మే 22వ తేదీ సెల్వభారతి అనే వ్యక్తి మద్యం తాగుతుండగా పక్కనున్న తిరువాన్మియూర్‌కి చెందిన రాజా, అతని ఐదుగురు స్నేహితులు గొడవ పడి పరస్పరం దాడి చేసుకున్నారు. బార్ యజమాని వెంకట్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి ప్రసాద్, గణేశ్‌కుమార్ మొదలైన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో పరారీలో ఉన్న శరణ్‌నివాస్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు.

పోక్సో కేసులో ఆశ్రమ యజమాని సహా ముగ్గురు...

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లా వండలూర్ సమీపంలోని ఓ ప్రైవేటు అనాథాశ్రమంలో 18 మంది బాలికలు ఉంటూ చదువుకుంటున్నారు. ఆశ్రమాన్ని ఓ మహిళ, ఆమె తండ్రి కలిసి నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం చెంగల్పట్టు జిల్లా బాలల సంరక్షణ అధికారులు ఆశ్రమంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బాలికలు.. ఆశ్రమ యజమాని కారు డ్రైవర్ పళని తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు వండలూర్ ఆల్ ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ఆశ్రమ యజమాని, అతని 40ఏళ్ల వయసున్న కుమార్తె, కారు డ్రైవర్‌ను శనివారం పోక్సో కేసులో అరెస్టు చేశారు. ఆశ్రమ యజమాని అనారోగ్యానికి గురవడంతో ఆసుపత్రికి తరలించారు.

ప్రేమ పేరుతో యువతిని మోసగించిన యువకుడు...

ఇన్బరాజ్

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువతి డిగ్రీ పూర్తిచేసి ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంది. ఈమెను వస్త్ర తయారీ పరిశ్రమలో పనిచేస్తున్న తెక్కలూర్ గ్రామానికి చెందిన ఇన్బరాజ్ (23) నాలుగేళ్లుగా ప్రేమిస్తున్నట్లు తెలుస్తోంది. యువతి ఇన్బరాజ్‌కు అప్పుడప్పుడూ డబ్బులు కూడా ఇచ్చింది. ఇదిలా ఉండగా ఇన్బరాజ్‌కు మరో అమ్మాయితో వివాహం జరిగినట్లు తెలుసుకున్న ప్రేయసి అతనిపై తిరుత్తణి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఇన్బరాజ్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు...



అరెస్టయిన నిందితులు

తిరుత్తణి: తిరుత్తణి-చెన్నై బైపాస్ రోడ్డులో శనివారం ఉదయం పోలీసులు గస్తీలో ఉండగా బస్టాప్ వద్ద చేతుల్లో సంచులతో నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూడగానే అక్కడి నుంచి మెల్లగా జారుకోవడానికి ప్రయత్నించారు. అనుమానంతో పోలీసులు వారి వద్ద విచారించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి దర్యాప్తు చేశారు. వారు అసోం నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి తిరుత్తణి మీదుగా చెన్నైకు గంజాయి తరలిస్తున్నట్లు తెలిసింది. ఎక్సైజ్ పోలీసులు అసోం రాష్ట్రానికి చెందిన రాజురాయ్, శంకర్ రాయ్, ఆకాష్‌ను అరెస్టు చేసి వారి నుంచి 25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

లంచం తీసుకున్న ఇద్దరు అధికారులు...



తైయల్‌నాయకి, రాజా

ఆర్కేనగర్: తిరుచ్చి విమానాశ్రయం సమీపం వళ్లువర్ నగర్‌కు చెందిన బషీర్ అహ్మద్ భార్య రాబియా కొట్టపట్టు ప్రాంతంలో కొనుగోలు చేసిన ఇంటిని తన భర్త పేర రిజిస్ట్రేషన్ చేయించడానికి సాత్తనూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రత్యేక పట్టా ఇవ్వడానికి అసిస్టెంట్ సర్వేయర్ తైయల్‌నాయకి రూ.13వేలు లంచం అడిగింది. దీంతో రాబియా అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. వారి సూచన మేరకు రసాయనం పూసిన కరెన్సీ నోట్లను శుక్రవారం తైయల్‌నాయకికి ఇస్తుండగా అనిశా అధికారులు అరెస్ట్ చేశారు. అదేవిధంగా తిరుచ్చి తురైయూర్ తాలూకా పొన్నుసంగంబట్టికి చెందిన మురుగేశన్ 31 సెంట్ల భూమికి పట్టా పొందేందుకు సర్వేయర్ రాజాను సంప్రదించారు. ఇందుకు రాజా రూ.5వేలు లంచం అడిగాడు. దీంతో మురుగేశన్ అనిశా అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు రసాయనం పూసిన నోట్లను రాజాకు ఇస్తుండగా అధికారులు అరెస్ట్ చేశారు.

పొగాకు ఉత్పత్తులతో ఉన్న ఇద్దరు...

స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు, అరెస్టయిన నిందితులు

పళ్లిపట్టు: పళ్లిపట్టు తాలూకా పొదట్టూరుపేట సబ్ ఇన్‌స్పెక్టరు సుగంధి సిబ్బందితో శనివారం సింగసముద్రం ప్రాంతంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం బలిజకండ్రిగ గ్రామానికి చెందిన రాజశేఖర్ (36) నిషేధిత పొగాకు ఉత్పత్తులను తీసుకొచ్చి ఆర్‌కే పేటకు చెందిన చంద్రయ్య (45)కు విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. వారి నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు
తిరుపతి
ఆదివారం జులై 13, 2025

ప్రసన్న వెంకన్నకు పుష్పయాగం

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయిగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి పుష్పయాగం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు రెండు టన్నుల పుష్పాలను అందించారు. సాయంత్రం స్వామి తిరుచ్చిపై విహరించి భక్తులను కటాక్షించారు.

అష్టలక్ష్మీ.. వైభవం

తితిదే సంగీత నృత్య కళాశాల విద్యార్థినులు తమ ప్రదర్శనతో అబ్బురపరిచారు. కచ్చపి ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రదర్శించిన అష్టలక్ష్మి వైభవం నృత్య రూపకం ఆద్యంతం అలరించింది. కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల నేతృత్వంలో ఆకెళ్ల విభీషణశర్మ స్వరపరిచి దర్శకత్వం వహించారు. - న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో వేచిఉన్నారు. వీరికి దాదాపు 16 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,217 మంది దర్శించుకోగా రూ.3.84 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

కాణిపాకంలో.. కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పట్టింది. భక్తుల వసతులను ఆలయ ఈవో పెంచల కిషోర్, ఏఈవో రవీంద్రబాబు పర్యవేక్షించారు.

■ బాల శాస్త్రవేత్తలకు ఇన్‌స్పైర్ మనక్ ఆహ్వానం

పిల్లలూ.. చేస్తారా ప్రయోగాలు..!

ఆదివారం ప్రత్యేకం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శాస్త్రవేత్తలు ఏం చేస్తారు.. ఏం తెలుసుకుంటారు అని పిల్లల్లో ఓ ఆసక్తి ఉంటుంది. వారికి కొత్తగా ఏదైనా కనిపిస్తే చాలు దాని గురించి తెలుసుకోవాలని లోతుగా ఆలోచిస్తారు. అలాంటి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే 'ఇన్‌స్పైర్ మనక్' ఆహ్వానం పలుకుతోంది. ఇందుకు కేంద్ర సాంకేతిక జిజ్ఞాస మండలి, నేషనల్ ఇన్నోవేషన్ సంయుక్తంగా ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుంచి నూతన ప్రాజెక్టులపై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ప్రతి పాఠశాలకూ అవకాశం..

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి 'ఇన్‌స్పైర్ మనక్'లో పాల్గొనవచ్చు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాల వరకు ప్రాజెక్టులను నమోదు చేసుకునే వీలుంది.

దిల్లీలో ప్రదర్శించిన డ్రైనేజీ క్లీనింగ్ పరికరం

ఇదో వరం..



భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలనుకునే చిన్నారులకు 'ఇన్‌స్పైర్ మనక్' ఓ వరం. సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపితే భవిష్యత్తు శాస్త్రవేత్త కలను సాకారం చేసుకోవచ్చు. - భాను ప్రసాద్, జిల్లా సైన్సు విభాగ అధికారి

రాష్ట్రపతి భవన్ చూడొచ్చు.. జపాన్ వెళ్లొచ్చు..

తమ ప్రాజెక్టులతో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మెప్పించే విద్యార్థులకు రాష్ట్రపతి భవన్ సందర్శనతో పాటు జపాన్‌కు వెళ్లే అవకాశం కల్పిస్తారు. వారి ప్రాజెక్టులను మెరుగుపరచుకునేందుకు కేంద్రం శాస్త్రసాంకేతిక శాఖ రూ.25 వేల వరకు నిధులు కేటాయిస్తుంది. ఇందుకు చేయాల్సిందల్లా www. inspireawardsn dst.gov. in లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాల లాగిన్ ద్వారా సెప్టెంబర్ 15లోపు విద్యార్థుల తమ ప్రాజెక్టులను అప్‌లోడ్ చేయాలి.

పొడితో చిత్రలేఖనం..

ప్రతిభకు దర్పణం


ఖజురహో ఆలయం

సరస్వతీ దేవి



మనం తరచూ చూసే చిత్రాల్లో ఎక్కువగా కనిపించేవి పెయింటింగ్‌తో గీసిన చిత్రాలే... కానీ తితిదే శిల్ప కళాశాలలోని చిత్రలేఖన విభాగంలోని ఆచార్యులు డా.సాగర్ వినూత్నంగా డికాషన్ పొడితో డ్రాయింగ్ చార్టులపై చిత్రాలు గీస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఇటీవల సరస్వతీ దేవి, మధ్యప్రదేశ్‌లోని ఖజురహో చిత్రాలు గీసి సాగర్ తన చిత్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు.
- న్యూస్‌టుడే, తిరుపతి

ప్లాస్టిక్ భూతం నివారణలో..

మేము సైతం..!

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్లు కొనడం, వాడటం మానేస్తాం సరే.. ఇప్పటికే పేరుకుపోయిన ప్లాస్టిక్ గుట్టల సంగతేంటని భావించిన కొందరు.. పర్యావరణ పరిరక్షణకు మేం సైతం అంటూ ప్రధాన కూడళ్లు, ఆలయాలు, ఆస్పత్రులు, పాఠశాలల వద్ద వ్యర్థాలను సేకరిస్తున్నారు. తిరుపతికి చెందిన రోటరీ క్లబ్ సభ్యులు 'రోటరీ క్లబ్ ఎకో-సేవియర్స్'. ప్లాస్టిక్ ఫ్రీ తిరుపతి' పేరుతో ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోటరీ క్లబ్ మాజీ ఛైర్మన్ సభ్యుడు సోము రవికుమార్ ప్రేరణతో రాజంపేటకు చెందిన శివాజీ, విద్యార్థులు, యువత కలిసి ప్రతి శనివారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

కపిలతీర్థం వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ..

వినూత్న ఆలోచనలతో మహిళలకు ఉపాధి

తిరుపతి (నగరపాలిక): మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు వినూత్న ఆలోచనలు అమలు చేయాలని, కొత్త తరహా ఉపాధి యూనిట్లు, ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటుకు మెప్మా ఉద్యోగులు చేయూతనివ్వాలని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్ సూచించారు. రాష్ భవనంలోని సమావేశ మందిరంలో మెప్మా పీడీ డి.రవీంద్ర, జిల్లాలోని మెప్మా ఉద్యోగులతో సమీక్షించారు. మెప్మాలో పనిచేసే అన్ని హోదాల్లోని ఉద్యోగులు ఓ పేద మహిళను దత్తత తీసుకుని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాల సభ్యులకు చేర్చడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోనగర్ ప్రాంతానికి చెందిన ఎ.రత్నమ్మ కుటుంబాన్ని తేజ్‌భరత్ దత్తత తీసుకున్నారు.

రత్నమ్మ కుటుంబ సభ్యులతో మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్, అధికారులు

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మెరిసిన తిరుపతి

సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీగా ఎంపిక

తిరుపతి(నగరపాలిక): నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ -2024 పోటీల్లో మరోసారి మెరిసింది. జాతీయస్థాయిలో సూపర్ స్వచ్ఛ లీగ్ పురస్కారానికి నగరం ఎంపిక కాగా ఈనెల 17న దిల్లీలో జరిగే కార్యక్రమంలో మేయర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని పురస్కారం అందుకోనున్నారు. ఈ ఏడాది (మినిస్టీరియల్, మినిస్టీరియల్(ప్రత్యేక విభాగం), మినిస్టీరియల్ (రాష్ట్రస్థాయి), సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలు అనే నాలుగు విభాగాల్లో పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీ పురస్కారానికి గడిచిన మూడేళ్లలో స్వచ్ఛతలో విశేష గుర్తింపు పొందిన నగరాలను ఎంపిక చేశారు. నగర ప్రజలు, అధికారులు, కార్మికుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు.

తితిదే కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లకు ఖరారుకాని తేదీలు

తిరుపతి (తితిదే) : తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీల్ తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, త్వరలో వివరాలను http://admission.tirumala.org లో పొందుపరుస్తామన్నారు.

మెప్మాలో నకిలీ మకిలీ..!

● బ్యాంకరు సాయంతో రూ.70 లక్షలు స్వాహా చేసిన ఆర్పీ

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నెలవారీగా సమావేశాలు జరుగుతాయి.. కంతులు సక్రమంగా వసూలు చేస్తారు.. ఆర్పీ సమక్షంలో వివరాలు నమోదు చేస్తారు.. ఒక్కో సంఘం నుంచి సంఘ మొదటి, రెండో లీడర్‌తో కలిసి బ్యాంకుకు వెళ్లి సొమ్ము చెల్లిస్తారు. బ్యాంకరు ఇచ్చే రసీదు గ్రూపుల్లో పోస్ట్ చేస్తారు... మెప్మా పరిధిలో ఇలా అన్ని ప్రక్రియలు సాఫీగా జరుగుతున్నాయని భావిస్తున్నారు. ఇటీవల అనుమానం వచ్చి పరిశీలించగా.. ఓ మెప్మా ఆర్పీ(రిసోర్స్ పర్సన్) సభ్యుల సొమ్ము రూ.70 లక్షల స్వాహా చేసినట్లు సమాచారం.

తిరుపతి లక్ష్మీపురం, పార్వతీపురం ప్రాంతాల్లోని ఎస్‌ఎల్‌ఎఫ్ ఆర్పీ హేమలత పర్యవేక్షణలో 34 మెప్మా సంఘాలు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఈమె పరిధిలోని ఒక్కో సంఘం బ్యాంకు నుంచి రూ.20 లక్షల వరకు రుణం పొంది నెలవారీగా కంతులు చెల్లిస్తున్నాయి. ప్రతినెలా బ్యాంకులో రద్దీ ఎక్కువగా ఉందని, లీడర్లను బయట కూర్చోబెట్టి ఆర్పీ హేమలత లోనికి వెళ్లి వచ్చి రసీదు చేతికిచ్చి పంపేది.

మెప్మా ఆర్పీ ఇచ్చిన నకిలీ బ్యాంకు రసీదులు

ఇలా వెలుగు చూసింది!

ఇటీవల రెండో దఫా రుణం కోసం ఓ సంఘం లీడర్లు బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగా.. పాత రుణం చెల్లించకుండా కొత్త రుణం ఇవ్వలేమని చెప్పడంతో వారు మెప్మా అధికారులకు కంతుల రసీదుల్ని చూపారు. ఆరా తీస్తే ఆర్పీ వారికి ఇచ్చినవి నకిలీ బ్యాంకు రసీదులని తేలింది.

సొంత ఖాతాలోకి మళ్లించి..

ఆర్పీ హేమలత పరిధిలోని 34 సంఘాల ఖాతాలను అధికారులు పరిశీలించగా.. 200 మందికి పైగా సభ్యులకు చెందిన రూ.60 లక్షలు సొమ్ము బ్యాంకుల్లో జమ కాలేదని వెల్లడైంది. అలాగే పొదుపు సొమ్ముకు సంబంధించిన పుస్తకాలు అదృశ్యం కావడంతో మరో రూ.10 లక్షలు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. బ్యాంకులో ఓ ఉద్యోగి సహకారంతో నకిలీ రసీదులు సృష్టించినట్లు అనుమానిస్తున్నారు. గతంలో ఆమె సోదరి ఆర్పీగా ఇదే తరహాలో సొమ్ము కాజేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ విషయమై మెప్మా పీడీ రవీంద్రను వివరణ కోరగా.. ఇటీవలే ఈ విషయం తెలిసిందన్నారు. పూర్తి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సీఎంఎం, సీవోలను ఆదేశించినట్లు తెలిపారు.

అసలేం జరిగింది?

● ప్రత్యర్థికి సహకారమా.. వ్యక్తిగత వ్యవహారాల్లో జోక్యమా

● శ్రీనివాసులు హత్యోదంతంపై సర్వత్రా చర్చ

ఈనాడు- తిరుపతి: శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు(22) దారుణ హత్యకు గురైన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనసేన పార్టీ కార్యకర్తగా ఉన్న ఆయన హత్యకు సొంత పార్టీ ఇన్‌ఛార్జి వినుత, చంద్రబాబు దంపతులే కారణమని చెన్నై పోలీస్ కమిషనర్ ప్రకటించడంతో అంతా ఉలిక్కి పడ్డారు. పదేళ్లుగా వారి ఇంట్లో సహాయకుడిగా, తర్వాత డ్రైవర్‌గా పనిచేసిన శ్రీనివాసులును చంపడానికి గల కారణాలు అంతుపట్టడం లేదు. పోలీసుల విచారణలో దంపతులు నోరు విప్పితేనే ఈ ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది. హత్యకు గురైన యువకుడు.. అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధికి లోపాయికారీగా సహకరించాడని స్థానికంగా చర్చ జరుగుతోంది. అంతేకాకుండా వినుత దంపతుల వ్యక్తిగత వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోవడమూ ఓ కారణమని వినిపిస్తోంది. ఈ క్రమంలోనే శ్రీనివాసులుకు తమకు ఎలాంటి సంబంధం లేదని జూన్ 22న వారు ప్రకటించారు. ఈ పరిణామం చోటు చేసుకున్న 15 రోజులకే అతను చెన్నైలో విగతజీవిగా కనిపించడం దిగ్భ్రాంతికి గురి చేసింది.

చెన్నై పోలీసుల అదుపులో వినుత

శ్రమించి.. బహిష్కరణకు గురై...

2019 ఎన్నికల్లో వినుత జనసేన నుంచి పోటీ చేసి 5,274 ఓట్లు సాధించారు. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ పార్టీ నాయకుల అరాచకాలపై పోరాడి జనసేన వీర మహిళగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఏర్పేడు మండలం చిందేపల్లి రైతులకు అండగా నిలబడి చేస్తున్న నిరసన కాస్త ఉద్రిక్తంగా మారిన ఘటనలో ఆమె భర్తను జైలుకు పంపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితోనూ వీరికి పొసగడంలేదనే చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. ఇటీవల విభేదాలు తారస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో శ్రీనివాసులు.. హత్యకు గురి కావడం సంచలనంగా మారింది. వెంటనే ఆమెను జనసేన నుంచి బహిష్కరించారు. హత్యకు పార్టీలతో సంబంధం లేదని, రాజకీయం చేయొద్దని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. శ్రీనివాసులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ప్రకటించారు.

శ్రీనివాసులు అమ్మమ్మ రాజేశ్వరి

రెండుసార్లు క్షేమ సమాచారం కనుక్కుని..

శ్రీనివాసులుకు అమ్మ, నాన్నలు లేకపోవడంతో అమ్మమ్మ రాజేశ్వరితో ఉంటున్నాడు. జూన్ 21 వరకు అడపాదడపా బొక్కసంపాళెంలోని ఇంటికి వెళ్లి వస్తున్నాడు. జూన్ 21 నుంచి ఆమె వద్దకు రాలేదు. మధ్యలో రెండు దఫాలు మాత్రం ఫోన్ చేసి అమ్మమ్మ క్షేమ సమాచారాలు అడిగారు. శుక్రవారం తనను చెన్నైకు తీసుకెళ్లి పోలీసులు మృతదేహాన్ని చూపించినట్లు ఆమె బోరున విలపించారు. మనమడిని కష్టపూరితంగానే అంతం చేశారంటూ కన్నీరుమున్నీరయ్యారు.

ధర లేక.. దిగుబడి రాక

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన రైతులు ధర లేక తగినంత దిగుబడి రాక దిగాలు చెందుతున్నారు. సూళ్లూరుపేట వ్యవసాయ సబ్ డివిజన్‌లోని దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లోని పలు గ్రామాలకు తెలుగు గంగనీరు చేరింది. దీంతో తక్కువ రోజుల వ్యవధిలో ఎక్కువ దిగుబడులు వచ్చే 1010 రకం వరి పంటను రైతులు సుమారు 5 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇప్పుడిప్పుడే పంట నూర్పిడి జరుగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో 1010 రకం వరి 79 కిలోల బస్తాకు ధర రూ.1,300 మించడం లేదు. దిగుబడి 30 బస్తాలకే పరిమితం కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

1010 రకం వరికి ఆదరణ కరవు

గతేడాది 79 కిలోల బస్తా రూ.1,750 వరకు ధర పలికిందని ఇప్పుడా బస్తాపై రూ.450 వరకు తగ్గిపోవడంతో ఎకరాకు రూ.14 వేల వరకు నష్టపోతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి ధాన్యం కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

వేణుంబాక వద్ద ధాన్యం బస్తాలతో ఉన్న లారీ

2021 నుంచే కొనుగోలు లేదు

1010 రకం పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2021 నుంచే కొనుగోలు చేయడం లేదు. ఈ పంటను సాగు చేసే ముందే రైతులకు సూచించాం. 95 శాతం మంది 1010 రకమే సాగు చేశారు. ప్రస్తుతం కోతలు చేపడుతున్నారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏవో జ్యోతిర్మయి తెలిపారు.

వరి రైతుకు యూరియా కొరత!

బాలాయపల్లి, న్యూస్‌టుడే: వరి రైతులను యూరియా కొరత వేధిస్తోంది. నిడిగల్లు వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో శనివారం యూరియా కోసం వచ్చిన రైతులు పోటీ పడ్డారు. చివరకు నిల్వలు సరిపోక సగం మంది నిరాశతో వెనుదిరిగారు. రెండు వారాలుగా వెంకటగిరి, గూడూరు వంటి పట్టణాల్లోని ఎరువుల దుకాణాల్లోనూ సరకు లేదని వ్యాపారులు చెబుతున్నారు. అరకొర ఉన్నా బస్తా నిర్ణీత ధరకు రూ.30 - 50 వరకు అదనంగా వ్యాపారులు వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఏవో విజయలక్ష్మి వద్ద ప్రస్తావించగా నిడిగల్లు సింగిల్‌విండో సొసైటీకి వచ్చిన కొంత యూరియాను రైతుల అవసరం మేరకు గుర్తించి సర్దుబాటు చేస్తున్నామన్నారు.

నిడిగల్లులో యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా దోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఈ టాప్-20	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

కుమార్తె పెళ్లికి తెచ్చిన బంగారం చోరీ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కుమార్తె పెళ్లి కోసం దాచుకున్న 30 సవర్ల ఆభరణాలు దుండగులు అపహరించిన ఘటన గూడూరులో శనివారం జరిగింది. సీఐ శేఖర్ బాబు కథనం మేరకు.. స్థానిక గమళ్లపాలేనికి చెందిన పర్చూరి శివయ్య, అతని భార్య శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బయటకు వెళ్లారు. ఇంట్లో వారి కుమారుడు నిద్రిస్తున్నాడు. దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువా పగులగొట్టి రూ.25 లక్షలు విలువ చేసే 30 సవర్ల బంగారం అపహరించారు. శివయ్య కుమారుడు నిద్ర లేచి చూసే సరికి దొంగతనం జరిగింది. డీఎస్పీ గీతాకుమారి, సీఐలు శేఖర్‌బాబు, హుస్సేన్‌బాషా, క్లూస్ టీం వివరాలు, వేలిముద్రలు సేకరించారు. ఆగస్టులో కుమార్తె పెళ్లి పెట్టుకున్నామని, ఇందుకోసం తెచ్చిన ఆభరణాలు దొంగతనానికి గురి కావడంతో బాధితులు బోరున విలపిస్తున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ గీతాకుమారి

ఆన్‌లైన్ గేమ్స్‌తో అప్పుల పాలై ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ అప్పులు పాలైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుపతి తూర్పు ఎస్సై గిరిబాబు వివరాల మేరకు.. పులిచెర్ల మండలం గడ్డంవారిపల్లెకు చెందిన మురళి (33) మసాలా ప్యాకెట్ల మార్కెటింగ్ చేస్తుంటారు. 2021లో తిరుపతికి చెందిన గౌతమితో వివాహం కాగా ఆమె సచివాలయ ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరూ స్థానిక పెద్దకాపు లేఅవుట్‌లో కాపురం ఉంటున్నారు. మురళి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడేవారు. ఈక్రమంలో భారీగా అప్పుల పాలయ్యారు. ఇటీవల గౌతమి తల్లిదండ్రులు కొంత అప్పు తీర్చారు. అయినప్పటికీ మరో రూ.పది లక్షల అప్పు తీర్చమని భార్యను వేధించేవాడు. దీంతో ఆమె నాలుగురోజుల కిందట పుట్టింటికి వెళ్లగా మనస్తాపానికి గురైన మురళి శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. మృతుడి అన్న నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బదిలీ టీచర్లకు వేతన కష్టాలు

చిత్తూరు విద్య, నింద్ర, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలో స్థానచలనం పొందిన వారిని వేతన కష్టాలు వెంటాడుతున్నాయి. పనిచేసిన కాలానికి పాత పాఠశాలలో, బదిలీ పొందిన తేదీ నుంచి కొత్త పాఠశాలల్లో వేతనాలు పొందాలి. అందుకు సంబంధించి ఎల్‌పీసీలను ఉపాధ్యాయులు ఎంఈవోలకు అందజేస్తే వాటి ఆధారంగా అరియర్స్ బిల్లులు ప్రతి నెల 6 నుంచి 10 లోగా పెట్టాలి. కొన్ని మండలాల్లో డ్రాయింగ్ అథారిటీ ఉన్న ఎంఈవో-1 సెలవులో ఉండటంతో సకాలంలో జీతాల బిల్లులు పెట్టలేని పరిస్థితి నెలకొంది.

● నింద్ర ఎంఈవో-1 వ్యక్తిగత కారణాలతో గత నెల 25 నుంచి సెలవులోకి వెళ్లారు. ఆ స్థానంలో మరో అధికారిని నియమించకపోవడంతో జీతాల సమస్య ఏర్పడింది. ● బీఎన్‌కండ్రిగ మండలంలో ఎంఈవో ఉన్నా పలు సమస్యల కారణంగా బదిలీ ఉపాధ్యాయులకు జీతాల బిల్లు సిద్ధం చేయలేదని తెలిసింది.

ఆ ఉపాధ్యాయులకు ఎప్పుడో?

ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన వారికి నేటికి పొజిషన్ ఐడీలు రాకపోవడంతో వారికి జీతాల బిల్లులు పెట్టలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఐడీలు వస్తే కాని జీతాలు జమకావు. బిల్లులు సమర్పించే గడువు 10వ తేదీతో ముగియడంతో ఆ ఆశలు ఆవిరయ్యాయి. గడువు పొడిగించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

సంప్రదించండి
అపోలో వైద్య నిపుణులను
కార్డియాలజి క్లినిక్ చిత్తూరులో
Apollo HOSPITALS
తేది: శనివారం, 19 జులై 2025 సమయం: ఉ. 8.30 గం. నుండి
తేది: ఆదివారం, 20 జులై 2025 సమయం: ఉ. 8.30 గం.- మ. 3.00 గం.లు
అపోలో క్లినిక్
నెం.17-III, సుందరయ్యార్ వీధి,
చిత్తూరు- 517001.
డా. కె.ఎన్.రెడ్డి
M.D., D.M., FCCP, FICC
చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
మీలో ఈ రుగ్మతలు/లక్షణాలు ఉన్నట్లయితే, మా వైద్య నిపుణులను సంప్రదించండి:
• ఛాతీలో నొప్పి
• ఒత్తిడి
• మధుమేహం
• ఆయాసం
• అధిక కొలెస్ట్రాల్
• ఎక్కువసేపు కూర్చుని ఉండడం
• అధిక బిపి
• అధిక బరువు
• వంశపారంపర్యంగా గుండెపోటు
అపాయింట్‌మెంట్ల కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915
రోబోతో ఖచ్చితత్వం
సర్జన్ నైపుణ్యం
స్వల్ప నొప్పి మరియు
శీఘ్రంగా కోలుకోవడం
రోబోతో చేయబడే శస్త్రచికిత్సలు
గుండె మరియు ఛాతికి
మోకీలు మార్పిడి/ వెన్నెముకకు
పెద్దపేగు మరియు పురీషనాళానికి
తల మరియు మెడకు
మూత్రవ్యవస్థకు
ఊబకాయం తగ్గించుటకు
స్త్రీ జననేంద్రియాలకు
చిన్న పిల్లలకు
క్యాన్సర్‌కు
15000లకు పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

అపోలో నిపుణులను
సంప్రదించండి
ఆర్థోపెడిక్ & స్పైన్
క్లినిక్ @ అరగొండ
Apollo HOSPITALS
తేది: మంగళవారం, 16 జులై 2025
సమయం ఉ.8.00 గం. నుంచి మ.2.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా), తవనంపల్లి (మం),
చిత్తూరు (జిల్లా)
డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho),
FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
మీకు ఈ దిగువ లక్షణాలు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుని సంప్రదించండి:
• భుజంలో నొప్పి
• వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి
• ఆస్థియోఆర్థరైటిస్
• బిగుసుకుపోయిన & వంగని భుజం
• స్పాండిలైటిస్
• రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
• లిగమెంట్ సమస్యలు
• టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
• మోకాలు & తుంటి మార్పిడులు
ఆర్థోస్కోపి, పూర్తి తుంటి మార్పిడి మరియు వెన్నెముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం అందుబాటులో ఉంది.
అపాయింట్‌మెంట్‌లకు కాల్‌చేయండి. 91006 81066 / 98854 15915
రోబోట్ ఖచ్చితత్వం
సర్జన్ నైపుణ్యం
తక్కువ నొప్పి &
త్వరితంగా కోలుకోవడానికి.
రోబోటిక్ సర్జరీలు చేయబడుతాయి.
కార్డియోథోరాసిక్
మోకాలి మార్పిడి /వెన్నెముక
కొలోరెక్టల్
తల & మెడ
యురోలజి
బేరియాట్రిక్
గైనకాలజి
పిడియాట్రిక్
అంకాలజి
15000+ రోబోటిక్ సర్జరీలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరుల తరఫున సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ అవకాశంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు 91547 72006 80080 02165 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో మంత్రి, నటుడు అశోక్‌కుమార్, బోర్డు సభ్యుడు సదాశివరావు, హీరో సంతోష్ శోభన్, బీసీసీఐ క్రికెట్ కోచ్ అంకిత్ కలియార్, గాయకుడు గజల్ శ్రీనివాస్, తెదేపా సీనియర్ నాయకుడు నరసింహయాదవ్ దర్శించుకున్నారు. ఆలయం వెలుపల గాయకుడు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. భగవద్గీతను వంద భాషల్లో విడుదల చేయాలనే యజ్ఞంలో భాగంగా తొలుత తెలుగులో తాను పాడిన భగవద్గీతను శ్రీవారికి అంకితం చేయనున్నట్లు చెప్పారు.

▸ మంత్రి కొల్లు రవీంద్ర ▸ హీరో సంతోష్ శోభన్

ఆగస్టు 3న జిల్లాస్థాయి యోగాసన పోటీలు

తిరుపతి (క్రీడలు): జిల్లాస్థాయి యోగాసన పోటీలు ఆగస్టు 3న నిర్వహించనున్నట్లు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్లైమాన్సింగ్ రాజ్ పురోహిత్, మునిమంజుల ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి వేదికగా పోటీలు జరుగుతాయని, 10 నుంచి 55లోపు ఉన్న యోగా సాధకులు అర్హులని, విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 99853 94350, 99080 42143లో సంప్రదించాలన్నారు.

యువచైతన్య మహా పాదయాత్ర ప్రారంభం

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: 'భగవద్భక్తి - కర్తవ్యదీక్ష - సమాజశక్తి' నినాదంతో భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతిస్వామి తలపెట్టిన హిందూ యువచైతన్య మహా పాదయాత్రను శనివారం ప్రారంభించారు. ప్రముఖ శైవక్షేత్రమైన తలకోన సిద్ధేశ్వరాలయం వద్ద జరిగిన ప్రారంభోత్సవంలో పీఠాధిపతులు, ప్రముఖులు పాల్గొన్నారు. బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్రామ యువత గ్రామ పరిధిలో పెద్దఎత్తున హాజరుకావాలని స్వరూపానంద స్వామి కోరారు.

'భూమనా.. కట్టుకథలు మానుకో'

తిరుపతి (తితిదే, గాంధీరోడ్డు, మంగళం): తితిదేలో ఎంతోకాలంగా అన్యమతస్థులు విధులు నిర్వహిస్తున్నారని, వారిని గత పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెనకేసుకొచ్చారని అర్థమవుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రస్తుత పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ అన్యమతస్థులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరగా కరుణాకర్‌రెడ్డి పొంతనలేని విమర్శలు చేస్తున్నారని, ఆయన ఏపీ ప్రభుత్వం కొలుస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. ఐదేళ్ల పాలనలో తితిదేలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని, ఇప్పుడు తిరుమలపై ఆరోపణలు చేయడం తగదన్నారు. 2007లో తితిదే పాలకమండలి నుంచి హిందూయేతరులను తొలగించాలని కరుణాకర్‌రెడ్డి ఎందుకు బాధపడుతున్నారని భాజపా జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ప్రశ్నించారు. కేంద్రమంత్రి మాటలు అక్షరసత్యం.. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు అక్షరసత్యమని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. 22 మందిని గుర్తించామని ఆయనే లేఖ ఇచ్చారని సంజయ్ చేసిన వ్యాఖ్యల వెనుక దాగి ఉన్నది అనుమానం కలుగుతోందన్నారు.

విద్యుత్తు ఉపకేంద్రాలు పెంచండి

మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఎమ్మెల్యేలు ఆరణి, పులివర్తి నాని, మురళీమోహన్

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతిలో ఏటా జనాభా పెరుగుతోందని, నివాసగృహాలతోపాటు పలు రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, తదనుగుణంగా మెరుగైన విద్యుత్తు సరఫరాకు అవసరమైన వారికి అందించాలని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విన్నవించారు. శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి వచ్చిన ఆయనను ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీమోహన్, మహిళా వర్సిటీ, ఆర్టీసీ, కార్యనిర్వాహక, తుడా టవర్స్ వద్ద తక్షణమే ఉపకేంద్రాలు ఏర్పాటుకు మంత్రి అంగీకరించారు.

వేషధారణ మార్చి... సిమ్ కొంటూ చిక్కి...

శ్రీకాళహస్తిలో దొరికిన కేర్ టేకర్ గంగ, ఉపేంద్ర

గుడివాడ(పటమట), న్యూస్‌టుడే: కేర్ టేకర్‌గా చేరి ఇంటి యజమానిని హతమార్చినట్లు ఆమెపైని నన్నన్న మహేశను, సహకరించిన ఆమె భర్తను మాచవరం పోలీసులు శ్రీకాళహస్తిలో శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోస్టు స్కిర్టాఫ్ చేసుకొని, వేషధారణ మార్చుకొని తిరిగిన.. సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నారు.

దొరికిపోలే దొరికి..

గురువారం అర్ధరాత్రి విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని వృద్ధురాలు రామారావు నివాసం నుంచి పరారైన గంగ నుంకపేట వెళ్లి అక్కడ నుంచి విజయవాడ బస్టాండ్ చేరుకుని భర్తతో కలిసి తిరుపతి బస్సు ఎక్కింది. తిరుపతి నుంచి చెన్నైకి వెళ్లి, చెన్నైలో ఓ హోటల్‌లో దిగారు. అక్కడ వైఫై ద్వారా తమ పరిచయస్తులకు ఫోన్ చేశారు. అప్పటికే వారి ఫోన్లపై నిఘా ఉన్నందున ఆచూకీ కనిపెట్టి వారు ఉంటున్న హోటల్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులు చేరుకొన్నారు. వారు ఉదయం 10 గంటలకే హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోయారు.

ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని..

పోలీసులు చెన్నై రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. గతంలో ఉపేంద్ర శ్రీకాళహస్తిలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో సిమ్ కొన్నాడు. అక్కడికి వెళ్లి ఉంటారని దుకాణ నిర్వాహకులను పోలీసులు సంప్రదించారు.. రాలేదని తెలిపారు. పోలీసులు తమ కోసం గాలిస్తున్నారని విషయాన్ని న్యూస్ ఛానల్ ద్వారా తెలుసుకున్న వీరు వేషం మార్చుకొని, మాస్కులు ధరించి కర్చీఫ్‌లు పెట్టుకొని తిరిగారు. శనివారం రాత్రి చెన్నై నుంచి శ్రీకాళహస్తి వచ్చి కొత్త సిమ్ కొనుగోలుకు దుకాణానికి వెళ్లారు.. పోలీసులకు సమాచారం వచ్చింది. స్థానిక పోలీసుల సాయంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.

బీసీ గురుకులాల్లో ఖాళీల భర్తీ

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబాఫులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గిరిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లు, ఆంగ్లంతో పాఠశాలలో 5,6,7,8,9 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీ ప్రవేశాలకు (ఇంగ్లిష్ మీడియం) ప్రవేశ పరీక్ష ఈనెల 20వతేదీన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు 18వ తేదీలోపు వివరాలు సమర్పించి హాల్‌టికెట్ పొందాలని, వివరాలకు 63044 68078లో సంప్రదించవచ్చని తెలిపారు.

డ్రోన్లతో తొమ్మిదింటికే ఇంటికి పిల్లలు

స్థానికులతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డ్రోన్ కెమెరాల పుణ్యమా అని కొందరు పిల్లలు తొమ్మిదింటికే ఇంటికి వస్తున్నారు. తాగుబోతులు, అల్లరిమూకలతో తిరిగే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు పంపుతున్నారు. పోలీసుల చర్యలపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. రాత్రి వేళల్లో తిరుపతిలోని పలు ప్రాంతాల్లో డ్రోన్‌లతో నిఘా పెట్టామన్నారు. ప్రస్తుత విజిబుల్ పోలీసింగ్ పనితీరు అంచనా నిమిత్తం శనివారం రాత్రి పది గంటలకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పూర్తయిందని కూడలి వద్ద తనిఖీ చేపట్టి స్థానికులతో మాట్లాడారు. ఎక్కువగా ఉండే 100కు పైగా డ్రోన్లు వచ్చే ప్రాంతాలను పరిశీలించి అక్కడి అవసరాలు గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు డ్రోన్ల ద్వారా గుర్తించిన తిమ్మినాయుడుపాలెం చేరుకుని శాంతిభద్రతల విషయం ఆరాతీశారు. జీవకోనలో మూడు బృందాలుగా తనిఖీలు చేశారు. తర్వాత అవిలాల చెరువు, వందనగిరిలో తనిఖీలు చేపట్టారు. ఆయన వెంట ఏఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణాచారి, సీఐ సంజీవకుమార్, రామ్‌కిషోర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

రూ.14 లక్షల గంజాయి స్వాధీనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తమిళనాడుకు వాహనంలో గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి 70.560 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు డీఎస్పీ చెంచుబాబు వివేకానంద వివరాలు వెల్లడించారు. సూళ్లూరుపేట పట్టణ సమీపాన చెన్నై-కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారి సీతారాంపురం ఒడిశా నుంచి కోట పోలీసులు మలుపు వద్ద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వోక్స్ వ్యాగన్ పోలో కారు వచ్చింది. దానిని తనిఖీ చేయగా గంజాయి గుర్తించారు. చెన్నై మౌంట్‌ఫుల్లు చెందిన టీ.బివినోద్(38), పెరంబూరుకు చెందిన జె.రోహన్(36)లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.14,11,200 విలువైన 70.560 కిలోల గంజాయి, రెండు చరవాణులు, కారు స్వాధీనం చేసుకున్నారు. వినోద్‌పై గతంలో చెన్నై నగరంలో గంజాయి సరఫరా, అక్రమ నేరాల కేసులున్నాయి. అలాగే రోహన్‌పై చెన్నై నగరంలో రెండు హత్య, మూడు గంజాయి, మరికొన్ని కేసులున్నాయి. ఏ ప్రమేయం ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు యుద్ధ కొండప్పనాయుడు, ఏసన్న, శ్రీకాంత్‌రెడ్డి, కాన్‌స్టేబుళ్లు రామచంద్రయ్య, సురేంద్రలను డీఎస్పీ అభినందించారు.

▸ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ చెంచుబాబు ▸ స్వాధీనం చేసుకున్న గంజాయి పొట్లాలు

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (స్లైట్ ధర)	100
స్కిన్‌లెస్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

FOR SALE

PIZZA SHOP For SALE: Shop No.5 EBSR Complex Near Annamayya Circle, Opp: Raithu Bazar R.C. Road, Tirupati. ✆ 94943 80201.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY సబ్సిడి ద్వారా 2.67 లక్షలు పొందండి
సబ్సిడి ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

GENERAL

తిరుపతి-చంద్రగిరి రోడ్డులోపల మరియు ముఖ్యంగా తాటితోపు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనదలచినవారు సంప్రదించవలసిన నెంబర్: హరేకృష్ణ ✆ 92471 52500.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

AP రాజధాని అమరావతిలో ప్లాట్లు మరియు పూలింగ్‌లో పోయిన పొలాలు పరిమి, వడ్లమాను, హరిచంద్రపురం, మోతడక, వైకుంఠపురం, 14 మైలు, అడ్డరోడ్డు, తాడికొండ పొలాలు ఇప్పించబడును. ఫోన్: 7013659494, 9390595866.

FLAT FOR SALE

BAIRAGIPATTEDA

New 3Bhk flat for sale 1450 sqft, pop, lift, car parking, cc camera, borewell .3rd floor Sai nagar panchayat Bairagipatteda sqft /5k ✆ 93981444907, 9704582198.

GENERAL

FLATS FOR SALE
READY TO OCCUPY
Near Hotel Guestline Annamaiah Marg,
1068 sft North 2 BHK ₹50 Lakhs
1680 sft East 3 BHK ₹75 Lakhs
with interior, GST, Car Parking, All amenities including
Bank Loan Available
62815 99722

New 3 BHK 1450 sft East/ West Flats SALE at Hathiramji Colony, Near Annamaiah Circle. ✆ 98852 75099.

Flat for sale: 301, 1066sft, Lpr residency, Muthayala reddy palli, near panchayati office, Tirupati. Ph: 9949298159

తిరుపతి - డీమార్ట్, మంగళం రోడ్, ఇండియన్ బ్యాంక్ దగ్గర 2BHKఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్, ఇంటీరియల్+ కార్ పార్కింగ్, 4 సం॥లు గల అపార్ట్‌మెంట్ (56 లక్షలు) అమ్మబడును. ✆ 81257 88788.

తిరుపతి, కపిలతీర్థం దగ్గర Pent House 1 BHK తూర్పుముఖం, 3 BHK పడమర ముఖం తిరుచానూరు రోడ్డులోని మాయబజార్ దగ్గర 2 BHK పడమర ముఖం Flats అమ్మబడును. ✆ 95028 53449.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి - తుమ్మలగుంటలో 17 అంకణముల (19 వెడల్పు x 32 పొడవు) చ॥అ॥ల ఉత్తర ద్వారం గల రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. ✆ 97056 88405, 91823 22151.

తిరుపతి, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీనివాసమంగాపురం నందు 45 అం॥లు G+1 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. ✆ 98491 78263.

తిరుపతి, శ్రీనివాసపురం నందు G+3 ఇండివిద్యువల్ ఇల్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి. PH: 95020 44377, 84999 70817.

LAND FOR SALE

GENERAL

LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED PLOTS: Near Taduku, Puttur, 30x40. Rs. 5 Lakhs Only. Contact: ✆ 98492 84874, 63004 55410.

Vacant Plot 32' x 62' For Sale at Gollavari Gunta III Street Contact: 7675099834 Venkatramudu

TIRUPATI - Near Rama Tulasi Kalyana Mandapam, Opp: to Sunshine Apartment, East facing, 42' x 91', Near RTC Bus stand. Suitable for Commercial. Con: 94415 74455.

తిరువణ్ణామలై గిరివలం పాత్, (అరుణాచలం) ప్లాట్ అమ్మకానికి కలదు. Size 20x66 నార్త్ ఫేస్. వివరాలకు. Ph: ✆ 86670 79120.

తిరుచానూరు RK కళ్యాణమండపం వెనుక వైపు అకార్డ్ స్కూల్ దగ్గర తూర్పు ముఖం గల 30'x60'లతో ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 93936 01299.

తిరుపతి airport వెనుక కలనరీ, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువులో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

శ్రీనివాస మంగాపురం Near Approved Plot, East Facing, 30X60 Plot for Sale. PH: 93911 11866.

అరగొండ, అర్ధగిరి టెంపుల్ సమీపంలో (కాణిపాకం దేవాలయానికి కూడా దగ్గర), AJR ఎక్స్‌టెన్షన్, అరవింద్ రెడ్డి నగర్‌లో కన్వర్షన్ చేయబడిన 30X40 సైజు గల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 98450 45761.

తిరుపతి-తనపల్లి వద్ద షణ్ముఖ లే అవుట్‌లో ఇల్లు కట్టుకొనుటకు సిద్ధంగా వున్న తూర్పు ఫేసింగ్, తుడా ఫైనల్ అప్రూవల్ 52 అం॥ల ప్లాటు అమ్మబడును. ✆ 94938 16825, 94928 54996.

తిరుపతి, పేరూరు రోడ్, లిటిల్ లోటస్ స్కూల్ వెనుకవైపున, (తుడా అప్రూవ్డ్) గల పడమర ఫేసింగ్‌తో ఉన్న 25.3 అంకణాలు ప్లాట్ అమ్మబడును. Contact: 94402 13346.

రామాపురం Jain Temple వెనకాల, గాజులమండ్యం Yogananda College/ Narayana College కు దగ్గరగా, తుడా ఆమోదం పొందిన ప్లాట్‌లు అమ్మకమునకు కలవు. Contact: 91777 05608.

Plot for Sale తిరుపతి చెన్నై హైవేకి గాజులమండ్యం దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 50 అంకణములు హౌస్ ప్లాట్, బోర్ పాయింట్‌తో కలిపి అమ్మబడును. ✆ 0877-2278999, 92925 56660.

Plot for Sale తిరుపతి, ద్వారకానగర్, Opp s.v.అగ్రికల్చర్ కాలేజ్ వద్ద 40 అంకణములు (నార్త్ వెస్ట్ కార్నర్) & 120 అంకణములు నార్త్ ఫేస్ అమ్మబడును. సంప్ర॥ 89703 33399.

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో తిరుపతి రోడ్డుకి Tuda అప్రూవల్ లేఅవుట్‌లో Plots, 1 Sq.ft కమర్షియల్ Rs.1650, రెసిడెన్షియల్ Rs.1125. Contact: 99660 66111.

తిరుపతి CITY URBAN లొకేషన్ గల రేణిగుంట యోగానంద ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దాటగానే నారాయణ కాలేజీ ఎదురుగా, C రామాపురం, తనపల్లి, కమ్మపల్లి మరియు ఏర్పేడు, IIT & IISER లకు సమీపాన - KOBAKA వద్ద 3 STAR RESORTS తో TUDA అప్రూవల్స్ LAYOUTS నందు OPEN PLOTS అమ్మబడును. Contact : 95055 02346.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

3.50 Lakhs Getting per Month Rental on 15 Nos-2BHK Flats & 30 Bedrooms New Standalone Service / Homestay Apartment for Sale in Tirupati Town, Opp to Taj Hotel, Price : 7.5 Cr : ✆ 83286 57882, 91820 74441, 94401 80840.

LEASE

GENERAL

నగరి రైల్వేస్టేషన్‌కు దగ్గరగా, నగరి తిరుత్తణి బైపాస్ రోడ్డును ఆనుకొని, రేణిగుంటకు 30 నిమిషాల దూరంలో, గిడ్డంగి, MFG, లాజిస్టిక్స్ & ఇండస్ట్రియల్ యూనిట్ల కోసం (తిరుపతి చెన్నైNH & చెన్నై బెంగళూరు)10.7 ఎకరాల భూమితో పాటు 2 లక్షల చ॥అడుగులతో కలిగిన గిడ్డంగి లేదా వేర్‌హౌస్‌తో కూడిన ప్రైమ్ ఇండస్ట్రియల్ ప్రాపర్టీ నగరిలో, మొత్తంగా గాని బిట్ల వారీగా గాని లీజుకు ఇవ్వబడును. ✆ 9346503399/9490966593

LEASE/ RENT

GENERAL

Aragonda (20 KM from Chittoor)-Factory premises spread over 3 acres with built-up sheds available for rent at Suitable for Manufacturing, Godown/ Warehouse. All amenities available, including bore well & Power. Call Owners. ✆ 98450 45761.

PROPERTY FOR SALE

GENERAL

Property for Sale in Bhavani Nagar, Tirupathi (on the Road Besides CS Cinemas), 25 Ankanalu (15x60). Phone: 9962518218

TO LET

TO-LET: 2BHK Large Portion, Ground Floor North Facing with Bore & Municipal Water available for Rent at 4-35/A, 12th Cross, Sri Krishna Nagar, M.R. Palle, TPT. ✆ 81791 14563.

GODOWN for Rent 1200 Sqft Shed and 1200 Sqft Open Space Canara Bank Lane, LS Nagar, Tirupati. Contact: ✆ 98866 55942.

శ్రీనివాసం మరియు RTC బస్టాండ్ దగ్గర్లో అన్ని వసతులతో ఆఫీస్ / రెసిడెన్సీ / కమర్షియల్‌గా ఉపయోగపడు 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 94409 43399

తిరుపతి, కపిలతీర్థం రోడ్డులో, NGO's Colonyలో అన్ని వసతులు కలిగిన 2BHK Apt. బాడుగకు ఇవ్వబడును. ✆ 93479 85673, 98499 82730.

తిరుపతి-గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో గరుడ సూపర్ మార్కెట్ వెనుక నార్త్ ఫేసింగ్ డబుల్ బెడ్ రూం హౌస్ అద్దెకు ఇవ్వబడును. 24 గం॥ వాటర్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 94938 16825, 94928 54996.

తిరుపతిలో వివాహ భోజనం హోటల్ దగ్గర చిన్న మరియు మంచి కుటుంబాలకు రూ. 8500/- లకే ఇల్లు బాడుగకు ఇవ్వబడును. Contact: 9177282549.

COMMERCIAL

2400 sft open plot available, Suitable for godown, Tirupati-Bangalore bypass, Tirupati. Ph: 9676156826.

JOBS

Wanted Ex.Service men at Danamaiah gari palle toll plaza - Y.Meenakshi. Toll plaza manager. Contact Number: 81300 06313, PIU Chittoor Contact Number: 08572-357715.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

WANTED: Teachers LKG to 10th Class all Subjects Fluency in English is must Spot Appointment's, RTS Olympiad and IIT Foundation Schools, Mangalam, Tirupati. ✆ 78931 13557, Salary Negotiable.

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Male Hostel Incharges and class room incharges qualification any degree age limit: 25 to 45 years. Salary: 13000/- to 20,000/- working location: Master Minds College, Tirupati. Contact: 92487 33375.

JP DENTAL HOSPITAL, 208, K K STREET, TIRUPATI. VACANCY FOR RECEPTIONIST. INTER / DEGREE. ✆ 78425 23356.

Wanted for primary Teachers (Subject: English, Science & Telugu), depends upon skills, attractive salary, Contact: 77318 09480.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking Passionate and Dedicated Teachers for High School (Maths, Physics, Social & P.E.T. Female) Cont: ✆ 79956 57405.

WANTED MARKETING Executives to Promote Olympiad Exams in Schools, Salary: 20K to 30K Qua: Degree + English Fluency. ✆ 94406 53530.

Sales Engrs for Industrial Lifting & Ware Housing Eqpts at Hyderabad With/ W/O. Experience ✆ 9440066721, Mail: sales@horizonhyd.com

WANTED GRADUATE Trained Teachers for primary Mathematics and EVS, Computer & PET Faculty also Sudhaha Little Citizen's High School, R.C. Road, Tirupati. ✆ 93925 13633.

Wanted Exp: Physical Science and Natural Science Teachers. Either Morning or Afternoon @ Tirupati ✆ 99850 52187.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

తిరుపతిలో పనిచేయుటకు 1 సం॥ అనుభవంగల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ కావలెను. Qual: B.Sc, M.Lt & D.M.Lt. S.V.S. బ్లడ్ బ్యాంక్, ఎల్.రామచంద్రనాయుడు ✆ 90309 67624, 92469 99571.

తిరుపతిలోని ప్రముఖ కళ్యాణ మండపం నందు పనిచేయుటకు 45 సం॥ల లోపు వయస్సు కలిగిన వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 93939 29311, 93999 29311.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లిలో పనిచేయుటకు M/F కావలెను. Part/ Full Time. Qual: Degree, MBA, MCA etc. Cell: 94403 51657.

తిరుపతి, చిత్తూరు మరియు కడప జిల్లాలో Medical Equipment సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ (M) కావలెను. జీతం: 20-25K + TA, DA. సంప్ర॥ 83286 75684.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

ఇంటి పనికి, వంట పనికి ఆడ మనిషి కావలెను. Call:92469 95658.

తిరుపతిలో ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కం టెలీకాలర్ మహిళలు కావలెను. వయస్సు 35 సం॥లు పైన వారు. మంచి జీతంతో పాటు ఇన్సెంటివ్స్ కలదు. ✆ 82470 75857, 94943 92069.

WANTED PASS - NGO తిరుపతి, చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు. (1) Admin / Finance Executive (2) Field Coordinator (3) Counsellors (4) Documentation Expert (5) Doctor (6) ANMs. Qul: MA/ MSC/ MSW/ MBA/ MBBS/ MPHW. సంబంధిత అనుభవం, సేవాదృక్పధము కలిగి, గౌరవ వేతనముతో పనిచేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. Note: Salary is Negotiable. PASS - NGO, Secretary # 190, New Balaji colony, MR palli, Tirupati. PH: 0877 2240262, Cell: 98481 31901, Mail: passoffice@yahoo.com, website: www.passindia.org

తిరుపతిలోని ఒక లాడ్జిలో పనిచేయుటకు రూం బాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం + భోజనం + వసతి + ఇన్సెంటివ్స్ ✆ 80195 18646, 90520 72006, 0877-2223333.

ఇంటిలో వంటచేసి పెట్టడానికి పనిమనిషి కావలెను. తిరుపతి, కొర్లగుంట Contact: 91005 77855.

DRIVERS

Wanted Experienced Car Driver, Salary 18,000/- + Accommodation at Tirupati. Contact: 99490 93939.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606 7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కోవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్
Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
సెల్: 63035 53359

PSYCHIATRIST

ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్: Dr. కవిత, Dr. భారతి పిల్లల మానసిక వైద్యనిపుణులచే బుద్ధిమాంద్యం, ఆటిజం, ADHO, Speech Delay మరియు పిల్లల అన్ని మానసిక రుగ్మతులకు థెరపీలు మరియు చికిత్స లభించును. అబ్బన్నకాలనీ, తిరుపతి. Ph: 0877-2220541, 90307 94247.

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి
•తిరుపతి • చంద్రగిరి

రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచాలి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచాలని తెదేపా విజనరీ గ్రూప్ నాయకులు ఎస్.బుజ్జిబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. తిరుపతిని బాలాజీ డివిజన్‌గా ప్రకటించాలన్నారు. ఐఎహెచ్ పెద్దను, ఇఖ్బాన్ను విజనరీ సభ్యులు వెస్ట్‌స్టేషన్‌కు గాని, చంద్రగిరి, తిరుచానూరు లేదా పాకాలకు మార్చాలన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై హర్షం

తిరుపతి (నగరం): రాష్ట్ర వ్యాప్తంగా 2024-25లో పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 600 కోట్లు విడుదల చేయడం హర్షనీయమని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాల ఆనంద్‌గౌడ్ అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు.

పతకధారులకు తితిదే ఛైర్మన్ అభినందనలు

తిరుమల, న్యూస్‌టుడే: ఇటీవల అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీసు క్రీడల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించిన తితిదే వీజీవోలు సురేంద్ర, రామ్‌కుమార్‌లను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. శనివారం తితిదే ఛైర్మన్‌ను స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ పతకాలను చూపారు. ఇరువురు భద్రతాధికారులను ఆయన అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

చెత్త తొలగింపు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని నెన్నూరు గ్రామ సచివాలయం ఎదురుగా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మేమున్నాం మీకు తోడుగా శీర్షిక సమస్య ప్రచురణ కాగా పంచాయతీ అధికారులు స్పందించి శుభ్రం చేశారు.

స్పందనకు వందనం

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారిని శనివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. సినీనటుడు సంగీత్‌శోభన్ వేరుగా అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

గజ వాహనంపై పద్మావతి దేవి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారు శనివారం రాత్రి గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢ పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి అలంకార శోభితురాలైన అమ్మవారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గజవాహనాన్ని అధిరోహించి తిరువీధుల్లో భక్తులకు అభయం ప్రసాదించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, ఏవీఎస్వో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మఠం భూములకు రక్షణేది గోవిందా..?

కరవైన పర్యవేక్షణ, పట్టించుకోని యంత్రాంగం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: హథీరాంజీ మఠం భూములకు సంబంధించి తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికివారు రూ.కోట్ల విలువచేసే భూములు ఆక్రమిస్తున్నారు. అధికార పార్టీ నేతలు వారి అనుచరులు ఆక్రమణలకు పాల్పడుతున్నారు.

హథీరాంజీ మఠానికి సంబంధించి 2,192 ఎకరాలు దేశ వ్యాప్తంగా ఉన్నాయి. వాటి పరిరక్షణకు సంబంధించిన ప్రత్యేక శ్రద్ధగాని, గతంలోనూ ప్రస్తుతం ఉన్న అధికార యంత్రాంగంగాని న్యాయ సంబంధిత అధికారులు కానీ సరైన శ్రద్ధ చూపకపోవడంతో మఠం ఆస్తులు పరుల పాలవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మఠం భూములకు రికార్డులు ఉన్నప్పటికీ వాటిని కొందరు తారుమారు చేసి తమకు అనుకూలంగా మార్చుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వాస్తవ రికార్డులు బయటపెడితే ప్రస్తుతం అనుభవిస్తున్న వారు, అన్యాక్రాంతంగా ఆక్రమించినవారు జైలు పాలుకాక తప్పదని, రికార్డులు మార్చిన వారికి శిక్షలు తప్పవని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా మఠం భూములను మఠానికి చెందేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల మఠంలోని అర్చకుల దాస్ గదిని తెరిచారు. అందులో ఏపీ రికార్డులు ఉన్నాయి.. ఎంత మేర ఆస్తులు ఉన్నాయో పంచనామా చేసి రికార్డుల్లో నమోదు చేశారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న దుకాణాల అద్దెలు ప్రతి మాసం చెల్లించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా ఏళ్లతరబడి కొందరు వ్యక్తులే దుకాణాల్లో పాతుకుపోయి ఇటు అద్దెలు పెంచక, అటు ఉన్న బకాయిలు సరిగా చెల్లించక అధికారుల అండదండలతో మఠం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సైతం త్వరలో మహంతును నియమిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఆచరణ దిశగా సత్వరం చర్యలు చేపట్టాల్సి ఉంది.

బలిజ భవన నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే

తిరుపతి (బైరాగిపట్టెడ): బలిజ కుల స్థల విరాళం కోరిక, బలిజ భవన నిర్మాణం కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తిరుపతిలో భవన నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం ఎస్వీ కాలనీలోని ఆయన నివాసంలో బలిజ భవన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. భవన నిర్మాణానికి స్థలం మంజూరై ఏళ్లు గడుస్తున్నా భవనం పూర్తికాకపోవడం కలచివేస్తుందంటూ పలువురు ఆయన ఎదుట ఆవేదన చెందారు. స్పందించిన ఎమ్మెల్యే నిర్మాణం నిధులకు సంబంధించి తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా చర్చించి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రారంభోత్సవం వాయిదా

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీలో ఆదివారం నిర్వహించాల్సిన ఆహారశుద్ధి కేంద్రం ప్రారంభోత్సవం వాయిదా పడింది. కేంద్రమంత్రి పర్యటన రద్దు కావడంతో ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు.

మల్లాడి డ్రగ్స్‌లో మాక్‌డ్రిల్

రేణిగుంట, న్యూస్‌టుడే: మల్లాడి డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి సమక్షంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలన్న అంశంపై డ్రిల్ చేసి చూపించారు.

తిరుచ్చిపై శ్రీహరి విహారం

చంద్రగిరి : శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు శనివారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా బంగారు తిరుచ్చిపై విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వారోత్సవాల్లో భాగంగా విశేష కార్యక్రమాలు చేపట్టారు.

నియామకం..

సోమశేఖర్

తిరుపతి (భవానీనగర్): ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మునస్వామిని నియమించినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి శనివారం తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో నియామకపత్రం అందజేశారు.

కనకదుర్గ ఆలయ రెండో ఘాట్‌రోడ్డుకు తితిదే సహకారం కోరాం: మంత్రి ఆనం

తిరుమల, న్యూస్‌టుడే: విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయం రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి తితిదే సహకారం కోరినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 599 మంది వేదపండితులు నిరుద్యోగులుగా ఉండగా ప్రభుత్వం వీరికి నెలకు రూ.3,000 భృతి చెల్లింపును ప్రారంభించిందన్నారు. తితిదే ఆదాయం నుంచి తొమ్మిది శాతం తీసుకోవాలా లేక సంవత్సరానికి కొంతమొత్తం తీసుకోవాలా అనే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. శ్రీవాణి ట్రస్టు ఆలయాల నిర్మాణానికి నిధుల్ని యూసీలు సమర్పించగానే విడుదల చేస్తామని తితిదే అధికారులు స్పష్టం చేశారన్నారు. తితిదేలో అన్యమత ఉద్యోగులు ఉన్నది వాస్తవమని, వారిని ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను గుర్తించి అందులోకి పంపే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. హథీరాంజీ మఠం ఆస్తుల పరిరక్షణకు శాశ్వత ఫిట్‌పర్సన్‌ను నియమిస్తామన్నారు. తిరుమలలో గతంలో నివాసం ఉన్న 139 కుటుంబాలకు, తితిదే ఒప్పంద అధ్యాపకులకు న్యాయం చేయడంపై బోర్డు తీర్మానం మేరకు దృష్టిసారిస్తామన్నారు.

దేవాలయాలు, కల్యాణ మండపాలు అభివృద్ధి చేయాలి

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గంలో తితిదే ఆధీనంలో ఉన్న దేవాలయాలు, కల్యాణ మండపాలను మరింత అభివృద్ధి చేయాలని, నియోజకవర్గ ప్రజలకు నెలలో ఒకరోజు ఉచితంగా స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తితిదే ఛైర్మన్ బి.ఆర్.నాయుడును కోరారు. కొండపైనున్న క్యాంప్ కార్యాలయంలో శనివారం డీసీఎంస్ ఛైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యంనాయుడుతో కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. శ్రీవారిమెట్టు మార్గంలో నడచివచ్చే భక్తుల సౌలభ్యంకోసం చంద్రగిరి మండలంలో నూతన వసతి సముదాయాలు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

35వ డివిజన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు

తిరుపతి (నగరం): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ అన్నారు. శనివారం స్థానిక 29వ డివిజన్ పరిధిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆపార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. 35,42 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ పాల్గొని ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు.

పాఠశాల క్యాబినెట్ సంస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: స్థానిక యశోద నగర్‌లోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో శనివారం నూతన స్కూల్ క్యాబినెట్ ఏర్పాటు చేశారు. ఆర్టీవో కె.మురళీమోహన్, అలిపిరి సీఐ రామ్‌కిశోర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన విలువలను అలవర్చుకొని లక్ష్య సాధనకు శ్రీకారం చుట్టాలని వారు సూచించారు. పాఠశాల అధినేత కె.రాజుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్ డా.కేఆర్ శ్వేతారెడ్డి నూతన స్కూల్ క్యాబినెట్‌కు అభినందనలు తెలిపారు. ఛైర్‌పర్సన్ కె.రమాదేవి, ప్రిన్సిపల్ వై.పద్మశ్రీ పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీ అక్రమాలపై నిలదీత

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలిక సంస్థ పరిధిలో మెప్మా ఆర్పీ అక్రమాలపై సభ్యులు నిలదీశారు. మూడో డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం, పార్వతీపురం తదితర ప్రాంతాలకు చెందిన మెప్మా మహిళల నగదును సొంత ఖాతాకు మళ్లించిన ఆర్పీ లత మూడు రోజులుగా సభ్యులకు కనిపించకుండా వెళ్లారు. శనివారం లక్ష్మీపురంలోని తమిళ పాఠశాలలో ప్రత్యక్షమైంది. మెప్మా ఉద్యోగులు, మహిళలు నిలదీసినప్పటికీ ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సభ్యులు ఆర్పీపై తిరుపతి తూర్పు విభాగపు పోలీసులకు ఫిర్యాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెప్మా పీడీ డి.రవీంద్ర తెలిపారు.

ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న పులివర్తి నాని

పాకాల, న్యూస్‌టుడే: ఆనందగిరిపై ఆగస్టు 13 నుంచి ఐదురోజుల పాటు జరిగే ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యేలా ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పులివర్తినాని పేర్కొన్నారు. శనివారం ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మండలస్థాయి అధికారులతో సమీక్షించారు. భక్తులకు తాగునీరు, నీటి సరఫరా, అన్నదానం, వైద్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం పనులపై చర్చించారు. వాహనాల పార్కింగ్, రహదారి పనులపై ఆయన సూచనలు చేశారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుద్దీపాలు, పుష్పాల అలంకరణ ఉండాలన్నారు. తెదేపా మండల కన్వీనర్ నాగరాజనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్‌నాయుడు, ఈవో యువరాణి, డీఎల్‌పీవో సురేష్‌నాయుడు, తహసీల్దారు సాయిసంతోష్, ఎంపీడీవో శశిరేఖ, సీఐ సుదర్శనప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా 'ఫ్రెష్2డే' ప్రారంభోత్సవం

కార్యక్రమంలో శ్రీదేవాంత రామానుజ జీయర్, యాజమాన్యం

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తాజాపండ్లు, కూరగాయలు లభించే 'ఫ్రెష్2డే' మార్ట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మార్‌పల్లి కూడలికి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్ట్‌ను వేదగురువు, ఉపదేశకుడు శ్రీదేవాంత రామానుజ జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నామలై, కార్తికేయన్, త్యాగరాజు మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా సేకరించిన కూరగాయలు ప్రతిరోజూ తాజాగా లభిస్తాయని తెలిపారు. ఆఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాశ్చాత్య దేశాల్లో ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం

తిరుపతి (వైద్యవిభాగం): భారతదేశ ప్రాచీన ఆయుర్వేద వైద్యం పాశ్చాత్య దేశాల్లోనూ ప్రాచుర్యం పొందిందని ఆయుర్వేద వైద్యులు డా.హర్షవర్ధన్ అప్పాజీ పేర్కొన్నారు. అమెరికా దేశం డల్లాస్‌లో ఇటీవల జరిగిన మెగా ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఆయుర్వేదం, పంచకర్మ, యోగాతో ఆరోగ్యం ఎలా మెరుగుపరుచుకోవచ్చో తెలియజేశారు.

మాయ కాదు.. మరమ్మతులకు

తిరుపతి నుంచి రేణిగుంటకు వెళ్లే మార్గంలో శెట్టిపల్లి రైల్వే లెవెల్ క్రాస్ సమీపంలో మరమ్మతుకు గురైన జేసీబీని ఓ ట్రాక్టర్‌కు కట్టుకుని వెళ్తుండటంతో ఈ మార్గంలో వెళ్లే జనాలు ఆసక్తిగా తిలకించారు. దూరం నుంచి తిలకించినప్పుడు ట్రాక్టర్‌కే జేసీబీ ఏర్పాటు చేసినట్లు కన్పించింది.

- ఈనాడు, తిరుపతి

ఆధ్యాత్మిక నమూనాకు నెర్రెలు



శ్రీవారి దర్శనార్థం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చే భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా శ్రీనివాసుని ప్రధాన ఘట్టాలతో నమూనాను తుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం రంగువెలిసింది. గజరాజు నమూనా.. ఫ్లోరింగ్ పగుళ్లిచ్చి అపరిశుభ్రంగా మారింది. శంఖుచక్రం వద్ద ఫ్లెక్సీలు వేలాడుతున్నాయి. అధికారులు పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

- ఈనాడు, తిరుపతి

కాలుష్యకోరల్లో.. స్వర్ణముఖి

చంద్రగిరి మేజరు పంచాయతీలోని స్వర్ణముఖి నది కాలుష్యకోరల్లో చిక్కుకుంది. పంచాయతీలో రోజువారీగా సుమారు 12 ట్రాక్టర్ల చెత్త, వ్యర్థాలను నదిలోకి తరలిస్తున్నారు. బ్యాటరీ వాహనాల ద్వారా ఇంటింటా సేకరిస్తున్న తడి.. పొడి చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలిస్తూ వీధుల్లో, కుప్పతొట్టెల్లో, మురుగునీటి కాల్వల్లోని వ్యర్థాలను నదిలో పడేస్తున్నారు. అనంతరం చెత్తకు నిప్పు పెడుతుండటంతో నది పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయి. అధికారులు సత్వరమే స్పందించి కాలుష్యకోరల నుంచి స్వర్ణముఖినదిని రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చంద్రగిరి

ట్రాఫిక్ మళ్లింపుతో కష్టాలు

పాకాల రైల్వే జంక్షన్ సమీపంలో రైలు పట్టాల మార్పు, మరమ్మతులు శనివారం ఉదయం నుంచి కొనసాగుతున్నాయి. ఆర్సీఎం చర్చి వద్దగల రైల్వేగేటును తాత్కాలికంగా మూసివేయడంతో పాకాల నుంచి తిరుపతి వైపు వెళ్లే వాహనాలను మళ్లించారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో ఈ మార్గంలో వచ్చిన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం లేదా సోమవారానికి పనులు పూర్తి చేస్తామని రైల్వే సిబ్బంది తెలిపారు.

- న్యూస్‌టుడే, పాకాల

'డ్రోన్'.. నిఘా నీడలో చంద్రగిరి

అధునాతనమైన మ్యాట్రిక్స్ థర్మల్-4 డ్రోన్ కెమెరాలతో రాత్రివేళల్లో నైట్ బీట్ నిర్వహించడానికి పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని తొండవాడ, బీడీ కాలనీ, జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, ఎంజీ బ్రదర్స్ లేఅవుట్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం నుంచి రాత్రివేళల్లో డ్రోన్ కెమెరాలతో అన్వేషణ చేపట్టామని డీఎస్పీ ప్రసాద్ పేర్కొన్నారు. ఈక్రమంలో తొండవాడ పంచాయతీలోని ఓ వెంచర్‌లో ముళ్లపొదల మాటున ఆటో ఉంచి నడిరోడ్డుపై మద్యం తాగుతున్న నలుగురు యువకుల్ని పట్టుకుని కేసు నమోదుచేసి తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి

మధుమేహ బాధితులకు వైద్యపరీక్షలు

విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తిరుపతి (బైరాగిపట్టెడ, గ్రామీణ), న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన్‌లో శనివారం ప్రభుత్వ పింఛనుదారులకు మధుమేహం, బీపీ, థైరాయిడ్ తదితర పరీక్షలు చేశారు. డీబీఆర్ హాస్పిటల్, షాయుర్ సంజీవని ఆయుర్వేదిక్ పంచకర్మ కేంద్ర సంయుక్త సౌజన్యంతో 300 మందికి మందులు పంపిణీ చేశారు. పెరుమాళ్లపల్లిలో విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్విమ్స్ సహకారంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ ఆధ్వర్యంలో పింక్‌బస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఇందులో మూడువేల మందికి క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఆరోగ్యంపట్లప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా 700 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విశ్రాంత స్విమ్స్ సహాయ సంచాలకులు డాక్టర్ ఎర్ర గురవగారి వెంకటరమణారెడ్డి, ధూపం తిరుమలరెడ్డి, ఉప సర్పంచి గడ్డ పాక వెంకట్, తితిదే సూపరింటెండెంట్ ఓబుల్‌రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: మంగళం సమీపంలో ప్రభుత్వ భూమిని అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మిట్టగాంధీపురం సమీపంలో మంగళం సర్వే నంబరు 52//2 లోని 3.86 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని రెవెన్యూ అధికారులు బోర్డులు నాటారు. ఇదిలా ఉండగా సదరు భూమి తమకు చెందుతుందని రెండు వర్గాల వారు ఇటీవల పోటీపడి భూమిని చదును చేసే పనులు చేపట్టారు. అధికారులు ఇరు వర్గాలను అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మెరుగైన వసతులు కల్పించండి

వసతి గృహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలికల సమీకృత వసతి గృహంలో విద్యార్థినులు తమకు మెరుగైన మౌలిక వసతులు, భోజన వసతి కల్పించాలని కోరుతూ విద్యార్థినులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. నాణ్యత లేని భోజనం, పాలు అందిస్తున్నారన్న విషయం తెలుసుకున్న మండల తెదేపా నాయకుడు నవీన్‌రాజు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి స్పందించి సమస్యలు సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే నాని ద్వారా సంబంధిత అధికారులకు ఫోన్ చేయించారు.

నేడు వైద్య శిబిరం

పాకాల, న్యూస్‌టుడే: పాకాల ప్లాటినం లయన్స్‌క్లబ్ సహకారంతో తిరుపతికి చెందిన మాధురి రెమిడీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వాసన్ ఐకేర్ ఆసుపత్రి వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థలకు సత్కారం

తిరుపతి(భవానీనగర్): రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ దశమ(10వ) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 9.30 గంటలకు స్థానిక కచ్ఛపి ఆడిటోరియంలో నగర పరిధిలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్‌లచే ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించనున్నట్లు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు.

22న నగర నాయీబ్రాహ్మణ సంఘం ఎన్నికలు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: ఈనెల 22న తిరుపతి నగర నాయీబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవులపాటి బుజ్జిబాబు శనివారం తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర పరిధిలోని యూత్ హాస్టల్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. ఎన్నికల అధికారులుగా రామనారాయణ, ద్వారకానాథ్, సురేంద్ర, పరిశీలకులుగా బుజ్జిబాబు, శిబ్యాల సుధాకర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. దాము, శివకుమార్, రాఘవ పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతప్ప శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని డీఎంపురం గ్రామానికి చెందిన అశ్వినికి, పాకాల మండలం పెద్దగోర్పాడు పంచాయతీ శిఖరపల్లి హరిజనవాడకు చెందిన పవన్‌కు రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. కొంత కాలంగా పవన్, అతని కుటుంబ సభ్యులు మునిలక్ష్మి, భాగ్యం, నాగరాజు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు పాల్పడ్డారు. కట్నం తీసుకురాకపోవడంతో రెండు నెలల క్రితం ఆమెతో గోడపపడి ఇంటి నుంచి తరిమేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బంగారు గొలుసు అపహరణ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంటి తలుపులు పగలగొట్టి బంగారు గొలుసు కాజేశారు. తిరుపతి తూర్పు ఎస్ఐ హేమాద్రి వివరాల మేరకు.. నారా నాగయ్య, నిర్మల దంపతులు స్థానిక భవానీనగర్‌లో కాపురం ఉంటారు. నిర్మల ఎస్వీయూ క్యాంపస్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తోంది. శుక్రవారం విధుల నుంచి వచ్చిన ఆమె మెడలోని 32 గ్రాముల బంగారు గొలుసు తీసి బీరువాలో పెట్టారు. భోజనం తర్వాత పక్కనే ఉన్న మరో ఇంటిలోకి వెళ్లి నిద్రించారు. ఉదయం లేచి చూడగా తాళం వేసిన ఇంటి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికెళ్లి చూడగా బీరువాలో ఉండాల్సిన బంగారు గొలుసు కనబడలేదు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.72 వేల విలువైన ఇనుపరాడ్ల చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పార్సిల్‌లో వచ్చిన ఇనుప రాడ్లను డెలివరీ ఇవ్వకుండా చోరీకి పాల్పడ్డారు. తిరుపతి తూర్పు పీఎస్ ఎస్సై గిరిబాబు వివరాల మేరకు.. స్థానిక డీఆర్ మహల్ సమీపంలో ట్రిబుల్ ఆర్ పార్సిల్ సర్వీసు కార్యాలయం నడుస్తోంది. నగరానికి చెందిన వ్యక్తి ఇనుప రాడ్లు బుక్ చేయగా.. శనివారం కార్యాలయానికి వచ్చాయి. డెలివరీ నిమిత్తం అక్కడ పనిచేసే సాయికుమార్ ఆటోలో వాటిని తీసుకెళ్లినా డెలివరీ ఇవ్వలేదు. ఆటోను డీఆర్ మహల్ సమీపంలో పార్కింగ్ చేయగా అందులో ఉండాల్సిన ఇనుప రాడ్లు కనిపించలేదు. మేనేజర్ బండ్ల రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రాయచోటి, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. దొంగ వివరాలను జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి రాయచోటి గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. 'రాజంపేట మార్గంలోని ఓదివీడు క్రాస్ వద్ద అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న రంగనాథం కిరణ్‌ను అరెస్టు చేసి జిల్లా క్రైం పోలీసులు విచారించారు. జిల్లాలోని వీరబల్లి, చిట్వేలి, రైల్వేకోడూరులలోని ఆరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడని తేలింది. పొట్టి శ్రీరాములు నెల్లూరు, విశాఖపట్నం, ఎన్టీఆర్, కృష్ణా, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, ప్రకాశం, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో కిరణ్‌పై 54 చోరీ కేసులు నమోదయ్యాయి. దొంగ నుంచి రూ.10.75 లక్షల బంగారు నగలు, రూ.75 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కిరణ్ స్వస్థలం తమిళనాడు రాష్ట్రం కాగా తిరుపతి జిల్లాలోని గూడూరు గాంధీనగర్‌లోని ఓ బేకరీలో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడ'ని ఆయన వివరించారు.

వీధి దీపాల విషయమై వైకాపా ధర్నా

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: కరకంబాడి రోడ్డుపై తితిదే ఏర్పాటు చేసిన వీధి దీపాలు సత్వరమే ప్రారంభించాలని తిరుపతి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా రసాభాసగా మారింది. మంగళం సమీపంలోని వెంకటేశ్వర కాలనీ వద్ద కరకంబాడి మార్గంపై కార్యకర్తలతో బైఠాయించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సీఐలు రామ్ కిషోర్, సునీల్ కుమార్ సిబ్బందితో అక్కడికి చేరుకుని ధర్నా విరమింప చేశారు.

హార్దిక శుభాకాంక్షలు
25సం॥లుగా విద్యారంగంలో విశిష్ట సేవలందించి, ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి
Bharath Virtual University నుంచి గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన
Dr. M. వెంకటరమణ గారికి
హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు.
Students, Staff & Parents
SIR C.V.RAMAN Educational Institutions
ఇండియన్ బ్యాంక్ మిద్దెపైన, బైరాగిపట్టెడ, తిరుపతి
74229 39999, 78422 93999

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

ఊంజల్ సేవలో కల్యాణ వెంకన్న

కల్యాణ వేంకటేశ్వరునికి ఊంజల్‌సేవ

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి ఊయల సేవను వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకాలు చేసి నిత్య కైంకర్య పూజలు చేపట్టారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సంకీర్తనల నడుమ ఊంజల్ సేవను సుమనోహరంగా చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాస రాఘవ భట్టాచార్య, ఆలయాధికారులు నాగరాజు, భరత్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మల్లాడి డ్రగ్స్‌లో మాక్‌డ్రిల్

రేణిగుంట, న్యూస్‌టుడే: మల్లాడి డ్రగ్స్ అండ్ ఫార్మా స్యూటికల్ పరిశ్రమలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి సమక్షంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలన్న అంశంపై డ్రిల్ చేసి చూపించారు. ఈ మాక్‌డ్రిల్ ద్వారా ఉద్యోగుల్లో అప్రమత్తత, సమయానికి స్పందించే సామర్థ్యం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

మురుగు పారక.. సమస్య తీరక

- ఎటుచూసినా దుర్వాసనే
- ప్రజలకు తప్పని అవస్థలు

ఏర్పేడు మండలంలో అముదూరు, మర్రిమంద, కొబాక, పల్లంతో పాటు శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి, తొండమనాడు, జింగిలిపాళెం, పాపనపల్లి, రామానుజపల్లి వంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: ఈ చిత్రం ఏర్పేడు నడిబొడ్డున బజారు కూడలిలోని కాలువ. వర్షాకాలంలో ఏర్పేడు చెరువు కలుజు పారిన సమయంలో వరదనీరు కిందకు ప్రవహిస్తోంది. పంచాయతీలోని మురుగునీరు కాలువలోకి చేరి దిగువ ప్రాంతాలకు వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఏళ్ల తరబడి కాలువ అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడంతో పూర్తిగా పూడిపోయింది. దానికి తోడు స్థానికులు కాలువను ఆక్రమించుకోవడంతో కనుమరుగైంది. దీంతో వర్షాకాలంలో వరదనీరు గ్రామంలోకి చేరుతుండగా మిగిలిన సమయంలో మురుగు కూపంలా మారుతోంది. దీంతో దుర్వాసనతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాపానాయుడుపేట-మర్రిమంద పంచాయతీల మధ్యలోని పెద్దమురుగు కాలువ పరిస్థితి ఇది.

ఏర్పేడు బజారు కూడలిలో అధ్వానంగా ఉన్న మురుగు కాలువ

అముదూరు పంచాయతీలో నివాసాల మధ్య చేరిన మురుగునీరు

మురుగు వెళ్లేదారేది..?

ఏర్పేడు పంచాయతీలోని సుమారు రెండు కి.మీ మేర మురుగు కాలువలు ఉన్నాయి. ఈ కాలువలు పూర్తిస్థాయిలో పూడిపోవడంతో నివాసాల్లోని వ్యర్థపు నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి. ప్రధానంగా వెంకటగిరి రహదారి పక్కన, యాదవవీధి, కమ్మవీధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దానికి తోడుగా పంచాయతీలోని చెత్తచెదారం నిల్వ చేసుకునేందుకు వీలుగా చెత్తతో సంపద తయారీ కేంద్రం లేకపోవడంతో నిత్యం పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తను ప్రధాన రహదారుల వెంబడి పడవేస్తుండటంతో మండల కేంద్రం మురికికూపంగా మారుతోంది.

పరిశుభ్రత ఏదీ...?

శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో మేజర్ పంచాయతీల్లో మినహా మిగిలిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. కార్మికులకు వేతనాలు చెల్లించడానికి, బ్లీచింగ్ చల్లడానికి తమ వద్ద సరిపడ నిధుల్లేవని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు చేతులు ఎత్తేస్తున్నారు. తమ సొంత నగదుతో పంచాయతీల్లో శుభ్రం చేయించలేమని తేల్చి చెపుతుండడంతో పారిశుద్ధ్యం పనులంటే తెలియని పంచాయతీలు ఎన్నో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోగాలు వ్యాపించిన సమయంలో మాత్రమే నామమాత్రంగా పనులు చేస్తుంటం విశేషం.

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు

గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు లేని వాటిని గుర్తించాం. సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం పారిశుద్ధ్యం పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. **- సౌభాగ్యం, ఎంపీడీవో, ఏర్పేడు**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: **సమస్య:** పెద్దిఈటీపాకం పంచాయతీ రాచపాళెం గ్రామంలోని రెండు తాగునీరు పెద్ద ట్యాంకులు, రెండు సిన్‌టెక్ ట్యాంకులను మూడు నెలలుగా శుభ్రం చేయలేదు. నీరు రంగు మారి పాచి వస్తోంది.
నటరాజ్, స్థానికుడు

సమాధానం: సమస్య తమ దృష్టికి వచ్చిందని, ట్యాంకుల్లోని పాచిని తొలగించి శుభ్రం చేయడానికి చర్యలు చేపడుతాం. **పద్మనాభరాజు, పంచాయతీ కార్యదర్శి**

గుంతల పూడ్చివేత

స్పందనకు స్పందన

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి-తడ మార్గంలో ట్రంకురోడ్డు పక్కనే టెలికాం కేబుల్ తీగల పునరుద్ధరణకు గోతులు తవ్వి వదిలేశారు. ఈ విషయమై ఈనెల 8వ తేదీన 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గోతులను పూడ్చి వేయడంతో సమస్య తొలగింది.

ప్రారంభోత్సవం వాయిదా

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీలో ఆదివారం నిర్వహించాల్సిన ఆహారశుద్ధి కేంద్రం ప్రారంభోత్సవం వాయిదా పడింది. రూ.3 కోట్లతో నిర్మించిన ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్ణయించి చర్యలు చేపట్టారు. దీనికి సంబంధిచిన ఏర్పాట్లను ఐఐటీ అధికారులు పూర్తిచేశారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి పర్యటన రద్దు కావడంతో ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు.

పండగలా ప్రచారం

శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పండుగలా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ తెదేపా పరిశీలకులు అంకయ్య చౌదరి ఆధ్వర్యంలో శనివారం ఎంపేడు, ఆంజనేయపురంలో పర్యటించి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. తెదేపా సీనియర్ నేత ఈశ్వర్‌రెడ్డి దంపతులను కలిసి సత్కరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని సీతారాంపేటలో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణయాదవ్, నాగరాజునాయుడు పలువురు నేతలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచి 1 మేనేజర్ వారు ఇచ్చిన జోగట్ల ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి నెల్లూరు జిల్లా, వెంకటగిరి టౌన్, APRJC కాలనీ ఎదురుగా, ఇం.నెం.8-44/8 లో యుండు అవసాని ఆనంద్‌ప్రసాద్ బాబు గారి భార్య తలారి మాధవీలత గారికి చెందినదనియు, సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు తలారి మాధవీలత గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, వార్షికలు, క్రెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

చిత్తూరు డిస్ట్రిక్ట్, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి శ్రీకాళహస్తి సబ్ డిస్ట్రిక్ట్, ఏర్పేడు మండలం, పల్లం గ్రామలెక్కదాఖలా సర్వే నెం.240/10 నంబ పూరా ఎ.0.54సెం.లులో ఎ.0.18సెం.లు మార్పు 0.072 హెక్టార్లు, సర్వే నెం.240/19 నంబ పూరా ఎ.0.19సెం.లులో ఎ.0.16సెం.లు మార్పు 0.064 హెక్టార్లు, వెరశి ఎ.0.34సెం.లు గల భూమికి హద్దులు:

తూర్పు : కె.బాపి రెడ్డి భూమి
దక్షిణం : పంటకాలువ అనుకొని నేను ఏర్పాటు చేసిన రోడ్డు
పడమర : కె.రమణారెడ్డి భూమి,
ఉత్తరం : నా భూమి.

ఈ హద్దులలోని పై ఎ.0.34సెం.లు భూమిన్నీ, సదరు భూమికి దక్షిణ పార్శంలో మెయిన్ రోడ్డు నుండి నా భూములకు రాకపోకలకు సర్వే నెం.240/13 247/7బి నందు ఏర్పాటు చేసిన రోడ్డు నందు ఈ భూములకు వాహనాల రాకపోకల హక్కుతో సహా.

సం/- జి.వి.సుబ్బయ్య, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్,
డి.నెం.8/114/2, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి.
సెల్ నెం: 94402 02564



శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థానము

దేవాదాయ శాఖ

రామగిరి గ్రామం,పిచ్చాటూరు మండలం, తిరుపతి జిల్లా (ఆం.ప్ర)

శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థానమున తేది 25-07-2025 నుండి తేది 10-07-2026 వరకు ఈ క్రింది కనపరచిన తలనీలాలు సేకరించుకొనుటకు సీల్డు టెండరు ద్వారా పొందుట గురించి పార్కింగ్ తాత్కాలిక అంగిళ్ళు వేలం తేది 14-07-2025 సోమవారం మధ్యాహ్నం 2-00 గం॥లకు శ్రీ వాలీశ్వరస్వామి దేవస్థానం కార్యాలయం వద్ద దేవాదాయ శాఖ అధికారుల సమక్షమున కార్యనిర్వహణాధికారి వారిచే జరుపబడును.

సీల్డు టెండరు మరియు పార్కింగ్ తాత్కాలిక అంగిళ్ళు వేలం ప్రకటన

వ.నెం.	వివరములు	కాలపరిమితి	డిపాజిట్టు రుసుము
1.	భక్తులు సమర్పించు తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు బహిరంగ వేలము	25-07-2025 నుండి 10-07-2026 వరకు	రూ॥ 25,000/-
2.	పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలము	15-08-2025 నుండి 17-08-2025 వరకు	రూ॥ 5,000/-
3.	తాత్కాలిక అంగళ్ళు రుసుము వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలము	15-08-2025 నుండి 17-08-2025 వరకు	రూ॥ 5,000/-

సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు : రూ.500/-
టెండరు షెడ్యూలు దారుకు దరఖాస్తు స్వీకరణ తేది : 05-07-2025 ఉదయం 10-00 గం॥కు
టెండరు దాఖలు చేయు చివరి తేది : 14-07-2025 మధ్యాహ్నం 1-00 గం॥కు
టెండరు తెరచు సమయం తేది : 14-07-2025 మధ్యాహ్నం 2-00 గం॥కు

షరత్తులు

1. ఈ టెండర్లు ఉన్నతాధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి దేవాదాయశాఖ అధికారుల సమక్షమున దేవస్థాన కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. పై వేలము పాటలో పాల్గొనదలచినవారు డిపాజిట్టు రుసుము చెల్లించి వేలము పాల్గొనవలెయును.
3. ఈ టెండరు కాలపరిమితి అనగా తేది 25-07-2025 నుండి 10-07-2026 వరకు మాత్రమే.
4. పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుడు పూర్తి మొత్తము చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల డిపాజిట్టు రుసుమును అపరాధము రుసుము క్రింద జమచేసుకొని మరువేలము పెట్టబడును.
5. దేవస్థానమునకు బకాయిలు వున్నవారు కాని, కోర్టు వ్యవహారములు జరుపుచున్నవారు గాని, ఏ విధమైన లావాదేవీలు ఉన్నవారు గాని వేలము పాటలో పాల్గొనుటకు అనర్హులు.
6. ఏ కారణము తెలుపకనే వేలము నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.
7. ఈ వేలము పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుని డిపాజిట్ తప్ప, మిగిలినవారి డిపాజిట్ వాపసు ఇవ్వబడును.
8. సదరు వేలములయందు హిందువులు మాత్రమే పాల్గొనవలయును.(మిగిలిన షరత్తులను వేలమునకు ముందు చదివి వినిపించబడును).

ఇట్లు
కార్యనిర్వహణాధికారి,
యం.హేమచంద్రరావు

దుకాణ దారులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సమన్వయ కర్త శంకర్‌రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎళ్లవేళలా అండగా ఉంటానని నియోజకవర్గ తెదేపా కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక తెదేపా కార్యాలయంలో మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఎన్‌కండ్రిగ పురవీధుల్లోని దుకాణదారులను, ప్రజలను కలిసి 'సుపరిపాలనలో తొలిఅడుగు' కరపత్రాలను పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, నాయకులు కన్నయ్యనాయుడు, మధునాయుడు, రవినాయుడు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సంఘాలు.. ఎన్నికలు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్వాడీ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలిగా రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ఎన్నికలను జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఇంద్రాణి, కోశాధికారిగా సుభాషిణి, కార్యవర్గ సభ్యులుగా పలువురు మహిళలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో వ్య.కా.స.జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్థన్, నేతలు నాగరాజు, రేవతి పాల్గొన్నారు.

రాజేశ్వరి ఇంద్రాణి సుభాషిణి

శ్మశాన వివాదంపై విచారణ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: వెస్ట్‌వరత్తూరులో నెలకొన్న శ్మశాన స్థల వివాదంపై శనివారం స్థానిక రక్షణ నిలయంలో డీఎస్పీ నరసింహమూర్తి విచారణ చేపట్టారు. ఇక్కడి సర్వే నెంబర్ 313-1,313-2 వెంకట్రామిరెడ్డి పేరిట 4 సెంట్ల భూమిలో మృతదేహాలను దహనం చేసేవారు. ఈస్థలంపై అదే గ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి అభ్యంతరం తెలుపుతూ ఎస్పీ హర్షవర్ధన్‌కు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు శ్రీదేవి, సీఐ తిమ్మయ్య, ఎస్సై విశ్వనాథనాయుడులతో కలిసి లక్ష్మీరెడ్డితో పాటు గ్రామస్థులు రవిరెడ్డి, మునిచంద్రారెడ్డి, వీరరాఘవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలను విచారించారు. తహసీల్దారు మాట్లాడుతూ శ్మశానానికి విరాళంగా ఇచ్చిన భూమి వెంకట్రామిరెడ్డి పేరిట ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలన్నారు.

టీపీకోట రహదారి పూర్తిచేస్తే సంపూర్ణ అభివృద్ధి

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం, సత్యవేడు మండలాలను అనుసంధానంగా ఉన్న టీపీకోట రహదారిని పూర్తిచేస్తే అభివృద్ధి పనులు దాదాపు సంపూర్ణమవుతాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరు మండలంలోని రామగిరి, నాగలాపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రీదేవి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ప్రేమసెల్వకుమార్, నేతలు డాక్టర్ ఆర్‌కె మస్తాన్, తెన్నరసు, పార్థిబన్, శేషాద్రి, నారాయణన్, పరశురాం శిల్పి, గోపి పాల్గొన్నారు.

స్థానికులకు కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

లీనా రాయ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ ఉషాదేవి, అధ్యాపకులు

శైవా అవార్డు గ్రహీతకు సత్కారం

సత్యవేడు: ఇటీవల చెన్నైలోని చేట్‌పట్‌లో ఓ పాఠశాలలో ఓటీవీ మ్యాగజైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోధన నైపుణ్యంలో ప్రతిభావంతురాలైనా లీనా రాయ్ దక్షిణ భారతదేశ మహిళా సాధికార అవార్డు(శైవా)తో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఉషాదేవి, అధ్యాపకుల బృందం శనివారం కళాశాల ఆవరణలో ఆమెను సత్కరించారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అధ్యాపకురాలిగా ఆమె పనిచేస్తున్నారు. జనవరి 3న విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో సావిత్రీబాయి పులే అవార్డును రేణుదేశాయ్ చేతుల మీదుగా తీసుకున్నారు.

సంక్షేమమే ప్రధాన లక్ష్యం

శ్రీకాళహస్తి: తెదేపా సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు.

దరఖాస్తుల ఆహ్వానం

సత్యవేడు: స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో 5,6,7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం శనివారం నుంచి 19 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

శోభాయమానంగా రథయాత్ర

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర ఆద్యంతం శోభాయమానంగా సాగింది. పుటపర్తి నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర శనివారం పట్టణంలోని సంతమైదానం శ్రీసత్యసాయి ఆలయానికి చేరింది. ఆలయ నిర్వాహకులు, భక్తుల నేతృత్వంలో రథయాత్ర పట్టణ వీధుల్లో వేడుకగా సాగింది. యాత్ర ముందు చిన్నారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. దేవతామూర్తుల వేషధారణతో చిన్నారులు, కలశాలు పెట్టుకుని మహిళా భక్తులు సాయి నాథుని కీర్తనలు చేస్తూ రథయాత్రలో భాగస్వాములయ్యారు.

రథయాత్ర ముందు నృత్యం చేస్తున్న చిన్నారులు

నియోజకవర్గ రూపురేఖలు మార్చి రుణం తీర్చుకుంటా

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారం, ప్రగతికి నిధులు మంజూరు చేసి నియోజకవర్గ రూపురేఖలను మార్చడం ద్వారా ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలోని యానాదివెట్టులో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రగతి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మురళినాయుడు, జనసేన అధ్యక్షుడు దిలీప్‌రాయల్, డీవీఎంసీ సభ్యుడు గుత్తిత్యాగరాజు, జనసేన అధ్యక్షుడు చిరంజీవి యాదవ్, జిల్లాసంయుక్త కార్యదర్శి శ్రీను, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

యానాదివెట్టులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

అక్రమ నిర్మాణాల తొలగింపు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని యత్నిస్తే చర్యలు తప్పదని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గాజులమండ్యం రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 1129లో 5.14 ఎకరాల విస్తీర్ణంలో పశువుల మేత భూమిని ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి అక్కడ ఫెన్సింగ్ వేసినట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. దీంతో శనివారం సిబ్బందితో ఇక్కడికి చేరుకుని ఫెన్సింగ్‌ను తొలగించామని, ఆక్రమించిన వారిని గుర్తించి కేసు పెట్టామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కంచె తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

మురుగు కదలక.... రోగాలు వదలక

నారాయణవనం: మండలంలోని వెత్తలతడుకు గ్రామంలో పలు వీధుల్లో మురుగు కాలువల నిర్మాణం సక్రమంగా లేక పారిశుద్ధ్య లోపంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలు చేరి మురుగు సాఫీగా వెళ్లడం లేదు. దీంతో మురుగు నివాసాల వద్ద చేరి దుర్గంధంతో పాటు దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో వ్యర్థాలను తొలగించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్తు తీగల చోరీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని బండివానిపల్లి, పరమాలపల్లి పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాల్లో మోటార్లకు సంబంధించిన విద్యుత్తు తీగలు, స్టార్టర్లు చోరీకి గురైన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 20 మోటార్లు వద్ద విలువైన రాగి తీగలు కలిగిన కేబుల్‌ను కత్తిరించుకు వెళ్లడంతో పాటు స్టార్టర్లు ధ్వంసం చేశారని వాపోయారు. పంటలు సాగు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో చోరీ జరగడంతో అదనపు భారం పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

ఆటో ఢీకొని చిన్నారికి గాయాలు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: పాల ఆటో ఢీకొని చిన్నారికి గాయాలైన ఘటన మండలంలోని కొత్తపాళెం గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లోకేష్ కుమార్తె అనన్యను పాల ఆటో ఢీకొనడంతో గాయాలపాలైంది. తల్లిదండ్రులు చిన్నారిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు... ఏర్పేడు మండలానికి చెందిన భాస్కర్(34) ల్యాంకో పరిశ్రమలో పనిచేస్తున్నాడు. శనివారం తన ద్విచక్ర వాహనంలో ఏర్పేడు నుంచి తిరుపతికి బయలుదేరాడు. ఈ క్రమంలో నాయుడుపేట-పూతలపట్టు మార్గంలోని మల్లిగుంత కూడలి సమీపంలో స్కార్పియో వాహనం భాస్కర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో భాస్కర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాజులమండ్యం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

మంత్రి కొల్లు రవీంద్రకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ఈవో బాపిరెడ్డి
న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య, ఆమె తండ్రి యనమల రామకృష్ణుడికి జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు

'విమానాశ్రయం అమ్మడానికి కూటమి ప్రభుత్వం కుట్ర'

విలేకర్లతో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

రేణిగుంట: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమ్మడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ తెలిపారు. ఇందుకు నిరసనగా శనివారం రేణిగుంట బస్టాండ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. 15 ఏళ్ల క్రితం డాక్టర్ మన్మోహన్‌సింగ్ చేతులు మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయానికి పునాది వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం సుమారు 3 వేల ఎకరాల్లో ఉన్న విమానాశ్రయం విలువ రూ.50 వేల కోట్లని, ఆదానికి ఈ ఆస్తిని కట్టబెట్టడానికి ఫైల్ సిద్ధం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆయన సొంత ప్రాంతం భోగాపురంలో కొత్త విమానాశ్రయం కట్టుకుంటున్నారని, తిరుపతి విమానాశ్రయాన్ని మాత్రం అమ్ముకుంటున్నట్లు తెలిపారు. రాయలసీమలో ఉన్న ఒకే ఒక్క అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమ్మాలని చూస్తే ఊరుకోమన్నారు. చంద్రబాబునాయుడు త్వరలో దిల్లీకి వెళ్తున్నారని, విమానాశ్రయాన్ని ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీఆర్ రావణన్, నాయకులు వడివేలు, మల్లవరం మురళి, సురేష్, శివ పాల్గొన్నారు.

ఎన్నాళ్లో.. వారాంతపు కష్టాలు

- భక్తజన సంద్రంగా శ్రీకాళహస్తీశ్వరాలయం

దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ పెరిగినప్పుడు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. రెండో శనివారం సందర్భంగా ముక్కంటి ఆలయం తెరిచే సమయానికే క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. రెండ్రోజులు వరుస సెలవులు కావడంతో ముక్కంటి ఆలయం భక్తజన సంద్రంగా మారింది. దోషపూజలు చేయించుకోవడం, మళ్లీ స్వామి, అమ్మవార్ల దర్శనం పూర్తయ్యేలోపు దాదాపు ఐదు గంటలు నిరీక్షించాల్సి వచ్చింది. ప్రధానంగా రద్దీ రోజుల్లో వీలైనంత ఎక్కువ మంది ఆలయంలోకి వెళ్లడం, క్యూలైన్లలో ఎక్కువ సమయం నిలబడాల్సి రావడం, అవసరమైన గాలి అందుబాటులో లేకపోవడంతో వృద్ధులకు ఇబ్బందికర పరిస్థితులు తప్పడం లేదు. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూత వేసే సమయానికి దాదాపు 27 వేల మందికి పైగా భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక రాహు, కేతు పూజలు, ప్రత్యేక, శీఘ్ర, అంతరాలయ దర్శన టికెట్లు భారీగా అమ్ముడుపోయాయి. ● రద్దీ నేపథ్యంలో ఆలయ మహద్వారం ఆవలి వైపు సరైన గాలి అందని కారణంగా తాడిపత్రికి చెందిన గంగాధర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రూ.750 రాహు, కేతు పూజలు చేయించుకున్నాక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద ఒక్కసారిగా రద్దీ ఏర్పడడంతో గాలి అందక కుప్పకూలాడు. అతన్ని హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యసేవలు అందించి కుటుంబీకులు నారాయణాద్రి ఆస్పత్రికి తీసుకెళ్లారు. రద్దీ దృష్ట్యా ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి ఉంది.

శ్రీశ్రీశ్రీ దేవి వెక్కాళియమ్మన్ వారి
20వ సంవత్సర వార్షికోత్సవ ఆహ్వానము
అభిషేకము, నవచండి హోమం
అగ్నిగుండ ప్రవేశము మరియు గ్రామోత్సవం
కుమారనాయక్కన్ పేట, గుమ్మిడిపూండి తాలూకా, సెల్: 9840077709

వి.లక్ష్మీ నారాయణన్-శ్రీమతి ఎల్.వసంతి
ఎల్.శ్రీధర్-శ్రీమతి ఎస్.ఉషా
ఆర్.హరిప్రసాద్-శ్రీమతి హెచ్.గాయత్రి
ఎల్.మంజుల నారాయణన్

కార్యక్రమములు

18-07-2025 శుక్రవారము
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆడి నెల 2వ తేది ఉదయం 7.00 గం॥లకు కంకణం కట్టుట. సాయంత్రం 5.00 గం॥లకు మాదిరపాకం యుగ గురువు గారిచే భరతనాట్యము జరుపబడును. రాత్రి 10.00 గం॥లకు తెలుగు చించు నాటకం.

19-07-2025 శనివారము
ఉదయం 6.00 గం॥లకు శ్రీ చండీ హోమం, మరియు నవచండియాగపూజలు. రాత్రి 6.00 గం॥లకు పొదవాకం వారిచే రాధాకృష్ణ కోలాట భజన జరుపబడును. రాత్రి 10.00 గం॥లకు కుమారనాయక్కన్‌పేట యూత్ వారిచే బృందావన కోలాటం జరుపబడును.

20-07-2025 ఆదివారము
ఆదివారం ఉదయం 7.00 గం॥లకు నవచండియాగ పూజ ప్రారంభం, గోపూజ, ప్రత్యేకపూజ, కన్యపూజ, సువాసినీ పూజ, మధ్యాహ్నం 12.00 గం॥లకు మహాపూర్ణాహుతి, మధ్యాహ్నం 1.00 గం॥లకు శ్రీ వెక్కాళియమ్మ మహా కలశ అభిషేకం, దీపారాధన మధ్యాహ్నం ప్రసాద వినియోగం. రాత్రి 7.00 గం॥లకు అగ్నిగుండ ప్రవేశం. రాత్రి 8.00 గం॥లకు బహిరంగ సినిమా పాట కచ్చేరి జరుపును. రాత్రి 10.00 గం॥లకు వెక్కాళియమ్మ కరుణ కృపాకటాక్షములతో సింహ వాహనము నందు గ్రామ ఊరేగింపు జరుపబడును.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

సత్యసాయి రథం వద్ద వేదం పఠిస్తున్న చిన్నారులు

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు

రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	119
లేయర్	112
బ్రాయిలర్స్	216
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

నేడు నేత్ర శిబిరం

కోట: స్థానిక ప్రగతి విద్యానికేతన్ స్కూల్‌లో ఆదివారం తిరుపతి లోని అరవింద ఆసుపత్రి సహకారంతో కోగిలిజయరామిరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యాన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుగా నిర్వ హకులు సురేష్‌రెడ్డి తెలిపారు. ✦ **శిబిరానికి స్పందన.. సూళ్లూరుపేట:** మంగళంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్వీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన చెన్నై శంకర నేత్రాలయ వైద్య నిపుణులు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.

వైభవంగా రథయాత్ర

రథంలో సత్యసాయిబాబా

వెంకటగిరి, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా వెంకటగిరిలో ఘనంగా రథయాత్రను నిర్వ హించారు. శనివారం ఇక్కడికి చేరుకున్న రథానికి రాజ కుటుంబీకులు, యువరాజా సర్వజ్ఞ కుమార యాచేంద్ర పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కాశీవిశ్వనాథ స్వామి ఆలయం నుంచి పట్టణ వీధుల్లో సాగింది. భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించారు. బాలవికాస్‌కు చెందిన చిన్నారులు వేదపఠనం చేస్తూ ముందుకు సాగింది. యువరాజా మాట్లాడుతూ విశ్వశాంతి కోసం దేశవ్యాప్తంగా సత్యసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర గ్రామ గ్రామాన పర్యటిస్తున్నదన్నారు. ఎస్వీటీ మాజీ చైర్మన్ డాక్టర్ సాయికృష్ణ, జిల్లా బాలవికాస్ అధ్యక్షురాలు దేవసేన, అధ్యక్షుడు అమర్‌నాథ్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామ్మోహన్, నేతలు డిల్లీబాబు, వెంకటే శ్వర్లు, రమేష్, నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కృష్ణమూర్తి, నారాయణ పాల్గొన్నారు.

చేనేత కళాకారుడికి సత్కారం

వెంకటగిరి, న్యూస్‌టుడే: సంత్ కబీర్ అవార్డు ప్రకటన గ్రహీత లక్కా శ్రీనివాసరావును శనివారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు సత్కరిం చారు. వారి నివాసం వద్ద శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో వెంకటగిరి ఖ్యాతిని చాటారని వివరించారు.

మంత్రిని కలిసిన భాజపా నాయకులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్‌ను శనివారం నాయుడుపేట భాజపా నాయకులు, రైతులు కలిసి జాతీయ రహదారి భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తయినా పరిహారం ఇవ్వక కాలయాపన చేస్తు న్నారన్నారు. మంత్రి కలెక్టర్‌తో మాట్లాడి పరిహారం వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా మంత్రిని సన్మానించారు. నాయకులు విజయభాస్కర్, చెంచుకృష్ణయ్య, సుబ్రమణ్యం, వీరయ్యలు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కాదలూరులో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

తడ, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుం దని, ఇందులో ఎలాంటి సందేహం వద్దని, రాష్ట్రాన్ని విధ్వంసం పాల్జేసిన వైకాపా మాటలు ప్రజలు నమ్మ రని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె శనివారం కాద లూరు, కొండూరు, మాంబట్టు, అండగుండాల, చేనిగుంట పంచాయతీల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. కాదలూరులో రూ.25లక్షలతో పూర్తి చేసిన సిమెంటు రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. తెదేపా నాయ కులు పళని, శ్రీధర్, శెల్వం, సుదర్శన్ రావు, రాజారెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, విజయమ్మ పాల్గొన్నారు.

అతిథి గృహం.. అశ్రద్ధ ఘనం

మరో గదిలో డీఈఈ కార్యాలయం

ఒక గదిలో విరిగిన సామగ్రి

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు, కోట, చిట్ట మూరు మండలాల పరిధిలో అనువుగా.. మూడు మండలాల్లో పర్యటనకొచ్చే వీవీఐపీలు, జిల్లా, డివిజన్ స్థాయి ఉన్నతాధికారులు సేద తీర్చు కునేందుకు 2010లో వాకాడులో బ్యారేజ్ పక్కనే రూ.50 లక్షలు వెచ్చించి నిర్మించిన బ్యారేజీ అతిథి గృహం నేడు అధ్వాన స్థితికి చేరింది. ఇందులో నీటి, విద్యుత్తు సమస్యలు వెంటాడుతున్నాయి. అతిథులు ఉండేందుకు వీలులేని స్థితిలో కుర్చీలు, మంచాలున్నాయి. నీరు సక్రమంగా రాకపోవడంతో మరుగుదొడ్లకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. 15 ఏళ్లుగా ఎలాంటి నిర్వహణ లేక పనులు కర వయ్యాయి. వైకాపా పాలనలో ఒక్క పైసా విదల్చ కపోవడంతో పర్యాటకులకు ఉన్నతాధికారులు వచ్చినా ఇబ్బందులు తప్పడం లేదు. కూటమిలోనైనా పట్టించుకోవాలని వారు కోరుతున్నారు.

అక్కడే డీఈఈ కార్యాలయం

అతిథిగృహంలో నాలుగు ఏసీ గదులుండగా మిద్దెపై రెండింటిలో బ్యారేజ్ డీఈఈ కార్యాలయంగా అధికారులు ఏర్పాటు చేసి వినియోగించుకుంటున్నారు. మిగిలినవి అతిథులకు సరిపోకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నారు.

అదే నిధులు ఏమైనట్లో?

అతిథి గృహంలోని నాలుగు గదులకు ఒక్కొ క్కదానికి రూ.600 అద్దె తీసుకుంటారు. 15 ఏళ్లుగా గదులు అద్దెకిస్తున్నా నేటికీ వచ్చిన అద్దెలు ఎంత. దాంతో ఏం చేశారు. ఆ నిధులను ఎక్కడ జమ చేశారు.. అన్న లెక్కలు జలవనరుల శాఖ అధికా రుల వద్ద సక్రమంగా లేవని సమాచారం. ఏ అధి కారి వచ్చినా నిర్వహణ మాట పట్టించుకోవడం లేదు. పదేళ్లుగా నాలుగు గదుల అద్దె వస్తుండగా, ఐదేళ్ల నుంచి రెండు గదులకే వస్తోంది. డీఈఈ కార్యాలయానికి అద్దె చెల్లిస్తున్నారా.. లేదా అన్నది తెలియడం లేదు. ఈ పరిస్థితికి కారణం అక్క రాలా అధికారులు, గత పాలకుల నిర్లక్ష్యమే.

గుత్తేదార్లు రావడం లేదు

అతిథి గృహం నిర్వహణకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. కానీ పనులు చేసేందుకు గుత్తే దార్లు ముందుకు రాకపోవడంతో పనులు పెట్ట లేదు. **- శ్రీనివాసరావు, బ్యారేజీ ఏఈ**

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046 | నాయుడుపేట: 80085 73970 | సూళ్లూరుపేట: 96188 78782 | వెంకటగిరి : 80085 73966 | సమయం 10 AM TO 1 PM

కోట, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక మండల కాంప్లెక్స్ సమీపం నుంచి శ్యాంసుందరపురానికి వెళ్లే మార్గం గుంతల మయమైంది. **- భాస్కరయ్య**

సమాధానం: పరిశీలించి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాద నలు పంపుతాం. **- కిరణ్, ఇన్‌ఛార్జి ఏఈ**

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సమస్య: కయ్యూరు ఎస్సీ కాలనీలో డ్రైన్లల్లో మురుగు తొలగించక దుర్వాసన పెరిగి దోమల తీవ్రత ఎక్కువైంది. **- గాడి రత్నం**

సమాధానం: కాలువల్లో మట్టి అడ్డంకులను తొలగించి పారిశుద్ధ్యాని మెరుగుపరుస్తాం.

- మోహన్‌రాజు, గ్రామ కార్యదర్శి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడు పేట నరసారెడ్డికండ్రిగ, చంద్రబాబునగర్, మహాలక్ష్మినగర్ దూర ప్రాంతాల ప్రజలు తుమ్మూరులోని చౌక దుకాణానికెళ్లి సరకులు తెచ్చుకోవడం సమస్యగా ఉంది. **- స్థానికులు**

సమాధానం: ప్రజల ఇబ్బందిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. **- రాజేంద్ర, తహసీల్దారు**

సమస్య: నాయుడుపేట సమీప 71వ నెంబరు జాతీయ రహ దారి బ్రిడ్జిపై దీపాలు సరిగా వెలగడం లేదు. **- బుజ్జయ్య**

సమాధానం: దీపాలు వెలిగేలా చేస్తాం. **- హర్ష, సైట్ ఇంజినీరు**

సమస్య: నాయుడుపేట బాలాజీ గార్డెన్‌లో రహదా రులు సరిగా లేవు. **- జయరాం, నాయుడుపేట**

సమాధానం: రోడ్లు బాగుచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్

సమస్య: నాయుడుపేట ఎల్‌ఏ సాగరం వద్ద తాగునీటి పైపులైను పగిలి నీరు వృథాగా పోతోంది. **- మధు**

సమాధానం: పైపులైన్లు మరమ్మతులు చేయిస్తాం

- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని గాంధీ నగర్‌లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- సతీష్**

సమాధానం: సిబ్బందితో ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కుంటాం. **- వెంకటేశ్వర్లు, కమిషనర్**

15న మంత్రి జనార్దన్ రాక

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు పట్టణం: సుపరి పాలనలో తొలి అడుగు కార్య క్రమంలో పాల్గొనేందుకు పట్ట ణానికి ఈ నెల 15న రాష్ట్ర ర.భ.శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి వస్తున్నారని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాయకులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజకవర్గంలోని రోడ్ల సమస్యలుంటే అర్జీల రూపంలో తీసు కొస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. మండలంలోని నెర్నూరు, కొమ్మ నేటూరు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. నాయకులు కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, చెంచురామయ్య, శ్రీనివా సులు, వెంకటేశ్వర్లురాజు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

‘తప్పులు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం’

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: కూటమి పాలనలో తప్పులు జరిగి నట్లు నిరూపిస్తే రాజీనామా చేసేం దుకు సిద్ధమేనని ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరారు. పట్టణంలోని 24వ వార్డులో శనివారం సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఆయన మాట్లా డుతూ ఐదేళ్ల వైకాపా సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి పట్టణంలో ఆక్రమణలు, అక్ర మాలు జోరందుకున్నాయని ఆరోపించారు. స్పందించిన ఎమ్మెల్యే వాటిని నిరూపించా లన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేతలు రాజేశ్వరరావు, గంగా ధర్, ఆనంద్, ప్రసాద్, జానపాటి బాలకృష్ణ, కేశవ, మాధవి, కౌసల్యమ్మ పాల్గొన్నారు.

ఊళ్ల పేర్లు సరిచేశారు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పుదూరు సమీపంలో మిట్టకం డ్రిగ దగ్గర ర.భ శాఖ అధికారులు గ్రామాల పేర్లు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బోర్డు తల కిందులుగా ఉండటంతో ప్రయాణికులు పడు తున్న ఇబ్బందులపై ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ర.భ. అధికారు లతో తక్షణమే సరిచేశారు.

తాగునీటి పైపులైన్ల పనుల నిలిపివేత

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద 71వ జాతీయ రహదారి ఆనుకుని తాగునీటి పైపులైన్ల పనులను రైతులు శని వారం రాత్రి అడ్డుకున్నారు. ఇక్కడి రైతులకు పరిహారం చెల్లించకుండా పనులు చేయడంతో రైతులు పనులు జరి పేందుకు వీల్లేదని నిలిపేశారు. రాత్రి వేళల్లో యంత్రా లతో పనులు చేసుకుని వెళ్తున్నారని, నాలుగైదేళ్లుగా పరి హారం ఇవ్వక కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవే దన వ్యక్తం చేశారు. పరిహారం చెల్లించే వరకూ పనులు జరగనివ్వమని రైతులు తిరగబడ్డారు.

శోభాయమానంగా రథయాత్ర

రథయాత్ర ముందు నృత్యం చేస్తున్న చిన్నారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో నిర్వహించిన రథయాత్ర ఆద్యంతం శోభాయమానంగా సాగింది. పుటపర్తి నుంచి ప్రారం భమైన ఈ రథయాత్ర శనివారం పట్టణంలోని సంతమైదానం శ్రీస త్యసాయి ఆలయానికి చేరింది. ఆలయ నిర్వాహకులు, భక్తుల నేతృత్వంలో రథయాత్ర పట్టణ వీధుల్లో వేడుకగా సాగింది. యాత్ర ముందు చిన్నారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. దేవతామూర్తుల వేషధారణతో చిన్నారులు, కలశాలు పెట్టుకుని మహిళా భక్తులు సాయినాథుని కీర్తనలు చేస్తూ రథయాత్రలో భాగస్వాములయ్యారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం పెన్నేపల్లి మాజీ సర్పంచి కోవూరు ఏడుకొండలు (47) మృతితో శనివారం కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచి గాలి రమేష్‌నాయుడు రూ.10వేలు అందించారు. మాజీ స్వర్ణముఖి ఆయకట్టు ఛైర్మన్ పేరం రమేష్ నాయుడు, నాయకులు కార్య కర్తలు నివాళి అర్పించారు.

సర్వే సరే.. హద్దు రాళ్లు ఇంతేనా

మండలంలో పదికి పైగా గ్రామాల్లో రీసర్వే కార్యక్రమం పూర్తి చేసి హద్దులు చూపినట్లు రికార్డుల్లో రెవెన్యూ అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పొలాల్లో సర్వే హద్దురాళ్లు పాతిన దాఖలాలు ఎక్కడ కని పించడం లేదు. నసారెడ్డికండ్రిగ, జువ్వలపాళెం, తిమ్మాజీకండ్రిగ గ్రామాల్లో పొలాల్లో పాతడానికి రూ.లక్షలు ఖర్చుచేసి తీసుకొచ్చిన సర్వే రాళ్లు గ్రామాల్లో ఎక్కడికక్కడ గుట్టలు గుట్టలుగా నిరుపయోగంగా కనిపి స్తున్నాయి. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

రంగు మారింది

జరుగుమల్లి గ్రామ మధ్యలోని పురాతన కోనేరులోని కొన్నేళ్లుగా నీరు పచ్చగా రంగు మారి దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో సమీప ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందులోని మత్స్యసంపదకు మనుగడ లేకుండా పోయింది. ఈ విషయమై ఎంపీడీవో దిలీప్‌కుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి అవసరమైతే పనులు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, కోట

ఏళ్లుగా పునాదుల్లోనే..!

చిట్టమూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవన నిర్మాణ పనులు గత ఐదేళ్లుగా బేస్ మట్టానికే పరిమితమైంది. ఈ క్రమంలోనే పాత భవనం దెబ్బతినడంతో రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. వర్షమొస్తే అంతే సంగతులు. ఇటీవల మరో అదనపు భవనం కూడా మంజూరై పనులు జరుగుతున్నాయి. ఈ విషయమై వైద్యాధికా రిణి పద్మావతిని అడగ్గా.. గుత్తేదారుతో మాట్లాడి త్వరలోనే పనులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చిట్టమూరు(కోట)**

ఆరగించి.. అసంపూర్తిగా మిగిల్చి

మండలం గొట్టిప్రో లులో సచివాలయం, రైతు భరోసా, వెల్ నెస్ కేంద్రాలకు మంజూరు చేసిన నిధులను వైకాపా ప్రభుత్వంలో కొందరు నాయకులు ముంద స్తుగా ఆరగించి పనులు చేయకుండా ఎక్కడికక్కడ అసం పూర్తిగా వదిలేశారు. దీంతో ఈ మూడు భవనాలు నిరుపయోగంగా దర్శ నమిస్తున్నాయి. సచివాలయ భవానికి రూ.40 లక్షలు మంజూరు కాగా గతంలో నిర్మించిన పంచాయతీ భవనంపై అదనపు గదులు నిర్మించడా నికి గోడలు స్లాబ్‌వరకు నిర్మించి వదిలేశారు. పూర్తి చేస్తే వినియోగంలో కొస్తాయని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

ఎమ్మెల్యే పరామర్శ

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌కు చెందిన ప్రభాకర్‌రెడ్డి మృతిపై ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, తెదేపా నాయకులు శనివారం నివా ళులర్పించారు. వాకాడు మండల తెదేపా నాయకుడు విజయశేఖర్‌రెడ్డిని, కుటుంబీకు లను పరామర్శించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

సూళ్లూరుపేట: స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదానం చేశారు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని 220కేవీ విద్యుత్తు ఉపకేం ద్రంలో పాత కండక్టర్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తుండటంతో ఆదివారం సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని డిస్కం ఎస్‌ఈ సురేంద్రనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

కమిషనర్‌కి సమ్మె నోటీసు అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పుర పాలక కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు పురపాలక కార్మిక సంఘం నాయకులు తెలిపారు. పట్ట ణంలోని పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లుకి సమ్మె నోటీ సును శనివారం అందజేశారు. నాయ కులు జోగి శివకుమార్, రమణయ్య, మణి, శంకరయ్య, నారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలంటూ నిరసన

వెంకటగిరి: ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచా లంటూ శనివారం పుర కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ నేత చెంగయ్య, సుబ్బయ్య, ప్రసాద్, సుబ్రమణ్యం, రమణయ్య, సుబ్బర త్నమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

కార్మికుల మధ్య వివాదం

నాయుడుపేట: పెళ్లకూరు మిట్ట సమీపంలోని విద్యుత్తు స్తంభాల పరిశ్రమలో శుక్రవారం రాత్రి బిహార్ రాష్ట్రానికి చెందిన నితిష్‌కుమార్, కుమరేష్ కుమర్‌లు అనే ఇద్దరు కార్మికులు మద్యం మత్తులో దాడులు చేసుకుని గాయపడ్డారు. దీంతో పరిశ్ర మలో పనిచేసే కార్మికుల మధ్య వివాదం నెలకొని ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇద్దరిపై ఎస్సై నాగ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్తివరంలో పికెట్

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలో అత్తివ రంలో కొన్ని నెలల కిందట జరిగిన గురుమూర్తి హత్య ఘటనలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తి రానున్నారని సమాచారంతో గ్రామంలో ఇరువర్గాల మధ్య శనివారం ఉద్రిక్తత వాతావ రణం నెలకొంది. డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో ముందస్తుగా పోలీస్ పికెటు ఏర్పాటు చేశారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన అమరేంద్ర అనే వ్యక్తికి చెందిన బంధువు మృతి చెంద డంతో ఇక్కడ మరో ప్రాంతంలో జర గనున్న అంత్య క్రియలకు హాజరవుతా రని తెలియడంతో... ఇరువర్గాల మధ్య వివాదం నెలకొనే అవకాశా లున్న నాయుడుపేట గ్రామీణ సీఐ సంగమేశ్వరరావు, ఓజిలి ఎస్సై కె. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయు డుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలా లకు చెందిన సిబ్బంది అత్తివరంలో మకాం వేసి వివాదాలకు అవకాశం లేకుండా చేశారు.

మల్లాడి డ్రగ్స్‌లో మాక్‌డ్రిల్

రేణిగుంట, న్యూస్‌టుడే: మల్లాడి డ్రగ్స్ అండ్ ఫార్మా స్యూటికల్ పరిశ్ర మలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి సమక్షంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్య వసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలన్న అంశంపై డ్రిల్ చేసి చూపిం చారు. ఈ మాక్‌డ్రిల్ ద్వారా ఉద్యోగుల్లో అప్రమత్తత, సమయానికి స్పందించే సామర్థ్యం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో పరిశ్రమ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్ ట్యాంకు వద్ద మోటార్ల మొరాయింపు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక సంఘానికి పిండిపాళెం సమీపాన పెద్దన్నగారి చెరువులో ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి తాగునీటి అందిస్తున్నారు. ఇక్కడ నుంచి 50 శాతం పట్టణానికి నీరు అందుతుంది. ఈ నీటి పథకం వద్ద మోటార్లు మొరాయించి రోజులు గడు స్తున్నా.. ఎవరూ పట్టించుకోలేదు. నాలుగు రోజుల కిందట ఇక్కడ ఏర్పాటు చేసిన 45హెచ్‌పీ మోటారు కాలిపోయింది. ఇంజినీర్లు మరమ్మతులకు ప్రయత్నం కూడా చేయలేదు. దీనిని కప్పి పుచ్చి తల్లంపాడు నీటి పథకం నుంచి పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు అరకొరగా నీటిని అందిస్తున్నారు. కానీ కుళాయిల్లో సక్రమంగా రావడం లేదు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ విషయమై పుర కమిషనర్ చిన్నయ్యను అడగ్గా.. మోటార్లు కాలిపోయిన విషయాన్ని తీసుకెళ్లగా తనకు ఎవరూ చెప్పలేదని, వెంటనే స్పందిస్తానని చెప్పారు.

‘ఎన్నికల హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వం’

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిదని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీ వయ్య విమర్శించారు. సూళ్లూరుపేటలో శనివారం నియోజకవర్గ స్థాయిలో ‘బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ’ పేరుతో వైకాపా ఆధ్వర్యాన కార్యక్రమం చేపట్టారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట పుర ఛైర్మన్ దీపిక, ఎంపీపీ అనిల్‌రెడ్డి, నేతలు మాధవరెడ్డి, కిషోర్ యాదవ్, రాజారెడ్డి, వేణు పాల్గొన్నారు.

వైకాపా పాపం.. రోడ్లకు శాపం

✦ కలగానే మినీ వంతెన

వెంకటగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని కాంపాళెం గొడ్డేరు వాగు సమీపంలోని సిమెంట్ రోడ్డు కుంగిపో యింది. వెలిగొండల్లో విస్తారంగా కురిసిన వర్షాలకు అడుగు భాగంలో పూర్తిగా కోసుకుపోయింది. వైకాపా పాల నలో ఇక్కడ సిమెంట్ రోడ్డు లేచిపోయింది. నాడు వాగులో లభించే బర్రత్ దెబ్బతిన్న రోడ్డు ప్రాంతంలో కంకర పరచి వది లేశారే తప్ప పూర్తిస్థాయిలో మర మ్మతులు చేసిన దాఖలాల్లేవు.

మరమ్మతుల ఊసే లేదు..

ఈ చప్టాకు ఇరువైపులా వరద నీరు సాఫీగా వెళ్లేలా రివిట్‌మెంట్ నిర్మాణం చేపట్టారు. సిమెంట్ రోడ్డు దెబ్బతిన్నకుండా ఉండేం దుకు ఈ రక్షణ గోడ ఉపయోగక రంగా ఉండేది. 2019-24 మధ్యలో కురిసిన వర్షాలకు రక్షణ గోడ దెబ్బతినడమే కాకుండా రోడ్డు ధ్వంసమైంది. వైకాపా పాలకులు మరమ్మతులు చేయాలనే ఊసే లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

కొట్టుకుపోయిన రివిట్‌మెంట్ గోడలు

పొంచి ఉన్న ప్రమాదం..

రాపూరు నుంచి నాయుడుపేటకు వెళ్లే ర.భ. రోడ్డు ఈ మార్గం గుండానే ఉండేది. కాలక్రమేణా రద్దీ పెరగడంతో జాతీయ రహదారి వైపు ట్రాఫిక్‌ను మళ్లించారు. రాత్రిపూట వాహనాల్లో వస్తే పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. దెబ్బతిన్న సిమెంట్ రోడ్డు స్థానంలో నూతనంగా నిర్మాణాలు చేప ట్టేందుకు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.

కాంపాళెంలోని గొడ్డేరు చప్టా సమీపంలో కుంగిన సిమెంట్ రోడ్డు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

చప్టా సమీపంలో కుంగిన సిమెంట్ రోడ్డు పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారులతో చర్చించి ప్రతి పాదనలు సిద్ధం చేసి నివేదిక ఇస్తాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

- బాబు, ర.భ ఏఈ, వెంకటగిరి

పుదుచ్చేరి పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పోలీసులు శుక్రవారం రాత్రి నాయుడుపేటకు చేరుకుని పలుచోట్ల తని ఖీలు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకు న్నారు. పుదుచ్చేరికి చెందిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిం చగా వేరే వ్యక్తులతో ఫోన్‌లో సంభాషణలు జరిపారు. ఫోన్లో మాట్లాడిన వ్యక్తులు నాయుడుపేట ప్రాంతంలో ఉన్నట్లుగా టవర్ లోకేషన్ ద్వారా ఇక్కడికి చేరుకుని పలువురిని విచారించారు. మరో వ్యక్తి ఇక్కడి లాడ్జిలో ఉండటంతో తెల్లవారుజా మున అదుపులోకి తీసుకున్నారు. రాత్రంతా నాయుడుపేట చుట్టు పక్కల ప్రాంతాల్లో తిరిగి విచారించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ

ప్రకటన నెం: బి1/272/2023, తేదీ: 08-07-2025

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం నందలి రైతు బజారు నందు గల షాపులు అద్దె ప్రాతిపదికన కేటాయించడానికి బహిరంగ వేలములో పాల్గొనుటకు దరఖాస్తు ఫారమును తేది. 14-07-2025 ఉ॥ 10.00 గంటల నుండి తేది. 25-07-2025 మ॥ 2.00 గంటల వరకు దరఖాస్తు ఖరీదు రూ.100/-లు రైతు బజార్, గూడూరు కార్యాలయము నందు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదు. ఒక్కొక్క షాపునకు రూ.5000/- కనీస నెల అద్దెగా నిర్ణయించబడినది. బహిరంగ వేలములో పాల్గొనువారు దరావత్తు సొమ్ము రూ.20,000/- (అక్షరాలా ఇరవై వేల రూపాయలు) లను శ్రీయుత చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గుంటూరు (The Chief Executive Officer, Rythu Bazars, Government of Andhra Pradesh, Guntur) వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి తేది. 25-07-2025 సా॥ 5.00 గంటల లోపల దరఖాస్తుతో పాటు సమర్పించవలెను. బహిరంగ వేలము నియమ నిబంధనల మేరకు రైతు బజార్, గూడూరు కార్యాలయము నందు శ్రీయుత సంయుక్త కలెక్టర్, తిరుపతి వారి సమక్షములో నిర్వహించబడును.

దరఖాస్తు ఫారము ఇతర సమాచారం కొరకు, కార్యాలయపు పనివేళలో ఎస్టేట్ ఆఫీసర్, రైతు బజారు, గూడూరు వారిని సంప్రదించగలరు.

సం/- జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి, తిరుపతి. | సం/- శ్రీయుత జిల్లా సంయుక్త కలెక్టర్, తిరుపతి.

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
ఆదివారం 13 జులై 2025

శాంతి ఆశ్రమ భూవివాదంలో ముగ్గురు మహిళల అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ శాంతి ఆశ్రమ స్థల వివాదంలో ముగ్గురు మహిళలను ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న శాంతి ఆశ్రమానికి విలువైన భూమి ఉంది. దీనిపై రెండు వర్గాల నడుమ కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. కోర్టు శాంతి ఆశ్రమానికి ఆయా భూములు చెందుతాయని తీర్పుఇచ్చినా అక్రమార్కులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో ఒక వర్గం పోలీసులను ఆశ్రయించింది. వైకాపా నాయకుడు జీవీ రామచంద్రరావు అక్రమార్కుల నుంచి డబ్బులు తీసుకొని రౌడీషీటర్లను రంగంలోకి దింపాడు. వారు ఆశ్రమ నిర్వాహకులను బెదిరించడంతోపాటు విధ్వంసానికి పాల్పడ్డారు. దీనిపై ఇప్పటికే వైకాపా నాయకుడి సహా 25 మందిపైగా హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సిద్ధు భార్య మాధురి, సోదరి శ్రీదేవి, బంధువు మధురలను శనివారం అరెస్టు చేసినట్లు సీఐ మురళీ తెలిపారు. వీరు మరో వర్గంపై రాళ్లు రువ్వారన్నారు. ప్రధాన నిందితుడు సిద్ధు కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

WANTED
❖ HR RECRUITER (F)
❖ ADMINISTRATORS (M/F)
❖ TEAM LEADERS (M/F)
❖ CUSTOMER SUPPORT EXECUTIVES (F)
Age : Below 35 Years
Qual : Any Degree with Excellent Communication skills
Salary: As per industry Norms
WEBPROS SOLUTIONS
D-MART Back side, Gajuwaka, Vizag
9908470123, 9114971761

EAPCET / ECET
B.TECH MANAGEMENT SEATS AVAILABLE
BEHARA COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
8919323950

Chicago Pneumatic Authorized distributor — WANTED IMMEDIATELY
128 Years Old Industrial Air Compressors Company M/s CHICAGO PNEUMATIC COMPRESSORS Looking for the below Staff for their Visakhapatnam Distributor Network.
❖ SERVICE ENGINEERS / TECHNICIANS
Having an experience in Compressor repaires as well as engine repaires can be considered Qual: Diploma/ ITI
Freshers can also apply
❖ SALES ENGINEERS:
1 or 2 Years Industrial product sales exposure must.
LANKELAPALEM, VISAKHAPATNAM
9440230330, 9154948081
Mail: pneumaticcontrols.ind@gmail.com

WANTED IMMEDIATELY
EXPERIENCED JUNIOR LECTURERS for
❖ MATHEMATICS
❖ PHYSICS
❖ CHEMISTRY
❖ ENGLISH
❖ HOSTEL WARDENS
❖ P.E.T'S
SALARY NEGOTIABLE
MAJOR DEFENCE ACADEMY
Near Ayyappa Swamy Temple, Rajayyapeta, Pendurthi, Vizag -531173
9985468746, 9014289759

ADMISSIONS OPEN
MAHATHI DEGREE COLLEGE - NAD, OFFERS
4th year Honours Degree B.Sc (Computers) 60, BBA 40 In collaboration with Climate Collective 'in Data / AI and climate'?
Also it should be paid internship in 8th Sem. Overall Zero cost to student to obtain degree.
Contact: PRINCIPAL
9848742069

DR.VYAGHRESWARUDU INSTITUTE OF PHYSICAL MEDICINE COLLEGE OF PHYSIOTHERAPY
Now in New Campus at Gambeeram, Vizag
ADMISSION NOTIFICATION for BACHELOR OF PHYSIOTHERAPY (BPT)
Management Quota for the ACADEMIC YEAR 2025-26
Eligibility : Inter Bi.PC/ Vocational with Bridge Course
Con: 9848485330, 9182088892
Managed by Prema Hospital
INVITING MEDIATORS

అందమా.. ఇది కాదా నీ లీల!

అందాల తార, సినీ నటి శ్రీలీల విశాఖలో శనివారం సందడి చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు జగదాంబకూడలికి వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదికపైనుంచి సెల్ఫీ తీస్తున్న సమయంలో యువత సందడి అంబరాన్నంటింది. వారికి అభివాదం చేస్తున్న శ్రీలీలను చిత్రంలో చూడొచ్చు. –న్యూస్‌టుడే, జగదాంబకూడలి

'కొండ'ను మింగే వ్యూహం || వివరాలు 8లో

TSR & TBK DEGREE & P.G. COLLEGE
(Affiliated to Andhra University, Approved by U.G.C & NAAC)
Mango Grove, Srinagar, Gajuwaka, Vizag. Ph: 93464 34347.
WANTED FACULTY
* COMPUTER SCIENCE : Qualification:- B.Tech / M.Tech & MCA to teach Artificial Intelligence, Data Science, Quantum Technology & Computer Science.
* COMMERCE FACULTY : Qualification:- MBA to teach Digital Marketing, Business Analytics.
* Mathematics, Physics, Chemistry & English : Teaching Experience in U.G / P.G Courses is preferable for the above Subjects.
Salary : Negotiable
Interested Candidates can appear either in walk-in Interview or apply within a week @ email Id: principal.tsrtbk@gmail.com
PRINCIPAL

యువతా.. అందుకో సువర్ణావకాశం!

ఏయూ సారథ్యం.. 'ఏఐ'లో నైపుణ్యం
రాష్ట్ర ప్రభుత్వం, ఎన్విడియా మధ్య ఒప్పందం



ఈనాడు, విశాఖపట్నం: రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం పెరుగుతోంది. విద్యా సంస్థలు, పరిశ్రమలూ కొత్త నైపుణ్యాలు నేర్చుకున్న వారినే ఎంపిక చేసుకుంటున్నాయి.

లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా 100 మంది ఆచార్యులు, 10 వేల మంది విద్యార్థులకు ఏఐ నైపుణ్య శిక్షణ అందిస్తారు. శిక్షణలో భాగంగా 500 ఏఐ ఆధారిత అంకుర సంస్థల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. విద్యార్థులకు శిక్షణ పూర్తయ్యాక, తర్వాతి దశలో అంకుర సంస్థలు పెట్టాలనే ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఆలోచన కార్యరూపంలోకి వచ్చేలా ఎన్విడియా ప్రతినిధులు మార్గనిర్దేశం చేస్తారు.

★ కృత్రిమ మేధ (ఏఐ) విస్తృతమవుతున్న నేపథ్యంలో కొన్నిరకాల ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. ఇదే సమయంలో నైపుణ్యాలు నేర్చుకుంటే.. ఆయా రంగాల్లో కీలక స్థానాలు అధిరోహించే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ఏఐ కంప్యూటింగ్ సంస్థ ఎన్విడియాతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం.. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది.

పాఠ్య ప్రణాళిక సిద్ధం: ప్రోగ్రాంలో భాగంగా పాఠ్య ప్రణాళిక, శిక్షణ, పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఔట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పాఠ్యప్రణాళిక సిద్ధం చేశారు. అందులో ప్రాథమిక, అడ్వాన్స్, జనరేటివ్ ఏఐ తదితర అయిదు దశలున్నాయి. దాదాపుగా ఆన్‌లైన్‌లో.. అప్పుడప్పుడు ఏయూలో ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించే అవకాశముంది. శిక్షణకు అవసరమైన సాఫ్ట్‌వేర్, వాటిని వినియోగించడానికి అవసరమైన సేవలను ఎన్విడియా సంస్థ అందిస్తుంది.

పూర్తయితే ధ్రువపత్రం: తొలుత ఆచార్యులకు 'ఎన్విడియా సర్టిఫికెట్ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు'పై శిక్షణ ఇవ్వనున్నారు. వారి ఎంపికకు అర్హత నిర్ణయించాక, ప్రకటన జారీ చేయనున్నారు. ఆసక్తి ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారిలో 100 మందిని ఎంపిక చేస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత వారు ఏఐ బోధనకు అర్హులనే ధ్రువపత్రం అందజేస్తారు. శిక్షణ తీసుకోవడంతోపాటు 10 వేల మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వర్సిటీల్లోని రీసెర్చి స్కాలర్లను ట్యుటోరియల్ అసిస్టెంట్లుగా నియమించనున్నారు.

త్వరలో వెబ్‌పేజ్: వర్సిటీ తరపున ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముగ్గురు సభ్యులతో బృందాన్ని ఏర్పాటుచేశారు. వారంతా ఎన్విడియా సంస్థతో సమన్వయం చేసుకుని త్వరలో వెబ్‌పేజ్ రూపొందిస్తారు. ఈ ప్రక్రియను వర్సిటీ నుంచి పర్యవేక్షిస్తారు. రాబోయే రెండేళ్లలో ఇది పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

ఏయూపై కీలక బాధ్యత..

ఏఐ శిక్షణకు నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేయడం ద్వారా ఏయూకు కీలక బాధ్యత అప్పగించారు. గతంలో చదువు పూర్తయ్యాక నైపుణ్య కోర్సులు నేర్చుకునేవారు. ప్రస్తుతం 'చదువుతున్న సమయంలోనే నైపుణ్యం' అనే ఉద్దేశం అందరిలో ఉంది. మేనేజ్‌మెంట్, టెక్నికల్, ఏఐ.. ఇలా నైపుణ్యమేదైనా పాఠ్య ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు బోధించాలి. ఏఐ శిక్షణతో ఆచార్యులు, విద్యార్థులకు అనేక ప్రయోజనాలున్నాయి. శిక్షణకు అవసరమైన ఖర్చులు ఎన్విడియా సంస్థ భరిస్తుంది. ఏయూలో తరగతులు నిర్వహిస్తే.. గదులు, ల్యాబ్‌లు కేటాయిస్తాం. త్వరలో మార్గదర్శకాలు విడుదలవుతాయి. –ఆచార్య జీపీ రాజశేఖర్, వీసీ, ఏయూ

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO 80 FEET HOUSING BOARD COLONY ROAD,
Nr. CARSHED JUNCTION, POTHINAMALLAYYAPALEM, VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
విశాఖపట్నం లో
Apollo HOSPITALS
15 జులై 2025
అత్యవసర సేవలకై కాల్ చేయండి: 1066

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా!

నేడు పద్మశాలి అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు(ఆదివారం, జులై 13న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

ఉక్కు రక్షణకు ప్రత్యేక భద్రతా దళం

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం వ్యయ నియంత్రణలో భాగంగా సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది స్థానే కర్మాగార భద్రతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక భద్రతా దళ సిబ్బంది 167 మంది రానున్నట్లు సమాచారం. ఇటీవల ఆ విభాగం కమాండెంట్ ఉక్కు అధికారులతో సమావేశమై పలు విషయాలు చర్చించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ప్రత్యేక భద్రతా దళం ఉక్కునగరం చేరుకోవడం ఖాయమైంది. అయితే వీరు కేవలం కర్మాగారం వెలుపల మాత్రమే విధులు నిర్వహించనున్నారు. సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పూర్తిగా కర్మాగారంలోనే పనిచేయనున్నారు. ఎంతోకాలంగా ఉక్కునగరంలో సేవలందిస్తున్న హోంగార్డులు గతంలో 255 మంది ఉండేవారు. ఆ సంఖ్య ప్రస్తుతం 245కు చేరింది. ఇటీవలి కాలంలో ఉక్కు భద్రతకు నియమించిన సీఐఎస్‌ఎఫ్ సిబ్బందిని తగ్గించడంతో హోంగార్డుల్లో సుమారు 70 మందిని కర్మాగారం భద్రతా విధులకు కేటాయించారు. మరో 70 మందిని బయటి విధులకు కేటాయిస్తున్నారు. మిగతావారు ఉక్కునగరంలోని 12 సెక్టార్లలో మూడు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉంటుంది. ఇటీవల సెక్టారు-6లో ఒకేరోజు నాలుగుచోట్ల దొంగలు పడి బంగారం, నగదు, వెండి వస్తువులు దొంగిలించిన సంఘటనతో ఉక్కునగరం భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆ లోటు తీర్చే విధంగా ప్రత్యేక భద్రతా సిబ్బంది వస్తే ఉక్కునగర వాసులకు ఊరట లభించనుంది.

రేగే దుమ్ము... ప్రమాదమే నమ్మ!!

కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకూ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో పలు చోట్ల హెచ్చరిక సూచికలు లేవు. దీంతో పలు ప్రాంతాలు రాత్రి వేళ ప్రమాదాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరో వైపు... రేగుతున్న దుమ్ముతో వాహనచోదకుల కష్టాలు అన్నీఇన్నీ కాదు. దుమ్ము రేగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

పరవాడలోని ఎన్టీపీసీ యాష్‌పాండ్ నుంచి శనివారం మధ్యాహ్నం ఎగసిన బూడిదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. –న్యూస్‌టుడే, పరవాడ

బస్సులో మీ లగేజీ మర్చిపోయారా..?

ప్రయోజన సమాచారం

న్యూస్‌టుడే, కార్పొరేషన్: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ... పొరపాటున లగేజీ మరిచిపోయి మీ గమ్యస్థానంలో దిగిపోయారా..? అయినా ఏం దిగులు పడక్కర్లేదు. బస్సు దిగిన రెండు, మూడు గంటల్లోపే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థకు సంబంధించిన '0866 2570 005 లేదా 149 నంబర్లకు ఫోన్ చేయండి. మీరు తీసుకున్న బస్ టికెట్‌పై ఉండే డ్రైవర్ లేదా, కండక్టర్ ఐడీ నంబర్ తెలియజేస్తే, వెంటనే సంబంధిత డిపో సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. బస్సులో ఉన్న లగేజీని భద్రపరచాలని సూచిస్తారు. నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా ఈ సేవలు వినియోగించుకున్న ముగ్గురు ప్రయాణికులకు లగేజీ తిరిగి అప్పగించారు.

CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, Visakhapatnam-26.
Ph: 9247569901, chaitanyawomenscollege.vsp@gmail.com
DEGREE & PG ADMISSIONS OPEN
❖ A.U. Prescribed Fee Only ❖ No extra fee ❖ Hostel Facility
❖ Fee Concession for College Toppers, Poor & Merit Students
❖ Fully equipped Labs & Library ❖ Experienced Teaching Staff
❖ Campus Placements through APSSDC & MNC's
WITH OR WITHOUT AP PGCET RANK
DEGREE COURSES: B.Sc. Hons : Artificial Intelligence & Robotics, Computer Science, Data Science, Mathematics, Physics, Chemistry, Zoology, Micro Biology; B.C.A. Hons.; B.B.A. Hons.; B.Com : Computer Applications Hons.
PG COURSES : M.Sc. : Computer Science, M.Sc. : Organic Chemistry, M.Sc. : Mathematics, M.Sc. : Zoology, M.Com., MHRM

MVGR COLLEGE OF ENGG (A)
810 Job Offers — 90% PLACEMENTS FOR B.TECH
77 Companies — IT-37, CORE-40
5.2 Lakhs — AVG. PACKAGE
SVK Sathvik — CSE 25 LPA CATALOG
Sk Azeem Pasha — CSE 25 LPA CATALOG
Pyla Sowmya — IT 20 LPA Pennant Tech
SVS Sathish — CSE 20 LPA Pennant Tech
62 All India Ranks GATE - 2025
10 < 1000 AIR GATE - 2025
21 < 3000 AIR GATE - 2025
N T Manikantha — AIR XE 60
A Rakesh — AIR EC 73
D Navin — AIR IN 272
M Vinodh — AIR XE 280
Industry-Focused Trainings: GOOGLE Developer Group; Amazon Web Services (AWS) Academy; CISCO Networking Academy; SALESFORCE J2E; SERVICE NOW; Society for Automotive Engineers (SAE) Club; EDUSKILLS Academy; SWETCHA AP Learning Center - MVGR; Central Tool Room & Training Centre (CTTC)
Programs offered - Course Code: CSE (Computer Science & Engineering) - CSE; CSE (AI & ML) - CSM; CSE (Data Science) - CSD; CSE (IoT, Cyber-security & BCT) - CIC; Computer Science & IT - CIT; Information Technology - INF; Electronics & Communication Engineering - ECE; Electrical & Electronics Engineering - EEE; Mechanical Engineering - MECH; Chemical Engineering - CHEM; Civil Engineering - CIVIL; M.TECH (Structural Engg) & MBA
MVGR COLLEGE OF ENGG (A), Vijayaram nagar Campus, Chintalavalasa, VZM, AP
EAPCET CODE MVRG
Separate Hostels for Boys & Girls, Transport facilities
8639457769 / 9502092248 / 9440018657

అతిపెద్ద ఫర్నిచర్, ఇంటీరియర్ & కన్స్యూమర్ ఎక్స్‌పో
పూర్తిగా ఏసీ
Limited Stocks Hurry Don't Miss
iicf — www.iicfexhibitions.in
Hospitality Partners: Elegant Hotel
విశాఖపట్నం వైజాగ్ కన్వెన్షన్, పీ.ఎం పాలెం ముదసర్లోవ
13, 14 జులై 2025 సమయం 11 am to 9.00 pm
LAST DAY TOMORROW
UPTO 70% OFF ON CONSUMER PRODUCTS
100's OF TOP BRANDS; 1000's OF PRODUCTS; HUGE DISPLAY OF FURNITURE; BIGGEST DISPLAY OF 4 WHEELER & 2 WHEELER; MORE THAN 50000 CONSUMER PRODUCTS
DRY FRUITS FROM AFGHANISTAN; INTERNATIONAL STALLS; FANTASTIC OFFERS ON ALL CONSUMER PRODUCTS & AUTOMOBILES
HUGE PARKING AREA — Call: +9456000804
Offers: IFB Dhamaka offer flat 30% off*; Godrej's interior upto 35% off*; Godrej lockers upto 10% off*; Buy Usha sewing machine and get upto 30% off + Gift*; Upto 50% off at KoKo furniture*; Upto 50% off @ Designo furniture*; Upto 69% off @ interior place furniture*; Buy Massage chair and get 40% flat off*; Flat 30% off at Supreme furniture*
ఎక్స్‌పో: APPLIANCES, IT, FURNITURE, FURNISHING & INTERIORS, DRESS MATERIALS, HOME TEXTILES, HEALTH & BEAUTY, HANDICRAFTS, AYURVEDIC MEDICINE, AUTOMOBILES, FOOT WEARS, BEDSHEET BEDCOVER, ARTIFICIAL JEWELLERY, KIDS BOOK & TOYS, FOOD COURT & MANY MORE.....
TOP NATIONAL & MULTINATIONAL BRANDS @ iicf
Entry by Ticket Rs. 30
Bring this paper ad and get FREE entry for 1 person
*T&C apply
WORLD CLASS FAMILY SHOPPING EXPERIENCE

Think Big... Think AVANTHI..
AMAZING CAMPUS PLACEMENTS FOR 2025
50 - Campus Drives 1200 - Selections
Highest Package : 12 LPA
AUTONOMOUS*
3 Decades of Dedicated Service; 14 Institutions of Excellence; 20000 Students; 1200 Committed Faculty; 2000 Non Teaching Staff; 2,00,000 Well Settled Alumni all over the Globe
Courses Offered: Diploma | B.Tech | M.Tech | MBA | MCA | B.Sc. | B.Com | B.Pharm | Pharm.D | M.Pharm
Merit Awards for 2025-26 Batch Students
EAPCET Rankers: Ranks 0 – 10,000 : Merit Scholarship of Rs. 50,000/- every year; Ranks 10,001 – 20,000 : Merit Scholarship of Rs. 20,000/- every year; Ranks 20,001 – 30,000 : Merit Scholarship of Rs. 10,000/- every year
Our Institutions: Makavarapalem Anakapalle Dist.; Garividi Vizianagaram; Tagarapuvalasa Vizianagaram; PHARMACY Tagarapuvalasa Vizianagaram; Basavapalem Vizianagaram; POLYTECHNIC Kavulavada Vizianagaram; DEGREE COLLEGE Tagarapuvalasa
AVANTHI GROUP OF COLLEGES (DEGREE, ENGINEERING & PHARMACY)
VISAKHAPATNAM & VIZIANAGARAM — www.avanthi.edu.in
Mobile: 9949666990, 9949716016, 9704755549, 9701023789, 9885498549

(c) eenadu

రైల్వే అభివృద్ధి పనులపై సమీక్ష

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైల్వే పరంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖలో వాల్తేర్ రైల్వే డీఆర్‌ఎం కార్యాలయంలో అధికారులతో సమావేశమై, పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. విశాఖ రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టుల పురోగతి, రైల్వే మార్గాల్లో వంతెనల నిర్మాణం, అమృత్ స్టేషన్ పథకం పనులు, కొత్తగా ఏర్పాటు... తదితర అంశాలపై ఆరా తీశారు. రైల్వే డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా, పరిపాలన అధికారి అంకుశ్ గుప్తా పనుల వివరాలను కేంద్రమంత్రికి తెలియజేశారు. సమావేశంలో ఏడీఆర్‌ఎంలు మనోజ్‌కుమార్ సాహూ, శంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

ఘనంగా 'హోటల్ డాల్ఫిన్' వార్షికోత్సవం

ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖలోని సూర్యాబాగ్ సమీప 'హోటల్ డాల్ఫిన్' 45వ వార్షికోత్సవాన్ని శనివారం హోటల్లోని సెనేట్ బాంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డాల్ఫిన్ హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. విజయేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ విపిన్ సింఘాల్, కన్సల్టెంట్ పి.కె. తిమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హోటల్లో వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు చూపిన వారికి అచీవ్‌మెంట్ అవార్డులు, పదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి 8 గ్రాముల బంగారు నాణెం, 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు రూ.50వేల నగదు, జ్ఞాపికతో పాటు జీవిత భాగస్వామికి వస్త్రాలు, ఇతర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ.టి. రామకృష్ణ, ఇతర హెచ్‌ఓడీలు, సిబ్బంది పాల్గొన్నారు.


డాల్ఫిన్ హోటల్స్ ఎండీ సీహెచ్.విజయేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ విపిన్ సింఘాల్, కన్సల్టెంట్ పి.కె.తిమ్మయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విశాఖ డాల్ఫిన్ హోటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ.టి.రామకృష్ణ దంపతులు

'కొండ'ను మింగే వ్యూహం

- ఆ భూముల విలువ రూ.25 కోట్లు
- అక్రమార్కులకు అనుకూలంగా సర్వే నివేదిక?!

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, పెందుర్తి: విశాఖ నగర పరిధిలో విలువైన భూములపై కొందరి కన్ను పడింది. వాటికి హక్కు పత్రాలు సృష్టించి తర్వాత ఇతరులకు అప్పగించే కుతంత్రాలకు తెరతీశారు. 20 ఏళ్ల పైబడిన ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నుంచి త్వరలో ఆదేశాలు రానున్న నేపథ్యంలో ఈ భూములపై పంజా విసురుతున్నారు. ఈ క్రమంలో కొండలు, గుట్టలను సైతం వదలడం లేదు. అధునాతన యంత్రాలను [illegible] దర్జాగా వాటికి అండగా నిలవడం గమనార్హం. ఆలా..పెందుర్తి మండలం చింతగట్ల గ్రామంలో రూ.25 కోట్ల విలువైన భూములను హస్తగతం చేసుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని విమర్శలొస్తున్నాయి.

వారితోనే దరఖాస్తు: చింతగట్ల గ్రామ శివారున సర్వే నంబరు 81-2లో 36 ఎకరాల కొండ పోరంబోకు భూములున్నాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ భూముల్లో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల కోసం అక్కడ 29 ఎకరాలు తీసుకున్నారు. అదంతా ప్రభుత్వ స్థలంగా నిర్ధయించి ఎవరికీ పరిహారమూ ఇవ్వలేదు. అందులో ఏడు ఎకరాలు మిగిలినట్లు గుర్తించిన కొందరు వాటికి పత్రాలు సృష్టించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇద్దరు వ్యక్తులను తెరమీదికి తెచ్చారు. ఒకరి పేరున అయిదెకరాలు, మరొకరి పేరుతో రెండెకరాలు వారికి చెందినట్లు పత్రాలు తయారు చేయించి, వారినే అనుభవదారులుగా చూపించే యత్నాలు ఆరంభించారు.


సర్వే చేసిందీ ఈ కొండ సమీప భూములనే

దరఖాస్తు తరువాత...: హక్కుదారులుగా చూపించే క్రమంలో మొదట వారితోనే సర్వే కోసం దరఖాస్తు చేయించారు. దీంతో వెంటనే సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి చూపించిన స్థలానికి హద్దులు నిర్ణయించి నివేదిక ఇచ్చేశారు. ఇదంతా వారికి అనుకూలంగా ఉన్న ఓ ఉద్యోగితో చేయించుకున్నట్లు సమాచారం. దాని ఆధారంగా పట్టాలు తయారు చేయాల్సి ఉండగా అక్కడే కథ అడ్డం తిరిగింది. ఎటువంటి ఆధారాలు లేకుండా ఎలా చేస్తున్నారనే విషయం బయటకు పొక్కడంతో ఆ ప్రక్రియ అక్కడితే నిలిపివేశారు. అనుభవదారులుగా ముందుకొచ్చిన వ్యక్తులు ఎటువంటి పత్రాలు చూపించకపోయినా ప్రభుత్వ స్థలానికి సర్వే జరిపి హద్దులు నిర్ణయించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించి ప్రైవేటుదిగా నివేదిక ఎలా ఇచ్చారో ఇప్పటివరకు ఉన్నతాధికారులు కూడా సమగ్రంగా పరిశీలించకపోవడం గమనార్హం. దీనిపై సంబంధిత అధికారులను సంప్రదించగా సర్వే నివేదిక పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెబిఎస్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020. E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డ్ క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, అశీల్‌మెట్ట, విశాఖపట్నం (105610) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ దూపగుంట్ల రమేష్ & శ్రీమతి దూపగుంట్ల రాధిక (అకౌంట్ నెం. 10566011001872), బ్లాక్ సి-501, వసంత్ విహార్, కొమ్మాది, మధురవాడ, విశాఖపట్నం - 530048. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.701, 7వ అంతస్తు, హేమ అబోడ్స్, మెలోడికా బ్లాక్, సర్వే నెం.3/4, ఎన్‌హెచ్-5, డోర్ నెం.39-6-71, బొత్సా స్క్వేర్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, బిర్లా జంక్షన్ దగ్గర, మురళీ నగర్, కప్పురాడ ఏరియా, విశాఖపట్నం - 530007. డిమాండ్ నోటీసు తేది. **30-04-2024, బకాయి మొత్తం: తేది.30-04-2024 నాటికి రూ.68,23,034.60 పై** (అక్షరాల అరవై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల ముప్పై నాలుగు రూపాయల అరవై పైసలు మాత్రమే) మరియు **తేది.01.05.2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక & భౌతిక స్వాధీనతా తేది : 26-07-2024 & 23-05-2025**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 29-07-2025, సాయంత్రం 4 గం॥ల లోపు

ఇ -వేలం తేది మరియు సమయం : 30-07-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
విశాఖపట్నం, ద్వారకా నగర్ జాయింట్ ఎస్ఆర్‌ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, కప్పురాడ గ్రామం, సర్వే నెం. 3/4 పార్ట్ లోని 4452.11 చ॥గ॥లు లేదా 3722.54 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 1522.60 చ॥గ॥లు లేదా 1273.09 చ॥మీ॥ల మొత్తంలో 30 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "మెలోడికా" సెమి కమర్షియల్ మరియు నివాస అపార్ట్‌మెంట్ 7వ అంతస్తు నందు 2400 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా)తో మరియు సబ్-సెల్లార్ (రెసిడెన్షియల్ ఏరియా క్రింద) నందు 100 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ ప్రదేశంతో, డోర్ నెం.39-6-71 వద్ద స్లాబ్ లెవల్ వరకు నిర్మించిన ఫ్లాట్ నెం.701 యావత్తు ఆస్తి. **ఫ్లాట్ ఆస్తికి హద్దులు: తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : కామన్ లాబీ & లిఫ్ట్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఫ్లాట్ నెం.702. మెలోడికా అపార్ట్‌మెంట్‌నకు హద్దులు: **తూర్పు** : బొత్సా స్క్వేర్ కాంప్లెక్స్, **పడమర** : డ్రెయిన్‌తో గల రోడ్డు, **ఉత్తరం** : ధిల్లేశ్వరరావు & కృష్ణారావు గార్లకు చెందిన స్థలం, **దక్షిణం** : కమర్షియల్ టవర్ ఎక్సోటికా.	రూ. 117.90 లక్షలు	రూ. 11.79 లక్షలు
	బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-	

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.30.07.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 09-07-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

'స్వచ్ఛ' విశాఖ...కీర్తి పతాక..!

పరిశుభ్రత చర్యల్లో నగరానికి 'ప్రత్యేక' గుర్తింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా విశాఖ నగరాన్ని గుర్తించారు. మహా విశాఖ నగర పాలక సంస్థకు ప్రత్యేక విభాగంలో మినిస్టీరియల్ అవార్డు ప్రకటించారు. 17న దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఆ కార్యక్రమానికి హాజరవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుంచి శనివారం విశాఖ నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్‌కు ఆహ్వానం అందింది.

నిబంధనలు.. పక్కాగా అమలు..!

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఘనవ్యర్థాల నిర్వహణ-2016 నిబంధనలు అమలు చేస్తూ.. ఏటా 'స్వచ్ఛ' పోటీల్లో విశాఖ ప్రత్యేక గుర్తింపు సాధిస్తుంది. గతంలో నగరానికి 3, 5, 8 స్వచ్ఛ ర్యాంకులు వచ్చాయి. ★ నిత్యం ఇంటింటా తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వేర్వేరుగా సేకరించడానికి 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు వారంతా వీధుల్లో చెత్త సేకరించే పనిలోనే నిమగ్నమవుతున్నారు. సేకరించిన చెత్తను క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహనాల్లో చెత్త తరలింపు కేంద్రానికి, అక్కడ నుంచి సీసీఎస్ (క్లోజ్డ్ కాంపాక్షన్ సిస్టం) వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తారు. మధ్యాహ్నం నుంచి కాలువల్లో, గెడ్డల్లో పూడికలు తొలగిస్తుంటారు. ★ జీవీఎంసీ ఆధ్వర్యంలో సేకరించిన చెత్తను విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి అప్పగిస్తుంటారు. అలాగే నగరంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థతో పాటు, బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రణ చర్యలు అమలు చేయడంతో గత ఏడేళ్ల నుంచి నగరాన్ని వాటర్ ప్లస్ ప్లస్ కేటగిరిలో ఉంచారు. అయితే..కొన్ని అంశాల్లో మరింత పురోగతి అవసరం.



★ యూజీడీ నుంచి వచ్చిన వ్యర్థాలను ఎస్టీపీలకు (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) తరలించి, అక్కడ మలినాలు వేరు చేసి, బీఓడి (బయో ఆక్సిజన్ డిమాండ్) స్థాయి జీవులకు అనుకూలంగా ఉండేలా చేసి సముద్రంలో రెండు కిలోమీటర్ల దూరంలో విడిచిపెడుతున్నారు. ★ నగరంలో చెత్త సేకరణకు 600 వాహనాలు వినియోగిస్తుండగా, రవాణాకు, నిర్వహణ పనులకు సంబంధించి యంత్రాలు, వాహనాలు 750 వరకు ఉన్నాయి. ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న విశాఖలో స్వచ్ఛతకు జీవీఎంసీ అధిక ప్రాధాన్యం ఇస్తుంది.

'వైకాపా నేత బొత్సకు మతి భ్రమించింది'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వైకాపా నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు మతిభ్రమించిందని, ఆయన మానసిక వైద్యశాలలో ఉండాలని ఏపీ లెజిస్లేచర్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ విమర్శించారు. శనివారం కలెక్టరేట్‌లో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న రవికుమార్, ఆ తర్వాత విలేకరులతో మాట్లాడారు. వైకాపా పాలనలో జరిగిన 'నాడు-నేడు' పనుల దోపిడీని త్వరలోనే నిరూపిస్తామన్నారు. అప్పట్లో జరిగిన బదిలీల్లో రూ.100 కోట్ల మేర అవినీతి జరిగిందని, అలీబాబా దొంగల ముఠా మాదిరిగా జగన్, ఆయన అనుచరులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. అంతకు ముందు అధికారులతో జరిగిన సమీక్షలో రవికుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కమిటీ పని చేస్తుందని, ఆ మేరకు ప్రభుత్వానికి పలు సూచనలు ఇస్తుందన్నారు. కొన్ని సంస్థలు ఆడిట్ నివేదికలు, వార్షిక నివేదికలను సమర్పించడం లేదన్నారు. కమిటీ సభ్యులు ఎన్. ఈశ్వరరావు, వి.కుమార్ రాజా, ఎ.ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఏపీ లెజిస్లేచర్ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాక రేపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు 14న విశాఖ రానున్నారు. ఉదయం 11 గంటలకు ఏయూను చేరుకుని.. రిజర్వేషన్ల అమలు, ఉద్యోగాల కల్పన తీరుపై సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. 2 గంటలకు జీసీసీ కార్యాలయానికి వెళ్లి, గిరిజన సంక్షేమ వర్గ [illegible] ఆరా తీస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం బయలుదేరి వెళ్తున్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు శనివారం రాత్రి రైల్వే ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా మాట్లాడుతూ... క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపి, పతకాలు సాధించాలన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 200 మంది క్రీడాకారులు వివిధ కేటగిరీల్లో తలపడుతున్నారు. కార్యక్రమంలో జ్యోత్స్న బోహ్రా, బాక్సింగ్ సంఘం ప్రతినిధి లక్ష్మణ్‌దేవ్, రైల్వే క్రీడా సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ తదితరులు పాల్గొన్నారు.

బౌట్ ప్రారంభిస్తున్న డీఆర్‌ఎం లలిత్ బోహ్రా, తదితరులు

తితిదే కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లకు ఖరారుకాని తేదీలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీలు తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. వివరాలు admission.tirumala.orgలో త్వరలో పొందుపరుస్తామన్నారు.

PUBLIC NOTICE

Public are hereby informed that one of my client's intends to purchase the below mentioned schedule property from **Smt. Guduru Sudheera, W/o. G. Rajagopala Reddy**, who acquired the schedule property under a registered sale deed, dt.11-05-2005, registered as document No. 2291/2005, in the office of the Joint Sub-Registrar, Visakhapatnam.

Anyone having any right, title, interest or objections with regard to the above sale transaction may notify the same to the address given below in writing with relevant documentary proof, within **SEVEN days** from the date of this publication, failing which it would be construed that the property is free from all claims and encumbrances and my client will proceed with the sale transaction and the objections received after the stipulated period of seven days and the same are not binding on my client.

SCHEDULE

All that property measuring an extent of 120.30 sq.yards or 100.582 sq.mts out of the total extent of 182.65 sq.yards, together with Madras Tiled House in a plinth area of 120 sft bearing Door No.14-37-39, Municipal Assessment No.28027 (old), 1086155691 (new), covered by T.S. No. 155, Block No.7 of Krishna Nagar area, Maharanipeta ward, within the limits of G.V.M.C., Visakhapatnam Registration Sub-District and the property is bounded by follows: **East:** Property sold by the remaining vendors to the 1st vendor Mr. Chandaka Appa Rao measuring an extent of 42.88 sq.yards being 4/5th share out of 62.35 sq.yards together with Madras tiled house thereon. **South:** Hospital belongs to Dr. E. Pedaveeraju, **West:** 50 feet wide Municipal Road, **North:** Property sold by the remaining vendors to the 1st vendor Mr. Chandaka Appa Rao measuring an extent of 42.88 sq.yards being 4/5th share out of 62.35 sq.yards together with Madras tiled house thereon.

SOMANCHI JAGANNADHAM, Advocate
#48-8-5/2, Flat No.202, First Floor, Surya Mahal, Dwarakanagar, Visakhapatnam. Cell:92466 58575

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

रीजनल ऑफिस / రీజనల్ ఆఫీస్, డోర్ నెం.51-1-2/1, ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు ఎదురుగా, పాత ఈనాడు జంక్షన్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. ఫోన్ నెంబర్: 0891-2546710, మొబైల్ నెంబర్: 8527672972, ఇ-మెయిల్ ఐడి: cmcrldrovisakhapatnam@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 30.07.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 29.07.2025, సా॥ 4.00 గం.ల లోపు

విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్ (01582), ఫోన్: 0891-2567558, 9861999988

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1. M/s. ఆషి హోమ్స్, ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (2) శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041, (3) శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041.
బకాయి మొత్తం: రూ.9,38,820.27 (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + తేది. 23.10.2023 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
(భీమునిపట్నం ఎస్ఆర్‌ఓ, డాక్యుమెంట్ నెం.453/2016 ప్రకారం శ్రీమతి వేమన కృష్ణవేణి పేరున గల ఆస్తి). విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి రెవిన్యూ గ్రామం మరియు గ్రామపంచాయితీ, సర్వే నెం. 498/1 మరియు 498/2, ఎ.పి. విశాఖపట్నం ఉడా వారిచే ఎల్.పి. నెం. 123/2015 ద్వారా అమోదం పొందిన "ప్రైడ్" నందు మొత్తం 435.6 చ॥గ॥ లేదా 364.27 చ॥మీ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. 25. హద్దులు: తూర్పు: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 42, దక్షిణం: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 26.
రిజర్వు ధర: రూ. 48,13,000/- ధరావత్తు: రూ. 4,81,300/- బిడ్ పెంపుదల: రూ. 49,000/-

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). తమ్మిశెట్టి సుజాత, ఫ్లాట్ నెం. 221, డి.నెం. 1-58-1, ఇమ్మానుయేలు లూథరన్ చర్చి, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. (2). తమ్మిశెట్టి ప్రదీప్ కుమార్, ఫ్లాట్ నెం. 221, డి.నెం. 1-58-1, ఇమ్మానుయేలు లూథరన్ చర్చి, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017.
బకాయి మొత్తం: రూ. 25,24,164/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల నూట అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది. 07.01.2020 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జివిఎమ్‌సి పరిధి, పెందుర్తి గ్రామం, మొత్తం 591 చ॥గ॥ విస్తీర్ణంలో 394 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 51.54 చ॥గ॥ లేదా 43.09 చ॥మీ॥ వాటాతో సాయి శివ గంగ ఎన్‌క్లేవ్, 3వ అంతస్తులో 1125 చ॥అ॥ ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ కారు పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. 401 యావత్తు. హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్.
రిజర్వు ధర: రూ. 23,95,000/- ధరావత్తు: రూ. 2,39,500/- బిడ్ పెంపుదల: రూ. 24,000/-

విశాఖపట్నం-గాజువాక బ్రాంచ్ (12232), ఫోన్: 0891-2709964, 9653312232

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). M/s. శ్రీ మా ఇండస్ట్రీస్ తరుపున శ్రీమతి సర్వసిద్ధి అనంత లక్ష్మి, డి.నెం. 1-5-127, అక్కిరెడ్డిపాలెం, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, బిహెచ్‌పివి, విశాఖపట్నం-530012. (2). శ్రీమతి సర్వసిద్ధి అనంత లక్ష్మి, డి.నెం. 1-5-127, అక్కిరెడ్డిపాలెం, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, బిహెచ్‌పివి, విశాఖపట్నం-530012, (3). శ్రీ సర్వసిద్ధి వెంకటేశ్వరరావు, తండ్రి: సర్వసిద్ధి అప్పారావు (మరణించిన హామీదారు మరియు ఆస్తి యజమాని) మరియు చట్టపరమైన వారసులు, డి.నెం. 1-5-127, అక్కిరెడ్డిపాలెం, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, బిహెచ్‌పివి విశాఖపట్నం-530012.
బకాయి మొత్తం: బకాయి రూ. 13,47,928.26 (అక్షరాల పదమూడు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే) + తేది. 01.08.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక ఎస్ఆర్‌ఓ లిమిట్స్, అక్కిరెడ్డిపాలెం, సర్వే నెం.22/4 నందు ఎ. 0.40 సెంట్లు లేదా 163.61 చ॥గ॥ ఖాళీస్థలం (ప్రస్తుతం G+1 ఆర్‌సిసి బిల్డింగ్ - ప్లింత్ ఏరియా క్రింది అంతస్తు 1271 చ॥అ॥ మరియు మొదటి అంతస్తు 1271 చ॥అ॥). డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: వెండర్ యొక్క మిగతా భూమి, దక్షిణం: ఇతరులకు చెందిన భూమి, పడమర: గెడ్డ, ఉత్తరం: ఇమ్మిడిశెట్టి సన్యాసికు చెందిన భూమి. తేది 05.07.2024 నాటి ఫిజికల్ అబ్జర్వేషన్ ప్రకారం హద్దులు: తూర్పు: ఇతరుల బిల్డింగ్, దక్షిణం: డి.నెం.1-15-128 గల సత్యధర్మ నిలయం, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇతరులకు చెందిన గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్.
రిజర్వు ధర: రూ. 50,30,000/- ధరావత్తు: రూ. 5,03,000/- బిడ్ పెంపుదల: రూ. 51,000/-

ఎంవిపి కాలనీ-II బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2546781, 7829646677

4 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). శ్రీమతి. ఉరుకూటి లక్ష్మి, భర్త: శ్రీ. యు అప్పారావు, డి.నెం.53-30-17/4, కెఆర్‌ఎమ్ కాలనీ, విశాఖపట్నం-530017. (2). శ్రీ. ఉరుకూటి అప్పారావు, తండ్రి: ఉరుకూటి సింహాచలం, డి.నెం.53-30-17/4, కెఆర్‌ఎమ్ కాలనీ, విశాఖపట్నం-530017. (3). కోస సింహాచలం, తండ్రి: కె. అప్పన్న, డి.నెం.19-7-9, ముసలినాయుడుపాలెం, ఆర్‌హెచ్ కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-530017. బకాయి మొత్తం: బకాయి రూ.9,70,527.13 (అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బై వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు పదమూడు పైసలు) + తేది. 28.07.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
(ద్వారకానగర్ ఎస్ఆర్‌ఓ, డాక్యుమెంట్ నెం.4148/2001, ఆస్తి యజమాని: ఉరుకూటి లక్ష్మి): విశాఖపట్నం, జివిఎమ్‌సి, మద్దిలపాలెం, కెఆర్‌ఎమ్ కాలనీ ఏరియా, సర్వే నెం.6/2A1 భాగం, శ్రీమతి. ఉరుకూటి లక్ష్మి పేరున గల 79 చ॥గ॥ లేదా 60.90 చ॥మీ॥ స్థలంతో అందులోని డి.నెం. 53-30-17/4 గల ఇల్లు. మొత్తం ఆస్తికు హద్దులు: తూర్పు: డి ప్రసాదరావు యొక్క ఇల్లు, దక్షిణం: నాగిరెడ్డి సన్యాసి వెంకటరావు యొక్క ఇల్లు, పడమర: డి.సత్యనారాయణ యొక్క ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ. 25,10,000/- ధరావత్తు: రూ. 2,51,000/- బిడ్ పెంపుదల: రూ. 26,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 11.07.2025, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చదువుతోనే ఉన్నత స్థితి సాధ్యం

జ్యోతి వెలిగిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నేటి విద్యార్థులు విద్యతోనే ఉన్నతస్థాయికి ఎదుగుతారని సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. శనివారం సూర్యాబాగ్‌లో పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ (పాపాహోం) రజతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ, పాపాహోం వ్యవస్థాపకులు కె.దుర్గాప్రసాద్ జ్యోతి వెలిగించి వేడుకల్ని ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. ఆశ్రమంలో ఉంటున్న వారంతా దాతల సాయంతో ఉన్నత స్థితికి చేరుకుని భవిష్యత్తులో మరొకరికి సాయం చేసేలా ఉండాలన్నారు. విద్యార్థులు రాణిస్తేనే, అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఇతర ప్రతినిధులు అజిత, డాక్టర్ ఆర్, రాజగోపాలరావు, సురేష్ చంద్రజైన్, ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆశ్రమ చిన్నారుల ప్రదర్శన

హెచ్చరిక

ఇందు మూలంగా యావన్మందికీ తెలియజేయునదేమనగా హైదరాబాద్ కాపురస్తులైన నా క్లయింటు శ్రీ కరాడ వెంకట రాజశేఖర్ గారి భార్య శ్రీమతి కరాడ ఉమ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఖాళీ నివేశన స్థలం తే.13.09.1991 దిన Document No .1912/1991 గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు ద్వారా [illegible] గారి వద్ద నుండి పొంది [illegible]. కాగా ఆ క్రయ దస్తావేజు అసలు ప్రతి [illegible] కనిపించుట లేదు. [illegible] ఎవరికైనా దొరికిన యెడల [illegible] క్రింది చిరునామాకు పంపగలరు. [illegible]

షెడ్యూల్: విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] పాత సర్వే నెం.7/1, ప్రస్తుత సర్వే నం.8/3 మరియు 8/8 నందు 275 చ.గ. లేక 229.900 చ.మీ. విస్తీర్ణం గల ప్లాట్ నం.86కు హద్దులు: తూర్పు: ప్లాట్ నం.87, దక్షిణం: ప్లాట్ నం.92, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

M.RAMDAS, ADVOCATE,
No.50-116-1, Plot No.191,1st floor, Royal Court, Seethammdhara N.E., Visakhapatnam - 530 013, Mobile: 93481 86105

గొలుసు చోరీ నిందితుల అరెస్టు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: రుషికొండ ప్రాంతంలో గొలుసు చోరీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు శనివారం పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఆరిలోవ ప్రాంతంలోని దుర్గాబజార్ దరి ఎమ్మార్ కాలనీకి చెందిన మీసాల చంద్రశేఖర్ భార్య ఉష, ఇద్దరు పిల్లలతో కలిసి రుషికొండలోని మరదలింటికి ద్విచక్రవాహనంపై జూన్ 13న సాయంత్రం 4 గంటలకు బయలుదేరారు. ఈ క్రమంలో గీతం కళాశాల వెనుక గేటు వద్దకు వచ్చే సరికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కేటీఎం డ్యూక్ బైక్‌పై వచ్చి ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న మహిళ మెడలో నుంచి సుమారు 32 గ్రాముల బంగారు పుస్తెలతాడు తెంచుకుని ఉడాయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బి.ఎస్.ఎస్.ప్రకాశ్, ఎస్సై శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు సేకరించి దిల్లీకి చెందిన దీపక్‌కుమార్ సింగ్ (28), కుమోద్‌కుమార్(30)గా గుర్తించారు. ఆపై బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చేపట్టారు. దీంతో ఈ నెల 5న అదే ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు దొంగలను రుషికొండ వద్ద పట్టుకున్నారు. ఆపై విచారించి చోరీ చేసిన బంగారం నగలను స్వాధీనం చేసుకున్నారు. నేరస్థులు వినియోగించిన బైకును రైల్వే పార్సిల్ ద్వారా దిల్లీ నుంచి నగరానికి తీసుకొచ్చినట్లు పోలీసు విచారణలో తేలింది. కేసు పురోగతిలో ప్రతిభ చూపిన సీఐ, ఎస్సైతో పాటు హెచ్‌సీ ఎం.రాజు, పి.కే.బి.రవి, కె.నాగరాజు, ఎ.గణేష్, వి.చంద్రశేఖర్‌లను ఏసీపీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న నేర విభాగం ఏసీపీ లక్ష్మణరావు, తదితరులు

కాకినాడ పోర్టులో చెక్‌పోస్టుల పరిశీలన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ పోర్టు నుంచి పేదల బియ్యం విదేశాలకు అక్రమ రవాణా కాకుండా అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్‌పోస్టులను శనివారం విశాఖ నుంచి వచ్చిన పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించారు. విశాఖ పోర్టులో చెక్‌పోస్టుల ఏర్పాటుకు అధ్యయనం చేసేందుకు ఆ జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కర్‌రావు, ముగ్గురు సహాయ పౌరసరఫరాల అధికారుల బృందం ఇక్కడికి వచ్చింది. కాకినాడ జిల్లా పౌరసరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు, సహాయ సరఫరా అధికారి తుమ్మల ప్రసన్నకుమార్ వారికి పలు అంశాలు వివరించారు.


చెక్‌పోస్టు వద్ద పత్రాలను పరిశీలిస్తున్న విశాఖ జిల్లా అధికారులు

చికెన్ ధరలు

(కేజీ - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాయిలర్
ఫారం గేటు	81	70
లైవ్	103	90
డ్రెస్డ్	149	150
స్కిన్‌లెస్	170	160

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తి, న్యూస్‌టుడే
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)**
స్క్రీన్-2 - **ఓ భామ.. అయ్యో రామ**

అభయ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై వెలసిన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

నీటి శుద్ధి ప్లాంటు పరిశీలన

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 87వ వార్డు సిద్ధార్థనగర్‌లోని నీటి శుద్ధి ప్లాంటును జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఎస్ఈ కేవీఎన్ రవి శనివారం పరిశీలించారు. 86, 87వ వార్డులకు మంచినీటి సరఫరా చేస్తున్న ప్లాంటు ప్రజల అవసరాలను తీర్చలేకపోతోంది. బహుళ అంతస్తు భవనాలు, నివాసిత ప్రాంతాలు పెరగడంతో నీటి సామర్థ్యం సరిపోవడం లేదని కార్పొరేటర్ ఎస్ఈకి వివరించారు. అందరికి సరిపడేలా నీరు అందించాలంటే మరో 12 ఎంఎల్‌డీ ప్లాంటు నిర్మాణం అవసరముందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.శ్రీనివాసప్రసాద్, డిప్యూటీ ఈఈ బీడీ శ్రీనివాస్, ఏఈ కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండల పరిషత్తు కూడలి, బొంకులదిబ్బ, గండివారివీధిలోని వేగనిరోధకాలకు రంగులు లేవు. దగ్గరికి వచ్చే వరకు వేగనిరోధకాలు కనిపించక పోవడంతో వాహనచోదకులు అదుపు తప్పి పడిపోతున్నారు. –నాయుడు, పరవాడ

సమాధానం: మీ ప్రాంతంలోని వేగనిరోధకాలకు రంగులు వేయిస్తాం. – **ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ**, **వేపగుంట, న్యూస్‌టుడే:** ?: కృష్ణరాయపురం సమీప పురుషోత్తపురం కాలనీకి వెళ్లే రహదారిలో భూగర్భ డ్రైనేజీ సంపు వద్ద పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. – **కృష్ణారావు, పురుషోత్తపురం కాలనీ**, ✔: సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. – **హేమవతి, జెడ్పీ, జోన్-8**, **సబ్బవరం, న్యూస్‌టుడే:** ?: సబ్బవరం మండలం గొట్టివాడ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కుళ్లి దుర్వాసన వస్తోంది. ఈగలు, దోమలు ముసురుతున్నాయి. – **జి.అప్పలనాయుడు, గొర్లెవానిపాలెం**, ✔: పరిశీలించి వ్యర్థాలు తరలించేలా ఏర్పాటు చేస్తాం. – **చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం**, **సబ్బవరం, న్యూస్‌టుడే:** ?: సబ్బవరం మండలం గొట్టివాడ కాలనీలో వ్యర్థాలను రోడ్డుమీద పారబోస్తున్నారు. వీటిని కుక్కలు చిందరవందర చేస్తున్నాయి. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – **వై.అప్పలనాయుడు, గొట్టివాడ కాలనీ**

✔: చెత్తను సంపద తయారీ కేంద్రాలకు పంపించే ఏర్పాటు చేస్తాం. - సాలపు మీన, సర్పంచి

సంక్షేమానికి ప్రాధాన్యమివ్వండి.. అభివృద్ధికి నిధులివ్వండి..

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో నిర్వహించిన 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన వేపగుంట, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోండి.. ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లో రోడ్డు అభివృద్ధి చేయాలి.. టిడ్కో ఇళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి అంటూ పలువురు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును కోరారు. నియోజకవర్గంలోని సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు చెప్పుకునేందుకు నిర్వహించిన 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన లభించింది.

ప్రజల సమస్యలు ఫోన్‌లో వింటున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చిత్రంలో కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు

ఈనాడు మీతోడు

ప్రశ్న: నాకు చీమలాపల్లిలో టిడ్కో గృహం మంజూరైంది. తెదేపా హయాంలో రూ.50 వేలు చెల్లించాను. వైకాపా హయాంలో ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటివరకు మాకు ఇల్లు రాలేదు. మా అమ్మపేరున ఇల్లు మంజూరైంది. మానాన్న దివ్యాంగుడు. ఇల్లు ఇప్పించాలి. – **రమాదేవి, శ్రీసాయిమాధవనగర్, 93వ వార్డు, శ్రీకాంత్, వేపగుంట**

ఎమ్మెల్యే: చాలామందికి ఈ సమస్య ఉంది. టిడ్కో ఛైర్మన్ రెండు రోజుల్లో నగరానికి వస్తున్నారు. ఆయనతో చర్చించి పరిష్కరిస్తాం.

ప్ర: మేము 10 నెలలుగా కరెంటు సరిగా వాడలేదు. అయినా 300 యూనిట్లు కంటే ఎక్కువగా కరెంటు వాడుతున్నామని చెప్పి తల్లికి వందనం పథకం నిలిపివేశారు. మా పిల్లలు ప్రయివేటు స్కూల్లో చదువుతున్నారు. తల్లికి వందనం ఎందుకు నిలిపివేశారో తెలియడంలేదు. ఎవరిని అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదు. – **ఉమ, చింతలగ్రహారం, చిట్టిభవాని, సబ్బవరం.**

ఎమ్మెల్యే: తల్లికివందనం కోసం జాబితా విడుదల చేశారు. వాటిలో ఒకసారి పరిశీలించండి. అందులో మీ పిల్లల పేర్లు లేకుంటే నా కార్యాలయానికి వచ్చి తెలియజేయండి. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

ప్ర: వీరానగర్‌లో కొళాయిలు ఏర్పాటు చేశారు. మంచినీటి సరఫరా మాత్రం జరగడం లేదు. దీంతో స్థానిక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. – **ఎ.సూరిబాబు, వీరానగర్**

ఎమ్మెల్యే: వెంటనే మంచినీరు అందించేలా ఏర్పాట్లు చేయిస్తాం.

ప్ర: వేపగుంట గ్రీన్‌ట్రీస్ అపార్ట్‌మెంట్ వద్ద సరైన డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నాం. అపార్ట్‌మెంట్ సెల్లార్ కంటే బీఆర్‌టీఎస్ రహదారి ఎత్తు ఎక్కువగా ఉండటంతో మట్టి అంతా సెల్లార్‌లోకి వస్తోంది. రహదారి నిర్మించి సమస్య పరిష్కరించండి. వేపగుంట అయ్యప్ప స్వామి ఆలయం వెనక గోర్లెం వాగు నిర్వహిస్తున్నారు. తీవ్ర దుర్వాసన రావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. – **స్వరూప, గ్రీన్‌ట్రీస్ అపార్ట్‌మెంట్, వేపగుంట, శ్రీనివాసరావు, ప్రగతినగర్ పెందుర్తి.**

ఎమ్మెల్యే: వెంటనే జీవీఎంసీ అధికారులు వచ్చి పరిశీలన చేయమని ఆదేశిస్తాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారు.

ప్ర: నా ఇంట్లో సామగ్రిని కొందరు బలవంతంగా బయట పడేశారు. కొన్ని పట్టుకుపోయారు. దీనిపై పెందుర్తి పోలీసుస్టేషనులో ఫిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకోలేదు. 88వ వార్డు కోటనరవలో నా స్థలానికి తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మేశారు. ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. – **కాకి సత్యనారాయణ, అప్పన్నపాలెం, ఓ బాధితుడు, కోటనరవ**

ఎమ్మెల్యే: పెందుర్తి సీఐకి వెంటనే చెబుతాను. మరోమారు ఫిర్యాదు చేయండి. పరిష్కారం అవకుంటే నాకు తెలియజేయండి.

ప్ర: జీవీఎంసీ 94వ వార్డు శానతివానిపాలెం శివారులో విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొంటోంది. స్తంభాలు ఏర్పాటు చేయాలి. – **సింహాచలం, భార్గవి, శానతివానిపాలెం**

ఎమ్మెల్యే: స్తంభాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశిస్తా. వారం పదిరోజుల్లో స్తంభాలు వేస్తారు.

ప్ర: చింతలగ్రహారం ప్రాథమిక పాఠశాలకు తగినన్ని తరగతి గదులు లేవు. బెంచీలు లేవు. తగు చర్యలు తీసుకోవాలి. – **వెంకటలక్ష్మి, చింతలగ్రహారం**

ఎమ్మెల్యే: విద్యాశాఖ అధికారితో చర్చించి వెంటనే తగు ఏర్పాట్లు చేయిస్తా.

ప్ర: చినముషిడివాడ వాణిజ్యనగర్‌లో ఇంటింటి కొళాయి ద్వారా వచ్చే నీరు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. – **రమణకుమార్, చినముషిడివాడ**

ఎమ్మెల్యే: మంచినీటి విభాగం అధికారులను పంపించి శుభ్రమైన నీటిని అందించేలా చర్యలు తీసుకుంటా.

ప్ర: జోన్-8 పరిధి అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి. ఎవరు ఫిర్యాదు చేసినా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. నాయుడుతోట భగత్‌సింగ్‌నగర్ సెక్టార్-9లో రహదారులను ఆక్రమించి ప్రతీఒక్కరూ కారుషెడ్లు నిర్మిస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. – **శ్రీనివాస్, సాయిదుర్గానగర్, 93వ వార్డు, వరప్రసాద్, నాయుడుతోట.**

ఎమ్మెల్యే: అక్రమ నిర్మాణాల విషయమై చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాను. ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా వెంటనే తగు చర్యలు తీసుకోమని చెప్పా. నిబంధనలకు విరుద్ధంగా షెడ్లు ఉంటే వాటిని తొలగించమని ఆదేశిస్తా.

గోడలు బీటలు వారి.. స్లాబ్ పెచ్చులూడి..!

దెబ్బతిన్న వెంకటపతిపాలెం సామాజిక భవనం

పరవాడ, న్యూస్‌టుడే: నాయుడుపాలెం పంచాయతీ పరిధి వెంకటపతిపాలెంలో సామాజిక భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. దీన్ని ప్రజల సమావేశాలు తదితర అవసరాల నిమిత్తం 20ఏళ్ల కిందట నిర్మించారు. ప్రస్తుతం భవనం గోడలు బీటలు వారాయి. పిల్లర్లు దెబ్బతిని ఇనుపచువ్వలు బయటికి దర్శనమిస్తున్నాయి. స్లాబు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. సెలవు రోజుల్లో పిల్లలు ఇక్కడ ఆటలు ఆడుతుండటంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలు, పండగల సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తోందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అప్పన్న కొండపై భక్తుల రద్దీ

సింహాచలం: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో పాటు రెండో శనివారం నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాకతో కేశఖండనశాల, దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల విక్రయశాలలు రద్దీగా మారాయి. ఈవో త్రినాథరావు ఆధ్వర్యంలో భక్తులకు సదుపాయాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

సంక్షిప్త సమాచారం

15 వరకు ప్రవేశాల గడువు

పెందుర్తి, న్యూస్‌టుడే: పాలిసెట్-2025లో ఉత్తీర్ణులై కౌన్సెలింగ్‌లో సీటు పొందిన అభ్యర్థులు కళాశాలల్లో చేరడానికి ఈనెల 15 వరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ గడువు పెంచిందని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఆదివారం అధ్యాపకులు అందుబాటులో ఉంటారని, విద్యార్థులు ధ్రువపత్రాలు తీసుకొచ్చి, ప్రవేశాలు పొందాలన్నారు.

వార్డు అభివృద్ధికి నిధుల మంజూరు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధిలో 14 అభివృద్ధి పనులకు సంబంధించి రూ.5.57 కోట్లు మంజూరు చేసిన మేయర్ పీలా శ్రీనివాసరావుకు వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన పెందుర్తిలో మేయర్‌ను కలిసి సత్కరించారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

నూతన నియామకం

రాజేంద్ర ప్రసాద్

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు తెదేపా అధ్యక్షుడిగా పెంటకోట రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వార్డు పార్టీ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగిందని రాజేంద్రప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డెక్కుతున్న మురుగు

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీప టీచర్స్ లేఅవుట్ ఒకటో వీధిలో మురుగు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని నివాసితులు వాపోతున్నారు. స్థానిక ఎస్‌కేఎంఎల్ రెసిడెన్సీ సమీపంలో కాలువల నిర్మాణం లేకపోవడంతో వాడుక నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. తీవ్ర దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

కుక్కలు.. పిక్కలు పీకుతున్నాయ్..!

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ పరిసర వీధుల్లో కుక్కల బెడద ఎక్కువైందని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారుల్లో గుంపుగా సంచరిస్తున్న కుక్కలు పలువురిపై దాడులు చేస్తున్నాయి. ఇటీవల స్థానిక ఏ-జోన్‌లో ఓ బాలుడి వెంటపడిన తీవ్రంగా గాయపరిచాయి. రాత్రివేళ గట్టిగా అరుస్తున్నాయని, దీంతో నిద్రకు భంగం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నా... జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి కుక్కల్ని పట్టించి, దూర ప్రాంతాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

సుజాతనగర్ ప్రధాన రహదారిలో..

'స్మార్ట్ మీటర్లతో ఇబ్బందులు తప్పవు'

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తప్పవని, ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్ పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా శనివారం 97వ వార్డు సుజాతనగర్ సమీప కార్మికనగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్రం ఆదేశాలతో నాటి వైకాపా ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకురావడంతోనే గత ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం మీటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతోందని, ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో జోన్ నాయకులు బి.వెంకట్రావు, బి.రమణి, కె.అప్పలనాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికనగర్‌లో సీపీఎం నాయకులు, కార్యకర్తల పాదయాత్ర

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండలం పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేశామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం అమల్లోకి రానుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, తెదేపా నాయకులు కన్నూరు వెంకటరమణ, చింతకాయల ముత్యాలు, వియ్యపు చిన్నా, నగిరెడ్డి చిన్నారావు, ఇందల కొండలరావు, ఒమ్మి వెంకటరావు, కోమటి వెంకటరమణ, బంధం వెంకటరమణ, నాగేశ్వరరావు, రాజునాయుడు, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జీ, తెదేపా నాయకులు, కార్యకర్తలు

గ్రామాలను ముంచెత్తిన ఎన్టీపీసీ 'బూడిద'

యాష్‌పాండు నుంచి విస్తరిస్తున్న బూడిద

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ యాష్ పాండ్ నుంచి శనివారం ఫ్లై యాష్ (బూడిద) ఎగిరి పరిసర గ్రామాల్లోకి చేరింది. పిట్టవానిపాలెంలో సుమారు వెయ్యి ఎకరాల్లో యాష్ పాండ్ విస్తరించి ఉంది. ఎన్టీపీసీలో విద్యుత్తు తయారీలో భాగంగా మిగిలిన బూడిద.. నీటితో కలిసి పైపులైన్ల ద్వారా యాష్ పాండ్‌లో చేరుతుంది. అక్కడ పొడిగా మారిన తర్వాత లారీల్లో జాతీయరహదారులు, వంతెనల నిర్మాణానికి, ఇటుకలు, సిమెంట్ కంపెనీల తయారీకి తరలిస్తున్నారు. అయితే వారం రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతోపాటు గాలులు వీస్తుండటంతో యాష్ పాండ్‌లోని బూడిద ఎగిరి సమీప పిట్టవానిపాలెం, దేవాడ, మరడదాసరిపేట తదితర గ్రామాల్లోకి చేరుతోంది. కొద్ది రోజులుగా తక్కువ మొత్తంలో బూడిద ఎగిరేదని... శనివారం పెద్దమొత్తంలో ఎగిరి విస్తరించడంతో ఇళ్ల పరిసరాలు, సామగ్రి, ద్విచక్రవాహనాలపై బూడిద పేరుకుపోతోందని స్థానికులు వాపోతున్నారు. పంటలు, పచ్చని చెట్లు దెబ్బతినడంతోపాటు అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోతున్నారు. యాష్ పాండ్‌లో బూడిద ఎగరకుండా పటిష్ఠ చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

పిట్టవానిపాలెంలోని ఓ ఇంటి గచ్చుపై చేరిన బూడిద

దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

విశాఖపట్నం మహిళకు తీవ్రగాయాలు

గాయపడిన అపర్ణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన జి.నాగఅపర్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె మరికొంత మందితో కలసి శనివారం ఉదయం రాజమహేంద్రవరంలో రైలు దిగి ఆటోలో వాడపల్లి వెళ్తుండగా లొల్ల లాకుల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జవగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాగఅపర్ణకు ఎడమ చేతి నాలుగు వేళ్లు తెగిపడ్డాయి. 108 వాహనం ఈఎంటీ ఎన్.రవిశేఖర్, పైలట్ కె.కిశోర్‌బాబు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రిమినల్ కేసు నమోదుకు సిఫారసు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి సర్వేనెం1లో సుమారు 6 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్న ఆక్రమణదారుడిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సబ్బవరం పోలీసులకు స్థానిక తహసీల్దారు బి.చిన్నికృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ సర్వే నెంబరులో 30 సెంట్ల స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు ఆక్రమించి పునాదులు నిర్మిస్తుంటే తమ సిబ్బంది తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ కడుతున్న పునాదులను తొలగించేందుకు వెళ్లిన వీఆర్వో ఈశ్వరారావు, ఆర్ఐ వీరయ్య అడ్డగించారని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారన్న వీఆర్వో, ఆర్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదుకు సిఫారసు చేశామని తహసీల్దారు చిన్నికృష్ణ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పరవాడ డీఎస్పీ వి.విష్ణుస్వరూప్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతలపై విద్యార్థులు, డ్రైవర్లు, ముఠా కార్మికులకు అవగాహన కల్పించేందుకు సబ్బవరం శ్రీ సీతారామ కల్యాణ మండపంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సంభవించే దుష్ప్రభావాలను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై, కల్తీమద్యం, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. సీఐ ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు... రాష్ట్రానికి గర్వకారణం

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదు కార్పొరేషన్‌లకు స్వచ్ఛసర్వేక్షణ్ కేటగిరీల్లో జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ పేర్కొన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డ్‌లో జిగ్మా సంస్థ నిర్వహిస్తున్న బయో మైనింగ్ విధానంలో వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చే ప్రక్రియను కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో పెద్దఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా విశాఖ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో మినిస్టీరియల్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో రాజమహేంద్రవరం కైవసం చేసుకుందన్నారు. సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతికి అవార్డులు వచ్చాయన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణకు 95 ఎలక్ట్రికల్ వాహనాలను విశాఖ నగరపాలక సంస్థకు త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు.

కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో బయోమైనింగ్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కమిషనర్ కేతన్‌గార్గ్

★ రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తొలగించే ప్రక్రియ చేపట్టామన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో 2 లక్షల మెట్రిక్ టన్నులను పునర్వినియోగం చేసేందుకు జిగ్మా సంస్థకు అప్పగించగా 80.9 శాతం పూర్తయిందన్నారు. డంపింగ్‌యార్డులు లేని రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. జిందాల్ సంస్థ సైతం చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియను 15 నుంచి 20 మెగావాట్లు పెంచేందుకు సిద్ధమైందన్నారు. జాతీయస్థాయిలో అవార్డు లభించడం ఆనందదాయకమని కమిషనర్ కేతన్‌గార్గ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్‌కుమార్, జెడ్సీ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఎరుకునాయుడుపాలెం గ్రామానికి చెందిన తెదేపా క్రియాశీలక సభ్యుడు రాపర్తి త్రినాథ్ ఇటీవల మృతి చెందారు. ఈమేరకు పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ సీనియర్ నేత భర్నికాన సాయినాథరావు, మండల తెదేపా అధ్యక్షుడు ముత్యాలునాయుడు ఆ కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. అతని కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ. 10 వేల నగదు అందించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ బీటీవీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్థల విషయమై వివాదం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలో ఓ స్థలంలో జరుగుతున్న పనులు ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీశాయి. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను దువ్వాడ పోలీసుస్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కూర్మన్నపాలెం సర్వే నెం. 123/1లో 1.45 ఎకరాల భూమిని కడిమిశెట్టి గున్నయ్యతోపాటు మరో ఇద్దరు సోదరులు 1981లో కొత్తపల్లి పరమేష్ నుంచి కొనుగోలు చేశారు. అప్పటి నుంచి కడిమిశెట్టి సోదరుల స్వాధీనంలోనే భూమి ఉంది. ఖాళీగా ఉన్న స్థలాన్ని ఇటీవల ఓ బిల్డర్‌కు అభివృద్ధికి అప్పగించారు. సదరు బిల్డరు భూమిని చదును చేస్తుండగా.. ఈ స్థలం మాకు చెందిందటూ భీముని సన్యాసి కుటుంబ సభ్యులు శనివారం అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. భీముని సన్యాసి 1968లో కొత్తపల్లి పరమేష్‌కు ఆ భూమిని విక్రయించారు. అయితే అప్పట్లో ఆ డాక్యుమెంట్లపై తాము సంతకాలు చేయలేదని, కావున ఆ భూమి తమకే చెందుతుందని భీముని సన్యాసి కుటుంబ సభ్యులు పోలీసుల వద్ద తమ వాదన వినిపించారు. పోలీసులు డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నారు. అప్పటి వరకు పనులు ఆపాలని కోరారు. దీనిపై సీఐ మల్లేశ్వరరావు వివరణ కోరగా.. గున్నయ్యశెట్టికి సంబంధించి లింకు డాక్యుమెంట్లు ఉన్నాయని.. వివాదం పీఎల్‌సీఎఫ్‌కు నివేదించి వారి సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చెరువు ఆక్రమణకు యత్నం

భవన నిర్మాణ వ్యర్థాలతో చెరువును పూడ్చుతున్న దృశ్యం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: జీవీఎంసీ 88వ వార్డు సత్తివానిపాలెం దరి లక్ష్మీసాగర చెరువు ఆక్రమణకు గురవుతోంది. గతకొద్ది రోజులుగా ఆక్రమణదారులు భవన నిర్మాణ వ్యర్థాలు, మట్టిని తెచ్చి చెరువును పూడ్చుకుంటూ వస్తున్నారు. చెరువును కాపాడాలని పలుమార్లు అధికారులు, పాలకులను విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు. సచివాలయ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని చెబుతున్నారన్నారు. దీని వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉంటుందని అందుకే అధికారులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చెరువులో సగ భాగం పూడ్చేశారన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు తగుచర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దస్తావేజు లేఖరుల ఆత్మీయ సమావేశం

సబ్బవరం, న్యూస్‌టుడే: జిల్లా దస్తావేజు లేఖరుల ఆత్మీయ సమావేశం శనివారం సబ్బవరం మండలం గొట్టివాడలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉప కార్యదర్శి శేఖరమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న ఆన్‌లైన్ డిజిటల్ రిజిస్ట్రేషన్ల కోసం నూతన ముసాయిదాను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించిందన్నారు. ఈ ముసాయిదా మీద జూన్ 25లోగా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరిందన్నారు. భారత్‌లో గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ఈ విధానం అంతగా ఉపయోగపడదన్నారు. ఎందుకంటే భారత దేశంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని నిరక్షరాస్యులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను పూర్తిగా విశ్వసించారన్నారు. దీని ప్రభావం రాష్ట్రంలో లక్షమందికి పైగా ఉన్న దస్తావేజు లేఖరుల కుటుంబాలపై పడుతుందన్నారు. అందువల్ల ఆన్‌లైన్ డిజిటల్ రిజిస్ట్రేషన్ల పద్ధతిని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.జి.చిదంబరస్వామి, రమేశ్, మురళీకృష్ణ, వాసు, పాలవెల్లి జేఎస్ఆర్ మూర్తి, జిల్లాలోని దస్తావేజు లేఖరులు హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దస్తావేజు లేఖరుల సంఘం రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీనివాసరావు

● ఆశ్రమానికి అప్పగింత

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పరిసరాల్లో సంచరిస్తున్న అనాథ వృద్ధురాలిని శనివారం పోలీసులు వృద్ధాశ్రమానికి అప్పగించారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ వివరాల ప్రకారం... ఎస్.శకుంతల (61) అనే వృద్ధురాలు బంధువులెవరూ లేక ఒంటరిగా రోడ్లపై తిరుగుతున్నారని తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన ఆర్.సునీత పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పోలీసులు వృద్ధురాలిని పెందుర్తి లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు దొడ్డి ప్రకాశరావు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెంలో లాడ్జిపై దాడి

వ్యభిచారం చేస్తున్న ఆరుగురి అరెస్టు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలోని ఓ లాడ్జిలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారం మేరకు దువ్వాడ పోలీసులు శుక్రవారం రాత్రి దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న నేహా లాడ్జిలో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలోని రూం నెం.205లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఓ మహిళతోపాటు పక్క గదిలో ఉన్న మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. నిర్వాహకుడు దుర్గాప్రసాద్‌తో పాటు లాడ్జి ఉద్యోగి బి.సాయిని అరెస్టు చేశారు. మహిళను హోంకు తరలించామన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

నేడు హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం

అక్కిరెడ్డిపాలెం (బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: బీహెచ్‌పీవీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రత్యేక సమావేశం ఆదివారం బెల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఉపాధ్యక్షులు ఎ.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యక్షుని నివేదిక, ఫేజ్-3 గృహ నిర్మాణ అంచనా వ్యయం, వాయిదాల చెల్లింపు తదితర సమాచారం సభ్యులకు తెలియపరచడం, సభ్యుల అనుమతి డిక్లరేషన్ తీసుకోవడం, మరిన్ని అవసరమైన విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. సభ్యులందరూ తప్పక పాల్గొనాలని కోరారు. ఫేజ్-3 ఇళ్ల నిర్మాణంపై చర్చ జరుగుతున్నందున సభ్యుల్లో ఆసక్తి పెరిగింది. వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

మీ పొలంలో గాని Plotsలో గాని Fencing వేయబడును మరియు అన్ని రకాల మొక్కలు 3 Years గ్యారెంటీతో వేయబడును. సంప్ర: 80743 23184.

AUTO

Brand New Bolero Pickup Vehicle 2.0 Ton Cap is available for Long Lease with / without driver. Interested parties Please Contact Ph: 7729049172, 9063098857.

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

Audi A4 35TDI 2015 Diesel Sedan Model, White 1,30,000 KM Run for Sale. Contact: 8919943668

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండిషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES

We provide Digital Media Marketing, Website, App Design, Youtube, Social Media Promotions, Ads Making @ 8949/- only. Cont: 8977636483, 9063943550.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

ఏజెంట్స్ కావలెను. గరుడ పార్శిల్ సర్వీసునందు బుకింగ్ & డెలివరి చేయుటకు మద్దిలపాలెం, మధురవాడ, తగరపువలస ప్రాంతాలలో ఏజెంట్స్ కావలెను. ✆ 9491716777, 9908973138.

BUSINESS OFFER

A well Established Printing & Packaging Company with Strong Market Presence and a proven Track record is looking for Working Capital Partners. Attractive return on investment guaranteed. wcinvestor2526@gmail.com ✆ 9866646895, 8978295678.

Want to start a reputed take away restaurant with variety cuisine. Low investment. Ph: 9330941217

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

మీరు బిజినెస్ చేయాలి అనుకుంటున్నారా బిజినెస్ ఐడియా వర్కింగ్, స్లీపింగ్ పార్ట్‌నర్ సబ్సిడీ పర్మిషన్ కోసం కాల్ Synergy Space. Ph: 9866441750

FOR SALE

Wholesale & Retail Pharmacy Shop for Sale at Allipuram. Monthly Shop Rent 20K, 8978272360 & Retail Pharmacy Shop for Sale at MVP Colony Monthly Shop Rent 20K. ✆ 9177932360.

SALE - FABRIC STORE
Fabric store in SIRIPURAM
Stock clearance in bulk
Avail Big Discount
Contact Nos.
Vijay Kumar: 9848192468
Indira: 9246622544

WEBSITES

Bulk SMS, Bulk WhatsApp, Voice Call, Web Design, Data సర్వీసెస్ కొరకు సంప్రదించండి: 81254 26006

BUILDING CONSTRUCTION

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

కన్‌స్ట్రక్షన్‌లో 30 సం॥లు అనుభవం గల సివిల్ ఇంజనీర్‌చే క్వాలిటీ మెటీరియల్‌తో, పక్కా వాస్తు, బ్యాంకులోన్, ప్లాన్ అప్రూవల్‌తో మీకు నచ్చిన విధంగా ఇళ్లు మరియు ఏ రకమైన బిల్డింగ్ అయినా నిర్మించి ఇవ్వబడును. సూర్య దేవ్ కన్‌స్ట్రక్షన్స్. 9989831259.

Sahithya Constructions (R) An ISO Certified Company ఇండివిడ్యువల్ హౌసెస్, విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్ కాంట్రాక్టులు చేయబడును. ✆ 9346843006.

ఇళ్ళ ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / ఆఫర్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

విశాఖ/ VZM పరిధిలో మీ స్థలంలో విల్లా/ ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. మహాదేవ్ కన్‌స్ట్రక్షన్స్. Cont : 9440191106.

TDR
AP & TELANGANA
BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

BOREWELLS

బోరు వేయిస్తున్నారా! మాచే నీటి లభ్యత PQWT పరీక్షలు చేసుకొని ఖర్చులు తగ్గించుకోండి. A.S. Rao Water Diviners ✆ 8106103627, 0891-2942568.

BEAUTY & PERSONAL CARE

Sunitha's Aroma therapy Clinics Ladies & Gents with 2500 verities, Narvas, Bones Fitness. Contact: 9618866692.

EDUCATION

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class X (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

COACHING CENTRES

నవోదయ సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ కోచింగ్
ఆగస్ట్ నుండి 4 నెలల కోచింగ్
రూరల్, అర్బన్ మండలాల విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
ఈ సం॥ము ఎన్నికైన 11 సీట్లతో మొత్తం 312 నవోదయ సీట్లు సాధించిన సంస్థ
ప్రతిభ HO: పెందుర్తి BO: గాజువాక విశాఖపట్నం
✆ 9393121315, 9490605610

JOB TRAINING

SAP Data Migration/ Azure Cloud Real Time Training Graduation Career at IT/ Interview Preparation. ✆ 7569675154.

SAP Data Migration Real Time Job Oriented Training, Elg: Any Degree & Career Gap Sal: 30K Above. Ph: 7013538233

Learn & Earn Completed B.Com and Looking for career in Accounting. Send your resume: naresh.vakada@gmail.com Mob: 8143638303.

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్లు వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు వరకు లోన్ సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

Loans: Home Loans, Personal Loans, Business Loans, Doorstep Service, No hidden charges, Only Bank Official Charges. KS Kalyan. Ph: 8143661478.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పర్సనల్ లోన్స్ చేయబడును. సంప్రదించండి: 78912 13456.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

SHARES

షేర్‌మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించేవారు బేసిక్స్, ఫండమెంటల్ & టెక్నికల్ ఎనాలిసిస్ నేర్చుకొని లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్, డైలీ ట్రేడింగ్ ట్రైనింగ్‌కై సంప్ర॥ 9381224061.

FOOD

కళింగ రెస్టారెంట్ వెజ్ మీల్స్ పార్శిల్ రెడీ 9 AM రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్ దగ్గర, విశాఖపట్నం. సంప్రదించండి: 9491698286.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
✆ 84532 89999 / 90527 51666

HEALTH & CARE

మత్తు వ్యసనాలు నిద్రలేమి అతి ఆలోచనలు డిప్రెషన్ SEX కుటుంబ సమస్యలకు పరిష్కారం
MIND POWER
జగదాంబ జం॥ లేపాక్షి పక్కన
888 55555 13

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

INDUSTRY

పరవాడ APIIC లో 1 ఎకరం స్థలంలో 20,000 Sft. షెడ్‌తో అద్దెకి ఇవ్వబడును. గొడౌన్ & ఇండస్ట్రీస్‌కి అనుకూలం. 9848294957, 9581686558.

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పిటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బేబీకేర్, ఫిజియోథెరపి, A/C, Non A/C రూమ్స్, నర్సింహా రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

డాక్టర్స్, నర్సింగ్, ఆయాలు, వార్డ్ బాయ్స్, హెల్పర్స్, కుకింగ్, బేబీ కేర్ ఇంటి వద్దకు సేవకులను పంపించబడును. మనస్విని హోమ్ కేర్, రామాటాకీస్ వెజ్ మార్కెట్. ఫోన్: 8746000633

REAL ESTATE

GENERAL

15 Acre Venture Nr. Bhogapuram NH. with VUDA 200, 300 & 150 Sqyds North East Facing Club House, All Amenities, Pre Launch Offer ✆ 9701467683.

Buy/ Sell, 2& 3 BHK Flats New/ Re-Sale Available in Greater Visakha Limits, Shine Consultant, Vizag. Cont: 7382140023.

MVP/EAST Point 300 sy Sagar Nagar/ Kommadi/ Kapuluppada 300-1000 SY Bhogapuram 15 Acrs ★ ★3 BHK Seaview - 95530 32796.

విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 9848169429, 9989798372.

విశాఖపట్నం ఇండివిడ్యువల్ హౌసెస్, వుడా అప్రూవల్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ షాప్స్, అమ్మాలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా Ph: 6303258833.

TDR
BUYING/SELLING (TDR Specialist)
93939 91299
93910 02982

FLAT FOR SALE

ANANDAPURAM

Luxury Flats for Sale 2BHK at Anandapuram 1100 Sft. North & South Facing Very near to Highway. ✆ 9848798168, 7036775891.

AKKAYYAPALEM

NGGOS Colony 1435, N, Lalitangr 1550, E, Nr. Dalraj 950, N, MVP 2000, E, Setamdara 950, N & 1600 Sft. E/F. ✆ 7674909589, 9618418049.

New 3BHK Flats Ready to move @ Akkayyapalem. 1600 Sq.Ft. N/E Face, Each Flr. 1 Flat, Wood Work, No GST. Ph: 8332825878, 9989024538.

3BHK, 2500 Sft, 1st Floor South Facing, Ready to Occupy, Narasimha Nagar, near Rythu Bazar & NH5, Price 9000/- Sft. Ph: 9885624100, 8333824100.

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ✆ 9866321992

AUTONAGAR

2BHK(1015sft) E/F, 1st Floor+ CarParking (75sft), Spot Registration 23Lakhs, Ready to Occupy. Ph: 7815831483/ 9000946984

ANAKAPALLI

2 BHK 1000 Sft S/F Flat for sale. Opp. FCI Godown at Anakapalli. Cont: 7382689140.

3BHK Deluxe Road Facing Flat with Car Parking, Lift, Generator @ Ring Road. Near Railway Station, Anakapalle. Work in Progress. 9885657999.

1335 Sft. Commercial Space with Car Parking @ Ring Road, Near Railway Station, Anakapalle. 9885657999.

ATCHYUTAPURAM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1065sft and 1150 to 1485 sft
ABHIRAM Iconic Towers, ATCHUTAPURAM
Gated Community
✆ 99597 39663

2 bedroom 1000sft flat for sale at Achutapuram 100mts from Double Road. Price 34 Lac contact: 9333333435 beside petrol bunk

BEACH ROAD

A 5520 sft fully furnished luxurious 4 B/R duplex flat with sea view, 4 & 5 floors, Total A/C (incl. Wash Rooms), Home theater, office, servant room, 3 cars parking at Kirlampudi Layout. Con: 9849688299.

2 Un used Flats for Sale. 3BHK, 2340 Sft. each, on 7th & 8th Floor, direct Seaview & 2 Car parkings @ Mythri Atlantis Apt. behind Grand Bay Hotel, Beach Road. ✆ 8977919923, 8977919920.

***Road Side** Balcony N/F 1750 Sft 9 Years Old flat sale @ Pandurangapuram * 1750 Sft 18years old @ Pedawaltair * 1450 Sft 10 years Old @ Siripuram. HMR Consultancy. ✆ 9948299900.

FLATS FOR SALE
2000 Sft 3 BHK
at BEACH ROAD, Nr. VUDA PARK
Cont: 80081 53335

Kirlampudi Layout, 3 BHK 1420 Sft, 3rd Floor, South Facing, 100 Sft Car Parking, Furnished, 46 Square Yards UDS Share, 15 Years Old. ✆ 7207808080.

3 BHK Commercial Flat @ vijay lab rd, 1500sft 3 yrs old Nr collector office Jn, Genuine Buyers. call: 9492623355

FLAT FOR SALE
In Beach Road "Pragati Sun n Sea"
2 BHK, 1050 Sq.Ft.
East Facing Separate Puja Room, Modular Kitchen, Exhaust Chimney, Full False Ceiling, Car Parking.
✆ 9908833865, 9494183487

DWARAKANAGAR

3 BHK, 1400 Sft, 4 Years Old, West, UDS - 45 Sq.Yds. & Car Park, 1st Floor Madhuranagar, Near Pollock School. Ph: 9652236857, 9030036857.

3BHK 1215 Sft East Facing with Car Parking 80 Sft, Near Sitammapeta Jn., Genuine Buyers. Ph: 8125699066

FLAT FOR SALE
1220 Sq.Ft., 2 BHK, East Facing, 5th Floor Flat at Dharmasadan Apartment, Old Jail Road, Visakhapatnam
✆ 7702089036

GAJUWAKA

Urgent Flat for Sale Gajuwaka under Construction 1400 Sft, 10th Floor. Cost: 65 Lak. ✆ 9000000202.

JAGADAMBA

2BHK Flats for Sale, 830Sft E/F & Lift, 2Wheeler Parking, (2 Flats only) AVN College Road, Vizag. Ph: 6302861736, 7997001188

3 BHK Flat, 1250 Sft, 3rd Floor, Flat No: 6, Sri Lakshmi Residency at Official Colony, Maharanipeta, VSP. Cont: 9866777506.

3 BHK Flat, 1350 Sft, 3rd Flr. with 2 Car Parkings, Flat No: 401, Surya Gandham Apartments at Official Colony, Maharanipeta, VSP. Cont: 9866777506.

FLATS FOR SALE
New 2 BHK N/F, S/F, 870 sft.
100% Vasthu, Car Parking, Lift, 24 hrs. Water, Near ZILLAPARISHAD, Bharati Hospital, Vizag. Contact:
✆ 98494 27319, 98480 27042

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 7893036969

2 BHK East Facing, 3 BHK West Facing Flat at Kommadhi Teachers Layout. ✆ 9866546660, 7985983359.

3 BHK Flat at Housing Board Apartments, Kommadhi Junction. Lift, Car Parking Marble Cupboards. 50 Lacks Only. ✆ 9866883434.

KURMANNAPALEM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1320sft & 1445sft
ABHIRAM TOUCHSTONE TOWERS, KURMANNAPALEM
Gated Community
CONTACT
99597 39663

1208 SFT, 2BHK Flat. East & North face, Group House, Fully furnished Resale @45L. Road no.7, Tirumala nagar, Vadlapudi. ✆ 9283677782

3 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S,W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

Ready to occupy New 3BHK 1450 Sft. N/F Putty & Fall Ceiling done 2nd Floor @ Opp. Radio Stn., Nr. to NH Kurmannapalem. 9848067463.

KAPULUPPADA

Commercial Flat Sale. Boyapalem 2BHK 1035 Sft. N/F 3rd Flr. UDS- 45 Sq.Yds. Present Rent 9,300/- from NRI College. ✆ 8008707374.

MADHURAWADA

Rera approved 2 BHK 1080 Sft South Facing VUDA Flats near P.M. Palem Last Bus Stop. ✆ 9949174550.

2 BHK Flats for Sale @ PM Palem, SBI Colony, 1056 Sft., North Facing, Bank Loan Facility Available. Call: 8688755854.

NEW FLATS FOR SALE
Mithilapuri VUDA Colony ICICI Bank Opp. Road, MADHURAWADA.
2&3 BHK 1100 Sft. to 1515 Sft.
East / North / South Facings.
NO GST. READY TO OCCUPY
✆ 9966045522, 9493838983

FLAT FOR SALE
3BHK 2000 Sft Flats Ready to Occupy, Very Nr. to Highway Road @ MPR Residency, Srivalli Naagar Madhurawada Behind GVMC Zonal Office (Cost 75Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

Flats for sale. Opp. Chandu Central Madhurawada 1140 Sft East Facing + 1065 Sft West Facing. ✆ 9948051578, 9290691231.

Ready to Occupy 2, 3BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem, Nr. 1st Bus Stop. No GST. 8106696666.

2BHK 1530 Sft. South Facing in MVV Highway Homes Madhurawada Vizag. Gym, Pool, Community Hall. Nr. to NH-5. Attractive Price. Great Investment Opportunity. Buyers only. ✆ 9121878999, 9848037435.

Ready to Occupy 3BHK premium flats East & West 1375, 1435 & 1690 Sft One Flat per size available SBI Colony, P.m. palem. Madhurawada. ✆ 9866595659.

2 BHK 1189 Sft 2 Balconies, W/F 3rd Floor 8 Yrs Old, Lift, Car Parking 100% Vasthu, D-Mart Backside Madhurawada, VSP. Ph: 9000260500.

3BHK NF 1800 Sft, each floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 Sqyds. ✆ 7989172885, 9949912525.

3BHK 1200 Sft. E/F F.No.201 Unicode Estates Bakkannapalem. Car Park/ Cupboards, Direct Parties. 7799903233, 9849829259.

65 Laks 1510 Sft East Facing Flat 3rd Flr, 5 Yrs Old, SFC backside walkable to Highway, PM Palem Cricket Stadium Opp. 9059837191.

2 Bhk East Facing Flat For Sale in Madhurawada. 1220 sft with ceiling. Branded Fittings. ✆ 9963339933, 7013359733

FLATS FOR SALE
975 sft -Two bedroom flat - West facing
1300 sft - Three bedroom flat - North facing
Ready to occupy, No GST
Madhuvan Apartments, Bakkanapalem, Madhurawada, Visakhapatnam
Contact : 9493955455

FLATS FOR SALE
Ready to Occupy
3 BHK, 2 BHK East & West Facing Flats at P.M. PALEM. is FOR SALE
✆ 9505079288, 9866247391
VAIBHAV BUILDERS & CONTRACTORS

మధురవాడ 'D' మార్ట్ వెనుక న్యూ 2, 3 BHK ఫ్లాట్స్ - 1080, 1325 Sft. లలో N/S ఫేసింగ్‌లో లిఫ్ట్, కార్ పార్కింగ్, Ist & IInd ఫ్లోర్స్. ✆ 9160425991 - పల్ల V డెవలపర్స్.

MVP COLONY

MVP Sector-2 3BHK N/F Flat & Single Floor Commercial Shop Sale. RTC Complex, Opp. Sangavi Jewellers. ✆ 6281349556, 7659831898.

3 BHK N/F 2000 Sft with Interiors 5th Floor, 1 Year Old, Near Satyasai School, MVP Colony. ✆ 9705623456.

1950sft 3BHK Luxury Flat @Sec-12 MVP Colony N/F 100% Vastu, 1Flat Per Floor, Last Flat Available on 3rd Flr, Under Construction, Spl Offer Free Modular Kitchen Hurry!. Ph: 9440115466

940 Sft. 2BHK, 3 Balconies, E/F, UDS 30 Sq.yds, Lift, 24 Hrs Water, CCTV, Nr. Ushodaya Jn., Sector-11, MVP. Ph: 9618675726.

3 BHK 1480 Sft. & 3 BHK 1295 Sft Flat for sale MVP Colony, Sector-1. Ready to occupy. Contact: 9888859333.

Visalakshinagar, 1220 Sft, 3BHK Flat for sale. 2nd Floor, N/F, with wide paking. 11 years old, price 6,500 per Sft. negotiable. Ph: 9703177119.

FLATS FOR SALE
1950 Sft 3 BHK East facing ready for occupy Sector-12, Near Ushodaya Jn., MVP Colony
PH : 77992 45679

3 BHK FEW FLATS FOR SALE
1800 Sq.Ft/ 1815 Sq.Ft
N/F & S/F at LAWSONS BAY COLONY
Opp. Kamat, Vizag.
✆ 95050 54890

FLAT FOR SALE
3 BHK FLAT, Area- 2000 sft.
@ 6500 per Sft, 3rd Floor
Const. Year-2011, MVP Colony, Sector-10, Visakhapatnam
✆ 98481 40729

New 3 BHK Premium Flats for sale 1750 Sft. East Facing Ready to occupy. Lawsonsbay Colony. Ph: 9848119567, 9037899999.

For Sale North Facing 1150 Sft. Second Floor Double Bed Room Car Parking, MVP Colony. Contact: 9885511469, 8790770081.

2BHK Flat Sale, 1020 SFt, 50 UDS, Car Parking, MVP Sec-1, Sita Mansion Apartment. ✆ 8919783928, 9441751044 (No Brokers).

2BHK East Facing 1000 Sft. Fully Furnished 3 Years Old. 60 Feet Road Sector-5, MVP. Cost 86 Lakhs. Ph.: 7036209907.

850sft, East, West Face Nr. Krishna Temple Sivajipalem 1100sft, South, North Face, Indiranagar, Old Dairy Farm. Ph: 7075570888, 9848556264

MADDILAPALEM

FLATS FOR SALE
3BHK 2100 Sft East facing Luxury Flats, UDS 60 Sq.yds at SIVAJIPALEM Near HIGH WAY
FEW FLATS LEFT HURRY UP !!
✆ 9363337777, 9966228087

New 3BHK Luxury Living 1300 sft South Facing Flats @ Sft 6800/- for Sale Nr. Krishna College, Maddilapalem. ✆ 7702892529.

Maddilapalem, 70Sq,. Yds New Individual 4 Floors Building. N/F 1.2 Cr. Negotiable. Each floor Single Flat. Flat Wise 32 Lakhs. 2 Wheeler parking. ✆ 8374672789, 7386022917.

1 BHK, వెస్ట్ ఫేసింగ్, 2nd ఫ్లోర్, 6 కొలయిల జంక్షన్, శివాజీపాలెం, 7 yrs ఓల్డ్, @ 16 లక్షలు Ph : 8328305699.

MURALINAGAR

2BHK 975 Sft. for Sale. S/F Car Parking. Sri Varalakshmi Enclave-1, Madhavadhara, Opp. New Ram Sai Hotel. ✆ 6304798296.

2BHK, 975 SFt. Flat Sale, S/F, Fully Furnished, Lansum Green Appt. Road, Prasanti Towers, Madhavadara. 41 Lacs. ✆ 7842613317.

1601 Sft 3 BHK Flat at P.R. Gardens NGGOS Colony Ready to Occupy with Lift Car Parking Generator Fully furnished ✆ 9492708989.

MARRIPALEM

2 BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community). Ph: 9177787779, 7995530458

3BHK ఫ్లాట్ 1700 sft, E/F 2nd floor గ్రూపు హౌస్, పూర్తిగా ఫర్నీచర్‌తో ఉన్న లిఫ్ట్, కార్ పార్క్ సౌకర్యం గలది 80 లక్షలు, పంజాబ్ హోటల్... మర్రిపాలెం దగ్గర అమ్మకమునకు కలదు. Cont: 9440714182.

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

NE Facing 3 BHK, 1375 Sft UDS: 68.75 Yds Renovated 10 Y. Furnished Flt.- 115, Vasavi Paradise, NAD Jn. Cont: 9848196251, 9032361435.

2 BHK Furnished Flat 1030 Sft. (U/D 57 Sq.yds) N/F, Lift, Car Parking, @ NAD Busstop for sale , Contact : 9966588307, 9492343124.

New 2BHK flat, East facing, 950sft, car parking, Near Bhagatsing nagar, kothapalem, Goplapatnam. At reasonable price. Ph: 9396292426

FLAT FOR SALE
3 BHK, 2000 sft, N/F, spacious luxury flat with Pooja, Store rooms & 2 Car parks in 3rd floor, VIMAN NAGAR, Near VIZAG AIRPORT
South and west is open area for huge ventilation all sides
✆ 9866143485

PENDURTHI

FLAT FOR SALE
2 BHK 1250 Sft, N/F, Car & Bike Parking, 3 Floors Each Floor 1 Flat
Pulaganipalem, Pendurty
UDS 48 Sq. Yds.
✆ 6281684439

చిన్నముషిడివాడ శారదాపీఠం దగ్గరలో, BRTS రోడ్డుకి 1 Km న్యూ గ్రూప్‌హౌస్ నందు N/F 2 BHK (900+80), కార్ పార్కింగ్‌తో ఈచ్ ఫ్లాట్ 32 లక్షలకు 2 ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 70755 53377.

RLY. NEW COLONY

980 Sft. West Facing 2BHK Lift, Carparking, Kailasapuram 560 Sft. East Facing, Allipuram 1BHK East Facing Thatichetlapalem ✆ 9121538353.

1430 Sft 3 BHK East Facing Flats for Sale at TSN Colony Near Srikanya Theatre Visakhapatnam Cont : 9100758261.

SIRIPURAM

2 BHK, 870 Sft, UD - 35 Sq.Yds, 2nd Floor, 20 Years Old, Strong Built, More Spacious, No Lift, Car Park, CBI Down Chinawaltair. 9652236857, 9030036857.

SEETHAMMADHARA

2200 Sft 3 BHK Old Flat for Sale in Good Condition at Posh Locality Only Buyers Contact : 9347997276.

FLATS FOR SALE
3 BHK Flats, 2720 & 2790 sft
ABHIRAM ANAND SEETHAMADHARA VISAKHAPATNAM
CONTACT
99597 39663

FLATS FOR SALE
1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 70930 52225

FLATS FOR SALE
1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 91007 58261

B.S. Layout, @39 Lakhs1BHK 600 sft, W/F 4th (top floor) Lift Car Parking 30 yrs old, with cupboards, UDS 39 syd's sale. ✆ 9866615404.

2BHK Old Flat for sale at Seethammadhara Vizag, North Facing, 3rd Floor, 49 Sqyds U.D.S. Cont: 8019066116, 9849766116.

FLAT FOR SALE
Well maintained Spacious 2BHK 1300 Sft, 3rd floor, Close to Kshatriya Kalyana Mandapam, SEETHAMMADHARA
✆ 9866222252, 9901082252

SUJATHANAGAR

2 BHK Dream Home Sapthagiri Nagar, Chinamushidiwada (Beside Maseed) East Facing 1090 Sq. Ft. Spacious, well-lit, and perfect for families ✆ Call now: 8886702221.

FLATS FOR SALE
2 BHK & 3 BHK
975 Sft & 1450 Sft
W / N Facing
@ Sujatha Nagar 80 Feet Road
Cash on: 35/ 40 Lakhs
on Loan: 40 / 45 Lakhs
Brick work completed
✆ 6281684439

3 BHK 1500 Sft + 80 Sft Car Parking, E/W/F Flats VUDA Approved RERA Registered. LIC Colony, Sujathanagar. ✆ 9989077663, 9441935055.

2BHK, 3BHK Flats for Sale with Car Parking Nr. Mahathi School Jn., Purushothapuram. Work in Progress with Bank Loan Avail. ✆ 9052222246.

2BHK 1000 Sft. E/F, W/F, N/E/F 6 Flats in Sri Vishnu & Kamadenu Apartments, Nr. Jogulamba Bus Stop at Prasanthinagar. 9000200008.

New 2BHK Luxury Living 1100 sft West & East Facing Flats @ sft 3,000/- for sale Chinamushidiwada Nr. Jogulamba Bus Stop. ✆ 7702892529.

SIMHACHALAM

గోశాల పద్మావతినగర్ పార్క్ ప్రక్కన 3BHK 1800 Sft. కామన్‌తో E/F లగ్జరీ ఫ్లాట్స్ కలవు. రేటు 85L. రెడీ టు ఆక్యుపే. ✆ 8331925515.

SHEELANAGAR

Sheelanagar, Pawan Residency B-block 4F, East face, 2Bed, 2Bath, 980sft Next to Kim's icon hospital. Vizag. ✆ 9971845081

TAGARAPUVALASA

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

Continued on Page No's 16 & 17

FLATS FOR SALE
READY TO MOVE NO GST
DELUXE 2 BHK 1125 SFT., 3 BHK 1500 & 1750 SFT.
Nr. EDUCATIONAL INSTITUTES & IT HUB | with QUALITY CONSTRUCTIONS
GYM, WALKING TRACK, SWIMMING POOL, GUEST ROOMS & FUNCTION HALLS
NEAR KOMMADI JN., HIGHWAY FACING, PARADESIPALEM, OPP. AUDI CAR SERVICE CENTRE
FEW FLATS AVAILABLE
SRI VARAAHA BUILDERS
✆ 76590 17599, 98489 48292



EENADU Classifieds

FLAT FOR SALE

YENDADA

Commercial Spaces and Residential Flats Pre Launch Units available at Yendada and PM Palem. Ph : 9391742173

2BHK South East Facing 1075 Sft Flat No.402 Is For Sale At Mayfair Apartment Yendada @ ₹5,000 Per Sft. Ph: 8008552255

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS
APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

FLATS FOR SALE

1750 Sft.
New 3 BHK
North Facing
Flats For Sale
Near Soma
Restaurant
Behind
Petrol Bunk,
Yendada,Visakhapatnam
Contact: 70930 52225

2/3BHK E, Visalaxingr, 2/3BHK E,N,S, Yendada, MVP 2000 E, Akkaypalem 1500 E, Setamdara 2/3 BHK E/N. ✆ 8125469243/ 8688926789.

2BHK Flat, 1050 Sft, Flat No: 303, Ome Vigneswara Apartment, W/F @65 Lac. Fully furnished, Car Parking. Yendada Double Road. No Mediaters ✆9177351361, 8374015546.

3 BHK Flat for Sale in Group House (961 Sft.) LIG (C) Sagarnagar 2nd Floor, No Car Parking 50 Ft. Road Bore & M.Water. ✆ 7989678884.

Yendada 3 BHK, 3rd floor, 1535 sft South Facing Flat for sale, 80 Sft, Carparking Vivekananda Nagar, Fully Furnished, 52.89 Sq. yrds UDS, 5 years Old. ✆7207808080.

3 BHK 1650 Sft 3 Bath Rooms in Sriram Apts Visalakshinagar, Very Near to NH-16, 24 Hrs Water, Generator, Car Parking. No Brokers. 9441075304.

1600 Sft. 9 Yrs. Old 5th Flr. N/F. Fully Furnished UDS 59 Sq.Yds. (Bank Employees Community) 3BHK Flat at Yendada @ 85 Lakhs. 9246643439.

2BHK 1060 Sft. East Facing Flat for Sale. Ready to occupy at Yendada. (Near State Bank of India) Cont.: ✆ 8179256722.

Flat for Sale 1387 sft, 3BHK, East Facing, GF-2, With All Amenities, Carparking, @ Yendada.Ph: 9246646679, 9491626062

2 BHK Flat For Sale - Yendada Vizag 1010 Sq.Ft. & Car Parking 9 Years old MVV Builders - Gitam College Road. ✆ 98662 43026.

GENERAL

New Flats for Sale: Seetampeta Rajendranagar 1000 SFT. & Madhurawada- 1400 SFt. with all amenities. ✆ 9462555999/ 9246618966.

***Daspalla Hills** 1395 Sft, E/F, 12 Yr. @ 99L. * Rly New Colony 1150 Sft, 12yr. @ 78L. * Facor Layout 1590 Sft, E/F @ 1.2 Cr, Sale. ✆ 7075454890.

70 Lakhs 3 BHK Flat 1325 Sft, 5th Floor, West Facing, Car Parking, Lift, Pedda Waltair. Ph: 9849289146.

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

3BHK 1650 Sft, Sea view Flat No 504, MVV Esteem Fully Furnished Car Parking, Generator, Lift, 5th Flr Nr. Kotak School, Chinnawaltair. ✆ 9949645786.

Flats for sale/ Purchase Looking to Buy or Sell a Flat? We connect help you in Visakhapatnam & city with Verified Properties. Residential & Commercial Flats for more details call /WhatsApp: [9299909999]

FLATS FOR SALE
2 BHK DELUX FLATS FOR SALE
Fully Furnished,
@ 69,76,89 Lakhs
Including GST, TDS and Registration at South Jail Road, Dabagardens, Vizag.
✆9885026216
9951545625

ఉడా కాలనీ, పెదగంట్యాడ, వినాయకనగర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ ఫ్లాట్ (GF-103), 2 BHK అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 87903 11770.

సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్ E/F 23వ ఫ్లోర్ 2480 Sft, అక్కయ్యపాలెం E/F 1270 Sft & మధురానగర్ W/F 1550 Sft ఫ్లాట్స్ అమ్మకం. Ct: 9603608999.

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft లు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీ టు ఆక్యుపై. Con : 7032505552.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

GAJUWAKA

HOUSE FOR SALE @ GAJUWAKA
Two stored (G: 30 yrs Old & FF: 15 yrs Old) 2 BHK North Face, residential building - 30 Ft. Road on Front and 12 Ft. Road on side, Build in 390 Sq.Yds (E: 84 Ft., S: 43 Ft., W: 75 Ft. & N: 47 Ft.) Near Sri Raghavendra School, Prime Location of Srinagar, Gajuwaka.
9348352555, 7659036336

315 చ॥గ॥ 4 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. E/W రోడ్డు, నెలకు అద్దె 50,000/- వస్తుంది. కన్యశ్రీకన్య థియేటర్ లైన్‌లో మలబార్ జ్యూయలర్ షాపు రోడ్, గాజువాక మెయిన్ రోడ్‌కి కుడివైపున 10 వ బిల్డింగ్, గాంధీనగర్. Cont.: 9704012866, 7760232232.

KURMANNAPALEM

Vuda Plot 267 Sqyd S/F 40 ft rd 3 store building (cellar+G+2) Each 2200 sft with common area rental income: 40k Neg. No Mediators. ✆ 9030173369.

Rajivnagar 96 Sq.Yds. MIG VUDA Site 58 Lakhs. Kurmannapalem & VUDA House for Sale. 200 Sq.Yd. 1.50 Cr. ✆ 9848496317, 7801056074.

444 Sq.Yds.
PLOT CUM DUPLEX HOUSE FOR SALE
KURMANNAPALEM
VUDA PH-2, HIG-24
Owner seeks offer from interested parties. 1700 Sq.ft. Fruit Garden, Semi Furnished.
OFFER LESS THAN Rs. 65,000/- PER SQ.YD.
Plus Negotiated value of construction (Less Depreciation) need not contact.
✆ 9949473560

MADHURAWADA

200 Sqyd New House for Sale at Revenue Layout Madhurawada G/F 1 BHK & Car Park 1st & 2nd Floor Duplex with 4 BHK Trrace with Home Theatre or Bar Perfect for Large Families Investors, Seeking a Luxurious Life style. @ 3.45 Crs. 9014673789.

148 Sq.Yards Commercial Building, with 20k rent, Opp to Durga Theatre, on NH. PM Palem, Visakhapatnam. Call: 9246308601, 9971113267

Houses Sale in 78 Sq. Yards, 110 Sq. Yards, 233 Sq. Yards & Plot Sale 267 Sq. Yards PM Palem, Vizag ✆ 80740 05775.

PENDURTHI

Pendurthi 2BHK Individual House for Sale in 150 Square Yards West Facing. Contact: 8555014293, 8179422353.

Sale of proposed individual 3 BHK House in 167 Sq.Yds. Near Jogulamba Bus Stand. Chinamushidiwada & 2 BHK Flats sale. ✆ 9246671972.

చినముషిడివాడ శారదాపీఠం దగ్గర 60 అడుగుల రోడ్డు, 40 అడుగుల రోడ్డు చేర్చి 120 గజాలు డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. సౌత్‌ఈస్ట్ కార్నర్ కమర్షియల్‌గా ఉపయోగపడును. Ph: 7799093030.

పెందుర్తి దగ్గరలో మెయిన్ రోడ్‌కి 500 Mts. దూరంలో 150 చ॥గ॥లలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో సెల్లార్ + బిల్డింగ్ (డీలక్స్) అమ్మబడును. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి- పోలీస్‌స్టేషన్ డౌన్ E/F 133 చ॥గ॥ క్రొత్త ఇల్లులు సెల్లార్+ 2BHK & సాయిపురం (JCH) లేఅవుట్‌లో E/F 200, N/F 150 గ॥ స్థలంలు అమ్మకం. 9885357879, 9985449346.

Pendurthi జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ House) N/F, 140 Sq.Yds + 60 Sq.Yds Garden, కార్ పార్కింగ్, 30 Ft CC రోడ్, NH-16 Road దగ్గరలో. Ph : 9949347651, 8096589747.

RAMATALKIES

200 Syd's House @ New Resapuvanipalem # 9-13-96, Opp. Swaranabarti Indor Stdium. C.C. Rd, 2nd Flr Building. ✆ 8121271313, 9491348575.

SEETHAMMADHARA

SEETHAMMADHARA OLD HOUSE FOR SALE IN PRIME AREAS
- 300 sq. Yds N/F
- 300 sq. Yds E/F
- 300 sq. Yds N/W
- 267 sq. Yds W/F
- 340 sq.Yds S/w

Contact Genuine buyers only
✆8309950167

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

Papayyarajupalem Opp. Sujathanagar LIC Colony Indvl Dlx House (Vuda) 2BHK, 170 Sq.yd W/F Putty, Full Furnished. ✆ 9177743699, 8985650140.

SIMHACHALAM

New 3BHK Duplex House W/F. Ready to Occupy Rate @ 98,50,000/- at 1KM from Simhachalam towards Koneru. 9550234666; 8019141014.

సింహాచలం శ్రీనివాసనగర్ బంగారు తల్లి వృద్ధాశ్రమం OPP గణేష్ కోలనీ రోడ్డుకి Second Line లెఫ్ట్‌లో W/F 200 గజాలు (33x55) 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. Ph: 8464070403.

SHEELANAGAR

90 Sq.Yards Independent House Ready to occupy. Cellar Parking and 2BHK at Dockyard Colony, Nr. Sheelanagar. ✆ 9515972527.

GENERAL

Beautiful Duplex Villa at Pedawaltair near Visakha Eye Hospital Vizag. Constructed in 197 Sqyds 3000 Square feet North Facing to park. Ph: 8341401049.

COMMERCIAL PROPERTY FOR SALE IN PRIME LOCATION, VISAKHAPATNAM CITY
Site Extent of 893.1/3 Sq. Yds with Commercial Building having G+3 Floors Total 24,000 Sft. at Dwarakanagar, Near RTC Complex, Visakhapatnam
Contact: RATNAM PROPERTIES MANAGEMENT
✆ 77807 37339

Sale of Bldg. area of 3075 Sft. on Plot 438.00 Sq.Yds. near Saraswati Theatre, Srikakulam. Mobile: 9908418262, 9703844905, 9701890866.

267 Sq.Yrds + 2 Storied old house, perfect for a new construction/venture. ✆ 8548923958

69 లక్షలకే
100చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్
2B/R గ్రౌండ్ ఫ్లోర్ 1B/R ఫస్ట్ ఫ్లోర్
VEPAGUNTA
BRTS కి 400 MTRS
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
7995145324
9348738659

ఆరిలోవ 76 గ॥ 2 ఫ్లోర్స్ N/E కార్నర్ బిల్డింగ్ 19000/- అద్దెతో & పెందుర్తి SR పురంలో 4 సెంట్లు అమ్మకమునకు కలవు. ✆ 9959219292.

కేవలం 55 లక్షలకే 2BHK, G+1 ఇండివిడ్యువల్ ఇల్లు రెడీ టు ఆక్యుపై 60ft రోడ్డు 80% బ్యాంకులోను N/F పెందుర్తి దరి, పులగానిపాలెంలో అమ్మకం ✆ 6303964379.

LAND FOR SALE

ATCHYUTAPURAM

అచ్యుతాపురం దగ్గర యర్రవరంలో 3 ఎకరాలు రోడ్డు సౌకర్యం గల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 9849700523, 8500115858.

BHOGAPURAM

Land for Sale: 1.5 Acres (NH-16) Highway Adjacent along Vizag- Srikakulam Rd. @ Nathavalasa Jn., Nr. Bhogapuram. Ph: 9959964304.

3800 Sqyds @ Annavaram @ Bheemili DTCP Approved, 17 Plots 500 mts to Beach Corridor 3km to Airport, 0.5km to Proposed Star Hotels & Resorts - Taj, Oberoi & GMR per sqyd. 12500/- ✆ 9440189147

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, గంట్యం విలేజ్ ఆనుకొని 40/20సెంట్లు భూమి అమ్మకానికి కలదు. 1.9 Lakh సెంటు. ✆ 8790012309, 9908664019

KOMMADI

2100 sq.y, two roads corner site for sale at Kommadi, opposite Chaitanya engg college main gate. contact: 9246991686 , 7093703844 agents excuse.

MVP COLONY

283 Sqyd. Vacant Land VUDA/ GVMC Apprd. Nr. Ramrajpark, Pedawaltair for Outright Sale. Genuine Parties, No Brokers. ✆ 9490090123.

GENERAL

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

Approx 1. Acre Land for Development/Sale at Yellapuvanipalem. 1KM From N.A.D. (Vizag) Airport. Cont: 9390943883.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

విజయనగరం జిల్లాలో 2 ఎకరాలు 80 లక్షలు మాత్రమే గుర్ల మండలంలో మామిడి తోట టేకు చెట్లతో ఉన్న E/F మెట్ట భూమి అమ్మకం. ✆ 9949461598

అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, గొల్లలపాలెం గ్రామం పరిధిలో, సబ్బవరం నుండి దువ్వాడ పోవు రోడ్డును ఆనుకొని ఎస్ నెంబర్ 91లో 40 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ఫోన్ నెంబరు
✆ 70758 21180
83741 62040

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

నూజివీడు బస్టాండ్ రోడ్‌లో పాత అప్సర థియేటర్ 4000 చ॥గ॥ స్థలం క్లియర్ టైటిల్‌తో ఏకమొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. మరియు నూజివీడు నుండి 12 కి.మీ. దూరంలో NTR జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామం వద్ద 49 ఎకరాల మామిడితోట అమ్మబడును. ✆ 90002 65599, 98480 12081.

వాకపల్లి, దేవరాపల్లి దరి తారు రోడ్డును ఆనుకొని 4 ఎ॥ వ్యవసాయ భూమి మరియు 1.56 హెక్టార్లు క్వారీ అన్ని అనుమతులతో పరిసర ప్రాంతాల వారితో ఎటువంటి ఇబ్బందులు లేని క్వారీ అమ్మబడును. ✆ 9703596669.

మధురవాడ స్టేడియం ఎదురుగా 400 చ॥గ॥ల భూమి మరియు పూసపాటిరేగ NH:16కి ఆనుకొని 30 ఎకరాల కొబ్బరి తోట అమ్మకంనకు కలదు. Cont : 9985843846.

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

అమ్మకానికి 2 ఎకరములు ఇళ్ల స్థలం, మామిడి తోటతో విజయ నగరం (D), కొత్తవలస (M) కు 5 కి.మీ. అప్పన పాలెం (V), 500 Mtrs NH - 516Bలో ఉన్నది. Cont: 89856 52909, 98497 09017.

VZM టౌన్ చెల్లూరు వద్ద 200 Ft న్యూ బైపాస్ రోడ్డుకు 300 mt. దూరంలో 3 ఎకరాల మామిడి తోట లే-అవుట్ అభివృద్ధికి అద్భుతమైన అవకాశం. Cont : 7799551096.

33.50 ఎకరములు పామ్‌ల్యాండ్ @ హైదరాబాద్-విజయవాడ హైవే, చిట్యాల టౌన్‌కు 2km, ZP రోడ్డుకు ఆనుకొని శ్రీగంధం, మామిడి, జామా, సీతాఫలం & కొబ్బరి & ఫెన్సింగ్. ✆ 9666888540

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

167 Sq.Yds VUDA approved Plot North Facing 3 KM from Anandapuram jn.6 lines Highway. Best price. ✆ 9989152123, 9866381767.

VMRDA Plots @ R. Tallavalasa Anandapuram and Tagarapuvalasa Highway Facing Bhogapuram Plots with Bank Loan. 9494794937.

Anandapuram, Register office back side: 417 Sq. Yards (Size 50x85) VUDA Approved Plot for Sale. Just 900 Meters from High-way. ✆ 89858 88658.

ఆనందపురం గొట్టిపల్లిలో స్వాతి ప్రమోటర్స్ వారి లక్ష్మీ క్షీరజ టౌన్‌షిప్‌లో 200 చ.గ. E/F, ప్లాటు No.54/A అమ్మకానికి కలదు. ఫోన్: 9182754451

సింహాచలం & మధురవాడకి దగ్గరలో రోడ్డు కనెక్టివిటీ, బ్యూటిఫుల్ ఏరియా దబ్బంద VUDA ఫ్లాట్స్ 130 నుంచి 1000 గజాల వరకు రీజనబుల్ ప్రైస్‌లో ప్లాట్స్ కలవు. ✆ 7013672307.

AUTONAGAR

733 Sq.Yds. (15Mx40M) Industrial Site for Sale in APIIC- IALA (Autonagar), Gajuwaka. Contact: 9348661899.

ANAKAPALLI

Buy 200 Sq.Yards Plot and get 2BHK House Free at Anakapalli, Kasimkota. VMRDA & RERA NH Facing. Ph.: 9381023201.

BHEEMILI

Excellent VUDA Approved 334 Sqyds N/F Ready to Construct Plot Near Bank Colony Bheemili is for Sale Contact : 9949566909.

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

డైరెక్ట్ ఓనర్, 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ ప్లాట్ నెం. 11. ఖాళీస్థలం అమ్మకం ASR వుడా లేఅవుట్, భీమిలి దగ్గర రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

భీమిలి బీచ్‌రోడ్డు INS కళింగ వద్ద సాగరిక లేఅవుట్‌లో 288 గ॥ N/F సవరవిల్లి హైవే వద్ద 50 సెంట్లు / 45 సెంట్లు / 1 ఎకరం అమ్మకంనకు కలవు. ✆ 8688380054.

BHOGAPURAM

VMRDA Plots at Bhogapuram - 500 Mtrs. to Highway - Ready to Construct, with all amenities are for Sale. Ph: 9394143777.

Plots Near Bhogapuram Airport N/E Facing Plots 226 Sq.Yrds. adjacent to 60 Ft. Highway approach Road. Offer Price on Spot Bookings @ 11,999/- Per Sq.Yd. ✆ 9848117979.

Commercial akkivaram jn. 100ft. NH-16. 390 Sq.yd. Surya Layout @ 20k & Savaravilli NH-16 CMR Gold Field Beside VUDA S/W 240 Sq.yds @ 15k. ✆ 8919219619, 8688062174.

Excellent ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ 15 లక్షలకే భోగాపురం జం॥ నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డుని ఆనుకొని ఇంటిస్థలం సొంతం చేసుకోండి. లోన్ సదుపాయం కలదు. ✆ 9866339227.

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో నేషనల్ హైవేకు ఆనుకొని 1 ఎకరం 20 సెంట్లు హైవే ఫేసింగ్‌తో ఉన్న స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph.: 9440255187, 9121454874.

Rs.14999/- per Sq.Yard భోగాపురం హైవే ఫేసింగ్ లేఔట్‌లో 202 చ॥గ॥ అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్, నో బ్రోకర్స్. ఫోన్: 9603434344

వైజాగ్ శ్రీకాకుళం హైవే దగ్గర్లో 200 ఎకరాల VMRDA టౌన్‌షిప్‌లో ఎంట్రన్స్ ప్లాట్స్ 311 + 311 = 622 చ॥గ॥ (హీరో శ్రీకాంత్ గారి ప్లాట్స్) గ॥ 9000/-లకే బ్యాంక్ లోన్ సౌకర్యం, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 95021 91141.

GAJUWAKA

100 Sq.Yds, North Facing plot. 52000 per sq.yard. Negotiable. Pavanputra nagar, Sriharipuram. Contact: 9283677782.

వైజాగ్- గాజువాక స్టీల్ ప్లాంట్ రోడ్, బాబా గుడి ఎదురు రోడ్, K.L. రావునగర్, ఉడా లేఅవుట్ (ప్లాట్ నెం. 54) 284 గ॥ (64x40) లు స్థలం అమ్మకము. ✆ 94401 81999, 94943 41255.

గాజువాక అగనంపూడినందు పెట్రోల్‌బంకు వెనకాల ఉన్న 1354 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9848104628, 9951362878.

గాజువాక పెదగంట్యాడ దగ్గర విల్లాలకు, అపార్ట్‌మెంట్‌లకు ఉపయోగపడే ఇళ్ళ స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 9848197197, 9948897197

KOTHAVALASA

Kothavalasa to VZM Road Highway Facing 222 Sq.Yards W/F VUDA Plot Fully Developed. Per Sq.Yard 18,000/- ✆ 8019506485/ 9848704272.

Kothavalasa Gtd. Community 70 Acres VMRDA Plots & Villas. Swimming Pool, Club House 60 & 40 Ft. Rds. Per Sq.Yd. 6800/- 75% Bank Loan. 8499911449.

Vuda approved Plot for urgent sale 167 Sq.Yards, Near to Gold star Jn. In NSR Amravati Phase -II. Contact: 9032318197.

119 చ॥గ॥లు కేవలం 5 లు॥ మాత్రమే. కొత్తవలస- L.కోట, తలారి వద్ద & 167 చ॥గ॥ 15 లు॥ కొత్తవలస-సంతపేట వద్ద రెండు లేఅవుట్లు స్పాట్ & తక్కువ EMI ద్వారా సం॥ 7075582555.

కొత్తవలస 155 గజాలు VMRDA అప్రూవ్, కార్నర్ బిట్టు 35x40, E/F, Rs.15K, Near 516B హైవే & సబ్బవరం- రాయిపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే. ✆ 9398879250.

KURMANNAPALEM

Plot for Sale 300 Sq.Yards LRS Bit North Facing, Krishnanagar Road No 2 Kurmannapalem. 9290691231, 9948051578.

275 Sq.yd. N/E Corner Bit 30 Ft. Roads behind Cygnet Ramachandra, Kurmannapalem & 200 Sqy. E/F @ Dakamarri, Opp. Raghu Clg. ✆ 9676105783.

520 Sq.Yds Sanivada Aganampudi N/F 30 Ft. Road, E/W 55 Yds, N/S 85 Yds Power Connection, No Brokers. Ph: 9985752110.

కూర్మన్నపాలెం ఉడా కాలనీలో 292 s/fతో కలదు. గ్రూప్ హౌస్‌కి బాగుంటుంది. Spot రిజిస్ట్రేషన్ వారికి తగ్గించి ఇవ్వబడును. ✆ 8977282848, 9848496317.

దువ్వాడ రైల్వేస్టేషన్‌కు 1KM మంగళపాలెం శ్రీవాసవినగర్ లేఅవుట్‌లో 300 గ॥లు N/F 300 గ॥లు S/F 30 Ft. రోడ్స్ అమ్మకంనకు కలవు. 8985436818.

KAPULUPPADA

1452 Sq Yds 80 feet road compound wall with shed site for sale. Nr. upcoming Cognizant Technology Software company at Kapuluppada ✆ 9959705699, 9666929203.

Kapuluppada Nr. 6 Lines Beach Close to IT SEZ 700, 1100 Sq.Yds., S.Yd. Rs. 15K. Nidigattu Harbour City Layout, Beside 500 & 534 S.Yds., S.Yd. Rs. 14K. ✆ 8822909999.

231 Sq.Yds south Facing Corner Plot for sale at Kapuluppada Vuda Layout. @ ₹25,000 Per Sq.Yard. Ph: 8008552255

Kapuluppada site for sale East facing 245 sy in Vuda layout with Vuda sale clearance 8008229977/9000328999.

Kapuluppada VUDA Layout Plots 167, 267, 375, 600, 1700 Sqyds for sale. ✆ 9966311167.

Plot for Sale VUDA bit East facing 267 Sq.Yds NH5 ki 200 meters boyapalem Junction opp Pydha College. ✆ 8790151919.

LANKELAPALEM

194 Sq.yds East Facing in RK Sivani Nagar -II Lankalapalem @ 9000/- per Sq.yard Contact : 9849893297.

MADHURAWADA

VUDA Approved North Facing 267 Sqyds at Madhurawada, Ayodynagar. ✆ 9985003759, 7989123906.

Vuda Plot (Purchased in open Auction) 574 Sq.yards at Ozone Layout, Madhurawada is for Sale. NRI Preferable ✆ 7799692016.

167 Sqyd Prime Location A/U Teachers Layout Kommadi. 400 Sqyd N/E Corner Plot Gayatri Layout Ozone Valley. ✆ 9849575015.

800 Sq N/F VUDA RTC Colony Main Road 267 Sq S/F 233 Sq. W/F Hiway Facing Commercial Opp : Vizag Convention : Ph: 9014858245.

267 Syd's North Facing VUDA Approved Plot @ Boyapalem. 233 Syds House in P.M. Palem & 300 Syds Nr. By. Stadium for sale. ✆ 9985227459.

Plot for sale: 267 yds plot, 85 yds House in PM Palem, 111 yds House in Vuda Colony. Ph: 7799556337

167 sq yard, North, VUDA plot, near PM palem SBI bank, urgent sale. Rs.65000/-sqyrd , owner ph: 9347493409.

55000/- per Sq.Yd. 366 Sq.Yds E/S Corner VUDA Plot for sale in Lakeview Layout, Midhilapuri Colony. Cont: 9059837191.

Maduravada, Near MK Iconic, 200 Sq. Yards (Size: 30x60) VUDA Commercial Plot sale. 100% Clear Title. ✆ 89858 88658.

మధురవాడ ఉజ్వల హాస్పిటల్ నుండి 1 KM రేవళ్లపాలెంలోగల పంచాయతీ లేఅవుట్‌లో 20 Ft. రోడ్, ఈస్ట్ ఫేసింగ్‌లో 317 గజాలు ఇంటి స్థలం అమ్మకం. 9000668952, 8247319017.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

MURALINAGAR

267 Sq. Yards 60x40 West Facing Muralinagar, Near Ramalayam. Very Near to 48A Bus Route. Direct Parties only. Cont.: 8978814362.

N A D

New 2 BHK 1080 Sft E/W Facing Classic Meedows (Stilt+G+4) Flats all amenities, Darnagar, Kothapalem, Gopalapatnam. ✆ 9848194252.

PENDURTHI

పెందుర్తి ఆదిత్యనగర్‌లో 388 చ॥గ॥ ఉడా అప్రూవ్డ్ స్థలము VUDA App అమ్మకంనకు సంప్రదించండి: 9652936908.

వైజాగ్- పెందుర్తి జం॥కి 2 KM, అక్కిరెడ్డిపాలెం జం॥లో GPR లే అవుట్, వుడా LP బిట్, N/F, 33 Ft రోడ్, 30x50, 167 చ॥గ॥ స్థలం, గ॥ 18,500/- అమ్మకం. నో మీడియేటర్స్. ✆ 8074870322.

Site for sale. పెందుర్తి దరి దేశపాత్రునిపాలెం సాయి భారతి - 200 (E/F) VUDA, 2 BHK (N/F) మధురవాడ (Furnished) 8555881570, 9912102520.

జనచైతన్య పినగాడి ఫేజ్ - 8 లే-అవుట్‌లో (220గ॥ + 220గ॥) మొ॥ 440 గ॥ నార్త్ 100 రోడ్ & రాంపురం ఫేజ్ - 4 లే- అవుట్‌లో 200 గ॥ (ఈస్ట్ ఫేసింగ్) అమ్మబడును. ✆ 9154799799.

RUSHIKONDA

SITE FOR SALE
Rushikonda Tarakarama VUDA (VMRDA) Layout, Opposite ADITYA Apartments. 167 Sq. Yds. West Facing Plot in futuristic Township for Sale.
✆95057 18598

SABBAVARAM

38 సెంట్ల భూమి, సైటుకు ఇరువైపుల రోడ్డు, కమర్షియల్ బిట్, పేపర్ ఫ్యాక్టరీ ఎదురుగా ఎల్లుపి గ్రామము, సబ్బవరం మండలం, వైజాగ్. Cont: 81424 60777, 79899 79643

SEETHAMMADHARA

SEETHAMMADHARA
552 Sq.Yards, E/F, 40 Feet Road site for Sale. Near BALAYYASASTRY LAYOUT Main Road. Contact Only Buyers
✆9347997276

SUJATHANAGAR

200 Sq.Yards East Facing VUDA Approved Plot at Sujathanagar. ✆ 8500469591.

112 Sq. Yard, West & South Facing Corner Bit, B.Patta Plot for Sale at Cheemalapalli, Vepagunta, VSP. ✆ 77948 26155.

SIMHACHALAM

VUDA Plot 269 (39x62) Sq.Yards W/F, 50 Ft Road, Nr. Vasudeva Function Hall, 50 Mts to BRTS Rd., Nearby Reg. Office & Simhachalam Bus Stand. Ph: 9966633166.

421 Sq.Yd (68' width X 55' depth) West facing (30' road) Residential site near Indane Varaha Gas Agency, NSTL layout, Prahladapuram suitable for apartments & houses is available for sale. LRC available. Pl contact: 8301877150

472 Sq.Yds. N-E Corner Commercial/Residential Site 6" borewell in VUDA Gandigundam Layout of Godaavari Township, East-abutting Adivivaram - Gandigundam, 200 Feet Road, North-40 Feet Road, Rate : Rs. 30,000/Square Yard. Phone: 9949028871, 7780277343

214 గజాల (38.5x50) సౌత్ ఈస్ట్ కార్నర్ బిట్ సింహాచలం దరి SRపురం దగ్గర జనచైతన్య పంచాయతీ లేఔట్ ప్లాట్, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 9494043456

సింహాచలంకి 6KM దూరంలో 100 చ॥గ॥ వుడా లేఅవుట్‌లో ఇంటి స్థలము అమ్మకమునకు కలదు. చ॥గ॥ 14,500 మాత్రమే. సెల్: 8759199999.

SHEELANAGAR

Urgent Sale VUDA Approved Plot @ STBL Township LN Gardens 143 Sq.Yds. East Facing. Nr. Vignan Institutes. ✆ 9182299459.

Each 200x3 Bits W/F Sites at Dockyard Colony, Near Sheelanagar, Nearer to VSEZ. 100 Feet Road for Sale Cost Per Sq.Yd. 16,000/- ✆ 9515972527.

167 Sqyds W/F at Dockyard Colony Nr. Sheelanagar best suitable site for House Construction for Sale Cost per Sqyard 20,000/-. ✆ 9515972527.

TAGARAPUVALASA

1156 Sq.Yds with Compound Wall, Near National Highway Gollalapalem, Thagarapuvalasa. For Location Map Please Contact: 8179889014.

770 Sq.Y, N/E, VUDA Approved, 400 & 3865 Sq.Y Surrounded by Residential Area Nr Tagarapuvalsa & NH16. Mob: 9848426532.

270 Sq.Yds. (45x55) East Facing 33 Ft. Rd., VUDA LP No. at NRI Medical College Backside @ Tallavalasa. Per Sq.Yd. 16K. 9440644579, 9848112187.

Urgent sale, Spot Regn 220 sq. yds North facing RKS Green Valley, Revidi, Padmanabham, main Road ✆ 9848678573.

YELAMANCHILI

PLOT URGENT SALE
325 Sq.Yds SITE
(Size: 45x65) for Sale.
2 Roads East / North Corner Bit, Near YELAMANCHILI
VUDA LAYOUT WITH RERA APPROVAL
WHATS APP CALL ONLY
✆7093284329

YENDADA

375 Sqyds Plot for Sale Plot No : 50. at Sagar Nagar. Gudlavanipalem Panchayat from Beach Road Hardly 200 Meters. ✆ 7799770510.

Yendada 410 sq.yd Plot with roads on north and south nearer to highway. Brokers excuse. Contact : 9246624843

VZM ROAD

167 Sqyds. VUDA approved, backside of Raghu Engg. College, Opp Fortune Hills Layout, Dakamarry ✆ 8522814321.

Ashadam Offer 1/2 KG Silver, VMRDA Approved (80% Bank Loan), Opp. Raghu Engg. College, 1 KM from Highway, Only 5 Plots available. Cont: 9347353716.

282 Sqyds E/F Nr Garipeta in Kothavalasa Nr Pydithalli Ammavari Temple LP. No. 1/2015. ✆ 9848316730, 9704714519.

GENERAL

Plot for sale. 724 Sq.Yards. Near Sachiwalayam Peddamushidiwada. Contact: 9290691231, 9948051578.

VUDA Approved Layout Entrance Plot - 671, 294 Sqy, Corner Roads N 60/ W 30, SVL Nagar, Yerukunaidu Palem, Lankelapalem to Sabbavaram Road. ✆ 9441517323.

Boyapalem, Development basis VUDA approved Site 424 Sqy 30 Feet Road (No Brokers Please) ✆ 9849666274.

267 Sq.yds, 4 Nos North Facing 40 feet Road VUDA Approved Near Vignan College Duvada @ 15000/- Contact : 7702599980, 9849893297.

267 Sqyards North East Corner 45x60 Kanapaka Ayyennapeta kranthinagar 1km From Collector Office VZM. ✆ 9989932507.

Vuda Approved 400 Sqyds size (60/60) Commercial Plot Pinagaadi Jn., NGGOS Layout for sqyd 15,000/-. ✆ 9493177788.

Highway Facing. 214 Sqyards, Kancharapalem, Visakhapatnam, Rate 130000 Sq.yard. Cont: 9948722669, 9963699721.

PLOTS FOR SALE
213, 222, 267 Sq.Yds
VMRDA / RERA Approved
E / W Facing Plots for Sale @
SUN CITY SABBAVARAM
✆ 741 666 0466
741 666 0477

PLOT FOR SALE
1000 sq yards
Approximately
North Facing
Main Road
ANAKAPALLI
Ph: 9494986692

శొంఠ్యాం నీళ్ళకుండీలు జంక్షన్ 6 లైన్స్ రోడ్డు ప్రక్కన 2500 గజాలు కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9440080017.

విజయ నగరంలో 18 Months EMI సదుపాయంతో VUDA & RERA approved లేఔట్‌లో ఇంటి స్థలం మీ సొంతం చేసుకోండి. Per sq. Yard Rs. 9,500/- మాత్రమే. 99638 79014.

LUXURY TOWN SHIP
LP No. 48/2022 VMRDA
పోలిపల్లి హైవే ఫేస్
Nr. తగరపువలస
గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్
(200 S.y - 40 L, 167 S.y - 33:40 L)
90% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
& Golden waves
LP No. 46/2021 VMRDA
Per Sqyd 12,500/- (Negotiable)
Nr. భోగాపురం
ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్
70% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
& ఆనందపురం (నీళ్ళ కుండీలు జం॥)
కామవరం (పూసపాటిరేగ) ఉడా ప్లాట్లు
9617796999

వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఇండ్ల స్థలములు, ఇండ్లు, పొలములు, అమ్మాలన్నా / కొనాలన్నా సం॥ శ్రీ శ్రీనివాస రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, VZM. Cell 9949039539, 9440316862.

సులభ వాయిదాలలో సబ్బవరం దగ్గర ఇండ్ల స్థలాలు 60 చ॥గ॥ నుండి 200 చ॥గ॥ వరకు అమ్మకానికి కలవు. ✆ 8465960148.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్ఠాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శొంఠ్యాం హైవేని ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

తగరపువలస, భోగాపురం & పెందుర్తిలో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్లో ఇళ్ళ స్థలాలు బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9393232313.

పినగాడి, గుల్లేపల్లి దగ్గర & సబ్బవరంలో 60 చ॥గ॥ ఇంటి స్థలాలు 4 లక్షల 20 వేలకే & 4 లక్షల 50 వేలకే కలవు. Ph: 8179735533.

పెందుర్తి ప్రశాంతినగర్‌లో సాయిదివ్య ఉడా లేఅవుట్‌లో N/F 157 గ॥ - 2 బిట్లు, సాయివాహినిలో 200 గ॥ ఉడా బిట్లు N/F, S/F అమ్మకానికి కలవు. Ct: 9392994998.

విశాలాక్షినగర్-167 Sqyd N/F సాగరనగర్ 240 చ॥గ॥ S/F కమర్షియల్ PM పాలెం 300 చ॥గ॥ N/E కార్నర్ బోయపాలెం - 1500 చ॥గ॥ N/F భీమిలి 2000, 8000 చ॥గ॥ ✆ 9247897294.

వైజాగ్ సిటీలో స్వాధీనతకూ Reg. చేయు Flat/ Indp. హౌస్/ షాప్ గాని కావలెను. * గంభీరం RTO ట్రాక్స్ దగ్గర్లో ఉడా 267 చ॥గ॥ ప్లాటు అమ్మకం గలదు. నో మీడియేటర్స్. ✆ 7780570156.

240 చ॥గ॥ E/F (27x79) సైట్ డెవలప్‌మెంట్/ ఔట్‌రేటుకు అమ్మబడును. దయాళ్‌నగర్, Opp: పోలీస్ క్వార్టర్స్ చైతన్య స్కూల్ ప్రక్కన, బి.సి.రోడ్ పెదగంట్యాడ ✆ 9985804408.

అర్జెంట్ సేల్ విజయనగరం చెల్లూరి జం॥ రాయపూర్ హైవే KVR శక్తిదర్ VUDA N/F 360 గ॥ 40 అ॥ రోడ్డు గ॥ 13,000/- క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం. డైరెక్ట్ ఓనర్ 9059293999.

తగరపువలస నేషనల్ హైవే నగరంపాలెంలో 135 చ॥గ॥ S/F VMRDA LRS అప్రూవ్డ్ స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర॥ ✆ 9160222299.

అచ్యుతాపురం దగ్గరలో 880 గజాల స్థలం అమ్మకమునకు కలదు మరియు మీ Plotsకి గాని పొలంకి గాని Fencing వేయబడును మరియు మొక్కలు వేయబడును. ✆ 80743 23184.

దువ్వాడ రైల్వేస్టేషన్ దగ్గర మంగలపాలెం గ్రామం వద్ద ప్లాట్ నెం. 38 & 39 ఒక్కొక్కటి 302 చ. గజాలు. మొత్తం 604 చ.గజాలు స్థలము అమ్మబడును. Cont: 9381654523.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Function hall for sale, 5 Floors, 300 sq.yards, East facing, Vuda colony double road, Gajuwaka. 6 slabs each 1980sft. Ph: 9346884949.

Few Commercial Floors for Sale. New and Old Rental Properties available at Siripuram, Sampath Vinayaka Temple Road, and VIP Road. Contact: 9505376996.

Old House 300sq.yds, S/F, Commercial Construction Possible, 40ft road @anakapalli, Near. Ramachandra Theatre. Ph: 6300784653

డైమండ్ పార్క్‌నందు South Facing Commercial Building అమ్మకంనకు కలదు. ప్రతినెల 1,35,000 అద్దె వచ్చును. ✆ 8897283810, 8328633815.

LEASE

GENERAL

Tolet/ Long Lease Commercial Space 4000 Sft. for Office/ Bank/ coaching Center. Entire 2nd Floor, Dabagardens Rd. Prakasaraopeta. 9000581678, 8096244442.

OFFICE SPACE AVAILABLE FOR LONG LEASE
CARPET AREA: 4,000 Sft.
(2 OUT OF 3 FLOORS)
FULLY EQUIPPED WITH:
- Plug-and-play setup
- Furniture and fixtures
- Central air conditioning
- 100 KVA backup generator

Located in the heart of the city at VIP ROAD, CBM COMPOUND, VISAKHAPATNAM.
This space is ideal for corporate or IT offices.
Mr. SUMAN K. ✆9550179868
Mr. SEKHAR ✆9949392920

Commercial Space 2000 to 12000 Sft available for Lease on ADB Road near Rajanagaram ideal for Banks, Offices & Restaurants Ph: 8121985946

LEASE/ RENT

GENERAL

500Sft W/F Gr Fr 40ft Rd Dabagardens SBI Clny CMR Bkside For Clinics/ Godown/ Cldkitchen 15kpm. Ph: 9441901707

Rent/Lease @MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

1200 Sft. Ground Floor & 1350 Sft. Ground Floor & 1500 Sft. 1st & 2nd Floors Office purpose & 7500 Sft. Ground Floor at Autonagar 'B' Block. Suitable for Godown, Manufacturing all Industry purpose for Lease/ Rent. Contact: 9704012866, 7760232232.

2.5 Acres Land for Lease/ Rent at Pulaparthi Highway Anakapalli Dist. Contact Sundari 9866865498.

Lease/Rent 5Floors Individual Building, Each Floor 1100 sft, All Amenitis, Lift, Carpark, 24 hrs Water, Suitable for Hostels/Schools/Colleges/Air BNB Call centrs @Yendada ✆ 9246646679, 8074187607

WANTED

GENERAL

Wanted Site for Development with City Limits upto 1000 Sq.Yds. also undertake constructions in your own site as per you plan Raghavendra Builders. ✆ 9848119567, 9037899999.

Wanted Immediately Site/ Building for Corporate College, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or RTC Complex area. Ph: 9395111133.

Wanted TDR Direct Owners who are willing to sell TDR bond pls Contact Ph: 6305078841

PROPERTY FOR SALE

GENERAL

5 Cents House Site For Sale with Clear Title in Narsipatnam. ✆ 8328354553

LEASE/ SALE

GENERAL

SALE/ LONG LEASE
382 Sq.yds with three floors Building, East facing - 7000 sft, Beach View, Sagara Durga Hospital Back Side.
Contact : 9493955455
8985403479

LAND REQUIRED

GENERAL

Required land for Purchase, only in prime locations. Beach Road, Siripuram, Seethamadara, MVP colony. ✆ 8978763496

TO LET

BEACH ROAD

A 3BHK Flat in Beach Road, Vizag is available for Rent @Rs 30,000/P.M. for Bank / Company Executive's Residence Call: - 94402 24034 / 96422 10077 / 98484 98096

Semi Furnished, Renovated 3BHK Flat for rent, 2235 Sft, 4th Flr with 2 Car Parking at Nalla Geetanjali Apartment, Kirlampudi Layout, VSP. Cont: Ratnam Properties Management. Cont: 7780737339, 9346308183.

BHEEMILI

2BR 10 flats TOLET group housing / coaching center / Office / Hostel etc., at Bhimili Anandavanam road point ✆ 9493026234 / 9515725367.

CHODAVARAM

చోడవరం నాడువీధి Bank of India ఆవరణలో 1250 SFt. కలిగిన బిల్డింగ్ ఆఫీసులకు, బ్యాంకులకు, వాణిజ్య అవసరాలకు అద్దెకు ఇవ్వబడును. Cont: 9849525224.

MADHURAWADA

Indp Building 3 floors 7500 Sft Total (or) Floor wise semifurnished for Hostels, Govt Office/ Multy @ PM Palem Cricket Stadm. ✆ 9989992051.

3BHK 2030 Sft Semi Furnish Flat 2nd Flr, Nysa Homes Opp. India Bulls Apts, Midhilapuri Madhurawada. ✆ 8790655762.

TOLET
3 BHK East facing Flat with Cupboards, Car Parking, Lift at 1st line, Taraka Rama Nagar, walkable Distance to NH, Opp Stadium, PM Palem.
9000180617

MVP COLONY

2 B/R 2nd Floor full. E/F Office/ Residential 1900 Sft at Sec-1 MVP Colony Opp. Blue Dart Courier. ✆ 9848198433, 9398442293.

RAMNAGAR

3BHK 1600Sft Rent 30K Furnished AC Geyser Chimney etc @Vishnu Vbvm Appt, Rednam Gdns, Ramnagar. Ph: 8099742031

RUSHIKONDA

4BHK House Near VUDA RowVillas @Pedda Rushikonda. For Families, Exclusive Company Guest House. Ph: 9441032890.

SEETHAMMADHARA

4B/R North Facing 2400 Sft. Hill View Layout Near Children Park, Seethammadhara for Rent. 8520019439, 9440043836.

Continued on Page No 17

అగ్గిపెట్టెలోంచి తీసిన చీరను పరిశీలిస్తున్న హీరోయిన్ శ్రీలీల, స్వాతి షాపింగ్ మాల్ యాజమాన్యం

జ్యోతి వెలిగిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, తదితరులు

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖపట్నం జగదాంబ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి షాపింగ్ మాల్‌లో అందుబాటు ధరల్లోనే నాణ్యమైన వస్త్రాలు ఉన్నాయని సినీ హీరోయిన్ శ్రీలీల అన్నారు. శనివారం షాపింగ్ మాల్ ప్రారంభానికి ఆమె హాజరై మాట్లాడారు. అగ్గిపెట్టెలో అమర్చిన చీర ఆకర్షణీయంగా ఉందన్నారు. అనంతరం షాపింగ్‌మాల్ బయట అభిమానులను పలకరించి, నృత్యాలతో సందడి చేసి సెల్ఫీ తీసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జ్యోతి వెలిగించారు. షాపింగ్ మాల్ అధినేత రమణ బాబు మాట్లాడుతూ.. ఏళ్ల నుంచి వస్త్రవ్యాపార రంగంలో ఉంటూ వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించామన్నారు. ఉప మేయర్ దల్లి గోవిందరాజు, నగర భాజపా అధ్యక్షులు పరశురామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సాలగ్రామపురంలోని సాగరమాల ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 16వ రోజ్‌గార్ మేళాలో వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన 52 మందికి నియామక పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా యువతను ప్రోత్సహిస్తూ యువశక్తిని ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. ప్రధాని మోదీ హయాంలో ఇప్పటివరకు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. దేశవ్యాప్తంగా శనివారం ఒక్కరోజే 51 వేల మందికి నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం యువతకు కేవలం ఉద్యోగాలు కల్పించడమే కాకుండా విజయవంతమైన నైపుణ్య అభివృద్ధి, స్టార్టప్ సహాయ వ్యవస్థలు, గ్లోబల్ కెపాసిటీ కేంద్రాలు, పరిశోధన, అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు చేసి ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడానికి అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో కుంటుపడిన పారిశ్రామిక వృద్ధిని మళ్లీ పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. విశాఖకు ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీలు వస్తున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉత్తరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా, వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థినికి నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, డీఆర్ఎం లలిత్ బోహ్రా

అధికారులది ఎంత 'కారు'ణ్యమో!!

విశాఖ మహానగరంలో కొన్ని చోట్ల తారు రోడ్ల నిర్మాణ పనులు చేయాలంటే అంత తేలికైన విషయం కాదు. కొందరు ఇక్కడ నిత్యం రోడ్లపైనే కార్లు వదిలి వెళ్లిపోతున్నారు. కొండపైకి రోజుల తరబడి వాటిని అలాగే ఉంచేస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారిపై పనులు చేస్తున్న గుత్తేదారు ఇలాంటి ప్రాంతాల్లో కష్టాలు తప్పడం లేదు. ముందుగా కార్లను ఆ చోటు నుంచి పక్కకు జరిపి... ఆ తరువాత పనులు చేయాల్సి వస్తోంది. శనివారం సాయంత్రం మద్దిలపాలెం సమీపంలో అలా చేసిన చిత్రాలివి. రోడ్లపై కార్లను ఇష్టారాజ్యంగా వదిలేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

– ఈనాడు, విశాఖపట్నం

రోడ్డుపై ఉన్న కారును పక్కకు నెడుతూ..

కారు తీసిన తరువాత తారు రోడ్డు పనులు చేస్తూ..

లఖ్‌నవూ జాతీయ సదస్సుకు 'కోన'

గాజువాక, న్యూస్‌టుడే : ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి సంస్థ (నాబార్డ్) ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక సదస్సు, సమీక్ష సమావేశాలకు విశాఖ ఉమ్మడి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావుకు ఆహ్వానం అందింది. ఏపీలో రైతాంగంతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక యువకులు, మహిళల అభ్యున్నతికి ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా మరిన్ని నిధులు రాబట్టడానికి ఇది దోహదపడుతుందన్నారు.

డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

'సర్వే' మాయాజాలం..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే

మహా విశాఖ నగర పాలక సంస్థలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న సర్వేయర్లు ఇష్టానుసారంగా నివేదికలు ఇస్తున్నారు. జీవీఎంసీకి చెందిన పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. వివాదాల్లో వేలు పెడుతున్నారు. డబ్బులు ఇచ్చే వారికి అనుకూలంగా నివేదికలు సిద్ధమవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

జీవీఎంసీలో ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి, ఎస్టేట్ అధికారి నియంత్రణలో పని చేయాల్సిన సర్వేయర్లు, ఉన్నతాధికారులను పట్టించుకోకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి నివేదిక ఇవ్వాలన్నా ఓ రేటు నిర్ణయించి, వసూలు చేస్తున్నారు. నగరంలో భూముల ధరలు అధికంగా ఉండటంతో పాటు, వివాదాలు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇదే అదునుగా కొందరు సర్వేయర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే శాఖ నుంచి జీవీఎంసీకి వస్తున్న సర్వేయర్లే ప్రభుత్వ ఆస్తుల్ని కొల్లగొడుతున్నారు.

గతంలో ఒకరిపై కేసు..! : గతంలో జీవీఎంసీ కమిషనర్‌గా పని చేసిన హరినారాయణన్ ఓ సర్వేయర్‌పై పీఎంపాలెం పోలీస్‌స్టేషన్లో క్రిమినల్ కేసు పెట్టించారు. ప్రభుత్వ పార్కు స్థలం ఆక్రమించి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి వీలుగా నివేదిక ఇచ్చిన సర్వేయర్‌పై అప్పటి కలెక్టర్ ఆదేశాలతో కేసు నమోదైంది. ప్రస్తుతం అదే సర్వేయర్ జోన్-8 పరిధిలో స్థానిక కూటమి ప్రజాప్రతినిధి అండతో విధులు నిర్వహిస్తున్నారు.

పథక రచన ఇలా..! : నగరంలో జీవీఎంసీకి సంబంధించి 1365 పార్కు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. వాటిని చేజిక్కించుకోవాలని అక్రమార్కులు ఏళ్ల తరబడి ప్రయత్నాలు చేస్తున్నారు. ముందుగా రికార్డుల్లో తమ పేర్లు నమోదు చేయించుకోవడంతో పాటు, ఆయా స్థలాలను ప్రైవేటు స్థలాలుగా గుర్తించేలా సర్వేయర్లను ఒప్పిస్తున్నారు. ఆ నివేదికల ఆధారంగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఆ కేసులకు సకాలంలో జీవీఎంసీ అధికారులు కౌంటర్ వేయకపోవడంతో, ప్రభుత్వ స్థలాలు దశల వారీగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

ఇష్టానుసారంగా నివేదికలు ఇస్తున్న సర్వేయర్లు

ప్రైవేటుపరమవుతున్న జీవీఎంసీ ఆస్తులు

ఇదీ పరిస్థితి..! ★ జీవీఎంసీ 20వ వార్డు పరిధి టౌన్ సర్వే నెంబరు 124లో 1397 చదరపు గజాలు, 2263.68 చదరపు గజాల విస్తీర్ణంలో లెండీవనం, ఛావడి అనే రెండు పార్కు స్థలాలు ఉన్నాయి. 2002లో ఓ వ్యక్తి ఆ పార్కు స్థలాల్ని కాజేసేలా న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, జీవీఎంసీ అడ్డుకుంది. ఇప్పుడు అదే పార్కు స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా నిర్ధారిస్తూ.. ప్రస్తుత జోన్-3 సర్వేయర్ తిరుపతిరావు నివేదిక ఇచ్చారు. కూటమికి చెందిన ఓ ప్రజాప్రతినిధి అండతో మళ్లీ పార్కు స్థలాలను కొట్టేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ★ బీవీకే కళాశాల సమీప రాజేంద్రనగర్ పార్కు సైతం ప్రైవేటు స్థలం అంటూ అదే సర్వేయర్ నివేదిక సమర్పించగా, ఇంకో వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ★ జీవీఎంసీ ఆస్తులపై సర్వేయర్లు ఇచ్చే నివేదికల ఆధారంగా కాకుండా, ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి, కమిషనర్ అనుమతితో జారీ చేసే నివేదికలను ప్రమాణికంగా తీసుకుంటేనే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉంటుందని, ఆ మేరకు నిబంధనలు మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆనందరాజు సేవలు చిరస్మరణీయం

గురుద్వారా, న్యూస్‌టుడే: క్షత్రియ పెద్దలు, ప్రముఖ పారిశ్రామికవేత్త వేగేశ్న ఆనందరాజు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సీతమ్మధార క్షత్రియ కల్యాణ మండపంలో శనివారం ఉదయం ఆనందరాజు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగేశ్న ఫౌండేషన్ ద్వారా తిరుమలతో పాటు అనేక దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో జలప్రసాదాన్ని అందజేశారన్నారు. క్షత్రియ సమితిలో కూడా మొదటి ఐదేళ్లు ప్రతి విద్యార్థికి తన సొంత నిధులతో ఉపకార వేతనాలు అందించి సమితికి వెన్నుదన్నుగా ఉండేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు దాట్ల తిరుపతిరాజు, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు, ఛైర్మన్ జీఎస్ఎన్ రాజు, ఎస్వీపీఎస్ఎస్ రామచంద్రరాజు, ఎంఆర్కే రాజు, ఎంఎస్ఎన్ రాజు, కేకేరాజు, కె.మురళీకృష్ణరాజు, కార్యదర్శి ఆర్వీ గణపతిరాజు, కోశాధికారి జి.మనోహర్, ఉపాధ్యక్షులు ఎస్ఎస్ఎన్ రాజు, సంయుక్త కార్యదర్శి వి.జానకిరామరాజు, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, మాజీ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమితి అధ్యక్షుడు తిరుపతిరాజు, సభలో పాల్గొన్న క్షత్రియ సమితి సభ్యులు

మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

అల్లిపురం, న్యూస్‌టుడే : ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మానవహక్కులు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం వీసీ డి.సూర్య ప్రకాశరావు పేర్కొన్నారు. శనివారం డాబాగార్డెన్స్ సమీప అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల కౌన్సిల్ సంస్థ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కౌన్సిల్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... గత కొన్నేళ్ల నుంచి పేద, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం న్యాయ పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డి.సింహాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణులు భాగ్యలక్ష్మి, అర్చన, కౌన్సిల్ సభ్యులు ఎంఎస్.నాయుడు, ఎస్వీ.రమణ, మల్లేశ్వరరావు, లక్ష్మి, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ సూర్యప్రకాశరావు

పాడేరులో ఇగ్నో కేంద్రం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) అధ్యయన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్రం సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు అన్నారు. దీనిపై పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబ్బాయితో చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఆ కేంద్రంలో డిప్లమో, పీజీ కోర్సులు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుద్యోగులు, యువత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇగ్నో ఉపసంచాలకులు ఇ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ చిట్టిబ్బాయికి ఒప్పందపత్రాలు అందజేస్తున్న డాక్టర్ గోనిపాటి ధర్మారావు

మీకు తెలుసా?

విద్యుత్తు ప్రమాదాలకు పరిహారం

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుదాఘాతాలు ఏర్పడి ప్రమాదవశాత్తు మనుషులు, మూగజీవాలు ప్రాణాలు కోల్పోతుంటాయి. దీంతో బాధిత కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఏపీఈపీడీసీఎల్ పరిహారం చెల్లిస్తుంది. దీనిపై చాలా వరకు అవగాహన లేకపోవడంతో పరిహారం పొందే అవకాశాన్ని చేజార్చుకుంటున్నారు. మనిషి మరణిస్తే ఆయనకు సంబంధించిన పత్రాలు, మూగజీవాలైతే యజమాని వివరాలతో సకాలంలో విద్యుత్తు శాఖ ఏఈకి దరఖాస్తు అందజేసి పరిహారం పొందవచ్చు. మనుషులకు రూ.5 లక్షలు వరకు, పశువులకు రూ.40 వేలు, గొర్రె, మేకలకు రూ.7 వేలు చొప్పున పరిహారం అందిస్తారు.

ఆధారాలు సక్రమంగా ఉండాలి: విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందించే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. దరఖాస్తు చేసుకున్న వారు అన్నిరకాల ఆధార పత్రాలు సక్రమంగా జతచేసి ఏఈకి అందించాలి. అవి పరిశీలించి బ్యాంకు ఖాతాలో పరిహారం జమ చేయడం జరుగుతుంది. 2024-25 సంవత్సరంలో 256 మంది మరణించగా 83 మందికి రూ.4 కోట్లకు పైగా 93 పశువులు మృత్యువాత పడగా రూ.50 లక్షలకు పైగా పరిహారం అందజేశాం. – టి.వి.సూర్యప్రకాశ్, ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్

EENADU Classifieds

TO LET

YENDADA

3 B/R Flat.301+amenities @ GRK Empire, Opp. BVK School Gate, Visalakshinagar, Visakhapatnam. ✆ 9177063605, 7013951066

GENERAL

Lalitanagaram, Full ventilated, spacious Independent, 1st floor, 3BHK dining, sitout, all amenities, car park, open terrace, available on rent. Ph: 9177782782

For Rent. 2BHK at Seethammadhara in Amrutha Nilayam, Car Parking for Bank Officers/ Co. Exe./ Public Sector. 9849994403.

COMMERCIAL

AKKAYYAPALEM

Dondaparthy- Main Road Facing- 800 S.Ft. Space, beside Rajahmundry Cloth Shop- Sri Kanya Road, Vizag-16. Ph: 9908638169

AUTONAGAR

Commercial Space17000 sft East Facing, Separate Water, Current, with a Separate Transformer, VDF Flooring, 3 Shutters Bays for a Loading/Unloading7000 sft Parking@Gajuwaka, Autonagar vizag. ✆ 9100480158

BEACH ROAD

బిజినెస్ చేసేవాళ్ళ కోసం కార్పొరేట్ స్టైయిలో కో-వర్కింగ్ స్పేస్ బిజినెస్ కేబిన్‌లు అందుబాటులో ఉన్నాయి, Synergy Space Opp. నోవాటెల్ హోటల్. Ph: 9866441750

MADHURAWADA

1800 Sft Ground floor perfect for Play School or Offices Prime location. Nr. S.F.S. School, Midhilapuri VUDA Colony, Madhurawada. Ph : 8886182266.

MADDILAPALEM

3BHK 2nd Floor Commercial Flat for Rent. Suitable for Offices / any Commercial Purpose at Maddilapalem Highway, Between Jayabheri & CMR Central. ✆ 8500340656.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st flr. S.S. Towers, Srikanya Rd., Sharing/ Independent for IT Offices. Ph.: 9177747003, 9490184140.

SEETHAMMADHARA

Office Space to Rent 2500 Sft at Gurudwara, Near Highway. Contact: 9502142808, 6300889585.

Commercial Office Space 2200 Sft for Rent, Seethammadhara, BS Layout, Behind 4th Town P.S. Vizag. ✆ 9963324242, 9848199077.

YENDADA

Commercial Property for Rent Ground Floor with 1700 Sft. Carpet area at Yendada (Near SBI) Cont.: ✆ 8179256722.

New Construction Commercial Space for Rent (990 sq.ft.) at Yendada, Gitam College Road, Contact: 7680031120

GENERAL

1540 Sft Space For Rent/ Lease Bank/ Office/ Godown Darapalem Opp: Bangaramma Temple, Visakhapatnam. ✆ 8978352979, 9398142642.

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475

Comrl. Space (Bank/ Office) GD Flr. 1078 Sft. # 36-46-19, above Hamsa Honda, Opp. Muthoot Fin, BRTS Road, Kancharapalem, Vizag. ✆ 9848053626, 9848283626.

TO-LET
To-Let (20"x90") Ground floor, South Face, Main Road side in Srikakulam Town. For Ready to Occupation for Offices, Banks, Restaurants, Cloth Showrooms, etc.,
Contact : 9494589889

WANTED

GENERAL

Require commercial property on lease with 15 to 50 rooms in Vizag for lodge business. call: 7064140007

REQUIRED
3000 to 4000 Sq. Ft. BARESHELL PROPERTY FOR LEASE WITH POWER BACKUP TO AN IT COMPANY AT MADHURAWADA & YANDADA ONLY.
✆ 7989697898

WANTED
Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact : 9490564901

SECOND SALE

Sell & Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty & Co., Nehru Bazar, Dwk. ✆ 0891 2798616, 2563759.

JOBS

Wanted Marketing Manager, 5 Year Experience in MS (ERW), Iron Coil Pipes, Best Pay & High Incentives Cont : 9666341234.

Wanted (1) Accounts Manager (M/F), having knowledge in Tally. (2) Executive Manager (M/F). People Mailed before need not apply. Email Resume: info@premcoals.in

Wanted Civil Engineers (M) 10 Yrs. Exp. Accountant 5-7 Yrs. Exp. with Tally & MS Office. Language must & should & Supervisor (any Degree) Interview Today 10AM to 5PM. Chandrakala Infrastructures @ Isukathota Jn. ✆ 9440190574.

Teak Farm Supervisor for 100 Acres Land in Narsipatnam. Hindi speaking essential. Best salary & Perks. Contact: 8099999007.

Wanted Lady Teachers Subj: Computers, Social, Maths, Science Contact: M.S.M (E.M) School. Ph: 6305617721, 9391588015

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Wanted Full Time Accountant with Min. Exp. of 3-5 years, Skills Requried Tally, Inventory Audit, Data Entry, Tax Accounts & MS Excel must. Location: 26-23-18, Chaitanya Nagar, NH-5 Road, Gajuwaka, VSP-530026. Send Resumes: dharmana.gmsales@gmail.com . Ph: +919885049399.

@** @ ISO Co. Needs for Vizag Branch 1. Office Manager (Rtd./ Gulf Return) 2. Admn. Manager: 5 Yrs. Exp. Good Package. Ph: 9848551846.

Required DRA Certified Executive, Team Leader, Telecaller & Backend for Bank Recovery in Visakhapatnam. Attractive Salary. Ph: 9885556922.

Wanted Marketing Executives to Market Lubricant Oil and Bolero Driver for delivery office location at Kommadi. Contact: 8008034365.

Wanted Lady Tutor for special child at Maddilapalem area to Teach 1st Std. Maths, English & Telugu. Ct: 8106103627.

Required Technicians for IFB Service. Fixed Salary + Incentive + Petrol 2 Wheeler Must Freshers also apply. ✆ 9908737571.

Wanted BE/ Diploma Civil Engineers and Non Technical Site Supervisors 5 Years Experienced in Roads and Culverts. Work site Nakkapalli. Con.: 9866498989, 9849913457.

B.Sc & M.Sc Chemistry (with 2yrs Exp) from H2AUTO HOCL Solution India Pvt. Ltd., Pendurthi & Visakha Enviro Labs, Marikavalasa, VSP. Ph: 8184909984, 7207589783.

Wanted audit staff. 1. Fresh CA 2. CA-Inter Completed 3.B.Com with Tally experience to work in CA Office in Bhimavaram. Cell: 98491 33096.

Job Opportunity a well Reputed Organisation is Looking for Managers, (M/F) Preferably Rtd/ VRS/ Working Employees, House Wives, above 30yrs. Income 45K-90K Cont: 9347777899/ 9030030411.

Wanted Chief Managers M/F for a Reputed Company with any Degree & Retired Persons also Apply. Interview: 13, 14th July. 9059451827

Young & Dynamic Persons Required to work for Resolution Agency. Age between 25-35 yrs must have a 2 wheeler. ✆ 9949901281

Wantd staff nurse for Soham ent laser center at AkaiPalm hyway, preferbly Ot traind & stayng nr Akaiplm ✆ 9849665477

Wanted Lecturer in Computer Science (Part Time/ Full Time) Sree Kasyap Degree College, Day & Night Hospital Road, Ramatalkies Jn., VSP-16 ✆ 7799855111.

Wanted III to V Class Maths, English & Telugu Teachers. Sal: Rs. 10,000/- Cont: Mother Public School, Sabbavaram, Near Pendurthi, VSP. ✆ 7659903395.

WANTED
Bank based Company
Offering Part Time / Full Time Employments. Age: above 30yrs. Qlf: 10th / Inter / Any Degree (only for Married Female's)
Salary : 30k to 50k.
Free Training will be provided with Monthly Stipend with Govt. Certification.
Job Location: Cadlabs, R&B Jn, Nr NAD Kotha Road.
to Schedule Interviews Call: 93925 83011 / 73824 64473

ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం. శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర ✆ 7842125628.

ప్రముఖ పేరు పొందిన కంపెనీలో పనిచేయుటకు Rtd, Housewives, Telecallers, M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్రదించండి : Lakshmi - 7330799416.

హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి స్కూల్ బస్సు నడపడంలో అనుభవం కలిగినటువంటి డ్రైవర్లు మరియు లేడీ హెల్పర్లు పనిచేయుటకు కావలెను. 35-45 సం॥ వయస్సు కలవారు అడ్రస్ ప్రూఫ్‌తో ఉన్నవారు బయోడేటాతో సంప్రదించగలరు. పొలాక్స్ స్కూల్, ద్వారకానగర్, విశాఖపట్నం. ✆ 9492928557.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

ప్రముఖ ఎలక్ట్రికల్/ హోమ్ అప్లయన్స్ షాపులో పనిచేయుటకు టెక్నీషియన్స్, మెకానిక్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9247267699.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మసిస్టులు కావలెను. గుర్‌వ్యూలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

సుజాతనగర్ అగనంపూడిలో రెడీగా ఉన్న అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్‌ను సేల్ చేయుటకు అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలి కాలర్ (F) కావలెను. ఫోన్ : 7780459699

డ్రైవర్స్- హెవీ వెహికల్/ బ్యాడ్జ్ కలవారు మారికవలసలో కోళ్ల ఫారం నుండి కోళ్ళు వ్యానులో (407) రాత్రి సమయంలో నడిపే డ్రైవర్స్ కావలెను. ✆ 9440611329, 9951853379.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

తిరుపతిలో పనిచేయుటకు 1 సం॥ అనుభవంగల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ కావలెను. Qual: B.Sc, M.L.T & D.M.L.T. S.V.S. బ్లడ్ బ్యాంక్, ఎల్.రామచంద్రనాయుడు ✆ 90309 67624, 92469 99571.

శ్రీకాకుళం టౌన్ ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల ఈ క్రింది సిబ్బంది కావలెను. * కిచెన్ సూపర్‌వైజర్ * క్యాషియర్ * వాలెట్ పార్కింగ్ డ్రైవర్ * అంధ్రాస్టైల్ - సౌత్ ఇండియన్ కుక్ సంప్ర ✆ 9398783987, 9885462966.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్ర విశాఖపట్నం. 8341371036.

మధురవాడ మిథిలాపురి ఉడాకాలనీలో సిమెంట్ షాప్‌లో పనిచేయుటకు డ్రైవర్స్ / మార్కెట్ సూపర్‌వైజర్స్ & షాప్ సూపర్‌వైజర్స్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యం. ✆ 9505884884.

ప్రముఖ రియల్ ఎస్టేట్ గ్రూప్‌లో పనిచేయుటకు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్స్-4, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-6, గృహిణులు మరియు రిటైర్డ్ పర్సన్స్ కావలెను. ✆ 9885758219.

డ్రైవర్ కావలెను. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 5 సంవత్సరముల అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. Ph: 8142993317.

* Visakha Industry Security & Rama Associates సంస్థల యందు (హౌస్ కీపింగ్/ సెక్యూరిటీ) మార్కెటింగ్ చేయుటకు మంచి అనుభవం గల మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9948885487, 9248111689.

విశాఖ సిటీ, మధురవాడ, గాజువాకలలో పాన్‌షాప్‌లకు పాన్‌మసాలా/ మౌత్‌ఫ్రెష్‌నర్ కొరకు సేల్స్‌మెన్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి. సంప్రదించండి: 9515724111, 9949164909.

హరేకృష్ణ మూవ్‌మెంట్ విశాఖపట్నం వారి యాత్రలను నిర్వహించుటకు MS Office, Video Editing, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కల్గిన 40 సం॥ లోపు యువకుడు కావలెను. జీతం : 25 K ctc. సంప్ర : 80962 11108.

కేవలం 5 లక్షల రూపాయలు క్యాష్ మరియు 4 లక్షల రూపాయలు బ్యాంకు లోన్‌తో 9 లక్షలు ల్యాండ్ పై పెట్టుబడి పెట్టడం ద్వారా 30 సంవత్సరాలపాటు అధిక ఆదాయం పొందే అద్భుత అవకాశం. మీ రిటైర్మెంట్ లేదా మీ పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పుడే ప్లాన్ చేసుకోండి. సేవ్ అండ్ సెక్యూర్ ఇన్వెస్ట్మెంట్, వివరాలకు : 731 731 9268. జెన్యూన్ & వెల్ ఎస్టాబ్లిష్ట్ కంపెనీలో పనిచేయుటకు, మార్కెటింగ్ మిత్రులకు ఇదే మా ఆహ్వానం.

జిల్లాపరిషత్ ఏరియాలో లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ కావలెను, ✆ 9494630444, 8766969846.

లేడీ వార్డెన్, లేడీ డ్రైవర్, వంటపని, ఇంటిపని, తడిగుడ్డ, హౌస్ కీపింగ్, లేడీ నైట్ వాచ్‌మెన్‌గా చేయడానికి ఆడవారు కావలెను. సీతమ్మధార. ✆ 7842672506.

వైజాగ్ సిరిపురం VIP రోడ్డులో వంటపని చేయుటకు పనిమనిషి కావలెను & చెన్నయ్‌లో ఇంట్లోఉండి చిన్న పిల్లలని ఇద్దర్ని చూసుకోవడానికి ఆయా కావలెను. ✆ 9866628675.

NAD జం॥ దగ్గర R&B దరి టైలరింగ్ షాపులో పనిచేయుటకు లేడీస్ వర్క్ తెలిసిన జెంట్స్ టైలర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 7207159478.

30వేలు ఫిక్స్‌డ్ స్టాఫర్ ఇన్సెంటివ్స్ పదిలక్షల లైఫ్ ఇన్సూరెన్స్‌తో టెలికాలర్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌గా పా/పు చేసే స్త్రీ/పు నర్సీపట్నం, వైజాగ్‌లో కావలెను. ✆ 7995978849.

వైజాగ్- HPCLలో పనిచేయుటకు A/C టెక్నీషియన్స్ కావలెను. ITIలో R&AC చేసినవారు మరియు వర్క్ experience కలవారికి ప్రాధాన్యత ✆ 9440434292/ 9440498849.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచీకపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, పై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (బార్య, భర్త) కావలెను. జీతం 50,000/-. ✆ 7997674465/ 6300250907.

పొందూరు ఖాదీ బండార్ RTC కాంప్లెక్స్ జంక్షన్, ద్వారకానగర్, విశాఖపట్నంలో పనిచేయుటకు అనుభవం ఉన్న గుమస్తాలు కావలెను. Ph : 7675000510, 7901456963.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ జీతం 15k-20k. 93909 16550, 93819 92408, 75697 56990.

Wanted Marketing PROs For a Reputed Apple International Dental Hospital in Our Vizag Branch. Contact: 99516 62195, 81791 42424.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్, డిప్లొమా, B.Tech, మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24 K Age : 21 to 25 లోపు రూం ఫ్రీ. ✆ 8179805919.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

AH & CO లీగల్ ఫర్మ్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న వారు బార్ అసోసియేషన్ గుర్తింపు కలిగిన అడ్వకేట్స్ కావలెను. అడ్రస్ : KS Enclave, 5th ఫ్లోర్, BS లేఅవుట్, సీతమ్మధార, ఆసక్తిగలవారు మీ బయోడేటాను వాట్సాప్ చేయండి. ఫోన్: 9246646679

FACULTY/ TEACHERS

Wanted Exp. Lady Teachers for LKG, UKG & 6th - 9th English, Social & Computers. Cont : Success 'n' Success School, Rly. New Colony, Ph : 9492641179.

Wanted English Tutor from 3PM to 7PM at Maddilapalem. Salary: 10,000/- Per Month. Contact: 7013520136.

Required Teacher 4th - 7th, Science (Part / Full Time) Salary upto 16K. Mother EM School, Townkotha Road. ✆ 7396382603, 9063628999.

Wanted Exp. & Qulfd. Teachers. Higher & Primary - Hindi, English, Social & 1stnd. Mother Teacher. Salary Negotiable, Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

Daffodils School Madhavadra (NAD) Wanted Teachers for Kinder Garten, Primary, Higher Hindi ✆ 9553300078, 8096262345.

SIP abacus® success assured FOR AGES 6 TO 12
REQUIRES PART TIME TEACHERS (F)
1. Should have passionate for teaching.
2. With good communications skills
3. Ready to work on weekends.
4. Minimum Degree qualification.
MVP Colony, VIZAG
79976 42982
90142 82305

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు Day JL's (8.30AM-6PM) Sal- 8 వేలు Evening JL's (6.30PM-9.30PM) Sal- 4 వేలు, Qul: B.Sc/ B.Tech. Ph: 9059035255 / 7660001061.

DRIVERS

WANTED
Experienced CAR DRIVERS
from PM Palem, Arilova, Sagar Nagar, Dairy farm, Yendada or Madhurwada Areas... only. Call:
S.KUMAR, Vizag.
✆ 96186 33700

వ్యాపార అనుభవం ఉన్న మూడు చక్రాల ఆటో లైసెన్స్ కలిగిన 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు కావలెను. నెంబర్: 9991578888

ACCOUNTING

Learn Accountant Job works (GST, TDS, TCS, ESI, EPF, ITR, Tally Prime, Accounts Finalisation, MsExcel) Institute For Accountants. ✆ 9292959527

Exp Accountant, knows of Taly prime, GST, TDS, send resume hr@ggtgroup.in. ✆ 9239799999

Wanted Accountants for CA Firms and Client Firms. Wanted Part Time Mktg. Exe. for Accountant Placements on Commission base. ✆ 9133036645.

MEDICAL

Wanted Marketing Managers Maximum 5 Years Experienced in Health Care Sector SR Hospital Opp: Raithu Bazar, Gopalapatnam, VSP. ✆ 8297952222.

N.A.D. Jn.,దగ్గర మెడికల్ హోల్ సేల్స్‌లో లైన్‌మెన్స్, డెలివరీ బాయ్స్ అనుభవం గలవారు మరియు మెడికల్ షాపు దగ్గర డాక్టర్ క్లినిక్ & ల్యాబ్‌లో పనిచేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont : 9618574849, 6300429836.

SECURITY GUARDS

Male సెక్యూరిటీ గార్డులు కావలెను : గాజువాక & వైజాగ్ సిటీలో పనిచేయుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 6301773955.

TOURS AND TRAVELS

తమిళనాడు, కాశీ+ నేపాల్, వైష్ణవ దివ్యదేశములు, నవద్వారకలు+ 4 జ్యోతిర్లింగాలు, కేరళ+ శబరి, కామఖ్యా+ గంగాసాగర్ కర్ణాటక, శ్రీలంక. సాయిచరణ్ ట్రావెల్స్ ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ : ఓ భామ అయ్యో రామ
రాములమ్మ : వర్జిన్ బోయ్స్
తాతా : కుబేర
సప్తగిరి: 3బీహెచ్‌కే

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ

ట్యాబ్‌లు అందుకున్న ఆర్పీలతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సాగర్‌నగర్‌లో శనివారం నిర్వహించిన 'సుపరిపాలన -తొలి అడుగు'లో భాగంగా ఆయన ఇంటింటికెళ్లి సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. స్థానిక కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేశారు. భీమిలి జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, 9, 8 వార్డుల తెదేపా, జనసేన పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రాంబాబు, బి.దొరబాబు, శాఖరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలకు అన్ని రకాలుగా ప్రయోజనం చేకూరేలా కూటమి ప్రభుత్వం డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ పేర్కొన్నారు. ఏడో వార్డు పరిధికి సంబంధించి 12 మంది రీసోర్స్‌పర్సన్‌లకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను శనివారం మధురవాడలో అందజేశారు. తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం నిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకట్రావు, కాళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మామిడి దుర్గారావు, జనసేన వార్డు అధ్యక్షుడు నాగోతి నర్సింహనాయుడు, కానూరి అచ్యుతరావు, నాగోతి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మారికవలస నుంచి తిమ్మాపురం వెళ్లే దారిలో బడ్డీలతో రోడ్డు ఆక్రమించడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – **మధురవాడ వాసులు** ✓: రోడ్డు ఆక్రమణ కాకుండా చర్యలు తీసుకుంటాం. – **కనకమహాలక్ష్మి, జెడ్సీ**

?: ఈనాడు లేఅవుట్ (సాగర్‌నగర్)లో వీధి దీపాలు వెలగడం లేదు.– **రాణి, సాగర్‌నగర్** ✓:వీధి దీపాలకు మరమ్మతులు చేస్తాం. – **గాయత్రీ, విద్యుత్ ఏఈ**

?: లక్ష్మీపురం(భీమిలి)లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. – **లక్ష్మీపురం వాసులు** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **ఈపీడీసీఎల్ అధికారులు**

?: సాగర్‌నగర్(బీచ్‌రోడ్డు) కూడలిలో సిగ్నల్స్ లేవు. – **సాగర్‌నగర్ వాసులు** ✓: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. – **కె.వి.ఎస్.ఎన్ ప్రసాద్, ఆరిలోవ సీఐ**

?: వైఎల్పీలేఅవుట్ (ఎండాడ) ప్రధాన దారిలో రాత్రిపూట చెత్తను డంపింగ్ చేస్తున్నారు. – **లేఅవుట్ వాసులు** ✓: రాత్రిపూట గస్తీ ఏర్పాటు చేస్తాం. – **కనకమహాలక్ష్మి, జెడ్సీ**

తుపాను భవనాలు.. భయం భయం

చేపల తిమ్మాపురంలో శిథిలమైన తుపాను భవనం

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తుపానులు, వైపరీత్యాల సమయంలో ప్రజలకు రక్షణ కల్పించేందుకు నియోజకవర్గంలో నిర్మించిన తుపాను రక్షిత భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. గతంలో నీలం, పైలిన్, హుద్‌హుద్, తిత్లీ, తదితర తుపానులు వచ్చినపుడు తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించారు. ఒకప్పటితో పోలిస్తే తుపాన్లకు వీచే గాలుల వేగం పెరిగి పెను విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. వానాకాలం మొదలైన నేపథ్యంలో ఇది ఇబ్బందికర పరిణామమే. గత అయిదేళ్ల వైకాపా పాలనలో కొత్త భవనాల నిర్మాణం, శిథిల భవనాలకు మరమ్మతులు జరగలేదు. దీంతో చాలాచోట్ల ఇవి కూలడానికి సిద్ధంగా ఉండటంతో తీరప్రాంతాల ప్రజల రక్షణ ప్రశ్నార్థకమైంది.

★ చేపలతిమ్మాపురం, మంగమారిపేట, చేపల కొత్తూరు, దిబ్బడిపాలెం, నేర్లవలస, అన్నవరం, ఎర్రయ్యపాలెం, పెదనాగమయ్యపాలెం, చిననాగమయ్యపాలెం, తగరపువలస రామన్నపేట(భీమిలి మండలం), సాగర్‌నగర్, గొల్లల ఎండాడ, ఎం.తిమ్మాపురం, ముసలయ్యపాలెం (విశాఖగ్రామీణం), మద్ది, పాండ్రంగి, కృష్ణాపురం (పద్మనాభం), గంభీరం (ఆనందపురం)లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. భీమిలి మండలంలోని కొత్త మూలకుద్దు, రుషికొండ, ఆర్పై అగ్రహారంలోని భవనాలు కూల్చేశారు. బోయివీధి భవనం కూల్చి సామాజిక భవనం నిర్మించారు. ఆనందపురం మండలం బోనిలో తుపాను భవనాన్ని కూల్చేసి అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయ భవనాలు కట్టేశారు. తగరపువలసలో భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రంగా వాడుతున్నారు.

★ తాటితూరు, సింగనబంద, పాత సామేయవలసల్లో కొత్త భవనాల నిర్మాణానికి, చిన నాగమయ్యపాలెం, ఎర్రయ్యపాలెం, తగరపువలస రామన్నపేట, గంభీరం, మద్ది, పాండ్రంగి, కృష్ణాపురం, కొత్తూరుల్లో మరమ్మతులకు.. చేపలతిమ్మాపురం, మధురవాడ తిమ్మాపురం, మంగమారిపేట, నేర్లవలస, రామయోగి అగ్రహారం, మూలకుద్దు, పాతపాలెం, పెదనాగమయ్యపాలెం, అన్నవరంలో కూల్చేసి కొత్తవాటిని కట్టడానికి గతంలో ప్రతిపాదనలు పంపారు. అయితే ప్రమాదం సంభవించక ముందే తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

★ **నివేదిక పంపించాం:** తుపాను రక్షిత భవనాల పరిస్థితిపై నివేదికను ఉన్నతాధికారులకు పంపించాం. వారి సూచనల మేరకు వీటి మరమ్మతులు, నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం.

– రామ్మూర్తి (పంచాయతీరాజ్ ప్రాజెక్టుల విభాగం డిప్యూటీ ఇంజినీర్, భీమిలి సబ్ డివిజన్)

ముగ్గురు యువకుల్ని రక్షించిన లైఫ్‌గార్డులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ వద్ద శనివారం సముద్ర స్నానం చేస్తుండగా మునిగిపోబోతున్న ముగ్గురు యువకుల్ని జీవీఎంసీ, టూరిజం లైఫ్‌గార్డులు రక్షించారు. కరీంనగర్ ప్రాంతానికి చెందిన 10 మంది యువకులు విహారయాత్రలో భాగంగా ఇక్కడి తీరానికి వచ్చారు. వీరిలో ఏడుగురు స్నానం చేస్తున్న క్రమంలో బి.శ్రీనివాసరావు(28), ఎం.రామ్(25), ఎ.శివ(20) అలల్లో చిక్కుకున్న విషయాన్ని గార్డులు గమనించారు. ఈ నేపథ్యంలో హుటాహుటిన సముద్రంలోకి వెళ్లి సకాలంలో ఒడ్డుకు చేర్చి ప్రాథమిక చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది. మెరైన్ పోలీసుస్టేషన్ ఏఎస్సై శ్రీనివాస్ సమక్షంలో వీరికి కౌన్సెలింగ్ నిర్వహించి పంపించేశారు. యువకుల ప్రాణాలను కాపాడిన గార్డుల్ని జీవీఎంసీ, పోలీసు, పర్యాటక అధికారులు అభినందించారు.

ఫిర్యాదు చేసినా.. పట్టించుకోలేదు

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని పాలవలస వీఎంఆర్‌డీఏ లేఅవుట్‌లో ప్లాట్‌లు పెంపకంలో కుటుంబం మధ్య జరిగిన వివాదంలో ఓ వర్గానికి చెందిన వ్యక్తులు తమను తీవ్రంగా గాయపర్చినా పోలీసులు పట్టించుకోలేదని బాధితులు వాపోయారు. శనివారం మద్ది శివ అనే మహిళ మీడియాతో మాట్లాడుతూ.. కేసు కోర్టులో ఉండగా రాజకీయ పలుకుబడితో వారసత్వంగా వచ్చిన స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు తమను ఇబ్బంది పెడుతున్నారని ఆనందపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అ వీ ఇ వీ

16న గాదిరాజు ప్యాలెస్‌లో అవార్డుల పండగ

ఎండాడ, న్యూస్‌టుడే: ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ (విశాఖ) ఆధ్వర్యంలో ఈ నెల 16న అవార్డుల పండగ జరగనున్నట్లు కామాక్షి క్రాఫ్ట్స్ అధినేతలు గుట్టవిల్లి వెంకటేష్, సిరి దంపతులు తెలిపారు. ఎండాడలో శనివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ లైమ్ లైట్ అవార్డ్స్-2025 వేడుకలను నగరంలో ఉన్న గాదిరాజు ప్యాలెస్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పలు కేటగిరీల్లో ప్రతిభావంతులైన కళాకారులను, టెక్నీషియన్లను, ఈవెంట్ రంగంలో అనుభవం ఉన్న సీనియర్లను సత్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సందీప్, షరీఫ్‌ఖాన్, సురేష్‌కుమార్, జి.ఎన్.రాజు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరం

ఎండాడ, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ఎండాడలో ప్రారంభించారు. దీన్ని కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఎమ్మెఓఎన్, గీతం కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేశారు. గంటా మాట్లాడుతూ.. నిర్మాణ రంగానికి బలంగా నిలిచే కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన కార్యక్రమం అభినందనీయమని వెల్లడించారు. క్రెడాయ్ కార్యనిర్వాహక సభ్యులు మాట్లాడుతూ. . సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. నిర్మాణ రంగంలో పని చేస్తున్న 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు తదితర సేవలు అందించామన్నారు. క్రెడాయ్ ఛైర్మన్, అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

లారీ, జేసీబీ సీజ్

పద్మనాభం, న్యూస్‌టుడే: ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ఒక లారీ, జేసీబీని సీజ్ చేసినట్లు సీఐ సీహెచ్.శ్రీధర్ తెలిపారు. రేవిడి పంచాయతీ రౌతులపాలెం గ్రామంలో శనివారం ఉదయం మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేయగా లారీ, జేసీబీ యంత్రం పట్టుబడినట్లు పేర్కొన్నారు. వీటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

అధిక విద్యుత్తు ఛార్జీలతో ప్రజలపై భారం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే రహమాన్ అన్నారు. తగరపువలసలోని ఆ పార్టీ కార్యాలయం జీఆర్ భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. వైకాపా మాదిరిగా కూటమి ప్రభుత్వం భారీగా విద్యుత్తు ఛార్జీలను, సర్దుబాటు ఛార్జీలను పెంచి ప్రజలపై తీవ్ర భారం వేస్తోందన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మరుపిళ్ల పైడిరాజు, ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక సహకార సంఘాలకు ఛైర్మన్ల నియామకం

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను ప్రభుత్వం నియమించింది. ఇందులో ఒకరు ఛైర్మన్, ఇద్దరు సభ్యులుగా ఉంటూ సంఘం కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. నాలుగు మండలాల్లో మొత్తం 11 సహకార సంఘాలకు 8 సంఘాలకు తొలివిడతలో కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తగరపువలస, బాందేవపురం, వేములవలస పీఏపీఎస్‌లకు మలివిడతలో నియమించనున్నట్లు తెలిపారు. ★ నూతన కమిటీలు ఎన్నికలు జరిగే వరకు లేదా ఆరు నెలలు ఆ పదవిలో ఉంటాయి. గతంలో ఎన్నికల ద్వారా ఛైర్మన్లు, డైరెక్టర్లు ఎన్నికయ్యేవారు. అయితే వైకాపా వచ్చాక త్రిసభ్య కమిటీ విధానాన్ని తెచ్చింది. కూటమి వచ్చాక వారి స్థానంలో పర్సన్ ఇన్‌ఛార్జులకు బాధ్యతలు అప్పగించింది. తాజాగా త్రిసభ్య కమిటీలను నియమించింది.

మండలం	సహకార సంఘం	ఛైర్మన్	సభ్యులు
భీమిలి	మజ్జివలస	గుడ్డాల ఎల్లయ్య	కాగితాల రమణ, కాళ్ల సత్యనారాయణ
విశాఖరూరల్	మధురవాడ	పోతిన ప్రసాద్	బైపల్లి పైడిరాజు, పోతిన వెంకటమీనాక్షి
పద్మనాభం	పద్మనాభం	మొకర అప్పలనాయుడు	కొండపల్లి నారాయణప్పడు, కిలారి రమణ
పద్మనాభం	రెడ్డిపల్లి	కర్రిరెడ్డి శ్రీరాములు	కారేపు కృష్ణ, కోరుకొండ అప్పలరాజు
పద్మనాభం	గంధవరం	జుత్తాడ గణేశ్	లగుడు సన్యాసినాయుడు, రొంగలి అప్పల సూర్యనారాయణ
పద్మనాభం	పాండ్రంగి	బర్నాల సత్య శ్రీనివాసరావు	దొంతల అప్పలనాయుడు, పాండ్రంగి అప్పలనాయుడు
ఆనందపురం	శొంఠ్యాం	గండ్రెడ్డి సోంబాబు	అగరపు దేముడు, గండ్రెడ్డి వెంకటరావు
ఆనందపురం	ఆనందపురం	పాండ్రంకి అప్పలరాజు	యర్రా బంగారునాయుడు, మీసాల రామునాయుడు

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు.. రాష్ట్రానికి గర్వకారణం

కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో బయోమైనింగ్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కమిషనర్ కేతన్‌గార్గ్

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదు కార్పొరేషన్‌లకు స్వచ్ఛసర్వేక్షణ్ కేటగిరీల్లో జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ పేర్కొన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డ్‌లో జిగ్మా సంస్థ నిర్వహిస్తున్న బయో మైనింగ్ విధానంలో వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చే ప్రక్రియను కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో పెద్దఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా విశాఖ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో మినిస్టీరియల్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో రాజమహేంద్రవరం కైవసం చేసుకుందన్నారు. సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతికి అవార్డులు వచ్చాయన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణకు 95 ఎలక్ట్రికల్ వాహనాలను విశాఖ నగరపాలక సంస్థకు త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు. ★ రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తొలగించే ప్రక్రియ చేపట్టామన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో 2 లక్షల మెట్రిక్ టన్నులను పునర్వినియోగం చేసేందుకు జిగ్మా సంస్థకు అప్పగించగా 80.9 శాతం పూర్తయిందన్నారు. డంపింగ్‌యార్డులు లేని రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. జిందాల్ సంస్థ సైతం చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియను 15 నుంచి 20 మెగావాట్లు పెంచేందుకు సిద్ధమైందన్నారు. జాతీయస్థాయిలో అవార్డు లభించడం ఆనందదాయకమని కమిషనర్ కేతన్‌గార్గ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్‌కుమార్, జెడ్సీ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రత్నాకర్‌రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform to General Public that my client Chanchali Krishna Murthy, S/o. Rama Murthy, resident of Pothinamallayyapalem, Visakhapatnam intends purchase the below mentioned schedule property from (1) Kovvuri Veera Manikanta Reddy and (2) Kovvuri Sathireddy sons of Late Saibaba Reddy residents of Pasalapudi Village, Rayavaram Mandal, East Godavari District, if any one is having any objection, they can intimate the same to my client or to me orally or in writing within 15 days from the date of this public notice

SCHEDULE PROPERTY:

All that site of an extent of 200 sq.yds or 167.226 sq.mts covered by VUDA Approved Layout Plot No.8 vide BLP No.26/98, LP No.1/2003 covered by Sy.No.183/6 Part of Tallavalasa Village, Tallavalaa Village Panchayathi limits, Bheemunipatnam Mandal, Anandapuram Sub Registry, Visakhapatnam District and bounded by: **East:** Plot Nos.11 & 12; **South:** Plot No.9; **West:** 40' wide Road; **North:** Plot No.7.

R. PARAMESWARA RAO, P.A. RAO (RAJU), Advocates
D.No. 10-50-34, Shop No. 12, Waltair Main Road, Rama Nagar, Visakhapatnam-2. **Cell: 8247473720**

అన్నప్రసాద పథకానికి విరాళాలు

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న ప్రొటోకాల్ పర్యవేక్షకుడు విక్రమ్, విరాళాల కేంద్రం ఉద్యోగి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధారకు చెందిన బి.నాగేశ్వరరావు రూ.1,00,116, విజయవాడలోని రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన డి.శ్రీనివాస అరవింద్ వర్మ, ప్రియాంక దంపతులు రూ.1,01,116 విరాళాలను నగదు రూపంలో సమర్పించారు. అధికారులు దాతల కుటుంబాలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

అప్పన్న సన్నిధిలో పీయూసీ ఛైర్మన్

కూన రవికుమార్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న డిప్యూటీ ఈవో రాధ, తదితరులు

సింహాచలం, న్యూస్‌టుడే: పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ (పీయూసీ) ఛైర్మన్ కూన రవికుమార్ శనివారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఈవో ఎస్.రాధ, డీఈఈ రామరాజు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో రాధ, ఆలయ పర్యవేక్షకుడు త్రిమూర్తులు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

అశోక్ గజపతిరాజుకి వేదాశీర్వచనం

అశోక్ గజపతిరాజుతో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, పాల్గొన్న ఈవో త్రినాథరావు

సింహాచలం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ మహోత్సవం విజయవంతంగా జరిగిన నేపథ్యంలో ఈవో వేంద్ర త్రినాథరావు అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజును శనివారం విజయనగరంలోని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పండితులు వేదమంత్రాలతో అశోక్‌ను ఆశీర్వదించారు. ఈవో త్రినాథరావు స్వామివారి ప్రసాదం, శేషమాలతో సత్కరించారు. కార్యక్రమంలో డీఈఈ రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్న కొండపై భక్తుల రద్దీ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో పాటు రెండో శనివారం నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాకతో కేశఖండనశాల, దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల విక్రయశాలలు రద్దీగా మారాయి. ఈవో త్రినాథరావు ఆధ్వర్యంలో భక్తులకు సదుపాయాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 40 వేల మంది స్వామిని దర్శించుకున్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పేర్కొన్నారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా ఆధ్వర్యంలో శనివారం భీమిలి రెల్లివీధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుప్పిలి దుర్గ, తెదేపా నాయకులు మురళి, రాజు, పోతురాజు, పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

జోన్-3 ఈపీడీసీఎల్ ఈఈ సింహాచలంనాయుడును కలిసిన తెలుగునాడు విద్యుత్తు సంఘం నాయకులు

మధురవాడ, న్యూస్‌టుడే: తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సింహాచలం నాయుడును తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా విధులు స్వీకరించిన ఈఈ విజయవంతంగా సేవలందించాలని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తెలుగునాడు విద్యుత్తు సంఘం అండగా ఉంటుందన్నారు. సంఘం నాయకులు, డిస్కం అధ్యక్షుడు బి.ఎం.నాయుడు, జిల్లా అధ్యక్షుడు వేదుల నగేష్, జోన్-3 డివిజన్ ప్రెసిడెంట్ కె.రవికిశోర్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యవర్గానికి సత్కారం

మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామస్వామినాయుడు, డైరెక్టర్ గురునాయుడును సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, సందీప్, తదితరులు

తగరపువలస, న్యూస్‌టుడే: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, డైరెక్టర్ పడగల గురునాయుడును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త సందీప్ మాట్లాడుతూ సామాన్య కుర్రాడిని మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా చేసిన ఘనత జనసేనకే దక్కుతుందన్నారు. జనసేన భీమిలి మండల అధ్యక్షులు నక్కా శ్రీధర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి : సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ వల్లభగణపతి కాళింగ వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.సంతోష్‌కుమార్, పి.బాబూరావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. సంబంధిత కులానికి ప్రభుత్వాధికారులు బీసీ-డీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. డి.రాజేష్, గుడ్ల రమేష్ తదితర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

12 గంటలు మాత్రమే

80%

భారీ విక్రయం

ప్రీమియం బ్రాండ్ల దుస్తులు

13th July-Sunday

ONLY AT RADISSON BLU RESORT, Visakhapatnam, Beach Road, Yenada

ప్రత్యేకమైన ప్రీమియం బ్రాండ్ల దుస్తులు మరియు ఉపకరణాలు
ఎంఆర్‌పి 3500-8000 గలవి కేవలం రూ.500-1500/- లకు మాత్రమే విక్రయించబడుతాయి.

బ్రాండెడ్ షర్టులు, జీన్స్, ట్రౌజర్లు, టి-షర్టులు ఎంఆర్‌పి 2000-3000
కేవలం రూ. 300/- లకు మాత్రమే కొనండి

పురుషుల మరియు మహిళల బ్రాండెడ్ దుస్తులు ఎంఆర్‌పి 2500-4000
కేవలం రూ. 500/- లకు మాత్రమే కొనండి

మిక్స్ వెరైటి కౌంటర్: ఫార్మల్స్, కాజువల్స్ మరియు నైట్ వేర్

మహిళలు, పురుషులు, పిల్లలు: దుస్తులు, షూస్-సాండల్స్ మరియు ఉపకరణాలు
ఎంఆర్‌పి రూ.999-1999 విలువ.. రూ.100/- మరియు 200/- లకు మాత్రమే కొనండి.

NOTE: (1) MRP has been mentioned on average basis of the stock; (2) Public mixes the Stock from one counter to another tables so please cross verify the rates at cash counter (3) Exchange facility is available, refunds are avoided (4) Please take care of your valuable stuff (5) More Brand available at the venue which are not shown in display of the ad

ఆది 13 జులై-25

DIGITAL PAYMENT ACCEPTED

FREE ENTRY FREE PARKING

Radisson BLU RESORT VISAKHAPATNAM

RADISSON BLU RESORT, Survey No: 106, Rushikonda, Beach Road Yendada, Visakhapatnam, Andhra Pradesh 530045

విశాఖ తూర్పు

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధారకు చెందిన బి. నాగేశ్వరరావు రూ. 1,00,116, విజయవాడలోని రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన డి. శ్రీనివాస అరవింద్ వర్మ, ప్రియాంక దంపతులు రూ. 1,01,116 విరాళాలను నగదు రూపంలో సమర్పించారు. అధికారులు దాతల కుటుంబాలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. 28వ వార్డు ఊటగెడ్డలో శనివారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి, తెదేపా శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో ఇప్పటికే చాలా వరకు అమలు చేసినట్లు చెప్పారు. త్వరలో మిగిలిన హామీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి తెదేపా యాప్‌లో నమోదు చేశారు. వార్డు తెదేపా అధ్యక్షులు నక్కా కనకరాజు, నాయకులు పైడిరాజు, సురేష్, కనకమహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
ఎంవీపీ కాలనీ: 8008574768
మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు అంబేద్కర్ కాలనీ నుంచి పార్వతీనగర్ మీదుగా ప్రవహిస్తున్న కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు వృద్ధి చెంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – కేశవరావు, అంబేద్కర్ కాలనీ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. –ఆర్. రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే ?: 19వ వార్డు లాసన్స్‌బేకాలనీ రెండో వీధిలో కొంతకాలంగా చెత్త పేరుకుపోయింది. సిబ్బంది సరిగా తరలించడంలేదు.– లక్ష్మి, స్థానికురాలు ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: పదో వార్డు పరిధి పాతడెయిరీఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ వరకు ప్రధాన రహదారిలో పశువుల సంచారం అధికంగా ఉంది. రాత్రివేళల్లో వాహనాలు వీటిని ఢీకొట్టి ప్రమాదాల బారిన పడుతున్నారు. – ఆనంద రావు, సుందరనగర్. ✓: పశువుల యజమానులకు జరిమానా విధించి సమస్యను పరిష్కరిస్తాం. –డాక్టర్ ఎస్.కిషోర్, పశువైద్యాధికారి.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ బీచ్‌కి కళాశాల కూడలి నుంచి పాతడెయిరీఫారం కూడలి వరకు సంతకరకు వేగనిరోధకాలు లేకపోవటంతో వాహనచోదకులు అతివేగంగా వెళ్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. – శ్రీనివాస్, సుందరనగర్. ✓: పోలీసుల సహకారం తీసుకుని అవసరమైన ప్రాంతాల్లో వేగనిరోధకాలు ఏర్పాటు చేస్తాం. – వెంకటరావు, ఏఈ.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు హెచ్‌బీకాలనీ, సింహాద్రిపురం ప్రాంతాల్లో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రుళ్లు దాడులు చేస్తున్నాయి. –సుధాకర్, హెచ్‌బీకాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి కుక్కలను పట్టుకుని తరలిస్తాం. – కిషోర్‌కుమార్, పశువైద్య అధికారి.

వస్తోంది.. అత్యాధునిక ఇండోర్ స్టేడియం..!

ఆరిలోవలో రూ. 14కోట్లతో నిర్మాణానికి సన్నాహాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతమైన ఆరిలోవ వేగంగా విస్తరిస్తోంది. ఇక్కడ లక్షకుపైగా జనాభా ఉన్నారు. ఈ ప్రాంతంలో యువత ఆడుకునేందుకు క్రీడా మైదానం లేదు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. క్రీడా మైదానం కోసం హెల్త్ సిటీకి సమీపంలో సుమారు 3ఎకరాల స్థలం కేటాయించినా ఇప్పటి వరకు అభివృద్ధి చేయలేదు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో హడావుడిగా అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. తర్వాత దాని గురించి పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇక్కడ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.



ఆరిలోవ హెల్త్‌సిటీ సమీపంలోని క్రీడా మైదానం

20ఏళ్లుగా నలుగుతూనే ఉంది..

ఆరిలోవ ప్రాంతంలో హెల్త్ సిటీని అభివృద్ధి చేసేందుకు ఏపీఐఐసీకి 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం వంద ఎకరాల స్థలం కేటాయించింది. అందులో వివిధ కార్పొరేట్ ఆసుపత్రులకు స్థలాలు ఇచ్చారు. గ్రీన్‌బెల్ట్, ఇతర సామాజిక అవసరాల కోసం కొంత స్థలం వదలాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీంతో క్రీడా మైదానం కోసం సుమారు 3 ఎకరాల స్థలం అప్పట్లో కేటాయించారు. 2014-19లో శాప్ ద్వారా రూ.2 కోట్ల వ్యయంతో క్రీడా మైదానంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మొత్తం సరిపోదని స్థలం జీవీఎంసీకి ఇస్తే అభివృద్ధి చేస్తామని అప్పటి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ కోరారు. దీంతో జీవీఎంసీకి ఆ స్థలాన్ని అప్పగించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఇక్కడ క్రీడా మైదానం అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. జీవీఎంసీ పాలకవర్గం పట్టించుకోలేదు. ఎన్నికల ముందు ప్రజల్ని మభ్యపెట్టడానికి శంకుస్థాపన మాత్రం చేశారు.

ఖేలో ఇండియా పథకంలో అభివృద్ధి... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు క్రీడా మైదానం అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఇక్కడ రూ.14 కోట్ల వ్యయంతో అన్ని వసతులతో కూడిన ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఖేలో ఇండియా పథకం ద్వారా ఈ స్టేడియం నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెలగపూడి తెలిపారు. త్వరలో వివరాలు ఖరారవుతాయని పేర్కొన్నారు.

ఏడాది పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డులో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు పథకాలను అందజేసిందన్నారు. తెదేపా నాయకులు బుగత సత్యనారాయణ, ఎం. రవికుమార్, గోవింద్, సత్తిబాబు పాల్గొన్నారు.

15వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రీవిద్య తదితరులు

రైలులో ప్రయాణికుడికి గుండెనొప్పి

ఆసుపత్రికి తరలించిన పోలీసులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రయాణంలో తీవ్ర గుండె నొప్పితో బాధపడుతున్న ఓ యువకుడిని ఆర్పీఎఫ్ పోలీసులు ఆసుపత్రి తరలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖరగ్‌పూర్‌కు చెందిన వి.మనోహర్(30) ఇటీవల నగరంలోని బంధువుల ఇంటికి వచ్చారు. శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలు బయల్దేరిన కొద్దిసేపటికే ఆయనకు గుండె నొప్పి వచ్చింది. దీంతో సింహాచలంలో ఉన్న బంధువులకు ఆయన సమాచారం ఇచ్చారు. బంధువులు సింహాచలం రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఆర్పీఎఫ్ పోలీసులకు విషయం చెప్పారు. అయితే ఆ రైలుకు ఆ స్టేషన్‌లో హాల్ట్ లేదని పోలీసులు తెలిపి.. అత్యవసర విభాగాన్ని సంప్రదించేలోపే రైలు స్టేషన్‌కు వచ్చేసింది. అయితే ఆ సమయంలో అనుకోకుండా రెడ్ సిగ్నల్ పడటంతో రైలు ఆగింది. వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులు సంబంధిత బోగీ వద్దకు వెళ్లి ఆ వ్యక్తిని రైలు నుంచి దింపి సొంత వాహనాల్లో గోపాలపట్నంలోని బెహరా ఆసుపత్రికి తరలించారు. యువకుడిని ఆసుపత్రికి తరలించిన ఆర్పీఎఫ్ పోలీసులు జి.సీతారామ్, నాగేశుడుకి బాధితుడి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

వీల్‌ఛైర్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

కాలనీల్లో పోలీసుల తనిఖీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు శ్రీకాంత్ నగర్‌లోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహసముదాయం వీధుల్లో ఆరిలోవ పోలీసులు సోదాలు చేశారు. శనివారం ఉదయం 5 గంటల సమయంలో సీఐ మల్లేశ్వరరావు నేతృత్వంలో పోలీసుల బృందం ఇళ్ల ముందు నిలిపి ఉంచిన వాహనాలను పరిశీలించారు. లైసెన్సులు లేని 7 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కాలనీలో నిషేధిత వస్తువులు, గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడానికి ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేసినట్లు చెప్పారు. ఇద్దరు ఎస్సైలు, నలుగురు కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌నగర్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

కొడిగట్టిన దీపాలు.. అంధకారంలో వీధులు

సెక్టార్-9లో వెలగని దీపాలు

క్లిక్ టుడే

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సెక్టార్-9 డీఆర్‌డీఏ కార్యాలయం సమీపంలో కొంత కాలంగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు వీధంగా అంధకారంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. వీధి కుక్కలు, దొంగల భయం ఉండటంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఆందోళనగా ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీపాలకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. దీనిపై వీధి దీపాల నిర్వహణ ఏఈ వివరణ కోరగా త్వరలో మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వచ్చేది సన్నటి ధార.. దాహార్తి తీరేనా..!

దర్పణం

రవీంద్రనగర్‌లో కుళాయి నుంచి ధారగా వస్తున్న నీరు

పదోవార్డు రవీంద్రనగర్‌లో పది రోజులుగా కుళాయిల నుంచి మంచినీరు సన్నటి ధారగా వస్తుండడంతో స్థానికులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఎండలు మండిపోతుండడంతో నీటి వాడకం అధికమైంది. ఈ తరుణంలో కుళాయిల నుంచి అయిదారు బిందెలు కూడా రావడం లేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. నీటిధార పెంచాలని, కనీసం 45 నిమిషాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై మంచినీటి సరఫరా విభాగ ఏఈ సురేష్ వివరణ కోరగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

–న్యూస్‌టుడే, విశాలాక్షినగర్

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అతిగా మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందాడు. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లల ఎండాడ ప్రాంతానికి చెందిన ఉమామహేశ్వరరావు (40) శనివారం తెల్లవారుజామున బీచ్‌రోడ్డులోని గిరిజన సహకార సంస్థ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై నిద్రించగా ఉదయం సమయానికి మృతి చెంది ఉన్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ పైడయ్య, హెచ్.సి. నారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఉమామహేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసై సరిగా ఇంటికి వెళ్లడం లేదని పోలీసులు తెలిపారు. రాత్రిపూట రోడ్లపై తిరుగుతూ ఎక్కడ పడితే అక్కడ నిద్రపోతున్నాడని చెప్పారు. పక్షపాతం కూడా ఉందన్నారు. అతిగా మద్యం తాగడంతో మృతి చెంది ఉండవచ్చని పేర్కొన్నారు.

స్పందనకు వందనం

దోమల నివారణకు చర్యలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ ఆరు, ఏడు సెక్టార్లలో దోమలు పెరిగిపోయి స్థానికులు చర్మవ్యాధులు, జ్వరాల బారిన పడుతున్నారని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో ఫాగింగ్ చేయించి దోమల నివారణ చర్యలు తీసుకున్నారు.

ఎట్టకేలకు చెత్త తరలింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు ఎంఎంటీసీకాలనీలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలను తరలించి శుభ్రం చేయించారు.

కాలువలో పూడిక తొలగించారు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి 21వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్ స్పందించారు. కాలువలో పూడిక తొలగించి మురుగు పారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

అగ్రిమెంట్‌పై ఒప్పంద సహాయ ఆచార్యుల నిరసన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద(కాంట్రాక్ట్) సహాయ ఆచార్యులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. శుక్రవారం రాత్రి వారంతా ఏయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో సమావేశం నిర్వహించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ ఒప్పంద సహాయ ఆచార్యుల నుంచి అగ్రిమెంట్‌లపై సంతకాలు తీసుకోవాలని విభాగాధిపతులను ఆదేశించినట్లు ప్రచారం జరిగింది. సంతకాలు చేయకపోతే తరగతులకు హాజరు కావద్దని చెప్పడంతో వారు వీసీతో సమావేశమై తమ వాదన వినిపించారు. కొద్దిరోజులుగా సద్దుమణిగిన ఈ సమస్య శుక్రవారం సాయంత్రం మళ్లీ తెరపైకి వచ్చింది. ఏయూలోని విభాగాధిపతులకు అగ్రిమెంట్‌లు పంపించి 14వతేదీ నాటికి సంతకాలు తీసుకోవాలని వీసీ ఆదేశించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఒప్పంద సహాయ అధ్యాపకులు శుక్రవారం సాయంత్రం ఏయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఏళ్లుగా ఏయూలో పనిచేస్తున్నామని, తమ సీనియార్టీని అధికారులు గుర్తించడంలేదని, అసంబద్ధ నిబంధనలు పొందుపర్చి సంతకాలు చేయమనడం భావ్యం కాదన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఎంపీ శ్రీభరత్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను కలిసి సమస్యను వివరిస్తామన్నారు. ఏయూలోని అన్ని విభాగాల్లో 98మంది ఒప్పంద సహాయ ఆచార్యులు పనిచేస్తున్నారు.

రైల్వే జోన్ స్థలానికి కొత్తమార్గం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ ప్రాంతంలోని దక్షిణ కోస్తా రైల్వేజోన్ స్థలానికి వెళ్లేందుకు బీఆర్టీఎస్, శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల మీదుగా కొత్తగా రోడ్డు వేస్తున్నారు. మధ్యలో ఒకచోట కాలువపై కల్వర్టు నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకు ముడసర్లోవ డంపింగ్ యార్డు మీదుగా కొండ పక్కనున్న రోడ్డులో రాకపోకలు జరుగుతున్నాయి. ఇది బీఆర్టీఎస్ నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొత్తమార్గం శ్రీకృష్ణాపురం నుంచి సుమారు అర కిలోమీటరు దూరం ఉంటుంది. ఇటీవల జీఎం సందీప్ మాథుర్ జోన్ ప్రాంతానికి పాత మార్గం గుండా వెళ్లారు. అక్కడ పెద్దఎత్తున భవన నిర్మాణ సామగ్రి ఉండడం చూశారు. ఆయన ఆదేశాల మేరకు కొత్త మార్గం పనులు ప్రారంభమయ్యాయి. 12 అంతస్తుల్లో జోన్ ప్రధాన కార్యాలయం నిర్మించనున్నారు. పునాదుల నిర్మాణానికి స్థలంలో సుమారు 20అడుగుల లోతు తవ్వుతున్నారు. పనులు చేసే కార్మికుల కోసం 20 వరకు తాత్కాలిక గృహాలు నిర్మించారు. రెండు కంటైనర్లలో కార్యాలయం ఏర్పాటు చేశారు.

కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు

కార్యాలయం పునాదుల కోసం తవ్వుతున్న దృశ్యం

ఇరుకు దారులు.. అడ్డదిడ్డంగా వాహనాలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే:

జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెం, ఉమానగర్ ప్రాంతాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. ప్రధానంగా పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఇళ్ల నుంచి తడి-పొడి చెత్త సేకరణ సక్రమంగా జరగడంలేదని స్థానిక మహిళలు చెబుతున్నారు. కాలువల్లో పూడికలు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు విపరీతంగా వృద్ధి చెందడంతో సాయంత్రమైతే నివాసితులు తలుపులు తెరవలేకపోతున్నారు. అదే విధంగా తక్కువ సమయం తాగునీటిని సరఫరా చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

✦ ఈ ప్రాంతంలో ద్విచక్రవాహనం కూడా వెళ్లలేని విధంగా రహదారులు ఇరుగ్గా ఉన్నాయి. అక్కడే భవననిర్మాణ సామగ్రి వేయడంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వార్డుల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నా సచివాలయ సిబ్బంది కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. రహదారిపై భవన నిర్మాణ సామగ్రి వేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

✦ ఈ ప్రాంతంలో ఇళ్ల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపివేయడంతో వాటిని దాటుకుని వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు స్తంభాలకు కేబుల్ తీగలు పిచ్చుకగూళ్లను తలపిస్తూ ప్రమాదకరంగా మారాయి. ఇళ్ల వద్ద చేతికి అందే ఎత్తులో విద్యుత్తు, కేబుల్ తీగలు కనిపిస్తున్నాయి. హెచ్‌బీకాలనీ, సింహాద్రిపురం కొండవాలు ప్రాంతాలతోపాటు ఉమానగర్, పాత వెంకోజీపాలెం, జేఆర్‌నగర్ ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయడం లేదు. చీకటి పడితే స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

✦ ఇరుకుదారుల్లో తాగునీటి పైపులైన్లు అడ్డంగా ఉండడంతో నివాసితులు అవస్థలు పడుతున్నారు. హెచ్‌బీకాలనీ, పాతవెంకోజీపాలెం, కొత్తవెంకోజీపాలెం, జేఆర్‌నగర్ ప్రాంతాల్లో శునకాలు అధికంగా ఉన్నాయి. ఇవి చిన్నపిల్లలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

రహదారిలో అడ్డుగా పైపులైను

పాతవెంకోజీపాలెంలో స్తంభానికి చుట్టేసిన కేబుల్ తీగలు

కనీస వేతనాల చెల్లింపునకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఆశావర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జగదాంబకూడలిలోని సిటూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా... గత ఎన్నికల్లో ఆశావర్కర్స్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు.

అప్పన్న కొండపై భక్తుల రద్దీ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో పాటు రెండో శనివారం నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాకతో కేశఖండనశాల, దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల విక్రయశాలలు రద్దీగా మారాయి. ఈవో త్రినాథరావు ఆధ్వర్యంలో భక్తులకు సదుపాయాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 40 వేల మంది స్వామిని దర్శించుకున్నారు.

అప్పన్న సన్నిధిలో పీయూసీ ఛైర్మన్

సింహాచలం, న్యూస్‌టుడే: పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ (పీయూసీ) ఛైర్మన్ కూన రవికుమార్ శనివారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఈవో ఎస్.రాధ, డీఈఈ రామరాజు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

CHANGE OF NAME

I, PANGA VENKATARAMANAYYA (New Name) S/o Ramaswamy, previously called PANGA VENKATA RAO, resident of D.No.53-35-3, GF-3, Kameshwari Kuteeram, KRM Colony, Maddilapalem, Visakhapatnam -530013, AP. Now changed my name from PANGA VENKATA RAO (Old Name) to PANGA VENKATA RAMANAYYA (New Name). Henceforth i will be called as PANGA VENKATA RAMANAYYA (New Name) for all purpose.

LOSS OF PASSPORT

I, BADIREDDI GOWRI NAIDU, S/o Suryanarayana, D.No. 13-1165, Drivers Colony, Arilova, Visakhapatnam, Ap. I have lost my Passport Number: E6990917. While I was travelling from pedagadili to arilova drivers colony on 01-05-2025. If anyone finds it, please contact the phone number below. Phone Number: 9640001416

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం

I.A. 503/2023 O.S. 361/2022

బిట్వీన్
అద్దేపల్లి రామసుబ్బారావు వగైరాలు ... పిటీషనర్స్
మధ్య
భీముని వెంకటరమణ వగైరాలు ... రెస్పాండెంట్స్

R34: అరిగె రామానుజాచార్యులు, S/o. అప్పల సూర్యారావు, 54 సం॥, ఉద్యోగి, విశాలాక్షి నగర్, విశాఖపట్నం.
R35: అరిగె తేజ, S/o. రామానుజాచార్యులు, 30 సం॥, ప్రైవేటు ఉద్యోగి, విశాలాక్షి నగర్, విశాఖపట్నం.

పై నెంబరు గల పిటీషన్‌లో 34, 35 రెస్పాండెంట్లుగా మీరు ఉన్నారు. పిటీషనర్స్ మీకు ఎన్నిమార్లు కోర్టు నోటీసులు పంపినను అములుకాని కారణంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీచేసే విధముగా ఆర్డరు పొందియున్నారు. కావున వాయిదా 24-7-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట ప్లీడరు గారి ద్వారా గాని, స్వయంగా గాని తమ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమందు పిటీషన్ తదుపరి చర్యలు జరుపబడును.

వాయిదా తేదీ: 24-7-2025
సం/- మద్దా శ్రీనుబాబు, అడ్వకేట్
తాడేపల్లిగూడెం, సెల్: 99637 39591

దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

మహిళకు తీవ్రగాయాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన జి.నాగఅపర్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె మరికొంత మందితో కలసి శనివారం ఉదయం రాజమహేంద్రవరంలో రైలు దిగి ఆటోలో వాడపల్లి వెళ్తుండగా లొల్ల లాకుల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జవగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాగఅపర్ణకు ఎడమ చేతి నాలుగు వేళ్లు తెగిపడ్డాయి. 108 వాహనం ఈఎంటీ ఎన్. రవిశేఖర్, పైలట్ కె.కిశోర్‌బాబు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన అపర్ణ

మర్యాదపూర్వక కలయిక

సింహాచలం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ మహోత్సవం విజయవంతంగా జరిగిన నేపథ్యంలో ఈవో వేండ్ర త్రినాథరావు అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజును శనివారం విజయనగరంలోని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పండితులు వేదమంత్రాలతో అశోక్‌ను ఆశీర్వదించారు. ఈవో త్రినాథరావు స్వామివారి ప్రసాదం, శేషమాలతో సత్కరించారు.

అశోక్ గజపతిరాజుతో ఈవో త్రినాథరావు, ప్రధానార్చకులు

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రానికి గర్వకారణం

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదు కార్పొరేషన్‌లకు స్వచ్ఛసర్వేక్షణ్ కేటగిరీల్లో జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ పేర్కొన్నారు. కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌లో జిగ్మా సంస్థ నిర్వహిస్తున్న బయో మైనింగ్ విధానంలో వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చే ప్రక్రియను కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో పెద్దఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా విశాఖ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో మినిస్టీరియల్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో రాజమహేంద్రవరం కైవసం చేసుకుందన్నారు. సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతికి అవార్డులు వచ్చాయన్నారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త సేకరణకు 95 ఎలక్ట్రికల్ వాహనాలను విశాఖ నగర పాలక సంస్థకు త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు.

బయోమైనింగ్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

విశాఖ ఉత్తరం

● విశాఖ ఉత్తరం ● విశాఖ దక్షిణం

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 41వ వార్డు పరిధి కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టకపోవడంతో దోమల బెడద ఎక్కువై, వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. –రాజుబాబు,జ్ఞానాపురం ✓: సిబ్బందిని పంపి, దోమల నివారణకు మందు పిచికారి చేయిస్తాం. –శ్రీనివాస్, మలేరియా విభాగం అధికారి.

అల్లిపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 34వ వార్డు పరిధిలోని మురుగు కాలువల్లో పూడికలు పేరుకుపోయి, మురుగునీరు స్తంభిస్తుంది. –పి.అప్పన్న, కొబ్బరితోట ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, శుభ్రత పనులు చేయిస్తాం. –అప్పలరాజు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

గురుద్వారా, న్యూస్‌టుడే : ?: అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వెనుక మార్గంలో భారీ వాహనాలు నిలిపివేయడంతో విశాలమైన రహదారి ఆక్రమణకు గురవుతుంది. –వర్మ, స్థానికుడు ✓: ఇప్పటికే పలు మార్లు హెచ్చరించడం జరిగింది. వాహనాలకు చలానా విధించేలా చర్యలు తీసుకుంటాం. –వాణిశ్రీ, నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్సై

?: గురుద్వారా నుంచి సత్యం కూడలికి వెళ్లే జాతీయ రహదారిలోని గ్రీన్‌బెల్ట్ స్థలాలు వ్యర్థాలతో నిండిపోయి పచ్చదనం కరవైంది. –లలిత, స్థానికురాలు ✓: దూర ప్రాంతాల నుంచి తెచ్చి వ్యర్థాలు పోసేస్తున్నారు. వాటిని తొలగిస్తాం. ఇక నుంచి చెత్త వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. –వెంకటేశ్వరరావు, 24వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

మురళీనగర్, న్యూస్‌టుడే : ?: సెక్టార్-13 భరద్వాజ క్షేత్రం సమీపంలోని రహదారిలో గోతులు ఉన్నందున రాత్రుళ్లు రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. –రమేశ్‌నాయుడు, సెక్టార్–13 ✓: మీ సమస్యను పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు తీసుకుంటాం. –సుమన్, జీవీఎంసీ ఏఈ

కదలని వ్యర్థాలు.. కానరాని శుభ్రత

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 35వ వార్డు పరిధి పూర్ణమార్కెట్, రామకృష్ణ కూడలిలోని జీవీఎంసీ కూరగాయల మార్కెట్ల వద్ద నిత్యం భారీస్థాయిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. సకాలంలో వాటిని తరలించకపోవడంతో పశువులు అక్కడకు చేరి వాటిని చెల్లాచెదురు చేస్తున్నాయి. దీంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. తీవ్ర దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని క్రయవిక్రయదారులు ఆందోళన చెందుతున్నారు.

★ గత కొద్ది రోజుల నుంచి పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో మార్కెట్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఆదివారం, రెండో శనివారం, ఇతర సెలవు రోజుల్లో అయితే కనీసం శుభ్రత పనులు చేపట్టడం లేదని, దీంతో టన్నులకొద్దీ వ్యర్థాలు పేరుకుపోతున్నాయని నివాసితులు చెబుతున్నారు. ★ ఈ సమస్యపై వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, వార్డు సచివాలయం కార్యదర్శులకు ఫిర్యాదు చేస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శుభ్రత చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రామకృష్ణ కూడలిలోని జీవీఎంసీ మార్కెట్ వద్ద

పూర్ణమార్కెట్ సమీపంలో ఇలా...

ప్రజల యోగ క్షేమాలు తెలుసుకోవడమే ధ్యేయం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రజల యోగ క్షేమాలు తెలుసుకోవడమే ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 43వ వార్డులో శ్రీనివాసనగర్‌లోని వందో నెంబర్ పోలింగ్ బూత్ పరిధిలో తెదేపా వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్, పాలమరశెట్టి శ్రీనివాసరావు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేతలు బొడ్డేటి శ్రీదేవి, సూర్యకుమారి, కన్నారావు, ఎస్.జె.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేస్తున్న పాలమరశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేటి మోహన్ తదితరులు

అలరించిన భక్తి గీతాలాపన

మురళీనగర్, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతజయంతి వేడుకల్లో భాగంగా జీవీఎంసీ 49వ వార్డు మంచుకొండవారి తోటలో శనివారం నిర్వహించిన అర్ధ ఏకాహం భజనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. 5 గ్రామాలకు చెందిన భజన మండలి భక్తులు పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 108 భజన కీర్తనలు పాడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేసినట్లు పట్టాభిరెడ్డితోట భజన మండలి నిర్వాహకుడు జగదీశ్ తెలిపారు.

భజనలు చేస్తున్న కాలనీవాసులు

బుల్లయ్య కళాశాలతో సీఐటీడీ అవగాహన ఒప్పందం

సీతంపేట, న్యూస్‌టుడే: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజినీరింగ్(అటానమస్) కళాశాల, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) మధ్య శనివారం కళాశాలలో నైపుణ్య శిక్షణకు సంబంధించి అవగాహన ఒప్పందం జరిగింది. సీఐటీడీ ప్రిన్సిపల్ డైరెక్టర్ విజయ్ కృష్ణకాంత్ మాట్లాడుతూ తమ సంస్థ బుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో పలు శిక్షణ కార్యక్రమాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అన్నిరకాల ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి, ఇండస్ట్రీ 4.0 అవసరాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు నూతన పరిజ్ఞానంతో సమకాలీన అంశాలపై పట్టు సాధించడం అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డి.దీపక్ చౌదరి, ఎమ్ఎస్ఎమ్ఈ కన్సల్టెంట్ ప్రకాశ్, అధ్యాపకులు, ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న ఇరు సంస్థల ప్రతినిధులు

రైల్వే జోన్ స్థలానికి కొత్తమార్గం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ ప్రాంతంలోని దక్షిణ కోస్తా రైల్వేజోన్ స్థలానికి వెళ్లేందుకు బీఆర్టీఎస్, శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల మీదుగా కొత్తగా రోడ్డు వేస్తున్నారు. మధ్యలో ఒకచోట కాలువపై కల్వర్టు నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకు ముడసర్లోవ డంపింగ్ యార్డు మీదుగా కొండ పక్కనున్న రోడ్డులో రాకపోకలు జరుగుతున్నాయి. ఇది బీఆర్టీసీ నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొత్తమార్గం శ్రీకృష్ణాపురం నుంచి సుమారు అర కిలోమీటరు దూరం ఉంటుంది. ఇటీవల జీఎం సందీప్ మాథుర్ జోన్ ప్రాంతానికి పాత మార్గం గుండా వెళ్లారు. అక్కడ పెద్దఎత్తున భవన నిర్మాణ సామగ్రి ఉండడం చూశారు. ఆయన ఆదేశాల మేరకు కొత్త మార్గం పనులు ప్రారంభమయ్యాయి. 12 అంతస్తుల్లో జోన్ ప్రధాన కార్యాలయం నిర్మించనున్నారు. పునాదుల నిర్మాణానికి స్థలంలో సుమారు 20అడుగుల లోతు తవ్వుతున్నారు. పనులు చేసే కార్మికుల కోసం 20 వరకు తాత్కాలిక గృహాలు నిర్మించారు. రెండు కంటైనర్లలో కార్యాలయం ఏర్పాటు చేశారు.

కార్యాలయం పునాదుల కోసం తవ్వుతున్న దృశ్యం

అప్పన్న సన్నిధిలో పీయూసీ ఛైర్మన్

సింహాచలం, న్యూస్‌టుడే: పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ (పీయూసీ) ఛైర్మన్ కూన రవికుమార్ శనివారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఈవో ఎస్.రాధ, డీఈఈ రామరాజు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో రాధ, ఆలయ పర్యవేక్షకుడు త్రిమూర్తులు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

● అప్పన్న కొండపై భక్తుల రద్దీ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారాంతం కావడంతో పాటు రెండో శనివారం నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాకతో కేశఖండనశాల, దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల విక్రయశాలలు రద్దీగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 40 వేల మంది స్వామిని దర్శించుకున్నారు.

స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి

కనీస వేతనాల చెల్లింపునకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఆశావర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జగదాంబకూడలిలోని సిటూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా... గత ఎన్నికల్లో ఆశావర్కర్స్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, హామీలను అమలు చేయాలని కోరారు. సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్, సంఘం గౌరవ అధ్యక్షురాలు పి.మణి, సభ్యులు ఎస్.పద్మ, మేరీ, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

పలువురు భక్తులకు తీవ్రగాయాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం ఆటోలో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖపట్నానికి చెందిన జి.నాగఅపర్ణ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె మరికొంత మందితో కలసి శనివారం ఉదయం రాజమహేంద్రవరంలో రైలు దిగి ఆటోలో వాడపల్లి వెళ్తుండగా లొల్ల లాకుల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జవగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాగఅపర్ణకు ఎడమ చేతి నాలుగు వేళ్లు తెగిపడ్డాయి. 108 వాహనం ఈఎంటీ ఎస్.రవిశేఖర్, పైలట్ కె.కిశోర్‌బాబు ఆమెకు ప్రథమ చికిత్స అందించి రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన అపర్ణ

దొర్లితే ప్రమాదమే..

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గం 14వ వార్డులో ప్రధాన రహదారుల పక్కన పెట్టిన పైపులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. 24 గంటల మంచినీటి సరఫరా కోసం వీటిని తెచ్చి ఇక్కడ డంపింగ్ చేశారు. పైపులు దొర్లకుండా కనీసం వాటి కింద ఎలాంటి వస్తువులు పెట్టలేదు. దీంతో అవి ఏమాత్రం దొర్లినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లే దారిలోనే ఉన్నా వీటిని అక్కడ నుంచి తరలించకపోవడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు వాటిని తరలించాలని కోరుతున్నారు.

దర్పణం

ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లే మార్గం పక్కన పైపులు

● నేడు విశాఖ హ్యూమర్ క్లబ్ వార్షికోత్సవం

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖ హ్యూమర్ క్లబ్ 25వ వార్షికోత్సవాన్ని ఈనెల 13న విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రావి గోపీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రముఖ సినీనటులు రావి కొండలరావు, గొల్లపూడి మారుతీరావు వంటి ప్రముఖలతో ప్రారంభించిన ఈ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఒక ఆదివారం హాస్యవల్లరి పేరుతో లఘునాటికలు వేస్తున్నామన్నారు.

● ‘హామీల అమలులో విఫలం’

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబూరావు పేర్కొన్నారు. అక్కయ్యపాలెం సమీప షాదీఖానా కల్యాణ మండపంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, వుడా మాజీ ఛైర్మన్ రవిరాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీశ్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● చికిత్స పొందుతూ ఒకరి మృతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై శనివారం రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. ఈనెల 7న అల్లిపురం సమీప ఏడుగుడుల వీధిలో 55 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా, స్థానికులు గుర్తించి 108లో కేజీహెచ్‌లో చేర్పించారు. ఆ వ్యక్తి అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడని, బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

● మనస్తాపంతో యువతి ఆత్మహత్య

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మనస్తాపంతో యువతి ఆత్మహ్యతకు పాల్పడిన ఘటనపై ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. విశాఖ చేపలరేవు సమీపంలో నివాసం ఉంటున్న యువతి(21)కి తల్లిదండ్రులు, తోబుట్టువులు ఉన్నారు. పదో తరగతి వరకు చదివి ఇంట్లోనే ఉంటున్న కుమార్తెకు తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అయితే గత కొన్నాళ్ల నుంచి మానసిక సమస్యలతో బాధపడుతున్న యువతి... శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ హుక్‌కు ఉరేసుకుంది. స్థానికులు గమనించి, వెంటనే కేజీహెచ్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రిమెంట్‌పై ఒప్పంద సహాయ ఆచార్యుల అభ్యంతరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద(కాంట్రాక్ట్) సహాయ ఆచార్యులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. శుక్రవారం రాత్రి వారంతా ఏయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో సమావేశం నిర్వహించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ ఒప్పంద సహాయ ఆచార్యుల నుంచి అగ్రిమెంట్‌లపై సంతకాలు తీసుకోవాలని విభాగాధిపతులను ఆదేశించినట్లు ప్రచారం జరిగింది. సంతకాలు చేయకపోతే తరగతులకు హాజరు కావద్దని చెప్పడంతో వారు వీసీతో సమావేశమై తమ వాదన వినిపించారు. కొద్దిరోజులుగా సద్దుమణిగిన ఈ సమస్య శుక్రవారం సాయంత్రం మళ్లీ తెరపైకి వచ్చింది. ఏయూలోని విభాగాధిపతులకు అగ్రిమెంట్‌లు పంపించి 14వతేదీ నాటికి సంతకాలు తీసుకోవాలని వీసీ ఆదేశించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఒప్పంద సహాయ అధ్యాపకులు శుక్రవారం సాయంత్రం ఏయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఏళ్లుగా ఏయూలో పనిచేస్తున్నామని, తమ సీనియార్టీని అధికారులు గుర్తించడం లేదని, అసంబద్ధ నిబంధనలు పొందుపర్చి సంతకాలు చేయమనడం భావ్యం కాదన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఎంపీ శ్రీభరత్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను కలిసి సమస్యను వివరిస్తామన్నారు. ఏయూలోని అన్ని విభాగాల్లో 98మంది ఒప్పంద సహాయ ఆచార్యులు పనిచేస్తున్నారు.

‘కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం’

సీతంపేట, న్యూస్‌టుడే: కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజా, దళిత పౌర సంఘాలు సమరశీల పోరాటాలు చేయాలని కారంచేడు ఉద్యమ సామాజిక కార్యకర్త భగత్‌సింగ్ పిలుపునిచ్చారు. కారంచేడు దళిత అమరవీరుల 40వ వర్ధంతి సభ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ కారంచేడులో జరిపిన దాడిలో ఐదుగురు దళితులు అసువులు బాశారన్నారు. కార్యక్రమంలో సావిత్రీబాయి ఫులే ట్రస్ట్ ఛైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి, న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ నాయకులు కె.నిర్మల, కె.చిన్నారావు, ఎం.లక్ష్మి, ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న ప్రజా సంఘాల ప్రతినిధులు

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు.. రాష్ట్రానికి గర్వకారణం

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదు కార్పొరేషన్లకు స్వచ్ఛసర్వేక్షణ్ కేటగిరీల్లో జాతీయస్థాయి అవార్డులు రావడం గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ పేర్కొన్నారు. కాపులుప్పాడ డంపింగ్‌యార్డ్‌లో జిగ్మా సంస్థ నిర్వహిస్తున్న బయో మైనింగ్ విధానంలో వ్యర్థాలను వేరు చేసి ఎరువుగా మార్చే ప్రక్రియను కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో పెద్దఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా విశాఖ నగరపాలక సంస్థకు జాతీయ స్థాయిలో మినిస్టీరియల్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో రాజమహేంద్రవరం కైవసం చేసుకుందన్నారు. సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతికి అవార్డులు వచ్చాయన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణకు 95 ఎలక్ట్రికల్ వాహనాలను విశాఖ నగరపాలక సంస్థకు త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు.

★ రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తొలగించే ప్రక్రియ చేపట్టామన్నారు. కాపులుప్పాడ డంపింగ్ యార్డులో 2 లక్షల మెట్రిక్ టన్నులను పునర్వినియోగం చేసేందుకు జిగ్మా సంస్థకు అప్పగించగా 80.9 శాతం పూర్తయిందన్నారు. డంపింగ్‌యార్డులు లేని రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. జిందాల్ సంస్థ సైతం చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియను 15 నుంచి 20 మెగావాట్లు పెంచేందుకు సిద్ధమైందన్నారు. జాతీయ స్థాయిలో అవార్డు లభించడం ఆనందదాయకమని కమిషనర్ కేతన్ గార్గ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్‌కుమార్, జెడ్సీ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రత్నాకర్‌రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

కాపులుప్పాడ డంపింగ్‌యార్డులో బయోమైనింగ్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రయాణికుడికి గుండెనొప్పి

ఆసుపత్రికి తరలించిన పోలీసులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రయాణంలో తీవ్ర గుండెనొప్పితో బాధపడుతున్న ఓ యువకుడిని ఆర్పీఎఫ్ పోలీసులు ఆసుపత్రి తరలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖరగ్‌పూర్‌కు చెందిన వి.మనోహర్(30) ఇటీవల నగరంలోని బంధువుల ఇంటికి వచ్చారు. శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలు బయల్దేరిన కొద్దిసేపటికే ఆయనకు గుండెనొప్పి వచ్చింది. దీంతో సింహాచలంలో ఉన్న బంధువులకు ఆయన సమాచారం ఇచ్చారు. దీంతో బంధువులు సింహాచలం రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఆర్పీఎఫ్ పోలీసులకు విషయం చెప్పారు. అయితే ఆ రైలుకు ఆ స్టేషన్‌లో హాల్ట్ లేదని పోలీసులు తెలిపి.. అత్యవసర విభాగాన్ని సంప్రదించేలోపే రైలు స్టేషన్‌కు వచ్చేసింది. అయితే ఆ సమయంలో అనుకోకుండా రెడ్ సిగ్నల్ పడటంతో రైలు ఆగింది. వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులు సంబంధిత బోగీ వద్దకు వెళ్లి ఆ వ్యక్తిని రైలు నుంచి దింపి సొంత వాహనాల్లో గోపాలపట్నంలోని బెహరా ఆసుపత్రికి తరలించారు. యువకుడిని ఆసుపత్రికి తరలించిన ఆర్పీఎఫ్ పోలీసులు జి.సీతారామ్, నాగేశుడును బాధితుడి బంధువులు కృతజ్ఞత తెలిపారు.

వీల్‌ఛైర్‌పై ఆసుపత్రికి తరలిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. నగరంలోని సీతమ్మధారకు చెందిన బి.నాగేశ్వరరావు రూ.1,00,116, విజయవాడలోని రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన డి.శ్రీనివాస అరవింద్ వర్మ, ప్రియాంక దంపతులు రూ.1,01,116 విరాళాలను నగదు రూపంలో సమర్పించారు. అధికారులు దాతల కుటుంబాలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న ప్రొటోకాల్ పర్యవేక్షకుడు విక్రమ్, విరాళాల కేంద్రం ఉద్యోగి

పాఠశాలలో పడకేసిన మౌలిక వసతులు

గురుద్వారా, న్యూస్‌టుడే: టీపీటీకాలనీ ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మౌలిక వసతులు పడకేశాయి. విద్యార్థులు నిత్యం వినియోగించే పలు పరికరాలు మూలకు చేరుకోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వచ్చిపోతున్నారే తప్ప వీటికి పరిష్కార మార్గం చూపడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న మాదిరిగా సమస్యలు తిష్ఠ వేస్తున్నాయి. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 900 మందికిపైగా విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులున్నప్పటికీ వసతులు మాత్రం అంతంతమాత్రంగా ఉండటంతో వీరికి ఇక్కట్లు తప్పడం లేదు. పాఠశాల వరండాలో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారడంతో పాటు దాతలు వితరణ చేసిన శుద్ధి నీటి యంత్రం మూలకు చేరి నిరుపయోగంగా మారింది. కొళాయిలు మరమ్మతులకు గురై నీరు సరఫరా అవడం లేదు. పాఠశాల ప్రాంగణంలో హైస్కూల్ ప్లస్ విద్యార్థులు తరగతి గదిలోకి ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన మెట్ల ఇనుప రైలింగ్ విరిగిపోవడంతో ఓ మూలన పడేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలోపే వీటిని సరిచేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి పిల్లలకు మేలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాల వరండాలో వేలాడుతున్న విద్యుత్ తీగ

నిరుపయోగంగా శుద్ధి నీటి కొళాయిలు

ఉచిత కంటి వైద్య శిబిరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 39వ వార్డు పాత పోస్టాఫీసు వద్ద శనివారం హైటెక్ వెల్ఫేర్ సొసైటీ, శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శంకర్ ఫౌండేషన్ సిబ్బంది హాజరై పలువురికి కంటి పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి, నిర్వాహకులు యాసిన్, అలీఖాన్, అప్పారావు, పెదబాబు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్ గజపతికి వేదాశీర్వచనం

సింహాచలం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ మహోత్సవం విజయవంతంగా జరిగిన నేపథ్యంలో ఈవో వేండ్ర త్రినాథరావు అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజును శనివారం విజయనగరంలోని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పండితులు వేదమంత్రాలతో అశోక్‌ను ఆశీర్వదించారు.

సౌభాగ్యానికి చిహ్నం గోరింటాకు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా మురళీనగర్-మాధవధార జంటకాలనీల్లో గోరింటాకు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని వేదగురువు జయ ఆధ్వర్యంలో సాధకులు గోరింటాకు పెట్టుకుని గౌరీదేవికి పూజలు చేశారు. లలితా సహస్రనామాలు, కోలాట నృత్యాలతో అమ్మవారిని పూజించారు. ఆషాఢ మాసంలో మహిళలంతా ఒక చోట చేరి గౌరీదేవిని కొలిచి తమ అరచేతులకు గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం ఆనవాయితీగా వస్తోందన్నారు.

చేతులకు పెట్టుకున్న గోరింటాకును చూపుతున్న మహిళలు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

సాయంత్రం పూట వృథాగా వెలుగుతున్న విద్యుత్తు దీపాలు

మూసి ఉన్న పార్కులో దీపాలు 'మిలమిల'

కరాస, న్యూస్‌టుడే : మర్రిపాలెం వుడా లేఅవుట్ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఉద్యానవనంలో పనులు జరుగుతున్నందున పార్కును కొన్ని రోజులుగా మూసి ఉంచారు. ఆ విషయం కూడా గేటు బయట బోర్డు మీద రాసి పెట్టారు. అయితే మూసి ఉన్న పార్కులో విద్యుత్తు దీపాలు వెలిగి ఉంటున్నాయి. వాటిని ఆపాలన్న ప్రయత్నం కూడా జరగడం లేదు. వృథా వెలుగులు ఎవరికోసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సౌర విద్యుత్తుతో ప్రయోజనాలెన్నో..

చినగంట్యాడ(గాజువాక): సోలార్ విద్యుత్తు వల్ల మెరుగైన ప్రయోజనాలు ఉన్నాయని ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఇ.ఇ. బీకే నాయుడు అన్నారు. శనివారం 72వ వార్డు శ్రీనగర్‌లో సోలార్ రూఫ్ టాప్‌పై గృహ యజమానులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గృహ యజమానులు సోలార్‌రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే అతితక్కువ వడ్డీకే బ్యాంకు రుణం లభిస్తుందన్నారు. 72వ వార్డు కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్, కార్పొరేటర్ రాజాన రామారావు, ఏఈ చంద్రశేఖర్, డీఈఈ రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పప్పు రాజారావు, నాయకులు ఆనంద్, వీరయ్య, ఎస్‌వీకే పరశురామ్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఇ.ఇ. నాయుడు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో పలు చేతిపంపులు పనిచేయక నిరుపయోగంగా ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. – లక్ష్మీ, స్థానికురాలు

సమాధానం : పనిచేయని చేతిపంపులను గుర్తించి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. –నాగేశ్వరరావు, ఏఈ, జీవీఎంసీ తాగునీటి విభాగం

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

?: జాతీయ రహదారి పాతగాజువాక బస్‌స్టాప్ వద్ద ఆటోలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. సర్వీసురోడ్డులో ఆటోలు వెళ్లడం లేదు. –సన్యాసిరావు, గాజువాక, అనంత్, సీతారామ్‌నగర్, ✔: ఇప్పటికే ఆటోడ్రైవర్లకు పలు సూచనలిచ్చాం. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం. –కోటేశ్వరరావు, సీఐ

?: గొంతెనవానిపాలెం, ప్రశాంతినగర్‌లో కాలువలు చెత్తతో నిండాయి. ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టాలి. –అమర్‌నాథ్, చినగంట్యాడ

✔: సిబ్బందిని పంపి శుభ్రత చేపడతాం. –డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

కిటికీలు, రంగులు లేని పాఠశాల

అసంపూర్తి పనులతో అవస్థలెన్నో..

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఆపేయడంతో మిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆరు అదనపు గదుల నిర్మాణానికి సుమారు రూ.55 లక్షల నిధులు కేటాయించారు. పాఠశాల హెచ్‌ఎం, కమిటీ ఆధ్వర్యంలో గుత్తేదారు పనులు చురుగ్గా జరిపారు. పనులు పూర్తవుతున్న సమయంలో అకస్మాత్తుగా ఆపేశారు. అనంతరం ప్రభుత్వం మారడంతో గుత్తేదారు పూర్తిగా పాఠశాల పరిసరాల్లో కనిపించలేదు.

అదనపు గదులు లేక అవస్థలు: పాఠశాలలో సుమారు 650 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతులు, పిల్లల ప్రకారం ఆరు గదులు అదనంగా అవసరం. అయితే పనులు మధ్యలో ఆగిపోయాయి. ముఖ్యంగా గదుల నిర్మాణం, ప్లాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. కిటికీలకు రంగులు, గదులకు మెట్లు ఏర్పాటు పనులు ఇంకా చేయాల్సి ఉంది. పిల్లలకు అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో అదే గదుల్లో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. గదుల్లోకి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ఉపాధ్యాయులు పూర్తి పర్యవేక్షణ చేస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూస్తున్నారు.

పనులు పూర్తి చేయకుండా వదిలేసిన భవనం మెట్లు

ఆరు గదులు అందుబాటులోకి తెస్తే పిల్లలకు మరింత సౌలభ్యం

కోరమాండల్ యాజమాన్యాన్ని సంప్రదించాం: గదులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అదే గదుల్లో క్లాసులు నిర్వహిస్తున్నాం. రంగులు వేసి, కిటికీలు, మెట్లు పూర్తయితే మరింత ఆహ్లాదంగా ఉంటుంది. నాడు-నేడు పనులు ఆగిపోవడంతో కోరమాండల్ యాజమాన్యాన్ని కలిసి సీఎస్ఆర్ నిధులతో పూర్తి చేయమని కోరాం. వారు ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి పరిశీలించి అవకాశం ఉంటే పూర్తి చేస్తామన్నారు. – ఆంజనేయ, హెచ్‌ఎం

పడితే దిక్కెవరు..! పట్టించుకోరూ..?

ప్రమాదకరంగా వాల్వు గొట్టాలు

దర్పణం

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే : రద్దీ రహదారి పక్కన కుళాయి నీటి సరఫరాకు అవసరమైన పైపులైను వాల్వు గొట్టాలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఏ మాత్రం ఆదమరిచినా వాహనదారులు, పాదచారులు పడిపోక తప్పని పరిస్థితి నెలకొంది. కణితిరోడ్డు చినగంట్యాడ ఆర్కే ఆసుపత్రి వైపు వెళ్లే దారిపక్కన వాల్వు గొట్టాలు చుక్కలు చూపిస్తున్నాయి. కుళాయిలు విప్పడానికి పంపు ఆపరేటర్లు ప్రతిరోజు ఈ వాల్వు పాయింట్ల వద్దకు వస్తారు.

★ ఎక్కడా చోటు లేనట్లు రహదారుల చెంతనే వాల్వులు ఉంటున్నాయి. వీటిని మార్చాలన్న ప్రతిపాదన ఉన్నా అది ఆచరణ రూపంలో దాల్చడం లేదు. ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఇకనైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అన్నప్రసాదం ప్రారంభం

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పంచామృతాభిషేకాలు, విశేషపూజలు జరిపారు. స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ చేతుల మీదుగా వారాంతపు అన్నప్రసాదం ప్రారంభించారు. ప్రతీ శనివారం అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్న ఆలయ ధర్మకర్త పొన్నాడ వెంకటరమణను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పట్టణ మురికివాడల్లో దోమల బెడదపై ఫిర్యాదులు రావడంతో జీవీఎంసీ అర్బన్ మలేరియా విభాగం సిబ్బంది చర్యలు చేపట్టారు. 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు సంబంధిత అధికారులు కదిలారు. దీనిలో భాగంగా వెంకన్నపాలెం, గొడ్డువానిపాలెం, కండేపల్లి వీధి తదితర చోట్ల స్పెషల్ డ్రైవ్ చేపట్టి మినీ యంత్రాల సాయంతో పొగను వదిలారు.

'స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలి'

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, దీన్ని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని కోరుతూ.. గోపాలపట్నం సీపీఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ 91వ వార్డు ఇందిరానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ నాయకులు బి.వెంకట్రావు మాట్లాడుతూ. . మీటరు ఖరీదు రూ.9వేల నుంచి రూ.13 వేలు ఉంటుందని, ఇది వినియోగదారుడే భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారం వేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సాంబమూర్తి, నగేశ్, శ్రీను పాల్గొన్నారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెంచిన విద్యుత్తు ఛార్జీలను రద్దు చేయాలని, విద్యుత్తు స్మార్ట్ మీటర్లను బిగించవద్దని డిమాండు చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో 76వ వార్డు రిక్షా కాలనీ, రామచంద్రనగర్‌లో కార్యకర్తలు శనివారం నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు మాట్లాడుతూ విద్యుత్తు భారం సామాన్యులు భరించలేక పోతున్నారని, స్మార్ట్ మీటర్లతో తీవ్ర నష్టాలు ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యదర్శి రాంబాబు, డి.రమణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సీపీఎం నాయకులు

అనధికార వాణిజ్య నిర్మాణంపై ఫిర్యాదులు

చర్యలు తీసుకుంటామన్న అధికారులు

వాణిజ్య సముదాయం పనులు

గాజువాక, న్యూస్‌టుడే: భానోజీతోట రోడ్డునెంబర్-7 కార్నర్ రోడ్డులో ప్రభుత్వ భూమిలో వాణిజ్య సముదాయం నిర్మాణం చేపట్టడం వివాదాస్పదమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 250 చదరపు గజాల స్థలంలో నిర్మాణం సాగిస్తున్నట్లు తెలుసుకున్న గాజువాక మండల రెవెన్యూ అధికారులు ఇటీవల కొంత భాగాన్ని కూల్చివేశారు. అయితే మళ్లీ యథేచ్ఛగా పనులు జరగడం విశేషం. జీవీఎంసీకి పట్టణ ప్రణాళిక విభాగానికి వేరే అసెస్మెంట్ పేరుతో తప్పుడు పత్రాలు చూపించి నిర్మాణం చేపడుతున్నారని, విలువైన భూమిని కాపాడాలంటూ జిల్లా అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై గాజువాక తహసీల్దార్ శ్రీనివాస్‌ను సంప్రదిస్తే.. అది ప్రభుత్వ భూమిగా గుర్తించి ఇటీవల పనులు ఆపించామని, కొంత భాగాన్ని కూల్చివేశామని, అయినా మళ్లీ నిర్మాణం చేడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినందున కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

కదిలిన యంత్రాంగం

ఈనాడు కథనానికి స్పందన

గాజువాక, న్యూస్‌టుడే: జగ్గు సెంటర్ వద్ద భూగర్భ పైపులైను పనులు నిలిచిపోవడంతో రోజూ ట్రాఫిక్ రద్దీ తలెత్తుతుండడంతో జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు ఎట్టకేలకు కదిలారు. 'ఈనాడు'లో శుక్రవారం 'సాగని పనులు.. కదలని వాహనాలు' శీర్షికన వార్తా కథనం వెలువడిన సంగతి తెలిసిందే. అసంపూర్తి పనులతో కూడలిలో రోజూ ఉదయం, సాయంత్రం రద్దీ ఏర్పడుతోంది. దీనిపై అధికారులు స్పందించి మెకానిక్‌లను రంగంలోకి దింపి పైపులైను పనులు చేపట్టారు. ఇంటర్నల్ కనెక్షన్లు ఇచ్చాక గొయ్యిని పూడ్చనున్నట్లు సిబ్బంది తెలిపారు.

పైపులైను మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

తాత్కాలికంగా గోతుల పూడ్చివేత

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 58వ వార్డు ములగాడ శివారులో గోతులకు తాత్కాలిక పనులతో ఉపశమనం కలుగుతోంది. ఎప్పుడైతే నేవల్ డాక్‌యార్డు వంతెన మూసివేతకు గురైందో అప్పటి నుంచి దగ్గర దారిగా ఉన్న ములగాడ శివారు గోతుల్లోంచే ప్రయాణికులు తమ వాహనాలతో రాకపోకలు సాగిస్తున్నారు. గత కొద్దిరోజులుగా జోరుగా కురిసిన వర్షాలకు వాహన ప్రమాదాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలు మార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా గోతులను పూడ్చే పనులకు సంబంధిత విభాగం సిబ్బంది శనివారం శ్రీకారం చుట్టారు. అలాగే త్వరలో శాశ్వత పరిష్కారం దిశగా పనులు కొనసాగుతాయని సిబ్బంది తెలిపారు.

స్థల విషయమై వివాదం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలో ఓ స్థలంలో జరుగుతున్న పనులు ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీశాయి. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను దువ్వాడ పోలీసుస్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కూర్మన్నపాలెం సర్వే నెం. 123/1లో 1.45 ఎకరాల భూమిని కడిమిశెట్టి గున్నయ్యశెట్టి మరో ఇద్దరు సోదరులు 1981లో కొత్తపల్లి పరమేష్ నుంచి కొనుగోలు చేశారు. అప్పటి నుంచి కడిమిశెట్టి సోదరుల స్వాధీనంలోనే భూమి ఉంది. తాజాగా ఉన్న స్థలాన్ని జిరాయితీ భూమి అంటూ భీమున్ని సన్యాసి కుటుంబం అడ్డుకోవడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఈ స్థలం మాకు చెందుతుందని భీముని సన్యాసి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. భీముని సన్యాసి 1968లో కొత్తపల్లి పరమేష్‌కు ఆ భూమిని విక్రయించారు. అయితే అప్పట్లో ఆ దాక్యుమెంట్లు తాము సంతకాలు చేయలేదని, కావున ఆ భూమి తమకే చెందుతుందని భీముని సన్యాసి కుటుంబ సభ్యులు పోలీసుల వద్ద తమ వాదన వినిపించారు. పోలీసులు డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నారు. అప్పటి వరకు పనులు ఆపాలని కోరారు. దీనిపై సీఐ మల్లేశ్వరరావు వివరణ కోరగా.. గున్నయ్యశెట్టికి సంబంధించి లింకు డాక్యుమెంట్లు ఉన్నాయని.. వివాదం పీఎల్‌సీఎఫ్‌కు నివేదించి వారి సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

త్వరలో 'ఆడబిడ్డ నిధి' అమలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, న్యూస్‌టుడే: రానున్న కొద్దిరోజుల్లోనే అర్హులైన మహిళలకు ఆడబిడ్డ నిధి పథకం ప్రారంభం కానుందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. శనివారం సాయంత్రం 58వ వార్డు శ్రీహరిపురంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా చిక్కుల్లో పడేసినా.. ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఘనత కూటమి పాలనకే దక్కుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్ పథకం కూడా అమలులోకి రానుందన్నారు. వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, వార్డు నాయకులు, కూటమి పార్టీల కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీటిశుద్ధి ప్లాంటు పరిశీలన

ప్లాంటు పరిశీలనకు వచ్చిన ఎస్‌ఈ కేవీఎన్.రవి, కార్పొరేటర్ బొండా జగన్

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 87వ వార్డు సిద్ధార్థనగర్‌లోని నీటి శుద్ధి ప్లాంటును జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఎస్‌ఈ కేవీఎన్ రవి శనివారం పరిశీలించారు. 86, 87వ వార్డులకు మంచినీటి సరఫరా చేస్తున్న ప్లాంటు ప్రజల అవసరాలను తీర్చలేకపోతోంది. బహుళ అంతస్తు భవనాలు, నివాసిత ప్రాంతాలు పెరగడంతో నీటి సామర్థ్యం సరిపోవడం లేదని కార్పొరేటర్ ఎస్‌ఈకి వివరించారు. అందుకే సరిపడేలా నీరు అందించాలంటే మరో 12 ఎంఎల్‌డీ ప్లాంటు నిర్మాణం అవసరమవుతుందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్‌ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసప్రసాద్, డిప్యూటీ ఈఈ బీవీ శ్రీనివాస్, ఏఈ కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మీడియం పార్కులో అనుమతించాలి

సనత్‌నగర్(పెదగంట్యాడ) : వుడా 130 అడుగులరోడ్డులో సనత్‌నగర్ వద్ద సెంటర్ మీడియం పార్కులో వృద్ధులు, చిన్నారులకు వీలుగా ప్రత్యేక గేటు సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు బీసీ సెల్ గాజువాక అధ్యక్షుడు జాగరపు శ్రీను వినతిపత్రంలో కోరారు. ఇక్కడ హరిణి ఆసుపత్రివద్ద పార్కుకు కొత్తగా గేటు ఏర్పాటు చేయాలని, వాకింగ్‌కు వసతులు కల్పించాలని విన్నవించారు.

నేడు హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం

అక్కిరెడ్డిపాలెం (బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: బీహెచ్‌పీవీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రత్యేక సమావేశం ఆదివారం బెల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఉపాధ్యక్షులు ఎ.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యక్షుని నివేదిక, ఫేజ్-3 గృహ నిర్మాణ అంచనా వ్యయం, వాయిదాల చెల్లింపు తదితర సమాచారం సభ్యులకు తెలియపరచడం, సభ్యుల అనుమతి డిక్లరేషన్ తీసుకోవడం, మరిన్ని అవసరమైన విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. సభ్యులందరూ తప్పక పాల్గొనాలని కోరారు. ఫేజ్-3 ఇళ్ల నిర్మాణంపై చర్చ జరుగుతున్నందున సభ్యుల్లో ఆసక్తి పెరిగింది. వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

బాలాజీకి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం (షీలానగర్), న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం బాలాజీకి ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతసేవ, తోమాలసేవ, అర్చన, ప్రత్యేక అలంకరణ అనంతరం విశిష్ట పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులకు సహస్ర నామార్చన పూజ, నక్షత్ర హారతి, కుంభ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక విద్యుత్తు దీపాలంకరణ చేశారు. పూజల్లో ఆలయ ట్రస్టు ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

75వ వార్డు తెలుగుయువత నియామకం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 75వ వార్డులో తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులుగా ముద్దర్తి సాయి మణికంఠ, సీరందాసు కిషోర్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి ఆదేశాలమేరకు వీరిని నియమించినట్లు వార్డు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 88వ వార్డు యాదవజగ్గరాజుపేటలో దివంగత పల్లా సింహాచలం జ్ఞాపకార్థం ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కూర్మన్నపాలెంలోని ఫోర్‌ఎస్ ఆసుపత్రి ఎండీ పి.హేమంత్‌పవన్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, పీడియాట్రిక్, గైనకాలజిస్టు, ఆప్తమాలజిస్ట్, ఫిజియోథెరపిస్ట్, దంత వైద్య నిపుణులు వైద్యసేవలు అందిస్తారన్నారు. ఈ సదుపాయాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ బర్మాకాలనీలో ఒంటరిగా తిరుగుతున్న వృద్ధురాలి(70)ని స్థానికులు గుర్తించి శనివారం న్యూపోర్టు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు విచారణ జరపగా గాజువాక శ్రీనగర్ ప్రాంతానికి చెందిన చెల్లాయ్యమ్మగా గుర్తించి తప్పిపోయిన గంటలోనే కుటుంబ సభ్యులకు అప్పగించారు. సీఐ కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసుల చొరవను ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రశంసించారు.

కూర్మన్నపాలెంలో లాడ్జిపై దాడి

వ్యభిచారం చేస్తున్న ఆరుగురి అరెస్టు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలోని ఓ లాడ్జిలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారం మేరకు దువ్వాడ పోలీసులు శుక్రవారం రాత్రి దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న నేహా లాడ్జిలో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలోని రూం నెం. 205లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఓ మహిళతోపాటు పక్క గదిలో ఉన్న మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. నిర్వాహకుడు దుర్గాప్రసాద్‌తో పాటు లాడ్జి ఉద్యోగి బి.సాయిని అరెస్టు చేశారు. మహిళను హోంకు తరలించామన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

రాజీవ్‌నగర్ పార్కులో శ్రమదానం

కూర్మన్నపాలెం (రాజీవ్‌నగర్), న్యూస్‌టుడే: రాజీవ్‌నగర్ పార్కులో శనివారం శ్రమదానంతో

శ్రమదానం చేస్తున్న 86వ వార్డు తెదేపా అధ్యక్షులు నల్లూరి, వార్డు నాయకులు

చేశారు. స్థానికులు పార్కులో వాకింగ్ ట్రాక్ సమస్య 86వ వార్డు తెదేపా అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి సొంత నిధులతో మట్టి తరలించి శ్రమదానంతో పాల్గొన్నారు. పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వి.శ్రీనివాస్, కె.రమేష్, నాగార్జున, వెంకటేష్, నాయుడు, రామారావు గణపతి తదితరులు పాల్గొన్నారు.

సినీ నటి సురభి పురాణిక్ సందడి

గాజువాక, న్యూస్‌టుడే: వర్ధమాన సినీ నటి సురభి పురాణిక్ గాజువాకలో సందడి చేశారు. శనివారం ఆమె గ్రీన్‌ట్రెండ్స్ సెలూన్ ప్రారంభించడానికి వచ్చారు. తాను నటించిన బీరువా, ఎక్స్‌ప్రెస్ రాజా, ఎటాక్, జెంటిల్‌మెన్, ఒక్క క్షణం, ఓటర్, శశి వంటి చిత్రాలు మంచి పేరు తెచ్చాయన్నారు. త్వరలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తున్నానన్నారు.

ప్రయాణికుడికి గుండెనొప్పి

ఆసుపత్రికి తరలించిన పోలీసులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రయాణంలో తీవ్ర గుండె నొప్పితో బాధపడుతున్న ఓ యువకుడిని ఆర్పీఎఫ్ పోలీసులు ఆసుపత్రి తరలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖరగ్‌పూర్‌కు చెందిన వి.మనోహర్(30) ఇటీవల నగరంలోని బంధువుల ఇంటికి వచ్చారు. శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలు బయల్దేరిన కొద్దిసేపటికే ఆయనకు గుండె నొప్పి వచ్చింది. దీంతో సింహాచలంలో ఉన్న బంధువులకు ఆయన సమాచారం ఇచ్చారు. దీంతో బంధువులు సింహాచలం రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఆర్పీఎఫ్ పోలీసులకు విషయం చెప్పారు. అయితే ఆ రైలుకు ఆ స్టేషన్‌లో హాల్ట్ లేదని పోలీసులు తెలిపి.. అత్యవసర విభాగాన్ని సంప్రదించేలోపే రైలు స్టేషన్‌కు వచ్చేసింది. అయితే ఆ సమయంలో అనుకోకుండా రెడ్ సిగ్నల్ పడటంతో రైలు ఆగింది. వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులు సంబంధిత బోగీ వద్దకు వెళ్లి ఆ వ్యక్తిని రైలు నుంచి దింపి సొంత వాహనాల్లో గోపాలపట్నంలోని బెహరా ఆసుపత్రికి తరలించారు. యువకుడిని ఆసుపత్రికి తరలించిన ఆర్పీఎఫ్ పోలీసులు జి.సీతారామ్, నాగేశుడును బాధితుడి బంధువులు కృతజ్ఞత తెలిపారు.

వీల్‌ఛైర్‌పై ఆసుపత్రికి తరలిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

PUBLIC CAUTION NOTICE

Under the instructions of my client, Mr.Medikonda Edemma Naidu, Gajuwaka, Visakhapatnam that he has purchased a Flat No.107 from Mr.Medikonda Sai Krishnaiah,Bangalore for consideration vide Regd. Doc. No.10842/2024, dated 07-12-2024. The said original regd. Document along with other documents were stolen by their own family members on 04-06-2025 in Bangalore and an FIR also registered in HAL PS, Bangalore and the case is under pending / investigation. This is to caution the general public that if any one deals for the above mentioned flat other than with Mr.Medikonda Edemma Naidu, the same will be NULL & VOID.

SCHEDULE OF THE PROPERTY

Flat No.107 in Ground Floor, bearing door No. 31-56-47/272/FF107, Asst. No. 1086526148 in OCEAN GREENS Apartment measuring 1187 SFT (including common areas and balconies) and car parking of 100 SFT in stilt floor at Kurmannapalem, Gajuwaka Mandal, Visakhapatnam, bounded by:

East – Corridor & Flat No.106, South – open to sky, West – open to sky & Flat No.108 and North – Corridor.

By: **V.MANAVALLAYYA**, Advocate, Visakhapatnam
Ph.No. 9866339228 / 8639056773

కొనసాగుతున్న పూడికతీత పనులు

ఫోకస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గంగవరం పోర్టు గెడ్డ, బీసీ రోడ్డు గెడ్డల్లో పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొత్తం నాలుగు జేసీబీలు, రెండు టిప్పర్ల ద్వారా మేటలు వేసిన పూడికను వెలికితీస్తూ వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. నడుపూరు నుంచి గంగవరం సముద్రాన్ని కలిసే 3 కిలోమీటర్ల పొడవైన గెడ్డల్లో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రోజూ 80 టన్నుల వరకూ పూడికను యార్డుకు పంపిస్తున్నట్లు జీవీఎంసీ జోన్ 6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. వివిధ జోన్ల నుంచి యంత్రాలను రప్పించినట్లు వివరించారు.

అక్రమ మద్యం స్వాధీనం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మెయిన్‌రోడ్డులో వైన్ షాపు వెనుక అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలను శనివారం మల్కాపురం పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఒకరిని అరెస్టు చేశారు. మెయిన్‌రోడ్డులో రాత్రి గస్తీలో పోలీసులు శనివారం తెల్లవారుజామున అయిదు గంటలకు ఎస్.నరసింగరావు అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా గుర్తించి పట్టుకున్నారు. అతడి నుంచి 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ కేసుని సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లపై గుంతలను పూడ్చరేం..

క్లిక్ క్లిక్

మల్కాపురం సీఐఎస్ఎఫ్ కార్యాలయం ఎదురుగా..

నేవీ కల్యాణి ఆసుపత్రి సమీపంలో..

మల్కాపురం, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం ప్రధాన సేవా రహదారుల్లో గుంతలు వాహనదారులకు పరీక్ష పెడుతున్నాయి. మల్కాపురం మొదలుకొని షిప్‌యార్డుకాలనీ హీరాచంద్ విగ్రహం కూడలి వరకు ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యంగా 62వ వార్డు పరిధి సీఐఎస్ఎఫ్ కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై, నేవీ కల్యాణి ఆసుపత్రి సమీప రహదారి మధ్యలో పెద్ద గుంతలు ఉన్నాయి. రహదారుల్లో ఏర్పడిన గోతులను పూడ్చాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

కమిటీల నియామకం చేపట్టాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతంలో ఖాళీగా ఉన్న కమిటీల నియామకంపై ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తక్షణం దృష్టిసారించాలని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ కోరారు. శనివారం అగనంపూడిలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిపోయినా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో పాటు శ్రీ జగన్నాథస్వామి ట్రస్టు బోర్డులకు కార్యవర్గాలను నియమించలేదన్నారు. తెదేపా అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు, తెదేపా నాయకుడు వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All of the public in general is informed through this notice that my client **Kanithi Ramana**, S/o. Late Appanna, D.No. 20-12-2/1, Chinakorada Village, Pedagantyada (M), Visakhapatnam filed Declaration Suit **O.S. 436/2021 on the file of Junior Civil Judge (Junior Division) at Gajuwaka** and also filed **I.A. 1196/2021** not to alienate the schedule property to any third parties against

1. **Authorized Officer, Chola Mandalam Investment and Finance Company Limited,**
2. **Smt. Pragada Vijayalakshmi**
3. **Pragada Suresh,**
4. **Smt. Badagala Anusha**

The Hon'ble Court granted **AD-INTERIM Injunction** from alienating the schedule property to the third parties. My client also filed **Claim Petition S.A. 449/2023 before the Hon'ble Debts Recovery Tribunal at Visakhapatnam** and the same is pending. In the mean while the said persons by suppressing the said fact they are trying to alienate the schedule property to third parties. So public is cautioned not to enter into any transactions with the said persons, if any body entered into any subsequent registered or un registered documents with the said persons pertaining to schedule property are not valid under law and the same will not bind my client.

SCHEDULE PROPERTY

RCC Slabbed house bearing D.No. 20-12-2/1, an extent of 107 Sq.Yrds Situated at **Chinakorada Village, Pedagantyada Mandal**, G.V.M.C., Visakhapatnam, Pedagantyada Sub-Registration Office as Bounded by: **East:** Plot No. 436, **South:** Road, **West:** Road, **North:** Plot No. 438.

P. JAI SHANKAR, Advocate & Notary
D.No.59-15-28, Malkapuram
Visakhapatnam. **Cell: 9849577197**

(c) eenadu

రైళ్లలో తనిఖీ

జాగిలంతో ప్రయాణికుడి లగేజీ తనిఖీ చేస్తున్న పోలీసులు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రాత్రి రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. విజయనగరం స్టేషన్, రైల్వే, జీఆర్పీ, ఈగల్ పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఒకటో పట్టణ సీఐ ఎస్.శ్రీనివాస్ నేతృత్వంలో తెర్లాం ఎస్సై సాగర్‌బాబు, జీఆర్పీ ఎస్సై మధుసూదనరావు ఆధ్వర్యంలో 40 మంది విజయనగరం నుంచి విశాఖపట్నం వరకు వెళ్లారు. డాగ్ స్క్వాడ్‌తో ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేశారు. ఎటువంటి మత్తు పదార్థాలు దొరకలేదని సీఐ తెలిపారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో దాడులు నిర్వహించామన్నారు.

ఎరువు సమస్య ఉంటే 83310 56279లో సంప్రదించండి

వ్యవసాయ విభాగం: ఎరువుల విషయంలో సమస్యలుంటే 83310 56279 జిల్లా కంట్రోల్ రూమ్ నంబరులో సంప్రదించాలని కలెక్టర్ అంబేడ్కర్ సూచించారు. విత్తనాలు, ఎరువులు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ శనివారం జిల్లా వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి 12,948 హెక్టార్లలో వివిధ పంటలు జిల్లాలో సాగవుతున్నాయని, రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు.

ఆదివారం ప్రత్యేకం

మిద్దె పంట.. మగువ మధురానుభూతి

చుట్టూ పచ్చని మొక్కలు.. సూర్యోదయంతో పాటు వికసించే విరులు.. ఆరగింపునకు ఆహ్వానం పలికే ఫలాలు.. అబ్బురపరిచే కూరగాయలు.. హరితవనంలో అభిరుచులను ఆస్వాదిస్తున్నారు జిల్లా వనితలు. మొక్కవోని దీక్షతో మిద్దె తోటల పెంపకం చేపడుతున్నారు. రసాయనాలకు దూరంగా ప్రకృతి సాగుకు ప్రణమిల్లుతున్నారు. పంట.. మా ఇంట.. అని ముచ్చటపడుతూ.. మురిసిపోతున్నారు. కొందరు సామాజిక మాధ్యమాల్లో బృందాలుగానూ ఏర్పడి సూచనలు, సలహాలు పంచుకుంటూ మొక్కల పెంపకం చేపడుతున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, బొబ్బిలి

చిన్నపాటి ఉద్యానమే

బొబ్బిలి పట్టణంలోని వెలమవారి వీధికి చెందిన ఉపాధ్యాయురాలు ఎం.లక్ష్మి సుమారు 50 రకాల పండ్లు, 30 రకాల పూలు, కూరగాయల మొక్కలను పెంచుతున్నారు. మేడపై ఖాళీ జాగాను వనంలా మార్చారు. చెర్రి, యాపిల్, నల్ల ద్రాక్ష, డ్రాగన్, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, బొప్పాయి పండ్ల మొక్కలను పెంచుతున్నారు. అవసరాలు పోను మిగిలిన కూరగాయలు, పండ్లు స్నేహితులు, బంధువులకు ఇస్తున్నామని లక్ష్మి చెబుతున్నారు. దీనివల్ల ఇంటి ఖర్చుల్లో నెలకు సుమారు రూ.ఆరు వేల వరకు ఆదా అవుతోందన్నారు. వంటింటి వ్యర్థాలతో సొంతంగా ఎరువు తయారు చేసుకుని వినియోగిస్తున్నారు.

టెర్రస్ ఉద్యాన్ వాట్సాప్ బృందం

మిద్దె పంటలు పండించేవారంతా కలిసి టెర్రస్ ఉద్యాన వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకున్నామని చెబుతున్నారు విజయనగరంలోని గౌతమీ నగర్‌కు చెందిన లలితా శ్రీనివాస్. గ్రూప్‌లో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన 109 మంది సభ్యులుగా ఉన్నారు. కూరగాయలు, పండ్ల విత్తనాలు మార్కెట్ నుంచి కొనుగోలు చేయకుండా ఒకరి నుంచి మరొకరు పంచుకుంటారు. కిచెన్ వ్యర్థాలతో ఎరువు తయారు చేస్తారు. వంగ, టమాటా 12 రకాల చొప్పున ఈమె మిద్దెపైనే పండిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో మొక్కలు కొనుగోలుచేసి..

బొబ్బిలి పట్టణం రావువారి వీధికి చెందిన ఉపాధ్యాయురాలు పి.ఉదయ.. మేడపై అంజీరా, మల్బరీ, చెర్రి, వాటర్ యాపిల్, రెడ్ యాపిల్, నేరేడు, బెర్రి, లిచి, స్టార్, అరటి తదితర పండ్ల మొక్కల పెంపకంతో పాటు యాలకులు, మెంతులు పండిస్తున్నారు. కూరగాయల సాగు, ఔషధ మొక్కల పెంపకం చేపడుతున్నారు. కేరళ, దిల్లీ, బెంగళూరు ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో మొక్కలు కొనుగోలు చేసి మరీ సంరక్షిస్తున్నారు.

తొమ్మిదేళ్ల నుంచి సాగు..

రామవరానికి చెందిన కంభంపాటి శ్రావణి తొమ్మిదేళ్ల నుంచి మిద్దె పంటలు పండిస్తున్నారు. మార్కెట్‌లో అరుదుగా కనిపించే వాటర్ యాపిల్, మిరాకిల్ ఫ్రూట్, స్టార్ ఫ్రూట్ వంటి పండ్ల రకాలు సాగుచేస్తున్నారు. వీటితో పాటు కాయగూరలు, ఆకు కూరలు, పూల మొక్కలు పెంచుతున్నారు.

కిచెన్ వ్యర్థాలతో ఎరువు

విజయనగరంలోని తూర్పు బలిజ వీధికి చెందిన కృష్ణ కల్యాణి సుమారు 500 వరకు వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. కిచెన్ వ్యర్థాలతో ఎరువు తయారు చేసి వాటికి అందిస్తున్నారు. పూల మొక్కలకు సంబంధించి హ్యాంగింగ్ ప్లాంట్స్, బోన్సాయ్ తదితర రకాలు పెంచుతున్నారు. పండ్లకు సంబంధించి డ్రాగన్, మామిడి, సీతాఫలం, దానిమ్మ, బత్తాయి, నారింజ, రేగు, జామ, సపోట తదితర రకాలున్నాయి. ఇంటి లోపల ఆక్సిజన్ మొక్కలను పెంచుతున్నారు.

ఆగస్టు 15 నాటికి దత్తతకు చర్యలు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర-2047కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అంబేడ్కర్ అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో 67,066 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో ఈనెల 15 నుంచి 25 వరకు గ్రామసభలు నిర్వహించి తుది జాబితా తయారు చేస్తామన్నారు. పీ-4 ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలించి, మార్పులు చేర్పులతో జాబితా రూపొందిస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూస్తామన్నారు.

DR.VYAGHRESWARUDU INSTITUTE OF PHYSICAL MEDICINE COLLEGE OF PHYSIOTHERAPY
Now in New Campus at Gambeeram, Vizag
ADMISSION NOTIFICATION
for BACHELOR OF PHYSIOTHERAPY (BPT)
Management Quota for the ACADEMIC YEAR 2025-26
Eligibility : Inter Bi.PC/ Vocational with Bridge Course
Con: 9848485330, 9182088892
Managed by Prema Hospital
INVITING MEDIATORS

93 గ్రామాలకు నీటి కష్టాలు

సంతకవిటి, రేగిడి, న్యూస్‌టుడే: సంతకవిటి, రేగిడి మండలాలకు తాగునీరు సరఫరా చేసే సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో సమ్మె బాట పట్టారు. దీంతో రెండు మండలాల పరిధిలోని 93 గ్రామాలకు శనివారం తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఉద్యోగులు మాట్లాడుతూ జీతాలు అందక కుటుంబ పోషణ భారమవుతోందని వాపోయారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. సంతకవిటి మండలం జావాం, రేగిడి మండలం సంకిలి పంచాయతీ బొడ్డవలసలోని నాగావళి నది వద్ద ఏర్పాటు చేసిన సమగ్ర రక్షిత మంచినీటి పథకాల నుంచి నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ఏఈ సంతోష్‌కుమార్ తెలిపారు.

టమాటా! కిలో రూ.50 మిగతావీ అదే దారి

బజారులో కూరగాయల విక్రయాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కూరగాయల ధరలకు రెక్కలొస్తున్నాయి. 15 రోజుల్లో అమాంతం పెరిగిపోయాయి. వేసవి ఎండల వల్ల పంటలు ఎండిపోయాయని రైతులు ధరలు పెంచేశారని వ్యాపారులు చెబుతున్నారు. పది రోజుల క్రితం కిలో రూ.20కు విక్రయించిన టమాటా రూ.50కు చేరింది. ఏది కొనాలన్నా కిలో రూ.50కు తక్కువ లేదు. ఆగాకర కిలో రూ.250 నుంచి రూ.280కు చేరింది. పచ్చిమిర్చి రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. వంకాయలు రూ.50, చిక్కుడు రూ.60, కాకర రూ.40, బెండ రూ.40, క్యారెట్ రూ.60, క్యాలీఫ్లవర్ రూ.60 పలుకుతున్నాయి. జిల్లాలో రామభద్రపురం మార్కెట్ నుంచే బొబ్బిలి, గజపతినగరం, సాలూరు ప్రధాన పట్టణాలకు కూరగాయలు రవాణా అవుతుంటాయి. అక్కడ కూడా వ్యాపారులు ధరలు పెంచేశారు.

స్పాట్ ప్రవేశాలకు ఖరారుకాని తేదీలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీలు తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, వివరాలు http://admission.tirumala.org లో త్వరలోనే పొందుపరుస్తామని ఆయన పేర్కొన్నారు.

CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, Visakhapatnam-26.
Ph: 9247569901, chaitanyawomenscollege.vsp@gmail.com
DEGREE & PG ADMISSIONS OPEN
❖ A.U. Prescribed Fee Only ❖ No extra fee ❖ Hostel Facility
❖ Fee Concession for College Toppers, Poor & Merit Students
❖ Fully equipped Labs & Library ❖ Experienced Teaching Staff
❖ Campus Placements through APSSDC & MNC's
WITH OR WITHOUT AP PGCET RANK
DEGREE COURSES
B.Sc. Hons : Artificial Intelligence & Robotics, Computer Science, Data Science, Mathematics, Physics, Chemistry, Zoology, Micro Biology
B.C.A. Hons. B.B.A. Hons.
B.Com : Computer Applications Hons.
PG COURSES :
M.Sc. : Computer Science,
M.Sc. : Organic Chemistry,
M.Sc. : Mathematics
M.Sc. : Zoology
M.Com. MHRM

మూడు కళాశాలల్లో ఇంటర్న్‌షిప్

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పశువైద్య కళాశాలలో బీవీఎస్సీ కోర్సు చివరి ఏడాది పూర్తి చేసిన 69 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశం లభించింది. రాష్ట్రంలో గుర్తింపు పొందిన గన్నవరం, తిరుపతి, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలల తరపున అనుమతిస్తూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో కళాశాలకు 23 మంది చొప్పున విద్యార్థులను కేటాయించారు. వీరు ఏడాదిపాటు కోర్సు చేయనున్నారు. కళాశాలలో సమస్యలను కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం, ఎస్వీవీయూ తీసుకువెళ్లడంతో గరివిడి కళాశాలకు శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు ఆమోదం లభించింది. ఆరు నెలల్లో అన్ని సదుపాయాలు కల్పించాక వీసీఐ నుంచి అనుమతులు ఇవ్వనున్నారు. చివరి సంవత్సరం విద్యార్థులు రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్లు చేయించి, వీసీఐ గుర్తింపు ఉన్న మూడు కళాశాలల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో ఎస్వీవీయూ చర్యలు ప్రారంభించింది.

పసికందు విక్రయంపై విచారణ

నేరవార్తా విభాగం, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పసికందు విక్రయం విషయమై శనివారం 'ఈనాడు'లో 'పేగుబంధం.. పెంచలేక దూరం' శీర్షికతో కథనం రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని నెలల నిండని ఆడబిడ్డ విక్రయంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ సమితి, స్థానిక పోలీసులు విచారణ జరిపారు. ఆ బిడ్డను విక్రయించలేదని, బంధువులకు ఇచ్చామని తల్లిదండ్రులు చెప్పగా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. సొంత బంధువులకు దత్తత ఇవ్వాలనుకున్నా.. చట్టప్రకారమే దత్తత ప్రక్రియ జరగాలని డీసీపీవో అధికారిణి లక్ష్మి సూచించారు. ఈనెల 14న ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ఇరువర్గాలు హాజరవ్వాలని ఆదేశించారు.

ఊరంతా ఏకమై.. పల్లె ప్రగతికి ఊపిరై..

రూ.55 లక్షలతో నిర్మించిన కెంగువ పాఠశాల భవనం

ఈనాడు, విజయనగరం

గజపతినగరం మండలం కెంగువ గ్రామం ఒకప్పుడు రాజకీయ కక్షలతో రగిలిపోయింది. సుమారు 2,450 మంది జనాభా నేడు ఐక్యతా రాగం ఆలపిస్తోంది. అందరూ ఒక్కటవ్వడంతో పల్లెలో ప్రగతి పరుగులు పెడుతోంది. ఊరంతా ఐకమత్యంతో ఉంటే ప్రగతి సాధించవచ్చని ఇక్కడి ప్రజలు పలు గ్రామాలకు స్ఫూర్తిబాట పరిచారు.

కక్షల కెంగువలో ఐక్యతా రాగం

వైకాపా హయాంలో రాజకీయ కక్షలతో ఈ గ్రామం ప్రగతికి దూరమైంది. ఊళ్లోని ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల విద్యా కమిటీ ఎన్నికకు అవరోధాలు ఎదురయ్యాయి. 'నాడు-నేడు' పథకంలో మరమ్మతులకు సైతం బడి నోచుకోలేదు. జన్మభూమికి తమవంతు సేవ చేయాలనే తలంపు కలిగిన గ్రామానికి చెందిన రెడ్డి మధు. 121 మంది యువకులతో వేద యువజన సంఘాన్ని స్థాపించారు. వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఊరి పెద్దలతో సమావేశమై గ్రామాభివృద్ధికి ఒప్పించారు.

గ్రంథాలయంతో ప్రగతికి శ్రీకారం

యువత కోసం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు రైల్వే ఉద్యోగి గుడివాడ అచ్చెన్నాయుడు ముందుకొచ్చారు. కుమారుడి పేరిట రూ.10 లక్షల వ్యయంతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. దీంతో అందరి దృష్టి శిథిలావస్థలోని పాఠశాల భవనం వైపు మళ్లింది. గ్రామంలో పెద్దలంతా సమావేశమై రూ.2 లక్షల వరకు విరాళాలు సేకరించారు. బడి భవనమే ప్రధాన సమస్యగా వారు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. 1.25 ఎకరాల భూమి కేటాయించారు. అప్పటికే అందులో కొంత భూమి ఆక్రమణకు గురైంది. వారికి కొంత పరిహారంగా చెల్లించారు. ఆక్రమణదారులు ఖాళీ చేసిన ఆ ప్రాంతాన్ని చదును చేయించారు.

పాఠశాలకు ఆర్థికం సాయం చేసిన సంస్థ సభ్యులతో యువజన సంఘం సభ్యులు

రూ.55 లక్షలతో పాఠశాల భవనం

గ్రామ పెద్దలు రామకృష్ణ, రవి, మాధవ, గోవింద్, తవిటినాయుడు, యువజన సంఘం అధ్యక్షుడు మధు తదితరులు జడ్పీటీసీ మాజీ సభ్యుడు మక్కువ శ్రీధర్‌తో కలిసి బడి భవనం సమస్యపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు విన్నవించారు. విశాఖ కేంద్రంగా స్వచ్ఛంద సేవలు అందిస్తున్న రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. సమస్య తీవ్రతను గుర్తించి జనవరిలో రూ.55 లక్షలు సంస్థ మంజూరు చేసింది. ఎనిమిది గదుల పాఠశాల నూతన భవనం నిర్మాణం పూర్తి చేశారు. విద్యార్థులకు 20 కంప్యూటర్లు సైతం మంజూరు చేశారు.

స్పందించి.. సాయం చేసి..

పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం తయారీకి వంటశాల నిర్మాణానికి గ్రామస్థులు తమ భాగస్వామ్యం అవసరమని రూ.1.50 లక్షలు ఇచ్చారు. నూతన భవనం చుట్టూ ప్రహరీ నిర్మించనున్నారు. తాగునీటి సమస్య రాకుండా ఒక బోరు తీయించనున్నారు. పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి కొండపల్లి క్రీడా సామగ్రి కొనుగోలుకు రూ.50 వేలు సాయం ప్రకటించారు. గ్రామానికి చెందిన సుంకరి పాపినాయుడు సరస్వతీ విగ్రహం ఏర్పాటుకు అంగీకరించారు. మరికొందరు గ్రామంలో ఆలయాలు, ఇతర అభివృద్ధి పనులకు ముందుకొచ్చారు. ఇలా ఐకమత్యంతో కాలువ, రెండో తాగునీటి ట్యాంకు, శ్మశానవాటికకు రోడ్డు నిర్మాణ పనులు సాధించుకుంటామని ఆ గ్రామస్థులు ముక్తకంఠంతో చెబుతున్నారు.

MVGR COLLEGE OF ENGG (A)
810 Job Offers 90% PLACEMENTS FOR B.TECH
77 Companies IT-37, CORE-40
5.2 Lakhs AVG. PACKAGE
SVK Sathvik CSE 25 LPA CATALOG
Sk Azeem Pasha CSE 25 LPA CATALOG
Pyla Sowmya IT 20 LPA Pennant Tech
SVS Sathish CSE 20 LPA Pennant Tech
62 All India Ranks GATE - 2025
10 < 1000 AIR GATE - 2025
21 < 3000 AIR GATE - 2025
N T Manikantha AIR XE 60
A Rakesh AIR EC 73
D Navin AIR IN 272
M Vinodh AIR XE 280
Industry-Focused Trainings
• GOOGLE Developer Group
• Amazon Web Services (AWS) Academy
• CISCO Networking Academy
• SALESFORCE J2E
• SERVICE NOW
• Society for Automotive Engineers (SAE) Club
• EDUSKILLS Academy
• SWETCHA AP Learning Center - MVGR
• Central Tool Room & Training Centre (CTTC)
Programs offered - Course Code
• Computer Science & Engineering - CSE
• CSE (AI & ML) - CSM
• CSE (Data Science) - CSD
• CSE (IoT, Cyber-security & BCT) - CIC
• Computer Science & IT - CIT
• Information Technology - INF
• Electronics & Communication Engineering - ECE
• Electrical & Electronics Engineering - EEE
• Mechanical Engineering - MECH
• Chemical Engineering - CHEM
• Civil Engineering - CIVIL
• M.TECH (Structural Engg) & MBA
MVGR COLLEGE OF ENGG (A)
Vijayaram nagar Campus
Chintalavalasa, VZM, AP
EAPCET CODE MVRG
Separate Hostels for Boys & Girls, Transport facilities
8639457769 / 9502092248 / 9440018657

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై జీఎస్టీ 5% అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించండి

రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

నెల్లిమర్ల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సత్యనారాయణ

నెల్లిమర్ల, పూసపాటిరేగ, న్యూస్‌టుడే: ఎంజేపీ గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యనారాయణ సూచించారు. నెల్లిమర్ల ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాల, పూసపాటిరేగ బీసీ వసతిగృహాల్లో శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సమస్యలు, తరగతుల తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల భవనాల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,110 వసతి గృహాలకు గానూ 280 చోట్ల ఇన్‌ఛార్జి వార్డెన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల అప్‌గ్రేడ్‌కు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సచివాలయం ఉద్యోగులు పాఠశాలలు, వసతిగృహాల్లో విధులు నిర్వర్తించేలా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో డీబీసీ జె.జ్యోతిశ్రీ, బీడీఈ చిన్నబాబు, జిల్లా ఎంజేపీ పాఠశాలల కన్వీనర్ బీబీ రావు, ప్రిన్సిపల్ త్రినాథ్ పాల్గొన్నారు.

Think Big... Think AVANTHI..
Cherishing 33 Glorious Years
AMAZING CAMPUS PLACEMENTS FOR 2025
50 - Campus Drives 1200 - Selections
Highest Package : 12 LPA
AUTONOMOUS*
3 Decades of Dedicated Service
14 Institutions of Excellence
20000 Students 1200 Committed Faculty
2000 Non Teaching Staff
2,00,000 Well Settled Alumni all over the Globe
Courses Offered
Diploma | B.Tech | M.Tech
MBA | MCA | B.Sc. | B.Com
B.Pharm Pharm.D | M.Pharm
Merit Awards for 2025–26 Batch Students
EAPCET Rankers:
Ranks 0 – 10,000 : Merit Scholarship of Rs. 50,000/- every year
Ranks 10,001 – 20,000 : Merit Scholarship of Rs. 20,000/- every year
Ranks 20,001 – 30,000 : Merit Scholarship of Rs. 10,000/- every year
AVANTHI GROUP OF COLLEGES
(DEGREE, ENGINEERING & PHARMACY)
VISAKHAPATNAM & VIZIANAGARAM www.avanthi.edu.in
Mobile: 9949666990, 9949716016, 9704755549, 9701023789, 9885498549
Our Institutions :
Makavarapalem* Anakapalle Dist. AVEN
Garividi Vizianagaram ASTC
Tagarapuvalasa* Vizianagaram AVEV
PHARMACY Tagarapuvalasa Vizianagaram AVNP
Basavapalem Vizianagaram ARTB
POLYTECHNIC Kavulavada Vizianagaram APCB
DEGREE COLLEGE Tagarapuvalas 180

(c) eenadu

విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో మెలగాలి

క్రమశిక్షణ విభాగంలో బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి నాయకులు అంకితభావం, క్రమశిక్షణతో అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరుకొండ సైనిక్ పాఠశాల ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి అన్నారు. శనివారం సైనిక్ స్కూల్లో 2025-26 ఏడాదికి సంబంధించి విద్యార్థి నాయకుల నియామక వేడుక నిర్వహించారు. నియామకమైన విద్యార్థి నాయకులకు ర్యాంక్ బ్యాడ్జీలను ప్రదానం చేశారు. సహాయ ప్రిన్సిపల్ వింగ్ కమాండర్ కిరణ్ వారితో ప్రమాణం చేయించారు. పరిపాలనాధికారి స్క్వాడ్రన్ లీడర్ అతుల్ జాన్ థామస్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

'మోసాలు బయటపడతాయనే అడ్డగింపు'

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ కంపెనీ మోసాలు, చేసిన అన్యాయాలు బయటపడతాయనే భూ నిర్వాసితులు నిరసన తెలపడానికి దరఖాస్తు చేస్తున్నా.. అనుమతి ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శనివారం బొడ్డవరలో విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితుల విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు, అధికారులు ఎవరూ స్పందించడం లేదన్నారు. రైతులకు న్యాయం చేయకుండా ఎంఎస్ఎంఈ పార్కు కోసం ఒప్పందం చేసుకోవడం అన్యాయమన్నారు. కలెక్టరు అనుమతి లేకుండా ఉద్యమించడం దారుణమన్నారు. ఇక్కడి భూముల సేకరించిన నాలుగు పంచాయతీల రెవెన్యూ రికార్డులు నేటికీ తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో లేవన్నారు. దస్త్రాల తారుమారే ఇందుకు కారణమని ఆరోపించారు.

మెడికల్ సీటు ఇప్పిస్తానని మోసం..

యాడికి, న్యూస్‌టుడే: ఫిలిప్పీన్స్‌లో మెడికల్ సీటు ఇప్పిస్తానని ఓ విద్యార్థిని మోసం చేసిన ఘటన నిందితులపై అనంతపురం జిల్లా యాడికి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. ఫిలిప్పీన్స్ దేశంలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని విజయనగరానికి చెందిన న్యూ వే ఎడ్యుకేషన్ సంస్థ యజమానులు సరిత రామారావు, సరిత గణేష్ యాడికికి చెందిన యజ్ఞానిజస్ (బాబా) కూతురు వి.ఆరిఫాతో మూడేళ్ల కిందట రూ.6.7 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా రూ.3.30 లక్షలు తీసుకున్నారు. విద్యా సంవత్సరం దాటినా అడ్మిషన్ చేయించలేదు. బాబా పలుమార్లు వారిని సంప్రదించినా ఫలితం లేకపోయింది. ఒత్తిడి చేయగా ఇతర విద్యార్థినికి చెందిన అడ్మిషన్ నంబరుతో ఆరిఫాకు ఫిలిప్పీన్స్‌లో సీటు ఇప్పించినట్లు నమ్మించారు. దీనిపై ఆరా తీయగా ఎటువంటి అడ్మిషన్ జరగలేదని, నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చారని తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు సొమ్ము వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేయగా.. సదరు సంస్థ నిర్వాహకులు రూ.లక్ష తిరిగి ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదుతో సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మూడేళ్ల నుంచి పోలీసుల చుట్టూ తిరగగా ఇప్పుడు కేసు నమోదు చేశారని బాధితుడు వాపోయారు.

SSC | CHSL | MTS
INTENSIVE BATCH
WITH GRAND TESTS
VIGNANSAGAR
1st Floor, SSS Towers, Srinivasa College rd, Balajinagar, VZM Cell: 9493063993

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

WANTED TEACHERS

SVS APSP E.M.High School, 5th Bn., APSP, Vizianagaram
Required trained and experienced candidates for the academic year-2025-26

S.No	Class	Required in subject	No. of teachers	Qualification
1	1st – 5th	Mathematics-01	01 No.	B.Sc/M.Sc, B.Ed
2	1st – 5th	Hindi-01	01 No.	B.A/M.A, B.Ed
3	1st – 5th	English-01	01 No.	B.A/M.A, B.Ed
4	06th to 10th	English-01	01 No.	B.A/M.A, B.Ed
5	06 to 10th	Physical Science-01	01 No.	B.Sc/M.Sc, B.Ed

Interested candidates may send their resumes by 19.07.2025
To svsemschool11@gmail.com
Commandant, 5th Bn., APSP, Vizianagaram
Contact: Ph No. 9440906345, 7382234573

అందని నీరు.. ఆగని కన్నీరు.!

నీరు లేక నారుమడులు ఎండుతున్నాయి. రైతులు కన్నీరు పెడుతున్నారు. జలవనరుల శాఖ అధికారుల అలసత్వం వల్ల వర్షాలు కురవడంతో సంతకవిటి మండలంలోని శ్రీహరినాయుడుపేట, కృష్ణంవలస, కొండగూడెం, గరికిపాడు, తాలాడ, జీఎన్ పురం, సిరిపురం, ఎంకర్ అగ్రహారం తదితర గ్రామాల్లో నారుమడులు వేశారు. వారం రోజులుగా వర్షం జాడలేక ఎండుతున్నాయి. కాపాడుకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. కొంతమంది సుదూర ప్రాంతాల నుంచి పైపులు, ఇంజిన్ల సాయంతో నీరు పెట్టుకుంటున్నారు. రైతులు వరి నారుమడులకు తప్పనిసరిగా నీటి తడిని అందించి కాపాడుకోవాలని ఏవో యశ్వంత్ కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

కొండగూడెంలో నారుమడులకు నీరు అందించేందుకు పైపులు మోసుకెళ్తున్న రైతు

విద్యార్థులకు రూ.3 లక్షల విలువైన సైకిళ్లు

సాలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహృదయ కుటుంబం యూనివర్సల్ సంస్థ అండగా నిలిచింది. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే 20 మందిని గుర్తించి రూ.3 లక్షల విలువైన సైకిళ్లను సమకూర్చింది. వీటిని మంత్రి సంధ్యారాణి శనివారం విద్యార్థులకు అందించారు. ఐటీడీఏ, ఎన్‌జీఓ సంస్థల్లో ప్రవేశాలు పొందేవారికి ఉచితంగా విద్యా సహాయం అందిస్తామని సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, ప్రతాప్, ఈశ్వరరావు ప్రకటించారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సైకిళ్లు అందిస్తున్న మంత్రి సంధ్యారాణి

అందిపుచ్చుకుంటే ఉపాధి మార్గం

న్యూస్‌టుడే – గరివిడి

రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, పందులు వంటి జీవాల పెంపకానికి ఆర్థిక చేయూత ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు 50 శాతం రాయితీ కల్పిస్తున్నారు. 2021-22లో ప్రారంభించిన ఈ పథకాన్ని పశుసంవర్ధక శాఖ అమలు చేస్తోంది. జిల్లాలో ఆశించిన స్థాయిలో పథకం సద్వినియోగం కావడం లేదు.

గొర్రెల పెంపకం కేంద్రంలో పొట్టేళ్లు

యూనిట్ గొర్రెలు- పొట్టేళ్లు	రాయితీ రూ.లక్షల్లో
500–25	50
400–20	40
300–15	30
200–10	20
100–05	10

జిల్లాలో మూడు యూనిట్లే..

ఈ పథకం కింద జిల్లాలో ఇంతవరకు ఒక యూనిట్ ఏర్పాటు కాగా.. మరో రెండు ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. డెంకాడ మండలం చినతాడివాడలో పంది పెంపకం యూనిట్ ఇప్పటికే విజయవంతంగా నడుస్తోంది. వంగర మండలంలో మేకల పెంపకం, దత్తిరాజేరు మండల మానాపురంలో పశువుల దాణా తయారీ యూనిట్ల ఏర్పాటు చివరి దశలో ఉన్నాయి.

ఇదీ ప్రయోజనం..

లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. యూనిట్ విలువను బట్టి కనిష్ఠంగా రూ.10 లక్షలు, గరిష్ఠంగా రూ.50 లక్షలు వరకు రాయితీ ఉంటోంది. జిల్లాలో గొర్రెలు, మేకల పెంపకానికి అనువైన పరిస్థితులున్నాయి. పశుసంవర్ధకశాఖ అధికారుల లెక్కలు ప్రకారం ప్రస్తుతం జిల్లాలో గొర్రెలు 4,48,154, మేకలు 1,56,511, పందులు 5,404 పెంచుతున్నారు. ఇది ప్రధాన ఉపాధి రంగంగా ఉంది.

నిబంధనలు ఇవీ..

● లబ్ధిదారునికి కనీసం 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలి. ఇతరుల నుంచి లీజుకైనా తీసుకోవాలి. ● పశు పోషణలో తగిన అనుభవం ఉండాలి. ● యూనిట్ మంజూరుకు బ్యాంకు నుంచి అనుమతి తీసుకోవాలి.

దరఖాస్తులు ఇలా..

ఎన్ఎల్ఎం పథకం ద్వారా గొర్రెలు, మేకలు పెంపకం యూనిట్ మంజూరు కోసం www.nim.udyamimitra.in ద్వారా మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి దరఖాస్తు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. దరఖాస్తుదారు పాన్, ఆధార్, చిరునామా, పాస్‌పోర్టు సైజు ఫొటో, రుణం తీసుకునే బ్యాంకు స్టేట్‌మెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఆర్థికంగా ఎదగవచ్చు..

ఆసక్తి గల రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చు. ఐదు ఎకరాలు సొంత భూమి లేని వారు ఇతరుల నుంచి లీజుకు తీసుకోవచ్చు. ఔత్సాహికులు ముందుకు వచ్చి వినియోగించుకోవాలి.
– వైవీ రమణ, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి

శంబర ఈవోగా శ్రీనివాస్



విజయనగరం కంటోన్మెంట్: చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి (సమూహ) ఈవోగా పనిచేస్తున్న బి.శ్రీనివాస్‌కు గ్రేడ్-1 ఈవోగా ఉద్యోగోన్నతి లభించింది. మక్కువ మండలంలోని శంబర పోలమాంబ ఆలయానికి ఈవోగా బదిలీ అయ్యారు. 17న బాధ్యతలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

వ్యాధుల కాలం.. జాగ్రత్తలు అవసరం

సిబ్బందితో మాట్లాడుతున్న సమగ్రశిక్షా అధికారి

లక్కవరపు కోట: కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలల్లో ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు కాలానుగుణ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సమగ్ర శిక్షా జిల్లా అధికారి ఎ.రామారావు అన్నారు. శనివారం ఎల్.కోట కేజీబీవీని సందర్శించారు. విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు, వ్యాధుల బారిన పడకుండా చేపడుతున్న చర్యలు తెలుసుకున్నారు.

చికిత్స పొందుతూ.. బాలుడి మృతి

ప్రణీత్‌కుమార్ (పాత చిత్రం)

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని కొత్తపేట సమీపంలోని గొంపవీధికి చెందిన ముగ్గురు యువకులు ఇటీవల సింహాచలంలో జరిగిన గిరి ప్రదక్షిణకు వెళ్లారు. గురువారం తిరిగి వస్తుండగా.. ధర్మపురి రోడ్డులో కుక్క అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. పక్కనున్న గోడను ఢీకొట్టారు. ఈ ఘటనలో చుక్క ప్రసాద్ (19), పిన్నింటి ప్రణీత్‌కుమార్ (17) తీవ్రంగా గాయపడ్డారు. కార్తీక్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. తీవ్రంగా గాయపడిన వారిని తొలుత ఓ ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి నుంచి మహారాజా సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రణీత్‌కుమార్ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖపట్నం తరలించారు. మృతుడి తండ్రి రమణ వంటపనిచేస్తుంటారు. తల్లి రాంపైడి ఇంటి బాధ్యతలు చూస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు కాగా.. ప్రణీత్‌కుమార్ పెద్దవాడు. చదువు మధ్యలోనే మానేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

● మరో నలుగురికి తీవ్ర గాయాలు

సుధీర్ (పాత చిత్రం)

తీవ్రంగా గాయపడ్డ గణేష్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఒక్కగానొక్క కుమారుడు.. ఐటీఐలో చేరేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రయోజకుడై తమను బాగా చూసుకుంటాడని భావిస్తే.. లారీ రూపంలో మృత్యువు యువకుడి ప్రాణాలు బలిగొని తల్లిదండ్రుల ఆశలను చిదిమేసింది. ఆటోను వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో నలుగురు తీవ్ర గాయాల పాలైన ఘటన ఎస్.కోట మండలంలో నవోదయ విద్యాలయం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్.కోట ఎస్సై గంగరాజు, స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని లచ్చుందొరపాలేనికి చెందిన సుధీర్ (18).. శనివారం రాత్రి 7 గంటల సమయంలో స్నేహితుడు గొబ్బూరి నిఖిల్ (అంబాదాసుపాలెం) ఆటోలో ముషిడిపల్లికి చెందిన రాకోటి గణేష్, గొర్లె జగదీశ్‌లతో కలిసి తాటిపూడి వైపు వెళ్తున్నారు. 516బీ జాతీయ రహదారిపై నవోదయ పాఠశాల సమీపంలో.. ఎదురుగా వస్తున్న సెల్ టవర్ల మరమ్మతులు చేసే వ్యాన్ ఆటోను ఢీకొంది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన సుధీర్ అక్కడికక్కడే మృతి చెందగా.. నిఖిల్, గణేష్, జగదీశ్, వ్యాన్ చోదకుడు అంజికి తీవ్ర గాయాలయ్యాయి. అంజిది తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్. వీరందరినీ 108 వాహనంలో ఎస్.కోట ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న గణేష్‌తో పాటు కాలు విరిగిన నిఖిల్, అంజిని విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు.

తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు..

లచ్చుందొరపాలేనికి చెందిన కండిపల్లి దేముడు వ్యవసాయం చేస్తుండగా, భార్య చంద్రకళ మూలబొడ్డవర అంగన్‌వాడీ కార్యకర్త. వీరికి ఇద్దరు కుమార్తెలతో పాటు కుమారుడు సుధీర్ సంతానం. ఇంటర్ పూర్తి చేసిన సుధీర్ ఐటీఐలో చేరడానికి దరఖాస్తు చేసి ప్రవేశానికి ఎదురుచూస్తున్నాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. గాయపడిన వారిలో జగదీశ్ పదోతరగతి చదువుతుండగా.. గణేష్ విజయనగరం వసతిగృహంలో ఉంటూ ఐటీఐ కోర్సు అభ్యసిస్తున్నాడు.

పట్టాలు దాటుతూ పూజారి మృత్యువాత

గజపతినగరం, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని పూజారి మృతిచెందిన ఘటన గజపతినగరం మండలంలో చోటుచేసుకుంది. బొబ్బిలి జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. భూదేవిపేటకు చెందిన పూజారి గంధవరపు అప్పాలు (60) రెండు, మూడు రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. శనివారం ఉదయం మరుపల్లిలోని పీహెచ్‌సీకి వెళుతుండగా.. గజపతినగరం నుంచి బొబ్బిలి వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొని మృతిచెందారు. కోమటిపల్లి స్టేషను మాస్టరు అందించిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కానిస్టేబుల్ చెప్పారు.

మృతదేహం గుర్తింపు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: కోరుకొండ-జొన్నవలస సమీపంలో పట్టాల పక్కన సుమారు 30 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి మృతదేహాన్ని శనివారం రైల్వే పోలీసులు గుర్తించారు. సుమారు అయిదు అడుగులు ఉంటాడని, నీలం రంగు ప్యాంటు, బిస్కెట్ రంగు చొక్కా ఉందన్నారు. రైలు నుంచి జారి పడ్డాడా? ఏవైనా కారణాలు ఉన్నాయా? విచారణలో తేలాల్సి ఉందన్నారు. మృతుడి వివరాలు వివరాలు తెలిస్తే 94906 17089 నంబరును సంప్రదించాలని రైల్వే హెచ్‌సీ కృష్ణారావు పేర్కొన్నారు.

EENADU Classifieds

AUTO
FINANCIAL SERVICES
HOME NEEDS
PEOPLE CARE

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 6 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

లోన్స్ మేళా
9390115508, 9390115509

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, వార్డ్‌రోబ్స్ తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్లకు సేవకు, ఇంటి వద్ద పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు మా వద్ద కలరు. ✆ 95420 85588, 95423 05588.

BUSINESS SERVICES

We provide Digital Media Marketing, Website, App Design, Youtube, Social Media Promotions, Ads Making @ 3949/- only. Cont: 8977636483, 9063943669.

INDUSTRY

ISO 9001: 2015 Certified Company. ఫోన్: 7331161999

REAL ESTATE

FLAT FOR SALE

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

2000 Sft, 114 Sq.yds, N/W Facing Duplex Flat for sale at Ayyakoneru Dakshin Gattu, Divangi peta, Vizianagaram. ✆ 9676237459.

3 BHK 1450 Sft Flat for sale. 4th floor newly construction Hainavathi Sadhan, Kanna Veedhi, VZM. Car Parking, Lift with all facilities. C: 9177400008.

South India shopping mall backside 3 BHK, 1325 Sft 4th floor new flat for sale. Car parking, Lift with all facilities. C : 9177400008.

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft లు వరుసగా 25, 30 Lakhs N. S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీటు ఆక్యుపై. Con : 7032505552.

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagar Group House లో Flat అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన నెం. 6281087150.

VZM జిల్లా సింగపూర్ సిటీలో ప్లాట్ నెం.402, 1100 Sq.ft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. కార్ పార్కింగ్‌తో ✆ 7013475619.

WANTED DEALERS/AGENTS

ఏజెంట్స్ కావలెను. గరుడ పార్శిల్ సర్వీసులో బుకింగ్ & డెలివరి చేయుటకు విజయనగరం, శ్రీకాకుళం, బొబ్బిలి, పలాస, సోంపేట ప్రాంతాలలో ఏజెంట్లు కావలెను. 9491176777, 9908973138.

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7. 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

HEALTH & CARE

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రోలాజికల్ సైన్సెస్. 9966666959, 9394789246.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings, sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

RHEUMATOLOGY

విశాఖ డాక్టర్స్ ప్లాజా రుమటాలజీ క్లినిక్ 6304421420, 9246667726

NEURO

నిర్మల నర్సింగ్ హోమ్ & జనరల్ మెడికల్ సెంటర్ FOR APPOINTMENT : 63054 71147

BUILDING CONSTRUCTION

మీ స్థలంలో విల్లా / ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. Cont : మహావీర్ కన్‌స్ట్రక్షన్స్, VZM. Ph : 9440191106.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

VZM జిల్లా రైల్వే స్టేషన్ ఎదురుగా గల వసంత విహార్‌లో V.V.ఆర్కేడ్ నందు, ఈస్ట్ ఫేసింగ్, 1100 Sq.ft. ఫస్ట్‌ఫ్లోర్, Flat No.201 అమ్మకంనకు కలదు. కార్ పార్కింగ్ కలదు. సం॥ 7013473619, 7993302878.

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sft. లు వరుసగా 25, 30 Lakhs N. S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు రెడీటు ఆక్యుపై. Con : 7032505552.

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

Sale of Bldg. of 3075.00 Sft. on site 438.00 Sq.Yds. Saibula Thota, Near Saraswati Theatre, Srikakulam Contact Mobile: 9908418262, 9703844905, 9701890866.

222 Sq.Y 2 BHK North-Facing House For Sale, VUDA Approved, At V T Agraharam Aruna Jute Mill, Vzm. ✆ 8897096792

ఇండివిడ్యువల్ ఇల్లు G+1 లో గ్రౌండ్ ఫ్లోర్ అమ్మకానికి కలదు. తహసీల్దార్ ఆఫీసు దగ్గర, బొడ్డుకణవతి జంక్షన్, ఓంగి వీధి, విజయనగరం. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి 9866339227, 9666210415.

VZM టౌన్, రింగ్ రోడ్, పద్మావతి నగర్ నందు 133 గజాల ఈస్ట్ ఫేసింగ్ 3 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. రెసిడెన్షియల్/ రెంట్ జనకంకి అనుకూలం. 100% వాస్తు రెడీటు ఆక్యుపై ప్రైమ్ లొకేషన్ ✆ 7799551096.

LAND FOR SALE

విజయనగరం జిల్లాలో 2 ఎకరాలు 80 లక్షలు మాత్రమే గుర్ల మండలంలో మామిడి తోట టేకు చెట్లతో ఉన్న E/F మెట్ట భూమి అమ్మకం. ✆ 9949461598

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

Land for Sale: 1.5 Acres (NH-16) Highway Adjacent along Vizag- Srikakulam Rd. @ Nathavalasa Jn., Nr. Bhogapuram. Ph: 9959964304.

విజయనగరం జిల్లా జామి మండలం జి. సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట ఒక్కసెంటు॥ 1,50,000/- మరియు 5.86 ఎకరాలు వ్యవసాయ పంటపొలం ఒక్కఎకరం॥ 35 లక్షలు అమ్మకానికి కలదు. సంప్ర॥. 9063890162, 8106234196.

గుర్ల MRO ఆఫీస్ సమీపంలో 2 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. విజయనగరం నుండి 10 కి.మీ దగ్గరలో. ✆ 8790012309, 9908664019

PLOT FOR SALE

ఆఫర్.. ఆఫర్.. చెల్లూరు హైవేకి అతి దగ్గరలో VMRDA లే అవుట్ నందు Open Plot అమ్మకానికి కలవు. C.C. రోడ్లు మొ॥ సదుపాయాలతో స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోను. ✆ 8142619849.

విజయ నగరంలో 18 Months EMI సదుపాయంతో VUDA & RERA approved లేఔట్‌లో ఇంటి స్థలం మీ సొంతం చేసుకోండి. Per sq. Yard Rs. 9,500/- మాత్రమే. 99638 79014.

800 Sq.Yds. (400+400) (E/S/W 33 Ft Roads) 300 Mts to Ramnarayan Temple & Bhasyam School, 1 KM to New Green Field Raipur Highway. Ph: 9966633166.

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554

400 Sq. Yds. (200+200) (E/N/S 33 ft. Roads) 100 mts. to Vizianagaram outer Highway, S.Appalanaidu Layout, Near Ramavaram Flyover Ph: 9644433336.

267 Sqyards North East Corner 45x60 Kanapaka Ayyennapeta kranthinagar 1km From Collector Office VZM. ✆ 9989932507.

East facing 200 Sq.Yds Plot No:56, Swathi Promoters pvt. ltd. Luck township opp 5th bettaliyan petrol bunk, Vizianagaram. Cont : 7382483534, 8074946279.

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విజయనగరం అద్దెపల్లి వారి వీధిలో 840 గజాలు (53x142) స్థలం అమ్మకమునకు కలదు & 1250 Sft 1st floor శివాలయం వీధిలో ఆఫీసులకు అద్దెకు కలదు. సం: 9908304888.

పార్వతీపురం - బెలగాంలో 600 Sq. Yds Approved open Plot, East Facing ప్లాట్ ఇరువైపుల 40 ft. రోడ్లు, Opp. శ్రీజన్ గ్లోబల్ స్కూల్, పార్వతీపురం, ప్లాట్ హైవేకు 100 మీ॥ దూరం మాత్రమే Ph: 9864435377.

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

అర్జెంట్ సేల్ విజయనగరం చెల్లూరి జం॥ రాయపూర్ హైవే KVR శక్తిదర్ VUDA N/F 360 గ॥ 40 అ॥ రోడ్డు గ॥ 13,000/- క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం. డైరెక్ట్ ఓనర్ 9059293999.

బొబ్బిలి, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా ధాత్రి లే-అవుట్‌లో 30x65=217 గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9948171530, 7093138203.

TO LET

2BHK with Car Parking in between Sun School and Fort City School for rent. Mobile: 9441837846 or 7013056499.

COMMERCIAL

Siddartha Nagar Wheels Mart 1st Floor 1800 Sft IInd floor 800 Sft near GST Commercial Office (Opp) VZM Town. ✆ 9701129889.

To-Let for Shop / Office VZM టౌన్ రింగ్ రోడ్ సూర్య హాస్పిటల్ ఏరియా, పద్మావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర అన్ని సదుపాయాలతో 15x10 సైజు ఆఫీసులు, షాపులు నిమిత్తం అద్దెకు కలదు. ✆ 9347088819, 9959661693.

SECOND SALE

4 బోల్టు ఎక్స్‌పిల్లర్ స్టీల్ బాడి అట్లాస్ 12' పిండి మిల్లు తడి బియ్యం మిషన్ 7.5 HP (2 HP) మోటార్లు అమ్మకంకు కలవు. సం : 9490545169.

JOBS

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ టీం లీడర్స్ కావలెను. అర్హతలు 10th to Degree. జీతం : 21,000/- నుండి 45 వేలు వరకు. Contact : 9704107303, 8008574616.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

Wanted Marketing Managers to work in Ministry of Divinity, Vizag. Salary Rs. 27,500/-. ✆: 86393 67991.

Required ITI in Civil with 5 yrs + Experience in the field of Constructions. Call : 9959969354.

Wanted DSM cum Supervisor to Work in Petrol Bunk Narasannapeta, Srikakulam. Contact: 9000123600.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

శ్రీకాకుళం టౌన్ ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల ఈ క్రింది సిబ్బంది కావలెను. * కిచెన్ సూపర్‌వైజర్ * కెప్టెన్ * వాలెట్ పార్కింగ్ డ్రైవర్ * ఆంధ్రాస్టైల్ - సౌత్ ఇండియన్ కుక్ సంప్ర॥ ✆ 9398783987, 9885462966.

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రొజెక్ట్ మేనేజర్స్: 05, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్:05, టెలీకాలర్లు:05, ఆఫీస్ బాయ్:01, కారుడ్రైవరు:01, అకౌంటెంట్:01 కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు. మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

ప్రముఖ సోలార్ సంస్థ యందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. ఇంటర్వ్యూ 12, 13 జులై. సంప్రదించండి: 9121215168.

★దత్తసాయి పీఠం, పిఠాపురం ★ ★ ఏజ్ 35 టు 50 సం॥లు మధ్య, హిందు క్యాంపులలో ఉండి ప్రచార రథంతోపాటు సర్వ దేవతా యంత్రములు ఆర్డర్స్ బుకింగ్ చేయగల టాలెంటెడ్ మార్కెటింగ్ మెంబర్స్. ఫిక్స్‌డ్ సాలరీ 20,000/- ఫ్రీ రూం, భోజనం, వాహనం, డైలీ ఇన్‌సెంటివ్. ✆ 96185 29687.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచీకత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, మై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం॥ 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచ్‌లర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సప్ చేయగలరు. ✆ 8639467567.

హేలాపురి ఫ్యామిలీ రెస్టారెంట్, RTC కాంప్లెక్స్ దరి, విజయనగరంలో పనిచేయుటకు వెయిటర్స్ (M/F) కావలెను. రూమ్ ఫ్రీ. Con : 8978898343.

Divies Pharma కంపెనీకి B.Sc కెమిస్ట్రీ, M.Sc ఆర్గానిక్ ఎనలిటికల్, డిప్లొమా, B.Tech, మెకానికల్, EEE, ECE, B.ఫార్మసీ కావలెను. జీ : 18K to 24 K Age : 21 to 25 లోపు రూం ఫ్రీ. ✆ 8179805919.

Vijayawada Based IT Company Hiring sales Interns / Executives to sale IT Services. Room for non locals. ✆ 92905 78777.

వరంగల్, తెలంగాణలో మేకలు, గొర్రెల పెంపక కేంద్రం నందు పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వ్యవసాయంలో అనుభవం ఉండాలి. జీతం॥ 2 లక్షలు (సంవత్సరానికి), ఉచిత వసతి. 9666529264, 9133981987.

గుంటూరు లక్ష్మీపురం డ్రైవింగ్‌తో పాటు మా షాపు నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన 25 నుండి 35 సం॥ల వారు కావలెను. జీతం : 18 వేలు. ఫ్యామిలీ అయిన పర్వాలేదు. ✆ 90520 76467, 84659 01139.

WANTED
A Leading Woman & Child Hospital in Vizianagaram required working team
1) Anaesthetist (Part/Full Time)
2) Obstetrician and Gynecology (Part/Full Time)
3) O.T. Technician
4) X-ray Technician
5) Pharmacist
6) Receptionist Female (Age:35)
VENKATAPADMA HOSPITAL
3 Lamps Jn., Vizianagaram
Cell: 7702612346, 08922-227131,225777

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు వర్క్ చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9391446385.

DRIVERS

శ్రీలక్ష్మి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ పార్సిల్ వెహికల్స్‌నకు వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు నందు పనిచేయుటకు హెవీలైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. ✆ 9248193946, 9248193942.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై ఈనాడు

రాజాం
● సీతారామా: ఓభామ అయ్యోరామ ● సీతారామా (మినీ): తమ్ముడు ● అప్సర ఎస్‌వీసీ: 3 బీహెచ్‌కే – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలి
● లక్ష్మీ థియేటర్: కన్నప్ప ● వాసవి: మార్గన్ ● టీబీఆర్ స్క్రీన్-1: కుబేర – న్యూస్‌టుడే, బొబ్బిలి

రాజాం రైతు బజారులో గురువారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో)
● టమాటా: 30.00, వంకాయలు: 45.00 దొండ: 42.00, బీర: 40.00 ● బెండ: 36.00 ● కాకర: 34.00 ● చిక్కుడు: 40.00 ● ఆనపకాయ (ఒకటి): 15.00 ● అరటి (జత): 16.00 ● మునగ: 65.00 ● ఉల్లి: 28.50 ● బంగాళాదుంపలు: 25.00 ● అల్లం: 50.00 ● వెల్లుల్లి: 85.00 ● పచ్చిమిర్చి: 85.00 – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలి
● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

అతిథి అధ్యాపకుల నియామక ప్రకటన

దత్తిరాజేరు, సంతకవిటి, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలంలోని మరడాం జీజేసీ ఇంటర్ విద్యార్థులకు భౌతికశాస్త్రం, సంతకవిటి జూనియర్ కళాశాలలో ఆంగ్లం బోధించేందుకు ఒప్పంద ప్రాతిపదికపై అధ్యాపకులు కావాలని ప్రిన్సిపాళ్లు సతీష్, భవానీ తెలిపారు. పాఠ్యాంశాల్లో పీజీ 50 శాతం మార్కులతో పూర్తిచేసినవారు 16న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని డీవీఈవో కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

?: రామభద్రపురం మండలంలోని చింతలవలసలో ప్రధాన రహదారి పాడైపోయింది. - **స్థానికులు** ● నిధుల మంజూరుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం. **-నాయుడు, ఏఈ** –న్యూస్‌టుడే, రామభద్రపురం

?: ఆర్ వసంతలో తాగునీటి పథకాలు చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి అవస్థలు పడుతున్నాం. **- స్థానికులు** ● తక్షణమే పారిశుద్ధ్యపనులు చేయించి వ్యర్థాలను తొలగిస్తాం. **- విజయ్, డిప్యూటీ ఎంపీడీవో, గంట్యాడ** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

?: వన్నలి ఖండ్యాం రహదారిలో కొండగూడెం సమీపంలో సాయన్నగెడ్డపై వంతెన కూలి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- సూర్యనారాయణ, చాలాయవలస** ● మరమ్మతులకు రూ.10లక్షలతో ప్రతిపాదించాం. నిధులొస్తే పనులు ప్రారంభిస్తాం. **- సతీష్‌కుమార్, జేఈ** – న్యూస్‌టుడే, రేగిడి

?: రాజాం పట్టణం పాలకొండ రహదారిలోని సాయిశరణ్యనగర్‌లో ఇంటి కుళాయిలు, రహదారి, కాలువ నిర్మాణం చేపట్టాలి. **- కె.రామ్‌కుమార్** ● కాలువ, రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని గుత్తేదారుకు చెప్పాం. డిపాజిట్ చెల్లిస్తే ఇంటి కుళాయిలు మంజూరు చేస్తాం. **- వెంకటరామరాజు, ఏఈ, రాజాం** – న్యూస్‌టుడే, రాజాం

ఎడబెట్టిన వర్షాలు.. ఎండుతున్న నారుమళ్లు

ఎం.బూర్జివలసలో వెదమడి దుస్థితి

అయిదు రోజులుగా వేసవిని తలపిస్తున్న ఎండల కారణంగా వరి నారుమళ్లు, మొక్కజొన్న పంట ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శివడవలస, కమ్మవలస, పిరిడి, గోపాలరాయుడుపేట, గున్నతోటవలస, ఎం.బూర్జివలస పరిధిలోని పొలాల్లో వెదమడులు కూడా ఎండిపోయాయి. కాలువల ద్వారా నీరు విడుదల చేయకపోవడం, చెరువులు నిండకపోవడంతో నారుమడులు కాపాడుకోలేక పోతున్నామని రైతులు వాపోతున్నారు. వర్షం పడితే తప్ప ఫలితం లేదంటున్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

డోలపేటలో విద్యుత్తు కష్టాలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధి డోలపేటలోని పలు ప్రాంతాల్లో గత మూడు రోజులుగా ప్రజలు కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారు. లోవోల్టేజీ, గంటల కొద్దీ విద్యుత్తు సరఫరా నిలిచి అవస్థలు పడుతున్నారు. ఏసీలు పనిచేయడం లేదని వాపోతున్నారు. సమస్యను ఈపీడీసీఎల్ ఏఈ కుమార్ వద్ద ప్రస్తావించగా, విద్యుత్తు వినియోగం ఒక్కసారిగా పెరగడంతో సమస్య ఏర్పడిందన్నారు. ఏసీల సంఖ్య పెరిగిందని, దీనికి అనుగుణంగా సరఫరా సామర్థ్యం (లోడ్) పెంచాలి. అందువల్ల రెండు కొత్త విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశామని, శనివారం రాత్రి నుంచి సమస్య ఉండదన్నారు.

అందని సహకారం.. తీరని అవసరం
ఎరువుల విక్రయానికి ముఖం చాటేసిన సంఘాలు

న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు నారుమడులు సిద్ధం చేశారు. పంటకు వేయడానికి అవసరమైన ఎరువులు మాత్రం లభించడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఏటా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు యూరియా, డీఏపీ, ఫాస్పేట్, కాంప్లెక్సు ఎరువులు అందించేవారు. ఈ ఏడాది పీఏసీఎస్‌లకు సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్నా తగినంత నిల్వలు లేవు. 'మన గ్రోమోర్' దుకాణాల్లో కొద్దిగొప్పో తెచ్చుకుంటున్నారు. రానున్న రోజుల్లో యూరియా, డీఏపీకి మరింత డిమాండు ఉంటుందని తెలిసి ముందుగా సిద్ధం చేసుకోవాలని భావిస్తున్నా లభించడం లేదు. నారుమడులకు, వెద సాగుకు, మొక్కజొన్న పంటలకు ప్రస్తుతం యూరియా, డీఏపీ అవసరం. అవి పూర్తిస్థాయిలో లభించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

చింతాడలోని పీఏసీఎస్ కార్యాలయం

ముందుకురాని సంఘాలు

బొబ్బిలి డివిజన్ పరిధిలోని బొబ్బిలి మండలంలోని చింతాడ, కారాడ, కలవరాయి, కోమటిపల్లి, బొబ్బిలి గ్రామాల్లో పీఏసీఎస్‌లున్నాయి. ఒక్క బొబ్బిలిలోనే 110 టన్నుల యూరియా, 70 టన్నుల డీఏపీ విక్రయించి వదిలేశారు. బాడంగి మండలంలో మూడు సంఘాలుండగా.. పాల్తేరు సొసైటీలో మాత్రమే విక్రయిస్తున్నారు. రామభద్రపురంలో ఆరు సంఘాలున్నా.. మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లోనే ఇస్తున్నారు. తెర్లాంలో మూడు సంఘాలూ విక్రయానికి ముందుకు రాలేదు. ఎరువులు తెచ్చుకుని రైతులకు విక్రయించాలంటే ముందుగా వ్యవసాయ శాఖ నుంచి లైసెన్సు పొందాలి. ఇందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ అధికారులు చెప్పినా సంఘాల కార్యదర్శులు ముందుకు రాలేదని చెబుతున్నారు. ధాన్యం కొనుగోలుపై ఉన్న శ్రద్ధ ఎరువుల విక్రయాలపై చూపకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన సాగు విస్తీర్ణం

బొబ్బిలి డివిజన్‌లోని తెర్లాం, రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి మండలాల్లో వరి విస్తీర్ణం గతేడాది కంటే పెరిగింది. గతేడాది 14 వేల హెక్టార్లు ఉండగా ఈసారి మరో వెయ్యి ఎకరాలు పెరిగింది. మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 2500 హెక్టార్లకు గాను ప్రస్తుత ఖరీఫ్‌లో 3,500 హెక్టార్లకు చేరింది. దీంతో యూరియా, డీఏపీ అవసరం కూడా పెరిగింది. వరి పంటకు నారుమడి నుంచి పంట చేతికొచ్చే వరకు మూడు దఫాలుగా ఈ ఎరువులు వేస్తారు. మొక్కజొన్నకు కూడా అదే విధంగా వేయనున్నారు.

ఎరువులు తేవాలని చెప్పాం

ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు తెచ్చి రైతులకు సరఫరా చేయాలని పీఏసీఎస్‌ల కార్యదర్శులకు తెలియజేశాం. సబ్ డివిజన్‌లో బొబ్బిలి, రామభద్రపురం, పాల్తేరు సంఘాల్లోనే విక్రయించారు. మిగిలిన సంఘాల ద్వారా ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఆయా సంఘాల కార్యదర్శులకు తెలియజేశాం. –జ్యోతి, సబ్ డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి, బొబ్బిలి

నీలావతిలో పరిశుభ్రత కార్యక్రమాలు

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నీలావతిలో ఎట్టకేలకు వీధి కాలువల్లో వ్యర్థాలను తొలగించారు. ఈ వీధిలోని అపరిశుభ్రతపై స్థానికులు తెలిపిన మేరకు ఈనెల 2న 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించగా.. స్పందించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

శిథిల భవనం.. భయం భయం

తెర్లాం మండల విద్యుత్తు ఉపకేంద్ర భవనం శిథిలావస్థకు చేరింది. 25 ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనంలో విధులు నిర్వహించేందుకు సిబ్బంది భయపడుతున్నారు. లోపల, పైభాగంలో పెచ్చులూడి కింద పడుతున్నాయి. వర్షం కురిస్తే భవనంలో రెండు గదులు కారిపోతున్నాయి. బయట గోడలు, కింద గచ్చు బాగా పాడయ్యాయి. విధులు నిర్వహించే సిబ్బంది భవనాన్ని చూసి ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఏఈ తెంటు శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. భవనం బాగులేని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మరమ్మతులకు రూ.5 లక్షలు మంజూరయ్యాయని, పనులు చేపట్టాల్సిందిగా గుత్తేదారుతో మాట్లాడతామని తెలిపారు. –న్యూస్‌టుడే, తెర్లాం

కారిపోతున్న వాణిజ్య సముదాయాలు

చెలికాని సీతయ్యమ్మ కూరగాయల మార్కెట్‌లోని వాణిజ్య సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ 77 దుకాణాలున్నాయి. ప్రతి నెలా అద్దెలు చెల్లిస్తున్నా పురపాలక సంఘం పట్టించుకోవడం లేదు. ఇటీవల వర్షాలకు పూర్తిగా కారిపోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. స్లాబ్ పెచ్చులు ఊడిపోయి నాచుపడుతున్నాయన్నారు. పోర్టికోలో పెచ్చులు ఎవరిపై పడతాయో తెలియని పరిస్థితి. నిర్వహణ గాలికి వదిలేయడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. మరమ్మతులకు కాలయాపన చేస్తున్నారు. నిధులు కేటాయించి పనులు చేపడతామని పురపాలక డీఈ కిరణ్‌కుమార్ అన్నారు. –న్యూస్‌టుడే, బొబ్బిలి

క్రీడలు ఎలా నిర్వహించాలి?

బొబ్బిలి గురుకుల పాఠశాలలో ఇటీవల సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో క్రీడా మైదానం పనులు పూర్తి చేశారు. విద్యార్థులు పరిగెత్తేందుకు వీలుగా ట్రాకు నిర్మించారు. మధ్యలో హెచ్‌టీ తీగల స్తంభాలు ఉన్నాయి. అధికారులు వీటిని పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఆ పాఠశాలలో ఎమ్మెల్యే బేబీనాయన పర్యటించి దత్తత తీసుకున్నారు. ఆ సమయంలో విద్యార్థులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్తంభాలు తొలగించాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. మూడు నెలలవుతున్నా అలానే ఉన్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి మరోసారి తీసుకువెళ్లినట్లు ప్రిన్సిపల్ రఘునాథరావు అన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

రక్షిత పథకం.. అధ్వానం

గరివిడిలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే రక్షిత పథకం చెంత అధ్వానంగా మారింది. గెడ్డపువలసకు వెళ్లే రహదారి పక్కన గతంలో దీన్ని ఏర్పాటు చేశారు. నిర్వహణ లేక పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. ట్యాంకు కంటే రోడ్డు ఎత్తుగా ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి నిల్వ ఉండిపోయింది. ట్యాంకు కింద ఉన్న వాల్వులు నీటిలో మునిగిపోయాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. మెట్లు శిథిలావస్థకు చేరాయి. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఈశ్వరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, గరివిడి

రక్షిత నీటి సరఫరాతో ఆనందం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలో రక్షిత నీటి సరఫరాతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. 'తాగునీటి ఇక్కట్లు' శీర్షికన ఈనెల 3న ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ డిల్లీశ్వరరావు, ఏఈ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పైపులైన్లు బాగుచేసి ప్రజలకు తాగునీరు అందించారు.

సంపద తయారీ కేంద్రం శుభ్రం

మెంటాడ, న్యూస్‌టుడే: కుంటుభుక్తవలసలో చెత్త సంపద తయారీ కేంద్రం కొంత కాలంగా పనికిరాని మొక్కలతో నిరుపయోగంగా మారింది. గత నెల 27న 'సంపద కేంద్రం నిరుపయోగం' శీర్షికతో వార్త ప్రచురితమవగా ఈవోపీఆర్డీ విమలకుమారి, పంచాయతీ కార్యదర్శులు స్పందించారు. పనికిరాని మొక్కలు తొలగించి కుండీలు శుభ్రం చేశారు.

పెట్టుబడి సాయం.. అన్నదాతకు అభయం

మండలం	రైతులు	తిరస్కరణ
సంతకవిటి	12,050	38
రేగిడి	11,866	140
రాజాం	8,988	26
వంగర	5,725	54
గుర్ల	11,157	140
గరివిడి	8,842	91
చీపురుపల్లి	5,940	119
మెరకముడిదాం	11,003	213

నాట్లు వేసేందుకు పొలాన్ని చదును చేస్తున్న రైతు

న్యూస్‌టుడే- సంతకవిటి, గుర్ల

అయిదేళ్లు అష్టకష్టాలు పడిన రైతులకు సాంత్వన కలిగించేందుకు కూటమి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోంది. గత ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి, 24 గంటల్లోనే ఖాతాలకు నగదు జమచేసింది. ఈ సీజన్‌లో సాగునీటి వనరుల నుంచి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంది. కాలువల్లోని పూడికతీత, మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే రైతుల ఈ- కేవైసీలు పూర్తిచేశారు. అర్హుల జాబితాలను గ్రామ సచివాయాల్లో అందుబాటులో ఉంచారు. అర్హత ఉండి జాబితాల్లో పేర్లు లేనివారు, కొత్త కర్షకులు గ్రామ సచివాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. ఈ ఏడాది పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మొదటి విడత రూ.7 వేలు అందించడానికి సర్కారు సిద్ధం చేసింది.

అప్పుల పాలవకుండా..

చిన్న, సన్నకారు రైతులంతా ఖరీఫ్‌లో వ్యవసాయ పనుల కోసం వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతుంటారు. పంట పండే నాటికి వడ్డీలు పెరిగిపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడుల సమయంలోనే సాయం చేస్తే వ్యవసాయ పనులు, ఎరువుల తదితర అవసరాలకు ఉపయోగపడనుంది.

వివరాలు లేనివారు ఎక్కువ..

ఈ- కేవైసీ పెండింగ్ ఉన్న రైతుల ఇంటింటికీ వెళ్లి పూర్తి చేశాం. తిరస్కరణ జాబితాలో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో ఉన్నవారి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీరి వివరాలు తెలియడంలేదు. అర్హత జాబితాలో పేర్లు ఉన్న వారందరికీ పథకం వర్తిస్తుంది. ఈనెలలో జమయ్యే అవకాశం ఉంది. - కె.చంద్రరావు, ఏడీ, రాజాం

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

గజపతినగరం, న్యూస్‌టుడే: భజగోవిందం 801వ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 2010 మార్చి 10న ఉగాది రోజున భజగోవిందం కార్యక్రమాన్ని డా.వడలి సూర్యనారాయణ మూర్తి దంపతులు గజపతినగరంలో ప్రారంభించారు. ప్రతి శనివారం మూడు జిల్లాలో ఏదో ఒక ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చారు. ఈ శనివారం గజపతినగరంలో నిర్వహించిన కల్యాణాన్ని జయప్రదం చేశారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా జాతీయ రహదారిపై రమేష్ రాజు ఇంటి నుంచి ఆలయం వరకు చిన్నారుల కోలాట నృత్యాలతో తీసుకువెళ్లారు. సూర్యనారాయణమూర్తి కుమారులు శ్రీనివాస్, శ్రీరామ్, భువన ప్రసాద్ శర్మ, తాళ్లపూడి ఈశ్వరరావు, రఘురాజు, శీలంరెడ్డి చంద్రశేఖర్, లెంక రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపులో బాలల కోలాటం

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

తెర్లాం: కిరాణా దుకాణాలు, కిల్లీ బడ్డీల్లో ఖైనీ, గుట్కా, గంజాయి చాక్లెట్లు, సిగరెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై భాస్కర రావు హెచ్చరించారు. ఎస్సై బి.సాగర్‌బాబు ఆదేశాలతో శనివారం మండలంలోని పెరుమాళి, డి.గదబవలస, పణుకువలస, వెలగవలస, లోచర్ల, రంగప్పవలస, ఎం.ఆర్.అగ్రహారం గ్రామాల్లో పర్యటించి దుకాణాల్లో తనిఖీ చేశారు.

గంజాయితో ముగ్గురి అరెస్టు

గుర్ల: మండలంలోని మన్యపురిపేట సమీపంలోని తారకరామ కాలువ గట్టుపై గంజాయితో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై పి.నారాయణరావు తెలిపారు. ఆవాల రాజేష్, మీసాల రమేష్, మంత్రి రామారావును అరెస్టు చేసి.. వారి నుంచి కిలో గంజాయి, ద్విచక్ర వాహనం, చరవాణి స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

బొబ్బిలి గ్రామీణం: కేంద్ర నిధులతో చేపట్టిన పనుల పరిశీలనకు కేంద్ర బృందం సోమవారం మండలానికి రానుంది. ఆ నిధులతో చేపట్టిన పనులను ఎంపీడీవో రవికుమార్, ఏపీవో లక్ష్మిపతిరాజు శివడవలస, గోపాలరాయుడుపేట, వెలగవలస గ్రామాల్లో పరిశీలించారు.

మొక్కలు నాటిన ధాన్ ఫౌండేషన్

గుర్ల: మండలంలోని పోలాయవలసలో ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పినచెరువు గట్టుపై శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెద సాగుతో మేలు

గుర్ల: యంత్రాల సాయంతో వెద పద్ధతిలో వరి సాగు చేస్తే మేలు చేకూరుతుందని డా.రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త సంతోష్ అన్నారు. శనివారం చింతలపేట గ్రామంలో ఈ సాగుపై అవగాహన కల్పించారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన

గరివిడి: ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ పి.వెంకటలక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని నీలాద్రిపురంలో శనివారం అవగాహన కల్పించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు

రేగిడి: రెన్యువల్ చేయకపోవడంతో నాలుగు నెలలుగా జీతాల్లేవని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు డిమాండు చేశారు. ఉంగరాడ మెట్ట తోటలో సిటు జిల్లా అధ్యక్షుడు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం సమావేశమయ్యారు. జిల్లా కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

తెర్లాం: సీపీఐ 14వ జిల్లా మహాసభలను 26, 27 తేదీల్లో బొబ్బిలిలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి కార్యదర్శివర్గ సభ్యుడు అలమండ ఆనందరావు అన్నారు. శనివారం తెర్లాంలో గోడపత్రికను విడుదల చేశారు.

17 నుంచి ప్రచారం: శంబంగి

బొబ్బిలి: కూటమి ఏడాది పాలనపై 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' పేరుతో 17 నుంచి పట్టణంలో పర్యటించి ప్రజలకు వివరిస్తామని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పురపాలక మాజీ అధ్యక్షుడు ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయుడు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శివ్వాం పీఏసీఎస్ అధ్యక్షుడిగా రవికుమార్

వంగర: శివ్వాం పీఏసీఎస్ అధ్యక్షుడిగా బెజ్జిపురపు రవికుమార్‌ను నియమించినట్లు తెదేపా మండల అధ్యక్షుడు పిన్నింటి మోహనరావు తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మురళీమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దేవాలయంలో చోరీ

వంగర: మండలంలోని కొత్తవలస ఉమారామలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం రాత్రి దుండగులు హుండీని బయటకు తీసుకెళ్లారు. పెద్దరాయితో విరగ్గొట్టి రూ.20 వేలు నగదు దొంగిలించినట్లు స్థానికులు తెలిపారు. ఎస్సై షేక్ శంకర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కిరాణా దుకాణంలో దొంగతనం

బొబ్బిలి: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఉన్న వారణాశి రామకృష్ణ కిరాణా దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు సీఐ సతీష్ కుమార్ తెలిపారు. రూ.15 వేల కిరాణా సామాన్లు దొంగిలించినట్లు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ కాలువలు.. దోమల ఆవాసాలు

బిల్లలవలసలో కాలువలో కదలని మురుగు

గజపతినగరం, బొండపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కాలువలు దోమలకు ఆవాసాలుగా తయారయ్యాయి. గజపతినగరం మండలం ఎం.గుమడాం, బొండపల్లి మండలంలో బిల్లలవలస గ్రామాల్లోని కాలువలు పూడికతో నిండిపోయాయి. మురుగు ప్రవహించకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. కాలువల్లోని నీరు నల్లగా మారి దోమల లార్వాలు పెరుగుతున్నాయి. బొండపల్లి మండలంలో బిల్లలవలస గ్రామంలో గత మూడు నెలలు క్రితం డయేరియా వచ్చిన పరిస్థితి తెలిసిందే. ప్రస్తుత పరిస్థితికి గ్రామస్థులు మళ్లీ కలవరపడుతున్నారు. బొండపల్లి ఈవోపీఆర్డీ ఎ.రఘుపతిరావు వద్ద ప్రస్తావించగా త్వరలో బిల్లలవలసను సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎం.గుమడాం సర్పంచి రాంబాబు మాట్లాడుతూ కొంత ప్రాంతంలో పూడికలు తీయించామని, మిగిలిన కాలువలను శుభ్రం చేయిస్తామని తెలిపారు.

పేదలకు సంక్షేమ పథకాలు

రామభద్రపురం, గంట్యాడ గ్రామీణం, మెంటాడ, రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం రామభద్రపురంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిపై కరప్రతులను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కరణం భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి, సర్పంచి రవ్వా ఈశ్వరరావు, నాయకులు నల్ల భాస్కరరావు, చింతల కృష్ణ పాల్గొన్నారు.

❖ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం మెరుగైన అభివృద్ధి సాధించిందని తెదేపా మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు అన్నారు. శనివారం గంట్యాడ మండలంలోని నందాంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అల్లు విజయ్‌కుమార్, రంధి చినరామునాయుడు, బూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

❖ మెంటాడ మండలంలోని పోరాం, బుచ్చిరాజుపేటలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు సీహెచ్.వెంకటరావు ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. నాయకులు ఎర్నాయుడు, వెంకటరాజు, రామలింగేశ్వరరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

❖ కూటమిది ప్రజలు మెచ్చిన పాలన అని తెదేపా మండల అధ్యక్షుడు ఎస్.వెంకట మన్మథరావు అన్నారు. రాజాం మండలం పొగిరి, అంతకాపల్లి, వీఆర్ అగ్రహారం, గుయ్యానవలస, మొగిలివలస తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరప్రతులు పంపిణీ చేసి అభివృద్ధిని వివరించారు.

రామభద్రపురంలో కరప్రతులను అందజేస్తున్న రామకృష్ణ, నందాంలో భాస్కరరావు తదితరులు

20న బొబ్బిలి తాలూకా యూనిట్ ఎన్నికలు

బొబ్బిలి, చీపురుపల్లి, గుర్ల, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ బొబ్బిలి తాలూకా యూనిట్ ఎన్నికలు 20న నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు విక్టర్, శ్రీనివాసరావులు శనివారం తెలిపారు. 9 గంటలకు నామినేషన్లు స్వీకరించి, 12.30 గంటలకు ఎన్నిక జరుగుతుందన్నారు. ❖ చీపురుపల్లి తాలూకా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా టి.ప్రవీణ్‌కుమార్, ఎస్ఈ బేగం, కార్యదర్శిగా ఆర్.వాసుదేవరావు, సంయుక్త కార్యదర్శిగా పి.సంతోష్‌కుమార్, కోశాధికారిగా వీవీ సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.తాత, ఎం.అశ్విని, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎల్.సూర్యనారాయణ, సహాయ అధ్యక్షుడిగా బి.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ❖ గుర్ల, నెల్లిమర్ల తాలూకా పంచాయతీరాజ్ యూనిట్ ఎన్నికలు శనివారం నిర్వహించారు. యూనిట్ అధ్యక్షుడిగా గుర్ల ఎంపీడీవో ఏటీ వరప్రసాద్, కార్యదర్శిగా సర్వేశ్వరరావు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఎరువుల అమ్మకాల్లో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావుకు చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాలకు చెందిన ఎరువులు, విత్తనాల దుకాణాల యజమానులు శనివారం వినతిపత్రం అందజేశారు. దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తూ, చిన్న తప్పిదాలకు 6-ఏ కేసులు నమోదు చేస్తున్నారని వివరించారు. ఎరువులు, యూరియా లోడింగ్, దిగుమతికి అదనంగా ఖర్చు అవుతోందన్నారు. దీంతో ఎరువుల అమ్మకాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

ఎమ్మెల్యే కళా వెంకటరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎరువుల దుకాణాల యజమానులు

ఉద్యోగం పేరిట మోసం

మెంటాడ, న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బు తీసుకొని ఒడిశాకు చెందిన పలువురు తనను మోసం చేశారంటూ పోరాం గ్రామానికి చెందిన బొమ్మాళి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఆంధ్ర ఎస్సై కె.సీతారాం తెలిపారు. ఒడిశాకు చెందిన శ్రీనివాస్, వెంకటరెడ్డితోపాటు మరికొందరు ఉద్యోగం ఇప్పిస్తామని కిరణ్ వద్ద 2022లో రూ.5.50 లక్షలు వసూలు చేశారు. ఉద్యోగం ఇప్పించకపోగా.. తప్పించుకు తిరుగుతున్నట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

మెంటాడ, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎస్.పైడితల్లి(75) మృతి చెందినట్లు ఆంధ్ర ఎస్ఐ కె.సీతారాం తెలిపారు. పెదచామలాపల్లికి చెందిన పైడితల్లి మూడు రోజుల క్రితం పురుగుమందు తాగగా.. కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆంధ్ర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థిరమైన అభివృద్ధే సహకార లక్ష్యం

కోనూరు ఎఫ్‌పీఎస్ ఆవరణను పరిశీలిస్తున్న అధికారులు

గరివిడి, న్యూస్‌టుడే: ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2025 ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో స్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా సహకార సంస్థలు పనిచేయాలని నాబార్డు డీడీఎం టి.నాగార్జున అన్నారు. మండలంలోని కోనూరు రైతు సహకార సంఘంలో శనివారం అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్, ఎల్‌డీఎం వి.వి.రమణమూర్తి, డీసీసీబీ సీఈవో సీహెచ్ ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచి వి.రమణమూర్తి, కోనూరు ఎఫ్‌పీఎస్ సీఈవో టి.రామునాయుడు పాల్గొన్నారు.

రెండు లారీల ఢీ.. ఇరుక్కున్న డ్రైవర్

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గొట్లాం బైపాస్ రింగ్ రోడ్డు సమీపంలో నాల్కో సంస్థ వద్ద ఆగి ఉన్న లారీని, వెనుక నుంచి మరో లారీ శనివారం వేకువజామున ఢీకొంది. ఈ ప్రమాదంలో వెనుక లారీ డ్రైవర్ రెల్లి నాయుడు (38) క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. సమాచారాన్ని స్థానిక పోలీసులు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ బృందానికి తెలియజేయగా.. వారు వచ్చి క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉందని స్థానిక పోలీసులు తెలిపారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

కూరగాయల ధరలు

రైతుబజార్లలో నేటి ధరలు (కిలో రూ.) ★ వంకాయలు తెల్లవి 46, రవివారం: 36, నల్లవి: 30 ★ టమాటా: (దేశవాళీ) 28 ★ బెండ: 35 ★ కాకర: 30 ★ బీర: 35 ★ క్యాబేజీ: 30 ★ పొడుపుచిక్కుడు: 30 ★ క్యారెట్: 38 ★ దొండ: 40 ★ బీట్‌రూట్: 38 ★ ఉల్లి: 23 ★ బంగాళదుంప: 20 ★ గోరుచిక్కుడు: 45 ★ క్యాప్సికమ్: 90 ★ పొటల్స్: 45 ★ బీన్స్: 90 ★ ఆగాకర: (హైబ్రిడ్) 90 ★ పచ్చిమిర్చి: 60 ★ పచ్చిబఠాణి: 75 - న్యూస్‌టుడే, వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ: 3 బీహెచ్‌కే ★ శ్రీకృష్ణ: జురాసిక్ వరల్డ్ రీబర్త్ (తెలుగు డబ్బింగ్) ★ లీలామహల్: కుబేర ★ రంజని (స్క్రీన్-1): ఓ భామా.. అయ్యో రామ ★ శివరంజని (స్క్రీన్-2): కుబేర, తమ్ముడు ★ హిమగిరి: సూపర్‌మేన్ (తెలుగు) ★ సప్తగిరి: ఓ భామా.. అయ్యో రామ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కూటమితోనే సంక్షేమం

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అదితి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అదితి గజపతి రాజు అన్నారు. శనివారం రాత్రి విజయనగరం మండలం గుంకలాంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి పాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. వర్షం కురుస్తున్నా.. ప్రచారం కొనసాగించారు. ★ ఉడాకాలనీ: నగరంలోని 40, 41, 47 డివిజన్లలో ఎమ్మెల్యే అదితి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గ పరిశీలకుడు వీరేష్ చంద్రదేవ్, నాయకుడు బవిరి రాజు పాల్గొన్నారు.

సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం

భోగాపురం, కొత్తవలస: మండలంలోని గుడివాడలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. నాయకులు సత్యనారాయణ, అప్పలస్వామి పాల్గొన్నారు. ★ కొత్తవలస మండలంలోని గనిశెట్టిపాలెంలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. కరపత్రాలు ఇచ్చారు. నాయకులు రాము, శివ, సూరిబాబు, వెంకటరమణ, అప్పారావు పాల్గొన్నారు.

గుడివాడలో కరపత్రం ఇస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలోని సతివాడలో మిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి శనివారం మంచి స్పందన లభించింది. సుమారు 350 మంది రోగులను పరీక్షించారు. 82 మందికి వివిధ శస్త్రచికిత్సలు అవసరమని తెలిపారు. వైద్యులు, సర్పంచి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా జ్వరాల సర్వే

విజయనగరం పట్టణం: అన్ని సచివాలయాల పరిధిలో జ్వరాల సర్వే, రోగ నిరోధక టీకాల వేసే కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో ఆరోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపడుతున్నారు. ★ రక్షిత నీటి అందించే చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు.

మేమున్నాం... మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: కొత్తవలసలోని శివాజీనగర్ ప్రాంతంలో కాలువల్లో మురుగు పేరుకుపోయింది. రోడ్డు పక్కనే చెత్త నిల్వ ఉంటోంది. - జి.కోమల్ సాయి శంకర్, శివాజీనగర్
★ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి ఈ పనులు చేయిస్తాం. - వి.శైలజ, కార్యదర్శి - న్యూస్‌టుడే, కొత్తవలస
?: గాయత్రీనగర్‌లో పది రోజులుగా మా ఇంటి నుంచి చెత్త సేకరించడం లేదు. - రమణమూర్తి, విశ్రాంత ఉద్యోగి
★ సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. - సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి
?: జొన్నగుడ్డ పెద్దవీధి, ఆనందపేటలో వీధి దీపాలు వెలగట్లేదు. - స్థానికులు
★ చర్యలు తీసుకుంటాం. - ప్రశాంత్, ఏఈ
?: కేఎల్‌పురం రెవెన్యూ కాలనీ వర్క్ ఆసుపత్రి వెనక వీధిలో లోవోల్టేజీ సమస్య ఉంది. - శ్రీహరి
★ చర్యలు తీసుకుంటాం. - త్రినాథరావు, ఈఈ - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

దీపాలు వెలిగాయ్ (స్పందనకు వందనం)

విజయనగరం పట్టణం: కానుకుర్తివారి వీధిలో దీపాలు వెలగడంలేదని స్థానికులు 'మేమున్నాం... మీకు తోడుగా'కు తెలియజేశారు. విషయం ఏఈ దృష్టికి తీసుకెళ్లాం.. స్పందించి చర్యలు తీసుకున్నారు.

డ్రోన్ సహాయంతో నలుగురిపై కేసు

జామి, న్యూస్‌టుడే: జామి పోలీసు స్టేషన్ పరిధిలోని భీమసింగి శివారులో ఈ నెల 11న బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న నలుగురిని డ్రోన్ సాయంతో గుర్తించి అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరబాబు జిందాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కీలక ప్రాంతాలు.. కానరాని వసతులు

డివిజన్ విజిట్

★ డివిజన్ : 39 ★ జనాభా : 10 వేలు ★ గృహాలు : 1800 ★ ప్రధాన ప్రాంతాలు: సాలిపేట, మహారాజ ఆసుపత్రి రోడ్డు, సీబీ కాలనీ, మదర్ థెరెసా లైను, కుసుమ గజపతి నగర్, ఆర్అండ్‌బీ రోడ్డు, అలకనందా కాలనీ, వివేకనందా కాలనీ, స్టేట్ బ్యాంక్ కంటోన్మెంట్ బ్రాంచ్ లైన్, గౌతమీ నగర్, ఆదిత్యా నగర్, సైలాడ కాలనీ, ఫేజ్-3 పార్కు, సమాధాన పేట, సుజాతనగర్

న్యూస్‌టుడే- విజయనగరం పట్టణం

నగరపాలిక పరిధిలోని 39వ డివిజన్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ డివిజన్ కీలకమైన ప్రాంతాల్లో విస్తరించింది. ఏడు కాలనీలు, వ్యాపార కూడళ్లు, జిల్లా కేంద్ర ఆసుపత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు దీని పరిధిలోనే ఉన్నారు. చాలా చోట్ల కాలనీ ఏర్పడినప్పటి రోడ్లు, కాలువలు శిథిలమై కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రహదారులు, కాలువలు, కల్వర్టులు, పార్కులు అభివృద్ధి చేయాల్సిఉంది.

అలకనందా కాలనీ పార్కు దుస్థితి

ఇవీ ప్రధాన సమస్యలు..

గౌతమీనగర్‌లో బీటీ దారులు పాడై అధ్వానంగా ఉన్నాయి. సైలాడ కాలనీ, ఆదిత్యానగర్‌లో రోడ్లు, కాలువలు నిర్మించాల్సి ఉంది. సైలాడ కాలనీలో ఇనుప విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. కుసుమ గజపతినగర్, వివేకనందా కాలనీల్లో కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆదిత్యానగర్‌లో వ్యర్థాలు పోగయ్యాయి. ★ సీబీ కాలనీ -థెరెసా పార్కు దారిలో కల్వర్టు మరమ్మతులకు గురైంది. పోలీసు బ్యారెక్స్ నుంచి సాలిపేట మీదుగా గోకపేటకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. జిల్లా కేంద్రాసుపత్రి రోడ్డులో అపార్టుమెంట్లు, వాణిజ్య సముదాయాల వాడుక నీరు వుడాకాలనీ ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. ★ పాల్‌నగర్ మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువై రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఏపీహెచ్‌బీ క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయి.

పరిష్కరిస్తున్నాం..

డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. గురజాడ పాఠశాల వెనక సీసీ రోడ్డు, కాలువ, రైతు బజారు నుంచి వేంకటేశ్వరస్వామి కోవెల మార్గంలో బీటీ దారి, అలకనంద కాలనీలో సీసీ డ్రైన్ నిర్మాణాలకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. అలకనంద కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఏపీహెచ్‌బీ క్వార్టర్స్ వినియోగించుకోవాలని కోరుతాం. - ప్రభాకరరెడ్డి, కార్పొరేటర్

ప్రత్యేక దృష్టిసారిస్తాం..

డివిజన్‌పై ప్రత్యేక దృష్టిసారిస్తామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు. ఏపీహెచ్‌బీ క్వార్టర్స్ పరిశీలిస్తామన్నారు. పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యత క్రమంలో పనులు చేయిస్తామన్నారు. ★ విద్యుత్తు స్తంభాలను పరిశీలించి, సమస్యలు పరిష్కరిస్తామని ఈఈ త్రినాథరావు తెలిపారు.

నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో

డెంకాడ మండలంలోని పెదతాడివాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం రెండేళ్ల నుంచి అసంపూర్తిగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' పథకం రెండో విడత కింద పాఠశాలను ఎంపిక చేసి, నిధులు మంజూరుచేసినా ఆయిదు తరగతి గదుల నిర్మాణానికి గానూ రెండే పూర్తిచేశారు. మిగిలినవి మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి. తరగతుల నిర్వహణ, ప్రయోగశాలకు గదిలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రిన్సిపల్ నర్సింగరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిధులు వచ్చాక నిర్మిస్తామన్నారన్నారు. - న్యూస్‌టుడే, డెంకాడ

మురుగుతో ఇక్కట్లు

శృంగవరపుకోట పట్టణంలో రైతుబజారు పక్క నుంచి పశువైద్యశాల, శ్మశానానికి వెళ్లే రోడ్డుపై మురుగు పారుతుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పట్టణవాసులు వాపోతున్నారు. గతంలో రైతుబజారు నుంచి వచ్చే వాడుక నీరు పోయేందుకు రోడ్డు కింద నుంచి పైపులైను ఉండేది. భారీ వాహనాల రాకపోకలతో పైపులైను ధ్వంసమైంది. దీంతో బజారు నుంచి వచ్చే నీరు ఇక్కడికే చేరుతోంది. దీనిపై పంచాయతీ ఈవో అనూరాధ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఎస్.కోట

అధ్వాన రహదారితో అవస్థలు

జిల్లాలో ప్రధానమైన భీమసింగి వంతెన రహదారి గోతులమయంగా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా జామి విశాఖ, విజయనగరం, అటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు రాకపోకలకు ఇదే ప్రధాన మార్గం. ఉపరితలం పూర్తిగా లేచి, పలు చోట్ల గోతులు బయటకు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనచోదకులు భయపడుతున్నారు. పలుమార్లు ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ ఉదయ్ వద్ద ప్రస్తావించగా చిన్నాపురం నుంచి భీమసింగి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.5 కోట్లు మంజూరయ్యాయని, పనులు చేయాల్సి ఉందన్నారు. - న్యూస్‌టుడే, జామి

సీఎం సహాయనిధి అందజేత

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎల్.కోట, న్యూస్‌టుడే: పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎల్.కోటలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 15 కుటుంబాలకు రూ.11,09,363 చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు, నాయకుడు కేబీఏ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బంగ సంతోష్‌కుమార్ తన స్నేహితుడు మెట్ట దుర్గాప్రసాద్‌తో కలిసి శుక్రవారం రాత్రి బైకుపై విశాఖ బయలుదేరారు. కొప్పెర్ల వద్ద టైరు పంక్చరు కావడంతో దుర్గాప్రసాద్ అక్కడే ఉండి సంతోష్ టైరును పట్టుకుని దుకాణం వద్దకు వెళ్లాడు. అదే మార్గంలో వస్తున్న ఓ బైకు అదుపుతప్పి దుర్గాప్రసాద్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ★ విశాఖ నుంచి కోల్‌కతా వైపు వెళ్తున్న లారీ కుమిలి వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఎన్‌హెచ్ సిబ్బంది, పోలీసులు అతన్ని అంబులెన్స్‌లో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

మద్యంతో అనర్థాలపై అవగాహన

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ కంటకాపల్లి పంచాయతీ కొత్తూరు దగ్గర నిర్మాణంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ కార్మికులకు మద్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై శనివారం అవగాహన కల్పించారు. సీఐ జి.ఎస్.రాజశేఖర్‌నాయుడు, హెడ్‌కానిస్టేబుల్ వీర్రాజు, రమేష్ పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: విజయనగరం మండలం గాజులరేగ పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియామకమైన కోరాడ వెంకట్రావు శనివారం పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో 45వ డివిజన్ తెదేపా అధ్యక్షురాలు కోరాడ శోభారాణి, నాయకులు పాల్గొన్నారు.

25న ఏఎంసీ పాలకవర్గం ప్రమాణం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఈ నెల 25న ముహూర్తం ఖరారు చేసినట్లు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కర్రోతు వెంకట నర్సింగరావు, బొబ్బాది చంద్రనాయుడు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులను శనివారం అశోక్‌బంగ్లాలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమానికి ఆహ్వానించారు.

ఎన్నిక ప్రశాంతం

నెల్లిమర్ల: నెల్లిమర్ల, గుర్ల మండలాల పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ నెల్లిమర్ల యూనిట్ సభ్యులకు శనివారం నెల్లిమర్ల మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఏటీవీ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా జి.రామగోపాల్, కార్యదర్శిగా పి.సర్వేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా బి.కీర్తన, కోశాధికారిగా పి.శంకరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.రోహిణి, జిల్లా కౌన్సిలర్లుగా పి.శ్రీనివాసరావు, డీఏవీఆర్ ప్రభాకర్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సంక్షిప్త సమాచారం

గిరిశిఖర గ్రామంలో వైద్య శిబిరం

ఎస్.కోట: గిరిశిఖర గ్రామాలు చిట్టంపాడు, గూనపాడుల్లో ఎస్.కోట కోలొకేటెడ్ పీహెచ్‌సీ వైద్యాధికారి మానస ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి వైద్య శిబిరం నిర్వహించారు. గిరిశిఖర గ్రామాలకు నడుచుకుంటూ వెళ్లి పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. సీహెచ్‌వో వేణుగోపాలరావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డెంకాడ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న గణితం పోస్టుకు అతిథి అధ్యాపకులుగా (గెస్ట్ లెక్చరర్) పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థులు 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ పి.హిమగాయత్రి కోరారు.

ఎస్.కోట: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం, జీఎఫ్‌సీ సబ్జెక్టుల్లో అతిథి ఉపన్యాసకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ పోస్టులకు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు పైబడిన వారు అర్హులన్నారు. ఈనెల 15లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు.

నృత్య పోటీల్లో ప్రతిభ

విశాఖపట్నంలోని వీఎండీ ఆడిటోరియంలో ఈ నెల 11న జరిగిన జాతీయస్థాయి నృత్య పోటీల్లో విజయనగరానికి చెందిన ముచ్చిరాయప్ప నితీశ్‌రాజ్ యాదవ్ ప్రతిభ కనబర్చాడు. ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు ప్రముఖులు అభినందించారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

వీటిని రోడ్లంటారా..?

చింతలవలస నుంచి రఘుమండ వెళ్లే రహదారిపై చేరిన వరదనీరు

చిత్తడిగా తయారైన సింగవరంలోని ఎస్సీకాలనీ రహదారి

డెంకాడ మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు వర్షంతో బురదమయమై చిత్తడిగా తయారయ్యాయి. దీంతో ఆ రహదారుల్లో నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. చింతలవలస నుంచి రఘుమండ మీదుగా అక్కివరం వైపు వెళ్లే దారిలో ఆర్అండ్‌బీ రహదారిలో గుంతలు ఏర్పడడంతో నీరు చేరి ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. సింగవరం, నాతవలస గ్రామాల్లో సీసీ రహదారులు బురదతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో భవానీ వద్ద ప్రస్తావించగా ఆయా శాఖాధికారులతో మాట్లాడి రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, డెంకాడ

ధర్నాలు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, రోడ్డు షోలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాల్గొనే వారి సంఖ్య, వాహనాల వివరాలు, ఎక్కడ నిర్వహిస్తారో తెలియజేస్తూ.. ముందస్తుగా దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 30 పోలీసు చట్టం- 1861 ప్రకారం.. నెల రోజుల పాటు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

భోగాపురం: మండలంలోని తిప్పలవలస గ్రామంలో అక్రమంగా కొనుగోలు చేసిన పీడీఎస్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు శనివారం పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఆర్.ఎర్రయ్య ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 40.21 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించారు. నిందితుడిపై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో సీఎస్‌డీటీలు మురళీకృష్ణ, చిరంజీవి, ఎన్.మూర్తి, కె.తిరుపతి, వీఆర్వో టి.ఈశ్వర్ పాల్గొన్నారు.

వేణుగోపాలా.. వేవేల దండాలు

జామి, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం శనివారం కావడంతో జామి మండలంలోని పుష్పగిరి వేణుగోపాల ఆలయంలో స్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు రవి ఆధ్వర్యంలో స్వామిని పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దర్శించుకున్నారు.

అనాస పండ్ల అలంకరణ

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం ఎన్‌సీఎస్ మార్గంలోని గాయత్రిదేవి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆషాఢమాసం సందర్భంగా గాయత్రి మాతను అనాస పండ్లతో అలంకరించారు.

జనసైనికుల రక్తదానం

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జనసేనాని పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ 44, 43 డివిజన్ల ఇన్‌ఛార్జి పతివాడ చంద్రశేఖర్ అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 20 మంది రక్తదానం చేశారు. అనంతరం అగ్నిమాపక శాఖ కార్యాలయం, పినవేమలి వద్ద ఉన్న వృద్ధాశ్రమాల్లో భోజనాలు పంపిణీ చేశారు.

రక్తదానం చేస్తున్న యువకులు

పట్టాభిరామ్‌కు నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఇంద్రజాలికుడు, రచయిత, మానసిక వైద్యుడు పట్టాభిరామ్ చిరస్మరణీయుడని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు వి.ఎస్.ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా మెజీషియన్ల ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో పట్టాభిరామ్ సంస్మరణసభ నిర్వహించారు. రచయిత గురుప్రసాద్, సాహితీవేత్త ఎ.గోపాలరావు, గిరిజన విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతో అభివృద్ధి

నెల్లిమర్ల, ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉన్నత విద్య నైపుణ్యాలు పెరిగితే దేశాభివృద్ధికి దోహదపడతాయని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డీవీజీ శంకరరావు అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. వ్యవసాయంతోపాటు మెకానికల్, వైద్య తదితర రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నామని ఛాన్సలర్ జీఎస్ఎన్ రాజు వివరించారు.

కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో శంకరరావు, ఛాన్సలర్ రాజు



(c) eenadu

యువత.. ఉజ్వల భవిత!

- పీఎం ఇంటర్న్‌షిప్‌కు 170 మంది ఎంపిక
- నెలకు రూ. 5 వేల చొప్పున ప్రోత్సాహకం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించింది. గత వైకాపా పాలనలో వెనకేసిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు మళ్లీ జోరందుకున్నాయి. దీనికి తోడు ఈ ఏడాది ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి కేంద్రం అవకాశం కల్పించగా యువత ముందుకొచ్చింది.

1700కు పైగా దరఖాస్తులు.. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర కోర్సులు పూర్తిచేసి 24 ఏళ్లలోపు వయసున్నవారు పీఎం ఇంటర్న్‌షిప్‌కు అర్హులు. దీనికి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా జిల్లా నుంచి 1700 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇప్పటి వరకు జిల్లా పరిధిలో శిక్షణ పొందేందుకు 170 మందిని వివిధ సంస్థలు ఎంపిక చేశాయి. వీరు శిక్షణలో చేరాక జాతీయ అప్రెంటిస్ ట్రైనింగ్ స్కీం ద్వారా నెలకు రూ.5 వేల చొప్పున ప్రోత్సాహకంగా అందిస్తారు. రూ.లక్ష

ఏడాది పాటు శిక్షణ.. దేశవ్యాప్తంగా 5 వేల సంస్థలు పీఎం ఇంటర్న్‌షిప్‌లో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చాయి. దరఖాస్తుదారులు సొంత జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల్లో రెండు ప్రాంతాలను ఎచ్చుకుంటే ఎంపికవొచ్చు. ఎంపికైన తర్వాత అభ్యర్థుల విద్యార్హతను బట్టి 6 నెలల నుంచి గరిష్ఠంగా 12 నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఆపై ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. ఎంపికైన ప్రతియ పూర్తవుతున్న తరుణంలో జిల్లాకు చెందిన అభ్యర్థులకు వచ్చే నెల నుంచి శిక్షణ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

నాణ్యతా ప్రమాణాలతో తీర్పులు

హైకోర్టు న్యాయమూర్తి

మాట్లాడుతున్న జస్టిస్ సురేష్‌రెడ్డి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో కేసుల తీర్పులు వెలువరించాలని హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి అన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో ఉమ్మడి జిల్లాల న్యాయమూర్తులతో శనివారం ఆయన జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేసుల తీర్పులు వేగంగా ఇవ్వాలన్నారు. ఆదే సమయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సివిల్, విచారణలోని క్రైంల కేసుల్లో వేగంగా తీర్పులు వెలువరించాలన్నారు. తద్వారా బాధితులకు సత్వరం న్యాయం చేకూరి, నిందితులకు శిక్షలు పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందుకు న్యాయ వ్యవస్థలోని అన్ని వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో అపరిష్కృత కేసుల వివరాలు, భవన సముదాయాల పరిస్థితులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి జస్టిస్ సురేష్ రెడ్డికి వివరించారు.

హాజరైన న్యాయమూర్తులు

అందుబాటులో 43,886 టన్నుల ఎరువులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో 43,886 టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలపై రాష్ట్ర సచివాలయం ఉన్నతాధికారులు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం వీడియో సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో 58,905 టన్నుల యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులు కావాల్సి ఉండగా.. ప్రస్తుతం 43,886 టన్నులు అందుబాటులో ఉన్నట్లు వెంకటేశ్వరరావు వివరించారు.

సిద్ధాంతంలో రేవుమెట్ల పైకి చేరిన నీరు

కొనసాగిన వరద ఉద్ధృతి

ఆచంట, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి వరద ఉద్ధృతి శనివారం రాత్రి వరకు పెరుగుతూనే ఉంది. ఇది ఆదివారం మధ్యాహ్నం వరకు నిలకడగా కొనసాగి రాత్రి నుంచి తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 43 అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. అక్కడ శనివారం మధ్యాహ్నం వరకు పెరిగిన వరద సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు చేరి దిగువకు 9 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు వదిలితే ఆచంట నియోజకవర్గ పరిధిలోని లంక గ్రామాల్లోకి నీరు చేరుతుంది. శనివారం సుమారు రెండు అడుగుల మేర నీటి మట్టం పెరగడంతో లంకగ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. అక్కడ సాగుచేసిన కూరగాయలు, ఇతర పంటలు దెబ్బతినే పరిస్థితి ఉండటంతో వీలైనంత మేర ఉత్పత్తులను తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. పాడి రైతులు, పశువులు, గడ్డిని తరలించే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వరద ప్రభావిత గ్రామాల్లో అధికారులు గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, దివ్యాంగుల జాబితాలను ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు. వరద ప్రవాహం పూర్తిగా తగ్గేవరకు తీర గ్రామాల సిబ్బంది అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

కాజేవే వద్ద పడవల ఏర్పాటు

యలమంచిలి, న్యూస్‌టుడే: వశిష్ఠ గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో కనకాయలంకలో కాజ్‌వే వద్ద అధికారులు నాలుగు పడవలు ఏర్పాటు చేయించారు. గ్రామంలో నెలకొనిఉన్న గర్భిణి ఒకరు ఉండగా ఆమెను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తహసీల్దార్ పవన్‌కుమార్ తెలిపారు. కాజ్‌వే ప్రాంతాన్ని నరసాపురం ఆర్డీవో దాసిరాజుతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నానికి ఉద్ధృతి మరింత పెరిగితే కాజ్‌వే నీట మునగవచ్చని అధికారులు భావిస్తున్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ భీమారావు

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యాసంస్థల దగ్గర పాన్, సిగరెట్లు, మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని అదనపు ఎస్పీ వి.భీమారావు హెచ్చరించారు. భీమవరంలోని పలు ప్రాంతాల్లోని విద్యాసంస్థల దగ్గరున్న పాన్, కిరాణా దుకాణాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మత్తుకు యువత దూరంగా ఉండాలని, ఎక్కడైనా వాటికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పలువురు పట్టణ జరిపిన తనిఖీల్లో పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. సీఐ జి.కాళీచరణ్, పోలీసులు పాల్గొన్నారు.

నిద్రతో సెల్‌గాటం

ఆధునిక జీవనశైలితో వెంటాడుతున్న రుగ్మత

ఆదివారం ప్రత్యేకం

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: కంటి నిండా కునుకు లేని ఎన్నాళ్ళయిందో... చాలామంది నోట వినిపిస్తున్న మాట ఇది. ఉరుకుల పరుగుల జీవితంతో పిల్లల నుంచి పెద్దల వరకు నిద్రలేమితో బాధపడుతున్నారు. కొందరు పని ఒత్తిడిలో.. మరికొందరు గ్యాడ్జెట్ల వినియోగంలో మునిగితేలుతూ నిద్రను పట్టించుకోవడం లేదు. 'ఇది క్రమం తప్పితే ఇంద్రియాలు నియంత్రణ కోల్పోతాయి. ఇది అత్యంత ప్రమాదకరమని, అధికశాతం రహదారి ప్రమాదాలకు ఇది కూడా కారణమని' వైద్యులు చెబుతున్నారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జనరల్ మెడిసిన్ విభాగం వద్ద రోజుకు సగటున వెయ్యి మంది అవుట్ పేషెంట్లు వస్తుంటే అందులో పది శాతం నిద్రలేమితో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఇది శారీరక, మానసిక సమస్యలకు దారి తీస్తోందని హెచ్చరిస్తున్నారు. ఇటీవల రానికి చెందిన ఓ యువకుడికి కళ్లలో నీరసం వస్తుందని ఆసుపత్రికి వెళ్లగా, నిద్రలేకపోవడమే దీనికి కారణమని వైద్యులు చెప్పారు.

పిల్లల చదువు, ఆదాయం గురించి ఆలోచిస్తూ దిగాలుగా ఉండేది.. దీన్ని పోగొట్టుకునేందుకు సామాజిక మాధ్యమాలు అలవాటు కావడంతో రాత్రిపూట నిద్ర పట్టేది కాదు. తీవ్ర తలనొప్పితో బాధపడుతూ ఆస్పత్రిలో తరచు చికిత్స పొందాల్సి వచ్చిందని ఏలూరుకు చెందిన సూర్యనారాయణరాజు తెలిపారు.

భీమవరానికి చెందిన భార్గవ్ రాత్రిపూట నిద్ర పట్టడం లేదని, ఏదోకటి చేద్దామని స్క్రోల్ చేసేవారు. ఉద్యోగం మానేసిన రాత్రివేళ ఎంతకీ నిద్ర పట్టకపోవడంతో మానసిక ఒత్తిడికి గురై కనీసం తల్లిదండ్రులను సైతం గుర్తించలేకపోయినంత పరిస్థితికి చేరారు. వైద్యులు సూచనలు లేకుండా నిద్రమాత్రలు వాడటమే దీనికి కారణమని తెలిసింది.

వయసుతో సంబంధం లేకుండా గ్యాడ్జెట్ల వినియోగంతో చాలామంది నిద్రపోవడం లేదని, ప్రతి పది నిమిషాలకోసారి ఫోన్ చూడటం, నోటిఫికేషన్లు చదవడంతో నిద్రకు దూరమవుతున్నారని భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవీకల్యాణి తెలిపారు. మారుతున్న జీవనశైలితో వ్యాయామానికి చాలామంది సమయం కేటాయించడం లేదు.

మద్యం, పొగ తాగడం, కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడంతో నిద్రకు దూరమవుతున్నారని, ఫలితంగా చిరాకు, కోపం పెరిగి కుటుంబ బాంధవ్యాలు దెబ్బతింటున్నాయని, యువత ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని డీఎంహెచ్‌వో, ఎన్‌సీడీ సర్వే జిల్లా అధికారిణి ధనలక్ష్మి అన్నారు.

రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం అలవాటు కావాలి. ఏదైనా కారణంతో ఆలస్యంగా నిద్రించినా మర్నాడు ఒకే సమయానికి లేవాలి. దీంతో మెదడులో ఉత్పత్తయ్యే మెలటోనిన్ సమతుల్య స్థాయిలో ఉంటుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, వేళకు ఆహారం, యోగా, ధ్యానం మంచిది.

\- సాయిబాలాజీ, మానసిక వైద్య నిపుణులు, తణుకు జిల్లా ఆసుపత్రి

ఈ పనులకు

దారీతెన్నూ లేదాయె!

భీమవరం నుంచి పైపుల చెరువు మీదుగా పాలకోడేరు మండలం వైపు వెళ్లే రహదారిని రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఒక పొర రాళ్లు వేసి వదిలేయడంతో ప్రయాణం నరకప్రాయమైంది. వెండ్ర, పాలకోడేరు, మోగల్లు, తణుకు, నవుడూరు తదితర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చేందుకు ఇది అనుకూలమైన రహదారి.

ఉమ్మడి జిల్లాలో టెండరు ఖరారైన ప్రధాన పనులు	
దాదాపు 330	
అసంపూర్తిగా నిలిచినవి - 24	
ఇంకా ప్రారంభానికి నోచుకోనివి - దాదాపు 184	
టెండరు ఖరారైన పనుల విలువ సుమారు రూ.110 కోట్లు	

భీమవరం పట్టణం, తాడేపల్లిగూడెం అర్బన్, ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లాలోని పట్టణాల్లో అభివృద్ధి పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. కోట్ల విలువైన పనులకు టెండరు ఖరారైనా ముందడుగు పడటం లేదు. కొన్ని అయితే అసంపూర్తిగా ఆగిపోయాయి. మరికొన్ని పనులకు అనుమతులు తీసుకుని ఏడాది అయినా తట్టెడు ఇసుక.. కంకర పోయలేదు. గత అయిదేళ్ల వైకాపా పాలనలో నిలిచిన బిల్లు బకాయిలే ఇందుకు కారణమని తెలుస్తోంది. వాటిని అధిగమించేలా కూటమి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. పనులు ముందుకు సాగకపోవడంతో రహదారుల్లో రాళ్లు లేచి ప్రయాణం నరకంగా మారింది. డ్రెయిన్లు లేక మురుగు నిలిచిపోయి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

టెండరు ఖరారైనా పడని ముందడుగు



ఆకివీడు శాంతి నగర్ పరిధిలో రహదారిని రూ. 5 లక్షలతో అభివృద్ధి చేయడానికి టెండరు ఖరారైంది. ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. వర్షాకాలంలో బయట వెళ్లాలంటే పలు కాలనీలకు చెందిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

గతేడాది సాధారణ ఎన్నికలకు ముందు హడావుడిగా పనులు పూర్తి చేయించారు. వాటికి సంబంధించి భీమవరంలోనే రూ. 20 కోట్లకు పైగా బిల్లు బకాయిలు ఉన్నాయి. దీంతో ఇప్పుడు పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో బకాయిలు ఏడాదిన్నర నుంచి విడుదల కాలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేసినా, పురపాలక నిధులతో గతంలోనే పనులు పూర్తి చేసిన వాటికైనా బిల్లులు విడుదల చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు గుత్తేదారులు అంటున్నారు. ఈ విషయాన్ని పురపాలక రాజమహేంద్రవరం ప్రాంతీయ సంచాలకుడు సీహెచ్ నాగనరసింహారావు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయంలో శనివారం రద్దీ నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామిని దర్శించి తరించారు. శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు, కేశఖండనశాల కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. దివ్యాంగులు, వృద్ధులను ప్రత్యేక క్యూల ద్వారా దర్శనానికి అనుమతించారు.

ఆనందరూపా.. ఆద్యంతరహితా

ఎగువన తగ్గుముఖం

కుకునూరు, న్యూస్‌టుడే: గోదావరిలో వరద స్వల్పంగా తగ్గింది. శనివారం ఉదయం 11 గంటల వరకు పెరుగుతూ 41.30 అడుగులకు చేరిన వరద ఆ తర్వాత నిలకడగా ఉంది. సాయంత్రం 5 గంటల వరకు అదే స్థాయిలో ఉండి సాయంత్రం 6 గంటలకు 41.20 అడుగులకు తగ్గింది. మధ్యాహ్నం నుంచే వరద ప్రమాదం తప్పిందని భావిస్తున్న తీరప్రాంత వాసులకు వరద స్వల్పంగా తగ్గడం పెద్ద ఉపశమనాన్ని కలిగించింది.

అన్ని వసతులతో టిడ్కో గృహాలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: టిడ్కో సముదాయంలో గృహాలను ఈ ఏడాది పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడంతో పాటు అన్ని వసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లులోని టిడ్కో సముదాయ ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలువపై రూ. 2 కోట్లతో చేపట్టిన వంతెన పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారుల కోరిక మేరకు ఈ వంతెన నిర్మాణంతో పాటు బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను వైకాపా సర్కారు పట్టించుకోకపోవడంతో లబ్ధిదారులకు అప్పగించడంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా వారం వారం పనులను స్వయంగా పర్యవేక్షించడంతో పాటు సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు తెలిపారు.

వంతెన పనులు పరిశీలిస్తున్న రామానాయుడు

వింటే.. బెధరడమే

- కూరగాయలకు గిరాకీ..
- ఉత్పత్తి తగ్గడమే కారణం

ఆచంట, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: విభిన్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో కూరగాయల ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుత పొడి వాతావరణం పంటలపై ప్రభావం చూపడమే దీనికి కారణమని రైతులు చెబుతున్నారు. సిద్ధాంతం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లో గత నెలతో పోలిస్తే ప్రస్తుత ధరలు 25 శాతం నుంచి 30 శాతం మేర పెరిగాయి. తణుకు, తాడేపల్లిగూడెం, సిద్ధాంతంలలో టోకు మార్కెట్లకు వచ్చే కూరగాయల నాణ్యత అంతంత మాత్రంగా ఉంటోందని సంతల్లో దుకాణాలు నిర్వహించే చిరు వ్యాపారులు తెలిపారు. వీటినే రవాణా ఖర్చులతో కలిపి విక్రయించాల్సి వస్తోందని చెబుతున్నారు.

ఘాటెక్కిన మిర్చి.. రెండు నెలల క్రితం సిద్ధాంతం మార్కెట్లో 10 కిలోలు రూ. 150 పలికిన పచ్చిమిర్చి ఇప్పుడు భారీగా పెరిగి రూ. 650కు చేరింది. దిగుబడి బాగున్నప్పుడు ధర లేదని, ఇప్పుడు ధర ఉన్నా కాపుసరిగా లేదని ఇక్కడి మిర్చి రైతులు వాపోతున్నారు.

ధర కిలోకు(రూపాయల్లో)

	ప్రస్తుతం	నెల క్రితం
మిర్చి	70	20
టమాటా	40	25
వంకాయ	40	30
దొండకాయ	45	30
బీరకాయ	50	35
బెండ	40	30
కాకర	60	45
బీన్స్	70	50

వరద పెరిగితే ఇబ్బందే.. స్థానికంగా వర్షాలు లేకపోయినా ఎగువ ప్రాంతాల్లో వరదలు ముంచెత్తాయి. కొద్ది రోజులుగా క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతుండటంతో వశిష్ఠ గోదావరి పరిధిలో లంక భూముల్లో ప్రభావం పడింది. స్థానిక రైతులు లంక భూముల్లో మిర్చి, కూరగాయలు, అరటి, మొక్కజొన్న సాగు చేశారు. స్థానిక పరీవాహక ప్రాంతాలలోనూ 20 వేల ఎకరాల్లో కూరగాయలను సాగుచేస్తున్నారు. గోదావరిలో ప్రవాహం ప్రమాద స్థాయిని దాటితే కూరగాయల తోటలు ముంపుబారిన పడతాయని రైతులు చెబుతున్నారు.

పడిపోయిన నిమ్మ ధరలు

పెదవేగి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా నిమ్మ రైతులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కాపు చేతికొచ్చే సమయానికి తెగుళ్లు, వేసవిలో కురిసిన అకాల వర్షాలు.. నిలకడలేని ధరలతో కంటిమీద కునుకు కరవైంది. గత వారం కిలో నిమ్మకాయలు రూ.40 వరకు పలగా.. ఈ వారంలో ఒక్కసారిగా రూ.10కి పడిపోయింది. కనీసం కోత కూలి, ఎగుమతి ఖర్చులు కూడా రావడం లేదు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి తోటలు కౌలుకు తీసుకున్న కర్షకులు భారీగా నష్టపోయారు.

నిలిచిన ఎగుమతులు.. ఏలూరు, పెదవేగి, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, కామవరపుకోట తదితర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు రోజూ నిమ్మకాయలు ఎగుమతి అవుతుంటాయి. ప్రస్తుతం ధరలేక, కమీషన్ గిట్టుబాటు కాకపోవడంతో ఎగుమతులు నిలిచిపోయాయి.

కోకో బోర్డు ఏర్పాటుకు డిమాండ్

వంగూరు(పెదవేగి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కోకో బోర్డు ఏర్పాటు చేసి విదేశీ గింజల దిగుమతులు నిలుపుదల చేయాలని ఏపీ కోకో రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వంగూరులో సంఘం ఆధ్వర్యంలో కోకో రైతులతో శనివారం సమావేశమై మాట్లాడారు. రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేలా పార్మాలా రూపొందించి అమలు చేయాలన్నారు.

వల ఖర్చులూ రాక విలవిల

రొయ్యపై వైరస్ దాడి • తెల్ల మచ్చల వ్యాధితో ఖాళీ అవుతున్న చెరువులు

తెల్లమచ్చల వ్యాధి సోకిన రొయ్య తలభాగం ఇలా

ఉమ్మడి జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలసాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా ఆకివీడు, నిడమర్రు, ఉండి, గణపవరం, ఏలూరు రూరల్, కైకలూరు, కృష్ణా జిల్లాలోని గుడివాడ, నందివాడ ప్రాంతాలలో తెల్లమచ్చ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోంది.

మండవల్లి, కలిదిండి, గణపవరం న్యూస్‌టుడే: ఉద్ధృత వాతావరణం రొయ్యల చెరువు రైతులకు శాపంగా మారాయి. తెల్లమచ్చల వ్యాధి రొయ్యల రైతుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. వరుసగా వర్షాలు పడుతుండటంతో చెరువుల్లో బ్యాక్టీరియా లోడ్ పెరిగిపోవడంతో వైరస్ ఉద్ధృతికి కారణమవుతోంది. రాత్రికి రాత్రే ఎన్నో చెరువుల్లోని రొయ్యలు కనీసం పట్టుబడి చేసేందుకు వీలులేకుండా మృత్యువాత పడి రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి.

మండవల్లికి చెందిన ఓ రైతుకు చెందిన 30 ఎకరాలలోని 5 రొయ్యల చెరువులు నాలుగు రోజుల్లో వైరస్‌తో ఖాళీగా మారిపోయి. రూ.28 లక్షల మేర నష్టపోయారు. మూడు రోజుల వ్యవధిలో ఒక్కొ, ఒక్కొ మండలంలోనే 3 వేల ఎకరాల్లో వైరస్ దాడితో మృత్యువాత పడ్డాయి.

గణపవరానికి చెందిన ఎస్‌వీ బాలాజీకి చెందిన 8.5 ఎకరాల్లో రొయ్యల చెరువులు వైరస్ సోకడంతో రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఈ నాలుగు రోజులుగా వైరస్ దాడితో చెరువులు పట్టుబడి చేస్తున్నారంటేనే వైరస్ ఉద్ధృతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

నష్టం ఇలా.. ప్రస్తుతం చెరువులో పిల్ల వేసిన 20 నుంచి 45 రోజుల వ్యవధిలోని 70 శాతం చెరువులు వైరస్ దాటికి ఖాళీగా మారాయి. కేజీ 300 నుంచి 600 వరకు రొయ్యలు వచ్చే సైజులోనే చనిపోతున్నాయి. ఈ సైజులకు మార్కెట్లో కేజీ రూ.30 నుంచి రూ.60 మాత్రమే ధర పలుకుతుంది. మొదటి నెలలో ఒక్కో ఎకరాకు రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుండగా వైరస్ సోకితే కనీసం వల ఖర్చులు(ఎకరాకు రూ.20 వేలు) వచ్చే పరిస్థితి లేదు.

జాగ్రత్తలు తప్పనిసరి.. నాణ్యమైన రొయ్య పిల్లలను ఎంపికతో పాటు పరీక్షలు చేయించుకోవాలి. ఒకసారి వ్యాధిసోకిన చెరువులను పెంపకానికి ఉపయోగించే ముందు పూర్తిగా సురక్షిత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తప్పక మత్స్యశాఖ సలహాలు, సూచనలు పాటించాలి.

\- రాజ్‌కుమార్, ఏడీ మత్స్యశాఖ, కైకలూరు

వైరస్ సోకిన రొయ్యలు

పునరావాస కాలనీల్లో మౌలిక సౌకర్యాలు

కుకునూరు, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. గ్రామాన్ని, సొంత ఇంటిని వదిలి వస్తున్న వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కుక్కునూరు మండలం దాచారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి దాదాపు 240 కుటుంబాలను తరలించారు. అక్కడ తాగునీరు పారిశుద్ధ్య వసతి సరిగా లేకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. బాధితులకు ప్రభుత్వం ఆహారం వండి వడ్డిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా వంట వాళ్లను నియమించి, ఆకలి తీర్చేలా నాణ్యమైన భోజనం తయారు చేసి పెడుతున్నారు. గ్రామాల నుంచి పునరావాస కేంద్రాలకు చేరుకునేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. బాధితులకు సేవలందించేందుకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించింది. కుక్కునూరు మండలానికి జడ్పీ సీఈవో శ్రీహరి, వేలేరుపాడు డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో వెంకటరమణలను ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు.

(c) eenadu

ఫోర్జరీ సంతకాలతో నిధుల మళ్లింపు
సీహెచ్‌సీ ఉద్యోగిపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫోర్జరీ సంతకాలతో నిధులు ఓ ఉద్యోగి సొంతానికి వినియోగించుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జలధని వెంకటసత్యనారాయణపై సూపరింటెండెంట్ పూనెం రాంబాబుదొర శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. 2022-24 మధ్యలో అప్పటి సూపరింటెండెంట్ సంతకాలు ఫోర్జరీ చేసి ప్రతి నెలా ఉద్యోగుల జీతాల నుంచి పీఎఫ్, బీమా ఇతర ఖాతాలకు చెల్లించాల్సిన మొత్తం చెల్లించకుండా సొంత ఖాతాకు సుమారు రూ.18 లక్షలు బదిలీ చేసినట్లు సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

యువకుడితో ఎస్సై నాగరాజు

ఆచూకీ తెలిస్తే తెలియజేయండి

ఆకివీడు, న్యూస్‌టుడే: సుమారు 20 ఏళ్ల యువకుడు రైలు ఎక్కి ఆకివీడు వచ్చాడు. ఇక్కడ రహదారులపై తిరుగుతుండగా శనివారం రాత్రి ఎస్సై నాగరాజు అతని వివరాలు సేకరించే ప్రయత్నం చేశారు. అతను మూగవాడు కావడంతో సైగలతో చెప్పినా అర్థం కావడం లేదు. ఇతని వివరాలు తెలిస్తే 94407 96647 నంబరులో తెలియజేయాలని ఎస్సై కోరారు.

ప్రమాదమని తెలుసు.. అయినా అలుసు

ఆకివీడులో వ్యాన్‌పై ఇలా

ప్రమాదమని తెలిసి కూడా కొంతమంది ఇలా ప్రయాణిస్తున్నారు. నిత్యం వారి కళ్లెదుటే ఎన్నో ఘటనల్లో ఎంతో మంది ప్రాణాలు విడుస్తున్నా కనువిప్పు కలగడం లేదు. భద్రతా వారోత్సవాల పేరుతో రవాణా శాఖాధికారులు.. పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నా పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు.

\- ఈనాడు, ఆకివీడు

ఉండిలో లారీ క్యాబిన్‌పై కూర్చొని ప్రయాణం

విద్య, వైద్య రంగాల్ని కాపాడుకోవాలి: ఎమ్మెల్సీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయాలనే పాలకుల విధానాల్ని తిప్పికొట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. భీమవరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చింతపల్లి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రభుత్వ విద్యారంగం నాశనం కాకుండా తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.బేబీరాణి మాట్లాడుతూ స్కీం వర్కర్లకు గౌరవ వేతనం పేరుతో వేతనాలు పెంచకుండా పనిభారం పెంచుతున్నారని విమర్శించారు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.జ్యోతి మాట్లాడుతూ త్వరలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజారామ్మోహన్‌రాయ్, నాయకులు లారెన్స్, కుమారి, బేగం, జయంతి, ఆదిలక్ష్మి, పరమేశ్వరి, రమాదేవి, రూప, వరలక్ష్మి, అమ్మాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపీమూర్తి

14న 'కలెక్టర్ గారికి చెప్పుకొందాం'

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 14న 'కలెక్టర్ గారికి చెప్పుకొందాం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కామన మునిస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్లు అమ్మకాలు భారీగా తగ్గిపోయి గీత కార్మిక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

రహదారి ప్రమాదంలో వివాహిత మృతి

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు- పెనుమదం రహదారిలో ఎస్‌ఆర్‌ఆర్ పేట సమీపాన రైస్‌మిల్లు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముచ్చర్లవారి పుంత కాలనీకి చెందిన దిగమర్తి ప్రమీల (37) మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రమీల పెనుమదంలో చర్చికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఘటనా స్థలంలో చీకటిగా ఉండటంతో రోడ్డుపై గుంతను గమనించలేదు. వాహనం ముందు చక్రం ఆ గుంతలో పడి అదుపు తప్పడంతో ఆమె రోడ్డుపై పడిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్సై ఎస్ ఏసుబాబు కేసు నమోదు చేశారు.

చోరీ చేసిన బంగారంతో రుణం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఒక ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో చోరీ చేసిన బంగారు వస్తువులను తనఖా పెట్టి నగదు తీసుకుని మోసగించిన వ్యక్తిపై ఆకివీడు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేశారు. ఆయన వివరాల మేరకు ఆకివీడులోని ఓ ఫైనాన్స్ సంస్థలో ఆకివీడుకు చెందిన విజయకుమార్ 2023 మార్చిలో 29 గ్రాముల బంగారు వస్తువులు పెట్టి రూ.1.10 లక్షల నగదు రుణంగా తీసుకెళ్లాడు. అనంతరం రైల్వే పోలీసులు వచ్చి తనఖా పెట్టిన బంగారం చోరీ చేసిందని చెప్పి తీసుకెళ్లిపోయారు. దీనిపై కోర్టు ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. విజయవాడ కొత్తపేటకు చెందిన గుదే హరీష్ కుమార్ తాళాల వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 15 చోరీ కేసులు నమోదు కాగా జైలు శిక్ష కూడా అనుభవించినట్లు తెలిపారు. అతను ఈ ఏడాది జులై 1న స్థానిక 26వ వార్డులోని ఓ ఇంటి తాళాలు పగలుకొట్టి చోరీకి పాల్పడినట్లు వివరించారు.. దర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. హరీష్ కుమార్ నుంచి రెండు కాసుల బంగారు ఆభరణాలు, రూ.1.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సైలు పి.నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

తితిదే కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లకు ఖరారుకాని తేదీలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని తితిదే జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని డీఈవో వెంకట సునీలు తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, వివరాలు http://admission.tirumala.org లో త్వరలో పొందుపరుస్తామని ఆయన పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4, 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

2021 Model Mahindra Thar Maroon Colour, 60,000 KM, For Sale. ✆ 98482 42831.

2002 మోడల్ రాజమండ్రి డాక్టరు గారి ALTO A/C మంచి రన్నింగ్ కండీషన్‌తో ఉన్న కారు అమ్మకం. ✆ 98492 12683, 0883-2426164.

FORCE TRAVELLER Delivery Van T1(11ft) 2020 year మంచి కండీషన్‌లో అమ్మకానికి. చౌదరి స్పిన్నర్స్, తణుకు. ఫోన్: 91820 23495.

BUSINESS SERVICES
WANTED DEALERS/AGENTS

డీలర్స్ కావలెను: మినరల్ వాటర్ సప్లై చేయుటకు తాడేపల్లిగూడెం - తణుకు ఏరియాలకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Cont: సూర్య మినరల్ వాటర్, ఏలూరు, Cell: 90009 12588.

BUSINESS OFFER

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings, sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

BUILDING CONSTRUCTION
WATER PROOFING
FINANCIAL SERVICES
TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. 9901344969 (Whatsapp).

HOME NEEDS
PEST CONTROL
INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PERSONAL CLASSIFIEDS
MISSING
కనబడుటలేదు



సంకురాత్రి తులసిమాధవరావు
పెదపాలపర్రు గ్రామం, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
పై ఫోటోలోని వ్యక్తి సంకురాత్రి తులసి మాధవరావు ఇంటినుండి తప్పిపోయినారు. వయస్సు-59 సం॥లు, రంగు నలుపు, వేసుకున్న బట్టల రంగు పూల పచ్చరంగు లుంగీ, తెలుపు ...
96763 98772, 63035 10070

PEOPLE CARE
OLD AGE HOME
LAND FOR SALE

5 acres converted land sale in Sanivarapupeta Sriramnagar road no.8 with houses & villas around @ 3.5 crores per acre. Contact: 7995967246

REAL ESTATE
FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available. Cell: 98664 97908

PLOT FOR SALE
HOUSE FOR SALE

అద్దెకు ఇవ్వబడును. భీమవరం టు ఉండి రోడ్డులోని కరిశేటి వారి మిల్లు ఎదురుగా 1) ఆఫీసు రూమ్ - 420 అడుగులు, 2) పెద్ద గొడౌను - 1650 అడుగులు, 3) చిన్న గొడౌను - 500 అడుగులు మొత్తంగా ఇవ్వబడును. Contact: 70363 02222, 96428 06505

MLNC GODOWNS
ADB Road Beside Cargil Vadisileru Village, Rangampet Mandal, East Godawari Dist.
Area- 20,500 S.Ft.
16 Tyres లారీ గోడౌన్ లోపలికి వెళుతుంది.
Contact: 99518 83888, 89394 63887, 80560 73974

SECOND SALE

ఆధునిక పద్ధతిలో అత్యున్నతమైన ఎలక్ట్రికల్ ఐస్ క్రషింగ్ మిషన్స్, బిల్లింగ్ మిషన్స్, ఫ్రీజర్స్ ... Cell: 92474 99134.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

TO LET
COMMERCIAL TO-LET
Cont: 94412 15252

COMMERCIAL SPACE FOR SALE
SHOP FOR SALE

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

భీమవరం YAMAHA షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ ✆ 97010 51199, 83677 91999.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

కీసర (మేడ్చల్) హైదరాబాద్ అరటి నర్సరీలో పనిచేయడానికి అనుభవం ఉన్న నర్సరీ సూపర్‌వైజర్ కావలెను. Ph: 9849117323, 6309365308.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

FACULTY/ TEACHERS

గమనిక

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-5/1, రెండవ అంతస్తు, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన

... ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండ తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1) మేడపాటి విజయ రెడ్డి, తండ్రి: పల్లారెడ్డి, శ్రీ ధనలక్ష్మి డి.ఈడి కాలేజ్, డోర్ నెం: 7-21-25, మహాలక్ష్మి నగర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. (లేట్ మేడపాటి భువనేశ్వరి గారి చట్టపరమైన వారసుడు మరియు ఋణగ్రహీత). 2) మేడపాటి భువనేశ్వరి, (మరణించినవారు). 3) రామిశెట్టి వెంకట రమణ, తండ్రి: వీర్రాజు, చేపల వ్యాపారం, డోర్ నెం: 1-21-2/1, ద్వారకా నగర్, హెచ్.పి. గ్యాస్ కంపెనీ దగ్గర, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 4) మేడపాటి ప్రణీత్ రెడ్డి, తండ్రి: విజయ రెడ్డి, డోర్ నెం: 7-21-25, మహాలక్ష్మి నగర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. (లేట్ మేడపాటి భువనేశ్వరి గారి చట్టపరమైన వారసుడు). 5) మేడపాటి గీత అమృత, తండ్రి: విజయ రెడ్డి, డోర్ నెం: 7-21-25, మహాలక్ష్మి నగర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. (లేట్ మేడపాటి భువనేశ్వరి గారి చట్టపరమైన వారసురాలు).	08-11-2023 / రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	20-06-2025 / ది. 19-06-2025 తేది నాటికి రూ. 45,76,090/- (అక్షరాలా నలభై ఐదు లక్షల డెబ్బై ఆరు వేల తొంభై రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. RAJA4TF2211010005, తేది: 01.11.2022

ఆస్తి వివరములు - RAJA4TF2211010005: పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్-జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 11వ వార్డు, 7వ బ్లాక్, తాడేపల్లిగూడెం గ్రామం, కొత్త ఆర్.ఎస్. నెం: 325/2లో ఉన్న ఎకరా 1.25 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న 700 చదరపు గజాలలో పశ్చిమ వైపున ఉన్న 250 చదరపు గజాలు లేదా 209 చదరపు మీటర్ల స్థలంలో అసెస్‌మెంట్ నెం: 1080000121, డోర్ నెం: 7-3-21లో గల గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తుల ఆర్‌సిసి భవనంకు హద్దులు: తూర్పు: మేడపాటి ఆది నాగ వెంకట భువనేశ్వరికి అమ్మిన స్థలం - 52.0 అడుగులు, దక్షిణం: తోట నందేశ్వర శర్మ కాంపౌండ్ గోడ - 43.0 అడుగులు, పడమర: నేదూరి నాగ అనసూయ లక్ష్మి గారికి చెందిన స్థలం - 52.0 అడుగులు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు గల దారి - 43.3 అడుగులు.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న ...

ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భీమవరం
•భీమవరం •ఉండి

కూచిపూడి నృత్యంలో ప్రతిభ

బహుమతులు అందుకున్న బాలికలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని ఆమని నృత్య కళా నిలయం విద్యార్థులు ఎం.మౌనిక, ఎం.శ్రీనిధి, జె.అవనిలు శ్రీవెంకటేశ్వర, శివనంది, స్వర్ణనంది అవార్డులు అందుకున్నారు. కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరుస్తున్న ఈ బాలికలకు శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయ నృత్య హేల వ్యవస్థాపకుడు సప్పా శివకుమార్ విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందజేశారని శిక్షకురాలు మౌనిక తెలిపారు.

ఆపన్నహస్తం సీఎం సహాయనిధి

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి వైద్యపరంగా ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు అన్నారు. నియోజకవర్గంలో 12 మంది లబ్ధిదారులకు రూ.6,03,958 నగదు చెక్కులను ఆయన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఆపన్నహస్తం అన్నారు. నియోజకవర్గంలో ఏడాది కాలంలో 222 మందికి రూ.2.06 కోట్లు అందించామని చెప్పారు.

చదువులతల్లి బాగుబడి
పూర్వ విద్యార్థులు, కెనరా బ్యాంకు తోడ్పాటుతో అభివృద్ధి

విద్యార్థుల కోసం నిర్మించిన భోజనశాల

గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి ఉన్నతికి బాటలు వేసిన గొల్లలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరికొత్త రూపు సంతరించుకొంది. 1986-91 పదో తరగతి పూర్వ విద్యార్థుల చొరవతో కెనరా బ్యాంకు రూ.14 లక్షలు మంజూరు చేసింది. స్థానికంగా ఉంటున్న పలువురు పూర్వ విద్యార్థులు కమిటీగా ఏర్పడి ఆ నిధులతో పలు అభివృద్ధి పనులతో పాటు మరమ్మతులు చేసి ఎన్నో సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు మధ్యాహ్న సమయంలో భోజనాలు చేసేందుకు గదులు లేకపోవడంతో ఆరుబయట వరండా లేదా చెట్ల కింద కూర్చొని తినే వారు. దీన్ని గుర్తించిన పూర్వ విద్యార్థులు పాఠశాల మొదటి అంతస్తుపై సుమారు రూ.3.5 లక్షలతో భోజనశాలకు షెడ్డు నిర్మించడంతో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంది. వర్షం వస్తే నీరు నిలిచిపోయి ఆటలకు అనువుగా లేకుండా పోతున్న క్రీడా మైదానాన్ని మట్టితో మెరక చేయించి వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేశారు. దీంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి ట్యాంకు, ట్యాప్‌ల ఏర్పాటు, పాఠశాల పాత భవనం ఫ్లోరింగ్‌తో పాటు క్రీడా మైదానం చుట్టూ గోడ నిర్మించారు. వీటితో పూర్వ విద్యార్థుల కృషిని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

భక్తులే.. స్ఫూర్తి ప్రదాతలు
400 ఏళ్ల తర్వాత రూ.అర కోటితో పునర్నిర్మాణం

నిర్మాణంలో చెన్నకేశవస్వామి ఆలయం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి రాజులపేటలో శిథిలావస్థకు చేరిన 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ తొలుత రూ.30 లక్షలతో అంచనా వేసింది. ఇందుకు ప్రజా భాగస్వామ్యంగా రూ.13 లక్షలు భక్తులే ప్రభుత్వానికి చెల్లించారు. ఈ ఏడాది మార్చి 12న శంకుస్థాపన చేశారు. ఆలయ ఛైర్మన్ కూనపరాజు కృష్ణంరాజు పర్యవేక్షణలో పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని ఆలయ అర్చకుడు ఆనంద్ తెలిపారు. చిట్టిబాబు-వరలక్ష్మి దంపతులు ప్రధాన దాతలుగా ఉన్నారు. మొత్తం రూ.50 లక్షలకు పైగా ఖర్చవుతోందని అంచనా వేస్తున్నామని ఆనంద్ తెలిపారు.

ఆదివారం ప్రత్యేకం

ఈ బాబా చెట్టు కింద పుట్టాడు

భీమవరం రెండో పట్టణంలో చెట్టు కింద సాయిబాబా వీధి ఒకటి ఉంది. ఇది అందరికీ తెలుసు. ఆ చరిత్ర ఏమిటో తెలుసుకుందామా.. కొన్నేళ్ల కిందట చెట్టు కింద చిన్నపాటి సాయిబాబా విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేసేవారు. కాలక్రమేణ భక్తుల సంఖ్య పెరిగింది. విగ్రహం చుట్టూ రక్షణ, పైన రేకులతో షెడ్డు నిర్మించారు. భక్తుల సౌజన్యంతో అన్నసమారాధన జరుగుతోంది. - న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

వృక్ష దేవత నమోనమః

వృక్షో రక్షతి రక్షితః అన్న వేదసూక్తి వెనుక ఉన్న గొప్పతనాన్ని వెంద్ర శివారు వెంకటాపురం వాసులు బాహ్య ప్రపంచానికి చాటుతున్నారు. వృక్షాలను దేవతలుగా పూజిస్తున్నారు. గ్రామంలో వెలసిన భారీ చెట్టును దేవతగా స్థానికులు కొలుస్తున్నారు. సుమారు 100 ఏళ్ల పైబడి ఉన్న ఈ భారీ చెట్టు కింద విగ్రహం పెట్టడంతో పాటు చుట్టూ గోడ నిర్మించి మండపం ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, పాలకోడేరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? నల్లంవారితోట శివారుకు వెళ్లే రహదారి వెంబడి డ్రెయిన్లపై ఉన్న మూడు కాలి నడక వంతెనలు రోడ్డు దిగువన ఉండడంతో పలువురు రాత్రి సమయంలో అవస్థలు పడుతున్నారు. - స్థానికులు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - డి.రవితేజ, పురపాలక ఏఈ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? తమ్మిరాజు వెంకట్రాజు నగర్‌లో తాగునీరు సరిపడా రావడం లేదు. మొదటి నుంచి ఇక్కడ ఇబ్బందిగానే ఉంది. - సత్యనారాయణ, స్థానికుడు

✔ పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. ఇక్కడ కొత్తగా ఓ హెచ్ ఎస్ఆర్ నిర్మాణం పూర్తయింది. త్వరలోనే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది. - దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, చినఅమిరం

ప్యాడీ, రైస్ మర్చంట్స్ కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన సభ్యులు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ది భీమవరం ప్యాడీ అండ్ రైస్ మర్చంట్స్ అసోసియేషన్ 2025-2027 నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ భవనంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా చవాకుల నరసింహారావు, ఉపాధ్యక్షులుగా చక్కా వెంకటసుబ్బారావు, కొత్త వెంకట శ్రీరామనారాయణ (శ్రీనివాస్), రావూరి వెంకటేశ్వరరావు, పరుచూరి వెంకటచిననాగేశ్వరరావు, కార్యదర్శిగా ఇన్నమూరి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా అల్లం వెంకటనాగరమేష్, ఇన్నమూరి వెంకటేశ్వర్లు, మెంటే హనుమనాగకృష్ణ, చవ్వా కృష్ణమూర్తి, కోశాధికారిగా బాదరాల పుల్లేశ్వరరావు ఎన్నికయ్యారు.

కల్యాణ మండపానికి నిధులు ఇవ్వండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దిరుసుమర్రులో 27 సెంట్లు స్థలం కొన్నామని, అక్కడ కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ నిధులు కేటాయించాలని మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు సోము రంగ వరప్రసాద్, వెంకటేష్, కాశీ, జె.నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణను శనివారం కోరారు.

14న భీమవరంలో కి.మీ నడక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశం కోసం మధ్యవర్తిత్వం అనే అంశంపై అవగాహన కల్పించేందుకు కిలోమీటరు నడకను భీమవరంలో సోమవారం నిర్వహిస్తున్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ బి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ప్రదర్శనలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, డీఎన్నార్ న్యాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

నేటి నుంచి మహాభారతంపై ప్రవచనాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆర్య వైశ్య వర్తక సంఘం భవనంలో ఈ నెల 13 నుంచి 17 వరకు మహాభారతంపై ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేస్తున్నట్లు బొండా వెంకటేశ్వరరావు తెలిపారు. రోజూ సాయంత్రం 6 గంటలకు శ్రీనివాస రామానుజదాస్ భారతంలోని ముఖ్య ఘట్టాలు చెప్పనున్నట్లు వివరించారు.

శ్రీనివాస కల్యాణం గానామృతం.. భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ కళా వేదికపై ఆదివారం ఉదయం 10 గంటలకు కొమ్ముగూడేనికి చెందిన శ్రీకల్యాణ శ్రీనివాస గానామృత మహిళా బృందం వారిచే శ్రీనివాస కల్యాణ గానామృతం నిర్వహించనున్నట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ శనివారం తెలిపారు.

భీమవరం సినిమాలు
భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	తమ్ముడు
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	ది 100
కిషోర్ స్క్రీన్ 1	తమ్ముడు
కిషోర్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	ఓ భామ అయ్యో రామ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సూపర్ మ్యాన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు)
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	3 బీహెచ్‌కే, ది 100
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

అధ్యాపకులు, కళాశాల యాజమాన్యంతో పూర్వ విద్యార్థులు

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 1996-2000 మధ్య సివిల్ ఇంజినీరింగ్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. పాఠాలు బోధించిన అధ్యాపకులను సన్మానించారు. కరస్పాండెంట్ ఎస్ఆర్‌కే నిశాంతవర్మ, ఉపాధ్యక్షుడు ఎస్.వి.రంగరాజు, ప్రిన్సిపల్ మురళీకృష్ణంరాజు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు వి.కె.విశ్వనాథరాజు, జి.వి.పద్మరాజు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి జి.శ్రీబాల పాల్గొన్నారు.

తులసీదళ వాసా.. శ్రీనివాసా

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా స్వామివారిని తులసీదళం, పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామికి సహస్ర నామ పూజ, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన చేసినట్లు ఆలయ ఈవో ఎం.సత్యనారాయణరాజు తెలిపారు.

కూటమి పాలనతోనే అభివృద్ధి

కరపత్రాలు పంచుతున్న తోట సీతారామలక్ష్మి, నాయకులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఒకటో వార్డులో శనివారం సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. పథకాలు ఎలా అందుతున్నాయంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పొత్తూరి బాపిరాజు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, తెదేపా మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నౌషాద్, కనకదుర్గ పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మాదివాడలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెదేపా మండల అధ్యక్షుడు మోటుపల్లి రామవరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, సత్యనారాయణ, ఉమా, నాగరాజు వివరించారు.

యండగండి (ఉండి), న్యూస్‌టుడే: మండల, యండగండి తెదేపా అధ్యక్షులు కరిమెరక నాగరాజు మంతెన వేణు ఆధ్వర్యంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చొరవతో గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని మోగల్లు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సూర్యనారాయణరాజు తెలిపారు. శనివారం మోగల్లులో ఏడాది కాలంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు.

అల్లూరి చిత్రపటం ఆవిష్కరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని లూథరన్ ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటాన్ని శనివారం ఆవిష్కరించారు. విప్లవ వీరుడు సీతారామరాజు విద్య అభ్యసించిన పాఠశాల ఇది అని నిర్వాహకులు తెలిపారు. అల్లూరి స్మారక హాలు పునః నిర్మాణ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉప సర్పంచి ఎన్నికపై సమావేశం

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల మండలం దొడ్డనపూడి పంచాయతీ ఉప సర్పంచి ఎన్నికపై పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 16న ఉదయం 11 గంటలకు సర్పంచి, వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఈవోపీఆర్డీ ఎం.వి.భాస్కరరావు తెలిపారు.

ఉపాధి హామీలో పశుగ్రాసం పెంచుకోవచ్చు

అయిభీమవరం, గుమ్ములూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా అయిభీమవరం, గుమ్ములూరులో అవగాహన సదస్సులు నిర్వహించారు. పశుపోషణలో పశుగ్రాస ఆవశ్యకతను మండల పశు వైద్యురాలు కె.భార్గవిసత్య రైతులకు వివరించారు. ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం రాయితీతో రైతులు 10 నుంచి 50 సెంట్ల స్థలంలో పశుగ్రాసం పెంచుకోవచ్చని సూచించారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి

నియామక పత్రం అందుకుంటున్న వెంకట్రావు, డైరెక్టర్లు

ఆకివీడు, న్యూస్‌టుడే: రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గ సభ్యులకు తెదేపా మండల అధ్యక్షుడు మోటుపల్లి రామవరప్రసాద్ సూచించారు. ముందుగా మాదివాడ కోదండ రామాలయంలో కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, డైరెక్టర్లకు రామవరప్రసాద్ నియామక పత్రాలు అందించారు.

పంట బోదెపై అనధికార వంతెన నిర్మాణం

కాళ్ల, న్యూస్‌టుడే: ఎల్.ఎన్.పురంలో అనుమతులు లేకుండా కొంతమంది ఇంటి ఎదుట పంట బోదెపై వంతెన నిర్మాణం శనివారం చేపట్టారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం తెలిపారు. శని, ఆదివారం సెలవు కావడంతో శ్లాబ్ వేసే పనులు చేపట్టారు. బోదె పక్కనే తాగునీటి పైపులైన్ ఉందని, దానిపై వంతెన కోసం ఇటీవల పిల్లర్లు వేయడంతో అది దెబ్బతిందన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి జి.కమల మాట్లాడుతూ గతంలో నోటీసు ఇవ్వడంతో పనులు ఆపేశారని, అడ్డుకోవాలని కార్యాలయ సిబ్బంది, వీఆర్వోను పంపినట్లు చెప్పారు. తాను సోమవారం వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

అడగరు.. ఆపరు
పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు

లేఅవుట్

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం, పాలకోడేరు, ఉండి మండలాల్లో అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. గత వైకాపా పాలనలో ప్రభుత్వ స్థలాలు, పంట బోదెలు, చెరువు పోరంబోకు భూములను ఆక్రమించి ఇష్టమొచ్చినట్లు వేశారు. భీమవరం, ఉండి నియోజకవర్గంలో 150కి పైగా అనధికార లేఅవుట్లు ఉన్నట్లు సమాచారం.

అనధికార లేఅవుట్లు వేస్తున్న రియల్ వ్యాపారులు కొనుగోలుదారులను మాయ చేసి రూ.కోట్లు దండుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో భూమార్పిడి చేయకుండా, మరికొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అమ్మేస్తున్నారు. ఇంకొన్ని చోట్ల సర్వే నంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు చేయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు ముడుపులు తీసుకుని కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మత్స్యపురిలో ఇటీవల కనీసం నాలా రుసుము చెల్లించకుండా లేఅవుట్ వేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. వీరవాసరం, రాయకుదురు, మత్స్యపురి, కొణితివాడ, నందమూరుగరువు తదితర గ్రామాల్లో అనధికార లేఅవుట్లకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూములను వెంచర్లలో కలిపి విక్రయిన్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై పంచాయతీ విస్తరణ అధికారి ఫణికుమార్ మాట్లాడుతూ మండలంలో అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే చేయించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లేఅవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల నిమిత్తం నర్సయ్యఅగ్రహారం, కొత్త బస్టాండ్, శ్రీనివాస థియేటర్ కూడలి, పోలీస్ బొమ్మ కూడలి, పీపీ రోడ్డు, కళా భవనం వీధి, రైతు బజారు రోడ్డు, జంక్షన్ రైల్వే స్టేషన్ రోడ్డు, గునుపూడి, కందికట్లవారి వీధి, మెంటేవారి వీధి పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

VACANT SITES FOR SALE IN RESIDENTIAL AREA, BHIMAVARAM
Adjacent sites with extent of 156 3/4 Sq. Yds. & 70 1/2 Sq. Yds, Road Facing at D.No. 12-7-21, Nanduri Vari St. Gunupudi, Bhimavaram
Ratnam Properties Management
Ph: 77807 37339, 93988 62326

అవి ఇవి అన్నీ

జ్వర సర్వే.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని 14 వార్డులో పలువురు జ్వరాలు, కామెర్ల బారిన పడ్డారు. దీంతో ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహించారు. మిద్దెవారి వీధిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య జాగ్రత్తలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణకు డ్రెయినేజీల్లో రసాయనాలు పిచికారీ చేయించారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తగదు.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి నేడు ఎందుకు సమర్థిస్తున్నారో మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంతెన సీతారాం డిమాండు చేశారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ.గోపాలన్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోవడంతో పాటు టిడ్కో ఇళ్ల సమస్య, కరెంటు కోతలు అరికట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు వైకుంఠరావు, త్రిమూర్తులు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రేణుక పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులు.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు గొల్లవీధికి చెందిన దివ్యశ్రీ తన భర్త, అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

కేసు నమోదు.. పాములపర్రు (ఉండి), న్యూస్‌టుడే: పాములపర్రులో పిల్లి నాగరాజును అడ్డగించి, చేతులతో కొట్టి చంపుతానని బెదిరించిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన పి.కేశవరావుపై కేసు నమోదు చేసినట్లు ఉండి పోలీసులు తెలిపారు.

సెలవు రోజు పాఠశాల.. ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో రెండో శనివారం సెలవు అయినా ఓ విద్యా సంస్థలో తరగతులు నిర్వహించడంపై ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.గోవిందు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రోహిత్, ఉపాధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

టీషర్టులు కొనాలని.. చినఅమిరం (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: టీషర్టులు కొనకపోతే తరగతులకు అనుమతించమని చినఅమిరంలో ఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుందంటూ ఏబీవీపీ భీమవరం విభాగ్ కన్వీనర్ డిన్నుచందు ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఆందోళన చేశారు.

కాలనీ దారి.. చిత్తడిగా మారి

పెదపుల్లేరు కాలనీలో రహదారి దుస్థితి

ఉండి, న్యూస్‌టుడే: చినుకు పడితే చాలు ఉండి నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. కచ్చా డ్రెయిన్లు కూడా లేనిచోట్ల బురదమయంగా తయారవుతున్నాయి. పలుచోట్ల వర్షాలు కురిసిన నాలుగైదు రోజుల వరకు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి.

నియోజకవర్గంలో 42 పేదల కాలనీ లేఅవుట్లల్లో అత్యధిక చోట్ల నేటికీ సరైన రహదారులే లేవు. మట్టి మార్గాలే దర్శనమిస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు నాలుగు మండలాల్లో సుమారు 20 చోట్ల కంకర రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.6 కోట్లతో ప్రతిపాదించారు. ఆ తర్వాత అవి రద్దయ్యాయి. గతంలో కొన్ని కాలనీల్లో నిర్మించిన రహదారులు నాణ్యత లోపాలతో ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయి. కొన్ని నామరూపాలు లేకుండా పోయాయి. దీంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నిర్మాణ సామగ్రిని చేర్చేందుకు అధిక వ్యయ, ప్రయాసలకు గురికావాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. పెదపుల్లేరు, మహదేవపట్నం, ఉత్తరపాలెం, ఉండి పెదపేట, చెరుకువాడ, యండగండి, కోలమూరు తదితర ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనిపై గృహ నిర్మాణ శాఖ ఉండి డీఈఈ శివరామరాజు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కాలనీల్లో ఉపాధి హామీ పథకంలో రహదారుల నిర్మాణం చేపట్టే బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు తాజాగా అప్పగించారని తెలిపారు. నిధులు మంజూరు కావాల్సి ఉందని వివరించారు.

ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం వారి ఆధ్వర్యంలో
ఉచిత కంటి వైద్య శిబిరము

ది. 14-07-2025 సోమవారం
ఉదయం గం. 9-00 నుండి మధ్యాహ్నం గం. 2-00 వరకు
వేదిక : ఆనంద ఫంక్షన్ హాల్, జె.పి.రోడ్, భీమవరం-2
ఉచితముగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రి నందు ఆపరేషన్లు చేయబడును.
ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం వారి సహకారముతో ఉచితంగా కళ్ళజోళ్ళు (చత్వారము) ఇవ్వబడును.
ఆపరేషన్లు చేయించుకునేవారు రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు బ్యాంకు అక్కౌంట్ జిరాక్స్, ఫోన్ నెంబరు వెంట తీసుకుని రావలెను.
కావున ఈ అవకాశమును అందరూ వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము.
ఆధ్యాత్మిక, సామాజిక సేవలో... ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం

6వ వర్ధంతి
13-07-2025

ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి మార్గదర్శకులు
శ్రీ పిన్నమరాజు వరప్రసాదరాజు గారు
మా నుండి దూరమై ఆరు సంవత్సరాలైనా వారి మధుర స్మృతులు మా మదిలో ఎప్పటికీ పదిలం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ పిన్నమరాజు వరప్రసాదరాజు గారు
దుంపగడప, ఆకివీడు మండలం
జననం: 12-06-1963, మరణం: 19-7-2019
తల్లి : పిన్నమరాజు రామసీతమ్మ
భార్య : సూర్యకుమారి
కుమార్తెలు: పెన్మెత్స రామచంద్రిక, పెన్మెత్స పావని
అల్లుళ్ళు: నాగకిరణ్, వంశీ
మనుమడు: రుత్విక్ వర్మ
మనుమరాలు: ఆద్య
తమ్ముడు: మురళీ కృష్ణంరాజు
మరదలు: జ్యోతి
తమ్ముని కుమార్తె: పెన్మెత్స శ్రీశిల్ప
అల్లుడు: సుధీర్
మనుమరాలు: వేదసహస్ర
పిన్నమరాజు రంగరాజు & స్టాఫ్ శ్రీ ధనలక్ష్మి ఆయిల్ కంపెనీ, HP పెట్రోల్ బంక్, ఆకివీడు

వాసుదేవ ఆహ్వానము జై వాసుదేవ
కీ॥శే॥ బొండా సుబ్బారావు గారి 11వ వర్ధంతి సందర్భంగా

కీ॥శే॥ శ్రీ బొండా సుబ్బారావు
శ్రీమతి వెంకట మహాలక్ష్మి దంపతులు

పూజ్యశ్రీ యోగిని శ్రీ చంద్రకాళీ ప్రసాద మాతాజీ గారి
(శ్రీ కాళీవన ఆశ్రమ పీఠాధిపతులు, నంబూరు)
శిష్యులు శ్రీ శ్రీనివాస రామానుజ దాస్ గారు
మహాభారతంలోని మధురఘట్టాలపై అద్భుత ఆధ్యాత్మిక ప్రవచనం
ది. 13.07.2025 నుండి ది. 17.07.2025 వరకు (ఐదు రోజులు) సాయంత్రం 6.0 గంటలకు
ఆర్యవైశ్య వర్తక సంఘభవనం (భీమవరం-1) లో అందిస్తారు.
ఆధ్యాత్మిక సేవలో
బొండా వెంకటేశ్వరరావు, సత్య కిషోర్ మరియు కుటుంబసభ్యులు

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

అవగాహన ప్రదర్శనలో అధికారులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలతో అనర్థాలు తప్పవని పాలకొల్లు ఎక్సైజ్ శాఖ సీఐ మద్దాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని పాలకొల్లులో శనివారం నిర్వహించారు. గంజాయి, నాటుసారా, డ్రగ్స్ వినియోగం వల్ల తలెత్తే దుష్ప్రభావాలను అధికారులు వివరించారు. ఎస్సై మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్వేదిలో నిత్యాన్నదానానికి విరాళం

అంతర్వేది, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి పాలకొల్లుకు చెందిన తోట యుగనాగశ్రీనివాస్ దంపతులు రూ. 1,01,116 విరాళాన్ని ఈవో ప్రసాద్‌కు శనివారం అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసి అభినందించారు.

దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఈవో

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు : 80085 74510
ఆచంట : 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? టేలర్‌పేటలో బంగారం దుకాణాల వీధిలో చెత్త పేరుకుపోయింది. **- బ్రహ్మాజీ, నరసాపురం**
✔ చెత్త తరలింపునకు చర్యలు చేపడతాం. **- ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? మద్దిపట్లవారి వీధిలో డ్రెయిన్లలో పూడిక సక్రమంగా తొలగించడం లేదు. మురుగు నిలిచిపోతోంది. **- శ్రీనివాసరావు, నరసాపురం**
✔ కాలువలను శుభ్రం చేయిస్తాం. **- ఎం. అంజయ్య, పురపాలక కమిషనర్**
? నరసాపురం పట్టణంలోని గుర్రపు బళ్ల కూడలి సమీపాన పైపులైను లీకేజీతో నీరు వృథాగా పోతోంది. **- స్థానికులు**
✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- కిశోర్, పురపాలక ఏఈ**
పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం భగ్గేశ్వరంలో కొద్దిరోజులుగా డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. మురుగు నిలిచిపోతోంది. **- సత్యనారాయణ, స్థానికుడు**
✔ డ్రెయిన్లను పరిశీలించి పూడిక తీయిస్తాం. **- రవిశంకర్, కార్యదర్శి**
పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? రాజీవ్‌నగర్‌లో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికంగా ఉంది. **- రవి**
✔ కాలువలను శుభ్రం చేయిస్తాం. **- లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

వీధిదీపాలకు మరమ్మతులు

స్పందనకు వందనం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ కెనాల్ రహదారిలో వీధిదీపాలు వెలగకపోవడంపై ఈ నెల 3న 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి. సూర్యనారాయణమూర్తి స్పందించి మరమ్మతులు చేయించారు.

ఆహ్లాదం.. ఆస్వాదించలేం!

పార్కులున్నా ప్రవేశం లేదు

పాలకొల్లు, న్యూస్‌టుడే

కళలకు పుట్టినిల్లుగా పేరొందిన పాలకొల్లుకు కళకళలాడే ప్రాజెక్టులు మంజూరైనా అవి సకాలంలో పూర్తికాకపోవడంతో పట్టణం కొత్త శోభ సంతరించుకోలేకపోతోంది. దాదాపు 80 వేల జనాభా ఉన్న ఈ పట్టణ అభివృద్ధికి 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం నిధులిచ్చినా తర్వాత వచ్చిన వైకాపా సర్కారు నిర్లక్ష్యం చేయడంతో పనులు పడకేశాయి. ఏడాది కిందట కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆయా ప్రాజెక్టులకు మళ్లీ నిధులిచ్చింది. కానీ పనులు మాత్రం వేగం పుంజుకోలేదు. పురపాలక నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన వాటిని సైతం సరిగా వినియోగించని పరిస్థితి నెలకొంది.

పాలకొల్లు పట్టణ పరిధి యడ్లబజార్ వద్ద అబ్దుల్ కలాం పార్కులో ఈతకొలను ఇది. గత వేసవి నాటికి దీని నిర్మాణం పూర్తయితే పిల్లలు, పెద్దలు సేదతీరడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదంగా గడపవచ్చని అంతా ఆశించారు. దాదాపు ఏడాది నుంచి పనులు నత్తనడకతో పోటీ పడుతుండటంతో ఆ ఆశలు నెరవేరలేదు. ఫ్లోరింగ్ పూర్తికాపోవడంతో అసంపూర్తిగానే దర్శనమిస్తోంది.

నిరుపయోగంగా..

లాకుల ప్రాంతంలో నరసాపురం, భీమవరం వెళ్లే రహదారుల కూడలిలో చిన్న పార్కును సిద్ధం చేసి రూ.5 లక్షల వ్యయంతో మూడేళ్ల కిందట ఫౌంటెయిన్‌ను ఏర్పాటు చేశారు. రాత్రి వేళ విద్యుత్తు కాంతులతో ఇది ఆకట్టుకునేది. ఏడాది కాలం నుంచి దీనిని వినియోగించకపోవడంతో చీకట్లు అలముకున్నాయి. స్థానిక తహసీల్దారు కార్యాలయం కూడలిలో కప్పు, సాసర్ నమూనాలో నిర్మించిన ఫౌంటెయిదీ ఇదే దుస్థితి. దీనికి రూ. 5 లక్షలు వెచ్చించారు. ఇవి నాచు పట్టి కళావిహీనంగా కనబడుతున్నాయి.

తహసీల్దారు కార్యాలయం ఎదుట ఫౌంటెయిన్ దుస్థితి

రూ.లక్షల్లో వ్యయం..

బస్టాండ్‌కు కూతవేటు దూరంలో ఏర్పాటు చేసిన చంద్రబాబునాయుడు ఉద్యానంలో చాలా వరకు పనులు పూర్తయినా ఎప్పుడూ మూసే ఉంచుతున్నారు. ఇక్కడ పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణకు కార్మికులను నియమించి ఏటా రూ. లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఈ పార్కును తెరిస్తే స్థానికులతో పాటు ప్రయాణికులకు ఆహ్లాదం లభిస్తుంది. ఈ అంశంపై పురపాలక డీఈ రాజ్‌కుమార్ స్పందిస్తూ నెల రోజుల్లో ఉద్యానాల పనులన్నీ పూర్తి చేస్తామన్నారు.

శాకంబరి అలంకరణలో పార్వతీదేవి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా పట్టణంలోని కపిల మల్లేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి, బర్రెవారివీధిలో పుంతలో ముసలమ్మవారు ఆదివారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అయిలూరి శ్రీనివాస్, హనుమాన్, బాపన్న అధ్వర్యంలో భక్తులతో అమ్మవారికి కుంకుమ పూజలు చేయించారు.

మత్స్యనారాయణ స్వామికి విశేష పూజలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్ కనకదుర్గా బీచ్‌లో కొలువైన అష్టలక్ష్ముల సమేత మత్స్యనారాయణ స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాజమహేంద్రవరానికి చెందిన నేదునూరి గోపాలకృష్ణశర్మ సత్య వెంకట రమణికుమారి, శ్రీరామమోహన్, శారదాదేవిలు భక్తులకు అన్న సమారాధన చేశారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు కెనల్ రోడ్డులో ఉన్న దాసాంజనేయ స్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం విశేష పూజలు చేశారు. వేంకటేశ్వర స్వామిని తులసి మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

మార్టేరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మార్టేరు, మాముడూరు, వేములదీవి పడమర పరిధి కాపులకొడప గ్రామాల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామిని తులసిమాలలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు.

వైభవంగా వాసవీ హోమం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని వాసవీశాంతిధాం శనివారం మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. అర్చకుడు శిష్టా మణికంఠ తదితరులు గోమాత పూజలు, దంపతులతో మరకత వాసవీమాత ప్రతిమకు పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం వాసవీ హోమాన్ని వేడుకగా నిర్వహించారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో రామేశ్వరస్వామి కళ్యాణ మండపం వద్ద మహారుద్రయాగంలో భాగంగా శనివారం నవగ్రహ నక్షత్ర హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహారుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు.

మహిళ వైద్యానికి చేయూత

యలమంచిలి, న్యూస్‌టుడే: జైభీమ్ యువసేన సభ్యులు ప్రతినెలా పేదలకు రూ. 19 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగా కట్టుకాల్వకు చెందిన విప్పర్తి కృపావతి ఆమె వైద్యానికి రూ. 19 వేలను శనివారం అందించారు. సంస్థ అధ్యక్షుడు సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ తమ సంస్థలో సభ్యులంతా వివిధ పనులు చేసుకునేవారే అయినా సంపాదనలో కొంత సేవా కార్యక్రమాల నిమిత్తం కేటాయించి ప్రతినెలా ఒక కుటుంబానికి సాయం అందిస్తున్నామన్నారు.

నిఘాతో నేరాల కట్టడి: డీఎస్పీ

దస్త్రాలు పరిశీలిస్తున్న శ్రీవేద

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్లో డీఎస్పీ శ్రీవేద శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 216 జాతీయ రహదారి వెంబడి అక్రమ రవాణాకు తావులేకుండా నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదాలు, గుట్కా విక్రయాలు జరగకుండా నిఘా ఉంచాలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి స్థానికుల మధ్య తగాదాలకు తావు లేకుండా మాట్లాడాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మోసపూరిత లోన్ యాప్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో బాధితులకు పోలీసులు అండగా ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది పని తీరు, కేసుల డైరీ, కోర్టు క్యాలెండర్, స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, పలు కేసులకు సంబంధించిన దస్త్రాలను డీఎస్పీ తనిఖీ చేశారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ సీఐ జి.దుర్గా పసాద్, ఎస్సై టి.వెంకట సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి నిమ్మల

అతివల అభ్యున్నతే లక్ష్యం

పాలకొల్లు, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పురపాలక కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం గతంలోనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేశారన్నారు. సీఎం చంద్రబాబు ఆశయ సాధనకు తాను నిరంతరం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, కమిషనర్ విజయసారథి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: కొత్తోట సచివాలయం నుంచి బదిలీ అయిన ఉద్యోగులకు గ్రామస్థులు శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శి బందన నీ నీప్రసాద్ ఉద్యోగోన్నతిపై, ఇంజినీరింగ్ అసిస్టెంటు తిరుమాని ముత్యాలరాజు, ఏఎన్ఎం రాపాక పద్మావతీ దేవి, ఫిషరీస్ అసిస్టెంటు పాము స్వాతి, మహిళా పోలీసు జుత్తిగ దేవిలు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు సత్తినేని శ్రీనివాస తాతాజీ ఆధ్వర్యంలో గ్రామస్థులు వారిని సత్కరించి కేకు కోయించారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

మహిళకు పథకాల గురించి వివరిస్తున్న వెంకట్

మార్టేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తోందని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ అన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం శనివారం మార్టేరు, నెగ్గిపూడి గ్రామాల్లో జరిగింది. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు, పార్టీ మండల అధ్యక్షుడు వెలగల బుల్లిరామిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కర్రి అచ్యుతరామిరెడ్డి పాల్గొన్నారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తపాలెం, శేరేపాలెం గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తున్నారు. నాయకులు పులపర్తి రామాంజనేయులు, కట్టల సత్యనారాయణ, దూసనపూడి ఏసు, వద్దిపర్తి రంగారావు, ఆకన కోటి, గరగ పెద్దిరాజు, రాంబాబు, పెన్మెత్స నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు: కరపత్రాలు అందిస్తున్న నాయకులు

రోటరీక్లబ్ సహాయ గవర్నర్‌గా సత్యవతి

నరసాపురం, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ సహాయ గవర్నర్‌గా పట్టణానికి చెందిన గన్నాబత్తుల సత్యవతి నియమితులయ్యారు. సత్యవతి ఆ క్లబ్ నరసాపురం శాఖకు రెండు పర్యాయాలు అధ్యక్షురాలిగా సేవలు అందించారు. క్లబ్ నూతన కార్యవర్గం వైఎన్సీ సెమినార్ హాలులో ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేస్తుందని సభ్యులు తెలిపారు.

వడలి వద్ద రెండో నంబరు పంట బోదె ఇలా..

సాగునీరు అందక అవస్థలు

వడలి (పెనుగొండ), న్యూస్‌టుడే: గోదావరిలో నిండుగా నీళ్లున్నా వడలి, సోమరాజు చెరువు, మునమర్రు తదితర గ్రామాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ దమ్ములు, నాట్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాలకు నీరు చేరకపోడంతో పనులు ముందుకు సాగడం లేదని రైతులు చెబుతున్నారు. వరి నారుమళ్లు ఎండిపోతున్నాయని, దమ్ము చేసిన భూములు నెర్రలు తీస్తున్నాయని చెబుతున్నారు. వరి నాట్లు ఇంకా ఆలస్యమైతే పంట దిగుబడులు తగ్గుతాయని రైతులు వాపోయారు. ఈ అంశంపై మండల వ్యవసాయాధికారిణి పి. స్పందనను వివరణ కోరగా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

నారుమళ్లు ఎండిపోతున్నా పట్టించుకోరా..!

ఆచంట, న్యూస్‌టుడే: నీరు అందక వరి నారుమళ్లు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆచంటలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇంజిన్లు వేసి నీరు తోడుకుంటున్నారని చెప్పారు. పంట బోదెలు పూడిపోవడంతో నీరందక చేలను దమ్ముచేసుకునే పరిస్థితి లేదన్నారు.

గుంతలతో ముప్పు!

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు-ఆచంట రహదారిలో అప్పన్నచెరువు, పెనుమదం గ్రామాల మధ్య భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. 2022లో ఈ రోడ్డును ఆధునికీకరించారు. ఇటీవల వర్షాలకు ఇది పాడైపోయింది. ఈ మార్గంలో సుమారు 15 గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. కొబ్బరి, ఆక్వా ఉత్పత్తుల వాహనాల రాకపోకలు ఎక్కువ. ఇసుక లారీలు నిత్యం తిరుగుతుంటాయి. వాటి తాకిడితో పాటు వర్షానికి నీరు నిలిచిపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళ ద్విచక్రవాహన చోదకులు ఈ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ సహాయ ఇంజినీరు మూర్తి స్పందిస్తూ వర్షాల కారణంగా రోడ్డు దెబ్బతిందని, గోతులు పూడ్చించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

కొత్తవి లేవు.. ఉన్నవీ వెలగవు!

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో వీధిదీపాల నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో రాత్రయితే పలు వీధులు అంధకారం అలముకొంటోంది. రాకపోకలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రేస్‌నగర్, చిన మామిడిపల్లి రోడ్డు, జవదాలపేట, రాయిపేట ప్రాంతాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవటంతో ఖాళీ స్తంభాలు దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఉన్న కొన్ని వీధి దీపాలు మరమ్మతులకు గురై వెలగకపోవడంతో రాత్రివేళ పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు.

రహదారిపైనే మురుగు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మల్లవరం పెదలంకలో ప్రధాన రహదారిపై మురుగు నిలిచిపోయింది. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు రోజుల తరబడి అలాగే ఉందని స్థానికులు తెలిపారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ సందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తామన్నారు.

ఘన చరిత్రకు రూపం పోసి!

నేడు నరసాపురంలో 'జయహో ఛత్రపతి శివాజీ' నాటక ప్రదర్శన

నాటికలో ఓ సన్నివేశం (పాతచిత్రం)

పోడూరు, న్యూస్‌టుడే: ఎదురులేని ధీరత్వంతో.. పదునైన యుద్ధ వ్యూహాలతో శత్రు మూకలను మట్టి కరిపించిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ. హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా సామ్రాజ్య విస్తరణకు ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలను నేటితరానికి తెలియజేసేందుకు విజయవాడకు చెందిన విశ్రాంత నేర పరిశోధన అధికారి పీవీఎన్ కృష్ణ 'జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్' నాటికకు రూపం పోశారు. 60 మంది కళాకారులతో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఈ నాటికను దిగ్విజయంగా ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు నరసాపురం వైఎన్ కళాశాల ఆడిటోరియంలో సంస్కార భారతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నాటికను ప్రదర్శించనున్నారు. అనుభవజ్ఞులైన కళాకారులతో పాటు పరిశోధన విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, పీజీ విద్యార్థులు ఈ నాటికలో పలు పాత్రలకు జీవం పోస్తున్నారు. శివాజీ గురువు దాదాజీ కొండ్‌దేవ్ పాత్రను పాలకొల్లు ఛాంబర్స్ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు, దొడ్డిపట్ల గ్రామానికి చెందిన సినీ పాటల రచయిత అనంతశ్రీరామ్ తండ్రి సీవీవీ సత్యనారాయణమూర్తి పోషిస్తున్నారు.

అనధికారికం.. ఆపై ఆక్రమణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పరిధి పెదగొల్లగూడెం ప్రాంతంలో మండల పరిషత్తు కార్యాలయం- పోలీస్‌స్టేషన్ రోడ్డుకు ఆనుకుని గతంలో సుమారు మూడెకరాల్లో అనధికారికంగా లేఅవుట్ ఏర్పాటు చేశారు. దానిలో స్థలాల విక్రయానికి వీలుగా లేఅవుట్ నిర్వాహకులు ఇటీవల రహదారుల నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో పక్కన ఉన్న న్యూ ఛానల్ గట్టును ఆక్రమించి దానిపై రహదారి వేశారు. గట్టుపై వేసిన కంకర రాళ్లు కాలువలోకి జారుతున్నాయి. దీంతో తమకు ఇబ్బందులు తప్పవని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఈ అంశాన్ని 'న్యూస్‌టుడే' తహసీల్దారు కె.రాజకిశోర్ దృష్టికి తీసుకువెళ్లగా.. భూ మార్పిడికి ఇటీవల అనుమతికి పత్రాలు నివేదించారని, కాలువ గట్టుపై రహదారి ఏర్పాటుపై వెంటనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

వాకర్స్‌క్లబ్ ఆర్థిక సాయం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లుకు చెందిన షేక్ లియాఖత్ అలీ ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వాకర్స్ క్లబ్ ప్రతినిధులు స్పందించి అతడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు.

గాలించి.. చోరీ వాహనాన్ని పట్టేసి

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పొలమూరు గ్రామంలో వారం రోజుల కిందట చోరీకి గురైన ద్విచక్రవాహనం శనివారం దొరికింది. ఈ వాహనం కోసం జన సైనికులు బృందాలుగా గ్రామాల్లో వెతుకులాట ప్రారంభించారు. వారికి వచ్చిన సమాచారం మేరకు శనివారం రేలంగి సమీపాన ఓ యువకుడి ఇంటి వద్ద ఆ వాహనం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సదరు యువకుడిని పోలీసులకు అప్పగించారు. పొలమూరు, మాముడూరు గ్రామాల్లో ఇటీవల నాలుగు ద్విచక్రవాహనాలు చోరీకి గురయ్యాయి.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తగదు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి నేడు ఎందుకు సమర్థిస్తున్నారో మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంతెన సీతారాం డిమాండు చేశారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోవడంతో పాటు కరెంటు కోతలు అరికట్టాలని డిమాండ్ చేశారు.

పాస్‌పోర్టు పడిపోయినది

రావి జ్యోతి, తండ్రి: కృపావరం, డోర్ నెం. 17-1-19/34, నరసాపురం, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా పాస్‌పోర్ట్ నెం. V4500100, ది.11-07-2025న నరసాపురం మా ఇంటి వద్ద నుండి నరసాపురం బస్టాండు వద్ద గల జిరాక్స్ సెంటరుకు వెళ్ళు మార్గములో పడిపోయినది. దొరికిన వారు సెల్: 81870 77105 కు తెలియజేయుగలరు.

కమ్మేసిన తుప్పలు.. తప్పని తిప్పలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు గ్రామ సచివాయలం ఎదురుగా ఉన్న విద్యుత్తు పరివర్తకాన్ని తుప్పలు కమ్మేశాయి. వర్షం వస్తే విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలుగుతోందని స్థానికులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి సత్వరం చర్యలు చేపడతామని విద్యుత్తు ఏఈఈ కొల్లి సుధాకర్ పేర్కొన్నారు.

ఖాళీ జాగాలతో కలవరం!

వ్యర్థాలు, మురుగుతో ఇక్కట్లు

పాలకొల్లు పట్టణ పరిధి బుధవారపు వీధిలో నివాసాల మధ్య ఖాళీ స్థలంలో ఇలా వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన, దోమలు, విషపురుగుల బెడదతో నిత్యం ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

లంకలకోడేరు పంచాయతీ పరిధి వెదుళ్లపాలెంలోని ఖాళీ స్థలంలో చెత్త వేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని.. రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు.

పాలకొల్లు మార్కెట్, సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోయి, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగి దోమలు, విష పురుగులకు ఆవాసాలుగా మారుతున్నాయి. పాలకొల్లు పట్టణం, సమీప గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య వెంటాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళ పాములు, విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు.

ఇదీ పరిస్థితి.. పాలకొల్లు పట్టణంలో ఎల్ఆర్‌పేట, వీవర్స్‌కాలనీ, లక్ష్మీనగర్, బంగారు చెరువుగట్టు తదితర ప్రాంతాల్లో, మండలంలోని పూలపల్లి, లంకలకోడేరు, దగ్గులూరు తదితర గ్రామాల శివారు ప్రాంతాల్లో సుమారు 3 వేలకు పైగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. వర్షాకాలంలో వీటిలో రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దోమలు, కీటకాలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. స్థలాల శుభ్రం చేయాల్సిందిగా వాటి యజమానులకు పురపాలక, పంచాయతీల అధికారులు నోటీసులు జారీ చేస్తుండగా కొద్ది మంది మాత్రమే స్పందిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

ఖాళీ స్థలాలను శుభ్రం చేయించేలా యజమానులకు అవగాహన కల్పిస్తున్నాం. నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపడుతున్నాం. మరోసారి యజమానులకు నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటాం.

- బి.విజయసారథి, పురపాలక కమిషనర్

వరినాట్లు ప్రారంభం

పోడూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ వరినాట్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని జగన్నాథపురం, పండితవిల్లూరు, మినిమించిలిపాడు గ్రామాల్లోని సుమారు 100 ఎకరాల్లో రైతులు నాట్లు పూర్తి చేశారు. కాలువల మరమ్మతుల కారణంగా ఈ ఏడాది నీటిని ఆలస్యంగా వదిలారు. దీంతో నారుమడులు వేయడం ఆలస్యమైంది. ప్రస్తుతం దమ్ములు చురుగ్గా సాగుతున్నాయి. దమ్ములో ఎకరానికి 25 కిలోల యూరియా, 150 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్ వేసుకుంటే వరికుదుళ్లు త్వరగా మూన తిరిగి ఏపుగా పెరుగుతాయని ఏఈవో బాలాత్రిపుర సుందరి తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 37/2018 in
O.S.No. 56/2011
Between:
D.Hr: Thotakura Srinivasa Raju
Vs
J.Dr: Chelluboina Varahala Rao

పై నెంబరు D.Hr డిక్రీ బాకీకి గాను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం నిమిత్తం ది. 29-07-2025 సం. తేదీన వాయిదా వేసియున్నారు. కావున కావలసిన వారు ది. 29-07-2025న ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టుకు వచ్చి పాట షరతులు తెలుసుకొని వేలం పాటలో పాడుకొనవచ్చును ఇందుమూలముగా తెలియచేయటం అయినది.

షెడ్యూలు ఆస్తి వివరం: పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్టర్ ఆఫీసులో చేరిన, యలమంచిలి మండలం, చింతదిబ్బ గ్రామం తాలూకా జిరాయితీ పల్లం R.S.No. 386/3 an extent of Ac. 0.40 cents or 4Aకు హద్దులు. **తూర్పు:** దిద్దుబోయిన కిశోర్, **పడమర:** చెల్లుబోయిన బులికాశియ్య, **ఉత్తరం:** ఇంజేటి సుబ్బారావు, **దక్షిణం:** పెన్మత్స తిరుమలరాజు.

With all easementry rights and fruit bearing trees
DHR కిమ్మత్తు రూ. 1,00,000/-
అమీనా కిమ్మత్తు: రూ. 2,40,000/-

Sd/- D.Subramanyem
ది. 11-7-2025 Advocate, Palakol
నర్సాపురం Cell: 98491 73674

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

స్వామివార్లకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరులో కొలువైన వరాల వేంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో కొలువైన శ్రీభూ సమేత వెంకటేశ్వరుడికి శనివారం ఆలయ అర్చకులు శేఖరాచార్యులు, సత్యనారాయణాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రకరకాల పుష్పాలు, తులసి మాలలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.

వాహనాల నిలుపుదలతో వెతలు

నిలుపుదల చేసిన వాహనాలు, పక్కనే పేరుకుపోయిన చెత్తా చెదారం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి ఎంపీడీవో కార్యాలయం వద్ద మలుపులో ప్రధాన రహదారిపై వాహనాలు నిలుపుదల చేయడంతో ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు ప్రమాద బారిన పడుతున్నారు. దీనికి తోడు చెత్తాచెదారం వేయడంతో విష సర్పాలు సంచరించుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాలు నిలుపుదల చేయకుండా, చెత్తా చెదారం వేయకుండా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి భాస్కర్ తెలిపారు.

గుబ్బాలమ్మకు సారె సమర్పణ

అలంకరణలో అమ్మవారు

పెంటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ముదునూరు గ్రామదేవత గుబ్బాలమ్మ ఆలయంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి భక్తులు సారె సమర్పించారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో బుద్ధన నారాయణ, దాసరి శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి మాతకి..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఆషాఢం పురస్కరించుకుని ఏలూరు రోడ్డులో కొలువైన వాసవి మాతకు శనివారం విశేష పూజలు చేశారు. ఆర్య వైశ్య సంఘం పెద్దలు అమ్మవారికి సుమారు 250 కేజీల మిఠాయిలతో సారెను సమర్పించారు. 500 మంది మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. వి.నటరాజు, చెన్నా నాగేంద్రరావు, నారాయణ పాల్గొన్నారు.

నిషేధం.. నిర్వేదం

పట్టణాన్ని ముంచుతున్న పాలిథిన్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:

పర్యావరణం, ఆరోగ్యానికి కీడు చేస్తున్న పాలిథిన్‌ను పూర్తిగా నిషేధించేందుకు పురపాలక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. ప్రజలు నూటికి 80 శాతం ప్లాస్టిక్ సంచులనే వినియోగిస్తున్నారు. కూరగాయలు, తినుబండారాలు ఇతర వస్తువులను ప్లాస్టిక్ సంచుల్లోనే తీసుకెళ్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికి ఇటు ప్రజలు, అటు వ్యాపారులు పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు కూడా చొరవ చూపితేనే ప్లాస్టిక్ నిషేధం సాధ్యపడుతుంది.

● పట్టణంలో రోజుకు సుమారు 70 టన్నుల చెత్త ఉత్పన్నమవుతోంది. వీటిలో దాదాపు 60 శాతం వరకు ప్లాస్టిక్ వ్యర్థాలే. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా పాలిథిన్ వాడకం నివారణకు చర్యలు చేపడుతున్నామని, విక్రయదారులపై కేసులు నమోదు చేస్తున్నామని అధికారులు చెబుతున్నా అవి తూతూ మంత్రంగానే సాగుతున్నాయి. నిబంధనలు అతిక్రమించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితిలో మార్పులు రావడం లేదు.

చెత్తకు నిప్పు పెట్టడంతో వెలువడుతున్న విషవాయువులు

అవగాహన అవసరం..

దుకాణదారులు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నారు. వాటికి బదులుగా భూమిలో త్వరగా కలిసి పోయే ప్లాస్టిక్ రహిత సంచులు అందుబాటులోకి వచ్చాయి. వీటిని వినియోగించేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. పాలిథిన్ వాడకంలో కలిగే అనర్థాల గురించి ప్రజలకు తెలియజేస్తే మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.

కఠిన చర్యలు.. పాలిథిన్ నిషేధించేందుకు కఠిన చర్యలు చేపడతాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తాం.

-ఏసుబాబు, కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 79950 67078
పెంటపాడు	: 79939 36123
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402

పెంటపాడు, న్యూస్‌టుడే : ? రావిపాడు యేసుబాబు కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగక ఎక్కడికక్కడ పేరుకుపోయింది. డ్రెయిన్లు పూడుకుపోయాయి. **- శ్రీనివాస్, స్థానికుడు**

✔ తక్షణమే చర్యలు తీసుకుంటాం. **-పెన్నాడ సూర్యనారాయణ, సర్పంచి**

? బీసీ కాలనీలో డ్రెయిన్లలో పూడిక తీసి చాలా కాలం అయ్యింది. మురుగు ఎక్కడికక్కడే నిలిచి పోతోంది. దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంటోంది. **- రమేశ్, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **- బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

తణుకు, న్యూస్‌టుడే: ? దువ్వ నుంచి ముద్దాపురం, కోనాల వెళ్లే రహదారి గోతులు పడి అధ్వానంగా ఉంది. **-స్థానికులు**

✔రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. **-యశ్వంత్, ఏఈ**

? బొమ్మలవీధి కాలువ పారక దుర్వాసన వస్తోంది. **-స్థానికులు**

✔ చర్యలు తీసుకుంటాం. **-శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

డ్రెయిన్ తవ్వకంపై రైతుల ఆందోళన

నిరసన తెలుపుతున్న అన్నదాతలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి బస్టాండ్ కూడలి నుంచి పాలూరు డ్యాం వరకు రూ.15 లక్షలు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణంపై రైతులు శనివారం నిరసన తెలిపారు. మురుగు పంట బోదెలో మురుగు కలిస్తే నష్టపోయే అవకాశం ఉందని, వెంటనే డ్రెయిన్ నిర్మాణం నిలిపి వేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు తంగా గంగాధర్ మాట్లాడుతూ పొలాల్లో మురుగు కలవడంతో పంట దెబ్బతిని, రైతులు నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వాపోయారు. అత్తిలి పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌ను సంప్రదించగా రహదారిపై వర్షపు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా నీరు పారేలా డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరణ ఇచ్చారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

18వ వార్డులో కరపత్రాలు అందజేస్తున్న బాబ్జీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. శనివారం వెంకట్రామన్నగూడెం, జగన్నపేట గ్రామాలు, పట్టణంలోని 18వ వార్డులో పట్టణ, గ్రామీణ అధ్యక్షులు పట్నాల రాంపండు, పరిమి రవికుమార్‌ల అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాబ్జీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యమిచ్చామన్నారు. పింఛన్ల పెంపు, గుంతల పూడ్చివేత, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం వంటి కార్యక్రమాలతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశ స్వామి, గొర్రెల శ్రీధర్, పద్మనాభుని మురళి తదితరులు పాల్గొన్నారు.

గూడెం అభివృద్ధికి కృషి

జడ్పీ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న బొలిశెట్టి, మద్దిపాటి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృషి చేస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన బొలిశెట్టితో కలిసి పట్టణంలోని జడ్పీ ప్రాంగణం, ఈత కొలను, క్రికెట్ స్టేడియంలను పరిశీలించారు. వెంకట రాజు మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యమిస్తూ బొలిశెట్టి చేస్తున్న చర్యలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జరగని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉంటానన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపోలో ఔట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ మేనేజరు ఏడీఎల్ సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. హెవీ లైసెన్స్ కలిగి ఉండి ఎటువంటి ప్రమాదాలు లేనట్లుగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నుంచి లేఖ తీసుకోవాలని పేర్కొన్నారు.

గణితం అధ్యాపకుడి కోసం..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గణితం బోధించేందుకు అధ్యాపకుడు కావాలని ప్రిన్సిపల్ నాగేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18వ తేదీన ముఖాముఖీ నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఉద్యోగం కల్పిస్తామన్నారు.

కోరుమిల్లి సొసైటీ అధ్యక్షుడిగా సాయి రమేశ్



అభినందనలు తెలుపుతున్న సర్పంచి, తదితరులు

పెంటపాడు, న్యూస్‌టుడే: కోరుమిల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన వల్లూరి సాయి రమేశ్, సభ్యులుగా కొండెద్ది బుల్లి రాజు, జేష్ఠ వెంకట సుబ్బారావులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం కోరుమిల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాయి రమేశ్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సాయి రమేశ్‌ను సర్పంచి ఉదయ భాస్కరరావు, కూటమి నాయకులు అభినందించారు. పుట్టా దేవావరప్రసాద్, దేవల్ల శివప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అదనపు న్యాయస్థానం మంజూరుకు కృషి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేశ్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న గూడెం న్యాయమూర్తులు, న్యాయవాదులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం న్యాయస్థానం పరిధిలో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ ఉన్న నేపథ్యంలో అదనపు సివిల్ జడ్జి కోర్టు మంజూరుకు కృషి చేస్తామని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టుపోలియో జడ్జి జస్టిస్ కె.సురేశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా న్యాయమూర్తుల సదస్సుకు హాజరైన ఆయన్ను తాడేపల్లిగూడెం 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా, బార్ అసోసియేషన్ సభ్యులు కలిసి గూడెం కోర్టు పరిధిలోని పలు సమస్యల గురించి విన్నవించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ అదనపు కోర్టు కోసం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్.శ్రీదేవి ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కోర్టు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శిరిగినీడి విజయకృష్ణ, ఈదా ఫరోత్ బాబు, యడవల్లి మణికంఠ తేజ, ఎస్వీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీవీఆర్ నెలవారీ సభ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో నెలవారీ సభా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు కళాకేంద్ర వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పేద కళాకారుడికి ఆర్థిక సహాయం చేయనున్నట్లు వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మొక్క నాటుతున్న వాకర్స్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాకర్స్ సభ్యులు పిలుపునిచ్చారు. ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ ఆధ్వర్యంలో గణేశ్‌నగర్‌లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వాకర్స్ ప్రాంగణంలో సభ్యులు ఒక్కో మొక్క నాటారు. పలువురు మాట్లాడుతూ.. మనిషి ఒక మొక్క నాటి దాని పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా వాకర్స్ అధ్యక్షురాలు వనచర్ల విజయలక్ష్మి, సభ్యులు రాగిరెడ్డి ప్రసాద్, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భీమారావు

హామీలు అమలు చేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి భీమారావు డిమాండ్ చేశారు. స్థానిక కపర్డీ భవనంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించి పేద ప్రజలకు రూ.15 లక్షలు ఇస్తామన్న మోదీ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడంతో పాటుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీపై నిలబడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మండల నాగేశ్వరరావు, ఎన్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యాన్ని అమ్ముతున్నారు

చిదిమేస్తున్న కల్తీ ఆహారం..

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే :

● పెంటపాడుకు చెందిన ఓ వ్యక్తి ఈ నెల 2న తాడేపల్లిగూడెం ఎస్వీ రంగారావు కూడలిలో ఓ పేరొందిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో బిర్యానీ తిన్నాడు. ఇంటికొచ్చిన గంటకు అతనికి కడుపులో నొప్పి, విరేచనాలు మొదలైయ్యాయి. తెల్లారేసరికి నీరస పడిపోవడంతో ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నాడు. బిర్యానీలో కల్తీ అవడంతో ఇలా అయిందని వైద్యుడు పేర్కొన్నారు.

● తాడేపల్లిగూడేనికి చెందిన ఓ వ్యక్తి భీమవరం రోడ్డులోని ఓ రెస్టారెంట్‌లో బిర్యానీ కొన్నాడు. ఇంటికి తీసుకెళ్లి భార్య, ఇద్దరు పిల్లలకు పెట్టాడు. తిన్న గంటకి వారికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. వైద్యుడిని సంప్రదిస్తే ఫుడ్ పాయిజన్ జరిగిందని చెప్పారు.

తాడేపల్లిగూడెంలో సుమారు 250కి పైగా ఆహార విక్రయ కేంద్రాలున్నాయి. ఇందులో 30 శాతం దుకాణాలకు అనుమతుల్లేవు. కేవస్, భీమవరం రోడ్డు, ఎస్వీఆర్ సర్కిల్, పెంటపాడు, అలంపురం కూడళ్లు, రైల్వేస్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో ఇలాంటి దుకాణాలే ఎక్కువ. నాణ్యత లేని నూనె, నిల్వ ఉంచిన మాంసం, కూరగాయలతో ఇష్టానుసారంగా ఆహారాన్ని తయారు చేసి విక్రయిస్తుండటంతో ప్రజలు అనారోగ్యం చెందుతున్నారు.

తనిఖీలు అంతంత మాత్రమే.. నిబంధనల ప్రకారం ఆహారం, మాంసం దుకాణాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు నమూనాలు సేకరించి కల్తీ జరుగుతుందా లేదా అని నిర్ధారించాలి. కానీ క్షేత్రస్థాయిలో తనిఖీలు సక్రమంగా జరగడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే మొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దుకాణాలపై తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.. ఫాస్ట్‌ఫుడ్ దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తాం. కల్తీ లేని ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటాం.

-ఎస్.ఆర్.రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నాగేంద్ర బాబు డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం కొబ్బరి తోటలోని ఓ ప్రైవేటు పాఠశాల శనివారం సెలవు ప్రకటించినప్పటికి తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. పట్టణంలోని పలు విద్యాసంస్థలు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని వాటిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సింధు, రవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బకాయిల విడుదలకు డిమాండ్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి డిమాండ్ చేశారు. స్థానిక సుబ్బారావుపేటలో శనివారం నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.6400 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందన్నారు. నిధులు విడుదల చేయక పేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ సభ్యులు సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మేధావుల చరిత్ర తెలుసుకోవాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రాచీన భారత దేశ చరిత్రలో మాలయోధులు, మేధావుల గొప్పదనం తెలుసుకోవాలని దళిత సాహిత్య పరిశోధక గ్రంథ రచయిత, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత అధికారి బొనిగల రామారావు అన్నారు. స్థానిక అశోక్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో భారతదేశ చరిత్రలో మాల యోధుల విశిష్టత, మాల మేధావుల పాత్రపై శనివారం కార్యశాల నిర్వహించారు. నేతల రమేశ్ అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ.. చారిత్రక ఆధారాలు, పురాతన గ్రంథాల్లోని పలు అంశాలను వివరించారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఐకాస ఛైర్మన్ చాగంటి సంజీవ్, మాజీ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, నాయకులు ప్రసాద్, సంతోశ్‌కుమార్, నాగేంద్రకుమార్, ఆనందశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

గురువులను పూజించడం మన సంస్కృతిలో భాగం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదని, భారతీయ సంస్కృతిలో ఆయన్ను పూజించడం భాగమని రాష్ట్రీయ స్వయం సేవక్(ఆర్ఎస్ఎస్) జిల్లా ప్రచారక్ విశ్వనాథ్ అన్నారు. నారాయణపురం శ్రీనివాస రైతు భవనంలో శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు రమేశ్, వీర రాఘవులు, సత్యనారాయణ, దుర్గారావు, శోభారాణి, రోహిత్, సతీశ్ పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడి దుర్మరణం

గణపవరం, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన ఆగి ఉన్న సెప్టిక్ ట్యాంకు లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన మొయ్యేరులో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. చిలకంపాడుకు చెందిన గాలి సత్యనారాయణ(35) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై అత్తిలి నుంచి పిప్పర వైపు వస్తుండగా.. మొయ్యేరు వద్ద వాహనం అదుపు తప్పి లారీని ఢీకొంది. ఈ ఘటనలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద స్థలిని ఎస్సై నారాయణ పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దుకాణంలో అగ్ని ప్రమాదం

తణుకు, న్యూస్‌టుడే: ఆలమూరు వారి వీధిలోని అంజనా టవర్స్ మొదటి అంతస్తులోని సీహెచ్ స్వామి దుస్తుల దుకాణంలో శనివారం తెల్లవారుజామున షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణాన్ని ఆనుకుని ఉన్న బొల్లా చంద్రశేఖర్ ఫ్యాన్సీ షాపునకు మంటలు అంటుకొని పెద్ద ఎత్తున్న మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు దుకాణ యజమానులు, అగ్ని మాపక కార్యాలయానికి సమాచారం అందించారు. అయితే తణుకు అగ్నిమాపక కేంద్రంలోని వాహనం మరమ్మతులకు గురవ్వడంతో అత్తిలి నుంచి వచ్చిన అగ్నిమాపక వాహనంతో సిబ్బంది మంటలు అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అత్తిలి అగ్రిమాపక అధికారి గంగరాజు తెలిపారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాహనం ఆలస్యంతో.. అగ్నిమాపక వాహనం ఆలస్యంతో దుకాణాల్లో వస్తువులు 70శాతం దగ్ధమయ్యాయి. తణుకు అగ్నిమాపక కేంద్రంలోని వాహనం గత రెండు రోజులుగా మరమ్మతులకు గురవ్వడంతో సుమారు 20 కి.మీ. దూరం నుంచి అగ్నిమాపక వాహనం రావాల్సి వచ్చింది. ప్రమాద స్థలానికి కూతవేటు దూరంలో ఉన్న తణుకు అగ్నిమాపక వాహనం వచ్చి ఉంటే ఆ స్థాయిలో ప్రమాదం సంభవించేది కాదని స్థానికులు చెబుతున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆరిమిల్లి

బాధితులను పరామర్శించిన రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితులను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. స్థానిక ఆలమూరు వారి వీధిలో వస్త్ర, ఫ్యాన్సీ దుకాణంలో విద్యుదాఘాతంతో జరిగిన ప్రమాదంలో పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం తెలుసుకున్న రాధాకృష్ణ ఘటనా స్థలానికి వెళ్లి యజమానులను పరామర్శించారు. ప్రభుత్వం పరంగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 వేల ఎకరాల్లో సాగు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలో ఈ సార్వా సీజన్‌లో సుమారు 25 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నారాయణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటలో నత్రజని వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. నాట్లు వేసేముందు ఎకరానికి 20 కేజీల ఎంటీపీ వేసుకోవాలన్నారు. మండలంలో నాలుగు సొసైటీలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, 355 టన్నుల యూరియా సమకూర్చినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్క రైతు పంట బీమా చేయించుకోవాలన్నారు.

మద్యపానం హానికరం

కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ అధికారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైతే అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడతారని ఎక్సైజ్ సీఐ స్వరాజ్య లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని ఎఫ్‌సీఐ గోదాముల వద్ద శనివారం మద్యపానం, మత్తు పదార్థాల వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మద్యానికి ఎంత దూరంగా ఉంటే కుటుంబ పరిస్థితులు అంత బాగుంటాయన్నారు. కార్మికులతో మద్యానికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సైలు మురళీ మోహన్, ఆర్. దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: మత్తుతో శరీర అవయవాలు దెబ్బతినడంతో పాటు మానసికంగా క్షీణించి పోతారని ఎక్సైజ్ ఎస్సై లక్ష్మి పేర్కొన్నారు. కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ (కేర్) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మత్తుతో స్వల్ప, దీర్ఘ కాలిక వ్యాధులు సంభవిస్తాయన్నారు. బానిసైన వారికి వ్యసనం నుంచి బయట పడేందుకు అవసరమైన కౌన్సెలింగ్, పునరావాస కేంద్రాలు భీమవరం, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘన చరిత్రకు రూపం పోసి!

నేడు నరసాపురంలో 'జయహో ఛత్రపతి శివాజీ' నాటక ప్రదర్శన

పోడూరు, న్యూస్‌టుడే: ఎదురులేని ధీరత్వంతో.. పదునైన యుద్ధ వ్యూహాలతో శత్రు మూకలను మట్టి కరిపించిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ. హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా సామ్రాజ్య విస్తరణకు ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలను నేటితరానికి తెలియజేసేందుకు విజయవాడకు చెందిన విశ్రాంత నేర పరిశోధన అధికారి పీవీఎన్ కృష్ణ 'జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్' నాటికకు రూపం పోశారు. 60 మంది కళాకారులతో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఈ నాటికను దిగ్విజయంగా ప్రదర్శించారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు నరసాపురం వైఎన్ కళాశాల ఆడిటోరియంలో సంస్కార భారతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని ప్రదర్శించనున్నారు. అనుభవజ్ఞులైన కళాకారులతో పాటు పరిశోధన విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, పీజీ విద్యార్థులు ఈ నాటికలో పలు పాత్రలకు జీవం పోస్తున్నారు. శివాజీ గురువు దాదాజీ కొండ్ దేవ్ పాత్రను పాలకొల్లు ఛాంబర్స్ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు, దొడ్డిపట్ల గ్రామానికి చెందిన సినీ పాటల రచయిత అనంతశ్రీరామ్ తండ్రి సీవీవీ సత్యనారాయణమూర్తి పోషిస్తున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

తణుకు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వృద్ధురాలు ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. తణుకు మండలం దువ్వ జాతీయ రహదారిపై ఇటీవల వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన సుమారు 65 సంవత్సరాల వృద్ధురాలిని స్థానికులు తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు తణుకు గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వృద్ధురాలికి సంబంధించిన వారు గ్రామీణ పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

జూద శిబిరంపై దాడి

పెంటపాడు, న్యూస్‌టుడే: జూద శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మీనవల్లూరు శివారులో శనివారం సాయంత్రం కొందరు జూదం ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేయగా ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.9,500 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

WANTED TEACHERS

We are inviting for interviews to aspired dedicated and experienced teachers in the given posts.

S.No.	Category	Class	Subject
1	Pre-primary	NUR, LKG, UKG	Mother Teacher
2	Primary	I-V	English, Maths, Hindi, EVS & Scicence
3	High School	VI-X	Telugu, Hindi, IIT (Physics and Chemistry) & Maths
4	Vice-principal & Academic Co-ordinators, PET		

Gowtham Model School

Sajjapuram, Tanuku, Contact: 91827 78479, 82475 53030

(c) eenadu

రథోత్సవంలో సౌమ్యనాథస్వామికి చేతులెత్తి నమస్కరిస్తున్న భక్తులు

రథం కదిలి.. భక్తజనం మురిసి

నందలూరు, న్యూస్‌టుడే: సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. తొలుత పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను కొలువు దీర్చారు. అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గోవింద నామస్మరణ మధ్య రథం ముందుకు కదిలింది. రథాన్ని లాగేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు పోటీ పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

● **రాజంపేట గ్రామీణ:** రాజంపేట మండలం తాళ్లపాకలో వార్షిక బ్రహ్మోత్సవాలను తితిదే అధికారులు శనివారం కనులపండువగా నిర్వహించారు. తొలుత శ్రీదేవి భూదేవి సమేతుడైన చెన్నకేశవస్వామిని రథంపై కొలువుదీర్చి గ్రామంలో ఉత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమాలు అలరించాయి.

ఉత్సవంలో కోలాటం ప్రదర్శిస్తున్న భక్తులు

పోలీసుల భయంతో ఊరంతా పరారీ

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె మేజర్ పంచాయతీ పరిధిలోని పక్కీరుపల్లె వాసులకు ఇప్పుడు పోలీసుల భయం పట్టుకుంది. తమను ఎక్కడ అరెస్టు చేస్తారో అనే ఆందోళనతో గ్రామస్థులు ఇళ్లు విడిచి పరారయ్యారు. దీంతో ఆ ఊరిలో ఏ వీధి చూసినా జన సంచారం లేకుండా నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇటీవల అదృశ్యమైంది. దీంతో పక్కీరుపల్లె వాసులు ఈ నెల 7న ఆందోళన చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. కొందరు వ్యక్తులు కుట్ర చేసి గ్రామస్థులను రెచ్చగొట్టి ఆందోళన చేయించారని భావించారు. దీంతో పోలీసు స్టేషన్‌పై దాడి, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారంటూ 162 మందికి పైగా సదరు గ్రామస్థులపై కేసు నమోదు చేశారు. అందులో ఇది వరకే కొందరిని అరెస్టు చేశారు. మిగిలిన వారిని సీసీ ఫుటేజీ, వీడియోల ఆధారంగా గుర్తించే పనిలో పడ్డారు. నిందితుల కోసం తరచూ ఆ గ్రామానికి సైరన్‌తో కూడిన పోలీసు వాహనం వస్తుండడంతో పక్కీరుపల్లె వాసులు భయపడుతున్నారు. అరెస్టుల భయంతో చాలా మంది ఊరొదిలి వెళ్లిపోయారు. ఈ విషయమై పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ మాట్లాడుతూ. . ఎవరు చేసుకున్న కర్మ వారు అనుభవించక తప్పదని., అంతా వారు చేసుకున్నదూ అని.. తామెవ్వరినీ అకారణంగా వేధించబోమని వ్యాఖ్యానించారు.

జన సంచారం లేకుండా ఖాళీగా ఉన్న పక్కీరుపల్లె

కోళ్లు.. పేదరికంపై పోరాటానికి దువ్వనున్నాయి కాళ్లు

● కడక్‌నాథ్ పౌల్ట్రీ ప్రాజెక్ట్ పునః ప్రారంభం

● పెంపకంపై ఔత్సాహికులకు ప్రోత్సాహం

పెరటి కోళ్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఈనాడు, కడప: పేదరికంపై పోరాటానికి.. గెలిచి ప్రజలందరూ మెరుగైన జీవితాలు సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 విధానాన్ని తీసుకొచ్చింది. ఇందుకుగాను అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇంటింటి సర్వేలతో పేదల వివరాలు, అవసరాలను ఇప్పటికే గుర్తించింది. ఎంపిక చేసిన లబ్ధిదారులకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు కృషిచేస్తోంది. ఇందులో పెరటి కోళ్ల పెంపకం ఒకటి. వైఎస్సార్ జిల్లా ఊటుకూరులోని కడక్‌నాథ్ పౌల్ట్రీ ప్రాజెక్ట్‌ను పీ-4 విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రభుత్వానికి ఆర్థిక బాధ్యత లేకుండా కోళ్ల పెంపకంలో ఆసక్తి ఉన్న ప్రైవేట్ ఏజెన్సీకి నిర్వహణ బాధ్యత అప్పగించింది. సదరు సంస్థ ఇప్పుడు కార్యకలాపాలు ప్రారంభించింది. ఇక్కడి నుంచి వివిధ జాతుల కోడిపిల్లలను ఔత్సాహికులకు అందిస్తూ.. పెంపకంతో జీవన ప్రమాణాలు పెంచుకునే దిశగా చర్యలు చేపట్టింది.

● **ఆహార భద్రత.. ఆర్థిక సాధికారత:** కడపలోని స్టేట్ హేచరీ శిక్షణ కేంద్రం ద్వారా మొదటి విడతగా పది వేల మందికి శిక్షణ ఇవ్వాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. గ్రామీణ జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాలు, రైతులు, గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ అందించనున్నారు. అనంతరం ఎనిమిది రకాల జాతుల కోడి పిల్లలను లబ్ధిదారులకు సరఫరా చేస్తారు. వీటి పెంపకంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆహార భద్రత, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు పడనున్నాయి.

ఏపీ స్టేట్ హేచరీస్ కార్యాలయం

● **ఆగస్టు 15 నుంచి మొదలు:** ఈ విషయమై కడప పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు **డాక్టర్ ఎల్ గీతాప్రియ** మాట్లాడుతూ.. పెరటి కోళ్ల పెంపకానికి సంబంధించి పది వేల మందికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కోళ్ల పెంపకం, సాంకేతిక సహకారం, వ్యాధి నియంత్రణ, మార్కెటింగ్ అనుసంధానం వంటి అంశాలపై శిక్షణలో అవగాహన కల్పిస్తామని వివరించారు. ఆగస్టు 15 నుంచి శ్రీకారం చుడతామని.. కడపలో రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబరు 9490515868 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

కడప సంజీవని గండికోట

● జిల్లా తాగు, సాగునీటికి కల్పతరువు

● హైడ్రో పవర్ ఉత్పత్తి దిశగా అడుగులు

గండికోట జలాశయం

కొండాపురం, న్యూస్‌టుడే: గాలేరు- నగరి పథకం సీమ జిల్లాలకు గుండెకాయ వంటిది. కర్నూలు జిల్లాలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా జలాలు 182 కి.మీ ప్రయాణించి అవుకు సొరంగం మార్గం ద్వారా గండికోట చేరుతాయి. 26.85 టీఎంసీల నీరు నిల్వ చేసేలా ఈ ప్రాజెక్ట్ నిర్మించారు. ఇక్కడి నుంచి మైలవరానికి నీటిని తరలించవచ్చు. జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా వామికొండ, సర్వరాయ సాగర్ జలాశయాలకు అందించొచ్చు. గండికోట రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా పైడిపాళెం, సీబీఆర్ జలాశయాలకు నీటిని తరలించేలా రూపొందించారు. ఈ ఆరింటి నిల్వ సామర్థ్యం 54.297 టీఎంసీలు. గండికోట ప్రాజెక్టు నుంచి ఆయా జలాశయాలకు నీటిని పంపి సాగు, తాగు అవసరాలకు సద్వినియోగం చేసుకుంటున్నారు.

● **దాహార్తి తీర్చే పెద్ద దిక్కు:** కొండాపురం మండలంలో నిర్మించిన గండికోట జలాశయం కేవలం మండల వాసులకే కాకుండా ముద్దనూరు మండలానికి తాగునీరు అందిస్తోంది. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గానికి తాగునీరు సరఫరా చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి ఉన్న సమయంలో జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, కమలాపురం, కడప తదితర ప్రాంతాలకూ అందిస్తుంటారు. ఇక్కడి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లా కుప్పం వరకు తాగునీరు అందించేలా రెండు విడతల్లో పనులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ పనులూ త్వరలో ప్రారంభం కానున్నాయి.

● **జల విద్యుత్తు తయారీకి కేంద్ర బిందువు:** జల విద్యుత్తు తయారీకి కొండాపురం మండలం కేంద్ర బిందువుగా మారనుంది. కె.బొమ్మేపల్లె రెవెన్యూ పొలాల్లో 191.64 ఎకరాల్లో 1,800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ప్లాంట్ పనులను అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్టు చేపట్టింది. నీటి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు పనులు శరవేగంగా సాగుతున్నాయి. కొప్పోలు పొలంలో 360 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్‌ప్లాంట్ స్థాపనకు చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ త్వరలో పనులు చేపట్టనుంది. గండికోట వెనుక జలాల ఆధారంగా ఏర్పాటు కానున్న ఈ సంస్థల్లో ఎందరో నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నాయి.

● **సాగుకు వరంలా కృష్ణా జలాలు:** కృష్ణాజలాలతో ఉమ్మడి కడప జిల్లా లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. మైలవరం, సర్వరాయసాగర్, వామికొండ, పైడిపాళెం, సీబీఆర్ పరిధిలోని ఆయకట్టు భూములకు నీటిని అందిస్తున్నారు. దీంతో పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల్లో పంటలకు నీటి తడులు అందుతున్నాయి. రానున్న రోజుల్లో సాగు విస్తరణ పెంచేలా ప్రభుత్వం కృషి చేస్తోంది.

జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా ప్రవహిస్తున్న జలాలు

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసుల పిల్లలు చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన 63 మంది పోలీసుల పిల్లలకు ఉపకార వేతనం, ప్రశంసా పత్రాలు అందజేశారు. కడప పోలీసు ఆవరణలోని పెన్నార్ సమావేశం మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. మంచిగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పోలీసు పిల్లలు చక్కగా చదివి ప్రశంసా పత్రాలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈసీ సభ్యులు ఏప్రిన్‌తో పాటు పలువురు ఉన్నారు.

ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎస్పీ అశోక్ కుమార్.. చిత్రంలో పోలీసులు

కేసీ కాలువకు సాగు నీరు విడుదల రేపు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: కుందూ నదిపై నిర్మించిన రాజోలి ఆనకట్ట ద్వారా కేసీ ప్రధాన, చాపాడు ఛానల్ కాలువలకు ఈ నెల 14న సాగు నీరు విడుదల చేయనున్నట్లు ప్రొద్దుటూరు, మైదుకూరు ఏఈలు ఆశాజ్యోతి, గురు మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రులు బి.సి.జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ. ఫరూక్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏఈలు తెలిపారు. తద్వారా ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, కడప నియోజకవర్గాల్లోని 81,232 ఎకరాలకు నీరు అందనుందని, రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.
❖ Civil Engineering
❖ Electrical and Electronics Engg.
❖ Mechanical Engineering
❖ Electronics and Communication Engg.
❖ Computer Science & Engineering
❖ Artificial Intelligence & Data Science
❖ CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma
❖ Electrical and Electronics Engg.
❖ Electronics and Communication Engg.
❖ Computer Engineering
● M-Tech.
● MCA
● MBA
For Admissions Contact :
9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

గబ్బిలాలు.. ఆ ఊరి దేవతా పక్షులు



దిగువకు తలను ఉంచి కాళ్లతో కొమ్మలు పట్టుకుని వేలాడే గబ్బిలాలను చూస్తే చాలామంది భయపడుతుంటారు. మైదుకూరు మండలం దయాంఖాన్‌పల్లె ఆ ఊరి వాసులకు మాత్రం అవి దశాబ్దాలుగా నేస్తాలు. ఇక్కడ ఓ చింతచెట్టుకు వందల సంఖ్యలో వేలాడుతూ కనిపిస్తుంటాయి. చీకటి పడగానే ఆహార వేటకు బయలుదేరి వెళ్తాయి. తిరిగి చెట్టు వద్దకు చేరుకుని సేదతీరుతుంటాయి. పగటి వేళలో వాటికి ఇతరులెవరూ హాని తలపెట్టకుండా గ్రామస్థులు కంటికి రెప్పలా కాపాడుకుంటుంటారు. పెద్దల కాలం నుంచి కనిపిస్తున్న ఈ పక్షులను తామంతా గవాజీ పక్షులుగా పిలుస్తామని.. దేవతామూర్తులుగా పరిగణిస్తామని దయాఖాన్‌పల్లె వాసులు చెబుతుంటారు. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

SRINIVASA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Affiliated to JNTUA, Anantapuramu & Approved by AICTE, New Delhi
AUTONOMOUS
SITS STRIVE FOR EXCELLENCE
ACCREDITED WITH GRADE A NAAC
Courses Offered
B.TECH
CIVIL ENGINEERING (CE)
ELECTRICAL AND ELECTRONICS ENGINEERING (EEE)
ELECTRONICS AND COMMUNICATION ENGINEERING (ECE)
COMPUTER SCIENCE & ENGINEERING (CSE)
ARTIFICIAL INTELLIGENCE & MACHINE LEARNING (AI&ML)
ARTIFICIAL INTELLIGENCE & DATA SCIENCE (CSE - AIDS)
DIPLOMA - CME, ECE, EEE
M.Tech - CSE, VLSI SD, EPS
MCA
COUNSELLING CODE
SRTS
Transportation From:
Duvvuru, Vanipenta, Mydukur, G.V.Satram, Kamalapuram, Vontimitta, Kadapa Town.
For admissions Contact Cell: 9299992810, 8074000640.
B.SRINIVASULU, Chairman.
Hyderabad - Chennai by-pass Road, Near Devuni Kadapa Arch, Ukkayapalli, Kadapa - 516002.

అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్నిర్మాణంపై సమీక్ష

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: భారీ వరదలతో 2021 నవంబరు 19న రాజంపేట మండలం ఆకేపాడు సమీపంలోని అన్నమయ్య సాగు నీటి ప్రాజెక్ట్ కట్ట తెగిపోయింది. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వ హయాంలో పలు దఫాలుగా ప్రాజెక్ట్ పునర్నిర్మాణానికి సంబంధించి అధికారులు కాగితాల్లో కసరత్తు చేసినప్పటికీ ఎలాంటి కదలిక లేకపోయింది. కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు ఐదుగురితో కూడిన నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. సదరు కమిటీతో కడపలోని జల వనరుల శాఖ సీఈ రామచంద్రమూర్తి కార్యాలయంలో జిల్లా అధికారులు శనివారం సమీక్షించారు. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం, పైనుంచి వచ్చే వరద ప్రవాహమెంత, ప్రాజెక్టు నిర్మాణ తీరు, గేట్ల అమరిక, ఆయకట్టు, తెగిన విధానం తదితర అంశాలపై సమీక్షించారు. అదే స్థానంలో ప్రాజెక్టు నిర్మించాలా? మట్టి కట్టతోనా? కాంక్రీట్‌తోనా? గతంలో ఎన్ని గేట్లుండేవి.. ఇప్పుడు ఎన్ని ఏర్పాటు చేయాలి అనే విషయాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. నిర్మాణంలో భాగంగా జిల్లా అధికారులతో కలిసి కమిటీ బృందం అన్నమయ్య ప్రాజెక్ట్ ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించనుంది.

మూఢత్వంపై పోరాటం.. ప్రజా చైతన్యమే లక్ష్యం

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు, విజ్ఞానాన్ని పంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తోన్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు. జవివే రాష్ట్ర మహాసభలు కడప నగరంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా తెదేపా జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యుడు భూపేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలోని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించడం సాహసోపేతమన్నారు. జవివే వ్యవస్థాపకుడు బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేయడం, అన్ని రంగాల్లో సంతులిత అభివృద్ధిని సాధించేలా ఉత్సాహపరచడంలో సంఘం తనవంతు పాత్ర పోషిస్తోందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పద్మజ, కడప నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర మాట్లాడుతూ.. భావి భారత పౌరుల సమగ్ర వికాసానికి జవివే అవిరళ కృషి సాగిస్తుండటం అభినందనీయం అన్నారు. అనంతరం మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా 'గాజు పెంకులపై నడక' కార్యక్రమం చేపట్టారు. పలువురు విద్యార్థులు కాళ్లకు ఎలాంటి గాయాలు కాకుండా శాస్త్రీయంగా గాజు పెంకులపై నడిచి ఆశ్చర్యపరిచారు. మహాసభలో జన చైతన్య సంఘం నాయకులు బ్రహ్మయ్య, జవివే రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ కుమార్, నాయకులు గోపాల్‌నాయక్, విశ్వనాథ, కృష్ణాజీ, శ్రీనివాసులు, సనావుల్లా, మహమ్మద్‌మియా, స్వరాజ్యలక్ష్మి, వెంకటరామిరెడ్డి బసవన్న, చలపతి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాజు పెంకులపై నడుస్తున్న ఓ చిన్నారి

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN
(AUTONOMOUS)
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE RAVW
G. PULLAIAH COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
(AUTONOMOUS)
KURNOOL - ANDHRA PRADESH
EAPCET CODE PCEK
BEST IN CAMPUS PLACEMENTS
1100+ Students Placed (2023-24 & 2024-25)
HIGHEST PACKAGES 27 LPA Walmart Global Tech 25 LPA CATALOG
AVERAGE PACKAGE 6.5 LPA
COURSES OFFERED
RAVW
UG : CSE | CAI | ECE
PG: M.Tech - CSE
PCEK
UG: CSE | CAI | ECE | EEE | CIV | MEC
PG: MBA, M.Tech : CSE | DECS | EPS
RANKINGS / ACCOLADES
India Today 4th Rank Top Colleges Nationwide
Competition Success Review 8th Rank Top Colleges of Excellence Nationwide
The Week 74th Rank Top Phase Engineering Colleges (South Zone)
NPTEL 'AA' Rating Best Performer
Careers 360 AAA+ Rating Among India's Best Engineering Colleges
CERTIFICATIONS AT A GLANCE
Yearly 400+ Certifications in Linguaskill
Yearly 400+ Certifications in wipro
Yearly 95% Certifications in NPTEL
INDUSTRY / ACADEMIA PARTNERS
CAMPUS TRAINING COLLABORATION
Safe & Secure Hostel Facility Available for Women Students
For Admissions +91 8639756876 / 8639756663 / 8639756669
www.recw.ac.in / www.gpcet.ac.in

మండలానికి మరో 50 మినీ గోకులాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఎండా, వాన, చలి గాలుల నుంచి పాడి పశువులకు పాకలే రక్షణ కవచాలు. వీటి నిర్మాణం పోషణలో ఎంతో అవసరం. కొందరు పోషకులు ఆర్థిక భారం భరించలేక ఏర్పాటు చేసుకోలేరు. ఈ నేపథ్యంలో నిర్మాణానికి ఆసక్తి చూపే ఔత్సాహిక పశు పోషకులకు రాయితీల రూపంలో ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతేడాది కంటే ఈసారి మినీ గోకులం యూనిట్ల సంఖ్యను మరింత పెంచింది. ఔత్సాహిక సన్న, చిన్నకారు, బక్క రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మండలానికి యాభై మినీ గోకులం యూనిట్లు మంజూరు చేయనుంది. గతేడాది ఖరారు చేసిన ధరలనే ఈసారి కూడా అమలు చేయనుంది. అదే సమయంలో పాకల నిర్మాణ ఆకృతిలో స్వల్ప మార్పులు చేసింది. గతంలో మేత వేయడానికి ఒక వైపున గాడి నిర్మించుకునేలా అనుమతిచ్చింది. ఇకపై మధ్యలో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. తద్వారా రెండు వైపుల నుంచి పశువులు గడ్డి తినే సౌలభ్యం ఉంటుంది.

● **ఆశావహులకు సువర్ణావకాశం:** మినీ గోకులం అవసరమైన రైతులు పశుసంవర్ధక శాఖ, జిల్లా యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులకు దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. సన్న, చిన్నకారు, బక్క రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యం ఇస్తారు. రెండు పశువులు ఉంటే యూనిట్ విలువ రూ.1.15 లక్షలు, నాలుగింటికి రూ.1.85 లక్షలు, ఆరింటికి రూ.2.30 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 90 శాతం నిధులు, లబ్ధిదారుల వాటా 10 శాతం వెచ్చించాల్సి ఉంటుంది.

● **అర్హులకు మంజూరు చేస్తాం:** ఆదిశేషారెడ్డి, పథకం సంచాలకుడు, జిల్లా నీటియాజమాన్య సంస్థ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈసారి మండలానికి యాభై మినీ గోకులం యూనిట్లు ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే పశు పోషకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించాలని క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని ఆదేశించాం. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అర్హులైన వారికి మంజూరు చేస్తాం. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

చర్లపల్లి నుంచి ధర్మవరానికి ప్రత్యేక రైలు

పీలేరు, ములకలచెరువు, న్యూస్‌టుడే: చర్లపల్లి నుంచి ధర్మవరానికి ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం నుంచి ఈ రైలు రాకపోకలు సాగించనుంది. ఈ రైలు చర్లపల్లి నుంచి నల్గొండ, మిరియాలగూడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, శ్రీకాళహస్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల, పీలేరు, కలికిరి, మదనపల్లె, కదిరి మీదుగా ధర్మవరం వరకు నడుస్తుంది. ఈ నెల 13, 20, 27, ఆగస్టు 3, 10, 17, 24 తేదీల్లో చర్లపల్లి నుంచి ధర్మవరం వరకు, అలాగే ఈ నెల 14, 21, 28, ఆగస్టు 4, 11, 18, 25 తేదీల్లో ధర్మవరం నుంచి చర్లపల్లికి నడుస్తుంది.

(c) eenadu

నేటి నుంచి అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్డు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-16 పురుషుల మల్టీడే క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 13 నుంచి 31వ తేదీ వరకు కడపలోని వైఎస్ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం / కేఒఆర్ఎం మైదానాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జట్లు పోటీ పడనున్నాయని తెలిపారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు కడప-చిత్తూరు జట్లు, 17 నుంచి 19వ తేదీ వరకు కడప-కర్నూలు జట్లు, 21 నుంచి 23వ తేదీ వరకు కడప-నెల్లూరు జట్లు, ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు కడప-అనంతపురం జట్లు పోటీపడనున్నాయన్నారు.

16న గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

కడప విద్య, న్యూస్‌టుడే: వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని 24 అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతుల ప్రవేశానికి ప్రవేశ పరీక్ష రాసి సీట్లు లభించని విద్యార్థులు ఈ నెల 16న కడప నగరంలోని చిన్నచౌక్ గురుకుల పాఠశాలలో జరగనున్న కౌన్సెలింగ్‌కు హాజరై సీట్లు పొందొచ్చని గురుకులాల సమన్వయకర్త ఉదయశ్రీ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా ప్రవేశాలు పొందాలనుకునే వారూ కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చని తెలిపారు.

చిన్నారులు... తైక్వాండోలో చిచ్చర పిడుగులు

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

తైక్వాండో పోటీలో చిన్నారులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపారు. చిన్ననాటి నుంచే తైక్వాండో శిక్షణ పొందుతూ మైదానంలో ప్రతిభ చూపారు. ప్రొద్దుటూరు పట్టణంలో వైవీఎస్, అనిబిసెంటు పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో పాటు ఆకాశమిలు ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, తదితర ప్రాంతాలకు చెందిన చిన్నారులకు తైక్వాండోలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. చదువుతో పాటు ఆత్మరక్షణతోపాటు మానసికొల్లాసం పెంపొందించేందుకు తల్లిదండ్రులు శిక్షణ అందిస్తున్నారు. చిన్నారుల ప్రతిభను వెలికితీయడానికి మైనర్ తైక్వాండో అకాడమీ కోచ్ సలీం సాధన చేయిస్తున్నారు.

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం, ఎర్రగుంట్ల

ఒలింపిక్స్‌లో పాల్గొనడమే ధ్యేయం

పెన్నానగర్‌కు చెందిన హుస్సేన్ ఆరో తరగతి చదువుతున్నారు. మూడేళ్ల నుంచి చదువుతో పాటు గేమ్స్‌లో కూడా రాణిస్తున్నారు. గతేడాది సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రంలో రెండుసార్లు స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో ప్రతిభ చూపారు. ఇటీవల హరిద్వార్‌లో జాతీయస్థాయిలో కాంస్య పతకాన్ని సాధించారు. ఒలింపిక్స్‌లో పాల్గొనడమే తన లక్ష్యమంటున్నాడు.

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం

ఫాతిమా... పెన్నానగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి శిక్షణ తీసుకుంటోంది. గతేడాది జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాటు తాడిపత్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైంది. హరిద్వార్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలో కాంస్యపతకం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యంగా చెప్పారు.

ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించాలి

ఈ బాలిక పేరు **ఖాన్‌షారూహుల్లా.** పదో తరగతి చదువుతోంది. కొన్నేళ్ల నుంచి తైక్వాండో పోటీల్లో శిక్షణ తీసుకుంటోంది. ఈ విద్యార్థి తండ్రి రూహుల్లా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ నాలుగుసార్లు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపారు. గత అక్టోబరు మాసంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది.

హత్య కేసులో నిందితురాలి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ మోహన్

ఖాజీపేట, న్యూస్‌టుడే: గత నెల 11వ తేదీన మండలంలోని అప్పనపల్లి గ్రామంలో జరిగిన శ్రీనివాసులు (50) హత్య కేసులో ఆయన రెండో భార్య సునీతను అరెస్టు చేసినట్లు సీఐ మోహన్ తెలిపారు. శనివారం సీఐ ఖాజీపేటలో విలేకరులతో మాట్లాడారు. శ్రీనివాసులుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య లక్ష్మీదేవితో వివాహమైన కొన్నేళ్లకు ఆయన విడిపోయారు. మొదటి భార్యకు తెలియకుండా చాపాడులోని తిప్పిరెడ్డిపల్లెకు చెందిన సునీతతో 15 ఏళ్ల కిందట పెళ్లైంది. ఈ విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరులో ఉన్న మొదటి భార్య కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో జూన్ 11న రాత్రి శ్రీనివాసులు మద్యం మత్తులో పిల్లల ముందే సునీతను వేధించడంతో వారి మధ్య ఘర్షణ జరిగింది. ఆమె భర్తను నెట్టడంతో మంచంకొమ్మ తగిలి కిందపడ్డాడు. అతను మళ్లీ పైకిలేస్తే తనను చంపుతాడని భయంతో పక్కనే ఉన్న కర్రతో తలపై కొట్టడంతో చనిపోయాడు. ఈ ఘటనను శ్రీనివాసులు చక్కెర వ్యాధి భరించలేక చీరతో ఉరి వేసుకున్నాడని సునీత బంధువులను నమ్మించింది. మొదటి భార్యకు చెప్పకుండా అంత్యక్రియలు నిర్వహించారు. మొదటి భార్య ఫిర్యాదుతో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని ఈనెల రెండో తేదీన వెలికితీసి రిమ్స్ వైద్యులు పోస్టుమార్టం చేశారు. శ్రీనివాసులు తల వెనుక భాగంలో బలమైన గాయం ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కేసులో సునీతను అరెస్టు చేసి మైదుకూరు కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించారని సీఐ వివరించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న బాల దస్తగిరి కుమార్తె నజ్మా (24) అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. నజ్మాను రెండేళ్ల కిందట రాజంపేటకు చెందిన జానీబాషాకు ఇచ్చి పెళ్లి చేశారు. గత మూడు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆమెను కొద్దిరోజుల కిందట తన తండ్రి ఇంటికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందించారు. గురువారం తల్లి బేల్దారి పనికి పోగా నజ్మా వాంతులు చేసుకుంటూ అపస్మారకస్థితికి గురవడంతో కుటుంబ సభ్యులు గుర్తించి 108 వాహనంలో కడపలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి బాలదస్తగిరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురి దుర్మరణం

లక్ష్మీనారాయణ, పడిగే కృష్ణఫర్, బాలనాగయ్య, సుబ్బరాయుడు (పాతచిత్రాలు)

బద్వేలు, అట్లూరు, రాజుపాళెం, దువ్వూరు, ముద్దనూరు, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు దర్మరణం చెందారు. బద్వేలు పట్టణ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ (40) కడపలోని రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కమలాపురంలో నివాసం ఉంటున్న లక్ష్మీనారాయణ విధులను నిర్వర్తించేందుకు బద్వేలుకు వస్తుండగా ఖాజీపేట వద్ద చెట్టు కొమ్మ విరిగి పడి ఇటీవల తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు ప్రత్యేక వాహనంలో తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. అట్లూరు మండలంలోని రెడ్డిపల్లె వద్ద చెట్టుకు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్రగాయాలైన సెక్యూరిటీ గార్డు పడిగే కృష్ణఫర్ (42) శనివారం తెల్లవారుజామున కడపలోని వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడని బంధువులు తెలిపారు. బద్వేలు మండలంలోని గుంతపల్లెకు మృతదేహాన్ని బంధువులు తరలించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ యజమాని మృతితో భార్యాపిల్లలు కన్నీటిపర్యంతమవుతున్నారు. రాజుపాళెం మండలంలోని వెలవలి గ్రామానికి చెందిన నల్లయ్యగారి బాలనాగయ్య (43), ముద్దూరు హుసేనయ్య కలిసి పొట్టేళ్ల కోసం మైదుకూరు సంతకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కర్నూలు-కడప జాతీయ రహదారి వద్ద విరుద్ధ దిశలో వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరులోని ఆసుపత్రికి తరలించగా నల్లయ్యగారి బాలనాగయ్య మృతి చెందారు. ఇతనికి భార్య, అయిదుగురు పిల్లలున్నారు. బాలనాగయ్య మృతి వార్త విని కన్నీటిపర్యంతమయ్యారు. రాజుపాళెం మండలంలోని గోపాయిపల్లె సమీపంలో శుక్రవారం రాత్రి పర్లపాడు గ్రామవాసి కోడూరు నాగేళ్ల ఆంజనేయులు (63) అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి గోపాయిపల్లె సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందారని ఏఎస్ఐ సిద్దయ్య తెలిపారు. ఆంజనేయులుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ముద్దనూరు-తాడిపత్రి ప్రధాన రహదారిలో శుక్రవారం ఉదయం రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఉమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన దేవమ్మ (65) మృతి చెందారని ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండిన ఈమె శనివారం చనిపోయారన్నారు. బ్రహ్మంగారిమఠం మండల పరిదిలోని మైదుకూరు-పోరుమామిళ్ల రహదారిలోని శ్రీరామనగర్ వద్ద శనివారం సుబ్బరాయుడు (67) వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందారు. కాశినాయన మండలం ఇటుకలపాడుకు చెందిన ఈయన బ్రహ్మంగారిమఠంలో ఉన్న తన కుమారుడు నాగార్జునను చూసి పోయే క్రమంలో ప్రమాదానికి గురై చనిపోయారు.

రోగి కుటుంబ సభ్యులపై దౌర్జన్యం

బద్వేలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడు పేషంట్ కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేశారు. ఈమేరకు బాధితుడు శివ శనివారం మీడియాకు చెప్పారు. ఆయన వివరాల మేరకు.. బ్రహ్మంగారిమఠం మండలం చీకటివారిపల్లెకు చెందిన శివ తన తండ్రి సుబ్బరాయుడుకు కడుపు నొప్పి రావడంతో ఈనెల ఏడో తేదీ బద్వేలులో సిద్దవటంరోడ్డులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కడుపులో ఉన్న గడ్డను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేస్తామని వైద్యుడు తెలిపారు. పరీక్షల నిమిత్తం తొలుత రూ.6,500 కట్టించుకుని ఆ తర్వాత రూ.10 వేలు సిద్ధం చేసుకోవాలన్నారు. రక్తం తక్కువగా ఉందంటే వారు కడపకు వెళ్లి తెచ్చారు. రూ.3 వేలు తీసుకుని సుబ్బరాయుడుకు రక్తం ఎక్కించారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితమని చెప్పి మళ్లీ రూ.16 వేలు ఎందుకు చెల్లించాలన్నారు. తామిచ్చిన నగదుకు బిల్లులివ్వమనగా వారు ఇవ్వలేదు. అయితే ఆరోగ్యశ్రీ కార్డు క్యాన్సల్ చేస్తే తాము మరో ఆసుపత్రికి వెళ్తామని చెప్పారు. ఈ విషయాన్ని మీడియా దృష్టికి తీసుకెళ్లడంతో ఆగ్రహించిన ఆసుపత్రి వైద్యుడు, సిబ్బంది కర్రలతో మైదుకూరురోడ్డులోని టీ అంగడి వద్దకు వచ్చి అక్కడ ఉన్న పేషంట్ కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి దిగారు. స్థానికులు జోక్యం చేసుకుని ఇరువురికి సర్దిచెప్పారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లగా ఆయన మాట్లాడుతూ బాధితుడు సుబ్బరాయుడుకు కడపలోని ఓ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందన్నారు. జరిగిన ఘటనపై విచారించి నివేదిక ఇవ్వాలని క్షేత్రస్థాయి అధికారులను కోరామన్నారు.

అగ్నిప్రమాదం... కాలిపోయిన వస్తువులు

ప్రొద్దుటూరు నేరవార్తలు : బొంగుబజార్ వీధిలోని ఖాళీ ప్రదేశంలో నిల్వ ఉంచిన టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, సంచులు శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. ప్లాస్టిక్ వస్తువులు కావడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగ అలముకుంది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న ప్రొద్దుటూరు, మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ తాగి పడేయడంతో ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. దాదాపు రూ.5 లక్షలు నష్టం జరిగి ఉంటుదని యజమని మహమ్మద్ ఫరూక్ చెప్పినట్లు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పాలగిరి బసివిరెడ్డి వివరించారు.

టెయిల్ పాండ్ విస్తరణకు అంగీకరించం

టెయిల్ పాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో చిన్నయ్య

వేముల, న్యూస్‌టుడే : సమస్యలను పరిష్కరించకపోతే టెయిల్‌పాండ్ విస్తరణకు అంగీకరించమని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. కనంకింద కొట్టాల సమీపంలోని టెయిల్ పాండ్ నిండు దశకు చేరుకోవడంతో సంస్థ అధికారులు సమస్యను కలెక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన టెయిల్ పాండ్‌ను పరిశీలించి నివేదిక అందించాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆయన శనివారం టెయిల్ పాండ్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మబ్బు చింతలపల్లె మాజీ సర్పంచి శ్రీనాథరెడ్డి రైతులతో కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 2016 నుంచి సంస్థ అధికారులు సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పాండ్‌ను విస్తరించేందుకు సంస్థ అధికారులు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని ఆరోపించారు. కె. కె. కొట్టాల గ్రామాన్ని పూర్తిగా తీసుకుని భూములు కొనుగోలు చేసి పరిహారంతో పాటు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. వీటిని పరిష్కరిస్తేనే పాండ్ విస్తరణకు సహకరిస్తామని తేల్చి చెప్పారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పాండ్‌ను పరిశీలించేందుకు వచ్చానన్నారు. సమస్యను నివేదిక రూపంలో కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు.

పోలీసు స్టేషన్‌పై దాడి ఘటన వెనుక కుట్రకోణం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీనాయక్, సీఐ, ఎస్ఐలు

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె మండలంలోని ఓ గ్రామంలో అదృశ్యమైన బాలిక విషయంలో పోలీసు స్టేషన్‌పై దాడి చేయడం వెనుక కుట్ర కోణం ఉందని పులివెందుల డీఎస్పీ బుక్కే మురళీనాయక్ తెలిపారు. వేంపల్లె పోలీసు స్టేషన్‌లో శనివారం పట్టణ సీఐ నరసింహులు, ఎస్ఐ రంగారావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసును గంటలో ఛేదిస్తామని చెప్పినా ఆందోళనాకారులు పట్టించుకోలేదన్నారు. పథకం ప్రకారం 890 మంది సభ్యులున్న వాట్సాప్ గ్రూపులో కొందరు మెసేజ్‌లు పెట్టుకొని 150 మందికిపైగా ఉద్దేశపూర్వకంగా పోలీసుస్టేషన్‌పై దాడికి దిగారన్నారు. కొందరు పోలీసుస్టేషన్ ఆవరణలోని ఫర్నీచర్, కిటికీ అద్దాలు పగులగొట్టడమే కాకుండా పోలీసులపై రాళ్లు, నీళ్ల సీసాలు విసిరారని, కొందరు స్టేషన్ భవనాలపైకి ఎక్కి రెండో అంతస్తులోకి వెళ్లారన్నారు. ఈ ఘటనలో తమ ప్రమేయం ఏమీ లేకున్నా ఆందోళనాకారులు దౌర్జన్యానికి దిగడం మంచిదికాదన్నారు. బాలిక ఆచూకీ లభించడంతో ఆమెను తల్లిదండ్రులకు చూపించి వారి బంధువులతోనే ఆమెను మెరుగైన వైద్యం కోసం కడప సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. ఇది చూసిన వారే మళ్లీ అర్ధరాత్రి పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేశారని, ఈ వ్యవహారంలో ఓ నాయకుడు తమను ప్రశ్నించారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇరువురు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించారని, హత్యాయత్నం సెక్షన్ ఈ కేసుకు వర్తించదని, సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి 41-ఎ కింద నోటీసులు ఇవ్వమని కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ విషయమై పోలీసు శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయనిపుణుల సలహా తీసుకొని హైకోర్టుకు అప్పీలుకు వెళ్తామన్నారు.

నిందితుడి అరెస్టు : బాలికపై హత్యాచారం చేసిన కేసులో నిందితుడు మడకా బాబును అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరిద్దరూ ప్రేమికులు అయినప్పటికీ బాలిక మైనర్ కావడంతో బాబుపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు నిందితుడిని జమ్మలమడుగు న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవరు మృతి

యాడికి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడటంతో లారీ డ్రైవరు మృతి చెందిన ఘటన అనంతపురం జిల్లా యాడికి మండలంలోని చందన సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వైఎస్సార్ కడపం జిల్లా సింహాద్రిపురం మండలం బి.చెర్లోపల్లికు చెందిన విజయభాస్కర్‌రెడ్డి (43) లారీ డ్రైవరుగా పని చేస్తున్నారు. నంద్యాల జిల్లా ప్యాపిలి సమీపంలోని ఓ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లారీకి వారం రోజుల కిందట డ్రైవర్‌గా వెళ్లారు. శుక్రవారం రాత్రి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మార్గంమధ్యలో చందన వద్ద వాహనం అదుపుతప్పి కిందపడి మృతి చెందారు. శనివారం ఉదయం అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

పులివెందుల, న్యూస్‌టుడే : హైదరాబాద్‌కు చెందిన సనా అనే మహిళ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తన వద్ద రూ.5 లక్షలు తీసుకుని మోసగించిందని పులివెందులకు చెందిన శివరాజు అనే వ్యక్తి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సనాతో పాటు ఆమె కుటుంబంపై కేసు నమోదు చేయాలని కోరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

17వ వర్ధంతి

మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకున్న మీ మరణం మాకు తీరని లోటు. మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. దైవ సన్నిధికి చేరిన మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాము.

కీ॥శే॥ నేటపల్లె సుబ్బరాయుడు
రిటైర్డ్ Asst. ట్రెజరీ officer, కడప.
జననం : 1-6-1949 మరణం : 13-7-2008

భార్య : నేటపల్లె నారాయణమ్మ
మరియు కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు

గమనిక : ఇంటి దగ్గర 17వ వర్ధంతి కార్యక్రమం జరుగునని తెలియజేయడమైనది.

పాలకొండల్లో అటవీ శాఖ అధికారుల కూంబింగ్

పాలకొండల అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది

సిద్దవటం, న్యూస్‌టుడే : కడప రేంజి పరిధిలోని పాలకొండల్లో శనివారం అటవీ శాఖ అధికారులు కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజి అధికారి ప్రసాద్ మాట్లాడుతూ.. సిద్దవటం మండలం భాకరాపేట బీటు పాలకొండల్లోని అనుమానాస్పద ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. సమస్యాత్మక ప్రదేశాలపై ఆరా తీశామన్నారు. రేంజి పరిధిలోని భాకరాపేట, మిట్టపల్లె, మాధవరం, నేకనాపురం, మూలపల్లె, మాచుపల్లె గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా కన్పిస్తే వారి సమాచారాన్ని తమకు తెలపాలని కోరారు. సెక్షన్ అధికారి శ్రీనివాసులు, సిబ్బంది కిషోర్, ఇందిర, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

EENADU Classifieds

AGRI BUSINESS

వరిప్రదర్శన క్షేత్రము. ఆసక్తి గల రైతులకు ఇంప్రూవుడు Bio BPT 12KG ఉచితంగా ఇవ్వబడును. అధిక దిగుబడి, తెగులను తట్టుకోగలదు. KNM-12510, DRR53 అమ్మబడును. KBR ఆగ్రోఫామ్, నంద్యాల. ✆ 94904 02899.

AUTO

VEHICLES FOR SALE

For Sale: 2021 Eicher 6 Tyres Tipper 4. 5 Tonnes Passing, Wheel base 2670 & 2022 AL 6 Tyres Tipper 4.5 Tonnes passing, Wheel base 2820. Contact: 9959753131.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors for Solar Power Project in 300 Acres 100 Megawatts Location: Sangam, Nellore District. ✆ 7989247568

Need Monthly good Returns? Good Investment & good Profits & Good Earnings. sharing 70:30. Safe & Secure. ✆ 6301859174

Hyderabad based Healthcare Manufacturing Company is Seeking Business Investors / Proven Clientele/ Good Monthly Returns. 9063573311

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N. Reddy. 99082 59555.

BUILDING CONSTRUCTION

కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, బద్వేల్ ప్రాంతాలలో ప్రముఖ కార్పోరేట్ స్కూల్‌కు భవనములు కట్టించి బాడుగకు ఇవ్వటానికి ఆసక్తి కలవారు సంప్ర: 9849916905.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

పర్సనల్/హోమ్ లోన్/మార్ట్‌గేజ్
లోన్స్ మేళా!
10 లక్షలు నుండి 100 కోట్ల వరకు అతి సులభంగా
అన్నిరకముల లోన్స్ ఈజీగా ఇవ్వబడును
PMAY పథకం ద్వారా 2.67 లక్షలు సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9390115508, 9390115509
BHARAT BANK

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటి హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS)
CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామచంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale: Millers (Swing setter) Body type concrete mixer Cubic capacity - 7, 1 Lakh KM on road Ashok Leyland Ltd., Model - 2019. Ph: 94401 72901.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ ★ జ్యోతిష్యం ★ వాస్తు ★ హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. ★ అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK FLATS FOR SALE
Brand-new, Spacious 3BHK Flats (~2000 sq.ft.) available at CBM Compound / VIP Road, Vizag. Commercial space also available.
Cell: 98664 97908

HOUSE FOR SALE

ఇల్లు అమ్మకానికి- కలసపాడు H.No: 3-136-1, ఆర్యవైశ్య అమ్మవారిశాల వీధి 5.62 సెంట్లు (98X25), 2450 చ.అ. G+1 ఇంటి అమ్మకం, గ్రౌండ్ ఫ్లోర్: 2BHK (1200 చ.అ.), ఫస్ట్ ఫ్లోర్: 1BHK (650 చ.అ), 3 ఏళ్ల పాతది, ఫుల్ ఫర్నిష్డ్ రెడీ టు మూవ్ ఆన్ కి సిద్ధంగా ఉంది. ధర: రూ.1.20 కోట్లు (చర్చించవచ్చు) సంప్రదించండి: రమేష్ - 8247067863.

PLOT FOR SALE

మెడికల్ కాలేజికి పోయే దారిలో మామిళ్ళపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 4.32 సెంట్లు అమ్మకానికి కలదు. Cont: 94403 62988.

TO LET

COMMERCIAL

2400 sft open plot available, Suitable for godown, Tirupati - Bangalore bypass, Tirupati. Ph: 9676156826.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted Site Supervisor's B.Tech BE & Diploma Civil at Work in Old City Hyderabad. 9347564019/ 9985007199.

ప్రొద్దుటూరు HGN ఏజన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు కేర్‌టేకర్ కావలెను. మంచి జీతం భోజన, వసతి సౌకర్యం. ✆ 9866252220

హాస్టల్ వార్డన్ కావలెను (లేడీ) ఆచార్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, D.అగ్రహారం, B. మఠం (మం). Cell: 8341847444, 9052208001.

ప్రముఖ SML షోరూం నందు పని చేయుటకు సీనియర్ మెకానిక్స్, సీనియర్ ఎలక్ట్రీషియన్ కావలెను. Cont: 7075183999, 7075184999

పల్లా హాస్పిటల్, 7 రోడ్స్ సర్కిల్ నందు పని చేయుటకు C-ARM టెక్నీషియన్స్ కావలెను Contact: 98490 40153.

Haier Customer Care Service Center- Kadapa. రిసెప్షన్ & డేటా ఎంట్రీ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Any Degree : Salary Rs. 8,000 To 12,000. D No : 21-570/2 Palem Papaiah Street Kadapa Dist. Cell: 9703451789, Dileep, ASM.

వనిత ఇండేన్ గ్యాస్ కంపెనీకి దిల్‌సుఖ్‌నగర్ Hyd పరిసర ప్రాంతములో సిలిండర్ డెలివరీ బాయ్స్ కావలెను. సొంతం 3 వీలర్ ఆటో కల్గిన వారికి & ఆటోలేని వారికి మీ సొంత పూచికత్తుపై ఫైనాన్స్ ద్వారా ఆటో ఇప్పించబడును. మంచి కమీషన్. ✆ 9246531404/ 9618220222/ 9490939581.

వ్యవసాయము చేయుటలో అనుభవము కల్గిన వ్యక్తులు కల్వకుర్తి తెలంగాణలో గల మామిడి తోటలో సూపర్ వైజర్ చేయుటకు మరియు ఇతర వ్యవసాయము చేయుటకు జంట కావలెను. వసతి ఇతర సౌకర్యం కల్పించబడును. సంప్ర॥ 9949458888.

హైదరాబాద్ షేక్‌పేట, వై హోమ్ గర్ల్స్ హాస్టల్‌లో 200 మందికి వెజ్, నాన్ వెజ్, టిఫిన్స్, మీల్స్ చేయుటకు అనుభవంగల వంట మనిషి (భార్య, భర్త) కావలెను. జీతం: 50,000/-. ✆ 7997674465/ 6300250907.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ-ఆటిజం సెంటర్ శ్రీకాకుళం నందు పనిచేయుటకు ఆక్యుపేషనల్ థెరపీ నందు బ్యాచలర్ లేదా మాస్టర్ డిగ్రీ పొంది ఉండి 1-2 సం॥ అనుభవం కలవారు కావలెను. మీ బయోడేటా, అన్ని డాక్యుమెంట్లతో ఈ నెం.కు వాట్సాప్ చేయగలరు. ✆ 8639467567.

ప్రతిమ జ్యువెలర్స్ నందు పని చేయుటకు లేడీస్ & జెంట్స్ కావలెను. B.K.M. వీధి, కడప. Cell : 99630 94475.

కడప జిల్లాలోని ప్రముఖ కార్పొరేట్ స్కూల్ లో పని చేయుటకు ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్స్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జస్ కావలెను. సెల్: 9849916905.

FACULTY/ TEACHERS

Wanted Teachers Spoken English-1, Receptionist-1, Kadapa Contact No:91549 44970, 91549 44955.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే

Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

పాపం పశువులు.. నీరు లేని తొట్టెలు

పశువుల దప్పిక తీర్చేందుకు నీటితొట్టెలకు ప్రాధాన్యమిచ్చినా ఆచరణలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. రూ.వేలు వెచ్చించి నిర్మించిన నిరుపయోగంగా వదిలేస్తున్నారు. మేతకు వెళ్లిన పశువులు తొట్టెల వద్దకు వెళ్లి నీరు లేక ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నాయి. మైదుకూరు మండలం అన్నలూరు ఎస్సీకాలనీ వద్ద తొట్టెల్లో నీరు నింపక వెలవెలబోతున్నాయి. ఈ విషయమై ఉపాధి ఏపీవో రామచంద్రారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పశువుల తొట్టెల్లో నీరు నింపేలా చర్యలు చేపట్టాలని తాగునీటి నీటి సరఫరా అధికారులను కోరినట్టు చెప్పారు.

-న్యూస్‌టుడే, మైదుకూరు

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో, స్కానింగ్ సెంటర్లలో ఆడ, మగ అనే లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో మల్లేశ్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే డాక్టరుకు జైలు శిక్ష, జరిమానా విధిస్తామన్నారు. ప్రోత్సహించిన వారికి కూడ జైలు శిక్ష, జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. డాక్టర్లు రాజేశ్, మహేశ్వర్, శరత్చంద్ర, శ్రీనివాసులు, వినయ్‌కుమార్, వెంగయ్య, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మల్లేశ్

సమస్యలు ఘనం.. అభివృద్ధికి ఆమడదూరం

• కనిపించని కాలువలు, సీసీ రహదారులు • సొంత భవనాల్లేని సచివాలయం, అంగన్‌వాడీలు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ 4వ సచివాలయం పరిధిలో దీర్ఘ కాలిక సమస్యలు తిష్ఠ వేశాయి. శ్రీనివాసపురం, లింగారెడ్డినగర్, కాలువకట్టవీధి, ఆచార్ల కాలనీ, ద్వారకానగర్ వీధులు పట్టణానికి ఆనుకొని ఉన్నాయి. అన్ని రకాల వృత్తిదారులు సుమారు 4 వేల మంది జనాభా నివసిస్తోంది. లక్షల రూపాయలు ఆస్తి, నీటి పన్నులు చెల్లిస్తున్నా.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సచివాలయానికి సొంత భవనం లేదు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని పాత పంచాయతీ కార్యాలయంలో అరకొర వసతుల మధ్య నడుస్తోంది. సమస్యను డీపీవో దృష్టికి తీసుకెళ్లినా అతీగతి లేదని సిబ్బంది, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతు సేవా, ఆరోగ్య ఉప కేంద్రం భవనాలు కూడా లేవు. మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువల్లో ప్లాస్టిక్, ఇతరత్రా వ్యర్థాలు మురుగు ప్రవాహానికి అడ్డుపడుతుండడంతో మురుగు నీరు చేరడంతో ఖాళీ స్థలాలు మడుగులయ్యాయి. పక్కనే ఉన్న మైలవరం జలాశయ ఉత్తర ఉప సాగునీటి కాలువ మురుగుకు నిలయమైంది. దాంతో దుర్వాసన, దోమల ధాటికి రోగాలు ప్రబలి ప్రజారోగ్యానికి భద్రత లేకుండా పోతోంది. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రం ఉన్నా పొగ వదిలిన స్థితి కనిపించడంలేదు. లింగారెడ్డినగర్, శ్రీనివాసపురంలో అనేక చోట్ల మట్టి దారులున్నాయి. వర్షం వస్తే నీరంతా రోడ్డుపై నిలుస్తోంది. నడవాలంటే నరక యాతన పడాల్సిందే? చర్చి సందులో సీసీ రహదారి నిర్మించి, కాలువ ఏర్పాటు చేయలేదు. పారుతున్న మురుగునీరుతో రోడ్డు ధ్వంసమయ్యే స్థితి లేకపోలేదు. అరకొర వసతుల మధ్య నడుస్తున్న మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల కొరత వేధిస్తోంది. ఆట స్థలం లేదు. వెలుతురు లేని ఇరుకు గదులు కల్గిన ప్రాథమిక పాఠశాల్లో సుమారు 40 మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలపై గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రస్తుతం పంచాయతీలో నిధుల కొరత వేధిస్తోందన్నారు. సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

శ్రీనివాసపురంలో కాలువలో ప్రవాహానికి అడ్డుపడిన వ్యర్థాలు

లింగారెడ్డి నగర్‌లో కనిపిస్తున్న మట్టిదారి

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి చెప్పారు. శనివారం దేవగుడిలో ఆయన స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, మైలవరం మండలాల నుంచి ప్రజలు విచ్చేసి వినతిపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది కావున గ్రామాల్లో పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టాలని అధికారులను సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అభివృద్ధి పనుల పరిశీలన

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాగ వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. శనివారం ఆసుపత్రికి చేరుకుని పనులపై ఆరా తీశారు. సుమారు రూ.25 లక్షలతో ఆసుపత్రిలో వివిధ రకాల అభివృద్ధి పనులు కొత్త కాంట్రాక్టర్ ద్వారా జరుగుతున్నాయి. సూపరింటెండెంట్ గదిలో పెయింటింగ్‌తోపాటు ఏసీల ఏర్పాటు, రంగుల అద్దకం, ఎక్స్ రే గది, ఆపరేషన్ థియేటర్లు పనులు, భవనాలపై నీటి నిల్వల ట్రీట్‌మెంట్ మొదలైన పనులను జేఈ బాలాజీతో కలిసి తనిఖీ చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

కార్మికుల తొలగింపు తగదు

మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు చాంద్‌బాషా

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులను సెంట్రల్ కిచెన్ పేరుతో తొలగిస్తే ప్రభుత్వ పతనం తప్పదని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు చాంద్‌బాషా తెలిపారు. శనివారం కలసపాడులోని పాఠశాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘం అధ్యక్షుడు నరసయ్య అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారాయుడు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికులపై కక్షపూరిత చర్యలు తీసుకోవడం తగదన్నారు. పెండింగ్ వేతనాలు త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు కళావతి, వీరయ్య, రమాదేవి, విజయమ్మ, బీబీ, ఫాతిమా, సుబ్బయ్య పాల్గొన్నారు.

కూరగాయలతో అమ్మవారికి అలంకరణ

కొండాపురం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా కొండాపురంలోని అమరేశ్వరస్వామి ఆలయంలో భవానీమాత శాకంబరీ అమ్మవారిని అలంకరించారు. కూరగాయలు, ఆకుకూరలు, ఫలాలతో విశేషాలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు శనివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

ఘనంగా గంగమ్మ ఆలయంలో పూజలు

కలసపాడు, న్యూస్‌టుడే: కలసపాడులోని సగిలేరు ఒడ్డున ఉన్న గంగమ్మ ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గంగమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

న్యాయం చేయాలని వినతి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక లింగాపురంరోడ్డులో స్థలాలు కొనుగోలు చేసిన లబ్ధిదారులు తమకు న్యాయం చేయాలని కొత్తపల్లి సర్పంచి శివచంద్రారెడ్డికి విన్నవించారు. శనివారం తమ ప్లాట్లు ఉన్న ప్రాంతానికి పిలిపించి ఒక సర్వే సంఖ్యలో ఉన్న స్థలాలను సాంకేతికలోపం కారణంగా మరో సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేశారని చూపించారు. ఈ ప్లాట్లకు రెవెన్యూ అధికారులు ఎలా పాసు పుస్తకాలు ఇచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

కార్మికుడికి గాయాలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక పలగాడి వీధిలో ఓ పాత భవనంలో సామగ్రి తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు ఒక కార్మికుడు కింద పడి తీవ్రంగా గాయపడిన ఘటన జరిగింది. శనివారం పాత భవనంలోని సామగ్రిని తొలగించేందుకు రాజుపాలెం మండలానికి చెందిన పది మంది కార్మికులు పనిలో నిమగ్నమయ్యారు. వారిలో ఒక కార్మికుడు భవనంపైకి ఎక్కి పని చేస్తుండగా హఠాత్తుగా కింద పడినట్లు తెలిసింది. రెండు చేతులు విరిగాయని, తలకు తీవ్రంగా గాయం కావడంతో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లకుండా ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఇద్దరు పోలీసులు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఆరా తీయగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకురాలేదని నిర్ధారణ కావడంతో తిరిగి వెళ్లిపోయారు.

బాధితుడికి చేయూత

షేక్ ఆరీఫ్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న ఇర్ఫాన్ బాషా, పక్కన నాయకులు

ప్రొద్దుటూరు గ్రామీణ: స్థానిక మున్సిపల్ 23వ వార్డులో అరుదైన వ్యాధితో బాధపడుతున్న షేక్ ఆరీఫ్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశామని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ సమన్వయకర్త ఇర్ఫాన్ బాషా తెలిపారు. శనివారం తన పార్టీ కార్యాలయంలోకి వచ్చిన బాధితుడు తన అనారోగ్య సమస్యను తెలియజేశారన్నారు. శస్త్రచికిత్సకు రూ.5 లక్షల ఖర్చు అవుతుందని ఆరీఫ్ చెప్పారన్నారు. మానవతా దృక్పథంతో దాతలు స్పందించి బాధితుడికి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఎమ్మెల్యే పుట్టాకు నాయకుల సత్కారం

మైదుకూరు, చాపాడు, ఖాజీపేట, న్యూస్‌టుడే : మైదుకూరు, చాపాడు సహకార సంఘాలకు అధ్యక్షులుగా ఎంపికైన పాశం మారుతికుమార్, నరసింహారెడ్డిలు శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. మైదుకూరు ఏఎంసీ అధ్యక్షుడు ఏ.రవీంద్రతోపాటు తెదేపా నాయకులు దాసరిబాబు, ధనపాల జగన్, యాపరాల చిన్న, తుపాకుల రమణ, బండి అమర్‌నాథ్, భూమిరెడ్డి ప్రసాద్, బురుగోళ్ల చిన్న, భూమిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు. ఖాజీపేట మండలంలోని సిండికేట్ రైతు సేవ పరపతి సహకార సంఘం అధ్యక్షుడిగా నియమితులైన త్రిపురవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు హరినాథరెడ్డి ఎమ్మెల్యే పుట్టా సుధాకరయాదవ్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిశారు. మండల సిండికేట్ రైతు సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది, రైతులకు పారదర్శకంగా వేగవంతంగా సేవలు అందించేలా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీరెడ్డి, రవీంద్రరెడ్డి, సుబ్బయ్య, పారూక్, నాగేశ్వరుడు, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తెదేపా నాయకులు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అడ్డుకుంటాం

జమ్మలమడుగు గ్రామీణ: స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేస్తే అడ్డుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి మనోహర్ అన్నారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్తు బిల్లులను పెంచబోమని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటుచేయమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మాట మార్చారని ప్రభుత్వంపై మండిపడ్డారు. స్మార్ట్ విద్యుత్తు మీటర్లు బిగించి పేద, మధ్య తరగతి వర్గాలపై అదనపు ఛార్జీలు వేయడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. సీపీఎం నాయకులు ఏసుదాసు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మనోహర్

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

గోపవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రం మరింత పురోభివృద్ధి చెందుతుందని తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. గోపవరం మండలం బుచ్చనపల్లెలో శనివారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను అందజేశారు. గ్రామంలో ప్రజలు చెప్పిన సమస్యలను రితేష్‌రెడ్డి విని అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర, జడ్పీటీసీ సభ్యుడు జయరామిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కొండయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

బుచ్చనపల్లెలో కరపత్రాలను అందజేస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, పరిశీలకులు నాగేంద్ర

నేడు మంత్రి గొట్టిపాటి రాక

కాశినాయన: మండలంలోని బాలాయపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం రానున్నారు. ఈ మేరకు తెదేపా నాయకులు తెలిపారు. అనంతరం జ్యోతి క్షేత్రం సందర్శిస్తారని తెలిపారు.

సాహితీవేత్తకు డాక్టరేట్ ప్రదానం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరుకు చెందిన సాహిత్యవేత్త జింక సుబ్రహ్మణ్యానికి డాక్టరేట్, పద్మ ప్రతిభ జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్ త్యాగరాజు గాన సభలో 'మనం' ఫౌండేషన్ వార్షికోత్సవం జరిగింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన ఫౌండేషన్ తన సాహిత్య సేవలను గుర్తించి డాక్టరేట్, పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీరామమూర్తి, గ్రంథాల అధికారి మారేళ్ల శ్రీనివాసరావు, రైల్వే డివిజనల్ డీఎస్పీ సుబ్బారావు, ఫౌండేషన్ ఛైర్మన్ చక్రవర్తి ప్రదానం చేశారు.

డాక్టరేట్‌ను అందుకుంటున్న జింక సుబ్రహ్మణ్యం

భూ కబ్జాలకు పాల్పడినవారిపై చర్యలు తప్పవు

బద్వేలు: బద్వేలు నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా వారికి కఠిన చర్యలు తప్పవని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పేర్కొన్నారు. బద్వేలులో ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పేదల భూములపై దృష్టి సారించిన ముఠా ఫోర్జరీ పత్రాలతో అమాయకుల భూముల కబ్జాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

విభజన హామీల అమలుకు చలో దిల్లీ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యానికి నిరసనగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న చలో దిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో చలో దిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు కల్పించాల్సిన ప్రత్యేక హోదా, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడం తదితర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంపై జంతర్ మంతర్ వద్ద నిరుద్యోగ యువతతో మహా ధర్నా చేపడుతున్నామని చెప్పారు. యువత పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ప్రసాద్, అరుణ్, కృష్ణారెడ్డి, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్

రక్తదాన వారోత్సవాల గోడపత్రాలు ఆవిష్కరణ

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ రూపానంద్, ఆర్ఎంవో, తదితరులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరముందని ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రూపానంద్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన వారోత్సవాల గోడపత్రాలు శనివారం ఆసుపత్రిలో ఆ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. రక్తదానమంటే ఒకరి ప్రాణం కాపాడటమని గుర్తించి యువత ముందుకు రావాలని తెలిపారు. రక్తదానంపై అపోహలు వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక పలగాడి వీధిలో సాయిరాం థియేటర్ ఎదురుగా గాలికి భారీ వృక్షం కొమ్మ విరిగిపడింది. ఈ నెల 11వ తేదీ అర్ధరాత్రి ఘటన జరగడంతో ప్రమాదం తప్పింది. పెద్ద కొమ్మ నేలకొరగడంతో చెట్టుకిందనే ఉన్న తన బంకు దెబ్బ తిందని యజమాని హాజీవలి వాపోయారు. కూల్‌డ్రింక్స్ సీసాలతోపాటు, కుర్చీలు ఇతర సామగ్రి నష్టపోయినట్లు చెప్పారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పగలు నేలకొరిగి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్థానికులు చర్చించుకున్నారు.

22 నుంచి సీపీఐ జిల్లా మహాసభలు

పోరుమామిళ్ల: బద్వేలులో ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శులు కేశవ, ఫిరోజ్ తెలిపారు. ఆ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

రహదారి వివాదం పరిష్కరించాలని ఆందోళన

స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న మహిళలు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దశెట్టిపల్లె ఎస్సీ కాలనీలో రోడ్డు వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ మహిళలు సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ, ఐద్వా నాయకులతో కలిసి గ్రామీణ ఠాణా ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. మాజీ సర్పంచి వెంకటసుబ్బయ్య తమను కాలనీ రోడ్డులో తిరగనివ్వడం లేదని ఆరోపించారు. 60 ఏళ్లుగా ఆ రస్తాలో రాకపోకలు సాగిస్తున్నామన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేయడం సరికాదని సీఐ బాలమద్దిలేటి, ఎస్.ఐ రాజు చెప్పినా ఆందోళనకారులు వినకపోవడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. సమస్య రెవెన్యూ అధికారుల పరిధిలో ఉందని పోలీసులు వివరించడంతో కాసేపటికి ఆందోళన విరమించారు. సత్యనారాయణ మాట్లాడుతూ సీఐ బాలమద్దిలేటి బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారన్నారు. సమస్య పరిష్కరించకుండా కేసులు నమోదుచేస్తామని భయపెట్టడం సరికాదన్నారు. సీఐ మాట్లాడుతూ పెద్దశెట్టిపల్లె గ్రామంలో వెంకటసుబ్బయ్య, దయానిది వ్యక్తుల మధ్య రస్తా విషయమై వివాదం నడుస్తోందన్నారు. ఇటీవల గొడవ పడగా కేసులు నమోదు చేశామని, ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన రోడ్డులో తిరగొచ్చని పంచాయతీ అధికారులు చెబుతుండగా.. ఆ పక్కనే అయిదు అడుగుల స్థలం తనదని వెంకటసుబ్బయ్య కోర్టుకు వెళ్లారని పేర్కొన్నారు. ఈ క్రమంలో వెంకటసుబ్బయ్య వారిని తిరగనివ్వకపోవడంతో వివాదం ఏర్పడిందన్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు లేఖ రాశామని అంతలోనే అనవసరంగా ఆందోళన చేశారని అన్నారు.

అందుబాటులోకి ఏటీఎం సేవలు

కలసపాడు, న్యూస్‌టుడే: కలసపాడులోని ప్రైవేటు పొరుగు సేవల ఏటీఎం సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఎస్బీఐ పక్కనే ఉన్న ఏటీఎంలో సాంకేతిక లోపాలు తలెత్తడంతో గత నెల 18న 'పనిచేయని ఏటీఎం ఇక్కట్లు' అనే శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీంతో స్థానిక ఎస్బీఐ మేనేజరు కల్యాణచక్రవర్తి స్పందించారు. ఆయన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పొరుగు సేవల సిబ్బందితో ఏటీఎంలో సాంకేతిక లోపాలను సరిచేయించి ఏటీఎం సేవలు అందుబాటులోకి తెచ్చారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ర్యాంప్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఏటీఎం వినియోగదారులు ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి పోరాటాలే శరణ్యం

ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

మైదుకూరు, న్యూస్‌టుడే: మైదుకూరు నియోజకవర్గంతోపాటు జిల్లా సమగ్రాభివృద్ధికి భవిష్యత్తులో పోరాటాలే శరణ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. శనివారం మైదుకూరులో సీపీఐ మైదుకూరు నియోజకవర్గ మహాసభ నిర్వహించారు. పట్టణంలోని పొట్టిశ్రీరాములు కూడలి నుంచి ఉన్నత పాఠశాల వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో నీరున్నా కాలువల్లోకి వదలకపోవడంతో పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీ కాలువ స్థిరీకరణ, రాజోలి జలాశయం నిర్మించాలని, మైదుకూరులో మూతపడిన పశువుల కేంద్రాన్ని పునరుద్ధరించడంతోపాటు కొత్తగా పరిశ్రమ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా నాయకులు నాగసుబ్బారెడ్డి, పి.శ్రీరాములు, పి.భాస్కర్, ఎస్.శివారెడ్డి, హృదయరాజ్, పావలి, ఎస్.బాలసుబ్బయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లుల స్వీకరణ

మైదుకూరు, న్యూస్‌టుడే: అపరాధ రుసుము తావివ్వకుండా ఆదివారం సెలవురోజు మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాల్లో బిల్లులు స్వీకరిస్తారని డీఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మైదుకూరు, చాపాడు, దువ్వూరు, వనిపెంట, ఖాజీపేట సెక్షన్ పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సభ విజయవంతానికి పిలుపు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: రాయచోటిలో 15న హిందూస్థాన్ అవాం మోర్చా (హెచ్ఏఎం) పార్టీ రాజకీయ చైతన్య మహాసభ నిర్వహించబోతున్నారని ఆ పార్టీ మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, లక్ష్మి, కె.కవిత తెలిపారు. ఈ విషయమై ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ రాయచోటిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో చైతన్య సభ ఉంటుందన్నారు. ప్రొద్దుటూరు నుంచి కొంత మంది సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పార్టీలో చేరబోతున్నారన్నారు. సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మైదుకూరు

O.S.No. 184/2022

Mula Venkatasiva Reddy, S/o Pulla Reddy, D.No. 13/1336-2, Srehari nagar, YSR Colony, Kadapa Road, Mydukur Town, YSR Kadapa (Dt). - వాది

V/s

Motupalli Chinna Bairavakondaiah, S/o Kondaiah, D.No. 10-178, Mahaboob Nagar, Badvel Road, Mydukur Town, YSR Kadapa (Dt.) - ప్రతివాది

నోటీసు

ఈనెంబరు దావా యందలి వాది ప్రోనోట్ బాకీ నిమిత్తమై ప్రతివాది అయిన నీపైన దావా దాఖలు చేయడమైనది. సదరు దావా రాజశ్రీ మైదుకూరు కోర్టులో 23-7-2025వ తేదీన ప్రతివాది అయిన నీవు హాజరు అగుటకు గాను వాయిదా ఉంటున్నది. ఆదినం నీవు గానీ లేదా నీ తరపు వకీలుగానీ రాజశ్రీ మైదుకూరు కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది. లేనంతట మీ పరోక్షమున సదరు దావాను ఎక్స్‌పార్టీగా తీర్మానించడమగును అని తెలియజేయుసది.

ఇట్లు : రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.మునిరత్నం, యం.రేవతి

వాదితరపు వకీలు, మైదుకూరు.

CELL : 9985311751

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/620, 1వ అంతస్తు, గాంధీరోడ్డు, ప్రొద్దుటూరు- 516360, కడపజిల్లా

రూల్-8(3) స్వాధీనతా ప్రకటన

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది: 30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకందారు అయిన ఎస్ఎఫ్ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప** వారి ఆదేశాల మేరకు **ది.11.07.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **ముసల్‌రెడ్డిగారి చంద్రమోహన్ రెడ్డి** భర్త ముసల్‌రెడ్డిగారి పెద్ద రోశిరెడ్డి, డి.నెం.7/1389, కొర్రపాడు రోడ్డు, రమణ మహర్షిఎదురుగా, ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360
2) **శింగినేని నీతు,** భర్త ముసల్‌రెడ్డిగారి చంద్ర మోహన్‌రెడ్డి, 7/1315-1 గోకుల్ నగర్, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు కడప జిల్లా - 516360
3) **ముసల్‌రెడ్డిగారి సుబద్ర** భర్త ముసల్‌రెడ్డిగారి మాధవరెడ్డి, డి.నెం.7-1315, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360
4) **పోచిరెడ్డి వెంకటజయదేవరెడ్డి** , తండ్రి లక్ష్మిరెడ్డి, డి.నెం.16/26బి, సాయికుటీర్ రోడ్డు, గోపవరం, ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : రూ.26,49,987/- (ఇరవై ఆరు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)మరియు తదుపరి వడ్డీ, కాంట్రాక్టువల్ ఛార్జీలు, పెనాల్టీలు లతో సహా.

ఋణ ఖాతా నెంబరు :PRDTRTF2310300018 డిమాండ్ నోటీసు తేది:25.01.2025

స్థిరాస్తుల వివరములు:-

వైయస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ & మున్సిపల్ ఏరియా, ప్రొద్దుటూరు గ్రామలెక్కదాఖలా, కొర్రపాడు రోడ్డు లోపలి వైపు , సర్వేనెం.637/2, 638/1, 638/3 మరియు 638/4 లోని భూమి విస్తీర్ణం ఎ.0.05 సెంట్లు మరియు 700 చ.లింకులు లేదా 275.8 చ.గ. ఇందున నిర్మించిన డి.నెం.7-1310/2 గల ఆర్.సి.సి. ఇల్లు హద్దులు: తూర్పు: పి.వెంకటేశు స్థలం, పడర: అనసూయమ్మ స్థలం, ఉత్తరం: 30 లింకుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: రమణ మహర్షి టీచర్ స్థలం. ఈ హద్దుల మధ్య స్థలం విస్తీర్ణం 275.8 చ.గ. మరియు ఇందున వున్న డి.నెం.7-1310/2 గల ఆర్.సి.సి. ఇల్లు మరియు ఇందుకు అమర్చి యుండు ద్వారములు, ద్వారబంధనములు, ఎలక్ట్రికల్ సామాగ్రి & ఫిక్చర్లతో తదితరాలతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: ప్రొద్దుటూరు
తేది: 11.07.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

మాట్లాడుతున్న రాజయోగిని శివలీల అక్కయ్య

నిరంతర సాధనతో విజయాలు సాధ్యం

కడప, చిన్నచౌకు: విజయ సాధనకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని రాజయోగిని శివలీల అక్కయ్య పేర్కొన్నారు. కడప ఓంశాంతినగర్‌లోని బ్రహ్మకుమారీల కార్యాలయంలో శనివారం విశాఖకు చెందిన రాజయోగిని శివలీల అక్కయ్య ఆధ్వర్యంలో 'విజయ రహస్యం' అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజయాన్ని సాధించేందుకు వివిధ రకాల మార్గాలున్నాయన్నారు. నిరంతర కృషితో పాటు మన సామర్థ్యంపై నమ్మకం ఉండాలన్నారు. సమయ పాలన పాటించాలన్నారు. ఆంధ్ర-కర్ణాటక జోన్ అదనపు ఇన్‌ఛార్జి సీనియర్ రాజయోగిని గీతాదీదీ, బ్రహ్మకుమారి ప్రదీప్ అక్కయ్య, నందిని, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నయనానందకరం... కోదండ రాముడి అభిషేకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య స్వామివారి అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. రామాలోరి సన్నిధిలో శనివారం సుప్రభాత సమయాన జగదభి రాముడికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో కొలువైన సీతారామలక్ష్మణమూర్తులను పవిత్ర జలాలు, సుగంధ ద్రవ్యాలు, చందనం లేపనంతో అర్చకుడు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో అభిషేకించారు. స్నపన తిరుమంజనం ఆద్యంతం నయనానందకరంగా జరిగింది.

స్వామివారికి వస్త్రాలు తీసుకెళుతున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
కడప : 8008573428, 8688701384
పులివెందుల : 8008573466, 8008573474
కమలాపురం : 8008573475

స్పందనకు వందనం

☛ కమలాపురం పట్టణ పరిధి శివాలయం వీధిలోని మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంపై ఐదేళ్ల 'మేమున్నా..మీకు తోడుగా'లో సమస్య ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు పారిశుద్ధ్య కార్మికులను పంపించి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, కమలాపురం

☛ కమలాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డుపై మురుగు పారుతుండటంతో ఐదేళ్ల 'మేమున్నా..మీకు తోడుగా'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలాదేవసింహులు సిబ్బందిని పంపి మురుగునీటిని తొలగించారు. - న్యూస్‌టుడే, కమలాపురం

?: పులివెందులలోని భాకరాపురంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌కు ఉన్న పైకప్పులు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో చిన్నపిల్లలు అందులో పడే అవకాశం ఉంది. సమస్యను పరిష్కరించాలి. - పీటర్, భాకరాపురం.

✓: వెంటనే సిబ్బందిని పంపించి కొత్త వాటిని ఏర్పాటు చేయిస్తాం. - క్రిష్ణమూర్తి, పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్
- న్యూస్‌టుడే, పులివెందుల

?: బుగ్గలపల్లె దళితవాడలో రోడ్లకు ఇరువైపులా చెత్త పేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. దుర్వాసనతో పాటు దోమల కూడా పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. - సుబ్బయ్య, బుగ్గలపల్లె దళితవాడ

✓: వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపించి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగిస్తాం. ఇబ్బంది లేకుండా చూస్తాం. - కుళాయిబాబు, ఎంపీడీవో, సీకేదిన్నె.
- న్యూస్‌టుడే, చింతకొమ్మదిన్నె

వైద్యులుండరు... సేవలందవు

కడప వైద్యం, న్యూస్‌టుడే: ప్రజలంటే లెక్క లేదు. ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తారన్న భయముం లేదు. గదులకు తాళం వేసి విధులకు డుమ్మా కొడితే అడిగేవారే లేరూ! ఇదెక్కడో మారుమూలలున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిస్థితి కాదు. జిల్లా కేంద్రంలో నగరం నడిబొడ్డున ఏర్పాటు చేసిన పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని దుస్థితి. నగరంలోని నకాశ్, పాతరిమ్స్ ప్రాంగణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నారు. నకాశ్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో కొన్ని నెలలుగా వైద్యాధికారి విధులకు రావడం మానేశారు. వారి స్థానంలో నగరంలోని మరో యూపీహెచ్‌సీలో పని చేస్తున్న వైద్యాధికారిని డిప్యూటేషన్‌పై పంపారు. కానీ ఆ వైద్యాధికారి కూడా విధులకు రావడం లేదు. దీంతో కొంతకాలంగా వైద్యాధికారి కుర్చీ ఖాళీగా దర్శనమిస్తోంది. పాతరిమ్స్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో ప్రధాన గేటుకు వేసిన తాళం కూడా తీయలేదు. పక్షులన్ని చిన్న గేటును మాత్రం తెరిచారు. వైద్యాధికారి, ల్యాబ్‌టెక్నీషియన్, మందుల గదులకు తాళం వేశారు. ఓపీ చీటీలు రాసే ఉద్యోగి కుర్చీ ఖాళీగా దర్శనమిచ్చింది. ఇక్కడ ఆసుపత్రి మొత్తానికి ఒక్క నర్సు మాత్రమే విధులకు హాజరయ్యారు. నకాశ్ ఆరోగ్యకేంద్రంలో పార్ట్‌సిస్టు మాత్రమే హాజరయ్యారు. ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఒక డాక్టర్, ఇద్దరు నర్సులు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, కార్యాలయ సిబ్బంది, ఫ్రెష్4 ఉద్యోగి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యూపీహెచ్‌సీల్లో రోగులకు సేవలందించాలి. కానీ ఆసుపత్రి గేటు తెరవడం కూడా భారమైన నేపథ్యంలో ఇక్కడి సేవలు ఏ మేరకు అందుతున్నాయో అర్థమవు తోంది. నగరంలోని కత్తికల హరిజన వాడ, పాతకడప, అక్కాయపల్లి, మారుతీనగర్, నిరంజ న్‌నగర్ ప్రాంతాల్లోని యూపీహెచ్‌సీలు కూడా ఇదే బాటలో పనిచేస్తున్నాయి.

పాతరిమ్స్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి, ల్యాబ్ గదులకు వేసిన తాళం

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

జిల్లా కేంద్రంలో యూపీహెచ్‌సీ సిబ్బంది విధులకు గైర్హాజరవు తున్నా నిర్ణీత వేళలకు ముందే వైద్యశాలలు మూసేస్తున్నా ఆ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. వైద్యశాలల్లో ఉండాల్సిన సిబ్బంది ఏమయ్యారని ప్రశ్నిస్తే బీళ్లకు వెళ్లారని ఉన్నతాధికారులే వారిని వెనకేసుకురావడం విశేషం. రెండో శనివారం కావడంతో విధులకు హాజరు కాలేదనే వాదనను కొందరు ఉద్యోగులు తెరపైకి తీసుకొచ్చారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజును వివరణ కోరగా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందికి రెండో శనివారం సెలవు లేదన్నారు. యూపీహెచ్‌సీలో ఒకరు లేదా ఇద్దరు ఒకే రోజు సెలవు లేదా తగిన అనుమతితో విధులకు గైర్హాజరు కావచ్చన్నారు. ఆసుపత్రిలో ఒక్కరు మినహా అందరూ గైర్హాజరవడంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

గండి ఆలయాన్ని రాజకీయం చేయొద్దు

చక్రాయపేట, న్యూస్‌టుడే: గండి వీరాంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణం వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదని తెదేపా వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గండిక్షేత్రంలో శనివారం ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న శ్రావణమాస ఉత్సవాలకు వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత వైకాపా ప్రభుత్వం ఆలయ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో బిల్లులు ఆగిపోతే కూటమి ప్రభుత్వం రాగానే మంజూరు చేసిందన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవుల కోసం వైకాపా నాయకులు పాకులాడుతున్నారు తప్ప అభివృద్ధి పనులు విస్మరించి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. త్వరితగతిన నూతన ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. తేదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు శివక్రిష్ణారెడ్డి, అర్చకులు కేసరి, రాజారమేష్, గండి మాజీ ఆలయ ఛైర్మన్ వెంకటస్వామి, ఆలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఏఈ నిఖిల్‌తో మాట్లాడుతున్న రఘునాథరెడ్డి

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

చెన్నూరు, న్యూస్‌టుడే: నగర, మండల పరిధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆ శాఖ ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. జిల్లా విద్యుత్తు అధికారుల ఆదేశాల మేరకు కడప నగర పరిధిలోని రూకవారిపల్లె పాలెంపల్లె, బచ్చంపల్లె, సాయిపేట సబ్‌స్టేషన్ (94906 15133), ఆలంఖాన్‌పల్లె, దండు, ఫ్రెండ్స్ కాలనీ, పూలోన్‌పల్లిలకు శాటిలైట్‌సిటీ సబ్‌స్టేషన్ (94906 12062), ఓబులంపల్లె, వాటర్‌గండి, గుర్రంపాడు, నజిరేబేగంపల్లె గ్రామాలకు సంబంధించిన పాత కడప సబ్‌స్టేషన్ (949061 65143), చెన్నూరు, కనపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోనూ ఆయా గ్రామాలకు సిబ్బందిని నియమించామన్నారు. విద్యుత్తు సమస్యలుంటే సంబంధిత సిబ్బందికి ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చన్నారు. సిబ్బంది స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

గండి... భక్తులతో సందడి

చక్రాయపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గండిక్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. అర్చకులు కేసరి, రాజా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

పార్నపల్లిలో స్థానికులకు కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

వేములలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న పార్థసారధిరెడ్డి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేముల, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నల్లచెరువుపల్లెలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏడాది కాలంలో ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేసిందని వివరించారు. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ జోగిరెడ్డి, నాయకులు శేషారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, యేసు, ఓబుళరెడ్డియాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని తెదేపా సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ ధనుంజయనాయుడు పేర్కొన్నారు. మండలంలోని పార్నపల్లిలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, రాయితీ పథకాలపై ముద్రించిన కరపత్రాలను స్థానికులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చినట్లు వివరించారు. నాయకులు మోజుపల్లి పుల్లానాయుడు, మొరుసు శ్రీనివాస్‌నాయుడు, మోదుపల్లి యశ్వంత్, షెక్షావలి, సోమశేఖర్, నారాయణస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

రక్తదానంతో సంపూర్ణ ఆరోగ్యం

కడప, చిన్నచౌకు: యువత సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాల్లో భాగంగా శనివారం కడపలోని ఇండియన్ రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. రెడ్‌క్రాస్ అధికారులు యశస్వి, సుధాకర్, శివాంజనేయ, విజయకుమార్, సుబ్బారావు, ఓబయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

29 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధి పాలెంపల్లెలోని జయచంద్రారెడ్డికి చెందిన గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన 29 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికుల నుంచి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

దూదేకుల సంక్షేమం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం ఒంటిమిట్ట హరిత హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకేసుల బాషా శనివారం 'న్యూస్‌టుడే'కి తెలిపారు. సదస్సులో తమ వర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారంపై దృష్టి సారిస్తామని, ఆర్థిక పురోగతి సాధన కోసం కీలక నాయకులతో చర్చించి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి

కమలాపురం, న్యూస్‌టుడే: సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నల్లింగాయపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సభ్యులు గజ్జల సుబ్బారెడ్డి, బోదం నాగమల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక రెడ్డికాలనీలోని నల్లింగాయపల్లె సహకార సంఘం కార్యాలయంలో సంఘం సీఈవోలు శ్రీనివాసులు, వీరశేఖర్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్ష, సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవులు అప్పగించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా అధ్యక్ష, సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. డీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ సుబ్బారెడ్డి, తెదేపా జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, న్యాయవాది మహేశ్వర్‌రెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాజా అంకిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, జయప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

వల్లూరు: వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా వల్లూరుకు చెందిన నాగేశ్వర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా శివారెడ్డి, నాగేంద్రను నియమించారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను సొసైటీ అధ్యక్షుడిగా నియమించినందుకు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డికి, ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కమలాపురం: విభరాపురం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా లోమడ వాసుదేవరెడ్డి, సభ్యులుగా ఎల్లారెడ్డి, సూర్యబాబులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్థానిక సొసైటీ కాలనీలోని సహకార సంఘం కార్యాలయంలో నూతన అధ్యక్షుడు, సభ్యులతో శనివారం సీఈవో హుస్సేన్ ప్రమాణ స్వీకారం చేయించి డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. మండల కన్వీనర్ రాఘవరెడ్డి, సొసైటీ సీఈవో శ్రీనివాసులు, డీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు, సభ్యులను సత్కరిస్తున్న సీఈవోలు

ప్రమాదాల నివారణపై అవగాహన

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని పోలీసులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు శనివారం ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. కడప ట్రాఫిక్ సీఐ జావెద్ నగరంలోని ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. యువత వేగంగా వెళ్లడంతో ప్రమాదాల బారినపడుతున్నారన్నారు.

అన్నదానం మహోన్నత కార్యం

కడప విద్య, న్యూస్‌టుడే: దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని పోరుమామిళ్ల మండలం ఎస్.వెంకట్రామపురం ఎంపీయూపీఎస్ ఆంగ్ల ఉపాధ్యాయుడు సీతారామయ్య పేర్కొన్నారు. నగర పరిధి జడ్పీ కార్యాలయం సమీపంలోని పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు శనివారం ఆయన అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు, పట్టణ నిరాశ్రయ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతం... అప్రమత్తతతోనే సురక్షితం

పుష్పగిరి సమీపంలోని నదిలో ప్రవహిస్తున్న నీరు

వల్లూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ఆదినిమ్మాయపల్లె ఆనకట్టకు శ్రీశైలం జలాశయం నుంచి నీటిని దిగువకు వదలడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. ఆనకట్టకు నీళ్లు రావడంతో పర్యాటకుల సందడి మొదలైంది. ఆదివారం, సెలవు రోజుల్లో ఈ సంఖ్య పెరుగుతోంది. నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉండటంతో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రవాహంలో గల్లంతయ్యే అవకాశం ఉందని తెలిపారు. నీరు లోతుగా ఉంటుందని కొందరు పర్యాటకులు కట్ట పైభాగానికి వెళుతున్నారని, ఇది ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ పెద్దఓబున్న న్యూస్‌టుడేతో మాట్లాడుతూ.. ఆదివారాలు, సెలవు రోజుల్లో ఆనకట్ట వద్దకు సిబ్బందిని పంపించి పర్యవేక్షిస్తామన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పర్యాటకులకు అవగాహన కల్పిస్తామన్నారు.

★ పుష్పగిరి కొండపైనున్న చెన్నకేశవస్వామిని దర్శించుకునేందుకు భక్తులు సెలవు రోజుల్లో అధిక సంఖ్యలో వస్తుంటారు. భక్తులు స్నానాలు చేసేందుకు నదిలోకి దిగుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. చెన్నకేశవస్వామి ఆలయ రాజగోపురం ఎదురుగా నదిలో ఏర్పడిన పెద్దగుంత ప్రమాదకరంగా ఉంది. ఇది తెలియక భక్తులు నీటిలోకి దిగి గల్లంతవుతున్నారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాల సమయంలో అధికారులు నదిలో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చిన్నపాటి కర్రలు రిబ్బన్లతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తాత్కాలిక పనులు కావడంతో పది రోజుల్లోనే ప్రవాహంలో కొట్టుకుపోయాయి. సంబంధిత అధికారులు ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద, పుష్పగిరి వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అమాయకులపై కేసులు సరికాదు

వేంపల్లె: వేంపల్లె మండలంలోని ఓ గ్రామంలో బాలిక అదృశ్యం అంశంపై పోలీసులు అమాయకులపై కేసులు నమోదు చేయడం తగదని ఆప్ కీ ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మగ్బుల్ బాషా పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాలిక అదృశ్యమైందన్న విషయం తెలుసుకుని మానవత్వంతో పలువురు పోలీసుస్టేషన్ వద్దకు వచ్చారన్నారు. ఇందులో మరో ఉద్దేశం లేదన్నారు. పోలీసుస్టేషన్‌ను ముట్టడించారనే కారణంతో అమాయకులపై కేసులు పెట్టడం మంచిది కాదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైకాపా వర్గానికి సంబంధించిన వ్యక్తులను పోలీసులు టార్గెట్ చేసి అరెస్టు చేస్తున్నారన్న పరిస్థితులు ఉన్నాయన్నారు. పార్టీలకతీతంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

పులివెందుల, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని పులివెందుల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డి.వి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడప ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం తరఫున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై ధ్రువీకరణ విద్యను హైదరాబాద్, గుంటూరు, సుమేటి సంస్థల సహకారంతో 30 మందికి 15 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా పులివెందులలోని చిన్నకొండారెడ్డి కాలనీలో పాళెం చంద్ర అనే రైతు నిర్వహిస్తున్న వానపాముల తయారీ కేంద్రాన్ని సందర్శించామన్నారు. వారికి వానపాములు, వానపాముల ఎరువుల యొక్క ప్రాధాన్యతను వివరించారు. భూముల్లో సారవంతం, సమతుల్యత తగ్గిపోతుండడంతో రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.సాయిమహేశ్వరి మాట్లాడుతూ రైతు పాళెం చంద్ర దాదాపు పదేళ్లుగా వానపాము ఎరువుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తూ ఏడాదికి 300 టన్నుల ఎరువులను దాదాపు వెయ్యి మందికి అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వానపాముల పెంపకం కేంద్రాన్ని పరిశీలిస్తున్న కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

మురుగు... పారిశుద్ధ్యం కనుమరుగు

మీరు చూస్తున్నది మురుగు కాలువే.. ఎక్కడో మారుమూల గ్రామంలో కాదండీ.. కడప నగరంలోని బ్రాహ్మణ వీధికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే కనిపిస్తుంది. ఈ కాలువను నెలల తరబడి శుభ్రం చేయడం లేదు. కాలువ నిండా వ్యర్థాలు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ పేపర్లు, కవర్లు, సీసాలతో పాటు వివిధ సామగ్రితో కాలువ పూర్తిగా నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకు వెళ్లడం లేదు. దుర్వాసన, దోమలతో సతమతమవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి కాలువలోని చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే: కడప (చిన్నచౌకు)

ఆరుగాలం కష్టాలు... అమ్మితే నష్టాలు!

పులివెందుల, న్యూస్‌టుడే: ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటకు విపణిలో మంచి ధరలులేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాదాపు ఏడేళ్లు కష్టపడి పెంచిన చీనీ చెట్లకు దిగుబడి చేతికి అందే సమయంలో మార్కెట్‌లో ధరలు లేకపోవడంతో రైతన్నలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. జిల్లాలో దాదాపు 62,549 ఎకరాల్లో చీనీ పంటను సాగు చేయగా, అందులో పులివెందుల నియోజకవర్గంలోనే దాదాపు 42వేల ఎకరాలు సాగులో ఉంది. రెండు నెలల కిందట పులివెందుల మార్కెట్‌లో మొదటి రకం చీనీ కాయలకు టన్ను రూ.47 వేల ధర పలికేది. అప్పటి నుంచి ధరలు క్రమంగా తగ్గుతూ తాజాగా రూ.19 వేలకు పడిపోయింది. ఇక్కడ పండిన పంటను హరియాణా, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. అక్కడ ఈ పంటకు టన్నుకు రూ.50 వేలు పలుకుతోంది. అయితే పులివెందుల విపణిలో మాత్రం రూ.19వేలు ఉండటంతో రైతులు దళారులను ప్రశ్నిస్తున్నారు. అయినా ఎలాంటి ఉపయోగం లేదని రైతన్నలు వాపోతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు స్పందించి చీనీకి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

చీనీ కాయలను గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

ప్రభుత్వం ఆదుకోవాలి

నేను 5 ఎకరాల్లో చీనీ తోట సాగు చేస్తున్నాను. ఎకరాకు సంవత్సరానికి రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చు వస్తుంది. పులివెందుల మార్కెట్‌లో కంటే బయటి రాష్ట్రాలైన హరియాణా, రాజస్థాన్‌లో టన్నుకు రూ.35 వేల నుంచి రూ.50 వేలు వరకు ధర పలుకుతోంది. ఇక్కడ మాత్రం రూ.19వేలు మాత్రమే ఉండడంతో తీవ్రంగా నష్టపోతున్నాను. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. - రమేష్‌నాయుడు, పులివెందుల

ధర చూస్తే కళ్లలో నీరొస్తోంది

నేను 40 ఎకరాల్లో చీనీ పంటను సాగు చేస్తున్నాను. మార్కెట్లో ధరలను చూశాక కళ్ల వెంట నీరొస్తోంది. దాదాపు ఆరేళ్లపాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నా. దిగుబడి వచ్చాక మార్కెట్‌లో ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇవే ధరలు కొనసాగితే పెట్టుబడి ఖర్చులు కూడా రావడం కష్టమే. - శివభాస్కర్, మల్లేల

పాస్‌పోర్టు పోయినది

రాయసం విజయలలిత, భర్త R.నాగ మోహన్, H.No. 330, మిగ్-2, 9వ ఫేస్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, చమకాలువ కట్ట దగ్గర, నంద్యాల, కర్నూలు, పాస్‌పోర్ట్ నెంబర్ B7574567, ఆధార్ నెంబర్ 2657 4954 4650కి సంబంధించిన పాస్‌పోర్ట్ కడప RTC నుంచి చిన్నచౌక్‌కు ఆటోలో పోవునపుడు పోయినది. ఎవరికైనా దొరికిన ఈ క్రింది నెంబర్‌కి తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

Cell : 9032283436

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, 5వ అంతస్తు, స్టాండర్డ్ బిల్డింగ్, బొమ్మిడాల కాంప్లెక్స్, కలెక్టరేట్ దగ్గర, గుంటూరు-522004. ఫోన్: 0863-2227736.

కడప టౌన్‌లో రీజినల్ ఆఫీస్ ప్రారంభించుటకు ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్, లిఫ్ట్ సదుపాయంతో ఫస్ట్‌ఫ్లోర్ కలిగియున్న / బిడ్‌ను సమర్పించే సమయంలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్ యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. కడప టౌన్‌లో 3500 చ.అ.ల కార్పెట్ ఏరియా కలిగిన వసతి వెంటనే స్వాధీనము చేసుకొనుటకు సిద్ధముగా ఉన్న భవనము, విద్యుత్ మరియు పార్కింగ్ సౌకర్యాలతో ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు ది.29.07.2025 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.3000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, గుంటూరు పేరుమీద గుంటూరులో ఇవ్వబడు డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగిన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, గుంటూరు

(c) eenadu